ఈనాడు
అల్లూరి సీతారామరాజు
శుక్రవారం 30 జనవరి 2026

సామాజిక పింఛన్ల పంపిణీ రేపు

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో 74,295 మందికి ఫిబ్రవరి నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీ తెలిపారు. వీరికి రూ. 31.38 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ఫిబ్రవరి ఒకటి ఆదివారం కావడంతో ఈనెల 31న జిల్లావ్యాప్తంగా ఇంటివద్దనే అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

నక్షత్ర పండు.. ఆరోగ్యం మెండు

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో మధుర ఫలాలకు లోటు లేదు. ఇక్కడకు వచ్చే పర్యాటకులను ఆకట్టుకోవడం కోసం కొందరు రైతులు స్ట్రాబెరీ, లిచీ, అవకాడో, డ్రాగన్ వంటి విదేశీ ఫలాలను సాగు చేస్తున్నారు. లంబసింగికి ఆనుకుని ఉన్న చిట్రాళ్లగుప్పు ప్రత్యేకంగా పండ్ల విక్రయ కేంద్రంగా గుర్తింపు పొందింది. ఇక్కడ కొన్ని కుటుంబాలు రహదారి పక్కన చిరువ్యాపారాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నాయి. పర్యాటకులను ఆకర్షించడం కోసం వీరు స్థానికంగా పండే ఫలాలతోపాటు ఇక్కడ లభ్యంకాని మరికొన్ని రకాల పండ్లను మైదాన ప్రాంతాల నుంచి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. ఈ క్రమంలోనే చిట్రాళ్లగుప్పు మార్కెట్‌లో స్టార్ ఫ్రూట్స్ అమ్ముతున్నారు. ఆకట్టుకునే వర్ణంతోపాటు పులుపు, తీపి రుచులతో ఉండే ఈ నక్షత్ర ఫలంలో ఆరోగ్యానికి మేలు చేసే యాంటీ ఆక్సీడెంట్లు, ఫైబర్ విటమిన్ సి పుష్కలంగా ఉంటాయని చింతపల్లి ఉద్యాన పరిశోధనాస్థానం శాస్త్రవేత్త చెట్టి బిందు తెలిపారు. జీర్ణక్రియతోపాటు గుండె ఆరోగ్యానికి ఇవి మంచివిగా భావించి వీటిని పర్యాటకులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

చిట్రాళ్లగుప్పు మార్కెట్‌లో విక్రయిస్తున్న స్టార్‌ఫ్రూట్స్

అదరహో! అరకు ఉత్సవ్

కార్నివాల్‌లో మురిపించిన కళా ప్రదర్శనలు

భరతనాట్య కళాకారిణుల నృత్య ప్రదర్శన

బిందె కళాకారుల ప్రదర్శన

ఈనాడు డిజిటల్ పాడేరు - న్యూస్‌టుడే, అరకులోయ, డుంబ్రిగుడ

ఆంధ్రా ఊటీగా పేరుగాంచిన అరకులోయలో గురువారం 'అరకు ఉత్సవ్' ఘనంగా ప్రారంభమైంది. స్థానిక సంప్రదాయాలు, సరికొత్త హంగులు కలగలసి సందర్శకులను మురిపించాయి. పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తుడుం కొట్టి లాంఛనంగా ఉత్సవాన్ని ప్రారంభించారు. గిరిజన సంప్రదాయాలు, ఆచారాలను బాహ్య ప్రపంచానికి తెలియజేసేలా, జిల్లా పర్యాటకాభివృద్ధికి ఊతమిచ్చేలా నాలుగు రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

■ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 700 మంది కళాకారులు ప్రారంభ వేడుకల్లో ప్రదర్శనలు ఇచ్చారు. కార్నివాల్‌తో ఉత్సవ ప్రాంగణం ఉర్రూతలూగింది. గిరిజన సంప్రదాయ నృత్యం థింసా, తప్పెటగుళ్లు, పులి వేషాలు, వివిధ రూపాల అలంకరణతో ప్రదర్శనలు, భరతనాట్యం, చెక్కభజన, కొమ్ము బూరల నృత్యం, తీన్‌మార్, బిందెల నృత్యంతో ఆహూతులను అలరించారు.

మాట్లాడుతున్న మంత్రి సంధ్యారాణి, వేదికపై మంత్రి దుర్గేష్, దొన్నుదొర, ఈశ్వరి, కలెక్టర్, జేసీ తదితరులు


ఉత్సవానికి వస్తున్న యువతులు

■ చిరుధాన్యాలతో అరకు 'కౌనీ': అరకు ప్రాంతంలో విరివిగా లభించే చిరుధాన్యాలతో 'అరకు కౌనీ' పేరిట వివిధ ఆహార పదార్థాలను సందర్శకులను పరిచయం చేస్తున్నట్లు పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ ప్రకటించారు. స్థానికంగా లభించే కొర్రలు, సామలు, జొన్నలు, గంట్లు తదితరాలతో తయారు చేసిన వంటకాలను అరకు ప్రాంతంలోని అన్ని హోటళ్లలోనూ పర్యాటకులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. చిరుధాన్యాల ఆహారంతో ఆరోగ్యంతో పాటు గిరిజన వంటలకు డిమాండ్, స్థానిక యువతకి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. చిరుధాన్యాలతో తయారు చేసిన పరమాన్నం, పులిహోరలను మంత్రులు దుర్గేశ్, సంధ్యారాణి రుచి చూశారు.

డప్పు కళాకారులతో విదేశీ పర్యాటకుడు

కళాకారులతో కలిసి నృత్యం చేస్తున్న పర్యాటకురాలు

■ ఉత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్కూబా డైవింగ్, జిప్ లైనర్, చిరుధాన్యాలతో ఏర్పాటు చేసిన వంటకాలు, కారవాన్ వాహనాలు, స్టార్ స్కై రూమ్స్ స్టాళ్లని మంత్రులు తిలకించారు. అనంతరం చొంపి గ్రామంలోని హోంస్టేను మంత్రులు సందర్శించారు. అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, పర్యాటకులకు అందుబాటులో ఉన్న వంటకాల వివరాలు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

'అరకు కౌనీ' రుచి చూస్తున్న మంత్రులు

పర్యాటక అభివృద్ధితో ఆర్థిక ప్రగతి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకు ఉత్సవం పర్యాటక రంగంలో సరికొత్త శకం. పర్యాటక రంగమే ఈ ప్రాంత ఆర్థిక ప్రగతికి ప్రధాన చోదక శక్తి. ఈ దిశగా ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోంది. పదేళ్ల క్రితం ఈ ప్రాంతంలో 20 నుంచి 25 లక్షల మంది సందర్శకుల సంఖ్య ఉండగా.. ప్రస్తుతం ఈ సంఖ్య 72 లక్షలకు చేరుకోవడం విశేషం. ఈ నేపథ్యంలో పర్యాటకుల కోసం 150 హోటళ్లు, రిసార్టుల్లో 3 వేలకు పైగా గదులు అందుబాటులోకి తీసుకువచ్చాం. 680 కుటుంబాలకు శిక్షణ అందించి.. హోంస్టేల అందుబాటులోకి తీసుకురానున్నాం. 17 పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ రూ.100 కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టాం. సందర్శకులకు 'అరకు కౌని' పేరుతో చిరుధాన్యాలతో ఆహార పదార్థాలను అందించే ప్రయత్నం చేయనున్నాం. అరకు పరిసరాల్లో 21 ప్రధాన పర్యాటక ప్రాంతాలున్నాయి. ఐటీడీఏ, స్థానిక పంచాయతీలు, అటవీ, నీటిపారుదల శాఖల సమన్వయంతో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనులు చేపట్టాం. గత ఏడాది కాలంలో రూ. 46 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టాం. **- దినేష్‌కుమార్, జిల్లా కలెక్టరు**

■ **చంద్రబాబు చొరవతో ప్రపంచస్థాయి గుర్తింపు :** అరకులోయకు పర్యాటకంగా, కాఫీపరంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి కృషితో ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చింది. పర్యాటక అభివృద్ధితో ఉపాధి అవకాశాల కల్పనకు సీఎం కృషిచేస్తున్నారు. గత ప్రభుత్వాలు కాఫీ, పర్యాటకంగా అభివృద్ధికి ఎటువంటి ప్రయత్నాలు చేయలేదు. డోలీమోతలు లేని గిరిజన గ్రామాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నారు. అరకు ఉత్సవాలతో ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీసుకువెళ్లే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది. **- సియారి దొన్నుదొర, ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ ఛైర్మన్**

■ **గిరిజన ప్రాంత ఉన్నతికి కృషి:** పర్యాటకంగా అరకును ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లే ప్రయత్నం ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్నారు. ఈప్రాంత అభివృద్ధితో స్థానికంగా ఉపాధి అవకాశాల సృష్టికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. తాజాగా అనంతగిరి మండలంలో రూ.200 కోట్లతో ఎకోటూరిజం ప్రాజెక్టు నిర్మాణానికి మంత్రివర్గం నిర్ణయించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలుపుతోంది. **- కిడారి శ్రావణ్‌కుమార్, గిరిజన సహకార సంస్థ ఛైర్మన్**

అమ్మా.. చలేస్తుందని చెప్పలేను

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అర్ధరాత్రి శిశువు మృతి

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: తొమ్మిది నెలలూ తల్లి గర్భంలో వెచ్చగా ఉన్న ఆ పసికందుకు జన్మించిన కొద్ది గంటల్లోనే ఎముకలు కొరికే చలిలో ఆర్టీసీ కాంప్లెక్సు ఆవరణలోని సిమెంటు గచ్చు పాన్పు అయింది. అమ్మా.. చలేస్తుందని చెప్పేందుకు మాటలు రావు. తల్లి పేగు తెంచుకు పుట్టిన ఆ చిన్నారికి బొడ్డు ఊడక ముందే నిండు నూరేళ్లు నిండాయి. ఈ హృదయ విదారక ఘటన అనకాపల్లి జిల్లా కృష్ణదేవిపేట ఆర్టీసీ బస్టాండులో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎముకలు కొరికే చలిలో రోడ్డుపై శిశువు ఉండటం గమనించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై రుషికేశ్వరరావు వెంటనే అక్కడకు చేరుకుని స్త్రీ, శిశు సంక్షేమ అధికారులకు ఫోన్ చేశారు. గొలుగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి శ్రీగౌరి, అంగన్‌వాడీ కార్యకర్త మంగ పది నిమిషాల్లో బస్టాండుకు చేరుకున్నారు. శిశువును ఒడిలోకి తీసుకుని కృష్ణదేవిపేట పీహెచ్‌సీకి తీసుకువెళ్లారు. పరీక్షించిన వైద్యులు చలికి తాళలేక అప్పటికే ప్రాణాలు పోయాయని చెప్పారు. మృతదేహాన్ని నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. బస్టాండులో సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలించి శిశువును వదిలేసి వెళ్లిన తల్లిని గుర్తించనున్నట్లు ఎస్సై చెప్పారు.

కృష్ణదేవిపేట పీహెచ్‌సీలో అంగన్‌వాడీ కార్యకర్త చేతుల్లో శిశువు మృతదేహం

మార్చి నాటికి బీఎన్ రోడ్డు పనులు...

చోడవరం, న్యూస్‌టుడే: జిల్లాలోని సబ్బవరం- నర్సీపట్నం (బీఎన్), అనకాపల్లి-మాడుగుల రోడ్ల పనులను త్వరలో పూర్తి చేస్తామని రహదారులు, భవనాల శాఖ ఉన్నతాధికారులు కోర్టుకు విన్నవించారని సీనియర్ న్యాయవాది కాండ్రేగుల డేవిడ్ తెలిపారు. సబ్బవరం నుంచి నర్సీపట్నం(బీఎన్), అనకాపల్లి నుంచి మాడుగుల వరకు రెండు రహదారుల అభివృద్ధి విషయమై మండల న్యాయ సేవాధికార సంస్థలో న్యాయవాదులు అన్నాపంతుల భరత్ భూషణ్, భూపతిరాజులు 2025లో ప్రీలిటిగేషన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. గురువారం నాటి కోర్టు వాయిదాకు పర్యవేక్షక ఇంజినీర్ జాన్ సుధాకర్, డివిజనల్ ఇంజినీర్ సాంబశివరావు, గుత్తేదారు ప్రతినిధి హాజరయ్యారు. కోర్టు అంశాలను న్యాయవాదుల తరఫున పాల్గొన్న డేవిడ్ వెల్లడించారు. మార్చి నాటికి రోడ్డు పనులు పూర్తి చేయకపోతే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించే ఆలోచనలో ఉన్నట్లు డేవిడ్ తెలిపారు.

ఫిబ్రవరి 28కి వాయిదా: రహదారుల అభివృద్ధి విషయమై దాఖలైన పిటిషన్‌పై విచారణ ఫిబ్రవరి 28కి వాయిదావేస్తున్నట్లు తొమ్మిదో అదనపు జిల్లా జిల్లా జడ్జి హరినారాయణ పేర్కొన్నారు.

ఆటగాళ్లకు అగచాట్లు!

ఏళ్లుగా మంజూరుకాని క్రీడా పరికరాలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: మన్యం యువతలో సహజంగా చక్కటి క్రీడాప్రతిభ దాగి ఉంటుంది. దానిని గుర్తించి తగిన తర్ఫీదు ఇస్తే మంచి క్రీడాకారులు తయారవుతారు. కానీ వీరికి ఆటలాడేందుకు కనీసం అవసరమైన క్రీడా సామగ్రి లేక అవస్థలు పడుతున్నారు. ఎన్నో సంవత్సరాల కిందట ఇచ్చిన అరకొర క్రీడా సామగ్రితోనే తమ సామర్థ్యాలకు, ప్రతిభకు పదును పెడుతూ జాతీయ, రాష్ట్రస్థాయిలోనూ గుర్తింపు తెచ్చి పెడుతున్నారు. పాత సామగ్రితో ఇక్కట్లు ఎదుర్కొంటున్నా క్రీడాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

ఆశ్రమాల్లో పాడై పోయిన క్రీడా సామగ్రి

కాళ్లకు బూట్లులేకుండా మైదానంలో క్రీడాకారులు

★ మన్యంలో ఎంతోమంది మట్టిలో మాణిక్యాలున్నారు. వారికి క్రీడాసామగ్రి అందించి సరైన తర్ఫీదు అందిస్తే మంచిగా రాణిస్తారని వ్యాయామ సంచాలకులు సింహాచలం పేర్కొన్నారు. గిరిజన ఆశ్రమాల్లో ప్రతి ఏటా క్రీడాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి తగు ప్రోత్సాహం ఇవ్వాలని ఉన్నతాధికారులను కోరుతున్నట్లు చెప్పారు.

ఐదేళ్లు ఎదురుచూపులే: గిరి విద్యార్థులు విలువిద్య, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ అంశాల్లో బాగా రాణిస్తున్నారు. 2018-19కు ముందు అప్పటి తెదేపా ప్రభుత్వం గిరిజన ఆశ్రమాలకు అధిక నిధులు కేటాయించి క్రీడా సామగ్రిని సమకూర్చింది. గడిచిన ఐదేళ్లలో వైకాపా హయాంలో ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల క్రీడా సంక్షేమంపై పెద్దగా దృష్టి సారించిన దాఖలాలు లేవు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారు రూ. 30 వేలు వెచ్చించి ప్రతి ఆశ్రమ పాఠశాలకు కొంతవరకూ సామగ్రిని సమకూర్చింది. ఇవి ఎటూ సరిపోకపోవడంతో అప్పట్లో ఇచ్చిన పాత కిట్లతోనే కాలం వెళ్లదీస్తున్నారు. ప్రతి ఆశ్రమానికి అతి ముఖ్యమైన విలువిద్య, వాలీబాల్, బ్యాడ్మింటన్, డిస్కస్‌త్రో, క్రికెట్ వంటి క్రీడలకు సరిపడా సామగ్రి అందించాలని విద్యార్థులు కోరుతున్నారు.

★ తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో గడిచిన ఏడాదిలో వ్యాయామ ఉపాధ్యాయుడు మన్మథరావు పర్యవేక్షణలో విలువిద్య, కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, లాంగ్‌జంప్ ఇతర విభాగాల్లో విద్యార్థులు చక్కగా రాణించి సుమారు 40 వరకూ బంగారు, వెండి పతకాలను సాధించగలిగారు. మిగిలిన ఆశ్రమాల్లోనూ ఇందుకు తీసిపోని క్రీడాకారులున్నారు. పూర్తిస్థాయిలో క్రీడా సామగ్రి సమకూర్చగలిగితే యువత మరింత రాణించే అవకాశాలున్నాయి.

సంతలో విదేశీయుల సందడి

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రా, ఒడిశా సరిహద్దులోని ఒనకడిల్లీ వారపు సంతలో గురువారం విదేశీ పర్యాటకులు సందడి చేశారు. ప్రతి ఏడాది దసరా మొదలు శివరాత్రి వరకు ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు ఒనకడిల్లీ వారపు సంతలో బోండా ఆదిమజాతి గిరిజనులను చూసేందుకు వస్తుంటారు. గురువారం ఇటలీ, ఫ్రాన్స్, ఇజ్రాయిల్ తదితర దేశాల నుంచి 50 వరకు ఇక్కడకు వచ్చారు. శివరాత్రి తరవాత ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు పెరగనున్న నేపథ్యంలో సందర్శకుల రాక తగ్గుతుంది.

ఒనకడిల్లీ వారపు సంతలో విదేశీయులు

బెర్రీబోరర్ బాధిత రైతులకు పరిహారం

అరకులోయ, న్యూస్‌టుడే: బెర్రీ బోరర్ కీటకం సోకి నష్టపోయిన కాఫీ రైతులకు పరిహారం విడుదలైందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ తెలిపారు. 'ఈనాడు'లో బుధవారం ప్రచురితమైన 'మానని గాయం.. అందని సాయం' కథనానికి ఆమె స్పందించారు. బాధిత కాఫీ రైతులు 150 మందిలో 72 మంది బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ అయ్యిందన్నారు. మిగిలిన రైతులకు మరో నాలుగు రోజుల్లో అందుతుందని వివ

ఈనాడు కథనానికి స్పందన

వంట గ్యాస్ సమస్యలా.. ఆందోళన వద్దు

అనంతగిరి, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితుల్లో ఇంట్లో గ్యాస్ లేనిదే వంట పూర్తవ్వదు. వంట చేసే సమయంలో, వంటింట్లో ఏదైనా పనిలో ఉన్న సమయంలో గ్యాస్ లీకవుతున్నట్లు వాసన వచ్చినా, గుర్తించినా కచ్చితంగా ఆందోళనకు గురవుతుంటారు. అటువంటి సందర్భంలో మెకానిక్‌లు అందుబాటులో లేకుంటే తలెత్తే ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఇలాంటి సందర్భంలోనే కలవర పడకుండా టోల్‌ఫ్రీ నంబరు 1906ను సంప్రదించడం ద్వారా కావాల్సిన సహాయం పొందొచ్చు.

● గ్యాస్ లీకవుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సిలిండర్ రెగ్యులేటర్‌ను కట్టేసి ఇంట్లో ఉన్న విద్యుత్తు స్విచ్‌లను ఆఫ్ చేయాలి. అగ్గిపెట్టెలు, లైటర్ వంటివి వినియోగించకూడదు. తలుపులు కిటికీలు తెరిచి ఉంచాలి. సురక్షిత ప్రాంతానికి వెళ్లి టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి గ్యాస్ లీకేజీ సమాచారాన్ని చేరవేయాలి.

● వారాలు, సెలవులు, పండగలతో పనిలేకుండా 24 గంటలపాటు అత్యవసర సేవల విభాగాలు పని చేస్తాయి. ఇండేన్ గ్యాస్ 1800 2333555, భారత్ గ్యాస్ 1800 224334 టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సేవలు పొందొచ్చు. బహుళ భాషల్లో సేవలు అందిస్తుండటంతో మన సమస్యను వివరించేందుకు అవకాశం ఉంటుంది. అత్యవసర ఫిర్యాదుగా స్వీకరించి వీలైనంత త్వరగా సిబ్బందిని పంపించి.. ఉచితంగా సేవలందించే ఏర్పాట్లు చేస్తారు. ప్రమాదాలకు దూరంగా, ఉచిత సేవలతో వంటగ్యాస్ ఇబ్బందుల నుంచి బయటపడవచ్చు.

పలు కళాశాలల్లో పరీక్ష కేంద్రాల రద్దు

ఏయూ ప్రాంగణం: ఫిర్యాదుల మేరకు ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఆధారంగా ఐదు కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను రద్దు చేస్తున్నట్లు ఏయూ రిజిస్ట్రార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు విజయనగరం జిల్లాలోని ప్రగతి డిగ్రీ కళాశాల (కొత్తవలస), ఉదయ్ డిగ్రీ కళాశాల (జామి), వాగ్దేవి డిగ్రీ కళాశాల (కొత్తవలస), శ్రీవివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల (ఎస్.కోట), శ్రీ చైతన్య పీజీ కళాశాల (విజయనగరం)లో రెగ్యులర్, దూర విద్య పరీక్షలను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా కళాశాలల్లో థియరీ, ప్రాక్టికల్ నిర్వహించకూడదని ఉత్తర్వుల్లో వెల్లడించారు.

నేడు మీకోసం రద్దు

పాడేరు, న్యూస్‌టుడే: అరకు ఉత్సవాల పర్యటన నేపథ్యంలో శుక్రవారం పాడేరు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరగనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు.

దేదీప్యమానం.. లక్ష దీపోత్సవం

కళ్లు మిరుమిట్లు గొలిపే వెలుగు జిలుగులతో ఆ ప్రాంతమంతా దేదీప్యమానంగా వెలుగొందింది. భక్తజనంలో ఆనందోత్సాహాలు అంబరాన్నంటాయి. ఇందుకు నర్సీపట్నంలో ఎన్టీఆర్ క్రీడా మైదానం వేదికగా నిలిచింది. భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని గురువారం రాత్రి 24వ లక్ష దీపారాధన మహోత్సవం చేపట్టారు. ఉదయం హోమం, అన్నదానం జరిగాయి. సభాపతి అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి దీపారాధనను ప్రారంభించారు. త్రిశూలం ధరించిన శివుని ఆకృతిలో పేర్చిన ప్రమిదల్లో వత్తులను మహిళలు, విద్యార్థినులు వెలిగించారు. షిర్డీసాయి సేవా సమాజ్ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. **- న్యూస్‌టుడే, నర్సీపట్నం**

ఆహారం ఏం ఇస్తారు... సంరక్షణ ఎలా?!

జూలో జంతువుల ఆలనాపాలనపై పవన్ కల్యాణ్ ఆరా

ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, ఎండాడ: విశాఖలో గురువారం ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణశాఖ మంత్రి పవన్ కల్యాణ్ విస్తృత పర్యటన కొనసాగించారు. ఇందిరాగాంధీ జంతుప్రదర్శనశాలతో పాటు కంబాలకొండ ఎకో పార్క్‌ను సందర్శించి అధికారులతో సమీక్షలు నిర్వహించారు. తొలుత జూకు వెళ్లిన ఆయన సీతాకోకచిలుకల పార్క్ నుంచి జిరాఫీల ఎన్‌క్లోజర్ వరకు అన్నింటినీ పరిశీలించారు. సుమారు అయిదు కిలోమీటర్లు నడిచి రెండున్నర గంటల పాటు అక్కడే ఉన్నారు. ప్రతి ఎన్‌క్లోజర్ వద్దకు వెళ్లి జంతువులకు ఏ రకమైన ఆహారం అందిస్తున్నారు, వాటిని ఎక్కడి నుంచి తెప్పించారు, ఎలా సంరక్షిస్తున్నారో తెలుసుకున్నారు. అలాగే వాటికి కల్పిస్తున్న సౌకర్యాలనూ ఆరాతీశారు. జూలో జంతుసంపద, వెటర్నరీ సేవలనూ అడిగి తెలుసుకున్నారు. విద్యా చైతన్య కార్యక్రమాల తీరు, రాబోయే ప్రాజెక్టుల గురించి అధికారులు వివరించారు.

★ కంబాలకొండలో అటవీశాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన నగరవనాన్ని ప్రారంభించి అక్కడ నాటిన మొక్కలు, వాటి శాస్త్రీయనామాల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఎకోపార్క్‌లోని శాంతివనంలో మహాగని మొక్క నాటారు. అంతకుముందు అందులోని చెక్క వంతెనపై తిరిగి ప్రకృతి అందాలను తిలకించారు.

★ ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన అటవీరేంజ్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పాఠశాలల్లో నర్సరీలు అభివృద్ధి చేయడం, ఇతర ప్రాజెక్టుల అభివృద్ధి గురించి తెలియజేశారు.

★ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సతీష్, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు సందీప్, వీసీసీఎఫ్ పీవీ చలపతిరావు, ఏపీ సీసీఎఫ్ శాంతిప్రియా పాండే, అటవీ అభివృద్ధి సంస్థ ప్రాంతీయ మేనేజర్ జ్యోతి, జిల్లా అటవీశాఖాధికారి రవీంద్ర, క్యూరేటర్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగుల వద్ద పవన్ కల్యాణ్.. అధికారులు

(c) eenadu

స్పర్శలేని మచ్చలా.. జాగ్రత్త సుమా!

జిల్లాలో ఇలా..	
ఏడాది	రోగులు
2023–24	103
2024–25	150
2025–26	90

ఇంటింటా సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కుష్ఠు రహిత సమాజ స్థాపనకు వైద్యారోగ్యశాఖ నడుం బిగించింది. ఏటా మహాత్మాగాంధీ వర్ధంతి రోజున కుష్ఠు వ్యతిరేక దినం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. పక్షోత్సవాల్లో భాగంగా పంచాయతీలు, గ్రామాల వారీగా అవగాహన కల్పించనున్నారు.

లక్షణాలివీ..: ★చర్మంపై స్పర్శలేని మచ్చలు. ★చెవులు, వీపు, ఛాతిపై నొప్పిలేని బొడిపెలు. ★ కనురెప్పలు, కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోవడం. ★ అర చేతులు, అరి కాళ్లలో స్పర్శ కోల్పోవడం. ★చేతులు, కాళ్ల వేళ్లు వంకర్లు తిరగడం.

చాపకింద నీరులా..

సమాజంలో చాలామందికి అవగాహన లేకపోవడంతో ఈ వ్యాధి చాప కింద నీరులా వ్యాప్తి చెందుతోంది. జిల్లాలో ప్రస్తుతం 90 మంది కుష్ఠు బాధితులున్నారు. వీరంతా వైద్యుల సూచనల మేరకు మందులు వాడుతున్నారు. 2021 నుంచి వ్యాధి తీవ్రతను గుర్తించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కనుమరుగు అయిందనుకున్న ఈ వ్యాధి ప్రభావం పెరగడంతో బాధితులను గుర్తించేందుకు సర్వే చేస్తున్నారు.

సకాలంలో గుర్తించేలా..

జిల్లాలో కుష్ఠు నివారణకు చర్యలు చేపడుతున్నాం. వైద్య సిబ్బందితో ఇంటింటి సర్వే చేయిస్తున్నాం. అనుమానితులను గుర్తించి పరీక్షలు చేస్తున్నాం. వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా మందులు ఇస్తున్నాం. అనుమానిత లక్షణాలు ఉన్నవారు సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి. – డాక్టర్ స్వప్న, జిల్లా కుష్ఠు నివారణాధికారి

ఒకటి నుంచి ‘ఊరిబడిని కాపాడుకుందాం’

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యవర్గ సభ్యులు

నెహ్రూచౌక్, కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ఉపాధ్యాయులు, ప్రజలపై ఉందని యూటీఎఫ్ నాయకులు అన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ‘ఊరి బడిని కాపాడుకుందాం’ గోడపత్రికలను అనకాపల్లిలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక స్పృహతో యూటీఎఫ్ బాధ్యత తీసుకుని ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి ఒకటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతోందన్నారు. ఉపాధ్యాయులంతా ఇంటింటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే బాధ్యత చేపట్టాలన్నారు. పాఠశాలలో సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించాలన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తే కుటుంబంపై ఆర్థిక భారం పడదని గుర్తించాలన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి చినబ్బాయి, సభ్యులు అక్కునాయుడు, రాము, రమేష్, సూర్యప్రకాష్, జగ్గుబాబు, బాబూరావు, శేషుకుమార్, శ్రీను, శివశ్రీ, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న ‘ఈనాడు’ స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. ‘ఈనాడు’ గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

సందర్శకులను ఆకర్షించేందుకు చర్యలు

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ ప్రాంతంలో సందర్శకులను మరింత ఆకర్షించేందుకు పర్యాటకాభివృద్ధి సంస్థ చర్యలు తీసుకుంటున్నట్లు ఛైర్మన్ బాలాజీ తెలిపారు. అరకులోయకు గురువారం వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించిన డ్రైవ్ ఇన్ రెస్టారెంట్‌ని వైకాపా ప్రభుత్వం ప్రారంభించినా.. ఇప్పటికీ వినియోగంలోకి తీసుకురాలేదన్నారు. డ్రైవ్ ఇన్ రెస్టారెంట్‌ని వినియోగంలోకి తీసుకురావాలని పర్యాటకాభివృద్ధి సంస్థ అధికారులను ఆయన ఆదేశించారు. కొత్తవలసలో సుమారు రూ. 17 కోట్లతో నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా వదిలేసిన ఈట్ బజార్, క్రాఫ్ట్‌బజార్‌లను పరిశీలించారు. వాటిని వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అరకులోయ, లంబసింగి ప్రాంతాల్లో ఏపీటీడీసీ ఆధ్వర్యంలో టెంట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏపీటీడీసీ ఎండీ నాంచారయ్య, మేనేజర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్‌ని పరిశీలిస్తున్న పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బాలాజీ, అధికారులు

డీఎస్ఎన్ఎల్‌యూ సేవలకు గుర్తింపు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం (డీఎస్ఎన్ఎల్‌యూ)నకు హైదరాబాద్‌కు చెందిన హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మూడు విభాగాల్లో ఐఎస్‌వో (ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ధ్రువపత్రాలు ప్రదానం చేసినట్లు వర్సిటీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ మేరకు వర్సిటీలోని వివిధ విభాగాల్లో ప్రమాణాలను సంబంధిత సంస్థ ప్రతినిధులు పరిశీలించి.. సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ లీగల్ ఎడ్యుకేషన్ ఐఎస్‌వో సర్టిఫికెట్ 9001:2015, గ్రీన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రమోషన్ సర్టిఫికేషన్ ఐఎస్‌వో 14001: 2015, గ్రీన్ ఎనర్జీ ప్రాక్టీసెస్ ఐఎస్‌వో 50001:2018 సర్టిఫికెట్లను ప్రదానం చేసినట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య గురువారం వర్సిటీలో ఉపకులపతి ప్రొఫెసర్ సూర్యప్రకాశరావుకు సంబంధిత ధ్రువపత్రాలను అందించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

పెందుర్తి, న్యూస్‌టుడే: భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై పుట్టింటికి వెళ్తున్న ఓ గృహిణి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం పెందుర్తిలో జరిగింది. ఇందుకు సంబంధించి పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ నరసింహమూర్తి తెలిపిన వివరాలిలా.. అనకాపల్లి పట్టణం కొత్తూరు కూడలి సమీప టీచర్స్ కాలనీకి చెందిన పిలకా లక్ష్మీ నరసింహమూర్తి పౌరోహిత్యం చేస్తుంటారు. ఈయన భార్య **కల్యాణి** (43)తో కలిసి గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై అనంతగిరి మండలంలోని అత్తారింటికి బయలుదేరారు. సబ్బవరం, పినగాడి మీదుగా పెందుర్తి కూడలికి వస్తుండగా రాంపురం సమీపంలో ఎన్‌హెచ్-16 సేవా రహదారిపై స్పీడ్ బ్రేకర్ వద్ద వాహనం అదుపు తప్పి వెనుక కూర్చున్న కల్యాణి కింద పడిపోయారు. ఆమె తలకు తీవ్ర గాయం కావడంతో రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందారు. పెందుర్తి హెచ్‌సీ స్వామి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వలస కార్మికుడు..

రాంబిల్లి, న్యూస్‌టుడే: రాంబిల్లి-వెంకటాపురం రహదారిలో గోవిందపాలెం సమీపంగా గుర్తుతెలియని వాహనం ఢీకొని వలస కార్మికుడు మృతి చెందాడు. బుధవారం రాత్రి రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన రాబి కచ్చావ్ కొరా(33)ను గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడని సీఐ సీహెచ్. నరసింగరావు చెప్పారు. మృతుడు నావికాస్థావరం ప్రాజెక్టులో ఉప గుత్తేదారు సంస్థలో పనిచేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇతడి మృతిపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని అనకాపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించామని తెలిపారు.

అనకాపల్లికి పర్యాటకంగా గుర్తింపు తెస్తాం

మంత్రి అనిత

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి అనిత, ఎమ్మెల్యే కొణతాల, కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి, న్యూస్‌టుడే: బొజ్జన్నకొండ, కొండకర్ల ఆవ, ముత్యాలమ్మపాలెం, రేవుపోలవరం తీరం, బెల్లం మార్కెట్, ఏటికొప్పాక బొమ్మలు, నూకాలమ్మ అమ్మవారు, ఉపమాక వెంకన్న తదితర ఎన్నో ప్రత్యేకతలున్న అనకాపల్లికి పర్యాటకంగా గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని మంత్రి అనిత చెప్పారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. అనకాపల్లి ఉత్సవ్ పోస్టర్, థీమ్ సాంగ్‌ను ఆవిష్కరించారు. ఇకపై ఏటా అనకాపల్లి ఉత్సవాలను నిర్వహిస్తామని చెప్పారు. కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కార్పొరేషన్ ఛైర్మన్లు బత్తుల తాతయ్యబాబు, పీలా గోవింద సత్యనారాయణ, పి.వి.జి.కుమార్, మళ్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ నాగజగదీశ్వరరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, నాయకులు రత్నాకర్, నీలిబాబు, ఆర్డీఓ ఆయాషా, జోనల్ కమిషనర్ చక్రవర్తి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు కాంప్లెక్స్‌లో జెన్‌కో కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలుగునాడు విద్యుత్తు కార్మికసంఘం ప్రాంతీయ అధ్యక్షుడు త్రినాథరావు, కార్యదర్శి వరప్రసాద్ కోరారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్ఈ జాకీర్ హుస్సేన్, ఈఈ బాలసుబ్రహ్మణ్యంలను టీఎన్‌టీయూసీ కార్మిక సంఘం బృందం గురువారం కలిసింది. సీలేరు కాంప్లెక్స్, క్యాంపులోని సమస్యలను వారికి వివరించారు. టీఎన్‌టీయూసీ క్యాలెండర్, డైరీ అందజేశారు. బ్రాంచి అధ్యక్షుడు అప్పారావు, కార్యదర్శి కృష్ణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈ హుస్సేన్‌కు క్యాలెండర్, డైరీ అందజేస్తున్న నాయకులు

స్టీల్‌ప్లాంట్ నిర్మాణ ప్రాంత పరిశీలన

పటం ద్వారా వివరాలు తెలుసుకుంటున్న అధికారుల బృందం

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలంలో ఏర్పాటు చేస్తున్న ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్ ప్రాంతాన్ని స్టేట్ ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూప్ (ఎస్‌పీఎంజీ) గురువారం పరిశీలించింది. కె.విశాల్‌రెడ్డి, ఎ.పవన్‌కుమార్, ఆర్.జితిన్‌లతో కూడిన బృందం తొలుత నక్కపల్లిలో ఏపీఐఐసీ జోనల్ కార్యాలయానికి చేరుకున్నారు. చందనాడ, డీఎల్ పురం, అమలాపురం ప్రాంతాల్లో పరిశ్రమ నిమిత్తం కేటాయించిన భూములను పరిశీలించడంతోపాటు అధికారులతో మాట్లాడి మరిన్ని అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. త్వరలోనే దీనికి సీఎం చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేయనుండటంతో ఇక్కడ సన్నాహక పనుల పరిస్థితి, మౌలిక సదుపాయాల ఏర్పాటు, భద్రతా చర్యలు తదితర అంశాలపై సూచనలు చేశారు. అధికారులు, కంపెనీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇంత వరకు జరిగిన పురోగతి, భూమిపూజ కార్యక్రమానికి చేపడుతున్న చర్యలను అధికారులు బృంద సభ్యులకు వివరించారు.

భయం వీడి సన్నద్ధమైతే సత్ఫలితాలు

నాగులాపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న పరిశీలకురాలు గీతాదేవి

మునగపాక, న్యూస్‌టుడే: మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరూ భయం వీడి సన్నద్ధమైతే సత్ఫలితాలు వస్తాయని ప్రభుత్వ పాఠశాలల రాష్ట్ర పరిశీలకులు, సంయుక్త సంచాలకులు గీతాదేవి సూచించారు. మునగపాక, నాగులాపల్లి ఉన్నత పాఠశాలలు, స్థానిక భవిత కేంద్రాన్ని గురువారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో సమావేశమయ్యారు. వంద రోజుల ప్రణాళిక అమలుపై చర్చించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం రుచికరంగా అందించాలన్నారు. డీఈవో అప్పారావునాయుడు, జిల్లా పరీక్షల నిర్వహణాధికారి శ్రీధర్‌రెడ్డి, ఎంఈఓ వేణుగోపాలరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, శంకరరావు, భవిత కేంద్రం ఉపాధ్యాయిని సుమతి, విద్యా కమిటీ ఛైర్మన్ సూర్యచంద్రరావు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

సరకు రవాణాలో రాష్ట్ర స్థాయి అవార్డు

మంత్రి రాంప్రసాద్‌రెడ్డి నుంచి రివార్డు అందుకుంటున్న ప్రవీణ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: సరకు రవాణాలో గతేడాది డిసెంబర్ 20 నుంచి ఈ నెల 19 వరకు నిర్వహించిన డోర్ డెలివరీ మాసోత్సవాలు సహా పలు రంగాల్లో విశేష సేవలు అందించిన అనకాపల్లి ఆర్టీసీ డిపో రాష్ట్రస్థాయిలో అవార్డుకు ఎంపికైంది. విజయవాడలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రజా రవాణా విభాగం అధికారి ప్రవీణకు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అవార్డు, రూ. వెయ్యి రివార్డు అందజేశారు. డోర్ డెలివరీ మాసోత్సవాల్లో 167 శాతం పనితీరు కనబరిచినట్లు ఆమె చెప్పారు.

ప్రొటోకాల్ పాటించలేదని నిరసన

అధికారులతో ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం వాగ్వాదం

అరకులోయ, న్యూస్‌టుడే: అరకు ఉత్సవాల్లో ప్రొటోకాల్ పాటించకుండా.. తనను వేదిక పైకి పిలవక పోవటంపై ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం వేదిక వద్ద నిరసన తెలిపి అధికారులతో వాగ్వాదానికి దిగారు. అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వేదికపై ఉన్న గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జోక్యం చేసుకొని సాయిరాంని వేదిక పైకి రావాల్సిందిగా కోరటంతో అధికారులు వెళ్లి ఆయనని వేదిక పైకి తీసుకురావడంతో వివాదం సద్దుమణిగింది.

★ ఉత్సవ ప్రారంభోత్సవంలో వేదికపై తనను ఆహ్వానించక పోవడంతో స్థానిక సర్పంచి పెట్టెలి దాసుబాబు మనస్తాపం చెంది ప్రాంగణాన్ని వీడారు. తర్వాత విషయం తెలుసుకున్న అధికారులు వేదిక పైకి సర్పంచిని రావాలని ఆహ్వానించినా ఆయన వేదిక పైకి రాలేదు. అరకు ఉత్సవాల్లో అధికారులు స్థానికులకు ప్రాధాన్యం కల్పించక పోవటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.

పౌరసరఫరాలశాఖ గోదాం ఇన్‌ఛార్జి ఆకస్మిక మృతి

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయలోని పౌర సరఫరాల శాఖ గోదాం ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న **అప్పలస్వామి** గురువారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందారు. రెవెన్యూశాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఈయన్ను ఇటీవలే పౌరసరఫరాల శాఖ గోదాం ఇన్‌ఛార్జిగా అధికారులు నియమించారు. గురువారం సాయంత్రం విధులు ముగించుకొని అరకులోయలోని ఇంటికి వెళ్లిన ఆయన.. బాత్‌రూంకి వెళ్లి అక్కడే అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. కొద్దిసేపటి తర్వాత బాత్‌రూంలో అచేతనంగా ఉన్న ఆయన్ను కుటుంబసభ్యులు గమనించి అరకులోయ ప్రాంతీయ వైద్యకేంద్రానికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

లోకాయుక్త శిబిరంలో ఫిర్యాదుల స్వీకరణ

విశాఖపట్నం, న్యూస్‌టుడే : కలెక్టరేట్ సమీప జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉప లోకాయుక్త పి.రజని ఆధ్వర్యంలో లోకాయుక్త శిబిరం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు కొనసాగే శిబిరానికి తొలిరోజు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన ఫిర్యాదుదారులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వ్యక్తులు హాజరయ్యారు. కొత్తగా 45 మంది ఫిర్యాదులు చేశారని ఉపలోకాయుక్త రజని తెలిపారు. ప్రభుత్వ సేవకుల అధికార దుర్వినియోగం, ఇతర పరిపాలన అంశాలపై ఫిర్యాదులు అందాయన్నారు. తొలిరోజు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. లోకాయుక్త చట్టం నిబంధనలకు అనుగుణంగానే ఫిర్యాదులు అందించి, విచారణకు పూర్తి సహకారం అందించాలని ఆమె సూచించారు.

ఈ-పంట నమోదు వేగవంతం

చింతపల్లి, న్యూస్‌టుడే: రైతులంతా ఈ- పంట నమోదు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని చింతపల్లి మండల వ్యవసాయాధికారి మధుసూదనరావు అన్నారు. గురువారం లంబసింగి పంచాయతీ రావిమానుపాకల్లో ఈ-పంట నమోదు చేయించారు. వీటి నమోదు వల్ల రాయితీలు, ప్రోత్సాహకాలు, బీమా వంటి సదుపాయాలు పొందవచ్చునని వివరించారు.

31న ఉద్యోగ మేళా

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 31న కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 9 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి చాముండేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 16 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, సుమారు 1000 ఖాళీలు భర్తీ చేస్తారన్నారు. 10 తరగతి నుంచి పీజీ వరకు చదివిన నిరుద్యోగులు హాజరు కావచ్చునన్నారు. ఏడాదికి రూ.1.80 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ప్యాకేజీ ఉంటుందన్నారు. ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అడ్మిట్ కార్డు, ధ్రువపత్రాలు తీసుకురావాలని సూచించారు. విశాఖ, దువ్వాడ, హైదరాబాద్, శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల్లో ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9948768778, 8555866881 సంప్రదించాలని కోరారు.

14 కేజీల గంజాయి పట్టివేత

నిందితులతో సీఐ స్వామినాయుడు ఎస్సైలు మనోజ్‌కుమార్, లక్ష్మణరావు, సిబ్బంది

కశింకోట, న్యూస్‌టుడే: గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను కశింకోట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సీఐ స్వామినాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ముందస్తు సమాచారంతో ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్‌కుమార్ సిబ్బందితో స్థానిక బస్టాండు వద్ద తనిఖీలు చేపట్టారు. పోలీసులను చూసిన నిందితులు పారిపోయేందుకు యత్నించగా అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు శ్రీకాకుళం జిల్లాకు చెందిన గంటాల యశ్వంత్, నెల్లూరు జిల్లా గూడూరు మండలానికి చెందిన చిలకచర్ల నవీన్‌గా గుర్తించారు. వారి నుంచి 14 కేజీల బరువున్న 7 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో కొనుగోలు చేసి శ్రీకాకుళం తరలించి అక్కడి నుంచి నెల్లూరు తీసుకెళ్తూ పట్టుబడ్డారని సీఐ చెప్పారు.

పరారీ నిందితుడి అరెస్టు

రోలుగుంట, న్యూస్‌టుడే: పలు గంజాయి కేసుల్లో నిందితుడిగా ఉన్న మండలంలోని బి.బి.పట్నం గ్రామానికి చెందిన బియ్యాల అప్పలనాయుడుని అరెస్టు చేసినట్లు నర్సీపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.సునీల్‌కుమార్ తెలిపారు. అప్పలనాయుడిపై ఎక్సైజ్ స్టేషన్‌లో 220 కేజీల గంజాయి రవాణా కేసు ఉందన్నారు. ఈ కేసులో తప్పించుకొని తిరుగుతున్నట్లు పేర్కొన్నారు. రోలుగుంట స్టేషన్లో 3 కేసులు, కొత్తకోటలో 1, ధవళేశ్వరంలో 1, నెల్లూరులో 2 కేసులు అతడిపై ఉన్నాయన్నారు. ఎస్సై కిరణ్‌కుమార్‌తో హెడ్ కానిస్టేబుళ్లు శంకర్, నారాయణరావు పాల్గొన్నారు.

జోన్-1లోనే కొనసాగించాలని వినతి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాను జోన్-1 నుంచి జోన్-2కు మార్చడంతో ఉద్యోగులు, నిరుద్యోగులకు తీరని నష్టం జరుగుతోందని, జోన్-1లోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గిరిజన ఉద్యోగుల, ఎన్జీవో సంఘ నాయకులు కోరారు. రాష్ట్ర ఎన్జీవో సంఘం అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణలను గురువారం విజయవాడలో కలిసి వినతిపత్రం అందించారు. ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు రవీంద్రబాబు పాత్రుడు, గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు శేషాద్రి, కిరణ్ కుమార్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యాసాగర్‌కు సమస్యలు వివరిస్తున్న అల్లూరి జిల్లా ఉద్యోగ సంఘాల నాయకులు

శతశాతం రిజర్వేషన్ కల్పించాలి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్ కోరారు. అరకులోయ పర్యటనకు వచ్చిన మంత్రి సంధ్యారాణిని గురువారం కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఆదివాసీలకు శతశాతం రిజర్వేషన్ కల్పించాలని, ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, హైడ్రోపవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలని కోరారు. పీఎం జన్‌మన్ గృహనిర్మాణ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష అదనపు నిధులు విడుదల చేయాలన్నారు. అనంతరం వినతి పత్రం అందజేశారు.

మంత్రికి సమస్యలు విన్నవిస్తున్న గిరిజన సంఘం నాయకులు బాలదేవ్

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్రాయ్
ఫారం గేటు	135	130
లైవ్	162	150
డ్రెస్డ్	235	270
స్కిన్‌లెస్	267	280

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570
అరకులోయ: 63034 86346
చింతపల్లి: 94404 07658

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: దారెల గ్రామంలో రూ.లక్షల వ్యయంతో నిర్మించిన రైతు సేవా కేంద్రానికి విద్యుత్తు సదుపాయం లేక భవనం వినియోగపడటం లేదు. విద్యుత్తు సదుపాయం కల్పించాలి. - రామ రాజు, స్థానికుడు, ✓: ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. దారెల కేంద్రానికి విద్యుత్తు సదుపాయం కల్పించేందుకు చర్యలు చేపడతాం. - మురళీకృష్ణ, ఏఓ, ముంచంగిపుట్టు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి మండలంలోని రింతాడ సమీపంలోని దుచ్చరిపాలెం వంతెన వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ మలుపుల్లో తుప్పలు పెరిగాయి. ప్రమాదాలు జరగకుండా సూచీలు ఏర్పాటు చేయాలి. - సత్తిబాబు, ఏబులం, ✓: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి అక్కడ ప్రమాదాల సూచీలతోపాటు వేగ నియంత్రికలు ఏర్పాటు చేయిస్తాం. - సుధాకర్, సీఐ, గూడెంకొత్తవీధి

కొయ్యూరు, న్యూస్‌టుడే: బూదరాళ్ల పంచాయతీ పోకలపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. - వి.నారాయణ, పోకలపాలెం, ✓: నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించాం. - రాంబాబు, ఎంఈవో

చిన్నారుల చికిత్సకు చింత లేదిక!

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పుట్టిన నుంచే కొందరు చిన్నారులు ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. జీవనశైలిలో మార్పులతో కొందరు వ్యాధులబారిన పడుతున్నారు. ఇలాంటి వారికి వైద్యమందించేందుకు తల్లిదండ్రులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తూ రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. ఇలాంటి వారికి చింతపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అండగా నిలుస్తోంది. బిడ్డ పుట్టిన 28 రోజుల వరకు మెరుగైన వైద్యమందిస్తోంది ఇక్కడి నవజాతశిశు విభాగం.

సీపాప్‌తో ఊపిరి..

ఎస్ఎన్‌సీయూ విభాగంలో ఆయాసం, ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉన్న పిల్లలకు ఒత్తిడితో కూడిన ఆక్సిజన్‌ను ముక్కు ద్వారా పంపించేందుకు సీపాప్ యంత్రం వినియోగిస్తున్నారు. నెలలు నిండకుండా పుట్టిన వారికి సేవలు అందించేందుకు రెండు పరికరాలు అందుబాటులో ఉంచారు. వీటి ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుంటే రోజుకు రూ.10 వేల నుంచి రూ.15 వేల ఖర్చు చేయాలి. అలాంటిది ఇక్కడ సేవలన్నీ ఉచితం.

జీవ ప్రక్రియ మెరుగుకు..

చిన్నారుల్లో జీవ ప్రక్రియ మెరుగుపడేందుకు, నెలలు తక్కువగా పుట్టిన పిల్లలు, ఇన్‌ఫెక్షన్ వచ్చిన వారిని రేడియంట్ బేబీ వార్మర్స్‌లో ఉంచుతారు. వారి జీవ ప్రక్రియకు అవసరమయ్యేలా శారీరక ఉష్ణోగ్రతలు అందించేందుకు నాలుగు పరికరాలు ఏర్పాటు చేశారు. ఈ సేవలు ప్రైవేటున పొందాలంటే రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది.

చింతపల్లి నవజాతశిశు విభాగంలో శిశువుకు చికిత్స అందిస్తున్న సిబ్బంది

కామెర్లు నివారించే ఫొటో థెరపీ..: బిడ్డ పుట్టిన వెంటనే కామెర్లు రాకుండా ఫొటోథెరపీ చేయాలి. కనీసం మూడు నుంచి ఐదు రోజుల వరకు ఈ చికిత్స అవసరం ఉంటుంది. ఫొటో థెరపీ చేస్తే కామెర్లు తగ్గి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు. దీని కోసం ప్రైవేటున రోజుకు రూ.వేలల్లో వసూలు చేస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాకుండా ప్రైవేటున, ఇళ్ల వద్ద జన్మించిన చిన్నారులకు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నాం. పడకలు అందుబాటులో ఉంచాం. నెలకు 80 నుంచి 100 మంది సేవలు పొందుతున్నారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. - డాక్టర్ నీలవేణి, చిన్నపిల్లల వైద్యులు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, చింతపల్లి

మలుపు.. ప్రమాదానికి పిలుపు

పాడేరు నుంచి జోలాపుట్టు రహదారిలో మలుపులు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. డుడుమ వరకు ఉన్న 70 కి.మీ.ల రహదారిలో వందకు పైగా మలుపులు ఉన్నాయి. గంపరాయి, చుట్టుమెట్ట, కిలగాడ, గుమ్మఘాటీ, బోంద్రుగుడ గ్రామాలకు సమీపంలో మలుపుల్లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. తుప్పలు తొలగించకపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. రక్షణగోడలు నిర్మించక వాహనాలు అదుపుతప్పి బోల్తా పడుతున్నాయి. గతంలో పనసపుట్టు సమీపంలో ఉన్న మలుపు వద్ద ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొని ఇద్దరు మృతి చెందారు. రాజమామిడి సమీపంలో ద్విచక్రవాహనానికి బస్సు ఢీకొని యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. జోలాపుట్టు సమీపంలో మలుపు వద్ద జీపు బోల్తా పడి యువకుడు చనిపోయాడు. గుమ్మశిరగంపుట్టు సమీపంలోని మలుపు వద్ద జీపు బోల్తా పడి డ్రైవర్ మృతి చెందాడు. మలుపుల్లో తుప్పలు తొలగించాలని, రక్షణగోడలు నిర్మించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. - ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

అరకులోయలో 9.4 డిగ్రీల ఉష్ణోగ్రత

చింతపల్లి, న్యూస్‌టుడే: అరకులోయలో గురువారం ఉదయం 9.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. జి.మాడుగులలో 9.8, ముంచంగిపుట్టులో 10, హుకుంపేట 12.1, చింతపల్లిలో 12.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొన్నారు.

ఏడేళ్లుగా ఎదురుచూపులు

కొయ్యూరు, న్యూస్‌టుడే: పాఠశాలల నిర్వహణ పనులు పూర్తి చేసి ఏడేళ్లు దాటుతున్నా నేటికీ బిల్లులు చెల్లింపులు జరగలేదు. 2018లో మంప ఆశ్రమ పాఠశాల నిర్వహణకు రూ.4.60 లక్షలు, రావణాపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలకు రూ.7.5 లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఈ పనులను నామినేషన్ విధానంలో 2019లో పూర్తి చేశారు. ఎన్నికల హడావుడిలో బిల్లుల చెల్లింపులు జరుగలేదు. వైకాపా హయాంలో చెల్లింపుల ఊసే లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చెల్లింపులు జరుగుతాయని ఎంతో ఆశగా ఎదురుచూసినా నేటికీ చెల్లించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని వారు కోరుతున్నారు.

బడి భవనంలో అపరిశుభ్రత

ఇదేదో పశువులశాల అనుకుంటే పొరబడినట్లే. ఇది పాఠశాల భవనం. పెదబయలు మండలం జామిగుడలో ప్రాథమిక పాఠశాలకు నాడు-నేడు కింద నిధులు మంజూరు చేశారు. నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో అసంపూర్తిగా వదిలేశారు. మరుగుదొడ్లు, మరికొన్ని భవనాలు అసంపూర్తిగా ఉండడంతో గ్రామంలోని కొంతమంది తమ పశువులను ఇక్కడ ఉంచుతున్నారు. అవి మల, మూత్ర విసర్జన చేస్తుండటంతో అపారిశుద్ధ్యం నెలకొంది. అధికారులు స్పందించి ఈ భవనాలను పూర్తిచేస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. - పెదబయలు, న్యూస్‌టుడే

కమ్మేసిన పొగమంచు

పెదబయలులో గురువారం ఉదయం దట్టమైన పొగమంచు అలుముకుంది. రెండు రోజుల క్రితం కాస్త చలితీవ్రత తగ్గినా.. మళ్లీ పెరిగింది. మంచు కమ్మేయడంతో ప్రజలు రాకపోకలకు నానా ఇక్కట్లు పడుతున్నారు. లైట్ల వెలుతురులో రాకపోకలు సాగిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. - పెదబయలు, న్యూస్‌టుడే

కాఫీ హౌస్‌కు కష్టకాలం

మన్యం కాఫీ ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి గాంచింది. మన్యం అందాలతోపాటు కాఫీ రుచులకు పర్యాటకులు ఫిదా అవుతున్నారు. గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ద్వారా ఏర్పాటుచేసిన కాఫీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వెంటాడుతోంది. డుంబ్రిగుడలోని జీసీసీ పెట్రోల్ బంకులో ఏడేళ్ల క్రితం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్థానికులతోపాటు ఉద్యోగులు, పర్యాటకులకు కాఫీ అందుబాటులో ఉండేది. అయిదేళ్లపాటు ఇది సజావుగా కొనసాగింది. రెండేళ్ల నుంచి మూతబడింది. అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి పునః ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు. - డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

మూగజీవాలతో ముప్పుతిప్పలు

ఇటీవల 516-ఈ జాతీయ రహదారిపై చింతపల్లి సమీపంలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సువిశాలంగా మారిన రహదారులపై వాహనాలు రివ్వున దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలో రోడ్లపై పశువుల సంచారం అధికమైంది. సంక్రాంతి తరువాత రైతులు తమ పశువులను కట్టకుండా విడిచిపెట్టేస్తున్నారు. దీంతో అవి రేయింబవళ్లు రహదారులపై సంచరిస్తూ వాహన చోదకులకు ప్రాణ సంకటంగా మారుతున్నాయి. వీటిని నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. - చింతపల్లి, న్యూస్‌టుడే

ఓటరు చైతన్యంపై అవగాహన

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ మైభారత్ ఆధ్వర్యంలో అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఓటు చైతన్యంపై గురువారం ర్యాలీ నిర్వహించారు. అరకులోయ డిగ్రీ కళాశాల నుంచి పానిరంగిని, కరసలిగుడ పరిధిలో సుమారు 5 కిలోమీటర్ల మేర విద్యార్థులు, జాతీయ సేవాపథం ప్రోగ్రాం అధికారులు ర్యాలీ చేపట్టారు. ఆయా గ్రామాల్లో ఓటు వినియోగం, నమోదు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అధ్యాపక సిబ్బంది విజయలక్ష్మి, నాగబాబు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

ఉపాధి చట్టం పరిరక్షణకు ఉద్యమం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ చట్టం పరిరక్షణ కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స పేర్కొన్నారు. ఇరడాపల్లి పంచాయతీ డి.సొలముల గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రచార ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకూ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తామన్నారు. ఐదో తేదీన మండల కేంద్రాల్లో ధర్నా చేపడతామన్నారు. చిట్టిబాబు, జగన్, సరస్వతి పాల్గొన్నారు.

సందడే సందడి

ఉత్సవ ప్రాంగణంలో విల్లు ఎక్కుపెట్టిన మంత్రులు

ఉత్సవాలతో అరకులోయలో సందడి వాతావరణం నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శనలతో ఉర్రూతలూగించారు. గిరిజన సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహిస్తున్నారు. - అరకులోయ/ పట్టణం, న్యూస్‌టుడే

తప్పెటగుళ్ల ప్రదర్శన

కళాకారుల కొమ్ము నృత్యం

గిరిజన కళాకారుల సంప్రదాయ నృత్యం

చింతపల్లి యువత కోలాటం

ఈ ప్రభుత్వం అందరిది..: గిరిజన ప్రాంత అభివృద్ధి, గిరిజనుల ఆర్థిక ఉన్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ ప్రభుత్వం అందరిది. ప్రభుత్వానికి అండగా ఉండి మన ప్రాంత అభివృద్ధికి కృషి చేసుకుందాం. - బాలాజీ, పర్యాటక కార్పొరేషన్ ఛైర్మన్

గిరిజన కళాకారులకు ఉపాధి.. : గతంలో చీకటి ప్రపంచాన్ని చూశాం. కూటమి ప్రభుత్వంలో ప్రస్తుతం వెలుగులు చూస్తున్నాం. ఉత్సవాలతో పర్యాటకుల్ని ఆకర్షించే ప్రయత్నం మాత్రమే కాదు.. ఎందరో గిరిజన కళాకారులకు ఉపాధికి మార్గం. ఉత్సవాలను ఘనంగా జరుపుకొందాం. - వంపూరి గంగులయ్య, జానపద కళలు, కళాకారుల అకాడమీ ఛైర్మన్

కుట్టు శిక్షణతో స్వయం ఉపాధి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థినులకు కుట్టు మిషన్ (టైలరింగ్) శిక్షణ తరగతులు ప్రారంభించామని ప్రిన్సిపల్ విజయభారతి తెలిపారు. పాడేరు పీఎం ఉషా స్కీమ్ ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 12 వరకు ట్రైనర్ తాహెరా సుల్తాన్ శిక్షణ ఇస్తారన్నారు. విద్యార్థినుల స్వయం ఉపాధికి ఇది దోహదం చేస్తుందని పేర్కొన్నారు. పీఎం ఉషా కోఆర్డినేటర్ రమణ, కన్వీనర్ జగత్ రాయ్, మయూరి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: స్టార్టప్ ఆలోచనలు, స్వయం ఉపాధి అవకాశాలపై మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని విద్యార్థినులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధ మాట్లాడుతూ.. స్టార్టప్‌ల ప్రాముఖ్యత, వ్యాపార ప్రారంభ దశ, నూతన ఆవిష్కరణల అవసరం తదితర అంశాలపై వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాణిజ్యవిభాగ అధ్యాపకుడు బి.శేఖర్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

కుట్టు శిక్షణ పొందుతున్న చింతపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థినులు

రహదారిపై చెత్త వేస్తే జరిమానా

అనంతగిరి: రహదారికి ఇరువైపులా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తే జరిమానా విధిస్తామని తెలిపే హెచ్చరిక బోర్డులను కొండిబ పంచాయతీ పరిధిలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ పంచాయతీ పరిధిలో డముకు వ్యూపాయింట్, తైడా జంగిల్ బెల్స్ వంటి పర్యాటక ప్రాంతాలున్నాయి. పర్యాటకులు ఎక్కడికక్కడ చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పారేస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచి పున్నమ్మ, కార్యదర్శి శైలజ తెలిపారు. ప్లాస్టిక్ రహిత, పరిశుభ్ర పంచాయతీగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా ఈ బోర్డులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

బోధనా సిబ్బంది నియామకానికి ఇంటర్వ్యూలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: స్థానిక ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయంలో బోధనా సిబ్బంది నియామకానికి ఈనెల 4న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామని ప్రిన్సిపల్ సుమన్‌కుమార్ సింగ్ తెలిపారు. గణితం, కంప్యూటర్ సైన్స్, జీవశాస్త్రం, భౌతికశాస్త్రం, గణితం సబ్జెక్టుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. చింతూరు ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయంలో హిందీ పోస్టు ఖాళీగా ఉందన్నారు. అభ్యర్థులు విద్యాలయంలో దరఖాస్తులు సమర్పించి.. ఈనెల 4న ఉదయం 9 నుంచి 1 గంటలోపు ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత రేపు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల్లో ఈనెల 31న విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్తు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ చింతపల్లి ఫీడర్, విద్యుత్తు లైన్లో ఆర్‌డీఎస్ఎస్ స్కీమ్ వద్ద మరమ్మతులు చేస్తామన్నారు. రెండు మండలాల్లో శనివారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎంపీడీఓ బీహెచ్‌వీ రమణబాబు తెలిపారు. గురువారం ఆయన గూడెంకొత్తవీధిలో మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు వీలుగా ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తోందన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న అనేక వనరుల ఆధారంగా ఈ పరిశ్రమలు నెలకొల్పవచ్చునన్నారు. ఆసక్తి కల్గిన యువతీ, యువకులు దరఖాస్తుమ చేసుకోవాలని సూచించారు. వివరాలకు వంతల డేవిడ్, ఏపీఓ 63058 48163, రమణబాబు, ఎంపీడీఓ 90527 41584 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఇటుకల లారీ బోల్తా

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటుకల లోడుతో మన్యానికి వస్తున్న లారీ రాజుపాకలు వద్ద బోల్తా పడింది. నర్సీపట్నం నుంచి చింతపల్లి మండలం అన్నవరం గ్రామానికి గురువారం ఉదయం ఇటుకలు తరలిస్తున్న లారీ అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. డ్రైవరుకు స్వల్పగాయాలయ్యాయి.

రాజుపాకలు వద్ద బోల్తాపడిన లారీ

ఎన్నాళ్లకెన్నాళ్లకు!

ఊపందుకున్న ఆర్వీనగర్-గూడెంకొత్తవీధి రహదారి పనులు

గూడెంకొత్తవీధి న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి నుంచి ఆర్వీనగర్ మధ్య ప్రధాన రహదారి నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. నర్సీపట్నం నుంచి చింతపల్లి మీదుగా సీలేరు వెళ్లే ప్రధాన మార్గానికి అంతర్రాష్ట్ర రహదారిగా పేరుంది. తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి ప్రాంతాలకు ఈ మార్గమే ఆధారం. నిత్యం రద్దీగా ఉండే ఈ కీలకమైన రహదారి గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. దీంతోపాటు వరుస తుపాన్ల కారణంగా ఛిద్రమైంది. ప్రధానంగా గూడెంకొత్తవీధి మండలం ఆర్వీనగర్ మొదలుకుని ధారకొండ, సీలేరు వెళ్లే మార్గాల్లో చాలా చోట్ల ప్రధాన రహదారి దెబ్బతింది. అసలు నామరూపాల్లేకుండా కొట్టుకుపోయింది. పెద్దపెద్ద గోతులతో నిండి ఉన్న ఈ మార్గంలో తరచూ ప్రయాణికుల వాహనాలు, ఆర్టీసీ బస్సులు మరమ్మతులకు గురవుతూ ఆగిపోతున్నాయి. గత ఏడాది సెప్టెంబరులో భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న ఈ రహదారిని గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి పరిశీలించి మరమ్మతులకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రూ.8.7 కోట్లను కేటాయించింది. టెండర్లు పూర్తికావడంతో ప్రస్తుతం పనులు ప్రారంభమయ్యాయి. మొదటి రీచ్‌గా ఆర్వీనగర్ నుంచి గూడెంకొత్తవీధి మీదుగా లంకపాకలు, రెండో రీచ్‌గా సప్పర్ల రెయిన్‌గేజ్ నుంచి ధారాలమ్మ గుడి, మూడో రీచ్‌గా సీలేరు నుంచి పాలగెడ్డ వరకూ పనులు చేపడుతున్నారు. గోతులు కప్పి.. తారురోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆర్అండ్‌బీ జేఈఈ జయరాజ్ తెలిపారు.

పనులు చేస్తున్న యంత్రాలు

ఘనంగా భీష్మ ఏకాదశి పూజలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి రామాలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా భక్తులు గురువారం ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మహిళలు అఖండ దీపారాధన, విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. అనంతరం ప్రసాదాలు పంచిపెట్టారు. వర్తక సంఘం అధ్యక్షుడు జోగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి రామాలయంలో దీపారాధన

బాధిత కుటుంబానికి బాసట

కొయ్యూరు, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థికసాయంతోపాటు నిత్యావసర సామగ్రి అందించి బాసటగా నిలిచింది దానధర్మ ఛారిటబుల్ ట్రస్ట్. నల్లగొండ కొత్తవీధిలో రత్నకుమారికి చెందిన తాటాకిల్లు అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైపోయింది. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ట్రస్ట్ సమకూర్చిన రూ.50 వేల నగదును కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిశోర్ వర్మ, ధార్మిక సంస్థల ప్రతినిధి డీవీడీ ప్రసాద్, ట్రస్ట్ కన్వీనర్ జె.గౌరీ పార్వతి అందించారు. నిత్యావసర సరకులు, వంట సామగ్రిని సర్పంచి రాజకుమారి, ఉపాధ్యాయుడు లోకుల కిరణ్, భాజపా మండల అధ్యక్షుడు శివకుమార్ అందించారు. జె.రమణ, లోవరాజు పాల్గొన్నారు.



రత్నకుమారికి నగదు అందిస్తున్న సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిశోర్‌వర్మ

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

అనంతగిరి, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. అనంతగిరిలో గురువారం కరపత్రాలు విడుదల చేశారు. సీఐటీయూ కార్యదర్శి మోస్య, అంగన్‌వాడీల సంఘం నాయకురాలు కళావతి మాట్లాడుతూ.. పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. సంగీత, శాంతిమణి పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 12న చేపట్టనున్నట్లు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం గూడెంకొత్తవీధిలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సంఘ నాయకులు ఐసీడీఎస్ అధికారులకు నోటీసులు ఇచ్చారు. సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యవతి, అప్పలనర్స, సంఘ నాయకులు ఈశ్వరమ్మ, జయ పాల్గొన్నారు. **అరకులోయ పట్టణం:** సమ్మెను అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి ఉమామహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. అరకులోయ ఆసుపత్రి వద్ద ప్రచారం నిర్వహించారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న అంగన్‌వాడీ, సీఐటీయూ నాయకులు

శతశాతం రిజర్వేషన్‌పై స్పష్టత ఇవ్వాలి



దీక్ష విరమింప చేస్తున్న ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ సలహాదారుడు ప్రసాద్‌రావు తదితరులు

పాడేరు, న్యూస్‌టుడే: వచ్చే నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లోపు ఆదివాసీ గిరిజనులకు నూరుశాతం రిజర్వేషన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టత ఇవ్వాలని ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ సలహాదారుడు పల్లుల ప్రసాద్‌రావు డిమాండ్ చేశారు. పాడేరు ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ అభ్యర్థుల 24 గంటల నిరసన దీక్షను విరమింపజేశారు. వక్తలు మాట్లాడుతూ.. గిరిజన నిరుద్యోగుల కోసం ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ అధ్యక్షులు ధర్మాన్నపడాల్, కూడా రాధాకృష్ణ, ఆదివాసీ నిరుద్యోగుల సంఘం నాయకులు భాను, పడి శంకర్, రాజునాయుడు, సురేష్, రాజేంద్రప్రసాద్, స్వాతి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.5 కోట్లతో రహదారి నిర్మాణం

హుకుంపేట, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో ప్రతి గ్రామానికి తారురోడ్డు నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు బొంజుబాబు పేర్కొన్నారు. రాప పంచాయతీ ఈదులగరువు వరకు పీఎం జన్‌మన్ పథకం ద్వారా రూ.1.5 కోట్లతో రహదారి నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం హయాంలో గిరిజన ప్రాంతంలో ఒక రోడ్డు కూడా నిర్మించలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తోందన్నారు. తెదేపా నాయకులు మత్స్యరాజు, లక్ష్మయ్య, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈదులగరువు తారురోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు

సాగుభూముల ధారాదత్తం తగదు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నందకోట పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 28లో 12.59 సెంట్ల భూమిని ప్రైవేటు టూరిజం ప్రాజెక్టుకు కేటాయించడం సరికాదని గిరిజన సంఘం నాయకులు వెంకటరమణ అన్నారు. బీంపోలు గ్రామ రైతులతో కలిసి గురువారం నిరసన తెలిపారు. సాగు భూములను ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం తగదన్నారు. స్వామినాయుడు, దేముడు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన సంఘ నాయకుల నిరసన

జనసేన బలోపేతానికి కృషి

సీలేరు, న్యూస్‌టుడే: జనసేన బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. వంచులలో చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల జన సైనికులతో గురువారం సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ ఛైర్మన్ గంగులయ్య నేతృత్వంలో పనిచేయాలని పేర్కొన్నారు. పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక సభ్యుడు గొర్లె వీర వెంకట్, మండల పార్టీ అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి రాజబాబు, నాయకులు మధు, రఘువంశీ, శ్రీను, గణేష్, బ్రహ్మాజీ, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు అమరావతి
గుంటూరు

గరుడ వాహనంపై.. సింహ రూపుని వైభవం

మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గురువారం భీష్మ ఏకాదశి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా బంగారు గరుడ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి గ్రామోత్సవం ఆలయ మాడ వీధుల నుంచి ప్రారంభమై.. మిద్దె కూడలి, పెదకోనేరు మీదుగా దేవస్థానానికి చేరుకుంది. భక్తులు స్వామివారిని దర్శించుకుని పులకించారు. ఈవో కోగంటి సునీల్‌కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

-న్యూస్‌టుడే, తాడేపల్లి, మంగళగిరి

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచార రథం

రథాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్, న్యూస్‌టుడే: బాల్య వివాహ విముక్తి రథాన్ని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా కలెక్టరేట్‌లో గురువారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జిల్లాలో క్రాఫ్ రూపొందించిన ఈ రథం అన్ని మండలాల్లోనూ తిరుగుతూ ప్రచారం చేస్తుందన్నారు. ప్రజలు ప్రభుత్వానికి, అధికారులకు సహకరించి 1098, 112 టోల్‌ఫ్రీ నంబర్లకు, పోలీస్ టోల్‌ఫ్రీ నంబర్ 100కు తెలియజేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ప్రసూన, చైల్డ్‌రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ట్రస్ట్ రాష్ట్ర ప్రోగ్రాం డైరెక్టర్ పి.ఫ్రాన్సిస్‌తంబి, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ రాష్ట్ర ప్రతినిధి జి.తిరుపతిరావు, సునీల్‌కుమార్, క్రాఫ్ జిల్లా సమన్వయకర్తలు కోలా సమీర్‌కుమార్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం మెరిసి... మాతృత్వం మురిసి...

●జింకానా సహకారంతో సిద్ధమైన ఎంసీహెచ్ భవనం ● సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం నేడు

ఈనాడు - అమరావతి

అమ్మకు అండగా నిలవాలన్న లక్ష్యం నెరవేరింది. బిడ్డకు రక్షగా మారాలన్న సంకల్పం సాకారమైంది. గుంటూరు జీజీహెచ్‌లో జింకానా ఇచ్చిన రూ.వంద కోట్లు కలిపి మొత్తం రూ.132 కోట్లతో నిర్మించిన కానూరి-జింకానా మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని (ఎంసీహెచ్) శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలు, ఆధునిక సౌకర్యాలతోవసతి సమకూరుతుండడం విశేషం.

జీజీహెచ్‌లో ప్రసూతి సేవలకు భవన సదుపాయం సరిగా లేక ఏళ్లుగా ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రసవ వేదనకు మించి అసౌకర్యాల నడుమ గర్భిణులు, బాలింతలు యాతన అనుభవించారు. పడకలు సరిపోయేవి కాదు. ఈ అవస్థలను చూసి.. గుంటూరు ప్రభుత్వ వైద్యకళాశాల పూర్వ విద్యార్థుల సంఘం (జింకాన) సభ్యులు చలించిపోయారు. ఎంసీహెచ్ నిర్మాణానికి రూ.వంద కోట్లు ఇచ్చారు. డాక్టర్ గవిని ఉమాదేవి తన భర్త కానూరి రామచంద్రరావు జ్ఞాపకార్థం రూ.22 కోట్లు విరాళంగా ఇవ్వగా.. అనేకమంది ఒక్కొక్కరు తమవంతుగా రూ.3 కోట్ల నుంచి రూ.8 కోట్ల వరకు అందించారు.

విద్యుత్తు వెలుగుల్లో ఎంసీహెచ్ భవనం

అంతర్జాతీయ ప్రమాణాలతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించేందుకు జింకానా కార్యవర్గం నిరంతరం శ్రమించింది. ఎక్కడెక్కడో ఉన్నవారంతా ఎప్పటికప్పుడు జూమ్ కాన్ఫరెన్స్‌లలో చర్చించుకుంటూ నిర్మాణ పూర్తికి కృషి చేశారు.

రూ.27 కోట్లు మంజూరు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. అధునాతన శస్త్రచికిత్స పరికరాలు, యంత్రాలు, ఇతర వైద్య సదుపాయాల కోసం రూ.27 కోట్లు మంజూరు చేసింది. మరో రూ.5 కోట్లతో ఇతర పనులు చేశారు.

జీజీహెచ్‌లో సీఎం పర్యటన సాగేదిలా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం 11 గంటలకు జీజీహెచ్‌కు వస్తారు. సూపరింటెండెంట్, జింకానా ముఖ్య సభ్యులతోపాటు విభాగాధిపతులు ఘన స్వాగతం పలుకుతారు. భవనాన్ని ప్రారంభించాక వార్డులను పరిశీలిస్తారు. అనంతరం మంత్రులతో సమావేశమవుతారు.

ఇదీ లెక్క

- **విస్తీర్ణం:** 2,69,245 చదరపు అడుగులు
- **అంతస్తులు:** సెల్లార్ సహా జీ+5

పడకల కేటాయింపు...

- **ప్రసూతి, స్త్రీ వ్యాధుల చికిత్స:** 300
- **చిన్న పిల్లలు:** 200
- **పీఐసీయూ:** 27 + **ఎన్ఐసీయూ:** 30
- **ఎన్ఐసీయూ:** 40
- బోధనా నిపుణులకు 30 గదులు.
- ఒకేసారి 300 మంది వైద్య విద్యార్థులకు తరగతులు నిర్వహించేందుకు వీలుగా సమావేశ మందిరం.

మదినిండా జ్ఞాపకాలు.. మరపురాని క్షణాలు..

జింకానా దాతలను సన్మానించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు

మదినిండా ఆనాడు చదువుకున్నప్పటి జ్ఞాపకాలు సందడి చేస్తున్నాయ్.. ఆలోచనల్లో అప్పటి తీపిగుర్తులు మెదలాడుతున్నాయ్. వాటిని తలచుకుంటూనే, స్నేహితులతో కలిసి సందడి చేశారు జింకానా సభ్యులు. కానూరి-జింకానా మాతాశిశు సంరక్షణ భవనాన్ని వారు కుటుంబ సభ్యులతో సందర్శించారు. ఎంసీహెచ్ బ్లాక్ ప్రారంభోత్సవంలో భాగంగా తొలిరోజు స్టూడెంట్స్ డే నిర్వహించగా.. రెండోరోజు డోనర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. వ్యయ ప్రయాసలకోర్చి తాము నిర్మించిన మాతాశిశు సంరక్షణ భవనాన్ని చూసి వారు మురిసిపోయారు. తమ కుటుంబ సభ్యుల పేరిట నిర్మించిన బ్లాక్‌లు, గదుల వద్ద ఫొటోలు దిగారు. ఈ బృహత్తర కార్యక్రమంలో జింకానా భాగమవడం ఆనందంగా ఉందని సంఘ అధ్యక్షుడు రామకోటేశ్వరరావు, సభ్యులు బాలభాస్కర్‌రావు, నగేష్, వేములపల్లి లక్ష్మీప్రసాద్, తాతినేని గోపాలరావు, చంద్రశేఖర్‌రావు, నాగభైరవి విజయలక్ష్మి, హిమబిందు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

లోపాలు దండి.. మారాలి కదండీ

మారని దూరవిద్య పరీక్షల తీరు

పలుచోట్ల పర్యవేక్షకుల ప్రేక్షక పాత్ర

ఈనాడు - అమరావతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ దూరవిద్య పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరుగుతోందా? కొన్ని పరీక్ష కేంద్రాల్లో పర్యవేక్షకులను ప్రేక్షకులుగా మార్చి బుక్‌లెట్లు బయటకు తీసుకెళ్తున్నారా? అంటే... అవుననే సమాధానం వస్తోంది. ప్రభుత్వస్థాయిలో నిఘా పెంచినా.. కొన్నిచోట్ల ఉన్నతాధికారుల కళ్లు గప్పి పరీక్షలను ప్రహసనంగా మార్చేశారు.

ఏఎన్‌యూ దూరవిద్య పరీక్షలు గత వారం రోజులుగా జరుగుతున్నాయి. ఏటా అవకతవకలు, పరీక్ష కేంద్రాల నిర్వాహకుల నుంచి కొంతమంది ఉద్యోగుల బలవంతపు వసూళ్లపై ఈసారి ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లడంతో నిఘా పెట్టారు. ఏఎన్‌యూ ఉన్నతాధికారులు సైతం ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించడంతో పరిస్థితి కొంతవరకు కట్టడైంది. పరీక్షలు మొదలయ్యాక క్రమేణా లోపాలు వెలుగులోకొస్తున్నాయి.

రాయలసీమ.. ఉత్తరాంధ్రల్లోనే ఎక్కువ...

రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే అవకతవకలు జరుగుతున్నట్టు ఫిర్యాదులొస్తున్నాయి. వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరులో జవాబుపత్రాల బుక్‌లెట్లను ఇళ్లకు పంపించి పరీక్షలు నిర్వహిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ప్రొద్దుటూరులోనూ ఇదే వ్యవహారం నడుస్తుండగా.. రాజమహేంద్రవరం, కాకినాడతోపాటు కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలోనూ ఆయా పరీక్ష కేంద్రాల నిర్వాహకులు ఆడిందే ఆటగా మారినట్టు తెలిసింది. విశాఖపట్నం, కర్నూలులో విద్యార్థులకు తమదైన రీతిలో 'సహకారం' అందిస్తుండడం గమనార్హం.

పర్యవేక్షకులు ఏం చేస్తున్నట్లు...?

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాల్సిన పర్యవేక్షకులు ఏం చేస్తున్నారన్నది ప్రశ్న. అవకతవకలను పట్టించుకోకపోవడం.. అనుమానాలకు తావిస్తోంది. అతిథి అధ్యాపకులు కొందరు పట్టుబట్టి మరీ పర్యవేక్షకులుగా వెళ్లడం.. గతంలో ఆరోపణలు ఎదుర్కొన్నవారికి అవకాశాలివ్వడం.. ఇలా అనేక లోపాలు ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి.

రుజువైతే చర్యలు తప్పవు

పరీక్షల నిర్వహణలో నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. కేంద్రాలవారీగా పరిస్థితిని సమగ్రంగా అధ్యయనం చేస్తాం. లోపాలు రుజువైతే చర్యలు తప్పవు. ఇప్పటికే పొదిలిలో ఓ కేంద్రంలో చోటుచేసుకున్న అంశాలు మా దృష్టికి రాగా దిద్దుబాటు చర్యలు తీసుకున్నాం.

- వెంకటేశ్వర్లు, దూరవిద్యవిభాగం డైరెక్టర్

రాజధానిలో రోడ్డు పోటు ప్లాట్ల రద్దు

రైతులకు ప్రత్యామ్నాయంగా మరోచోట కేటాయింపు

ఈనాడు, అమరావతి; తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని ప్రాంతంలో వాస్తు ప్రకారం రోడ్డు పోటు సమస్య తలెత్తిన రైతుల వాణిజ్య ప్లాట్లకు ప్రత్యామ్నాయంగా రాజధానిలో వేరోచోట లాటరీ పద్ధతిలో ప్లాట్లు కేటాయించేలా సీఆర్‌డీఏకి అనుమతిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రైతుల నుంచి సమీకరించిన భూములకు పలుచోట్ల కేటాయించిన ప్లాట్లకు రోడ్డు పోటు సమస్య తలెత్తింది. వారు చేసిన విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అలాంటి కేటాయింపులు రద్దు చేయాలని నిర్ణయించింది. రైతులకు వెంటనే ప్రత్యామ్నాయంగా ప్లాట్ల కేటాయించాలని సీఆర్‌డీఏ కమిషనర్‌ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ ఆదేశించారు.

16 మంది రైతులకు 21 ప్లాట్ల కేటాయింపు.. సీడ్ యాక్సెస్ రహదారి నిర్మాణానికి భూములు ఇచ్చిన ఉండవల్లి గ్రామానికి, చెందిన 16 మంది రైతులకు సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ-లాటరీ విధానంలో 21 ప్లాట్లు కేటాయించారు.

ఎత్తిపోతలకు ఆర్థిక దన్ను

మరమ్మతులు, ఐదేళ్ల నిర్వహణకు ప్రణాళిక

ఈనాడు - అమరావతి

పొన్నూరు మండలంలో నిరుపయోగంగా ఆరమండ ఎత్తిపోతల పథకం

ఎత్తిపోతల పథకాల మరమ్మతులు, ఐదేళ్ల నిర్వహణకు సంబంధించిన ప్రతిపాదనలకు ఉన్నతస్థాయిలో ఆమోదం లభించడంతో దస్త్రం ఆర్థికశాఖకు చేరింది. అక్కడ ఆమోదం లభించి నిధులు విడుదల చేస్తే... వేసవిలోనే పనులు ప్రారంభమవుతాయి. ఈ పథకాలు అందుబాటులోకి తెస్తే ఉమ్మడి జిల్లాలో 3 లక్షల ఎకరాలకు సాగునీటి భరోసా లభిస్తుంది. గత వైకాపా పాలనలో కనీస నిర్వహణకు సైతం నిధులు ఇవ్వని సంగతి తెలిసిందే. ఫలితంగా పథకాలన్నీ నిరుపయోగంగా మారాయి. లక్షల ఎకరాలకు సాగునీటి ఇబ్బందులు ఏర్పడ్డాయి. చిన్నపాటి మరమ్మతులు చేస్తే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్న పథకాలను కూడా నిర్లక్ష్యం చేయడంతో ఇప్పుడు రూ.కోట్లలో వెచ్చించాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో మరమ్మతులు చేస్తే మళ్లీమళ్లీ ఇబ్బందులొస్తాయన్న ఉద్దేశంతో ఐదేళ్లపాటు నిర్వహణ బాధ్యతలను గుత్తేదారులకు అప్పగించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఎత్తిపోతల పునరుద్ధరణ, నిర్వహణకు రూ.249.39 కోట్లు అవసరమని అంచనా.

ఈ పథకాల పరిధిలో 3.17 లక్షల ఎకరాలు ఆయకట్టు ఉండగా 220 పథకాలు మరమ్మతుకు గురయ్యాయి. 2.65 లక్షల ఎకరాలకు సాగునీరందని పరిస్థితి.

రూ.249.39 కోట్లతో ప్రతిపాదనలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఐడీసీ) ఆధ్వర్యంలో ఎత్తిపోతలు నిర్మిస్తున్నారు. వీటి నిర్వహణ చూస్తున్న రైతు కమిటీలు ఆయకట్టుదారులకు సాగునీటిని అందిస్తున్నాయి. పథకాల నిర్వహణకు కమిటీ నిర్ణయించిన సొమ్మును ఆయకట్టుదారుల నుంచి వసూలు చేసి బ్యాంకులో నిల్వ చేస్తారు. నిర్వహణ, చిన్న చిన్న మరమ్మతులకు ఈ మొత్తాన్ని వెచ్చిస్తారు. పథకాలు నిర్మించి పదేళ్లు దాటిపోవడం, కొన్నిచోట్ల భారీ మరమ్మతులు అవసరం కావడంతో రైతు కమిటీలకు భారమై మరమ్మతులు చేయించలేదు. గత వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో ఆయా పథకాలు నిరుపయోగంగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసిన కూటమి ప్రభుత్వం మరమ్మతు, నిర్వహణ ఐదేళ్లపాటు ఏజెన్సీలు చేపట్టాలని నిర్ణయించింది.

ప్రస్తుతం వాగులతోపాటు కృష్ణా నదిలో నీటి ప్రవాహం తక్కువగా ఉన్నందున పథకాల పునరుద్ధరణకు అనువైన సమయం. వేసవిలో మరమ్మతు పనులు పూర్తి చేస్తే వచ్చే ఖరీఫ్ సీజన్‌కు నీటి ఇబ్బందులుండవు. మెట్టలో మిర్చి, పత్తి, పసుపు వంటి వాణిజ్య పంటల సాగుకు అడ్డంకులు తొలగిపోతాయి. క్షేత్రస్థాయిలో పథకాల పునరుద్ధరణకు ప్రణాళిక సిద్ధం చేశామని, ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే పనులు చేపట్టి పూర్తి చేస్తామని ఏపీఎస్ఐడీసీ ఇంజినీరు ఒకరు తెలిపారు.

జ్ఞాన శకటం.. నైపుణ్య మకుటం

మంగళగిరి, తాడేపల్లి, న్యూస్‌టుడే

బస్సులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ....

వేగంగా మారుతున్న సమాజంలో ఆధునిక సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మంత్రి నారా లోకేశ్ సూచనతో సెంట్రల్ టెక్ సొల్యూషన్స్, ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు సంయుక్తంగా మొబైల్ బస్సును 2024లో ప్రవేశపెట్టాయి. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు సాంకేతిక అంశాలను వివరిస్తున్నారు. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఇప్పటి వరకు 15 వేల మందికి అవగాహన కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. గత మూడు రోజులుగా మంగళగిరిలోని సీకే బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఈ బస్సును ఏర్పాటు చేసి విద్యార్థులకు వివిధ రంగాల్లో 'సెన్సార్' వ్యవస్థ వల్ల ఉపయోగాలు, దాని పనితీరును దృశ్య రూపంలో వివరిస్తున్నారు. ఉదాహరణకు, ఒక గ్రామంలో వీధిదీపాలు వెలిగించాలంటే అక్కడ పంచాయతీలో పనిచేసే సిబ్బంది ప్రతి వీధికి వెళ్లి విద్యుత్తు దీపాలను వెలిగించాల్సి ఉంటుంది. కానీ సెన్సార్ సిస్టంతో ఒక చోట నుంచే ఆ పనులన్నీ చేయవచ్చు. రైల్వే గేట్ల నిర్వహణ, సిగ్నలింగ్ వ్యవస్థలో సెన్సార్ ఆవశ్యకతను వివరించారు.

సంతృప్తి శాతం అంతంతే

రెవెన్యూ సేవలు మెరుగుపడాల్సిందే

ఈనాడు - అమరావతి

జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపుతున్నా.. కొంతమంది క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల్లో పూర్తిస్థాయి సంతృప్తి వ్యక్తం కావడం లేదు. రెవెన్యూ అర్జీల పరిష్కారంపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తోంది. ఇందులో ఆర్వోఆర్ సమస్యల పరిష్కారంపై 36.4% మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశాక రెవెన్యూ అధికారులు నోటీసులిచ్చి విచారణ చేయడంతోపాటు నిర్ణీత ఫీజు కంటే అదనంగా సొమ్ము వసూలు చేశారా? తదితర అంశాలపై దరఖాస్తుదారుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. గతంతో పోలిస్తే సంతృప్తి స్థాయి పెరిగినా.. ఇంకా మెరుగుపడాల్సి ఉంది. ఎఫ్-లైన్ సర్వే, రీసర్వే సమస్యల పరిష్కారంలోనూ జాప్యం జరుగుతోంది. వైకాపా హయాంలో రీసర్వేలో జరిగిన తప్పులను ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో సాంకేతికంగా సరిదిద్దలేని పరిస్థితి కొనసాగుతోంది. అధికారులు పరిష్కరించేశామని చెప్పిన తరువాత న్యాయం జరగలేదని 786 మంది రీఓపెన్ చేయించారు. జిల్లా యంత్రాంగం ప్రతి సోమవారం ప్రత్యేకంగా ప్రజా ఫిర్యాదుల విభాగంలో రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తోంది. దీనివల్ల కొంతవరకు సానుకూల ఫలితాలొస్తున్నాయి.

జిల్లాలో 2024 జులై 15 నుంచి 2026 జనవరి 26 వరకు పరిష్కారం ఇలా.....

- రెవెన్యూ ఫిర్యాదులు: 9,526
- పరిష్కరించినవి: 7,991
- పురోగతిలో ఉన్నవి: 749
- రీఓపెన్ చేసినవి: 786

రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై ఐవీఆర్ఎస్ సర్వేలో వెల్లడైన అభిప్రాయాలు శాతాల్లో...

విభాగం	సానుకూలం	ప్రతికూలం
ఆర్వోఆర్	63.6	36.4
ఎఫ్-లైన్ సర్వే	74.9	25.1
భూమి రీసర్వే	76.3	23.7

జిల్లాలో 2024 జూన్ 15 నుంచి 2026 జనవరి 26 వరకు మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం ఇలా....

- వచ్చిన దరఖాస్తులు: 35,482
- ఆమోదం తెలిపినవి: 29,837
- తిరస్కరించినవి: 4,778
- పరిష్కరించినవి: 34,615
- పెండింగ్‌లో ఉన్నవి: 867

ఉద్యాన, పామాయిల్ రంగాల్లో సంస్కరణలు

మంత్రి అచ్చెన్నాయుడు

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఉద్యాన, పామాయిల్ రంగంలో సంస్కరణలు తీసుకొస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో ఉద్యాన, పట్టుపరిశ్రమలశాఖ డైరెక్టర్ కార్యాలయాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం 2025-26 ఏడాదికిగాను పామాయిల్ ధరలు నిర్ధారణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏపీలో ఆయిల్‌పామ్ విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో దేశంలోనే తొలి స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో 1.97 లక్షల మంది రైతులు 2.49 లక్షల హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగు చేస్తుండగా 24 జిల్లాలు, 371 మండలాలకు విస్తరించిందన్నారు. హెక్టార్‌కు సగటున 19.81 టన్నుల ఉత్పాదకతతో ఆయిల్‌పామ్ రైతులకు మంచి ఆదాయం చేకూరుస్తుందన్నారు. రాష్ట్రంలో 24కంపెనీలు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుండగా 15 ప్రాసెసింగ్ యూనిట్లు గంటకు 736 మెట్రిక్ టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో పనిచేస్తున్నాయన్నారు. ఇండోనేషియా, మలేషియా, కోస్టారికా వంటి దేశాల నుంచి దిగుమతి చేసిన నాణ్యమైన విత్తన మొలకలతోపాటు దేశవాళీ రకాల మొక్కలను రైతులకు అందిస్తున్నామని చెప్పారు. 30 నర్సరీలు, మూడు సీటు గార్డెన్లు అభివృద్ధితో భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 2025-26లో 24,530 హెక్టార్లలో కొత్తగా తోటలు విస్తరించాయని, ఇప్పటి వరకు రూ.181.28 కోట్లు నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ నూనెగింజల మిషన్ ద్వారా ఉచిత మొక్కలు, సాగు ప్రోత్సాహకాలు, బిందు సేద్యం పరికరాలపై రాయితీలు అందిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఉద్యానవన సంచాలకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రెండు విడతల్లో భూ సేకరణ నోటిఫికేషన్ ఇస్తాం

రాజధాని రైతుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం

మాట్లాడుతున్న మంత్రి నారాయణ. వేదికపై ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు

తుళ్లూరు, న్యూస్‌టుడే: 'ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి అవాంతరాలు ఏర్పడకుండా రెండు విడతల్లో భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేస్తాం.

తొలుత ట్రంక్ రోడ్లకు అడ్డంకిగా ఉన్న సుమారు 400 ఎకరాలకు, ఆ తరువాత మిగతా భూములకు నోటిఫికేషన్లు ఇస్తాం. వర్షాకాలంలోపు అమరావతిలో నిర్మిస్తున్న ప్రధాన ట్రంక్ రోడ్లలోని రెండు లేన్లను 75 శాతం పూర్తి చేస్తాం.' అని పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.

రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై గురువారం ఉద్దండరాయునిపాలెం, వెలగపూడి, వెంకటపాలెం గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు, అదనపు కమిషనర్ ఏ. భార్గవ తేజలతో కలసి మంత్రి పాల్గొని ప్రసంగించారు. గ్రామస్థుల నుంచి సమస్యలను తెలుసుకొని సూచనలు, సలహాలతో పాటు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెలగపూడి గ్రామంలో మౌలిక సదుపాయాల కోసం రూ.21.80 కోట్లు. ఉద్దండరాయునిపాలెంలో రూ.12.61 కోట్లు కేటాయించామని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో గ్రామ కంఠాల సమస్యలపై గ్రామాల వారీగా స్థానికులతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

☛ ఈ సందర్భంగా రైతులు, స్థానికులు మాట్లాడుతూ.. తాగునీరు, డ్రైనేజీలు, వీధిపోటు ప్లాట్లు, విద్యుత్తు, కార్మికులు, ఉద్యోగుల కొరత వంటి సమస్యల పరిష్కారంతోపాటు రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లపై రుణాలు ఇప్పించాలని కోరారు. సీఆర్డీఏ, పంచాయతీరాజ్ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోటప్పకొండకు వంద ప్రత్యేక బస్సులు

ఇతర శైవ క్షేత్రాలకు 150 ✱ స్త్రీ శక్తి వినియోగించుకోవచ్చు

పట్నంబజారు, న్యూస్‌టుడే

శివరాత్రి ఉత్సవాలకు ఫిబ్రవరి 14, 15 తేదీల్లో గుంటూరు 1, 2 డిపోలతోపాటు పొన్నూరు, తెనాలి, మంగళగిరి డిపోల నుంచి కోటప్పకొండకు వంద ప్రత్యేక బస్సులు నడుపుతామని జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం తెలిపారు. గురువారం ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. అవి ఫిబ్రవరి 14న కోటప్పకొండకు వెళ్లి తిరిగి 16న ఆయా డిపోలకు చేరుకుంటాయన్నారు. క్వారీ, గోవాడ, అమరావతి, శ్రీశైలం క్షేత్రాలకు కూడా ప్రత్యేక సర్వీసులు నడుపుతామని వెల్లడించారు.

- ☛ క్వారీ ప్రాంతానికి - గుంటూరు-2, తెనాలి డిపోల నుంచి 50
- ☛ గోవాడకు - పొన్నూరు, తెనాలి డిపోల నుంచి 45
- ☛ అమరావతికి గుంటూరు-1 డిపో నుంచి 25.
- ☛ శ్రీశైలానికి 5 డిపోల నుంచి 30 ప్రత్యేక బస్సులు.
- ☛ రద్దీకి తగ్గట్టుగా అవసరమైతే ఇంకా అదనపు సర్వీసులు అందుబాటులోకి తెస్తామని సామ్రాజ్యం చెప్పారు. ఛార్జీల్లో ఎలాంటి మార్పు లేదన్నారు. ప్రత్యేక బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలవుతుందన్నారు.

కృష్ణమ్మ శాంతించేలా.. కష్టాలు శమించేలా..

తాడేపల్లి, న్యూస్‌టుడే

కృష్ణానదికి వరదలొస్తున్నాయంటే చాలు దాని పరీవాహక ప్రాంతంలో నివాసం ఉండే కుటుంబాలకు కంటి మీద కునుకు లేకుండా పోతుంది. ఎక్కడ ముంపు బారిన పడతామోనని మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని సీతానగరం, మహానాడు ప్రాంతాల వారు వణికిపోతుంటారు. ఈ సమస్యకు మంత్రి నారా లోకేశ్ చొరవతో శాశ్వత పరిష్కారం లభించనుంది. ఆయా ప్రాంతాలకు వరద పోటు తప్పించేందుకు రక్షణ గోడ (రిటైనింగ్ వాల్) నిర్మాణానికి బృహత్తర ప్రణాళిక రూపొందించారు.

సీతానగరం వద్ద రూ.245 కోట్ల వ్యయంతో రక్షణ గోడ

12 లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని తట్టుకునేలా..

ప్రకాశం బ్యారేజీ దిగువ భాగాన తాడేపల్లి పరిధిలోని సీతానగరం వద్ద కృష్ణానదిని ఆనుకుని ఉన్న మహానాడు ప్రాంతాన్ని వరద నుంచి తప్పించేందుకు రైల్వే వంతెన వద్ద నుంచి కృష్ణా కుడి కరకట్ట వద్ద కనకదుర్గమ్మ వారధి వరకు 1.07 కిలోమీటర్లు గోడను నిర్మించనున్నారు. మొత్తం రూ.245 కోట్ల వ్యయంతో 8 మీటర్లు ఎత్తులో దీన్ని నిర్మిస్తారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని సంకల్పించారు. దీని వల్ల మహానాడు, సీతానగరం తదితర పరీవాహక ప్రాంతాలకు వరద ముంపు తప్పుతుంది. ఈ తరహా గోడను కృష్ణానది ఎడమవైపున విజయవాడ పరిధిలోని కృష్ణలంక వద్ద నిర్మించారు. ఇప్పటికే మట్టి నమూనాలను సేకరించి గోడ నిర్మాణానికి సిద్ధమయ్యారు. ఫిబ్రవరి మొదటి వారంలో పనులకు శంకుస్థాపన చేసేందుకు జలవనరులశాఖ అధికారులు సన్నద్ధమవుతున్నారు. 2024 అక్టోబర్‌లో కృష్ణానదికి 11.40 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావడంతో ఈ ప్రాంతం నీట మునిగింది. భవిష్యత్తులో ఈ పరిస్థితి రాకుండా ఉండేందుకు కీలక అడుగు పడడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

sidbi స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్పెషలైజ్డ్ అసెట్ రికవరి బ్రాంచి 756-ఎల్, ఓవర్సీస్ టవర్స్, అన్నాశాలై, చెన్నై, తమిళనాడు- 600002, ఫోన్: 044-66636019/66636055, వెబ్‌సైట్- www.sidbi.in

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్-8(1)ను చూడండి)

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 39/1989 క్రింద నెలకొల్పబడిన మరియు 'SIDBI టవర్, 15 అశోక్ మార్గ్, లక్నో 226001 వద్ద దీని ప్రధాన కార్యాలయం మరియు 756-ఎల్, ఓవర్సీస్ టవర్స్, అన్నాశాలై, చెన్నై, తమిళనాడు- 600002 వద్ద స్పెషలైజ్డ్ అసెట్ రికవరి బ్రాంచి (SARB)/అసెట్ రికవరి వర్టికల్ యూనిట్ కలిగిన స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SIDBI) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 54/2002 (చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **30-01-2023 నాటికి నోటీసులో తెలిపిన మొత్తము రూ.6,05,29,220/- (ఆరు కోట్ల ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల ఇరవై రూపాయలు మాత్రమే) తోపాటు 30-01-2023** నుండి వడ్డీని సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా చెల్లించవల్సిందిగా రుణగ్రహీతయైన మెసర్స్ అమరావతి ప్లాస్టిక్స్‌ను కోరుతూ **30-01-2023న** తేదీనాటి ఒక డిమాండ్ నోటీసును జారీ చేశారు.

సదరు మొత్తమును చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమైనందున, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **23 జనవరి 2026న** స్వాధీన పర్చుకున్నారు.

ముఖ్యంగా రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరిక చేయునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరపరాదు మరియు సదరు ఆస్తితో జరిపే ఎట్టి లావాదేవీలైనా **30-01-2023 నాటికి రూ.6,05,29,220/- (ఆరు కోట్ల ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల ఇరవై రూపాయలు మాత్రమే) మరియు దానిమీద వడ్డీకి మరియు స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఛార్జికి లోబడి ఉంటాయి.**

హామీగల ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్ (8) నందలి నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలకు విజ్ఞప్తి.

స్థిరాస్తి వివరం

గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, పెదకాకాని మండలం, అగతవరప్పాడు గ్రామం, ఆటోనగర్, ఫేజ్ IV, బ్లాక్ నెం.21, సర్వే నెం.185లో శ్రీ సూదిరెడ్డి లక్ష్మీ ప్రభాకర రావికి స్వంతమైన 1345.07 చ.మీటర్లు/ 1608.70 చ.గజాల విస్తీర్ణపు ప్లాట్ నెం.13 నుండి 18లో భూమి దూనత్తు సరిహద్దులు: ఉత్తరం: 60 అ వెడల్పు రోడ్, తూర్పు: ప్లాట్ నెం.20 మండి 23 మరియు ప్లాట్ నెం.12లోని ఆస్తి, పడమర: 40 అ.వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.19లోని ఆస్తి. భూమిపై గల అన్ని భవనాలు మరియు కట్టడాలతో భూమికి అనుసంధానం చేసిన ప్లాంట్ మరియు మెషినరీ మరియు భూమిపై ఏదేని భాగానికి శాశ్వతంగా అతికించబడినవి.

తేది: 23.01.2026 అధీకృత అధికారి

ప్రదేశం: గుంటూరు స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SIDBI)

(c) eenadu

గురుకులాలు.. వసతిగృహాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

జ్యోతి వెలిగించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: విద్యార్థుల భద్రత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాలు.. వసతిగృహాల్లో రూ.14 కోట్లతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. డీఎస్సీ ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో నూతనంగా నియమితులైన టీజీటీ, పీఈటీలకు విద్యార్థుల పరిశుభ్రతపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ (ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్), సోషల్ యాక్టివిటీస్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ(ఎస్ఏఆర్‌డీఎస్), రికెట్ ఇండియా సంస్థ సంయుక్తాధ్వర్యంలో 'డెటాల్ బనేగా స్వచ్ఛ ఇండియా'లో భాగంగా విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి శ్రీబాల వీరాంజనేయస్వామి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపైనా ఉపాధ్యాయులు దృష్టి సారించాలి. అన్ని పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమాన్ని కచ్చితంగా నిర్వహించాలి. ఫ్రెండ్లీ టీచింగ్ విధానాన్ని పాటించి.. విద్యార్థులకు ఉపాధ్యాయులే తల్లిదండ్రుల ప్రేమను అందించాలి. త్వరలోనే కేర్ టేకర్ పోస్టులను భర్తీ చేస్తాం. గురుకులాలు.. వసతిగృహాల్లో నాణ్యమైన ఆహారం అందించేందుకు వంట మనుషులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలనే సీఎం ఆలోచనలకు అనుగుణంగా వారిని ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి' అని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ప్రసన్న వెంకటేశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'దోపిడీ కోసమే నిబంధనలు సడలించిన జగన్'

పట్టాభిపురం, న్యూస్‌టుడే: జగన్ హయాంలో అన్నీ కల్తీలమయం చేసి.. అయిదేళ్లపాటు అందిన కాడికి దోచుకున్నారని తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై వైకాపా తీరుకు నిరసనగా గుంటూరు ఎన్టీఆర్ స్టేడియం నుంచి బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయం వరకు గురువారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం శ్రీవారి ఆలయంలో సంప్రోక్షణ చేశారు. మాణిక్యరావు మాట్లాడుతూ జగన్‌కు ధైర్యం ఉంటే కల్తీ నెయ్యిపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. నాలుగు లక్షల లీటర్ల ఆవు పాలు కావాలనే నిబంధన ఎందుకు ఎత్తేశారని ప్రశ్నించారు. ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ మాట్లాడుతూ అసలు పాలే లేని డెయిరీల కోసం నిబంధనలు సడలించింది దోపిడీ కోసమేనన్నారు. తిరుమల లడ్డూకు వాడిన నకిలీ పదార్థాల్లో రసాయనాలు వెలుగు చూశాయన్నారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ కల్తీ జరిగింది వాస్తవమే కానీ, భారీ కల్తీ లేదన్నట్లుగా జగన్ వితండ వాదం చేస్తున్నారన్నారు. పాలే లేని డెయిరీలకు పెద్ద మొత్తంలో ఆర్డర్స్ ఇచ్చి హవాలా రూపంలో ముడుపులు అందుకున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పోతినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, కనపర్తి శ్రీనివాసరావు, వేములకొండ శ్రీనివాస్, కసుకుర్తి హనుమంతరావు, ముత్తినేని రాజేష్, రావిపాటి సాయికృష్ణ, కళ్లం రాజశేఖరరెడ్డి, నాయుడు ఓంకార్, పానకాల వెంకట మహాలక్ష్మి, లక్ష్మీశైలజ, నవమి, రాజకుమారి, కల్పన, మౌలిక తదితరులు పాల్గొన్నారు.

కల్తీ నెయ్యి వినియోగం అంశంపై వైకాపా తీరుకు తెదేపా నేతల నిరసన ప్రదర్శన

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

జిల్లాపరిషత్తు, తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్టు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

క్రికెటర్లను పరిచయం చేసుకుంటున్న కళాశాల కార్యదర్శి సుజిత్

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్ర ప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు క్రీడాక్షేత్రం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్‌తో మొదటి మ్యాచ్‌కు నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్‌రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్ జట్టు

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

LIC LIFE INSURANCE CORPORATION OF INDIA
Divisional Office "Jeevan Prakash" Kennedy Road, Machilipatnam-521001
Ph: 08672-223502, email: os.machilipatnam@licindia.com
Notice of Tender for Supply of Computer Related Consumables
Life Insurance Corporation of India invites tenders from reputed firms / dealers for supply of computer related consumables. Tender forms containing detailed terms and conditions may be downloaded from website www.licindia.in/tenders or may be obtained from our Divisional Office, Machilipatnam by remitting necessary tender fee. Completed tender application forms along with relevant documentary evidences are to be submittied in a sealed envelope addressed to "The Chairman, Stores Committee" at the above address.
Last date for submission: 10.02.2026 before 05.30 PM
Place: Machilipatnam, Date: 30.01.2026 Sr.Divisional Manager

జింకానా సహకారం వెలకట్టలేనిది

దాతను సత్కరిస్తున్న కృష్ణబాబు తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: జింకానా అందించిన సహకారంతో జీజీహెచ్‌లో పేదలకు కార్పొరేట్‌స్థాయి వైద్య సేవలు అందుతున్నాయని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జీటీ కృష్ణబాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల జింకానా ఆధ్వర్యంలో ఐటీసీ వెల్‌కం హోటల్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. జీజీహెచ్ కోసం జింకానా అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదన్నారు. మాకు ఏదో ఒకటి చేయండని ప్రభుత్వాన్ని అడిగేవారున్న ఈ రోజుల్లో మేం డబ్బులిస్తాం.. ఆసుపత్రి కోసం మీరు సహకారం అందించండని జింకానా సభ్యులు ముందుకొస్తున్నారన్నారు. జీజీహెచ్‌ని ఆదర్శంగా తీసుకుని కాకినాడ, విశాఖపట్నం వైద్య కళాశాలలను అభివృద్ధి చేసేందుకు పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారని చెప్పారు. గతంలో పొదిలి ప్రసాద్ బ్లాక్ నిర్మాణానికి రూ. కోట్ల నిధులు అందించారని, మాతాశిశు సంరక్షణ భవనానికి రూ. వంద కోట్ల నిధులు అందించటం గొప్ప విషయమని ప్రశంసించారు. ఈ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన దాతలను సత్కరించారు. జింకానా ప్రతినిధులు డాక్టర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ రమణ, డాక్టర్ రవికుమార్, డాక్టర్ రామరాజు, డాక్టర్ వెంకటప్రసాద్ పొదిల, డాక్టర్ బాబురెడ్డి, డాక్టర్ నగేష్, తితిదే బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు, చుక్కపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలోకి యువత రావాలి

మాట్లాడుతున్న వైస్ ఛాన్సలర్ శారదా జయలక్ష్మీదేవి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: వ్యవసాయం లేకపోతే మనిషి మనుగడ లేదు. అకాల వర్షాలు, గిట్టుబాటు ధర లేకపోవడం వంటి కారణాలతో యువత వ్యవసాయానికి దూరమవుతున్నారు. వారిని సాగువైపు మొగ్గు చూపేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శారద జయలక్ష్మీదేవి అన్నారు. గురువారం వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో నిర్వహించిన సెమినార్‌లో ఆమె మాట్లాడారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ స్థూల జాతీయ ఉత్పత్తిలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 75 శాతం కౌలు రైతులు ఉన్నారని, గత వైకాపా ప్రభుత్వం గుర్తింపు కార్డుల జారీకి భూ యజమాని సంతకం ఉండాలన్న నిబంధన పెట్టడంతో వారంతా ఇబ్బందులు పడ్డారన్నారు. ఏపీలో 2 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే అందరూ కౌలురైతులేనన్నారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, ప్రభాకర్‌రెడ్డి, విశ్రాంత ఆచార్యులు వేణుగోపాలరావు, వీరరాఘవయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, పాశం రామారావు, హరిబాబు, రాధాకృష్ణ, భారతి, సూర్యనారాయణ, వంగపండు దుశ్యంత్ పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం: వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలోని ఓపెన్ థియేటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ఎగ్జిబిషన్‌ను ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి విజూకృష్ణన్‌తో కలసి వైస్ ఛాన్సలర్ శారదాలక్ష్మీదేవి ప్రారంభించారు. వివిధ ప్రాంతాల రైతులు, యువకులు, విద్యార్థులు 40 దుకాణాలను ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 1 వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని నాయకులు తెలిపారు.

యువతుల నృత్య ప్రదర్శన

EENADU eClassifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

BUSINESS OFFER
MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంఛైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ ఫుల్‌సపోర్టు. 20yrs, W.W.I- H.Y.D 9908743603.

HEALTH & CARE
మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. గుంటూరు. మాధవి గ్రాండ్ లాడ్జి ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1,15 తేదీల్లో లాడ్జిలో మందులు

REAL ESTATE
PLOT FOR SALE

GENERAL
మార్కాపురం, కూడిచేడు, వినుకొండ సమీపంలో 100 గజాలు (2 సెంట్లు) ఇంటి స్థలం కేవలం Rs. 99,999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

JOBS
Kesava Techno hub hearing Marketing Executive Qul: Degree, 1 to 2 Years Sales & Marketing Exp, Sal: 13k - 18k, GNT. 8712126699.
Wanted Lady Teachers to Teach English and Telugu for Primary Classes. Interview between 10AM to 2PM. Sri Satya Sai Ideal School, Chowtra, Guntur-3. ✆ 0863-2222114.
ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గుంటూరు నందు పనిచేయుటకు పదవతరగతి విద్యార్హతతో వివాహిత స్త్రీలకి ఆఫీసు అసిస్టెంట్ జాబు చేయుటకు పోస్టులు కలవు. ✆ 90309 93895, 86396 89939.
గుంటూరులో గల కాలేజి నందు పనిచేయుటకు 25 సంవత్సరాల పైబడిన ఇంటర్, డిగ్రీ చదివిన రెసిడెన్షియల్ లేడి వార్డెన్ కావలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 81224 61164.
SVR ఎలక్ట్రికల్స్ ప్రై.లి. గుంటూరు & జడ్చర్ల బ్రాంచిలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, డిప్లమో ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, ఐటీఐ హెల్పర్స్, వెల్డర్స్, ఫిట్టర్స్ కావలెను. 91333 55781 (10 AM-5 PM) svrelectricalsgnt@gmail.com.
బిజినెస్ మేనేజర్స్ / బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, ఫ్రెషర్స్, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న 30 సం॥లలోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.
గుంటూరులోగల నర్సింగ్ కాలేజి నందు పనిచేయుటకు ఆటో, కారు నడుపుటకు డ్రైవర్ కావలెను. ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును. వివరములకొరకు సంప్రదించగలరు. ఫోన్‌నెంబర్ 8122461164.
పల్నాడుజిల్లా చిలకలూరిపేటమం. యడవల్లి గ్రామంలో చైతన్యసాయి పేపర్‌మిల్‌లో పనిచేయుటకు లోడింగ్ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డులు కావలెను. సిసిటివి పర్యవేక్షకులు కావలెను. ✆ 9010525588.
111గజాలు 1లక్షకే మార్కెటింగ్ లీడర్స్ M/F కావలెను. నెలకు 30-50K సంపాదించుకునే అవకాశం. LIC ఏజెంట్స్ రిటైర్డ్ టీచర్స్, గృహిణులు & ఫ్రెషర్స్. సంప్ర॥ ✆ 88868 99212.
గుంటూరు జిల్లా అంతటా పనిచేయుటకు ఫీల్డ్‌ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA/ NON DRA సంప్ర. ✆ 91103 35935, 96408 83999.
ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం నందు ITI, పాలిటెక్నిక్ చదివిన అభ్యర్థులు టెక్నీషియన్లుగా కావలెను. మరియు టెక్నీషియన్ కోర్సు నేర్పబడును. ✆ 82475 65336.
గుంటూరులోని ప్రముఖ లిఫ్ట్ కంపెనీ నందు పనిచేయుటకు M(21); (Sales Executive) ఎంప్లాయిన్ కావలెను. 99083 10002.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మిర్చి యార్డు సమాచారం
(నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	93,040
అమ్మకాలు:	90,143
నిల్వలు:	20,457

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	13,500-23,000
నంబర్ 5	13,500-22,000
341	14,000-25,000
సూపర్ 10	13,600-22,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-20,000
బాడిగ	14,000-23,000
దేవనూరు డీలక్స్	14,500-25,500
ఆర్మూర్	12,000-17,000

ఏసీ కామన్ వెరైటీ

334	13,500-21,000
నెంబర్5	13,500-21,500
341	13,000-22,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-19,500
బాడిగ	13,500-22,000
దేవనూరు డీలక్స్	14,000-22,000
తాలు	7,000-10,800

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

సాయుధ దళాల త్యాగాలు ఎనలేనివి

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: దేశం కోసం సాయుధ దళాలు చేస్తున్న సేవలు, త్యాగాలు ఎనలేనివని జిల్లా సైనిక బోర్డు ఛైర్మన్, కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. గుంటూరు ఎన్జీవో కల్యాణ మండపంలో గురువారం 10వ సాయుధ దళాల వెటరన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. మాజీ సైనికులు.. వారి కుటుంబ సభ్యులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సాయుధ దళాల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. సాయుధ దళాలు దేశ సరిహద్దుల్లో కఠిన పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తూ.. రక్షణ కల్పిస్తున్నందు వల్లే అందరం ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. భారత సాయుధ దళాల మొదటి భారత కమాండర్-ఇన్-చీఫ్, ఫీల్డ్ మార్షల్ కోదండర మాదప్ప కరియప్ప సేవలను గౌరవించడానికి సాయుధ దళాలు వెటరన్స్ డేను దేశమంతటా ఏటా జనవరి 14న నిర్వహించుకుంటారని తెలిపారు. దేశం కోసం వారు సాయుధ దళాలు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని, వారికి, కుటుంబాలకు అన్ని సంక్షేమ కార్యక్రమాల అమలుకు యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. సాయుధ దళాల కుటుంబాలకు పింఛన్లు, ఉపాధి, విద్య, భూ సమస్యలకు ప్రాధాన్యమిచ్చి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర సైనిక సంక్షేమ మాజీ డైరెక్టర్ బ్రిగేడియర్ వి.వెంకటరెడ్డి మాట్లాడుతూ సైనిక సంక్షేమానికి సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ రైజింగ్‌లో రాష్ట్రంలోనే గుంటూరు జిల్లా అధికంగా నిధులు సేకరించినందుకు కలెక్టర్ తమీమ్ అన్సారియాకు, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. యుద్ధ క్షతగాత్రులు కోటిరెడ్డి, బి.ఎస్.శ్రీనివాసరావు, వీరమాతలు కొల్లి జానకి, విజయలక్ష్మి, యుద్ధ వితంతువులు డి.అన్నపూర్ణ, బి.వెంకటలక్ష్మి, చిట్టిమడుగుల నవీన, షహనాజ్ కానుమ్‌లను కలెక్టర్ సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి ఆర్.గుణశీల, సైనిక సంక్షేమ డైరెక్టర్ సత్యప్రసాద్, కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ నీరజ్‌కుమార్, రాష్ట్ర సైనిక సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు తాంద్ర సాంబశివరావు, జిల్లా సైనిక సంక్షేమ మాజీ అధికారి ఎం.హనుమంతరావు, మాజీ సైనికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భూ కుంభకోణాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లిన బాధితులు

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండలో ఇటీవల రూ.20 కోట్ల విలువైన భూమిని యజమాని బతికి ఉండగానే నకిలీ ధ్రువీకరణ పత్రాలతో రాజమహేంద్రవరానికి చెందిన వరలక్ష్మి పేరుపై మార్చేశారు. ఈ ఘటన జరిగిన సమయంలో అమెరికాలో కుమారుడి వద్ద ఉంటున్న అసలు యజమాని హనుమంత సుబ్రహ్మణ్యం స్వగ్రామానికి చేరుకున్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని గురువారం కుమారుడితో కలిసి తాడికొండ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు వివరించారు. కొంతమంది వైకాపా నాయకుల సహాయంతో తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం. దీనిపై తాడికొండ సీఐ వాసుతో మాట్లాడగా.. బాధితుల నుంచి ఫిర్యాదు అందితే ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేస్తామని చెప్పారు.

ఏడుగురు బాలలకు రూ.5000 రాజధాని పింఛన్ మంజూరు

తుళ్లూరు: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బాలలకు పింఛన్లు మంజూరు చేసే అవకాశం లేకపోవడంతో తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయిన ఏడు కుటుంబాలకు రాజధానిలో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పింఛన్లు నిలిచిపోయాయి. దీంతో ఆయా బాలల జీవనం భారంగా మారింది. ఆ కుటుంబాల్లోని వృద్ధులకు కూడా వారిని పోషించే శక్తి లేదు. దీంతో మానవతా దృక్పథంతో ఆలోచించిన సీఆర్డీఏ అధికారులు... సమస్యను ఈ నెల 28న నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో నివేదించారు. దీంతో ఆయా కుటుంబాల్లోని ఏడుగురు చిన్నారులకు (కుటుంబానికి ఒక్కరు చొప్పున) రూ.5 వేలు పింఛన్ మంజూరు చేసే అధికారాన్ని సీఆర్డీఏ కమిషనర్‌కు కల్పిస్తూ క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో పింఛన్ మంజూరు చేసినట్లు అధికారులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, రిటైల్ ధర - 170, చికెన్ విత్‌స్కిన్ - 247, చికెన్ స్కిన్‌లెస్ - 281.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 158, 167, 178 చికెన్ విత్ స్కిన్ - 306 చికెన్ స్కిన్‌లెస్ - 316.

అనుకూలమైన విత్తన రకాలు అభివృద్ధి చేయాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన విత్తన రకాల అభివృద్ధిపై శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయాలని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అన్నారు. ఆంగ్రూ 55వ పరిశోధన, విస్తరణ మండలి రెండు రోజుల సమావేశాలను గురువారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం ఆడిటోరియంలో శారద జయలక్ష్మీదేవి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వర్సిటీ వీసీ మాట్లాడుతూ విత్తనాలు అభివృద్ధి చేయడంతో పాటు సోయాబీన్, చిరు ధాన్యాలపై క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. ఆంగ్రూ పరిశోధన సంచాలకుడు పి.వి.సత్యనారాయణ 2024-25లో చేసిన ముఖ్య పరిశోధనల నివేదికను, ముఖ్యాంశాలను విస్తరణ సంచాలకుడు జి.శివనారాయణ వివరించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

తెనాలి

• తెనాలి • పొన్నూరు

రేపు డయల్ యువర్ ఎంహెచ్‌వో

ఎంహెచ్‌వో ఏసుబాబు

తెనాలి(కొత్తపేట): దోమలు ప్రబలి డెంగీ, మలేరియా వ్యాధులు సోకి అనారోగ్యంతో ఉన్నారా, యూపీహెచ్‌సీల్లో వైద్య సేవలు, లోపాలు, సమయపాలన పాటించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారా? అయితే ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించే ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొనండి. రోగులకు మెరుగైన సేవలు అందించడానికి సూచనలు తెలియజేసేందుకు పురపాలక సంఘం ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వా ఏసుబాబు అంగీకరించారు. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మీ పరిధిలోని వార్డుల్లో, యూపీహెచ్‌సీల్లో సమస్యల గురించి ఫోన్ చేసి తెలియజేయడమే.

98499 07270 | తేదీ శనివారం (31-01-2026) | సమయం ఉదయం 10 నుంచి 11 గంటలు

పీజీ పరీక్షలు వాయిదా

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సైన్స్, ఆర్ట్స్ కళాశాలలో ఫిబ్రవరి 10 నుంచి జరగాల్సిన పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు సీఈ ఆలపాటి శివప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. వాయిదా వేసిన పరీక్షలను అదే నెల 18 నుంచి నిర్వహిస్తామన్నారు. సిలబస్ పూర్తి కాకపోవడంతో పరీక్షలు వాయిదా వేయాలని అధ్యాపకుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం:3900
అత్యల్పం:3000
సగటు: 3500

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి చినరావూరు పార్కు బస్టాప్ ప్రాంతంలో రోడ్డు వెంబడి ఆక్రమణలు పెరిగిపోయాయి. **- స్థానికులు, బోస్‌రోడ్డు**
✔ ఆక్రమణలు తొలగింపజేస్తాం.

? చెంచుపేట కోగంటి తాతయ్య వీధిలో ఇళ్ల మధ్య నిర్వహణ లేని ఖాళీ స్థలంలో పిచ్చి పొదలు పెరిగి ఇళ్లలోకి పాములు, పురుగులు వస్తున్నాయి. **- స్థానికులు, ఉడా కాలనీ** ✔ సత్వరం సంబంధిత యజమానితో మాట్లాడి ఖాళీ స్థలాన్ని బాగు చేయించేలా చూస్తాం. **- మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు**
– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

? పొన్నూరు 4వ వార్డులో రహదారిపై ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. **- షేక్ బాజీ, 4వ వార్డు** ✔ మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. **- షేక్ హసీనా, సహాయ ఇంజినీరు** ? పొన్నూరు పట్టణ పరిధి విద్యానగర్‌లోని మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకున్నాయి. **- పి.లక్ష్మి, విద్యానగర్**
✔ వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం.**- పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి**

★ పట్టణ పరిధిలోని వడ్డిముక్కల రోడ్డులో మూడు రోజులుగా పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ★ క్యాబిన్‌పేటలో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు. – న్యూస్‌టుడే, పొన్నూరు

మరింత మెరుగ్గా.. ఆర్టీసీ సరకు రవాణా సేవలు

త్వరలో అమల్లోకి ఆధునిక స్టాక్ మాడ్యూల్స్ విధానం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ సరకు రవాణా విభాగం మరింత మెరుగైన సేవలను వినియోగదారులకు అందించేలా ఆధునిక సాంకేతిక సంపత్తిని సమకూర్చుకుంది. ఇప్పటి వరకు జిల్లా కేంద్రాలకే పరిమితమైన 'స్టాక్ మాడ్యూల్స్' విధానం తెనాలి డిపోకు సమకూరనుంది. ఈ విధానంలో బిల్లు, ఎల్ఆర్ ఒకే నంబరుతో సాంకేతికంగా అనుసంధానం అవుతాయి. దీని వల్ల బిల్లులు క్రమసంఖ్య ప్రకారం వెలుపలికి వస్తాయని, ఇతరత్రా వినియోగించే అవకాశం ఉండదని ఆర్టీసీ కమర్షియల్ విభాగ ఏటీఎం (గుంటూరు, పల్నాడు జిల్లాలు) ఆర్.వి.కోటేశ్వరరావు తెలిపారు.

కొరియర్ సేవల వివరాలు పరిశీలిస్తున్న డీఎం రాజశేఖర్, ఏటీఎం (కమర్షియల్) కోటేశ్వరరావు

మెరుగైన ఫలితాలతో ముందడుగు..

నూతన విధాన అనుసంధాన ప్రక్రియను పరిశీలనకు గురువారం ఆయన డిపోలోని కార్గో సేవల కేంద్రానికి వచ్చారు. సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అతి త్వరలో 'స్టాక్ మాడ్యూల్స్' విధానం అందుబాటులోకి రానుందని వివరించారు. కాగా తెనాలి డిపోలో కార్గో సేవలను ప్రస్తుతం రోజూ 3 వేల మంది (వస్తువు రాక, పోకలు కలిపి) వినియోగించుకుంటున్నారు. డిసెంబరు 20వ తేది నుంచి జనవరి 19 వరకు జరిగిన కార్గో సేవల ప్రచార మాసోత్సవంలో సాధించాల్సిన లక్ష్యాలను అధిగమించి 106 శాతంతో డిపో మెరుగైన ఫలితాలను సాధించింది.

గణనీయమైన ప్రగతి..

2024 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు డిపోకు కార్గో సేవల ద్వారా రూ.80.53 లక్షల ఆదాయం సమకూరగా, 2025 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు రూ.85.29 లక్షలు ఆదాయంతో గణనీయమైన ప్రగతి సాధించింది. కార్గో కేంద్రం నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో 50 కిలోల బరువు వరకు ఉన్న వస్తువులను నేరుగా సంబంధితులకు డోర్ డెలివరీ చేసే విధానం అందుబాటులో ఉందని, రోజూ తెల్లవారుజామున 5 గంటల నుంచి రాత్రి 10 వరకు కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉంటుందని డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో పాటు తెలంగాణలోని హైదరాబాద్, ఇతర ప్రధాన నగరాలు, పట్టణాలకు సరకు రవాణా అవకాశం ఉందని తెలిపారు. భారీ వస్తువుల చేరవేతకు అవసరమైతే ప్రత్యేక వాహనాలను కూడా సమకూరుస్తామని చెప్పారు. వినియోగదారులు పెరిగిన క్రమంలో ఆవరణలో ప్రత్యేకంగా ఒక గదిని నిర్మించామని.. అవసరమైన మేరకు మరిన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు.

'చిత్తశుద్ధిగా పనిచేయకపోతే నిర్వహణ బాధ్యత నేనే తీసుకుంటా'

అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

ఉప్పలపాడు(పెదకాకాని), న్యూస్‌టుడే: ఉప్పలపాడు విదేశీ పక్షుల సంరక్షణ కేంద్రంలో పర్యాటకుల సంఖ్య పెరిగేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా అటవీశాఖ అధికారి హిమ శైలజతో కలిసి ఆయన కేంద్రాన్ని సందర్శించారు. తమ సూచనలు పరిగణలోకి తీసుకోకుండా అటవీశాఖ అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని పక్షుల కేంద్రం ఛైర్మన్ హరిబాబు, వైస్ ఛైర్మన్ సాంబశివరావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో పక్షుల కేంద్రం చెరువు నిండి పక్కనే ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలోకి చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే అధికారులను నిలదీయగా.. వారు సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో అభివృద్ధి పనులకు సంబంధించి డీపీఆర్‌ను అడగ్గా వారు పొంతనలేని సమాధానం చెప్పగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పక్షుల కేంద్రం కమిటీ సభ్యులు, పంచాయతీ పాలకవర్గం సూచనలు తీసుకుని అభివృద్ధి చేయాలని చెప్పారు. అటవీశాఖ అధికారులు చిత్తశుద్ధిగా పనిచేయకపోతే కేంద్రం నిర్వహణ బాధ్యత తానే తీసుకుంటానని స్పష్టం చేశారు. సర్పంచి శ్రీనివాసరావు, ఎంపీటీసీ మోపర్తి శ్రీను, గుంటూరు ఛానల్ డీసీ ఛైర్మన్ బూషిబాబు, తెదేపా మండల అధ్యక్షుడు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నరేగా రద్దుతో అభద్రతా భావంలో గ్రామీణ పేదలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: నరేగా చట్టాన్ని ఏకపక్షంగా రద్దు చేయడంతో గ్రామీణ పేదలు అభద్రతా భావంలో కొట్టుమిట్టాడుతున్నారని కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం ఆందోళన వ్యక్తం చేశారు. తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నరేగాను తిరిగి తేవాలని కోరుతూ వామపక్ష నాయకులతో కలిసి గురువారం మార్కెట్ సెంటర్లో నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొని మాట్లాడారు. భాజపా కార్పొరేట్ల కోసమే పేద ప్రజానీకానికి బాసటగా నిలిచిన నరేగా చట్టానికి తూట్లు పొడిచిందని విమర్శించారు. నరేగా రద్దుకు అనుకూలంగా పార్లమెంటులో రాష్ట్ర ఎంపీలు మద్దతు తెలిపి చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని మండిపడ్డారు. భాజపా అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు కొమ్ము కాస్తున్న పార్టీలు గ్రామీణ పేదల ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. నరేగాను తిరిగి తేవాలని కోరుతూ వచ్చే నెల 2 నుంచి చేపట్టనున్న పాదయాత్రలో పార్టీలకు అతీతంగా ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు యన్నం సుధీర్, కార్యదర్శి శివరామకృష్ణ, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చందు సాంబశివుడు, సీపీఎం నాయకులు కె.బాబూప్రసాద్, కాంగ్రెస్ నాయకులు నాగసూర్య శశిధరరావు, శ్రీనివాస్‌లతో కలిసి నరేగాను తిరిగి తేవాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు.

కరపత్రాలను చూపుతున్న కేంద్ర మాజీ మంత్రి శీలం, సాంబశివరావు, బాబూప్రసాద్, శశిధరరావు, శ్రీనివాస్

దోపిడీలో ఘనుడు జగన్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడినట్లు సిట్ స్పష్టం చేసిందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఆయన గురువారం వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన శుద్ధి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భక్తుల మనోభావాలను కించపరిచే విధంగా వ్యవహరించటం జగన్‌కే చెల్లిందన్నారు. ఇందుకుగాను ఎన్నికల్లో మూల్యం చెల్లించుకున్నారన్నారు. దీనంతటికీ కారణం జగన్ అంతులేని ధన దాహమే కారణమని పేర్కొన్నారు. పంచభూతాలను దోచుకున్న మాజీ సీఎం జగన్ దోపిడీలో ఘనుడయ్యారని ఎద్దేవా చేశారు. తొలుత ఆయన పార్టీ నాయకులతో కలిసి వైకుంఠపురం ప్రధాన ఆలయ మెట్లను పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీర్వచనం తీసుకున్నారు.

పసుపు నీటితో ఆలయ మెట్లను శుద్ధి చేస్తున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

షాదీఖానా నిర్మాణ పనులకు రూ.2.85 కోట్లు మంజూరు

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు పట్టణ పరిధి 26వ వార్డులోని షాదీఖానా నిర్మాణ పనులకు కూటమి ప్రభుత్వం రూ.2.85 కోట్లు మంజూరు చేసినట్లు ప్రభుత్వ కార్యదర్శి చిట్టూరి శ్రీధర్ గురువారం వెల్లడించారు. గతంలో తెదేపా అధికారంలో ఉన్నప్పుడు షాదీ ఖానా నిర్మాణానికి సుమారు రూ.1.25 కోట్ల నిధులు మంజూరు చేయడంతో సగం పనులు పూర్తవ్వగా.. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పనులు నిర్వహించలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు అందజేయడంతో ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యూజీ 3వ సెమిస్టర్ ఫలితాల విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో గతేడాది నవంబరులో నిర్వహించిన మూడో సెమిస్టర్ సప్లిమెంటరీ, రెగ్యులర్ పరీక్షల ఫలితాలను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ గురువారం విడుదల చేశారు. మొత్తం 9515 మంది పరీక్ష రాయగా 5830 మంది ఉత్తీర్ణులయ్యారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకన కోసం ఫిబ్రవరి 13లోపు ఒక్కో పేపర్‌కు రూ.1640 చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచామని ఏసీఈ వెంకటేశ్వరరావు చెప్పారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, సీడీఈ సంచాలకులు ఆచార్య వెంకటేశ్వర్లు, యూజీ పరీక్షల సమన్వయకర్త ఆచార్య ఎన్‌వీ కృష్ణారావు, సీఈ ఆలపాటి శివప్రసాద్, నోడల్ అధికారి రెడ్డి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఫలితాలను విడుదల చేస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

వీవీఐటీయూలో 'యుఫోరియా' బృందం సందడి

పెదకాకాని, న్యూస్‌టుడే: వీవీఐటీయూలో గురువారం 'యుఫోరియా' చిత్ర బృందం సందడి చేసింది. భూమిక చావ్లా, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ రూపొందించిన చిత్రం ఫిబ్రవరి 6న విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా వారు వీవీఐటీయూని సందర్శించారు. గుణశేఖర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కల్చర్, టీనేజ్ సమస్యల నేపథ్యంలో ఈ చిత్రాన్ని నిర్మించినట్లు చెప్పారు. రిజిస్ట్రార్ వై. మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుణశేఖర్

పట్టణాభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు పురపాలక సంఘంలో వివిధ అభివృద్ధి పనులు నిర్వహించేందుకు సీఆర్డీఏ రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బాజీ పేర్కొన్నారు. గురువారం పట్టణ తెదేపా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో రహదారి నిర్మాణ పనులకు రూ.9.10 కోట్లు, మొక్కల పెంపకం తదితర పనులకు రూ.90 లక్షల నిధులు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఆర్డీఏ నుంచి గతంలో రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయడంతో వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. పురపాలక సంఘ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌కు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు. కూటమి నేతలు ఆకుల సాంబశివరావు, ఆలపర్తి చంద్రమోహన్, గోవాడ వెంకటకృష్ణారావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా నేతలు

విద్య.. క్రమశిక్షణ సిబార్ సొంతం

సిల్వర్ జూబ్లీ వేడుకల సావనీర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ అశోక్ ధోబ్లె, కృష్ణప్రసాద్, కృష్ణమోహన్, అప్పారావు, రేవతి, శ్రీనివాసరావు, సునీల్, మురళీధర్, రమణారెడ్డి

పెదకాకాని, న్యూస్‌టుడే: విద్యలో క్రమశిక్షణ.. సేవలో ఆదర్శం సిబార్ దంత వైద్య కళాశాల సొంతమని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ అశోక్ ధోబ్లె తెలిపారు. తక్కెళ్లపాడులో బుధవారం రాత్రి నిర్వహించిన సిబార్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత డీన్ డాక్టర్ లింగమనేని కృష్ణప్రసాద్, డైరెక్టర్లు టి.కృష్ణమోహన్, ఎం.అప్పారావు, రేవతి, శ్రీనివాసరావు, సునీల్, మురళీధర్ సమక్షంలో ఆయన జ్యోతి వెలిగించి వేడుకల సావనీర్(చిహ్నం)ని ఆవిష్కరించారు. విద్య, సేవ, ఇతర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బందిని సత్కరించి మెడల్స్ అందించారు. అశోక్ ధోబ్లె మాట్లాడుతూ. 'రాబోయే సాంకేతికతను గ్రహించి అధునాతన ల్యాబ్‌తో విద్యను అందించటం సిబార్ డీన్ ఆలోచనకు నిదర్శనం. విద్యార్థులను ఉత్తమ దంత వైద్యులుగా తీర్చిదిద్దేందుకు ఇక్కడి విద్య దోహదపడుతుంది' అని పేర్కొన్నారు. డీన్ డాక్టర్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. సిబార్‌కి తక్కెళ్లపాడు గ్రామస్థులు అందించిన సహకారం మరువలేనని చెప్పారు. 25 ఏళ్ల ప్రయాణంలో ఉచిత దంత వైద్య పరీక్షలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించినట్లు ఆయన చెప్పారు. సమాజంలో వైద్యులకు ఉన్న గౌరవాన్ని అందిపుచ్చుకుని సేవ చేయాలని డాక్టర్ ముక్కామల అప్పారావు పేర్కొన్నారు. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

'ఉన్నత స్థానాలకు చేరేందుకు గ్రంథాలయాలు సోపానాలు'

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ఎక్కువ మంది పాఠకులు వచ్చేలా గ్రంథాలయాలను తీర్చిదిద్దాలని రాష్ట్ర పౌర గ్రంథాలయ సంచాలకులు ఆకేపాటి కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఆయన గురువారం కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠకుల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో ఉండాలన్నారు. వీరు ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి గ్రంథాలయాలే సోపానాలని వివరించారు.

వివరాలు తెలుసుకుంటున్న కృష్ణమోహన్

కుటుంబంలో వెలుగు నింపిన ఎమ్మెల్యే

చేబ్రోలు, న్యూస్‌టుడే: రద్దయిన కారుణ్య నియామకాన్ని పునరుద్ధరణ చేసి ఓ కుటుంబంలో వెలుగులు నింపారు ఎమ్మెల్యే నరేంద్రకుమార్. వివరాల్లోకి వెళితే చేబ్రోలు మండలం శలపాడుకు చెందిన ఉయ్యూరు చిన కేశవులు కానిస్టేబుల్. ఈయన తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ 2021లో మృతి చెందారు. అతని కుమారుడైన నిఖిల్‌కు 2022లో అప్పటి జిల్లా కలెక్టర్ వ్యవసాయశాఖలో నియామక ఉత్తర్వులు ఇచ్చారు. భర్త ఆకస్మిక మరణాన్ని తట్టుకోలేని భార్య అనారోగ్యం గురైంది. దీంతో తల్లిని దగ్గరుండి చూసుకునే క్రమంలో సకాలంలో విధుల్లోకి చేరలేకపోవడంతో నిఖిల్ నియామక పత్రాన్ని రద్దు చేశారు. 2024 ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యేకు సమస్యను తెలియజేడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి నిఖిల్‌కు మరలా ఉద్యోగం వచ్చేలా ఉత్తర్వులు తీసుకొచ్చారు. ఈ మేరకు గురువారం నియామక పత్రాన్ని అందుకున్న నిఖిల్ నరేంద్ర కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మూఢనమ్మకాలు వీడండి

చేబ్రోలు, న్యూస్‌టుడే: విద్యార్థులు మూఢనమ్మకాలు వీడి శాస్త్రీయ ఆలోచనలు చేయాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కన్వీనర్ బాల బయన్న అన్నారు. నారాకోడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రగతి కోసమే సైన్స్ ఉందని, అపోహలు విడనాడి వాస్తవ విషయాలను తెలుసుకోవాలన్నారు. జిల్లా కార్యదర్శి జానుబాబు, ప్రధానోపాధ్యాయుడు ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న బాల బయన్న

అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ

దూర ప్రయాణాలు చేసే సరకు రవాణా వాహనాల డ్రైవర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తగినంత నిద్ర, విశ్రాంతి తీసుకోవాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాఘవరావు సూచించారు. తెనాలి మార్కెట్ యార్డులో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన డ్రైవర్లు, యజమానులతో మాట్లాడారు. ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్న తీరు, కారణాలను ఉదాహరణలతో వివరించారు. ఆర్టీసీ సీఐ ప్రసాద్, సంఘ ప్రతినిధి బుజ్జి తదితరులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

అమర్‌బాబు కుటుంబాన్ని ఆదుకుంటాం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తెనాలి పట్టణ పినపాడుకు చెందిన అమర్‌బాబు కుటుంబాన్ని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గురువారం పరామర్శించారు. అంత బాధలోనూ కుటుంబ సభ్యులు అవయవదానానికి అంగీకరించిన తీరు సమాజానికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని.. ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

కేంగార్ గజానన్, S/o. సుఖదేవ్ ప్లాట్ నెం. 201, తిరుమల రెసిడెన్సి, మంగళగిరి, గుంటూరు జిల్లా. వీరికి సంబంధించిన తెనాలి SRO లో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ సేల్ డాక్యుమెంట్ నెం. 312/1999, తెనాలిలోని SRO దగ్గరకు జిరాక్స్ కొరకు వెళ్ళుచుండగా మార్గమధ్యములో పోయినది. దొరికినచో ఈ క్రింది నెంబరుకు తెలుపగలరు.

సెల్: 83742 16534

చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరి

ఆధునిక ఉద్యోగాలకు చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులూ ఈ పోటీలో ముందంజ వేయాలని చైతన్య సారథి వ్యవస్థాపక ఛైర్మన్ బి.పూర్ణ పేర్కొన్నారు. తెనాలి మండలం కొలకలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న కంప్యూటర్ శిక్షణను ఆయన గురువారం పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. విపిన్ సింఘాల్, బాలమోహన్, యం.సి.మూర్తి, జీవన తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు మాచర్ల నాగేశ్వరరావు పర్యవేక్షించారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

టీఎన్ఎస్ఎఫ్, టీఎన్‌టీయూసీ డైరీ ఆవిష్కరణ

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగునాడు విద్యార్థి సంఘం, టీఎన్‌టీయూసీ సంయుక్తంగా రూపొందించిన డైరీని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆవిష్కరించి మాట్లాడారు. టీఎన్ఎస్ఎఫ్, టీఎన్‌టీయూసీ నాయకులు విద్యార్థులు, ఉద్యోగులు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆచార్య వెంకట్రావు, టీఎన్‌టీయూసీ నాయకులు విష్ణుప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు హేమంత్, వికాస అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జవ్వాజీ శ్రీనివాసరావు, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

మురుగు వాగు ఆక్రమణల పరిశీలన

తక్కెళ్లపాడు(పెదకాకాని): తక్కెళ్లపాడు శివారులో కొందరు మురుగు వాగు ఆక్రమించారని గ్రామస్థుల ఫిర్యాదు మేరకు గురువారం డ్రెయిన్ ఏఈ వెంపరాల బాలకృష్ణ పరిశీలించారు. సగానికిపైగా వాగు ఆక్రమించి రోడ్డు వేయడంతో ఎస్టీ కాలనీ, ముస్లిం శ్మశానవాటిక వర్షాకాలంలో ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ఏఈ మాట్లాడుతూ. . క్షేత్రస్థాయిలో పరిశీలించగా వాగు ఆక్రమణకు గురైనట్లు తేలిందన్నారు. పెదకాకాని తహసీల్దార్, మండల సర్వేయర్లకు వాగు సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని లేఖ రాస్తానని, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి వారి ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

టీబీపై అవగాహన

తెనాలి టౌన్: రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆయాసం, అలసట, బరువు తగ్గడం, శరీర భాగాల్లో వాపు వంటి లక్షణాలు కనిపిస్తే టీబీ పరీక్ష చేయించుకోవాలని, ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన విభాగ సమన్వయకర్త రాజశేఖర్ తెలిపారు. తెనాలి జేయంజే మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో చావావారిపాలెంలో గురువారం నిర్వహించిన ఆరోగ్య సదస్సులో ఆయన విద్యార్థినులకు, గ్రామస్థులకు టీబీపై అవగాహన కల్పించారు. దాసరి విజయలక్ష్మి, పి.రవికుమార్, కౌశిక్, దిలీప్, బసవకుమారి, శిరీష, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మాంసం అమ్మకాలు నిషేధం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలోని కబేళా వద్ద బహిరంగ మాంసం అమ్మకాలు నిషేధమని ఎంహెచ్‌వో డాక్టర్ మొవ్వా ఏసుబాబు తెలిపారు. ఆయన గురువారం పట్టణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై ప్రజారోగ్య చట్టం ప్రకారం చర్యలు ఉంటాయన్నారు.

ఆచార్య సుబ్బారావు మృతికి సంతాపం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అభ్యుదయ రచయిత, సాహితీ వేత్త శాంతి, స్నేహ సంఘాల నాయకులు ఆచార్య చందు సుబ్బారావు మృతి తీరనిలోటని అరసం, రాష్ట్ర ప్రజానాట్యమండలి, ఇస్కఫ్, అభ్యుదయ రచయితల సంఘం, పట్టణ ఫిలిం సొసైటీ, బొల్లిమంత శివరామకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. అరసం రాష్ట్ర నాయకులుగా సేవలందించారని.. తెనాలి, విశాఖపట్టణం, చదలవాడలో నాటక ప్రదర్శనలు ఇచ్చినట్లు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

నకిలీ పోలీస్ అరెస్టు

చేబ్రోలు, న్యూస్‌టుడే: పోలీసునని విద్యార్థులను బెదిరించి మోసం చేసిన వ్యక్తిని చేబ్రోలు పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఎస్సై వీర నారాయణ మాట్లాడుతూ.. పెదనందిపాడుకు చెందిన షేక్ రసూల్ బాషా గుంటూరులో ఉంటున్నాడు. ఈ నెల 24న చేబ్రోలులోని ఓ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇరువురు విద్యార్థులను బెదిరించి వారి వద్ద 2 సవర్ల బంగారు గొలుసు తీసుకుని పరారయ్యాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన చేబ్రోలు పోలీసులు గురువారం నిందితుడిని అరెస్టు చేశారు. గతంలోనూ ఓ బాలికను వివాహం చేసుకుంటానని మోసం చేయడంతో పోక్సో కేసులో నిందితుడిగా ఉండి మూడు నెలల కిందట బెయిల్‌పై బయటకు వచ్చాడని ఎస్సై వీర నారాయణ వెల్లడించారు.

నగల మాయంపై ఫిర్యాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఐతానగర్‌లోని ఓ ఇంట్లో బీరువాలోని బంగారు నగల మాయంపై పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసుల సమాచారం మేరకు.. ప్రయివేటు ఉద్యోగులైన దంపతులు ఊరెళ్లి నాలుగు రోజుల కిందట తిరిగి ఇంటికి వచ్చారు. ఇంటికి వేసి ఉన్న తాళం, బీరువా తాళం అలాగే ఉన్నా, బీరువాలోని రెండు బంగారు గాజులు, ఒక జత చెవి దిద్దులు మాయం అవడాన్ని అదే రోజు గుర్తించారు. బీరువాకు తాళం వేసి దానిని చెంతనే ఉన్న సంచిలో వేయడం, ఇంటికి తాళం వేసి పక్కనే తాళం చెవి ఉంచడం దంపతులకు అలవాటు. ఈ క్రమంలో గుర్తు తెలియని దుండగులు తొలుత ఇంటి తాళం తర్వాత బీరువా తాళం తీసి నగలు చోరీ చేసి తిరిగి అంతా యథావిధిగా ఉంచేయడంతో.. తెలిసిన వారి పనిగా అనుమానిస్తున్నారు.

సంవత్సరీకము

జననం : 16-04-1930
మరణం : 10-02-2025

కీ॥శే॥ మహాలక్ష్మీశ్వరి గారు

W/o (లేటు) కొత్త భుజంగరావు గారు, సంగంజాగర్లమూడి

మీరు మానుండి భౌతికంగా దూరం అయిన మీ జ్ఞాపకాలు మానుండి వీడలేదు...
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని మనసారా
భగవంతుని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో..

కుటుంబ సభ్యులు, ఆత్మీయులు మరియు బంధుమిత్రులు

సంవత్సరీకము: ది. 30-01-2026 శుక్రవారం సంగంజాగర్లమూడిలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

(c) eenadu

గురుకులాలు.. వసతిగృహాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

జ్యోతి వెలిగించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: విద్యార్థుల భద్రత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాలు.. వసతిగృహాల్లో రూ.14 కోట్లతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. డీఎస్సీ ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో నూతనంగా నియమితులైన టీజీటీ, పీఈటీలకు విద్యార్థుల పరిశుభ్రతపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ (ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్), సోషల్ యాక్టివిటీస్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ(ఎస్‌ఏఆర్‌డీఎస్), రికెట్ ఇండియా సంస్థ సంయుక్తాధ్వర్యంలో 'డెటాల్ బనేగా స్వచ్ఛ ఇండియా'లో భాగంగా విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి శ్రీబాల వీరాంజనేయస్వామి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపైనా ఉపాధ్యాయులు దృష్టి సారించాలి. అన్ని పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమాన్ని కచ్చితంగా నిర్వహించాలి. ఫ్రెండ్లీ టీచింగ్ విధానాన్ని పాటించి.. విద్యార్థులకు ఉపాధ్యాయులే తల్లిదండ్రుల ప్రేమను అందించాలి. త్వరలోనే కేర్ టేకర్ పోస్టులను భర్తీ చేస్తాం. గురుకులాలు.. వసతిగృహాల్లో నాణ్యమైన ఆహారం అందించేందుకు వంట మనుషులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలనే సీఎం ఆలోచనలకు అనుగుణంగా వారిని ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి' అని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ప్రసన్న వెంకటేశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'దోపిడీ కోసమే నిబంధనలు సడలించిన జగన్'

పట్టాభిపురం, న్యూస్‌టుడే: జగన్ హయాంలో అన్నీ కల్తీలమయం చేసి.. అయిదేళ్లపాటు అందిన కాడికి దోచుకున్నారని తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై వైకాపా తీరుకు నిరసనగా గుంటూరు ఎన్టీఆర్ స్టేడియం నుంచి బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయం వరకు గురువారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం శ్రీవారి ఆలయంలో సంప్రోక్షణ చేశారు. మాణిక్యరావు మాట్లాడుతూ జగన్‌కు ధైర్యం ఉంటే కల్తీ నెయ్యిపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. నాలుగు లక్షల లీటర్ల ఆవు పాలు కావాలనే నిబంధన ఎందుకు ఎత్తేశారని ప్రశ్నించారు. ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ మాట్లాడుతూ అసలు పాలే లేని డెయిరీల కోసం నిబంధనలు సడలించింది దోపిడీ కోసమేనన్నారు. తిరుమల లడ్డూకు వాడిన నకిలీ పదార్థాల్లో రసాయనాలు వెలుగు చూశాయన్నారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ కల్తీ జరిగింది వాస్తవమే కానీ, భారీ కల్తీ లేదన్నట్లుగా జగన్ వితండ వాదం చేస్తున్నారన్నారు. పాలే లేని డెయిరీలకు పెద్ద మొత్తంలో ఆర్డర్స్ ఇచ్చి హవాలా రూపంలో ముడుపులు అందుకున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పోతినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, కనపర్తి శ్రీనివాసరావు, వేములకొండ శ్రీనివాస్, కసుకుర్తి హనుమంతరావు, ముత్తినేని రాజేష్, రావిపాటి సాయికృష్ణ, కళ్లం రాజశేఖర రెడ్డి, నాయుడు ఓంకార్, పానకాల వెంకట మహాలక్ష్మి, లక్ష్మీశైలజ, నవమి, రాజకుమారి, కల్పన, మౌలిక తదితరులు పాల్గొన్నారు.

కల్తీ నెయ్యి వినియోగం అంశంపై వైకాపా తీరుకు తెదేపా నేతల నిరసన ప్రదర్శన

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు, తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

క్రికెటర్లను పరిచయం చేసుకుంటున్న కళాశాల కార్యదర్శి సుజిత్

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC

Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్

TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM

Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్‌తో మొదటి మ్యాచ్‌కు నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్‌రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్ జట్టు

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

LIC LIFE INSURANCE CORPORATION OF INDIA
Divisional Office "Jeevan Prakash" Kennedy Road, Machilipatnam-521001
Ph: 08672-223502, email: os.machilipatnam@licindia.com

Notice of Tender for Supply of Computer Related Consumables
Life Insurance Corporation of India invites tenders from reputed firms / dealers for supply of computer related consumables. Tender forms containing detailed terms and conditions may be downloaded from website www.licindia.in/tenders or may be obtained from our Divisional Office, Machilipatnam by remitting necessary tender fee. Completed tender application forms along with relevant documentary evidences are to be submitted in a sealed envelope addressed to "The Chairman, Stores Committee" at the above address.
Last date for submission: 10.02.2026 before 05.30 PM
Place: Machilipatnam, Date: 30.01.2026 Sr.Divisional Manager

జింకానా సహకారం వెలకట్టలేనిది

దాతను సత్కరిస్తున్న కృష్ణబాబు తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: జింకానా అందించిన సహకారంతో జీజీహెచ్‌లో పేదలకు కార్పొరేట్‌స్థాయి వైద్య సేవలు అందుతున్నాయని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జీటీ కృష్ణబాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల జింకానా ఆధ్వర్యంలో ఐటీసీ వెల్‌కం హోటల్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. జీజీహెచ్ కోసం జింకానా అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదన్నారు. మాకు ఏదో ఒకటి చేయండని ప్రభుత్వాన్ని అడిగేవారున్న ఈ రోజుల్లో మేం డబ్బులిస్తాం.. ఆసుపత్రి కోసం మీరు సహకారం అందించండని జింకానా సభ్యులు ముందుకొస్తున్నారన్నారు. జీజీహెచ్‌ని ఆదర్శంగా తీసుకుని కాకినాడ, విశాఖపట్నం వైద్య కళాశాలలను అభివృద్ధి చేసేందుకు పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారని చెప్పారు. గతంలో పొదిలి ప్రసాద్ బ్లాక్ నిర్మాణానికి రూ. కోట్ల నిధులు అందించారని, మాతాశిశు సంరక్షణ భవనానికి రూ. వంద కోట్ల నిధులు అందించటం గొప్ప విషయమని ప్రశంసించారు. ఈ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన దాతలను సత్కరించారు. జింకానా ప్రతినిధులు డాక్టర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ రమణ, డాక్టర్ రవికుమార్, డాక్టర్ రామరాజు, డాక్టర్ వెంకటప్రసాద్ పొదిల, డాక్టర్ బాబురెడ్డి, డాక్టర్ నగేష్, తితిదే బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు, చుక్కపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలోకి యువత రావాలి

మాట్లాడుతున్న వైస్ ఛాన్సలర్ శారదా జయలక్ష్మీదేవి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: వ్యవసాయం లేకపోతే మనిషి మనుగడ లేదు. అకాల వర్షాలు, గిట్టుబాటు ధర లేకపోవడం వంటి కారణాలతో యువత వ్యవసాయానికి దూరమవుతున్నారు. వారిని సాగువైపు మొగ్గు చూపేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శారదా జయలక్ష్మీదేవి అన్నారు. గురువారం వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో నిర్వహించిన సెమినార్‌లో ఆమె మాట్లాడారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ స్థూల జాతీయ ఉత్పత్తిలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 75 శాతం కౌలు రైతులు ఉన్నారని, గత వైకాపా ప్రభుత్వం గుర్తింపు కార్డుల జారీకి భూ యజమాని సంతకం ఉండాలన్న నిబంధన పెట్టడంతో వారంతా ఇబ్బందులు పడ్డారన్నారు. ఏపీలో 2 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే అందరూ కౌలురైతులేనన్నారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య, ప్రభాకర్‌రెడ్డి, విశ్రాంత ఆచార్యులు వేణుగోపాలరావు, వీరరాఘవయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, పాశం రామారావు, హరిబాబు, రాధాకృష్ణ, భారతి, సూర్యనారాయణ, వంగపండు దుశ్యంత్ పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం: వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలోని ఓపెన్ థియేటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ఎగ్జిబిషన్‌ను ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి విజూకృష్ణన్‌తో కలసి వైస్ ఛాన్సలర్ శారదాలక్ష్మీదేవి ప్రారంభించారు. వివిధ ప్రాంతాల రైతులు, యువకులు, విద్యార్థులు 40 దుకాణాలను ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 1 వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని నాయకులు తెలిపారు.

యువతుల నృత్య ప్రదర్శన

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

BUSINESS OFFER

MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంచైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ ఫుల్‌సపోర్టు. 20yrs, W.W.I- H.Y.D 9908743603.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. గుంటూరు. మాధవి గ్రాండ్ లాడ్జి ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1,15 తేదీల్లో లాడ్జిలో మందులు

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

మార్కాపురం, కూడిచేడు, వినుకొండ సమీపంలో 100 గజాలు (2 సెంట్లు) ఇంటి స్థలం కేవలం Rs. 99,999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

JOBS

Kesava Techno hub hearing Marketing Executive Oul: Degree, 1 to 2 Years Sales & Marketing Exp, Sal: 13k - 18k, GNT. 8712126699.

Wanted Lady Teachers to Teach English and Telugu for Primary Classes. Interview between 10AM to 2PM. Sri Satya Sai Ideal School, Chowtra, Guntur-3. ✆ 0863-2222114.

ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గుంటూరు నందు పనిచేయుటకు పదవతరగతి విద్యార్హతతో వివాహిత స్త్రీలకి ఆఫీసు అసిస్టెంట్ జాబు చేయుటకు పోస్టులు కలవు. ✆ 90309 93895, 86396 89939.

గుంటూరులో గల కాలేజి నందు పనిచేయుటకు 25 సంవత్సరాల పైబడిన ఇంటర్, డిగ్రీ చదివిన రెసిడెన్షియల్ లేడి వార్డెన్ కావలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 81224 61164.

SVR ఎలక్ట్రికల్స్ ప్రై.లి. గుంటూరు & జడ్చర్ల బ్రాంచిలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, డిప్లమో ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, ఐటిఐ హెల్పర్స్, వెల్డర్స్, ఫిట్టర్స్ కావలెను. 91333 55781 (10 AM-5 PM) svrelectricalsgnt@gmail.com.

బిజినెస్ మేనేజర్స్ / బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, ఫ్రెషర్స్, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న 30 సం||లలోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గుంటూరులోగల నర్సింగ్ కాలేజి నందు పనిచేయుటకు ఆటో, కారు నడుపుటకు డ్రైవర్ కావలెను. ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును. వివరములకొరకు సంప్రదించగలరు. ఫోన్‌నెంబర్ 8122461164.

పల్నాడుజిల్లా, చిలకలూరిపేటమం. యడవల్లి గ్రామంలో చైతన్యసాయి పేపర్‌మిల్‌లో పనిచేయుటకు లోడింగ్ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డులు కావలెను. సిసిటివి పర్యవేక్షకులు కావలెను. ✆ 9010525588.

111గజాలు 1లక్షకే మార్కెటింగ్ లీడర్స్ M/F కావలెను. నెలకు 30-50K సంపాదించుకునే అవకాశం. LIC ఏజెంట్స్ రిటైర్డ్ టీచర్స్, గృహిణులు & ఫ్రెషర్స్. సంప్ర|| ✆ 88868 99212.

గుంటూరు జిల్లా అంతటా పనిచేయుటకు ఫీల్డ్ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA/ NON DRA సంప్ర. ✆ 91103 35935, 96408 83999.

ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం నందు ITI, పాలిటెక్నిక్ చదివిన అభ్యర్థులు టెక్నీషియన్లుగా కావలెను. మరియు టెక్నీషియన్ కోర్సు నేర్పబడును. ✆ 82475 65336.

గుంటూరులోని ప్రముఖ లిఫ్ట్ కంపెనీ నందు పనిచేయుటకు M(21); (Sales Executive) ఎంప్లాయిన్ కావలెను. 99083 10002.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	93,040
అమ్మకాలు:	90,143
నిల్వలు:	20,457

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	13,500-23,000
నంబర్ 5	13,500-22,000
341	14,000-25,000
సూపర్ 10	13,600-22,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-20,000
బాడిగ	14,000-23,000
దేవనూరు డీలక్స్	14,500-25,500
ఆర్మూర్	12,000-17,000

ఏసీ కామన్ వెరైటీ

334	13,500-21,000
నెంబర్5	13,500-21,500
341	13,000-22,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-19,500
బాడిగ	13,500-22,000
దేవనూరు డీలక్స్	14,000-22,000
తాలు	7,000-10,800

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9FM Vijayawada ఈ FM Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

భూ కుంభకోణాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లిన బాధితులు

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండలో ఇటీవల రూ.20 కోట్ల విలువైన భూమిని యజమాని బతికి ఉండగానే నకిలీ ధ్రువీకరణ పత్రాలతో రాజమహేంద్రవరానికి చెందిన వరలక్ష్మి పేరుపై మార్చేశారు. ఈ ఘటన జరిగిన సమయంలో అమెరికాలో కుమారుడి వద్ద ఉంటున్న అసలు యజమాని హనుమంత సుబ్రహ్మణ్యం స్వగ్రామానికి చేరుకున్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని గురువారం కుమారుడితో కలిసి తాడికొండ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు వివరించారు. కొంతమంది వైకాపా నాయకుల సహాయంతో తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం. దీనిపై తాడికొండ సీఐ వాసుతో మాట్లాడగా.. బాధితుల నుంచి ఫిర్యాదు అందితే ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేస్తామని చెప్పారు.

ఏడుగురు బాలలకు రాజధాని పింఛన్ మంజూరు

తుళ్లూరు: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బాలలకు పింఛన్లు మంజూరు చేసే అవకాశం లేకపోవడంతో తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయిన ఏడు కుటుంబాలకు రాజధానిలో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పింఛన్లు నిలిచిపోయాయి. దీంతో ఆయా బాలల జీవనం భారంగా మారింది. ఆ కుటుంబాల్లోని వృద్ధులకు కూడా వారిని పోషించే శక్తి లేదు. దీంతో మానవతా దృక్పథంతో ఆలోచించిన సీఆర్డీఏ అధికారులు.. . సమస్యను ఈ నెల 28న నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో నివేదించారు. దీంతో ఆయా కుటుంబాల్లోని ఏడుగురు చిన్నారులకు (కుటుంబానికి ఒక్కరు చొప్పున) రూ.5 వేలు పింఛన్ మంజూరు చేసే అధికారాన్ని సీఆర్డీఏ కమిషనర్‌కు కల్పిస్తూ క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో పింఛన్ మంజూరు చేసినట్లు అధికారులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి ఫొటో ఎలా పెడతారు..?

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని గ్రామం ఉద్దండరాయునిపాలెం పంచాయతీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఫొటోను ఉంచటం విమర్శలకు దారి తీసింది. గురువారం ఉద్దండరాయునిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి నారాయణతో పాటు స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యాలయంలో ఒకవైపు మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, రాజశేఖర్ రెడ్డి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఫొటోలు ఏర్పాటు చేసి ఉండటాన్ని స్థానికులు గమనించారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటోలు ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతున్నప్పటికీ రాజశేఖర్‌రెడ్డి ఫొటో ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. దీంతో పంచాయతీ సిబ్బంది వెంటనే రాజశేఖర్ రెడ్డి ఫొటోను తొలగించారు.

యువత అమ్మానాన్నల కష్టాన్ని గుర్తించాలి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తదితరులు

వింజనంపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: అమ్మానాన్నల కష్టాన్ని గుర్తించి అందిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారికి సూచించారు. వట్టిచెరుకూరు మండలం వింజనపాడు కిట్స్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. బాబు వస్తే జాబు అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఉద్యోగ మేళాలు నిర్వహిస్తోందన్నారు. మొత్తం 1100 మందికి కొలువులు ఇవ్వాలనే లక్ష్యంతో ఈ మేళాను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 766 మంది అభ్యర్థులు హాజరుకాగా.. 323 మంది ఉద్యోగాలు సాధించారని కిట్స్ సంచాలకుడు హరిబాబు తెలిపారు. ఎంపికైన వారికి కిట్స్ ఛైర్మన్ సుబ్బారావు, కార్యదర్శి శేఖర్‌లు నియామక పత్రాలు అందించారు. వివిధ రంగాలకు చెందిన 32 కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు.

స్కేటింగ్ క్రీడాకారులకు శాప్ ఛైర్మన్ అభినందన

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఐస్ స్కేటర్స్ జెస్సీరాజ్, చంద్రమౌళిని శాప్ ఛైర్మన్ రవినాయుడు గురువారం అభినందించారు. లద్దాఖ్‌లో ఈ నెల 20 నుంచి 26 వరకు జరిగిన ఆరో ఖేల్ ఇండియా వింటర్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారు. సీనియర్ విభాగంలో జెస్సీరాజ్ మాత్రపు, హైస్పీడ్ స్కేటింగ్ లాంగ్‌ట్రాక్ సీనియర్ విభాగంలో చంద్రమౌళి రజత పతకాలు సాధించారు. ఇరువురు విజయవాడలోని కార్యాలయంలో రవినాయుడిని కలిశారు. ఆంధ్రప్రదేశ్ ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మురళీ, ఖాజ సంయుక్తంగా అభినందించిన వారిలో ఉన్నారు.

వృద్ధుడి నేత్ర, శరీర దానం

కుచికాయలపూడి(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మారుమూల కుగ్రామానికి చెందిన ఓ వృద్ధుడు తన మరణానంతరం తన దేహం వృథాగా మట్టిలో కలిసిపోకుండా నలుగురికి ఉపయోగపడాలని భార్యా పిల్లలకు చెప్పారు. మరణానంతరం అతని ఆశయాన్ని వారు నెరవేర్చి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. మండలంలోని కుచికాయలపూడికి చెందిన రైతు అడుసుమిల్లి దాసు(75) గురువారం తెల్లవారుజామున వయోభారంతో మృతి చెందారు. ఆయన ఆశయం మేరకు.. భార్య ప్రమీలాదేవి, కుమార్తె కంభంపాటి అపర్ణదేవి-సతీశ్ దంపతుల సమాచారంతో తాడిగడప ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి సిబ్బంది రెండు కార్నియాలను, మంగళగిరి ఎన్నారై వైద్య కళాశాల సిబ్బంది ఆయన దేహాన్ని తీసుకెళ్లారు. దాసు తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించి ఆశయాన్ని నెరవేర్చిన కుటుంబ సభ్యులను గ్రామస్థులు అభినందించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, రిటైల్ ధర - 170, చికెన్ విత్‌స్కిన్ - 247, చికెన్ స్కిన్‌లెస్ - 281.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 158, 167, 178 చికెన్ విత్ స్కిన్ - 306 చికెన్ స్కిన్‌లెస్ - 316.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

బీసీల రక్షణ చట్టంపై చర్చించడం హర్షనీయం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మహాత్మా జ్యోతిబాపులే జయంతి రోజునే ఆయన స్మృతివనానికి సీఎం శంకుస్థాపన చేయనున్నట్లు ఇటీవల బీసీ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత వెల్లడించారని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల విజయవాడలోని బీసీ భవన్‌లో జరిగిన సమావేశంలో పులే పేరుతో అన్ని జిల్లాల్లో బీసీ భవనాలు, అవసరమైన చోట అన్ని హంగులతో బీసీ స్టడీ సర్కిళ్లు నిర్మిస్తామని మంత్రి ప్రకటించడం, బీసీల రక్షణ చట్టంపైనా చర్చించడం హర్షనీయమని పేర్కొన్నారు.

డొంకరోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

తాడేపల్లి, న్యూస్‌టుడే: గుండిమెడ వద్ద రూ.19 లక్షలతో చేపట్టిన డొంకరోడ్డు నిర్మాణ పనులను మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర గురువారం ప్రారంభించారు. గుండిమెడ, నూతక్కి మధ్య నిర్మించే డొంక రోడ్డు వల్ల ఆయా గ్రామాల మధ్య రాకపోకలకు అనువుగా ఉంటుంది. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ దృష్టికి సమస్య తీసుకువెళ్లిన వెంటనే స్పందించిన ఆయన నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. నగరపాలక అధికారులు రంగంలోకి దిగి పనులు ప్రారంభానికి చర్యలు తీసుకున్నారు. సొసైటీ అధ్యక్షుడు వల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన: పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడులోని కొత్తపాలెంలో మురుగు కాలువ స్తంభించింది. స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా ద్వారా కార్యదర్శి శ్వేత దృష్టికి తీసుకురాగా స్పందించి కార్మికులతో పూడిక తీయించారు.

★ వరగాని ఎస్సీకాలనీలో మురుగు కాలువలో పూడిక ఏర్పడింది. స్థానికులు కార్యదర్శి అపర్ణ కృష్ణకుమారి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించి కాలువలలో పూడిక తీయించారు.

ప్రత్తిపాడు: ★ ప్రత్తిపాడులో ఎస్సీ బాలికల వసతి గృహానికి, నివాసాలకు వెళ్లే రోడ్డు పక్కన వ్యర్థాలు పేరుకున్నాయి. స్థానికులు డిప్యూటీ ఎంపీడీవో ఆదాం షఫీ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి శుభ్రం చేయించారు.

బండి కదలదు.. నడక సాగదు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:

గౌతమ బుద్ధా రోడ్డులో రోడ్డుపై నిలిపిన వాహనాలు

మంగళగిరి పట్టణంలో ట్రాఫిక్ నిత్య కృత్యంగా మారింది. స్థానిక గౌతమ బుద్ధా రోడ్డులో ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. పాదచారులు సైతం అష్టకష్టాలు పడుతున్నారు. కొంతమంది వ్యక్తులు ప్రైవేటు వాహనాలు, ట్రావెల్స్ పేరుతో గంటల పాటు రోడ్డుపై నిలిపివేయడం, చిరు వ్యాపారుల వద్దకు కొనుగోళ్ల నిమిత్తం వచ్చినవారు, టిఫిన్ బళ్ల వద్ద ఆగిన ప్రజలు వాహనాలను ఇష్టానుసారంగా నిలివేస్తున్నారు. రాజధాని ముఖద్వారంగా ఉన్న మంగళగిరి నిత్యం వివిధ పనుల నిమిత్తం వస్తున్న సందర్శకుల తాకిడి పెరిగింది. మరోవైపు శని, ఆదివారాల్లో నృసింహ స్వామివారి ఆలయానికి,

మంగళగిరిలో ట్రాఫిక్ కష్టాలు

రోజువారీ ఎయిమ్స్‌కు వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఉంటే మేలు..

ఇటీవల మొబైల్ క్యాంటీన్లు, తినుబండారాల దుకాణాలు పట్టణంలో పెరిగాయి. అక్కడికి వచ్చే కొనుగోలు దారులు దారిపైనే ద్విచక్రవాహనాలు నిలిపివేస్తున్నారు. వారికి ఓ నిర్దేశిత పార్కింగ్ స్థలాన్ని చూపితే మేలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్య కూడళ్లలో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

సమస్య ఎక్కడెక్కడంటే..

☛ పాత బస్టాండ్, ఆత్మకూరు జంక్షన్, తెనాలి రోడ్డు జంక్షన్ సమీపంలో ఉన్న లాడ్జీల వెంబడి వాహనాలను రోజుల తరబడి నిలుపుదల చేస్తున్నారు. బస్టాండ్ సెంటర్‌లో ప్రభుత్వ కార్యాలయాలు ఉండటంతో జిరాక్స్‌లు, రిజిస్ట్రేషన్ పేరుతో వాహనాలకు పార్కింగ్ ప్రదేశం లేకపోవడంతో సమస్య ఎదురవుతుంది.

☛ ద్వారకానగర్ నుంచే నృసింహ దేవస్థానానికి వచ్చే భక్తులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డు ఇరుకుగా మారడంతో కష్టాలు ఏర్పడుతున్నాయి.

☛ మిద్దె సెంటర్ వ్యాపార కేంద్రంగా ఉండడంతో నిత్యం సరకు రవాణా వాహనాలు వస్తున్నాయి. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే సమయాల్లో వీటిని రాకపోకలను నియంత్రించాల్సిన అవసరం ఉంది.

పశువైద్య శిబిరం

తాడేపల్లి, న్యూస్‌టుడే: ప్రాతూరులో పాడి పశువులకు వైద్య పరీక్షలను గురువారం పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో నిర్వహించారు. 270 గేదెలు, 50 దూడలకు వైద్యసేవలు అందజేసినట్లు డాక్టర్ వెంకట సురేష్ తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటి, బ్రాడీపేట 6/18వ లైను, డోరు నెం.5-54-76/ఏ నివాసి దండిగల వెంకటేశ్వరరావు గారి కుమారుడు దండిగల తిరుమలరావు గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది- నా క్లయింటు పేరిట గుంటూరు సిటి, బ్రాడీపేట 4/12వ లైను, టి.యస్.నెం.182, 183ల్లు, గోపాలకృష్ణ అపార్ట్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్, చ.అ.805లు గల ఫ్లాట్ నెం.డి-4 కలదు. సదరాస్తి నా క్లయింటు పేరిటకు ది.02-09-2023న ముప్పానేని చౌదరిరావు గారి నుండి విక్రయ దస్తావేజు నెం. 9823/2023గా గుంటూరు ఎస్ఆర్‌టిలో రిజిష్టరు కాబడినది. సదరు దస్తావేజుసకు లింకు దస్తావేజులలో ఒక్కటైన ద.నెం. 9313/1992 (విక్రయ దస్తావేజు - గుంటూరు ఎస్ఆర్‌ఓ) ఒరిజినల్‌ను నా క్లయింటు ది.09-01-2026న నల్లపాడు నుండి గుంటూరు ఆర్‌టిఓ ఆఫీసుకు టూవీలర్‌పై వచ్చుచుండగా పోగొట్టుకున్నారు. సదరు లింకు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు అందజేసి తగిన పారితోషికము పొందగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ తెలియజేయగలరు.

పులిపర్తి శ్రీనివాస్, అడ్వకేట్ & నోటరీ, 6/4 అరండల్‌పేట, గుంటూరు, సెల్: 9885652296

చదరంగంతో ఆలోచనా శక్తి మెరుగు

విజేతలకు బహుమతులు అందిస్తున్న కరస్పాండెంట్ సుజిత్ కుమార్, ప్రిన్సిపల్

తాడికొండ, న్యూస్‌టుడే: మోతడక చలపతి కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అంతర కళాశాల చదరంగం పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. ముఖ్యఅతిథిగా చలపతి విద్యాసంస్థల కరస్పాండెంట్ వై.సుజిత్ కుమార్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం ప్రాముఖ్యతను వివరించారు. చదరంగంతో విద్యార్థుల్లో ఆలోచనశక్తి మెరుగుపడుతుందన్నారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ వెంకట రామారావు మాట్లాడుతూ పురుషుల విభాగంలో ఆర్‌వీఆర్ అండ్ జేసీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మొదటి స్థానంలో, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ స్థానం, తృతీయ స్థానంలో జేకేసీ కళాశాల, నాలుగో స్థానంలో చలపతి ఫార్మసీ కాలేజీ నిలిచిందని తెలిపారు. మహిళల విభాగంలో మొదటి స్థానంలో చలపతి ఫార్మసీ కళాశాల నిలవగా.. ఆ తర్వాత స్థానాల్లో వరుసగా ఆర్‌వీఆర్‌అండ్ జేసీ, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలు నిలిచాయన్నారు. ఏఎన్‌యూ యోగా కోఆర్డినేటర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

'వేంకటేశ్వరునికి వైకాపా క్షమాపణలు చెప్పాలి'

నిడుముక్కలలో ఆలయం శుభ్రం చేస్తున్న తెదేపా నాయకులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో కల్తీ నెయ్యిని ఉపయోగించినట్లు సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ నిగ్గు తేల్చడంతో పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు గురువారం అమరావతి రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శుద్ధి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుపతిలో జరిగే కల్తీ లడ్డు వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశామన్నారు. ఇప్పటికైనా స్వామి వారిని క్షమాపణ కోరాలని హితవు పలికారు. హరిబాబు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

తాడికొండ, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో పవిత్ర తిరుమల లడ్డూ ప్రసాదంలో నకిలీ నెయ్యి వినియోగించి హిందూ మత విశ్వాసాలను దెబ్బతీశారని తాడికొండ తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు తలశిల ప్రసన్న కుమార్ మండిపడ్డారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు నిడుముక్కల గ్రామంలోని ఆలయాలను ఆయనతోపాటు తెలుగు యువత అధ్యక్షుడు చిగురుపాటి అనూప్, తెదేపా నాయకులు పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. నాయకులు బండ్ల శ్రీకాంత్, తలశిల శ్రీనివాస్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తుళ్లూరు: తుళ్లూరులోని ఆలయాలను మండల తెదేపా అధ్యక్షుడు ధనేకుల వెంకట సుబ్బారావు, భాజపా నాయకులు నీరుకొండ లక్ష్మీనారాయణ, కాటా అప్పారావు శుద్ధి చేశారు.

గుంటూరు రూరల్: వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శుద్ధి చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

తుళ్లూరు: పోస్టర్లు ప్రదర్శిస్తున్న కూటమి నాయకులు

సద్గురు రూపా.. సాయినాథా..

సాయిబాబా

మేడికొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని పేరేచర్ల శిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఉదయం హారతి, అభిషేకం, విఘ్నేశ్వరుడు పూజ, మండపారాధన తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, భారీ అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మహిళలు భజనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

విద్యార్థులకు దాతల చేయూత

విద్యార్థులతో హెచ్‌ఎం బీవీ కృష్ణారావు, దాతలు

రేవేంద్రపాడు(దుగ్గిరాల): విద్యార్థుల్ని ప్రోత్సహిస్తూ దాతలు ఇస్తున్న తోడ్పాటు మరువలేనిదని రేవేంద్రపాడు హైస్కూలు హెచ్‌ఎం బీవీ కృష్ణారావు అన్నారు. ముసునూరి తులసమ్మ, భూషయ్య మెమోరియల్ ఎండోమెంట్ ఫండ్ నుంచి ముసునూరి సాంబశివరావు విద్యార్థులకు గురువారం నగదు ప్రోత్సాహకాలు అందించారు. ప్రతి తరగతిలోనూ నలుగురు చొప్పున గతేడాది మంచి మార్కులు సాధించిన మొత్తం మొత్తం 20 మందికి రూ.90 వేలు నగదు అందించారు. పాఠశాలలో క్రీడా పరికరాల నిమిత్తం రూ.5 వేలు సమకూర్చారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, శివరాంప్రసాద్, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి మండలం ఎర్రబాలెం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని ఎర్రబాలెం గ్రామంతోపాటు పొగాకు కంపెనీ ప్రాంతం, కోడెరెక్కల బజార్, శ్రీరామ్‌నగర్, నవులూరు, గోలివారితోట, టిడ్కో రోడ్డు, టిడ్కో గృహ సముదాయం ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ డీఈఈ సురేష్‌బాబు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటు నిమిత్తం ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

వడపోత ఉత్తిమాటే..

నడింపాలెంలో రెండు వడపోత బావులు అధ్వానంగా మారాయి. ఒకటి పాచితో అపరిశుభ్రంగా ఉండగా, మరోకటి జమ్ముతో నిండుకుంది. నెలలుగా పూడిక తీయకపోవడంతో నిరుపయోగంగా మారాయి. అధికారులు స్పందించి సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. **-నడింపాలెం(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే**

ఆటల్లో మెరికలు

క్రీడా కోటాలో సీటు

మంగళగిరి గ్రామీణం, మేడికొండూరు, న్యూస్‌టుడే: ఈ చిన్నారులు పట్టుదల, సంకల్పంతో తమకిష్టమైన ఆటల్లో రాణిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మేడికొండూరు మండలం పొట్లపాడుకు చెందిన



ఇంటూరి వాసంతి ఫుట్‌బాల్ ఆటలో సత్తా చాటుతోంది. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 2023లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో వెండి పతకం దక్కించుకుంది. కొద్ది నెలల కిందట జమ్మూకశ్మీర్, అనంతపురం, కర్ణాటకలలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో మొత్తం 3 సార్లు రాష్ట్ర జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించింది. పలుమార్లు జిల్లా స్థాయిలో పతకాలు గెలుచుకుంది.

వాలీబాల్‌లో సత్తా

మంగళగిరి మండలం నిడమర్రు గ్రామానికి చెందిన **కట్టెపోగు మహేంద్ర** వాలీబాల్‌లో ప్రత్యేక చాటుతున్నాడు. ప్రస్తుతం సి.కె కాలేజ్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కొద్దినెలల కిందట బాపట్లలో జరిగిన బీచ్ వాలీబాల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించాడు. అండర్ 19 విభాగంలో బెస్ట్ ప్లేయర్ అవార్డును సైతం సొంతం చేసుకున్నాడు. మూడు సార్లు జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించాడు.

పనులు రయ్..రయ్

ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో విద్యావనరుల కేంద్రం నూతన భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. భవనం శిథిలావస్థకు చేరడంతో కూటమి ప్రభుత్వం 2025 మేలో రూ.53 లక్షల నిధులను మంజూరు చేసింది. ఏప్రిల్ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎంఈవో సీహెచ్ రమాదేవి చెప్పారు. **-ప్రత్తిపాడు, న్యూస్‌టుడే**

భీష్మ ఏకాదశి పూజలు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం తాడేపల్లి మండలం కొలనుకొండ వద్ద ఉన్న హరే కృష్ణ గోకుల క్షేత్రంలో హరినామ జప యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర శ్రేయస్సు, సంక్షేమం కోసం భక్తులు 50 లక్షల సార్లు పవిత్ర నామాన్ని జపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: క్రైస్తవ సాహిత్యంలో సేవలు అందిస్తున్న ప్రొఫెసర్ రెవ.జోసఫ్ మురాలకు(నూజివీడు)కు రెవ.సైమన్ అవార్డు ప్రదానం చేశారు. మంగళగిరి పట్టణంలోని సైమన్ మెమోరియల్ ప్రాంగణంలో శాంతి దూత మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో రెవ.సైమన్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ జాషువా డానియేల్, స్వర్ణదీపిక పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించండి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గురువారం ఇన్‌ఛార్జి జిల్లా వైద్యఆరోగ్యాధికారి శ్రావణబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించారు. ప్రసవాల సంఖ్య పెంచాలని, సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆయన వెంట మండల వైద్యాధికారి నందకుమార్, సీహెచ్‌వో ఎస్ఆర్ ప్రసాదస్వామి తదితరులున్నారు.

అవీ ఇవీ

ప్లాస్టిక్‌తో క్యాన్సర్ ముప్పు

గొడవర్రు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: వేడి వేడి పదార్థాలు ప్లాస్టిక్ సంచుల్లో వేయడం వల్ల ఆ వేడికి ప్లాస్టిక్ కరిగి శరీరంలోకి చేరి క్యాన్సర్‌గా మారతాయని కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు వివరించారు. గురువారం వారు స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్ ఆధ్వర్యంలో గొడవర్రులో పర్యటించారు.

సివిల్ సర్వీసెస్‌పై అవగాహన

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: బుడంపాడులోని జీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ సర్వీసెస్‌పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. హైకోర్టు న్యాయవాది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై సన్నద్ధత తదితర అంశాలను వివరించారు. ఛైర్మన్ డా.సింధూర, డైరెక్టర్ కరిముల్లా, ప్రిన్సిపల్ డా. భాస్కర్ నాయుడు, డీన్ వరప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

స్థలం మంజూరుకు వినతి

ప్రత్తిపాడు: ఏపీ ఎన్జీవో ప్రత్తిపాడు తాలూకా తరపున ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దారు సుజాత, ఎంపీడీవో శివపార్వతి, పీహెచ్‌సీ వైద్యాధికారి మేరీ యున్నీస్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని సుజాతకు వినతి పత్రం అందించారు. అధ్యక్షుడు శేషగిరి రాజు, కార్యదర్శి పాల్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు పాల్గొన్నారు.

వెండి కిరీటం అందజేత

పెదనందిపాడు: పెదనందిపాడు శిరిడీ సాయి మందిర్‌లోని బాబాకు అలంకరణ నిమిత్తం చీరాలకు చెందిన ఆలూరి శ్రీనివాస్, విజయచంద్ర దంపతులు, వారి కుటుంబ సభ్యులు కలసి రూ.1.30 లక్షల విలువగల వెండి కిరీటాన్ని మందిర్ కమిటీ కార్యదర్శి రామసుబ్బారావుకు గురువారం అందజేశారు. కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలు నేడు, రేపు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: తుమ్మలపాలెంలో శ్రీమిట్టపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో 30, 31న 'మిట్టపల్లీస్ మిరాకిల్- 2026' పేరుతో జాతీయ స్థాయిలో సాంకేతిక, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి ఎంఎస్ సత్యనారాయణ చెప్పారు.

ప్రయాణం.. నరకప్రాయం

మండలంలో రహదారులు మరింత అధ్వానంగా మారాయి. మండలంలోని లాం గ్రామ శివారు నుండి మోతడక, తాడికొండ అడ్డరోడ్డు నుండి పరిమి గ్రామ శివారు, అడ్డరోడ్డు నుంచి పొన్నెకల్లు, కంతేరు వెళ్లే రోడ్లు గుంతలతో ప్రమాదకరంగా మారాయి. ఈ రహదారులలో ప్రయాణం చేసేందుకు ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మలుపులు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు, శివారు ప్రాంతాల్లో వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. **-తాడికొండ, న్యూస్‌టుడే**

వ్యాపార రంగంలో గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి

మాట్లాడుతున్న కృష్ణకుమారి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: చౌడవరంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రొడక్ట్ కాస్ట్ ఎఫెక్టివ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ స్ట్రాటజీస్ ఫర్ స్టార్టప్స్ అనే అంశంపై గురువారం కార్యశాల నిర్వహించారు. ముఖ్యఅతిథి వెలగపూడి కృష్ణకుమారి మాట్లాడుతూ.. సాంకేతిక అంశాలను వినియోగించుకుని మార్కెటింగ్ ప్లానింగ్, కస్టమర్ అప్రోచ్ గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. కళాశాల అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోపాలకృష్ణ, కోశాధికారి డా.కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్ డా. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తేరు ప్రదక్షిణ

పెదపాలెం(దుగ్గిరాల), న్యూస్‌టుడే: పెదపాలెంలో మేరీ మాత మహోత్సవం సందర్భంగా గురువారం తేరు ప్రదక్షిణ నిర్వహించారు. ఏసు తిరు హృదయ దేవాలయంలో విచారణ గురువులు సీహెచ్ కిషోర్, ఎం.దేవప్రసాద్, కె.జోసఫ్‌రెడ్డి, మండ ఆంథోనిరాజు దివ్యపూజాబలి సమర్పించారు. బుల్లా మరియదాసు, సురేష్‌బాబు, జార్జి కుటుంబసభ్యులు తేరు నిర్వహించారు. మరియదళ సభ్యులు, విన్సంట్ డీపాల్ సొసైటీ సభ్యులు, సంఘ పెద్దలు, ఎక్కువ మంది భక్తులు పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024. E-Mail : iob1178@iob.in.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్కరూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు **తేది:31-12-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.3,80,31,340.07** పై (అక్షరాల మూడు కోట్ల ఎనభై లక్షల ముప్పై ఒక వేల మూడు వందల నలభై రూపాయల ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్** బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** మరియు **"అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై **తేది.16-02-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది"** అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ **https://baanknet.com** నందు గల ఇ-వేలం ఫ్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత/తనఖాదారు పేరు & చిరునామా : మెస్సర్స్ ఓమ్ పౌల్ట్రీ ఫారమ్స్, భాగస్వామ్య సంస్థ, జి.టి. రోడ్డు, చినకొండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. **ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : శ్రీ పరుచూరి మాధవరావు (మేనేజింగ్ పార్ట్‌నర్ / తనఖాదారు/ హామీదారు)**, జి.టి. రోడ్డు, చినకొండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. **శ్రీమతి పరుచూరి నాగరాజ కుమారి**, భర్త : శ్రీ పరుచూరి మాధవరావు **(పార్ట్‌నర్/తనఖాదారు/హామీదారు)**, జి.టి. రోడ్డు, చినకొండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. **శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ**, తండ్రి : శ్రీ పరుచూరి మాధవరావు **(పార్ట్‌నర్/తనఖాదారు/హామీదారు)**, ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, సాయి వెంకటాద్రి అపార్ట్‌మెంట్స్, విజయపురి కాలనీ, 5వ లేన్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006. **శ్రీమతి పరుచూరి వెంకట శ్రీలక్ష్మి**, భర్త : శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ **(పార్ట్‌నర్/హామీదారు)**, ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, సాయి వెంకటాద్రి అపార్ట్‌మెంట్స్, విజయపురి కాలనీ, 5వ లేన్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006. **హామీదారు/తనఖాదారు పేరు & చిరునామా: శ్రీమతి ఎస్. సుధా వాహిని**, తండ్రి : శ్రీ పరుచూరి మాధవరావు (హామీదారు/తనఖాదారు), **జిపిఎ హోల్డర్: శ్రీ పరుచూరి మాధవరావు (మేనేజింగ్ పార్ట్‌నర్/తనఖాదారు)** జి.టి. రోడ్డు, చినకొండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001.

NPA తేది. 23.05.2024 డిమాండ్ నోటీసు తేది : **30.05.2024**

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : **తేది.23-05-2024 నాటికి రూ.4,34,06,207/-** + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: **03.08.2024,** స్వాధీనత నోటీసు పేపరు ప్రచురణ తేది: **06.08.2024**

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: **తేది.23-05-2024 నాటికి రూ.4,34,06,207/-** + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తుల వివరములు:

1. గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, నడింపాలెం గ్రామం మరియు పంచాయితీ, చినకొండ్రుపాడు, నడింపాలెం డి.నెం. 129/3, 111/3M. 111-3L3, 139, 111/3L5, 1113M , 129/3, 111/3L4, 111/3M వద్ద గల యావత్తు ఆస్తి.

ఐటమ్-1: డాక్యుమెంట్ నెం.2483/1994 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: (శ్రీ పరుచూరి మాధవరావు గారిచే ఎగ్జిక్యూట్ చేయబడిన గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.746/2007 ప్రకారం): గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.1.02 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఎన్‌హెచ్-5, **దక్షిణం :** ఆర్. వెంకటేశ్వరరావు గారి భూమి, **పడమర :** ఎ. వీర రాఘవులు గారి భూమి, **ఉత్తరం :** కె.లక్ష్మి కుమారి గారి భూమి.

ఐటమ్-2: డాక్యుమెంట్ నెం.176/1999 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.2.32 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** పి. వెంకటేశ్వరరావు మరియు పి. మాధవరావు గార్ల భూమి, **దక్షిణం :** ఇతరుల ఆస్తి, **పడమర :** విశ్వనగర్ యొక్క భూమి, **ఉత్తరం :** ఎ. వీర రాఘవులు గారి భూమి.

ఐటమ్-3: డాక్యుమెంట్ నెం.1807/1996 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.0.72 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** బాబులాల్ రమేష్ కుమార్ కంకారియా గారి భూమి, **దక్షిణం :** పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, **పడమర :** నాయుడు ట్యాంక్ బంక్, **ఉత్తరం :** వేములపల్లి రామ్ ప్రసాద్ గారి భూమి.

ఐటమ్-4: డాక్యుమెంట్ నెం.2763/1999 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.0.52 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** పరుచూరి మాధవరావు మరియు ఇతరుల భూమి, **దక్షిణం :** సొంత ఆస్తి, **పడమర :** సర్కార్ పోరంబోకు కాట, **ఉత్తరం :** ఎ. వీర రాఘవులు గారి భూమి.

ఐటమ్-5: డాక్యుమెంట్ నెం.719/2002 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.0.51 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** ఆళ్ల పరమేశ్వరుడు గారి భూమి, **దక్షిణం :** పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, **పడమర :** పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, **ఉత్తరం :** ఆళ్ల వీరాస్వామి గారి భూమి.

ఐటమ్-6: డాక్యుమెంట్ నెం.718/2002 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.1.15 సెంట్లు (డి.నెం.111/ఎల్3 లోని ఎ.0.92 సెంట్లు మరియు డి.నెం.139 లోని ఎ.0.23 సెంట్లు) విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** ఏలూరి వీరయ్యగారి అమ్మిన భూమి, **దక్షిణం :** సొంత భూమి, **పడమర:** నాయుడు చెరువు కట్ట, **ఉత్తరం :** ఆళ్ళ మల్లయ్య సన్స్ వీరయ్య మరియు వెంకటేశ్వర్లు గార్ల భూమి.

ఐటమ్-7: డాక్యుమెంట్ నెం.1861/2001 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.1.11 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** ఎన్‌హెచ్-5, **దక్షిణం :** పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, **పడమర :** పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, **ఉత్తరం :** కె వి సుబ్బారావు గారు ఇతరులకు అమ్మిన భూమి.

ఐటమ్ 1 నుండి 7వరకు మొత్తం విస్తీర్ణం ఎ.7.35 సెంట్లు, దీనిలో ఎ.0.23 సెంట్లు రోడ్డు విస్తరణ కొరకు వదిలిపెట్టారు మరియు మరొక ఎ.1.96 సెంట్లు (ఐటమ్ నెం.2లోని ఎ.0.52 సెంట్లు, ఐటమ్ నెం.4 లోని ఎ.0.52 సెంట్లు మరియు ఐటమ్ నెం.6 లోని ఎ.0.92 సెంట్లు) అసైన్డ్ భూమి కొరకు వదిలిపెట్టారు. వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం వాల్యుయేషన్ మొత్తం విస్తీర్ణం ఎ.5.16 సెంట్లు.,

రిజర్వుధర: రూ.4,11,82,000/- ధరావత్తు ధర : రూ.41,18,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

2. గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం, డి.నెం.154-3ఎ, Spl.Reg. No. 417/2020-C ద్వారా ప్రత్తిపాడు, తహశీల్దార్ గారు ఇచ్చిన ఎండోర్స్‌మెంట్ ప్రకారం గల రీసర్వే నెం.154-3ఎ1 లోని ఎ.1.57 సెంట్లు విస్తీర్ణం గల భూమి శ్రీమతి పరుచూరి నాగరాజ కుమారి గారి పేరున కలదు **(డాక్యుమెంట్ నెం.16/1989)**. **హద్దులు: తూర్పు :** ట్రంక్ రోడ్డు, **దక్షిణం :** లక్ష్మీ జిన్నింగ్ మిల్ యొక్క భూమి, **పడమర :** డొంక, **ఉత్తరం :** ట్యాంక్ పోరంబోకు. మొత్తం విస్తీర్ణం ఎ.1.57 సెంట్లు, దీనిలో ఎ.0.01 సెంట్లు రోడ్డు వెడల్పు కొరకు వదిలి పెట్టారు. వాల్యుయేషన్ ప్రకారం వాల్యుయేషన్ మొత్తం విస్తీర్ణం ఎ.1.56 సెంట్లు. ఈ హద్దులలోని విస్తీర్ణం ఎ.1.56 సెంట్లు లేదా 7550.40 చ॥గులు లేదా 6313.09 చ॥మీ॥ల స్థలం.

రిజర్వుధర: రూ.1,69,77,000/- ధరావత్తు ధర : రూ.16,97,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

* రూ.50.00 లక్షలు మరియు అంతకంటే ఎక్కువ బిడ్‌తో విజయవంతమైనచో టిడిఎస్ @ 1% వసూలు చేయబడును.

వేలం తేది మరియు సమయం: **తేది.16-02-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు** మరియు **https://baanknet.com** ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి **https://baanknet.com** పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని **16-02-2026, మధ్యాహ్నం 01.00** గంట లోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

ప్రతీ ఆస్తినకు బిడ్ పెంపుదల విడిగా పైన తెలుపబడినది | బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో **తేది.30-01-2026 నుండి**

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: **తేది:30-01-2026 నుండి**

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి **తేది.16-02-2026, మ॥ 01.00 గం॥** వరకు

* (ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : **https://baanknet.com/eauction-psb/bidder-registration** లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : **www.iob.in/e-Auctions.aspx** మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, మొబైల్ నెం.: 8925951178/9441240538 & **E-Mail: iob1178@iob.in** లేదా సర్వీస్ ప్రొవైడర్: **M/s. Bank Asset Auction Network (BAANKNET)**, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వదాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వదాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.baanknet@psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 29-01-2026, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

గుంటూరు తూర్పు

జనాభా లెక్కల సేకరణపై అవగాహన అవసరం

కలెక్టరేట్(గుంటూరు): జనాభా లెక్కల సేకరణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్లకు స్పష్టం చేశారు. సచివాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ అవగాహన కార్యక్రమాలను చేపడతామని వివరించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు అవసరమైన స్థలాల సేకరణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీసీలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 14, వంగ 24, బెండ 24, పచ్చిమిర్చి 35, కాకర 42, క్యారెట్ 25, క్యాబేజీ 20, బీర 22, దొండ 45, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 25, గోరుచిక్కుళ్లు 34, దోస 30, పొట్ల 24, చామ 22, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 22, కీర 39, క్యాప్సికం 54, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 64, సొర 10, అరటి 8. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

☛ బాలాజీనగర్ మూడోలైన్ కాలువల్లో పూడికలు తీయకపోవడంతో మురుగునీరు పారుదలకాక దోమలవ్యాప్తి అధికంగా ఉంటోందని స్థానికుడు సతీష్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో కాలువల్లో పూడికలు తీయించారు.

☛ ఆర్.అగ్రహారం కోనేరురోడ్డులో చెత్తకుప్పలు రోజులపాటు అలాగే ఉండటం వల్ల వీధులు అపరిశుభ్రంగా ఉంటున్నాయని స్థానికుడు మణికంఠ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లగా చెత్త కుప్పలు తీయించి డంపింగ్‌యార్డుకు తరలించారు.

-న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

అడగలేక... ఆగలేక...

నగరంలో కానరాని మరుగుదొడ్లు

న్యూస్‌టుడే - పట్నంబజారు

విద్య, వైద్యం, వాణిజ్య, వ్యాపార కూడళ్లకు ప్రధాన కేంద్రబిందువైన గుంటూరు నగరంలో ప్రజావసరాలకు తగ్గట్టుగా యంత్రాంగం తగినన్ని మరుగుదొడ్లను ఏర్పాటు చేయలేదు. స్త్రీ శక్తి పథకం అమలవుతున్న నాటి నుంచి జిల్లా నలుమూలల నుంచి గుంటూరు నగరానికి వచ్చే మహిళల సంఖ్య భారీగా పెరిగింది. వివిధ పనుల నిమిత్తం నగరానికి వచ్చినవారు అత్యవసర సమయాల్లో మూత్ర విసర్జనకు పడరాని పాట్లు పడుతున్నారు.

➠ పాతబస్టాండు సెంటర్, మార్కెట్ సెంటర్, స్టేషన్ రోడ్డు ప్రాంతాల్లో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ లేక మూలనపడ్డాయి. దాదాపు మూడేళ్ల నుంచి ఇదే పరిస్థితి. ➠ గణేశ్‌మహల్ సెంటర్లోని మరుగుదొడ్లను కొంతమంది ఆక్రమించి పాత వస్తువులు పెడుతున్నా జీఎంసీ యంత్రాంగం గుర్తించలేదు. ➠ రాధాకృష్ణ థియేటర్ సెంటర్లో నీటి సదుపాయం లేదు. ఇది మందుబాబులకు అడ్డాగా మారింది. ➠ వ్యాపార సముదాయాలున్న ప్రాంతాల్లో వీటి అవసరం ఎక్కువగా ఉంది. ➠ అత్యవసర సమయాల్లో మహిళలు వ్యాపార సంస్థల నిర్వాహకులను బతిమాలి అక్కడి మరుగుదొడ్లను వినియోగించుకోవాల్సిన పరిస్థితి. ➠ చిరు వ్యాపారాలు చేసుకునే మహిళలు మొదలు... దుకాణాల్లో గుమస్తాలుగా పని చేస్తున్నవారు సైతం నానా యాతన పడుతున్నారు. ➠ కొంతమందైతే మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బస్టాండులోని మరుగుదొడ్లను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడ నిర్దేశించిన మొత్తానికంటే ఎక్కువ వసూలు చేస్తున్నారు. ➠ కార్పొరేషన్ అధికారులు స్పందించి.. నగరంలో మూలనపడ్డ మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించాల్సి ఉంది. ప్రధాన రహదారుల్లో మరిన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

పశువుల ఆసుపత్రి సెంటర్‌లో ఉన్న మరుగుదొడ్లు

చుక్క పాలు లేకుండా 60 లక్షల లీటర్ల నెయ్యి ఎలా కొన్నారు?

లాలాపేట వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించి మాజీ సీఎం జగన్ మహా పాపానికి ఒడిగట్టారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ విమర్శించారు. కల్తీ నెయ్యి వినియోగంపై వైకాపా అనుసరిస్తున్న తీరుకు నిరసనగా లాలాపేట వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ దేవదేవుడైన శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీలో అవినీతికి పాల్పడిన నీచ చరిత్రను వైకాపా మూటకట్టుకుందన్నారు. చుక్క పాలు లేకుండా 60 లక్షల లీటర్ల నెయ్యి ఏవిధంగా కొనుగోలు చేశారో అంతుపట్టడం లేదన్నారు. కల్తీ నెయ్యి విషయంలో బుకాయించే అంబటి రాంబాబు తమ ప్రభుత్వంలో తప్పు జరగలేదని శ్రీవారి ఆలయం వద్ద ప్రమాణం చేసి చెప్పగలరా...అని ప్రశ్నించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వేములకొండ శ్రీనివాస్, కొత్తూరి వెంకట్, మల్లెంపూడి శ్రీనివాసరావు, చల్లా ఆంజనేయప్రసాద్, సూరే శ్రీనివాసరావు, కొనకళ్ల సత్యం, కార్పొరేటర్ పోతురాజు సమత తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల పగుళ్లు.. ప్రయాణికులకు పాట్లు

ఆర్టీసీ బస్టాండ్‌లో రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రయాణికులు బయటకు వెళ్లే మార్గంలో రహదారి పగుళ్లిచ్చింది. ఇటువైపు వెళ్లేవారు నడుస్తూ కిందపడి గాయాలపాలవుతున్నారు. బస్టాండుకు రోజుకు దాదాపు 60 వేల మందికిపైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. రెండు నెలల కిందట 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు రూ.9 లక్షలు వెచ్చించి తెనాలి, విజయవాడ ప్లాట్‌ఫారాల ఎదుట రోడ్లను అభివృద్ధి చేశారు. పగుళ్లిచ్చిన రోడ్లకు మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

సీఎం పర్యటించే మార్గాల్లో పక్కాగా ఏర్పాట్లు

ఆసుపత్రి వద్ద మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ మయూర్ అశోక్, జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం ప్రభుత్వ సమగ్రాసుపత్రిలో కానూరి-జింకానా మాతా శిశు సంరక్షణ కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించనున్నారని.. ఆయన పర్యటించే ప్రాంతాల్లో రహదారుల గోతులు పూడ్చేలా ప్యాచ్ వర్కులు, మురుగుకాలువలను శుభ్రం చేయడం, ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. గురువారం పోలీస్ కవాతు మైదానం నుంచి నగరంపాలెంవైపు, జీజీహెచ్ వరకు విభాగాధిపతులతో కలిసి పర్యటించి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కవాతు మైదానం నుంచి జీజీహెచ్ వరకు పారిశుద్ధ్యం, ఆక్రమణల తొలగింపు, ప్యాచ్‌వర్క్‌లు వెంటనే చేపట్టడానికి అధికారులకు విధులు కేటాయించామన్నారు. నగరంపాలెం ప్రధానరోడ్డులో వేగ నిరోధకాన్ని తొలగించాలని, రహదారి, డివైడర్ల పక్కన మట్టికుప్పలు లేకుండా చూడాలన్నారు. నిర్మాణ వ్యర్థాలను, రహదారి వెంట ఉన్న ట్రావెల్స్, ఇతర పార్కింగ్ వాహనాలను తొలగించాలని ఆదేశించారు. పర్యటనలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సీహెచ్.శ్రీనివాస్, సిటీప్లానర్ రాంబాబు, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

పోలీసుశాఖ బందోబస్తు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం గుంటూరు వస్తున్న సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గురువారం పోలీసు కవాతుమైదానంలో అధికారులు, సిబ్బందితో ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటించే ప్రాంతాల్లో బీడీ టీమ్ బృందాలు తనిఖీలు చేయాలన్నారు. ఏఎస్పీ రవికుమార్, డీఎస్పీలు అజీజ్, అరవింద్, బెల్లం శ్రీనివాస్ సీఐలు ఉన్నారు.

పోలీసు కవాతుమైదానంలో అధికారులతో ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీ, డీఎస్పీలు

వందరోజుల కార్యాచరణ పరిశీలన

సామర్థ్యాలు పరిశీలిస్తున్న డీఈవో సలీంబాషా

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఎస్ఏ, ఎఫ్ఏ పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి సామర్థ్యాలను మెరుగుపరచాలని.. ప్రత్యేక తరగతులకు పదోతరగతి విద్యార్థులంతా హాజరయ్యేలా చూడాలని డీఈవో సలీం బాషా సూచించారు. గురువారం గుంటూరు రూరల్ మండలం అంకిరెడ్డిపాలెం, వెంగళాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, నేర్చుకునే సామర్థ్యాలు పరిశీలించారు. పదోతరగతి విద్యార్థులకు అమలవుతున్న వంద రోజుల కార్యాచరణ పరిశీలించారు. పాఠశాలకు హాజరుకాని విద్యార్థుల గురించి వారి తల్లిదండ్రులతో మాట్లాడాలని ఆదేశించారు.

ఉర్దూ పాఠశాలలో తనిఖీ

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: బడి ఈడు పిల్లలంతా పనులకు వెళ్లకుండా పాఠశాలల్లో ఉండేలా చూడాలని ఉర్దూ డీఐ షేక్ ఎండీ ఖాసిం అన్నారు. గురువారం చౌత్రా కూడలిలోని ప్రభుత్వ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో తనిఖీ చేశారు. రికార్డులు, విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. పాఠశాల పరిధిలోని ప్రాంతాల్లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. హెచ్ఎం నసీమాబేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో డీఐ ఖాసిం

భక్తులకు క్షమాపణ చెప్పాలి

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: భక్తుల మనోభావాలను గాయపరిచిన ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. గుంటూరులోని జనచైతన్య వేదిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో వారు తిరుమల లడ్డూలో జంతు కొవ్వు కలిసిందని ఆరోపించారని, సీబీఐ నివేదికలో అలా జరగలేదని స్పష్టంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం రాజధాని పేరుతో రూ.కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందన్నారు. రూ.3 లక్షల కోట్ల అప్పులు చేసిందని, ప్రతి నెలా రూ.7 వేల కోట్లను వడ్డీగా చెల్లిస్తోందన్నారు. లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

బోధన, సేవలో ఆదర్శనీయురాలు

కృష్ణప్రియ, సుబ్రహ్మణ్యంలను సత్కరిస్తున్న హెచ్ఎం వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పాఠశాలలో పని చేసిన 8 నెలల కాలంలోనే ఉపాధ్యాయురాలు కృష్ణప్రియ విద్యార్థులు, ఉపాధ్యాయుల అభిమానాన్ని చూరగొన్నారని ప్రధానోపాధ్యాయుడు ఎన్.వేణుగోపాలరావు అన్నారు. గురువారం కొత్తపేట జలగం రామారావు మెమోరియల్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా చేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న కొండగుంటూరు కృష్ణప్రియ, సుబ్రహ్మణ్యం దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీడ్కోలు సభలో హెచ్ఎం మాట్లాడుతూ కృష్ణప్రియ విద్యాబోధనలో ప్రత్యేకతను చాటడమే కాకుండా రెండు భవనాల మధ్య స్కై బ్రిడ్జి నిర్మాణం, వాటర్ ప్లాంటు, బాలికల మరుగుదొడ్లకు సదుపాయాల ఏర్పాటుకు ఆర్థికంగా సహకరించారన్నారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజమైన కులపతి వ్యాసభగవానుడే

మాట్లాడుతున్న గరికపాటి నరసింహారావు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వ్యాసభగవానుడే నిజమైన కులపతి అని ఆధ్యాత్మిక ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు అన్నారు. పట్టాభిపురం శ్రీసత్యనారాయణస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా వాల్మీకి మహర్షి రచించిన యోగవాశిష్టంపై గురువారం ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. గరికపాటి ప్రవచనం చేస్తూ నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల్లో ఎక్కడెక్కడి నుంచో విద్యార్థులు ఎటువంటి ప్రయాణ సౌకర్యాలు లేని రోజుల్లో నడిచివచ్చి విద్యాభ్యాసం చేసేవారన్నారు. అసలైన విశ్వవిద్యాలయాలంటే అవేనన్నారు. నేడు సమాజంలో వీధికి ఒక వర్సిటీని ఏర్పాటు చేసి.. వీధి బడులుగా మార్చారన్నారు. మంచి సలహాలిచ్చే జ్ఞానులైనవారు, ముక్కుసూటిగా చెప్పే వ్యక్తులు, పరిపాలనలో పూర్తి త్యాగభావంతో ఉండేవారు పరిపాలన చేస్తే.. ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుందన్నారు. సంసారంలో సరసభాషణం అవసరమన్నారు.

రహదారి నిర్మాణమెప్పుడు?

సుద్దపల్లి డొంకరోడ్డులోని పున్నారావు కల్యాణ మండపం ఎదురు రోడ్డు నిర్మాణ పనులపై అధికారులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో రూ.9 లక్షల అంచనా వ్యయంతో రోడ్డు నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. దీనిలో భాగంగా సైడు కాలువలు నిర్మించారు. రోజులు గడుస్తున్నా రోడ్డు పనులు చేపట్టడం లేదు. అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

పొంచి ఉన్న ముప్పు

చౌత్రా సెంటర్‌లో ఇళ్ల మధ్య విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. దీనిచుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయలేదు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరచూ నిప్పు రవ్వలు వస్తున్నాయని ఆ ప్రాంతవాసులు తెలిపారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదని చెప్పారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

ఎండైనా.. వానైనా.. ఆరుబయటే

సినిమా థియేటర్లలో వాహనాలకు రక్షణ కొరవడుతోంది. పార్కింగ్ ఫీజు రూ.20 వసూలు చేస్తున్న థియేటర్ల నిర్వాహకులు నీడ కల్పించటం లేదు. వాహనాలు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తున్నాయని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. సదుపాయాలపై రెవెన్యూశాఖ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నందునే ఈ పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

జీజీహెచ్ అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రి అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతల సహకారం అభినందనీయమని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. జింకానా ఆర్థిక సహాయంతో నిర్మించిన మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబునాయుడు వస్తున్నందున ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ట్రాఫిక్, వాహనాల పార్కింగ్ గురించి పోలీసు అధికారులకు సూచనలిచ్చారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు ప్రభుత్వాస్పత్రికి మహర్దశ తీసుకొచ్చామన్నారు. గత వైకాపా పాలనలో ఆసుపత్రిలో కనీస వసతులు కూడా కల్పించకపోవడంతో రోగులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. జీజీహెచ్‌లో ఓపీ కేంద్రాల సంఖ్య పెంచామని, కార్పొరేట్‌కు దీటుగా వైద్యసేవలు పేదప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు.

అసమానతలు పెంచేలా నిర్ణయాలు ఉండకూడదు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వాల నిర్ణయాలు ఆర్థిక అసమానతలు పెంచకూడదని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు విజయకుమార్ అన్నారు. గురువారం జనచైతన్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చర్చలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఓ వైపు పేదలు, సామాన్యులు తమ ఆదాయంలో 40 శాతం వివిధ పన్నుల రూపంలో ప్రభుత్వాలకు చెల్లిస్తుంటే మరో వైపు అత్యధిక ధనవంతులు పారిశ్రామిక రాయితీల పేరుతో వేలాది కోట్ల రూపాయల విలువైన భూములు, సహజ వనరులను అప్పనంగా పొందుతున్నారన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ దేశంలో దాదాపు 400 మంది బిలియనీర్లు దేశ స్థూల ఉత్పత్తిలో సగభాగం సంపదను కలిగి ఉన్నారని చెప్పారు. మరోవైపు అత్యధిక పేదలు ఉన్న దేశంగా భారత్ కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయరెడ్డి, విశ్రాంత అడిషనల్ ఎస్పీ చలపతిరావు, సాంబశివరావు, హనుమంతరెడ్డి, వేణుగోపాల్, రాజశేఖర్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్ పోలీసుల శిక్షణ ప్రారంభం

పోలీసు కవాతు మైదానంలో ఏఎస్పీ హనుమంతుకు గౌరవ వందనం చేస్తున్న సిబ్బంది

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసులకు గురువారం వార్షిక శిక్షణ ప్రారంభించారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఏఆర్ విభాగం పోలీసు వ్యవస్థకు వెన్నెముక వంటిదన్నారు. సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, ఆయుధాల వినియోగ నైపుణ్యం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యం మరింత మెరుగుపడేలా శిక్షణ ఇస్తారు. ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, శ్రీనివాసరావు, రామకృష్ణారెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

రాత్రికి రాత్రే కాంక్రీట్ పునాదులు

మండిపడ్డ వాకర్లు, స్థానికులు

వివాదాస్పద నిర్మాణాల వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న వాకర్లు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: చుట్టుగుంట చెరువు (మల్లప్పకుంట) వాకింగ్ ట్రాక్ వద్ద బుధవారం ఓ ప్రకటన ఏజెన్సీ ప్రతినిధులు బోర్డుల ఏర్పాటుకు రాత్రికి రాత్రే తొమ్మిది సిమెంట్ కాంక్రీట్ పునాదులు నిర్మించడంతో స్థానికులు, వాకర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతుల్లేనందునే రాత్రి వేళ ఎవరికీ తెలియకుండా పునాదులు నిర్మించి మట్టిని చెరువులోకి తోసేశారని చెప్పారు. ఈ స్థలం దేవాదాయశాఖకు చెందినది కావడంతో స్థానికులు ఆ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. జీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. దేవాదాయశాఖ కార్యనిర్వాహకల అధికారి విజయ ఆ స్థలం పరిశీలించి నిర్మాణాలకు సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని చెప్పారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కొంతమంది పట్టణ ప్రణాళిక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అవినీతి కారణంగానే ఏజెన్సీ ప్రతినిధులు ఇక్కడ రాత్రివేళ నిర్మాణాలు చేపట్టారని స్థానికులు ఆరోపించారు. జీఎంసీ కమిషనర్ విచారణ చేయించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారులు జేసీబీతో పునాదులను తొలగించారు. 'న్యూస్‌టుడే' సిటీప్లానర్ రాంబాబు వివరణ కోరగా.. చుట్టుగుంట చెరువు వద్ద ప్రకటన బోర్డులకు గత నవంబరులోనే అనుమతి ఇచ్చామన్నారు. ఆ స్థలం విషయంలో ఏదైనా వివాదం ఉందేమో పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అధికారులు స్పందించకపోతే 2 నుంచి రిలే దీక్షలు

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ ఉద్యోగులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు డిమాండ్ చేశారు. గురువారం ఆర్టీసీ ఉద్యోగులు బస్టాండులో డిపో కార్యదర్శి రత్నాకర్ ఆధ్వర్యంలో రెడ్ బ్యాడ్జీలు ధరించి మూడో రోజు నిరసన చేపట్టారు. నరసింహారావు మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం అమల్లోకి వచ్చినప్పట్నుంచి ఉద్యోగులు తీవ్ర పని ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టోపీ శ్రీను తెలిపారు. అధికారులు స్పందించకపోతే ఫిబ్రవరి 2 నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రకాష్, ఖాసిం, కృష్ణవేణి, ఎస్.వెంకటేశ్వరరావు, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయం కేసులో ఇద్దరి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ అబ్దుల్ అజీజ్

పట్నంబజారు, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న ఇజ్రాయెల్‌పేటకు చెందిన సయ్యద్ బాషా, శారదాకాలనీకి చెందిన గుంజి గోపీకృష్ణలను గురువారం అరెస్టు చేసినట్టు పాతగుంటూరు పోలీసులు తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో డీఎస్పీ అబ్దుల్ అజీజ్ వివరాలు వెల్లడించారు. బాషా, గోపీకృష్ణ గంజాయికి అలవాటు పడ్డారని చెప్పారు. అరకు నుంచి తెచ్చి స్థానికంగా చిన్న ప్యాకెట్లలో విక్రయిస్తున్నారన్నారు. గురువారం కాకానిరోడ్డులో గంజాయి విక్రయిస్తున్నట్టు సమాచారం తెలుసుకుని సీఐ వెంకటప్రసాద్ సిబ్బందితో వెళ్లి వారిని అరెస్టు చేశారని చెప్పారు. 1.300 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారన్నారు. తరచుగా పట్టుబడ్డవారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరించారు.

తూకంలో మోసం... కళ్లెదుటే మాయాజాలం

పట్నంబజారు, న్యూస్‌టుడే

తూకాల్లో మోసాలకు అడ్డుకట్ట పడడం లేదు. ప్రత్యేకించి చేపల వ్యాపారుల్లో కొందరు తప్పుడు తూకాలతో వినియోగదారులను మోసగిస్తున్నారు. మణిపురం బ్రిడ్జి సెంటర్, పాతగుంటూరు క్రిస్టియన్‌పేట, దర్గా రోడ్డు, ఏటుకూరు రోడ్డు ప్రాంతాల్లో వీరు కాటా రాళ్లపై ముద్రలు వేయించడం లేదు. దీంతో కిలోకు 200 గ్రాముల నుంచి 300 గ్రాముల వరకు కొనుగోలుదారులు నష్టపోతున్నారు. ఇటీవల తూనికలు, కొలతలశాఖ అధికారులు దర్గారోడ్డు, మణిపురం బ్రిడ్జి సెంటర్లలోని చేపల విక్రయాల దుకాణాలపై దాడులు చేసి తప్పుడు తూకాలు వేస్తున్న నలుగురు వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. అయినా.. పరిస్థితిలో మార్పు రాలేదు. కొంతమంది వ్యాపారులైతే ఎలక్ట్రానిక్ కాటాలను మార్చి మోసగిస్తున్నారు. మరికొందరు అరిగిపోయిన కాటారాళ్లను వినియోగిస్తున్నారు. దీన్ని గుర్తించి ఎవరైనా ప్రశ్నిస్తే.. వ్యాపారులు వాదనకు దిగుతున్నారు. తూనికలు, కొలతలశాఖలో సిబ్బంది కొరత పీడిస్తుండడంతో అన్ని ప్రాంతాలపై నిఘా ఉండడం లేదు.

ఇలా గుర్తించండి..

తప్పుడు తూకాలను ఎలా గుర్తించాలో ప్రజలకు అవగాహన కలిగిస్తున్నాం. మోసపూరిత కాటాలతో వినియోగదారుల్ని మోసగించే వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. వినియోగదారులు సైతం కొనుగోలు సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. తొలుత వారి సెల్‌ఫోన్‌ను ఇంటి దగ్గర తూకం వేయాలి. బరువు 450 గ్రాములు ఉంటే ఓ కాగితంపై నోట్ చేసుకోవాలి. మార్కెట్లో వస్తువులు కొనేటప్పుడు కాటాపై ఆ సెల్‌ఫోన్ తూకం వేయాలి. అక్కడ 450 గ్రాములకు మించి బరువు ఉంటే తూకంలో తేడా ఉన్నట్టు లెక్క. వెంటనే మాకు సమాచారం అందిస్తే సదరు నిర్వాహకుడిపై కేసు నమోదు చేస్తాం. **- సునీల్‌రాజు, తూనికలు, కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్**

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

కార్యక్రమంలో ట్రాఫిక్, రవాణాశాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రహదారి భద్రత అందరి బాధ్యత అని ట్రాఫిక్ డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు, రవాణాశాఖ అధికారులు గురువారం హిందూకళాశాల కూడలిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శిరస్త్రాణం ధరించాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, మితిమీరిన వేగంతో వెళ్లకూడదని తెలియజేశారు. ట్రాఫిక్ సీఐ సింగయ్య, ఎస్సై నజీర్ సాహెబ్, రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు


ఆకట్టుకుంటున్న విద్యుద్దీపాలంకరణ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పట్టాభిపురంలోని శ్రీకంచి కామకోటి పీఠ హరిహర దత్తక్షేత్రంలో కొలువైన శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి 49వ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి జరుగుతాయని ఆలయ కమిటీ ఛైర్మన్ చావలి గణపతి, నిర్వాహకుడు రావిపాటి సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 30న అంకురారోపణ, ధ్వజారోహణం, స్వామివారిని పెండ్లి కుమారుడిని చేయడంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. శనివారం రమా సహిత సత్యనారాయణస్వామి దివ్య కల్యాణ మహోత్సవం, అన్నదానం, ఆదివారం స్వామివారికి ఊంజల్‌సేవ, ప్రసన్నాంజనేయ స్వామికి మన్యుసూక్తంతో అభిషేకం, అర్చన, సోమవారం వసంతోత్సవం, శ్రీచక్రస్నానం, పూర్ణాహుతితో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని వివరించారు. స్వామి కల్యాణోత్సవానికి అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయం నుంచి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు పంపుతారని తెలియజేశారు.

వినుకొండ బ్రాంచి విచారణ నివేదిక ఆమోదం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వినుకొండ బ్రాంచిలో జరిగిన అక్రమాలపై విధించిన 51వ విచారణ నివేదికపై పాలకవర్గ సమావేశంలో బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ఆమోదం తెలిపారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో బోర్డు సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ బ్యాంకు రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రతి వారం రికవరీపై సమీక్షించి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో నాబార్డు డీడీఎం శరత్, డీసీసీబీ సీఈవో ఫణికుమార్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

బీఎల్ఏల వివరాలు అందించాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: పోలింగ్ కేంద్రాల వారీగా బీఎల్ఏల వివరాలను ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశమయ్యారు. జిల్లాలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కొనసాగుతుందన్నారు. ఓటరు దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు సూచించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

నేడు, రేపు జిల్లాలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని పర్యటన

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. ఈనెల 30న ఉదయం 10.30 గంటలకు గుంటూరు సర్వజనాసుపత్రిలో నిర్మించిన మాతా శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు ఏపీ సీఆర్డీఏకి సంబంధించిన అంశాలపై చర్చించేందుకు రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సమావేశం అవుతారు. 31న ఉదయం 10 గంటలకు జింకానా సభ్యుడు డాక్టర్ రాజా కరణం ఆధ్వర్యంలో సర్వజనాసుపత్రిలో ఏర్పాటు చేసిన సుశ్రుతుడు విగ్రహ విష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 10.30 గంటలకు కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమంలో పెమ్మసాని హాజరవుతారు. సాయంత్రం 4 గంటలకు పెదనందిపాడు మండలంలోని కొప్పర్రు గ్రామంలో కొప్పర్రు ఎత్తిపోతల పథకం పునఃప్రారంభోత్సవం చేస్తారన్నారు.

విదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రాబోయే 20, 30 సంవత్సరాల్లో విదేశాలకు వెళ్లకుండా సంపాదించే శక్తి మన దేశంలోనే వస్తుందని చైతన్య సారధి ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ బిక్కసాని పూర్ణ పేర్కొన్నారు. కమ్మజన సేవా సమితి విద్యార్థినుల వసతి గృహంలో గురువారం నిర్వహించిన సమావేశంలో డాక్టర్ పూర్ణ మాట్లాడారు. పని పట్ల శ్రద్ధ ఉంటే లక్ష్యం చేరుకుంటారన్నారు. నెగిటివ్ ఆలోచనల్ని పక్కన పెట్టాలని సూచించారు. ప్రశాంతంగా జీవించడం నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త చల్లా రాజేంద్రప్రసాద్, చైతన్య భారతి ట్రస్ట్ సీఈఓ బాలమోహన్, ఎన్నారై డాక్టర్ జీవన, సమితి అధ్యక్షుడు మల్లెల హరీంద్రనాథ్ చౌదరి, కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, కోశాధికారి కావూరి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఏల వివరాలు అందించాలి

మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: పోలింగ్ కేంద్రాల వారీగా బీఎల్ఏల వివరాలను ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశమయ్యారు. ఖాజావలి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కొనసాగుతుందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు డాక్టర్ టి.సేవాకుమార్(ఆప్), సీహెచ్.వాసు(బీఎస్పీ), వై.వి.సుబ్బారావు(భాజపా), సయ్యద్‌జానీబాషా(కాంగ్రెస్), కె.శివరామయ్య(తెదేపా), సీహెచ్.త్రినాథ్(జనసేన), ఈఆర్వోలు గంగరాజు, చల్లా ఓబులేసు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ఏఈఆర్వోలు పాల్గొన్నారు.

స్పర్శ లెప్రసీపై పోస్టర్ ఆవిష్కరణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్పర్శ లెప్రసీ అవగాహన ప్రచారానికి రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా గురువారం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో ఆవిష్కరించారు. 'వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడడం' నినాదంతో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమాలు జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

రాత్రికి రాత్రే కాంక్రీట్ పునాదులు

మండిపడ్డ వాకర్లు, స్థానికులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: చుట్టుగుంట చెరువు (మల్లప్పకుంట) వాకింగ్ ట్రాక్ వద్ద బుధవారం ఓ ప్రకటన ఏజెన్సీ ప్రతినిధులు బోర్డుల ఏర్పాటుకు రాత్రికి రాత్రే తొమ్మిది సిమెంట్ కాంక్రీట్ పునాదులు నిర్మించడంతో స్థానికులు, వాకర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతుల్లేనందునే రాత్రి వేళ ఎవరికీ తెలియకుండా పునాదులు నిర్మించి మట్టిని చెరువులోకి తోసేశారని చెప్పారు. ఈ స్థలం దేవాదాయశాఖకు చెందినది కావడంతో స్థానికులు ఆ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. జీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. దేవాదాయశాఖ కార్యనిర్వాహకల అధికారి విజయ ఆ స్థలం పరిశీలించి నిర్మాణాలకు సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని చెప్పారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కొంతమంది పట్టణ ప్రణాళిక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అవినీతి కారణంగానే

వివాదాస్పద నిర్మాణాల వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న వాకర్లు

ఏజెన్సీ ప్రతినిధులు ఇక్కడ రాత్రివేళ నిర్మాణాలు చేపట్టారని స్థానికులు ఆరోపించారు. జీఎంసీ కమిషనర్ విచారణ చేయించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారులు జేసీబీతో పునాదులను తొలగించారు. 'న్యూస్‌టుడే' సిటీప్లానర్ రాంబాబు వివరణ కోరగా.. చుట్టుగుంట చెరువు వద్ద ప్రకటన బోర్డులకు గత నవంబరులోనే అనుమతి ఇచ్చామన్నారు. ఆ స్థలం విషయంలో ఏదైనా వివాదం ఉందేమో పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రైతుబజార్ నిర్మాణం ఇంకెన్నాళ్లో..!

పట్టాభిపురం, న్యూస్‌టుడే

రైతుబజార్ నిర్మాణంలో ముందడుగు పడినా ఇంకా కొలిక్కి రాలేదు. ప్రస్తుతం పరదాల కింద.. ఎండకు ఎండుతూ.. వర్షానికి తడుస్తూ కూరగాయలు అమ్ముకోవాల్సిందే. అన్ని వసతులతో కృష్ణనగర్ మోడల్ రైతుబజార్ నిర్మాణానికి నోచుకోకపోవడం వెనుక గత వైకాపా ప్రభుత్వంలో కొందరు అధికారులు, నేతలు అనుసరించిన వైఖరే ప్రధాన కారణం. స్థలం కేటాయించి, నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ ముగిసి అప్పటి ఎమ్మెల్యే భూమిపూజ చేసి గుత్తేదారు పనులు ప్రారంభించాక నిర్మాణాన్ని నిలిపివేశారు.

- రైతుబజార్ నిర్మాణం ఆగిపోవడంతో రైతులు, వినియోగదారులు, డ్వాక్రా సంఘాల సభ్యులు పడుతున్న వెతలు గురించి 'ఈనాడు'లో ప్రతి నెలా కథనాలు ప్రచురితమయ్యాయి. మరోవైపు రైతులు, వినియోగదారుల నుంచి విజ్ఞప్తులు వెల్లడంతో కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు స్పందించారు.
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే గల్లా మాధవి రైతుబజార్‌ను సందర్శించిన సమయంలో పక్కా నిర్మాణం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు. మార్కెటింగ్ శాఖ జేడీ శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ అధికారులు నిర్మాణం నిలిచిపోవడానికి గల కారణాలు వారికి వివరించారు. జీఎంసీ స్థలం బదలాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని పెమ్మసాని.. మేయర్ రవీంద్రకు సూచించారు.

విషయం: కృష్ణనగర్ రైతుబజార్ నిర్మాణంలో ఎడతెగని జాప్యం
ఎప్పటి నుంచి: మూడున్నర సంవత్సరాలుగా..
జాప్యానికి కారణం: స్థలం బదలాయింపులో కొర్రీలు
మంజూరైన నిధులు: మార్కెటింగ్ శాఖ నుంచి రూ.2 కోట్లు
శంకుస్థాపన చేసింది: 2022, జూన్ 24
నిర్మాణం ఎందుకు నిలిచిందంటే: గత ప్రభుత్వంలో కొందరు అధికారులు, ప్రజాప్రతినిధుల నిలకడ లేని నిర్ణయాల వల్ల

కృష్ణనగర్‌లోని రైతుబజార్ పరిస్థితిదీ..

1,322 గజాల స్థలం కేటాయింపు

- ఇటీవల భవిష్యనిధి ప్రాంతీయ కార్యాలయం

సాగుతున్న స్థలం బదలాయింపు ప్రక్రియ

పక్కన సమగ్ర సర్వే చేసి ఆక్రమణ ఉంటే తొలగించి మార్కెటింగ్ శాఖకు అప్పగించాలని అధికారులను మేయర్ కోవెలమూడి రవీంద్ర ఆదేశించారు. దీంతో అధికారుల్లో కొంత కదలిక వచ్చింది. కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని పెట్టి ఆమోదింపజేశారు. 1,322 గజాలు రైతుబజార్ నిర్మాణానికి కేటాయించారు. అయితే కార్పొరేషన్ నుంచి స్థలం బదలాయింపు ప్రక్రియ నెలల తరబడి కొనసాగుతూనే ఉంది. మరో 700 గజాల స్థలం కేటాయించాలని మార్కెటింగ్ శాఖ అధికారులు కోరుతున్నారు.

అధికారులు ఏమన్నారంటే..

- రైతుబజార్ నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు కౌన్సిల్ సమావేశంలో తీర్మానించామని, ఉన్నతాధికారుల పరిశీలనలో ఉందని సిటీప్లానర్ రాంబాబు తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తికాగానే మార్కెటింగ్ శాఖకు అప్పగిస్తామన్నారు. * కార్పొరేషన్ అధికారులు స్థలం కేటాయించగానే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణం చేపడతామని మార్కెటింగ్ ఏడీ సత్యనారాయణ చౌదరి తెలిపారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలో రూ.ల్లో): టమాట 14, వంగ 24, బెండ 28, పచ్చిమిర్చి 37, కాకర 44, బీర 45, క్యాలిఫ్లవర్ 20, క్యాబేజి 20, క్యారెట్ 23, దొండ 45, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 25, గోరుచిక్కుళ్లు 35, దోస 37, సొర 13, పొట్ల 28, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 45, చామదుంప 23, బీట్‌రూట్ 22, కీరదోసకాయ 40, బీన్స్ 65, క్యాప్సికమ్ 55, కొత్తిమీర 20, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 30, అల్లం 75, వెల్లుల్లి 170. **-న్యూస్‌టుడే, పట్టాభిపురం**

ఎంసీహెచ్ బ్లాక్‌ను పరిశీలించిన ఎస్పీ వకుల్‌జిందాల్

నగరంపాలెం, న్యూస్‌టుడే: జీజీహెచ్‌లోని ఎంసీహెచ్ బ్లాక్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్న సందర్భంగా జీజీహెచ్ పరిసర ప్రాంతాలు, ఎంసీహెచ్ బ్లాక్‌ను ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం పరిశీలించారు. ముఖ్యమంత్రి ప్రారంభించే ఎంసీహెచ్ బ్లాక్‌ను బాంబ్ స్క్వాడ్, ఇతర బృందాలతో తనిఖీ చేశారు. గుంటూరు పోలీసు కవాతు మైదానం నుంచి జీజీహెచ్ ఎంసీహెచ్ బ్లాక్ వరకు సీఎం ప్రయాణించే కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. పోలీసు కవాతు మైదానం నుంచి జీజీహెచ్ అత్యవసర వైద్యసేవల విభాగం వరకు రహదారులకు ఇరువైపులా దుకాణాలు తొలగించారు.

కరివెన సత్రం కూల్చివేసిన ఏసీని సస్పెండ్ చేయాలి

గుంటూరు(గోరంట్ల), న్యూస్‌టుడే: 120 ఏళ్ల చరిత్ర ఉన్న శ్రీశైలంలోని అఖిల భారతీయ బ్రాహ్మణ కరివెన నిత్యాన్నదాన సత్రం కట్టడాలను కూల్చివేసిన ఏసీ చంద్రశేఖర్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడు కోనూరు సతీష్‌శర్మ గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలనే ఏసీ చంద్రశేఖర్‌రెడ్డి కుట్రకు పాల్పడి ఉంటారన్నారు. నిర్మాణాలకు అనుమతి కోసం ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించినట్లు చెప్పారు. అయితే అకస్మాత్తుగా ఏసీ చంద్రశేఖర్‌రెడ్డి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా.. కమిటీకి సమాచారం ఇవ్వకుండా దౌర్జన్యంగా సత్రం ప్రహరీని పొక్లెయిన్‌తో ధ్వంసం చేశారన్నారు. సిబ్బంది చెప్తున్నా వినకుండా కూల్చివేశారన్నారు.

సీఎం పర్యటించే మార్గాల్లో పక్కాగా ఏర్పాట్లు

ఆసుపత్రి వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న మేయర్ రవీంద్ర, కమిషనర్ మయూర్ అశోక్, రమణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం ప్రభుత్వ సమగ్రాసుపత్రిలో కానూరి-జింకానా మాతా శిశు సంరక్షణ కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించనున్నారని.. ఆయన పర్యటించే ప్రాంతాల్లో రహదారుల గోతులు పూడ్చేలా ప్యాచ్ వర్కులు, మురుగుకాలువలను శుభ్రం చేయడం, ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. గురువారం పోలీస్ కవాతు మైదానం నుంచి నగరంపాలెంవైపు, జీజీహెచ్ వరకు విభాగాధిపతులతో కలిసి పర్యటించి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కవాతు మైదానం నుంచి జీజీహెచ్ వరకు పారిశుద్ధ్యం, ఆక్రమణల తొలగింపు, ప్యాచ్‌వర్క్‌లు వెంటనే చేపట్టడానికి అధికారులకు విధులు కేటాయించామన్నారు. నగరంపాలెం ప్రధానరోడ్డులో వేగ నిరోధకాన్ని తొలగించాలని, రహదారి, డివైడర్ల పక్కన మట్టికుప్పలు లేకుండా చూడాలన్నారు. నిర్మాణ వ్యర్థాలను, రహదారి వెంట ఉన్న ట్రావెల్స్, ఇతర పార్కింగ్ వాహనాలను తొలగించాలని ఆదేశించారు.

కల్తీ నెయ్యిపై జగన్ అసెంబ్లీలో చర్చకు రావాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కల్తీ నెయ్యి వ్యవహారంపై వైకాపా అధ్యక్షుడు జగన్‌కు ధైర్యం ఉంటే అసెంబ్లీలో చర్చకు రావాలని ఎమ్మెల్యే గల్లా మాధవి సవాల్ విసిరారు. క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. దేవుడిపై నమ్మకం లేకే జగన్ ఈ అపవిత్ర చర్యలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. కల్తీ నెయ్యితో లడ్డూలు తయారుచేసి కోట్లాది భక్తుల మనోభావాలను వైకాపా ప్రభుత్వం దెబ్బ తీసిందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ విమర్శించారు.

బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు

ఆకట్టుకుంటున్న విద్యుద్దీపాలంకరణ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పట్టాభిపురంలోని శ్రీకంచి కామకోటి పీఠ హరిహర దత్తక్షేత్రంలో కొలువైన శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి 49వ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి జరుగుతాయని ఆలయ కమిటీ ఛైర్మన్ చావలి గణపతి, నిర్వాహకుడు రావిపాటి సత్యనారాయణ తెలిపారు. ఈనెల 30న అంకురారోపణ, ధ్వజారోహణం, స్వామివారిని పెండ్లి కుమారుడిని చేయడంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. శనివారం రమా సహిత సత్యనారాయణస్వామి దివ్య కల్యాణ మహోత్సవం, అన్నదానం, ఆదివారం స్వామివారికి ఊంజల్‌సేవ, ప్రసన్నాంజనేయ స్వామికి మన్యుసూక్తంతో అభిషేకం, అర్చన, సోమవారం వసంతోత్సవం, శ్రీచక్రస్నానం, పూర్ణాహుతితో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని వివరించారు. స్వామి కల్యాణోత్సవానికి అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయం నుంచి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు పంపుతారని తెలియజేశారు.

ఆకట్టుకున్న సంగీత కచేరీలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీసిద్ధేశ్వర పీఠపాలిత ఓంకార క్షేత్రం శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల విశ్రాంత అధ్యాపకురాలు చివుకుల పరమేశ్వరి శిష్య బృందం గురువారం రాత్రి వీణ, గాత్ర కచేరీలు చేశారు. నిర్వాహకులు కళాకారులకు జ్ఞాపికలు ఇచ్చి సత్కరించారు. కార్యక్రమాన్ని ఎన్.నారాయణమూర్తి, ఎం.కృష్ణమూర్తి తదితర కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

భక్తి ప్రపత్తులతో సహస్రనామ పారాయణం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో గురువారం భీష్మ ఏకాదశి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించారు. తొలుత కోగంటి వేంకట శ్రీరంగనాయకి నిర్వహణలో గోష్ఠి సభ్యుల సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు.

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రామనామ క్షేత్రంలో ఆలయ ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు నిర్వహణలో లక్ష్మణ సహిత సీతారాములకు పంచామృతాలతో అభిషేకం, తిరుమంజన సేవ నిర్వహించారు. గీతా మందిరంలో భగవద్గీత పారాయణం చేశారు.

వినుకొండ బ్రాంచి విచారణ నివేదిక ఆమోదం

కలెక్టరేట్(గుంటూరు): వినుకొండ బ్రాంచిలో జరిగిన అక్రమాలపై విధించిన 51వ విచారణ నివేదికపై పాలకవర్గ సమావేశంలో బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ఆమోదం తెలిపారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో బోర్డు సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ బ్యాంకు రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రతి వారం రికవరీపై సమీక్షించి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో నాబార్డు డీడీఎం శరత్, డీసీసీబీ సీఈవో ఫణికుమార్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

నిజమైన కులపతి వ్యాసభగవానుడే

మాట్లాడుతున్న గరికపాటి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వ్యాస భగవానుడే నిజమైన కులపతి అని ఆధ్యాత్మిక ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు అన్నారు. పట్టాభిపురం శ్రీసత్యనారాయణస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా వాల్మీకి మహర్షి రచించిన యోగవాశిష్టంపై గురువారం ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. గరికపాటి ప్రవచనం చేస్తూ నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల్లో ఎక్కడెక్కడి నుంచో విద్యార్థులు ఎటువంటి ప్రయాణ సౌకర్యాలు లేని రోజుల్లో నడిచివచ్చి విద్యాభ్యాసం చేసేవారన్నారు. అసలైన విశ్వవిద్యాలయాలంటే అవేనన్నారు. నేడు సమాజంలో వీధికి ఒక వర్సిటీని ఏర్పాటు చేసి.. వీధి బడులుగా మార్చారన్నారు. మంచి సలహాలిచ్చే జ్ఞానులైనవారు, ముక్కుసూటిగా చెప్పే వ్యక్తులు, పరిపాలనలో పూర్తి త్యాగభావంతో ఉండేవారు పరిపాలన చేస్తే.. ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుందన్నారు. సంసారంలో సరసభాషణం అవసరమన్నారు.

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

బ్రాడీపేట: రాష్ట్రంలో కళాజాత బృందాలను ప్రభుత్వం ఆదుకోవాలని కళాకారులు డిమాండ్ చేశారు. బ్రాడీపేటలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కళాకారులు వై.వెంకటేశ్వరరావు, సతీష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కళాజాత బృందాలు ప్రదర్శనలు చేపడతాయని, అందుకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ద్వారా గతంలో జిల్లాల వారీగా బడ్జెట్ ఉండేదన్నారు. టెండర్లు పిలవకుండా మార్టూరుకు చెందిన ఒక్కరికే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో రూ.1.25 కోట్లు ఇచ్చారన్నారు. ఆయనే 1902 కార్యక్రమాలు ఇవ్వడంతో రాష్ట్రంలోని ఇతర జిల్లాల కళాకారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రానున్న రోజుల్లో కళాజాత ప్రదర్శనలు టెండర్ల ద్వారానే కళాకారులకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కళాకారులు జైరాజు, కృష్ణవేణి పాల్గొన్నారు.

బ్రాడీపేటలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వద్ద కళాజాత కళాకారుల నిరసన

నిబంధనలు మార్చేసి.. నిధులు దోచేసి..

అమరావతి రోడ్డులో ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, నాయకులు

గోరంట్ల, న్యూస్‌టుడే: గత వైకాపా హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు సిట్ నిగ్గు తేల్చిందని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. గోరంట్ల వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయం నుంచి చిల్లీస్ కూడలి వరకు ప్రదర్శన చేపట్టారు. రామాంజనేయులు మాట్లాడుతూ పూర్తిగా రసాయనాలతో నెయ్యి తయారు చేసి కోట్లాది లడ్డూలు సరఫరా చేశారని, ఇది మహా పాపమని పేర్కొన్నారు. ఈ కుంభకోణంలో రూ.230 కోట్లు స్వామి వారి నిధులను దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. తితిదే నిబంధనలు మార్పులు చేసి అర్హత లేని కంపెనీలకు టెండర్లు కట్టబెట్టి కల్తీకి బాటలు వేశారన్నారు. హిందూ దేవాలయాలపై దాడులు, సంప్రదాయాలపై అవమానాలు, తిరుమల పవిత్రను దెబ్బతీసే అనేక సంఘటనలు గత ప్రభుత్వంలో జరిగాయన్నారు. ఇప్పటికైనా కల్తీ చేసిన వారు క్షమాపణ కోరాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, కూటమి నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంత చదివింది లెక్క కాదు.. దృక్పథం ముఖ్యం



విజేతలతో అతిథులు, నిర్వాహకులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఎంత చదివారు, ఎన్ని మార్కులొచ్చాయన్నది లెక్క కాదు.. ఉన్నత శిఖరాలు చేరేందుకు దృక్పథం ఏవిధంగా ఉందన్నదే ముఖ్యమని ఎంఎస్ఎల్ రినోవబుల్ ఎనర్జీ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కెటింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్వీ రావు అన్నారు. అమరావతి రోడ్డులోని హిందూ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో మూడు రోజులుగా 'మేధో స్ఫూర్తి 2026-మీలో ఎవరు చాణక్య' పేరున మేనేజ్‌మెంట్ ఫెస్ట్ జరిగింది. గురువారం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రిన్సిపల్ ఎస్వీ రమణ అధ్యక్షత వహించారు. పలు అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలు పరిమళ, ముకేశ్, ఫణీంద్ర, ఐశ్వర్య బృందాలు, కార్తికేయకు ఎస్వీ రావు పతకాలు, ట్రోఫీ, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. సభలో ఎంసీఏ హెచ్‌వోడీ రాజ్యలక్ష్మి, ఐక్యూఏసీ డైరెక్టర్ కె.లలిత, తులసి సీడ్స్ హెచ్ఆర్ మేనేజర్లు రవీంద్ర కుమార్, అరుణ్ బాబు చక్రవర్తి, బాజీబాబు, చల్లా వైష్ణవి, కల్యాణి, వేదవతి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ వసూలుకు ప్రభుత్వ శాఖల సహకారం అవసరం

కలెక్టరేట్(గుంటూరు): జిల్లాలో జీఎస్టీ వసూలుకు సంబంధిత శాఖలు వాణిజ్య పన్నుల శాఖకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో గురువారం వాణిజ్య పన్నులు, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ, ఇంజినీరింగ్, విద్య, పరిశ్రమల శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పనుల టెండర్లలో జీఎస్టీలో నమోదైన సంస్థలు మాత్రమే పాల్గొనేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పనులు నిర్వహించిన సంస్థలకు బిల్లులు మంజూరు సమయంలో జీఎస్టీ చెల్లింపులను పరిశీలించాలన్నారు. చెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై కేసులు నమోదుకు వాణిజ్య పన్నుల శాఖకు పోలీస్ అధికారులు సహకారం అందించాలన్నారు. మొండి బకాయిదారుల నుంచి నగదు వసూలుకు రెవెన్యూ రికవరీ చట్టం అమలుకు రెవెన్యూ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు డివిజన్ సంయుక్త కమిషనర్ బి.గీతామాధురి, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, డీపీవో నాగసాయికుమార్, హౌసింగ్ పీడీ ప్రసాద్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డీఈవో సలీంబాషా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024. E-Mail : iob1178@iob.in.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు **తేది:31-12-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.3,80,31,340.07 పై (అక్షరాల మూడు కోట్ల ఎనభై లక్షల ముప్పై ఒక వేల మూడు వందల నలభై రూపాయల ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచి** యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** మరియు **"అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై **తేది.16-02-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది"** అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత/తనఖాదారు పేరు & చిరునామా : మెస్సర్స్ ఓమ్ పౌల్ట్రీ ఫారమ్స్, భాగస్వామ్య సంస్థ, జి.టి. రోడ్డు, చినకొండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. **ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్నర్స్ : శ్రీ పరుచూరి మాధవరావు (మేనేజింగ్ పార్ట్నర్ / తనఖాదారు/ హామీదారు)**, జి.టి. రోడ్డు, చినకొండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. **శ్రీమతి పరుచూరి నాగరాజ కుమారి**, భర్త : శ్రీ పరుచూరి మాధవరావు **(పార్ట్నర్/తనఖాదారు/హామీదారు)**, జి.టి. రోడ్డు, చినకొండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. **శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ**, తండ్రి : శ్రీ పరుచూరి మాధవరావు **(పార్ట్నర్/తనఖాదారు/హామీదారు)**, ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, సాయి వెంకటాద్రి అపార్ట్‌మెంట్స్, విజయపురి కాలనీ, 5వ లేన్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006. **శ్రీమతి పరుచూరి వెంకట శ్రీలక్ష్మి**, భర్త : శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ **(పార్ట్నర్/హామీదారు)**, ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, సాయి వెంకటాద్రి అపార్ట్‌మెంట్స్, విజయపురి కాలనీ, 5వ లేన్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006. **హామీదారు/తనఖాదారు పేరు & చిరునామా: శ్రీమతి** ఎస్. సుధా వాహిని, తండ్రి : శ్రీ పరుచూరి మాధవరావు (హామీదారు/తనఖాదారు), **జిపిఎ హోల్డర్: శ్రీ పరుచూరి మాధవరావు (మేనేజింగ్ పార్ట్నర్/తనఖాదారు)** జి.టి. రోడ్డు, చినకొండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001.

NPA తేది. 23.05.2024	డిమాండ్ నోటీసు తేది : 30.05.2024
డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.23-05-2024 నాటికి రూ.4,34,06,207/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.	
స్వాధీనత నోటీసు తేది: 03.08.2024,	స్వాధీనత నోటీసు పేపరు ప్రచురణ తేది: 06.08.2024
స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.23-05-2024 నాటికి రూ.4,34,06,207/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.	

స్థిరాస్తుల వివరములు:

1. గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, నడింపాలెం గ్రామం మరియు పంచాయితీ, చినకొండ్రుపాడు, నడింపాలెం డి.నెం.129/3, 111/3M. 111-3L3, 139, 111/3L5, 1113M , 129/3, 111/3L4, 111/3M వద్ద గల యావత్తు ఆస్తి.

ఐటమ్-1: డాక్యుమెంట్ నెం.2483/1994 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: (శ్రీ పరుచూరి మాధవరావు గారిచే ఎగ్జిక్యూట్ చేయబడిన గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.746/2007 ప్రకారం): గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.1.02 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఎన్‌హెచ్-5, **దక్షిణం :** ఆర్. వెంకటేశ్వరరావు గారి భూమి, **పడమర :** ఎ. వీర రాఘవులు గారి భూమి, **ఉత్తరం :** కె.లక్ష్మీ కుమారి గారి భూమి.

ఐటమ్-2: డాక్యుమెంట్ నెం.176/1999 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.2.32 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** పి. వెంకటేశ్వరరావు మరియు పి. మాధవరావు గార్ల భూమి, **దక్షిణం :** ఇతరుల ఆస్తి, **పడమర :** విశ్వనగర్ యొక్క భూమి, **ఉత్తరం :** ఎ. వీర రాఘవులు గారి భూమి.

ఐటమ్-3: డాక్యుమెంట్ నెం.1807/1996 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.0.72 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** బాబులాల్ రమేష్ కుమార్ కంకరియా గారి భూమి, **దక్షిణం :** పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, **పడమర :** నాయుడు ట్యాంక్ బంక్, **ఉత్తరం :** వేములపల్లి రామ్ ప్రసాద్ గారి భూమి.

ఐటమ్-4: డాక్యుమెంట్ నెం.2763/1999 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.0.52 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** పరుచూరి మాధవరావు మరియు ఇతరుల భూమి, **దక్షిణం :** సొంత ఆస్తి, **పడమర :** సర్కార్ పోరంబోకు కాట, **ఉత్తరం :** ఎ. వీర రాఘవులు గారి భూమి.

ఐటమ్-5: డాక్యుమెంట్ నెం.719/2002 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.0.51 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** ఆళ్ళ పరమేశ్వరుడు గారి భూమి, **దక్షిణం :** పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, **పడమర :** పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, **ఉత్తరం :** ఆళ్ళ వీరాస్వామి గారి భూమి.

ఐటమ్-6: డాక్యుమెంట్ నెం.718/2002 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.1.15 సెంట్లు (డి.నెం.111/ఎల్3 లోని ఎ.0.92 సెంట్లు మరియు డి.నెం.139 లోని ఎ.0.23 సెంట్లు) విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** ఏలూరి వీరయ్యగారి అమ్మిన భూమి, **దక్షిణం :** సొంత భూమి, **పడమర:** నాయుడు చెరువు కట్ట, **ఉత్తరం :** ఆళ్ళ మల్లయ్య సన్స్ వీరయ్య మరియు వెంకటేశ్వర్లు గార్ల భూమి.

ఐటమ్-7: డాక్యుమెంట్ నెం.1861/2001 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.1.11 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** ఎన్‌హెచ్-5, **దక్షిణం :** పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, **పడమర :** పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, **ఉత్తరం :** కె వి సుబ్బారావు గారు ఇతరులకు అమ్మిన భూమి.

ఐటమ్ 1 నుండి 7వరకు మొత్తం విస్తీర్ణం ఎ.7.35 సెంట్లు, దీనిలో ఎ.0.23 సెంట్లు రోడ్డు విస్తరణ కొరకు వదిలిపెట్టారు మరియు మరొక ఎ.1.96 సెంట్లు (ఐటమ్ నెం.2లోని ఎ.0.52 సెంట్లు, ఐటమ్ నెం.4 లోని ఎ.0.52 సెంట్లు మరియు ఐటమ్ నెం.6 లోని ఎ.0.92 సెంట్లు) అసైన్డ్ భూమి కొరకు వదిలిపెట్టారు. వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం వాల్యుయేషన్ మొత్తం విస్తీర్ణం ఎ.5.16 సెంట్లు.,

రిజర్వుధర: రూ.4,11,82,000/- ధరావత్తు ధర : రూ.41,18,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

2. గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం, డి.నెం.154-3ఎ, Spl.Reg. No. 417/2020-C ద్వారా ప్రత్తిపాడు, తహశీల్దార్ గారు ఇచ్చిన ఎండోర్స్‌మెంట్ ప్రకారం గల రీసర్వే నెం.154-3ఎ1 లోని ఎ.1.57 సెంట్లు విస్తీర్ణం గల భూమి శ్రీమతి పరుచూరి నాగరాజ కుమారి గారి పేరున కలదు (డాక్యుమెంట్ నెం.16/1989). **హద్దులు: తూర్పు :** ట్రంక్ రోడ్డు, **దక్షిణం :** లక్ష్మీ జిన్నింగ్ మిల్ యొక్క భూమి, **పడమర :** డొంక, **ఉత్తరం :** ట్యాంక్ పోరంబోకు. మొత్తం విస్తీర్ణం ఎ.1.57 సెంట్లు, దీనిలో ఎ.0.01 సెంట్లు రోడ్డు వెడల్పు కొరకు వదిలి పెట్టారు. వాల్యుయేషన్ ప్రకారం వాల్యుయేషన్ మొత్తం విస్తీర్ణం ఎ.1.56 సెంట్లు. ఈ హద్దులలోని విస్తీర్ణం ఎ.1.56 సెంట్లు లేదా 7550.40 చ.గజాలు లేదా 6313.09 చ.మీటర్ల స్థలం.

రిజర్వుధర: రూ.1,69,77,000/- ధరావత్తు ధర : రూ.16,97,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

* రూ.50.00 లక్షలు మరియు అంతకంటే ఎక్కువ బిడ్‌తో విజయవంతమైనచో టిడిఎస్ @ 1% వసూలు చేయబడును.

వేలం తేది మరియు సమయం: తేది.16-02-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని **16-02-2026, మధ్యాహ్నం 01.00** గంట లోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

ప్రతీ ఆస్తికను బిడ్ పెంపుదల విడిగా పైన తెలుపబడినది	బ్యాంకుకు తెలిసినంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో **తేది.30-01-2026 నుండి**

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: **తేది:30-01-2026 నుండి**

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి **తేది.16-02-2026, మ॥ 01.00 గం॥ వరకు**

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : https://baanknet.com/eauction-psb/bidder-registration లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in/e-Auctions.aspx మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, మొబైల్ నెం.: 8925951178/9441240538 & E-Mail : iob1178@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్: M/s. Bank Asset Auction Network (BAANKNET), రిజిస్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.baanknet@psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 29-01-2026, ప్రదేశం : గుంటూరు — **సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**

(c) eenadu

అమ్మ వైభవం.. చూసిన వారిదే భాగ్యం

ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరునాళ్లు వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజైన గురువారం గ్రామోత్సవం నిర్వహించగా మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించారు. వేలమంది భక్తులు తిరుగుడు గండ దీపాలతో పట్టణం మొత్తం తిరిగి మొక్కులు తీర్చుకున్నారు. - ఉయ్యూరు, న్యూస్‌టుడే

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో..

జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలు నేడు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం జరగనున్నాయి. విజయవాడ లబ్బీపేటలోని శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, గన్నవరం, విస్సన్నపేట, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, పెనమలూరు, విజయవాడలోని 25 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వారంతా ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు. - విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

వెలుగు దూరమై.. వేదన చేరువై!

★ జాతీయ రహదారుల్లో కానరాని కాంతులు ★ సూచిక బోర్డులు, సిగ్నల్స్ లేని దైన్యం

పేరుకు జాతీయ రహదారులైనా తీరులో సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. ప్రధాన కూడళ్లు, గ్రామాల్లో సైతం చిమ్మచీకట్లో ప్రయాణించాల్సిన దైన్యం కళ్లకు కడుతోంది. సిగ్నల్స్, డివైడర్లు, ప్రమాద సూచికలు లేక తరచూ ప్రయాణికులు ప్రాణాలొదులుతున్నారు. ఇంతలా రోడ్లు రక్తసిక్తమవుతున్నా అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

చిమ్మచీకట్లో బిక్కుబిక్కుమంటూ..

✪ విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిలో గొల్లపూడి, గుంటుపల్లి, తుమ్మలపాలెం, ఇబ్రహీంపట్నం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినా కొన్నేళ్లుగా వెలగడం లేదు. జూపూడి, మూలపాడు, కేతనకొండ, దొనకొండ, పరిటాల విద్యుత్తు సౌకర్యం లేదు. పరిటాల నుంచి కంచికచర్ల వరకు ఉన్న బైపాస్‌లో 70 శాతం దీపాలు దాదాపు ఏడాదిగా వెలగడం లేదు. ఆ పరిధిలోని సర్వీస్ రోడ్లపై అంధకారంలో వెళ్లాల్సిందే. అంబారుపేట, ఐతవరం, నందిగామ, అనాసాగరం, తోటచర్ల, గౌరవరం, చిల్లకల్లు వరకు సగంచోట్ల దీపాలు వెలగని దుస్థితి ఉంది. ✪ ఇబ్రహీంపట్నం-ఛత్తీస్‌గఢ్ జాతీయ రహదారిలో ఇబ్రహీంపట్నం నుంచి కొండపల్లి, కట్టుబడిపాలెం, జి.కొండూరు పరిధిలో కొండపల్లిలో అక్కడడక్కడా మాత్రమే దీపాలు వెలుగుతున్నాయి. మిగిలిన చోట్ల ప్రయాణికులకు అవస్థలే. ✪ విజయవాడ- మచిలీపట్నం రహదారిలో బెంజిసర్కిల్ నుంచి గంగూరు వరకు విద్యుత్తు సౌకర్యం ఉంది. అక్కడ నుంచి దాదాపు ఎక్కడా విద్యుత్తు కాంతులు లేవు. కత్తిపూడి-ఒంగోలు రహదారిపై కృత్తివెన్ను మండల పరిధిలో గరిశపూడి, సీతనపల్లి, లక్ష్మీపురం, రంగాసెంటర్, కృత్తివెన్ను ప్రధాన కూడలి అత్యంత ప్రమాదకర ప్రాంతాలైనా ఇక్కడ విద్యుత్తు సౌకర్యం లేదు.

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై గొల్లపూడి మార్కెట్ యార్డు నుంచి తుమ్మలపాలెం వరకు అంధకారం

పరిశీలన

సదుపాయాలు మృగ్యం..

★ గొల్లపూడిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. కత్తిపూడి-ఒంగోలు రహదారిపై తొమ్మిది బ్లాక్ స్పాట్లు గుర్తించినా ఎక్కడా ప్రమాద సూచికలు కనిపించవు. గ్రామాల్లో నుంచి జాతీయ రహదారి ఎక్కే రోడ్ల చివర వేగ నియంత్రికలు కూడా అరకొరగానే ఏర్పాటు చేశారు. దీంతో గ్రామాల నుంచి హైవే ఎక్కేవారు వేగంగా రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ★ గత ఏడాది కాలంలో జాతీయ రహదారుల్లో 668 ప్రమాదాలు జరిగితే 237 మంది చనిపోయారు. 610 మంది గాయాలపాలయ్యారు. ఇందులో 30 నుంచి 40శాతం వరకు రాత్రుళ్లు, మౌలిక సదుపాయాల లేమితోనే జరిగాయి.

అధికారులను ఆదేశించాం..

దీనిపై ఎన్టీఆర్, కృష్ణా కలెక్టర్లు లక్ష్మీశ, బాలాజీ మాట్లాడుతూ.'.జాతీయ రహదారుల్లో మౌలిక సదుపాయాల సమస్య మా దృష్టిలో ఉంది. రహదారుల భద్రత సమావేశాల్లో ఈ సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించాం. ఈ పనుల ప్రగతి పరిశీలనకు నెలకోసారి జరగాల్సిన సమావేశాన్ని 15 రోజులకోసారి నిర్వహిస్తాం' అని తెలిపారు.

- ఈనాడు, అమరావతి

★ హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిలో(ఎన్‌హెచ్-65) గొల్లపూడి మార్కెట్ యార్డ్ సమీపంలో ఓ మహిళ ద్విచక్రవాహనంపై రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన వ్యాన్ ఢీకొని మృతి చెందారు. విద్యుత్తు దీపాలు లేక వేగంగా వస్తున్న వ్యాన్ డ్రైవర్‌కు దగ్గరకు వచ్చే వరకు మహిళ కనిపించక ప్రమాదం జరిగింది. ★ ఇబ్రహీంపట్నం కేరళ హోటల్ కూడలి దగ్గర యాచకులు రాత్రి సమయాల్లో రహదారి దాటుతూ ఉంటారు. ఆ ప్రాంతంలో విద్యుత్తు దీపాలు లేకపోవడంతో దగ్గరకు వచ్చే వరకు రోడ్డు దాటుతున్న వారు కనిపించక ఈ కూడలిలోనే గత రెండేళ్లలో 8 మంది చనిపోయారు. గుంటుపల్లి, కేతనకొండ, ఇబ్రహీంపట్నం, నల్లకుంట కూడళ్లలో ఇదే తరహా ప్రమాదాల్లో రెండేళ్లలో 11 మంది మృతి చెందారు. కత్తిపూడి-ఒంగోలు రహదారిపై కృత్తివెన్ను మండల పరిధిలోనే ఏడాదిలో 11 మంది మృతి చెందారు.

కథ కంచికి.. కంత్రీల మంచికి..!

వైకాపా పాలనలో ఇష్టారీతిన వనరుల దోపిడీ

న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

గన్నవరం..సహజ వనరుల కేంద్రం..ఎత్తయిన కొండలు, గుట్టలు, చెరువులు, పోలవరం కట్టలు..ఇలా చెప్పుకొంటూ పోతే రబ్బీసు, మట్టి, గ్రావెల్ వంటి వనరులు సహజ సిద్ధంగా లభ్యమయ్యే ప్రాంతం. గత వైకాపా ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా నియోజకవర్గంలో దోపిడీ కొనసాగింది. ఎవరికివారే కొండల్ని తొలిచేశారు, గుట్టల్ని, కట్టల్ని కరిగించేశారు. నిబంధనలు ఉల్లంఘించి రూ.కోట్లు దండుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనిపై సమగ్ర విచారణ చేపట్టిన అధికారులు మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, అతని అనుచరులపై కేసు పెట్టి సరిపెట్టేశారు.

★ **నేతల మోహరింపు:** వైకాపా అధికారంలోకి వచ్చి రావడంతోనే గన్నవరంపై కన్నేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు గుంటూరు, కడప జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు తవ్వకాల దందాకు తెరలేపారు. నామమాత్రపు అనుమతులతో తాత్కాలిక లీజులు దక్కించుకుని వనరుల్ని కొల్లగొట్టేశారు.

పోలవరం కాల్వ గట్లపై దోపిడీ (పాత చిత్రం)

★ **గంపగుత్తగా దోచేశారు:** ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మాజీ మంత్రులు, ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, పక్క జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి, మాజీ సీఎం వ్యవహారాలు పర్యవేక్షించిన ఓ కీలక వ్యక్తి, ఓ యువనేత తాత్కాలిక పర్మిట్లు పొంది, అడ్డూ అదుపూ లేకుండా తవ్వకాలు సాగించారు. ప్రధానంగా కొండపావులూరు, గొల్లనపల్లి, వెదురుపావులూరు, పురుషోత్తపట్నం, సూరంపల్లిలో ప్రభుత్వ కొండలు, భూములతో పాటు, విజయవాడ గ్రామీణం మండలం నుంచి బాపులపాడు మండలం వరకు పోలవరం కుడికాల్వ గట్లను ఎడాపెడా తవ్వేశారు. ఒక్క విడతలోనే దాదాపు 17లక్షల ఘనపు మీటర్లకు 20 దరఖాస్తులతో అనుమతులు పొంది, అంతకు మూడింతలు తవ్వారు. పోలవరం కట్టపై 113 చోట్ల 5లక్షల ఘనపు మీటర్ల తవ్వకానికి అనుమతి తీసుకుని, గట్లు ఆనవాల్లే కుండా చేసేశారు.

★ **విచారణేదీ?:** గన్నవరంలో జరిగిన అక్రమాలు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరాచకాలపై కూటమి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో వంశీ, ఆయన అనుచరులు రూ.195 కోట్లు గ్రావెల్, మట్టి దోపిడీకు పాల్పడినట్లుగా నిర్ధారించి, గనులశాఖ అధికారులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి అరెస్టు చూపారు. మిగతా నేతల తవ్వకాలు, తరలింపు వ్యవహారంలో ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర దర్యాప్తు సాగిస్తే నేతల దోపిడీ డొంక కదులుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఏపీపీఎస్సీ పరీక్షా కేంద్రాల పరిశీలన

ఎన్టీఆర్ కలెక్టరేట్, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : నగరంతో పాటు నగర పరిసరాల్లోని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షా కేంద్రాలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ గురువారం పరిశీలించారు. ఇబ్రహీంపట్నంలోని జాకీర్ హుస్సేన్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27న ప్రారంభమైన పరీక్షలు 31వ తేదీ వరకు జరుగుతాయన్నారు. గురువారం 1,108 మంది అభ్యర్థులకుగాను, 370 మంది హాజరయ్యారని.. 738 మంది గైర్హాజరైనట్టు తెలిపారు. నగరంలోని బిషప్ అజరయ్య జూనియర్ కళాశాల, చిట్టూరి విద్యాలయం, రామవరప్పాడు జడ్పీ హైస్కూలులోని కేంద్రాల్లోనూ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

సర్వర్ లేకుంది.. సర్వే కాకుంది!

విజయవాడ సిటీ, ఉయ్యూరు గ్రామీణం న్యూస్‌టుడే

కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం ఆకునూరులో దేవరపల్లి శ్యామలదేవి, ఆమె కుమారుడు భాగ్యరాజు వేర్వేరు వీధుల్లో నివసిస్తున్నారు. వారు ఒకే ఇంట్లో ఉన్నట్లు గత వైకాపా ప్రభుత్వంలో హౌస్ హోల్డ్ సర్వేలో మ్యాపింగ్ చేశారు. ఫలితంగా వారు ఎస్సీలకు ఉచితంగా ఇచ్చే విద్యుత్తు ఛార్జీల రాయితీ కోల్పోయారు. ఇలాంటి తప్పిదాలు ఎన్టీఆర్ జిల్లాలోనూ జరిగాయి. అర్హులు పథకాలకు దూరమయ్యారు. ఆయా సమస్యలు పరిష్కరించి అర్హులు లబ్ధి పొందేలా కూటమి ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే-2025 (యూఎస్ఎఫ్-2025)కు శ్రీకారం చుట్టింది. గత ఏడాది డిసెంబరు 12న ప్రారంభించిన సర్వే సాంకేతిక సమస్యలతో మందకొడిగా సాగుతోంది. ఇచ్చిన గడువు ఫిబ్రవరి 10 నాటికి సర్వే పూర్తయ్యేలా లేదు.

మధ్యలో ఆగిపోతున్న ప్రక్రియ

ఇంటింటికీ సిబ్బంది వెళ్లి సర్వే చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివరాలు తీసుకుంటున్నారు. సంబంధిత పత్రాలు స్కాన్ చేస్తున్నారు. సర్వర్ పనిచేయక ఆ ప్రక్రియ మధ్యలోనే ఆగిపోతోంది. నలుగురు సభ్యులున్న ఇంటి వద్ద సుమారు గంటన్నర సమయం పడుతోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక సమస్యలు లేకుంటే 20 నిమిషాల్లోనే పూర్తవుతోంది. రోజూకు రెండు నుంచి మూడు ఇళ్ల సర్వే మాత్రమే చేయగలుగుతున్నారు. పది గంటల్లోపు సాంకేతిక సమస్యలు తలెత్తడం లేదు. దాంతో కొంతమంది ఆ సమయంలో చేస్తున్నారు. ఆ తరువాత సర్వర్ మొరాయిస్తోందని సిబ్బంది చెబుతున్నారు.

✦ కృష్ణా జిల్లాలో 6,02,950 ఇళ్లను సర్వే చేయాలి. ఈ నెల 28వ తేదీ ఉదయానికి 64,791 ఇళ్లను మాత్రమే చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో 7,24,990 ఇళ్లకు గాను 1,09,829 ఇళ్ల సర్వే మాత్రమే పూర్తయింది.

వేగవంతం చేసేందుకు చర్యలు

ఎక్కువ మంది సిబ్బంది సర్వేకు హాజరు కాలేదు. ఇప్పటికే కలెక్టర్... ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి సర్వే వేగవంతం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా వెళ్లింది. సమస్య పరిష్కారం అవుతుంది. సర్వే గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. - ఆనంద్, డిప్యూటీ సీఈవో, కృష్ణా

కట్టడి లేదు..కట్టబెట్టుడే

☛ వేల ఎకరాల ప్రభుత్వ భూముల కబ్జాపై విచారణేది

☛ నేతలు, అధికారుల కనుసన్నల్లోనే ఆక్రమణలు

మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలోని వేల ఎకరాల ప్రభుత్వ భూములు అక్రమార్కుల చెరలో మగ్గుతున్నాయి. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి జోగి రమేష్ అండతో బంటుమిల్లి మండలం పెదపాండ్రాక, కృత్తివెన్నులోని ఇంతేరు, నిడమర్రు, మచిలీపట్నంలోని పెదపట్నం, కానూరు, మంగినపూడి తదితర గ్రామాల్లో భారీగా అక్రమాలు జరిగాయన్న ఆరోపణలున్నాయి. మడ, ఉప్పు, అసైన్డ్ భూములతో పాటు రక్షణ శాఖకు కేటాయించిన స్థలాలు.. సముద్రానికి ఆనుకొని ఉన్న (సీఆర్‌జడ్) భూములు.. ఇలా ఖాళీగా కనిపించిందంతా అక్రమంగా చెరువులుగా మార్చేశారు. ప్రభుత్వం మారినా కబ్జాదారుల దందాలకు అడ్డుకట్ట పడట్లేదు.

★ మచిలీపట్నం డివిజన్ పరిధిలో కేంద్ర ప్రభుత్వ ఉప్పు శాఖకు సంబంధించి 2962.29 ఎకరాల భూములు ఉన్నాయి. వీటిలో 900 ఎకరాలు అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఇప్పటికే ఇందులో 70శాతానికిపైగా ఆక్రమణ చెరలో ఉన్నాయి. సమీపంలోని పట్టా భూముల సర్వే నంబర్ల పేరుతో అక్రమంగా తవ్వేసినా చెరువులకు విద్యుత్తు కనెక్షన్లు పొందారు. దీనిపై విచారణ పేరుతో కాలం వెళ్లదీస్తున్నారు.

మచిలీపట్నం మండలంలోని పెదకరగ్రహారం, గిలకలదిండి మధ్య చెరువుల మరమ్మతుల పేరుతో మరింత ప్రభుత్వ భూముల ఆక్రమణ

తవ్వేస్తున్నా.. మాకేమని..!

★ బంటుమిల్లి మండలం కొర్లపాడు పంచాయతీ పెదప్రాండాక పరిధిలో సర్వే నంబర్ 147లో 89.91 ఎకరాల కేంద్ర ప్రభుత్వ ఉప్పు భూములుండగా.. సుమారు 20ఎకరాల్లో అక్రమంగా చెరువులు తవ్వారు. ★ నారాయణపురంలోని 61.94 ఎకరాల్లోనూ పదుల ఎకరాలు ఆక్రమించేశారు. కృత్తివెన్నులోని చినపాండ్రాక, ఇంతేరు పరిధిలో 1620.07ఎకరాల్లో సగానికిపైగా స్వాహా చేశారు. ఇంతేరులో 3,500 ఎకరాలు పంచాయతీ మడ భూములు ఉండగా 1600 ఎకరాలకుపైగా చెరువులుగా మార్చేశారు. ★ మచిలీపట్నంలోని పెదపట్నం, మంగినపూడి, తాళ్లపాలెంలో 1190 ఎకరాలు ఉండగా వందల ఎకరాలు కనుమరుగయ్యాయి. ★ హంసలదీవి సమీపంలో పాత చెరువుల మరమ్మతుల పేరుతో కొత్త చెరువులు తవ్వుతున్నారు. - ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే, బంటుమిల్లి, పెడన

★ పెడన మండలం జింజేరులో లజ్జబండ డ్రైన్ వద్ద ఇటీవల 2 ఎకరాల్లో చెరువు తవ్వి అటువైపు రాకూడదని దారికి గండికొట్టేశారు. ★ పెదకరగ్రహారం, గిలకలదిండి మార్గంలో పాత చెరువులు బాగు చేసుకుంటూ పక్కనే ఉన్న పదుల ఎకరాల భూములను ఆక్రమించేశారు. వీటిపై విచారణ చేస్తే బడాబాబులు, నేతలు, అధికారుల బండారం బయట పడుతుందని అధికారులు జంకుతున్నారు.

ఆక్రమిస్తే చర్యలు

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ బాలాజీ తెలిపారు.

నిజాలు బయటకొస్తుంటే నీతులు చెబుతారా జగన్?

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: అత్యంత పవిత్రమైన తిరుపతి లడ్డూ తయారీలో జరిగిన అక్రమాలపై అసలు నిజాలు బయటకు వస్తుంటే భయపడి నీతులు చెబుతారా జగన్ అంటూ తెదేపా నాయకులు ప్రశ్నించారు. పాలే లేకుండా నెయ్యి తయారీ చేస్తారా.. అంటూ నిలదీశారు. లడ్డూ తయారీలో కల్తీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం కూటమి నాయకులు మచిలీపట్నంలోని కోనేరు సెంటరు నుంచి భద్రాద్రి రామాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని సిట్ తేల్చినా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఐదేళ్లలో 60 లక్షల కిలోల కల్తీల నెయ్యితో 20 కోట్లకు పైగా లడ్డూలు తయారు చేశారని, డెయిరీ నిర్వాహకులతో చేతులు కలిపి రూ.235 కోట్ల వరకు దుర్వినియోగం చేశారని సిట్ నిగ్గు తేల్చిందని అన్నారు. ఇంత జరిగినా తమకేమీ తెలియదన్నట్లు వైకాపా నాయకులు వ్యవహరిస్తున్నారని, అలాంటప్పుడు ముందస్తు బెయిల్‌కు ఎందుకు ప్రయత్నిస్తున్నారని నిలదీశారు. తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి లడ్డూ కల్తీ చేసి మహా పాపానికి ఒడిగట్టారని విమర్శించారు. ✪ తెలుగు మహిళా నాయకురాలు తలశిల స్వర్ణలత, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు మోటమర్రి బాబా ప్రసాద్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్, ఏఎంసీ ఛైర్మన్ కుంచే దుర్గాప్రసాదు (నాని), జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, కార్పొరేటర్లు మరకాని సమతా కీర్తి, చిత్తజల్లు నాగరాము, దేవరపల్లి అనిత పాల్గొన్నారు.

ఆలయాన్ని శుద్ధి చేస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు గురుమూర్తి తదితరులు

రాజధానిలో రోడ్డు పోటు ప్లాట్ల రద్దు

ఈనాడు, అమరావతి; తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని ప్రాంతంలో వాస్తు ప్రకారం రోడ్డు పోటు సమస్య తలెత్తిన రైతుల వాణిజ్య ప్లాట్లకు ప్రత్యామ్నాయంగా రాజధానిలో వేరోచోట లాటరీ పద్ధతిలో ప్లాట్లు కేటాయించేలా సీఆర్‌డీఏకి అనుమతిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రైతుల నుంచి సమీకరించిన భూములకు పలుచోట్ల కేటాయించిన ప్లాట్లకు రోడ్డు పోటు సమస్య తలెత్తింది. వారు చేసిన విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అలాంటి కేటాయింపులు రద్దు చేయాలని నిర్ణయించింది. రైతులకు వెంటనే ప్రత్యామ్నాయంగా ప్లాట్ల కేటాయించాలని సీఆర్‌డీఏ కమిషనర్‌కు ఆదేశాలు అందాయి.

నిషేధిత జాబితా నుంచి 798 ఎకరాలకు విముక్తి

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: కృష్ణా జిల్లా పరిధిలోని 798.77 ఎకరాల భూములను 22ఎ (1)(ఈ) నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 2016 జీవో 196 ప్రకారం జిల్లాలో 23,906 ఎకరాల భూములను రిజిస్ట్రేషన్ చేయరాదని నిషేధిత జాబితాలో చేర్చారు. దీంతో చాలా మంది రైతుల భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. రైతుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో వీటిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని జిల్లాలో పనిచేసిన పలువురు కలెక్టర్ సీసీఎల్ఏకు ప్రతిపాదనలు పంపించారు. 2022లో 18,431.73 ఎకరాల షరతుగల భూములను పై జాబితా నుంచి తొలగించారు. ప్రభుత్వ భూములతో పాటు వందల ఎకరాల పట్టా, అసైన్డ్ భూములు నిషేధిత జాబితాలో ఉండిపోవడంతో సుమారు పదేళ్లుగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను గుర్తించిన ప్రభుత్వం 2016.. జీవో 196లో కొన్ని మార్పులు చేర్పులు చేసింది. ఇందులో భాగంగా 798.77 ఎకరాల భూములకు నిషేధిత జాబితా నుంచి విముక్తి లభించింది. మిగిలిన సుమారు 5474 ఎకరాల భూములను 22ఎలోని వివిధ క్యాటగిరీల్లోని భూముల్లో సర్దుబాటు చేశారు.

11 మంది వైద్యాధికారులపై క్రమశిక్షణ చర్యలు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: గుడివాడ ఏరియా ఆస్పత్రిలో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన మెడికల్ సూపరింటెండెంట్‌తో పాటు మరో 10 మందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2020 ఫిబ్రవరిలో అవినీతి నిరోధక శాఖ ఆసుపత్రిలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అధికారులు అవినీతికి పాల్పడినట్లు గుర్తించారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అభియోగాల నేపథ్యంలో వారిని విచారించి క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నారు. నిందితుల్లో మెడికల్ సూపరింటెండెంట్ ఎస్.ఇందిరాదేవి.. అసిస్టెంట్ డెంటల్ సర్జన్ డీఎం వేణుగోపాల్.. సివిల్ సర్జన్స్ డి.యదిడియా, కేవీఎస్ సత్యనారాయణ, సీహెచ్ రాజ్‌కుమార్, గట్టం లీనా, టి.సుదేశ్‌కుమార్.. పరిపాలనాధికారి ఎస్.నరసింహారావు (రిటైర్డ్), నర్సింగ్ సూపరింటెండెంట్ ఎన్.పద్మజ (రిటైర్డ్), హెడ్‌నర్స్ సీహెచ్ విజయకుమారి (రిటైర్డ్), ఫార్మాసిస్ట్ గ్రేడ్-2 బుదాటి విజయ్‌కుమార్ ఉన్నారు. వీరికి అందిన నోటీసులకు 10 రోజుల్లోగా లిఖితపూర్వకంగా వివరణ ఇస్తూ విచారణకు హాజరుకావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

తార్‌మార్.. రైల్‌మార్

రోజూ విశాఖ-సికింద్రాబాద్, సికింద్రాబాద్-విశాఖ వందేభారత్ రైళ్లు ఐదు నిముషాల తేడాతో విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఆగుతాయి. దీంతో ప్రయాణికులు తికమకపడి ఒక రైలుకు బదులు మరో రైలు ఎక్కి ఇబ్బంది పడుతున్నారు. ఈ చిత్రంలో కనిపిస్తున్న ప్రయాణికుడు సికింద్రాబాద్‌కు వెళ్లాలి. కంగారులో 6వ నంబరు ప్లాట్‌ఫాంలో ఉన్న రైలుకు బదులు 7వ నంబరు ప్లాట్‌ఫాంపై ఉన్న రైలు ఎక్కడానికి వచ్చారు. అప్పటికే డోర్లు మూసుకుపోవడంతో మానవతా దృక్పథంతో లోకో పైలట్ తన క్యాబిన్ నుంచి ఎక్కించారు. తీరా తాను ఎక్కాల్సిన రైలు ఇది కాదని తెలిసి నెమ్మదిగా కదులుతున్న రైలు నుంచి దిగిపోయి బతుకుజీవుడా అనుకున్నారు. ఒకే సమయంలో రెండు దిశలలో వెళ్లే వందేభారత్ రైళ్లను పక్కపక్క ప్లాట్‌ఫాంలలో కాకుండా దూరదూరంగా ఇవ్వాలని ప్రయాణికులు కోరుతున్నారు. - ఈనాడు, అమరావతి

విశాఖ వెళ్లే వందేభారత్ తలుపులు మూసుకోగా.. లోకోపైలట్ క్యాబిన్‌లో నుంచి లోపలకు వెళుతూ..

ఈ రైలు కాదని దిగిపోతూ..

ఆరో ప్లాట్‌ఫాంలో ఎక్కాల్సిన రైలు

ఎరక్కపోయారో.. ఇరుక్కుపోయారే!

■ డబ్బు ఆశ చూపి భారీగా ఖాతాలు తెరిపించిన మధ్యవర్తులు

■ క్రికెట్ బెట్టింగ్, సైబర్ నేరాలకు వినియోగించేందుకు పథకం

ఈనాడు, అమరావతి

★ పేద, దిగువ మధ్య తరగతి వారిని లక్ష్యంగా చేసుకుని మధ్యవర్తులు బ్యాంకు ఖాతాలను తెరిపిస్తున్నారు. కమీషన్ల కోసం వాటిని చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించేవారికి అందజేస్తున్నారు. ఇటీవలి కాలంలో అద్దె ఖాతాల వ్యవహారాలు వరుసగా బయటపడుతున్నాయి. తాజాగా నగరంలోని భవానీపురంలో వెలుగుచూసింది. దాదాపు 25 బ్యాంకు ఖాతాలు తెరిచి వాటిని రాజస్థాన్‌లోని క్రికెట్ బెట్టింగ్ లావాదేవీలు నిర్వహించేవారికి పంపించేందుకు సిద్ధంగా ఉంచారు.

★ విజయవాడ నగరం చిట్టినగర్‌కు చెందిన అహ్మదున్నీసాది నిరుపేద కుటుంబం. ఆమెకు రూ.5వేలు ఆశ చూపి భవానీపురంలోని కరూర్ వైశ్యాబ్యాంకులో ఖాతా తెరిపించారు. పోలీసులకు సమాచారం రావడంతో బ్యాంకుకు వెళ్లి పట్టుకున్నారు.

విజయవాడకు చెందిన షారుఖ్ అహ్మద్ కుటుంబం రాజస్థాన్ నుంచి వచ్చి నగరంలో స్థిరపడింది. మార్బుల్ పరిచే పనులు చేస్తుంటాడు. రెండు నెలల కిందట రాజస్థాన్ వెళ్లినప్పుడు అక్కడ ఓ ముఠా పరిచయమైంది. క్రికెట్ బెట్టింగ్ లావాదేవీల కోసం బ్యాంకు ఖాతాలు కావాలని.. ఎన్ని ఉన్నా తీసుకుని కమీషన్ ఇస్తామని ముఠాకు చెందిన అజ్జూ, యూనస్, ప్రశాంత్‌లు చెప్పడంతో షారుఖ్ అంగీకరించాడు. విజయవాడ వచ్చిన తర్వాత లోకేష్, కోటేశ్వరరావులను ఏజెంట్లుగా నియమించుకున్నాడు. ఖాతాలు తెచ్చి ఇస్తే ఒక్కో దానికి రూ.2వేలు ఇస్తామని ఒప్పందం చేసుకున్నాడు. వీరు తిరిగి లంబాడిపేటకు చెందిన నాగలక్ష్మిని ఏజెంటుగా నియమించుకుని ఖాతాకు రూ.వెయ్యి ఇచ్చేలా ఒప్పందం కుదిరింది. ఆ ప్రాంతంలో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి, వారికి నాగలక్ష్మి రుణాలు ఇప్పిస్తుంటుంది. వీరంతా నిరుపేదలకు వల వేసి ఖాతాలు తెరిపించేందుకు ముఠాగా ఏర్పడ్డారు.

ప్రైవేటు బ్యాంకుల్లోనే..

ప్రధాన నిందితుడు షారుఖ్ అహ్మద్ ఇప్పటికే దాదాపు 25 బ్యాంకు ఖాతాలను సేకరించినట్లు దర్యాప్తులో గుర్తించారు. లోకేష్, కోటేశ్వరరావులు సొంతంగా ఖాతాలు తెరవడంతో పాటు, బంధువులు, కుటుంబ సభ్యుల పేర్లతో తీసుకుని అందజేశారు. పొదుపు, కరెంట్ ఖాతాలు తెరిచేందుకు మధ్యవర్తులు ప్రైవేటు బ్యాంకులను ఎంచుకుంటున్నారు. షారుఖ్ ముఠా ప్రధానంగా గాయత్రి బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కరూర్ వైశ్యాబ్యాంకుల్లో తెరిపించినట్లు తేలింది. వ్యాపార సంస్థలు మాత్రమే కరెంట్ ఖాతాలు తెరుస్తాయి. కానీ సాధారణ వ్యక్తులతోనూ ఈ ఖాతాలు తెరిపిస్తున్నారు. కనీసం అర్హతలు చూడకుండానే ఖాతాలు మంజూరు చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. మొత్తం 50 ఖాతాలు అయిన తర్వాత వాటిని రాజస్థాన్ తీసుకెళ్లి అందజేయాలని షారుఖ్ నిర్ణయించుకున్నాడు. ఇప్పటి వరకు మొత్తం 25 ఖాతాలు తెరిపించి, వాటికి సంబంధించిన కిట్‌లు తీసుకున్నాడు. ఇంతలో పోలీసులకు దొరికిపోయాడు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

గ్రామస్థులు, అభిమానుల సమక్షంలో పుస్తకాలు ఆవిష్కరిస్తున్న హైకోర్టు జడ్జి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్, సుమిత్ర దంపతులు, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తదితరులు

మనసు కవి.. వేటూరి

పెదకళ్లేపల్లి(మోపిదేవి), న్యూస్‌టుడే: బలం కన్నా కలం గొప్పదని వేటూరి సుందర రామ మూర్తి నిరూపించారని హైకోర్టు జడ్జి జస్టిస్ గన్న మనేని రామకృష్ణప్రసాద్ పేర్కొన్నారు. వేటూరి 90వ జయంతి సందర్భంగా వేటూరి సాహిత్యాభి మాన సమితి ఆఫ్ అమెరికా సంస్థ ఆధ్వర్యంలో 'కవికులాలంకరణ వేటూరి సుందర రామమూర్తి సాహితీ మహోత్సవం' గురువారం రాత్రి ఆయన స్వగ్రామమైన పెదకళ్లేపల్లి శ్రీనాగేశ్వరస్వామి దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్య క్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో పాటు జడ్జి జస్టిస్ రామకృష్ణప్ర సాద్, సుమిత్ర దంపతులు, పలువురు ఆహ్వాని తులు వేటూరికి నివాళులర్పించారు. జస్టిస్ గన్న మనేని రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ వేటూరి తెలుగు పదాల ప్రయోగకర్త అని, సినీ పాటల్లో ఇన్ని పదప్రయోగాలు చేయడం, వాటి అర్థాలను గాయకుడు బాలసుబ్రహ్మణ్యం విశదీకరించడం ప్రశంసనీయమన్నారు. తల్లిదం డ్రుల ఆశయాలను నూరు శాతం నెరవేర్చిన వేటూరి చిర స్మరణీయులని అన్నారు. ఎమ్మెల్యే మండలి మాట్లాడుతూ సుసర్ల దక్షిణామూర్తి, వేటూరి ప్రభాకరశాస్త్రి, పింగళి వెంకయ్య, వేటూరి సుందర రామమూర్తిలు పెదకళ్లేపల్లి దిగ్గజాలని పేర్కొ న్నారు. వేటూరి కుమారులు రవిప్రకాష్-చంద్రశేఖ ర్‌లు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి గ్రామం అంతా కదలి రావడం తమ మనసును హత్తుకుం దన్నారు. వేటూరి రచించిన పాటల విభావరి ఆక ట్టుకుంది. తానా వ్యవస్థాపక అధ్యక్షులు ప్రసాద్ తోటకూర, బుర్రా సాయిమాధవ్, తిపిర్నేని కల్యాణ చక్రవర్తి, గోళ్ల నారాయణరావు, విజయ సారథి తదితరులు మాట్లాడారు. సర్పంచి సంధ్యా రాణి, ఎంపీటీసీ సభ్యురాలు ఆశాదేవి, ఇన్‌ఛార్జి ఎంపీపీ జననీకుమారి, ఉప ఎంపీపీ సీతారామాం జనేయులు, ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్ర సాదరావు, ప్రత్యేకాధికారి సాయిబాబు, జనార్దన రావు, ఏఎంసీ ఛైర్మన్లు వెంకటేశ్వరరావు, కనక దుర్గ తదితరులు పాల్గొన్నారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై. సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం. వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
ఈ FM Mee FM
Organised by ఈనాడు ఈతరం క్లబ్

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-I (జూనియర్స్)
మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

కనుల పండువగా గ్రామోత్సవం

తరించిన భక్తజనం ● భారీ బందోబస్తు

అమ్మవారి ఊరేగింపు

తిరుగుడు గండదీపాలతో..

ఉయ్యూరు, న్యూస్‌టుడే : ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరునాళ్లలో రెండోరోజు అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా సాగింది. అనంతరం ఉయ్యూరు కూడలిలోని ఊయల వద్ద ఊయల ఉత్సవం కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తజనం తరలివచ్చారు. బుధవారం రాత్రి అమ్మవారు మెట్టినింటి నుంచి బయలుదేరగా గురువారం రాత్రి వరకు పట్టణంలో గ్రామోత్సవం చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమలు సమర్పించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య గ్రామోత్సవం కొనసాగింది. రాత్రికి అమ్మవారి ఊయల వద్ద వీరమ్మ తల్లి ఊయలలూగి అనంతరం తిరునాళ్ల ఉత్సవ ఆలయ ప్రవేశం చేసింది. ఫిబ్రవరి 11 వరకు తిరునాళ్ల నిర్వహిస్తారు. అప్పటివరకు ఉత్సవ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటారు. ఊయల కార్యక్రమానికి తరలివచ్చిన భక్తజనాన్ని అదుపు చేయడం పోలీసులకు కష్టతరమైంది. ప్రత్యేక బలగాలతో భద్రతా చర్యలు చేపట్టారు. గ్రామోత్సవంలో అమ్మవారితో పాటు వేలమంది భక్తులు తిరుగుడు గండ దీపాలతో పట్టణం మొత్తం తిరిగి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారు ఉత్సవ ఆలయ ప్రవేశానంతరం భక్తులు ఉపవాస దీక్ష విరమించి మొక్కుబడులు ముగించారు. బుధవారం రాత్రి నుంచి గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులకు దాతలు పాలు, మజ్జిగ అందజేశారు. ● కాకాని పార్కు సెంటర్లో లయన్స్ క్లబ్ ప్రతినిధి నేతృత్వంలో భక్తులకు ఉప్మా, సేమియా పాయసం, పాలు, మంచినీరు అందించారు. ఊయల కార్యక్రమంలో బందోబస్తులో ఏజీఎస్‌జీఎస్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు వివిధ సేవలందించారు. పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.

ఆదర్శ నమూనా స్మార్ట్ కిచెన్ పరిశీలన

చర్చిస్తున్న బాపట్ల, కృష్ణా జిల్లాల కలెక్టర్లు

చెన్నూరు, న్యూస్‌టుడే : వైఎస్సార్ కడప జిల్లా చెన్నూరు మండలంలోని కొండపేటలో నూతనంగా చేపడుతున్న ఆదర్శ నమూనా స్మార్ట్ కిచెన్‌ను గురువారం కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజి, బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కలిసి పరిశీలించారు. వంటగది, నీటి వసతి, సరకుల రవాణా, బయో గ్యాస్, ర్యాంపు, గదుల విస్తీర్ణం, రోడ్డు సౌకర్యం తదితర పనులను పరిశీలించారు. వంట సామగ్రి, ఖర్చు చేస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణ పనుల్లో రాజీ పడొద్దని వారు ఇక్కడి అధికారులకు సూచించారు. జిల్లా ఆదర్శ స్మార్ట్ కిచెన్ నమూనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఎంఈవో గంగిరెడ్డి, సుజాత, పీఆర్ అధికారులు విష్ణు, ప్రధానోపాధ్యాయుడు రమణయ్య ఉన్నారు.

యార్లగడ్డ విదేశీ పర్యటనకు మార్గం సుగమం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విదేశాలకు వెళ్లేందుకు లైన్ క్లియర్ అయ్యింది. యార్లగడ్డ పాస్‌పోర్టు అడ్డంకులను తొలగిస్తూ హైకోర్టు గురువారం ఆదేశాలు జారీ చేసింది. వైకాపా ప్రభుత్వంలో బాపులపాడు మండలం రంగన్నగూడెంలో కొనసాగుతున్న తెదేపా యువనేత నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో నాడు వైకాపా శ్రేణులు కవ్వింపు చర్యలకు దిగారు. ఆ సందర్భంగా జరిగిన చిన్న వివాదంలో వైకాపా, తెదేపా నాయకులకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీనిపై వైకాపా సర్కార్ ప్రోద్బలంతో తెదేపా నాయకులతో పాటు ఎమ్మెల్యే యార్లగడ్డపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీతో పాటు హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. దీంతో వెంకట్రావు పాస్‌పోర్టు రెన్యూవల్‌కు కేసులు అడ్డంకిగా మారాయి. ఈ నేపథ్యంలో అమెరికాలోని వ్యాపార కార్యకలాపాలకు ఇబ్బందిగా ఉందని..పాస్‌పోర్టు రెన్యూవల్ చేసేలా చూడాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం వెంకట్రావు పాస్‌పోర్టు రెన్యూవల్ చేయాలని ఆదేశించింది. విదేశీ యాత్రకు సంబంధించిన వివరాలను ట్రయిల్ కోర్టులో సమర్పించాలని సూచించింది. పాస్‌పోర్టు రెన్యూవల్‌కు ఆదేశాలు రావడంతో అమెరికా వెళ్లేందుకు యార్లగడ్డ సన్నాహాలు చేస్తున్నారు.

ఆచార్య చందు సుబ్బారావు మృతికి సంతాపం

సూర్యారావుపేట: మార్కిస్టు రచయిత, అభ్యుదయ రచయితల సంఘంలో ప్రముఖులు ఆచార్య చందు సుబ్బారావు (80) గురువారం విశాఖపట్నంలో కన్నుమూశారు. ఆయన మరణంపై విజయవాడ పుస్తక మహోత్సవ కమిటీ అధ్యక్షుడు టి.మనోహర్‌నాయుడు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆయన మరణం అభ్యుదయ, తెలుగు సాహిత్య సమాజానికి తీరని లోటని మనోహర్‌నాయుడు పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బియ్యం పట్టివేతపై హైడ్రామా!



ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LTD.
REJECTION PROFORMA

అధికారులు తిరస్కరించారని చూపుతున్న బిల్లు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలో బియ్యం పట్టివేతపై గురువారం హైడ్రామా చోటుచేసుకుంది. ఉదయం 580 బియ్యం బస్తాలు పట్టుకుని సాయంత్రానికి అవి చౌక బియ్యం కాదంటూ విడిచిపెట్టడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెల్లవారు జామున అక్రమంగా రేషన్ బియ్యాన్ని వ్యాన్‌లోంచి లారీలోకి డంప్ చేస్తున్నారంటూ గుర్తుతెలియని వ్యక్తులు కృష్ణా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడుకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్పీ స్పందించి వన్‌టౌన్ ఎస్ఐ సత్యనారాయణకు సమాచారం ఇచ్చారు. దీంతో ఉదయం 4 గంటల ప్రాంతంలో దొండపాడు కాలువ సమీపంలోని దుకాణ సముదాయం వద్ద వ్యాన్‌ల నుంచి లారీలోకి బియ్యం మారుస్తుండగా పోలీసులు గుర్తించారు. వెంటనే సదరు వాహనాలను గుడివాడ వన్‌టౌన్ పోలీసు స్టేషన్ వద్దకు తరలించారు. తరువాత బియ్యం కలిగిన వాహనాలను నాగవరప్పాడు వద్ద గల వాసవీనగర్‌లో ఖాళీ స్థలాల్లోకి తీసుకెళ్లారు. కానీ సాయంత్రం వరకు ఏ కేసు నమోదు చేయలేదు.

● **బిల్లుపై తేదీ ఏదీ?:** తొలుత వన్‌టౌన్ పోలీసులు.. గుడివాడ తహసీల్దారు కిరణ్ కుమార్‌కు రేషన్ బియ్యం పట్టుకున్నామని సమాచారం ఇవ్వగా.. వెంటనే ఆయన పీడీఎస్ డీటీ రామశివను పంపారు. తీరా అవి రేషన్ బియ్యం కాదని కస్టమైజ్డ్ మిల్లింగ్ రైస్ అని.. ఇవి కైకలూరుకు చెందిన దుర్గా జై భారత్ ట్రేడర్స్ వారివని తేల్చారు. వీరు ఏలూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికి విక్రయానికి తీసుకెళ్లగా వారు రంగు బాలేదని తేమ శాతం 1.90 నుంచి 2.60 ఉందని తిరస్కరించారని ఆతర్వాత వారు గుడివాడకు చెందిన సాంబశివ సాయి ట్రేడర్సు వారికి అమ్మేశారని రెవెన్యూ అధికారులకు బిల్లులు చూపి బియ్యాన్ని విడిచి పెట్టారు. కానీ ఈ బిల్లుపై తేదీ లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రేషన్ బియ్యం కానప్పుడు తెల్లవారు జామున చిన్న వ్యాన్‌లో తెచ్చి 12 చక్రాల లారీలోకి డంప్ చేయాల్సిన అవసరం ఏంటన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఈ విషయంపై తహసీల్దారు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ అవి రేషన్ బియ్యం కాదని.. బిల్లులు చూపడంతో పోలీసులు కేసు నమోదు చేయలేదని వారు చెప్పారని పేర్కొన్నారు.

వీర్నాల ఫౌండేషన్ సేవలు అభినందనీయం

వాటర్ క్యాన్లు అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు, అధికారులు

గాదేపూడి(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: రూ.లక్షల వ్యయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న వీర్నాల ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎంపీడీవో ఇమ్రాన్ అన్నారు. గురువారం గాదేపూడిలో మచిలీపట్నంకు చెందిన వీర్నాల ఫౌండేషన్ రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్వో ప్లాంట్, వీధి దీపాల ఏర్పాటు ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వాటర్ ప్లాంట్‌ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు వీర్నాల బాలాజీ, ఆయన తండ్రి నాంచారయ్య కలిసి ప్రారంభించారు. అనంతరం మహిళలకు ఉచితంగా మంచి నీటి క్యాన్‌లను అందించి, శుద్ధ జల నీటిని కూడా నిత్యం ఉచితంగానే అందిచనున్నట్లు బాలాజీ వెల్లడించారు. గుడివాడకు చెందిన దివ్యాంగ బాలుడు మహ్మద్ రసూల్‌కు రూ.50 వేల నగదును అందజేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి నరసింహులు, సర్పంచి వీర్నాల లక్ష్మణరావు, పెదన ఎంపీడీవో అరుణ, వీఆర్వో పార్వతి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలి

శివరాత్రి వేడుకల వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

ఐలూరు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: మహాశివరాత్రి వేడుకలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సూచించారు. మండలంలోని ఐలూరులో శ్రీరామేశ్వరస్వామి దేవాలయాన్ని గురువారం జిల్లా ఎస్పీ సందర్శించి ఆలయ అధికారులు, కమిటీ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దక్షిణ కాశీగా పేరు గాంచిన ఐలూరు శ్రీరామేశ్వరస్వామి ఆలయానికి శివరాత్రి వేడుకల్లో లక్షకు పైగా భక్తులు వస్తారని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని, పార్కింగ్ ఏర్పాట్లు సమర్థంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్, సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. పమిడిముక్కల సర్కిల్ సీఐ వై.చిట్టిబాబు, ఎస్సై కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కొమరవోలులో రూ.కోటితో రోడ్ల అభివృద్ధి

కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న రాజారావు, పక్కన గ్రామ పెద్దలు

పామర్రు (గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి దత్తత గ్రామమైన పామర్రు మండలం కొమరవోలులో రూ.కోటితో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని మాజీ సర్పంచి, తెదేపా సీనియర్ నేత కాకరాల హరిబాబు తెలిపారు. గురువారం స్థానిక పాలకేంద్రం నుంచి ఎస్సీ కాలనీ వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు పీఏసీఎస్ అధ్యక్షుడు పొట్లూరి రాజారావు, ఇతర నాయకులు శంకుస్థాపన చేశారు. హరిబాబు మాట్లాడుతూ గ్రామంలో రోడ్ల నిర్మాణాలకు గ్రామ దత్తత స్వీకర్త నిధులు మంజూరు చేయించారన్నారు. వీటితో 1800 మీటర్ల పొడవున దాదాపు 15 రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి భువనేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, వల్లభనేని ప్రసాద్, కాట్రగడ్డ సత్యవరప్రసాద్, పొట్లూరి శివయ్య, కోనేరు వేణు, పొట్లూరి రామారావు, కాకరాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి నేత్ర.. శరీర దానం



దాసు (పాతచిత్రం)

కుచికాయలపూడి (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మారుమూల గ్రామానికి చెందిన ఓ వృద్ధుడు తన మరణానంతరం తన దేహం వృథాగా మట్టిలో కలిసిపోకుండా నలుగురికి ఉపయోగపడాలని భార్యా పిల్లలకు చెప్పారు. మరణానంతరం అతని ఆశయాన్ని వారు నెరవేర్చి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. మండలంలోని కుచికాయలపూడికి చెందిన రైతు అడుసుమిల్లి దాసు(75) గురువారం తెల్లవారుజామున వయోభారంతో మృతి చెందారు. ఆయన ఆశయం మేరకు.. భార్య ప్రమీలాదేవి, కుమార్తె కంభంపాటి అపర్ణదేవి-సతీశ్ దంపతుల సమాచారంతో తాడిగడప ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి సిబ్బంది రెండు కార్నియాలను, మంగళగిరి ఎన్నారై వైద్య కళాశాల సిబ్బంది ఆయన దేహాన్ని తీసుకెళ్లారు. దాసు తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించి ఆశయాన్ని నెరవేర్చిన కుటుంబ సభ్యులను గ్రామస్థులు అభినందించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెంకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 182 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

మత్స్యకార సంఘంలో మరో వివాదం

గొడవర్రు (కంకిపాడు), న్యూస్‌టుడే : గొడవర్రు మత్స్యకారుల సంఘంలో మరో వివాదం చోటు చేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు.. 2023లో పాలకవర్గ ప్రత్యక్ష ఎన్నికలో కొప్పుల భాస్కరరావు ప్యానెల్ విజయం సాధించింది. సంఘ బైలాల ప్రకారం ఐదేళ్ల పాటు (2028 వరకు) కమిటీ మనుగడలో ఉంటుంది. అయితే గత ఏడాది ఆగస్టులో త్రిసభ్య కమిటీని అధికారులు నియమించారు. తమ కాలపరిమితి ముగియకుండా కొత్త కమిటీని నియమించడాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. పాలకవర్గాలను రద్దు చేసే అధికారం తమకు ఉందని జిల్లా మత్స్యశాఖ అధికారులు వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ వివాదంపై శాఖాపరమైన విచారణ జరుగుతుండగానే గురువారం త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నానమ్మ చెరువులో చేపలు పట్టడాన్ని నిరసిస్తూ ధర్నాకు దిగారు. చేపల లోడు వాహనాన్ని అడ్డుకోగా పాత, కొత్త ప్రతినిధుల మధ్య వాగ్వాదం జరిగింది. చేపలు పట్టుకునే హక్కు కొత్త కమిటీకి ఉందని మత్స్యశాఖ అధికారులు తేల్చి చెప్పారు. పంచాయతీకి కట్టాల్సిన లీజు అంశాన్ని పాత ప్రతినిధులు ప్రశ్నించారు. ఈ ఏడాది మార్చి 31 వరకు గడువు ఉందని పంచాయతీ కార్యదర్శి స్పష్టం చేశారు. దీంతో పాత సభ్యులు వెనుకడుగు వేశారు. సంఘ బైలాలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని పాత కమిటీ అధ్యక్షుడు కొప్పుల భాస్కరరావు, ప్రతినిధులు పచ్చిగళ్ల కోటేశు, గడ్డం సోమయ్య, ఉప్పులేటి గురవయ్య, ఆకునూరి వెంకటేశ్వరరావు, చాట్ల సుబ్రహ్మణ్యం తెలిపారు.

LIFE INSURANCE CORPORATION OF INDIA
Divisional Office "Jeevan Prakash" Kennedy Road, Machilipatnam-521001
Ph: 08672-223502, email: os.machilipatnam@licindia.com

Notice of Tender for Supply of Computer Related Consumables

Life Insurance Corporation of India invites tenders from reputed firms / dealers for supply of computer related consumables. Tender forms containing detailed terms and conditions may be downloaded from website www.licindia.in/tenders or may be obtained from our Divisional Office, Machilipatnam by remitting necessary tender fee. Completed tender application forms along with relevant documentary evidences are to be submittied in a sealed envelope addressed to "The Chairman, Stores Committee" at the above address.
Last date for submission: 10.02.2026 before 05.30 PM
Place: Machilipatnam, Date: 30.01.2026 **Sr.Divisional Manager**

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి ఈరోజు మార్కెట్ దరకు కొనబడును. స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

TO LET

COMMERCIAL

1600SFt & 1100SFt for Offices in 2nd Floor, Near Hotel Fortune Murali Park MG Road, Vijayawada. ✆ 87904 35283.

JOBS

Ours is a 25 Years Old ISO 9001 Certified Company Engaged in Manufacturing Lubricants, Greases and DEF Requires Male/ Female Helpers to Work in Production Department. Contact us on ✆ 98856 88624, 98856 59330

Photoshop & Coreldraw Designer Experience Person Only for Sigh Industry Vijayawada 96664 77111.

Wanted English, Social, Hindi, Quran Teachers & Pre Primary Class Mother Teachers Iqraa Near Andhra Hospital, Gollapudi, W/A 90523 62816. Mail Resume : schooljobsvja@gmail.com

NTR, కృష్ణాలలో, జగ్గయ్యపేట, కైకలూరు, పామర్రు, అవనిగడ్డ, గుడివాడలో మార్కెటింగ్‌కు PROలు కావలెను. జీతం. 40K, 50K, 60K. ✆ 89195 20094.

విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. ఫ్రంట్ ఆఫీసు అసిస్టెంట్(Male) ★ హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్ (Need) Hotel Experience ★ హౌస్‌కీపింగ్ బాయ్స్ ★ సెక్యూరిటీ గార్డ్స్ ★ ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 85598

SVR ఎలక్ట్రికల్స్ ప్రై.లి. గుంటూరు&జడ్చర్ల బ్రాంచిలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, డిప్లమో ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, ఐటిఐ హెల్పర్స్, వెల్డర్స్, ఫిట్టర్స్ కావలెను. 91333 55781 (10 AM-5 PM) svrelectricalsgnt@gmail.com

ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ పటమట, విజయవాడ నందు పనిచేయుటకు అనుభవం గల కలెక్షన్ సిబ్బంది కావలెను. జీతం: 15K To 20K. ✆ 63098 80999

ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ పటమట, విజయవాడ నందు పనిచేయుటకు RTA అనుభవం గల ఆఫీసు సేల్స్ & మార్కెటింగ్ అభ్యర్థులు కావలెను. జీతం:15K To 20K. ✆ 88866 55588

30- 65 Yrs బ్యాంక్ అనుబంధ సంస్థలో జీతం+ INC 35 వేలు (టీం మేనేజర్ ఎగ్జిక్యూటివ్స్) Q: 10th/ డిగ్రీ, రిటైర్డ్, బిజినెస్, ఇన్సూరెన్స్ ఏజంట్స్. నో టార్గెట్. ✆ 90524 70111

ట్రావెల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. లిమిటెడ్ మెంబర్స్ వయస్సు: 27 సం॥ నుండి 65 సం॥లు క్రమశిక్షణ ముఖ్యము. Cont: 70931 52795.

ప్రముఖ బ్యూటీపార్లర్‌నందు పర్క్‌చేయుటకు బ్యూటీషన్స్ మరియు అసిస్టెంట్ బ్యూటీషన్స్ కావలెను. VMC కాలనీ బెంజిసర్కిల్ VJA ✆92464 01775, 81253 41775

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్ నందు కంప్యూటర్ అనుభవంగల టెలీకాలర్స్(లేడీ) & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (డిగ్రీ, 2 వీలర్) కావలెను ✆ 99495 58181, 81215 58181

VJAలో ప్రముఖ కంపెనీ కొరకు ఇంటర్‌పాస్ 20-40Y. M/F 10Am to5.30. జీ: 10-15 వేలు+ ఇన్సెంటివ్. లోకల్. ✆70957 91736, 93816 91391

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జీ.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మచిలీపట్నం

●మచిలీపట్నం ●పెడన

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రుద్రవరం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : మచిలీపట్నం మండలం రుద్రవరంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో (బాలురు) 5, 6, 7, 8, 9, 10వ తరగతితో పాటు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డి.శింగరయ్య గురువారం తెలిపారు. దరఖాస్తులను జనవరి 20 నుంచి ఫిబ్రవరి 19 వరకు http:///apgpcet.apcfss.in వెబ్‌సైట్‌లో సమర్పించాలని సూచించారు. వివరాలకు 97045 50058 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

వైకాపా నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, వైకాపా నాయకులు రాష్ట్రాన్ని అని విధాలుగా దోచుకోవడంతో పాటు ఎంతో పవిత్రమైన తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడి ప్రజల మనోభావాలతో ఆడుకున్నారని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రం బంటుమిల్లిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండల కన్వీనర్ కూనపురెడ్డి వీరబాబు, మల్లేశ్వరం మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు ఓడుగు తులసీరావు, భూపతి రమేష్, పీఏసీఎస్ ఛైర్మన్లు యిల్లూరి లీలాకృష్ణ, గంధం సత్యనారాయణ, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సంగీత దర్శకుడు సుధీర్‌కుమార్ అంత్యక్రియలు నేడు

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే : హైదరాబాద్‌లో గురువారం గుండెపోటుతో మృతి చెందిన ప్రముఖ సంగీత దర్శకుడు సుధీర్‌కుమార్ అంత్యక్రియలు శుక్రవారం మచిలీపట్నంలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున మృతదేహం మచిలీపట్నం చేరుతుందని, ప్రజల సందర్శనార్థం ఉంచి అనంతరం అంత్యక్రియలు నిర్వహిస్తామని చెప్పారు.

డిజిటల్ విధానంలో భవన అనుమతులు

సమీక్షిస్తున్న ఆర్డీడీటీపీ సుబ్బారావు

పెడన, న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతంలో భవన నిర్మాణ అనుమతులను త్వరితగతిన జారీ చేసేందుకు డిజిటల్ విధానాన్ని అమలు చేస్తున్నామని మున్సిపల్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, రాజమహేంద్రవరం రీజనల్ డిప్యూటీ డైరెక్టర్(ఆర్డీడీటీపీ)గడ్డం సుబ్బారావు చెప్పారు. పెడనలో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలపై సమీక్షించేందుకు గురువారం పెడన విచ్చేసిన ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భవన అనుమతులను సరళతరం చేసేందుకు డీపీఎంఎస్ 2.0 సివిట్ పర్మిట్ సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దీని ద్వారా లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్(ఎల్‌టీపీ)ల ద్వారా దరఖాస్తు చేసిన పది రోజుల్లో అనుమతులు జారీ చేస్తామన్నారు. ఎల్ఆర్ఎస్ కింద ఈరీజియన్ పరిధిలోని ఏడు జిల్లాల్లో ఇప్పటి వరకు 29326 దరఖాస్తులు అందగా 7158 అప్రూవ్ చేశామని తద్వారా రూ.152.10 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. బీపీఎస్ కింద 6019 దరఖాస్తులకు 390 పరిష్కరించగా రూ.12.57 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ కేడీఎస్ సుందరం, ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు. కమిషనర్, టీపీవోలు సమావేశానికి హాజరు కాలేదు.

పెడనలో పశు వైద్య శిబిరం

పెడన, న్యూస్‌టుడే: పశువులకు వైద్యాన్ని చేరువ చేయాలన్న లక్ష్యంగా ప్రభుత్వం పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని వెటర్నరీ పెడన ఏడీ డా.కె.బాబూరావు చెప్పారు. పెడనలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరంలో పశువులకు చికిత్స అందించారు. ప్రభుత్వం రాయితీపై అందజేస్తోన్న పశుదాణాను మున్సిపల్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ పాడి రైతులకు అందజేశారు. పశుపోషకులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు చేసుకోవాలి

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు ఈ-పంట నమోదు చేసుకోవాలని ఏవో సజ్జా జెన్నీ తెలిపారు. వచ్చే నెల 22లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. అన్ని ఆర్ఎస్‌కేల్లో ఈ పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. లేకుంటే పీఎం కిసాన్ నగదు నిలిపి వేస్తారని తెలిపారు.

కూలే వరకు చూస్తారా.. స్పందిస్తారా?

మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, బంటుమిల్లి, న్యూస్‌టుడే

గూడూరు మండలంలో ముక్కొల్లు- నాగారం మధ్యలో ప్రమాదకరంగా కల్వర్టు

✱ గూడూరు మండలంలోని ముక్కొల్లు నుంచి నాగారం వెళ్లే రహదారి మధ్యలో ఉన్న కల్వర్టు శిథిలస్థితికి చేరి ఏళ్లు గడిచింది. కల్వర్టు కింద రెండు తూములు ఉండగా ఒకటి పూడింది. ప్రస్తుతం ఒకటి మాత్రమే ఉండటంతో నీరు దిగువకు పారక పొలాల్లో చేరుతోంది. ముక్కొల్లు నుంచి నాగారం, వేమవరం తదితర గ్రామాల ప్రజలు కూడా రాకపోకలు సాగిస్తారు. ఏ క్షణానైనా కూలిపోయేలా ఉండటంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

✱ బంటుమిల్లి మండలం పీహెచ్‌సీ నుంచి నాగేశ్వరరావుపేటకు వెళ్లే దారిలో మురుగు కాల్వపై ఉన్న కల్వర్టు తూములు కుంగి భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. పీహెచ్‌సీకి వచ్చే రోగులు ఇదే రోడ్డులో రాకపోకలు సాగించాల్సి రావడంతో ఆందోళన చెందుతున్నారు.

అన్నిచోట్లా అంతే

✱ బందరు, పెడన నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో రహదారుల మధ్యలో ఉన్న కల్వర్టులు శిథిలావస్థకు చేరడంతో ఆయా ప్రాంతాల ప్రజలతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టు కూలిపోతే రాకపోకలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉన్నా వాటి గురించి పట్టించుకోక ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

✱ గూడూరు మండలంలోని మల్లవోలు నుంచి పోలవరం వెళ్లే రహదారి మధ్యలో డ్రైన్‌పై ఉన్న కల్వర్టు రక్షణ గోడ కూలి ప్రమాదకరంగా మారింది. పోలవరం, రాయవరం గ్రామాలకు వెళ్లే వారు కూడా ఇదే రోడ్డు ఆశ్రయిస్తారు. రక్షణగోడ కూలిపోయినా పట్టించుకోక ఇబ్బందులు పడుతున్నారు.

✱ మల్లవోలు నుంచి బందరు మండలం గుండుపాలెం వెళ్లే డొంకలో ఉన్న కల్వర్టు కూలిపోయేలా మారింది. ఇది కూలిపోతే కనీసం పొలాలకు వెళ్లాలన్నా ఇబ్బందులు తప్పవని స్థానికులు వాపోతున్నారు.

✱ కంకటావ నుంచి కత్తులవానిపాలెం వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు వైకాపా హయాంలో కూలిపోవడంతో తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. ఈ సమస్య పరిష్కరించాలని ఎంపీ బాలశౌరి దృష్టికి తీసుకెళ్లగా కొత్త వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని, తాత్కాలికంగా రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు.

✱ పెడన మండలంలోని శిడింబి అగ్రహారంలో కాలువపై ఉన్న కల్వర్టు శిథిలావస్థకు చేరింది. ఓ పక్క గోడ కూలి ప్రమాదకరంగా మారింది. ఇదే మండలంలోని నడుపూరు నుంచి గూడూరు మండలంలోని ఆర్వేపల్లి మీదుగా కంకటావ వరకు వివిధ చోట్ల ఉన్న కల్వర్టులు పాడయ్యాయి. చెన్నూరు, ఉరిమి, పెనుమల్లి తదితర గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి.

✱ బందరు మండలంలోని బైరాగిపాలెం వద్ద ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా మారింది. తాత్కాలికంగా అక్కడ గుంతలు పూడ్చి రాకపోకలకు ఏర్పాటు చేసినా సమస్య పరిష్కారం కాలేదు. అరిశేపల్లి, బుద్ధాలపాలెం తదితర గ్రామాల్లో కల్వర్టులు పాడయ్యాయి.

✱ బంటుమిల్లి మండలంలోని మలపరాజుగూడెంలో ఉన్న కల్వర్టుకు ఓ వైపు రక్షణ గోడ కూలి ప్రమాదకరంగా మారింది. కృత్తివెన్ను మండలంలోని గరిశపూడి, మాట్లాం, చినగొల్లపాలెం తదితర గ్రామాల్లో కల్వర్టు శిథిలావస్థకు చేరాయి. రాకపోకలతో పాటు వ్యవసాయ అవసరాలకు కూడా రైతులు వాటి వెంటే రాకపోకలు సాగిస్తారు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని త్వరగా కల్వర్టులు నిర్మించడమో లేదా కనీసం మరమ్మతులు అయినా చేయాలని కోరుతున్నారు.

పోర్టునకు రమణయ్య పేరు పెట్టడం సముచితం

విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే : ప్రముఖుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి బహదూర్ కొల్లిపర రమణయ్య నాయుడు పేరును బందరు పోర్టుకు పెట్టాలని పలువురు వక్తలు కోరారు. స్థానిక కొల్లిపర రమణయ్య నాయుడు సర్కిల్‌లో గురువారం రమణయ్య నాయుడు 66వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మచిలీపట్నం శాసనసభ్యుడిగా, మున్సిపల్ ఛైర్మన్‌గా, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రమణయ్య నాయుడు నీతి, నిజాయితీతో పదవులు నిర్వహించారని కొనియాడారు. రమణయ్య నాయుడు మనవడు, న్యాయవాది కొల్లిపర రమణమూర్తి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కొల్లిపర రవి, జనసేన బాధ్యుడు బండి రామకృష్ణ, భాజపా నియోజకవర్గ బాధ్యుడు సోడిశెట్టి బాలాజీ, తెదేపా సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల దారి.. ప్రయాణం తడబడి

మండల పరిధిలోని తరకటూరు కూడలి నుంచి పినగూడూరు లంక మీదుగా కల్పం వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. అభివృద్ధి చేయాలని వైకాపా హయాంలోనే ఆయా గ్రామాల ప్రజలు అనేకసార్లు మొరపెట్టుకుంటున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో రహదారిలో వివిధ ప్రాంతాల్లో ఏర్పడిన గుంతలు అధ్వానంగా తయారయ్యాయి. పినగూడూరులంక, కల్పటం, ముక్కొల్లు తదితర గ్రామాల ప్రజలు ఈ రోడ్డు వెంటే రాకపోకలు సాగిస్తారు. వర్షం పడితే నీరు చేరి గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గూడూరు**

వ్యర్థాల గుట్టలు.. రాకపోకలకు అవస్థలు

నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చెట్లకొమ్మల వ్యర్థాలు, చెత్తను చల్లపల్లి బైపాస్ రోడ్డులో రహదారి పొడవునా వేసి వదిలేశారు. గుట్టల నుంచి వ్యర్థాలు రహదారి పైకి చేరుతున్నాయి. ఎప్పటి నుంచో ఇలా ఉంటున్నా అధికారులు పట్టించుకోక పోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలాగే వదిలేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

-మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

రూ.3 లక్షలతో పాఠశాల ఆట స్థలం మెరక

పోడు (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: నిడమర్రు పంచాయతీ పోడు జడ్పీ ఉన్నత పాఠశాల ఆటస్థలం మెరక చేయించడానికి ముందుకొచ్చిన దాత పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన గోకరాజు రంగరాజుకు గ్రామస్థులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు సహకారంతో రూ.3 లక్షలతో పనులు చేపట్టి గురువారం మట్టి తోలించారు. ఈ సందర్భంగా సర్పంచి బస్వాని మహాలక్ష్మి భర్త మాజీ సర్పంచి బస్వాని బంగార్రాజు, డీసీ వైస్ ఛైర్మన్ ఏడుకొండలు, మాజీ వైస్ ఎంపీపీ మురళీకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.వీరాంజనేయులు, బొర్రా వీరాస్వామి, యాజమాన్య కమిటీ ఛైర్మన్ ఎన్.రామజోగి, గ్రామ పెద్దలు వీర్రాజు, హరిబాబు, కొట్టు వెంకయ్య తదితరులు కృతజ్ఞతలు చెప్పారు.

చట్టాల గురించి అవగాహన తప్పనిసరి

పుస్తకాలు పరిశీలిస్తున్న జడ్జి కృష్ణయ్య

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు చట్టాల గురించి కూడా తెలుసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య అన్నారు. గురువారం ఆయన నగరంలోని నోబుల్ కళాశాలలో ఉన్న లీగల్ ఎయిడ్ క్లబ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతూ అందుబాటులో న్యాయసేవలు అందించేలా న్యాయశాఖ కృషి చేస్తుందని అన్నారు. దీనిలో భాగంగా కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రుల్లో లీగల్ ఎయిడ్ క్లబ్‌లు, క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. న్యాయవాది చీలి మునలయ్య వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ శుభాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగవ్వాలి

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగవ్వాలని డీఎల్‌పీవో రజావుల్లా తెలిపారు. మండల కొంకేపూడి, ఈదుమూడి గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. చెత్త నుంచి సంపద కేంద్రాన్ని తనిఖీ చేశారు. గ్రామంలో మురుగు బోదెలు మూసి వేయడాన్ని పరిశీలించి పూడిక తీయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హేమ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

? స్థానిక ఆర్టీసీ బస్టేషన్ వెనుక రహదారి ధ్వంసమై పక్కనే ఉన్న మురుగుదొడ్ల వ్యర్థాలు పైపు నుంచి లీకవుతున్నాయి. **- స్థానికుడు** ✔ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- శానిటరీ ఇన్‌స్పెక్టర్ –** న్యూస్‌టుడే, పెడన

స్పందనకు వందనం : ✦ నగరంలోని బస్టాండ్ నుంచి ఈడేపల్లి వెళ్లే రహదారి పక్కన వేసిన చెత్త తొలగించక స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులు స్పందించి సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ✦ నగరంలోని ఖొజ్జిల్లిపేటలో రహదారి పక్కన డ్రైన్ పూడి మురుగు పారుదలకు ఆటంకంగా మారింది. సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించగా సిబ్బందిని పంపి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు. –మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

కౌన్సిలర్ల సేవలు ఆదర్శం

మాట్లాడుతున్న మేయర్, పాల్గొన్న సభ్యులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : కౌన్సిలర్ల సేవలు ఆదర్శనీయమని నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లుగా పని చేసి ఇటీవల మృతి చెందిన వారికి సంతాపంగా గురువారం నిర్వహించాల్సిన సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేశారు. చలమలశెట్టి శ్రీకృష్ణ, చలమలశెట్టి పార్థసారధి, కో- ఆప్షన్ సభ్యుడిగా పనిచేసిన సాతులూరి నాంచారయ్య ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్ శీలం భారతి పాలకపక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు మరకాని సమతాకీర్తి, చిత్తజల్లు నాగరాము, దేవరపల్లి అనిత, దింటకుర్తి సుధాకర్ తదితరులు వారి సేవలను కొనియాడారు.

వైభవోపేతంగా రాధాకృష్ణ కల్యాణం

క్రతువు నిర్వహిస్తున్న పండితుడు, పాల్గొన్న దంపతులు

చిన్నాపురం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : భీష్మ ఏకాదశి పురస్కరించుకుని గురువారం చిన్నాపురంలోని బ్రహ్మ విద్యాశ్రమం- రామకృష్ణానంద తపోవనంలో రాధాకృష్ణ కల్యాణం వైభవంగా నిర్వహించారు. చలమలశెట్టి సూర్యనారాయణ, చలమలశెట్టి రామకృష్ణ, చలమలశెట్టి గాంధీ దంపతులు కల్యాణం జరిపించారు. అనంతరం 1500 మందికి స్వామి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, సర్పంచి కాగిత గోపాలరావు, వేంకటాచల దేవస్థానం ఛైర్మన్ పెరవలి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు చలమలశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

తిరుపతి లడ్డూ కల్తీకి పరిహారంగా ఆలయ సంప్రోక్షణ

వేంకటాచలం ఆలయంలో తెదేపా నేతలు

వేణుగోపాల స్వామి ఆలయంలో...

చిన్నాపురం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి కలిపి అపవిత్రం చేసినందుకు పరిహారంగా కూటమి నేతలు గురువారం చిన్నాపురంలోని వేంకటాచల ఆలయంలో సంప్రోక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా తెదేపా మండల అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా తిరుపతి లడ్డూను వైకాపా నాయకులు కల్తీ చేయటం దారుణమని చెప్పారు. ఆలయాల పవిత్రతను దెబ్బతీసేలా వ్యవహరించిన వైకాపా నాయకులకు సరైన గుణపాఠం దేవుడే చెబుతాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి కాగిత గోపాలరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు పినిశెట్టి నిరంజనరావు, ఉపాధ్యక్షుడు కొట్రం నాంచారయ్య, వేంకటాచల దేవస్థానం కమిటీ ఛైర్మన్ పెరవలి సత్యనారాయణ, నీటి సంఘ అధ్యక్షుడు చలమలశెట్టి వెంకటరమణ, రాజులపాటి సత్యనారాయణ, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

మచిలీపట్నం (గొడుగుపేట) : తిరుమల లడ్డూ కల్తీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని పలు ఆలయాల్లో బ్రాహ్మణులు, కూటమి నాయకులు కలిసి సంప్రోక్షణ కార్యక్రమాలు, పూజలు చేశారు. వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, తెదేపా నగర ఉపాధ్యక్షుడు వేమూరి నాగసాయి తదితరులు పాల్గొన్నారు. పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి హిందూ మత విశ్వాసాన్ని తీవ్రంగా గాయపరిచారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నిందితుడిని అరెస్ట్ చేయకపోవటం సిగ్గుచేటు

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే : పెదపారుపూడి మండలం వానపాములలో 14 ఏళ్ల బాలికపై జనవరి 12న లైంగిక దాడి జరిగినా నిందితుడిని ఇంతవరకు అరెస్ట్ చేయక పోవటం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు బుర్ర పూజిత ధ్వజమెత్తారు. గురువారం స్థానిక జ్యోతిరావు పులే విజ్ఞాన కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ లైంగిక దాడికి పాల్పడిన పాతూరి రవితేజను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు, లైంగిక దాడులు పెరిగిపోతున్నాయని, ఈ కేసుల్లో నిందితులను అరెస్ట్ చేయటం, వారిని కఠినంగా శిక్షించిన దాఖలాలు ఉండటం లేదని విమర్శించారు. నిందితునికి రాజకీయ అండదండలు ఉన్నాయని ఆరోపించారు.

ఉత్తమ సర్పంచికి సన్మానం

గోపాలరావును సత్కరిస్తున్న ప్రముఖులు

చిన్నాపురం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : గణతంత్ర వేడుకల్లో న్యూఢిల్లీలో ఉత్తమ సర్పంచిగా అవార్డు అందుకున్న చిన్నాపురం సర్పంచి కాగిత గోపాలరావును గురువారం గ్రామ ప్రముఖులు అభినందించారు. దేశ రాజధానిలో చిన్నాపురం ఘనతను చాటారని కొనియాడారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, నీటి సంఘ అధ్యక్షుడు చలమలశెట్టి వెంకటరమణ, ఉపాధ్యక్షుడు కొట్రం నాంచారయ్య, వేంకటాచల దేవస్థానం కమిటీ ఛైర్మన్ పెరవలి సత్యనారాయణ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కొట్రగడ్డ నాగేశ్వరరావు, పాస్టర్ కొప్పునేని కృపావరం తదితరులు సర్పంచిని శాలువాతో సత్కరించారు.

ప్రత్యేక తరగతులకు ఎందుకు రాలేదు?

పెనుమల్లిలో హాజరైన విద్యార్థులు

పెడన, న్యూస్‌టుడే: మండలంలోని పెనుమల్లి జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఎంపీడీవో అరుణకుమారి గురువారం పరిశీలించారు. మొత్తం 35 మంది విద్యార్థులకు కొంతమంది హాజరు కాకపోవడాన్ని గుర్తించిన ఎంపీడీవో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కారణాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని గైర్హాజరైతే ఆ రోజు సబ్జెక్టు కోల్పోతారన్నారు. ప్రతిరోజు తరగతులకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆ తర్వాత నడుపూరులో ఇంటింటి చెత్త సేకరణను ఆమె పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు అంకిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం చర్యలతో తీవ్ర నష్టం

బంటుమిల్లి, న్యూస్‌టుడే : కేంద్రం వ్యవహరిస్తున్న విధానాల వల్ల రైతాంగానికి, కార్మికులకు తీవ్ర నష్టం అని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక గుండాబత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాలుగు కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు లంకదాసుల అజయ్ ఘోష్, జనార్దనరావు, ఓడుగు మారాజు, వన్నెంరెడ్డి నాగులు, కూనపురెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల సేవా కార్యక్రమాలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : వాసవీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం పలు చోట్ల వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. రాజుపేట, సర్కారు తోటల్లో ఆశ్రమాలతో పాటు గొడుగుపేట నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలల్లో వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు వంకాయల నాగపోతరావు, పులవర్తి శ్రీనివాసరావు, కె.పూర్ణచంద్రరావు, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

వచ్చే నెల 2న ధర్మ ప్రచార రథం ప్రారంభోత్సవం

గుడిదిబ్బ (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: ఫిబ్రవరి 2న కృత్తివెన్ను గుడిదిబ్బలో అయోధ్య దివ్య రామమందిర ధర్మ ప్రచార రథం ప్రారంభోత్సవానికి హిందూ బంధువులంతా తరలి రావాలని వీహెచ్‌పీ ధర్మ ప్రచార సహప్రముఖ్ బస్వాని నీలాజలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సజావుగా జేఈఈ మెయిన్ పరీక్ష

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండల నందమూరు ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జేఈఈ మెయిన్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు షిఫ్టుల్లో 178 మంది విద్యార్థులకు 101 మంది హాజరైనట్లు ప్రిన్సిపల్ బీఆర్ఎస్ రెడ్డి తెలిపారు. పరీక్షలకు సాంకేతిక సహాయకుడిగా అశోక్ కుమార్ వ్యవహరించారు.

20 నెలలు గడిచినా హామీ అమలు కాలేదు

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే : అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ 20 నెలలైనా అమలు కాలేదని జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.వి.గోపాలరావు విమర్శించారు. గురువారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి మంత్రులు, అధికారుల వద్దకు భవన నిర్మాణ కార్మికుల నాయకులు ఎన్నిసార్లు కలిసినా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె కార్మికులు జయప్రదం చేయాలని కోరారు. మచిలీపట్నం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బండారు శ్రీనివాసరావు, మీర్ అక్బర్ ఆలీ, బొడ్డు ఎంకన్న, జమల బాబూరావు, సీఐటీయూ మండల కార్యదర్శి సీహెచ్ జయరావు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో సదుపాయాలు

మచిలీపట్నం (గొడుగుపేట) : కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమంలో భాగంగా నగరంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాల్లో ఇన్సినరేటర్స్ ఏర్పాటు చేశారు. నగరంలోని అన్ని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాల్లో వీటిని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఘనంగా వేటూరి జయంతి


నివాళి అర్పిస్తున్న సంస్థ ప్రతినిధులు, ఉద్యోగులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : వేటూరి సుందర రామమూర్తి తెలుగు పాటను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడని ప్రముఖ కవి డా.చింతలపాటి మురళీకృష్ణ అన్నారు. నగరంలోని జిల్లా గ్రంథాలయంలో భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో వేటూరి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్, ఉప గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ తదితరులు వేటూరి సేవలను కొనియాడారు. వేటూరి జిల్లావాసి కావడం అందరికీ గర్వకారణమన్నారు. ఆయన రచనల ప్రత్యేకతను వివరించారు. వేటూరి చిత్రపటానికి నివాళి అర్పించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి సాయం అందజేత

మచిలీపట్నం (గొడుగుపేట) : పేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయనిధి అని కూటమి నాయకులు పేర్కొన్నారు. గురువారం 10వ క్లస్టర్ పరిధిలోని పలు డివిజన్లలో సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. 39వ డివిజన్‌కు చెందిన బొండాడ షణ్ముక ఆచారి ఇటీవల మెదడు సంబంధిత శస్త్రచికిత్స చేయించుకున్నారు. అతనికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.43,798 మంజూరయ్యాయి. నగర అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, క్లస్టర్ ఇన్‌ఛార్జి అక్కు మహంతి రాజా, కూటమి నాయకులు కట్టా అంజిబాబు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, పామర్తి వెంకటేశ్వరరావు, మెట్టు పూర్ణ, కొణపాల శ్రీనివాసరావు తదితరులు ఆ చెక్కు బాధితునికి అందించారు. 26వ డివిజన్‌కు చెందిన షరీనా బేగంకు రూ.27 వేల చెక్కు అందజేశారు. నాయకులు మురారి ప్రసాదు, సూరిబాబు, బాషా, మౌలాలి, వన్నెంరెడ్డి ప్రసాదు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువలకు నీరు విడుదల చేయండి

బంటుమిల్లి, గూడూరు : మినుము చేలు, తాగునీటి అవసరాల కోసం కాలువలకు నీరు విడుదల చేయాలని కోరుతూ పెడన నియోజకవర్గంలో బంటుమిల్లి, కృత్తివెన్ను, గూడూరు మండలాల డీసీ ఛైర్మన్లు బొర్రా కాశీ విశ్వేశ్వరరావు, నెక్కంటి విజయ భాస్కర్ రావు, పోతన స్వామి నాయుడు తదితరులు గురువారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఎస్ఈ మోహన్‌రావుకు వినతి పత్రం అందించారు. 5 నుంచి నీరు విడుదల చేస్తామని అధికారులు తెలిపినట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

గూడూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గూడూరు ఎస్సై సీహెచ్ దివ్యప్రకాష్ తెలిపారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గూడూరు జాతీయ రహదారి పక్కన ఉండడంతో జిల్లా ఎస్పీ ఆదేశాలతో గూడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో అవసరమైన రోడ్డు భద్రత చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతోపాటు ప్రతిరోజూ వాహన తనిఖీలు చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మండల వ్యాప్తంగా జూద క్రీడలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు దాడులు చేస్తున్నట్లు చెప్పారు. సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం

పార్కింగ్ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డీఎస్పీ చలసాని శ్రీనివాస్ తదితరులు

యనమలకుదురు, న్యూస్‌టుడే : యనమలకుదురు శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అన్నారు. గురువారం ఆయన ఆలయానికి వచ్చి స్వామిని దర్శించుకుని పార్కింగ్ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రోన్లు, ఏఐ టెక్నాలజీ ఉపయోగించి భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నట్లు చెప్పారు. ఆయన్ను ఆలయ అభివృద్ధి ప్రదాత సంగా నరసింహారావు, ఈవో భవానీ సత్కరించారు. డీఎస్పీ చలసాని శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఏసీపీ దామోదర్, సీఐ పవన్‌కిషోర్ తదితరులు

పటమట, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో చేపట్టిన 35 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా 'డ్రగ్స్‌పై దండయాత్ర' నినాదంతో చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం మూడోరోజు కొనసాగింది. ఈ యాత్రలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, డీసీపీ కృష్ణకాంత్‌పటేల్, సెంట్రల్ జోన్ ఏసీపీ దామోదర్, పటమట సీఐ పవన్‌కిషోర్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొని డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత పటమటలంకలోని ఆదిత్య డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థులకు డ్రగ్స్‌తోకలిగే నష్టాలపై అవగాహన కల్పించిన అనంతరం సైకిల్ ర్యాలీగా దర్శిపేట మీదుగా ఎన్ఎస్ఎం స్కూల్‌కు చేరుకున్నారు. అక్కడ విద్యార్థులకు అవగాహన కల్పించి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రామవరప్పాడు రింగ్, హనుమాన్‌నగర్, ప్రసాదంపాడు, ఎనికేపాడు కాలువ కట్ట మీదుగా ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే కళాశాలకు చేరుకుంది.

ఉత్సాహంగా టోర్నమెంటు పోటీలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ శివాజీ బాబు

కానూరు, న్యూస్‌టుడే : ఈ నెల 27 నుంచి 29 వరకు పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో జేఎన్‌టీయూ కె సెంట్రల్ జోన్ ఇంటర్ కాలేజెస్ టోర్నమెంటు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పురుషుల నెట్‌బాల్‌లో మొదటి స్థానంలో నిలిచిన పీవీపీఎస్ఐటీ విద్యార్థులకు, ద్వితీయ స్థానంలో నిలిచిన భీమవరం ఎస్ఆర్‌కేఆర్ విద్యార్థులకు, మహిళల విభాగంలో నెట్‌బాల్‌లో ప్రథమ స్థానం పొందిన వీఆర్ సిద్ధార్థ విద్యార్థినులకు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఏలూరు సీఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులకు బహుమతులు అందించారు. చెస్ పురుషుల విభాగంలో మొదటి స్థానాన్ని భీమవరం ఎస్ఆర్‌కేఆర్, ద్వితీయ వీఆర్ సిద్ధార్థ, మహిళల విభాగంలో పీవీపీఎస్ఐటీ, మొదటి, ద్వితీయ స్థానం గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల నిలిచాయి. విజేతలకు ప్రిన్సిపల్ కె.శివాజీ బహుమతులు అందించారు.

అటకెక్కిన కుక్కల కుటుంబ నియంత్రణ

పెరుగుతున్న బాధితులు
నివారణ చర్యలు శూన్యం

కంకిపాడు, ఉయ్యూరు గ్రామీణం, పెనమలూరు, న్యూస్‌టుడే

వీధి కుక్కలు జనాలను బెంబేలెత్తిస్తున్నాయి. వీటి కాటుకు గురైన వారి సంఖ్య పెరుగుతోంది. జంతు సంరక్షణ చట్టాలు, న్యాయస్థానాల సూచనలతో పశు సంవర్ధక, పంచాయతీ శాఖలు చేపట్టిన శునకాల కుటుంబ నియంత్రణ చర్యలు అటకెక్కాయి. పెనమలూరు నియోజకవర్గంలో గత ఏడాదిలో నాలుగు వేలకు పైగా కుక్క కాటు కేసులు నమోదయ్యాయి.

★ **స్థావరాలు ఇవీ :** మాంసం దుకాణాలు, ఫంక్షన్ హాళ్లు, చెత్తకుండీలు, డంపింగ్ యార్డులు

వైద్య బడ్జెట్‌లో సింహ భాగం గ్రామ సింహాలకే

నాలుగు డోసులు ఉండే యాంటీ ర్యాబీస్ విలువ రూ.450. ఒక్కో బాధితుడికి నాలుగు డోసులు ఇవ్వాలి. సీసా తెరచిన 24 గంటల్లో మొత్తం మందు వాడాలి. ఈ లెక్కన వైద్య ఆరోగ్య శాఖ బడ్జెట్‌లో 20 శాతం లెక్కన పెనమలూరు నియోజకవర్గంలో ఏడాదికి రూ.18 లక్షల వరకు ఖర్చవుతోందని అంచనా.

కంకిపాడు బ్యాంక్‌కాలనీలో వీధి శునకాలు

ఎందుకు ఆగాయంటే..

వీధి, పెంపుడు శునకాలకు గ్రామస్థాయిలో శస్త్ర చికిత్సల నిమిత్తం గత ఏడాది సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో షెడ్యూలు ప్రకటించారు. కుక్కలను పట్టుకునేందుకు పంచాయతీల సహకారం ఆశించిన విధంగా లేదు. పశు వైద్యశాఖకు కష్టతరమవడం, అదే సమయంలో వరుస తుపానులు, వరదలతో ప్రక్రియను ఆపేశారు.

2025లో కుక్క కాట్ల బాధితులు

పెనమలూరు మండలం + తాడిగడప పురపాలక సంఘం	- 2,750
కంకిపాడు మండలం	- 744
ఉయ్యూరు గ్రామీణం + పురపాలక సంఘం	- 812
మొత్తం	- 4,306
వీటిలో వీధి కుక్కల బాధితులు	- 90 శాతం
పెంపుడు కుక్కల కాట్లు	- 8 శాతం
పిల్లుల కాట్లు	- 2 శాతం

వెంట పడుతున్నాయ్... కంకిపాడులోని పద్మావతి నగర్‌లో పగలు రాత్రి కుక్కలు వెంటపడుతున్నాయి. పాదచారులు కర్ర పట్టుకుని, ద్విచక్ర వాహనదారులు చుట్టూ తిరిగి ఇళ్లకు చేరుతున్నారు. పిల్లలు బయటకు రాడానికి భయపడుతున్నారు. **-చిట్టూరి రాఘవరావు, పద్మావతి నగర్, కంకిపాడు**

ఇంటికి చేరడానికి భయం..భయం

వాణినగర్‌లో ఉన్న మా నివాసానికి చీకటి పడితే వెళ్లే పరిస్థితి లేదు. చేసేది లేక వీధి కుక్కల బారిన పడకుండా మరో మార్గంలో వెళుతున్నాం. **-బండి నాంచారయ్య, మాజీ సర్పంచి, కంకిపాడు**

యువత భద్రతా చర్యలు పాటించాలి

ఉయ్యూరు: స్థానిక శ్రీశ్రీనివాస విద్యాసంస్థలో గురువారం ఏర్పాటైన రహదారి భద్రతా మాసోత్సవ కార్యక్రమంలో రహదారి భద్రతా చర్యలు పాటించాలని రవాణా శాఖ ఉయ్యూరు యూనిట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు అన్నారు. యువత సహాయ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆయేషా, అధినేత డాక్టర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ నీలిమ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్‌కు జరిమానా

పెనమలూరు, న్యూస్‌టుడే : యనమలకుదురులోని నిషేధిత ఇసుక క్వారీ నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను గురువారం పెనమలూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు పెనమలూరు తహసీల్దార్ రాజుకు అప్పగించగా ఆయన దానికి రూ.10 వేల జరిమానా విధించారు.

కోలాహలంగా ఊయల ఉత్సవం

ఊయల ఊగుతున్న అమ్మవారు

ఉయ్యూరు, న్యూస్‌టుడే : ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరునాళ్ల రెండో రోజు అత్యంత కోలాహలంగా అమ్మవారి ఊయల ఉత్సవం నిర్వహించారు. ఉయ్యూరు ప్రధాన కూడలిలో గురువారం రాత్రి ఊయలలో వీరమ్మను కూర్చోబెట్టి ఊయల ఊపారు. అనంతరం అమ్మవారిని అక్కడి నుంచి తిరునాళ్ల ఉత్సవ ఆలయ ప్రవేశం చేయించారు. వేలాది మంది భక్తులు తరలివచ్చారు. గన్నవరం డీఎస్పీ శ్రీనివాస్, పట్టణ సీఐ రామారావు నేతృత్వంలో వందలాది మంది పోలీసులతో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేటి నుంచి శతాబ్ది ఉత్సవాలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : శ్రీమళయాళ సద్గురు వైభవ శతాబ్ది ఉత్సవాలు హనుమాన్‌జంక్షన్ శివారులోని పవన్ జ్ఞాన మందిరంలో ఈ నెల 30 నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విశ్వశాంతి జ్ఞాన యజ్ఞం పేరుతో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భగవద్గీత, విష్ణు, లలిత సహస్ర పారాయణాలు.. ప్రత్యేక అభిషేకాలు, పూజలు, ప్రవచనాలు, శోభాయాత్ర కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. భక్తులకు భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

పనులు వేగవంతం.. తీరనున్న దాహం

నున్న(అంబాపురం), న్యూస్‌టుడే: విజయవాడ పైపుల్ రోడ్డును ఆనుకుని ఉన్న అంబాపురం మొదటి వార్డు ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. ఇటీవల కాలంలో విజయవాడ నగర విస్తరణలో భాగంగా ఈ ప్రాంతానికి భారీగా జనం వలస వచ్చి సొంతంగా గృహాలు ఏర్పాటు చేసుకున్నారు. పలువురు ప్లాట్లను కొనుక్కున్నారు. వీరందరికీ మంచినీటి సమస్య ఉండగా స్థానికంగా ఉన్న తాగునీటి శుద్ధి కేంద్రాల ద్వారా నీరు కొనుగోలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో 120 కేఎల్ సామర్థ్యం గల తాగునీటి ట్యాంకు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గతేడాది డిసెంబరులో విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేయగా పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.

అంబాపురం మొదటి వార్డులో నిర్మాణంలో తాగునీటి ట్యాంకు

టీడీఎస్ స్థాయి అధికం

2019లో వైకాపా అధికారంలోకి రాగానే దీని నిర్మాణానికి నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేసింది. దీంతో ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి పార్టీల నాయకులు నిరసన తెలిపారు. ఈ ప్రాంతంలో టీడీఎస్ స్థాయి అధికంగా ఉంటుందని, ఈ నీరు తాగితే ప్రజలు అనారోగ్యం బారిన పడతారని పలు అధ్యయనాలు వెల్లడించాయని చెప్పారు. ఈ నేపథ్యంలో యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా గెలిచాక ఈ ప్రాంతాన్ని నగరపాలక సంస్థలో విలీనం చేయాలని కోరారు. అందుకనుగుణంగా పట్టణ ప్రాంతంలో ఉన్న ఈ ప్రాంతానికి వాటర్ ట్యాంకు నిర్మాణం చేయాలని భావించి శంకుస్థాపన చేశారు. అయితే ఎన్ని వీధులకు ఈ నీరు ఇస్తారనే అంశంలో మాత్రం జాప్యం కొనసాగుతోంది. మొత్తం మొదటి వార్డుకే సరఫరా చేసేలా ప్రణాళిక చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అండర్ పాస్‌ల కింద ఇసుక గుట్టలు

కంకిపాడు బైపాస్ అనుసంధాన మూడు అండర్ పాస్‌ల కింద ఇసుక గుట్టలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. భారీ టిప్పర్ల క్యాబిన్‌కు ఐదారడుగుల ఎత్తున తరలిస్తున్నపుడు వంతెనల పైభాగానికి తాకడంతో ఇసుక కింద పడుతోంది. కంకిపాడు తూర్పు అండర్ పాస్ వద్ద మేట వేసిన ఇసుకలో వెళుతూ గురువారం ద్విచక్ర వాహనాలపై వస్తున్న వస్తున్న విద్యార్థిని, ఉయ్యూరుకు చెందిన దంపతులు కింద పడి గాయపడ్డారు. ఓవర్‌లోడుతో వెళుతున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. **-కంకిపాడు, న్యూస్‌టుడే**

వేలేరు దారి.. అధ్వానంగా మారి..

బాపులపాడు నుంచి వేలేరు వెళ్లే ప్రధాన రహదారి దారుణంగా తయారైంది. ఆర్‌అండ్‌బీ పరిధిలోని ఈ రోడ్డు తరచూ పాడవ్వడం, తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టడం పరిపాటిగా మారింది. వేలేరుతో పాటు రేమల్లె, సింగన్నగూడెం, మల్లవల్లి మీదుగా ఆగిరిపల్లి మండలాన్ని అనుసంధానం చేసే కీలక మార్గంగా గుర్తింపు పొందిన ఈ దారి ప్రస్తుతం సర్కిల్ కార్యాలయం నుంచి రైల్వే ఫ్లైఓవర్ వరకు గుంతలతో మారిపోయింది. దీంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రోడ్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్**

అల్లుకున్న వృక్ష బంధం

సహజంగా కొన్ని చెట్లు దగ్గరగా పెరుగుతాయి. కొన్ని ఒకదానితో ఒకటి మమేకమై ఎదుగుతాయి. కానీ బాపులపాడులో తాడి, జువ్వి చెట్లు ఒకదానిని ఒకటి పెనవేసుకుపోయాయి. తాడి చెట్టు మొదలు భాగం అసలు ఏ మాత్రం కనిపించని విధంగా జువ్వి చెట్టు అల్లుకుపోయింది. కింద చూస్తే ఒకటే చెట్టు అన్నట్లుగా, పైకి చూస్తే రెండు వేర్వేరు చెట్లు భలేగా పెరిగాయన్న రీతిలో చూపరులను ఆకర్షిస్తున్నాయి. **- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్**

చుక్క పాలు లేకుండా నెయ్యి తయారు చేసిన ఘనత జగన్‌ది

సమావేశంలో దుర్గగుడి పాలకవర్గ సభ్యులు శంకరబాబు, ప్రభాకరరావు, సుచిత్ర తదితరులు.

పోరంకి, న్యూస్‌టుడే : చుక్క పాలు లేకుండా నెయ్యి తయారు చేసిన ఘనత జగన్ ప్రభుత్వంలో పనిచేసిన వైవీ సుబ్బారెడ్డిదని దుర్గగుడి పాలకవర్గ సభ్యుడు వెలగపూడి శంకర బాబు అన్నారు. గురువారం పోరంకిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడిన కేసులో ఏడాది పాటు దర్యాప్తు చేసిన సిట్ సంచలన విషయాలు వెలికి తీసిందన్నారు. కల్తీ నెయ్యి తయారు చేయటానికి బోలే బాబా డెయిరీకి భాగస్వామ్యం కల్పించి, కేవలం రసాయనాలతో ఆవుపాలను సృష్టించిన ఘనత వైకాపాదన్నారు. ప్రజలు నమ్మి అధికారం ఇస్తే కోట్లమంది ప్రజలకు రసాయనాలతో తయారు చేసిన ప్రసాదాన్ని నమ్మించి తినిపించి పాపం మూట గట్టుకున్నారన్నారు. జగన్ హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనుమోలు ప్రభాకరరావు, యార్లగడ్డ సుచిత్ర, కోయ ఆనంద్, మల్లంపాటి విజయలక్ష్మి, శొంఠి శివరామప్రసాద్, తాతపూడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సహాయనిధి సాయం అందజేత

పెనమలూరు : తాడిగడపకు చెందిన పొణుగుమాటి వీరయ్య అనారోగ్యానికి గురి కాగా ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధిని ఆశ్రయించాడు. అతనికి రూ.2.54 లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కును తెదేపా నేతలు ప్రభాకరరావు, ఆనంద్ గురువారం పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వీరయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.

IN THE COURT OF THE 14TH ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE : VIJAYAWADA
GWOP. 100/2025
In the matter of minors (1) Bobba Theerdha Alekya (2) Bobba Moksha Pranati
Between:
Bobba Vaishnavi ... Petitioner
and
Nil ...Respondent
పై నెంబరు Petition నందు Petitioner వారి Minor కుమార్తెలైన బొబ్బా తీర్ధ అలేఖ్య, Bobba Moksha Pranati గార్ల దిగువ తెలిపిన Schedule ఆస్తిని విక్రయము గురించి minor guardian గా కోర్టువారి అనుమతి నిమిత్తము petition దాఖలు చేసినారు. కావున సదరు permission గురించి ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు వున్న యెడల పైకోర్టు వారి ఎదుట 27-2-2026వ తేదీన ఉ॥ 10-30 ని.లకు స్వయంగాగాని, advocate ద్వారా కాని హాజరై తగు ఆధారములతో అభ్యంతరములు తెలుపగలరు. లేనిచో కోర్టువారు తగు orders pass చేయగలరని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
SCHEDULE: Property in an extent of 193 Sq. Yds. of house (as per endorsement Tahsildar, Kankipadu in Survey No. 415) of Edupugallu Village, Kankipadu Mandal, Krishna District of Kankipadu SRO is being bounded by: East: Property Mukkamala Koteswara Rao, South: Raju Street, West: Property of Taraka Purneswara Rao, North: Joint Pathway.
(కోర్టు వారి ఉత్తర్వులతో) వాయిదా తేదీ: 27-02-2026
Seelam Venkateswara Rao B.Com., B.L., Advocate, Gunadala, Vijayawada-520 008.

కార్మికుల సమ్మె జయప్రదానికి పిలుపు

ఉయ్యూరు కమిషనర్ రామారావుకు సమ్మె నోటీసు అందిస్తున్న రాజేష్

ఉయ్యూరు, న్యూస్‌టుడే : ఉద్యోగ, కార్మిక సమస్యల్ని ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని.. అందుకు ఫిబ్రవరి 12 చేపట్టే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ ఉయ్యూరు కార్యదర్శి రాజేష్ కోరారు. ఉయ్యూరు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆయన గురువారం ఉయ్యూరు పురపాలక సంఘం కమిషనర్ జె.రామారావుకు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు అమడయ్య, జగదీష్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ఇందుపల్లి(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే : ఉంగుటూరు మండలం ఇందుపల్లిలో కొలువైన శిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. బాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన్ రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

బాబాకు పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ

✦ లక్ష్మీతిరుపతమ్మకు ప్రత్యేక పూజలు

గన్నవరం గ్రామీణం: పాత గన్నవరంలోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం వార్షిక కల్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం భీష్మ ఏకాదశి సందర్భంగా రాయ్‌నగర్‌కు చెందిన శ్రీగీతా సమాజం ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పొంగళ్లు సమర్పణ, మానుకు పూజలు చేశారు. కాసరనేని రాజ్యలక్ష్మి కుమార్తెలు దేవిశ్రీ, త్రివినీల అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఫిబ్రవరి 1న జరిగే అమ్మవారి వార్షిక కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ తెలిపారు.

విశేషాలంకరణలో ఉత్సవమూర్తులు

✦ 'అఖండ' రామనామ పారాయణ

మంతెన (కంకిపాడు): భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంతెనలో కొలువైన శ్రీరామచంద్రస్వామి దేవస్థానం (రామాలయం)లో గురువారం నిర్వహించిన అఖండ రామనామ పారాయణం, అభిషేకాలు, విశేష పూజలు, అన్న ప్రసాద వితరణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

✦ కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం

యనమలకుదురు, న్యూస్‌టుడే: యనమలకుదురు లాకుల కూడలిలోని కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు చేసి.. అలంకరించి, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, కార్య నిర్వహణాధికారి పాల్గొన్నారు.

అమ్మవారి అలంకరణ

✦ భక్తులకు అన్నదానం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : మడిచర్ల శ్రీభ్రమరాంబ సమేత శ్రీమల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులతో కనుల పండువగా గ్రామోత్సవం చేపట్టారు.

అభివృద్ధికి నోచుకోని పెదఆవుటపల్లి

• గ్రామంలో ఎక్కడ చూసినా చెత్త, మురుగు

పెద్దఆవుటపల్లి (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే : పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లు తయారైంది ఉంగుటూరు మండలం పెదఆవుటపల్లి పరిస్థితి. ఏటా సుమారు రూ.70 లక్షల ఆదాయం వచ్చే పంచాయతీ పరిధిలో ఎక్కడ చూసినా వ్యర్థాలతో మురుగు పేరుకుంది. పంచాయతీలో మొత్తం పది వేల మంది జనాభా నివసిస్తుండగా.. రెండు గ్రామ సచివాలయాల్లో సుమారు 25 మంది ఉద్యోగులు, 25 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. ఇంత పాలనా వ్యవస్థ అందుబాటులో ఉన్నప్పటికీ పదిహేనేళ్ల కిందట గ్రామం ఎలా ఉందో ఇప్పుడూ అలానే ఉందని స్థానికులు చెబుతున్నారు. సీసీ రోడ్లు, డ్రెయిన్లు లేక అవస్థలు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ప్రధాన రహదారి తేలిన రాళ్లతో దర్శనమిస్తుంటే.. డివైడర్‌పై ఇనుప చువ్వలు ప్రమాదకరంగా మారాయని వాపోతున్నారు. ప్రసిద్ధ బ్రదర్ జోసఫ్ తంబి పుణ్యక్షేత్రం, ఎందరో ప్రజాప్రతినిధులున్న గ్రామంలో ఇటువంటి పరిస్థితి నెలకొనడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మార్గంలో ప్రమాదకరంగా డివైడర్ ఇనుప చువ్వలు

సందడిగా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ప్రదర్శన

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేస్తున్న హాసన్ అహ్మద్

పెనమలూరు, న్యూస్‌టుడే : గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో రెండ్రోజులు నిర్వహించిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్- 2026' ప్రదర్శనలు గురువారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ యూనివర్సిటీ అసోసియేటెడ్ డీన్ హసన్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏఐపై ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతి, ప్రశంసా పత్రాలను ఆయన విద్యార్థులకు అందజేశారు. ప్రిన్సిపల్ రవి, ఛైర్మన్ రవీంద్రనాథ్ ఠాగూర్, కరస్పాండెంట్ రవిప్రసాద్, డీన్లు రాజేష్, రామకృష్ణ, సత్యప్రసాద్, నరసింహం పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తుందని తెదేపా బాపులపాడు గ్రామ అధ్యక్షుడు అట్లూరి శ్రీను తెలిపారు. గురువారం స్థానిక ఇందిరా నగర్‌లో విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు మధుమేహం, రక్తపోటుకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కిశోర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'పీ- 4' స్ఫూర్తితో సాయం

మంతెన (కంకిపాడు), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పీ-4' స్ఫూర్తితో మంతెన మహిళా మండలి ప్రతినిధి పెండ్యాల విజయలక్ష్మి వివిధ రూపాల్లో పేదలకు సాయం చేస్తున్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీదీక్షిత, రోషన్, ప్రణతి, పవన్ సందీప్‌కు నెలకు రూ.వెయ్యి చొప్పున కొన్ని నెలలుగా అందజేస్తున్నారు. గురువారం అదే గ్రామానికి చెందిన వడ్డమాటి కాంతారావు, లాంప్రసాద్‌కు ఎల్‌పీజీ గ్యాస్‌తో పనిచేసే ఇస్త్రీ పెట్టె, అనుబంధ పరికరాలు అందజేశారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సైకిల్ స్టాండ్ ఏర్పాటుకు రూ.10వేలు కుటుంబ సభ్యుల ద్వారా ఇప్పించారు. తమ తోటలో పండించిన సేంద్రియ కూరగాయలను గ్రామస్థులకు ఉచితంగా అందజేస్తున్నారు.

అజిత్ పవార్ మరణం తీరని లోటు

తాడిగడప (కానూరు), న్యూస్‌టుడే : మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించటం తీరని లోటని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహమ్మద్ బేగ్ అన్నారు. తాడిగడపలో అజిత్ పవార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా ఆరుసార్లు ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత ఆయనదన్నారు. మహారాష్ట్ర రాజకీయాల్లో ఆయనది ఓ ప్రత్యేకమైన స్థానమని చెప్పారు.

కానూరులో నేడు విద్యుత్తు కోతలు

కానూరు, న్యూస్‌టుడే : కానూరు పరిధిలోని తులసీనగర్, సనత్‌నగర్‌లో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు శాఖ ఈఈ హరిబాబు తెలిపారు.

సస్యరక్షణతోనే అధిక దిగుబడి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : ముందస్తు సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడి సాధ్యమని మండల వ్యవసాయాధికారి కె.శివప్రసాద్ అన్నారు. గన్నవరం మండలం సావరగూడెం, జక్కులనెక్కలంలో గురువారం జొన్న పంటలను సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అన్నదాతలకు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

స్మృత్యంజలి

మరణం 25-2-2002
కీ॥శే॥ కిలారు రాధాకృష్ణమూర్తి గారు
బంగారు నాన్న.. నీవు మా నుండి భౌతికంగా దూరమైనా మా మదినిండా నీ తలంపులే నాన్న.. నీవు ప్రేమగా మమ్మల్ని "నాన్నా" అని మనసారా పిలిచే అమృతమైన పిలుపు కరువైంది నాన్న. ఎన్ని జన్మలకైనా నీవే మా "నాన్న"వి కావాలి నాన్నా. ఎల్లవేళలా నీ స్మృతులను తలచుకొంటూ నీవు చూపిన బాటలో పయనిస్తూ నీ కీర్తిని పెంచుతాం నాన్నా. సదా నీ స్మృతులతో..
భార్య కిలారు వరలక్ష్మి
కుమార్తెలు కిలారు అమ్మాజీ, డాక్టర్ కిలారు ఉమారాణి
పెనమలూరు

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

బైపాస్‌లో విద్యుత్తు వెలుగులు

మోపిదేవి, న్యూస్‌టుడే: 216 జాతీయ రహదారి పెదప్రోలు బైపాస్ మార్గంలో వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇవి వెలగవా? శీర్షికన ఈనెల 17వ తేదీన ప్రచురితమైన వార్తకు ఆ శాఖ అధికారులు స్పందించి బాగుచేయించారు. వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

మోపిదేవి, న్యూసటుడే: ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వాస్తవ్యులు నల్ల వెంకట సత్యనారాయణరావు- సీతాకుమారి దంపతులు మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి గురువారం రూ.1,00,116 వితరణగా అందించారు. ఆలయ కార్యాలయంలో పర్యవేక్షకులు అచ్యుత మధుసూదనరావుకు చెక్కు అందించారు. దాత దంపతులను శేషవస్త్రాలతో సత్కరించి స్వామి ప్రతిమను అందించారు.

చెక్కు అందిస్తున్న దంపతులు

న్యాయమూర్తిగా ఎంపికైన దాసరికి అభినందన

సుధాకర్‌ను సత్కరిస్తున్న సంస్థ సభ్యులు

గుడివాడ, న్యూస్‌టుడే: స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నియమితులైన డాక్టర్ దాసరి సుధాకర్‌ను స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు గురువారం సత్కరించారు. బాలకృష్ణ, గోపాలకృష్ణ స్వామి, మురళీ కృష్ణ తదితరులు అభినందించారు.

పశువైద్యశాల సహాయ సంచాలకులకు సన్మానం

ఘంటసాల, న్యూస్‌టుడే: మొవ్వ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కోసూరు రవీంద్రరావు సేవలు అభినందనీయమని సర్పంచి రాచూరి ప్రసాద్ బాబు అన్నారు. గురువారం తెలుగురావుపాలెంలో పశువైద్యశిబిరం నిర్వహించారు. పశువులకు, గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. డాక్టర్ రవీంద్రరావును సర్పంచి ప్రసాద్‌బాబుతో పాటు గ్రామస్థులు సత్కరించారు. డాక్టర్ దేవిన హరీష్, మాజీ సర్పంచి ఆరుంబాక రవి, మునిపల్లి బుజ్జి, ఈవో గొరిపర్తి సుధాకర్, వీఆర్వో పామర్తి కోటేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ ఎస్‌కే కరీనా, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

పెడసనగల్లు (కూచిపూడి), న్యూస్‌టుడే: స్థానిక పశువైద్యశాలలో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. 72 మంది రైతుల పశువులకు సిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించారు. నట్టల నివారణకు మందులు అందజేశారు. పాలకేంద్రం అధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర రైతులకు మినరల్ మిక్చర్ పంపిణీ చేశారు. సర్పంచి కైతేపల్లి అన్నామణి, ఉప సర్పంచి పామర్తి గోపాలకృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు మట్టా నందిని, చీకటిమర్ల శివరామప్రసాద్ తమ వంతు సహకారం అందించారు. పశువైద్యాధికారి మౌర్య, సిబ్బంది పాల్గొన్నారు.

సెక్యూరిటీ ఎనలిస్టు కోర్సుకు ఉచిత శిక్షణ

గుడివాడ, న్యూస్‌టుడే: ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని కేబీఆర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలోని స్కిల్ హబ్‌లో సెక్యూరిటీ ఎనలిస్ట్ కోర్సుకు 3 నెలల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ నరేష్ కుమార్ గురువారం తెలిపారు. ఇంటర్మీడియెట్ లేదా సమాన విద్యార్హత కలిగిన వారు అర్హులన్నారు. ఆసక్తిగల వారు కేబీఆర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలను సంప్రదించాలని ప్రిన్సిపల్ మంజులా దేవి పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్‌ల కోసం 98488 19682, 9666 654641 నంబర్లకు సంప్రదించాలన్నారు.

82వ ఉరుసు మహోత్సవం

ముస్తాబైన దర్గా

హజరత్ జియా ఉల్ హక్ లీమా అల్లా మొహి బుల్లా శిష్ఠి బాబావారి 82వ ఉరుసు మహోత్సవాన్ని ఈ నెల 31న నిర్వహిస్తున్నామని దర్గా నిర్వాహకులు గురువారం తెలిపారు. వారు కార్యక్రమాల గురించి వివరిస్తూ.. హజరత్ సుల్తానా ఇంటి నుంచి గంథం, ఛాదర్, పువ్వులు, మిఠాయిలు తీసుకుని పామర్రు పురవీధుల్లో ఊరేగింపుగా బయలుదేరి తిరిగి బాబా దర్గాకు చేరుకుని గంథం, ఛాదర్‌లు సమర్పించి పాతేహ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం కవాలి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఎమ్డీ కలీరెహ్మాన్, పార్టీ షేక్ ఇస్మాయేల్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని మహ్మద్ అలీ, మహ్మద్ ఆసిఫ్ అలీఖాన్, అమ్మద్ అబ్బస్ అలీఖాన్‌లు నిర్వహిస్తున్నారు.

- న్యూస్‌టుడే, పామర్రు

చురుగ్గా అక్విడక్టు ఆధునికీకరణ పనులు

న్యూస్‌టుడే
అవనిగడ్డ గ్రామీణం

రెయిలింగ్‌కు రంగులు దిద్దుతున్నారిలా..

అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లో 72 వేల ఎకరాలకు సాగునీరు, మూడు మండలాల ప్రజలకు తాగునీరు అందించే పులిగడ్డలోని క్యాంప్‌బెల్ అక్విడక్టు కొత్తశోభ సంతరించుకుంది. 1936లో ఆంగ్లేయులు దీనిని నిర్మించారు. గత వైకాపా పాలనలో దీని మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అక్విడక్టు పరిరక్షణ, మరమ్మతులు, ఆధునికీకరణకు రూ.1.10 కోట్ల నిధులు మంజూరు చేయించారు. మరమ్మతు పనులతో పాటు రంగులు వేస్తున్నారు. అక్విడక్టుకు ఇరువైపులా ఉన్న అండర్ టన్నెల్స్‌కు నూతన షట్టర్లను అమర్చారు. అక్విడక్టు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం కోసం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం 80 శాతం పనులు పూర్తయ్యాయి. అక్విడక్టుకు ఎగువ ప్రాంతంలో ఉన్న మోపిదేవి వార్పు వద్ద దివిసీమ పేరుతో ఉద్యానవనం, దిగువున పులిగడ్డలో ఉద్యానవనం ఏర్పాటుతో పాటు విద్యుద్దీకరణ పనులు చేయాల్సి ఉంది.

సచివాలయ బ్లాకు ప్రారంభం

కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి, సర్పంచి తదితరులు

కొక్కిలిగడ్డ (మోపిదేవి), న్యూస్‌టుడే: కొక్కిలిగడ్డ పంచాయతీలో అభివృద్ధిపై సర్పంచి దిడ్ల జానకిరాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలైన భార్య రాణిలు ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. అభివృద్ధి చేసిన సచివాలయ మొదటి బ్లాక్‌ను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. తెదేపా పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, మత్తి వెంకటేశ్వరరావు, నడకుదిటి జనార్దనరావు, రావి నాగేశ్వరరావు, రత్నగిరి, ఇన్‌ఛార్జి ఎంపీపీ జనసీకుమారి, తహసీల్దార్ హరనాథ్, ఎంపీడీవో స్వర్ణభారతి, పీఆర్ డీఈ, ఏఈలు, ప్రత్యేకాధికారి సాయిబాబు, రంగారావు, రత్నగోపాల్, గంగాభవాని, పవన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'తిరుమలలో కల్తీ నెయ్యితో అపచారం'

సంప్రోక్షణ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా తదితరులు

పామర్రు, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూప్రసాదం తయారీలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. గురువారం స్థానిక అంకమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో మహాపాపం నిజం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్యకర్తలు, నాయకులతో కలిసి సంప్రోక్షణ నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నార.

అవనిగడ్డ: వేంకటేశ్వరస్వామి వారి లడ్డూ ప్రసాదంలో జరిగిన అపచారం యావత్ హిందూ సమాజాన్ని ఉలిక్కిపడేలా చేస్తుందని తెదేపా జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత పేర్కొన్నారు. ఈ విషయాన్ని సీబీఐ, సిట్ బహిరంగ పర్చలేదన్నారు. కల్తీ నెయ్యి స్కాంలో సీబీఐ, సిట్ ఛార్జిషీట్ దాఖలు చేసిందన్నారు. అందులో జంతువుల కొవ్వు కలిసిందన్న విషయం దర్యాప్తు సంస్థలు చెప్పకపోవడంతో కల్తీ రాయుళ్లు రెచ్చిపోతున్నారని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం భక్తి కంటే వ్యాపారానికే పెద్దపీట వేశారని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు ఆరోపించారు.

గుడివాడ, న్యూస్‌టుడే: కల్తీ నెయ్యి వ్యవహారంలో వైకాపా వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పట్టణంలోని శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానం ఛైర్మన్ అంగడాల సతీష్, భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ఛైర్మన్ పట్టపు చిన్నా, వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం ఛైర్మన్ లింగం చిట్టిబాబులు పేర్కొన్నారు. గురువారం స్థానిక వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.

మోపిదేవి, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వినియోగించినట్టు నిర్ధారణ అయిన నేపథ్యంలో వైకాపా తీరును నిరసిస్తూ తెదేపా నాయకులు గురువారం మోపిదేవిలో మహా పాపం-కల్తీ నిజం కార్యక్రమం నిర్వహించారు. ఇంత జరిగినా వైకాపా నేతలు బుకాయించాలని చూస్తుండడం సిగ్గుచేటని తెదేపా నాయకులు విమర్శించారు. కనపర్తి శ్రీనివాసరావు, నడకుదిటి జనార్దనరావు, కొల్లూరి వెంకటేశ్వరరావు, రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, బాలకోటేశ్వరరావు, చందన రంగారావు, పవన్‌కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

భక్తితో భీష్మ ఏకాదశి వేడుకలు

గుడివాడ, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో భీష్మ ఏకాదశి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలుచోట్ల భగవద్గీత, విష్ణు, లలితా సహస్ర నామ పారాయణం చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. వేకనూరు సంతాన వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధానార్చకులు దీవి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. దంపతులు సత్యవ్రతాలు నిర్వహించారు. నాగాయలంక వేణుగోపాల స్వామివారి దేవాలయంలో భక్తులు, విద్యాభారతి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా 1,50,000 సార్లు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. వివిధ ఆలయాల్లో సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా కమిటీల సభ్యులు ఏర్పాట్లు చేశారు.

- న్యూస్‌టుడే బృందం

గుడ్లవల్లేరులో..

అవనిగడ్డలో భగవద్గీత పారాయణం చేస్తున్న భక్తులు

నాగాయలంకలో..

గుడివాడలో..

డంపింగ్ యార్డులా పుష్కరఘాట్ రోడ్డు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: కొత్తపేట కృష్ణా నది వద్ద ఏర్పాటు చేసిన పుష్కరఘాట్, సమీపంలో ఉన్న శ్మశానవాటికకు వెళ్లేందుకు ప్రజలు ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ ప్రాంత సమీపంలో పలువురు కరకట్ట మీద మార్జిన్‌లో చెత్త డంప్ చేస్తున్నారు. నదిలో స్నానాలు, అపర కర్మల కోసం వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డంప్ చేసిన చెత్త, ముళ్ల పొదలను డంపింగ్ యార్డుకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇవేం మరమ్మతులు?

అవనిగడ్డలో దివి మెయిన్ కెనాల్‌పై సుమారు 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రధాన వంతెన ప్రమాదకరంగా మారింది. దీని అడుగు భాగంలో పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటపడడమే కాకుండా ఇరువైపులా రెయిలింగ్స్ ఊడిపోయాయి. ఇటీవల స్వచ్ఛ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా వంతెనకు పైన మాత్రం రంగులు వేసి అడుగు భాగంలో ఎటువంటి మరమ్మతులు చేయకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. - అవనిగడ్డ, న్యూస్‌టుడే

పూడిక తొలగించరూ..

నాగాయలంకలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా కాలువలు నిర్మించలేదు. ఉన్న కాలువలు పూడికతో నిండిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. వేసవిలో సైతం ఇదే పరిస్థితి ఏర్పడుతోందని, దోమలు విజృంభిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. కొన్ని చోట్ల పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ ఉండడం లేదని ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు. - నాగాయలంక, న్యూస్‌టుడే

కోతులతో ప్రజల బెంబేలు

మండలంలోని నంగేగడ్డలో గ్రామస్థులపై కోతులు దాడి చేస్తున్నాయి. గుంపులు వచ్చి ఇళ్లల్లో చొరబడి వంటపాత్రలను ఎత్తుకు పోతున్నాయి. పంట పొలాల్లో చేరి పంట ధ్వంసం చేస్తున్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి వానరాలను పట్టించి జనవాసాలకు దూరంగా వదిలివేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- నంగేగడ్డ(నాగాయలంక), న్యూస్‌టుడే

రహదారి ఇలా.. రాకపోకలెలా?

కోడూరు శివారు స్వతంత్రపురంలోని ప్రధాన రహదారి నుంచి ఆంజనేయస్వామి ఆలయం వద్ద బీసీ బాలుర వసతి గృహానికి వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. వర్షాకాలంలో నడవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆప్రాంత నివాసి వేముపల్లి రాజేష్ అన్నారు. దీనిపై ఎంపీడీవో జి.సుధా ప్రవీణ్‌ను అడుగగా పరిశీలించి నిధుల సౌలభ్యాన్ని బట్టి నూతన రహదారి నిర్మిస్తామని చెప్పారు. - కోడూరు, న్యూస్‌టుడే

శివరాత్రి వేడుకల ఏర్పాట్లపై పరిశీలన

అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

పెదకళ్లేపల్లి (మోపిదేవి), న్యూస్‌టుడే: ఫిబ్రవరిలో జరగనున్న మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గురువారం పరిశీలించారు. ప్రధానంగా దుర్గా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి ఆలయం, కృష్ణా నదీ తీరాన పుష్కర ఘాట్లు, పార్కింగ్, స్వామి దర్శనానికి ఆలయం వద్ద క్యూలైన్ల ఏర్పాటు, పారిశుద్ధ్యం, తాగునీరు, భక్తుల పుణ్యస్నానాలు, పిండ ప్రదానాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఆలయ ఈవో శ్రీరామవరప్రసాద్, డీఎస్పీ విద్యశ్రీ, సీఐ ఈశ్వరరావు, ఎస్ఐ గౌతమ్‌కుమార్, తహసీల్దార్ హరనాథ్, ఎంపీడీవో స్వర్ణభారతి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులతో సమావేశం నిర్వహించారు.

శైవ, బౌద్ధక్షేత్రాన్ని దర్శించిన ఈఈ

ఘంటసాల, న్యూస్‌టుడే: స్థానిక ప్రాచీన శైవ, బౌద్ధ క్షేత్రాన్ని ఉయ్యూరు డివిజన్ విద్యుత్తు శాఖ ఈఈ భీమ వెంకటసుధాకర్ గురువారం సందర్శించి పూజలు చేశారు. ఆయనను జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామకృష్ణ స్వామివారి జ్ఞాపికతో సత్కరించారు. అనంతరం ఈఈ ఘంటసాల ఉప విద్యుత్తు కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఏఈ పి.రవికుమార్, లైన్‌మెన్ రాజు, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

ఆలిండియా సాఫ్ట్‌బాల్‌కు ఏఎన్నార్ విద్యార్థులు

గుడివాడ, న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల సాఫ్ట్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏఎన్నార్ కళాశాల విద్యార్థులు ఆలిండియా విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపికవ్వడం అభినందనీయమని ప్రిన్సిపల్ డాక్టర్ పీజేఎస్. కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ విజయవాడ లయోలా కళాశాలలో ఈ నెల 24, 25 తేదీల్లో నిర్వహించిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పోటీల్లో విద్యార్థులు టి.ప్రభుకుమార్ రాజు, డి.శివశంకర్‌లు చూపిన ప్రతిభకు విశ్వవిద్యాలయ స్పోర్ట్సు బోర్డు మహారాష్ట్రలో అమరావతి విశ్వవిద్యాలయంలో జరిగే ఆలిండియా పోటీలకు ఎంపిక చేసిందన్నారు. విజేతలను కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఎల్ఆర్‌కె.ప్రసాద్, సెక్రటరీ, కరస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపల్ బీఎస్ఎస్.పద్మజ, వ్యాయామ అధ్యాపకుడు వీర్ల గోపి తదితరులు అభినందించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి గ్రామోత్సవం

ఊరేగింపులో విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, భక్తులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లిలోని వీరబ్రహ్మేంద్రస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాల్లో భాగంగా గురువారం గ్రామోత్సవం ఘనంగా జరిగింది. స్వామివారికి భక్తులు పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలు సమర్పించి వారలు పోశారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శామీరుపేట సాయిబాబు, ప్రధాన కార్యదర్శి నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, కోశాధికారి కేశనకుర్తి శరత్ బబు, సంఘ నేతలు డోలా శ్రీనివాసరావు, రాధాకృష్ణ, అడ్డాడ వెంకటేశ్వరరావు, నాగరాజు, శామీరుపేట సుబ్బయ్య, సుబ్రహ్మణ్యంలు ఆలయం వద్ద ఏర్పాట్లు పర్యవేక్షించారు.

402 మందికి నేత్ర వైద్య పరీక్షలు



ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాల జడ్పీ పాఠశాలలో విజయవాడ తూర్పు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాసవీ ఐకేర్ వారి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. 350 మంది విదార్థులకు, 102 మంది పాఠశాల సిబ్బందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ప్రముఖుడు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు కళ్లజోళ్లు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. వైద్య శిబిరాన్ని శ్రీకాకుళం డీసీ ఛైర్మన్ అయినపూడి భానుప్రకాష్ ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయిని శ్రీరంగవల్లి, లయన్స్ ప్రతినిధులు రమేష్‌బాబు, భార్గవి, మనోహర కృష్ణ పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో ప్రతిభ

చల్లపల్లి, న్యూస్‌టుడే: ప్రతిభావంతులైన విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకుంటారని చల్లపల్లిలోని ఎస్ఆర్‌వైఎస్‌పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎస్‌డీ ప్రసాద్ తెలిపారు. హమ్మింగ్ బర్డ్ ఎడ్యుకేషన్ లిమిటెడ్ న్యూఢిల్లీ వారు నిర్వహించిన ఇంగ్లిష్, సైన్స్ ఒలింపియాడ్‌లో ఎస్ఆర్‌వైఎస్‌పీ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థిని కుంచే దివ్య, 9వ తరగతికి చెందిన సీహెచ్ హేమంత్, దోనే పవన్‌కుమార్, 8వ తరగతి విద్యార్థి బత్తిన నవదీప్, సైన్స్ ఒలింపియాడ్‌లో 9వ తరగతి విద్యార్థినులు కత్తుల రిషిక, పిట్టు వెంకట అర్చన, గంజాల అశ్వినిలు బంగారు పతకాలు సాధించారని చెప్పారు. వారిని హెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు గురువారం అభినందించారు.

కూలకముందే కళ్లు తెరవండి

రొయ్యూరు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: రొయ్యూరు - కంకిపాడు వద్ద ఏనుగులకోడు డ్రెయిన్‌పై వంతెన శిథిలావస్థకు చేరింది. 61 ఏళ్ల క్రితం నిర్మించడడంతో వంతెన ఇరువైపులా ఉన్న రెయిలింగ్స్ దెబ్బతిని ఊడిపోయాయి. ముఖ్యంగా రాత్రి వేళలో ప్రయాణం మరింత ప్రమాదకరంగా ఉంటోందని వాహనదారులు భయపడుతున్నారు. భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో వంతెన ఎప్పుడు ఏ క్షణంలో కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి నూతన వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరిన వంతెన

స్లాబు దెబ్బతిని బయటపడిన చువ్వలు

విద్యార్థుల మధ్య పోటీతత్వం అవసరం

నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్న ట్రస్టు నిర్వాహకులు

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువులో పోటీపడాలని ప్రధానోపాధ్యాయుడు చలమలశెట్టి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండలంలోని జమీదగ్గుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శీతాల పోతురాజు, కనకరత్నం ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత ఏడాది పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు రూ.లక్ష ప్రోత్సాహక బహుమతుల కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యను నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదివితే ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. ట్రస్టు నిర్వాహకులు విశ్రాంత ఏపీ సీపీఎఫ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శీతాల విజయేంద్రకుమార్, విశ్రాంత ఐటీసీ హెచ్ఆర్ మేనేజర్ శీతాల రవీంద్రనాథ్‌లతో కలిసి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులైన వారికి రూ.10వేలు, ద్వితీయ రూ.7,500, తృతీయ రూ.5వేలు చొప్పున, ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ రూ.3వేలు చొప్పున 17 మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. శీతాల శ్రీకాంత్, శీతాల వెంకటరమణ, తోట శ్రీనివాసరావు, శీతాల బాలకృష్ణ, సీనియర్ ఉపాధ్యాయుడు సీహెచ్. వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామిని దర్శించుకున్న మండలి

హంసలదీవి(కోడూరు): హంసలదీవిలోని వేణుగోపాల స్వామివారిని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మాధికారి కుప్పా సుబ్రహ్మణ్య అవధాని మండలిని దుశ్శాలువాతో సత్కరించారు. స్వామివారి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు గురించి ఎమ్మెల్యేకి వివరించారు. అనంతరం విశ్వశాంతి యాగ కమిటీ, హైందవ సంఘ అధ్యక్షులు మోపిదేవి చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను సందర్శించారు. అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేకాధికారి సాయిబాబు ఉన్నారు.

పురపాలిక కార్మికుల సమ్మె నోటీసు

గుడివాడ, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా వచ్చే నెల 12న జరుగనున్న సమ్మెలో పాల్గొంటున్నామని గుడివాడ పురపాలిక సంఘ కమిషనర్ సింహాద్రి మనోహర్‌కు పురపాలక సంఘం కార్మికులు గురువారం సమ్మె నోటీసు ఇచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘ కార్మికుల జిల్లా అధ్యక్షుడు దనాల సత్యన్నారాయణ, కస్తూరి రమేష్, ముత్యాల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మినీ లారీ ఢీకొని వ్యక్తి మృతి

మృతుడు అనిల్‌కుమార్

పామర్రు: పామర్రులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్సై రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి గుడివాడ వైపు వెళ్లే పాత వంతెనపై ప్రమాదం చోటు చేసుకుందన్నారు. స్థానిక అలంకార్ సెలూన్ యజమాని చాగంటిపాటి అనిల్‌కుమార్(59) గుడివాడ వైపు నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వైపునకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా వెనుక నుంచి మినీ లారీ వేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని అన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అతడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని గుడివాడ ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టంకు తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

సిద్ధేంద్రయోగి జయంతి వేడుకలు

అలరించిన నృత్య ప్రదర్శన

కూచిపూడి, న్యూస్‌టుడే: భామాకలాపం సృష్టికర్త శ్రీసిద్ధేంద్రయోగి జయంతి వేడుకలు భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం సిద్ధేంద్రయోగి మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పంచామృతాభిషేకం, సహస్రనామ అర్చనలు చేశారు. నాట్య కళాకారులు, విద్యార్థినుల సహకారంతో గ్రామోత్సవం నిర్వహించారు. సిద్ధేంద్రయోగి కళావేదికపై కార్యదర్శి పసుమర్తి మృత్యుంజయశర్మ ఆధ్వర్యంలో సర్పంచి కేవీఆర్ విజయలక్ష్మి, ఎస్‌బీఐ మేనేజరు వీరంకి జ్యోతి, కూచిపూడి భాగవతులు జ్యోతి వెలిగించారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి నాట్య కళాపీఠం విద్యార్థినులు, డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పూర్వరంగం, భామాకలాపం అంశాలను ప్రదర్శించారు. మువ్వనిత్య రాగ నిగమం(హైదరాబాద్) డాక్టర్ హిమబిందు కనోజ్ పర్యవేక్షణలో హాసిని, కిన, ప్రణవి, త్యాగరాజస్వామి విరచిత అంశాలను ప్రదర్శించారు. సమ్మోహన ఆర్ట్ అకాడమీ(హైదరాబాద్) డాక్టర్ నారపరాజు శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలు అలరించాయి.

పశువుల్లో కృత్రిమ గర్భధారణ ప్రోత్సహించాలి

దాణా ప్యాకెట్లు అందజేస్తున్న పశువైద్యురాలు సుధారాణి తదితరులు

పులిగడ్డ (అవనిగడ్డ గ్రామీ ణం), న్యూస్‌టుడే: పశువుల్లో కృత్రిమ గర్భధారణను ప్రోత్సహించడం ద్వారా మేలు రకం పశుసంతతి వృద్ధి జరుగుతుందని మోదుమూడి పశువైద్యురాలు ఎం.సుధారాణి అన్నారు. మండలంలోని పులిగడ్డ ఉప పశువైద్యశాల ప్రాంగణంలో మండల పశువైద్యాధికారి మహమ్మద్ షఫీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని సర్పంచి దాసరి విజయకుమార్ ప్రారంభించారు. ఉప సర్పంచి మండలి వెంకటేశ్వరరావు, ఉప ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

గుడివాడ (సత్యనారాయణ పురం), న్యూస్‌టుడే: ఏ వార్డులోని ప్రజలకు ఆ వార్డులోనే సచివాలయాలు ఏర్పాటు చేస్తే పరిపాలన సులభతరంతో పాటు ప్రజలను ఇబ్బందులు కలగకుండా ఉండాలనే సంకల్పంతో వార్డు సచివాలయాల ఏర్పాట్లు జరిగాయి. ఆలోచన మంచిదైనా ఆచరణలో మాత్రం లోపాలు కనిపిస్తున్నాయి. గుడివాడ మున్సిపాలిటీలోని బేతవోలులో 27, 29 వార్డులు ఉండగా అందులో 29వ వార్డు బేతవోలు సచివాలయం రికార్డులో ఉంది. 27వ వార్డును మాత్రం 30వ వార్డుగా ధనియాలపేట రికార్డులో చేర్చడం జరిగింది. అలాగే 30వ వార్డు ధనియాలపేటను 29వ వార్డు రికార్డులో చేర్చడం జరిగింది. దీంతో సచివాలయాల ఏర్పాట్లపై పలువురు విమర్శలు కురిపిస్తున్నారు. 27వ వార్డు ప్రజలు పలు సమస్యల కోసం 30వ వార్డుకు, అలాగే 30వ వార్డు ప్రజలు 29వ వార్డుకు చేరుకోవాలంటే చాలా ఇబ్బందిగా ఉందని సమస్యను పరిష్కరించాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారు.

(c) eenadu

అమ్మ వైభవం.. చూసినవారిదే భాగ్యం

ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరునాళ్లు వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజైన గురువారం గ్రామోత్సవం నిర్వహించగా మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించారు. వేలమంది భక్తులు తిరుగుడు గండ దీపాలతో పట్టణం మొత్తం తిరిగి మొక్కులు తీర్చుకున్నారు. - ఉయ్యూరు, న్యూస్‌టుడే

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో..

జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలు నేడు

'**ఈ**నాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి జూని యర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం జర గనున్నాయి. విజయవాడ లబ్బీపేటలోని శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, గన్నవరం, విస్సన్నపేట, మైలవరం, నందిగామ, జగ్గయ్య పేట, పెనమలూరు, విజయవాడలోని 25 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరి గాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వారంతా ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నిర్వా హకులు సూచించారు. - **విజయవాడ సిటీ, న్యూస్‌టుడే**

వెలుగు దూరమై.. వేదన చేరువై!

★ జాతీయ రహదారుల్లో కానరాని కాంతులు ★ సూచిక బోర్డులు, సిగ్నల్స్ లేని దైన్యం

పేరుకు జాతీయ రహదారులైనా తీరులో సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. ప్రధాన కూడళ్లు, గ్రామాల్లో సైతం చిమ్మచీకట్లో ప్రయాణించాల్సిన దైన్యం కళ్లకు కడుతోంది. సిగ్నల్స్, డివైడర్లు, ప్రమాద సూచికలు లేక తరచూ ప్రయాణికులు ప్రాణాలొదులుతున్నారు. ఇంతలా రోడ్లు రక్తసిక్తమవుతున్నా అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

చిమ్మచీకట్లో బిక్కుబిక్కుమంటూ..

✪ విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిలో గొల్లపూడి, గుంటుపల్లి, తుమ్మలపాలెం, ఇబ్రహీంపట్నం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినా కొన్నేళ్లుగా వెలగడం లేదు. జూపూడి, మూలపాడు, కేతనకొండ, దొనకొండ, పరిటాల విద్యుత్తు సౌకర్యం లేదు. పరిటాల నుంచి కంచికచర్ల వరకు ఉన్న బైపాస్‌లో 70 శాతం దీపాలు దాదాపు ఏడాదిగా వెలగడం లేదు. ఆ పరిధిలోని సర్వీస్ రోడ్లపై అంధకారంలో వెళ్లాల్సిందే. అంబారుపేట, ఐతవరం, నందిగామ, అనాసాగరం, తోటచర్ల, గౌరవరం, చిల్లకల్లు వరకు సగంచోట్ల దీపాలు వెలగని దుస్థితి ఉంది. ✪ ఇబ్రహీంపట్నం-ఛత్తీస్‌గఢ్ జాతీయ రహదారిలో ఇబ్రహీంపట్నం నుంచి కొండపల్లి, కట్టుబడిపాలెం, జి.కొండూరు పరిధిలో కొండపల్లిలో అక్కడక్కడా మాత్రమే దీపాలు వెలుగుతున్నాయి. మిగిలిన చోట్ల ప్రయాణికులకు అవస్థలే. ✪ విజయవాడ- మచిలీపట్నం రహదారిలో బెంజిసర్కిల్ నుంచి గంగూరు వరకు విద్యుత్తు సౌకర్యం ఉంది. అక్కడ నుంచి దాదాపు ఎక్కడా విద్యుత్తు కాంతులు లేవు. కత్తిపూడి-ఒంగోలు రహదారిపై కృత్తివెన్ను మండల పరిధిలో గరిశపూడి, సీతనపల్లి, లక్ష్మీపురం, రంగాసెంటర్, కృత్తివెన్ను ప్రధాన కూడలి అత్యంత ప్రమాదకర ప్రాంతాలైనా ఇక్కడ విద్యుత్తు సౌకర్యం లేదు.

పరిశీలన

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై గొల్లపూడి మార్కెట్ యార్డు నుంచి తుమ్మలపాలెం వరకు అంధకారం

సదుపాయాలు మృగ్యం..

★ గొల్లపూడిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. కత్తిపూడి-ఒంగోలు రహదారిపై తొమ్మిది బ్లాక్ స్పాట్లు గుర్తించినా ఎక్కడా ప్రమాద సూచికలు కనిపించవు. గ్రామాల్లో నుంచి జాతీయ రహదారి ఎక్కే రోడ్ల చివర వేగ నియంత్రికలు కూడా అరకొరగానే ఏర్పాటు చేశారు. దీంతో గ్రామాల నుంచి హైవే ఎక్కేవారు వేగంగా రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ★ గత ఏడాది కాలంలో జాతీయ రహదారుల్లో 668 ప్రమాదాలు జరిగితే 237 మంది చనిపోయారు. 610 మంది గాయాలపాలయ్యారు. ఇందులో 30 నుంచి 40శాతం వరకు రాత్రుళ్లు, మౌలిక సదుపాయాల లేమితోనే జరిగాయి.

- **ఈనాడు, అమరావతి**

అధికారులను ఆదేశించాం..

దీనిపై ఎన్టీఆర్, కృష్ణా కలెక్టర్లు లక్ష్మీశ, బాలాజీ మాట్లాడుతూ.. 'జాతీయ రహదారుల్లో మౌలిక సదుపాయాల సమస్య మా దృష్టిలో ఉంది. రహదారుల భద్రత సమావేశాల్లో ఈ సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించాం. ఈ పనుల ప్రగతి పరిశీలనకు నెలకోసారి జరగాల్సిన సమావేశాన్ని 15 రోజులకోసారి నిర్వహిస్తాం' అని తెలిపారు.

★ **హైదరాబాద్- విజయవాడ** జాతీయ రహదారిలో(ఎన్‌హెచ్-65) గొల్లపూడి మార్కెట్ యార్డ్ సమీపంలో ఓ మహిళ ద్విచక్రవాహనంపై రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన వ్యాన్ ఢీకొని మృతి చెందారు. విద్యుత్తు దీపాలు లేక వేగంగా వస్తున్న వ్యాన్ డ్రైవర్‌కు దగ్గరకు వచ్చే వరకు మహిళ కనిపించక ప్రమాదం జరిగింది.

★ **ఇబ్రహీంపట్నం** కేరళ హోటల్ కూడలి దగ్గర యాచకులు రాత్రి సమయాల్లో రహదారి దాటుతూ ఉంటారు. ఆ ప్రాంతంలో విద్యుత్తు దీపాలు లేకపోవడంతో దగ్గరకు వచ్చే వరకు రోడ్డు దాటుతున్న వారు కనిపించక ఈ కూడలిలోనే గత రెండేళ్లలో 8 మంది చనిపోయారు. గుంటుపల్లి, కేతనకొండ, ఇబ్రహీంపట్నం, నల్లకుంట కూడళ్లలో ఇదే తరహా ప్రమాదాల్లో రెండేళ్లలో 11 మంది మృతి చెందారు. కత్తిపూడి-ఒంగోలు రహదారిపై కృత్తివెన్ను మండల పరిధిలోనే ఏడాదిలో 11 మంది మృతి చెందారు.

తార్‌మార్.. రైల్‌మార్

రోజూ విశాఖ-సికింద్రాబాద్, సికింద్రాబాద్-విశాఖ వందేభారత్ రైళ్లు ఐదు నిమిషాల తేడాతో విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఆగుతాయి. దీంతో ప్రయాణికులు తికమక పడి ఒక రైలుకు బదులు మరో రైలు ఎక్కి ఇబ్బంది పడుతున్నారు. ఈ చిత్రంలో కనిపిస్తున్న ప్రయాణికుడు సికింద్రాబాద్‌కు వెళ్లాలి. కంగారులో 6వ నంబరు ప్లాట్‌ఫాంలో ఉన్న రైలుకు బదులు 7వ నంబరు ప్లాట్‌ఫాంపై ఉన్న రైలు ఎక్కడానికి వచ్చారు. అప్పటికే డోర్లు మూసుకుపోవడంతో మానవతా దృక్పథంతో లోకో పైలట్ తన క్యాబిన్ నుంచి ఎక్కించారు. తీరా తాను ఎక్కాల్సిన రైలు ఇది కాదని తెలిసి నెమ్మదిగా కదులుతున్న రైలు నుంచి దిగిపోయి బతుకుజీవుడా అనుకున్నారు. ఒకే సమయంలో రెండు దిశలలో వెళ్లే వందేభారత్ రైళ్లను పక్కపక్క ప్లాట్‌ఫాంలలో కాకుండా దూరదూరంగా ఇవ్వాలని ప్రయాణికులు కోరుతున్నారు. - **ఈనాడు, అమరావతి**

విశాఖ వెళ్లే వందేభారత్ తలుపులు మూసుకోగా..లోకోపైలట్ క్యాబిన్‌లో నుంచి లోపలకు ప్రయాణికులను మానవతా దృక్పథంతో ఎక్కిస్తున్న రైల్వే సిబ్బంది.

ఈ రైలు కాదని దిగిపోతూ..

ఆరో ప్లాట్‌ఫాంలో ఎక్కాల్సిన రెలు

కొందరే సిబ్బంది.. సేవలకు ఇబ్బంది!

విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత వేధిస్తోంది. వైద్యులతో పాటు రక్తపరీక్షలు నిర్వహించే సిబ్బంది సరిపడా లేక ఉన్నవారిపై పనిభారం పెరుగుతుంది. పాత ఆసుపత్రికి జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల మహిళలు వారి ఆరోగ్య సమస్యలు, గర్భాశయానికి సంబంధించిన పరీక్షలు, తదితర వైద్యసేవల కోసం వస్తుంటారు. దీంతో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది.

మౌలిక వసతుల కొరత

పాతాసుపత్రిలో రోజువారి ఓపీకి వచ్చే రోగులకు సరిపడా సిబ్బంది, వైద్యులు లేక ఉన్న వారిపై ఒత్తిడి పెరిగిపోతుంది. ప్రసూతి విభాగం, గర్భకోశ వ్యాధులు విభాగం, శిశు వైద్యం తదితర విభాగాల్లో సరిపడా వైద్యులు లేరు. ఎక్స్‌రే, రక్త పరీక్షల విభాగంలో ముడిసరుకు, సిబ్బంది కొరత ఉండడంతో కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిన దుస్థితి. ★ గైనకాలజీ, చిన్న పిల్లలకు సంబంధించిన విభాగాలన్ని ఒకే చోట ఉన్నాయి. దీంతో పని సులభతరం అవుతున్నా మెరుగైన వైద్య సేవలందించేందుకు ఆసుపత్రి ఆవరణలోనే సిటీ స్కాన్, ఎంఆర్ఐలను ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.

పరికరాలు తక్కువ

ప్రసూతి విభాగం, గర్భకోశ వ్యాధులు, శిశు, మత్తు మందు విభాగం, డయాగ్నోస్టిక్స్ సేవల్లో భాగంగా రక్త పరీక్షలు, బయో కెమిస్ట్రి, మైక్రోబయాలజీ, పాథాలజీ విభాగాలు అందుబాటులో ఉన్నాయి. రేడియాలజీ వైద్య సేవల్లో భాగంగా ఎక్స్‌రే, అల్ట్రా సోనోగ్రఫీ విభాగం, ఈసీజీ, రక్త నిధి కేంద్రాలు ఉన్నాయి. నిత్యం 190 నుంచి 210 మంది మధ్య ఓపీ ఉంటోంది. ఆసుపత్రిలో నెలకొల్పాల్సిన స్కాన్‌లు, ఎక్స్‌రే పరికరాల సంఖ్య పెంచాలని మహిళలు కోరుతున్నారు.

– **విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తోంది. దీంతో తమ నైపుణ్యాలు మెరుగుపర్చుకుని ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో విజయవాడ నగరానికి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది యువతీ యువకులు వచ్చి కోచింగ్ సెంటర్లలో చేరుతున్నారు. నక్కలరోడ్ చుట్టుపక్కల కోచింగ్ సెంటర్లు ఉండడంతో బ్యాంకు, రైల్వే, ఎస్ఎస్‌సీ, ఏపీపీఎస్సీ, డీఎస్సీ ఇలా ఎన్నో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. గురువారం

కొలువుల శిక్షణ కోలాహలం..

మధ్యాహ్నం తరగతులు ముగిసిన అనంతరం ఇలా ఒకేసారి బయటకు రాగా నక్కల్ రోడ్ అంతా ట్రాఫిక్‌తో స్తంభించింది. -**ఈనాడు, అమరావతి**

ఏపీపీఎస్సీ పరీక్షా కేంద్రాల పరిశీలన

ఎన్టీఆర్ కలెక్టరేట్, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : నగరంతోపాటు నగర పరిసరాల్లోని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ లక్ష్మీశ గురువారం పరిశీలించారు. ఇబ్రహీంపట్నంలోని జాకీర్ హుస్సేన్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27న ప్రారంభమైన పరీక్షలు 31వ తేదీ వరకు జరుగుతాయన్నారు. గురువారం 1,108 మంది అభ్యర్థులకు గాను, 370 మంది హాజరయ్యారని.. 738 మంది గైర్హాజరైనట్టు తెలిపారు. నగరంలోని బిషప్ అజరయ్య జూనియర్ కళాశాల, చిట్టూరి విద్యాలయం, రామవరప్పాడు జడ్పీ హైస్కూలులోని కేంద్రాల్లోనూ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

ఎరక్కపోయారో.. ఇరుక్కుపోయారే!

■ డబ్బు ఆశ చూపి భారీగా ఖాతాలు తెరిపించిన మధ్యవర్తులు

■ క్రికెట్ బెట్టింగ్, సైబర్ నేరాలకు వినియోగించేందుకు పథకం

ఈనాడు, అమరావతి

★ **పే**ద, దిగువ మధ్య తరగతి వారిని లక్ష్యంగా చేసుకుని మధ్యవర్తులు బ్యాంకు ఖాతాలను తెరిపిస్తున్నారు. కమీషన్ల కోసం వాటిని చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించేవారికి అందజేస్తున్నారు. ఇటీవలి కాలంలో అద్దె ఖాతాల వ్యవహారాలు వరుసగా బయటపడుతున్నాయి. తాజాగా నగరంలోని భవానీపురంలో వెలుగుచూసింది. దాదాపు 25 బ్యాంకు ఖాతాలు తెరిచి వాటిని రాజస్థాన్‌లోని క్రికెట్ బెట్టింగ్ లావాదేవీలు నిర్వహించేవారికి పంపించేందుకు సిద్ధంగా ఉంచారు.

★ విజయవాడ నగరం చిట్టినగర్‌కు చెందిన అహ్మదున్నీసాది నిరుపేద కుటుంబం. ఆమెకు రూ.5వేలు ఆశ చూపి భవానీపురంలోని కరూర్ వైశ్యాబ్యాంకులో ఖాతా తెరిపించారు. పోలీసులకు సమాచారం రావడంతో బ్యాంకుకు వెళ్లి పట్టుకున్నారు.

విజయవాడకు చెందిన షారుఖ్ అహ్మద్ కుటుంబం రాజస్థాన్ నుంచి వచ్చి నగరంలో స్థిరపడింది. మార్బుల్ పరిచే పనులు చేస్తుంటాడు. రెండు నెలల కిందట రాజస్థాన్ వెళ్లినప్పుడు అక్కడ ఓ ముఠా పరిచయమైంది. క్రికెట్ బెట్టింగ్ లావాదేవీల కోసం బ్యాంకు ఖాతాలు కావాలని.. ఎన్ని ఉన్నా తీసుకుని కమీషన్ ఇస్తామని ముఠాకు చెందిన అజ్జూ, యూనస్, ప్రశాంత్‌లు చెప్పడంతో షారుఖ్ అంగీకరించాడు. విజయవాడ వచ్చిన తర్వాత లోకేష్, కోటేశ్వరరావులను ఏజెంట్లుగా నియమించుకున్నాడు. ఖాతాలు తెచ్చి ఇస్తే ఒక్కో దానికి రూ.2వేలు ఇస్తామని ఒప్పందం చేసుకున్నాడు. వీరు తిరిగి లంబాడిపేటకు చెందిన నాగలక్ష్మిని ఏజెంటుగా నియమించుకుని ఖాతాకు రూ.వెయ్యి ఇచ్చేలా ఒప్పందం కుదిరింది. ఆ ప్రాంతంలో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి, వారికి నాగలక్ష్మి రుణాలు ఇప్పిస్తుంటుంది. వీరంతా నిరుపేదలకు వల వేసి ఖాతాలు తెరిపించేందుకు ముఠాగా ఏర్పడ్డారు.

ప్రైవేటు బ్యాంకుల్లోనే..

ప్రధాన నిందితుడు షారుఖ్ అహ్మద్ ఇప్పటికే దాదాపు 25 బ్యాంకు ఖాతాలను సేకరించినట్లు దర్యాప్తులో గుర్తించారు. లోకేష్, కోటేశ్వరరావులు సొంతంగా ఖాతాలు తెరవడంతో పాటు, బంధువులు, కుటుంబ సభ్యుల పేర్లతో తీసుకుని అందజేశారు. పొదుపు, కరెంట్ ఖాతాలు తెరిచేందుకు మధ్యవర్తులు ప్రైవేటు బ్యాంకులను ఎంచుకుంటున్నారు. షారుఖ్ ముఠా ప్రధానంగా గాయత్రి బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కరూర్ వైశ్యాబ్యాంకుల్లో తెరిపించినట్లు తేలింది. వ్యాపార సంస్థలు మాత్రమే కరెంట్ ఖాతాలు తెరుస్తాయి. కానీ సాధారణ వ్యక్తులతోనూ ఈ ఖాతాలు తెరిపిస్తున్నారు. కనీసం అర్హతలు చూడకుండానే ఖాతాలు మంజూరు చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. మొత్తం 50 ఖాతాలు అయిన తర్వాత వాటిని రాజస్థాన్ తీసుకెళ్లి అందజేయాలని షారుఖ్ నిర్ణయించుకున్నాడు. ఇప్పటి వరకు మొత్తం 25 ఖాతాలు తెరిపించి, వాటికి సంబంధించిన కిట్‌లు తీసుకున్నాడు. ఇంతలో పోలీసులకు దొరికిపోయాడు.

ఇంతికి ఫలం.. ఇంటికి బలం

★ రైజ్ ద్వారా వ్యాపార వృద్ధికి సహాయ సహకారాలు

ఈనాడు, అమరావతి

'ప్రతి కుటుంబం నుంచి మహిళా వ్యాపారవేత్త రావాలి' అన్న సీఎం చంద్రబాబు ఆశయాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ స్ఫూర్తిగా తీసుకున్నారు. మహిళలు వ్యాపార రంగంలో రాణించేందుకు రైజ్(రూరల్ ఇంక్యుబేషన్ స్కిల్లింగ్, ఆంత్రప్రెన్యూర్‌షిప్ సెంటర్) పేరుతో వినూత్న కార్యక్రమాన్ని రూపొందించారు. వనితలను వ్యాపారవేత్తలుగా మార్చడమే కార్యక్రమం లక్ష్యం.

RISE
Rural Incubation, Skilling & Entrepreneurship Centre

వనితకు కూటమి దన్ను..

★ వెలుగు సంఘాల్లో ఉన్న మహిళలు ఇప్పటికే చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్నా మరింత ముందుకు వెళ్లడంలో దిశా నిర్దేశం లేక అక్కడే ఆగిపోతున్నారు. మరికొందరు అసలు వ్యాపార ఆలోచన, మార్గ నిర్దేశం, పెట్టుబడి, నైపుణ్యాలు లేక అడుగు ముందుకేయడం లేదు. అన్ని సమస్యలకు ఒక్క కేంద్రంతో పరిష్కారం చూపించేలా రైజ్ రూపుదిద్దుకుంది. ★ బ్యూటీపార్లర్, బోటిక్, ఫుడ్‌ప్రాసెసింగ్, సేంద్రియ ఉత్పత్తుల సాగు అమ్మకాలు, పచ్చళ్లు, వస్త్రవ్యాపారం, ఫ్యాన్సీ, కిరాణా, స్వీట్ దుకాణాలు ఇలా మహిళలు తమ అభిరుచికి తగిన ఏ వ్యాపారానికైనా చేయూత ఉంటుంది. ★ ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలో రైజ్ సెంటర్ ఏర్పాటు చేసుకునేందుకు ఇప్పటికే నీతి ఆయోగ్ నుంచి అనుమతులొచ్చాయి. నిర్మాణ వ్యయం కోసం రూ.కోటి నిధులు మంజూరు చేసింది. ★ ఈ సెంటర్‌లో ఏ వ్యాపారం చేయాలి అన్న ఆలోచన లేని వారికి వ్యాపారాల్లో రాణిస్తున్న మహిళలతో అవగాహన, నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. ఆలోచన ఉన్నా పెట్టుబడి లేని వారికి రుణాలు ఇప్పిస్తారు. ఇప్పటికే వ్యాపారాలు చేస్తున్న వారికి విస్తరణకు మార్కెటింగ్ దారి చూపుతారు. ఆన్‌లైన్ మార్కెటింగ్‌పై ఏఐ షూర్ అనే ప్రత్యేక విభాగంతో శిక్షణ ఇప్పిస్తారు.

★ ఈ ఏడాది వెయ్యి మంది మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చాలన్న దిశగా కసరత్తు చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం విజయవాడకు సమీపంలో ఉండడం, మార్కెటింగ్‌కు సులభంగా ఉంటుందన్న ఉద్దేశంతో ఆ మండలాన్ని ఎంపిక చేసుకున్నారు. అక్కడ 903 వెలుగు సంఘాలు, 18వేల మంది సభ్యులు న్నారు. వీరితో ఇప్పటికే సమావేశాలు నిర్వహించి ఆసక్తి ఉన్న వారిని ఎంపిక చేస్తున్నారు. ★ వీరికి పెట్టుబడి సాయం కోసం స్త్రీనిధి, బ్యాంకు అనుసంధాన రుణాలను ఏడాదికి రూ.25 కోట్ల వరకు కేటాయిస్తున్నారు. పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాలు, రాయితీలు ఇస్తారు. ★ 'మహిళల్లో ఆర్థిక సాధికారతను పెంపొందించేందుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహానికి రూపంగా రైజ్ రూపొందించాం. ఏటా వెయ్యి మందిని వ్యాపారవేత్తలుగా మార్చలన్నదే లక్ష్యంతో రాష్ట్రంలో ఎక్కడా లేని కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. శనివారం వర్క్‌షాపు ద్వారా మహిళలకు అవగాహన కల్పిస్తాం' అని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

ఏడాదికి రూ.25కోట్ల వరకు...

చిన్నారుల సంక్షేమమే మిషన్ వాత్సల్య లక్ష్యం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నిస్సహాయ స్థితిలో ఉన్న చిన్నారుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పని చేస్తున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనికింద జిల్లాలో ఇప్పటి వరకు 550 మందికి ఆర్థిక సాయం చేసి, చిన్నారుల భవిష్యత్తుకు బాటవేసినట్టు పేర్కొన్నారు. మిషన్ వాత్సల్య జిల్లా స్పాన్సర్షిప్ అండ్ ఫోస్టర్ కేర్ అప్రూవల్ కమిటీ సమావేశాన్ని నగరంలోని కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. హెచ్ఐవీ పిల్లలు, కొవిడ్ వల్ల తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల చదువులకు సాయం అందిస్తున్నట్టు చెప్పారు. బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, విద్యా సాధికారిత, శిశు మద్దతు కార్యకలపాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, ప్రొటెక్షన్ అధికారి జాన్సన్, డీసీపీయూ క్రాఫ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి, మేనేజర్ దీపిక తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

సర్వర్ లేకుంది.. సర్వే కాకుంది!

విజయవాడ సిటీ, ఉయ్యూరు గ్రామీణం న్యూస్‌టుడే

కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం ఆకునూరులో దేవరపల్లి శ్యామలదేవి, ఆమె కుమారుడు భాగ్యరాజు వేర్వేరు వీధుల్లో నివసిస్తున్నారు. వారు ఒకే ఇంట్లో ఉన్నట్లు గత వైకాపా ప్రభుత్వంలో హౌస్ హోల్డ్ సర్వేలో మ్యాపింగ్ చేశారు. ఫలితంగా వారు ఎస్సీలకు ఉచితంగా ఇచ్చే విద్యుత్తు ఛార్జీల రాయితీ కోల్పోయారు. ఇలాంటి తప్పిదాలు ఎన్టీఆర్ జిల్లాలోనూ జరిగాయి. అర్హులు పథకాలకు దూరమయ్యారు. ఆయా సమస్యలు పరిష్కరించి అర్హులు లబ్ధి పొందేలా కూటమి ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే-2025 (యూఎస్ఎఫ్-2025)కు శ్రీకారం చుట్టింది. గత ఏడాది డిసెంబరు 12న ప్రారంభించిన సర్వే సాంకేతిక సమస్యలతో మందకొడిగా సాగుతోంది. ఇచ్చిన గడువు ఫిబ్రవరి 10 నాటికి సర్వే పూర్తయ్యేలా లేదు.

మధ్యలో ఆగిపోతున్న ప్రక్రియ

ఇంటింటికీ సిబ్బంది వెళ్లి సర్వే చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివరాలు తీసుకుంటున్నారు. సంబంధిత పత్రాలు స్కాన్ చేస్తున్నారు. సర్వర్ పనిచేయక ఆ ప్రక్రియ మధ్యలోనే ఆగిపోతోంది. నలుగురు సభ్యులున్న ఇంటి వద్ద సుమారు గంటన్నర సమయం పడుతోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక సమస్యలు లేకుంటే 20 నిమిషాల్లోనే పూర్తవుతోంది. రోజూకు రెండు నుంచి మూడు ఇళ్ల సర్వే మాత్రమే చేయగలుగుతున్నారు. పది గంటల్లోపు సాంకేతిక సమస్యలు తలెత్తడం లేదు. దాంతో కొంతమంది ఆ సమయంలో చేస్తున్నారు. ఆ తరువాత సర్వర్ మొరాయిస్తోందని సిబ్బంది చెబుతున్నారు.

✦ కృష్ణా జిల్లాలో 6,02,950 ఇళ్లను సర్వే చేయాలి. ఈ నెల 28వ తేదీ ఉదయానికి 64,791 ఇళ్లను మాత్రమే చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో 7,24,990 ఇళ్లకు గాను 1,09,829 ఇళ్ల సర్వే మాత్రమే పూర్తయింది.

వేగవంతం చేసేందుకు చర్యలు

ఎక్కువ మంది సిబ్బంది సర్వేకు హాజరు కాలేదు. ఇప్పటికే కలెక్టర్... ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి సర్వే వేగవంతం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా వెళ్లింది. సమస్య పరిష్కారం అవుతుంది. సర్వే గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. - **ఆనంద్, డిప్యూటీ సీఈవో, కృష్ణా**

నిషేధిత జాబితా నుంచి 798 ఎకరాలకు విముక్తి

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: కృష్ణా జిల్లా పరిధిలోని 798.77 ఎకరాల భూములను 22ఎ (1)(ఈ) నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 2016 జీవో 196 ప్రకారం జిల్లాలో 23,906 ఎకరాల భూములను రిజిస్ట్రేషన్ చేయరాదని నిషేధిత జాబితాలో చేర్చారు. దీంతో చాలా మంది రైతుల భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. రైతుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో వీటిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని జిల్లాలో పనిచేసిన పలువురు కలెక్టర్ సీసీఎల్ఏకు ప్రతిపాదనలు పంపించారు. 2022లో 18,431.73 ఎకరాల షరతుగల భూములను పై జాబితా నుంచి తొలగించారు. ప్రభుత్వ భూములతో పాటు వందల ఎకరాల పట్టా, అసైన్డ్ భూములు నిషేధిత జాబితాలో ఉండిపోవడంతో సుమారు పదేళ్లుగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను గుర్తించిన ప్రభుత్వం 2016.. జీవో 196లో కొన్ని మార్పులు చేర్పులు చేసింది. ఇందులో భాగంగా 798.77 ఎకరాల భూములకు నిషేధిత జాబితా నుంచి విముక్తి లభించింది. మిగిలిన సుమారు 5474 ఎకరాల భూములను 22ఎలోని వివిధ క్యాటగిరీల్లోని భూముల్లో సర్దుబాటు చేశారు.

'తిరుమల వేదికగా వైకాపా అరాచకాలు'

పటమట, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో హిందువులను చులకనగా చూశారని, తిరుమలను కూడా అక్రమార్జన కింద మార్చుకుని హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనురాధ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. గురువారం 9వ డివిజన్ పటమటలంక రామాలయం శుద్ధి కార్యక్రమం, అనంతరం పూజలు చేశారు. ఈ సందర్భంగా పటమటలంక నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భక్తులంతా కలియుగ దైవంగా భావించే వెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని వైకాపా పాలనలో కల్తీ చేసి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీశారన్నారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ లడ్డూలో కల్తీ నెయ్యి కలిసిందని నిర్ధారించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో దేవాలయాల శుద్ధి, పూజలు, ర్యాలీలు చేపట్టినట్లు తెలిపారు. యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహారావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్లు చెన్నుపాటి క్రాంతిశ్రీ, దేవినేని అపర్ణ, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, జనసేన మహిళ నాయకురాలు రావి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

రామాలయాన్ని శుద్ధి చేస్తున్న గద్దె అనురాధ, ఎమ్మెల్యే రామ్మోహన్ తదితరులు

(c) eenadu

ప్రతిభ చాటారు.. విజేతలుగా నిలిచారు

విజేతలతో సీఐ చిన కొండలరావు, కేబీఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రమేష్ తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు ఎంతగానో దోహదపడుతున్నాయని కొత్తపేట పోలీస్‌స్టేషన్ సీఐ చిన కొండలరావు అన్నారు. కొత్తపేట, కేబీఎన్ కళాశాలలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంతీయ స్థాయి ప్రతిభా పోటీలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యతో పాటుగా ఇతర అంశాల్లో ప్రావీణ్యం అవసరమని అన్నారు. పర్యావరణం, సమాజ పోకడలపై అవగాహనతో మెలగాలని సూచించారు. చరవాణులు పాఠ్యాంశాల విషయాలను తెలుసుకునే వరకే వినియోగం చేయాలని, మిగతా విషయాలకు దానికి ఎంతవరకు దూరంగా ఉంటే అంత మంచిదన్నారు. విజేతలకు సీఐ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.ఎల్.రమేష్ విజేతలను అభినందించారు. న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు వై.నాగరామారావు, బ్రహ్మజీ, అధ్యాపకులు పవన్‌కుమార్‌రెడ్డి, జయవర్ధన్ వ్యవహరించారు.

వ్యాసరచన విభాగంలో..: వ్యాసరచన విభాగంలో ప్రథమ బహుమతి ఆర్.సిద్ధి సాయి శ్రీనివాసన్ (రాకేష్ పబ్లిక్ స్కూల్), ద్వితీయ బహుమతి బి.నాగ చరిత (సాయి అరుణా హైస్కూల్), తృతీయ బహుమతి ఎల్.తురణ్యప్రియ (రాకేష్ పబ్లిక్ స్కూల్) గెలుచుకున్నారు. **చిత్రలేఖనంలో..:** ప్రథమ వై.హోమశ్రీ (రాకేష్ పబ్లిక్ స్కూల్), ద్వితీయ ఫణిసాయి ప్రణీత్ (సాయి అరుణా హైస్కూల్), తృతీయ ఎల్.కల్యాణ్ (తెలప్రోలు రాజా హైస్కూల్) గెలుచుకున్నారు. **ఉపన్యాసం విభాగంలో..:** ప్రథమ ఎస్‌కె.చాందిని (గీతాంజలి హైస్కూల్), ద్వితీయ జె.చరణ్‌తేజ (సాయి అరుణా హైస్కూల్), తృతీయ వి.శ్రీవల్లి(శ్రీగౌతమ్ హైస్కూల్) గెలుచుకున్నారు. **క్విజ్‌లో..:** ప్రథమ బహుమతి బి.మోహన్‌కృష్ణ (సాయి అరుణా హైస్కూల్), ద్వితీయ ఎల్.మేఘన లక్ష్మీప్రియ (రాకేష్ పబ్లిక్ స్కూల్), తృతీయ కె.సాయి ప్రవల్లిక (రాకేష్ పబ్లిక్ స్కూల్) గెలుచుకున్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీలు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో వెంకటేశ్వర్లు, దామోదర్

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి విద్య ఒక్కటే మార్గమని అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మాతృ భాష తెలుగుపై పట్టు సాధిస్తే.. ఇతర భాషలను సులువుగా నేర్చుకోవచ్చని చెప్పారు. గురువారం నందమూరినగర్, వశిష్ఠ కాలనీలోని శ్రీవిద్య ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గెలుపోటములు సహజమని.. ఓటమిని రెట్టింపు ఉత్సాహంతో అధిగమిస్తే విజయాలు మీ సొంతం అవుతాయని పేర్కొన్నారు. తెలుగు భాషాభివృద్ధికి 'ఈనాడు' చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. స్థానిక విద్యార్థులకు ప్రాంతీయ వ్యాస రచన, చిత్ర లేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆయా పోటీలకు ఎస్.సుమలత, పి.కవిత, ఆర్.దామోదర్, అనూష న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు సీఐ వెంకటేశ్వర్లు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. సీఐకు కళాశాల ప్రిన్సిపల్ దామోదర్ మొక్క అందజేసి సన్మానించారు.

వ్యాస రచన విజేతలు : ఫిర్‌దోస్ (ఎం.కె.బేగ్ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల) ప్రథమ, ఎ.పూజిత (వివేకానంద సెంటినరీ తెలుగు మీడియం పాఠశాల) ద్వితీయ, ఎం.పల్లవి (శ్రీకృష్ణవేణి పాఠశాల) తృతీయ స్థానాల్లో గెలుపొందారు. **చిత్ర లేఖనంలో..** జి.జెస్సికా (శ్రీకృష్ణవేణి పాఠశాల), ఎం.ధరణి (జంధ్యాల దక్షిణామూర్తి మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల), జి.దివ్య సత్య (వివేకానంద సెంటినరీ తెలుగు మీడియం పాఠశాల) తొలి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. **ఉపన్యాసంలో..** కె.జ్యోత్స్న (వివేకానంద సెంటినరీ తెలుగు మీడియం పాఠశాల) ప్రథమ, వి.మహిత (శ్రీకృష్ణవేణి పాఠశాల) ద్వితీయ, ఎన్.బ్లెస్సీ (ఎం.కె.బేగ్ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల) తృతీయ స్థానాలు గెలుచుకున్నారు. **కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌లో..:** టి.స్వరూప (శ్రీచైతన్య పబ్లిక్ స్కూల్), టి.మాన్య (శ్రీరామ్ స్కూల్), పి.నీరజ్ వెంకట్ (జంధ్యాల దక్షిణామూర్తి మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల)లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

నెక్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 182 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

దుర్గగుడి ఏఈవో బదిలీ

ఇంద్రకీలాద్రి: దుర్గగుడి ఏఈవో వాసు ద్వారకా తిరుమలకు గురువారం బదిలీ అయ్యారు. ద్వారక తిరుమల నుంచి డిప్యుటేషన్‌పై ఆరు నెలల కిందట దుర్గగుడికి వచ్చారు. దసరా, భవానీ దీక్షల విరమణ సమయాల్లో ప్రసాదాల పోటు, శానిటేషన్ విభాగాలను పర్యవేక్షించారు. ద్వారకా తిరుమలలో పాలన పరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులు డిప్యుటేషన్ కాల పరిధి కుదించి బదిలీ చేసినట్లు తెలిసింది.

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్‌ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్ TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్ Mee FM

Organised by ఈనాడు క్రీడా

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

ఏపీ ఎన్జీవో నాయకులకు సత్కారం

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా, నగర కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పి.రమేష్, షేక్ నజీరుద్దీన్‌లను నగరంలోని జలసౌధ భవనంలో గురువారం సత్కరించి, అభినందించారు. కేసీ డివిజన్ ఈఈ రావెళ్ల రవి కిరణ్, డివిజనల్ గణాంక అధికారి కె.రమేష్‌బాబు, సాంకేతిక అధికారి కె.పాండురంగారావు, డివిజన్, సబ్ డివిజనల్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, ఎన్టీఆర్ కలెక్టరేట్

గిరిజన గురుకుల విద్యార్థులకు వీడియో పాఠాలు

వెబ్‌సైట్ ఆవిష్కరించిన రఘు, జాన్సన్‌దేవరాజ్, కిశోర్‌బాబు, చిత్రంలో ఉపాధ్యాయినులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో గిరిజన గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు జీత్ వెబ్‌సైట్ ద్వారా వీడియో పాఠాలు బోధించడానికి ముంబయి కేంద్రంగా ఉన్న రామకృష్ణ శారద సమితి (ఆర్‌కేఎస్‌ఎస్) రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుందని ఆ సంస్థ జాతీయ డైరెక్టర్ రఘు పిలక తెలిపారు. నందిగామ ఎస్టీ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో రాష్ట్రంలో తొలిసారిగా గురువారం ఈ వీడియో పాఠాలకు శ్రీకారం చుట్టారు. తెరపై వీడియో పాఠాలను బోధించే విధానం గురించి ఉపాధ్యాయులకు వివరించారు. ఈసందర్భంగా రఘు మాట్లాడుతూ ఆర్‌కేఎస్‌ఎస్, ఎస్‌బీఐ ఫౌండేషన్‌తో కలిసి పలు రాష్ట్రాల్లో విద్యార్థులకు సబ్జెక్టు నిపుణులతో వీడియో పాఠాలు తయారు చేసిందన్నారు. రాష్ట్ర సిలబస్ ప్రకారం ప్రధానంగా సబ్జెక్టు నిపుణులతో గణితం, సైన్స్ సబ్జెక్టులను రూపొందించామన్నారు. సైన్స్‌లో 170 పాఠాలు, గణితంలో 138 పాఠాలు రూపొందించామన్నారు. పేద విద్యార్థుల కోసం తాము ఉచితంగా ఈ వీడియో పాఠాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో గిరిజన గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలల రాష్ట్ర అకడమిక్ మానటరింగ్ అధికారి జి.జాన్సన్‌దేవరాజ్, ఉపకార్యదర్శి ఎన్‌జీ కిశోర్‌బాబు, స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ సుజాత, వైస్ ప్రిన్సిపల్ కె.సునీత, వార్డెన్ పి.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, మర్లపాలెంరోడ్డు, Flat No. ఎల్.ఎ. 301, విజయా మెడోస్ కాపురస్తులు బొప్పన వెంకట రాజేశ్వరరావు (లేటు) గారి కుమారుడు బొప్పన మోహనప్రసాద్ గారు సంజాయిషీ పొంది ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

నా క్లయింట్ ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని తన భార్య బొప్పన కనకదుర్గ గారి నుండి Doc. No. 12993/2025గా గన్నవరం SRO నందు రిజిస్టర్ కాబడిన దఖలు దస్తావేజుల ద్వారా పొందియున్నారు, నా క్లయింటు ఈ ఆస్తిని విక్రయము చేయుటకు నిశ్చయించుకొనియున్నారు, గతములో ఈ ఆస్తి తాలూకా లింకు Doc. No. 5511/1984గా విజయవాడ SRO నందు 17-8-1984వ తేదీన రిజిస్టర్ చేయబడినది. దీని తాలూకు ఒరిజినల్ డాక్యుమెంటును పోగొట్టుకొని ఉన్నారని గతంలో 12-06-2012వ తేదీన శ్రీయుత విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ యందు కంప్లైంట్ ఇచ్చి ఉన్నారు, సదరు డాక్యుమెంటు కనిపెట్టలేకపోయాము అని 28-06-2012న సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మాచవరం పిఎస్ వారు ఒక ధ్రువీకరణ పత్రము ఇచ్చి యున్నారు. అయితే షెడ్యూలు దాఖలాస్తికి సంబంధించి, అప్పట్లో ఎటువంటి పేపర్ పబ్లికేషన్ ఇవ్వనందున, ఇప్పుడు సదరు ఆస్తిని అమ్మకానికి పెట్టవలసిన పరిస్థితి వచ్చినందువలన సదరు పైన తెలిపిన డాక్యుమెంటు నా క్లయింటుకు ఎంతో ముఖ్యమైనది అవడం వలన ఎవరికి అయినా డాక్యుమెంట్ దొరికిన యెడల దయవుంచి పైన తెలిపిన అడ్రస్‌కు కానీ కింద ఇచ్చిన అడ్రస్‌కు కానీ ఈ ప్రకటన ఇచ్చిన ఏడు రోజులలోగా పంపగలరని అభ్యర్థిస్తున్నాము.

షెడ్యూలు ఆస్తి: లోగడ కృష్ణా జిల్లా ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ, బోయపాటి మాధవరావు వీధిలోని ఆస్తి తాలూకా NTS. No. 17/1 (పార్టు), మునిసిపల్ వార్డు నెం. 25, కొత్త అసెస్మెంట్ నెం. 1073101538, డోర్ నెం. 32-13-8 దాఖలా చ.గ. 181.2లు స్థలమును అందలి ఆర్.సి.సి గ్రౌండ్+2 ఫ్లోర్ కట్టడములు గల ఆస్తికి **హద్దులు: తూర్పు:** బోయపాటి మాధవరావు వీధి అనే మునిసిపల్ రోడ్డు హద్దు - 31.6 Ft, **పడమర:** చెరుకూరి పూర్ణచంద్రరావు వగైరా వారల ఆస్తిహద్దు 35.6 Ft, **ఉత్తరం:** టి.సాంబశివరావు గారి స్థలము హద్దు 48.3 Ft, **దక్షిణం:** మున్సిపల్ సందు రోడ్డు హద్దు 49.3 Ft దానిపై ఉన్న యావత్తు ఈజ్‌మెంట్ హక్కులును.

డాక్టర్ సుంకర నాగలక్ష్మి, అడ్వకేట్,
50–3–4/2, శ్రీభవన్, గుణదల,
విజయవాడ, సెల్ నెంబర్ 98855 85999
విజయవాడ, తేది: 30–01–2026

తిరుపతమ్మకు అశేష భక్తజన నీరాజనం

వైభవంగా రంగుల ఉత్సవం ఊరేగింపు

భీమవరంలో పల్లకీల వద్ద భక్తులు

లింగగూడెంలో కళాకారిణుల ప్రదర్శన

పెనుగంచిప్రోలు, వత్సవాయి (న్యూస్‌టుడే): శ్రీగోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం వైభవంగా జరుగుతోంది. అడుగడుగునా భక్తుల మొక్కుబడులతో అనుకున్న సమయానికి అమ్మవారు గ్రామాలకు చేరుకోలేదు. జగ్గయ్యపేటలో విగ్రహాలకు రంగుల ముగింపు తర్వాత బుధవారం ఉదయం 8 పల్లకీల్లో 11 విగ్రహాలు ఊరేగింపుగా పెనుగంచిప్రోలుకు బయలుదేరాయి. జగ్గయ్యపేట, చిల్లకల్లు, భీమవరం, లింగగూడెం గ్రామాల మీదుగా పెనుగంచిప్రోలులోని ఆలయం వద్దకు శుక్రవారం ఉదయం కల్లా చేరుకోవాలని ఆలయ అధికారులు, పూజారులు నిర్ణయించారు. ఈ షెడ్యూల్ ప్రకారం చిల్లకల్లుకు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు చేరాల్సి ఉండగా రాత్రి పది గంటల తర్వాత వచ్చింది. అక్కడి నుంచి భీమవరం గ్రామానికి రాత్రి 11 గంటలకు చేరుకోవాల్సి ఉండగా గురువారం ఉదయం పది గంటలకు చేరుకున్నాయి. ఆయా గ్రామాల్లో అమ్మవారిని దర్శించుకునేందుకు సమీప గ్రామాల ప్రజలు, బంధువులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో గ్రామాలు భక్త జనసందోహంతో సందడిగా మారాయి. గురువారం సాయంత్రం 6 గంటలకు లింగగూడెం గ్రామానికి చేరుకున్నాయి. దీంతో ఆలయానికి నిర్ణీత సమయంలో చేరుకోవడం సాధ్యంకాలేదు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతాయ్య, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం, జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర, ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాం చిన్నబాబు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

అమ్మవారి పల్లకీల ఊరేగింపులో పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కోలాటాలు, డప్పు వాయిద్యాలు, కేరళ నృత్యాలు, డీజే పాటలు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి. అక్షయ పాత్ర ఫౌండేషన్ నుంచి భక్తులకు అల్పాహారం, భోజనాలను ఉచితంగా పంపిణీ చేశారు.

ఆచార్య చందు సుబ్బారావు మృతికి సంతాపం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : మార్క్సిస్టు రచయిత, అభ్యుదయ రచయితల సంఘంలో ప్రముఖులు ఆచార్య చందు సుబ్బారావు (80) గురువారం విశాఖపట్నంలో కన్నుమూశారు. ఆయన మరణంపై విజయవాడ పుస్తక మహోత్సవ కమిటీ అధ్యక్షుడు టి.మనోహర్‌నాయుడు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా, భూభౌతిక శాస్త్రవేత్తగా స్త్రీవాద, రాజకీయ, శాస్త్రీయ అంశాలపై చందు సుబ్బారావు అనేక వ్యాసాలు, పుస్తకాలు రాశారు. ఆయన రచనలు అభ్యుదయవాదులందరికీ సుపరిచితమే. ఆయన మరణం అభ్యుదయ, తెలుగు సాహిత్య సమాజానికి తీరని లోటని మనోహర్ నాయుడు పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విద్యుత్తు లోడు క్రమబద్ధీకరణకు రాయితీ గడువు పెంచాలి

మంత్రి రవికుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న శ్రీనివాస్, లక్ష్మణరావు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: గృహ విద్యుత్తు కనెక్షన్ల లోడు క్రమబద్ధీకరణకు రాయితీ గడువును పొడిగించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఉమ్మడి కృష్ణా జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు వెల్ది శ్రీనివాస్ కోరారు. వెలగపూడిలోని సచివాలయంలో గురువారం మంత్రిని తెదేపా నాయకుడు ధూళిపాళ్ల లక్ష్మణరావుతో పాటు కలిసి వినతిపత్రం అందజేశారు. సోలార్ విద్యుత్తు వినియోగంపై ప్రజలకు అవగాహన వచ్చిందని చెప్పారు. ఈ క్రమంలో అదనపు లోడు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీని పొడిగించడం వల్ల ఎక్కువ మంది సోలార్ విద్యుత్తు కనెక్షన్లు తీసుకుంటారని తెలిపారు. అదేవిధంగా కొందరు డిస్ట్రిబ్యూటర్లు నాణ్యత ఉన్న సోలార్ విద్యుత్తు ప్యానల్స్, ఇతర పరికరాలు వినియోగించడం లేదని చెప్పారు. వీటిపై అధికారులతో తనిఖీలు చేయించాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఆర్పీఎఫ్ బ్యాండ్ ప్రదర్శన

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యోగులంతా పని చేయాలని ఏడీఆర్ఎంలు పి.ఇ.ఎడ్విన్, కొండా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం రైల్వేస్టేషన్ ఆవరణలో బీటింగ్ ది రిట్రీట్ వేడుకల్లో భాగంగా వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే ఆర్పీఎఫ్ బ్యాండ్ వరుసగా మూడేళ్లు ఇంటర్ రైల్వే బ్యాండ్ పోటీల్లో మొదటి బహుమతి అందుకోవడం గర్వకారణమని చెప్పారు. ఆర్పీఎఫ్ బ్యాండ్ ప్రదర్శన ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో సీనియర్ డీఎస్సీ వి.ఎస్.షణ్ముగ, సీనియర్ డీఎఫ్ఎం వి.రామిరెడ్డి, స్టేషన్ డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

LIC LIFE INSURANCE CORPORATION OF INDIA
Divisional Office "Jeevan Prakash" Kennedy Road, Machilipatnam-521001
Ph: 08672-223502, email: os.machilipatnam@licindia.com

Notice of Tender for Supply of Computer Related Consumables

Life Insurance Corporation of India invites tenders from reputed firms / dealers for supply of computer related consumables. Tender forms containing detailed terms and conditions may be downloaded from website www.licindia.in/tenders or may be obtained from our Divisional Office, Machilipatnam by remitting necessary tender fee. Completed tender application forms along with relevant documentary evidences are to be submittied in a sealed envelope addressed to "The Chairman, Stores Committee" at the above address.

Last date for submission: 10.02.2026 before 05.30 PM
Place: Machilipatnam, Date: 30.01.2026 **Sr.Divisional Manager**

OFFICE OF THE EXECUTIVE ENGINEER
AP EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, NTR DISTRICT, VIJAYAWADA

'E' Procurement Short Tender Notice

Short Tender Notice No. 08/DB/EE/APEWIDC/NTR/2025-26, Dated 29-01-2026.

Tenders are invited for Construction of Toilet Block to S.W. Hostel at NTR District Works of 1 No. **(Vide NIT. Nos. 22)** of APEWIDC., Division in NTR District on e-procurement platform of Government of Andhra Pradesh. Further Details are can be viewed 'E' procurement market place i.e., **www.apeprocurement.gov.in**.

Bid Document Downloading Start Date from: 30-01-2026.
Bid Document Downloading End Date : 06-02-2026 up to 3.00 PM.
Bid Submission Closing Date : 06-02-2026 up to 4.00 PM.
Bid Opening Date : 06-02-2026 @ 4.30 PM.

Note: Tender Published through online Executive Engineer, APEWIDC, Krishna, Machilipatnam

Sd/- Executive Engineer, APEWIDC, NTR, Vijayawada

91.9FM Vijayawada ఈ FM Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

TO LET

COMMERCIAL

1600SFt & 1100SFt for Offices in 2nd Floor, Near Hotel Fortune Murali Park MG Road, Vijayawada. ✆ 87904 35283.

JOBS

Ours is a 25 Years Old ISO 9001 Certified Company Engaged in Manufacturing Lubricants, Greases and DEF Requires Male/ Female Helpers to Work in Production Department. Contact us on ✆ 98856 88624, 98856 59330

Photoshop & Coreldraw Designer Experience Person Only for Sigh Industry Vijayawada 96664 77111.

Wanted English, Social, Hindi, Quran Teachers & Pre Primary Class Mother Teachers Iqraa Near Andhra Hospital, Gollapudi, W/A 90523 62816. Mail Resume : schooljobsvja@gmail.com

NTR, **కృష్ణాలలో,** జగ్గయ్యపేట, కైకలూరు, పామర్రు, అవనిగడ్డ, గుడివాడలో మార్కెటింగ్‌కు PROలు కావలెను. జీతం. 40K, 50K, 60K. ✆ 89195 20094.

విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. ఫ్రంట్ ఆఫీసు అసిస్టెంట్(Male) ★ హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్ (Need) Hotel Experience ★ హౌస్‌కీపింగ్ బాయ్స్ ★ సెక్యూరిటీ గార్డ్స్ ★ ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 85598

SVR ఎలక్ట్రికల్స్ ప్రై.లి. గుంటూరు&జడ్చర్ల బ్రాంచిలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, డిప్లమో ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, ఐటిఐ హెల్పర్స్, వెల్డర్స్, ఫిట్టర్స్ కావలెను. 91333 55781 (10 AM-5 PM) svrelectricalsgnt@gmail.com.

ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ పటమట, విజయవాడ నందు పనిచేయుటకు అనుభవం గల కలెక్షన్ సిబ్బంది కావలెను. జీతం: 15K To 20K. ✆ 63098 80999

ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ పటమట, విజయవాడ నందు పనిచేయుటకు RTA అనుభవం గల ఆఫీసు సేల్స్ & మార్కెటింగ్ అభ్యర్థులు కావలెను. జీతం:15K To 20K. ✆ 88866 55588

30- 65 Yrs బ్యాంక్ అనుబంధ సంస్థలో జీతం+ INC 35 వేలు (టీం మేనేజర్ ఎగ్జిక్యూటివ్స్) Q: 10th/ డిగ్రీ. రిటైర్డ్, బిజినెస్, ఇన్సూరెన్స్ ఏజెంట్స్. నో టార్గెట్. ✆ 90524 70111

ట్రావెల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. లిమిటెడ్ మెంబర్స్ వయస్సు: 27 సం॥ నుండి 65 సం॥లు క్రమశిక్షణ ముఖ్యము. Cont: 70931 52795.

ప్రముఖ బ్యూటీపార్లర్‌నందు వర్క్ చేయుటకు బ్యూటీషన్స్ మరియు అసిస్టెంట్ బ్యూటీషన్స్ కావలెను. VMC కాలనీ బెంజిసర్కిల్ VJA ✆92464 01775, 81253 41775

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్ నందు కంప్యూటర్ అనుభవంగల టెలీకాలర్స్(లేడీ) & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (డిగ్రీ, 2 వీలర్) కావలెను ✆ 99495 58181, 81215 58181

VJAలో ప్రముఖ కంపెనీ కొరకు ఇంటర్‌పాస్ 20-40Y. M/F 10Am to5.30. జీ: 10-15 వేలు+ ఇన్సెంటివ్. లోకల్. ✆70957 91736, 93816 91391

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరువూరు
• తిరువూరు • మైలవరం

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నేడు

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె.నిర్మల ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలకు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మనోజ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ అభివృద్ధి పనులు, ప్రజల సంక్షేమం, మౌలిక సౌకర్యాలపై చర్చిస్తామని ఆమె చెప్పారు.

ఉచిత వైద్య శిబిరం

కొండపల్లి, న్యూస్‌టుడే : ఎన్టీటీపీఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఈలప్రోలులో గురువారం నిర్వహించారు. తెదేపా సీనియర్ నాయకుడు జంపాల సీతారామయ్య, మైలవరం జనసేన నాయకుడు రామ్మోహనరావు, గ్రామ సర్పంచి రంగయ్య, నాయకులు వెంకటరావు, ఎన్టీటీపీఎస్ ముఖ్య ఇంజినీరు శివరామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

జి.కొండూరు, న్యూస్‌టుడే : చెవుటూరు ప్రాథమిక పాఠశాలలో పని చేసి సాధారణ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినులు పి.మేరీ స్వర్ణలత, స్వప్న ప్రియ రూ.5000 సమకూర్చి పాఠశాలకు అవసరమైన కుర్చీలను హెచ్‌ఎం ఎ.రమాదేవికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాంగణ నియామకాల్లో ప్రతిభ

గొల్లపూడి: తమ కళాశాలలో జరిగిన ప్రాంగణ నియామకాల్లో డిగ్రీ బీకాం చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు గొల్లపూడిలోని నలంద డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఖాసీంషా తెలిపారు. విద్యార్థులు ప్రతిభను కనబరచడం వల్లనే ఎంపికయ్యారని వెల్లడించారు. విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందన: వెలగలేరు శివారు కొల్లేటిగూడెంలో పంచాయతీ బోరు మరమ్మతులకు గురై నీటి కోసం అవస్థలు పడుతున్నామని స్థానికులు సమస్యను 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా కార్యదర్శి మురళీ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి సిబ్బందితో బోరుకు మరమ్మతులు చేయించారు. **- న్యూస్‌టుడే, జి.కొండూరు**

★ కొండపల్లి విద్యుత్తు వినియోగదారుల సేవా కేంద్రం నుంచి ఈలప్రోలు రోడ్డుకు వెళ్లే మార్గం, ఆరు పంపుల కూడలి వద్ద ఉన్న అప్రోచ్‌ల వద్ద వాహనాలు దాటడానికి ఇబ్బందిగా ఉందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారులకు విన్నవించారు. స్పందించిన మున్సిపల్ పాలకవర్గం అప్రోచ్‌ల వద్ద శాశ్వత పరిష్కారం చేపట్టింది. ఐరన్ మెస్‌తో కాంక్రీటను ఏర్పాటు చేసింది. **- న్యూస్‌టుడే, కొండపల్లి**

? తుమ్మలపాలెంలో రహదారి వెంట ఉన్న మురుగు కాలువ పూడిక కుప్పలతో దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. తక్షణమే వాటిని తొలగించాలి. **- వెంకటేశ్వరరావు, స్థానికుడు** ✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. **- వనిత, గ్రామ కార్యదర్శి, తుమ్మలపాలెం - ఇబ్రహీంపట్నం గ్రామీణం**

పరిష్కార దిశగా ప్రయత్నించడంలోనే విజయం

కొండపల్లి, న్యూస్‌టుడే : మానసిక ఒత్తిళ్లున్న వారు వాటిని గుర్తించి పరిష్కార దిశగా ప్రయత్నించడంలోనే మొదటి విజయం ఉంటుందని వాసవ్య మహిళా మండలి ఫౌండేషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కేశవ అన్నారు. కమ్యూనిటీ మానసిక ఆరోగ్య ప్రాజెక్టు కార్యక్రమాన్ని వాసవి మహిళా మండలి కొండపల్లి నాగార్జున జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించింది. ఆయన మాట్లాడుతూ మానసిక ఒత్తిళ్లు ఒక దశ దాటిన తర్వాత శరీరక ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని చెప్పారు. మహిళా మండలి సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తిరువూరు : స్థానిక రాజుపేటలోని 11 కేవీ విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఏఈ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

భవనాలు లేక సతమతం.. పునాదులకే పరిమితం

ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిర్మాణాలు

మైలవరం, న్యూస్‌టుడే

మైలవరం మండలం ఎదురుబీడెంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలోనే అంగన్‌వాడీ కేంద్రానికి శాశ్వత భవన నిర్మాణ పనులను మూడేళ్ల కిందట ప్రారంభించారు. పునాదులపై పిల్లర్లు వేశాక, నిధుల మంజూరులో జాప్యంతో పనులు ఆపేశారు. ఆనాటి నుంచి నేటి వరకు కనీసం అక్కడ ఒక్క ఇటుక రాయి కూడా పడలేదు. ఈ ఏడాది ప్రాథమికోన్నత నుంచి ప్రాథమిక పాఠశాల వర్గీకరణ జరగడంతో, ఖాళీగా ఉన్న ఒక తరగతి గదిలో వచ్చే కొద్దిమందితో కేంద్రాన్ని నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా పదుల సంఖ్యలో నిర్మాణాలు ఎక్కడ వేసి గొంగళి అక్కడే అన్నచందంగా మారడంతో కేంద్రాల్లోని చిన్నారులకు అసౌకర్యాలు తప్పడం లేదు.

మైలవరం మండలం ఎదురుబీడెంలో మూడేళ్లుగా ఇదే పరిస్థితి

లక్ష్యం పూర్తికాక..

అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వతంగా సొంత భవనాల ఏర్పాటు లక్ష్యం పునాదుల్లో పురిటినొప్పులు పడుతోంది. ఐసీడీఎస్ మైలవరం ప్రాజెక్టు పరిధిలో మూడు మండలాలున్నాయి. వైకాపా హయాంలో నాడు- నేడు పేరిట, ఉపాధి హామీ పథకం కింద సొంత భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. దాదాపు 100 కేంద్రాలకు పైగా సొంత భవనాలు లేక సతమతమవుతుంటే, అందులో సగం మంజూరైనా పూర్తి కావడం లేదు. స్థల సమస్యతో కొన్ని గ్రామాల్లో కదలిక లేదు. స్థలాలు కేటాయించిన గ్రామాల్లో పనులు ప్రారంభించినా సగానికి పైగా స్లాబ్ దశలో, కొన్ని పునాదుల్లో, మరికొన్ని చివరి దశలో ఉన్నాయి.

ప్రాజెక్టు పరిధిలో ఇలా..	
మొత్తం కేంద్రాలు	- 243
సొంత భవనాలున్నవి	- 132
మంజూరైనవి	- 42
పూర్తి అయినవి	- 5
అసంపూర్తిగా ఉన్నవి	- 37

తాత్కాలిక గదుల్లో..

ఏళ్ల తరబడి భవనాలు పూర్తికాక పోవడంతో కొన్ని చోట్ల ప్రాథమిక పాఠశాల ఆవరణల్లో, మరికొన్ని చోట్ల అద్దె భవనాల్లోనే చిన్నారులు తిప్పలు పడుతున్నారు. కనీస సౌకర్యాలు ఉండని ఆయా కేంద్రాల్లో పిల్లలకు ఆటల సంగతి దేవుడెరుగు, అక్షరాలు నేర్పడానికి ఇబ్బంది తప్పడం లేదు. దాంతో ఆరు బయట ఉండాల్సిన ఆట వస్తువులూ మూలన దాక్కుంటున్నాయి.

అధికారులు పర్యవేక్షిస్తున్నారు

కొత్త భవనాల నిర్మాణ పనులను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. కొన్ని చోట్ల పనులు ఆగాయి. సొంత భవనాలు లేని కేంద్రాలు పాఠశాలల గదులు, ప్రైవేటు ఇళ్లల్లో కొనసాగుతున్నాయి.
- డి.జోజికటాక్షం, ఇన్‌ఛార్జి సీడీపీవో

ప్రతి పౌరుడిలో చైతన్యం రావాలి

రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్సై లక్ష్మణ్

ఇబ్రహీంపట్నం గ్రామీణం : రోడ్డు భద్రత మాసోత్సవాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇబ్రహీంపట్నం గ్రామీణ మండల పరిధిలోని జాతీయ రహదారి వెంట గ్రామాల్లో పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. నిత్యం తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ప్రతి పౌరుడిలో చైతన్యం తీసుకువచ్చేందుకు గురువారం నుంచి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పన్ను వసూళ్లు వేగవంతం

విస్సన్నపేట : విస్సన్నపేట మండలం నరసాపురంలో ఈ ఆర్థిక సంవత్సరం ఇంటి, కుళాయి పన్ను, లైసెన్స్ ఫీజులను స్వర్ణ పంచాయతీ ద్వారా ఆన్‌లైన్ పేమెంట్ కార్యక్రమం షురూ అయ్యింది. పంచాయతీ కార్యదర్శి జి.స్వాతి ఆధ్వర్యంలో సిబ్బంది ప్రజలను చైతన్యపరచి పన్నులు కట్టిస్తున్నారు. లక్ష్యంలో 30 శాతం ఇప్పటికే పన్నులు చెల్లింపు జరిగినట్లు ఆమె తెలిపారు. మార్చి చివరి వరకు పన్నులు చెల్లించవచ్చన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన తప్పనిసరి

టెంకాయ కొడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, పక్కన నాయకులు

కృష్ణారావుపాలెం (ఎ.కొండూరు), న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు ప్రాథమిక దశ నుంచే సాంకేతిక పరిజ్ఞానం కూడా వృద్ధి చేసుకోవాలని తిరువూరు ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని కృష్ణారావుపాలెంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ బాలుర గురుకులంలో రూ.18.50 లక్షలతో నిర్మించనున్న కంప్యూటర్ ల్యాబ్ భవనానికి ఆయన గురువారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఆర్వో ప్లాంట్, మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి బాలురతో కలిసి భోజనం చేశారు. రాష్ట్ర మాదిగ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ వి.మునియ్య, ఎస్‌ఎంసీ అధ్యక్షురాలు నాగమణి, ప్రిన్సిపల్ కె.సిద్ధయ్య, తెదేపా మండల నాయకులు పాల్గొన్నారు.

లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

తిరువూరు, న్యూస్‌టుడే : మండలంలోని ఆంజనేయపురం సీవీఏపీ(కాన్‌స్టిట్యూన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్) కార్యాలయంలో ఎమ్మెల్యే కొలికపూడి.శ్రీనివాసరావు అధ్యక్షతన స్వర్ణాంధ్ర- 2047 విజన్‌కు సంబంధించి కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్(కేపీఐ)పై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిరువూరు నియోజకవర్గంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాల సాధన, శాఖల వారీగా ప్రగతి స్థితిగతులపై అధికారులతో చర్చించారు. ప్రతి విభాగం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీవీఏపీ జాయింట్ డైరెక్టర్.హనుమంతరావు, ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

ఆపన్నులకు అండగా ఎమ్మెల్యే వసంత

కార్తీక్‌కు ట్రైసైకిల్ అందిస్తున్న తెదేపా నేతలు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆపన్నులకు అండగా నిలుస్తున్నారు. ట్రైసైకిల్ కావాలని అడిగిన రెండు రోజుల్లోనే దివ్యాంగునికి దాన్ని అందజేశారు. ఈ నెల 27న ఎమ్మెల్యే రెడ్డిగూడెంలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొని అక్కడికొచ్చిన మల్లాది కార్తీక్ అనే దివ్యాంగుడిని పలకరించగా తన అవసరం గురించి ఎమ్మెల్యేకు చెప్పాడు. తక్షణమే అతనికి ట్రైసైకిల్ ఇవ్వాలని ఆదేశించగా కూటమి నాయకులు, అధికార యంత్రాంగం రూ.70 వేలు విలువ గల మూడు చక్రాల సైకిల్‌ను గురువారం రెడ్డిగూడెంలో అందజేశారు.

అధ్వానం.. ఉద్యానం

గొల్లపూడి సాయిపురం కాలనీలోని ఉద్యానవనం అధ్వానంగా మారింది. చిన్నారులు ఆడుకోవాల్సిన ప్రాంతం పిచ్చి మొక్కలతో నిండింది. గతంలో ఈ పార్కును కాలనీ అసోసియేషన్ సభ్యులు, దాతల సహకారంతో అభివృద్ధి చేశారు. చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా ఆట పరికరాలను బిగించగా తర్వాత అవి తుప్పు పట్టి పాడైపోయాయి. కొన్నాళ్ల కిందట గొల్లపూడి పంచాయతీ అధికారులు దీన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. కానీ ఉద్యానవనం అభివృద్ధిని పట్టించుకోని పరిస్థితి ఉంది. వందలాది మంది ప్రజలు ఈ కాలనీలో నివాసం ఉంటున్నారు. పార్కును అభివృద్ధి చేస్తే చిన్నారులు, పెద్దలు సాయంత్రం వేళ వచ్చి సేద తీరేందుకు అవకాశం ఉంటోంది. ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన విగ్రహాల చుట్టూ కూడా పిచ్చి మొక్కలు పెరిగాయి. ఇప్పటికైనా సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు ఉద్యానవనం అభివృద్ధికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, గొల్లపూడి**

పిచ్చి మొక్కలతో సాయిపురం కాలనీ పార్కు

ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందిద్దాం

పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులదేనని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. రక్షిత తాగునీటి సరఫరాపై బుధవారం కలెక్టరేట్‌లో ఆయా శాఖల అధికారులతో సమావేశమైన ఆయన నేరుగా పుర వీధుల్లో పరిశీలనకు దిగారు. కొండపల్లి పురపాలికలోని ఇబ్రహీంపట్నం 16వ డివిజన్ పరిధిలో తాగునీటి సరఫరాను ఆయన గురువారం పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఓవర్ హెడ్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సూచించారు. అన్ని ట్యాంకుల వద్ద క్లోరినేషన్, క్లీనింగ్ చేయాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ వెంకటరత్నం, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మట్టి ప్రతిమల తయారీకి చేయూత

కొండపల్లి : మట్టి వినాయక ప్రతిమలకు కావాల్సిన అన్ని ముడి వస్తువులు అందజేసేందుకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కొండపల్లి శాలివాహన సంఘ సభ్యులు కలెక్టర్‌ను గురువారం కలిశారు. ప్రతిమల తయారీకి కావాల్సిన వస్తువుల గురించి ఆయనకు విన్నవించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో శ్రీను ఉన్నారు.

సచివాలయ వ్యవస్థ పనితీరుపై అధ్యయనం

వివరాలు తెలియజేస్తున్న సచివాలయ సిబ్బంది

గొల్లపూడి, న్యూస్‌టుడే : సచివాలయ వ్యవస్థ, పరిపాలన పనితీరుపై అధ్యయనం చేసేందుకు తమిళనాడుకు చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం గొల్లపూడి సచివాలయాన్ని గురువారం సందర్శించింది. పంచాయతీ ఆదాయ వనరులు, సొంత ఆదాయాన్ని పెంచుకోవడం, పన్నుల వసూలు విధానం, ఇతర ఆదాయ మార్గాల ద్వారా గ్రామాభివృద్ధికి నిధులు సమకూర్చుకునే విధానాన్ని సభ్యుల బృందం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు చేరే విధానాన్ని పరిశీలించారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

రికార్డు పరిశీలిస్తున్న తహసీల్దార్ సుశీలాదేవి

రెడ్డిగూడెం : రంగాపురంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలు, ఆరోగ్య ఉప కేంద్రాన్ని తహసీల్దార్ జె.సుశీలాదేవి గురువారం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టి, వారికి ఇస్తున్న పౌష్టికాహార పదార్థాలను పరిశీలించారు. ఆరోగ్య ఉప కేంద్రంలో మందుల లభ్యతపై ఆరా తీశారు. రెడ్డిగూడెం పీహెచ్‌సీని సందర్శించి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ సిబ్బంది ఆమె వెంట ఉన్నారు.

దిగుబడులు పెంచుకునేందుకు శాస్త్రీయ విధానం అమలు

రైతులకు సూచనలిస్తున్న రాజశేఖర్

తిరువూరు, న్యూస్‌టుడే : స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజశేఖర్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంట సాగుపై అన్నదాతలు దృష్టి పెట్టాలని, దిగుబడులు పెంచుకునేందుకు శాస్త్రీయ విధానం పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రయత్నం.. సాధించారు ఉద్యోగం

రంగారావుకు మిఠాయి తినిపిస్తున్న తల్లిదండ్రులు సావిత్రి, సీతారాములు

గంపలగూడెం, ఎ.కొండూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్- 2 ఫలితాల ద్వారా పలువురు యువకులు ఉద్యోగాలు సాధించాలనే కలలను సాకారం చేసుకున్నారు. అందులో గంపలగూడెం మండలం లింగాలకు చెందిన మిరియాల రంగారావు కూడా ఉన్నారు. 2023లో డిగ్రీ పూర్తి చేసిన అతను ఉద్యోగాన్వేషణ ప్రారంభించి, ఆ ఏడాది డిసెంబరులో గ్రూప్-2 పోటీ పరీక్షకు నోటిఫికేషన్ వెలవడటంతో కసరత్తు ప్రారంభించాడు. 2024 ఫిబ్రవరిలో ప్రిలిమ్స్, 2025 ఫిబ్రవరిలో మెయిన్స్ అర్హత సాధించాడు. 2025 ఏప్రిల్‌లో ప్రకటించిన ఫలితాల్లో ఎంపికైనా కోర్టు వివాదాల నేపథ్యంలో నెలల తరబడి నిరీక్షించాడు. తాజాగా వెలువడిన ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ అధికారి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలైన అతని తల్లిదండ్రులు సావిత్రి, సీతారాములు రంగారావుకు మిఠాయిలు తినిపించారు.

తల్లిదండ్రులు పాట్చాబి, పుల్లయ్యతో నాయబ్ రసూల్

ఎ.కొండూరు మండలం మారేపల్లిలో గ్రేడ్- 5 పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న షేక్ నాయబ్ రసూల్ కూడా ఖజానా శాఖలో సీనియర్ అకౌంటెంట్‌గా ఎంపికయ్యాడు. తిరువూరులోని రాజుపేటకు చెందిన అతను 2016లో ఎంబీఏ పూర్తి చేసి 2019లో గ్రామ సచివాలయం కార్యదర్శిగా ఎంపికయ్యాడు. తన లక్ష్యం మేరకు గ్రూప్స్ పోటీ పరీక్షకు సొంతగానే సిద్ధమయ్యాడు. ప్రిలిమ్స్, మెయిన్స్‌లో అర్హత సాధించి 2025లో ధ్రువపత్రాలు వెరిఫికేషన్ కూడా పూర్తయినా ప్రభుత్వ ప్రకటన కోసం 8 నెలల పాటు నిరీక్షించాడు. తాజాగా విడుదల చేసిన ఫలితాల్లో ఖజానా శాఖలో ఉద్యోగం సాధించాడు. అతని తల్లిదండ్రులు పాట్చాబి, పుల్లయ్య సంతోషం వ్యక్తం చేశారు.

పథకాల అమలులో వేగం పెంచండి

మండల అధికారులతో సమీక్షిస్తున్న ఆర్డీవో చైతన్య

మైలవరం, న్యూస్‌టుడే : ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాల నిర్వహణలో మండల స్థాయి అధికారులు వేగం పెంచాలని విజయవాడ ఆర్డీవో కె.చైతన్య సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులతో ఆర్డీవో సమీక్షించారు. బాలికోన్నత పాఠశాలలోని తరగతులు పరిశీలించారు. పల్లె పండగ పేరిట రెండు విడతల్లో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకుని సకాలంలో పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణ పథకంలో నిర్మాణంలో ఉన్న అన్నింటిని వచ్చే ఉగాది నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. పది విద్యార్థుల కోసం రూపొందించిన వంద రోజుల ప్రణాళికపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో అనురాధ, తహసీల్దార్ అబ్దుల్‌దరియా తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవాలయాల్లో భీష్మ ఏకాదశి వేడుకలు

గంపలగూడెం శ్రీరామ భజన మందిరంలో..

గంపలగూడెం, ఎ.కొండూరు, న్యూస్‌టుడే : భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలను గురువారం గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల్లోని వైష్ణవాలయాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు దేవతామూర్తులను అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు విష్ణుసహస్రనామ పారాయణం ఆలపించారు. నెమలి వేణుగోపాల స్వామి ఆలయంలో అర్చకుడు గోపాలాచార్యులు ఆధ్వర్యంలో రుత్వికులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారిణి సంధ్య పర్యవేక్షించారు.

నెమలి వేణుగోపాల స్వామి ఆలయంలో..

దక్షిణామూర్తికి విశేష పూజలు

గోసవీడు(గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని గోసవీడులో గురువారం దక్షిణామూర్తి మూలవిరాట్‌కు భక్తులు విశేష పూజలు నిర్వహించారు. అర్చకుడు కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో స్వామి వారి విగ్రహానికి పంచామృతాభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో అలంకరించి అర్చన చేయగా భక్తులు దర్శించుకున్నారు.

బొర్రగూడెంలో కల్యాణోత్సవం

మైలవరం, న్యూస్‌టుడే : మండల పరిధి బొర్రగూడెంలోని తిరుపతమ్మ, గోపయ్య స్వామి ఆలయంలో అమ్మవారి కల్యాణోత్సవాన్ని ఫిబ్రవరి 1న రాత్రి 8.36 గంటలకు ఆలయ ధర్మకర్త సీహెచ్. సత్యవరప్రసాద్ నేతృత్వంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. 2న ఆలయ ప్రాంగణంలో జలబిందెల కార్యక్రమం, గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

తిరుపతమ్మ, గోపయ్య స్వామి

బాధ్యతల స్వీకరణ

శ్యామ్‌సుందర్‌ను సత్కరిస్తున్న ఎంఈవోలు, హెచ్‌ఎంలు

తిరువూరు: తిరువూరు డివిజనల్ విద్యాశాఖాధికారిగా శ్యామ్‌సుందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిశారు. డివిజన్‌లోని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొని శ్యామ్‌సుందర్‌కు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.

సత్యనారాయణకు ఘన నివాళి


నాదెళ్ల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జవహర్ తదితరులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : ఇటీవల మృతి చెందిన విస్సన్నపేట తెదేపా సీనియర్ నాయకుడు నాదెళ్ల సత్యనారాయణ కుటుంబాన్ని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ గురువారం పరామర్శించారు. నాదెళ్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు యువత జిల్లా నాయకుడు తుమ్మలపల్లి అనిల్, తెలుగు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దమ్మాలపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట: ఇటీవల అనారోగ్యానికి గురైన విస్సన్నపేట మండల సీనియర్ నాయకుడు నెక్కలపు శ్రీనివాసరావు (డాబా శ్రీను)ని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ స్థానికంగా ఆయన నివాసంలో గురువారం పరామర్శించారు. తెదేపా నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు, గొట్టేటి సుబ్రహ్మణ్యం, తెదేపా మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావు, ఆకుల రాధా తదితరులు పాల్గొన్నారు.

బలవంత భూసేకరణ సరికాదు

రైతులతో కలిసి నినాదాలు చేస్తున్న విజ్జు కృష్ణన్, ఆంజనేయులు తదితరులు

మైలవరం, న్యూస్‌టుడే : అమరావతి ఔటర్ రింగురోడ్డు పేరిట అవసరానికి మించి చేయాలనుకుంటున్న బలవంతపు భూసేకరణ మంచిది కాదని, ఐక్య ఉద్యమం ద్వారా అడ్డుకుంటామని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ పేర్కొన్నారు. ఓఆర్ఆర్ భూసేకరణలో భూములు కోల్పోనున్న మైలవరం ప్రాంత రైతులతో గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఆయన సమావేశమయ్యారు. వారి నుంచి వివరాలు సేకరించి కృష్ణన్ మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో జాతీయ ప్రాజెక్టులకు 60 మీటర్ల లోపే భూసేకరణ చేస్తున్నారని, ఓఆర్ఆర్ కోసం 140 నుంచి 250 మీటర్ల వరకు సేకరణకు నోటీసులు ఇవ్వడంతో రైతులు భయాందోళనలు చెందుతున్నారన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ప్రజావసరాల కోసం సేకరణకు ప్రజలతో నేరుగా చర్చించి, అందులో సగం ఆమోదం పొందాలన్నారు. అప్పుడే ఎటువంటి ఇబ్బంది రాదన్నారు. సేకరణలో గ్రామీణ ప్రాంతాల్లో భూ విలువకు 4 రెట్లు, అర్బన్ ప్రాంతాల్లో 2 రెట్లు అధికంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఎటువంటి వివరాలు లేవన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీవీ ఆంజనేయులు, వ్య.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కల్యాణ్, వివిధ సంఘాల నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా గోడ నిర్మాణం

జి.కొండూరు: వెలగలేరు గ్రామ శివారులో కల్కి భగవాన్ ఆలయ సమీపంలో చేపట్టిన గోడ నిర్మాణం వివాదాస్పదంగా మారింది. చాలాకాలంగా రైతులు తమ పొలాలకెళ్లేందుకు నడిచే డొంకను ఆక్రమించి గ్రామానికి చెందిన ఓ మహిళ తన స్థలంలో కలిపేసుకుని అడ్డుగా గోడ నిర్మించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పొలాలకు వెళ్లాలంటే మరో దారి లేకుండా పోయిందని వాపోతున్నారు. డొంకను ఆక్రమించి అడ్డుగా గోడ నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'ఒక్కొక్కటిగా బయట పడుతున్న వైకాపా దుర్మార్గాలు'

కొండపల్లి: తిరుపతి లడ్డూ ప్రసాదంపై సిట్ ఛార్జిషీట్ వైకాపా దుర్మార్గాలను బయటపెట్టిందని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు అన్నారు. గురువారం కొండపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైకాపా దుర్మార్గాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని చెప్పారు. అనంతరం పార్టీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై పలు విమర్శలు చేశారు. కార్యక్రమంలో సీహెచ్ శ్రీను, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వానరాల దాడులు.. ఇంకా ఎన్నాళ్లు?


ఎన్టీటీపీఎస్ ఏ- కాలనీలో కోతుల గుంపు

ఇబ్రహీంపట్నం గ్రామీణ మండల పరిధిలోని అటవీ సమీప గ్రామాలపైనా, కొండపల్లి పురపాలిక ప్రాంతంలో వానరాలు గుంపులుగా దండెత్తుతున్నాయి. ఇళ్లలోకి వచ్చి దొరికిన వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే కరవడానికి మీదకు వస్తుండటంతో ప్రజలు భయపడుతున్నారు. ఇవి పంట పొలాలనూ వదలడం లేదని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. పెద్దలంక, చిన్నలంక, కేతనకొండ గ్రామాల్లో కాపునకు వచ్చిన కూరగాయలను ఇష్టానుసారంగా పీకేస్తుండటంతో సాగుదారులు నష్టపోతున్నారు. దీంతో కాపలా ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. గ్రామాలకు చెందిన బస్టాండు ప్రాంతాల్లో కోతుల దాడి ఎక్కువగా ఉంటోంది. ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్ ఏ- కాలనీతో పాటు బీమరాజు గుట్ట ప్రాంతంలో బుధవారం కోతుల గుంపు ఇళ్లల్లోకి చొరబడి భయానక వాతావరణం సృష్టించడంతో కాలనీ వాసులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వీటి నుంచి తమను కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం**

డాక్యుమెంట్ పోయినది
తూము వాణి, D/o. కాళేశ్వరరావు, ఎర్రమాడు గ్రామము, తిరువూరు (మం.), NTR జిల్లా వాస్తవ్యులు తెలియజేయునది ఎర్రమాడు గ్రామములో సర్వే నెంబరు. # 84/3లో 1.04 సెంట్లు, 84/4లో 2.25 సెంట్లు 140/Cలో 0.95 సెంట్లు 61/3Aలో 1.98 సెంట్లు మొత్తం 6.25 సెంట్లుకు సంబంధించిన 1977/2002 నెంబరు గల డాక్యుమెంట్ ది. 21-01-2026 న మా స్వగృహము నుండి గంపలగూడెం బైక్‌పై వస్తుండగా మార్గమధ్యలో పోయినది. దొరికిన వారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.
✆ 94413 70434

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

విజయవాడ తూర్పు

వంకాయలు-22, టమాటా-15, బెండ-30, పచ్చిమిర్చి-34 కాకర-36, బీర-26/32, క్యాలీ ఫ్లవర్-15/20, క్యాబేజి-16, క్యారెట్-24, దొండ-45, బంగాళదుంప-22, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-34, దోస-24/34, సొర-8/10, పొట్ల-30, అరటికాయ-7/6, చామ దుంప-24, అల్లం-70, మునగ-10/12, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-40, బీట్ రూట్-24, కీరదోస-40, బీన్స్-54, క్యాప్సికమ్-55, చింతకాయలు-60, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 (నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.
- న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

స్పందన: 4వ డివిజన్ గురునానక్ రోడ్డు కనక దుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీలో భూగర్భ డ్రెయినేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానికుడు సురేష్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు. ★ 3వ డివిజన్ శ్రీరామచంద్రనగర్‌లో 3-13/256, 259 విద్యుత్తు స్తంభాలకున్న దీపాలు వెలగడం లేదని స్థానికుడు నాగరాజు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు. ★ మూడో డివిజన్ గుణదల ఈఎస్ఐ రోడ్డు, బైబిల్ స్కూల్ రోడ్లలో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికురాలు అన్నపూర్ణ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో మందులు, పొగ పెట్టించారు. **-న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

సృజనకు పదును

ఈ-వ్యర్థాలతో అద్భుత ఆకృతులు తయారు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

సాధారణంగా ఈ వ్యర్థాలను చాలా మంది చెత్త బుట్టల్లో వేస్తారు. మరికొంత మంది కేజీల లెక్కన అమ్మేస్తారు. ఈ విద్యార్థులు మాత్రం దానికి భిన్నం...ఈ వ్యర్థాలతో అద్భుతమైన, ఎంతో అందమైన వస్తువులను తయారు చేశారు. చెత్త బుట్టల్లో వేస్తే ఏమొస్తుంది గురూ..వాటిని సరైన పద్ధతిలో వినియోగిస్తే ఇంటిని ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకోవచ్చని తయారు చేసిన ఆకృతులు ప్రదర్శించి చూపించారు. సిద్ధార్థ మహిళా కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఈవేస్ట్ క్రాఫ్ట్స్ ఎక్స్‌పో-2కే26 గురువారం నిర్వహించారు. కళాత్మకంగా ఆలోచిస్తే పనికి రానిదంటూ ఏదీ ఉండదని నిరూపించారీ విద్యార్థినులు.. ఆలోచనలకు పదును పెట్టాలే గాని సరికొత్త వస్తువులను ఎటువంటి ఖర్చు లేకుండా తయారు చేసుకోవచ్చంటున్నారు. వీటితో ఇంటిని ఎంతో అందంగా తీర్చిదిద్దుకోవచ్చుంటున్నారు. చివరికి మనం వాడిపడేసిన ఇయర్ ఫోన్ వైరు ముక్కలతో పుష్పాలను తయారు చేశారు. పనికిరాని సీడీలు, కీబోర్డు అంకెలతో గడియారాన్ని రూపొందించారు.

వ్యర్థాలను వివిధ రూపాలుగా మలుస్తూ..

సీడీలు, బొట్టుబిళ్లలు, అట్టముక్కలతో గణనాథుడి ఆకారాన్ని తయారు చేశారు. పనికిరాని బ్యాటరీలు, కాపర్‌వైర్లు, సౌండ్ బాక్స్, మదర్‌బోర్డుతో సీతాకోక చిలుక, మౌస్, కళ్లజోడు, కేబుల్ వైర్‌తో మనిషి ఆకారం, సీడీలు, పువ్వులతో సైకిల్, ఫ్లవర్‌వాజ్ ఇలా వివిధ ఆకృతులను తయారు చేసి భళా అనిపించారు. ఈ వ్యర్థాలను ఉపయోగించే ఓ అద్భుతమైన నగరాన్ని నిర్మించారు. ఇళ్లు, పరిశ్రమలు, బయో గ్యాస్ తయారు చేసే కేంద్రం, పర్యాటకం ఇలా ఎన్నో రూపాలను ఆవిష్కరించారు. ఇవే వస్తువులు బయట కొనుగోలు చేస్తే చాలా ఖరీదు ఉంటాయి. దీన్ని రూపొందించేందుకు కేవలం రూ.5 వేలు మాత్రమే ఖర్చు అయ్యిందని విద్యార్థినులు చెబుతున్నారు.

రూపొందించిన వివిధ ఆకృతులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

సైకిల్ ర్యాలీలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, డీసీపీ కృష్ణకాంత్, ఏసీపీ దామోదర్, సీఐ పవన్‌కిషోర్ తదితరులు

పటమట, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో చేపట్టిన 35 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా 'డ్రగ్స్‌పై దండయాత్ర' నినాదంతో చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం మూడోరోజు కొనసాగింది. ఈ యాత్రలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, డీసీపీ కృష్ణకాంత్‌పటేల్, సెంట్రల్ జోన్ ఏసీపీ దామోదర్, పటమట సీఐ పవన్‌కిషోర్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొని డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత పటమటలంకలోని ఆదిత్య డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థులకు డ్రగ్స్‌తోకలిగే నష్టాలపై అవగాహన కల్పించిన అనంతరం సైకిల్ ర్యాలీగా దర్శిపేట మీదుగా ఎన్ఎస్ఎం స్కూల్‌కు చేరుకున్నారు. అక్కడ విద్యార్థులకు అవగాహన కల్పించి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రామలింగేశ్వరనగర్, ఎన్టీఆర్ సర్కిల్, హైస్కూల్ రోడ్డు, ఏపీఐఐసీ కాలనీ, హైటెన్షన్ రోడ్డు, రామవరప్పాడు రింగ్, హనుమాన్‌నగర్, ప్రసాదంపాడు, ఎనికేపాడు కాలువ కట్ట మీదుగా ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే కళాశాలకు చేరుకుంది.

'కల్తీ నెయ్యితో భక్తుల మనోభావాలు దెబ్బతీశారు'

మాట్లాడుతున్న గద్దె అనురాధ, చిత్రంలో బొప్పన భవకుమార్

పటమట, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న విషయం సిట్ తేల్చిచెప్పిందని ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. ఇది జగన్‌తో పాటు వైకాపా నేతలకు చెంపదెబ్బ లాంటిదన్నారు. గురువారం గురునానక్‌కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఇది నాణ్యత లోపం కాదని.. హిందూ మతంపై జరిగిన నీచమైన దాడి అని మండిపడ్డారు. జగన్ పాలన సమయంలోనే తిరుమల లడ్డూ ప్రసాదం నుంచి నెయ్యి వాసన రావట్లేదని, రెండు రోజులకే లడ్డూ పాడైపోతోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. వైకాపా నేతలకు ధార్మికతన్నా.. భక్తుల మనోభావాలన్నా లెక్క లేదని, దేవుడి ప్రసాదంలో కూడా అవినీతి చేయగలిగే స్థాయికి దిగజారారని మండిపడ్డారు. గత వైకాపా పాలనలో హిందువులపై, హిందూ ఆలయాలపై దాడులు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలందరూ ఈ వాస్తవాలను గమనించాలన్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్ పాల్గొన్నారు.

కొత్త వ్యక్తులతో సమాచారం పంచుకోవద్దు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: పెద్ద మొత్తంలో ఆర్థిక లావాదేవీలు నిర్వహించే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని ఎంఎస్ఎంఈ సీనియర్ మేనేజర్ రాజకుమార్ సూచించారు. వీటి గురించి తెలుసుకుంటే మోసపోకుండా ఉంటారన్నారు. ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులో గురువారం 'సైబర్ సెక్యూరిటీస్ కెపాసిటీ బిల్డింగ్ ఫర్ ఎంఎస్ఎంఈఎస్'పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ ఎటువంటి పరిచయం లేని కొత్త వ్యక్తులకు బ్యాంకు ఖాతాలు, ఆర్థికపరమైన అంశాల గురించి సమాచారం ఇవ్వొద్దన్నారు. అధికారులు అని బెదిరించడం, మాయమాటలు చెప్పి మభ్యపెట్టడంపై చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీరి బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మలినేని రాజయ్య మాట్లాడుతూ సైబర్ నేరాలపై వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు అవగాహన ఉండాలనే లక్ష్యంతో సదస్సు నిర్వహించామన్నారు. ఛాంబర్ ఉపాధ్యక్షుడు పాలడుగు లక్ష్మణరావు, దిల్లీకి చెందిన ఎంఎస్ఎంఈ అధికారి కేపీఎన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన తప్పనిసరి

కార్యక్రమంలో యూసీడీ అధికారులు, డీబీఆర్సీ ప్రతినిధులు

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాలు, ప్రభుత్వ సేవలపై కార్మికులు అవగాహన పెంచుకోవాలని యూసీడీ ప్రాజెక్టు అధికారి పి.వెంకటనారాయణ పేర్కొన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్(డీబీఆర్సీ) ఆధ్వర్యంలో గురువారం మొబైల్ వాహనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులకు సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా జీవన భద్రతను మెరుగు పరుచుకోవచ్చని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికుల హక్కులను కాపాడడం, జీవనోపాధి భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ-శ్రమ్ కార్డు, ఆరోగ్య బీమా, పింఛన్లు వంటి కీలకమైన ప్రభుత్వ పథకాలను పొందే దిశగా ముందుకు సాగాలన్నారు. కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీబీఆర్సీ ప్రతినిధులు రమాదేవి, రమేష్, యూసీడీ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండ ప్రాంతవాసుల జాబితా సిద్ధం చేయాలి

ఎన్టీఆర్ కలెక్టరేట్: పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచనల మేరకు కొండ ప్రాంతవాసుల జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. కొండ ప్రాంత వాసులంతా ఒక్క మాటపై నిలబడితే, త్వరలో కార్యరూపం దాల్చి.. గృహాలు మంజూరైతే అందరీ కష్టాలు తీరతాయన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46వ డివిజను లంబాడిపేటకు చెందిన నివాసితులు గురువారం కలెక్టరేట్‌కు వచ్చారు. కొండ ప్రాంతంలోని తమ ఇళ్లను స్వచ్ఛందంగా ఖాళీ చేస్తామని వారు కలెక్టర్‌కు తెలిపారు. నిరుపేదలమైన తమకు పక్కా ఇళ్లు కేటాయించాలని విన్నవించారు. వారివెంట ప్రత్తిపాటి శ్రీధర్, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

డిజిటల్ లైబ్రరీ సేవలు బలోపేతం

సమావేశంలో వీసీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ సాయిసుధీర్, డైరెక్టర్ సుధ

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆరోగ్య విశ్వవిద్యాలయం అనుబంధ వైద్య కళాశాలల్లో డిజిటల్ లైబ్రరీ సేవలను బలోపేతం చేసే లక్ష్యంతో ఎన్టీఆర్ మెడ్‌నెట్ కన్సార్షియం పనితీరు మెరుగ్గా ఉండాలని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. విశ్వవిద్యాలయంలో ఎన్టీఆర్ మెడ్‌నెట్, డిజిటల్ లైబ్రరీ 28వ కౌన్సిల్ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో లైబ్రేరియన్లు, విద్యార్థులకు ఈ-వనరులు, డిజిటల్ లైబ్రరీ సేవలు సమర్థంగా ఉపయోగించడానికి పలు కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. బోధన, అభ్యాసం, క్లినికల్ పరిశోధనలకు మెరుగైన మద్దతును నిర్ధారిస్తూ అన్ని అనుబంధ కళాశాలలకు తాజా జర్నల్స్, పాఠ్య పుస్తకాలను అందుబాటులో ఉంచాలని తీర్మానించారు. సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ టి.సాయిసుధీర్, ఫైనాన్స్ అధికారి టి.కృష్ణ, పబ్లికేషన్స్ డైరెక్టర్ డాక్టర్ కె.సుధ, సిద్ధార్థ వైద్య కళాశాల ఆచార్యులు పి.అనిల్‌కుమార్, ఇంజినీర్ కె.ఎల్.ఆర్.కె.ప్రసాద్, అసిస్టెంట్ లైబ్రేరియన్ టి.పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఖేలో ఇండియా గేమ్స్ విజేతలకు అభినందన

సెపక్ తక్రాలో రజత పతకం సాధించిన రాష్ట్ర బృందంతో శాప్ ఛైర్మన్ రవినాయుడు, అధికారులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఖేలో ఇండియా బీచ్ గేమ్స్, వింటర్ గేమ్స్‌లో పతకాలు సాధించిన పలువురు క్రీడాకారులను గురువారం ఛైర్మన్ అనిమిని రవినాయుడు అభినందించారు. డయ్యూలోని గోగ్లా బీచ్‌లో జరిగిన 2వ ఎడిషన్ ఖేలో ఇండియా బీచ్ గేమ్స్-2026లో రాష్ట్రానికి చెందిన పురుషుల సెపక్ తక్రా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. అదేవిధంగా ఈనెల 26వ తేదీ వరకు లడఖ్‌లో జరిగిన 6వ ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో రాష్ట్రానికి చెందిన ఎం.జస్సీరాజ్ ఐస్ ఫిగర్ స్కేటింగ్ సీనియర్స్ విభాగంలో, డి.చంద్రమౌళి హైస్పీడ్ స్కేటింగ్ లాంగ్ ట్రాక్ సీనియర్స్ విభాగాల్లో రజత పతకాలు సొంతం చేసుకున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులు గురువారం శాప్ ఛైర్మన్ రవినాయుడును నగరంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను ఆయన అభినందించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: హైటెన్షన్ తీగల మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు గుణదల ఈఈ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రభావంతో శ్రీరామచంద్రనగర్, నాగార్జుననగర్, ఆయుష్ హాస్పిటల్ ప్రాంతాల్లో కరెంటు ఉండదని ఆయన వెల్లడించారు.

అల్లుకున్న పొదలు...తొలగిస్తే మేలు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఎనిమిదో డివిజన్‌లో డీవీమానర్ హోటల్ వెనుకవైపు రోడ్డులో విద్యుత్తు స్తంభానికి పొదలు అల్లుకున్నాయి. కొన్ని రోజుల నుంచి అవి ఉన్నా పట్టించుకోవడం లేదు. వర్షం కురిసినప్పుడు విద్యుదాఘాతం చోటుచేసుకొనే అవకాశం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటిని అధికారులు తొలగించాలని కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

రక్షణ కంచె లేని నియంత్రిక

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: నాలుగో డివిజన్ శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ వీర కాకాని రోడ్డు, 8వ రోడ్డు కలిసే మలుపులో విద్యుత్తు నియంత్రిక, ఫ్యూజ్ బాక్సు ప్రమాదకరంగా ఉన్నాయి. రాత్రి సమయంలో వాహన చోదకులకు కనపడక తగులుతున్నారు. తక్కువ ఎత్తులో ఉండడంతో చిన్న పిల్లలకు ప్రమాదం పొంచి ఉంది. చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు విన్నవిస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు.

డ్రెయిన్‌లో తాగునీటి పైపులైన్

గుణదల (పటమట), న్యూస్‌టుడే: స్థానిక రెండో డివిజన్‌లోని మాచవరం డౌన్ శ్మశానం ఎదురు రోడ్డులో డ్రెయిన్‌లో తాగునీటి పైపులైన్ ఉంది. పైప్ లైన్ పగిలినా లేదా లీకేజీ వచ్చినా కలుషిత నీరు తాగునీటిలో కలిసే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోండి

పుస్తక సమీక్ష కార్యక్రమంలో ఫాదర్ అనిల్ కుమార్, వర్షిత, ప్రసాదరావు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: పుస్తకాలను చదివితే విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, ఇతర ప్రయోజనాలు కలుగుతాయని, పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని ఆంధ్రా లయోల కళాశాల పరీక్షల నియంత్రణాధికారి ఫాదర్ కె.అనిల్‌కుమార్ అన్నారు. కళాశాల ఫాదర్ గొర్డెన్ గ్రంథాలయం ఆధ్వర్యంలో అరిందం చౌదరి రచించిన 'డిస్కవర్ ది డైమండ్ ఇన్ యూ' పుస్తక సమీక్ష కార్యక్రమం గురువారం కళాశాలలో జరిగింది. కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఇ.సాయి వర్షిత పుస్తకాన్ని సమీక్షిస్తూ భవిష్యత్తు గమనంపై నియంత్రణ సాధించడానికి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి. ఈ నియంత్రణ విజయాన్ని మీ కళ్ల ముందుకు తీసుకువస్తుంది. జీవితంలో విజయం రెండు సార్లు వస్తుంది. ఒకసారి మనస్సులో రెండోది వాస్తవం. సచిన్ టెండూల్కర్, రతన్ టాటా వంటి వ్యక్తులు ఈ లక్షణాలను అవగాహన చేసుకొని సమాజానికి ఉపయుక్తంగా జీవించారని పేర్కొంది. గత 12 ఏళ్లుగా కళాశాలలో పుస్తకాల సమీక్ష కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని గ్రంథాలయాధికారి జి.ఎ.ప్రసాదరావు వివరించారు. ఈ కార్యక్రమానికి చందన కావ్య సమన్వయకర్తగా, పుస్తకానికి మెంటర్‌గా రాంబాబు వ్యవహరించారు.

నైపుణ్యాలు పెంపొందించుకోండి

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : సిద్ధార్థ మహిళా కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ వ్యర్థాల క్రాఫ్ట్ ఎక్స్‌పో-2026ను ప్రిన్సిపల్ వి.వి.సుబ్రహ్మణ్యకుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సృజన, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ వ్యర్థాలతో 80 మంది విద్యార్థులు 45 ఆకృతులను తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి కాంతి పాల్గొన్నారు. అనంతరం విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

కొలువులకు ఎంపిక

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నలంద డిగ్రీ కళాశాలలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ముత్తూట్ ఫిన్‌కార్ప్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు. 80 మంది విద్యార్థులకు రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 28 మంది కొలువులకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం.అనూరాధ, కళాశాల ఉపాధి కల్పనాధికారి బి.చంద్రగిరి తెలిపారు.

మేధో సంపత్తి హక్కులపై సదస్సు

సిస్టర్ క్యాండీని సత్కరిస్తున్న శివకుమారి, రోజ్ మేరీ, శ్రీలక్ష్మి తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రా లయోల కళాశాల వృక్షశాస్త్రం, బయో టెక్నాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'నవోన్నతి, పరిశోధన, అభివృద్ధిలో మేధస్సు సంపత్తి హక్కుల పాత్ర' అంశంపై గురువారం సదస్సు నిర్వహించారు. లయోల ఇంజినీరింగ్ కళాశాల ఐక్యూఏసీ సమన్వయకర్త సిస్టర్ క్యాండీ విచ్చేసి ఆధునిక జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థలో మేధో సంపత్తి హక్కుల ప్రాధాన్యతను వివరించారు. అకడమిక్ పరిశోధన, పారిశ్రామిక నవోన్నతి, సాంకేతిక బదిలీ రంగాల్లో ప్రాముఖ్యతను ఆమె తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.శివకుమారి, వృక్ష శాస్త్ర విభాగాధిపతి రోజ్ మేరీ, జీవ సాంకేతిక శాస్త్ర విభాగాధిపతి శ్రీలక్ష్మీ సామంచిలు పర్యవేక్షించారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు సన్మానం

నటులు మురళీ మోహన్, రాజేంద్రప్రసాద్‌లను గజమాలతో సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పద్మశ్రీ అవార్డు గ్రహీతలు నటులు రాజేంద్రప్రసాద్, మురళీమోహన్‌లను హైదరాబాద్‌లో వారి స్వగృహాలకు వెళ్లి మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న గురువారం అభినందించారు. గజమాల, శాలువాలతో వారిని సత్కరించారు. తెలుగు భాష ఉన్నంత కాలం వారి నటించిన చిత్రాలకు ఆదరణ లభిస్తుందని తెలిపారు. తెలుగు వారు గర్వించేలా ఇద్దరికి పద్మశ్రీ అవార్డులు ప్రదానం చేసిన కూటమి ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

జగన్మాత సేవలో మంత్రి అచ్చెన్నాయుడు

మంత్రికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏసీ రంగారావు, స్థానాచార్య శివప్రసాద శర్మ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను మంత్రి కె.అచ్చెన్నాయుడు గురువారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సహాయ కమిషనర్ రంగారావు, స్థానాచార్య శివప్రసాద శర్మ ఆయనకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ఎలక్ట్రికల్ ఇంజినీర్‌కు సేవా పురస్కారం



శ్రీవాస్తవ నుంచి అవార్డు అందుకుంటున్న డీఆర్ఎం మోహిత్ సొనాకియా, సురేష్‌బాబు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: విజయవాడ డివిజన్ విద్యుత్తు నిర్వహణ విభాగం జోనల్ స్థాయిలో ఉత్తమ పని తీరును కనబర్చిన విజయవాడ సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్(నిర్వహణ) తోట సురేష్‌బాబు రైల్వే విశిష్ట పురస్కారం(జోనల్ బెస్ట్ ఎఫీషియన్సీ షీల్డ్) అందుకున్నారు. రైల్వే వారోత్సవాల్లో భాగంగా గురువారం రైల్ నిలయంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో డీఆర్ఎం మోహిత్ సొనాకియాతో కలిసి రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు సురేష్‌బాబుకు అభినందనలు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని కార్మికుడి దుర్మరణం

కృష్ణలంక, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఢీకొని కార్మికుడు దుర్మరణం చెందారు. కృష్ణలంక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అవివాహితుడైన చెరుకుపల్లి శివకృష్ణ(39) ప్రెస్‌లో పనిచేస్తూ వాంబే కాలనీలో నివాసం ఉంటున్నారు. ఈక్రమంలో గురువారం ఉదయం ఆఫీసుకు సంబంధించిన కొరియర్ తీసుకునే నిమిత్తం బస్‌స్టేషన్‌కు వచ్చారు. పని ముగించుకున్న అనంతరం బస్‌స్టేషన్ మధ్య గేటు నుంచి ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. అదే సమయంలో మధ్య గేటు నుంచి బయటకు వస్తున్న గుడివాడ డిపో పల్లెవెలుగు(గుడివాడ-విజయవాడ) బస్సు ముందున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. దీంతో శివకృష్ణ తీవ్రంగా గాయపడి ఘటనా స్థలంలోనే మృతిచెందారు. సమాచారం అందుకున్న కృష్ణలంక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌ను, బస్సును స్టేషన్‌కు తరలించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

సచివాలయ వ్యవస్థ పనితీరుపై అధ్యయనం

వివరాలు తెలియజేస్తున్న సచివాలయ సిబ్బంది

గొల్లపూడి, న్యూస్‌టుడే : సచివాలయ వ్యవస్థ, పరిపాలన పనితీరుపై అధ్యయనం చేసేందుకు తమిళనాడుకు చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం గొల్లపూడి సచివాలయాన్ని గురువారం సందర్శించింది. పంచాయతీ ఆదాయ వనరులు, సొంత ఆదాయాన్ని పెంచుకోవడం, పన్నుల వసూలు విధానం, ఇతర ఆదాయ మార్గాల ద్వారా గ్రామాభివృద్ధికి నిధులు సమకూర్చుకునే విధానాన్ని సభ్యుల బృందం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు చేరే విధానాన్ని పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందన: ★ కంచికచర్ల అరుంధతికాలనీలో మురుగు కాలువలలో వ్యర్థాలు చేరి నీరు రహదారి పైకి చేరుతుందని కాలనీకి చెందిన భాస్కరరావు ఫిర్యాదు చేశారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి ప్రియాంక సిబ్బందితో కాలువల్లో వ్యర్థాలు తొలగింపజేసి మురుగు పారేలా చర్యలు చేపట్టారు.
★ కంచికచర్ల ఇందిరా కాలనీలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని కాలనీకి చెందిన రమణయ్య ఫిర్యాదు చేశారు. స్పందించిన ఏఈ దిబ్బయ్య సిబ్బందితో మరమ్మతులకు గురైన దీపాలను మార్పించారు. ★ కంచికచర్ల ప్రణీత కాలనీలో తాగునీటి కుళాయిల సీలలు పగిలి తాగునీరు వృథాగా పోతోందని కాలనీకి చెందిన హరిబాబు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరసింహారావు కుళాయిలకు సీలలు ఏర్పాటు చేశారు. **-న్యూస్‌టుడే, కంచికచర్ల**

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

రెడ్డిగూడెం : రంగాపురంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలు, ఆరోగ్య ఉప కేంద్రాన్ని తహసీల్దార్ జె.సుశీలాదేవి గురువారం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టి, వారికి ఇస్తున్న పౌష్టికాహార పదార్థాలను పరిశీలించారు. ఆరోగ్య ఉప కేంద్రంలో మందుల లభ్యతపై ఆరా తీశారు. రెడ్డిగూడెం పీహెచ్‌సీని సందర్శించి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ సిబ్బంది ఆమె వెంట ఉన్నారు.

ఇక నిరంతరాయ త్రీఫేజ్ విద్యుత్తు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

వ్యవసాయ అవసరాలకు మాదిరిగా ఇకపై గ్రామాల్లో గృహాలకు 24 గంటలు త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా ఇవ్వడానికి చర్యలు చేపట్టారు. రీవ్యాప్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డీఎస్‌ఎస్) ఫేజ్-1లో భాగంగా అవసరమైన విద్యుత్తులైన్, నియంత్రికల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. నియోజకవర్గంలో ప్రస్తుతం కంచికచర్ల, చందర్లపాడు, వీరులపాడు మండలాల్లోని 15 గ్రామాల్లో ఈ పనులు చేపట్టగా.. అవి పూర్తికావొచ్చాయి.
★ ఆర్‌డీఎస్‌ఎస్ ఫేజ్-1లో రూ.8.30 కోట్లతో పనులు చేపట్టారు. ఈ నిధులతో ఎనిమిది విద్యుత్తు ఫీడర్ల పరిధిలో 11 కేవీ విద్యుత్తు లైన్ 48 కిలోమీటర్ల మేర, 55 నియంత్రికలు ఏర్పాటు చేస్తారు.
★ ఎల్‌టీ త్రీఫేజ్ విద్యుత్తులైన్ 15 కిలోమీటర్ల పొడవున విస్తరించి 11 కేవీ నియంత్రికలు నాలుగు ఏర్పాటు చేశారు. ఇందులో రూ.5.28 కోట్ల పనులు పూర్తి చేశారు. ఇంకా రూ.3.01 కోట్ల విలువైన పనులు చేయాల్సి ఉంది.
★ 15 వ్యవసాయ ఫీడర్ల నుంచి గ్రామాల్లో గృహ విద్యుత్తు వినియోగానికి ప్రత్యేక లైన్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రెండు ఫీడర్ల పరిధిలో పనులు కొనసాగుతున్నాయి. చందర్లపాడు మండలం రామన్నపేటలో 33 కేవీ విద్యుత్తు లైన్, నియంత్రికలు ఏర్పాటు పనులు పూర్తయ్యాయి.

జరుగుతున్న 33 కేవీ విద్యుత్తు లైన్ పనులు

అవాంతరాలు తొలగించేందుకు..

★ వ్యవసాయ అవసరాలకు తొమ్మిది గంటలు త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేస్తుండగా ఆ సమయంలో మాత్రమే గ్రామాల్లో గృహాలకు సరఫరా అయ్యేది. మిగిలిన 15 గంటల సమయం సింగిల్‌ఫేజ్ విద్యుత్తు సరఫరా చేసేవారు. దీనివల్ల వినియోగదారులు లోఓల్టేజీ, బ్రేక్‌డౌన్, జంపర్‌కట్ తదితర విద్యుత్తు అవాంతరాలతో ఇబ్బందులు పడుతున్నారు. ★ ఆర్‌డీఎస్‌ఎస్ ఫేజ్-1లో వ్యవసాయ విద్యుత్తులైన్‌ను విభజిస్తున్నారు. గృహావసరాలకు ప్రత్యేక 11 కేవీ, 33 కేవీ విద్యుత్తు లైన్, నియంత్రికలు ఏర్పాటు చేస్తున్నారు. ★ దీనివల్ల నిరంతరం నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా అవుతుంది.

మార్చి ఆఖరుకు పనులు పూర్తి

ఆర్‌డీఎస్‌ఎస్ ఫేజ్-1లో పనులు మార్చి నెలాఖరుకల్లా పూర్తిచేస్తాం. మిగిలిన గ్రామాల్లో ఫేజ్-2లో విద్యుత్తు లైన్ ఏర్పాటు చేస్తాం. వ్యవసాయ విద్యుత్తు ఫీడర్లను విభజిస్తున్నాం. దీంతో గ్రామాలకు 24 గంటలు త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా అవుతుంది. - **ప్రభు, ఏడీఈ**

వైకాపా పాలనలో తిరుమల పవిత్రతకు భంగం

ఆలయాన్ని శుద్ధి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, నాయకులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి భక్తుల మనోభావాలు, తిరుమల పవిత్రతను వైకాపా ప్రభుత్వం దెబ్బతీసిందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య విమర్శించారు. ఈ మేరకు నిరసనగా గురువారం ఆయన తిరుమలగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని శుద్ధి చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తప్పు జరిగిందని పశ్చాత్తాపం కూడా లేకుండా ఎదురు దాడి చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు ప్రారంభం

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

చందర్లపాడు, న్యూస్‌టుడే: చందర్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్ భవన నిర్మాణానికి, కోనాయపాలెంలో సీఎస్ఐ చర్చి ఆవరణలో శుభ కార్యక్రమాల నిర్వహణకు నియోజకవర్గ తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మార్కపూడి వరకుమార్ తల్లి శాంతమ్మ జ్ఞాపకార్థం నిర్మించనున్న షెడ్ నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం భూమి పూజ చేశారు. ఎన్ఎస్పీ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, తెదేపా మండల అధ్యక్షుడు మేకల సుధాకర్, సహకార సంఘ అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్, సర్పంచి మార్కపూడి వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళల శిక్షణ పూర్తి

నందిగామ గ్రామీణం: పల్లగిరి గ్రామంలో ఎస్సీ మహిళలకు గరికపాడు కేవీకే ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన టైఅండ్‌డై శిక్షణ గురువారం ముగిసింది. కేవీకే గృహవిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రభావతి మహిళలకు వస్త్రాలపై పువ్వులు, గింజలు, ఆకులు, వేర్ల నుంచి తీసిన సహజసిద్ధ రంగులను అద్దడంపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు. శిక్షణ పొందిన 35 మంది మహిళలు చేతిరుమాళ్లు, చీరలు, చున్నీలు, బెడ్‌షీట్లను తయారు చేశారు. వీరిని సర్పంచి రవికిరణ్ రెడ్డి అభినందించారు.

ధ్రువపత్రాలు అందుకున్న వారితో శాస్త్రవేత్త ప్రభావతి

వైభవంగా కల్యాణ మహోత్సవాలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ శివాలయంలో రామలింగేశ్వరస్వామి మాఘమాస కల్యాణ మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం స్వామివారికి స్థానాచార్యులు బాలశశాంకమౌళి, వేదపండితులు బాలకృష్ణశాస్త్రి, ప్రసాద్ మహన్యాసపూర్వక రుద్రాభిషేకం చేశారు. శుకశ్యామలాంబను లలితాత్రిపురసుందరిగా అలంకరించి కుంకుమార్చన చేశారు. వెచ్చా మాధవి ఆధ్వర్యంలో అమ్మవారికి సారె సమర్పించారు. వాసవీలలితా జ్ఞానవాహిని మహిళలు విష్ణుసహస్రనామ పారాయణం చేశారు. శివాలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీరాఘవకుమార్, ఈవో కె.సురేష్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పారాయణం చేస్తున్న మహిళలు

లలితాత్రిపురసుందరిగా శుకశ్యామలాంబ

1న విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవం

నందిగామ సాయిఅయ్యప్ప దేవాలయంలో ఫిబ్రవరి 1న నవనాగేంద్ర, ఆంజనేయస్వామి, శనైశ్చర స్వామి విగ్రహాల ప్రతిష్ఠ తృతీయ వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ఛైర్మన్ శాఖమూరు వంశీధర్ తెలిపారు. భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

జగ్గయ్యపేట: ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పురస్కరించుకుని పట్టణంలోని పలు దేవాలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో కమిటీ సభ్యుడు చింతా నాగేశ్వరరావు దంపతుల సహకారంతో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, ఆనందసాయి ఆలయంలో భక్తులు సామూహికంగా భగవద్గీత, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.
★ పట్టణంలోని చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 31న ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఏకాదశమహన్యాసం, రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

పథకాల అమలులో వేగం పెంచండి

మైలవరం: ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాల నిర్వహణలో మండల స్థాయి అధికారులు వేగం పెంచాలని విజయవాడ ఆర్డీవో కె.చైతన్య సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులతో ఆర్డీవో సమీక్షించారు. బాలికోన్నత పాఠశాలలోని తరగతులు పరిశీలించారు. పల్లె పండగ పేరిట రెండు విడతల్లో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకుని సకాలంలో పూర్తి చేయాలన్నారు. గృహ పథకంలో నిర్మాణంలో ఉన్న అన్నింటిని వచ్చే ఉగాది నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. పది విద్యార్థుల కోసం రూపొందించిన వంద రోజుల ప్రణాళికపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో అనురాధ, తహసీల్దార్ అబ్దుల్‌దరియా పాల్గొన్నారు.

మట్టి ప్రతిమల తయారీకి చేయూత

కొండపల్లి : మట్టి వినాయక ప్రతిమలకు కావాల్సిన అన్ని ముడి వస్తువులు అందజేసేందుకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కొండపల్లి శాలివాహన సంఘ సభ్యులు కలెక్టర్‌ను గురువారం కలిశారు. ప్రతిమల తయారీకి కావాల్సిన వస్తువుల గురించి ఆయనకు విన్నవించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో శ్రీను ఉన్నారు.

ఎక్సైజ్ ఎస్సై పోస్టుకు ఎంపిక

కొల్లూరు లక్ష్మి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని లింగాలపాడు గ్రామానికి చెందిన కొల్లూరు లక్ష్మి గ్రూప్-2 ద్వారా ఎక్సైజ్ ఎస్సై పోస్టుకు ఎంపికయ్యారు. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి, నందిగామలో ఇంటర్, చెన్నైలో బీఫార్మసీ, ఎం.ఫార్మసీ పూర్తిచేశారు. 2019లో గ్రామసచివాలయ గ్రేడ్-5 సెక్రటరీగా ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం విజయవాడ జక్కంపూడి సచివాలయ గ్రేడ్-4 సెక్రటరీగా పనిచేస్తున్నారు. గ్రూప్-2 పరీక్షల కోసం నాలుగు మాసాల సెలవులో ఉండి సిద్ధమయ్యారు. గ్రూప్-2 ఫలితాల్లో జోన్-2లో ఎక్సైజ్ ఎస్సై పోస్టుకు ఎంపికయ్యారు. భర్త, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ విషయం సాధించానని ఆమె తెలిపారు.

ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందిద్దాం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులదేనని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. రక్షిత తాగునీటి సరఫరాపై బుధవారం కలెక్టరేట్‌లో ఆయా శాఖల అధికారులతో సమావేశమైన ఆయన నేరుగా పుర వీధుల్లో పరిశీలనకు దిగారు. కొండపల్లి పురపాలికలోని ఇబ్రహీంపట్నం 16వ డివిజన్ పరిధిలో తాగునీటి సరఫరాను ఆయన గురువారం పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఓవర్ హెడ్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సూచించారు. అన్ని ట్యాంకుల వద్ద క్లోరినేషన్, క్లీనింగ్ చేయాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ వెంకటరత్నం, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రమాదకరంగా డ్రెయిన్లు.. భయంతో స్థానికులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని డ్రెయిన్లపై ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మెలు పలుచోట్ల విరిగి ప్రమాదకరంగా మారాయి. బస్టాండ్ ఎదురుగా, ప్రధాన రహదారుల పక్కన డ్రెయిన్లపై దిమ్మెలు లేకపోవడంతో అటుగా ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. బస్టాండ్ ఎదురుగా డ్రైనేజీ గుంతలు బయటకు కనిపించడంతో.. దుర్వాసన, దోమలు విపరీతంగా పెరిగి స్థానిక దుకాణదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని పలుచోట్ల ఇదే పరిస్థితి ఉండడంతో దుకాణదారులు సొంత ఖర్చులతో డ్రెయిన్లపై సిమెంట్ దిమ్మెలు ఏర్పాటు చేసుకుంటున్నారు. వార్డు కౌన్సిలర్లకు, మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా.. సమస్యను పరిష్కరించడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ★ పట్టణంలోని మిట్టగూడెం వెళ్లే ప్రధాన మార్గం మధ్యలో కాలువపై సిమెంట్ దిమ్మెలు విరిగి ప్రమాదకరంగా మారాయి. దీనిపై మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపినా ఎవరూ స్పందించడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయిన్లపై సిమెంట్ బిల్లలు ఏర్పాటు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

మిట్టగూడెంలో రహదారి మధ్యలో కాలువపై విరిగిన సిమెంట్ దిమ్మె

పశుపోషకులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: పశుపోషకులు ప్రభుత్వ రాయితీలను వినియోగించుకోవాలని మండల తెదేపా అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి సూచించారు. మండలంలోని పాతకంచల గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరం జరిగింది. శిబిరాన్ని వీరంకి వీరాస్వామి ప్రారంభించారు. పోస్టర్లు ఆవిష్కరించారు. లింగాలపాడు పశువైద్యాధికారి చంద్రశేఖరనాయక్ పశువులను పరీక్షించారు. గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. పల్లగిరిలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ మోసెస్‌వెస్లీ ప్రారంభించారు. 300 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. మాగల్లు పశువైద్యశాల వీఏఎస్ సాగరిక 50 పశువుల్లో గర్భకోశ వ్యాధులను పరీక్షించారు.

పాతకంచలలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వీరాస్వామి తదితరులు

పల్లగిరిలో జీవాలకు నట్టల నివారణ మందు వేస్తున్న డీడీ మోసెస్‌వెస్లీ

భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచండి

సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కంచికచర్ల, న్యూస్‌టుడే : అమరావతి ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) పరిధిలో కోల్పోతున్న తమ భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచాలని కోరుతూ కంచికచర్ల సబ్‌రిజిస్ట్రార్ నాగేశ్వరావుకు రైతులు గురువారం వినతిపత్రం అందజేశారు. బహిరంగ మార్కెట్లో తమ భూముల ధర ఎక్కువగా ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ విలువలు మాత్రం అందుకు అనుగుణంగా పెంచలేదన్నారు. దీనివల్ల ప్రభుత్వం రైతులకు ఇచ్చే నష్టపరిహారం తగ్గుతుందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

తాగునీరు కలుషితంపై ఆందోళన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాగల్లు రంగా బొమ్మ సెంటరులో పబ్లిక్ కుళాయి ద్వారా తాగునీరు కలుషితంగా సరఫరా అవుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పబ్లిక్‌కుళాయి పైపులైన్ పలుచోట్ల లీకై కలుషితనీరు సరఫరా అవుతోందని, ఇది తాగేందుకు వీలుపడటం లేదని స్థానిక మహిళ భవానీ ఆందోళన వ్యక్తం చేశారు. పైపులైన్‌కు మరమ్మతులు చేయాలని కోరారు.

వ్యర్థాల సేకరణ

నందిగామ గ్రామీణం: మునగచర్ల గ్రామంలో గురువారం స్వచ్ఛరథం ద్వారా కార్మికులు వ్యర్థాలను సేకరించారు. స్థానికుల నుంచి అట్టలు, ఇనుము, ప్లాస్టిక్ వస్తువులు తీసుకుని.. వాటికి బదులుగా కిరాణా సరకులు ఇస్తున్నారు. ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

రైతులకు ఇష్టం లేకుండా ఓఆర్ఆర్ నిర్మించలేరు..!

రైతులతో కలిసి నిరసన తెలుపుతున్న విజాకృష్ణన్

వీరులపాడు, న్యూస్‌టుడే : రైతులందరూ కలిసి ఐక్యంగా ఉద్యమిస్తే ఫలితం ఉంటుందని, రైతులకు ఎల్లవేళలా అఖిలభారత కిసాన్ సభ(ఏఐకేఎస్), సంయుక్త కిసాన్ మోర్చా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అండగా ఉంటాయని ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజాకృష్ణన్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం పొన్నవరం క్రాస్‌రోడ్ (అర్జున్ నగర్) వద్ద బాహ్య వలయ రహదారి (ఓఆర్ఆర్) నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ కంచికచర్ల, వీరులపాడు మండలాల రైతులు, రైతు సంఘం నాయకులతో కలిసి విజాకృష్ణన్ నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఓఆర్ఆర్ కోసం బలవంతపు భూ సేకరణ జరుగుతుందని, నోటిఫికేషన్‌లో ఎంత వెడల్పుతో భూమిని సేకరిస్తున్నారో తెలపకపోవడం ఇందుకు నిదర్శనమన్నారు. రైతులకు ఇష్టం లేకుండా, సముచితమైన నష్ట పరిహారం ఇవ్వకుండా ఓఆర్ఆర్‌ని నిర్మించలేరన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి వీరాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

డీవైఈవోగా గురునాథం బాధ్యతల స్వీకరణ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ డీవైఈవోగా యు.గురునాథం గురువారం బాధ్యతలు స్వీకరించారు. మైలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా, కంచికచర్ల ఇన్‌ఛార్జి ఎంఈవో-1గా పనిచేస్తున్న ఆయన్ను స్థానిక డీవైఈవోగా(ఎఫ్ఏసీ) నియమించారు. డివిజన్లో విద్యాప్రమాణాలు పెంపునకు కృషిచేస్తానని నూతన డీవైఈవో చెప్పారు. ఇప్పటివరకు డీవైఈవోగా పనిచేసిన శ్యామసుందరరావు తిరువూరుకు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన డీవైఈవోకు ఎంఈవోలు ఎం.పద్మ, బి.బాలాజీ, పాల్‌కెనడి, శ్యామ్‌సుందర్ శుభాకాంక్షలు తెలిపారు. నందిగామ డీవైఈవోను పీఆర్టీయూ, ఏపీటీఎఫ్, ఎస్టీయూ, నోబుల్ టీచర్స్ అసోసియేషన్, సీపీఎస్ జిల్లా కన్వీనర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు గురువారం డెమోక్రటిక్ పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను ఆధ్వర్యంలో స్టడీమెటీరియల్ పంపిణీ చేశారు. నిపుణులైన ఉపాధ్యాయులు ఈ మెటీరియల్ రూపొందించారని, పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు. సి, డి గ్రేడ్ విద్యార్థులకు ఈ పుస్తకాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పి.విజయలక్ష్మి, డీపీఆర్టీయూ మండల అధ్యక్షుడు డి.రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెటీరియల్ అందుకున్న విద్యార్థులతో డీపీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను

వాగులో జారి పడి వ్యక్తి మృతి

వీరులపాడు: ప్రమాదవశాత్తు వాగులో జారిపడి వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం పెద్దాపురంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దాపురం గ్రామానికి చెందిన చెరుకుపల్లి వెంకటేశ్వర్లు(41) గ్రామ శివారులో ఏనుగుగడ్డ వాగు సమీపాన పశువులు మేపుతున్నారు. ఈ క్రమంలో పశువును వాగులో దిగువకు తోలే ప్రయత్నంలో పొరపాటున కాలుజారి నీటిలో పడిపోగా, చుట్టుపక్కల ఉన్న వారు వాగు నుంచి అతన్ని బయటకు లాగారు. అప్పటికే వెంకటేశ్వర్లు మృతి చెందారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య చెరుకుపల్లి రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ జయకృష్ణ తెలిపారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు సన్మానం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పద్మశ్రీ అవార్డు గ్రహీతలు నటులు రాజేంద్రప్రసాద్, మురళీమోహన్‌లను హైదరాబాద్‌లో వారి స్వగృహాలకు వెళ్లి మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న గురువారం అభినందించారు. గజమాల, శాలువాలతో వారిని సత్కరించారు. తెలుగు భాష ఉన్నంత కాలం వారి నటించిన చిత్రాలకు ఆదరణ లభిస్తుందని తెలిపారు. తెలుగు వారు గర్వించేలా ఇద్దరికి పద్మశ్రీ అవార్డులు ప్రదానం చేసిన కూటమి ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

మొక్కజొన్న యాజమాన్యంపై శిక్షణ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మొక్కజొన్నలో సమగ్ర పంట యాజమాన్యంపై వత్సవాయిలోని పోచవరం రైతులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం డీడీఏ వెంకటేశ్వర్లు, సేద్య విభాగ శాస్త్రవేత్త డా.పి.ఎన్.శివప్రసాద్, మండల ఉద్యాన అధికారి నీలిమ ఆధ్వర్యంలో. రైతులకు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మొక్కజొన్న పంటలో చీడపీడల యాజమాన్యం, పద్ధతులు, జీవన ఎరువుల ఉపయోగాలపై పలు సూచనలిచ్చారు.

తిరువూరు, న్యూస్‌టుడే : స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజశేఖర్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంట సాగుపై అన్నదాతలు దృష్టి పెట్టాలని, దిగుబడులు పెంచుకునేందుకు శాస్త్రీయ విధానం పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయి: కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు

నానయ్యకు కన్నీటి వీడ్కోలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: అంబారుపేట గ్రామానికి చెందిన సత్యమ్మతల్లి దేవాలయ మాజీ ఛైర్మన్, వైకాపా సీనియర్ నాయకుడు గరికపాటి భాస్కరం అలియాస్ నానయ్యకు గురువారం గ్రామస్థులు, వివిధపార్టీల నాయకులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన పాడెను ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎం.జగన్మోహనరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభానులు మోశారు. ఆయన భౌతికకాయానికి మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు, వైకాపా జిల్లా కన్వీనర్ దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు నివాళులర్పించారు. నానయ్య చిత్రపటానికి 'కీట్స్' నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో శిక్షణ పొందుతున్న యువకులు నివాళులర్పించారు.

జూదరుల అరెస్టు

కంచికచర్ల, న్యూస్‌టుడే : కంచికచర్ల జగనన్న కాలనీలోని ఒక ఇంట్లో జూదం ఆడుతున్న 9 మందిని గురువారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై పి.విశ్వనాథం తెలిపారు. టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సహాయంతో జరిపిన దాడిలో 9 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.25,340 నగదు, 10 చరవాణులు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కొండ ప్రాంతవాసుల జాబితా సిద్ధం చేయాలి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచనల మేరకు కొండ ప్రాంతవాసుల జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. కొండ ప్రాంత వాసులంతా ఒక్క మాటపై నిలబడితే, త్వరలో కార్యరూపం దాల్చి.. గృహాలు మంజూరైతే అందరి కష్టాలు తీరతాయన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46వ డివిజను లంబాడిపేటకు చెందిన నివాసితులు గురువారం కలెక్టరేట్‌కు వచ్చారు. కొండ ప్రాంతంలోని తమ ఇళ్లను స్వచ్ఛందంగా ఖాళీ చేస్తామని వారు కలెక్టర్‌కు తెలిపారు. నిరుపేదలమైన తమకు పక్కా ఇళ్లు కేటాయించాలని విన్నవించారు. వారి వెంట ప్రత్తిపాటి శ్రీధర్, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

CHANGE OF NAME
I, **NALAMALA REVANTH KUMAR (Old Name)**, S/o. **NALLAMALA SAMBASIVA RAO**, aged about **38 years**, Residing at D.No.1-67/1, Gudem Madhavaram, Veerullapadu Mandal, NTR District, Andhra Pradesh - 521 181, do hereby solemnly affirm that in some of my early educational and official records, my surname was wrongly recorded as **NALAMALA REVANTH KUMAR** due to clerical/typographical error. So, I have changed my name from NALAMALA REVANTH KUMAR to **NALLAMALA REVANTH KUMAR** and shall hereafter be known and called by the name **NALLAMALA REVANTH KUMAR** for all purposes.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

కలెక్టరేట్‌లో కొండ ప్రాంత వాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

కొండ ప్రాంతవాసుల జాబితా సిద్ధం చేయాలి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచనల మేరకు కొండ ప్రాంత వాసుల జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. కొండ ప్రాంత వాసులంతా ఒక్క మాటపై నిలబడితే, త్వరలో కార్యరూపం దాల్చి.. గృహాలు మంజూరైతే అందరి కష్టాలు తీరతాయన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46వ డివిజను లంబాడిపేటకు చెందిన నివాసితులు గురువారం కలెక్టరేట్‌కు వచ్చారు. కొండ ప్రాంతంలోని తమ ఇళ్లను స్వచ్ఛందంగా ఖాళీ చేస్తామని వారు కలెక్టర్‌కు తెలిపారు. నిరుపేదలమైన తమకు పక్కా ఇళ్లు కేటాయించాలని విన్నవించారు. వారివెంట ప్రత్తిపాటి శ్రీధర్, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందన: ☆ ఉవిల్‌రావు నగర్ రాకేష్ పబ్లిక్ స్కూల్ ఆవరణలోని రోడ్డు మార్గంపై చెత్త తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్త తీయించారు. ☆ సామారంగం చౌక్ ప్రాంతంలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన మంచినీటి విభాగం అధికారులు ఆ ప్రాంతంలో మంచినీటి పరీక్షలు చేశారు.– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? బ్రైజర్‌పేట ఐదో వీధిలో కుక్కల బెడద అధికంగా ఉంది. - **రాము, స్థానికుడు** ✔ వాటిని పట్టేందుకు చర్యలు తీసుకుంటాం. - **సోమశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్.** ? వాగు సెంటర్ వద్రుపేట కొండ ప్రాంతంలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతోంది. - **శేఖర్, స్థానికుడు.** ✔ ఆ ప్రాంతంలో మంచినీటి పరీక్షలు నిర్వహిస్తాం. - **రామకృష్ణ, మంచినీటి విభాగం ఏఈ.** – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు సన్మానం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పద్మశ్రీ అవార్డు గ్రహీతలు నటులు రాజేంద్రప్రసాద్, మురళీమోహన్‌లను హైదరాబాద్‌లో వారి స్వగృహాలకు వెళ్లి మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న గురువారం అభినందించారు. గజమాల, శాలువాలతో వారిని సత్కరించారు. తెలుగు భాష ఉన్నంత కాలం వారి నటించిన చిత్రాలకు ఆదరణ లభిస్తుందని తెలిపారు. తెలుగు వారు గర్వించేలా ఇద్దరికి పద్మశ్రీ అవార్డులు ప్రదానం చేసిన కూటమి ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

నటులు మురళీ మోహన్, రాజేంద్రప్రసాద్‌లను గజమాలతో సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న

వైకాపా నాయకులకు శిక్ష పడాలి

నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ రాకేష్, తెదేపా నాయకులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించిన వైకాపా నాయకులకు శిక్ష పడాలని రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ అన్నారు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ దర్యాప్తు సంస్థ లడ్డు ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు స్పష్టంగా తేలిందని చెప్పారు. అయినా వైకాపా నాయకుల వైఖరి మారకపోవడం విడ్డూరంగా ఉందని.. నిరసిస్తూ పాతబస్తీ బ్రాహ్మణవీధిలోని వసంత మల్లికార్జున స్వామి ఆలయాన్ని గురువారం తెదేపా నాయకులు, ఆలయ ఛైర్మన్ పిళ్లా సుదర్శనరావుతో కలిసి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ శుద్ధి చేశారు. అనంతరం మహాపాపం నిజం అని కరపత్రాలు ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం నాణ్యత లోపం కాదని హిందువులపై జరిగిన నీచమైన దాడి అని అన్నారు. భక్తుల మనోభావాలను లెక్క చేయకుండా దేవుడి ప్రసాదంలో సైతం అవినీతికి పాల్పడిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని విమర్శించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రాజు సోలంకి, గణపా రాము, విజయలక్ష్మి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొరవడిన పర్యవేక్షణ..

అధ్వానంగా పారిశుద్ధ్యం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

ఇంద్రకీలాద్రిపై పారిశుద్ధ్యానికి పెద్ద పీట వేయాలని ఉన్నతాధికారులు ప్రతి నెల సిబ్బందికి ప్రత్యేక అవగాహనా తరగతులు నిర్వహిస్తున్నా నటరాజ మండప మార్గం అంచు వరకు పిచ్చిమొక్కలు ఎగబాకుతున్నాయి. 2017లో ఈ ప్రాంతంలో రూ.కోటి వెచ్చించి రాశివనాన్ని అభివృద్ధి చేశారు. ఇటీవల నూతన అన్నదాన భవనం అభివృద్ధి పనుల్లో భాగంగా రాశివనంలో కొంత భాగం మల్లేశ్వరాలయ మెట్లమార్గానికి వినియోగించారు. రాశివనానికి పక్కన ఉన్న భాగాన్ని పారిశుద్ధ్య సిబ్బంది పట్టించుకోవడం మానేయడంతో భక్తులు వేసిన ప్రసాదాల కవర్లతో ఈ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది.

★ మరో వైపు దుర్గమ్మ దర్శనం చేసుకున్న భక్తులు నటరాజ మండప మార్గం మీదుగా మల్లేశ్వరాలయాన్ని దర్శించుకుంటారు. ఆలయ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతోపాటు పాములు కూడా ఈ ప్రాంతంలో సంచరిస్తున్నాయని భక్తులు ఆందోళన చెందుతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు దేవస్థానం ప్రతి నెల రూ.లక్షలు సిబ్బంది వేతనాల నిమిత్తం వెచ్చిస్తోంది. అయిన సరైన ఫలితం కనిపించడం లేదని భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



నటరాజస్వామి మండప మార్గం వరకు ఎగబాకిన పిచ్చిమొక్కలు

★ దుర్గగుడి పరిసరాలు అపరిశుభ్రంగా మారడంపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ రజనీ ప్రియను సంప్రదించగా పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తామన్నారు. ప్రసాదాల కవర్లు వేయకుండా బోర్డులు ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఇంద్రకీలాద్రిపై కళా ప్రదర్శనలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై వారాంతపు కళా ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకునే విధంగా నిర్వహిస్తున్నట్లు దుర్గగుడి ఈవో శీనానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30న భావం, రాగం, తాళం, మేళవించిన భరత నాట్యంతో అమ్మవారికి నీరాజనం సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 31న, ఫిబ్రవరి 1 తెలుగువారి శాస్త్రీయ కళావైభవాన్ని చాటిచెప్పే కూచిపూడి నృత్య విన్యాసం భక్తులను అలరిస్తుందని తెలిపారు. సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా కళాకారులతో సంప్రదాయ నృత్య ప్రదర్శనలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ట్రస్ట్ బోర్డు మరుగుదొడ్లు చాలా ఖరీదు

రెండింటికి రూ.5 లక్షలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

దుర్గగుడిలో అధికారులు ఏది చేపట్టినా రూ.లక్షలు దాటుతుంది అనడానికి ట్రస్టు బోర్డు సభ్యుల కోసం నిర్మించిన వాష్ రూమ్స్ నిదర్శనం. బోర్డు మారినప్పుడల్లా వారికి అనుగుణంగా ఖరీదైన బల్లలు, కుర్చీలు, సోఫాలు, ఏసీలు కొనుగోలు చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు పోటీ పడతారు. గడిచిన వైకాపా పాలనలో పైలా సోమినాయుడు, కర్నాటి రాంబాబు ఛైర్మన్లుగా ట్రస్టు బోర్డులు ఏర్పాటు చేశారు. అందుకోసం అధికారులు రూ.50 లక్షలు ఖర్చు పెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బొర్రా రాధాకృష్ణ ఛైర్మన్‌గా ట్రస్టు బోర్డు వేసిన తర్వాత కూడా ఖర్చు ప్రభావం తగ్గలేదు. ఛైర్మన్, సభ్యుల కోసం వేర్వేరుగా కార్యాలయాలు ఏర్పాటు చేశారు. అందుకోసం కుర్చీలు, బల్లలు, సోఫాలు సర్వసాధారణం. గతంలో ఏకైక కార్యాలయంలోనే ఒక వాష్ రూమ్ ఛైర్మన్‌కు, మరొకటి సభ్యులు, వారితోపాటు వచ్చిన అతిథులు వినియోగించుకుంటారు. రెండు కార్యాలయాలు కావడంతో అదనంగా రూ.5 లక్షలు వెచ్చించి మరో రెండు వాష్ రూమ్‌లు ఏర్పాటు చేయడం చర్చనీయాంశమైంది.

నేత్ర పర్వం.. ఎదుర్కోలు ఉత్సవం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వార్లకు గురువారం ఎదుర్కోలు ఉత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. పవిత్ర కృష్ణా జలాలను మంగళ వాయిద్యాలతో భక్త బృందాలు ఆలయానికి తీసుకొచ్చారు. ఉత్సవమూర్తులకు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య రుత్వికులు మంగళ స్నానాలు చేయించారు. ఈసందర్భంగా శ్రీసుదర్శన సంపుటిత నారసింహ హోమాన్ని నిర్వహించారు. శ్రీవారికి సహస్ర గులాబీలతో అర్చన చేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సన్యాసిరావు, అర్చకులు ఉభయదాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జగన్మాత సేవలో మంత్రి అచ్చెన్నాయుడు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను మంత్రి కె.అచ్చెన్నాయుడు గురువారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజల చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సహాయ కమిషనర్ రంగారావు, స్థానాచార్య శివప్రసాద శర్మ ఆయనకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

మంత్రికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏసీ రంగారావు, స్థానాచార్య శివప్రసాద శర్మ

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాలు, ప్రభుత్వ సేవలపై కార్మికులు అవగాహన పెంచుకోవాలని యూసీడీ ప్రాజెక్టు అధికారి పి.వెంకటనారాయణ పేర్కొన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్(డీబీఆర్సీ) ఆధ్వర్యంలో గురువారం మొబైల్ వాహనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులకు సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా జీవన భద్రతను మెరుగు పరుచుకోవచ్చని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికుల హక్కులను కాపాడడం, జీవనోపాధి భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ-శ్రమ్ కార్డు, ఆరోగ్య బీమా, పింఛన్లు వంటి కీలకమైన ప్రభుత్వ పథకాలను పొందే దిశగా ముందుకు సాగాలన్నారు. కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీబీఆర్సీ ప్రతినిధులు రమాదేవి, రమేష్, యూసీడీ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో యూసీడీ అధికారులు, డీబీఆర్సీ ప్రతినిధులు

రైల్వే ఉద్యోగికి పురస్కారం

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: విజయవాడ డివిజన్ విద్యుత్తు నిర్వహణ విభాగం జోనల్ స్థాయిలో ఉత్తమ పని తీరును కనబర్చిన విజయవాడ సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్(నిర్వహణ) తోట సురేష్ బాబు రైల్వే విశిష్ట పురస్కారం(జోనల్ బెస్ట్ ఎఫీషియన్సీ షీల్డ్) అందుకున్నారు. రైల్వే వారోత్సవాల్లో భాగంగా గురువారం రైల్ నిలయంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో డీఆర్ఎం మోహిత్ సొనాకియాతో కలిసి రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు సురేష్‌బాబుకు అభినందనలు తెలిపారు.



శ్రీవాస్తవ నుంచి జ్ఞాపిక అందుకుంటున్న డీఆర్ఎం మోహిత్ సొనాకియా, సురేష్‌బాబు

నేటి దుర్గగుడి సమాచారం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 3 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు వస్త్రాలంకరణ సేవ, 4 గంటలకు దేవి ఖడ్గమాలార్చన నిర్వహిస్తారు.

ఉదయం 5 గంటల నుంచి క్యూలైన్‌లో భక్తులను అనుమతిస్తారు. యాగశాలలో ఉదయం 6.30 గంటలకు గణపతి హోమం, 7 గంటలకు రుద్ర హోమం, 7.30 గంటలకు నవగ్రహ శాంతి హోమం, 8 గంటలకు మృత్యుంజయ హోమం, 8.30 గంటలకు చండీహోమం నిర్వహిస్తారు. ప్రాకార మండపంలో ఉదయం 7.30 గంటలకు లక్ష కుంకుమార్చన, 8 గంటలకు శ్రీచక్ర నవావరణార్చన, మల్లేశ్వరాలయ ప్రాంగణంలో 9 గంటలకు శాంతి కల్యాణం ఆర్జిత సేవలుగా చేస్తారు.

మధ్యాహ్నం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పంచ భోగ నివేదన చేస్తారు. ఈ సమయంలో సాధారణ క్యూలైన్లు, వీఐపీ, ప్రోటోకాల్ దర్శనాలు ఉండవు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దర్శనాలకు భక్తులను అనుమతిస్తారు.

సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన సేవ(గురువారం మాత్రమే). 6 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు నివేదన, వేద స్వస్తి, పంచ హారతులు నిర్వహిస్తారు. ఈ సమయంలో అన్ని దర్శనాలు నిలిపివేస్తారు.

రాత్రి 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు.

★ ప్రతి రోజు రాహుకాలంలో నటరాజ స్వామి ఆలయ ప్రాంగణంలో రాహుకేతు పూజలు నిర్వహిస్తారు. ఆర్జిత సేవలకు టికెట్ రుసుము చెల్లించిన భక్తులను మాత్రమే అనుమతిస్తారు. www.kanakadurgamma.com,https:///www.aptemples.ap.gov.in వెబ్ సైట్ల ద్వారా ఆర్జిత సేవా టికెట్లు, ఇతర సమాచారం అందుబాటులో ఉంది. వాట్సాప్ నంబరు 95523 00009 ఆర్జిత సేవలు, దర్శనం టికెట్లు, విరాళాలను ఇచ్చేందుకు అవకాశం ఉంది.

★ ఉదయం 11 నుంచి 3 గంటల వరకు మల్లికార్జున మహా మండపం రెండో అంతస్తులో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తారు.

★ దుర్గగుడి ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ మెట్లమార్గం, అర్జునవీధిలో ఆన్‌లైన్ కౌంటర్లలో దర్శనం, ఆర్జిత సేవల టికెట్లు తీసుకునేందుకు వీలుగా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. దాతలు విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

ప్రత్యక్ష పరిశీలనతో పూర్తి అవగాహన



పరిశ్రమ పర్యటనకు ఇంజినీరింగ్ విద్యార్థులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: రైల్వేలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ వ్యాగన్ వర్క్ షాప్ ప్రాజెక్టు మేనేజర్ వి.శాంసన్ దేవకుమార్ విద్యార్థులకు వివరించారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో రూట్ రిలే ఇంటర్ లాకింగ్ సిస్టమ్‌పై రెండు రోజుల పరిశ్రమ పర్యటన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండియన్ రైల్వేకు సంబంధించిన ఆధునిక రూట్ రిలే ఇంటర్ లాకింగ్ సిస్టమ్ పని తీరును, భద్రతా ప్రమాణాలు, నియంత్రణ విధానాలను ప్రత్యక్షంగా వివరించినట్లు చెప్పారు. తరగతి గదుల్లో నేర్చుకున్న సిద్ధాంత జ్ఞానాన్ని పరిశ్రమ స్థాయిల్లో ప్రత్యక్షంగా చూడడం వల్ల విద్యార్థులకు వాస్తవిక అవగాహన పెరిగిందన్నారు. ఈ పర్యటనలో కళాశాల ప్రిన్సిపల్ శరవణకుమార్, ఈసీఈ విభాగాధిపతి బాలకృష్ణ, అధ్యాపకులు సత్యనారాయణ, వజ్రలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రక్షణ గోడ నిర్మాణానికి భూమిపూజ

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొండ ప్రాంత ప్రజల సౌకర్యార్థం రూ.15 లక్షలతో రక్షణ గోడ నిర్మాణం చేపడుతున్నట్లు సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు తెలిపారు. 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు, ఒడగు వారివీధి కొండ ప్రాంతంలో గురువారం రక్షణ గోడ పునర్నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్షణ గోడ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర దృష్టికి తీసుకు వెళ్లగా సాధారణ నిధుల నుంచి మంజూరు చేశారని అన్నారు. పనులు నాణ్యతతో పాటుగా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ రాజేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అశోక్, స్థానికులు నాగరాజు, సురేష్, రమణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజలో సీపీఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు, ఏఈ రాజేష్, స్థానికులు

సినిమాలు

ఓం శాంతి శాంతి శాంతి, మన శంకరవరప్రసాద్ గారు: జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). **త్రిముఖ:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), నవరంగ్(గవర్నరుపేట), పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట). **దేవగుడి:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్). **జగన్నాథ్:** పీవీఆర్ మాల్(బందరు రోడ్డు). **మన శంకరవరప్రసాద్‌గారు:** అలంకార్. **నారీ నారీ నడుమ మురారి:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). **అనగనగా ఒకరాజు:** జయరామ్, అలంకార్. **అనగనగా ఒకరాజు, భర్త మహాశయులకు విజ్ఞప్తి:** జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). **భర్త మహాశయులకు విజ్ఞప్తి:** స్వాతి(భవానీపురం).

– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

దేవాలయం శుద్ధి

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం హెచ్‌బీకాలనీలోని శ్రీకృష్ణ ప్రార్థనా మందిరాన్ని తెదేపా నాయకులు గురువారం శుభ్రం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మందిరం ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కల్తీ లడ్డూతో హిందువుల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. ఆలయాల ప్రతిష్ఠను కించపరిచారని తెలిపారు. నాయకులు రామయ్య, స్రవంతి, ఆలీ, సురేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మందిరం శుభ్రం చేయడంలో పాల్గొన్న తెదేపా నాయకులు

డిజిటల్ లైబ్రరీ సేవలు బలోపేతం

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఆరోగ్య విశ్వవిద్యాలయం అనుబంధ వైద్య కళాశాలల్లో డిజిటల్ లైబ్రరీ సేవలను బలోపేతం చేసే లక్ష్యంతో ఎన్టీఆర్ మెడ్‌నెట్ కన్సార్షియం పనితీరు మెరుగ్గా ఉండాలని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. విశ్వవిద్యాలయంలో ఎన్టీఆర్ మెడ్‌నెట్, డిజిటల్ లైబ్రరీ 28వ కౌన్సిల్ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో లైబ్రేరియన్లు, విద్యార్థులకు ఈ-వనరులు, డిజిటల్ లైబ్రరీ సేవలు సమర్థంగా ఉపయోగించడానికి పలు కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. బోధన, అభ్యాసం, క్లినికల్ పరిశోధనలకు మెరుగైన మద్దతును నిర్ధారిస్తూ అన్ని అనుబంధ కళాశాలలకు తాజా జర్నల్స్, పాఠ్య పుస్తకాలను అందుబాటులో ఉంచాలని తీర్మానించారు. సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ టి.సాయిసుధీర్, ఫైనాన్స్ అధికారి టి.కృష్ణ, పబ్లికేషన్స్ డైరెక్టర్ డాక్టర్ కె.సుధ, సిద్ధార్థ వైద్య కళాశాల ఆచార్యులు పి.అనిల్ కుమార్, ఇంజినీర్ కె.ఎల్.ఆర్.కె.ప్రసాద్, అసిస్టెంట్ లైబ్రేరియన్ టి.పవన్‌కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో వీసీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ సాయిసుధీర్, డైరెక్టర్ సుధ

'కూటమి నాయకుల దుష్ప్రచారం తగదు'

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వైకాపాకు హిందువులను దూరం చేసేందుకే కూటమి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని వైకాపా నాయకులు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్ ఆరోపించారు. దుర్గగుడి టోల్‌గేటు వద్ద వైకాపా నాయకులు కామధేను అమ్మవారిని గురువారం దర్శించుకొని గురువారం కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సీబీఐ రిపోర్టులో కూటమి ప్రభుత్వం చెప్పినట్లు లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు కలిసిన నెయ్యి వినియోగించలేదన్న విషయం తేలిందన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ భాగ్యలక్ష్మి, వైకాపా నాయకులు గౌతం రెడ్డి, కర్నాటి రాంబాబు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఎల్ఓసీ పత్రం అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి సహకారంతో ఎల్ఓసీ పత్రం మంజూరైంది. 37వ డివిజన్‌కు చెందిన టి.రామకృష్ణ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆయనకు వైద్యం నిమిత్తం ప్రభుత్వం రూ.8 లక్షలు ఎల్ఓసీ మంజూరు చేసింది. ఆ పత్రాన్ని గురువారం రామకృష్ణ కుటుంబ సభ్యులకు భవానీపురంలోని కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కార్పొరేటర్ మాధురి లావణ్య తదితరులు అందజేశారు.

జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి నియామకం

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటరీ కమిటీ కార్యదర్శిగా తనను నియమించినట్లు ముగడా భవానీ గురువారం తెలిపారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆశీస్సులతో బీసీ మహిళగా తనకు అవకాశం ఇచ్చారని తెలిపారు. తన భర్త 30 ఏళ్లుగా పార్టీకి సేవలు అందించారని, ఆయనతో పాటు తాను పార్టీ కోసం కృషి చేస్తున్నానని వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఎంపీ శివనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



భవానీ

మనస్తాపంతో యువకుడి బలవన్మరణం

చిట్టినగర్, న్యూస్‌టుడే: లంబాడీపేట షరీఫ్ వీధిలో చొక్కర పద్మ ఉంటున్నారు. ఆమె కబేళా వద్ద ఓ హోటల్‌లో పని చేస్తున్నారు. కుమారుడు జశ్వంత్(21) ఓ కంపెనీలో రుణాల విభాగంలో పని చేస్తున్నాడు. తనతో పని చేస్తున్న అమ్మాయిని ప్రేమిస్తున్నట్లు తల్లికి చెప్పాడు. తమ సామాజికవర్గం కాదని, పైగా ఆమె వయసులో చాలా పెద్దదని తల్లి అంగీకరించలేదు. ఇటీవల ఆ అమ్మాయికి వివాహం కుదిరిందని తెలుసుకున్న జశ్వంత్ మనస్తాపంతో ఉన్నాడు. ఈనేపథ్యంలో గురువారం తల్లిని కబేళా వద్ద దించి ఇంటికి వచ్చి తలుపులు వేసుకున్నాడు. ఈ క్రమంలో పక్క వీధిలో పద్మ కుమార్తె ఉంటుంది. ఆమె ఇంటికి వచ్చి చూడగా.. సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. చుట్టు పక్కల వారి సాయంతో దించి చూస్తే అప్పటికే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి తల్లి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అత్తింటి వేధింపులపై కేసు

చిట్టినగర్, న్యూస్‌టుడే: వివాహితను భర్త కుటుంబ సభ్యులు వేధిస్తున్నట్లు కొత్తపేట పోలీసులకు గురువారం ఫిర్యాదు అందింది. అంబాపురం 8వ వీధిలో కుంచపు రమణ, అశోక్ దంపతులు ఉంటున్నారు. 14 ఏళ్ల కిందట వివాహమైంది. ఇద్దరు సంతానం. కొంత కాలంగా భర్త కుటుంబ పోషణ పట్టించుకోకుండా ఇబ్బంది పెడుతున్నాడు. అకారణంగా కొట్టడం, తిట్టడం చేస్తున్నాడు. అత్త, వదిన కూడా వేధించడంతో భరించలేక పోలీసులకు ఫిర్యాదు చేయగా చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆస్పత్రి నిర్వాహకులను మోసగించిన వ్యక్తిపై..

భవానీపురం, న్యూస్‌టుడే: ఆసుపత్రి నిర్వాహకులను మోసగించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి... భవానీపురంలోని ఒక ఆసుపత్రిలో బి.రవికుమార్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. ఆ ఆసుపత్రిలో కిరణ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తి మూడేళ్లుగా రిసెప్షనిస్టుగా పని చేస్తున్నాడు. అతను ఆసుపత్రికి వచ్చే పేషెంట్ల నుంచి డబ్బులు కట్టించుకుని నిర్వాహకులకు చెల్లించకుండా మోసగించాడు. కిరణ్‌కుమార్‌రెడ్డి విషయాన్ని గమనించిన వైద్యుడు వినోద్‌కుమార్ అతడిని ప్రశ్నించాడు. దీంతో డబ్బులను తీసుకున్నట్లు అంగీకరించాడు. మోసానికి పాల్పడిన డబ్బులు రూ.20 లక్షలు ఉండగా రూ.4.5 లక్షలు తిరిగి చెల్లిస్తానని అంగీకరించాడు. ఆ డబ్బులను గత ఏడాది నవంబరు, డిసెంబరులో ఇస్తానని చెప్పాడు. అయితే డబ్బులు ఇవ్వకుండా కిరణ్‌కుమార్ రెడ్డి తప్పించుకుని తిరుగుతున్నాడు. దీంతో ఆసుపత్రి మేనేజర్ రవికుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పెద్ద మొత్తంలో ఆర్థిక లావాదేవీలు నిర్వహించే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని ఎంఎస్ఎంఈ సీనియర్ మేనేజర్ రాజకుమార్ సూచించారు. వీటి గురించి తెలుసుకుంటే మోస పోకుండా ఉంటారన్నారు. ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులో గురువారం 'సైబర్ సెక్యూరిటీస్ కెపాసిటీ బిల్డింగ్ ఫర్ ఎంఎస్ఎంఈఎన్'పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ ఎటువంటి పరిచయం లేని కొత్త వ్యక్తులకు బ్యాంకు ఖాతాలు, ఆర్థికపరమైన అంశాల గురించి సమాచారం ఇవ్వొద్దన్నారు. అధికారులు అని బెదిరించడం, మాయమాటలు చెప్పి మభ్యపెట్టడంపై చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీరి బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ మధ్య

ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారా!

సీఐ కొత్తూరు కిషోర్‌బాబుతో ఫోన్ ఇన్ రేపు

కిషోర్‌బాబు

ఈనాడు హితోడు

గాంధీనగర్, న్యూస్‌టుడే : సత్యనారాయణపురం మూడో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పరిధిలో ట్రాఫిక్ సమస్యలు ఇబ్బంది పెడుతున్నాయా? పెండింగ్ చలానాలు, ట్రాఫిక్ నిబంధనల గురించి తెలుసుకోవాలా? దుకాణాల వద్ద ఆక్రమణలు, రహదారుల వెంట అనధికార హాకర్లతో ఇబ్బందులా.. ఈ తరహా సమస్యలను సదరు ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిషోర్‌బాబుకు మీరే నేరుగా తెలియజేయవచ్చు. ఆయన స్పందించి ఆయా సమస్యలకు పరిష్కార మార్గం చూపుతారు. ఇంకెందుకు ఆలస్యం 'ఈనాడు' నిర్వహించే 'ఫోన్ ఇన్' కార్యక్రమానికి ఫోన్ చేయ్యండి.

94906 17759 | 31.1.26 (శనివారం) | మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

? నందమూరినగర్ మూడో వీధి గుంతలమయంగా మారింది. – రవీంద్ర, స్థానికుడు ✔ గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. – సతీష్, ఏఈ, సర్కిల్–2

? ప్రకాష్‌నగర్ ఎన్టీఆర్ బొమ్మ వద్ద పక్కకాలువలో పూడిక పేరుకుపోయింది. – అప్పారావు, స్థానికుడు ✔ పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తీయిస్తాం. – రాజ్‌కుమార్, శానిటరీ అధికారి – న్యూస్‌టుడే, పాయకాపురం

మర్యాదపూర్వక కలయిక

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : నగరి శ్రీగీత మందిరం ఆశ్రమానికి చెందిన పుండరిక వరదనందన స్వామిజీ గురువారం ఆంధ్రప్రభ కాలనీలోని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణును మర్యాదపూర్వకంగా కలిశారు. హిందూ ధర్మం తదితర అంశాలపై చర్చించుకున్నారు.

నిరుద్యోగం రూపుమాపేందుకు ప్రభుత్వం కృషి

అభ్యర్థులతో ముచ్చటిస్తున్న మంత్రి శ్రీబాల వీరాంజనేయస్వామి

అరండల్‌పేట (సీతారాంపురం), న్యూస్‌టుడే : ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల్ని నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. అరండల్‌పేటలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది బోధన తీరు, అభ్యర్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదనే రాష్ట్రంలో 340 మంది ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత సివిల్స్ శిక్షణ ఇస్తున్నామన్నారు. మెటీరియల్, వసతి, భోజనం అందజేస్తున్నట్లు చెప్పారు. కష్టపడి చదివి.. లక్ష్యాలు సాధించాలని సూచించారు. నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొస్తున్నారని ఆయన వివరించారు.

గొప్ప సాహితీవేత్త వేటూరి

మాట్లాడుతున్న రమా సత్యనారాయణ

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : పురాణ ఉపనిషత్తుల సారాంశాన్ని రెండు ముక్కల్లో చెప్పగల గొప్ప సాహితీవేత్త వేటూరి సుందరరామ్మూర్తి అని విశ్వమాత ఛారిటబుల్ ట్రస్టు, వేటూరి సాహితీ పీఠం ఛైర్మన్ నిడుమోలు రమా సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన.. వేటూరి జయంతి సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలోని సుందరరామ్మూర్తి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు. గాయకులు మల్లాది స్వాతి, విష్ణుప్రియ, అయ్యప్పన్, జయంతి చక్రవర్తి, బాలకృష్ణ, వసంత తదితరులు వేటూరి పాటలను రమ్యంగా ఆలపించారు. రమా సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలుగు భాష పరిరక్షణకు అనునిత్యం తపించేవారని గుర్తుచేశారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించకపోవడంతో జాతీయ పురస్కారాన్ని తిరస్కరించడమే కాకుండా.. ఆ హోదా సాధించేందుకు పోరాడిన ఉద్యమ దీప్తి అని కొనియాడారు. సిద్ధార్థ కళాశాల అధ్యాపకుడు సత్రీ మాట్లాడుతూ.. వేటూరి పాట జాతి బతికున్నంత కాలం చిరస్మరణీయంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘాల నాయకుడు కొప్పరపు బలరామకృష్ణమూర్తి, ప్రసూనారామన్, సి. హెచ్. చిట్టిబాబు, కె. డేవిడ్‌రాజు, జయప్రభ పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు పట్టించుకోరా?

రోడ్డు మలుపులో ఆపిన బస్సు

తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

విజయవాడ నగర వ్యాప్తంగా ట్రాఫిక్ పోలీసులు గురువారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో ఉదయం నుంచే తనిఖీలు మొదలుపెట్టారు. చోదకులను ఎక్కడికక్కడ నిలిపివేసి.. రికార్డులు పరిశీలించారు. శిరస్త్రాణం ధరించని వారిపై కేసులు నమోదు చేశారు. అయితే.. పాత పోలీస్ కంట్రోల్ రూం కూడలిలో తనిఖీలు.. వాహన చోదకుల సహనానికి పరీక్ష పెట్టాయి.

రోడ్డు మలుపులోనే ఆపి...

పాత ప్రభుత్వాసుపత్రి వైపు కారల్‌మార్క్స్ రోడ్డులోకి తిరిగే మలుపు వద్దే తనిఖీల నిమిత్తం వాహనాలను ఆపారు. మధ్యాహ్నం తెలంగాణ రిజిస్ట్రేషన్‌తో ఓ ట్రావెల్ బస్సు రావడంతో ఆ మలుపులో ఆపారు. దానికి ముందు పదుల సంఖ్యలో ఆటోలు కిరాయిలు కోసం బారులుతీరాయి. ఫలితంగా వన్‌టౌన్ నుంచి వచ్చే వాహన చోదకులు కారల్‌మార్క్స్ రోడ్డులోకి వెళ్లేందుకు ఒకింత ఇబ్బందిపడ్డారు. వాహనాలు స్తంభించినా. . అక్కడే తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోలేదు. కేసుల నమోదుపై ఉన్న శ్రద్ధ.. వాహన చోదకుల ఇబ్బందులపై చూపరా అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రజనీకాంతరావు సేవలు నిరుపమానం

ప్రసంగిస్తున్న కృష్ణకుమారి. వేదికపై లక్ష్మీనరసమ్మ, ప్రసూన తదితరులు

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : నగరంలోని బాలోత్సవ భవన్‌లో గురువారం ఆధునిక వాగ్గేయకారుడు, ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు బాలాంత్రపు రజనీకాంతరావు జయంతి కార్యక్రమం నిర్వహించారు. జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో సు'లలిత' స్వరార్చన నిర్వహించారు. ఆకాశవాణి విశ్రాంత సంచాలకురాలు ముంజులూరి కృష్ణకుమారి మాట్లాడుతూ.. రజనీకాంతరావు నిర్దేశకత్వంలో రూపొందించిన కార్యక్రమాలు ఆకాశవాణి ఖ్యాతిని ఇనుమడింపచేశాయన్నారు. ఆయన రచించి, స్వరపరచిన 50కి పైగా సంగీత రూపకాలు విజయవాడ ఆకాశవాణికి తలమానికంగా నిలిచాయని చెప్పారు. ఆయన సేవలు నిరుపమానం అన్నారు. ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాల అధ్యాపకురాలు, ఆలిండియా రేడియో గాయని కె. లక్ష్మీనరసమ్మ మాట్లాడుతూ.. రజనీకాంతరావు సంగీత బాణీలు వినూత్న ఒరవడితో కూడుకున్నవని కొనియాడారు. అన్నమాచార్య కీర్తనలను సామాన్యుల చెంతకు చేర్చారని పేర్కొన్నారు. ప్రముఖ లలిత సంగీత గాయకులు సి. హెచ్. సుధా శ్రీనివాస్, శాంతిశ్రీ తదితరులు పలు గీతాలను ఆలపించి ఆయనకు స్వరాంజలి ఘటించారు. సాహితీ విమర్శకులు బాలాంత్రపు ప్రసూన, పాత్రికేయులు వడ్లమూడి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ మైదానంగా మార్చడం తగదు

ప్లకార్డులతో నిరసన తెలియజేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు, క్రీడాకారులు

విజయవాడ క్రీడలు, అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య బహుళ ప్రయోజక నగరపాలక సంస్థ స్టేడియాన్ని అన్ని రకాల క్రీడాకారులకు అందుబాటులో ఉంచాలని విజయవాడ సెంట్రల్ సిటీ డీవైఎఫ్ఐ కార్యదర్శి నిజాముద్దీన్ డిమాండ్ చేశారు. ఫుట్‌బాల్ శిక్షణ మైదానంగా మార్చడానికి పనులు ప్రారంభించడం సబబు కాదన్నారు. యువత, క్రీడాకారులు, వాకర్స్‌తో కలిసి గురువారం స్టేడియం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ స్టేడియాన్ని ప్రైవేటు వ్యక్తులకు అద్దెలకిచ్చి ఆదాయాన్ని సమకూర్చుకుంటోందన్నారు. క్రీడాకారులకు ఉపయోగపడడం లేదని వాపోయారు. ఎన్నికల్లో నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వీఎంసీ ఉద్యాన విభాగం అసిస్టెంట్ ఇంజినీర్ శరత్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ సిటీ అధ్యక్షుడు యు. శివలింగేశ్వరరావు, క్రీడా కమిటీ కన్వీనర్ పీర్ సాహెబ్, వాకర్స్ సంఘం అధ్యక్షుడు కె. సత్యనారాయణమూర్తి, రాంప్రసాద్, అంజి, రూబీ, సన్నీ, డీవైఎఫ్ఐ నాయకులు ఎం. మల్లి, మహేష్, రోహిత్, శ్యామ్ పాల్గొన్నారు.

పాఠశాలలో డీఈవో తనిఖీలు

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో చంద్రకళ అన్నారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమల్లో భాగంగా గురువారం దుర్గాపురంలోని ఎస్‌టీవీఆర్ పాఠశాలను సందర్శించారు. బోధనా పద్ధతులు, విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

సాయితత్వం పుస్తకాల పంపిణీ

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : ముత్యాలంపాడు సాయిబాబా ఆలయంలో గురువారం సాయితత్వం పుస్తకాలు పంపిణీ చేశారు. అన్నవరపు కుమార్, రాజేశ్వరి రచించిన ఈ పుస్తకాన్ని మందిర కమిటీ గౌరవాధ్యక్షుడు పూనూరు గౌతమ్ రెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. భక్తులు బాబా గురించి తెలుసుకోవడంతో పాటు సాయితత్వాన్ని అలవరచుకోవాలని సూచించారు. 12 రకాల పుస్తకాలను భక్తులకు ఉచితంగా అందజేస్తామన్నారు. కమిటీ సభ్యులు సత్యశ్రీహరి, రచయితలు పాల్గొన్నారు.

కోర్టు ప్రకటన

IN THE COURT OF XIV th ADDL. DISTRICT JUDGE CUM THE FAMILY JUDGE COURT AT: VIJAYAWADA
F.C.O.P. No.701 of 2025

Between:-
Mulki Chandra Kala...Petitioner
And.
Mulki Gopi Kumar...Respondent

To,
Mulki Gopi Kumar, S/o. Venugopal Rao, Hindu, Aged about 37 years, resident of R/o. Flat No. 401, Plot No.6, Satyadeva Nilayam, Rajivnagar, Vijayawada-520015. NTR District. ....Respondent

పై నెంబరు పిటీషన్ లో ఫ్యామిలీ జడ్జి విజయవాడ వారి కోర్టు నందు రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం, ది. 27-02-2026 నకు వాయిదా వేసినారు. కావున సదరు తేదిన 10-30ని॥లకు మీరు గాని మీ తరుపున న్యాయవాది గారు గాని హాజరై తమకు గల అభ్యంతరాలు తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానం జరుగునని ఇందు మూలంగా తెలియజేయడ మైనది

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు :-
షేక్ ఖాదర్
పిటీషనర్ తరుపున న్యాయవాది.
ఇమ్‌ధాత్ ఘర్ బిల్డింగ్, విజయవాడ-1.
ఫోన్ : 9246474898

భద్రతా నియమాలు పాటించాల్సిందే

కార్మికులకు సూచనలిస్తున్న ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు

గాంధీనగర్, న్యూస్‌టుడే : ఆటో కార్మికులు రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని బ్రేక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు కోరారు. రహదారి భద్రతా మాసోత్సవాలు పురస్కరించుకుని సెంట్రల్ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు గరిమెళ్ల చిన్నా ఆధ్వర్యంలో గురువారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధిక వేగంతో ఆటోలు నడపడం ప్రమాదకరమన్నారు. ప్రయాణికుల భద్రతా దృష్ట్యా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి, బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు అలీ, ప్రియదర్శిని, త్రిమూర్తులు, టీఎన్‌టీయూసీ నాయకులు కరణం సుబ్రహ్మణ్యం, ఎం. అప్పలస్వామి, రాజేష్, శివయ్య, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

'బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోండి'

ఆలయాన్ని శుద్ధి చేస్తున్న తెదేపా నాయకులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించిన వైనాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం అజిత్‌సింగ్‌నగర్‌లోని వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని శుద్ధి చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాలతో ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటరీ కమిటీ ఈ కార్యక్రమం చేపట్టింది. నాయకులు మాట్లాడుతూ.. శ్రీవారి మహాప్రసాదంలో కల్తీ జరగడం.. భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లడ్డూ తయారీలో నెయ్యి స్థానంలో ఇతర పదార్థాలు వినియోగించడం.. కేవలం ఆర్థిక అవినీతే కాకుండా, హిందూ మత విశ్వాసాలపై దాడిగా అభివర్ణించారు. ఘటనపై సీబీఐ, సిట్ దర్యాప్తుపై తప్పుడు కథనాలు ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమలలో అన్నప్రసాదాలు, లడ్డూ తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, నియోజకవర్గ పరిశీలకులు దేవతోటి నాగరాజు, పార్లమెంట్ అధికార ప్రతినిధి వింజమూరి సతీష్, పలగాని భాగ్యలక్ష్మి, ఎస్. కె. గౌసియా, జలకం రాజా, బూదాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొండ ప్రాంతవాసుల జాబితా సిద్ధం

ప్రజల నుంచి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచనల మేరకు కొండ ప్రాంతవాసుల జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నట్టు కలెక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. కొండ ప్రాంత వాసులంతా ఒక్క మాటపై నిలబడితే, త్వరలో కార్యరూపం దాల్చి.. గృహాలు మంజూరైతే అందరి కష్టాలు తీరతాయన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46వ డివిజను లంబాడి పేటకు చెందిన నివాసితులు గురువారం కలెక్టరేట్‌కు వచ్చారు. కొండ ప్రాంతంలోని తమ ఇళ్లను స్వచ్ఛందంగా ఖాళీ చేస్తామని వారు కలెక్టర్‌కు తెలిపారు. నిరుపేదలమైన తమకు పక్కా ఇళ్లు కేటాయించాలని విన్నవించారు. వారివెంట ప్రత్తిపాటి శ్రీధర్, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

సెషన్స్ కోర్ట్ ఏపీపీగా జయప్రకాశ్

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : విజయవాడ 7వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్ట్ ఏపీపీ (టెన్యూర్)గా మువ్వల జయప్రకాశ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బెజవాడ బార్ అసోసియేషన్‌లో 1998లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయిన జయప్రకాశ్.. మొట్టమొదటగా సూరపనేని సేతు మాధవరావు వద్ద పని చేశారు. పలువురు సీనియర్ న్యాయవాదుల వద్ద శిక్షణ పొందారు. తాజాగా ఏపీపీగా నియమితులయ్యారు.

దేశవ్యాప్త సమ్మెపై ప్రచారం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో హాకర్లు పాల్గొనాలని సీఐటీయూ పిలుపు ఇచ్చింది. గురువారం బీసెంట్‌రోడ్డులో విజయవాడ హాకర్స్ అండ్ తోపుడు బండ్ల యూనియన్ ఆధ్వర్యంలో మహంతి మార్కెట్ వద్ద ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ.. హాకర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వడ్డీలేని రుణాలు ఇవ్వడంతో పాటు మున్సిపల్, పోలీసు అధికారుల వేధింపులు ఆపాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ చేపట్టే సమ్మెలో హాకర్లు, తోపుడు బండ్ల వ్యాపారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి. వెంకటేశ్వరరావు, సి. హెచ్. మురళీ, బి. లక్ష్మణ్, స్రవంతి, మస్తాన్, సూరమ్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని కార్మికుడి దుర్మరణం

కృష్ణలంక, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఢీకొని కార్మికుడు దుర్మరణం చెందారు. కృష్ణలంక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అవివాహితుడైన చెరుకుపల్లి శివకృష్ణ(39) ప్రెస్‌లో పనిచేస్తూ వాంబే కాలనీలో నివాసం ఉంటున్నారు. ఈక్రమంలో గురువారం ఉదయం ఆఫీసుకు సంబంధించిన కొరియర్ తీసుకునే నిమిత్తం బస్‌స్టేషన్‌కు వచ్చారు. పని ముగించుకున్న అనంతరం బస్‌స్టేషన్ మధ్య గేటు నుంచి ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. అదే సమయంలో మధ్య గేటు నుంచి బయటకు వస్తున్న గుడివాడ డిపో పల్లెవెలుగు(గుడివాడ-విజయవాడ) బస్సు ముందున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. దీంతో శివకృష్ణ తీవ్రంగా గాయపడి ఘటనా స్థలంలోనే మృతిచెందారు. సమాచారం అందుకున్న కృష్ణలంక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌ను, బస్సును స్టేషన్‌కు తరలించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళకు తీవ్ర గాయాలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్ అమెరికన్ ఆసుపత్రి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుడిపాటి నాగమణికి తీవ్ర గాయాలైనట్లు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. నున్న మీనాక్షినగర్‌కు చెందిన రామకృష్ణ, నాగమణిలు.. బుధవారం సాయంత్రం ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. అమెరికన్ ఆసుపత్రి వద్దకు వచ్చే సరికి వెనుక నుంచి వేగంగా ఓ ద్విచక్రవాహనం వచ్చి ఢీ కొట్టింది. నాగమణి కింద పడిపోగా తలకు బలమైన గాయమై అపస్మారక స్థితికి చేరుకున్నారు. స్థానికంగా ప్రాథమిక చికిత్స అనంతరం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్ఎస్‌యూఐ నాయకులపై కేసు కొట్టివేత

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : నోట్ల రద్దుపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్రరత్న భవన్ వద్ద నిరసన వ్యక్తం చేసిన ఎన్ఎస్‌యూఐ నాయకులపై గవర్నర్‌పేట పోలీసులు నమోదు చేసిన కేసును 3వ అదనపు ముఖ్య మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి గురువారం కొట్టివేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మతో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు నాగమధుయాదవ్, వేముల శ్రీనివాస్ మరో 12 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ధర వరలు

వంకాయలు-22, టమాటా-15, బెండ-30, పచ్చిమిర్చి-34 కాకర-36, బీర-26/32, క్యాలీ ఫ్లవర్-15/20, క్యాబేజీ-16, క్యారెట్-24, దొండ-45, బంగాళదుంప-22, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-34, దోస-24/34, సొర-8/10, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-24, అల్లం-70, మునగ-10/12, ఆకు కూరలు (కట్ట)-2.50, బీట్ రూట్-24, కీరదోస-40, బీన్స్-54, క్యాప్సికమ్-55, చింతకాయలు-60, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-5/10, పుదీనా-5/15 (నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. - న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు

(c) eenadu

ఈనాడు అనకాపల్లి

శుక్రవారం 30 జనవరి 2026 — 5

దేదీప్యమానం.. లక్ష దీపోత్సవం

కళ్లు మిరుమిట్లు గొలిపే వెలుగు జిలుగులతో ఆ ప్రాంతమంతా దేదీప్యమానంగా వెలుగొందింది. భక్తజనంలో ఆనందోత్సాహాలు అంబరాన్నంటాయి. ఇందుకు నర్సీపట్నంలో ఎన్టీఆర్ క్రీడా మైదానం వేదికగా నిలిచింది. భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని గురువారం రాత్రి 24వ లక్ష దీపారాధన మహోత్సవం చేపట్టారు. ఉదయం హోమం, అన్నదానం జరిగాయి. సభాపతి అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి దీపారాధనను ప్రారంభించారు. త్రిశూలం ధరించిన శివుని ఆకృతిలో పేర్చిన ప్రమిదల్లో వత్తులను మహిళలు, విద్యార్థినులు వెలిగించారు. షిర్డీ సాయి సేవా సమాజ్ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.– న్యూస్‌టుడే, నర్సీపట్నం

ఒకరోజు ముందే పింఛన్ల పంపిణీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఒకరోజు ముందుగానే చేపట్టనున్నారు. ఫిబ్రవరి ఒకటి ఆదివారం రావడంతో ఈ నెల 31న ముందుగానే పంపిణీ చేస్తామని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శచీదేవి పేర్కొన్నారు. జిల్లాలో 24 మండలాలతోపాటు అనకాపల్లి జీవీఎంసీ, నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీల పరిధిలో 2,54,881 మంది లబ్ధిదారులకు రూ. 107.86 కోట్ల మేర పంపిణీ చేస్తామన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. లబ్ధిదారులు అందరూ ఈ నెల 31న ఇంటి వద్ద అందుబాటులో ఉండాలన్నారు. సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి పింఛను నగదు అందిస్తారన్నారు.

పల్లె సిగలో స్వర్ణపతకం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

పల్లెలో పుట్టినా సంకల్పబలం ఉంటే పతకాల వేటలో ఎదురే ఉండదని రుజువు చేసింది అచ్యుతాపురం మండలం నునపర్తికి చెందిన బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారిణి జూరెడ్డి హైమావతి. జాతీయ స్థాయిలోనే కాదు.. అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించి గ్రామీణ యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఇటీవల పట్నాలో జరిగిన దక్షిణ ఆసియా స్థాయి క్రీడాపోటీల్లో బ్యాడ్మింటన్ విభాగంలో హైమావతి స్వర్ణం సాధించింది. వివిధ దేశాలకు చెందిన 300 మంది క్రీడాకారులను వెనక్కు నెట్టి ఆమె ఈ పతకం కైవసం చేసుకోవడం విశేషం.

నునపర్తికి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు డోకుల శ్రీను భావితరం క్రీడాకారులను తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల ఇళ్లకు వెళ్లి ఈ క్రీడపై అవగాహన కల్పించారు. దీంతో హైమావతి తన తల్లిదండ్రులు అప్పలనాయుడు, తల్లి పార్వతి ప్రోత్సాహంతో మొదటిసారి బాల్‌బ్యాడ్మింటన్ మైదానంలోకి అడుగుపెట్టింది. ఆసక్తికి పట్టుదల తోడవడంతో కఠోరంగా సాధన చేసింది. ఈ యువతిలో ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించిన అన్నయ్య రవి, గ్రామానికి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు నరసింహనాయుడు, శంకర్, డోకుల నరేష్ మరింత ప్రోత్సహించారు. జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో వరస విజయాలు సాధించడంతో జాతీయ పోటీలకు ఎంపిక చేశారు. పలు వేదికలపై బ్యాట్‌తో మెరుపులు మెరిపించి దక్షిణాసియా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు దేశం తరపున పాల్గొనే అవకాశం సొంతం చేసుకుంది. ఆ పోటీల్లోనూ స్వర్ణపతకం సాధించి స్వగ్రామానికి పేరు తెచ్చింది

యువతి సాధించిన పతకాలు ఇవే..

★ నెల్లూరు జిల్లా గూడూరులో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో రజతం

★ చెన్నైలో జరిగిన జూనియర్ జాతీయ పోటీల్లో రజతం ★ మహారాష్ట్రలో జరిగిన జూనియర్ జాతీయ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో కాంస్యం ★ చెన్నైలో జరిగిన సీనియర్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో రజతం.

క్రీడా కోటాలో ఉద్యోగమే లక్ష్యం

దేశానికి ప్రాతినిధ్యం వహించడం, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం ఆనందంగా ఉంది. శిక్షకుడు డోకుల శ్రీను అందించిన ప్రోత్సాహం మర్చిపోలేనిది. గాజువాకలోని బీఎస్సీ కంప్యూటర్ పూర్తిచేశాను. క్రీడా కోటాలో ప్రభుత్వం ఉద్యోగం సాధించమే లక్ష్యంగా పెట్టుకున్నా. ఉన్నతస్థాయికి చేరుకోవడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి. యువత క్రీడల్లోకి రావాలి. – హైమావతి

రవాణా మోత.. తూకంలో కోత

ధాన్యం విక్రయాల్లో దగా

ఈనాడు డిజిటల్ అనకాపల్లి – మునగపాక, న్యూస్‌టుడే

ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతన్న ధాన్యం విక్రయించే సమయంలో అన్ని విధాలుగా దగా పడుతున్నారు. రైతు ధాన్యాన్ని పొలం నుంచి మిల్లులో విక్రయించేంత వరకు అష్టకష్టాలు ఎదుర్కొంటున్నారు. రైతుకు ఒక్క రూపాయి కూడా అదనపు భారం పడకుండా చూస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ వాస్తవంలోకి వచ్చేసరికి రవాణా, తూకం ఛార్జీలు, తరుగు పేరుతో రైతు జేబుకు చిల్లు పెడుతున్నారు. ఇంత జరుగుతున్నా పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం కనీసం సాగుదారుల ఘోష పట్టించుకోవడం లేదు.

ఈ ఏడాది జిల్లాలో 60 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం దిగుబడి వచ్చిందని అధికారులు అంచనా వేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు జిల్లావ్యాప్తంగా 65 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. మొదటిరకం వందకేజీలకు రూ. 2,389, సాధారణ రకం రూ. 2,369 ధరగా నిర్ణయించింది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా రెండురోజుల్లోనే రైతు ఖాతాకు నగదు జమ చేస్తోంది. 30 వేల టన్నుల సేకరణ లక్ష్యం కాగా.. దానికి మించే కొనుగోలు చేశారు. దీంతో పండిన పంటకు గిట్టుబాటు ధర లభిస్తుందనే ఆనందంతో కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకెళ్తున్న రైతులకు కొందరు మిల్లర్లు చుక్కలు చూపిస్తున్నారు. పలు కారణాలు చూపించి ఒక్కో రైతు నుంచి రూ. 2 వేల నుంచి రూ. 4 వరకు కాజేస్తున్నారు.

★ మిల్లర్ల దోపిడీపై పౌరసరఫరాల సాంకేతిక సహాయకుడు రవితేజ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా రైతు వద్ద తరుగు, తూకం ఛార్జీలు వసూలు చేయరాదన్నారు. మిల్లర్లతో చర్చించి చర్యలు తీసుకొంటామని చెప్పారు.

నిబంధనల ప్రకారం రైతు పండించిన ధాన్యాన్ని కల్లాల్లోనే కొనుగోలు చేయాలి. కానీ క్షేత్రస్థాయిలో అలా జరగడంలేదు. రైతులే రవాణా ఛార్జీలు భరించి మిల్లుకు తీసుకెళ్లాల్సి వస్తోంది. పైగా తాము సూచించిన వాహనంలోనే ధాన్యాన్ని తరలించాలంటూ మిల్లర్లు మెలిక పెడుతున్నారు. దీంతో వేరేదారి లేక వారు చెప్పినట్టే చేయాల్సి వస్తోంది. దీంతో రైతుకు సగటున రూ. 2 వేల నుంచి రూ. 2,500 వరకు చేతిచమురు వదులుతోంది.

★ మిల్లుకు వెళ్లాక తూకం వేయాల్సిన బాధ్యత మిల్లర్లదే. కానీ దీనికీ డబ్బులు చెల్లించాలంటూ రైతు జేబు గుల్ల చేస్తున్నారు. దీనికితోడు వందకేజీలకు ఐదు కేజీల తరుగుపేరుతో మిల్లు యజమాని కోత వేస్తున్నారు.

★ ప్రభుత్వం ప్రకటించిన ధరలో రవాణా, తూకం, తరుగు పేరుతో వందకేజీలకు సుమారు రూ. 171 వరకు రైతులు నష్టపోతున్నారు. దీనిని ఆసరా చేసుకొని ప్రైవేటు వ్యాపారులు వందకేజీలు ధాన్యం రూ. 2,100లకు కొనుగోలు చేస్తున్నారన్నారు. వీరు రవాణా ఛార్జీలు తీసుకోకుండా కల్లం వద్దకే వచ్చి తూకం వేసుకొని కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇక్కడ తప్పుడు కాటాలు, తరుగు పేరుతో దగా చేస్తున్నారు. అటు మిల్లర్ల చేతిలో, ఇటు ప్రైవేటు వ్యాపారుల చేతిలో మోసపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు.

కొనుగోలు కేంద్రానికి తరలించేందుకు సిద్ధం చేసిన ధాన్యం బస్తాలు

అడుగడుగునా అన్యాయమే

ఎలమంచిలిలోని రైస్ మిల్లుకు ధాన్యాన్ని తీసుకెళ్లమని స్థానిక రైతుసేవా కేంద్రం సిబ్బంది సూచించారు. దీంతో తరలించేందుకు సిద్ధమవగా.. రైస్ మిల్ సిబ్బంది తాము సూచించిన వాహనంలోనే తరలించాలన్నారు. తీరా తరలించాక 1,320 కేజీల ధాన్యానికి రూ. 2 వేల కిరాయి తీసుకున్నారు. 80 కేజీల బస్తాకు నాలుగు కేజీ తరుగు కింద మొత్తం 84 కేజీలు తీసుకున్నారు. ఇక రైసుమిల్లు యజమాని తూనిక యంత్రం పేరుతో అదనంగా రూ. 70 వసూలు చేశారు. – నాగఅప్పారావు, రైతు, మునగపాక

ఉత్సవానికి వేళాయె!

★ వేడుకలకు మూడు ప్రాంతాల ముస్తాబు
★ నేడు మంత్రుల చేతులమీదుగా ప్రారంభం

అనకాపల్లి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవ్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్ర, శనివారాల్లో ఉత్సవాలు జరగనున్నాయి. జిల్లావ్యాప్తంగా నాలుగుచోట్ల నిర్వహించనున్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా మైదానంతోపాటు బెల్లం మార్కెట్ యార్డు, అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ, పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం తీరం వేదికగా ఉత్సవాలు కొనసాగుతాయి. మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, అనిత, సభాపతి అయ్యన్నపాత్రుడు, ఎంపీ రమేశ్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, సుందరపు విజయకుమార్, పంచకర్ల రమేష్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

కార్యక్రమాలు ఇలా..

★ శుక్రవారం ఉదయం 9 గంటలకు కొండకర్ల ఆవలో బోటు షికారు, ఫుడ్ కోర్టు, సాంస్కృతిక ప్రదర్శనలు. ★ ఉదయం 11 గంటలకు అనకాపల్లి బెల్లం మార్కెట్ యార్డులో ఫ్లవర్ షో. ★ మధ్యాహ్నం 2 గంటలకు పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం తీరంలో బీచ్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్, లైవ్ బ్యాండ్, ఫుడ్ స్టాళ్లు. ★ మధ్యాహ్నం 3 గంటలకు అనకాపల్లి పట్టణంలో ప్రధాన వీధుల్లో కార్నివాల్. ఎన్టీఆర్ మార్కెట్ యార్డు మొదలు రింగ్ రోడ్డు, చిన్న నాలుగు రోడ్లు, పెరుగు బజారు, పోలీసుస్టేషన్ మీదుగా ఎన్టీఆర్ కూడలి వరకు కార్నివాల్ కొనసాగుతుంది. తప్పెటగుళ్లు, పులివేషాలు, డప్పుల నృత్యం, కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ★ సాయంకాలం 6 గంటలకు ఎన్టీఆర్ క్రీడా మైదానంలో సాంస్కృతిక ప్రదర్శనలు. రాత్రి 8 నుంచి 9.30 గంటల వరకు సంగీత విభావరి.

అందంగా అలంకరించిన కొండకర్ల ఆవ వద్ద రబ్బరు వంతెన

ప్రకృతి ఒడిలో పండగ సందడి

★ కొండకర్ల ఆవ వద్ద రబ్బరు వంతెనను అందమైన పువ్వులతో, చెక్కలతో ముస్తాబు చేశారు. వంతెన శివారు ప్రాంతంలో స్వీయచిత్రాలు తీసుకోవడానికి పువ్వులతో రింగులను సిద్ధంచేశారు. ప్రవేశం ద్వారంతోపాటు ఉత్సవాలకు సంబంధించిన ప్రచారబోర్డులు, పక్షుల వివరాలను తెలియజేసే ఫ్లెక్సీలను ఉంచారు. ఫుడ్‌స్టాల్స్, స్థానిక కళలకు సంబంధించిన స్టాల్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఆవ చరిత్రను వివరించడానికి గైడ్స్‌ను నియమించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆవ వద్దే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించగా, కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కొండకర్ల ఆవ వద్ద పార్కింగ్ సౌకర్యాలు, రవాణా ఏర్పాట్లు చేశారు.

మార్కెట్ యార్డులో శుక్ర, శనివారాలు పుష్ప ప్రదర్శన (ఫ్లవర్ షో) నిర్వహించనున్నారు. కడియం, బెంగళూరు, పశ్చిమబెంగాల్ తోపాటు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పూలు తెప్పిస్తున్నారు. వీటితో ఏనుగు, మొసలి, ఫ్లవర్ బాస్కెట్, విమానం, చక్రం, సీతాకోకచిలుక, నెమలి, పడవ, ఎడ్లబండి తదితర నమూనాలను రూపొందిస్తున్నారు. సెల్ఫీ పాయింట్లు ఏర్పాటయ్యాయి. వీటి ఏర్పాట్లను కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ గురువారం పరిశీలించారు.

ప్రవేశం ఉచితం: ఫ్లవర్ షో సందర్శన ఉచితమని కలెక్టర్ విజయకృష్ణన్ చెప్పారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి 10 వరకు ప్రవేశం కల్పిస్తారు. శనివారం ఉదయం 10 గంటలకే ప్రారంభం అవుతుంది.

మార్చి నాటికి బీఎన్ రోడ్డు పనులు...

చోడవరం, న్యూస్‌టుడే: జిల్లాలోని సబ్బవరం- నర్సీపట్నం (బీఎన్), అనకాపల్లి-మాడుగుల రోడ్ల పనులను త్వరలో పూర్తి చేస్తామని రహదారులు, భవనాల శాఖ ఉన్నతాధికారులు కోర్టుకు విన్నవించారని సీనియర్ న్యాయవాది కాండ్రేగుల డేవిడ్ తెలిపారు. సబ్బవరం నుంచి నర్సీపట్నం, అనకాపల్లి నుంచి మాడుగుల వరకు రెండు రహదారుల అభివృద్ధి విషయమై మండల న్యాయ సేవాధికార సంస్థలో న్యాయవాదులు అన్నాపంతుల భరత్ భూషణ్, భూపతిరాజులు 2025లో ప్రీలిటిగేషన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. గురువారం నాటి కోర్టు వాయిదాకు పర్యవేక్షక ఇంజినీర్ జాన్ సుధాకర్, డివిజనల్ ఇంజినీర్ సాంబశివరావు, గుత్తేదారు ప్రతినిధి హాజరయ్యారు. కోర్టు అంశాలను న్యాయవాదుల తరపున పాల్గొన్న డేవిడ్ వెల్లడించారు. మార్చి నాటికి రోడ్డు పనులు పూర్తి చేయకపోతే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించే ఆలోచనలో ఉన్నట్లు డేవిడ్ తెలిపారు.

ఫిబ్రవరి 28కి వాయిదా: రహదారుల అభివృద్ధి విషయమై దాఖలైన పిటిషన్‌పై విచారణ ఫిబ్రవరి 28కి వాయిదావేస్తున్నట్లు తొమ్మిదో అదనపు జిల్లా జిల్లా జడ్జి హరినారాయణ పేర్కొన్నారు.

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు రేపు

ఈనాడు, విశాఖపట్నం: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఈ నెల 31న (శనివారం) ప్రతిభా పాటవ పోటీలు జరగనున్నాయి. గోపాలపట్నంలో పోలీసుస్టేషన్ ఎదురుగా ఉన్న మురళీకృష్ణ డిగ్రీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా విశాఖపట్నం నగరంతో పాటు అనకాపల్లి, పాయకరావుపేట, నర్సీపట్నం, చోడవరం పరిధిలోని 20 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

నిరక్షరాస్యుల లెక్క తేలింది!

'అక్షర ఆంధ్ర' యాప్‌లో నమోదు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

అక్షరాస్యత కార్యక్రమాలు పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇప్పటివరకు నిరక్షరాస్యులకు అక్షర జ్ఞానం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన ప్రతిసారీ గతంలో నేర్చుకోవడానికి వచ్చిన వారిలో 50 శాతం మళ్లీ వస్తున్నట్లు తేలింది. ఇకపై ఇలాంటివి పునరావృతం కాకుండా 'అక్షర ఆంధ్ర' పేరిట యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. సచివాలయాల పరిధిలో ఎంతమంది నిరక్షరాస్యులు ఉన్నారో గుర్తించి వారి వివరాలను యాప్‌లో నమోదు చేసే బాధ్యత సచివాలయాల్లో సంక్షేమం విద్య సహాయకులకు అప్పగించారు.

★ జిల్లాలో 89,944 మంది నిరక్షరాస్యులు ఉన్నట్లు లెక్క తేలింది. వీరిలో 56 వేల మంది వివరాలను వారి ఆధార్ నంబరు తదితర వివరాలతో యాప్‌లో నమోదు చేశారు. మరో వారం రోజుల్లో నూరు శాతం పూర్తి కానుంది. వీరందరికీ చదవడం, రాయడం నేర్పేందుకు ముందుకు వచ్చిన వాలంటీర్ల వివరాలనూ నమోదు చేస్తున్నారు. ఇప్పటివరకు 8,995 మంది వాలంటీర్లుగా పనిచేసేందుకు ముందుకొచ్చారు.

★ ఉల్లాస్ పేరిట గతేడాది అక్షరాస్యత కార్యక్రమం ప్రారంభమైంది. తొలుత మహిళలందరికీ అక్షరాలు నేర్పిస్తున్నారు. రోజూ సాయంత్రం 2 గంటలపాటు సామాజిక భవనాలు/ అంగన్‌వాడీ కేంద్రాల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. ఐదేళ్లలో నూరు శాతం అక్షరాస్యత సాధించాలన్నదే లక్ష్యం. డిజిటల్ సేవలు, న్యాయ అంశాలు, ఆరోగ్యం, పిల్లల పెంపకం తదితర అంశాలను బోధిస్తున్నట్లు వయోజన విద్య సమన్వయకర్త చిన్నికృష్ణ పేర్కొన్నారు.

గబ్బాడ తరగతులకు హాజరైన మహిళలు

అమ్మా.. చలేస్తుందని చెప్పలేను

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అర్ధరాత్రి శిశువు మృతి

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: తొమ్మిది నెలలూ తల్లి గర్భంలో వెచ్చగా ఉన్న ఆ పసికందుకు జన్మించిన కొద్ది గంటల్లోనే ఎముకలు కొరికే చలిలో ఆర్టీసీ కాంప్లెక్సు ఆవరణలోని సిమెంటు గచ్చు పాన్పు అయింది. అమ్మా.. చలేస్తుందని చెప్పేందుకు మాటలు రావు. తల్లి పేగు తెంచుకు పుట్టిన ఆ చిన్నారికి బొడ్డు ఊడక ముందే నిండు నూరేళ్లు నిండాయి. ఈ హృదయ విదారక ఘటన అనకాపల్లి జిల్లా కృష్ణదేవిపేట ఆర్టీసీ బస్టాండులో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎముకలు కొరికే చలిలో రోడ్డుపై శిశువు ఉండటం గమనించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై రుషికేశ్వరరావు వెంటనే అక్కడకు చేరుకుని స్త్రీ, శిశు సంక్షేమ అధికారులకు ఫోన్ చేశారు. గొలుగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి శ్రీగౌరి, అంగన్‌వాడీ కార్యకర్త మంగ పది నిమిషాల్లో బస్టాండుకు చేరుకున్నారు. శిశువును ఒడిలోకి తీసుకుని కృష్ణదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. పరీక్షించిన వైద్యులు చలికి తాళలేక అప్పటికే ప్రాణాలు పోయాయని చెప్పారు. మృతదేహాన్ని నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. బస్టాండులో సీసీ కెమెరా పుటేజ్‌ను పరిశీలించి శిశువును వదిలేసి వెళ్లిన తల్లిని గుర్తించనున్నట్లు ఎస్సై చెప్పారు.

అంగన్‌వాడీ కార్యకర్త చేతుల్లో శిశువు మృతదేహం

కొత్తచట్టంతో పకడ్బందీగా ఉపాధి పనులు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వీబీజీ రామ్‌జీ కొత్తచట్టంతో మరింత పకడ్బందీగా ఉపాధి పనులు జరుగుతాయని గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ షణ్ముఖ్ కుమార్ అన్నారు. బుచ్చెయ్యపేట ఉపాధి హామీ కార్యాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఉపాధి పథకం, పంచాయతీరాజ్ ఉద్యోగులతో సమావేశంపై ఉపాధి పనుల ప్రగతిపై సమీక్షించారు. ఏప్రిల్ నుంచి కొత్తచట్టం అమల్లోకి వస్తుందని, త్వరితగతిన పెండింగ్ పనులన్నీ పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనుమతులు తీసుకున్న పనులన్నింటినీ గ్రౌండింగ్ చేయించాలని చెప్పారు. పెండింగ్ బిల్లుల సమస్యపై సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఫిబ్రవరికల్లా పెండింగ్ బిల్లులు, పేమెంట్లన్నీ పూర్తికావాలని స్పష్టం చేశారు.

ఈ తరం అన్నమయ్య వేటూరి

శ్యామ్‌కు పురస్కారం అందజేస్తున్న విజయ్‌ప్రకాష్

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తమ తరంలో తాము చూసిన అన్నమయ్య వేటూరి సుందరరామమూర్తి అని అభివర్ణించారు సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్. తుని చిట్టూరి మెట్రోలో గురువారం రాత్రి వేటూరి సాహితీ పీఠం, శ్రీప్రకాష్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేటూరి జయంతి నిర్వహించారు. కాసర్ల శ్యామ్‌కు 15వ వేటూరి పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటల రచనలో జేబు కాకుండా జాబు సంతృప్తి కావాలని తపిస్తున్నానని వివరించారు. తాను రాసిన పాటలో తల్లి ఉండటం వల్లే జాతీయ గేయ రచయిత పురస్కారం అందుకున్నానని పేర్కొన్నారు. తాను రాసిన గీతం బాలసుబ్రహ్మణ్యంగారి నోటి వెంట జాలువారక పోవడం, వేటూరిని కలవలేకపోవడం జీవితంలో తీరనిలోటుగా భావిస్తానన్నారు. ఈ సందర్భంగా శ్యామ్‌ను 150 పుస్తకాలతో సత్కరించారు. వేటూరి సాహితీపీఠం వ్యవస్థాపక కార్యదర్శి కె.ఆర్.జె.శర్మ, శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్, పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు చక్కా సూర్యనారాయణ, సినీ మాటల రచయిత ఆకెళ్ల శివ పాల్గొన్నారు.

కారుచీకటిలో కాంతిపుంజాలు

నక్కపల్లి, న్యూస్‌టుడే

జిల్లాలో జాతీయ రహదారిపై కొత్తగా వెలుగులు రానున్నాయి. ప్రమాదాల నివారణలో భాగంగా పలు కూడళ్ల వద్ద సౌర దీపాలు ఏర్పాటు చేయనున్నారు. వీటిని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్.హెచ్.ఎ.ఐ) ఇటీవలే మంజూరు చేసింది. ఒండు దశాబ్దాల ఏళ్ల కిందట జాతీయ రహదారి విస్తరించిన తర్వాత కొన్ని కూడళ్ల వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయగా, మిగిలిన ముఖ్య కూడళ్లను విస్మరించారు.

★ ఓవైపు జాతీయ రహదారిని ఆనుకుని గ్రామాలు అభివృద్ధి చెందుతుండగా, ఇంకోవైపు వాహన రాకపోకలు అధికమయ్యాయి. ముఖ్య కూడళ్ల వద్ద లైటింగ్ సదుపాయం లేకనే అధిక ప్రమాదాలు సంభవిస్తున్నాయని అధికారులు గుర్తించారు.

★ రెండేళ్ల కిందట ఒకట్రెండు చోట్ల సోలార్ దీపాలు ఏర్పాటు చేసిన ఎన్.హెచ్.ఎ.ఐ. మిగిలిన జంక్షన్ల విషయాలను వదిలేసింది. దీంతో ముఖ్య కూడళ్ల మృత్యుఘోష ఆగలేదు. ఈ క్రమంలో పోలీసు అధికారులు, ఎన్.హెచ్.ఎ.ఐ. ప్రతినిధులు సర్వే చేసి దీపాలు అవసరమైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు పంపించారు. ఇటీవలే ఇవి మంజూరయ్యాయి.

★ కొత్తగా మంజూరైన సౌరదీపాల్లో నక్కపల్లి మండలంలోనే మూడొంతులకుపైగా పెట్టనున్నారు. 11 ప్రాంతాల్లో 70 దీపాలు రానున్నాయి. అదేవిధంగా జిల్లాలో ఇప్పటి వరకు నక్కపల్లి మండలంలో మాత్రమే ఇంతవరకు ఒక్క కూడలిలో కూడా విద్యుత్తుగాని సోలార్ దీపాలు గాని లేకపోవడం విశేషం. దీపాల ఏర్పాటు పనులన్నీ రెండు నెలల్లో పూర్తవుతాయని హైవే నిర్వహణ ప్రతినిధి 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

దీపాలు ఏర్పాటు చేసే కూడళ్లు

మూడు చొప్పున..ఉమ్మలాడ, హెరిటేజ్ ఫ్యాక్టరీ, జమాదులపాలెం, పరవాడపాలెం, గొబ్బూరు, నూతనగుంటపాలెం, అచ్యుతాపురం (హైవే), ఎలమంచిలి, గోకులపాడు, నక్కపల్లి ఆసుపత్రి, వెదుళ్లపాలెం, కాగిత, చినదొడ్డిగల్లు, సీతారాంపురం కూడళ్లలో.

ఎనిమిది చొప్పున.. ఉపమాక రోడ్డు ఆర్చి, నక్కపల్లి బస్టాండు.

ఆరు చొప్పున.. వేంపాడు, ఉద్దండపురం, ఒడ్డిమెట్ట, చినరామభద్రపురంలో తొమ్మిది చొప్పున, గొడిచెర్ల, పి.ఎల్.పురం.

జిల్లాలో జాతీయ రహదారి పొడవు

65 కిలోమీటర్లు (అనకాపల్లి నుంచి పాయకరావుపేట వరకు)

కూడళ్లు	30
విద్యుద్దీపాలు లేనివి	22
ఏర్పాటు చేసే సోలార్ దీపాలు	106

ధర్మవరం వద్ద సౌరదీపాలు

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి: అయ్యన్న

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు మహిళలు ముందుకు రావాలని సభాపతి అయ్యన్నపాత్రుడు కోరారు. ఎలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీలకు చెందిన 500 మంది పొదుపు సంఘాల మహిళలకు గురువారం స్థానిక తితిదే కల్యాణ మండపంలో శిక్షణ తరగతులను ప్రారంభించారు. అవసరమైన యంత్రాలు, మార్కెటింగ్ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. పచ్చళ్లు, పిండి వంటలను నాణ్యంగా, రుచికరంగా తయారు చేయాలని సూచించారు. ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ డైరెక్టర్ ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ధ్రువపత్రం అందజేస్తున్న సభాపతి అయ్యన్న

(c) eenadu

స్పర్శలేని మచ్చలా.. జాగ్రత్త సుమా!

జిల్లాలో ఇలా..	
ఏడాది	రోగులు
2023–24	103
2024–25	150
2025–26	90

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కుష్ఠు రహిత సమాజ స్థాపనకు వైద్యారోగ్యశాఖ నడుం బిగించింది. ఏటా మహాత్మాగాంధీ వర్ధంతి రోజున కుష్ఠు వ్యతిరేక దినం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. పక్షోత్సవాల్లో భాగంగా పంచాయతీలు, గ్రామాల వారీగా అవగాహన కల్పించనున్నారు.

ఇంటింటా సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

లక్షణాలివీ..: ★ చర్మంపై స్పర్శలేని మచ్చలు. ★ చెవులు, వీపు, ఛాతిపై నొప్పిలేని బొడిపెలు. ★ కనురెప్పలు, కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోవడం. ★ అర చేతులు, అరి కాళ్లలో స్పర్శ కోల్పోవడం. ★ చేతులు, కాళ్ల వేళ్ల వంకర్లు తిరగడం.

చాపకింద నీరులా..

సమాజంలో చాలామందికి అవగాహన లేకపోవడంతో ఈ వ్యాధి చాపకింద నీరులా వ్యాప్తి చెందుతోంది. జిల్లాలో ప్రస్తుతం 90 మంది కుష్ఠు బాధితులున్నారు. వీరంతా వైద్యుల సూచనల మేరకు మందులు వాడుతున్నారు. 2021 నుంచి వ్యాధి తీవ్రతను గుర్తించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కనుమరుగు అయిందనుకున్న ఈ వ్యాధి ప్రభావం పెరగడంతో బాధితులను గుర్తించేందుకు సర్వే చేస్తున్నారు.

సకాలంలో గుర్తించేలా..

జిల్లాలో కుష్ఠు నివారణకు చర్యలు చేపడుతున్నాం. వైద్య సిబ్బందితో ఇంటింటి సర్వే చేయిస్తున్నాం. అనుమానితులను గుర్తించి పరీక్షలు చేస్తున్నాం. వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా మందులు ఇస్తున్నాం. అనుమానిత లక్షణాలు ఉన్న వారు సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి. – డాక్టర్ స్వప్న, జిల్లా కుష్ఠు నివారణాధికారి

ఒకటి నుంచి 'ఊరిబడిని కాపాడుకుందాం'

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు

నెహ్రూచౌక్, కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ఉపాధ్యాయులు, ప్రజలపై ఉందని యూటీఎఫ్ నాయకులు అన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో 'ఊరిబడిని కాపాడుకుందాం' గోడపత్రికలను అనకాపల్లిలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక స్పృహతో యూటీఎఫ్ బాధ్యత తీసుకుని ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి ఒకటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతోందన్నారు. ఉపాధ్యాయులంతా ఇంటింటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే బాధ్యత చేపట్టాలన్నారు. పాఠశాలలో సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించాలన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తే కుటుంబంపై ఆర్థిక భారం పడదని గుర్తించాలన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి చినబ్బాయి, సభ్యులు అక్కునాయుడు, రాము, రమేష్, సూర్యప్రకాష్, జగ్గుబాబు, బాబూరావు, శేషుకుమార్, శ్రీను, శివశ్రీ, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

'హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న జగన్'

అనకాపల్లి, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్, వైకాపా నేతలు హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని తెదేపా జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. కార్పొరేషన్ల ఛైర్మన్లు పీవీజీ కుమార్, మళ్ల సురేంద్రతో కలిసి గురువారం విలేకరులతో మాట్లాడారు. తితిదేలో కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేసినట్లు సిట్ దర్యాప్తులో తేలిందన్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వేంకటేశ్వరస్వామి ప్రతిష్ఠను నాశనం చేయడమే లక్ష్యంగా గత పాలకులు పెట్టుకున్నారని ఆరోపించారు. నాయకులు కాశీనాయుడు, బాబీ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎలమంచిలి, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో తిరుపతి లడ్డూ తయారీలో కల్తీనెయ్యి వాడారని సిట్ దర్యాప్తులో తేలినందున బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు కోరారు. స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం రాత్రి విలేకరులతో మాట్లాడారు. తెదేపా ప్రతిపక్షంలో ఉన్నప్పుడే కల్తీ నెయ్యిపై అనుమానం వ్యక్తం చేసిందన్నారు. వైకాపా పాలనలో 60 లక్షల కేజీల నెయ్యి కల్తీ జరిగిందని ఆయన ఆరోపించారు. నాయకులు రంగనాయకులు, నానాజీ, సన్యాసినాయుడు, కృపారావు, రవికుమార్ పాల్గొన్నారు.

డీఎస్ఎన్ఎల్‌యూ సేవలకు గుర్తింపు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం (డీఎస్ఎన్ఎల్‌యూ)నకు హైదరాబాద్‌కు చెందిన హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మూడు విభాగాల్లో ఐఎస్‌వో (ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ధ్రువపత్రాలు ప్రదానం చేసినట్లు వర్సిటీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ మేరకు వర్సిటీలోని వివిధ విభాగాల్లో ప్రమాణాలను సంబంధిత సంస్థ ప్రతినిధులు పరిశీలించి.. సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ లీగల్ ఎడ్యుకేషన్ ఐఎస్‌వో సర్టిఫికెట్ 9001:2015, గ్రీన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రమోషన్ సర్టిఫికేషన్ ఐఎస్‌వో 14001:2015, గ్రీన్ ఎనర్జీ ప్రాక్టీసెస్ ఐఎస్‌వో 50001:2018 సర్టిఫికెట్లను ప్రదానం చేసినట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య గురువారం వర్సిటీలో ఉపకులపతి ప్రొఫెసర్ సూర్యప్రకాశరావుకు సంబంధిత ధ్రువపత్రాలను అందించారు.

బహిరంగ హెచ్చరిక ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన తూర్పుగోదావరి జిల్లా, మామిడికుదురు మండలం, పాశర్లపూడి, కొండాలమ్మ చింత, D.No: 3-47/1 వాస్తవ్యులు సోమిశెట్టి వెంకట కృష్ణారావు గారి కుమారులు సోమిశెట్టి వీర రామకృష్ణ గారు తేది.09-11-2020న తూర్పుగోదావరి జిల్లా, మండపేట మండలం కాపురస్తులు కర్రి రామారావు వగైరాల వద్ద నుండి తేది.26-03-2012న డాక్యుమెంట్ నెం.2936, తేది.26-03-2012న 2936/2012గా రిజిస్టర్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా అధికారం హక్కు కలిగిన తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం పట్టణం, అమలాపురం మున్సిపాలిటీ, మార్కెట్ వీధి ఏరియా, D.No.2-4-30/3 కాపురస్తులు గంపల వెర్రి అబ్బాయి గారి కుమారుడు గంపల కృష్ణప్రసాద్ వద్ద నుండి క్రింద షెడ్యూల్ దాఖలా ఆస్తి అనగా అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం, పెదగుమ్ములూరు గ్రామానికి చెందిన సర్వే నెం.197లో గల జిరాయితీ మెట్ట భూమి ఎ.12.95 సెంట్లలో పడమర వైపు గల ఎ.6-46 సెంట్లలో ఉత్తరం వైపు ఎ.3-23 సెం॥ ఉత్తరం వైపు ఎ.1-73 సెంట్లు గల జిరాయితీ మెట్ట భూమికి క్రయ అగ్రిమెంటును పొంది ఉన్నారు.

సదరు క్రయ అగ్రిమెంట్ అమలులో ఉండగా సదరు పైన పేర్కొన్న వ్యక్తులు, ఇతర గ్రామస్తులు మరియు రియల్‌ఎస్టేట్ వారితో కలిసి క్రయ విక్రయాలు జరుపుటకు ప్రయత్నములు చేయుచున్నారని తెలియవచ్చినది. కావున ఈ దిగువ షెడ్యూల్ దాఖలా విషయమై లోకులు ఎవ్వరూ, ఏరకమైన క్రయ విక్రయములు గానీ, పురోనీలు గానీ, లావాదేవీలు గానీ జరుపరాదు అనియు, అట్టి లావాదేవీలు నా క్లయింటును ఏరకముగా బంధింపజాలవనియు మరియు అట్టి వ్యక్తులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొనబడుదుమనియు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూల్: జిరాయితీ మెట్ట భూమి ఎ.1.73 సెంట్లు అనగా సర్వే నెం.197లో పూర్తి విస్తీర్ణం ఎ.12.95 సెంట్లు గల పడమర వైపు గల.6.46 సెంట్లలో ఉత్తరం వైపున 3.23 సెంట్లలో ఉత్తరం వైపు 1.73 సెంట్లు పెద గుమ్ములూరు గ్రామం, S.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా. హద్దులు: East: K.నర్సయ్య శెట్టి వగైరాలకు చెందిన భూమి; South: కర్రి అప్పారావు భూమి; West: కర్రి ఆదినారాయణ వగైరాల భూమి; North: మా తాలూకా భూమి.

Sanapati Swaroop Raj, B.A., LLB (Hons), LLM, Advocate
Visakhapatnam, Flat No: C-21, First floor, Sri Lakshmi Nivasam,
Date: 28-01-2026 Visakhapatnam, Cell: 70139 60505

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం



పెందుర్తి, న్యూస్‌టుడే: భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై పుట్టింటికి వెళ్తున్న ఓ గృహిణి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం పెందుర్తిలో జరిగింది. ఇందుకు సంబంధించి పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ నరసింహమూర్తి తెలిపిన వివరాలిలా.. అనకాపల్లి పట్టణం కొత్తూరు కూడలి సమీప టీచర్స్ కాలనీకి చెందిన పిలకా లక్ష్మీ నరసింహమూర్తి పౌరోహిత్యం చేస్తుంటారు. ఈయన భార్య **కల్యాణి** (43)తో కలిసి గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై అనంతగిరి మండలంలోని అత్తారింటికి బయలుదేరారు. సబ్బవరం, పినగాడి మీదుగా పెందుర్తి కూడలికి వస్తుండగా రాంపురం సమీపంలో ఎన్‌హెచ్-16 సేవా రహదారిపై స్పీడ్ బ్రేకర్ వద్ద వాహనం అదుపు తప్పి వెనుక కూర్చున్న కల్యాణి కింద పడిపోయారు. ఆమె తలకు తీవ్ర గాయం కావడంతో రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందారు. పెందుర్తి హెచ్‌సీ స్వామి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వలస కార్మికుడు..

రాంబిల్లి, న్యూస్‌టుడే: రాంబిల్లి-వెంకటాపురం రహదారిలో గోవిందపాలెం సమీపంగా గుర్తుతెలియని వాహనం ఢీకొని వలస కార్మికుడు మృతి చెందాడు. బుధవారం రాత్రి రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన రాబి కచ్చూ కొరా(33)ను గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడని సీఐ సీహెచ్. నరసింగరావు చెప్పారు. మృతుడు నావికాస్థావరం ప్రాజెక్టులో ఉప గుత్తేదారు సంస్థలో పనిచేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇతడి మృతిపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని అనకాపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించామని తెలిపారు.

అనకాపల్లికి పర్యాటకంగా గుర్తింపు తెస్తాం

మంత్రి అనిత

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి అనిత, ఎమ్మెల్యే కొణతాల, కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి, న్యూస్‌టుడే: బొజ్జన్నకొండ, కొండకర్ల ఆవ, ముత్యాలమ్మపాలెం, రేవుపోలవరం తీరం, బెల్లం మార్కెట్, ఏటికొప్పాక బొమ్మలు, నూకాలమ్మ అమ్మవారు, ఉపమాక వెంకన్న తదితర ఎన్నో ప్రత్యేకతలున్న అనకాపల్లికి పర్యాటకంగా గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని మంత్రి అనిత చెప్పారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. అనకాపల్లి ఉత్సవ్ పోస్టర్, థీమ్ సాంగ్‌ను ఆవిష్కరించారు. ఇకపై ఏటా అనకాపల్లి ఉత్సవాలను నిర్వహిస్తామని చెప్పారు. కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కార్పొరేషన్ల ఛైర్మన్లు బత్తుల తాతయ్యబాబు, పీలా గోవింద సత్యనారాయణ, పి.వి.జి.కుమార్, మళ్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ నాగజగదీశ్వరరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, నాయకులు రత్నాకర్, నీలిబాబు, ఆర్డీఓ ఆయిషా, జోనల్ కమిషనర్ చక్రవర్తి పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ నిర్మాణ ప్రాంత పరిశీలన

స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి పటం ద్వారా వివరాలు తెలుసుకుంటున్న ప్రతినిధులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలంలో ఏర్పాటు చేస్తున్న ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్ ప్రాంతాన్ని స్టేట్ ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూప్ (ఎస్‌పీఎంజీ) గురువారం పరిశీలించింది. కె.విశాల్‌రెడ్డి, ఎ.పవన్‌కుమార్, ఆర్.జితిన్‌లతో కూడిన బృందం తొలుత నక్కపల్లిలోని ఏపీఐఐసీ జోనల్ కార్యాలయానికి చేరుకున్నారు. చందనాడ, డీఎల్‌పురం, అమలాపురం ప్రాంతాల్లో పరిశ్రమ నిమిత్తం కేటాయించిన భూములను పరిశీలించడంతోపాటు, పటం ద్వారా అధికారులతో మాట్లాడి మరిన్ని అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. త్వరలోనే దీనికి సీఎం చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేయనుండటంతో ఇక్కడ సన్నాహక పనుల పరిస్థితి, మౌలిక సదుపాయాల ఏర్పాటు, భద్రతా చర్యలు తదితర అంశాలపై సూచనలు చేశారు. అధికారులు, కంపెనీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇంత వరకు జరిగిన పురోగతి, భూమిపూజ కార్యక్రమానికి చేపడుతున్న చర్యలను అధికారులు బృంద సభ్యులకు వివరించారు.

భయం వీడి సన్నద్ధమైతే సత్ఫలితాలు

నాగులాపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న పరిశీలకురాలు గీతాదేవి

మునగపాక, న్యూస్‌టుడే: మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరూ భయం వీడి సన్నద్ధమైతే సత్ఫలితాలు వస్తాయని ప్రభుత్వ పాఠశాలల రాష్ట్ర పరిశీలకులు, సంయుక్త సంచాలకులు గీతాదేవి సూచించారు. మునగపాక, నాగులాపల్లి ఉన్నత పాఠశాలలు, స్థానిక భవిత కేంద్రాన్ని గురువారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో సమావేశమయ్యారు. వంద రోజుల ప్రణాళిక అమలుపై చర్చించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం రుచికరంగా అందించాలన్నారు. డీఈవో అప్పారావునాయుడు, జిల్లా పరీక్షల నిర్వహణాధికారి శ్రీధర్‌రెడ్డి, ఎంఈఓ వేణుగోపాలరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, శంకరరావు, భవిత కేంద్రం ఉపాధ్యాయిని సుమతి, విద్యా కమిటీ ఛైర్మన్ సూర్యచంద్రరావు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

సరకు రవాణాలో రాష్ట్ర స్థాయి అవార్డు

మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి నుంచి రివార్డు అందుకుంటున్న ప్రవీణ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: సరకు రవాణాలో గతేడాది డిసెంబర్ 20 నుంచి ఈ నెల 19 వరకు నిర్వహించిన డోర్ డెలివరీ మాసోత్సవాలు సహా పలు రంగాల్లో విశేష సేవలు అందించిన అనకాపల్లి ఆర్టీసీ డిపో రాష్ట్రస్థాయిలో అవార్డుకు ఎంపికైంది. విజయవాడలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రజా రవాణా విభాగం అధికారి ప్రవీణకు మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి అవార్డు, రూ. వెయ్యి రివార్డు అందజేశారు. డోర్ డెలివరీ మాసోత్సవాల్లో 167 శాతం పనితీరు కనబరిచినట్లు ఆమె చెప్పారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

PEOPLE CARE

OLD AGE HOME

గోల్డేజ్ ఆశ్రమం EX.ఆర్మీ డాక్టర్లచే 1979నుండి 100 Luxury Rooms Sea, Hill & Forest View Ozone valley & RUSHIKONDA 9248445591/2

REAL ESTATE

FLAT FOR SALE

TAGARAPUVALASA

2 BHK & 3 BHK Flats for Sale, Beside ANITS College, Tagarapuvalasa. ✆: 96429 78696, 94406 75916.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

ATCHYUTAPURAM

DTCP Approved Plot (1120 Sq.Yds) Cheemalapalli, Atchutapuram, Vizag. Contact: 9923879631

BHOGAPURAM

గజం ధర రూ॥ 16,000/- మాత్రమే భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర హైవే నుండి 3.5 KM, ముక్కాం బీచ్‌రోడ్‌కి ప్రక్కన వెస్ట్ ఫేసింగ్ ప్లాటు ఫర్ సేల్. ✆ 9492342274

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ & NH16కి అతి చేరువలో క్లబ్ హౌస్, స్విమ్మింగ్‌పూల్ సదుపాయాలతో VMRDA ఇళ్ళ స్థలాలు తక్కువ ధరలో 9949135149.

JOBS

Wanted (1) Accounts Manager - (M) having knowledge in Tally (2) Executive Manager - (M/F) having fluency in English. Email Resume to: info@premcoals.in

Wanted Maths Teacher for VIII to X (EM) Part time or Full Sal. Rs. 18,000/- Mother Public School, Sabbavaram, Near Penduthi, VSP. Ph: 7659903395.

Urgently Wanted ITI, Fitter, Autocad Engineers any Degree, Diploma, B.Tech (Mech, Elec) Freshers/ Exp & H.R. Executives Freshers (or) Exp. & Q.A- Q.C Experienced. ✆ 9885986085.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు స్త్రీ/పురు॥ కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు / హౌస్‌వైఫ్స్‌కి ప్రాధాన్యత. ఫిక్స్‌డ్ శాలరీ + కమీషన్. Ct: 8885866999.

ఇంటర్ Age 18-40 మా NGO ద్వారా నిరుద్యోగులు వైజాగ్‌లో ఫ్రీగా ప్రభుత్వ సర్టిఫికేట్ & స్టైఫండ్‌తో &15k-18k జీతంతో మెడికల్ జాబ్స్ ✆7036571263.

హౌస్‌కీపింగ్ మహిళ ఇంటిపని చేయుటకు MVP కి దగ్గరగా వున్నవారు కావలెను. ఉదయం 9 to 6:30, జీతం 10 వేలు. ఫోన్. 8885555513.

వైజాగ్,ద్వారకనగర్, డైమండ్‌పార్క్, మా ఎలక్ట్రానిక్స్‌స్టోర్స్‌లో చేయుటకు 10th చదివిన బాయ్స్ కావలెను. జీతం:11,000/-+ESI+PF 9542736369, 6309782672

భోగాపురం Airport దగ్గర ఆనందపురములో VMRDA లేఅవుట్‌లో మార్కెటింగ్ చేయుటకు, మార్కెట్ సిబ్బంది కావలెను. కమీషన్+ఇన్సెంటివ్స్+Foreign Trip కస్టమర్ Visit Car ఫ్రీ Ct:9440123604

VJA రియల్‌ఎస్టేట్ కంపెనీలో టెలికాలింగ్ & మార్కెటింగ్‌కి ఉత్సాహవంతులైన యువతీ/ యువకులు కావలెను శాలరీ+ ఇన్సెంటివ్స్ దూరప్రాంతాల వారికి వసతి ✆9959543339,9133728999

MARKETING/ SALES

Experienced sales executives required for Sleepzing manufacturing company, Autonagar, Vizag. Ph: 6303817808

ACCOUNTING

Wanted Accountant Near Pendurthi. Contact Mobile: 6281367446.

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్స్ పెందుర్తి, శౌంధ్యాంలలో చేయుటకు కావలెను. 8 గం॥ డ్యూటీ, మంచి జీతం, PF, ESI. Age 25-45. 9573387247, 0891-2721672

సెక్యూరిటీగార్డులు, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు కావలెను. జీ॥ 15-20K 12 గం॥ ఫొటో, బయోడేటా వాట్సప్ చేయండి. కోస్టల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ, వైజాగ్.Ct:7306582829

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

లోకాయుక్త శిబిరంలో ఫిర్యాదుల స్వీకరణ

విశాఖపట్నం, న్యూస్‌టుడే : కలెక్టరేట్ సమీప జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉప లోకాయుక్త పి.రజని ఆధ్వర్యంలో లోకాయుక్త శిబిరం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు కొనసాగే శిబిరానికి తొలిరోజు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన ఫిర్యాదుదారులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వ్యక్తులు హాజరయ్యారు. కొత్తగా 45 మంది ఫిర్యాదులు చేశారని ఉపలోకాయుక్త రజని తెలిపారు. ప్రభుత్వ సేవకుల అధికార దుర్వినియోగం, ఇతర పరిపాలన అంశాలపై ఫిర్యాదులు అందాయన్నారు. తొలిరోజు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. లోకాయుక్త చట్టం నిబంధనలకు అనుగుణంగానే ఫిర్యాదులు అందించి, విచారణకు పూర్తి సహకారం అందించాలని ఆమె సూచించారు.

నేడు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 15 అంశాలతో కూడిన అజెండా కాపీలను ఇప్పటికే కార్పొరేటర్లకు అందజేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం ప్రారంభం కానుంది.

31న ఉద్యోగ మేళా

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 31న కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 9 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి చాముండేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 16 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, సుమారు 1000 ఖాళీలు భర్తీ చేస్తారన్నారు. 10 తరగతి నుంచి పీజీ వరకు చదివిన నిరుద్యోగులు హాజరు కావచ్చునన్నారు. ఏడాదికి రూ.1.80 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ప్యాకేజీ ఉంటుందన్నారు. ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అడ్మిట్ కార్డు, ధ్రువపత్రాలు తీసుకురావాలని సూచించారు. విశాఖ, దువ్వాడ, హైదరాబాద్, శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల్లో ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9948768778, 8555866881 సంప్రదించాలని కోరారు.

14 కేజీల గంజాయి పట్టివేత

నిందితులతో సీఐ స్వామినాయుడు ఎస్సైలు మనోజ్‌కుమార్, లక్ష్మణరావు, సిబ్బంది

కశింకోట, న్యూస్‌టుడే: గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను కశింకోట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సీఐ స్వామినాయుడు తెలిపిన వివరాల ప్రకారం. . ముందస్తు సమాచారంతో ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్‌కుమార్ సిబ్బందితో స్థానిక బస్టాండు వద్ద తనిఖీలు చేపట్టారు. పోలీసులను చూసిన నిందితులు పారిపోయేందుకు యత్నించగా అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు శ్రీకాకుళం జిల్లాకు చెందిన గంటాల యశ్వంత్, నెల్లూరు జిల్లా గూడూరు మండలానికి చెందిన చిలకచర్ల నవీన్‌గా గుర్తించారు. వారి నుంచి 14 కేజీల బరువున్న 7 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకులోయలో కొనుగోలు చేసి శ్రీకాకుళం తరలించి అక్కడి నుంచి నెల్లూరు తీసుకెళ్తూ పట్టుబడ్డారని సీఐ చెప్పారు.

పరారీ నిందితుడి అరెస్టు

రోలుగుంట, న్యూస్‌టుడే: పలు గంజాయి కేసుల్లో నిందితుడిగా ఉన్న మండలంలోని బి.బి.పట్నం గ్రామానికి చెందిన బియ్యాల అప్పలనాయుడుని అరెస్ట్ చేసినట్లు నర్సీపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.సునీల్‌కుమార్ తెలిపారు. అప్పలనాయుడిపై ఎక్సైజ్ స్టేషన్‌లో 220 కేజీల గంజాయి రవాణా కేసు ఉందన్నారు. ఈ కేసులో తప్పించుకొని తిరుగుతున్నట్లు పేర్కొన్నారు. రోలుగుంట స్టేషన్లో 3 కేసులు, కొత్తకోటలో 1, ధవళేశ్వరంలో 1, నెల్లూరులో 2 కేసులు అతడిపై ఉన్నాయన్నారు. ఎస్సై కిరణ్‌కుమార్‌తో హెడ్ కానిస్టేబుళ్లు శంకర్, నారాయణరావు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	135	130
లైవ్	162	150
డ్రెస్డ్	235	270
స్కిన్‌లెస్	267	280

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

రాజా: **ధృతరాష్ట్రుడు, త్రిముఖ,** రామచంద్ర: **దేవగుడి,** వెంకటేశ్వర: **ఓం శాంతి శాంతి** సత్యనారాయణ స్క్రీన్1: **అనగనగా ఒకరాజు,** స్క్రీన్2, పర్తిసాయి: **మన శంకర వరప్రసాద్‌గారు,** షిర్డిసాయి: **నారీనారీ నడుమమురారి**
అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **మన శంకర వరప్రసాద్‌గారు** స్క్రీన్-2: **నారీనారీ నడుమమురారి**

పాలిథిన్ కవర్లు వద్దు.. వస్త్ర సంచులే ముద్దు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు పాలిథిన్ సంచులు వాడొద్దని.. వస్త్ర సంచులే అందరూ వాడాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన వస్త్ర సంచులను ఆవిష్కరించారు. పాలిథిన్ సంచులు పర్యావరణానికి చాలా ప్రమాదకరమన్నారు. ఇవి అమ్మడం వాడడం నేరం అన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరం కృషి చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో ఉపాధి ఆడిట్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఆర్పీ దాసు

నక్కపల్లి, కశింకోట, న్యూస్‌టుడే: మండలంలో గడిచిన ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి త్వరలో ఆడిట్ జరగనుందని స్టేట్ రిసోర్సు పర్సన్ దాసు వెల్లడించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఏపీఓ భాగ్యలత అధ్యక్షతన మండల సమన్వయ సమావేశం నిర్వహించారు. రూ.30కోట్లకు పైగా విలువైన పనులు జరిగాయన్నారు. ఎంపీడీఓ బి.చైతన్య, ఉప ఎంపీపీ వీసం నానాజీ, డిప్యూటీ ఎంపీడీఓ జ్యోతి పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకంలో కశింకోట మండల పరిధిలో చేపట్టిన పనులకు సంబంధించి ఫిబ్రవరి పదో తేదీలోగా చెల్లింపులు చేయాలని రాష్ట్ర సంచాలకులు షణ్ముఖకుమార్ సూచించారు. ఉపాధి హామీ కార్యాలయాన్ని సందర్శించారు. గోకులం, మ్యాజిక్ డ్రైన్, హార్టికల్చర్, సీసీ రోడ్లు, డ్రైనేజీలకు సంబంధించిన చెల్లింపులు పెండింగ్‌లో ఉంచవద్దన్నారు. డ్వామా పీడీ పూర్ణిమాదేవి, ఏపీవో శ్రీనివాస్, ఈసీ కామేష్ తదితరులు పాల్గొన్నారు.

అ.వీ.ఇ.వీ

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి మండలం మారేడిపూడి, పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో రెండు కుటుంబాలకు గురువారం రూ.1,12,554 చెక్కులను జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ అందజేశారు. సర్పంచి కనకరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాయకరావుపేట: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వెంకటనగరం గ్రామానికి చెందిన చేపల రామతల్లి కుటుంబానికి రూ.1.52 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును తెదేపా మండల శాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్ అందజేశారు. తెదేపా పట్టణ శాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, సర్పంచి వంకా రమణ పాల్గొన్నారు.

నిలిచిపోయిన నీటి సరఫరా

ఎలమంచిలి, న్యూస్‌టుడే: భారీ రక్షిత మంచినీటి పథకం ప్రధాన పైపులైన్ దెబ్బతిన్న కారణంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్, మిలట్రీకాలనీ, నెహ్రూనగర్, ద్వారకానగర్, ఫైరాఫీస్ కాలనీ, ఎర్రవరం పరిసర ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఈ ప్రాంతీయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ ఏఈ గణపతి దగ్గరుండి పైపులైన్‌కి మరమ్మతు పనులు చేయిస్తున్నారు.

మద్యం సీసాలు తరలిస్తున్న ఒకరి అరెస్టు

నక్కపల్లి, న్యూస్‌టుడే: బస్సులో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై మల్లేశ్వరరావు గురువారం తెలిపారు. విశాఖ నుంచి తుని వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మద్యం సీసాలు తరలుతున్నట్లు వచ్చిన సమాచారంతో సీఐ జె.మురళి ఆధ్వర్యంలో ఎస్సై, సిబ్బంది బస్సులో తనిఖీ చేశారు. కాకినాడ జిల్లా తుని మండలం సూరవరానికి చెందిన విశ్వాసుల రాజు సంచి తనిఖీ చేస్తే 10 మద్యం సీసాలు లభించాయన్నారు. విశాఖలో కొనుగోలు చేసి తెస్తున్నట్లు గుర్తించారు. వీటి ఖరీదు రూ. ఆరు వేలకు పైగానే ఉంటుందని, నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

న్యాయంపూడి సర్పంచికి సత్కారం

నక్కపల్లి, న్యూస్‌టుడే: న్యాయంపూడి సర్పంచి రెడ్డి వరహాలబాబును ఉద్దండపురం జనసేన నాయకులు గురువారం సత్కరించారు. గణతంత్ర వేడుకల్లో పంచాయతీ తరపున కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఆయన అవార్డు తీసుకున్నందుకుగాను ఈయన్ను సన్మానించారు. జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరుగా తడి, పొడి చెత్త సేకరణ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు గురువారం సామర్థ్యాల పెంపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పీపీఈ కిట్‌లు వాడే విధానం వివరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ జిల్లా సమన్వయకర్త లలిత పలు సూచనలు చేశారు.

పోలీసు డైరీ ఆవిష్కరణ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు అధికారుల సంఘం రూపొందించిన 2026 డైరీని ఎస్పీ తుహిన్‌సిన్హా గురువారం ఆవిష్కరించారు. పోలీసు అధికారులు, సిబ్బందికి నిత్యం అవసరమయ్యే కీలక సమాచారంతో డైరీని తీసుకురావడం అభినందనీయమన్నారు. అదనపు ఎస్పీలు దేవ ప్రసాద్, మోహనరావు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలే అందరి లక్ష్యం

నక్కపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతిలో సత్ఫలితాలే అందరి లక్ష్యం కావాలని జిల్లా అకడమిక్ మానటరింగ్ బృందం సభ్యులు కె.నరేష్, ఆర్. నాగన్నదొర సూచించారు. నక్కపల్లి, రాజయ్యపేట ఉన్నత పాఠశాలలను గురువారం వీరు తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి ప్రగతిని తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం అమలు తీరును చూశారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు. హెచ్.ఎం.లు విజయ, లక్ష్మి పాల్గొన్నారు.

మునగపాక, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఇక 45 రోజులే సమయం ఉందని ప్రణాళికగా చదివి నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని డిప్యూటీ డీఈఓ పి.అప్పారావు విద్యార్థులకు సూచించారు. మునగపాక మండలం గణపర్తి ఉన్నత పాఠశాలలను గురువారం అప్పారావు సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు చిత్రపు రోజామణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నేళ్లో వేచిన ఉదయం..

రోడ్డు విస్తరణ పనులకు రేపు శ్రీకారం

పాయకరావుపేట, న్యూస్‌టుడే

పాయకరావుపేట ప్రధాన రహదారి విస్తరణకు రంగం సిద్ధమైంది. రూ.10 కోట్లతో రెండు వరుసల రహదారి ఏర్పాటు కానుంది. వాస్తవానికి తుని గొల్ల అప్పారావు కూడలి మీదుగా పాయకరావుపేట మధ్యలో ప్రస్తుతం 16వ నంబరు జాతీయ రహదారి ఉండేది. 25 ఏళ్ల క్రితం బైపాస్ వేశారు. ఆ తర్వాత దీన్ని ర.భ.శాఖకు అప్పగించారు. అప్పట్లో సుమారు 21 మీటర్ల వెడల్పు ఉండేది. క్రమేపీ ఆక్రమణలు వెలిశాయి. ఆరంభంలో తోపుడు బళ్లు, చిన్న బడ్డీలు ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం గౌతమ్ థియేటర్ కూడలి నుంచి వై కూడలి వరకు 2.10 కి.మీ. పొడవున రోడ్డు అడుగడుగునా ఆక్రమణలతో నిండిపోయింది. కొంతమంది రోడ్డును ఆక్రమించి వేరే వారికి అద్దెలకు ఇస్తూ నెలకు సగటున రూ.లక్ష వరకు ఆదాయం పొందుతున్నారు. మరికొందరు దుకాణాలు నిర్మించి అద్దెకు ఇచ్చేందుకు రూ.5 లక్షల వరకు నగదు తీసుకున్నారు కిలోమీటరు దూరం దాటాలంటే గంటకు పైగా సమయం పడుతోంది. తెదేపా హయాంలో 2017లో అప్పటి ఎమ్మెల్యే వంగలపూడి అనిత రోడ్డును వీఎంఆర్డీఏలోకి మార్పించారు. దీన్ని విస్తరించేందుకు రూ.4 కోట్లు మంజూరు చేయించారు. రోడ్డు మార్జిన్ వర్తకులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పనులు నిలిచిపోయాయి. వైకాపా పాలనలో ఆక్రమణలు తొలగించకుండా ఏడు మీటర్ల వెడల్పుతో తారు రోడ్డు వేశారు. ఆ తర్వాత ఆక్రమణలు మరింత పెరిగిపోయాయి. రోడ్డును ఆనుకుని ఉన్న ఇళ్ల యజమానులు సైతం అదనపు భవనాలు, షెడ్లు వేశారు.

★ ఎన్నికల సమయంలో రెండు వరుసలుగా రోడ్డు విస్తరిస్తానని హోంమంత్రి అనిత హామీ ఇచ్చారు. అన్ని పార్టీల నాయకులు, పెద్దలతోనూ చర్చించారు. గౌతమ్ కూడలి నుంచి వై కూడలి వరకు ఆక్రమణలు తీసేయడంతో రోడ్డు ఏర్పాటుకు మార్గం సుగమమైంది. వంద అడుగుల వెడల్పు, మధ్యలో మీటరున్నర వెడల్పు డివైడర్, సెంటర్ లైటింగు, రెండు వైపులా డ్రైనేజీకి రూ.10 కోట్లు వెచ్చించనున్నారు. మంత్రి అనిత ఈ పనులకు శనివారం శంకుస్థాపన చేయనున్నారు.

విస్తరించని ప్రధాన రహదారి

గోతులతో నిండిన వెల్చూరు రహదారి

పెదకలవలాపల్లి రహదారికి మోక్షం

రాంబిల్లి, న్యూస్‌టుడే: రాంబిల్లి ప్రధాన రహదారి నుంచి వెల్చూరు మీదుగా పెదకలవలాపల్లి వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల గోతుల రహదారికి త్వరలో మోక్షం కలగనుంది. ఈ సమస్యపై పలుసార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురితం కావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. రహదారి అభివృద్ధికి పంచాయతీరాజ్ గ్రామీణ రోడ్ల అభివృద్ధి పథకం(పీఆర్ఆర్‌డీ) కింద రూ.1.85 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో రహదారిని అభివృద్ధి చేస్తే నాలుగు గ్రామాలతోపాటు పెదకలవలాపల్లి గ్రామస్థులు పడుతున్న కష్టాలు తీరనున్నాయి. పీఆర్ఆర్‌డీ పథకంలో వెల్చూరు రోడ్డుకు రూ.1.85 కోట్లు మంజూరయ్యాయని పంచాయతీరాజ్ ప్రాజెక్టు డీఈ వీరభద్రరావు చెప్పారు. టెండర్ల దశలో ఉన్న పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

సత్తా చాటారు.. విజేతలుగా నిలిచారు

వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ రమేశ్

క్విజ్...

వక్తృత్వం..

చిత్రలేఖనంలో విజేతలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ప్రతిభా పోటీల్లో సత్తా చాటి విజేతలుగా నిలిచారు. ఈనాడు - ఈటీవీ ఆధ్వర్యంలో దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాలలో గురువారం రీజనల్ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. వ్యాసరచనలో వాసవీ బాలవిహార్ పాఠశాల విద్యార్థి ఎ.సుభాష్ ప్రథమ, జీవీఎంసీ ఉన్నత పాఠశాల నుంచి ఎం.పార్థనాగచైతన్య ద్వితీయ, సిటీ పబ్లిక్ పాఠశాల విద్యార్థిని ఎస్.మహాలక్ష్మి తృతీయ స్థానాల్లో నిలిచారు.

★ చిత్రలేఖనంలో శ్రీచైతన్య విద్యార్థిని పి.గీతశ్రీ ప్రథమ, విద్యాధరి పాఠశాల నుంచి సీహెచ్ పోలవిఘ్నేశ్వర్ ద్వితీయ, జీవీఎంసీ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని వై.హేమలత తృతీయ బహుమతులు అందుకున్నారు. ★ వక్తృత్వంలో విద్యాధరి పాఠశాల విద్యార్థిని ఎం.అమృత (ప్రథమ), జీవీఎంసీ మెయిన్ పాఠశాల విద్యార్థి పి.యర్నికుమార్ (ద్వితీయ), జీవీఎంసీ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని డి.లలిత (తృతీయ) విజేతలుగా నిలిచారు.

★ క్విజ్‌లో జీవీఎంసీ మెయిన్ పాఠశాల విద్యార్థి ఎం.పార్థనాగచైతన్య ప్రథమ, విద్యాధరి పాఠశాల విద్యార్థి కె.కుర్మేష్ ద్వితీయ, జీవీఎంసీ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఎన్.నిహారిక తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేశ్ బహుమతులు అందజేశారు. కె.పద్మ, నగేష్, జమీర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

ప్రజల సహకారంతో గ్రామాలు శుభ్రం

నక్కపల్లి, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల సహకారం ఉంటేనే గ్రామాభివృద్ధి జరుగుతుందని ఎంపీడీఓ బి.చైతన్య అన్నారు. మండలంలోని చినదొడ్డిగల్లులో గురువారం ఆమె పర్యటించి సంపద కేంద్రం నిర్వహణను తనిఖీ చేశారు. కార్యదర్శి పీవీపీ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉత్సవ్‌పై గ్రామాల్లో ప్రచారం

రాంబిల్లి: రెండు రోజులపాటు జరిగే అనకాపల్లి ఉత్సవ్‌లో కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జి ఎంపీడీఓ డి.వి.రమణరాజు కోరారు. పలు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించి ఉత్సవ్‌పై అవగాహన కల్పించారు.

పట్టుబట్టి... కొలువు కొట్టి..

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యం విజయ తీరం వైపు నడిపించింది. కష్టమే పెట్టుబడిగా... పట్టుబట్టి కొలువు కొట్టారు పాయకరావుపేటకు చెందిన యువకుడు కాకర్లపూడి భార్గవ వర్మ ★ 'మెకానికల్ ఇంజినీరింగు చదివి హైదరాబాదులోకి హ్యుందాయ్ కంపెనీలో పనిచేశా. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నదే నా కోరిక. అందుకే ఉద్యోగం మానేసి దిల్లీలో యూపీఎస్సీ శిక్షణకు వెళ్లిపోయా. ఎనిమిది నెలల తర్వాత ఇంటికి వచ్చేశా. ఈ లోగా గ్రూపు-2 నోటిఫికేషన్ రావడంతో దీనిపై దృష్టి సారించా. రోజుకు 10 గంటలు చదివేవాణ్ని. నిత్యం సాధన చేయడం కలిసి వచ్చింది. నాన్న కృష్ణంరాజు, అమ్మ జయలక్ష్మి ఎంతో ప్రోత్సహించారు. నా కల నెరవేరింది. ఏఎస్ఓగా ఉద్యోగం సాధించా. ఈ ఉద్యోగం చేస్తూనే మళ్లీ సివిల్స్ సాధించాలన్నదే నా లక్ష్యం' అని వర్మ వివరించారు.

తొలి ప్రయత్నంలోనే విజయం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన అత్తిలి శాంతిశ్రీ గ్రూప్ 2లో మంచి ఉద్యోగం సాధించింది. ఎలమంచిలి ఆదిత్య కళాశాలలో డిగ్రీ చేసింది. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు విజయం సాధించి జూనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌లో ఉద్యోగం సంపాదించింది. ఈమె తల్లిదండ్రులు నూకరాజు, సత్యవేణి ఎలమంచిలిలో జిరాక్స్ సెంటర్ పెట్టుకుని జీవిస్తున్నారు. తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఎలమంచిలి మున్సిపాలిటీ, మండలం నుంచి ఈమె ఒక్కరే ఎంపికయ్యారు. ఈమె విజయం పట్ల సామాజిక కార్యకర్త ప్రసాద్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యుత్తు సమస్యలుంటే చెప్పండి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు సంబంధ సమస్యల పరిష్కారానికి వినియోగదారుల పరిష్కార వేదిక కృషి చేస్తుందని ఛైర్మన్ సత్యనారాయణ చెప్పారు. స్థానిక విద్యుత్తు ఉపకేంద్రం వద్ద గురువారం వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. గతేడాది 9,629 సమస్యలు వేదిక దృష్టికి రాగా 9,483 సమస్యలను పరిష్కరించామన్నారు. మిగిలిన వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. సరఫరా లోపాలకు సంబంధించి 125 ఫిర్యాదులు అందగా వినియోగదారులకు రూ.15.92 లక్షల పరిహారం అందేలా చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 133 పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. చాలామంది అవగాహన లేక సేవలు పొందలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. అచ్యుతాపురంలో 8 ఫిర్యాదులే వచ్చాయని పేర్కొన్నారు. సభ్యులు సులేఖరాణి, మురళీకృష్ణ, ఏఈ శ్రీనివాసరావు, భానుప్రకాశ్ పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న పరిష్కార వేదిక ఛైర్మన్ సత్యనారాయణ

సోముదేవుపల్లిలో లేగదూడల ప్రదర్శన

ఎస్.రాయవరం: పెనుగొల్లు శివారు సోముదేవుపల్లిలో ఎస్.రాయవరం పశు వైద్యాధికారిణి హన్నా కుమారి లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ఏడీ వీర్రాజు మాణిక్యం దూడల సంరక్షణపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. 53 లేగ దూడలను ప్రదర్శించగా, మొదటి మూడుస్థానాల్లో నిలిచిన పాడిరైతులకు బహుమతులు అందజేశారు.

మునగపాక: మేలుజాతి పశువుల పెంపకంపై రైతులు దృష్టి సారించాలని లబ్ధి చేకూరుతుందని గణపర్తి పశువైద్యాధికారిణి సుమతిరాణి అన్నారు. గణపర్తిలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. 67 పశువులకు గర్భకోశ పరీక్షలు చేశారు. గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. సర్పంచి గణేష్‌నాయుడు, కర్రి రామనాగేశ్వరరావు, చంద్రమోహన్ పాల్గొన్నారు.

12న దేశవ్యాప్త సమ్మె

కోటవురట్ల, ఎస్.రాయవరం: దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే కార్మిక సమ్మెలో పాల్గొనాలని అంగన్‌వాడీ కార్యకర్తలను గురువారం సీఐటీయూ నాయకులు సత్యనారాయణ గురువారం కలిసి కోరారు. ఎస్.రాయవరం మండలంలో అంగన్‌వాడీ సిబ్బందికి పింఛన్ల పంపిణీ విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరరావు తిమ్మాపురంలో డిమాండ్ చేశారు.

గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ

రాజుపేటలో ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

అనకాపల్లి గాంధీనగరంలో..

కశింకోట శివాలయం ఆవరణలో..

భీష్మ ఏకాదశి సందర్భంగా గ్రామాల్లోని వెంకటేశ్వర, పాండురంగస్వామి ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల తీర్థాలు సందడిగా సాగాయి. పరిసర గ్రామాల నుంచి జనం తరలివచ్చారు. ఆలయాలకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. పలుచోట్ల అన్న సమారాధనలు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తించారు. పల్లెలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. – న్యూస్‌టుడే బృందం

వెంకటాపురంలో మరిడిమాంబ

రామన్నపాలెంలో...

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో..
S.O.P 1/2026
బిట్వీన్:
(1) మొగలపల్లి హైమావతి
(2) తమ్మన కమల (3) మొగలపల్లి వెంకట వరాహ సత్యనారాయణ మూర్తి
(4) మొగలపల్లి వెంకటరాజు ..పిటిషనర్లు
అండ్
-Nill- ....రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

పై నెంబర్ పిటిషన్‌లో 1వ పిటిషనర్ మామగారు, 2,3,4 పిటిషనర్ల తండ్రిగారు మొగలపల్లి సుబ్బారావు గారు చనిపోయినందున వారికి రావలసిన TATA స్టీల్ వారి నుండి షేర్ల సొమ్మును తీసుకొనుటకు గాను **Succession Certificate** ఇప్పించమని కోరుచూ పై నెంబరు పిటిషన్ దాఖలు చేసి ఉంటిరి. సదరు పిటిషన్ యందు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల **17-02-2026వ తేదీని ఉదయం 10:30 నిమిషములకు** పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఎమ్. శ్రీనివాసరావు
అడ్వకేట్, అనకాపల్లి.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట-
ఎలమంచిలి- 80085 74726	80085 74750

అనకాపల్లి, న్యూస్‌టుడే: గవరపాలెం చినరామస్వామి దేవాలయం ప్రాంతంలో మురుగు కాలువలు సరిగా లేవు. – భీమరశెట్టి చిన్నబాబు, అనకాపల్లి
✓: కాలువల నిర్మాణానికి ప్రతిపాదిస్తాం. – కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్, అనకాపల్లి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: తుమ్మపాలలో డంపింగ్ యార్డు వద్ద దుర్వాసన అధికంగా వస్తోంది. సంపద తయారీ కేంద్రం పనిచేయడం లేదు. – సుబ్రహ్మణ్యం, తుమ్మపాల ✓: పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. – ఈశ్వరరావు, తుమ్మపాల పంచాయతీ కార్యదర్శి

ఎలమంచిలి: భవనం వీధిలో రోడ్డుపై వాహనాలు నిలిపివేయడం వల్ల ఇరుకు రోడ్డులో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. – వి.ప్రదీప్
✓: భవనం వీధిలో రోడ్డుపై వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకుంటాం. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తాం.– సావిత్రి, ఎస్సై

పాయకరావుపేట: పట్టణంలోని దుర్గాలమ్మ చెట్టు దాటిన తర్వాత రోడ్డుపై చెత్త పేరుకుపోయింది. దీన్ని తొలగించాలి. – విష్ణు, స్థానికుడు
✓: చెత్త తొలగిస్తాం. పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. – కె.డేవిడ్, ఈవో

అచ్యుతాపురం: సెజ్ రోడ్డులో ఉన్న ఒక డెయిరీ వద్ద దుర్గంధం వెదజల్లే ప్లాస్టిక్ కవర్లను పడేశారు. భరించలేని దుర్గంధంతోపాటు ఈగలు ముసురుతున్నాయి. – ఈశ్వరరావు, సెజ్ ఉద్యోగి, కోనెంపాలెం
✓: వ్యర్థాలను తొలగించడానికి డెయిరీ ప్రతినిధులకు నోటీసులు జారీచేస్తాం. తొలగించకుంటే చర్యలు తీసుకుంటాం – శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి

చప్టాలు కట్టారు

స్పందనకు వందనం

నక్కపల్లి: చేతిపంపుల వద్ద చప్టాల్లేక స్థానికులు పడుతున్న కష్టాలకు తెరపడింది. ఉపమాకలో బోర్లు వద్ద ప్లాట్‌ఫాంలు లేక పరిసరాలు మురుగులా మారుతున్న దుస్థితిపై ఇటీవల 'ఈనాడు'లో కథనం వచ్చింది. స్పందించిన తాగునీటి సరఫరా విభాగం అధికారులు రూ. 30 వేలకు పైగా వెచ్చించి. ప్రాథమిక పాఠశాల, శివాలయం వీధిలో మూడు చప్టాలు కట్టించారు.

రక్తదానంతో ప్రాణదానం

రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డాక్టర్ లక్ష్మి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అవకాశం, ఆసక్తి ఉన్న ఆరోగ్యవంతులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సీనియర్ వైద్యురాలు లక్ష్మి కోరారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అనకాపల్లి ఆర్టీసీ డిపోలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటైంది. జిల్లా ప్రజా రవాణా అధికారిణి ప్రవీణ, డిపో మేనేజర్ హనుమశ్రీ శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు బాలకిశోర్, డాక్టర్ గ్రంధి శేషుకుమార్, సహాయ మేనేజర్ గౌరి పాల్గొన్నారు.

అనకాపల్లి: గవరపాలెం గౌరీప రమేశ్వర్ల జాతర సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 800 మందికి కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి వైద్యులు రోగులకు పరీక్షలు చేశారు. శిబిరాన్ని ఆసుపత్రి ఎండీ పెతకంశెట్టి సతీష్ ప్రారంభించారు. ఎమ్మెల్యే రామకృష్ణ వైద్యులను సత్కరించారు.

కోటవురట్ల: పాములవాకలో శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిపుణులు పరీక్షలు చేసి మందులను అందించారు. ఉప సర్పంచి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** నారి నారి నడుమ మురారీ, భర్త మహాశయులకు విజ్ఞప్తి, **ఆడి2:** మన శంకర వర ప్రసాద్ గారు, **ఆడి3:** అనగా అనగా ఓ రోజు, **ఆడి4:** మన శంకర వర ప్రసాద్ గారు, **రాజు:** మన శంకర వరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, **బంగార్రాజు:** అనగా అనగా ఓ రోజు **చోడవరం:** **సాయిలక్ష్మి:** భర్త మహాశయలకు విజ్ఞప్తి, **శ్రీ సాయిలక్ష్మి:** రాజాసాబ్, అనగనగా ఒకరాజు, **పూర్ణా:** మన శంకర వర ప్రసాదు గారు

మెగా జాబ్‌మేళా నేడు

చోడవరం పట్టణం, రోలుగుంట, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం 12 బహుళజాతి కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి ఎన్.గోవిందరావు తెలిపారు. 18 నుంచి 40ఏళ్ల వయస్సుగల యువతీయువకులు పాల్గొనవచ్చని చెప్పారు. వివరాలకు 9494791935 నంబరులో సంప్రదించాలని కోరారు.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

దేవరాపల్లి, న్యూస్‌టుడే: చీకటితోట ఉప విద్యుత్తు కేంద్రం నిర్వహణ పనులు శుక్రవారం చేపడుతున్నట్లు మండల విద్యుత్తుశాఖ ఏఈఈ కర్రి శంకర్రావు తెలిపారు. బోయిలకింతాడ, వేచలం, ముకలాపల్లి, కొత్త పెంట, జగన్నాథపురం, గవరవరం గ్రామాలకు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పెదమదీన ఫీడర్ పరిధిలో గ్రామాలకు శుక్రవారం విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ వెంకటరమణ తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా ఉండదని వినియోగదారులందరూ గమనించాలని కోరారు.

చురుగ్గా అన్నక్యాంటీన్ పనులు

ఉగాది నాటికి ప్రారంభానికి సన్నాహాలు

మాడుగుల, న్యూస్‌టుడే: మాడుగులలో 20వేల మంది నివసిస్తున్నారు. పరిసర గ్రామాల నుంచి నిత్యం ఉపాధి, ఉద్యోగం, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకోడానికి అనేకమంది ఇక్కడి వస్తుంటారు. వీరి అవసరాలకు తగిన రీతిలో ఇక్కడ భోజన సదుపాయాలు లేకపోవడంతో ఎందరో ఆకలి ఇబ్బందులు పడుతున్నారు. ఈ కరణంగా అన్నక్యాంటీన్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. ఉగాది నాటికి అన్న క్యాంటీన్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు యత్నిస్తున్నారు.

నిర్మాణంలో క్యాంటీన్ భవనం

▼ క్యాంటీన్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి రూ.55 లక్షలు మంజూరు చేయించారు. పంచాయతీ మార్కెట్ ప్రాంతంలో డీసీసీబీ బ్యాంకు పక్కన ఖాళీగా ఉన్న స్థలం కేటాయించి పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పట్టణ తెదేపా అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

మాడుగుల వారపు సంతలకు మన్యంలోని అటవీ ఉత్పత్తులను గిరిజనులు తీసుకొస్తుంటారు. ముఖ్యంగా సన్నకారు రైతులు తీసుకొచ్చే వస్తువులు విక్రయించగా వచ్చే డబ్బులో కొంతమొత్తాన్ని హోటళ్లలో ఇవ్వడానికి నొచ్చుకొని వారితోపాటు తెచ్చుకున్న అంబలి, గంజి తదితరాలతో సర్దుకుంటారు.

తారుప్లాంటుతో తిప్పలు

రావికమతం, న్యూస్‌టుడే: కొత్తకోట మేజరు పంచాయతీలో తారు మిక్సింగ్ ప్లాంటు జనావాసాల మధ్యలో ఉంది. దీంతో స్థానికులకు ఇబ్బంది తప్పట్లేదు. ప్రధాన కూడలికి చేరువలో బి.ఎన్ రోడ్డుకు అతి సమీపంలో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో బి.ఎన్ రోడ్డుపనుల కోసం తారుమిక్స్ తయారు చేసేందుకు రెండేళ్ల కిందట దీన్ని ఏర్పాటు చేశారు. మూడేళ్లుగా రోడ్డు పనులు జరగనప్పటికీ వివిధ ప్రైవేటు పనులకోసం ప్లాంటు నిర్విరామంగా పనిచేస్తోంది.

▮ ఊరి మధ్యలో ఉండటంతో మిక్సింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయడాన్ని మొదటినుంచి గ్రామస్థులు వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అప్పట్లో మహిళలు, ప్రజాసంఘాలు ధర్నాలు, ఆందోళనలు చేశారు. పోలీసులు కలుగజేసుకొని యాజమాన్యంతో చర్చించి ప్లాంట్‌ను జనావాసాలకు దూరంగా తరలిస్తామని హామీ ఇచ్చిన తర్వాత ఆందోళనలు విరమించారు. నేటికీ ఆదిశగా చర్యలు తీసుకోకుండా యథావిధిగా కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

▮ ప్లాంట్ నుంచి దట్టంగా ఘాటైన దుర్వాసన, నల్లని పొగతో స్థానికులు శ్వాససంబంధమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీపంలో నివసిస్తున్న వృద్ధులు, పిల్లలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. పైకి ఎరురుతున్న ధూళి తాగునీటి ట్యాంకులో పడుతుండటంతో నీరు కలుషితమవుతోందని వారు చెబుతున్నారు.

▮ ఇంత భారీగా కాలుష్యం వెదజల్లే ఇలాంటి ప్లాంట్‌ను జనావాసాలకు దగ్గర్లో ఏర్పాటు చేయడమేంటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడి నుంచి వేరే చోటికి తరలించాలని డిమాండు చేస్తున్నారు. జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు ప్లాంట్‌ను సందర్శించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మూసివేయించే దిశగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.

జనావాసాల మధ్యలో ప్లాంట్

రూ. లక్షలు వెచ్చించినా.. లక్ష్యానికి దూరం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నీటితొట్టెలు నిరుపయోగంగా మారాయి. కొన్ని చోట్ల పైపులైన్ లేకపోవడం, ఉన్నచోట లీకేజీలు ఇందుకు కారణాలుగా కనిపిస్తున్నాయి. దీంతో మూగజీవాల దాహార్తి తీర్చాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు. మాడుగుల మండలంలోని చాలా గ్రామాల్లో మెట్ట ప్రాంత మండలాల్లో భూగర్భ జలమట్టం తగ్గింది. వచ్చేది వేసవికాలం కావడంతో సమస్య మరింత తీవ్రమయ్యే ఆస్కారం ఉంది.

▮ మూగజీవాల తాగునీటి సమస్యను అధిగమించడానికి నీటితొట్టెల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పంచాయతీల పర్యవేక్షణలో నీరునింపి పశుసంవర్థక, పంచాయతీరాజ్ శాఖలు నిర్వాహణ చేపట్టేలా కార్యాచరణ రూపొందించారు. ఒక్కో దానికి రూ.26 వేల చొప్పున నిధులు మంజూరు చేశారు. చాలా వాటిలో పైప్‌లైన్లు ఏర్పాటు చేయకపోవడంతో నీటి వసతి లేక అలంకారప్రాయంగా మిగిలాయి.

అధికారులు పర్యవేక్షణ కొరవడడంతో పథకం లక్ష్యం నెరవేరలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో పశువుల దాహార్తి తీరక ఇబ్బందులు పడుతున్నామని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూగజీవులు తాగునీటికి ఇబ్బంది లేకుండా తొట్టెలను నిరంతరం నీటితో నింపి అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలిచ్చినట్టయితే సమస్య పరిష్కారానికి దారితీస్తుందని తెలిపారు.

నీరులేకుండా తొట్టె

ఇబ్బంది లేకుండా చూస్తాం..: నియోజకవర్గంలో మాడుగుల మండలానికి 55 నీటి తొట్టెల నిర్మాణం చేపట్టి 12 పూర్తి చేశాం. ఒక్కో దానికి రూ. 26 వేలు నిధులు మంజూరయ్యాయి. ఎక్కడ ఏ ఇబ్బందులు లేకుండా నిత్యం తొటలు నీరు ఉండేలా చర్యలు తీసుకుంటాం.
– మురళీకృష్ణ, ఏపీవో, మాడుగుల

విద్యార్థులకు సాంకేతిక విద్య అవసరం

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: విద్యార్థులకు సాంకేతిక విద్య(కంప్యూటర్) అందించేందుకు ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. కృష్ణదేవిపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సర్వశిక్షా నిధుల ద్వారా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడిన అయ్యన్నపాత్రుడు సాంకేతిక విద్యలో విద్యార్థులు రాణించాలని కోరారు. అనంతరం అక్కడ హోమియోపతి వైద్యశాల భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు తారకవేణుగోపాల్, సీనియర్ నాయకుడు అడిగర్ల అప్పలనాయుడు, బొడ్డు జమీలు, ఆదపురెడ్డి గోపాలకృష్ణ, చిటికెల సాంబమూర్తి, శింగంపల్లి సత్యనారాయణ, కొల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నాతవరం, న్యూస్‌టుడే: తెలుగు జాతి ఉన్నంత వరకూ ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో కొలువై ఉంటారని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. మల్లుభూపాలపట్నంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. నాయకులు పల్లి బాపన్నాయుడు, సత్యనారాయణ, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ఏఎల్‌పురం ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ విభాగం ప్రారంభిస్తున్న అయ్యన్న

గొలుగొండ, న్యూస్‌టుడే: నర్సీపట్నం - గొలుగొండ రహదారిలో చీడిగుమ్మల నుంచి ఎర్రవరం రాజులుబాబు గుడి వరకు రెండు కి.మీ. దూరం రోడ్డు నిర్మాణానికి సభాపతి అయ్యన్నపాత్రుడు గురువారం శంకుస్థాపన చేశారు. తెదేపా సీనియర్ నాయకులు అప్పలనాయుడు, సత్యనారాయణ, గోవింద తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

రోలుగుంట, న్యూస్‌టుడే: మండలానికి చెందిన ఇద్దరు బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధికి చెందిన చెక్కులను ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు అందజేశారు. ఇందులోనే భాగంగానే రోలుగుంటకు చెందిన రుత్తల జమీలకు రూ. లక్ష, మావూరి వెంకటికి రూ.30వేల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట ఎంపీటీసీ సభ్యుడు సుర్ల రామకృష్ణ, నియోజకవర్గ నాయకుడు గూనూరు మల్లునాయుడు, గుములూరు చంద్రమౌళి, పంచాడ చంద్రరావు, కోలుపల్లి ఈశ్వరరావు, సుర్ల నర్సింహమూర్తి, బంటు చిరంజీవి పాల్గొన్నారు.

చోడవరం, న్యూస్‌టుడే: వేంకటేశ్వరుడికే శఠగోపం పెట్టిన వైకాపా ప్రబుద్ధుల నిగ్గు తేల్చేందుకు ప్రజలంతా సంఘటితమై నిలదీయాల్సిన అవసరమొచ్చిందని స్థానిక ఎమ్మెల్యే రాజు అన్నారు.

బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు

ఫలితాల్లో అగ్రగామిగా నిలవాలి

కుసర్లపూడిలో విద్యార్థుల పర్యవేక్షిస్తున్న ఉపాధ్యాయులు

రోలుగుంట, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే వారంతా మెరుగైన ఫలితాలను సాధించేదిశగా శ్రమించాలని కుసర్లపూడి జడ్పీ హైస్కూలు హెచ్ఎం.మోహన్‌రావు పేర్కొన్నారు. పరీక్షల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో హైస్కూలు పరిధిలో చదువుతున్న విద్యార్థుల గృహాలకెళ్లి వారు పరీక్షలకు తయారవుతున్న తీరును ఆకస్మికంగా పర్యవేక్షించడంతోపాటు వారి తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి మెరుగైన ఉద్యోగిగా జీవితాన్ని గడపడానికి పదోతరగతి పరీక్షలు ఎంతకీలకమో హెచ్ఎం సారథ్యంలో ఉపాధ్యాయుల బృందం వివరించడంతోపాటు విద్యార్థుల సందేహాలు, తల్లిదండ్రులు చేపట్టాల్సిన తదితర సూచనలను పేర్కొన్నారు. మెరుగైన మార్కులను సాధించగలిగితే పొందే ప్రయోజనాలను వివరించి ప్రోత్సహించారు.

ఎన్‌సీసీకి 30 మంది ఎంపిక

నాతవరం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే దేశభక్తిని పెంపొందించేందుకు స్కౌట్ శిక్షణ దోహదపడుతుందని ఎస్సై తారకేశ్వరరావు చెప్పారు. క్యాంపింగ్, ఫస్ట్ ఎయిడ్, పర్యావరణ సంరక్షణ, విపత్కర పరిస్థితుల్లో ఎన్‌సీసీ బృందాలు సమర్థంగా సేవలు అందిస్తాయన్నారు. స్థానిక జడ్పీ పాఠశాల నుంచి 30 మంది విద్యార్థులను స్కౌట్స్, ఎన్‌సీసీకి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోండి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో పనిచేయించిన ఘటనపై విచారణ జరిపి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని భాజపా మండల ఉపాధ్యక్షుడు దొండా నానాజీ డిమాండ్ చేశారు. తరగతులు జరుగుతున్న సమయంలో చదువులు పక్కనపెట్టి విద్యార్థులతో పలుగు పార పట్టి పని చేయించడాన్ని ఆయన తప్పుబట్టారు.

శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

గొలుగొండ, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలని అకడమిక్ మానిటరింగ్ బృంద సభ్యులు సత్యనారాయణ, రాజగోపాల్ సూచించారు. జోగుంపేట జడ్పీ పాఠశాలను గురువారం సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. గతేడాది ఈ పాఠశాలలో ఉత్తీర్ణతా శాతం తక్కువగా నమోదైందని గుర్తు చేశారు. ఈ ఏడాది శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని హెచ్ఎం నాగభూషణం, ఉపాధ్యాయులకు సూచించారు.

ఉపాధి కూలీలకు తీరని నష్టం

దేవరాపల్లి: కేంద్రం త్వరలో తీసుకురాబోతున్న కొత్త ఉపాధి చట్టంతో ఉపాధి కూలీలకు తీరని నష్టం కలుగుతుందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మండలంలోని ఉపాధి కూలీలతో ఆయన గురువారం ఆందోళన చేపట్టారు.

ఆక్రమణల్ని తొలగించాలి

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ఎ.కొత్తపల్లి జగనన్న కాలనీలో ఆక్రమణలు తొలగించాలని సర్పంచి చింతల సత్యవెంకటరమణ, పాలకవర్గ సభ్యులు డిమాండు చేశారు. ఈ మేరకు వారంతా గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బుల్లి లక్ష్మితో పాటు డిప్యూటీ ఎంపీడీఓ అలివేణమ్మకు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించకుంటే ఆక్రమిత స్థలంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.


ఫిర్యాదు చేస్తున్న సర్పంచి తదితరులు

పెద్ద చెరువులో 108 అడుగుల శివపార్వతుల విగ్రహం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నంలో పెద్ద చెరువులో 108 అడుగుల శివపార్వతుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ తెలిపారు. బలిఘట్టం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా నియమితులైన శ్రీను, సభ్యుల ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. పెద్దచెరువు ప్రాంతాన్ని ఏడాదిలోగా ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ ఆది లక్ష్మి, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి, ఈవో సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

విజయ్‌కు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఛైర్మన్ శ్రీను, సభ్యులు

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ కరవు

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం పట్టణంలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద రక్షణ కొరవడింది. పట్టణంలో 220 ట్రాన్స్‌ఫార్మర్స్ ఉన్నాయి. వీటిలో అధిక శాతం వాటికి రక్షణ చేపట్టిన దాఖలాలు లేవు. ఇటీవల లక్ష్మీపురం ఆంజనేయస్వామి గుడి వద్ద ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గేదె వెళ్లడంతో మంటలు వచ్చాయి. అక్కడ ఉన్న వారంతా గేదెను బయటకు పంపించడంతో ప్రమాదం తప్పింది. యడ్లవీధి రామాలయం వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డు పక్కనే ఉంది. ఫ్యూజులు బయటకే కనిపిస్తున్నాయి. వీటి చుట్టూ కంచె ఏర్పాటు చేస్తే ఎలాంటి ప్రమాదాలు జరకుండా ఉంటాయని స్థానికులు కోరుతున్నారు.

యడ్లవీధిలో ట్రాన్స్‌ఫార్మర్

తిరునాళ్లకు ముమ్మర ఏర్పాట్లు

రావికమతం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా కల్యాణపులోవలో జరిగే పోతురాజుబాబు తిరునాళ్లకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. భక్తులు ప్రధాన ఆలయం, పుణ్యస్నానాలు ఆచరించే జలాశయం పరిసరాలకు వాహనాలతో నేరుగా చేరుకునేలా రోడ్డును అభివృద్ధి చేస్తున్నారు. కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండనాయుడు గురువారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఆలయ ఛైర్మన్ గోరా సంజీవ్, బంటు శ్రీనివాసరావు, బద్రి చినబ్బాయి పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న నాయకులు

ఆదమరిస్తే ప్రమాదమే..!

ఎల్.ఎన్.పురం-సిరిజాం రోడ్డులో ప్రమాదకరంగా కల్వర్టు

చీడికాడ మండలం సిరిజాం- ఎల్.ఎన్.పురం పంచాయతీరాజ్ శాఖ రోడ్డులోని సూర్యనారాయణపురం కాలనీ వద్ద కల్వర్టుకు రెండు రంధ్రాలు పడ్డాయి. దీంతో రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు, పాలకులు స్పందించి మరమ్మతు చేసి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – చీడికాడ, న్యూస్‌టుడే

కష్టించి.. కొలువులు సాధించి

విద్యాశాఖలో కొలువు...

చోడవరం, న్యూస్‌టుడే: మండలంలోని గజపతినగరంనకు చెందిన శరగడం లోచనకు స్కూల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఉన్నత ఉద్యోగం వచ్చింది. గ్రూప్2 ఉత్తీర్ణత సాధించిన లోచనకు అమరావతిలో కొలువు లభించింది. ప్రస్తుతం లోచన సచివాలయంలో పనిచేస్తున్నారు. ఈమె భర్త శరగడం మోహన్ ప్రభుత్వ ఉద్యోగి. గ్రామానికి చెందిన కోడలు ఉన్నత కొలువు సాధించడంతో గ్రామ పెద్దలు లోచనను అభినందించారు.

ఆశావర్కరు కుమారుడు..

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దేవరాపల్లి మండలం రైవాడ శివారు శంభువాని పాలెంకి చెందిన ఆశా కార్యకర్త కుమారుడు ఉగ్గిన ఆనంద్ కుమార్ రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంటు సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ) ఉద్యోగానికి ఎంపికయ్యారు. తన తండ్రి మరణానంతరం తల్లి పోతమ్మ పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చారు. ఆంధ్రయూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తిచేసిన అనంతరం నావెల్ డాక్‌యార్డులో కొలువులో చేరారు. ఆ ఉద్యోగాన్ని వదిలి గ్రూప్స్‌కు సన్నద్ధమై పరీక్షరాశారు. ఆ ఫలితాలు ఆలస్యం కావడంతో కానిస్టేబుల్ పరీక్షలు రాసి ఉద్యోగం సాధించి ప్రస్తుతం శిక్షణలో ఉన్నారు. గ్రూప్1 అధికారిగా ఎదగడమే తన లక్ష్యమని తెలిపారు.

సబ్‌రిజిస్ట్రార్‌గా ఎంపిక...

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని మేడివాడ ప్రాథమిక పాఠశాలలో సెకెండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కన్నూరు పోతన్న గ్రూప్-2లో సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఏపీపీఎస్సీ మంగళవారం ప్రకటించిన గ్రూపు-2 ఫలితాల్లో ఉన్నత కొలువుకు అర్హత సాధించారు. పాక్షిక అంధత్వంతో ఉన్న ఆయన 2008లో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు. గ్రూపు-2 ఫలితాల్లో ఓపెన్ కోటాలో 260కిపైగా మార్కులు సాధించి సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపికయ్యారు. పోతన్న స్వస్థలం కె.కోటపాడు మండలం మర్రివలస గ్రామం. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎంఈవోలు లింగమూర్తి, బ్రహ్మాజీ, హెచ్.ఎం విజయలక్ష్మి. సీఆర్‌పీ రామారావు, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, అప్పారావు తదితరులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

పోతనను సత్కరిస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

మురుగు సమస్య తీరింది

స్పందనకు వందనం

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం అర్జునగిరిలో మురుగు సమస్య తీరింది. గ్రామంలోని పలు వీధుల్లో, పాఠశాల సమీపంలోని మురుగు సమస్యపై 'మేమున్నాం మీకుతోడుగా' శీర్షికన ఈనెల 25న 'ఈనాడు'లో ప్రచురితమైంది. దీనికి స్పందించిన పంచాయతీ సిబ్బంది కార్మికులతో కాలువలో పూడిక తొలగించారు.

కొత్తభవనంలోకి..

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కొరువాడ బీసీ బాలుర వసతిగృహం శిథిలావస్థలో ఉన్నందున విద్యార్థులను నూతన భవనంలోకి తరలించారు. ఈనెల 29న గురువారం 'ఈనాడు'లో 'పెచ్చులూడుతోంది' శీర్షికన ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఈ వసతిగృహానికి సంక్షేమాధికారిగా ఉన్న లక్ష్మీనారాయణ 48 మందిని సురక్షిత భవనంలోకి తరలించారు.

సందడిగా.. సంబరాలు

వడ్డాది శివాలయంలో పూజల్లో తాతయ్యబాబు తదితరులు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది పెదబజారు వీధి శివాలయంలో భ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం గురువారం ఘనంగా జరిగింది. హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, పీఏసీఎస్ ఛైర్మన్ దొండా నరేష్, భాజపా మండల కన్వీనర్ దొండా నానాజీ పూజల్లో పాల్గొన్నారు.

చోడవరం పట్టణం : కేశవస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో కల్యాణం సందర్భంగా పురవీధుల్లో చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది. మేళతాళాలు, భజన బృందాలతో స్వామి వారి తిరువీధి జరిగింది. ▮ అడ్డూరులో గాదెలమ్మ తీర్థమహోత్సవం నిర్వహించారు.

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: కింతలి వల్లాపురంలో ఆరెళ్లమ్మ తీర్థం సందర్భంగా గుర్రం పరుగుపోటీలు జోరుగా జరిగాయి.

చీడికాడ: బైలపూడిలో శుక్రవారం బాలనాగమ్మ పేరంటాలు తీర్థం నిర్వహించనున్నారు.

▮ భీష్మ ఏకాదశి సందర్భంగా అర్జునగిరిలోని స్వయంభూ వరాహ లక్ష్మీనృసింహస్వామి వైభోగరాయ పురాతన ఆలయంలో కల్యాణోత్సవాల్లో తొలిరోజు కల్యాణరాట వేడుక జరిగింది.

దేవరాపల్లి, రోలుగుంట: రోలుగుంట మండలంలోని గౌరీపరమేశ్వరుల ఉత్సవం ఈనెల 30న ముగింపు సంబరం వైభవంగా జరపుతున్నామని మాజీసర్పంచి కోలుపల్లి ఈశ్వరరావు తెలిపారు. దేవరాపల్లిలోని ఉమామహేశ్వరీదేవి కళ్యాణ తీర్థ మహోత్సవాలతో పాటు వేంకటేశ్వర స్వామి తీర్థం ప్రారంభమయ్యాయి.

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరంలోని కేశవస్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు క్రతువును చక్కగా నిర్వహించారు. అర్చక బృందం, ఛైర్మన్ పూసర్ల రవీంద్ర, స్వామి భక్తులు పాల్గొన్నారు.

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

చోడవరం పురవీధుల్లో చిన్నారుల కోలాటం

మాడుగులలో గుర్రం పోటీలు

వైభవంగా సహస్ర దీపార్చన

నర్సీపట్నంలో ఆకట్టుకున్న దీప కాంతులు

నర్సీపట్నం/ అర్బన్, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి సందర్భంగా స్థానిక సత్యసాయిబాబా మందిరంలో గురువారం సహస్ర దీపార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. మందిరంలో వినాయక ఆలయం ఎదుట మహిళలు 'ఏకాదశి' అక్షర ఆకృతిలో ప్రమిదలు వెలిగించారు. నారాయణ సేవ పేరిట అన్నదానం చేపట్టారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ రామకృష్ణ, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే: సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో మండలంలోని ఎ.కొత్తపల్లిలో కె.పెంటారావు సహకారంతో భజనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి అప్పలనాయుడు, జోన్ ఇన్‌ఛార్జి రవిశంకర్, సుధాకర మౌళి తదితరులు పాల్గొన్నారు.

ఎ.కొత్తపల్లిలో సత్యసాయి భజనలు

ఆలయ ముఖద్వారానికి భూమిపూజ

పూజలో రామలింగస్వామి, చంద్రశేఖర్

దేవరాపల్లి: పెదనందిపల్లిలోని సత్యనారాయణస్వామి దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకొస్తున్నారు. కొండపై ఉన్న ఆలయానికి వెళ్లేందుకు కొత్తగా మట్టిరోడ్డును తాత్కాలికంగా నిర్మించారు. తాజాగా దాతల సహకారంతో ఈ ఆలయ ముఖద్వార నిర్మాణానికి ఎంపీటీసీ మాజీ సభ్యుడు కొరుప్రోలు రామలింగ స్వామి, పెందుర్తికి చెందిన చంద్రశేఖర్ గురువారం భూమిపూజ జరిగింది. సుమారు రూ.8 లక్షల వరకు ఖర్చవుతుందని, దాతల సహకారంతో నిర్మిస్తున్నామని ఎంపీటీసీ మాజీ సభ్యుడు తెలిపారు.

క్రికెట్ విజేత నలంద జట్టు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పెదబొడ్డేపల్లి డాన్‌బాస్కో కళాశాల మైదానంలో రెండు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఫైనల్స్‌లో నర్సీపట్నం నలంద స్కూల్ జట్టు 14 పరుగుల తేడాతో జడ్పీ హైస్కూల్ జట్టుపై విజయం సాధించింది. విజేతలకు ఫాదర్ బాలశౌరి ట్రోఫీ అందజేశారు. సెయింటాన్స్, కారుణ్య, అమరావతి, వేములపూడి మోడల్ స్కూల్ జట్లు పోటీలో పాల్గొన్నాయి. నలంద జట్టు క్రీడాకారులను ప్రిన్సిపల్ ఉపేంద్ర, ఫాదర్ సన్నీ, వ్యాయామ ఉపాధ్యాయుడు రంగా అభినందించారు.

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఫాదర్ బాలశౌరి

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **ఓం శాంతి శాంతి శాంతిః**
స్క్రీన్-2: **మన శంకర వరప్రసాద్ గారు**

'జాబ్ రొటేషన్ విధానం అనుసరణీయం కాదు'

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), **న్యూస్‌టుడే:** విశాఖ ఉక్కు యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన జాబ్ రొటేషన్ విధానం విశాఖ ఉక్కులో ఎంత మాత్రం అనుసరణీయం కాదని ఇంటక్ నాయకులు తెలిపారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఉక్కు జీఎం(హెచ్‌ఆర్)కు గురువారం లేఖ అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పి.వి.రమణమూర్తి, మద్ది అప్పలరాజు, మధు, సింహాచలం, సుబ్బారావు, సంజీవ్ పాల్గొన్నారు.

అరకు వరకే కిరండూల్ రైలు

రైల్వేస్టేషన్, జ్ఞానాపురం, న్యూస్‌టుడే: కేకే. లైన్‌లోని జరాతి- మన్‌బార్ స్టేషన్ల మధ్య చేపట్టే ఆధునికీకరణ పనుల నేపథ్యంలో ఫిబ్రవరి 4 నుంచి 9 వరకు విశాఖ- కిరండూల్ (58501/02) రైళ్లు అరకు వరకే రాకపోకలు సాగిస్తాయని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

పలు రైళ్ల రీ షెడ్యూల్: రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఈనెల 30న ఉదయం 10.15 గంటలకు విజయవాడలో బయలుదేరాల్సిన ఎస్ఎంవీ బెంగళూర్- అగర్తలా (12503)ఎక్స్‌ప్రెస్ రైలు మధ్యాహ్నం 1.35 గంటలకు బయలు దేరుతుందని రైల్వే అధికారులు తెలిపారు. 31న ఉదయం 5.30 గంటలకు బయలుదేరాల్సిన అగర్తలా- ఎస్ఎంవీ బెంగళూర్ 12405) రైలు ఉదయం 7.30 గంటలకు బయలుదేరుతుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: వేపగుంట జడ్పీ పాఠశాల వెనుక ఎస్సీబీసీకాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. **-శ్రీనివాసరావు** ✓: వెలగని వీధిదీపాలకు వెంటనే మరమ్మతులు చేపడతాం. **-పి.శ్రావణ్‌కుమార్, ఏఈ**

?: సబ్బవరం మండలం బల్లిపాలెం గ్రామ రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. **-జి.శ్రీను, బల్లిపాలెం.** ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-చైతన్య, మండల వార్డు సచివాలయ అధికారి, సబ్బవరం**

?: సబ్బవరం జోడుగుళ్ల సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. **-ఎస్.నాగుమనాయుడు, పెదనాయుడుపాలెం.** ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం**

వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషి: జెడ్సీ

ఈనాడు అండగా 'ఈనాడు- ఫోన్‌ఇన్'కు విశేష స్పందన

వేపగుంట, న్యూస్‌టుడే: పెందుర్తి జోన్ పరిధిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జెడ్సీ శంకరరావు తెలిపారు. వేపగుంటలోని జోనల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 'ఈనాడు- ఫోన్‌ఇన్' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజలు జెడ్సీకి ఫోనులో వేర్వేరు సమస్యలు తెలియజేయగా.. జెడ్సీ పరిష్కార మార్గాలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో నాయుడు, ఏసీపీ రామలింగారెడ్డి, ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు, ఏపీడీ గంగాధర్, ఏఈలు, డీఈలు పాల్గొన్నారు. సంబంధిత ప్రశ్నలకు జెడ్సీ ఇచ్చిన సమాధానాలు ఇలా..

చరవాణిలో సమస్య వింటున్న జెడ్సీ శంకరరావు, కంప్యూటర్‌లో వివరాలు నమోదు చేస్తున్న ఆపరేటర్

ప్రశ్న: చినముషిడివాడలోని కాలువల్లో, అశోక్‌నగర్‌లో శుభ్రత చర్యలు చేపట్టడం లేదు. **-శ్రీరామచంద్రమూర్తి, కృష్ణారావు** **సమాధానం:** వెంటనే సిబ్బందిని పంపించి శుభ్రత చర్యలు చేపడతాం.

?: 96వవార్డు రాతి చెరువు కాలనీ సమీపంలో సుమారు 2వేల గజాల ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతోంది. **-సత్యనారాయణ.** ✓: వెంటనే సర్వే చేయించి తగు చర్యలు తీసుకుంటాం.

?: నా ఆస్తి పన్ను వేరొకరి ఆధార్ కార్డుతో లింక్ అయినందున ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నా. **-గొలగాని శ్రీను.** ✓: మీ పత్రాలు తీసుకువస్తే పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.

?: పురుషోత్తపురం ఎన్ఏడీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి. **-అనంత లక్ష్మి** ✓: వారం రోజుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి తగు చర్యలు తీసుకుంటాం.

?: సుజాతనగర్ సమీప వెంకటాద్రినగర్ రెండవ మార్గంలో రోడ్లు దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **-రామరాజు, మహాలక్ష్మీ, కె.నాగమణి, చిట్టమ్మ** ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

?: ప్రయివేటు, ప్రభుత్వ భవనాలపై సెప్టిక్ క్లీనర్ స్టికర్లు అంటించడంతో భవనాలు పాడవుతున్నాయి. **-శివకుమార్** ✓: సెప్టిక్ క్లీనర్ వాహనదారులను పిలిపించి హెచ్చరిస్తాం.

?: పెందుర్తి పోలీసుస్టేషన్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో స్పీడుబ్రేకర్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. **-ప్రభాకర శర్మ** ✓: పోలీసులతో చర్చించి సమస్య పరిష్కరిస్తాం.

?: 97వవార్డు చినముషిడివాడ మసీదు సమీప పార్కును అభివృద్ధి చేయాలి. **-డి.ఎస్.లక్ష్మి** ✓: పార్కును పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం.

?: పెందుర్తి సమీప సింహగిరినగర్‌లో కాల్వల కోసం రెండు నెలలుగా గోతులు తవ్వి వదిలేశారు. **-సుబ్బారావు** ✓: వెంటనే విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకుంటాం.

?: 88వవార్డు కోటనరవ బాలాజీనగర్ లేఅవుట్-1లో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. **-రామ్మోహనరావు** ✓: లేఅవుట్‌ను పరిశీలించి వీధిదీపాలు, మంచినీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం.

?: 96వవార్డు ప్రశాంతినగర్ దుర్గాదేవి ఆలయ సమీప కాల్వలలో, పాతపెందుర్తి గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయాయి. **-వెంకటరమణ, కోదండరామయ్య** ✓: వెంటనే సిబ్బందిని పంపించి శుభ్రత చర్యలు చేపడతాం.

?: కృష్ణానగర్ ప్రధాన మార్గంలో నిబంధనలకు విరుద్ధంగా ఓ వస్త్ర వ్యాపారి దుకాణం పెట్టడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **-గోవిందపాత్రుడు** ?: 97వ వార్డు చినముషిడివాడ జోగులమ్మ బస్‌స్టాప్ సమీపంలో వీఎంఆర్డీయే ఈతకొలను నిర్మించి నిర్లక్ష్యంగా వదిలేసింది. **-ఎస్.రవికుమార్** ✓: వెంటనే పరిశీలించి చర్యలు చేపడతాం.

?: పెందుర్తి జాతీయ రహదారి అండర్ పాత్‌వే సమీపంలో తాటిపూడి పైపులైన్‌కు లీకులు ఏర్పడి మంచినీరు వృథాగా పోతోంది. **-అప్పారావు** ✓: వెంటనే లీకులకు మరమ్మతులు చేయిస్తాం.

?: సుజాతనగర్ రెండో నంబరు మార్గంలో రహదారి నిర్మించకముందే యూజీడీ కనెక్షన్లు ఇవ్వాలి. **-రమేశ్ కుమార్** ✓: యూజీడీ విభాగంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.

?: చినముషిడివాడ చాణక్యనగర్‌లో యూజీడీ గోతుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. **-బి.రత్నకుమారి** ✓: సంబంధిత విభాగాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.

బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి: హోంమంత్రి

ముత్యాలమ్మపాలెం తీరంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి అనిత, ఎమ్మెల్యే రమేశ్‌బాబు, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా

పరవాడ, న్యూస్‌టుడే: అనకాపల్లి ఉత్సవ్‌ను ప్రజలు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈనెల 30, 31 తేదీల్లో ముత్యాలమ్మపాలెం తీరం వద్ద జరగనున్న బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను గురువారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హాతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గీతా మాధురి, జబర్దస్త్ బృందం ప్రజలను అలరిస్తారన్నారు. సాంస్కృతిక, జానపద సంప్రదాయ ప్రదర్శనలతో పాటు ఫుడ్ స్టాల్స్, కబడ్డీ, వాలీబాల్ తదితర పోటీలు, వివిధ ప్రదర్శనలు ఉంటాయన్నారు. రాష్ట్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఈ వేడుకలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, సర్పంచి చింతకాయల సుజాత, కూటమి నాయకులు మాసవరపు అప్పలనాయుడు, పైలా జగన్నాథరావు, చింతకాయల ముత్యాలు, కన్నూరు వెంకటరమణ, బొద్దపు శ్రీనివాసరావు, నగిరెడ్డి చిన్నారావు, బుగిడి గోవింద, వర్రి పరదేశినాయుడు, వెన్నెల నరసింహారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హైమాస్ట్ దీపాలు ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు, కాలనీవాసులు

చీమలాపల్లి(వేపగుంట), న్యూస్‌టుడే: చీమలాపల్లి సమీప శేషాద్రినగర్‌లో జీవీఎంసీ ఏర్పాటు చేసిన హైమాస్ట్ దీపాలను 95వవార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు గురువారం ప్రారంభించారు. వార్డు అభివృద్ధి నిధులు రూ.10.37 లక్షలతో శేషాద్రినగర్‌తోపాటు పురుషోత్తపురం, కృష్ణరాయపురం, చీమలాపల్లి, ఉగాది లక్ష్మీనగర్, లక్ష్మీపురం పోర్టుకాలనీ, ఎంఈఎస్ లేఅవుట్, పోర్టుపాలెం, వరలక్ష్మీనగర్ ప్రాంతాల్లో ఈ దీపాలు వేయించినట్లు కార్పొరేటర్ తెలిపారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

రేషన్ సరకుల నాణ్యతపై ఆరా

గోదాములో ప్యాకెట్లను పరిశీలిస్తున్న డీసీఎస్ఓ భాస్కర్‌రావు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రేషన్ డిపోలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే సరకుల నాణ్యతను విశాఖ జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్ఓ) వి.భాస్కర్ రావు పరిశీలించారు. గురువారం ఆయన మర్రిపాలెంలోని పౌర సరఫరాల సంస్థ గోదామును సందర్శించి... ఫిబ్రవరి నెలలో పంపిణీ చేసే రాగులు, గోధుమపిండి, బియ్యం, పంచదార నాణ్యతపై ఆరా తీశారు. రాగులకు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో, మార్చి నెల కోటా పెంపునకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. రేషన్ డిపో డీలర్లు కచ్చితంగా సమయపాలన పాటించాలన్నారు.

'భీమ్ సేనా వార్' క్యాలెండర్ విడుదల

ఉక్కునగరం, న్యూస్‌టుడే: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ముఖచిత్రంతో భీమ్ సేనా వార్ తయారు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్టీల్ క్లబ్ ఆవరణలో గురువారం ఉక్కు ఎస్సీ, ఎస్టీ సంఘ మాజీ అధ్యక్షులు బూల జగ్జీవన్‌రామ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అప్పలరాజు, రవికుమార్, రాజీవ్, సోమునాయుడు, కోటి, లక్ష్మి, ప్రసాద్, సత్యారావు, సాల్మన్‌రాజు, వీరయ్య పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల సభ్యులకు శిక్షణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సుస్థిర ప్రణాళికతో డ్వాక్రా సంఘాల అభివృద్ధికి కృషి జరగాలని జిల్లా వెలుగు ప్రాజెక్టు మేనేజర్ పి.వెంకటరమణ అన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో పనిచేసినపుడే సంఘాలు బలోపేతమై సంఘ సభ్యులు స్వావలంబన సాధించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం వివిధ అంశాలపై డ్వాక్రా సభ్యులకు, వెలుగు సిబ్బందికి ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల ఏపీఎంలు, చీకటి శ్రీనివాసరావు, తలిక్, సబ్బవరం కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ, తదితరులు

డీపీఆర్‌సీ భవనం ప్రారంభానికి సన్నాహాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండల కేంద్రంలో జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం(డీపీఆర్‌సీ) భవన ప్రారంభోత్సవానికి అధికారులు చురుగ్గా సన్నాహాలు చేస్తున్నారు. దశాబ్దం క్రితం చేపట్టిన ఈ భవన నిర్మాణం కొన్నాళ్లు అసంపూర్తిగా నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1.80 కోట్లు మంజూరు చేసింది. ఆ మేరకు చేపట్టిన పనులు చివరి దశకు చేరుకున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ భవనాన్ని ప్రారంభిస్తారని గత కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో గురువారం డిప్యూటీ సీఎం ఓఎస్డీ కె.వెంకటకృష్ణ.. జెడ్పీ సీఈవో నారాయణమూర్తి తదితర అధికారులతో కలిసి డీపీఆర్‌సీ భవన నిర్మాణ పనులను పరిశీలించడం ప్రాధాన్యం సంతరించుకుంది. నాణ్యతలో రాజీ పడకుండా అన్ని వసతులు కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు, పంచాయతీరాజ్ డీఈఈ రమణమూర్తి, ఏఈ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో కలిసి డీపీఆర్‌సీ భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం ఓఎస్డీ వెంకటకృష్ణ

విద్యా సదస్సుకు విద్యార్థుల తరలింపు

చాగంటి విద్యా సదస్సుకు బస్సులో వెళ్తున్న పెందుర్తి మండలానికి చెందిన విద్యార్థులు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని ఏయూ కన్వెన్షన్ కేంద్రంలో చేపట్టిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు విద్యా సదస్సుకు పెందుర్తి మండల విద్యార్థులు తరలివెళ్లారు. మండలంలోని పన్నెండు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 150మందిని ఎంఈవో-1, 2 సువర్ణ, టి.మధుమూర్తి ఆధ్వర్యంలో బస్సుల్లో తరలించారు. ఆయా పాఠశాలల పీడీలు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు విద్యార్థులను పర్యవేక్షించారు.

'దేశ ప్రయోజనాలకు తీవ్ర నష్టం'

మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

అల్లిపురం, న్యూస్‌టుడే: యూరోపియన్ యూనియన్‌తో భారత్ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంతో దేశ ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు. అల్లిపురం సమీప సీపీఐ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలతో దేశంలోని పలు సంస్థలు, ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్స్‌కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెకు సీపీఐ మద్దతు ఇస్తుందన్నారు. గీతం విశ్వవిద్యాలయం ఆక్రమించిన 54.79 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించడం అన్యాయమన్నారు. తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడిన కేసులో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జె.వి.సత్యనారాయణమూర్తి, ఎం.పైడిరాజు, ఎస్.కె.రెహమాన్, ఎన్.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

థాయిలాండ్ తీరానికి చేరుకున్న శిక్షణ బృందం

సింధియా, న్యూస్‌టుడే: ద్వైపాక్షిక సముద్ర విన్యాసాల కార్యక్రమాల్లో పాల్గొనేందుకు భారత తొలి శిక్షణ స్క్వాడ్రన్ (1టీఎస్) బృందం థాయిలాండ్‌లోని ఫుకెట్ తీరానికి చేరుకుందని గురువారం నేవీ వర్గాలు తెలిపాయి. ఐఎన్ఎస్ టిర్, ఐఎన్ఎస్ సుజాత, ఐఎన్ఎస్ శార్దూల్ నౌకలతోపాటు భారతీయ తీరగస్తీ దళానికి చెందిన ఐసీజీ వెసెల్ సారథులు, థాయిలాండ్‌లో నౌకా సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారన్నారు.

సంప్రదాయబద్ధంగా చుక్క అక్కులు తీర్థం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సీతారామ కల్యాణ మండపం వద్ద గురువారం శ్రీచుక్క అక్కులు తీర్థం ఘనంగా జరిగింది. నిర్వాహకుడు గండి నమోబాబు ఆధ్వర్యంలో సాయంత్రం 7గంటల నుంచి అన్నసమారాధన నిర్వహించారు. వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ★ దేశపాత్రునిపాలెంలో శ్రీదుర్గమాంబ అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ.బోనంగి ఫార్మాసిటీ పునరావాసకాలనీలో ముత్యాలమ్మ తల్లి పండగ వైభవంగా జరిగింది.

ఉత్సవ్‌కు భారీ ఏర్పాట్లు..

పరవాడ, న్యూస్‌టుడే: ముత్యాలమ్మపాలెం తీరంవద్ద బీచ్‌ఫెస్టివల్‌కు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన కలెక్టర్ విజయకృష్ణన్ గురువారం సాయంత్రం పారాచూట్ ఎక్కి కాసేపు గాల్లో సందడి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల చేతులమీదుగా ఫెస్టివల్ ప్రారంభం అవుతుందని అధికారులు తెలిపారు.

పారాచూట్‌లో కలెక్టర్ విజయకృష్ణన్

గంజాయి సరఫరా చేస్తున్న మహిళ అరెస్టు

పరవాడ, న్యూస్‌టుడే: గంజాయి సరఫరా చేస్తున్న మహిళను అరెస్టు చేసినట్లు సీ.ఐ మల్లికార్జునరావు తెలిపారు. ఆ వివరాలు ఇలా ఈ.మర్రిపాలెం శివారు కొండప్రాంతంలో ఇటీవల గంజాయి విక్రయిస్తూ నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. దానిపై ఆరా తీయగా..అనకాపల్లి ప్రాంతానికి చెందిన బండి శాంతి(37)నుంచి గంజాయి సరఫరా అవుతున్నట్లు గుర్తించారు. ఈమేరకు ఆమెను అనకాపల్లి టౌన్‌లో ఆమె నివాసం వద్ద గురువారం అరెస్టుచేసి 50గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

అప్పన్న సన్నిధిలో ఐఏఎస్ అధికారులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిని గురువారం పలువురు ఐఏఎస్ అధికారులు దర్శించుకున్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, సీఎం కార్యాలయం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త్ కిశోర్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్ ఆలయానికి విచ్చేశారు. వీరికి ఏఈవో తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు సత్య శ్రీనివాస్ సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాలు అందజేశారు.

ఆలయ ప్రాంగణంలో ఐఏఎస్ అధికారులు యువరాజ్, కార్తికేయ మిశ్రా, అభిషిక్త్ కిశోర్

తేజ్‌భరత్‌కు చిత్రపటం అందిస్తున్న పర్యవేక్షకుడు

సైబర్ నేరాన్ని ఛేదించిన పోలీసులు

రూ.60.99 లక్షల నగదు రికవరీ

ఎండాడ, న్యూస్‌టుడే: సైబర్ నేరాన్ని ఛేదించి నగదు తిరిగి బాధితులకు ఇప్పించినట్లు గురువారం విశాఖ సైబర్ క్రైం పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. నగరానికి చెందిన ఓ కంపెనీలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న మహిళకు తన ఎండీ పేరుతో వాట్సాప్ ద్వారా రూ.80 లక్షలు అత్యవసరంగా పంపించాలని సందేశం వచ్చింది. దీంతో వారు సూచించిన ఐసీఐసీఐ బ్యాంకు ఖాతాకు ఆర్‌టీజీఎస్ ద్వారా ఆ మొత్తాన్ని బదిలీ చేసింది. అనంతరం ఆమె.. ఎండీని సంప్రదించగా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించారు. వెంటనే సైబర్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టి సంబంధిత ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాను ఫ్రీజ్ చేయించారు. విచారణలో భాగంగా వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ.72 లక్షలను ఫ్రీజ్ చేయించారు. ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాలోని రూ.60.99 లక్షలను కోర్టు ఆదేశం తీసుకుని బాధితుని ఖాతాలో జమ చేయించారు.

వ్యర్థాలు తరలించరూ.. ఫోకస్

వేపగుంట, న్యూస్‌టుడే: లక్ష్మీపురం ప్రధాన రహదారిలో దుర్గమాంబ, బంగారమ్మ అమ్మవార్ల ఆలయ సమీప ప్రధాన కాలువలో వ్యర్థాలు ఎక్కడికక్కడ పేరుకుపోయాయి. దీనివల్ల మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి దుర్గంధం, దోమల బెడదతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

పురుషోత్తపురం(వేపగుంట), న్యూస్‌టుడే: పురుషోత్తపురం ప్రధాన రహదారిలో భూగర్భ డ్రైనేజీ పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో గతంలో మరమ్మతులు చేపట్టిన చోట పెద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా మారింది. అక్కడ ఎవరూ ప్రమాదాలకు గురి కాకుండా ఉండేందుకు స్థానికులు ఇలా ఏర్పాటు చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

దర్పణం

పశు వైద్య శిబిరాలకు స్పందన

తానాంలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం తానాం గ్రామంలో గురువారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరాన్ని పరవాడ పశుసంవర్ధకశాఖ ఏడీ కీర్తి రామకృష్ణ, అనకాపల్లి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కన్నూరు వెంకటరమణతో కలిసి ప్రారంభించారు. పాడిరైతులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పశువైద్య సిబ్బంది 168మంది పశువులకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లంకెలపాలెం పశువైద్యాధికారి అనూష తదితరులు పాల్గొన్నారు.

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: రాంపురం గ్రామంలో పశువైద్యాధికారి కాళ్ల గోపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రచార గోడపత్రికలు ఆవిష్కరించారు. పశువులకు అందించే వైద్య సేవల గురించి రైతులకు తెలియజేశారు. జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, సాగునీటి సంఘం అధ్యక్షుడు వెన్నెల రమణ, రైతులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం బోదువలసలోనూ ఈ శిబిరం నిర్వహించి 42 పశువులకు చికిత్సలు చేశారు. గుల్లేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ సంధ్య, అంతకాపల్లి పశువైద్యాధికారి డాక్టర్ జి.అరుణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, సర్పంచి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

దిల్లీ ఇస్కాన్ ఉపాధ్యక్షుడి రాక

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఇస్కాన్(సాగర్‌నగర్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2, 3 తేదీల్లో జరగనున్న కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఇస్కాన్ (దిల్లీ) ఉపాధ్యక్షుడు అమోఘ్‌లీలా ప్రభూజీ విచ్చేయనున్నారు. వివరాలను ఇస్కాన్ (విశాఖ) అధ్యక్షుడు సాంబాదాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 2వ తేదీన ఇస్కాన్‌లో ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారన్నారు. సిరిపురం వీఎంఆర్డీఏ బాలల థియేటర్‌లో 3వ తేదీన జరగనున్న డివైన్‌టచ్ స్కూల్ వార్షికోత్సవానికి హాజరవుతారన్నారు.

గీతంలో కేంద్ర బడ్జెట్‌పై ముందస్తు చర్చ

సమావేశంలో పాల్గొన్న వివిధ సంస్థల ప్రతినిధులు ఎస్‌కే ఆర్య, బి.వినయ్‌గాంధీ, ఎన్.శ్రీనివాస్, రవిశంకర్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌పై గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో 'షేపింగ్ ది ఫ్యూచర్ ప్రీ బడ్జెట్ ఫోరమ్ - పాలసీ ఫైనాన్స్ అండ్ గ్రోత్' అనే అంశంపై ముందస్తు చర్చా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అధ్యక్షత వహించిన గీతం డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు మాట్లాడుతూ వేగంగా మారుతున్న దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో వృద్ధి లక్ష్యాలు, ఆర్థిక క్రమశిక్షణ మధ్య సమతుల్యత సాధించడం విధాన నిర్ణయాలకు సవాలుగా మారిందన్నారు. స్టీల్ సిటీ సెక్యూరిటీ సీఈవో ఎస్.కె.ఆర్య మాట్లాడుతూ రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక వృద్ధి, స్థిరత్వం, సామాజిక సంక్షేమం, ఉపాధి కల్పన, ఆర్థిక క్రమశిక్షణ ప్రధాన అంశాలుగా ఉండాలన్నారు. దేశ ఆర్థిక వృద్ధి కీలకమైన లాజిస్టిక్స్, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతంలో కేంద్ర బడ్జెట్ కీలకపాత్ర పోషిస్తుందని ఎలైట్ లాజిక్స్ సీఈవో ఎ.రవిశంకర్ పేర్కొన్నారు. గీతం అంతర్జాతీయ వాణిజ్య విద్యా నిపుణురాలు డాక్టర్ రాధారమురామ పాత్రుని, ఆర్థికశాస్త్ర నిపుణుడు డాక్టర్ సిద్ధార్థ రాజేంద్రన్, ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ బి.వినయ్‌గాంధీ, అసుర్జన్ ఫార్మా ఆర్థిక నిపుణుడు ఎన్.శ్రీనివాస్ మాట్లాడారు.

భీష్మ ఏకాదశి పూజలు

రమా సత్యనారాయణ స్వామి

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పెందుర్తి మండలం రాంపురం గ్రామం సాధూమఠం దరి రమా సత్యనారాయణ స్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు మురళీ శర్మ నేతృత్వంలో అర్చకులు దేవతామూర్తులకు తులసీదళాలతో అష్టోత్తర శతనామార్చన చేపట్టారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా అన్న సమారాధన


భక్తులకు ఆహార పదార్థాలు వడ్డిస్తున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు, తదితరులు

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురంలో కొలువైన గౌరీ విశ్వేశ్వర ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం అన్న సమారాధన జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా స్వర్ణ పుష్పార్చన

కల్యాణ వేంకటేశ్వరస్వామి

నాయుడు తోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడు తోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం 108 బంగారు పుష్పాలతో స్వర్ణపుష్పార్చన చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సవమూర్తులను దర్శించుకుంటున్న గండి బాబ్జీ తదితరులు

పూజలందుకున్న సీతారాముల విగ్రహాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మొగలిపురంలో భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చింతా చిన్నారావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వాడపల్లి సుబ్బారావుశర్మ సీతారాముల కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ తదితర నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం అన్నమయ్య సంకీర్తనలతో సీతారాముల విగ్రహాలను గ్రామస్థులు ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ★ పవిత్ర భీష్మఏకాదశి సందర్భంగా పెదగంట్యాడ వుడాకాలనీ, హౌసింగ్‌బోర్డుకాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక ఆరాధన, సామూహిక అర్చనలు జరిగాయి. శ్రీవారికి పురోహితులు వెంకటరమణాచార్యులు, రామకృష్ణాచార్యులు, రంగనాథాచార్యులు ఆధ్వర్యంలో సహస్రనామ పారాయణం నిర్వహించారు.

(c) eenadu

ఈనాడు అనంతపురం
శుక్రవారం జనవరి 30, 2026

భా..రీ బాయిలర్లు!

తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి సమీపాన కూడంకుళం అణు విద్యుత్ కేంద్రంలో ఐదు, ఆరో యూనిట్ల నిర్మాణం నేపథ్యంలో అతి పెద్ద బాయిలర్లను హైదరాబాద్‌లో వోల్టా గ్రీన్ స్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు తయారు చేశారు. వీటిని నాలుగు భారీ ట్రైలర్లపై అత్యంత జాగ్రత్తలతో తరలిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై మరూరు టోల్‌ప్లాజా వద్ద ఒక ప్రత్యేక దారిలో తరలిస్తుండగా తీసిన చిత్రం. - ఈనాడు, అనంతపురం

రేపు జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు

● ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహణ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల ప్రతిభా పాటవ పోటీలు ఈనెల 31న జరగనున్నాయి. అనంత నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పీవీకేకే డిగ్రీ, పీజీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభం కానున్నాయి. నాలుగు నెలలుగా అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, హిందూపురం, ధర్మవరం, కదిరి, మడకశిర కేంద్రాల్లోని వివిధ జూనియర్ కళాశాలల్లో వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం, క్విజ్ విభాగాల్లో పోటీలు జరిగాయి. ఒక్కో విభాగం నుంచి ముగ్గురు చొప్పున ఒక్కో కళాశాల నుంచి 12 మంది విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వారికి జిల్లా స్థాయి పోటీలు శనివారం నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు అనంతపురంలోని పీవీకేకే కళాశాల వద్దకు విద్యార్థులు చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

ఈ-పంట నమోదులో 'అనంత' అగ్రస్థానం

అనంతపురం (వ్యవసాయం) : రబీలో సాగైన పంటలను ఈ-పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలనే ఉద్దేశంతో రోజు వారీ లక్ష్యాలను విధించామని, అందులో అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ మనజీర్ జిలానీ ప్రశంసించారు. గురువారం రాష్ట్ర రాజధాని నుంచి అన్ని జిల్లాల జేడీఏలతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. 'ఈనెల 28న 17,468 హెక్టార్లు ఈ-పంట నమోదు పూర్తి చేయాలని లక్ష్యం ఇవ్వగా, 23,185 హెక్టార్లలో అంటే 5,717 హెక్టార్లు అదనంగా చేయించారు. అనంతపురం జేడీఏకి అభినందనలు.' - మనజీర్ జిలానీ

ఫిబ్రవరి 15లోపు పూర్తి

'ఈనెల మొదటి వారంలో ఈ-పంట నమోదు 9 శాతం ఉండగా ఈనెల 29 నాటికి 42.7 శాతం పూర్తి చేశాం. జిల్లాలో 11,77,962 హెక్టార్లు ఉంది. మిగిలిన 57.3 శాతం ఫిబ్రవరి 15లోపు పూర్తి చేస్తాం. మార్క్‌ఫెడ్ 31 మండలాల్లో కంది కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయి. 4,098మంది రైతులతో రూ.65 కోట్ల విలువైన 8,147 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశాం.. - జేడీఏ రవి

డీప్‌ఫేక్.. జాగ్రత్తలతో చెక్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో డీప్‌ఫేక్‌లు సామాజిక మాధ్యమ వినియోగదారులకు సవాల్‌గా మారాయి. డీప్‌ఫేక్ అంటే కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సాఫ్ట్‌వేర్‌ల ద్వారా సృష్టించిన వీడియోలు, ఆడియోలు. ఒక వ్యక్తి మాట్లాడినట్లు లేదా చేసినట్లు కనిపించేలా ఈ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. డీప్‌ఫేక్ వీడియోలు, ఆడియోలు, చిత్రాలు నిజమైనవిగా నమ్మించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడానికి, వ్యక్తుల పరువు తీయడానికి, బ్లాక్‌మెయిల్ చేయడానికి ఉపయోగిస్తున్నారు.

పి.జగదీశ్, ఎస్పీ, అనంతపురం

గుర్తించడం ఎలా?

✤ వీడియోలో అసహజ ముఖకదలికలు, లిప్‌సింక్ సమస్యలు లేదా విచిత్రమైన లైటింగ్ ఉండవచ్చు.
✤ ఆడియోలో అసాధారణ స్వరం లేదా శబ్దం ఉండవచ్చు. వివరాలు అసంబద్ధంగా ఉండొచ్చు. దీన్ని గుర్తించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు సోషల్ మీడియా సంస్థలు కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాలను అభివృద్ధి చేస్తున్నాయి.

ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తాం

సోషల్ మీడియాలో చురుగ్గా ఉండేవాళ్లనే నేరగాళ్లు లక్ష్యంగా చేసుకుంటారు. సైబర్ వేధింపులు, మోసాలపై 1930 టోల్‌ఫ్రీ, లేదా ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో కానీ, డయల్-100, 112 నంబర్లకు సత్వరం సమాచారమివ్వాలి. కుంగిపోయి స్వీయ హాని చేసుకోవద్దు. ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కరిస్తాం.
- పి.జగదీశ్, జిల్లా ఎస్పీ

మాయమాటలతో నమ్మించి..

సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉన్న అనంతపురం నగరానికి చెందిన ఓ బాలిక డీపీని (డిస్‌ప్లే పిక్చర్‌ను) బెంగళూరుకు చెందిన యువకుడు అందంగా మార్చి ఆమెకే పోస్ట్ చేసి మాటల్లో దింపాడు. ఆపై ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. మాయమాటలతో బాలికను నమ్మించాడు. అతడు చెప్పిన మాటలు నమ్మిన ఆమె.. ఇంటిని వదిలి వెళ్లిపోయింది. మార్గమధ్యంలో హిందూపురంలో యలహంక రైల్వే పోలీసుల కంటపడింది.

ఇవీ కీలకం..

✦ **లాక్ :** ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సప్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత చిత్రాలు
✦ **గోప్యం:** పేరు, చిరునామా, ఫోన్ నంబరు, చేసే పని, ఇతర వ్యక్తిగత సమాచారం.
✦ **నో రెస్పాండ్:** యువతులు, బాలికలు.. అపరిచితులతో పరిచయం పెంచుకోవద్దు.
✦ **డిసేబుల్ :** ఫొటోలు, పోస్టులో లొకేషన్ తెలియకుండా ఫోన్‌లో జియో ట్యాగింగ్ ఆప్షన్

6,827: రెండేళ్లలో జిల్లాలో జరిగిన సైబర్ నేరాల సంఖ్య
రూ.86.48 లక్షలు : బాధితులు పోగొట్టుకున్న మొత్తం సొమ్ము
మోసాల తీరు: ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, లోన్‌యాప్‌ల పేరుతో వంచన ఎక్కువ

తవ్వేసి.. దోచేసి

● అక్రమార్కుల ఇసుక దందా

కుందుర్పిలోని పెద్దవంకను తవ్వేశారిలా..

కుందుర్పి, కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కుందుర్పి మండల కేంద్రంతోపాటు బసాపురం కొలిపాళ్యంలోని వంకలను అక్రమార్కులు చెరబడుతున్నారు. తమ స్వార్థం కోసం కనుమరుగు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకున్నా తవ్వకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. కుందుర్పి మండలంలోని వివిధ సరిహద్దు గ్రామాల మీదుగా కర్ణాటక లోని పట్టణాలకు రవాణా చేస్తున్నారు. వంకల నుంచి ఇసుకను ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ట్రాక్టర్ ఇసుకకు రూ.4,500-6000, టిప్పర్‌కు రూ.14- రూ.16వేలతో అమ్ముకుంటున్నారు. ప్రధానంగా రాత్రి వేళల్లో అక్రమంగా సరిహద్దు దాటిస్తున్నారు. రోజూ పదుల సంఖ్యలో వాహనాల్లో ఇసుక కర్ణాటకకు తరలిపోతోంది. వాహనాలు కర్ణాటక రాష్ట్ర రిజిస్ట్రేషన్‌తో ఉండటం గమనార్హం.

నిఘా పెంచుతాం..

-ఆదినారాయణ, భూగర్భ, గనుల శాఖ జిల్లా అధికారి

తరుచూ తనిఖీలు చేస్తున్నాం. రెండు వాహనాలను పట్టుకొని జరిమానా విధించి.. కేసులు నమోదు చేశాం. అక్రమంగా ఇసుక తరలిస్తే ఉపేక్షించేది లేదు. నిఘా పెంచి తవ్వకాలు, అక్రమరవాణాను అడ్డుకుంటాం.

భారీ స్తంభం.. ఆముద దీపం

విజయనగర రాజుల రెండో రాజధాని, వేసవి విడిదిగా పేరొందిన పెనుకొండలో పొడవాటి రాతి దీపస్తంభం రాజసం ఉట్టిపడుతూ ఆకట్టుకుంటోంది. ఒకటో దేవరాయల కాలంలో క్రీ.శ.1417 సంవత్సరంలో మహామండలేశ్వరుడు స్థాపించినట్లు దీనిపై కన్నడ లిపిలో ఉన్న శాసనం చెబుతోంది. ఆరు బల్లపరుపు తలాలతో పోతపోసి చతురస్రాకారంలో అచ్చం హైమాస్ట్ స్తంభాన్ని తలపించేలా నిర్మించారు. పైన ఇనుప దీపం ఏర్పాటు చేశారు. ఇక్కడ రాజప్రసాదం ఉండేదని, వారి అవసరాల కోసం రాత్రివేళల్లో ఆముదం వేసి వెలిగించేవారని చరిత్రకారులు చెబుతున్నారు. పట్టణంలోని ఆర్‌డీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈ రాతి దీపస్తంభం అక్కడికి వచ్చే ప్రజలను ఆకట్టుకుంటోంది.
- ఈనాడు, పుట్టపర్తి

జకినీ మాత ఉత్సవం ప్రారంభం

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలో అరెకటికల దైవం సునామ జకినీమాత ఉత్సవం గురువారం ప్రారంభం అయింది. గుత్తిలోని సాయిబాబా ఆలయం నుంచి అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఉంచి ఊరేగించారు. గాంధీచౌక్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్, పత్తికొండరోడ్డు గుండా మహిళలు కలశాలలను తలపై ఉంచుకుని ఊరేగించారు.

అక్షరాంధ్రపై ప్రత్యేక దృష్టి

జిల్లా సచివాలయం: నిరక్షరాస్యులైన వయోజనులకు చదువు నేర్పించే బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం. అక్షర ఆంధ్ర పేరుతో జరిగే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణు చరణ్ పేర్కొన్నారు. గురువారం వివిధ అంశాలపై ఆయన జిల్లా అధికారులతో మాట్లాడారు. బృహత్తర కార్యక్రమం ద్వారా వయోజనులు, డ్వాక్రా సంఘాల సభ్యులకు రాయడం, చదవడమే కాదు.. పుస్తకాలు బాగా చదివేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎంఎస్ఎంఈ పార్కు నెలకొల్పడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఐఎంఎస్ ఆస్పత్రుల నిర్మాణానికి తహసీల్దార్లు తగిన భూమిని సేకరించాలని పేర్కొన్నారు. యూనిఫైడ్ కుటుంబ సర్వే నత్తనడక సాగుతోంది. వేగం పెంచడానికి ఆయా శాఖల అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.

ఏబీసీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డైరెక్టరు సంపత్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టరు సచిన్ రహర్, కమిషనరు బాలస్వామి

కుక్కల కు.ని.శస్త్ర చికిత్సలను సవాల్‌గా తీసుకున్నాం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కుక్కల నియంత్రణకు ఆపరేషన్లు, వ్యాక్సినేషన్ల (ఏబీసీ) ప్రక్రియ చేపట్టారు. అనంతపురంలో జంతు సంరక్షణ సంక్షేమ బోర్డు నియమ నిబంధనలు అన్నింటినీ పాటిస్తూ ఓ మోడల్ కేంద్రంగా గుర్తించారు.

సందర్భం : గురువారం రాత్రి అనంతపురంలోని ఏబీసీ కేంద్రాన్ని సంపత్‌కుమార్‌తోపాటు అసిస్టెంట్ కలెక్టరు సచిన్ రహర్, ఆర్డీ నాగరాజు, నగరపాలక సంస్థ కమిషనరు బాలస్వామితో కలిసి పరిశీలించారు.

మూడు నెలల్లో..

'రాష్ట్రవ్యాప్తంగా 2.40 లక్షల కుక్కలు ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటికే 1.40 లక్షలకు ఏబీసీ పూర్తి చేయగా మిగిలిన వాటికి మరో మూడు నెలల్లో ఆపరేషన్లు పూర్తి అవుతాయి. రాష్ట్రంలోని 14 వేల విద్యాలయాల పరిధిలో కుక్కలు లేకుండా నోడల్ అధికారులు పరిశీలించే ప్రక్రియ ఏర్పాటు చేశారు. ఏబీసీ ప్రక్రియ కష్టతరమైనప్పటికీ పురపాలక ఓ ఛాలెంజ్‌గా తీసుకొని రాష్ట్రంలో 41 ప్రాంతాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసి రోజుకు వెయ్యి చొప్పున ఆపరేషన్లు చేసే విధంగా సౌకర్యాలు కల్పించారు. అనంతపురం నగరం, ఐదు పురపాలికల్లో 4,900 కుక్కలను తరలించగా 3469 ఆపరేషన్లు పూర్తి అయ్యాయి'
- పురపాలక శాఖ పరిపాలనా రాష్ట్ర సంచాలకులు సంపత్‌కుమార్

కానిస్టేబుల్ భూదందా

● గుత్తిలో హోంగార్డుతో కలిసి పంచాయితీలు

ఈనాడు, అనంతపురం: రాజకీయ నాయకులు, రౌడీషీటర్లు మాత్రమే సెటిల్‌మెంట్లు చేయాలా? నాకేం తక్కువ? అనుకున్నాడో ఏమో గుత్తిలో ఓ కానిస్టేబుల్ విధుల్ని పక్కనపెట్టి దందాకు తెరలేపాడు. రాజకీయ నాయకులతో సన్నిహితంగా ఉంటూ వారి పేరుతో భూపంచాయితీలు, కబ్జాలకు పాల్పడుతున్నాడు. రెవెన్యూ, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు పనులు చేసి పెడతానంటూ కమీషన్లు లాగుతున్నాడు. చెప్పిన పని చేయని అధికారులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడు. ఓ ప్రజాప్రతినిధి సోదరుడి ద్వారా బదిలీ చేయిస్తానంటూ బెదిరిస్తున్నాడు. కానిస్టేబుల్ దౌర్జన్యాలు తట్టుకోలేక గుత్తి రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడం కలకలం రేపింది.

విధులకు వెళ్లకుండా..

గతంలో రైల్వేలో పనిచేస్తున్న కానిస్టేబుల్‌ను మూడు నెలల కిందట అనంతపురం ఏఆర్‌కు బదిలీ చేశారు అక్కడ రిలీవ్ అయినప్పటికీ అనంతపురంలో రిపోర్టు చేసుకోలేదు. రాజకీయ నాయకుల అండతో గుత్తిలోనే పాగా వేశాడు. ఇతడికి గుంతకల్లు గ్రామీణంలో పనిచేస్తున్న హోంగార్డు జతచేరాడు. ఇద్దరు కలిసి వివాదాస్పద భూములకు సంబంధించి పంచాయితీలు చేస్తున్నారు. వివాదాన్ని పరిష్కరిస్తామంటూ పెద్దమొత్తంలో వసూలు చేస్తున్నారు. అనుకూలంగా నివేదికలు ఇవ్వాలంటూ రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 1బీ, అడంగల్, ఇతర రెవెన్యూ రికార్డుల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే రైతుల నుంచి పెద్దమొత్తంలో వసూలు చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఒక్కరోజులోనే రికార్డులు ఇప్పిస్తామంటూ రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

కబ్జాపర్వం

చాలాకాలంగా విధులకు హాజరుకాకుండా ఉన్న సదరు కానిస్టేబుల్‌ను ప్రస్తుతం స్థానిక ప్రజాప్రతినిధి దూరంగా పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో సదరు ప్రజాప్రతినిధి సోదరుడికి దగ్గరైనట్లు సమాచారం. ఆయన అండతో కబ్జాపర్వానికి తెరలేపినట్లు తెలుస్తోంది. గుత్తిలోని ఓ షోరూం వద్ద వివాదంలో ఉన్న స్థలంలో దౌర్జన్యంగా నిర్మాణాలు చేపట్టాడు. అక్రమంగా చొరబడినట్లు పోలీసులకు ఫిర్యాదులందాయి. పేదలకు కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది.

బడ్జెట్‌పై సమీక్షిస్తున్న ఛైర్మన్ వెంకట్, కార్యదర్శి రమ

రూ.33.18 కోట్లతో గ్రంథాలయ పద్దు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాల్లోని గ్రంథాలయాలకు వార్షిక బడ్జెట్ రూ.33.18 కోట్లుగా అంచనాలు సిద్ధం చేశారు. గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉమ్మడి జిల్లాల ఛైర్మన్ వెంకట్, కార్యదర్శి రమ ఆధ్వర్యంలో 2026-2027 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్ రూపకల్పన చేశారు. రాజా రామ్‌మోహన్‌రాయ్ పేరుతో నిర్వహించే సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే వాటికి రూ.25.50 లక్షలు, గ్రంథాలయాలకు, అభివృద్ధికి రూ.14.72 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఉద్యోగులకు సంబంధించి వేతనాలు, పింఛన్లు రూ.18.21 కోట్లుగా నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు పాఠకుల సంఖ్య పెరిగే విధంగా పలు రకాల చర్యలు చేపట్టనున్నామని ఛైర్మన్ పేర్కొన్నారు.

చిత్రాలే.. చదువు చెబుతాయ్!

పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాల్లో ఏముందో దాన్ని కంఠస్థం చేసి చదువుకోవడం, వాటినే పరీక్షల్లో రాయడం.. మార్కులు తెచ్చుకోవడం ఇదంతా గతం. దీని స్థానంలో వచ్చిందే లెర్నింగ్ బై డూయింగ్.. అనంతపురం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని రక్షక్ ప్రైమరీ పాఠశాలలో ఈ తరహా బోధనను అనుసరిస్తున్నారు.



మంచి అలవాట్లను తెలిపే చిత్రం

ప్రయోగం చేస్తూ బోధిస్తున్న ఉపాధ్యాయిని

వినూత్నం..

✦ **గోడలపై చిత్రాలతో:** మంచి నడవడిక, మొక్కలు పెంచే విధానం, పరిశుభ్రత వంటి అంశాలను చూపిస్తూ.. ప్రస్తుత, పూర్వజ్ఞానాన్ని జోడిస్తూ బోధించడం విశేషం. గుడ్ బిహేవియర్ లక్షణాలు, విద్యార్థి లక్ష్యాలు, ప్రకృతి ఆరాధన ఇందులో భాగంగా చెబుతారు.
✦ **కుడ్య చిత్రాలతో:** సౌర కుటుంబం, పిల్లలు తినాల్సిన పండ్లు, కూరగాయలు..తినకూడని బర్గర్, చాక్లెట్లు, ఐస్‌క్రీం, పీజా లాంటి జంక్ పదార్థాలు.

నేపథ్యం..

పాఠశాలలో కేవలం పోలీసుశాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లలకు మాత్రమే ప్రవేశం ఉంది. 2022లో అప్పటి ఎస్పీ పక్కీరప్ప చొరవతో పాఠశాల ప్రారంభమైంది. నర్సరీ నుంచి ప్రారంభమై.. ప్రస్తుతం ఒకటో తరగతి వరకు తరగతులు జరుగుతున్నాయి. తొలుత కొందరు స్కూల్లో చేర్పించడానికి ముందుకు రాలేదు. బోధన విధానం చూసి పిల్లలను చేర్పించారు. 41 మందితో ప్రారంభమైన పాఠశాల.. ప్రస్తుతం 138కి చేరింది.
- న్యూస్‌టుడే, ఆజాద్ నగర్ (అనంతపురం)

ఉద్యాన పథకాలకు రూ.2 కోట్లు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలో ఉద్యాన పథకాలు అమలులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2 కోట్లు నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఉద్యానశాఖ ఉప సంచాలకులు ఉమాదేవి తెలిపారు. గురువారం జిల్లా ఉద్యానశాఖ కార్యాలయంలో ఏడీహెచ్ దేవానందకుమార్, హెచ్‌ఓలతో నిర్వహించిన సమీక్షలో డీడీహెచ్ మాట్లాడుతూ.. ఆర్థిక సంవత్సరంలో కొత్త తోటలు పునరుద్ధరణ పథకం, ప్యాక్‌హౌస్‌ల నిర్మాణం, నీటి కుంటల తవ్వకం, స్ప్రేయర్లు, మినీట్రాక్టర్లు వంటివి రాయితీ పథకాలు అమలులో ఉన్నాయి. ఉద్యాన పథకాలకు దరఖాస్తు చేసుకుని, యంత్రాలు కొనుగోలు, ఇతర పనులు పూర్తి చేసుకున్న ఉద్యాన రైతులుంటే క్షేత్రస్థాయిలో ఒకసారి పరిశీలించి, అందుకు సంబంధించిన బిల్లులు అందజేయాలి. తక్షణమే నిధులు రైతు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని వివరించారు. నిబంధనల ప్రకారం అర్హులైన రైతులకు సొమ్ము చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉద్యానాధికారులంతా రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఉద్యాన పంటలకు ఆశించే తెగుళ్లను ముందుగా గుర్తించి రైతులను అప్రమత్తం చేస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గించి, దిగుబడులు పెంచేవాళ్లమవుతామన్నారు. రైతుకు ఉపశమనం కలుగుతోందన్నారు. సాగులో కూడా సూచనలు, సలహాలు కూడా ఇవ్వాలని ఆదేశించారు.

పచ్చిబటానీ.. కొత్త కహానీ!

ఐచర్ వాహనంలో ఏం తరలిస్తున్నారు.. పైన ఉన్న ఆ పొడవాటి పైపులేంటి? ఎందుకని అలా ఏర్పాటు చేశారు.. వాహనాన్ని చూడగానే సాధారణంగా తలెత్తే ప్రశ్నలు. దీనిపై ఆరా తీస్తే పలు ఆసక్తికర అంశాలు తేలాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్‌లో విస్తారంగా గ్రీన్ పీస్ (పచ్చి బటానీ) పండుతుంది. చలికాలంలో చేతికొచ్చే ఈ పంటను బెంగళూరుకు పెద్దమొత్తంలో తరలిస్తారు. కొన్ని కంపెనీలు ప్యాకింగ్ చేసి డీప్ ఫ్రిజ్‌లో పెట్టి కొన్ని నెలల పాటు నిల్వ ఉంచి ఎక్కువ ధరకు విక్రయిస్తారు. అక్కడి నుంచి సరకు రవాణాకు 24 గంటల కంటే ఎక్కువ సమయం పడుతున్న క్రమంలో బండి వేగంగా నడిపితే లారీ ఇంజిన్ నుంచి విడుదలయ్యే వేడికి, ఎండ తీవ్రత తోడై బస్తాల్లో వేడిగాలి పుడుతుంది. ఇది ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేనే సరకు పాడవకుండా ఉంటుంది. అందుకే ఈ గొట్టాల ఏర్పాటు. - ఈనాడు, అనంతపురం

మహా మాయగాళ్లు..

✤ ప్రజాప్రతినిధులు, పోలీసులనే బురిడీ కొట్టించారు

అందరికీ మోసగాళ్లు పంపిన ఫొటో ఇదే..

ఈనాడు, పుట్టపర్తి: మోసగాళ్లు ప్రజలను దోపిడీ చేయడానికి ఎంచుకునే ఎత్తుగడలు ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. అమాయకులనే కాదు.. ప్రజాప్రతినిధులు, పోలీసులను సైతం బురిడీ కొట్టిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటుచేసుకున్న పలు ఘటనలే ఇందుకు నిదర్శనం. మీ జిల్లాకు చెందిన ఓ కుటుంబం భువనేశ్వర్‌లోని పూరి క్షేత్రంలో చిక్కుకుని తీవ్ర ఇబ్బంది పడుతోందని.. స్పందించి ఆదుకుంటే క్షేమంగా వారి ప్రాంతాలకు పంపుతానంటూ విలేకరి పేరుతో ఫోన్లు చేసి నమ్మించారు. శింగనమల నియోజకవర్గం సోదనపల్లికి చెందిన ఓ కుటుంబం పూరిలో చిక్కుకుపోయిందని.. ఆదుకోవాలంటూ నాలుగు రోజుల కిందట శింగనమల ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కార్యాలయానికి ఫోన్ చేశారు. ఆమె నమ్మి వారికి సాయం చేయాలని స్థానిక సీఐ కౌలుట్లయ్యకు సూచించారు. ఆయన తన ఫోన్‌పే నుంచి రూ.10 వేలు పంపించారు. బుధవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కార్యాలయానికి ఫోన్ చేసి అనంతపురంలోని ఆదర్శకాలనీకి చెందినవారు పూరిలో ఇబ్బందులు పడుతున్నారంటూ ఫోన్ చేశారు. వారు ఆరా తీయగా అవాస్తవమని తేలింది. అదే ఫొటోను ధర్మవరం పట్టణంలోని శారదానగర్‌కు చెందిన ఓ కుటుంబం పూరి క్షేత్రంలో చిక్కుకుందంటూ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్‌యాదవ్ కార్యాలయానికి ఫోన్ చేశారు. ఆయన తన అనుచరుడు హరీశ్‌కు చెప్పడంతో వారు నమ్మి నగదు పంపించారు. తమ ప్రాంత ప్రజలు ఇబ్బందిలో ఉన్నారని తెలిస్తే ప్రజాప్రతినిధులు తక్షణం స్పందించి ఆదుకుంటారన్న ఉద్దేశంతో మోసగాళ్లు ఈ ఎత్తుగడను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ మహామాయగాళ్ల మాటలను నమ్మి మోసపోకుండా.. అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

మార్కెట్ తరలించడానికి సిద్ధంగా పంట

రేగు.. సాగు.. బాగు

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: రేగు పండ్ల సాగు చేసిన రైతులకు సిరుల వర్షం కురుస్తోంది. పెద్దపప్పూరు మండలవ్యాప్తంగా ఐదు వందల ఎకరాల్లో రేగు పంట సాగులో ఉంది. పెట్టుబడి తక్కువ, ఒక్కసారి సాగు చేపడితే ఏడాదికే పంట చేతికి వస్తుండటంతో మొగ్గు చూపుతున్నారు. సెప్టెంబను నుంచి పంట చేతికి వస్తుంది. కిలో రూ.30 పలుకుతుండటంతో చెన్నై, విజయవాడ, హైదరాబాద్, బెంగళూరుకు తరలించి రైతులు సొమ్ము చేసుకుంటున్నారు.

భూమి విలువ పెంపు స్వల్పమే..

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: భూముల విలువలు ఈసారి స్వల్పంగా పెరిగాయి. భూముల కొనుగోళ్లు, అమ్మకాలు తగ్గిపోవడంతో ప్రభుత్వం కూడా తక్కువ శాతమే పెంపుదలకు అంగీకరించింది.

✦ వైకాపా ప్రభుత్వ హయాంలో 2023లో అనేకచోట్ల భూముల విలువలు 100 నుంచి 150 శాతం వరకు భారీగా పెంచడంతో ఆదాయం తగ్గిపోయింది.

✦ తాజాగా భూముల విలువలు 10 నుంచి 15 శాతం వరకే సవరించారు. ఇప్పటివరకు మూడు అభ్యంతరాలే వచ్చాయి. వాటిని ఈనెల 31న పరిష్కరించి కొత్త విలువలు ఫిబ్రవరి 1 నుంచి అమలుకు రంగం సిద్ధం చేశారు. అనంతపురం నగరంలోని ఎక్కువ ప్రాంతాల్లో 5శాతం మాత్రమే పెంచారు. వాణిజ్య ప్రాంతాల్లో కొన్నిచోట్ల 10 నుంచి 15 శాతానికి సవరించారు.

అభ్యంతరాలుంటే..

వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు తగ్గడంతో భూముల విలువలు 5శాతానికి మాత్రమే పెంచారు. జాతీయ రహదారులు, కూడళ్లకు దగ్గరలో ఉన్న భూములకు మాత్రం 10 శాతానికి పెంచారు.

✧ ఉమ్మడి జిల్లాలోని అన్ని రకాల భూముల సర్వే నంబర్లను సమీక్షించి తుది నిర్ణయం తీసుకున్నారు. సంయుక్త కలెక్టర్ల అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో పెంపు నిర్ణయాన్ని ఆమోదించారు. అభ్యంతరాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే వెసులుబాటు కల్పించారు. ఫిబ్రవరి ఒకటి నుంచి కొత్త విలువలు అమల్లోకి వస్తాయని జిల్లా రిజిస్ట్రార్ జి.భార్గవ్ వివరించారు.

స్లాట్ బుకింగ్‌లు 108

కొత్త విలువలు అమలు నేపథ్యంలో శుక్ర, శనివారాల్లో 108 స్లాట్లు బుకింగ్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.



బీపీఎస్ ప్రక్రియలో జాప్యం వద్దు

అధికారులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణు చరణ్

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్) ప్రక్రియ ఇక జాప్యం చేయకూడదని వెంటనే ప్రారంభించాలని ఇన్‌ఛార్జి కలెక్టరు విష్ణుచరణ్ ఆదేశించారు. గురువారం అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అహుడా) కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనధికారిక లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ప్రజలు ఉపయోగించుకొనే విధంగా చైతన్యం కల్పించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. అనంతపురం అర్బన్‌లో ఏర్పాటు చేస్తున్న పింక్ టాయిలెట్స్‌ను, స్విమ్మింగ్ పూల్‌ను త్వరలో ప్రారంభించాలన్నారు. ఎంబజీ లేఅవుట్లలో సొమ్ము వసూలుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

నెట్టికంటయ్య ఆలయ హుండీ కానుకల లెక్కింపు

కానుకలను లెక్కిస్తున్న సేవా సమితి సభ్యులు

ఆదాయం రూ.46.38 లక్షలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హుండీల్లోని కానుకల లెక్కింపు జరిగింది. గడిచిన 51రోజుల గాను భక్తుల సమర్పించిన కానుకలను లెక్కించగా రూ. 46.38 లక్షల ఆదాయం వచ్చినట్లు డిప్యూటీ కమిషనర్ విజయరాజు తెలిపారు. ఆలయంలో ఈవో, ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంకు అధికారులు, పోలీసుల సమక్షంలో లెక్కింపు జరిగింది. హుండీల ద్వారా రూ. 44,91,833లు, అన్నదాన శాల హుండీ ద్వారా రూ. 1,46,732 ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. కానుకల లెక్కింపులో సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, ఏఈవో వెంకటేశ్వరుడు, ప్రధాన అర్చకులు రాఘవచార్యులు, ఆలయా సిబ్బంది పాల్గొన్నారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచి ఆఫీస్: డి.నెం.13/11, విష్ణుప్రియా కాంప్లెక్స్, సుభాష్ రోడ్డు, అనంతపురము-515001.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **27-01-2026** న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. ఆర్. హేమంత్ కుమార్, తండ్రి: ఆర్. నరసింహులు, డి.నెం: 1/705, రుద్రంపేట, అనంతపురం టౌన్ మరియు జిల్లా - 515001. **2. ఎం. నాగేంద్ర కుమార్,** తండ్రి: ఎం. నరసింహులు, డి.నెం: 1-624, రుద్రంపేట, అనంతపురం టౌన్ మరియు జిల్లా - 515001.	ఋణ ఖాతా నెం. **ANTP2TF1212220007,** ద్వారా రూ. 33,71,316/- (అక్షరాలా ముప్పై మూడు లక్షల డెబ్బై ఒక్క వేల మూడు వందల పదహారు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. లోన్ మొత్తం:
రూ.6,00,000/-, డిమాండ్ నోటీసు తేది: 15-11-2025	

ఆస్తి వివరము: అనంతపురం జిల్లా, అనంతపురం రూరల్ సబ్ జిల్లా, కక్కలపల్లి గ్రామ పొలములు, రుద్రంపేట పంచాయతీ, ప్రభుత్వ మెట్ట సర్వే నెంబర్ 70 లోని మొత్తం ఎకరా 7.62 సెంట్లలలో ఎకరా 0.66 సెంట్లలోని ఎకరా 0.05 సెంట్లు. కొలతలు: **తూర్పు** నుండి పడమర 12 అడుగులు లేదా 3.65 మీటర్లు, **ఉత్తరం** నుండి దక్షిణం 33 అడుగులు లేదా 10.06 మీటర్లు కలిగిన మొత్తం 44 చదరపు గజముల స్థలము. **హద్దులు: తూర్పు:** ఆర్. హేమంత్ కుమార్ గారి ప్లాట్, **దక్షిణం:** డి. నంద కుమార్ గారికి చెందిన కాలం దొడ్డి, **పడమర:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** జంబన్న గారు ఇతరులకు అమ్మిన ప్లాట్.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 27-01-2026 — అధీకృత అధికారి
ప్రదేశం : అనంతపురం — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచి ఆఫీస్: డి.నెం.4-56, ప్లాట్ నెం.59, 2వ అంతస్తు, విద్యుత్ నగర్, అనంతపురం.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **27-01-2026** న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. చిత్రా రామ మోహన్, తండ్రి: చిత్రా వెంకటేశులు, నివాసం: డి.నెం. 28-2-987, నవోదయ కాలనీ, అనంతపురం జిల్లా - 515001. **2. చిత్రా అనిత,** భర్త: సి. రామ మోహన్, డి.నెం. 28-2-987, నవోదయ కాలనీ, అనంతపురం జిల్లా - 515001. **3. బి. శివ శంకర్,** తండ్రి: బి. అక్కులప్ప, నివాసం: డి.నెం. 5-11, ఇటుకలపల్లి, ఎస్.కె.యు, అనంతపురం జిల్లా - 515721.	ఋణ ఖాతా నెం. **ANAN2TF1706280003,** ద్వారా రూ. 30,01,029/- (అక్షరాలా ముప్పై లక్షల ఒక్క వెయ్యి ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) చెల్లించాలి. లోన్ మొత్తం: రూ.8,00,000/-, డిమాండ్ నోటీసు తేది: 15-11-2025

ఆస్తి వివరము: అనంతపురం జిల్లా, అనంతపురం సబ్ జిల్లా, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత వార్డు నెం. 8, కొత్త వార్డు నెం. 21, ప్రస్తుత వార్డు నెం. 28 లో గల సర్వే నెంబర్లు 312/2 మరియు 302 నందు గల ప్లాట్ నెం.లు. 100, ఇంటికి చెందిన పాత డి.నెం. 28-454-414 మరియు కొత్త డి.నెం. 28-2-987 హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం. 101 మరియు 102, **పడమర:** ప్లాట్ నెం. 99, **దక్షిణం:** రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 82. స్థలం యొక్క కొలతలు తూర్పు నుండి పడమర 18 1/2 అడుగులు లేదా 5.58 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 35 అడుగులు లేదా 10.85 మీటర్లు కలిగిన మొత్తం 647.5 చదరపు అడుగులు లేదా 71.94 చదరపు గజముల విస్తీర్ణం కలిగి ఉన్న స్థలం మరియు అందులో నిర్మించబడిన ఆర్‌సిసి భవనం, దానికి సంబంధించిన అమరికలు మరియు దాని ఆనుకొని ఉన్న ఖాళీ స్థలము.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 27-01-2026 — అధీకృత అధికారి
ప్రదేశం : అనంతపురం — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్స్‌లు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై. సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్ TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	**మ్యాచ్-1:** సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	**మ్యాచ్-2:** రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

తిరుమల ప్రసాదాన్ని కల్తీ చేసింది వైకాపా ముఠానే

ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ధ్వజం

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని సైతం వైకాపా ముఠా కల్తీ చేసిందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో భక్తుల మనోభావాలను కించపరిచారన్నారు. వెంకటేశ్వరస్వామిపై భక్తి లేని కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి లాంటి వ్యక్తులను ఛైర్మన్లుగా నియమించి.. లడ్డు తయారీకు వాడే నెయ్యి సేకరణకు నిబంధనలు మార్చారని ఆరోపించారు. 60లక్షల కిలోల నెయ్యి కల్తీ జరిగినట్లు సిట్ దర్యాప్తులో తేల్చినప్పటికీ కొందరు వైకాపా నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడిన వైకాపా ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెదేపా మండల కన్వీనర్ హనుమంతు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారికి హనుమద్వాహన సేవ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : కొండమీదరాయుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారు గురువారం బుక్కరాయసముద్రం పుర వీధుల్లో హనుమద్వాహనంపై విహరించి భక్తులను కనువిందు చేశారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు సాయంత్రం లక్ష్మీనారాయణస్వామిని ఆలయ ప్రాంగణంలో హనుమద్వాహనంపై సుందరంగా అలంకరణ చేసి కొలువుదీర్చారు. రాత్రంతా గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. దేవదేవుడు ఇళ్లముందుకే రావడంతో భక్తులు కొండమీదరాయుడు గోవిందనామ స్మరణ చేస్తూ కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి గరుడవాహనంపై భక్తులకు దర్శనమిస్తారని అర్చకులు శ్రీనాథ్‌స్వామి తెలిపారు.

వెండి ఆభరణాల వితరణ

కొండమీద వేంకటరమణస్వామికి బెంగళూరుకు చెందిన దాత బీఎన్.రవి రూ.4 లక్షలు విలువైన వెండి ఆభరణాలను విరాళంగా అందజేశారు. కందుకూరు బియ్యం స్టాక్ పాయింట్‌లో ఆయన జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. గురువారం కుటుంబసభ్యులతో కలిసి ఆలయానికి వచ్చి వెండితో తయారు చేయించిన కిరీటం, హస్తాలు, పాదాలు, శంకుచక్రాలు అర్చకులకు అందించారు.

తొండపాడులో రంగనాథుడు..

పూజలందుకున్న రంగనాథుడు

గుత్తి గ్రామీణం: గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4వ రోజు రంగనాథ స్వామి హనుమద్ వాహనంపై విహరించారు. గురువారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రవికుమార్, లిఖిల్‌వర్మ, ఉదయ కుమార్, చేతన్ వర్మ శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామికి ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, అర్చనలు, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం రంగనాథ స్వామి ఉత్సవ విగ్రహాలను చిన్న రథంపై ప్రతిష్ఠించి ఆలయం నుంచి గ్రామ సమీపంలోని జమ్మి చెట్టు వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శోభ, రంగస్వామిరెడ్డి యాదవ్, చిన్నరెడ్డి యాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో రౌడీషీటర్ వీరంగం

● కారుపై ఎమ్మెల్యే స్టిక్కర్‌తో హల్‌చల్ ● అడ్డుకున్న పోలీసులపై దౌర్జన్యం

యాడికి మద్యం దుకాణం వద్ద రౌడీషీటర్, అనుచరులు

యాడికి, న్యూస్‌టుడే: ఓ రౌడీషీటర్ తన అనుచరులతో కలిసి మద్యం మత్తులో వీరంగం సృష్టించాడు. కారుపై ఎమ్మెల్యే స్టిక్కర్ అతికించుకుని బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడమే కాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసుపై దౌర్జన్యానికి దిగారు. గుత్తికి చెందిన రౌడీషీటర్ అజయ్ గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేరుతో ఉన్న స్టిక్కర్‌ను తన కారుకు అతికించుకుని బుధవారం యాడికి ప్రాంతాల్లో హల్‌చల్ చేశాడు. ఆ రోజు మధ్యాహ్నం నుంచి రోడ్లపై మద్యం తాగుతూ అల్లరి చేశారు. అటు నుంచి యాడికి సమీపాన కోనక్షేత్రానికి వెళ్లి మద్యం తాగుతూ అరుపులు, కేకలతో హోరెత్తించారు. వీరికి భయపడిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. తర్వాత వాహన తనిఖీల్లో ఉన్న పోలీసులకు వీరు తారసపడ్డారు. అడ్డుకునేందుకు ప్రయత్నించగా వారిపైనే తిరగబడ్డారు. తప్పించుకుని వెళ్లిపోగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. అజయ్‌తో పాటు ఆదిత్యవర్మని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే పేరుతో ఉన్న స్టిక్కర్ నకిలీదని.. కలర్ జిరాక్స్ చేసుకుని కారుకు అతికించుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు.

పామిడి.. ప్రమాదాల కూడలి!

మూడు అండర్‌పాసులు అవసరం

జాతీయ రహదారి గుప్తాకాలనీ వద్ద బ్లాక్‌స్పాట్

పామిడి, న్యూస్‌టుడే : జాతీయ రహదారులపై నిత్యం జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు హైదరాబాద్ -బెంగళూరు 44వ జాతీయ రహదారిపై నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అండర్ పాసులు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని నిర్ణయించింది. పామిడి మీదుగా వెళ్లే జాతీయ రహదారిపై బ్లాక్‌స్పాటగా గుర్తించిన వై-జంక్షన్, అంబేడ్కర్ కాలనీ సమీపంలో రెండు అండర్ పాసులు నిర్మించాల్సి ఉంది. ఈ రెండు పామిడికి శివారులో ఉండటంతో రాత్రివేళల్లో ప్రయాణించాలంటే ఇబ్బందులు తప్పవని పట్టణ వాసులు వాపోతున్నారు. ఈ రెండు ప్రాంతాలు జన సంచారం లేనివి కావడంతో రాత్రివేళల్లో మహిళలు, పిల్లలు, వృద్ధులు ఇంటికి చేరుకోవాలంటే అవస్థలు తప్పవని ఆయా కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు.

● పట్టణంలోని గుప్తాకాలనీలోని విశాలమైన 40 అడుగుల సీసీ రోడ్డుకు అనుసంధానంగా అండర్ పాసు నిర్మించాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ఇది పట్టణానికి మధ్యలో ఉండటంతో పాటు జాతీయ రహదారి అవతల వైపు కొన్నేళ్లుగా నివాసముంటున్న వెంగమనాయుడు కాలనీ, చైతన్యకాలనీ, అభివృద్ధి దశలో ఉన్న టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీలకు వెళ్లేందుకు మార్గం సుగమం అవుతుందని స్థానికులు అంటున్నారు. ఈ ప్రాంతాల్లోని వారు నిత్యం సరకుల రవాణాకు, పనులకు, పాఠశాలకు వెళ్లేందుకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని ఆయా కాలనీవాసులు అంటున్నారు.

ఎంతో భయంగా రహదారి దాటాలి

జాతీయ రహదారిని దాటేటప్పుడు గతంలో అనేక మంది వాహనాల ప్రమాదాల్లో దుర్మరణం పాలయ్యారు. ఇటీవల భోగి పండగ రోజున జాతీయ రహదారి దాటే క్రమంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ప్రమాదాలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. జన సంచారం ఉండే వాణిజ్య ప్రాంతం కావడంతో పట్టణానికి మూడు అండర్‌పాసులు నిర్మించాలి.

- జయన్న, వెంగమనాయుడు కాలనీ

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచి ఆఫీస్: డి.నెం.4-56, ప్లాట్ నెం.59, 2వ అంతస్తు, విద్యుత్ నగర్, అనంతపురం.

లాంఛనాత్మకంగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది: 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **27-01-2026** న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. ఎ. చంద్రకళ, భర్త: ఎ. సుధాకర్ రాజు, నివాసం: డి.నెం. 4-2-205/1, ఎల్.బి. నగర్, అనంతపురం నగరం మరియు జిల్లా-515004. **2. అక్కిరాజు జయలక్ష్మి,** భర్త: ఎ. శ్రీరామ రాజు, నివాసం: డి.నెం. 4-2-211, ఎల్.బి. నగర్, అనంతపురం నగరం మరియు జిల్లా-515004. **3. అక్కిరాజు సుధాకర్ రాజు,** తండ్రి: ఎ. శ్రీరామ రాజు, నివాసం: డి.నెం. 4-2-205-1, ఎల్.బి. నగర్, అనంతపురం నగరం మరియు జిల్లా-515001. **4. పి. మునీర్ బాషా,** తండ్రి: పి. కుల్లాయప్ప, నివాసం: డి.నెం. 18-1-139, నీరుగంటి వీధి, అనంతపురం నగరం మరియు జిల్లా-515001.	ఋణ ఖాతా నెం. **ANAN2TF1902280007,** ద్వారా రూ. 44,78,387.34/- (అక్షరాలా నలభై నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల ఎనభై ఏడు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) చెల్లించాలి. **లోన్ మొత్తం: రూ.12,00,000/- డిమాండ్ నోటీసు తేది: 18-10-2025**

ఆస్తి వివరము: అనంతపురం జిల్లా, అనంతపురం సబ్-జిల్లా, అనంతపురం మండలం, అనంతపురం నగరం మరియు మున్సిపాలిటీ, శోత్రియం పాపంపేట, ఫైమాష్ నెం. 27, సర్వే నెం. 88/1 లో గల మొత్తం ఎకరా 2.56 సెంట్ల విస్తీర్ణంలో పాత వార్డు నెం. 4, ప్రస్తుత వార్డు నెం. 4 లో ఉన్న ఎకరా 0.05 సెంట్లు లేదా 0.20 హెక్టార్ల విస్తీర్ణం కలిగిన డోర్ నెం. 4-2-211, 4వ రోడ్డు గల ఇల్లు. **హద్దులు: తూర్పు:** బి. అంజినమ్మ గారికి చెందిన ప్లాట్, **పడమర:** ఎం.ఎన్. నరసమ్మ గారికి చెందిన ప్లాట్, **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** పూసల సంజప్ప గారికి చెందిన భూమి, ఈ స్థలంలో తూర్పు-పడమర: 33 అడుగులు, ఉత్తర-దక్షిణం: 66 అడుగులు, మొత్తం విస్తీర్ణం 2178 చదరపు అడుగులు లేదా 242 చదరపు గజాల స్థలం మరియు అందులో నిర్మించబడిన ఆర్‌సిసి భవనం, దానికి సంబంధించిన అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంతో కలిపి.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 27-01-2026 — అధీకృత అధికారి
ప్రదేశం : అనంతపురం — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

PLOT FOR SALE

Anantapur to Bangalore హైవేకి, రాప్తాడుకు అతి దగ్గరలో AHUDA Approval Open Plots కలవు. సెల్: 63015 32895.

JOBS

అనంతపురం, ధర్మవరం టౌన్‌లో ఎడ్యుకేషన్ ఆఫీసులో జాబ్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Q: Any డిగ్రీ, జీతం: 10K-15K + ఇన్సెంటివ్స్ ✆ 7416471633

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

: వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

అమృతమూర్తులకు స్మృత్యంజలి

మీ రూపం, మీ బింబం మా మదిలో పదిలం.
ఏడాదులు ఎన్ని దొర్లినా ఎలా మరువగలం
మరువలేము... మరువలేము. మా మనుగడంతా
మీ స్మరణే. స్మృత్యాంజలి ఘటిస్తూ...

కీ||శే|| శ్రీ అల్లు ఈశ్వరయ్య గారు Asst. Labour Officer మరణం: 30-01-84

కీ||శే|| శ్రీమతి అల్లు సైలోచనమ్మ గారు మరణం: 17-02-2024

కుమారులు: ఎ.వి.శివప్రసాద్, ఎ.శశిభూషణ్
కుమార్తె: సుమిత్ర, మనుమరాలు: రాధిక
అనంతపురం. సెల్: 7799499069

మైనింగ్ యంత్రాల తుక్కు దొంగల అరెస్టు

డి.హీరేహాళ్: ఓఎంసీ ప్రాంతంలోని మైనింగ్ యంత్రాలను తుక్కుగా చేసి దొంగిలించిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. గత సంవత్సరం జులైలో చోరీ జరగగా పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా గురువారం కర్ణాటక రాష్ట్రం తోర్ణగల్ గ్రామ పరిధికి చెందిన ఎన్.వీరేశ్, డి.శివకుమార్, హెచ్.ప్రకాశ్‌లను డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురం చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. కళ్యాణదుర్గం కోర్టులో ముగ్గురిని హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

గిరిజన గురుకుల పాఠశాలలో ప్రవేశానికి అవకాశం

అనంత సంక్షేమం: గుత్తి మండలం గొల్లలదొడ్డి వద్ద ఉన్న గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో 2026-2027 విద్యాసంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం 80 సీట్లు ఉంటాయి. ఫిబ్రవరి 5 నుంచి 28లోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఏప్రిల్ 4న గొల్లలదొడ్డి పాఠశాలలో రాత పరీక్ష ఉంటుంది. పూర్తి వివరాలకు 90004 81733 నంబరును సంప్రదించాలని సూచించారు.

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

విశేష అలంకరణలో సీతాసమేత పట్టాభిరాముడు

భక్తితో పట్టాభిరాముడి ఉత్సవం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పట్టాభిరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. గురువారం స్వామివారి విగ్రహమూర్తులను ప్రత్యేకంగా అలంకరణ చేశారు. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. సాయంత్రం కోట వీధి బొడ్రాయి వద్ద గీతాలక్ష్మీ శిష్య బృందం భరతనాట్యం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రుక్మిణీ పాండురంగస్వామికి ఏకాదశి పూజలు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మండలంలోని ఉంతకల్లు గ్రామంలో వెలిసిన రుక్మిణీ పాండురంగ స్వామి ఆలయంలో గురువారం ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి ఉదయం అభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణ, కుంకుమార్చన, పంచామృతాభిషేకం చేశారు. అనంతరం పల్లకి ఉత్సవం నిర్వహించారు. తరవాత రుక్మిణీ పాండురంగ స్వామి భక్తులు తులసి మాలధారణ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేకాలంకరణలో ఉంతకల్లు రుక్మిణీ పాండురంగ స్వామి

ప్రాంగణ నియామకాల్లో విద్యార్థుల ఎంపిక

విద్యార్థులతో ప్రిన్సిపల్, కంపెనీ ప్రతినిధి అరుణ్‌కుమార్, అధ్యాపకులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: చదువుతున్న సమయంలోనే ఉద్యోగాలు సాధించడం ఎంతో సంతోషమని ప్రిన్సిపాల్ తిప్పేస్వామి, చైన్నెకు చెందిన రాయల్ ఇన్‌ఫీల్డ్ కంపెనీ ప్రతినిధి అరుణ్‌కుమార్, పీవీవో నరేష్ పేర్కొన్నారు. బుధవారం బోరంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంగణ ఉద్యోగ నియామకాల ఎంపిక జరిగింది. పలు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పలు కోర్సులు చదువుతున్న విద్యార్థులు 140 మంది హాజరుకాగా 130మంది ఎంపికయ్యారు. ఆయా కళాశాలల పర్యవేక్షకులు మస్తాన్‌వలీ, నీలవేణి, బాదుషా, రాజేష్, ప్రదీప్, సురేష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

నేడు పాఠశాల ఏర్పాటుకు స్థలం పరిశీలన

శెట్టూరు: మండలంలోని మాకొడికి గ్రామంలో ఉన్నత పాఠశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శుక్రవారం స్థల పరిశీలన చేయనున్నట్లు మండల తెదేపా నాయకులు తెలిపారు. గ్రామం వెలుపల చింతర్లపల్లికి వెళ్లే రోడ్డులో 2.50ఎకరాల భూమిని పరిశీలించనున్నారని నాయకులు పేర్కొన్నారు.

'నిజాయతీగా పోరాడే వారికే ఓటు వేయండి'

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: న్యాయవాదుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఉద్యమిస్తామని రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల అభ్యర్థి చలసాని అజయ్‌కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని బార్ అసోసియేషన్ హాల్‌కు వచ్చిన ఆయన న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలో రాష్ట్ర వ్యాప్తంగా 40వేల మంది న్యాయవాదులు 27 మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉండటంతో 143మంది బరిలో ఉన్నారు. నిజాయతీగా పోరాడే వారికే ఓటు వేయాలన్నారు. ఐఏఎల్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, జిల్లా అధ్యక్షుడు రసూల్, కార్యదర్శి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు కరణం తిప్పేస్వామి, సభ్యులు ఎం.డి.సంజీవప్ప, మల్లికార్జున, రమేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

మేజర్ పంచాయతీ.. సమస్యలు ఎన్నో!

కణేకల్లు, న్యూస్‌టుడే: కణేకల్లు మేజరు పంచాయతీలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. చాలా చోట్ల తాగునీటి పైపులైన్లు లీకేజీకి గురైనా మరమ్మతులు చేయడం లేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రజలు వాపోతున్నారు.

కప్పగుంతల రోడ్డులో కాలువలో పేరుకుపోయిన చెత్త

ఎక్కడెక్కడంటే..

- 20వేలు జనాబా కలిగిన మేజరు పంచాయతీకి వేదావతి హగరిలో తవ్విన బావులలోని ఊట నీరే ప్రధాన తాగునీటి వనరు. ఈ బావులు శుభ్రతకు నోచుకోక పైపులైన్ల ద్వారా నీరు నేరుగా కుళాయిలకు సరఫరా అవుతోంది. మాల్యం రోడ్డు, శ్రీనివాస నగర్, సంజయ్ నగర్ కాలనీల్లో పైపులైను లీకేజీ గురై నెలలు గడుస్తున్నా పట్టించుకోవడంలేదని దీంతో తాగునీరు కలుషితం అవుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటిలో వ్యర్థాలు సరఫరా అయిన సందర్భాలు కూడా ఉన్నాయంటున్నారు. శుద్ధజలం కొనలేని వారు కలుషిత నీటిని తాగి రోగాల బారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు నుంచి కప్పగుంతల దారి, పాత ఉర్దూ పాఠశాల వెనుక, రాంనగర్ కాలనీ తదితర చోట్ల కాలువలలో పూడిక, చెత్త పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదు. దీంతో దుర్గంధం, దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలే ప్రమాదముంది.
- దిగువగేరి, కప్పగుంతల దారి, సంజయ్ నగర్, ఆర్టీసీ బస్టాండు కూడలి, తదితర చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రిపూట ప్రయాణం చేయడానికి అవస్థలు పడుతున్నారు. అధికారులు పంచాయతీలోని సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఇన్‌ఛార్జ్ ఈవో, చంద్రమౌళిని వివరణ కోరగా పరిశీలించి, ఆయా సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కురుబ సామాజిక భవనానికి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న తెదేపా, కురుబ సంఘం నాయకులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: కురుబల అభివృద్ధికి మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెదేపా మండల కన్వీనరు విజయభాస్కర్, పలువురు నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని సీవీవీనగర్‌లో గురువారం కురుబసంఘం నాయకులతో కలిసి కురుబ సామాజిక భవన పునర్నిర్మాణ భూమిపూజ చేశారు. మంత్రి కృషితో నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరయ్యాయి అన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కేశవనంద, ఈశ్వరయ్య, శ్రీనివాసులు, కుళ్లాయప్ప, కురుబ సంఘం ప్రతినిధులు నాగరాజు, గోపాల్, వీరన్న, రమేశ్, లాలెప్ప, భీమ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడి రుణాలపై మహిళలకు అవగాహన

ఉరవకొండ, న్యూస్‌టుడే: మహిళా సంఘాల్లోని సభ్యులు ఆహార ఉత్పత్తుల ద్వారా స్వయం ఉపాధి పొందడానికి కేంద్ర ప్రభుత్వం పీఎంఎఫ్‌ఎంఈ ద్వారా ప్రారంభ పెట్టుబడి(సీడ్ క్యాపిటల్) సాయాన్ని అతి తక్కువ వడ్డీకే మంజూరు చేస్తోందని ఏపీఎం శివయ్య, డీఆర్పీ సుధీర్‌బాబు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఒక్కో మహిళ రూ.40వేల రుణం పొందడానికి అవకాశం ఉందన్నారు. మండలంలో 75 మందిని ఎంపిక చేశామని, వారిలో ఇప్పటికే 25 మందికి ఆ రుణం మంజూరు అయ్యిందని, మిగతా వారికి త్వరలోనే మంజూరు కానుందని తెలిపారు.

త్వరలోనే కళాశాల అభివృద్ధి పనులు

కంబదూరు, న్యూస్‌టుడే: సరస్వతీ అమ్మవారు, వినాయక స్వామి విగ్రహాలను కళాశాలలో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమని జిల్లా వృత్తి విద్యాధికారి గురవయ్య శెట్టి, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ పేర్కొన్నారు. గురువారం కళాశాల ప్రధానాచార్యులు శ్రీవల్లి ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రహరీ వంటి పలు అభివృద్ధి పనుల నిమిత్తం ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సుమారు రూ.10 లక్షలు మంజూరైందని త్వరలో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా పనులు ప్రారంభం అవుతాయని తెదేపా సీనియర్ నాయకులు తెలియజేశారు. ప్రిన్సిపల్ మమత, ఉరవకొండ డీఈసీ కృష్ణమూర్తి, లక్ష్మీకాంతరెడ్డి, చిక్కబొమ్మప్ప, శ్రీరాములు, సురేంద్ర, ఎర్రిస్వామి, తిప్పేస్వామి, హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు

హులికల్లు చెరువులో అక్రమంగా ఎర్రమట్టిని టిప్పర్లో లోడు చేస్తున్న పొక్లెయిన్

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా కొందరు హులికల్లు చెరువులో యథేచ్ఛగా తవ్వకాలు చేపట్టారు. గురువారం ఉదయం డి.హీరేహాళ్ మండలంలోని హులికల్లు చెరువు నుంచి ఓ గుత్తేదారు భారీ టిప్పర్లు, పొక్లెయిన్‌లతో రాయదుర్గం- బళ్లారి ప్రధాన రహదారిలోని కల్యం వద్ద రోడ్డు మరమ్మత్తుల కోసం విలువైన ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ యథేచ్ఛగా మట్టిని తోడేస్తున్నారు. జలవనరుల శాఖ, రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు అంటున్నారు. గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై స్థానిక, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రాయదుర్గం ఇరిగేషన్ డీఈఈ గీతాలక్ష్మిని వివరణ కోరగా చెరువులో మట్టి తరలింపునకు తాము ఎవరికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, మట్టి తరలింపును అడ్డుకున్నామని ఆమె వివరించారు.

విద్యార్థినుల ప్రతిభ అభినందనీయం

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: విజయవాడలో తొలిసారి జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పట్టణానికి చెందిన ముగ్గురు ఎన్‌సీసీ క్యాడెట్లు ప్రతిభ చూపి జ్ఞాపికతో పాటు కప్ అందుకోవడం విశేషమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. గురువారం ఆయన నివాసంలో కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు సుప్రియ, అసియాభాను, లీలావతిలను ప్రశంసించారు. ఎన్‌సీసీ యూనిట్ జాతీయ స్థాయి శిబిరాలకు ఎంపిక అయ్యేటట్లు తర్ఫీదు ఇస్తున్న ఎన్‌సీసీ సీటీవో కిరణ్‌కు అభినందనలు తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు రూ.50వేల విరాళం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలకు ఐదుగురు కమిటీ సభ్యులు, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మల్లెల తిప్పేస్వామి తన వంతుగా రూ.50,116 విరాళంగా వచ్చారు. గురువారం రామాలయం అభివృద్ధి కమిటీ కోశాధికారి నివాసంలో మల్లెల తిప్పేస్వామి చెక్కును అందజేశారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగాలని ఆకాంక్షించారు. లక్ష్మంపల్లి గ్రామంలోని శివాలయంలో అన్నదానానికి తిప్పేస్వామి సహాయ సహకారాలు అందించారు.

వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: తనను నమ్మి ఓట్లు వేసిన వార్డు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తలారి గౌతమిసోమశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలోని 15వ వార్డులో నూతన మురుగు కాలువ నిర్మాణం పనులను ప్రారంభించారు. రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై.పి.రమేష్, జిల్లా పార్లమెంట్ కార్యదర్శి కొలిమి షామీర్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవ, సచివాలయ సిబ్బంది, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అంతర్ వర్సిటీ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

ప్రిన్సిపల్, అధ్యాపకులతో లాలుస్వామి

ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం బీబీఏ చదువుతున్న లాలుస్వామి అఖిల భారత అంతర్‌వర్సిటీ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యినట్లు ప్రిన్సిపల్ ఆదినారాయణ, పీడీ ప్రశాంత్‌కుమార్ గురువారం పేర్కొన్నారు. ఎస్కేయూ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. పోటీలు ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు మహారాష్ట్రలోని అమరావతిలో ఉన్న గాడ్గే బాబా అమరావతి విశ్వవిద్యాలయంలో జరుగనున్నాయని వెల్లడించారు.

అభివృద్ధి పనుల తనిఖీ

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రాయదుర్గం నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన పనులు నాణ్యతగా నిర్మించాలని అనంతపురం పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ డీఈ లక్ష్మన్న తెలిపారు. మండలంలోని జుంజురాంపల్లి, మలకాపురం గ్రామాల్లో జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మించిన సీసీ రోడ్లను తనిఖీ చేశారు. అనంతరం రూ.5 లక్షలతో మరమ్మతులు చేసిన రాయదుర్గం పీఆర్ కార్యాలయాన్ని తనిఖీలు చేశారు.

స్తంభాలు నాటారు.. తీగలు మరిచారు

విడపనకల్లు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎనిమిది నెలల క్రితం కొత్తగా మూడు విద్యుత్తు స్తంభాలు వేశారు. అయితే వాటికి తీగలు లాగడం మరిచారు. స్థానికులు స్తంభాలకు తీగలు లాగాలని ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. దీంతో రాత్రి వేళ వెలుగులు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, విడపనకల్లు

పిచ్చి మొక్కలు తొలగించరూ..

ఉరవకొండ సీవీవీ నగర్‌లో వ్యవసాయ గోదాము వద్ద చిన్న నీటి ట్యాంకుతో పాటు అంగన్‌వాడీ కేంద్రమూ ఉంది. ఆ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు పెరిగాయి. చుట్టు అపరిశుభ్రంగా ఉంది. చిన్నారులు బయటకి వచ్చి ఆడుకోవాలంటే కష్టమే. తల్లిదండ్రులు పిల్లలను అంగన్‌వాడీకి పంపించాలంటే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, ఉరవకొండ

నిరుపయోగంగా వసతి గృహం

ఎంతో మంది పేద విద్యార్థులు బీసీ బాలుర వసతి గృహంలో చదువుకునే వారు, కానీ నేడు అధికారుల నిర్లక్ష్యంతో లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన భవనం నిరుపయోగంగా మారింది. విద్యార్థులపై దృష్టి పెట్టకపోవడంతో ఎవరు రాక పూర్తిగా వసతి గృహాన్నే ఎత్తివేశారు. నిరుపయోగంగా ఉన్న దీనిని ఇలానే వదిలేస్తే శిథిలావస్థకు చేరి ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతుంది. సంబంధిత అధికారులు స్పందించి భవనాలను వినియోగించేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, కంబదూరు

ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక

ఉరవకొండ మండలం పెన్నహోబిలంలో ఉగ్ర నారసింహుడి ఆలయం ఎదుట ఉన్న ప్రధాన దారి అంచున విద్యుత్తు నియంత్రిక తక్కువ ఎత్తులో ఎలాంటి రక్షణ లేకుండా ఉంది. దిమ్మె కూడా పగుళ్లు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. చుట్టు ముళ్లపొదలు పెరిగిపోయాయి. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్తు అధికారుల స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, ఉరవకొండ

ఆదమరిస్తే.. ప్రమాదమే

వజ్రకరూరులోని నాగులకట్ట సమీపంలో దారి పక్కన ఉన్న మురుగు కాలువ ప్రమాదకరంగా మారింది. అటుగా తహసీల్దారు కార్యాలయం, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రం, మండల పరిషత్తు వంటివి ఉండటంతో ప్రజలు నిత్యం వెళ్తుంటారు. దీంతో వాహనాల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. ఆదమరిచి వెళ్లిన ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగు కాలువకు మరమ్మతులు చేయాలని వాహన చోదకులు, స్థానికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, వజ్రకరూరు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రాయదుర్గం పట్టణం: నిత్యం విధి నిర్వహణలో తీరిక లేకుండా ఉండే పోలీసులు సామాజిక సేవ నిర్వహించడం అభినందనీయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి తెలిపారు. గురువారం కణేకల్లు రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆటో డ్రైవర్లకు ఉచిత నేత్ర చికిత్సతో పాటు ఏక రూప దుస్తులు పోలీసులు పంపిణీ చేశారు. సీఐ జయనాయక్, ఎస్సైలు ప్రసాద్, సురేశ్, కంటి చికిత్స నిపుణులు మురళి, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవరుకు దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు, పోలీసులు

కణేకల్లు: ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులు ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని, పాటించాలని ఎస్సై నాగమధు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రహదారి నియమాలపై అవగాహన కల్పించారు.

కుందుర్పి: కుందుర్పి మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై వాహనదారులు, ప్రజలకు స్థానిక కెనరాబ్యాంక్ సర్కిల్ వద్ద మండల ఎస్సై మహేశ్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

విడపనకల్లు: విడపనకల్లు మండలం కేంద్రంలో ఎస్సై ఖాజా హుసేన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించి, డ్రైవర్లకు యూనిఫాంలను అందజేశారు.

ఉరవకొండ: సీఐ మహానంది, ఎస్సై జనార్దన్‌నాయుడు ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ వెంకటస్వామి చౌదరి, కంటి వైద్య నిపుణుడు డాక్టర్ రాజేశ్‌నాయక్ సహకారంతో ఉచితంగా కంటి పరీక్షలు చేయించారు. ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.

బెళుగుప్ప, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్లు, ఇతర వాహనాలు నడిపేవారు ఖాకీ చొక్కా తప్పక ధరించాలని గుంతకల్ డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం బెళుగుప్ప పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసి, దస్త్రాలను పరిశీలించారు.

సచివాలయ సిబ్బందికి తాఖీదులు

బెళుగుప్ప, న్యూస్‌టుడే: విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న 39 మంది సచివాలయ సిబ్బందికి మండల అధికారులు గురువారం తాఖీదులు జారీచేశారు. మండలంలోని 12 గ్రామాల సచివాలయాల్లో యూనిఫైడ్ కుటుంబ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని గతంలో సూచించారు. అయితే ఇప్పటి వరకు ఆ సర్వేను ప్రారంభించకపోవడంతో 39 మంది సిబ్బందికి ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఉప ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్యలు తాఖీదులు జారీచేశారు. నిర్లక్ష్యానికి గల కారణాలపై రెండురోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించండి

సంతేకొండాపురం(బ్రహ్మసముద్రం), న్యూస్‌టుడే: సంతేకొండాపురం పంచాయతీలో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు గురువారం డివిజనల్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు, ఎంపీడీవో రంగనాయకులు, సర్పంచి వనిత కలిసి పరికరాలను పంపిణీ చేశారు. డీఎల్‌డీవో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పరికరాలను వినియోగించి తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి అనిత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అనుమతుల్లేని చర్చి తొలగింపు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మండలంలోని నారాయణపురం గ్రామ ఎస్సీ కాలనీలో కొందరు పాకమాదిరిగా ఏర్పాటు చేసుకొన్న చర్చిను అధికారులు తొలగించారు. అనుమతులు లేవని ప్రజల నుంచి ఫిర్యాదు రావడంతోనే తొలగించినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయమై తహసీల్దారు భాస్కర్‌ను వివరణ కోరగా చర్చి నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేక పోవడంతోనే తొలగించామన్నారు. జిల్లా అధికారుల అనుమతులు తీసుకుంటే అనువైన స్థలాన్ని కేటాయిస్తామని వెల్లడించారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

కణేకల్లు, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు మంచి అలవాట్లు పెంపొందించేలా విద్యా బోధన చేయాలని ఐసీడీఎస్ పీడీ అరుణకుమారి పేర్కొన్నారు. గురువారం సొల్లాపురం గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. రికార్డుల నిర్వహణ, కేంద్రాలలో అందిస్తున్న సేవలను పర్యవేక్షించాలని సూచించారు. సీడీపీఓ నాగమణి, తెదేపా నాయకులు సర్పంచి శేషప్ప, వేణు, సాయిప్రసాద్, రామ్మోహన్, గోవిందరాజులు, ప్రసాద్, సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి ఆత్మహత్య

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మోరేపల్లిలో షేక్ రాబియా(82) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొంది. పోలీసుల వివరాల మేరకు గ్రామంలోని తన పెద్ద కుమార్తె వద్ద ఆమె ఉండేది. కళ్యాణదుర్గంలో అద్దె ఇంట్లో చేరేందుకు పూజలు చేసే నిమిత్తం కుటుంబ సభ్యులు వెళ్లారు. కడుపునొప్పి తీవ్రం కావడంతో ఆ బాధను భరించలేక పైకప్పుకు ఉన్న పైప్‌నకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొంది. గమనించిన స్థానికులు సమాచారం అందించారు. పంచనామా నిమిత్తం శవాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించి, కేసు నమోదు చేశామని తెలిపారు.

ఘనంగా భీష్మ ఏకాదశి

కణేకల్లు: మండలంలోని హులికెర గ్రామంలో గురువారం భీష్మఏకాదశి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భీష్ముడి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. విష్ణు సహస్ర పారాయణం, భజనలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిండుగా ఎస్ఎస్ ట్యాంకులు

వేసవిలో తాగునీటి సరఫరాకు ప్రణాళిక

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం నింబగల్లు వద్ద ఉన్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఎస్ ట్యాంకులు నీటితో నిండుగా కనిపిస్తున్నాయి. ఇక్కడ మూడు ట్యాంకులు ఉండగా వాటిని అధికారులు తుంగభద్ర జలాలతో పూర్తి స్థాయిలో నింపారు. ప్రస్తుతం ఒక టీఎంసీ మేర నీరు నిల్వ ఉంది. ఇక్కడి నుంచి ఉరవకొండ పట్టణంతో పాటు నింబగల్లు, రాయంపల్లి, నెరమెట్ల, బూదగవి, వెలిగొండ, రేణుమాకులపల్లి, వ్యాసాపురం గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తారు. రోజుకు 40లక్షల లీటర్ల మేర నీటిని పట్టణంతో పాటు ఆయా గ్రామాలకు పంపింగ్ చేస్తారు. పైగా ఈ ఏడాది ఎస్ఎస్ ట్యాంకుల వద్ద మైక్రోఫిల్టర్‌బెడ్‌లను కూడా అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా నీరు పూర్తి స్థాయిలో శుద్ధి చేయవచ్చు. మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించడంతో పాటు, చేపట్టాల్సిన పనులపై ఆదేశిస్తూ వచ్చారు. దీంతో నీటి పంపింగ్ వేగం కావడంతో పాటు ఆ ట్యాంకులను పూర్తిగా నింపడానికి అవకాశం ఏర్పడింది.

బండల ట్యాంకులో నీటి నిల్వ

ఇబ్బంది లేకుండా ఉండాలంటే..

ఇప్పటి నుంచి వేసవి కాలం పూర్తయ్యే వరకు ఇక్కడ నిల్వ ఉన్న నీరే పట్టణంతో పాటు మరో ఏడు గ్రామాలకు ఆధారం. మళ్లీ వర్షాలు పడి, తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీకి నీరు విడుదలయ్యేంత వరకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఈ నీటిని ప్రణాళికతో సరఫరా చేయాల్సి ఉంది. అలా చేస్తేనే వేసవిలో నీటి ఎద్దడి నివారించవచ్చు. అధికారులు అలసత్వాన్ని చూపితే తాగునీటికి అవస్థలు పడాల్సిందే. నీటిని ప్రణాళికతో సరఫరా చేసి, ఇబ్బంది లేకుండా చూస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ షఫీన్ తెలిపారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తాం

రాయదుర్గం గ్రామీణం: రైతులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తామని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. మండలంలోని పల్లేపల్లి గ్రామంలోని విద్యుత్తు సబ్ స్టేషన్‌లో గురువారం 5 మెగావాట్ల అదనపు విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను అనంతపురం విద్యుత్తుశాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కాలవ మాట్లాడుతూ.. పల్లేపల్లి, మల్లాపురం గ్రామాల ఫీడర్లను వేరు చేయడంతో ఇబ్బంది లేకుండా త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా అవుతుందన్నారు. ఆగిపోయిన రూ.60 కోట్ల విలువైన ఆర్డీఎస్ఎస్ పనులను పునః ప్రారంభించి 40 శాతం పూర్తి చేశామన్నారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం సీఎం చంద్రబాబు నాయుడు, విద్యుత్తు శాఖ మంత్రి రవికుమార్, ఉన్నతాధికారులకు పలుమార్లు వినతులు సమర్పించానన్నారు. అందుకే 550 అదనపు నియంత్రికలు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తుశాఖ ఈఈ రవిశంకర్, డీఈ రాజశేఖర్, ఏఈ బాలచంద్ర, తెదేపా, జనసేన నాయకులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పల్లేపల్లిలో నియంత్రికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ, అధికారులు

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: హరేసముద్రం పంచాయతీ పరిధిలో ఉన్న జిందాల్ సా ఇనుప పరిశ్రమ నుంచి బొమ్మనహాళ్- బళ్లారి ప్రధాన రహదారికి ఊరి బయట ప్రైవేటు రోడ్డు ఏర్పాటుకు భూములు కోల్పోయిన రైతులకు గురువారం ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఆర్డీవో వసంతబాబు ఆధ్వర్యంలో పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఇందుకోసం భూములు ఇచ్చిన ఐదు మంది రైతులకు రూ.64 లక్షల రూపాయల పరిహారం చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు మునివేలు, రైతులు, పరిశ్రమ యాజమాన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

దత్తత గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన

బొమ్మగానిపల్లి(బ్రహ్మసముద్రం), న్యూస్‌టుడే: బొమ్మగానిపల్లి కెనరా బ్యాంకు బ్రాంచ్ అధికారులు ఆ గ్రామాన్ని దత్తత తీసుకుని గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పనకు ముందడుగు వేశారు. గురువారం బొమ్మగానిపల్లి కెనరా బ్యాంకులో తిరుపతి సర్కిల్ హెడ్ జనరల్ మేనేజర్ పాండురంగ, అనంతపురం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసులు, బొమ్మగానిపల్లి బ్రాంచ్ మేనేజర్ దొణ తిమ్మరాజు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలకు చెక్కు అందజేశారు. బ్యాంకు సీఎస్ఆర్ నిధులలో భాగంగా రూ.5లక్షలు పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు మరో రూ.5లక్షలు ఇచ్చామని తెలిపారు. అలాగే గ్రామంలోని సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు.

చెక్కు అందజేస్తున్న జనరల్ మేనేజర్ పాండురంగ, బ్యాంకు అధికారులు

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

నేత్రపర్వంగా భీష్మ ఏకాదశి పూజలు

విష్ణు సహస్ర పారాయణం చేస్తున్న విద్యార్థులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పట్టణంలోని చింతల వెంకటరమణస్వామి ఆలయంలో గురువారం భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతలరాయుడిని, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో విష్ణు సహస్ర పారాయణం చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

'రాజకీయాలు హుందాగా ఉండాలి'

బుక్కరాయసముద్రం: వైకాపా నాయకులు రాజకీయాలు హుందాతనంగా చేయాలని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి నరసనాయుడు హితవు పలికారు. గురువారం బుక్కరాయసముద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజుల క్రితం గార్లదిన్నెలో వైకాపా నాయకులు సభ ఏర్పాటు చేసుకుని తమ ప్రభుత్వం వస్తే అంతుచూస్తామనే రీతిలో బెదిరింపులకు దిగడం మంచిది కాదన్నారు. వైకాపా నాయకులు తిరుమలలో లడ్డూలు కల్తీచేసి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారన్నారు. ప్రజాసేవ చేస్తామన్న మాటలు వైకాపా వారు చెప్పడం లేదన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రామలింగారెడ్డి, లక్ష్మీనారాయణ, అశోక్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లుగా సమస్యలు.. ఎవరికీ పట్టింపు లేదు!


మండీబజార్ కాలనీలో ధ్వంసమైన మురుగు కాలువ

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లులోని మండీబజార్, అంజుమన్ కాలనీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఆయా సమస్యలను పరిష్కరించాలని స్థానికుల నుంచి అధికారులకు అర్జీలు వెళ్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. మున్సిపాలిటీకి ఇక్కడి నుంచి ఎక్కువ మొత్తంలో పన్నులు వసూలు అవుతున్నాయి. అధికారులు మాత్రం ఆస్థాయిలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

పురపాలిక	: గుంతకల్లు
కాలనీలు	: మండీబజార్, అంజుమన్ కాలనీలు
నివాసగృహాలు	: 2 వేలు
జనాభా	: 8 వేలు

● ధర్మవరం గేటు నుంచి రైల్వే జంక్షన్‌కు అనుసంధానంగా ఉన్న ప్రధానరోడ్డు పూర్తిగా పాడైపోయింది. రోడ్డంతా గుంతలే. వాహనాలు వెళ్లడం కష్టంగా ఉంటోంది. ఇక్కడ ఉన్న కల్వర్టు ఉనికి లేకుండాపోతోంది. పోలీసు స్టేషన్ పక్కనున్న రోడ్డుకు చెందిన మురుగు కాలువ ధ్వంసమైంది. జంక్షన్ రోడ్డు కూడలిలో అన్నీ గుంతలే దర్శనమిస్తున్నాయి.

● రహదారులకు ఇరువైపులా ముళ్లకంపలు పెరిగినా ఎవరికీ పట్టడం లేదు. చెత్తను తరలించే వాహనాలకు చోదకులు లేకపోవడంతో వృథాగా ఉన్నాయి. పోలీసు స్టేషన్ ఆవరణలో ఉండే నీటి ఉపరితల ట్యాంకు 20 ఏళ్లుగా వినియోగంలో లేదు. అది కూలేందుకు సిద్ధంగా ఉంది.

నిధులు రాగానే పనులు చేపడతాం

● కాలనీల్లో రోడ్ల పునరుద్ధరణకు టెండర్లు పిలిచి గుత్తేదారుకు పనులు అప్పగించాం. ఆయా పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతాం. అభివృద్ధి పనులు చేయడానికి నిధుల కొరత ఉంది. ప్రభుత్వం నుంచి నిధులు రాగానే పనులు చేపడతాం. చెత్త తరలించే వాహనాలను వినియోగంలోకి తెస్తాం. - **షబానా, డీఈ**

ప్రగతి పనులకు వీడిన గ్రహణం

గుత్తిలోని చెర్లోపల్లి కాలనీలో నిర్మించిన సిమెంట్ రోడ్డు

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి పురపాలికలో ప్రగతి పనులకు ఎట్టకేలకు గ్రహణం వీడింది. రెండేళ్ల నుంచి రూ.2కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులకు మోక్షం కలగలేదు. ఇప్పటికే చేసిన పనులకు బిల్లులు రావడంలేదని గుత్తేదారులు పనులను చేపట్టలేపోయారు. ప్రధానంగా సిమెంట్‌రోడ్లు, కాలువ పనులు జరగకపోవడంతో ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ వచ్చారు. శివారుల కాలనీలతోపాటు అనేక వీధుల్లో పనులు జరగక పోవడంతో నిధులు మురిగిపోయాయి. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం గుత్తేదారులతో చర్చలు జరిపి పనులను మొదలు పెట్టించారు.

క్షేత్రస్థాయిలో చకచకా..

ప్రస్తుతం చెర్లోపల్లికాలనీలో సిమెంట్‌రోడ్డు నిర్మాణం చేపట్టారు. పట్టణంలోని ప్రధాన రహదారి మధ్యలో సుందరీకరణకు గాను రూ.8 లక్షలు వెచ్చించనున్నారు. డివైడర్ల మధ్యలో వివిధ రకాల మొక్కలను నాటించాలని నిర్ణయించి ఆయా పనులు మొదలు పెట్టారు. పురపాలిక కౌన్సిల్ గడువు రెండు నెలల్లో ముగియనుంది. ఈ తరుణంలో ఎట్టకేలకు పనులను చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మేమున్నాం.... మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులో రోటరీ స్కూల్ దగ్గర సీసీ రోడ్డు దెబ్బతిని గుంత ఏర్పడింది. - **కుమార్**
సమాధానం: రోడ్డును పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **సుదర్శన, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం** – న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

ప్రయాణికుల భద్రతే లక్ష్యం

ఆటో డ్రైవర్లకు సమదుస్తులు అందజేస్తున్న సీఐ రామసుబ్బయ్య

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : ఆటోలను వేగంగా నడిపి ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా డ్రైవర్లు ముందుకు సాగాలని సీఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు కోరారు. పెద్దవడుగూరులో గురువారం ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణ, భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రోడ్డు భద్రతపై గోడపత్రాలను ఆవిష్కరించి, ఆటో డ్రైవర్లకు సమదుస్తులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుళ్లు రామకృష్ణ, మోహన్, ఓబుళపతి, నబీరసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై బహిరంగ ప్రజావేదిక

యల్లనూరు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి హామీ కింద జరిగిన పనులను తనిఖీ చేయడం పూర్తయిందని, శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో బహిరంగ ప్రజా వేదిక ఉంటుందని ఎంపీడీవో కరుణాసాగర్ తెలిపారు. సామాజిక తనిఖీలోని అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

ఆకతాయిలకు అడ్డాగా పీహెచ్‌సీ

ధ్వంసమైన ఆసుపత్రి కంచె

తాడిపత్రి పట్టణం: తాడిపత్రిలోని నూతన కూరగాయల మార్కెట్ ఎదురుగా అంబేడ్కర్ కాలనీలో ఉన్న పీహెచ్‌సీ ఆకతాయిలకు అడ్డాగా ఉంది. ఇది అపరిశుభ్రతకు నిలయంగా మారింది. రాత్రి వేళల్లో కేంద్ర ఆవరణలో మద్యం తాగుతూ కిటికీలను ధ్వంసం చేస్తున్నారు. ఉదయం రాగానే సిబ్బంది బిక్కుబిక్కు మంటూ విధుల్లో ఉండాల్సి వస్తోంది. రక్షణగా ఏర్పాటు చేసిన కంచెను సైతం ఆకతాయిలు పెకలించి వేశారు. ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

ఆలోచన భళా.. ఉపాధి కళ!

తాడిపత్రి, న్యూస్‌టుడే : మహిళలు ఇంటి పట్టునే ఉంటూ ఆదాయాన్ని గడిస్తున్నారు. ఆలోచన ఉంటే ఏదైన సాధ్యమవుతుందని నిరూపిస్తున్నారు. తమ చిరు సంపాదన కుటుంబపోషణకు ఎంతో ఊరట నిస్తోందని చెబుతున్నారు. ఆ నారీమణుల విజయగాథపై కథనం.

చిరువ్యాపారమే జీవితానికి ఆసరా

తాడిపత్రి మండలంలోని గదరగుట్టపల్లికి చెందిన రమణమ్మ స్వయం సహాయక సంఘంలో ఉంది. 15 ఏళ్లుగా సంఘంలో పొదుపు రుణాలు తీసుకుంటోంది. రూ.2లక్షలు, రూ.50 వేలను ఉన్నతి పథకం కింద రుణం తీసుకుంటూ సొంతంగా ఫినాయిల్ తయారు చేసే యునిట్‌ను ఏర్పాటు చేసుకుంది. తాడిపత్రిలోని కొన్ని దుకాణాలకు ఒప్పందం కుదుర్చుకొని ఫినాయిల సీసాలను సరఫరా చేస్తోంది. సొంతంగా ఇంటింటికీ తిరుగుతూ విక్రయాలు జరుపుతోంది ఈమెతో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పిస్తోంది. ఖర్చులన్నీ పోను రూ.25 వేలు మిగులుతోందని, తన ఇద్దరు పిల్లల్ని ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తున్నానని చెబుతోంది.

పాలకోవ తయారీతో సంపాదన

తాడిపత్రి గ్రామీణ పరిధిలోని గన్నెవారిపల్లి కాలనీలో ఉన్న అంకమ్మ పాలకోవ తయారు చేస్తూ స్వయం ఉపాధి దిశగా రాణిస్తున్నారు. శ్రీధరణి స్వయం సహాయక సంఘంలో ఉన్నారు. రూ.2 లక్షలు రుణం తీసుకొని పాలకోవ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. పాలకోవాను తాడిపత్రిలోని మిఠాయిల దుకాణాలకు సరఫరా చేస్తోంది. అంతేకాకుండా ఆటోలో పల్లెలకు తిరుగుతూ వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నారు. ఈమెతోపాటు మరో ముగ్గురు ఉపాధి పొందుతున్నారు. నెలకు అన్నీపోను రూ.30 వేలు వస్తోందని చెబుతున్నారు.

నిధుల మంజూరుకు వినతి


మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు జగదీశ్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : రాగులపాడు నుంచి గుంతకల్లు మండలంలోని చెరువులకు నీరు అందించడానికి కాలువ పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీశ్ గురువారం విజయవాడలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గంల్లో కాలువ నిర్మాణాల సమస్యలను మంత్రికి వివరించినట్లు తెలిపారు. రాగులపాడు మెయిన్ కెనాల్ నుంచి కాలువను నిర్మించుకోవడానికి అప్పటి తెదేపా ప్రభుత్వం పరిపాలన అనుమతిని మంజూరు చేసిందన్నారు. తరువాత జగన్ ప్రభుత్వం కాలువ పనులు చేపట్టినప్పటికీ నిధులు మంజూరు చేయలేదని, సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులను మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు.

రహదారి పనులకు భూమిపూజ

గుంతకల్లు, న్యూస్‌టుడే : భూమి పూజ చేస్తున్న అభివృద్ధి పనులను గుత్తేదారులు వెంటనే పూర్తి చేయాలని మున్సిపల్ అధ్యక్షురాలు భవానీ, తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణ స్వామి అన్నారు. పట్టణంలోని మొదీనాబాదు, హంపయ్య కాలనీల్లో రూ. 30 లక్షలతో చేపట్టిన సిమెంటు రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు వారు కమిషనర్ నయీం అహమ్మద్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో ఎంఈ ఇంతియాజ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

'అభివృద్ధి ప్రజలకు చెప్పాలి'

గుంతకల్లు, న్యూస్‌టుడే : నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి, జిల్లా నాయకుడు కె.సి. హరి, యాదవ కార్పొరేషన్ డైరెక్టరు మస్తాన్‌యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో గురువారం మండల, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, కౌన్సిలర్ల సమావేశం జరిగింది. తెదేపా పట్టణ, మండల అధ్యక్షుడు గుణశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశు, సింగిల్ విండో అధ్యక్షుడు మస్తానప్ప, రామన్న చౌదరి పాల్గొన్నారు.

కాలువలను దారి మళ్లించినా పట్టదా?

పామిడిలోని టిడ్కో గృహాలకు వెళ్లే మార్గంలోని పంటకాలువను రియల్ వ్యాపారులు పూడ్చి వారికి అనుగుణంగా కాలువను తవ్వి దారి మళ్లిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులకు పట్టడం లేదు. ఎక్కడపడితే అక్కడ బండలు పాతి హద్దులు ఏర్పాటు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. –న్యూస్‌టుడే, పామిడి

వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తం

మండలంలోని పలు గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ అధ్వానంగా మారింది. ఇక్కడ రాత్రి, పగలు అన్న తేడా లేకుండా నిత్యం వీధి దీపాలు వెలుగుతుంటాయి. ఆన్‌ఆఫ్ స్విచ్‌లు లేకపోవడంతో ఈ పరిస్థితి కొనసాగుతోంది. యూనిట్ల కొద్ది విద్యుత్తు వృథా అవుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వీధి దీపాలు పాడైపోతున్నాయి. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. –న్యూస్‌టుడే, గార్లదిన్నె గ్రామీణం

అక్కరకురాని పశువుల నీటి తొట్లు!

పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన నీటితొట్లను నిర్మించింది. ప్రస్తుతం అవి వృథాగా పడున్నాయి. ఉపాధి హామీ పథకంలో భాగంగా పట్టణంలోని నాగులకట్టవీధి సమీపంలో సుమారు రూ.32 వేలతో నిర్మించిన నీటితొట్టె ఖాళీగా దర్శనమిస్తోంది. మరికొన్ని చోట్ల నాసిరకంగా నిర్మించడంతో చీలికలు వచ్చాయి. పశువులకు తాగునీరు కరవైంది. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, పామిడి

ఇళ్ల మధ్యే మురుగు!

పామిడిలోని అనఘా దత్తపాదుక క్షేత్రం సమీపంలో ఉన్న కాలనీవాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడ మురుగు వెళ్లే మార్గం లేకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉంది. ఇళ్ల మధ్య మురుగు పారుతున్నా అధికారులకు పట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు. సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. – న్యూస్‌టుడే, పామిడి

సిమెంటు గొట్టాలు తొలగించరూ!

పామిడిలోని ప్రధాన పెద్దకాలువలో సిమెంటు గొట్టాలు పడి నెలలు గడుస్తున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. ఇవి నీటిప్రవాహానికి అడ్డుగా ఉండటంతో చెత్తచెదారం పేరుకుపోతోంది. దీనికి తోడు తొలగించిన ముళ్లపొదలు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయి. చెత్తచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. -న్యూస్‌టుడే, పామిడి

నీటి సరఫరాను పునరుద్ధరించండి!

ఆకులేడు పంచాయతీ పరిధిలోని మదిరెపల్లి గ్రామంలో ఉన్న నీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. గతంలో స్థానికులు ఈ ట్యాంకును వినియోగించుకునేవారు. కొన్ని నెలలుగా ట్యాంకునకు ఉండే కుళాయిలు ఊడిపోవడంతో నీరు వదలడం లేదు. అధికారులు స్పందించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, శింగనమల

క్రైమ్.. కార్నర్

నాలుగు వాహనాల జప్తు

యాడికి, న్యూస్‌టుడే: ఎటువంటి రాయల్టీ బిల్లులు లేకుండా తరలిస్తున్న నాలుగు లారీలను అనంతపురం గనులు, భుగర్భ శాఖ అధికారులు గురువారం పట్టుకున్నారు. యాడికి మండలం రాయలచెరువు మీదుగా ఇసుక, బలపం లారీలు రాయల్టీ లేకుండానే అక్రమంగా వెళ్తుండగా వాటిని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

పది మంది అరెస్టు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామ సమీపంలో జూదం ఆడుతున్న పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు గ్రామీణ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. జూద కేంద్రంపై దాడులు నిర్వహించి 10 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో రూ.1,60,600 నగదు, 11 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

మహిళతో దురుసు ప్రవర్తన

పుట్లూరు(యల్లనూరు): పుట్లూరు మండలం అరకటివేముల గ్రామానికి చెందిన ఓ మహిళపై అదే గ్రామానికి చెందిన హరిబాబు, నరేశ్ తోకాని గురువారం దౌర్జన్యం చేశారు. మహిళ భర్త లేని సమయంలో దురుసుగా వ్యవహరించడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నీలంపల్లిలో చోరీ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: నీలంపల్లి గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో పండించిన మొక్కజొన్న ధాన్యంతో పాటు, డ్రిప్ సామగ్రిని నీలంపల్లి గ్రామానికే చెందిన నిరంజన్ రెడ్డి ట్రాక్టరులో ఎత్తుకెళ్లాడని బాధితుడు నరేంద్ర తన తల్లితో కలిసి బుక్కరాయసముద్రం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గ్రామ శివారులో రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంటను నూర్పిడి చేసి విక్రయించడానికి పొలంలోనే కుప్పగా పోసినట్లు తెలిపారు. బుధవారం రాత్రి గ్రామానికే చెందిన నిరంజన్‌రెడ్డి ట్రాక్టరులో సుమారుగా 20 క్వింటాల మొక్కజొన్న దిగుబడి, 8 డ్రిప్ గొట్టాల కట్టలను, రూ.60 వేల విలువైన పంటను ఎత్తుకెళ్లాడన్నారు. ఉదయాన్నే చోరీ విషయాన్ని గుర్తించి చుట్టుపక్కల పొలాల్లో పరిశీలించగా నిరంజన్‌రెడ్డి పొలంలో ఎత్తుకెళ్లినవన్నీ దొరికాయని, మొక్క జొన్నను విక్రయించాడన్నారు. సదరు వ్యక్తిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. ఎస్సై రాంప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చెన్నకేశవుడికి మాఘమాస పూజలు

చెన్నకేశవస్వామి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: పెద్దవడుగూరులో చెన్నకేశవస్వామి ఆలయంలో గురువారం మాఘమాస పూజలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా స్వామి మూలవిరాట్‌ను ఆలయ అర్చకులు జయరామారావు పూలతో అలంకరించి పంచామృతాభిషేకం, తులసి అర్చన, విష్ణుసహస్ర అర్చన భగవద్గీత పారాయణం చేపట్టారు. వచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. చెన్నకేశవస్వామి ఆలయంతోపాటు వీరభద్రస్వామి, శివాలయం తదతర ఆలయాల్లో పూజలు ఘనంగా ఆచరించారు.

శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడపొద్దు

నార్పల, న్యూస్‌టుడే : ద్విచక్రవాహనదారులు శిరస్త్రాణం (హెల్మెట్) తప్పకుండా ధరించాలని సీఐ కౌలుట్లయ్య పేర్కొన్నారు. గురువారం ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు సీఐ కౌలుట్లయ్య నార్పలలోని ప్రభుత్వ పాఠశాల, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం తప్పన్నారు. కుటుంసభ్యులను గుర్తు పెట్టుకొని వాహనాలను నడపాలని కోరారు.

గంజాయి మహమ్మరిని తరిమికొడదాం

సీఐ చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నేతలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గంజాయి, మత్తుపదార్థాలకు విద్యార్థుల జీవితం నాశనం కాకుండా కాపాడుకోవడానికి యూటీఎఫ్ సంఘం సామాజిక బాధ్యత చేపట్టడం అభినందనీయమని ఒకటో పట్టణ సీఐ మనోహర్ పేర్కొన్నారు. మత్తుపదార్థాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి గురువారం డీఎస్పీ కార్యాలయంలో సీఐ, ఎంఈవో-1 మస్తాన్‌రావు, ఎంఈవో-2 సుబ్బరాయుడు, యూటీఎఫ్ నేతలు చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం డైరీ ఆవిష్కరణ

డైరీ ఆవిష్కరణలో సీపీఐ, రైతు సంఘం నాయకులు

యాడికి, న్యూస్‌టుడే : యాడికి మండలం వేములపాడులోని వీకే వ్యవసాయ క్షేత్రంలో గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో నూతన డైరీలను ఆవిష్కరించారు. వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతాంగానికి ఉపయోగపడే చీడపీడ నివారణలు, మందుల వాడకం, సందేహాలు, సలహాలను నివృత్తి చేసే వివిధ రకాల అంశాలు డైరీలో ఉన్నాయని సీపీఐ సీనియర్ నాయకులు వీకే ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్, జూటూరు రవీ, శ్రీరాములు, ఓబిరెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో భాగవత సప్తాహం

నార్పల: బండ్లపల్లి గ్రామంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానంలో నార్పల తిక్కయ్య స్వామి భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు భాగవత సప్తాహం కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి గురువారం మాజీ రాజ్యసభ సభ్యుడు నరెడ్డి తులసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ● కేశేపల్లి గ్రామంలోని శ్రీకృష్ణ మందిరంలో దంతలపల్లి భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో భాగవతం సప్తాహం ఏర్పాటు చేశారు.

IN THE COURT OF THE 1st ADDITIONAL JUNIOR CIVIL JUGDE : MADANAPALLE
D.V.C.No.3 of 2024
Petitioner : K. Vamsipriya Sai
Respondent : K.Shivamuni Prasad and Others
Notice to Respondents No. 2 to 5
2. K.Munaiah, S/o Munaiah, 3. K.Munamma, W/o K.Munaiah, 4.K.Vijayalakshmi, D/o K.Munaiah.5 K.Mamatha. D/o K.Munaiah
All are residing at D.No. 3-25-193, Gannavaripalle Colony, Tadipatri, Anantapur District - 515411.
Please take notice that the Petitioner has filed an application under section 13 (1) of the Protection of women from domestic Violence Act 2005 (43 of 2005 in the above court and the above matter stands posted 10.02.2026 for your appearance at 10.30 AM personally or through a duely authorized counsel to show cause why the reliefs(s) claimed by the applicant against you, why should not be granted failing which the court shall proceed exparte against you.
Sri D.V.Ramana, M.A., B.L., Advocate for Petitioner, Madanapalle.

IN THE COURT OF THE HONBLE SPL. MOBILE JUDICIAL FIRST CLASS MAGISTRATE AT: SANGAREDDY.
O.S.No.132 OF 2025.
BETWEEN:-
Sri. Kunte Ramakrishna Rao, ...Plaintiff
AND
1. Sri.V.Praveen Kumar, S/o. V.Jeeva Raju, Aged: 40 years, Occ; Government Job, (P.c.), R/o. H.No. 1-8, Pendekallu (V), Peddapappuru M, Anantapur District. Pin:518 468.
Present Adress:-
2. 1. Sri.V.Praveen Kumar, S/o. V.Jeeva Raju, Aged: 40 years, Occ: Government Job, (P.c.), C/o.Police Station Bukkaraya Samudram, Bukkaraya Samudram (V & M), Anantapur District., Pin: 515 701.
.....Defendant
PAPER PUBLICATION
The Plaintiff has filed the suit OS. No. 132 of 2025 on the file of the above case against Respondent, and the above Hon'ble Court was pleased to order notice for substituted service through this news paper "Eenadu Daily Telugu paper" for the appearance of Respondent on 09th February, 2026 at 10.30 AM and if the said Respondent fails to appear before the Hon'ble Court on the above said date and time, the matter may be decided in your obsence.
// By order of the Hon'ble Court //
KAMATHAM SHANKARAIAH
Advocate, Sangareddy.
Cell. 9440044548

చిన్నారులు.. ప్రతిభావంతులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లులోని రైల్వే ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు చిత్రలేఖనం, జానపద నృత్యం, ఫుట్‌బాల్ పోటీల్లో ప్రత్యేకత చాటుతున్నారు. ఎక్కడ పోటీలు జరిగినా పాఠశాలకు బహుమతులు సాధించిపెడుతున్నారు. కన్నోళ్ల ప్రోత్సాహంతో రాణిస్తున్న ఆ చిన్నారుల విజయగాథపై ప్రత్యేక కథనం.

చిత్రలేఖనంలో బహుమతులు

సాయి శ్రీనివాసులు

చిన్నప్పటిన ఉంచి చిత్రలేఖనం అంటే ఇష్టం. ప్రస్తుతం నేను పదో తరగతి చదువుతున్నా. రాష్ట్ర ప్రభుత్వం అనంతపురంలో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనలో చిత్రాలు వేసి రెండు సార్లు ప్రథమ స్థానంలో నిలిచా. చిత్రలేఖనం విభాగంలోనూ జాతీయ స్థాయి పోటీల్లో రెండో స్థానంలో సత్తా చాటా. రైల్వే అధికారులు నిర్వహించిన ఇంధనం పొదుపు అంశంలో డివిజన్‌లో మొదటి స్థానం సాధించా.

ఫుట్‌బాల్‌లో సత్తా

చరిత్‌కుమార్

జాతీయ స్థాయి పోటీల్లో భాగంగా విజయవాడలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం సాధించా. గతంలో ఆడిన వివిధ పోటీల్లో జిల్లా, మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచా. ఆర్డీటీ శిక్షణ ఇస్తూ తోడ్పాటు అందిస్తున్నారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించాలని ఉంది.

జానపద నృత్య పోటీల్లో రాణించా

రేష్మి మెహతాజ్

జానపద నృత్యాన్ని ప్రదర్శించడం నేర్చుకున్నా. ప్రస్తుత సంవత్సరం ఈటీవీలో ప్రసారం అయ్యే శ్రీదేవి డ్రామా కంపెనీ పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రాన్ని అందుకున్నా. రైల్వే జోనల్ స్థాయి నృత్య పోటీల్లో సత్తాచాటి జనరల్ మేనేజరు నుంచి సన్మానం అందుకున్నా. అనంతపురంలో జరిగిన బాలోత్సవ్ కార్యక్రమంలో పాల్గొని మూడో బహుమతి సాధించా. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ద్వితీయ స్థానంలో నిలిచా.

అధికారుల చోద్యం.. అంతా నాసిరకం

పెద్దవడుగూరు-క్రిష్టిపాడు రహదారి దుస్థితి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఆ పనులకు ప్రభుత్వం మరమ్మతులకు నిధులు కేటాయించింది. గుత్తేదారులు నాసిరకంగా పనులు చేపట్టి చేతులు దులిపేసుకోవడంతో రోడ్లు యథాస్థితికి చేరుతున్నాయి.

క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి

● ప్రభుత్వం మండలంలోని పెద్దవడుగూరు నుంచి నగరూరు రోడ్డుకు రూ.24 లక్షలు, మిడుతూరు నుంచి నిట్టూరు రోడ్డుకు రూ.23 లక్షలు, పెద్దవడుగూరు నుంచి క్రిష్టిపాడుకు వెళ్లే రోడ్డుకు రూ.16.5 లక్షలు మంజూరు చేసింది. సగం పనులు మాత్రమే చేసి మధ్యలోనే వదిలేయడంతో అప్పటి వరకు జరిగిన పనులు సైతం దెబ్బతింటున్నాయి.

● తెలికి రోడ్డులో చేసిన పనులన్నీ నాసిరకంగా ఉన్నాయి. ఒకవైపు వేసి మరోవైపున అలానే వదిలేయడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.

● గత వైకాపా ప్రభుత్వంలో దిమ్మగుడి రోడ్డుకు రూ.2 కోట్లు మంజూరు కాగా ఆ పనులు సైతం నాసిరకంగా జరిగాయి. దీనిపై ఆర్‌అండ్‌బీ ఏఈ హనీఫ్‌వలితో మాట్లాడగా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాం, ఎక్కడ నాసిరకంగా ఉన్నాయో తెలుసుకుని సరిచేయిస్తామన్నారు.

(c) eenadu

అనంతపురం

ఆలయ పునరుద్ధరణకు రూ.3.11 లక్షల వితరణ

ఆలయ ఛైర్మన్‌కు చెక్కు అందజేస్తున్న దాతలు

అనంత సాంస్కృతికం: నగరంలోని మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర, కోదండరామాలయ పునర్నిర్మాణానికి గురువారం పలువురు దాతలు రూ.3,11,234లు చెక్కుల రూపంలో విరాళాలు అందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అమిలినేని నరేంద్రచౌదరి, ఈవో నాగేంద్రుడు తెలిపిన మేరకు భాజపా అనంత జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేశ్ (రూ. 1,01,116), లింగారెడ్డి ప్రభాకరరెడ్డి (రూ. 1,00,001), లింగారెడ్డి మధుసూదన్‌రెడ్డి (రూ.1,00,001), బోయ శ్రీనివాసులు (రూ. 10,116)లు విరాళం అందించారని చెప్పారు.

యూజీసీ నిబంధనలు అమలు చేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఎస్ఏ నాయకులు

ఎస్కేయూ: విశ్వవిద్యాలయాల్లో కులవివక్షకు ముగింపు పలకాలని ఏఐఎస్ఏ రాష్ట్రకార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. ఎస్కేయూ, జేఎన్‌టీయూ వద్ద ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. అనంతరం ఉపకులపతులకు వినతి పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ యూజీసీ-2026 సమానత్వ నిబంధనలు పాటించాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వేమన, శివకుమార్, బాలకృష్ణ, భీమేష్, గణేష్ పాల్గొన్నారు.

బడి రూపు రేఖలు మార్చిన.. పూర్వవిద్యార్థులు

ఆత్మకూరు: ఆత్మకూరు మండలంలో 1951లో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయాలనుకున్నారు. అయితే నాటి నిబంధనల ప్రకారం కనీసం 2ఎకరాల భూమి అవసరం. కానీ భూమి ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో గ్రామస్థులు స్థలం సేకరణకు నాడు ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించిచే ప్రయత్నాలు చేయగా ఆశించిన ఫలితం అందలేదు.

3.5 ఎకరాల విరాళంతో.. ఆనాడే పునాదులు

చివరికి ఆత్మకూరుకు చెందిన ఆవుల పరెడ్డి పెద్దప్పయ్య స్పందించి ఊరికి దూరంగా అక్కడక్కడ ఉన్న తన 50 ఎకరాల పొలాన్ని విక్రయించారు. వచ్చిన నగదుతో ఊరికి సమీపంలో 2ఎకరాల భూమిని కొని పాఠశాల నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. మరింత భూమి అవసరం రావడంతో 1.5ఎకరాల భూమిని గెల్లి పెద్ద హనుమంతప్ప, గెల్లి చిన్న వెంకటరమణప్ప దానం చేశారు. పాఠశాల నిర్మాణానికి అన్ని అడ్డంకులు తొలగి నిర్మాణం పూర్తయింది. నాటి నుంచి నేటి వరకు వేల మంది విద్యార్థులకు సేవలందిస్తోంది.

పాఠశాలలోని గ్రంథాలయం

రూ. కోటితో అభివృద్ధి పనులు

నాటి దాతలను ఆదర్శంతో పూర్వ విద్యార్థులు ఏటా తాము చదివిన పాఠశాల రుణాన్ని తీర్చుకుంటున్నారు. దాదాపు రూ. కోటికి పైగా అభివృద్ధి పనులు చేపట్టి పాఠశాల రూపురేఖలే మార్చేశారు. తాగునీటి వ్యవస్థ, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం, పాఠశాల ముఖద్వారం, విగ్రహాల ఏర్పాటు, ప్రార్థన మందిరం, శాశ్వత క్రీడ నిధి, ప్రత్యేక రోజులకు అయ్యే ఖర్చుకి బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్స్ లాంటివి చేస్తున్నారు. పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసిన ప్రతి బ్యాచ్ అభివృద్ధికి కనీసం రూ.లక్ష అందిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు సమకూర్చుతూ.. పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలుస్తున్నారు.

విద్యుత్తు సమస్యలు.. నిత్యం ఫిర్యాదులు

నగరంలోని లక్ష్మీనగర్ నాగులకట్ట సమీపంలో వారం రోజులుగా వీధి దీపం వెలగకపోవటంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిళ్లు చీకటిలో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రైల్వే ట్రాక్ సమీపంలో ఉండటంతో అక్కడి నుంచి చీకటిలో విషపురుగులు రోడ్డు పైకి వస్తున్నాయని భయాందోళన చెందుతున్నారు. విద్యుత్తు దీపం ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కమలానగర్, లక్ష్మీనగర్ న్యూస్‌టుడే: నగరంలో రోజురోజుకు విద్యుత్తు సమస్యలు పెరుగుతున్నాయి. నిత్యం ఏదో ఒకచోట సమస్య వెలుగుచూస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఇందులో ఎక్కువగా వీధి దీపాలు వెలగకపోవడం, రోడ్లపై విద్యుత్తు స్తంభాల పక్కన ఎండిపోయిన చెట్ల కొమ్మలను తొలగించడంలో నిర్లక్ష్యం వహించడం, తక్కువ ఎత్తులో విద్యుత్తు తీగలు వేలాడటం, నియంత్రికల చుట్టూ రక్షణ చర్యలు చేపట్టకపోవడం వంటివి ఉన్నాయి. సమస్యలు పరిష్కరించడానికి పలు కార్యక్రమాలు రూపొందించినా క్షేత్రస్థాయిలో చతికిలపడుతున్నాయి. సమస్యలపై విద్యుత్తు అధికారులకు ఫిర్యాదు చేసినా పరిష్కారం కావడంలేదు.

తీగలు తగులుతున్నాయి.. కొమ్మలు వాలుతున్నాయి

నగరంలోని ఎల్ఐసీ కార్యాలయం ఎదురుగా రోడ్డుపక్కన ఎండిపోయిన చెట్టు కొమ్మలు విద్యుత్తు తీగలకు తగులుతూ ప్రమాదకరంగా మారాయి. నిత్యం రోడ్డుపై తిరిగే పాదచారులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు దృష్టిసారించి ఎండిన చెట్టు కొమ్మలను తొలగించి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

లక్ష్మీనగర్: 9849771687
అరవింద్‌నగర్: 8008573004
రాప్తాడు: 6304766286

సమస్య: ఎస్‌బీఐ కాలనీకి చెత్త బండి పది రోజులుగా రావడంలేదు. దీంతో ఇళ్లలో చెత్త పేరుకుపోతుండటంతో రహదారిపై పడేస్తున్నారు. - **ప్రేమ్ చంద్ బాబు, ఎస్కేయూ విశ్రాంత ప్రొఫెసర్**

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని, చెత్త వాహనాన్ని పంపి సమస్యను పరిష్కరిస్తాం. - **నరసింహ, నగర పాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి** - న్యూస్‌టుడే, శారదానగర్

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గాయత్రి: **ఓం శాంతి శాంతి శాంతిః**, గౌతమి: **దేవగుడి**, నీలిమ: **వన్ బై ఫోర్, అనగనగా ఒక రాజు**, శాంతి: **మన శంకర వరప్రసాద్..** త్రివేణి: **ధృతరాష్ట్రుడు**, తరంగిణి: **జమన**, తేజశ్విని: **భర్త మహాశయులకు విజ్ఞప్తి.**

చోదకులకు ఉచిత వైద్య శిబిరం

అనంత నేరవార్తలు: రోడ్డు సేఫ్టీ మిషన్‌లో భాగంగా ఆటో, ట్యాక్సీ, లారీ డ్రైవర్ల కోసం పోలీసు శాఖ గురువారం నగరంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సవీర ఆసుపత్రి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు, కీర్తి మెడికల్ స్టోర్ సిబ్బంది భాగస్వామ్యంతో వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమాన్ని ఎస్పీ జగదీశ్ ప్రారంభించారు. 200 వందల మంది డ్రైవర్లకు ఈసీజీ, 2డీఎకో, కంటి, పంటి పరీక్షలు చేశారు. అనంతరం ఎస్పీ అధికారులు, ఆటో డ్రైవర్లతో కలిసి రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన పోస్టర్లు, స్టిక్కర్లను అతికించారు. ఆటో డ్రైవర్లకు ఆయన ఖాకీ దుస్తులను పంపిణీ చేశారు. ట్రైనీ ఐపీఎస్ అశ్విని మణిదీప్, డీఎస్పీ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్‌నాయక్, టూటౌన్ సీఐ శ్రీకాంత్, ఏఎస్సై రాజకుల్లాయప్ప, త్రిలోక్‌నాథ్ పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్‌కు ఖాకీ దుస్తులు అందజేస్తున్న ఎస్పీ జగదీశ్

'వైకాపా నాయకుల పాపాలకు శిక్ష తప్పదు'

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ కల్తీ నెయ్యిపై వైకాపా నాయకుల పాపాలకు శిక్ష తప్పదని అనంతపురం అర్బన్ తెదేపా నాయకులు హెచ్చరించారు. తిరుమల లడ్డూను జంతువుల కొవ్వుతో కల్తీ చేయడంపై సిట్ నివేదిక అందజేయడంతో గురువారం తెదేపా అర్బన్ నాయకులు హౌసింగ్ బోర్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని గోమూత్రంతో శుద్ధి చేపట్టారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగ్గయ్యచౌదరి, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నాయకులు నెట్టెం బాలకృష్ణ, లక్ష్మినరసింహ, బాలాంజినేయులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

హౌసింగ్‌బోర్డులో శ్రీవారి పాదాలను గోమూత్రంతో కడుగుతున్న తెదేపా నాయకులు

అనంతపురం గ్రామీణం: నగరంలోని కళ్యాణదుర్గం ప్రధాన రహదారిలో నరిగమ్మ దేవాలయం ముందు తెదేపా నాయకులు నిరసన చేపట్టారు. రాప్తాడు మార్కెట్ యార్డు ఛైర్మన్ సుధాకర్‌నాయుడు, బ్యూటీషియన్ డైరెక్టర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రాంనగర్(అనంతపురం): దేవదేవుని ప్రసాదం విషయంలో జరిగిన కల్తీగుట్టు రట్టు అయిందని, ఇందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని జిల్లా తెదేపా అధ్యక్షుడు పూలనాగరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కల్తీ లడ్డూ తయారీలో తప్పును ఒప్పుకొని కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతిసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటనలో డిమాండు చేశారు.

ఆత్మకూరు: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వర ఆలయంలో తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు గురువారం ఆలయ శుద్ధి పనులు చేశారు. శశాంక్, కార్తిక్, ఆనంద్, హనుమప్ప చౌదరి, బాలానాయక్, సరస్వతి పాల్గొన్నారు.

బళ్లారిరోడ్డు: మహాపాపం నిజం కార్యక్రమంలో భాగంగా గురువారం రాంనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కల్తీ లడ్డూపై తీర్పు వచ్చిన సందర్భంగా తెదేపా నాయకులు నలుబోలు మధురాయల్ పూజలు నిర్వహించారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

అంగన్‌వాడీ కార్యకర్తలకు పదోన్నతి పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికంగా అభివృద్ధే చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. గురువారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో డీఆర్‌డీఏ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయం, పాడితో పాటు మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం ఐసీడీఎస్ అధికారులతో ఆమె సమీక్షించారు. తర్వాత అనంతపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 10 మంది అంగన్‌వాడీ ఆయాలకు కార్యకర్తలుగాను, ఐసీడీఎస్ క్లస్టర్‌లో మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రధాన అంగన్‌వాడీ కార్యకర్తలుగా పదోన్నతి పత్రాలను అందజేశారు.

రామగిరి: వైకాపా ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి, ఆయన గ్యాంగ్ తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి కలిపి రూ.కోట్లు గడించారని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మండలంలోని తిరుమల దేవర ఆలయంలో గురువారం ఆమె శుద్ధి చేసి అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.

'భక్తుల మనోభావాలు దెబ్బతీయొద్దు'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: భక్తుల మనోభావాలకు కూటమి నేతలు భంగం కలిగిస్తున్నారని జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, వైకాపా శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త శైలజానాథ్ అన్నారు. గురువారం శ్రీకంఠం కూడలి వద్ద ఉన్న వెంకటేశ్వర ఆలయంలో వైకాపా ఆధ్వర్యంలో పూజలు చేసి టెంకాయలు కొట్టారు.

'రాజకీయాలు హుందాగా చేయాలి'

బుక్కరాయసముద్రం : వైకాపా నాయకులు రాజకీయాలు హుందాతనంగా చేయాలని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి నరసనాయుడు హితవు పలికారు. గురువారం బుక్కరాయసముద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజుల క్రితం గార్లదిన్నెలో వైకాపా నాయకులు సభ ఏర్పాటు చేసుకుని తమ ప్రభుత్వం వస్తే అంతుచూస్తామనే రీతిలో బెదిరింపులకు దిగడం మంచిది కాదన్నారు.

కాయగూరల ధరలు

అరవిందనగర్: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండోరకం 10, ఉల్లిగడ్డలు 35, రెండోరకం 25, బంగాళాదుంపలు 35, మిరపకాయలు 35, బెండకాయలు 20, వంకాయలు 20, ముల్లంగి 20, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళికాయలు 30, క్యాప్సికమ్ 35, చిక్కుడుకాయలు 35, అనపకాయలు 40, క్యారెట్ 40, బీన్స్ 40, క్యాబేజీ 40, మునగకాయలు 60, నిమ్మకాయలు (వంద)250, అల్లం 75.

నీలంపల్లిలో చోరీ

బుక్కరాయసముద్రం: నీలంపల్లి శివారులో వ్యవసాయ పొలంలో పండించిన మొక్కజొన్న ధాన్యంతో పాటు, డ్రిప్ సామగ్రిని గ్రామానికే చెందిన నిరంజన్‌రెడ్డి ట్రాక్టర్‌లో ఎత్తుకెళ్లాడని బాధితుడు నరేంద్ర తల్లితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గ్రామ శివారులో రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంటను పొలంలోనే కుప్పగా పోయగా నిరంజన్‌రెడ్డి ట్రాక్టర్‌లో 20 క్వింటాల మొక్కజొన్న దిగుబడి, 8 డ్రిప్ గొట్టాల కట్టలను, రూ.60 వేల విలువైన పంటను ఎత్తుకెళ్లాడన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉద్యానం.. అధ్వానం

కోవూర్‌నగర్ ఆరో క్రాస్ చివరలో ఉన్న నగరపాలక ఉద్యానవనం అధ్వానంగా తయారైంది. పార్క్ ఎదుటే చెత్తాచెదారం వేస్తుండటంతో అపరిశుభ్రత నెలకొంటోంది. దుర్వాసన వెదజల్లుతుండటంతో కాలనీవాసులు ఎవరూ పార్కుకు రావటం లేదు. ఉన్నతాధికారులు దృష్టి సారించి పార్కులో పిల్లలు ఆడుకునేందుకు, వాకింగ్ చేసేందుకు అవసరమైన సౌకర్యాలు, వ్యాయామ యంత్రాలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కోవూరునగర్(అనంతపురం)

గుంత.. పట్టించుకోక చింత

నగర శివారులోని కళ్యాణదుర్గం నుంచి రుద్రంపేట బైపాస్‌కు వెళ్లే సర్వీస్ రోడ్డులో మురుగు కాలువ వద్ద భారీ గుంత ఏర్పడింది. భారీ వాహనం వెళ్లటంతో కాలువపై ఉన్న బండలు కిందపడ్డాయి. దీంతో రోడ్డు కుంగి గుంత ఏర్పడింది. రాత్రిళ్లు భారీ వాహనాలు నగరంలోకి రావటానికి ఈ దారినే ఉపయోగిస్తారు. అధికారులు వెంటనే గుంతను పూడ్చి ప్రమాదాన్ని తప్పించాలని వాహనదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కమలానగర్**

సొంత ప్రచారం.. ఆర్భాటం

రహదారులకు ఇరువైపులా ఫ్లెక్సీలతో సొంత ప్రచారం చేసుకోవడం సహజం. కానీ నగరంలోని నవోదయ కాలనీ, హౌసింగ్ బోర్డు, జేఎన్‌టీయూ రోడ్డు ప్రాంతాల్లో వ్యాపారులు ప్రచార అస్త్రంగా మలుచుకుంటున్నారు. కలెక్టరేట్‌కు వెళ్లే కూడలిలో హైమాస్ట్ లైట్ దిమ్మెకు ఓ ఆస్పత్రి పేరు రాసి ప్రచారం చేసుకుంటోంది. దీనికి ఎదురుగా రెండు సచివాలయాలు ఉన్నా అధికారులు పట్టనట్టు వ్యవహరించడం గమనార్హం. హౌసింగ్ బోర్డు నుంచి ఆర్టీఓ కార్యాలయానికి వెళ్లే కూడలి వద్ద కార్యాలయానికి దారి అంటూ స్తంభాన్ని సూచికలా ఉపయోగిస్తున్నారు. **- న్యూస్‌టుడే, అశోక్‌నగర్**

సడలిన సంకల్పం.. మాటలకే పరిమితం

కమలానగర్, న్యూస్‌టుడే: ఇంటింటికీ చెత్త సేకరణ చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించినా క్షేత్రస్థాయిలో ఆ దిశగా అడుగులు పడటం లేదు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను మొదటి స్థానంలో నిలపాలన్న అధికారులు మాటలకే పరిమితం అవుతున్నారు. కొంతమంది నిర్లక్ష్యం కారణంగా ఇళ్ల వ్యర్థాలు రోడ్డు సమీపంలోనే పడేస్తున్నారు. వాహనాల రాకపోకలతో చెత్తా చెదారం రోడ్డుపైకి వచ్చి వాహనదారుల ఆయువు తీస్తోంది. బళ్లారి రోడ్డు, కళ్యాణదుర్గం రోడ్డు, రుద్రంపేట బైపాస్, రవి పెట్రోల్ బంకు, శివారు ప్రాంతాల్లో సమస్య అధికంగా ఉంది. చెత్త కాలువల్లో పేరుకుపోతుండటంతో మురుగు ముందుకు సాగడం లేదు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. రహదారుల వెంట చెత్త వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

● కళ్యాణదుర్గం రోడ్డు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వీస్ రోడ్డులో వ్యర్థాలు పడేస్తుండటంతో పోగుపడుతున్నాయి.

రవి పెట్రోల్ బంకు సుమారు 100 మీటర్ల మేర ఇలా సర్వీస్ రోడ్డు వెంబడి చెత్తను పడేశారు. రాత్రిళ్లు గాలి వీచిన సమయంలో వాహనదారులు అవస్థలు పడుతున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

జేఎన్‌టీయూ: సైబర్‌నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఏఎస్సై శ్యాంసన్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూ అనుబంధ ఓటీపీఆర్ఐలో ఆయన విద్యార్థులకు గురువారం సైబర్ నేరాలు, శక్తియాప్‌పై అవగాహన కల్పించారు. ఓటీపీఆర్ఐ సంచాలకులు ఆచార్య సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ గోపీనాథ్, మహిళా పోలీసులు సుభద్ర, అనితమ్మ పాల్గొన్నారు.

5న మార్కెట్ సుంకం వసూళ్లకు వేలం

అనంత నగరపాలక: అనంతపురం మార్కెట్‌తో పాటు నగర పరిధిలో సుంకం వసూలుకు ఫిబ్రవరి 5న వేలం ఉంటుందని కమిషనర్ బాలస్వామి తెలిపారు. నగరపాలక కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఉంటుందన్నారు. టెండరులో పొందుపరిచిన వివరాల మేరకు డిపాజిట్, సాల్వెన్సీ సర్టిఫికెట్ పొందుపరచాల్సి ఉంటుందని వివరించారు.

లఘుచిత్రాలు సందేశాత్మకంగా ఉండాలి

కమలానగర్: నిడివి నియంత్రణ పాటించి తీసే లఘు చిత్రాలు సందేశాత్మకంగా ఉండి సమాజంలో మార్పులు తీసుకొచ్చేలా ఉండాలని అనంతపురం ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు రషీద్ పేర్కొన్నారు. ఫిల్మ్ సొసైటీ 8వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం విద్యుత్తుశక్తి నగర్-2 విద్యుత్తు కళావేదిక ప్రాంగణంలో లఘు చిత్రాలను ప్రదర్శించి, నటీ నటులను పరిచయం చేశారు. ప్రతిభ ఉన్న నటీ నటులు, దర్శకులకు త్వరలో ఉత్తమ అవార్డులు అందించనున్నట్లు తెలిపారు.

అవీ.. ఇవీ..

విద్యార్థులూ.. దురలవాట్లకు దూరంగా ఉండండి

అనంతపురం విద్య: విద్యార్థులు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గిరి, పరమేష్ పేర్కొన్నారు. గంజాయికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం సైకిల్‌యాత్ర ప్రారంభించారు. టవర్‌క్లాక్ వద్ద మానసిక వైద్యులు విశ్వనాథ్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. వంశీ, నాగభూషణ్, ఓంనాథ్, సాయి, నరసింహ, నిఖిల్, భాస్కర్ పాల్గొన్నారు.

బీఈడీ కళాశాలకు పుస్తకాల వితరణ

ఎస్కేయూ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని బీఈడీ కళాశాలకు విశ్రాంత ప్రిన్సిపల్ పి.రమేష్ నారాయణ సుమారు 200 పుస్తకాలు ఉచితంగా అందించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బాలసుబ్రహ్మణ్యానికి గురువారం అందజేశారు. దాత మాట్లాడుతూ విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశంతో పుస్తకాలు వితరణ చేసినట్లు తెలిపారు.

యువతి అదృశ్యం

అనంత నేరవార్తలు: తండ్రి మందలించాడని మనస్తాపానికి గురైన ఓ యువతి(22) అదృశ్యమైన ఘటన నగరంలో ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల మేరకు నగరంలోని ఓ కాలనీకి చెందిన యువతి ఓ ప్రైవేటు మార్ట్‌లో పనిచేస్తోంది. ఇటీవల పనికి వెళ్లకుండా నిర్లక్ష్యం వహిస్తుండటంతో తండ్రి మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన యువతి 15న ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబసభ్యులు పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. అనంతపురం గ్రామీణం పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు.

పర్యవేక్షణ లేక.. సిగ్నల్స్ పనిచేయక

కమలానగర్, న్యూస్‌టుడే: అనంత నగరంలో నిత్యం ప్రధాన కూడళ్లల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. ట్రాఫిక్ పోలీసులు లేకపోవటం ఒకటైతే, సిగ్నల్స్ ఉన్నా పనిచేయకపోవటం ఒక ఎత్తు. రూ.లక్షలు ఖర్చు చేసి సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసిన అధికారులు వాటి పర్యవేక్షణ మరవడంతో తరచు మరమ్మతుకు చేరుతున్నాయి. దీంతో వాహనదారులు అస్తవ్యస్తంగా రాకపోకలు సాగిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఉదయం, సాయంత్రం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి వచ్చే క్రమంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, నడిమివంక, బళ్లారిరోడ్డు, కళ్యాణదుర్గం రోడ్డు, రుద్రంపేట బైపాస్ రోడ్డు, రాంనగర్ ప్రాంతాల్లో సమస్య అధికంగా ఉంది. సంబంధిత అధికారులు ట్రాఫిక్ సిగ్నల్స్‌కు మరమ్మతులు చేసి ట్రాఫిక్ అంతరాయాన్ని పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

నడిమివంక పరిధిలో బళ్లారిరోడ్డు, కళ్యాణదుర్గం రోడ్డు వెళ్లే దారిలో వాహనదారులు, ఆటోలు అస్తవ్యస్తంగా రాకపోకలు సాగిస్తున్నారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

కళ్యాణదుర్గం రోడ్డు కూడలి సమీపంలో సిగ్నల్ పనిచేయక, ట్రాఫిక్ పోలీసు లేకపోవటంతో ఇలా వాహనదారులు ప్రమాదంగా రాకపోకలు సాగిస్తున్నారు. అప్పుడప్పుడు భారీ వాహనాలు ఈ దారిలో వస్తుండటంతో ట్రాఫిక్ ఉంటోంది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా! నా క్లయింట్ అనగా అనంతపురం జిల్లా మరియు టౌన్, గంగానగర్, అరుణోదయ కాలనీ, డోర్ నెం.7-87-1లో కాపురం ఉండు లేట్ **జి.యన్.మస్తాన్ సాబ్** గారి కుమారుడు అయిన **గుత్తి షేక్ హుస్సేన్ పీరా** అనువారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ విక్రయ పత్రము **(అనగా తేది: 14-6-1965, డాక్యుమెంట్ నెం.1976/1965గా గల లేట్ జి.యన్.మురాద్ సాబ్ గారి కుమారుడు మరియు తనకు తండ్రి అయిన జి.యన్.మస్తాన్ సాబ్ గారి పేర ఉన్న రిజిష్టర్ విక్రయం పత్రము)** తన వద్ద లేదని సదరి పత్రమును తాను అనంతపురం టౌన్ 3వ రోడ్డులోని తమ ఇంటి నుండి లగేజీ ఆటోలో గంగానగర్ అరుణోదయ కాలనీ లోని డోర్ నెం.7-87-1గా గల బాడుగ ఇంటికి వెళ్ళుచున్నప్పుడు పోగొట్టుకొన్నానని. తాను ఎంత వెతికిననూ ఆ పత్రము కనపడలేదని సదరి విషయమై తాను **22-10-2024** తేదీన అనంతపురం 3వ పట్టణ పోలీస్ వారికి మీ సేవా అప్లికేషన్ నెం. యమ్.యల్.డి. 012400470283 ద్వారా ఫిర్యాదు చేసి వారి నుండి 12-12-2024 తేదీన సర్టిఫికెట్ కూడా పొంది ఉన్నానని కావున ప్రస్తుతం తన వద్ద సదరి ఒరిజినల్ పత్రము యొక్క నకలు పత్రము మాత్రమే ఉన్నదని తెలిపివున్నారు.

కావున ఎవరికైనా క్రింది షెడ్యూల్ దాఖల ఆస్తిని గురించి ఎలాంటి విక్రయాలు గాని, ఆయకములు గాని, లీజులు గాని లేదా తకరార్లు గాని ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోపు నాకు గానీ లేదా నా క్లయింట్ అయిన **గుత్తి షేక్ హుస్సేన్ పీరా** గారికి గాని తెలియజేయవలెనని, లేని యెడల నా క్లయింట్ **గుత్తి షేక్ హుస్సేన్ పీరా** తన కుటుంబ సభ్యులతో కలిసి షెడ్యూల్ దాఖలా ఆస్తిని విక్రయించుటం కానీ లేదా తాను తన కుటుంబ సభ్యులు అందరూ సదరు షెడ్యూల్ దాఖలా ఆస్తిని రిజిష్టర్ భాగపరిష్కారం ద్వారా పంచుకొందురని తెలపడమైనది.

షెడ్యూల్

అనంతపురం ఆర్.డి. మరియు సబ్.ఆర్.డికి చెందిన అనంతపురం మునిసిపల్ ఏరియా వార్డు నెం.2, టి.యస్.నెం.2518, బ్లాక్ నెం.28పైకి ఎ.సి.0.08.23 ప్లాట్ నెం.102లో కట్టబడిన పాత డోర్ నెం.197, కొత్త డోర్ నెం.161గా గల ఇల్లు మరియు బయలు స్థలము.

కొలతలు: తూర్పు-పడమర: 37 అడుగులు, **ఉత్తరం-దక్షిణం:** 97 అడుగులు (398.77 చదరపు గజములు)

చెక్కుబంది: తూర్పు: బి.సుబ్బమ్మ ఇల్లు, **పడమర:** ముల్లే మహరాజ్ మందిరం, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** స్కావెంజర్ రోడ్డు

టి.విశ్వనాథ్, అడ్వకేట్
అనంతపురం. మొబైల్ నెం. 9440285641

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆత్మకూరు కెనరా బ్యాంక్ సిబ్బంది పలు అభివృద్ధి కార్యక్రమాలను గురువారం ప్రారంభించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు క్యూలైన్లు లేక గతంలో ఇబ్బంది పడేవారు. ఈ విషయాన్ని కెనరా బ్యాంక్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన సిబ్బంది రూ.1.50 లక్షలతో క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ ద్వారా భక్తులకు దర్శనానికి వెళ్లేందుకు ఇబ్బందులు తగ్గనున్నాయి. గత నెలలో ఆత్మకూరు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో తాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతి సర్కిల్ జీఎం పాండురంగ మితంతయ, అనంతపురం ఏజీఎం శ్రీనివాసులు, ఆత్మకూరు చీఫ్ మేనేజర్ గురుమూర్తి పాల్గొన్నారు.

క్యూలైన్లను ప్రారంభిస్తున్న కెనరా బ్యాంక్ కెనరా బ్యాంక్ సిబ్బంది

శృంగేరి పీఠంలో 1న హోమాలు

అనంత సాంస్కృతికం: పాతూరు శ్రీశారదా శృంగేరి పీఠం దత్తాత్రేయ స్వామి దేవస్థానంలో మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని ఫిబ్రవరి 1న ఉదయం 8 గంటలకు పలు హోమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. మహాగణపతి పూజతో ఉత్సవం ప్రారంభమై రుద్రాభిషేకం, గణపతి, రుద్ర, నవగ్రహ హోమాలు, కలశస్థాపన, లలితాసహస్రనామ పారాయణం జరుగుతుందని వారు చెప్పారు.

సంపూర్ణ భగవద్గీత పారాయణం

అనంత సాంస్కృతికం: నగరంలోని హౌసింగ్‌బోర్డు వెంకటేశ్వరాలయంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని గురువారం పలు ధార్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. సత్సంగ సభ్యుడు నారాయణరెడ్డి, భగవద్గీత శిక్షకుడు జగదీశ్వరరెడ్డి సంయుక్త నిర్వహణలో సంపూర్ణ భగవద్గీత (18 అధ్యాయాలు) సామూహిక పారాయణం నిర్వహించారు. తెల్లవారుజామున మూలమూర్తికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ సేవలు, పూజలు చేశారు.

పాదస్పర్శతో పులకించిన భక్తజనం

అనంత సాంస్కృతికం: రాంనగర్ రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆలయంలో భావసార క్షత్రియ సమాజ్, మహిళా మండలి సంయుక్త నిర్వహణలో భక్తులు గురువారం మూలమూర్తుల పాదస్పర్శ చేసుకొని తన్మయత్వం చెందారు. తెల్లవారుజామున మూలమూర్తులకు పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ అనంతరం భక్తులను గర్భగుడిలోకి అనుమతించారు. భక్తులు స్వామివారి పాదస్పర్శ చేసుకున్నారు.

ప్రాంతీయ స్థాయి కమిషనర్ల సమావేశానికి సర్వం సిద్ధం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: రాయలసీమ పరిధిలోని 42 పురపాలికల కమిషనర్ల ప్రాంతీయ సమావేశానికి సర్వం సిద్ధం చేశారు. సీడీఎంతో పాటు పలువురు రాష్ట్ర అధికారులు అనంతపురానికి చేరుకున్నారు. గురువారం రాత్రి నగరానికి చేరుకున్న పురపాలక రాష్ట్ర సంచాలకులు సంపత్‌కుమార్‌కు ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణుచరణ్ స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం జేఎన్‌టీయూలోని ఆర్యభట్ట ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6.30 గంటలకు సమావేశం ముగియనుంది.

వసతిగృహాల తీరు ఐవీఆర్ఎస్‌తో గుర్తింపు

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: వసతి గృహాల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు ఐవీఆర్ఎస్ ద్వారా గుర్తిస్తారని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సాంఘిక, బీసీ సంక్షేమశాఖల సంచాలకులు ఖుష్బు కొఠారి హెచ్చరించారు. గురువారం ఆమె జిల్లాలోని సాంఘిక, బీసీ సంక్షేమశాఖల వసతి గృహాల సహాయ, సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. వసతి గృహాల్లో ఆహార నాణ్యత, తాగునీటి కల్పన, శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. హెచ్‌టీపీఎస్‌లో వసతి గృహాలకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా అనుసంధానం చేయాలన్నారు.

(c) eenadu

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో..

జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు నేడు

కడప విద్య, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం జరగనున్నాయి. కడప నగరం కొత్త బస్టాండ్ సమీపంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా కడప నగరం, ప్రొద్దుటూరు, ఖాజీపేట, మైదుకూరు, రైల్వేకోడూరు, రాయచోటి పట్టణాల్లోని 16 ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు హాజరవుతారు. మొత్తంగా 192 మంది ఈనాడు ప్రతిభా పాటవ పోటీలకు హాజరు కావాల్సి ఉంది. విద్యార్థులు ఉదయం తొమ్మిది గంటలకల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుందని నిర్వాహకులు సూచించారు.

కాళీయ ఫణిపణ

రామసముద్రంలోని లక్ష్మీజనార్దనస్వామి ఆలయంలో రథసప్తమి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం స్వామివారు కాళీయమర్దన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అభిషేకాలు, కుంకుమార్చనలు, విశేష పూజలు చేపట్టారు.

- న్యూస్‌టుడే, రామసముద్రం

ఏపీఎస్పీడీసీఎల్ ఉద్యోగుల హాజరుకు యాప్

తిరుపతి (నగరం): ఏపీఎస్పీడీసీఎల్ ఉద్యోగుల కోసం ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) అటెండెన్స్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ సీఎండీ శివశంకర్ తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెంపొందించేందుకు ఈ యాప్ రూపొందించామన్నారు. డిస్కం పరిధిలోని అన్ని జిల్లాల విద్యుత్తు కార్యాలయాల్లోనూ అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వంటింట్లో ఆరోగ్యం

- తృణధాన్యాలు, పండ్లతో ఆహార పదార్థాలు
- మహిళా వర్సిటీ గృహ విజ్ఞానశాస్త్ర విద్యార్థినుల తయారీ

మహిళా వర్సిటీ(తిరుపతి), న్యూస్‌టుడే: పిండి పదార్థాలు, మాంసకృతులు, కొవ్వు పదార్థాలు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు, విటమిన్లు ప్రతి ఒక్కరికీ అవసరం. పనిభారం, సమయాభావంతో చాలామంది పౌష్టికాహారంపై శ్రద్ధ చూపడం లేదు. త్వరగా తయారు చేయగలిగే అల్పాహారం, ఇతర ఆహార పదార్థాలనే తింటున్నారు. అందుకే మానవ శరీరానికి అన్ని రకాల పోషకాలను వంటింట్లో దొరికే వస్తువులతోనే తయారు చేస్తున్నారు శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ గృహ విజ్ఞానశాస్త్ర విభాగంలోని ఇంటిగ్రేటెడ్ ఫుడ్ టెక్నాలజీ విద్యార్థినులు. వారు తయారు చేసిన ఆహార పదార్థాలపై పేటెంటుకు దరఖాస్తు చేయనున్నారు. తయారీ విధానం, ఉపయోగాలను 'న్యూస్‌టుడే'కు వివరించారు.

ఎముకల గట్టిదనానికి మిల్లెట్ క్రాకర్లు

రాగిపిండి, సజ్జపిండి, అరటి గుజ్జుతో న్యూట్రీ మిల్లెట్ క్రాకర్లు తయారు చేశా. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్, సోడియం, కాల్షియం, ఇనుము వంటివి లభిస్తాయి. రాగిలో కాల్షియం అధికంగా ఉండటంతో ఎముకల ఆరోగ్యానికి సహాయపడుతుంది. సజ్జలు జీర్ణక్రియకు మంచివి. దీర్ఘకాలం శక్తిని ఇస్తాయి. అరటి గుజ్జులో సహజ తీపి, ఫైబర్ ఉంటుంది.

– ఇంద్రాణి

జీర్ణం.. జీర్ణం.. గుమ్మడి గుజ్జు జీర్ణం

నీరు, గుమ్మడి కాయ గుజ్జు, బ్రౌన్ షుగర్, వాటర్ కెఫిర్ గింజలను ఉపయోగించి ఫర్మెంటెడ్ ప్రొ బయోటిక్ పానీయాన్ని తయారు చేశా. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి (గట్ హెల్త్) ఇది బాగా ఉపయోగపడుతుంది. ఇందులో ఎనర్జీ, కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్, విటమిన్ ఏ, క్యాల్షియం, ఫాస్పరస్ లభిస్తుంది. ఈ పానీయాన్ని రోజూ తాగితే మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది.

– గుణశ్రీ

కూరగాయల తొక్కలతో సూప్

కూరగాయలు కోసేటప్పుడు కాయలపై ఉన్న పొట్టు పడేస్తాం. ఇందులో మన శరీరానికి కావాల్సిన ఎన్నో విటమిన్లు ఉంటాయి. బీట్‌రూట్, క్యారెట్, ముల్లంగి, ఆలుగడ్డపై తోలు, క్యాబేజీ ఆకులు, కొత్తిమీర, పచ్చి బటానీ, కార్న్‌ఫ్లోర్, సాల్ట్‌తో వెజిటేబుల్ పీల్స్ సూప్ క్యూబ్స్ తయారు చేశా. వీటిని వేడి నీటిలో కావాల్సినంత వేసుకుంటే కరిగిపోతుంది. తర్వాత సూప్‌లాగా తాగేయచ్చు. విటమిన్ ఏ, సి, ఐరన్, క్యాల్షియం, ఫాస్పరస్ వంటివి శరీరానికి సరిపడా సమకూరతాయి.

– చందనసాయి

మూలికా పానీయం.. ఉపశమనం

మాచా గ్రీన్‌టీ, జామ ఆకు పౌడర్, వాము ఆకుతో హెర్బల్ టీ బాల్స్ తయారు చేశా. ఈ బాల్స్‌ను ఒక గ్లాసు వేడి నీటిలో వేసుకుంటే వెంటనే కరిగిపోతాయి. మనకు కావాలంటే అదనంగా కొంచెం తేనె, నిమ్మరసం కలుపుకొని వేడిగా తాగొచ్చు. దీంతో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. మెటబాలిజం సమస్యకు పరిష్కారం లభిస్తుంది. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. మధుమేహ బాధితులకు బాగా ఉపయోగకరంగా ఉంటుంది. దగ్గు, జలుబుకు ఉపశమనం.

– యాసిన్

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే): శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటల్లో, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 72,637 మంది దర్శించుకున్నారు. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద గురువారం భక్తులకు 10 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శుక్రవారం మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది.

సీటీఎం గంగజాతరకు ఏర్పాట్లు

మదనపల్లె అర్బన్: చిన్నతిప్పసముద్రంలో ఫిబ్రవరి 1 నుంచి 5 వరకు జరిగే నలవీర గంగమ్మ జాతరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం అభిషేక పూజతో జాతర ప్రారంభం కానుంది. మదనపల్లె నుంచి ఊరేగింపుగా అమ్మవారిని తెచ్చి రాత్రి 10 గంటలకు ఆలయ ప్రవేశం చేస్తారు. 2న గ్రామస్థుల బోనాలు, 3న పట్టణ ప్రజల బోనాలు, ఆరోజు రాత్రి నుంచి 4న మధ్యాహ్నం వరకు చాందినీ బళ్ల ఊరేగింపు, అమ్మవారి దర్శనం, 5న దోపుతో పాటు ఎద్దుల పరస తదితర కార్యక్రమాలు ఉంటాయి.

రేపే పింఛన్ల పంపిణీ

చిన్నమండెం, న్యూస్‌టుడే: ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ ఈ నెల 31న శనివారం జరగనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు, డీపీఎం ధర్మరాజు తెలిపారు. ఫిబ్రవరి 1న ఆదివారం సెలవు కావడంతో.. ఒక రోజు ముందుగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలోని 25 మండలాలు, మూడు పురపాలికల్లోని 1,89,592 పింఛన్లకు గానూ రూ.82.01కోట్ల మేర నిధులు ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. ఉదయాన్నే గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి సొమ్ము పంపిణీ చేస్తారన్నారు.

బదిలీపై వెళ్లినా ఆ సార్‌దే హవా!

- జూనియర్ అధికారికి నాలుగు శాఖల బాధ్యతలు
- వైద్య ఆరోగ్యశాఖలో ఇదీ తంతు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే

అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో అసంతృప్తి సెగ మొదలైంది. జూనియర్ అధికారికి నాలుగు శాఖలు కట్టబెట్టడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల బదిలీపై వెళ్లిన ఓ అధికారి తన పోస్టుకు తిరిగి వచ్చేందుకు పైరవీలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అందుకోసమే తూతూ మంత్రంగా తన విభాగానికి సంబంధించి ఛార్జి ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. దీంతో పాటు అన్నమయ్య జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయన హవానే కొనసాగుతోందని సిబ్బంది చర్చించుకుంటున్నారు.

జిల్లాలో చాలా మంది సీనియర్ వైద్యులు ఉన్నా జూనియర్ వైద్యాధికారికి నాలుగు పోస్టులు కట్టబెట్టడంతో సీనియర్లలో అసంతృప్తి నెలకొంది. అన్నమయ్య జిల్లా న్యూక్లియస్ మెడికల్ అధికారిగా ఉన్న వైద్యుడికి జిల్లా ఎఫ్ఆర్ఎస్ నోడల్ అధికారి, జిల్లా సాసా నోడల్ అధికారి, డీపీఎంవో పోస్టులకు ఇన్‌ఛార్జిగా కేటాయించడంలో ఏ విభాగానికి పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని వైద్యసిబ్బంది వ్యాఖ్యానిస్తున్నారు. జిల్లాలో సీనియర్ వైద్యులు అందుబాటులో ఉన్నా జూనియర్ వైద్యుడిని కీలకమైన శాఖలకు ఇన్‌ఛార్జిగా కేటాయించడం విమర్శలకు తావిస్తోంది.

డిప్యుటేషన్లతో మకాం

డీఎంహెచ్‌వో కార్యాలయం మదనపల్లెకు రావడంతో కొందరు అనవసరంగా డిప్యుటేషన్లు వేసుకుని ఇక్కడే మకాం వేసినట్లు ఆరోపణలున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ సిబ్బంది కోరుతున్నారు.

■ ఈ విషయాలపై డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసయ్యను వివరణ కోరగా రెగ్యులర్ అధికారులు వచ్చే వరకు సీనియర్ వైద్యులకు వారం రోజుల్లో ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగిస్తామన్నారు. ఎవరైనా అనవసరంగా డిప్యుటేషన్‌పై కార్యాలయానికి వచ్చినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

తప్పులు సరిదిద్దుకోండి.. సేవలు పొందండి

సచివాలయాల్లో ఆధార్ సేవలు

ప్రస్తుతం ఏ పథకం పొందాలన్నా ఆధార్‌తోనే ముడిపడి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు తప్పులు సరిచేసుకోవడం, చిరునామా మార్పు మొదలైన వాటికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. దీనిలో భాగంగా ప్రతి అయిదు సచివాలయాల పరిధిలో ఒక్కో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేశారు. వీటిల్లో విద్యార్థులకు సంబంధించి వేలిముద్రల సేకరణ, ఆధార్ అప్‌డేట్ చేస్తున్నారు. వీటిని వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

– న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రం

■ ఆధార్ అప్‌డేట్ కాకపోతే పిల్లలకు విద్యా పథకాల అమలులో ఆటంకం ఎదురయ్యే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు సమీప కేంద్రాల్లో సేవలు వినియోగించుకోవాలి.

పథకాలు, గుర్తింపునకు కీలకం..

ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల ప్రభుత్వ పథకాలు, బ్యాంకు పుస్తకాలు, రేషన్‌కార్డుకు ఆధార్ కీలకంగా మారింది. అప్‌డేట్ కాకపోతే పథకాలు దూరమయ్యే అవకాశం ఉంది. సచివాలయాల్లో ఉన్న ఆధార్ కేంద్రాల్లో 5 నుంచి 17 ఏళ్లలోపు పిల్లలకు మేన్‌డేటరీ బయోమెట్రిక్‌ను తొలిసారి ఉచితంగా చేస్తారు. అప్‌డేట్, రెండోసారి బయోమెట్రిక్ చేయాలన్నా, కార్డులో పేర్లు, చిరునామా మార్పునకు అవకాశం కల్పిస్తారు. సరైన ధ్రువపత్రాలు చూపించి, రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

జిల్లా వివరాలు..

వార్డు, గ్రామ సచివాలయాలు: 431
ఆధార్ కేంద్రాలు: 96
పిల్లలు- 36,074 మంది
అప్‌డేట్ జరిగింది: 12,909 మందికి
పరిశీలనలో ఉన్నవారు: 18,037 మంది
చేయించుకోవాల్సింది: 5,128 మంది

త్వరలో మరో 25 ప్రారంభం..

పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బయోమెట్రిక్ చేయించాలి. లేకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. వేలిముద్రలు, ఐరిస్ సరిచేసుకోవాలి. దీనిలో భాగంగా ప్రతి అయిదు సచివాలయాల్లో ఒకచోట ఆధార్ కేంద్రం చొప్పున జిల్లాలో 96 ఏర్పాటు చేస్తాం. త్వరలో మరో 25 ప్రారంభిస్తాం. పిల్లలు, పెద్దల ఆధార్‌లో తప్పు ఉంటే సరిచేసుకోవచ్చు.

- లక్ష్మీపతి, సచివాలయాల జిల్లా పర్యవేక్షణాధికారి

వివరాలు తెలుసుకోవచ్చు..

అభ్యంతరాలు చెప్పొచ్చు

ఈ-పంట నమోదులో మార్పులు

కలికిరి, న్యూస్‌టుడే: ఈ-పంట నమోదు ప్రక్రియలో ఏటా తప్పులు దొర్లుతున్నాయి. ఫలితంగా దిగుబడులు విక్రయించే సమయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి పరిష్కారంగా ప్రక్రియలో ప్రభుత్వం మార్పులు తెచ్చింది. రైతులే ఈకేవైసీ పూర్తి చేసుకొనేలా, వాటిపై అభ్యంతరాలు తెలిపేందుకు అవగాహన కల్పిస్తూ యాప్ రూపకల్పన చేశారు.

ఈ-పంట నమోదుపై అవగాహన కల్పిస్తున్న డీఏవో శివనారాయణ

అంగీకారం తప్పనిసరి

మొదట వ్యవసాయ శాఖ సిబ్బంది రైతు చరవాణికి ఈ- పంట నమోదు సమాచారం ఇస్తారు. రెండు రోజుల తర్వాత నమోదు ప్రక్రియ పూర్తి చేసి లింక్‌ను పంపిస్తారు. దాని ద్వారా రైతే ఈ-కేవైసీ పూర్తి చేసుకోవచ్చు. ఎటువంటి అభ్యంతరాలు లేకుంటే ఓటీపీ తెలుసుకుని మూడోసారి సమాచారం పంపించి పూర్తి చేస్తారు. ఈ-పంట నమోదు ప్రక్రియను ఫిబ్రవరి 20లోగా పూర్తి చేయడానికి చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెప్పారు.

రైతులకు ప్రయోజనం

గత విధానంలో సిబ్బంది పొలం వద్దకు వెళ్లి ఈ-పంట నమోదు చేసేవారు. తాజాగా రైతులను భాగస్వామ్యం చేయడంతో పారదర్శక ప్రక్రియకు అవకాశం కలిగింది. గతంలో సిబ్బంది ఇష్టానుసారంగా నమోదు చేసేవారు. నూతన ప్రక్రియలో అలా కుదరదు. రైతు చరవాణికి నమోదు ప్రక్రియ లింకు వెళ్తుంది. ఆయన ధ్రువీకరించిన తర్వాతే పూర్తవుతుంది.

భూ విలువలు పైపైకి

రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు తాకిడి

రెండు రోజులుగా మదనపల్లెతో పాటు జిల్లాలోని మిగిలిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి పెరిగిన భూముల విలువలు అమల్లోకి రానున్న నేపథ్యంలో ప్రజలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు పరుగులు తీస్తున్నారు. గడువు దగ్గర పడటంతో కొనుగోలుదారులు, అగ్రిమెంట్ చేసుకున్న వారు స్లాట్‌లు బుక్ చేసుకొని రావడంతో రద్దీ నెలకొంది.

- న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

కిటకిటలాడుతున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

రూ.67 లక్షల ఆదాయం..

మదనపల్లె సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మూడు రోజులుగా క్రయవిక్రయాలు పెరిగాయి. ఏకంగా 78 మంది స్లాట్‌లు బుక్ చేసుకొని క్రయవిక్రయాలు చేపట్టారు. మదనపల్లె కార్యాలయంలో భూ రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.67 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.

పెరిగిన ధరలు..

మదనపల్లెలో భూముల ధరలు 10-50 శాతం పెరిగాయి. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మార్కెట్ రివిజన్ కమిటీ ఛైర్మన్, జేసీ శివనారాయణశర్మ, డీఆర్ వెంకటరమణమూర్తి ధరలు నిర్ణయించారు. కమర్షియల్ ప్రాంతాల్లో 10 శాతం, రెసిడెన్షియల్ పరిధిలో 20 శాతంలోపు పెంచుతూ ఉత్తర్వులిచ్చారు. మదనపల్లెలోని 11 వార్డుల్లో రూ.11 వేలున్న గజం ధర రూ.13,200కు, కమర్షియల్ ప్రాంతాల్లో రూ.32,700 నుంచి రూ.36 వేలకు పెంచారు. బసినికొండలో రూ.6,500 నుంచి రూ.7,500కు, పొన్నూటిపాళ్యంలో రూ.3,900 నుంచి రూ.5,500కు పెంచారు. కురబలకోటలో ధరలు పెరగలేదని సబ్‌రిజిస్ట్రార్ గురుస్వామి తెలిపారు.

నేటి నుంచి కుప్పంలో

సీఎం పర్యటన

మూడు రోజుల షెడ్యూలు ఇలా..



కుప్పం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేటి నుంచి మూడు రోజుల పాటు కుప్పంలో పర్యటించనున్నారు. శుక్ర, శని, ఆదివారాల్లో ఆయన గుడుపల్లె, కుప్పం, శాంతిపురం మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తారు. సీఎం పర్యటన విజయవంతానికి అధికార యంత్రాంగం పటిష్ఠ చర్యలు చేపట్టింది.

పర్యటన ఇలా.. 30న శుక్రవారం..

■ **మధ్యాహ్నం 2-2.15:** గుడుపల్లె మండలం అగస్త్య విజ్ఞాన కేంద్రం హెలిపాడ్‌కు చేరిక. క్యాంపస్‌లో పర్యటన. ■ 2:15-3:00 ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం ప్రారంభం. వసతి సముదాయానికి శంకుస్థాపన. ■ 3:15-4:15 కుప్పంలో నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభం. ■ 4:30- 5:30 కుప్పం మండలం కంగుందిలో పర్యటన. ■ 5:55 శివపురం స్వగృహంలో బస.

31న శనివారం..

■ **10:00-10:30** గుడుపల్లె మండలం బెగ్గిలపల్లెలో పర్యటన.. ఇంటింటా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ. లబ్ధిదారులతో ముఖాముఖి. ■ **10:40- 1:00** శాంతిపురం మండలం తులసినాయనపల్లె వద్ద ప్రజావేదిక బహిరంగ సభలో ప్రసంగం. . ఈ-సైకిళ్ల పంపిణీ. ■ **2:00-5:00** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల స్టాల్స్ సందర్శన. ■ **5:05** శివపురంలోని స్వగృహానికి చేరిక.. రాత్రి బస.

1న ఆదివారం..

■ **10:00-1:00** తులసినాయనపల్లె ఏపీ మోడల్ స్కూల్ వద్ద తెదేపా శ్రేణులతో సమావేశం. ■ **1:05** శివపురంలోని స్వగృహానికి చేరిక.

దేవుడి భూములు పరాధీనం

- వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాని 2,408 ఎకరాలు
- గుర్తించి ఆన్‌లైన్ నమోదుకు అధికారుల వెతలు

రామసముద్రం: ఇటీవల అధికారులు స్వాధీనం చేసుకున్న దేవాదాయశాఖ భూమి

దేవుడి భూములు కనిపిస్తే చాలు అధికార, అంగబలం కలిగిన వారు ఆక్రమించేస్తున్నారు. ఆ భూముల రికార్డులు తారుమారు చేస్తూ సొంత ఆస్తులుగా పరిగణించుకుంటూ ఏళ్ల తరబడి దేవుని మాన్యాలు అనుభవిస్తున్నారు.

- న్యూస్‌టుడే, రాయచోటి

అన్నమయ్య జిల్లాలో దేవాలయాలకు కొదవ లేదు. ఉమ్మడి జిల్లా పరిధిలో 9,095 ఎకరాల మాన్యం భూములున్నాయి. వీటిలో 2,408 ఎకరాల భూముల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. వీటిని గుర్తించిన దేవాదాయ శాఖ సంబంధిత రికార్డులతో రెవెన్యూ శాఖకు ఆన్‌లైన్ నమోదు కోసం దరఖాస్తు చేసింది. మూడేళ్లుగా అధికారులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా నేటికీ సమస్య పరిష్కారం కాలేదు.

ఇనాం రిజిస్టర్లలో ఉన్నా.. రెవెన్యూలో మాయం

జిల్లాలోని 9,095 ఎకరాల భూమిలో 6,002 ఎకరాల వివరాలు రెవెన్యూ రికార్డుల్లో ఉండగా పట్టాదారు పాసుపుస్తకాలు ఆలయాల పేరిట నమోదయ్యాయి. ఆర్‌హెచ్, ఈసీల ద్వారా 2,408 ఎకరాలు గుర్తించగలిగారు. అన్యాక్రాంతమైన భూములు పరాధీనంలోనే ఉంటున్నాయి. రికార్డుల్లో జరిగిన పొరపాట్లను ఆసరా చేసుకొని కొందరు భూములు అక్రమంగా కొట్టేసేందుకు యత్నిస్తున్నారు. ఇనాం రిజిస్టర్లలో ఉన్న వీటి వివరాలు రెవెన్యూ రికార్డుల్లో మాత్రం కనిపించడం లేదు.

నేటికీ వైకాపా నేతల చేతుల్లో..

ఉమ్మడి జిల్లాలోని దేవాలయాల భూములు ఏళ్ల తరబడి వైకాపా నాయకుల హస్తగతంలోనే ఉంటున్నాయి. గత అయిదేళ్ల కిందట నిర్వహించిన వేలంలో సాగు చేసుకునేందుకు రుసుము చెల్లించి భూములను దక్కించుకున్నారు. 80 శాతం మంది వైకాపాకు చెందిన వారే ఆలయ భూములు దక్కించుకున్నారు. సాగు కాల పరిమితి పూర్తైనప్పటికీ దేవాదాలయ శాఖ ఆధీనంలోకి రాలేదు.

స్వాధీనం చేసుకుంటాం

దేవాదాయ శాఖ భూములు ఎవరు ఆక్రమించినా కఠినచర్యలు తీసుకుంటాం. రామసముద్రం మండలంలో 1.50 ఎకరాలు స్వాధీనం చేసుకున్నాం. ఆలయ భూములు రికార్డుల్లో నమోదు కోసం రెవెన్యూ శాఖకు దరఖాస్తు చేశాం.

- విశ్వనాథ్, జిల్లా దేవాదాలయ శాఖ అధికారి

మాకేం తెలియదు.. అంతా వారి పనే

- జనార్దన్‌రావు ఆదేశాలతో నకిలీ మద్యం తయారీ
- ఎక్సైజ్ పోలీసుల ఎదుట నిందితులు

ఈనాడు, అన్నమయ్య న్యూస్‌టుడే, ములకలచెరువు: 'అది నకిలీ మద్యం అని మాకు తెలీదు. కీలక నిందితుడు జనార్దన్‌రావు ఆదేశాల మేరకు నడుచుకున్నాం. పోలీసులు దాడులు చేసే వరకు వ్యవహారం గోప్యంగా సాగింది. ఆ సమయంలో పారిపోవడం తప్ప మాకు గత్యంతరం లేకపోలేదు' అని ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఏ5, ఏ19గా ఉన్న జయచంద్రారెడ్డి పీఏ రాజేష్, అకౌంటెంట్ అన్బురసు ఎక్సైజ్ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. వారిని మదనపల్లె ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం దర్యాప్తు అధికారి జోగేంద్ర, సీఐ కిశోర్‌కుమార్ వేర్వేరుగా విచారించారు. నకిలీ మద్యం తయారీలో తమకు సంబంధం లేదని, జీవనం కోసం ఉద్యోగులుగా పని చేశామని నిందితులు చెప్పారు. ములకలచెరువులోని రాక్‌స్టార్ మద్యం దుకాణం, పెద్దతిప్పసముద్రం మండలంలోని ఆంధ్ర వైన్స్ జనార్దన్‌రావు ఆధ్వర్యంలో నడిచాయన్నారు. ఆయన అనుచరుడు కట్టా రాజు మద్యం సరఫరా చేశారని వివరించారు. రాక్‌స్టార్ వైన్స్ లావాదేవీలు తానే చూశానని అన్బురసు తెలిపారు. కేసులో నిందితులుగా ఉన్న జయచంద్రారెడ్డి, ఆయన బావమరిది గిరిధర్‌రెడ్డి పాత్రపై పోలీసులు ఆరా తీశారు. రాజేష్, అన్బురసును శుక్రవారం మరోసారి విచారించనున్నారు.

మెనూ మారిందా.. శుభ్రత లోపించిందా..

హాస్టళ్లలో 'హైటెక్' పర్యవేక్షణ • హెచ్‌పీటీఎస్ యాప్‌తో నిరంతర నిఘా

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంది. గతంలో హాస్టళ్లలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలంటే తనిఖీలే శరణ్యం. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. 'హాస్టల్ పెర్ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టం' (హెచ్‌పీటీఎస్) పేరుతో ప్రవేశపెట్టిన నూతన యాప్ ద్వారా జిల్లా స్థాయి నుంచే కాకుండా రాష్ట్ర స్థాయి నుంచీ నిరంతర పర్యవేక్షణ సాగుతోంది.

ఒకవేళ మెనూలో మార్పులు ఉన్నా, ఫొటోలు అప్‌లోడ్ చేయడంలో జాప్యం జరిగినా వెంటనే స్టేట్ లెవల్ ఆర్టీజీఎస్ విభాగం నుంచి సంబంధిత వార్డెన్లకు ఫోన్లు వస్తాయి. ఎందుకు నిబంధనలు పాటించడం లేదో సంజాయిషీ ఇచ్చుకోవాల్సి ఉంటుంది.

రియల్ టైమ్ మానిటరింగ్..

రెండు నెలల కిందట అమలులోకి వచ్చిన ఈ హెచ్‌పీటీఎస్ యాప్ ద్వారా రోజూ హాస్టళ్లలో జరిగే కార్యకలాపాలను క్షేత్రస్థాయి సిబ్బంది అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ప్రధానంగా మూడు అంశాలపై ఈ యాప్ పనిచేస్తుంది.

- **మెనూ అమలు:** ఆ రోజు నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం వండారా.. లేదా? కూరగాయలు, నాణ్యత ఎలా ఉంది? అనే అంశాలను ఫొటోల రూపంలో పెట్టాలి.
- **వంటశాల శుభ్రత:** కిచెన్ పరిసరాలు, వంట పాత్రల శుభ్రత ఎలా ఉందనేది అప్‌లోడ్ చేయాలి.
- **భోజనం:** విద్యార్థులు భోజనం చేస్తున్న సమయానికి సంబంధించిన ఫొటోలను రియల్ టైమ్‌లో యాప్‌లో పొందుపరచాలి.

ఫేషియల్ అటెండెన్స్‌తో పక్కాగా..

గతంలో విద్యార్థుల హాజరు విషయంలో జరుగుతున్న అవకతవకలకు చెక్ పెట్టేందుకు 'ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్' విధానాన్ని వంద శాతం అమలు చేస్తున్నారు. విద్యార్థి ఉదయం, సాయంత్రం హాజరు వేస్తేనే ఆ రోజు మెస్ ఛార్జీలు క్లెయిమ్ అవుతాయి. జిల్లాలోని 91 హాస్టళ్లలో 6,808 మంది విద్యార్థులు ఉండగా, అందరికీ ఈ విధానం వర్తింపజేస్తున్నామని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగేంద్రరాజు తెలిపారు.

ఉచిత శస్త్రచికిత్సలకు 387 మంది ఎంపిక

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో తితిదే ప్రాణదాన ట్రస్టు సహకారంతో 387 మంది పేద రోగులకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు సంచాలకుడు ఆర్వీ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం స్విమ్స్‌లో జరిగిన ప్రాణదాన కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కార్డియాలజీ 6, కార్డియో థొరాసిక్ 29, జనరల్ సర్జరీ 10, మెడిసిన్ 42, నెఫ్రాలజీ 134, న్యూరాలజీ 21, న్యూరో సర్జరీ 69, గైనకాలజీ 8, సైకియార్టీ 1, రేడియేషన్ ఆంకాలజీ 4, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ 60, సర్జికల్ ఆంకాలజీ 1, యూరాలజీ 2 చొప్పున రోగులను ఎంపిక చేశారు.



రోగులను ఎంపిక చేస్తున్న ప్రాణదాన ట్రస్టు కమిటీ

(c) eenadu

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

EENADU SPORTS LEAGUE 2025

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET

Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner ఈనాడు.నెట్
TV Partner ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు ఉత్సాహం

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

ట్రాఫిక్ నియంత్రణకు పక్కా ప్రణాళిక

అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ ధీరజ్

మదనపల్లె గ్రామీణం, న్యూస్‌టుడే: మదనపల్లె పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్లపై ఆక్రమణలు తొలగించాలని అధికారులను కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. వాహనాల రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గాల ప్రతిపాదనలపై సమీక్షించారు. సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి, ఏఎస్పీ వెంకటాద్రి, పుర కమిషనర్ ప్రమీల, ర.భ.శాఖ ఈఈ అరవిందాదేవి పాల్గొన్నారు.

చర్చించిన అంశాలు.. వైకూడలిలో ప్రభుత్వ స్థలం గుర్తింపు, బెంగళూరు రోడ్డులో ఆక్రమణలు తొలగింపు, పలు రహదారుల వన్‌వేలు, సీటీఎం రోడ్డు, బెంగళూరు బస్టాండ్, సొసైటీ కాలనీలు నో పార్కింగ్ జోన్లుగా గుర్తించాలి. ఆర్టీసీ బస్టాండ్ నుంచి కడప, అనంతపురం వెళ్లే వాహనాలు చౌడేశ్వరి కల్యాణ మండపం మీదుగా మళ్లింపు, రద్దీ ప్రాంతాల్లో ఫుట్‌పాత్, వీధి వ్యాపారాలపై ఆంక్షలు అమలు చేయాలని నిర్ణయించారు.

ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన జేసీ

ఆర్టీసీ బస్టాండ్ స్థల వివరాలు తెలుసుకుంటున్న జేసీ శివనారాయణశర్మ

రాయచోటి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ స్థలాలను జేసీ శివనారాయణశర్మ గురువారం పరిశీలించారు. చెర్లోపల్లిలో సర్వే సంఖ్య 290లో స్టార్ హోటల్‌కు, నూతన ఆర్టీసీ బస్టాండుకు సర్వే సంఖ్య 997లో కేటాయించిన ఐదు ఎకరాల స్థలాలు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. శిబ్యాల గ్రామంలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్కుకు కేటాయించిన సర్వే సంఖ్య 1896లో సేకరించనున్న 470 ఎకరాల పరిస్థితిని తెలుసుకున్నారు. భూసేకరణ, పరిహారం తదితరాల గురించి ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దారు నరసింహకుమార్‌తో చర్చించారు. డి.అబ్బవరంలోని ఎంజీజీ లేఅవుట్‌కు అవసరమైన అదనపు 20 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూముల భూసేకరణకు సిద్ధం చేయాలని సూచించారు. రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రెడ్డెమ్మ దేవత హుండీ లెక్కింపు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: మండలంలోని చెర్లోపల్లె సమీపంలో వెలిసిన రెడ్డెమ్మ దేవత హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. ఆలయ ఛైర్మన్ లంకిపల్లె రాజన్ననాయుడు ఆధ్వర్యంలో ఆలయ మండలంలో జరిగింది. రెండు నెలలకుగాను రూ.5,93,203 నగదు, బంగారు 23 గ్రాములు, 422 గ్రాముల వెండి, 30 డాలర్లు ఉన్నట్లు ఈవో మంజుల చెప్పారు. మొత్తాన్ని బ్యాంకులో జమ చేస్తున్నట్లు చెప్పారు. పర్యవేక్షణాధికారి విశ్వనాథ్, పాలకమండలి సభ్యులు, అర్చకులు, బ్యాంకు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

వైద్యులకు సమయపాలన తప్పనిసరి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీహెచ్‌సీల్లో పనిచేసే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని డీఐవో ఉషశ్రీ కోరారు. గురువారం ఆమె మండలంలోని తలపుల పీహెచ్‌సీని తనిఖీ చేసి మాట్లాడారు. రోగుల ఓపీ, మందుల రికార్డులు పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఆయా సచివాలయాల పరిధిలో సిబ్బంది అంటువ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలకు టీకాలు వేయించే బాధ్యత సిబ్బంది తీసుకోవాలని సూచించారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసయ్య

మాతాశిశు సంరక్షణకు కృషి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: గర్భిణులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసయ్య సూచించారు. గురువారం మదనపల్లెలో ఆరోగ్య కార్యకర్తలు, సూపర్‌వైజర్లతో సమావేశమయ్యారు. గర్భధారణ నుంచే చికిత్సలు చేరువ చేయాలన్నారు. ఏఎన్‌సీ నమోదు, సమయానుకూల పరీక్షలు, హెచ్‌బీ, టీటీ ఇంజెక్షన్లు, ఐరన్ మాత్రల పంపిణీ, హైరిస్క్ కేసుల గుర్తింపులో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. అందరికీ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ నమోదు చేసేలా చూడాలన్నారు. మాతాశిశు సంరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమం జిల్లా అధికారి మునీశ్వర్, వైద్యులు రమేష్‌బాబు, శ్రీధర్, క్షయ సూపర్‌వైజర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

వేదనారాయణుడి మహాకుంభాభిషేకానికి ముహూర్తం ఖరారు

17న అంకురార్పణ.. 22న మహాసంప్రోక్షణ

నాగలాపురం, న్యూస్‌టుడే: స్థానిక వేదనారాయణస్వామి ఆలయ మహాకుంభాభిషేకానికి తితిదే ముహూర్తం ఖరారు చేసింది. రెండేళ్ల పాటు బాలాలయానికే పరిమితమైన ప్రయోగ చక్రధారి దర్శనాన్ని పునరుద్ధరించడానికి తితిదే చర్యలు చేపట్టింది. ఫిబ్రవరి 1 నుంచి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయాధికారి చెంగల్రాయులు గురువారం పేర్కొన్నారు. ఉత్సవంలో భాగంగా 17న అంకురార్పణ, 18 నుంచి యాగశాల వైదిక కార్యక్రమాలు, హోమాలు నిర్వహించి 22న ఉదయం 11 గంటలకు విమాన రాజగోపుర సంప్రోక్షణ, 11.30 గంటలకు గర్భాలయ మూలవర్లకు మహాసంప్రోక్షణ, నివేదనలు సమర్పించి భక్తులకు స్వామి దర్శనాన్ని పునరుద్ధరించనున్నారు.

బంగారు వర్ణంతో సిద్ధమవుతున్న రాములవారి మండప గోపురం

కలశాలకు పసిడి తాపడాలు

ఆలయ గోపురాలపై ఉన్న రాగి కలశాలను తితిదే తిరుపతికి తరలించి బంగారు తాపడం పనులు చేయిస్తోంది. తొలిసారిగా విమానగోపురం, రాములవారి గోపురం, వేదవల్లీ తాయార్ల మండపాలకు బంగారు వర్ణంతో రంగులు వేస్తున్నారు.

ఏఆర్ పోలీసులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి లక్ష్మీప్రసాద్

పోలీసుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

రాయచోటి, న్యూస్‌టుడే: పోలీసులు ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం మొబిలైజేషన్ సందర్భంగా ఏఆర్ పోలీసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేస్తున్న వారు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రజల మధ్య ఉంటూ విధి నిర్వహణలో నిమగ్నమయ్యే సిబ్బందికి శారీరక దృఢత్వం ముఖ్యమన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. పోలీసులకు ఎక్స్‌రే, ఈసీజీ, రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఏఆర్ డీఎస్పీ ఏడుకొండలరెడ్డి పాల్గొన్నారు.

పనిదినాలు పెంచాలి: పీడీ

రామాపురం, న్యూస్‌టుడే: ఉపాధి కూలీల సంఖ్య రెట్టింపు చేసి, పనిదినాలు ఎక్కువ కల్పించాలని డ్వామా పీడీ వెంకటరత్నం అధికారులను కోరారు. గురువారం మండల పరిధిలోని చిట్లూరులో పని ప్రదేశాన్ని పరిశీలించి కూలీలకు పలు సూచనలు చేశారు. తర్వాత మండలస్థాయి అధికారులతో మాట్లాడారు. పని ప్రదేశంలో వసతులు తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు. పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీవో పెంచలయ్య పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న పీడీ వెంకటరత్నం →

పనుల వేగవంతానికి ఆదేశం

పనులు పరిశీలిస్తున్న డీఐజీ ప్రవీణ్

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లెలోని రేస్ కళాశాలలో ఏర్పాటవుతున్న జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని డీఐజీ కోయ ప్రవీణ్ గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. కార్యాలయంలో ఏఏ విభాగం ఎక్కడ ఏర్పాటవుతుందని అడిగి తెలుసుకున్నారు. వీలైనంత వేగంగా పనులు పూర్తి చేయించాలని సూచించారు. అనంతరం మదనపల్లె డీఎస్పీ కార్యాలయంలో దస్త్రాలు పరిశీలించారు. ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఏఎస్పీ వెంకటాద్రి, డీఎస్పీ మహేంద్ర, సీఐలు మహమ్మద్‌రఫీ, రాజారెడ్డి, కళా వెంకటరమణ, రవినాయక్, సిబ్బంది ఉన్నారు.

జనగణనకు సిద్ధంకండి

మదనపల్లె గ్రామీణ: జనగణనకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి విజయానంద్.. అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్.. జేసీ శివనారాయణశర్మ, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించి వాట్సప్ సేవలను విస్తరించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీసర్వే, నీటి సరఫరా, వీధి దీపాలు మొదలైన సమస్యలు పరిష్కరించాలన్నారు. డీఆర్‌వో మధుసూదన్‌రావు, భూసర్వే రికార్డుల ఏడీ భరత్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

ఏఎంసీ మాజీ అధ్యక్షుడిపై దాడి

చికిత్స పొందుతున్న చంద్రశేఖర్‌రెడ్డి

మదనపల్లె నేరవార్తలు, ములకలచెరువు: కారు పార్కింగ్ విషయంలో గొడవ జరగడంతో ములకలచెరువు ఏఎంసీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం.ఎన్.చంద్రశేఖర్‌రెడ్డిపై జనసేన నాయకుడు, అనుచరులు దాడికి పాల్పడ్డారు. పెద్దతిప్పసముద్రం మండలం బూర్లపల్లెకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి గురువారం మదనపల్లె వెళ్లారు. గొల్లపల్లె రోడ్డులో లాడ్జి వద్ద కారు పార్కింగ్ చేశారు. జనసేనకు చెందిన ఏపీఐఐసీ డైరెక్టర్ మహేశ్, అనుచరులు ఆయన కారుకు వీల్ లాక్ వేశారు. లాడ్జి నుంచి వచ్చిన చంద్రశేఖర్ రెడ్డి అక్కడున్న సిబ్బందిని ప్రశ్నిస్తున్న సమయంలో మహేష్, సోదరుడు ఉమేష్, అనుచరులు చేరుకొని తమ కారు పక్కన వాహనం ఎందుకు ఉంచావని గొడవకు దిగారు. తీవ్రంగా కొట్టడంతో బాధితుడు మదనపల్లె ఆసుపత్రిలో చేరారు. ఆయన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు రెండో పట్టణ పోలీసులు తెలిపారు. కొందరు జనసేన నాయకులు ఆయన్ను పరామర్శించారు.

భార్య మద్యం తాగొద్దనందుకు భర్త ఆత్మహత్య

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: మద్యానికి బానిసైన భర్తను తాగొద్దని మందలించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల వివరాల మేరకు.. కందుకూరు పంచాయతీలోని నిలువురాతిపల్లెకు చెందిన తెల్లగొర్ల బీరప్ప (26) తాగుడుకు బానిసయ్యారు. పనులకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. భార్య పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించేది. ఈ క్రమంలో గురువారం ఉదయం బీరప్ప మద్యం తాగి ఇంటికి రాగా భార్య మందలించింది. ఆమె బయటకు వెళ్లిన తర్వాత బీరప్ప ఉరేసుకుని మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

అప్పుల బాధతో యువకుడు..

సతీష్ (పాతచిత్రం)

చౌడేపల్లె, న్యూస్‌టుడే: అప్పుల బాధ తాళలేక యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చౌడేపల్లె మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. చౌడేపల్లె పరిధిలోని చిట్రెడ్డిపల్లెకు చెందిన సతీష్ (25) మదనపల్లె సమీపంలోని ఓ ప్రైవేటు డెయిరీ ఫాంలో పని చేస్తున్నాడు. పుంగనూరులో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. మంగళవారం ఇంటికి వచ్చిన సతీష్ సాయంత్రం తిరిగి పుంగనూరు వెళ్లాడు. బుధవారం ఉదయం పురుగు మందు తాగి చనిపోతున్నానని వరసకు అన్నయ్య నరేష్‌కు ఫోన్‌చేసి చెప్పాడు. ఆయన 108కు సమాచారం ఇవ్వడంతో సతీష్‌ను పుంగనూరు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో బెంగళూరు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇంటి నిర్మాణానికి ఎక్కువ అప్పులు చేసినట్లు ఆయన తండ్రి రెడ్డి శేఖర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

లైంగిక వేధింపులపై కేసు

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఓబిరెడ్డిపల్లెకు చెందిన వివాహితను అదే గ్రామానికి చెందిన వెంకటరమణ లైంగికంగా వేధిస్తుండటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఏఎస్సై అశ్వర్థనారాయణ వివరాల మేరకు.. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వివాహిత విద్యా వాలంటీరుగా పని చేస్తున్నారు. డ్రైవర్ వెంకటరమణ రోజూ వెంటపడి వేధిస్తుండటంతో విషయం ఆమె భర్తకు చెప్పింది. రెండు నెలల క్రితమే నిందితుడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి కక్ష పెంచుకున్న వెంకటరమణ గురువారం ఇంటి దగ్గరున్న విద్యావాలంటీరుపై దాడి చేసి గాయపర్చడంతో కుటుంబ సభ్యులు ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

అనుమానాస్పద మృతిపై..

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లె మండలం గుడిసివారిపల్లెలో బుధవారం జరిగిన ఎలిజా ప్రేమకుమారి మృతి ఘటనపై అనుమానాస్పద కేసు నమోదు చేసినట్లు గ్రామీణ సీఐ కళా వెంకటరమణ తెలిపారు. ప్రేమకుమారి భర్త శాంసన్ ఏడేళ్ల క్రితం మృతి చెందారు. అప్పటి నుంచి చలపతి అనే వ్యక్తి తరచూ ఇంటికి వచ్చి వెళ్లేవాడు. మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆమె కుమారుడు విల్సన్ రాత్రి ఇంటికి వెళ్లే సరికి తల్లి మృతి చెంది ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారణ చేపట్టగా బుధవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఎలిజా ప్రేమకుమారి, చలపతి గొడవ పడినట్లు శబ్దాలు వచ్చాయని చుట్టుపక్కల వారు తెలియజేశారు. సాయంత్రం 5 గంటల వరకు చలపతి ఇంట్లోనే ఉన్నట్లు తెలిసిందని, ఆయనే హత్య చేశాడా.. లేక వేధింపులు తాళలేక ఎలిజా ఆత్మహత్యకు పాల్పడిందా అనే విషయాలు తెలియాల్సి ఉందని సీఐ చెప్పారు.

ఆర్.ఓ.సి.నెం.1394/MGF/E1/2025 మదనపల్లె పురపాలక సంఘము తేది: 29.01.2026

ఈ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ.నెం.	కాల్	నిధులు	టెండర్ ఐ.డి.లు	Esst. మొత్తము
1	1st Call	సాధారణ నిధులు (పనులు)	893573,893572,893571,893570,893569,893568,893566, 893565,893562,893561,893559,893548,893543,893541, 893535,893527,893517,893511,893505,893501,893493, 893478,893470,893458,893448,893416,893266,893257, 893248,893161,893153,893042,892996,892636	రూ. 434.20 లక్షలు
02	2nd Call	సాధారణ నిధులు (పనులు)	893674	రూ. 13.80 లక్షలు

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు e-procurement market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస నెం.1 to 2

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 29.01.2026 : 11:10 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివర తేది : 13.02.2026 : 11:00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 13.02.2026 : 11:15 AM

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/ నిరాకరించుటకు కమిషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

సం/- కమిషనరు, మదనపల్లె పురపాలక సంఘము

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

AP-40-CJ-6833 Make: TAFE MF244 Model-2024 vehicle for Sale. Sundaram Finance LTD, Tirupati. Cont: 83329 95400, 83329 59017.

AP-40-AX-9485 MAKE:1TL Sonalika SoliSyan DI740, Model-2023 Vehicle for Sale, Sundaram Finance LTD, TPT ✆ 83329 95400, 83329 59017

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

34x70 East Facing Plot for Sale at 3rd Right, Narayanapuram, Tiruchanoor Road, Tirupati. Ph No: 99490 93939.

JOBS

ADMISSION Pro for Om Narayana EM High School Q: any Degree. S: 15 to 30K +Incentives. TPT, Anmh, NLR Dt. ✆ 8106891985.

ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థ నందు Job చేయుటకు Male/ Female (House Wifes) & లైసెన్స్ కలిగిన LIC & Bank ఏజెంట్స్ కావలెను. Q: 10th & Above, తిరుపతి. ✆ 9505850438.

లాజిస్టిక్స్ కంపెనీలో పని చేయుటకు కంప్యూటర్ సైన్స్‌నందు డిగ్రీ లేదా ఇంజినీరింగ్ నందు కంప్యూటర్ సైన్స్ చదివినవారికి ప్రాధాన్యత. లొకేషన్: తడ, జీతం: 3,60,000 నుండి 7,20,000 సంవత్సరానికి. సంప్ర ✆ 94409 81322, 93907 62498

MG బ్రదర్స్ నాయుడుపేట ట్రాక్టర్ షోరూంలో స్పేర్ అసిస్టెంట్ & సూళ్లూరుపేట, వెంకటగిరి బజాజ్‌లో మెకానిక్ & సర్వీస్ అడ్వైజర్ కావలెను. Exp: 2Y, సం: 9154993869, 9246777877.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఖాదర్‌వలిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

గ్రూప్-2కు ఎంపికైన ఉపాధ్యాయుడికి సత్కారం

గోరాన్‌చెరువు(గాలివీడు), న్యూస్‌టుడే: గ్రూప్-2లో సత్తా చాటి ఏఎస్వోగా ఎంపికైన ఉపాధ్యాయుడు ఖాదర్ వలిని.. సహచర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. గోరాన్‌చెరువు పరిధిలోని పెద్దపల్లె ఎంపీయూపీ పాఠశాలలో గురువారం కార్యక్రమం జరిగింది. ఆయన సేవలను పలువురు కొనియాడారు. హెచ్‌ఎం రెడ్డెన్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రాయచోటి

• రాయచోటి • పీలేరు

గాంధీ ఆశయ సాధనే లక్ష్యం.. రాయచోటి గ్రామీణ: గాంధీ ఆశయ సాధనే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ నాయకులు షేక్ బాషిద్ అన్నారు. సీడబ్ల్యూసీ నాయకులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి చేపట్టిన 'మహాత్మ గాంధీ సందేశ్ యాత్ర' గురువారం హిందూపూర్‌కు చేరుకున్న సందర్భంగా రాయచోటి, రాజంపేట కాంగ్రెస్ నాయకులు ఆయన్ను కలిసి యాత్రకు మద్దతు ప్రకటించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) రాయచోటి : 9703622242 పీలేరు : 8008574958 చిన్నమండెం: 9440170752

కలికిరి, న్యూస్‌టుడే: సమస్య: మహల్ ప్రధాన రహదారి పక్కనే పైపులైను వాల్వు అమర్చిన గుంతపై మూత లేదు. ప్రమాదకరంగా మారింది. – రహంతుల్లా, స్థానికుడు

సమాధానం: వెంటనే పరిశీలించి మూత ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. – మునిరాజ, పంచాయతీ కార్యదర్శి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: కె.రామాపురం వీధిలో తాగునీటి పైపులైను వాల్వ్‌ల నుంచి నీరు వృథా అయి.. సరఫరాలో ఇబ్బందులు వస్తున్నాయి. – సాన్విక, స్థానికురాలు

సమాధానం: పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపడతాం. – రవి, పుర కమిషనర్, రాయచోటి

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: తిరుపతి మార్గం సింగిల్ విండో కార్యాలయం పక్కనే బండ్లవంక ప్రాంతానికి వెళ్లే మార్గంలోని చెత్త, వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది తొలగించారు. అనంతరం పారిశుద్ధ్య పనులు చేయించారు. ఇక్కడి సమస్యపై స్థానికుల ఫిర్యాదుతో మేమున్నాం.. మీకుతోడుగా శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ సిబ్బంది పనులు చేశారు.

క్రీడల్లో ఆదర్శం

✦ రాష్ట్రస్థాయిలో విద్యార్థుల సత్తా

సంబేపల్లె, న్యూస్‌టుడే: విద్యతో పాటు క్రీడల్లో సత్తా చాటుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఆ విద్యార్థులు సత్తా చాటుతున్నారు. సంబేపల్లె ఆదర్శ పాఠశాలలో విద్య నభ్యసిస్తూ.. గతేడాది డిసెంబర్‌లో జరిగిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచారు. గ్రామీణ ప్రాంతాల్లో అరకొర వసతులతో.. శిక్షణ తీసుకుంటూ, అసౌకర్యాల మధ్య సాధన చేస్తూ దూసుకెళ్తున్నారు. వారి అభిరుచి, ఆసక్తి గమనించిన పీడీ షామీర్‌బాషా చొరవతో పలు క్రీడాంశాల్లో పదుల సంఖ్యలో పతకాలు సాధించారు.

ప్రణాళికతో సాగాలి

సైకిల్ పోలో సీనియర్ విభాగంలో గతేడాది డిసెంబర్‌లో బిహార్‌లో జరిగిన జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొని పలు పతకాలు సాధించా. ప్రణాళిక ప్రకారం సాధన చేస్తే లక్ష్యం చేరుకుంటాం. ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తా. **- అహమ్మద్**

ఆసనాలతో అద్భుతం

చిన్నప్పటి నుంచి యోగాపై ఆసక్తి ఉండేది. పాఠశాలలో శిక్షణ పొందా. గతేడాది డిసెంబర్‌లో బాపట్లలో జరిగిన అండర్-19 పోటీల్లో ప్రతిభ చూపా. జాతీయ స్థాయికి సిద్ధమవుతున్నా. పాఠశాలలో ఇచ్చిన శిక్షణే విజయం వైపు నడిపించింది. **- ఉబేద్**

ఉపాధ్యాయుల ప్రోత్సాహం

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సైకిల్ పోలో సాధన చేశా. బిహార్‌లో జరిగిన జాతీయ స్థాయి టోర్నమెంట్ సబ్ జూనియర్ విభాగంలో రాణించి పతకాలు సాధించా. తల్లిదండ్రుల సహకారంతో శిక్షణ తీసుకుని అంతర్జాతీయ స్థాయికి వెళ్తా. **- ఎన్.తేజ్‌దీప్‌రాజు**

జాతీయ స్థాయే లక్ష్యం

సరదాగా స్విమ్మింగ్ ప్రారంభించా. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రీడాకారుడిగా మారా. సాధన చేసి రాష్ట్రస్థాయిలో పలుమార్లు విజేతగా నిలిచా. మరింత కష్టపడి జాతీయ స్థాయి పతకం తెచ్చి పాఠశాలకు గుర్తింపు తెస్తా. **- ఎం.లక్ష్మీనారాయణ నాయక్**

సహకారంతోనే పతకం

వ్యాయామ ఉపాధ్యాయుడి సహకారంతో యోగా పోటీల్లో రాష్ట్ర స్థాయి పతకం సాధించా. బాపట్లలో డిసెంబర్ 5, 6, 7 తేదీలలో అండర్-19 విభాగంలో రాణించా. భవిష్యత్తులో జాతీయ స్థాయికి వెళ్లి మరిన్ని పతకాలు సాధించేందుకు కృషి చేస్తా. **- జి.ప్రవీణ్‌కుమార్**

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రసాద్‌బాబును సత్కరిస్తున్న తంబళ్లపల్లె తెదేపా నాయకులు

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని రాజంపేట పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు కార్యకర్తలను కోరారు. రాయచోటిలోని తన కార్యాలయంలో గురువారం తంబళ్లపల్లె నియోజకవర్గ తెదేపా నాయకులు ఆయనను కలిసి సత్కరించారు. నియోజకవర్గ పరిస్థితిపై చర్చించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. గ్రూపు రాజకీయాలు ఉండకూడదన్నారు. ప్రజల మధ్య సామాన్య కార్యకర్తల్లా ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. నరసింహులునాయుడు, వెంకటరమణ, నారాయణ, చంద్ర పాల్గొన్నారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలి

రాయచోటి గ్రామీణ,న్యూస్‌టుడే: నగరాలు, పట్టణాల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కో-కన్వీనర్ నేలపాటి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ రవికి సమ్మె నోటీసులు అందించి మాట్లాడారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కేశవరావు, సుజాత, కృష్ణయ్య పాల్గొన్నారు.

వీరభద్రుని సేవలో ఎస్పీ దంపతులు

ఎస్పీ ధీరజ్ దంపతులను సన్మానిస్తున్న ఆలయ అర్చకులు, అధికారులు

రాయచోటి, న్యూస్‌టుడే: భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో గురువారం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన వారికి అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయాలలో పూజలు చేశారు. ప్రధాన ఆలయంలోని వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవారికి అర్చనలు, అభిషేక పూజలు చేశారు. పూజల అనంతరం ఆర్చకులు ఆలయ విశిష్టతను తెలియజేసి ఎస్పీ దంపతులకు స్వామివారిచిత్ర పటాలు అందించి ఘనంగా సత్కరించారు. ఆలయ అధికారి వెంకటరమణారెడ్డి, పట్టణ సీఐ చలపతి, అర్చకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రేపు సీతారాముల కల్యాణం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: తితిదే ఆధ్వర్యంలోని స్థానిక పట్టాభిరామాలయంలో ఈనెల 31న శ్రీరాముడి జన్మ నక్షత్రం పురస్కరించుకుని సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయాధికారి నాగరాజు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు జరిగే కల్యాణోత్సవ ఆర్జితసేవ టికెట్లు ఆలయ ప్రాంగణంలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. దంపతులకు స్వామివారి వస్త్రాలతో పాటు ప్రసాదాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. భక్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న డీఎల్‌డీవో లక్ష్మీపతి, ఎంపీడీవో

ఇంటింటా చెత్త సేకరణ తప్పనిసరి

చిన్నమండెం, న్యూస్‌టుడే: జిల్లాలో సాగుతున్న చెత్త సేకరణ కార్యక్రమంలో లోపాలు తలెత్తకుండా చూడాలని డీఎల్‌డీవో లక్ష్మీపతి కోరారు. మండల కేంద్రంలో గురువారం కార్యక్రమాన్ని ఎంపీడీవో ఆదినారాయణ, ఉప ఎంపీడీవో శ్రీధర్‌కుమార్‌రెడ్డితో కలిసి పరిశీలించి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులు గ్రామాల్లో పర్యటిస్తూ చెత్త సేకరిస్తున్నారన్నారు. ప్రజలు బయట పడేయకుండా సిబ్బందికి అందజేయాలని సూచించారు.

నీటి వృథా.. తప్పదు వ్యథ

పురపాలిక అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపంగా మారింది. కాలనీలు, వీధులకు వెలిగల్లు జలాశయ నీటిని సరఫరా చేసే పైపులైను పలుచోట్ల పగిలి నీరు వృథా అవుతుంది. ఫలితంగా లోతట్టు కాలనీలకు నీటి సరఫరాలో లోపాలు తలెత్తున్నాయి. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిస్థితిలో మార్పు లేదు. గురువారం చర్చి వీధిలోని నీటి గొట్టం వద్ద పరిస్థితి ఇలా కనిపించింది. కొన్ని రోజులుగా ఈ పరిస్థితి ఉంది. మండీల వెనుక వీధిలోనూ ఓ చోట నీరు వృథా అవుతుంది. మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం

చెత్తశుద్ధి మరిచారా..?

ఈ ప్రాంగణంలో రెండు పాఠశాలలు, ఓ వసతి గృహం, జూనియర్ కళాశాల నడుస్తున్నాయి. నిత్యం 600 మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన ప్రాంగణం అపరిశుభ్రతతో ఇబ్బందులు తెస్తోంది. అక్కడి పాత భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో అక్కడే చెత్త పడేస్తున్నారు. నెలల తరబడి ఇక్కడ పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో ఇబ్బందిగా మారింది. రాత్రిళ్లు ఆవరణలోకి విషసర్పాలు వస్తున్నాయని పిల్లలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహ విద్యార్థినులు తీవ్ర భయాందోళనలు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం

పూడిక తొలగదు.. మురుగు కదలదు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని ఇందిరానగర్ కాలనీలో మురుగు కాల్వల్లో పూడిక పేరుకుపోయింది. రోజుల తరబడి కాల్వలు శుభ్రం చేయక దోమల ఉద్ధృతి పెరిగి వ్యాధుల బారిన పడుతున్నట్లు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కాలువ నిర్మించారు. ఆ సమయంలో కాల్వను వాలుగా నిర్మించకుండా ఓ చోట.. మరోచోట పల్లంగా పనులు చేయడంతో మురుగు కదలడం లేదని స్థానికులు ఆరోపించారు. జ్వరాలు ప్రబలి వైద్యశాలలకు వెళ్లి.. సంపాదించిన నగదులో సగం కోల్పోతున్నట్లు వాపోయారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. – న్యూస్‌టుడే, సంబేపల్లె

కూడళ్లలో రద్దీ.. ప్రయాణానికి హడల్

మండల కేంద్రంలో గాలివీడు బస్టాండు, నాలుగురోడ్ల కూడలిలో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రాయచోటి, కదిరి, మదనపల్లె, లక్కిరెడ్డిపల్లె మార్గాల్లో అధికంగా వాహన రాకపోకలు ఉంటాయి. ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థ లేదు. దీంతో భారీ వాహనాలు పరిమితికి మించి లోడుతో అతివేగంగా ప్రయాణిస్తున్నాయి. ఫలితంగా ప్రమాదాలు జరిగి.. పలువురు బాధితులుగా మారుతున్నారు. పాదచారులు రోడ్డు దాటేందుకు హడలిపోతున్నారు. నియంత్రణకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గాలివీడు

మరమ్మతులు విస్మరించి.. శిథిలానికి చేర్చి



మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న ఆరోగ్య ఉప కేంద్ర భవనం ఆలనా పాలనా లేక శిథిలావస్థకు చేరింది. గతంలో ఈ భవనంలో ఆరోగ్య సిబ్బంది వైద్య సేవలు అందించేవారు. కొంత కాలంగా సిబ్బంది ఎవరూ స్థానికంగా లేక పోవడంతో భవనం మరమ్మతులకు గురైంది. వాటిని చేయించేందుకు సంబంధిత అధికారులు విముఖత చూపారు. ఫలితంగా ఆ భవనం శిథిలావస్థకు చేరింది. సంబంధిత అధికారులు స్పందించి భవనం వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు. – కలకడ, న్యూస్‌టుడే

పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

రాష్ట్రస్థాయిలో వాల్మీకిపురం విద్యార్థుల సత్తా

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: స్థానిక వీవీసీ ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాస్కెట్ బాల్ విభాగంలో ప్రతిభ చాటారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. మదనపల్లె మండలం సీటీఎం ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 పోటీల్లో పాఠశాలకు చెందిన హర్షవర్ధన్, ఆహిల్, అమిద్, హిమజలు జిల్లా జట్టు తరపున పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన షమీర్, ఆరీఫా అంజుమ్‌లు సైతం నూజివీడులో జరిగిన అండర్-17 రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరుపున పాల్గొని ప్రతిభచూపారు. అండర్-19 విభాగంలో దార్విన్‌రాజ్, షాహీద్, సాన్విత, వక్షశ్రీ పాల్గొని ప్రతిభ చూపారు. వీరిని హెచ్‌ఎం వసుంధర, చింతల శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

కష్టపడేవారికి సముచిత స్థానం

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రతిపక్షంలోనూ పనిచేసే కార్యకర్తలకు భవిష్యత్‌లో సముచిత స్థానం ఉంటుందని వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్ తెలిపారు. గురువారం తాడేపల్లిలో జగన్‌మోహన్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డితో కలిసి వెళ్లి తనపై జరిగిన దాడి విషయం తెలియజేశామన్నారు. ప్రజాస్వామ్య స్వరం వినిపిస్తున్న నాయకులపై జరుగుతున్న దమనకాండను తీవ్రంగా ఖండించారన్నారు.

కాల్వలకు మరమ్మతులు అవసరం

గాలివీడు, న్యూస్‌టుడే: హంద్రీ-నీవా నీటితో ఏళ్ల కల నెరవేరిందని రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి తెలిపారు. గురువారం వెలిగల్లు జలాశయాన్ని సంఘం నాయకులతో కలిసి సందర్శించి మాట్లాడారు. హంద్రీ-నీవా కాలువను అనుసంధానం చేసి కృష్ణా జలాలు మళ్లించారని కొనియాడారు. జలాశయం కుడి, ఎడమ కాలువలు నవీకరణ పనులకు తగిన నిధులు మంజూరు చేయాలన్నారు. ఏటా జలాశయంలో నీటి నిల్వలు తగ్గకుండా చూడాలని ఆయన కోరారు.

లేబర్ కోడ్లు రద్దు చేయాలి

మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

రాయచోటి గ్రామీణ,న్యూస్‌టుడే: కార్మిక హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఎన్జీవో హోంలో జరిగిన సీఐటీయూ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 12న సీఐటీయూ ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రాయచోటి

OS No : 439/2022

రాయచోటి రామసుబ్బమ్మ, భర్త లేట్ రామయ్య, కొత్తపేట, రామాపురం, రాయచోటి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా. - వాది

V/s

1.బేల్దారి వెంకటరమణ, తండ్రి పేరు తెలియదు. 2. బేల్దారి ప్రసాద్, తండ్రి పేరు తెలియదు. వీరిద్దరిది మంగళ కాలనీ, రాయచోటి (టౌన్ & మండలం), అన్నమయ్య జిల్లా. - ప్రతివాదులు

దావా సమను

పై నెంబరు యొక్క దావా వాది, ప్రతివాదులైన మీ మీద పర్మనెంట్ ఇంజంక్షన్ కోరుతూ దావా దాఖలు చేసియున్నారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 26-02-2026వ తేదీ ఉదయం 10.30 గంటలకు సదరు కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు : మండ నాగేశ్వరరావు, M.A., LL.B., వాదిపరం న్యాయవాది, రాయచోటి.

ఇష్టంతో చదివితే బంగారు భవిష్యత్తు

చిన్నమండెం, న్యూస్‌టుడే: పది, ఇంటర్ విద్యార్థులు ఇష్టంతో చదివితే మంచి మార్కులు సాధించవచ్చని తద్వారా బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయని తహసీల్దారు నరసింహులు, ఎంపీడీవో ఆదినారాయణ, ఎంఈవో ఆంజనేయులునాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు రెడ్డెప్పలు పేర్కొన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో గురువారం పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ మలాంషావలీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. హెచ్‌ఎంలు విజయభాస్కర్, సాంబశివ పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లె:** గ్రామీణ విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలు వరమని ఎంఈవోలు చక్రేనాయక్, వెంకటసుబ్బయ్య తెలిపారు. గురువారం మండల పరిధిలోని చౌటపల్లె ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవానికి హాజరై మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపల్ వర్ల రమేష్, వైస్ ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, కేజీబీవీ ఎస్‌వో నాగలక్ష్మి, గురుకుల ప్రిన్సిపల్ విజయ పాల్గొన్నారు.

చిన్నమండెం: విద్యార్థికి బహుమతి అందిస్తున్న తహసీల్దారు నరసింహులు ❖ లక్కిరెడ్డిపల్లె: ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్య ప్రదర్శన

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి, అధికారుల దృష్టికి తీసుకురావాలని సీఐ రాఘవరెడ్డి సచివాలయ మహిళా పోలీసులకు సూచించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో సమావేశమై మాట్లాడారు. ఎస్సై తిప్పేస్వామి పాల్గొన్నారు.

వ్యవస్థలపై అవగాహన అవసరం

సంబేపల్లె, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ప్రభుత్వ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని సంబేపల్లె ఎస్సై రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మోడల్ ప్రైమరీ పాఠశాలను ఆయన శక్తి బృందంతో కలసి సందర్శించి మాట్లాడారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వారికి వివరించారు. ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలు

రామాపురం, న్యూస్‌టుడే: ప్రస్తుత సీజన్‌లో మామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యానశాఖ అధికారిణి సింధూరి తెలిపారు. గురువారం మండల పరిధిలోని హసనాపురం, రాచపల్లె, పూర్యనారాయణపురం గ్రామాల్లో మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

అర్హులకు న్యాయం చేయండి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి దినేష్ కోరారు. గురువారం నాయకులు ప్రభాకర్, రెడ్డెప్ప, మహేష్ తదితరులతో కలిసి స్థానిక ఎంపీడీవో, తహసీల్దార్, సీఐ, ఎస్సైలను శాలువా కప్పి సత్కరించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో జనసేన నాయకులను భాగస్వాములను చేయాలని అధికారులను కోరారు.

IN THE COURT OF THE HON'BLE 1ST ADDITIONAL DISTRICT JUDGE : KADAPA
I.A.No. 185 of 2025 in M.V.O.P.No. 694 of 2016

Between :
Nookanaboina Ravi Chandra having died his Lrs, Nookanaboina Naga Lakshmi and others ... **Petitioners/Claimants**

Vs

3. S.Mahaboob Basha, S/o Karim Saheb, aged about 52 years, Muslim, residing at D.No. 68/79-B, Mastri Kaseem Street, Rayachoty Town, Annamayya District.
... **Respondent No. 3/Respondent No. 3**

NOTICE TO RESPONDENT No. 3 - RESPONDENT No. 3

Please take notice that the Petitioners/Claimants have filed the above application against you under order 22 rule 3 of C.P.C to permit the petitioners to add as legal representatives of the deceased Lrs of Claimant i.e., Nookanaboina Ravi Chandra as a parties, and the same is stands posted for your appearance either personally or through advocate, on **12.02.2026** at 10.30 A.M. before the said Court and if you fail to appear, matter will be decided exparte.

// By order of the Court //
Sri M.SURESH KUMAR, M.A., B.L.,
Advocate for the Petitioners/Claimants, Kadapa.

భవనం సరే.. ప్రాణవాయువేదీ

❖ అత్యవసర విభాగంలో ఆక్సిజన్ కొరత
❖ ప్లాంట్ అనుసంధానానికి రెండేళ్లుగా మీనమేషాలు

పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపయోగంగా ఆక్సిజన్ ప్లాంట్

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు సేవలు అందించే ప్రాంతీయ వైద్యశాలలో అత్యవసర వైద్యానికి అవస్థలు పడాల్సిందే. పీలేరు వంద పడకల వైద్యశాలకు రెండేళ్ల కిందట నూతన భవనం సమకూరింది. అయితే వైద్యశాల ఆవరణలోని ఆక్సిజన్ ప్లాంట్ నుంచి అత్యవసర విభాగానికి అనుసంధానం చేసేందుకు మాత్రం అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. క్షతగాత్రులు, వెంటిలేటర్ అవసరమైన రోగులు వస్తే ఇక్కడ ఇబ్బందులు తప్పడం లేదు.

ఈ ప్రాంతాల వారికి ఉపయోగం

ఇక్కడికి కలకడ, కలికిరి, సదుం, కంభంవారిపల్లె, సుండుపల్లె, పులిచెర్ల, రొంపిచెర్ల, సోమల, ఎర్రావారిపాళెం తదితర మండలాల నుంచి రోగులు వస్తారు. సరాసరి రోజుకు 700 వరకు ఓపీ నమోదవుతుంది. 70-80 మంది రోగులకు ఐపీ కింద సేవలు అందిస్తున్నారు. రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ వైద్య సేవలు అందించే ఆసుపత్రిగా గుర్తింపు పొందింది.

వినియోగించక పాడయ్యే ప్రమాదం

రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ప్లాంట్ వినియోగంలో లేకపోవడంతో అందులోని పరికరాలు పాడయ్యే ప్రమాదం ఉంది. ఈ విషయం తెలిసినా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.

రూ. 14 కోట్లతో భవనం

వైద్యశాలకు గత ప్రభుత్వం రూ. 14 కోట్లతో నూతన భవనం నిర్మించింది. పలు పనులు పెండింగ్‌లో ఉండగానే ఎన్నికలకు ముందు హడావుడిగా భవనాన్ని ప్రారంభించారు. రెండేళ్ల కిందట నుంచే ఈ భవన సముదాయంలో సేవలందిస్తున్నారు.

అనుసంధానం మరచి

కొవిడ్ సమయంలో వైద్యశాలలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. కేంద్రం నుంచి నూతన భవనంలోని వార్డులకు పైపుల ద్వారా అనుసంధానం చేయాలి. అయితే అప్పటి ప్రభుత్వం ఈ పనులు మరిచి భవనంలోకి మార్చి చేతులు దులుపుకొంది.

పలుమార్లు ప్రతిపాదనలు

ఈ పనులను ఏపీఎంఎస్ఐడీసీ చేయాలి. వైద్యశాల పర్యవేక్షణాధికారులు పలుమార్లు ఆ సంస్థకు ప్రతిపాదనలు పంపినట్లు చెబుతున్నారు. ఇక్కడి నుంచి వచ్చిన ప్రతిపాదనలు పరిశీలించి.. సంస్థ మరో బృందాన్ని ఇక్కడికి పంపి తిరిగి ప్రతిపాదనలు తయారు చేస్తుంది. వాటిని ప్రభుత్వానికి పంపాలి. అక్కడి నుంచి ఆమోదం వస్తే నిధులు మంజూరవుతాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

ఈ విషయం మా దృష్టిలో ఉంది. ఇప్పటికే పలుమార్లు ఏపీఎంఎస్ఐడీసీకి ప్రతిపాదనలు పంపాం. వారి నుంచి స్పందన లేదు. మరోసారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. వీలైనంత త్వరలో అందుబాటులోకి తెస్తాం. **- చంద్రశేఖర్, వైద్యశాల పర్యవేక్షణాధికారి, పీలేరు**

ప్రయాణికుల భద్రతే లక్ష్యం

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా ఆర్టీసీ చోదకులు బస్సులు నడపాలని రాయచోటి ట్రాఫిక్ సీఐ కుళ్లాయప్ప తెలిపారు. జాతీయ భద్రతా మాసోత్సవాలలో భాగంగా గురువారం ఆర్టీసీ డిపోలో అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రమాదాల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొంటోందన్నారు. రహదారులపై వెళ్లే వాహనదారులు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ వాహనాలు నడపాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. వేగం కన్నా ప్రాణం గొప్పదని ఎమ్వీఐ జె.అనిల్‌కుమార్ తెలిపారు. మద్యం, డ్రగ్స్ సేవించి వాహనాలు అతి వేగంతో నడపరాదన్నారు. పరిమితికి మించి ప్రయాణికులు వాహనాలలో ఎక్కించకూడదన్నారు. డిపో మేనేజరు మహేశ్వర్‌రెడ్డి, ఏవీఎంఐ అజయ్‌కుమార్, ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ కుళ్లాయప్ప

ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిత్రపటం లేకుండా వేడుకలు జరుపుకొని అంబేడ్కర్‌ను అవమానించేలా వ్యవహరించడం బాధాకరమని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధరణికుమార్ ధ్వజమెత్తారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్లకు ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కంభంవారిపల్లి (న్యూస్‌టుడే) : చిత్తూరు - కడప జాతీయ రహదారిలో మండలంలోని గ్యారంపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యర్రయ్య గాయపడ్డాడు. పీలేరు మండలం జాండ్లకు చెందిన యర్రయ్య కంభంవారిపల్లె మండలంలోని గ్యారంపల్లె కాలనీకి వెళ్లి ద్విచక్ర వాహనంలో తిరిగి వస్తుండగా గ్యారంపల్లె వద్ద కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

IN THE COURT OF THE HON'BLE 1ST ADDITIONAL DISTRICT JUDGE : KADAPA
I.A.No. 184 of 2025 in M.V.O.P.No. 694 of 2016

Between :
Nookanaboina Ravi Chandra having died his Lrs, Nookanaboina Naga Lakshmi and others ... **Petitioners/Claimants**

Vs

3. S.Mahaboob Basha, S/o Karim Saheb, aged about 52 years, Muslim, residing at D.No. 68/79-B, Mastri Kaseem Street, Rayachoty Town, Annamayya District.
... **Respondent No. 3/Respondent No. 3**

NOTICE TO RESPONDENT No. 3 - RESPONDENT No. 3

Please take notice that the Petitioners/Claimants have filed the above application against you under order 22 rule 9 of C.P.C to set-aside abetment order passed on 03.12.2021 in the above M.V.O.P and the same is stands posted for your appearance either personally or through advocate, on **12.02.2026** at 10.30 A.M. before the said Court and if you fail to appear, matter will be decided exparte.

// By order of the Court //
Sri M.SURESH KUMAR, M.A., B.L.,
Advocate for the Petitioners/Claimants, Kadapa.

(c) eenadu

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

భీష్మ ఏకాదశి పూజలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: చౌడేపల్లె రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం భీష్మ ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. వేకువజామున ప్రధాన అర్చకుడు వశిష్ఠాచార్యులు స్వామివారికి సుప్రభాత సేవ, ప్రాతఃకాల పూజలు చేశారు. విశేషాలంకరణ అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

సూక్ష్మసేద్యం అమలుకు చర్యలు

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో సూక్ష్మ సేద్యం అమలు లక్ష్యంగా సాగుతున్నట్లు జిల్లా అధికారిణి లక్ష్మీప్రసన్న తెలిపారు. గురువారం పుంగనూరులో అన్ని మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది, డీలర్లతో సమీక్షించారు. 2025-26కు కేటాయించిన లక్ష్యాలను తెలుసుకున్నారు. రైతులు మొబైల్ ఆపరేటింగ్ ద్వారా ఎక్కడ నుంచైనా నీరు పెట్టుకునే అవకాశం ఉందని, వృథా అరికట్టవచ్చన్నారు. ఎంఐఏవో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి చట్టం పునరుద్ధరణకు పోరాటం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ ఉద్యమం ఫిబ్రవరి 1 నుంచి 8 వరకు గ్రామాల్లో నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి మహేశ్ తెలిపారు. గురువారం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణకు తీసుకొచ్చిన పనులను భాజపా ప్రభుత్వం నీరు గారుస్తోందన్నారు. దీనిపై గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ నెల 30న ప్రతిజ్ఞ చేపట్టనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలియజేశారు.

ప్లాట్లు కొంటే పాట్లు పడాలి

మదనపల్లెలో 61 గుర్తింపు

నీరుగట్టువారిపల్లె శివారులో అనధికార లేఔట్

ఇవీ వివరాలు..	దరఖాస్తులు	ఆమోదం	తిరస్కారం	అనధికారికం
మదనపల్లె పురపాలిక	462	39	2	61
పుంగనూరు పురపాలిక	50	18	0	18

మదనపల్లె పట్టణం, పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణాల్లో అనధికార లేఔట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. పర్యవేక్షణ లేమి, చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో ప్లాట్లు కొనేవారు పాట్లు పడుతున్నారు. తక్కువ ధరకు దొరుకుతుందన్న ఆశతో కొంటే ఇబ్బందులు తప్పవు. ఆ స్థలంలో ఇల్లు కట్టాలంటే అనుమతులు రావు. మళ్లీ పురపాలికకు దరఖాస్తు చేసుకొని డబ్బులు చెల్లించాలి.

అవకాశం ఇచ్చినా..

రాష్ట్ర ప్రభుత్వం అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు తాజాగా జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు మదనపల్లెలో 61, పుంగనూరులో 18 అనధికార లేఔట్లను గుర్తించి యజమానులకు నోటీసులు ఇచ్చారు. సాధారణంగా ఓపెన్‌స్పేస్ ఛార్జీలు 14 శాతం ఉండగా, ప్రస్తుతం క్రమబద్ధీకరిస్తే 7 శాతం చెల్లించే అవకాశం ఇచ్చారు. కానీ ఎవరూ దరఖాస్తులకు ముందుకు రావడం లేదు. క్రమబద్ధీకరణకు ఏప్రిల్ 23 వరకు గడువు ఉందని, వినియోగించుకోవాలని మదనపల్లె పురపాలిక టీపీఎస్ రెడ్డెమ్మ సూచించారు. లేకపోతే నిర్మాణాలు చేపట్టే సమయాల్లో ఇబ్బందులు పడతారన్నారు.

అదనంగా చెల్లించాల్సిందే..

ప్రస్తుతం పట్టణ శివారులో 2.5 సెంట్ల భూమి రూ.30 లక్షలకు పైగా పలుకుతోంది. దీంతో కొందరు సామాజిక అవసరాలకు స్థలం వదలడం లేదు. పురపాలిక నుంచి అనుమతులు తీసుకోవడం లేదు. ఇలాంటి అనధికార లేఔట్లలో నిర్మాణాలు చేపడితే వీటికోసం మళ్లీ నగదు చెల్లించాల్సిందే. బెటర్‌మెంటు ఛార్జీలు, ఖాళీస్థలం (వీఎల్‌టీ) పన్ను చెల్లించి అనుమతులు పొందాలి.

ఇవీ నిబంధనలు

వ్యవసాయ భూమిలో లేఔట్ వేయాలంటే దాన్ని కమర్షియల్ కిందకు తీసుకురావాలి. భూమి విలువలో 14 శాతం పురపాలికకు చెల్లించాలి. 10 శాతం భూమి అవసరాలకు కేటాయించి పురపాలికకు అగ్రిమెంట్ అప్పగించాలి. ఈ ప్రక్రియ జరిగితే రోడ్లు, కాలువలు, విద్యుత్తు సౌకర్యాలు కల్పిస్తూ పురపాలిక అనుమతులు ఇస్తుంది.

లక్ష్యంతో చదివారు.. విజేతలయ్యారు

ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం, లక్కిరెడ్డిపల్లి, సోమల, న్యూస్‌టుడే: గ్రూప్-2 ఫలితాల్లో జిల్లాకు చెందిన పలువురు సత్తా చాటి ఉద్యోగాలు సొంతం చేసుకున్నారు.

వ్యవసాయ కుటుంబంలో...

సోమల మండలంలోని ఎగువపల్లెకు చెందిన గుట్ట శంకర, రాణమ్మల కుమారుడు సుబ్రహ్మణ్యం. వీరిది వ్యవసాయ కుటుంబం. 2019లో గ్రేడ్-5, 2020లో గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శుల పోస్టులు సాధించారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలోని కట్టకిందపల్లెలో విధులు నిర్వర్తిస్తున్నారు. గ్రూప్-2లో చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (అమరావతి) పోస్టుకు ఎంపికయ్యారు.

ఒకేసారి రెండు ఉద్యోగాలు..

ములకలచెరువు మండలం చౌడసముద్రం గ్రామానికి చెందిన యూసఫ్ గ్రామ సచివాలయంలో వ్యవసాయ సహాయకుడు. ఆయన తండ్రి చిన్నతనంలో మృతి చెందారు. తల్లి కూలి పనులకు వెళ్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివించారు. తొలుత గ్రామ సచివాలయంలో, ప్రస్తుతం గ్రూప్-2లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు. ఇదే సమయంలో ఇండియా బ్యాంక్‌లోనూ ఉద్యోగం వరించింది.

పాఠాలు బోధిస్తూ..

ములకలచెరువు మండలం శివరాంపల్లికి చెందిన నరసింహుడు, జానకమ్మ కుమారుడు ధనంజయనాయుడు. ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చెబుతూనే గ్రూప్-2 కోసం సాధన చేశాడు. ఆయన చదువు కోసం తండ్రి భూమి సైతం విక్రయించారు. ప్రస్తుత ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగం ధనంజయనాయుడును వరించింది.

ఎంబీఏ పూర్తిచేసి..

పెద్దతిప్పసముద్రం మండలానికి చెందిన డాక్టర్ కొమ్ము రాజేంద్ర, శైలజల కుమార్తె రూపాకృష్ణ. ఎంబీఏ పూర్తిచేసిన ఆమె గ్రూప్-2కు సాధన చేశారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దారుగా ఎంపికయ్యారు.

అక్క సహకారంతో..

పీటీఎం మండలం కొత్తపల్లికి చెందిన సురేష్ ప్రస్తుతం అదే మండలంలో సచివాలయ కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు. ఉద్యోగం చేస్తూనే తన సోదరి మాధవి సహకారంతో గ్రూప్-2కు సాధన చేశాడు. ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దారుగా ఎంపికయ్యాడు.

అధికారులు రాలేదని నిరసన

నిరసన తెలుపుతున్న కమిటీ సభ్యులు

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన మండల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరు కాలేదు. దీంతో గురువారం తహసీల్దారు కార్యాలయం ఎదుట కమిటీ సభ్యులు బైఠాయించి నిరసన తెలిపారు. కమిటీ సభ్యుడు అశోక్ మాట్లాడుతూ.. నెలకోసారి నిర్వహించే సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరుకాకపోతే సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. తర్వాత సమావేశానికి అందరూ వచ్చేలా చూస్తామని తహసీల్దారు రాము చెప్పడంతో నిరసన విరమించారు. నాయకులు శంకరప్ప, కృష్ణప్ప, నరసింహులు, శ్రీనివాసులు తదితరులున్నారు.

ఎరుకుల సంఘం కమిటీ నియామకం

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రంలో గురువారం ఎరుకుల సంఘం మండల కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా ఈశ్వరప్ప, గౌరవాధ్యక్షుడు: కృష్ణప్ప, గౌరవ సలహాదారు: అమరప్ప, ఉపాధ్యక్షులు: రామకృష్ణ, భాస్కర్, ప్రధానకార్యదర్శి: అశోక్, కార్యదర్శులు: రంజిత్, విజయ్‌కుమార్, కోశాధికారిగా సుబ్రహ్మణ్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఏఎంసీ అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, అధికారులు, నాయకులు

సోమల, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని ఏఎంసీ అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు పేర్కొన్నారు. దీనిలో భాగంగా పశుబీమా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఆవుకు రూ.288 చెల్లిస్తే బీమా రూ.30 వేలు వస్తుందన్నారు. మండలంలోని ఇరికిపెంటలో గురువారం పశువైద్యాధికారిణి చందనప్రియ ఆధ్వర్యంలో గోడప్రతులు ఆవిష్కరించారు. ఆవులు, గొర్రెలు, మేకలకు మందులు వేశారు.

ఇసుక తరలిస్తున్న వాహనాలు స్వాధీనం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మండలంలోని చిప్పిలి సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నుంచి ఇసుక తరలిస్తున్న పొక్లెయిన్, ట్రాక్టర్‌ను డీఈ వెంకటప్రతాప్, ఏఈ నాగరాజు గురువారం పట్టుకున్నారు. అనుమతి లేకుండా సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో ఇసుక తోడుతున్నట్లు గుర్తించారు. వేసవిలో సమస్య వచ్చే అవకాశం ఉందని, ఎవరైనా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీఐ సాయిప్రసాద్ బాధ్యతల స్వీకరణ



చౌడేపల్లె, న్యూస్‌టుడే: చౌడేపల్లె సర్కిల్ సీఐగా పి.సాయిప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రాంభూపాల్ బదిలీపై అనంతపురం వెళ్లారు. చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని సాయిప్రసాద్ పేర్కొన్నారు. స్టేషన్‌కు వచ్చిన బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఆయనకు చౌడేపల్లె, సోమల ఎస్సైలు ఆయనకు స్వాగతం పలికారు.

బోరుమంటున్నా.. వినపడదా..?

పుంగనూరు పట్టణ పరిధిలోని తోపుమఠం వద్ద నున్న చేతి పంపు కొన్ని రోజుల క్రితం పాడైంది. మరమ్మతులు చేయకపోవడంతో స్థానికులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం సమీప చెరువుల్లో నీరు పుష్కలంగా ఉన్నందున బోరు బాగు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. – న్యూస్‌టుడే, పుంగనూరు

ప్రారంభానికి ఎదురుచూపులు



మదనపల్లె మండలంలోని వేంపల్లెలో గత ప్రభుత్వ హయాంలో రూ.21.8 లక్షలతో రైతు భరోసా కేంద్రం నిర్మించారు. పనులు పూర్తయి రెండేళ్లకు పైగా అవుతున్నా భవనాన్ని ప్రారంభించలేదు. భవనం పేరు సైతం మార్చలేదు. భవనం సైతం పాడవుతోంది. – న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణం

దుర్వాసన.. దోమలతో అవస్థలు

వాల్మీకినగర్ నుంచి మంజునాథకాలనీకి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో మురుగు నిలిచిపోయింది. అటుగా వెళ్లే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దారి పక్కనే చెత్తకుప్పలు ఉండటంతో దుర్వాసన వస్తోంది. మంజునాథకాలనీలో సుమారు 500 ఇళ్లున్నా అధికారులు శుభ్రత చర్యలు చేపట్టడం లేదు. – న్యూస్‌టుడే, మదనపల్లె పట్టణం

పట్టుతప్పితే ప్రమాదమే!

ములకలచెరువు మండలంలోని దేవుళచెరువు నుంచి తంబళ్లపల్లె వెళ్లే మార్గంలో వంతెన ప్రమాదకరంగా మారింది. దేవుళచెరువు సమీపంలో వంతెన నిర్మించారు. ఇరువైపులా రక్షణ దిమ్మెలు లేక చోదకులు అదుపుతప్పి పడిపోతున్నారు. నిత్యం వాహనాల రాకపోకలతో పాటు పాఠశాల విద్యార్థులు వెళ్తుంటారు. రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ములకలచెరువు

వానరాల బీభత్సం

ఆసుపత్రిలో పాడైన పైకప్పు

కంటి విభాగం వైద్యులు ఉండే గది పరిస్థితి

మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో కోతులు బీభత్సం సృష్టించాయి. గత ప్రభుత్వ హయాంలో పైభాగంలో వైద్య కళాశాలకు అనుబంధంగా తరగతుల నిర్వహణకు, చికిత్సలు అందించేందుకు రూ.9 కోట్లతో గదులు నిర్మించారు. ఇక్కడ పైకప్పును రేకులతో ఏర్పాటు చేశారు. గోడ, రేకుల మధ్య ఖాళీ స్థలంలో కోతులు ఉంటున్నాయి. గురువారం వార్డులు, ఓపీ గదుల వద్ద హల్‌చల్ చేశాయి. పలు నిర్మాణాలను ధ్వంసం చేశాయి. పైకప్పు చుట్టూ వల ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ఎప్పటికప్పుడు దాడులు చేస్తున్నా ఎందుకు అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, మదనపల్లె వైద్యం**

ఏకపక్షంగా నిధులు కేటాయిస్తే ఎలా?

ఎంపీడీవో అబ్దుల్ షుకూర్‌తో చర్చిస్తున్న తెదేపా నాయకులు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మండలంలో అభివృద్ధి పనులకు నిధులు ఏకపక్షంగా కేటాయిస్తే ఎలా అని తెదేపా నాయకులు ఎంపీడీవో అబ్దుల్ షుకూర్‌ను ప్రశ్నించారు. మొత్తం రూ.70 లక్షల నిధులు వివిధ పనులకు కేటాయిస్తూ మండల తీర్మానం జరిగింది. దీనిపై ఎంపీడీవో తెదేపా నాయకులు ప్రశ్నించారు. తమ అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోలేదని అభ్యంతరం తెలిపారు. ప్రజా సమస్యలు పరిశీలించకుండా తీర్మానం చేయడమేంటని నిలదీశారు. జాబితా పరిశీలించి చర్యలు చేపడతామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. నాయకులు కె.శ్రీనివాసులు, నారాయణస్వామిరెడ్డి, డి.కుమార్, బి.వెంకట్రమణ, ప్రకాశ్ ఉన్నారు.

రేపు సీతారాముల కల్యాణం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: తితిదే ఆధ్వర్యంలోని స్థానిక పట్టాభిరామాలయంలో ఈనెల 31న శ్రీరాముడి జన్మ నక్షత్రం పురస్కరించుకుని సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయాధికారి నాగరాజు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు జరిగే కల్యాణోత్సవ ఆర్జిత సేవ టికెట్లు ఆలయ ప్రాంగణంలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. దంపతులకు స్వామివారి వస్త్రాలతో పాటు ప్రసాదాలను ఉచితంగా అందజేస్తామని చెప్పారు. భక్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవంలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిత్రపటం లేకుండా వేడుకలు జరుపుకొని అంబేడ్కర్‌ను అవమానించేలా వ్యవహరించడం బాధాకరమని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధరణికుమార్ ధ్వజమెత్తారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్వర్వులను అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్లకు ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు.

33 పనులు.. 9 టెండర్లు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో 33 పనులకు టెండర్లు ఆహ్వానిస్తే తొమ్మిది చేసేందుకు మాత్రమే గుత్తేదారులు టెండర్లు వేశారు. పురపాలికలో రూ.4.20 కోట్ల సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీరోడ్లు, కాలువలు నిర్మించడానికి టెండర్లు ఆహ్వానించారు. గురువారం ఓపెన్ చేయగా కేవలం 9 పనులకే టెండర్లు ఉన్నాయి.

రోడ్డు పనుల్లో నాణ్యత తప్పనిసరి

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: మండలంలో జరుగుతున్న సిమెంటు రోడ్ల పనుల్లో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని పీఆర్ డీఈ శివప్రసాద్ పేర్కొన్నారు. వెంగళవారికురవపల్లె సమీపంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద రూ.14 లక్షలతో జరుగుతున్న రోడ్డు పనులు చేస్తున్నారు. నిత్యం పర్యవేక్షిస్తూ నాణ్యతగా చేపట్టాలని పీఆర్ఏఈ నాగరాజ, ఇంజినీరింగ్ సహాయకురాలు మమతను ఆదేశించారు.

మూఢనమ్మకాలతో నష్టం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని కాగతి పాఠశాలలో ఎంఈవోలు కేశవరెడ్డి, తిరుమలమ్మ అవగాహన కల్పించారు. మూఢనమ్మకాలతో నష్టం ఉందన్నారు. పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న జగదీప్ గత ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. కొందరు క్షుద్రపూజలు చేసి బాలుడి ప్రాణాలు తీసేశారని, మిగిలిన వారు రావడం మానేశారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంఈవోలు సమావేశమై అవగాహన కల్పించారు. హెచ్ఎం దామోదర్ ఉన్నారు.

12 మంది జూదరులపై కేసులు

సోమల, నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: సోమల మండలంలోని కందూరు మార్గంలో గురువారం సాయంత్రం జూదం ఆడుతున్న వారిపై ఎస్సైలు రమేష్, నాగేశ్వరరావు, సిబ్బంది దాడి చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకొని రూ.8,720 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సైలు చెప్పారు. ✤ నిమ్మనపల్లె మండలంలోని సింగరయ్యగారిపల్లెలో జూదం ఆడుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

మదనపల్లె పట్టణం: 80085 74611
తంబళ్లపల్లె: 94416 29636
పుంగనూరు: 80085 74622
(10 AM TO 1 PM)

? అంకిశెట్టిపల్లె పంచాయతీ గాంధీపురం నుంచి మదనపల్లె పట్టణానికి వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. **- ప్రసాద్** ● క్షేత్రస్థాయిలో పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **- తాజ్‌మస్రూర్, ఎంపీడీవో** ? కొత్తిండ్లు పంచాయతీ తాళ్ల సుబ్బన్న కాలనీలో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. రోడ్లపై మురుగు పారుతోంది. **- భానుప్రకాశ్** ● పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. **- షర్ఫుద్దీన్, కార్యదర్శి** ? రంగారెడ్డికాలనీ సరిహద్దు ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. **- సంపూర్ణ** ● దీపాలు బాగు చేయిస్తాం. **- భారతి, డిప్యూటీ ఎంపీడీవో** ? వలసపల్లె పంచాయతీ ఇందిరమ్మ కాలనీలోని అంతర్గత మార్గాల్లో మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. **- రెడ్డెప్ప** ● మురుగు నిలవకుండా చర్యలు చేపడతాం. **- తిరుపాల్‌నాయక్, డిప్యూటీ ఎంపీడీవో**

– న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణం

? పట్టణ పరిధిలోని నక్కబండలో పది వీధి దీపాలు వెలగడం లేదు. బాగు చేయాలి. **- నవాజ్** ● దీపాలు బాగు చేయిస్తాం. **- మహేష్, డీఈఈ – పుంగనూరు**

? గురికానివారిపల్లెలో పైపులైను పాడై తాగునీటి సమస్యలు ఏర్పడుతున్నాయి. - స్థానికులు ● పైపులు బాగు చేయిస్తాం. **- జయశంకర్, ఇన్‌ఛార్జి కార్యదర్శి - సోమల**

పైపులు బాగు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: కందుకూరు తేరు వీధిలో పైపులు పాడై నీరు వృథా అవుతోందని 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. ఏఈ బాలచంద్రాచారి స్పందించి పైపులు బాగు చేయించారు.

పుంగమ్మ చెరువు కన్నీరు

రాత్రికిరాత్రి గోతులు, పూడ్చివేత పనులు

చెరువులో రాతి స్తంభాలు పాతేందుకు ఏర్పాటు

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు పట్టణ ప్రజలకు సాగు, తాగునీరు అందించే పుంగమ్మ చెరువు ఉనికి కోల్పోతోంది. అక్రమార్కులు బుధవారం రాత్రికిరాత్రి మట్టి తీసుకొచ్చి చెరువు పూడ్చివేత చర్యలు చేపట్టారు. రాత్రి కంచె వేసేందుకు గోతులు తీశారు. గురువారం ఉదయం సుమారు ఎకరా విస్తీర్ణంలోని చెరువును మట్టితో పూడ్చి వేశారు. ఈ క్రమంలో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్, స్థానికులు కలిసి పనులు అడ్డుకున్నారు. తహసీల్దారు, నీటిపారుదల, పురపాలక అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు.

50 ఎకరాల ఆక్రమణ.. పట్టణానికి ఆయువు పట్టుగా ఉన్న పుంగమ్మ చెరువు విస్తీర్ణం 454 ఎకరాలు. దీని కింద 580 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇప్పటికే భవనాలు, రోడ్ల నిర్మాణంతో 50 ఎకరాల మేర చెరువు ఆక్రమణకు గురైంది. గత తెదేపా, వైకాపా పాలనలో మంత్రులు, అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడుసార్లు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి స్పందన రావడం లేదని స్థానికులు వాపోతున్నారు.

లక్ష్యం చేరని.. రూ.లక్షల ఖర్చు

పునాదుల దశలో ఆగిపోయిన నిర్మాణం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మండల కేంద్రం బి.కొత్తకోటలో రైతులు వినియోగించుకునేందుకు నిర్మాణం తలపెట్టిన వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ కేంద్రం నిర్మాణం అసంపూర్తిగా మిగిలింది. మూడేళ్ల క్రితం కేంద్రం మంజూరవగా.. ఉద్యాన శాఖ ఆర్థిక సహకారంతో రైతు ఉత్పాదక సంస్థ (ఎఫ్‌పీవో) ఆధ్వర్యంలో నిర్మాణం తలపెట్టారు. పనులు ప్రారంభించి పిల్లర్లు వేశారు. తర్వాత నిధులు విడుదల కాక నిలిచిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసుకునే కేంద్రం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఎఫ్‌పీవోల ఆధ్వర్యంలో పనులు పూర్తి చేస్తే బిల్లులు చెల్లిస్తామని ములకలచెరువు ఉద్యాన శాఖాధికారి భీమేష్ తెలిపారు.

ఇవీ వివరాలు..

- ❖ కేంద్రం: వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ
- ❖ మంజూరైన సంవత్సరం: 2022
- ❖ ఉపయోగం: పంట ఉత్పత్తులు భద్ర పర్చుకోవడంతో పాటు ఎరువులు, క్రిమిసంహారక మందుల విక్రయాలు చేపట్టవచ్చు.
- ❖ మొత్తం రైతులు: 1680 మంది
- ❖ కేంద్రం సామర్థ్యం: 40 నుంచి 50 టన్నులు
- ❖ నిధులు: రూ.14 లక్షలు
- ❖ ఖర్చు: రూ.3.75 లక్షలు

వాహనం ఢీకొని వృద్ధురాలికి గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: వాహనం ఢీకొని వృద్ధురాలు తీవ్రంగా గాయపడ్డారు. మదనపల్లె పట్టణంలోని నీరుగట్టువారిపల్లె మాయాబజార్‌వీధికి చెందిన జహారాబీ (70) నడిచి వెళ్తుండగా.. ఫంక్షన్‌హాలు సమీపంలో వాహనం ఢీకొని వెళ్లిపోయింది. తీవ్రగాయాలైన ఆమెను తిరుపతికి రిఫర్ చేశారు. ✶ **చలిమంటలో పడటంతో..** చౌడేపల్లె మండలంలోని మేలిపట్లకు చెందిన మోహన్ గురువారం ఉదయం గ్రామంలో చలిమంట వద్ద కూర్చొని ఉండగా మూర్ఛ రావడంతో మంటలో పడిపోయారు. తీవ్రగాయాలైన ఆయనను కుటుంబ సభ్యులు మదనపల్లె తరలించారు. ✶ **కారు బోల్తాపడి.. రామసముద్రం:** మదనపల్లె వెళ్లే దారిలో జంగాలపల్లె వద్ద గురువారం కారు అదుపుతప్పి వంకలో బోల్తా పడింది. చెంబకూరుకు చెందిన సాయికి స్వల్ప గాయాలయ్యాయి.

ఏనుగుల దాడిలో పంటలు ధ్వంసం

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పాళెం పంచాయతీలో ఏనుగులు పంటలను ధ్వంసం చేస్తున్నాయి. బుధవారం రాత్రి కోటపల్లెలో వెంకట్రామ్, నరేష్, వెంకటరత్నం, వెంకట్రామయ్యకు చెందిన మామిడి చెట్లు నాశనం చేశాయని రైతులు వాపోతున్నారు. దూరంగా తరలించాలని కోరారు.



శుభస్వీకరణ

మరుమల్లె లాంటి స్వచ్ఛమైన మనసుతో, వెన్నెల లాంటి చల్లనైన మాటలతో, మాటలకందని మమతానురాగాలతో అందరికీ ఆప్యాయతానురాగాలను పంచి మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసిన శ్రీమతి గంగారపు శారదాదేవి గారు 21-01-2026 బుధవారం స్వర్గస్తులైనారు. తదుపరి వీరి కర్మక్రియలు : 31-01-2026 శనివారం ఉదయం 10.30 గంటలకు మదనపల్లె టౌన్, నెం : 16/397-ఎ, క్రిష్ణా నిలయం నిమ్మనపల్లి రోడ్డులో మా స్వగృహం నందు జరుపబడును. మధ్యాహ్నం 12.30 గంటలకు మదనపల్లి టౌన్ పుంగనూరు రోడ్డు రిలయన్స్ పెట్రోల్ బంక్ దగ్గర హరేక్రిష్ణ ఫంక్షన్‌హాల్ నందు వైకుంఠ సమారాధన జరుపబడును.

శోకతప్త హృదయాలతో...

శ్రీమతి గంగారపు శారదాదేవి గారు B.A.,
W/o Late గంగారపు జనార్ధన చౌదరి, B.A. B.E.,
జననం : 14-02-1937 మరణం : 21-01-2026

కుమారుడు : గంగారపు నవీన్‌కుమార్ చౌదరి కోడలు : శ్రీమతి గంగారపు సునీతదేవి, BA.,
ఛైర్మన్ : శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవస్థానం, మదనపల్లె
మనవడు : గంగారపు వెంకటపునీత్ చౌదరి (USA)

కుమార్తె : శ్రీమతి రాటకొండ వాణి
అల్లుడు : కీ॥శే॥ రాటకొండ రాజేంద్రప్రసాద్, M.E.,
కుమార్తె : తలపనేని వీణ, (USA)
అల్లుడు : తలపనేని గురునాథ నాయుడు, M.S.(USA)

తమ్ముడు : కీ॥శే॥ రాటకొండ రాజశేఖర్ నాయుడు, B.Com.,
మరదలు : శ్రీమతి రాటకొండ లక్ష్మి
తమ్ముడు : రాటకొండ వెంకటేశ్వర్లు నాయుడు, B.Sc.,
మరదలు : శ్రీమతి రాటకొండ యశోద
తమ్ముడు : జస్టిస్ రాటకొండ మురళి, Rtd., District Judge, Ex. NCLT Member, HYD
మరదలు : శ్రీమతి రాటకొండ ఉమాదేవి

(c) eenadu

టైగర్ రొయ్య సాగుకే మొగ్గు

బాపట్ల, కర్లపాలెం, న్యూస్‌టుడే

ఆక్వా కొత్త సీజన్ ప్రారంభమవుతోంది. జిల్లాలోని ప్రధాన రంగాల్లో ఆక్వా రంగం ఒకటి. వేసవి సీజన్లో టైగర్ రకం రొయ్యల సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో నాణ్యమైన రొయ్య పిల్లలకు డిమాండ్ ఉంది. సాగుదారులు పాండిచ్చేరి, నెల్లూరు హేచరీలకు ముందస్తుగా చెల్లింపులు చేసి సీడ్‌ను బుక్ చేసుకున్నారు. ఫిబ్రవరి మొదటివారం నుంచి చెరువుల్లో పిల్లల్ని వేయనున్నారు.

నిజాంపట్నంలో సాగుకు సిద్ధం చేస్తున్న చెరువు

30 వేలకు పైగా ఎకరాల్లో

జిల్లాలో 30 వేలకు పైగా ఎకరాల్లో ఆక్వా సాగవుతోంది. రేపల్లె, నిజాం పట్నం, నగరం, పిట్టలవానిపాలెం, కర్లపాలెం, బాపట్ల, చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల్లో సాగు విస్తరించి ఉంది. సాధారణంగా 60 శాతం వనామీ, 40 శాతం టైగర్ రొయ్యలు వేస్తారు. వనామీ రకం రొయ్యలు ఎక్కువగా అమెరికాకు ఎగుమతి చేస్తుంటారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల ప్రభావంతో ఆ దేశానికి ఎగుమతులు చాలా వరకు నిలిచిపోయాయి. స్టాంప్ డ్యూటీ కలిపితే సుంకాల భారం 59 శాతానికి చేరింది.

పడిపోయిన వనామీ ధరలు

సుంకాల భారంతో ఎగుమతిదారులు కొనుగోళ్లు ఆపివేయడంతో గత ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో స్థానిక మార్కెట్లో వనామీ రొయ్యల ధరలు పడిపోయాయి. వైరస్‌ల విజృంభణ, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తుపానులతో దిగుబడులూ తగ్గిపోయాయి. వనామీ సాగు చేసిన రైతులు భారీగా నష్టపోయారు. ఎకరాకు రూ. రెండు నుంచి మూడు లక్షల వరకు నష్టం వచ్చి అప్పుల పాలయ్యారు. డిసెంబరులో ధర పెరిగినా అప్పటికి రైతుల వద్ద పంట లేదు.

వీరికి లాభాలు.. గతేడాది టైగర్ రొయ్యలు సాగుచేసిన వారు మాత్రం లాభాలు గడించారు. ఈ రకం రొయ్యలు అమెరికాకు పెద్దగా ఎగుమతి కావు. అందుకే సుంకాల ప్రభావం పడలేదు. వీటిని ఎక్కువగా చైనా, గల్ఫ్, తూర్పు ఆసియా, యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేస్తుంటారు. స్థానిక మార్కెట్లో ధరలు స్థిరంగా కొనసాగాయి. నాణ్యమైన సీడ్ వేసిన సాగుదారులకు దిగుబడులు బాగా రావడంతో ఎకరాకు రూ.మూడు లక్షల వరకు లాభం వచ్చింది.

❖ కొత్త సీజన్‌లో 70 శాతం మంది రైతులు టైగర్ రకం రొయ్యల సాగుకు ఆసక్తి చూపుతున్నారు. చెరువులను సిద్ధం చేస్తున్నారు. అయితే నాణ్యమైన సీడ్ లభిస్తేనే దిగుబడులు బాగా వచ్చి ఆదాయం సమకూరుతుంది. సీడ్ విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మత్స్య శాఖ డీడీ గాలిదేముడు సూచిస్తున్నారు. సీడ్ పరీక్ష చేయించి నాణ్యత బాగా ఉందని నిర్ధారించిన తర్వాతే కొనుగోలు చేసి చెరువుల్లో వేయాలన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ఆదర్శ నమూనా స్మార్ట్ కిచెన్ పరిశీలన

చెన్నూరు, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా చెన్నూరు మండలం కొండపేటలో నూతనంగా చేపడుతున్న ఆదర్శ నమూనా స్మార్ట్ కిచెన్‌ను గురువారం బాపట్ల, కృష్ణా జిల్లాల కలెక్టర్లు వినోద్‌కుమార్, డి.కె.బాలాజీ పరిశీలించారు. వంటగది, నీటి వసతి, బయో గ్యాస్, ర్యాంపు, గదుల విస్తీర్ణం, రహదారి సౌకర్యం తదితరాలను పరిశీలించారు. స్మార్ట్ కిచెన్ నమూనా, ఖర్చు చేస్తున్న నిధుల వివరాల్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

నిజాంపట్నం హార్బర్ విస్తరణ కుదింపు!

బాపట్ల, న్యూస్‌టుడే

నిజాంపట్నం హార్బర్ విస్తరణ పనులకు గ్రహణం పట్టింది. భూ సమస్య కారణంగా కొత్త జెట్టీని అసంపూర్తిగా నిర్మించి వదిలేశారు. పరిపాలన, మత్స్యకారుల విశ్రాంతి, పడవల మరమ్మతుల భవనాల నిర్మాణం ప్రారంభమే కాలేదు. అటవీ భూముల సేకరణ క్లిష్టతరంగా మారింది. ఈ క్రమంలో ఇప్పటివరకు చేపట్టని రూ.200 కోట్ల విలువైన పనులు రద్దు చేయాలని ప్రతిపాదించారు. దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

అసంపూర్తిగా కొత్త జెట్టీ నిర్మాణం

❖ కేటాయించిన నిధులు:రూ.451 కోట్లు
❖ పనులు ప్రారంభమైంది:2022
❖ పూర్తయిన పనుల శాతం: 60
❖ పూర్తి చేయాల్సింది: 2026

రూ.200 కోట్ల విలువైన పనుల రద్దుకు ప్రతిపాదన

నిజాంపట్నం జిల్లాలో పెద్ద చేపల రేవు. నాలుగు దశాబ్దాల క్రితం పాత జెట్టీలో 80 వేట పడవలు నిలపడానికి మాత్రమే అవకాశం ఉంది.

సాగర్‌మాల ప్రాజెక్టు కింద హార్బర్ విస్తరణ పనులు చేపట్టారు. సముద్రంలోకి 1.50 కి.మీ. పొడవున రిటైనింగ్ గోడలు నిర్మించారు. కొత్త జెట్టీ పూర్తిగా నిర్మిస్తే 250 వేట పడవలు నిలపడానికి అవకాశం ఉంటుంది. తుపాన్లు, విపత్తుల సమయంలో పడవలు నిలుపుకోవచ్చు. విస్తరణ పనులు పూర్తి చేయడం ద్వారా ఏటా రూ.250 కోట్ల విలువైన చేపలు ఎగుమతి చేయాలన్నది లక్ష్యం.

భూసేకరణ కొలిక్కి రాక..

వేట పడవల తయారీ, మరమ్మతులకు డాక్‌యార్డు, వలల మరమ్మతులకు షెడ్డు, మత్స్యకారుల విశ్రాంతి భవనం, మరుగుదొడ్లు, డ్రై ప్లాట్‌ఫామ్స్ నిర్మించాల్సి ఉంది. ఇందుకు తొంభై ఎకరాల అటవీ భూమి కావాలని ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపించారు. ఈ ప్రక్రియ కొలిక్కి రానందున వీటి నిర్మాణాలు రద్దు చేయాలని ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించారు. పనులు చేస్తున్న గుత్తేదారు సంస్థకు రూ.13 కోట్ల మేర బిల్లులు చెల్లించాల్సి ఉండటంతో ఆ సంస్థ పనులు నిలిపివేసింది.

❖ ప్రస్తుతం రెండెకరాల్లో కొత్త జెట్టీని అసంపూర్తిగా నిర్మించి వదిలేశారు. ఇంకా 70 మీటర్ల స్థలం కావాల్సి ఉంది. అసంపూర్తిగా ఉన్న జెట్టీతో పాటు బ్యాక్ వాటర్‌లో కొండరాళ్ల గోడ పనులు పూర్తి చేసి హార్బర్ విస్తరణ ప్రాజెక్టును ముగించాలన్న ఆలోచనలో ఉన్నారు. హార్బర్ విస్తరణ పనుల తుది దశ నిర్మాణానికి కావాల్సిన అటవీ భూముల కేటాయింపు జరగలేదని మత్స్యశాఖ డీడీ గాలిదేముడు తెలిపారు. ఇప్పటివరకు ప్రారంభించని పనులు రద్దు చేసి. . అసంపూర్తిగా ఉన్న జెట్టీ, బ్యాక్ వాటర్‌లో టెట్రాపాడ్‌ల నిర్మాణాన్ని మాత్రమే పూర్తి చేయనున్నట్లు వివరించారు.

గరుడ వాహనంపై.. సింహ రూపుని వైభవం

మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గురువారం భీష్మ ఏకాదశి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా బంగారు గరుడ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి గ్రామోత్సవం ఆలయ మాడ వీధుల నుంచి ప్రారంభమై.. మిద్దె కూడలి, పెదకోనేరు మీదుగా దేవస్థానానికి చేరుకుంది. భక్తులు స్వామివారిని దర్శించుకుని పులకించారు. ఈవో కోగంటి సునీల్‌కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

- న్యూస్‌టుడే, తాడేపల్లి, మంగళగిరి

ఉగాదికి గృహయోగం

జాండ్రపేట (చీరాల అర్బన్), న్యూస్‌టుడే

ఇళ్లు కాదు... ఊళ్లు నిర్మిస్తున్నామని గత ప్రభుత్వ పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చారు. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో పట్టాలు ఇవ్వడంతో ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు అదనపు సాయం అందించడం.. ఇబ్బందులు తొలగించడంతో ఇళ్ల పనులు ప్రస్తుతం వేగవంతమయ్యాయి. రెండు నెలల కిందట జిల్లాలో మూడు వేల పైచిలుకు గృహాల్లో ప్రవేశాలు నిర్వహించారు. ఉగాది రోజు 6,481 గృహాల్లో సామూహిక ప్రవేశాలకు అధికారులు చర్యలు చేపట్టారు. బిల్లుల చెల్లింపులో ఆలస్యం లేకుండా చూడటమే కాకుండా నిర్మాణాలు వేగంగా జరిగేలా చూస్తున్నారు. ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా ఇస్తున్నారు.

శరవేగంగా ఇళ్ల నిర్మాణ పనులు

నియోజకవర్గాల వారీగా లక్ష్యాలు	
బాపట్ల	1373
పర్చూరు	891
చీరాల	429
రేపల్లె	715
వేమూరు	3,073

లక్ష్యం మేరకు పూర్తి చేస్తాం... 'ఉగాది రోజు 6,481 గృహాల్లో ప్రవేశాలు కల్పించాలనే లక్ష్యం పనిచేస్తున్నాం. గోడలు, శ్లాబు దశలోని నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిసారించాం. దీనిపై ప్రతివారం మండల స్థాయి సిబ్బందితో సమీక్ష చేస్తున్నాం. బిల్లులు అప్‌లోడ్ చేసిన రెండు రోజుల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నగదు జమవుతోంది' అని గృహ నిర్మాణ సంస్థ పీడీ ఏమినేని వెంకటేశ్వరరావు తెలిపారు.

పంట కోత ప్రయోగాన్ని పరిశీలిస్తున్న జేడీఏ విజయనిర్మల, ఏవోలు జయశ్రీ, శారద

పక్కాగా పంట కోతల ప్రయోగం

బేతపూడి (బాపట్ల), న్యూస్‌టుడే: పంట కోతల ప్రయోగాలు పక్కాగా నిర్వహించడం ద్వారా ధాన్యం దిగుబడులపై కచ్చితమైన అంచనా నివేదిక రూపొందించాలని జేడీఏ విజయనిర్మల అన్నారు. మండలంలోని బేతపూడి, వెదుళ్లపల్లి, మురుకుండపాడులో రైతుల వరి పొలాల్లో గురువారం నిర్వహించిన పంట కోత ప్రయోగాలను ఆమె పరిశీలించారు. మొంథా తుపానుతో పంట దెబ్బతిన్న ప్రాంతాల్లో ధాన్యం సగటు దిగుబడి ఎకరాకు 22 బస్తాలు వస్తున్నట్లు తెలిపారు. రబీ పంటల సాగుకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులకు ఎక్కడా కొరత లేదన్నారు. ఏవోలు జయశ్రీ, శారద పాల్గొన్నారు.

సాఫ్ట్‌గా సత్తా

సౌత్‌జోన్ పోటీల్లో ఏఎన్‌యూ జట్టుకు ప్రాతినిధ్యం

చిన్నతనం నుంచి తల్లిదండ్రుల కష్టాన్ని చూసిన ఆ యువకుడు చక్కగా చదివి ఉన్నతంగా ఎదగాలని నిర్ణయించుకున్నాడు. క్రీడారంగంలో ఉన్నత స్థానాలకు చేరుకొని పీడీ కావాలని లక్ష్యం ఏర్పరచుకున్నాడు. అందుకు సాఫ్ట్‌బాల్ క్రీడను ఎంచుకున్నాడు. వినుకొండ మండలం ఎ.కొత్తపాలెం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు కోటేశ్వరరావు, రాణి దంపతుల కుమారుడు **మల్లవరపు ఏసుబాబు** నరసరావుపేట వాగ్దేవి డిగ్రీ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్నాడు. సాఫ్ట్‌బాల్‌లో స్కూల్, కాలేజీ స్థాయిల్లో నిర్వహించిన పోటీల్లో సత్తాచాటి అందరి దృష్టిని ఆకట్టుకున్నాడు. క్యాచర్‌గా నైపుణ్యం పెంచుకోవడానికి, జట్టులో స్థానం పదిలం చేసుకోవడానికి శిక్షకుల వద్ద మెలకువలు నేర్చుకున్నాడు. 2024-25లో నెల్లూరులో జరిగిన ఆలిండియా విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొన్నాడు. ఈ ఏడాది ఏఎన్‌యూ జట్టుకు ఎంపికై నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న శిబిరంలో శిక్షణ పొందుతున్నాడు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మహారాష్ట్రలోని అమరావతి విశ్వవిద్యాలయంలో జరిగే పోటీల్లో ఏఎన్‌యూ జట్టు తరఫున ఆడనున్నాడు.

- న్యూస్‌టుడే, నరసరావుపేట క్రీడలు

పట్టణాల్లో ఎగ్‌మార్ట్‌లు

కోడిగుడ్లతో తయారుచేసే ఉత్పత్తుల విక్రయం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ప్రతిరోజూ గుడ్డు తినండి.. ఆరోగ్యంగా ఉండండి అంటూ నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ(ఎన్ఈసీసీ) విస్తృత ప్రచారం చేస్తోంది. కోడి గుడ్లతో తయారు చేసే ఉత్పత్తుల విక్రయంతో పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక తోడ్పాటు అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ఎగ్‌మార్ట్‌లకు రూపకల్పన చేసింది. వీటి ఏర్పాటులో ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనుంది. జిల్లాలోని అన్ని పట్టణాల్లో ఎగ్‌మార్ట్‌ల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

❖ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు మహిళల ఆర్థిక స్వావలంబనకు వెన్నుదన్నుగా నిలిచేలా ఎగ్‌మార్ట్ కియోస్క్‌లు ఏర్పాటు చేయనున్నారు. కోడిగుడ్లతో వివిధ రకాల ఆహార ఉత్పత్తుల తయారీలో నైపుణ్యం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

❖ ఎగ్‌మార్ట్ కియోస్క్ ఏర్పాటుకు ఎంపిక చేసిన మహిళలకు శిక్షణ ఇవ్వనున్నారు. మార్కెటింగ్‌పై కూడా అవగాహన కల్పించనున్నారు.

❖ జిల్లాలోని చిలకలూరిపేట, నరసరావుపేట పట్టణాల్లో ఒక్కోచోట రెండు చొప్పున నాలుగు ఎగ్‌మార్ట్ కియోస్క్‌లు ఏర్పాటు చేయాలనేది లక్ష్యం. సత్తెనపల్లి, వినుకొండ, పిడుగురాళ్ల, మాచర్ల పురపాలికలు, దాచేపల్లి, గురజాల నగర పంచాయతీల్లో ఒకటి చొప్పున ఏర్పాటుచేయనున్నారు. జిల్లాలో 10 ఎగ్‌మార్ట్‌ల ఏర్పాటుకు మెప్మా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

విశిష్ట గుర్తింపు.. పథకాల వర్తింపు

రైతన్నలూ ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోండి

రేపల్లె అర్బన్, కర్లపాలెం, న్యూస్‌టుడే

రైతులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియ చేపట్టింది. అసైన్డ్ పొలాలు మినహా సాగు భూమి ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తారు. పీఎం కిసాన్‌తో పాటు భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది తప్పని సరికానుందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

రైతు సేవా కేంద్రాల్లో నమోదు.. రైతుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు (యూనిక్ ఐడీ) సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రక్రియను గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో ఏడాది నుంచి వీఏఏలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని 25 మండలాల్లో 2,03,662 మంది రైతులకు గాను 1,65,296 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆధార్ కార్డు నంబరు, భూమి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌తో అనుసంధానం చేసిన చరవాణి వివరాలు ఇస్తే నమోదు చేస్తారు. అనంతరం రైతు ఇచ్చిన చరవాణికి 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది.

ఇదీ ప్రయోజనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం, ఎరువుల రాయితీ, పంటల బీమా, దిగుబడుల విక్రయాలతో పాటు అవసరమైన పంట రుణాలు పొందడానికి ఈ సంఖ్య తప్పని సరికానుంది.

సిబ్బందిని సంప్రదించాలి.. 'ప్రభుత్వ పథకాలు వర్తింపజేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి. భవిష్యత్తులో దీనినే ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో రైతులందరూ సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి నమోదు చేయించుకోవాలి. తద్వారా పీఎం కిసాన్ నిధులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమవుతాయి' అని వ్యవసాయశాఖ రేపల్లె సహాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మి తెలిపారు.

ఆదమరిస్తే చెరువులోకే!

చిత్రంలోని రోడ్డు వెంబడి చెరువు అక్కాయిపాలెం- కఠారిపాలెం మధ్య ఉంది. మూగజీవాల కోసం ఏళ్ల కిందట దీన్ని ఏర్పాటుచేశారు. తీరం పర్యాటకంగా అభివృద్ధి చెందడంతో పాటు ఈ మార్గంలో సాగర సాయి ఆలయం, హోం స్టేలు ఉన్నందున రాకపోకలు పెరిగాయి. పగలు సరే. రాత్రివేళ వాహన చోదకులు ఏమాత్రం అజాగ్రత్తగా నడిపినా చెరువులోకి దూసుకెళ్లడం ఖాయం. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వెంట రక్షణ గోడ నిర్మిస్తే ప్రమాదాల బారిన పడకుండా ఉండే అవకాశం ఉందనే అభిప్రాయాన్ని వాహన చోదకులు వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, వేటపాలెం

స్పర్శ లేదా జాగ్రత్త!

నేటి నుంచి కుష్ఠుపై ప్రత్యేక కార్యక్రమం

సత్తెనపల్లి, బాపట్ల, న్యూస్‌టుడే: వివక్షను అంతం చేద్దాం.. గౌరవాన్ని కాపాడదాం నినాదంతో కుష్ఠుపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ లెప్రసీ విభాగం సిద్ధమైంది. ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు 'స్పర్శ' పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టబోతోంది. వికసిత్ భారత్ అభియాన్ సందర్భంగా రాష్ట్రాన్ని కుష్ఠు రహితంగా మార్చడంలో ప్రజలందరిని భాగస్వాములను చేయనుంది.

✦ కుష్ఠు వ్యాధిని సులభంగా గుర్తించవచ్చు. ప్రభుత్వం ఉచితంగా అందించే ఎండీటీ ఔషధాలతో నయం చేయగలిగిన వ్యాధి ఇది. కుష్ఠు బారినపడిన వారి కుటుంబ సభ్యులపై వివక్ష చూపించకుండా ఉండటం, అవగాహనతో వ్యాధి వ్యాప్తికి కళ్లెం వేసే చర్యల్ని స్పర్శతో చేపట్టనున్నారు.

✦ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, చెవులపై, వీపుపై నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూత పడకపోవడం, ముక్కుదిబ్బడ, ముక్కు నుంచి రక్తం కారడం, కాళ్లు, చేతులు తిమ్మిర్లు కలిగి ఉండటం, పాదాల వాపు, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ లేకపోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, చేతుల నుంచి వస్తువులు జారిపోవడం, కాళ్ల చెప్పులు జారిపోవడం, తెలియకుండానే చేతులు, కాళ్లలో బొబ్బలు రావడం, చేతివేళ్లు, కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలుంటే వివిధ పరీక్షలు చేసేందుకు ఇంటింటికి వచ్చే ఆరోగ్య కార్యకర్తలకు చూపించాలి. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల్లో ఎండీటీ మందులు ఉన్నాయి. ప్రాథమిక దశలోనే కుష్ఠు లక్షణాలు గుర్తిస్తే వ్యాధిని నయం చేయడం సులభమని పల్నాడు జిల్లా డీఎంహెచ్‌వో రవి, లెప్రసీ అధికారిణి మాధవిలత తెలిపారు.

రాజధాని అమరావతిపై వైకాపా ఓటెటు?

ఈనాడు, నరసరావుపేట: రాబోయే పార్లమెంటు సమావేశాల్లో రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ప్రవేశపెట్టినప్పుడు వైకాపా ఓటు ఎటువైపు వేస్తుందో అందరూ గమనించాలని, అప్పుడు వారి నిర్ణయం ఏమిటో ప్రపంచానికి తెలుస్తుందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. నరసరావుపేటలో గురువారం నిర్వహించిన తెదేపా జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి అభివృద్ధిని వైకాపా అడ్డుకునే యత్నం చేస్తోందన్నారు. ప్రజలు అయోమయంలో పడేలా కుటిల రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధిని వైకాపా అడ్డుకుంటోందని, దాన్ని తిప్పికొట్టే ప్రయత్నం తెదేపా శ్రేణులు చేయాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

అమ్మకు అండగా.. బిడ్డకు రక్షగా..

అమ్మకు అండగా నిలవాలన్న లక్ష్యం నెరవేరింది.. బిడ్డకు రక్షగా మారాలన్న సంకల్పం సాకారమైంది. దాతల ఆశయం నెరవేరబోతోంది. గుంటూరు జీజీహెచ్‌లో జింకానా ఇచ్చిన రూ.వంద కోట్లు కలిపి మొత్తం రూ.132 కోట్ల వ్యయంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కానూరి-జింకానా మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని (ఎంసీహెచ్) శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలు, ఆధునిక సౌకర్యాలతో ఈ వసతి సమకూరుతుండడం విశేషం.

ఈనాడు - అమరావతి

1,260 పడకలతో ఉన్న జీజీహెచ్‌లో ప్రసూతి సేవలకు అవసరమైన భవన సదుపాయం సరిగా లేక అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రసవ వేదనకు మించి అసౌకర్యాల నడుమ గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడ్డారు. కాన్పుల అనంతరం ఒకే పడకపై ఇద్దరు మహిళలు సర్దుబాటు చేసుకోవాల్సి వచ్చేది. ఇక్కడి అవస్థలను చూసి.. ఉత్తర అమెరికాలో స్థిరపడ్డ గుంటూరు ప్రభుత్వ వైద్యకళాశాల పూర్వ విద్యార్థుల సంఘం (జింకాన) సభ్యులు చలించిపోయారు. శాశ్వత ప్రాతిపదికన ఎంసీహెచ్ భవనం నిర్మించాలని పుష్కరకాలం క్రితం సంకల్పించారు. అనేక బాలారిష్టాలను అధిగమించి రూ.వంద కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించి... భవనాన్ని నిర్మించారు. డాక్టర్ గవిని ఉమాదేవి తన భర్త కానూరి రామచంద్రరావు జ్ఞాపకార్థం రూ.22 కోట్లు విరాళంగా ఇవ్వగా.. అనేక మంది ఒక్కొక్కరు తమవంతుగా రూ.3 కోట్ల నుంచి రూ.8 కోట్ల వరకు అందించారు.

ప్రారంభోత్సవానికి సిద్ధమైన ఎంసీహెచ్ బ్లాక్

అంతర్జాతీయ ప్రమాణాలతో..

అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించేందుకు జింకానా కార్యవర్గం నిరంతరం శ్రమించింది. ఎక్కడెక్కడో ఉన్నవారంతా ఎప్పటికప్పుడు జూమ్ కాన్ఫరెన్స్‌లలో చర్చించుకుంటూ నిర్మాణ పూర్తికి కృషి చేశారు.

రూ.27 కోట్లు మంజూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. అధునాతన శస్త్రచికిత్స పరికరాలు, యంత్రాలు, ఇతర వైద్య సదుపాయాల కోసం రూ.27 కోట్లు మంజూరు చేసింది. మరో రూ.5 కోట్లతో ఇతర పనులు చేశారు.

జీజీహెచ్‌లో సీఎం పర్యటన సాగేదిలా..

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం ఉదయం 11 గంటలకు జీజీహెచ్‌కు వస్తారు. సూపరింటెండెంట్, జింకానా ముఖ్య సభ్యులతోపాటు విభాగాధిపతులు ఘన స్వాగతం పలుకుతారు. భవనాన్ని ప్రారంభించాక వార్డులను పరిశీలిస్తారు. అనంతరం మంత్రులతో సమావేశమవుతారు.

ఇదీ లెక్క

మొత్తం విస్తీర్ణం: 2,69,245 చదరపు అడుగులు
అంతస్తులు: సెల్లార్ సహా జీ+5
పడకల కేటాయింపు...
ప్రసూతి, స్త్రీ వ్యాధుల చికిత్స: 300
చిన్న పిల్లలు: 200
పీఐసీయూ: 27
ఎన్ఐసీయూ: 30
ఎన్ఐసీయూ: 40

❖ బోధనా నిపుణులకు 30 గదులు కేటాయించారు.

❖ ఒకేసారి 300 మంది వైద్య విద్యార్థులకు తరగతులు నిర్వహించేందుకు వీలుగా సమావేశ మందిరం ఉంది.

అనుకూలమైన విత్తన రకాలు అభివృద్ధి చేయాలి

గుంటూరు, న్యూస్‌టుడే: మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన విత్తన రకాల అభివృద్ధిపై శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయాలని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి ఆర్.శారద జయలక్ష్మీదేవి అన్నారు. ఆంగ్రూ 55వ పరిశోధన, విస్తరణ మండలి రెండు రోజుల సమావేశాలను గురువారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం ఆడిటోరియంలో ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విత్తనాలు అభివృద్ధి చేయడంతో పాటు సోయాబీన్, చిరుధాన్యాలపై క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. ఆంగ్రూ పరిశోధన సంచాలకుడు పి.వి.సత్యనారాయణ 2024-25లో చేసిన ముఖ్య పరిశోధనల నివేదికను, ముఖ్యాంశాలను విస్తరణ సంచాలకుడు జి.శివనారాయణ వివరించారు. వివిధ విభాగాల అధిపతులు, ప్రధాన శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి సమావేశాన్ని ప్రారంభిస్తున్న ఆంగ్రూ వీసీ శారద జయలక్ష్మీదేవి

ముడుపులిస్తేనే మ్యుటేషన్లు!

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

నిర్దేశిత గడువులోపు పూర్తవని ప్రక్రియ

భూముల క్రయవిక్రయాలు సక్రమంగా జరిగినా.. రికార్డులన్నీ పకడ్బందీగా ఉన్నా వీఆర్వో నుంచి తహసీల్దార్ వరకు.. కొన్నిసార్లు జిల్లాస్థాయి అధికారులకు ముడుపులు ఇస్తేనే మ్యుటేషన్ జరిగే పరిస్థితి ఉంది. దీన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారాన్ని సరళతరం చేసింది. తహసీల్దార్, ఆర్డీవోలకు విశేష అధికారాలు ఇచ్చి మ్యుటేషన్ల ప్రక్రియలో అవినీతికి కళ్లెం వేయాలనే ఆలోచన చేసింది. అయితే ముడుపులు ఇస్తే ముందుకు.. లేదంటే కొర్రీలు చందంగా ప్రస్తుతం ప్రక్రియ సాగుతోంది.

సత్తెనపల్లి, నరసరావుపేట, గురజాల రెవెన్యూ డివిజన్ల పరిధిలోని నాలుగు మండలాల అధికారులు మ్యుటేషన్లకు అందే దరఖాస్తుల్లో భూముల (ఎకరానికి) విస్తీర్ణం బట్టి ముడుపులు నిర్దేశించి వసూలు చేస్తున్నారు. సామాన్య రైతుల్ని గ్రామస్థాయి సిబ్బంది మామూళ్లు ఇవ్వాలని వేధిస్తున్నారు. ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.50 వేల వరకు తీసుకుంటున్నారు. సత్తెనపల్లి డివిజన్ పరిధిలోని ఓ వీఆర్వో వద్దకు మ్యుటేషన్ అర్జీ వెళ్తే మండల, డివిజన్ స్థాయి అధికారులకు ఇవ్వాల్సిన లంచం కూడా అతనే నిర్దేశించి ముందుగానే వసూలు చేస్తున్నారు.

గత సంవత్సరం జూన్ 15 నుంచి ఈ నెల 2వ తేదీ వరకు దాఖలైన	
దరఖాస్తులు	57,750
ఆమోదించినవి	45,672
తిరస్కరించినవి	9,536
పెండింగ్	2,542

☛ రిజిస్ట్రేషన్ కార్యాలయం ద్వారా ఆటో మ్యుటేషన్ జరుగుతుందని చాలా మంది వేచి చూసి ఆ ప్రక్రియ అవ్వక వీఆర్వోల్ని సంప్రదిస్తున్నారు. వారి సూచన మేరకు సచివాలయాల్లో అర్జీలు దాఖలు చేసిన తర్వాత ముడుపులిస్తే ఒకలా.. లేదంటే మరోలా వ్యవహరిస్తున్నారు.

✦ నిర్దేశిత గడువుకు ఒకరోజు ముందు దరఖాస్తుదారుడిని పిలిచి సంతకాలు తీసుకుంటున్నారు. మామూళ్లు ఎందుకు ఇవ్వాలని ఎవరైనా ప్రశ్నిస్తే కొర్రీలు పెట్టి తిరస్కరిస్తున్నారు.

✦ మ్యుటేషన్లలో అవినీతిపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అధిక ఫిర్యాదులు వెళ్లాయి. ఈ క్రమంలో కొందరు వీఆర్వోలు, సర్వేయర్లకు ఉన్నతాధికారులు హెచ్చరికలు చేశారు. మండలస్థాయి అధికారుల్లో కొందరు గడువులోపు మ్యుటేషన్ దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరిస్తుండగా చాలామంది నిర్లక్ష్యం వహిస్తున్నారు.

నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు

బాపట్ల: ప్రైవేటు ఆసుపత్రులను వైద్య ఆరోగ్య శాఖ నిబంధనల మేరకు నిర్వహించాలని డీఎంహెచ్‌వో విజయమ్మ అన్నారు. ప్రైవేటు వైద్యశాలల్లో ఈహెచ్ఆర్ రిజిస్ట్రేషన్ అమలుపై డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓపీ, వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సల కేసుల వివరాలు ఆన్‌లైన్లో నమోదు చేయాలన్నారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసీ ఉద్యోగులు తప్పక రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రోగులకు అందించే వైద్య సేవలు డిజిటల్ రూపంలోకి తీసుకురావాలని చెప్పారు. డీఎంహెచ్‌వో కార్యాలయ అధికారులు మరియమ్మ, ప్రేమపావని, లక్ష్మణ్ పాల్గొన్నారు.

(c) eenadu

రైతులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

కర్షకులకు మునగ మొక్కలు పంపిణీ చేస్తున్న ఉద్యాన శాఖ విభాగాధిపతి శ్రీలత, ఆచార్యురాలు రత్నకుమారి

బాపట్ల, న్యూస్‌టుడే: మునగ కాయల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ చేసి వ్యాపారం చేయడం ద్వారా రైతులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఏజీ కళాశాల ఉద్యాన శాఖ విభాగాధిపతి వి.శ్రీలత అన్నారు. ఐసీఏఆర్ ఎస్సీ ఉప ప్రణాళికలో భాగంగా ఏజీ కళాశాల దత్తత గ్రామం కావూరివారిపాలెంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె గురువారం మాట్లాడారు. మునగ కాయలు, విత్తనాల నుంచి తయారు చేసే ఉత్పత్తులు, వాటి ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఆచార్యురాలు ఎన్.రత్నకుమారి మాట్లాడుతూ మునగ సాగులో అనువైన రకాలు, సాగులో పాటించాల్సిన మెలకువల గురించి చెప్పారు. పీకేఎం-1 మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. ఆచార్యులు ఎ.లలిత, ఎన్.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంతో ఆదాయం

రైతులు తమ ఇంటి వద్దే పుట్టగొడుగుల పెంపకం చేపట్టి విక్రయించటం ద్వారా ఆదాయం పొందాలని ఏజీ కళాశాల సహాయ ఆచార్యులు నన్నపనేని కిరణ్‌కుమార్ అన్నారు. కావూరివారిపాలెంలో ఎస్సీ రైతులకు పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పుట్టగొడుగుల్లో అధిక పోషకాలు ఉంటాయన్నారు. నాణ్యమైన ఉత్పత్తులు మార్కెట్లో విక్రయించి అధిక లాభాలు సాధించాలని పేర్కొన్నారు. రైతులకు ఉచితంగా పుట్టగొడుగుల స్పాన్, సంచులు పంపిణీ చేశారు.

మృతులను కూలీలుగా చూపడంపై పీడీ ఆగ్రహం

రికార్డులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ విజయలక్ష్మి

మార్టూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పనుల్లో మృతుల పేర్లు చేర్చడంపై డ్వామా పీడీ ఎ.వి విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్టూరు మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్తు కార్యాలయం వద్ద ఎంపీడీవో వై.శ్రీనివాసరావు అధ్యక్షతన సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధిహామీ కింద రూ.15 కోట్లు, పీఆర్ కింద రూ.4 కోట్లతో జరిగిన పనుల్లో తప్పుల తడకగా కూలీల హాజరు నమోదు చేయించడంతో ఆ సమయంలో పనిచేసిన సిబ్బందికి జరిమానా విధించారు. మృతుల పేర్లను కూలీలుగా ఎలా నమోదు చేశారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై వలపర్లలో అప్పటి క్షేత్రసహాయకుడికి రూ.10 వేలు, నాగరాజుపల్లి, బొబ్బేపల్లి గ్రామాల్లో కూలీల హాజరులో తేడాలు గమనించి అప్పటి ఉపాధిహామీ సిబ్బంది ఒక్కొక్కరికి రూ.3,500, పలు గ్రామాల్లో ఈ విధమైన తేడాలు ఉండటంతో ఒక్కొక్క సిబ్బందికి రూ.2వేల నుంచి రూ.3వేలకు జరిమానా విధించారు. కోలలపూడి గ్రామంలోని పనుల్లో తేడాలు ఉండటంతో ఫీల్డ్ అసిస్టెంట్‌ను విచారించారు. ఏపీడీ శివన్నారాయణ, ఏపీవో లక్ష్మీనారాయణ, ఎస్ఆర్పీ నాగరాజు, విజిలెన్స్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఐస్ స్కేటింగ్ క్రీడాకారులకు అభినందన

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఐస్ స్కేటర్స్ జెస్సీరాజ్, చంద్రమౌళిని శాప్ ఛైర్మన్ రవినాయుడు గురువారం అభినందించారు. లద్ధాఖ్‌లో ఈ నెల 20 నుంచి 26 వరకు జరిగిన ఆరో ఖేల్ ఇండియా వింటర్ గేమ్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారు. సీనియర్ విభాగంలో జెస్సీరాజ్ మాత్రపు, హైస్పీడ్ స్కేటింగ్ లాంగ్‌ట్రాక్ సీనియర్ విభాగంలో చంద్రమౌళి రజత పతకాలు సాధించారు. ఇరువురు విజయవాడలోని కార్యాలయంలో రవినాయుడిని కలిశారు. ఆంధ్రప్రదేశ్ ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మురళీ, ఖాజ సంయుక్తంగా అభినందించిన వారిలో ఉన్నారు.

8న హేతువాద సభ

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: ఇంకొల్లులో వచ్చే నెల 8న రావిపూడి వెంకటాద్రి సమావేశ హాలులో రాష్ట్ర హేతువాద మహాసభ నిర్వహించనున్నట్లు హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణ గురువారం తెలిపారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్టు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025
Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner
CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series
Hero
Digital Partner ఈనాడు.నెట్
TV Partner ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
ఈ FM Mee FM
Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

LIC LIFE INSURANCE CORPORATION OF INDIA
Divisional Office "Jeevan Prakash" Kennedy Road, Machilipatnam-521001
Ph: 08672-223502, email: os.machilipatnam@licindia.com
Notice of Tender for Supply of Computer Related Consumables
Life Insurance Corporation of India invites tenders from reputed firms / dealers for supply of computer related consumables. Tender forms containing detailed terms and conditions may be downloaded from website www.licindia.in/tenders or may be obtained from our Divisional Office, Machilipatnam by remitting necessary tender fee. Completed tender application forms along with relevant documentary evidences are to be submittied in a sealed envelope addressed to "The Chairman, Stores Committee" at the above address.
Last date for submission: 10.02.2026 before 05.30 PM
Place: Machilipatnam, Date: 30.01.2026 Sr.Divisional Manager

ఆనంద నగర్‌లో డెంగీ కేసు

బాపట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని జమ్ములపాలెం ఆనంద నగర్‌లో డెంగీ కేసు నమోదు కావడంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కాలనీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా మలేరియా అధికారి నాగార్జునరావు ఆనంద నగర్‌లో పర్యటించి డెంగీ బాధితుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణ మందులు పిచికారీ, ఫాగింగ్ చేయించారు. ఆయన మాట్లాడుతూ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా స్థానికులకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటా జ్వరాల సర్వే నిర్వహించాలని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను ఆదేశించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి జ్వర పీడితులకు చికిత్స చేసి ఔషధాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీని పర్యవేక్షిస్తున్న జిల్లా మలేరియా అధికారి నాగార్జునరావు

సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసుల జారీ

కర్లపాలెం, న్యూస్‌టుడే: మండల పరిధిలో పేరలి గ్రామ సచివాలయ సిబ్బంది తరచూ విధులకు ఆలస్యంగా హాజరు కావడంపై ఇటీవల కలెక్టర్ వినోద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం సంధ్యారాణి, జీఎం ఎస్కే సుజాత, పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్, వీఎహెచ్ఏ సునీల్‌కుమార్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ వనజాకుమారి, వీఆర్వో రాజుకు గురువారం కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని ఉత్తర్వుల్లో కోరారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

BUSINESS OFFER

MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంఛైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ ఫుల్‌సపోర్టు. 20yrs, W.W.I- H.Y.D 9908743603.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. గుంటూరు, మాదవి గ్రాండ్ లాడ్జి ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1,15 తేదీల్లో లాడ్జిలో మందులు

REAL ESTATE
PLOT FOR SALE

GENERAL

మార్కాపురం, కూడివేడు, వినుకొండ సమీపంలో 100 గజాలు (2 సెంట్లు) ఇంటి స్థలం కేవలం Rs. 99,999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

JOBS

Kesava Techno hub hearing Marketing Executive Qul: Degree, 1 to 2 Years Sales & Marketing Exp, Sal: 13k - 18k, GNT. 8712126699.

Wanted Lady Teachers to Teach English and Telugu for Primary Classes. Inter-view between 10AM to 2PM. Sri Satya Sai Ideal School, Chowtra, Guntur-3. ✆ 0863-2222114.

ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గుంటూరు నందు పనిచేయుటకు పదవతరగతి విద్యార్హతతో వివాహిత స్త్రీలకి ఆఫీసు అసిస్టెంట్ జాబు చేయుటకు పోస్టులు కలవు. ✆ 90309 93895, 86396 89939.

గుంటూరులో గల కాలేజి నందు పనిచేయుటకు 25 సంవత్సరాల పైబడిన ఇంటర్, డిగ్రీ చదివిన రెసిడెన్షియల్ లేడి వార్డెన్ కావలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 81224 61164.

SVR ఎలక్ట్రికల్స్ ప్రై.లి. గుంటూరు & జగ్గయ్యపేట బ్రాంచిలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, డిప్లమో ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, ఐటిఐ హెల్పర్స్, వెల్డర్స్, ఫిట్టర్స్ కావలెను. 91333 55781 (10 AM-5 PM) svrelectricalsgnt@gmail.com.

బిజినెస్ మేనేజర్స్ / బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, ఫ్రెషర్స్, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న 30 సం॥లలోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గుంటూరులోగల నర్సింగ్ కాలేజి నందు పనిచేయుటకు ఆటో, కారు నడుపుటకు డ్రైవర్ కావలెను. ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును. వివరములకొరకు సంప్రదించగలరు. ఫోన్‌నెంబర్ 8122461164.

పల్నాడుజిల్లా, చిలకలూరిపేటమం. యడవల్లి గ్రామంలో చైతన్యసాయి పేపర్‌మిల్‌లో పనిచేయుటకు లోడింగ్ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డులు కావలెను. సిసిటివి పర్యవేక్షకులు కావలెను. ✆ 9010525588.

111గజాలు 1లక్షకే మార్కెటింగ్ లీడర్స్ M/F కావలెను. నెలకు 30-50K సంపాదించుకునే అవకాశం. LIC ఏజెంట్స్ రిటైర్డ్ టీచర్స్, గృహిణులు & ఫ్రెషర్స్. సంప్ర॥ ✆ 88868 99212.

గుంటూరు జిల్లా అంతటా పనిచేయుటకు ఫీల్డ్‌ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA/ NON DRA సంప్ర. ✆ 91103 35935, 96408 83999.

ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం నందు ITI, పాలిటెక్నిక్ చదివిన అభ్యర్థులు టెక్నీషియన్లుగా కావలెను. మరియు టెక్నీషియన్ కోర్సు నేర్పబడును. ✆ 82475 65336.

గుంటూరులోని ప్రముఖ లిఫ్ట్ కంపెనీ నందు పనిచేయుటకు M(21); (Sales Executive) ఎంప్లాయిస్ కావలెను. 99083 10002.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

అండర్‌పాస్‌ల కోసం పోరాటం

★ 'ఈనాడు' కథనాల సాయంతో అధికారులకు దస్త్రం

★ ఫలించిన రాజుపాలెం వాసి వేలూరి కృష్ణమూర్తి శ్రమ

మార్టూరు, న్యూస్‌టుడే

రాజుపాలెం- దేగరమూడి కూడలి వద్ద నిర్మిస్తున్న అండర్‌పాస్

చెన్నై- కోల్‌కతా 16వ నంబరు జాతీయ రహదారిపై మార్టూరు పరిధిలో రాజుపాలెం- దేగరమూడి, జొన్నతాళి కూడళ్లు ప్రమాదకరంగా మారాయి. ఇక్కడ అండర్ పాస్‌లు లేక పోవడంతో ప్రజల పాలిట ప్రాణసంకటంగా తయారయ్యాయి. ఈ క్రమంలో 'ఈనాడు' కథనాల సాయంతో అండర్‌పాస్‌లు మంజూరయ్యేలా ఓ వ్యక్తి చేసిన ప్రయత్నం ఈ ప్రాంత ప్రజల మన్ననలు అందుకుంటోంది.

అధికారులకు నివేదించిన ఫైలు చూపుతున్న కృష్ణమూర్తి

చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిని 2010లో ఆరు వరుసల ఎక్స్‌ప్రెస్ హైవేగా విస్తరించారు. ఈక్రమంలో రాజుపాలెం- దేగరమూడి కూడలి వద్ద అండర్‌పాస్ నిర్మాణాన్ని విస్మరించారు. దీనికి పర్చూరు- బల్లికురవ ప్రధాన మార్గం అనుసంధానమవడంతో ఈ కూడలి వద్ద ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. పదుల సంఖ్యలో మరణాలు, వందల సంఖ్యలో క్షతగాత్రులుగా మారడంతో రాజుపాలేనికి చెందిన విద్యాధికుడు వేలూరి కృష్ణమూర్తి ఎన్‌హెచ్ఏఐ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి, ఎట్టకేలకు అండర్‌పాస్ మంజూరయ్యేలా తీవ్రంగా శ్రమించారు. ఇందుకు 'ఈనాడు'లో రెండేళ్లుగా ప్రచురితమైన కథనాలను పొందుపరిచి, హైవే ఉన్నతాధికారులకు అండర్‌పాస్ నిర్మాణం, ప్రజల ప్రాణాల భద్రతకు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను లేఖలు, ప్రజల సంతకాలు, కొన్నేళ్లుగా జరిగిన ప్రమాదాలు, మార్టూరులో ట్రాఫిక్ ఇబ్బందులు, దేగరమూడి-రాజుపాలెం కూడలి వద్ద జరుగుతున్న ప్రమాదాలపై దస్త్రాన్ని తయారుచేశారు. దీన్ని ఒంగోలు, నెల్లూరు, చెన్నై, విజయవాడ ప్రాంతాల్లోని ఎన్‌హెచ్ఏఐ కార్యాలయాలకు వెళ్లి ఉన్నతాధికారులను కలుస్తూ, అండర్‌పాస్‌ల మంజూరులో ముఖ్యభూమిక పోషించారు. కేరళ రాష్ట్రంలో జిల్లా అటవీ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న తన కుమారుడు నరేంద్ర తోడ్పాటును విడవలేదు.

అలాగే హైవే అండర్‌పాస్‌ల నిర్మాణానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు ప్రత్యేక శ్రద్ధ చూపారు. ప్రమాదాలు, భారీ వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన చర్యలు, వంతెనల ఎత్తు విషయమై ఎన్‌హెచ్ఏఐ అధికారులతో మాట్లాడి అదనపు నిధుల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ చూపారు.

రెండు ప్రాంతాల్లో మంజూరు

హైవే ఉన్నతాధికారులు మార్టూరు ప్రాంతంలో రూ.83.55 కోట్లతో రెండు ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు మంజూరు చేశారు. దీంతో విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రానైట్ పరిశ్రమకు ప్రసిద్ధిగాంచిన మార్టూరు మండలంలోని దేగరమూడి-రాజుపాలెం కూడలి వద్ద 5.5 మీటర్ల ఎత్తులో ఒక వంతెన, జొన్నతాళి వద్ద 4.5 మీటర్ల ఎత్తులో మరొకటి నిర్మిస్తున్నారు. ఇప్పటికే పనులు చురుగ్గా సాగుతుండటంతో ఏడాదిలో ఇవి అందుబాటులోకి వస్తాయని ప్రజలు ఆశిస్తున్నారు. పనులు పూర్తయితే పర్చూరు- బల్లికురవ మార్గంలోని రాజుపాలెం కూడలి, ద్రోణాదుల-మార్టూరు మార్గంలోని జొన్నతాళి కూడలి వద్ద ప్రమాదాలకు అడ్డుకట్ట పడినట్లే.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

డీఎంహెచ్‌వో విజయమ్మకు సమ్మె నోటీసు ఇస్తున్న ఆశా కార్యకర్తలు

బాపట్ల, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు కనీసం రూ.26 వేతనం చెల్లించాలని ఆశా కార్యకర్తల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్వరమ్మ అన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ఆమె గురువారం మాట్లాడుతూ నాలుగు కార్మికుల కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12న నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సమ్మెలో ఆశా కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. ఆశాలు మరణించిన సమయంలో దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలని కోరారు. ఆరోగ్య రంగానికి జీడీపీలో ఆరు శాతం నిధులు కేటాయించి కొత్త నియామకాలను ప్రభుత్వం చేపట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. డీఎంహెచ్‌వో విజయమ్మను కలిసి సమ్మె నోటీసు అందజేశారు. సీఐటీయూ కార్యదర్శి శరత్, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఎడ్ల పందేలు ప్రారంభం

మాచవరం: శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం సందర్భంగా మోర్జంపాడులో జాతీయ స్థాయి ఎడ్ల పందేలు గురువారం ప్రారంభమయ్యాయి. పోటీలను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. పాలపళ్ల విభాగంలో ఎనిమిది జతల ఎడ్లు పాల్గొన్నాయి. అత్తోట శిరీషా, శివకృష్ణ చౌదరి (వేటపాలెం, బాపట్ల) ఎడ్లు 3,800 అడుగుల దూరం బండలాగి మొదటి, గంటా రమ్య నాయుడు (మల్లవోలు, మాచవరం) ఎడ్లు 3,593.16 అడుగుల దూరం లాగి రెండో బహుమతి సాధించాయి.

స్వయం సహాయక సంఘాల ఆర్థిక బలోపేతానికి చేయూత

మాట్లాడుతున్న పీడీ సింగయ్య

బాపట్ల, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల లావాదేవీల్లో పారదర్శకత తీసుకువచ్చి ఆర్థికంగా బలోపేతం చేయాడానికి ప్రభుత్వం కొత్తగా ఈ-నారీ వ్యవస్థను తీసుకువచ్చిందని డీఆర్డీఏ పీడీ బి.సింగయ్య అన్నారు. వెలుగు కార్యాలయంలో ఈ-నారీలకు గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పొదుపు సంఘాల సభ్యులు ఇంట్లో కూర్చొనే తమ లావాదేవీలను మన డబ్బులు-మన లెక్కలు యాప్ ద్వారా తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రాంతీయ సమన్వయకర్త యు.సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక చేయూత, బ్యాంకు లింకేజీ రుణాలతో వ్యాపార యూనిట్లు స్థాపించి విజయవంతంగా నడపడం ద్వారా మహిళలు ఆదాయాన్ని పెంచుకోవాలని పేర్కొన్నారు. ప్రతి పది సంఘాలకు ఓ ఈ-నారీని నియమించినట్లు తెలిపారు. ఏపీఎం సురేష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కరుణ, కోశాధికారి జ్యోతి, సీసీలు పాల్గొన్నారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

సాయుధ దళాల త్యాగాలు ఎనలేనివి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: దేశం కోసం సాయుధ దళాలు చేస్తున్న సేవలు, త్యాగాలు ఎనలేనివని జిల్లా సైనిక్ బోర్డు ఛైర్మన్, కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. గుంటూరు ఎన్జీవో కల్యాణ మండపంలో గురువారం 10వ సాయుధ దళాల వెటరన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. మాజీ సైనికులు.. వారి కుటుంబ సభ్యులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సాయుధ దళాల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. సాయుధ దళాలు దేశ సరిహద్దుల్లో కఠిన పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తూ.. రక్షణ కల్పిస్తున్నందు వల్లే అందరం ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. భారత సాయుధ దళాల మొదటి భారత కమాండర్-ఇన్-చీఫ్, ఫీల్డ్ మార్షల్ కోదండర మాదప్ప కరియప్ప సేవలను గౌరవించడానికి సాయుధ దళాలు వెటరన్స్ డేను దేశమంతటా ఏటా జనవరి 14న నిర్వహించుకుంటారని తెలిపారు. రాష్ట్ర సైనిక సంక్షేమ మాజీ డైరెక్టర్ బ్రిగేడియర్ వి.వెంకటరెడ్డి మాట్లాడారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, రిటైల్ ధర - 170, చికెన్ విత్‌స్కిన్ - 247, చికెన్ స్కిన్‌లెస్ - 281.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 158, 167, 178 చికెన్ విత్ స్కిన్ - 306 చికెన్ స్కిన్‌లెస్ - 316.

పింఛనుదారుల సమస్యల పరిష్కారానికి కృషి

మోటు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు

బాపట్ల, న్యూస్‌టుడే: పింఛనుదారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు చెరుకూరి సుబ్బారావు అన్నారు. పట్టణంలోని అక్బరుపేటలో సంఘం కార్యాలయంలో జిల్లా పింఛనుదారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం నిర్వహించారు. అధ్యక్షుడిగా మోటు వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా వై.శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షుడిగా చెరుకూరి సుబ్బారావునే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ ఆరోగ్య కార్డుల ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో విశ్రాంత ఉద్యోగులకు ఆధునిక వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

గూడవల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత అని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సహ కన్వీనర్ రాయపూడి అంకమ్మ చౌదరి అన్నారు. గురువారం గూడవల్లి రామాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి ఒకటిన పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో సామూహిక హారతి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి, నేతలు పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

చుండూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం చుండూరులో ఏర్పాటు చేస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు తమ్మా శివారెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆనందబాబు హాజరవుతారని వివరించారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెత్త తీసుకుని.. వస్తువులు ఇస్తున్నారు

ఉల్లిపాలెం (నగరం), న్యూస్‌టుడే: తడి పొడి చెత్తను తీసుకుని పనికొచ్చే వస్తువులు ఇస్తున్న కార్యక్రమానికి స్పందన వస్తోందని ఎంపీడీవో బొర్రా శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఉల్లిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలతోపాటు గ్రామంలో స్వచ్ఛ రథం ఇంటింటికి తిరిగిందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పనికి రాని చిత్తు కాగితాలు, ఇతర చెత్తను స్వచ్ఛ రథం నిర్వాహకులు ఇచ్చి విద్యార్థులకు అవసరమైన పెన్సిళ్లు, పుస్తకాలు, పెన్నులు తీసుకున్నారు. గ్రామస్థులు ఇళ్లల్లో చెత్తను ఇచ్చి కంది పప్పు, సబ్బులు ఇతర వస్తువులు తీసుకున్నారన్నారు. ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీడీవో కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? రేపల్లె ఆర్టీసీ బస్టాండ్ ఏరియా, 16వ వార్డు నుంచి ఎన్టీఆర్ నగర్‌కు వెళ్లే మార్గం, 18వ వార్డు శ్మశానం వెనక వీధిలో వీధిదీపాలు వెలగడం లేదు. **-రాజేష్, వెంకట్రావు, సురేష్ స్థానికులు** ✔ వెంటనే మూడు ప్రాంతాల్లో వెలగని వాటిని గుర్తించి వీధిదీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. **-శామ్యూల్, మున్సిపల్ ఏఈ,** – న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

స్పందన: వీధిదీపాలు ఏర్పాటు.. **రేపల్లె అర్బన్:** రేపల్లె 17వ వార్డులో మూడు చోట్ల వీధిదీపాలు వెలగడం లేదు. సమస్యను మేమున్నాం..మీకు తోడుగా శీర్షికన ఈనెల 29న ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన మున్సిపల్ ఏఈ శామ్యూల్ గురువారం కార్మికులను పంపి మూడుచోట్ల వీధిదీపాలు ఏర్పాటు చేయించారు.

చేతిపంపులకు మరమ్మతులు.. రేపల్లె మండలం బేతపూడి పంచాయతీ తురకపాలెంలో రెండు చేతిపంపులు పనిచేయడంలేదు. మేమున్నాం..మీకు తోడుగా శీర్షికన ఈనెల 29న సమస్యను ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు గురువారం కార్మికులతో చేతిపంపులకు మరమ్మతులు చేయించారు.

నేడు అంకమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

గోవాడ, (అమృతలూరు), న్యూస్‌టుడే: గోవాడ కాట్రగడ్డ వంశీయుల దేవత అంకమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

సొంతింటి యోగం ఎన్నడో?

రెండు దశాబ్దాలైనా అసంపూర్తిగానే రాజీవ్ గృహకల్ప భవన నిర్మాణాలు

బాపట్ల, న్యూస్‌టుడే



మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల సాకారం చేయాలన్న లక్ష్యంతో బాపట్లలో రెండు దశాబ్దాల క్రితం చేపట్టిన రాజీవ్ గృహకల్ప ప్రాజెక్టు అసంపూర్తిగానే మిగిలిపోయింది. పట్టణంలోని రామకృష్ణాపురంలో మూడు ఎకరాల భూమిని 2005లో సేకరించిన అధికారులు 72 మంది మధ్యతరగతి కుటుంబాలకు జీ+2 విధానంలో మూడు భవనాల్లో ప్లాట్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించారు. లబ్ధిదారులు తమ వాటా చెల్లించారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారు. శ్లాబ్ వేసి భవనాలు నిర్మించి కనీస వసతులు కల్పించకుండానే మధ్యలోనే చేతులెత్తేశారు. బ్యాంకులో రుణం భారం పెరుగుతోంది కానీ లబ్ధిదారులకు మాత్రం ప్లాట్లు దక్కలేదు.

✦ రాజీవ్ గృహకల్ప కింద ఒక్కో భవనంలో 24 ప్లాట్ల చొప్పున మొత్తం మూడు భవనాలు నిర్మించాలి. ఇళ్ల ప్లాట్ల కోసం 72 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరు రూ.5 వేలు చొప్పున తమ వాటాగా గృహనిర్మాణ శాఖకు చెల్లించారు. ఒక్కో యూనిట్ నిర్మాణ వ్యయాన్ని రూ.77,500గా అధికారులు నిర్ణయించారు. లబ్ధిదారుల వాటా పోను మిగిలిన సొమ్మును బ్యాంకుల నుంచి రుణంగా మంజూరు చేయించారు. అయితే బ్యాంకులు 48 మందికి మాత్రమే రుణాలు ఇవ్వటంతో 48 ఇళ్ల ప్లాట్ల నిర్మాణానికే టెండర్లు పిలిచారు. మరో 24 మంది లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయలేదు. దీంతో 2006లో రెండు భవనాల నిర్మాణ పనులే ప్రారంభించారు. మూడో జీ+2 భవన నిర్మాణ ప్రతిపాదనలు రద్దు చేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

రాజీవ్ గృహకల్ప భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. చీమల పుట్టలు పెరిగి విష సర్పాలు తిరుగుతున్నాయి. విద్యుత్తు సౌకర్యం కల్పించలేదు. కూటమి ప్రభుత్వం అసంపూర్తి పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయిస్తే సొంతింటి కల సాకారం అవుతుంది. గృహనిర్మాణ శాఖ డీఈ శ్రీనివాస్ మాట్లాడుతూ అదనపు నిధులు మంజూరు చేయగానే పనులు పూర్తి చేసి ఇళ్ల ప్లాట్లు లబ్ధిదారులకు కేటాయిస్తామన్నారు.

✦ ప్రభుత్వం కేటాయించిన మూడు ఎకరాల్లో ఎకరన్నర భూమిలో మాత్రమే రెండు భవనాలు నిర్మించారు. మిగిలిన ఎకరన్నరలో ఎకరా విద్యుత్తు ఉప కేంద్రానికి కేటాయించారు. అర ఎకరాలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారు. రెండు భవనాల శ్లాబ్‌లు వేసి ప్లాస్టరింగ్ పనులు చేశారు. ఒక్కో ఇంటి ప్లాట్ నిర్మాణ వ్యయం దశలవారీగా 1,23,500లకు పెరిగింది. అయినా నిర్మాణ పనులు పూర్తి కాలేదు. తలుపులు, కిటికీల అమరిక, మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా నిలిచాయి. నిధుల కొరతతో పదేళ్లుగా ఎలాంటి పురోగతి లేకుండా పోయింది. లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించలేదు. బ్యాంకులో రుణ భారం మాత్రం రెట్టింపు అయింది. బ్యాంకర్ల నుంచి లబ్ధిదారులు నోటీసులు అందుకున్నారు. తమకు ఇళ్లు కేటాయించకుండా రుణం ఎలా తీర్చాలని లబ్ధిదారులు వాపోతున్నారు.

నిందితులను కఠినంగా శిక్షిస్తాం

ప్రదర్శనలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, కూటమి నాయకులు

అమృతలూరు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డు తయారీలో కల్తీ జరిగినట్లు విచారణలో నివేదికలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో తెదేపా ఆధ్వర్యంలో అమృతలూరులో గురువారం భక్తులతో కలిసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం కూడలి నుంచి అమృతేశ్వరస్వామి ఆలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లడ్డు తయారీలో ఉపయోగించిన నెయ్యిలో భారీ స్థాయిలో కల్తీ జరిగినట్లు దర్యాప్తు నివేదికలు వెల్లడించడంతో భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. విచారణ పారదర్శకంగా జరిపి నిందితులను చట్టం ద్వారా కఠినంగా శిక్షిస్తామని ఆయన భక్తులకు హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపొద్దు

మాట్లాడుతున్న ఎంవీఐ ప్రసన్నకుమారి

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఎంవీఐ ఎన్.ప్రసన్నకుమారి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో రహదారి భద్రతపై గురువారం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సెల్‌ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపటం ప్రమాదకరమన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు, నలుగురు ప్రయాణించరాదని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడపటం నేరమని చెప్పారు. 18 నిండినవారు లైసెన్స్ తీసుకుని వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని స్పష్టం చేశారు. వైద్యాధికారి నరేంద్రకుమార్, ఏఎంవీఐ కిశోర్‌బాబు, డీఎస్పీ నిరంజన్‌బాబు, మానసిక నిపుణుడు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భీష్మ ఏకాదశి పూజలు

బాపట్లలో రుక్మిణీ సమేత పాండురంగస్వామి

జంపనిలో చెన్నకేశవ స్వామి

భట్టిప్రోలులో..

బాపట్ల, వేమూరు, భట్టిప్రోలు, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని చీలు రోడ్డు పాండురంగ స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి, అమ్మవార్ల మూలవిరాట్లను ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ✦ జంపనిలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతరం స్వామికి తులసీ దళార్చన చేశారు. ✦ భట్టిప్రోలులో సాధన మండలి బ్రహ్మవిద్యాశ్రమంలో ప్రత్యేక పూజలు జరిగాయి. విష్ణు సహస్ర నామపారాయణం, గీతా కర్పూర యజ్ఞం, భీష్మాచార్యుల చరిత్ర సత్సంగం నిర్వహించారు. శ్రీకృష్ణునికి పూజలు నిర్వహించారు. వేమవరం గ్రామంలోని రుక్మిణీ సమేత పాండురంగ స్వామి దేవస్థానంలో భీష్మ ఏకాదశి, పంచామృత పూజలు, అభిషేకాలు, అష్టోత్తర నామ పూజలు చేశారు.

నేటి నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

గోవాడ, (అమృతలూరు), న్యూస్‌టుడే: గోవాడ శైవక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల కమిటీ ఛైర్మన్ పావులూరి రమేష్, అర్చకుడు శ్రీధరుశర్మ తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

బాలకోటేశ్వరునిపై భక్తి గీతాల రచన

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న సహజకవి మధుసూదనరెడ్డి, గోవాడ బాలకోటేశ్వర స్వామిపై నాలుగు భక్తి గీతాలు రచించారు. వీటిని స్వరపరచి గురువారం ఎంపీడీవో శేషమాంబ సమక్షంలో ఈవో విఠల్ శ్రీనివాసవర్మకు అందజేశారు. కమిటీ ఛైర్మన్ పావులూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నగదు అందిస్తున్న తెదేపా నాయకులు

నగరం: రోడ్డు ప్రమాదంలో నగరానికి చెందిన జాన్ ఇటీవల మృతిచెందారు. ఆయన కుటుంబానికి చినమట్లపూడి తెదేపా నాయకులతో పాటు గ్రామ ఆర్మీ సంఘ సభ్యులు రూ.1.35 లక్షల ఆర్థిక సాయం గురువారం అందించారు. తెదేపా నాయకుడు కరిముల్లా మాట్లాడుతూ బాధితులను ఆదుకోవడంలో తెదేపా ముందుంటుందన్నారు. కార్యకర్తలు రూ. 85వేలు, ఆర్మీ సంఘం రూ. 50 వేలు బాధిత కుటుంబానికి అందించామన్నారు.

పశు బీమా పథకంతో మేలు

దూడకు నట్టల నివారణ మందు వేస్తున్న వేణుగోపాల్

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న పశువుల బీమా పథకంతో పెంపకందారులకు మేలు జరుగుతుందని పశు సంవర్ధక శాఖ జేడీ వేణుగోపాల్ అన్నారు. మండల పరిధిలోని తూర్పు పిన్నిబోయినవారి పాలెం, మద్దిబోయినవారిపాలెంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాలను ఆయన గురువారం ప్రారంభించారు. జేడీ మాట్లాడుతూ పెంపకందారులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. గేదెలు, దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఏడీ శ్రీనివాసరావు, పశువైద్యాధికారులు సాహిత్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీపై సమీక్ష

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసేందుకు నియమితులైన సిబ్బందితో గురువారం ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానీ సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 31నే పింఛన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో లబ్ధిదారులు శనివారం అందుబాటులో ఉండేలా వారికి సమాచారం అందివ్వాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

మెగా వైద్యశిబిరం 31న

కొల్లూరు, న్యూస్‌టుడే: కనగాల సుబ్బారావు, గుమ్మడి సుబ్బారావుల జ్ఞాపకార్థం కిమ్స్ శిఖర ఆసుపత్రి, గుంటూరు వారి సౌజన్యంతో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదప్రసాద్ తెలిపారు. స్థానిక కాకతీయ కల్యాణ మండపంలో గుండె, ఊపిరితిత్తులు, శ్వాసకోశ, మెదడు, నరాలు, సాధారణ వ్యాధులకు సంబంధించి వైద్యనిపుణులతో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామని తెలిపారు. ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పంపు ఒకటి.. కుటుంబాలు 40

పట్టణ శివారు ప్రాంతమైన గాదె వెంకటరెడ్డి ఎస్టీ కాలనీలో ఒక్క తాగునీటి పంపుతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కాలనీలో 40 కుటుంబాలకు పైగా ఉన్నాయి. ఒక్క పంపు సరిపోవడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. వేసవి వస్తున్న నేపథ్యంలో తాగునీటి పంపు మరొకటి వేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. కాలనీలో ఉన్న 5 విద్యుత్తు దీపాల్లో మూడు వెలగడం లేదని స్థానికులు తెలిపారు. ఈ విషయమై కార్యదర్శి కరీం రెడ్డి మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, రైలుపేట (బాపట్ల టౌన్)

ఒరిగిన స్తంభం.. పడితే ప్రమాదం

రేపల్లె మండలం రాజుకాల్వ నుంచి లంకెవానిదిబ్బ వెళ్లే ప్రధాన రహదారి పక్కన మూడు విద్యుత్తు స్తంభాలు ఒరిగి ప్రమాదకరంగా మారాయి. కూలితే రోడ్డుపై రాకపోకలు చేసే వాహన చోదకులకు ప్రాణాపాయం తప్పదని ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. –న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

చిన్నారుల ఆరోగ్యానికి ముస్తాబు

బాపట్ల టౌన్, బాపట్ల, న్యూస్‌టుడే

కొండుబోట్లవారిపాలెంలో చిన్నారులను ముస్తాబు చేస్తున్న సిబ్బంది

అంగన్‌వాడీ విద్య నుంచే చిన్నారులకు ఆరోగ్యంపై చైతన్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో జనవరి 3 నుంచి ముస్తాబు కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, సహాయకులకు బాధ్యతలు అప్పగించారు. ఈనేపథ్యంలో ప్రత్యేకంగా అంగన్‌వాడీలు కిట్లు ఏర్పాటు చేసుకుని చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. ఐసీడీఎస్ వారు ఒక్కో కార్యకర్తకు నెలకు రూ. 300 ఇవ్వడంతో వారే సామగ్రిని సిద్ధం చేసుకుని నిత్యం కేంద్రాల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు.

చేపట్టే పనులు.. ముస్తాబు కార్యక్రమంలో కార్యకర్తలు, సిబ్బంది పిల్లలతో చేతులు సరిగ్గా కడుక్కోవడం, పళ్లు తోముకోవడం, శుభ్రమైన దుస్తులు ధరించడం, తల దువ్వుకోవడం, ముఖానికి పౌడర్ రాసుకోవడం, సమయపాలన పాటించడం లాంటి ప్రాథమిక విషయాలపై అవగాహన కలిగిస్తున్నారు. సమయానికి భోజనం చేయడం, ఉపాధ్యాయుల మాట వినడం, క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాల కొచ్చేలా తర్ఫీదు ఇస్తున్నారు. ఆట పాటలు, కథల ద్వారా శుభ్రత ప్రాముఖ్యాన్ని కార్యకర్తలు వివరిస్తున్నారు. ప్రతి కేంద్రంలో దువ్వెన, అద్దం, పౌడర్, నెయిల్ కట్టర్, టవల్, ఇతరత్రా వస్తువులను సిబ్బంది సిద్ధం చేసుకున్నారు. దీనిపై బాపట్ల సీడీపీవో లక్ష్మీపార్వతి మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమం ద్వారా పిల్లల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇది ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.

మండలాల వారీగా వివరాలు

మండలం	అంగన్‌వాడీలు	చిన్నారులు
బాపట్ల	82	2775
మున్సిపాలిటీ	51	2257
కర్లపాలెం	67	1920
పీవీపాలెం	53	1302

ఎప్పుడు కూలుతుందో ఎవరికెరుక



మండల పరిధిలోని బసివిరెడ్డిపాలెంలో ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోని వంటగది శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. గది సిమెంట్ పిల్లర్లు పగిలి ఇనుప చువ్వలు బయటకు వచ్చాయి. పాఠశాలలో 20 మందికి పైగా చిన్నారులు ఉన్నారు. వంట గదిలో వంట చేయనప్పటికీ పాఠశాల ప్రాంగణంలో శిథిలావస్థలో ఉండటంతో ప్రమాదం జరగక ముందే అధికారులు మేల్కొనాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో ప్రసాదరావు మాట్లాడుతూ పరిశీలించి వెంటనే తొలగించే ఏర్పాట్లు చేస్తామన్నారు. –న్యూస్‌టుడే, బాపట్ల టౌన్

అధ్వాన రహదారితో ఇబ్బందులు

చుండూరు నుంచి మండూరు వెళ్లే రహదారి పెదగాదెలవర్రు నుంచి మండూరు వరకు దెబ్బతింది. వాహనాల రాకపోకల సమయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సమస్యపై పంచాయతీ రాజ్ శాఖ డీఈ శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తారు రోడ్డు వేయడానికి రూ. 2.17కోట్ల నిధులు మంజూరయ్యాయని పనులు టెండర్ దశలో ఉన్నాయి తెలిపారు. –న్యూస్‌టుడే, చుండూరు

రైతుల క్షేమం.. ప్రభుత్వ లక్ష్యం

ఉల్లిపాలెం (నగరం), న్యూస్‌టుడే: రైతుల క్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎంపీడీవో బొర్రా శ్రీనివాస్ అన్నారు. మీసాలవారిపాలెంలో రూ.2 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డును గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పశువులను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం రాయితీపై గోకులం షెడ్లు నిర్మింస్తోందన్నారు. మండలంలో ఇప్పటి వకు ఆరు షెడ్లు పూర్తయ్యాయన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు చింతల సుబ్బారావు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

చదరంగం పోటీల్లో విజేతలు వీరే

విజేతలకు బహుమతులు అందిస్తున్న కరస్పాండెంట్ సుజిత్ కుమార్, ప్రిన్సిపల్ వెంకట రామారావు

తాడికొండ, న్యూస్‌టుడే: మోతడక చలపతి కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అంతర కళాశాల చదరంగం పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. ముఖ్యఅతిథిగా చలపతి విద్యాసంస్థల కరస్పాండెంట్ వై.సుజిత్ కుమార్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ వెంకట రామారావు మాట్లాడుతూ పురుషుల విభాగంలో ఆర్‌వీఆర్ అండ్ జేసీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మొదటి స్థానంలో, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ స్థానం, తృతీయ స్థానంలో జేకేసీ కళాశాల నిలిచాయని తెలిపారు.

తీరనున్న వాహన చోదకుల అవస్థలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే

లక్ష్మీపురం నుంచి అడవిపాలెం వరకు పూర్తయిన రోడ్డు నిర్మాణం

రేపల్లె మండలం పెనుమూడి- లంకెవానిదిబ్బ ప్రధాన రహదారి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రూ. 10.20 కోట్ల నిధులతో ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో గుత్తేదారుడు అభివృద్ధి పనులు చేపట్టారు. లక్ష్మీపురం నుంచి అడవిపాలెం వరకు పూర్తయిన తారు రోడ్డుకు రెండు వైపులా మట్టితో మార్జిన్ పటిష్ఠం చేస్తున్నారు.

తీరనున్న ఇబ్బందులు.. రాజులచెరువు నుంచి మోర్తోట లాకుల వరకు రోడ్డు అధ్వానంగా ఉంది. పెద్ద గుంతలు పడటంతో లక్ష్మీపురం, రాజుకాలువ, అడవిపాలెం, గంగడిపాలెం వరకు ఆటోలు, ద్విచక్ర వాహన చోదకులు రాకపోకలు సాగించేందుకు ఆరేళ్లపాటు నరకయాతన పడ్డారు. గత వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల పాలనలో పాడైన రోడ్డుపై కనీసం మట్టి కూడా వేయలేదు. రోడ్డుకు రెండు వైపులా పిచ్చిమొక్కలు పెరిగి ఎదురు వాహనం వస్తే మరొకటి ఆగితేగాని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనేది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి అనగాని సత్యప్రసాద్ నిధులు మంజూరు చేయించి ఇటీవల రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులు వేగంగా జరగడంతో ఇప్పటివరకు తాము పడిన ఇబ్బందులు తీరనున్నాయని తీర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన పంట కాలువ అంచుల నుంచి మట్టి తీసి రోడ్డు మార్జిన్ పటిష్ఠం చేయడంతో భారీ వర్షాలు కురిస్తే జారి పోతుందనే అనుమానాన్ని కొందరు వ్యక్తపరుస్తున్నారు.

❖ దీనిపై ఆర్‌అండ్‌బీ శాఖ ఏఈ విద్యాసాగర్ మాట్లాడుతూ సింగిల్ రోడ్డు మార్జిన్ విస్తరించేందుకు కాలువ అంచుల మట్టిని వినియోగిస్తున్నామన్నారు. రోడ్డుకు రెండు వైపులా మట్టిపై బరమ్ వేయించి పటిష్ఠం చేసేలా చర్యలు తీసుకున్నామని, గతంలో రహదారికి మార్జిన్ లేక రెండు వాహనాలు ఎదురైతే వాహనదారులు ఇబ్బంది పడేవారని, నేడు ఆ పరిస్థితి తలెత్తకుండా ఎక్కువ మార్జిన్ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి మండలంలో సమస్యలు లేకుండా చూడాలని కోరారు. వేసవికాలంలో తాగునీటి సమస్యలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తమ శాఖల్లో పనుల పురోగతి వివరించారు. ఎంపీడీవో నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సత్కారం

అమృతలూరు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డుకు ఎంపికైన అమృతలూరు విద్యావనరుల కేంద్రం డేటా ఎంట్రీ ఆపరేటర్ యలవర్తి కోటేశ్వరరావును గురువారం గ్రామస్థులు సత్కరించారు. ఎంఈవోలు వనజాక్షి, రమేష్‌బాబు, మైనేని రత్నప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు జానకిరాములు, శేషగిరి, భాస్కరరావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

వెలుగు ప్రాజెక్టు ఏపీఎంకు సన్మానం

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: బాపట్ల వెలుగు ప్రాజెక్టు (డ్వాక్రా) ఏపీఎం దగ్గుపాటి సురేష్‌ను గురువారం కార్యాలయంలో సిబ్బంది సన్మానించారు. సమాఖ్యలో ఉత్తమ ఉద్యోగిగా ఇటీవల కలెక్టర్ వినోద్‌కుమార్ నుంచి అవార్డు అందుకున్నారు. ఆయన్ను కంకటపాలెం, పాండురంగాపురం క్లస్టర్ల గ్రామ సమాఖ్య సహాయకులు సన్మానించారు.

వరి కుప్ప దగ్ధం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: భట్టిప్రోలు గరువు పొలాల్లో డొక్కు శివయ్యకు చెందిన ఎకరం వరి కుప్ప బుధవారం రాత్రి సమయంలో ప్రమాదవశాత్తూ దగ్ధమైంది. మంటలు వస్తుండటంతో రేపల్లె అగ్నిమాపక సిబ్బంది వచ్చి అదుపు చేశారు. పూర్తిగా కాలడంతో సుమారు రూ.60 వేలకుపైగా నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. ఎవరో కావాలనే ఉద్దేశ పూర్వకంగా నిప్పు అంటించి ఉంటారని భావిస్తున్నారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు.

రైతుల పంట పండుతోంది

తమలపాకు సాగుతో లాభాలు

న్యూస్‌టుడే, పెదపులివర్రు (భట్టిప్రోలు), కొల్లూరు

లంక గ్రామంలో తమలపాకు తోట

కృష్ణానది పరివాహక లంక గ్రామాల్లో పండించే వాణిజ్య పంటల్లో తమలపాకు ముఖ్యమైన పంట. ఎకరానికి రూ.2 లక్షలకుపైగా పెట్టుబడి అవుతుండటంతో తక్కువ మంది రైతులు సాగు చేస్తుంటారు. గత ఏడాది భారీ వర్షాలు, తుపాన్లు, వరదలు రావడంతో పంటలు దెబ్బతిన్నాయి. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలో ఉన్న 15 లంక గ్రామాల్లో వాణిజ్య పంటలు సాగవుతున్నాయి. వరదల ప్రభావానికి పంటలు దెబ్బతినగా, అరకొరగా మిగిలిన పంటలు రైతులకు లాభాలు చేకూరుస్తున్నాయి. వీటిలో తమలపాకు పంట ఒకటి. రైతులకు మంచి సిరులు కురిపిస్తోంది. రైతు వద్ద నుంచి వ్యాపారులు పంతం(100-110 ఆకులు) రూ. 80 నుంచి 90 వరకు కొనుగోలు చేస్తున్నారు. లంక గ్రామాల్లో పండించే తమలపాకులు నిత్యం హైదరాబాద్, విజయవాడ, తెనాలి, చెన్నై ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి.

లబ్ధిపొందుతున్న వ్యాపారులు

తమలపాకుకు డిమాండ్ ఉండటంతో రైతులు కంటే వ్యాపారులే లబ్ధి పొందుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో పంతం తమలపాకు రూ.200 నుంచి 300 మధ్యలో విక్రయాలు జరుగుతున్నాయి. పండగల సమయంలో ఆకు రూ.2 చొప్పున అమ్మకాలు జరుగుతున్నాయి. రానున్న వివాహ వేడుకల సమయంలో ధర ఏమేరకు ఉంటోందనని ప్రజలు భావిస్తున్నారు. ప్రస్తుత సమయంలో ఈ ధర ఉంటే రానున్న సీజన్లో ఎలా ఉంటుందోనని చర్చించుకుంటున్నారు.

మొగ్గు చూపుతున్న రైతులు

లంక గ్రామాల్లో ఎక్కువ మంది రైతులు తమలపాకు పంట సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. రానున్న పంటల కాలంలో ఎక్కువగా సాగుచేసి లాభాలు పొందాలనే ఆలోచనలో ఉన్నారు. సంబంధిత ఉద్యాన శాఖ అధికారులు పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించి, రాయితీ సదుపాయం కల్పిస్తే మరింత మంది రైతులు ముందుకొస్తారు. ప్రస్తుతం రెండు మండలాల్లో కలిపి 50 ఎకరాల్లో సాగులో ఉంది.

(c) eenadu

చీరాల

• చీరాల • పర్చూరు

నియామక పత్రం అందుకుంటున్న శ్రీనివాస్ యాదవ్

యాదవ మహాసభ కోశాధికారిగా యర్రాకుల

చీరాల, న్యూస్‌టుడే: అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కోశాధికారిగా చీరాలకు చెందిన యర్రాకుల శ్రీనివాస్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నారాయణరావు, పెద్దిబోయిన శ్రీనివాస్‌ల నుంచి నియామక పత్రం అందుకున్నట్లు యర్రాకుల శ్రీనివాస్ తెలిపారు. సంఘం అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని చెప్పారు. కోశాధికారిగా నియమితులైన శ్రీనివాస్‌ను చిమటా నారాయణస్వామి, గడ్డం శ్రీను, ఆదినారాయణ అభినందించారు.

గుమ్మడి వినోద్‌బాబు

కష్టపడి.. కొలువు సాధించి

రంగప్పనాయుడువారిపాలెం (కారంచేడు), ఇంకొల్లు, న్యూస్‌టుడే: డిగ్రీని మధ్యలోనే నిలిపేశారు. వాలంటీర్‌గా పనిచేస్తూ ఆగిన చదువును మళ్లీ ప్రారంభించారు.. సరిగా రెండేళ్ల తిరిగేలోపు గ్రూప్-2 పరీక్ష ఫలితాల్లో ఏఎస్‌వో కొలువు సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచారు కారంచేడు మండలం రంగప్పనాయుడువారిపాలేనికి చెందిన గుమ్మడి వినోద్‌బాబు. గ్రామానికి చెందిన యేసోబు, వనజ దంపతుల కుమారుడు. చిన్నతనంలో తల్లి మృతిచెందింది. నానమ్మ గుమ్మడి మార్తమ్మ ఆలనలో పెరిగారు. పాఠశాల విద్య గ్రామంలోనూ, కళాశాల విద్య బాపట్ల ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో కొనసాగగా డిగ్రీని మధ్యలోనే ఆపేశారు. ఉన్న ఎకరం పొలంలో వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలోనే వాలంటీర్‌గా పనిచేశారు. ఎలాగైనా డిగ్రీ పూర్తిగా చేయాలనే లక్ష్యంతో చదవగా 2022లో ఉత్తీర్ణత సాధించారు. ప్రస్తుతం ఒంగోలులోని బాలాజీనగర్‌లో గల ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఔట్ సోర్సింగ్ విధానంలో అటెండర్‌గా పనిచేస్తున్నారు. మరోవైపు భార్య హేమలతను ఎల్ఎల్‌బీ చదివిస్తున్నారు. గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల కాగానే సొంతంగానే సిద్ధమై తొలి ప్రయత్నంలోనే ఏఎస్‌వో కొలువు సాధించానని వినోద్‌బాబు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 915484713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 8919838695 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

? పెదగంజాం పరిధిలోని కోడూరివారిపాలెంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రులు రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. వీధి దీపాలకు మరమ్మతులు చేయించి, వెలిగించండి. **- ప్రసాదరావు, స్థానికుడు** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో వీధి దీపాలకు మరమ్మతులు చేయించి, సమస్యను పరిష్కరిస్తా. **- కె.కృపారావు, ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి, పెదగంజాం** – న్యూస్‌టుడే, చినగంజాం

పాఠశాలకు మైకు సెట్ అందజేత

వేటపాలెం, న్యూస్‌టుడే: స్థానిక బాలికోన్నత పాఠశాలకు రూ.21 వేలు విలువ చేసే యాంప్లిఫైయర్ స్పీకరును దాత పరణం అంజన్‌కుమార్ గురువారం అందజేశారు. ఏటా పదోతరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు వరుసగా రూ.9999, రూ.7777, రూ.5555 నగదు బహుమతులను తన తల్లిదండ్రులైన పరణం బాలాజీ నాయుడు, సావిత్రీదేవి దంపతుల మీదుగా గణతంత్ర దినోత్సవం రోజున అందజేస్తానని దాత ప్రకటించారు. ఇప్పటికే పాఠశాలకు అనేక విధాలుగా సాయం చేసిన అంజన్ కుమార్‌ను ప్రధానోపాధ్యాయిని దేవరకొండ సరోజినితో పాటు ఉపాధ్యాయులు సత్కరించారు.

తాగునీటి కష్టాలు తీరినట్లే..

చల్లారెడ్డిపాలెంలో రూ. 1.66 కోట్లతో చురుగ్గా పనులు

వేటపాలెం, న్యూస్‌టుడే

చల్లారెడ్డిపాలెం గ్రామస్థులు మొన్నటి వరకు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం జలజీవన్ మిషన్ కింద నిధులు మంజూరు కావడంతో రక్షిత నీటి ట్యాంకు, కుళాయిల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వీటిని ఏప్రిల్ నాటికి పూర్తి చేసి వేసవిలో తాగునీరు అందించేలా అధికారులు ముందుకెళుతున్నారు.

వేటపాలెం మండలంలోని తొమ్మిది పంచాయతీల్లో చల్లారెడ్డిపాలెం ఒకటి. ఇక్కడ అందరు అల్పాదాయ వర్గాలకు చెందిన వారితో పాటు మత్స్యకారులు, చేనేతలు, పాడి పరిశ్రమపై ఆధారపడే వారి సంఖ్య ఎక్కువ. వీరికి రక్షిత నీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ కింద ప్రత్యేకంగా రూ.1.66 కోట్ల నిధులను ఎమ్మెల్యే కొండయ్య మంజూరు చేయించడమే కాకుండా పనులకు మూడు నెలల క్రితం ఆయనే శంకుస్థాపన చేశారు. తద్వారా చల్లారెడ్డిపాలెం, పొట్టిసుబ్బయ్యపాలెం, టెంకాయిచెట్లపాలెం గ్రామాలకు తాగునీరు అందించనున్నారు. దీనికోసం పైన పేర్కొన్న గ్రామాల్లో దాదాపు 441 గృహాలు ఉండగా జనాభా 1509 మంది ఉన్నారు. ఇప్పటికే 300 మంది ఇళ్లకు కుళాయిలు బిగించారు. దాదాపు 5.75 కిలోమీటర్ల వరకు పైపులైన్లు వేశారు. ఇక చల్లారెడ్డిపాలెంలో 90 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ట్యాంక్ పనులు 80 శాతం వరకు పూర్తయ్యాయి. మిగిలినవి రాబోయే రెండు నెలల్లో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

చల్లారెడ్డిపాలెంలో నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంకు

ఇంటింటికీ కుళాయి

ప్రస్తుతం పైన పేర్కొన్న ప్రాంతాల్లో ట్యాంకులు నిర్మించి మోటార్ల ద్వారా నీటిని అందులోకి మళ్లించి, కుళాయిలు ఏర్పాటు చేశారు. ఎవరికి తాగునీరు కావాలన్నా ఇక్కడికి వచ్చి పట్టుకోవాల్సిన పరిస్థితి. దీంతో ఆప్రాంతమంతా అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోంది. ప్రస్తుతం ఆ పరిస్థితి నుంచి గట్టెక్కనున్నారు. ఇంటింటికి కుళాయిల ద్వారా ఎవరింటి వద్ద వారే స్వయంగా తాగునీరు పట్టుకునే అవకాశం రానుండటంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వేసవి నాటికి..

చల్లారెడ్డిపాలెంతో పాటు పైన పేర్కొన్న ప్రాంతాల్లో ఇప్పటికే పైపులైన్లు వేశాం. ఓవర్‌హెడ్ ట్యాంకు పని జరుగుతోంది. దీన్ని పూర్తి చేసి వేసవి నాటికి తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాం.

– ఎన్.నాగరాజు, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, వేటపాలెం

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

రైతులకు మునగ మొక్కలు అందిస్తున్న వ్యవసాయ కళాశాల ఆచార్యులు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: బాపట్ల వ్యవసాయ కళాశాలలోని పంట తెగుళ్ల విభాగం ఆధ్వర్యంలో, ఐసీఐఆర్ సౌజన్యంతో చీరాల మండలం కావూరివారిపాలెం రైతు సేవా కేంద్రంలో రైతులకు గురువారం పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ నిర్వహించారు. ఆచార్యులు లలిత, కిరణ్‌కుమార్ పలు సూచనలు అందించారు. ఈసందర్భంగా మునగ చెట్లతో కలిగే ప్రయోజనాలు, పెంపకంలో మెలకువలు వివరించారు. రైతులకు మొక్కలు పంచారు. గ్రామ తెదేపా నాయకులు మంచాల లక్ష్మీ తారక రాముడు, వెంకటేశ్వరరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన కార్యశాల

వేటపాలెం, న్యూస్‌టుడే: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గడిచిన రెండు రోజుల నుంచి డేటా ఇంజినీరింగ్‌పై జరుగుతున్న కార్యశాల గురువారంతో ముగిసినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. తిరుపతికి చెందిన ఐడియాజెన్ టెక్నాలజీ సహకారంతో దీన్ని నిర్వహించినట్లు ప్రధానాచార్యుడు డాక్టరు కె.జగదీష్‌బాబు చెప్పారు. భవిష్యత్తులో ఉద్యోగావకాశాలకు ఎంతగానో ఇది ఉపయోగపడుతోందని డేటా సైన్స్ విభాగాధిపతి కె.సుబ్బారావు పేర్కొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

హామీలు అమలు చేయాలి

చీరాల, న్యూస్‌టుడే: పీఆర్సీ కమిటీ ఏర్పాటు, ఐఆర్ మంజూరు, బకాయిల చెల్లింపు తదితర హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎస్టీయూ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో నాయకులు ప్రభాకరరావు, ఏసురత్నం మాట్లాడుతూ మ్యానిఫెస్టో హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. దీనిలో భాగంగా తహసీల్దార్‌లకు వినతిపత్రాలు, కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు, చివరగా చలో విజయవాడ చేపడుతున్నామన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. వెంకటేశ్వర్లు, సుబ్బారావు, రాజ్‌కుమార్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

మార్టూరు, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు అత్యవసర చికిత్స నిమిత్తం మంజూరైన ముందస్తు వైద్యసహాయ పత్రాలను కారంచేడు మండలం దగ్గుబాడు గ్రామానికి చెందిన ఎం.మున్నీ, పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన బిరుదు రాహేలుకు అందజేశారు. ముందస్తు పత్రాల ద్వారా పేదలకు ఎటువంటి ఖర్చు లేకుండా వైద్యశాలల్లోని రోగులకు వైద్యం లభిస్తుందని చెప్పారు.

లబ్ధిదారుకు ఎల్‌వోసీ అందజేస్తున్న క్యాంపు కార్యాలయ ప్రతినిధులు

సమాజానికి పత్రికల సేవలు వెలకట్టలేనివి

చినగంజాం, న్యూస్‌టుడే: సమాజానికి పత్రికలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని భారత్ నిర్మాణ్ వాలంటీర్ ఇ.గోవిందస్వామి అన్నారు. స్థానిక వృద్ధుల ఆశ్రమంలో జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. సోమయ్య, వినోద్, పలువురు వృద్ధులు పాల్గొన్నారు.

నేతన్నల సంక్షేమమే ధ్యేయం

మార్టూరు, పర్చూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నేతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఈమేరకు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. చేనేత రంగాన్ని ఆదుకునేందుకు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మగ్గాలకు ఉచిత విద్యుత్తు పథకం అమలు చేయనున్నట్లు చెప్పారు. చేనేత మగ్గాలకు నెలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల మంది నేతన్నలకు, కుటుంబాలకు ప్రత్యక్షంగా లబ్ధిచేకూరనుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వంపై ఏడాదికి రూ.85 కోట్ల మేర భారం పడినప్పటికీ చేనేతలను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి సర్కారు ఈ నిర్ణయం తీసుకుందన్నారు. చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమానికి మరిన్ని చర్యలు చేపట్టనుందని పేర్కొన్నారు.

కుట్టుమిషన్ల తరలింపునకు ఏర్పాట్లు

పర్చూరు, న్యూస్‌టుడే: పర్చూరు జడ్పీ ఉన్నత పాఠశాలలోని ఓ గదిలో కుట్టు శిక్షణకు వినియోగించిన మిషన్లు ఉంచడంతో తరగతి గది లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై ఈనెల 29న 'తరగతి గదికి తాళం.. ఎలా చదవగలం' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి మండల విద్యాశాఖ, మండల ప్రజాపరిషత్తు శాఖాధికారులు స్పందించారు. ఎంఈవోలు ఎ.శివకోటేశ్వరరావు, పి.వెంకట్రామయ్యలు గురువారం మూసి ఉన్న తరగతి గదిని తెరిపించారు. మిషన్లను స్థానికంగా పర్చూరు బాలికల ఉన్నత పాఠశాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో విద్యార్థులకు తరగతి గది అందుబాటులోకి రానుంది.

జేఏసీ అమరావతి సభ విజయవంతం చేయండి

చీరాల, న్యూస్‌టుడే: విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఫిబ్రవరి 5న జరిగే ఏపీ జేఏసీ 4వ ఆవిర్భావ సభలో పెద్దసంఖ్యలో ప్రభుత్వ పింఛనుదారులు పాల్గొని జయప్రదం చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం చీరాల శాఖ అధ్యక్షుడు బి.బ్రహ్మారెడ్డి కోరారు.

రహదారి లేక నిరుపయోగంగా మారిన వంతెన

గ్రామీణ రహదారులకు మరమ్మతులేవీ?

ఇడుపులపాడు, కడవకుదురు (ఇంకొల్లు, చినగంజాం), న్యూస్‌టుడే: వంతెనలు, రహదారులు సక్రమంగా లేక గ్రామాలకు ప్రయాణం ఇబ్బందిగా ఉంది. ఇడుపులపాడు-సుబ్బారెడ్డిపాలెం గ్రామాల మధ్య రహదారి అధ్వానంగా ఉంది. రెండు గ్రామాల మధ్య 1.5 కిలో మీటర్ల దూరం ఉండగా రోడ్డు సక్రమంగా లేక అడ్డరోడ్డు వంకాయలపాడు మీదుగా నాలుగు కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తోంది. రెండు గ్రామాల పొలాల నుంచి పండించిన పంటలు గృహాలకు చేరవేసుకునేందుకు ఈ మార్గం ఉపయోగించుకుంటారు. రెండు గ్రామాల మధ్య కప్పల వాగు ఉండటంతో గతంలో వేసవిలో మాత్రమే రాకపోకలు సాగేవి. పదేళ్ల క్రితం వాగుపై రూ.కోటితో వంతెన నిర్మించారు. రహదారి నిర్మాణం లేక వంతెన నిరుపయోగంగా మారింది. చినగంజాం మండలం కడవకుదురు సమీపంలోని కొమ్మమూరు కాలువ వంతెనకు ఇరువైపులా కోత కారణంగా గుంతలు ఏర్పడ్డాయి. రాత్రివేళల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వంతెనలకు ఇరువైపులా మరమ్మతులు చేపట్టి రాకపోకలు సవ్యంగా జరిగేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ముక్కు మూసుకోవాల్సిందే!

పర్చూరు వాగు వెంబడి చెత్తాచెదారం

వాడరేవు-పిడుగురాళ్ల జాతీయ రహదారిపై అక్కడికి చేరితే ముక్కు మూసుకోవాల్సిన దుస్థితి దాపురించింది. పర్చూరు, కారంచేడు సరిహద్దులో, రామానాయుడు వారధికి కూతవేట దూరంలో పాత పాలిటెక్నిక్ కళాశాల వద్ద పర్చూరు వాగులో చెత్తాచెదారం పడేస్తున్నారు. దీంతో ఇక్కడికి చేరుకోగానే దుర్గంధం వెదజల్లుతుండటంతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యే పరిస్థితి నెలకొందని వాహనచోదకులు వాపోతున్నారు. రెండు గ్రామాల మధ్య కావడంతో అధికారులు పట్టించుకోరనే సాకుతో కొందరు వ్యక్తులు రాత్రి వేళల్లో కుళ్లిన కూరగాయలు, తిని పడేసిన భోజనం ప్లేట్లు పెద్దఎత్తున పడేయడంతోనే ఈ పరిస్థితి తలెత్తుతోందని, గాలులకు చెత్తాచెదారం రోడ్లపైకి చేరుతోందని వాహనచోదకులు తెలుపుతున్నారు. అధికారులు వాగులో చెత్తాచెదారం వేయకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పర్చూరు, కారంచేడు

తుమ్మచెట్లు తొలగించండి

కొత్తపాలెం గ్రామానికి వెళ్లే పంచాయతీరాజ్ శాఖ తారు రోడ్డుకు రెండు వైపులా దట్టంగా తుమ్మచెట్లు పెరిగాయి. వీటి కొమ్మలు రోడ్డుపైకి వచ్చాయి. ముఖ్యంగా మలుపుల వద్ద వీటి కారణంగా రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. వాహన చోదకులు, ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారు. మూలగానివారిపాలెం నుంచి కొత్తపాలెం వరకు సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల పరిధిలో తారు రోడ్డు ఉంది. మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు దగ్గరికి వచ్చే వరకు కన్పించడం లేదు. ఇటీవల కాలంలో ఆరేడు ప్రమాదాలు జరిగాయి. అధికారులు పరిశీలించి తుమ్మచెట్లను తొలగించి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చినగంజాం

రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీల్లో ప్రథమం

అధ్యాపకులతో సహస్ర

కారంచేడు, న్యూస్‌టుడే: కారంచేడు గ్రామానికి చెందిన గోరంట్ల ఆదిలక్ష్మి, మాదాల ఇంద్రకిరణ్ దంపతుల కుమార్తె మాదాల సహస్రచౌదరి రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీల్లో ప్రథమస్థానం సాధించింది. తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో బుధవారం ఇది సాధించినట్లు తల్లి ఆదిలక్ష్మి తెలిపారు. తద్వారా త్వరలో కేరళలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు చెప్పారు. తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళల పాలిటెక్నిక్ కళాశాలలో సహస్ర మొదటి సంవత్సరం చదువుతోందన్నారు. ఆదిలక్ష్మి అధ్యాపకురాలు కాగా, తండ్రి ఇంద్రకిరణ్ ఎన్‌ఏసీ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ విజయవాడలో నివసిస్తున్నారు. సహస్రను గ్రామానికి చెందిన పలువురు అభినందించారు.

ఉత్తమ ఎంఈవోకు అభినందనలు

చినగంజాం, న్యూస్‌టుడే: కలెక్టర్ వినోద్‌కుమార్ నుంచి ఉత్తమ ఎంఈవోగా ప్రశంసాపత్రం అందుకున్న ఎంఈవో-1 బి.అజయ్‌బాబును ఏపీటీఎఫ్ మండల శాఖ ప్రతినిధులు గురువారం మండల విద్యావనరుల కేంద్రంలో కలిసి, శాలువాతో సత్కరించి అభినందించారు. ఆ శాఖ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శ్రీనివాసరెడ్డి, బి.నాగరాజు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలు బలోపేతం చేయాలి

మాట్లాడుతున్న రవికుమార్

ఇంకొల్లు, న్యూస్‌టుడే: స్వయం సహాయ సంఘాల బలోపేతానికి కృషి చేయాలని వెలుగు పీడీ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం వెలుగు కార్యాలయంలో ఈనారి కమ్యూనిటీ రిసోర్స్‌పర్సన్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. సంఘాల బలోపేతానికి ఈ నారి వ్యవస్థ దోహదపడుతుందన్నారు. మహిళలు ఆర్థిక ఎదుగుదల, జీవనోపాధి తదితర అంశాలపై పది సంఘాలకు ఒక ఈనారి అవగాహన కల్పించాలన్నారు. ఏపీఎం అనూరాధ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఎస్సీ ఎస్టీలకు వడ్డీలేని రుణాల గురించి వివరించారు. ఫణిబాబు, అశోక్, సుబ్బులు, రాజశేఖర్, ప్రసన్నాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

మురుగు పారుదలకు దారేది?

న్యూస్‌టుడే, ఎంజీసీ కాలనీ(చీరాల గ్రామీణం)

ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా సేవలు అందించిన కొణిజేటి రోశయ్య.. ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు చీరాల మండలం గాంధీనగర్ పంచాయతీ పరిధి ఎంజీసీ కాలనీలో నివాసం ఉన్నారు. ఆయన వచ్చారంటే జిల్లాలోని అధికారులు, నాయకులతో కాలనీలో కోలాహలం నెలకొనేది. అలాంటి కాలనీలో మురుగు నీరు పారుదలకు దారి లేకపోవడం విశేషం.

పట్టణానికి చేరువుగా ఉన్నా.. ఎంజీసీ కాలనీ వాసులు డ్రైనేజీ సౌకర్యం కొరవడి అవస్థలు పడుతున్నారు. పట్టణ వాతావరణం, ప్రశాంతమైన జీవితం పైకి కనిపిస్తున్నా..లోలోపల మురుగునీటి సమస్య వెన్నాడుతోంది. ఎంజీసీ మార్కెట్ స్థాపించిన పెద్దలంతా కలిసి 1983లో కాలనీ ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో 12 రహదారులు.. 236 గృహాలున్నాయి. కానీ ఒక్క వీధిలో ఒక వైపు మాత్రమే మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం హయాంలో డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు చేసి, పట్టణ పరిధిలోని మురుగునీటి కాలువకు కలిపారు. మిగిలిన వీధులన్నీ సిమెంట్ వరలతో ఇళ్ల ముందే నిల్వచేసుకుంటున్నారు. దీంతో దోమల బెడద అధికంగా ఉందని మహిళలు వాపోతున్నారు. గతంలో ఒకసారి అన్ని వీధులకు డ్రైనేజీ నిర్మాణ నిమిత్తం నిధులు మంజూరైన దుర్వాసన బెడదకు భయపడి ఈ అవకాశాన్ని స్థానికులు వదులుకున్నారు. కానీ నాలుగు దశాబ్దాలుగా మురుగు భూమిలోనే ఇంకిపోవడం, భూగర్భజలం క్రమంగా రంగు మారడం చూసి ప్రస్తుతం దీని ప్రాధాన్యం గుర్తించారు. దీంతో కొంతకాలంగా డ్రైనేజీ కావాలని కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై దృష్టి సారించి నిధులు మంజూరు చేయించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

కాలువలు లేని పంచాయతీ కార్యాలయం రోడ్డు

వీఆర్ఏల నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం



తహసీల్దార్ బ్రహ్మయ్యకు ఎన్నిక పత్రం అందజేస్తున్న వీఆర్ఏలు

పర్చూరు, న్యూస్‌టుడే: పర్చూరు మండలం వీఆర్ఏల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికను గురువారం నిర్వహించారు. అధ్యక్షుడిగా మోషే, కార్యదర్శిగా యుదాతో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యుల నియామకపత్రాన్ని తహసీల్దార్ పి.బ్రహ్మయ్యకు అందజేశారు. నూతన సభ్యులను రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

రౌడీషీటర్లకు సూచనలు అందిస్తున్న పోలీసులు

ఈపూరుపాలెం (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: చీరాల మండలం ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్‌లో గురువారం పోలీసులు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పాత నేరస్థులు తమ హింసా ప్రవృత్తిని మార్చుకోకపోతే పీడీ చట్టం కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో 64 మంది నమోదయ్యారని, వీరి కదలికలపై నిరంతరం నిఘా పెట్టినట్లు తెలిపారు. ప్రవర్తన మార్చుకుని ప్రశాంతంగా జీవించాలని సూచించారు.

బాధితుడికి ఆర్థిక సాయం

వేటపాలెం, న్యూస్‌టుడే: ఎనిమిది నెలల క్రితం జరిగిన ప్రమాదంలో గాయపడిన వడ్రంగి సాతా శ్రీనుకు వేటపాలెం కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున గురువారం రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో తమ సహకారం ఉంటుందని బాధితుడికి భరోసా ఇచ్చారు. సంఘ ప్రతినిధులు సోమన హనుమంతరావు, గాదె శ్రీనివాసరావు, ఎన్.భగవాన్‌రెడ్డి, సుభానీ, రజనీకాంత్, ప్రసాద్ ఉన్నారు.

విద్యార్థులకు అధ్యయన సామగ్రి అందజేత

చినగంజాం, న్యూస్‌టుడే: రాజుబంగారుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలోని 25 మంది పదో తరగతి విద్యార్థులకు గురువారం ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయానికి చెందిన బీకే కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అధ్యయన సామగ్రి అందజేశారు. బీకే రామారావు, హెచ్ఎం పోతురాజు, రంగని శ్రీనివాసరెడ్డి, తెదేపా నేత కోకి భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుదలకు చర్యలు

-న్యూస్‌టుడే, ఈపూరుపాలెం, జాండ్రపేట, తోటవారిపాలెం (చీరాల గ్రామీణం)

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుదలపై ప్రభుత్వం దృష్టి సారించింది. చెత్త తరలింపులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా.. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా చర్యలు ప్రారంభించింది. దీనిలో భాగంగా చీరాల మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు 40 రిక్షాలు, 240 వరకు చెత్త డబ్బాలు కేటాయించారు. ప్రస్తుతం ఇవి చీరాల ఎంపీడీవో కార్యాలయానికి చేరాయి. కార్యాలయ సిబ్బంది సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని గ్రామాలకు వీటిని పంపిణీ చేయాలని నిర్ణయించారు. దీనికి తోడు ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇనుము, పాత పేపర్లు, పుస్తకాలు, స్టీల్, అల్యూమినియం వస్తువులు తీసుకుని నిత్యావసరాల పంపిణీకి ప్రత్యేకంగా స్వచ్ఛ రథాలు సిద్ధం చేశారు. చీరాల డీడీవో కార్యాలయం పరిధిలో అయిదు మండలాలు ఉండగా.. ప్రస్తుతం చీరాల, వేటపాలెం మండలాల్లో వీటి సేవలు ప్రారంభమయ్యాయి. త్వరలో మిగతా మండలాలకు కేటాయించనున్నారు. మండలంలో ప్రతి గ్రామానికి ఒక సమయం కేటాయించి రథాలు తిప్పుతారు. తద్వారా ఇళ్లలో పేరుకుపోతున్న పాత సామగ్రితో పాటు ఎలక్ట్రానిక్ వ్యర్థాల బెడద తొలగనుంది. వస్తువును బట్టి కిలో చొప్పున ధరలను ప్రభుత్వం నిర్ణయించింది. మండల స్థాయితో పాటు మేజర్ పంచాయతీలలోనూ త్వరలో స్వచ్ఛ రథాల సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని డీడీవో పద్మావతి తెలిపారు. ఈ మేరకు టెండర్లు సైతం పిలిచి, సిబ్బందిని నియమించినట్లు చెప్పారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి వచ్చిన చెత్త డబ్బాలు

భీష్మ ఏకాదశి ప్రత్యేక పూజలు

యద్దనపూడి, న్యూస్‌టుడే: చింతపల్లిపాడు గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో గురువారం భీష్మ ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు చేసి, ప్రత్యేకాలంకరణలో దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విష్ణుస్తోత్రం, హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు.

ప్రత్యేకాలంకరణలో చెన్నకేశవస్వామి

పశు బీమా పథకంతో మేలు

దూడకు నట్టల నివారణ మందు వేస్తున్న వేణుగోపాల్

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న పశువుల బీమా పథకంతో పెంపకందారులకు మేలు జరుగుతుందని పశుసంవర్ధక శాఖ జేడీ వేణుగోపాల్ అన్నారు. మండల పరిధిలోని తూర్పు పిన్నిబోయినవారిపాలెం, మద్దిబోయినవారిపాలెంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాలను ఆయన గురువారం ప్రారంభించారు. జేడీ మాట్లాడుతూ పెంపకందారులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. గేదెలు, దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఏడీ శ్రీనివాసరావు, పశు వైద్యాధికారులు సాహిత్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు ఉచిత వైద్య పరీక్షలు

కడవకుదురు (చినగంజాం), న్యూస్‌టుడే: కడవకుదురులో పశు సంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సంతరావూరు ప్రభుత్వ పశువైద్యశాల డాక్టర్ కిరణ్‌కుమార్ 65 పశువులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. సహాయకులు చైతన్య, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి ప్రేమ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

(c) eenadu

ప్రతిభాపాటవ పోటీలు నేడు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాస్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు శుక్రవారం జరగనున్నాయి. నాలుగు నెలలుగా తిరుపతి, శ్రీకాళహస్తి, పుత్తూరు, చిత్తూరు, పలమనేరు, మదనపల్లె కేంద్రాల్లోని 24 జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో పోటీలు జరిగాయి. ప్రతినెలా జరిగిన ఈ పోటీల్లో ఒక్కో కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు బహుమతులు అందుకుని జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. పోటీల అనంతరం వెనువెంటనే జిల్లాస్థాయి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేయనున్నారు.

వేదిక: తిరుపతిలోని ఓరియంటల్ కళాశాల

సమయం: ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు

తెప్పపై విహరించి.. భక్తులను అనుగ్రహించి

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం ఆండాళ్ సమేత శ్రీకృష్ణుడు తెప్పపై విహరించి భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఆండాళ్ సమేత శ్రీకృష్ణుడు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు స్వామి వారు తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు.

నేటి నుంచి సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన



మూడు రోజుల షెడ్యూలు ఇలా..

కుప్పం పట్టణం, శాంతిపురం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆదివారం సాయంత్రం వరకు కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభిస్తారు. సుమారు రూ.690 కోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

పనులకు శంకుస్థాపన

శుక్రవారం మధ్యాహ్నం 02:35 గంటలకు కుప్పం చేరుకొని, మొదటి రోజు పర్యటనలో భాగంగా రూ.3 కోట్లతో నిర్మించిన అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రారంభిస్తారు. అనంతరం రూ.10 కోట్లతో నిర్మించనున్న 'లెర్నర్స్ అకామిడేషన్' ఫెసిలిటీ సెంటర్, రూ.2 కోట్లతో చేపట్టే ఓబెరాయ్ విజిటర్స్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్నారు. కుప్పంలోని స్వర్ణ నవదిశ సెంటర్‌లో లైబ్రరీ, కో-వర్కింగ్ స్పేస్, ఆదిత్య బిర్లా మల్టీ-స్కిల్ సెంటర్‌ను, కంగుంది హెరిటేజ్ విలేజ్, బౌల్డరింగ్ పార్క్, పున్నమి రిసార్ట్‌లను ప్రారంభించనున్నారు. కుప్పంలో రూ.4 కోట్ల విలువైన సీఎస్ఆర్ నిధుల పర్యాటకాభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

రెండో రోజు..

శనివారం ఉదయం 10 నుంచి వరస సమావేశాలు, కార్యక్రమాల్లో పాల్గొంటారు. బెగ్గిలిపల్లె పంచాయతీలో సామాజిక భద్రత పింఛన్లు, అనంతరం 5,555 ఈ-సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4:00 గంటలకు ఏడు కొత్త పరిశ్రమలతో మౌఖిక ఒప్పందాలు కుదుర్చుకునే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. మరో నాలుగు పరిశ్రమలతో ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందాలు జరగనున్నాయి. కుప్పం నియోజకవర్గాన్ని 'నెట్ జీరో'గా మార్చే ప్రణాళికను ప్రారంభించడంతో పాటు, సుర్బానా జురాంగ్ రూపొందించిన కుప్పం మాస్టర్ ప్లాన్, మోడల్ బస్ స్టాండ్ డిజైన్లను సమీక్షిస్తారు.

అమరావతికి తిరుగు ప్రయాణం

ఆదివారం పర్యటన చివరి రోజున పార్టీ కేడర్‌తో సమావేశం కానున్నారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ అడ్వైజరీ కమిటీతో సమావేశమై, నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కీలక సమీక్ష చేపట్టనున్నారు. ఆదివారం సాయంత్రం 3.00 గంటలకు ముఖ్యమంత్రి కుప్పం నుంచి అమరావతికి తిరుగు పయనం కానున్నారు.

అడిగేదెవరు.. అమ్మేద్దాం

జగనన్న కాలనీల్లో స్థలాల విక్రయాలు

ఈనాడు- చిత్తూరు: వైకాపా అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీ నాయకులు జగనన్న కాలనీలను ధనార్జన క్షేత్రాలుగా మార్చుకున్నారు. పేదలకు చెందాల్సిన స్థలాలను హస్తగతం చేసుకుని అమ్మేసుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇలా ఫ్యాను పార్టీ చోటామోటా నేతలు కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. ఎన్నికల తర్వాత కూటమి అధికారంలోకి రావడంతో వారి స్పీడ్‌కు బ్రేక్‌లు పడ్డాయి. ఇప్పుడు కొన్నిచోట్ల కూటమి నాయకులతో కలిసి పట్టాలను విక్రయించే పనిలో పడ్డారు. మరికొన్ని చోట్ల అధికార పార్టీ నేతలే దందాలో ముందుంటున్నారు.

చిత్తూరు నగరం తేనెబండలోని జగనన్న కాలనీ ఇది.

ఇక్కడ వైకాపా హయాంలో అనర్హులకూ ఇంటి స్థలాలు కేటాయించారు. భారీ భవంతులు నిర్మించుకున్నారు. అనర్హులకూ పట్టాలు ఇప్పించారు. ఈ ప్రాంతం జాతీయ రహదారిని ఆనుకుని ఉంది. బినామీల పేరుతో స్థలాలు దక్కించుకున్న వ్యక్తులు ఎన్నికల తర్వాత రూ.5 లక్షలు- రూ.6 లక్షలకు అమ్మేశారు. ప్రస్తుతం మురకంబట్టు ప్రాంతంలోనూ పలువురు ఇదే తరహాలో ఇంటి పట్టాలను రూ.6 లక్షలు- రూ.8 లక్షలకు విక్రయిస్తున్నారు.

ఎవరిని కలవాలో చెబుతూ..

ప్రస్తుతం చిత్తూరు, తిరుపతి జిల్లాలో అడపాదడపా తప్ప పెద్దగా ఇంటి స్థలాలు కేటాయించడంలేదు. కొందరికి మాత్రం ఖాళీగా ఉన్న జగనన్న కాలనీల్లో స్థలాలు చూపిస్తున్నారు. దాంతో ఇళ్లు కట్టుకోవాలని అనుకుంటోన్న మిగతావారు ప్రైవేటు స్థలాలు కొనేందుకు వెళ్తున్నారు. రియల్ వ్యాపారులు చెప్పే ధరను చూసి భయపడుతోన్న సామాన్యులు తిరిగి రెవెన్యూ యంత్రాంగాన్ని, దళారులను ఆశ్రయిస్తున్నారు. కొందరు వీఆర్వోలు గతంలో పట్టాలు పొందిన వైకాపా నేతల పేర్లను సూచిస్తున్నారు. అధికారం మారిన నేపథ్యంలో కూటమి నాయకులు కొందరు వారికి జత కలుస్తున్నారు.

శ్రీకాళహస్తి, చంద్రగిరి వంటి నియోజకవర్గాల్లో రూ.5 లక్షలు- రూ.10 లక్షల వరకు పట్టాలను విక్రయిస్తున్నారు. చిత్తూరు, కుప్పం, వెంకటగిరి, సత్యవేడులో రూ.2 లక్షలు- రూ.5 లక్షలకు అమ్మేస్తున్నారు. అనధికారికంగా ఒప్పందాలు కూడా చేసుకుంటున్నారు.

ఇప్పటికీ వారిదే హవా

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఊరందూరు, రాజీవ్‌నగర్‌పై వైకాపా నేతలు గద్దల్లా వాలారు. ఇప్పటికీ అక్కడ వారే హవా చూపిస్తున్నారు. భూసేకరణలో డబ్బులు నొక్కేసిన నాయకులు, చివరకు పట్టాలను పప్పుబెల్లాల్లా అమ్మేశారు. ఊరందూరు లేఅవుట్‌కు 175 ఎకరాలు సేకరించి 4,650 గృహ నిర్మాణాలకు ఆమోదం తెలిపారు. ఈ కాలనీ కేంద్రంగానే ఫ్యాను పార్టీ శ్రేణులు కోట్ల రూపాయలు సంపాదించారనే ఆరోపణలున్నాయి.

నేతన్నలకు విద్యుత్తు రాయితీ

ఏప్రిల్ నుంచి 500 ఉచిత యూనిట్ల హామీ అమలులోకి

ఈనాడు- చిత్తూరు: జిల్లాలోని చేనేత, మరమగ్గ కార్మికులకు విద్యుత్తు భారం తగ్గనుంది. గత ఎన్నికల్లో మరమగ్గాలకు 500 యూనిట్లు, చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో ఏప్రిల్ 1 నుంచి ఈ హామీని నెరవేరుస్తున్నట్టు పేర్కొన్నారు. గతేడాది ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినా క్షేత్రస్థాయిలో అమలు కాలేదు. ఇటీవల ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నగరికి వచ్చినప్పుడు సైతం స్థానిక కార్మికులు ఆయనకు ఈవిషయాన్ని గుర్తు చేశారు.

క్షేత్రస్థాయిలో సర్వే

చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో పెనుమూరు, నారాయణవనం, వెంకటగిరి, బీఎన్‌కండ్రిగ, వరదయ్యపాళెం, పుత్తూరు, నగరి, మదనపల్లె తదితర ప్రాంతాల్లో నేత కార్మికులు ఉన్నారు. ఎవరెవరికి ప్రభుత్వం అందించే సాయం అందుతుందో ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లావ్యాప్తంగా 1,663 మంది చేనేత, 1,832 మంది మరమగ్గ కార్మికులకు లబ్ధి చేకూరుతుందని అంచనా వేస్తున్నారు.

ఎక్కువమందికి వర్తించేలా చేస్తేనే

నగరిలో దాదాపు 9వేల మరమగ్గాలున్నాయి. 16వేల కుటుంబాలకు చెందిన 40 వేల మంది ఈ వృత్తిపై ఆధారపడ్డారు. మగ్గం ఆడితేనే వీరికి జీవనోపాధి లభిస్తుంది. ఇప్పటికే కొందరు చాలీచాలని సంపాదనతో ఈ వృత్తికి దూరమయ్యారు. ఈ నేపథ్యంలో ఎక్కువ మందికి విద్యుత్తు రాయితీ వర్తించేలా మార్గదర్శకాలు రూపొందించాలి. మదనపల్లె పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో చేనేత కార్మికులు అధికంగా ఉన్నారు. ప్రస్తుతం 6వేలు- 7వేల మగ్గాలున్నాయి. ఇక్కడ తయారయ్యే పట్టు చీరలకు బ్రాండింగ్ వేసుకుని వ్యాపారులు లాభాలు ఆర్జిస్తున్నారు. కార్మికులకు మాత్రం అరకొర కూలీ వస్తోంది. అధికారులు చేసిన సర్వే ప్రకారం వీరిలోనూ దాదాపు 10- 15 శాతానికే ఉచిత విద్యుత్తు రాయితీకి అర్హులవుతారు. మిగతావారికి సాయం అందని పరిస్థితి నెలకొంది.

పర్యావరణ హితం.. గిన్నిస్ బుక్‌కు సిద్ధం

రాయితీపై పంపిణీకి సిద్ధంగా 5555 ఈ-సైకిళ్లు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పాన్ని పర్యావరణ హితంగా మార్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. కడా, ఈ-మోటోరాడ్ పరిశ్రమ ఒప్పందం మేరకు కుప్పం ప్రాంతంలో ఈ-సైకిళ్లను ప్రవేశపెట్టారు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 40 కి.మీ దూరం వెళ్తుందని అధికారులు తెలిపారు. రూ.35 వేలు విలువ చేసే సైకిళ్లను రాయితీపై రూ.25 వేలకు ఇస్తున్నారు. కుప్పాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో ఎక్కించేలా 24 గంటల వ్యవధిలో 5555 ఈ-సైకిళ్లను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ నెల 31న బహిరంగ సభలో ముఖ్యమంత్రి సైకిళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు.

సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న ఈ-సైకిళ్లు..

రాయితీపై మామిడి కాయల కవర్లు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: నాణ్యమైన మామిడి దిగుబడి, రైతుల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నాలుగు కోట్ల మామిడి ఫ్రూట్ కవర్ల(కాయలకు తొడిగే కవర్లు)ను కేటాయించిందని ఉద్యాన శాఖ డీడీ రామాంజనేయులు తెలిపారు. గతేడాది 50 శాతం రాయితీపై 1.5 కోట్ల కవర్లు అందజేశారని చెప్పారు. వీటిని తొడిగిన రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించి అధిక ధరతో లాభాలు ఆర్జించారన్నారు.

గడ్డి కత్తిరింపు యంత్రాలు

పాడి రైతులకు శుభవార్త. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 50 శాతం రాయితీపై 1900 గడ్డి కత్తిరింపు యంత్రాలు కేటాయించిందని పశుసంవర్ధక శాఖ జేడీ ఉమామహేశ్వరి తెలిపారు. త్రీ-హెచ్‌పీ పవర్ మూడు బ్లేడ్ల గడ్డి కత్తిరింపు యంత్రం పూర్తి ధర రూ.40,500. రాయితీ పోను పాడిరైతు వాటాగా రూ.20,250 చెల్లించాలన్నారు. యంత్రాలు కావలసిన రైతులు పశువైద్యాధికారులు, రైతు సేవా కేంద్రాల పశువైద్య సహాయకులను సంప్రదించాలని సూచించారు.

థెరపిస్టు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రీయ సేవాసమితి (రాస్), కేంద్రప్రభుత్వ ఆర్థిక సహకారంతో తిరుపతి, చిత్తూరు, కడప, అనంతపురం, తిరుత్తణి(తమిళనాడు) ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రతిభావంతుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్రత్యేక ఉపాధ్యాయులు, థెరపిస్టు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు 85003 82542 నంబరులో సంప్రదించాలని సూచించారు.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో డిసెంబరులో నిర్వహించిన బీఎస్సీ ఫుడ్ టెక్నాలజీ 3వ సెమిస్టర్ ఫలితాలను గురువారం విడుదల చేశారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో చూడవచ్చని పరీక్షల కార్యాలయం అధికారులు తెలిపారు.

వంటింట్లో ఆరోగ్యం

- తృణధాన్యాలు, పండ్లతో ఆహార పదార్థాలు
- మహిళా వర్సిటీ గృహ విజ్ఞానశాస్త్ర విద్యార్థినుల తయారీ

మహిళా వర్సిటీ(తిరుపతి), న్యూస్‌టుడే: పిండి పదార్థాలు, మాంసకృతులు, కొవ్వు పదార్థాలు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు, విటమిన్లు ప్రతి ఒక్కరికీ అవసరం. పనిభారం, సమయాభావంతో చాలామంది పౌష్టికాహారంపై శ్రద్ధ చూపడం లేదు. త్వరగా తయారు చేయగలిగే అల్పాహారం, ఇతర ఆహార పదార్థాలనే తింటున్నారు. అందుకే మానవ శరీరానికి అన్ని రకాల పోషకాలను వంటింట్లో దొరికే వస్తువులతోనే తయారు చేస్తున్నారు శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ గృహ విజ్ఞానశాస్త్ర విభాగంలోని ఇంటిగ్రేటెడ్ ఫుడ్ టెక్నాలజీ విద్యార్థినులు. వారు తయారు చేసిన ఆహార పదార్థాలపై పేటెంటుకు దరఖాస్తు చేయనున్నారు. తయారీ విధానం, ఉపయోగాలను 'న్యూస్‌టుడే'కు వివరించారు.

ఎముకల గట్టిదనానికి మిల్లెట్ క్రాకర్లు

రాగిపిండి, సజ్జపిండి, అరటి గుజ్జుతో న్యూట్రీ మిల్లెట్ క్రాకర్లు తయారు చేశా. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్, సోడియం, కాల్షియం, ఇనుము వంటివి లభిస్తాయి. రాగిలో కాల్షియం అధికంగా ఉండటంతో ఎముకల ఆరోగ్యానికి సహాయపడుతుంది. సజ్జలు జీర్ణక్రియకు మంచివి. దీర్ఘకాలం శక్తిని ఇస్తాయి. అరటి గుజ్జులో సహజ తీపి, ఫైబర్ ఉంటుంది.

– ఇంద్రాణి

జీర్ణం.. జీర్ణం.. గుమ్మడి గుజ్జు జీర్ణం

నీరు, గుమ్మడికాయ గుజ్జు, బ్రౌన్ షుగర్, వాటర్ కెఫిర్ గింజలను ఉపయోగించి ఫర్మెంటెడ్ ప్రొ బయోటిక్ పానీయాన్ని తయారు చేశా. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి (గట్‌హెల్త్) ఇది బాగా ఉపయోగపడుతుంది. ఇందులో ఎనర్జీ, కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్, విటమిన్ ఏ, క్యాల్షియం, ఫాస్పరస్ లభిస్తుంది. ఈ పానీయాన్ని రోజూ తాగితే మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది.

– గుణశ్రీ

కూరగాయల తొక్కలతో సూప్

కూరగాయలు కోసేటప్పుడు కాయలపై ఉన్న పొట్టు పడేస్తాం. ఇందులో మన శరీరానికి కావాల్సిన ఎన్నో విటమిన్లు ఉంటాయి. బీట్‌రూట్, క్యారెట్, ముల్లంగి, ఆలుగడ్డపై తోలు, క్యాబేజీ ఆకులు, కొత్తిమీర, పచ్చి బటానీ, కార్న్‌ఫ్లోర్, సాల్ట్‌తో వెజిటేబుల్ పీల్స్ సూప్ క్యూబ్స్ తయారు చేశా. వీటిని వేడి నీటిలో కావాల్సినంత వేసుకుంటే కరిగిపోతుంది. తర్వాత సూప్‌లాగా తాగేయచ్చు. విటమిన్ ఏ, సి, ఐరన్, క్యాల్షియం, ఫాస్పరస్ వంటివి శరీరానికి సరిపడా సమకూరతాయి.

– చందనసాయి

మూలికా పానీయం.. ఉపశమనం

మాచా గ్రీన్‌టీ, జామ ఆకు పొడర్, వాము ఆకుతో హెర్బల్ టీ బాల్స్ తయారు చేశా. ఈ బాల్స్‌ను ఒక గ్లాసు వేడి నీటిలో వేసుకుంటే వెంటనే కరిగిపోతాయి. మనకు కావాలంటే అదనంగా కొంచెం తేనె, నిమ్మరసం కలుపుకొని వేడిగా తాగొచ్చు. దీంతో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. మెటబాలిజం సమస్యకు పరిష్కారం లభిస్తుంది. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. మధుమేహ బాధితులకు బాగా ఉపయోగకరంగా ఉంటుంది. దగ్గు, జలుబుకు ఉపశమనం.

– యాసిన్

సర్వదర్శనానికి 10 గంటలు



తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటల్లో, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 72,637 మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద గురువారం భక్తులకు 10 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు 2 వేల టోకెన్లు జారీ చేశారు.

బొప్పాయి పాలు.. ధరలేక గగ్గోలు

- అమెరికా సుంకాల ప్రభావం
- కిలో రూ.180 నుంచి 100కు చేరిన ధర



బొప్పాయి పాలు సేకరిస్తున్న కూలీలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: అమెరికా భారతదేశ ఉత్పత్తుల ఎగుమతులపై విధించిన సుంకాల భారం చివరకు బొప్పాయి పాలపైనా ప్రభావం చూపుతోందని వ్యాపారులు, రైతులు వాపోతున్నారు. బొప్పాయిలో మొదటి, రెండవ కాపు కాయలను అమ్మిన తర్వాత చివరగా మిగిలే కాయల నుంచి పాలు సేకరిస్తారు. మంచి కాపు ఉంటే ఎకరానికి 200 కిలోల పాలు తీసుకోవచ్చు. రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని కోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట, పెనగలూరు, చిట్వేలి మండలాల్లో ఏటా సుమారు రెండు వేల ఎకరాల్లో బొప్పాయి సాగవుతోంది. ఇదివరకు వీటి ధర కిలో రూ.180 ఉండేది. అమెరికా సుంకాలు విధించిన తర్వాత ధరలు తగ్గి ప్రస్తుతం కిలో రూ.100కు పడిపోయిందని వ్యాపారులు చెబుతున్నారు.

పాడి, లిక్విడ్‌గా మార్చి..

ఇక్కడ సేకరించిన బొప్పాయి పాలను తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్‌కు ఎగుమతి చేస్తారు. అక్కడ కొన్ని రసాయన ప్రక్రియల అనంతరం పొడి, లిక్విడ్‌గా మార్చి.. అమెరికా, జర్మనీకి ఎగుమతి చేస్తారు. సౌందర్య వస్తువులు, ఔషధాల తయారీ, సబ్బులు, వైన్, జిగురు పరిశ్రమల్లో వీటిని వినియోగిస్తారు.

ఏపీఎస్పీడీసీఎల్ ఉద్యోగుల హాజరుకు యాప్

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: ఏపీఎస్పీడీసీఎల్ ఉద్యోగుల కోసం ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్(ఎఫ్ఆర్ఎస్) అటెండెన్స్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆ సంస్థ సీఎండీ శివశంకర్ తెలిపారు. విద్యుత్తు వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించడంతో పాటు ఉద్యోగుల్లో జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు ఈ యాప్‌ను రూపొందించామన్నారు. తిరుపతిలోని డిస్కం కార్యాలయంలో 229 మంది ఉద్యోగులతో పాటు పొరుగు సేవల సిబ్బందికి వచ్చే నెల 1 నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుందన్నారు. డిస్కం పరిధిలోని అన్ని జిల్లాల విద్యుత్తు కార్యాలయాల్లోనూ అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అదరం.. బెదరం.. చేస్తాం చౌర్యం

- విద్యుత్తు వాడకానికి అడ్డదారులు
- ఏడాదిలో 10,415 కేసులు నమోదు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: జిల్లాలో పెరుగుతున్న విద్యుత్తు చౌర్యం కేసులు అధికారులకు తలనొప్పిగా మారాయి. అక్రమార్కులు అనేక మార్గాల్లో యథేచ్ఛగా చౌర్యానికి పాల్పడుతున్నారు. విజిలెన్స్ విభాగం అధికారులు నిఘా పెట్టి దాడులు చేస్తున్నారు. గతేడాది చిత్తూరు జిల్లా విద్యుత్తు శాఖ పరిధిలో 10,415 కేసుల్లో రూ.5,92,05,885 జరిమానా వేశారు.

గతేడాది కేసుల వివరాలు

విషయం	కేసులు	జరిమానా (రూ. కోట్లలో)
మీటరు తిరగకుండా చేయడం	435	00.14
కొక్కీలు తగిలించడం	1570	00.18
మాల్ ప్రాక్టీస్	872	00.34
అదనపు లోడు	6969	3.48
బ్యాక్ బిల్లింగ్	569	1.78

ఎన్నో వక్రమార్గాలు

- తీగలకు నేరుగా వైర్లు కలిపి వాడుకోవడం
- గృహ అవసర కనెక్షన్లు తీసుకుని వాణిజ్యానికి వాడటం.
- మీటరు ఉన్నా దానికి బిగించిన వైర్లు బైపాస్ చేసి తిరగకుండా చేయడం.
- ఒకే విద్యుత్తు కనెక్షన్‌కు రెండు మీటర్లు వినియోగిస్తూ.. రీడింగ్ తీసేటప్పుడు అసలు మీటరు ఉంచడం.
- వ్యవసాయం మాటున ఇతర అవసరాలకు వినియోగం.

'లడ్డూ ప్రసాదంలో వినియోగించింది కల్తీ నెయ్యే'

ర్యాలీలో నేతలు సుగుణమ్మ, శ్రీధర్‌వర్మ తదితరులు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి వినియోగించింది కల్తీ నెయ్యేనన్న విషయాన్ని సిట్ నిర్ధారించిందని తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి అన్నారు. గురువారం తిరుపతిలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద తెదేపా నాయకులు పూజలు నిర్వహించారు. అనంతరం 'మహాపాపం నిజం.. అది నెయ్యే కాదు... పామాయిల్ కెమికల్ కలిపిన ద్రవం' అంటూ భారీ ఫ్లెక్సీతో నాలుగుకాళ్ల మండపం వరకు ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించారు.



104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

బీమా.. పాడి రైతులకు ధీమా

వ్యవసాయానికి అనుబంధంగా పశుపోషణ, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న అన్నదాతలకు శుభవార్త.. పశుబీమాను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పశువులకు బీమా సదుపాయం ఉండేది కాదు.. మూగజీవాలు మరణిస్తే పరిహారంగా కొంత సొమ్ము అందజేసేవారు.. ఆ తర్వాత పాలసీని అమల్లోకి తెచ్చినా ప్రీమియం రూ.500 చెల్లించాల్సి రావడంతో చాలామంది ఆసక్తి చూపలేదు.. తాజాగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం బీమా ప్రీమియంలో 85 శాతం రాయితీ ఇస్తోంది.

అందివచ్చిన అవకాశం

సద్వినియోగం చేసుకోండి..

ఈ పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి. తొలి విడతగా బీమా పథకానికి రూ.12 లక్షలు ప్రభుత్వం విడుదల చేసింది. ఇవి ఖర్చు పెట్టగానే మరో విడత కేటాయిస్తారు. పశువైద్యాధికారులు, సిబ్బంది, రైతు సేవా కేంద్రాల పశువైద్య సహాయకులను సంప్రదించి బీమా చేయించుకోవాలి. – ఉమామహేశ్వరి, జేడీ, పశుసంవర్ధకశాఖ

జిల్లాలో పశుసంపద వివరాలు ఇలా..

ఆవులు	4,97,172
గేదెలు	2,860
గొర్రెలు	3,86,031
మేకలు	1,79,866
పందుల	1,557

ప్రీమియం ఇలా..

- మేలు జాతి పశువులకు రూ.288 ప్రీమియం వాటాతో రైతులు రూ.30 వేల వరకు బీమా పొందవచ్చు.
- నాటుజాతి పశువులకు రూ.144 చెల్లించి రూ.15 వేలు పొందొచ్చు.
- గొర్రెలు, మేకలు, పందులకు రూ.6 వేల వరకు బీమా సౌకర్యం ఉంది.
- ఒక కుటుంబం గరిష్ఠంగా పది పశువులకు బీమా చేయించుకోవచ్చు.
- ఒకసారి చేయిస్తే మూడేళ్ల వరకు వర్తిస్తుంది.
- ఎస్సీ, ఎస్టీ, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు అర్హులు.

- న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

(c) eenadu

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్స్‌లు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	**మ్యాచ్-1:** సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	**మ్యాచ్-2:** రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

ప్రాంతీయ స్థాయి పోటీలకు అనూహ్య స్పందన

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రీజనల్ స్థాయి 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. గురువారం చేపట్టిన ఈ పోటీలకు మంచి స్పందన లభించింది. వివిధ ఉన్నత పాఠశాలల నుంచి 7, 8, 9, 10 తరగతులకు చెందిన 163 మంది విద్యార్థులు హాజరయ్యారు. బహుమతులు పొందిన వారి వివరాలిలా.. **వ్యాసరచన:** అనుశ్రీ(జడ్పీ ఉన్నత పాఠశాల), కీర్తన(ఓఎల్ఎల్ పాఠశాల), దివ్యశ్రీ (బ్రహ్మర్షి) **చిత్రలేఖనం:** లీలాజ్యోతి(వాణివిద్యాశ్రమం), శ్రావణి(జడ్పీహెచ్ఎస్, గంగవరం), నందిని(జీఎల్ఎస్, గంగవరం) **ఉపన్యాసం:** వెంకటచరణ్(జడ్పీహెచ్ఎస్, కీలపట్ల), ఓవ్యశ్రీ(నారాయణ పాఠశాల), సఫురాఅంజుమ్(జడ్పీహెచ్ఎస్, గంగవరం) **క్విజ్:** సృజన(వాణివిద్యాశ్రమం), భానుశ్రీ(శ్రీచైతన్య చిల్డ్రన్స్ అకాడమి), సంజన(జడ్పీహెచ్ఎస్, కీలపట్ల) విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కన్నయ్య బహుమతులు పంపిణీ చేశారు.

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

బహుమతులు పొందిన విజేతలు

లెక్కలతో గమ్మత్తులు

తవణంపల్లె, న్యూస్‌టుడే: పొన్నేడుపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలలో గురువారం 'లెక్కలతో గమ్మత్తులు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం రాష్ట్ర కన్వీనర్, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు, గణిత అష్టావధాని అరుణశివప్రసాద్ గణితంలో సులభ పద్ధతులను విద్యార్థులకు వివరించారు. కూడిక, తీసివేత, గుణింతాలు, భాగహారం ఎలా చేయాలో సులభ పద్ధతులను విద్యార్థులకు తెలియజేశారు. గణితం అర్థం చేసుకుంటే చాలా సులువుగా ఉంటుందని చెప్పారు. ఎంఈవో-2 మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సులభ పద్ధతులు వివరిస్తున్న అరుణశివప్రసాద్

'కల్తీ నెయ్యితో స్వామివారి నిధుల స్వాహా'

కార్వేటినగరం, న్యూస్‌టుడే: కల్తీనెయ్యితో గత ప్రభుత్వం తితిదేలో స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని తయారుచేసి కోట్ల రూపాయలు స్వాహా చేసిందని ఎమ్మెల్యే థామస్ విమర్శించారు. వైకాపా చేసిన కల్తీ నెయ్యి అక్రమాలను నిరసిస్తూ గురువారం కార్వేటినగరంలోని వేణుగోపాలస్వామి ఆలయాన్ని ఆయన శుభ్రం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రవియాదవ్, జిల్లా అధికార ప్రతినిధి మురళి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్‌రాజు, తెదేపా మండల అధ్యక్షులు చెంగల్రాయులుయాదవ్, మురళీ మోహన్, ప్రధాన కార్యదర్శి రాజా, నాయకులు రాజేంద్రరెడ్డి, జగన్నాథం, రవికుమార్ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో శుద్ధి చేస్తున్న ఎమ్మెల్యే థామస్, నాయకులు

వంతెన.. ప్రయాణం చింతన

పూతలపట్టు మండలం రంగంపేట నుంచి తిరుపతి వెళ్లే మార్గంలో ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. నదిపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరటంతో పాటు పలుమార్లు వాహనాలు దీనిని ఢీకొనడంతో వంతెన అంచుల్లో ఉన్న ప్రమాద నివారణ ప్రహరీలు దెబ్బతిన్నాయి. దీంతో పలుచోట్ల దిమ్మెలు విరిగిపోయి ప్రమాదకరంగా మారింది. - ఈనాడు, చిత్తూరు

'తితిదే ప్రతిష్ఠ దిగజార్చారు..'

వడమాలపేట, న్యూస్‌టుడే: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తితిదే ప్రతిష్ఠ దిగజార్చిన ఘనత గత వైకాపా పాలకులదేనని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ విమర్శించారు. తితిదేలో లడ్డూ తయారీలో కల్తీ జరిగింది వాస్తవమేనని సిట్ అధికారులు తేల్చిన నేపథ్యంలో.. స్థానిక ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆయన గురువారం శుభ్రం చేసి ఆపై విలేకరులతో మాట్లాడారు. 'మహా పాపం నిజం.. ఆ నెయ్యి కల్తీనే' పేరిట ముద్రించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. 2019 నుంచి 2024 వరకు వైకాపా ప్రభుత్వ పాలనలో తితిదేలో లడ్డూల తయారీలో వాడింది ముమ్మాటికీ కల్తీ నెయ్యి అని సిట్ అధికారులు తేల్చారన్నారు. 60 లక్షల కిలోల కల్తీనెయ్యితో రూ.20 కోట్ల విలువజేసే లడ్డూలు తయారుచేసి వాటిని శ్రీవారి భక్తులకు పంపిణీ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీసి మహాపాపం మూటగట్టుకున్నారని ఆరోపించారు. హిందూ ఆలయాలను ధ్వంసం చేయడం, ఆలయ ఆదాయాలు దోచుకోవడం వైకాపా పాలనలో సాగిందన్నారు. ఆలయాలతోనూ వ్యాపారం చేసి వైకాపా నాయకులు కోట్లు గడించారని తెలిపారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం తాము ప్రతిపక్షంలో ఉండగానే అనుమానం వ్యక్తం చేసి ఆందోళన చేశామన్నారు. జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి, తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ధనంజేయులు నాయుడు, నాయకులు దామూయాదవ్, శివరాయల్, కుమార్, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, నేతలు

సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపిక

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహించిన గ్రూపు-2 పరీక్షల్లో ప్రతిభ చూపిన కుర్మాయిపల్లెకు చెందిన నాగార్జున సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఆయన ప్రస్తుతం కడప జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖలో శిక్షణ అధికారిగా పనిచేస్తున్నారు. కేంద్ర సర్వీసు సీఐఎస్ఎఫ్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎనిమిదేళ్లుగా సేవలు అందిస్తూనే పలు పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి రెండు కీలక ఉద్యోగాలు సాధించానని తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి ఎంపిక కావడంతో కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నాగార్జున

మన సంస్కృతి ప్రపంచానికే ఆదర్శం

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదయ్‌భాస్కర్ అన్నారు. మై భారత్ ఆధ్వర్యంలో చిత్తూరులోని జిల్లా శిక్షణ కేంద్రంలో అంతర జిల్లాల యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. కాకినాడ జిల్లాకు చెందిన యువత ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ యువత మన సంస్కృతి గొప్పతనాన్ని గుర్తించి భావితరాలకు చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. మైభారత్ జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ యువతకు ఐదు రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందని, జిల్లాలోని దేవాలయాలు, ప్రకృతి సంపద, చారిత్రక అంశాలు, ఇతర వివరాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. మైభారత్ గణాంకాధికారి బాబురెడ్డి, వక్తలు పాల్గొన్నారు.

క్షుష్ఠు నివారణకు కృషి చేయండి

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లాలో కుష్ఠు నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా క్షయ నివారణాధికారి వెంకటప్రసాద్ కోరారు. చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలోని జిల్లా క్షయ నివారణ కార్యాలయంలో గురువారం ఆయన ఏఎన్ఎం, ఆశా, సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు యాంటీ లెప్రసీ వీక్ నిర్వహించనున్నామని, సిబ్బంది ప్రజల్లోకి వెళ్లి కుష్ఠు, వాటి నివారణ మార్గాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యాధికారులు జానకీరావు, సాయిషర్మిల పాల్గొన్నారు.

లోక కల్యాణమే.. హైందవ లక్ష్యం

భువనేశ్వర్ పీఠాధిపతి శ్రీ కమలానంద భారతి స్వామీజీ

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: లోక కల్యాణమే ధ్యేయంగా హైందవ సోదరులు సమష్టిగా కృషి చేయాలని, ఇదే హిందూ బంధువుల లక్ష్యం కావాలని భువనేశ్వర్ పీఠాధిపతి శ్రీ కమలానంద భారతి స్వామీజీ పిలుపునిచ్చారు. గురువారం చవటగుంటలోని శ్రీకృష్ణ ద్రౌపదీదేవి ఆలయ ప్రాంగణంలో హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం పేరిట చైతన్య సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకమలానంద భారతి స్వామీజీ, ఏకవీరా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ విచ్చేశారు. ముందుగా చవటగుంట కూడలి నుంచి సభాస్థలి వరకు ప్రదర్శన చేపట్టారు. కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారులు లవకుశుల ఆహార్యంలో ఆలపించిన రామాయణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్వాహకులు వెంకటరమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, హిందూ ధార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న భువనేశ్వర్ పీఠాధిపతి శ్రీ కమలానంద భారతి స్వామీజీ

కృష్ణబాబుకు జాతీయ పురస్కారం

యాదమరి, న్యూస్‌టుడే: పీఈఎస్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపల్ వై.వి.కృష్ణబాబు రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. 21వ శతాబ్దంలో విద్యావ్యవస్థలో అభ్యాసకులను బలోపేతం చేయడం, దేశంలో విద్యాభివృద్ధి, అవసరాలు, సలహాల కోసం కృషిచేసిన వారికి ఏటా అందించే ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఈ ఏడాది కృష్ణబాబు ఎంపికయ్యారు. గురువారం బెంగళూరులోని ఛాన్సరి పెవిలియన్‌లో, ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాంక్లేవ్ ఆధ్వర్యంలో ఈ అవార్డును ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన్ను అభినందించారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (APEWIDC)
కలెక్టరు వారి కార్యాలయపు ప్రాంగణము, చిత్తూరు.
AP ఇ. ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.07 to 11/AE/2025-26, Dated : 29.01.2026
చిత్తూరు జిల్లా నందలి 05 సాంఘిక సంక్షేమ వసతి గృహములయందు స్నానపు గదులు, మరుగుదొడ్లు నిర్మించుట, కిటికీలకు దోమ తెరలు ఏర్పరచు పనులు చేయుటకు రూ.42.65 లక్షలు విలువతో, రిజిష్టర్డ్ సివిల్ కాంట్రాక్టర్ల నుండి AP ఇ-ప్రొక్యూర్‌మెంట్ సైట్ నందు టెండర్లు కోరడమైనది.
టెండర్లు ఆరంభపు తేది : 30-01-2026 మ॥ 3.00గం.
టెండర్లు ముగింపు తేది : 06-02-2026 మ॥ 3.30గం.
తదుపరి వివరముల కొరకు http://tender.apeprocurement.gov.in నుండు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, చిత్తూరు వారి కార్యాలయము నందు పనివేళలో తెలుసుకొనవచ్చును.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, APEWIDC, Chittoor

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడి అరెస్టు

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరు నగరంలో ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్న నిందితుడు రాజకుమార్‌ను రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో గురువారం సీఐ నెట్టికంఠయ్య నిందితుడిని చూపి నేరాల వివరాలు వెల్లడించారు. నగరంలో ద్విచక్ర వాహనాల చోరీపై కేసులు నమోదవడంతో వాహనాల తనిఖీ ముమ్మరం చేశాం. అందులో భాగంగా గురువారం స్థానిక చిత్తూరు-యాదమరి కూడలిలో వాహనాల తనిఖీ చేపట్టాం. అదే సమయంలో అనుమానాస్పదంగా వచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా తమిళనాడు రాష్ట్రం గుడియాత్తంకు చెందిన రాజకుమార్‌గా గుర్తించాం. నగరంలో నాలుగు ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు అంగీకరించాడు. అతడి నుంచి రూ.8 లక్షల విలువజేసే నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాం. చోరీ కేసులో అదే ప్రాంతానికి చెందిన పూవరసన్ పరారీలో ఉన్నాడని సీఐ పేర్కొన్నారు.

క్రైం కార్నర్

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న ద్విచక్ర వాహనం.. ఒకరి మృతి

పెనుమూరు, న్యూస్‌టుడే: పెనుమూరు-నేంద్రగుంట మార్గంలో గోపాలపురం వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడని ఎస్సై వెంకట నరసింహ తెలిపారు. ఆయన కథనం మేరకు.. చిత్తూరు సంతపేటకు చెందిన సంతోష్(24) ప్రచారాలకు సంబంధించిన డిజిటల్ బ్యానర్లు తయారుచేస్తుంటాడు. పెనుమూరులో నగదు రావాల్సి ఉండటంతో తన స్నేహితులు ఈశ్వర్, భరత్‌తో కలిసి ద్విచక్ర వాహనంలో పెనుమూరుకు వచ్చాడు. ఇక్కడి నుంచి నేంద్రగుంటకు వెళ్తుండగా గోపాలపురం వద్ద వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని సంతోష్ అక్కడికక్కడే మృతి చెందగా ఈశ్వర్, భరత్ గాయపడ్డారు. కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

రుణం ఇప్పిస్తానని మోసగించిన నిందితుడి అరెస్టు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: వ్యాపారం చేసుకోవడానికి రూ.లక్ష రుణం ఇప్పిస్తామని మోసగించిన కేసులో నిందితుడిని అరెస్టు చేశామని సీఐ శ్రీనివాసులు గురువారం తెలిపారు. బంగారుపాళ్యం గంగమ్మ ఆలయం వద్ద కూరగాయల వ్యాపారం చేసుకుని జీవిస్తున్న శారదమ్మకు రూ.లక్ష రుణం ఇప్పిస్తామని మోసగించి.. ఆమె సెల్‌ఫోన్ నుంచి స్కానర్ ద్వారా రూ.16 వేలు కాజేసిన ఘటనపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులోని తిరుపతికి జిల్లా రామచంద్రాపురం మండలం నూతిగుంటపల్లెకు చెందిన రాజేష్‌ను బంగారుపాళ్యం-అరగొండ రహదారిలోని మారెమ్మ ఆలయం వద్ద అరెస్టు చేశామని తెలిపారు.

చనిపోయిందా..? చంపేశారా..?

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు బావిలో పడిందో లేక వేటగాళ్లు చంపి బావిలో పడేశారో గానీ చిరుత మృతదేహం చిత్తూరు నగర పరిధిలోని సీజీపల్లి వద్ద ఓ పాడుబడిన బావిలో ఉండటాన్ని పశువుల కాపరులు గురువారం గుర్తించారు. అటవీ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి బావి చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలు తొలగించి ఆ మృతదేహాన్ని వెలుపలికి తీసే ప్రయత్నం చేసినా చీకటి పడటంతో వెనుదిరిగారు. రెండు మూడ్రోజుల క్రితం అది బావిలో పడినట్లు అధికారులు భావిస్తున్నారు. శుక్రవారం వెలుపలకు తీసి పోస్టుమార్టం నిర్వహించి దాని మృతిపై ఓ నిర్ధరణకు రానున్నారు.

635 గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు

చిత్తూరు (వ్యవసాయం): జిల్లాలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు మంచి ఆదరణ లభిస్తోందని పశుసంవర్ధక శాఖ జేడీ ఉమామహేశ్వరి తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 635 గ్రామాల్లో శిబిరాలు నిర్వహించి.. 30,591 పశువులకు వైద్యసేవలు అందజేశామన్నారు. ఐరాల మండలం పుత్రమద్దిలో జరిగిన శిబిరాన్ని జిల్లా ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు పరిశీలించి ఆరోగ్య సేవలపై ఆరా తీశారు.

సమస్యల పరిష్కారానికే ఆందోళన

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి దశల వారీ పోరాటాలకు ఆందోళనా కార్యక్రమాలు చేపట్టనున్నామని ఎస్టీయూ జిల్లా కార్యదర్శి దేవేంద్ర యాదవ్, రాష్ట్ర నాయకులు రమేష్ పేర్కొన్నారు. పట్టణంలో గురువారం రాత్రి ఎస్టీయూ నాయకులు.. ఆందోళనలకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 11వ పీఆర్సీ గడువు పూర్తయి నెలలు గడిచినా కమిటీ ఏర్పాటు చేయకపోవడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.23 వేల కోట్లు ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్లకు బకాయిలు చెల్లించాల్సి ఉండగా ఈ ప్రభుత్వం సైతం అమలు చేయకపోవడంతో అవి రూ.34 వేల కోట్లకు చేరాయన్నారు. ఈ నెల 30న తహసీల్దార్లకు వినతిపత్రం అందజేస్తామని, ఫిబ్రవరి 10న కలెక్టరేట్ ఎదుట ధర్నా, 25న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. జిల్లా ఆర్థిక మాజీ కార్యదర్శి కఠారి మోహన్, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసరాజు, జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్, మునస్వామి, సీపీఎస్ కన్వీనర్ శ్రీహరి, పుత్తూరు డివిజన్ కన్వీనర్ వెంకటరమణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త నియామకం

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా వెదురుకుప్పం మండలానికి చెందిన డీసీసీ మాజీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ నియమితులయ్యారు. గురువారం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు షర్మిల.. నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. భాస్కర్ మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని, జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

మెరుగైన సేవలందించండి: జేడీ

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: పశువులకు మెరుగైన సేవలందించి పాడిరైతులకు అండగా నిలవాలని పశుసంవర్ధకశాఖ జేడీ ఉమామహేశ్వరి ఆదేశించారు. స్థానిక జేడీ కార్యాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ ఫెడరేషన్(ఏపీఎన్‌జీవీఎఫ్)-2026 డైరీని గురువారం ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. పశువ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండి సకాలంలో సేవలు అందించాలన్నారు. పశు బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా దృష్టి సారించాలన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఫెడరేషన్ అధ్యక్షుడు లోకనాథం, అసోసియేట్ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు నరసింహులు, శివకుమార్, చిట్టిబాబు, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
AP-40-CJ-6833 Make: TAFE MF244 Model-2024 vehicle for Sale. Sundaram Finance LTD, Tirupati. Cont: 83329 95400, 83329 59017.
AP-40-AX-9485 MAKE:1TL Sonalika SoliSyan DI740, Model-2023 Vehicle for Sale, Sundaram Finance LTD, TPT ✆ 83329 95400, 83329 59017

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
34x70 East Facing Plot for Sale at 3rd Right, Narayanapuram, Tiruchanoor Road, Tirupati. Ph No: 99490 93939.

JOBS
ADMISSION Pro for Om Narayana EM High School Q: any Degree. S: 15 to 30K +Incentives. TPT, Anmh, NLR Dt. ✆ 8106891985.
ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థ నందు Job చేయుటకు Male/ Female (House Wifes) & లైసెన్స్ కలిగిన LIC & Bank ఏజెంట్స్ కావలెను. Q: 10th & Above, తిరుపతి. ✆ 9505850438.
లాజిస్టిక్స్ కంపెనీలో పని చేయుటకు కంప్యూటర్ సైన్స్‌నందు డిగ్రీ లేదా ఇంజినీరింగ్ నందు కంప్యూటర్ సైన్స్ చదివినవారికి ప్రాధాన్యత. లొకేషన్: తడ, జీతం: 3,60,000 నుండి 7,20,000 సంవత్సరానికి. సంప్ర॥ ✆ 94409 81322, 93907 62498
MG బ్రదర్స్ నాయుడుపేట ట్రాక్టర్ షోరూంలో స్పేర్ అసిస్టెంట్ & సూళ్లూరుపేట, వెంకటగిరి బజాజ్‌లో మెకానిక్ & సర్వీస్ అడ్వైజర్ కావలెను. Exp: 2Y, సం: 9154993869, 9246777877.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, పాలసముద్రం: సమస్య: ఎస్‌ఆర్‌ఆర్‌కండ్రిగ పంచాయతీ తొట్టికండ్రిగలోని ప్రధాన వీధుల్లో కాలువలో పేరుకుపోయిన మురుగు తొలగించాలి. **-గ్రామస్థుడు**
సమాధానం: కాలువలో పేరుకుపోయిన మురుగు తొలగించి దుర్వాసన లేకుండా చేస్తాం. **-సుధాకర్, కార్యదర్శి**

న్యూస్‌టుడే, గుడిపాల: సమస్య: 197.రామాపురం వీధుల్లో తాగునీరు వృథాగా పోతోంది. **-సురేష్, స్థానికుడు**
సమాధానం: వృథా నీటిని అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపడతాం. **-జనార్దన్, సర్పంచి**

న్యూస్‌టుడే, తవణంపల్లె: సమస్య: గాజులపల్లి నుంచి చెర్లోపల్లెకు వెళ్లే దారి గుంతలమయమైంది. **- ప్రయాణికులు**
సమాధానం: అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయిస్తాం. **-హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో**

న్యూస్‌టుడే, పుత్తూరు: సమస్య: మున్సిపాలిటీ పరిధిలోని కల్యాణపురం, వినాయకపురం, రోడ్డు, చిన్నబ్బనాయుడు కండ్రిగ గ్రామాల్లో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. **-రమేష్, చిన్నబ్బనాయుడు కండ్రిగ**
సమాధానం: పట్టణ పరిధిలోని గ్రామాల్లో తరచూ చెత్త తొలగింపజేస్తాం. **-నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్**

న్యూస్‌టుడే, తవణంపల్లె: సమస్య: ఈచనేరిలో వీధిదీపాలు కొన్ని రాత్రీపగలూ వెలుగుతున్నాయి. **-స్థానికులు**
సమాధానం: అధికారులతో మాట్లాడి విద్యుత్తు వృథా అరికడతాం. **-హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో**

పూతలపట్టు: సమస్య: పేటమిట్ట పరిసర ప్రాంత పొలాల్లో విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయి. **-స్థానికులు**
సమాధానం: సమస్య త్వరలో పరిష్కరిస్తాం.
-నరసింహులు, ఏఈ, ట్రాన్స్‌కో

శిక్షణ తరగతుల్లో తెదేపా నాయకులు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: విజయవాడ తెదేపా కార్యాలయంలో జరుగుతున్న శిక్షణ తరగతుల్లో తెదేపా మండల అధ్యక్షులు ధరణీప్రసాద్ నాయుడు గురువారం పాల్గొన్నారు. ఇందులో భాగంగా యోగా శిక్షణ నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ తరగతుల్లో పార్టీ మండల కార్యదర్శి జనార్దన్, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.1.5 లక్షలు

కలెక్టరేట్: గిరింపేట శ్రీ దుర్గాంబ దేవస్థానం హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. 24-12-2025 నుంచి 29-1-2026 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకల రూపంలో రూ.1,50,801 నగదు, బంగారు ఆభరణాలు 64 గ్రాములు, వెండి 515 గ్రాములు వచ్చిందని ఈవో తిమ్మారెడ్డి తెలిపారు.

మురుగు తొలగించారు

పట్టణంలోని ఆర్‌అండ్‌బీ కార్యాలయం ఎదుట మురుగు సమస్యపై కమిషనర్ నాగేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మోహన్‌కృష్ణ స్పందించి సిబ్బందిచే తొలగింపజేశారు.
-న్యూస్‌టుడే, పుత్తూరు

వ్యవసాయ విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ

చవరంబాకంలోని పొలాలకు నెట్టేరి విద్యుత్తు ఉపకేంద్రం నుంచి విద్యుత్తు సరఫరాకు ఇటీవల అంతరాయం సమస్యపై ట్రాన్స్‌కో నగరి ఏడీఈ ప్రభాకర్‌రెడ్డి స్పందించారు. సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా వెంటనే చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, నింద్ర**

✦ ఫ్రీహోల్డ్ చేసిన భూములు: 42,500 ఎకరాలు ✦ నిబంధనలకు విరుద్ధంగా చేసింది: 28,250 ఎకరాలు ✦ అర్హతగా గుర్తించిన విస్తీర్ణం: 14,250 ఎకరాలు

ఎందుకీ తాత్సారం..?

✦ అక్రమార్కులపై కొరవడిన చర్యలు
✦ ఇబ్బందుల్లో అర్హులు ✦ ఫ్రీహోల్డ్ భూములపై స్పష్టత కరవు

చిత్తూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయం

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)

వైకాపా ప్రభుత్వ హయాంలో రెవెన్యూలో జరిగిన అక్రమాలు అన్నీఇన్నీకావు.. నాడు పనిచేసిన కొందరు రెవెన్యూ అధికారులు, వైకాపా నాయకులు కుమ్మక్కై పేదల ముసుగులో దోపిడీకి పాల్పడ్డారు.. అసైన్‌మెంట్ విషయంలో ఎకరాల కొద్దీ భూమిని నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీహోల్డ్ చేయగా.. కారకులపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు.. అదేసమయంలో వాస్తవ హక్కుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు.

ఇంకెన్నాళ్లీ ఎదురుచూపులు..

చిత్తూరు రెవెన్యూ డివిజన్‌లో 42,500 ఎకరాలు ఫ్రీహోల్డ్ చేశారు. సరిగ్గా నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో ఇక్కడే కొందరు నాయకులు, అధికారులు చక్రం తిప్పారు. 2003కు ముందు పట్టాలిచ్చినవే ఫ్రీహోల్డ్ చేయాల్సి ఉండగా.. ఆ తర్వాత ఇచ్చినవీ చేశారు. కొన్ని చోట్ల నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా జాబితాలో చేర్చారు. ఒకే సర్వే నంబరులో కొంత భూమికి పట్టా ఇచ్చినా మొత్తం సర్వే నంబరును ఫ్రీహోల్డ్ చేసిన ఉదంతాలూ ఉన్నాయి. ఈ ముసుగులో 20 ఏళ్లు దాటనివి.. వాగులు, వంకలు, రోడ్డు పోరంబోకు భూములను కూడా 22(ఏ) నుంచి తప్పించి ఫ్రీహోల్డ్‌లో చేర్చేశారంటే.. అధికారులు ఎంతకు బరితెగించారనేది అర్థమవుతోంది. కూటమి ప్రభుత్వం 2024 నవంబరు, డిసెంబరులో మండలాలవారీగా రెవెన్యూ అధికారులను ఏర్పాటుచేసి విచారణ చేయించింది. కొన్ని మండలాల్లో ఫ్రీహోల్డ్‌కు అనర్హత భూములు ఉన్నప్పటికీ కలెక్టర్ ప్రొసీడింగ్స్ తీసుకోకుండా వైకాపా నేతల ఒత్తిళ్లతో తహసీల్దార్, ఆర్డీవో స్థాయిలోనే నిషేధిత జాబితా నుంచి తప్పించారు.

హక్కుదారుల అవస్థలు..

ఆయా అక్రమాలపై విచారణ ముగిసి ఏడాది పూర్తయింది. అనర్హులతో పాటు అర్హులనూ తేల్చారు. గతేడాది జనవరిలో అర్హుల దస్త్రాలను డిజిటలైజ్ చేశారు. ఫ్రీహోల్డ్ విచారణ నేపథ్యంలో భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోగా సదరు ఉత్తర్వులు పొడిగిస్తూ వస్తున్నారు. తాజాగా మరో మూడు నెలలు అంటూనే ఫిబ్రవరి వరకు పొడిగించారు. ప్రభుత్వ జాప్యం ఫలితంగా నిజమైన హక్కుదారులైన పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట రుణాలు పొందలేక, ఎలాంటి లావాదేవీలు చేపట్టలేక అవస్థ పడుతున్నారు. వీలైనంత త్వరగా అర్హుల భూములు ఫ్రీహోల్డ్ జాబితాలో చేర్చి లబ్ధి చేకూర్చాలని హక్కుదారులు 15 నెలలుగా ఆశగా ఎదురుచూస్తున్నారు.

అక్రమార్కులదే రాజ్యం..

గత వైకాపా పాలనలో పలు అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులే నేటి కూటమి ప్రభుత్వంలోనూ రాజ్యమేలుతున్నారు. పలు మండలాల్లో ఇష్టానుసారంగా అక్రమ ఇంటి పట్టాల జారీ, నిబంధనలకు విరుద్ధంగా భూములు ఫ్రీహోల్డ్ చేసి మామూళ్ల రూపంలో లక్షలాది రూపాయల వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమాలు గుర్తించినప్పటికీ అధికారులపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది.

ఉత్తర్వులు రావాల్సి ఉంది..

ఫ్రీహోల్డ్ భూములపై క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవ హక్కుదారులను గుర్తించాం. ఆ నివేదిక ఉన్నతాధికారులకు పంపాం. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది. **- శ్రీనివాసులు, ఆర్డీవో, చిత్తూరు**

'కేంద్రీయ'లో ఈ ఏడాది నుంచే ప్రవేశాలు

చిత్తూరు(జిల్లా పంచాయతీ): చిత్తూరు నగరంలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్న స్థలాన్ని ఎమ్మెల్యే జగన్మోహన్ నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. స్థానికులతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఆలయంలో శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

'తితిదేలో అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి'

పూతలపట్టు, న్యూస్‌టుడే: తితిదేలో అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని భక్తుల మనోభావాలు కాపాడాలని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. కొండకిందపల్లె వినాయకస్వామి ఆలయంలో స్వచ్ఛత కార్యక్రమంలో ఆయన గురువారం పాల్గొని మాట్లాడారు. తిరుమలలో 2019-24 మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలు, సరఫరా ఒప్పందాలు, నెయ్యి నాణ్యత, కోట్లాది రూపాయల వ్యవహారాలపై స్పష్టత రావాలన్నారు. శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆలయం, పరిసరాల్లో ఎమ్మెల్యే చీపురుతో శుభ్రం చేసి, స్వామివారికి క్షీరాభిషేకం చేశారు. కాణిపాకం ఆలయ పాలకమండలి సభ్యుడు నాగరాజనాయుడు, సింగిల్‌విండో ఛైర్మన్ ఇంద్రసేననాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు దొరబాబు, హిమగిరినాయుడు, చంద్రమౌళి, బాలకృష్ణ, గిరిధర్‌చౌదరి, నేతాజీ నాయుడు పాల్గొన్నారు.

సి.కె.పల్లెకు సీసీరోడ్డు

నాడు

కంకరతో రోడ్డు

చిత్తూరు-వేలూరు మార్గంలో 189. కొత్తపల్లె ఎస్సీ కాలనీ నుంచి సి.కె.పల్లె గ్రామం వరకు సీసీ రోడ్డు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. గుత్తేదారు.. రోడ్డుపై కంకర వేసి కాలయాపన చేస్తుండటంతో ఈ నెల 22న 'ఈనాడు'లో.. 'కంకర పరిచారు- తారు మరిచారు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించడంతో రెండ్రోజులుగా సీసీరోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రధాన రోడ్డు పూర్తయితే ప్రజలు పాతికేళ్లుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయి.

నేడు

నిర్మాణంలో సీసీ రహదారి

విజేతకు కప్పు అందజేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

యువత క్రీడల్లో రాణిస్తేనే ఉజ్వల భవిత

పుత్తూరు, న్యూస్‌టుడే: యువత క్రీడల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా ఉత్తరపు కండ్రిగలో నిర్వహించిన టీ-10 క్రికెట్ పోటీల్లో విజేత జట్లకు ఆయన గురువారం బహుమతులు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం చేయూత ఇస్తోందన్నారు. పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, తెదేపా మండల అధ్యక్షుడు బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్, నాయకులు మధు, రాజేంద్రనాయుడు పాల్గొన్నారు.

హామీ నిలబెట్టుకున్న డీఆర్‌ఎం

పుత్తూరు, న్యూస్‌టుడే: స్థానిక రైల్వేస్టేషన్‌లో వృద్ధులు, మహిళలు మరుగుదొడ్లకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని ఈ నెల 27న దక్షిణ రైల్వే డీఆర్‌ఎం శైలేంద్ర సింగ్‌ను కలిసి వినతి ఇవ్వడంతో స్పందించి మరుగుదొడ్లు తెరిపించారని, ఇచ్చిన హామీని ఆయన నిలబెట్టుకున్నారని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు గురువారం తెలిపారు. రైల్వేస్టేషన్‌లో మరుగుదొడ్లు ఉన్నా. . ఏళ్ల తరబడి వాటిని వినియోగంలోకి తీసుకు రాకుండా తాళాలు వేశారన్నారు. ఇప్పుడు వినియోగంలోకి తేవడం సంతోషంగా ఉందన్నారు. దక్షిణ రైల్వే డీఆర్‌ఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని పేర్కొన్నారు.

'కల్తీనెయ్యి వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి'

చిత్తూరు (జిల్లా పంచాయతీ), నగరం: తితిదే ప్రసాదంలో కల్తీ నెయ్యి, పరకామణిలో చోరీ, స్వామివారి బంగారు ఆభరణాల భద్రతపై సమగ్ర విచారణ నిర్వహించాలని ఎమ్మెల్యే జగన్మోహన్ డిమాండ్ చేశారు. మురకంబట్టులో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేశారనేది దర్యాప్తు సంస్థ స్పష్టం చేసిన నేపథ్యంలో గత వైకాపా పాలకులు ప్రజలకు క్షమాపణ చెప్పి, దైవం ఎదుట సత్య ప్రమాణం చేయగలరా అని సవాల్ చేశారు. తితిదే ఆస్తులు, బంగారంపై అన్ని పార్టీలతో కూడిన పరిశీలన కమిటీని నియమించి వాస్తవాలు వెల్లడించాలన్నారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్‌చౌదరి, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, ఉప మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ✦ నగరంలోని హైరోడ్డు, గాంధీరోడ్డు విస్తరణ పనుల్ని ఎమ్మెల్యే పరిశీలించారు. సంతపేటలో స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఎన్టీఆర్ జలాశయం నుంచి వచ్చే నీటి నిల్వ కోసం సంతపేటలో నిర్మిస్తున్న సంపు నిర్మాణ పనులను పరిశీలించారు. నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి లోకేష్, నాయకులు మోహన్‌రెడ్డి, ఈశ్వర్, మధు, సంతపేట అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బైకుపై వెళ్తూ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

వైభవంగా కావమ్మ, మారయ్య తిరునాళ్ల


పల్లకిపై విహరిస్తున్న కావమ్మ, మారయ్య ఉత్సవర్లు

పుత్తూరు: పట్టణ బెస్త సంఘం ఆధ్వర్యంలో కావమ్మ, మారయ్య తిరునాళ్ల వైభవంగా సాగుతున్నాయి. కార్వేటినగరం రోడ్డులోని ఆలయంలో కావమ్మ, మారయ్యలకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేషంగా అలంకరించారు. రాత్రి స్వామి, అమ్మవారిని వీధుల్లో ఊరేగించారు. అనంతరం కావమ్మ, మారయ్యల జీవితగాథను హరికథా రూపంలో ఆలపించారు. బెస్త సంఘం నాయకులు పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకోత్సవంలో కలశాలు తీసుకొస్తున్న మహిళలు, అర్చకులు

ముగిసిన మహా కుంభాభిషేకోత్సవం

పాలసముద్రం, న్యూస్‌టుడే: మహావిష్ణు ఆలయ మహా కుంభాభిషేకోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. నరసింహాపురం పంచాయతీ మిద్దినాత్తం గ్రామంలో నూతనంగా వెలసిన మహావిష్ణు ఆలయంలో మూడ్రోజులు మహా గణపతి పూజలు, హోమాలు నిర్వహించారు. స్వామిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మూడ్రోజుల హోమాల అనంతరం కలశాలను భక్తులు, అర్చకులు, పండితులు మేళతాళాల నడుమ గ్రామవీధుల్లో ఊరేగిస్తూ, ఆలయ చుట్టూ ప్రదక్షిణ చేయించారు. ఆపై గోపురంపై పవిత్ర జలాలతో కుంభాభిషేకోత్సవం నిర్వహించి భక్తులపై పవిత్ర జలాలు చల్లారు. అన్నదానం చేశారు. ఈ ఉత్సవానికి బెంగళూరు, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన మండల వాసులు పెద్దఎత్తున తరలివచ్చారు.

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్

'ఉపాధి హామీ'ని కొనసాగించాలి

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అలానే కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం పార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ పేదల వలసలు నివారించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై కమ్యూనిస్టు పార్టీల ఎంపీలు ఒత్తిడి తేవడంతో ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. నేడు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. దీన్ని యథాతథంగా కొనసాగించకుంటే తమ ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకాన్ని మార్పునకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 2న స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. నాయకులు మణి, సత్యమూర్తి, విజయగౌరి, బాలాజీరావు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

పెనుమూరు,న్యూస్‌టుడే: జీడీనెల్లూరు నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైకాపా అధినేత జగన్ సూచించారని స్థానిక నాయకులు తెలిపారు. గురువారం తాడేపల్లిలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ బాధ్యురాలు కృపాలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి దయాసాగర్ రెడ్డి మాజీ సీఎంను కలిశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న గంగరాజు, హెచ్‌ఎం మురళీకృష్ణరాజు

క్రీడలతో మానసికోల్లాసం

పాలసముద్రం, న్యూస్‌టుడే: క్రీడలు విద్యార్థుల జీవితాన్ని ఉత్తేజితం చేస్తాయని విద్యాదాత, బెంగళూరుకు చెందిన వ్యాపారవేత్త గంగరాజు పేర్కొన్నారు. గురువారం తిరుమలరాజుపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాల క్రీడా వార్షికోత్సవంలో భాగంగా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విజేతలకు విశ్రాంత ఉపాధ్యాయుడు గుణశేఖర్ రూ.12 వేలు అందజేశారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తొలి మూడు స్థానాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.10 వేలు అందజేస్తామని గంగరాజు, ఆయన సోదరుడు నరసరాజు తెలిపారు. హెచ్‌ఎం మురళీకృష్ణరాజు, విజయ్‌కుమార్, పీడీ రఘు, మురుగుదాస్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి సందర్భంగా గిరింపేటలోని సత్యసాయి సమితి కేంద్రంలో శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ ప్రాంతాల భక్తులు తరలివచ్చారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు

నగరి, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటామని నగరి డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని కీళపట్టు ప్రధాన రహదారి, కీళపట్టు దళితవాడకు వెళ్లే మార్గంలో ఇరువైపులా ఏపుగా ముళ్లకంపలు పెరగడంతో వాటిని శుభ్రం చేశారు. ఆయన మాట్లాడుతూ ఎస్పీ తుషార్‌డూడి నూతనంగా 'ధైర్య స్పర్శ' కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆదేశించడంతో గ్రామాల పరిధిలో ఆకతాయిల ఆగడాలు అడ్డుకునే దిశగా బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నింద్ర: గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి వైద్యసేవలు అందించడానికి సహకరిస్తున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందామురై కోరారు. మండల పరిధిలోని ఆశా వర్కర్లు గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు కోదండయ్య, యూనియన్ ఉపాధ్యక్షురాలు దివ్యభారతి, నింద్ర పీహెచ్‌సీకి చెందిన ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు గౌరి, బ్యూల, శ్రీదేవి, సుశీల, వాణి, విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

నీతి పద్యాల పుస్తకాలతో విద్యార్థులు

నీతి పద్యాలు దారిచూపే నేస్తాలు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: నీతి పద్యాలు భవిష్యత్తు దారి చూపే నేస్తాలని తెలుగు సాహిత్య, సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసీనాథం నాయుడు పేర్కొన్నారు. నగరంలోని గిరింపేట నగరపాలక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నీతి పద్యాల పుస్తకాలను ఆయన గురువారం ఉచితంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు నీతి పద్యాలు నేర్పించడంతో మంచి విలువలు అలవడతాయని చెప్పారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిలదీస్తున్నా.. ఆలోచిస్తున్నారు..!

రంగునీటి కాలుష్యంపై స్పందన కరవు

న్యూస్‌టుడే, నగరి

పట్టణంలోని డైయింగ్ యూనిట్ల నుంచి వెలువడే రంగునీటి రసాయనాలతో భూగర్భ జలాలు కలుషితమై సాగు, తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు రోడ్డెక్కి నిలదీస్తున్నారు.. ముఖ్యమంత్రి పర్యటనలో నిర్వహించిన ప్రజావేదికలో వినతిపత్రాలు అందజేశారు.. కలెక్టర్‌కు సైతం తమ సమస్య విన్నవించారు.. ఇన్ని జరిగినా పరిష్కారంపై అధికారుల స్పందన అంతంతమాత్రంగానే ఉంది.. నియోజకవర్గ ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యపై కాలుష్య నియంత్రణ మండలి పరిష్కారం విషయంలో మీనమేషాలు లెక్కిస్తోంది.

ఈ నెల ఐదో తేదీన ప్రజాసంఘాలు, పర్యావరణ పరిరక్షణ సమితి, అఖిలపక్ష పార్టీల ప్రతినిధులు మహాధర్నా నిర్వహించారు. ఇటీవల కుశస్థలి నదిలోకి రసాయనాలు వదలడంతో అది పూర్తిగా ఎర్రబారింది. వారం రోజుల్లో ఈ సమస్య పరిష్కరిస్తానని నాటి మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారు. అలా చెప్పిన మూడోరోజునే ఆయన బదిలీపై వెళ్లారు. నూతన కమిషనర్ బాధ్యతలు చేపట్టారు. ఆపై సమస్య మళ్లీ మొదటికొచ్చింది. ఈ సమస్యపై ఆయనకు అవగాహన లేని కారణంగా అధికారులతో సంప్రదించడానికే సమయమంతా సరిపోయింది. ఫలితంగా నేటికీ సమస్య పరిష్కారం కాలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న తీరుగా కాలువల్లో రంగునీరు ప్రవహిస్తోంది.

కాలువలో పారుతున్న రంగునీరు

కమిటీ నియమిస్తాం..

రంగునీటి సమస్యపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో చర్చించి ఒక కమిటీ వేయాలని కలెక్టర్ ఆదేశించారు. మరో వారంలో కమిటీ వేసి చర్చించి పరిష్కార మార్గం ఆలోచిస్తాం. ప్రస్తుతం కుప్పం సీఎం పర్యటనలో భాగంగా కలెక్టర్, ఉన్నతాధి కారులు బిజీగా ఉన్నారు. అది పూర్తవగానే సమావేశం నిర్వహిస్తాం.
-బాలాజీ నాయక్, మున్సిపల్ కమిషనర్

ఉచిత వైద్య శిబిరానికి స్పందన.. పెనుమూరు, న్యూస్‌టుడే: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వేలూరు సీఎంసీ వైద్యులచే క్యాన్సర్, వైరస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మండల వైద్యాధికారులు శ్రీధర్‌బాబు, హర్షవర్ధన్‌రెడ్డి, గైనకాలజిస్ట్ శ్రీతేజ, సీఎంసీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-సైకిళ్లకు కుప్పం తరలిన ఔత్సాహికులు.. వెదురుకుప్పం: కుప్పంలో జరుగునున్న ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఆయన చేతుల మీదుగా ప్రభుత్వం రాయితీ ధరపై అందజేస్తున్న ఈ-సైకిళ్లు అందుకోవడానికి మండలం నుంచి ఔత్సాహికులు గురువారం రెండు బస్సుల్లో తరలి వెళ్లారు. మండల తెదేపా అధ్యక్షుడు మోహన్‌మురళి ఏపీఎం పరశురామిరెడ్డి సమక్షంలో జెండా ఊపి ఆయా బస్సులు ప్రారంభించారు.

సచివాలయంలో చోరీపై కేసు.. గుడిపాల: మండలంలోని కుప్పిగానిపల్లె గ్రామ సచివాలయంలో బుధవారం రాత్రి జరిగిన చోరీపై కేసు నమోదు చేశామని ఎస్సై రామ్మోహన్ తెలిపారు. సచివాలయ సిబ్బంది ఫిర్యాదు మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించామన్నారు. ఒక ప్రింటరు, కంప్యూటర్ చోరీ అయినట్లు గుర్తించామని సీసీ కెమెరాల్లోని ఫుటేజీ ద్వారా దొంగలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. సచివాలయాల్లో వరుస చోరీలు నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ముందుకు సాగేనా..?

✦ వ్యయ భారంతో లబ్ధిదారుల అనాసక్తి
✦ గృహ నిర్మాణాలపై నీలినీడలు

పూతలపట్టు మండలం మన్నారపల్లెలో నిలిచిన ఇంటి నిర్మాణం

ఐరాల, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం బాకా ఊదుతూ ప్రకటించిన జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ముందుకు సాగడం లేదు.. ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడం వైకాపా ప్రభుత్వ ధ్యేయమన్నారు.. కేటాయించిన స్థలంలో ఉన్నంతలో ఇళ్లు కట్టుకోవడానికి లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. నిర్మాణ వ్యయం భారీగా పెరగడంతో నిధులు లేక ఇళ్లు నిర్మించుకోలేక వాటిని తిరిగి ప్రభుత్వానికి ఇచ్చేందుకు సన్నద్ధమవుతున్నారు.. నియోజకవర్గ వ్యాప్తంగా 152 పంచాయతీల్లో 10,480 ఇళ్లు మంజూరు చేసినా ఇప్పటికి 60 శాతమే మొదలయ్యాయి. 40 శాతం లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు.

ప్రధానంగా నిర్మాణాలకు అవసరమైన ఇటుక, సిమెంట్, కమ్మీల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఫలితంగా లబ్ధిదారులు అంతగా ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వం ఇస్తున్న నిధులు అరకొరగా ఉండటంతో సొంత నిధులు వెచ్చించలేక వెనకడుగు వేస్తున్నారు. ఐరాల మండలంలోని 28 పంచాయతీల్లో 2,189 ఇళ్లు మంజూరవగా.. ఇప్పటికి 1,090 పూర్తయ్యాయి. 165 గృహాలకు గోడలు నిర్మించారు. 125 ప్రారంభించనే లేదు. బంగారుపాళ్యం మండలంలోని 41 పంచాయతీల్లో 3,136 మంజూరు చేయగా కేవలం 387 పూర్తయ్యాయి. తవణంపల్లె మండలంలోని 32 పంచాయతీల్లో 1,679 ఇళ్ల నిర్మాణానికి అధికారులు అనుమతి ఇచ్చారు. 45 ఇళ్ల నిర్మాణం జరగలేదు. యాదమరి మండలంలో 26 పంచాయతీల్లో 16 కాలనీల్లో 1,609 మంజూరవగా 110 ప్రారంభం కాలేదు. పూతలపట్టు మండలం లోని 25 పంచాయతీల్లో 1,875 ఇళ్లు మంజూరు చేయగా 125 పునాదుల దశలో ఉన్నాయి.

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

కాణిపాకం: పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆర్‌బీఎస్‌కె టీమ్ కన్సల్టెంట్ స్టేట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వినయ్ కుమార్ కోరారు. కాణిపాకం పీహెచ్‌సీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు. జిల్లా ఆర్‌బీఎస్‌కె మేనేజరు స్వామిదాసు, పీహెచ్‌సీ వైద్యాధికారిణి స్వాతి పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR
I.P.No: 20/2022
Between
E.Sarala ...Petitioner
And
S.Srinivasulu Naidu & another ...Respondents.
NOTICE TO THE RESPONDENTS
To
1.S.Srinivasulu Naidu
S/o S.Narasimhulu Naidu,
2.S.Rekha
W/o S.Srinivasulu Naidu,
Both are residents of Bandivandla vooru village, Madhavaram post, Yadamari Mandal, Chittoor district.
Sir, Please take notice that the above suit is filed against both of you for recovery of the suit amount and the said matter is posted to 05-02-2026 for your appearance in the above said court. Please be present on 05-02-2026 at 10.30 A.M before the said court either in person or through your advocate. Otherwise, the matter will be decided exparte.
Sd/- V.LOKANADHA NAIDU
Advocate for Petitioner
Place: Chittoor, Date: 29-01-2026

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం

ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనకు వస్తున్న నేపథ్యంలో కుప్పాన్ని అధికారులు ముస్తాబు చేస్తున్నారు. కుప్పం చెరువు హంద్రీ-నీవా జలాలతో నిండింది. ఇందులో భాగంగా చెరువు కట్ట చుట్టూ ఆకట్టుకునే విధంగా ట్రాక్‌ను ఏర్పాటు చేసి, గురువారం పచ్చికను పరిచారు. భారీ చెట్లను ఏర్పాటు చేసి, సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. వీటితో పాటు డివైడర్లకు రంగులు, రోడ్డుకు ఇరువైపులా శుభ్రత పనులు చేపట్టారు. - న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

పిండి దీపాలు తీసుకెళ్తున్న గ్రామస్థులు

భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరీదేవి ఉత్సవం

బైరెడ్డిపల్లె: మండలంలోని శెట్టిపల్లెల్లో గంగమ్మ జాతరలో భాగంగా గురువారం చౌడేశ్వరీదేవి ఉత్సవం వేడుకగా జరిగింది. గురువారం ఉదయం అమ్మవారి శిరస్సును గ్రామ వీధుల్లో ఊరేగించి జలది చేశారు. శ్రీచౌడేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారికి అభిషేకం, పుష్పాలంకరణతో పూజలు నిర్వహించారు. గ్రామస్థులు ఉపవాస దీక్షతో అమ్మవారి ఆలయానికి పిండి దీపాలను తీసుకెళ్లి ఆరాధన చేశారు.

విమానం ఎగిరేలా.. ప్రగతి పరుగులు తీసేలా..!

కుప్పం, న్యూస్‌టుడే: వైకాపా పాలన పుణ్యమా..! అని.. ఐదేళ్ల పాటు కక్ష సాధింపులకు నిలయంగా మారిన కుప్పం నియోజకవర్గం ప్రస్తుతం సీఎం చంద్రబాబు సారథ్యంలో ప్రగతి పట్టాలెక్కింది. గడిచిన రెండేళ్లుగా అభివృద్ధి, సంక్షేమంలో పయనిస్తున్న కుప్పం.. ప్రగతిలో పరుగులు తీయాల్సిన అవసరం ఏర్పడింది. అనేక పెండింగ్ పథకాలకు మోక్షం చేకూర్చాల్సి ఉంది. నేటి నుంచి మూడు రోజుల పాటు సొంత నియోజకవర్గంలో పర్యటించనున్న సీఎం స్థానికంగా అభివృద్ధి అసంపూర్తి నిర్మాణాలపై దృష్టి సారించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

నానియాల ఎకోటూరిజం కేంద్రం

❖ శాంతిపురం-రామకుప్పం మండలాల సరిహద్దున రామాపురం వద్ద విమానాశ్రయం స్థాపన ఇప్పటివరకు భూసేకరణకే పరిమితమైంది. ఎయిర్‌పోర్టుతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు ప్రతిపాదిత భూముల సేకరణ, పరిహారం పంపిణీ దశలో ఉంది. విమానాశ్రయం సాకారమైతే.. వ్యవసాయంతో పాటు అనుబంధ పరిశ్రమలతో వాణిజ్య రంగం అభివృద్ధి సాకారమవుతుంది.

❖ శాంతిపురం, గుడుపల్లె, కుప్పం, రామకుప్పం మండలాల్లో రూ.2,203 కోట్ల పెట్టుబడులతో ఎనిమిది పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం సాకారమైతే.. స్థానికంగా 20 వేల మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి సాకారం కానుంది. దీనికి సంబంధించి ఇప్పటికే భూముల కేటాయింపు పూర్తి కావచ్చింది. నిర్దేశిత పరిశ్రమల ఏర్పాటును త్వరగా పూర్తి చేసే విధంగా ప్రభుత్వం తరఫున పర్యవేక్షణ, తోడ్పాటును వేగవంతం చేయాల్సి ఉంది.

❖ కుప్పం సమగ్రాభివృద్ధిలో భాగంగా.. ఆహ్లాదకర వాతావరణం కలిగిన స్థలాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ ఆశయానికి కార్యరూపం ఇవ్వాల్సి ఉంది. రామకుప్పం మండలంలోని అటవీ ప్రాంతంలో ననియాల ఎకోటూరిం ప్రాజెక్టు పెండింగ్ పనులను పూర్తి చేస్తే సందర్శకులకు కనువిందు కానుంది. బొగ్గులరేవు, పెద్దవంక, నాయనూరు, చెలిమిచేన్లు జలపాతం, మల్లప్పకొండ ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

❖ నాలుగు మండలాల్లో దశాబ్దం కిందట ప్రారంభించిన సామాజిక భవనాల నిర్మాణాలు అర్ధంతరంగా ఉన్నాయి. ప్రధానంగా వాల్మీకి, కురబ, వడ్డెర, బలిజ తదితర కులాలకు సామాజిక భవన వసతిని సాకారం చేయాల్సి ఉంది.

❖ గ్రామీణ పారిశుధ్యంలో భాగంగా.. మండల, పంచాయతీ కేంద్రాలతో పాటు గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ వసతికి సత్వర చర్యలు తీసుకోవాల్సి ఉంది. మురుగునీటి కాలువల కోసం రూ.110 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. తదుపరి చర్యల్లో జాప్యం వల్ల గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం లక్ష్య సాధనకు అవరోధం ఏర్పడింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని దొరణాలచెంగన్న వీధిలో కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దోమల కారణంగా ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. - స్థానికులు

సమాధానం: సిబ్బందిని పంపి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

దోమల నివారణకు ఫాగింగ్

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని షరాబు వీధిలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువలను శుభ్రం చేసి దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. వీధిలో పరిసరాలు అధ్వానంగా ఉండటంతో 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ఆ మేరకు శుభ్రత పనులు చేయించారు.

వరదరాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో కంచర్ల శ్రీకాంత్, శాంతారామ్, పీఎస్ మునిరత్నం

'ధర్మం, న్యాయం కన్నా ఏదీ ఎక్కువ కాదు'

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పార్టీపై అభిమానం ఉండొచ్చు.. ఓటు వేసిన నాయకుడిపై నమ్మకం ఉండొచ్చు.. అయితే ధర్మం, న్యాయం, తిరుమల దేవస్థానం కంటే ఏదీ ఎక్కువ కాదని వైకాపాకు ఓటు వేసిన ప్రజలు గుర్తించుకోవాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. పురపాలిక పరిధిలోని లక్ష్మీపురంలోని శ్రీవరదరాజులస్వామి ఆలయాన్ని గురువారం శుభ్రం చేసి, అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ మనోభావాలు దెబ్బతీసే విధంగా ధనార్జనే ధ్యేయంగా గత ప్రభుత్వం చేసిందని విమర్శించారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ నివేదికలో వైకాపా ప్రభుత్వంలో తిరుమల ప్రసాదం కల్తీ అయినట్లు స్పష్టం చేసినట్లు చెప్పారు. దుర్మార్గపు చర్యలకు పాల్పడిన వైకాపాకు ఆ స్వామివారే బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో తితిదే పాలకవర్గ సభ్యుడు శాంతారామ్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, పుర ఛైర్మన్ సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మృతికి సంతాపం

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రముఖ సాహితీవేత్త ఆచార్య చందు సుబ్బారావు మృతికి పలమనేరు రచయితల సంఘం సభ్యులు రచయిత పలమనేరు బాలాజీ ఆధ్వర్యంలో గురువారం సంతాపం ప్రకటించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా భౌతిక శాస్త్రవేత్తగా ఆయన బహుముఖ ప్రజ్ఞ చూపారన్నారు.

గతమెంతో ఘనం.. నేడు పనితీరు అధ్వానం

పలమనేరు, న్యూస్‌టుడే: పలమనేరు మున్సిపాలిటీ పర్యావరణ పరిరక్షణలో ప్రశంసలు సంపాదించింది. మూడు పర్యాయాలు గ్రీన్ లీఫ్ అవార్డులు పొందింది. అప్పట్లో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల అధికారులు పట్టణంలోని మున్సిపల్ కంపోస్టు యార్డు సమీపంలోని పార్కులో సమావేశాలు నిర్వహించారు. పట్టణ వాసులు వారాంతపు సెలవుల్లో కుటుంబ సమేతంగా వచ్చి సేదతీరేవారు. ఆ స్థాయిలో ఉన్న పార్కు నేడు మందుబాబులు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.

ఆలనాపాలనా లేకుండా..

ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో పలమనేరు పురపాలికకు రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు వచ్చింది. రాయలసీమలో ద్వితీయ స్థానం సాధించింది. జాతీయస్థాయిలో 1,025 ర్యాంకు పొందింది. అయితే నాడు ఘనంగా ఉన్న కంపోస్టు యార్డులోని పార్కు నేడు అధ్వాన స్థితికి చేరడంతో పట్టణవాసులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు పర్యవేక్షణ, నిర్వహణ లేకపోవడంతో ఆలనపాలన లేకుండా పోయిందని వాపోతున్నారు.

చెత్తను ఎరువుగా...

మొదట్లో ఇక్కడ ఉన్న కంపోస్టు యార్డులో చెత్తను ఎరువుగా తయారు చేసే ప్రక్రియను ఓ స్వచ్ఛంద సంస్థ చేపట్టింది. కొంత కాలం కార్యక్రమం సజావుగా నిర్వహించినా తర్వాత ఆగిపోయింది. తయారు చేసిన ఎరువును ప్రభుత్వం సూచించిన మేరకు రైతులకు తక్కువ ధరకు సరఫరా చేయాలని నిర్ణయించారు. పలు కారణాలతో ఆ లక్ష్యం మరుగున పడింది. ప్రస్తుతం చెత్తను కుప్పలుగా పోసి వదిలేస్తున్నారు. తాజాగా ప్రభుత్వం మరో సంస్థకు చెత్తను సేకరించి ఎరువు చేసే కార్యక్రమాన్ని అప్పగించింది. అది కార్యరూపం దాల్చడానికి సమయం పడుతుంది.

పార్కును అభివృద్ధి చేస్తాం

సిబ్బంది సహకారంతో కంపోస్టు యార్డులోని పార్కును అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటాం. అందుకు అవసరమైన బడ్జెట్‌ను కూడా కేటాయించే పనిలో ఉన్నాం. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం.
- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

'కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలి'

శాంతిపురం, న్యూస్‌టుడే: అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, మండల తెదేపా అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ కోరారు. మండల పరిధి కొలమడుగు పంచాయతీకి చెందిన 30 కుటుంబాలు గురువారం తెదేపాలో చేరిన సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ విశ్వనాథనాయుడు, మాజీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న, నాయకులు నాగరాజు, మంజునాథ్‌గౌడు పాల్గొన్నారు. ❖ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ కోరారు. గురువారం తెదేపా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

మాట్లాడుతున్న ఓబుల్‌రాజు

'కొత్త చట్టాలు రద్దు చేయాలి'

పలమనేరు, న్యూస్‌టుడే: భాజపా ప్రభుత్వం కళ్లు తెరిచేలా దేశవ్యాప్తంగా ప్రజలు ఆందోళన చేపట్టనున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ఓబుల్‌రాజు అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన కొత్తచట్టాలను రద్దు చేయకుంటే ఫిబ్రవరి 12న అన్ని వర్గాల కార్మికులు ఆందోళన చేస్తారని హెచ్చరించారు. నాయకులు ఈశ్వర్, రవికుమార్, రామమూర్తి, రూపవతి, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పెరగనున్న ధరలు.. స్లాట్లు ఫుల్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ విలువ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో రిజిస్ట్రేషన్‌లు మూడు రోజులుగా అధికంగా జరుగుతున్నాయి.

రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ కోసం వేచి ఉన్న ప్రజలు

కుప్పం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి కేటాయించిన 76 స్లాట్లు పూర్తి కావడం, మరికొందరు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వచ్చినా అవకాశం లేకపోయింది. మంగళవారం సర్వర్లు మొరాయించడంతో బుధ, గురువారం రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్ స్లాట్లు అన్ని పూర్తి చేసుకున్నారు. మరో రెండు రోజుల్లో ఇప్పుడున్న చదరపు గజం ధర రెట్టింపు అవుతుండటంతో మిగిలిన రెండు రోజుల్లో పాత ధరకు రెట్టింపు ధర అమలులోకి వస్తుండటంతో ఎలాగైనా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రజలు కార్యాలయానికి తరలివస్తూ, స్లాట్లు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం ఫిబ్రవరిలోనే భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచడం, ఇప్పుడు మరోసారి పెంచుతుండటంతో రిజిస్ట్రేషన్‌లను చేసుకునేందుకు క్యూ కడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాధారణ రోజులకంటే ఇప్పుడు అధికంగా అవుతుండటంతో రిజిస్ట్రేషన్ కార్యాలయం బిజీబిజీగా మారింది.

బాగు చేయక.. ప్రమాదాలు ఆపక

గ్రామీణ రోడ్లు అధ్వానంగా ఉండటంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. తారు లేచిపోయి దుస్థితికి చేరడంతో వాహనదారులు రాత్రి సమయాల్లో ప్రమాదాల బారిన పడుతున్నారు. కుప్పం నుంచి కమతమూరు, గండ్లపల్లె, కొత్తయిండ్లు, నూలుకుంట గ్రామాలకు వెళ్లే రోడ్డు రూపుకోల్పోవడంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి. అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని చోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కుప్పం, పట్టణం

పాత భవనాన్ని తొలగించరూ..?

పాత భవనాన్ని అధికారులు తొలగించకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పంజాణిసత్రం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరి ఏళ్లు గడుస్తోంది. శిథిల భవనంలో పిల్లలు ఆడుకుంటుండటంతో ఏ సమయంలో కూలుతుందోనని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి భవనాన్ని తొలగించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, పెద్దపంజాణి

రోడ్డును కప్పేస్తున్న ముళ్లపొదలు

బైరెడ్డిపల్లె-పుంగనూరు రహదారిలో పలుచోట్ల ముళ్ల కంపలు రోడ్డును కప్పేస్తున్నాయి. దీంతో రోడ్డు విస్తీర్ణం తగ్గుతోంది. భారీ వాహనాలు వచ్చే సమయంలో ఇతర వాహనదారులు పక్కకు తప్పుకొనేందుకు జాగా ఉండటం లేదు. తొరడి గ్రామం వద్ద సమస్య మరీ తీవ్రంగా ఉంది. అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలు తొలగించాలని చోదకులు, స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె

మురుగు కదలదా..?

పురపాలిక పరిధిలోని కత్తిమానుపల్లె కాలనీలో కొన్ని ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు లేకపోవడంతో మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఉన్న కాలువలను సరిగా శుభ్రం చేయకపోవడంతో వ్యర్థాలు పేరుకుపోయి అధ్వానంగా ఉంటున్నాయి. పైగా మురుగు నిల్వ కారణంగా దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

నిర్మాణం.. పశువులకు ఆవాసం

శాంతిపురం మండలం ఎంకేపురంలో సామాజిక భవన నిర్మాణం అర్ధంతరంగా మారింది. గ్రామ సచివాలయం వద్ద పదేళ్ల కిందట చేపట్టిన నిర్మాణం పూర్తికి నోచుకోలేదు. సామాజిక అవసరాలకు వినియోగించాల్సిన భవనం పశువులకు ఆవాసంగా మారింది. అధికారులు స్పందించి నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, శాంతిపురం

నైపుణ్య విద్యను బలోపేతం చేయాలి

కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌదరితో కేఈసీ వైస్ ఛైర్మన్ సునీల్‌రాజ్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: నైపుణ్యాధారిత విద్యను మరింత బలోపేతం చేయడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని, వీటితో పాటు స్వయంగా పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎదుగుతారని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి అన్నారని కేఈసీ వైస్ ఛైర్మన్ సునీల్‌రాజ్ పేర్కొన్నారు. దిల్లీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను గురువారం కలిసినట్లు సునీల్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడంపై దృష్టి సారించాలని, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించినట్లు పేర్కొన్నారు

బాల్య వివాహాలతో అనర్థాలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: బాల్య వివాహాల వల్ల ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందని హెచ్‌ఈ కాంతమ్మ అన్నారు. ఎం.కొత్తూరు అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం బాలింతలు, గర్భిణులకు బాల్య వివాహాల వల్ల కలిగే సమస్యలను వివరించారు. సీహెచ్‌వో పూర్ణ, ఏఎన్ఎం సుజాత పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఈ కాంతమ్మ

సమస్యలు ఎన్నటికి తీరేనో..!

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: అసలే బెంగళూరు-చెన్నై ప్రధాన రైల్వే మార్గం.. అందులోనూ నిమిషాల వ్యవధిలో వేగంగా ప్రయాణించే రైళ్లు.. పట్టాలు దాటితేనే పాఠశాల, కళాశాలకు చేరుకోగలం. రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించినప్పటికీ ద్విచక్ర వాహనాలకు తప్పా, పెద్ద వాహనాలు రాకపోకలు సాగించలేని పరిస్థితి. ఒకవేళ ప్రజలు రాకపోకలు సాగించాలంటే అర కిలో మీటరు తిరిగి రావాల్సిందే.. దీంతో ప్రమాదమైనా ప్రజలు రైల్వే పట్టాలు దాటుతున్నారు.

నడక వంతెనతోనే పరిష్కారం

కుప్పం కొత్తపేట, ఆర్.ఎస్ పేట మధ్య రైల్వే ట్రాక్ ఉండటంతో నిత్యం పదుల సంఖ్యలో రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. కొత్తపేటలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, వృత్తి విద్యా కళాశాల, మోడల్ కాలనీ సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఉదయం, సాయంత్రం ట్రాక్ దాటి కళాశాల, ఇళ్లకు వెళ్తుంటారు. వీరితో పాటు పలు గ్రామాల ప్రజలు ట్రాక్ దాటుతుంటారు. పలు సందర్భాల్లో ట్రాకు దాటుతూ రైళ్లను గమనించక పలువురు ప్రమాదానికి గురై మృత్యువాత పడిన ఘటనలున్నాయి. సమస్య పరిష్కారానికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



రైల్వే ట్రాక్ దాటుతున్న విద్యార్థులు

రైల్వే శాఖకు నివేదిక..

కుప్పం కొత్తపేటకు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి, గుడుపల్లె రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు పలు రైల్వే సమస్యలపై ఆ శాఖాధికారులకు నివేదించాం. త్వరలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
- వికాస్ మర్మత్, పీడీ కడా

నైపుణ్యం.. అభివృద్ధికి చిహ్నం

❖ తొమ్మిది విభాగాలు ❖ ఏటా 350 మందికి శిక్షణ

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం ప్రాంతంలో యువతకు నైపుణ్యంపై శిక్షణ ఇచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కడా, ఆదిత్య బిర్లా ఆధ్వర్యంలో స్వర్ణ నవ దిశ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని కుప్పంలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా యువతకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చి, వారిలో వృత్తి నైపుణ్యం పెంచడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు అందించనున్నారు. తొమ్మిది విభాగాలు ఏర్పాటు చేసి ఏడాదికి 350 మంది ప్రకారం మూడేళ్లలో వెయ్యి మందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రారంభించనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను చకచకా చేపడుతున్నారు.

కంప్యూటర్ సెంటర్

ఏమేమి నేర్పిస్తారంటే..?

శిక్షణ కేంద్రంలో వెల్డింగ్, ఫ్యాషన్ టెక్నీషియన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, పేషంట్ అసిస్టెంట్, సీఎన్‌సీ వీఎంసీ శిక్షణ, ఐటీ ట్యాబ్, రోబోటిక్స్‌తో పాటు మరికొన్ని కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తయ్యాక పేరొందిన పరిశ్రమల్లో ఉపాధి కల్పిస్తారు.

ఉపాధి అవకాశాలు పెంచుతాం

కుప్పం ప్రాంతంలోని యువతకు నైపుణ్య విద్యను అందించి వారికి అన్ని ప్రాంతాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు చేపట్టాం. ముఖ్యమంత్రి ఆదేశాలతో నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం.
- కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్సీ, కుప్పం

పూర్తి స్థాయిలో శిక్షణ

ప్రస్తుత పోటీ ప్రపంచంలో పరిశ్రమలకు అవసరమైన అధునాతన సాంకేతికతో కూడిన నైపుణ్య విద్యను అందించేందుకు ఆదిత్య బిర్లా సహకారంతో యువతకు శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తున్నాం. నైపుణ్య శిక్షణ కేంద్రంలో చేరిన ప్రతి ఒక్కరి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం.
- వికాస్ మర్మత్, కడా పీడీ

శిక్షణ తరగతుల్లో నాయకులు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: విజయవాడ తెదేపా కార్యాలయంలో జరుగుతున్న శిక్షణ తరగతుల్లో తెదేపా మండల అధ్యక్షులు ధరణీప్రసాద్ నాయుడు గురువారం పాల్గొన్నారు. ఇందులో భాగంగా యోగా శిక్షణ నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ తరగతుల్లో పార్టీ మండల కార్యదర్శి జనార్దన్, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

భీష్మ ఏకాదశి పూజలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: చౌడేపల్లె రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం భీష్మ ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. వేకువజామున ప్రధాన అర్చకుడు వశిష్ఠాచార్యులు స్వామివారికి సుప్రభాతసేవ, ప్రాతఃకాల పూజలు చేశారు. విశేషాలంకరణ అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

నీతి పద్యాల పుస్తకాలతో విద్యార్థులు

నీతి పద్యాలు దారిచూపే నేస్తాలు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: నీతి పద్యాలు భవిష్యత్తు దారిచూపే నేస్తాలని తెలుగు సాహిత్య, సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసీనాథం నాయుడు పేర్కొన్నారు. నగరంలోని గిరింపేట నగరపాలక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నీతి పద్యాల పుస్తకాలను ఆయన గురువారం ఉచితంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు నీతి పద్యాలు నేర్పించడంతో మంచి విలువలు అలవడతాయని చెప్పారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసు

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: ఇరువర్గాలు ఘర్షణ పడిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు పెద్దపంజాణి ఎస్సై మారెప్ప తెలిపారు. అప్పినపల్లె పంచాయతీ దొమ్మరిపాళ్యంకు చెందిన మురళి, వేణు, శ్రీనివాసులు, భూలక్ష్మి, రాజేశ్వరి ఒక వర్గంగా, పలమనేరుకు చెందిన జ్యోతి, గణేశ్, సంపూర్ణమ్మ, రంజిత్, శంకర్ మరో వర్గంగా భూమి విషయమై పుంగనూరు-బైరెడ్డిపల్లె మార్గంలో ఘర్షణ పడటంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

దొంగను పట్టుకున్న గ్రామస్థులు

పలమనేరు, న్యూస్‌టుడే: మండలంలోని గజ్జలవాళ్లపల్లెలోని నల్లగంగమ్మ ఆలయంలో చోరీకి పాల్పడుతున్న దుండగుడిని గ్రామస్థులు పట్టుకున్నారు. గురువారం తెల్లవారుజామున తాళాలు పగులకొట్టి చోరీకి యత్నిస్తుండగా గ్రామస్థులు గుర్తించి యువకుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కాగా రెండు రోజుల కిందట ఇదే మండలంలోని కల్లాడులో గుర్తుతెలియని వ్యక్తులు గంగమ్మ ఆలయంలో చోరీ చేసిన సంగతి విదితమే. ఇప్పుడు ఈ ఆలయంలో చోరీకి ప్రయత్నించిన యువకుడిని విచారిస్తున్నట్లు సీఐ మోహన్‌రెడ్డి తెలిపారు.

(c) eenadu

శిరస్త్రాణం ధరించిన చోదకులకే ప్రవేశం

ఆర్ట్స్ కళాశాల పాలకవర్గం నిర్ణయం

న్యూస్‌టుడే, దేవీచౌక్ (రాజమహేంద్రవరం)

ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణ ధరించాలన్న ప్రభుత్వ నిర్ణయం అమలుకు రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పాలకవర్గం సిద్ధమైంది. ఇకపై అధ్యాపకులు, విద్యార్థులు, ఇతరుల ద్విచక్ర వాహనంపై శిరస్త్రాణంతో వస్తేనే లోపలికి అనుమతించనున్నారు. ఈ నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమలులోకి రానుంది.

పచ్చదనం, పరిశుభ్రతలో భాగంగా..

173 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పాలకవర్గం ప్రాంగణాన్ని పచ్చదనం, పరిశుభ్రం(గ్రీన్ అండ్ క్లీన్)గా తీర్చిదిద్దాలని తీర్మానించింది. దీనిలో భాగంగా వాకర్స్, క్రీడాకారులు నిర్దేశించిన స్థలంలోనే వాహనాలను నిలపాల్సి ఉంటుంది. ప్రధాన ద్వారం ద్వారా ప్రవేశించే వాకర్స్, ప్రజలు కాలినడకన లోపలికి రావాల్సి ఉంటుంది. క్యాంటీన్ గేటు ద్వారా ప్రవేశించే వారు తమ వాహనాలను అక్కడి నుంచి సరస్వతి విగ్రహ స్థూపం వరకు నిలిపేందుకు అనుమతి ఉంటుంది. కళాశాల సమయంలో అధ్యాపకులు, విద్యార్థులకు తప్ప ఏ ఇతర వాహనాలకు అనుమతి లేదు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజలు సహకరించి తప్పనిసరిగా పాటించాలని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర కోరారు.

ఆ సమయాల్లోనే అనుమతి..

కళాశాలలోని అథ్లెటిక్ ట్రాక్‌లో క్రీడాకారులకు మాత్రమే అనుమతి ఉంటుంది. వాకర్స్, సాధారణ ప్రజలకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. ఉదయం 4 నుంచి 8.30 వరకు, సాయంత్రం 5 నుంచి 7.30 వరకు. సెలవురోజుల్లో ఉదయం ఉదయం 4 నుంచి 11 గంటల వరకు అనుమతి ఉంటుంది.

రెండు, నాలుగు శుక్రవారాలు వెహికల్ ఫ్రీ

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఫిబ్రవరి ఒకటి నుంచి కళాశాలలో వెహికల్ ఫ్రీడేగా నిర్ణయించారు. ప్రతి నెలా రెండు, నాలుగు శుక్రవారాల్లో కళాశాలలోకి సిబ్బందితో సహా ఎటువంటి వాహనాలు అనుమతించబడవని ప్రిన్సిపల్ తెలిపారు. ప్లాస్టిక్ వాడకం, ధూమపానం, మద్యపానం వంటివి కళాశాల ప్రాంగణంలో కఠినంగా నిషేధించామన్నారు. ప్రస్తుతం కళాశాల దేశంలోని టాప్ 200 స్థానంలో ఉందని, మరింత మంచి ర్యాంకు సాధించేందుకు, కళాశాలను ప్లాస్టిక్ రహిత గ్రీన్ క్యాంపస్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అభ్యంతరాలు ఉంటే సాయంత్రం 4 నుంచి 6 గంటలలోపు ప్రిన్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

సమీక్ష నిర్వహిస్తున్న జేసీ నిశాంతి

పౌరసేవల సంతృప్తి స్థాయి పెంచాలి

అమలాపురం కలెక్టరేట్: వివిధ రకాల సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన పెంచాలని జేసీ నిశాంతి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యవస్థ ద్వారా ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. 95523-00009 నంబరులో ప్రజలు వాట్సాప్‌లో ప్రభుత్వ సేవలు పొందవచ్చన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీటీవో రవాణాశాఖ అధికారి, సీపీవో మురళి పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికులకు పింఛను

అమలాపురం కలెక్టరేట్: అసంఘటిత రంగ కార్మికులకు ప్రభుత్వం శ్రమయోగి మాన్ ధన్ పింఛను పథకాన్ని అమలు చేస్తుందని కార్మిక సంక్షేమశాఖ అధికారి నాగలక్ష్మి తెలిపారు. చిన్న వ్యాపారులూ ఈ పథకానికి అర్హులన్నారు. జిల్లాలో రెండు దఫాలుగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియను మార్చి 15లోగా పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. 18 నుంచి 40 ఏళ్లలోపు వారు, పలు శాఖల పరిధిలో విధులు నిర్వహిస్తూ నెలవారీ ఆదాయం రూ.15వేల లోపు ఉన్న వారు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, పొరశాలల్లో ఒప్పంద పద్ధతిలో విధులు నిర్వహించే వారు అర్హులన్నారు. ఈ పథకాన్ని ఎల్ఐసీ ద్వారా అమలు చేయనున్నట్లు చెప్పారు.

భూముల విలువ 10-20 శాతం పెంపు!

ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి అమలు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

పట్టణ ప్రాంతాల్లో భూముల విలువల పెంపు అంశం తుది దశకు చేరింది. జిల్లాలోని అమలాపురం, రామచంద్రపురం మున్సిపాలిటీలు, ముమ్మిడివరం నగర పంచాయతీతో పాటు అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అముడా) పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈ పెంపు ఉండనుంది. ఇప్పటికే ముసాయిదాను సబ్‌రిజిస్ట్రార్ల పరిధిలో విడుదల చేశారు. గురువారంతో అభ్యంతరాల స్వీకరణకు గడువు ముగిసింది. జిల్లాలో 10-15 శాతం విలువలు పెంచారు.

ఫిబ్రవరి నుంచే..

జిల్లాలో భూముల రిజిస్ట్రేషన్ పెంపు ప్రక్రియ ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి అమలులోకి రానుంది. రిజిస్ట్రార్లు, కమిషనర్, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీ పర్యవేక్షణలో పెంపు ప్రకియను చేపట్టారు. జాబితాలను సిద్ధం చేసి కార్యాలయాల్లో ప్రదర్శించి అభ్యంతరాలు స్వీకరించారు. ప్రాంతాలను బట్టి 10 నుంచి 15 శాతం వరకు విలువను పెంచారు.

ఎక్కడెక్కడ ఎంతంటే..?

అయినవిల్లి మండలం క్రాపలో ఎకరా రూ.35లక్షలు ఉన్న మాగాణి భూమి ధరను రూ.40లక్షలకు (14శాతం) పెంచారు. ముమ్మిడివరం, అయినవిల్లి, ఉప్పలగుప్తం, కాట్రేనికోన మండలాల్లో అముడా పరిధిలోని గ్రామాల్లో 10-14శాతం పెంచారు. ముమ్మిడివరం నగర పంచాయతీలో కమర్షియల్ ప్రాంతంలో గజం రూ.7000 ఉండగా.. రూ.9000కు చేరింది. ముమ్మిడివరం, ఐ.పోలవరం, రాజోలు, పి.గన్నవరం తదితర ప్రాంతాల్లో భూముల విలువ 10 నుంచి 15శాతం పెంచగా.. కొత్తపేట, రామచంద్రపురం, అమలాపురం తదితర పట్టణ ఛాయలున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోకి వచ్చే భూముల విలువ పలుచోట్ల 20శాతం వరకు పెరగనుంది.

రిజిస్ట్రేషన్ల తాకిడి..

ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి భూముల విలువతో పాటు ఆ మేరకు రిజిస్ట్రేషన్ స్టాంపు డ్యూటీ పెరగనుంది. ఈ నేపథ్యంలో గురువారం నుంచి రిజిస్ట్రేషన్ల తాకిడి పెరిగింది.

స్వల్పంగానే పెరుగుదల

భూముల విలువ 10-15 శాతం స్వల్పంగానే పెరగనుంది. పురపాలక సంఘాలతో పాటు అముడా పరిధిలోకి వచ్చే గ్రామాల్లోని భూముల విలువ పెరగనుంది.

-నాగలింగేశ్వరరావు, జిల్లా రిజిస్ట్రార్

పింఛన్లకు రూ.84.25 కోట్లు విడుదల

ఒక రోజు ముందుగానే పంపిణీ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెలా ఒకటో తేదీ, అంతకంటే ముందుగానే పింఛన్లు అందజేస్తోంది. ఫిబ్రవరి ఒకటి తేదీ ఆదివారం రావడంతో పింఛన్లను ఈ నెల 31న అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో మండపేట నియోజకవర్గం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమలో ఉండటంతో సుమారు రూ.101 కోట్లు విడుదల చేసేవారు. ఇటీవల మండపేటను తూర్పుగోదావరిలో విలీనం చేయడంతో లబ్ధిదారుల సంఖ్య 2.35 లక్షల నుంచి 1,96,395కు తగ్గింది. వీరికి ఫిబ్రవరి నెలకు రూ.84.25 కోట్లు విడుదల చేశారు. వీటిని ఇప్పటికే మండలాల వారీగా బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. శుక్రవారం బ్యాంకుల నుంచి తీసుకుని శనివారం ఉదయం 7 గంటల నుంచి జిల్లా అంతటా పింఛన్లు పంపిణీ ప్రారంభించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ ఆదిత్య తెలిపారు.

ద్రాక్షారామ పురవీధుల్లో గరుడ వాహనం

నయన మనోహరం.. నగరోత్సవం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి కల్యాణోత్సవంలో రెండో రోజు గురువారం స్వామివార్ల నగరోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం రెండు పల్లకీల్లో మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి, లక్ష్మీసమేత నారాయణస్వామివార్లను మేళతాళాలతో ఊరేగించారు. సాయంత్రం గరుడ వాహనంపై నగరోత్సవం నయనమనోహరంగా సాగింది. కల్యాణోత్సవాన్ని కనులారా తిలకించిన భక్తులకు రెండోరోజు స్వామివారు ఈ విధంగా ఇళ్ల వద్దనే దర్శనమిస్తారని పండితులు పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో రామచంద్రపురం పట్టణానికి చెందిన రాట్నాల అనూరాధ బృందం చేసిన వీణానాద కచేరీ అలరించింది. ఆలయ ఈవో దుర్గాభవాని జ్ఞాపికలు అందజేశారు.

బ్రహ్మాండ నాయకా.. అభయ ప్రదాయకా

అంతర్వేదిలో కనులపండువగా రథోత్సవం

సాగుతున్న రథోత్సవం.. అంతరచిత్రంలో ఉత్సవ మూర్తులు

న్యూస్‌టుడే, అంతర్వేది, మామిడికుదురు

అంతర్వేది లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం గురువారం భక్తజన కోలాహలం నడుమ అట్టహాసంగా సాగింది. ఆలయం నుంచి పల్లకీలో తీసుకొచ్చిన స్వామి, అమ్మవార్ల కల్యాణమూర్తులను మధ్యాహ్నం 3.05 గంటలకు రథంపై కొలువుదీర్చి అర్చకులు, వేదపండితులు విశేషార్చనలు చేశారు. స్వర్ణాభరణ అలంకరణలతో శ్రీదేవి, భూదేవిలతో ఆశీనులైన స్వామివారు భక్తులకు అభయ ప్రదానం చేశారు. ఆలయ ఛైర్మన్ కలిదిండి కుమారరామ గోపాలరాజాబహద్దూర్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఆర్డీవో కె.మాధవి, ఎస్పీ రాహుల్‌మీనా, ఉత్సవ సేవా కమిటీ ఛైర్మన్ రమేష్ రాజు, ఏసీ నాగవరప్రసాద్ కొబ్బరి కాయలు కొట్టి ప్రణామాలు చేశారు. అప్పటివరకు పగ్గాలు చేతపట్టి ఆత్రంగా ఎదురుచూస్తున్న వాహనకారులు, భక్తులు రెట్టించిన ఉత్సాహంతో రథాన్ని లాగుతూ స్వామి దివ్య నామస్మరణలతో పరుగులు తీయించారు. 4.15 గంటలకు స్వామివారి సోదరి అశ్వరూడాంబిక(గుర్రాలక్కమ్మ) ఆలయం వద్దకు వెళ్లాక అమ్మవారికి సంప్రదాయబద్ధంగా చీర, సారె సమర్పించారు. అక్కడ్నించి తిరిగి బయల్దేరిన రథయాత్ర సాయంత్రం 5.40 గంటలకు 16 కాళ్ల మండపం వద్దకు చేరుకోవడంతో మనోహర ఘట్టం పరిపూర్ణమైంది. దారి పొడవునా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటైంది. వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు వేకువజాము నుంచి సముద్ర స్నానాలు చేసి గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.

జంగమదేవర శంఖం పూరిస్తూ..

సముద్ర స్నానాలు చేస్తున్న అశేష భక్తజనం

నేటి ఉత్సవాలు

▪ సాయంత్రం 4 గంటలకు గజవాహన సేవ ▪ 5.30 గంటలకు స్వామివారి ఆలయ శుద్ధి ▪ రాత్రి 7 గంటలకు అన్నపర్వత మహా నివేదన ▪ 8 గంటలకు పొన్నవాహన సేవ

లక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో ఉపసభాపతి

లక్ష్మీనృసింహస్వామిని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదాశీర్వచనం చేశారు. ఉత్సవ సేవా కమిటీ ఛైర్మన్ దెందుకూరి రమేష్‌రాజు, నగరం సొసైటీ ఛైర్మన్ ఈలి శ్రీనివాసరావు, ముప్పర్తి నాని తదితరులు ఆయన వెంట ఉన్నారు.

తల్లీపిల్లలు బలహీనం

ఏటా ఆగని మాతాశిశు మరణాలు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

ఒకవైపు జీవన ప్రమాణాలు పెరుగుతున్నా.. మరోవైపు మాతాశిశు మరణాలు ఆగడం లేదు. ఆధునిక వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నా.. పొత్తిళ్లలోనే పిల్లలు మృత్యువాత పడుతున్నారు. పిల్లలను చూడకుండానే బాలింతలు కన్నుమూస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపం, సకాలంలో వైద్యసేవలు అందకపోవడం దీనికి కారణమని చెబుతున్నారు. మూడేళ్లతో పోల్చితే ఈ మరణాలు తగ్గుముఖం పట్టినా.. కొనసాగుతుండటం గమనార్హం. రికార్డులకు ఎక్కని మరణాలు వీటికి అదనం.

మాతృ, శిశు మరణాలు

ఏడాది	మాతృ	శిశు
2023-24	11	138
2024-25	8	134
2025-26	5	85

(ఇప్పటి వరకు)

కారణాలు అనేకం..

గర్భం దాల్చిన నుంచి పూర్తి స్థాయిలో పోషకాహారం తీసుకోవాలని వైద్యులు చెబుతున్నా.. ఆర్థిక పరిస్థితులు, అవగాహన లేమి కారణంగా రక్తహీనతతో బాధపడుతున్నారు. అప్పటికే రక్తహీనతతో బాధపడుతూ.. ప్రసవ సమయంలో మరింత రక్తం కోల్పోవడంతో కొందరు మృత్యువాత పడుతున్నారు. చిన్న వయస్సులో వివాహాలు కావడం, బిడ్డకు జన్మనిచ్చేందుకు వారి శరీరం పూర్తి స్థాయిలో సంసిద్ధంగా లేకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. మరికొన్ని సందర్భాల్లో ప్రసవాల సమయంలో శిశు మరణాలు నమోదవుతున్నాయి.

ఇవీ కారణాలు..

● గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది గర్భిణులు సరైన వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం. సమయానికి వైద్యం అందకపోవడం. ● రక్తహీనత కారణంగా అత్యంత ప్రమాదకర స్థితికి చేరడం. ● గర్భిణులు పౌష్టికాహారం తినక పిల్లలు బరువు తక్కువగా, నెలలు నిండకుండా జన్మిస్తున్నారు. తర్వాత శ్వాసకోశ, ఊపిరితిత్తులు, హృద్రోగ, ఇతర సమస్యలతో మృతి చెందుతున్నారు. ● పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టకపోవడంతో రోగ నిరోధక శక్తి లభించడం లేదు.

వైద్య పరీక్షలు చేయించుకోవాలి

గర్భిణుల్లో రక్తహీనత లేకుండా ఇనుము, ఫోలిక్ యాసిడ్ సప్లిమెంట్లు తీసుకోవాలి. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. పూర్తి స్థాయిలో పౌష్టికాహారం తీసుకోవాలి. ప్రతి నెలా రక్తం శాతాన్ని పరీక్ష చేయించుకుని దానికి అనుగుణంగా ఆకు కూరలు, ఇతర ఆహారం తీసుకోవాలి. శిశువు పుట్టిన మొదటి ఆరునెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి.

-డా.మౌనిక, గైనకాలజిస్ట్, అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రి

నిరంతర పర్యవేక్షణ

జిల్లా వ్యాప్తంగా గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. వారికి వైద్యారోగ్య శాఖ సిబ్బంది ద్వారా నిరంతరం సూచనలు, సలహాలు ఇస్తున్నాం. రక్త హీనతతో బాధపడుతున్న వారిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. మాతాశిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకుంటున్నాం.

-దుర్గారావు దొర, డీఎంహెచ్‌వో

మహా పాపం నిజం

వైకాపా పాలనలో తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యిపై కూటమి నేతల నిరసన ర్యాలీ

అమలాపురం పట్టణం న్యూస్‌టుడే: తిరుమలలోని వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం తయారీలో గత వైకాపా పాలనలో కల్తీ నెయ్యి వినియోగించి కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ధ్వజమెత్తారు. అమలాపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తెదేపా, జనసేన, భాజపా నాయకులు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. గత ప్రభుత్వంలో జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా ఆలయాన్ని శుద్ధి చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. 'మహా పాపం నిజం' పేరుతో కరపత్రాలను విడుదల చేశారు. భక్తులతో కలిసి ర్యాలీ చేపట్టారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా తెలుగు మహిళాధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, దేవస్థానం ఛైర్మన్ కంచిపల్లి అబ్బులు, బోణం సత్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ప్లకార్డులతో ఎమ్మెల్యే ఆనందరావు, తెదేపా, జనసేన, భాజపా నాయకులు

నోరు తెరిచిన నిర్లక్ష్యం

అమలాపురం పట్టణంలోని రవణం మల్లయ్య వీధిలో గురువారం ఉదయం మంచినీటి కొళాయి నుంచి ఇలా మురుగు ప్రవహించింది. సమీపంలో ఎక్కడో పైపులైను దెబ్బతిని ఇలా మురుగు వస్తోందని సిబ్బంది చెబుతున్నారు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని పురపాలక తాగునీటి విభాగ ఏఈ భాస్కరరావు పేర్కొన్నారు.

-న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

మీరొస్తారని.. పరిష్కరిస్తారని

నేడు 'హలో లోకేశ్' కార్యక్రమం.. జేఎన్‌టీయూకేలో వసతుల కల్పనపై ఆశలు

ఈనాడు, కాకినాడ

కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ) అంటే ఉన్నత విద్యాసంస్థల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడ చదివినవారిలో చాలామంది అత్యున్నత స్థానాల్లో ఉన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా కోర్సులను రీడిజైన్ చేసి అందిస్తుంటారు. ఐవోటీ, కృత్రిమ మేథ, క్వాంటమ్ టెక్నాలజీ ఇలా కొత్త పరిజ్ఞానాన్ని పరిచయం చేస్తున్నారు. వీటికి అదనపు వసతులు, ల్యాబ్‌ల ఏర్పాటులో జాప్యం జరుగుతోంది. 'హలో లోకేశ్' అంటూ జేఎన్‌టీయూకి శుక్రవారం వస్తున్న మంత్రి లోకేశ్ వాటిపై దృష్టిసారించాల్సి ఉంది. వర్సిటీ పూర్వ వైభవానికి సహకారం అందివ్వాలని విద్యార్థులు కోరుతున్నారు.

జేఎన్‌టీయూ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేదిక

సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లు అవసరం

సాంకేతికతలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకోవాలంటే అడ్వాన్స్‌డ్ వెర్షన్ ల్యాబ్‌లు, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లు అవసరం. పది మంది ఆచార్యులు తమతమ కోర్సులకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ల కోసం ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు ప్రతిపాదనలు పంపించారు. రూ.1.5 కోట్ల అంచనాతో 5జీ బియాండ్ 5జీ, రూ.4 కోట్లతో డ్రోన్ టెక్నాలజీ ప్రాజెక్టులున్నాయి. ఆమోదం లభిస్తే చాలు.

పర్యటన ఇలా..

మంత్రి లోకేశ్ శుక్రవారం ఉదయం 10.45కు జేఎన్‌టీయూకేకు చేరుకుని హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తారు. విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తారు. 11.30 నుంచి మధ్యాహ్నం 1.15 వరకు 'హలో లోకేశ్' పేరిట ముఖాముఖి అవుతారు. కోరమాండల్ ఆసుపత్రి ప్రారంభానికి వెళ్తారు. అనంతరం అచ్చంపేట ఏడీబీ రోడ్డులో కాకినాడ గ్రామీణ నియోజకవర్గ తెదేపా శ్రేణులతో సమావేశమవుతారు.

క్వాంటమ్ ల్యాబ్‌లో కదలిక రావాలి..

క్వాంటమ్ టెక్నాలజీకి సంబంధించి మైనర్ కోర్సులను ప్రవేశపెట్టారు. జేఎన్‌టీయూలో రూ.కోటితో క్వాంటమ్ కంప్యూటింగ్ ల్యాబ్‌కు ప్రతిపాదించగా ఆమోదం లభించింది. రూసా నిధులతో నిర్మించిన పీజీ బాలుర వసతిగృహాన్ని మంత్రి ప్రారంభిస్తున్నారు. వాటికి సమీపంలో అసంపూర్తిగా ఉన్న వసతి గృహాలు, ఇతర నిర్మాణాలు పూర్తిచేయాల్సి ఉంది.

శివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యమివ్వాలి

సామర్లకోట: మహాశివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యమిచ్చి స్వామివారి దర్శనం సులువుగా దొరికే విధంగా అధికారులు, కమిటీ నాయకులు చూడాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. గురువారం సామర్లకోట భీమేశ్వరాలయంలో ఉత్సవాల నిర్వహణపై అధికారుల సమన్వయ సమావేశం ఈవో నీలకంఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పెద్దాపురం ఆర్డీవో కె శ్రీరమణి అధ్యక్షత నిర్వహించారు. ఎమ్మెల్యే, డీసీసీబీ ఛైర్మన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 13 నుంచి 18వ తేదీ వరకు ఆరు రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతాయన్నారు. విజయవంతానికి ఆయా శాఖ ద్వారా చేయాల్సిన సేవలు, ఏర్పాటు చేసే సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.

ఉప ముఖ్యమంత్రి పర్యటన వాయిదా

మలికిపురం: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అంతర్వేది పర్యటన వాయిదా పడినట్లు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చెప్పారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 30న అంతర్వేదిలో రూ.17.83 కోట్లతో ఏర్పాటు చేసిన సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించడానికి పవన్‌కల్యాణ్ పర్యటన ఖరారవ్వగా అనివార్య కారణాలతో వాయిదా పడినట్లు తెలిపారు. మళ్లీ ఎప్పుడు వచ్చేది తేదీ ఖరారు కావాల్సి ఉందన్నారు.

1 నుంచి సాగుకు వంతులవారీ విధానం

న్యూస్‌టుడే, పి.గన్నవరం

ఫిబ్రవరి ఒకటి నుంచి వంతులవారీ విధానంలో రబీకి సాగునీరు సరఫరా చేసేందుకు జలవనరులశాఖ అధికారులు నిర్ణయించారు. లాకులను పరిగణనలోకి తీసుకుని ఈ విధానం అమలు చేయనున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పరిధిలో 8.96 లక్షల ఎకరాలకు సాగునీరు సరఫరా చేసేవిధంగా నిర్ణయించి గత డిసెంబరు 1 నుంచి సాగునీటిని పంపిణీ చేస్తున్నారు. తూర్పు, మధ్యడెల్టాల్లో 4.36 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది.

నీటి లభ్యతను బట్టి..

లాకు నుంచి లాకు మధ్యలో ఉన్న ఆయకట్టును పరిగణనలోకి తీసుకుని నీటిని సరఫరా చేస్తారు. ఒక క్యూసెక్కు వంద ఎకరాలకు సరిపడేలా నిర్ణయిస్తారు. ఎగువ నుంచి వచ్చే నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకుని మార్పులు, చేర్పులు ఉంటాయి. ప్రధానంగా రైతులు ఫిబ్రవరి నుంచి మార్చి మాసాంతం వరకు సాగునీటిని వృథా చేయకుండా అవసరం మేరకు వినియోగించాలి. కాలువల ముఖభాగం(హెడ్)లో ఉన్నవారు దీనిని విధిగా పాటించాలి. శివారు ఆయకట్టుకు చేరే విషయంలో కాలువల హెడ్‌లో ఉన్న రైతులు సహకరించాల్సి ఉంటుంది. తూర్పు, మధ్య డెల్టాల్లో 40 వేల ఎకరాల పైబడి శివారు ఆయకట్టు ఉంది.

ప్రస్తుతం ఇలా..

ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజీకి ఎగువ నుంచి గోదావరిలోకి 10,900 క్యూసెక్కులు వస్తుంది. దీంట్లో సీలేరు నుంచి 2 వేలు, మిగిలింది పోలవరం ప్రాజెక్టు, గోదావరిలో స్వయం జలవృద్ధి ద్వారా లభిస్తుంది. బ్యారేజీ ఎగువన పాండ్‌లెవెల్ పడిపోకుండా 9,400 క్యూసెక్కులు తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాలకు ఇస్తున్నారు. రబీనాట్లు ఇంకా కొనసాగుతున్నాయి. వీటికి నీటి సరఫరాలో ఇబ్బంది ఏర్పడుతుంది.

ప్రతిపాదనలు పంపాం..

ఫిబ్రవరి మాసాంతం వరకు సీలేరు నుంచి 8 వేల క్యూసెక్కులు కావాలని లేఖ రాశాం. ప్రస్తుతం 2 వేల క్యూసెక్కులు ఇస్తున్నారు. 4,200 క్యూసెక్కుల చొప్పున గతంలో ఇచ్చారు. మార్చి నుంచి ఈ ప్రకారం ఇస్తే రబీలో ఇబ్బంది ఉండదు. రబీలో శివారు ఆయకట్టు, మాగాణిలో మెరక భూములకు ఇంజిన్ల ద్వారా నీరు సరఫరా చేయాలి. ఇందుకు క్రాస్‌బండ్లు వేయాలి. ఆయిల్ ఇంజిన్లు, క్రాస్‌బండ్లు కోసం రూ.5 కోట్లు అవసరం. 'కడ'(కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ)కు ప్రతిపాదనలు పంపాం. నిధులు రావాలి.

- కె.గోపీనాథ్, ఎస్.ఇ, ధవళేశ్వరం సర్కిల్

AISHWARYA GROUP OF INDUSTRIES
NUTRITION FOR HAPPY LIFE
JOB OFFERS
Aishwarya Group is one of the leading rice mills in the industry with its established domestic brands in AP & TG, located at Rajanagaram, East Godavari Dist. invites applications to fill the following vacancies.
SENIOR ACCOUNTANT-1 (Min. 3 yrs. exp. in GST & TDS Returns)
DIGITAL MARKETING & E-COMMERCE EXECUTIVE-1 (Min. 3 yrs. exp.)
Suitable Salary as per skills & experience of the candidates. Interested candidates can apply with the resume to email address: hr@aishwaryagroup.in

మధురమే... మధురమే... మధురమే...
ఈ క్షణములు ఇంకా మధురమే...
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
80085 97607



(c) eenadu

రాజోలు ఏఎంసీ పాలకవర్గం నియామకం

రాజోలు: రాజోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. గౌరవాధ్యక్షునిగా రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఛైర్‌పర్సన్‌గా తాటిపాకకు

చెందిన కేతా వెంకట లక్ష్మి, వైస్ ఛైర్మన్‌గా రాజోలుకు చెందిన సూరిశెట్టి శ్రీనివాస రావు, డైరెక్టర్లుగా రుద్ర రాజు సూర్యనారాయణ రాజు, పెచ్చెట్టి విజయ భాస్కరరావు, అడబాల సంజయ్, మానేపల్లి సుజాత, మూసి వీరప ద్మజ, కుటాడి గీత, రావి అంజనాదేవి, బొమ్మిడి దుర్గాభవాని, తాడి లలిత, ఆకుల శ్రీనివాసరావు, రావూరి భానువెంకటలక్ష్మి, గుని శెట్టి రాంబాబు, ఇందు కూరి అచ్యుతరామ రాజు నియమితుల య్యారు. తాటిపాక సర్పంచి, కె.తూర్పు పాలెం సొసైటీ అధ్య క్షుడు, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారిని సభ్యులుగా చేర్చారు.

హుండీ లెక్కింపు

ఆత్రేయపురం: ర్యాలి ఉమాకమండలే శ్వరుని హుండీ ఆదా యాన్ని గురువారం దేవాదాయ శాఖ సామూహిక దేవాల యాల అధికారి బి. కిరణ్ పర్యవేక్షణలో లెక్కించారు. 3 నెలల 21 రోజులకు రూ. 2,56,969 ఆదాయం వచ్చింది. ఆలయ ఛైర్మన్ బి.సత్తిపండు, ఈవో బి.వెంకటర మణమూర్తి, సేవ కులు పాల్గొన్నారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,గిండి,చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్ , కాకినాడ - 533 001

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022న సి.పి నెం.69-76 ఆఫ్ 2022 లో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది .తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది) కంపెనీల చట్టం, క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్‌బిఐ లో కూడా నమోదు చేయబడిన కంపెనీ **రిజిస్ట్రర్డు ఆఫీసు:** శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు బ్రాంచ్ ఆఫీస్ **రాజోలు** చిరునామా డి.నెం.2-51, 1వ అంతస్తు,కొత్త ఎల్‌ఐసి బిల్డింగ్,మెయిన్ రోడ్, రాజోలు : 533 252. డా॥ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రదేశ్ (ఇకపై సంస్థ/లెండర్‌గా సూచిస్తారు)

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్)యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనరు, కావున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని **24 జనవరి 2026 వ తేదీన** స్వాధీనపర్చుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా

1) **పటబళ్ళ లక్ష్మి నరసింహ రావు,** తండ్రి: సత్యనారాయణ, కొబ్బరి వ్యాపారం, డి.నెం.3-64, రామేశ్వరం మెట్ట, కొడప, సఖినేటిపల్లి -533 251, తూర్పు గోదావరి జిల్లా.
2) **పటబళ్ళ లక్ష్మి దీపిక,** భర్త: లక్ష్మి నరసింహ రావు, గృహిణి, డి.నెం.3-64, రామేశ్వరం మెట్ట, కొడప, సఖినేటిపల్లి -533 251, తూర్పు గోదావరి జిల్లా.
3) **ఉద్దరాజు రామకృష్ణ రాజు,** తండ్రి: కొండరాజు, కొబ్బరి మరియు ఆక్వా వ్యాపారం, డి.నెం.3-158/2, కాకుల కొల్లం, కనకదుర్గమ్మ గుడి దగ్గర, గుడిమూల, ఖండ్రిక, సఖినేటిపల్లి -533 251, తూర్పు గోదావరి జిల్లా.

లోన్ అకౌంట్ నెంబరు: **RAZOLTF1906180001** కు డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి **రూ. 34,14,071/-**(అక్షరాల ముప్పై నాలుగు లక్షల పద్నాలుగు వేల డబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది.28.10.2025 ఆస్తి స్వాధీనపర్చుకోబడిన తేది.24.01.2026

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల ఆస్తుల వివరములు
దస్తావేజు నెం.3454/2019 (ఎంఒడి) పాలకొల్లు ఎస్.ఆర్.ఓ వారి ప్రకారం పటబళ్ళ లక్ష్మి దీపిక గారు తనఖా ఉంచిన ఆస్తి:
ఆస్తి యొక్క షెడ్యూలు
దస్తావేజు నెం.2949/2019 ప్రకారం పటబళ్ళ లక్ష్మి దీపిక గారికి చెందిన ఆస్తి: పశ్చిమ గోదావరి జిల్లా, యలమంచిలి మండలం, పాలకొల్లు సబ్ జిల్లా, యలమంచిలి కస్బా గ్రామ పంచాయితీ ఏరియా, యలమంచిలి గ్రామ ఖాతాలు, జిరాయితీ పోడి భూమి ఆర్.యస్ నెం. 242/13 లోని మొత్తం ఎ॥ 0.49 సెంట్లు లలో ఎ॥ 0.05 1/4 సెంట్లు లేదా 254.1 చ॥గ॥లు లేదా 212.46 చ॥మీ॥ లలో నిర్మితమైన ఆర్.సిసి భవనము డి.నెం10-240 నకు హద్దులు: **తూర్పు:** పంచాయితీ సిమెంటు రోడ్డు, **దక్షిణం:** చిగటవు రామాంజనేయులు గారికి చెందిన స్థలము. **పడమర:** కసా ఆదినారాయణ గారికి చెందిన స్థలము. **ఉత్తరం:** కొరట విఘ్నేస్వరుడు గారికి చెందిన స్థలము.

సాధారణ ప్రజా,నికమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవి జరపరాదు/అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి,
తేది: 24.01.2026 శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్టు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై. సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner ఈనాడు.నెట్
TV Partner ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు ఉత్సాహం క్లబ్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల దాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపిక య్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్దీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు... హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-I (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	**మ్యాచ్-I:** సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	**మ్యాచ్-2:** రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

కెనరా బ్యాంక్ Canara Bank కాకినాడ మెయిన్-II బ్రాంచ్ (13250)
డి.నెం.27-4-10 & 11, టెంపుల్ వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా-533001. ☎ 9440905120

మెస్సర్స్ KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్ట్రెస్డ్ లోన్ రుణ బాధ్యతను అర్హత కలిగిన కొనుగోలుదారులకు (అనుమతి పొందిన ARCS/NBFCs/Banks/FIs) ఇ-వేలం ద్వారా బదిలీ చేయడానికి సంబంధించిన ప్రకటన

M/s KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతా యొక్క తేది.31.12.2025 నాటికి ఫండ్ బేస్డ్ పరిమితిలలో **రూ. 82.20 కోట్లు** (అక్షరాల ఎనభై రెండు కోట్ల ఇరవై లక్షలు మాత్రమే) ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి స్ట్రెస్డ్ లోన్ ఋణ బకాయిలను కెనరా బ్యాంక్ బదిలీ చేయడంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) నుండి ఉన్న మార్గదర్శకాల ప్రకారం, అర్హత కలిగిన ARCలు/NBFCలు/బ్యాంకులు/ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ (పాల్గొనుటకు అర్హత కలిగిన వారు) నుండి ఆసక్తి వ్యక్తీకరణ (EOI)ను ఆహ్వానిస్తుంది. "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది" మరియు రికోర్స్ ప్రాతిపదికన లేకుండా ఇ-వేలం ద్వారా నిర్వహించబడును.

కెనరా బ్యాంక్ రుణ బహిర్గతమునకు సంబంధించి ఎటువంటి కార్యాచరణ, చట్టపరమైన లేదా మరే ఇతర రకాల నష్టాలను భరించదు మరియు M/S KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారంటీలను అందించదు. ఆసక్తిగల అర్హత కలిగిన పాల్గొనే వారందరూ ఇ-వేలంలో పాల్గొనడానికి తమ సంసిద్ధతను EOI ద్వారా సమర్పించవలెను మరియు ముందుగా అమలు చేయకపోతే నాన్-డిస్‌క్లోజర్ ఒప్పందాన్ని అమలు చేయాలని అభ్యర్థించవలెను. EOI సమర్పించడానికి ఆఖరి **తేది.03.02.2026.** ఆసక్తిగల బిడ్డర్లు వెబ్ నోటీసు కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయవచ్చు మరియు మరిన్ని వివరాలకు **www.canarabank.com** నందు టెండర్స్‌పై క్లిక్ చేయడం ద్వారా పొందవచ్చు.

ఆసక్తిగల పార్టీలు దిగువ తెలిపిన వ్యక్తులను సంప్రదించవచ్చు.

సంప్రదించు వ్యక్తి	సంప్రదించుట కొరకు	ఇ-మెయిల్ ఐడి
శ్రీ హరి కృష్ణ గొర్రెల	94409 05120	cb13250@canarabank.com
శ్రీ కునిశెట్టి రవి రామ్ కుమార్ రెడ్డి	94906 92659	

ఈ ప్రకటనలో తెలిపిన ఇ-వేలం ప్రక్రియ కాంపిటెంట్ అధికారి తుది ఆమోదానికి లోబడి ఉంటుందని దయచేసి గమనించండి. అంతేకాకుండా, ఈ ప్రకటనలోని ఏవైనా నిబంధనలను రద్దు చేయడానికి, మార్పుటకు, సవరించడానికి లేదా ఉపసంహరించుకోవడానికి మరియు ఏ దశలోనైనా డాక్యుమెంట్‌ను ప్రాసెస్ చేయడానికి మరియు/లేదా అర్హత ఉన్న పార్టీని అనర్హులుగా ప్రకటించడానికి, ఎటువంటి కారణం పేర్కొనకుండా మరియు ఎటువంటి బాధ్యత లేకుండా వెబ్‌సైట్‌లో కొరిజెండమ్‌ను అప్‌లోడ్ చేయడానికి కెనరా బ్యాంక్ హక్కును కలిగి ఉంది మరియు ఈ విషయంలో కెనరా బ్యాంక్ నిర్ణయమే అంతిమమైనది & కట్టుబడి ఉండవలసినది. ఇది ఆఫర్ పత్రం కాదు మరియు ఎటువంటి హామీ లేకుండా జారీ చేయబడుతోంది.

తేది : 29.01.2026 జారీ చేసినవారు
ప్రదేశం : కాకినాడ కెనరా బ్యాంక్, కాకినాడ మెయిన్-II బ్రాంచ్

ఆదేశాలు పైపైనే.. అమలు అంతంతే..

అంతర్వేది కల్యాణోత్సవంలో సామాన్య భక్తుల పాట్లు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్, మామిడికుదురు, అంతర్వేది

అంతర్వేది లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఏటా మాఘమాసంలో జరిగే కల్యాణోత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు లక్షలాదిగా తరలివస్తారు. దేవాదాయ శాఖ, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో పది రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలకు ఏటా రూ.కోట్లలో ఖర్చు చేస్తున్నా ఆచరణకు వచ్చేసరికి లోపభూయిష్ఠంగానే సాగిపోతున్నాయి. బుధవారం రాత్రి జరిగిన స్వామివారి దివ్య కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అనేకమంది భక్తులకు అడుగడుగునా కష్టాలు తప్పలేదు.

ఇలాగైతే వేడుక చూసేదెలా!

ఆలయం ఎదురుగా ఉన్న వేదికపై కల్యాణోత్సవం నిర్వహిస్తారు. ఇక్కడ సుమారు 50 వేల మంది కూర్చునేందుకు అవకాశం ఉంది. లక్షలాది మంది తరలివచ్చారు. దీనికి తగ్గట్టుగా అక్కడ సౌకర్యాలు లేవు. ఈ నేపథ్యంలో కల్యాణ పాసులు, టిక్కెట్లు ఉన్నవారిని మాత్రమే గ్యాలరీల్లోకి అనుమతించారు. మిగతా వారంతా ఆరుబయట మంచులోనే నేలపై కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. అనేకమంది జాగాలేక బారికేడ్ల మధ్య, స్తంభాల పక్కన అవస్థలు పడ్డారు. మరికొంతమంది ఎల్ఈడీ తెరల వద్ద కల్యాణాన్ని వీక్షించారు. దట్టమైన పొగ మంచు వ్యాపించడంతో కుటుంబ సభ్యులతో యాతన అనుభవించామని పలువురు వాపోయారు.

అంతా అధికారులదే హవా!

భక్తులు కల్యాణాన్ని తిలకించేలా ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులు స్పష్టం చేసినా అక్కడ విధులు నిర్వర్తించే వివిధ శాఖల అధికారులు వీటిని విస్మరించారు. విశ్రాంత అధికారులు పలువురు బ్యాడ్జీలు పెట్టుకుని తమ వారిని వేదిక సమీపాన కూర్చొబెట్టారు. మరికొన్ని శాఖల అధికారులు విధులు పక్కనపెట్టి స్వామి వారి సేవల్లోనే నిమగ్నమయ్యారు. కమిటీ సభ్యులతో పాటు పలువురు నాయకులకు అక్కడ చోటు ఏర్పాటు చేశారు. దేవస్థానం నుంచి పలు బ్యాడ్జీలను సాధించుకున్న అనేక మంది వాటిని పెట్టుకుని ఎలాగోలా పైరవీలు చేసి లోపలికి వెళ్లిపోయారు. 2,500 కల్యాణ టికెట్లను విక్రయిస్తున్నట్లు అధికారులు ప్రకటించినా కౌంటర్‌లోకి వచ్చేసరికి అయిదొందల లోపే పరిమితమయ్యాయి. ఉత్సవ ఛైర్మన్ ఆర్డీవో సంతకాలతోనే కాకుండా దేవస్థానం పేరు మీదుగా పాస్‌లు పంపిణీ అయినట్లు సమాచారం.

ఆరుబయట భక్తుల అవస్థలు

మౌలిక వసతుల కల్పనలోనూ..

భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పరంగానూ సరైన ఏర్పాట్లులేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. అనేకమంది మహిళలు మరుగుదొడ్ల అవసరాలకు తగ్గట్టుగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సముద్ర స్నానాల వద్ద భారీగా వచ్చిన జనాన్ని నియంత్రించడం సక్రమంగా లేదన్న విమర్శలున్నాయి. అవసరాల మేరకు తాగునీరు, వసతి సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించలేకపోయారు.

స్వామివారికి మొక్కు చెల్లింపు

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనృసింహస్వామికి ఒక భక్తుడు తన కుమారుడిని మొక్కుగా సమర్పించారు. తమ కోరిక నెరవేరడంతో బాలుడిని గురువారం రథోత్సవం వద్దకు తీసుకొచ్చి రథంపైకి ఎక్కించారు. అనంతరం వేలంపాట వేసి తల్లిదండ్రులే రూ. 550కి కొనుగోలు చేసుకున్నారు. వారు తమ వివరాలు చెప్పడానికి నిరాకరించారు.

డిమాండ్ల సాధనకు దశలవారీ పోరాటం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పీఆర్సీ కమిటీ ఏర్పాటు, ఐఆర్, డీఏల మంజూరు, బకాయిల చెల్లింపు, సీపీఎస్ రద్దు తదితర ఉద్యోగుల సమస్యలపై చేపట్టిన దశల వారీ పోరాటాన్ని విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పోతంశెట్టి దొరబాబు పిలుపు నిచ్చారు. ముమ్మిడివరంలో మండల శాఖ అధ్యక్షుడు వీవీవీ సత్యనారాయణ అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి దొరబాబు హాజరై మాట్లాడారు. ఈనె 30న తహసీల్దార్లకు వినతిపత్రాల సమర్పణ, ఫిబ్రవరి 10న కలెక్టరేట్ వద్ద ధర్నా, 25న చలో విజయవాడ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఆల్ ఇండియా జాక్టో ఆధ్వర్యంలో దిల్లీలోని రాంలీలా మైదానంలో ఫిబ్రవరి 5న నిర్వహించే మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కల్యాణ్‌బాబు, ఆర్థిక కార్యదర్శి కె.హేమంత్‌శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

కల్తీ నెయ్యి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

కొత్తపేట: గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ పవిత్రతను దెబ్బతీశారని, కల్తీనెయ్యి వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు డిమాండ్ చేశారు. లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ అధికారులు తేల్చడంతో బుధవారం ఆయన ఆధ్వర్యంలో కొత్తపేట లోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి ర్యాలీగా వెళ్లి ప్రాయశ్చిత్తంగా ఆలయాన్ని శుద్ధిచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ నిజానిజాలను నిగ్గు తేల్చిందన్నారు. లడ్డూ నాణ్యతను తగ్గించి స్వామివారి పవిత్రతను దెబ్బతీసి, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనపేరు బయటకు రాకుండా తితిదే మాజీ ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డిని కోర్టుకు పంపించడం గమనిస్తున్నారన్నారు. వైకాపా భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సర్పంచి బూసి జయలక్ష్మి, ఉప సర్పంచి విళ్లా మారుతి, గనిశెట్టి వీరేష్, కంఠంశెట్టి శ్రీనివాసరావు, గుబ్బల మూర్తి పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, నాయకులు

ఆసుపత్రిలో ఉద్రిక్తత

వైద్యుల నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి చెందారని ఆందోళన

అమలాపురం పట్టణం: పేరూరు వై.జంక్షన్ వద్ద గురువారం రాత్రి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతుడి బంధువుల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. ఎస్సై కిషోర్‌బాబు సిబ్బందితో అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. వివరాలివీ.. ఇందుపల్లికి చెందిన ముద్రగడ అప్పారావు(47) బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆసుపత్రిలో చేరగా చిన్నగాయమేనని.. చికిత్స చేసి పంపించేశారు. గురువారం ఉదయం ఆయన మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే అప్పారావు మరణించారని బంధువులు ఆరోపించారు. ఆసుపత్రిలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. అనంతరం వైద్యులు బంధువులతో మాట్లాడటంతో పరిస్థితి సద్దుమణిగింది.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		19,000
పాతకాయ:	గండేరా	32,500
	గటగట	30,000
కొత్తకాయ:	గండేరా	30,500
	గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		20,000-21,000
కొత్త (పచ్చి) కాయ		18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	143-00
రిటైల్ లైవ్	170-00
డ్రెస్డ్	247-00
స్కిన్‌లెస్	281-00

ధనవర్ష పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం లిమిటెడ్
రిజిస్టర్డ్ నెంబర్: AMC/E.G.Dt./DCO/99/6
రిజిస్టర్డ్ ఆఫీస్: పోతవరం (పి.గన్నవరం)
బ్రాంచిలు: పోతవరం (పి.గన్నవరం), మలికిపురం, అమలాపురం, ముమ్మిడివరం, రావులపాలెం, తాటిపాక, రాజమండ్రి

ప్రత్యేక సర్వసభ్య సమావేశం నోటీసు

ది.28-02-2026 శనివారం మధ్యాహ్నం 2 గంటలకు "ధనవర్ష ఫంక్షన్ హాల్" పి.గన్నవరం నందు ధనవర్ష సంఘ ప్రత్యేక సర్వసభ్య సమావేశం జరుగును. సమావేశం నందు చర్చించు విషయములు ఈ దిగువ పొందుపరచడమైనది. కావున ధనవర్ష సంఘ సభ్యులు అందరూ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.
గమనిక: సభ్యులు తమ యొక్క సభ్యత్వ కార్డు (పాస్‌బుక్) తప్పక తీసుకుని రావలెను.
చర్చనీయాంశములు:
1.ధనవర్ష సంఘ బైలాలో కొన్ని అంశములు సవరణ చేయుట గురించి
2.సంఘ ఛైర్మన్ గారిచే ప్రవేశ పెట్టబడు ఇతర విషయములు గురించి
పోతవరం (పి.గన్నవరం), ఇట్లు **కంకిపాటి ప్రసాద్**
ది.29-01-2026. ఛైర్మన్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: డి.నెం. 6-12-5/1, రెండవ అంతస్తు, కోటిపల్లి బస్ స్టాండ్ ఎదురుగా, ఇన్నీస్ పేట, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా.

డిమాండ్ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09.11.2022న సి.పి.నెం: 69-76 ఆఫ్ 2022 లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేశారు. తదనంతరం ది.30.11.2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) కంపెనీల చట్టం క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్.బి.ఐ లో కూడా నమోదు చేయబడిన కంపెనీ. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచి ఆఫీస్ చిరునామా: **రాజమండ్రి-II,** డి.నెం. 12-22-16, 1వ అంతస్తు, కళావతి కళ్యాణ మండపం ఎదురుగా, మెయిన్ రోడ్డు, ఆర్యపురం, రాజమహేంద్రవరం-533104, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఇందుమూలంగా ఈ క్రింది నోటీసును జారీ చేస్తున్నాము.
ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదిల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదిలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.
చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీతలు / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఎ తేది ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1. నామాల సత్యనారాయణ, తండ్రి: సత్తిరాజు, జనరల్ స్టోర్స్ వ్యాపారం, ఎం.ఐ.జి-39, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎర్ర వంతెన దగ్గర, అమలాపురం-533201, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. 2. నామాల బాల పద్మశ్రీ, భర్త: సత్యనారాయణ, గృహిణి, ఎం.ఐ.జి-39, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎర్ర వంతెన దగ్గర, అమలాపురం-533201, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. 3. కొరిపల్లి వెంకట లక్ష్మి, భర్త: వెంకట వీర్రాజు, గృహిణి, ఎం.ఐ.జి-39, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎర్ర వంతెన దగ్గర, అమలాపురం-533201, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. 4. కుందురి రాధాకృష్ణ, తండ్రి: వీర్రాజు, డాక్యుమెంట్ రైటర్ మరియు కొబ్బరి వ్యాపారం, డోర్ నెం.2-18, కరణంగారి వీధి, కుందూరు-533262, పామర్రు మండలం, తూర్పు గోదావరి జిల్లా.	07-09-2024 రూ. 35,00,000/- (అక్షరాలా ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	24-12-2025 ది. 24-12-2025 తేది నాటికి రూ. 28,07,818/- (అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల ఏడు వేల ఎనిమిది వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **RAJA2TF2210290003,** తేది: 29.10.2022

ఆస్తి వివరములు: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పామర్రు మండలం, ద్రాక్షారామ సబ్-జిల్లా, కుందూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామ అకౌంట్స్ లోని ఆర్.ఎస్.నెం. 144/6, డోర్ నెం. 2-100, అసెసెమెంట్ నెం. 187 లో గల జిరాయితీ మెట్ట భూమితో కవర్ చేయబడి ఉన్న 354 చదరపు గజములు లేదా 297.36 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఆర్‌సిసి భవనం మరియు స్థలం. **కొలతలు మరియు హద్దులు: తూర్పు:** పోతురాజు జీవానందం గారికి చెందిన స్థలం - 27 అడుగులు, **దక్షిణం:** దాత యొక్క మిగిలిన భూమి - 118 అడుగులు, **పడమర:** కొంత మేర పంటిపల్లి రవిశంకర ప్రసాద్ గారి స్థలం మరియు బోదె మరియు ఆపై బాట-27 అడుగులు, **ఉత్తరం:** కొరిపల్లి బాల వీర వెంకట సతీష్ గారికి గిఫ్ట్‌గా ఇవ్వబడిన ఆర్‌సిసి భవనం - 118 అడుగులు.
పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.
ప్రదేశం: రాజమండ్రి సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
మహీంద్రా బొలెరో అమ్మకం
BS4 పవర్ ప్లస్, 2016-1, 2017-1 మోడల్ జీపులు, ఇన్సూరెన్స్‌తో పాటు మంచి కండీషన్‌లో ఉన్నవి అమ్మకం.
సెల్: 80085 77055

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

REAL ESTATE
FLAT FOR SALE
RAJAMAHENDRAVARAM CITY
రాజమండ్రి, A.V.అప్పారావు రోడ్, హోతా అపార్ట్‌మెంట్ నందు 4th ఫ్లోర్, 1300 sft.తో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Cont: 98851 82137.

EENADU for Advertisement Contact: 8008597607

PLOT FOR SALE
GENERAL
556 Sq.yds plot for sale in Chollangi- 4km from Kakindada. right off KKD-YNM road. Call: 8121027798. No brokers
INDUSTRIAL PLOTS available for sale at APIIC Industrial Estate, Dowlaiswaram, East Godavari District. Contact: 96766 11234.
RJY, గాడాలఎయిర్‌పోర్ట్ మెయిన్ రోడ్ నుండి **3వ** స్థలం E/W ఫేసింగ్‌తో 106గ॥, 210గ॥ DTCP స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. Note: IT returns, శాలరీ స్లిప్స్ అక్కర్లేదు. ✆ 79812 81359, 89190 84655

JOBS
WANTED following Persons for Hospital, Rjy. 1.Gynaecologist MD/ DGO, 2. Nurses: B.Sc Nursing/ GNM/ ANM, 3. Receptionist, 4.Branch incharge MBAor degree having exp in Medical field, 5.PRO, 6.Comp. Operator: having full computer knowledge send resume whatsapp to 7674999906/08
తణుకు- లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూం)లో పని చేయుటకు లేడీ క్యాషియర్, సేల్స్ టెలికాలర్, సర్వీస్ టెలికాలర్ కావలెను. కాంటాక్ట్ సెల్: 96667 14613.

వంటమనుషులు(ఆడ), వాచ్‌మెన్ ఫ్యామిలీ పనిచేయుటకు కావలెను. వసతి కలదు. జయశ్రీ గార్డెన్స్, ఏవీఏ రోడ్, రాజమండ్రి, ✆ 7095223216, 9494158858.
కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రిప్యూటెడ్ మేట్రిమోనియల్ కన్సల్టెన్సీ రాజమండ్రి బ్రాంచి కొరకు. ఫోన్: 9959982229.
RJY, దేవీచౌక్ శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవంగల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 99898 76799

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-15** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

రూ.14 కోట్లతో 44 భవనాలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం నియోజకవర్గంలో మొత్తం 44 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణాలు చేపట్టేందుకు రూ.14 కోట్ల నిధులు మంజూరైనట్టు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ వెల్లడించారు. పి.గన్నవరం మండలంలోని పోతవరం గ్రామంలో రూ.36 లక్షలతో నిర్మించే భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వడలి కొండయ్య, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, పి.గన్నవరం నియోజకవర్గ తెదేపా కోకన్వీనర్ దాసరి వీరవెంకటసత్యనారాయణ, పలువురు కూటమి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంటతో బహుళ ప్రయోజనాలు

అంబాజీపేట, న్యూస్‌టుడే: ఈ-పంట నమోదుతో అన్నదాతలు బహుళ ప్రయోజనాలు పొందొచ్చని జిల్లా వ్యవసాయాధికారి ఎంవీ రామారావు అన్నారు. అంబాజీపేట మండలంలోని ఇరుసుమండ, మొసలపల్లి గ్రామాల్లో గురువారం నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి కడలి ధర్మప్రసాద్, ఏఈవోలు పాల్గొన్నారు.

పాళ్లమ్మ ఆలయంలో చండీయాగం

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఈదరాడలో కొలువైన పాళ్లమ్మ ఆలయంలో గురువారం చండీయాగం జరిగింది. తొలుత స్థానిక శివాలయం నుంచి భక్తులు కలశాలతో ఊరేగింపుగా తరలివచ్చారు. అనేకమంది దంపతులు సామూహిక పూజలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174, పి.గన్నవరం: 80085 74229, కొత్తపేట: 90323 93884
ఉ. 10 - మ. 1

స్పందనకు వందనం

వీధి దీపాలు వెలిగాయి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: పులిదిండి గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదు. ఈ విషయాన్ని సర్పంచి కనుమూరి సూర్యసుందర సీతాకుమారి వద్ద ప్రస్తావించగా స్పందించి లైన్లకు మరమ్మతులు చేయించారు.

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఊబలంకలో వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి రాజు దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు.

డ్రెయిన్‌లో పూడికతీత

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: పొడగట్లపల్లి శివారు వినాయకపాలెం డ్రెయిన్లలో పూడిక తీయక మురుగునీరు పారడం లేదు. సమస్యను పంచాయతీ కార్యదర్శి సుధాకర్ దృష్టికి తీసుకుని వెళ్లగా పూడిక తీయించారు.

పైపులైన్‌కు మరమ్మతులు

మామిడికుదురు: ఆదుర్రు పరిధి రజకపేట వద్ద పైపులైను దెబ్బతినడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పిన సమస్యను సర్పంచి బళ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బీవీ సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. వెంటనే మరమ్మతులు చేయించారు.

నారసింహ వైభవం

కిటకిటలాడిన అంతర్వేది క్షేత్రం

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

గుర్రాలక్కమ్మకు చీర, సారె తీసుకొస్తున్న సర్పంచి శ్రీను, ఉత్సవ కమిటీ ఛైర్మన్ రమేశ్‌రాజు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం గురువారం కనుల పండువగా సాగింది. అంతకు ముందు స్వామివారి దర్శనానికి క్యూలైన్లు కిటకిటలాడాయి. దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. మధ్యాహ్నం దేవాదాయశాఖ అధికారులు, వాహన సేవకులు ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం లక్ష్మీ సమేతుడైన నృసింహుడిని పల్లకిలో బాజాభజంత్రీలతో మెరకవీధిలో రథం వద్దకు తీసుకొచ్చారు. ఆలయ ఛైర్మన్ రామగోపాల రాజాబహద్దూర్, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఆర్డీవో మాధవి, ఎస్పీ రాహుల్‌మీనా, ఏసీ నాగవరప్రసాద్ కొబ్బరికాయలను కొట్టారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వాహనాలతో దేవతా ప్రతిమల ఊరేగింపు

జనార్దనస్వామి రథోత్సవం

ఆలమూరు: రథం లాగుతున్న భక్తులు

ఆలమూరు: ఆలమూరులోని శ్రీదేవి భూదేవి సమేత జనార్దన స్వామి రథోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై రథాన్ని లాగారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

ఊడుమూడిలో కల్యాణ క్రతువు

కనులపండువగా స్వామి కల్యాణం

పి.గన్నవరం: ఊడుమూడిలో చినఅంతర్వేదిస్వామిగా కొలువైన లక్ష్మీనృసింహస్వామి దివ్యకల్యాణం గురువారం రాత్రి కనులపండువగా సాగింది. ఉదయం స్వామివారి తీర్థం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులుదీరారు.

సిద్ధివినాయక.. శుభదాయక

అయినవిల్లి, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం అయినవిల్లి సిద్ధివినాయకస్వామి దర్శనానికి భక్తులు పెద్దఎత్తున బారులుదీరారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు నిర్వహించారు. వివిధ రుసుముల ద్వారా రూ.2,76,351 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

అధికారుల తీరుపై ఎమ్మెల్యే మండిపాటు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం ముహూర్తానికి ఎందుకు ప్రారంభించలేదంటూ దేవాదాయ, రెవెన్యూ శాఖల అధికారులపై ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మండిపడ్డారు. రథోత్సవాన్ని 2.05 గంటలకు ప్రారంభించాలని ముహూర్తం పెట్టారు. సమయం మించిపోయినా ప్రారంభించకపోవడమేంటని అర్చకస్వాములను, ఏసీ నాగవరప్రసాద్‌ను ప్రశ్నించారు. ఎవరొచ్చినా రాకపోయినా ప్రతిపూజ ముహూర్తానికి ప్రారంభించడం మంచిదని తెలిపారు.

పేదల పెన్నిధి.. సీఎం సహాయ నిధి

కొత్తపేట, న్యూస్‌టుడే

అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్యం భరించలేని పేదలకు సీఎం సహాయనిధి వరంలా మారింది. గత వైకాపా పాలనలో ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రభుత్వ సహాయం కోసం కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి అలసిపోయిన సందర్భాలు అనేకం. సరైన సమయంలో ఆర్థికసాయం అందక కొందరు మధ్యలోనే వైద్యం ఆపేయాల్సిన పరిస్థితులు కూడా ఎదురయ్యాయి.

రూ.6.21 కోట్ల సాయం..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఈ పరిస్థితి ఎంతో మారింది. కొత్తపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు 834 మంది బాధితులకు రూ.6,21,63,031 సీఎం సహాయ నిధి అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. దరఖాస్తుల పరిశీలన నుంచి ఆసుపత్రులకు ఎల్‌వోసీ అందేవరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

సీఎం సహాయం మరువలేనిది..

మాది ఆలమూరు మండలం గుమ్మిలేరు. నరాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నా. వైద్యం కోసం చాలా ఖర్చు అవుతుండటంతో మాకు భారంగా మారింది. దాదాపు రూ.6,60,000 ఖర్చు అవుతుండగా సీఎం సహాయ నిధి ద్వారా రూ.1,79,753 ఆర్థికసాయం అందింది. నాకు కొత్త జీవితం ప్రసాదించినట్లు అయ్యింది.

-గుర్రాల భాగ్యరత్నం

అంగన్‌వాడీ పిల్లలకు తక్షణ వైద్యం

పి.గన్నవరం సీడీపీవో కార్యాలయానికి వచ్చిన కిట్లు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు మెడిసిన్ కిట్లు అందుబాటులోకి వచ్చాయి. చిన్నారులకు వచ్చే సాధారణ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి తక్షణ వైద్యసేవలు అందించేందుకు ప్రతి కేంద్రానికి ఒకటి చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది. జ్వరం, గాయం కావడం, కళ్లు ఎరుపెక్కడం, చెవిపోటు, దురదలు, గజ్జి, దగ్గు, జలుబు, నీళ్ల విరేచనాలు, కాలిన గాయాలు.. ఇలా వివిధ వ్యాధులు గుర్తించిన సమయంలో అక్కడ పనిచేసే సిబ్బంది తగిన మందు వేయడం ద్వారా వారికి సకాలంలో వ్యాధి నయమవుతుంది. కిట్లకు సంబంధించిన పెట్టెలపై వ్యాధి, మందుల వివరాలు, సూచనలు ఉన్నాయి. మహిళా, శిశుసంక్షేమ శాఖ ద్వారా వీటిని కేటాయించారు. పి.గన్నవరం ప్రాజెక్టు పరిధిలో 301 అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేస్తామని సీడీపీవో వై.విజయశ్రీ తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం

మామిడికుదురు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం పలు సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తోందని ఆ సంఘ నాయకులు పేర్కొన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సంఘ క్యాలెండర్లు, డైరీలను ఎంఈవోలు లక్ష్మీనారాయణ, వెంకన్నబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. మండల ప్రధాన కార్యదర్శి అలీఅబ్బాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు షబ్బీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి షానవాజ్ హుస్సేన్ మాజాంద్రాణి, నాసర్ మెహదీ తదితరులు పాల్గొన్నారు.

అరకు ఉత్సవ్‌లో ప్రదర్శన

హాజరైన గరగ నృత్య బృందం

అంబాజీపేట, న్యూస్‌టుడే: అరకు ఉత్సవ్‌లో ముక్కామలకు చెందిన పసుపులేటి నాగబాబు, విజయదుర్గ గరగనృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. విశాఖ జిల్లా అరకులో గురువారం నిర్వహించిన ఈ ఉత్సవంలో 500 మంది వరకు కళాకారులు పాల్గొన్నారు. ఇందులో ఈ బృంద సభ్యులు ప్రదర్శనలు ఇచ్చారు.

మొసలి చిక్కదు.. ఆచూకీ దొరకదు

అయినవిల్లి, న్యూస్‌టుడే: ముక్తేశ్వరం రేవు సమీపంలోని గుంతలో మొసలి సంచరిస్తోన్న విషయం తెలిసిందే. అధికారులు దీన్ని బంధించి అటవీ ప్రాంతానికి తరలించేందుకు గత డిసెంబరు నెలలో చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో స్థానిక రైతులు, సమీపంలోని గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తొలుత ఎరపెట్టి బోన్లు ఏర్పాటు చేశారు. ఎంతకీ చిక్కకపోవడంతో గుంతలో ఉన్న నీరు తోడించి వలల సహాయంతో బంధించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇంజన్ ఏర్పాటు చేసి సుమారు పది రోజుల పాటు తోడించారు. అయినప్పటికీ దీని జాడ కనిపించలేదు. సమీపంలో గోదావరి ప్రవాహం ఉన్న కారణంగా నీరు ఊరడంతో ఆ ప్రయత్నం విఫలమైంది. గట్ల వెంబడి సొరంగాలు ఏర్పాటు చేసుకుని వాటిల్లో దాగి ఉండటంతో బంధించడం కష్టసాధ్యంగా మారిందని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు.

భయాందోళనలో రైతులు

మొసలిని బంధించేందుకు అధికారులు చేతులు ఎత్తేయడంతో సమీపంలోని పంటపొలాలకు వెళ్లేందుకు రైతులు భయపడుతున్నారు. ఇది సంచరిస్తోన్న గుంతకు దగ్గరలో అయినవిల్లిలంక గ్రామం ఉంది. స్థానిక రైతులు మొక్కజొన్న, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. పశువులు సైతం అక్కడే ఉంటాయి. దీంతో రైతులు, పనిచేసే కూలీలు భయపడుతున్నారు. త్వరలో మొసలిని పట్టుకుని అటవీ ప్రాంతానికి తరలించాలని వారు కోరుతున్నారు.

మార్కెట్ రోడ్డు జలమయం

రాజోలు,న్యూస్‌టుడే: రాజోలులో ప్రధాన పంటకాలువ పొంగి మార్కెట్ రోడ్డును ముంచెత్తింది. కోళ్లవారి వీధిలోకి ముంపునీరు చేరడంతో స్థానికులు అవస్థలు పడ్డారు. ఇళ్లల్లో వస్తువులన్నీ తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ పక్కన స్థానికులు తాత్కాలికంగా మట్టితో అడ్డుకట్ట వేశారు. ఈ విషయాన్ని జలవనరులశాఖ ఏఈ రమేష్ బాబు వద్ద ప్రస్తావించగా అంతర్వేది ఉత్సవాల సందర్భంగా కాలువకు ఎక్కువ నీరు వదలడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని నాలుగు రోజుల్లో ప్రవాహం తగ్గుతుందన్నారు.

తొలగని అవరోధం

పాశర్లపూడి నుంచి అప్పనపల్లి వరకు రెండున్నరేళ్ల క్రితం రూ.14 కోట్ల వ్యయంతో సిమెంటు రోడ్డు పనులు చేశారు. దీనిని ఏడు మీటర్ల వెడల్పునకు విస్తరించడంతో అందులోకి వచ్చిన విద్యుత్తు స్తంభాలు, పరివర్తకాన్ని దూరంగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ చేయకపోవడంతో వాహనచోదకులు తీవ్ర యాతన పడుతున్నారు. ర.భ.శాఖ ఏఈఈ సురేష్ దృష్టికి తీసుకువెళ్లగా త్వరలో తరలిస్తామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

మూడేళ్లుగా నిరుపయోగంగానే..

కె.పెదపూడిలో గత పాలనలో నిర్మించిన విలేజ్ హెల్త్‌క్లినిక్ భవనం మూడేళ్లుగా నిరుపయోగంగా ఉంది. పాడైపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రూ.లక్షలు ఖర్చుచేసి నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉండటంపై స్థానిక ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ భవనాన్ని అప్పగించలేదని ముక్కామల పీహెచ్‌సీ వైద్యాధికారులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

వ్యర్థాలు ఇలా.. నీరు పారేదెలా

పుల్లేటికుర్రు-కె.పెదపూడి మలుపు వద్ద పంటకాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో సాగునీరు పారడం లేదు. ఇటీవల ఈ కాలువను జలవనరుల శాఖ అధికారులు సిబ్బందితో శుభ్రం చేయించారు. మళ్లీ వ్యర్థాలు పేరుకుపోయాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం తొలగించాలని కోరుతున్నారు. దీనిపై జలవనరులశాఖ ఏఈ నవీన్‌కుమార్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

అందని ఆయుష్ వైద్యసేవలు

ఆత్రేయపురం ఆయుర్వేద వైద్యశాలలో వైద్యాధికారి, కాంపౌండర్ బదిలీ కావడంతో మూతపడింది. ఈవైద్యసేవలు అందించేందుకు స్థానిక పీహెచ్‌సీలో ఒకచిన్న భవనం కూడా నిర్మించారు. ఫలితం లేకపోయింది. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. బాధ్యురాలు విజయకుమారి వద్ద ప్రస్తావించగా కొద్ది రోజుల్లో వైద్యుడి నియామకం చేపట్టనున్నారని, సేవలు ప్రారంభమవుతాయన్నారు.– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

కాలువ పొంగి.. రహదారి నిండి

ఈదరాడ పంటకాలువ గట్టు బలహీనం కావడంతో నగరం పెట్రోలుబంకు సమీపంలో అస్తవ్యస్తంగా మారుతోంది. కాలువలోంచి పొర్లుతున్న నీరు రహదారిపైకి చేరడంతో రైతులు, వాహనచోదకులు యాతన పడుతున్నారు. అయిదు గ్రామాల్లోని చేలకు సాగునీటిని పారుదల చేసే ఈ కాలువ దుస్థితితో తీవ్ర యాతన పడుతున్నారు. అవసరమైన చర్యలు చేపడతామని జలవనరులశాఖ ఏఈఈ రమేష్‌బాబు తెలిపారు.– న్యూస్‌టుడే, మామిడికుదురు

దాతలను సత్కరిస్తున్న కమిటీ ప్రతినిధులు

ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: లంకలగన్నవరం గ్రామదేవత మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి గురువారం పలువురు దాతలు విరాళాలు సమర్పించారు. గనిశెట్టి వీరవెంకటసుబ్బారావు సోదరులు, గనిశెట్టి నారాయణస్వామి మాస్టర్ సోదరులు, దంగుడుబియ్యం సత్తిరాజు కుటుంబ సభ్యులు రూ.5,07,382, బండారు వీరాస్వామి కుమారులు రూ.50,116, నిమ్మకాయల వెంకటేశ్వరరావు రూ.25,116, చిట్టాల శివాజీ రూ.25,116, చిట్టాల ఉమాశ్రీనివాసరావు రూ.10,116, బండారు ఆదినారాయణ రూ.10,116, దొంగ కేదారేశ్వరరావు రూ.10,116 విరాళాలుగా అందించారు. వీరికి అమ్మవారి ఫొటోలు అందించి ఆలయ కమిటీ సత్కరించింది. ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచి గనిశెట్టి గంగాభవాని, ఎంపీటీసీ సభ్యుడు అవనిగడ్డ సత్తిబాబు, మాజీ సర్పంచులు డొక్కా ప్రభాకరమూర్తి, కొపనాతి సీతారామస్వామి పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా కమిటీల నియామకం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతమే లక్ష్యంగా కమిటీల నియామకం జరుగుతుందని వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, ఏలూరు పార్లమెంట్ కోఆర్డినేటర్ కారుమూరి సునీల్, రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జునయాదవ్ అన్నారు. రావులపాలెంలోని సీఆర్సీలో గురువారం పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం ముఖ్యమైన ఘట్టమన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో తోడుగా ఉంటామన్నారు. త్వరలోనే ప్రతి ఒక్కరికీ బీమా, గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ ఎంపీ చింతా అనురాధ, రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, కొత్తపేట పరిశీలకులు పాటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ✦ తిరుమల లడ్డూ పవిత్రతపై విష ప్రచారానికి సీబీఐ చెక్ పెట్టిందని వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎంపీలు అనురాధ, బెల్లాన చంద్రశేఖర్, జక్కంపూడి విజయలక్ష్మి, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి పూజలు చేశారు.

చికిత్స పొందుతూ జనసేన నేత మృతి

● వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆందోళన

యాతం శ్రీనివాస్ (పాత చిత్రం)

టి.నగర్, ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం జనసేన పార్టీ అధ్యక్షుడు యాతం శ్రీనివాస్ అలియాస్ అబ్బీష్(42) రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేస్తుండగా వికటించి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వెన్నెముక సమస్యతో ఆయనను ఇక్కడి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్యులు పరిశీలించి శస్త్రచికిత్స అవసరమని తెలిపారు. బుధవారం రాత్రి శస్త్రచికిత్స చేస్తుండగా వికటించి మృతి చెందినట్లు తెలుస్తోంది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఆయన చనిపోయినట్లు ఆరోపిస్తూ బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగడంతో గురువారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పలువురు నేతల సంతాపం

కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ బాధ్యుడు బండారు శ్రీనివాస్, జిల్లా వైకాపా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

విద్యార్థుల భద్రతకు.. నిధుల కరవు

– న్యూస్‌టుడే, మామిడికుదురు, అంబాజీపేట

గెద్దాడ ఎంపీ పాఠశాల ఆవరణలో రక్షణగోడ విరిగిన జారుడు బల్ల

మామిడికుదురు మండలంలోని పలు పాఠశాలల్లో భవనాలు పెచ్చులు రాలడం, నెర్రలు తీయడం, కొన్ని కొత్త భవనాలకు అవసరమైన చోట్ల ఇనుప చట్రాలు లేకపోవడంతో ఆందోళన రేగుతోంది. వీటి మరమ్మతులకు నిధులు అందకపోవడం వల్ల సమస్య మరింత జటిలమవుతోంది. మామిడికుదురు పరిధి గాలిదేవరపాలెం పాఠశాలలో 14 మంది, ఈదరాడ పరిధి కమ్మవారిలంకలో 12, గెద్దాడలోని ప్రాథమిక పాఠశాలలో15 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడి భవనాల స్లాబులు ఊచలు బయటకు తేలి, పెచ్చులు రాలిపడుతుండడంతో ఆందోళన రేగుతోంది. గెద్దాడ ప్రాథమిక పాఠశాల వరండా గోడ కూడా నెర్రెలు వారుతోంది. ఇక్కడి ఆవరణలో ఉన్న జారుడు బల్ల రక్షణ గోడ విరిగి పడిపోయింది. దానిపైకి విద్యార్థులు ఎక్కి జారుతున్నప్పుడు ఆందోళన రేగుతున్నా దీనిని చక్కదిద్దేందుకు ఏవిధమైన చర్యలు చేపట్టడం లేదు. వీటికి నిధులు లేకపోవడంతో మరమ్మతులు చేపట్టడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. వీటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని, నిధులు వచ్చిన వెంటనే పనులు చేపడతామని ఎంఈవో-2 ఎం.వెంకన్నబాబు తెలిపారు. ★ గంగలకుర్రు అగ్రహారం పంచాయతీ పరిధి ముషిణివారిపాలెం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం వంటశాల పరిస్థితి దారుణంగా తయారైంది.

ముషిణివారిపాలెంలో వంటశాల దుస్థితి

ప్రాణాలు కబళిస్తోన్న కామయ్యకోడు

న్యూస్‌టుడే, అంబాజీపేట, రాజోలు

మాచవరం పంచాయతీ పరిధిలోని కామయ్యకోడులో తాగునీటి చెరువు ప్రజల్ని కబళిస్తోంది. ఇప్పటివరకు ఇందులో నలుగురు మృత్యువాత పడ్డారు. 2003లో అప్పటి పాలకులు కామయ్యకోడు తాగునీటి పథకం పనులు ప్రారంభించారు. అప్పటి నుంచి సాగుతూనే ఉన్నాయి. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు.

ఎమ్మెల్యే ఆదేశించినా..

గతేడాది మే నెలలో పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కామయ్యకోడు తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. ఆ సమయంలోనే ఆయన చుట్టూ రక్షణగోడ లేదా కంచె వేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారు పట్టించుకోకపోవడంతో ఇందులోపడి ఎంతోమంది మృత్యువాత పడుతున్నారు. ఈ నెల 24న నందెపు ఏసుబాబు మృతిచెందిన విషయం తెలిసిందే. ఇతని కుమారుడు షణ్ముఖ్ కూడా గతంలో పడిపోతే ఆయన భార్య పరమేశ్వరీదుర్గ రక్షించారు. నాలుగేళ్ల క్రితం భావానీమాలలో ఉన్న తన కుమారుడు ముత్తాబత్తుల సింహాద్రి ఈ చెరువులో పడి మృతిచెందినట్లు అతని తండ్రి వెంకటేశ్వరరావు(వెంకన్న) తెలిపారు.

ఎటువంటి రక్షణ లేకపోవడంతో..

చెరువు చుట్టూ రక్షణగోడ లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పశువులు సైతం ఇందులో పడిపోతున్నాయి. ఇటీవల పదుల సంఖ్యలో తాబేళ్లు ఇందులో చనిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలని అంతా కోరుతున్నారు.

చుట్టూ గోడలేని కామయ్యకోడులోని చెరువు

అధికారుల తీరుపై మండిపాటు

రక్షిత మంచినీటి చెరువులో పడి ఇప్పటివరకు నలుగురు మృతవాత పడినట్లు తన దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే సత్యానారాయణ తెలిపారు. దీనిచుట్టూ రక్షణగోడ నిర్మాణం చేపట్టాలని సంవత్సరం క్రితమే సంబంధిత అధికారులకు సూచించానని, జాప్యం జరగడం పట్ల అధికారుల తీరును తప్పుబట్టారు. దీనిపై ప్రభుత్వానికి పలుమార్లు నివేదికలు ఇచ్చామని, నిధుల కొరతతో అనుమతులు రాలేదని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

మధ్యాహ్న భోజనానికి ఇబ్బందుల్లేకుండా చర్యలు

ర్యాలి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: ర్యాలి జడ్పీ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల తీరుపై గురువారం ఉప విద్యాశాఖాధికారి కాండ్రేగుల వెంకటేశ్వరరావు విచారణ చేపట్టారు. సమయానికి అన్నం వడ్డించకపోగా పదార్థాలు రుచికరంగా ఉండటం లేదని, అందరికీ గుడ్లు వేయడం లేదంటూ ఈ నెల 28న విద్యార్థులు ఆందోళనకు దిగిన సంగతి విదితమే. దీనిపై వివరాలు సేకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమయానికి రుచికరంగా భోజనం వడ్డించాలని వంట నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని హితవు పలికారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం, రావులపాలెం ఎంఈవో-2లు అడబాల సత్యనారాయణ, శ్రీనివాసరాజు, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సీహెచ్ దుర్గారావు, ప్రధానోపాధ్యాయుడు సూరిబాబు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వంట నిర్వాహకుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

8న కానిస్టేబుల్ నియామక రాత పరీక్ష

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి పోలీసుశాఖలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 8న పుదుచ్చేరిలోని ఐదు కేంద్రాల్లో రాత పరీక్ష నిర్వహించనున్నట్లు పరీక్షల నిర్వహణ విభాగం అధికారి వి.జైశంకర్ గురువారం తెలిపారు. రాత పరీక్షలో పాల్గొనేందుకు ఎంపికైన అభ్యర్థులు https://recruitment.py.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. సందేహాలు, సహాయం కోసం అభ్యర్థులు 0413 2233338 నంబరుకు పనిదినాలలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5వరకు సంప్రదించాలన్నారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: టమాట - 20, వంకాయలు నలుపు - 32, వంకాయలు తెలుపు - 28, బెండకాయలు - 44, పచ్చిమిర్చి - 40, కాకరకాయ - 44, బీరకాయలు - 38, కాలీఫ్లవర్ - 26, క్యాబేజీ - 32, క్యారెట్ - 30, దొండకాయలు - 46, బంగాళదుంపలు - 20, ఉల్లిపాయలు - 20, 30, గోరుచిక్కుళ్లు - 35, దోసకాయలు - 28, చిక్కుడుకాయలు - 46, చేమదుంపలు - 38, కంద - 45, బీట్‌రూట్ - 28, కీరదోసకాయలు -32, అల్లం - 75, క్యాప్సికం - 75, చిలకడదుంపలు - 40, 50, గుమ్మడి -34, ఉసిరి - 80, ముల్లంగి - 45, కరివేపాకు - 100, నిమ్మకాయలు - 40, మామిడికాయ - 100.

ఒక్కొక్కటి చొప్పున : అనబకాయ - 18, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -20, ఆకుకూరలు కట్ట - 10, 15, కొత్తిమీర కట్ట - 8, కొబ్బరికాయ - 25.

కల్తీ నెయ్యి నిందితులను శిక్షించాలి

అభయాంజనేయస్వామి ఆలయాన్ని శుభ్రం చేస్తున్న నాయకులు

ముమ్మిడివరం : తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ముమ్మిడివరంలో తెదేపా నాయకులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక అభయాంజనేయస్వామి ఆలయాన్ని శుభ్రం చేసి ప్రత్యేక పూజలు చేశారు. వ్యవస్థలంటే విలువలేని గత వైకాపా ప్రభుత్వ హయాంలో హద్దుల్లేని దోపిడీ జరిగిందన్నారు. ఎస్సీ(మాల) కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, కట్టా సత్తిబాబు, పితాని నరసింహమూర్తి, తాడి జానకిరామ్, దొమ్మేటి రమణకుమార్, యాళ్ల ఉదయ్, ములపర్తి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలో ఎన్నో సౌకర్యాలు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అనేక సౌకర్యాలను సమకూరుస్తున్నారని వాటన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని సాకుర్రుగరువు మండల పరిషత్తు ప్రాథమిక ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులను చేర్చుకునే ప్రక్రియను గురువారం నుంచి ప్రారంభించారు. ఈ మేరకు ఇంటింటా వినూత్న ప్రచారం చేస్తున్నారు. మానేపల్లి యశ్వంత్, కొలిశెట్టి రఘురామ్, రాకుర్తి షణ్ముక్‌లను ఒకటో తరగతిలో చేర్పించారు. ఉపాధ్యాయులు కాలెపు కిషోర్‌కుమార్, ఆకుల బాలబస్వేశ్వరరావు, అజ్జరపు శేషు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

లేగ దూడల అందాల పోటీలు

దూడలను పరిశీలిస్తున్న జిల్లా అధికారి భవాని ప్రసాద్

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : సమనస రైతు సేవా కేంద్రం వద్ద పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సహకారంతో పశువైద్యాధికారిణి డాక్టర్ పూర్ణిమ నాగలక్ష్మి ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీలు, ఉచిత పశు వైద్య శిబిరాన్ని సర్పంచి పరమట శ్యామ్‌కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. జిల్లా పశుసంవర్ధక అధికారి కె.భవానీప్రసాద్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్ కాంతారావు, మండపేట శిక్షణ కేంద్రం సంయుక్త సంచాలకుడు డాక్టర్ వెంకటేష్, అమలాపురం సహాయ సంచాలకుడు డాక్టర్ ఎల్.విజయారెడ్డి అందాల పోటీల ప్రదర్శనను సర్పంచి శ్యామ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యుడు ఉడుము రామకృష్ణ, మాజీ సర్పంచి నడింపల్లి ఉదయబాబు, ఉప సర్పంచి మామిళ్లపల్లి దొరబాబు, భూపతిరాజు చంటిరాజు, కరెళ్ల సూర్యభాస్కరరావు, మామిళ్లపల్లి సుబ్బరాజు, మామిళ్లపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

నీరు కాదు.. నిర్లక్ష్యం ప్రవాహం

• అస్తవ్యస్తంగా తాగునీటి పైపులైన్లు
• పట్టణాల్లో జనం ఇబ్బందులు

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం, రామచంద్రపురం

పట్టణాల్లో తాగునీటికి నిత్యం తిప్పలు తప్పడం లేదు. శివారు ప్రాంతాల్లో కొళాయిలే లేవు. ఉన్నా.. అరకొర సరఫరాతో ఇబ్బంది పడుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో తరచూ బురద వస్తోంది. జిల్లా కేంద్రం అమలాపురం పట్టణంతో పాటు డివిజన్ కేంద్రం రామచంద్రపురంలో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి.

ఎందుకీ సమస్యలు..

అమలాపురం బస్‌స్టాండ్ ఎదురుగా మంచినీటి గొట్టానికి మరమ్మతులు

అమలాపురంలో మంచినీటి చెరువులు అందుబాటులో ఉన్నా.. పురపాలక బడ్జెట్‌లో రూ.1.20 కోట్లు కేటాయించినా నీటి వెతలు తీరడం లేదు. రవణం మల్లయ్య వీధిలో గురువారం మురుగు వచ్చింది. అన్నాబత్తులవారి వీధిలోనూ మరమ్మతులు చేస్తున్నారు. దీని కోసం రహదారి మధ్యలో తవ్వేశారు. ఆరు రోజుల నుంచి అమలాపురం బస్‌స్టాండ్ ఎదురుగా మురుగుకాలువలో పూడికలు తీస్తున్నారు. మురుగుకాలువలో మంచినీటిపైపు ఉన్నట్లు ప్రైవేట్ సిబ్బందికి తెలియకపోవడంతో అవి దెబ్బతిన్నాయి. నాలుగు రోజుల నుంచి చుట్టుపక్కల సీతాపతిరావు పేట, రైతుబజార్, ఈదరపల్లివంతెన రోడ్డు ప్రజలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఈ సమస్యలను తాగునీటి విభాగ ఏఈ భాస్కరరావు దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే పరిష్కరిస్తానని అన్నారు.

సగం కాలనీకి నీరు లేదు..

రామచంద్రపురం అయిదో వార్డు వైఎస్సార్ నగర్‌లో 2010లో డైరెక్టు పంపు పద్ధతి ద్వారా మంచినీరు అందించేలా పురపాలక సంఘం ఆధ్వర్యంలో అప్పట్లో పైపులైన్లు వేశారు. సుమారు 300 గృహాలకు తాగునీరు అందేది. అయిదు నెలల క్రితం పైపులైను పాడవ్వడంతో సగం వరకు నీటిని సరఫరా నిలిచిపోయింది. ఇప్పటికీ మరమ్మతులు చేయలేదు. పురపాలక కొళాయిలు నిరుపయోగంగా మారాయి. పట్టణంలో 28 వార్డుల్లో 7వేల మంచి నీటి కనెక్షన్లు ఇవ్వాలని గత వైకాపా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేవలం పట్టణంలో 1800 కనెక్షనలతో సరిపెట్టారు. మిగిలిన ప్రజలు నీటిని కొనుగోలు చేసి తాగుతున్నారు. గోదావరి చెంతన ఉన్నా.. రామచంద్రపురం పట్టణానికి నీటి సమస్యలు తీరడం లేదని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్. రాజును వివరణ కోరగా వెంటనే మరమ్మతులు చేయిస్తామన్నారు. పైపులైన్లు సంఖ్య పెంచేందుకు కౌన్సిల్ ఆమోదం పొందుతామన్నారు.

రామచంద్రపురంలో నీరురాని కొళాయి

అయిదు బార్లకు ప్రకటన

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో అయిదు మద్యం బార్ల ఏర్పాటుకు బుధవారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అబ్కారీ సూపరింటెండెంట్ ఎస్.కనకదుర్గా వరప్రసాద్ తెలిపారు. ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రం 5 గంటలతో గడువు ముగుస్తుందన్నారు. అమలాపురంలో 2, రామచంద్రపురంలో 2, ముమ్మిడివరం ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

శివరాత్రి ఏర్పాట్లపై సమావేశం నేడు

పామర్రు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రం కోటిపల్లిలో ఏర్పాట్లు, ఇతర కార్యక్రమాలపై చర్చించేందుకు శుక్రవారం సమావేశం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి భీమశంకరం తెలిపారు. కోటిపల్లి ఆలయ ప్రాంగణంలో ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల అధ్యక్షతన ఏర్పాటయ్యే సమావేశానికి సంబంధిత అన్ని శాఖల అధికారులు తగు సమాచారంతో హాజరు కావాలని ఆయన కోరారు.

ఉచిత పశువైద్య శిబిరం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణ 17వ వార్డు ముచ్చుమిల్లిలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఓ.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని పశువైద్యశాఖ విశ్రాంత ప్రొఫెసర్ వి.సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారులు ఎం.కృపార్జున, కె.భావన జ్యోతి, తదితరులు పశువులకు వైద్యం చేశారు. పల్లా రామకృష్ణ, కొమ్మన శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

విజేతలు.. నిరంతర సాధకులు

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

గ్రూపు-2లో ఉద్యోగాలకు ఎంపిక అభ్యర్థుల మనోగతం

వీరంతా ఇప్పటికీ వివిధ ఉద్యోగాల్లో ఉన్నారు. ఎంతో కష్టపడి వాటిని సాధించారు. అక్కడితో సంతృప్తి చెందలేదు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన దిశగా కృషి చేసి విషయం సాధించారు. ఇదీ గ్రూపు-2లో తాజాగా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నేపథ్యం...

మూడో ఉద్యోగం

- ● పేరు: పిల్లా ప్రసాద్
- ★ ఊరు: అమలాపురం
- ✎ విద్యార్హత : బి.ఎ.
- ❖ తల్లిదండ్రులు : పిల్లా, నాగేశ్వరరావు, సత్యపార్వతి
- ✪ ఎంపికైన ఉద్యోగం : అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్(జీఏడీ)
- ✤ నేపథ్యం : ప్రస్తుతం కలెక్టరేట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. గతంలో జిల్లా కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు. 2023లో గ్రూపు-4లో రెవెన్యూలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు.

ప్రణాళికతో విజయం

- ● : డి.శ్రీకాంత్
- ★ : అమలాపురం
- ✎ : బి.టెక్
- ❖ : రాంబాబు, లక్ష్మి
- ✪ : జూనియర్ అసిస్టెంట్(డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్-హెచ్‌వోడీ)
- ✤ : 2023 వరకు హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశారు. గ్రూపు-4లో ర్యాంకు సాధించి 2023లో అమలాపురం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధుల్లో చేశారు. 2024 నుంచి కలెక్టరేట్‌లో జేసీ టి.నిశాంతి సీసీగా చేస్తున్నారు. ఎటువంటి శిక్షణ లేకుండా సొంతంగా సిద్ధమైనట్లు చెప్పారు. స్పష్టమైన ప్రణాళిక ఉంటే విజయం సాధ్యమేనని పేర్కొన్నారు.

అందరి ప్రోత్సాహంతో..

- ● : వసంతాల సాయితేజ
- ★ : వెలంపాలెం, రామచంద్రపురం
- ✎ : బి.టెక్
- ❖ : సత్యనారాయణ, పాపాయి
- ✪ : అసిస్టెంట్ సెక్షన్ అధికారి (జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం-జీఏడీ)
- ✤ : ప్రస్తుతం కె.గంగవరం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. గ్రూపు-4లో ర్యాంకు సాధించి 2023లో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. తర్వాత గ్రూపు-2 పరీక్షలకు సన్నద్ధమయ్యారు. విధులు నిర్వహిస్తూనే ప్రణాళికాబద్ధంగా చదివారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, అధికారుల ప్రోత్సాహంతో విజయం సాధించినట్లు చెప్పారు.

గల్ఫ్ నుంచి స్వదేశానికి చేరిన మహిళ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లి అక్కడ చిక్కుకున్న మహిళను సురక్షితంగా స్వదేశానికి తీసుకు వచ్చినట్లు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్(కేసీఎం) కార్యాలయం నోడల్ అధికరి కె.మాధవి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరుకు చెందిన జాల లక్ష్మి ఓ మహిళ ద్వారా గల్ఫ్‌కు వెళ్లారు. అక్కడ పని కల్పించిన యజమాని గడువు తీరినా స్వదేశానికి పంపించకపోవడం, సరైన వసతి కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తుండడంతో ఆమె భర్త కేసీఎం కేంద్రాన్ని ఆశ్రయించారు. స్పందించిన అధికారులు లక్ష్మిని గురువారం సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చారు.

కాలుష్యం నుంచి కాపాడండి

యానాం, న్యూస్‌టుడే: యానాం విద్యుత్తు సబ్‌స్టేషన్ ప్రాంగణంలో రిసోర్స్ రికవరీ పార్కు పేరుతో ఏర్పాటు చేసిన మున్సిపల్ డంపింగ్‌యార్డులో దగ్ధమవుతున్న చెత్తవల్ల ఏర్పడుతున్న కాలుష్యం నుంచి కాపాడాలని శారదాగాయత్రీనగర్, రమణమహర్షినగర్ వాస్తవ్యులు పరిపాలనాధికారి అంకిత్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఉభయ కాలనీల అధ్యక్షుడు చొల్లంగి హనుమంతరావు, శ్రీనివాసుల రామకుమార్, చింతపల్లి కృష్ణ బృందం వాయు కాలుష్యం వల్ల తాము పడుతున్న ఇక్కట్ల గురించి అధికారికి మొరపెట్టుకున్నారు. శుక్రవారం ఘటనాస్థలాన్ని సందర్శించి తగిన చర్యలు తీసుకుంటానని అంకిత్‌కుమార్ వారికి తెలిపారు.

దాత సహకారంతో షెడ్డు నిర్మాణం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం దఫేదారు సెంటర్‌లోని వినాయకుని ఆలయం ఎదుట షెడ్డు నిర్మాణానికి అయిన రూ.1.3లక్షల ఖర్చును దాత అల్లం సుధాకర్-లతా దంపతులు బాల భక్త సమాజం కమిటీ సభ్యులకు చెక్కు రూపంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కమిటీ సభ్యులతో దాత కుటుంబికులు

కూటమితో గ్రామాభివృద్ధి

తుమ్మలపల్లిలో సీసీ రహదారిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

అల్లవరం, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధి పథకాలను ఆయన ప్రారంభించారు. తుమ్మలపల్లిలో నూతనంతగా నిర్మాణం చేసిన మంచినీటి ప్రాజెక్టు, సీసీ రహదారులను ఆయన ప్రారంభించారు. గోడిపాలెంలో ప్రాథమిక పాఠశాలను ఆయన ప్రారంభించారు. అమలాపురం నియోజకవర్గం వ్యాప్తంగా ఏ గ్రామంలోనూ తాగునీటికి ఇబ్బందులు పడకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎంపీపీ ఇళ్ల శేషారావు, సర్పంచులు వడ్డి సుభాషిణి, తోట శ్రీదేవి, డీసీ ఛైర్మన్ దాట్ల గోపీరాజు, నాయకులు పిల్లా ప్రసాద్, బళ్ల సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవీఎంల వినియోగంపై ప్రచారం

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు ఈ వేసవిలో జరుగునున్న నేపథ్యంలో నూతన ఓటర్లకు, ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలద్వారా ఓటు వినియోగంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం నుంచి ప్రచారం నిర్వహించనున్నట్లు ఓటరు నమోదు అధికారి అంకిత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక ఎస్సార్కే ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో, మధ్యాహ్నం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పాలిటెక్నిక్‌లో ఈవీఎం వినియోగంపై అవగాహన కల్పించనున్నారు.

ఎస్ఐఆర్‌పై సమావేశం: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు యానాంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతి గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎన్నార్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్, భాజపా అధ్యక్షుడు కనకాల రాజు, కాంగ్రెస్ అధ్యక్షుడు అరదాని దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలని ఆందోళన

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: లంక ఆఫ్ ఠాణేలంకలో వేటకు తీసుకెళ్లే వలలు ఆరబెట్టుకోవడానికి, నావలు బాగు చేసుకోవడానికి వినియోగించుకుంటున్న భూమిని ఓ వ్యక్తి ఆక్రమించుకుని ఆక్వా చెరువులో కలిపేసుకున్నారని మత్స్యకారులు ఆరోపించారు. ఆక్రమణలను తొలగించాలని వారు గురువారం ఆందోళన చేపట్టారు. రెండేళ్లుగా ఈ ప్రాంతంలో ఆక్రమణలు పెరిగిపోయాయని అధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాలువపై సిమెంటు బల్ల ఏర్పాటు

సిమెంటు బల్లపై ప్లాస్టింగ్ చేస్తున్న కార్మికుడు

యానాం, న్యూస్‌టుడే: యానాంలోని గొల్లలవీధి నుంచి విష్ణాలయంవీధికి వెళ్లే మార్గం మలుపులో రహదారిపై సిమెంటు పలక లేక ప్రమాదాలు జరిగేవి. ఈ సమస్యపై బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. ఈ రహదారి వద్ద కాలువ మలుపు వద్ద గుత్తేదారు టీఎస్ రాజేశ్వరరావు గురువారం సిమెంటు పలక ఏర్పాటు చేయించారు.

ఉన్నతోద్యోగంలో రాణించాలి

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తూ పదోన్నతిపై బదిలీ అయిన వెదురుపావులూరి నరేష్ మరిన్ని ఉన్నతోద్యోగాలతో రాణించాలని ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. నరేష్‌ను మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సత్కరించారు. ఎంపీడీవో ఎన్.శ్రీనివాసు, మాజీ సర్పంచి పి.సుబ్బారావు, పలువురు గ్రామ కార్యదర్శులు, మండల పరిషత్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

రాజరాజేశ్వరుడి కల్యాణోత్సవం

రాజరాజేశ్వరుని కల్యాణోత్సవం

యానాం, న్యూస్‌టుడే: కోరింగ నదీ తీరంలో కొలువుదీరిన యానాం రాజరాజేశ్వరీ సమేత రాజరాజేశ్వరుడి కల్యాణోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. జనవరి 19 నుంచి ఫిబ్రవరి 6 వరకు జరుగుతున్న ఉత్సవాల్లో కీలకమైన కల్యాణ వేడుకను అనువంశిక ఉత్సవదారులు రాజమహేంద్రవరానికి చెందిన మన్యం సంతోష్ ఫణికుమార్, వెంకట సునీత దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, ఇతర కానుకలు సమర్పించి ఘనంగా జరిపించారు. పుదుచ్చేరి ప్రభుత్వం తరపున సమర్పించిన ముత్యాల తలంబ్రాలను కల్యాణ వేడుక అనంతరం భక్తులకు పంపిణీ చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల్ని గజవాహనంపై ఊరేగించారు.

పామర్రు, న్యూస్‌టుడే: భీష్మఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పామర్రు, తామరపల్లి, ఊడిమూడి, కోటిపల్లి, కె.గంగవరం, సత్యవాడ, పాణింగిపల్లి ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పాణింగిపల్లి, అముజూరు, యుండగండి, కోట, దంగేరులో ఏకాహం 24 గంటల భజన నిర్వహించారు. ముమ్మిడివరం: క్రాపచింతలపూడిలో ఉమా వల్లభేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసమారాధనలో ఏర్పాటు చేశారు. మదాల బుజ్జి, చింతలపూడి వెంకటేశ్వరరావు, మాదాల పరంకుశం, నైనాల శెట్టి శ్రీను, ఏడిద వీరభద్రం, పాయసం చిన్ని, అరిగెల లక్ష్మణరావు, రామాయణం రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రాపచింతలపూడిలో అభిషేకాలు

ఊడిమూడిలో అభయాంజనేయ స్వామి అలంకరణ

కుండలేశ్వరాలయంలో అలంకరణలో స్వామి, అమ్మవారు

చెయ్యేరులో ఆధ్యాత్మిక సందడి

కాట్రేనికోన: చిన అంతర్వేదిగా పేరుగాంచిన కాట్రేనికోన మండలం చెయ్యేరులో శ్రీదేవి భూదేవి సమేత అభినవ వెంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అంతర్వేదిలో స్వామివారికి నిర్వహిస్తున్నట్లుగానే ఇక్కడ కల్యాణోత్సవం, తీర్థం నిర్వహించడం ఏటా ఆనవాయితీ. గురువారం ఉదయం పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. వెంకటేశ్వరస్వామి, శ్రీదేవి, భూదేవి వేషధారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో..

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పార్వతీసమేత కుండలేశ్వరాలయం క్షేత్రపాలకుడు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణమహోత్సవం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.

స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ప్రజలకు అవగాహన కల్పించడం.. ప్రభుత్వ పథకాల్లో లబ్ధి చేకూరేలా చేయడంలో స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయమని ముమ్మిడివరం ఐసీడీఎస్ సీడీపీవో ఎం.నిహారిక అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, అలర్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు అధ్యక్షతన 'సంక్షేమ పథకాల అమలు-సాధికారత' అనే అంశంపై గురువారం నిర్వహించి అవగాహన సదస్సులో నిహారిక మాట్లాడారు. కె.వెంకటేశ్వరరావు, కె.అర్జునరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అమలాపురం గ్రామీణం: అమలాపురం పట్టణంలో కొత్త విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ కె.రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఏబీసీడీ రెస్టారెంట్ నుంచి మెయిన్‌రోడ్డు, గోకులసెంటర్ వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. వాటితోపాటు గొల్లగూడెం బైపాస్‌రోడ్డు, రామకృష్ణవీధి, ముస్లింవీధి, హైస్కూల్‌రోడ్డు, సూర్యానగర్, కొల్లూరి గార్డెన్స్, కొండయ్యనగర్, దొమ్మేటివారివీధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని వెల్లడించారు.

ఏఈవోలకు సంఘ సభ్యత్వం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖలో వ్యవసాయ గ్రామ వ్యవసాయ సహాయకులుగా పనిచేస్తూ.. వ్యవసాయ విస్తరణాధికారులుగా (ఏఈఓ) పదోన్నతి పొందిన పలువురికి ముమ్మిడివరంలోని ఉద్యాన సహాయ కేంద్రంలో సంఘం సభ్యత్వాలను అందజేశారు. ఏఈఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేణుమాధవ్ ఆధ్వర్యంలో సభ్యులకు సంఘ సభ్యత్వం కల్పించారు.

ప్రీపెయిడ్ మీటర్లను వ్యతిరేకిస్తాం

యానాం, న్యూస్‌టుడే: యానాంలో ప్రీపెయిడ్ విద్యుత్తు మీటర్లను ఏర్పాటు చేయడానికి అధికార ఎన్నార్ కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వం ఉపక్రమిస్తే పోరాటం చేస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరదాని దినేష్ హెచ్చరించారు.

కల్యాణోత్సవాలకు తరలిన భక్తులు

కిక్కిరిసిన ఆర్టీసీ డిపోలు

కాకినాడకు వెళ్లే బస్సులు రాకపోవడంతో రామచంద్రపురంలో ప్రయాణికుల ఎదురుచూపులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆయా స్వామి వార్ల కల్యాణోత్సవాల కారణంగా గురువారం ఆర్టీసీ డిపోల వద్ద ప్రయాణికుల రద్దీ పెరిగింది. అంతర్వేది లక్ష్మీనృసింహస్వామి వారి, దక్షిణ కాశి ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వార్ల కల్యాణ మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో బస్సులు కిక్కిరిశాయి. స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది మహిళా భక్తులు ఎక్కువగా తరలివచ్చారు. దీంతో రావులపాలెం, అమలాపురం, రాజోలు, రామచంద్రపురం ఆర్టీసీ డిపోలు ప్రయాణికులతో నిండిపోయాయి. అంతర్వేది రథోత్సవానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం అమలాపురం డిపో నుంచి 15 ప్రత్యేక బస్సులు.. రామచంద్రపురం-8, రావులపాలెం-7 రాజోలు ఆర్టీసీ డిపోకు తరలించడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. ముఖ్యంగా రావులపాలెం-కాకినాడకు రామచంద్రపురం డిపో మీదుగా వెళ్లే బస్సుల సంఖ్య తగ్గడంతో కాకినాడ వెళ్లే ప్రయాణికులు రావులపాలెం, మండపేట, రామచంద్రపురం బస్ స్టేషన్లలో గంటల కొద్దీ పడిగాపులు కాశారు. ఈ విషయమై రామచంద్రపురం ఆర్టీసీ డిపో మేనేజర్ పేపకాయల భాస్కరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా శుక్రవారం నుంచి బస్సులు యథావిధిగా నడుపుతామన్నారు.

పల్లెపుష్కరిణి పథకంతో మారనున్న రూపురేఖలు

పల్లె పుష్కరిణి పథకంలో భాగంగా చెరువులో నీటి తోడుతూ..

ద్రాక్షారామ, న్యూస్‌టుడే : ద్రాక్షారామ భీమేశ్వరాలయం వెనుక ఉన్న సప్తకోటి రామలింగేశ్వర తీర్థం అభివృద్ధి జరిగితే ఆలయ పరిసరాలు ఆహ్లాదకరంగా మారనున్నాయి. గతంలో ఊరిలో సేకరించిన చెత్తను ఇక్కడ ఉన్న చెరువులో వేసేయడంతో నీరు కలుషితమైపోయి పందులకు ఆవాసంగా ఉండేది. ఏడాది కాలంగా ఆదివారపుపేటలో డంపింగ్ యార్డుకు చెత్తను తరలిస్తున్నారు. ప్రస్తుతం ఈ చెరువును పల్లె పుష్కరిణి పథకం ద్వారా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించారు. జిల్లాలో ఈ పథకానికి 51 చెరువులు ఎంపిక చేయగా వాటిలో ఇది ఒకటి. ఈ పథకంలో భాగంగా చెరువు చుట్టూ మొక్కలు పెంచి ఉద్యానవనంలా తీర్చిదిద్దనున్నారు. చెరువు అభివృద్ధి పూర్తయితే సేదతీరేందుకు మంచి వాతావరణం నెలకొంటుంది. ప్రస్తుతం చెరువులో నీరు తోడే ప్రక్రియ చేపట్టారు.

సేవలు సక్రమంగా లేవు

నగర పంచాయతీ సమావేశం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో పలు శాఖల పనితీరు సక్రమంగా లేదని ఛైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి ఛైర్మన్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల మంజూరుకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కమిషనర్ పర్యవేక్షణ లేకపోవడంతో దస్త్రాల నిర్వహణ సక్రమంగా ఉండటం లేదన్నారు. నగర పంచాయతీలో పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ అన్నారు. యంత్రాలు, సిబ్బంది ఉన్నారని.. గుత్తేదారుకు బిల్లుల పెండింగ్‌తో డీజిల్ కొనుగోలుకు డబ్బులు లేవని ముందుకు రాడం లేదని కమిషనర్ రవివర్మ తెలిపారు. తన వార్డుల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేపడితే డీజిల్, మందు తాను సమకూరుస్తానని 9వ వార్డు కౌన్సిలర్ అడబాల సతీష్‌కుమార్ అన్నారు. నిర్మాణాల ప్లానింగ్ అప్రూవల్‌కు ఎల్‌టీపీలు రూ.లక్షల్లో సొమ్ము తీసుకుని నగర పంచాయతీకి రూ.వేలల్లో మాత్రమే ఫీజులు కడుతున్నారని 17వ వార్డు కౌన్సిలర్ బొంతు సత్య శ్రీనివాస్ ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వీధి దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై కౌన్సిలర్లు గంజా శ్రీనివాస్, కడలి సౌజన్య సమావేశంలో చర్చించారు. వైస్ ఛైర్మన్ వేటుకూరి బోసురాజు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేయాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: గౌడ సంఘ అభివృద్ధికి అంతా కలిసికట్టుగా పని చేయాలని ఐ.పోలవరం మాజీ ఎంపీపీ దాసరి జగదీశ్వరి కోరారు. మహిపాలచెరువు సెంటర్లో రాజులపూడి సూరిబాబు ఇంటి వద్ద గురువారం నిర్వహించిన గౌడ సామాజికవర్గ సమావేశంలో జగదీశ్వరి మాట్లాడారు. గౌడ సామాజిక భవనం నిర్మాణానికి కృషి చేయాలన్నారు. పలు ఇతర అంశాలపై చర్చించారు. మట్ట సత్తిబాబు, కొండేటి చినబాబు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, గణేష్, వెంకట్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పడిపోయినవి

నాగాబత్తుల రత్నకుమారి, D/o నాగాబత్తుల వీరవెంకట సత్యనారాయణ, గోపవరం గ్రామం, ఉప్పలగుప్తం మండలం, Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా. నా యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం.4339/2004లో ది.15-12-2004న రిజిస్టర్ చేయబడినది. R.S.నెం.250 సదరు భూమికి చెందిన ఒరిజినల్ దస్తావేజులు ది.19-01-2026న జిరాక్స్ కొరకు మా ఇంటినుండి చల్లపల్లి మెయిన్‌రోడ్ సెంటర్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈ క్రింది సెల్ నెంబర్‌కు తెలియపరచగలరు.

సెల్: 99598 62215

(c) eenadu

భువన నాయకా.. నయన మోహనా..

● ధవళగిరిలో నేత్రపర్వంగా వేడుక



సర్వాలంకార భూషితుడైన స్వామివారు

గోవింద నామస్మరణతో ధవళగిరి పులకించింది. చూసిన కనులదే భాగ్యమన్నట్లు సాగింది. రాజమహేంద్రవరం సమీపంలోని ధవళగిరి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీజనార్దనుడి రథోత్సవం, కల్యాణోత్సవం గురువారం వైభవంగా జరిగాయి. స్వామిని దర్శించుకునేందుకు ఉభయ గోదావరి జిల్లాల నుంచి వేలసంఖ్యలో తరలివచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. వేకువజాము నుంచే విశేష అర్చనలతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. భక్తులు స్థానిక రామపాదాల రేవులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

- న్యూస్‌టుడే, ధవళేశ్వరం, మోరంపూడి

ధవళేశ్వరంలో జనార్దనస్వామి రథోత్సవం

పరిమితంగా పెంపు.. సమతూకం పాటింపు

● 5 నుంచి 10 శాతం పెరగనున్న ఆస్తుల మార్కెట్ విలువ

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం మేరకు ఫిబ్రవరి 1 నుంచి భూములు, ఇతర ఆస్తుల మార్కెట్ విలువ 5 నుంచి 10 శాతం మేర పెరగనుంది. ఈనెల 29 వరకు అభ్యంతరాల స్వీకరణ, సూచనలివ్వాలని పేర్కొనగా తక్కువ మంది మాత్రమే స్పందించారు. దీంతో అధికారులు సూచించిన మేరకే ఖరారయ్యే అవకాశం ఉంది. పురపాలక సంఘాలు, రుడా పరిధిలోని ప్రాంతాల్లో గజానికి రూ.1,000 నుంచి గరిష్ఠంగా రూ.3 వేలకు పెంచగా, ఎక్కువ శాతం రూ.1,000కే పెంపుదలను పరిమితం చేశారు.

నగరపాలక సంస్థ పరిధిలో..

● టి.నగర్‌లో ప్రస్తుతం గజం మార్కెట్ విలువ రూ.43వేలు ఉండగా రూ.46 వేలకు, బహుళ అంతస్తుల భవనాలు చదరపు అడుగు రూ.3700 నుంచి రూ.3900కు ప్రతిపాదించారు. ఇప్పటివరకు ఇక్కడ 150 గజాల స్థలం మార్కెట్ విలువ ప్రకారం రూ.64.50 లక్షలుంటే, వచ్చే నెల నుంచి రూ.69 లక్షలకు చేరనుంది. ఐఎల్‌టీడీ ఏరియాలో చ.గజం రూ.13వేల నుంచి రూ.14వేలకు, నిర్మాణాలకు చ.అ. రూ.2,200-2300కు పెంచాలని భావిస్తున్నారు. ● గోదావరి గట్టు ప్రాంతంలో గజం రూ.30 వేలు ఉండగా ఇకపై రూ.32 వేలకు, అపార్ట్‌మెంట్ చ.అడుగు రూ.3వేల నుంచి రూ.3200కు పెరగనుంది. ● తిలక్‌రోడ్డులో చ.గ. రూ.39వేల నుంచి రూ.41 వేలకు, అపార్ట్‌మెంట్‌లకు చ.అ. రూ.3500-3600 వరకు పెరిగే సూచనలున్నాయి.

కొవ్వూరు పురపాలిక, రుడా పరిధిలో ఇలా..

కొవ్వూరు పట్టణం, రుడా పరిధిలోని గ్రామాల్లో 7 నుంచి 14 శాతం వరకు మార్కెట్ విలువ పెంచుతారు. 2, 3, 4 వార్డుల పరిధిలోని గాదెంశెట్టినగర్, రామాలయం వీధిలో చ.గ. రూ.7వేలు ఉండగా, దానిని రూ.8 వేలకు, అపార్ట్‌మెంట్‌లకు చ.అ. రూ.1900 నుంచి రూ.2వేల వరకు (14 శాతం) పెంచుతారు.

● దొమ్మేరులోని అన్ని ప్రాంతాల్లో చ.గ. రూ.2800 నుంచి రూ.3100, అపార్ట్‌మెంట్‌లకు చ.అ. రూ.1600-1700 వరకు (11 శాతం) పెంచనున్నారు.

నిడదవోలు..: ఈ పట్టణంలోని రెండో వార్డు పరిధిలో చ.గ. రూ.12,500 నుంచి రూ.14,500కు, నిర్మాణాలకు చ.అడుగు రూ.2200 నుంచి రూ.2300కు పెంచనున్నారు. రెండోవార్డు పరిధిలోని 3 నుంచి 25 బ్లాక్ వరకు, 4వ వార్డులో 6 నుంచి 8వ బ్లాక్ వరకు చ.గ. రూ.16వేల స్థానే రూ.19 వేలు అయ్యే అవకాశముంది.

మండపేట..: ఈ పురపాలక సంఘం పరిధిలో పెద్దగా మార్పులు లేవు. ఆలమూరు మండలం గుమ్మిలేరులో చ.గ. రూ.1600 ఉండగా రూ.2,500, మోదుకూరులో రూ.2200కు పెంచే ఆలోచన చేస్తున్నారు. కపిలేశ్వరపురం మండలం నిడసనమెట్ట, నేలతూరు, వడ్లమూరులో చ.గ రూ.2వేల నుంచి రూ.2300 వరకు పెంచుతారు.. మండపేట మండలం మెర్నిపాడు, వెలగతోడులో చ.గ రూ.400-500 వరకు పెంచేందుకు ప్రతిపాదించారు.

జోరుగా స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు

పిడింగొయ్యి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సందడి

వి.ఎల్.పురం: జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు స్థిరాస్తి క్రయ, విక్రయదారులతో కిటకిటలాడుతున్నాయి. వచ్చేనెల 1 నుంచి భూముల మార్కెట్ విలువలు పెరగనున్న నేపథ్యంలో.. ఇప్పటికే స్థిరాస్తుల క్రయ, విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు చేసుకున్నవారు రిజిస్ట్రేషన్ల కోసం తరలివస్తున్నారు. దీంతో జిల్లాలోని 12 కార్యాలయాల్లోనూ సందడి కనిపిస్తోంది. శుక్ర, శనివారాల్లోనూ ఇదే పరిస్థితి ఉండనుంది. రాజమహేంద్రవరంలోని రిజిస్ట్రార్ కార్యాలయంలో సాధారణంగా రోజుకు 40-45 దస్తావేజులు రిజిస్ట్రేషన్ జరుగుతుండగా గురువారం రాత్రి 7 గంటల సమయానికి 75 వరకు జరిగాయి. ఇక రోజుకు 30-40 వరకు జరిగే పిడింగొయ్యి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏకంగా ఈ ఒక్కరోజే 76 వరకు జరిగాయని సిబ్బంది చెబుతున్నారు.

శివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యమివ్వాలి

సామర్లకోట: మహాశివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యమిచ్చి స్వామివారి దర్శనం సులువుగా దొరికే విధంగా అధికారులు, కమిటీ నాయకులు చూడాలని పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. గురువారం సామర్లకోట భీమేశ్వరాలయంలో ఉత్సవాల నిర్వహణపై అధికారుల సమన్వయ సమావేశం ఈవో నీలకంఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పెద్దాపురం ఆర్డీవో కె శ్రీరమణి అధ్యక్షత నిర్వహించారు. ఫిబ్రవరి 13 నుంచి 18వ తేదీ వరకు ఆరు రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతాయన్నారు. విజయవంతానికి ఆయా శాఖ ద్వారా చేయాల్సిన సేవలు, ఏర్పాట్లపై సమీక్షించారు.

మీరొస్తారని.. పరిష్కరిస్తారని

నేడు 'హలో లోకేశ్' కార్యక్రమం.. జేఎన్‌టీయూకేలో వసతుల కల్పనపై ఆశలు

ఈనాడు, కాకినాడ

జేఎన్‌టీయూ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేదిక

కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ) అంటే ఉన్నత విద్యాసంస్థల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడ చదివినవారిలో చాలామంది అత్యున్నత స్థానాల్లో ఉన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా కోర్సులను రీడిజైన్ చేసి అందిస్తుంటారు. ఐవోటీ, కృత్రిమ మేధ, క్వాంటమ్ టెక్నాలజీ ఇలా కొత్త పరిజ్ఞానాన్ని పరిచయం చేస్తున్నారు. వీటికి అదనపు వసతులు, ల్యాబ్‌ల ఏర్పాటులో జాప్యం జరుగుతోంది. 'హలో లోకేశ్' అంటూ జేఎన్‌టీయూకి శుక్రవారం వస్తున్న మంత్రి లోకేశ్ వాటిపై దృష్టిసారించాల్సి ఉంది. వర్సిటీ పూర్వ వైభవానికి సహకారం అందివ్వాలని విద్యార్థులు కోరుతున్నారు.

సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లు అవసరం

సాంకేతికతలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకోవాలంటే అడ్వాన్స్‌డ్ వెర్షన్ ల్యాబ్‌లు, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లు అవసరం. పది మంది ఆచార్యులు తమతమ కోర్సులకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ల కోసం ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు ప్రతిపాదనలు పంపించారు. రూ.1.5 కోట్ల అంచనాతో 5జీ బియాండ్ 5జీ, రూ.4 కోట్లతో డ్రోన్ టెక్నాలజీ ప్రాజెక్టులున్నాయి. ఆమోదం లభిస్తే చాలు.

పర్యటన ఇలా..

మంత్రి లోకేశ్ శుక్రవారం ఉదయం 10.45కు జేఎన్‌టీయూకేకు చేరుకుని హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తారు. విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తారు. 11.30 నుంచి మధ్యాహ్నం 1.15 వరకు 'హలో లోకేశ్' పేరిట మమేకమవుతారు. కోరమాండల్ ఆసుపత్రి ప్రారంభానికి వెళ్తారు. అనంతరం అచ్చంపేట ఏడీబీ రోడ్డులో కాకినాడ గ్రామీణ నియోజకవర్గ తెదేపా శ్రేణులతో సమావేశమవుతారు.

క్వాంటమ్ ల్యాబ్‌లో కదలిక రావాలి..

క్వాంటమ్ టెక్నాలజీకి సంబంధించి మైనర్ కోర్సులను ప్రవేశపెట్టారు. జేఎన్‌టీయూలో రూ.కోటితో క్వాంటమ్ కంప్యూటింగ్ ల్యాబ్‌కు ప్రతిపాదించగా ఆమోదం లభించింది. రూసా నిధులతో నిర్మించిన పీజీ బాలుర వసతిగృహాన్ని మంత్రి ప్రారంభిస్తున్నారు. వాటికి సమీపంలో అసంపూర్తిగా ఉన్న వసతి గృహాలు, ఇతర నిర్మాణాలు పూర్తిచేయాల్సి ఉంది.

బ్రహ్మాండ నాయకా.. అభయ ప్రదాయకా

అంతర్వేదిలో కనులపండువగా రథోత్సవం

న్యూస్‌టుడే, అంతర్వేది, మామిడికుదురు

సాగుతున్న రథోత్సవం.. అంతరచిత్రంలో ఉత్సవ మూర్తులు

అంతర్వేది లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం గురువారం భక్తజన కోలాహలం నడుమ అట్టహాసంగా సాగింది. ఆలయం నుంచి పల్లకీలో తీసుకొచ్చిన స్వామి, అమ్మవార్ల కల్యాణమూర్తులను మధ్యాహ్నం 3.05 గంటలకు రథంపై కొలువుదీర్చి అర్చకులు, వేదపండితులు విశేషార్చనలు చేశారు. స్వర్ణాభరణ అలంకరణలతో శ్రీదేవి, భూదేవిలతో ఆసీనులైన స్వామివారు భక్తులకు అభయ ప్రదానం చేశారు. ఆలయ ఛైర్మన్ కలిదిండి కుమారరామ గోపాలరాజాబహద్దూర్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఆర్డీవో కె.మాధవి, ఎస్పీ రాహుల్‌మీనా, ఉత్సవ సేవా కమిటీ ఛైర్మన్ రమేష్‌రాజు, ఏసీ నాగవరప్రసాద్ కొబ్బరికాయలు కొట్టి ప్రణామాలు చేశారు. అప్పటివరకు పగ్గాలు చేతపట్టి ఆత్రంగా ఎదురుచూస్తున్న వాహనకారులు, భక్తులు రెట్టించిన ఉత్సాహంతో రథాన్ని లాగుతూ స్వామి దివ్య నామస్మరణలతో పరుగులు తీయించారు. 4.15 గంటలకు స్వామివారి సోదరి అశ్వరూఢాంబిక(గుర్రాలక్కమ్మ) ఆలయం వద్దకు వెళ్లాక అమ్మవారికి సంప్రదాయబద్ధంగా చీర, సారె సమర్పించారు. అక్కడ్నించి తిరిగి బయల్దేరిన రథయాత్ర సాయంత్రం 5.40 గంటలకు 16 కాళ్ల మండపం వద్దకు చేరుకోవడంతో మనోహర ఘట్టం పరిపూర్ణమైంది. దారి పొడవునా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటైంది. వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు వేకువజాము నుంచి సముద్ర స్నానాలు చేసి గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.

సముద్ర స్నానాలు చేస్తున్న అశేష భక్తజనం

నేటి ఉత్సవాలు

■ సాయంత్రం 4 గంటలకు గజవాహన సేవ ■ 5.30 గంటలకు స్వామివారి ఆలయ శుద్ధి ■ రాత్రి 7 గంటలకు అన్నపర్వత మహా నివేదన ■ 8 గంటలకు పొన్నవాహన సేవ

శిరస్త్రాణం ధరించిన చోదకులకే అనుమతి

● ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పాలక వర్గం నిర్ణయం

● వచ్చేనెల ఒకటి నుంచి అమలు

న్యూస్‌టుడే, దేవీచౌక్ (రాజమహేంద్రవరం)

ద్విచక్ర వాహనదారుల విధిగా శిరస్త్రాణం ధరించాలన్న ప్రభుత్వ నిర్ణయం అమలుకు రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పాలకవర్గం సిద్ధమైంది. ఇకపై అధ్యాపకులు, విద్యార్థులు, ఇతరుల ద్విచక్ర వాహనంపై శిరస్త్రాణంతో వస్తేనే లోపలికి అనుమతించనున్నారు. ఈ నిబంధన ఫిబ్రవరి ఒకటి నుంచి అమలులోకి రానుంది.

పచ్చదనం, పరిశుభ్రతలో భాగంగా..

173 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పాలకవర్గం ప్రాంగణాన్ని పచ్చదనం, పరిశుభ్రం(గ్రీన్ అండ్ క్లీన్)గా తీర్చిదిద్దాలని తీర్మానించింది. దీనిలో భాగంగా వాకర్స్, క్రీడాకారులు నిర్దేశించిన స్థలంలోనే వాహనాలను నిలపాల్సి ఉంటుంది. ప్రధాన ద్వారం ద్వారా ప్రవేశించే వాకర్స్, ప్రజలు కాలినడకన లోపలికి రావాల్సి ఉంటుంది. క్యాంటీన్ గేటు ద్వారా ప్రవేశించే వారు తమ వాహనాలను అక్కడి నుంచి సరస్వతి విగ్రహ స్తూపం వరకు నిలిపేందుకు అనుమతి ఉంటుంది. కళాశాల సమయంలో అధ్యాపకులు, విద్యార్థులకు తప్ప ఏ ఇతర వాహనాలకు అనుమతి లేదు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజలు సహకరించి తప్పనిసరిగా పాటించాలని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్కే కోరారు.

ఆ సమయాల్లోనే అనుమతి..

కళాశాలలోని అథ్లెటిక్ ట్రాక్‌లో క్రీడాకారులకు మాత్రమే అనుమతి ఉంటుంది. వాకర్స్, సాధారణ ప్రజలకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. ఉదయం 4 నుంచి 8.30 వరకు, సాయంత్రం 5 నుంచి 7.30 వరకు. సెలవురోజుల్లో ఉదయం ఉదయం 4 నుంచి 11 గంటల వరకు అనుమతి ఉంటుంది.

రెండు, నాలుగు శుక్రవారాలు వెహికల్ ఫ్రీ

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఫిబ్రవరి ఒకటి నుంచి కళాశాలలో వెహికల్ ఫ్రీడేగా నిర్ణయించారు. ప్రతి నెలా రెండు, నాలుగు శుక్రవారాల్లో కళాశాలలోకి సిబ్బందితో సహా ఎటువంటి వాహనాలు అనుమతించబడవని ప్రిన్సిపల్ తెలిపారు. ప్లాస్టిక్ వాడకం, ధూమపానం, మద్యపానం వంటివి కళాశాల ప్రాంగణంలో కఠినంగా నిషేధించామన్నారు. ప్రస్తుతం కళాశాల దేశంలోని టాప్ 200 స్థానంలో ఉందని, మరింత మంచి ర్యాంకు సాధించేందుకు, కళాశాలను ప్లాస్టిక్ రహిత గ్రీన్ క్యాంపస్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అభ్యంతరాలు ఉంటే సాయంత్రం 4 నుంచి 6 గంటలలోపు ప్రిన్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

నివాస స్థలం.. క్రమబద్ధీకరణతో సొంతం..!

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

రెవెన్యూ డివిజన్	దరఖాస్తులు
రాజమహేంద్రవరం	669
కొవ్వూరు	128

జిల్లాలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల్లో అభ్యంతరం లేని నివాస స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ మొదలైంది. దీని కోసం జిల్లాలో మొత్తం 797 మంది దరఖాస్తులు చేసుకున్నారు. చాలా చోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించి కొందరు పేదలు నివాసాలు ఉంటున్నారు. ఇటువంటి వారికి కూటమి ప్రభుత్వం భూముల క్రమబద్ధీకరణ పథకం 2025 అమలు చేస్తూ గతేడాదే జీవో విడుదల చేసింది. 2019 అక్టోబరు 15ను ప్రామాణిక తేదీగా తీసుకుని అంతకు ముందు ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూముల్లో అభ్యంతరంలేని నివాస స్థలాల క్రమబద్ధీకరించేందుకు మీ సేవా కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. గతేడాది జనవరి నుంచి డిసెంబరు 31 వరకు దరఖాస్తులు స్వీకరించారు.

అర్హుల జాబితా రూపకల్పన ఇలా..

● తహసీల్దార్ల పర్యవేక్షణలో దరఖాస్తులు పరిశీలిస్తారు.

● అర్హులైన లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించి అభ్యంతరాలు స్వీకరిస్తారు.

● తుది జాబితా సిద్ధం చేసి ఆర్డీవోలకు పంపిస్తారు.

● వచ్చే మేలోగా ఈ ప్రక్రియ పూర్తి చేసి, లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాలు అందిస్తారు.

నిబంధనలు ఇవే..

▲ దరఖాస్తుదారులుగానీ వారి కుటుంబ సభ్యులు ఎవరైనా ఆదాయపన్ను చెల్లింపుదారులై ఉంటే ఆ దరఖాస్తులు తిరస్కరిస్తారు. ▲ గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ.10 వేలు, పట్టణాల్లో రూ.14 వేల మించి ఆదాయం ఉన్నా ఈ పథకానికి అనర్హులవుతారు. ▲ ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు, నీటి పన్ను బిల్లులను పరిగణనలోకి తీసుకుంటారు. ▲ నాలుగు చక్రాల వాహనాలు ఉన్నా, నెలకు 300 యూనిట్ల మించి విద్యుత్తు బిల్లు వచ్చినా, మెట్ట, మాగాణి కింద పది ఎకరాలకు మించి వ్యవసాయ భూమి ఉన్నా అనర్హులే అవుతారు. ▲ లేఅవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, జలవనరుల శాఖ స్థలాలు ఆక్రమించి ఉంటే వాటిని క్రమబద్ధీకరించే అవకాశం ఉండదు.

తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి

నృత్య విభాగాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల , చిత్రంలో వీసీ మునిరత్నం నాయుడు తదితరులు

బొమ్మూరు, న్యూస్‌టుడే: నందమూరి తారకరామారావు స్థాపించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తామని రాజమహేంద్రవరం గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య పేర్కొన్నారు. బొమ్మూరులోని తెలుగు యూనివర్సిటీలో నృత్య, సంగీత పరీక్షల విభాగాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో రహదారి నిర్మాణాలకు రూ.75 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. భాష మరిచిపోతే సంస్కృతి కూడా అంతరించిపోతుందన్నారు. కొత్త భవనాలు, ఇతర సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు పారిశ్రామిక వేత్తలు, విద్యావంతులు, ఇతర దేశాల్లోని తెలుగువారు ముందుకు రావాలన్నారు. వీసీ డా.మునిరత్నం నాయుడు మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధిలో భాగంగా రూ.9.40 కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. డా.రెంటల వెంకటేశ్వరరావు, డా.చిలుకోటి కూర్మయ్య మాట్లాడారు. పరీక్షల నియంత్రణ అధికారిగా డా.ముసుగు శ్రీనివాసరావు నియమితులైనట్లు చెప్పారు.

కడియం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అనిశా సోదాలు

● రూ.1.82 లక్షలు స్వాధీనం

వివరాల వెల్లడిస్తున్న రాజమహేంద్రవరం అనిశా డీఎస్పీ కిశోర్‌కుమార్

కడియం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గం కడియం మండలంలోని కడియం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం రాత్రి తొమ్మిది గంటలకు ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. అనిశా రాజమహేంద్రవరం డీఎస్పీ ఎం.కిశోర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సబ్‌రిజిస్ట్రార్ ఈ.లక్ష్మి ఛాంబర్ డ్రాలో రూ.79వేలు, కార్యాలయంలో రూ.1,03,210 నగదుతో పాటు మొత్తం రూ.1.82లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. డీఎస్పీ ఎం.కిశోర్‌కుమార్ మాట్లాడుతూ అవినీతి ఆరోపణలతో పాటు నిషేధిత జాబితాలోని భూముల రిజిస్ట్రేషన్లతో పాటు ఇతర అనధికార చర్యలకు పాల్పడ్డారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈమె గతంలో కాకినాడ, ప్రత్తిపాడు, కాకినాడ చిట్ రిజిస్ట్రార్, అమలాపురం, పెద్దాపురం కార్యాలయాల్లో పనిచేశారు. అనిశా ఎస్సై విల్సన్, సిబ్బంది పాల్గొన్నారు.

AISHWARYA GROUP OF INDUSTRIES NUTRITION FOR HAPPY LIFE — **JOB OFFERS**

Aishwarya Group is one of the leading rice mills in the industry with its established domestic brands in AP & TG, located at Rajanagaram, East Godavari Dist. invites applications to fill the following vacancies.

SENIOR ACCOUNTANT-1 (Min. 3 yrs. exp. in GST & TDS Returns)

DIGITAL MARKETING & E-COMMERCE EXECUTIVE-1 (Min. 3 yrs. exp.)

Suitable Salary as per skills & experience of the candidates. Interested candidates can apply with the resume to email address: hr@aishwaryagroup.in

మధురమే... మధురమే... మధురమే...
ఈ క్షణములు ఇంకా మధురమే...
పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.

మరిన్ని వివరాలకు :
80085 97607

పాస్ పుస్తకం చూస్తారా.. అవాక్కవుతారు

న్యూస్‌టుడే, రంగంపేట, బిక్కవోలు

పట్టాదారు పాస్ పుస్తకాలపై చిత్రాలు.. వ్యక్తిగత వివరాలు తారుమారయ్యాయి. కొన్నింటిపై ఆధార్ నంబర్లు, ఫోన్ నంబర్లు లేవు.. ఒక మహిళ చిత్రాన్నే వరుసగా ఓ 50 మంది పాస్ పుస్తకాలపై ముద్రించేశారు. ఇవన్నీ బిక్కవోలు, రంగంపేట మండలాల్లో వెలుగులోకి వచ్చాయి. తమ పాస్‌పుస్తకాలపై ఎవరిదో చిత్రం ముద్రితమవడంతో సంబంధిత రైతులు, రైతు మహిళలు అవాక్కయ్యారు. వీటిని సరిచేయకుండా స్థానిక రెవిన్యూ ఉద్యోగులు హడావుడిగా పంపిణీచేసి మమ అనిపించారు.

● పాస్ పుస్తకంలోని మొదటి పేజీని పరిశీలిస్తే తప్పనిసరిగా ఉండాల్సిన ఆధార్ నంబరు లేకుండానే వీటిని సిద్ధంచేశారు.

● బిక్కవోలు మండలం కొంకుదురు, బలభద్రపురం, కొమరిపాలెం తదితర గ్రామాలు, రంగంపేట మండలం ఈలకొలను, దొడ్డిగుంటలో పంపిణీచేసిన పుస్తకాల్లో ఆధార్, చరవాణి నంబర్లు లేకపోవడం.. ఉన్నవాటిలో అంకెలన్నీ తప్పులతో వచ్చాయని భూయజమానులు తలలుపట్టుకుంటున్నారు.

పలికల నాగలక్ష్మి పట్టా పుస్తకంపై ఉన్న చిత్రం — కె.మహాలక్ష్మి పుస్తకంపైనా నాగలక్ష్మి చిత్రం

సర్కారు లక్ష్యానికి తూట్లు

అవినీతి రహిత, భూ సమగ్ర వివరాలతోపాటు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీచేసి భూ యజమానుల కళ్లలో ఆనందం చూడాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వీటి తయారీని చేపట్టింది. కొన్ని చోట్ల క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం కారణంగా తప్పులతో సిద్ధమయ్యాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులు సవరించేందుకు ప్రభుత్వం రీసర్వే చేయించడంతో పాటు గ్రామసభల ద్వారా అభ్యంతరాలను ప్రజల నుంచి స్వీకరించినా కొందరు ఉద్యోగుల అలసత్వంతో మరిన్ని తప్పిదాలు చోటుచేసుకున్నాయి.

రంగంపేట తహసీల్దారు కె.అనసూయను వివరణ కోరగా రీసర్వే సమయంలో సంబంధిత రైతులు అందుబాటులో లేకపోవడంతో తప్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు. వ్యక్తిగత వివరాలు తప్పులతో నమోదైనవారు రెవెన్యూ కార్యాలయంలో సంప్రదిస్తే సవరించి కొత్తవి జారీచేస్తామని వివరించారు.

పదవీవిరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ U.శ్రీనివాసరావు గారు అసిస్టెంట్ P.F. కమిషనర్ రాజమహేంద్రవరం

శ్రీ రాజేష్‌కుమార్ J TANK ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ రాజమహేంద్రవరం

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, అందరి మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న శ్రీ U.శ్రీనివాసరావు గారు, అసిస్టెంట్ PF కమిషనర్ మరియు శ్రీ రాజేష్‌కుమార్ J TANK ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ గార్ల భావిజీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటూ...

EPF STAFF రీజనల్ ఆఫీస్, రాజమహేంద్రవరం

(c) eenadu

కలల కొలువులు వరించిన వేళ

✦ గ్రూప్-2లో విజయం సాధించిన దంపతులు

మండపేట, న్యూస్‌టుడే: ఏడడుగులు నడిచి జీవితాన్ని పంచుకోవడమే కాదు ఓ సమున్నత లక్ష్యం పెట్టుకొని తమ కలల కొలువులనూ సాధించారు ఆ దంపతులు. వారే మండపేటకు చెందిన గొడవర్తి సాయిప్రశాంత్, సత్యశ్రీహరిత. తాజా గ్రూప్-2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైలుగా వీరు ఎంపికయ్యారు. ప్రస్తుతం అదే పట్టణంలోని 3, 9 వార్డు సచివాలయాల అడ్మిన్‌లుగా పని చేస్తున్న వీరి గురించి తెలుసుకుంటే..

సాయిప్రశాంత్, సత్యశ్రీహరి

పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ప్రశాంత్, హరిత ఇరువురూ బీటెక్ ట్రిపుల్‌ఈ చదివారు. 2019లో వీరిరువురూ పోటీపరీక్షలు రాసి సచివాలయాల అడ్మిన్‌లుగా ఎంపికై విధులు నిర్వర్తిస్తున్నారు. వీరి కుటుంబాలకు ముందునుంచి పరిచయాలు ఉండడంతో 2021లో వివాహం జరిగింది. జీవితంలో మరింత ఉన్నత స్థితికి వెళ్లాలనే లక్ష్యం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 2022లో జిల్లా కోర్టులో ఉద్యోగాలకు పరీక్షలు రాసి ఎంపికయ్యారు. అయితే ఆ ఉద్యోగాల్లో చేరకుండా గ్రూప్-2కు సన్నద్ధమయ్యారు. విధులకు మూడు నెలలు సెలవు పెట్టి అభ్యాసన చేశారు. రోజుకు 15 గంటల పాటు సాధన చేసేవారమన్నారు. సబ్జెక్టుల పరంగా ఒకరికొకరు సూచనలు అందించుకునేవారు. తమ శ్రమకు ఫలితం లభించిందని వారు సంతోషం వ్యక్తంచేశారు.

తల్లిదండ్రుల స్ఫూర్తితో..

సాయిప్రశాంత్ తండ్రి గృహనిర్మాణశాఖలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు. తల్లి శ్రీదేవి తాపేశ్వరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు. సత్యశ్రీహరిత తండ్రి గుణ్ణం సత్యనారాయణ విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాగా తల్లి పద్మనారీమణి ప్రయివేటు

రంజీ ఆటగాడు.. గ్రూప్స్‌లోనూ మెరిశాడు

ఈనాడు, రాజమహేంద్రవరం: కాకినాడకు చెందిన రంజీ క్రికెట్ క్రీడాకారుడు కొరిపల్లి శ్రీకాంత్ గ్రూప్-2లో విజయం సాధించి అబ్కారీ శాఖ ఎస్సైగా కొలువు దక్కించుకున్నాడు. 2013 నుంచి 2018 వరకు రంజీ క్రికెట్ మ్యాచ్‌లలో పాల్గొన్న ఆయన ఓపెనర్ బ్యాట్స్‌మన్‌గా గుర్తింపు పొందాడు. ఆ తరువాత ప్రభుత్వ కొలువు సాధించాలన్న లక్ష్యంతో రెండేళ్ల పాటు దిల్లీ వెళ్లి శిక్షణ తీసుకున్నాడు. పలు దఫాలు

శ్రీకాంత్

విఫలమైనా పట్టుదల వీడలేదు. యూపీఎస్సీ పరీక్షల్లో మెయిన్స్ దాటి ఈనెల 25న మౌఖిక పరీక్షకు హాజరయ్యాడు. ఈ ఫలితాలు ఏప్రిల్‌లో వచ్చే అవకాశం ఉంది. ఇంతలో తాజా గ్రూప్-2 ఫలితాల్లో కొలువూ దక్కింది. తండ్రి రమేష్ కాకినాడ, భీమవరం మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించగా, తల్లి గృహిణి. శ్రీకాంత్ 2013లో బీటెక్, 2016లో ఎంబీఏ పూర్తిచేశారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్‌ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్స్‌లు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్

TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM

Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	**మ్యాచ్-1:** సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	**మ్యాచ్-2:** రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 1049 మంది హాజరు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు గురువారం జిల్లాలోని 9 కేంద్రాల్లో జరిగాయి. మొత్తం 1189 మంది విద్యార్థులకుగాను 1049 హాజరయ్యారు. 140 మంది గైర్హాజరయ్యారని ఆర్ఐఓ ఐ.శారద ఒక ప్రకటనలో తెలిపారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,గిండి,చెన్నై-600032.

ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై అదేశాల మేరకు 09-11-2022న సి.పి నెం.69-76 ఆఫ్ 2022 లో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది .తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది) కంపెనీల చట్టం క్రింద సమోదు చేయాబడిన కంపెనీ మరియు బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్‌బిఐ లో కూడా నమోదు చేయాబడిన కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు బ్రాంచ్ ఆఫీస్ **నిడదవోలు** చిరునామా డి.నెం.3-10-4/3, 1వ అంతస్తు, పాటిమీద, రామ్ నగర్, నిడదవోలు: 534 301, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ (ఇకపై సంస్థ/లెండర్‌గా సూచిస్తారు)

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్)యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనరు, కావున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని **28 జనవరి 2026వ తేదీన** స్వాధీనపర్చుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా

1) గ్రంధి వెంకట మణికంఠ తండ్రి:వెంకటరమణాజీ, శ్రీలక్ష్మి గణపతి ట్రేడర్స్ బిజినెస్, నివాస చిరునామా: డి.నెం.5-10-5, జోగయ్య గారి వీధి, నిడదవోలు-534 301, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా.

2)కాకర్ల మధు తండ్రి: మల్లేష్, ఫ్యాన్సీ స్టోర్ బిజినెస్, నివాస చిరునామా: డి.నెం.12-9/1-5, కోటిపల్లి వారి వీధి, రాయి పేట, నిడదవోలు-534 301, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా.

3) గ్రంధి వెంకటరమణాజీ తండ్రి: బంగారి శెట్టి, డి.నెం.5-10-5, జోగయ్య గారి వీధి, నిడదవోలు-534 301, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా.

లోన్ అకౌంట్ నెంబరు:NDVL1TF2107100001 కు డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి **రూ. 30,68,138/-** (అక్షరాల ముప్పై లక్షల అరవై ఎనిమిది వేల నూట ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే)

డిమాండ్ నోటీసు తేది.28.10.2025

ఆస్తి స్వాధీన పర్చుకోబడిన తేది. 28.01.2026

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల ఆస్తుల వివరములు

దస్తావేజు నెం.4011/2021(ఎంఓడి) నిడదవోలు ఎస్.ఆర్.ఓ వారి ప్రకారం గ్రంధి వెంకట మణికంఠ గారు తనఖా ఉంచిన ఆస్తి

పశ్చిమ గోదావరి జిల్లా, నిడదవోలు మండలం ,నిడదవోలు సబ్ జిల్లా, నిడదవోలు మునిసిపల్ ఏరియా, ఆర్.ఎస్ నెం.816/4 నందు TLP No.1078/0004/LP/NIDADAVOLU/2019 ద్వారా ఎ॥ 1.50 సెంట్లు విస్తీర్ణము గల భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చినారు మరియు మునిసిపాలిటి కేటాయించిన డి.నెం.2-2E-2/P నెం.18, అసెస్‌మెంట్ నెం.10780 నందు 279.86 చ॥గ॥ లేదా 233.963 చ॥మీ॥లు విస్తీర్ణము గల ప్లాటు నెం.18 ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తికి హద్దులు: **తూర్పు:** 40 అ॥ వెడల్పు గల లేఅవుట్ రోడ్ 33.00 అ॥, **దక్షిణం:** ప్లాట్ నెం.17 స్థలం 60.20 అ, **పడమర:** గారపాటి దొరబ్బాయ్ యొక్క స్థలము 49.11 అ॥,**ఉత్తరం:**ఇతరుల యొక్క స్థలము 63.11 అ॥.

సాధారణ ప్రజానికమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవి జరపరాదు/అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం: రాజమండ్రి | సం/- అధీకృత అధికారి,
తేది: 28.01.2026 | శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్

జిల్లా ఆర్టీసీకి పురస్కారం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: కార్గో పార్సిల్ డోర్‌డెలివరీ మాసోత్సవాల సందర్భంగా అధిక పార్సిళ్లు డోర్ డెలివరీ చేసి రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచినందుకు జిల్లా ఆర్టీసీకి పురస్కారం లభించింది. విజయవాడలోని ఆర్టీసీ హౌస్‌లో బుధవారం రాత్రి ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావు సమక్షంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీవో) వై.ఎస్.ఎన్.మూర్తి ఈ అవార్డును అందుకున్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ గత డిసెంబరు 20 నుంచి ఈ నెల 19 వరకు నెల రోజుల వ్యవధిలో కార్గో పార్సిల్ డోర్‌డెలివరీలు జరగడానికి ముఖ్యకారకులైన ఆర్టీసీ సిబ్బందికి, పార్సిల్ సేవల వినియోగదారులకు ధన్యవాదాలు తెలిపారు.


మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డీపీటీవో వై.ఎస్.ఎన్.మూర్తి

కేంద్రకారాగారంలో కొండముచ్చు హల్‌చల్

✦ నలుగురు ఖైదీలపై దాడి ✦ పట్టుకుని అటవీశాఖ అధికారులకు అప్పగింత

రాజానగరం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో గురువారం ఓ కొండముచ్చు హల్‌చల్ చేసింది. వివరాల్లోకి వెళ్తే.. ఓ కొండముచ్చు (లంగూర్).. రాజమహేంద్రవరంలోని పలు ప్రాంతాల్లో పలువురిపై దాడి చేస్తూ. . కేంద్ర కారాగారంలోకి ప్రవేశించింది. అక్కడ ఓ నలుగురు ఖైదీలను గీరి గాయపర్చింది. అక్కడి నుంచి ఓ సెల్‌లోకి ప్రవేశించగా బంధించి, అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎఫ్‌ఆర్వో దావీదురాజు, డీఆర్వో చల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలోని వైల్డ్ లైఫ్ రిస్క్ టీమ్ బోనును తీసుకెళ్లి జైలు సిబ్బంది సహకారంతో బంధించి దివాన్‌చెరువు అటవీ ప్రాంతానికి తీసుకొచ్చి వైల్డ్‌లైఫ్ బయోల్యాబ్‌లో ఉంచారు. దానిని రెండురోజులు పర్యవేక్షించి అనంతరం పాపికొండలు ప్రాంతంలో వదిలేస్తామని అటవీ అధికారులు దావీదురాజు, శ్రీనివాసరావు తెలిపారు. గాయపడిన నలుగురు ఖైదీలకు వెంటనే టీకాలు వేయించామని, ఎలాంటి ప్రమాదం లేదని పోలీసులు తెలిపారు.

డ్వాక్రా బృందాల పేరిట మోసం.. నిందితురాలికి రిమాండ్

టి.నగర్: నకిలీ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి, పిఠాపురం బ్యాంకు ఆఫ్ బరోడా శాఖలో రూ. 9.50 కోట్లు స్వాహా చేసిన ఘటనపై సీబీఐ విచారణ జరిపి నిందితురాలు పెదపాటి చిన్నిని కోర్టులో హాజరుపర్చగా రెండు వారాల రిమాండ్ విధించారు. రాజమహేంద్రవరం సీఐడీ అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ గురువారం తెలిపిన వివరాలివీ.. పిఠాపురంలో డ్వాక్రా బృందాల పేరిట మోసం చేయగా, డీఆర్‌డీఏ పీడీ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నిందితురాలిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

ప్రాణం తీసిన చలిమంట

రాజానగరం: చలిమంట అంటుకుని ఒకరు మృతిచెందిన ఘటన రాజానగరంలో చోటుచేసుకుంది. సీఐ ప్రసన్నవీరయ్య గౌడ్ తెలిపిన వివరాలివీ.. రాజానగరానికి చెందిన సిరిమళ్ల బుల్లి అబ్బాయి(48) బుధవారం ఇంటివద్ద చలిమంట వేసుకున్నారు. దుస్తులకు నిప్పు అంటుకుని శరీరానికి తీవ్రగాయాలయ్యాయి. గురువారం స్థానికులు గుర్తించి 108లో జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుని సోదరుడు ఏసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతుడు కొన్నేళ్లుగా ఒంటరిగా నివసిస్తున్నారు. ఘటన జరిగినప్పుడు మద్యం తాగినట్లు భావిస్తున్నారు.

పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధికి భూసేకరణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) ఏర్పాటు కోసం పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ భూములు అందుబాటులో లేనిచోట ప్రైవేటు భూముల సేకరణకు తగు చర్యలు చేపడుతున్నట్లు ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై.మేఘాస్వరూప్ తెలిపారు. గురువారం సాయంత్రం అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై సమీక్షించగా జిల్లా కలెక్టరేట్ వీసీ మందిరం నుంచి ఇన్‌ఛార్జి కలెక్టర్‌తోపాటు డీఆర్వో సీతారామమూర్తి, సీపీవో అప్పలకొండ, జిల్లా సర్వే అధికారి లక్ష్మీనారాయణ, డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు, ఇతర శాఖల అధికారుల పాల్గొన్నారు. అనంతరం ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఆయా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సిబ్బంది చేపడుతున్న కుటుంబాల సర్వే వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 6,39,919 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 50,593 కుటుంబాల సర్వే పూర్తయిందన్నారు. పీ-4 కార్యక్రమం కింద జిల్లాలో 67,801 బంగారు కుటుంబాలను గుర్తించామని, ఇప్పటి వరకు 27,322 కుటుంబాలకు 2,699 మంది మార్గదర్శులను మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు.

నిధుల దుర్వినియోగంపై కార్యదర్శి సస్పెండ్

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి పంచాయతీ కార్యదర్శి నిట్టా రవికిషోర్ రికార్డులు సరిగా నమోదు చేయకపోవడంతో విధుల నుంచి తొలగిస్తూ పంచాయతీ రాజ్ కమిషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో సీహెచ్.నాగార్జునరావు తెలిపారు. పంచాయతీ జనరల్ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.68.79 లక్షలకు సంబంధించి ఎటువంటి బిల్లు పుస్తకాలు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

'కల్తీ నెయ్యి భాగస్వాములను శిక్షించాలి'

కోరుకొండ, న్యూస్‌టుడే: తిరుమల వేంకటేశ్వరుని లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఘటనకు పాల్పడిన ప్రతీ ఒక్కరినీ శిక్షించాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు బీవీఆర్ చౌదరి డిమాండ్ చేశారు. కల్తీ నెయ్యి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ స్థానిక లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శుద్ధీకరణ కార్యక్రమం చేపట్టారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారి చిత్రపటం పట్టుకుని పార్టీ శ్రేణులతో కలిసి గిరిప్రదక్షిణ చేశారు. బీవీఆర్ మాట్లాడుతూ కల్తీ నెయ్యిలో భాగస్వాములు అయిన ప్రతీఒక్కరిపైనా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కంటే కేశవరావు, పుప్పాల వెంకటరత్నం, మార్ని రాము, మార్ని బుజ్జి, కోర్పు బుజ్జి, చిట్టిబాబు, పద్దరాజు, సామ్యూల్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా జిల్లా అధ్యక్షుడు బీవీఆర్ ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	19,000
పాతకాయ: గండేరా	32,500
గటగట	30,000
కొత్తకాయ: గండేరా	30,500
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	143-00
రిటైల్ లైవ్	170-00
డ్రెస్డ్	247-00
స్కిన్‌లెస్	281-00

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో మీడియా పాత్ర కీలకం

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా నిలిచి సమస్యలు వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై.మేఘాస్వరూప్ అన్నారు. కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన గురువారం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ అజెండా, మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు-2025కు సంబంధించిన ముఖ్యాంశాలను జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి, కమిటీ కన్వీనర్ కె.లక్ష్మీనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో అర్హత కలిగిన పాత్రికేయులు 273 మందికి అక్రిడిటేషన్ల మంజూరుకు కమిటీ తొలి సమావేశంలో ఆమోదం తెలిపారు. మొదటి జాబితాలో లేని జర్నలిస్టుల దరఖాస్తులను కూడా సమగ్రంగా పరిశీలించి అర్హత కలిగిన వారికి తదుపరి కమిటీ సమావేశాల్లో అక్రిడిటేషన్లు మంజూరు చేసే విధంగా అవసరమైన చర్యలు చేపడతామని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎల్.చెంచిరెడ్డి, ఆర్టీసీ డీపీటీవో వై.ఎస్.ఎన్.మూర్తి, సహాయ కార్మిక కమిషనర్ బి.ఎస్.ఎం.వలి, డివిజనల్ పీఆర్వో ఎం.లక్ష్మణాచార్యులు, ఇతర అధికారులు, డీఎంఏసీ మీడియా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank A Government of India Undertaking

కాకినాడ మెయిన్-II బ్రాంచ్ (13250) డి.నెం.27-4-10 & 11, టెంపుల్ వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా-533001. ☎ 9440905120

మెస్సర్స్ KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్ట్రెస్సెడ్ లోన్ రుణ బాధ్యతను అర్హత కలిగిన కొనుగోలుదారులకు (అనుమతి పొందిన ARCS/NBFCs/Banks/FIs) ఇ-వేలం ద్వారా బదిలీ చేయడానికి సంబంధించిన ప్రకటన

M/s KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతా యొక్క **తేది.31.12.2025** నాటికి ఫండ్ బేస్డ్ పరిమితిలలో **రూ. 82.20 కోట్లు** (అక్షరాల ఎనభై రెండు కోట్ల ఇరవై లక్షలు మాత్రమే) ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి స్ట్రెస్సెడ్ లోన్ ఋణ బకాయిలను కెనరా బ్యాంక్ బదిలీ చేయడంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) నుండి ఉన్న మార్గదర్శకాల ప్రకారం, అర్హత కలిగిన ARCలు/NBFCలు/బ్యాంకులు/ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ (పాల్గొనుటకు అర్హత కలిగిన వారు) నుండి ఆసక్తి వ్యక్తీకరణ (EOI)ను ఆహ్వానిస్తుంది. "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది" మరియు రికోర్స్ ప్రాతిపదికన లేకుండా ఇ-వేలం ద్వారా నిర్వహించబడును.

కెనరా బ్యాంక్ రుణ బహిర్గతమునకు సంబంధించి ఎటువంటి కార్యాచరణ, చట్టపరమైన లేదా మరే ఇతర రకాల నష్టాలను భరించదు మరియు M/S KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారంటీలను అందించదు. ఆసక్తిగల అర్హత కలిగిన పాల్గొనే వారందరూ ఇ-వేలంలో పాల్గొనడానికి తమ సంసిద్ధతను EOI ద్వారా సమర్పించవలెను మరియు ముందుగా అమలు చేయకపోతే నాన్-డిస్‌క్లోజర్ ఒప్పందాన్ని అమలు చేయాలని అభ్యర్థించవలెను. EOI సమర్పించడానికి ఆఖరి **తేది.03.02.2026.** ఆసక్తిగల బిడ్డర్లు వెబ్ నోటీసు కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయవచ్చు మరియు మరిన్ని వివరాలకు **www.canarabank.com** నందు టెండర్స్‌పై క్లిక్ చేయడం ద్వారా పొందవచ్చు.

ఆసక్తిగల పార్టీలు దిగువ తెలిపిన వ్యక్తులను సంప్రదించవచ్చు.

సంప్రదించు వ్యక్తి	సంప్రదించుట కొరకు	ఇ-మెయిల్ ఐడి
శ్రీ హరి కృష్ణ గొర్రెల	94409 05120	cb13250@canarabank.com
శ్రీ కునిశెట్టి రవి రామ్ కుమార్ రెడ్డి	94906 92659	

ఈ ప్రకటనలో తెలిపిన ఇ-వేలం ప్రక్రియ కాంపిటెంట్ అధికారి తుది ఆమోదానికి లోబడి ఉంటుందని దయచేసి గమనించండి. అంతేకాకుండా, ఈ ప్రకటనలోని ఏవైనా నిబంధనలను రద్దు చేయడానికి, మార్చుటకు, సవరించడానికి లేదా ఉపసంహరించుకోవడానికి మరియు ఏ దశలోనైనా డాక్యుమెంట్‌ను ప్రాసెస్ చేయడానికి మరియు/లేదా అర్హత ఉన్న పార్టీని అనర్హులుగా ప్రకటించడానికి, ఎటువంటి కారణం పేర్కొనకుండా మరియు ఎటువంటి బాధ్యత లేకుండా వెబ్‌సైట్‌లో కొరిజెండమ్‌ను అప్‌లోడ్ చేయడానికి కెనరా బ్యాంక్ హక్కును కలిగి ఉంది మరియు ఈ విషయంలో కెనరా బ్యాంక్ నిర్ణయమే అంతిమమైనది & కట్టుబడి ఉండవలిసినది. ఇది ఆఫర్ పత్రం కాదు మరియు ఎటువంటి హామీ లేకుండా జారీ చేయబడుతోంది.

తేది : 29.01.2026 | జారీ చేసినవారు
ప్రదేశం : కాకినాడ | కెనరా బ్యాంక్, కాకినాడ మెయిన్-II బ్రాంచ్

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

మహీంద్రా బొలెరో అమ్మకం
BS4 పవర్ ప్లస్, 2016-1, 2017-1 మోడల్ జీపులు, ఇన్సూరెన్స్‌తో పాటు మంచి కండీషన్‌లో ఉన్నవి అమ్మకం.
సెల్: 80085 77055

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

REAL ESTATE

FLAT FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి A.V.అప్పారావు రోడ్, హోతా అపార్ట్‌మెంట్ నందు 4th ఫ్లోర్, 1300 sft.తో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Cont: 98851 82137.

EENADU for Advertisement Contact: 8008597607

PLOT FOR SALE

GENERAL

556 Sq.yds plot for sale in Chollangi- 4km from Kakindada. right off KKD-YNM road. Call: 8121027798. No brokers

INDUSTRIAL PLOTS available for sale at APIIC Industrial Estate, Dowlaiswaram, East Godavari District. Contact: 96766 11234.

RJY, గాడాలఎయిర్‌పోర్ట్ మెయిన్ రోడ్ నుండి **3వ** స్థలం E/W ఫేసింగ్‌తో 106గ॥, 210గ॥ DTCP స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. Note: IT returns, శాలరీ స్లిప్స్ అక్కర్లేదు. ✆ 79812 81359, 89190 84655

JOBS

WANTED following Persons for Hospital, Rjy. 1.Gynaecologist MD/ DGO, 2. Nurses: B.Sc Nursing/ GNM/ ANM, 3. Receptionist, 4.Branch incharge MBAor degree having exp in Medical field, 5.PRO, 6.Comp. Operator: having full computer knowledge send resume whatsapp to 7674999906/08

తణుకు- లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూం)లో పని చేయుటకు లేడీ క్యాషియర్, సేల్స్ టెలికాలర్, సర్వీస్ టెలికాలర్ కావలెను. కాంటాక్ట్ సెల్: 96667 14613.

వంటమనుషులు(ఆడ), వాచ్‌మెన్ ఫ్యామిలీ పనిచేయుటకు కావలెను. వసతి కలదు. జయశ్రీ గార్డెన్స్, ఏవీఏ రోడ్, రాజమండ్రి, ✆ 7095223216, 9494158858.

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రిప్యూటెడ్ మేట్రిమోనియల్ కన్సల్టెన్సీ రాజమండ్రి బ్రాంచి కొరకు. ఫోన్: 9959982229.

RJY, దేవీచౌక్ శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవంగల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 99898 76799

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-15** పైఅనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాటం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే : నెల్లిమర్ల అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాటం తీవ్రతరం చేస్తామని ఐఎఫ్‌టీయూ నాయకులు స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఆర్యాపురంలోని అడిది సెంటర్లలో ఐఎఫ్‌టీయూ నగర కమిటీ ఆధ్వర్యాన నెల్లిమర్ల అమరవీరుల 32వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలిత వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళిఅర్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఏవీ రమణ, కోరాడ అప్పారావు, సత్తిబాబు, జోజి పాల్గొన్నారు.

ఖాతాదారులకు ఉచిత వైద్య పరీక్షలు

కంబాలచెరువు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని సౌత్ ఇండియన్ బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని టి.నగర్‌లో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నగరంలోని మ్యాక్సీ విజన్ నేత్ర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది 90 మంది ఖాతాదారులకు మధుమేహం, బీపీ, కంటి, దంత పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎం.రాకేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, పార్టీ నాయకులు

శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వైకాపా

• ఎమ్మెల్యే ఆదిరెడ్డి

టి.నగర్, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో పాలు లేకుండా తయారు చేసిన నెయ్యి తిరుమలకు సరఫరా చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విమర్శించారు. కూటమి నాయకులతో కలిసి ఆయన గురువారం ఆర్యాపురం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని శుద్ధి చేసి పూజలు నిర్వహించారు. తొలుత సీతంపేట నుంచి ర్యాలీగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుమల లడ్డూ కల్తీపై గట్టిగా అనుమానం వ్యక్తం చేశామన్నారు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో సిట్ దర్యాప్తులో నిజం నిగ్గుతేలిందన్నారు. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారన్నారు. వైకాపా నేతలు దీనికి ఏం సమాధానం చెబుతారన్నారు. తిరుమలను అక్రమార్జనకు ఒక ఆదాయ వనరుగా మార్చుకుని, అప్పటి నేతలు జేబులు నింపుకొన్నారన్నారు. పాదయాత్రలు చేస్తే అధికారం వస్తుందని జగన్ రెడ్డి పగటి కలలు కంటున్నారన్నారు.

చిరు వ్యాపారులకు ఆర్థిక చేయూత

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

• 'పీఎం స్వనిధి-2.0' ద్వారా రూ.4.82 కోట్ల రుణాల అందజేత

• మరో రూ.57 లక్షల మేర మంజూరుకు 244 మంది అర్హుల గుర్తింపు

తోపుడు బండ్లు, సైకిళ్లపై కూరగాయలు, పండ్లు, పాలు, పువ్వులు, పచ్చళ్లు, బొమ్మలు వంటివి నగర వీధుల్లో విక్రయిస్తూ జీవనోపాధి పొందే వ్యాపారులు(స్ట్రీట్ వెండర్స్) తమ కార్యకలాపాలు మరింత విస్తరించుని ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తోంది. ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి(పీఎం స్వనిధి- 2.0) పథకం ద్వారా పూచీకత్తులేని రుణాలు మంజూరు చేస్తూ వారికి తోడ్పాటు అందిస్తోంది.

అయిదు నెలల వ్యవధిలో...

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు నుంచి పీఎం స్వనిధి 2.0 కింద నగరంలో మొత్తం 3,900 మంది వీధివ్యాపారులకు పూచీకత్తులేని రుణాలు అందించాలనేది లక్ష్యంగా కాగా ఇప్పటి వరకు 2,070 మందికి రూ.4.82 కోట్ల మేర రుణాలు అందించినట్లు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ టి.కనకరాజు, సిటీ మిషన్ మేనేజర్(సీఎంఎం) రామలక్ష్మి చెబుతున్నారు. వీరిలో మొదటిసారి రూ.15 వేల చొప్పున రుణాలు పొందిన వారు 1,360 మంది ఉండగా వీరికి వివిధ బ్యాంకుల ద్వారా మొత్తం రూ.2.04 కోట్లు అందించారు. రెండోసారి రూ.25 వేలు చొప్పున 305 మందికి రూ.76 లక్షలు, మూడోసారి రూ.50 వేలు చొప్పున 405 మందికి రూ.2.02 కోట్లు అందించినట్లు అధికారులు చెబుతున్నారు. ఇదికాక మరో 244 మందికి రూ.57 లక్షల మేర రుణాల మంజూరుకు ఎంపిక చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

క్రెడిట్ కార్డుల జారీ..

నగర పరిధిలోని వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి 2.0 ద్వారా రుణాల చెక్కులతోపాటు కొత్తగా క్రెడిట్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభించారు. దీని వల్ల చిరువ్యాపారులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెరగడంతోపాటు వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన పనిలేకుండా పీఎం స్వనిధి ద్వారా పూచీకత్తు లేకుండా పొందే రుణాలతో పాటు అదనంగా కూడా బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు అవకాశముంటుందని మెప్మా అధికారులు చెబుతున్నారు. డిజిటల్ లావాదేవీల ద్వారా రుణం చెల్లించిన వారికి వడ్డీ రాయితీ కూడా ఉంటుందన్నారు. ఇప్పటికే నగరంలోని పలువురు వీధి వ్యాపారులకు ఆయా బ్యాంకుల ద్వారా క్రెడిట్ కార్డు జారీ చేసినట్లు చెబుతున్నారు. ఎవరైనా వీధివ్యాపారులు క్రెడిట్ కార్డులు పొందాలనుకుంటే మెప్మా కార్యాలయంలో అధికారులను సంప్రదించవచ్చని చెబుతున్నారు.

వీధి వ్యాపారులకు ఇటీవల స్వనిధి రుణాల చెక్కు అందిస్తున్న అధికారులు

మొదటిసారి రూ.15 వేల చొప్పున..

రాజమహేంద్రవరం నగర పరిధిలో మహిళలు, పురుషులు కలిపి 12 వేల మంది వరకు వీధి వ్యాపారులు ఉన్నారు. వీరిలో చాలామందికి ఇప్పటికే గుర్తింపు కార్డులు(ఐడీ)లు కూడా జారీ చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వరంలో పీఎం స్వనిధి 2.0 ద్వారా వివిధ బ్యాంకుల నుంచి వీరికి రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకంలో మొదటిసారి రుణం పొందేవారికి రూ.15 వేలు చొప్పున అందిస్తుండగా ఇది తిరిగి బ్యాంకులకు చెల్లించి రెండోసారి రుణం తీసుకునే వారికి రూ.25 వేలు చొప్పున, అదే మూడోసారి రుణం తీసుకునే వారికి రూ.50 వేలుచొప్పున అందిస్తున్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ఏవీఏ రోడ్డు: నగరంలోని ఇన్నీసుపేటలో కొలువైన వరలక్ష్మి దేవి ఆలయం 43వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగ అలంకరించారు. అమ్మవారికి వేకువజామున పంచామృత అభిషేకాలు, భక్తులచే కుంకుమ పూజలు, లక్ష్మీ గణపతి హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

కందుకూరి వసతి గృహాన్ని అప్పగించాలి

శ్యామలా సెంటర్: కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాలను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్మోహన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కందుకూరి ఆశయాలకు తూట్లు పొడిచేలా ఉన్న హితకారిణి సమాజం వైఖరిని ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల వసతిగృహాన్ని కళాశాలకు అప్పగించాలన్నారు. జీవో నంబరు 42 ప్రకారం కందుకూరి విద్యాసంస్థలను, ఆస్తులను ప్రభుత్వానికి అప్పగించాలన్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం జరిగే రౌండ్‌టేబుల్ సమావేశంలో విద్యార్థి, యువజన, ప్రజా దళిత సంఘాల్ని, రాజకీయ నాయకుల్ని పార్టీలను కలుపుకొని ఐక్య కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.భాస్కర్, ఎన్.రాజా, కమిటీ సభ్యులు కె.జ్యోతిర్మయి, ఎస్.కనక, శివబాలాజీ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

మోరంపూడి, న్యూస్‌టుడే: కవలగొయ్యి గ్రామంలోని ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి.వి.హేమల్ క్రికెట్ అండర్-17 విభాగంలో రాష్ట్రజట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శేషగిరిధర్ గురువారం తెలిపారు. గతంలో ఆ బాలుడు అండర్-16 విభాగంలో పశ్చిమగోదావరి జిల్లా జట్టులో, అండర్-17 విభాగంలో తూర్పుగోదావరి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు పదోన్నతులు

పదోన్నతి పొందిన క్యాడెట్లతో ప్రిన్సిపల్, అధికారులు

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ గర్ల్స్ క్యాడెట్ల పదోన్నతి కార్యక్రమం గురువారం సెమినార్ హాలులో జరిగింది. క్యాడెట్ల క్రమశిక్షణ, క్యాంపుల్లో వారు చూపిన ప్రతిభ, నాయకత్వ లక్షణాలను గుర్తించి సీనియర్ అండర్ ఆఫీసర్, జూనియర్ అండర్ ఆఫీసర్, సార్జంట్ ర్యాంకులను ముఖ్య అతిథిగా పాల్గొన్న త్రీ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ హెచ్ఎస్ మాణిక్, ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే చేతుల మీదుగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ర్యాంకులు పొందినవారు తోటి క్యాడెట్లకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ర్యాంకు అనేది అధికారమే కాదని, అదనపు బాధ్యతని కర్నల్ హెచ్ఎస్ మాణిక్ గుర్తు చేశారు. క్రమశిక్షణతో కూడిన జీవితం ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు లెఫ్టినెంట్ డాక్టర్ ఈసూబ్ బాషా, డాక్టర్ కె.అనూష, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

రవాణాశాఖ అధికారుల వాహన ర్యాలీ

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖా అధికారులు గురువారం దివాన్‌చెరువు నుంచి బొమ్మూరు వరకు వాహన ర్యాలీ నిర్వహించారు. రహదారి భద్రతపై అవగాహన, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు, ఎంవీఐలు సీహెచ్. సంపత్ కుమార్, రవికుమార్, రామ్ నారాయణ, పోలీసు సిబ్బంది, ఎన్‌హెచ్ఏఐ, సేఫ్ వే కన్స్ట్రక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

ధవళేశ్వరం: ఆల్కట్‌గార్డెన్స్ శ్రీకన్నమాంబ అమ్మవారి ఆలయ నూతన పాలకవర్గం భక్తులకు మెరుగైన సేవలందించాలని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. గురువారం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల నాటికి అన్ని ఆలయాలను అభివృద్ధి చేస్తామన్నారు. భక్తుల పట్ల నిబద్ధత, ఆలయాల పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ ఉన్నవారిని మాత్రమే ఆలయ కమిటీ పాలక వర్గంలోకి ఎంపిక చేస్తున్నామన్నారు. నూతన కమిటీ ఛైర్మన్ దల్లి అప్పలరెడ్డితో పాటు డైరెక్టర్లుగా సత్యవతి, దుర్గనాగమల్లేశ్వరి, రుద్రశివశంకరరాజు, వెంకటరమణారెడ్డి, ఫణిరాజకుసుమ కళ్యాణి తదితర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర హెల్త్‌వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్‌కిరణ్, తెదేపా నాయకులు మజ్జి పద్మావతి, పందూరి అప్పారావు, మాధవీలత, హరినాథ్‌రెడ్డి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లపై సమీక్ష

మాట్లాడుతున్న కమిషనర్ రాహుల్ మీనా

టి.నగర్: మహాశివరాత్రికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇతర ప్రాంతాల నుంచి స్నానాల ఆచరించేందుకు గోదావరికి రానున్న నేపథ్యంలో ఘాట్ల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మెరుగైన పారిశుద్ధ్యం, తాగునీరు, దుస్తులు మార్చుకొనేందుకు గదులను ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ నియంత్రణపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ ఘాట్ వద్ద సిబ్బందిని ఏర్పాటు చేయాలని , మూడు షిఫ్ట్‌ల్లో విధులు నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ వెంకట రమణ, కార్యదర్శి శైలజవల్లి, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఈ రీటా తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సత్రం కూల్చివేత దారుణం

రాజమహేంద్రవరం సాంస్కృతికం : శ్రీశైలం కరివేన బ్రాహ్మణ సత్రం కట్టడాలను అర్థాంతరంగా కూల్చివేయడాన్ని నిరసిస్తూ ఇందుకు బాధ్యుడైన అధికారి చంద్రశేఖరరెడ్డిని సస్పెండ్ చేయాలని తూర్పు గోదావరి జిల్లా బ్రాహ్మణ మిత్ర సేవా సంఘం అధ్యక్షుడు మాదిరాజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ వేదపాఠశాల, శివాలయం, గోశాల నిర్వహిస్తున్న సత్రం సరిహద్దు గోడను ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేత నిర్ణయం బ్రాహ్మణులు, హిందూ సంస్థలపై కక్ష సాధింపు చర్యగా భావిస్తున్నామన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

CHANGE OF NAME

I, CHIKKALA VEERABHADRARAO, S/o Venkata Ramana, Resident of D.No.53-9-8/3, Rajendra Nagar, Pannendu Kulayila Veedhi, Rajahmundry Urban, E.G.Dist, A.P-533101 Bearing My Passport No.T8541390. Due to mistake, in my Passport, my name is noted as "CHIKKALA VEERABHADRA RAO" instead of "CHIKKALA VEERABHADRARAO".

నడకదారుల్లో ఆటంకాలు

నగరంలో పాదచారులు ఏమాత్రం అప్రమత్తంగా లేకున్నా ప్రమాదాలకు గురయ్యే అవకాశముంది. పలు ప్రాంతాల్లోని నడకదారులు చిరు వ్యాపారులకు అడ్డాగా మారడం, సామగ్రి, వ్యర్థాలు నిల్వ చేస్తుండడమే ఇందుకు కారణం. ఉపయోగించగా మిగిలిన విద్యుత్ స్తంభాలు, రాతి పలకలను సంబంధిత సిబ్బంది అక్కడున్న నడకదారిలో వదిలేస్తున్నారు. చెత్త చెదారానిదీ ఇదే పరిస్థితి. వీటిని చూసుకోకుండా ముందుకెళితే ప్రమాదాలు తప్పవు. నడకదారులపై వేసిన వీటితోపాటు ఆక్రమణలు తొలగించి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావల్సిన బాధ్యత అధికారులపై ఉంది. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

రోడ్డు ఇలా.. రాకపోకలు ఎలా?

నగరంలోని మదన్‌సింగ్‌పేట కర్రల వంతెన వైపు వెళ్లే మార్గమిది. దీనిని ఆక్రమించి పాత ఇనుప సామగ్రి, రేకులు పెడుతుండటంతో అటుగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ మూడు ఎస్సీపేటలు ఉన్నాయి. ఎవరైనా అనారోగ్యం బారిన పడితే ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు కనీసం అంబులెన్సు వచ్చే పరిస్థితి లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, వీఎల్‌పురం

పలకలు తొలగి.. ప్రమాదాల భయం

నగరంలోని వి.ఎల్.పురం ప్రాంతంలోని వినాయక మందిరం వెనుక వీధుల్లో డ్రెయినేజీలపై పలకలు తొలగించి కనిపిస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో కళాశాల ఉండడంతో నిత్యం విద్యార్థులు, వాహనాలతో రద్దీగా ఉంటుంది. కాలువపై పలకలు సరిగా లేకపోవడంతో చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. వాహనదారులు, పాదచారులు అప్రమత్తంగా లేకపోతే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ప్రకటన

రెడ్డి సందీప్, S/o రెడ్డి అప్పలనాయుడు, వయస్సు - 27 సంవత్సరాలు, డోర్ నెం.301 B, వి.ఎల్.పురం, భరత్ నగర్ 4వ వీధి, రాజమహేంద్రవరం అర్బన్, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-533103.

నేను మొబైల్స్ మరియు ఎలక్ట్రానిక్స్ వ్యాపారం చేస్తూ ఉంటాను. దాని నిమిత్తమై బ్యాంక్ గ్యారంటీ నిమిత్తం నా చెక్ బుక్కులోని చెక్కులు సంతకం చేసి పెట్టుకొంటాను.

ది.13-01-2026 నాడు నేను నా బంధువుల ఇంటికి వెలుతుండగా నా బ్యాగ్ పోయినది. అందులో నా పాన్‌కార్డు, ఆధార్ కార్డు మరియు HDFC బ్యాంక్ సంతకం చేసి ఉన్న చెక్కు బుక్ లీవ్స్ -3 వాటి సీరియల్ నెం. 000001, 000002, 000003, 000004 పోయినవి. ఆ బ్యాగు నిమిత్తం నేను మరియు నా కుటుంబసభ్యులు ఎంత వెతికినా దొరకలేదు. కావున సదరు చెక్కు నెంబరులపై ఎటువంటి లావాదేవీలు జరిగినను నా ప్రమేయం లేదని తెలియజేయడమైనది. సదరు చెక్కులపై ఎటువంటి లావాదేవీలు జరిగినను అవి చెల్లుబాటు కాబోవు అని అట్లు చేసినచో మా క్లయింట్ తీసుకోబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులుగుదురని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

S.FATHIMA BATUL, Advocate
28-21-3, Jampeta Market,
Rajamahendravaram, Cell: 99632 57565

శివరాత్రి ఉత్సవాలకు రాట ముహూర్తం

మార్కండేయస్వామి ఆలయం వద్ద రాట ముహూర్తం చేసిన అర్చకులు, ధర్మకర్తలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలకు రాజమహేంద్రవరం గోదావరి గట్టున ఉన్న ఉమా మార్కండేయస్వామి ఆలయం వద్ద గురువారం పందిరి రాట ముహూర్తం చేశారు. ఆలయ ప్రధానార్చకులు పెద్దింటి నీలకంఠశర్మ రాటకు పసుపు కుంకుమలు రాసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు బంగారు దీపిక, గొంగాడ సురేష్, బూడిద గౌతమి, బ్రింగుమళ్ల పద్మావతి, పెండ్యాల నాగేశ్వరరావు, సేనాపతి సత్యనారాయణ, గ్రంధి సువర్చల, పుచ్చల లీలావతి తదితరులు హాజరై రాటముహూర్తం చేశారు. ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కనుల పండువగా శ్రీవారి కల్యాణం

కల్యాణ వేడుక తిలకిస్తున్న భక్తులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం కంబాలచెరువు సమీపంలోని దేవాదాయ ధర్మాదాయశాఖ అధీనంలోని వేంకటేశ్వర మఠంలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం ఉదయం నిత్యహోమం, బలిహరణ, తీర్థప్రసాద వినియోగం, విశేష పూజలు జరిగాయి. సాయంత్రం శ్రీనివాస యతిరాజ గోష్ఠి వారిచే విష్ణు సహస్రనామ పారాయణం పఠించారు. ఆలయ అర్చకులు ఖండవిల్లి పవన్ కుమార్ ఆచార్యులు నిర్వహణలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై 7 గంటలకు దేవేరీ సమేత శ్రీవారి కల్యాణ వేడుక కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

వైభవంగా నృసింహ స్వామి చక్రస్నానం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : కోరుకొండ రోడ్డులోని సింహాచలనగర్ శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి క్షేత్రంలో చందన యాత్రా మహోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో ఆరాధన, హోమాలు, చందన రూపంలో స్వామివారికి నిత్యరూప దర్శన సేవ జరిగాయి. ఆలయ ధర్మకర్తలు కాలెపు సూర్యసింహాచలం, నాగేశ్వరరావు దంపతుల పర్యవేక్షణలో అర్చకుడు అవసరాల శ్రీకిరణ్‌స్వామి నిర్వహణలో స్వామివారి చక్రస్నానం జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు.

స్వామివారి చక్రస్నాన వేడుక

పాల్గొన్న భక్తులు

2న కోరుకొండ తీర్థం ఏర్పాట్లపై సమావేశం

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవాల(కోరుకొండ తీర్థం) ఏర్పాట్లపై వచ్చేనెల 2వ తేదీన సమన్వయ కమిటీ సమావేశం జరుగుతుందని అన్నవరం దేవస్థానం ఈవో వి.త్రినాధరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధ్యక్షతన జరిగే సమావేశంలో దేవస్థానం అన్ని విభాగాల అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావలసిందిగా కోరారు.

చికిత్స పొందుతూ జనసేన నేత మృతి

• వైద్యుల నిర్లక్షమే కారణమని బంధువుల ఆందోళన

టి.నగర్, న్యూస్‌టుడే: ఆత్రేయపురం జనసేన పార్టీ అధ్యక్షుడు యాతం శ్రీనివాస్ అలియాస్ అబ్బీష్ (42) అనారోగ్యంతో రాజమహేంద్రవరంలో ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేస్తుండగా వికటించి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వెన్నెముక సమస్యతో ఆయనను ఇక్కడి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్యులు పరిశీలించి శస్త్రచికిత్స అవసరమని తెలిపారు. బుధవారం రాత్రి శస్త్రచికిత్స చేస్తుండగా వికటించి ఆయన మృతి చెందినట్లు తెలుస్తుంది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఆయన చనిపోయినట్లు ఆరోపిస్తూ బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకొన్న పోలీసులు అక్కడకు చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కాలువలు.. ప్రమాద ఘంటికలు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

రక్షణ వలయాలు లేక రాజమహేంద్రవరంలో మురుగు కాలువలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఏ మాత్రం అదుపుతప్పినా అందులోపడి గాయాలపాలవుతున్నారు. కొన్ని సందర్భాల్లో మృత్యువాత పడుతున్నారు. గతంలో ఆవ ప్రాంతంలో ఓపెన్ కాలువలో పాఠశాల నుంచి ఇంటికొస్తున్న బాలిక, సాయి మార్గ్‌లో నిర్మాణంలో ఉన్న కాలువలో అదుపుతప్పి పడి ఒక వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే. ఇటువంటి ఘటనలను దృష్టిలో పెట్టుకునైనా బహిరంగ కాలువలకు రక్షణ వలయాలను నిర్మించాల్సిన అవసరం ఉంది. రానున్న పుష్కరాలకు ఇతర ప్రాంతాల నుంచి యాత్రికులు రానున్నారు. ఈ నేపథ్యంలో కాలువల వ్యవస్థను ఆదునికీకరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఎక్కడెక్కడంటే..

నగరంలో 630 కి.మీ మేర కాలువల వ్యవస్థ ఉంది. వాటిలో 140 కి.మీ మేర ప్రధాన కాలువలున్నాయి. ముఖ్యమైన కాలువలకు ఎటువంటి పైకప్పులు లేకపోవడంతో ప్రమాదకరంగా మారుతున్నాయి. • ఆర్యాపురం నుంచి ఆదెమ్మదిబ్బ, నటరాజ్, జయరామ్ థియేటర్ మీదుగా ఎన్ఆర్‌జీసీ ప్లాంటుకు వెళ్లే కాలువపై కప్పు ఏర్పాటు చేయకుండా వదిలేశారు. గతంలో పశువులు, రాత్రి సమయంలో వృద్ధులు అదుపు తప్పి పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఆర్యాపురం చెరువును ఆనుకొని ఉన్న ప్రధాన కాలువలో సైతం ఇటువంటి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. • లాలాచెరువు నుంచి దిగువకు వై-జంక్షన్‌కు వచ్చే ప్రధాన కాలువ కొంత మేర ఓపెన్‌గానే వదిలివేశారు. ఇది రోడ్డును ఆనుకుని ఉంది. ఇక్కడ కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. • కోరుకొండ రోడ్డులో ఉన్న కాలువకు అక్కడక్కడా ఖాళీలు వదిలేశారు. ప్రధాన రహదారి కావడంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు జారి పోయే ప్రమాదం ఉంది. • కోటిపల్లి బస్టాండ్ నుంచి వెళ్లే రాతి ఛానల్, ఆవ ఛానల్ కూడా ఓపెన్‌గా ఉంది.

కాలుష్య నియంత్రణ మండలి హెచ్చరించినా..

వాస్తవానికి జాతీయ కాలుష్య నియంత్రణ మండలి గత పుష్కరాలకు రాజమహేంద్రవరంలో పర్యటించిన సందర్భంలో బహిరంగ కాలువలపై నివేదిక అందజేసింది. కాలువలు ఓపెన్‌గా ఉండడం వల్ల కాలుష్య తీవ్రత పెరుగుతుందని, పైగా ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. తక్షణం భూగర్భ కాలువలను నిర్మించాలని ఆదేశించింది. అప్పట్లో భూగర్భ కాలువల నిర్మాణం నిమిత్తం ప్రతిపాదనలు చేసినప్పటికే పనులు పట్టాలెక్కలేదు. భారీగా నిధులు సేకరించాల్సి ఉండడంతో పక్కన పెట్టారు. పుష్కరాలకు నగరానికి వచ్చే భక్తులకు కూడా బహిరంగ కాలువలు ప్రమాదకరంగా ఉన్నాయి. తెలియని ప్రాంతంలో అదుపుతప్పితే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి బహిరంగ కాలువలకు రక్షణ వలయాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

నగరంలో రక్షణ కొరవడిన ఓ కాలువ

ప్రకటన

నా క్లయింటు తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, పి& టి కాలనీ యస్ ఆర్ ఆర్కేడ్ ఫ్లాట్ నెం F-1 దు, డోరు నెం. 59-8-4దు కాపురస్తులు నాగులపల్లి అమృత్ సాయి కుమార్ గారి భార్య బంక లక్ష్మీ కృష్ణ గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు ముప్పిడి లక్ష్మీనారాయణ రెడ్డి గారి కుమారుడు ముప్పిడి చైతన్య రెడ్డి గారికి ది 24-08-2020న వారి తల్లి గారైన ముప్పిడి ప్రమీలా రాణి గారు వారి పేరున దాన సెటిల్మెంటు దస్తావేజు వ్రాయించి రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం నెం 5138/ 2020 రుగా రిజిస్టర్ చేయించి ఇచ్చిన దస్తావేజు రీత్యా వారికి దఖలు పడిన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన రి.స.నెం 127 & 129ర్లు దాఖలా య.11.00ట్లు భూమిని దూళిపూడి మహాలక్ష్మమ్మ గారు వగైరాలు లేఅవుట్ చేయించిన లేఅవుట్ ప్లాను దాఖలా ప్లాటులలో ప్లాటు నెం 28రు దాఖలా చ॥గ॥600 లు స్థలమును క్రయం పొందుటకు ఏర్పాట్లు చేసుకొనుచున్నారు.

అయితే సదరు ఆస్తి ముప్పిడి ప్రమీలా రాణి గారు ది.19-03-1984న త్రిచూరి వెంకటేశ్వర రాధాకృష్ణన్ గారి కుమారుడు రాధాకృష్ణన్ వెంకటేశ్వరన్ గారి వద్దనుండి క్రయం పొంది రాజమండ్రి సబు రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం నెం 1835/1984 రుగా రిజిస్ట్రీ కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా ఆమెకు దఖలు పడి ఆమె సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవిస్తూవుండగా సదరు ముప్పిడి ప్రమీలారాణి గారిని Misrepresentation చేస్తూ కొప్పుల సత్యనారాయణ గారి కుమారుడు (1) కొప్పుల శ్రీనివాస్ మరియు కిల్లారి అప్పల నాయుడు గారి కుమారుడు (2) కిల్లారి సత్తిబాబు గార్లు వార్ల పేరున స్వాధీన క్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ పొంది రాజమండ్రి సబు రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం నెం 3774/2020 రుగా రిజిస్ట్రీ పొందగా సదరు మోసపూరిత విషయమును ముప్పిడి ప్రమీలా రాణి గారు గ్రహించి సదరు ముప్పిడి ప్రమీలా రాణి గారు మరియు (1) కొప్పుల శ్రీనివాస్ మరియు కిల్లారి అప్పల నాయుడు గారి కుమారుడు (2) కిల్లారి సత్తిబాబు గార్లు కలసి జాయింటుగా ది 19-08-2020న సదరు స్వాధీన క్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజును రద్దు పరచుకొంటూ రద్దు దస్తావేజు వ్రాయించుకొని రాజమండ్రి సబు రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం నెం 5053/2020 రుగా రిజిస్ట్రీ కాబడిన దర్మిలా సదరు ముప్పిడి ప్రమీలా రాణి గారు వారి కుమారుడు అయిన ముప్పిడి చైతన్య రెడ్డి గారి పేరున ది 24-08-2020న దాన సెటిల్మెంటు దస్తావేజు వ్రాయించి రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం నెం 5138/2020 రుగా రిజిస్ట్రీ చేయించి ఇచ్చియున్నారని తెలియజేయుచున్నారు.

అయితే సదరు దస్తావేజు గురించి గానీ, పైన తెలిపిన ఆస్తి గురించి గానీ, మరి ఎవ్వరికైన సదరు ఆస్తిపై హక్కులు ఉన్నవని గానీ, ఎవ్వరికైనా ఎట్టి తనఖాలు, ఛార్జిలు గాని, ఏవిధమైన అభ్యంతరములు, హక్కులు, ఆక్షేపణలు గానీ వున్న ఎడల ఈ ప్రకటన తేదీ నుండి పది (10) రోజులలోగా నాకు గానీ, నా క్లయింటుకు గానీ, లిఖితపూర్వకముగా తెలియజేయవలెను. తదుపరి వచ్చు CLAIMS మున్నుల్ని ఖైండ్ చేయువు అని, నా క్లయింటు సదరు ఆస్తిపై ఎట్టి అభ్యంతరములు లేవు అని భావించి సదరు ఆస్తిని వారి వద్ద నుండి క్రయం పొంది విక్రయ దస్తావేజులు పొందుదురు అని ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

రాజమహేంద్రవరం, ది.28-01-2026.

పుట్రేవు ఉపేంద్ర కుమార్
అడ్వకేట్, రాజమహేంద్రవరం
సెల్: 83309 83308

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాటం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: నెల్లిమర్ల అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాటం తీవ్రతరం చేస్తామని ఐఎఫ్‌టీయూ నాయకులు స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఆర్యాపురం లోని అడిది సెంటర్లలో ఐఎఫ్‌టీయూ నగర కమిటీ ఆధ్వర్యాన నెల్లిమర్ల అమరవీరుల 32వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత నెల్లిమర్ల అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఏవీ రమణ, కోరాడ అప్పారావు, సత్తిబాబు, జోజి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ జేపీబీ నటరాజన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో నూతన విద్యుత్తు ఉపకేంద్రం పనుల నిమిత్తం సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. జీఎస్‌ఎల్ ఆసుపత్రి, బ్రిడ్జి కౌంటీ, గైట్ కళాశాల, నన్నయ విశ్వవిద్యాలయం, బీపీసీఎల్ పెట్రోల్ బంకు, కోల్డ్ స్టోరేజీ, తదితర సర్వీసులకు విద్యుద్దు ఉండదన్నారు.

నైపుణ్య శిక్షణ... ఉపాధికి రక్షణ

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: యువత ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా అడుగులు వేసేందుకు రాజమహేంద్రవరం ఆల్కట్ గార్డెన్స్‌లోని యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ బాసటగా నిలుస్తోంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ సంయుక్తంగా వివిధ కోర్సులలో నిరుద్యోగ యువతకు స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. శిక్షణా కాలంలో ఉచిత వసతి భోజన సదుపాయం కల్పిస్తున్నారు. శిక్షణ పూర్తయిన తరువాత కేంద్రప్రభుత్వం, శిక్షణసంస్థ నుంచి రెండు ధ్రువపత్రాలు ఇస్తారు. రుణసాయం అందించి స్వయం సంవృద్ధి సాధించే వరకు రెండేళ్ల పాటు బాసటగా నిలుస్తున్నారు.

కంప్యూటర్‌లో శిక్షణ పొందుతున్న మహిళలు

ఏం నేర్పిస్తారు.. ✦ పురుషులకు సెల్‌ఫోన్ రిపేర్, ఏసీ, రిఫ్రిజరేటర్, హౌస్ వైరింగ్, కంప్యూటర్ టాలీ, డీటీపీ, సీసీ కెమెరా ఇన్‌స్టాలేషన్‌లో శిక్షణ ఇస్తున్నారు. ✦ వ్యక్తిత్వ వికాస తరగతులు, మార్కెటింగ్, భావవ్యక్తీకరణ నైపుణ్యాలను వివరిస్తారు. ✦ మహిళలకు జ్యూట్‌బ్యాగ్ తయారీ, టైలరింగ్, మగ్గం, ఫొటోగ్రఫీ, కంప్యూటర్ టాలీలో శిక్షణ ఇస్తారు. ✦ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన నిరుద్యోగ మహిళలందరూ అర్హులే.

ఫిబ్రవరి 9 నుంచి.. కంప్యూటర్ టాలీలో ఫిబ్రవరి 9 నుంచి 38 రోజుల పాటు, టైలరింగ్‌లో ఫిబ్రవరి 16 నుంచి 30 రోజుల పాటు శిక్షణ ఇస్తాం. శిక్షణలో ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తాం. కనీస విద్యార్హత 10 తరగతి, వయసు 19 నుంచి 45 మధ్య ఉండాలి. త్వరలో మరెన్ని కోర్సులలో శిక్షణలు ప్రారంభమవుతాయి. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

– శ్రీనివాసరావు, సంస్థ డైరెక్టర్

వివరాలకు 0883 2420242, 9700765169 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలి.

పూలరైతుల ఆవేదన.. అధికారులు తీర్చేనా..?

డంపింగ్‌యార్డు లేక పేరుకుపోతున్న వ్యర్థాలు

కడియం(మోరంపూడి), న్యూస్‌టుడే: కడియపులంక పూలమార్కెట్‌కు జాతీయస్థాయిలో పేరుగాంచింది. అంతరాష్ట్ర మార్కెట్‌గా అభివృద్ధి చెందింది. పూల ధరలు బాగుంటే రైతులకు చెప్పలేని ఆనందం, లేదంటే వారికీ నష్టాలు తప్పవు. స్థానికంగా పూల పంటల సాగు తగ్గితే వేరే జిల్లాలు, రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటారు. రోజూ టన్నుల్లో వివిధ రకాల పూలు వస్తాయి. కొన్ని రకాలు విక్రయాలు జరగ్గా, మరికొన్ని సరిగా జరగవు. దాంతో మిగిలిపోయిన విరుల వ్యర్థాలు పరిసరాలు, గోదావరి కాలువలో పడేస్తున్నారు. గుట్టల కొద్దీ పేరుకుపోయి నేడు పెద్ద సమస్యగా మారింది. కొనుగోలుకు రోజూ వేలల్లో వస్తారు. అలాంటి చోట ఆరోగ్యకర వాతావరణం లేకపోవడం గమనార్హం.

కాలువ గట్టుపై ఇటీవల గుట్టలుగా పూలు

రోజూ టన్ను వరకు పూల వ్యర్థాలు..

పండగలు, ముహూర్తాలు ఉన్న సమయాల్లో కొనుగోళ్లు బాగానే ఉంటాయి. లేని సమయంలో రోజూ అర టన్ను నుంచి టన్ను వరకు పూల వ్యర్థాలు పోగవుతాయి. ఆయా వ్యాపారులంతా వాటిని తీసుకొచ్చి అక్కడే పడేస్తారు. నిత్యం పేరుకుపోవడంతో తీవ్ర సమస్యగా మారింది. స్థానికంగా డంపింగ్ యార్డ్ సదుపాయం కల్పించాలని ఎప్పటినుంచో అడుగుతున్నారు. మార్కెట్ కమిటీ తరఫున కలెక్టర్, జిల్లా అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చారు. అయినా ఆశించిన మేర ఫలితాలు రాలేదు.

చూసి వెళ్లారంతే..

కడియపులంక పూలమార్కెట్ వర్తకులు, పూలరైతుల ఆవేదనను పరిగణనలోకి తీసుకున్న జిల్లా ఉన్నతాధికారులు రెండు నెలల క్రితం క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను డంపింగ్ యార్డు నిర్మాణం కోసం చూపించాం. స్థానిక రెవెన్యూ అధికారులు సర్వే చేసి నివేదికను అందించాలని కోరారు. నాటి నుంచి నేటి వరకు ఆ సర్వే జరగలేదు. కడియం తహసీల్దారును సైతం పలుమార్లు కలిసేందుకు వెళ్లినా ఆయన అందుబాటులో లేరు. దాంతో సమస్య తీరలేదు.

- నాగులపల్లి వీరబాబు, కడియపులంక పూలమార్కెట్ అధ్యక్షుడు

నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ఆల్కట్‌గార్డెన్స్ శ్రీకన్నమాంబ అమ్మవారి ఆలయ నూతన పాలకవర్గం భక్తులకు మెరుగైన సేవలందించాలని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. గురువారం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల నాటికి అన్ని ఆలయాలను అభివృద్ధి చేస్తామన్నారు. భక్తుల పట్ల నిబద్ధత, ఆలయాల పరిరక్షణపై ప్రత్యేక శద్ధ ఉన్నవారిని మాత్రమే ఆలయ కమిటీ పాలక వర్గంలోకి ఎంపిక చేస్తున్నామన్నారు. నూతన కమిటీ ఛైర్మన్ దల్లి అప్పలరెడ్డితో పాటు డైరెక్టర్లుగా సత్యవతి, దుర్గనాగమల్లేశ్వరి, రుద్రశివశంకరరాజు, వెంకటరమణారెడ్డి, ఫణిరాజకుసుమ కళ్యాణి తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర హెల్త్‌వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్‌కిరణ్, తెదేపా నాయకులు మజ్జి పద్మావతి, పండూరి అప్పారావు, మాధవీలత, హరినాధ్‌రెడ్డి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా అధ్యయనోత్సవాలు ప్రారంభం

కోరుకొండలో లక్ష్మీనరసింహుని గ్రామోత్సవం

కోరుకొండ: ప్రసిద్ధి చెందిన కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో అధ్యయనోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపైన, కింద ఆలయాల్లోని స్వామివార్లను విశేషంగా అలంకరించారు. రాత్రి స్వామివారిని గరుడ వాహనంపై రాజవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించి కొండపైకి తీసుకువెళ్లారు. తిరుప్పాల్లాండు, తొళక్యం కార్యక్రమాలతో అధ్యయనోత్సవం ప్రారంభించారు. అయిదు రోజుల పాటు స్వామివారిని కొండపైనే ఉంచి ఉదయం, సాయంత్రం రెండు పూటలా సేవాకాలం నిర్వహిస్తారు. మరో నాలుగు రోజుల పాటు లక్ష్మీనరసింహస్వామివారికి అధ్యయనోత్సవాలు జరుగుతాయి.

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కడియం, ధవళేశ్వరం : దుళ్లలో కొలువైన శ్రీభూసమేత వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయంలో ఉదయం సుప్రభాతసేవను నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో కల్యాణం నిర్వహించారు. అనంతరం గ్రామపురవీధుల్లో గరుడవాహనంపై స్వామి ఊరేగింపు కనువిందు చేసింది. ● ధవళగిరిలోని జనార్దనస్వామి ఆలయంలో ఉదయం నిత్యోపాసన, బలిహరణ, రథ సంప్రోక్షణ మధ్యాహ్నం 3.45 గంటలకు స్వామి వారి రథోత్సవం, అనంతరం స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగాయి. స్వామివారిని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, గోరంట్ల రవిరామ్, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి.అభిషేక్ దర్శించుకొని ప్రత్యేపూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవంలో పాల్గొన్నారు. ధవళేశ్వరం సీఐ టి.గణేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

దుళ్లలో గరుడవాహనంపై స్వామివారి ఊరేగింపు

2న కోరుకొండ తీర్థం ఏర్పాట్లపై సమావేశం

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాల(కోరుకొండ తీర్థం) ఏర్పాట్లపై వచ్చేనెల 2వ తేదీన సమన్వయ కమిటీ సమావేశం జరుగుతుందని అన్నవరం దేవస్థానం ఈవో వి.త్రినాధరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధ్యక్షతన జరిగే సమావేశంలో దేవస్థానం అన్ని విభాగాల అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావలసిందిగా కోరారు.

శివరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ

కడియం, న్యూస్‌టుడే: కడియంలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఆలయ అర్చకుడు అప్పిలి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో గురువారం ఉదయం అంకురార్పణ చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ తోరాటి శ్రీనివాస్, గ్రామ పెద్దలతో కలిసి రాటముహూర్తం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. ఫిబ్రవరి 10న స్వామివారి కల్యాణానికి విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. 16న అన్నసమారాధన ఉంటుందన్నారు. కార్యక్రమంలో సొసైటి అధ్యక్షుడు వెలుగుబంటి రఘురామ్, భాజపా కన్వీనర్ ఆకుల శ్రీధర్, దాసరి ముత్యం, గాది ప్రసాద్, కృష్ణ కమిటీ సభ్యులు వెన్నపు నారాయణరావు, నందం భవానీ, వీరబాబు, సాపిరెడ్డి కామేశ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు		
	ధవళేశ్వరం: 91212 29057	కడియం: 91212 29062
	బొమ్మూరు: 91549 78039	మోరంపూడి: 94935 92696
	రాజానగరం: 98492 36167	కోరుకొండ: 80085 74213

తాగునీరు వృథా

సమస్య: బొమ్మూరు రాఘవేంద్రనగర్‌లో పైపులైను పగిలి నీరు వృథా అవుతోంది. ఉదయం రోడ్డంతా బురదగా ఉండటంతో రాకపోకలకు కష్టంగా ఉంటుంది.

– శ్రీను, స్థానికుడు

సమాధానం: మరమ్మతులు చేయించి నీటి వృథా అరికడతాం.

– కాశీ, గ్రామ కార్యదర్శి, బొమ్మూరు

– న్యూస్‌టుడే, బొమ్మూరు

రూ.75 లక్షలతో నిర్మించిన రోడ్డు ప్రారంభం

మోరంపూడి, న్యూస్‌టుడే: పిడింగొయ్యి పంచాయతీ పరిధి కవలగొయ్యి గ్రామంలో రూ.75 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులను ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి గురువారం ప్రారంభించారు. పిడింగొయ్యి పంచాయతీ ఎస్వీజీ మార్కెట్ వద్ద రూ.9 లక్షలతో నూతనంగా నిర్మించిన రోడ్లను సైతం ప్రారంభించారు. అనంతరం పిడింగొయ్యి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పలు పనులు చేపడుతున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ మార్ని వాసుదేవ్, మండల అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పండూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కవలగొయ్యిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

ఇసుకతో జారిపోతున్న వాహనాలు

బాలాజీపేట నుంచి బొమ్మూరుకు వెళ్లే మార్గంలో ఇసుకతో వాహనచోదకులు నానా యాతన పడుతున్నారు. బాలాజీపేట కూడలిలో రోడ్డంతా వ్యాపించింది. వాహనాలు దాటే క్రమంలో అదుపు తప్పుతున్నాయని చెబుతున్నారు. ఎన్నిసార్లు సచివాలయాలు, పంచాయతీల్లో ఫిర్యాదు చేసినా పరిస్థితి మారడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట యథేచ్ఛగా ఇసుక వాహనాలు తిరుగుతుండటంతో సమస్యగా ఉందని చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, బొమ్మూరు

గుంతలతో గుబులు

కొంతమూరు అఫిషియల్ కాలనీలో పలు వీధులలో రోడ్లు లేక మట్టి మార్గంలో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. భవానీనగర్, బ్రాహ్మణ అగ్రహారం తదితర వీధుల్లో రోడ్లు, వీధి దీపాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో గుంతలు కనిపించట్లేదు. కుక్కల బెడద ఎక్కువగా ఉంది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్లను, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కొంతమూరు

దివాన్‌చెరువులో కోతుల బెడద

దివాన్‌చెరువులో కోతుల బెడద ఎక్కువగా ఉంది. ప్రధానంగా మహిళలు, చిన్నారులు కోతుల బారిన పడి క్షతగాత్రులవుతున్నారు. ఆదమరచి ఇంటి తలుపులు తెరచి ఉంటే లోపలకు వచ్చి అక్కడ ఉన్న ఆహార పదార్థాలు ఇష్టానుసారం తినడమే కాకుండా పాత్రలను పాడు చేస్తున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి కోతుల బారి నుంచి రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, రాజానగరం

అటు దోమలు.. ఇటు దుర్వాసన

శాటిలైట్‌సిటీ బి-బ్లాక్ రాజీవ్ గృహకల్ప బహుళ అంతస్తుల పరిసరాల్లో మురుగు నీరు, చెత్త వ్యర్థాలు నిలిచిపోయాయి. గృహవినియోగ నీరు పైపులు పగిలి ఈ పరిస్థితి నెలకొంది. దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమలు విజృంభిస్తున్నాయని వాపోతున్నారు. నాయకులు తమ సమస్యను పరిష్కరించే చర్యలను తీసుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మోరంపూడి

శివాలయానికి సామగ్రి వితరణ

కడియం, న్యూస్‌టుడే: కడియంలో కొలువైన శ్రీభ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి ఆలయానికి తోట మాచరరావు, వరలక్ష్మి దంపతులు సుమారు రూ.70వేలు విలువైన సౌండ్‌సిస్టమ్‌ను ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులకు గురువారం అందించారు.

గోడపత్రిక ఆవిష్కరణ

రాజానగరం, న్యూస్‌టుడే: మండలంలోని నరేంద్రపురంలో కొలువైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు (త్రిమూర్తులు స్వామి) ఆలయంలో 79వ కల్యాణ మహోత్సవాలు ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. అయిదు రోజులు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. వీటికి సంబంధించిన గోడపత్రికను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గురువారం ఆవిష్కరించారు. రోజూ ఉదయం, సాయంత్రం ఉచితంగా భోజనాలు, చిన్నారులకు పాలు అందజేస్తామన్నారు. త్రిమూర్తుల ఆలయం చాగల్నాడు ప్రాంతంలో ఇక్కడే ఉందన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా పోలీసుల బందోబస్తు ఉంటుందన్నారు.

పాండవుల తీర్థం ప్రారంభం

గోకవరం, న్యూస్‌టుడే: రంపయర్రంపాలెం గ్రామంలోని పాండవులమెట్ట వద్ద గురువారం పాండవుల తీర్థం ప్రారంభమైంది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కొండపై భక్తి శ్రద్ధలతో పాలను పొంగించి పూజలు నిర్వహించారు. అయిదు రోజులు పాటు జరిగే ఈ తీర్థానికి వచ్చే భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

గోకవరం, న్యూస్‌టుడే: ఆయిల్ పామ్ సాగుపై అచ్యుతాపురంలో రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యానశాఖ, పతంజలి ఫుడ్స్ సంస్థల ఆధ్వర్యంలో రైతులకు పలు సూచనలు చేశారు. పతంజలి ఫుడ్స్ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏఎస్ ప్రకాష్ మాట్లాడారు.

రహదారి భద్రతపై అవగాహన

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ అధికారులు గురువారం దివాన్‌చెరువు నుంచి బొమ్మూరు వరకు వాహన ర్యాలీ నిర్వహించారు. రహదారి భద్రతపై అవగాహన, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు, ఎంవీఐలు సీహెచ్. సంపత్ కుమార్, రవికుమార్, రామ్ నారాయణ, పోలీసు సిబ్బంది, ఎన్‌హెచ్ఏఐ, సేఫ్ వే కన్స్ట్రక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రవాణాశాఖ అధికారుల వాహన ర్యాలీ

ఘాట్ల వద్ద స్నానాలకు ఏర్పాట్లు

టి.నగర్: మహాశివరాత్రికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇతర ప్రాంతాల నుంచి స్నానాల ఆచరించేందుకు గోదావరి రానున్న నేపథ్యంలో ఘాట్ల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మెరుగైన పారిశుద్ధ్యం, తాగునీరు, దుస్తులు మార్చుకొనేందుకు గదులను ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ నియంత్రణపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ ఘాట్ వద్ద సిబ్బందిని ఏర్పాటు చేయాలని, మూడు షిఫ్ట్‌ల్లో విధులు నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ వెంకట రమణ, కార్యదర్శి శైలజవల్లి, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఈ రీటా తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన క్యాడెట్లతో ప్రిన్సిపల్, అధికారులు

ఎన్‌సీసీ క్యాడెట్లకు పదోన్నతులు

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ గర్ల్స్ క్యాడెట్ల పదోన్నతి కార్యక్రమం గురువారం సెమినార్ హాలులో జరిగింది. క్యాడెట్ల క్రమశిక్షణ, క్యాంపుల్లో వారు చూపిన ప్రతిభ, నాయకత్వ లక్షణాలను గుర్తించి సీనియర్ అండర్ ఆఫీసర్, జూనియర్ అండర్ ఆఫీసర్, సార్జంట్ ర్యాంకులను ముఖ్య అతిథిగా పాల్గొన్న త్రీ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ హెచ్ఎస్ మాణిక్, ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్కే చేతుల మీదుగా అలంకరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ర్యాంకులు పొందినవారు తోటి క్యాడెట్లకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ర్యాంకు అనేది కేవలం అధికారం కాదని, అది అదనపు బాధ్యతని కర్నల్ హెచ్ఎస్ మాణిక్ గుర్తు చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పి.వి.హేమల్

మోరంపూడి, న్యూస్‌టుడే: కవలగొయ్యి గ్రామంలోని ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి.వి.హేమల్ క్రికెట్ అండర్-17 విభాగంలో రాష్ట్రజట్టుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ శేషగిరిధర్ గురువారం తెలిపారు. గతంలో ఆ బాలుడు అండర్-16 విభాగంలో పశ్చిమగోదావరి జిల్లా జట్టులో, అండర్-17 విభాగంలో తూర్పుగోదావరి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు.

లోకేశ్ పర్యటన విజయవంతానికి పిలుపు

కోరుకొండ: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఉమ్మడి గోదావరి జిల్లాకు రానున్నారు. ఉదయం 9 గంటలకు ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఇక్కడ నుంచి రోడ్డు మార్గంలో కాకినాడ జిల్లా పర్యటనకు వెళ్తారు. పర్యటన ముగించుకుని రాత్రి 9 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్‌కు ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్తారు.

నగరంలో మురుగు సమస్యకు మోక్షం: గోరంట్ల

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: మురుగు వ్యవస్థను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. రూ.13 కోట్లతో ఐఎల్‌టీడీ వద్ద శంభునగర్, స్టేడియం వద్ద రాతి ఛానల్ ప్రాంతాల్లో రైల్వే, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న భారీ బాక్స్ కల్వర్టు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరం, గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీరు బయటకు వెళ్లేందుకు 2014, 2019 మధ్య బాక్స్ కల్వర్టు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపామన్నారు. నిధులు మంజూరయ్యే సమయానికి ప్రభుత్వం మారిందని, గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిధులు మంజూరు చేయించి, పనులు చేయిస్తున్నామన్నారు.

అద్దె భవనాల్లో అంగన్‌వాడీలు

ప్రాజెక్టు	అద్దె భవనాలు
రాజానగరం	140
కోరుకొండ	124
రంగంపేట	82
కొవ్వూరు	91
గోపాలపురం	41
పెరవలి	59

బొమ్మూరు, న్యూస్‌టుడే: చిన్నారుల ఆలనాపాలనకు అవసరమైన అంగన్‌వాడీ కేంద్రాలు కొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వైకాపా హయాంలో నాడు-నేడు పథకంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టారు. అవి కాస్త నిధుల కొరత, ఎన్నికల కారణాలతో స్లాబు వరకే పనులు చేసి వదిలేశారు. ఎన్నో ఏళ్లుగా సొంత భవనాల కోసం ఎదురుచూస్తున్న వారికి నిరాశే మిగిలింది. కూటమి ప్రభుత్వ వచ్చిన రెండేళ్లలో మౌలిక వసతులపై దృష్టి సారించింది. అంతవరకు బాగానే ఉన్నా సొంత భవనాలు పూర్తి చేసేందుకు నిధులు కేటాయించలేదు. దీంతో అద్దె భవనాల్లో అవస్థలు తప్పట్లేదు.

శాటిలైట్‌సిటీలో అద్దె భవనంలో చిన్నారులు

ఇవీ ప్రధాన సమస్యలు..

సొక్కం పరిధిలో సొంత భవనాలు ఉన్న కేంద్రాలకు ఆటవస్తువుల, ఎల్ఈడీలు, మరుదొడ్లు, న్యూటీ గార్డెన్స్, ఆర్వో తాగునీటి ప్లాంట్స్ సమకూర్చారు. కొత్త రంగులు వేయించారు. అద్దె భవనాలకు ఆటవస్తువులు, మెడికల్ కిట్లు మాత్రమే ఇచ్చారు. కొన్ని గ్రామాల్లో కేంద్రాలు నివాసాలు దూరంగా ఉన్నాయి. స్లాబు వరకు ఉన్న నిర్మాణాలు పూర్తి కావాలంటే రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలు అవసరం. ఇరుకుగా ఉండే అద్దె భవనాల్లో పిల్లలు నానా ఇబ్బందులు పడుతున్నారు. భవనాల అద్దెలు రూ.4 వేలు నుంచి రూ.6 వేలు వరకు ఉంటున్నాయి. ప్రభుత్వం మాత్రం రూ.2 వేలు మాత్రమే ఇస్తుండటంతో నిర్వాహకులు ప్రతి నెల రూ.2వేల నుంచి రూ.3వేల అదనంగా పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పట్టణ, నగరాల్లో వీటి ఖరీదు మరింత ఎక్కువగా ఉంటోంది.

ప్రభుత్వానికి నివేదికలు పంపించాం..

ప్రాజెక్టు వారీగా అసంపూర్తి భవనాలు గుర్తించాం. ప్రభుత్వానికి నివేదికలు పంపించాం. నిధుల వెసులుబాటును బట్టి దశలవారీగా పూర్తి చేస్తున్నాం. అద్దె లేని భవనాల్లో 24 మరుగుదొడ్లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం.

– టి.శ్రీదేవి, మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ

ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, లలితనగర్, డోర్ నెం. 23-16-11 కాపురస్థులు **పల్లంటి వెంకటరావు గారి కుమారుడు పల్లంటి శ్రీను** ఇచ్చిన సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, విద్యానగర్ కాపురస్థులు అయిన **బిళ్ల సూర్యరాజ్** గారి తరఫున వారి **బిళ్ల దేవి హారిక** గారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకుని **15-12-2025వ** తేదీ గల క్రియ అగ్రిమెంట్ పొంది ఉన్నారు. కావున పైన ఉదహరించిన ఆస్తిని గురించి ఎటువంటి హక్కులు, క్లెయిమ్‌లు, వగైరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలోగా ఈ క్రింది చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియపరచవలెనని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా, పిడింగొయ్యి సబ్-రిజిస్ట్రీ, రాజమహేంద్రవరం రూరల్ మండలం, కోలమూరు గ్రామపంచాయతీకి చెందిన కోలమూరు గ్రామము తాలూకు జిరాయితీ మెరక ఆర్.ఎస్. నెం. 368, 363/1 లో గల యు. 1.00 భూమిని లేఅవుట్ చేయించిన ప్లాన్ దాఖలా ప్లాట్‌లలో మండల సర్వేయర్ రాజమహేంద్రవరం రూరల్ వారు జారీ చేసిన రీత్యా ఆర్.ఎస్. నెం. 363/1 లోకి రాబడిన ప్లాట్ నెం. 2రు చ॥గ॥ 538.8లులో తూర్పు దిశ చ॥గ॥ 338.8 లులో తూర్పు వైపు చ॥గ॥ 272.11 ల ఖాళీ స్థలమునకు హద్దులు.

తూర్పు: లేఅవుట్ ప్లాన్ దాఖలా ప్లాట్ నెం. 3రు స్థలము – 59.6, **దక్షిణం:** లేఅవుట్ ప్లాన్ దాఖలా ప్లాట్ నెం. 6రు స్థలము – 41.2, **పడమర:** ఈ నెంబరు ప్లాట్‌లోని మిగతా స్థలము – 59.6, **ఉత్తరం:** లేఅవుట్ ప్లాన్ దాఖలా అ.30లు వెడల్పు గల రోడ్ – 41.2

పై హద్దుల మధ్య ప్లాట్ నెం. 2రు చ॥గ॥ 538.8 లులో తూర్పు దిశ చ॥గ॥ 338.8 లులో తూర్పు వైపు చ॥గ॥ 272.11 ల ఖాళీ స్థలము సమస్త ఈజుమెంటు హక్కులతో సహా.

కె.వి.ఎస్.సూర్యనారాయణ
అడ్వకేట్ శ్యామలానగర్
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
ది.29-1-26 సెల్:9441465573

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

నేడు వాసవి, వజ్రవనిత క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకారం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరు వాసవి, వజ్రవనిత క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాలను ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు మన్యం వీరభద్రగుప్త తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ అధ్యక్షునిగా పలుకూరి రామారావు, వజ్రవనిత అధ్యక్షురాలిగా నాగహారిక, ఇతర కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. కార్యక్రమాన్ని పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తామని తెలిపారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

తాళ్లపూడి, న్యూస్‌టుడే: కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం మండలంలోని అన్నదేవరపేట, పెద్దేవం, తాళ్లపూడి, తిరుగుడుమెట్ట, వేగేశ్వరపురం, బల్లిపాడు, తాడిపూడి చెందిన 14 మందికి ఆయా గ్రామాల కూటమి నాయకుల సమక్షంలో రూ.5,13,564 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

రహదారి భద్రతపై అవగాహన

ఏఎపి రోడ్డు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ అధికారులు గురువారం దివాన్‌చెరువు నుంచి బొమ్మూరు వరకు వాహన ర్యాలీ నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498
ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112
ఉ 10 - మ 1

సమస్య: అనన్య థియేటరు కూడలిలోని కల్వర్టుపై సిమెంటు రాళ్లు ఒక్కొక్కటిగా ధ్వంసమవుతున్నాయి. దీంతో ఇనుప చువ్వలు బయటకు రావడంతో రాత్రివేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. - కె.శ్రీనివాస్, కొవ్వూరు

సమాధానం: కల్వర్టుపై ప్రమాదకరంగా ఉన్న రాళ్లను తొలగించి కొత్తవి అమర్చేందుకు చర్యలు తీసుకుంటాం. - సందీప్, పురపాలక సహాయ ఇంజినీరు, కొవ్వూరు

– న్యూస్‌టుడే కొవ్వూరు పట్టణం

పైపులైను లీకు సరిచేశారు

స్పందనకు వందనం

తాళ్లపూడి, న్యూస్‌టుడే : మండలంలోని గజ్జరంలో సాయిబాబ ఆలయం పక్కన వీధిలో ఉన్న పైపులైనుకు లీకులు ఏర్పడి తాగునీరు వృథాగా పోతోంది. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు, సర్పంచి గండిరాంబాబు దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. పంచాయతీ సిబ్బందితో లీకును సరిచేయించారు.

సంకల్పం లేదు.. సంపద కానరాదు

దేవరపల్లి శివారులో సంపద తయారీ కేంద్రం వద్ద తుప్పల్లో స్వచ్ఛ సంకల్ప రిక్షాలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యకు ముగింపు పలికి, పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలన్న సంకల్పం నీరుగారుతోంది. లక్షలు వెచ్చించి పంపిణీ చేసిన స్వచ్ఛ సంకల్ప రిక్షాలు తుప్పు పట్టి, చక్రాలు ఊడి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. చెత్త నుంచి సంపద సృష్టించాలనే ఆలోచనతో ఏర్పాటు చేసిన సంపద కేంద్రాలు కొన్ని చోట్ల మందుబాబులు, ఆకతాయిలకు అడ్డాగా మారాయి.

మొత్తం 496 రిక్షాలు:

నియోజకవర్గం	పంచాయతీలు	పంపిణీ చేసిన రిక్షాల సంఖ్య
గోపాలపురం	57	135
కొవ్వూరు	40	137
నిడదవోలు	56	154

గత వైకాపా ప్రభుత్వంలో కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లోని తొమ్మిది మండలాల్లో 153 పంచాయతీలకు 496 స్వచ్ఛ సంకల్ప రిక్షాలను సచివాలయానికి మూడేసి చొప్పున పంపిణీ చేశారు. వాటి నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు అప్పగించారు. వీటి ద్వారా ఆయా సచివాలయం పరిధిలోని ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను వేరు వేరుగా డబ్బాల్లో సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలి. వర్మీ కంపోస్ట్ తయారు చేసి రైతులకు విక్రయించి సంపద పొందాలన్నది దీని ఉద్దేశం.

సచివాలయాల పరిధిలో అందజేసిన రిక్షాలను పంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడంతో తుప్పు పట్టి మూలకు చేరాయి.

ఇది వాటి పరిస్థితి: ఒక్కో రిక్షాలో ఆరు డబ్బాలు అమర్చి ఉండే విధంగా వాటిని తయారు చేశారు. ఇదంతా అమలు చేయడంలో పంచాయతీ వ్యవస్థ పూర్తిగా విఫలమైంది. మరికొన్ని పంచాయతీల్లో రిక్షాలను ఒక్కసారి కూడా ఉపయోగించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రిక్షాలకు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకుని రావాలని ప్రజలు కోరుతున్నారు.

నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు

రిక్షాలకు మరమ్మతులు చేయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాం. పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం విషయంలో నిర్లక్ష్యంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటాం. – ఎ.స్లీవారెడ్డి, డీడీవో, కొవ్వూరు

'తప్పు చేసినవారిని కఠినంగా శిక్షించాలి'

నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, నాయకులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రసాదాన్ని కల్తీ చేసి దేవుడినే దోచుకున్న ఏకైక వ్యక్తిగా జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోతారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కూటమి నాయకులు గోష్పద క్షేత్రం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పండితుల పర్యవేక్షణలో సుందరేశ్వరుని ఆలయాన్ని శుద్ధి చేసే క్రతువు చేపట్టారు. అనంతరం శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రసాదాల తయారీకి వాడిన నెయ్యిలో కల్తీ జరిగిందని, 68.17 లక్షలు కిలోల నెయ్యితో ప్రసాదాలు చేసినట్లు సిట్ దర్యాప్తు, ఛార్జిషీట్ల ద్వారా బయటపడిందన్నారు. కల్తీ నెయ్యితో కోట్లాది రూపాయలు దోచుకున్న వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, సూరపనేని చిన్ని, ఆళ్ల హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

శ్రమించి.. కొలువు సాధించి..

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టుదలతో శ్రమించి..ప్రతికూల స్థితిని అధిగమించి..ప్రభుత్వ కొలువును సాధించారు కొవ్వూరు పట్టణానికి చెందిన **పాకా అవినాష్..** ఆయన తండ్రి రామారావు కొవ్వూరు డిపోలో ఆర్టీసీ కండక్టరు. తల్లి బుజ్జి గృహిణి. ఈ నెల 28న వెలువడిన గ్రూప్-2 ఫలితాల్లో రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్(ఏఎస్ఓ)గా నియమితులయ్యారు. 2024లో ప్రిలిమినరీ రాసి గతేడాది ఫిబ్రవరి 23న మెయిన్స్‌కు హాజరవ్వగా తుది ఫలితాల్లో ఏఎస్ఓగా ఎంపికయ్యారు. సొంతూరు ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం కన్నాపురం కాగా తండ్రి ఉద్యోగం నిమిత్తం కొవ్వూరులో ఉంటున్నారు. డిగ్రీ కొవ్వూరు ఏబీఎన్ కళాశాలలో 2018లో పూర్తి చేశారు. ఆ తర్వాత హైదరాబాదు వెళ్లి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. 2023లో గ్రూప్-1 ఇంటర్వ్యూకు వెళ్లినా తుది ఫలితాల్లో అర్హత కాలేదు. తండ్రి రామారావు ఆరుసార్లు ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు రాశారు. ఆయన కలను నెరవేర్చే క్రమంలో స్నేహితులైన కుందుల విహారి (2018లో గ్రూప్-1 ద్వారా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి), మోహన వంశీ (2022లో గ్రూప్-2 ద్వారా దేవాదాయశాఖ కార్యానిర్వాహణాధికారి)లను స్ఫూర్తిగా తీసుకున్నారు. దీంతో రోజూ సుమారు 6 గంటలకు పైగా కష్టపడి చదివి ఫలితాన్ని సాధించారు. ● చిన్నతనం నుంచి చదువు పట్ల తల్లిదండ్రులు ప్రోత్సహించారని, స్నేహితులు లక్ష్యాన్ని సాధించి ప్రేరణగా నిలిచారని అవినాష్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ప్రజలకు సత్వర సేవలందించాలి

శిక్షణ కార్యక్రమానికి హాజరైన కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు సత్వర, మెరుగైన సేవలందించాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పమని అధికారులు పేర్కొన్నారు. కొవ్వూరు, చాగల్లు, తాళ్లపూడి, గోపాలపురం, దేవరపల్లి మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులకు ఇ-గవర్నెన్స్‌పై స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ, డీఎల్‌డీవో ఎ.స్లీవారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు బొంతా వెంకటలక్ష్మి హాజరయ్యారు. ఏపీ ఎస్ఐఆర్‌డీ నుంచి వచ్చిన ఎస్.శ్రీనివాసరావు ప్రభుత్వ లక్ష్యాలు, ప్రణాళికలపై అవగాహన కల్పించారు. కార్యదర్శుల సందేహాలను నివృత్తి చేశారు. కొవ్వూరు, చాగల్లు ఎంపీడీవోలు టీబీవీ రమణ, శ్రవణ్, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాశరావు, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా నిల్వలు

దుకాణంలో రిజిస్టర్ తనిఖీ చేస్తున్న ఏడీఏ శ్రీనివాస్

నల్లజర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఎరువుల దుకాణాల్లో సరిపడ యూరియా అందుబాటులో ఉందని కొవ్వూరు ఏడీఏ సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండలంలోని ఆయా గ్రామాల ఎరువుల దుకాణాలతో పాటు నల్లజర్ల సొసైటీ కార్యాలయంలో ఉన్న ఎరువుల దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ 481 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఆధార్, పాస్ పుస్తకం జిరాక్స్‌లతో సంబంధిత దుకాణాల్లో యూరియా తీసుకోవచ్చన్నారు. యూరియా బస్తా రూ.266.5 ధర కన్నా ఎక్కువ వసూలు చేస్తే సంబంధిత డీలర్‌పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి సోమశేఖరం, సొసైటీ ఛైర్మన్ రావూరి వెంకటరమణ, చేబ్రోలు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

నేడు, రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నల్లజర్ల, న్యూస్‌టుడే: ఆర్డీఎస్ మరమ్మతుల దృష్ట్యా దూబచర్లలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు.

ఉండ్రాజవరం : మరమ్మతు పనుల్లో భాగంగా మండలంలోని చిలకపాడు, సత్యవాడ గ్రామాలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నారాయణ అప్పారావు గురువారం తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు.

నల్లజర్ల : పోతవరం విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం పోతవరం, కృష్ణయ్యగూడెం, సుభద్రపాలెం, కవులూరు, నబీపేట గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలగనుందని ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. ఈ ఫీడర్‌కు త్రీఫేస్ సరఫరా ఉదయం 4 నుంచి 9 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు.

కల్తీ నెయ్యితో రూ.కోట్లు దోచుకున్న వైకాపా

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిపాటి

గోపాలపురం, న్యూస్‌టుడే: కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఎంతో పవిత్రమైన లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపి గత వైకాపా ప్రభుత్వం రూ.250 కోట్లు దోచుకుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు విమర్శించారు. గోపాలపురం మండలం భీమోలులో గురువారం అక్కదేవతల అమ్మవార్లను దర్శించుకుని అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించి హిందువుల మనోభావాలను వైకాపా దెబ్బ తీసిందని అన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో 68 లక్షల కిలోల నెయ్యిని కల్తీ చేసి 20 కోట్ల లడ్డూలను విక్రయించి కోట్లాది మంది భక్తులను అవమానించారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, కొర్లపాటి రాము, దాకారపు అప్పారావు, దుర్గారావు, సర్పంచి వెంకటలక్ష్మి, గంధ్రోతు శ్రీనివాసరావు, తదితరులు, పాల్గొన్నారు.

కొలువుదీరిన నూతన ధర్మకర్తల మండలి

ప్రమాణస్వీకారం చేస్తున్న సభ్యులు

నిడదవోలు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రసిద్ధ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ సోమేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా కేదారిశెట్టి రవికుమార్‌తో పాటు సభ్యులతో దేవాదాయ, ధర్మదాయ శాఖ తాడేపల్లిగూడెం తనిఖీదారు బీఎల్ లక్ష్మీనరసింహరావు గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి సోమాల శివ, ఆలయ అర్చకుడు శ్రీకాకుళపు లక్ష్మీనరసింహశాస్త్రి, పెరవలి డీసీ అధ్యక్షుడు బూరుగుపల్లి శ్రీనివాస్, తెదేపా పట్టణ ప్రధానకార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ గవర్నెన్స్‌పై అవగాహన

ఉండ్రాజవరంలో అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం హయాంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఈ గవర్నెన్స్ ద్వారా చరవాణి సహాయంతో అనేక రకాల సేవలు పొందటానికి అవకాశం ఏర్పడిందని ఎంపీడీవో మడిపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ గవర్నెన్స్‌పై నిడదవోలు, తణుకు నియోజకవర్గాల పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులకు గురువారం ఉండ్రాజవరంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాట్సాప్ ద్వారా పొందే సేవలపై అధికారులు అవగాహన కల్పించారు.

లక్ష్మీనారాయణ స్వామి కల్యాణోత్సవం ప్రారంభం

లక్ష్మీనారాయణ స్వామి, అమ్మవారు

నల్లజర్ల: నల్లజర్ల శ్రీ రామభక్త మందిరంలో శ్రీలక్ష్మీ నారాయణ స్వామి కల్యాణ మహోత్సవాలు ఈ నెల 29 నుంచి వచ్చే నెల 2 వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం కల్యాణ నగరోత్సవం, సత్యనారాయణ వ్రతం చేశారు.

ఉండ్రాజవరం: మండలంలోని వేలివెన్నులో కొలువైన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా చేశారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, వేలివెన్ను గ్రామ దత్తత స్వీకర్త బూరుగుపల్లి శ్రీనివాసు పాల్గొన్నారు.

నిడదవోలు : పట్టణంలోని బసివిరెడ్డి పేటలో కాలువ ఒడ్డున వేంచేసి ఉన్న అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి 51వ కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సహస్ర నామార్చనలు, నిత్యోపాసన, బలిహరణ నిర్వహించారు.

● మునిపల్లిలో వేంచేసి ఉన్న లక్ష్మీనారాయణ స్వామికి భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి విష్ణు సహస్రనామ స్తోత్రం, పారాయణం, భక్తి గీతాలు ఆలపించారు.

వరద గోపాలస్వామి

కొవ్వూరు పట్టణం : భీష్మ ఏకాదశి మహా పర్వదినం సందర్భంగా వైష్ణవాలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్రంలోని సుందర గోవిందుడు, బసివిరెడ్డిపేట వేంకటేశ్వరస్వామి, వరద గోపాలస్వామి ఆలయాల్లో విశ్వక్సేనారాధన, పంచామృత స్నపన, విశేష సహస్ర నామార్చనలు చేశారు. భక్తులు సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణంలో పాల్గొన్నారు.

కోటసత్తెమ్మ హుండీ ఆదాయం రూ.23.77 లక్షలు

ఆలయంలో ఆదాయం లెక్కింపు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో వేంచేసి ఉన్న కోటసత్తెమ్మ వారి ఆలయ హుండీని గురువారం దేవాదాయశాఖ జిల్లా అధికారి ఇ.వి.సుబ్బారావు పర్యవేక్షణలో లెక్కించారు. 106 రోజులకు గాను మొత్తం రూ.23,77,639లు ఆదాయం వచ్చింది. హుండీ ద్వారా రూ.22,77,051లు, అన్నదాన ట్రస్ట్ హుండీ ద్వారా రూ.1,00,568లు, 15.5 గ్రాముల బంగారం, 371 గ్రాముల వెండి వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ వి.హరిసూర్యప్రకాష్, ఆలయ దేవులపల్లి రవిశంకర్, ఆలయ ప్రధానార్చకుడు ఎస్వీకేపీ శర్మ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రతో గ్రామాలకు చేయూత

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ద్వారా గ్రామాలకు చేయూత లభిస్తోందని ఉప ఎంపీడీవో కె.ఆంజనేయశర్మ అన్నారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా పంచాయతీలకు ప్రభుత్వం సరఫరా చేసిన ప్రింటర్లు, చెత్త బళ్లు, పారిశుద్ధ్య సామగ్రి ఉండ్రాజవరంలో గురువారం పంపిణీ చేశారు. సర్పంచులు, ఎంపీడీవో ఎం.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రియ పొటాష్ తయారీపై అవగాహన

ఉండ్రాజవరం : సేంద్రీయ విధానంలో పొటాష్ ఎరువు తయారు చేసుకోవటం వల్ల డబ్బులు ఆదా కావటమే కాకుండా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పండించవచ్చని ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రతినిధి గారపాటి సత్యనారాయణ అన్నారు. మండలంలోని వెలగదుర్రు తదితర గ్రామాల్లో రైతులకు క్షేత్ర స్థాయిలో సేంద్రియ పొటాష్ తయారీపై గురువారం అవగాహన కల్పించారు.

పురపాలక సమావేశం రేపు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరు పురపాలక సంఘ సాధారణ సమావేశాన్ని ఈనెల 31న నిర్వహిస్తున్నట్లు ఛైర్‌పర్సన్ భావన రత్నకుమారి గురువారం తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

జూద స్థావరంపై దాడి

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రక్కిలంకలో జూదస్థావరంపై గురువారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.81,500 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: లారీ ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన ఈ నెల 28న చోటుచేసుకుంది. వివరాల ప్రకారం కొవ్వూరు పట్టణ పరిధి శ్రీరామాకాలనీకి చెందిన విస్సారపు మల్లిఖార్జున్ బుధవారం ఉదయం ద్విచక్ర వాహనంపై కాతేరు వెళ్తున్నారు. గామన్ వంతెన టోల్‌ప్లాజా దాటిన తర్వాత ఎదురుగా వచ్చిన లారీ ఆయన వాహనాన్ని ఢీకొంది. దీంతో మల్లిఖార్జున్ తలకు తీవ్రగాయాలవ్వగా రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హెడ్‌కానిస్టేబుల్ సాంబమూర్తి కేసు నమోదు చేశారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తాళ్లపూడి: అనారోగ్యం, అప్పుల కారణంగా ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం...మండలంలోని అన్నదేవరపేటకు చెందిన పులిదిండి వెంకటరావు(49) గత ఏడేళ్ల నుంచి దేవరపల్లి మండలం గౌరీపట్నంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అటెండర్‌గా పనిచేస్తున్నారు. అప్పులు, అనారోగ్య సమస్యలు, ఆయన భార్య మునికుమారి గొడవ పడి పుట్టింటికి వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురై గురువారం ఉదయం ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నారు. ఆయన కుమారుడు రాహుల్‌కార్తిక్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

కౌన్సిల్ సమావేశంలో సమస్యల గళం


ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న కౌన్సిలర్లు

నిడదవోలు, న్యూస్‌టుడే: దోమలు, కుక్కలను.. అధికారులు నియంత్రించలేరా అని వైకాపా కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశంలో నిరసన తెలిపారు. పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన నిడదవోలు పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశాలు గురువారం జరిగాయి. 21వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ దోమలు, కుక్కలతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీద్‌రాజు మాట్లాడుతూ మూడు ఫాగింగ్ యంత్రాలు మరమ్మతులకు గురి కావడంతో బాగు చేసేందుకు ఇచ్చామన్నారు. దీనిపై ఛైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ ఆ విషయం తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. ● 20వ వార్డు కౌన్సిలర్ దాకే అనిల్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో హోలీ క్రాస్ ఆసుపత్రి వద్ద వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలన్నారు. ● నీటి పన్ను బకాయిలు ఎక్కువగా ఉండటంతో డమ్మీ చేసేందుకు ఇద్దర్ని నియమించేందుకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.2 లక్షలు కేటాయించే అంశంపై 6వ వార్డు కౌన్సిలర్ పువ్వల రతీదేవి, కామిశెట్టి సత్యనారాయణ, వైస్‌ఛైర్మన్ యలగడ బాలరాజులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ● 2వ వార్డు కౌన్సిలర్ భారతి మాట్లాడుతూ నిడదవోలు స్టేషన్‌లో జన్మభూమి నిలిపేలా చూడాలని కోరారు. ● వైస్ ఛైర్మన్ షేక్ వజీరుద్దీన్, కమిషనర్ తోట కృష్ణవేణి, డీఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ నిజాయతీ

నిడదవోలు, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం మారంపల్లికి చెందిన కొత్త సత్యనారాయణమూర్తి అనే వ్యక్తి పి.శంకర్ ఆటోలో రాజమహేంద్రవరం వెళ్లారు. శంకర్ తిరిగి వస్తుండగా ఆటోలో పర్సు పడి ఉండటాన్ని గుర్తించారు. అది ఎవరిదనేది తెలియకపోవడంతో పర్సులో ఉన్న డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డుల ఫొటోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో పర్సు పోగొట్టుకున్న వ్యక్తి వీరిని కలిశారు. రూ.10వేల నగదుతో ఉన్న పర్సును అతనికి అప్పగించారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

పెరవలి : పెరవలి పోలీస్‌స్టేషన్ రికార్డుల వార్షిక తనిఖీ కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ గురువారం నిర్వహించారు. స్టేషన్ పరిధిలో కేసుల వివరాలు వాటి పురోగతిని పరిశీలించారు. గంజాయి, దొంగతనాలు వంటి వాటిపై ఆరా తీశారు. ఎస్సై వెంకటేశ్వరరావు, ట్రైనీ ఎస్సై కె.సౌజన్య సిబ్బంది ఉన్నారు.

ప్రకటన

మహా రాజ శ్రీ తణుకు నాల్గవ అదనపు జిల్లా జడ్జీవారి కోర్టు లో

E.P.No.352/2020 in A.C.No.147/2020

బిట్వీన్,

DHR/claimant : M/s. Shriram Transport Finance Company limited, Tanuku

మరియు

JDRs/respondents : Mudunuri Vinod Kumar Raju and others

పై నెంబరు దావా లో డిక్రీ బాకి రికవరి నిమిత్తం ఈ జె.డి.ఆర్ తాలూకు E.P. schedule దాఖలా ఆస్తి ది. 26.02.2026 సం.రం. తేదీన ఉదయం గం.10-30 ని. లగాయతూ వేలం వేయబడును. కావలసిన వారు పాడుకొనవచ్చును.

వేలంకాబడే ఆస్తి వివరం.

Property belongs to the 3rd JDR Mudunuri Siva Surpa Raju situated at West Godavari District, Tanuku Sub-Registry, Undrajavaram Mandal, Velagadurru Village:-

R.C.C building bearing D.No.3-161 together with an extent of 165 Sq. yards of site covered in R.S.No. 129/2 within following **boundaries:- East :** - 10 feet width Common way 38'5", **West :** - House of Mudunuri Ravinder Raju 38'5", **North :** - Portion of Mudunuri Marraju 38'5", **South :**- Murugu Bodhi 38'5".

Within the above boundaries an extent of 165 Sq.Yards of site together with R.C.C.Building there alongwith all easmantary rights therein.

D.Hr. Value is : Rs.3,00,000/-
Amina Value is : Rs.16,00,000/-
SRO Value is : Rs.9,58,500/-
JDR value : తెలపలేదు
// BY ORDER//

ఇందుకూరి వెంకట నరసింహరాజు, డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
ది.29.01.2026. తణుకు. 99481 93227

ఎంపీపీకి పరామర్శ

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు సోదరుడు కుప్పాల అప్పారావు(55) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం వైకాపా నాయకులు ముద్రగడ పద్మనాభం, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఎంపీపీని పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నిడదవోలు: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాల ప్రకారం పెరవలి మండలం కానూరుకు చెందిన వీరమల్లు నాగవెంకట కల్యాణ్‌తో పాటు మరో ముగ్గురు స్నేహితులు ఈనెల 28న రాత్రి రెండు ద్విచక్ర వాహనాలపై భోజనం చేసేందుకు విజ్జేశ్వరం బయలుదేరారు. వీరిలో మరో ఇద్దరు ద్విచక్ర వాహనంపై వచ్చి సమిశ్రగూడెం శిలువ సెంటర్ వద్ద ఆగారు. వీరి వెనుక మరో ద్విచక్ర వాహనంపై వచ్చిన మరో స్నేహితుడు ఆగి ఉన్న వారిని ఢీకొనడంతో కల్యాణ్‌కు కాలు విరగ్గా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మె

వినతిపత్రాన్ని అందిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

చాగల్లు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో తీసుకు వచ్చిన 4 లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మె నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు తెలిపారు. చాగల్లులోని ఐఎంఎఫ్ఎల్ డిపో కార్మికులతో మేనేజర్ సి.హెచ్.విజయబాబుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారం అందజేశారు. సిహెచ్.నాగేశ్వరరావు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు: లేబర్ కోడ్‌ను రద్దు చేసి, 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరుతూ చేయబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకుడు జువ్వల రాంబాబు కోరారు. గురువారం నిడదవోలు పురపాలక సంఘ కార్యాలయం వద్ద లేబర్‌కోడ్ రద్దు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు.

ఆర్థిక స్వావలంబన దిశగా డ్వాక్రా మహిళలు

న్యూస్‌టుడే, పెరవలి

డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళలు స్థానికుల అభిరుచులకు అనుగుణంగా చిరు వ్యాపారాలతో ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. నిడదవోలు నియోజకవర్గంలో 4700 గ్రూపులు ఉన్నాయి. పెరవలి మండలంలో 1727 గ్రూపులతో 17 వేల మంది మహిళలు ఆర్థికంగా బలపడే విధంగా అడుగులు వేస్తున్నారు. వీరికి బ్యాంకు లింకేజి, స్త్రీనిధి, ఎస్సీ, ఎస్టీలకు ఉన్నతి, పీఎంఎఫ్ఎంపీ, పీఎంఈజీపీ రుణాలు ఇస్తూ వారి ఆర్థిక పురోగతికి తోడ్పతున్నారు.

ఎంబ్రాయిడరీ ద్వారా ఉపాధి..



మేము పది మంది సభ్యులతో డ్వాక్రా గ్రూపు ఏర్పాటు చేసుకున్నాం. గ్రామీణ స్థాయిలో ఉపాధి పొందే విధంగా ఎంబ్రాయిడరీని ఎంచుకుని పీఎంఈజీపీ ద్వారా రూ.4లక్షలతో ఎంబ్రాయిడరీ మిషన్‌ను కొనుగోలు చేశాం. జాకెట్లపై అల్లికలు అల్లి మహిళలకు అందిస్తున్నాం. దీంతో గ్రూపు సభ్యులందరం ఉపాధి పొంది రుణాలు సక్రమంగా చెల్లిస్తున్నాం.

– యాళ్లబండి శ్రీలక్ష్మీదుర్గ, ముక్కామల

రుణాలతో చిన్నపాటి వ్యాపారాలు..

కవర్ల తయారీలో..



మేము పదిమంది సభ్యులతో డ్వాక్రా గ్రూపు ఏర్పాటు చేసుకున్నాం. పెరవలి మండలం ఖండవల్లిలో సొంత సొమ్ముతో రూ.15లక్షలతో కవర్ల తయారీ మిషనరీని కొనుగోలు చేశాను. దీని ద్వారా గ్రూపు సభ్యులతో పాటు పదిమంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. కవర్లు తయారు చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నాం. దీనికి పీఎంఈజీపీ రుణాలు సమకూరిస్తే మరింత మందికి ఉపాధి కల్పిస్తాను. – దీప్తి, కొత్తపల్లి అగ్రహారం

మరిన్ని రుణాలు అందిస్తాం..



ఇప్పటి వరకు బ్యాంకు లింకేజి ద్వారా రూ.18 కోట్లు, స్త్రీనిధి ద్వారా రూ.11 కోట్లు, ఉన్నతి ద్వారా రూ.35 లక్షలు అందించాం. మరిన్ని రుణాలు ఇవ్వడానికి కృషి చేస్తున్నాం. – ఏపీఎం బండారు రామకృష్ణ

ప్రకటన

యావన్మందికి తెలియజేయునది ఏమనగా, తిరుపతి జిల్లా తిరుపతి పట్టణ నివాసులైన ఈ క్రింది వారలు ఏలూరు జిల్లా పోలవరం మండలం, గూటాల గ్రామం మాగాణి భూమిని వారి స్వార్జితం / స్వంత ఆస్తిగా చెప్పబడుచున్న భూమిని ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ వారికి అమ్మదలచినారు.

క్ర.సం.	భూమి యజమాని	గ్రామం	ఆర్.యస్. / ఎల్.పి. నెం.	విస్తీర్ణము య. – సెంట్లు
1.	కరిబండి వెంకటేశ్వర రావు S/o. కరిబండి సత్యనారాయణ	గూటాల	712 /3502	2-62
2.	కరిబండి రామలక్ష్మి W/o. కరిబండి వెంకటేశ్వర రావు	గూటాల	712 /3503	2-62

సదరు భూమిపై ఎవ్వరికైననూ ఏవిధమైన హక్కులు ఉన్నయెడల సదరు హక్కులు నిర్ధారణ చేయు రిజిష్టర్డు దస్తావేజులు ఇతర లిఖిత పూర్వపు దస్తావేజులతో ది.13.02.2026 తేదీలోగా ఈ క్రింది అడ్రసు వారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది. గడువు తేదీలోగా ఎటువంటి అభ్యంతరములు రానిచో సదరు ఆస్తులను నిర్వివాదపు మరియు నిష్పేచీ ఆస్తులుగా పరిగణించి ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్, కొవ్వూరు వారు పైన తెలియచేసిన వారల వద్ద నుండి క్రియము పొందెదమని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (అడ్మిన్.)
ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్
రసాయనములు & ఎరువులు విభాగం
కొవ్వూరు-534 350, తూ.గో.జిల్లా, ఆం.ప్ర.

స్థలము : కొవ్వూరు
తేది : 30.01.2026

(c) eenadu

మండపేట

• మండపేట • అనపర్తి

బ్రాహ్మణ సత్రం కూల్చివేత దారుణం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీశైలం కరివేన బ్రాహ్మణ సత్రం కట్టడాలను అర్థాంతరంగా కూల్చివేయడాన్ని నిరసిస్తూ ఇందుకు బాధ్యుడైన అధికారి చంద్రశేఖరరెడ్డిని సస్పెండ్ చేయాలని తూర్పు గోదావరి జిల్లా బ్రాహ్మణ మిత్ర సేవా సంఘం అధ్యక్షుడు మాదిరాజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ వేద పాఠశాల, శివాలయం, గోశాల నిర్వహిస్తున్న సత్రం సరిహద్దు గోడను ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేత నిర్ణయం బ్రాహ్మణులు, హిందూ సంస్థలపై కక్ష సాధింపు చర్యగా భావిస్తున్నామన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు.

ఫిబ్రవరి 8న బాలికలకు ప్రత్యేక సైన్స్ ప్రదర్శన

రాయవరం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మహిళా, బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 8న ప్రత్యేక వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు రేవతి సైన్స్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు, అధ్యక్షుడు డా.సి.కవిత, కె.శ్రీకృష్ణసాయి తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రదర్శనలో సైన్స్ బొమ్మ తయారీ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన, అరవిందగుప్తా, రేవతిసైన్స్ పురస్కారాలను ప్రధానం చేయనున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శనకు అర్హులన్నారు. విద్యార్థులు ప్రదర్శించే ఎగ్జిబిట్స్‌లో ఉత్తమ ప్రదర్శనకు అవార్డు, సైన్స్ కిట్, పుస్తకాలు, నగదు పురస్కారం అందజేస్తామన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఫిబ్రవరి 2లోగా 9866130320 చరవాణిలో పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు	
మండపేట: 80085 74183	ద్వారపూడి: 98490 93850
అనపర్తి: 95333 66637	అంగర: 97044 16418
రాయవరం: 80085 74185	

తడి-పొడి వ్యర్థాలు తొలగించారు..

సమస్య. మండపేట మండలం అర్తమూరు గ్రంథాలయం వీధిలో పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి తడి-పొడి వ్యర్థాలు సేకరించడంలేదు.
-సీహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, అర్తమూరు

పరిష్కారం: ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి మట్టా శ్రీనివాస్ స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి తడి-పొడి వ్యర్థాలు సేకరించారు.

'కల్తీ స్పష్టమైనా తప్పుడు ప్రచారం మానలేదు'

మండపేట, న్యూస్‌టుడే: తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూ తయారీకి ఉపయోగించిన నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ దర్యాప్తులో స్పష్టమైనప్పటికీ వైకాపా తప్పుడు ప్రచారం చేస్తోందని ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఛార్జిషీట్ ద్వారా నిజాలు బయటకు వచ్చాయని ఇప్పుడు ఏమంటారని ప్రశ్నించారు. తితిదే దేవస్థానాన్ని అపచారం చేసిన వ్యక్తులను స్వామి క్షమించడన్నారు.

మంత్రి లోకేశ్ పర్యటన.. వడిశలేరులో సందడి

రంగంపేట, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ రాక కోసం రంగంపేట మండలం వడిశలేరులో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం రాజమహేంద్రవరం నుంచి కాకినాడకు వెళ్లనుండడంతో వడిశలేరులో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కలిసేందుకు ఏర్పాట్లు చేశారు. పర్యటన విజయవంతం చేయాలని తెదేపా నాయకులు నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, ఆళ్ల గోవిందు, ఉద్దండ్రావు శ్రీనివాసరావు, ఎలుబండి సత్తిబాబు కోరారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మండపేట : మండపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి తెలిపారు. అజెండాలోని పలు అంశాలపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

పట్టుదలతో చదివి.. ఫలితాల్లో మెరిసి

గ్రూప్-2లో కొలువులు సాధించిన యువకులు

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు తాజా గ్రూప్ 2 ఫలితాల్లో కొలువులు సాధించారు. వీరిలో రాకిండి దిలీప్‌కుమార్ కోఆపరేటివ్ సొసైటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా, బోగిళ్ల రవీంద్రనాథ్‌ఠాగూర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యారు. తమ విజయంపై వారేమన్నారంటే..

డిప్యూటీ కలెక్టర్ కావాలన్నదే లక్ష్యం

తల్లిదండ్రులు సురేంద్రనాథ్ చౌదరి (ఎల్ఐసీ ఏజంట్), తల్లి శాంతకుమారి గృహిణి. ఏడో తరగతి వరకు మండపేట, 8 నుంచి ఇంటర్ వరకు గుంటూరులో చదివాను. బీటెక్ నర్సాపురంలో పూర్తిచేశాను. రెండేళ్లు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేశాను. దానికి రాజీనామా చేసి హైదరాబాద్‌లో గ్రూప్-1 పరీక్షలకు శిక్షణ తీసుకున్నాను. రోజూ 12 నుంచి 15 గంటలు చదివాను. గతంలో గ్రూప్-1, గ్రూప్-2 రాసినా ఒక మార్కులో పోయింది. ఈ దఫా గ్రూప్-2లో విజయం సాధించాను. భవిష్యత్‌లో డిప్యూటీ కలెక్టర్ కావాలన్నదే లక్ష్యం. **-బోగిళ్ల రవీంద్రనాథ్‌ఠాగూర్**

అలా మనసులో నాటుకుపోయింది

నాన్న అప్పారావు విశ్రాంత ఆంధ్రాబ్యాంకు మేనేజరు, తల్లి సత్యవతి గృహిణి. చిన్నప్పటి నుంచి కలెక్టర్ కావాలనే లక్ష్యం ఉండేది. అది మనసులో బాగా నాటుకుపోయింది. ఇంజినీరింగ్ విశాఖపట్నంలో పూర్తిచేశాను. సివిల్స్‌పై గురితో హైదరాబాద్‌లో శిక్షణ పొందాను. 2015, 2018లో గ్రూప్స్‌లో ఎంపిక కాలేదు. 2019లో సచివాలయం కార్యదర్శి ఉద్యోగానికి ఎంపికయ్యాను. కేశవరంలో పనిచేసేవాడిని. 2023లో మళ్లీ గ్రూప్-2 నోటిఫికేషన్ రాగానే చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిస్థాయిలో సాధనపై దృష్టి పెట్టాను. రోజూ 14 గంటలు పుస్తకాలతోనే. కోఆపరేటివ్ సొసైటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగం సాధించాను. తల్లిదండ్రులు, భార్య మధుబాల పూర్తిగా సహకరించారు. గ్రూప్-1కు సన్నద్ధమవుతున్నాను. **-రాకిండి దిలీప్ కుమార్**

తండ్రి కల నెరవేర్చేందుకు

కొవ్వూరు పట్టణం: పట్టుదలతో శ్రమించి.. ప్రతికూల స్థితిని అధిగమించి.. ప్రభుత్వ కొలువును సాధించారు కొవ్వూరు పట్టణానికి చెందిన **పాకా అవినాష్.** తండ్రి రామారావు కొవ్వూరు డిపోలో ఆర్టీసీ కండక్టరు. తల్లి బుజ్జి గృహిణి. గ్రూప్-2 ఫలితాల్లో రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్(ఏఎస్ఓ)గా నియమితులయ్యారు. 2024లో ప్రిలిమినరీ రాసి గతేడాది ఫిబ్రవరి 23న మెయిన్స్‌కు హాజరవ్వగా తుది ఫలితాల్లో ఏఎస్ఓగా ఎంపికయ్యారు. సొంతూరు ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం కన్నాపురం కాగా తండ్రి ఉద్యోగం నిమిత్తం కొవ్వూరులో ఉంటున్నారు. 2023లో గ్రూప్-1 ఇంటర్వ్యూకు వెళ్లినా తుది ఫలితాల్లో అర్హత రాలేదు. తండ్రి రామారావు కలను నెరవేర్చే క్రమంలో స్నేహితులైన కుందుల విహారి, మోహన వంశీలను స్ఫూర్తిగా తీసుకున్నారు. దీంతో రోజూ సుమారు 6 గంటలకు పైగా కష్టపడి చదివి ఫలితాన్ని సాధించారు.

ఎమ్మెల్యే వేగుళ్లకు సత్కారం

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయడానికి కృషి చేసిన రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును మండపేట మండలం పాలతోడు గ్రామ కూటమి నాయకులు గురువారం సత్కరించారు. శెట్టిబలిజ సంఘం, రామాలయం నూతన కమిటీ ఆధ్వర్యంలో పూలకిరీటం, నగదు దండలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం రేపు

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలంలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని రామచంద్రపురం ట్రాన్స్‌కో ఈఈ కె.రత్నాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. అంగర సబ్‌స్టేషన్ పరిధిలో కొత్త ఫీడర్లు అమర్చడం, వ్యవసాయ లైన్లను వేరు చేయడం, తదితర కారణాలతో కపిలేశ్వరపురం, అంగర, టేకి, శ్రీరామపురం, మాచరమట్టలు, వెదురుమూడి, నల్లూరు, కాలేరు, అచ్యుతాపురం, వల్లూరు, వడ్లమూరు, నిడసనమెట్ట గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా నిలిపేస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బిక్కవోలు : మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ నటరాజన్ తెలిపారు. బిక్కవోలు పరిధిలోని సబ్‌స్టేషన్‌లలో వార్షిక మరమ్మతుల నేపథ్యంలో బలభద్రపురం, కాపవరం, గంగులూరిపాకలు, తదితర గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు సరఫరా ఉండదన్నారు.

నైపుణ్య శిక్షణ.. ఉపాధికి రక్షణ

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: యువత ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా అడుగులు వేసేందుకు రాజమహేంద్రవరం ఆల్కట్ గార్డెన్స్‌లోని యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ బాసటగా నిలుస్తోంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ సంయుక్తంగా వివిధ కోర్సులలో నిరుద్యోగ యువతకు స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. శిక్షణా కాలంలో ఉచిత వసతి భోజన సదుపాయం కల్పిస్తున్నారు. శిక్షణ పూర్తయిన తరువాత కేంద్రప్రభుత్వం, శిక్షణసంస్థ నుంచి రెండు ధ్రువపత్రాలు ఇస్తారు. రుణసాయం అందించి స్వయం సంవృద్ధి సాధించే వరకు రెండేళ్ల పాటు బాసటగా నిలుస్తున్నారు.

వివరాలకు 0883 2420242, 9700765169 నెంబర్లకు సంప్రదించాలి.

కంప్యూటర్ టాలీలో శిక్షణ పొందుతున్న మహిళలు

ఏం నేర్పిస్తారు..

● పురుషులకు సెల్‌ఫోన్ రిపేర్, ఏసీ, రిఫ్రిజరేటర్, హౌస్ వైరింగ్, కంప్యూటర్ టాలీ, డీటీపీ, సీసీ కెమెరా ఇన్‌స్టాలేషన్‌లో శిక్షణ ఇస్తున్నారు. ● వ్యక్తిత్వ వికాస తరగతులు, మార్కెటింగ్, భావవ్యక్తీకరణ నైపుణ్యాలను వివరిస్తారు. ● మహిళలకు జ్యూట్‌బ్యాగ్ తయారీ, టైలరింగ్, మగ్గం, ఫొటోగ్రఫీ, కంప్యూటర్ టాలీలో శిక్షణ ఇస్తారు. ● ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన నిరుద్యోగ మహిళలందరూ అర్హులే.

ఫిబ్రవరి 9 నుంచి..

కంప్యూటర్ టాలీలో ఫిబ్రవరి 9 నుంచి 38 రోజుల పాటు, టైలరింగ్‌లో ఫిబ్రవరి 16 నుంచి 30 రోజుల పాటు శిక్షణ ఇస్తాం. ఇందులో భాగంగా ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తాం. కనీస విద్యార్హత 10 తరగతి, వయసు 19 నుంచి 45 మధ్య ఉండాలి. త్వరలో మరెన్ని కోర్సులలో శిక్షణలు ప్రారంభమవుతాయి. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. **- శ్రీనివాసరావు, సంస్థ డైరెక్టర్**

రహదారి భద్రతపై అవగాహన

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖా అధికారులు గురువారం దివాన్‌చెరువు నుంచి బొమ్మూరు వరకు వాహన ర్యాలీ నిర్వహించారు. రహదారి భద్రతపై అవగాహన, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, ఎంవీఐలు సీహెచ్. సంపత్ కుమార్, రవికుమార్, రామ్ నారాయణ, పోలీసు సిబ్బంది, ఎన్‌హెచ్ఏఐ, సేఫ్ వే కన్సెషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో అధికారులు

గ్రామీణ ప్రాంత రహదారులకు మహర్దశ

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే. కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంత రహదారులకు మహర్దశ కల్పిస్తున్నట్లు రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. పాలతోడు గ్రామంలో గురువారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.34.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రహదారులు, డ్రైనేజీలకు కూటమి నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. సర్పంచి వాసంశెట్టి రాజేశ్వరి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, తెదేపా మండల శాఖ అధ్యక్షుడు కర్రి తాతారావు, ఏఎంసీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

రాయవరం, న్యూస్‌టుడే: పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని రాయవరం ఎంపీపీ నౌడు వెంకటరమణ పశుపోషకులకు సూచించారు. పశువైద్యశాల వద్ద పశువైద్య శిబిరాన్ని సర్పంచి చంద్రమళ్ల రామకృష్ణ ప్రారంభించారు. రాజమహేంద్రవరం డివిజన్ ఉపసంచాలకులు డా. మక్కెన వెంకటేశ్వరరావు, రాయవరం సహాయ సంచాలకులు డా.అనిత పర్యవేక్షణలో 48 పశువులకు చూలు పరీక్ష, గర్భస్థ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు..

దాణా అందజేస్తున్న ఎంపీపీ వెంకటరమణ, నాయకులు

నమో నరసింహా..

స్వామివారు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం పుట్టకొండ శ్రీలక్ష్మీనృసింహ స్వామివారి రథోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారికి పవిత్ర తుల్యభాగ నదీజలాలతో జలాభిషేకం, పంచామృతాభిషేకాలు, నిత్యపూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారిని భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ధ్వజారోహణం, బలిహరణం నిర్వహించి స్వామివారి ఉత్సవం విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి రథోత్సవం చేపట్టారు. అనపర్తి నియోజకవర్గ తెదేపా యువనేత మనోజ్, ఏఎంసీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి పాల్గొన్నారు. సర్పంచి వల్లు వెంకటరమణ, ఎంపీటీసీ డి.నారాయణరావు, ఆలయ కమిటీ సభ్యులు సత్తెమ్మ, ఎ.వీరభద్రరావు ఏర్పాట్లు పరిశీలించారు. ఆలయ కార్యదర్శి వి.సత్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పుట్టకొండలో రథోత్సవం

జనార్దన రథోత్సవం.. భక్తజన వైభవం

అంగరలో వైభవ వేంకటేశ్వరస్వామికి అలంకరణ

మండపేట, న్యూస్‌టుడే: మండపేటలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత జనార్దనస్వామి కల్యాణం, రథోత్సవం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుఝామున స్వామివారికి కల్యాణం నిర్వహించగా మధ్యాహ్నం 2 గంటలకు రథోత్సవం నిర్వహించారు. కౌన్సిలర్ కె.స్వరాజ్యవాణి, ఆలయ కార్యనిర్వహణ అధికారి కామేశ్వరరావు, పి.నూక దుర్గారాణి, వి.సాయికుమార్, తదితరులు కొబ్బరికాయలు కొట్టగానే మేళతాళాలతో రథోత్సవం ప్రారంభించారు.

మండపేటలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

అంగర: అంగరలో వైభవ వేంకటేశ్వరస్వామివారి వార్షిక ఏకాదశ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. లక్ష్మీ నారసింహ సహిత మహా సుదర్శన హోమం నిర్వహించారు. ● కోరుమిల్లిలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత జనార్దన స్వామివారి దివ్య కల్యాణోత్సవం నిర్వహించారు. భీష్మఏకాదశి సందర్భంగా గ్రామంలోని పురవీధుల్లో స్వామివారిని రథంపై ఊరేగించారు. సీఐ దొరరాజు, అంగర ఎస్సై హరీశ్‌కుమార్, ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

బిక్కవోలు: పందలపాకలో అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణమహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. బీష్మాఏకదశి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రతువు జరిపించారు.

మండపేట గ్రామీణం: ద్వారపూడి గ్రామ దివాన్‌తోట పాత రక్షిత మంచినీటి ట్యాంకు దగ్గర పురాతన సీతారామ భక్తాంజనేయస్వామి తీర్థ మహోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవానికి భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. అభిషేకం, తమలపాకు పూజ, ఏకాహ భజన చేశారు.

ద్వారపూడిలో పూజలందుకున్న సీతారామ భక్తాంజనేయస్వామి

లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాటం

వి.ఎల్.పురం: నెల్లిమర్ల అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాటం తీవ్రతరం చేస్తామని ఐఎఫ్‌టీయూ నాయకులు స్పష్టం చేశారు. ఆర్యాపురంలోని అడిది సెంటర్లలో ఐఎఫ్‌టీయూ నగర కమిటీ ఆధ్వర్యాన నెల్లిమర్ల అమరవీరుల 32వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలిత నెల్లిమర్ల అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఏవీ రమణ, కోరాడ అప్పారావు, సత్తిబాబు, జోజి పాల్గొన్నారు.

వడిశలేరులో తిరు కల్యాణ మహోత్సవాలు

రంగంపేట: రంగంపేట మండలం వడిశలేరులోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీభజేనారాయణ స్వామి ఆలయంలో తిరు కల్యాణ మహోత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు మధ్యాహ్నం అన్నసంతర్పణ జరిగింది. జిల్లా తెదేపా మాజీ ప్రధానకార్యదర్శి ఆళ్ల గోవిందు, కూటమి నాయకులు మాచిన వెంకన్నదొర, ఆళ్ల బాబి తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో అఖండ జ్యోతి ఊరేగింపు

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం పెదరాయవరం, రంగంపేట, ముకుందవరం, ఈలకొలను, వీరంపాలెంలలో శ్రీసత్యసాయి అఖండ జ్యోతిని గురువారం ఊరేగించారు. రామాలయాల వద్ద ఈ జ్యోతిని దర్శించుకునేందుకు భక్తులు రావడంతో సందడి వాతావరణం నెలకొంది. శ్రీసత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు బలుసు వెంకటేశ్వర్లు, స్థానిక ప్రతినిధులు మలిరెడ్డి వీర్రాజు, కందర్ప వెంకట అమర్నాథ్ పాల్గొన్నారు.

అర్తమూరులో బ్రహ్మోత్సవాలకు రాటముహూర్తం

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే. మండపేట మండలం అర్తమూరు గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి 18వ బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 18 నుంచి 24 వరకు జరుగుతాయని భక్తమండలి ఛైర్మన్ సత్తి బులిస్వామిరెడ్డి తెలిపారు. ఈ క్రమంలో గురువారం రాటముహూర్తం నిర్వహించారు. గ్రామంలోని వివిధ గ్రామదేవతలకు ఆహ్వాన పత్రికలను, నూతన వస్త్రాలను సమర్పించారు. కొవ్వూరి గంగిరెడ్డి, సీతారామరెడ్డి, వెలగల శివారెడ్డి, ఉద్దగిరి ఆంజనేయులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాలువలో పూడిక తొలగింపు

బిక్కవోలు : బలభద్రపురంలో ఏళ్లుగా వ్యర్థాలు పేరుకుపోయిన డ్రెయిన్‌లో గురువారం పూడిక తీశారు. స్థానిక కూటమి నాయకులు శ్రీకారం చుట్టారు. సొసైటీ ఛైర్మన్ నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి నీటిసంఘం అధ్యక్షుడు నల్లమిల్లి సుబ్బారెడ్డి, గ్రామతెదేపా అధ్యక్షుడు మల్లిడి సుబ్బారెడ్డి పనులు పర్యవేక్షించారు.

తెదేపాలో వైకాపా నాయకుల చేరిక

మండపేట, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం నాగులచెరువు గ్రామానికి చెందిన పలువురు వైకాపా నాయకులు ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సమక్షంలో తెదేపాలో చేరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచి వాసంశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో చొల్లంగి వీరవెంకట సత్యనారాయణ, కచ్చా రామారావు, చిట్టూరి వెంకట్రావు, బి.సూర్యనారాయణ తదితరులు ఉన్నారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని, నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

ఎమ్మెల్యే నల్లమిల్లికి పరామర్శ

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హైదరాబాద్‌లో మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని గురువారం అనపర్తి మండలం రామవరంలోని తన నివాసానికి వచ్చారు. ఆయనను కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

అద్దె భవనాల్లో అంగన్‌వాడీలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: చిన్నారుల ఆలనా పాలనకు అవసరమైన అంగన్‌వాడీ కేంద్రాలు కొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వైకాపా హయాంలో నాడు-నేడు పథకంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టారు. అవి కాస్త నిధుల కొరత, ఎన్నికల కారణాలతో స్లాబు వరకే పనులు చేసి వదిలేశారు. ఎన్నో ఏళ్లుగా సొంత భవనాల కోసం ఎదురుచూస్తున్న వారికి నిరాశే మిగిలింది. కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో మౌలిక వసతులపై దృష్టి సారించింది. అంతవరకు బాగానే ఉన్నా సొంత భవనాలు పూర్తి చేసేందుకు నిధులు కేటాయించలేదు. దీంతో అద్దె భవనాల్లో అవస్థలు తప్పట్లేదు.

ప్రాజెక్టు	అద్దె భవనాలు
రాజానగరం	140
కోరుకొండ	124
రంగంపేట	82
కొవ్వూరు	91
గోపాలపురం	41
పెరవలి	59

శాటిలైట్‌సిటీలో అద్దె భవనంలో చిన్నారులు

ఇవీ ప్రధాన సమస్యలు..

సాక్ష్యం పరిధిలో సొంత భవనాలు ఉన్న కేంద్రాలకు ఆటవస్తువుల, ఎల్ఈడీలు, మరుదొడ్లు, న్యూటీ గార్డెన్స్, ఆర్వో వాటర్ల ప్లాంట్స్ సమకూర్చారు. కొత్త రంగులు వేయించారు. అద్దె భవనాలకు ఆటవస్తువులు, మెడికల్ కిట్లు మాత్రమే ఇచ్చారు. కొన్ని గ్రామాల్లో కేంద్రాలు నివాసాలు దూరంగా ఉన్నాయి. స్లాబు వరకు ఉన్న నిర్మాణాలు పూర్తి కావాలంటే రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలు అవసరం. ఇరుకుగా ఉండే అద్దె భవనాల్లో పిల్లలు నానా ఇబ్బందులు పడుతున్నారు. భవనాల అద్దెలు రూ.4 వేలు నుంచి రూ.6 వేలు వరకు ఉంటున్నాయి. ప్రభుత్వం మాత్రం రూ.2 వేలు మాత్రమే ఇస్తుండటంతో నిర్వాహకులు ప్రతి నెల రూ.2 నుంచి రూ.3 అదనంగా పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పట్టణ, నగరాల్లో వీటి ఖరీదు మరింత ఎక్కువగా ఉంటోంది. కొన్నిచోట్ల రూ.6వేలు ఉంటుంది.

ప్రభుత్వానికి నివేదికలు పంపించాం..

ప్రాజెక్టు వారీగా అసంపూర్తి భవనాలు గుర్తించాం. ప్రభుత్వానికి నివేదికలు పంపించాం. నిధుల వెసులబాటును బట్టి దశలవారీగా పూర్తి చేస్తున్నాం. అద్దె లేని భవనాల్లో 24 మరుగుదొడ్లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం.
- టి.శ్రీదేవి, మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ

పదోన్నతి పొందిన క్యాడెట్లతో ప్రిన్సిపల్, అధికారులు

ఎన్‌సీసీ క్యాడెట్లకు పదోన్నతులు

దేవీచౌక్, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ గర్ల్స్ క్యాడెట్ల పదోన్నతి కార్యక్రమం గురువారం సెమినార్ హాలులో జరిగింది. క్యాడెట్ల క్రమశిక్షణ, క్యాంపుల్లో వారు చూపిన ప్రతిభ, నాయకత్వ లక్షణాలను గుర్తించి సీనియర్ అండర్ ఆఫీసర్, జూనియర్ అండర్ ఆఫీసర్, సార్జంట్ ర్యాంకులను ముఖ్య అతిథిగా పాల్గొన్న త్రీ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ హెచ్ఎస్ మాణిక్, ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్కే చేతుల మీదుగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ర్యాంకులు పొందినవారు తోటి క్యాడెట్లకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ర్యాంకు అనేది అధికారమే కాదని, అదనపు బాధ్యతని కర్నల్ హెచ్ఎస్ మాణిక్ గుర్తు చేశారు. క్రమశిక్షణతో కూడిన జీవితం ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు లెఫ్టినెంట్ డాక్టర్ ఈసూబ్ బాషా, డాక్టర్ కె.అనూష, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరి వసతి గృహాన్ని అప్పగించాలి

శ్యామలాసెంటర్: కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాలను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్మోహన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కందుకూరి ఆశయాలకు తూట్లు పొడిచేలా ఉన్న హితకారిణి సమాజం వైఖరిని ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల వసతిగృహాన్ని కళాశాలకు అప్పగించాలన్నారు. జీవో నంబరు 42 ప్రకారం కందుకూరి విద్యాసంస్థలను, ఆస్తులను ప్రభుత్వానికి అప్పగించాలన్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం జరిగే రౌండ్‌టేబుల్ సమావేశంలో విద్యార్థి, యువజన, ప్రజా దళిత సంఘాల్ని, రాజకీయ నాయకుల్ని పార్టీలను కలుపుకొని ఐక్య కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.భాస్కర్, ఎన్.రాజా, కమిటీ సభ్యులు కె.జ్యోతిర్మయి, ఎస్.కనక, శివబాలాజీ పాల్గొన్నారు.

(c) eenadu

చిరుత.. బడిబాట!

ఉడుపి, న్యూస్‌టుడే : నడూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలోని వసతి గృహం వాకిలి వరకు ఒక చిరుత బుధవారం రాత్రి వచ్చి వెళ్లింది. కొంత సమయం అక్కడే తచ్చాడి వెనక్కు వెళ్లిపోయింది. సీసీ కెమెరా ఫుటేజ్‌లో గురువారం ఉదయం చిరుతను చూసి సిబ్బంది భయపడ్డారు. చిరుతను బంధించేందుకు ఉడుపి వలయం అటవీశాఖ సిబ్బంది బోనులను ఏర్పాటు చేశారు.

మెరుపువీరుడు పృథ్వీరాజ్!

తాను సాధించిన పతకం, తన దున్నతో పృథ్వీరాజ్ పూజారి

మంగళూరు, న్యూస్‌టుడే : కంబళలో అత్యంత వేగంగా పరుగు పెట్టిన అశ్వత్థపుర నివాసి శ్రీనివాసగౌడ రికార్డు తుడిచిపెట్టుకుపోయింది. శ్రీనివాసగౌడను కంబళ ట్రాకు హుసేన్ బోల్ట్‌గా కీర్తించేవారు. పుత్తూరులోని శ్రీమహాలింగేశ్వర దేవాలయం దేవరమారు పొలంలో గత ఆది, సోమవారాల్లో నిర్వహించిన కోటి-చెన్నయ్య జోడుకర కంబళలో పడుసాంతూరు గ్రామానికి చెందిన పృథ్వీరాజ్ పూజారి (22) 125 మీటర్ల ట్రాకును తన దున్నలతో 10.65 సెకెన్లలో అధిగమించి.. భళా అనిపించాడు. ఈ క్రమంలో వంద మీటర్ల దూరాన్ని 8.52 క్షణాల్లో పూర్తి చేశాడని నిర్వాహకులు ప్రకటించారు. గత నెల మంగళూరులో నిర్వహించిన రామ-లక్ష్మణ జోడుకరె కంబళలో శ్రీకా సందీప్ శెట్టి తన దున్నలతో 125 మీటర్ల దూరాన్ని 10.87 సెకెండ్లలో పూర్తి చేయగా, 100 మీటర్లను 8.69 సెకెండ్లలో దాటాడు. శ్రీనివాస గౌడ 2021లో సృష్టించిన రికార్డును సందీప్ శెట్టి అధిగమించిన నెలలోనే పృథ్వీరాజ్ కొత్త రికార్డు నెలకొల్పాడు. సివిల్ ఇంజినీరింగ్ డిప్లొమా పట్టభద్రుడైన పృథ్వీరాజ్ మూడేళ్లుగా కంబళలో దున్నలను పరుగు పెట్టిస్తున్నాడు!

విధ్వంసం సృష్టించిన మయూర్ పటేల్

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : దొమ్మలూరు కూడలి వద్ద మద్యం తాగి కారు నడిపి, రహదారి పక్కన నిలిపిన మూడు వాహనాలను ఢీకొట్టి పరారైన నటుడు మయూర్ పటేల్‌పై కేసు నమోదైంది. ఒక వాహనం యజమాని శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుతో హలసూరు ట్రాఫిక్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టి మయూర్ పటేల్‌ను నిందితునిగా గుర్తించి, గురువారం అరెస్టు చేశారు. ప్రమాదంలో దెబ్బతిన్న కార్లను తానే మరమ్మతు చేసి ఇస్తానని వాటి యజమానులకు తెలిపానని మయూర్ పటేల్ తెలిపారు. మద్యం తాగి వాహనాన్ని నడిపిన కేసు తనపై నమోదైందని ఆయన అంగీకరించారు.

గుత్తేదార్ల సమ్మె హెచ్చరిక

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : తమకు దక్కాల్సిన బకాయిలను విడుదల చేయకపోతే మార్చి 5 నుంచి పనులు నిలిపివేస్తామని కర్ణాటక గుత్తేదారుల సంఘం ప్రభుత్వాన్ని హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్తంగా రూ.38 వేల కోట్ల బకాయిలు ఉండగా, అందులో జీబీఏ పరిధిలో రూ.2900 కోట్లు రావాలని సంఘం అధ్యక్షుడు మంజునాథ్ వెల్లడించారు. సంఘం సభ్యులతో ఆయన గురువారం ఇక్కడ సమావేశమయ్యారు. రెండేళ్లుగా తాము బకాయిలు విడుదల చేయాలని కోరుతున్నా, ప్రభుత్వం నుంచి స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా పనులు చేసేందుకు గుత్తేదారులు సిద్ధంగా లేరని చెప్పారు. పనులు చేసేందుకు తీసుకువచ్చిన అప్పులకు వడ్డీ కడుతూ వస్తున్నామని తెలిపారు.

‘ముడా’ పోరాటం కొనసాగిస్తా: స్నేహమయి

మైసూరు, న్యూస్‌టుడే : ముడా అక్రమాలకు సంబంధించి ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులపై తాను నమోదు చేసిన కేసును చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం కొట్టివేసినా తన పోరాటాన్ని ఆపేదిలేదని సహ కార్యకర్త స్నేహమయి కృష్ణ స్పష్టం చేశారు. తన పోరాటానికి కొందరు కాంగ్రెస్ నాయకులు తెర వెనుక నుంచి సాయం చేస్తున్నారని చెప్పారు. తీర్పును ప్రశ్నిస్తూ తాను ఉన్నత న్యాయస్థానంలో త్వరలో దావా వేస్తానని తెలిపారు.

సభను కుదిపేసిన ఉపాధి ప్రకటన

ఈనాడు, బెంగళూరు : విధానసభ ప్రత్యేక సమావేశాల్లో గురువారం పత్రికల్లో వీబీ జీ రామ్ జీ పథకాన్ని విమర్శిస్తూ ఇచ్చిన ప్రకటన తీవ్ర దుమారం రేపింది. ఈ ప్రకటనలో మహాత్మా గాంధీ- సగటు వ్యక్తి మధ్య సంభాషణ సారాంశం, ఈ ప్రకటనకు అయిన ఖర్చుపై అధికార- విపక్షాల మధ్య వాడీ వేడి చర్చలకు దారి తీసింది. ఇదే సమయంలో గవర్నర్ ప్రసంగానికి అభినందన తీర్మానంపై చర్చలు సభను వేడెక్కించాయి. చర్చించాల్సిన అంశాలు, ముఖ్యమంత్రి సభకు ఇవ్వాల్సిన సమాధానాలు ఇంకా మిగిలి ఉండటంతో సమావేశాలను మరో నాలుగురోజుల పాటు కొనసాగించాలని నిర్ణయించారు. ముందుగా ప్రకటించినట్లు ఈనెల 31న శనివారం కూడా సభను నిర్వహించాలన్న నిర్ణయాన్ని రద్దు చేసుకున్నారు. సుదీర్ఘ కార్యకలాపాల కారణంగా గురువారం సభ రాత్రి 9:30 గంటల వరకు నిర్వహించారు.

అవీ.. ఇవీ అన్నీ..

- తాను రాజీనామా చేస్తున్నట్లు మాధ్యమాల్లో వస్తున్న కథనాలను ఇంధన మంత్రి కేజే జార్జ్ సభలో ఖండించారు. తనకు ముఖ్యమంత్రికి మధ్య సత్సంబంధాలున్నాయన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కుమారుడు యతీంద్రను తీసుకురావాల్సిన అవసరం లేదని భాజపా సభ్యులు అడిగిన ఓ ప్రశ్నకు బదులిచ్చారు.
- త్వరలో రాష్ట్రంలోనే తొలిసారిగా దివ్యాంగులకు ఉపాధి మేళాను నిర్వహిస్తామని నైపుణ్యాభివృద్ధి మంత్రి డాక్టర్ శరణప్రకాశ్ పాటిల్, ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు ఆస్పత్రుల్లో సేవలందించకుండా నిబంధనలు జారీ చేస్తామని ఆరోగ్యమంత్రి దినేశ్‌గుండూరావు, గతేడాది జనవరిలో నిలిచిపోయిన ఓ నెల ఉచిత బియ్యం సొమ్ము రూ.657 కోట్లను త్వరలో విడుదల చేస్తామని ఆహార మంత్రి కేహెచ్.మునియప్ప, డీవైఎస్‌పీ, ఎస్‌పీ, పీఎస్‌ఐ, ఎస్‌ఐలకు వారాంత సెలవులు ఇవ్వటం కుదరదని రామలింగారెడ్డి, కాడుగోడిలో 711ఎకరాల అటవీభూముల సేకరణ ప్రక్రియ కోర్టులో విచారణ దశలో ఉందని ఆశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే పలువురి ప్రశ్నలకు బదులిస్తూ వివరించారు.

మాట్లాడుతున్న కేజే జార్జ్

జనం సొమ్ముతో ఆటలా?

రాష్ట్ర ప్రభుత్వం గురువారం అన్ని ప్రధాన పత్రికల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వీబీ జీ రామ్ జీ చట్టాన్ని విమర్శిస్తూ ఇచ్చిన ప్రకటన సభను కుదిపేసింది. సభ మొదలైన కాసేపటికే విపక్ష సభ్యులు ఈ ప్రకటనపై ఆక్షేపణ వ్యక్తం చేశారు. విపక్ష నేత ఆర్.అశోక్, సీనియర్లు సునీల్‌కుమార్, సురేశ్ కుమార్ తదితరులు ఈ ప్రకటన సమాఖ్య వ్యవస్థలో మరిన్ని చీలికలు తెచ్చేలా, ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల దుర్వినియోగ ప్రక్రియకు నిదర్శనమని వీరు ఆరోపించారు. పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదం పొందిన ఓ చట్టం, అందులోనూ గ్రామీణ జీవనానికి భరోసా కల్పిస్తూ కేంద్రం 60శాతం నిధులు అందించే ఈ చట్టాన్ని విమర్శించేలా ఇచ్చిన ప్రకటనకు కోట్లాది సొమ్మును వినియోగించటం ఐటీ, మాధ్యమ చట్టాల ఉల్లంఘనే నని విపక్ష సభ్యులు ఆరోపించారు. పైగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (మన్‌రేగా) రూపొందించే నాటికి గాంధీ లేరు. ఆయనకు ఈ చట్టం గురించే తెలియదు. ఆయన ఇచ్చిన సందేశం ప్రకారమే వీబీ జీ రామ్ జీ పథకం అమలు కానుందని విపక్ష సభ్యులు సమర్థించుకున్నారు.

విధానసభలో మాట్లాడుతున్న మంత్రి ప్రియాంక్ ఖర్గే

మీరూ అదే చేశారుగా!

సర్కారును నిలదీస్తున్న విపక్షనేత అశోక్

విపక్షాల ఆరోపణలకు బదులిచ్చిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ మంత్రి ప్రియాంక్ ఖర్గే.. గతంలో ప్రధాన మంత్రి మోదీ జన్మదినోత్సవం సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి యడియూరప్ప భారీగా ప్రకటనలిచ్చారు. భాజపా పాలిత రాష్ట్రాల్లో నేటికీ వ్యక్తిగత ప్రచారాల కోసం ప్రభుత్వ సొమ్ముతోనే ప్రకటనలు ఇస్తున్నట్లు పలు దాఖలాలతో మంత్రి బదులిచ్చే ప్రయత్నం చేశారు. మహాత్మా గాంధీ లేకున్నా ఆయన పేరిట పథకాలు రూపొందించటం, ఆయన సందేశాలను ప్రచారం చేయటం ప్రతి ప్రభుత్వం చేసిందేనన్నారు. పైగా మహాత్మాగాంధీ దేశం కోసం త్యాగం చేసిన కాంగ్రెస్ రాజకీయ స్వరూపాన్ని మార్చుకోవాల్సి ఉందని మాత్రమే అభిప్రాయపడ్డారని మంత్రి వివరించారు. ఈ సమయంలో ఉభయ సభ్యుల మధ్య మాటామాటా పెరిగింది.

డీకే అనర్హులు..

గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతలు.. అందులోనూ బళ్లారి సంఘటనపై సభ ఉడికిపోయింది. గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి ఆ సంఘటనపై మాట్లాడుతూ బళ్లారిలో యువత తప్పుదారిలో పయనిస్తోంది. ఓ చిన్న బ్యానర్ విషయంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ సమయంలో పోలీసులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సంఘటన తర్వాత బళ్లారికి వచ్చి తన మద్దతు కాంగ్రెస్ ఎమ్మెల్యేకే అన్నారు. ఇదే సమయంలో నా భద్రత అమెరికా నుంచి తెప్పించుకోవాలని ఎద్దేవా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ఉప ముఖ్యమంత్రి పదవిలో వ్యక్తి రక్షణ కల్పించే విషయంలో రెచ్చగొట్టేలా ప్రవర్తించరాదని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యేందుకు అర్హులు కారని ధ్వజమెత్తారు. ఆయన సీఎం అయ్యే అవకాశాన్ని భగవంతుడు ఇవ్వకూడదని ప్రార్థించారు. మరో రెండున్నరేళ్లు సిద్ధరామయ్యే ముఖ్యమంత్రిగా ఉండాలన్నారు. ఆయనపై నాకు ఎలాంటి రాజకీయ కక్ష లేదన్నారు. బళ్లారి సురక్షితంగా ఉండాలంటే సిద్ధరామయ్య కొనసాగాలన్నారు.

విధానపరిషత్‌లో ఆందోళన చేస్తున్న విపక్ష సభ్యులు

భాజపా సభ్యుల వాకౌట్

ఈనాడు, బెంగళూరు : వీబీ జీ రామ్ జీ పథకానికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనపై చర్చలు, వాదనల తర్వాత భాజపా సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం రూపొందించే పథకాలను వ్యతిరేకిస్తూ ప్రకటనలు ఇవ్వటం, ఇందుకు కోట్లాది ప్రజల సొమ్ము ఖర్చు చేయటాన్ని నిరసిస్తూ సభను నుంచి వాకౌట్ చేశారు. ఇదే సమయంలో విపక్ష సభ్యులు సునీల్ కుమార్ గవర్నర్ ప్రసంగంపై చర్చ కొనసాగిస్తూ..ప్రభుత్వం తమ వైఫల్యాన్ని కప్పి పుచ్చుకుని గవర్నర్‌తో తప్పుడు ప్రసంగాన్ని చేయించేందుకు సిద్ధమైందన్నారు. బళ్లారి నుంచి బెంగళూరు వరకు శాంతి భద్రతలు లోపించాయన్నారు. గుత్తేదారుల ఆరోపణలతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి పర్యవేక్షణ పట్టుతప్పిందని ఆరోపించారు. ఆపై సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

రక్షకభటులకు తీపికబురు!

జన్మదిన, వివాహ వార్షికోత్సవాలకు సెలవులు

ఈనాడు, బెంగళూరు : కర్ణాటక పోలీసు శాఖలో అధికారులతో పాటు అన్ని స్థాయి ఉద్యోగులకు వారి జన్మదిన, వివాహ వార్షికోత్సవ రోజుల్లో వేతన సహిత సెలవులు మంజూరు చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర డీజీపీ డా.ఎం.ఎ.సలీం ఆదేశించారు. వ్యక్తిగత జీవితంలో పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవాలు ఎంతో ముఖ్యమైనవి. ఈ ప్రత్యేక రోజుల్లో వారి కుటుంబంతో గడిపితే వ్యక్తిగత, వృత్తి జీవితాల మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. మానసికంగా ఒత్తిడి తగ్గి వారి వృత్తి జీవితంలోనూ ఉత్పాదకత పెరుగేందుకు సహకరిస్తుంది. ఈ మానవీయ సదుపాయం వారి త్యాగాలకు, వృత్తి నిబద్ధతను పెంచేందుకు, సేవల్లో క్రమశిక్షణ, కార్య దక్షత పెంచుకునేందుకు సహకరిస్తుంది. ఈ ప్రత్యేక రోజుల్లో సెలవు కోరిన వెంటనే మంజూరు చేయాలని ఆయా జిల్లా పోలీసు అధికారులకు డీజీపీ సూచించారు.

‘ఖాదీ’ వస్త్రధారణ తప్పనిసరి

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ప్రభుత్వ ఉద్యోగులు ఇకపై ప్రతి శనివారం తప్పనిసరిగా ఖాదీ దుస్తులు ధరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భాగస్వామ్యంలోని ఖాదీ గ్రామోద్యోగ మండలి దుకాణాల్లో ఇస్తున్న రాయితీ కన్నా అదనంగా ఐదు శాతం రాయితీలను పొందవచ్చని ఆమె తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 24 నుంచి ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని ఆమె ప్రకటించారు. ఉద్యోగులు ఖాదీ వస్త్రంతో చేసిన ప్యాంటు, చొక్కా, ఓవర్ కోటును, మహిళలు పట్టు చీర లేదా చుడీదార్ ధరించాలని తమ ఆదేశాల్లో ఆమె పేర్కొన్నారు.

వెండితెరకు కొత్త జిలుగులు!

ప్రకాశ్ రాజ్, రుక్మిణి వసంత్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి సిద్ధరాయయ్య

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : సమాజ ఉన్నతిని కాంక్షించి చిత్రాలు తీసేవారికి, కర్ణాటక చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. కన్నడ కంఠీరవ డాక్టర్ రాజ్‌కుమార్ నటునిగా కాకుండా, మానవత్వం ఉన్న సరళ జీవిగా అందరికీ ఆదర్శంగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. నటుడు సమాజంలోని సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలను సూచించే కథాంశాలు ఉన్న చిత్రాల్లో నటించాలని పిలుపునిచ్చారు. బెంగళూరు విధానసౌధ మెట్లపై 17వ బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలను గురువారం సాయంత్రం సీఎం ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాలు, రైతులు, దళితులు, మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేలా చిత్రాలు రావలసిన అవసరం ఉందన్నారు. రాజ్‌కుమార్ అన్ని చిత్రాల్లో ఈ సామాజిక బాధ్యతలు ఉండేవని గుర్తు చేశారు. ప్రపంచంలోని ఇతర సముదాయాలు, ప్రాంతాలు, ప్రజల ఆచార వ్యవహారాలను తెలుసుకునేందుకు ఆ ప్రాంతాలకు చెందిన సినిమాలు సహకరిస్తాయని చెప్పారు. ఫిబ్రవరి ఆరు వరకు కొనసాగే చలన చిత్రోత్సవాల్లో 65 భాషలకు చెందిన 225 సినిమాలను సినీ ప్రియులు చూడాలని పిలుపునిచ్చారు. నటుడు ప్రకాశ్ రాజ్, నటి రుక్మిణి వసంత్, ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్, చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు ఎం.నరసింహులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్, సమాచార శాఖ కమిషనర్ హేమంత్ నింబాళ్కర్, చలనచిత్ర అకాడమీ సభ్యుడు చిదానంద పటేల్ తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హస్తినలో చాటారు సత్తా!

ఎన్‌సీసీ బృందానికి ట్రోఫీ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : గణతంత్ర దినోత్సవం రోజు దిల్లీలో నిర్వహించిన పరేడ్‌లో ఎన్‌సీసీ కర్ణాటక, గోవా విభాగం కేడెట్లు వరుసగా రెండో ఏడాది కూడా ఉత్తమ ప్రదర్శనతో మెప్పించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ప్రధానమంత్రి బ్యానర్, ట్రోఫీలను దక్కించుకున్నామని డైరెక్టరేట్ అధికారులు గురువారం ఇక్కడ ప్రకటించారు. ఈ ఏడాది కవాతులో 17 డైరెక్టరేట్ల నుంచి కేడెట్లు కవాతు నిర్వహించగా, కర్ణాటక నుంచి పాల్గొన్న కేడెట్లు ఛాంపియన్లుగా నిలిచారు. కవాతు, ఫైరింగ్, సాంస్కృతిక ప్రదర్శనల్లో తమ సిబ్బంది ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చారని ఎన్‌సీసీ డైరెక్టరేట్ ఉన్నతాధికారి, ఎయిర్ కమాండర్ ఎస్‌బీ అరుణ్‌కుమార్ తెలిపారు. దిల్లీలోని ఫీల్డ్ మార్షల్ మైదానంలో ఈ పతాకం, ట్రోఫీని బుధవారం అందుకున్నామని ఆయన ప్రకటించారు.

దిల్లీలోని తన నివాస ప్రాంగణంలో అధికారులు, కేడెట్లతో ప్రధాని మోదీ

ప్రధాని చేతుల మీదుగా పతాకాన్ని అందుకుంటున్న కేడెట్

చిక్కుల్లో రణవీర్‌సింగ్

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : ‘కాంతార’లో తుళునాడు దైవ సంప్రదాయాన్ని అవమానించారన్న ఆరోపణలపై బాలీవుడ్ నటుడు రణవీర్‌సింగ్‌పై బెంగళూరు హైగ్రౌండ్స్ ఠాణాలో గురువారం కేసు నమోదైంది. గోవాలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవ కార్యక్రమంలో దైవ పాత్రను అనుకరించి.. ఆయన ఎద్దేవా చేసిన వీడియోలు, చేసిన వ్యాఖ్యలు తుళు ప్రాంత ప్రజలను బాధించాయని న్యాయవాది ప్రశాంత్ మెథల్ తన ఫిర్యాదులో తప్పుబట్టారు. సామాజిక మాధ్యమాల్లో రణవీర్‌సింగ్ వీడియోలపై నెటిజన్లు ఆక్రోశాన్ని వెళ్లగక్కిన అనంతరం ఆయన తన తప్పు తెలుసుకుని ఇప్పటికే క్షమాపణలు చెప్పారు. బీఎన్ఎస్ చట్టాలు- 196, 299, 302 కింద చర్యలు తీసుకోవాలని ప్రశాంత్ తన ఫిర్యాదులో విన్నవించారు. నటుడు రణవీర్ సింగ్‌పై కేసు నమోదు చేసుకోవాలని న్యాయస్థానం నుంచి ఆదేశాలు వచ్చాయని కేంద్ర విభాగం డీసీపీ అక్షయ్ ఎం.హాకే స్పష్టం చేశారు. కొందరు తుళు ప్రజలు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో హైగ్రౌండ్స్ ఠాణాలో కేసు నమోదైందని ఆయన వివరణ ఇచ్చారు.

కాన్సులేట్లకు బాంబు బెదిరింపు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : బాంబు బెదిరింపుల వ్యవహారాలు బెంగళూరును వీడడం లేదు. ఉద్యాననగరి కేంద్రంగా పనిచేసే ఇటాలియన్, స్విస్ కాన్సులేట్లలో బాంబులు పెట్టామని వచ్చిన ఈ-మెయిల్ కలకలాన్ని సృష్టించింది. సమాచారం అందుకున్న బాంబు నిష్క్రియదళం, శ్వానదళ సిబ్బంది ఆ కాన్సులేట్లు ఉన్న భవన సముదాయంలో ఉన్న వారిని బయటకు పంపించి క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. వచ్చిన ఈ-మెయిల్ బెదిరింపులు ఉత్తుత్తి బెదిరింపుగా గుర్తించారు. ఈ-మెయిల్ ఆధారంగా సైబర్ ఠాణా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

శ్వానదళంతో సోదా చేస్తున్న పోలీసులు

రూ.400 కోట్ల మాయంపై బెళగావిలోనూ ఫిర్యాదు?

బెళగావి, న్యూస్‌టుడే : గోవా-కర్ణాటక సరిహద్దుల్లోని చోర్లా ఘాట్‌లో రూ.400 కోట్ల నగదు దోపిడీకి సంబంధించి బెళగావిలోనూ ఫిర్యాదు చేసేందుకు ఈ వ్యవహారంలో బాధితుడు సందీప్ పాటిల్ సిద్ధమయ్యాడు. రూ.2 వేల ముఖ విలువ కలిగిన నగదు తరలిస్తున్న కంటెయినర్ దోపిడీకి గురైందని సందీప్ పాటిల్ ఇప్పటికే మహారాష్ట్రలోని నాసిక్‌లో, గోవాలో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేసి ఎన్నిరోజులు గడుస్తున్నా, ఇప్పటి వరకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. ఈ కేసులో ప్రధాన నిందితుడు కిశోర్ సాళ్వే వివరాలను రాబట్టేందుకు మహారాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు దళం (సిట్) విచారణను ముమ్మరం చేసింది. ఘటనకు సంబంధించి ఏడుగురిని మహారాష్ట్ర సిట్ అదుపులోనికి తీసుకుని విచారణ చేస్తున్నా నగదుకు సంబంధించి వివరాలు బయటకు రాలేదు.

గౌడ- మోదీ మాటామంతీ

ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ దిల్లీలో గురువారం సమావేశమయ్యారు. కర్ణాటకకు సంబంధించిన అంశాలతో పాటు, రానున్న బడ్జెట్‌పైనా వారిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. దేశాభివృద్ధికి సంబంధించి మాజీ ప్రధాని తనకు పలు సూచనలు చేశారని మోదీ తన ఎక్స్ కార్ప్ ఖాతాలో కన్నడలోనే ఒక ట్వీట్ పోస్టు చేశారు.

- న్యూస్‌టుడే, సదాశివనగర

ఉత్తర పీఠానికి చందన సొబగులు

మైసూరు, న్యూస్‌టుడే : ఉత్తరప్రదేశ్ శాసనసభలో స్పీకర్ కూర్చునేందుకు ప్రత్యేక ఆసనం మైసూరులో తయారైంది. రాచనగరిలోని లష్కర్ మొహల్లా నివాసి కైసర్ అలీఖాన్ తన సహచరులతో కలిసి రోజ్‌వుడ్‌తో ఈ పీఠాన్ని తయారు చేశారు. కర్ణాటకలోని పీఠంపై రెండు తలల గండభేరుండ పక్షి బొమ్మ ఉండగా.. నూతన పీఠంపై ఉత్తరప్రదేశ్ రాష్ట్ర లాంఛనాన్ని అమర్చారు. విధానసౌధలో స్పీకర్ కూర్చునే పీఠాన్ని 1956లో తయారు చేశారు. దానికి హుణసూరు బీటీ కలపను వినియోగించగా, శివమొగ్గకు చెందిన గుడికార కుటుంబ సభ్యులు ఆ పీఠాన్ని సిద్ధం చేశారు. గత ఏడాది బెంగళూరులో నిర్వహించిన కామన్‌వెల్త్ సమ్మేళనాలకు వచ్చిన ఉత్తరప్రదేశ్ స్పీకర్ సతీశ్ మహాన ఖాదర్ ఈ పీఠాన్ని చూసి ఆకర్షితులయ్యారు. తమ రాష్ట్రానికీ అదే తరహా పీఠాన్ని తయారు చేయించి ఇవ్వాలని కోరారు. కర్ణాటక స్పీకర్ యూటీ ఖాదర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ పీఠాన్ని తయారు చేయించారు. మైసూరుకు చెందిన అరుణ్ రాజ్ చేసిన రామ్‌లల్లా విగ్రహం ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో ప్రతిష్ఠాపించగా, ఇప్పుడు కైసర్ సిద్ధం చేసిన పీఠం ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో స్పీకర్ ఆసనం కానుంది.

మైసూరులో తయారైన ‘ఉత్తర’ స్పీకర్ పీఠం

వీరేంద్ర పప్పీ నుంచి రూ.177.3 కోట్ల జప్తు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : చిత్రదుర్గ ఎమ్మెల్యే కేసీ వీరేంద్ర పప్పి (కాంగ్రెస్), ఆయన సహచరుల నుంచి రూ.177.3 కోట్ల విలువైన స్థిర, చరాస్తులను జప్తు చేసుకున్నామని ఈడీ అధికారులు గురువారం ఇక్కడ ప్రకటించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, క్యాసినోల నిర్వహణలో అక్రమంగా నగదు లావాదేవీలతో సమకూర్చున్న ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసుకున్నామని ఈడీ అధికారులు వెల్లడించారు.

కార్మికలోకానికి తీరనిలోటు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : గుండెపోటుతో కన్నుమూసిన ప్రముఖ కార్మిక నాయకుడు అనంత సుబ్బారావు భౌతికకాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేస్తున్నామని కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఆయన కోరుకున్నట్లే ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగులు, సీపీఐ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అనంతసుబ్బారావుకు నివాళులు అర్పించారు. కార్మిక శాఖ మంత్రి సంతోశ్‌లాడ్‌తో కలిసి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మల్లేశ్వరంలోని ఘాటిభవన్‌కు తరలివచ్చి.. అక్కడే భౌతికకాయానికి గురువారం నివాళి అర్పించారు. ఆయన మరణం కార్మికలోకానికి తీరని లోటన్నారు. తాను రవాణా శాఖ మంత్రిగా పనిచేసిన నాటి నుంచి ఆయనతో ఆత్మీయ అనుభవం ఉందని సిద్ధరామయ్య గుర్తు చేసుకున్నారు. అనంతసుబ్బారావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.

అనంత సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సీఎం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

వీరవనిత ఓబవ్వ పుట్టిన గడ్డ.. గుడేకోట

31 నుంచి ఉత్సవాలు



చిత్రదుర్గ ఉద్యానవనంలో ఒనకే ఓబవ్వ రాతిప్రతిమ

హొసపేటె, న్యూస్‌టుడే: రాజు వీరమదకరి నాయక పరిపాలిస్తున్న చిత్రదుర్గ కోటను శత్రువుల బారి నుంచి కాపాడిన వీరవనిత ఒనకే ఓబవ్వ పుట్టిన గడ్డ కూడ్లిగి తాలూకా గుడేకోటెలో 31 నుంచి రెండు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. మూడేళ్లనుంచి ప్రభుత్వమే ఉత్సవాలకు నిధులను విడుదల చేస్తోంది. కూడ్లిగి ఎమ్మెల్యేగా డాక్టర్ శ్రీనివాస్ గెలిచిన తరువాత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. విజయనగర రాజుల కాలంలో గుడేకోటెను పాళేగాళ్లు పరిపాలిస్తుండేవారు. నేటికీ ఆ ఆనవాళ్లు కూడ్లిగి తాలూకా గుడేకోటె చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్నాయి. శిథిలావస్థకు చేరుకున్న కోటలు, ప్రవేశద్వారాలు, పురాతన బావులు, గుడులు, గోపురాలు దర్శనమిస్తాయి.

వందలాదిమంది హతం..

చిత్రదుర్గ కోటను హైదరాలి సైనికులు చుట్టుముట్టిన సమయంలో,

కూడ్లిగి తాలూకా గుడేకోటెలో ప్రకృతి రూపుదిద్దిన శిలలు

శత్రు సైన్యం ఓ బిలం నుంచి కోటలోకి చొరబడే సమయంలో రోకలితో వారిని ఓబవ్వ సంహరిస్తుంది. సామాన్య కాపలాదారు భార్య అయిన ఓబవ్వ వందలాది మంది హైదరాలి సైనికులను రోకలిబండితో మట్టుపెడుతుంది. ఈ నేపథ్యంలో ఆమెకి ఒనకే ఓబవ్వ అని పేరొచ్చింది. చిత్రదుర్గ జిల్లా సరిహద్దులో ఉన్న కూడ్లిగి తాలూకా గుడేకోటెలో ఓబవ్వ జన్మించింది. గుడేకోటె పాళేగాళ్ల చరిత్ర, ఒనకే ఓబవ్వ వీరత్వాన్ని చాటిచెప్పేందుకు గుడేకోటె ఉత్సవాలను ఆచరించడానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.



చిత్రదుర్గ కోటలో ఓబవ్వ శత్రువులను సంహరించిన బిలం

కందులకూ గిరాకీ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ (ఏపీఎంసీ)కి వచ్చిన సరకులో కందులకు రికార్డ్ స్థాయిలో ధర రూ. 9009తో ట్రేడర్స్ కొనుగోలు చేశారు. కందులకు ప్రభుత్వం రూ.8,000 మద్దతు ధర ప్రకటించింది. నేటి వరకు రైతులు పేర్లు నమోదు చేసుకుంటున్నారు. బళ్లారి ఏపీఎంసీకి సరిహద్దులోని అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి రైతులు కందులు తీసుకుని వచ్చారు. గురువారం గట్టి గింజల మార్కెట్ జరిగింది. పలువురు రైతులు కందులు, మొక్కజొన్న, జొన్నలు, కొర్రలు, పెసలు, అలసందులు, మినుములు తీసుకొచ్చారు. కందులు మాత్రమే 833 క్వింటాళ్లు

కందులను తరలిస్తున్న హమాలీలు

వచ్చాయి. కమీషన్ ఏజెంట్లు దుకాణం ముందు రైతులు సరకును నిల్వ చేసుకున్నారు. వ్యాపారులు సరకు కొనుగోలు చేశారు. క్వింటాల్ ధర రూ. 9,009 పలికింది. బుధవారం రాయచూరు ఏపీఎంసీ మార్కెట్‌లో క్వింటాల్ ధర రూ. 9,111 పలికింది. బళ్లారి ఏపీఎంసీలో మార్కెట్‌లో రూ. 9,009 రికార్డ్ స్థాయిలో నమోదైందని కార్యదర్శి వి.ఆర్.జయకుమార్ తెలిపారు.

ఫిబ్రవరి ఒకటిన బృహత్ ఉద్యోగమేళా

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం చిత్రదుర్గంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బృహత్ ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో డాక్టర్ ఆకాశ్ పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన బృహత్ ఉద్యోగమేళా ఏర్పాట్ల సమీక్ష సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ మేళాలో ఐటీబీటీ, ఇంజినీరింగ్, ఆటోమొబైల్ తదితర రంగాలకు చెందిన వందకు పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. యువనిధి పథకం కింద నిరుద్యోగ భత్యం పొందుతున్న లబ్ధిదారులు తప్పకుండా మేళాలో తమ పేర్లను నమోదు చేసుకొని హాజరు కావాలని సూచించారు. బళ్లారి,

బృహత్ ఉద్యోగమేళా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న జడ్పీ సీఈవో ఆకాశ్

విజయనగర, దావణగెర, శివమొగ్గ, తుమకూరు జిల్లాల నిరుద్యోగులూ పాల్గొనవచ్చన్నారు. జడ్పీ ప్రధాన ప్రణాళికాధికారి గాయత్రి, జిల్లా ఉపాధి కల్పనాధికారి రవీంద్ర, మంజునాథ్, అనిల్ పాల్గొన్నారు.

పోటీల వివరాలు వెల్లడిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు సీటీ.పాటిల్ తదితరులు

30 నుంచి ఉత్తర కర్ణాటక స్థాయి టెన్నిస్ పోటీలు

సింధనూరు, న్యూస్‌టుడే: ఉత్తర కర్ణాటక టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింధనూరు పీడబ్ల్యూడీ క్యాంపులోని ఎఫ్ఆర్‌సీ క్లబ్ వేదికగా ఈ నెల 30 నుంచి మూడు రోజులపాటు ఉత్తర కర్ణాటక స్థాయి టెన్నిస్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని ఉత్తర కర్ణాటక టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు సీటీ.పాటిల్, బాబూగౌడ గురువారం విలేకరులకు వెల్లడించారు. సింధనూరు వంటి తాలూకా కేంద్రంలో టెన్నిస్‌కు ఎంతో ఆదరణ కనబడుతోంది, ఇక్కడ ఓ అకాడమీ స్థాపించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను సింధనూరులో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొత్తం 250 మంది ఆటగాళ్లు ఇందులో తలపడనున్నారు, ఎఫ్ఆర్‌సీ క్లబ్‌లోని మొత్తం అయిదు క్లే కోర్టుల్లో పోటీలు జరుగుతాయన్నారు. తొలి రోజున సింగిల్స్, మరుసటి రోజున డబుల్స్, మూడో రోజున క్వార్టర్స్, సెమీఫైనల్, ఫైనల్ ముగుస్తాయని వివరించారు. ఇంత వరకూ 35, 45, 55, 65 ప్లస్ వయసుల వారికే పోటీలు నిర్వహించాం. ఈసారి తొలిసారిగా 70 ప్లస్ కేటగిరిలో కూడా పోటీలు పెట్టాం.. దీనికి ఇంతవరకూ 16 జట్లు నమోదయ్యాయని చెప్పారు. ఈ పోటీల ప్రాయోజికత్వం కోసం జిందాల్, హట్టి గోల్డ్‌మైన్స్ సంస్థలు పోటీ పడినా తొలిప్రాధాన్యం కేఎస్‌డీఎల్ (కర్ణాటక సోప్స్ డెవలప్‌మెంట్ లిమిటెడ్)కు ఇచ్చినట్లు చెప్పారు. అసోసియేషన్ సభ్యులు ఎస్.శరణేగౌడ, ఆర్.సి.పాటిల్, యారం బాలాజీ, కేశవరెడ్డి, బసవరాజ్ సిద్ధాంతిమఠ్, నిస్సార్ బేగ్ పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ఆరోగ్యం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: నిత్యం క్రమశిక్షణతో ధ్యానం చేస్తే మానసిక దృఢత్వంతో ఆరోగ్యవంతులవుతారని శివానంద శివాచార్యస్వామి పిలుపునిచ్చారు. గురువారం సంగనకల్లులోని అమ్మశక్తి పిరమిడ్ ధ్యాన కేంద్రం మూడో వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక యుగంలో ఆరోగ్యరక్షణకు ధ్యానం చేయాలన్నారు. శాకాహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం వందలాది మంది ధ్యానం చేశారు. కర్ణాటక పిరమిడ్ ధ్యాన

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శివానందశివాచార్యస్వామి, రామలింగప్ప, సూర్యనారాయణ తదితరులు

కేంద్రాల వ్యవస్థాపకుడు సూర్యనారాయణ, భాజపా నాయకుడు రామలింగప్ప, రవిచంద్ర, గీతాయాదవ్, యువనాయకి ఉజ్వల శ్రీధర్, ధ్యానసాధకులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల్లో చెళ్లకెర తేజం

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: కొత్త దిల్లీలో జనవరి 26న జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్న కర్ణాటక, గోవా ఎన్‌సీసీ డైరెక్టరేట్ పదాతి దళం కేడెట్లు చూపిన క్రమశిక్షణ, నైపుణ్యం, ప్రదర్శనకు ప్రధాన మంత్రి ట్రోఫీ, పతాకాన్ని సొంతం చేసుకొన్నారని చెళ్లకెర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ డా. లేపాక్ష వెల్లడించారు. గురువారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఈ పరేడ్‌లో చెళ్లకెర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి, ఎన్‌సీసీ అండర్ ఆఫీసర్ తేజ పాల్గొనడం జిల్లా కీర్తి ప్రతిష్ఠను పెంచిందన్నారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వీరికి బుధవారం సాయంత్రం ప్రధానమంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో ప్రధానమంత్రి ట్రోఫీ, పతాకాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్‌సీసీ కేడెట్లకు అందజేసి అభినందించారన్నారు. అత్యంత కఠినమైన పరీక్షలను ఎదుర్కొని, క్రమశిక్షణతో మూడు నెలల పాటు సైనిక అధికారుల పర్యవేక్షణలో శిక్షణ పొందిన కర్ణాటక, గోవా ఎన్‌సీసీ డైరెక్టరేట్ పదాతి దళం కేడెట్లు జాతీయ స్థాయిలో అత్యుత్తమ బృందంగా గుర్తింపు పొందటం విశేషమని చెప్పారు.

కేడెట్ తేజ

కఠిన పరీక్షలు ఎదుర్కొని..

చెళ్లకెర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం బీఏ డిగ్రీ చదువుతున్న కె.తేజ చూపిన పట్టుదల, అత్యంత క్రమశిక్షణతో ఈ సారి పరేడ్‌కు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ప్రధాన పరేడ్‌కు ఎంపిక కావడానికి కర్ణాటక, గోవా రాష్ట్రాలకు చెందిన వేలాది మంది మధ్య పోటీని అధిగమించి, వరుసగా 8 శిక్షణ శిబిరాల్లో ప్రతిభ చాటాడన్నారు. బిజికెర గ్రామానికి చెందిన కరిబసప్ప, ఈరమ్మ దంపతుల పుత్రుడు తేజ. ఇతడు శిబిరాలకు ఎంపికయ్యే సమయంలోనే తండ్రి కరిబసప్ప తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. అయినా పట్టుదలతో తేజ అంతిమ దశకు చేరుకొని కొత్త

గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న చెళ్లకెర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి తేజ

దిల్లీకి ఎంపికయ్యాడు. ఈ దశలో కరిబసప్ప మృతి చెందటం తేజను మరింతగా బాధించింది. దేన్నీ లెక్కచేయక తన లక్ష్యాన్ని అందుకొనే దిశగా అడుగులు వేశాడు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడమే కాకుండా రాష్ట్రానికి గౌరవ ప్రదమైన ప్రధానమంత్రి ట్రోఫీని దక్కించుకోవడంలో ప్రముఖ పాత్ర వహించాడు. కళాశాల ప్రధానాచార్యుడు డా. దేవప్ప, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ లేపాక్ష, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం అతడు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి సహకరించింది.

31న శశిధర కోసాంబే రాక

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అధ్యక్షుడు శశిధర కోసాంబే ఈ నెల 31న బళ్లారిలో పర్యటిస్తున్నట్లు వ్యక్తిగత కార్యదర్శి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 31న ఉదయం 9 గంటల నుంచి 11 గంటలకు సండూరు పట్టణంలోని గురుభవనంలో నిర్వహించే సంవాద కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 1 గంటకు బళ్లారి జిల్లా పంచాయతీ నజీర్ సభాభవనంలో ప్రగతి పరిశీలన సమావేశం నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా ఆరోగ్య, కుటుంబ కల్యాణాధికారులతో సమావేశంలో పాల్గొని ఫిబ్రవరి 1న ఉదయం విజయనగర జిల్లాలో పర్యటిస్తారని పేర్కొన్నారు.

అలరించిన గురుత్రయ నమన కార్యక్రమం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: రామభక్తితో వేలాది కృతులను తెలుగు, సంస్కృత భాషల్లో రచించి సంగీత ప్రపంచానికి అనన్య సేవలందించిన మహనీయులు త్యాగరాజులని సంగీత కళాకారిణి విదుషి సుధా మంజునాథ్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి అఖిలభారతీయ సాహిత్యపరిషత్తు ఆధ్వర్యంలో బీపీఎస్‌సీ పాఠశాల ఆవరణలోని శరణ సభాభవనంలో ఏర్పాటు చేసిన గురుత్రయ నమనం అనే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విశ్రాంత ఉపన్యాసకుడు బసవరాజు వేమన అందించిన సేవలను వివరించారు. వేమన పద్యాలను పాడి విన్పించారు. పరిషత్తు అధ్యక్షురాలు సత్యవాణి మాట్లాడుతూ నేటి యువతకు సాహిత్యం, సంగీతం తదితర సంస్కృతిని అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం త్యాగరాజ కీర్తనలు, వేమనపద్యాల ఆలాపన, నృత్యప్రదర్శన భక్తులను తన్మయ పరిచింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానాచార్యులు హరికుమార్, చంద్రిక చంద్రకాంత్, పరిషత్తు సభ్యులు, సంగీతప్రియులు, విద్యార్థులు, కళాకారులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విశ్రాంత ప్రధానాచార్యులు హరికుమార్, బసవరాజు, సత్యవాణి, సుధా

సంగీతాలాపన చేస్తున్న కళాకారులు

ఒకే మంత్రం ... 22 జంటలు

వేదికపై నూతన వధూవరులు

సాలుంచిమర క్యాంపు (కారటగి), న్యూస్‌టుడే: కారటగి తాలూకా సాలుంచిమర క్యాంపులోని శ్రీనివాస ఆలయంలో కల్యాణోత్సవం సందర్భంగా గురువారం సామూహిక వివాహాలు జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య 22 జంటలు నూతన దాంపత్య జీవనంలోకి అడుగిడాయి. ఉదయం నుంచి ఆలయంలో వివిధ పూజా కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. ఆలయ సమితి ప్రతినిధులు, నాయకులు, క్యాంపు ప్రజలు, చుట్టుపక్కల గ్రామాలు, క్యాంపుల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అలంకరణలో శ్రీదేవి భూదేవితో శ్రీనివాసుడు

సవాలుగా వ్యక్తిగత సమాచార గోప్యత

అప్రమత్తంగా ఉండాలని వక్తల సూచన

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆచార్యులు రాబర్ట్ జోస్, డా.గౌరి మాణిక్ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: నేటి సాంకేతిక యుగంలో వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవడం ఒక పెద్ద సవాలుగా మారిందని విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆంగ్ల అధ్యయన విభాగం ఆచార్యుడు డా.రాబర్ట్ జోస్ పేర్కొన్నారు. గురువారం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన అంతర్గత ఫిర్యాదుల కమిటీ(ఐసీసీ) నిర్వహించిన చర్చ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ఏఐ' సాంకేతికత కారణంగా మానవులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. లింగ సమానత్వం కారణంగా మహిళలు అనేక రంగాల్లో తమను తాము ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రస్తుతం పురుష విప్లవం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలో మహిళా చట్టాలు బలంగా ఉన్నాయి. సమాజంలో మహిళల పట్ల గౌరవం పెంచుకోవాల్సిన అవసరం ఉందని విశ్వవిద్యాలయం రసాయన శాస్త్రం విభాగం ఆచార్యుడు అరుణ్‌కుమార్ లగశెట్టి అన్నారు. కార్యక్రమం సమన్వయకర్త ఐసీసీ డైరెక్టర్ విభాగం ఆచార్యులు గౌరీ మాణిక్, ఆచార్యులు డా.వేధావిని సైబర్ నేరాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టాలు గురించి వివరించారు. సైబర్ నేరాలు నివారణ, చట్టాలపై విద్యార్థులతో చర్చించారు. కార్యక్రమంలో ఆచార్యులు వేధావిని, ఉదయకుమార్, ఖడ్చె, సిబ్బంది, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

హాజరైన ఆచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంఛైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ పుల్‌సపోర్టు. 20yrs, W.W.I- H.Y.D 9908743603

MARRIAGE SERVICES

సెంట్రల్ గవర్నమెంట్ లెవెల్ 10 ఆఫీసర్ వైష్ణవ బిజినెస్ కమ్యూనిటీ 27Y.కు బ్రాహ్మణ లేదా ఆర్యవైశ్య వధువు కావలెను. తిరుపతి జిల్లా. ట్రాన్స్‌ఫర్స్ ఉండదు. వాట్సాప్ 8522006061.

JOBS

Required Civil Site Supervisors/ Engg/ Diploma with or without Experience. Location Karnataka. Contact: 9347083151.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్లారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

భక్తిశ్రద్ధలతో చలిమేరుద్రస్వామి రథోత్సవం

చెళ్లకెర(చిత్రదుర్గ), న్యూస్‌టుడే: నాగగొండనహళ్లి సమీపాన వేదావతి నది గట్టున వెలసిన చలిమేరుద్రస్వామి వార్షిక తిరునాళ్ల సందర్భంగా గురువారం సాయంత్రం నిర్వహించిన బ్రహ్మ రథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఎస్‌జేఎం విద్యాసంస్థ అధ్యక్షుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి శివయోగి కలసద కార్యక్రమాలను ప్రారంభించారు. జాజూరు, కామసముద్రం, కరికెర, మీరాసాబిహళ్లి తదితర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ తిరునాళ్లలో పాల్గొన్నారు.

చలిమేరుద్రస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు, మంగళవాయిద్యాలు

గని యంత్రాల తుక్కు దొంగల అరెస్ట్

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: ఓఎంసీ ప్రాంతంలోని మైనింగ్ యంత్రాలను తుక్కుగా చేసి దొంగిలించిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. గత సంవత్సరం జులైలో చోరీ జరగగా పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా గురువారం కర్ణాటక రాష్ట్రం తోరణగల్లు గ్రామ పరిధికి చెందిన ఎన్.వీరేశ్, డి.శివకుమార్, హెచ్.ప్రకాశ్‌లను డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురం చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. కళ్యాణదుర్గం కోర్టులో ముగ్గురిని హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

పరిశోధనలు, అధ్యయనానికి పెద్దపీట

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : కర్ణాటక ఆవిష్కరణ చట్టంలో సాంకేతికత పరిశోధన, అధ్యయనానికి మద్దతుగా రెగ్యులేటరీ స్యాండ్ బాక్స్ పర్యావరణాన్ని రూపొందిస్తామని ఐటీ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్ మంజుళ వెల్లడించారు. కొత్త సాంకేతికతలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు, సరళీకృత నిబంధనలను జారీలోకి తీసుకువస్తే, ఎక్కువ మంది నిపుణులు, అంకుర పరిశ్రమల యాజమాన్యాలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఇంటర్నెట్, మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన 20వ వార్షిక సమావేశం 'ఇండియా డిజిటల్ సమిట్'లో ప్రత్యేక నివేదికను గురువారం విడుదల చేసి మాట్లాడారు. దేశంలో కృత్రిమ మేధస్సు సేవలను వినియోగించుకోవడంలో కర్ణాటక ముందంజలో ఉందని తెలిపారు. జాతీయ స్థాయిలో ఏఐ ఆర్కిటెక్చర్‌ను రూపొందించేందుకు అవసరమైన పునాదిని రూపొందించేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పరిశ్రమలు, విద్యారంగం, ప్రభుత్వం చేతులు కలిపితే భారతదేశం సార్వభౌమత్వం కలిగిన కృత్రిమ మేధస్సుకు భవిష్యత్తును అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఐడీఎస్ అధ్యక్షుడు, బిల్ డెస్క్ సహ వ్యవస్థాపకుడు ఎంఎన్ శ్రీనివాస్, ప్రతినిధులు డాక్టర్ సుభో రే తదితరులు సదస్సులో ప్రసంగించారు. నేటి (శుక్ర) సాయంత్రం వరకు సదస్సు కొనసాగనుంది.

నివేదిక ప్రతిని ప్రదర్శిస్తున్న డాక్టర్ మంజుళ, ఇతర ప్రతినిధులు

చెరకు రైతుల గోడు వినరయ్యా

రైతు నేతలతో మాట్లాడుతున్న సిద్ధరామయ్య

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : చెరకు రైతుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హామీ ఇచ్చారు. టన్ను చెరకుకు మద్దతు ధరను రూ.3500 నుంచి రూ.5 వేలకు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కర్ణాటక రాష్ట్ర చెరకు సాగుదారుల సంఘం అధ్యక్షుడు బి.రవి కోరారు. సంఘం సభ్యులు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. చెరకు సాగుకు వస్తున్న ఖర్చు, పెరిగిన రవాణా ఖర్చులను పరిగణనలోకి తీసుకుని, కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి మద్దతు ధరను పెంచేందుకు సహకరించాలని కోరారు. చక్కెర పరిశ్రమల వద్ద ఏపీఎంసీ సహకారంతో తూకం యంత్రాలను ఏర్పాటు చేయించాలని కోరారు. పరిశ్రమలు చక్కెర కాకుండా, ఇతర ఉప ఉత్పత్తుల లాభాల్లో వాటాను కూడా రైతులకు లభించేలా చూడాలని వినతిపత్రంలో కోరారు. డిమాండ్లను సమీక్షించి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చారు.

శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బళ్లారి, న్యూస్‌టుడే: యువతీ, యువకులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారం ప్రారంభించాలని జిల్లా పరిశ్రమల కేంద్రం ఉపనిర్దేశకుడు సోమశేఖర్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ప్రాంగణంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద నిర్వహించే 10 రోజుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఓర్పు, నమ్మకం, ధైర్యంతో కొత్త ఉద్యోగాలు ప్రారంభించడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని మార్గనిర్దేశం చేశారు. కెనరా బ్యాంకు మేనేజర్ శ్యామ్ మాట్లాడుతూ వ్యాపారాన్ని స్థాపించడానికి రుణం తీసుకుని ఆర్థికంగా నిలదొక్కుని బ్యాంకులకు తిరిగి రుణాలు సకాలంలో చెల్లిస్తే ఇతరులకు రుణాలు మంజూరు చేయవచ్చన్నారు. కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ రాజేసాబ్. హెచ్.ఎరిమని మాట్లాడారు. అధికారి మల్లికార్జున, అధ్యాపకులు జడేషా, దినేష్ కుమార్, సిద్ధలింగమ్మ, సంతోష్‌కుమార్, పరమేష్ పాల్గొన్నారు.

శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమల కేంద్రం ఉపనిర్దేశకుడు సోమశేఖర్ చిత్రంలో అధికారులు

ఊరు చుట్టూ కంచె.. దాటెళ్తే అంతే!

ఉడుసులమ్మ జాతర ప్రత్యేకత

బ్యాలకుంది గ్రామ ప్రవేశ ద్వారానికి ముళ్ల కంచె నిర్మించి కాపలా కాస్తున్న గ్రామస్థులు

హొసపేటె, న్యూస్‌టుడే: ఉత్సవాల్లో, జాతరలో భక్తులు పలు విధాలుగా మొక్కుబడి తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హొసపేటె తాలూకా బ్యాలకుంది గ్రామస్థులు గ్రామదేవత ఉడుసులమ్మకు విచిత్ర పద్ధతిలో మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. బుధవారం నుంచి మూడు రోజులపాటు అమ్మవారి జాతర మహోత్సవం జరుగుతోంది. ఈ సందర్భంగా గ్రామం చుట్టూ ఎవరూ లోపలికి రాకుండా ముళ్ల కంచెలను ఏర్పాటు చేసి గ్రామస్థులు అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. బుధవారం రాత్రికల్లా గ్రామం చుట్టూ ముళ్లకంచె నిర్మాణం పనులు పూర్తయ్యాయి. ప్రవేశ ద్వారంలో కూడా ముళ్ల కంచె ఏర్పాటు చేసి 8 గంటలచొప్పున గ్రామస్థులిద్దరూ కాపలా కాస్తారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, గ్రామంలోకి వచ్చే కొత్తవారు జాతర ముగిసేవరకూ బయటకు వెళ్లేందుకు అవకాశం ఉండదు. ఇది ఇక్కడి సంప్రదాయం. గ్రామంలోకి ఎవరు వచ్చినా అనుమతిస్తారు, ఒక్కసారి ముళ్ల కంచెదాటి లోపలికి వెళ్తే అక్కడే ఉండాల్సిందే.

తొమ్మిదేళ్లకోసారి ఆచరణ

తొమ్మిదేళ్లకోసారి ఇలాంటి విచిత్ర జాతర మహోత్సవం బ్యాలకుందిలో జరుగుతుంది. 2015లో ఉత్సవం జరగగా, 2014లో దుర్భిక్షం సందర్భంగా వాయిదా వేసి ఇప్పుడు ఆచరిస్తున్నారు. 300 నుంచి 350 ఇళ్లున్న బ్యాలకుందిలో జాతర మహోత్సవం ముగిసే వరకూ ఎవరూ ఇళ్లల్లో వంట వండరు. అందరూ ధాన్యాలు, డబ్బు విరాళంగా ఆలయానికి ఇస్తారు. అందరూ కలిసి వంటకాలు సిద్ధం చేసిన తరువాత, అమ్మవారికి రోజూ నైవేద్యం సమర్పించిన తరువాత సహపంక్తి భోజనం చేస్తారు.

బ్యాలకుంది గ్రామస్థుల ఆరాధ్య దైవం ఉడుసులమ్మ

కలిసికట్టుగా ఆలయం ఆవరణలో వంటకాలను చేస్తున్న మహిళలు

గ్రామం చుట్టూ ముళ్ల కంచె ఏర్పాటు

ఉడుసులమ్మ వెలిసింది ఇలా..

చాలా ఏళ్ల క్రితం ఆ గ్రామానికి చెందిన పశువుల కాపరులిద్దరూ అటవీలో పశువులను మేపుతుండగా ఓ ఉడుము కనిపించింది. దాన్ని పట్టుకోవాలని ఇద్దరూ తీవ్ర ప్రయత్నాలు చేస్తారు. చివరికి గొడ్డలితో దానిపై వేటు వేసి, అక్కడే కుప్పకూలిపోతారు. గ్రామస్థులు వచ్చిచూడగా ఉడుము స్థలంలో అమ్మవారి రాత్రి విగ్రహం కనిపిస్తుంది. దానికి ఉడుసులమ్మ అనే పేరు పెట్టి అప్పటి నుంచి పూజిస్తున్నారు. శుక్రవారం రాత్రికి ఉత్సవాలు ముగియనున్నాయి.

(c) eenadu

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి

మాన్వి, న్యూస్‌టుడే : భీష్మ ఏకాదశి మహాపర్వ దినాన్ని పురస్కరించుకుని తాలూకాలోని రామనాథ్‌క్యాంపు రామాలయంలో పూజా కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. సీతారామచంద్రస్వామికి పంచామృత అభిషేకం, విశేష సహస్రనామ అర్చనలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు పర్యవేక్షణలో దేవతా విగ్రహాలకు అలంకరణలు, పూజా కైంకర్యాలు కొనసాగాయి. భక్తులకు తీర్థప్రసాదాల అందజేశారు.

← ప్రత్యేక అలంకరణలో సీతారామచంద్రస్వామి

ఎన్జీవో జిల్లా బాధ్య అధ్యక్షుడిగా నెల్కుద్రి సదానంద

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి బాధ్య జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నెల్కుద్రి సదానందను ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సి.ఎస్.షడాక్షరి ఆదేశాలను విడుదల చేశారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.ఎ.ఆసీఫ్ ఎన్నిక య్యారు. అధ్యక్షుడు ఎం.ఎ.ఆసీఫ్‌పై అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు మెజార్టీ సభ్యులు లేఖ సమర్పించారు. లేఖను పరిశీలించిన తర్వాత నిబంధనల ప్రకారం నూతన అధ్యక్షుడిగా ఎంపిక చేసే వరకు బాధ్య అధ్యక్షుడిగా రాష్ట్ర విభాగం ఉపాధ్యక్షుడిగా ఉన్న డా. నెల్కుద్రి సదానందను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

రైతునగర్‌క్యాంపు విద్యార్థుల సత్తా

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా రైతునగర్ క్యాంపు విద్యార్థులు కనకరాయ, పవిత్ర రాష్ట్రస్థాయి క్విజ్ పోటీ 2025-26లో తృతీయస్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. క్యాంపులోని ప్రాథమికోన్నత పాఠశాలలో కనకరాయ ఏడో తరగతి, పవిత్ర అయిదో తరగతి చదువుతున్నారు. విద్యాశాఖ (పాఠశాల విద్యా శాఖ-సమగ్ర విద్యా కర్ణాటక) ఏర్పాటు చేసిన క్విజ్ పోటీలో వీరు అంచెలంచెలుగా రాణించి తుదిదశకు చేరుకున్నారు. నవంబరులో జిల్లాస్థాయి, డిసెంబరులో జరిగిన విభాగస్థాయిలో ప్రథమస్థానాల్లో నిలిచారు. దీంతో రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు ఎంపికయ్యారు. బెంగళూరు దూరదర్శన్ (చందన టీవీ) కేంద్రంలో బుధవారం జరిగిన అంతిమ పోటీలో కనకరాయ, పవిత్ర చక్కటి ప్రతిభ కనబర్చి తృతీయస్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేత విద్యార్థులు కనకరాయ, పవిత్రను రైతునగర్ క్యాంపు ప్రముఖులు, పాఠశాల అభివృద్ధి సమితి అధ్యక్షుడు హరికిశోర్‌రెడ్డి అభినందించారు.

రాష్ట్రస్థాయి తృతీయ బహుమతిని కైవసం చేసుకున్న విద్యార్థులు కనకరాయ, పవిత్ర

కె.సి.రహదారికి మహర్దశ

● రూ.10 కోట్లతో అభివృద్ధి ● రెండు, నాలుగు వరుసలుగా విస్తరణ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర నడిబొడ్డున ఉన్న కృష్ణమాచార్య (కె.సి.) రహదారికి మోక్షం లభించింది. గతేడాది నుంచి రహదారి దుస్థితికి చేరుకోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు స్వచ్ఛంద సంస్థలు ఆందోళన కూడా నిర్వహించాయి. నగర పాలికె అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి రూ.10 కోట్లతో అభివృద్ధి చేయడానికి సిద్ధమయ్యారు. నగర పాలికె కమిషనర్ మంజునాథ, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, ప్రజాపనుల శాఖ ఇంజినీర్లు బుధవారం పరిశీలించి ప్రణాళిక ప్రకారం పొడవు, వెడల్పు నుంచి పటాలను కూడా పరిశీలించారు.

రహదారిని పరిశీలిస్తున్న నగర పాలికె కమిషనర్ మంజునాథ తదితరులు

750 మీటర్ల కొత్త మార్గం

కె.సి.రహదారి అనంతపురం రహదారిలోని ఇందిరా కూడలి (సంగమ) నుంచి రాఘవేంద్ర థియేటర్, మీనాక్షి కూడలి నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు మొత్తం 750 మీటర్లు ఉంది. ఈ రహదారి దుస్థితికి చేరుకోవడంతో పాటు ఇరువైపులా ఆక్రమాలకు గురైంది. బస్సు వెళ్లేటప్పుడు ఎదురుగా మరో వాహనం వస్తే ఇబ్బంది తప్పదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజాపనుల శాఖ నుంచి ఈ రహదారితో పాటు సుందరీకరణ చేయనున్నారు. ఇందిరా కూడలి నుంచి రాఘవేంద్ర థియేటర్ వరకు నాలుగు వరుసల రహదారి, మధ్యలో రోడ్డు డివైడర్, మధ్యలో వీధి దీపాలు, ఇరువైపులా కాలిబాటలు, భూగర్భ కాలువ, వర్షపునీరు వెళ్లడానికి మురుగుకాలువను వేయనున్నారు. రాఘవేంద్ర థియేటర్ నుంచి మీనాక్షి కూడలి నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు రెండు వరుసల రహదారి వేయనున్నారు. రహదారి ఇరువైపులా వీధిదీపాలు, కాలిబాటలు, మురుగుకాలువ, ఓపెన్ డ్రైన్‌ను వేయనున్నారు. ఈ రహదారికి మొత్తం రూ.10 కోట్లు కేటాయించారు. ప్రజాపనుల శాఖాధికారులు అభివృద్ధి చేయనున్నారు.

విస్తరణకు నోచుకోనున్న రహదారి

సుందరీకరణకు పెద్దపీట

ముఖ్యమంత్రి నిధి నుంచి రూ.10 కోట్లు కేటాయించారు. నాలుగు, రెండు వరుసల రహదారి వేస్తున్నాం. భవిష్యత్తులో ఇబ్బంది లేకుండా వీధి దీపాలు, మురుగు కాలువ, ఓపెన్ డ్రైనేజి, కేబుళ్లు, తాగునీటి గొట్టాలు భూగర్భంలో ఉండే విధంగా చేస్తున్నాం. అనంతరం రహదారిని సుందరీకరణ చేయనున్నాం. రహదారి నిర్మాణానికి ఇరువైపులా ఉన్న వ్యాపారులు సహకరించాలి.

-హేమరాజ్, ముఖ్య ఇంజినీర్, ప్రజాపనుల శాఖ, బళ్లారి

అయిదుగురు గొర్రెల దొంగల అరెస్టు

చెళ్లకెర(చిత్రదుర్గ): గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి పూట గొర్రెలు, మేకలను చోరీ చేసి టెంపోలో తరలించుకొని వెళ్తున్న దొంగల ముఠాను నాయకనహట్టి పోలీసులు అరెస్టు చేశారు. గురువారం వారు తెలిపిన వివరాల మేరకు..నాయకనహట్టి పోలీసు ఠాణా పరిధిలోని కార్తీకేనహట్టి గ్రామ నివాసి నాగరాజ్‌కు చెందిన రూ.1.50 లక్షల విలువైన 11 గొర్రెలు, మేకలను డిసెంబరు 11వ తేదీ రాత్రి దుండగులు ఎత్తుకెళ్లగా పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నాయకనహట్టి బస్టాండు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న చెళ్లకెర తాలూకా మల్లూరహళ్లికి చెందిన రవికుమార్(27)ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా అసలు విషయం బయటపడింది. చోరీల్లో అతనికి సహకరించిన ఆరోపణలపై అదే గ్రామానికి చెందిన రాజణ్ణ(42), నాగేశ్ (40), చిక్క ఉల్లార్థికి చెందిన బంగారయ్య(60), చెళ్లకెరకు చెందిన బాషా(53) అనే వ్యక్తులను అరెస్టు చేశారు. నిందితులు కార్తీకేనహట్టి, తళకు పోలీసు ఠాణా పరిధిలోని మన్నేకోటె గ్రామంలో గొర్రెలు, మేకలను దొంగిలించి టెంపోలో తరలించి సంతల్లో విక్రయించినట్లు అంగీకరించారని పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.45 వేల నగదు, రూ.6 లక్షల విలువైన టెంపో వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

కురుగోడు (బళ్లారి), న్యూస్‌టుడే: బాదనహట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో గర్భిణులు, ఇతర రోగులకు మధుమేహం, రక్తపోటు, జ్వరం, సామన్య వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఔషధాలను అందజేశారు. ఆరోగ్యశాఖాధికారి డా.మంజునాథ జవళి, డా.సునీల్, నిపుణులు పల్లవి శిబిరంలో పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. గ్రామీణులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయవద్దు.. ఇలాంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు కరియమ్మ, ఉపాధ్యక్షురాలు కరిబసమ్మ, సముదాయం ఆరోగ్యశాఖాధికారి సయ్యద్ సుల్తాన్, అధికారిని జయశ్రీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరానికి తరలివచ్చిన మహిళలు

వ్యాపారి కృష్ణకు ఘన సత్కారం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ (ఏపీఎంసీ)కి వచ్చిన వేరుసెనగ కాయలకు రికార్డ్ స్థాయిలో టెండర్‌లో ధర వేసిన వ్యాపారి కృష్ణను గురువారం కమీషన్ ఏజెంట్లు, ఏపీఎంసీ అధికారులు ఘనంగా సన్మానించారు. బుధవారం బళ్లారి ఏపీఎంసీ మార్కెట్‌కు డి.హిరేహాళ్ మండలం, మల్లికుర్తి గ్రామానికి చెందిన రైతు హనుమంత తన పొలంలో పండించిన వేరుసెనగ కాయలను మార్కెట్‌కు తెచ్చాడు. దొడ్డ బసవేశ్వర అండ్ సన్స్ కమీషన్ దుకాణం వద్ద సరకు నిల్వ చేయగా, శివ ఇండస్ట్రియల్ యజమాని కృష్ణ క్వింటాల్ ధర రూ.13,269 చొప్పున కొనుగోలు చేశారు. ఈ ధర ఏపీఎంసీ మార్కెట్‌లో రికార్డ్ కావడంతో గురువారం బళ్లారి ట్రేడర్స్ అసోసియేషన్, కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు చిదానందప్ప, కార్యదర్శి గురుస్వామి, ఉపాధ్యక్షుడు నాగరాజ్, కోశాధికారి వెంకటేశ్, కార్యకారి సమితి సభ్యులు, విజయకుమార్, శివానంద, ఉపాపతి, ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరప్ప, ఏపీఎంసీ కార్యదర్శి వి.ఆర్.జయకుమార్, సభ్యులు పి.రమేష్, హమాలీ సంఘం అధ్యక్షుడు హనుమంత తదితరులు వ్యాపారి కృష్ణను సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి గురుస్వామి మాట్లాడుతూ బళ్లారి ఏపీఎంసీ మార్కెట్‌కు వేరుసెనగ కాయలను 90 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచి రైతులు తీసుకొస్తున్నారు. బుధవారం పలికిన ధర రికార్డ్‌గా నిలిచిపోయింది. మార్కెట్‌కు వచ్చిన రైతులకు ఇబ్బంది లేకుండా సరకు కొన్న వెంటనే నగదును ఇచ్చి పంపుతున్నామన్నారు.

కృష్ణను సన్మానిస్తున్న కార్యదర్శి జయకుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు చిదానందప్ప, కార్యదర్శి గురుస్వామి, ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరప్ప, సభ్యుడు పి.రమేష్

సంఘటితంగా పోరాడండి

శ్రీరామరంగాపురం (కంప్లి), న్యూస్‌టుడే: వేదిక కార్యవర్గ సభ్యులు పదవులకే పరిమితం కాకుండా గ్రామంలోని సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలని కర్ణాటక మాదిగ రక్షణ వేదిక తాలూకా అధ్యక్షుడు ఇ.ధనుంజయ సూచించారు. తాలూకాలోని శ్రీరామరంగా పురంలో మాదిగ రక్షణ వేదిక నూతన సమితిని గురువారం ఏర్పాటు చేసి నియామక పత్రం అందించి మాట్లాడారు. సమితి అధ్యక్షుడిగా మోహన్ రాజ్, గౌరవ అధ్యక్షులుగా సత్యనారాయణ, వీరాంజనేయులు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ఎరి స్వామి, కోశాధ్యక్షులుగా మహేష్ బాబు, పవన్, ప్రధాన కార్యదర్శిగా సణ్ణ వీరేశ్ తదితర కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు. తాలూకా నాయకులు నీలప్ప పేంటర్, ఓబులేశ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రం అందిస్తున్న తాలూకా సమితి అధ్యక్షుడు

రాయచూరులో పరిశ్రమల స్థాపనకు అవకాశాలు

మాన్వి, న్యూస్‌టుడే : రాయచూరు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలున్నాయని, యువ పారిశ్రామికవేత్తలు వాటిని వినియోగించుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ బి.సతీశ్‌కుమార్, హెచ్‌డీవో పరిశోధకుడు డాక్టర్ బసవప్రసాద్ పేర్కొన్నారు. పరిశ్రమ, వాణిజ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఏపీఎంసీ యార్డు సభాప్రాంగణంలో వర్తకులు, పారిశ్రామికవేత్తలకు కార్యశాల ఏర్పాటు చేశారు. జిల్లాలో పరిశ్రమలను నెలకొల్పేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఎస్.డి.ప్రసాద్ వీరపనేని వాణిజ్య పన్నులపై అవగాహన కల్పించారు. వ్యాపారవేత్త ఆల్దాళ వీరభద్రప్పగౌడ, జిల్లా పరిశ్రమల కేంద్రం సహ డైరెక్టర్ లక్ష్మీకాంత్ కులకర్ణి, ఉప డైరెక్టర్ రాజ్‌కుమార్‌పాటిల్, ఏపీఎంసీ కార్యదర్శి రంగనాథ్‌దేసాయి, ఎస్‌బీఐ మేనేజర్ యల్లప్ప, ప్రముఖులు ఆర్.రాఘవేంద్రశెట్టి పాల్గొన్నారు.

కార్యశాలను ప్రారంభిస్తున్న ఆల్దాళ వీరభద్రప్పగౌడ

ఛాయా గ్రాహకులను ప్రభుత్వం ఆదుకోవాలి

కంప్లి, న్యూస్‌టుడే: ఇటీవల గ్రామాల్లో ఛాయా గ్రాహకులకు వ్యాపారం తగ్గి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని ఎమ్మిగనూరు హంపీ సావిరదేవర మఠ వామదేవ స్వామీజీ తెలిపారు. కంప్లి వీరశైవ భవనంలో తాలూకా ఫొటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సంఘం గురువారం నిర్వహించిన ఛాయా సమ్మేళనం -2026 కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి ఛాయాగ్రాహకులు సంఘటితమవాలన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజేశ్ సింగ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే గణేశ్ కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘం అధ్యక్షుడు జగదీశ్ గౌడ మాట్లాడుతూ ప్రభుత్వం ఛాయాచిత్ర గ్రాహకులు, వీడియో గ్రాఫర్లను ఆదుకోవాలన్నారు. స్వచ్ఛంద రక్తదాన శిబిరం, ఛాయాచిత్ర ప్రదర్శన జరిగింది. మస్కి వరరుద్రముని స్వామీజీ, వీరశైవ లింగాయత మహావేదిక జిల్లా అధ్యక్షుడు హొసకోటె జగదీశ్, సంఘం నాయకులు చంద్రమోహన్, వీరేశ్, సిద్ధరామ గౌడ, శ్రీనివాస రెడ్డి, ప్రకాశ్, మల్లికార్జున గౌడ, గురుమూర్తి పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న స్వామీజీ తదితరులు

పికార్డు బ్యాంకు అధ్యక్షుడిగా దొడ్డబసవరాజ్ ఎన్నిక

సింధనూరు, న్యూస్‌టుడే: భాజపా సీనియర్ నాయకుడు ఎం.దొడ్డబసవరాజ్ పికార్డు (పీఎల్‌డీ) బ్యాంకు అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించారు. వ్యవసాయ అభివృద్ధి కోసం పనిచేసే ఈ సహకార బ్యాంకు పదవీకాలం అయిదేళ్లు. గురువారం ఎన్నికలు జరగ్గా అధ్యక్ష పదవికి దొడ్డబసవరాజ్, ఉపాధ్యక్ష పదవికి సిద్ధనగౌడ మాటూరు నామపత్రాలు సమర్పించారు. తహసీల్దారు అరుణ్ దేశాయ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ పదవులకు ఒక్కొక్కటే నామపత్రం దాఖలు కావడంతో ఇద్దరినీ ఏకగ్రీవంగా విజేతలైనట్లు తహసీల్దారు ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం దొడ్డబసవరాజ్ మాట్లాడుతూ పికార్డు బ్యాంకు తాలూకా రైతులకు చేదోడువాదోడుగా ఉంటుందని అన్నారు.

దొడ్డబసవరాజ్‌ను సత్కరిస్తున్న తహసీల్దారు, ఇతర ప్రతినిధులు

చదువుతోనే సమాజాభివృద్ధి

కురుగోడు (బళ్లారి), న్యూస్‌టుడే: దేవునికి భౌతిక దీపం అవసరం లేదు.. ఆయనకు మీ అంతర్గత అవగాహన అవసరమని సిద్ధగంగ మఠానికి చెందిన శివసిద్ధేశ్వర స్వామీజీ అభిప్రాయపడ్డారు. తాలూకా సిద్ధరాంపురం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ధర్మసభలో స్వామీజీ మాట్లాడారు. విలువలపై అవగాహన లేకపోతే మానవ జీవితం వృథా అవుతుందన్నారు. అంతర్గత అవగాహన నిశ్శబ్దం అయితే శివసాక్షాత్కారం సాధ్యమవుతుందన్నారు. శివకుమార్ కాలంలో శ్రీమఠం పాత విద్యార్థులు, శ్రీవారి జీవిత విలువలు, సందేశాలను యువ తరానికి తెలియజేయాలన్నారు. మఠంలో స్వామి అక్షరం, ఆశ్రమం, అన్న ప్రసాదం చేసి పలువురు పేద విద్యార్థులకు దారి దీపంగా నిలిచారని గుర్తుచేశారు. సిద్ధేశ్వర తాత మఠం పీఠాధిపతి చిదానంద శ్రీగురు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రముఖులు నాగరాజ్, వేదమూర్తి, వీరయ్య, తేజమూర్తిస్వామి, మహబలేశ్వరగౌడ, నాగరాజ్, భీమేశ్ పాల్గొన్నారు.

ధర్మసభలో మాట్లాడుతున్న శివసిద్ధేశ్వర స్వామీజీ, చిత్రంలో స్వామీజీలు తదితరులు

కోడలిని కడతేర్చిన కసాయి మామ

మాన్వి : గర్భిణిని అయిన కోడలు రేఖా (25)ను కనికరం లేకుండా దారుణంగా హత్య చేసిన మామ ఉదంతమిది. సిరివార తాలూకా కవితాళ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హిరేహణగి గ్రామానికి చెందిన సిద్ధప్ప కుమారుడు నాగరాజ్‌కు చిక్కహణగి గ్రామానికి చెందిన బసవరాజ్ కుమార్తె రేఖాతో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లైన ఆరు నెలల పాటు కోడలిని అపురూపంగా చూసుకున్న సిద్ధప్ప కుటుంబం తర్వాత వేధింపులకు పాల్పడింది. తండ్రి సిద్ధప్ప, తల్లితో పొసగని నాగరాజ్ భార్యతో కలిసి అదే గ్రామంలో వేరే ఇంట్లో ఉండేవాడు. ఇంట్లో కుమారుడు లేనప్పుడు మామ కోడలితో గొడవ పడుతుండేవాడు. రేఖా నాలుగు నెలల గర్భిణి కావటంతో ఇటీవలే పుట్టింటికి వెళ్లింది. ఈనేపథ్యంలో సిద్ధప్ప చిక్కహణగికి వెళ్లి ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేఖా గొంతు కోసి పారిపోయాడు. ప్రాణాలు కాపాడుకునేందుకు రేఖా బయటికి పరుగులు తీసి కుప్పకూలి ప్రాణాలు కోల్పోయింది. ప్రమాద స్థలాన్ని ఎస్పీ అరుణాంగ్షుగిరి, డీఎస్పీ చంద్రశేఖర్‌నాయక్, ఎస్ఐ గురుచంద్ర యాదవ్ పరిశీలించారు. నిందితుడు సిద్ధప్పను అరెస్టు చేశారు. కవితాళ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రేఖా (పాతచిత్రం)

నిందితుడు సిద్ధప్ప

సహాయ ధనం కోసం దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి, న్యూస్‌టుడే: సండూరు తాలూకా కురెకుప్ప పురసభలో 2029-20లో ఎస్.సి. ఎస్.పి. పథకంలో మిగిలిన నిధులతో పక్కా గృహాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి సహాయ ధనం ఇవ్వాలని తీర్మానం చేసింది. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆసక్తి గలవారు ఆధార్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఈ మధ్యలో తీయించుకున్న ఛాయాచిత్రాలు, ఇంటి స్థలానికి సంబంధించిన పత్రాలు, పన్నులు చెల్లించిన రసీదును దరఖాస్తుకు జత చేసి ఫిబ్రవరి 18వ తేదీ లోపు పురసభకు పంపాలని సంబంధిత అధికారులు సూచించారు.

భక్తిశ్రద్ధలతో మౌనేశ్వర ఉత్సవం

సిరుగుప్ప: మౌనేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సిరుగుప్ప: ఊరేగింపులో డోళ్లు వాయిస్తున్న బాలలు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: మౌనేశ్వర స్వామి ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. పట్టణ శివార్లలోని మౌనేశ్వర ఆలయ 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం ఆలయంలో పూజలు, అభిషేకాలు నిర్వహించి, కాళికా కమ్మటేశ్వర ఆలయం నుంచి మౌనేశ్వర విగ్రహమూర్తిని పల్లకిలో పెట్టి చిన్నారులు డోళ్లు వాయిస్తూ, వాద్య బృందాలు, మేళతాళాలతో ప్రధాన రహదారులు, కూడళ్ల మీదుగా ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. శివమహంత స్వామి ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు, ప్రవచన తదితర కార్యక్రమాలు జరిగాయి. పికార్డ్ బ్యాంకు అధ్యక్షుడు చొక్కా బసవనగౌడ, ఇతర సమాజం ప్రతినిధులు, సభ్యులు, పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి ఉత్సవంలో పాల్గొన్నారు.

సిరుగుప్ప: అలంకరణలో మౌనేశ్వర స్వామి

బసవణ్ణ క్యాంపు (కారటగి): బసవణ్ణ క్యాంపు ప్రజల ఆరాధ్య దైవం ఉణ్ణి బసవేశ్వర ఆలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం పూజలు జరిగాయి. ఉదయం మహిళలు ఊరేగింపుగా గంగా జలం తెచ్చి స్వామి విగ్రహాన్ని అభిషేకించారు. అలంకరణ అనంతరం శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి మహా రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, లలిత సహస్రనామ కుంకుమ పూజ, పార్వతీ పరమేశ్వర శాంతి కల్యాణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. క్యాంపు పెద్దలు, నాయకులు, చుట్టుపక్కల గ్రామాలు, క్యాంపుల ప్రజలు పాల్గొన్నారు.

బసవణ్ణ క్యాంపు: ఆలయంలో జరుగుతున్న పూజలు

ఫిబ్రవరి 1న మడివాళ మాచిదేవ జయంతి

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, కన్నడ సాంస్కృతిక శాఖ, బళ్లారి నగర పాలికె సంయుక్తంగా ఫిబ్రవరి 1న ఉదయం 11 గంటలకు స్థానిక రాజ్‌కుమార్ రహదారిలోని కన్నడ సముచ్ఛయ భవన ఆవరణలో మడివాళ మాచిదేవ జయంతిని నిర్వహిస్తున్నట్లు అధికారి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మంత్రితో పాటు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లోక్‌సభ, రాజ్యసభ్యులు, మేయర్, బుడా అధ్యక్షుడు, మండలి అధ్యక్షులు, డీసీ, జడ్పీ సీఈవో, ఎస్పీ పాల్గొంటారని పేర్కొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

29-01-2026 (ఉ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1603.88	1617.75
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	508	9,962
నీటి నిల్వ (టి.ఎం.సి)	26.962	55.247
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు)	వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు	

1న హిందూ సమ్మేళనం, శోభాయాత్ర

మాన్వి, న్యూస్‌టుడే : ఫిబ్రవరి 1న పట్టణంలోని టీఏపీసీఎంఎస్ మైదానంలో హిందూ సమ్మేళనం, బృహత్ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు నీలకంఠప్ప విలేకరులకు తెలిపారు. హిందువుల్లో ఐక్యత పెంపొందించటం సమ్మేళనం ముఖ్య ఉద్దేశమన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఏపీఎంసీ ఉద్భవ ఆంజనేయస్వామి ఆలయం నుంచి సభావేదిక వరకు శోభాయాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం 5 గంటలకు కరేగుడ్డ మహంతేశ్వరమఠం మహంతలింగస్వామీజీ సాన్నిధ్యంలో సమ్మేళనాన్ని ప్రారంభిస్తామన్నారు. మాన్వి కల్మఠం, చికల్‌పర్వి రుద్రమునీశ్వరమఠం, కల్లూరు దత్తాత్రేయ మఠం, అడవి అమరేశ్వరమఠం స్వామీజీలు హాజరవుతారన్నారు. సింధనూరు ప్రహ్లాద్ కందకల్ ముఖ్య ప్రసంగికుడిగా హాజరవుతారని తెలిపారు. సమ్మేళనానికి ప్రజలు అధికంగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో స్థానిక ప్రముఖులు హనుమేష్ సాదాపూర్, శరణబసవ, గురురాజ్‌నాగలాపూర్, శరణబసవ ముందినమనె, ఈరణ్ణ, నాగరాజ్ చికల్‌పర్వి తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న నీలకంఠప్ప, ప్రతినిధులు

(c) eenadu

ఉభయ సభల్లో చర్చల వేడి

ఎంతకీ తెగని విపక్ష విమర్శల దాడి

ఎగువ సభలో మాట్లాడుతున్న బీకే హరిప్రసాద్

పరిషత్ సభ్యులకు బదులిస్తున్న మంత్రి బోసురాజు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : శాసనసభ సమావేశాలు.. చల్లని చలికాలంలో వేడిపుట్టిస్తున్నాయి. ఉభయ సభల్లో గురువారం ఇదే తరహా వాతావరణం కనిపించింది. విద్యుత్తు శాఖ మంత్రి కేజే జార్జి రాజీనామా వదంతిపైనే సభ్యులంతా మాటల్లో మునిగిపోగా.. సభ వెలుపల సామాన్యుల్లోనూ ఈ అంశం చర్చకు కారణమైంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రభుత్వ వైద్యులు సేవలు చేయకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు వెల్లడించగా.. వీబీ జీ రామ్‌జీ చట్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వం దినపత్రికలు, టీవీ ఛానెళ్లకు ప్రకటనలు ఇవ్వడాన్ని ఖండిస్తూ విపక్షాలు సభాత్యాగం చేయడం మరో అంకం. ఎగువసభలోనూ విపక్ష సభ్యులు సభాధ్యక్షుడి పీఠం ముందుకు వచ్చి ధర్నాకు దిగారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చకు అవకాశం ఇవ్వాలని మంత్రి ఎన్ఎస్ బోసురాజు కోరుతుండగా.. విపక్ష సభ్యులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు మిన్నంటేలా చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ సభ్యుడు బీకే హరిప్రసాద్ మాట్లాడుతూ పరిషత్తు రూల్‌బుక్‌ను విపక్ష సభ్యులు చించి వేశారని ఆరోపించారు. ఇది సభకు రాజ్యాంగ ప్రతి లాంటిందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తున్న వారికి సభా మర్యాదలు తెలియవని దుయ్యబట్టారు. ఆందోళన తీవ్రం కావడంతో సభను మధ్యాహ్నం వరకు వాయిదా వేశారు.

దిగువ సభలో మాట్లాడుతున్న మంత్రి చెలువరాయస్వామి

బదులిస్తున్న మంత్రి దినేశ్ గుండూరావు

మంత్రి శరణు ప్రకాశ్ పాటిల్ ప్రసంగం

సభ్యులను సమాధానపరుస్తున్న పెద్దల సభలో అధ్యక్షుడు బసవరాజ హొరట్టి

విద్యాంశాలపై మాట్లాడుతున్న మంత్రి మధు బంగారప్ప

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	45
క్యారెట్-	50
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	72
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	35
టమాటా-	25
గుమ్మడి-	35
అలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	180
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	255
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	115
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

ఆమె ఉత్తరంతోనే జీవితాల్లో కల్లోలం

దావణగెరె, న్యూస్‌టుడే : వివాహమైన 45 రోజులకే భర్తను విడిచిపెట్టి.. తాను ప్రేమించిన శివకుమార్ అనే యువకునితో పరారైన సరస్వతి అనే యువతిని దావణగెరె గ్రామీణ ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. భార్య పరారైందన్న బాధతో ఆమె భర్త హరీశ్ (32) తన పొలంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. వారిద్దరి వివాహానికి పెద్దరికం వహించిన సరస్వతి మేనమామ మహేశ్ కూడా ఆత్మహత్య చేసుకోవడం బాధాకర ఘట్టం. ఆమెను తనతో తీసుకువెళ్లిన శివకుమార్, మరో మేనమామ గణేశ్, పినతల్లి అంజినమ్మ ప్రస్తుతం పరారీలో ఉన్నారని పోలీసులు గుర్తించారు. వారి కోసం గాలింపు తీవ్రం చేశారు. భర్తకన్నా.. శివకుమార్‌తోనే నేను సుఖంగా ఉంటానని ఆమె రాసిన లేఖ పెను సుడిగుండాలను సృష్టించి, ఆయా కుటుంబాలను విషాదంలో ముంచేయడం ప్రస్తావనార్హం.

చెరకు రైతుల గోడు వినరయ్యా

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : చెరకు రైతుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హామీ ఇచ్చారు. టన్ను చెరకుకు మద్దతు ధరను రూ.3500 నుంచి రూ.5 వేలకు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కర్ణాటక రాష్ట్ర చెరకు సాగుదారుల సంఘం అధ్యక్షుడు బి. రవి కోరారు. సంఘం సభ్యులు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. చెరకు సాగుకు వస్తున్న ఖర్చు, పెరిగిన రవాణా ఖర్చులను పరిగణనలోకి తీసుకుని, కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి మద్దతు ధరను పెంచేందుకు సహకరించాలని కోరారు. చక్కెర పరిశ్రమల వద్ద ఏపీఎంసీ సహకారంతో తూకం యంత్రాలను ఏర్పాటు చేయించాలని కోరారు. పరిశ్రమలు చక్కెర కాకుండా, ఇతర ఉప ఉత్పత్తుల లాభాల్లో వాటాను కూడా రైతులకు లభించేలా చూడాలని వినతిపత్రంలో కోరారు. డిమాండ్లను సమీక్షించి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చారు.

రైతు నేతలతో మాట్లాడుతున్న సిద్ధరామయ్య

వీరాభిమానం తెచ్చిన తంటా

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : పరప్పన అగ్రహార కారాగారంలో విచారణ ఖైదీగా ఉన్న నటుడు దర్శన్‌ను చూసి, పలకరించేందుకు ఒక కానిస్టేబుల్‌కు అనుమతి ఇచ్చిన ప్రభు శంకర్‌చౌహాన్ అనే వార్డెన్‌కు బదిలీ ఆదేశాలు అందాయి. కారాగారంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలించిన ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గుర్తించారు. డీజీపీ అలోక్‌కుమార్ ఆయనను చామరాజనగర కారాగారానికి బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. యలహంక ఠాణా నుంచి వచ్చిన వచ్చిన ఒక కానిస్టేబుల్ నటుడు దర్శన్‌కు వీరాభిమాని. ప్రభుశంకర్ చౌహాన్‌తో ఉన్న పరిచయాన్ని అడ్డుపెట్టుకుని బ్యారక్ వరకు వెళ్లి దర్శన్‌ను పలకరించి వచ్చారు. ఆ కానిస్టేబుల్‌పై కూడా చర్యలు తీసుకోవాలని ఠాణా అధికారులకు అలోక్‌కుమార్ సిఫార్సు చేశారు.

పరిశోధనలు, అధ్యయనానికి పెద్దపీట

నివేదిక ప్రతిని ప్రదర్శిస్తున్న డాక్టర్ మంజుళ, ఇతర ప్రతినిధులు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : కర్ణాటక ఆవిష్కరణ చట్టంలో సాంకేతికత పరిశోధన, అధ్యయనానికి మద్దతుగా రెగ్యులేటరీ స్యాండ్ బాక్స్ పర్యావరణాన్ని రూపొందిస్తామని ఐటీ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్ మంజుళ వెల్లడించారు. కొత్త సాంకేతికతలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు, సరళీకృత నిబంధనలను జారీలోకి తీసుకువస్తే, ఎక్కువ మంది నిపుణులు, అంకుర పరిశ్రమల యాజమాన్యాలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఇంటర్నెట్, మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన 20వ వార్షిక సమావేశం 'ఇండియా డిజిటల్ సమిట్'లో ప్రత్యేక నివేదికను గురువారం విడుదల చేసి మాట్లాడారు. దేశంలో కృత్రిమ మేధస్సు సేవలను వినియోగించుకోవడంలో కర్ణాటక ముందంజలో ఉందని తెలిపారు. జాతీయ స్థాయిలో ఏఐ ఆర్కిటెక్చర్‌ను రూపొందించేందుకు అవసరమైన పునాదిని రూపొందించేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పరిశ్రమలు, విద్యారంగం, ప్రభుత్వం చేతులు కలిపితే భారతదేశం సార్వభౌమత్వం కలిగిన కృత్రిమ మేధస్సుకు భవిష్యత్తును అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఐడీఎస్ అధ్యక్షుడు, బిల్ డెస్క్ సహ వ్యవస్థాపకుడు ఎంఎన్ శ్రీనివాస్, ప్రతినిధులు డాక్టర్ సుభో రే తదితరులు సదస్సులో ప్రసంగించారు. నేటి (శుక్ర) సాయంత్రం వరకు సదస్సు కొనసాగనుంది.

ప్రేమ.. ఓ విష'వల'యం

మడికేరి, న్యూస్‌టుడే : రాజకీయాల్లో ఉన్న వారి కుటుంబాలకు చెందిన యువతులను ట్రాప్ చేసి, ప్రేమిస్తున్నానని నమ్మించి, వీడియోలు తీసుకుని బెదిరింపులకు పాల్పడుతున్న మహ్మద్ సవద్ (22) అనే విద్యార్థిని మడికేరి గ్రామీణ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. బెంగళూరు సంపిగెహళ్లి ఠాణా పరిధి యెనపోయ కళాశాలలో నిందితుడు బీబీబీ చదువుతున్నాడు. ఇతర ధర్మాలకు చెందిన నాయకుల కుమార్తెలే లక్ష్యంగా నిందితుడు ఎర వేసేవాడని దర్యాప్తు అధికారులు గురువారం ఇక్కడ వెల్లడించారు. కొడగు అభివృద్ధి సమితి అధ్యక్షుడు ప్రసన్న భట్ ఫిర్యాదుతో నిందితుడ్ని అరెస్టు చేసి, పోలీసులు విచారణ చేపట్టారు.

ప్రమాదకారకుడు.. ఇన్నాళ్లకు చిక్కాడు

దావణగెరె, న్యూస్‌టుడే : జాతీయ రహదారి- 13లో 1994లో ఒక పాదచారి మరణానికి కారకుడైన గంగాధరప్ప (67) అనే డ్రైవరును 32 ఏళ్ల అనంతరం జగళూరు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు హాసన జిల్లా అరసికెరెకు చెందినవాడు. పోలీసులకు దొరక్కుండా వేర్వేరు ప్రాంతాల్లో తిరుగుతున్న నిందితుడు తన ఊరికి వచ్చి వెళుతున్న సమయంలో ఇన్‌స్పెక్టర్ సిద్ధరామయ్య, ఎస్సై వెంకటేశ్ నేతృత్వంలోని సిబ్బంది కార్యాచరణ నిర్వహించి బంధించారు. నిందితుడిని గురువారం న్యాయస్థానం ముందు హాజరు పరచగా, న్యాయనిర్ణయానికి పంపిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు.

బన్నేరుఘట్టలో గజరాజు విధ్వంసకాండ

బెంగళూరు (గ్రామీణం) : బన్నేరుఘట్ట రోడ్డు సాయి సమృద్ధి లేఅవుట్‌లో బుధవారం అర్ధరాత్రి దాటిన అనంతరం వచ్చిన ఒక ఒంటరి ఏనుగు, ఇళ్ల ముందు నిలిపిన కొన్ని వాహనాలను ధ్వంసం చేసి వెళ్లింది. సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించగా, ఏనుగు దాడి వెలుగులోకి వచ్చింది. స్థానికుల ఫిర్యాదుతో అటవీ శాఖ సిబ్బంది, బన్నేరుఘట్ట ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఏనుగు కోసం గాలిస్తున్నామని అధికారులు తెలిపారు.

ప్రకటనలు తొలగించిన కార్యకర్తలు

బెంగళూరు (కృష్ణరాజపురం) : మెజెస్టిక్, కేఆర్‌పురం బస్టాండ్లలో నిలిపి ఉంచిన బీఎంటీసీ బస్సులపై పొగాకు, గుట్కా, అనుబంధ ఉత్పత్తుల పోస్టర్లు, ప్రకటనలను కన్నడ సంఘాల కార్యకర్తలు తొలగించారు. వారికి బస్టాండ్లలో ఉన్న ప్రయాణికులు కూడా మద్దతుగా నిలిచారు. ఆదాయం కోసం బస్సులపై గుట్కా, పాన్‌మసాలా ప్రకటనలను తీసుకోవద్దని కోరుతూ ఆర్టీసీ అధికారులకు ఆందోళనకారులు వినతి పత్రాలు ఇచ్చారు.

కనుల పండువలా.. కనకోత్సవాలు

ఏనుగుపై పూల రేకులు చల్లుతున్న మఠాధిపతులు, నాయకులు

సందడిగా మొదలైన పశుపూజలో ప్రముఖులు

రామనగర, న్యూస్‌టుడే : బెంగళూరు దక్షిణ జిల్లా కనకపురలో కనకోత్సవాలు సందడి సృష్టిస్తున్నాయి. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారం ఈ వేడుక ప్రారంభించగా.. గురువారం మరింత జోరుగా కొనసాగాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే తరహా ఉత్సవాలను స్థానిక పట్టణాల్లో అక్కడి ప్రాధాన్యతలకు అనుగుణంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామనిలీ సందర్భంగా డీకే చెప్పారు. ఏనుగు అంబారీపై వచ్చిన కెంకేరమ్మ, శ్రీ కబ్బాళమ్మ ఉత్సవమూర్తులపై మఠాధిపతులు, నేతలతో కలిసి శివకుమార్ పూలవర్షం కురిపించారు. కనకపుర తాలూకాలోని 250కు పైగా గ్రామాల నుంచి గ్రామ దేవతల ఉత్సవమూర్తులతో వచ్చిన ప్రభలు, పల్లకీలు, రథాలకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. రంగులు, చిరుధాన్యాలతో వేసిన ముగ్గులను డీకే సోదరులతో పాటు ఎమ్మెల్యేలు శివణ్ణ (ఆనేకల్), రూపా శశిధర్ (కేజీఎఫ్), శ్రీనివాస్ (నెలమంగళ), ఎమ్మెల్సీలు ఎస్. రవి, బల్కిస్ బాను, దినేశ్ గూళిగౌడ తదితరులతో కలిసి వీక్షించారు. అందరినీ ఆకట్టుకున్న రంగవల్లులకు బహుమతులు ప్రకటించారు. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఫలపుష్ప ప్రదర్శన, మత్స్యాలయాలను జనం ఉత్సాహంగా తిలకించారు. టన్నెల్ ఎక్వేరియం స్థానికులకు కొత్త అనుభవాన్ని అందించింది. ఆదివారం వరకు కొనసాగే ఉత్సవాల్లో వాయిస్ ఆఫ్ కనకోత్సవ, శిరోజాల అలంకరణ పోటీలు, దంపతులకు భారతీయ సంప్రదాయ దుస్తులతో ర్యాంప్ వాక్ పోటీలను శుక్రవారం నిర్వహించనున్నారు. శనివారం ఉదయం చదరంగం, ప్రతిభా పురస్కారాల కార్యక్రమం, పురుషులకు దేహదారుఢ్య పోటీలు ఉంటాయి. గురువారం నుంచి ఆదివారం వరకు టెన్నిస్ బాల్ క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, బాస్కెట్‌బాల్ పోటీలు కొనసాగుతాయి. శుక్రవారం నుంచి ఆదివారం వరకు సాయంత్రం సినిమా తారలు, హాస్య కళాకారులు, గాయకులతో రసమంజరి పేరిట ఆర్కెస్ట్రా, ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తామని బెంగళూరు దక్షిణ జిల్లా అధికారులు తెలిపారు. కనకపుర దేగుల మఠాధిపతి ముమ్మడి నిర్వాహణ స్వామి, మరళేగవి మఠాధిపతి ముమ్మడి శివరుద్రస్వామి, శివగిరి క్షేత్రం అన్నదానేశ్వర స్వామి, హరిహరకు చెందిన శ్వాసగురు వచనానంద స్వామి తదితరులు కనకోత్సవాల్లో పాల్గొన్నారు.

వరుసగా వస్తున్న ప్రభలు. వీక్షిస్తున్న నేతలు, స్థానికులు

చిరుధాన్యాలతో చేసిన అలంకరణను పరిశీలిస్తున్న శివకుమార్

కందులకూ గిరాకీ

కందులను తరలిస్తున్న హమాలీలు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ (ఏపీఎంసీ)కి వచ్చిన సరకులో కందులకు రికార్డ్ స్థాయిలో రూ.9009 ధరతో ట్రేడర్స్ కొనుగోలు చేశారు. కందులకు ప్రభుత్వం రూ.8,000 మద్దతు ధర ప్రకటించింది. నేటి వరకు రైతులు పేర్లు నమోదు చేసుకుంటున్నారు. బళ్లారి ఏపీఎంసీకి సరిహద్దులోని అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి రైతులు కందులు తీసుకుని వచ్చారు. గురువారం గట్టి గింజల మార్కెట్ జరిగింది. పలువురు రైతులు కందులు, మొక్కజొన్న, జొన్నలు, కొర్రలు, పెసలు, అలసందులు, మినుములు తీసుకొచ్చారు. కందులు మాత్రమే 833 క్వింటాళ్లు వచ్చాయి. కమీషన్ ఏజెంట్లు దుకాణం ముందు రైతులు సరకును నిల్వ చేసుకున్నారు. వ్యాపారులు సరకు కొనుగోలు చేశారు. క్వింటాల్ ధర రూ.9,009 పలికింది. బుధవారం రాయచూరు ఏపీఎంసీ మార్కెట్‌లో క్వింటాల్ ధర రూ.9,111 పలికింది. బళ్లారి ఏపీఎంసీలో మార్కెట్‌లో రూ.9,009 రికార్డ్ స్థాయిలో నమోదైందని కార్యదర్శి వి. ఆర్. జయకుమార్ తెలిపారు.

పంటల పండగ

రాష్ట్ర వ్యాప్తంగా రెండో పంట కోతలు జోరుగా సాగుతున్నాయి. మెట్ట ప్రాంతాల్లో వేరుసెనగ, మొక్కజొన్న, జొన్న ఉత్పత్తులు చేతికందుతుండగా.. నీటిపారుదల వెసులుబాటున్న ఆయకట్టులో వరిని ప్రధానంగా పంటించి.. కోతలు కోస్తున్నారు. చిక్కమగళూరు సమీపాన వరి కోత అనంతరం నూర్పిళ్ల పనిలో ఓ రైతు కుటుంబం నిమగ్నమైన దృశ్యం

న్యూస్‌టుడే, చిక్కమగళూరు

'అపెక్స్' ఎన్నికలు వాయిదా

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : ప్రతిష్ఠిత అపెక్స్ బ్యాంకు అధ్యక్ష స్థానానికి గురువారం జరగవలసిన ఎన్నికలు హఠాత్తుగా వాయిదా పడ్డాయి. మొత్తం 15 మంది డైరెక్టర్ల స్థానానికి కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థులే బరిలో నిలిచారు. అధ్యక్షునిగా ఎవరిని ఎంచుకోవాలనే అంశంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. మాజీ మంత్రి కేఎన్ రాజణ్ణకు ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ ఎన్.రవికి ఉపముఖ్యమంత్రి మద్దతు ఇస్తున్నారు. వీరిద్దరితో పాటు ఎమ్మెల్సీ శరణగౌడ బయ్యాపుర అధ్యక్షుని స్థానంపై కన్నేశారు. వీరి ముగ్గురిలో ఎవరిని అధ్యక్షునిగా ఎన్నుకోవాలనే అంశంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. భాజపా నాయకుడు బెల్లి ప్రకాశ్ ఇప్పటి వరకు అధ్యక్షునిగా ఉన్నారు. మరోసారి అధ్యక్షునిగా అవకాశం దక్కించుకునేందుకు ఆయన కూడా నామినేషన్ వేశారు. శరణగౌడ బయ్యాపుర, బెల్లి ప్రకాశ్‌లు తమ నామినేషన్ పత్రాలు వెనక్కు తీసుకోవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సూచించినా ప్రయోజనం లేకపోయింది.

'మాదప్ప' కొండబాటలో మహదేవస్వామి కట్టడి

చామరాజనగర, న్యూస్‌టుడే : సుళ్వాడి ఆలయంలో విషం కలిపిన ప్రసాదాన్ని పంచి, పదుగురి మరణానికి కారణమైన నిందితుడు ఇమ్మడి మహదేవ స్వామి మలెమహదేశ్వర బెట్టపైకి రాకుండా చామరాజనగర జిల్లా పాలనా యంత్రాంగం నిర్బంధాన్ని విధించింది. ఇప్పటికే బెయిలుపై బయటకు వచ్చిన మహదేవస్వామి ఇటీవల మాదప్ప దర్శనానికి వస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఈ నిర్బంధాన్ని విధించారు. హనూరు తహసీల్దారు చైత్ర గురువారం అధికారిక ఆదేశాన్ని జారీ చేశారు. బెట్టపై సాలూరు మఠంలో పట్టద మహదేవ స్వామి 32వ సంస్మరణోత్సవంలో పాల్గొనేందుకు మహదేవ స్వామి వస్తున్నట్లు సమాచారం అందుకున్న బాధితుల కుటుంబాలు, దళిత సంఘాలు అభ్యంతరాన్ని వ్యక్తం చేశాయి. ఆయనను బెట్టపైకి అనుమతిస్తే పోరాటం చేస్తామని హెచ్చరికలు చేసిన నేపథ్యంలో జిల్లా పాలన యంత్రాంగం ఈ నిర్ణయాన్ని తీసుకుంది.

రోడ్డుప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

కార్వార, న్యూస్‌టుడే : గోవా- బెళగావి జాతీయ రహదారిపై సంభవించిన రోడ్డు ప్రమాదంలో రుద్రయ్య శివనవర (77), రేణుకా హిరేమఠ (60) అనే వ్యక్తులు మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. జోయిడా తాలూకా రామనగర సమీపంలోని అస్తోలిలో వీరు ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వచ్చిన మరో కారు ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. బాధితులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రామనగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పార్టీ వీడితే దేశద్రోహమా?

హాసన, న్యూస్‌టుడే : జనతాదళ్‌ను వీడితే దేశద్రోహం ఎలా అవుతుందని అరసికెరె ఎమ్మెల్యే శివలింగేగౌడ ప్రశ్నించారు. ఆయన జనతాదళ్‌ను వీడి.. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై పోటీచేసి ఎమ్మెల్యే అయ్యారని, పార్టీకి ద్రోహం చేశారని కేంద్ర మంత్రి కుమారస్వామి చేసి వ్యాఖ్యానించడం ప్రస్తావనార్హం. ఆ వ్యాఖ్యలను గౌడ ఖండించారు. గతంలో యడియూరప్పకు ముఖ్యమంత్రి స్థానం ఇస్తానని చేసిన దాన్ని మోసం అనరా అని కుమారను ప్రశ్నించారు. దళ్‌లో ఉన్నప్పుడు కుటుంబానికి పెద్దపీట వేస్తూ ఇతర నాయకులను కుమార నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఈ సమస్య భరించలేకే కాంగ్రెస్‌లో చేరానని చెప్పారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తనకు మంత్రిగా బాధ్యతలు అప్పగిస్తారన్న నమ్మకం ఉందన్నారు.

ఆటో నాగ హంతకుల గుర్తింపు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : మాదనాయనహళ్లి ఠాణా పరిధిలోని బాలాజీ ఫాంహౌస్‌లో నాగరాజ్ అలియాస్ ఆటో నాగ హత్య కేసులో నిందితుల వివరాలను గుర్తించామని ఏసీపీ అశోక్ తెలిపారు. గత ఆదివారం వ్యవసాయక్షేత్రంలో గదిని నాగరాజ్ బుక్ చేసుకోగా, ముగ్గురు వ్యక్తులు అక్కడకు వచ్చారని సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా గుర్తించామని చెప్పారు. కత్తి, బీరు బాటిళ్లతో దాడి చేసి నిందితులు హత్య చేసి పరారయ్యారని తెలిపారు.

బిక్లు శివు కేసు విచారణ వాయిదా

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : రౌడీషీటరు బిక్లు శివు హత్య కేసులో ఎమ్మెల్యే భైరతి బసవరాజ్‌కు ఇచ్చిన బెయిలు రద్దు చేయాలని పోలీసుల తరపు న్యాయవాది బుధవారం సంబంధిత కోర్టులో వాదనలు వినిపించారు. బెయిలు రద్దు చేయకపోతే ఆయనను విచారణ చేయడం కష్టమవుతుందని వాదనల్లో పేర్కొన్నారు. వాదనలు ఆలకించిన జస్టిస్ సునీల్ దత్ యాదవ్ తదుపరి విచారణను వాయిదా వేశారు.

సౌమ్యారెడ్డి పిటిషన్‌పై విచారణ

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఓటమి పాలైన కాంగ్రెస్ అభ్యర్థి సౌమ్యారెడ్డి వేసుకున్న అర్జీ విచారణను కొనసాగిస్తామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఆమె అర్జీని తోసిపుచ్చాలని ఎమ్మెల్యే సీకే రామమూర్తి (భాజపా) వేసుకున్న అర్జీని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య పీఠం తోసిపుచ్చింది. గత ఎన్నికల్లో 16 ఓట్ల తేడాతో సౌమ్యారెడ్డిపై సీకే రామమూర్తి గెలుపొందిన విషయం తెలిసిందే.

EENADU e-Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంచైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ ఫుల్‌సపోర్ట్. 20yrs. W.W.I- H.Y.D 9908743603

MARRIAGE SERVICES

సెంట్రల్ గవర్నమెంట్ లెవెల్ 10 ఆఫీసర్ వైష్ణవ బిజినెస్ కమ్యూనిటీ 27Y.కు బ్రాహ్మణ లేదా ఆర్యవైశ్య వధువు కావలెను. తిరుపతి జిల్లా. ట్రాన్స్‌ఫర్స్ ఉండదు. వాట్సాప్ 8522006061.

JOBS

Required Civil Site Supervisors/ Engg/ Diploma with or without Experience. Location Karnataka. Contact: 9347083151.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారుల సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్లారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

హోసూరు కబుర్లు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్, నిర్వాహకులు

ఘనంగా జాతీయ కబడ్డీ పోటీలు

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు-తళి రోడ్డులోని పూనపల్లి గ్రామంలో గోల్డన్ బ్రదర్స్ కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో జాతీయ కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించారు. పోటీల్లో మహిళలు, పురుషుల విభాగాల్లో పాల్గొన్నారు. హోసూరు ఎమ్మెల్యే వై..ప్రకాశ్, తళి ఎమ్మెల్యే టి.రామచంద్రన్, టి.వి.ఎస్.కార్మిక సంఘం అధ్యక్షుడు కుప్పుస్వామి, బృందావన పాఠశాల ఛైర్మన్ డాక్టర్ శేఖర్, నేషనల్ పాఠశాల ఛైర్మన్ జయరామరెడ్డి, బాల్డ్‌విన్ పాఠశాల ఛైర్మన్ డాక్టర్ వేణుగోపాల్, మంజునాథప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పురుషుల విభాగంలో ముంబయికి చెందిన తమిళ తలైవన్ బృందానికి ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు, హరియాణా బృందానికి రెండో బహుమతి కింద రూ.2 లక్షలు, మూడో బహుమతి రాజా రైఫిల్స్ టీమ్‌కు రూ.లక్ష, నాలుగో బహుమతి కింది తమిళనాడు పోలీస్ విభాగానికి రూ.లక్ష ప్రదానం చేశారు. మహిళల విభాగంలో వివేక్ స్పోర్ట్స్ క్లబ్‌కు ప్రథమ బహుమతి రూ.2 లక్షల, రెంరో బహుమతిని అరియలూరు ఎదిర్ నీచల్ బృందానికి రూ.లక్ష, మూడో బహుమతిని రాజస్థాన్ ఎస్ఎస్‌బీకి రూ.75 వేలు, నాల్గో బహుమతిని మిడ్‌లైన్ ముంబయి టీమ్‌కు రూ.75 వేలు అందజేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు మల్లికార్జున, చెన్నవీరారెడ్డి, ఫహిల్‌మాన్, నారాయణప్ప, మంజునాథప్ప, గోల్డన్ బ్రదర్స్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటు

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ కళాశాలలో గురువారం ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత పథకం కింద విద్యార్థులకు 2,817 కంప్యూటర్లను ఎమ్మెల్యే వై.ప్రకాశ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని, పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు 14 రకాల ఉచితాలను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు, ట్యాక్స్ కమిటీ ఛైర్మన్ చెన్నీరప్ప, డీఎంకే నాయకులు సుమన్, రాజా, కార్పొరేటర్ మంజుళ మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఎద్దుల పోటీలు

పరుగులు తీస్తున్న ఎద్దులు

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగలం శివారు ఊడేదుర్గం పంచాయతీ యు.పురంలో గురువారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎద్దుల పరస, పరుగు పోటీలు ఆద్యంతం ఉత్సాహంగా సాగాయి. అంచెట్టి, డెంకణీకోట, కెలమంగలం, తళి, రాయకోట, ఉద్దనపల్లి, హోసూరు, బేరికె, బాగలూరు కర్ణాటక రాష్ట్రం అనేకల్, తదితర ప్రాంతాల నుంచి 600లకు పైగా ఎద్దులు పోటీల్లో పాల్గొన్నాయి. ఎద్దులను పట్టేందుకు వెయ్యి మంది సిద్ధమయ్యారు. ఎద్దుల అడ్డగింపులో 60 మందికి గాయాలు కాగా వారిలో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.

శ్మశానవాటిక స్థలాన్ని చూపాలని ఆందోళన

శవంతో రస్తారోకో చేస్తున్న ప్రజలు

డెంకణీకోట, న్యూస్‌టుడే : డెంకణీకోట పట్టణం తేరుపేటకు చెందిన రైతు నాగప్ప (70) అనారోగ్యంతో చనిపోయాడు. శవాన్ని దహనం చేయడానికి మారసంద్రం పక్కన ఇరుపనాయకన్ చెరువు వద్ద ప్రభుత్వ భూమిలో గుంత తవ్వారు. ఈ భూమినాది అని మాదేశ్ అనే వ్యక్తి గుంతను పూడ్చివేశారు. దీంతో తేరుపేట ప్రజలు శవాన్ని పాతిపెట్టడానికి చెరువు వద్ద స్థలం కావాలని డెంకణీకోట తహసీల్దార్‌ను ఆశ్రయించారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ఆవేదన చెందిన ప్రజలు శవంతో రాస్తారోకో చేశారు. డెంకణీకోట పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకొని ఆందోళనకారులతో చర్చించి..చెరువు పక్కన ప్రభుత్వ భూమిలో దహనం చేయించారు.

యువకుడి అనుమానాస్పద మృతి

తళి (డెంకణీకోట) న్యూస్‌టుడే : కర్ణాటక రామనగర్ జిల్లా బీమేగౌడన్ దొడ్డి గ్రామానికి చెందిన భీమేగౌడ తనయుడు శశికుమార్ (31) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గత నెల 14వ తేదీ తళి శివారు దేవరబెట్టలోని శంకరప్ప ఆలయానికి వెళ్లి మరుసటి రోజు వస్తానని తండ్రికి ఫోన్ చేసి చెప్పి వెళ్లాడు. అప్పటి నుంచి ఫోన్ పనిచేయకపోవడంతో తండ్రి భీమేగౌడు ఆరువళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం తళి అటవీశాఖ అధికారులు జవళగిరి శివారు చూడసంద్రం అడవిలో గస్తీ తిరుగుతుండగా కుళ్లిన స్థితిలో ఉన్న పురుష శవం కనిపించింది. పోలీసులకు సమాచారం పంపించడంతో ఈ శవం శశికుమార్‌దే అని నిర్ధారించారు. మృతదేహాన్ని కృష్ణగిరి ఆసుపత్రికి తరలించారు.

మాదర మహాసభలో సభ్యత్వం పొందండి

ఆన్‌లైన్ సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న ప్రముఖులు

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని మాదిగలు మాదర మహాసభలో సభ్యత్వం పొందాలని రాష్ట్ర మాదర మహాసభ సంఘటనా కార్యదర్శి కె.ఎం.తిమ్మరాయప్ప సూచించారు. పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో జరిగిన తాలూకా మాదిగల మాదర మహాసభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు పైబడిన తాలూకాలోని మాదిగలు సాధారణ సభ్యత్వానికి రూ.500 వందలు, ప్రత్యేక సభ్యత్వానికి రూ.5వేలు, ప్రీమియర్‌కు రూ.10వేలు, జీవితావధికి రూ.25 వేలు, పోర్టమ్‌కు రూ.50వేలు, ఛీఫ్ పోర్టమ్ సభ్యత్వానికి లక్ష రూపాయలు ఆన్‌లైన్లో చెల్లించి సభ్యత్వం పొందాలని తెలిపారు. తొమ్మిది నెలల తర్వాత సభ్యత్వం పొందిన సభ్యులు మాదర మహాసభ తాలూకా కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి అర్హులవుతారన్నారు. కార్యక్రమంలో తాలూకా మాదర మహాసభ అధ్యక్షుడు, విశ్రాంత ఆహార శాఖాధికారి నరసింహప్ప, ఉపాధ్యక్షుడు తమట సుబ్బరాయప్ప, కార్యదర్శి పి.జి.కుమార్ అవినాశ్, ప్రముఖులు ఎస్.హనుమంతరాయప్ప, ఎం.కె.నారాయణప్ప, కోర్టు నరసప్ప, వళ్లూరు నాగేశ్, బి.హొసహళ్లి మల్లికార్జున, నరసింహమూర్తి, క్రిష్ణమూర్తి, బసలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1న గంగాధరేశ్వర రథోత్సవం

గంగాధరేశ్వరస్వామి

తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు చిక్కపేటే ప్రధాన రహదారిలోని ప్రసన్న గంగాధరేశ్వర దేవాలయంలో స్వామి మహారథోత్సవం ఫిబ్రవరి 1న ఆదివారం మధ్యాహ్నం నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 30న అంకురార్పణ, ధార్మిక పతాక ఆవిష్కరణ, కలశస్థాపన, 31న కల్యాణోత్సవం, హోమం నిర్వహిస్తారు. ఫిబ్రవరి 1న రాత్రి విశ్వకర్మ గాన కళా బృందం, రమేశ్ బృందంచే గీతగాయన కార్యక్రమం ఉంటుంది. ఫిబ్రవరి 2న సాయంత్రం శయనోత్సవం, మృగ యాత్రోత్సవం, ఫిబ్రవరి 3న వసంతోత్సవం నిర్వహిస్తామని దేవాలయం కన్వీనర్ కె.ఎ.శ్రీనివాస బాబు తెలిపారు.

వార్షిక ఉత్సవాలకు ఏర్పాట్లు



అలంకరణలో రామానుజాచార్య

మండ్య, న్యూస్‌టుడే : వార్షిక తై పునర్వసు ఉత్సవాన్ని శనివారం నిర్వహించేందుకు మేలుకోటెలో ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. రామానుజాచార్యులు యదుగిరి బెట్టపై దట్టమైన అడవి పుట్టలో ఉన్న చెలువనారాయణ స్వామి విగ్రహాన్ని గుర్తించి, ప్రతిష్ఠాపించిన రోజును గుర్తు చేసుకునేందుకు ఏటా తై పునర్వసు ఉత్సవాన్ని నిర్వహిస్తారు. భాష్యకార సన్నిధి అర్చకుడు విద్వాన్ బీవీ ఆనందాళ్వార్ జలాలు, ద్రవ్యాలతో రామానుజాచార్య విగ్రహానికి అభిషేకాలు నిర్వహించి, పూజలు చేశారు. శనివారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు పూజలు నిర్వహిస్తామని ఆలయం ఈవో శీలా తెలిపారు. శుక్రవారం సాయంత్రం రామానుజాచార్యకు వెండి పల్లకీ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. శనివారం సాయంత్రం 4 గంటల వరకు చెలువనారాయణ స్వామి దర్శనానికి భక్తులను అనుమతించరు. బెట్టపై యోగ నరసింహస్వామి ఆలయంలో దర్శనాలు యథావిధిగా ఉంటాయని ఆమె తెలిపారు.

నృత్యంలో సత్తాచాటిన చరణ్

చరణ్

హాసన్‌లో చరణ్‌కు సన్మానం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : విద్యార్థుల్లో ఉన్న యోగా కౌశల్యాలను ప్రదర్శించేందుకు కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్స్ ఆధ్వర్యంలో త్రిపురలో నిర్వహించిన జాతీయ యోగా నృత్య పోటీల్లో హాసన్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి సి.సి.చరణ్ మూడో స్థానంలో నిలిచి కర్ణాటక ఘనతను నిలబెట్టాడు. జాతీయ స్థాయిలో మూడో స్థానం పొందిన ఈ బాలుడికి కర్ణాటక తరపున తొలి యోగా నృత్యంలో పాల్గొనే ఘనత దక్కింది. హాసన్ జిల్లా చెన్నరాయపట్టణకు చెందిన చరణ్ మూడు నిమిషాల పాటు యోగా నృత్యంలో సాధన చేశాడు. యోగా కౌశల్యాలను ప్రదర్శించేందుకు జోనల్, జాతీయ స్థాయిలో సీబీఎస్‌సీ, ఐసీఎస్‌సీ పాఠ్యాంశాలను ఎంపిక చేసుకున్న విద్యార్థులకు మాత్రం ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది. సాంప్రదాయక యోగ, లయబద్ధంగా చేసే యోగా, కళాత్మక యోగా అనే మూడు విభాగాల్లో పోటీలను నిర్వహిస్తారు. జాతీయ స్థాయిలో యోగా నృత్యాల్లో పోటీదారులు పాల్గొంటారు. నృత్యయోగా విద్యార్థుల దైహిక సామర్థ్యం, మానసిక పరివర్తన, ఆరోగ్యవంతమైన జీవన శైలికి దోహదపడనుంది.

● ఎనిమిదో తరగతి నుంచి యోగా నృత్యాన్ని నేర్చుకున్న చరణ్ తన పాఠశాలలో ఉపాధ్యాయురాలు చైత్రా వద్ద శిక్షణ పొందాడు. చెన్నరాయపట్టణ పాఠశాలలో చదువుతున్న ఇతను యోగా నృత్య ప్రదర్శన కఠినంగా ఉన్నా.. ఆసక్తి పట్టుదలతో పట్టు సాధించాడు. పాఠశాలలో ఐసీఐసీ పాఠ్యాంశాల్లో యోగా నృత్య పోటీలు ఉంటాయని తెలుసుకున్న చరణ్ చిక్కమంగళూరులో తొలిసారి పాల్గొని జాతీయ స్థాయికి అర్హత పొందాడు. 2024 ఉత్తరాఖండ్, 2025 పశ్చిమ బెంగాల్‌లో జరిగిన జాతీయ పోటీల్లో మూడో స్థానాన్ని పొంది ఇటీవల త్రిపురలో నిర్వహించిన యోగా నృత్య పోటీల్లో మూడో స్థానాన్ని పొందాడు. ఆర్టిస్టిక్ యోగా అనేది ఒక విభిన్నమైన కళా ప్రదర్శన.

ఉద్యోగులకు నెలసరి సెలవులకు గ్రీన్‌సిగ్నల్

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. విద్యాశాఖ పరిధిలోని మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సెలవులు పొందేందుకు ఉద్యోగులకు కొన్ని నిబంధనలు విధించింది. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వికాశ్‌కిశోర్ సురళ్కర్ తెలిపిన ప్రకారం అర్హులైన వారు ఆయా నెలల్లోనే సెలవులు తీసుకోవాలి. గత నెల సెలవును వచ్చేనెలలో తీసుకోనేందుకు అవకాశం లేదు. సెలవుల కోసం ఎలాంటి వైద్య ప్రమాణ పత్రం అవసరం లేదు. 18 నుంచి 52 ఏళ్ల ఉద్యోగులు అర్హులని ఆదేశపత్రంలో తెలిపింది.

నత్తనడకన సాగుతున్న పనులు

చిత్రదుర్గ, న్యూస్‌టుడే : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిత్యం తాగునీరు అందించడానికి చేపట్టిన జల్‌జీవన్ మిషన్ పనులు సరిగా సాగలేదని, అనేక చోట్ల అవకతవకలు చోటుచేసుకున్నాయని లోక్‌సభ సభ్యుడు గోవింద కారజోళ గురువారం లోక్‌సభలో ప్రస్తావించారు. జిల్లాలో ఈ పథకం కింద చేపట్టిన పనుల్లో 82.50 శాతం పూర్తి అయ్యాయని, గృహాలకు తాగునీరు సరఫరా చేస్తున్నామని అధికారులు నివేదికలు ఇచ్చారన్నారు. వ్యక్తిగతంగా తాను అనేక గ్రామాలను సందర్శించగా.. అక్కడ ప్రజలకు తాగునీరు అందలేదన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగైదు సార్లు లేఖలు రాసినా పట్టించుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వమే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి జిల్లాలో జల్‌జీవన్ పథకం పనులను పరిశీలించడానికి పంపాలని డిమాండ్ చేశారు.

హక్కులపై బాలికలకు అవగాహన

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిద్ధరామణ్ణ, దినేశ్ తదితరులు

తుమకూరు, న్యూస్‌టుడే : బాలికల హక్కులు, అవకాశాలను గుర్తు చేయడానికి ఏటా జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తారని, హక్కులపై బాలికలకు అవగాహన కల్పించాలని మహిళా శిశు సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా బాలభవనం సమితి కార్యదర్శి ఎస్.సిద్ధరామణ్ణ పేర్కొన్నారు. గురువారం జిల్లా బాలభవనంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మాటలను ఆలకించాలని బాలికలకు సూచించారు. వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ రఘుచంద్ర, జిల్లా మహిళా శిశు అభివృద్ధి అధికారి దినేశ్, తాలూకా విద్యాధికారి హనుమంతరాయప్ప, జిల్లా నిరూపణాధికారి అంబికా, పల్లవి, సురేశ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి అర్హత సాధించిన ఉద్యోగులు

ఎంపికైన ప్రభుత్వ ఉద్యోగులు

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రభుత్వ ఉపాధ్యాయులు తుమకూరులో మహాత్మాగాంధీ స్టేడియంలో గురువారం జరిగిన ఖోఖో జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తాలూకాలోని క్యాతగానచెర్లు ఉపాధ్యాయుడు సురేశ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించగా ఉపాధ్యాయులు శ్రీరంగపుర మారుతీష్, పట్టణంలోని పి.ఎం.బాలికల-మంజునాథ, రొప్ప పాఠశాల-నాగేంద్ర, తిమ్మమ్మనహళ్లి-విశ్వనాథ్, వళ్లూరు- లోకేష్, పోతగానహళ్లి-ఆదిమూర్తి, సుంకార్లకుంట-రాఘవేంద్ర, సింగరెడ్డిహళ్లి-రిజ్వాన్ పాషా, గౌడేటి-నరసింహప్ప, సూలనాయకనహళ్లి-శ్రీనివాస్ పోటీలో పాల్గొన్నారు. లాంగ్‌జంప్ పోటీలో హొసకోట ఉపాధ్యాయుడు అశ్వత్‌కుమార్ ప్రథమ స్థానం, గౌడేటి ఉపాధ్యాయుడు నరసింహారెడ్డి ద్వితీయ స్థానం, కణివెనహళ్లి ఉపాధ్యాయుడు నారాయణప్ప యోగాసనాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలను తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు హెచ్.వి.రవికుమార్, కోశాధికారి శేఖర్‌బాబు, రాజ్యసభ సభ్యుడు గంగాధర్, కార్యదర్శి ఎం.ఎల్.మారుతీష్, క్రీడా కార్యదర్శి రిజ్వాన్‌భాష, ప్రభుత్వ ఉద్యోగులు అభినందించారు.

అడవుల రక్షణకు చర్యలు



జ్యోతి వెలిగిస్తున్న ప్రభుగౌడ

మండ్య, న్యూస్‌టుడే : అడవుల్లో వేసవి సమయంలో కార్చిచ్చు రగలకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటున్నామని మైసూరు ఉప వలయ అటవీ సంరక్షణ అధికారి ప్రభుగౌడ తెలిపారు. ప్రజా అవగాహనతో పాటు, ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవలసిన చర్యలపై సిబ్బందికి క్రమం తప్పకుండా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. మేలుకోటెలోని అటవీశాఖ కార్యాలయంలో నిర్వహించిన జాగృతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అడవిలో అగ్ని ప్రమాదం జరిగితే ప్రాణులు గ్రామాల్లోకి వస్తాయని, పశువులకు మేత కరవవుతుందని, ఔషధ మొక్కలు, ఖరీదైన కలప అగ్నికి ఆహుతి అవుతుందని వివరించారు. చిన్న నిప్పు రవ్వ కూడా ప్రమాదానికి కారణమని గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు రఘు, ఎంసీ యోగేశ్, అనిత, శివరాము, కొట్రేశ్, ప్రశాంత్, కాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

రహదారి సురక్ష మాసోత్సవాలు



జాగృతిలో పోలీసు, రవాణాశాఖ అధికారులు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : రవాణాశాఖ, పోలీసు అధికారులు సంయుక్తంగా నిర్వహిస్తున్న 37వ రహదారి సురక్షత మాసోత్సవాలు శనివారం ముగియనున్నాయి. సడక్ సురక్ష-జీవన్ రక్ష అనే నినాదంతో జ్ఞానభారతి విభాగంలోని రహదారులు, కూడళ్లు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, భవన సముదాయాల వద్ద గురువారం జాగృతి కల్పించారు. జనవరి ఒకటో తేదీ నుంచి నిర్వహిస్తున్న జాగృతికి చక్కని స్పందన వస్తోందని అధికారులు తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

బెంగళూరు (గ్రామీణం) : బన్నేరుఘట్ట రోడ్డు అరకెరె వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదం నుంచి పాఠశాల విద్యార్థులు త్రుటిలో తప్పించుకున్నారు. సిగ్నల్‌ను త్వరగా దాటే హడావిడిలో వేగంగా వచ్చిన కారు ఒకటి పాఠశాల వ్యానును పక్క నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. బెలూన్ తెరచుకోవడంతో దాన్ని నడుపుతున్న వ్యక్తి ప్రమాదం నుంచి బయటపడ్డారు. బస్సులో విద్యార్థులు కొందరు చిన్నపాటి గాయాలతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.

క్రైం కార్నర్

కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : తన భర్త రాజీవ్‌గౌడ చేసిన చిన్న పొరపాటుకు కారాగారం చేరారని ఆయన భార్య సహన ఆవేదన వ్యక్తం చేశారు. పాల సంఘానికి జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలను కోరారు. కారాగారంలో ఉన్న భర్తను గురువారం ఉదయం పలకరించి వచ్చానని తెలిపారు. ఆయన త్వరలో బయటకు వస్తారని, మళ్లీ కాంగ్రెస్ నాయకత్వం ఆయనను పార్టీలో కొనసాగేందుకు అవకాశం కల్పిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

జరిమానా విధించిన పోలీసులు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కారులో సన్ రూఫ్ తెరచి, పిల్లలను సీట్లపై నిలబెట్టి వెళుతున్న ఒక వ్యక్తిని హొసకోటె ట్రాఫిక్ ఠాణా పోలీసులు అడ్డగించారు. అతనికి జరిమానా విధించి, హితవచనాలు చెప్పి పంపించారు. ఇటీవల ఇదే విధంగా సన్‌రూఫ్ తెరచి పిల్లలను నిలిపి వెళుతుండగా, రైల్వే అండర్‌పాస్ వద్ద రెయిలింగ్ ఢీకొని బాలలు గాయపడిన విషయం తెలిసిందే.

నిబంధనలను ఎందుకు పాటించలేదు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కోగిలు లేఅవుట్‌లో ఇళ్లను అక్రమంగా నిర్మించుకున్నా, వాటిని తొలగించే ముందుగా నోటీసులు ఎందుకు జారీ చేయలేదని జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ సీఎం పూణచ్చ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్రమంగా ఇళ్లను తొలగించారని ఆరోపిస్తూ కోగిలు లేఅవుట్‌కు చెందిన జైబా తబుసుమ్, రెహనా, ఆరిఫ్ బేగం వేసుకున్న అర్జీపై న్యాయమూర్తి విచారణ చేపట్టారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించి తదుపరి విచారణను ఫిబ్రవరి 4కు ధర్మాసనం వాయిదా వేసింది.

బెయిలుపై వస్తారని నమ్మకం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో ఏ2, నటుడు దర్శన్ మార్చిలో బెయిలుపై బయటకు వస్తారన్న నమ్మకం ఉందని నటి రచితారామ్ పేర్కొన్నారు. ఆ సమయానికి అన్ని అభియోగపత్రాలను సిట్ అధికారులు న్యాయస్థానంలో దాఖలు చేస్తే, రెగ్యులర్ విచారణ సందర్భంలో బెయిలుపై ఆయన బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో కన్నడ సినిమాల విషయమే తాము మాట్లాడుకునేవారిమని ఆమె గతాన్ని గుర్తు చేసుకున్నారు.

బాలికపై యువకుడి అఘాయిత్యం

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని ఒక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న బాలికపై అదే గ్రామానికి చెందిన యువకుడు బుధవారం మధ్యాహ్నం అఘాయిత్యం చేసినట్లు అరసికెరె పోలీస్‌స్టేషన్‌లో బాలిక తల్లి యువకుడిపై ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ ఎం.రాజేంద్ర తెలిపారు. బుధవారం పాఠశాలకు వెళుతున్న బాలికను సమీపంలో నివసిస్తున్న ఓ యువకుడు బాలికపై అఘాయిత్యానికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

పనిమనిషితో మాట్లాడి..హత్యకు గురయ్యాడు

హాసన, న్యూస్‌టుడే : తన ఇంట్లో పని చేస్తూ, పనులకు రాకుండా తిరుగుతున్న సుమ అనే మహిళతో మాట్లాడుతున్న ఆనంద (47) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. పనికి ఎందుకు రావడం లేదని సుమను ప్రశ్నిస్తుండగానే పక్కనే ఉన్న ధర్మేంద్ర అనే వ్యక్తి గొడవకు దిగాడు. తన వద్ద ఉన్న కత్తితో ఆనంద్‌పై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం అతను మరణించాడు. సుమతో ఆనంద్ అనుచితంగా ప్రవర్తించడంతోనే ధర్మేంద్ర హత్య చేశాడని అనుమానిస్తున్నారు.

భారీగా మాదక ద్రవ్యాల జప్తు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : వి.నాగేనహళ్లి మెయిన్ రోడ్డులోని ఒక దేవాలయం వెనుక మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న ముగ్గురిని హెబ్బాళ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.2.10 లక్షల విలువైన 21 గ్రాముల ఎండీఎంఏను జప్తు చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

మద్యం మత్తులో చిందులేసిన వర్కర్ సస్పెన్షన్

చింతామణి, న్యూస్‌టుడే : విద్యార్థుల సమక్షంలో మద్యం సేవించి అసభ్యంగా చిందులు వేసిన హాస్టల్‌లో పనిచేసే వంటమనిషి సరోజమ్మను సస్పెండ్ చేస్తూ సాంఘిక సంక్షేమాధికారి తేజారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. చాకవేలు గ్రామంలో చోటుచేసుకున్న ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో ఆలస్యంగా వెలుగు చూసింది. హాస్టల్ సిబ్బంది అంతర్గత తగాదాలతో వీడియో వైరల్ అయిందని తెలుస్తోంది.

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

క్రీడలను ప్రారంభిస్తున్న రఘు, అధికారులు

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడి నియంత్రించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తరచూ క్రీడల్లో పాల్గొనాలని రాష్ట్ర సఫాయి కర్మాచారి కమిషన్ అధ్యక్షుడు రఘు పేర్కొన్నారు. గురువారం ఇక్కడ ఒనకే ఓబవ్వ ఆటల మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మానసిక, శరీరక ఆరోగ్యం కోసం క్రీడలు, వ్యాయామం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి వెంకటేశ్, జడ్పీ సీఈఓ ఆకాశ్, అదనపు జిల్లా పాలనాధికారి కుమారస్వామి, నగరాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు తాజ్‌పీర్, గ్యారంటీల అమలు సమితి అధ్యక్షులు శివణ్ణ, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాలతేశ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలమూలల నుంచి రెండు వేల మంది ఉద్యోగులు క్రీడల్లో పాల్గొంటున్నారు.

అధికారులను నియమించండి

నినాదాలు చేస్తున్న సమాఖ్య ప్రతినిధులు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : అవధి ముగుస్తున్న గ్రామ పంచాయతీలకు ఇప్పుడు ఉన్న పాలక మండలి అధికారులనే నియమిస్తూ ఆదేశాలు ఇవ్వాలని కర్ణాటక రాష్ట్ర గ్రామ పంచాయతీ సభ్యుల మహా సమాఖ్య డిమాండ్ చేసింది. డిసెంబరు నెలాఖరుకే పాలక సమితి ప్రతినిధుల అధికార అవధి ముగిసినా, పలు చోట్ల కొత్త వారిని ఇంకా నియమించలేదని సమాఖ్య ఆరోపించింది. సమాఖ్య ప్రతినిధులు స్వాతంత్ర్య ఉద్యానంలో గురువారం ధర్నాకు దిగారు. గ్రామ స్వరాజ్, పంచాయతీ రాజ్ నియమాలకు అనుగుణంగా ప్రభుత్వం త్వరగా నిర్ణయం చేసుకుంటేనే గ్రామాల్లో అభివృద్ధి పనులకు అవకాశం ఏర్పడుతుందని ఆందోళనకారులు పేర్కొన్నారు.

తారురోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మునిరాజు, తదితరులు

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే : దాసరహళ్లి నియోజకవర్గం రాజగోపాల్‌నగర వార్డులోని దొడ్డన్న పరిశ్రమ సమీపంలో రూ.2.50 లక్షలతో చేపట్టిన తారు రోడ్డు పనులకు గురువారం దాసరహళ్లి ఎమ్మెల్యే ఎస్.మునిరాజు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని గుత్తేదారు లక్ష్మణ్‌కు సూచించారు. పనులు చేసే సమయంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు గంగాధర్ , బి.ఎస్.దినేశ్, సవితా, అధికారులు పాల్గొన్నారు.

ఖేలోఇండియా ఫుట్‌బాల్ పోటీలు

పాండిచ్చేరి-ఆంధ్రా జట్ల మధ్య జరుగుతున్న పోటీ

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక ఫుట్‌బాల్ సంఘం నేతృత్వంలో జరుగుతున్న ఖేలో ఇండియా దక్షిణ భారత బాలికల క్వాలిఫైయింగ్ రౌండ్ ఫుట్‌బాల్ పోటీల్లో పాండిచ్చేరి జట్టు 8-0 గోల్స్‌తో ఆంధ్రప్రదేశ్ జట్టుపై విజయం సాధించింది. గురువారం రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం మైదానంలో జరిగిన ఈ పోటీలో విజేత జట్టుకు మాహాదేవి నాలుగు, ఎస్.సిబియా మూడు, శివశ్రీ ఒక గోల్ సాధించి విజయాన్ని అందించారు. మరో పోటీలో కేరళ జట్టు 36-0 గోల్స్‌తో అండమాన్ జట్టుపై భారీ విజయాన్ని నమోదు చేసింది. విజేత జట్టు తరపున ఇ.బి.సజన, యు.దివ్యా, అలీనాఎలిజబెత్, శ్రీబాల, నియామ ఆదిత్యదినేశ్ రాణించారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

యతీశ్‌ను సత్కరిస్తున్న కె.సి.అశోక్, ప్రముఖులు

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఐఏఎస్ అధికారి యతీశ్ సూచించారు. కమ్మగుండనహళ్లిలో అశోక్ అంతర్జాతీయ పాఠశాల వార్షికోత్సవాన్ని కె.సి.అశోక్‌తో కలిసి ప్రారంభించారు. సమాజంలో సామాజిక సేవాకార్యక్రమాల్లో అశోక్ స్కూల్ యాజమాన్యం ముందుంటుందని అభినందించారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించి ఉత్తమ సమాజ నిర్మాణానికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు మారసంద్ర మునియప్ప, మరిస్వామి, నటి నిమిషా, చంద్ర, కె.సి.వెంకటేశ్, వి.దేవిక, కె.ఎ.రోషన్ అశోక్, ఆకాశ్, శిల్పారోషన్, డాక్టర్ సురేశ్, భారతీ, మధుమతి, సిద్ధేశ్, లింగరాజు, సుబ్బారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి

మాన్వి, న్యూస్‌టుడే : భీష్మ ఏకాదశి మహాపర్వ దినాన్ని పురస్కరించుకుని తాలూకాలోని రామనాథ్‌క్యాంపు రామాలయంలో పూజా కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. సీతారామ చంద్రస్వామికి పంచామృత అభిషేకం, విశేష సహస్రనామ అర్చనలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు పర్యవేక్షణలో దేవతా విగ్రహాలకు అలంకరణలు, పూజా కైంకర్యాలు కొనసాగాయి. భక్తులకు తీర్థప్రసాదాల అందజేశారు.

ప్రత్యేక అలంకరణలో సీతారామచంద్రస్వామి

పది మంది జిల్లా బహిష్కరణ

ఎస్పీ అరుణాంక్ష గిరి

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న 10 మందిని జిల్లా నుంచి బహిష్కరించినట్లు ఎస్పీ అరుణాంక్ష గిరి తెలిపారు. రాయచూరు పశ్చిమ ఠాణా పరిధిలో ఒకరు, నేతాజీనగర్, రాయచూరు తాలూకా యాపలదిన్ని ఠాణా వ్యాప్తిలో ఇద్దరు చొప్పున, ఇడపనూరు పరిధిలో ఐదు మందిని జిల్లా నుంచి వెళ్లిపోవాలని ఆదేశించినట్లు తెలిపారు. మరో 18 మందిని బహిష్కరించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు వివరించారు. పదేపదే అక్రమ కార్యక్రమాల్లో పాల్గొనే వారిని గుర్తించి జిల్లా పాలనాధికారి, విభాగం సహాయ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపుతామని వివరించారు.

చెరకు రైతుల గోడు వినరయ్యా

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : చెరకు రైతుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హామీ ఇచ్చారు. టన్ను చెరకుకు మద్దతు ధరను రూ.3500 నుంచి రూ.5 వేలకు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కర్ణాటక రాష్ట్ర చెరకు సాగుదారుల సంఘం అధ్యక్షుడు బి.రవి కోరారు. సంఘం సభ్యులు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. చెరకు సాగుకు వస్తున్న ఖర్చు, పెరిగిన రవాణా ఖర్చులను పరిగణనలోకి తీసుకుని, కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి మద్దతు ధరను పెంచేందుకు సహకరించాలని కోరారు. చక్కెర పరిశ్రమల వద్ద ఏపీఎంసీ సహకారంతో తూకం యంత్రాలను ఏర్పాటు చేయించాలని కోరారు. పరిశ్రమలు చక్కెర కాకుండా, ఇతర ఉప ఉత్పత్తుల లాభాలలో వాటాను కూడా రైతులకు లభించేలా చూడాలని వినతిపత్రంలో కోరారు. డిమాండ్లను సమీక్షించి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చారు.

నేతలతో వినతి పత్రం స్వీకరిస్తున్న సిద్ధరామయ్య

హస్తినలో చాటారు సత్తా!

● ఎన్‌సీసీ బృందానికి ట్రోఫీ

ట్రోఫీ అందిస్తున్న మోదీ

అధికారులు, కేడెట్లతో ప్రధాని మోదీ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : గణతంత్ర దినోత్సవం రోజు దిల్లీలో నిర్వహించిన పరేడ్‌లో ఎన్‌సీసీ కర్ణాటక, గోవా విభాగం కేడెట్లు వరుసగా రెండో ఏడాది కూడా ఉత్తమ ప్రదర్శనతో మెప్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రధానమంత్రి బ్యానర్, ట్రోఫీలను దక్కించుకున్నామని డైరెక్టరేట్ అధికారులు గురువారం ఇక్కడ ప్రకటించారు. ఈ ఏడాది కవాతులో 17 డైరక్టరేట్ల నుంచి క్యాడెట్లు కవాతు నిర్వహించగా, కర్ణాటక నుంచి పాల్గొన్న క్యాడెట్లు ఛాంపియన్లుగా నిలిచారు. కవాతు, ఫైరింగ్, సాంస్కృతిక ప్రదర్శనల్లో తమ సిబ్బంది ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చారని ఎన్‌సీసీ డైరెక్టరేట్ ఉన్నతాధికారి, ఎయిర్ కమాండర్ ఎస్‌బీ అరుణ్‌కుమార్ తెలిపారు. దిల్లీలోని ఫీల్డ్ మార్షల్ మైదానంలో ఈ పతాకం, ట్రోఫీని బుధవారం అందుకున్నామని ఆయన ప్రకటించారు.

బిల్డర్ ప్రశాంత్‌కు ఉత్సవ్ కిరీటం

పోటీల్లో బాడీ బిల్డర్స్

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా ఉత్సవ్‌ను పురస్కరించుకుని నిర్వహించిన రాష్ట్ర స్థాయి పురుషుల దేహదారుఢ్య పోటీల్లో బాడీ బిల్డర్ ప్రశాంత్ కన్నూరకర (బెళగావి జిల్లా) మిస్టర్ రాయచూరు ఉత్సవ్ 2026 కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. ప్రతాప్ విఠల్ కలకుంద్రికర్ (బెళగావి) రన్నర్ స్థానాన్ని, వృషభ్ వశిష్ఠ (రాయచూరు) బెస్ట్ ఫోజర్ స్థానంతో సరిపెట్టుకున్నారు. ముగ్గురు విజేతలకు నిర్వాహకులు జ్ఞాపిక, ప్రశంసా పత్రం, పతకాలు, నగదు బహుమతి రూ.30 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలను అందజేశారు. బుధవారం రాత్రి 7.30 గంటలకు మొదలైన పోటీలు రాత్రి 10.30 గంటలకు ముగిశాయి. జిల్లా పాలనాధికారి నితీశ్, అదనపు పాలనాధికారి శివానంద, జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ, నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర, సహాయ కమిషనర్ పంపణ్ణ సజ్జన్, డీవైఎస్పీ శాంతవీర, యువ సబలీకరణ క్రీడాశాఖ అధికారి వీరేశ్‌నాయక్, డీహెచ్‌వో సురేంద్రబాబు పోటీలను వీక్షించారు.

వీక్షిస్తున్న జిల్లా అధికారులు

కందికి ఊహించని ధర

రాయచూరు, న్యూస్‌టుడే : సీజన్ ముగిసిపోతున్న వేళ కంది రైతు దశ తిరిగింది. రాయచూరు వ్యవసాయ ఉత్పత్తుల విపణి (ఏపీఎంసీ)లో ప్రభుత్వ మద్దతు ధర కంటే ఎక్కువగా చెల్లిస్తున్నారు. కేంద్రం క్వింటల్‌కు ఖరారు చేసిన ధర రూ.8 వేలను దాటిపోయింది. ఎరుపు రకానికి గరిష్ఠ ధర రూ.9189, మాదిరికి రూ.8789 ధర పలికింది. 2025-26 సీజన్‌లో ఇంత ధరకు రైతులు అమ్ముకోవడం తొలిసారి. ఏపీఎంసీకి ఎరుపు రకం అత్యధికంగా, తెల్ల రకం తొగరి అతి స్వల్పంగా తెస్తారు. గురువారం ఎర్ర కంది 10,035 క్వింటాళ్ళ, తెల్ల కంది 21 క్వింటాళ్ల విక్రయాలు జరిగాయి. మొత్తం సీజన్‌లో ఈ రోజు ఎరుపు కంది రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. బుధవారం 6992 క్వింటాళ్లను అమ్ముకున్నారు. ఒక రోజు వ్యవధిలో మూడు వేల క్వింటాళ్లు అదనంగా వచ్చాయి. తెల్ల రకానికి గరిష్ఠంగా రూ.8559, మాదిరి రూ.8250 ఇచ్చారు.

రహదారి మీద పోసిన కంది ధాన్యం

మార్కెట్ కంది మయం

రాయచూరు, యాదగిరి, బళ్లారి జిల్లాల రైతులే కాక తెలుగు రాష్ట్రాల కర్షకులు పంటను తెస్తున్నందున మార్కెట్ కంది రాశులతో కళకళలాడుతోంది. మార్కెట్‌లోని షెడ్లలో ధాన్యం నిండిపోయింది. స్థలం లేక రైతులు రహదారుల మీదే రాశులుగా పోశారు. మరో నెలలో సీజన్ ముగిసిపోనుంది. జిల్లా వ్యాప్తంగా సేకరణ కేంద్రాలు డిసెంబరు మధ్యలో మొదలైనా ధర పుంజుకోలేదు. ప్రస్తుతం ఊహించని డిమాండ్ ఏర్పడటంతో అన్నదాతల్లో హర్షం వ్యక్తమవుతోంది. తుంగభద్ర ఎడమకాలువ, నారాయణపుర కుడికాలువ పరిధిలో, మెట్ట ప్రాంతంలో, కల్యాణ కర్ణాటకలోని కలబురగి, బీదర్, విజయపురలో అత్యధికంగా కంది సాగు చేశారు. గత సెప్టెంబరు, అక్టోబరులో సంభవించిన అతివృష్టి రైతులను ముంచింది. జిల్లాలో వరి, మిరప, సెనగ కంటే కంది దిగుబడి గణనీయంగా తగ్గింది. సాధారణంగా ఎకరాకు 6 నుంచి 8 క్వింటాళ్లు పండాలి. విపత్తు కారణంగా 3 నుంచి 4 క్వింటాళ్లు చేతికి అందింది. చాలా మందికి నష్టపరిహారం అందలేదని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.

పరిశ్రమల స్థాపనకు అవకాశాలు

మాన్వి, న్యూస్‌టుడే : రాయచూరు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలున్నాయని, యువ పారిశ్రామికవేత్తలు వాటిని వినియోగించుకోవాలని జిల్లా పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ బి.సతీశ్‌కుమార్, హెచ్‌డీవో పరిశోధకుడు డాక్టర్ బసవప్రసాద్ పేర్కొన్నారు. పరిశ్రమ, వాణిజ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఏపీఎంసీ యార్డు సభాప్రాంగణంలో వర్తకులు, పారిశ్రామికవేత్తలకు కార్యశాల ఏర్పాటు చేశారు. జిల్లాలో వివిధ పరిశ్రమలను నెలకొల్పేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటులో మహారాష్ట్ర యువత దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నారని గుర్తు చేశారు. కర్ణాటక ఐదో స్థానంలో ఉందన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల స్థాపనపై దృష్టి సారించాలన్నారు. ఎస్.డి.ప్రసాద్ వీరపనేని వాణిజ్య పన్నులపై అవగాహన కల్పించారు. వ్యాపారవేత్త ఆల్దాళ వీరభద్రప్పగౌడ, జిల్లా పరిశ్రమల కేంద్రం సహ డైరెక్టర్ లక్ష్మీకాంత్ కులకర్ణి, ఉప డైరెక్టర్ రాజ్‌కుమార్‌పాటిల్, ఏపీఎంసీ కార్యదర్శి రంగనాథ్‌దేసాయి, ఎస్‌బీఐ మేనేజర్ యల్లప్ప, వర్తక ప్రముఖులు ఆర్.రాఘవేంద్రశెట్టి తదితరులు పాల్గొన్నారు.

కార్యశాలను ప్రారంభిస్తున్న ఆల్దాళ వీరభద్రప్పగౌడ

కాంగ్రెస్ కార్యాలయంలో నేడు గాంధీ వర్ధంతి

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మాగాంధీ వర్ధంతిని ఆచరిస్తారు. ఉదయం 11 గంటలకు సమావేశం మొదలవుతుంది. ఎంపీ కుమారనాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ వివిధ విభాగాల ముఖ్యులు హాజరవుతారని జిల్లా సంఘటనా కార్యదర్శి శంకర కల్లూరు తెలిపారు. సీనియర్లు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు హాజరై బాపూజీకి నివాళులర్పించాలని విజ్ఞప్తి చేశారు.

రక్షకభటులకు తీపికబురు!

ఈనాడు, బెంగళూరు : కర్ణాటక పోలీసు శాఖలో అధికారులతో పాటు అన్ని స్థాయి ఉద్యోగులకు వారి జన్మదిన, వివాహ వార్షికోత్సవ రోజుల్లో వేతన సహిత సెలవులు మంజూరు చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర డీజీపీ డా.ఎం.ఎ.సలీం ఆదేశించారు. వ్యక్తిగత జీవితంలో పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవాలు ఎంతో ముఖ్యమైనవి. ఈ ప్రత్యేక రోజుల్లో వారి కుటుంబంతో గడిపితే వ్యక్తిగత, వృత్తి జీవితాల మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. మానసికంగా ఒత్తిడి తగ్గి వారి వృత్తి జీవితంలోనూ ఉత్పాదకత పెరుగేందుకు సహకరిస్తుంది. ఈ మానవీయ సదుపాయం వారి త్యాగాలకు, వృత్తి నిబద్ధతను పెంచేందుకు, సేవల్లో క్రమశిక్షణ, కార్యదక్షత పెంచుకునేందుకు సహకరిస్తుంది. ఈ ప్రత్యేక రోజుల్లో సెలవు కోరిన వెంటనే మంజూరు చేయాలని ఆయా జిల్లా పోలీసు అధికారులకు డీజీపీ సూచించారు.

పోరాట యోధుడు అనంత సుబ్బారావు

రాయచూరు, న్యూస్‌టుడే : కేఎస్ఆర్టీసీ ఉద్యోగుల ఫెడరేషన్ సంఘం అధ్యక్షుడు, ఏఐటీయూసీ రాష్ట్రాధ్యక్షుడు అనంత సుబ్బారావు మృతిపై సీపీఎం సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు జిల్లా కార్యదర్శి కె.జి.వీరేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మిక వర్గాల, ప్రజాస్వామ్య ఉద్యమాలను ముందుండి నడపించిన ఆయన లేని లోటును తీర్చలేరన్నారు. ఆరు దశాబ్దాల జీవితాన్ని పోరాటాలకే అంకితం చేసిన యోధుడని కొనియాడారు. ఆర్టీసీలో యూనియన్ నెలకొల్పడం అసాధ్యమైనా దాన్ని సుసాధ్యం చేశారని గుర్తు చేశారు. కార్మికులకు ఎంతో ప్రీతిపాత్రుడైన సుబ్బారావు ఇక లేరన్న విషయాన్ని కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు.

‘కార్మికులను తొలగించడం చట్ట వ్యతిరేకం’

జిల్లా పాలనాధికారితో చర్చలు

రాయచూరు, న్యూస్‌టుడే : తుంగభద్ర కాల్వలు, కార్యాలయాల్లో పనిచేసిన కార్మికుల సేవలను పునరుద్ధరించాలని ‘తుంగభద్ర నీటిపారుదల కార్మికుల సంఘం’ జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేసింది. జిల్లా పాలనాధికారి నితీశ్ గురువారం సంఘం అధ్యక్షుడు నాగలింగస్వామి, ప్రధాన కార్యదర్శి బసవరాజ్, ప్రతినిధులతో చర్చించారు. నాగలింగస్వామి మాట్లాడుతూ విధుల్లో కొనసాగాలా నీటిపారుదల నిగమ ఎండీ ఆదేశించారని, కలబురగి విభాగం ఉప కమిషనర్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఆ మేరకు తీర్మానించారని నితీశ్ దృష్టికి తీసుకొచ్చారు. తుంగభద్ర క్రస్ట్ గేట్లు పనులు చేస్తున్నందున తొలగించడం కార్మిక చట్టాలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. 25 నుంచి 30 ఏళ్లుగా తక్కువ వేతనానికి పనిచేస్తున్న కార్మికులను ఉన్న పళంగా తీసేస్తే వారి కుటుంబాలు ఎలా జీవించాలో మానవత్వంతో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఏడాది పాటు విధుల్లో కొనసాగించాలని, సర్కారు అనుమతి లేనిదే ఉద్యోగాలు తొలగించరాదని, ఉపాధి భద్రత కల్పించాలని ఏజెన్సీలకు ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.

పికార్డు బ్యాంకు అధ్యక్షుడిగా దొడ్డబసవరాజ్ ఎన్నిక

ఎన్నికల అధికారి అభినందనలు అందుకుంటున్న దొడ్డబసవరాజ్

సింధనూరు, న్యూస్‌టుడే: భాజపా సీనియర్ నాయకుడు ఎం.దొడ్డబసవరాజ్ పికార్డు (పీఎల్‌డీ) బ్యాంకు అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించారు. వ్యవసాయ అభివృద్ధి కోసం పనిచేసే ఈ సహకార బ్యాంకు పదవీకాలం అయిదేళ్లు. గురువారం ఎన్నికలు జరగ్గా అధ్యక్ష పదవికి దొడ్డబసవరాజ్, ఉపాధ్యక్ష పదవికి సిద్ధనగౌడ మాటూరు నామపత్రాలు సమర్పించారు. తహసీల్దారు అరుణ్ దేశాయ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ పదవులకు ఒక్కొక్కటే నామపత్రం దాఖలు కావడంతో ఇద్దరినీ ఏకగ్రీవంగా విజేతలైనట్లు తహసీల్దారు ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం దొడ్డబసవరాజ్ మాట్లాడుతూ పికార్డు బ్యాంకు తాలూకా రైతులకు చేదోడు వాదోడుగా ఉంటుందని అన్నారు.

అణు విద్యుత్తు కేంద్రం స్థాపన వద్దు

డీసీ కార్యాలయం వద్ద ప్రదర్శన

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లాలో అణు విద్యుత్తు కేంద్రం స్థాపనకు అవకాశం కల్పించవద్దని ‘నాగరిక వేదిక’ జిల్లా యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చింది. ఈ మేరకు గురువారం ముఖ్యులు బసవరాజ కళస, చామరస్ మాలిపాటిల్, అశోక్‌కుమార్ జైన్, ఆర్టీపీఎస్ పొరుగు సేవల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అయ్యణ్ణ మహామనె నేతృత్వంలో వివిధ సంఘాల ప్రతినిధులు జిల్లా పాలనాధికారి కార్యాలయం ముఖద్వారం వద్ద ప్రదర్శన నిర్వహించారు. జిల్లా అదనపు పాలనాధికారి శివానందకు వినతిపత్రాన్ని అందజేశారు. పర్యావరణాన్ని దెబ్బతీసే అణు స్థావరం ఏర్పాటుకు జిల్లా ప్రజలు సమ్మతించరని స్పష్టం చేశారు. న్యూక్లియర్ ప్లాంట్ నెలకొల్పితే సంభవించే నష్టాలను ఏకరవు పెట్టారు. రాయచూరు శాఖోత్పన్న కేంద్రం చుట్టు పక్కల ప్రాంతాల్లో కేంద్ర అధికారుల పర్యటనకు అనుమతి ఇవ్వొవద్దని కోరారు.

పథకాల రూపకల్పనకు సదస్సు

సమావేశంలో మాట్లాడుతున్న సీఈవో

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా మానవ అభివృద్ధి-2025, సమగ్ర సుస్థిర జిల్లా ప్రగతికి దూరదృష్టి పథకాలు-2031 రూపకల్పనకు అధికారులు శ్రమించాలని జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ సూచించారు. అవగాహన కల్పించేందుకు జిల్లా పంచాయతీ సభాభవనంలో గురువారం శిక్షణా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో కాందూ మాట్లాడుతూ పది, పీయూసీ ఫలితాల ఉత్తీర్ణతా శాతం, ఆరోగ్యం, వ్యవసాయం, ఇతర రంగాల్లో సాధిస్తున్న ప్రగతిని ఎలా నివేదిక రూపంలో పంపాలో నిపుణులు తెలియజేస్తారన్నారు. దిగువ స్థాయి అధికారులు సేకరించిన సమాచారంపై అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్యం, విద్యా అభివృద్ధి, సరాసరి ఆదాయాన్ని కచ్చితంగా లెక్కించాలని కోరారు. గణాంకాల శాఖ సీనియర్ నిర్దేశకుడు బసవరాజ్ మాట్లాడుతూ మానవ ప్రగతి 2025ని తయారు చేసే భాగంలో 31 జిల్లాల్లో శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాల ప్రభావం, ఇతర జిల్లాల నుంచి తీసుకోవాల్సిన మంచి అంశాలు, పేదరికం, నిరుద్యోగాన్ని పరిగణనలోకి తీసుకోవాలని నిర్దేశించారు. జడ్పీ ప్రణాళిక అధికారి రోణె, కర్ణాటక విశ్వవిద్యాలయం లీడ్ ఏజెన్సీ ప్రతినిధులు డాక్టర్ జగదీశ్, డాక్టర్ కుమార్, జిల్లా పంచాయతీ ప్రణాళిక అంచనా, మూల్యాంకనం అధికారి రాఘవేంద్ర కులకర్ణి పాల్గొన్నారు.

హాజరైన వివిధ శాఖల అధికారులు

రైతునగర్‌క్యాంపు విద్యార్థుల సత్తా

బెంగళూరు దూరదర్శన్ కేంద్రంలో విద్యాశాఖ అధికారుల నుంచి బహుమతులు అందుకుంటున్న విజేతలు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా రైతునగర్ క్యాంపు విద్యార్థులు కనకరాయ, పవిత్ర రాష్ట్రస్థాయి క్విజ్ పోటీ 2025-26లో తృతీయస్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. క్యాంపులోని ప్రాథమికోన్నత పాఠశాలలో కనకరాయ ఏడో తరగతి, పవిత్ర అయిదో తరగతి చదువుతున్నారు. విద్యాశాఖ (పాఠశాల విద్యాశాఖ- సమగ్ర విద్యా కర్ణాటక) ఏర్పాటు చేసిన క్విజ్ పోటీలో వీరు అంచెలంచెలుగా రాణించి తుదిదశకు చేరుకున్నారు. నవంబరులో జిల్లా స్థాయి, డిసెంబరులో జరిగిన విభాగస్థాయిలో ప్రథమస్థానాల్లో నిలిచారు. దీంతో రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు ఎంపికయ్యారు. బెంగళూరు దూరదర్శన్ (చందన టీవీ) కేంద్రంలో బుధవారం జరిగిన అంతిమ పోటీలో కనకరాయ, పవిత్ర చక్కటి ప్రతిభ కనబర్చి తృతీయస్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేత విద్యార్థులు కనకరాయ, పవిత్రను రైతునగర్ క్యాంపు ప్రముఖులు, పాఠశాల అభివృద్ధి సమితి అధ్యక్షుడు హరికిశోర్‌రెడ్డి అభినందించారు.

రాష్ట్రస్థాయి తృతీయ బహుమతిని కైవసం చేసుకున్న విద్యార్థులు కనకరాయ, పవిత్ర

1న హిందూ సమ్మేళనం, శోభాయాత్ర

విలేకర్లతో మాట్లాడుతున్న నీలకంఠప్ప, ప్రతినిధులు

మాన్వి, న్యూస్‌టుడే : ఫిబ్రవరి 1న పట్టణంలోని టీఏపీసీఎంఎస్ మైదానంలో హిందూ సమ్మేళనం, బృహత్ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు నీలకంఠప్ప విలేకరులకు తెలిపారు. హిందువుల్లో ఐక్యత పెంపొందించటం సమ్మేళనం ముఖ్య ఉద్దేశమన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఏపీఎంసీ ఉద్భవ ఆంజినేయస్వామి ఆలయం నుంచి సభావేదిక వరకు శోభాయాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం 5 గంటలకు కరేగుడ్డ మహాంతేశ్వరమఠం మహాంతలింగస్వామీజీ సాన్నిధ్యంలో సమ్మేళనాన్ని ప్రారంభిస్తామన్నారు. మాన్వి కల్మఠం, చికల్‌పర్వి రుద్రమునీశ్వరమఠం, కల్లూరు దత్తాత్రేయ మఠం, అడవి అమరేశ్వరమఠం స్వామీజీలు హాజరవుతారన్నారు. సింధనూరు ప్రహ్లాద్ కందకల్ ముఖ్య ప్రసంగికుడిగా హాజరవుతారని తెలిపారు. సమ్మేళనానికి ప్రజలు అధికంగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఈ సందర్భంలో హనుమేష్ సాదాపూర్, శరణబసవ, గురురాజ్ నాగలాపూర్, శరణబసవ ముందినమనె, ఈరణ్ణ, నాగరాజ్ చికల్‌పర్వి తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

29-01-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1603.88	1617.75
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	508	9,962
నీటి నిల్వ (టి.ఎం.సి)	26.962	55.247

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

శ్వానదళంతో సోదా చేస్తున్న పోలీసులు

కాన్సులేట్లకు బాంబు బెదిరింపు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : బాంబు బెదిరింపుల వ్యవహారాలు బెంగళూరును వీడడం లేదు. ఉద్యాననగరి కేంద్రంగా పనిచేసే ఇటాలియన్, స్విస్ కాన్సులేట్లలో బాంబులు పెట్టామని వచ్చిన ఈ-మెయిల్ కలకలాన్ని సృష్టించింది. సమాచారం అందుకున్న బాంబు నిష్క్రియదళం, శ్వానదళ సిబ్బంది ఆ కాన్సులేట్లు ఉన్న భవన సముదాయంలో ఉన్న వారిని బయటకు పంపించి క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. వచ్చిన ఈ-మెయిల్ బెదిరింపులు ఉత్తుత్తి బెదిరింపుగా గుర్తించారు. ఈ-మెయిల్ ఆధారంగా సైబర్ ఠాణా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

(c) eenadu

బాలికపై అత్యాచారం

● ఆరుగురు నిందితులకు ఇరవై ఏళ్ల జైలు శిక్ష

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర లోని బి.ఎన్.పూర్ ఠాణా పరిధిలో గతేడాది మే నెలలో ప్లస్ టు విద్యార్థిని (బాలిక)పై జరిగిన సామూహిక అత్యాచారం ఘటనను విచారించిన స్థానిక పోక్సో న్యాయస్థానం ప్రత్యేక జడ్జి గురువారం తీర్పు వెలువరించారు. ఆరుగురు యువకులకు ఇరవై ఏళ్ల చొప్పున జైలు శిక్ష, రూ.5 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని పోక్సో న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటరు నారాయణ పండా సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. బాధిత బాలికకు రూ.15 లక్షల నష్టపరిహారం చెల్లించాలని న్యాయస్థానం డీఎల్ఎస్ఏకు సూచించిందని ఆయన తెలిపారు.

మాకుంది చిత్తశుద్ధి... లక్ష్యం రాష్ట్రాభివృద్ధి

● ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి

ఒప్పంద ప్రతులు చూపుతున్న సీఎం మోహన్, మంత్రి సంపద్, పారిశ్రామిక ప్రతినిధులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధిపై తమకు చిత్తశుద్ధి ఉందని, ఒడిశాలో నిర్మాణాలు చేసేవారికి ప్రభుత్వం తగినన్ని సౌకర్యాలు, భద్రత కల్పిస్తుందని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. ఉక్కునగరం రవుర్కెలాలో 'ఎంటర్‌ప్రెన్యూర్ ఒడిశా-2026' మూడు రోజుల సదస్సు స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) కార్యాలయంలో బుధవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ ఒడిశా అభివృద్ధి ధ్యేయంగా కార్యాచరణ అమలు చేస్తున్నామని, పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేశామన్నారు.

రూ.52,026 కోట్ల ఒప్పందాలు

ఈ సందర్భంగా బుధవారం రాత్రి రూ.52,026 కోట్ల విలువైన 22 ఒప్పందాలు కుదిరాయి. రూ.8,800 కోట్ల వ్యయంతో చేపట్టిన నిర్మాణాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఢెంకనాల్ జిల్లా కామాఖ్యనగర్‌లో వేదాంత అల్యూమినా కర్మాగారం నిర్మాణానికి 1,447 ఎకరాల స్థలం కేటాయించారు. ఇక్కడ 4,900 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల కాప్టివ్‌పవర్ ప్లాంటు ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో పరిశ్రమలశాఖ మంత్రి సంపద్ స్వాయిన్, పరిశ్రమలశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హేమంతశర్మ, ఇతర అధికారులు, టాటాస్టీల్ ఎంసీఎల్, జేఎస్‌డబ్ల్యూ, వేదాంత, డాల్మియా సిమెంట్, సెయిల్, ఎఎంఎన్ఎస్ తదితర గ్రూపుల ప్రతినిధులు పాల్గొన్నారు.

మూడు రాష్ట్రాల కారిడార్

అనంతరం మోహన్ విలేకరులతో మాట్లాడుతూ పారిశ్రామిక రంగానికి ఇంజిన్‌గా ఉన్న పశ్చిమ ఒడిశా ప్రాంతాల దశ తిరిగిందన్నారు. రాయ్‌పూర్, రాంచి, రవుర్కెలాలు కారిడార్ కానుండగా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా రాష్ట్రాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఉక్కునగరం రవుర్కెలా విమానాశ్రయాన్ని 'సి' కేటగిరీలో చేర్చి విస్తరించాలని కేంద్రానికి తెలియజేశామని, సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. రవుర్కెలా ఉక్కు కర్మాగారం ఆధునికీకరణ జరగ్గా, విస్తరణకు సంబంధించి ఉక్కు మంత్రిత్వశాఖతో మాట్లాడుతున్నామన్నారు. పశ్చిమ ఒడిశాలో అపారమైన ఖనిజసంపద ఉందని, ఇంతవరకు ఈ ప్రాంతాల నుంచి ఖనిజాల ఎగుమతులు జరగ్గా, ఇప్పుడిక్కడ నిర్మాణాలకు ఉపాధి అవకాశాలకు బీజం పడిందని సీఎం చెప్పారు.

కన్నతల్లినే కడతేర్చిన తనయుడు

● చేతబడి అనుమానంతో మహిళ దారుణ హత్య

తపన్ సింగ్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కన్నకొడుకు మదిలో మెదిలిన చేతబడి అనుమానం ఆ తల్లిపాలిట మరణ శాసనమైంది. నవమాసాలు మోసి పెంచిన కన్నతల్లినే దారుణంగా హత్య చేసేలా ప్రేరేపించింది. మయూర్‌భంజ్ జిల్లా బెతనటి పోలీస్‌స్టేషన్ పరిధి కొలరపులియా గ్రామంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన తపన్‌సింగ్ తల్లి రైమనిసింగ్, భార్యతో కలిసి నివాసముంటున్నాడు. కొద్ది నెలల కిందట తపన్ భార్య కడుపులోని శిశువు మృతిచెందింది. దీనికి తన తల్లి చేతబడి కారణమని ఆమెపై తపన్ అనుమానం పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో ఆమెపై పదునైన ఆయుధంతో దాడి చేశాడు. ఆమె కేకలు విన్న ఇరుగు పొరుగు వాళ్లు చేరుకునేసరికి రైమని రక్తపుమడుగులో విగతజీవిగా పడుంది. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని తపన్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

గుత్తేదారుల డేటాబేస్ పోర్టల్ ప్రారంభం

సమావేశంలో మంత్రి హరిచందన్, అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం 'కాంట్రాక్టర్స్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టం పోర్టల్ ప్రారంభించింది. బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రజాపనులు, న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ ప్రారంభించారు. ఇందులో జలవనరులు, ప్రజాపనులు, పంచాయతీరాజ్, మంచినీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో నిర్మాణాల బాధ్యత చేపట్టిన గుత్తేదారుల వివరాలు, వారు చేపట్టిన పనుల వివరాలు పోర్టల్‌లో ఉంటాయి. ఒక పాన్‌కార్డు ఆధారంగా ఒక నిర్మాణం లైసెన్సు ఇస్తారు. సమావేశానంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ పనుల్లో నాణ్యత, నిర్ణీత వ్యవధిలో పనులు చేపట్టేందుకు ఈ పోర్టల్ ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రజాపనులశాఖ అతిథి భవనాల్లో అధికారులే కాదు. ప్రజలూ ఉండొచ్చని, ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించామన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

రైల్వేకు రూ.2 వేల కోట్ల ఆదాయం

● ప్రయాణికుల ద్వారా తూర్పు కోస్తాకు చేకూరిన లబ్ధి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: సరకు రవాణాలో ఇప్పటికే రికార్డు సృష్టించిన తూర్పు కోస్తా రైల్వేజోన్ మరో మైలురాయిని చేరుకుంది. కేవలం 299 రోజుల్లో రూ.2 వేల కోట్ల ఆదాయాన్ని ప్రయాణికుల రవాణా ద్వారా సమకూర్చుకుంది. రైల్వేవర్గాలు అందించిన సమాచారం మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ ఘనత సాధించింది. అంతకుముందు మూడేళ్లలో 308 నుంచి 365 రోజుల్లో సమకూరిన రూ.2 వేల కోట్ల ఆదాయాన్ని ఈసారి 299 రోజుల్లో దక్కించుకుంది. డిజిటల్ టికెట్ వ్యవస్థ, ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరచడం, అనుకూలమైన రైలు ప్రయాణం తదితర అంశాలు ఇందుకు దోహదపడ్డాయి. పండగలు, సెలవుల రోజుల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 1,523 ప్రత్యేక రైళ్లను నడపడం కలిసొచ్చే అంశం. 200 మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనంగా 4,050 బోగీలను జోడించడం ఆదాయం మెరుగుకు మరింత ఉపయోగపడినట్లు రైల్వే వర్గాలు స్పష్టం చేశాయి.

రైల్వే టికెట్ కౌంటర్ వద్ద ప్రయాణికులు

ఏటా మెరుగు

గడిచిన మూడేళ్లలో ప్రయాణికుల ఆదాయపరంగా తూర్పుకోస్తా జోన్ ఏటా మెరుగు పడుతూ వస్తోంది. 2022-23తో పోలిస్తే రూ.2 వేల కోట్ల మైలురాయిని చేరుకునేందుకు ఏకంగా 66 రోజుల సమయం తగ్గడం చెప్పుకోదగ్గ పురోగతి.

మూడేళ్లలో రూ.2వేల కోట్ల మైలురాయికి తీసుకున్న సమయం వివరాలు ఓసారి పరిశీలిస్తే..

సంవత్సరం	రోజులు
2023-23	365
2023-24	331
2024-25	308
2025-26	299

ప్రాణాలు పోయినా బాక్సైట్ తవ్వకాలు జరగనివ్వం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ప్రాణాలు పోయినా కొరాపుట్ జిల్లాలో బాక్సైట్ తవ్వకాలు జరగనివ్వమని వివిధ ఆదివాసీ, విప్లవ సంఘాల నేతలు తేల్చి చెప్పారు. పొట్టంగి సమితి నువాగాంలో గురువారం గిరిజనుల సమావేశం ఏర్పాటైంది. పేరుబందు సురక్ష సమితి అధ్యక్షుడు రవి కోరా నేతృత్వంలో లోక్‌వికాస్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రఫుల సామంతరాయ్ పాల్గొని ప్రకృతి సౌందర్యానికి నిలయమైన కొరాపుట్ జిల్లాలోని ప్రకృతి సంపదను దోచుకునేందుకు పెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారని, గిరిజనులకు జీవనోపాధిగా ఉండే పేరుబందు, మాలి పర్వతం, దేవ్‌మాలి, నాగేశ్వర్ పర్వతాలపై బాక్సైట్ తవ్వకాలకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, స్థానికులు వ్యతిరేకించినా ప్రభుత్వం ఇష్టానుసారంగా తవ్వకాలకు అనుమతులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రసంగిస్తున్న ప్రఫుల సామంతరాయ్

తీరానికి కొట్టుకొచ్చిన తిమింగలం కళేబరం

కళేబరం వద్ద అటవీ అధికారులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జగత్సింగ్‌పూర్ జిల్లాలో దేవి నదీతీరానికి అయిదురోజులు కిందట కొట్టుకొచ్చిన భారీ తిమింగలం అస్థిపంజరాన్ని భద్రపరిచేందుకు అటవీశాఖ చర్యలు తీసుకుంటోంది. బితరకనిక డివిజనల్ అటవీ అధికారి వరదరాజ్ గావోంకర్ మాట్లాడుతూ డంగమల్‌లోని నేచరల్ హిస్టరీ మ్యూజియంలో దీనిని భద్రపరచనున్నట్లు తెలిపారు. తిమింగలం కళేబరాన్ని పాతిపెట్టామని, రెండు నెలల తరువాత దానిని తవ్వనున్నామన్నారు. దీని అస్థిపంజరం భద్రపరిచే ప్రక్రియలను వన్యప్రాణుల జీవశాస్త్రవేత్త శివప్రసాద్ పరిడా, ఆయన బృందం పర్యవేక్షించనున్నట్లు చెప్పారు. దీనిపై పరిడా స్పందిస్తూ తిమింగలం ఎముక, చర్మ నమూనాలు, డీఎన్ఏను సేకరించి అటవీశాఖకు అప్పగించామన్నారు. వీటిని కోల్‌కతాలోని జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు త్వరలో పంపించనున్నట్లు పేర్కొన్నారు. దీంతో ఇది ఏ జాతికి చెందినది, లింగం, కాలుష్య స్థాయి తదితర అంశాలకు సంబంధించి స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు.

సక్రమంగా వైద్యసేవలు అందించాలి..

మంత్రి ముఖేష్ మహలింగ్

ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ప్రాంతంలో మంత్రితో ఎమ్మెల్యేలు, కలెక్టర్ అక్షయ్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు సక్రమంగా అందించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహలింగ అన్నారు. గజపతి జిల్లాలో ఒకరోజు పర్యటనలో భాగంగా బుధవారం రాత్రి పర్లాఖెముండిలోని సర్క్యూట్ భవనానికి చేరుకున్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాస్థాయి అధికారులతో విద్య, ఆరోగ్యం, రవాణా, నీటిపారుదల, తాగునీరు మొదలైన సౌకర్యాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉన్న 149 గ్రామ పంచాయతీల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు నూతన భవనాలు నిర్మాణం చేపడతామని, 21 ప్రాథమిక కేంద్రాలు, 6 సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో నూతన రూపురేఖలు రూపుదిద్దడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ అక్షయ్‌సునీల్ అగర్వాల్, ఎమ్మెల్యేలు రూపేష్ పాణిగ్రహి, దాశరథి గమాంగ్, ఎస్పీ జె.కె పండా, జిల్లా ముఖ్య వైద్యాధికారి ఎం.ఎం.ఆలీ, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఒడిశా దర్శన్ యాత్ర ప్రారంభం

సందర్శనకు బయలుదేరిన వాహనానికి జెండా ఊపుతున్న అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉన్నత విద్యాశాఖ ఒడిశా దర్శన్ యాత్ర చేపట్టింది. జాతీయసేవా సంస్థ (ఎన్ఎస్ఎస్)లో సేవలందిస్తున్న వాలంటీర్లు (విద్యార్థులు), ప్రోగ్రాం అధికారులు రాష్ట్రంలోని సందర్శనీయ స్థలాలు తిలకిస్తారు. కార్యక్రమంలో భాగంగా గురువారం తొలివిడతలో 260 మంది పూరీ, భువనేశ్వర్, చిలికా, ఇతర విశ్వవిద్యాలయాలను సందర్శిస్తారు. భువనేశ్వర్‌లోని రెడ్‌క్రాస్ భవనం వద్ద జరిగిన కార్యక్రమంలో ఉన్నత విద్యాశాఖ సంచాలకుడు కాళీప్రసన్న మహాపాత్ర్, ఎన్ఎస్ఎస్ రాష్ట్రశాఖ సంచాలకురాలు సరితా పటేల్, ఇతర అధికారులు తొలివిడతగా వెళ్లిన వారి వాహనాలకు పచ్చజెండా ఊపారు. ఈ సందర్భంగా సరిత విలేకరులతో మాట్లాడుతూ సేవలకు చిరునామాగా నిలుస్తున్న ఎస్ఎస్ఎస్ వాలంటీర్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులు అధ్యయనం చేస్తారన్నారు. దశలవారీగా అన్ని విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థి వాలంటీర్లు ఒడిశా సందర్శనయాత్రలో పాల్గొంటారన్నారు. కాళీప్రసన్న మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం ధ్యేయంగా ఉన్నతవిద్యాశాఖ కార్యక్రమం చేపట్టిందన్నారు.

పాటలతో మైమరపించి.. ప్రేక్షకులతో ఆహా అనిపించి..

గోపాలపుర్, న్యూస్‌టుడే: నాటు నాటు తదితర హిట్‌గీతాలు ఆలపించి యువతను కిర్రెత్తించారు తెలుగు గాయకుడు రాహుల్ సిప్లిగంజ్. గోపాల్‌పూర్ తీరసంబరాల్లో బుధవారం రాత్రి సాంస్కృతిక వేదికపై జరిగిన ప్రదర్శనలో సందర్శకుల్ని ఓలలాడించాడు. తెలుగు గాయకుని పాటలు వినడానికి ఇచ్ఛాపురం, సోంపేట, పలాసల నుంచి యువకులొచ్చారు. దీనికి ముందుగా ఖ్యాతిగాంచిన కళాకారులు ఒడిస్సీ, జానపద, ఆధునిక నృత్యాలు, సాహస విన్యాసాలు సందర్శకులను సమ్మోహనం చేశాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెవెన్యూ, విపత్తు నివారణశాఖల మంత్రి సురేష్ పూజారి మాట్లాడుతూ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న గోపాల్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌గా విస్తరిస్తున్నందున ఈ తీర పట్టణాభివృద్ధి, సౌకర్యాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. కార్యక్రమంలో ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కృష్ణచంద్రపాత్ర్, వాణిజ్య, రవాణా, ఉక్కుగనులశాఖ మంత్రి బిభూతిభూషణ్ జెనా, చత్రపురం ఎమ్మెల్యే కృష్ణచంద్రనాయక్, బ్రహ్మపుర మేయర్ సంఘమిత్రు దొళై తదితర ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జగన్నాథుని నృత్యరూపకం ప్రదర్శన

కార్యక్రమాలు వీక్షిస్తున్న మంత్రులు, అధికారులు, సందర్శకులు

గాన మాధుర్యంతో అలరిస్తున్న రాహుల్

గాంధాంధకారం... భుజంపై మోసుకెళ్లిన మృతదేహం

మృతదేహాన్ని మోసుకొని వెళ్తున్న గ్రామస్థులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గ్రామానికి సరైన రహదారి లేకపోవడంతో చివరికి మృతదేహాన్ని చీకట్లో రెండు కిలోమీటర్ల దూరం భుజాలపై మోసుకెళ్లిన ఘటన గజపతి జిల్లాలో చోటుచేసుకుంది. బుధవారం రాత్రి మోహన సమితి మోహన పంచాయతీ తైయిండా గ్రామానికి చెందిన లక్ష్మణ్‌మాలిక్ (37) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మోహన ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అనంతరం మృతదేహాన్ని ఆటో ద్వారా గ్రామానికి తీసుకు వెళ్లగా గ్రామానికి వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడంతో గ్రామస్థులు చీకట్లో తీవ్ర ఇబ్బందులు పడుతూ రెండు కిలోమీటర్ల మేరకు మృతదేహాన్ని భుజాలపై మోసుకొని వెళ్లారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాభివృద్ధి కోసం రూ.కోట్ల వెచ్చిస్తున్నా ఇప్పటికీ గిరిజన గ్రామ ప్రాంతాల్లో రహదారులు లేక పలుమార్లు గర్భిణులను డోలీల సాయంతో అంబులెన్స్ వద్దకు చేర్చిస్తుండగా, ఇలా చివరకు మృతదేహాలను కూడా చాలా కష్టాలు పడి తీసుకొని వెళ్లక తప్పడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం దృష్టిపెట్టి రహదారి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

రోడ్డుకు గ్రామస్థుల మరమ్మతులు

కొరాపుట్: కొరాపుట్ జిల్లా అంబపాణిగూడ గ్రామానికి సరైన రోడ్డు సదుపాయం లేదు. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ గ్రామంలోకి రావాలన్నా ఎన్నో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. గ్రామస్థులు చాలాసార్లు అధికారులకు వినతులు అందించిన ఫలితం లేకపోవడంతో గ్రామ వాసులంతా చేయి కలిపారు. రోడ్డు మరమ్మతు చేశారు. దీనిపై అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో దీన్ని పరిష్కరించాలని కోరారు.

పనుల్లో అంబపాణిగూడ వాసులు

కృష్ణసార జింకల లెక్కింపు

బ్రహ్మపుర డివిజన్‌లో సాహపూర్‌లోని కళ్లాల్లో జింకల విహారం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: అటవీ శాఖ ఆధ్వర్యంలో గంజాం జిల్లా గౌరవంగా పేర్కొనే 'కృష్ణసార జింక' (బ్లాక్ బక్)ల లెక్కింపు గురువారం చేపట్టారు. జిల్లాలోని బ్రహ్మపుర, దక్షిణ, ఉత్తర ఘుమసుర అటవీ డివిజన్ల పరిధిలో అటవీ శాఖ అధికారులు, సిబ్బందితోపాటు వివిధ స్వచ్ఛంద, సేవ, వన్యప్రాణి సంరక్షణ సమితుల ప్రతినిధులు బృందాలుగా ఏర్పడి లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు. బ్రహ్మపుర అటవీ డివిజన్ పరిధిలోని కళ్లికోట, దిగపోహండి, బ్రహ్మపుర అటవీ రేంజ్‌ల పరిధుల్లో నిర్వహించిన లెక్కింపులో 35 బృందాలు పాల్గొన్నాయి. ఈ ప్రక్రియలో ఆంచలిక వికాస్ సమితి అధ్యక్షుడు, కార్యదర్శి సాగర్ కుమార్ పాత్ర్, బిజేంద్ర మాఝి, సర్ప ప్రేమికుడు స్వాధీన్ కుమార్ సాహు పాల్గొన్నారు. వారు సాయంత్రం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లోని పంటపొలాల్లో పెద్ద సంఖ్యలో కృష్ణసార జింకలు విహరిస్తూ కనిపించాయని చెప్పారు. జిల్లాలో దక్షిణ ఘుమసుర డివిజన్‌లో డెబ్బైకిపైగా బృందాలు లెక్కింపులో పాల్గొన్నాయి. నేరుగా చూసి, డ్రోన్ల ద్వారా జింకల లెక్కింపు చేపట్టారు.

కనుల పండువగా శివపార్వతుల కల్యాణం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక మార్వాపేటలోని శతాబ్దాల పురాతన శ్రీ రేవణ సిద్ధేశ్వరస్వామి మందిరం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 'శివపార్వతుల' కల్యాణం కనుల పండువగా జరిగింది. మందిరం ఆవరణలోని శ్రీ సిద్ధేశ్వరస్వామి కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కల్యాణాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. మందిరం ప్రధాన అర్చకుడు బి.కిరణ్ కుమార్ స్వామి నాయకత్వంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా వివాహాన్ని నిర్వహించారు. అనంతరం వందలాది మందికి ప్రసాద సేవనం ఏర్పాటైంది. అంతకుముందు సాయంత్రం తలంబ్రాల బియ్యం, మంగళసూత్రం తీసుకురావడం, పల్లకిలో శివపార్వతుల ఊరేగింపు తదితరాలు నిర్వహించారు.

శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న మందిరం ప్రధాన అర్చకుడు కిరణ్ స్వామి తదితరులు

ఆది దంపతుల కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

కొత్త భవనం నిర్మిస్తారట.. అప్పటి వరకు కూలిపోవద్దు ప్లీజ్

● శిథిలమైన తరగతి గదులు.. బిక్కుబిక్కుమంటున్న విద్యార్థులు

శిథిలమైన పాఠశాల భవనం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కొదలా నగర పంచాయతీ (ఎన్ఏసీ) పరిధిలోని ఒకటో నెంబరు వార్డులో నువాపల్లి ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దుస్థితి ఇది. 5టీ కింద ఉన్నత పాఠశాలలకు ఆధునిక హంగులు సమకూర్చిన గత బిజద ప్రభుత్వం ఈ ప్రాథమిక పాఠశాలలను పట్టించుకోలేదు. అధికారంలోకి వచ్చిన భాజపా ప్రభుత్వం ప్రాథమిక విద్యకు ప్రాధాన్యమిస్తున్నామని, డ్రాపౌట్లను అరికట్టేందుకు, పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు తిరిగి రప్పించేందుకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పుకుంటోంది. అభద్రత, శిథిలమైన పాఠశాలల్ని పునరుద్ధరించడంలో ఇప్పటికీ దృష్టి పెట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు కొదలా నువాపల్లిలోని ప్రాథమిక పాఠశాలే నిదర్శనం. ఈ పాఠశాలలో శిశు వాటిక నుంచి అయిదో తరగతి వరకు 47 మంది విద్యార్థులు చదువుతున్నారు.

ప్రమాదాలకు నిలయం

ఈ పాఠశాలలో పక్కా తరగతి గది ఒక్కటే ఉంది. అందులో వివిధ తరగతులతోపాటు మధ్యాహ్న భోజనం బియ్యం, ఇతర నిత్యావసరాలు భద్రపరిచారు. మిగిలిన తరగతి గదుల పైకప్పు దెబ్బతిని ఎండ నేరుగా తరగతి గదిలో పడుతోంది. ఇక వర్షం కురిస్తే అన్ని తరగతుల విద్యార్థులకు ఈ గదిలోనే బోధిస్తున్నారు. ప్రమాదానికి ఆస్కారం ఉన్న ఈ తరగతి గదిలోనే నిత్యం శిశు వాటిక నుంచి ఒకటో తరగతి విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. పాఠశాల భవనం స్తంభాలు బీటలు వారాయి. పరిసరాలు పనికిరాని మొక్కలతో నిండిపోయాయి. పాఠశాల తరగతి గదుల్ని పునరుద్ధరించాలని జిల్లా విద్యాధికారులు, జిల్లా అధికారులకు వినతులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని జగన్నాథ ఖొటెయి అనే విద్యార్థిని తండ్రి విలేకరులకు చెప్పాడు. పాఠశాలలో దెబ్బతిన్న తరగతి గదుల విషయమై జిల్లా విద్యాధికారులకు తెలియజేశానని, పాఠశాల ప్రధానోపాధ్యాయిని స్వర్ణప్రభా శత్పథి విలేకరులకు తెలిపారు. శిథిలమైన పాఠశాల తరగతి గదుల భవనాన్ని కూల్చి, దాని స్థానంలో కొత్తగా భవన నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండు చేస్తున్నారు.

బీటలువారిన పాఠశాల భవనం సిమెంట్ స్తంభాలు

తరగతి గదిలో బిక్కుబిక్కుమంటూ చిన్నారులు

(c) eenadu

బ్రహ్మపుర మహాత్మాగాంధీ స్టేడియంలో ఫ్లడ్‌లైట్ల ఏర్పాటుకు సన్నాహాలు

* రూ.10 కోట్ల వ్యయ అంచనాతో పనులు

మహాత్మాగాంధీ క్రీడా మైదానం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలో, బ్రహ్మపురలో ప్రధానమైన మహాత్మాగాంధీ స్టేడియం చుట్టూ ఫ్లడ్ లైట్ల ఏర్పాటుకు రాష్ట్ర క్రీడా శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు దీపాలు అమర్చే పనులు చేపట్టనున్న ఇడ్‌కో సంస్థ ప్రతినిధి బృందం ఇటీవల మైదానాన్ని సందర్శించి ఎక్కడెక్కడ ఫ్లడ్‌లైట్లు అవసరమో పరిశీలించింది. వచ్చే నెలలో మరో సాంకేతిక బృందంతో ఇడ్‌కో అధికారులు మరోసారి మైదానానికి వచ్చి చివరిగా పనులపై చర్చించి టెండరు ప్రక్రియ, ఇతర ప్రక్రియ చేపడతారని మైదానం ఇన్‌ఛార్జి ప్రశాంత పాణిగ్రాహి గురువారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. మరికొద్ది రోజుల్లో ఫ్లడ్ లైట్ల ఏర్పాటు పనులు ప్రారంభమవుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇందుకోసం రూ.10 కోట్ల వ్యయ అంచనాతో మైదానం చుట్టూ ఎల్‌ఈడీ ఫ్లడ్ లైట్లు, హైమాస్ట్‌లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తర్వాత అయిదేళ్లు వాటి నిర్వహణ పనులు కూడా సంబంధిత ఇడ్‌కో సంస్థ చూసుకుంటుందని పాణిగ్రాహి చెప్పారు. నగర నడిబొడ్డున గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఈ మైదానం ఫ్లడ్ లైట్లు ఏర్పాటుతో మరింత శోభాయమానంగా ఉంటుందని, డే అండ్ నైట్ మ్యాచులు సాధన చేసేందుకు, మధ్య మధ్యలో పోటీలు నిర్వహించేందుకువీలుగా ఉంటుందని పాణిగ్రాహి అన్నారు.

ప్రాంతీయ అసమానతలుండరాదు

సీఎం మోహన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అరుణ్‌కుమార్ పండా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రాంతీయ అసమానతలు లేకుండా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని, మౌలిక సౌకర్యాల కల్పనపై శ్రద్ధ చూపాలని రాష్ట్ర 6వ ఆర్థిక కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో కమిషనర్ డాక్టర్ అరుణ్‌కుమార్ పండా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝికి నివేదిక సమర్పించారు. దీనికి ముందుగా గవర్నరు కంభంపాటి హరిబాబుకు వివరాలు అందజేసిన సంగతి తెలిసిందే. పంచాయతీలు, పురపాలక సంస్థల అభివృద్ధికి, ప్రజల అవసరాలకు ప్రాధాన్యమివ్వాలని నివేదికలో తెలిపారు. అన్నిప్రాంతాలకు పక్కారోడ్లు, మంచి నీటి సరఫరా, నిరంతర విద్యుత్తు, వైద్య సౌకర్యం, ఉపాధి కల్పనకు ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం 'సమక్ష' పోర్టల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనూగార్గ్, అభివృద్ధి కమిషనర్ దేవరంజన్‌కుమార్ సింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

గుణాత్మక మార్పులను ఆహ్వానించాలి

బాబారాందేవ్‌తో డాక్టర్ తిరుపతి పాణిగ్రహి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మెరుగైన వైద్యసేవలు, వ్యాధుల నియంత్రణకు మార్పులు అవసరమని, సర్వజన హితం ధ్యేయం కావాలని భువనేశ్వర్‌లోని హైటెక్ వైద్య, విద్యాసంస్థల అధినేత డాక్టర్ తిరుపతి పాణిగ్రాహి చెప్పారు. గోవాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సామంత్ అధ్యక్షతన కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆయుర్వేదం, నేచురోపతి, హోమియో, అల్లోపతి వైద్యరంగాలకు చెందిన నిపుణుల సదస్సు జరిగింది. బాబారాందేవ్, ఆచార్య బాలకృష్ణ తదితర ప్రముఖులూ పాల్గొన్నారు. ఆయుర్వేదం, హోమియో, అల్లోపతి, నేచురోపతి కలిపి ప్రపంచ ఆరోగ్యసంస్థ అనుమతితో కేన్సర్, బ్రెయిన్ ట్యూమర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి విముక్తి దిశగా ఆయుష్ శాఖ సన్నాహాలు చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సదస్సులో పాల్గొన్న 21 మంది నిపుణులు తమ అభిప్రాయాలు చెప్పారు. ఈ సందర్భంగా తిరుపతి పాణిగ్రహి మాట్లాడుతూ వైద్యరంగంలో గుణాత్మక మార్పులను ఆహ్వానించాలని ఆయుష్‌శాఖ ఆలోచన అభినందనీయమని, ఈ దిశగా సమష్టిగా ముందుకెళదామని పిలుపునిచ్చారు. అనంతరం రాందేవ్‌తో చర్చించారు.

ధాన్యం పొట్టు వివాదం... ఒకరి హత్య

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ధాన్యపు పొట్టు విషయంలో తలెత్తిన వివాదం ఒకరి మృతికి కారణమైంది. భద్రక్ జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పిర్హత పోలీస్ స్టేషన్ పరిధి శ్యామ్‌సుందర్‌పూర్ గ్రామానికి చెందిన బిజయ్ బెహరా యంత్రం సాయంతో ధాన్యం గాలి పట్టించారు. అదే సమయంలో వేరే గ్రామానికి చెందిన కళ్యాణ్ బెహరా ఆ ప్రాంతంలో పశువులను మేతకు తీసుకెళ్లారు. ధాన్యపు పొట్టు వల్ల పశువులకు ఇబ్బంది కలుగుతోందని, యంత్రాన్ని ఆపాలని బెహరా కోరగా, అందుకు బిజయ్ నిరాకరించారు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇంటికెళ్లిన కళ్యాణ్ కొద్దిసేపటి తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి అక్కడికి వచ్చి యంత్రాన్ని బలవంతంగా ఆపారు. దీనిని అడ్డుకున్న బిజయ్‌పై వారంతా మూకుమ్మడిగా దాడిచేయగా అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీంతో బాధిత కుటుంబీకులు బిజయ్‌ను తిహిది సీహెచ్‌సీకి తరలించగా ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ట్రక్కు బోల్తా

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగ్‌పూర్ నుంచి విశాఖపట్నానికి మొక్కజొన్న రవాణా చేస్తున్న ట్రక్కు బుధవారం రాత్రి అదుపుతప్పి జయపురం పట్టణం బర్నిపుట్ ప్రాంతంలో బోల్తాపడింది. త్రుటిలో చోదకుడు, సహాయకుడు ప్రమాదం నుంచి బయటపడ్డారు. అర్ధరాత్రి కావడంతో రహదారిపై ఎటువంటి వాహనాల రాకపోకలు జరగకపోవడం వల్ల ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. గురువారం ఉదయం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వాహనాన్ని సీజ్ చేశారు.

ఘనంగా భీష్మ ఏకాదశి

రాయగడ, ఖరగ్‌పూర్, పర్లాఖెముండి, న్యూస్‌టుడే: భీష్మఏకాదశి పర్వదినాన్ని పలు ప్రాంతాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్వామివారికి విశేషపూజలు, అభిషేకాలు నిర్వహించారు.

గరుడ వాహనంపై దేవతామూర్తుల ఊరేగింపు

వ్యవసాయ పరిశోధనకు మరింత ఊతం

ఒప్పంద పత్రాలతో ఇరువర్గాల ప్రతినిధులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వ్యవసాయ రంగం పరిశోధనకు మరింత ఊతం దక్కనుంది. ఒడిశా సెంట్రల్ విశ్వవిద్యాలయం (సీయూవో), ఒడిశా వ్యవసాయ సాంకేతికత విశ్వవిద్యాలయం (ఓయూఏటీ) ఆ దిశగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశాయి. సీయూవో ఉపకులపతి ఎన్.సి పండా, ఓయూఏటీ ఉపకులపతి ప్రవాత్‌కుమార్ రౌల్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. దీని ద్వారా రెండు విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు రూపొందించిన ప్రోగ్రాంలను మార్పిడి చేసుకునేందుకు వెసులుబాటు కల్పించారు. ఈ విషయమై పండా మాట్లాడుతూ ఇది శాస్త్రీయ పరిజ్ఞానం నైపుణ్యాలు, రాష్ట్ర ఆర్థిక వృత్తి మెరుగుకు దోహదపడనుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

జాతీయ బొస్సియ పోటీలకు రాష్ట్ర పారా జట్టు

రాష్ట్ర జట్టు క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: అహ్మదాబాద్ (గుజరాత్)లోని వీర్ సావర్కర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 2 వరకు జరుగుతున్న పదో జూనియర్ జాతీయ బొస్సియ పోటీలు-2026కు రాష్ట్ర పారా పురుషులు, మహిళా క్రీడాకారుల జట్టు సిద్ధమైంది. 17 మందితో కూడిన జట్టు బుధవారం సాయంత్రం గుజరాత్ బయలుదేరి వెళ్లినట్లు ఒడిశా పారా క్రీడల సంఘం కార్యదర్శి సునీల్ ప్రధాన్ గురువారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. 11 మంది క్రీడాకారులు, కోచ్ జగన్నాథ రెడ్డి, మేనేజరు రాకేష్ చంద్ర బెహరా పోటీలకు వెళ్లారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కమలకాంత్ రథ్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు.

బాలికపై దాడి

బహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా పట్టపూర్ ఠాణా పరిధిలోని పొడామారి కళాశాల సమీపంలో గురువారం ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని యువకులు ప్లస్‌టూ మొదటి సంవత్సరం విద్యార్థిని(17)పై తీవ్రంగా దాడి చేసి పరారయ్యారు. స్పృహ తప్పి రోడ్డుపై పడిపోయిన ఆమెను స్థానికులు, తోటి విద్యార్థినులు పుడామారిలోని ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. అక్కడి నుంచి దిగపాహండి ఆరోగ్య కేంద్రానికి తరలించారు. విద్యార్థినికి మరింత మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెసీజీ ఆసుపత్రిలో చేర్చారు. విద్యార్థిని ఉదయం కళాశాలకు వస్తున్న సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు ఆమెను అడ్డగించారు. వారిలో ఓ యువకుడు ఆమెతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం విద్యార్థిని అక్కడి నుంచి వెళ్లిపోతున్న సమయంలో ఆమెను ఆపి చెంపపై కొట్టి, బలంగా నెట్టేయడంతో కింద పడింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయమైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

బిరిగూడ గ్రామస్థుల ఆందోళన

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా లక్ష్మీపురం సమితికి చెందిన బిరిగూడ గ్రామస్థులు ఆందోళనబాట పట్టారు గ్రామంలో మౌలిక సదుపాయాలు అందని ద్రాక్షలా మారాయని, కనీసం పట్టించుకునేవారే కరవయ్యారని, తాగునీరు, విద్య, వైద్య సదుపాయాలు అధ్వాన స్థితిలో ఉన్నాయని, రోడ్డు సదుపాయం లేకపోవడం వల్ల ఎవరూ గ్రామానికి రాలేని పరిస్థితి నెలకొందని, జిల్లా యంత్రాంగం తక్షణం గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్‌చేస్తూ ఆందోళన చేపట్టినట్లు జడ్పీ ఛైర్మన్ సుస్మితా మెలక తెలిపారు. సబ్‌కలెక్టర్ వేణుధర్ సవర త్వరలో దీనిపై చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు నిరసన విరమించుకున్నారు.

గ్రామస్థుల ఆందోళనకు మద్దతు పలికిన జడ్పీ చైర్మన్ సుస్మితా

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ట్రక్కు బోల్తా పడటంతో నలుగురికి తీవ్రగాయాలైన ఘటన జాజ్‌పూర్‌లో గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాణిపండా గ్రామానికి చెందిన నాట్యమండప్ సభ్యులు ఈ ప్రమాదంలో గాయపడ్డారు. జాజ్‌పూర్‌లోని ఓ జాతరకు హాజరై వేరేచోట ప్రదర్శన ఉండడంతో ట్రక్కులో బయలుదేరారు. గొలేయిపూర్ వద్దకు చేరుకునే సరికి వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

క్రీడలపై దృష్టి సారిస్తేనే ఉత్తమ ఫలితాలు

క్రీడాకారుడితో మాట్లాడుతున్న రవీంద్రన్. చిత్రంలో క్రీడాశాఖ అధికారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఆటలాడేటప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని, ఏకాగ్రత, కృషి, క్రమశిక్షణ ఉంటేనే ఉత్తమ ఫలితాలు పొందగలమని బెంగళూరులోని మైండ్ స్కూల్‌కు చెందిన రవీంద్రన్ అన్నారు. రాష్ట్ర క్రీడా శాఖ ఆధ్వర్యంలో భువనేశ్వర్ కళింగ మైదానంలో గురువారం స్పోర్ట్స్ సైకాలజీపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవీంద్రన్ మాట్లాడుతూ క్రీడాకారులు ఆటల సమయంలో ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. తమకు నచ్చిన క్రీడలను ఎంపిక చేసుకుని ఆ దిశగా రాణించేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం మైదానంలోని హెచ్‌పీసీ కేంద్రాల్లో శిక్షణ పొందుతున్న పలువురు క్రీడాకారులతో ఆయన మాట్లాడారు. క్రీడాశాఖ సంచాలకుడు విజయ్ ఎద్దుల, కోచ్ పాల్గొన్నారు. అంతకుముందు క్రీడా శాఖ కార్యదర్శి సచిన్ యాదవ్, ఇతర అధికారులతో రవీంద్రన్ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు.

సముద్ర హారతి మంగళదాయకం

రత్నాకరునికి వేద పండితుల హారతి

గోపాలపూర్, న్యూస్‌టుడే: సముద్రహారతి మంగళదాయకమని, విశ్వశాంతికిది దోహదకారి అవుతుందని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానసిక శాంతి, పుణ్య కార్యాలయాలకు బాటలువేస్తాయని వాణిజ్య, రవాణా, ఉక్కుగనుల శాఖమంత్రి బిభూతి భూషణ్‌జెనా చెప్పారు. గోపాల్‌పూర్ తీరసంబరాల్లో భాగంగా బుధవారం రాత్రి హరిద్వార్‌కి చెందిన 11 మంది వేదపండితులచే సామూహిక హారతి వేడుక జరిగింది. కార్యక్రమంలో మంత్రి బిభూతి మాట్లాడుతూ సముద్రహారతి జగన్నాథ సంస్కృతిలో అంతర్భాగమని చెప్పారు కార్యక్రమంలో మంత్రులు సురేష్ పూజారి, కృష్ణచంద్రపాత్ర్ గంజాం పాలనాధికారి ఎ.కీర్తివాసన్, ఇతర ప్రముఖులు, ఉన్నతాధికారులు సందర్శకులు పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంలో మంత్రులు, ఉన్నతాధికారులు

కళాకార్‌కు ప్రథమ బహుమతి

బహుమతి అందుకుంటున్న కళాకార్

సిమిలిగుడ, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో కొరాపుట్ జిల్లా సునాబెడ హాల్ టౌన్‌షిప్‌కు చెందిన కళాకార్ ప్రధాన్‌కు ప్రథమ బహుమతి లభించింది. సోన్‌పూర్ జిల్లా బ్యాడ్మింటన్ సంఘం, యొనెక్స్‌సన్ రైస్ సంస్థలు సంయుక్తంగా రాష్ట్రస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఇటీవల నిర్వహించారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల ప్రారంభం

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అప్పలస్వామి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే అప్పలస్వామి కద్రక అన్నారు. స్థానిక అంబగూడలోని బిజూ పట్నాయక్ ఇండోర్ స్టేడియంలో మొదలైన మహిళల వెయిట్‌లిఫ్టింగ్ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. వివిధ కేటగిరీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందించారు. రబినారాయన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక మెలకువలు..అన్నదాతకు వరాలు

వ్యవసాయం. ఆహార ఇంజనీరింగ్ విభాగం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్ వ్యవసాయ, ఆహార ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అగ్రి-ఎక్స్‌పో-2026 కార్యక్రమం ఈనెల 30 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరగనుంది. యువతకు ఆధునిక వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి, యంత్రాల వినియోగం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. మూడురోజుల శిక్షణలో అన్నదాతలకు ఎరువులు, నేల రకాలు, వ్యవసాయంలో మెలకువలు లాంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు.

ఉపాధిహామీ పథకం పేరు మార్చొద్దు

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కడం, రూపక్, నిమయి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మార్చేయడంతో కాంగ్రెస్ దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పొట్టంగి నియోజకవర్గంలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ కేంద్రాల్లో ర్యాలీలు జరిపి ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన పథకం పేరును పేరును మార్చొద్దని డిమాండ్ చేశారు.

జగన్నాథ ఆలయంలో పూజలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజావీధిలోని జగన్నాథ మందిరంలో జగన్నాథ పంచరాత్ర విశ్వకల్యాణ్ యజ్ఞం పూజలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. రెండోరోజు గురువారం ఆలయ ప్రాంగణంలో యజ్ఞం, ప్రత్యేక పూజలు చేపట్టారు. అర్బన్ బ్యాంక్ ప్రాంగణం మైదానంలో జగన్నాథ, సుభద్ర, బలరామ్‌ల 24 అలంకరణల విగ్రహాలను ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకొని దేవతామూర్తులను దర్శించుకున్న అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

జగన్నాథ ఆలయం వద్ద భక్తులు

పాఠశాలలో వర్క్‌షాప్ శిబిరం

పాల్గొన్న ఉపాధ్యాయులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం విక్రమ్‌దేవ్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో రెండు రోజులపాటు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. కేంద్ర ఉన్నత విద్యాబోధన కమిషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నలాజికల్ స్టడీస్ అసిస్టెంట్ కమిషనర్ డా.సంతోష్‌కుమార్ అధ్యక్షతన శిబిరం జరిగింది. వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దేవీ ప్రసాద్ మిశ్ర, పీజీ కౌన్సిల్ ఛైర్‌పర్సన్ డా.ప్రశాంత్‌కుమార్ పాత్ర్ నేతృత్వంలో దీనిని నిర్వహించారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు స్వాగతం

మొదటి బ్యాచ్‌లో చేరిన విద్యార్థులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం ప్రకాష్ విద్యాలయంలో బాలికల ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభించారు. మొదటి బ్యాచ్‌లో 9 మంది చేరారు. మొదటిసారిగా ఒడిశా బెటాలియన్ 15 ద్వారా పాఠశాలలో బాలికలు ఎన్‌సీసీ ద్వారా చేరినట్లు ఎన్‌సీసీ టీచర్ గౌరీ ముదులి తెలిపారు. గురువారం ఎన్‌సీసీ విద్యార్థులను పాఠశాల ఘనంగా స్వాగతించి వారిని ప్రోత్సహించింది

నీటిపారుదల ప్రాజెక్టుపై సమీక్ష

ప్రాజెక్టు అధికారులతో చర్చిస్తున్న పాలనాధికారి

నవరంగపూర్, న్యూస్‌టుడే: ఇంద్రావతి జలాశయానికి ఆనుకొని పార్వతీగిరి అప్‌లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణపనులు నత్తనడకన నడుస్తున్నాయి. కలహండి జిల్లా ముర్గా, నవరంగ్‌పూర్ జిల్లా టెంటులిఖుంటి సమితిలో జరుగుతున్న నిర్మాణ పనులను గురువారం పాలనాధికారి మహేశ్వర్‌స్వాయి, బీడీవో మనోజ్ పాణిగ్రాహి సమీక్షించారు. ప్రాజెక్టు పనులు త్వరగా ముగించాలని శాఖాధికారులను, ఇంజినీర్లను ఆదేశించారు.

న్యాయ సేవలపై అవగాహన

మాట్లాడుతున్న అధికారులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని జిల్లాపరిషత్ సమావేశ భవనంలో జిల్లా న్యాయసేవల అథారిటీ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు, పలు చట్టాలపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. న్యాయసేవల అథారిటీ కార్యదర్శి బిమల్‌రౌల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ప్రభుత్వ న్యాయవాది రాజేష్ కుమార్‌మిశ్ర, న్యాయవాది హితిశ్రీ మహాపాత్ర్, అఖిలభారత యువజన సేవాసమితి అధ్యక్షుడు గిన్నికూర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పది రోజుల్లో పెచ్చులు.. చేసేదెలా రాకపోకలు


రహదారిపై పెచ్చులు చూపిస్తున్న గ్రామస్థులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: రహదారి నిర్మాణం పనులు ప్రారంభించి 10 రోజులు గడిచింది. ఇంకా పనులు పూర్తికాకుండానే పెచ్చులు ఊడిపోతున్నాయని నవరంగ్‌పూర్ జిల్లా పపదహండి సమితి మైదల్‌పూర్ పంచాయతీ కెందుగూడ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే గ్రామీణ రహదారి నిర్మాణ శాఖ నీలాద్రిగూడ గ్రామం నుంచి చరాముల వరకు 8 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పనులు ప్రారంభించింది. ఎటువంటి సమాచార బోర్డు లేకుండా రహదారి నిర్మాణం పనులు జరుగుతుండగా, మరోవైపు అరకొర పనులు చేస్తున్నారని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కనీసం నెలరోజులు కూడా గడవక ముందే పెచ్చులు ఊడాయని తెలిపారు.

ఉత్సవాలు సంస్కృతికి ప్రతీక

వేదికపై రఘురాం, అతిథులు

గుణుపురం, రాయగడ, న్యూస్‌టుడే: ఉత్సవాలు సంస్కృతికి ప్రతీకలని కొరాపుట్ ఎమ్మెల్యే రఘురాం మచ్చో అన్నారు. బుధవారం రాత్రి జరిగిన గుణుపురం వంశధార వసంతోత్సవం సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అజయ్‌దాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ అధికారులకు శిక్షణ

శిబిరంలో మాట్లాడుతున్న డా.దేవదత్ మాలిక్

జయపురం, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేసే లక్ష్యంతో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు మూడురోజుల శిక్షణ కార్యక్రమం గురువారం జయపురం ఎమ్ఎస్ స్వామినాథన్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ప్రారంభమయింది. కార్యక్రమంలో బొయిపరిగుడ, లమతపుట్, దశమంత్‌పూర్ సమితులకు చెందిన 37 మంది ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు పాల్గొన్నారు. ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్రశాంత్‌పండా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ప్రజారోగ్య అధికారులు డా.దేవ్‌దత్తామాలిక్, డా.బసంత్‌కుమార్ స్వయి, డా.రాజేశ్ రంజన్ నందా తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయండి

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కల్యాణసింగపూర్ సమితిలో ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన చేస్తున్నారు. అందుకు ల్యాంప్ వారు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ మేరకు గురువారం రైతులు సింగపూర్‌లో సంబంధిత ల్యాంప్ అధికారులను కలిసి వినతిపత్రం అందచేశారు.

ఆందోళన చేస్తున్న రైతులు

జిల్లాస్థాయి వార్షిక క్రీడాపోటీలు

క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం హర్దాపుట్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం నుంచి జిల్లా స్థాయి వార్షిక క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరగనున్న పోటీల్లో 162 ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు చెందిన 830 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిపథంలో బెంగాల్

లబ్ధిదారునకు ఆర్థిక సహాయం అందజేస్తున్న జిల్లా మేజిస్ట్రేట్ ఆకాంక్ష భాస్కర్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ సింగూర్ సభలో ప్రసంగిస్తూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బుధవారం జరిగిన ఈ సభ అనంతరం ఝార్‌గ్రామ్ జిల్లా మేజిస్ట్రేట్ ఆకాంక్ష భాస్కర్ తన కార్యాలయంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. బెంగాల్లో జరుగుతున్న భారీ ప్రాజెక్టుల ఏర్పాట్లతో పాటు ఝార్‌గ్రామ్ జిల్లాలో సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.

రైల్వే వెండర్లకు ఊరట

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్‌లోని 172 మంది రైల్వే వెండర్స్ తమ బకాయిల కోసం కార్మిక సంఘ నాయకుడు అరవింద్‌పాండే నేతృత్వంలో హైకోర్టులో పోరాటం చేశారు. రైల్వే వెండర్స్ పోరాటం న్యాయబద్ధమైనదేనని కోర్టు భావించి వారికి న్యాయం చేకూర్చింది. 172 మందికి రూ. 4 లక్షలు జరిమానాగా రైల్వేకు చెల్లించమని ఇటీవల ఆదేశించింది.

మానవత్వం చాటుకున్న యువకులు

యువకులతో త్రినాథ్

సిమిలిగుడ: బాడెల్‌కు చెందిన ఇద్దరు యువకులకు విలువైన సామాన్లు కలిగిన ఓ బ్యాగు దొరకడంతో ఆ బ్యాగ్‌ను పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే... అంస్విక్ డెస్టినేషన్ సంస్థకు చెందిన ఆపరేషన్ హెడ్‌మిలన్ కుమార్ పర్యటన స్థలాలపై పరిశోధనలు జరిపేందుకు విధులు నిర్వహిస్తున్నారు. గురువారం మిలన్ బాల్దా గుహలకు వెళ్తుండగా తన బ్యాగ్ పడిపోయింది. ఆ సమయంలో అర్జున్ కిముడు, రమేష్ కార్టాల్‌లు వస్తుండగా ఆ బ్యాగు వారికి దొరికింది. అందులో ల్యాప్‌టాప్ అనేక విలువైన సామాన్లు ఉన్నట్లు గమనించారు. వెంటనే బ్యాగును నందపూర్ ఠాణా అధికారి త్రినాథ్‌కు అందజేశారు.

ప్రతిభ కనబరిచిన నవరంగపూర్ పాఠశాల

అతిథుల చేతుల మీదుగా చెక్కును అందుకుంటున్న పాఠశాల అధ్యక్షురాలు తదితరులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: దేశంలో ఉన్న దాదాపు 200 ఏకలవ్య ఆదర్శ పాఠశాలలను వెనక్కి నెట్టేసి జాతీయస్థాయిలో నవరంగపూర్ పాఠశాల ఉత్తమ స్థాయిలో నిలిచి సన్మానం అందుకుంది. హిర్లిలో ఉన్న ఈ పాఠశాల యూత్ విలేజ్ కౌన్సిల్ ఎగ్జిబిషన్ జాతీయస్థాయిలో రెండో స్థానంలో నిలిచి జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.

EENADU Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంఛైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ ఫుల్‌సపోర్టు, 20yrs, W.W.I- H.Y.D 9908743603.
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

వారు అడ్డుకున్నారు.. వీరు ఎదురుతిరిగారు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కొఠియా వివాదస్పద గ్రామాల్లో సర్వేకోసం వెళ్లిన సచివాలయ సిబ్బందిని ఒడిశా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గ్రామస్థులు ఎదురుతిరిగి పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో వారు వెనుదిరిగారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గంజాయిభద్ర సచివాలయ సంక్షేమ సహాయాధికారి మధుబాల, ఏఎన్ఎం కవిత గురువారం ఉదయం పంచాయతీ పరిధిలోని శిఖరాగ్ర గ్రామమైన ఎగువశెంబికి వెళ్లారు. అక్కడ యూఎస్ఎఫ్ సర్వేతోపాటు ఈకేవైసీ అప్‌డేట్ చేస్తుండగా కొఠియా నుంచి పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో పాటు వచ్చారు. సర్వే చేసేందుకు వీల్లేదని, ఎందుకొచ్చారని సిబ్బందిని ప్రశ్నిస్తుండగా స్థానిక గిరిజనం అడ్డుకున్నారు. సర్వే చేయకుండా ఎందుకు ఆపుతున్నారని సచివాలయ సిబ్బందికి మద్దతుగా నిలిచారు. దీంతో చేసేది లేక పోలీసులు వెనుదిరిగారు. సర్వే కొనసాగించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ఒడిశా సీఆర్‌పీఎఫ్ జవాన్లు

కాలువల్లో వ్యర్థాలు వేస్తే చర్యలు

పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లోని కాలువల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవని పుర కమిషనర్ ఇ.శ్రీనివాసులు హెచ్చరించారు. జంటపట్టణాల పరిధిలో కె.టి.రోడ్డులో కాలువల్లో మురుగు తొలగింపు పనులను బుధవారం పరిశీలించారు. ప్రధాన కాలువల్లో మురుగు ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. శానిటేషన్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, పలాస**

చెత్త సేకరణకు తొలగిన ఇబ్బంది

ఇచ్ఛాపురం పురపాలక సంఘంలో ఇంటింటి చెత్త సేకరణకు కొత్తగా పది తోపుడు బండ్లు వచ్చాయి. పుర సాధారణ నిధులతో వీటిని కొనుగోలు చేశారు. గతంలో 46 తోపుడు బండ్లు ఉండగా, 10కి పైగా తుప్పుపట్టి, శిథిలం కావడంతో వాటి స్థానంలో కొత్తవి తీసుకొచ్చారు. ప్రస్తుతం 45 బండ్లు ఉన్నాయని, అన్ని వీధుల్లోనూ తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించేందుకు వినియోగిస్తామని కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు. చెత్తను రోడ్డుపైనా, కాలువల్లో వేయొద్దని, తమ సిబ్బంది సేకరిస్తారని పారిశుద్ధ్య అధికారి పి.ఉపేంద్ర కుమార్ ప్రజలను కోరారు. **- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం**

భల్లూకాల భయం

మందస మండలం దున్నూరు పంచాయతీ పరిధి పితాలి, కొత్తపితాలి పరిసరాల్లో బుధవారం రెండు ఎలుగుబంట్లు సంచరించాయి. రెండు గ్రామాలకు చెందిన కొందరు రైతులు తోట పనులకు వెళ్తుండగా కనిపించడంతో భయాందోళనలకు గురై కేకలు వేశారు. ఎలుగుబంట్ల భయం లేకుండా అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

- న్యూస్‌టుడే, హరిపురం (మందస)

పిల్లలూ.. చేతులు శుభ్రం చేసుకున్నారా?

కొమరాడ, న్యూస్‌టుడే: భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని.. తర్వాతే తినాలని జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం కొమరాడ గిరిజన సంక్షేమ పాఠశాల, వసతిగృహాన్ని తనిఖీ చేసి, మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి శత శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలకు పలు సూచనలు చేశారు. సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న జేసీ

చూసారా అక్రమం..!

న్యూస్‌టుడే, కంచిలి, ఇచ్ఛాపురం గ్రామీణం

ఇచ్ఛాపురం నియోజకవర్గం పరిధి గిరిజన, సముద్ర తీర ప్రాంతాల నుంచి నాటుసారా యథేచ్ఛగా అక్రమ రవాణా సాగుతోంది. సోంపేట, ఇచ్ఛాపురం అబ్కారీ స్టేషన్ల సిబ్బంది, పోలీసులు అడ్డుకుని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ అమ్మకాలు ఆగడం లేదు. మందస, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లోని గిరిజన, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో పెద్దఎత్తున ఉత్పత్తి చేస్తున్నారు. అక్కడి నుంచి ప్యాకెట్లను రాత్రి వేళ గమ్యస్థానాలకు తరలిస్తున్నారు.

ఇటీవల స్వాధీనం చేసుకున్న నాటుసారా ప్యాకెట్లను సోంపేట ఆబ్కారీ కార్యాలయం వద్ద చూపుతున్న అధికారులు

సొమ్ము ఆశ చూపి..

ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో అమాయకులైన గిరిజనులకు సొమ్ము ఆశ చూపి సారా ఉత్పత్తి చేస్తున్నారు. వారితోనే కొండలపై నుంచి మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి గ్రామాలకు పాలిథిన్ కవర్లలో ప్యాక్ చేసి ద్విచక్ర వాహనాలపై తీసుకెళ్తున్నారు. లీటరు సుమారు రూ.150 నుంచి 200 వరకు విక్రయిస్తున్నారు. అక్కడ కొందరు దుకాణదారులు అమ్మకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు. మందస, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో ఎక్కువగా విక్రయాలు సాగుతున్నాయి. ఇటీవల పోలీసులు నాటుసారా ఊట ధ్వంసం చేసి విక్రేతలపై కేసులు నమోదు చేశారు.

ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి తరలింపు

కఠిన చర్యలు తీసుకుంటున్నాం.. నాటుసారా ఉత్పత్తి, విక్రయాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. టోల్‌ఫ్రీ నంబరు 14405కు ఫోన్ చేసి సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి దాడులు చేస్తున్నాం. ఇటీవల ఒడిశా పోలీసులతో కలిసి సరిహద్దు గిరిజన ప్రాంతాల్లో పెద్దఎత్తున బెల్లం ఊట ధ్వంసం చేశాం.

- జీవీ రమణ, అబ్కారీ సీఐ, సోంపేట

2024 నుంచి 2026 జనవరి 22 వరకు జిల్లా వివరాలు

నమోదైన కేసులు	నిందితులు	జప్తు చేసిన నాటుసారా	ధ్వంసం (లీటర్లలో..)	స్వాధీనం చేసుకున్న వాహనాలు
852	562 మంది	13,558 లీ॥	3,70,150	48

మూడేళ్లకే మరమ్మతులు!

మండలంలోని అన్నంరాజువలస పంచాయతీ లక్ష్మీపురం గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. 2019-20లో కొత్తగా బీటీ రోడ్డు వేశారు. సుమారు 3 కి.మీ మేర నిర్మాణానికి రూ.75 లక్షల వరకు ఖర్చు చేశారు. అయితే.. మూడేళ్లకే తారు కొట్టుకుపోయింది. గోతులతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై ఐటీడీఏ ఏఈ సత్యనారాయణ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

-న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

వాడుక ఒడిశాలో.. మురుగు ఆంధ్రాలో..!

ఒడిశా అధికారుల అనాలోచిత నిర్ణయం ఆంధ్రాలో ప్రజలకు నష్టం కలిగిస్తోంది. ఆంధ్ర, ఒడిశాలకు తాగు, సాగునీటిని అందిస్తున్న మహేంద్రతనయ నదిలో మురుగు విడిచి పెట్టేందుకు కాలువలు నిర్మిస్తుండటంతో నీరు కలుషితమై తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముందని పాతపట్నం మండల వాసులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, పాతపట్నం**

ఇదీ పరిస్థితి..

రాష్ట్రాలు వేరైనా పర్లాఖెముండి, పాతపట్నం పక్కపక్కనే కలిసే ఉంటాయి. పర్లాఖెముండి మీదుగా మహేంద్రతనయ నది పాతపట్నం వరకు ప్రవహిస్తోంది. పాతపట్నం మండల ప్రజలు తాగునీటికి దీనిపైనే ఆధారపడుతున్నారు. పాతపట్నం, గోపాలపురం, బూరగాం, కాగువాడ, కొరసవాడ, సీదితో పాటు పలు గ్రామాల ప్రజలకు ఈ నదీ జలాలు ఎంతో కీలకం. అయినా ఒడిశాలో మురుగునీరు నేరుగా మహేంద్రతనయ నదిలో కలిసేలా అనుసంధానం చేస్తున్నారు.

పర్లాఖెముండిలో నిర్మించిన కాలువ

తీవ్ర ఇబ్బందులు

ఇప్పటికే గోపాలపురం మీదుగా వస్తున్న మురుగునీరు సమీపంలో ఉన్న రక్షిత పథకం నీటిని కలుషితం చేస్తోంది. జాతీయ రహదారికి ఆనుకుని పర్లాఖెముండి నుంచి పాతపట్నం వరకు మరో కాలువను నిర్మిస్తున్నారు. పనులు చివరి దశలో ఉన్నాయి. త్వరలో అనుసంధానం చేస్తే నేరుగా పాతపట్నం రక్షిత నీటి పథకం వరకు మురుగునీరు వచ్చి చేరుతుంది. వేసవిలో నదిలో నీటి నిల్వలు తగ్గితే వచ్చిన మురుగునీటి ద్వారా తాగు నీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. భవిష్యత్తు తరాలకు నష్టం కలగకుండా ముందుగానే సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు తెలియజేస్తాం

పాతపట్నం మేజర్ పంచాయతీతో పాటు పలు గ్రామాలకు రక్షిత నీరు మహేంద్రతనయ నది నుంచి సేకరిస్తున్నాం. ఈ నేపథ్యంలో ఒడిశా అధికారులు కాలువల ద్వారా మురుగునీరు నదికి అనుసంధానం చేస్తే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. **- ఉదయ్, జేఈ, ఆర్‌డబ్ల్యూఎస్, పాతపట్నం**

భర్త చేతిలో భార్య హతం

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే; రాయగడ పోలీసు స్టేషన్ నకిటి పంచాయతీ ఈరితిగూడ గ్రామంలో మహిళను భర్త హత్య చేశాడు. హత్యకు సంబంధించి ఎస్‌డీపీవో గౌరహరి సాహు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన మాలత మెలక(51)ను ఆమె భర్త రఘు మెలక గొడ్డలితో నరికి హతమార్చాడు. మాలత కొడుకు ఫిర్యాదు మేరకు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఆదరించిన ప్రాంతం.. అనాథగా మిగిలింది

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఒకప్పుడు గోదావరి జిల్లాల నుంచి ఒడిశాలోని భువనేశ్వర్ వరకు యువత, నిరుద్యోగులకు చదువులతో నిమిత్తం లేకుండా, వారి సామర్థ్యాన్ని అనుసరించి ఇచ్ఛాపురం రవాణారంగ కేంద్రం ఉపాధినిచ్చేది. సుమారు 550 ట్రాన్స్‌పోర్టు కంపెనీలు, 400 వరకు లారీ సప్లై ఆఫీసులు, ఇతర అనుబంధ సంస్థలు, వేల సంఖ్యలో వ్యాపార కేంద్రాలుండేవి. నిత్యం రూ.కోట్లలో లావాదేవీలు జరిగేవి.

● దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల వారూ ఇక్కడ కనిపించేవారు. ముంబయి, చెన్నై, కోల్‌కతా, దిల్లీ మహానగరాల్లోని రవాణా సంస్థలకు ఆంధ్రా బోర్డర్ మంచి గుర్తింపుగా ఉండేది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 20వేలమందికి ఉపాధిని అందించిన కేంద్రం ఇదే.

● 1965లో 5 సంస్థలతో ప్రారంభమైన రవాణారంగ కేంద్రం కొద్దికాలానికే, దేశంలో కేంద్రీకృత రవాణారంగ కేంద్రంగా రెండోస్థానం పొందింది. మొదటిస్థానంలో ఉత్తర్‌ప్రదేశ్ ఉండేది.

● రూ.కోట్లు చేతులుమారే ప్రాంతంలో ప్రస్తుతం రూపాయి కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం 50లోపు కంపెనీలు, లారీ సప్లై ఆఫీసులున్నాయి.

పాలకులకు పట్టని రవాణారంగ కేంద్రం

సుమారు పది మందికి ఉపాధినిచ్చే తూనిక యంత్రం.. మొక్కల మధ్యలో చేరి

● నాడు గోదామును రోజు అద్దెకు ఇచ్చేవారు. ఒకరి సరకు తీయగానే, మరో కంపెనీ అద్దెకు తీసుకుని నిల్వ చేసేది. ఇప్పుడు గోదాములన్నీ కళావిహీనంగా, శిథిలావస్థలో ఉన్నాయి. వ్యాపార కేంద్రాల పరిస్థితి అలానే తయారైంది.

● గతంలో ఈ కేంద్రంలో పని చేసే వారికి ఉపాధి లేకుండా పోయింది. వారిపై గంజాయి అక్రమార్కులు వల విసిరి, పనులు చేయించుకుంటున్నారు. ఇలాంటివి మరింత పెరగకుండా ఉండాలంటే, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి.

● గతంలో ప్రభుత్వ ఐటీఐ సంస్థను ఇచ్ఛాపురంలో నెలకొల్పేందుకు ప్రతిపాదించారు. అది జరిగి ఉంటే, వెల్డింగ్, ఫిట్టర్, ప్లంబర్ తదితర పనుల్లో శిక్షణ పొంది విదేశాలకు వెళ్లడమో, స్వయం ఉపాధి పొందడమో జరిగేది.

● ఉద్దానంలో లభించే కొబ్బరి ఉత్పత్తులు, అనుబంధ సాగు దిగుబడులకు మార్కెట్ అవసరం. వాటి నుంచి లఘు పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించొచ్చు. తద్వారా రైతులకు, యువతకు ఆదాయ మార్గాలు వృద్ధి చెందుతాయి.

ప్రణాళికగా చేస్తే.. యువతకు నైపుణ్య శిక్షణను ప్రభుత్వం ద్వారా ఇప్పించి, వారి స్వశక్తితోనో, ఇతర ప్రాంతాలకు వెళ్లో కుటుంబ పోషణ చేసుకోగలరు. ప్రస్తుతం ఉన్న కేంద్రాలకు అయినా ప్రోత్సాహమందివ్వాలి. మత్స్యకారులు, రైతుల ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు చేరవేసేలా ఈ రవాణారంగ కేంద్రాన్ని తీర్చిదిద్దితే వేలాది మందికి ఉపాధి లభిస్తుంది.

- సాలిన మామయ్య, రవాణారంగ కేంద్ర ప్రతినిధి, ఇచ్ఛాపురం

రవాణా సేవలే లక్ష్యం

కొమరాడ, న్యూస్‌టుడే: అత్యవసర సమయాల్లో మారుమూల గ్రామాల్లో వైద్య సేవలను అందించేందుకు వీలుగా రోడ్లను మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్ జగదీశ్వరి అన్నారు. కలెక్టర్ ప్రభాకరరెడ్డితో కలిసి తీగలపాడు, జొప్పంగి రోడ్డుకు బుధవారం ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.23.44 కోట్లతో 11 డోలీ గ్రామాల్లో 60 బీటీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరింతగా చేయూతనిస్తున్నామన్నారు. ఎన్నో దశాబ్దాలుగా రవాణాలేని గ్రామాలకు మార్గం సుగమం చేస్తున్నామన్నారు. అటవీశాఖ నుంచి అన్ని అనుమతులు లభించాయన్నారు. కుంతేసు పంచాయతీలోని సమస్యలపై రైతు కూలీ సంఘ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జేసీ యశ్వంత్ కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టర్ వైశాలి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ప్రభుత్వ విప్, కలెక్టర్, జేసీ

పూర్ణపాడు-లాబేసు వంతెన పరిశీలన

పూర్ణపాడు-లాబేసు వంతెన పనులను ప్రభుత్వ విప్ జగదీశ్వరి, కలెక్టర్ ప్రభాకరరెడ్డి పరిశీలించారు. పనుల స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంతెనకు సంబంధించి ఉన్నతస్థాయి సమావేశంలో చర్చిస్తామన్నారు.

వృథాగా భవనాలు..

కవిటి మండలం యర్రగోవిందపుట్టుగ గ్రామంలో పాఠశాల భవనాలు వృథాగా ఉన్నాయి. గతంలో ఇక్కడ ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నప్పుడు 5 భవనాలు నిర్మించారు. ప్రస్తుతం పిల్లలు తగ్గిపోవడంతో ప్రాథమిక పాఠశాలగా మారడంతో భవనాలు వృథాగా ఉండిపోయాయి. దీనిపై ఎంఈవో ధనంజయ మజ్జిని వివరణ కోరగా పరిశీలించి ఇతర అవసరాలకు వినియోగిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం**



మలుపులు.. ప్రమాద ఘంటికలు

బలరాంపురం, కమలాయిపుట్టుగ, రాజపురానికి వెళ్లే రోడ్డులో మలుపు వాహనదారులను భయపెడుతోంది. మూడురోడ్ల కూడలి కావడం మరో వైపు రోడ్డుపై రాళ్లు తేలడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ జేఈ ధనంజయను వివరణ కోరగా రోడ్డు కోసం అంచనాలు పంపించామని, మంజూరు కాగానే పనులు ప్రారంభించి సమస్య పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం**

ఇదేనా పరిసరాల శుభ్రత?

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో హరిజన వీధి కూడలి వద్ద బావి పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. అక్కడికి వెళ్లేందుకు కాలువలపై పలకలు సక్రమంగా లేకపోవడం, బావి చుట్టూ మట్టి పేరుకుపోవడంతో నీరు సేకరించేందుకు స్థానికులు అవస్థలు పడుతున్నారు. బావి వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని పారిశుద్ధ్య విభాగ ఇన్‌ఛార్జి వెంకటేశ్ తెలిపారు. **- న్యూస్‌టుడే, పలాస**

వీరి విజయ రహస్యం.. అహోరాత్రుల కష్టం..!

వీరంతా అధికారులు కావాలని కలలు కన్నారు.. కృతనిశ్చయం.. దృఢసంకల్పంతో ముందుకు సాగారు. పట్టుదలతో శ్రమించి దాన్ని సాకారం చేసుకున్నారు. గ్రూప్-2 ఫలితాల్లో విజయ కేతనం ఎగురవేశారు.

సూచిక: ◆ పేరు, ✿ గ్రామం, ➡ ప్రస్తుతం ఏం చేస్తున్నారు ✌ ఎంపికైన పోస్టు, ● తల్లిదండ్రులు, ☛ కుటుంబ నేపథ్యం

కష్టాల కడలి నుంచి విజయ తీరానికి



జలుమూరు మండలం కరవంజకు చెందిన పాతికేళ్ల **తండ్యాల ఇందుమతి** మొదటి ప్రయత్నంలోనే ఉప తహసీల్దారుగా ఎంపికయ్యారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివారు. ట్రిపుల్ ఐటీలో సీటు దక్కడంతో బీటెక్ పూర్తి చేశారు. ఆరో తరగతిలో ఉండగా తండ్రి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. తల్లి సరోజిని కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఇందుమతి ట్యూషన్ చెబుతూ వచ్చిన ఆదాయంతో విశాఖలోని ఓ శిక్షణ కేంద్రంలో తర్ఫీదు పొందారు.

- న్యూస్‌టుడే, జలుమూరు

24 ఏళ్లకే సెక్షన్ ఆఫీసర్



సంతబొమ్మాళి మండలం బోరుభద్ర పంచాయతీ గోదాలం గ్రామానికి చెందిన **బర్ల శారదారాణి** సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ)లో సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. డిగ్రీ వరకు చదివిన ఆమె తొలి ప్రయత్నంలో (24 ఏళ్లకే) కొలువు దక్కించుకుని సత్తా చాటారు. తండ్రి వెంకటరమణ రైతు, తల్లి సరస్వతి గృహిణి.

- న్యూస్‌టుడే, సంతబొమ్మాళి



◆ ఎన్.జగదీశ్వరరావు
✿ మజ్జిరాయుడు పేట, రేగిడి ఆమదాలవలస
➡ కానిస్టేబుల్ (కాశీబుగ్గ పోలీసు స్టేషన్)
✌ ఉప తహసీల్దారు(జోన్-1)
● సూర్యనారాయణ
☛ వ్యవసాయం
- న్యూస్‌టుడే, కాశీబుగ్గ

◆ పైల వెంకటరమణ
✿: సీరపువానిపేట, సంతబొమ్మాళి మండలం
➡ పోటీ పరీక్షలకు హాజరవుతున్నారు
✌ ఉప తహసీల్దారు
● బారికమ్మ, గౌరమ్మ
☛ వ్యవసాయం
- న్యూస్‌టుడే, సంతబొమ్మాళి



◆ గుర్జా జయప్రకాశ్
✿ వీరమల్లిపేట, సరుబుజ్జిలి మండలం
➡ ఓ శిక్షణ కేంద్రంలో (గ్రూపు-2 ఫ్యాకల్టీ
✌ ఉప తహసీల్దారు (జోన్-1)
● రాజేశ్వరి, రామరాజు
☛ వ్యవసాయం
- న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

రూ.3 కోట్లతో కూర్మనాథ క్షేత్రం అభివృద్ధి

గార(శ్రీకూర్మం), న్యూస్‌టుడే: కూర్మనాథ క్షేత్రం అభివృద్ధికి రూ.3 కోట్లు విడుదలైనట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. ఆలయ సుందరీకరణ, మౌలిక వసతుల కల్పనకు తొలి విడతగా ఇండిగో సంస్థ నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రాన్ని ఇండిగో సంస్థ ఆర్కిటెక్ట్, ఇతర ప్రతినిధులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. శ్వేతపుష్కరిణి ఆధునికీకరణతో పాటు చేపట్టాల్సిన ఇతర పనులపై అధికారులతో చర్చించారు. కూర్మనాథుడి దర్శనానంతరం శాలిహుండం కొండపై జాతర ఏర్పాట్లు పరిశీలించారు. ఆయన వెంట దేవాదాయ శాఖ ఏసీ ప్రసాద్ పట్నాయక్, ధర్మకర్త మధురెడ్డి, సీఐ పైడపునాయుడు, సర్పంచి కొంక్యాణ ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

ఆక్రమించేస్తే.. ఆడుకునేదెలా..?

- న్యూస్‌టుడే, సోంపేట

సోంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానం ఆక్రమణలు తొలగించాలని క్రీడాకారులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. పట్టణ నడిబొడ్డున ఖరీదైన ప్రాంతంలో మైదానం ఉండటంతో ఇక్కడ అడుగు స్థలం రూ.4 లక్షల వరకు పలుకుతోంది. దీంతో ఆ ప్రాంతం వివిధ రూపాల్లో ఆక్రమణలకు గురైంది. వీటి తొలగింపు విషయమై దశాబ్ద కాలంగా క్రీడాకారులు, పాఠశాల యాజమాన్యం అధికారులను కోరుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

★ కూటమి ప్రభుత్వం వచ్చాక ఆక్రమణలు తొలగించాలంటూ వివిధ వర్గాల ప్రతినిధులు కలెక్టర్ మొదలు మండల స్థాయి అధికారుల వరకు వినతిపత్రాలు అందజేయడంతో కదలిక వచ్చింది. సర్వే నిర్వహించి ఎక్కడెక్కడ ఆక్రమణలున్నాయో మార్కింగు ఇచ్చేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. అందులో భాగంగా ప్రాథమికంగా పరిశీలించి కొంతమేర ఆక్రమణలున్నట్లు నిర్ధారించారు.

పట్టణం నడిబొడ్డున 75 సెంట్లకుపైగా మాయం

చిక్కిపోయిన క్రీడామైదానం

★ ప్రధాన రోడ్డుకు 10 అడుగుల దూరంలో మైదానం ఉండటంతో గతంలో సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు వేదికగా ఉపయోగపడేది. హైస్కూలు అర కి.మీ దూరంలో ఉండటంతో విద్యార్థులు ఇక్కడకు రావడం లేదు.

★ మొగిలికొత్తూరు సర్వే నంబరు 222లో విజయనగరం మాన్సాస్ సంస్థకు సంబంధించి 3.94 ఎకరాల భూమిని హైస్కూలుకు కేటాయించింది. చుట్టుపక్కల నివాసిత గృహాలు ఉండటంతో 75 సెంట్లకుపైగా భూమి ఆక్రమణలకు గురైనట్లు అధికారులకు ఫిర్యాదు అందింది.

★ ప్రస్తుతం దీన్ని ప్రైవేటు విద్యాసంస్థల పిల్లలే వినియోగిస్తున్నారు. ఏడాదికి నాలుగైదు సార్లు క్రికెట్ పోటీలు నిర్వహించేందుకు, క్రికెట్ ఆడేందుకు ఉపయోగిస్తున్నారు. క్రీడాకారులతోపాటు కొందరు పెద్దలు అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో మైదానం చదును చేసి ఉదయం, సాయంత్రం నడక, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు.

★ రూ.25 లక్షలతో మైదానం అభివృద్ధి చేసేందుకు రోటరీ సభ్యులు ముందుకు రాగా స్థల సమస్యతో నిలిచిపోయాయి. ప్రస్తుతం ఇండోర్ స్టేడియం నిర్వహణపరంగా కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

● 'క్రీడామైదానంలో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రహరీ నిర్మాణం చేపడితే మేలు. విషయాన్ని ఉన్నతాధికారులకు సమస్య వివరించామ'ని ప్రధానోపాధ్యాయుడు బి.మల్లేశ్వరరావు అన్నారు.

★ బీఎస్ కాలనీ, కొత్తపేట, కొత్తూరు వారి వీధులకు క్రీడామైదానం భూమి నుంచే రహదారి ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఇండోర్ స్టేడియం ఏర్పాటులో భాగంగా కొంతస్థలం వినియోగించాల్సి వచ్చింది. దీంతో విస్తీర్ణం తగ్గింది.

ఈనాడు తమిళనాడు

శుక్రవారం జనవరి 30, 2026

పరందూర్ విమానాశ్రయంతో
చెన్నైకు వరద ముప్పు: విదుబాల

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై శివారు పరందూర్‌లోని ప్రతిపాదిత ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పడితే నగరానికి వరద ముప్పునకు గురవుతుందని 'ఉవక్కై రీసెర్చ్ ఫౌండేషన్' సంచాలకులు విదుబాల హెచ్చరించారు. చేపాక్కంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు. విమానాశ్రయం ఏర్పాటును రైతులు, ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో విమానాశ్రయం ఏర్పాటుకు పరందూర్ తగిన ప్రాంతమేనా అని తెలుసుకోవడానికి 2023లో ఐఏఎస్ అధికారి ముచ్చేంద్రనాథన్ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ నేటి వరకు తన నివేదికను ప్రజల సమక్షంలో వెల్లడించలేదన్నారు. సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయడానికి ముందే 5,746 ఎకరాలను సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు విడుదల చేసిందన్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు అనుమతి, భూవినియోగ మార్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నిపుణుల కమిటీ నివేదిక విడుదల చేయాలని, ప్రత్యామ్నాయ మార్గాలపై అధ్యయనం చేయాలని కోరారు.

గత ఎన్నికల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం చెన్నై ఎళిలగం వద్ద ఆందోళన చేస్తున్న తమిళనాడు మెట్రోవాటర్ బోర్డు తాత్కాలిక సిబ్బంది

సమతుల్యత లోపం.. ఆర్థిక శాపం

చిత్తడి నేలల వృద్ధిలో లోపించిన ప్రణాళిక

చిత్తడి నేలలే కదా అని తేలిగ్గా తీసుకుంటే.. పర్యవసానం ఎలా ఉంటుందనేందుకు రాష్ట్రమే సాక్ష్యంగా నిలుస్తోంది వాటిని సకాలంలో అభివృద్ధి చేయకపోవడం, సరైన ప్రాధాన్యం ఇవ్వకపోవడం, వినియోగంలో అంతరాలుండటంతో దుష్ఫలితాలు వస్తున్నాయి. జీవవైవిధ్య సమతుల్యత దెబ్బతిని ఆర్థిక నష్టాల్ని రాష్ట్రం భరించాల్సి వస్తోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం పరిశీలనలో తేలింది.

ఈనాడు-చెన్నై

రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతలుగా 141 చిత్తడినేలల్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం అధికారులు పరిశీలించారు. ఇవి ఎలాంటి లాభాలు ఇస్తున్నాయనేది అంచనా వేశారు. 2024 ధరల ప్రకారం, మత్స్యకారులకు ఉపాధి, నీటి నిల్వ తదితర అంశాల్ని పరిగణనలోకి తీసుకుంటే చిత్తడినేలల ద్వారా రాష్ట్రానికి ఏటా రూ.8,308.8కోట్ల విలువైన లాభం చేకూరుతోంది. వాస్తవానికి ఈ చిత్తడినేలల్ని సరైనరీతిలో వృద్ధిచేసి సద్వినియోగం చేసుకుంటే ఏటా రూ.28,214.37 కోట్ల విలువైన లాభాల్ని ఇచ్చే సత్తా ఉందని అంచనా వేసింది. ఆ అంచనాలకు అందుకోలేకపోవడంతో ఏటా లోటు రూ.19,910.6 కోట్లుగా కనిపిస్తోందని వివరించింది. ఫలితంగా పర్యావరణహిత లాభాలు సైతం పెద్దఎత్తున పొందలేని పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపింది.

నీటి క్షీణతకు సాక్ష్యంగా..

రాష్ట్రంలో అడవుల నష్టాలతో పోల్చితే చిత్తడి నేలల నష్టాలు 3 రెట్లు అధికంగా ఉన్నట్లు నివేదికలో వెల్లడించారు. ఇది చాలా ప్రమాదకర సూచికగా ప్రణాళికా సంఘం భావిస్తోంది. నీటి అవసరాలు ఇటు గ్రామీణ ప్రాంతాలకు, అటు నగరాలకూ ఉంటాయి. యంత్రాంగం మాత్రం అధిక ప్రాధాన్యం నగర జనాభాకే ఇచ్చి అక్కడికే వినియోగించడంతో సమతుల్యత లోపిస్తోందని పేర్కొన్నారు. ఫలితంగా నీటి క్షీణత వస్తోందని స్పష్టత ఇస్తున్నారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని చిత్తడినేలల పరిధిలో ఉన్న జల వనరుల్ని రాష్ట్ర ప్రజాపనుల శాఖ ఆధ్వర్యంలోనే నిర్వహిస్తుండటం, వాటిని సాగుకోసమే వినియోగించేలా నిర్ణయించారని తెలిపింది. మరోవైపు వ్యవసాయం క్షీణిస్తుండటంతో అవసరాలు తారుమారు అవుతున్నాయని పేర్కొంది. ఈ సవాళ్లను అధిగమించడానికి స్థానిక ప్రజలతో పాటు పర్యావరణ విభాగాలు, పర్యాటకశాఖ, మత్స్య సంస్థలు తదితరాలకు చెందిన నిపుణులు కలిసి బహుళ వినియోగానికి దీటుగా మార్చుకుంటే ఫలితాలు మెండుగా ఉంటాయని వివరించింది.

లాభాలు.. పది రెట్లు

రాష్ట్ర ప్రభుత్వం చిత్తడినేలల అభివృద్ధికి పెట్టే పెట్టుబడి ద్వారా 7 నుంచి 10 రెట్ల అధిక విలువైన ఫలితాల్ని పొందే అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయని నివేదికలో పేర్కొన్నారు. ఐక్యరాజ్య సమితి సూచించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అందుకునేందుకు ఈ చిత్తడి నేలలు ఎంతో ఉపయోగపడతాయని వెల్లడించారు. వాతావరణ మార్పుల సవాళ్లను అధిగమించడం, జీవవైవిధ్య పరిరక్షణ, ఆర్థికవృద్ధి లాంటివి సాధించవచ్చని తెలిపారు.

దీర్ఘకాలిక ఫలితాలపై కసరత్తు

చిత్తడినేలల్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి స్థానిక ప్రజలతో కలిసి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని అధికారులు సూచించారు. తద్వారా దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు ఇస్తాయని చెబుతున్నారు. అక్కడి అవసరాల్ని అనుసరించి పర్యావరణహితంగా చిత్తడినేలలు ఎలా ఉండాలనేది స్థానికులకే తెలుస్తుందని, వారే భావి తరాల వారికి ఎలా అందించాలో నిర్ణయించుకునేలా సహకరించాలని సూచించారు. ఇందులో పర్యావరణ సమతుల్యత ఉండేలా చూసుకోవాలని ప్రతిపాదించారు. తీసుకునే నిర్ణయాలు జీవవైవిధ్యాన్ని మరింతగా పెంచేవిగా ఉండాలన్నారు.

డిమాండ్ల సాధనకు వైద్యుల నిరాహారదీక్ష

చెన్నై స్టాన్లీ ఆసుపత్రిలో దీక్షలో పాల్గొన్న వైద్యులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డిమాండ్లను నెరవేర్చాలని కోరుతు చెన్నై ప్రభుత్వ స్టాన్లీ ఆస్పత్రిలో వైద్యులు 48గంటల పాటు నిరాహారదీక్ష చేపట్టారు. కరుణానిధి తీసుకొచ్చిన జీవో.354ను సమీక్షించి ప్రభుత్వ వైద్యులకు సవరించిన జీతాలు అందించాలని, 20ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న సీనియర్ వైద్యులకు ప్రోత్సాహకాలు, రోగుల సంఖ్యకు అనుగుణంగా కొత్త వైద్యసౌకర్యాలను కల్పించడం వంటి డిమాండ్ల సాధనకు ప్రభుత్వ వైద్యులు చాలా ఏళ్లుగా పోరాడుతున్నారు. ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సుమారు 20 వేల మంది వైద్యులు డిమాండ్ల బ్యాడ్జిని ధరించి విధులు నిర్వహించారు. ఇప్పుడు తదుపరి దశగా నిరాహారదీక్షను బుధవారం ప్రారంభించారు.

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రభుత్వం కసరత్తు

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభకు త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. శాసనసభ ఈ ఏడాది తొలి సమావేశం 20న ప్రారంభమై 24న నిరవధికంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. డీఎంకే ఐదేళ్ల పాలన ముగియనుండటం, శాసనసభకు ఎన్నికల తేదీ ప్రకటనకు ముందే ఓటాన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాల్సి ఉంది. ఫిబ్రవరి 13 లేదా 14న ఓటాన్ బడ్జెట్ ప్రవేశపెట్టాలని, లేదంటే నాలుగో వారంలో ప్రవేశపెట్టి 4రోజులు సభను నిర్వహించడానికి సాధ్యపడుతుందా అని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం.

పారదర్శకంగా నర్సింగ్ పోస్టుల భర్తీ

పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగసామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కొందరు రాజకీయ నాయకులు కావాలనే ఏదో ఒకటి మాట్లాడుతున్నారని పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగసామి తెలిపారు. కదిర్‌గ్రామమ్ ఇందిరాగాంధీ ప్రభుత్వ వైద్యకళాశాల ఆస్పత్రిలో కొత్తగా ఎంపికైన 226 మంది నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్యశాఖ పరిధిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 67మంది ఫార్మసిస్టులు, ఈసీజీ టెక్నీషియన్లు, హెల్త్ అసిసెంట్లు, థియేటర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలకు నియామక ఉత్తర్వులను గురువారం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...ఇందిరాగాంధీ వైద్య కళాశాల నర్సింగ్ పరీక్షలో అవినీతి జరిగిందని కొందరు రాజకీయ నాయకులు ఆరోపిస్తున్నారన్నారు. పోస్టుల భర్తీ పారదర్శకంగా జరిగినట్లు స్పష్టం చేశారు. నర్సుల నియామక ప్రక్రియ ఆపాలని మద్రాసు హైకోర్టుకు వెళ్లగా ప్రక్రియను కొనసాగించవచ్చని ఆదేశించిందని తెలిపారు. మరో నెలలో ఎన్నికలు వచ్చేస్తాయని, అప్పుడు పోస్టుల భర్తీ కుదరదన్నారు.

జౌళి యంత్రాల కొనుగోలుకు రాయితీ

చెన్నై, ట్రిప్లికేన్, కోయంబత్తూర్, న్యూస్‌టుడే: జౌళి సంస్థలకు అత్యాధునిక నేత, స్పిన్నింగ్ యంత్రాలను కొనుగోలు చేసేందుకు 20శాతం క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ రాయితీ అందించనున్నట్లు, ఇందుకోసం ఏటా రూ.30 కోట్లను కేటాయించనున్నట్లు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ జౌళిశాఖ, సీఐఐ సంయుక్తంగా కోయంబత్తూర్‌లోని కొడిసియా ప్రాంగణంలో గురువారం నిర్వహించిన తొలి అంతర్జాతీయ జౌళి పరిశ్రమ సదస్సు 360లో క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రసంగించారు. తమ ప్రభుత్వ హయాంలో ఆటోమొబైల్, ఐటీ, ఫుట్‌వేర్ తయారీ, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు తదితర పలు రంగాల్లో అగ్రరాష్ట్రంగా తమిళనాడు ఎదిగిందని తెలిపారు. రెడిమేడ్ దుస్తుల ఎగుమతిలో అతిపెద్ద ఎగుమతిదారునిగా తమిళనాడు ఐదేళ్లుగా ఉందన్నారు. జౌళి రంగంలో మాత్రమే తమిళనాడు భాగస్వామ్యం 33శాతంగా ఉందని, ప్రత్యక్షంగా 31లక్షల మందికి ఉపాధి అవకాశాలు అందిస్తోందని చెప్పారు. వారిలో 60.12 శాతం మహిళా కార్మికులు ఉండటం అదనపు ప్రత్యేకాంశమన్నారు. అమెరికా విధించిన సుంకంతో తమిళనాడు భారీగా దెబ్బతిందని, దాన్నుంచి కోలుకొని కొత్త మార్కెట్‌లను గుర్తించడం, కొనుగోలుదారులు, అమ్మకందారుల సమావేశం నిర్వహించడం, పత్తికి 11శాతం దిగుమతి పన్ను తొలగించడానికి కేంద్రాన్ని డిమాండ్ చేయడం వంటి పలు ప్రయత్నాలను చేస్తున్నామని పేర్కొన్నారు. ఇండియా-ఐరోపా యూనియన్ మధ్య వాణిజ్య ఒప్పందాలు కుదిరిన నేపథ్యంలో ఈ సదస్సు మరింత ప్రాధాన్యతను సంతరించుకుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత సదస్సులో రూ.915 కోట్ల విలువైన 55 అవగాహన ఒప్పందాలు జరగనున్నట్లు పేర్కొన్నారు. రెండు రోజుల కొనసాగే అంతర్జాతీయ జౌళి సదస్సులో భాగంగా ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రి ఆర్.గాంధీ సమక్షంలో పలు ఒప్పందాలు కుదిరాయి. ఉత్తమ ఎగుమతిదారులకు ఉదయనిధి స్టాలిన్ అవార్డులు ప్రదానం చేశారు.

వర్చువల్‌గా ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి, వేదికపై ఉదయనిధి తదితరులు

శంకుస్థాపన చేస్తున్న స్టాలిన్

బ్రాడ్‌వే బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

చెన్నై: బ్రాడ్‌వే బస్టాండ్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి స్టాలిన్ గురువారం శంకుస్థాపన చేశారు. ఇక్కడ చెన్నై మహానగర పాలకసంస్థ(జీసీసీ) రూ.822.70 కోట్లతో సకల వసతులతో కొత్తగా బహుళార్థ సమీకృత బస్టాండు, మల్టీ మోడల్ ఫెసిలిటీ కాంప్లెక్స్‌లను నిర్మించనుంది. కార్యక్రమంలో మంత్రులు కె.ఎన్.నెహ్రూ, రాజకణ్ణప్పన్, పి.కె.శేఖర్‌బాబు, మేయర్ ప్రియ, కమిషనర్ కుమరగురుభరన్ తదితరులు పాల్గొన్నారు.

టెట్‌లో ఉత్తీర్ణతకు 5శాతం మార్కుల తగ్గింపు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పాఠశాలలో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు పాఠాలు బోధించే సెకండరీ, గ్రాడ్యుయేట్ టీచర్లకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. 150 మార్కుల పరీక్షలో జనరల్ కేటగిరీ అభ్యర్థులు 60శాతం, రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులు 55 శాతం మార్కులు సాధించాలి. ఈ నేపథ్యంలో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల తర్వాత తమిళనాడులోనూ రిజర్వ్‌డ్ కేటగిరీకి టెట్ అర్హత మార్కులను 5శాతం తగ్గించింది. ఆ ఉత్తర్వులను బుధవారం ప్రభుత్వం జారీ చేసింది. బీసీ, బీసీ ముస్లిం, టీఎన్‌సీ, దివ్యాంగుల కేటగిరీకి 50 శాతం, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 40 శాతంగా నిర్ణయించినట్లు అందులో పేర్కొన్నారు. ఐదుశాతం మార్కుల తగ్గింపు గత నవంబరులో జరిగిన టెట్‌కు కూడా వర్తిస్తుందన్నారు.

లోక్‌భవన్‌లో కంబర్ విగ్రహావిష్కరణ

ఆవిష్కరించిన విగ్రహం వద్ద గవర్నర్ ఆర్ఎన్ రవి తదితరులు

చెన్నై, న్యూస్‌టుడే: లోక్‌భవన్ ప్రాంగణంలో తమిళ ప్రాచీన కవి కంబర్ విగ్రహాన్ని గవర్నర్ ఆవిష్కరించారు. గిండిలోని లోక్‌భవన్ ప్రాంగణంలో ఉన్న కంబర్ వనంలో ఏర్పాటు చేసిన కంబర్ నిలువెత్తు విగ్రహాన్ని గురువారం గవర్నర్ ఆర్.ఎన్.రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కంబర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి విగ్రహాన్ని రూపొందించిన సిద్ధార్థ్ నాగప్పను సత్కరించారు. కార్యక్రమంలో భారతీయ విద్యాభవన్ చెన్నై కేంద్రం, తమిళ భాషావేత్తలు, రాష్ట్రంలోని పలు కంబర్ కళగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

పోటీల విజేతలకు సత్కారం

చెన్నై: భారతీయ విద్యాభవన్ చెన్నై కేంద్రం తరపున కంబర్ గురించి ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లోని విజేతలకు సత్కార కార్యక్రమం మైలాపూర్‌లోని భవన్స్ పొట్టిపాటి జ్ఞానాంబ ఓబుల్ రెడ్డి ఆడిటోరియంలో గురువారం జరిగింది. ఇందులో గవర్నర్ ఆర్.ఎన్.రవి పాల్గొని విజేతలను సత్కరించారు. కార్యక్రమంలో భారతీయ విద్యాభవన్ చెన్నై కేంద్రం నిర్వాహకులు పలువురు పాల్గొన్నారు.

అన్నాడీఎంకే ఒత్తిడితోనే ఉపాధి హామీ రోజుల పెంపు: ఈపీఎస్

టీనగర్, న్యూస్‌టుడే: తమ పార్టీ డిమాండ్‌తోనే కేంద్ర ప్రభుత్వం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పెంచిందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి పేర్కొన్నారు. గురువారం సేలం జిల్లా ఓమలూరులో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. డీఎంకే ఎన్నికల సమయంలో చేస్తున్న వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన తర్వాత గాలికొదిలేస్తోందని విమర్శించారు. అన్నాడీఎంకే అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తోందన్నారు. నటుడు విజయ్ పార్టీ పెట్టారే తప్ప దానివల్ల ప్రయోజనం లేదన్నారు. ఆయన్ను చూడటానికి వచ్చి 41 మంది ప్రాణాలు కోల్పోయారని, బాధిత కుటుంబాలను పరామర్శించే తీరిక కూడా ఆయనకు లేదన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవలేనప్పుడు పార్టీ పెట్టి ఏం లాభమని ప్రశ్నించారు. ఓమలూరులో జరిగిన కార్యక్రమంలో వేర్వేరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అన్నాడీఎంకేలో చేరారు.

డీఎంకే నుంచి కాంగ్రెస్ విడిపోతుంది: విజయధరణి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డీఎంకే కూటమి నుంచి కాంగ్రెస్ విడిపోతుందని భాజపా నేత, మాజీ ఎమ్మెల్యే విజయధరణి అన్నారు. తిరువారూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ డీఎంకేపై వ్యతిరేక ఆలోచనలో ఉందన్నారు. కాంగ్రెస్ నేతలు, నిర్వాహకులు మరో కూటమిలోకి వెళ్లాలనే కోరిక వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. జన నాయగన్ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ పొందడానికి సంబంధిత పత్రాలు సమర్పిస్తే సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. టీవీకేను కూటమిలోకి రావాలని భాజపా, అన్నాడీఎంకే ఒత్తిడి చేయలేదన్నారు.

రూ.65 కోట్లతో తాగునీటి సరఫరా

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుచ్చి కార్పొరేషన్‌లో కొత్తగా విలీనమైన ప్రాంతాల్లో 19,343 ఇళ్లకు రూ.65కోట్లతో తాగునీరు అందించనున్నట్లు మంత్రి అన్బిల్ మహేష్ తెలిపారు. కావేరి, కొల్లిడం నదుల నుంచి నీటి సేకరణకు ఉపయోగించే కంబరసంపేట్టై కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2011లో తిరుచ్చి కార్పొరేషన్‌లో విలీనమైన తిరువెరుంబూర్, పప్పాకురిచ్చి, ఎల్లక్కుడి, కీళకల్‌కండార్‌కోట్టై, ఆలత్తూర్ తదితర పంచాయతీలతో కూడిన ఐదు పాత వార్డుల నివాసితులకు తాగునీరు అందించడానికి జర్మన్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో పథకం చేపట్టామన్నారు.

నీటి సరఫరా వివరాలు తెలుసుకుంటున్న మంత్రి అన్బిల్ మహేష్

భారీగా తగ్గిన టమాటా ధరలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: మూడు నెలల తర్వాత టమాటా ధరలు తగ్గాయి. చెన్నై కోయంబేడు మార్కెట్‌కి ప్రతిరోజు ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాల నుంచి టమాటా విక్రయానికి వస్తుంది. మూడు నెలలుగా రాక తక్కువగా ఉండటంతో కిలో రూ.70కి విక్రయించారు. ఈ క్రమంలో గురువారం పొరుగు రాష్ట్రాల నుంచి 50కి పైగా లారీలలో టమాటా మార్కెట్‌కు వచ్చింది. దీంతో హోల్‌సేల్‌గా ధర తగ్గింది. కిలో రూ.6 చొప్పున విక్రయించారు. చిల్లర దుకాణాలలో కిలో రూ.15కి విక్రయిస్తున్నారు.

ఫిబ్రవరి 1 నుంచి టీవీకే మేనిఫెస్టో కమిటీ పర్యటన

చెన్నై, న్యూస్‌టుడే: శాసనసభకు ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో ప్రజాకర్షక హామీలు ఇచ్చేందుకు మేనిఫెస్టో రూపకల్పనలో ప్రధాన పార్టీలు తలమునకలయ్యాయి. ఈ నేపథ్యంలో టీవీకే మేనిఫెస్టో కమిటీ పర్యటన వివరాలను అధిష్ఠానం వెల్లడించింది. ఫిబ్రవరి 1న మదురైలో ప్రారంభించి అక్కడ బహిరంగ సభ నిర్వహించనుంది. అనంతరం తేని, దిండుగల్, విరుదునగర్, శివగంగై, తిరునెల్వేలి, తెన్‌కాశి, కన్నియాకుమరి జిల్లాల్లో పర్యటించనుంది. 4న విళుపురం, కడలూర్, కళ్లకురిచ్చి, తిరువణ్ణామలై, రామనాథపురం, తూత్తుకుడి, 7న కోయంబత్తూర్, ఈరోడు, తిరుప్పూర్, సేలం, నామక్కల్, కరూర్, ధర్మపురి, కృష్ణగిరి, నీలగిరి, 9న తిరుచ్చి, తంజావూర్, తిరువారూర్, నాగపట్టినం, మయిలాడుతురై, అరియలూర్, పెరంబలూర్, పుదుకోట్టై, 11న చెన్నై, చెంగల్పట్టు, తిరువళ్లూర్, కాంచీపురం, వేలూర్, తిరుపత్తూర్, రాణిపేట్టైలలో పర్యటించనుంది. ప్రభుత్వేతర సంస్థలు, సామాజిక కార్యకర్తలను కలవనున్నట్లు, ప్రజలు అభిప్రాయాలు వెల్లడించడానికి అనువుగా పెట్టెలను ఏర్పాటు చేయనున్నట్లు, పర్యటించడానికి సాధ్యపడని ప్రాంతాల్లోని ప్రజలకు సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ ద్వారా అభిప్రాయాలను సేకరించనున్నట్లు వెల్లడించింది.

2న మూడో వార్షిక ప్రారంభ వేడుక

చెన్నై : టీవీకే మూడో వార్షిక ప్రారంభ వేడుక ఫిబ్రవరి 2న పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉదయం 11 గంటలకు విజయ్ నేతృత్వంలో జరగనుందని ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్ తెలిపారు. ఆయన కార్యకర్తలకు రాసిన బహిరంగ లేఖలో.. టీవీకేను విజయ్ ప్రారంభించి రెండేళ్లు విజయవంతంగా పూర్తయిందన్నారు. ఈ రెండేళ్లు ప్రజల కోసం విజయ్ చేపట్టిన ప్రయత్నాలు కీలకమని, దాటివచ్చిన మార్గం ఎంత కఠినమైందో కార్యకర్తలకు తెలుసని పేర్కొన్నారు.

జస్టిస్ స్వామినాథన్‌కు వ్యతిరేకమైన పుస్తకం బయటకు రాలేదు: పోలీసులు

ప్యారిస్, న్యూస్‌టుడే: మదురై తిరుప్పరంకుండ్రం దీపస్తంభంలో దీపం వెలిగించే విషయమై తీర్పు ఇచ్చిన న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్‌కు వ్యతిరేకంగా వచ్చిన పుస్తకంపై పోలీసులు మద్రాసు హైకోర్టులో వివరణ ఇచ్చారు. ఈ పుస్తకాన్ని విక్రయించడానికి నిషేధం విధించాలని, ముద్రించిన వారిపై చర్యలు చేపట్టాలని మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ గత విచారణ సమయంలో పుస్తకాన్ని ప్రచురించేందుకు నిషేధం విధించడంతో పాటు పుస్తకాలను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చింది. కీళైక్కాట్రు పుస్తక ప్రచురణకర్తపై సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం మళ్లీ విచారణకు వచ్చింది. పోలీసుల తరపున నివేదిక దాఖలైంది. కోర్టు ఆదేశాల మేరకు జనవరి 7వ తేదీ మధ్యాహ్నం పుస్తక ప్రదర్శనలో దర్యాప్తు చేసి సూచించిన పుస్తకాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పుస్తకం విక్రయంపై ఫేస్‌బుక్‌లో చేసిన పోస్టులను ప్రచురణకర్త వెంటనే తొలగించారన్నారు. పుస్తకాలను ఏ విధంగానూ బయటకు రాకుండా అన్ని చర్యలు పోలీసులు చేపట్టారన్నారు. తదుపరి విచారణ ఫిబ్రవరి 4వ తేదీకి వాయిదా వేస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో అవినీతిపై ఎందుకు చర్యలు చేపట్టలేదు?: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: మున్సిపల్ పాలనా విభాగంలో అవినీతి జరిగినట్లు ఆధారాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) ఫిర్యాదు చేసినా పోలీసులు ఎందుకు చర్యలు చేపట్టలేదని మద్రాసు హైకోర్టు ప్రశ్నించింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, నీటి సరఫరా విభాగంలో సహాయ ఇంజినీర్లు, జూనియర్ ఇంజినీర్లు, హెల్త్ ఇన్‌స్పెక్టర్లు తదితర 2,538 పోస్టుల భర్తీకి రూ.634 కోట్ల లంచం తీసుకున్నట్లు, కేసు నమోదు చేయాలని తెలిపి డీజీపీకి ఈడీ పంపిన లేఖ ఆధారంగా కేసు నమోదు చేయాలని ఆదినారాయణన్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాంట్రాక్టుల కేటాయింపులో అవినీతి జరిగినట్లు ఈడీ డీజీపీకి పంపిన ఆధారాల ప్రాతిపదికన కేసు నమోదు చేయాలని అన్నాడీఎంకే ఎంపీ ఇన్బదురై మద్రాసు హైకోర్టులో కేసు వేశారు. ఈ కేసులు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనంలో బుధవారం విచారణకు వచ్చాయి. ఈడీ పంపిన లేఖ ఆధారంగా సమగ్ర దర్యాప్తు జరిపేందుకు అవినీతి నిరోధక శాఖ(అనిశా) డైరక్టర్‌కు అనుమతిచ్చినట్లు, ప్రస్తుతం ప్రాథమిక దర్యాప్తు జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వం తరపున వెల్లడించారు. దర్యాప్తు పూర్తయ్యేందుకు కనీసం 180 రోజులు గడువు ఉందన్నారు. ఈ వ్యవహారంలో నేరుగా కేసు నమోదు చేసే అవకాశం లేదని, పిటిషనర్ ఆదినారాయణన్‌పై 25 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మరో పిటిషనరు ఎంపీ ఇన్బదురై రాజకీయవేత్త అన్నారు. అక్రమాలపై ఇదివరకే 11 ఫిర్యాదులు వచ్చాయని, దర్యాప్తు చేసి వాటిని ముగించేసినట్లు, ప్రస్తుతం సోదాల్లో ఆధారాలు లభించాయని ఈడీ చెప్పడాన్ని ఆమోదించి దర్యాప్తు చేయడం కుదరదని డీజీపీ తరపున వాదించారు. పోలీసులు నిజాయతీగా దర్యాప్తు చేసి ఉంటే ఈడీ సోదాల్లో ఆధారాలు ఎలా లభించాయని న్యాయమూర్తులు ప్రశ్నించారు. ఈడీ లేఖ ఆధారంగా డీజీపీ చర్యలు చేపట్టి ఉండాలన్నారు. డీజీపీ, అవినీతి నిరోధకశాఖ జవాబివ్వాలని తెలిపి విచారణ ఫిబ్రవరి 4కి వాయిదా వేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

విరుదునగర్ జిల్లాలోనే విజయ ప్రభాకరన్ పోటీ

మాట్లాడుతున్న ప్రేమలత

ప్యారిస్, న్యూస్‌టుడే: విరుదునగర్ జిల్లాలోని ఏదైనా ఓ నియోజకవర్గంలో విజయ ప్రభాకరన్ పోటీ చేస్తారని డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత తెలిపారు. శివకాశిలో బుధవారం రాత్రి జరిగిన బహిరంగ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో విజయ ప్రభాకరన్ గెలుపు లాక్కొన్నారని, ఈసారి కచ్చితంగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. శివకాశి నియోజకవర్గంలో పోటీపై తర్వాత నిర్ణయిస్తారన్నారు. కార్యకర్తలు ఇష్టపడే వారితోనే కూటమిని ఏర్పాటు చేస్తానని, రాబోయే ఎన్నికల తర్వాత పార్టీ భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉంటుందని తెలిపారు. పార్టీ యువజన విభాగం కార్యదర్శి విజయప్రభాకరన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 3న తిరుక్కురళ్ పోటీలు

రెడ్‌హిల్స్: ఏటా ఫిబ్రవరి 3న రాష్ట్ర వ్యాప్తంగా తిరుక్కురళ్ శ్లోకాల కంఠోపాఠం పోటీలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి స్టాలిన్ ఇటీవల ప్రకటించారు. ఆ మేరకు వచ్చే నెల 3న తిరువళ్లూర్ కలెక్టరు కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతాప్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి స్థానంలో నిలిచే ఐదుగురికి తలా రూ.5 వేలు, ద్వితీయ స్థానం పొందే ఐదుగురికి తలా రూ.3 వేలు, తృతీయ స్థానంలో నిలిచే ఐదుగురికి తలా రూ.2 వేలతో పాటు ప్రశంసాపత్రాలు అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 97901 72986, 80560 10146 సెల్‌ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

తిరుపత్తూర్-హోసూరు రైల్వేలైన్

రూ.3,911 కోట్లతో ప్రాజెక్టు నివేదిక సిద్ధం

టీనగర్, న్యూస్‌టుడే: తిరుపత్తూరు నుంచి హోసూరు వరకు 109 కి.మీ మేర కొత్త రైల్వేలైన్ నిర్మాణానికి రైల్వే శాఖ సుమారు రూ.3,911 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర పథక నివేదిక సిద్ధం చేసింది. 1905లో తిరుపత్తూరు నుంచి బర్గూర్ మీదుగా కృష్ణగిరి వరకు రైల్వే సేవలు ప్రారంభమయ్యాయి. ఆశించిన స్థాయిలో ఆదాయం లేకపోవడంతో 1936 వరకు నడిచిన రైళ్లను 1942లో పూర్తిగా నిలిపివేశారు. ఈ మార్గంలో మళ్లీ రైలు సర్వీసులను నిర్వహించాలని స్థానికులు, వ్యాపారులు ఏళ్లుగా పోరాడుతున్నారు. ఇటీవల కృష్ణగిరిలో ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలతో జరిగిన సమావేశంలో రైల్వే అధికారులు ఈ కొత్త ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. గంటకు 130 కి.మీ వేగంతో రైళ్లను నడిపేలా పట్టాలను డిజైన్ చేసినట్లు తెలిపారు. తిరుపత్తూర్ జిల్లాలోని కందిలి, కృష్ణగిరి జిల్లాలోని బర్గూర్, కృష్ణగిరి, పోలుపల్లి, చిన్నార్, శూలగిరి ప్రాంతాల్లో కొత్త స్టేషన్లు నిర్మించనున్నారు.

నిజాయతీకి దక్కిన గౌరవం

పద్మ చిత్రంతో మై స్టాంప్ విడుదల

పద్మ

టీనగర్, న్యూస్‌టుడే: నిజాయతీగా వ్యవహరించిన పారిశుద్ధ్య కార్మికురాలికి భారత తపాలా శాఖ అరుదైన గౌరవాన్ని అందించింది. చెన్నై ట్రిప్లికేన్‌కు చెందిన పద్మ అనే పారిశుద్ధ్య కార్మికురాలు తనకు రోడ్డుపై దొరికిన 45 తులాల బంగారాన్ని పోలీసులకు అప్పగించి పలువురు మన్ననలు అందుకున్నారు. ఆమెను అభినందిస్తూ ప్రభుత్వం తరపున రూ.లక్ష నగదు బహుమతిని చెక్కు రూపంలో అందించించిన సంగతి తెలిసిందే. తాజాగా చెన్నై సెంట్రల్ డివిజన్ సీనియర్ పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం పద్మను వినూత్నంగా గౌరవించింది. ఆమె ఫొటోతో కూడిన ప్రత్యేక పోస్టల్ స్టాంపును ఇటీవల విడుదల చేసింది. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఆమెకు రూ.15 లక్షల ప్రమాద బీమా పాలసీని కూడా అందించారు. ఆమె పేరిట ప్రీమియం సేవింగ్స్ ఖాతాతో పాటు ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాను కూడా ప్రారంభించారు. సీనియర్ పోస్టల్ అధికారి విష్ణురాజ్ ఆమె సేవలను కొనియాడారు. పేదరికంలో ఉన్నా ఇతరుల సొమ్ముకు ఆశ పడకుండా ఆమె ప్రదర్శించిన గుణం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

(c) eenadu

పర్వతాలను ముద్దాడిన మేఘాలు

కొడైకానల్‌లో కొద్దిరోజులుగా వాతావరణ పరిస్థితులు ఆహ్లాదం కలిగించేలా ఉన్నాయి. అప్పుడప్పుడు తెల్లటి మేఘాలు పచ్చని కొండలను తాకుతూ సుందరంగా కనిపిస్తున్నాయి. ఈ దృశ్యాలను చూసిన పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి రమణీయ దృశ్యాలను సెల్‌ఫోన్లలో బంధిస్తున్నారు. - న్యూస్‌టుడే, అన్నానగర్

వాణిజ్య అవసరాలకు సిద్ధం

వడపళని, న్యూస్‌టుడే: ఉత్తర చెన్నై థర్మల్ పవర్‌స్టేషన్ (ఎన్‌సీటీపీఎస్)లోని స్టేజ్-3 పూర్తి స్థాయిలో వాణిజ్య సేవలకు సిద్ధంగా ఉంది. ఈ స్టేషన్ 800 మెగావాట్ల వరకు విద్యుత్తును ఉత్పత్తి చేయగల సామర్థ్యముందని విద్యుత్తు బోర్డు పేర్కొంది.
● ఇప్పటివరకు విద్యుత్తు అవసరాలను తీర్చడానికి చెన్నై ఎక్కువగా స్టేజ్-1(630 మెగావాట్లు), స్టేజ్-2(1,200 మెగావాట్లు)పై ఆధారపడాల్సి వచ్చేది. అదనంగా కావాల్సిన విద్యుత్తును కేంద్ర వాటాతో కొనుగోలు చేస్తోంది. ఈ క్రమంలో రానున్న వేసవిలో రాష్ట్రంలో విద్యుత్తు డిమాండు 22 వేల మెగావాట్లు దాటొచ్చని అధికారుల అంచనాగా కనిపిస్తోంది. ఆ డిమాండును తట్టుకునేందుకు కొత్త ప్లాంట్ తోడ్పడగలదని అధికారులు చెబుతున్నారు.

ఉత్తర చెన్నైలోని ఎన్‌సీటీపీఎస్ స్టేజ్-3 కేంద్రం

● తిరువళ్లూరు జిల్లా అత్తిపట్టు వద్ద 190 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన ఎన్‌సీటీపీఎస్ స్టేజ్-3 సూపర్ క్రిటిక్ కోల్ పవర్ ప్లాంట్ నిర్వహణతో రాష్ట్ర థర్మల్ విద్యుత్తు సామర్థ్యం 5,120 మెగావాట్లకు పెరగనుంది. రూ.10,158 కోట్లతో నిర్మించారు.

● ప్లాంట్ పూర్తిస్థాయిలో సేవలందించేందుకు పలు రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ప్లాంట్ కార్యకలాపాలకు సిద్ధంగా ఉందని ప్రకటించాలంటే 72 గంటలపాటు నిరంతరాయంగా పని చేయాలి. 40 గంటలు పని చేసిన తర్వాత కొన్ని సమస్యలు కనిపించడంతో 650 మెగావాట్లకు పైగా ఉత్పత్తి సామర్థ్యం పెరగలేదు. ఈ క్రమంలో కేంద్రం నుంచి అనుమతి రావడంలో కూడా జాప్యం జరిగిందని టీఎన్‌పీడీసీఎల్ అధికారి ఒకరు తెలిపారు.

21 నుంచి 24 వరకు

☛ ప్లాంట్ సామర్థ్యం 650 మెగావాట్లు అని ప్రకటించాలనే ఆలోచనలో ఉండగా మిగిలిన ప్లాంట్ పనులను చూస్తున్న భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బీహెచ్‌ఈఎల్) మరో అవకాశం అవసరమని పేర్కొంది. ఈనెల 21న తెల్లవారుజామున 4.30 నుంచి 24వ తేదీ తెల్లవారుజామున 4.30 వరకు ప్లాంటు 72 గంటలపాటు విజయవంతంగా నడిచి, పూర్తి సామర్థ్యంతో విద్యుత్తును ఉత్పత్తి చేయగలిగిందని అధికారులన్నారు. ☛ ప్రస్తుతం తూత్తుకుడి ఉడన్‌గుడి థర్మల్ ప్లాంట్(1,320 మెగావాట్లు)పై తాము దృష్టి సారించామని, రాబోయే రోజుల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించే అవకాశముందని, మార్చి నాటికి ఉత్పత్తి కాస్త మందగిస్తుందని అధికారి ఒకరు పేర్కొన్నారు.

సీఎం వాగ్దానాలు సంతృప్తికరంగా లేవు

అబ్దుల్ రహీం

గిండి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి స్టాలిన్ ఇచ్చిన వాగ్దానాలు తమకు సంతృప్తికరంగా లేవని తమిళనాడు తౌహిద్ జమాద్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం తెలిపారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. స్టాలిన్ ముస్లింల కోసం బుధవారం 5 వాగ్దానాలు ప్రకటించారని, అవి తమకు సరిపోవని పేర్కొన్నారు. రిజర్వేషన్లు కావాలని 12 ఏళ్లుగా కోరుతున్నా పట్టించుకోవడంలేదన్నారు.

ఏడు రోజుల్లో ఇళ్లు ఖాళీ చేయాలి

మాంజోలై తేయాకు ఎస్టేట్ కార్మికులకు నోటీసులు

టీనగర్, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లాలోని ప్రముఖ టీ ఎస్టేట్ ప్రాంతాలైన మాంజోలై, ఊత్తు, నాలుముక్కు గ్రామాల కార్మికులకు బీబీటీసీఎల్ యాజమాన్యం ఊహించని షాక్ ఇచ్చింది. ఏడు రోజుల్లో నివాసాలను శాశ్వతంగా ఖాళీ చేసి వెళ్లిపోవాలని బుధవారం గోడలకు నోటీసులు అంటించింది. మాంజోలై టీ ఎస్టేట్ కార్యకలాపాలను యాజమాన్యం కొన్నాళ్ల కిందట నిలిపివేసిన సంగతి తెలిసిందే. అందులోని కార్మికులకు స్వచ్ఛంద పదవీ విరమణ ప్రకటించారు. తమకు అక్కడే నివాసం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరారు. కోర్టు ఆదేశాల ప్రకారం 2025 మే నెల ఎనిమిదో తేదీ నాటికే ఎస్టేట్ భూములను తమిళనాడు అటవీ శాఖకు అప్పగించాల్సి ఉంది. ఇళ్లు, కర్మాగారాలు, భవనాలను డిసెంబరు 31వ తేదీ నాటికి అప్పగించాల్సి ఉన్నా, కొన్ని కారణాలతో అది సాధ్యం కాలేదు. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఒత్తిడి పెరుగుతున్నందున భవనాలను అప్పగించే ప్రక్రియను సంస్థ వేగవంతం చేసింది. అడవిలో ఏనుగులు, ఇతర క్రూర మృగాల మధ్య దశాబ్దాల కాలం కష్టపడి పని చేసిన తమను ఇప్పుడు వారం రోజుల్లో ఖాళీ చేయమనడం అన్యాయమని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తమిళ యువకుడితో జర్మనీ యువతి వివాహం

వధూవరులతో ఇరు కుటుంబాల సభ్యులు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా ఆరణి సమీపం కలంబూర్ పంచాయతీకి చెందిన శరవణన్, విమల దంపతుల కుమారుడు గోకులకృష్ణ(26) దుబాయ్‌లో సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వహిస్తున్నారు. నాలుగేళ్ల క్రితం ఆయన పనిపై థాయ్‌లాండ్ దేశానికి వెళ్లినప్పుడు జర్మనీ దేశానికి చెందిన సోబియా బెల్జింగ్(21) అనే యువతితో పరిచయం ఏర్పడింది. తర్వాత ప్రేమగా మారింది. ఆ సమయంలో ఆమె బీఎస్సీ చదువుతూ ఉంది. తర్వాత చదువు పూర్తి చేసి గత రెండేళ్లుగా పుదుచ్చేరి ఆరోవిల్‌లో ఉంటూ ఆన్‌లైన్ ద్వారా జర్మనీలో ఉన్నత చదువు చదువుతోంది. ఈ క్రమంలో ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అందుకు ఇరు కుటుంబాలు అంగీకరించాయి. ఈ నేపథ్యంలో ఆరణి సమీపం కన్నమంగళం వద్ద మురుగన్ ఆలయంలో గురువారం హిందూ సాంప్రదాయం ప్రకారం పెళ్లి ఘనంగా జరిగింది. వధువు తరపువారు సందడి చేశారు.

జల్లికట్టు ఆందోళనకారులు విడుదల

ప్యారిస్, న్యూస్‌టుడే: జల్లికట్టు ఆందోళనకారులను విడుదల చేస్తూ మదురై కోర్టు తీర్పు ఇచ్చింది. ఎద్దులను హింసిస్తున్నట్లు పెటా దాఖలు చేసిన కేసు కారణంగా సుప్రీంకోర్టు 2014లో జల్లికట్టుకు నిషేధం విధించింది. ఈ తీర్పును వ్యతిరేకించి మదురైలోని అలంగానల్లూర్ తదితర పలు ప్రాంతాల్లో ఆందోళనలు జరిగాయి. అనంతరం కేంద్ర ప్రభుత్వం జల్లికట్టు నిర్వహణ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవచ్చని తెలిపింది. తర్వాత 2017లో రాష్ట్ర ప్రభుత్వం జల్లికట్టు నిర్వహించేందుకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చింది. శాశ్వత చట్టం కావాలని మరోసారి ఆందోళనలు రేగాయి. ఆ సమయంలో అలంగానల్లూర్‌లో ఆందోళన చేపట్టిన 64 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు దర్యాప్తు సీబీసీఐడీకి మారింది. ఈ కేసు మదురై కోర్టులో 2018 నుంచి విచారణలో ఉంది. ఇతర జిల్లాల్లో ఆందోళన చేపట్టిన 200 మందిపై కూడా కేసు నమోదైంది. ఈ కేసులను రద్దు చేయాలని రాజకీయ నేతలు, ప్రజలు ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిసామి సానుకూలంగా స్పందించారు. సీబీసీఐడీ నమోదు చేసిన కేసు మాత్రమే తొమ్మిదేళ్లుగా విచారణలో ఉంది. విచారణ సమయంలోనే ముగ్గురు మృతిచెందారు. ఇద్దరిపై ప్రత్యేకంగా విచారణ సాగుతోంది. ఈ నేపథ్యంలో మిగిలిన 59 మందిని విడుదల చేస్తూ మదురై కోర్టు గురువారం ఉత్తర్వులు ఇచ్చింది.

తలలో గాయానికి కుట్లు వేసిన వంట సిబ్బంది

కుట్లు వేస్తున్న మహిళ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆస్పత్రిలో రోగికి వంట సిబ్బంది కుట్లు వేసిన ఘటన కలకలం సృష్టించింది. పుదుకోట్టై జిల్లా ఆలంగుడి ప్రభుత్వ ఆస్పత్రికి బుధవారం రాత్రి వాహన ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి వైద్యం కోసం వెళ్లాడు. ఆస్పత్రిలో వంట పనిచేసే మహిళ ఆయనకు కుట్లు వేసి చికిత్స అందించింది. బాధితుడితో వచ్చిన బంధువులు ఆవేశానికి గురై వాగ్వాదానికి దిగారు. ఆస్పత్రిలో తగినంత సిబ్బందిని నియమించాలని రోగులు కోరుతున్నారు.

తమిళనాడు ప్రగతిశీల రాష్ట్రం: ఉదయనిధి

ఒప్పందపత్రాలు చూపుతున్న మహిళాభివృద్ధి సంస్థ, బ్యాంకు ప్రతినిధులు

ప్రదర్శన తిలకిస్తున్న ఉదయనిధి

సైదాపేట, న్యూస్‌టుడే: తమిళనాడు మహిళల అభివృద్ధిలో అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా ఉందని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. చెన్నై నందంబాక్కంలో బుధవారం సాయంత్రం ప్రపంచ మహిళా సదస్సు ముగింపు వేడుక జరిగింది. ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. దేశంలోని పరిశ్రమల్లో పని చేసే మహిళల్లో 43 శాతం మంది తమిళనాడుకు చెందినవారేనని చెప్పారు. పలు రంగాల్లో మహిళలు వేగంగా దూసుకెళుతున్నారని కొనియాడారు. తమిళనాడు మహిళాభివృద్ధి సంస్థ, బ్యాంకుల మధ్య మహిళా పారిశ్రామికవేత్తలకు రుణాలు ఇవ్వటానికి సంబంధించి ఒప్పందాలు కుదిరాయి. చెంగల్పట్టు జిల్లాకు చెందిన డాక్టర్ మిథునకు క్లినిక్ పెట్టుకునేందుకు రూ.11.75 లక్షల రాయితీ మొత్తాన్ని ఉప ముఖ్యమంత్రి అందజేశారు. పలు శాఖలు, సంస్థల తరపున ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఉప ముఖ్యమంత్రి తిలకించారు. మంత్రి అన్బరసన్, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అరుణాచలేశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ.5.45 కోట్లు

తిరువణ్ణామలై ఆలయంలో మార్గళి మాస హుండీ కానుకల లెక్కింపు గురువారం జరిగింది. రూ.5.45 కోట్ల నగదు, 190 గ్రాముల బంగారం, 2390 గ్రాముల వెండి కానుకలుగా వచ్చాయని అధికారులు తెలిపారు. - న్యూస్‌టుడే, తిరువణ్ణామలై

నిజాయతీ చాటిన ఆటో డ్రైవరు

శరణ్యకు నగలు అప్పగిస్తున్న పరమశివం

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై అంబత్తూర్‌కి చెందిన పరమశివం(45) ఆటో నడుపుతుంటారు. ఇదిలా ఉండగా మంగళవారం ఆయన ఆటోలో ఎక్కిన ఇద్దరు మహిళలను ఆవడిలో దించి తిరిగి అంబత్తూరు వచ్చారు. అప్పుడు ఆటోలో బ్యాగు గుర్తించారు. దానిని తెరచి చూడగా బంగారు నగలు ఉన్నాయి. వెంటనే అంబత్తూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు దర్యాప్తు చేసి రూ.4 లక్షల విలువైన నగలను పోగొట్టుకున్న శరణ్య అనే మహిళకు బుధవారం పరమశివం చేతుల మీదుగా అప్పగించారు. నిజాయతీ చాటిన ఆయనను ప్రశంసించి రివార్డు అందజేశారు.

విశ్వవిద్యాలయాలకు నిబంధనలు తప్పనిసరి

సైదాపేట, న్యూస్‌టుడే: నేటి పరిస్థితుల్లో విశ్వవిద్యాలయాలకు నిబంధనలు తప్పనిసరి అని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ తెలిపారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. . ఉన్నత విద్యా సంస్థల్లో కుల ఆధారిత వివక్షను అంతం చేసేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు రూపొందించిందని తెలిపారు. అయితే ఆ నిబంధనలకు సుప్రీంకోర్టు తాత్కాలిక నిషేధం విధించిందని చెప్పారు. సామాజిక న్యాయాన్ని కాపాడే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలకు సుప్రీంకోర్టు నిషేధం విధించడం విచారకరమని పేర్కొన్నారు. నేటి కాలంలో వర్సిటీల్లో నిబంధనలు చాలా అవసరమని తెలిపారు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టులో వివరించి నిబంధనలకు విధించిన తాత్కాలిక నిషేధాన్ని తొలగించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు.

తిరునెల్వేలి నుంచే పోటీ చేస్తా

హైమాస్ట్ విద్యుత్ దీపాలను ప్రారంభిస్తున్న నయినార్ నాగేంద్రన్

టీనగర్, న్యూస్‌టుడే: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తాను తిరునెల్వేలి నియోజకవర్గం నుంచే పోటీ చేయబోతున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. గురువారం తిరునెల్వేలిలో విలేకరులతో మాట్లాడారు. తాను ఇప్పటికే మూడుసార్లు ఇదే స్థానం నుంచి బరిలో నిలిచినట్లు గుర్తు చేశారు. తిరునెల్వేలి ప్రజలు తనను తోబుట్టువులా, బిడ్డలా చూస్తున్నారని, ఈ ప్రాంతంతో తనను ఎవరూ వేరు చేయలేరని భావోద్వేగంగా మాట్లాడారు. ఒ.పన్నీర్‌సెల్వం గురించి మాట్లాడుతూ ఆయనతో తమకు సత్సంబంధాలు ఉన్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో అందరం కలిసి పని చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజవర్గ అభివృద్ధి నిధులతో దచ్చానల్లూర్‌లో ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఆయన ప్రారంభించారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞత సభ

మంత్రి ఈవీ వేలుకు జ్ఞాపిక అందజేస్తున్న అదియమాన్

టీనగర్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు పొల్లాన్ గౌరవార్థం ఆయన స్వగ్రామమైన ఈరోడ్ జిల్లా జయరాపురంలో నిర్మించిన స్మారక మందిరాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ ఇటీవల ప్రారంభించారు. ఈ నేపథ్యంలో పొల్లాన్ విగ్రహ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కృషికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సేలం జిల్లా ఓమలూరులో బుధవారం రాత్రి అభినందన సభ జరిగింది. ఆది తమిళర్ పేరవై వ్యవస్థాపకుడు అదియమాన్ అధ్యక్షతన మంత్రులు ఈవీ వేలు, రాజేంద్రన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

పౌరసత్వం కారణంగా ఉద్యోగిని తొలగించిన ఎస్‌బీఐ ఉత్తర్వులు రద్దు

ప్యారిస్, న్యూస్‌టుడే: భారతీయుడు కాదన్నందుకు 17 ఏళ్లుగా పని చేసిన ఉద్యోగిని తొలగించిన ఎస్‌బీఐ ఉత్తర్వులను మద్రాసు హైకోర్టు రద్దు చేసింది. శ్రీలంక నుంచి చిన్న వయసులోనే శరణార్థిగా తమిళనాడు వచ్చిన తిరుకల్యాణ మలర్ 2008లో ఎస్‌బీఐ రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగంలో చేరాడు. ఆ సమయంలో దరఖాస్తులో పౌరసత్వం గురించి ఎలాంటి వివరాలు అడగలేదు. 17 ఏళ్ల తర్వాత పౌరసత్వం కారణం చూపి బ్యాంకు ఆయన్ను అకస్మాత్తుగా ఉద్యోగం నుంచి తొలగించింది. దీంతో తిరుకల్యాణ మలర్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ జస్టిస్ హేమనాథ్ చంద్ర గౌడర్ ఎదుట బుధవారం విచారణకు వచ్చింది. ఉద్యోగంలో చేరేటప్పుడు ఆయన శ్రీలంక శరణార్థి అనేది దాచలేదని, బ్యాంకు దరఖాస్తులో భారతీయుడు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలపలేదని న్యాయమూర్తి వెల్లడించారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు ప్రాతిపదికన భారత పౌరులకు సమానంగా శరణార్థులుగా వచ్చినవారు హక్కులను కోరవచ్చని తెలిపి ఎస్‌బీఐ ఉత్తర్వులను రద్దు చేశారు.

తమిళనాడు నాలెడ్జ్ సిటీకి శంకుస్థాపన

8 సంస్థలతో అవగాహన ఒప్పందాలు

శంకుస్థాపన చేస్తున్న సీఎం స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లాలో తమిళనాడు నాలెడ్జ్ సిటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. నగరంలోని కలైవాణర్ అరంగంలో గురువారం జరిగిన 'ఇండియా గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026' ప్రారంభ వేడుకలో ముఖ్యమంత్రి స్టాలిన్ పాల్గొన్నారు. తిరువళ్లూర్ జిల్లా సెంగాత్తుకుళం, మేల్‌మళిగైపట్టు, ఇనాంబాక్కం గ్రామాల్లోని 872 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుకానున్న తమిళనాడు నాలెడ్జ్ సిటీకి శంకుస్థాపన చేశారు. క్వాంటమ్ కంప్యూటింగ్, అగ్రికల్చర్ టెక్నాలజీ రంగాల్లో పరిశోధనలకు రూ.35 కోట్లతో నాలెడ్జ్ కారిడార్‌ను ఏర్పాటు చేసేందుకు మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయంతో, ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యామ్నాయ పరిశోధన కేంద్రం, టెస్టింగ్ ల్యాబ్ కోసం రూ.200 కోట్లతో నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఐఐటీ మద్రాస్‌తో, రూ.120 కోట్లతో నాలెడ్జ్ సిటీని అభివృద్ధి చేసేందుకు అక్యూమెన్ సంస్థతో ముఖ్యమంత్రి సమక్షంలో లెటర్ ఆఫ్ ఇంటెంట్‌లపై సంతకాలు జరిగాయి.

నైపుణ్యశిక్షణ..

ప్రపంచస్థాయి నైపుణ్యాభివృద్ధి, ఏఐ, సెమికండక్టర్ రంగాల్లో అభివృద్ధిపరచిన నైపుణ్య శిక్షణ, స్టార్టప్ పురోభివృద్ధి కోసం ఉమ్మడి ప్రాజెక్టులకు మార్గం సుగమం చేసేలా ఐఐటీ మద్రాస్ గ్లోబల్‌తో, చెన్నైలో అభివృద్ధిపరచిన ఉత్పత్తి, పునరుత్పాదక శక్తి, హెల్త్-ఏఐ రంగాల్లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఇలినాయ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో, చారిత్రక పత్రాలను డిజిటల్ రూపంలోకి మార్చడం, భాషబోధన వనరులను విస్తృతం చేయడం, విద్యా పరివర్తనను ప్రోత్సహించడం తదితర అంశాలపై కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం-రోజా ముత్తయ్య పరిశోధనా గ్రంథాలయంతో, ఉన్నతవిద్య విద్యార్థులకు ఉచిత క్రియేటివ్ ఏఐ హక్కులను అందించి, యువతను అత్యాధునిక డిజిటల్ పరికరాల ఉపయోగంలో బలోపేతం చేసేందుకు అడోబ్ తదితర మొత్తం 8 సంస్థలతో ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది.

తై పూసం ప్రత్యేక రైళ్లు

వడపళని, న్యూస్‌టుడే: తై పూసం వేడుకల సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు దక్షిణ రైల్వే గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ● 06001 చెన్నై ఎగ్మోర్‌లో 30న 23.45కు బయలుదేరి మరుసటి రోజు 11.15కి తిరునెల్వేలి చేరుతుంది. ● 06002 తిరునెల్వేలిలో ఫిబ్రవరి 1వ తేదీ 22.35కు బయలుదేరి మరుసటి రోజు 09.30కి తాంబరానికి వస్తుంది. ● 06003 తాంబరంలో 31వ తేదీ 23.50కి బయలుదేరి మరుసటి రోజు 11.00కి ట్యుటికోరిన్ వెళ్తుంది. ● 06004 ట్యుటికోరిన్‌లో ఫిబ్రవరి 1న 23.55కి బయలుదేరి మరుసటి రోజు 11.30కి చెన్నై బీచ్ వచ్చి చేరుతుంది.

పాఠశాలల్లో జియో ఏఐ క్లాస్‌రూమ్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర పాఠశాల విద్యార్థులకు రిలయన్స్ జియో ఉచిత శిక్షణ ఇవ్వనుంది. జియో ఏఐ క్లాస్‌రూమ్ పేరిట నాలుగు వారాల ఉచిత ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సు అందించనున్నారు. 500కుపైగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కోర్సు ప్రవేశపెడుతున్నారు.

యూజీసీ కొత్త నిబంధనల్లో

సందేహాలు నివృత్తి చేయాలి: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: యూజీసీ కొత్త నిబంధనల్లోని సందేహాలు నివృత్తి చేయాలని ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. ఆయన 'ఎక్స్' పేజీలో.. వివక్ష, అశ్రద్ధతో స్తంభించిన ఉన్నత విద్యా వ్యవస్థను సంస్కరించే యూజీసీ నిబంధన 2026 ఉద్దేశం ఆహ్వానించదగిన పరిణామమని తెలిపారు. కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశ ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల బలవన్మరణాలు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. దక్షిణాది రాష్ట్రాలు, కశ్మీర్, మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసే, ఇబ్బందులు పెట్టే ఘటనలు పునరావృతమవుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమానత్వ భద్రత చర్యలు విస్మరించలేనివని, అందులో భిన్నాభిప్రాయం లేదని పేర్కొన్నారు. వివక్ష నిర్మూలించడం, ఇతర వెనకబడిన తరగతులకు భద్రత కల్పించడం వంటి యూజీసీ కొత్త నిబంధనలు స్వాగతించదగినవన్నారు. రోహిత్ వేముల బలవన్మరణం వంటి కేసుల్లో ఉప కులపతులపైనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో యూజీసీ కొత్త నిబంధనలు మేరకు ఉన్నత విద్యాసంస్థల ప్రధాన బాధ్యతలో ఉన్న వ్యక్తి నాయకత్వంలోనే సమానత్వ కమిటీలను ఏర్పాటు చేస్తే అవి ఎలా స్వతంత్రంగా వ్యవహరించగలవనే ప్రశ్న ప్రత్యున్నమవుతోందన్నారు. పలు ఉన్నత విద్యాసంస్థల ప్రధాన బాధ్యతల్లో ఆర్‌ఎస్‌ఎస్ మద్దతుదారులను నియమించినప్పుడు ఈ ప్రశ్న మరింత బలోపేతమవుతోందని తెలిపారు. వాటిని నివృత్తి చేసేలా నిబంధనలు పునఃవ్యవస్థీకరించాలని కోరారు.

వీసీకేతో టీవీకేకు సమస్య లేదు : ఆదవ్ అర్జున

చెన్నై, న్యూస్‌టుడే: వీసీకేతో తమ పార్టీకి ఎలాంటి సమస్యలేదని టీవీకే ఎన్నికల ప్రచార నిర్వహణ ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జున తెలిపారు. ఆయన తన ప్రకటనలో.. టీవీకే వెర్సెస్ డీఎంకే అనేది ఫైనల్‌కు చేరిందన్నారు. డీఎంకేపై మాత్రమే ఫోకస్ చేయాలని, అన్నాడీఎంకేను ఎటాక్ చేసి సమయం వృథా చేయొద్దని కార్యకర్తలకు సూచించారు. అన్నాడీఎంకేపై ప్రజలకు నమ్మకం లేదని, ఆ పార్టీ ఎవరితో కూటమి ఏర్పాటు చేస్తే తమకేంటని తెలిపారు. వేంగై వయల్, వడకాడు, మదురైలో జెండా స్తంభం వంటి వ్యవహారాల్లో తిరుమావళవన్‌కు ఈ ప్రభుత్వం ఎలాంటి మర్యాద ఇచ్చిందో తెలుసన్నారు. తిరుమావళవన్ మనసు తనకు తెలుసని, తమ మధ్య ఎన్నడూ విభేదాలు రాబోవని తెలిపారు.

ఐఐటీఎం ఎంబీఏ దరఖాస్తు గడువు పొడిగింపు

వడపళని, న్యూస్‌టుడే: ఎంబీఏలో చేరడానికి దరఖాస్తు గడువుని ఫిబ్రవరి 8వ తేదీ వరకు పొడిగించినట్లు ఐఐటీ మద్రాస్ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. గతంలో ఈ కోర్సుకు https:///doms.iitm.ac.in/domsmba/ వెబ్‌సైట్‌లో జనవరి 31లోగా దరఖాస్తులు పంపాలని తెలిపింది. గుర్తింపు కలిగిన వర్సిటీ నుంచి డిగ్రీలో 60శాతం, ఆపైన మార్కులు సాధించినవారు, ఎస్సీ, ఎస్టీ వర్గాలవారు, 55శాతం వైకల్యం కలిగినవారు కోర్సులో చేరేందుకు అర్హులు. డిగ్రీ చివరి ఏడాది చదువుతున్న వారు కూడా అర్హులే. సెప్టెంబరు 30 తేదీ నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారికి తాత్కాలిక ప్రవేశం లభిస్తుంది. కోర్సు ప్రవేశాలకు చెన్నైలో మార్చి 20 నుంచి 22 వరకు, ముంబయిలో మార్చి 6 నుంచి 8, దిల్లీలో మార్చి 13 నుంచి 15, హైదరాబాద్‌లో మార్చి 28 నుంచి 29, కోల్‌కతాలో మార్చి 28, 29 తేదీల్లో ఇంటర్వ్యూలు జరుగుతాయి. ప్రవేశాలకు ఎంపికైన వారి వివరాలు మే నెలలో తెలియజేస్తారు.

EENADU Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంఛైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ ఫుల్‌సపోర్ట్. 20yrs, W.W.I- H.Y.D 99087 43603
MARRIAGE SERVICES
సెంట్రల్ గవర్నమెంట్ లెవెల్ 10 ఆఫీసర్ వైష్ణవ బిజినెస్ కమ్యూనిటీ 27Y.కు బ్రాహ్మణ లేదా ఆర్యవైశ్య వధువు కావలెను. తిరుపతి జిల్లా. ట్రాన్స్‌ఫర్స్ ఉండదు. వాట్సాప్ 8522006061.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ముడిచ్చూర్, మొగప్పేర్, పళ్లికరనై, పల్లావరం ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలగనుంది. ఈ మేరకు విద్యుత్తు శాఖ ప్రకటనలో పేర్కొంది.

తిరువణ్ణామలై కొండ ఎక్కిన టీవీ నటికి రూ.5 వేల జరిమానా

కొండ దిగుతున్న అర్చనా రవిచంద్రన్

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలైలోని ప్రసిద్ధ అరుణాచలేశ్వరస్వామి ఆలయం వెనుక వైపు 2,668 అడుగుల ఎత్తున అన్నామలై గిరి ఉంది. పౌర్ణమి రోజుల్లో లక్షలాది మంది భక్తులు 14 కి.మీ దూరం ఈ గిరి ప్రదక్షిణ చేస్తారు. కొండ ఎక్కడానికి అటవీశాఖ వారు నిషేధం విధించారు. ఈ నేపథ్యంలో బుల్లితెర నటి అర్చనా రవిచంద్రన్ అనుమతి లేకుండా కొండ ఎక్కి అక్కడ ఫొటోలు తీసి తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. దీనిగురించి అటవీశాఖ అధికారులు దర్యాప్తు చేశారు. అర్చనా రవిచంద్రన్, నటుడు అరుణ్‌ప్రసాద్ కలిసి కొండపైకి వెళ్లి వచ్చారని తెలిసింది. దీంతో ఇద్దరికి రూ.5 వేల చొప్పున జరిమానా విధించి వారిని హెచ్చరించి పంపారు.

'రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరగలేకున్న ప్రజలు'

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా తిరగలేకపోతున్నారని ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ ఆరోపించారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. .. చెన్నై తరమణి వద్ద తన భార్యను లైంగికంగా వేధించడాన్ని నిలదీసిన వ్యక్తి, ఆయన భార్య, కుమార్తె దారుణహత్యకు గురైనట్లు వచ్చిన వార్త దిగ్భ్రాంతి కలిగించిందని తెలిపారు. రాష్ట్ర రాజధానిలో ఓ కుటుంబం హత్యకు గురికావడం, వారి మృతదేహాలను గోనె సంచుల్లో కట్టి అక్కడక్కడా పడేశారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంత క్షీణించాయో అర్థమవుతోందన్నారు. రాష్ట్రంలో నేరస్థులు స్వేచ్ఛగా సంచరిస్తుంటే ప్రజలు ఎలా స్వేచ్ఛగా తిరుగుతారని ప్రశ్నించారు. ఈ ఘటనకు పాల్పడిన వారందరినీ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని, పోలీసుశాఖను డిమాండ్ చేశారు.

అన్నాడీఎంకేలో చేరడానికి సిద్ధం

మాజీ ముఖ్యమంత్రి ఓపీఎస్

మాట్లాడుతున్న ఓపీఎస్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తాను అన్నాడీఎంకేలో చేరడానికి సిద్ధంగా ఉన్నానని, అందుకు తన ప్రియమైన సోదరుడు ఎడప్పాడి పళనిసామికి సమ్మతమేనా అని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీరుసెల్వం ప్రశ్నించారు. తేని జిల్లా పెరియకుళంలో తన మద్దతుదారులతో ఓపీఎస్ గురువారం సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విడిపోయిన అందరూ కలిసి రావడమే తమ లక్ష్యమన్నారు. ప్రత్యేక పార్టీ ప్రారంభించడం లేదా ఎన్నికల్లో పోటీపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. తాను డీఎంకేలో చేరుతానని తప్పుడు సమాచారం వస్తోందన్నారు. దినకరన్ స్నేహం కారణంగా ఎన్డీయేలో చేరమని తమను ఆహ్వానించారని తెలిపారు.

(c) eenadu

ధనుష్ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం

చెన్నై, న్యూస్‌టుడే: ధనుష్ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందించనున్నారు. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ధనుష్ నటిస్తున్న 55వ చిత్రాన్ని 'డీ55'గా తాత్కాలిక టైటిల్‌తో పిలుస్తున్న విషయం తెలిసిందే. త్వరలో చిత్రీకరణ ప్రారంభంకానున్న నేపథ్యంలో ఈ చిత్రానికి యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఫొటోనూ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. మెగా యాక్షన్ చిత్రంగా తెరకెక్కనున్న ఈ చిత్రంలో ధనుష్‌కు జంటగా నటించడానికి పూజా హెగ్డే, సాయిపల్లవిలతో చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.

రాజ్‌కుమార్ పెరియసామి, సాయి అభ్యంకర్, ధనుష్

దుబాయ్‌లో అజిత్‌ను కలిసిన మాధవన్

అజిత్‌తో మాధవన్

చెన్నై: నటుడు అజిత్‌కుమార్ నటనతో పాటు కార్ రేసర్‌గానూ సత్తా చాటుతున్న విషయం తెలిసిందే. ఇటీవలి కాలంగా అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటున్నారు. ఇప్పటికే స్పెయిన్, అబుదాబి తదితర చోట్ల జరిగిన రేసుల్లో పాల్గొని పలువురి దృష్టిని ఆకర్షించారు. అబుదాబి రేసులో ఉన్న అజిత్‌కుమార్‌ను సినీ పరిశ్రమకు చెందిన సంగీత దర్శకులు అనిరుధ్, జీవీ ప్రకాశ్‌కుమార్, నటీమణులు నయనతార, శ్రీలీల తదితరులు కలిశారు. ఈ నేపథ్యంలో దుబాయ్ రేసింగ్‌లో ఉన్న అజిత్‌కుమార్‌ను మాధవన్ కలిసిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

తమిళ సినీ దర్శకుడు తంగర్ బచ్చన్ కుమారుడు విజిత్ వివాహ వేడుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో హిందూ సాంప్రదాయం ప్రకారం తమిళ మంత్రోచ్చరణ మధ్య బుధవారం జరిగింది. ఇందులో పీఎంకే నేత అన్బుమణి రామదాస్ తదితరులు పాల్గొన్నారు.
- న్యూస్‌టుడే, చెన్నై



కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే చిత్రం యుఫోరియా

చెన్నై: గుణశేఖర్ దర్శకత్వంలో భూమిక చావ్లా, దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మేనన్, సారా అర్జున్, నాజర్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'యూఫోరియా'. గుణశేఖర్, భూమిక కాంబినేషన్‌లో 20ఏళ్ల తర్వాత ఈ చిత్రం తెరకెక్కనుండటం గమనార్హం. హ్యాండ్ మేడ్ ఫిలిమ్స్ నిర్మాణంలో శ్రీతేనాండాళ్ ఫిలిమ్స్ మురళీ రామసామి చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఫిబ్రవరి 6న థియేటర్లలోకి రానున్న ఈ చిత్రం సమాజంలో నేటి యువత ఎదుర్కొంటున్న నిజమైన సవాళ్లను, భావోద్వేగాలను ప్రతిబింబించే కథతో, యువతరం, కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కించినట్లు చిత్రబృందం తెలిపింది. నేటి యువత, వారి కుటుంబ సభ్యుల మధ్య అనుబంధం, అవగాహన, ఆకాంక్షలు వంటి వాటి గురించి కూడా ఈ చిత్రం మాట్లాడుతుందని పేర్కొంది.

శివగంగై జిల్లాలో నేడు, రేపు సీఎం పర్యటన

చెన్నై, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి స్టాలిన్ శివగంగై జిల్లాలో శుక్ర, శనివారాల్లో పర్యటించనున్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామ కాలంలో మహాత్మాగాంధీ, కమ్యూనిస్టు నేత జీవా సమావేశానికి గుర్తుగా శివగంగై జిల్లా సిరావయల్ గ్రామంలో విగ్రహాలతో కూడిన స్మారక మందిరాన్ని నిర్మించారు. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించనున్నారు. కారైకుడి జిల్లా కళనివాసల్‌లో తమిళాభివృద్ధిశాఖ తరఫున ఏర్పాటు చేసిన ముడియరసనార్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. శనివారం కానాడుకాత్తాన్ పట్టణ పంచాయతీలో నిర్మించిన చెట్టినాడు వ్యవసాయ కళాశాల, కళనివాసల్‌లో నిర్మించిన న్యాయ కళాశాల భవనాలను ప్రారంభించనున్నారు. న్యాయ కళాశాల ప్రాంగణంలో జరగనున్న కార్యక్రమంలో 28 కొత్త పథక పనులకు శంకుస్థాపన చేసి, 49 ప్రాజెక్టు పనులను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా 15,453 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ సాయం అందజేయనున్నారు. కళనివాసల్‌లో నిర్మించిన మినీ టైడల్ పార్కునూ ప్రారంభించనున్నారు.

ఫిల్మ్ అవార్డులు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

చెన్నై: తమిళనాడు ప్రభుత్వం 2016 నుంచి 2022వ ఏడాది వరకు ఫిల్మ్ అవార్డులు, 2014 నుంచి 2022వ ఏడాది వరకు బుల్లితెర అవార్డులను ప్రకటించింది. ఫిల్మ్ అవార్డుల్లో ఉత్తమ నటుడి అవార్డును సూర్య, ధనుష్, విజయ్ సేతుపతి, కార్తి, పార్తిబన్, ఆర్య, విక్రమ్ ప్రభులకు, ఉత్తమ నటీమణి అవార్డును కీర్తి సురేశ్, నయనతార, జ్యోతిక, మంజువారియర్, అపర్ణ బాలమురళీ, సాయిపల్లవి తదితరులకు ప్రకటించింది. ఉత్తమ చిత్రాలుగా 'మానగరం', 'అరం', 'పరియేరుం పెరుమాళ్', 'అసురన్', 'కూళంకల్', 'జైభీమ్' చిత్రాలను ప్రకటించింది. చెన్నైలోని కలైవాణర్ అరంగంలో ఫిబ్రవరి 13న జరిగే కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఈ పురస్కారాలు ప్రదానం చేయనున్నారు.

తిరుత్తణి ఆలయ హుండీ ఆదాయం రూ.1.25 కోట్లు

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా తిరుత్తణిలోని మురుగన్ ఆలయంలో హుండీల లెక్కింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఆలయ జాయింట్ కమిషనర్ రమణి పర్యవేక్షణలో సిబ్బంది పాల్గొన్నారు. ఆమేరకు రూ.1.25 కోట్ల నగదు, 351 గ్రాముల బంగారం, 4,700 గ్రాముల వెండి ఆదాయంగా లభించినట్లు అధికారులు వెల్లడించారు.

జోన్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై ఆలందూర్ జోన్ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి కె.ఎన్.నెహ్రూ శంకుస్థాపన చేశారు. 160వ డివిజన్‌లోని పుదు వీధిలో రూ.32.74 కోట్ల వ్యయంతో ఆలందూర్ జోన్ కార్యాలయ భవనం నిర్మించనున్నారు. గురువారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కె.ఎన్.నెహ్రూ పాల్గొని పునాది రాయి అందజేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ ప్రియ, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, కార్పొరేషన్ కమిషనరు కుమరగురుభరన్, చెన్నై మెట్రోవాటర్ బోర్డు ఎండీ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావేత్త తాజుద్దీన్ మృతికి సీఎం సంతాపం

చెన్నై, న్యూస్‌టుడే: తంజావూర్ జిల్లా అదిరాంపట్టినానికి చెందిన సామాజిక కార్యకర్త, ఇమామ్ షఫి మెట్రిక్యులేషన్ పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఎస్.తాజుద్దీన్ మృతికి ముఖ్యమంత్రి స్టాలిన్ సంతాపం ప్రకటించారు. ఇమామ్ షఫి మెట్రిక్యులేషన్ పాఠశాలను నెలకొల్పి వేలాది మంది విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా నిలిచారని, అదిరాంపట్టిలో వైద్య వసతులు తక్కువగా ఉన్న కాలంలో వైద్యశాలను ప్రారంభించి నిరుపేదలకు మెరుగైన వైద్య చికిత్సలు అందేలా చేశారని తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, అదిరాంపట్టి ప్రజలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

అంబేడ్కర్ కల్యాణ మండపం ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: ప్రజలకు తక్కువ రుసుము, అత్యాధునిక వసతులతో సేవలు అందించే ఉద్దేశంతో పెరంబూర్ హైరోడ్డులో నిర్మించిన అంబేడ్కర్ కల్యాణ మండపాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. ఉత్తర చెన్నై అభివృద్ధి పథకం కింద సీఎండీఏ తరఫున రూ.21.50 కోట్లతో నిర్మించారు. ప్రారంభోత్సవం సందర్భంగా 10 జంటలకు వివాహం జరిపించి సారె అందించారు. మంత్రులు కె.ఎన్.నెహ్రూ, పి.కె.శేఖర్‌బాబు, మేయర్ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్ తదితరులు

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నై అడయారు జోన్ తిరువాన్మియూర్‌లోని చెన్నై మహోన్నత పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో 'ఉలగం ఎంగల్ కయిల్' పథకం కింద 1,627మంది కళాశాల విద్యార్థులకు ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీ తమిళచ్చి తంగపాండియన్, ఎమ్మెల్యేలు వేలు, అసన్ మౌలానా, డిప్యూటీ మేయర్ మహేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న మంత్రి సుబ్రమణియన్

పూండి జలాశయానికి నీటి విడుదల

ఉత్తుకోట, న్యూస్‌టుడే: పూండి, పుళల్, చోళవరం, చెంబరంబాక్కం చెరువుల్లో నిల్వజేసే నీటిని చెన్నై తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్నారు. వేసవిలో ఈ చెరువులు ఎండిపోవడంతో చెన్నైలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఊత్తుకోట సమీపం కన్నన్‌కోట్టై- ఏర్వాయ్‌కండ్రిగ చెరువులను కలుపుతూ సుమారు రూ.380 కోట్ల వ్యయంతో 1700 ఎకరాల విస్తీర్ణంలో 500 మిలియన్ క్యూసెక్కుల నిల్వ సామర్థ్యమున్న చెరువును నిర్మించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తిరుపతి జిల్లా సత్యవేడు అడువుల్లోని వాగుల నీరు, నెల్లూరు జిల్లా కండలేరు జలాశయం నుంచి వచ్చే నీటిని నిల్వజేసి అవసరాల మేరకు పూండి చెరువుకు విడుదల చేస్తారు. ఈ నేపథ్యంలో కన్నన్‌కోట్టై చెరువు నుంచి గురువారం పూండి జలాశయానికి 60 క్యూసెక్కుల నీటిని వదిలారు.

వైభవంగా కుంభాభిషేకం

కుంభాభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

గిండి, న్యూస్‌టుడే: విళుప్పురం జిల్లా సెంజి సిరు కడంబూరు ప్రాంతంలోని కామాక్షమ్మ సమేత ఏకాంబరేశ్వరస్వామి ఆలయంలో కొత్తగా రాజగోపురం నిర్మించారు. ఈ క్రమంలో బుధవారం మహా కుంభాభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామున 7 గంటలకు అన్నై ఓం భవధారణి నేతృత్వంలో పూజలు జరిగాయి. 9.45 గంటలకు కుంభాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో డీఎంకే మాజీ మంత్రి, ఎమ్మెల్యే సెంజి మస్తాన్, ఎంవీ మోహన్‌లాల్ హాస్పిటల్ వైద్యురాలు డా.వరలక్ష్మి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆటంకం లేకుండా మట్టి సేకరణకు అనుమతించాలి

టీనగర్, న్యూస్‌టుడే: కుండల తయారీకి అవసరమయ్యే బంకమట్టిని చెరువుల నుంచి సేకరించేందుకు అనుమతించాలని కుండల తయారీ కార్మికులు స్పీకర్ అప్పావుకు విజ్ఞప్తి చేశారు. గురువారం తిరునెల్వేలి కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న కార్మికులు అక్కడ సమావేశంలో ఉన్న కలెక్టర్ సుకుమార్‌తో పాటు అప్పావును కలిసి వినతిపత్రాన్ని అందించారు. ప్రభుత్వ ఆంక్షలతో మట్టి దొరక్క వృత్తి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు అప్పావు సూచించారు.

పాతకక్షలతోనే వలసకూలీ కుటుంబం హత్య

- సామాజిక మాధ్యమాల్లో అవాస్తవ ప్రచారం
- టీఎన్ ఫ్యాక్ట్ చెక్ వెల్లడి

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై తరమణిలో బిహార్‌కు చెందిన గౌరవ్‌కుమార్, ఆయన భార్య, చిన్నారి దారుణహత్యకు గురైన నేపథ్యంలో వలసకూలీలకు రాష్ట్రంలో భద్రతలేదని, వారిపై వివక్ష కొనసాగుతోందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. దీనిని టీఎన్ ఫ్యాక్ట్ చెక్ ఖండించింది. హత్యలతో తమిళనాడుకు చెందినవారికి సంబంధం లేదని తెలిపింది. బిహార్ రాష్ట్రానికి చెందిన సహ వలసకూలీలు ఐదుగురు పాతకక్షలతో ఈ దారుణానికి పాల్పడ్డారని, వారిని పోలీసులు అరెస్టు చేశారని వెల్లడించింది.

'కేంబ్రిడ్జ్'లో గ్లోబల్ తమిళ అధ్యయనం ప్రారంభం

సైదాపేట, న్యూస్‌టుడే: కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో గ్లోబల్ తమిళ అధ్యయనం ప్రారంభమైందని పరిశ్రమలశాఖ మంత్రి టీఆర్బీ రాజా తెలిపారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. ప్రపంచ సాహిత్యాన్ని బలోపేతం చేసేందుకు కేంబ్రిడ్జ్ దక్షిణాసియా అధ్యయన కేంద్రం రోజా ముత్తయ్య పరిశోధనా గ్రంథాలయంతో కలిసి ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. రోజా ముత్తయ్య అధ్యయన గ్రంథాలయం డైరెక్టర్ జి.సుందర్ మాట్లాడుతూ... ఇది తమిళ వారసత్వాన్ని కాపాడేందుకు, అంతర్జాతీయ స్థాయిలో తమిళ భాష, దాని సామర్థ్యాన్ని భవిష్యత్ తరాలతో పంచుకోవడానికి సహాయపడుతుందని తెలిపారు.

టీఆర్బీ రాజా

గోవును చంపిన వ్యక్తికి బెయిల్ నిరాకరణ

రెడ్‌హిల్స్ న్యూస్‌టుడే: తిరువళ్లూర్ సమీపం సేలై గ్రామానికి చెందిన ప్రతాప్ అనే వ్యక్తి ఇటీవల ఓ ఆవును కొనుగోలు చేశాడు. ఈనెల 1వ తేదీ ఆవు తప్పించుకుపోయింది. ఓ షికారీ సాయంతో నాటు తుపాకీ ద్వారా ఆవును పట్టుకునేందుకు ప్రతాప్ యత్నించాడు. తుపాకీ కాల్పులకు సంతానకుమార్ అనే వ్యక్తి ఇంట్లోని ఆవు మృతి చెందింది. సంతానకుమార్ ఫిర్యాదు మేరకు తిరువళ్లూర్ పోలీసులు ప్రతాప్‌ను అరెస్టు చేసి పుళల్ జైలుకు తరలించారు. ఈ క్రమంలో అతను బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరువళ్లూర్ కోర్టు గురువారం కొట్టివేసింది.

విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా పెరియపాళ్యం, కన్నిగైప్పేర్‌లోని ప్రభుత్వ మహోన్నత పాఠశాలల్లో చదువుతున్న ప్లస్ వన్ విద్యార్థులకు ప్రభుత్వం తరఫున ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఎమ్మెల్యే గోవిందరాజన్ ముఖ్య అతిథిగా పాల్గొని 325 మందికి సైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో డీఎంకే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మూర్తి, సర్వసభ్య సభ్యుడు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తండ్రీకుమార్తె విషం తాగిన వ్యవహారం

ముగ్గురు పోలీసుల సస్పెన్షన్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: పుళియంకుడి పోలీసు స్టేషన్‌లో తండ్రీకుమార్తె విషం తాగిన వ్యవహారమై ముగ్గురు పోలీసులు సస్పెండయ్యారు. పోలీసుల కథనం మేరకు... తెన్‌కాశి జిల్లా పుళియంకుడికి చెందిన ముహ్మద్ ఘని(71), ఆయన కుమార్తె ఆయిషా సిద్ధికా(41) నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయించినట్లు మంగళవారం పోలీసులు పుళియంకుడి పోలీసు స్టేషన్‌కి తీసుకెళ్లారు. అక్కడ తండ్రీకుమార్తె విషం తాగారు. స్పృహకోల్పోయిన ఇద్దరినీ పోలీసులు వెంటనే ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. ఇందుకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రత్యేక విభాగ పోలీసు అధికారి మరుదు పాండియన్, మహిళా పోలీసు దేవి, కానిస్టేబుల్ శివని సస్పెండ్ చేస్తూ గురువారం జిల్లా ఎస్పీ జీఎస్ మాధవన్ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా ఎస్సై దీపన్‌కుమార్‌ను వెయిటింగ్ లిస్టుకు బదిలీ చేశారు.

లారీ ఢీకొని సూపర్ మార్కెట్ ఉద్యోగి మృతి

గుమ్మిడిపూండి: తిరునెల్వేలికి చెందిన పెరియస్వామి(46) తిరువళ్లూర్ జిల్లా తిరునిండ్రవూరులోని సూపర్ మార్కెట్‌లో పనిచేస్తున్నాడు. ఈయన గురువారం ద్విచక్ర వాహనంపై విధులకు బయలుదేరారు. రామదాస్‌పురంలో లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఆవడి పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని వ్యవసాయ కూలీ...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ సమీపం పాండూరుకు చెందిన వాషింగ్టన్(52) వ్యవసాయ కూలీ. ఈయన ద్విచక్ర వాహనంపై బుధవారం రాత్రి తిరువళ్లూర్ బయలుదేరాడు. పాండూరు రోడ్డులో వెళ్తుండగా కారు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఆయన్ను చెన్నై జీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. తిరువళ్లూర్ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లి ఒడి నుంచి జారిపడి శిశువు...

విల్లివాక్కం: తల్లి ఒడి నుంచి జారిపడి శిశువు మృతి చెందింది. ఈరోడ్ జిల్లా అందియూర్ సమీపంలోని కాట్టుప్పాళయం ప్రాంతానికి చెందిన సత్యమూర్తి, ప్రియ దంపతులకు 11 నెలల తేజి అనే ఆడ శిశువు ఉంది. కాట్టుప్పాళయంలోని బంధువు ఇంట శుభకార్యంలో పాల్గొనడానికి బుధవారం భార్య, బిడ్డతో సత్యమూర్తి బైక్‌లో బయలుదేరారు. చెంబులిచ్చాంపాళయం వద్ద పెట్రోల్ పోయించుకోడానికి సత్యమూర్తి బైక్‌ను తిప్పగా ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. తేజి తల్లి ఒడిలో నుంచి జారిపడింది. ప్రియా కూడా కిందపడటంతో గాయాలయ్యాయి. తేజిని చికిత్స నిమిత్తం ఈరోడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ మృతి చెందింది. గోపి ప్రాంతానికి చెందిన డ్రైవర్ పుష్పరాజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

రౌడీషీటర్ దారుణహత్య

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి చిన్నకోట్టకుప్పం ఎంజీఆర్ నగర్‌కు చెందిన అప్పు(24) రౌడీషీటర్. గతేడాది అక్టోబరులో ఓ బేకరీ యజమానిని మామూళ్ల కోసం బెదిరించిన కేసులో అరెస్టయ్యి గత నెల బెయిల్‌పై బయటకు వచ్చాడు. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి అప్పు, కోట్టైమేడు ప్రాంతానికి చెందిన బాలగణేష్, చిన్న ముదలియార్ చావడికి చెందిన చిన్నపిళ్లై కలిసి సందు అమైది నగర్‌లో కూర్చొని ఉండగా అక్కడికి రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చిన 10 మందితో కూడిన ముఠా అప్పుని చుట్టుముట్టి ఆయుధాలతో దాడి చేసి హతమార్చింది. సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. ఐదేళ్ల క్రితం కరువడికుప్పం ప్రాంతానికి చెందిన కొందరితో గొడవ జరిగిందని, ఆ కక్షల కారణంగా హత్య జరిగినట్లు తేలింది. ఇందుకు సంబంధించి ఇద్దరిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వివాహేతర సంబంధం

ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన మహిళ

సెంథిల్‌కుమార్ (పాతచిత్రం)

విల్లివాక్కం, న్యూస్‌టుడే: వివాహేతర సంబంధం నేపథ్యంలో మహిళ, ఆమె ప్రియుడు కలిసి భర్తను హత్య చేసిన ఘటన కరూర్ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మేలపాప్పలయం సమీపం వడక్కుప్పాళయం ప్రాంతానికి చెందిన సెంథిల్ కుమార్(47) ఓ ప్రైవేట్ టెక్స్‌టైల్ కంపెనీలో పనిచేసేవాడు. ఇతనికి భార్య పాండీశ్వరి(49), ఇద్దరు కుమారులున్నారు. పాండీశ్వరి కరూర్‌లోని పారిశ్రామికవాడలో ఉన్న టెక్స్‌టైల్స్ సంస్థలో టైలర్‌గా పనిచేస్తోంది. ఇదిలా ఉండగా ఈమె ఇంటి పక్కనే నివాసం ఉంటున్న నామక్కల్ జిల్లా ఒరువాందూర్‌కు చెందిన వంట మాస్టర్ రాజమాణిక్కంతో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం భర్తకు తెలియడంతో ఇద్దరిని మందలించాడు. ఈ క్రమంలో ఈ నెల 25వ తేదీ రాత్రి సణపట్టి గ్రామంలోని టాస్మాక్ మద్యం దుకాణం సమీపంలోని అటవీ ప్రాంతంలో సెంథిల్ కుమార్ మద్యం తాగుతుండగా అక్కడికి భార్య వెళ్లింది. ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఆ సమయంలో అక్కడికి రాజమాణిక్కం వచ్చాడు. ఇద్దరూ కలిసి బీరు సీసాతో సెంథిల్‌కుమార్ తలపై కొట్టి గొంతును లిమి హత్య చేశారు. అనంతరం పెట్రోల్ బంకు నుంచి డీజిల్ తీసుకొచ్చి సెంథిల్‌కుమార్‌పై పోసి తగులబెట్టారు. ఈ నెల 27వ తేదీ ఉదయం అడవిలోకి వెళ్లిన కొందరు గమనించి వారు కరూర్ పశుపతిపాలయం పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనాస్థలికి చేరుకొని జాగిలం సాయంతో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. సగం కాలిన మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపారు. బుధవారం సాయంత్రం నివేదిక రావడంతో మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. పాండీశ్వరిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించింది. దీంతో రాజమాణిక్కం, పాండీశ్వరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

సీఏ విద్యార్థి ఆత్మహత్య

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ సమీపం ఈక్కాడు సంపత్‌నగర్‌కు చెందిన శరవణగణేష్(24) చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ) కోర్సు చదువుతున్నాడు. కష్టంగా ఉండటంతో బుధవారం రాత్రి ఇంట్లోని పడక గదిలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పుల్లరంబాక్కం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అమ్మమ్మ, ముగ్గురు పిల్లలకు తెగి ఉన్న చేతి మణికట్లు

ప్రాణాపాయ స్థితిలో చికిత్స

వేలూరు, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా ఆంబూరు సమీపం ఇందిరా నగర్‌కు చెందిన దయాళన్, తమిళ్‌సెల్వి భార్యాభర్తలు. వీరికి కుమార్తె పరమేశ్వరి(35) ఉంది. ఈమె భర్త అశోక్‌కుమార్(40) చెన్నైలోని ఓ మందుల దుకాణంలో పనిచేస్తున్నాడు. వీరికి అభినయ(16), దర్శిన్(16) అనే కవలలు, ధనశేఖర్(11) అనే కుమారుడు ఉన్నారు. ఈ ముగ్గురూ ఆంబూరులోని ఓ ప్రైవేటు పాఠశాల్లో చదువుతున్నారు. ఇదిలా ఉండగా అనారోగ్యంతో ఆరేళ్ల క్రితం పరమేశ్వరి మరణించింది. అప్పటినుంచి పిల్లలు అమ్మమ్మ ఇంట్లో ఉంటున్నారు. దయాళన్ బుధవారం రాత్రి ఆలస్యంగా ఇంటికి వచ్చారు. అప్పుడు గ్రౌండ్ ఫ్లోర్‌లోని గదిలో తమిళ్‌సెల్వి, ముగ్గురు పిల్లలు నిద్రిస్తుండటంతో పైఅంతస్తులోని గదికి వెళ్లి నిద్రపోయాడు. తెల్లవారు జామున లేచి కిందికి వచ్చి గది తలుపులు తీసి చూడగా తమిళ్‌సెల్వితో పాటు ముగ్గురు పిల్లల చేతుల మణికట్లు తెగి అపస్మారక స్థితిలో రక్తపు మడుగుల్లో పడి ఉన్నారు. వెంటనే ఇరుగుపొరుగువారి సాయంతో ఆంబూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు వేలూరు సీఎంసీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాణాపాయ స్థితిలో నలుగురు చికిత్స పొందుతున్నారు. ఆంబూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దంత వైద్యశాలలో చోరీ

గిండి, న్యూస్‌టుడే: చెన్నై నొలంబూరు ప్రాంతానికి చెందిన భరద్వాజ్ నాలుగేళ్లగా దంతవైద్యశాల నిర్వహిస్తున్నారు. 21న రాత్రి తాళం వేసి వెళ్లి 22 తెల్లవారుజామున తిరిగి రాగా రూ.7,200 నగదు, వెండి పూజ వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఫిర్యాదు మేరకు నొలంబూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని నెర్కుండ్రానికి చెందిన లక్ష్మణ్, అరుణ్‌కుమార్‌లను అరెస్టు చేశారు. వెండి పూజ సామగ్రి, 2 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు.

కుమారుడిని హత్య చేసిన తండ్రికి జీవిత ఖైదు

ప్యారిస్, న్యూస్‌టుడే: కుమారుడిని హత్య చేసిన తండ్రికి జీవిత ఖైదు శిక్ష పడింది. తూత్తుకుడి జిల్లా కోవిల్పట్టిలో ప్రియాత్తి(53) అనే వ్యక్తి తన కుమారుడు బాలమురుగన్(38)ని 2024లో హత్య చేశాడు. పోలీసులు ప్రియాత్తిని అరెస్టు చేశారు. తూత్తుకుడి కోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో కేసు తుది విచారణ బుధవారం జరిగింది. నేరం రుజువు కావడంతో ప్రియాత్తికి జీవితఖైదు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడి అరెస్టు

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరు నగరంలో ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్న నిందితుడు రాజకుమార్‌ను రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో గురువారం సీఐ నెట్టికంఠయ్య నిందితుడిని చూపి నేరాల వివరాలు వెల్లడించారు. నగరంలో ద్విచక్ర వాహనాల చోరీపై కేసులు నమోదవడంతో వాహనాల తనిఖీ ముమ్మరం చేశాం. అందులో భాగంగా గురువారం స్థానిక చిత్తూరు-యాదమరి కూడలిలో వాహనాల తనిఖీ చేపట్టాం. అదే సమయంలో అనుమానాస్పదంగా వచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా పొంతనలేని సమాధానం చెప్పాడు. ఆపై అతడిని సుదీర్ఘంగా విచారించగా తమిళనాడు రాష్ట్రం గుడియాత్తంకు చెందిన రాజకుమార్‌గా గుర్తించాం. అతడు చిత్తూరు నగరంలో నాలుగు ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు అంగీకరించాడు. అతడు చెప్పిన వివరాల ఆధారంగా రూ.8 లక్షల విలువజేసే నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాం. చోరీ కేసులో అదే ప్రాంతానికి చెందిన పూవరసన్ పరారీలో ఉన్నాడని సీఐ పేర్కొన్నారు. ఈ కేసులో చురుగ్గా పాల్గొన్న ఎస్సై రమేష్, సిబ్బందిని ఆయన అభినందించారు.

6.140 కిలోల బంగారం బిస్కెట్లు స్వాధీనం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కేరళ నుంచి కోయంబత్తూర్‌కు బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు కేజీ చావడి పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ షణ్ముగం నేతృత్వంలో పోలీసులు గురువారం వాళైయారు సరిహద్దులో వాహనాల తనిఖీ చేపట్టారు. అప్పుడు కేరళలోని పాలక్కాడ్ నుంచి కోయంబత్తూర్ వైపు వెళ్తున్న ప్రభుత్వ బస్సును ఆపి ప్రయాణికుల వద్ద సోదా చేశారు. ఓ ప్రయాణికుడి బ్యాగులో బంగారు బిస్కెట్లను గుర్తించారు. అందుకుగాను సరైన పత్రాలు లేకపోవడంతో 6.140 కిలోల బంగారు బిస్కెట్లు స్వాధీనం చేసుకున్నారు. కేరళ రాష్ట్రం, ఎర్నాకుళానికి చెందిన నిపిన్.. తాను వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నానని, కోయంబత్తూర్ ఉక్కడానికి చెందిన సురేశ్ అనే వ్యక్తికి ఇవ్వడానికి తీసుకెళ్తున్నట్లు చెప్పాడు. అతన్ని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం స్వాధీనం చేసుకున్న బంగారం బిస్కెట్లను ఆదాయపన్ను శాఖ అధికారులకు అప్పగించారు.

745 కిలోల పొగాకు ఉత్పత్తులు...

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లా పెరుందురై సమీపం విజయమంగళం టోల్‌గేట్ దగ్గరలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. అటుగా కర్ణాటక రాష్ట్రం నుంచి ఇనుప బీరువాలు, మంచాల లోడుతో కోవై వైపు వెళ్తున్న కంటైనర్ లారీని ఆపి సోదా చేశారు. కంటైనర్‌లోని రహస్య అరలో 745 కిలోల పొగాకు ఉత్పత్తులను గుర్తించారు. డ్రైవరు కర్ణాటక రాష్ట్రం మాండియా జిల్లా కెన్నలూర్ గ్రామానికి చెందిన రవి(30)ని అరెస్ట్ చేశారు. లారీ సహా పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు.

నందనం కళాశాలలో యువతిపై అత్యాచారానికి పాల్పడిన ముగ్గురి అరెస్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై నందనం కళాశాలలో యువతిపై అత్యాచారానికి పాల్పడిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు... నందనం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని క్యాంటీన్‌లో పుదుక్కోట్టైకి చెందిన గుణశేఖర్(56) పనిచేస్తున్నాడు. ఇతను అక్కడే పనిచేస్తున్న అరియలూర్‌కి చెందిన 22ఏళ్ల యువతిని కళాశాల ప్రాంగణంలో అత్యాచారం చేశాడు. బాధితురాలు విషయాన్ని కళాశాలలో ఉన్న కాపలాదారులకు చెప్పింది. వారు బుధవారం పోలీసులకి ఫిర్యాదు చేశారు. కళాశాలకు చేరుకున్న సైదాపేట ఆల్ ఉమెన్ పోలీసులు బాధితురాలిని విచారించారు. ఇదివరకు క్యాంటీన్ యజమాని సెల్వం, అతని స్నేహితుడు కార్తీక్ కూడా అత్యాచారానికి పాల్పడినట్లు తేలింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సెల్వం, కార్తీక్, గుణశేఖర్‌ను అరెస్టు చేశారు.

ఎస్సైపై దాడి చేసిన డీఎంకే కౌన్సిలరు...

వేలూరు: వేలూర్ జిల్లా వేలూర్ దక్షిణ పోలీసు స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసులు గస్తీ నిర్వహించారు. రైల్వేగేటు ప్రాంతానికి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ దాము తన స్నేహితులు కొందరితో కలిసి మద్యం తాగుతుండగా ఇళ్లకు వెళ్లాలని వారికి పోలీసులు సూచించారు. దీంతో దాము, అతని స్నేహితులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఓ దశలో ఆగ్రహించిన దాము సబ్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ చెంపపై కొట్టాడు. దీంతో పోలీసులు గురువారం దామును అరెస్టు చేసి జైలుకు తరలించారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ రైల్వేస్టేషన్ వద్ద పోలీసులు గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి సంచుల్లో సోదా చేసి 8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాకు చెందిన జగత్ బత్రా, రాజస్థాన్‌కు చెందిన నరేష్‌కుమార్‌ని అరెస్టు చేశారు.

చోరీ కేసులో అన్నదమ్ములు...


ముకేశ్, కన్నన్

అన్నానగర్: చెన్నై మధురవాయల్ సోక్కనాథన్ నగర్‌కు చెందిన ఆంథ్రోనియన్ అవస్‌మస్ ఉద్యోగ రీత్యా ప్రస్తుతం బెంగళూరులో ఉంటున్నారు. చెన్నైలో ఉండే ఆయన తల్లిదండ్రులు వారి స్వస్థలమైన నాగర్‌కోయిల్ వెళ్లారు. మేనమామ జస్టిస్ సేవియర్ జేమ్స్ అప్పుడప్పుడూ వెళ్లి తాళం వేసిన ఇంటిని చూసి వస్తుంటారు. ఈ క్రమంలో ఈనెల 13వ తేదీ వెళ్లి చూడగా తాళం పగులగొట్టి ఉంది. లోనికెళ్లి చూడగా బీరువాలోని 125 గ్రాముల బంగారు ఉంగరాలు, 9 జతల చెవిపోగులు, 39 బంగారు నాణేలు, రూ.3 లక్షల నగదు చోరీ జరిగినట్లు గుర్తించి మధురవాయల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేసి చోరీకి పాల్పడిన తిరువళ్లూర్ జిల్లా కాక్కలూరుకు చెందిన అన్నదమ్ములు ముకేశ్, కన్నన్‌ని బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి 49.5 గ్రాముల బంగారు గొలుసు, చెవిపోగులు, ఓ డాలర్, ఓ ఉంగరం రూ.25,000 నగదు, చోరీ డబ్బుతో కొన్న బైక్, వారి స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరిని కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

ఏటీఎంలలో వినూత్నంగా చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు...


వీర్‌భగతూర్, అమర్ సింగ్

అన్నానగర్: చెన్నై తండయార్‌పేటకు చెందిన మోసిన్ అనే వ్యక్తి ఏటీఎం కేంద్రాల ఎగ్జిక్యూటివ్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా కొందరు వ్యాసార్పాడిలోని ఎస్‌బీఐ ఏటీఎంలో డబ్బులు బయటకు వచ్చే చోట టేపు అంటించి డబ్బులు రాకుండా చేసి వినియోగదారులు వెళ్లిపోగానే నగదు చోరీకి పాల్పడుతున్నారని మోసిన్‌కు సమాచారం అందింది. దీంతో ఆయన వ్యాసార్పాడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఫుటేజీలు పరిశీలించి చోరీలకు పాల్పడుతున్న వీర్‌భగతూర్, అమర్ సింగ్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.16,000 నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరిని కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

పరిశీలన

దండిగా ఉన్నా.. మొండిగా వదిలేసి

- నిధులు పెంచినా పూర్తి చేయని గుత్తేదారులు
- అసంపూర్తిగా ఆయుష్మాన్‌భవ కేంద్రాల నిర్మాణాలు

☛ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన నిర్మాణాలు మందకొడిగా సాగుతున్నాయి. అక్కుపల్లిగో కవరం, యర్రమళ్ల (నాచు గుంట), గోపినాథపట్నంలో పునాది దశను దాటలేదు. నాచు గుంట, గోపినాథపట్నంలో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. నారాయణపురం-1, కైకరం-1 భవన నిర్మాణాలు పూర్తై ఏడాది దాటినా వినియోగంలోకి తీసుకురాలేదు.

యర్రమళ్లలో పునాది దశలో నిలిచిన నిర్మాణం ఇది

ఏలూరు అర్‌ఆర్ పేట, ఉంగుటూరు, కొయ్యలగూడెం గ్రామీణ-న్యూస్‌టుడే: గ్రామాల్లోని ప్రతి ఇంటికీ వైద్య సేవలందించాలన్న లక్ష్యంతో.. ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మించారు. జిల్లాలో ఈ కేంద్రాల తలుపులు తెరుచుకోవడం లేదు. సర్వేల పేరిట సిబ్బంది కేంద్రాల వైపు కన్నెత్తి చూడటం లేదు. కొన్నిచోట్ల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచి అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా గ్రామీణులు ఆర్‌ఎంపీలను ఆశ్రయించి ఒళ్లు గుల్ల చేసుకొని.. చేతి చమురు వదిలించుకుంటున్నారు.

వైకాపా ప్రభుత్వ హయాంలో సచివాలయాలకు అనుసంధానంగా వైఎస్సార్ హెల్త్ క్లినిక్ పేరిట ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాలు చేపట్టింది. ఒక్కో భవనానికి తొలుత రూ.14.95 లక్షలు మంజూరు చేసింది. ఆపై గుత్తేదారుల ఒత్తిడితో రూ.17.50 లక్షలకు పెంచింది. ఆ మొత్తం చాలకపోవడంతో మరో రూ.3.30 లక్షలు ఇచ్చేందుకు అంగీకరించింది. మొత్తమ్మీద భవనానికి రూ.20.80 లక్షలు వెచ్చించింది.

జిల్లా సమాచారమిలా..	
పీహెచ్‌సీలు	62
ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు	271
పూర్తయినవి	89

కొయ్యలగూడెం మండలం గవరవరంలోని అద్దె భవనంలో వైద్యుడు రోగిని పరీక్షిస్తున్న దృశ్యమిది. అరకొర వసతులున్న భవనంలో సేవలందించేందుకు వైద్యులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు.

ఇరుకు గదుల్లో.. నరేగా పద్దు కేంద్రం విడుదల చేస్తున్న నేపథ్యంలో.. ఆ కేంద్రాలకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌గా పేరు మార్చింది. ఈ నిర్మాణాలు కొన్నిచోట్ల పునాది దశ దాటలేదు. ఇంకొన్ని అసంపూర్తిగా నిలిచిపోయాయి. 128 భవన నిర్మాణాలను పూర్తి చేసేందుకు జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు రూ.20.73 కోట్లు మంజూరయ్యాయని పీఆర్ ఎస్‌ఈ రమేశ్ తెలిపారు.

ప్రకృతి వ్యవసాయమే రేపటి మార్గం

రైతులకు ప్రకృతి వ్యవసాయమే రేపటి మార్గమంటూ ఆ సాగు విభాగం జిల్లా ప్రతినిధులు సూచిస్తున్నారు. ఈ సాగును పెంచే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 47 మంది ఐసీఆర్పీలకు పెదవేగి మండలం అంకన్నగూడెంలో గురువారం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి సాగు చేస్తున్న ఏటీఎం(ఎనీ టైమ్ మనీ) మోడల్ క్షేత్రం తదితరాల గురించి వివరించారు. **- న్యూస్‌టుడే, పెదవేగి(పెదపాడు)**

విత్తనం మొలకెత్తక లబోదిబో

కంపెనీ మోసాలపై రైతులు గరంగరం

ఈనాడు-ఏలూరు, న్యూస్‌టుడే-కొయ్యలగూడెం గ్రామీణ: విత్తన కంపెనీల మోసాలపై కొరడా ఝుళిపించాల్సిన వ్యవసాయశాఖ చోద్యం చూస్తోంది. తాజాగా కొయ్యలగూడెం మండలం పొంగుటూరు, గవరవరం, కన్నాయగూడెం గ్రామాల్లో ఓ విత్తన కంపెనీ కొందరు రైతులకు సరఫరా చేసిన మొక్కజొన్న విత్తనం మొలకెత్తలేదు. ఒకటీ అర మొలకెత్తినా అది దిగుబడి రాకుండానే ఎండిపోయి లబోదిబోమంటూ రైతులు పొలాలు దున్నేసుకుంటున్నారు. అయితే ఒప్పందం ప్రకారం పంట విక్రయించే దాకా వేచి ఉండాలి. మధ్యలో ఎలా దున్నేస్తారు? కంపెనీకి డబ్బులు చెల్లించాలని విత్తన కంపెనీ ప్రతినిధులు రైతులను పట్టుబడుతున్నారు. అసలు విత్తనం నాటే దశ నుంచి సాగు దాకా సలహాలు, సూచనలిస్తామని ఒప్పందం చేసుకుని తీరా పట్టించుకోలేదని కర్షకులు చెబుతున్నారు. విత్తనాలు మొలకెత్తక రైతులు నష్టపోతే వారినే డబ్బులు అడగుతారా అని వామపక్ష రైతు సంఘాలు జోక్యం చేసుకుంటే కంపెనీ ప్రతినిధులు వెనక్కి తగ్గారు.

చర్యలకు మీనమేషాలు.. విత్తన కంపెనీల మోసంపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులతో పాటు వ్యవసాయ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేయాలి. కంపెనీలిచ్చే బహుమతులకు ఆశపడి చివరకు రైతులను నోరుమెదపనీయకుండా ఇటు కంపెనీ, అటు రైతులకు మధ్య దళారిగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలను వ్యవసాయాధికారులు మూటగట్టుకున్నారు.

మంత్రి, ఎమ్మెల్యే ఆదేశాలకు విలువేదీ?.. టి.నరసాపురం, జీలుగుమిల్లి మండలాల్లో రైతులకు నాణ్యత లేని మొక్కజొన్న విత్తనాలు అంటగట్టి కంపెనీలు మోసగించాయి. అసలు కంపెనీలు రైతులతో కాకుండా వ్యవసాయ శాఖతో పంట గ్యారెంటీపై ఒప్పందం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు గతంలో డీఆర్సీ సమావేశంలో సూచించారు. దీనిపై మంత్రి పార్థసారథి జోక్యం చేసుకుని నూజివీడులో కూడా ఇలానే రైతులను మోసగించారని ఇకపై విత్తన కంపెనీలు రైతులతో కాకుండా వ్యవసాయశాఖతో ఒప్పందాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిని అమలు చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మనోహర్ అధికారులకు చేసిన సూచనలు మాటలకే పరిమితమయ్యాయి.

కొయ్యలగూడెం మండలంలో మొక్కజొన్న విత్తనాలు మొలకెత్తని విషయం మాదృష్టికి వచ్చింది. దీనిపై సరఫరా చేసిన కంపెనీకి తాకీదులిచ్చి వివరణ కోరతామని వ్యవసాయ శాఖ కేఆర్‌పురం ఏడీ బుజ్జిబాబు తెలిపారు.

నేడూ రేపూ కోకో రాష్ట్రస్థాయి సదస్సు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరులో శుక్ర, శనివారాల్లో నిర్వహించే కోకో రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాజా నాయక్ ఒక ప్రకటనలో కోరారు. మంత్రి అచ్చెన్నాయుడు, ఉద్యానవనశాఖ ఉన్నతాధికారులు, ఉద్యాన విభాగానికి చెందిన జాతీయ సంస్థల డైరెక్టర్లు, అధిపతులు, పరిశోధనాసంస్థల, జాతీయబ్యాంకుల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. కోకో సాగు విస్తరణ అభివృద్ధి, నాణ్యత ప్రమాణాలు, ప్రాసెసింగ్, ఆధునిక సాగు విధానాలు తదితర అంశాలపై చర్చించడం జరగుతుందని వివరించారు.

గనుల శాఖ, విజిలెన్స్ ఏడీగా వెంకటరత్నం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా గనుల శాఖ, విజిలెన్స్ సహాయ సంచాలకులుగా వెంకటరత్నం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆరు నెలలుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. అమరావతిలోని గనులశాఖ ప్రధాన కార్యాలయంలో పనిచేసిన వెంకటరత్నం ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు.

బ్రహ్మాండ నాయకా.. అభయ ప్రదాయకా

అంతర్వేదిలో కనులపండువగా రథోత్సవం

న్యూస్‌టుడే, అంతర్వేది, మామిడికుదురు: అంతర్వేది లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం గురువారం భక్తజన కోలాహలం నడుమ అట్టహాసంగా సాగింది. ఆలయం నుంచి పల్లకిలో తీసుకొచ్చిన స్వామి, అమ్మవార్ల కల్యాణమూర్తులను మధ్యాహ్నం 3.05 గంటలకు రథంపై కొలువుదీర్చి అర్చకులు, వేదపండితులు విశేషార్చనలు చేశారు. స్వర్ణాభరణ అలంకరణలతో శ్రీదేవి, భూదేవిలతో ఆసీనులైన స్వామివారు భక్తులకు అభయ ప్రదానం చేశారు. భక్తులు రెట్టించిన ఉత్సాహంతో రథాన్ని లాగుతూ స్వామి దివ్య నామస్మరణలతో పరుగులు తీయించారు. 4.15 గంటలకు స్వామివారి సోదరి అశ్వరూఢాంబిక(గుర్రాలక్కమ్మ) ఆలయం వద్దకు వెళ్లాక అమ్మవారికి సంప్రదాయబద్ధంగా చీర, సారె సమర్పించారు.

సముద్ర స్నానాలు చేస్తున్న భక్తజనం

అక్కడ్నించి తిరిగి బయల్దేరిన రథయాత్ర సాయంత్రం 5.40 గంటలకు 16 కాళ్ల మండపం వద్దకు చేరుకోవడంతో మనోహర ఘట్టం పరిపూర్ణమైంది. పొడవునా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటైంది. వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు వేకువజాము నుంచి సముద్ర స్నానాలు చేసి గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.

నేటి ఉత్సవాలు
- సాయంత్రం 4 గంటలకు గజవాహన సేవ
- 5.30 గంటలకు స్వామి వారి ఆలయ శుద్ధి
- రాత్రి 7 గంటలకు అన్న పర్వత మహా నివేదన
- 8 గంటలకు పొన్నవాహన సేవ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: లక్ష్మీదేవి, కనకవల్లీదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు నేత్రపర్వంగా ప్రారంభమయ్యాయి. ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురం సుందరగిరిపై ఆలయ అర్చకులు గురువారం శాస్త్రోక్తంగా వేడుకలు ప్రారంభించారు.

పెండ్లి కుమారుడిగా లక్ష్మీనరసింహుడు

సుందరగిరిపై నేత్రపర్వంగా కల్యాణ మహోత్సవాలు

ఉదయం స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలుగా ముస్తాబు చేశారు. అనంతరం పచ్చిపూలతో సుందరంగా అలంకరించిన మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను కొలువుదీర్చారు. వేలాది మంది భక్తులు ఈ ఆధ్యాత్మిక ఘట్టాన్ని కనులారా వీక్షించారు. ఆలయ ఈవో భద్రాజీ, ఏఈవో దుర్గారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీగా తరలి వచ్చిన భక్తులతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. సాయంత్రం ఆలయం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

నూజివీడులో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్న మంత్రి పార్థసారథి, కూటమి కార్యకర్తలు

మహా పాపం నిజం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: తిరిదే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపి అపవిత్రం చేసి. .భక్తుల మనోభావాలను దెబ్బతీసిన మాజీ ముఖ్యమంత్రి జగన్, వైకాపా నాయకులు స్వామికి క్షమాపణలు చెప్పి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని తెదేపా ఏలూరు జిల్లా తెదేపా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బడేటి చంటి కోరారు. గురువారం ఏలూరు రామచంద్రరావుపేటలో 'మహా పాపం నిజం' పేరిట ఎమ్మెల్యే చంటి, భాజపా జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిశోర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొని భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వేద పండితుల సమక్షంలో సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర మాలల ఆర్థిక సంస్థ డెరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏఎంసీ ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఆలయ ఛైర్‌పర్సన్ పాలడుగు వెంకట రమాదేవి పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నాయకులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

మంత్రిచే ఆలయ సంప్రోక్షణ.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: వెంకటాచల స్వామి దేవస్థానంలో ఆలయ సంప్రోక్షణ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం మంత్రి కొలుసు పార్థసారథి నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని నీటితో కడిగి శుభ్రంగా తుడిచారు. ధ్వజ స్తంభానికి పవిత్ర జలంతో సంప్రోక్షణ చేశారు. అంతకు ముందు నూజివీడులో స్త్రీ శక్తి భవనం నుంచి వేంకటేశ్వరస్వామి కోవెల వరకు కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి మంత్రి పాదయాత్ర చేశారు.

ఏలూరులో ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే బడేటి చంటి, నాయకులు

మళ్లీ కొబ్బరి ధరహాసం!

వెయ్యి కాయలు రూ. 20 వేలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: రెండు నెలల తర్వాత మళ్లీ కొబ్బరికి గిరాకీ పెరిగింది. గతేడాది నవంబరులో వెయ్యి కాయల ధర రూ. 23 వేలు పలుకగా డిసెంబరు నాటికి ఒక్కసారిగా రూ. 12 వేలకు పడిపోయింది. మాఘమాసం ఆరంభం కావడంతో మళ్లీ నెమ్మదిగా ధర పెరుగుతూ వస్తూ ప్రస్తుతం రూ. 20 వేలకు చేరింది. చిన్నసైజు కాయలను కూడా కొన్ని ప్రాంతాల్లో వ్యాపారులు రూ.19 వేలకు కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా దిగుబడులు తగ్గగా వచ్చే మే నెల నాటికి ఊపందుకుంటాయని రైతులు చెబుతున్నారు. ప్రస్తుత ధర శివరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు నికరంగా కొనసాగే అవకాశం ఉందని యలమంచిలికి చెందిన వ్యాపారి కాసా సత్య తెలిపారు. ఈ నేపథ్యంలో ధర మరింత పెరుగుతుందనే ఆశాభావంతో కొందరు రైతులు కాయలను రాశుల్లో నిల్వ చేస్తున్నారు. పాలకొల్లు కేంద్రంగా మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, పంజాబ్ తదితర రాష్ట్రాలకు నిత్యం 50 లారీల సరకు ఎగుమతి అవుతోంది.

ముగిసిన జేఈఈ మెయిన్స్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలు ముగిశాయి. గురువారం ఏలూరు సమీపంలోని సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన పరీక్షకు 150 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 96 మంది హాజరయ్యారు. సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన పరీక్షకు 170 మందికిగాను 124 మంది హాజరయ్యారు.

చింతలపూడి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్(పీపీపీ) కార్యక్రమం ఏర్పాటు చేసింది. విద్యుత్తు సంస్థల పనితీరుపై ప్రతి నెలా నివేదిక తెప్పించుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా.. లేదా అని తెలుసుకొని అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటోంది. డిస్కం పరిధిలోని అన్ని జిల్లాల్లో పనితీరును మెరుగుపరిచేందుకు.. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేలా ఏపీఎస్పీడీసీఎల్ అడుగులు వేస్తోంది. ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్నారు.

సమస్య మీది.. పరిష్కారం మాది

విద్యుత్తు శాఖ జనబాట

☆ ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ల పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లో 'కరెంటోళ్ల జన బాట' పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది పర్యటించి వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని అక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. డిసెంబరు 23న ఈ కార్యక్రమం ప్రారంభం కాగా ప్రజల నుంచి స్పందన బాగానే లభిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా ? నాణ్యమైన విద్యుత్తు అందుతుందా? తదితర విషయాలను ప్రజల నుంచి ఆరా తీస్తున్నారు.

సమస్యల పరిష్కారం..క్షేత్రస్థాయిలో వచ్చిన ఫిర్యాదుల్లో ఎక్కువగా 11 కేవీ, 33 కేవీ లైన్ల కిందకు ఉన్నాయని.. ప్రమాదకరంగా నియంత్రికలు, ఒరిగిన స్తంభాలు వంటి సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి. స్తంభాలు సరిచేయడం, విరిగిన వాటిని మార్చటం, వేలాడుతున్న తీగలను సరిచేయటం, తక్కువ ఎత్తులో ఉన్న నియంత్రికలను ఎత్తులోకి ఏర్పాటు చేయటం వంటి పనులు చేయాలని కొందరు వినియోగదారులు అడుగుతున్నారు. అయితే కొన్ని చోట్ల తూతూమంత్రంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. 'విద్యుత్తు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో సమస్యలను అధికారులు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు' అని ఏలూరు ఎస్ఈ సాల్మన్‌రాజ్ తెలిపారు.

కార్యక్రమం పేరు: కరెంటోళ్ల జనబాట
ప్రారంభం: డిసెంబరు 22 నుంచి
సమయం: మూడు నెలల పాటు

ఉమ్మడి జిల్లాలో..	
మొత్తం గృహ కనెక్షన్లు	12.54లక్షలు
వాణిజ్య కనెక్షన్లు	1.53లక్షలు
వ్యవసాయ	1.04లక్షలు
ఆక్వా రంగంలో	22,150
పరిశ్రమలకు సంబంధించి	1.64 లక్షలు

ఇటు చూడండి!

ఒరిగిపోయిన విద్యుత్తు స్తంభం

ఏలూరు నుంచి భీమడోలు వెళ్లే 16వ నంబరు జాతీయ రహదారిలో పలుచోట్ల ఇనుప రెయిలింగ్ ఊడిపోయింది. సర్వీసు రహదారి పక్కనున్న కాలువలపై సిమెంట్ మూతలు శిథిలమయ్యాయి. విద్యుత్తు స్తంభాలు కొన్నిచోట్ల ఒరిగిపోతున్నాయి. ఏళ్లు గడుస్తున్నా వీటికి మరమ్మతులు చేపట్టడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- ఈనాడు, ఏలూరు**

ఏలూరు నగర పరిధిలో ఊడిపోయిన రెయిలింగ్

నిప్పులు చెరిగిన బౌలర్లు
స్థలాలుంటే.. ఆలయాల నిర్మాణానికి సాయం
6లో

వీర వనితలూ సలాం!

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: వీర వనితల త్యాగాలు చిరస్మరణీయమని బాలోత్సవం రాష్ట్ర సమన్వయకర్త మురళీకృష్ణ అన్నారు. ఆ సంస్థతోపాటు ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం సంయుక్తాధ్వర్యంలో గురువారం నగరంలో ప్రదర్శన నిర్వహించారు. ఏలూరులో కొనసాగుతున్న గంగానమ్మ జాతర సందర్భంగా స్థానిక సురేశ్‌చంద్ర బహుగుణ పోలీసు పాఠశాలలో వీర వనితల జీవితాలతో కూడిన ప్రదర్శనలిచ్చారు.

WANTED
మా సంస్థ యందు పని చేయుటకు అనుభవం మరియు అర్హత కలిగినవారు సంప్రదించగలరు. అనుభవాన్ని బట్టి తగిన జీతం ఇవ్వబడును.
1. రిఫైనరీ ఆపరేటర్లు - 5 (ITI or Diploma)
2. ఇండస్ట్రియల్ వెల్ఫేర్ ఆఫీసరు - 1
నవభారత్ లిమిటెడ్, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, సెల్: 83329 95715

8 ఇసుక రేవులకు అనుమతులు

అన్నీ గిరిజన, బోట్స్‌మెన్ సొసైటీలకు అప్పగింత

జంగారెడ్డిగూడెం, కుక్కునూరు, పోలవరం, న్యూస్‌టుడే: జిల్లాలో 8 ఇసుక రీచ్‌లకు డీఎల్ఎస్సీ(జిల్లా స్థాయి ఇసుక కమిటీ) అనుమతులు మంజూరు చేసింది. ఈ రీచ్‌లలో తవ్వకాలన్నీ గిరిజన, బోట్స్‌మెన్, శాండ్ వర్కర్స్ సొసైటీలకు అప్పగించారు. వారి పర్యవేక్షణలో తరలించేందుకు కొత్త ఇసుక విధానం - 2024 ద్వారా అనుమతులు మంజూరు చేశారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 5 రీచ్‌లు గిరిజన సొసైటీలకు కేటాయించగా, పోలవరం మండలంలోని మూడు రీచ్‌లను బోట్స్‌మెన్, శాండ్ వర్కర్స్ సొసైటీలకు కేటాయించారు.

ప్రారంభానికి సన్నాహాలు.. అనుమతుల జారీతో రేవుల నుంచి ఇసుక తవ్వకాలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకూ దాచారం రేవు నుంచి తవ్వకాలకు ఏర్పాట్లు చేశారు. వింజరం, ఇబ్రహీంపేట, రుద్రంకోట వద్ద పనులు ప్రారంభం కావాల్సి ఉంది. పోలవరం మండలంలోని మూడు రీచ్‌లు రీష్లిప్టేషన్ పాయింట్లు కాగా, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 5 రీచ్‌లు ఓపెన్ పాయింట్లు.

పోలవరంలో అడ్డంకి.. గుటాల, గూటాల 1, పట్టిసీమ రేవులకు అనుమతులిచ్చారు. ఈ మూడు రీచ్‌లను కూడా బోట్స్‌మెన్, శాండ్‌వర్కర్స్ సొసైటీలకు కేటాయించారు. అయితే ఇక్కడ మైనింగ్ అధికారుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రేవులు ప్రారంభించేందుకు పీసా గ్రామసభలు తీర్మానం కోరుతున్నాయి. అయితే సొసైటీలు మాత్రం ఇవి నాన్‌షెడ్యూల్ ఏరియా అయినందున పీసా చట్టం అనుమతులు అవసరం లేదంటున్నాయి. జిల్లా స్థాయి అధికారులు కూడా ఆ మూడు రీచ్‌లు నాన్‌షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్నట్లు ధ్రువీకరించారు. అయినా అధికారులు పీసా తీర్మానాలు కోరుతుండటంతో, అక్కడ రీచ్‌ల ఏర్పాటులో ఆలస్యం జరుగుతోంది.

కుక్కునూరు మండలం దాచారంలో ఇసుకరీచ్ పనులు

మండలాల వారీగా రీచ్‌ల్లో తవ్వకం (క్యూబిక్ మీటర్లలో)	
దాచారం	41,685
వింజరం	49,100
ఇబ్రహీంపేట	49,389
రుద్రంకోట 1	49,600
రుద్రంకోట2	49,000
గుటాల	10,000
గూటాల 1	10,000
పట్టిసీమ	20,000
మొత్తం	2,78,774

రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కిటకిట

అదనపు భారం పడకుండా అప్రమత్తం

ఈనాడు డిజిటల్, భీమవరం, పెంటపాడు, న్యూస్‌టుడే బృందం: భూములు, స్థలాల మార్కెట్ విలువలు పెంచి ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో గత రెండు రోజుల నుంచి రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. రాత్రి 8 గంటల తర్వాత కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద సందడి నెలకొంది. వైకాపా మాదిరిగా ఎడాపెడా పెంచకుండా ప్రజల నుంచి పెంపుదలపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించి అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం విలువలు పెంచింది. పెంచిన విలువల ప్రకారం ఒకటో తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు జరగనుండటంతో ఆ ధరల భారం పడకుండా చాలా మంది అప్రమత్తమయ్యారు. గురువారం భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, సజ్జాపురం, పెనుగొండ, నరసాపురం, ఇతర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడాయి. సగటున ప్రతి కార్యాలయ పరిధిలో సాధారణ రోజుల కన్నా 6 నుంచి 25 డాక్యుమెంట్లు అదనంగా రిజిస్ట్రేషన్లు సాగాయి. తాడేపల్లిగూడెంలో సరాసరిన 70 రిజిస్ట్రేషన్లు జరిగితే బుధ, గురువారాల్లో 100కి పైగా, తణుకులో 20 నుంచి 35కి, పెనుగొండలో అయిదులోపు ఉంటే 25కిపైగా పెరిగాయి. మరో రెండు రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని, కక్షిదారులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు.

గతేడాది ఏప్రిల్ నుంచి ఈనెల 24 వరకు
మొత్తం రిజిస్ట్రేషన్లు 78,273
వచ్చిన ఆదాయం రూ.345 కోట్లు

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు
శుభాకాంక్షలు తెలపండి


మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీస్‌లో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు.
ఆకాంక్షించండి... వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు...
తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు.
80080 12494

(c) eenadu

తపాలా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

సత్కారం పొందిన అధికారులు, సిబ్బందితో సంతోష్ నేత

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: తపాలా శాఖ పొదుపు, జీవిత బీమా పథకాలను ఉద్యోగులంతా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తపాలా సేవల ఆంధ్రప్రదేశ్ సర్కిల్ డైరెక్టర్ కె. సంతోష్ నేత సూచించారు. తపాలా పొదుపు, జీవిత బీమా పథకాలపై గురువారం ఏలూరు జిల్లా పరిషత్తు కార్యాలయంలోని సమావేశ ప్రాంగణంలో ఏలూరు తపాలా సూపరింటెండెంట్ ఎస్.విజయ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం డివిజన్ల తపాలా సిబ్బందికి పలు పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్యాలు సాధించిన ఉద్యోగులను సత్కరించారు. వచ్చే నెల 18, 19, 20 తేదీల్లో జరిగే మెగా తపాలా జీవిత బీమా ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. భీమవరం డివిజన్ సీనియర్ తపాలా సూపరింటెండెంట్ కె.హరికృష్ణ ప్రసాద్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఏవీ సురేశ్ కుమార్, తాడేపల్లిగూడెం సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాసు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

స్థలాలుంటే.. ఆలయాల నిర్మాణానికి సాయం

తితిదే శ్రీవాణి నిధుల నుంచి మంజూరు

కలిదిండి, ముదినేపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలు చేసుకోవాలని ఉన్నా అది ఆర్థిక భారంతో కూడుకోవడంతో వాటి నిర్మాణానికి వెనుకడుగు వేస్తున్నారు. అయితే గ్రామగ్రామాన ప్రజల్లో భక్తి భావానికి తోడు శాంతి సామరస్యాలు వృద్ధి చెందేలా తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) వాటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించనుంది. స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు వీటి కోసం స్థలం కేటాయిస్తే తక్షణ సాయం మంజూరు కానుంది. నిర్మాణానికి ఇచ్చే స్థలాన్ని బట్టి రూ.20 లక్షల వరకు సాయం అందుతుంది.

స్థల లభ్యతకు అనుగుణంగా నిధులు.. ఆలయానికి అందజేసే స్థలానికి అనుగుణంగా నిధులు మంజూరు చేస్తారు. నిర్మాణం చేసే స్థలం, గ్రామం తదితర వివరాలు పేర్కొంటూ దేవాదాయశాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. స్థానిక ఎమ్మెల్యే అనుమతితో మాత్రమే ఇవి మంజూరవుతాయి. దాతలు సైతం ముందుకు వచ్చి స్థలాలు, జీపీఎస్ ఫొటోలతో శాసనసభ్యుల లేఖ జత చేసి పంపించాలి. గ్రామ కంఠాల్లోని స్థలాలకు ప్రాధాన్యం లభిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో ఇవి నిర్మించాల్సి ఉంది. వేంకటేశ్వరుడు, రాముడు, శివుడు, గ్రామ దేవతల ఆలయాలను ఈ పథకంలో నిర్మించుకోవచ్చు. తితిదే శ్రీవాణి ట్రస్టు నిధులతో నిర్మాణాలు చేస్తారు. అయిదు సెంట్లు స్థలం చూపితే రూ.10 లక్షలు, ఎనిమిది సెంట్లకు రూ.15 లక్షలు, 10 సెంట్లకు రూ.20 లక్షలు నిధులు మంజూరు చేస్తారు.

చక్కటి అవకాశం.. తితిదే అందిస్తున్న సహకారంతో ప్రతి గ్రామంలోనూ ఆలయం నిర్మించుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు తితిదే నుంచి ఎటువంటి సహకారం పొందని ప్రతి గ్రామంలోనూ ప్రజలు సద్వినియోగపరచుకోవడానికి చక్కటి అవకాశం. స్థానిక ఎమ్మెల్యే సిఫారసు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల్లో నిర్మాణం సగంలో ఉన్న ఆలయాల కోసం వచ్చాయి. వాటికి వర్తించదు, అయినా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తాం. **- కూచిపూడి శ్రీనివాసరావు, దేవాదాయశాఖ జిల్లా సహాయ కమిషనర్**

రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్‌లో హీల్ విద్యార్థుల సత్తా

ప్రతిభ చాటిన విద్యార్థులతో సత్యప్రసాద్, సంస్థ ప్రతినిధులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్‌లో ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ అంధ పాఠశాల విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రిన్సిపల్ యార్లగడ్డ లతా చౌదరి తెలిపారు. ఈ నెల 27న నెల్లూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో 100మీ పరుగు పందెంలో జి.సునీత ప్రథమ స్థానం పొంది బంగారు పతకం, షాట్‌పుట్‌లో వెండి పతకం సాధించిందని, 500 మీ పరుగు పందెంలో కె.సునీల్ ద్వితీయ స్థానంతో రజత పతకం, 5 కి.మీ పరుగు పందెంలో సీహెచ్ ప్రవీణ్ రెండో స్థానంలో రజత పతకం, లాంగ్ జంప్‌లో కాంస్య పతకం సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపకుడు డా.కోనేరు సత్య ప్రసాద్, డైరెక్టర్ మణి, కోచ్‌లు నాగరాజు, శ్రీనివాసరెడ్డి, అంధ పాఠశాల ఇన్‌ఛార్జి కె.అబ్రహం తదితరులు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ప్రత్యేక రైళ్ల సేవల పొడిగింపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ కారణంగా ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి ఒకటిన విశాఖపట్నం-ఎస్ఎంవీటీ బెంగళూరు (08581) రైలు, 2న ఎస్ఎంవీటీ బెంగళూరు-విశాఖపట్నం (08582) రైలు నడపనున్నట్లు పేర్కొన్నారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025
Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-I (జూనియర్స్)
మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x తెలంగాణ టైగర్స్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x తెలంగాణ టైగర్స్

వస్తోంది.. క్వాంటమ్ సాంకేతిక విప్లవం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రానున్న రోజుల్లో క్వాంటమ్ సాంకేతిక విప్లవం రాబోతుందని యువత దీనిని అందిపుచ్చుకోవాలని సీఎస్ఐఆర్ ఎన్‌పీఎల్ విశ్రాంత శాస్త్రవేత్త జి.భగవన్నారాయణ తెలిపారు. ట్రిపుల్ ఐటీలో క్వాంటమ్ కంప్యూటర్ వర్క్ షాపు మూడో రోజైన గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా భగవన్నారాయణ మాట్లాడుతూ క్వాంటమ్ సర్క్యూట్ ప్రోగ్రామింగ్‌పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ అశ్వంత్ బాబు, కన్వీనర్ జి.దుర్గాబాబు, యు.పావని, పి.వినోద్, ఎ.బ్రహ్మాస్వాములు, ఎ.సుధీర్‌కుమార్ మాట్లాడారు. పలువురు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆందోళన బాట

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 30 నుంచి ఆందోళన బాట పట్టనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారాయణ, పవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో 30న తహసీల్దార్లకు వినతి పత్రాలు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 10న కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శనలు, 25న విజయవాడలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఎస్టీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉద్యమ కార్యాచరణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

నేడు శాంతి ప్రదర్శనలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 30న ఉమ్మడి జిల్లాలోని గాంధీ మండపాలు, విగ్రహాల వద్ద శాంతి ప్రదర్శనలు, సర్వమత ప్రార్థనలు నిర్వహించనున్నట్లు ఏపీ గాంధీ స్మారక నిధి ప్రతినిధి ఇందుకూరి ప్రసాద రాజు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విద్యా సంస్థల్లో సత్యం, అహింసా మార్గాలను అనుసరించాలని, మద్యపానం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలని కోరారు.

తాడేపల్లిగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుపై అధ్యయనం

ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం

ఈనాడు, దిల్లీ: తాడేపల్లిగూడెంలో విమానాశ్రయం నిర్మాణానికి ఉన్న అవకాశాలపై అధ్యయనం(ప్రీ ఫీజిబులిటీ స్టడీ) చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెలలో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)ను కోరినట్లు కేంద్ర పౌర విమానయానశాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ తెలిపారు. ఇందుకోసం రాష్ట్రప్రభుత్వం నుంచి స్థల వివరాలు కోరినట్లు చెప్పారు. ఆయన లోక్‌సభలో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు ఈ మేరకు సమాధానం ఇచ్చారు. ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తిమేరకు ఏఏఐ ఇప్పటికే కుప్పం, శ్రీకాకుళం, ఒంగోలులో ప్రీ ఫీజిబులిటీ స్టడీ పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ మూడుచోట్ల విమానాశ్రయాల నిర్మాణానికి అవసరమైన స్థల అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్స్ విధానం కింద పౌరవిమానయాన శాఖకు ప్రతిపాదనలు సమర్పించిందని చెప్పారు. ప్రస్తుతం అవి పరిశీలనలో ఉన్నాయన్నారు.

ఉద్యాన వర్సిటీ కాలమానిని ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం కాలమానినిని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అమరావతిలోని తన కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఉద్యాన వర్సిటీ ప్రణాళికలను ఇన్‌ఛార్జి వీసీ ధనంజయరావు మంత్రికి అందజేశారు. వర్సిటీని సందర్శించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాలని మంత్రిని ఆహ్వానించారు. రిజిస్ట్రార్ మాధవి, విస్తరణ సంచాలకుడు బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టి.. యువకుడి దుర్మరణం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి ఒక యువకుడు దుర్మరణం పాలైన దుర్ఘటన బుట్టాయగూడెం మండలం ఇప్పలపాడు సమీపాన గురువారం చోటు చేసుకుంది. నందాపురం గ్రామానికి చెందిన గొర్రుముచ్చు సతీశ్(22) ఇంటర్ వరకు చదివి మానేశాడు. ఒక మద్యం దుకాణంలో సహాయకుడిగా పని చేస్తున్నాడు. గురువారం విధుల నుంచి తన ద్విచక్రవాహనంపై ఇంటికి తిరిగి వెళ్తూ ఇప్పలపాడు సమీపాన చెట్టును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తండ్రి అందియ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మున్సిపల్ ఆఫీసు, పాలకొల్లు,

ఆర్.ఒ.సి.నెం.512/2020/G1 తేది: 29-01-2026.

ప్రకటన

పాలకొల్లు పురపాలక సంఘమును మొదటి శ్రేణి పురపాలక సంఘము నుండి G.O.Ms.No. 271, తేది. 2025-12-16, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ప్రత్యేక శ్రేణి (Special Grade) పురపాలక సంఘముగా మార్పుచేయుచూ ఉత్తర్వులు జారీచేసియున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి మొదటి శ్రేణి (First Grade) పురపాలక సంఘ భవన నిర్మాణ రేట్ల మరియు ఆక్రమణ పన్నుల స్థానే ప్రత్యేక శ్రేణి (Special Grade) పురపాలక సంఘ రేట్లు వసూలు చేయుటకుగాను కౌన్సిల్ వారి నిర్ణయము కోరగా, తీర్మానం నెం. 348, తేది. 29-12-2025 నందు కౌన్సిల్ వారు ఆమోదించియున్నారు. సదరు ఆమోదించబడిన భవన నిర్మాణ రేట్లు మరియు ఆక్రమణ పన్నుల పై అభ్యంతరములు కోరుటకుగాను సవరించిన భవన నిర్మాణ రేట్లు మరియు ఆక్రమణ పన్నుల షెడ్యూలును మున్సిపల్ కార్యాలయము, పాలకొల్లునందు పరిశీలనార్థము ఉంచడమైనది. సవరించిన భవన నిర్మాణ రేట్లు మరియు ఆక్రమణ పన్నులు వసూలు చేయుటకు సంబంధించి రేట్లు వివరములు పురపాలక సంఘ కార్యాలయ నోటీసు బోర్డు నందు ఉంచడమైనది. ఏమైన అభ్యంతరములు వున్నయెడల 7 దినములలోగా మున్సిపల్ కమిషనరు, పాలకొల్లు వారికి లిఖితపూర్వకముగా తెలియచేయవలసినదిగా కోరడమైనది.

సం/- కమిషనర్, పాలకొల్లు పురపాలక సంఘం

ఈడా అభివృద్ధే ధ్యేయంగా ముందుకు

మంత్రిని కలిసిన ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన ప్రసాద్, ఎమ్మెల్యే చంటి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఈడా అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నానని.. అందుకు సహకరించాలని ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివ ప్రసాద్ పురపాలక శాఖ మంత్రి నారాయణను కోరారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటితో కలిసి అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం వారు మంత్రిని కలిసి ఈడా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వైకాపా హయాంలో శనివారపుపేట సమీపంలోని జాతీయ రహదారికి దగ్గరలో 2020లో ఎంఐజీ లేఅవుట్ వేశారు. ప్లాట్లుగా విభజించారని, ఎలిమినేషన్ చేసి రెవెన్యూకు అప్పగించలేదని మంత్రికి తెలిపారు. ఎల్ఆర్ఎస్ నిధులు మంజూరు కాలేదని, ఎలిమినేషన్ చేయించి ఎల్ఆర్ఎస్ నిధులు తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయని, సిబ్బంది సరిపడా లేక ఇబ్బందులు పడుతున్నామని.. తక్షణమే సిబ్బందిని నియమించాలని మంత్రిని కోరారు. సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో దూరదృశ్య సమావేశం నిర్వహించారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు తదితర అంశాలపై సమీక్షించారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి పాల్గొన్న వెట్రిసెల్వి జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, డీఎంహెచ్‌వో అమృతం, డీసీహెచ్ఎస్ పాల్ సతీశ్ పాల్గొన్నారు.

కొనసాగిన ఇంటర్ వృత్తివిద్య ప్రయోగ పరీక్షలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ వృత్తివిద్య ప్రయోగ పరీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం జిల్లాలో ఈ పరీక్షలకు 1,503 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1,309 మంది హాజరయ్యారు. హాజరు శాతం 87గా నమోదైందని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు.

ధర్నా విజయవంతానికి పిలుపు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఒకటిన విజయవాడలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్-1938 జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామ్మోహన్, జి.మోహన్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

డీఆర్‌డీఏ పీడీ బాధ్యతల స్వీకరణ

విజయలక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) పీడీగా టీవీ విజయలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు డీఆర్‌డీఏ పీడీగా పనిచేస్తున్న ఆమెను బదిలీపై ఇక్కడ నియమించిన సంగతి విదితమే. ఇప్పటి వరకు పీడీగా పని చేసిన విజయరాజును డీఎల్‌డీవోగా మాతృశాఖకు పంపారు.

బ్యాంకు ఖాతాలు వినియోగంలోకి తేవాలి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో వినియోగంలో లేని బ్యాంకు ఖాతాలను వినియోగంలోకి తేవాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుంచి అధికారులతో దూరవాణి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ శాఖల్లో పథకాలకు సంబంధించి నిధుల నిర్వహణకు బ్యాంకుల్లో ఖాతాలు నిర్వహిస్తుంటారన్నారు. వాటిలో వినియోగంలో లేని ఖాతాలు, నిల్వవున్న నిధుల వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
29న రాత్రి 10గంటల సమయానికి	30న	31న
ధర్మప్పారాయ నిలయం	103	114
తితిదే సత్రం	13	16
రాణి చిన్నమ్మారావు సత్రం	31	30
కాటేజీలు	29	29
బాలాజీ	07	07

సంప్రదించాల్సిన నంబర్లు: **90375 69891, 90375 67892**
ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in

బలవంతపు భూసేకరణ వద్దంటూ నిరసన

కొయ్యలగూడెం సెంటర్‌లో నిర్వహించిన నిరసన ప్రదర్శన

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: నావికా దళం ఆయుధ డిపో కోసం తమ భూములను ఇచ్చేది లేదని, బలవంతపు భూసేకరణ విరమించుకోవాలని కోరుతూ కొయ్యలగూడెం తహసీల్దారు కార్యాలయం వద్ద గురువారం బోడిగూడెం, మంగపతిదేవిపేట, ఊట్లగూడెం, బర్కెట్‌నగర్, త్రినాథపురం, తూర్పుగోదావరి జిల్లాలోని రేగులకుంటకు చెందిన రైతులు, మహిళలు నిరసన ప్రదర్శన చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో తొలుత తహసీల్దారు కార్యాలయం వద్ద కొద్దిసేపు ఆందోళన చేపట్టిన అనంతరం సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణచైతన్య సంఘీభావంగా ప్రకటించి మాట్లాడారు.

12వ పీఆర్‌సీ కోసం.. ఉపాధ్యాయుల పోరుబాట

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎస్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దశలవారీ పోరాటంలో పాల్గొనాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, ఫ్యాప్టో ఛైర్మన్ సాయి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం పెదవేగి మండలంలోని వివిధ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన 4 కరవు భత్యాల బకాయిలు చెల్లించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, 12వ పీఆర్‌సీ నియమించాలని తదితర డిమాండ్ల సాధన కోసం నిర్వహించే పోరాటంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సంఘ నాయకులు పవన్‌కుమార్, మహేశ్ తదితరులున్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 182 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

ఏసు జీవితం మానవాళికి ఆదర్శం

వేదికపై ప్రార్థనలు చేస్తున్న సజీవరావు తదితరులు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఏసు క్రీస్తు జీవితంతోని నిస్వార్థ ప్రేమ, త్యాగం, క్షమాగుణం సర్వమానవాళికి ఆదర్శమని బైబిల్ మిషన్ అధ్యక్షుడు రెవరెండ్ పి.సజీవరావు అన్నారు. నాచుగుంటలో జరుగుతున్న బైబిల్ మిషన్ మహా సభలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా సజీవరావు మాట్లాడుతూ దయ, ప్రేమ, సత్యం ఆచరిస్తూ క్రైస్తవులు ఆదర్శంగా ఎదగాలన్నారు. ఏ మనిషినీ, ఏ మతాన్నీ ద్వేషించడం బైబిల్ మిషన్ సిద్ధాంతం కాదన్నారు. ఉపాధ్యక్షుడు ఎ.దైవరావు, కార్యదర్శి వైడీ ఇమ్మానుయేలు, సంయుక్త కార్యదర్శి జీఆర్ ఇమ్మానుయేలు రాజు పాల్గొన్నారు. చివరి రోజు అధిక సంఖ్యలో విశ్వాసులు హాజరయ్యారు.

92.7FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

REAL ESTATE

LAND FOR SALE

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

PLOT FOR SALE

ద్వారకా తిరుమల VS దర్బార్ రెస్టారెంట్ వెనుక 326 గజాల తూర్పు ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. సంప్రదించండి. PH No: 83745 58369.

Capital City, అమరావతినందు Plots కొనండి, కోటీశ్వరులుకండి. CRDA, RERA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ 70% బ్యాంక్ లోన్‌తో 9248322545.

RJY,గాదాలఎయిర్‌పోర్ట్,మెయిన్‌రోడ్ 3వ స్థలం E/W ఫేసింగ్‌తో 106గ॥, 210గ॥ DTCP స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. Note: IT returns, శాలరీ స్లిప్స్ అక్కర్లేదు. 7981281359, 8919084655

JOBS

WANTED following Persons Hospital, Rjy. 1.Gynaecologist MD/DGO, 2.Nurses:B.Sc nursing/GNM/ANM, 3.Receptionist, 4.Branch incharge MBAor degree having exp in Medical field, 5.PRO, 6.Comp. operator: computer knowledge send resume whatsapp to 7674999906/08

తణుకు- లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూం)లో పనిచేయుటకు లేడీ క్యాషియర్, సేల్స్ టెలికాలర్, సర్వీస్ టెలికాలర్ కావలెను. కాంటాక్ట్ సెల్: 96667 14613.

ప్రముఖ SML మహీంద్ర జయలక్ష్మి మోటార్స్ ఏలూరునందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సర్వీస్ అడ్వైజర్, సిస్టమ్ ఆపరేటర్స్, ఎలక్ట్రీషియన్స్ కావలెను. ✆ 99895 35241.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎటువంటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.15 పైః
తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

స్థానిక సెలవు ప్రకటించాలని వినతి

డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న సంఘ నాయకులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని పడమర వీధి, తంగెళ్లమూడిలో ఏడేళ్లకోసారి నిర్వహించే జాతర సందర్భంగా పాఠశాలలకు స్థానిక సెలవు ప్రకటించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) నాయకులు కోరారు. ఈ మేరకు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాంబాబు తదితరులు గురువారం డీఈవో వెంకటలక్ష్మమ్మకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 2, 9 తేదీల్లో నగరంలోని పాఠశాలలకు స్థానిక సెలవు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రస్థాయి పారా ఒలింపిక్స్‌లో ద్వితీయం

మహేశ్‌బాబును అభినందిస్తున్న హెచ్‌ఎం తదితరులు

నిడమర్రు, న్యూస్‌టుడే: దివ్యాంగ విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పారా ఒలింపిక్స్‌లో పెదనిండ్రకొలను ఉన్నత పాఠశాల విద్యార్థి కడలి మహేశ్‌బాబు జావెలిన్‌త్రో విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.సత్యేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ఈనెల 27న నెల్లూరులో జరిగిన పోటీల్లో తమ విద్యార్థి ఈ ప్రతిభ చాటాడన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మహేశ్‌బాబును ప్రత్యేకంగా అభినందించారు. పీఈటీ రాంబాబు, ఉపాధ్యాయులు కె.సుబ్బరాజు, ఎం.భీమేశ్వరరావు పాల్గొన్నారు. మహేశ్‌బాబును ఎంఈవోలు అనూరాధ, శేషగిరిరావు అభినందించారు.

ఏసీసీఏతో సీఆర్ఆర్ ఒప్పందం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన అసోసియేషన్ ఆఫ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ (ఏసీసీఏ)తో స్థానిక సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల అవగాహన ఒప్పందాన్ని (ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు ఆ కళాశాల ప్రధానాచార్యుడు రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సీఆర్ఆర్ విద్యాసంస్థల కార్యదర్శి ఎంబీఎస్‌వీ ప్రసాద్, కరస్పాండెంట్ విష్ణుమోహన్ ఒప్పంద పత్రాలను అందుకున్నారన్నారు. ✦ సీఆర్ఆర్ మహిళా కళాశాలలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రధానాచార్యులు జి.సరళ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన కొగ్నిటమ్ టెక్ ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా 24 మంది బిజినెస్ డెవలప్‌మెంట్ ఉద్యోగాలకు అర్హత సాధించారన్నారు.

శ్రీవారి వసతి సౌకర్య పథకానికి రూ.10లక్షలు విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి వసతి సౌకర్య పథకానికి ఓ దాత రూ.10 లక్షలు విరాళం ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన టి.యు.భాస్కరరావు ఈ విరాళాన్ని దేవస్థానానికి చెందిన శ్రీధర్మ అప్పారాయ నిలయంలో డీలక్స్ ఏసీ గది నిమిత్తం ఆలయ ఈవో వై.భద్రాజీకి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఈవో దాతను ప్రత్యేకంగా అభినందించి రశీదు పత్రాన్ని, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

చురుగ్గా సీసీ రహదారి నిర్మాణం



లక్ష్మీపురం(పెదవేగి)న్యూస్‌టుడే : పెదవేగి మండలం లక్ష్మీపురం పేదల కాలనీలో సర్పంచి ఎం.కనకరాజు సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు.

స.హ. చట్టంపై అవగాహన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు బస్టాండ్ సెంటరులో త్రీటౌన్ పోలీస్ స్టేషన్ సీఐ వి.కోటేశ్వరరావు గురువారం సమాచార హక్కు(స.హ.) చట్టంపై అవగాహన కల్పించారు. డీసీఆర్‌బీ సీఐ ఎండీ హబీబ్ బాషా సమాచార హక్కు చట్టంపై ఆటో యూనియన్ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. సమాచార హక్కు వినియోగం, ప్రజా భద్రత, పోలీసు శాఖతో సమన్వయం తదతర అంశాలపై వివరించారు.

ఈ-గవర్నెన్స్‌పై శిక్షణ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరులోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ ప్రాంగణంలో పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు మండలాల్లోని గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులకు ఈ గవర్నెన్స్‌పై గురువారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉప ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, ఎంజీవో చింతమనేని విష్ణు వర్ధన్, రిసోర్స్ పర్సన్ డి.విజయభాస్కర్ తదితరులు ఈ గవర్నెన్స్ గురించి వివరించారు.

శ్రమకోర్చి.. కన్నవారి కలలు ఈడేర్చి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తాము కలలు కన్న కొలువును సాధించేందుకు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని ఆ దిశగా అవిశ్రాంతంగా కృషి చేశారు. పట్టుదలతో అహర్నిశలు చదివి గ్రూప్ 2 ఫలితాల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచారు. కుటుంబ సభ్యుల కలలు కూడా సాకారం చేశారు ఏలూరు జిల్లాకు చెందిన యువత. వారి విజయ గాథలపై 'న్యూస్‌టుడే' కథనం.

కార్యదర్శి నుంచి సహకార సహాయ రిజిస్ట్రార్‌గా..

ఏలూరు నగరంలోని నర్సరీలో పని చేస్తున్న సత్యాల మురళీ కుమారుడు అజయ్‌కుమార్ గ్రూప్-2 విజేతగా నిలిచి సహకార సహాయ రిజిస్ట్రార్‌గా ఎంపికయ్యారు. మంచిర్యాలలో బీటెక్ చదివిన అజయ్‌కుమార్ 2019లో సచివాలయ వార్డు ఎమినిటీస్ కార్యదర్శిగా నియమితులయ్యారు. అంతటితో ఆగిపోకుండా గ్రూప్-2పై దృష్టిసారించారు. సమయాన్ని వృథా చేయకుండా పట్టుదలతో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదివి తొలి ప్రయత్నంలోనే విజయం సాధించారు. అజయ్‌కుమార్ తల్లి మేరీ కమల గృహిణి, చెల్లెలు ఏలూరులోని కోర్టులో ప్రాసెస్ సర్వర్. వారందరి ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధించగలిగానని అజయ్‌కుమార్ తెలిపారు. గ్రూప్-1 రాసి ఉన్నతమైన ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమంటున్నారు.

పారిశుద్ధ్య కార్మికురాలి కుమార్తె ఉప తహసీల్దార్

ఏలూరు నగరం బండి నాగన్న వీధికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు బండి భవాని కుమార్తె సౌజన్య ఉప తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. భవాని తండ్రి సినిమా థియేటర్‌లో దినసరి కూలి. కుటుంబాన్ని ఆర్థిక కష్టాలు వెంటాడినప్పటికీ ఏమాత్రం స్థైర్యం కోల్పోకుండా తల్లిదండ్రుల కల నెరవేర్చేందుకు గ్రూప్ 2కు సిద్ధమై పట్టుదలతో చదివి ఉప తహసీల్దార్‌గా ఎంపికై తల్లి దండ్రుల కళ్లల్లో ఆనందం నింపింది. ఐదేళ్లుగా ఎన్నో అవమానాలు, పేదరికాన్ని ఎదుర్కొన్న సౌజన్య ఈ విజయం అమ్మ, నాన్నల కష్ట ఫలితమేనని ఎంతో సంతోషంగా తెలిపారు.

గ్రూప్-2లో ప్రతిభ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఫొటోగ్రాఫర్ కుమారుడు గ్రూప్-2లో ప్రతిభ కనబరిచారు. ఏలూరుకు చెందిన రెడ్డి వెంకట శివకుమార్ గ్రూప్-2లో సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ) అసిస్టెంట్ సెక్షన్ అధికారి కొలువుకు అర్హత సాధించారు. ఆయన తండ్రి ప్రకాశరావు ఏలూరులో ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. తల్లి వెంకటరమణ గృహిణి. ప్రస్తుతం ఆయన ఏలూరు రూరల్ కలకుర్రులో పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. గ్రూప్-2కి తొలి ప్రయత్నంలో అర్హత సాధించలేకపోయారు. అయినప్పటికీ పట్టు వదలకుండా కఠోర సాధన చేయడం ద్వారా మలి ప్రయత్నంలో విజయం సాధించగలిగారు. భవిష్యత్తులో డిప్యూటీ కలెక్టర్‌కు అర్హత సాధించాలనేది తన ఆశయమని పేర్కొన్నారు.

తల్లిదండ్రుల శ్రమకు ఫలితం..

న్యాయంపల్లి(పెదవేగి), న్యూస్‌టుడే : బుట్టాయిగూడెం మండలం ముందులూరు పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న కేవీఎన్‌టీ రాజా గ్రూప్ 2కి ఎంపికయ్యారు. పెదవేగి మండలం న్యాయంపల్లికి చెందిన రాజా ఏలూరులోని ఓ కళాశాలలో ఎంబీఏ చదివి 2013లో విజయవాడలో జైలు వార్డెన్‌గా విధులు నిర్వర్తిస్తూ 2016లో గ్రూప్ 2 రాసి ఫైనల్ సెలక్షన్‌లో ఎంపిక కాలేదు. అదే ఏడాది గ్రూప్ 3లో విజయం సాధించి పంచాయతీ కార్యదర్శి కొలువులో చేరారు. ఆ విధులు నిర్వరిస్తూ గ్రూప్‌కి 2కి సన్నద్ధమై ఇటీవల విడుదలైన ఫలితాల్లో విజయం సాధించి సహకార రిజిస్ట్రార్‌గా ఎంపికయ్యారు. తల్లిదండ్రులు రామారావు, ఉషారాణి తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని.. వారి కల నెరవేరిందని, భవిష్యత్తులో సివిల్స్ రాసి ఉన్నత ఉద్యోగం సాధించాలనేది తమ లక్ష్యమని రాజా చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

పెదపాడు, న్యూస్‌టుడే : ? గ్రామంలో కుక్కల బెడద అధికంగా ఉంది. చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాలు వేయడం వల్ల కుక్కలు వాటి కోసం వచ్చి రహదారులపై గుంపులుగా ఉంటున్నాయి. పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. **- పాతముప్పర్రు గ్రామస్థులు**

✔ కుక్కలను పట్టుకొని ఇతర ప్రాంతాల్లో వదిలేందుకు చర్యలు తీసుకుంటాం **- భవాని, పంచాయతీ కార్యదర్శి**

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ? సత్రంపాడులోని వంతెనపై కాలిబాట పగిలిపోయింది. దీనిపై నడిచేందుకు పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. **- ఎం.శివరామకృష్ణారావు**

✔ బాగు చేయిస్తాం **- భానుప్రతాప్, నగర పాలక సంస్థ కమిషనర్**

కాలువ శుభ్రం.. **నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే** : బువ్వనపల్లిలోని పలు మురుగు కాలువలు ఎట్టకేలకు అధికారులు శుభ్రం చేయించారు. 'మేమున్నాం.. మీకు తోడుగా'లో ఈ నెల 25న ప్రచురితమైన వార్తపై ఉప ఎంపీడీవో స్వామి స్పందించి, పారిశుద్ధ్య కార్మికులతో కాలువలు శుభ్రం చేయించారు.

ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 14లోపు ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని ఎంపీడీవో రాజ్‌మనోజ్ సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఉప ఎంపీడీవోలు రమేశ్ బాబు, ముత్తయ్య పాల్గొన్నారు. తొలుత ఈ-గనర్నెన్స్‌పై అవగాహన కల్పించారు.

కల్తీ నెయ్యితో లడ్డూ ప్రసాదం తయారీ అపచారం

ప్రదర్శనలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, కూటమి నాయకులు, కార్యకర్తలు

వట్లూరు (పెదపాడు), న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం మహాపాపం..అదే వైకాపాకు పెద్దశాపం అయ్యిందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించారని సిట్ తమ ఛార్జిషీట్ నివేదికలో ధ్రువీకరించిన ఘటనపై పెదపాడు మండలం వట్లూరులో గురువారం ఆయన మహా పాపం - కల్తీ నిజం పేరుతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రంలో కల్తీ నెయ్యి ద్వారా లడ్డూలు తయారు చేసి ఘోర అపచారానికి పాల్పడ్డారని ఆరోపించారు. అంతకు ముందు శిరిడీ సాయిబాబా ధ్యాన మందిరంలో బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఏఎంసీ ఛైర్‌పర్సన్ గారపాటి రామసీత, దుర్గగుడి డైరెక్టర్ మోరు శ్రావణి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమడోలు, న్యూస్‌టుడే: పాలు లేకుండా నెయ్యి తయారు చేయగలిగిన ఘనులు వైకాపా నాయకులని, ఇలాంటి కుంభకోణాలకు పాల్పడిన వారికి పాప ఫలితం అనుభవించక తప్పదని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు విమర్శించారు. భీమడోలులోని తెదేపా కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీ నెయ్యి వ్యవహారంపై వైకాపా నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను వీరాంజనేయులు దుయ్యబట్టారు. ఏఎంసీ ఛైర్మన్ శేషపు శేషగిరి, ఆదిరెడ్డి సత్యనారాయణ, తాటిమళ్ల రామ్మూర్తి, దుంగ రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డులు ప్రదర్శిస్తూ వీరాంజనేయులు, తెదేపా నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారమే జనవాణి లక్ష్యం

అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జనవాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. జనవాణి కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వీర మహిళల కృష్ణా జిల్లా సమన్వయకర్త మల్లెపు విజయలక్ష్మి, జనసేన నాయకులు తేజోమూర్తుల నరసింహమూర్తి, సూరత్తుల అయ్యప్ప, తోట పవన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెదపాడు, న్యూస్‌టుడే : పెదపాడు సెక్షన్ పరిధిలోని పెదపాడు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఆర్‌డీఎస్‌ఎస్ పథకం పనుల కోసం ఈ నెల 30న ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తుశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ కేఎం అంబేడ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని గ్రామాల్లో రైతులు, వ్యాపారులు, ఇతర వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పూడిక తీశారు.. శుభ్రం చేశారు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆల్ సర్వీసెస్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు సర్వజన ఆసపత్రిలో గురువారం డ్రెయినేజీలో పూడిక తొలగించారు. ఆసుపత్రి లోపల వార్డులను శుభ్రం చేశారు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

విజేతలను అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటారు. 2025-26 విద్యా సంవత్సరానికిగాను నిర్వహించిన జేఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచారని ఆ కళాశాల ప్రధానాచార్యుడు కె.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన చదరంగం పోటీలో రామశ్రీకర్ ప్రథమ స్థానంలో నిలిచాడన్నారు. జేఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ చదరంగం పోటీలో మహిళల విభాగంలో తమ కళాశాల విద్యార్థినులు తృతీయ స్థానంలో నిలిచారన్నారు. రామశ్రీకర్, కె.శరణ్య విశ్వవిద్యాలయం తరపున ఎంపికైనట్లు తెలియజేశారు. జేఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ నెట్‌బాల్ పోటీల్లో పురుషుల జట్టు తృతీయ స్థానం, మహిళల జట్టు ద్వితీయ స్థానం సాధించారన్నారు. మోనిక, జి.యమున, ఎన్.అక్షిత, నాగేంద్ర, సూర్యకిరణ్ విశ్వవిద్యాలయం తరపున ఎంపికయ్యారని తెలియజేశారు. ఈ సందర్భంగా విజేతలను సీఆర్ఆర్ విద్యాసంస్థల యాజమాన్య కమిటీ సభ్యుడు కె.హరి రామకృష్ణరాజు, వ్యాయామ ఉపాధ్యాయుడు సంజీవరావు తదితరులు అభినందించారు.

గల్ఫ్ నుంచి స్వదేశానికి చేరిన మహిళ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లి అక్కడ చిక్కుకున్న మహిళను సురక్షితంగా స్వదేశానికి తీసుకు వచ్చినట్లు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్(కేసీఎం) కార్యాలయం నోడల్ అధికారి కె.మాధవి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరుకు చెందిన జాల లక్ష్మి ఓ మహిళ ద్వారా గల్ఫ్‌కు వెళ్లారు. అక్కడ పని కల్పించిన యజమాని గడువు తీరినా స్వదేశానికి పంపించకపోవడం, సరైన వసతి కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తుండంతో ఆమె భర్త కేసీఎం కేంద్రాన్ని ఆశ్రయించారు. స్పందించిన అధికారులు లక్ష్మిని గురువారం సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చారు.

రెండు విడతలుగా వ్యవసాయ విద్యుత్తు సరఫరా

పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే : పెదవేగి సెక్షన్ పరిధిలో గల తాళ్లగోకవరం విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో ఈ నెల 30న ఉదయం 5 నుంచి 9 గంటల వరకు, మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వ్యవసాయ విద్యుత్తు సరఫరా ఉంటుందని విద్యుత్తు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కేఎం అంబేడ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

సహాయ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే : దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం(ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ శ్రీనివాసరావుకి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం పాత కార్మిక చట్టాలను రద్దు చేసి నూతనంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయరాదని కోరారు. పొరుగు, ఒప్పంద కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ విరమణ చేసిన, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నాగబాబు, భవానీ, దేవి, రాఘవులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

నేత్రపర్వం.. స్వామివారి బ్రహ్మోత్సవం

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు తూర్పు వీధిలోని సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. గురువారం ఆలయావరణలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మహా సుదర్శన హోమం, సాయంత్రం హంస వాహన సేవ తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై సదస్సు

అంకన్నగూడెం(పెదవేగి), న్యూస్‌టుడే : పెదవేగి మండలం అంకన్నగూడెంలో డీబీఆర్సీ సమన్వయకర్త సింగవరపు జ్యోతి ఆధ్వర్యంలో యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉపాధి కల్పనాధికారి వి.వరలక్ష్మి మాట్లాడుతూ ఎంప్లాయ్‌మెంట్ నమోదు చాలా ముఖ్యమన్నారు.

పశు పోషణతో నికర ఆదాయం

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే : పశు పోషణలో మెలకువలు పాటిస్తే నికర ఆదాయం పొందొచ్చని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ప్రసాదరావు పేర్కొన్నారు. నిడమర్రు మండలం అడవికొలను గ్రామంలో గురువారం నిర్వహించిన పశు వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పశువులకు ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని ఈవో ఎం.నాయక్ అన్నారు. అనంతరం నట్టల నివారణ మందును సర్పంచి పాలా వెంకటేశ్వరావుతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. భీమడోలు ఏడీ సాయి రమేశ్, పశు వైద్యులు సందీప్, సత్యనారాయణ రాజు, జనసేన, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కైకరం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: మాజీ మంత్రి దివంగత వట్టి వసంత్‌కుమార్ వర్ధంతి సందర్భంగా కైకరంలో వసంత్ యువసేన ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు ప్రారంభించారు. ఏలూరికి చెందిన రితీష్ హార్ట్ కేర్ మల్టీస్పెషాలిటీ, విజయ ఆసుపత్రి వైద్య బృందం గుండె, కంటి పరీక్షలు నిర్వహించారు. గన్నితోపాటు జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, భాజపా నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీ రాణి వసంత్‌కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యువసేన సభ్యులు ముత్యాల బాలాజీ, యెగ్గిన ఉమామహేశ్వరరావు, బేతాళం శ్రీకాంత్, కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, దొంతంశెట్టి సత్యనారాయణ, సాగిరాజు జానికిరామరాజు, కేసిరెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించాలని చేబ్రోలు ఎస్సై మామిడాల సూర్యభగవాన్ సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఉంగుటూరు టోల్‌ప్లాజా ఆధ్వర్యాన నారాయణపురం కూడలిలో గురువారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాలని అవగాహన కల్పించారు. టోల్ మేనేజర్ ఇంతియాజ్, రూట్ మేనేజర్ గంటా సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యం పట్టివేతపై హైడ్రామా!

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ లో బియ్యం పట్టివేతపై గురువారం హైడ్రామా చోటుచేసుకుంది. ఉదయం 580 బియ్యం బస్తాలు పట్టుకుని సాయంత్రానికి అవి చౌక బియ్యం కాదంటూ విడిచిపెట్టడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెల్లవారుజామున అక్రమంగా చౌక బియ్యాన్ని వ్యాన్‌లోంచి లారీలోకి డంప్ చేస్తున్నారంటూ గుర్తుతెలియని వ్యక్తులు కృష్ణా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడుకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్పీ స్పందించి వన్‌టౌన్ ఎస్ఐ సత్యనారాయణకు సమాచారమిచ్చారు. ఉదయం 4 గంటల ప్రాంతంలో దొండపాడు కాలువ సమీపంలోని దుకాణ సముదాయం వద్ద వ్యాన్ల నుంచి లారీలోకి బియ్యం మారుస్తుండగా పోలీసులు గుర్తించారు. వెంటనే ఆ వాహనాలను గుడివాడ వన్‌టౌన్ పోలీసు స్టేషన్ వద్దకు తరలించారు. తరువాత బియ్యం కలిగిన వాహనాలను నాగవరప్పాడు వద్ద వాసవీనగర్‌లో ఖాళీ స్థలాల్లోకి తీసుకెళ్లారు. కానీ సాయంత్రం వరకు కేసు నమోదు చేయలేదు.

బిల్లుపై తేదీ ఏదీ?: తొలుత వన్‌టౌన్ పోలీసులు.. గుడివాడ తహసీల్దారు కిరణ్‌కుమార్‌కు బియ్యం పట్టుకున్నామని రేషన్ బియ్యం పట్టుకున్నామని సమాచారం ఇవ్వగా.. వెంటనే ఆయన పీడీఎస్ డీటీ రామశివను పంపారు. తీరా అవి రేషన్ బియ్యం కాదని కస్టమైజ్డ్ మిల్లింగ్ రైస్ అని.. ఇవి కైకలూరుకు చెందిన దుర్గా జై భారత్ ట్రేడర్స్ వారివని తేల్చారు. వీరు ఏలూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికి విక్రయానికి తీసుకెళ్లగా వారు రంగు బాలేదని తేమ శాతం 1.90 నుంచి 2.60 ఉందని తిరస్కరించారని, తర్వాత వారు గుడివాడకు చెందిన సాంబశివసాయి ట్రేడర్సు వారికి అమ్మేశారని రెవెన్యూ అధికారులకు బిల్లులు చూపి బియ్యాన్ని విడిచి పెట్టారు. ఈ బిల్లుపై తేదీ లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రేషన్ బియ్యం కానప్పుడు తెల్లవారు జామున చిన్న వ్యాన్‌లో తెచ్చి 12 చక్రాల లారీలోకి డంప్ చేయాల్సిన అవసరం ఏంటన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. దీనిపై తహసీల్దారు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ అవి రేషన్ బియ్యం కాదని.. బిల్లులు చూపడంతో పోలీసులు కేసు నమోదు చేయలేదని వారు చెప్పారని పేర్కొన్నారు.

గాంధేయ విధానాలు భావితరాలకు స్ఫూర్తికావాలి

గాంధేయం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంజీఎం ట్రస్టు అధినేత సాయిబాబా, పాల్గొన్న రచయితలు, విద్యార్థినులు

పెదఅమిరం(కాళ్ల) న్యూస్‌టుడే: గాంధేయ విధానాలు భావితరాలకు స్ఫూర్తికావాలని సర్వోదయ మండలి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాళ్ల మండలం పెదఅమిరంలోని మహాత్మా గాంధీ మెమోరియల్ ట్రస్టులో సర్వోదయ మండలి ఆధ్వర్యంలో గాంధేయంపై గురువారం కవితాగోష్ఠి నిర్వహించారు. సత్యం, అహింస, శాంతి విధానాలను అనుసరించాలని, మద్యపానం, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ట్రస్టులో ఫ్రీడమ్ పార్కు, సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేసి స్వాతంత్ర్య సమరయోధులు సుభద్రాదేవి, శాస్త్రవేత్త ఎంఆర్ రాజు స్మృతి వనంగా మార్చి సందర్శన ప్రదేశంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ అంశంపై కవితా రచనలు వినిపించిన జిల్లాకు చెందిన 12 మంది సీనియర్ రచయితలను సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా ట్రస్టు అధినేత సాయిబాబా 'గాంధేయం' పుస్తకావిష్కరణ చేశారు.

గాంధీ భవనంలో కవితా సమ్మేళనం

నిడమర్రు, న్యూస్‌టుడే: గాంధీ వర్ధంతి సందర్భంగా పెదనిండ్రకొలను గాంధీ భవనంలో ఈనెల 30న కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సర్వోదయ మండలి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. గాంధీ స్మృతి కార్యక్రమం, శాంతి సేన ప్రదర్శన, సర్వమత ప్రార్థనలు, గాంధేయం పుస్తకావిష్కరణ, గాంధేయ కవితా రచయితలకు సన్మాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పాల్గొంటారన్నారు.

మూడు చక్రాల కుర్చీల అందజేత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నాలుగు వీల్ ఛైయిర్లను ఏలూరు ప్రజా రవాణా అధికారి షేక్ షబ్నంకు గురువారం అందజేశారు. వాటిని ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు బస్‌స్టేషన్లలో దివ్యాంగులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న ప్రయాణికుల సౌకర్యార్థం వినియోగిస్తామని షబ్నం తెలిపారు. రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

సేవలు ఎప్పుడు ప్రారంభిస్తారు?

నిర్మాణం పూర్తైన ఆర్ఎస్‌కే భవనం

నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: వైకాపా హయాంలో నారాయణపురంలో రైతు సేవా కేంద్రాల భవనాలు ఒక్కటి కూడా పూర్తి కాలేదు. అద్దె ఇంట్లో ఆర్ఎస్‌కేలను ఏర్పాటు చేశారు. సకాలంలో అద్దె చెల్లించట్లేదని యజమాని ఇటీవల ఖాళీ చేయించారు. దీంతో స్థానిక శ్రీనివాస రైతు భవనంలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఆర్ఎస్‌కే-1 భవన నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుని రైతులు కోరారు. ఆయన చొరవ తీసుకుని ఆర్ఎస్‌కే-1 భవన నిర్మాణాన్ని పూర్తి చేయించారు. ఇక్కడ వరకు బాగానే ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు భవనాన్ని నేటికి వినియోగంలోకి తీసుకురాలేదు.

భక్తులు సమర్పించిన సారె

గంగానమ్మకు ఘనంగా పూజలు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు తంగెళ్లమూడి గంగానమ్మ జాతర కొలుపుల కమిటీ ఆధ్వర్యంలో జాతరను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. గురువారం మేడలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నగర సంచారం ఘనంగా కొనసాగించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి అమ్మవార్లకు నైవేద్యాలు, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

వైభవంగా కోటి దీపోత్సవం

కైకరం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి సందర్భంగా కైకరంలోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివ కేశవ కోటి దీపోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు చేశారు.

నిడమర్రు, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి సందర్భంగా పెదనిండ్రకొలను కూడలిలోని రామాలయం వద్ద 24 గంటలపాటు ఏకాహం, కానుమిల్లి గణపతి సౌజన్యంతో అన్న సమారాధన నిర్వహించారు. తూర్పుపేట రామాలయం వద్ద కూడా అన్న సమారాధన, కాళీ ప్రసాద్ నగర్‌లో బాబూజీ విగ్రహ ప్రతిష్ఠోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

(c) eenadu

పోలవరం

•పోలవరం • చింతలపూడి

పన్నుల వసూళ్లు పూర్తి చేయాలి : డీపీవో

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నులను త్వరితగతిన వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ అన్నారు. జంగారెడ్డిగూడెం ఎంపీపీ కార్యాలయంలో డివిజన్ స్థాయి సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డీఎల్‌డీవో ఎం.రాజు, డీఎల్పీవో సుబ్బరాయన్, డిప్యూటీ ఎంపీడీవో సుజాత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆర్టీవో రంగ నాయకులు అన్నారు. జంగారెడ్డిగూడెంలోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో 'రహదారి భద్రత' అనే అంశంపై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

శ్రీవారి వసతి సౌకర్య పథకానికి రూ.10లక్షలు విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి వసతి సౌకర్య పథకానికి ఓ దాత రూ.10 లక్షలు విరాళం ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన టి.యు.భాస్కరరావు ఈ విరాళాన్ని దేవస్థానానికి చెందిన శ్రీధర్మ అప్పారాయ నిలయంలో డీలక్స్ ఏసీ గది నిమిత్తం ఆలయ ఈవో వై.భద్రాజీకి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఈవో దాతను ప్రత్యేకంగా అభినందించి రశీదు పత్రాన్ని, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

చందనాలంకరణలో పారిజాతగిరీశుడు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి చందనాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో గిరిప్రదక్షిణ చేశారు. ఆలయ ఈవో కలగర శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వీరభద్రుని కల్యాణ ఉత్సవాలు ప్రారంభం

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోటలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణ ఉత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు విఘ్నేశ్వర పూజ, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించారు.

రహదారి భద్రత.. అందరి బాధ్యత..!

ఈనాడు - ఈటీవీ సదస్సులో వక్తలు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: వాహన చోదకులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీఐ క్రాంతికుమార్ అన్నారు. చింతలపూడి శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపటం చట్టరీత్యా నేరమన్నారు. మైనర్లకు వాహనాలిచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రహదారి భద్రతపై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. ఇకపై ఎవరినీ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలతో బయటకు వచ్చే ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు. చిన్న ప్రమాదాల్లోనే శిరస్త్రాణం లేక ప్రాణాలు కోల్పోయిన వారు అనేక మంది ఉన్నారని, తప్పనిసరిగా వాహనం నడిపే సమయంలో శిరస్త్రాణం ధరించాలని తెలిపారు. ఇద్దరికంటే ఎక్కువ మందితో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఎస్సై సతీష్‌కుమార్ మాట్లాడుతూ మైనర్లపై అనేక సైబర్ మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. యువత పోక్సో చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. చదువులపై దృష్టిపెట్టి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. మోటారు వాహన చట్టాలపై అవగాహన లేని వారికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ అసిలేటి శేషగిరావు, అధ్యాపకులు రమేష్, అచ్చారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ క్రాంతికుమార్, పాల్గొన్న విద్యార్థులు

అందరికీ అవగాహన కల్పిస్తా..

మా కళాశాలలో జరిగిన సదస్సు వల్ల రహదారి భద్రతపై అవగాహన పెరిగింది. తగిన వయసు వచ్చే వరకు వాహనాలు నడిపేందుకు సాహసం చేయను. నా చుట్టూ ఉండే వారికి మోటారు వాహన చట్టాలపై అవగాహన కల్పిస్తా. **- రామ్‌చరణ్, విద్యార్థి.**

శిరస్త్రాణం తప్పనిసరి

ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలి. ప్రమాదం జరిగినప్పుడు అది మన ప్రాణాలను కాపాడుతుంది. అధికారుల సూచనల మేరకు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు. **- జితేంద్ర, విద్యార్థి.**

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా.. జంగారెడ్డిగూడెం: 80085 74478 కొయ్యలగూడెం: 80085 74947 చింతలపూడి: 76759 19086

చింతలపూడి, న్యూస్‌టుడే: ? పట్టణంలో డివైడర్‌లకు ఇరువైపులా మట్టి, ఇసుక పెద్ద మొత్తంలో నిలిచిపోయింది. దీంతో భారీ వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ములేస్తోంది. **-వీరేంద్ర, చింతలపూడి.**

✔ పారిశుద్ధ్య కార్మికులతో నిత్యం రహదారులను శుభ్రం చేయిస్తాం. **-అంబటి రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్.**

?చింతలపూడి నుంచి ఫాతిమాపురం వెళ్లే రహదారికి ఇరువైపులా ఆక్రమించి దుకాణాలు నిర్మిస్తున్నారు. **- నరేశ్, ఫాతిమాపురం.**

✔రహదారిని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే సహించేది లేదు. ఆక్రమణలు తొలగిస్తాం. **-శ్రీకర్, ఆర్అండ్‌బీ డీఈ.**

టి.నరసాపురం, న్యూస్‌టుడే: ?టి.నరసాపురం నుంచి మక్కినవారిగూడెం వెళ్లే రహదారి రాళ్లు లేచి, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **- జి.రామారావు, టి.నరసాపురం.**

✔ ఈ రహదారి నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. **-హరికృష్ణ, ఆర్అండ్‌బీ డీఈ, జంగారెడ్డిగూడెం.**

స్వామికి నచ్చేలా.. భక్తులు మెచ్చేలా..

భీష్మ ఏకాదశి వేళ సేవాపథం

భక్తులకు అల్పాహారం అందిస్తున్న దాతలు

జంగారెడ్డిగూడెం (ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పర్వదినాన కొందరు భక్తులు కాలినడకన వచ్చి శ్రీవారి సేవలో తరిస్తే.. పలువురు దాతలు వారికి తమవంతు సేవలందించారు. హిందూ ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో గురువారం జంగారెడ్డిగూడెం గంగానమ్మ ఆలయం వద్ద నుంచి సుమారు పది వేల మంది భక్తులు పాదయాత్రగా ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయానికి వచ్చి దర్శనం చేసుకున్నారు. 2002లో 22 మందితో ప్రారంభమైన ఈ పాదయాత్ర ప్రస్తుతం 10 వేల మందికి పైగా భక్తులతో ముందుకు సాగుతోంది. వీరికి మార్గం మధ్యలో పలువురు దాతలు అల్పాహారం, మంచి నీరు, తేనీరు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తులు, దాతలు తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

ఆరేళ్లుగా..



స్వామివారి దర్శనానికి కాలినడకన వచ్చే భక్తులకు సేవ చేస్తే పుణ్యఫలం దక్కుతుందని నమ్మకం. భీష్మ ఏకాదశి రోజున భక్తులు ఎంత మంది వస్తే అంత మందికి అల్పాహారం, మంచి నీరు అందిస్తున్నా. సుమారు 6 సంవత్సరాల నుంచి ఈ సేవ చేస్తున్నా. **- దాత అల్లాడ రాంబాబు, దొరసానిపాడు.**

మేలు జరుగుతుందని..

భీష్మ ఏకాదశి రోజున స్వామి వారి భక్తులకు సేవ చేస్తే స్వామివారు మా జీవితాల్లో వెలుగులు నింపుతారని నమ్మకం. దీంతో పాదయాత్రగా వస్తున్న భక్తులకు 5 సంవత్సరాల నుంచి తేనీరు అందిస్తున్నా. ఇలా చేయడం నాకు సంతృప్తినిస్తుంది. **- దాత కోరశిక రమేష్, దొరసానిపాడు.**

మౌలిక వసతుల మెరుగుకు కృషి

చల్లవారిగూడెం పునరావాసకాలనీలో నిర్వాసితులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: పునరావాసకాలనీలో మౌలిక వసతుల మెరుగుకు కృషి చేస్తామని డీఎల్పీవో సుబ్బరాయన్ అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి పంచాయతీ చల్లవారిగూడెం పునరావాసకాలనీలో గురువారం అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఎదుర్కొంటున్న సమస్యలను నిర్వాసితులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రత్యేక పంచాయతీ కావాలని, ఆసుపత్రిలో రెగ్యులర్ వైద్యుడిని నియమించాలని, యువతకు జీవనోపాధి కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా డీఎల్పీవో మాట్లాడుతూ...ప్రత్యేక పంచాయతీగా చేయాలని కాలనీకి చెందిన కొందరు కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో విన్నవించారని చెప్పారు. కాలనీలో ఉపాధి నిమిత్తం జడ్పీ నిధులు రూ.10 లక్షలు మంజూరు చేస్తామని జడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జి చెప్పడంతో నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు.

దుర్గగుడి ఏఈవో ద్వారకాతిరుమలకు..

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గగుడి ఏఈవో వాసు ద్వారకా తిరుమలకు గురువారం బదిలీ అయ్యారు. ద్వారక తిరుమల నుంచి డిప్యుటేషన్‌పై ఆరు నెలల కిందట దుర్గగుడికి వచ్చారు. దసరా, భవానీ దీక్షల విరమణ సమయాల్లో ప్రసాదాల పోటు, శానిటేషన్ విభాగాలను పర్యవేక్షించారు. ద్వారకా తిరుమలలో పాలన పరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులు డిప్యుటేషన్ కాల పరిధి కుదించి బదిలీ చేసినట్లు తెలిసింది.

కనుల పండువగా స్వామి వారి కల్యాణం

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి స్వామివారి కల్యాణం కనుల పండువగా జరిగింది. పల్లకిలో పడవపై నది దాటి వచ్చిన స్వామి, అమ్మ వారికి రేవులో గ్రామస్థులు, భక్తులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఊరేగింపుగా మంగళవాయిద్యాలు, బాణసంచా పేలుళ్లతో పట్టిసీమ గ్రామంలోని రామాలయం వద్దకు తీసుకొచ్చారు. గ్రామస్థుల సమక్షంలో స్వామి, అమ్మవార్లకు వేదపండితులు రాయబారం నిర్వహించారు. తిరిగి పల్లకిలో ఆలయానికి తీసుకెళ్లి అక్కడ కల్యాణ క్రతువు ప్రారంభించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్.వెంకటలక్ష్మి ఏర్పాట్లను, ఎస్సై పవన్‌కుమార్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పాల్గొన్న భక్తులు

క్రీడాకారుడికి అభినందనలు

పోటీల్లో గెలుపొందిన పతాకాన్ని చూపుతున్న కుషాంక్ శ్రీవిశ్వ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలో జరిగిన ఆల్ ఇండియా రిపబ్లిక్ డే చెస్ టోర్నమెంట్‌లో జంగారెడ్డిగూడెంకు చెందిన చదరంగం క్రీడాకారుడు మల్లంపల్లి కుషాంక్ శ్రీవిశ్వ అండర్-13 విభాగంలో ప్రథమ స్థానంతోపాటు రూ.5 వేలు కైవసం చేసుకున్నాడు. గురువారం జంగారెడ్డిగూడెం చెస్ అకాడమీలో కుషాంక్ శ్రీవిశ్వను పలువురు అభినందించారు.

శిరస్త్రాణం ధరించడం తప్పనిసరి

వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సుభాష్

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించాలని సీఐ సుభాష్ అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణం ఏలూరు రోడ్డులో గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జంగారెడ్డిగూడెం ఎస్సై వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై కుటుంబరావు, సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

నా క్లయింట్ ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం/గ్రామానికి చెందిన ఘంటా శ్రీనివాసరావు S/o లక్ష్మీనారాయణ అను వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది.

నా క్లయింట్‌కు కొయ్యలగూడెం గ్రామంలో RS. No. 472లో 145 చ॥గ॥ల స్థలము వారి తల్లిగారు శ్రీ ఘంటా సుబ్బలక్ష్మి W/o (లేటు) లక్ష్మీనారాయణ గారి ద్వారా దఖలు దస్తావేజు నెం: 7464/2010లో జంగారెడ్డిగూడెం SROలో నమోదు కాబడినది. దీనితో ఒరిజినల్ లింకు దస్తావేజు నెం: 862/1973 తేది: 11-09-1973 ఇచ్చియున్నారు. ఈ డాక్యుమెంట్ కొయ్యలగూడెం సెంటర్‌లో జిరాక్స్ తీసుకుని వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. తదుపరి ఎంతవెదికిననూ కనిపించియుండలేదు. కావున ఎవరికైననూ దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

సం/- మేకల రామమోహనరావు B.Com., B.L.

అడ్వకేట్, జంగారెడ్డిగూడెం

94414 47739

అభివృద్ధి చేసింది మేము.. కాదు మేము..

రసాభాసగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కౌన్సిల్ సమావేశంలో వైకాపా.. కూటమి కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: వార్డుల అభివృద్ధి తమ హయాంలోనే జరిగిందని పేర్కొన్న వైకాపా కౌన్సిలర్ల మాటలను తెదేపా, జనసేన కౌన్సిలర్లు తీవ్రంగా ఖండించారు. జంగారెడ్డిగూడెం పురపాలక కార్యాలయంలో ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన గురువారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో వైస్‌ఛైర్మన్ ముప్పిడి అంజి మాట్లాడుతూ.. జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం పరిధిలో వైకాపా హయాంలో ఎంపీ, ఎమ్మెల్యే నిధులతో పలు రోడ్లు, డ్రెయిన్లు నిర్మించామని చెప్పడంతో తెదేపా, జనసేన కౌన్సిలర్లు కరుటూరి రమాదేవి, వలవల తాతాజీలు తీవ్రంగా ఖండించారు. దీంతో వారి మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. వెంటనే ఎమ్మెల్సీ వి.రవీంద్రనాథ్ కలగజేసుకుని...సభా మర్యాదలను కాపాడాలని, ముందుగా అజెండాలోని అంశాలపై చర్చ జరిపిన తర్వాత మిగతా అంశాలు చర్చిద్దామని చెప్పడంతో ఇరు పార్టీల కౌన్సిలర్లు శాంతించారు. అనంతరం అజెండాలో పొందుపర్చిన 13 అంశాలపై సభ్యులు చర్చించి తీర్మానాలు చేశారు. ఈ క్రమంలోనే ఒకటో వార్డు కౌన్సిలర్ ముప్పాని రమణ మాట్లాడుతూ...తన వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు ఏమి నిర్వహించారని అధికారులను నిలదీశారు. రెండేళ్లుగా వార్డులో మంచినీటి పైపులైన్ల నిర్మాణం కోసం అడుగుతున్నా.. పట్టించుకోవడం లేదని..వీటితోపాటు ఇంకా చేయాల్సిన పనులపై తనకు స్పష్టత ఇస్తేగానీ కౌన్సిల్ నుంచి వెళ్లనంటూ భీష్మించారు. దీంతో గుత్తేదారుతో మాట్లాడి పనులు చేపడతామని హామీ ఇవ్వడంతో ఆమె నెమ్మదించారు. సమావేశానికి వివిధ శాఖల అధికారుల గైర్హాజరుపై 21వార్డు కౌన్సిలర్ గీతాకుమారి అసహనం వ్యక్తం చేశారు. అజెండా పూర్తయిన తర్వాత అభివృద్ధి పనుల విషయంలో సభ్యుల మధ్య మళ్లీ దుమారం రేగింది. తీవ్ర వాగ్వాదం అనంతరం ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ కలగజేసుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో సమావేశం ముగిసింది. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కమిషనర్ కేవీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలతో పురపాలక సంఘాల వృద్ధి

సమావేశంలో కమిషనర్‌ను వివరణ అడుగుతున్న ఎమ్మెల్సీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పథకాలతో పురపాలక సంఘాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. జంగారెడ్డిగూడెం పురపాలక కౌన్సిల్ సమావేశానికి గురువారం హాజరైన ఆయన మాట్లాడారు. కౌన్సిలర్లు సూచించిన పనులు వేగంగా చేసేలా పురపాలక అధికారులు కృషి చేయాలని సూచించారు. ఏటా పురపాలక అకౌంట్స్‌ను ఆడిట్ చేయించాలని, సీటీ ఫైనాన్స్ వెబ్‌సైట్‌లో 2021-22 ఆర్థిక సంవత్సరానికి మాత్రమే ఆడిట్ జరిగినట్లు చూపుతుందని, 2023 నుంచి నేటి వరకు ఆడిట్ నివేదికలను ఎందుకు నివేదించలేదని తన చరవాణిలో చూపుతూ మున్సిపల్ కమిషనర్‌ను ఆయన ప్రశ్నించారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు, నిధులు పురపాలక సంఘానికి తగ్గే అవకాశముందని అభిప్రాయపడ్డారు. వార్డుల్లో కుక్కల సంచారంపై చర్యలు తీసుకోవాలని, చెత్త సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రిని సందర్శించారు.

జూద స్థావరంపై దాడి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామశివారులో నిర్వహిస్తున్న జూద స్థావరంపై గురువారం పోలీసులు దాడి చేసి అయిదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు. వీరివద్ద నుంచి రూ.20,270, ఓ కోడి, ఓ కోడికత్తి, కారు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు.

మహిళ అదృశ్యం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: మహిళ అదృశ్యంపై జంగారెడ్డిగూడెం పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ఎస్సై వీరప్రసాద్ కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన పట్నాల మావుళ్లమ్మ ఈ నెల 23న మందులు తెచ్చుకునేందుకు బయటకు వెళ్లారు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెతికినా ఫలితం లేదు. దీంతో ఆమె భర్త వెంకటరమణ గురువారం పోలీసులను ఆశ్రయించారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో మండలంలోని 15 గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను చదివి వినిపించారు. తనిఖీల్లో దొరికిన అవకతవకలకు సంబంధించి సంబంధిత కార్యదర్శులు, ఫీల్డు అసిస్టెంట్లకు రూ.89,900 జరిమానా విధించారు. రూ.1,39,250 రికవరీకి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ఎంపీపీ ఎం.విజయలక్ష్మీ, క్లస్టర్ ఏపీడీ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందు ధాటికి రైతు మృతి

పోలవరం, న్యూస్‌టుడే: ప్రగడపల్లి గ్రామానికి చెందిన రైతు కురుమళ్ల అరవాలు (61) చేలో పురుగుమందు పిచికారీ చేస్తూ పడిపోవడంతో చుట్టుపక్కల రైతులు గమనించి పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు చెప్పడంతో కుటుంబసభ్యులు ఇంటికి తీసుకెళ్లారు.

పట్టిసీమ ఆలయ ప్రధాన అర్చకులు కన్నుమూత

సూర్యనారాయణమూర్తి

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ ఆలయ ప్రధాన అర్చకులు ర్యాలీ సూర్యనారాయణమూర్తి (86) గురువారం మధ్యాహ్నం కన్నుమూశారు. గత వారం రోజులుగా అనారోగ్యంతో ఇంటి వద్దే ఉంటున్నారు. భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి స్థలపురాణం గురించి ఆయన పుస్తకం రాశారు. వయస్సు పైబడినా మొన్నటి వరకూ పోలవరం నుంచి పట్టిసీమ సైకిల్‌పై వెళ్లి అక్కడ రేవులో పడవపై నదిదాటి ఇసుక తిన్నెలపై కాలినడకన ఆలయానికి వెళ్లి స్వామివారికి పూజలు చేసి వచ్చేవారు. ఆయన మృతికి అర్చకులు విచారం వ్యక్తం చేశారు. ఆయనకు కుమార్తె, అల్లుడు, మనవడు ఉన్నారు.

పదేళ్ల జైలు శిక్ష

చింతలపూడి, న్యూస్‌టుడే: చోరీ కేసులో ఓ వ్యక్తికి పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ చింతలపూడి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు గురువారం తీర్పు వెలువరించినట్లు ఎస్సై సతీశ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం..మండలంలోని ఎర్రంపల్లి గ్రామంలోని అయ్యప్పస్వామి ఆలయంలో గతేడాది గుర్తు తెలియని వ్యక్తులు హుండీని పగలగొట్టి రూ.10 వేలు దొంగిలించారు. ఈ ఘటనకు కారణమైన సలార్‌ఖాన్‌ను గురువారం అరెస్టు చేసి న్యాయమూర్తి మధుబాబు ముందు హాజరుపరిచారు. కోర్టులో విచారణ అనంతరం సలార్‌ఖాన్‌కు న్యాయమూర్తి పదేళ్ల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

ఏటీఎం సాగుతో నిరంతరం ఆదాయం

ఏటీఎం సాగు విధానాన్ని పరిశీలిస్తున్న సభ్యులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంలో రైతులు నిరంతరం ఆదాయం పొందడానికి ఏటీఎం (ఎనీటైంమార్కెట్/మనీ) పద్ధతి దోహదపడుతుందని ప్రకృతి సాగు ప్రాజెక్టు రిసోర్సుపర్సన్లు సూచించారు. బయ్యనగూడెంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల్లో భాగంగా గురువారం ఏటీఎం సాగు పద్ధతిపై అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా రామానుజపురంలో సాగు విధానంపై ప్రత్యక్ష పద్ధతిలో వివరించారు. కార్యక్రమంలో ఎస్పీ ఎంయూ ప్రతినిధి బుజ్జిబాబు, రిసోర్సుపర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

'దళారులను నమ్మి మోసపోవద్దు'

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ముంపు పరిధిలో కోల్పోయే ఇళ్లు, తదితరాల విలువను పొందేందుకు దళారులను నమ్మి మోసపోవద్దని ఆర్అండ్ఆర్ అధికారి, ఐటీడీఏ పీవో రాములు నాయక్ సూచించారు. కొంత మంది వ్యక్తులు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ తదితరాల విలువలను పెంచి మంజూరు చేయిస్తామని నిర్వాసితులను నమ్మబలికి సొమ్ములు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, నిర్మాణ విలువలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తుది నిర్ణయం చేశారని పేర్కొన్నారు. నిర్వాసితులను మోసం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

లింగపాలెం(చింతలపూడి), న్యూస్‌టుడే: పంచాయతీల్లో నిత్యం చెత్త తరలింపు సక్రమంగా జరగాలని డీఎల్పీవో సుందరి అన్నారు. లింగపాలెం పంచాయతీలో పారిశుద్ధ్య పనులను ఆమె గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: సమాజంలో జరుగుతున్న నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎం.జయబాబు అన్నారు. బొర్రంపాలెం ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు.

ఆయుర్వేద శిబిరం నిర్వహణ

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని చాగరపల్లిలో గురువారం ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చెక్కర, రక్తపోటు, పైల్స్ తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్యురాలు మౌనిక యాదవ్ మందులు అందజేశారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: నెల్లిమర్ల అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలని ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీ రమణ పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెం బోసుబొమ్మ కూడలిలో నెల్లిమర్ల జూట్ కార్మిక అమరవీరుల వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

ఆటో నుంచి జారిపడి బాలుడికి గాయాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలలో ఆటో నుంచి జారిపడిన ఓ బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన కె.యువరాజు 9వ తరగతి చదువుతున్నాడు. నిత్యం లానే సాయంత్రం గ్రామంలో ట్యూషన్‌కు వెళ్లి ఇంటికి వస్తుంటాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ట్యూషన్ నుంచి ఆటోలో ఇంటికి వెళ్తూ జారిపడ్డాడు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలవడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.



ప్రకటన

మహా రాజ శ్రీ జంగారెడ్డిగూడెం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు లో

E.P.No. 5/2023 in O.S.No. 252/2021

బిట్వీన్,

DHR/వాది : పెన్మత్స సూర్యకాంతం

మరియు

JDR/ప్రతివాది : గోనబోయిన కుసుమా దేవి

పై నెంబరు దావా లొ డిక్రీ బాకీ రికవరి నిమిత్తం ఈ జె.డి.ఆర్ తాలూకు E.P. schedule దాఖలా ఆస్తి ది. 23.02.2026 సం.రం. తేదీన ఉదయం గం.10-30 ని. లగాయతూ వేలం వేయబడును. కావలసిన వారు పాడుకొనవచ్చును.

వేలంకాబడే ఆస్తి వివరం.

An extent of Ac.0.97 cents of dry land covered in R.S.No.20/3 situated at Yerrampeta revenue Village, Yerrampeta Panchayat area, Koyyalagudem Mandal, Jangareddygudem Sub Registry, West Godavari District as **bounded by : East:** Road, **West:** Land of Cherukuri Venkataratnam, **North:** Land of Cherukuri Venkataratnam. **South:** Land of K.V.V.Satyanarayana Murthy. Within the above boundaries there is an extent of Ac.0.97 cents of dry land together with all easmantary rights therein.

DHR's Value = Rs.5,00,000/-

Amina Value = Rs.25,00,000/-

JDR's Value = తెలపలేదు.

SRO Value = Rs.9,70,000/-

// BY ORDER//

ఇందుకూరి వెంకట నరసింహారాజు, డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది

ది.28.01.2026. ఫోను: 99481 93227

ప్రకటన

యావన్మందికి తెలియజేయునది ఏమనగా, తిరుపతి జిల్లా తిరుపతి పట్టణ నివాసులైన ఈ క్రింది వారలు ఏలూరు జిల్లా పోలవరం మండలం, గూటాల గ్రామం మాగాణి భూమిని వారి స్వార్జితం / స్వంత ఆస్తిగా చెప్పబడుచున్న భూమిని ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ వారికి అమ్మదలచినారు.

క్ర.సం.	భూమి యజమాని	గ్రామం	ఆర్.యస్. / ఎల్.పి. నెం.	విస్తీర్ణము య. - సెంట్లు
1.	కరిబండి వెంకటేశ్వర రావు S/o. కరిబండి సత్యనారాయణ	గూటాల	712 /3502	2-62
2.	కరిబండి రామలక్ష్మి W/o. కరిబండి వెంకటేశ్వర రావు	గూటాల	712 /3503	2-62

సదరు భూమిపై ఎవ్వరికైననూ ఏవిధమైన హక్కులు ఉన్నయెడల సదరు హక్కులు నిర్ధారణ చేయు రిజిష్టర్డు దస్తావేజులు ఇతర లిఖిత పూర్వపు దస్తావేజులతో ది.13.02.2026 తేదీలోగా ఈ క్రింది అడ్రసు వారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది. గడువు తేదీలోగా ఎటువంటి అభ్యంతరములు రానిచో సదరు ఆస్తులను నిర్వివాదపు మరియు నిష్పేచీ ఆస్తులుగా పరిగణించి ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్, కొవ్వూరు వారు పైన తెలియచేసిన వారల వద్ద నుండి క్రియము పొందెదమని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (అడ్మిన్.)

ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్

రసాయనములు & ఎరువులు విభాగం

కొవ్వూరు-534 350, తూ.గో.జిల్లా, ఆం.ప్ర.

స్థలము : కొవ్వూరు

తేది : 30.01.2026

(c) eenadu

నూజివీడు

•నూజివీడు •కైకలూరు

ముగిసిన శోభనాచలుడి ఉత్సవాలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నృసింహ స్వామి మాఘ మాస రథ సప్తమి ఉత్సవాలు గురువారం రాత్రి వైభవంగా ముగిశాయి. భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయంలో అష్టోత్తర శత కలశ స్నపన, విశేష అలంకారం అనంతరం యోగాంజనేయ స్వామి వారికి ఉత్సవ శాంతి, పంచామృత స్నపన, సహస్ర తమల పత్రార్చన, అప్పాల నివేదన, పూర్ణాహుతి, నీరాజన మంత్ర పుష్ప తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలను మాదల వెంకట సత్యకుమార్ దంపతులు, కొచ్చర్లకోట వెంకట సత్యమూర్తి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం రజత ఊయల ఉత్సవం, శ్రీ పుష్పయాగం కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈవో సీహెచ్ సాయి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఊయలలో స్వామి

దైనందిని ఆవిష్కరణ

డైరీలతో ఎంపీడీవో, ఉద్యోగ సంఘ నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: బీసీలు హక్కుల కోసమే కాకుండా బాధ్యతల కోసం నిలబడాలని ఎంపీడీవో కళ్లేపల్లి రమణబాబు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఆల్ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల స్థాయి దైనందిని ఆవిష్కరించారు. ఆ సంఘం జిల్లా నాయకులు కనుమూరి ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ బీసీల ఉద్యోగుల హక్కుల కోసం అందరూ కృషి చేయాలని కోరారు. నాయకులు కరేటి నాగరాజు, ఆకురాతి శ్రీరామచంద్రమూర్తి, చిరిగిరి పిచ్చోడు, ఎ.పావని, ప్రసాద్ పాల్గొన్నారు.

మృత్యుంజయ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా గాయత్రీ దత్త క్షేత్రం వార్షికోత్సవం

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లిలోని గాయత్రీ దత్త క్షేత్రం నాలుగో వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గూడూరు నాగ వెంకట శాస్త్రి ఆధ్వర్యంలో గణపతి పూజ, మండపారాధన, రుద్రాభిషేకం, మృత్యుంజయ హోమం, గాయత్రీదేవి, శ్రీపాదవల్లభ, సాయిబాబాకు అభిషేకాలు, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్న సమారాధనలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రణాళికతో చదివితే భవిష్యత్తు ‘పది’లం

పబ్లిక్ పరీక్షలకు నెలన్నర రోజులే సమయం

అడవినెక్కలం (ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకం. పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. దాంతో విద్యార్థులు చదువుకోవడం, పరీక్షలు రాయడం, పునశ్చరణ, తరగతులతో మార్కుల పెరుగుదల కోసం మరింత సాధన చేయడం వంటి అడుగులతో ముందుకెళ్తున్నారు. వారిని ఆ దిశగా పయనించేలా చేయడంలో ఉపాధ్యాయులు శ్రమిస్తున్నారు. మంచి దస్తూరితో పాటు ఎక్కువ మాదిరి ప్రశ్నాపత్రాలను సాధన చేయడం, తదితర మెలకువలు పాటించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సబ్జెక్టు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

పది విద్యార్థుల సమాచారం

మండలం	ప్రభుత్వ	ప్రైవేటు పాఠశాలల్లో
నూజివీడు	803	1041
ఆగిరిపల్లి	405	415
ముసునూరు	441	78
చాట్రాయి	323	106

ప్రశ్న పత్రంపై అవగాహన అవసరం

భౌతిక శాస్త్రంలో విద్యా సామర్థ్యాల వారీగా జ్ఞానం 10 మార్కులు, అవగాహన 12 మార్కులు, ఉపయోగాలు 10 మార్కులు, విశ్లేషణ 8 మార్కులు, మూల్యాంకనానికి 5 మార్కులు కేటాయించారు. విద్యుత్తు.. కార్బన్ సమ్మేళనాలు, కాంతి పరావర్తనం, వక్రీభవనం, ఆమ్లాలు, క్షారాలు, లవణాలు నుంచి అత్యధిక మార్కులకు ప్రశ్నలు వస్తాయి. టెక్స్ట్‌బుక్‌ను బాగా చదవాలి.
-ఎస్.కె.అబ్దుల్ సలీం, ఎస్ఏ భౌతిక శాస్త్రం, ఆగిరిపల్లి.

ఆంగ్లం.. మెలకువలు పాటిస్తే సులభతరం

ఇంగ్లిష్ అంటే ఉన్న భయాన్ని మనసులోంచి తొలగించాలి. గ్రామర్‌పై పట్టు సాధించాలి. డైరీ, వ్యాసాలు, లేఖలు రాయడం నేర్చుకోవడం, రీడింగ్ కాంప్రెహెన్షన్, నమూనా ప్రశ్న పత్రాలు సాధన చేయడం ద్వారా మంచి మార్కులు సాధించవచ్చు. ప్రశ్నలు అన్నింటికీ కచ్చితంగా జవాబులు రాయాలి. **- జి.ఏడుకొండలు, ఎస్ఏ, ఇంగ్లిష్, ఈదులగూడెం**

గణితం.. గతానికి భిన్నం..

ఈ సంవత్సరం గణిత ప్రశ్నపత్రంలో గతానికి భిన్నంగా కొద్దిగా మార్పులు జరిగాయి. సృజనాత్మక ప్రశ్నలపై దృష్టి పెట్టాలి. వాస్తవ సంఖ్యలు, సమితులు, బహుపదులు, రెండు చర రాశులలోని రేఖీయ సమీకరణాల జత అధ్యాయాల్లోని గ్రాఫ్ ఆధారిత సమస్యలు, సంభావ్యత, త్రికోణమితి, క్షేత్రమితిలోని ముఖ్యమైన ప్రశ్నలు సాధన చేయాలి. నిర్వచనాలు, సూత్రాలు నోట్సు రూపంలో రాసుకోవాలి. గ్రాఫ్‌లు సాధన చేయాలి. **- పిఎన్ఎస్ నాంచారయ్య, ఎస్ఏ, గణితం, ఈదర**

సాధన చేయడం తప్పనిసరి..

సాంఘిక శాస్త్రంలో సులభంగా మార్కులు సాధించాలంటే సమకాలీన అంశాలపై అవగాహన ఏర్పరచుకోవాలి. జాగ్రఫీ, ఎకనమిక్స్, హిస్టరీ, సివిక్స్‌లో ప్రధాన అంశాలపై దృష్టి పెట్టాలి. పటాలు బాగా సాధన చేయాలి. ప్రపంచ పటంలో దేశాలు, రాజధానులు, మహా సముద్రాలు అభ్యాసం చేయాలి. భారతదేశ పటంలో రాష్ట్రాలు, రాజధానులు, నదులు, ఓడరేవులు, పర్వతాలు, శిఖరాలు, ఆనకట్టలు అభ్యాసం చేయాలి.
- తాడి నరసింహారావు, ఎస్ఏ, సోషల్, అడవినెక్కలం.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

కలిదిండి, న్యూస్‌టుడే : ? గ్రామంలోని బస్టాండు కూడలిలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. రాత్రి వేళల్లో దూర ప్రాంతాలకు బస్సు కోసం ఎదురు చూసే వాళ్లకు, దూర ప్రాంతాల నుంచి బస్సు దిగే వాళ్లకు ఇబ్బందిగా ఉంటుంది. **- శ్రీను, కోరుకొల్లు**

✔ పని చేయని దీపాలు తొలగించి, కొత్తవి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. **- రాఘవేంద్రరావు, పంచాయతీ కార్యదర్శి**

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని రామవరం నుంచి ఉప్పుటేరు వెళ్లే ప్రధాన మార్గంలో పంచాయతీ వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికుడు రాఘవేంద్ర ‘ఈనాడు’ ‘మేమున్నాం.. మీకు తోడుగా’ ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి జీవన్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన వెలగని వాటి స్థానంలో కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో సురేశ్

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మండవల్లి, న్యూస్‌టుడే: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా 50 రోజుల ప్రణాళిక సమర్థంగా అమలు చేయాలని ఎంఈవో-1 సీహెచ్ సురేశ్ సూచించారు. పుట్ల చెరువులో పదో తరగతి విద్యార్థుల అభ్యసనను ఆయన గురువారం పరిశీలించారు. పదో తరగతికి ఇది కీలక సమయమని, దీనిని సద్వినియోగ పరచుకుని ఉన్నత లక్ష్యాలను విద్యార్థులు చేరుకోవాలని తెలిపారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

స్వామివారిని దర్శించుకుంటున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరులోని ప్రసన్న లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కల్యాణంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, తెదేపా నాయకులు జి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల బాలరావమ్మ గ్రామోత్సవం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: దుగ్గిరాల బాలరావమ్మతల్లి మాఘ పౌర్ణమి తిరునాళ్ల మహోత్సవాల సందర్భంగా గురువారం అమ్మవారి గ్రామోత్సవాన్ని వడ్లమాను, చొప్పరమెట్ల, తాడేపల్లి, ఆగిరిపల్లి గ్రామాల్లో మేళ తాళాలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ రహదారిలో రాకపోకల నిలిపివేత

చాట్రాయి, న్యూస్‌టుడే: ప్రారంభానికి ముందే ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రమాదాలతో నెత్తురోడుతోంది. దీంతో అధికారులు ఈ రోడ్డును ప్రస్తుతానికి మూసివేశారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి ఉభయ రాష్ట్రాలకు వచ్చే వారికి కోసం, రాజమహేంద్రవరం, విశాఖపట్టణంవైపు వెళ్లే వారిని దృష్టిలో పెట్టుకుని నిర్మాణం పూర్తి కాకపోయినా ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారిలో అనుమతించారు. ఈ రహదారిలో ఉభయ రాష్ట్రాలకు చెందిన వాహనాలు సులువుగా 120 కి.మీ. వేగంతో ప్రయాణించాయి. సంక్రాంతి ముగిసిన తరువాత కార్లు, భారీ వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాలు ఈ రహదారిపై అతివేగంతో ప్రయాణించి అదుపు తప్పాయి. ఇటీవల మూడు కార్లు వరుసగా ఢీకొన్నాయి. రెండు ప్రమాదాల్లో ఎనిమిది మందికిపైగా గాయపడ్డారు. వెలుగు చూడని ఘటనలనేకమున్నాయి. ఏలూరు జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు సైతం మృతి చెందారు. ఈ ప్రమాదాల నేపథ్యంలో ఈ రోడ్డును పలుచోట్ల మూసివేశారు. వేంసూరు, పెనుబల్లి, ఫైరా వద్ద ప్రయాణికులు తొలగించేందుకు వీల్లేకుండా బరువైన సిమెంటు దిమ్మెలను రహదారికి అడ్డుగా పెట్టారు. ఖమ్మం నుంచి దంసలాపురం, ఏపీలోని దేవరపల్లి నుంచి ఉంగుటూరు వరకు నిర్మాణ పనులు పూర్తయ్యేంత వరకు వాహనాలు అనుమతించబోమని గ్రీన్ ఫీల్డ్ అధికారులు పేర్కొన్నారు.

పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన ప్రవేశాలకు ఆహ్వానం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సౌర వ్యాపార అభివృద్ధికి నూజివీడు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 9 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎన్ఐఈఎస్‌బీయూడీ కోఆర్డినేటర్ కె.సాయిరామ్ తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, వ్యాపార శిక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, దీనికి కొత్త వ్యాపారులు, ఆసక్తి ఉన్న యువత దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 94413 76238, 83740 39719 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

మహిళలు వ్యాపారులుగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి బాటలు: మంత్రి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు దశాబ్దాల క్రితమే డ్వాక్రా, మెప్మా గ్రూపుల ఏర్పాటు ద్వారా మహిళలు వ్యాపారులుగా ఎదిగేందుకు బాటలు వేశారని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. గురువారం స్త్రీ శక్తి భవనంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన మహాజన సభకు ఆయన హాజరు అయ్యారు. కొలుసు మాట్లాడుతూ పట్టణంలో 990 గ్రూపులు ద్వారా 10,115 మంది మహిళలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన రుణాలు పొంది లాభాల ద్వారా విజయాలు సాధించడం అభినందనీయమన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే కుటుంబాలు బలపడతాయన్నారు. మెప్మా పీడీ పి.మాధవి, ఏపీఎం దుర్గాచౌదరి, ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పి.సత్యనారాయణ, జనసేన ప్రతినిధి బర్మా ఫణిబాబు, జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు ముసునూరు రాజా, కౌన్సిలర్ కొమ్మిన విజయ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పార్థసారధి

మొర్సపూడి సొసైటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని మొర్సపూడి సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం సొసైటీ ఆవరణలో నిర్వహించారు. అధ్యక్షులుగా బి. వీరయ్య, సభ్యులుగా కె.శ్రీనివాసరావు, జి.రవివర్మలతో సొసైటీ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు యనమదల వాసు, జనసేన నాయకుడు బి.ఫణి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ సీఎల్ పుస్తకాల ఆవిష్కరణ


స్టిక్కర్ క్యాలెండర్లతో డీఈవో వెంకట లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండల రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) మండల శాఖ రూపొందించిన స్టిక్కర్ క్యాలెండర్, సీఎల్ పుస్తకాలను జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎస్.వెంకట లక్ష్మమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ సేవలు ప్రశంసనీయం అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎ.వెంకటేశ్వరరావు, ఆర్.సాంబశివరావు, టి.నరసింహారావు, సుందరరావు, టి.ప్రసాద్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 14న జాతీయ లోక్ అదాలత్


నాగశైలజ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చి నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నూజివీడు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, 15వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.నాగశైలజ తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి సుముఖంగా ఉన్న కక్షిదారులు తమ న్యాయవాది ద్వారా రాజీ కుదుర్చుకుని ఖర్చు, సమయం ఆదా చేసుకోవచ్చన్నారు. ఈ అదాలత్‌లో రాజీకి వీలున్న అన్ని క్రిమినల్ కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్, మోటార్ యాక్సిడెంట్ తదితర కేసులు పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ఇతర వివరాలకు కోర్టు ప్రాంగణంలోని మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని కోరారు.

లక్ష్యంపై దృష్టి పెట్టి.. కొలువు సాధించి..!


తల్లిదండ్రులతో చందుబాబు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లికి చెందిన డొక్కా రత్నశేఖర్, జ్యోతి దంపతుల కుమారుడు డొక్కా చందు బాబు. తండ్రి రాడ్ బెండింగ్ పని చేస్తారు. తల్లికి కంటి చూపు కనపడదు. రెక్కాడితే గాని పూటగడవని పరిస్థితి. చందుబాబు బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం రాక రెండు సంవత్సరాలు తండ్రితో పాటు రాడ్ బెండింగ్ పనికి వెళ్లారు. ఒక ఏడాది కుశలవ పారిశ్రామిక కేంద్రంలో పని చేశారు. అప్పుడు తెలిసింది ఒక స్థిరమైన ఉద్యోగం లేకపోతే సమాజంలో ఎంత తక్కువగా చూస్తారో.. కుటుంబ అవసరాలకు ఎన్ని ఇబ్బందులు పడాలో ప్రత్యక్షంగా అనుభవించారు. అప్పుడు నిర్ణయించుకున్నారు.. ఎలాగైనా గ్రూప్స్ సాధించి కుటుంబ స్థితిని మార్చాలని. 2019లో సచివాలయ ఉద్యోగం చేజారింది. 2020 నుంచి పట్టుదలతో శ్రమించారు. తాజాగా విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో మెరిసి ‘కోఆపరేటివ్ సొసైటీల్లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ (గెజిటెడ్)’ పోస్టు సాధించారు. తన సాధనలో తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. పేద ప్రజలకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని, సివిల్స్ సాధించడమే తన లక్ష్యమని ‘న్యూస్‌టుడే’కు తెలిపారు.

నైపుణ్య శిక్షణ.. ఉపాధికి నిచ్చెన

యువతకు బాసటగా స్కిల్ హబ్‌లు

కైకలూరు, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పీఎం కౌశల్ వికాస్ యోజనలో ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణ కేంద్రాలు (స్కిల్ డెవలప్‌మెంట్ హబ్‌లు) సత్ఫలితాలిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేశారు. యువతలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించి స్వయం ఉపాధి పొంది భవితకు బాటలు వేసుకునేలా ప్రత్యేక శిక్షణను ఇస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో నడుస్తున్న ఈ కేంద్రాల్లో ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్, ఎంఎస్ వర్డ్, పవర్ పాయింట్ ప్రజంటేషన్, ఫొటోషాప్‌తో పాటు పలు విభాగాల్లో ఉచిత శిక్షణనిచ్చి.. జాబ్ మేళాల నిర్వహణతో కొలువులు పొందేలా శిక్షకులు కృషి చేస్తున్నారు. *18-30* ఏళ్ల మధ్య వయసు, పది, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారికి కోర్సుల్లో చేరేందుకు అవకాశం కల్పించారు. అవకాశాలను అందిపుచ్చుకుంటూ యువతీ యువకులు ఉద్యోగులుగా స్థిరపడి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

శిక్షణ పొందుతున్న యువత

కుటుంబానికి అండగా

నేను ఎంఏ తెలుగు పూర్తి చేశాను. ఎన్నో ఏళ్లు సాంకేతిక నైపుణ్యత లేక ఉద్యోగం సాధించలేకపోయాను. శిక్షణకు ఇతర పట్టణాలకు వెళ్లే స్థోమత లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. ఈ సమయంలో కైకలూరు స్కిల్ కేంద్రంలో చేరాను. ఇక్కడి అధ్యాపక సిబ్బంది అందించిన శిక్షణ ఎంతో అక్కరకు వచ్చింది. విశాఖపట్నంలోని ఓ ఫార్మా సంస్థలో నెలకు రూ.30 వేలతో ఉద్యోగం సాధించి నా కుటుంబానికి అండగా నిలువగలిగా. **- సురగాని వరలక్ష్మి, కైకలూరు**

జీవితాన్ని మార్చింది



పేదరికంతో అవస్థలు పడుతున్నా తల్లిదండ్రులు కాయకష్టం చేసి బీఎస్సీ కంప్యూటర్ వరకు చదివించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న కోర్సులు నేర్చుకోవాలంటే ప్రైవేటు సంస్థలు రూ.వేలల్లో ఫీజు అడగటంతో అటువైపుగా అడుగులు వేయలేక పోయాను. కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ కేంద్రంలో ఇచ్చిన కంప్యూటర్ శిక్షణ నా జీవితాన్ని మార్చేసింది. శిక్షణ అనంతరం నిర్వహించిన జాబ్‌మేళాలో విజయవాడలోని ఓ ప్రైవేటు సంస్థలో ఏడాదికి రూ.3 లక్షల ప్యాకేజీతో కొలువు పొందాను. నాలాంటి నిరుద్యోగులకు ఇటువంటి కేంద్రాలు గొప్పవరమనే చెప్పాలి. **- ఎండీ రహీమ్, గోపవరం**

పాల దుకాణం తాళం పగలగొట్టి చోరీ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి ప్రధాన రహదారి వెంబడి ఉన్న పాల ఏజెన్సీ దుకాణం తాళాన్ని గుర్తుతెలియని దుండగులు పగలగొట్టి చోరీకి పాల్పడిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. స్థానిక గాంధీ బొమ్మ సెంటరు వద్ద పరసా సాంబశివరావు విజయ పాల ఏజెన్సీ నడుపుతున్నారు. బుధవారం రాత్రి పాలు వ్యాన్‌లో దింపుకొని తాళాలు వేసి వెళ్లారు. గురువారం ఉదయం వచ్చి చూసే సరికి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించారు. నగదు పెట్టెలో ఉన్న రూ.20 వేలు నగదు, సిగరెట్టు పెట్టెలు, నెయ్యి ప్యాకెట్లు అపహరణకు గురైనట్లు గుర్తించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ టి.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముగ్గురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పాఠశాల విధుల్లో నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని ఎంఈవో ఎస్.హేబేలు స్పష్టం చేశారు. ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఈవో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం మెనూ అమలు చేయకపోవడం, పాఠశాల విద్య రికార్డుల నిర్వహణ, విద్యార్థుల హాజరు రిజిస్టరులో లోపాలు, ఎఫ్.ఏ-1, ఎఫ్.ఏ-3 మార్కుల నమోదులో నిర్లక్ష్యాన్ని గుర్తించారు. దాంతో ప్రధానోపాధ్యాయిని సీహెచ్ శ్రీదేవి, ఉపాధ్యాయులు కె.కోటమ్మ, ఎ.వెంకటేశ్వరరావులకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు ఎంఈవో తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంఈవో హేబేలు

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ, ఎస్సై

నిబంధనలు పాటిస్తే సురక్షిత ప్రయాణం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే సురక్షితంగా గమ్యం చేరుకోవచ్చని కైకలూరు రూరల్ సీఐ రవికుమార్ పేర్కొన్నారు. ముదినేపల్లిలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరించాలని, ప్రమాదం జరిగినప్పుడు నూటికి 99 శాతం సురక్షితంగా ఉండవచ్చన్నారు. ఎస్సై వీరభద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కైకలూరు, న్యూస్‌టుడే: వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కైకలూరు పట్టణ ఎస్సై వెంకట్‌కుమార్ అన్నారు. ఈమేరకు గురువారం పట్టణ పరిధిలో వాహనాల తనిఖీ నిర్వహించారు. రోడ్డు నిబంధనలు అతిక్రమించి ప్రయాణాలు సాగిస్తున్న పలువురు వాహనదారులకు అపరాధ రుసుము విధించారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బస్సులు ధ్రువ పత్రాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని, కండిషన్‌లో లేని బస్సులు నడిపితే చర్యలు తప్పవన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వాటి యజమానులకు జైలు శిక్ష తప్పదని, వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

మరింత సమగ్రంగా దర్యాప్తు: సీఐ

మదినేపల్లి, న్యూస్‌టుడే: శ్రీహరిపురం బీసీ కాలనీలో పదిరోజుల కిందట అదృశ్యమైన రెండున్నరేళ్ల బాలుడు ఆర్కేటీ మోక్షిత్ ఆచూకీ కోసం మరింత లోతైన సమగ్ర విచారణ నిర్వహిస్తున్నామని కైకలూరు గ్రామీణ సీఐ రవికుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం బాలుడి తల్లి బంధువులను ఆయన కలిసి మాట్లాడారు. పిల్లాడు ఆడుకునే స్థలాలు, ఎవరిమీదైనా అనుమానాలు ఉన్నాయనే వివరాలను సేకరించారు. ఈ సంఘటనలో సాంకేతికతను వినియోగించుకుని మరిన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని ఎస్సై వీరభద్రరావుకు సూచించారు. ఇప్పటివరకు సేకరించిన సీసీ పుటేజీలు కంటే ముందు సమయంలో రికార్డు అయిన పుటేజీని పరిశీలించి.. అనుమానాస్పదంగా ఎవరైనా సంచరించారా అనే కోణంలోనూ పరిశీలన చేయాలన్నారు. బంధువులు సైతం తమకు సహకరించాలని ఎవరిపై అనుమానాలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. మరోవైపు బాలుడి ఆచూకీ తెలిపితే రూ.లక్ష బహుమతి అందిస్తామని బాలుడి బంధువులు సామాజిక మాధ్యమాల ద్వారా సందేశాలను ఉంచుతూ ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

‘తిరుమలలో లెక్కలేనన్ని పాపాలు చేసిన జగన్ బృందం’


కరపత్రాలు ప్రదర్శిస్తున్న వీరమల్లు, కూటమి శ్రేణులు

కైకలూరు, న్యూస్‌టుడే: తిరుమల పరపతి తగ్గించి, దేవస్థానాన్ని భ్రష్టు పట్టించాలనే తాపత్రయంతో వైకాపా అధినేత జగన్ సహ అతని భజన బృందం ఉందని, పవిత్ర తిరుమలలో లెక్కలేనన్నీ పాపాలు చేశారని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు విమర్శించారు. తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిసినట్లు సిట్ అధికారులు ధ్రువీకరించిన నేపథ్యంలో గురువారం కైకలూరులో కూటమి శ్రేణులు ‘మహాపాపం నిజం’ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మీసాల వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని పాప ఘాతుకానికి పాల్పడిన దుర్మార్గులను శిక్షించాలని వేడుకున్నారు. నాయకులు మాట్లాడుతూ 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి వినియోగించి 20 కోట్లు లడ్డూలు తయారు చేసి రూ.250 కోట్లు జగన్ జేబులో వేసుకున్నారని మండిపడ్డారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో దొంగలు అడ్డంగా దొరికినా.. కల్తీ లేదని సిట్ నివేదిక ఇచ్చినట్లు సామాజిక మాధ్యమాల్లో పెట్టించడం సిగ్గు చేటన్నారు. వేంకటేశ్వర స్వామితో ఆటలాడితే గతంలో ఎటువంటి పరిణామాలు ఎదుర్కొన్నారో గుర్తుంచుకోవాలన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు పీజీఎస్ మాల్యాద్రి, నాయకులు లక్ష్మీరాణి, పూల రామచంద్రరావు, కేకే బాబు, వాసు, జానీ, మోహన్, బ్రహ్మాజీ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై విభాగిని ఏర్పాటు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన ముదినేపల్లిలో జాతీయరహదారి నెం. 165 విస్తరణ పనుల్లో భాగంగా విభాగిని (డివైడర్) నిర్మాణం పనులు గురువారం ప్రారంభించారు. స్థానిక గుడివాడ రహదారిలోని సహాయ మాత పాఠశాల నుంచి జడ్పీ ఉన్నత పాఠశాల వరకు నిర్మాణం చేయనున్నారు. గతంలో వాహనదారులు అడ్డదిడ్డంగా ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడేవారు. విభాగిని నిర్మాణం వల్ల ఆ ఇబ్బంది తొలగనుంది. పోలీసు స్టేషన్ వద్ద డివైడర్‌కు దారి ఏర్పాటు చేయకపోవడం వల్ల గ్రామం నుంచి వచ్చే వారు అపసవ్య దిశలో ప్రయాణించాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ముసునూరు మండలం గోపవరం బీసీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.బాబూరావు తెలిపారు. ఆయన గురువారం గ్రామంలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపడం ద్వారా కలిగే ప్రయోజనాలు తల్లిదండ్రులకు వివరించారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకంలో కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని నైపుణ్య శిక్షణ కేంద్రంలో పలు విభాగాల్లో నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎన్.శాంతి జ్యోతి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్, అప్లికేషన్ డెవలపర్ కోర్సుల్లో మూడు నెలల పాటు శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఇంటర్ ఉత్తీర్ణులై 18 ఏళ్ల నుంచి 30 ఏళ్ల లోపు నిరుద్యోగ యువతీ, యువకులు ఇందుకు అర్హులని పేర్కొన్నారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఫిబ్రవరి 12వ తేదీ లోపు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో స్కిల్ కేంద్రానికి రావాలని

అవి ఇవి అన్నీ

మరిన్ని వివరాల కోసం 62811 19575, 97013 57315 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

సీడ్ క్యాపిటల్ అంశాలపై..

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు మండలం మహిళా సమాఖ్య కార్యాలయంలో సీడ్ క్యాపిటల్ వినియోగం, పారిశ్రామికవేత్తలుగా ఎలా ఎదగాలి అంశాలపై లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటు, రుణాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం పి.ప్రసాద్, డీఆర్పీలు దివ్య, వరలక్ష్మి, రామకృష్ణ, రవిశంకర్, సీసీలు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంఈవో-2 ఎస్.జమలయ్య స్పష్టం చేశారు. నూజివీడు మండలం అటియా తండాలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన మెనూ, విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు, పాఠశాల రికార్డులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టీలు పరిశీలించారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పశువులకు సకాలంలో టీకాలు తప్పనిసరిగా వేయడం ద్వారా వ్యాధుల బారినపడకుండా రక్షించుకోవచ్చని ముదినేపల్లి పశువైద్యాధికారి క్రాంతికుమార్ అన్నారు. ప్రొద్దువాకలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రతి పశువుకు తప్పనిసరిగా బీమా చేయించుకుని భరోసా పొందాలని సూచించారు. 42 పశువులకు వైద్య పరీక్షలు చేసి 250 పశువులకు డీవార్మింగ్ చేశారు. అనంతరం పాడి రైతులకు పశు దాణా పంపిణీ చేశారు. పశు వైద్య సిబ్బంది ప్రవల్లిక, శ్రీను, శేఖర్, రైతులు పాల్గొన్నారు.

దేవస్థాన బ్యాంకు ఖాతాలో నగదు జమ చేయాలి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాల సందర్భంగా 22 ఏళ్లుగా అన్నదాన నిర్వహణకు భక్తులు అందజేసిన విరాళాల్లో మిగిలిన మొత్తం రూ.28.50 లక్షలను పది రోజుల క్రితం అన్నదాన కమిటీ వారు మంత్రి కొలుసు పార్థసారధికి అందజేసినా.. ఆ నగదు ఇప్పటి వరకు దేవస్థాన బ్యాంకు ఖాతాలో ఎందుకు జమ చేయలేదని మాజీ ఎమ్మెల్యే ప్రతాప అప్పారావు ప్రశ్నించారు. గురువారం రాత్రి ఆయన ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ..ఆ నగదును ఏమి చేశారనేది భక్తులకు, ప్రజలకు తెలియజేయాలని కోరారు.

వేలం ప్రకటన

గౌరవనీయ 15వ అదనపు జిల్లా జడ్జీ వారి కోర్టు- నూజివీడులో ఇ.పి.నెం. 985/2021 ఇన్ ఎ.సి. నెం. 469/2020

బిట్వీన్:

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, నూజివీడు బ్రాంచ్ ప్రాతినిధ్యం వహించువారు డివిజనల్ మేనేజర్, విజయవాడ, కృష్ణా జిల్లా (ప్రస్తుతం ఏలూరు జిల్లా) ... డి.హెచ్.ఆర్.

1. వీర్ల వెంకటలక్ష్మి, వైఫ్ఆఫ్ వీర్ల బెనర్జీ, డోర్ నెం. 25-200/26, ఎంప్లాయ్ కాలనీ, నియర్ పాలడుగు వెంకటరావు బజార్, నూజివీడు, కృష్ణా జిల్లా. ప్రస్తుతం ఏలూరు జిల్లా.
2. వీర్ల సాయి సురేంద్ర, సన్ఆఫ్ వీర్ల బెనర్జీ, డోర్ నెం. 25-200/26, ఎంప్లాయ్ కాలనీ, నియర్ పాలడుగు వెంకటరావు బజార్, నూజివీడు, కృష్ణా జిల్లా. ప్రస్తుతం ఏలూరు జిల్లా.
3. బి.మహేంద్ర యాదవ్ సన్ఆఫ్ సత్యనారాయణ, డోర్. నెం. 18-122, శాంతినగర్, తిరువూరు, కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా.

ఏలూరు జిల్లా, నూజివీడు మున్సిపాలిటీ పరిధిలో గల ఆర్.ఎస్. నెం. 775/2లో గల 160 చ.గ.ల లేదా 133.780 చ.మీ ఖాళీ ఇంటి స్థలం, సమీపంలో డోర్ నెం. 18-296లో గల పైన తెలిపిన ఒకటవ జె.డి.ఆర్ యొక్క సంపూర్ణ స్వాధీన భుక్తములలో ఉండి ఈ డిక్రీ బాకీ క్రింద జప్తు చేయబడి వేలం కావలసిన ఆస్తికి **సరిహద్దులు: తూర్పు:** ప్రాపర్టీ ఆఫ్ కుర్ర బసవేశ్వర్, **దక్షిణం:** ప్రాపర్టీ ఆఫ్ కుర్ర బసవేశ్వర్, **పశ్చిమం:** ప్రాపర్టీ ఆఫ్ సూరిశెట్టి శ్రీరాములు, **ఉత్తరం:** 33 అడుగులు వెడల్పు రోడ్డు.

డి.హెచ్.ఆర్. విలువ: 7,00,000/-

అమీనా విలువ : 8,00,000/-

పైన తెలిపిన ఆస్తిని శ్రీ కోర్టు వారు ది. 17-02-2026వ తేదీన ఉదయం 10.30 ని॥కు బహిరంగ వేలం వేయుదురు. కావున కావలసినవారు పాడుకొనవచ్చును.

ఇట్లు: **కె జె డిక్సన్**

డి.హెచ్.ఆర్. తరఫు న్యాయవాది

నూజివీడు, తేది: 28-1-2026

(c) eenadu

బ్రహ్మాండ నాయకా.. అభయ ప్రదాయకా

సముద్ర స్నానాలు చేస్తున్న అశేష భక్తజనం

న్యూస్‌టుడే, అంతర్వేది, మామిడికుదురు

అంతర్వేది లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం గురువారం భక్తజన కోలాహలం నడుమ అట్టహాసంగా సాగింది. ఆలయం నుంచి పల్లకీలో తీసుకొచ్చిన స్వామి, అమ్మవార్ల కల్యాణమూర్తులను మధ్యాహ్నం 3.05 గంటలకు రథంపై కొలువు దీర్చి అర్చకులు, వేదపండితులు విశేషార్చనలు చేశారు. ఆలయ ఛైర్మన్ కలిదిండి కుమారరామ గోపాలరాజాబహద్దూర్, అధికారులు కొబ్బరికాయలు కొట్టి ప్రణామాలు చేశారు. అప్పటివరకు పగ్గాలు చేతపట్టి ఆత్రంగా ఎదురుచూస్తున్న వాహనకారులు, భక్తులు రెట్టించిన ఉత్సాహంతో రథాన్ని లాగుతూ స్వామి దివ్య నామస్మరణలతో పరుగులు తీయించారు. స్వామివారి సోదరి అశ్వరూఢాంబిక(గుర్రాలక్కమ్మ) ఆలయం వద్దకు వెళ్లాక సంప్రదాయబద్ధంగా చీర, సారె సమర్పించారు. తిరిగి రథయాత్ర సాయంత్రం 16 కాళ్ల మండపం వద్దకు చేరుకోవడంతో మనోహర ఘట్టం పరిపూర్ణమైంది. వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు సముద్ర స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

సాగుతున్న రథోత్సవం.. అంతరచిత్రంలో ఉత్సవ మూర్తులు

ఈనాడు కాకినాడ

శుక్రవారం జనవరి 30, 2026

మీరొస్తారని.. పరిష్కరిస్తారని..

నేడు 'హలో లోకేశ్' కార్యక్రమం
జేఎన్‌టీయూలో వసతుల కల్పనపై ఆశ

ఈనాడు, కాకినాడ

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ), కాకినాడ అంటే ఉన్నత విద్యాసంస్థల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడ విద్యనభ్యసించిన వారిలో చాలామంది అత్యున్నత స్థానాల్లో ఉన్నారు. ఇప్పటికీ ఈ విశ్వవిద్యాలయంలో సీటు కోసం పోటీపడుతుంటారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా కోర్సులను రీడిజైన్ చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తుంటారు. ఐవోటీ, కృత్రిమ మేధ, క్వాంటమ్ టెక్నాలజీ ఇలా కొత్త పరిజ్ఞానాన్ని పరిచయం చేస్తున్నారు. వీటికి సంబంధించి అదనపు వసతులు, ల్యాబ్‌లు ఏర్పాటులో కొంత జాప్యం జరుగుతోంది. 'హలో లోకేశ్' అంటూ జేఎన్‌టీయూకి వస్తున్న విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ వాటిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. జేఎన్టీయూకి పూర్వ వైభవం వచ్చేలా సహకారం అందివ్వాలని విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థులతో ముఖాముఖికి జేఎన్‌టీయూలో ఏర్పాటు చేసిన వేదిక

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు అవసరం

సాంకేతికతలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకోవాలంటే తరగతిలో బోధన ఒక్కటే సరిపోదు. అడ్వాన్స్‌డ్ వెర్షన్ ల్యాబ్‌లు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుంది. ఇందుకోసం జేఎన్‌టీయూలో పది మంది ఆచార్యులు తమతమ కోర్సులకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల కోసం ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్‌కు ప్రతిపాదనలు పంపించారు. వాటిలో రూ.1.5 కోట్ల అంచనాతో 5జీ బియాండ్ 5జీ, రూ.4 కోట్ల అంచనాతో డ్రోన్ టెక్నాలజీకి సంబంధించిన ప్రాజెక్టులున్నాయి. వీటికి ఆమోదం లభిస్తే వచ్చే విద్యా సంవత్సరం నుంచైనా ఆయా కోర్సుల విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవకాశం ఉంటుంది.

వసతి సదుపాయాలపైనా దృష్టిసారించాలి..

వర్సిటీలో రూసా నిధులతో నిర్మించిన పీజీ బాలుర వసతిగృహాన్ని మంత్రి లోకేశ్ ప్రారంభించబోతున్నారు. వాటికి కూతవేటు దూరంలో మరికొన్ని అసంపూర్తి వసతి గృహాలు, ఇతర నిర్మాణాలున్నాయి. వాటిని పూర్తిచేయడంపైనా మంత్రి దృష్టిసారించాలని విద్యార్థులు కోరుతున్నారు.

పర్యటన ఇలా..

మంత్రి లోకేశ్ ఉదయం 10.45కు జేఎన్‌టీయూకేకు చేరుకుని హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తారు. అనంతరం 11.30 నుంచి మధ్యాహ్నం 1.15 గంటల వరకు హలో లోకేశ్ కార్యక్రమంలో విద్యార్థులతో మమేకమవుతారు. తర్వాత అక్కడి నుంచి కాకినాడ రూరల్‌లోని కోరమాండల్ ఆసుపత్రి ప్రారంభించేందుకు వెళతారు. అనంతరం సామర్లకోట మండలం ఏడీబీ రహదారిలో కాకినాడ గ్రామీణ నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలతో మంత్రి సమావేశమవుతారు.

క్వాంటమ్ ల్యాబ్‌లో కదలిక రావాలి..

క్వాంటమ్ టెక్నాలజీకి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. దీనికి సంబంధించి మైనర్ కోర్సులను ఈ ఏడాదే ప్రవేశపెట్టారు. విద్యార్థులు కూడా ఈ టెక్నాలజీపై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ సాంకేతిక విద్యకు సంబంధించి పూర్తిస్థాయి కోర్సులను అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. అందులో భాగంగా జేఎన్‌టీయూలో రూ.కోటి అంచనాతో క్వాంటమ్ కంప్యూటింగ్ ల్యాబ్ ఏర్పాటుకు ప్రతిపాదించగా పరిపాలనా ఆమోదం లభించింది. మిగతా దశల అనుమతులు వచ్చిన తర్వాతే ఇది కార్యరూపంలోకి వస్తుంది.

కుక్కేసి.. ప్రమాదంలో నెట్టేసి..

నిబంధనల ప్రకారం ఆటోలో పెద్ద వారైతే నలుగురు, చిన్న పిల్లలు అయితే ఏడుగురు మాత్రమే ప్రయాణించాలి. క్షేత్రస్థాయిలో మాత్రం ఎక్కడా ఆ పరిస్థితులు కనిపించటం లేదు. కాకినాడ నగరంలోని జవహర్‌వీధి ఫైర్ కార్యాలయం సమీపంలో ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను గురువారం ఇలా తీసుకెళుతున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పాఠశాల విదార్థులను ఒక్కో ఆటోలో 12 నుంచి 15 మందిని కుక్కేస్తున్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు, చోదకులు ఆలోచించాలి. రవాణా శాఖ అధికారులు ఈ విషయంలో ఆటోవాలాలకు అవగాహన కల్పించి, మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది. - ఈనాడు, కాకినాడ

విద్యార్థుల ఆటోపైకి దూసుకొచ్చిన మృత్యుశకటం

• చిన్నారి మృతి.. మరో నలుగురికి గాయాలు • కాకినాడ గ్రామీణంలో విషాదం

సర్పవరం, సామర్లకోట గ్రామీణం: పాఠశాల విద్యార్థులను తీసుకువెళ్తున్న ఆటోను లారీ ఢీకొట్టడంతో ఓ చిన్నారి మృతిచెందగా మరో నలుగురు గాయపడ్డారు. ఈ ఘటన కాకినాడ గ్రామీణ మండలం రాయుడుపాలెం కూడలి సమీపంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. కాకినాడ పరిసర ప్రాంతాల నుంచి ఓ ఆటో డ్రైవర్ 11 మంది విద్యార్థులను ఎక్కించుకుని పి.వెంకటాపురంలోని కేంద్రీయ విద్యాలయానికి తీసుకువెళ్తున్నాడు. ఆటో రాయుడుపాలెం కూడలి దాటగానే వెనుక నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన లారీ ఢీకొట్టింది. దీంతో ఆటో రహదారి విభాగినిని ఢీకొట్టి అదుపుతప్పి రెండు చక్రాలపై తేలింది. ఆటో తలుపు ఊడి అయిదుగురు విద్యార్థులు రహదారిపై ఎగిరి పడ్డారు. రమణయ్యపేట ఇందిరా కాలనీకి చెందిన కంచెపు లక్ష్మీఐశ్వర్య(9) తలకు తీవ్రగాయాలవడంతో సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. డి.హిమాంశువిష్ణు, ఎస్.హరిణి, ఎన్.కావ్యశ్రీగంగ, కె.లత శ్రీనిధిలు స్వల్పంగా గాయపడటంతో కాకినాడ జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందించారు. మరో ఆరు విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు.

లక్ష్మీ ఐశ్వర్య (పాత చిత్రం)

ఆసుపత్రి వద్ద రోదిస్తున్న బాలిక తల్లి, బంధువులు

చిన్న వయసు.. దొడ్డ మనసు

లక్ష్మీఐశ్వర్య నాలుగో తరగతి చదువుతోంది. సేవాభావం గల ఈ చిన్నారి గత నెలలో అనాథ పిల్లలకు విరాళాలు పోగుచేసి అందించింది. తమకంటూ ఎవరూ లేని పేదలు చలికి మగ్గుతూ బయట ఉంటున్నారని.. వారికి దుప్పట్లు పంచుదామని ఇటీవలే పేర్కొన్న కుమార్తె మాటలు తలచుకొని తల్లిదండ్రులు వినోద్‌కుమార్, భవానీ విలపించారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్, ఎంపీ సానా సతీష్.. విద్యార్థిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంఘటన స్థలాన్ని ఎస్పీ బిందుమాధవ్ పరిశీలించారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

తుని ఆసుపత్రిలో ఆధునిక లేబొరేటరీ సిద్ధం

న్యూస్‌టుడే - తుని

తునిపట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో అధునాతన యంత్రసామగ్రితో 134 రకాల పరీక్షలు చేసే లేబొరేటరీ త్వరలో అందుబాటులోకి రానుంది. ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకే కాకుండా పీహెచ్‌సీలు, ఇతర ఆసుపత్రుల నుంచి కూడా రోగులను రిఫర్ చేస్తే వారికి అన్ని పరీక్షలు చేస్తారు. వైద్య ఆరోగ్యశాఖతోపాటు పశు సంవర్ధక, జలవనరులు, పర్యావరణ, అటవీశాఖల సమన్వయానికి ఈ ల్యాబ్‌లు ఉపయోగపడనున్నాయి.

ప్రస్తుత ల్యాబ్

రోజూ వందల్లో రోగులు

తుని ప్రాంత ప్రజలే కాకుండా ప్రత్తిపాడు, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల నుంచి కూడా గ్రామీణులు ఈ ప్రాంతీయ ఆసుపత్రికి రోజూ వస్తున్నారు. ఇక్కడ అన్ని విభాగాలు కలిపి సుమారు ఓపీ 400 ఉంటారు. ట్రామాకేర్ విభాగం కూడా ఉండటంతో పలు ప్రమాదాల్లో క్షతగాత్రులు రోజూ పదుల సంఖ్యలో చేరుతున్నారు. ప్రస్తుతమున్న ల్యాబ్‌లో సుమారు 150-250 మందికే రోజూ ఆయా పరీక్షలు చేస్తున్నారు.

కొత్త ల్యాబ్‌లో..

కొత్త లేబొరేటరీలో థైరాయిడ్ పరీక్షలతో పాటు, రక్త, మూత్ర నమూనాలతో (కల్చర్ టెస్టులు) మైక్రో బయెలాజికల్ టెస్టులు కూడా చేయనున్నారు. ప్రస్తుత ల్యాబ్ విభాగం, కొత్త లేబొరేటరీలోకి విలీనం చేస్తారా? లేక సిబ్బందిని నియమిస్తారా అనేది తేలాల్సి ఉంది.

త్వరలోనే అందుబాటులోకి..

ఇప్పటికే ల్యాబ్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. అనంతరం కొత్త యంత్ర సామగ్రి ఏర్పాటు చేస్తాం. అన్ని సదుపాయాలతో త్వరలోనే లేబొరేటరీ సేవలు అందుబాటులోకి తెస్తాం. - డా.అన్నపూర్ణ, సూపరింటెండెంట్

స్టేడియంతో అభివృద్ధికి బాటలు

సర్పవరం, న్యూస్‌టుడే: సర్పవరంలోని రాజ్యలక్ష్మి సమేత భావనారాయణస్వామి ఆలయం భూములు సుమారు 16.55 ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణంతో జిల్లాలో యువతకు క్రీడలతో పాటు పరిసర ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు తెలిపారు. క్రికెట్ స్టేడియానికి కేటాయించిన భూములను గురువారం ఆయన, ఇతర ప్రతినిధుల బృందం పరిశీలించారు. ఈవో రాపాక శ్రీనివాసరావు, తలాటం హరీష్, పుల్ల శ్రీరాములు, నిమ్మన సత్యానందం, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఒకరోజు ముందే పింఛను

కాకినాడ కలెక్టరేట్: వచ్చేనెల ఒకటో తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 31న శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సూచించింది. ఈ మేరకు జిల్లాలోని 2,67,762 మంది పేదలకు రూ.117,02,73,500 గురువారం విడుదల చేసింది.

ఈవీ ఆటోలను జెండా ఊపి ప్రారంభిస్తున్న డీఆర్వో వెంకటరావు

స్వచ్ఛ రథాలు కదిలాయి..!

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరణకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ జిల్లాలకు ఎనిమిది ఈవీ ఆటోలను సమకూర్చింది. ఎంపిక చేసిన ఆరు మండలాలకు వీటిని కేటాయించింది. కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు గురువారం జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న వీధులు, మారుమూల ప్రదేశాలకు వెళ్లి వ్యర్థాలను సేకరించే విధంగా ఈవీ ఆటోలను తీర్చిదిద్దారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు నిత్యం పర్యవేక్షించి, ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో స్వచ్ఛతే ధ్యేయంగా అందరూ పనిచేయాలని చెప్పారు. జడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఇన్‌ఛార్జి డీపీవో బాలామణి తదితరులు పాల్గొన్నారు.

కత్తిపూడి కూడలి.. మృత్యులోగిలి

రెండు హైవేలు కలిసేచోట అధికంగా ప్రమాదాలు

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, శంఖవరం: జిల్లాలో చెన్నై-కోల్‌కతా (ఎన్‌హెచ్-16), కత్తిపూడి-ఒంగోలు (ఎన్‌హెచ్-216) జాతీయ రహదారులు కలిసే కత్తిపూడి కూడలి అంటే అందరికీ హడలే. దాటాలంటే పాదచారులు, వాహనచోదకులకు ఆందోళన తప్పదు. ఎటువైపు నుంచి ఏ వాహనం వచ్చి ఢీ కొడుతుందోనన్న భయం. గత రెండేళ్లలో కత్తిపూడి పరిసరాల్లో 50కు పైగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.

నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి..

విశాఖ, రాజమహేంద్రవరం, కాకినాడ ముఖ్య పట్టణాలకు కత్తిపూడి ప్రధాన కూడలి. ఇక్కడ వాహనాల వేగం 20 కి.మీ మించి ఉండకూడదు. అలాంటి హెచ్చరికలు, సూచికల బోర్డులు కనిపించవు. ఇక్కడ లారీలను నిలిపేందుకు ట్రక్ బే ఉన్నా కూడలికి సమీప వంతెన పక్కన నిలిపేస్తున్నారు. వాటిని ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. గతేడాది జనవరిలో రోడ్డుపై నిలిపిన లారీని కారు ఢీకొని నలుగురు చనిపోయారు. కాకినాడ-అన్నవరం మార్గంలో కత్తిపూడి పైవంతెనలో మలుపు వద్ద ఇసుక పేరుకుని ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు పడిపోతున్నారు. గత రెండేళ్లలో ఈ హైవేపై ప్రమాదాల్లో 15 మంది మృత్యువాత పడగా 40 మందికి పైగా క్షతగాత్రులయ్యారు.

వైద్యానికి దూరాభారం..

కత్తిపూడి వద్ద రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని 15 కి.మీ దూరంలో ఉన్న ప్రత్తిపాడు సీహెచ్‌సీకి తరలించాలి. లేదంటే 35 కి.మీ దాటాక తుని ప్రాంతీయ ఆసుపత్రికి, 37 కి.మీ. లోని కాకినాడ జీజీహెచ్‌కు తీసుకెళ్లాలి. ఈలోగా మార్గం మధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నారు.

ఏం చేయాలంటే..

- కూడలి వద్ద నిత్యం ట్రాఫిక్ పోలీసులు ఉండి వాహనాల రాకపోకలు, వేగ నియంత్రణ చక్కదిద్దాలి.
- ప్రతి పది కి.మీ ఒక వాహనంతో గస్తీ కాయాలి. ఎక్కడైనా హైవేపై వాహనాలు నిలిపితే వెంటనే బయటకు తరలించాలి.
- కూడలి వద్ద, గ్రామాలకు సమీపంలో ఎంత వేగంతో వాహనాలు నడపాలో సైన్ బోర్డులు అవసరం.. రాత్రి వేళల్లో డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు చేయాలి.
- రవాణాశాఖ ఉప కమిషనర్ శ్రీధర్ వద్ద ప్రస్తావించగా హైవేలపై ప్రమాదాల నివారణకు పోలీసు, ఎన్‌హెచ్ అధికారుల సమన్వయంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల ఎంపీ సానా సతీష్‌బాబు తమశాఖకు బ్రీత్ ఎనలైజర్లను అందించారని వాటితో ఇకపై తరుచూ పరీక్షలు చేసి మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

జాతీయ రహదారిపై కంటైనర్ల ఢీ

☛ మలుపు తిరుగుతున్న వాహనాన్ని ఢీకొన్న మరో కంటైనర్
☛ దగ్ధమైన క్యాబిన్లు.. మంటల్లో చోదకుడు సజీవదహనం

శంఖవరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా కత్తిపూడి జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ప్రమాదంలో ఓ లారీ చోదకుడు సజీవదహనమయ్యాడు. ప్రత్తిపాడు సీఐ సూర్య అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం.. కోల్‌కతా నుంచి చెన్నైలోని తిరువూరుకు కాటన్ వేస్ట్ బండెల్స్ లోడుతో ఓ కంటైనర్ వెళ్తోంది. కత్తిపూడి కూడలి వద్ద భీమవరం నుంచి మూలపేటకు రొయ్యలు తీసుకెళుతున్న మరో కంటైనర్ మలుపు తిరుగుతుండగా ఇది వేగంగా దూసుకువచ్చి డీజిల్ ట్యాంకు వద్ద ఢీకొట్టింది. మంటలు చెలరేగి రెండు క్యాబిన్‌లు పూర్తిగా కాలిపోయాయి. కాటన్ లారీ చోదకుడైన పశ్చిమబెంగాల్ రాష్ట్రం ముషీరాబాద్ జిల్లాలోని పటికాబరి గ్రామానికి చెందిన షేక్ కలాం(43) మంటల్లో కాలిపోయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలు అదుపుచేశారు. ఈ ప్రమాదంలో రహదారి పక్కనే ఉన్న కె.శివాజీకి చెందిన దుకాణం సైతం దగ్ధమైంది. షేక్ కలాంకు భార్య, కుమారుడు ఉన్నారు. మరో కంటైనర్ డ్రైవర్ పరారీలో ఉన్నాడని.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అన్నవరం స్టేషన్ ఎస్సై శ్రీహరిబాబు తెలిపారు.

కూడలి వద్ద మలుపు తిరుగుతున్న లారీ

రెండు లారీలు ఢీ కొనడంతో చెలరేగిన మంటలు

పింఛను సొమ్ము దుర్వినియోగంపై కలెక్టర్ ఆగ్రహం

14 మందిపై ఉద్యోగులపై చర్యలకు ఆదేశం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్ము దుర్వినియోగంపై ఇన్‌ఛార్జి కలెక్టర్ సీరియస్ అయ్యారు. గురువారం 'ఈనాడు'లో 'మిగిలిన సొమ్ము మింగేశారు' శీర్షికన ప్రచురితమైన కథనంపై స్పందించారు. సామర్లకోట, ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాల్లో పింఛను సొమ్ములు దుర్వినియోగానికి పాల్పడిన 14 మంది ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అయిదుగురు పంచాయతీ కార్యదర్శులు, ఆరుగురు వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఒక వీఆర్వో, ఒక జూనియర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్‌పై చర్యలకు సిఫార్సు చేశారు. ఈ నెల 29 నాటికి జిల్లాలో రూ.25,79,124 పింఛను సొమ్ము తిరిగి జమ చేయలేదని, దీనిలో రూ.10,22,624 చలానాల రూపంలో చెల్లించినా, ఇంకా సర్దుబాటు కాలేదని డీఆర్‌డీఏ పీడీ జి.శ్రీనివాసరావు తెలిపారు. మిగతా రూ.15,56,600 దుర్వినియోగం జరిగిందని, దీనికి సంబంధించిన బాధ్యులను విధుల నుంచి తొలగించడానికి ఇన్‌చార్జి కలెక్టర్ ఆదేశాలిచ్చారని చెప్పారు.

శివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యమివ్వాలి

అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి

సామర్లకోట, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యమిచ్చి స్వామివారి దర్శనం సులువుగా దొరికే విధంగా అధికారులు, కమిటీ నాయకులు చూడాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. గురువారం సామర్లకోట భీమేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణపై అధికారుల సమన్వయ సమావేశం ఈవో నీలకంఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పెద్దాపురం ఆర్డీవో కే శ్రీరమణి అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే, డీసీసీబీ ఛైర్మన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 13 నుంచి ఆరు రోజుల పాటు జరిగే ఉత్సవాలు విజయవంతానికి ఆయా శాఖల ద్వారా చేయాల్సిన సేవలు, ఏర్పాటు చేసే సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ అందుగుల మణికుమారి, ఆలయ ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, పురపాలిక కమిషనర్ శ్రీవిద్య, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చినరాజప్ప

ఏడేళ్లుగా ఎదురుచూపులే!

ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ లబ్ధిదారులకు అందని బిల్లులు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

గత తెదేపా ప్రభుత్వంలో జిల్లాలోని 20 మండలాల పరిధిలో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ పథకంలో ఇళ్లు నిర్మించుకున్న పేదలు.. బిల్లులు రాక ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నారు. 2016-17లో ఈ పథకాన్ని ప్రారంభించారు. వీటిలో కొన్ని నిర్మాణాలు పూర్తి కాగా, కొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. 2019లో వచ్చిన వైకాపా ప్రభుత్వం రాజకీయ కక్షతో వీటి బిల్లులను పూర్తిగా నిలిపివేసింది. దీంతో లబ్ధిదారులు ఇక్కట్లు పడుతున్నారు.


తొండంగిలో మధ్యలో నిలిచిపోయిన ఇంటి నిర్మాణం

ఇదీ పరిస్థితి :

నియోజకవర్గం	మంజూరైన ఇళ్లు	ప్రారంభం కానివి	పూర్తి అయినవి	రావాల్సిన బిల్లులు (రూ.కోట్లలో)
పిఠాపురం	3,557	78	789	6.11
కాకినాడ గ్రామీణం	3,454	4	302	6.61
పెద్దాపురం	2,769	44	502	6.11
తుని	3,843	246	396	6.17
ప్రత్తిపాడు	3,964	117	595	6.71
జగ్గంపేట	3,227	57	536	5.66

అప్పులు చేసి కట్టారు

అప్పట్లోనే ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు, రూ.2 లక్షలు చొప్పున తెదేపా ప్రభుత్వం నిధులు ఇవ్వడంతో సొంత స్థలాలున్న పేదలు ముందుకు వచ్చారు. అప్పులు చేసి రంగంలోకి దిగారు. తర్వాత ప్రభుత్వం మారిపోయి బిల్లులు రాక.. మొండిగోడలతోనే వదిలేశారు. 1,260 ఇళ్లకు పునాదులు తవ్వి వదిలేశారు. చాలామంది అద్దె ఇళ్లలో ఉండగా, కొందరు నిర్మాణం పూర్తికాని వాటి పక్కనే పూరిళ్లు వేసుకుని జీవనం సాగిస్తున్నారు.

రూ.45 కోట్లు చెల్లించాలి...

ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ఈ బిల్లుల లెక్క తేల్చింది. కాకినాడ, పెద్దాపురం రెవెన్యూ డివిజన్లలో 24,735 ఇళ్లు మంజూరు కాగా, 3,597 గృహాలు నూరు శాతం పూర్తయ్యాయి. మిగతావి వివిధ దశల్లో నిలిచిపోయాయి. వీటన్నింటికీ రూ.45.16 కోట్ల మేర చెల్లించాల్సి ఉంది.

AISHWARYA GROUP OF INDUSTRIES — NUTRITION FOR HAPPY LIFE

JOB OFFERS

Aishwarya Group is one of the leading rice mills in the industry with its established domestic brands in AP & TG, located at Rajanagaram, East Godavari Dist. invites applications to fill the following vacancies.

SENIOR ACCOUNTANT-1 (Min. 3 yrs. exp. in GST & TDS Returns)

DIGITAL MARKETING & E-COMMERCE EXECUTIVE-1 (Min. 3 yrs. exp.)

Suitable Salary as per skills & experience of the candidates. Interested candidates can apply with the resume to email address: hr@aishwaryagroup.in

(c) eenadu

దినకరం.. దేదీప్యం..

జి.మామిడాడలో కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

సూర్యనారాయణ స్వామి రథోత్సవంలో భక్తులు

పెదపూడి: జి.మామిడాడ సూర్యనారాయణ స్వామి కల్యాణం గురువారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి వెంకటనరసింహాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో గణపతి పూజతో ప్రారంభించి స్వామి వారికి రక్షాబంధనం, కన్యాదానం అనంతరం 8.30 ని॥లకు సుముహూర్తం ఘనంగా నిర్వహించారు. 1.30 ని॥లకు స్వామి వారి రథోత్సవం ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాండ్ మేళాలు, శక్తివేషాలు, కేరళ వాయిద్యాలు, బాణసంచా ఆకట్టుకున్నాయి. కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అన్నవరంలో పోటెత్తిన భక్తులు

వ్రతమాచరిస్తున్న భక్తులు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని దర్శనానికి భక్తులు గురువారం పోటెత్తారు. భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు వచ్చారు. బుధవారం రాత్రికే కొండపైకి వేలాది మంది భక్తులు చేరుకున్నారు. అర్ధరాత్రి 1 గంట నుంచే వ్రతాలు ప్రారంభించారు. 2 గంటల నుంచి సర్వదర్శనానికి అనుమతించారు. వ్రతమండపాలు, క్యూలైన్లలో భక్తులతో నిండిపోయాయి. పులిహోర, దద్దోజనం, పాలు పంపిణీ చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆలయంలో పుష్పాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఛైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో వి.త్రినాథరావులు భక్తులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా పర్యవేక్షించారు.

తితిదే పరిధిలోకి మరో రెండు ఆలయాలు

ఈనాడు, కాకినాడ: తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుని స్వగ్రామం ఏవీనగరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరాలయాన్ని ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానాల (తితిదే) పరిధిలోకి తీసుకున్నారు. తాజాగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సొంత గ్రామం ఇర్రిపాకలోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి, భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయాలను సైతం తితిదే ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 2014లో ఇర్రిపాకలో ఆలయాలను 4.19 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. వీటికి శాశ్వత సిబ్బంది, నిర్దిష్ట ఆదాయ వనరులు లేకపోవడం, ఏటా ఖర్చులు పెరుగుతుండడంతో నిర్వహణ కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో తితిదే బోర్డు సభ్యుడు, స్థానిక ఎమ్మెల్యే నెహ్రూ ఈ ఆలయాలను తితిదే పరిధిలోకి తీసుకోవాలని కోరగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత అక్టోబర్‌లో బోర్డు సమావేశంలో ఆలయాల విలీన ప్రతిపాదనను ఆమోదించి ప్రభుత్వానికి పంపించగా తాజాగా ఆమోదం లభించింది.

రేపు గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సమావేశం

గాంధీనగర్: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సర్వ సభ్య సమావేశాన్ని ఈ నెల 31వ తేదీ ఉదయం 11 గంటలకు కాకినాడలో ఛైర్మన్ భూపతి రాజు ఈశ్వరరాజు వర్మ(సాయిబాబు రాజు) అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి పి.నాగరాజు తెలియజేశారు. సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్, కాకినాడ - 533 001

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై అదేశాల మేరకు 09-11-2022న సి.పి నెం.69-76 ఆఫ్ 2022 లో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది .తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది) కంపెనీల చట్టం, క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్‌బిఐ లో కూడా నమోదు చేయబడిన కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు బ్రాంచ్ ఆఫీస్ పెద్దాపురం చిరునామా డి.నెం.11-1-1/2, 1వ అంతస్తు,యూనియన్ బ్యాంకు మేడపైన,పెద్దాపురం రోడ్, సామర్లకోట : 533 440.తూర్పు గోదావరి జిల్లా. ఆంధ్రప్రదేశ్ (ఇకపై సంస్థ/లెండర్‌గా సూచిస్తారు)

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్)యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనరు, కావున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని 27 జనవరి 2026 వ తేదీన స్వాధీనపర్చుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా
1) అద్దంకి నందేశ్వర రావు, తండ్రి: పెంటారావు, గరం మషాలా షాపు, డి.నెం.6-1-96, మరిమ్మ గుడి వీధి, పిఠాపురం -533450, తూర్పు గోదావరి జిల్లా.
2) అద్దంకి సూర్యకాంతం, భర్త: పెంటారావు, గృహిణి, డి.నెం.6-1-96, మరిమ్మ గుడి వీధి, పిఠాపురం -533450, తూర్పు గోదావరి జిల్లా.
3) అయ్యల వెంకటరమణ, తండ్రి: రాములు, మిర్చి వ్యాపారం, డి.నెం.6-1-128/ఎ, మిరవకాయల వీధి, పిఠాపురం -533450, తూర్పు గోదావరి జిల్లా.

లోన్ అకౌంట్ నెంబరు: PEDPUTF2203230009 కు డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి రూ. 28,72,695/-(అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల డెబ్బై రెండు వేల ఆరు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది.06.10.2025
ఆస్తి స్వాధీనపర్చుకోబడిన తేది.27.01.2026

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల ఆస్తుల వివరములు
దస్తావేజు నెం.2659/2022 (ఎంటిడి) పిఠాపురం ఎస్.ఆర్.ఓ వారి ప్రకారం అద్దంకి సూర్యకాంతం గారు తనఖా ఉంచిన ఆస్తి:
ఆస్తి యొక్క షెడ్యులు
దస్తావేజు నెం.1439/1992 ప్రకారం అద్దంకి సూర్యకాంతం గారికి చెందిన ఆస్తి: తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం మండలం, పిఠాపురం సబ్ జిల్లా, పిఠాపురం మునిసిపల్ ఏరియా, అసెస్‌మెంట్ నెం.1063003239, వార్డు నెం.36, పిఠాపురం గ్రామ ఖాతాలు, సర్వే నెం. 250/1 లోని 72 చ॥గ॥లు లేదా 60.239 చ॥మీ॥ లలో నిర్మితమైన ఆర్.సిసి భవనము డి.నెం. 6-1-96 సకు హద్దులు: తూర్పు: నిక్కల మంగాయమ్మ గారికి చెందిన స్థలము 19.00 అ॥ లేదా 5.791 మీ॥ దక్షిణం: ఎ వెంకటరావు గారి ఇల్లు 34.0 అ॥ లేదా 10.363 మీ॥ పడమర: రోడ్ 19 అ॥ లేదా 5.791 మీ॥ ఉత్తరం: సిహెచ్ మరిడయ్య గారికి చెందిన స్థలము 34.0 అ॥ లేదా 10.363 మీ॥ .

సాధారణ ప్రజానీకమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవీ జరపరాదు/అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం: కాకినాడ | సం/- అధీకృత అధికారి,
తేది: 27.01.2026 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank — కాకినాడ మెయిన్-II బ్రాంచ్ (13250)
డి.నెం.27-4-10 & 11, టెంపుల్ వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా-533001. ☎ 9440905120

మెస్సర్స్ KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్ట్రెస్డ్ లోన్ ఋణ బాధ్యతను అర్హత కలిగిన కొనుగోలుదారులకు (అనుమతి పొందిన ARCS/NBFCs/Banks/FIs) ఇ-వేలం ద్వారా బదిలీ చేయడానికి సంబంధించిన ప్రకటన

M/s KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతా యొక్క తేది.31.12.2025 నాటికి ఫండ్ బేస్డ్ పరిమితిలలో రూ. 82.20 కోట్లు (అక్షరాల ఎనభై రెండు కోట్ల ఇరవై లక్షలు మాత్రమే) ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి స్ట్రెస్డ్ లోన్ ఋణ బకాయిలను కెనరా బ్యాంక్ బదిలీ చేయడంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) నుండి ఉన్న మార్గదర్శకాల ప్రకారం, అర్హత కలిగిన ARCలు/NBFCలు/బ్యాంకులు/ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ (పాల్గొనుటకు అర్హత కలిగిన వారు) నుండి ఆసక్తి వ్యక్తీకరణ (EOI)ను ఆహ్వానిస్తుంది. "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది" మరియు రికోర్స్ ప్రాతిపదికన లేకుండా ఇ-వేలం ద్వారా నిర్వహించబడును.

కెనరా బ్యాంక్ ఋణ బహిర్గతమునకు సంబంధించి ఎటువంటి కార్యాచరణ, చట్టపరమైన లేదా మరే ఇతర రకాల నష్టాలను భరించదు మరియు M/S KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారంటీలను అందించదు. ఆసక్తిగల అర్హత కలిగిన పాల్గొనే వారందరూ ఇ-వేలంలో పాల్గొనడానికి తమ సంసిద్ధతను EOI ద్వారా సమర్పించవలెను మరియు ముందుగా అమలు చేయకపోతే నాన్-డిస్‌క్లోజర్ ఒప్పందాన్ని అమలు చేయాలని అభ్యర్థించవలెను. EOI సమర్పించడానికి ఆఖరి తేది.03.02.2026. ఆసక్తిగల బిడ్డర్లు వెబ్ నోటీసు కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయవచ్చు మరియు మరిన్ని వివరాలకు www.canarabank.com నందు టెండర్స్‌పై క్లిక్ చేయడం ద్వారా పొందవచ్చు.

ఆసక్తిగల పార్టీలు దిగువ తెలిపిన వ్యక్తులను సంప్రదించవచ్చు.

సంప్రదించు వ్యక్తి	సంప్రదించుట కొరకు	ఇ-మెయిల్ ఐడి
శ్రీ హరి కృష్ణ గొర్రెల	94409 05120	cb13250@canarabank.com
శ్రీ కునిశెట్టి రవి రామ్ కుమార్ రెడ్డి	94906 92659	

ఈ ప్రకటనలో తెలిపిన ఇ-వేలం ప్రక్రియ కాంపిటెంట్ అధికారి తుది ఆమోదానికి లోబడి ఉంటుందని దయచేసి గమనించండి. అంతేకాకుండా, ఈ ప్రకటనలోని ఏవైనా నిబంధనలను రద్దు చేయడానికి, మార్పుటకు, సవరించడానికి లేదా ఉపసంహరించుకోవడానికి మరియు ఏ దశలోనైనా డాక్యుమెంట్‌ను ప్రాసెస్ చేయడానికి మరియు/లేదా అర్హత ఉన్న పార్టీని అనర్హులుగా ప్రకటించడానికి, ఎటువంటి కారణం పేర్కొనకుండా మరియు ఎటువంటి బాధ్యత లేకుండా వెబ్‌సైట్‌లో కొరిజెండమ్‌ను అప్‌లోడ్ చేయడానికి కెనరా బ్యాంక్ హక్కును కలిగి ఉంది మరియు ఈ విషయంలో కెనరా బ్యాంక్ నిర్ణయమే అంతిమమైనది & కట్టుబడి ఉండవలిసినది. ఇది ఆఫర్ పత్రం కాదు మరియు ఎటువంటి హామీ లేకుండా జారీ చేయబడుతోంది.

తేది : 29.01.2026 | జారీ చేసినవారు
ప్రదేశం : కాకినాడ | కెనరా బ్యాంక్, కాకినాడ మెయిన్-II బ్రాంచ్

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్‌ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సర్లు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025
Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-I (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

కల్తీ నెయ్యి పాపం వైకాపా సర్కారుదే

తితిదే బోర్డు సభ్యుడు నెహ్రూ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాద లడ్డూను కల్తీ నెయ్యితో తయారు చేయించి కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని తితిదే బోర్డు సభ్యుడు, కాకినాడ జిల్లా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ఇది సుప్రీం కోర్టు ఆదేశాలతో నియమించిన సిట్ తేల్చిన వాస్తవమని చెప్పారు. కాకినాడలోని జిల్లా తెదేపా కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పాలనలో ప్రజలకు, హిందువులకు చేసిన అన్యాయం వల్లే భగవంతుడు జగన్‌ను కేవలం పులివెందుల ఎమ్మెల్యేగానే మిగిల్చాడని నెహ్రూ మండిపడ్డారు. లీటరు పాలు కూడా లేకుండా రసాయనాలతో 20 కోట్ల లడ్డూలు తయారు చేయించి భక్తులకందించారని విమర్శించారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడినట్టే కల్తీ నెయ్యితో భక్తుల ఆరోగ్యాలతో జగన్‌రెడ్డి అండ్ కో ఆటలాడుకున్నారని నెహ్రూ దుయ్యబట్టారు. కల్తీ లడ్డూల తయారీ ద్వారా రూ.254 కోట్ల దేవుని సొమ్మును కైంకర్యం చేశారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఎవరు సీఎంగా పనిచేసినా, స్వామి వారికి సతీసమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించారని, జగన్‌రెడ్డి అయిదు సార్లు ఒంటరిగానే వస్త్రాలు సమర్పించి హిందూ ధర్మాన్ని అవమానించారన్నారు. కల్తీ నెయ్యి నిజ స్వరూపాన్ని సిట్ నిగ్గుతేల్చినా.. సిగ్గులేకుండా కూటమి ప్రభుత్వంపై వైకాపా బురద జల్లే ప్రయత్నం చేస్తోందని పేర్కొన్నారు. కల్తీ నెయ్యితో భక్తుల మనోభావాలను దెబ్బతీసినందుకు, డిక్లరేషన్ లేకుండా స్వామి వారిని దర్శించుకున్నందుకు, అన్న క్యాంటీన్ల రద్దుతో పేదల కడుపు కొట్టినందుకు వైకాపా నాయకులు ప్రాయశ్చిత్త శుద్ధి చేసుకోవాలని నెహ్రూ హితవు పలికారు. జగన్ తీరులో ఇప్పటికీ మార్పు రాకుంటే మరొకసారి కలియుగ దైవం ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు. ఎస్‌వీఎస్ అప్పలరాజు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, ఉండవల్లి వీర్రాజు చౌదరి, గాదె శివరామకృష్ణ పాల్గొన్నారు. ● స్థానిక జిల్లా తెదేపా కార్యాలయంలో 'మహాపాపం.. నిజం ఇది నెయ్యి కాదు' అనే గోడ పత్రికను నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు.

మాట్లాడుతున్న తితిదే బోర్డు సభ్యుడు నెహ్రూ, పక్కన పార్టీ నాయకులు

భక్తుల మనోభావాలను దెబ్బతీశారు

తొండంగి, న్యూస్‌టుడే: పవిత్రమైన తిరుపతి దేవస్థానం లడ్డూను పాలు లేకుండా రసాయనాలతో తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన పాపం వైకాపాదని తుని ఎమ్మెల్యే యనమల దివ్య, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ ఆరోపించారు. ఏవీనగరంలో గురువారం వారు కల్తీ లడ్డూ సృష్టికర్తలైన వైకాపాకు సంబంధించిన గోడపత్రికను తెదేపా నాయకులు చింతం నీడి అబ్బాయి, ఇనుగంటి సత్యన్నారాయణ, యనమల రాజేష్, నరహరశెట్టి సూర్యప్రకాష్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. వైకాపా పాలనలో కల్తీ నెయ్యి దందా జరిగినట్లు సిట్ తేల్చి ఛార్జి షీట్ ద్వారా బట్టబయలు చేసిందన్నారు. దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రసాదం విషయంలో కల్తీ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. దేవాలయాలను మహిళలతో కలిసి శుద్ధి చేశారు. అయిదేళ్ల వైకాపా పాలనలో రూ.20.01 కోట్ల విలువ చేసే కల్తీ నెయ్యి తయారైందని ఆరోపించారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు దివ్య, వనమాడి, ఎమ్మెల్సీ రాజశేఖరం

ఏపీలో ఊర్జావీర్ పథకానికి స్పందన భేష్

సర్పవరం: కేంద్ర ప్రభుత్వం ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఊర్జావీర్ పథకానికి ఏపీ ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని కేంద్ర విద్యుత్తుశాఖ మంత్రి శ్రీపాద్‌నాయక్ లిఖిత పూర్వకంగా తెలిపారని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ ఊర్జావీర్ పథకం అమలు, ఏపీకి కేటాయింపులపై అడిగిన ప్రశ్నకు విద్యుత్తుశాఖ మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. విద్యుత్తు వినియోగాన్ని గణనీయంగా తగ్గించేందుకు ప్రజలకు ఇంధనం ఆదా చేసే పరికరాలపై అవగాహన, ఔత్సాహికులకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఏపీలో 8685 మంది నమోదు చేసుకోగా దేశంలో ఇదే అధికం అన్నారు. నేషనల్ ఎఫిషియన్సీ కుకింగ్ ప్రోగామ్ ద్వారా ఏపీ రాష్ట్రంలోని అంగన్‌వాడీలకు 11,419 ఇండక్షన్ కుక్ టాప్‌లు కొనుగోలు చేయగా 445 యూనిట్లు కాకినాడ జిల్లాకు కేటాయించినట్లు మంత్రి తెలిపారని ఎంపీ పేర్కొన్నారు.

విస్తరణాధికారుల సమాచారదర్శిని ఆవిష్కరణ

కాకినాడ కలెక్టరేట్: వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం రూపొందించిన సమాచారదర్శిని-2026ను గురువారం స్థానిక జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో జేడీఏ ఎన్.విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విస్తరణాధికారుల సమస్యల పరిష్కారానికి సంఘాలు కృషి చేయాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకుల నుంచి ఏఈవోలుగా ఉద్యోగోన్నతి పొందిన వారు క్షేత్రస్థాయిలో రైతులకు మరింత అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అనంతరం కాకినాడ జిల్లాలో ఉద్యోగోన్నతులు పొందిన ఏఈవోలకు సంఘ సభ్యత్వాన్ని రాష్ట్ర అధ్యక్షుడు వేణుమాధవ్ అందజేశారు. సంఘ ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్.నాగరాజు, సతీశ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణ, సీహెచ్‌ఎన్ ప్రసాద్, జీఎం శాంతికుమార్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

వేటూరి పురస్కారం పూర్వజన్మ సుకృతం

సినీ గేయరచయిత కాసర్ల శ్యామ్

తుని: సాహితీపుత్రుడు వేటూరి సుందరరామ్మూర్తి పురస్కారం అందుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని సినీ గేయరచయిత కాసర్ల శ్యామ్ అన్నారు. పట్టణంలోని చిట్టూరీస్ మెట్రో ప్రాంగణంలో సాహితీ పీఠం, శ్రీప్రకాష్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వేటూరి 15వ కవితా పురస్కారం అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. వేటూరి జయంతి రోజున ఆయన పురస్కారం అందుకోవడం, తనకొచ్చిన జాతీయ అవార్డుకన్నా ఎక్కువ అన్నారు. వేటూరిని కలవలేకపోవడం, బాలసుబ్రహ్మణ్యం తాను రాసిన పాటను పాడలేకపోవడం తన జీవితంలో తీరని లోటన్నారు. నేటి తరం పిల్లల్లోను తెలుగు భాష, సాహిత్యంపై ఇష్టం కనిపించడం ఎంతో శుభపరిణామమన్నారు. జన్మనిచ్చిన అమ్మ, పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాల, విద్య నేర్పిన గురువులను మరవకూడదన్నారు. అనంతరం పీఠం అధ్యక్షుడు చక్కా తాతబాబు, కార్యదర్శులు కెఆర్‌జె శర్మ, సీహెచ్ విజయ్‌ప్రకాష్, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఆయనను 150 పుస్తకాలు, జ్ఞాపికలతో సన్మానించారు. సినీ మాటల రచయిత ఆకెళ్ల శివప్రసాద్, నటుడు వడ్లమాని శ్రీనివాస్, హైదరాబాద్ ఐడీబీఎల్ బ్యాంకు జనరల్ మేనేజర్ సూర్యకిరణ్ శర్మ, అమరావతి ఖ్వాజి బ్యాంకు సీఈవో కె.ఆదిస్వరూప్, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.


శ్యామ్‌ను సన్మానిస్తున్న ప్రముఖులు

గాయపడిన విద్యార్థులకు మెరుగైన చికిత్స

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ కేంద్రీయ విద్యాలయ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటోను టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో గాయపడిన వారిని కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి పర్యవేక్షణలో వైద్యులు వారికి తక్షణ చికిత్స, వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులను జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్, ఆర్డీవో మల్లిబాబు, కాకినాడ రూరల్ తెదేపా కో కోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ పరామర్శించారు. తల్లిదండ్రులతో మాట్లాడారు. పూర్తిస్థాయి చికిత్స అందిస్తామని ప్రభుత్వం తరఫున భరోసా కల్పించారు. ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, సీఎస్ఆర్ఎంవో డా.కోమల, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలికను పరామర్శిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వ భరత్ తదితరులు

గుండెపోటుతో భక్తుడు మృతి

అన్నవరం: అన్నవరం సత్యదేవుని దర్శనానికి వచ్చిన ఓ భక్తుడు గుండెపోటుతో గురువారం మృతి చెందారు. పెద్దాపురం మండలం దివిలి గ్రామానికి చెందిన వెన్నా సత్యనారాయణ (60) కుటుంబసభ్యులతో కలిసి వ్రతమాచరించి, స్వామిని దర్శించుకునేందుకు వచ్చారు. వ్రతమాచరిస్తున్న సమయంలో ఆయన ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. 108 వాహనంలో కొండ దిగువన దేవస్థానం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. స్నేహ ఆర్ట్స్ నాటక పరిషత్‌లో ఆయన కీలకపాత్ర పోషిస్తున్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	19,000
పాతకాయ: గండేరా	32,500
గటగట	30,000
కొత్తకాయ: గండేరా	30,500
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	143-00
రిటైల్ లైవ్	170-00
డ్రెస్డ్	247-00
స్కిన్‌లెస్	281-00

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

AUTO
VEHICLES FOR SALE
మహీంద్రా బొలెరో అమ్మకం
BS4 పవర్ ప్లస్, 2016-1, 2017-1 మోడల్ జీపులు, ఇన్సూరెన్స్‌తో పాటు మంచి కండీషన్‌లో ఉన్నవి అమ్మకం.
సెల్: 80085 77055

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

REAL ESTATE
FLAT FOR SALE
RAJAMAHENDRAVARAM CITY
రాజమండ్రి A.V.అప్పారావు రోడ్, హోతా అపార్ట్‌మెంట్ నందు 4th ఫ్లోర్, 1300 sft.తో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Cont: 98851 82137.

EENADU for Advertisement Contact: 8008597607

EENADU Classifieds
PLOT FOR SALE
GENERAL
556 Sq.yds plot for sale in Chollangi- 4km from Kakindada. right off KKD-YNM road. Call: 8121027798. No brokers
INDUSTRIAL PLOTS available for sale at APIIC Industrial Estate, Dowlaiswaram, East Godavari District. Contact: 96766 11234.
RJY, గాడాలఎయిర్‌పోర్ట్ మెయిన్ రోడ్ నుండి 3వ స్థలం E/W ఫేసింగ్‌తో 106గ॥, 210గ॥ DTCP స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. Note: IT returns, శాలరీ స్లిప్స్ అక్కర్లేదు. ✆ 79812 81359, 89190 84655

JOBS
WANTED following Persons for Hospital, Rjy. 1.Gynaecologist MD/ DGO, 2. Nurses: B.Sc Nursing/ GNM/ ANM, 3. Receptionist, 4.Branch incharge MBAor degree having exp in Medical field, 5.PRO, 6.Comp. Operator: having full computer knowledge send resume whatsapp to 7674999906/08
తణుకు- లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూం)లో పని చేయుటకు లేడీ క్యాషియర్, సేల్స్ టెలికాలర్, సర్వీస్ టెలికాలర్ కావలెను. కాంటాక్ట్ సెల్: 96667 14613.
వంటమనుషులు(ఆడ), వాచ్‌మెన్ ఫ్యామిలీ పనిచేయుటకు కావలెను. వసతి కలదు. జయశ్రీ గార్డెన్స్, ఏవీఏ రోడ్, రాజమండ్రి, ✆ 7095223216, 9494158858.
కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రిప్యూటెడ్ మేట్రిమోనియల్ కన్సల్టెన్సీ రాజమండ్రి బ్రాంచి కొరకు. ఫోన్: 9959982229.
RJY, దేవీచౌక్ శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవంగల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 99898 76799

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-15 పైసలు
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కాకినాడ

1న జిల్లా తెదేపా కార్యవర్గ ప్రమాణస్వీకారం

కాకినాడ నగరం: జిల్లా తెదేపా అధ్యక్షునిగా రెండో సారి ఎంపికైన జ్యోతుల నవీన్‌కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు. స్థానిక మెక్లారిన్ పాఠశాల ఆవరణలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ తదితరులతో కలిసి గురువారం నవీన్‌కుమార్ పరిశీలించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలివచ్చే అవకాశమున్నందున ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ప్రాంతాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సైతం పరిశీలించారు.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- దేవగుడి, ఓం శాంతి శాంతి శాంతిః, మన శంకర వరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, అనగనగా ఒకరాజు, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- ఓం శాంతి శాంతి శాంతిః, చాతపచ్చ, భర్త మహాశయులకు విజ్ఞప్తి, లక్ష్మి- భర్త మహాశయులకు విజ్ఞప్తి, సత్యగౌరి - ధ్రుతరాష్ట్రుడు(ఉ,సా), త్రిముఖ, తిరుమల- మనశంకర వరప్రసాద్ గారు, సీఅండ్‌సీ 1- అనగనగా ఒకరాజు, సీఅండ్‌సీ 2- నారీనారీ నడుమ మురారి, శ్రీప్రియ - ది రాజాసాబ్, పద్మప్రియ- అనగనగా ఒకరాజు, సూర్య1(వాకలపూడి) - భర్త మహాశయులకు విజ్ఞప్తి, సూర్య 2.- మన శంకర వరప్రసాద్ గారు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

స్లాబురాయి ఏర్పాటు..

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ రామారావుపేట, యూపీహెచ్‌సీ పక్కన ఉన్న ఫుట్‌పాత్‌పై కాలువపై స్లాబురాయి లేక ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

స్పందనకు వందనం

గుంతల పూడ్చివేత

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ రామారావుపేటలోని తెలుగుతల్లి కూడలి వద్ద గతంలో పైపులైనుకు మరమ్మతులు చేసి మట్టి గుట్టలా వదిలేశారు. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

విద్యుత్తు వృథా అరికట్టరూ..

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ శ్రీరామ్‌నగర్‌లోని ఓ వీధిలో పట్టపగలే వీధిదీపం వెలుగుతూ దర్శనమిస్తోంది. దాంతో ప్రభుత్వ ధనం వృథా అవుతోందని స్థానికులు వాపోతున్నారు. రాత్రిపూట వీధిదీపాలు వెలిగేలా, పగటి వృథాను అరికట్టాలని సంబంధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు.

చిన్నారుల ఆరోగ్యానికి భరోసా

● అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్లు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వచ్చాక అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి చర్యలు చేపడుతోంది. ఇక్కడ చేరిన పిల్లలతో పాటు గర్భిణులు, బాలింతలకు పోషకాలతో కూడిన సరకులను సరఫరా చేస్తోంది. దీనికితోడు ఆరోగ్య రక్షణ కేంద్రాలుగా రూపుదిద్దుకునేలా పోషణ వాటికలు సైతం ఏర్పాటు చేసింది. ఇక చిన్నారులకు వైద్య భరోసా కల్పిస్తూ కేంద్రాలకు కొత్త కిట్లను పంపిణీ చేసింది. కాలం చెల్లిన మందులు, పాడైన వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవి సరఫరా చేసింది. వీటి వల్ల కేంద్రాల వద్ద చిన్నారులకు చిన్నపాటి గాయమైనా, జ్వరం, జలుబు తదితర వాటికి పీహెచ్‌సీలకు పరుగులు తీయకుండా అక్కడే ప్రథమ చికిత్స చేయడానికి ఉపయోగపడతాయి. దీనిపై ఆయా కార్యకర్తలకు ఈ కిట్లను ఐసీడీఎస్ అధికారులు అందజేసి అవగాహన కల్పించారు. ఇప్పటికే అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అన్ని కేంద్రాలకు ఈ కిట్లు చేరాయి.

మెడికల్ కిట్‌లో ఔషధాలు

11 రకాల మందులు

మొత్తం 11 రకాల మందుల కూడిన బాక్సును కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. పిల్లల జ్వరం, విరోచనాలకు సంబంధించి సిరప్, గాయాలకు ఆయింట్‌మెంట్ వంటి మందులు ఉన్నాయి. ఏ ఔషధం ఎలా, ఎంత మోతాదులో వాడాలో నియమాల పోస్టర్‌ను కేంద్రం వద్ద ఏర్పాటు చేశారు.

అర్బన్‌లో కేంద్రాలు	172
చిన్నారులు	11,526
గర్భిణులు	1269
బాలింతలు	1428

అన్ని కేంద్రాలకు పంపిణీ చేశాం..

ఈ మెడికల్ కిట్లను అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని కేంద్రాలకు పంపిణీ చేశాం. ఇప్పటికే అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించాం. చిన్నారులతోపాటు గర్భిణులు, బాలింతలకు ప్రథమ చికిత్సగా ఈ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయి.

-ఎ.జ్యోతి, సీడీపీవో, అర్బన్ ప్రాజెక్టు, కాకినాడ

2 నుంచి అచ్యుతాపురం రైల్వేగేట్ మూసివేత

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ టౌన్-సర్పవరం రైల్వేస్టేషన్ల మధ్య ఉన్న అచ్యుతాపురం రైల్వే గేటును ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఫిబ్రవరి 11వ తేదీ వరకు 10 రోజులపాటు మూసివేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన ట్రాక్ మరమ్మతుల పనుల నిమిత్తం గేటు మూసివేస్తామని, ప్రయాణికులు గమనించాలని సూచించారు.

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పోర్టు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల నిమిత్తం శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎన్.ఉదయ్‌భాస్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సంజయ్‌నగర్, పర్లోపేట, రాజీవ్‌గృహకల్ప సముదాయం, వార్ఫురోడ్డు, బుడంపేట, సూర్యానారాయణపురం, తిలక్‌వీధి, రంగయ్యానాయుడు వీధి, పాత పోర్టు రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని చెప్పారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు మూడో రోజు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 564 మంది, మధ్యాహ్నం 532 మంది హాజరయ్యారని ఇంటర్ విద్య అధికారి వి.కేశవరావు తెలిపారు.

సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన

కాకినాడ కలెక్టరేట్: కేంద్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో అంతర జిల్లాల యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 31 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి 40 మంది యువత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తోంది. వివిధ ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు ఒకరి నుంచి ఒకరు తెలుసుకునే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఐటీఐలోని ఉపాధి కార్యాలయం వద్ద జిల్లా అధికారులతో 40 మంది యువత భేటీ అయ్యారు. సెట్రాజ్ సీఈవో కాశీవిశ్వేశ్వరరావు, జిల్లా యోజన అధికారి టి.గోపి మాట్లాడుతూ కోరంగి మడ అడవులు, సైన్స్ మ్యూజియం, సామర్లకోట భీమేశ్వరస్వామి ఆలయం, యానాంతో పాటు రాజమహేంద్రవరంలోని పలు ప్రాంతాలను వీరంతా సందర్శిస్తారని తెలిపారు. ఉపాధి శాఖ అధికారులు శ్రీనివాస్, శిరీష, వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో చిత్తూరు నుంచి వచ్చిన యువత

'హలో లోకేశ్'కు సర్వం సిద్ధం

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ పర్యటనకు జేఎన్‌టీయూ సిద్ధమైంది. 'హలో లోకేశ్' పేరిట శుక్రవారం నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, తెదేపా అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే వర్మ, గుణ్ణం చంద్రమౌళి, జేఎన్‌టీయూకే ఉపకులపతి సీఎస్ఆర్‌కే.ప్రసాద్, రెక్టార్, రిజిస్ట్రార్, ఇతర డైరెక్టర్లు గురువారం పరిశీలించారు. పీజీ హాస్టల్ భవనం, విద్యార్థులతో సమావేశమయ్యే వేదిక వద్ద ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.

పీజీ హాస్టల్ భవనాన్ని పరిశీలిస్తున్న ఎంపీ సానా సతీష్, వీసీ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే వర్మ, గుణ్ణం చంద్రమౌళి తదితరులు

ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల జాబితాను ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వ భరత్, డీఎంహెచ్‌వోకి గురువారం అందజేశామని యూనియన్ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి బుడ్డిగ స్వామిబాబు తెలిపారు. అనంతరం రాష్ట్ర క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు కట్టిమేను మోహనరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోకల ప్రసాద్, పద్మావతి, కుమారస్వామి, రాణి, ప్రసన్నకుమార్, సత్యనారాయణ, ప్రమీల, జీవిత, కుమారి, రోజామణి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వ భరత్

మాజీ సైనికులకు సత్కారం

కాకినాడ కలెక్టరేట్: స్థానిక జిల్లా సైనిక సంక్షేమశాఖ కార్యాలయంలో గురువారం మాజీ సైనికులకు సత్కార సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు మాట్లాడుతూ సైనికుల ధైర్యం, దేశభక్తి, త్యాగాలను స్మరించుకోవాలన్నారు. సంఘాల ప్రతినిధులు ఎస్.రామారావు, అడపా శంకర్, ఈశ్వరుడు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జిల్లాలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు 'స్పర్శ' పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డీఆర్వో జె.వెంకటరావు తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం ఆయన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. డీఆర్వో మాట్లాడుతూ వివక్షను అంతం చేయడం, గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఎవరికైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని పీహెచ్‌సీ వైద్యులను సంప్రదించాలని సూచించారు. గోడపత్రికను ఆవిష్కరించారు. ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో చలమయ్య, జడ్పీ సీఈవో లక్ష్మణరావు, పరిశ్రమలశాఖ జీఎం గణపతి, ఇన్‌ఛార్జి డీపీవో బాలామణి, డీఆర్‌డీఏ, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

రెండేళ్లలో జడ్పీలో 142 మందికి ఉద్యోగోన్నతులు

కాకినాడ నగరం: గడచిన రెండేళ్ల కాలంలో ఉమ్మడి జిల్లా పరిధిలో 142 మందికి ఉద్యోగోన్నతులు కల్పించినట్లు జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలోనే గతంలో తక్కువ వ్యవధిలో ఇంతమందికి గతంలో పదోన్నతులు కల్పించలేదని ఆయన వివరించారు. స్థానిక జడ్పీ కార్యాలయంలో గురువారం నలుగురికి కార్యాలయ సబార్డినేట్లుగా, మరో ముగ్గురికి కారుణ్య నియామకం కింద ఉత్తర్వులు అందజేశారు. జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ ఇకపై ఏ నెలలో ఖాళీ అయిన పోస్టులను ఆ నెలలో కారుణ్య నియామకాల కింద భర్తీ చేసేలా ప్రభుత్వం ఆదేశించిందన్నారు. సీఈవో లక్ష్మణరావు, పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌వీవీ రమేష్, 'డి' సెక్షన్ పాలనాధికారి వీహెచ్ఎస్ఆర్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఉత్తర్వులు అందజేసి అభినందిస్తున్న జడ్పీ ఛైర్మన్ వేణుగోపాలరావు, సీఈవో లక్ష్మణరావు

మంత్రి సుభాష్‌పై విమర్శలు తగవు

కాకినాడ నగరం: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌పై వైకాపా నాయకులు బురదజల్లేందుకు ప్రతి విషయాన్ని భూతద్దంలో చూపి దుష్ప్రచారం చేస్తున్నారని బీసీ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఏపీఎంఐడీసీ ఛైర్మన్ యనమదల రవి మండిపడ్డారు. స్థానిక భానుగుడి బీసీ సంఘ కార్యాలయంలో సంఘ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు అనసూరి సతీష్ తదితరులతో కలిసి రవి మాట్లాడారు. ఇటీవల సంక్రాంతి సంబరాలలో సరదాగా మంత్రి డాన్స్ చేస్తే దానిని సైతం సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం చేయటం ఎంతవరకు సబబన్నారు. పెంకే రాజు, శివప్రసాద్, కుడిపూడి వీరభద్రరావు, ,చిన్నరాజు, వాసంశెట్టి మహేష్ తదితరులున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

కాకినాడ ఆర్డీవో కార్యాలయం ఎదురుగా రహదారి పక్కన ఫుట్‌పాత్‌పై స్లాబురాయి లేక ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. దీంతో నడిచేందుకు వీలులేకుండా ఉంది. వాహనాల మధ్య రోడ్డుపై నడాల్సిన పరిస్థితి ఏర్పడిందని నగరవాసులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

రాకపోకలకు ఆటంకం

కాకినాడ పోస్టల్‌కాలనీలోని ఓ వీధిలో రహదారిపై అడ్డుగా భారీ వృక్షానికి సంబంధించిన చెట్టుకొమ్మ గురువారం విరిగిపడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కొమ్మ అడ్డుగా ఉండడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సంబంధిత అధికారులు స్పందించి దీనిని తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మసీదుసెంటర్

ఇళ్ల మధ్య మురుగుపారక ఇబ్బందులు

నగరంలోని 43వ డివిజన్, ప్రతాప్‌నగర్‌లోని సుభాన్ సాహెబ్‌వీధిలోని ఇళ్ల మధ్య మురుగుకాలువ వ్యర్థాలతో మూసుకుపోయింది. ఇక్కడ పాత ఇంటిని తొలగించిన వ్యర్థాలను డ్రెయిన్ చెంతన వేయడంతో అవి అందులో చేరడంతో నీరు ముందుకువెళ్లడంలేదు. కాలువను శుభ్రం చేసి దోమల బెడతను తప్పించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, బాలాజీచెరువు

స్లాబురాళ్లను సరిచేయరూ..

కాకినాడ కొత్తపేట మార్కెట్ సమీపంలోని మసీదు రహదారిలో కల్వర్టుపై ఏర్పాటు చేసిన స్లాబు రాళ్లు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. మధ్య ఖాళీలు ఏర్పడటంతోపాటు ఎగుడు దిగుడుగా ఉండటంతో రాత్రి సమయంలో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్లాబురాళ్లను సరిచేయించాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

మంత్రి లోకేశ్‌ను కలిసిన ఎమ్మెల్సీ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ గురువారం ఉండవల్లిల్లోని క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖామంత్రి లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాకినాడ జేఎన్‌టీయూలో మరిన్ని ఉపయుక్తమైన కోర్సులు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పలు అంశాలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

బాధితులుంటే ఆధారాలతో ఫిర్యాదు చేయాలి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: తప్పుడు హామీలతో డబ్బులు తీసుకుని పలువురిని మోసం చేసిన ఘటనలో కాకినాడకు చెందిన నుసుము వెంకట ఆదిత్య, వెంకట భారతి, వెంకట కీర్తిలపై రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో 2025లో కేసు నమోదైందని సీఐ ఎం.అప్పలనాయుడు గురువారం తెలిపారు. ఈ కేసు ప్రస్తుతం పోలీసులు దర్యాప్తులో ఉందని, దీనిని సంబంధించి నిందితుల చేతిలో మోసపోయిన లేదా ఆర్థికంగా నష్టపోయిన వారు ఎవరైనా ఉంటే వెంటనే 9963534821 నంబరుకు లేదా సమీప పోలీసుస్టేషన్‌ను సంప్రదించి ఆధారాలతో ఫిర్యాదు చేయాలన్నారు. ఇప్పటివరకూ సుమారు 20 మంది ఫిర్యాదు చేశారని, సుమారు రూ.2 కోట్ల మేర నిందితులు మోసం చేసినట్లు సీఐ వెల్లడించారు.

చిన్నారి కుటుంబానికి ఎంపీ పరామర్శ

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ రూరల్, రాయుడుపాలెం వద్ద గురువారం ఉదయం జరిగిన ఆటో ప్రమాదంలో మృతిచెందిన చిన్నారి లక్ష్మీ ఐశ్వర్య కుటుంబాన్ని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు పరామర్శించారు. తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనకు కారణమైన బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని ఎస్పీ బిందుమాధవ్‌ని కోరారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ డెయిరీఫాంసెంటర్‌కి చెందిన పి.సుబ్రహ్మణ్యం ఈ నెల 28 ఉదయం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీనిపై అతని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ డ్వాక్రా గ్రూపుల ఏర్పాటు కేసులో మహిళకు రిమాండ్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: నకిలీ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచిల్లో సుమారు రూ.9.50 కోట్లను స్వాహా చేసిన పెదపాటి చిన్ని అనే మహిళను పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించి కాకినాడ డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫిర్యాదు మేరకు 2024లో పిఠాపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ఈకేసును రాజమహేంద్రవరం సీఐడీకి అప్పగించారు. వారు దర్యాప్తు చేసి నిందితురాలిని ఈనెల 28న అరెస్ట్ చేసి కాకినాడ రెండో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, రెండు వారాలు రిమాండ్ విధించినట్లు సీఐడీ ఏఎస్పీ తెలిపారు.

ఆలయాల్లో భీష్మ ఏకాదశి పూజలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం నగరంలోని వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈసందర్భంగా గొడారిగుంట మూడుగుళ్ల సెంటర్‌లోని శ్రీభూసమేత వేంకటేశ్వరస్వామికి తెల్లవారు జామునుంచి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. మెయిన్‌రోడ్డులోని సీతారామస్వామి ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. మహిళలు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. నగరంలోని ఇతర ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూజలందుకున్న గొడారి గుంట వేంకటేశ్వరస్వామి

వేడుకగా కల్యాణోత్సవం

నగరంలో ప్రసిద్ధి చెందిన జగన్నాథపురం, గాంధీనగర్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాల్లో వార్షిక స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాలను గురువారం వైభవంగా నిర్వహించారు. జగన్నాథపురంలోని ఆలయంలో ఉత్సవానికి నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఆలయ ఈవో సత్యవాణి, ఛైర్మన్ మల్లాడి ఏడుకొండలు, ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

జన్నాథపురంలో కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి

గాంధీనగర్, న్యూస్‌టుడే: రైతు, కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు స్థానిక వాణిజ్య, వ్యాపార సంస్థలు మద్దతుగా స్వచ్ఛందంగా సహకరించాలని కోరుతూ ది గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గ్రంధి బాబ్జికి కేంద్ర కార్మిక సంఘాల నాయకులు గురువారం నోటీసులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన 4లేబర్ కోడ్‌లను వెంటనే నిలుపుదల చేయాలన్నారు. అనంతరం ఎస్పీ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ అబ్బిరెడ్డి రమణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిణి, ఆర్డీవో తదితరులకు నోటీసులు అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, రాజ్‌కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ తదితరులున్నారు.

ఆర్ అండ్ బీ ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆర్ అండ్‌బీ కాకినాడ సర్కిల్ కార్యాలయంలో డ్రాయింగ్ బ్రాంచికి సంబంధించి సాంకేతికంగా తలెత్తిన వివాదాన్ని పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్(ఏపీటీవోఏ) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌వీ సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు గురువారం ఆర్అండ్‌బీ ఎస్ఈ జి.కంతును కలిసి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగులు, ఇంజినీర్ల మధ్య మరింత సమన్వయం పెంపొందించాలని కోరారు. ఏపీఎన్‌జీజీవో జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహనరావు, ఏపీటీవోఏ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ గోల్డెన్ జూబ్లీ సేవలతో సత్ఫలితాలు

గాంధీనగర్: రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సత్ఫలితాలు ఇవ్వడమే కాకుండా రోటరీ బ్లడ్‌బ్యాంక్ ద్వారా ప్రాణదానం చేస్తున్నారని సికింద్రాబాద్ రోటరీ సైనిక్‌పురి క్లబ్ పూర్వాధ్యక్షుడు ఎం.శ్రీహరి కొనియాడారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో శ్రీహరి పాల్గొని రోటరీ డిస్ట్రిక్ట్ తాలూకు 3150 ఫ్లాగ్‌ను పిడిజి డాక్టర్ ఎస్వీఎస్ రావుకు అందజేశారు. డాక్టర్ ముత్తా నవీన్, మాచారెడ్డి, డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ్‌చక్రవర్తి, రామచంద్రరావు సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీహరి

పూర్వ విద్యార్థుల సహకారంతో ఉచిత కళ్లజోళ్లు

గాంధీనగర్: రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో ప్రతి ఏటా 1500మందికి ఉచితంగా కళ్లజోళ్లు ఇస్తున్నామని రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్(1978) ఛారిటబుల్ ట్రస్టు ప్రెసిడెంట్ బాదం బాలకృష్ణ అన్నారు. గురువారం లయన్స్‌క్లబ్ హాల్లో 80మంది పేదలకు ఉచితంగా కళ్లజోళ్లు, దుస్తులను ముఖ్య అతిథి ఎన్.కల్యాణి పంపిణీ చేశారు. ట్రస్టు అధ్యక్షుడు రెడ్నం రమణమూర్తి, ఆకుల సరళ, జెరీనా పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేయాలి

సాంబమూర్తినగర్: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఐసీడీఎస్ అర్బన్ సీడీపీవో ఎ.జ్యోతి అన్నారు. బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రచార రథం ద్వారా గురువారం నగరంలోని జగన్నాథపురం, జె.రామారావుపేట, సినిమారోడ్డు తదితర ప్రాంతాల్లో దేవాలయాలు, మసీదుల వద్ద బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మానవహారం ఏర్పాటుతోపాటు స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు.

ప్రతిజ్ఞ చేస్తున్న స్థానికులు

హాకీ టోర్నమెంట్‌కు ఏర్పాట్లు

మసీదు సెంటర్ (కాకినాడ): వచ్చేనెల 4 నుంచి 14వ తేదీ వరకూ కాకినాడ డీఎస్ఏ మైదానంలో జరిగే కోకనాడ హాకీ గోల్డ్ కప్ టోర్నమెంట్‌లో జట్లకు అందించే టీషర్టులను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీబీడీటీ, సీసీఎస్‌సీ జట్ల మధ్య ప్రాక్టీస్ మ్యాచ్ నిర్వహించారు. టోర్నమెంట్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కడియాల రవిచంద్రప్రసాద్, ఒలింపియన్ ప్రదీప్ మోర్, సంజీవ్, అజితేష్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

టీ షర్ట్‌లను ఆవిష్కరిస్తున్న క్రీడాకారులు

Before the Honourable Debts Recovery Tribunal at Visakhapatnam
D.R.T. S.A.No.652/2025

Between:
Ramisetti Trimurthulu
S/o Ramu, D.No: 64-7-12/A6
Prathap Nagar, Kakinada ...Appellant
And
R2:- **Kaduluri Venkata Rama Krishna**
S/o Chinnarao, D.No: 64-7-12/A/7,
R.K. Residency, Atchuthapuram
Railway Lane Road, Treasury Colony.
Near: Rajeev Gandhi EON Exam Centre,
Kakinada, Kakinada District ...2nd Respondant.

The above appellant filed an application in S.A.652/2025 for grant of stay against the proceedings initiated by the 1st Respondant Bank and against you. The Said matter is posted to 11-2-2026 for your appearence at 10.30am to answer the same. In case of your default in appearence, the proceedings will be heard and determined in your absence.

BY REGISTRAR
Visakhapatnam, **Debts Recovery Tribunal**
29-01-2026. Visakhapatnam

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

నమో నరసింహా..

పెదపూడి: పెదపూడి మండలం పుట్టకొండ లక్ష్మీనృసింహ స్వామివారి రథోత్సవం గురువారం జరిగింది. ఉదయం స్వామివారికి పవిత్ర తుల్యభాగ నదీజలాలతో జలాభిషేకం, పంచామృతాభిషేకాలు, నిత్యపూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారిని భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం ధ్వజారోహణం, బలిహరణం నిర్వహించి స్వామివారి ఉత్సవం విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి రథోత్సవం చేపట్టారు.

భగవంతుని స్మరణే జీవితంలో ముందుకు నడిపిస్తుంది

సామర్లకోట గ్రామీణం: నిత్యం భగవంతున్ని స్మరణే జీవితంలో ముందుకు నడిపిస్తుందని రామకృష్ణ మిషన్ అధ్యక్షుడు గౌతమానంద్ మహారాజ్ స్వామిజీ పేర్కొన్నారు. మండలంలోని వేట్లపాలెంలో రామకృష్ణ ధ్యాన మందిరం రజతోత్సవ వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌతమానంద్ మహారాజ్ మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం తాను ప్రారంభించిన సమితి రజతోత్సవ వేడుకలకు రావటం ఆనందంగా ఉందన్నారు. మంచి సమాజాన్ని నిర్వహించడం కోసం సన్యాసులే కానక్కర్లేదని మంచి గృహస్థుడిగా ఉంటే చాలన్నారు. సమితి అధ్యక్షుడు కంటిపూడి సుబ్బారావు, జజ్జవరపు వెంకట్రావు, వల్లూరి వీరభద్రరావు, కంటిపూడి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

డబుల్ హైబ్రిడ్ పట్టు పెంపకంతో అధిక దిగుబడులు

గొల్లప్రోలు: టీటీ 21 × టీటీ 56 డబుల్ హైబ్రిడ్ పట్టు పురుగుల పెంపకం వేసవిలో చేపడితే నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చునని శాస్త్రవేత్త భువనేశ్వరి తెలిపారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని పట్టు పరిశ్రమ కార్యాలయంలో పట్టు రైతుల క్షేత్ర దినోత్సవం గురువారం నిర్వహించారు. సెంట్రల్ సిల్క్‌బోర్డు, చేబ్రోలులోని పరిశోధన విస్తరణ కేంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కాకినాడ జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారి గీతారాణి, ఏలూరు జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. డబుల్ హైబ్రిడ్ రకం పట్టు పురుగు అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉందని, వేసవిలో సాగుకు అనుకూలమని అన్నారు. వంద గుడ్లకు 75 కేజీల పట్టుగూళ్ల దిగుబడులు లభిస్తాయన్నారు. చేబ్రోలు పట్టు పరిశ్రమ మార్కెట్ కేంద్రంలో కకూన్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటుచేస్తామని పట్టు పరిశ్రమశాఖ జిల్లా అధికారి గీతారాణి తెలిపారు. పట్టుగూళ్లు కొనుగోళ్లు జరిగేలా పర్యవేక్షిస్తామన్నారు. రీలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసినా పట్టుగూళ్ల కొనుగోలుకు మార్కెట్‌కు రాని రీలర్లుకు నోటీసులు జారీచేశామన్నారు.

డబుల్ హైబ్రిడ్ రకం పట్టు పురుగు గురించి కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు

సీతారామపురం ఆలయ ప్రాంగణంలో అప్పన్న ఎద్దుతో యువకులు

గొల్లప్రోలులో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామివారి కల్యాణం

కొమరగిరిలో భక్తిగీతాలు ఆలపిస్తున్న మహిళలు

కనులపండువగా భీష్మ ఏకాదశి..

కాల భైరవుడు

పిఠాపురం: అలంకరణలో వేణుగోపాలస్వామి

పుష్పాలంకరణలో సర్పవరం రాజ్యలక్ష్మి సమేత భావనారాయణస్వామి

తాళ్లరేవు, పిఠాపురం, సామర్లకోట, గొల్లప్రోలు, పెద్దాపురం, కొత్తపల్లి, సర్పవరం, కరప, కాజులూరు, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం, పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల్లోని ప్రముఖ విష్ణుదేవాలయాల్లో శుక్రవారం భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. గొల్లప్రోలులో రథోత్సవం, కల్యాణం నిర్వహించారు. యు.కొత్తపల్లిలో వేణుగోపాల స్వామి వారిని పల్లకిపై ఊరేగించారు. సర్పవరం రాజ్యలక్ష్మి సమేత భావనారాయణస్వామి ఆలయంలో ఈవో రాపాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పారాయణం బృందం సభ్యులు విష్ణు సహస్రనామం పారాయణం ఏకాహం నిర్వహించారు.

కరప మార్కెట్ కమిటీ పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే పంతం నానాజీ

రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

అట్టహాసంగా కరప మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

కరప, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే పంతం నానాజీ సూచించారు. కరపలో గురువారం ఆయన ఏఎంసీ ఛైర్మన్ ముద్రగడ్డ వెంకటరమణ(రమేష్) ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి నడకుదురులోని మార్కెట్‌యార్డు వరకు భారీ ఎత్తున బైక్, ట్రాక్టర్లతో ర్యాలీ చేపట్టారు. అనంతరం ఛైర్మన్‌గా రమేష్, వైస్ ఛైర్మన్‌గా గుల్లిపల్లి శ్రీనివాసరావు, దూడల నారాయుడు తదితర పాలకవర్గ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. రైతులకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు బాధ్యతగా పనిచేసి మార్కెట్ కమిటీ ఆదాయ పెంపునకు కృషి చేయాలని సూచించారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, తెదేపా నియోజకర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, డా.చప్పిడి వెంకటేశ్వరరావు, మండల జనసేన అధ్యక్షుడు బండారు మురళీ, నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

31న విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెద్దాపురం: పెద్దాపురం విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో వార్షిక మరమ్మతులతో ఈనెల 31న విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తుశాఖ ఈఈ ప్రభాకర్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పాత పెద్దాపురం, దర్గాసెంటర్, చేపలవీధి, తాడితోట, కుమ్మరవీధి, నాగేశ్వరరావువీధి, పాత బస్టాండ్, వర్జులవారివీధి, మిరపకాయలవారి వీధి, మెయిన్‌రోడ్డు, మరిడమ్మ గుడి, గోలివారివీధి, అంకయ్యపేట, సుబ్బయ్యపేట ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

ఎంఎస్ఎన్ పేరు పెట్టేవరకు ఉద్యమం

తాళ్లరేవు : కాకినాడ జిల్లాకు మల్లాడి సత్యలింగ నాయకర్ (ఎంఎస్ఎన్) పేరు పెట్టేవరకు ఉద్యమిస్తామని మల్లాడి సత్యలింగ నాయకర్ సేవా సంఘం నాయకులు పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, వైదాడి నూకరాజు పేర్కొన్నారు. కోరింగ పంచాయతీ పరిధిలోని పెదబొడ్డువెంకటాయపాలెం, కొత్త కోరింగ గ్రామాల్లో గురువారం విద్యాప్రదాత మల్లాడి సత్యలింగ నాయకర్ వర్ధంతి నిర్వహించారు. పెదబొడ్డువెంకటాయపాలెంలో ఆయన విగ్రహానికి, కొత్త కోరింగలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాట్ల పరిశీలన

తాళ్లరేవు: సుంకరపాలెంలోని 216వ జాతీయరహదారి ప్రధాన కూడలిలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని యానాం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఈలప్రోలు విష్ణువర్ధనరావు, మోపూరి వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. యానాం రీజెన్సీ సిరామిక్స్ పరిశ్రమ వ్యవస్థాపక ఛైర్మన్ జీవీనాయుడు ఆర్థిక సహకారంతో ఈ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు భూమి పూజ చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పిఠాపురం: పిఠాపురంలో ఏడు కాలువల ప్రాంతానికి చెందిన జి.సతీష్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పట్టణ పోలీసుస్టేషన్లో వేధింపుల కేసు ఎదుర్కొంటున్న సతీష్ బుధవారం పోలీసు విచారణకు పురుగుల మందు తాగి హాజరయ్యాడు. అపస్మారకస్థితికి చేరడంతో కుటుంబ సభ్యులు అతడిని బుధవారం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ఆరోగ్యం విషమించడంతో గురువారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

డ్వాక్రా బృందాల పేరిట మోసం: నిందితురాలికి రిమాండ్

టి.నగర్ : నకిలీ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి, పిఠాపురం బ్యాంకు ఆఫ్ బరోడా బ్రాంచిలో సుమారు రూ.9.50 కోట్లు స్వాహా చేసిన ఘటనపై సీబీఐ విచారణ జరిపి నిందితురాలు పెదపాటి చిన్నిని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారు. రాజమహేంద్రవరం సీఐడీ అదనపు ఎస్పీ ఫర్వీన్ గురువారం తెలిపిన వివరాల మేరకు పిఠాపురం పరిసర ప్రాంతాల్లో డ్వాక్రా బృందాల పేరిట మోసం చేయగా, కాకినాడ డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు. దీనిలో భాగంగా నిందితురాలిని కోర్టులో హాజరుపరచగా రెండు వారాలు జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు తెలిపారు.

పార్కు అభివృద్ధికి రూ.లక్షలు వ్యయం చేశాం

మాట్లాడుతున్న పురపాలిక కౌన్సిల్ సభ్యుడు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పట్టణం జగ్గంపేట రహదారిలోని చంద్రబాబు శతాబ్దిపార్కు అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.లక్షలు వ్యయం చేశామని, అందులో పాత బొమ్మలు తప్పా పనులు ఎక్కడ కనిపించడం లేదని ఏడో వార్డు విజ్జపు రాజశేఖర్ ఆరోపించారు. గురువారం పురపాలిక ఉపాధ్యక్షుడు నెక్కంటి సాయిప్రసాద్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అజెండా ప్రారంభంలో పార్కు అభివృద్ధికి సుమారు రూ.10 లక్షలు నిధులు వెచ్చించడంపై రెండో వార్డు కౌన్సిలర్ ఆకుల కృష్ణ బాపూజీ దీనిపై స్పష్టంగా సమాధానం చెప్పాలని కమిషనర్‌ను అడిగారు. దీనిపై రాజశేఖర్ మాట్లాడుతూ తాను గత కౌన్సిల్‌లో కౌన్సిలర్‌గా చేశానని, అప్పట్లో పార్కు అభివృద్ధికి సుమారు రూ.2 కోట్లు వ్యయం చేశామన్నారు. ఆ తర్వాత నుంచి ఇప్పటి వరకు దఫదఫాలుగా సుమారు రూ.కోటి వరకు అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. గతంలో గుత్తేదారులకు అప్పగించడంతో సరిగా నిర్వహించకపోవడంతో పార్కు పాడైపోయిందన్నారు. 29వ వార్డు కౌన్సిలర్ కనకమహాలక్ష్మి మాట్లాడుతూ తన వార్డులో రహదారుల పరిస్థితి బాగాలేదన్నారు. ఉపాధ్యక్షురాలు కనకాల మహాలక్ష్మి, కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన పిఠాపురం జనసేన వార్డు ఇన్‌ఛార్జిల ఎన్నిక

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పిఠాపురం పట్టణంలో జనసేన వార్డు ఇన్‌ఛార్జిల ఎన్నికలు గురువారం జరిగాయి. ఉదయం నుంచి రాత్రి వరకూ ఎన్నికలు కొనసాగాయి. మొత్తం 30 వార్డులకు కేటాయించిన రిజర్వేషన్లు ప్రకారం నామినేషన్లు రావడంతో ఎన్నికలు జరిపించారు. 10 వార్డుల్లో ఇన్‌ఛార్జిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 20 వార్డుల్లో ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. జనసేన సభ్యత్వం పొందిన మహిళలను సైతం అధికసంఖ్యలో తరలించడంతో స్థానిక సంస్థల్లా ఎన్నికలు జరిగాయి. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ఎన్నికలను పర్యవేక్షించారు.

నేడు మండల, పట్టణ కమిటీల ఎన్నిక

నియోజకవర్గంలోని మూడు మండలాలు, రెండు పట్టణాలకు సంబంధించి జనసేన అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతాయి. ఈస్థానాలకు బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ గురువారం సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగింది. పిఠాపురం పట్టణ జనసేన అధ్యక్ష పదవిని మహిళలకు కేటాయించారు. అధ్యక్ష స్థానాలకు అధికంగా నామినేషన్లు పోటీ ఉత్కంఠభరితంగా ఉంటుందని, ఉపాధ్యక్ష స్థానాలకు తక్కువ సంఖ్యలో నామినేషన్లు వచ్చినట్లు జనసేన నాయకులు తెలిపారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు ప్రకటించి ధ్రువపత్రాలను జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ అందిస్తారన్నారు.

శివాలయం గుడి పాలకమండలి ప్రమాణ స్వీకారం

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పట్టణ విశ్వేశ్వర చంద్రశేఖరస్వామి (శివాలయం) గుడి పాలక మండలి ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. గుడి ఛైర్మన్‌గా జట్లా యుగంధర సర్వేశ్వరరావు(యుగ), పాలకమండలి సభ్యులుగా ప్రత్తిపాటి రామలింగం, తూరుపాటి చిన్న అప్పారావు, విజ్జపురెడ్డి రాంబాబు, బెందులూరి స్వామి, చావలి సూర్యమణి, పసుపులేటి అనంతలక్ష్మి, మోర్త శ్రీదేవి, కర్రి వెంకట కుమారిలతో దేవాలయం ఈవో కె.జగదీశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, రాజాసూరిబాబురాజు, మట్టే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు (చిత్రంలో) చినరాజప్ప, తదితరులు

సామాజిక అంశాలను ప్రతిబింబించిన నాటికలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో మార్కండేయ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో 19వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటికల పోటీల్లో బుధవారం రాత్రి మూడవ రోజు తొలి ప్రదర్శనగా 'సమయం' నాటికను ప్రదర్శించారు. సమయాన్ని అనుకూలంగా మార్చుకుంటే సామాన్యుడు రాజవుతాడని, అవకాశాన్ని వదులుకుంటే రాజు కుబేరుడవుతాడని సందేశాన్నిస్తూ 'సమయం' నాటిక ప్రదర్శన కొనసాగింది. ఈనాటికను గుంటూరు అభినయ ఆర్ట్స్ సభ్యులు ప్రదర్శించారు. ఈనాటికను స్నిగ్ధ రచించగా, ఎన్. రవీందర్‌రెడ్డి దర్శకత్వం వహించారు. ● సామాజిక అంశాలపై కనువిప్పు కలిగేలా 'కన్నీటికి విలువెంత' నాటిక ప్రదర్శన కొనసాగింది. డబ్బుపై ఆశతో ప్రసవానికి వచ్చిన యువతి పట్ల నిర్లక్ష్యంగా వైద్యులు ప్రవర్తించడంతో ఆమె చనిపోయిన ఘటన ప్రేక్షకులను కన్నీరు పెట్టించింది. ధనార్జనే ధ్యేయంగా ఆసుపత్రుల్లో వైద్యులు వ్యవహరిస్తున్న తీరును కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈనాటికకు డి.వినయ్ దర్శకత్వం వహించారు.

'కన్నీటికి విలువెంత' నాటికలో ఓ సన్నివేశం

సేంద్రియ వ్యవసాయ విస్తీర్ణం పెరగాలి

పిఠాపురం, న్యూస్‌టుడే: సేంద్రియ వ్యవసాయ విస్తీర్ణం పెరగాలని, రైతులు ఆదిశగా సాగు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి ఎన్.విజయ్ కుమార్ సూచించారు. గురువారం పిఠాపురం మండలం పి.రాయవరంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతులు పురుగు, కలుపు మందులు, ఎరువులు అవశేషాలు లేని మేలైన ఉత్పత్తులు పండించాలన్నారు. వీటికి అంతర్జాతీయ మార్కెట్ మంచి ధర ఉంటుందన్నారు. సహజ, ఆర్గానిక్ వ్యవసాయం వల్లే ఇదీ సాధ్యమన్నారు. ఏడీఏ స్వాతి, ఏఈవో గంగాధర్, వీఏఏలు ధర్మ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

అచ్చంపేటలో ఏర్పాటు చేసిన సభా వేదిక

సామర్లకోట గ్రామీణం, పెద్దాపురం, సర్పవరం: తెదేపా జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ శుక్రవారం కాకినాడ జిల్లాలోని అచ్చంపేట ఏడీబీ రోడ్డులో కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్నారు. ఈనేపథ్యంలో సభా ప్రాంగణం, స్వాగత ఏర్పాట్లు, వాహనాలు నిలుపు ప్రదేశాలు, విశ్రాంతి గదుల ఏర్పాట్లు అధికారులు పూర్తిచేశారు. అచ్చంపేట కూడలిలో ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో, సర్పవరం జంక్షన్‌లో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో మంత్రి లోకేశ్‌కు భారీగా స్వాగతం పలకడానికి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాకినాడ గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని కాకినాడ అర్బన్ డివిజన్లు, రమణయ్యపేట, తిమ్మాపురం, సర్పవరం జంక్షన్, సామర్లకోట ఏడీబీ రహదారిలో పెద్దఎత్తున రహదారులకు ఇరువైపుల స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

వైకాపా హయాంలో దొంగల పాలన: చినరాజప్ప

సామర్లకోట: వైకాపా ప్రభుత్వంలో జరిగిన పాలన అంతా దొంగల పాలనని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం సామర్లకోట భీమేశ్వరాలయానికి వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. తిరుపతిలో నెయ్యి కల్తీ జరిగిందని ఆరోపణలు వచ్చాయని దానిపై సిట్ ఏర్పాటు చేయడం జరిగింది. లడ్డూలో నెయ్యేలేదని నివేదిక ఇచ్చిందన్నారు. ఇప్పటి వరకు వైకాపా నాయకులు వాదించారని, ఇప్పుడు సిట్ నివేదిక వచ్చిన తర్వాత ముఖ్యమైన నాయకులు ఎవరూ మాట్లాడటంలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత నాణ్యమైన నెయ్యితో లడ్డూ తయారీ జరుగుతోందన్నారు. పెద్దాపురం నియోజకవర్గంలో 60 దేవాలయాలు అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. వైకాపా జగన్ ప్రభుత్వం దొంగల ప్రభుత్వమన్నారు.

పాలతో పనిలేకుండా నెయ్యి సరఫరా: మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం: పాలు వినియోగించకుండా నెయ్యి సరఫరా చేసిన ఘనులు వైకాపా నేతలని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఆరోపించారు. గురువారం పిఠాపురం తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడలేదని సిట్ ఛార్జిషీట్‌లో పేర్కొందంటూ వైకాపా నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. తిరుమల పవిత్రత భంగం కలిగేలా, భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా వ్యవహరించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. వైకాపా అధినేత క్రిమినల్ అని, కోడికత్తి, గులకరాయి, బాబాయ్ గుండెపోటు, గొడ్డలివేటు, పరకామణి దొంగతనం కేసుల్లో ఆపార్టీ నేతలే నిందితులన్నారు.

శిరస్త్రాణం ధరించండి..

పెద్దాపురం: శిరస్త్రాణం ధరించడంతో ప్రాణాలు కాపాడుకోవచ్చునని పెద్దాపురం వాహనాల తనిఖీ అధికారి ప్రసాద్ అన్నారు. గురువారం పెద్దాపురం పట్టణంలో పోలీసు, రవాణాశాఖ ఆధ్వర్యంలో శిరస్త్రాణంపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ద్విచక్రవాహనాలపై ముగ్గురేసి ప్రయాణం చట్టరీత్యా నేరమన్నారు. పెద్దాపురం ఎస్సై వి.మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

గొల్లప్రోలు: డయేరియా, అతిసారం వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణాధికారి అహ్మద్ బాషా పిలుపునిచ్చారు. చినజగ్గంపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లులకు సీజనల్ వ్యాధులపై గురువారం అవగాహన కల్పించారు. తాటిపర్తిలో ఇంటింటా పర్యటించి న్యుమోనియా లక్షణాలు, జాగ్రత్తలను తల్లులకు వివరించారు.

శ్రీ శృంగార వల్లభ స్వామివారి దేవస్థానం

దేవదాయ ధర్మదాయ శాఖ, తొలి తిరుపతి గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.

2వ సారి ఈ-ప్రొక్యూర్మెంట్/టెండరు-కం-బహిరంగ వేలం కొరకు ప్రకటన

కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, తొలి తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామివారి దేవస్థానంనకు 2026-2027 సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి ది.31-03-2027వరకు (12నెలలకు) దేవస్థానం మరియు అన్నప్రసాదం నిమిత్తం 2వ సారి ఈ క్రింద వివరించిన అంశములు సప్లయి చేయుటకు ది.16-02-2026 సోమవారం ఉదయం 11-00 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడుచున్నవి. సీలు వేసిన టెండర్లు అదేరోజు ఉదయం 12-00 గంటలకు దేవదాయ ధర్మదాయశాఖ అధికారుల సమక్షములో తెరువబడును.

వ. నెం.	వివరం	ఈ-ప్రొక్యూర్మెంట్/టెండర్ - కం-బహిరంగవేలం	కాలపరిమితి	ధరావత్తు	టె.షె. ఖరీదు
1.	కిరాణా సామాగ్రి సప్లయి చేయుటకు	ఈ-ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్	1-4-2026	రూ.50,000	రూ.300
2	బియ్యం సప్లయి చేయుటకు	ఈ-ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్	నుండి	రూ.50,000	రూ.300
3.	కూరగాయలు సప్లయి చేయుటకు	ఈ-ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్	31-3-2027	రూ.50,000	రూ.300
4.	పాలు, పెరుగు సప్లయి చేయుటకు	ఈ-ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్	వరకు	రూ.10,000	రూ.300
5.	వంట చెఱకు సప్లయి చేయుటకు	ఈ-ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్	(12నెలలకు)	రూ.10,000	రూ.300
6.	N.M.R.లు, సెక్యూరిటీ గార్డులు సప్లయి చేయుటకు	ఈ-ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్		రూ.10,000	రూ.300
7.	పూలదండలు, ఫ్లవర్ డెకరేషన్ సప్లయిచేయుటకు	ఈ-ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్		రూ.10,000	రూ.300
8.	టెంటు సామాగ్రి సప్లయి చేయుటకు	ఈ-ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్		రూ.10,000	రూ.300
9.	తలనీలాలు ప్రోగుచేసుకొని తీసుకొనివెళ్ళే హక్కునకు	ఈ-ప్రొక్యూర్మెంట్/టెండర్-కం-బహిరంగవేలం		రూ.50,000	రూ.300

ముఖ్య షరతులు: (1) ఆసక్తి గల టెండరుదారులు టెండరు షెడ్యూలు రూ.300/- నగదు చెల్లించి రశీదు పొందవలెను. (2) టెండరు షెడ్యూలు ది.13-02-2026 ఉ.10-00 గంటల నుండి ది.15-02-2026 సాయంత్రం 5-00 గంటల వరకు దేవస్థానం వద్ద విక్రయించబడును. (3) టెండరు దాఖలు చేయునపుడు టెండరు షెడ్యూలులో తెలిపిన విధముగా ప్రథమ ధరావత్తు వేరువేరుగా ఏదేని జాతీయ బ్యాంకు నందు కార్యనిర్వహణాధికారి, శ్రీ శృంగార వల్లభ స్వామివారి దేవస్థానం, తొలి తిరుపతి వారి పేరున డి.డి. తీసి లేదా నగదు రూపేణా గాని టెండరు షెడ్యూలుతో జతపరిచి పాల్గొనవలెను. (4) టెండరు షెడ్యూలుతోపాటు ప్రొప్రైటర్ ఆధార్‌కార్డు జిరాక్సు కాపీ, రిజిస్టర్డ్ డీలరు సర్టిఫికెట్ కాపీ మరియు పరమ్ జి.ఎస్.టి. సర్టిఫికెట్ కాపీ తప్పనిసరిగా జతపరచవలెను. (5) సీల్డు టెండరు ఫారములు ది.16-02-2026 ఉదయం 11-00 గంటల లోపు దేవస్థానం వద్ద ఉంచబడిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు ఉదయం 12-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. (6) ఇతర టెండరు షరతులు మరియు వివరముల కొరకు దేవస్థానం పనివేళల యందు తెలుసుకొనవచ్చును. (7) ఈ టెండర్ వివరములకు http://tenderprocurement.gov.in చూడవచ్చును. E Tender Bid document download date ది.13-2-2026 ఉ.10:00 గంటల నుండి ది.15-2-2026 ఉ.10:00 గంటల వరకు, Bid document submission closing date ది.16-2-2026 ఉ.11:00గంటల వరకు.

తొలి తిరుపతి, ది.30-1-2026. శ్రీమతి మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి. వడ్డి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి, గ్రేడ్-I

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

అన్నవరం దేవస్థానంలో పకడ్బందీగా స్కానింగ్

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం దేవస్థానంలో ఆన్‌లైన్ టికెట్లలో స్కానింగ్ సక్రమంగా జరగడం లేదు. ఆన్‌లైన్ టికెట్లు, స్కానింగ్‌కు వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ అంశంపై ఈనెల 19న 'ఈనాడు'లో 'సాంకేతిక లోపం.. స్కామ్‌కు ఆస్కారం' శీర్షికతో కథనం ప్రచురితమవ్వడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రతి టికెట్లు స్కానింగ్ చేసిన తర్వాతే మండపంలోకి భక్తులను అనుమతించేలా చర్యలు చేపడుతున్నారు. అంతేకాకుండా రూ.200 శీఘ్రదర్శనం టికెట్టు తీసుకున్న భక్తులకు ఉచిత ప్రసాదాన్ని సక్రమంగా అందేలా ప్రణాళిక చేస్తున్నారు. ఇందుకోసం సుమారు రూ.8.50 లక్షలతో 12 కౌంటర్లు ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. ఆధునిక స్కానర్లు కొనేందుకు పరిశీలిస్తున్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గంపేటలో డా.బి.ఆర్. అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ జి.వి.లలితకుమారి తెలిపారు. 2026-27 విద్యాసంవత్సరానికి ఐదు నుంచి పది తరగతులు, ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు ఫిబ్రవరి 19లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశపరీక్షకు హాల్‌టికెట్లు పదిరోజులు ముందు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతామని అన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఏవైనా సందేహాలుంటే 73825 16025, 94418 68436 నెంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపల్ తెలిపారు.

కల్తీ నెయ్యి విషయంలో వైకాపాదే పాపం

ఆలయాన్ని శుద్ధిచేస్తున్న తెదేపా శ్రేణులు

తుని, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూ విషయంలో వైకాపా నాయకులు అవినీతికి పాల్పడి మహా పాపం చేశారని కూటమి నాయకులు విమర్శించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య పిలుపు మేరకు పట్టణంలోని పాతబజారులో ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుద్ధి కార్యక్రమం చేపట్టారు. నాయకులు, పాలకవర్గం సభ్యులు చీపుర్లు చేతపట్టి పరిసరాలు శుభ్రం చేశారు. వారు మాట్లాడుతూ.. వైకాపా హయాంలో 60.10 లక్షల కిలోల కల్తీ నెయ్యితో, 20 కోట్ల లడ్డూప్రసాదం తయారు చేశారన్నారు. ఈ స్కామ్‌లో రూ.251 కోట్లు వైకాపా నాయకులు దిగమింగారని ఆరోపించారు. కార్యక్రమంలో కుసుమంచి సత్యనారాయణ, పరవాడ తాతబాబు, కారుమూరి భద్రరావు, కుక్కడపు బాలాజీ, తటవర్తి రాజా తదితరులు పాల్గొన్నారు.

చీడపీడల నియంత్రణపై అవగాహన

మల్లిసాలలో మామిడిపూతను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మామిడి, జీడి మామిడిలో పూతదశలో చీడపీడల నియంత్రణపై ఐడీపీఆర్- కేవీకే శాస్త్రవేత్తలు, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని మల్లిసాలలో గురువారం హెచ్‌వో శ్రీవల్లి మామిడి తోటలను పర్యవేక్షించి రైతులకు పలు సూచనలిచ్చారు. కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎన్.వి.రఘునందన్ మామిడి పూతదశలో తీసుకునే జాగ్రత్తలను వివరించారు. ఆత్మకమిటీ ఛైర్మన్ పైడిపాల సూరిబాబు, సర్పంచి సర్వసిద్ధి నూకరత్నం, ఎంపీటీసీ సభ్యుడు కనవరెడ్డి రామకృష్ణ, ఉద్యానసహాయకులు అభిషేక్, కృష్ణంరాజు, రైతులు పాల్గొన్నారు.

దశాబ్దాల మురుగు సమస్యకు పరిష్కారం

కుమ్మరిలోవలో ప్రధాన రహదారి వెంబడి నిర్మిస్తున్న డ్రెయిన్

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా మురుగు కాలువ వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బందులు పడే స్థానికుల సమస్యకు కూటమి ప్రభుత్వంలో పరిష్కారం లభించనుంది. కుమ్మరిలోవ గ్రామ పరిధిలోని ప్రధాన రహదారికి అనుకొని మురుగుకాలువలో నీరు ముందుకు సాగే పరిస్థితి లేక దోమలు, ఇతర సమస్యలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మండల పరిషత్తు నిధులు రూ.5 లక్షలు వెచ్చించి మెగాడ్రైన్ నిర్మాణ పనులు చేపట్టింది.

సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ముఖాముఖి

ముఖాముఖిలో తుని 'పుర' కమిషనర్

న్యూస్‌టుడే - తుని, తునిపట్టణం

తుని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని పురపాలక కమిషనర్ ఎ.వెంకటరావు తెలిపారు. ఎమ్మెల్యే యనమల దివ్య, ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి ఆధ్వర్యంలో అన్ని వార్డుల్లో సుమారు రూ.ఆరు కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మరిన్ని పనులు చురుకుగా సాగుతున్నాయంటున్న కమిషనర్‌తో 'ఈనాడు' ముఖాముఖి...

ఎ.వెంకటరావు

రక్షిత తాగునీరు

భవిష్యత్తులో ప్రజలకు పూర్తిస్థాయిలో రక్షిత తాగునీరు అందించడానికి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.15.04 కోట్లతో చర్యలు చేపట్టాం. అవసరమైన చోట ట్యాంకుల నిర్మాణం, బోర్లు, పైప్‌లైన్లు వేయడం ఇతర పనులు చేపడతాం.

పారిశుద్ధ్యం

డంపింగ్‌యార్డు కోసం ఉప్పరిగూడెం ప్రాంతంలో మూడెకరాల ప్రైవేటు స్థలాన్ని కొనుగోలు చేయనున్నాం. దీనిలో చెత్తవేయడంతోపాటు మురుగునీటిని శుద్ధిచేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. ఇటీవల ప్రధాన రహదారుల్లో ప్రారంభించిన రాత్రి పారిశుద్ధ్య విధానం సత్ఫలితాలు ఇస్తోంది. దశాబ్దాలుగా ఇసకలపేటలో ఉన్న లెగసీ వేస్ట్ 22 వేల మెట్రిక్ టన్నులు ప్రత్యేక ప్రక్రియ ద్వారా మట్టిగా మార్చారు.

జిల్లాలో తొలిసారిగా..

వీధి కుక్కలకు కు.ని. శస్త్రచికిత్స, వ్యాక్సినేషన్ ఇక్కడే చేపట్టాం. సుమారు 1,200 వీధి కుక్కలకు ఈ ప్రక్రియ చేయాలని లక్ష్యం కాగా, ఇప్పటికి సుమారు 300 పూర్తయ్యాయి. దీనికోసం గుత్తేదారు సంస్థకు ఒక్కొక్క శునకానికి రూ.1,500 చెల్లిస్తున్నాం.

మరో అండర్‌పాస్‌కు ప్రతిపాదనలు..

ఏళ్లుగా సమస్యగా ఉన్న కొండవారిపేట తూముదారిలో మరో అండర్‌పాస్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం.

ఉద్యానాల అభివృద్ధికి చర్యలు

వివిధ వార్డుల్లో ఉన్న 10 ఉద్యానాలను పూర్తిస్థాయిలో అభివృద్ధిపరచనున్నాం.

ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు

మెయిన్‌రోడ్డులో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు రూ.22లక్షల వ్యయంతో బాలాజీ సెంటర్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయిస్తున్నాం.

అన్న క్యాంటీన్

ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను 2024 జులైలో ప్రారంభించాం. వివిధ వసతులు మెరుగుపరిచి రోజుకు సుమారు 550 మందికి ఆహార పదార్థాలు అందిస్తున్నాం.

బకాయిల వసూళ్లు వేగవంతం

ఆస్తి, ఖాళీస్థలాల పన్నులు (వీఎల్‌టీ), దుకాణాల అద్దెలు తదితర బకాయిలు వసూళ్లలో వేగం పెంచాం. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి వంద శాతం వసూలు లక్ష్యంగా పెట్టుకున్నాం.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం రేపు

తుని, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని జగ్గంపేట ఈఈ (ఆపరేషన్) బి.వీరభద్రరావు తెలిపారు. తుని మండలంలోని సీహెచ్ అగ్రహారం, దొండవాక, బీఎస్‌పేట, కొలిమేరు గ్రామాల్లో సరఫరా ఉండదన్నారు.

పశువైద్య శిబిరం

తొండంగి, న్యూస్‌టుడే: పాడి రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెదేపా మాజీ సర్పంచి యడ్ల సూరిబాబు, పశు వైద్యుడు చైతన్య అన్నారు. గురువారం గోపాలపట్నం, బెండపూడి గ్రామాల్లో శిబిరాలు నిర్వహించారు. గొర్రెలు, మేకలు, పశువులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

శంఖవరం, న్యూస్‌టుడే: మండలంలోని నెల్లిపూడిలో గురువారం పశువైద్యశిబిరం జరిగింది. గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్యులు ప్రసాద్, స్థానిక తెదేపా నాయకులు బద్ది రామారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

సామర్లకోట గ్రామీణం: తెదేపా జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ శుక్రవారం కాకినాడ జిల్లాలోని అచ్చంపేట ఏడీబీ రోడ్డులో కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్నారు. ఈనేపథ్యంలో సభా ప్రాంగణం, స్వాగత ఏర్పాట్లు, వాహనాలు నిలుపు ప్రదేశాలు, విశ్రాంతి గదుల ఏర్పాట్లు అధికారులు పూర్తిచేశారు. అచ్చంపేట కూడలిలో ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో, సర్పవరం జంక్షన్‌లో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో మంత్రి లోకేశ్‌కు భారీగా స్వాగతం పలకడానికి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాకినాడ గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని కాకినాడ అర్బన్ డివిజన్లు, రమణయ్యపేట, తిమ్మాపురం, సర్పవరం జంక్షన్, సామర్లకోట ఏడీబీ రహదారిలో పెద్దఎత్తున రహదారులకు ఇరువైపుల స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

శిరస్త్రాణం ధరించండి..

పెద్దాపురం, న్యూస్‌టుడే: శిరస్త్రాణం ధరించడంతో ప్రాణాలు కాపాడుకోవచ్చునని పెద్దాపురం వాహనాల తనిఖీ అధికారి ప్రసాద్ అన్నారు. గురువారం పెద్దాపురం పట్టణంలో పోలీసు, రవాణాశాఖ ఆధ్వర్యంలో శిరస్త్రాణంపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు.

అంగన్‌వాడీలకు సూచనలు

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు నాగమణి గురువారం సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. మార్చి 8వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు ఇంటికి చేరే వరకూ బాధ్యత వహించాలన్నారు. సమయానుసారం కేంద్రాలు తెరవకపోవడం, మెనూ ప్రకారం పోషకాహారం అందించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సైబర్ భద్రతపై అవగాహన

గండేపల్లి, న్యూస్‌టుడే: సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో సైబర్ భద్రతపై ఐదురోజుల వర్క్‌షాపు ప్రారంభించినట్లు డిప్యూటీ ప్రోఛాన్సలర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ అప్లికేషన్ విభాగం ఆధ్వర్యంలో పరిశ్రమ ఆధారిత శిక్షణ, నైపుణ్యాల పెంపు, సైబర్ భద్రతపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి..

మర్రిపాకలో స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

న్యూస్‌టుడే బృందం: భీష్మఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తుని, జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలుచోట్ల అన్నసమారాధన నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భక్తి, సేవా భావంతో నిర్వహించిన ఆధ్యాత్మిక వేడుకలు ఆకట్టుకున్నాయి.

ఏవీనగరంలో లక్ష తులసి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దివ్య, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, కుటుంబ సభ్యులు

బూరుగుపూడిలో స్వామివారిని దర్శించుకున్న జనసేన ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్

మల్లేపల్లిలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండప పూజలు

రౌతులపూడిలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

మలుపులో ప్రమాదాలు

కిర్లంపూడి నుంచి రాజుపాలెం వైపు వెళ్లే ర.భ. ప్రధాన రహదారిలో ఉన్న మలుపు ప్రమాదకరంగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా తుప్పలు పెరిగిపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీంతో వాహనాలు ఢీకొంటున్నాయి. మలుపు తీవ్రత తెలియజేసే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు, గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కిర్లంపూడి

దుస్థితిలో ఉద్యానం...

తుని పట్టణంలోని 2వ వార్డులో ఉన్న ఉద్యానం దుస్థితిలో ఉంది. ప్రాంగణంలో తుప్పలు, చెత్త పెరిగిపోవడంతో పిల్లలు ఆడుకోవడానికి అనువుగా లేదని స్థానికులు చెబుతున్నారు. కొన్ని రకాల ఆట సామగ్రి ఉన్నా నిర్వహణ లేక ఎండ, వానకు పాడైపోతున్నాయని వాపోతున్నారు. తక్షణం పురపాలక అధికారులు స్పందించి, శుభ్రం చేయడంతోపాటు వసతులు మెరుగుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, తుని పట్టణం

గుంతలతో చింతలు

జగ్గంపేట గ్రామీణం మండలంలోని ఇర్రిపాక-మామిడాడ మధ్యలో ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతలతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. నిత్యం నీటితో చిత్తడిగా ఉండడంతో రోడ్డు గుంతలు పడి నీరు చేరుతోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ర.భ అధికారులు దృష్టిసారించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి రక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

అల్లుకున్న నిర్లక్ష్యం

రామకృష్ణాపురం గ్రామంలో విద్యుత్తు స్తంభాన్ని పాదులు, అల్లుకున్నాయి. స్తంభం పైనున్న తీగలు వరకు అల్లుకోవడంతో తరచూ విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతోంది. సంబంధిత అధికారులు తొలగించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కిర్లంపూడి

మూలకు చేరిన ఇనుప గ్రిల్స్

గండేపల్లి మండలం జడ్.రాగంపేట, నీలాద్రిరావుపేట, మల్లేపల్లి, తాళ్లూరు గ్రామాల జాతీయ రహదారుల వద్ద ఇనుప గ్రిల్స్ గతంలో ఏర్పాటు చేశారు. అవి మరమ్మతులకు గురై నేలకు చేరాయి. వీటిని చూసి చూడనట్లుగా హైవే నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, గండేపల్లి

దారి కష్టాలకు తెర

ఏలేశ్వరం: మండలంలోని పెద్దనాపల్లి-చిన్నింపేట రహదారిపై రాకపోకలు సుగమం కానున్నాయి. ఈరోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ నిధులు రూ.1.35కోట్లు మంజూరు చేయగా పనులు ప్రారంభించారు. గతంలో రద్దీకి అనుగుణంగా , అభివృద్ధికి నోచుకోక పలు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నిధులు కేటాయించడంతో పనులు జోరుగా సాగుతున్నాయి. ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, సర్పంచి నూకరాజు, తెదేపా నాయకులు భద్రం, శివ, జార్జి రోడ్డు పనులను పరిశీలించారు.

నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని సీతారాంపురంలో 2019లో జరిగిన హత్యకేసులో నిందితుడికి పిఠాపురంలోని 12వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీహరి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు సీఐ ఎం.గీతారామకృష్ణ తెలిపారు. అప్పట్లో వడ్డీ వ్యాపారానికి సంబంధించి నల్లమిల్లి రాజారెడ్డి, కర్రి మారెడ్డికి మధ్య జరిగిన ఘర్షణలో హత్య జరిగిందన్నారు. నల్లమిల్లి రాజారెడ్డి ఇంట్లో నిద్రిస్తుండగా కర్రి మారెడ్డి వెదురు కర్రతో బలంగా దాడిచేశాడన్నారు. దీంతో తీవ్ర రక్తస్రావమై రాజారెడ్డి మృతి చెందాడన్నారు. ఈకేసుకు సంబంధించి అప్పటి సీఐ జి.రమేష్‌బాబు దర్యాప్తు చేశారన్నారు. న్యాయమూర్తి వాదనలు విన్న తర్వాత నిందితుడు కర్రి మారెడ్డికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ఏలేశ్వరం: లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన ఏలేశ్వరంలోని గొల్లలమెట్ట సమీపంలో గురువారం చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన **కోరంగి అప్పలరాజు**(53) సైకిల్‌పై వెళ్తుండగా క్వారీ లారీ ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే అతను మృతి చెందారు. రోజువారీ కూలీగా పని చేస్తున్న అతని మృతితో భార్య, ఇద్దరు పిల్లలు ఆధారాన్ని కోల్పోయారని బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రమాదానికి కారణమైన వాహన చోదకుడిని అదుపులోనికి తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత

షటిల్‌కోర్టు ప్రారంభించి ఆడుతున్న సీఐ, ఎస్సైలు

గండేపల్లి,న్యూస్‌టుడే: ఉద్యోగ ఒత్తిడిలో పోలీసులకు మానసిక, శారీరక ప్రశాంతతకు క్రీడలు అవసరం అని జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ అన్నారు. గురువారం గండేపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై శివనాగబాబు ఆధ్వర్యంలో షటిల్ కోర్టును ప్రారంభించారు. సీఐ మాట్లాడుతూ ఉద్యోగరీత్యా పోలీసులకు కనీస సమయం ఉండటంలేదన్నారు. ఖాళీ సమయాల్లో క్రీడలు ఆడేందుకు షటిల్ కోర్టు దోహదపడుతుందని అన్నారు.

ప్రయాణికులు జాగ్రత్తలు వహించండి

గండేపల్లి, న్యూస్‌టుడే: ప్రమాదాలకు గురైన ఈ వాహనాలను చూసైనా రహదారిపై వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు జాగ్రత్తలు వహించాలని జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ అన్నారు. తాళ్లూరు దాబాల వద్ద, మురారి శివారున గతంలో ప్రమాదాలకు గురైన వాహనాలను ఏర్పాటు చేశారు. అతివేగం, నిర్లక్ష్య ప్రయాణం కుటుంబాలను రోడ్డున పడేస్తుందన్నారు. ఎస్సై శివనాగబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సీసాలు తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

నక్కపల్లి, న్యూస్‌టుడే: బస్సులో అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై మల్లేశ్వరరావు తెలిపారు. విశాఖ నుంచి తుని వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సులో మద్యం సీసాలు తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో సీఐ జె.మురళి ఆధ్వర్యంలో ఎస్సై, సిబ్బంది కలిసి బస్సును తనిఖీ చేశారు. ఇందులో ఉన్న కాకినాడ జిల్లా తుని మండలం సూరవరానికి చెందిన విశ్వాసుల రాజు తప్పించుకోడానికి ప్రయత్నించగా, అతడ్ని పట్టుకుని సంచి తనిఖీ చేయగా 10 పెద్ద మద్యం సీసాలు లభించాయన్నారు. విశాఖలో వీటిని కొనుగోలు చేసి తెస్తున్నట్లు గుర్తించారు. వీటి ఖరీదు రూ. ఆరు వేలకు పైగానే ఉంటుందని నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

200 మందికి కంటి వైద్య పరీక్షలు

కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని పోతులూరు గ్రామంలో తెదేపా సీనియర్ నేత పంచాది వీరబాబు ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్యశిబిరాన్ని గురువారం నిర్వహించారు. అంజు కంటి ఆసుపత్రి సిబ్బంది పరీక్షలు చేసి అవసరమైనవారికి శస్త్రచికిత్సలు చేయిస్తామని తెలిపారు. వాకపల్లి సర్పంచి రొంగల నాగేశ్వరరావు, ఉపసర్పంచి బర్ల చక్రం, ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066
ఉ॥ 10 - మ॥ 1

మరమ్మతులు చేయించరూ..!

సమస్య: ఎ.కొత్తపల్లి పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న చేతిపంపు మరమ్మతులు గురైంది. దీంతో కాలనీవాసులు వాడుకనీటికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చేతిపంపునకు మరమ్మతులు చేయించాలి. – కృష్ణ, గ్రామస్థుడు

సమాధానం: సమస్య మా దృష్టికి వచ్చింది. రెండు రోజుల్లో చేతిపంపునకు మరమ్మతులు చేయిస్తాం. – రాము, పంచాయతీ కార్యదర్శి

న్యూస్‌టుడే, తొండంగి

బాధిత కుటుంబానికి తెదేపా సాయం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: వాకపల్లిలో జరిగిన అగ్నిప్రమాదంలో కట్టుబట్టలతో మిగిలిన కుటుంబానికి గ్రామానికి చెందిన తెదేపా నాయకులు గురువారం సాయం అందించారు. పార్టీ సీనియర్ నాయకుడు కురందాసు అప్పలరాజు ఆధ్వర్యంలో రూ.5వేలు, బియ్యం, దుస్తులు పంపిణీ చేశారు. బాధితులు పక్కా ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

దుర్భాషలాడి దాడిచేశారని ఫిర్యాదు

తుని పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్.అన్నవరం రోడ్డులో ఉన్న ఓ ఆసుపత్రిలో తనపై ఓ వ్యక్తి దాడిచేశాడని తొండంగి మండలం వలసపాలక గ్రామానికి చెందిన మహిళ ఫిర్యాదు చేశారని ఎస్సై జె.విజయబాబు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన మేనల్లుడిని చూడడానికి వచ్చిన క్రమంలో, దగ్గర బంధువు ఈశ్వరరావు అనే వ్యక్తి దుర్భాషలాడి, తోసేసి తనపై దాడిచేశాడని బి.లక్ష్మీ ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఫొటోలు మార్ఫింగ్ చేశాడని కేసు

తుని పట్టణం: పట్టణంలోని ఓ ప్రముఖ జ్యువెలరి దుకాణంలో పనిచేస్తున్న సీహెచ్ రమేష్ అనే యువకుడు తోటి సిబ్బంది ఫొటోలు మార్ఫింగ్ చేశాడని ఎస్సై జె.విజయబాబు తెలిపారు. అనకాపల్లి జిల్లా రాయవరం మండలం పిడుగోలు ప్రాంతానికి చెందిన ఓ మహిళ ఫోన్ నుంచి ఆమెకు తెలియకుండానే ఇటీవల రమేష్ కొన్ని ఫొటోలు పంపుకొని వాటిని మార్ఫింగ్ చేశాడన్నారు. ఇదేవిధంగా మరికొందరు సిబ్బంది ఫొటోలు కూడా మార్ఫింగ్ చేసినట్లు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పక్కా ఇళ్లకు ఎన్నాళ్లీ నిరీక్షణ

తొండంగి, కోటనందూరు, రౌతులపూడి, న్యూస్‌టుడే: పలు గ్రామాల్లో పక్కా ఇళ్లకు పేదలు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తున్నా.. క్షేత్రస్థాయిలో పనులు నత్తనడకనే సాగుతున్నాయి. తొండంగి, కోటనందూరు, రౌతులపూడి మండలాల్లో పలువురి పేదలకు పక్కా ఇళ్లు దరిచేరాల్సి ఉన్నా.. పనులు పూర్తికాకపోవడంతో లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.

ఇంకా మొదలుకాని పరిస్థితి

గత ప్రభుత్వం పేదలకు కేటాయించిన లేఅవుట్‌లలో స్థలాలు దాదాపు ఖాళీగానే దర్శనమిస్తున్నారు. వందల సంఖ్యలో లబ్ధిదారులకు స్థలాలు కేటాయించినా గృహనిర్మాణ పనులు మొదలు పెట్టలేదు. సొంతస్థలాలుండి ఇంటి నిర్మాణం చేపట్టుకుందామనే వారికోసం సర్వే నిర్వహించినప్పటికీ ఆ లబ్ధిదారులకు ఇంకా అనుమతులు ఇవ్వలేదు. గతంలో మంజూరైన గృహాల్లో కోటనందూరు మండలంలో 461కి 280, తొండంగి మండలంలో 913కి 397, రౌతులపూడి మండలంలో 316కి 201 చోట్ల ఇంకా పనులు ప్రారంభం కాని పరిస్థితి. ఉగాది నాటికి దాదాపు ఇళ్లను పూర్తిచేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని, నిర్మాణాలు పూర్తయ్యేందుకు ఏర్పాట్లు చేశామని గృహనిర్మాణశాఖాధికారులు చెబుతున్నారు.

మండలాల్లో వివరాలు ఇలా..

మండలం	పంచాయతీలు	లేఅవుట్‌లు	కేటాయించిన స్థలాలు
కోటనందూరు	17	37	3184
తొండంగి	22	20	2792
రౌతులపూడి	26	50	3331

(c) eenadu

అడ్డదారిలో బీఈడీ ప్రవేశాలు

- ఇతర రాష్ట్రాల విద్యార్థులతో భర్తీ
- ఇంకా ప్రారంభంకాని తరగతులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్(బీఈడీ) కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ అస్తవ్యస్తంగా మారింది. రాయలసీమ విశ్వవిద్యాలయం(ఆర్‌యూ) పరిధిలో 40 బీఈడీ కళాశాలలు ఉన్నాయి. 2025- 26 విద్యా సంవత్సరానికి సంబంధించి 4,200 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మొదటి విడత కౌన్సెలింగ్ అక్టోబరు 13వ తేదీన ముగిసింది. ఇది ముగిసిన 90 రోజులు తర్వాత మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించాలి. కానీ ఇప్పటికీ తరగతులే ప్రారంభించకపోవడంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వారి కోసం.. వీరికి అన్యాయం

- కన్వీనర్ కోటా కింద 25 శాతం సీట్లు భర్తీ అయినట్లు తెలుస్తోంది. మరో 25 శాతం సీట్లు మేనేజ్‌మెంట్ కోటాలో భర్తీ చేశారు. మిగిలిన 50 శాతం సీట్లు కన్వీనర్ కోటాకు చెందినవి.
- కన్వీనర్ కోటాలో మిగిలిన సీట్లను స్పాట్ అడ్మిషన్ల పేరుతో ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులకు కేటాయించారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ నిబంధనను పక్కన పెట్టేసి ఒడిశా, మణిపుర్, మిజోరం, నాగాలాండ్, బిహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులకు ప్రవేశాలు కల్పించినట్లు సమాచారం.
- అభ్యర్థుల వివరాలు ఆన్‌లైన్‌లో వచ్చే వరకు తరగతులు నిర్వహించొద్దని ఆర్‌యూలోని ఓ అధికారి బీఈడీ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థుల కోసం తమ జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని కన్వీనర్ కోటా కింద ప్రవేశాలు పొందిన వారు వాపోతున్నారు.

పత్రాల పరిశీలన ఇంకెప్పుడు

- స్పాట్ విధానంలో అడ్మిషన్లు పొందిన అభ్యర్థులకు అధికారికంగా ప్రవేశాలు కల్పిస్తూ ఉత్తర్వు ఇవ్వాలని పలు బీఈడీ కళాశాలల యాజమాన్యాలు రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి దరఖాస్తు చేసుకున్నాయి.
- కన్వీనర్ కోటా కింద మొదటి విడతలో అడ్మిషన్లు పొందిన అభ్యర్థుల పత్రాల పరిశీలన మూడు నెలలు గడుస్తున్నా ఇంకా జరగలేదు. అభ్యర్థుల పత్రాలను పరిశీలించిన నివేదికను ఆర్‌యూలో సమర్పించాలి. దీనిని వదిలేసి స్పాట్ అడ్మిషన్ల కింద చేరిన అభ్యర్థుల కోసం అధికారికంగా ప్రకటన చేయాలంటూ కళాశాలల యాజమాన్యాలు కోరుతున్నట్లు సమాచారం.
- "అకడమిక్ షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తాం. ఉన్నత విద్యా మండలి నుంచి బీఈడీ కళాశాలల తుది జాబితా రాలేదు. ఈ పరిస్థితి రాష్ట్రం మొత్తం ఉంది. స్పష్టత వచ్చిన వెంటనే పత్రాల పరిశీలనతో పాటు తరగతులు ప్రారంభించి పరీక్షలు నిర్వహిస్తామని" రిజిస్ట్రార్ విజయ్ కుమార్ నాయుడు తెలిపారు.

గిరిగెట్ల.. వంతెన దాటేదెట్లా

గుత్తి- పత్తికొండ ప్రధాన రహదారిలోని గిరిగెట్ల- లింగాల వాగుపై ఉన్న వంతెన రక్షణ గోడ ఓ వైపు దెబ్బతింది. ఏమాత్రం వాహనాలు వంతెనపై అదుపు తప్పినా.. 20 అడుగుల లోతులోని వాగులోకి పడిపోవాల్సిందే. రద్దీగా ఉండే ఈ మార్గంలో దెబ్బతిన్న వంతెన రక్షణ గోడను నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుగ్గలి

విలీనం భూటకం.. ఆక్రమణల నాటకం

- నాకు ముగ్గురు ఆడపిల్లలు. అద్దె ఇంట్లో ఉంటున్నా.. నా భర్త ఆటోడ్రైవర్‌గా పని చేసేవారు. ఆయన మరణించే ముందు మూడు సెంట్ల స్థలం కొనుగోలు చేశారు. ప్రస్తుతం డబుల్ రిజిస్ట్రేషన్ చేసి కబ్జా చేశారు. ఆ స్థలం విక్రయించి పెళ్లిళ్లు చేద్దామనుకున్నా.. ఇప్పుడేం చేయాలో తోచడం లేదు.. ఓ మహిళ ఆవేదన.
- ఆదోని పట్టణ శివారు మండిగిరి, సాదాపురం గ్రామాల్లో ఎవరిని కదిలించినా ఇలాంటి కన్నీటి గాథలు వెలుగులోకి వస్తాయి.. అక్కడి స్థలాల్లో 'భూ'తాలు తిష్ఠ వేశాయి. ఆయా గ్రామాల్లో ఆక్రమణలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. గత వైకాపా ప్రభుత్వంలో బీజం పడగా.. కూటమి ప్రభుత్వంలోనూ కొనసాగుతోంది.

– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

జాతీయ రహదారి(167)కి సమీపంలో వైకాపాకు చెందిన ఓ నాయకుడు వంక ఆనుకుని స్థలం కొనుగోలు చేశారు. గతంలో అధికారం అడ్డుపెట్టుకొని ఆ వంకను ఆక్రమించి ఎత్తుగా మట్టి కుప్ప పోశారు. ముందున్న పొలాలు ముంపునకు గురయ్యేలా చేశారు. ఇదేమిటని రైతులు ప్రశ్నిస్తే ఆ పొలాన్ని మేము చెప్పిన ధరకు అమ్మాలనే షరతు పెట్టారు. నేటికీ పొలాలు నీటి ముంపులోనే ఉన్నాయి.

సెంటు రూ.లక్షలు పలుకుతోంది

- మండిగిరి, సాదాపురం పంచాయతీలు ఆదోని పట్టణ సమీపంలోనే ఉంటాయి. ఒకప్పుడు పేదల గుడిసెలు ఉండేవి. జాతీయ రహదారి (167) రావడం.. ఆదోని పట్టణం విస్తరించడంతో ఇక్కడ సెంటు స్థలం రూ.లక్షలు పలుకుతోంది.
- ప్రస్తుతం ఆయా గ్రామాలు సంపన్నుల కాలనీలుగా మారిపోయాయి. దీంతో ఒక్కసారిగా భూ మాఫియా కన్నుపడింది. అధికార బలాన్ని అడ్డుపెట్టుకొని కొందరు అనధికార వెంచర్లు వేస్తూ.. సమీపంలోని ప్రభుత్వ భూములను కొట్టేస్తున్నారు.
- సర్వే నంబరు-550, 586ల పరిధిలో 40 సెంట్లు, ఎస్.కొండాపురం ప్రాంతంలో సర్వే నంబరు-91లో 78 సెంట్ల స్థలం కబ్జాకు గురైన విషయం వెలుగులోకి వచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పేదలకు పంచిన స్థలాలూ అన్యాక్రాంతమయ్యాయి.

నేతల ముందస్తు వ్యూహం

- ఆదోని పట్టణ విస్తీర్ణం 34 వేల చ.కి.మీ. ఇక్కడ సెంటు స్థలం దొరకడం లేదు. పక్కనే ఉన్న మండిగిరి, సాదాపురంలో ఇళ్లు నిర్మించుకోవడానికి జనం ఆసక్తి కనబరుస్తున్నారు. దీనిని గమనించిన నేతలు ముందస్తు వ్యూహం పన్నారు.
- ఈ రెండు గ్రామాలను పురపాలక సంఘంలో విలీనం చేస్తామని ప్రకటించిన వైకాపా నేతలు స్వార్థపూరితమైన ఆట ఆడారు. దీంతో 2021లో పంచాయతీ ఎన్నికలు జరగలేదు. విలీనాన్ని వ్యతిరేకిస్తూ కొందరితో కోర్టులో పిటిషన్ వేయించారు. దీంతో అటు విలీనం కాలేదు. . ఇటు పంచాయతీ ఎన్నికలు జరగలేదు.. స్థానిక పాలకవర్గాలు లేకపోవడంతో భూమాఫియాను ప్రశ్నించే వారు కరవయ్యారు.
- భూములను కొనుగోలు చేసి వెంచర్లుగా మార్చేశారు. మండిగిరి పరిధిలో వందకు పైగా, సాదాపురం పరిధిలో వందల ఎకరాల్లో అనధికార లేఅవుట్లున్నాయి.

వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసి నిరసన తెలుపుతున్న తెదేపా నేతలు

తప్పు చేసి బుకాయింపు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేశారు.. ఇప్పుడు బుకాయిస్తున్నారు.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్రం నుంచి ప్రజలు తరిమికొడతారని కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. జగన్ హయాంలో చేసిన ఈ అపవిత్రతను నిరసిస్తూ నగరంలోని తెదేపా కార్యాలయం నుంచి వినాయక ఘాట్ వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెంకటరమణకాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో తెదేపా నగర అధ్యక్షుడు కొరకంచి రవికుమార్ ఆధ్వర్యంలో నాయకులు సంప్రోక్షణ చేసి పూజలు చేశారు. ఆలయ ప్రాంగణాన్ని చీపుర్లతో ఊడ్చి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ విక్రమ్ సింగ్, డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, తెదేపా నాయకులు కేఈ సుబ్బారెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అధనం ఇస్తేనే సిలిండర్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : అ'ధనం' ఇస్తేనే సిలిండర్లు ఇస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీపై ఈనెలలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. సంతృప్త స్థాయిలో ఉమ్మడి కర్నూలు జిల్లాలు 64-68 శాతం, అసంతృప్త స్థాయిల్లో 32 నుంచి 35 శాతాల్లో ఉన్నాయి. ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నట్లు కర్నూలులో 48.3 శాతం, నంద్యాలలో 44.5 శాతం మంది ఫిర్యాదు చేయడం గమనార్హం.

ఒక్కోదానిపై రూ.30 వరకు వసూలు

- అన్ని రకాల కనెక్షన్లు కలిపి కర్నూలు జిల్లాలో 6,74,385, నంద్యాలలో 5,77,441 వరకు ఉన్నాయి. రెండు జిల్లాల్లో కలిపి నిత్యం సుమారు 30 వేల గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతుంటాయి. నిబంధనల ప్రకారం 15 కిలోమీటర్ల లోపు వరకు వాయుబండలను ఉచితంగా అందించాల్సి ఉంది. అంతకుమించి దూరం ఉంటే.. ఆ ఖర్చును గ్యాస్ ఏజెన్సీలే భరించాల్సి ఉంది.
- గ్యాస్ డెలివరీ బాయ్స్ ఒక్కోదానిపై సరాసరిన రూ.30 నుంచి రూ.40 వరకు తీసుకొంటున్నారు. ఈ లెక్కన నెలకు రూ.3 కోట్ల నుంచి రూ.3.60 కోట్లకు పైగా అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు.

ఎవరికి ఫిర్యాదు చేయాలో..

- ఎవరైనా అదనంగా డబ్బులు అడిగితే జిల్లా పౌరసరఫరాల అధికారులు, తహసీల్దార్లు, ఆయిల్ కంపెనీల మార్కెటింగ్ అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. ఈ మేరకు టోల్‌ఫ్రీ నంబరు 1967కు ఫోన్ చేయాలని పౌరసరఫరాల అధికారులు చెబుతున్నారు. ఆ నంబరు ఎప్పుడూ బిజీగానే ఉంటుంది. ఫిర్యాదు చేసి సమస్యను చెబుతామన్నా వినిపించుకునేవారే కరవయ్యారు.
- అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై ఫిర్యాదు చేసేందుకు జిల్లా పౌరసరఫరాల అధికారులు ప్రత్యేకంగా వాట్సప్ నంబరు లేదా.. ప్రత్యేకించి ఓ నంబరు ఏర్పాటు చేస్తే.. వినియోగదారులకు సులువుగా ఉంటుంది. అక్రమాలకు కొంతమేర అడ్డుకట్ట పడే అవకాశాలుంటాయి. ఈ దిశగా దృష్టి సారించాల్సి ఉంది.

కొత్తదారిలో గీత దాటొద్దు

- ప్రారంభంకానున్న శివభక్తుల పాదయాత్ర
- 340సీ జాతీయ రహదారిపై జాగ్రత్తలు అవసరం

నందికొట్కూరు, న్యూస్‌టుడే : శివరాత్రి సమీపిస్తోంది. వేలాది మంది మాలధారులు కాలినడకన శ్రీశైలానికి చేరుకుంటారు. వీరంతా 340సీ జాతీయ రహదారిపై వెళ్లనున్నారు. ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్‌ప్లాజా నుంచి ఆత్మకూరు వరకు 66.115 కి.మీ. మేర కొత్తగా నిర్మించారు. కొత్తదారిలో వాహనాలు వేగంగా వెళ్తున్నాయి. ఈ నేపథ్యంలో మాలధారులు, శివభక్తులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు సాగాల్సి ఉంటుంది.

పైవంతెనలపై వెళ్లొద్దు

నందికొట్కూరు సమీపాన జాతీయ రహదారిపై వంతెన.. పక్కన సర్వీసు రోడ్డు

340సీ జాతీయ రహదారిలో గార్గేయపురం, బ్రాహ్మణకొట్కూరు, దామగట్ల, నందికొట్కూరు, రుద్రవరం, ఆత్మకూరు తదితర ప్రాంతాల్లో నాలుగుచోట్ల పైవంతెనలు ఉన్నాయి. వీటిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ వంతెనలపై భక్తులు వెళితే ప్రమాదాలకు ఎక్కువగా ఆస్కారం ఉంది. పైవంతెనలపై కాక వాహనాల రద్దీ తక్కువగా ఉండే సర్వీసు రోడ్డుపై వెళ్లడం శ్రేయస్కరం. రోడ్డుపై నడిచే సమయంలో రెండు వరుసల రోడ్డుపై కాకుండా పక్కనే ఉన్న తెల్లగీత లోపు వెళ్తే సురక్షితంగా ఉంటుంది.

ఇవి పాటిస్తే మేలు

- మాలధారులు ఉదయం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు నడవాలి.
- రాత్రి వేళలో దుస్తులు, చేతికర్రలకు రేడియం స్టిక్కర్లు ఉంటే వాహనాల వెలుగులో మెరుస్తాయి. ఫలితంగా ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు.
- రెండు వరుసల మార్గంలో ఇష్టానుసారంగా వెళ్లకుండా ఎడమ వైపు నడవాలి.
- ఒక్కొక్కరుగా కాకుండా గుంపులుగా ప్రయాణం సాగించాలి.
- రహదారి క్రాసింగ్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

సంతాన దేవి.. ధాన్యసిరి

సంతాన 'దేవి'.. ధాన్య 'సిరి'.. కోడుమూరు చౌడేశ్వరీ అమ్మవారి మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం 30న గుమ్మటోత్సవంతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు.. ఫిబ్రవరి 2వ తేదీన అమ్మవారి రథోత్సవం ఉంటుంది. 4న సింహ వాహనంపై పారువేట నిర్వహిస్తారు.. 5వ తేదీన వసంతోత్సవంతో కార్యక్రమాలు ముగుస్తాయి. అన్నదాతలు, ఆడపడచులు తరలొస్తారు.

– న్యూస్‌టుడే, కోడుమూరు గ్రామీణ

వాక్‌థాన్

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కర్నూలు కలెక్టరేట్ నుంచి రాజ్‌విహార్ కూడలి వరకు గురువారం వాక్‌థాన్ నిర్వహించారు. - న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

ఈ-హాస్పిటల్ ఇక్కట్లు

- రోగులకు తప్పని పరీక్ష

అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురం జిల్లాకు చెందిన లీలమ్మ కర్నూలు సర్వజన వైద్యశాలకు వచ్చారు. క్యూలో నిల్చునే ఓపికలేక తన కుమారుడిని ఉదయం తొమ్మిది గంటలకు నిలబెట్టారు. చిన్న పిల్లాడికి ఏమీ దిక్కుతోచలేదు. చివరికి సిబ్బంది అతని వద్దనున్న చరవాణిలో ఆభా (ఆయుష్మాన్ భారత్) యాప్ డౌన్‌లోడ్ చేసి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించి ఓపీ ఇచ్చారు. 11.30 గంటలకు వైద్యుడి వద్దకెళ్లగా పరీక్షలు చేయించుకురావాలని పంపారు. మధ్యాహ్నం 3 గంటలకు నివేదికలొచ్చాయి. వాటిని చూపించేందుకు వెళ్లగా వైద్యులు లేరు. అత్యవసర విభాగానికి వెళ్లాలని సిబ్బంది చెప్పడంతో వారిని వెతుక్కుంటూ వెళ్లారు.. అక్కడ వైద్యులు ఔషధాలు రాసి పంపించారు.. ఈ ప్రక్రియ అంతా పూర్తికావడానికి సాయంత్రం ఐదు గంటలైంది.

❑ ఈ-హాస్పిటల్ ప్రక్రియ రోగులకు గుండెదడ తెప్పిస్తోంది. కర్నూలు సర్వజన ఆస్పత్రిలో నిత్యం మూడు వేల వరకు ఓపీ ఉంటుంది. 300 మంది ఇన్‌పేషెంట్లుగా చేరుతుంటారు. కొత్త విధానంతో రోగులంతా ఇబ్బంది పడుతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

యాప్‌ను డౌన్‌లోడ్ చేస్తున్న సిబ్బంది

వేధిస్తున్న సాంకేతిక ఇబ్బందులు

❑ నెక్స్ట్ జనరేషన్ ఈ-హాస్పిటల్ కింద 250 కంప్యూటర్లు అవసరం కాగా.. కేవలం 120 మాత్రమే ఉన్నాయి. మరోవైపు రోగుల వివరాలన్నీ సీనియర్ వైద్యులు నమోదు చేయాలంటే కష్టంగా మారింది.

❑ 33, 24వ నంబరు ల్యాబ్, అబ్‌డామిన్ స్కానింగ్, ఎక్స్‌రే, సీటీ, ఎంఆర్ఐ కేంద్రాల నుంచి వైద్యుల లాగిన్‌కు అనుసంధాన ప్రక్రియ అసలు జరగడం లేదు. దీనికి అవసరమైన కంప్యూటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు కావాల్సి ఉంది.

నెల	ఓపీ
జులై	71,568
ఆగస్టు	73,100
సెప్టెంబరు	86,573
అక్టోబరు	76,059
నవంబరు	78,856
డిసెంబరు	73,162

❑ 12 గంటల తర్వాత ఓపీ తీసుకున్నవారికి వైద్య పరీక్షల సేవలు ఆలస్యమవుతాయి. అబ్‌డామిన్, సీటీ స్కానింగ్ కోసం మరుసటి రోజు రావాల్సిన పరిస్థితి తలెత్తుతోంది.

స్టెతస్కోప్ వదిలి మౌస్ పట్టుకోవాల్సిందే

❑ బోధన ఆస్పత్రుల్లో నెక్స్ట్ జనరేషన్ ఈ-హాస్పిటల్ పేరుతో రోగుల వైద్య వివరాలన్నీ డిజిటలైజేషన్ చేయాలని కేంద్రం నిర్ణయించింది. రోగికి సంబంధించిన ప్రతి విషయాన్ని పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయడం ద్వారా పేపర్‌లెస్ సేవలు అందించాలన్నది దీని ముఖ్య లక్ష్యం.

❑ రోగి వార్డులో చేరిన తర్వాత నుంచి డిశ్చార్జి అయ్యేదాకా వైద్యసేవల వివరాలన్నీ తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇందు కోసం వైద్యులు, సాంకేతిక సిబ్బందికి ఒకరోజు శిక్షణ ఇచ్చారు.

❑ రోగుల వివరాలను వైద్యులే నమోదు చేయాలని ఆదేశాలు రావడం సమస్యగా మారింది. రోగులను చూడటం దేవుడికెరుగు.. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసేందుకే సమయం సరిపోతోందని వైద్యులు చెబుతున్నారు.

సాగుబడిలో నవతరం

- రైతులతో కలిసి పరిశోధనలు

మహానంది, న్యూస్‌టుడే: దేశానికి అన్నం పెట్టే రైతన్నల కష్టనష్టాలు చూసి చలించిపోయారు.. వారి కన్నీళ్లు తుడవాలని, వ్యవసాయ రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. వ్యవసాయ విద్యలో చేరారు.. నాలుగేళ్ల తరగతి గదిలో పాఠాలు విన్నారు.. మెలకువలు నేర్చుకున్నారు. 'గ్రామీణ ఉద్యాన పని అనుభవం' కింద మహానంది మండలం గోపవరం, తమడపల్లె, బుక్కాపురం గ్రామాల్లో పొలం బాట పట్టారు. మహానందిఫారంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధనా స్థానంలోని సీనియర్ సైంటిస్టు డాక్టర్ రాగూర్‌నాయక్ పర్యవేక్షణలో పరిశోధనలు చేపట్టారు. తమ అనుభవాలు 'న్యూస్‌టుడే'తో పంచుకొన్నారు.

కొత్త వంగడాలు తీసుకొస్తా

\- చైతన్యసాయి

మాది చిత్తూరు జిల్లా. వ్యవసాయం అంటే మక్కువ. తుపాన్లతో పంటలు సరిగా పండకపోవడం.. విపణిలో 'మద్దతు' దక్కకపోవడం వంటి అంశాలు చిన్ననాటి నుంచే బాధించేవి. దీన్ని దృష్టిలో పెట్టుకొని వాతావరణ మార్పులు తట్టుకునే రకాలు కనిపెట్టడానికి ప్రయత్నిస్తున్నా. రమణ అనే రైతుతో కలిసి పరిశోధనలు చేశారు. మునగ, టమాట, అరటి, పసుపు తోటలకు వచ్చే తెగుళ్ల నివారణకు డ్రిప్‌లో మందు కలిపి ప్రతి మొక్కకు అందేలా చూశాం. మంచి ఫలితం వచ్చింది.

అరటి పంటలో అధ్యయనం

\- ఉదయహరి

మాది అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నాగసముద్రం. పంటపొలాల్లో తిరగడమంటే ఉత్సాహం. అందుకే వ్యవసాయ విద్య అభ్యసిస్తున్నా. రైతు నాగేష్ 1.75 ఎకరాల్లో అరటి, పసుపు పంటలు సాగు చేస్తున్నారు.. ఆయనతో కలిసి పరిశోధన చేశా. అరటిలో సిగటోక మచ్చ, పనామా, తామర తెగుళ్లు వచ్చాయి.. దీంతో వాటిని తొలగించి కాల్చివేయించా. తీగజాతి పంటలు వేయించా.

కష్టాలు కళ్లారా చూశా

\- అశోక్

మాది మార్కాపురం జిల్లా రాయవరం. మాది రైతు కుటుంబం. నా చదువంతా స్వగ్రామంలోనే సాగింది. మా సోదరుడి ప్రోత్సాహంతో వ్యవసాయ విద్య ఎంచుకున్నా. వైవీ సుబ్బయ్య సాగుచేస్తున్న పసుపు, అరటి తోటలో పరిశోధన చేశా. అరటిలో సిగటోక మచ్చ తెగుళ్లు, తామర పురుగులు ఆశించే విధానాలపై రైతులకు అవగాహన పెంచాను. విపణిలో దిగుబడులు ఎలా విక్రయించుకోవాలి.. ముందుగానే ఒప్పందాలు ఎలా చేసుకోవాలో జాగృత పరిచా.

నకిలీ విత్తనాలపై అవగాహన

\- శశాంక్

మాది తిరుపతి జిల్లా దొరవారి సత్రం.. వృత్తి విద్యా కోర్సు చేయడంతో సాగుపై మక్కువ కలిగింది.. కె.శివనాగశివారెడ్డి సాగుచేస్తున్న మిరప పంటపై అధ్యయనం చేశా. వారు చేస్తున్న తప్పులు వివరించా. నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారు. వాటిని ఎలా గుర్తించాలి, వాటితో జరిగే అనర్థాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించా.

వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.15,001

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో గురువారం క్వింటా వేరుసెనగ కాయలు రికార్డు ధర పలికాయి. దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామ రైతు వెంకటేశ్వర్లు ఎనిమిది బస్తాల వేరుసెనగకాయలను అమ్మకానికి తీసుకొచ్చారు. ఈ-నామ్‌లో షబ్బీర్ ట్రేడర్స్ వ్యాపారి క్వింటాకు రూ.15,001 ధరను కోట్ చేశారు. గత కొన్ని సంవత్సరాల్లో ఏ మార్కెట్‌యార్డులో ఇంత ధర పలకలేదని వ్యాపారులు తెలిపారు. ఈ సందర్భంగా రైతు వెంకటేశ్వర్లు, షబ్బీర్ ట్రేడర్స్ వ్యాపారిని మార్కెట్ కమిటీ సెక్రెటరీ ఆర్.జయలక్ష్మి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. వాము గరిష్ఠ ధర రూ.28,150, వాము పొట్టు రూ.12,069 పలికింది. ఆముదాలు రూ.6,066, మొక్కజొన్న రూ.1,769, కందులు రూ.9,216, కందుల వడకలు రూ.4,719, శనగలు రూ.5,581, ఉల్లి రూ.1,681, ఎండుమిర్చి దేవనూరు-డీలక్స్ రకాలు రూ.23,489, మిర్చి ఆర్మూర్ రకాలను రూ.23 వేల గరిష్ఠ ధరతో వ్యాపారులు కొనుగోలు చేశారు.

జల పద్దు రూ.1,433.47 కోట్లు

- ప్రతిపాదనలు పంపిన అధికారులు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను వచ్చే నెలలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.. ఈ నేపథ్యంలో వివిధ శాఖలు తమ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాయి. . కీలకమైన జలవనరుల శాఖ ఉమ్మడి జిల్లాకు రూ.1,433.47 కోట్లు అవసరమని ప్రతిపాదించింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో 'జల'ఆశయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. కనీసం చిన్నపాటి మరమ్మతులకూ నిధులు కేటాయించలేదు. అధికారులు ప్రతిపాదనలు పంపించినా పక్కనపెట్టారు. 'కూటమి' ప్రభుత్వం వచ్చిన తర్వాత జలవనరుల నిర్వహణపై ప్రధాన దృష్టి సారించింది.

1.20 లక్షల ఎకరాలకు ఊపిరి

- వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులను చేపడితే పశ్చిమ ప్రాంతానికి ఊపిరి పోసినట్లు అవుతుందని గతంలో తెదేపా హయాంలో నిర్ణయించారు. వీటి నిర్మాణం పూర్తయితే 1.20 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. కొంతమేర నిధులు కేటాయించారు. ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని పక్కన పెట్టింది.
- ఆయా ప్రాజెక్టుల నిర్మాణానికి 11,200 ఎకరాలు సేకరించాలి.. ఇప్పటికే వేదవతికి రూ.102 కోట్లు, ఆర్డీఎస్ పరిధిలో రూ.120 కోట్లు ఖర్చు చేశారు. బిల్లులు అందక పనులు సాగడం లేదు. ప్రస్తుతం ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణకు రూ.154 కోట్లు, ప్రాజెక్టు పనులకు రూ.280 కోట్లు అవసరమని నివేదించారు.

అలగనూరుపై దృష్టి

- తుంగభద్ర దిగువకాల్వ (ఎల్లెల్సీ) ఆయకట్టు స్థిరీకరణకు తీసుకొచ్చిన గురురాఘవేంద్ర (జీఆర్‌పీ) ప్రాజెక్టుకు రూ.25 కోట్లు, విద్యుత్తు బకాయిలకు మరో రూ.55 కోట్లు అవసరమని పేర్కొన్నారు. దీని పరిధిలో 9 ఎత్తిపోతల పథకాల ద్వారా 48,600 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాల్సి ఉంటుంది.
- అలగనూరు జలాశయం ప్రధాన కరకట్ట కుంగిపోవడంతో నాలుగేళ్లుగా నీటిని నిల్వ చేయడం లేదు. నీటిపారుదల రంగం నిపుణులు పరిశీలించి సూచనలు చేశారు. సుంకేసుల, అలగనూరు జలాశయాలకు రూ.25 కోట్లతో ప్రతిపాదించారు. సుంకేసులకు సంబంధించి విద్యుత్తు బిల్లులకు రూ.4 కోట్లు అవసరమని పేర్కొన్నారు.

నిర్వహణకు నిధులు

- ఎస్సార్బీసీ పరిధిలోని అవుకు, గోరుకల్లు జలాశయాల నిర్వహణకు రూ.30 కోట్లు, కాల్వలకు రూ.5 కోట్లు, భూసేకరణకు రూ.5 కోట్ల వరకు అవసరమని ప్రతిపాదించారు.
- మూడు జిల్లాల పరిధిలో 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే కేసీ కాల్వకు రూ.290 కోట్లతో ప్రతిపాదించారు. కాల్వకు మరమ్మతులు, బలోపేతంతోపాటు నిర్వహణకు నిధులు ఖర్చు చేయాల్సి ఉంది.
- తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలోని వెలుగోడు జలాశయం నిర్వహణకు రూ.19 కోట్లు, సిద్ధాపురం ఎత్తిపోతల పథకం నిర్వహణ, విద్యుత్తు ఛార్జీలకు రూ.70 కోట్లతో ప్రతిపాదించారు. వెలుగోడు నుంచి ప్రవహించే తెలుగుగంగ కాలువ లైనింగ్, ఇతర నిర్వహణకు రూ.300 కోట్లు అవసరమని తేల్చారు.
- శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించిన విద్యుత్తు బిల్లులకు సుమారు రూ.6.47 కోట్లు కేటాయించాల్సి ఉంది.
- కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో 68 చెరువుల ప్రాజెక్టు నిర్వహణతోపాటు జిల్లాలో 246 చెరువుల నిర్వహణకు రూ.35 కోట్లు అవసరమని నివేదించారు.

(c) eenadu

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్‌ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై. సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు ఈతరం క్లబ్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x తెలంగాణ టైగర్స్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x తెలంగాణ టైగర్స్

దిక్కూమొక్కలేక.. పచ్చదనం కానరాక

కర్నూలు నుంచి కోడుమూరు వెళ్లే రహదారిలో ఉల్చాల వైజంక్షన్ నుంచి పెద్దపాడు వరకు విభాగిని నిర్మించారు. కొన్ని నెలల కిందట దీనిపై మొక్కలు నాటించారు. వాటి నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో చాలావరకు ఎండిపోయాయి. నెహ్రూనగర్, రేడియో స్టేషన్ వద్ద పూర్తిగా ఎండిపోగా.. పెద్దపాడు సమీపంలో వాటి ఆనవాళ్లే లేవు. దీంతో నిధులు ఖర్చయినా.. విభాగినులు కళావిహీనంగా కనిపిస్తున్నాయి. **– ఈనాడు, కర్నూలు**

యజ్ఞ జ్యువెల్స్ ప్రారంభం

జ్యువెలరీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : నగరంలోని పార్కు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యజ్ఞ జ్యువెల్స్‌ను పాణ్యం ఎమ్మెల్యే, తెదేపా నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి, మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన బంగారు ఆభరణాలను విక్రయిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. బంగారు ఆభరణాలపై సున్నా శాతం మేకింగ్ ఛార్జెస్, 50 శాతం వేస్టేజ్ ఆఫర్ పెట్టినట్లు యాజమానులు దుగ్గినేని మల్లికార్జునరావు, మానికొండ సిరిచందన, మానికొండ భానుప్రకాష్ వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వికటించిన ప్రేమ

☛ గర్భస్రావం చేయించేందుకు ప్రయత్నించగా యువతి మృతి

తాండూరు, న్యూస్‌టుడే : ప్రేమించుకున్న ఓ యువజంట హద్దులు దాటడంతో యువతి గర్భం దాల్చింది. విషయం బయటకు తెలియనీయకుండా గర్భస్రావం చేయించాలన్న నిర్ణయం ఆ యువతి ప్రాణాన్ని బలిగొంది. ఈ ఘటన మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో గురువారం చోటు చేసుకుంది. తాండూరు ఇన్‌ఛార్జి ఎస్సై సౌజన్య, మృతురాలి సోదరుడు తెలిపిన వివరాల ప్రకారం. . తాండూరు మండల కేంద్రమైన ఐబీకి చెందిన దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. కూతుళ్లలో ఒకరైన యువతి (24) హైదరాబాద్ నగరంలోని ఓ గురుకులంలో ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తోంది. తాండూరు ఐబీకి చెందిన గట్టు జగదీష్ డిగ్రీ పూర్తి చేసి హైదరాబాద్‌లో కంప్యూటర్ శిక్షణ తీసుకుంటున్నాడు. అతడు యువతిని ప్రేమించి శారీరకంగా దగ్గరయ్యాడు. ఆమె గర్భం దాల్చడంతో గర్భస్రావానికి నిర్ణయం తీసుకున్నాడు. వైద్య పరీక్షల్లో ఆమెకు రక్తం తక్కువగా ఉందని తేలింది. హైదరాబాద్‌లోని ఆసుపత్రుల్లో ఎవరూ చేర్చుకోలేదు. కర్నూలులో అతడికి తెలిసిన ఆసుపత్రి ఉందని అక్కడికి తీసుకెళ్లి రక్తం ఎక్కించి చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందింది. ఈ విషయం మృతురాలి కుటుంబీకులకు తెలియకుండా జగదీష్ కట్టుకథ అల్లాడు. బాధితురాలి అన్నకు గురువారం ఉదయం 7 గంటలకు ఫోన్ చేసి యువతి, తాను ఇద్దరూ కలిసి స్నేహితురాలిని కలిసేందుకు బుధవారం వెళ్తుండగా అనారోగ్యానికి గురైందని, హైదరాబాద్‌లో చికిత్స చేయిస్తుండగా మృతి చెందిందని తెలిపాడు. కుటుంబీకులు అనుమానంతో తాండూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు జగదీష్‌ను విచారించడంతో గర్భం తీయించడానికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు ఒప్పుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎస్సై తెలిపారు.

రహదారి భద్రతా నియమాలు పాటించాలి

జెండా ఊపి వాక్‌థాన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ డా.సిరి, ఎస్పీ విక్రాంత్‌పాటిల్

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ప్రతిఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ డా.ఎ.సిరి పిలుపునిచ్చారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి కలెక్టర్ జెండా ఊపి వాక్‌థాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అతివేగం కారణంగానే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం, శిరస్త్రాణం, సీటు బెల్ట్ ధరించకపోవడం, నిర్లక్ష్య డ్రైవింగ్ రోడ్డు ప్రమాదాలకు కారణాలు అవుతున్నాయని వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ.. రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ర.భ.శాఖ ఎస్ఈ మహేశ్వర్‌రెడ్డి, ఆర్టీవో భరత్‌చవాన్, కార్పొరేటర్ పద్మలత, ట్రాఫిక్ పోలీసులు, వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ ప్రకటన

H.P.M Aided High School, Ahobilam Road, Padakandla, Allagadda, Nandyal (Dist.)

Rc No. 1268/B2/2018, dt: 27-07-2025 Date: 30-01-2026

కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి వారు మా పాఠశాలకు క్రింద పేర్కొనబడిన ఎయిడెడ్ పోస్టులను భర్తీ చేయుటకు అనుమతి ఇచ్చియున్నారు. కావున GOMS No.1 Education (P.S.2) dt: 01-01-1994 మరియు GOMS No.58 dt: 22-06-2023 ప్రకారం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ విద్యార్హతకు సంబంధించిన పత్రాలను, దరఖాస్తు, నకలుతో పాటు ఉపాధి సమోదు పత్రం జత చేసి తేది: 20-02-2026 లోపు ఆఫీసు కార్యాలయంనకు పోస్టు ద్వారా గానీ లేదా స్వయంగా గానీ అందజేయవలయును.

https://cse.ap.gov.in/aided Recruitment Notification

Note: TET పరీక్ష ఉత్తీర్ణులు అయిన వారు మాత్రమే అర్హులు

పోస్టుల వివరాలు

క్రమ సంఖ్య	పోస్టు వివరాలు	ఖాళీల సంఖ్య	రోస్టర్ పాయింట్
1	School Asst. Social	01	OC General
2	School Asst. Telugu	01	OC General
3	Gr-II Hindi Pandit	01	OC General
4	PET	01	OC General

ఇట్లు: కరస్పాండెంట్

జిల్లా వెబ్‌సైట్‌లో అర్హుల జాబితా

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు సంబంధించిన జనరల్ డ్యూటీ అటెండెంట్ ఉద్యోగాలకు అర్హత సాధించిన 22 మంది అభ్యర్థుల ఫైనల్ జాబితాను కర్నూలు, నంద్యాల జిల్లాల వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ గురువారం తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఫిబ్రవరి 2, 3 తేదీల్లో అపాయింట్‌మెంట్ ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

NANDYAL MUNICIPALITY

e-procurement Tender Notice No.24/2025 -26/E1, Dt.29.01.2026

15వ ఆర్థిక సంఘం నిధులు మరియు మున్సిపల్ సాధారణ నిధులతో రూ.72.82 లక్షలతో 10 పనులు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు స్వీకరించబడును. వివరములకు e-procurement.gov.in. నుండి పొందగలరు.

కమిషనరు, నంద్యాల పురపాలక సంఘము.

అనుమానాస్పద మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు పాతబస్తీలో ఓ గుర్తు తెలియని వ్యక్తి (45) జమ్మి చెట్టు వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.

ఉన్నత లక్ష్యమే వారధి..

● గ్రూప్-2లో గెలుపు బావుటా ● ఫలించిన యువత శ్రమ

ఊహించిన విజయం వారిది

అష్టకష్టాలు ఎదురైనా.. ఆనందంగా భరించింది ఇష్టమైన వృత్తి చేపట్టాలని.. ఈతరం కదిలింది ఉన్నతమైన లక్ష్యమే వారధి.. ఊహించిన విజయం వారిది రుషిలా శ్రమించారు.. జీవితం రూపురేఖలు మార్చుకుంది 'కన్న'కల నెరవేరింది.. కళ్లెదుటే భవిత కదలాడింది యువతరం గెలుపు చిరునామాగా మారింది.. భావితరాల్లో స్ఫూర్తి నింపింది. గ్రూప్-2 పరీక్షల్లో ప్రతిభ చాటి. . ఉత్తమ ఫలితాలతో ప్రభుత్వ కొలువులు సాధించిన జిల్లా యువతీయువకుల విజయగాథ ఇది.

లక్ష్యసాధనలోనూ భాగస్వామ్యం

నా పేరు జి.రంగస్వామి, మాది పెద్దకడబూరు మండలం హనుమాపురం స్వగ్రామం. మా అమ్మానాన్న శేషమ్మ, రంగప్ప. ప్రస్తుతం మాధవరం వీఆర్వోగా పనిచేస్తున్నా. ఆరు నెలల పాటు సెలవు పెట్టి హైదరాబాద్‌లో చదివా. గ్రూప్-2 కొలువు సాధించా. సాధారణ పరిపాలన విభాగం(జీఏడీ) సచివాలయం, వెలగపూడిలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యా. లక్ష్య సాధనలో నా భార్య లలిత సహకారం, ప్రోత్సాహం మరువలేనిది. భవిష్యత్తులో గ్రూప్-1 సాధించడమే లక్ష్యం. **– న్యూస్‌టుడే, ఆదోని గ్రామీణం**

అమ్మ కల.. నెరవేరిన వేళ

నేను ప్రభుత్వ శాఖలో ఉద్యోగం చేయాలని మా అమ్మ కలలు కన్నారు. ఆమె కల నెరవేర్చాలని కష్టపడి చదివి గ్రూపు-2లో ఉద్యోగం సాధించా. నాపేరు జి.సురేంద్ర బాబు. ఆదోని మండలం సలకలకొండ స్వగ్రామం. నాన్న జి.లక్ష్మన్న నా చిన్న వయసులోనే మృతిచెందారు. అప్పటి నుంచి ఇంటి భారమంతా అమ్మే మోసింది. అమ్మ పడుతున్న కష్టాలు చూస్తూనే పెరిగాను. పెద్దయ్యాక అమ్మను బాగా చూసుకోవాలని, ఆమె కల నెరవేర్చాలని నిత్యం శ్రమించా. ఎల్ఎల్‌బీ పూర్తిచేసి న్యాయవాదిగా స్థిరపడ్డా. ఆ తర్వాత నాలుగేళ్లుగా కర్నూలు నగరంలోని ఓ ప్రైవేటు బ్యాంకులో లీగల్ హెడ్‌గా ఉద్యోగం చేస్తున్నా. రోజూ పది గంటల పాటు చదివి గ్రూపు-2 పరీక్షలకు సిద్ధమయ్యా. రాష్ట్ర న్యాయ శాఖలో ఏఎస్‌వో ఉద్యోగం సాధించటంతో.. అమ్మ కల నెరవేరింది. **– న్యూస్‌టుడే, ఆదోని ఎస్కేడీ కాలనీ**

మా నాన్న ఆటో డ్రైవర్

మా నాన్న ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నా పేరు హుసేన్‌పీరా.. మద్దికెర మండలం పెరవలి మా స్వగ్రామం. అమ్మానాన్న మలకన్న, మాబున్నీ. అమ్మ కూలిపనులకు వెళ్లేవారు. ఇంట్లోనే ఉంటూ సాధన చేశా. అమ్మానాన్న కష్టానికి ఫలితం దక్కింది. **– న్యూస్‌టుడే, మద్దికెర**

నా పేరు సుధీర్‌కుమార్ ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. చిప్పగిరి మండలం దౌల్తాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నా. జి.ఎర్రగుడి మా స్వగ్రామం. అమ్మానాన్న లక్ష్మీదేవి, కొండారెడ్డి ఉన్న కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేస్తూ.. నన్ను చదివించారు. పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూనే గ్రూప్-2 పరీక్షకు సిద్ధమయ్యా. **– న్యూస్‌టుడే, తుగ్గలి**

అమ్మ కష్టం ఫలించింది

నా పేరు మహమ్మద్ అలీ. మాది కోసిగి గ్రామం. మహబూబి, ఇబ్రహీంసాహెబ్‌లు మా అమ్మానాన్నలు. చిన్నప్పుడే నాన్న దూరమైనా అమ్మ ఏ లోటూ లేకుండా చదివించారు. ఆమె కష్టం నన్ను ప్రభుత్వ కొలువు సాధించేలా స్ఫూర్తిని నింపింది. హైదరాబాద్‌లో 2016 నుంచి 2019 వరకు గ్రూప్-1 శిక్షణ తీసుకున్నా. 2019లో సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం సాధించా. ఓ వైపు విధులు నిర్వహిస్తూనే గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమయ్యా. నమూనా పరీక్షలు రాస్తూ లోపాలను సరిదిద్దుకున్నా. ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ కొలువు సాధించా. **– న్యూస్‌టుడే, కోసిగి**

పంచాయతీ కార్యదర్శి నుంచి..



రవికుమార్‌కు మిఠాయి తినిపిస్తున్న తల్లి

నా పేరు చింతగింజల రవికుమార్. పత్తికొండ మండలం పుచ్చకాయలమడ స్వగ్రామం. ప్రస్తుతం ఆస్పరి మండలం నగరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నా. ఎక్సైజు ఎస్సైగా కొలువు సాధించా. అమ్మానాన్న జయమ్మ, పుల్లయ్య వ్యవసాయం చేస్తూ.. మమ్మల్ని చదివించారు. నేను ఐదు ఉద్యోగాలకు ఎంపికయ్యా. ఉన్నత స్థాయి ఉద్యోగం కోసం నిత్యం సాధన చేశా.

కొలువే ధ్యేయంగా సాధన

నా పేరు టి.భాగ్యమ్మ. మాది కోసిగి మండలం వందగల్లు గ్రామం. పెద్దతిక్కస్వామి, లక్ష్మి మా తల్లిదండ్రులు. వ్యవసాయ పనులు, కూలీ పనులు చేస్తూ నన్ను కష్టపడి చదివించారు. వందగల్లులోనే గ్రామం, కోసిగిలోనే ప్రభుత్వ పాఠశాలల, జూనియర్ కళాశాలలో చదివా. ఆదోనిలో డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పూర్తిచేశా. మా గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు తక్కువ. కొలువే ధ్యేయంగా రోజు 10 గంటలు సాధన చేశా. గ్రూప్-2 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించా.

నాన్న కల నడిపించింది

నా పేరు బి.సుమంత్‌కుమార్. మాది కోసిగి గ్రామం. మా తల్లిదండ్రులు ప్రభుదాస్, సుశీలమ్మ. చిన్నప్పట్నుంచి మా నాన్న ప్రభుత్వ కొలువు సాధించాలనే నన్ను చదివించారు. ఆయన ఆశయానికి అనుగుణంగా నేను పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యా. ఈ క్రమంలో 2019లో సచివాలయ శాఖలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యా. ఈ ఉద్యోగానికి రాజీనామా చేసి 2023లో అనంతపురంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా కొలువు సాధించా. ఓ పక్క విధులు నిర్వహిస్తూనే గ్రూప్-2 పరీక్షకు రోజు 6 గంటలపాటు చదివా. నా కష్టానికి ప్రతిఫలంగా ఏఎస్‌వోగా కొలువు సాధించా.

ఐదేళ్ల కృషి సాకారమైంది

నా పేరు ఎస్.శ్రీనివాసులు. మాది కోసిగి గ్రామం. మా తల్లిదండ్రులు ఉరుకుందప్ప, లక్ష్మిలు. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ నన్ను చదివించారు. డిగ్రీ ఎస్కే యూనివర్సిటీలో పూర్తి చేశా. అక్కడి పోటీ వాతావరణం నన్ను ప్రభుత్వ కొలువు సాధించేలా ప్రోత్సహించింది. సీనియర్ల సూచనతో డిగ్రీ పూర్తయిన తర్వాత హైదరాబాద్‌లో శిక్షణ తీసుకున్నా. ఇలా ఐదేళ్లుగా ఏపీపీఎస్సీ నియామక పరీక్షలు రాశా. అన్నింటిలోనూ విఫలమయ్యా. ఈసారి గ్రూప్-2 కొలువు సాధించాలనే రోజుకు 12 గంటల పాటు శ్రమించా. నా కష్టానికి ఫలితంగా సీనియర్ ఆడిట్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించా.

కెనరా బ్యాంక్ Canara Bank భారత ప్రభుత్వరంగ సంస్థ A Government of India Undertaking

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్ కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అలిపిరి, తిరుపతి-517501. ✆ 7901626759

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారివే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జీ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 20.02.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో ఆది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 20.02.2026, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 19.02.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీత : శ్రీ ప్రహ్లాద రెడ్డి కె, మరణించినారు, ప్రాతినిధ్యం వహిస్తున్నారు ఆయన యొక్క చట్టపరమైన వారసులు : i) శ్రీమతి కె. మల్లమ్మ, భర్త : కె. ప్రహ్లాద రెడ్డి, ii) శ్రీ కె. రాఘవ రెడ్డి, తండ్రి : కె. ప్రహ్లాద రెడ్డి, iii) శ్రీ కె. భీమ్ రెడ్డి, తండ్రి : కె. ప్రహ్లాద రెడ్డి, వీరందరి నివాసం : డి నెం.1/20, చిన్న హరివనం గ్రామం, ఆదోని మండలం, ఆదోని-518308. హామీదారు : శ్రీ కె. వీరేష్ రెడ్డి, తండ్రి : కె. అయ్యప్ప రెడ్డి, డి నెం.1/20, చిన్న హరివనం గ్రామం, ఆదోని మండలం, ఆదోని-518308.

బకాయి మొత్తం: తేది.31.12.2025 నాటికి రూ.28,09,223.18 /- + తేది.01.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :

కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఆదోని మండలం, చిన్న హరివనం గ్రామం, సర్వే నెం.66/A నందు విస్తీర్ణం ఎ. 0.10 లోని ఇంటి ప్లాట్ వేయబడినది. హద్దులు: తూర్పు: రాస్తా, పడమర: గద్వల్ ఈరమ్మ గారికి చెందిన ఆస్తి, ఉత్తరం: కె. వీరేష్ రెడ్డి గారికి చెందిన ఆస్తి, దక్షిణం: కె. ప్రహ్లాద రెడ్డి గారికి చెందిన ఆస్తి. కొలతలు: తూర్పు నుండి పడమర ఉత్తరం వైపున: 95 అ॥లు లేదా 28.96 మీటర్లు, తూర్పు నుండి పడమర దక్షిణం వైపున : 99 అ॥లు లేదా 30.17 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం : 47.6 అ॥లు లేదా 14.48 మీటర్లు. మొత్తం ఏరియా : 511.94 చ॥గ॥లు, గ్రౌండ్ ఫ్లోర్ : 85.93 చ॥మీ॥లు, ఫస్ట్ ఫ్లోర్ : 85.93 చ॥మీ॥లు.

రిజర్వు ధర: రూ. 17,23,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,72,300/-

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9901574353.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెసర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 29.01.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కర్నూలులో పట్టపగలే దొంగల బీభత్సం

సీసీ ఫుటేజీలో దుండగుల చిత్రం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగరం సంతోష్‌నగర్ పరిధిలోని విజయలక్ష్మీనగర్‌లో గురువారం పట్టపగలే దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానికంగా నివసిస్తున్న పెద్దమద్దిలేటి ఓ ప్రైవేటు ల్యాబ్‌లో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఉదయం విధులకు వెళ్లారు. ఆయన భార్య లక్ష్మీదేవి, కుమార్తె హేమచరిత ఇంటికి తాళం వేసి ఆర్టీసీ బస్టాండు సమీపంలోని ఓ బ్యాంకుకు వెళ్లారు. ఒంటిగంట సమయంలో తల్లీకుమార్తె తిరిగిరాగా ఇంటి తాళం తొలగించి ఉంది. తలుపులు మూసి ఉండటంతో నిర్ఘాంతపోయారు. తలుపులు తీయమని అరిచారు. అప్పటికే బీరువాలోని సొత్తును దోచుకుని బయట పడేందుకు సిద్ధంగా ఉన్న ఇద్దరు దుండగులు తలుపులు తీసి అడ్డుగా ఉన్న తల్లీకూతుళ్లను పక్కకు నెట్టేసి పరారయ్యేందుకు ప్రయత్నించారు. వారి చేతిలోని సొత్తును లాక్కునే ప్రయత్నంలో లక్ష్మీదేవి ఓ దుండగుడిని గట్టిగా పట్టుకున్నారు. దొంగ ఆమెను కొద్దిదూరం ఈడ్చుకుంటూ లాక్కెళ్లి వదిలించుకున్నాడు. కాస్త దూరంలో సిద్ధంగా ఉంచుకున్న ద్విచక్ర వాహనంపై దొంగలిద్దరూ పారిపోయారు. కాలనీలో ఇళ్లు దూరం దూరంగా ఉండటం.. బాధిత మహిళలు భయంతో గట్టిగా కేకలు వేయకపోవడంతో చుట్టుపక్కల వారెవరూ గమనించలేదు. సమాచారం అందుకున్న కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితులను విచారించారు. కాలనీలో ఓ చోట సీసీ కెమెరా ఫుటేజీలో దుండగులు చోరీకి ముందు ద్విచక్ర వాహనంపై తిరిగిన దృశ్యాలను గుర్తించారు. క్లూస్‌టీం సభ్యులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసు జాగిలంతో గాలించారు. దొంగలు 14 తులాల బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు బాధితులు తెలిపారు.

ఆదోని పట్టణంలో

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీలో బుధవారం అర్ధరాత్రి భారీ దొంగతనం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ట్రాన్స్‌జెండర్ జాను బుధవారం ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. వచ్చి చూడగా.. ఇంటి తలుపులకు వేసిన తాళం పగలగొట్టినట్లు గుర్తించారు. ఇంట్లో బీరువాలోని సుమారు 6.5 తులాల బంగారం, 16 తులాల వెండి ఆభరణాలు, రూ.2 లక్షల నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

బంగారంతో ప్రయాణించే వారు అప్రమత్తంగా ఉండాలి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : పసిడి ధర భారీగా పెరిగిన నేపథ్యంలో ఆభరణాలు ధరించిన మహిళలు, బంగారం తీసుకెళ్లే వారు ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఒక ప్రకటనలో సూచించారు. ప్రయాణికులు బస్సులు ఎక్కిదిగే క్రమంలో దుండగులు బ్యాగులు కత్తిరించి సొత్తు అపహరిస్తారన్నారు. దొంగలు ప్రయాణికుల్లా రిజర్వేషన్ చేసుకుని ప్రయాణిస్తారని, అప్రమత్తంగా లేని ప్రయాణికుల లగేజీలను చోరీ చేస్తారని వివరించారు. ప్రయాణాల్లో అపరిచితులు ఇచ్చే తినుబండారాలను స్వీకరించవద్దని సూచించారు. కిటికీల వద్ద కూర్చునే మహిళ మెడలోని బంగారు గొలుసులు తెంచుకెళ్లే ప్రమాదం ఉందన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

కర్నూలులో ప్రముఖ టూ వీలర్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) లేడీ టెలీకాలర్ కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ. సంప్ర: 79953 88805.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

JOBS

Required Civil Site Supervisors/ Engg/ Diploma with or without Experience. Location Karnataka. Contact: 93470 83151.

పారుల్ యూనివర్సిటీ బ్రాండ్ ప్రమోషన్ కొరకు లేడీ టెలికాలర్స్ కావలెను. వయస్సు: 18-28 సం॥ బీటెక్, డిగ్రీ గ్రాడ్యుయేట్స్. నవీన్ చంద్, కొత్త అయ్యప్ప స్వామి గుడి, కె.సి. కెనాల్, కర్నూలు. 63000 97961.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్ లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

సత్ప్రవర్తనతో జీవనం సాగించాలి

ప్రత్యేక ఉప కారాగారంలో ఖైదీల వివరాలు తెలుసుకుంటున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: రిమాండు ఖైదీలు సత్ప్రవర్తనతో జీవనం సాగించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. ఆదోని ప్రత్యేక ఉప కారాగారాన్ని గురువారం ఆయన దనిఖీ చేశారు. ఖైదీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించి, భోజన వసతిపై ఆరా తీశారు. పేదలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తామని, ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విష్ణు, జైలు విజిటింగ్ న్యాయవాది ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

పని చేయని సిబ్బందికి వేతనాలు నిలిపివేయాలి

మద్దికెర, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేకి సహకరించని వీఆర్వోలు, సచివాలయాల సిబ్బందికి వేతనాలు నిలిపివేయాలని డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ పేర్కొన్నారు. మద్దికెర మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. కొందరు ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: ఆస్పరిలోని బస్టాండు బాగు చేసి ఆర్‌టీసీ బస్సులు బస్టాండులోకి వచ్చేలా చేయాలి. **- రాజ్‌కుమార్, సతీష్‌కుమార్, ఆస్పరి** ✓: ఈ విషయాన్ని ఆదోని ఆర్‌టీసీ డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి బస్టాండును బాగు చేయడంతో పాటు బస్సులు బస్టాండులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం **- గీతావాణి ఎంపీడీవో ఆస్పరి**

హాలహర్వి, న్యూస్‌టుడే: ?: జాతీయ రహదారి వెంబడి వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం? **- నాగరాజు, హాలహర్వి** ✓: సిబ్బందిని పంపి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి**

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పత్తికొండ-ఎద్దుల దొడ్డి రోడ్డులో పలు చోట్ల గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **- రంగన్న, ఆటో చోదకుడు** ✓: రహదారుల మరమ్మతు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం. **- సునీల్, ఆర్‌అండ్‌బీ జేఈ, పత్తికొండ**

శ్రీగుంటి రంగస్వామికి ఎమ్మెల్యే పూజలు

గుంటుపల్లి(వెల్దుర్తి), న్యూస్‌టుడే: గుంటుపల్లి గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత గుంటిరంగ స్వామికి పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు గురువారం పూజలు చేపట్టారు. స్వామివారి ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవం భక్తుల సమక్షంలో ఘనంగా చేపట్టారు. శుక్రవారం బండలాగుడు పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు సుబ్బరాయుడు, బలరాంగౌడ్, జ్ఞానేశ్వర్‌గౌడ్, రమాకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాలమాన పట్టిక ఆవిష్కరణ

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కాలమాన పట్టిక, దైనందినిని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు గురువారం పత్తికొండలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సాంబశివారెడ్డి, ధనుంజయ, బత్తిన లోకనాథ్, సంక్షేమ సంఘం జిల్లా గౌరవ సలహాదారు వి.లక్ష్మన్న, బాషా, ప్రకాశ్, యం.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు ఉపకార వేతనాలు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో చదువుతున్న ఆరుగురు ఉత్తమ విద్యార్థులకు గురువారం ఆదోని పట్టణానికి చెందిన గౌర సుబ్బరాయ శెట్టి సోషల్ వెల్ఫేర్ ట్రస్టు, గౌర శ్రీరాములు శెట్టి ఫ్యామిలీ ట్రస్టు ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు అందించారు. ట్రస్టు సభ్యులు గౌర లక్ష్మీనారాయణ, గౌర రాజగోపాల్ మాట్లాడారు. విద్యార్థులు తనుశ్రీ, జయసింహా, ధర్మారెడ్డి, షేక్ పర్వీన్‌తబసుమ్, జి.గాయత్రీ, పి.శివలింగ అనే విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.2వేలు ప్రకారం ఉపకారవేతనాలు అందించారు.

పల్లెల్లో వసతుల కల్పనే లక్ష్యం

అమకతాడు,(కృష్ణగిరి), న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. అమకతాడు గ్రామంలో గురువారం మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని రచ్చబండ దగ్గర అమకతాడు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో రైతులు, గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని వారి నుంచి అర్జీలు తీసుకున్నారు. కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ నబిసాహెబ్, ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఎల్వీ ప్రసాద్, తెదేపా మండల అధ్యక్షుడు దామోదర్ నాయుడు, తెదేపా నాయకులు వీరభద్రుడు, మర్రి శ్రీరాములు, గురుస్వామి, రఫీ, వెంకటేశ్వర్లు, మండల తెదేపానాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలూరు సబ్ ట్రెజరి ఉద్యోగిపై వేటు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సబ్ ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న ఎం.మహ్మద్ తారిక్‌ను సస్పెండ్ చేశారు. ఇందుకు సంబంధించి ఈ నెల 27న ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కర్నూలులో పనిచేస్తున్న సమయంలో సర్వీస్ పెన్షన్ విషయంలో తీసుకున్న నిర్ణయం వల్ల ఆయనపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మహిళపై దాడి.. కేసు నమోదు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం ఖాజీపుర ప్రాంతానికి చెందిన షెహనాజ్‌పై అదే ప్రాంతానికి చెందిన షేక్షావలి, అతని కుటుంబ సభ్యులు దాడి చేసి గాయపరిచారని బాధితురాలు పేర్కొంది. చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. ఇంటి వద్ద నిర్మాణం విషయంలో తనపై దాడి చేశారని బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటో పట్టణ పోలీసులు పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

తుగ్గలి, న్యూస్‌టుడే: తీవ్రంగా కాలిన గాయాలతో కర్నూలు సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న కోతికొండ గ్రామానికి చెందిన వివాహిత బీమక్క(40) గురువారం మరణించినట్లు తుగ్గలి పోలీసులు తెలిపారు. రెండు రోజులు కిందట ఆమె వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకొని తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ మృతిచెందారు. సోదరుడు నరసింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతురాలికి భర్త చిన్న రంగన్న, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

పశ్చిమాన కదిలిన వలసబండి

◆ ఉపాధి పనులు కల్పించడంలో అధికారులు విఫలం ◆ పట్టించుకోని పాలకులు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంతం వలసబాట పట్టింది. ఉపాధి పథకం స్థానంలో కొత్తగా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన వీబీ జీ రాంజీ పథకం పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదు. ఆదోని ఉమ్మడి డివిజన్‌లోని ఆదోని, పెద్దకడబూరు, ఆస్పరి, కోస్గి, కౌతాళం, మంత్రాలయం, ఆలూరు, ఎమ్మిగనూరు తదితర ప్రాంతాల్లో వలసలు ప్రారంభమయ్యాయి. స్థానికంగా పనులు లేక పోవడంతో గుంటూరు, ప్రకాశం, పల్నాడు, రాయచూర్, బెంగళూరు, తెలంగాణ, మహారాష్ట్ర తదిర ప్రాంతాలకు వలసబాట పడుతున్నారు.

మండలాలు: ఆదోని-1, 2,	మొత్తం గ్రామాలు: 44
ఉపాధి పనులు జరుగుతున్న గ్రామాలు:	20
ఆదోని మండల జాబ్ కార్డులు:	15,700
కూలీలు:	22,000
పనులకు వస్తున్న ఉపాధి కూలీలు:	1000

పల్లెలు ఖాళీ..

ఆదోని మండలం గణేకల్, కుప్పగల్, జాలిమంచి, పాండవగల్, పెద్దతుంబళం, నాగలాపురం, కపటి, పెసలబండ తదితర ప్రాంతాల్లో వలస వెళ్లారు. మూడు రోజుల కిందట ఆదోని మండలం గణేకల్ గ్రామంలో వలసబండి కదిలింది. బతుకు దెరువు కోసం దూర ప్రాంతాలకు పయనం అయ్యారు. పొట్ట చేత పట్టుకొని, మూటాముల్లె సర్దుకొని మూడు బొలేరో వాహనాల్లో 50 (150 మంది పైగా) కుటుంబాలు వలస వెళ్లాయి. పల్నాడు జిల్లా పెద్దకూర పాడు, ప్రకాశం జిల్లా పుల్లల చెరువుకు మిరప కోత పనులకు బయల్దేరారు. వారం కిందట రెండు వాహనాల్లో వందలాది మంది వలస వెళ్లారు.

ఆదోని మండలం గణేకల్ గ్రామం నుంచి వలసబండి కదిలింది

పథకం అమలేది..?

ఆదోని మండలంలో వీబీ జీ రాంజీ పథకానికి సంబంధించిన పనులు నామమాత్రంగా సాగుతున్నాయి. చాలా గ్రామాల్లో పనులు జరగడం లేదు. మండలంలో 44 గ్రామాలు ఉండగా అందులో కేవలం 20 గ్రామాల్లో మాత్రమే పనులు చేపట్టారు. మండల వ్యాప్తంగా కేవలం వెయ్యి మంది ఉపాధి పనులకు హాజరవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆదోని మండలం-1, 2లో 22 వేల మంది కూలీలు ఉన్నారు. ఇంత తక్కువ మొత్తం కూలీలు హాజరు అవుతున్నా.. అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

వచ్చే నెల నుంచి అన్ని గ్రామాల్లో పనులు

- కృష్ణమూర్తి, ఏపీవో ఆదోని మండలం

ఫిబ్రవరి నుంచి అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభిస్తాం. సాంకేతిక సమస్యతో పూర్తిస్థాయిలో పనులు కల్పించడం లేదు. క్లియర్ అయిన వెంటనే పనులు కల్పిస్తాం. ఆదోని మండలంలో ఉపాధి పనులకు వెయ్యి మంది కూలీలు హాజరవుతున్నారు. ఈ సంఖ్యను పెంచుతాం. వలసల వెళ్లకుండా చర్యలు తీసుకుంటాం.

వాహనం వెళ్తే.. దుమ్ము లేవాల్సిందే

పౌర పాత్రికేయం

ఆదోని మండలం ఢణాపురం మీదుగా హొళగుంద వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. మొత్తం 28 కి.మీ. రహదారి కంకర తేలి, గుంతలు పడి, రాకపోకలకు తీవ్ర అంతరాయం తప్పడం లేదు. కొద్దిగా అజాగ్రత్తగా వాహనాలు నడిపితే ప్రమాదాలు కొని తెచ్చుకోవాల్సిందే. ముందు వాహనం వెళ్తే.. వెనకొచ్చే వారికి దారి కనిపించదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు రహదారి సమస్య పరిష్కరించాలి. **- రవికుమార్, నాగనాథహళ్లి**

- న్యూస్‌టుడే, ఆదోని గ్రామీణం

చిత్రాలు పంపాల్సిన నెంబర్: 80086 22733

రహదారుల విస్తరణ చేపడతాం

ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, పక్కన ఛైర్‌పర్సన్, డీఎస్పీ

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు కంట్రోల్ రూం, కోట్ల కూడలిలో రెండు చోట్ల రూ.39 లక్షలతో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. ఛైర్‌పర్సన్ లోకేశ్వరితో కలిసి కంట్రోల్ రూం ప్రాంతంలో గురువారం సిగ్నల్స్‌ను ప్రారంభించారు. పట్టణంలో త్వరలో రహదారల విస్తరణ చేపట్టి, సమస్య పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ హేమలత, సీఐ, ఎస్సైలు, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ నెయ్యితో భక్తుల మనోభావాలు దెబ్బతీశారు

తిరుమల కల్తీ నెయ్యి పోస్టర్ చూపుతున్న ఎమ్మెల్యే, తెదేపా నాయకులు

అమకతాడు,(కృష్ణగిరి), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో కల్తీ నెయ్యితో చేసిన లడ్డూలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. అమకతాడు గ్రామంలో పత్తికొండ మార్కెట్ యార్డు ఛైర్మన్ నబిసాహెబ్, ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఎల్వీ ప్రసాద్, తెదేపా మండల అధ్యక్షుడు దామోదర్ నాయుడుతో కలిసి మాట్లాడారు. వైకాపా నాయకులు సుమారు రూ.251 కోట్లు దేవుని సొమ్ము మింగారని, వీరందరికి ఆ దేవదేవుని శిక్ష తప్పదని ఆయన తెలిపారు. అనంతరం గోడపత్రికలు చూపించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వీరభద్రుడు, మర్రి శ్రీరాములు మండల తెదేపానాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దికెర, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించడం దారుణమని నాయకులు అన్నారు. మద్దికెర జడ్పీటీసీ మాజీ సభ్యుడు రాజన్న, బొమ్మనపల్లి సర్పంచి ఆంజనేయులు, సహకార సంఘం అధ్యక్షుడు ఆనంద్, మండల కన్వీనరు లక్ష్మీనారాయణ, తెలుగు యువత అధ్యక్షుడు బీమరాజు, తెదేపా పట్టణ అధ్యక్షుడు గడ్డం రామాంజులు, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత పత్తికొండ ఛాలెంజ్ జట్టు

హోసూరు(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: హోసూరు వీరభద్రేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన అంతర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పత్తికొండకు చెందిన ఛాలెంజ్ జట్టు విజేతగా నిలిచింది. హోరా హోరీగా గురువారం నిర్వహించిన తుది పోరులో పత్తికొండ ఛాలెంజ్ జట్టు, అనంతపురం జిల్లా కసాపురానికి చెందిన హనుమాన్ జట్టు తలపడగా పత్తికొండ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. విజేతలకు బహుమతులు అందజేశారు.

మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేద్దామని, ఇక్కడికి వచ్చే రైతులకు అండగా నిలుద్దామని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో గురువారం రాత్రి కమీషన్ ఏజెంట్ల సంఘం ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. కమీషన్ ఏజెంట్ సంఘం గౌరవాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రాజాగౌడ్, ఉపాధ్యక్షులు చెన్నబసప్ప తదితరులు ఎనుకున్నారు. మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ జిందే శారదతో పాటు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు భూపాల్‌చౌదరి, భాజపా రాష్ట్ర సభ్యుడు విట్టా రమేష్, యార్డు కార్యదర్శి గోవిందు, గుడిసె శ్రీరాములు, డైరక్టర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తొలిరోజే రెడ్ సిగ్నల్

ఆదోని పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసిన తొలిరోజే వాహనదారులు ఇక్కట్లకు గురయ్యారు. ఓ వైపు ట్రాఫిక్ సమస్యల నివారణ పేరుతో కంట్రోల్ రూం, కోట్ల కూడలిలో రెండు చోట్ల సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. పై రెండు రహదారుల పొడవు, వెడల్పు తక్కువగా ఉండటం, 60 సెకన్ల నిడివితో సిగ్నల్స్ ఏర్పాటు చేయడంతో వాహనాలు బారులు తీరాయి. వాహనదారులు ఎవరు ఎటు వైపు వెళ్తున్నారో అర్థం కాని పరిస్థితి. కొందరు ట్రాఫిక్ సమస్యలు తప్పించుకునేందుకు సందుల్లోకి వెళ్లి, ఇరుక్కుపోయారు. కార్వన్‌పేటలో ఓ ఆటో వీధిలో మురుగు కాల్వలో ఇరుక్కుపోయింది. రహదారుల విస్తీర్ణం చేపట్టకుండా ఇలా.. ఇరుకు దారుల్లో సిగ్నల్స్ ఏర్పాటు చేయడమేంటని పురజనం విమర్శలు గుప్పిస్తున్నారు.

- న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

తిక్కస్వామి దర్గా నుంచి కంట్రోల్ రూం వైపు ప్రాంతంలో నిలిచిన వాహనదారులు

రద్దీ తప్పించుకునేందుకు వెళ్లి సందుల్లో ఇరుక్కుపోయిన వాహనదారులు

సిద్ధేశ్వరుని కల్యాణం.. ఊరంతా సంబరం

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద సిద్ధేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా సిద్ధప్ప, సిద్ధమ్మ కల్యాణం గురువారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. గిరిచుట్టూ పల్లకి సేవ నిర్వహించి, ఆలయం ముందున్న కల్యాణ కట్టపై సిద్ధప్ప విగ్రహం ఉంచి.. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ధర్మకర్తలు రాజ పంపనగౌడ, శివ శంకరగౌడ, ఆలయ కమిటీ సభ్యుల నేతృత్వంలో ప్రధాన ఘట్టమైన లంకాదహనం చేపట్టారు. రూ.లక్షలు విలువచేసే టపాసులను వివిధ ఆకృతుల్లో ఏర్పాటు చేసి, కాల్చారు. దీన్ని తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలే కాక కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ బందోబస్తు నిర్వహించారు.

☛ అలరించిన లంకాదహనం

ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మండల వాసులను ఆకట్టుకున్నాయి. స్థానిక బస్టాండులో ప్రదర్శించిన కన్నడ బయలు నాటకం అకట్టుకుంది. పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ కర్ణుడి పాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

సిద్ధేశ్వర ప్రాంగణంలో బాణసంచాను కాలుస్తున్న స్థానికులు

కురవళ్లి.. చెత్తాచెదారం కుళ్లి

ఆలూరు మండలం కురవళ్లి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న మురుగు కాల్వ చెత్తతో నిండిపోయింది. గ్రామం నుంచి కర్నూలు- బళ్లారి ప్రధాన రహదారి వైపు వెళ్లాలంటే ముక్కుమూసుకోవాల్సిందేనని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ సర్పంచి, అధికారులు చెత్త తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కురవళ్లి(ఆలూరు గ్రామీణం)

దిగువన.. ఇదేనా నిర్వహణ

తుంగభద్ర దిగువ కాల్వలో నీటి ప్రవాహం పూర్తిగా తగ్గింది. దీంతో చెత్తాచెదారం కనిపిస్తోంది. కాల్వ ఎగువ నుంచి వచ్చిన పచ్చిగడ్డి, వినాయక విగ్రహాల వ్యర్థాలు చేరి పాచి పట్టింది. దీనికి తోడు అరకొర నీటిలో చేపలు, ఇతర జీవాల కళేబరాలు ఉండటంతో కాల్వ గట్టు వెంబడి రాకపోకలు సాగించే వారికి దుర్వాసన వస్తోంది. ప్రస్తుతం కాల్వలో పూడిక తీస్తే బాగుంటుందని స్థానిక రైతులు తెలిపారు. బాపురం వద్ద దిగువ కాల్వలో కడ్డీలు తేలి ప్రమాదకరంగా మారింది. మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, హొళగుంద**

పొలం దారి కాదు.. గ్రామాలకు వెళ్లే దారే..

హాలహర్వి మండల పరిధిలో చింతకుంట నుంచి కొక్కరచేడు, బేవినహల్ గ్రామాలకు వెళ్లే దారి గుంతలు పడి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందికరంగా మారింది. ఈ దారిలో ప్రయాణం చేస్తే ఒళ్లు హూనం కాకతప్పదు. ఈ రహదారిని ఎవరైన చూస్తే పొలాలకు వెళ్లే దారిలా కనిపిస్తుంది. వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారి నిర్మాణం కోసం అధికారులు నిధులు మంజూరైనట్లు చెబుతున్నారు కానీ పనులు ప్రారంభించలేదని ఆయా గ్రామస్థులు వాపోతున్నారు. పనులు వెంటనే ప్రారంభించాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, హాలహర్వి**

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న వైకుంఠం జ్యోతి దంపతులు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరు నియోజకవర్గంలో వేసవి వచ్చిందంటే ప్రజలు తాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నారని, సమస్య శాశ్వత పరిష్కారానికి చేయూత అందించాలని తెదేపా ఆలూరు ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ దంపతులు కోరారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో గురువారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు.

అన్న క్యాంటీన్ పరిశీలన

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో ప్రభుత్వ మాతా, శిశు ఆస్పత్రి ప్రాంతంలోని అన్న క్యాంటీన్‌ను గురువారం పురపాలక కమిషనర్ కృష్ణ పరిశీలించారు. ఏవైనా ఇబ్బందులుంటే, నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కమిషనర్ జనాన్నికి వివరించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

పి.కోటకొండ (దేవనకొండ), న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని సీఐ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పి.కోటకొండ గ్రామంలో గురువారం పర్యటించారు. గ్రామస్థులతో మాట్లాడుతూ.. మహిళలను గౌరవించాలని, విద్యను ప్రోత్సహించాలన్నారు. మహిళల భద్రతే ప్రభుత్వ లక్ష్యమని సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులతో మాట్లాడారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా 112 నంబరుకు తెలపాలని సూచించారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న సీఐ వేణుగోపాల్

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకొని, చైతన్యవంతం కావాలని ఆదోని తాలుకా సీఐ నల్లప్ప అన్నారు. ఆదోని మండలం నెట్టేకల్ గ్రామంలో గురువారం మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సమస్య ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. కార్యక్రమంలో ఆదోని తాలుకా ఎస్సై రామాంజనేయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చిన్నవయసులో పెళ్లితో అనర్థాలు

చిప్పగిరి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయడం వల్ల బాలికలకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మి, సుభాని, పార్వతి, భారతి అన్నారు. ఏరూరులో బాల్య వివాహాలపై గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. 18 ఏళ్ల వయసు నిండక ముందే బాలికలకు వివాహాలు చేయడం వల్ల వారి ఆధార్ కార్డుల్లో భర్త పేరు రావడం లేదన్నారు.

అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అతివలకు రక్షణగా పోలీసు వ్యవస్థ

మాట్లాడుతున్న ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎవరైనా వేధింపులకు గురి చేసినా.. అసభ్యకరంగా ప్రవర్తించినా మహిళల భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. వెంటనే రక్షణ కల్పిస్తామని ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత అన్నారు. ఆదోని పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో గురువారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు మహిళా సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మహిళా చట్టాలు, శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెండో పట్టణ సీఐ రాజశేఖర్‌రెడ్డి, సీడీపీవో దిల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న శక్తిబృందం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: సంతేకూడ్లురు గ్రామంలో బాల్య వివాహం చేస్తున్నారన్న సమాచారంతో ఆదోని శక్తి బృందం పోలీసులు అడ్డుకున్నారు. శక్తి బృందం పోలీసులు మల్లప్ప, బాలభాస్కర్, గ్రామ మహిళా పోలీసు ప్రవీణ, వీఆర్వో రామకృష్ణ, సచివాలయ సిబ్బంది గ్రామానికి వెళ్లి బాల్య వివాహం చేస్తున్నారన్న సమాచారంతో వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహం చేస్తే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని తాఖీదులు అందించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా.. బాలికలను చదివించాలన్నారు. ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ప్రోత్సహిస్తే.. విజయాలు సాధిస్తారని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా కోర్టు కర్నూలు అట్ ఆదోని

Guardian O.P.No. 2/2026

Between: దాసరి పద్మావతి W/o. లేట్ డి.నరసింహులు, ఇంటి నెం.2-500/2, Opp: వెలుగు ఆఫీసు, నియర్ శాంత మల్లప్పకొండ, పోస్టల్ కాలనీ, ఆదోని టౌన్, కర్నూలు జిల్లా, ఆధార్ నెం.421408812872 ...పిటీషనర్

V/s

To Whom so ever it may concern (Nil) ...రెస్పాండెంట్

జనరల్ నోటీసు టూ పబ్లిక్

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై తెలిపిన పిటీషనర్ అయిన శ్రీమతి దాసరి పద్మావతి తన మైనర్ కూతురు, దాసరి శైలజ, వయస్సు 17 సం॥లు, పిటీషనర్ సంరక్షణలో ఉన్నారు. గార్డియన్ తల్లిగా కొనసాగుటకు పై పిటీషనర్ గార్డియన్ దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావా నందు పిటీషనర్ భర్త మరియు శైలజ తండ్రి గారు అయిన డి.నరసింహులు షెడ్యూలు ఆస్తిని మైనర్ యొక్క బాగోగులు, చదువులకు అయ్యే ఖర్చుల కొరకు షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్మకం చేయుటకు గాను పై కోర్టు నందు అనుమతిని కోరియున్నారు. కావున పై తెలిపిన పిటీషనర్ను గార్డియన్‌గా నియమిస్తూ క్రింద కనపరిచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్మకం చేయుటకు గాను మరియు మైనర్ కూతురు భవిష్యత్ ఖర్చుల నిమిత్తం ఆస్తిని అమ్ముటకు అవకాశం కల్పించవలసిందిగా పై కోర్టులో గార్డియన్ దావా దాఖలు చేసినారు. కావున ఎవరికైనా అక్షేపణలు ఉన్న యెడల తేదీ: 13-2-2026 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ముందు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై అక్షేపణలు తెలుపవచ్చును. ఎవ్వరు హాజరు కాని యెడల పై కోర్టువారు కేసును పిటీషనర్స్ పరముగా తీర్మానము చేయుదురు.

షెడ్యూలు: కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, ఆదోని సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, మండిగిరి గ్రామము, ఆదోని మునిసిపల్ లిమిట్స్‌లో ఉన్న ప్లాటు నెంబర్. 59/A పైకి 153.61 Sq. yds.ఇన్ సర్వే నెం. 445 approved T.P.No. 583/82, ఆదోని బ్యాంక్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, పర్వాన నగర్ ఇది క్రింది సరిహద్దులను కలిగి ఉంటుంది.

తూర్పు: ప్లాటు నెం.60, **పడమర:** కాలనీ రోడ్డు, **ఉత్తరం:** 33 Ft వైడ్ కాలనీ రోడ్డు, **దక్షిణం:** మిగిలిన ప్లాట్ నెం. 59/B.

ఓపెన్ సైట్ యొక్క కొలతలు: తూర్పు-పడమర: 39.6 Ft., ఉత్తరం-దక్షిణం: 35 Ft.

మొత్తం విస్తీర్ణం: 153.61 చదరపు గజాలు.

హౌస్ యొక్క కొలతలు: తూర్పు-పడమర: 39.6 Ft., ఉత్తరం-దక్షిణం: 33.6 Ft.

కట్టడం విస్తీర్ణం: 1323.25 Sq.Ft.

వాయిదా తేది: 13-02-2026. (కోర్టువారి ఉత్తర్వులు మేరకు)

Smt. S.బాలత్రివేణి, అడ్వకేట్ ఫర్ పిటీషనర్, ఆదోని. Cell: 9246577201.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నీరు విడుదల చేస్తున్న రామకృష్ణారెడ్డి, రమాకాంతరెడ్డి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని తెదేపా నాయకులు రామకృష్ణరెడ్డి, రమాకాంతరెడ్డి పేర్కొన్నారు. గేట్ల మరమ్మతుల కారణంగా తుంగభద్ర డ్యాం నీటిని నిలిపి వేసిన సంగతి తెలిసిందే. దాంతో రబీ సాగుకు పులికనుమ ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌ఎల్‌సీ జేఈ సంజీవకుమార్, తెదేపా నాయకుడు బసలదొడ్డి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వేరుసెనగ క్వింటా రూ.12,120

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌లో గురువారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.12,120, మధ్యస్థ, కనిష్ఠ ధర రూ.6,870 (రెండు ఒకటే) లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ.5,999 మధ్యస్థ, కనిష్ఠ ధర రూ.5,994 (రెండు ఒకే ధర) పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: గూడూరు శివారులోని ఎమ్మిగనూరు రహదారిపై రాత్రి వేళల్లో కుక్కల సంచారం అధికమైంది. **- రంగస్వామి, వాహనదారుడు** ?: పట్టణంలోని రాజవీధిలో తొలగించిన మురుగు తరలించడంలో జాప్యం చేస్తున్నారు. **-వెంకటేష్** ✔: కుక్కల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, మురుగు తరలించేలా చర్యలు తీసుకుంటాం. **- రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: కోడుమూరు పట్టణంలోని చేనేత కాలనీకి వెళ్లే మార్గం దగ్గర మురుగు తొలగించడం లేదు. **- రాజు, స్థానికుడు** ✔: సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. **-శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు**

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగిలోని బసవన్న కట్ట కాలనీలో డ్రైనేజీ కాల్వలో మురుగు నిండిపోయింది. **-నాగరాజు, స్థానికుడు** ✔: కార్మికులను పంపించి కాల్వను శుభ్రం చేయిస్తాం. **-రంగస్వామి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి.**

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రధానోపాధ్యాయురాలు శోభరాణి అన్నారు. శ్రీ నీలకంఠేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పవర్ లిఫ్టింగ్ పోటీలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను గురువారం సన్మానించారు. ఆమె మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్, బవసరాజు, కరుణకుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయుడు ఉమాపతి

నందవరం, న్యూస్‌టుడే: నందవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పవన్‌కుమార్, జగన్ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణరాము, వ్యాయామ ఉపాధ్యాయుడు ఉమాపతి పేర్కొన్నారు. ఫిబ్రవరి 13, 14వ తేదీల్లో కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి విభాగంలో పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

తడారిన గొంతులకు తాగునీరు

◆ రూ.19.50 కోట్లతో పనులు

జలాశయం వద్ద జరుగుతున్న గాజులదిన్నె తాగునీటి పథకం పనులు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ప్రతి ఇంటి ముందు నీటి డ్రమ్ములు.. తాగునీటికి పడిగాపులు.. నీళ్ల ట్యాంకుల కోసం ఎదురుచూపులు.. అవి రాకపోతే తాగునీటికి తప్పడం లేదు తిప్పలు. పొలాల్లోని బోరు బావులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో బోర్లు ఉన్నా.. ఆ నీటిలో ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉంది. దాంతో నీరు తాగేందుకు పనికి రాదు. వేసవిలో బోర్లు ఎండిపోతాయి. చుక్క నీరు దొరకడం కష్టం. ఇవి జిల్లాలోని పశ్చిమప్రాంతంలో తాగునీటి కష్టాలు.

సమస్యకు పరిష్కారం

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గాజులదిన్నె జలాశయం ఉన్నా.. ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాల్లో ఏళ్ల తరబడి తాగునీటి సమస్య ఉంది. కాలం గడుస్తోంది. ప్రభుత్వాలు మారుతున్నాయి. అక్కడి ప్రజలకు సమస్య పరిష్కారం కావడం లేదు. ఏ ప్రభుత్వం ప్రజల గొంతు తడపడం లేదు. గత వైకాపా హయాంలో గాజులదిన్నె తాగునీటి పథకాన్ని గాలికి వదిలేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిలిచిపోయిన పథకంపై చొరవ చూపింది. దాంతో ప్రజలకు చిరకాల వాంఛ తీరనుంది.

వేగంగా పూర్తి చేసేలా..

గాజులదిన్నె తాగునీటి పథకం లక్ష్యం ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాల్లోని 16 గ్రామాలకు తాగునీటిని అందించడం. అందుకు గోనెగండ్లలోని గాజులదిన్నె జలాశయం వద్ద పథకం పనులు చరవేగంగా సాగుతున్నాయి. జలాశయం వద్ద ఇన్‌టెక్ వెల్, ఫిల్టరుబెడ్లు, 90 లీటర్ల కెపాసిటీ వోహెచ్‌ఆర్ ట్యాంకు, ఫిల్టర్ హౌస్, ఆర్‌ఎస్‌ఎఫ్ ఫిల్టరు, 27 కి.మీ వరకు పైపులైను పనులు జరుగుతున్నాయి.

మార్చి 31 నాటికి పూర్తి
-శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

గాజులదిన్నె తాగునీటి పథకం పనులు మార్చి 31 నాటికి ముగుస్తాయి. ఫిబ్రవరి ఆఖరుకల్లా 47 కి.మీ. పైపులైన్ పూర్తి అయ్యే అవకాశాలున్నాయి. ప్రస్తుతం గోనెగండ్లలో 48కి.మీ, ఎమ్మిగనూరు మండలానికి 12 కి.మీ. వరకు పైపులైన్ పనులు చేపట్టాల్సి ఉంది.

పథకం వివరాలు ఇలా..

పేరు : గాజులదిన్నె తాగునీటి పథకం
నిధులు : 19.50 కోట్లు
జనాభా : 41 వేలు
ఆధారపడిన గ్రామాలు : ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండలాల్లోని 16 గ్రామాలు
పైపులైను పొడవు : 55 కి.మీ.
హెచ్‌డీపీఈ పైపులైను : 45 కి.మీ.
ఓహెచ్‌ఆర్ నీటి సామర్థ్యం : 90 వేలు
సంపు నీటి సామర్థ్యం : 4.5 లక్షలు
నిత్యం ఫిల్టర్ సామర్థ్యం: రోజుకు 50 లక్షలు

చేనేతలను ప్రభుత్వమే ఆదుకోవాలి

మాట్లాడుతున్న అధ్యక్షుడు కాళప్ప

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేనేత కార్మికులను పట్టించుకోవడం లేదని చేనేత సంఘం పట్టణ అధ్యక్షులు కాళప్ప ఆరోపించారు. స్థానిక పద్మశాలి కల్యాణ మండపంలో గురువారం చేనేత సంఘం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతలకు బడ్జెట్‌లో అరకొరగా కేటాయించాయి. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం రూ.1000 కోట్లు కేటాయించాలన్నారు. పట్టణంలో టెక్స్‌టైల్ పార్క్ పూర్తి చేసి ఉపాధి కల్పించాలన్నారు. పలు రకాల సమస్యలను చర్చించారు. కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు రాజు, సీఐటీయూ రామాంజనేయులు, సీపీఎం గోవిందు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నందవరం, న్యూస్‌టుడే: ఉత్తమ సేవలందించినందుకు కలెక్టర్ సిరి ప్రశంసాపత్రం అందించిన నందవరం తహసీల్దార్ శ్రీనివాసులుకు రెవెన్యూ సిబ్బంది గురువారం సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది సహకరించడంతో ప్రశంసాపత్రం వచ్చిందన్నారు. మండల తెదేపా నాయకులు మాధవరావు దేశాయ్, ఆర్ఐ రవీంద్ర రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసులను సన్మానిస్తున్న అధికారులు

నిధులు లేక... నిర్మాణం సాగక

మాచాని సోమప్ప బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు కింద అదనపు గదుల నిర్మాణం చేపట్టారు. నాలుగు గదుల కోసం పునాదులు తవ్వారు. కానీ పనులు సాగక భవనాల నిర్మాణాలు ఆగిపోయాయి. పునాదుల్లో వేసిన పిల్లర్లు విరిగి, కడ్డీలు తుప్పు పట్టాయి. పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. అధికారులు వాటిని పూర్తి చేసి గదుల కొరతను తీర్చాల్సి ఉంది.
- న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

నీటి వృథా.. కట్టడి పట్టదా

గోనెగండ్ల మండలంలోని అగ్రహారంలో జలజీవన్ పనులు చేపట్టి అసంపూర్తిగా వదిలేశారు. గ్రామంలో బీసీ కాలనీలోని తాగునీటి ట్యాంకుల వద్ద మూడు నెలలుగా నీరు వృథా అవుతోంది. ఆ నీటిని సమీపంలో ఉన్న తాగునీటి ట్యాంకులకు మళ్లించకుండా వదిలేయడం గమనార్హం. అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గోనెగండ్ల**

అంగన్‌వాడీ అవస్థల బడి

గూడూరు మండలంలోని గుడిపాడు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం-2 ముందు అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. బడిలోకి వచ్చే దారిలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. బడి ముందే మురుగు ప్రవహిస్తోంది. ఫలితంగా దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. దీంతో బడికి వచ్చే చిన్నారులకు అవస్థలు తప్పడం లేదు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని చిన్నారుల తల్లితండ్రులు కోరుతున్నారు.
- గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే

అసంపూర్తిగా అదనపు గదులు

మండలంలోని తిమ్మందొడ్డి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలోని పై అంతస్తులో గతంలో రెండో విడత నాడు-నేడు కింద గదుల నిర్మాణం చేపట్టారు. మూడు గదులకు పైకప్పులు వేసి వదిలివేశారు. దాంతో పనులు ముందుకు సాగక నిలిచి పోయాయి. ఆ గదులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిలిచిపోయాయి. పనులు మధ్యలో ఆగిన అదనపు గదులకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తిమ్మందొడ్డి (సి.బెళగల్)**

వైభవంగా రంగస్వామి జాతర

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మండలంలోని దేవిబెట్టలో గురువారం రంగస్వామి జాతర జరిగింది. గ్రామంలోని బలరాముడు ఇంటి నుంచి పూర్ణకుంభ ఉత్సవం నిర్వహించారు. ఆలయం నుంచి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా మహారథంపై ఉంచారు. ప్రధాన దేవాలయం వరకు రథాన్ని లాగారు. కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అమ్మవారికి కుంకుమార్చన

ముగతి(నందవరం), న్యూస్‌టుడే: ముగతి గ్రామంలోని జమ్ముల పరమేశ్వరి దేవికి ఆలయ ధర్మకర్త ముగతి ఈరన్న గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు, హోమం, కుంకుమార్చన చేశారు. తెదేపా నాయకులు మాధవరావు దేశాయ్, సర్పంచి విరూపాక్షి రెడ్డి గ్రామస్థులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

ఆలయాల్లో భక్తుల రద్దీ

కంబదహాల్(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కంబదహాల్ గ్రామంలోని సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. పోలకల్‌లో సద్గురు శింగరయ్య ఆలయం నాగదోషనివారణ పూజలు చేశారు. కొత్తకోటలో రాఘవేంద్రస్వామి మఠంలో అభిషేక పూజలు చేశారు. గుండ్రేవులలో సుబేంద్రస్వామి ఆలయంలో అభిషేక పూజలు నిర్వహించారు.

ఈరన్న స్వామికి నైవేద్యం

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి పూజలు చేశారు. భక్తులు నైవేద్యమే స్వామివారి ప్రతిరూపంగా భావించి పూజిస్తారు. ఆయల ఆవరణంలో గురువారం వందలాది మంది స్వామికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

నిత్య పూజలకు విరామం

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: ఏకాదశి సందర్భంగా మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి నిత్య పూజలకు, నిత్యాన్నదానానికి మఠం అధికారులు విరామం ప్రకటించారు.

సాలబస్సయ్య తాత రథోత్సవం

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మండలంలోని మాధవరంలో గురువారం సాలబస్సయ్య తాత రథోత్సవం వైభవంగా జరిగింది. స్వామికి ఉదయం ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. మాజీ సర్పంచి రఘునాథ్‌రెడ్డి, రాజారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు. రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

సాలబస్సయ్య తాత రథోత్సవం

మైనర్లకు వాహనాలిస్తే కేసు

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మైనర్లకు వాహనాలిస్తే వారి తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామని పట్టణ సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు. పట్టణంలోని గురువారం ప్రధాన కూడళ్లు, రహదారుల్లో తనిఖీలు నిర్వహించారు. చరవాణిలో మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడుపుతున్న మైనర్లు పట్టుకొని తల్లిదండ్రుల సమక్షంలో మంత్రణం చేశారు. 41 ద్విచక్ర వాహనాలకు జరిమానా విధించారు. కార్యక్రమంలో ఎస్సైలు మధుసూదన్‌రెడ్డి, ఎర్రన్న పాల్గొన్నారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యం

పోలకల్ (సి.బెళగల్, న్యూస్‌టుడే: మహిళ, బాలికల భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని ఎస్సై వేణుగోపాల్‌రాజ్ పేర్కొన్నారు. పోలకల్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఎస్సై మాట్లాడారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పేద ప్రజల స్థలాలను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని భాజపా కౌన్సిలర్ దయాసాగర్, పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు నజీర్ అహమ్మద్ డిమాండు చేశారు. పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం సాధారణ కౌన్సిల్ సమావేశం ఛైర్మన్ డా.రఘు అధ్యక్షతన నిర్వహించారు. నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ.. మిలటరీ కాలనీలో జ్యోతి, రత్నమ్మ ప్లాట్ల సర్వే నెంబర్లు మార్చేసి ఆక్రమించేందుకు యత్నిస్తున్నారన్నారు. దయాసాగర్ మాట్లాడుతూ.. సిబ్బంది కొరత వేధిస్తోందన్నారు. కౌన్సిలర్లు కాశింబేగ్, రాజారత్నం, కేశవరెడ్డి పట్టణంలోని సమస్యలపై మాట్లాడారు. పురపాలక సంఘం కమిషనర్ గంగిరెడ్డి, ఉపాధ్యక్షురాలు దివ్యకళ, డీఈ నీరజా, రాజునాయక్, ఏవో సురేంద్ర, టౌన్‌ప్లానింగ్ అధికారి రాజేష్, ఏఈలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నజీర్ అహమ్మద్

ఆమోదించిన అంశాలు

☛ ముగతిపేటలో కల్వర్టు, డ్రైనేజీ నిర్మాణాలకు రూ.16.50 లక్షలు, 15వ వార్డులో రూ.15 లక్షలు, 17వ వార్డులో రూ.8 లక్షలు, తిరుమల్‌నగర్ కాలనీలో రూ.15 లక్షలు, 23వ వార్డులో రూ.18 లక్షలు, 27వ వార్డులో రూ.30 లక్షలతో సీసీ రోడ్లకు నిధులు కేటాయిస్తూ ఆమోదం తెలిపారు.

☛ అన్‌టైడ్ మొదట విడత రూ.1.98 కోట్లు, రెండో విడత రూ.1.32 కోట్లతో నిధులు మంజూరు చేశారు. శ్రీనివాస సర్కిల్‌కు రూ.41 లక్షలు, కమిటీ రోడ్డు నుంచి ఎంఎస్‌నగర్ ఆర్చీ వరకు డివైడర్స్‌కు రూ.40 లక్షలు, గుడేకల్ రహదారి దగ్గర ఫిల్టర్ బెడ్‌లో ప్రహరీ నిర్మాణానికి రూ.48 లక్షలకు ఆమోదించారు. శివసర్కిల్ అభివృద్ధికి రూ.25 లక్షలు, శివ సర్కిల్ నుంచి అన్నమయ్య సర్కిల్ వరకు గ్రీనరీకి రూ.65 లక్షలు కేటాయిస్తూ తీర్మానం చేశారు. సెగ్రిగేషన్ షెడ్డుకు రూ.30 లక్షలు, తదితర పనుల కోసం ఆమోదించారు.

ఉద్యమాలతోనే డిమాండ్లు సాధించుకుంటాం

మాట్లాడుతున్న నరసింహారెడ్డి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉద్యమాలతోనే కార్మికుల డిమాండ్లను సాధించుకుంటామని విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు నరసింహారెడ్డి ఉద్ఘాటించారు. ఎమ్మిగనూరు పట్టణంలో గురువారం విద్యుత్తు మీటర్స్ రీడర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జనవరి 29వ తేదీ నుంచి విజయవాడలో నిరసనలు చేపడుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో వీరేష్, ఉరుకుందు, చంద్రశేఖర్, మధు, వినయ్‌తుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. కోడుమూరులో శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో గురువారం ఉద్యోగ మేళా నిర్వహించారు. 126 మంది పాల్గొనగా 34 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధి గోట్ల శేఖర్, ప్రధానాచార్యులు విజయకుమార్, సంస్థ సమన్వయకర్త వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

కోసిగి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ కోసిగి మండల అధ్యక్షుడు ఈశ్వరప్ప డిమాండు చేశారు. పీఆర్‌సీ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక కార్యాలయంలో గురవారం ఈశ్వరప్ప, ప్రధాన కార్యదర్శి శేఖర్, ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ.. ఈనెల 30న తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పణ, ఫిబ్రవరి 10న కలెక్టరేట్ వద్ద ధర్నా, 25న విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి ధర్నాలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు సునీల్ బాబు, గిరిధర్, పరశురాముడు, సునీత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చేందుకు కుట్రలు

మాట్లాడుతున్న ఏసేపు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఏసేపు ఆరోపించారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఐఎఫ్‌టీయూ సమావేశాన్ని నిర్వహించారు. ఏసేపు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పథకాన్ని మార్పు నిధుల్లో కోత విధించేందుకే అన్నారు. కార్యక్రమంలో కిష్టప్ప, షఫీ, నరసన్న, వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం లేబర్‌కోడ్ల చట్టం తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని, దీనిని రద్దు చేసేంత వరకు ఉద్యమాలు చేద్దామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక పట్టణంలో గురువారం సీఐటీయూ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. రామాంజనేయులు మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతన చట్టం అమలయ్యే విధంగా చూడాలన్నారు. లేబర్‌కోడ్ల రద్దుకు దేశవ్యాప్త సమ్మె ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకుడు గోవిందు, నాగరాజు, ప్రవీణ్‌కుమార్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత కుటుంబ సర్వే పరిశీలన

బ్రాహ్మణదొడ్డి,(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని బ్రాహ్మణదొడ్డి, మారందొడ్డి గ్రామాల్లో కొనసాగిస్తున్న ఏకీకృత కుటుంబ సర్వేను గురువారం ఎంపీడీవో రాణెమ్మ పరిశీలించారు. సర్వర్ సమస్య తలెత్తుతోందని గుర్తించారు. ఉదయం, సాయంత్రం సర్వర్ పని చేస్తోందని అందుకు సాయంత్రం 60:30 వరకు సర్వేను చేస్తున్నట్లు సచివాలయం సిబ్బంది తెలిపారు. బురాన్‌దొడ్డిలో పర్యటించి ప్రభుత్వం నుంచి వచ్చే ఐవీఆర్‌ఎస్ కాల్స్‌పై సరైన సమాధానాలు చెప్పాలని ఆమె అవగాహన కల్పించారు..

ఐవీఆర్‌ఎస్ కాల్స్‌పై అవగాహన

గొల్లలదొడ్డి(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని గొల్లలదొడ్డిలో తడి, పొడి చెత్త సేకరణను గురువారం డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరీ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వం నుంచి వస్తున్న ఐవీఆర్‌ఎస్ కాల్స్‌పై సరైన సమాధానం ఇవ్వాలని అవగాహన కల్పించారు.

ద్విచక్రవాహనం, కారు ఢీ.. ఇద్దరికి గాయాలు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన కోడుమూరు, ఎమ్మిగనూరు ప్రధాన రహదారిలో వర్కూరు శివారులో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. వర్కూరుకు చెందిన రంగడు, వీరమ్మలు పొలం పనులకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. బోదేపాడు బస్‌స్టేజీ సమీపంలో ద్విచక్రవాహనం, కారు ఢీ కొనగా.. దంపతులు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని కర్నూలు ఆసుపత్రికి తరలించారు. రెండు వాహనాలు దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: కోడుమూరుకు చెందిన నియోజక వర్గ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఏపీఎస్ ఆర్టీసీలో డ్రైవర్‌గా పనిచేస్తున్న మునిస్వామి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు బి.మాధవస్వామి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

సొంతింటి కల... సాకారం అయ్యేనా?

◆ సిబ్బంది కొరతతో సర్వేకు ఆటంకం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద మంజూరైన ఇళ్లను ఉగాది నాటికి పూర్తి చేయాలని చర్యలు చేపట్టింది. కానీ సర్వేకు సిబ్బంది కొరత ఉంది. కొన్ని ఇళ్ల సర్వేలు పూర్తయ్యాయి. సంగం పనులు చేపట్టిన బిల్లులు రాక అవస్థలు పడుతున్నారు. సర్వేలు త్వరగా పూర్తి చేస్తేనే కొత్త ఇళ్లల్లోకి చేరుకునే అవకాశం ఉందని లబ్ధిదారులు వాపోతున్నారు.

సర్వే చేస్తున్న అధికారులు

నియోజకవర్గం	మొత్తం	పూరైనవి	చేయాల్సినవి
ఎమ్మిగనూరు	4971	2934	919
మంత్రాలయం	6025	3797	1466

■ బిల్లులు మంజూరు కాక అవస్థలు

ఎమ్మిగనూరు పట్టణంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకంలో భాగంగా 650 ఇళ్లు నిర్మించాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఆయా లబ్ధిదారులకు దరఖాస్తులు అందజేశారు. వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. 180 మంది సగం పనులు చేపట్టారు. బిల్లులు మంజూరు కాక మొదటి విడతగా దాదాపు రూ.20లక్షలు రావాల్సి ఉందని అధికారులకు విన్నవిస్తున్నారు. ఎమ్మిగనూరు మండలంలో 1904, గోనెగండ్లలో 1755, నందవరంలో 1263 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఆయా గ్రామాల్లో జియోట్యాంగ్ చేయాలి. కానీ సిబ్బంది కొరతతో ఇంకా సర్వే సాగుతోంది.

ఉగాది నాటికి పూర్తి చేసేందుకు చర్యలు – ప్రసాద్, డీఈ హౌసింగ్, ఎమ్మిగనూరు

ఉగాది నాటికి ఇళ్లు పూర్తి చేయాలని రోజూ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నాం. నూతన దరఖాస్తులను సర్వే చేస్తున్నాం. పనులను వేగవంతం చేసేందుకు సచివాలయ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఉగాది నాటికి గృహ ప్రవేశం అయ్యేలా చేస్తాం.

■ అవగాహన కల్పిస్తూ..

గత వైకాపా ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేసింది. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లోని లబ్ధిదారులకు నిర్మాణాలు చేపట్టాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. గతంలో బిల్లులు తీసుకున్న వారు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కొందరు బిల్లులు మంజూరు కాక పనులు నిలిపివేశారు. ఉగాదికి కోసిగిలో 519, పెద్దకడబూరు 138, కౌతాళం 197, మంత్రాలయం 612 గృహాలు పూర్తి చేయాల్సి ఉంది. చాలా మంది లబ్ధిదారులు వలసలు వెళ్లారు. ఎమ్మిగనూరులో 289 ఇళ్లు పునాది దశలో సాగుతున్నాయి. నందవరంలో 91, గోనెగండ్లలో 454 ఇళ్లు పూర్తి చేయాల్సి ఉంది. గ్రామాల్లో పూర్తి చేసేందుకు అధికారులు దత్తకు తీసుకొని హౌసింగ్ పనులపై రాత్రివేళ పర్యటిస్తున్నారు.

కల్తీ నెయ్యి బాధ్యులను కఠినంగా శిక్షించాలి

ఎమ్మిగనూరు: కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

కోడుమూరు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీ కోసం కల్తీ నెయ్యి ఉపయోగించి, కోట్లమంది భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఓ ప్రకటనలో డిమాండు చేశారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో తితిదేకు సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగిందని ఇది సిట్ నివేదికతో బహిర్గతం అయిందని జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఇదొక పెద్ద కుంభకోణం అని ఆరోపించారు. మహా పాపం నిజం కరపత్రాలను పంపిణీ చేశారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ మల్లయ్య, పట్టణ తెదేపా అధ్యక్షుడు మహేష్, ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు వెంకటేశు, కర్ని కార్పొరేషన్ ఛైర్మన్ మిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

నందవరం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెదేపా మండల కన్వీనర్ కాశీంవలి డిమాండు చేశారు. మండల తెదేపా కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. ఈ కుంభకోణంలో స్వామివారి నిధుల దుర్వినియోగం అయ్యాన్నారు. తెదేపా నాయకులు భీమన్న, వడ్డే గోపాల్, బడేసాబ్, బజారి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కె.నాగలాపురం(గూడూరు గ్రామీణం), న్యూస్‌టుడే: తిరుమల పవిత్రతకు భంగం కలిగించేలా వ్యవహరించిన వారిని అరెస్టు చేయాలని మండల తెదేపా అధ్యక్షుడు జె.సురేష్ డిమాండు చేశారు. కె.నాగలాపురంలోని తెదేపా కార్యాలయంలో మహాపాపం నిజం అనే కరపత్రాలను వారు విడుదల చేశారు. తెదేపా నాయకులు గోపాల్ రెడ్డి, మద్దిలేటి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు • పాణ్యం

దస్త్రావేజులను అందజేస్తున్న డీఐజీ కిరణ్‌కుమార్

సబ్ రిజిస్ట్రారు కార్యాలయాల తనిఖీ

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : జిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ కిరణ్‌కుమార్ గురువారం స్థానిక అబ్బాస్‌నగర్‌లోని కర్నూలు, కల్లూరు సబ్‌రిజిస్ట్రారు కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాలను పరిశీలించి సిబ్బంది పనితీరును గమనించారు. స్లాట్ బుకింగ్ సేవలపై ఆరా తీశారు. ఈసందర్భంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఇద్దరికి డీఐజీ స్వయంగా దస్తావేజులను అందజేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

కొంగనపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : కొంగనపాడు గ్రామంలో సీఐ చంద్రబాబు ఆధ్వర్యంలో గురువారం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ఉలిందకొండ ఎస్సై ధనుంజయ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408 ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: బిర్లాగేటు రైల్వే వంతెన కింద మురుగు పూడిపోయింది. మురుగునీరు రహదారిపైకి చేరుతోంది.– ప్రవీణ్

?: బుధవారపేట వీధుల్లో దోమల బెడద తీవ్రమైంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. – స్థానికులు

?: నిర్మల్‌నగర్, సంపత్‌నగర్‌లో కాలువలు శుభ్రం చేయాలి. వ్యర్థాలు పేరుకుపోయాయి. – అర్జున్

?: చల్లావారి వీధిలో దోమల బెడద ఉంది. నియంత్రణ చర్యలు వెంటనే చేపట్టాలి. – స్థానికులు

✔: కాలువలు శుభ్రం చేయిస్తాం. దోమల నివారణకు ఫాగింగ్ చేస్తాం. – నగరపాలక అధికారులు

సర్వేయర్లపై ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవు

మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి. చిత్రంలో జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : సర్వేయర్లపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని కలెక్టర్ డా.సిరి హెచ్చరించారు. జిల్లాలో భూసర్వే విభాగం పనితీరుపై ప్రజల నమ్మకం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో గురువారం సర్వేశాఖకు సంబంధించి ఎఫ్‌పీవోఎల్ఆర్, రీసర్వే, ఐవీఆర్ఎస్ కాల్స్, సర్వే అంశాలపై గ్రామ, మండల సర్వేయర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్, జేసీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చిన ఒకటి రెండు దరఖాస్తులను కూడా పరిష్కరించలేరా అని ప్రశ్నించారు. నోటీసులు ఇవ్వకుండా ఫీల్డ్‌కు ఎలా వెళతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేయర్ల పనితీరుపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రీసర్వేలో డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వే విభాగం పనితీరులో స్పష్టమైన మార్పు రావాలని, సమన్వయంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. విలేజ్ సర్వేయర్లు హాజరు వేయకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జేసీ నూరుల్ ఖమర్ సర్వే అంశాలపై సమీక్షించారు. జిల్లా సర్వే ఏడీ మురళీకృష్ణ, ఆర్డీవో సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

పార్కు జాగా.. అక్రమార్కుల పాగా

☛ రూ.20 కోట్ల స్థలం కబ్జాకు కుట్రలు ☛ చోద్యం చూస్తున్న నగరపాలక యంత్రాంగం

నిఘా విభాగం, కర్నూలు న్యూస్‌టుడే : నగరంలోని కొత్త బస్టాండు సమీపంలో ఓ ఉద్యానవనం స్థలం అన్యాక్రాంతమవుతోంది. పాత ఈద్గా నుంచి కల్లూరు వైపు వెళ్లే ప్రధాన రహదారిలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వెనక ఎకరం స్థలంలో నగరపాలక పార్కు ఉంది. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం సుమారు రూ.20 కోట్ల విలువ చేసే ఈ స్థలంపై ఓ బడా వ్యాపారి కన్నేశారు. అక్రమంగా తన ఆధీనంలోకి తీసుకున్నారు. రాజకీయ పలుకుబడిని ఉపయోగించి 99 ఏళ్ల లీజు పేరుతో దానిని హస్తగతం చేసుకునేందుకు పావులు కదుపుతున్నట్లు సమాచారం. నగరపాలక అధికారులు దీనిని స్వాధీనం చేసుకుని ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని స్థానికులు కోరుతున్నారు.

వ్యాపార విస్తరణ కోసమే..

మున్సిపల్ పార్కు పక్కనే సదరు వ్యాపారి తన వ్యాపార సంస్థను నిర్వహిస్తున్నారు. దానికి పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో పార్కు స్థలంపై కన్నేశారు. దీన్ని ఆక్రమిస్తే పార్కింగ్‌తో పాటు భవిష్యత్తులో వ్యాపార విస్తరణకు ఉపయోగపడుతుందన్న ఆలోచనతో

అక్రమంగా చేపట్టిన నిర్మాణాలు

స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

● ఆ స్థలంలో అక్రమంగా గదుల నిర్మాణం చేపట్టారు. నగరపాలక అధికారులు మొదట్లో అభ్యంతరం తెలిపి నిర్మాణాన్ని నిలిపివేశారు. ఆయన ఇద్దరు ముఖ్య నేతల ద్వారా ఒత్తిడి తెచ్చి మళ్లీ గదుల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టారు. త్వరలోనే పనులు పూర్తవుతాయన్న ప్రచారం జరుగుతోంది. ఆ పార్కుకు విద్యుత్తుశాఖ అధికారులు సదరు వ్యాపారి పేరుతోనే విద్యుత్తు మీటరు ఇవ్వడం గమనార్హం.

కాపలా పెట్టి.. ప్రజల్ని అడ్డుకుంటూ

స్థానికులెవరూ పార్కులోకి రాకుండా గేట్లను మూసి ఉంచుతున్నారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాలు అద్దెకు తీసుకున్న వారు ప్రధాన గేటు

పరాధీనమైన పార్కు స్థలం

ముందు టైల్స్‌ను నిల్వ చేయడంతో ఇక్కడ పార్కు ఉందన్న విషయం కొత్త వారికి తెలియని పరిస్థితి. ఐదేళ్లకు పైగా సదరు వ్యాపారి ఇద్దరు వ్యక్తులకు నెల నెలా జీవం ఇస్తూ ఇక్కడ కాపలాగా నియమించారు. వారు స్థానికులెవరూ ఇటువైపు రాకుండా అడ్డుకుంటున్నారు. సమీపంలోని బాల కార్మికుల వసతిగృహంలోని పిల్లలు పార్కులోకి ఆడుకునేందుకు వస్తే వారిని అనుమతించడం లేదు. ఇక్కడ కాపలా ఉండేవారికి, ఈ స్థలంలో నిద్రించే తమ సిబ్బందికీ నీటి వసతి కోసం తన సంస్థ నుంచి ఈ స్థలంలోకి దర్జాగా పైపులైను ఏర్పాటు చేసుకున్నారు.

విద్యుత్తు సమస్యలా.. ఫోన్ చేయండి

మీ కోసం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నగరంలో విద్యుత్తు వినియోగదారులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వాట పరిష్కారం కోసం అధికారులు సెక్షన్ల వారీగా చరవాణి నంబర్లు కేటాయించారు. వినియోగదారులు ఆయా నంబర్లకు సంప్రదించి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి, డీ1 సెక్షన్ డీఈఈ నాగప్రసాద్ సూచించారు.

సెక్షన్	ఏఈఈ	కార్యాలయం నంబరు
బీరోడ్ సెక్షన్	9440813362	9154791252, 08518- 257064
పవర్‌హౌస్	9440813358	08518- 221919
సెంట్రల్ సెక్షన్	9440813361	08518- 221918
సంతోష్‌నగర్ సెక్షన్	9491067586	08518- 250577

● డీఈఈ నాగప్రసాద్ చరవాణి నంబరు 9440813332

ప్రయాణం.. ప్రమాదాలతో చెలగాటం

నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా.. చాలామంది రహదారి నిబంధనలు పాటించడం లేదు. వాహనాలపై ప్రయాణంలో కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. వ్యవసాయ కూలీలు, కార్మికులు ట్రాక్టర్లు, నూర్పిడి యంత్రాలపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. గార్గేయపురం వద్ద కేజీ రోడ్డులో ధాన్యం బస్తాలను తరలిస్తున్న ట్రాక్టరుపై ప్రయాణిస్తున్న కూలీలను చూసి ఆ దారిన వెళ్లే వారు ఆందోళన వ్యక్తం చేశారు. – ఈనాడు, కర్నూలు

చెత్త నిర్వహణ.. ప్రజలకు వేదన

నగరంలోని మండి బజార్ కూడలిలో నగరపాలక పారిశుద్ధ్య కార్మికులు గురువారం కాలువల్లో పూడిక, వ్యర్థాలు తొలగించారు. వాటిని ఇలా నడిరోడ్డుపై కుప్పలుగా వేశారు. రోడ్డంతా మురుగుతో నిండిపోయి చిత్తడిగా మారింది. దుర్వాసనతో వ్యాపారులు, బాటసారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వ్యర్థాల కుప్పల మధ్య నుంచే రాకపోకలు సాగించాల్సి వచ్చింది. – న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

ఉద్యానవనం.. అడుగుపెట్టలేం

కల్లూరు పట్టణ పరిధిలోని పరిమళనగర్‌లో ఉద్యానవనం అధ్వానంగా మారింది. ఈ పార్కులో చేపట్టిన అభివృద్ధి పనులను అసంపూర్తిగా వదిలేశారు. ఆవరణమంతా పిచ్చిమొక్కలు పెరిగాయి. దీంతో స్థానికులు ఆహ్లాదానికి దూరమవుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలక సంస్థ

రైతుబజారు.. కట్టి వదిలేశారు

కల్లూరు పరిధిలోని గోవర్ధన్‌నగర్‌లో నిర్మించిన రైతుబజారు కొన్నేళ్లుగా ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ఈ ప్రాంగణమంతా పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా మారింది. నిర్మాణాలు శిథిలమవుతున్నాయి. సామగ్రిని దొంగలు ఎత్తుకెళ్తున్నారు. ఇది ప్రారంభం కాకపోవడంతో కల్లూరు ప్రాంత ప్రజలు నిత్యం వ్యయ ప్రయాసలకోర్చి సి.క్యాంపు లేదా వెంకటరమణకాలనీలోని రైతుబజార్‌లకు వెళ్లాల్సి వస్తోంది. – ఈనాడు, కర్నూలు

చీకటి మార్గం.. వెళ్లాలంటే భయం

కర్నూలు నగర శివారు కాలనీల్లో వీధిదీపాలు లేక రాత్రిళ్లు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని వంద అడుగుల రోడ్డులో చిమ్మచీకటి అలుముకుంటోంది. రోడ్డు పొడవునా స్తంభాలు ఉన్నా ఒక్క వీధిదీపం కూడా అమర్చలేదు. దీంతో రాత్రివేళ ఈ మార్గంలో ప్రయాణించే వారు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. – ఈనాడు, కర్నూలు

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సమ్మెలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ పీడీకి గురువారం సమ్మె నోటీసు అందజేసినట్లు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు పి.నిర్మల, జిల్లా అధ్యక్షురాలు బాలదుర్గమ్మ తెలపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో రవాణా రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పి.ఎస్.రాధాకృష్ణ పిలుపునిచ్చారు. నగరంలో గురువారం ఆయన రవాణా రంగ కార్మికులతో మాట్లాడారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కర్నూలు నుంచి విజయవాడకు ఇంటర్ సిటీ, ఎక్స్‌ప్రెస్ రైలును నడపాలని, మచిలీపట్నం రైలును పునరుద్ధరించాలని ఆవాజ్ కమిటీ, జమాతె ఇస్లామి హింద్ నాయకులు ఇక్బాల్‌హుస్సేన్, షరీఫ్, మునీర్‌అహ్మద్ డిమాండ్ చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లాలో ఉపాధి కల్పనకు అధికారులు చేపట్టిన చర్యలు శూన్యమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రంగప్ప విమర్శించారు. స్థానిక సంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా నుంచి సుమారు 10,500 మంది విద్యార్థులు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ: పౌర సరఫరాల సంస్థ హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలంటూ ఫిబ్రవరి 12 నుంచి సమ్మెలో పాల్గొంటున్నట్లు గురువారం జిల్లా మేనేజర్‌కు నోటీసు అందించినట్లు హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కృష్ణ తెలిపారు.

పెద్దపాడు (కల్లూరు గ్రామీణ) : రైతులు పంటపొలాలకు వెళ్లేందుకు సూరత్ హైవే అధికారులు దారి కల్పించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం కోరారు. ఏపీ రైతు సంఘం నాయకులు రైతులతో కలిసి గురువారం పెద్దపాడు వద్ద జాతీయ రహదారిని పరిశీలించారు.

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక కార్యాలయానికి వచ్చే ప్రజలతో వినయంగా వ్యవహరించాలని నగరపాలక మేనేజర్ చిన్నరాముడు సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ విభాగాన్ని పరిశీలించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అలంకరణలో బలభద్ర, సుభద్ర, జగన్నాథుడు

భక్తిశ్రద్ధలతో మాఘశుద్ధ ఏకాదశి పూజలు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : మాఘశుద్ధ ఏకాదశి పురస్కరించుకుని గురువారం కర్నూలులోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదాగోకులం, ఇస్కాన్ మందిరం, అయ్యప్ప ఆలయం, పాతబస్తీలోని రాంబొట్ల కోవెల, గణేశ్‌నగర్ సీతారామాంజనేయస్వామి ఆలయం, లలితాపీఠం, సత్యనారాయణస్వామి ఆలయాల్లో పూజలు చేసి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

● సంకల్‌బాగ్ హరిహర క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ముగింపును పురస్కరించుకుని తుంగభద్ర నదిలో

లలితాపీఠంలో పీఠాధిపతి గురు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పూజలు

భూదేవి శ్రీదేవి సహిత వేంకటేశ్వర స్వామివార్ల ఉత్సవ విగ్రహాలకు చక్రస్నానం నిర్వహించారు. బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు సందేల్ చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షుడు చెరువు వెంకటదుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

జనాభా లెక్కల సేకరణపై అవగాహన పెంచండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జనాభా లెక్కల సేకరణ-2027పై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం ఆయన 2027 జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం సన్నాహక ఏర్పాట్లపై కలెక్టర్ డా.ఎ.సిరి, జేసీ నూరుల్ ఖమర్‌తో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఫిబ్రవరి 3వ వారంలో ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు పతకం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కేరళలో జరుగుతున్న 46వ జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి ప్రతిభ చూపారు. 85 సంవత్సరాల విభాగం 400 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించినట్లు జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ సమాఖ్య సలహాదారు సురేందర్ తెలిపారు.

రామచంద్రారెడ్డి

ఉల్లి రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ఉల్లిపంట సాగు చేసిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం వెంటనే చెల్లించాలని సీపీఎం దేవనకొండ మండలం కార్యదర్శి బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు. ఉల్లిపంట సాగు చేయని వారి పేర్లతో బోగస్ జాబితా తయారు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని

ఆందోళన చేస్తున్న ఉల్లి రైతులు

కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం కర్నూలు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టర్ డా.సిరికి వినతిపత్రం అందజేశారు. దేవనకొండ మండలంలో రెవెన్యూ, వ్యవసాయశాఖల అధికారులు బోగస్ జాబితా తయారు చేసి అనర్హులకు పరిహారం వచ్చేలా చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో ఉల్లి రైతులు వకీలు రంగన్న, ప్రకాశ్‌రెడ్డి, హనుమంతు, కృష్టారెడ్డి, సురేంద్రబాబు, మల్లి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రోగి ప్రాణాల రక్షణనే వైద్యుల ధర్మం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : రోగి ప్రాణాల రక్షణే వైద్య వృత్తి ప్రధాన ధర్మమని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ పేర్కొన్నారు. కర్నూలు వైద్య కళాశాలలోని న్యూలెక్చరర్స్ గ్యాలరీలో గురువారం పీజీ, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులకు గుడ్ క్లినిక్, ల్యాబొరేటరీ ప్రాక్టీసెస్ ఎథిక్స్ అంశాలపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీ మెడికల్ కౌన్సిల్ ప్రతినిధి డాక్టర్ ప్రభాకరరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శుభప్రద, వైద్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శుభప్రద

పర్వేజ్.. విజయాల క్రేజ్

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : వెయిట్ లిఫ్టింగ్ క్రీడపై ఆసక్తితో శిక్షణ తీసుకుని పోటీల్లో రాణిస్తున్నాడు కర్నూలు యువకుడు పర్వేజ్. నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో వెయిట్‌లిఫ్టింగ్ శిక్షకుడు యుసుఫ్‌బాషా వద్ద మూడేళ్లుగా తర్ఫీదు పొందుతూ కఠోర సాధన చేస్తున్నాడు. పలు పోటీల్లో విజేతగా నిలిచి పతకాలు సొంతం చేసుకుని యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు.

● నగరంలోని ఎస్‌బీఐ కాలనీకి చెందిన షబనా, నజీర్‌బాషా దంపతుల కుమారుడు పర్వేజ్ ముషారఫ్. ఉస్మానియా కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఇతను వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటుతున్నాడు. ● 2024 డిసెంబరు 16న కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ఆర్‌యూ అనుబంధ కళాశాలల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో +110 కిలోల విభాగంలో స్వర్ణ పతకం సాధించాడు. ● 2025 జనవరిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో ఆర్‌యూకు ప్రాతినిధ్యం వహించాడు. ● 2025 డిసెంబరు 18న కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ఆర్‌యూ అనుబంధ కళాశాల వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో స్వర్ణ పతకం గెలుపొందాడు. ● ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లో జరిగిన దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో 16వ స్థానంలో నిలిచాడు. ● ఈనెల 25 నుంచి చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న జాతీయ స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్‌లో విభాగంలో ఆర్‌యూకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి. చిత్రంలో మల్లెల రాజశేఖర్

ఉర్దూ వర్సిటీ నిర్మాణం పునః ప్రారంభం నేడు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఓర్వకల్లు వద్ద గత తెదేపా ప్రభుత్వం చేపట్టిన డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం భవనాల నిర్మాణ పనులను ఈనెల 30న పునః ప్రారంభిస్తున్నట్లు రిజిస్ట్రార్ లోకనాథ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పునః ప్రారంభ పూజల్లో మంత్రి టీజీ భరత్‌తో పాటు కర్నూలు, నంద్యాల ఎంపీలు నాగరాజు, డా.బైరెడ్డి శబరి, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతున్నట్లు వెల్లడించారు.

పంట రుణాలు సులభంగా అందించండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : సహకార బ్యాంకుల ద్వారా రైతులకు పంట రుణాలు సులభంగా అందించాలని కలెక్టర్ డా.ఎ.సిరి బ్యాంకు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో కేడీసీసీ బ్యాంక్‌కు సంబంధించి జిల్లాస్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని గురువారం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. బ్యాంకు సీఈవో పి.రామాంజనేయులు, నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, జిల్లా సహకార అధికారి వెంకటకృష్ణ, చీఫ్ మేనేజర్ అపర్ణ, ఆప్కాబ్ మేనేజర్ రంగనాథ్, ప్యాక్స్ సీఈవోలు దేవకుమార్, హరినాథ్‌రెడ్డి, ఆరిఫ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

యూరియా దారి మళ్లింపుపై విచారణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గత ఖరీఫ్ సీజన్‌లో కౌతాళం మండలం నుంచి యూరియాను కర్ణాటక రాష్ట్రానికి దారి మళ్లించారని రామాంజనేయులు అనే వ్యక్తి గవర్నర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వ్యవసాయశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై రాష్ట్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి విచారణకు ఆదేశించారు. వ్యవసాయశాఖ అగ్రాణమి ఏడీఏ రాజశేఖర్‌ను విచారణాధికారిగా నియమించారు. ఆదోని ఏడీఏ బాలవర్ధిరాజు, మార్క్‌ఫెడ్ డీఎం రాజుతో కలిసి ఏడీఏ రాజశేఖర్ గురువారం కౌతాళం మండల వ్యవసాయాధికారి శేషాద్రిని విచారించారు. మార్క్‌ఫెడ్ నుంచి మండలంలోని రైతుసేవా కేంద్రాలకు సరఫరా చేసిన యూరియాను ఎంతమంది రైతుకు పంపిణీ చేశారు.. వారి వేలిముద్రలు స్వీకరించారా లేదా అని ఆరా తీశారు. విచారణకు ఫిర్యాదుదారు గైర్హాజరయ్యారు.

కాల్వబుగ్గ బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : కాల్వబుగ్గలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, తితిదే పాలక మండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్ పిలుపునిచ్చారు. కాల్వబుగ్గ ఆలయంలో గురువారం వారు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల నిర్వహణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం జరగకుండా చూడాలన్నారు. రథోత్సవం రోజున ప్రధాన రహదారి వెంట బారికేడ్లు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. కాల్వబుగ్గ ఆలయాన్ని రూ.3 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, రూ.45 లక్షలతో చేపట్టిన ప్రహరీ ఇప్పటికే పూర్తయిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు విద్యాసాగర్, ఈవో మద్దిలేటి, మండల తెదేపా అధ్యక్షుడు నాగిరెడ్డి, నాయకులు సుధాకరరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒరిగిన స్తంభాలు.. ఉరుముతున్న ప్రమాదాలు

☛ నగరంలో అస్తవ్యస్తంగా విద్యుత్తు సరఫరా వ్యవస్థ

పరిశీలన

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కర్నూలు నగరం అశోక్ నగర్ పరిధిలోని పాలకొట్టాల కాలనీలో ఈనెల 27 రెండు విద్యుత్తు స్తంభాలు రహదారిపై కూలిపోయాయి. ఆ సమయంలో ఆ దారిలో వెళ్తున్న బాలుడు త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఈ ఘటన జరిగాక కూడా విద్యుత్తు శాఖ అధికారులు అప్రమత్తం కాలేదు. నగరంలోని పలు కాలనీల్లో స్తంభాలు ఒరిగిపోయాయి. రహదారుల పక్కనే ప్రమాదకరంగా ఉన్నాయి. వీటి వల్ల ఎప్పుడే ముప్పు వాటిల్లుతుందోనని జనం భయం భయంగా రాకపోకలు సాగిస్తున్నారు.

మహాలక్ష్మినగర్‌లో ఉర్దూ గురుకుల పాఠశాల వద్ద..

కూలకముందే సరిచేయరూ..

● సంతోష్‌నగర్ పరిధిలోని మహాలక్ష్మినగర్, ఆటోనగర్, సోమప్పకాలనీ తదితర ప్రాంతాల్లో పలు స్తంభాలు ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి.● పాత కల్లూరు నుంచి దేవనగర్ వెళ్లే మార్గంలోనూ ఇదే పరిస్థితి. రహదారి వెంట ఏర్పాటు చేసిన స్తంభాల్లో కొన్ని ఒరిగిపోగా.. మరికొన్ని విరిగిపోయాయి.● కల్లూరు నుంచి దేవనగర్‌కు వెళ్లే దారిలోని వంతెనపై విద్యుత్తు స్తంభాలు నేల కూలే స్థితిలో ఉన్నాయి.●

ఆటోనగర్ సమీపంలో ఇలా వరుసగా వాలిపోయాయ్

వీకర్‌సెక్షన్ కాలనీ, ముజఫర్‌నగర్, షరీఫ్‌నగర్, చంద్రశేఖర్‌నగర్, సోమిశెట్టినగర్, జోహరాపురం ఇందిరమ్మకాలనీలో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ● విలీన గ్రామాలు, రూరల్ డివిజన్ పరిధిలోని పంచలింగాల, నిడ్జూరు రహదారి వెంట, ఈ.తాండ్రపాడు సమీపంలోని టీజీనగర్, వెంకాయపల్లి రస్తాలో పలు గ్రామాల్లో పదుల సంఖ్యలో కరెంటు పోళ్లు కూలే స్థితిలో ఉన్నాయి. ప్రమాదాలు జరగకముందే అధికారులు వీటిని బాగుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

జనబాటలో ఫిర్యాదుల వెల్లువ

కర్నూలు విద్యుత్తు డివిజన్‌లోని డీ1, డీ1, రూరల్ సెక్షన్ల పరిధిలో 18,100 నియంత్రికలు, 38 వేలకు పైగా స్తంభాలు ఉన్నాయి. మొత్తం 2,83,700 ఎల్‌టీ కనెక్షన్లు ఉన్నాయి. పలు కాలనీల్లో జనావాసాల మధ్యలో పలు స్తంభాలు ఒరిగిపోయి తీగల ఆధారంగా వేలాడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు చేపట్టిన కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో పలువురు ప్రజలు స్తంభాలు ఒరిగిపోయాయని ఫిర్యాదులు చేస్తున్నారు. చిన్న చిన్న సమస్యలు పరిష్కరిస్తున్నారే గాని.. స్తంభాలను సరిచేయడంపై దృష్టిపెట్టడం లేదని జనం విమర్శిస్తున్నారు.

వ్యక్తిగత శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఆర్ఈపీఎల్ ప్రాజెక్టు హెడ్ మదన్‌మోహన్ పేర్కొన్నారు. గురువారం ఆర్ఈపీఎల్ (రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్) ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీసీ లోకరాజు మాట్లాడుతూ రుతుక్రమంపై ఉన్న అపోహలను వీడి, శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో ఓంకార్‌యాదవ్, ఆర్ఈపీఎల్ రూట్ మేనేజర్ నరేశ్వరరెడ్డి, ఆపరేషన్ హెడ్ శ్రీనివాస్, రూట్ ఆఫీసర్ కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మదన్‌మోహన్

కుష్ఠువ్యాధి నిర్మూలనే ధ్యేయం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో కుష్ఠువ్యాధి నిర్మూలనే ధ్యేయంగా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో కుష్ఠువ్యాధిపై అవగాహన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను వైద్యాధికారులతో కలిసి కలెక్టర్ గురువారం ఆవిష్కరించారు. డీఎంహెచ్‌వో డా.భాస్కర్, డీసీహెచ్ఎస్ డా.జప్రుల్లా, డీఎన్ఎంవో డా.మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కర్నూలు 1st అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జిగారి కోర్టులో
E.P.No.102/2020 in L.A.O.P.802/1999
పి. రామకృష్ణమ్మ ...పిటిషనర్/వాది
V/s.
ఆర్.డి.ఓ.(ఎల్.ఏ.ఓ.)కర్నూలు ...రెస్పాండెంటు/ ప్రతివాది
వేలము ప్రకటన
పై అర్జీదారు కనపరచిన JDr నుండి తనకు రావలసిన EP క్లైమ్ అమౌంట్ 18,72,288/- రాబట్టుకొనుటకు JDr స్వాధీన అనుభవంలో గల చరాస్తిని కోర్టు ద్వారా జప్తి చేయించి, వేలమునకు తెచ్చియుంటున్నారు. సదరు వేలము 12-02-2026 తేదీన ఉదయం: 10.30 గంటలకు జరుగనున్నది. కావున సవాలుదారులు ఎవరైన సరే అధిక్యం సదరుకోర్టులో స్వయంగా హాజరై వేలము షరతులకులోనై వేలములో పాల్గొనవలసినదిగా ఈ వేలము ప్రకటనమూలంగా తెలియపరచడమైనది.
షెడ్యూలు
Movable Property of J.Dr.Kurnool. Revenue Divisional Officer, Sub Divisional Magistrate of Kurnool AP39CY0773
కోర్టువారి ఉత్తర్వుల మేరకు
తేదీ: 12.02.2026
G.Madhusudhana Reddy, Advocate
Kurnool. Cell: 94402 91373

ఈనాడు
మార్కాపురం
శుక్రవారం 30 జనవరి 2026

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో...
రేపు జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు

ఒంగోలు, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు జనవరి 31న (శనివారం) జరగనున్నాయి. ఒంగోలు నగరంలోని పేర్నమిట్ట సమీపంలోని ఈనాడు యూనిట్ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా ఒంగోలు, అద్దంకి, సింగరాయకొండ, కందుకూరు, కనిగిరి, మార్కాపురం, పొదిలి, దర్శి, యర్రగొండపాలెం, గిద్దలూరు పట్టణాల్లోని 27 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకు ఈనాడు యూనిట్ కార్యాలయానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

పట్టుపడితే ఫలితాలు పదిలం

- వసతిగృహ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
- ఉదయం, రాత్రి స్టడీ అవర్స్ నిర్వహణ

పేద విద్యార్థులు పదోతరగతిలో మంచి మార్కులు సాధించేందుకు అధికార యంత్రాంగం ప్రణాళిక రూపొందించింది. వసతి గృహాల్లో చదివే వారు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు ఎక్కువ మంది మంచి ర్యాంకులు దక్కించుకునేవిధంగా సాన పడుతున్నారు. -ఈనాడు, ఒంగోలు


దొనకొండ బాలుర వసతి గృహంలో స్టడీ అవర్స్‌లో విద్యార్థులు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 55 సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో వేయి మంది వరకు విద్యార్థులు పదో తరగతి పరీక్షకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే వారికి పరీక్షలు నిర్వహించి ఏ,బి,సి,డి గ్రేడ్లుగా విభజించారు. చదువులో బాగా వెనుకబడిన 'డి' గ్రేడ్‌లో ఉన్నవారు బి, సి, గ్రేడ్లలోకి వచ్చేలా, బి, సి, గ్రేడ్‌లో ఉన్న వారిని 'ఏ' గ్రేడ్‌కు తీసుకొచ్చేలా కసరత్తు చేస్తున్నారు. ప్రతి రోజు సాయంత్రం సబ్జెక్టు నిపుణులతో సందేహాలు నివృత్తి చేస్తున్నారు. రాత్రి పూట 10.30 గంటల వరకు, ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు చదివిస్తున్నారు. ఎంత వరకు చదివారనేది తెలుసుకునేవిధంగా పరీక్షలు నిర్వహించి మార్కులను ఎప్పటికప్పుడు వాళ్లకి తెలియజేసి సూచనలు చేస్తున్నారు. గతేడాది 550కుపైగా మార్కులు సాధించిన విద్యార్థులు 130 మంది వరకు ఉన్నారు. ఈ ఏడాది మంచి ర్యాంకులు సాధించేందుకు వసతి గృహాల వారీగా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.

కలెక్టర్ చొరవతో దత్తత

ఒక్కో వసతి గృహాన్ని ఒక్కో అధికారి దత్తత తీసుకునేవిధంగా కలెక్టర్ రాజాబాబు వాళ్లకి బాధ్యతలు అప్పగించారు. వీరు వసతి గృహంలో కనీస అవసరాలేమిటి, నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించడంతో పాటు విద్యార్థులకు ప్రేరణ కలిగించేందుకు సమావేశమవుతారు. ఏ వసతి గృహంలో విద్యార్థుల సామర్థ్యం ఎలా ఉంది.. అక్కడి పరిస్థితిపై ప్రతి రోజు దత్తత అధికారులతో, వార్డెన్లతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ఏ ఇబ్బంది తలెత్తకుండా వసతి గృహ అధికారులు అక్కడే ఉండి చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు జిల్లా పరిషత్తు అందించిన ఆంగ్లం, తెలుగు భాషల్లోని అన్ని సబ్జెక్టులకు సంబంధించిన విద్యాసామగ్రిని అందజేశారు.

మంచి ఉత్తీర్ణత సాధనే లక్ష్యం

సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల్లో విద్యార్థులకు ఏ ఇబ్బంది తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఏవైనా లోపాలు ఉంటే సరిచేస్తున్నాం. కలెక్టర్ ఆదేశాల మేరకు దత్తత అధికారులు వారంలో ఒక రోజు వసతిగృహానికి వచ్చి విద్యార్థులతో మమేకమవుతున్నారు. మంచి ఫలితాలు సాధిస్తామనే నమ్మకం ఉంది.

- లక్ష్మానాయక్, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి

సంచుల్లోనే ఎండబెడుతున్నారు!

కొనకనమిట్ల మండలంలోని మర్రిపాలెం సామాజిక నర్సరీలో బొప్పాయి, వేప, ఉసిరి, చింత తదితర జాతుల మొక్కలు వేలాదిగా సంచుల్లోనే ఎండిపోయి ఇలా దర్శనమిస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో నర్సరీ 2.30 లక్షల మొక్కలు పెంచారు. వాటి నిర్వహణ కోసం రూ.25లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. గణతంత్ర దినోత్సవం కోసమని 1000 మొక్కలు పంపిణీ చేయాలని చూస్తే కాలేదు. దీంతో మళ్లీ నర్సరీలో పడేశారు. తరువాత సక్రమంగా పంపిణీ చేయలేదు. నర్సరీ గడువు ముగియడంతో నిర్లక్ష్యంగా వదిలేశారు. ఈ విషయమై అటవీశాఖ సెక్షన్ అధికారి సక్రునాయక్ మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న మనిషి అనారోగ్యం కారణంగా సక్రమంగా నీరు మొక్కలకు అందించలేదన్నారు. - న్యూస్‌టుడే, కొనకనమిట్ల

పూర్తయింది విచారణ.. చర్యలకేదీ ఆచరణ?

- విద్యుత్తు శాఖలో అక్రమాల నిగ్గు తేల్చేందుకు అధికారులు మీనమేషాలు

గత వైకాపా పాలనలో విద్యుత్తుశాఖ చేపట్టిన రూ.కోట్ల విలువైన పనుల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిగినా ఇంతవరకు నిధుల రికవరీ చేపట్టలేదు. అప్పటి అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. 2023-24లో యర్రగొండపాలెం సబ్‌డివిజన్‌లో సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ సెమీ టర్న్‌కి కింద రూ.10 కోట్లతో చేపట్టిన పనుల్లో అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. వై.పాలెం, మురారిపల్లె, మల్లపాలెం, యండ్రపల్లె తదితర గ్రామాల్లో మొత్తం 481 పనులు చేపట్టగా, సగం పనులు చేపట్టి పెద్దమొత్తంలో బిల్లులు చేసుకున్నట్లు తీవ్ర ఆరోపణలున్నాయి. నిబంధనల ప్రకారం విద్యుత్తు స్తంభాల రవాణాకు గుత్తేదారు బిల్లులు చేసుకోకూడదు. వీటి తరలింపు నిమిత్తం రూ.47.71 లక్షల మేర బిల్లులు పొందారు. ఈ వ్యవహారం అప్పటి సీఎండీ పద్మజనార్ధన్‌రెడ్డి దృష్టికి వెళ్లడంతో నిధులు రికవరీ చేయాలని 2024, ఏప్రిల్ 30న నోటీసులు జారీ చేశారు. పనులపై ఏడాది కిందట విచారణ జరిపి రూ.లక్షల్లో అవకతవకలు జరిగినట్లు తేలింది. దీంతో గుత్తేదారు నుంచి నిధులు రికవరీ చెల్లించాలని ఆ శాఖ అధికారులు ఆదేశించినా ఇంతవరకు రికవరీ చేయలేదు. అవకతవకలకు పాల్పడిన ఓ అధికారితో పాటు మరికొంత మందిపై చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సెమీటర్న్‌కి పనులపై గతేడాది విచారణ జరిగిందని, నిధులు చెల్లించాలని గుత్తేదారుని ఆదేశించినా కోర్టును ఆశ్రయించడంతో బ్రేక్ పడినట్లు ఆయన వివరించారు. - న్యూస్‌టుడే, యర్రగొండపాలెం, పట్టణం

కన్నతల్లి, మాతృభాష రెండూ ఒక్కటే

బాలల ప్రపంచ తెలుగు మహాసభల లోగో ఆవిష్కరణలో మంత్రి సత్యకుమార్

జ్యోతి వెలిగిస్తున్న మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పక్కన గజల్ శ్రీనివాస్, పట్టాభిరామ్, తదితరులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: కన్నతల్లి, మాతృభాష రెండూ ఒక్కటేనని, మాతృభాషను మరిస్తే కన్నతల్లిని మరిచినట్లేనని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబరు 5, 6వ తేదీల్లో బాలల ప్రపంచ తెలుగు మహాసభలు జరగనున్న నేపథ్యంలో స్థానిక నెక్స్‌జెన్ పాఠశాలలో గురువారం ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతృభాష వారసత్వ సంపదని, సంస్కృతి, సంప్రదాయాలు ముడిపడి ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే మాతృ భాషపై మమకారం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ మాట్లాడుతూ భాషా సంస్కృతిని భవిష్యత్తుతరాలకు చేరవేసే బాధ్యత అందరిపై ఉందన్నారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ 16 ఏళ్ల వయసు లోపు పిల్లలతో మహాసభలు నిర్వహించాలనే ఆలోచన అభినందనీయమని, ఇందుకు ఒంగోలు వేదిక కావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డీఎంహెచ్‌వో డాక్టర్ డి.వెంకటేశ్వర్లు, నెక్స్‌జెన్ స్కూలు డైరెక్టర్లు డాక్టర్ కె.మురళీధర్‌రెడ్డి, శ్రీకాంత్, అరవింద, ప్రిన్సిపల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ముప్పు.. ట్యాంకర్లే దిక్కు!

- కనిగిరిలో నిలిచిపోయిన తాగునీటి పథకాలు
- వైకాపా నిర్వాకంతో వెంటాడుతున్న సమస్య

కాశిరెడ్డినగర్‌లో నిలిచి పోయిన ఇంటింటికి కుళాయి పథకం ట్యాంకు

కనిగిరిలో వేసవి జలాశయం నిర్మాణానికి గత తెదేపా ప్రభుత్వం రూ.200 కోట్లు మంజూరు చేయడంతో గుత్తేదారులు పనులు ప్రారంభించారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం నిర్మాణ పనులు నిలిపేసి దాని స్థానంలో సమగ్ర మంచినీటి సరఫరా పథకం కింద రూ. 103.97 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టింది. గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు మధ్యలోనే నిలిపేశారు. ఒక్కో వ్యక్తికి సగటున 130 లీటర్ల చొప్పున నీరందించాల్సి ఉండగా, 20 వార్డుల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. రానున్న వేసవిలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొననుంది. ప్రస్తుతం సరఫరా చేసే 160 ట్యాంకుల నీరు సరిపోయే పరిస్థితి కనిపించడంలేదు.

కనిగిరికి సమగ్ర మంచినీటి సరఫరా పథకం మంజూరు చేశాం. ఇంటింటికి కుళాయి వస్తేనే ఓటు అడగండని గత వైకాపా ప్రభుత్వం హడావుడితో ఆ పార్టీ నేతలు గుత్తేదారుల వద్ద కమీషన్లు దండుకుని శంకుస్థాపనలు చేశారు. గత పాలకుల మాయమాటలు నమ్మిన గుత్తేదారులు తాగునీటి పథకాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతరం బిల్లులందకపోవడంతో నిర్మాణాలు మధ్యలోనే నిలిపేశారు. అప్పటి వైకాపా నేతల మోసంతో కనిగిరి ప్రజలను తాగునీటి సమస్య వెంటాడుతోంది. ప్రతి రోజు ట్యాంకర్ల నీటికి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

- న్యూస్‌టుడే, కనిగిరి

ప్రారంభించని పనులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్బన్ వాటర్ సప్లై మేనేజ్‌మెంట్ పథకం కింద రూ.175 కోట్లు నిధులు మంజూరు చేసింది. టెండర్ల ప్రక్రియ పూర్తయినప్పటికీ ఇంతవరకు పనులు చేపట్టలేదు. స్థల సేకరణ పేరిట కాలయాపన చేస్తున్నారు. రానున్న వేసవిలో పట్టణంలో ప్రతి ఇంటి ముందు డ్రమ్ములు పెట్టుకుని ట్యాంకర్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయమై కమిషనర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ రానున్న 20 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని, వేసవి దృష్ట్యా అదనపు ట్యాంకర్లతో తాగునీరందిస్తామన్నారు.

జిల్లాలో 406 గ్రామపంచాయతీలు

- ఏప్రిల్ అనంతరం మరో 66 ఏర్పాటు

మార్కాపురం, న్యూస్‌టుడే: జిల్లాకు సంబంధించి గ్రామపంచాయతీల సంఖ్యను అధికారులు తేల్చారు. జిల్లాలోని 21 మండలాల్లో 406 గ్రామ పంచాయతీలున్నట్లు గుర్తించగా, కొత్తగా మరో 66 గ్రామపంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు వెళ్లాయి. మార్కాపురం మండలం గజ్జలకొండ గ్రామ పంచాయతీలో ఏడు గ్రామాలుండగా, దీనిని రెండుగా విభజించాలని ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు. చింతకుంట గ్రామ పంచాయతీలో చింతకుంట, ఎల్‌బీఎస్ నగర్, అయ్యవారిపల్లె, బడేఖాన్‌పేట గ్రామాలుండగా, బడేఖాన్‌పేట, అయ్యవారిపల్లె, ఎల్‌బీఎస్‌నగర్ గ్రామాలతో పంచాయతీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. తిప్పాయపాలెం, బిరుదులనరవ గ్రామాలను రెండు పంచాయతీలుగా మార్పు చేసేందుకు దరఖాస్తు చేశారు. దీంతో ఏప్రిల్ అనంతరం జిల్లాకు కొత్తగా మరో 66 గ్రామ పంచాయతీలు రానున్నాయి. ప్రస్తుతం జిల్లాలోని 21 మండలాల్లో 406 గ్రామ పంచాయతీలున్నట్లు డీపీవో వెంకటేశ్వర్లు తెలిపారు.

జేజేఎం పనుల్లో వేగం పెంచాలి: కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా చేసేందుకు పైపులైన్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం జిల్లా తాగునీరు-పారిశుద్ధ్య మిషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైతే క్షేత్రస్థాయిలో సంయుక్త పరిశీలన చేపట్టాలని సూచించారు. ఈ దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వారం రోజుల్లో పురోగతిని తెలియజేయాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్, జలవనరులు, విద్యుత్తు, రహదారులు, భవనాలశాఖల ఎస్ఈలు అశోక్, వరలక్ష్మి, కట్టా వెంకటేశ్వర్లు, రవినాయక్, జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ హర్ష వర్ధన్‌రాజు

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన : ఎస్పీ

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సూచించారు. ఒంగోలు నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఆయన కందుకూరు, మార్కాపురం సబ్ డివిజన్ల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలను ఇబ్బందులు గురి చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అసాంఘిక, చట్టవ్యతిరేక చర్యలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. రాత్రి వేళల్లో గస్తీని పెంచి నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులపై జరుగుతున్న నేరాలపై సత్వరం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఆలయాలు, మసీదులు, చర్చిల వద్ద భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేవిధంగా చూడాలన్నారు. స్కై ఐ(డ్రోన్) ద్వారా శివారు ప్రాంతాలపై నిఘా పెట్టి అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేయాలని ఆదేశించారు. సమావేశంలో మార్కాపురం, కందుకూరు డీఎస్పీలు నాగరాజు, సుబ్రహ్మణ్యం, ఎస్బీ డీఎస్పీ చిరంజీవి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అంత్యక్రియలు

స్వర్గీయ మేదరమెట్ల శంకరారెడ్డి గారు
Ex. PDCC బ్యాంక్ ఛైర్మన్, ప్రకాశం జిల్లా

మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మా భవితకు బాటలు వేసిన మాకు దైవసమానులైన మా తండ్రిగారైన స్వర్గీయ మేదరమెట్ల శంకరారెడ్డి గారు తేది: 29-01-2026 గురువారం స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
అంత్యక్రియలు: తేది: 30-01-2026 శుక్రవారం సాయంత్రం 3 గంటలకు ప్రకాశంజిల్లా ఉలవపాడు మండలం బద్దిపూడి గ్రామంలోని మా స్వగృహం నుండి అంతిమయాత్ర బయలుదేరి అంత్యక్రియలు జరుగును. కావున తెలియజేయడమైనది.

కుమారులు - కోడళ్లు
మేదరమెట్ల రాజశేఖర్‌రెడ్డి - శాలిని
డా॥ మేదరమెట్ల చంద్రశేఖర్‌రెడ్డి - హేమలత

గమనిక: ప్రజల సందర్శనార్ధం మేదరమెట్ల శంకరారెడ్డి గారి భౌతికకాయాన్ని మధ్యాహ్నం 11 గంటల వరకు ఒంగోలు భాగ్యనగర్ 2వ లైన్‌లోని మా స్వగృహం నందు ఉంచడమైనది.

కొలువు అంత సులువు కాదు!

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంజినీరింగ్‌లో అడుగుపెట్టినప్పటి నుంచే కసరత్తు చేస్తేనే గానీ కొలువులు దక్కడంలేదు. నాలుగేళ్లపాటు శ్రమించినవారే ప్రాంగణ ఎంపికల్లో అవకాశాలు దక్కించుకుంటున్నారు. క్రమపద్ధతిలో సన్నద్ధమైతే అది ఏమంత కష్టం కాదని నిపుణులు చెబుతున్నారు. - ఈనాడు, ఒంగోలు

- ఇంజినీరింగ్ తొలి ఏడాది నుంచి కసరత్తు అవసరం
- ఉద్యోగాలు దక్కుతుంది వారికే..

కంప్యూటర్ శిక్షణలో విద్యార్థులు

ప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో ఉద్యోగాల సంఖ్య తగ్గి పోటీ ఎక్కువైంది. కొలువులకు పోటీ తీవ్రంగా ఉండడంతో వడబోత ఎక్కువైంది. ఇటీవల జిల్లాలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో చివరి ఏడాది విద్యార్థులు కొద్ది మందే అవకాశాలు దక్కించుకున్నారు. అన్నింటా నైపుణ్యం ఉన్నవారినే ఉద్యోగాలు వరించాయి. రీజనింగ్, ఆప్టిట్యూడ్, లాజికల్ థింకింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, సీ, జావా, పైథాన్‌తో పాటు ఇతర కోర్సుల్లో పట్టు సాధించినవారే ఇంటర్వ్యూ సులువుగా ఎదుర్కొన్నారు. ఇంజినీరింగ్ తొలి ఏడాది నుంచి ఒక్కొక్కటిగా నేర్చుకుంటూ పట్టు పెంచుకుని చివరి ఏడాది ఇంటర్వ్యూ ఎలా ఎదుర్కోవాలో సన్నద్ధమై అనుకున్న లక్ష్యాన్ని సాధించారు.

అదనపు నైపుణ్యాలుంటేనే: విద్యార్థులకు ఇంజినీరింగ్ సిలబస్‌తో పాటు రోజు రెండు గంటల పాటు నైపుణ్యాలు పెంచుకునేవిధంగా శిక్షణ ఇస్తున్నారు. నిపుణుల ద్వారా ఆన్‌లైన్ శిక్షణ పొందుతున్నారు. కళాశాలల్లో జరిగే సెమినార్‌ల్లో నిపుణుల పాఠాలు వింటున్నారు. ఇంటర్న్‌షిప్‌లు చేయడంతోపాటు వివిధ సంస్థలు అందించే కంప్యూటర్ కోర్సులు అభ్యసిస్తున్నారు. ఉద్యోగ దరఖాస్తుల్లో తమ నైపుణ్యాలు పేర్కొనడంతో పాటు తాము ఎంత వరకు నేర్చుకున్నామన్నది నేర్పుగా వివరిస్తున్నారు. ఉద్యోగాలు సాధించిన పలువురి గురించి విచారిస్తే వారంతా నాలుగేళ్లపాటు నైపుణ్యాలు ఒడిసిపట్టడంతో కాన్ఫిడెంట్‌గా ఇంటర్వ్యూను ఎదుర్కోవడంతో కొలువు సాధన సులువవుతుంది.

రోజుకు నాలుగు గంటలు కష్టపడ్డా

ఇంజినీరింగ్ కోర్సు చదువుతూనే కళాశాలలో అదనపు తరగతులకు హాజరయ్యాను. రోజూ ఇంటికొచ్చిన తరువాత రెండు గంటలపాటు కష్టపడ్డాను. నాలుగేళ్ల కష్టానికి ఫలితంగా ఐటీసీ ఇన్ఫోటెక్‌లో ఉద్యోగం సాధించాను. ఏఐఎంఎల్, జావాలో ఇంటర్న్‌షిప్ చేశాను. చివరి సంవత్సరం ఇంటర్వ్యూకు సన్నద్ధం కావడంతో కొలువు సులువైంది.

- పి.శ్రీనివాస కల్యాణ్, ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం

భావవ్యక్తీకరణతోనే రాణించగలం

ఐటీసీ ఇన్ఫోటెక్‌లో ఉద్యోగం వచ్చింది. మొదటి నుంచి ఉద్యోగ సాధన లక్ష్యంగా సన్నద్ధమవుతూ వచ్చినందుకు పోటీని తట్టుకుని నిలబడ్డాను. భావ వ్యక్తీకరణ నైపుణ్యాల్లో చాలా మంది వెనుకబడుతున్నారు. ముందుగా మనం బాగా నేర్చుకుంటే ధైర్యంగా ఇంటర్వ్యూను ఎదుర్కొనవచ్చు.

- జె.మోదిత మానస, ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం

విద్యార్థుల నైపుణ్యాలకే పెద్దపీట

నైపుణ్యాలున్నవారికే కంపెనీలు పెద్దపీట వేస్తున్నాయి. సమస్యపై స్పందించి తక్కువ సమయంలో పరిష్కారం చూపగలిగేవారిని పలు విధాలుగా పరీక్షిస్తున్నాయి. క్రమ పద్ధతి ప్రకారం మొదటి ఏడాది నుంచి ఇవి నేర్చుకోవడం మొదలుపెడితే చివరి ఏడాదిలో ప్రయత్నిస్తే అలవోకగా ఉద్యోగం సాధించవచ్చు.

- డాక్టరు ఎన్.వి.రఘుబాబు, అధ్యాపకులు, రైజ్ కృష్ణసాయి ఇంజినీరింగ్ కళాశాల

(c) eenadu

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్టు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET

Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
CITY Chalapathi Institute of Technology
AUTONOMOUS
MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner ఈనాడు.నెట్
TV Partner ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు ఉత్సాహం క్రీడ

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	**మ్యాచ్-1:** సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	**మ్యాచ్-2:** రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణాతోపాటు, అనధికార యార్డులపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనధికార యార్డుల్లోని పరిస్థితి, వినియోగదారులకు ఇసుక రవాణా అవుతున్న తీరుపై ఆరా తీశారు. ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా ప్రభుత్వం సేకరించిన అభిప్రాయాల్లో అసంతృప్తి వ్యక్తం కావడానికి గల కారణాలపై చర్చించారు. అక్రమ రవాణా, బుకింగ్‌లో అక్రమాలు అరికట్టేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సదరు విషయాలను ట్రాక్ చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాహనదారులపై భారీ జరిమానాలు విధించాలని ఆదేశించారు. అనధికార యార్డులను ధ్వంసం చేయడంతోపాటు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గనులశాఖ అధికారి రాజశేఖర్‌తోపాటు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు రూ.14.34 కోట్ల రాయితీ మంజూరు

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు కలెక్టరేట్: స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం జరిగిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో పరిశ్రమలకు చెందిన పలు రాయితీలకు సంబంధించి 171 క్లెయిమ్‌లకు రూ.14.34 కోట్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ.. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. పీఎంఈజీపీ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు నిమిత్తం చేసిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించాలని ఆదేశించారు. ప్రతి కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తగా తయారు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని డీఆర్‌డీఏ, మెప్మా అధికారులను ఆదేశించారు. గుండ్లపల్లి గ్రోత్ సెంటర్‌లో పనిచేసే కార్మికుల కోసం బస్ షెల్టర్ నిర్మాణంతోపాటు, రోడ్లు, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ పీడీ నారాయణ, విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఎల్‌డీఎం రమేష్, డీఐసీ జీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

ఎన్నికైన నూతన కార్యవర్గం

మార్కాపురం, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటంలో అశువులు బాసిన వారి త్యాగాలు మరువలేనివని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు ఉసురుపాటి బ్రహ్మానాయుడు అన్నారు. గురువారం మార్కాపురంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఏబీఎంపాలెం నుంచి పూల సుబ్బయ్య శాంతిభవన్ వరకు ర్యాలీ చేశారు. అక్కడ జరిగిన కార్యక్రమంలో బ్రహ్మానాయుడు మాట్లాడుతూ వర్గీకరణ కోసం చేసిన పోరాటంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని, ఇది అందరి విజయం అన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మార్కాపురం జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎం.పీటర్, ఎన్.జయరాజ్, అధికార ప్రతినిధిగా దారివేముల రమేష్, కార్యదర్శిగా గోన మోహన్‌రావు, ఉపాధ్యక్షుడిగా భాస్కర్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా జి.రాణి తదితరులను ఎన్నుకున్నారు.

కనుల పండువగా శ్రీవారి రథోత్సవం

అలంకరణలో లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురంలోని రామిరెడ్డి కాలనీలో లక్ష్మీ పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి 19వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామి రథోత్సవం జరిగింది. ప్రధాన అర్చకుడు నరసింహాచారి స్వామి,అమ్మవార్లను శోభాయమానంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళల కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

స్వచ్ఛ రథం ఆపరేటర్లకు దరఖాస్తుల ఆహ్వానం

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లాలో స్వచ్ఛ రథం ఆపరేటర్ల ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో కోరారు. వెలిగండ్ల, పీసీపల్లి, సీఎస్‌పురం, హనుమంతునిపాడు, కనిగిరి, కొనకనమిట్ల, పొదిలి, అర్ధవీడు, బేస్తవారిపేట, కంభం, దోర్నాల, గిద్దలూరు, కొమరోలు, మార్కాపురం, పెద్దారవీడు, పుల్లలచెరువు, రాచర్ల, తర్లుపాడు, త్రిపురాంతకం, యర్రగొండపాలెం మండలాల్లో ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులకు కనీసం మూడేళ్ల పొడి చెత్త, స్క్రాప్ నిర్వహణలో అనుభవం కలిగి ఉండాలన్నారు. ఈ నెల 31 నుంచి వచ్చే నెల 7 వరకు దరఖాస్తులు అందజేయాలని కోరారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 143, రిటైల్ లైవ్ - 170, చికెన్ విత్ స్కిన్ - 247, చికెన్ స్కిన్‌లెస్- 281

జగన్ రాజకీయ సమాధిని తానే కట్టుకుంటున్నారు

❖ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: అసత్య ఆరోపణలతో ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి తన రాజకీయ సమాధిని తానే నిర్మించుకుంటున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. గురువారం ఒంగోలులో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణలను ప్రస్తావించగా.. దానిపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విచారణ కమిటీని నియమించారని, వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత జగన్ ఇద్దరి మధ్య వ్యక్తిగత విషయాన్ని కూటమి ప్రభుత్వానికి రుద్దే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయనకిది మహాపాపంలాగా కనిపిస్తుందన్నారు. నకిలీ మద్యం ఏరులై పారించడం వల్ల లివర్, కిడ్నీలు పాడై వందల మంది చనిపోతే పాపం అనిపించలేదా అని ప్రశ్నించారు. సొంత బాబాయిని గొడ్డలితో నరికించి చంపి, గుండెపోటుగా చిత్రీకరించడం, ఆమె కుమార్తె దోషులని చెప్పడం పాపం కాదా అని నిలదీశారు. ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యత విస్మరించి, అసెంబ్లీ ముఖం చూడకుండా అప్పుడప్పుడూ విజిటింగ్ పొలిటీషియన్‌గా మీడియా ముందుకొచ్చి బురద జల్లే పనులు చేస్తున్నారన్నాని ఎద్దేవా చేశారు. కదిరిలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో దురదృష్టవశాత్తూ ప్రసవ సమయంలో మహిళ చనిపోతే, విచారణ జరిపి సదరు ఆసుపత్రిని మూయించామని తెలిపారు. సంఘటన జరిగిన ఒకటిన్నర రోజుల తరువాత జగన్ వచ్చి అది ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగినట్లు ఆరోపణలు చేయడం, ముఖ్యమంత్రిపై బురద చల్లడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వంలో తప్పులుంటే బాధ్యతగల నాయకుడిగా అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు.

ఎస్సై తీరుపై ఎస్పీకి తహసీల్దారు ఫిర్యాదు!

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: పీసీపల్లి ఎస్సై జి.కోటయ్య వ్యవహార శైలిపై తహసీల్దారు సీహెచ్.ఉష జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. బట్టుపల్లి రెవెన్యూ దస్త్రాలు మాయంపై ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదని... పలు అంశాల్లో నిందితులకు సంబంధించి సరైన ఆధారాలు సమర్పించకుండా బైండోవర్ చేయాలని కోరుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. తాను విధుల్లో చేరకముందు ఓ వీఆర్వో చేసిన తప్పిదాల్లో తన పేరును ప్రస్తావిస్తున్నారని.. భూవివాదాలు, రెవెన్యూ అంశాల్లో తలదూర్చుతున్నారని వివరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయనను జిల్లా పోలీసు కార్యాలయానికి పిలిచి వివరణ కోరినట్లు తెలిసింది.

పొలం ఆన్‌లైన్ పేరిట భారీ మోసం

❖ పోలీసుల అదుపులో నలుగురు నిందితులు

అర్ధవీడు, న్యూస్‌టుడే: పొలం ఆన్‌లైన్ చేస్తామంటూ భారీగా నగదు వసూలు చేసిన ఉదంతంలో నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అర్ధవీడులో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలుకు చెందిన ఓ వ్యక్తి పాపినేనిపల్లికి చెందిన నలుగురు రైతుల నుంచి సుమారు 250 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. వీటిని ఆన్‌లైన్ చేస్తామంటూ గుంటూరుకు చెందిన ఓ వ్యక్తి రూ.1.10 కోట్లకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆన్‌లైన్ చేశామంటూ కొనుగోలుదారుకు నకిలీ పత్రాలు సమర్పించారు. రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లో పరిశీలించగా అవి నకిలీవిగా తేలింది. మోసపోయినట్లు గుర్తించిన కొనుగోలుదారు... జిల్లా పోలీసు అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ విషయమై అర్ధవీడు స్టేషన్‌లో తాజాగా కేసు నమోదైంది. దర్యాప్తు చేసిన పోలీసులు గుంటూరు పరిసర ప్రాంతాలకు చెందిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

ఫోర్జరీ సంతకంతో స్థలం కబ్జా

❖ ఫిర్యాదు చేసినా కదలని అధికారులు

అర్ధవీడు, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి విలువైన స్థలాన్ని కొల్లగొట్టారు. అయ్యవారిపల్లి పంచాయతీ కొత్తూరులో చోటుచేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వెంకటలక్ష్మమ్మకు సర్వే నంబరు 50లో మూడు సెంట్ల గ్రామకంఠంలో నివాస స్థలం ఉంది. ఓ వ్యక్తి పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి 2017లో తప్పుడు ధ్రువపత్రం సృష్టించారు. స్థలాన్ని తన పేరిట రిజిస్టర్ చేసుకున్నాడు. ఈ వ్యవహారం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు. తాజాగా గ్రామంలో చేపట్టిన స్వామిత్వ సర్వేలో విషయం వెలుగు చూడడంతో... అప్పటి కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. అది తన సంతకం కాదని ఆయన అధికారికంగా ధ్రువీకరించారు. దీంతో అర్ధవీడు పోలీసులకు, కంభం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులకు బాధితురాలు ఫిర్యాదు చేశారు. రోజులు కావస్తున్నా ఎటువంటి చర్యలు లేకపోవడంతో ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులైనా స్పందించి న్యాయం చేయాలని వేడుకొంటున్నారు.

కాలితే మిగిలేది బుగ్గే

❖ బ్యారన్లకు బీమా ఎంతో అవసరం

కాలుతున్న బ్యారన్‌లో మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

న్యూస్‌టుడే, పొదిలి

పొగాకు రైతులకు మార్కెట్లో ధరలే కాదు పంట చేతికి దక్కడం అగ్ని పరీక్షగా మారింది. ప్రకృతి వైపరీత్యాలను అధిగమించినా ఆకు కాల్పు సమయంలో చిన్నపాటి పొరపాట్లతో భారీగా నష్టపోతున్నారు.

జిల్లాలో 32 వేల మంది పొగాకు రైతులు, సుమారు 25 వేల బ్యారన్లు ఉన్నాయి. ప్రస్తుతం ముమ్మరంగా క్యూరింగ్ జరుగుతోంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా బ్యారన్ కాలిబూడిదవుతుంది. ఏటా సరాసరిన 40 నుంచి 50 బ్యారన్లకు పైగా అగ్నికి ఆహుతవుతుండగా లక్షల రూపాయలు విలువ చేసే పంట, సామగ్రి కాలిపోతుంది. దీంతో నష్టంతో పాటు మిగిలిన ఆకు కాల్పునకు ఆటంకం కలుగుతుంది. ఎక్కువ మంది రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటారు. వారు బ్యారన్‌కు బీమా చేయించడం లేదు. అనుకోని సంఘటన జరిగినప్పుడు వారు భారీగా నష్టపోవాల్సి వస్తోంది. పొదిలి వేలం కేంద్రంలో ఐదు వేల మంది రైతులు ఉంటే వారిలో 300 మంది మాత్రమే బ్యారన్లకు బీమా చేయించుకున్నట్లు అధికారులు చెప్పారు. రైతులు చైతన్యవంతులైతే నష్టపోయినప్పుడు పరిహారం పొందడానికి అవకాశం ఉంటుంది.

ఇటీవల సంఘటనలు

పొదిలి మండలం రామాపురంలో ఓ రైతు బ్యారన్ కాలిపోయి రూ.5 లక్షల మేర నష్టపోయాడు. నాగులుప్పలపాడు మండలంలో ఓ మహిళా రైతు బ్యారన్‌లో కర్రలు గొట్టాలపై జారి పడి ఒక్కసారిగా మంటలు చెలరేగి నష్టం జరిగింది.

ప్రతి రైతు ముందుకు రావాలి



పొగాకు బ్యారన్ లైసెన్సు నవీకరణ సమయంలోనే బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు చెబుతున్నాం. పొదిలి, కనిగిరి ప్రాంతంలో ఎక్కువ మంది ఆసక్తి చూపడం లేదు బయట బీమా కంపెనీల దగ్గరైనా చేయించుకోవచ్చు. ప్రీమియం తక్కువే ఉంటుంది. **– గిరిరాజ్‌కుమార్, వేలం కేంద్రం నిర్వహణాధికారి, పొదిలి**

గజల్ శ్రీనివాస్‌కు అక్కినేని పురస్కారం

గజల్ శ్రీనివాస్‌కు అవార్డు అందజేస్తున్న మండవ మురళీకృష్ణ, సీతారామయ్య తదితరులు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గజల్ శ్రీనివాస్ గజల్ గానం శ్రోతలను మంత్రముగ్ధులను చేసింది. అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు నగరంలోని సీవీఎన్ రీడింగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సంగీత విభావరిలో ఆలపించిన పలు గేయాలు ఆకట్టుకున్నాయి. భార్యపై పాడిన గజల్ ప్రేమ తత్వాన్ని తెలియజేయగా, మనిషి మరణం మీద పాడిన గజల్ ప్రేక్షకుల్ని కన్నీటి పర్యంతం చేసింది. నాన్నపై పాడిన గజల్ శ్రోతలను ఆలోచింపజేసింది. మానవతా విలువలు, వ్యక్తిత్వ వికాసం, భాషా సౌందర్యం కలగలిపి గజల్స్ వినిపించారు. ఈ సందర్భంగా ఆయనకు అక్కినేని నాగేశ్వరరావు 2026 అవార్డును పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, నెక్ట్స్‌జన్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కె. మురళీధర్ రెడ్డి, కాకతీయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ, భద్రీనారాయణ తదితరుల చేతుల మీదుగా ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కళ్లగుంట కృష్ణయ్య, పొన్నూరు వెంకట శ్రీనివాసులు, యత్తపు కొండారెడ్డి, సీహెచ్ లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని దుర్మరణం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చదలవాడ వద్ద గురువారం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొరిశపాడు మండలం పమిడిపాడుకు చెందిన సుబ్బారావు(51), చదలవాడ వద్ద ఒంగోలు వెళ్లడానికి ఆర్టీసీ బస్సు ఎక్కేందుకు 216వ జాతీయ రహదారిని దాటుతున్నాడు. ఈ క్రమంలో చీరాల నుంచి ఒంగోలు వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. తలకు తీవ్రగాయమైన సుబ్బారావును 108 వాహనంలో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు కుమారుడు సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రజియా సుల్తానా తెలిపారు.

చెరువులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

కంభం: ఈ నెల 25న కంభం చెరువులో ఈతకు వెళ్లి గల్లంతైన కాటమాల అశోక్‌కుమార్ (39) మృతి చెందారు. పోలీసులు డ్రోన్ సాయంతో గాలింపు చేపట్టి గురువారం ఆయన మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు. మృతుడు బేస్తవారపేట మండలం పందిళ్లపల్లి టోల్ ప్లాజా వద్ద సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య అంకమ్మ, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకృష్ణారెడ్డి తెలిపారు.

పరివర్తకాల దొంగల ముఠా అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

కనిగిరి, న్యూస్‌టుడే: విద్యుత్తు పరివర్తకాలను ధ్వంసం చేసి రాగి తీగలను చోరీ చేస్తున్న దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. కనిగిరి స్టేషన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ వివరాలు వెల్లడించారు. కనిగిరి పట్టణానికి చెందిన నాగులూరి అంకబాబు, దుర్గాప్రసాద్, సీఎస్‌పురం గ్రామానికి చెందిన నల్లగట్ల వెంకటనారాయణ ముఠాగా ఏర్పడి... ఉదయం వేళ రెక్కీ నిర్వహించి ఎక్కడెక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నదీ గుర్తిస్తున్నారు. రాత్రి వేళ ఆయా ప్రాంతాలకు సరఫరా నిలిపేసి పరివర్తకాలను ధ్వంసం చేసి... వాటిలోని రాగి, అల్యూమినియం తీగలను అపహరించి విక్రయిస్తున్నారు. అలా హనుమంతునిపాడు మండలంలోని హాజీపురం, మిట్టపాలెంలో రెండు; కనిగిరి మండలం పేరంగుడిపల్లి, శ్రీరంగాపురం, కాశీపురం, పొగాకు బోర్డు గొర్రెల మండి వద్ద, కొత్తూరు, తక్కెళ్లపాడు పొలాల్లో తొమ్మిది; సీఎస్‌పురం పొలాల్లో రెండు... మొత్తం 13 ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టారు. ఇలా సేకరించిన 155 కిలోల రాగి తీగలను కనిగిరి పట్టణంలోని షేక్ మస్తాన్ బాషా అనే వ్యాపారికి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. సొత్తుతో పాటు, చోరీకి వినియోగిస్తున్న పరికరాలు, ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. తీగల విలువ రూ.1,51,600 ఉంటుందని తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్టు చేసిన హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావును ప్రత్యేకంగా అభినందించారు. సీఐ యు.శ్రీనివాసరావు, ఎస్‌హెచ్‌వో కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ శంకరారెడ్డి మృతి

ఒంగోలు, అద్దంకి, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (పీడీసీసీ) మాజీ ఛైర్మన్ మేదరమెట్ల **శంకరారెడ్డి(82),** గురువారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆయన ఒంగోలు నగరంలోని రమేష్ ఆస్టర్ ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందారు. శంకరారెడ్డి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. 2005 నుంచి 2013 వరకు పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్‌గా సేవలందించారు. శింగరకొండ శ్రీప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. శంకరారెడ్డి భౌతిక కాయాన్ని ఆయన నివాసమైన భాగ్యనగర్ రెండో లైన్లో ఉంచారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: బాలికపై లైంగికదాడి చేసినట్లు నమోదైన కేసులో నిందితుడు సింగరాయకొండ మండలం మూలగుంటపాడుకు చెందిన కె.హరికి ఒంగోలు పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.శైలజ 20 ఏళ్ల జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం. . నిందితుడు 2019 జనవరి 14న ఇంటి వద్ద ఆడుకుంటున్న బాలికను మిద్దెపైకి తీసుకెళ్లి లైంగిక దాడి చేశాడని బాధితురాలి తల్లిదండ్రులు సింగరాయకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితునిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. విచారించిన జడ్జి నిందితునిపై నేరం రుజువైనందున 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించారు. బాలికకు ప్రభుత్వ పరంగా రూ. 3 లక్షలు అందించే ప్రక్రియ చేపట్టాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థకు సూచించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు. కేసు నమోదు మొదలు విచారణ అనంతరం కోర్టు తీర్పు వెలువడే వరకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

BUSINESS OFFER

MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంఛైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ ఫుల్‌సపోర్టు. 20yrs, W.W.I- H.Y.D 9908743603

REAL ESTATE

PLOT FOR SALE

మార్కాపురం, కొడిచేడు, వినుకొండ సమీపంలో 100 గజాలు (2 సెంట్లు) ఇంటి స్థలం కేవలం Rs. 99,999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

TO LET

WANTED

ఒంగోలు పరిసరప్రాంతాలలో 1000 చ||అ||ల విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ షెడ్ కావాలి. 42HP మోటర్ సపోర్ట్ ఉండాలి సంబంధితవారు సంప్ర: 93914 44378, 72077 70372.

JOBS

రాయల్‌మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు నందు పని చేయుటకు అనుభవం కల్గిన Opthalmology Doctors, డ్యూటీ డాక్టర్, మేల్/ఫీమేల్ నర్సింగ్ స్టాఫ్, OT అసిస్టెంట్, PRO కావలెను. ✆ 9618800333, 9618460006.

కేర్‌టేకర్ మహిళా కావలెను, కందుకూరు, ఒంగోలు జిల్లా. contact: 9398058081.

111గజాలు 1లక్షకే మార్కెటింగ్ లీడర్స్ M/F కావలెను. నెలకు 30-50K సంపాదించుకునే అవకాశం. LIC ఏజెంట్స్ రిటైర్డ్ టీచర్స్, గృహిణులు & ఫ్రెషర్స్. సంప్ర|| ✆ 88868 99212.

ఒంగోలులోని స్నేహ కాంప్లెక్స్‌లో/ Old Bypass ప్రముఖ అక్వా కంపెనీలో పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్, కార్ డ్రైవర్లు కావలెను. ✆ 97032 27878

EENADU ఈc CLASSIFIEDS అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కనిగిరి

•కనిగిరి •గిద్దలూరు

ఆక్రమణల తొలగింపునకు చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేట తహసీల్దారు కార్యాలయానికి వెళ్లే దారిలో... మండల పరిషత్ కార్యాలయం ప్రహరీని ఆనుకుని ఉన్న కాలువను కప్పేసి రేకుల షెడ్లు, నివాసాలు ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్తు అధికారులు సైతం వీటికి మీటరు కనెక్షన్లు ఇస్తున్నారు. ఈ విషయమై 'కాలువ కప్పేసి.. రోడ్డుపై నిర్మాణాలు' శీర్షికన 'ఈనాడు'లో గురువారం ప్రచురితమైన కథనానికి తహసీల్దారు జితేంద్రకుమార్, పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి స్పందించారు. ఆక్రమణలను పరిశీలించారు. ఆక్రమణదారులను కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. మూడు రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించాలని... లేనిపక్షంలో పోలీసుల సమక్షంలో తామే తొలగిస్తామని హెచ్చరించారు.

2న కోలాటం, భజన పోటీలు

రాచర్ల, న్యూస్‌టుడే: చిన్నయ్యసామి జెండా మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆకవీడులో వచ్చే నెల 2న కోలాటం, భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆయా పోటీల్లో గెలుపొందిన తొలి మూడు జట్లకు నగదు బహుమతులు ఉంటాయని చెప్పారు. ఆసక్తిగల బృందాలు 83091 66244, 63007 41102 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నేడు ఉద్యోగ మేళా

కంభం: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నెల 30న కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ తెలిపారు. ఇంటర్, డిగ్రీ చదివిన వారు అర్హులని... సుమారు పది కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారని చెప్పారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డుపైనే నిలిపి... అవస్థలు మిగిల్చి!

కనిగిరి పట్టణంలోని బొడ్డు చావిడి సెంటర్, రామాలయం వీధి, కొట్లబజారు తదితర ప్రాంతాల్లో రహదారులపైనే వాహనాలు నిలపడం, లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తుండడంతో నిత్యం ట్రాఫిక్ చిక్కులు తలెత్తుతున్నాయి. ఈ మార్గాల్లోనే మున్సిపల్ కార్యాలయం, వైద్యశాలలు, పాఠశాలలు ఉండడంతో... విద్యార్థులు, వివిధ పనుల నిమిత్తం ఇటుగా రాకపోకలు సాగించే వారు నానా అవస్థలు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఉంటున్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు కొందరు దుకాణదారులు సైతం రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పోలీసులు స్పందించి... తగిన చర్యలు తీసుకోవడంతో పాటు కీలకమార్గాల్లో అనధికారిక పార్కింగ్‌ను నియంత్రించాలని పట్టణవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కనిగిరి**

నాడు - నేడు... మారని తీరును చూడు

విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్నా ప్రభుత్వ బడుల్లో నాడు-నేడు పనులు పూర్తికాక సమస్యలు తలెత్తుతున్నాయి. కనిగిరి పట్టణం, మండలంలో మొత్తంగా 91 ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 20 ఉన్నత పాఠశాలలున్నాయి. ఆదర్శ, కస్తూర్బా విద్యాలయాలు అదనం. వీటిలో పది వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు కింద తొలి దశలో 35, రెండో విడతలో మరో 31 బడులను ఎంపిక చేశారు. రెండో దశలో ఎక్కడా పనులు పూర్తి కాలేదు. దీంతో వసతుల కల్పన మాట అటుంచితే... అసంపూర్తి పనులతో మరిన్ని చిక్కులు తలెత్తాయి. ప్రధానంగా గదుల కొరత, నీటి సమస్య వేధిస్తోంది. పేరుకు ఆర్వో ప్లాంట్లు ఉన్నా వినియోగంలో లేవు. చాలాచోట్ల మరుగుదొడ్లు లేవు. కూటమి ప్రభుత్వం వచ్చాక 'మన బడి... మన భవిష్యత్తు' పేరిట కొన్ని సౌకర్యాలు కల్పించినా పాత సమస్యలు అలానే ఉండిపోయాయి. ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. **న్యూస్‌టుడే, కనిగిరి.**

ఐసీడీఎస్... వసతులు తూచ్!

బేస్తవారపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సరిపడా వసతులు లేక శిక్షణ, ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలో బేస్తవారపేట, కంభం, అర్ధవీడు మండలాలున్నాయి. మొత్తం ఎనిమిది సెక్టార్లు... 199 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 189 మంది కార్యకర్తలు పనిచేస్తున్నారు. వీరికి పోషణ్ ట్రాకర్, బాల సంజీవినీ, ఫేస్ క్యాప్చర్ యాప్‌లతో పాటు... చిన్నారుల పూర్వ ప్రాథమిక విద్య, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య పరీక్షలు, గర్భిణులు, బాలింతలకు సంబంధించిన అంశాలపై ప్రతి నెలా సెక్టార్ సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తుంటారు. వీటి నిర్వహణకు సరిపడా స్థలం లేక... కార్యాలయం ఆవరణ, మండల పరిషత్ ప్రాంగణంలోని ఓపెన్ ఆడిటోరియంను ఆశ్రయించాల్సి వస్తుండడంతో చిక్కులు తప్పడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బేస్తవారపేట**

తిరుమల లడ్డూ కల్తీ వైకాపా పాపమే

కనిగిరి, న్యూస్‌టుడే: భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదాన్ని సైతం... వైకాపా పాలనలో కల్తీ చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని తెదేపా నాయకులు విమర్శించారు. ఈ మేరకు కనిగిరి పట్టణంలోని అభయాంజనేయస్వామి దేవస్థానంలో గురువారం... సంప్రోక్షణతో ఆలయాన్ని శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర నాయకుడు రాచమల్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... వైకాపా అయిదేళ్ల పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా చేసిందని విమర్శించారు. దీనినే లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించినట్లు నిర్ధారణ అయినా... వైకాపా నాయకులు తప్పు జరగలేదనడం సిగ్గు చేటన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారికి భవిష్యత్తులో గుణపాఠం తప్పదన్నారు. తెదేపా నాయకులు మనోహరరావు, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ రెహ్మాన్, చింతలపూడి తిరుపాల్, వాజిదాబేగం, ఫిరోజ్, తులసి, స్వప్న, దొరసాని, పార్వతి, జక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

☛ పరిహారంగా ఆలయ శుద్ధి చేపట్టిన తెదేపా శ్రేణులు

అభయాంజనేయస్వామి ఆలయాన్ని శుభ్రం చేస్తున్న తెలుగు మహిళలు

గ్రూప్-2లో మెరిశారు

బేస్తవారపేట మండలం ఎంపీ చెరువు గ్రామానికి ఇద్దరు అభ్యర్థులు గ్రూప్-2 కొలువులు సాధించారు. ప్రస్తుతం ఏపీ సచివాలయం నిధి భవన్‌లో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న **సూరం వీరప్రతాప్‌రెడ్డి...** ఆ కొలువుతో ఆగిపోకుండా గ్రూప్స్‌కు సిద్ధమయ్యారు. తాజా ఫలితాల్లో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. తల్లిదండ్రులు వెంకటేశ్వరరెడ్డి, రమణమ్మ. వీరిది వ్యవసాయ కుటుంబం.

● ఇదే గ్రామానికి చెందిన **రాచకొండ వెంకట కుమార్** సైతం ఏఎస్‌వోగా కొలువు సాధించారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో బీటెక్ పూర్తి చేసి... పోటీ పరీక్షలకు సిద్ధమై విజయం సాధించారు. తండ్రి వెంకటేశ్వర్లు విశ్రాంత జవాన్ కాగా.. తల్లి రమణమ్మ గృహిణి.

● వెలిగండ్ల మండలం మోటుపల్లికి చెందిన **గాలి రామకృష్ణారెడ్డి** మున్సిపల్ కమిషనర్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం మంగళగిరిలోని చేనేత జౌళి శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నతోద్యోగం సాధించాలన్న లక్ష్యంతో సిద్ధమై గ్రూప్స్ కొలువు సాధించారు. తండ్రి తిరుపతిరెడ్డి గ్రామ సర్పంచి కాగా... తల్లి మహాలక్ష్మమ్మ గృహిణి. వారి ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమని రామకృష్ణారెడ్డి తెలిపారు.

లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండు

గిద్దలూరు పట్టణం: కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు ఎన్.లక్ష్మీదేవి డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జాతీయ స్థాయి సమ్మెకు సంబంధించి ఎంఈవో కార్యాలయంలో నోటీసు అందజేశారు. ప్రతి కార్మికుడికి కనీస వేతనం అమలు చేయాలని, పని భద్రత కల్పించాలని కోరారు. సంఘం నాయకులు కె.నరసమ్మ, అనిత, దేవి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా వంద రోజుల ప్రణాళిక అమలు

వెలిగండ్ల, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని మార్కాపురం డిప్యూటీ డీఈవో మామిళ్లపల్లి శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. గుడిపాటిపల్లి కేజీబీవీ... కేఎంఎస్ ఉన్నత పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. ఏడు, పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. రూపక మూల్యాంకనం, ఎఫ్ఏ-4 సిలబస్‌ను వెంటనే పూర్తి చేయాలన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తిచేసి బ్రిడ్జి కోర్సు నిర్వహించాలన్నారు. గ్రంథాలయ పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులు ఇక్కడి పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంఈవో దేవిరెడ్డి రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, కరస్పాండెంట్ శ్యామ్యూల్ మృత్యుంజయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో శ్రీనివాసులరెడ్డి

విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ

అర్థవీడు, న్యూస్‌టుడే: అర్థవీడు కస్తూర్బా విద్యాలయం పదో తరగతి విద్యార్థులకు చిన్ని ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం అభ్యసన సామగ్రి పంపిణీ చేశారు. పాపినేనిపల్లికి చెందిన విద్యుత్తు లైన్‌మెన్ దూదేకుల బాషా ఆర్థికసాయంతో సుమారు 45 మంది బాలికలకు వీటిని అందజేశారు. సొసైటీ అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రిన్సిపల్ మాలతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారంపై దృష్టి

అర్థవీడు, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి పేర్కొన్నారు. అర్థవీడు తహసీల్దారు కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. రెవెన్యూ అధికారుల, సిబ్బందితో సమావేశమయ్యారు. రీసర్వే జరుగుతున్న గ్రామాల వివరాలు తెలుసుకున్నారు. సర్వేలో సమస్యలుంటే రైతుల సమక్షంలోనే పరిష్కరించాలన్నారు. వెబ్‌ల్యాండ్‌లోని 'ఇతరుల సమస్య'కు త్వరలోనే పరిష్కారం లభిస్తుందన్నారు. తహసీల్దారు నాగార్జునరెడ్డి, రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

వివాదాలకు తావులేకుండా.: సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: రెవెన్యూ గ్రామాల్లో 'ఇతరుల' కింద పట్టా భూములు ఉంటే సమస్యను సరిచేసి కంప్యూటరీకరించాలని కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి తెలిపారు. వీఆర్వోలు, సిబ్బందితో తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రెవెన్యూ గ్రామాల వారీగా ఇతరుల కింద ఉన్న భూముల వివరాలు గుర్తించి... దస్త్రాల పరిశీలన అనంతరం హక్కుదారులకు ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. ఎక్కడా వివాదాలకు తావులేకుండా ఈ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఉప తహసీల్దారు కేవీ ప్రసాద్, ఆర్ఐ ఎం.సురేష్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి అడుగులు

● బల్లిపల్లిలో స్థలం చదును పనులు

న్యూస్‌టుడే - కనిగిరి

గుంతలు పూడ్చి చదును చేసిన స్థలం

కనిగిరి మండలం బల్లిపల్లిలో ట్రిపుల్ ఐటీ భవన నిర్మాణాలకు అడుగులు పడుతున్నాయి. ఆ మేరకు భూమి చదును, జంగిల్ క్లియరెన్స్, ప్రహరీ, వసతి నిర్మాణాలకు సంబంధించి సర్వే పనులు వేగవంతమయ్యాయి. ఇవి కొలిక్కి వస్తే సొంత వసతి కోసం పదేళ్లుగా ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పడుతున్న కష్టాలు తీరతాయి.

అన్ని విధాలా అనుకూలం..

గత వైకాపా ప్రభుత్వం హడావుడి చేసినా ట్రిపుల్ ఐటీ నిర్మాణం పనులు చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించింది. బల్లిపల్లి వద్ద 250 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించింది. పది రోజుల క్రితం ట్రిపుల్ ఐటీ ఛాన్సలర్ వాటిని పరిశీలించి... నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు జంగిల్ క్లియరెన్స్ చేసి కొండలు, గుట్టలను చదును చేస్తున్నారు. ఈ ప్రాంతం కనిగిరి, పి.సి.పల్లి, పామూరు, వెలిగండ్ల మండలాల కూడలి కావడం... నీటి వనరులు పుష్కలంగా ఉండడం... జాతీయ రహదారి, నడికుడి రైల్వేలైన్‌కు సమీపంలో ఉండడంతో అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం సానుకూల అంశమని... ఇక్కడ ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేస్తే అన్ని విధాలా వెనుక బడిన కనిగిరి ప్రాంతం అభివృద్ధికి ఊతం లభిస్తుందని స్థానిక ప్రజాప్రతినిధులు చెబుతున్నారు.

సిద్ధమవుతున్న కలల లోగిలి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు పట్టణంలోని పేదలకు గూడు కల్పించేందుకు 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం.. నంద్యాల రహదారిలో టిడ్కో గృహ సముదాయాల నిర్మాణానికి నిర్ణయించింది. మొత్తం 1,392 మంది లబ్ధిదారులను గుర్తించి.. 300 చ.అ. నివాసాలు 864, 365 చ.అ.వి 336, 400 చ.అ. రెండు పడకల ఇళ్లు 192 ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. పనులు దక్కించుకున్న ఎల్‌అండ్‌టీ సంస్థ 1,248 నిర్మాణాలను ఎనభై శాతం మేర పూర్తి చేసింది. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని పూర్తిగా గాలికి వదిలేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించింది. గతంలో పనులు చేపట్టిన సంస్థకే మళ్లీ ప్రాజెక్టు అప్పగించి మిగిలిన పనుల పూర్తికి చర్యలు తీసుకుంది. ప్రస్తుతం పెయింటింగ్ పనులు జరుగుతున్నాయి. జూన్ నెలాఖరుకు పూర్తిస్థాయిలో గృహాలు సిద్ధం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

దానిమ్మ తోటల్లో సస్యరక్షణ అవసరం

పామూరు, న్యూస్‌టుడే: మాలకొండాపురంలోని దానిమ్మ తోటలను ఉద్యానశాఖాధికారి కుసుమ గురువారం పరిశీలించారు. తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు తెలియజేశారు. తోటలను మచ్చ తెగులు ఆశిస్తున్నందున... నివారణకు పది లీటర్ల నీటికి పది గ్రాముల కార్బెండిజమ్, 2.5 గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కాయ నాణ్యత పెంపునకు పలు సూచనలు చేశారు.

రెడ్డింవారిపల్లెలో వైద్య సేవలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: రెడ్డింవారిపల్లెలో గురువారం నిర్వహించిన వైద్యశిబిరంలో వైద్యాధికారులు సందీప్, భార్గవి 50 మందిని పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించారు. కాలానుగుణ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. క్లోరినేషన్ చేసిన నీటిని వినియోగించాలన్నారు. సూపర్‌వైజర్‌లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రతివారం ఏర్పాటు చేసే వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

పీసీపల్లి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఈనెల 31నే పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో కృష్ణారావు తెలిపారు. ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం సెలవు కావడంతో... ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే సచివాలయ ఉద్యోగులు పింఛన్లు అందజేస్తారన్నారు. లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని కోరారు.

చెరువుల అభివృద్ధికి సహకరించాలని వినతి

మంత్రి రామనాయుడుకు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు నియోజకవర్గం పూర్తిగా వర్షాధార ప్రాంతమైనందున భూగర్భ జలాల పెంపు దిశగా చెరువుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామనాయుడుకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి విన్నవించారు. అమరావతిలో గురువారం ఉదయం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు తెలియజేశారు. వర్షాకాలంలో సగిలేరు వాగు పొంగి గిద్దలూరు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయని... సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు.

పారదర్శకంగా అంగన్‌వాడీ సేవలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో సక్రమంగా పౌష్టికాహారం పంపిణీ చేయాలని, కార్యకర్తలు సమయపాలన పాటించాలని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు గౌసున్నీసా పేర్కొన్నారు. హెచ్‌ఎంపాడులో గురువారం నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అయిదేళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి బుధవారం టీకా శిబిరాలు నిర్వహించాలన్నారు. బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు. దస్త్రాలు పరిశీలించారు.

అక్రమ లేఅవుట్ తొలగింపు

పామూరు, న్యూస్‌టుడే: పామూరులో సర్వే నంబర్ 19లోని వాగు పోరంబోకు భూమిలో అక్రమంగా వేసిన లేఅవుట్‌ను అధికారులు గురువారం తొలగించారు. ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించినా, క్రయవిక్రయాలు జరిపినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దారు వాసుదేవరావు హెచ్చరించారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

డోజర్‌తో వెంచర్ రాళ్లను తొలగిస్తున్న అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **కనిగిరి:** గార్లపేట రోడ్డులో కాలువలు లేక రోడ్డుపైనే మురుగు పారుతోంది. వాహనాలు రాకపోకల సమయంలో అది చిమ్మి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. **- కృష్ణారెడ్డి**

✓: ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే కాలువ నిర్మిస్తాం.

- మాధవరావు, మున్సిపల్ ఏఈ

?: **కనిగిరి:** పట్టణ ప్రధాన మార్గాలను ఆక్రమించి కొందరు వ్యాపారాలు సాగిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది.

- సత్యం

✓: త్వరలో రహదారుల విస్తరణ చేపట్టనున్నాం. అప్పుడు అన్ని ఆక్రమణలూ తొలగిస్తాం. **- శ్రీధర్, మున్సిపల్ కమిషనర్**

?: **హనుమంతునిపాడు:** కొండారెడ్డిపల్లి పంచాయతీ కోటతిప్పల రక్షిత పథకం మూడేళ్లుగా మరమ్మతులకు నోచుకోక ఎస్సీ కాలనీలకు నీరందడం లేదు. **- శ్రీరామమూర్తి**

✓: పంచాయతీలో నిధుల కొరతతో సమస్య నెలకొంది. పథకం పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం.

- శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

సౌర ఫలకాల అపహరణ

కనిగిరి: కనిగిరి మండలంలోని విశ్వనాథపురంలో ముగ్గురు రైతుల పొలాల్లోని సోలార్ ప్యానళ్లను దొంగలు అపహరించారు. బాధిత రైతులు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. విచారణ జరుపుతామని వారు తెలిపారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

తిపురాంతకం గ్రామీణం: దూపాడు సాంఘిక సంక్షేమ అంబేడ్కర్ గురుకుల బాలికల కళాశాలలో ప్రవేశాలకు వచ్చే నెల 29లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎస్.భారతి తెలిపారు. 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి 5వ తరగతి, జూనియర్ ఇంటర్‌తో పాటు 6 నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

తవ్వి వదిలేశారు...!

కంభం పంచాయతీ శీలంవీధిలోని నక్కల గండి కాలువ రహదారిలో పరిస్థితి ఇది. కేబుల్ ఏర్పాటుకు రోడ్డు అంచుల్లో తవ్వి సరిగా పూడ్చక పోవడంతో గుంతలు ఏర్పడ్డాయి. వాటిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం తప్పదు. తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి స్పందిస్తూ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి గుంతలు పూడ్పిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, కంభం**

చెత్త సేకరణ ఉత్తిమాటే!

▶ నిరుపయోగంగా సంపద కేంద్రాలు

న్యూస్‌టుడే - సి.ఎస్.పురం

కనిగిరి నియోజకవర్గంలో ఇంటింటి చెత్త సేకరణ, తరలింపు ప్రక్రియ సరిగా సాగడం లేదు. దీంతో రహదారులు, శివారు ప్రాంతాల్లో వ్యర్థాలు గుట్టలుగా దర్శనమిస్తున్నాయి. మరోవైపు ఘన వ్యర్థాల నిర్వహణ అటకెక్కి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారుతున్నాయి.

సి.ఎస్.పురంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పరిస్థితి ఇది

నీరుగారిన లక్ష్యం...

నియోజకవర్గంలోని సి.ఎస్.పురం, పామూరు, పీసీపల్లి, కనిగిరి, హనుమంతునిపాడు, వెలిగండ్ల మండలాల్లో 135 పంచాయతీలు ఉండగా... 119 గ్రామాల్లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిర్మించారు. ఇందుకోసం ఉపాధి హామీ పథకం నిధులు రూ.15 కోట్లు మేర వెచ్చించారు. సేకరించిన చెత్త నుంచి కంపోస్టు తయారు చేసి నామమాత్రపు ధరకు రైతులకు ఇవ్వాలన్నది లక్ష్యం. తద్వారా పంచాయతీల్లో పారిశుద్ధ్య సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు... అదనపు ఆదాయమూ సమకూరుతుందన్నది ఆలోచన. తొలినాళ్లలో ఈ ప్రక్రియ బాగానే సాగినా తరువాత నిర్వహణ కొరవడింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక పూర్తిగా గాలికొదిలేయడంతో కేంద్రాలు నిరుపయోగంగా మారాయి.

సద్వినియోగంలోనే ప్రయోజనం

కూటమి ప్రభుత్వం వచ్చాక వీటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకున్నా... మండల కేంద్రాలతో పాటు మరికొన్ని గ్రామాల్లోనే చెత్త సేకరణ సజావుగా సాగుతోంది. మిగతా చోట్ల సంపద కేంద్రాలు పూర్తిగా రూపు కోల్పోయాయి. పిచ్చి మొక్కలతో నిండి చిట్టడవులను తలపిస్తున్నాయి. చెత్త సేకరణ రిక్షాలు సైతం మూలకు చేరాయి. ఈ విషయమై కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ... అన్ని ప్రాంతాల్లో చెత్త సేకరణతో పాటు కేంద్రాల సద్వినియోగానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం • యర్రగొండపాలెం

కాబోయే అమ్మకు ఆధార్ కష్టాలు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల నుంచి గర్భిణులకు పౌష్టికాహారం అందాలంటే ఆధార్ నమోదు తప్పనిసరి. అందుకోసం చరవాణితో వారి ఫొటో తీసి ఆధార్ అనుసంధానమైన చరవాణికి వచ్చే ఓటీపీని పొందుపర్చాలి. చెంచు గిరిజన గూడేల్లో కొంతమంది మహిళలకు కార్డు లేకపోవడం, ఉన్నా చరవాణి నంబరు అనుసంధానం కాకపోవడం, చరవాణులు లేకపోవడం సమస్యగా మారింది. కొంతమంది వద్ద ఉన్నా ఆన్‌లైన్ చేసేందుకు చరవాణి సిగ్నల్స్ ఉండవు. వారంతా 15 నుంచి 20 కి.మీ దూరంలో సిగ్నల్స్ వచ్చే ప్రాంతానికి వెళ్లి ఆన్‌లైన్ చేయించుకోవాల్సి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం పెద్దమంతనాల, అయ్యన్నకుంట, నల్లగుంట్ల బోడు తదితర ప్రాంతాల గర్భిణులు మోట్ల మల్లికార్జునపురానికి ఆన్‌లైన్ చేయించుకునేందుకు వచ్చారు. అక్కడ నెట్‌వర్క్ పనిచేయకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. మాతా-శిశు సంక్షేమ శాఖ అధికారులు స్పందించి ఆఫ్‌లైన్‌లో పౌష్టికాహారం అందించేలా చూడాలని గిరిజనులు కోరుతున్నారు.

గర్భిణికి ఫొటో తీస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

భూముల వివరాలు పంపండి

పెద్దారవీడు, న్యూస్‌టుడే: అన్ని రెవెన్యూ గ్రామాల్లో రైతులకు సంబంధించి భూముల పత్రాలు పరిశీలించి అనుభవంలో ఉన్న వారి వివరాలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి అన్నారు. పెద్దారవీడు తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించిన ఆయన సిబ్బందికి అవగాహన కల్పించారు. మూడు నెలల్లో భూముల వివరాలన్నీ ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. సమావేశంలో వీఆర్వోలు విజయ భాస్కర్‌రెడ్డి, రవితేజ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

రైతులకు అందుబాటులో యూరియా

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని ఇన్‌ఛార్జి జేడీఏ డి.బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని పలు ఎరువుల దుకాణాలను యర్రగొండపాలెం ఏడీఏ వెంకటరమణ, ఏవో సంగమేశ్వరరెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. త్రిపురాంతకంలో 200 టన్నులు, త్రిపురాంతకం పీఏసీఎస్‌లో 12 టన్నులు, టుబాకో గోదాములో 10 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. అవసరం మేరకే కొనుగోలు చేసుకోవాలని రైతులకు సూచించారు.

ఎరువు అందజేస్తున్న ఇన్‌ఛార్జి జేడీఏ బాలాజీ నాయక్, ఏడీఏ

ఆధ్యాత్మిక జ్ఞానంపై ప్రచారం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో రామచంద్రకోట, చింతల అగ్రహారం, కటకానిపల్లె, చిన్నదోర్నాలలో ఆధ్యాత్మిక జ్ఞానంపై ప్రచారం నిర్వహించారు. సమితి అధ్యక్షుడు ఏడుకొండలు సృష్టిలో అందరికీ వర్తించేలా వేమన రచించిన పద్యాలను ప్రజలకు వివరించారు. సభ్యులు బాలరంగయ్య, వైష్ణవి, సుబ్బులు, ఆదిలక్ష్మి, భార్గవి పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: దూపాడు సాంఘిక సంక్షేమ అంబేడ్కర్ గురుకుల బాలికల కళాశాలలో ప్రవేశాలకు వచ్చే నెల 29లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎస్.భారతి తెలిపారు. 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి 5వ తరగతి, జూనియర్ ఇంటర్‌తో పాటు 6 నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

అడవికి నిప్పు.. చేయొద్దు తప్పు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే

సకల జీవరాశులకు నెలవైన నల్లమలలో వేసవి కాలంలో తరచూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయి. దట్టమైన అటవీ ప్రాంతంలో ఏదో ఒక చోట అగ్గి రాజేసుకుంటుంది. ఈ ఏడాది జనవరి నెల నుంచే పలు ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగాయి.

మార్కాపురం అటవీ డివిజన్‌లో ఇప్పటి వరకు 60కి పైగా ప్రమాదాలు జరిగాయి. వాటి నివారణకు అటవీ శాఖ ఇప్పటికే చర్యలు చేపట్టింది. అటవీ ప్రాంతంలో ఫైర్ లైన్లు, వ్యూలైన్లు ఏర్పాటుతో పాటు మంటలు ఆర్పేందుకు ఐదు నెలలకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. వారికి అవసరమైన పరికరాలు అందించి మంటలు ఆర్పడంపై శిక్షణ ఇచ్చారు. గిరిజన గూడేలు, గ్రామాల్లో ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తున్నారు.

కారణాలు ఇవే..

పశుకాపర్లు పచ్చగడ్డి కోసం ఎండుగడ్డిని కాల్చేయడం, అటవీ ఫలసాయాల సేకరణ కోసం మంటలు వేయడం, అడవిలో వంటలు చేసుకునేటప్పుడు నిర్లక్ష్యంగా పడేసే నిప్పు రవ్వలు, వెదురు బొంగులు, విద్యుత్తు తీగలు ఒకదానికొకటి రాసుకోవడం, ప్రయాణికులు కాల్చి పడేసిన బీడీ, సిగరెట్ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

▸ మన చేతుల్లోనే ప్రమాదాల నివారణ

కాలిపోతున్న చెట్లు

ఇలా చేస్తారు..

▸ ప్రమాదాలపై శాటిలైట్ ద్వారా అటవీ సర్వే ఆఫ్ ఇండియా సమాచారం సేకరించి సంబంధిత అధికారులకు ఆ ప్రాంతం గురించి తెలియజేస్తారు.

▸ జనవరి నుంచి జూన్ వరకు అడవిలో ఫలసేకరణ నిషేధించారు. మార్కాపురం అటవీ డివిజన్‌లో 320 కి.మీ ఫైర్‌లైన్లు, 50 కి.మీలు వ్యూలైన్లను ఏర్పాటు చేశారు. 150 మంది వాచర్లను నియమించారు.

మార్కాపురం డివిజన్‌లో ఐదేళ్లలో జరిగిన ప్రమాదాలు ఇలా

సంవత్సరం	సంఖ్య
2021	1425
2022	943
2023	1217
2024	1070
2025	1041
2026	60

(ఇప్పటి వరకు)

జరిగే నష్టాలివి..

అడవిలో రాలిన గింజలు, చిన్న మొక్కలు, విలువైన ఔషధ మొక్కలు కాలిపోతాయి. పక్షుల గుడ్లు, ఉడతలు, పాములు, కంటికి కనిపించని సూక్ష్మజీవులు, బ్యాక్టీరియాలు చనిపోతాయి. పులులు, చిరుతలు, ఎలుగు బంట్లు, రేసు కుక్కలు, వనబోతులు తదితర జంతువులు మైదాన ప్రాంతాల్లోకి వచ్చి పంటలకు నష్టాన్ని కలిగిస్తాయి.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

కొనకనమిట్ల, న్యూస్‌టుడే

?: నాగిరెడ్డిపల్లె-వెలుగొండ ఆలయ రహదారి ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి దారిని కమ్మేయడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు.
– వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓: రహదారి మరమ్మతులకు అంచనాలు పంపాం. రాగానే పనులు చేపడతాం.
– పాపారావు, ర.భ శాఖ ఏఈ

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే

?: యర్రగొండపాలెం పట్టణంలోని పాత రిజిస్ట్రేషన్ ఆఫీసు దగ్గర మసీదు వద్ద పైప్ లైన్ కోసం గుంత తీసి వదిలేశారు. దాని వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే గుంతను పూడ్చించాలి.
– రఫీ, స్థానికుడు

✓: విద్యుత్తు స్తంభం ఏర్పాటు కోసం గుంత తీశారు. త్వరలో సమస్య పరిష్కరిస్తాం.
– రామసుబ్బయ్య, పీఎస్

యర్రగొండపాలెం పట్టణం

?: మాచర్ల రోడ్డు కోటయ్యనగర్ వరకు ఇరువైపులా వీధిదీపాలు ఏర్పాటు చేయాలి.
– బ్రహ్మయ్య, స్థానికుడు

✓: దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.
– యలకా శ్రీను, పంచాయతీ కార్యదర్శి

పొగాకు సాగులో జాగ్రత్తలు తప్పనిసరి

పొదిలి, న్యూస్‌టుడే: పొగాకు రెలుపులు, క్యూరింగ్ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పొదిలి వేలం కేంద్రం నిర్వహణాధికారి జి.గిరిరాజ్‌కుమార్ సూచించారు. గురువారం గోగినేనివారిపాలెంలో గ్రేడింగ్ జాగ్రత్తలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. బ్యారన్లలో పరిమితికి మించి పచ్చి ఆకు కర్రలను పెడితే నాణ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. ఐటీసీ, జీపీఐ మేనేజర్లు ఎ.గణేష్‌రెడ్డి, ఎం.గోపిరెడ్డి, జీపీఐ ప్రతినిధి సీహెచ్.సుబ్బానాయుడు, క్షేత్ర అధికారి బసవరాజ్, సాంకేతిక సహాయకులు బి.హరిచంద్రప్రసాద్ పాల్గొన్నారు.

క్యూరింగ్ చేసిన పొగాకు నాణ్యత పరిశీలిస్తున్న గిరిరాజ్‌కుమార్, అధికారులు

పశువుల ఆరోగ్య సంరక్షణ ముఖ్యం

పెద్దారవీడు, న్యూస్‌టుడే: పశువుల ఆరోగ్య సంరక్షణ ముఖ్యమని డిప్యూటీ డైరెక్టర్, ప్రత్యేక అధికారి పీఆర్‌కే ప్రసాద్ అన్నారు. మండలంలోని వైడీపాడులో పశువుల వైద్యశాలను సందర్శించారు. గ్రామాల్లో వెటర్నరీ సేవలను మరింత మెరుగుపరచాలని, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని సిబ్బందికి సూచించారు. గొర్రెలు, మేకల యజమానులకు పలు సూచనలు చేశారు. ప్రత్యేక అధికారి రాఘవయ్య, అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్ రోసిరెడ్డి, పశువైద్యుడు ఎం.బాలునాయక్ పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: శ్రీశైలం మల్లన్న బ్రహ్మోత్సవాలు సమీపిస్తుండటంతో భక్తుల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తొలగించేందుకు హైవే అధికారులు రహదారి మరమ్మతులు చేపట్టారు. ఫిబ్రవరి 8 నుంచి 18 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్దదోర్నాల-ఆత్మకూరు, పెద్దదోర్నాల-శ్రీశైలం ఘాట్ రోడ్లల్లో వేలాది వాహనాల్లో వస్తుంటారు. ఇరుకు రహదారుల్లో ప్రయాణం భక్తులకు నరకప్రాయంగా ఉంటుంది. రహదారి విస్తరణకు అటవీ శాఖ అనుమతులు ఇవ్వడం లేదనే సాకుతో అధికారులు చిన్నపాటి పనులకే పరిమితం అవుతున్నారు. రహదారుల అంచుల వెంట ఉన్న చిల్లచెట్లను యంత్రాలతో తొలగించే పనులు చేపట్టారు. పెద్దదోర్నాల-ఆత్మకూరు రహదారిలోని అయినముక్కల నుంచి కొత్తూరు వరకు బుధవారం పనులు చేశారు.

చిల్లచెట్లను తొలగిస్తున్న యంత్రం

పన్నుల ఆదాయమే కీలకం

పొదిలి: నగర పంచాయతీలో వంద శాతం పన్నులు వసూలు చేయాలని కమిషనరు ఎ.మారుతీరావు చెప్పారు. గురువారం కార్యాలయంలో సిబ్బంది, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. నగర పంచాయతీలో సుమారు రూ.3.90 కోట్ల బకాయి ఉందని, వార్డులకు కేటాయించిన సిబ్బంది రోజువారీ వసూలు లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. మార్చి 31 నాటికి వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నగర పంచాయతీలో అభివృద్ధి పనులు జరగాలంటే పన్నుల ఆదాయమే కీలకమన్నారు. ఇళ్ల వద్దకు వచ్చే నగర పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించి సకాలంలో చెల్లించాలని కోరారు.

మాట్లాడుతున్న కమిషనరు మారుతీరావు

వాగులోకి ట్రాక్టర్

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: పాత అన్నసముద్రం గ్రామానికి చెందిన ఓ రైతు తన పొలంలో జరుగుతున్న పనులకు కూలీలను తీసుకెళ్లేందుకు ట్రాక్టర్‌తో వెళ్లి వాగుకు కొద్ది దూరంలో నిలిపాడు. అది ప్రమాదవశాత్తు ఒక్కసారిగా కదలడంతో వాగులోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

రాగి తీగ చోరీ

పెద్దారవీడు, న్యూస్‌టుడే: వైడీపాడులో తడికమల్ల బాలడు పొలంలో పరివర్తకాన్ని ధ్వంసం చేసి రాగితీగను దొంగిలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దారవీడు పోలీసులు తెలిపారు.

గుంతలు పూడ్చి చదును చేసిన స్థలం

ట్రిపుల్ ఐటీకి అడుగులు

న్యూస్‌టుడే – కనిగిరి

కనిగిరి మండలం బల్లిపల్లిలో ట్రిపుల్ ఐటీ భవన నిర్మాణాలకు అడుగులు పడుతున్నాయి. ఆ మేరకు భూమి చదును, జంగిల్ క్లియరెన్స్, ప్రహరీ, వసతి నిర్మాణాలకు సంబంధించి సర్వే పనులు వేగవంతమయ్యాయి. ఇవి కొలిక్కి వస్తే సొంత వసతి కోసం పదేళ్లుగా ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పడుతున్న కష్టాలు తీరతాయి.

అన్ని విధాలా అనుకూలం..

గత వైకాపా ప్రభుత్వం హడావుడి చేసినా ట్రిపుల్ ఐటీ నిర్మాణం పనులు చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించింది. బల్లిపల్లి వద్ద 250 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించింది. పది రోజుల క్రితం ట్రిపుల్ ఐటీ చాన్సలర్ వాటిని పరిశీలించి... నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు జంగిల్ క్లియరెన్స్ చేసి కొండలు, గుట్టలను చదును చేస్తున్నారు. ఈ ప్రాంతం కనిగిరి, పి.సి.పల్లి, పామూరు, వెలిగండ్ల మండలాల కూడలి కావడం... నీటి వనరులు పుష్కలంగా ఉండడం... జాతీయ రహదారి, నడికుడి రైల్వేలైన్‌కు సమీపంలో ఉండడంతో అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం సానుకూల అంశమని... ఇక్కడ ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేస్తే అన్ని విధాలా వెనుక బడిన కనిగిరి ప్రాంతం అభివృద్ధికి ఊతం లభిస్తుందని స్థానిక ప్రజాప్రతినిధులు చెబుతున్నారు.

ప్రమాదాలకు తీశారు గుంత

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: మండలంలోని మర్రిపాలెం సమీపంలో 565 జాతీయ రహదారి విశాంత్రి భవనం వద్ద సాగర్ నీటి పైపులైన్ లీకేజీకి గురవుతోంది. గ్రామీణ నీటి సరఫరా సిబ్బంది దానికి మరమ్మతులు చేసేందుకు గుంత తీశారు. పనులు చేపట్టి గుంతను పూడ్చకుండా వదిలేశారు. రోడ్డు పక్కనే గుంత ఉండటంతో ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడతారు. అధికారులు స్పందించి వెంటనే గుంతను పూడ్చితే ప్రమాదాలకు అడ్డుకట్ట వేసినట్లు అవుతుంది.

నిర్లక్ష్యం.. నీరుగారుతోంది!

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: మండలంలోని గొల్లపల్లి ఎస్సీ కాలనీ సమీపంలో గత ప్రభుత్వ హయాంలో మంచినీటి సమస్యకు పరిష్కారం అంటూ జాతీయ రహదారికి ఆనుకుని ట్యాంకు నిర్మించి బోరు వేశారు. ఇది ప్రజలకు అందుబాటులో లేని ప్రాంతంలో ఏర్పాటు చేయడంతో నిరుపయోగంగా మారింది. సరైన ప్రణాళిక లేకపోవడం, క్షేత్రస్థాయి పరిశీలన చేయకపోవడమే ఇందుకు నిదర్శనం. అధికారులు, పాలకులు స్పందించి అందరికీ ఉపయోగపడేలా ట్యాంకును నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాల మండలం యడవల్లిలో దశాబ్దం కిందట ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించి పైపులైను ద్వారా ప్రజలకు నీరందించారు. ట్యాంకు సమీపంలోని డీప్‌బోరు వట్టిపోవడంతో దానిని వదిలేశారు. వేరే ప్రదేశాల్లో ఉన్న డీప్‌బోర్లను పైపులైన్లకు అనుసంధానించి నీరు ఇస్తున్నారు. విద్యుత్తు లేని సమయంలో నీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఓవర్‌హెడ్ ట్యాంకు, బోరును వినియోగంలోకి తెస్తే ప్రజలకు తాగునీటి కష్టాలు తీరతాయి.

పగిలిన పైపులైన్‌తో అవస్థలు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ఆర్టీసీ డిపో ఎదుట సాగర్ పైపులైను దెబ్బతింది. దీంతో ఎస్‌ఏపీ సంపు నుంచి ఓవర్‌హెడ్ ట్యాంకుకు నీటిని పంపింగ్ చేసే సమయంలో వృథాగా పోతోంది. ఆ నీటితో రోడ్డు అంచులు బురదమయంగా మారాయి. దుకాణదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా.. కొత్తూరుకు గురువారం నీటి సరఫరా నిలిచిపోయింది. పైపులైన్ మరమ్మతుల అనంతరం నీటి సరఫరా చేయనున్నట్లు అధికారులు చెప్పారు. దీంతో కొత్తూరులోని ఇస్లాంపేట, బీసీకాలనీ, ప్రకాశ్ నగర్ తదితర ప్రాంతాల ప్రజలు ఎస్‌ఏపీ సంపు వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి దెబ్బతిన్న పైపులైనుకు వెంటనే మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

కనుల పండువగా తిరునాళ్ల

పెద్దారవీడు, న్యూస్‌టుడే: తోకపల్లిలో యోగానంద లక్ష్మీనరసింహస్వామి పుట్ట తిరునాళ్లను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో స్వామి దీక్షాపరులు ఇరుముడులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్ల బలప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

పుట్టకు పూజలు చేస్తున్న భక్తులు

వైభవంగా మల్లికార్జునస్వామి కల్యాణం

పెద్దదోర్నాల: పెద్దదోర్నాలలోని చెన్నమల్లేశ్వరస్వామి దేవాలయంలో భ్రమరాంబ మల్లికార్జునస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉభయదాతలు చీదెళ్ల సుబ్రహ్మణ్యం, కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో వేద పండితుడు రాంప్రసాద్‌శర్మ స్వామి మూలవిరాట్‌కు మంగళస్నానం, అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన చేశారు. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణం నిర్వహించారు.

కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితుడు రాంప్రసాద్‌శర్మ

భీష్మ ఏకాదశి సందడి

మార్కాపురం పట్టణం: భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని కంభం రోడ్డులో ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు చేశారు. అర్చకులు డి.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో మహిళలు విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆర్.రామారావు, ఎన్.వెంకటరమేష్, వి.పిచ్చిరావు, టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

పారాయణంలో పాల్గొన్న మహిళలు

కార్మిక కోడ్‌లు అమలు చేయొద్దు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్రం తెచ్చిన నాలుగు కార్మిక చట్టాలను అమలు చేయొద్దని మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అందె నాసరయ్య అన్నారు. వచ్చే నెల 12న పారిశుద్ధ్య కార్మికుల దేశవ్యాప్త సమ్మె నోటీసును కమిషనర్ నారాయణరావుకు అందజేశారు. నాసరయ్య మాట్లాడుతూ కార్మికులకు 10 గంటల పని విధానాన్ని రద్దు చేసి వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. అదే విధంగా ఉద్యోగ విరమణ చేసిన కార్మికుల స్థానంలో వారి పిల్లలను విధుల్లోకి తీసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎస్‌కే.కాశిం, హరిబాబు, నాగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

పీఎం సురక్ష చెక్కు అందజేత

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్ద దోర్నాల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉప్పోతుల శ్రీను ప్రధానమంత్రి సురక్ష బీమా చేయించుకున్నారు. ఆయన రహదారి ప్రమాదంలో మృతి చెందడంతో అతని భార్య మంగమ్మకు రూ.2 లక్షల చెక్కును మేనేజర్ ఎ.తిరుమల శివప్రసాద్ బుధవారం అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ ఇ.తిలకేశ్వరగౌడు, సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

పెద్దారవీడు: పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు వనిత అన్నారు. మండలంలోని సానికవరం ఉన్నత పాఠశాలలో మైదానం అభివృద్ధికి మట్టి తోలించి చదును చేసిన గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డిని గురువారం సన్మానించారు.

భాస్కర్‌రెడ్డిని సన్మానించిన ఉపాధ్యాయులు

బాబాకు ప్రత్యేక పూజలు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి పాతూరులోని షిర్డీ సాయిబాబా మందిరం, కొత్తూరులోని సాయిధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు, బాబాకు పల్లకి మహోత్సవం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కౌన్సిల్ సమావేశం జరపాలి

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లా వినియోగదారుల రక్షణ కౌన్సిల్ సమావేశాన్ని తక్షణమే నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి మల్లిక్ కోరారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జేసీ శ్రీనివాసులును కలిసి వినియోగదారుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

‘మహా పాపం నిజం’

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో తిరుమల లడ్డూను కల్తీ చేసి మహాపాపం మూటగట్టుకున్నారని తెదేపా నాయకుడు కె.రామిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమం చేసి కూటమి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఇటువంటి దుశ్చర్యకు పాల్పడిన వైకాపాకు ప్రజలు తగిన బుద్ధి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

ఆలయాన్ని శుభ్రం చేస్తున్న నాయకులు

సుందర రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న కళాకారులు

వేటూరి పాటలు అజరామరం

పొదిలి, న్యూస్‌టుడే: పాటల రచయిత వేటూరి సుందరరామ్మూర్తి రాసిన పాటలు అజరామరం అని చైతన్య కళాస్రవంతి అధ్యక్షుడు శ్రీకంఠం నాగరాజరావు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా గురువారం పొదిలిలోని త్యాగరాజ నగర్‌లో చైతన్య కళాస్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఐదు వేలకు పైగా పాటలు రాసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. వేటూరి సాహిత్యం నేటితరం యువతకు ఆదర్శప్రాయమన్నారు. అనంతరం పలువురు గాయకులు, కళాకారులు ఆయన రచించిన పాటలను ఆలపించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు దాసరి గురుస్వామి, గాయకులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు నంద్యాల

అడ్డదారిలో బీఈడీ ప్రవేశాలు

☛ ఇతర రాష్ట్రాల విద్యార్థులతో భర్తీ

☛ ఇంకా ప్రారంభంకాని తరగతులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్(బీఈడీ) కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ అస్తవ్యస్తంగా మారింది. రాయలసీమ విశ్వవిద్యాలయం(ఆర్‌యూ) పరిధిలో 40 బీఈడీ కళాశాలలు ఉన్నాయి. 2025- 26 విద్యా సంవత్సరానికి సంబంధించి 4,200 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మొదటి విడత కౌన్సెలింగ్ అక్టోబరు 13వ తేదీన ముగిసింది. ఇది ముగిసిన 90 రోజులు తర్వాత మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించాలి. కానీ ఇప్పటికీ తరగతులే ప్రారంభించకపోవడంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వారి కోసం.. వీరికి అన్యాయం

● కన్వీనర్ కోటా కింద 25 శాతం సీట్లు భర్తీ అయినట్లు తెలుస్తోంది. మరో 25 శాతం సీట్లు మేనేజ్‌మెంట్ కోటాలో భర్తీ చేశారు. మిగిలిన 50 శాతం సీట్లు కన్వీనర్ కోటాకు చెందినవి.

● కన్వీనర్ కోటాలో మిగిలిన సీట్లను స్పాట్ అడ్మిషన్ల పేరుతో ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులకు కేటాయించారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ నిబంధనను పక్కన పెట్టేసి ఒడిశా, మణిపుర్, మిజోరం, నాగాలాండ్, బిహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులకు ప్రవేశాలు కల్పించినట్లు సమాచారం.

● అభ్యర్థుల వివరాలు ఆన్‌లైన్‌లో వచ్చే వరకు తరగతులు నిర్వహించొద్దని ఆర్‌యూలోని ఓ అధికారి బీఈడీ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థుల కోసం తమ జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని కన్వీనర్ కోటా కింద ప్రవేశాలు పొందిన వారు వాపోతున్నారు.

పత్రాల పరిశీలన ఇంకెప్పుడు

● స్పాట్ విధానంలో అడ్మిషన్లు పొందిన అభ్యర్థులకు అధికారికంగా ప్రవేశాలు కల్పిస్తూ ఉత్తర్వు ఇవ్వాలని పలు బీఈడీ కళాశాలల యాజమాన్యాలు రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి దరఖాస్తు చేసుకున్నాయి.

● కన్వీనర్ కోటా కింద మొదటి విడతలో అడ్మిషన్లు పొందిన అభ్యర్థుల పత్రాల పరిశీలన మూడు నెలలు గడుస్తున్నా ఇంకా జరగలేదు. అభ్యర్థుల పత్రాలను పరిశీలించిన నివేదికను ఆర్‌యూలో సమర్పించాలి. దీనిని వదిలేసి స్పాట్ అడ్మిషన్ల కింద చేరిన అభ్యర్థుల కోసం అధికారికంగా ప్రకటన చేయాలంటూ కళాశాలల యాజమాన్యాలు కోరుతున్నట్లు సమాచారం.

● "అకడమిక్ షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తాం. ఉన్నత విద్యా మండలి నుంచి బీఈడీ కళాశాలల తుది జాబితా రాలేదు. ఈ పరిస్థితి రాష్ట్రం మొత్తం ఉంది. స్పష్టత వచ్చిన వెంటనే పత్రాల పరిశీలనతో పాటు తరగతులు ప్రారంభించి పరీక్షలు నిర్వహిస్తామని" రిజిస్ట్రార్ విజయ్‌కుమార్ నాయుడు తెలిపారు.

ప్రమాదం అంచున ప్రయాణం

బొమ్మలసత్రం నుంచి కర్నూలుకు వెళ్లే దారిలో కుందూ నదికి ఓ వైపు రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఇనుప కంచెను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో విరిగిపోయింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి ఎత్తుగా ఉండడంతో ఇక్కడ వాహనాలు అదుపు తప్పితే కుందూ నదిలో పడిపోయే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగక ముందే తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

స్వాతంత్ర్యం వచ్చిన 79 ఏళ్లకు వంటింట్లో గ్యాస్

- కలెక్టర్ చొరవతో అభివృద్ధిబాట

గ్రామస్థులతో సమావేశమైన కలెక్టర్ రాజకుమారి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలైంది. సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. ఆన్‌లైన్ సేవలు విస్తృతమయ్యాయి. అరచేతిలో సమస్త సేవలు అందుబాటులో ఉన్నాయి. నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలం నెమళ్లకుంట గ్రామంలోని గిరిజనులకు మాత్రం కలెక్టర్ చొరవతో ఇప్పుడిప్పుడే ఫలాలందుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన 79 ఏళ్లకు అక్కడి ప్రజలు గ్యాస్ వినియోగించే పరిస్థితి వచ్చింది. – **ఈనాడు, కర్నూలు**

శుద్ధి నీరు తాగాలన్నా భయమే

గ్రామస్థుల సౌకర్యార్థం గతంలో ఒక ఆర్వో ప్లాంటు ఏర్పాటుచేశారు. ఈ నీటిని తాగితే ఆరోగ్యాలు దెబ్బతింటాయన్న మూఢనమ్మకంతో కొందరు ఈ ప్లాంటును ధ్వంసం చేశారు. తాజాగా రూ.3 లక్షలతో మరో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేస్తున్నారు. శుద్ధి చేసిన నీటిని వినియోగిస్తేనే ఆరోగ్యం బాగుంటుందంటూ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

ఉజ్వల కింద కనెక్షన్లు

■ గ్రామంలో పలువురు మహిళలు అనారోగ్యం బారిన పడి 60 ఏళ్లలోపే చనిపోతున్నట్లు గుర్తించారు. నేటికీ కట్టెల పొయ్యిలే వినియోగిస్తున్నారని.. ఫలితంగా ఊపిరితిత్తులు దెబ్బతిని ప్రాణాలు కోల్పోతున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. గ్రామంలోని 44 కుటుంబాల్లో కేవలం ఒకరికి మాత్రమే గ్యాస్ కనెక్షన్ ఉందని తెలిసి మిగిలిన వారందరికీ ఉజ్వల పథకం కింద కనెక్షన్లు ఇప్పించారు.

■ గ్యాస్‌ను ఎలా వినియోగించాలన్న అంశంపై గ్రామస్థులకు శిక్షణ ఇప్పించారు. ప్రస్తుతం నాలుగు కుటుంబాలు మినహా మిగిలిన అందరూ వాడుతుండటం విశేషం.

అన్ని కుటుంబాల దత్తత

జి.సి.పాలెం గ్రామ పంచాయతీ మజరా చెంచు కాలనీగా నెమళ్లకుంట గుర్తింపు పొందింది. నల్లమల ప్రాంతానికి ఆనుకుని ఈ గ్రామంలో 44 చెంచు కుటుంబాలు ఉన్నాయి. 158 మంది నివసిస్తున్నారు. కూటమి ప్రభుత్వం పిలుపుమేరకు కలెక్టర్ రాజకుమారి ఈ గ్రామంలోని 30 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారు. గ్రామంలోని మరో 14 కుటుంబాల వారు సైతం తమను కూడా దత్తత తీసుకోవాలని కోరగా అంగీకరించారు.

నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు

■ ఇక్కడి ప్రజలకు వ్యవసాయం తప్ప వారికి మరో వృత్తిపై అవగాహన లేదు. ఈ నేపథ్యంలో గ్రామస్థులకు ఆసక్తి ఉన్న అంశాలపై శిక్షణ ఇచ్చేలా.. వారు తయారుచేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేలా ప్రణాళికలు రూపొందించారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు వీలుగా గ్రామంలోని ఓ శిథిల భవనాన్ని రూ.7.30 లక్షలు అధునాతన రీతిలో తీర్చిదిద్దారు. ఇందులో అగరబత్తీలు, పేపర్‌ప్లేట్లు, జ్యూట్‌బ్యాగుల తయారీ తదితరాలపై శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు.

■ గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయాన్ని రూ.1.30 లక్షలతో ఆధునికీకరించారు.

■ గ్రామంలోని ప్రతి కుటుంబానికి రూ.10 వేల విలువ చేసే వంటపాత్రలను రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పించారు.

■ పంచాయతీ నిధులు సుమారు రూ.60 వేల వరకు వెచ్చించి గ్రామ పరిసరాలను శుభ్రంగా చేయించడంతో నూతన శోభ సంతరించుకుంది.

తిరుమల తరహాలో శ్రీశైలంలో సౌకర్యాలు

- ధర్మకర్తల మండలి నిర్ణయం

వివరాలు వెల్లడిస్తున్న ఛైర్మన్ రమేష్‌నాయుడు, ఈవో శ్రీనివాసరావు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల క్షేత్రంలో తిరుమల తరహాలో సౌకర్యాలు కల్పించాలని ధర్మకర్తల మండలి నిర్ణయించింది. పరిపాలనా భవనంలో గురువారం ఛైర్మన్ రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో సభ్యులు సమావేశమయ్యారు. ఈవో ఎం.శ్రీనివాసరావు 42 అంశాలతో అజెండా ప్రవేశపెట్టారు. 39 అంశాలకు ఆమోదం తెలిపారు.

● భక్తుల సౌకర్యార్థం టీటీడీ తరహాలో పీఏసీ-5 తరహాలో పబ్లిక్ అమినిటీస్ కాంప్లెక్స్, బీవోటీ (బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్) పద్ధతిలో పబ్లిక్ టాయిలెట్స్, స్నానపు గదులు నిర్మించాలని నిర్ణయించారు.

● శని, ఆది, సోమవారాలు, సెలవుల్లో భక్తులకు ఉదయం, రాత్రి మాత్రమే రెండు విడతలుగా స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించారు.

● మల్లికార్జునస్వామి గర్భాలయంలో రుద్రాక్ష మండపానికి బంగారు తాపడం చేయించాలని నిర్ణయించారు.

● సీప్లేన్ కార్యకలాపాల కోసం ఏరోడ్రోమ్ టెర్మినల్ భవన నిర్మాణానికి 1.06 సెంట్ల స్థలాన్ని కేటాయించాలి.

● తామ్రశాసనాల వివరణ, విశ్లేషణలను గ్రంథరూపంలో ముద్రించాలని నిర్ణయించారు.

పసుపు మిలమిల

పసుపు కొమ్ములు

పసుపు పంట రైతుల ఇంట సిరుల పంటగా మారింది. రుద్రవరం మజరా గ్రామమైన రెడ్డిపల్లె గ్రామంలో రైతులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు ఐదెకరాల్లో పసుపు సాగు చేశారు. ప్రస్తుతం పసుపు కొమ్ములను తవ్వి సేకరిస్తున్నారు. ఎకరాకు 80 పుట్లు (పుట్టి 250 కిలోలు), 20 టన్నుల దిగుబడులు వస్తున్నాయి. రుద్రవరం మండలంలో 145 ఎకరాల్లో రైతులు పసుపు సాగు చేశారు. ఎండిన పసుపు ఒక పుట్టి ప్రస్తుతం మార్కెట్‌లో రూ.14 వేలు పలుకుతుండటంతో పచ్చి పసుపు రూ.7 వేలుగా ఉంది. గతేడాది పుట్టి కేవలం రూ.3 వేలు పలికిందన్నారు. ధర బాగుండటంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, రుద్రవరం

శ్రీగిరిలో కళారాధన

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం మహాక్షేత్రంలో నిర్వహిస్తున్న కళారాధనలో భాగంగా గురువారం జరిగిన సంప్రదాయ నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన శ్రీ.ఎస్.కృపా కూచిపూడి కళాక్షేత్రం బృందం వారు పలు ఆధ్యాత్మిక గీతాలకు సంప్రదాయ నృత్య ప్రదర్శనలు చేశారు. కళాకారులకు అధికారులు స్వామి, అమ్మవార్ల ప్రసాదాలు అందించారు. ప్రశంసాపత్రాలతో సత్కరించారు.

నృత్య ప్రదర్శనలో కళాకారిణులు

కాలు పెట్టనందుకు ఖాళీ చేయాల్సిందే

☛ పారిశ్రామికవేత్తలకు అధికారుల హుకుం

కనీస సౌకర్యాలు లేని ఇటిక్యాల ఎంఎస్‌ఎంఈ పార్కు

నంద్యాల పట్టణం, కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే : జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన చర్యలను గతంలో తెదేపా ప్రభుత్వం తీసుకుంది. భూసేకరణ చేపట్టి పారిశ్రామికవేత్తలకు కేటాయించింది. ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆయా భూముల్లో మౌలిక సదుపాయాల కల్పనను అటకెక్కించింది. ఫలితంగా పరిశ్రమల స్థాపనకు ఎవరూ ముందుకు రాలేదు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయకుంటే స్థలాలు వెనక్కు ఇచ్చేయాలని అధికారులు చెబుతున్నారు.

నియోజకవర్గం	ప్రాంతం	ఎకరాలు
నందికొట్కూరు	తంగడంచ	21.41
బనగానపల్లి	ఇటిక్యాల	28.93
డోన్	జగదుర్తి	24.12
ఆళ్లగడ్డ	కృష్ణాపురం	44.00
పాణ్యం	సుగాలిమెట్ట	48.86
నంద్యాల	యాళ్లూరు	9.50

వెన్నాడిన వైకాపా పాపాలు

నందికొట్కూరు, బనగానపల్లి, డోన్, ఆళ్లగడ్డ, నంద్యాల నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఎంఎస్‌ఎంఈ పార్కుల్లో 175 నానో ప్లాట్లను ఏపీఐఐసీ అభివృద్ధి చేసింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం వివిధ ప్రాంతాల్లో ప్లాట్లు కేటాయించింది. ఇందులో చిన్న పరిశ్రమలు పెట్టేందుకు ముందుకొచ్చిన వారికి ప్లాట్లు కేటాయించింది. గత ప్రభుత్వం పారిశ్రామిక పాలసీని పక్కన పెట్టేసింది. ఆయా ప్రాంతాల్లో సదుపాయాలు కానరాకపోవడంతో పరిశ్రమల స్థాపనకు ఆటంకాలు ఎదురయ్యాయి.

స్థలాలు వెనక్కు ఇచ్చేయాలంటూ..

చాలా ప్రాంతాల్లో తాగునీరు, విద్యుత్తు, రహదారుల ఏర్పాటు కానరావడం లేదు. ఇటిక్యాలలో తాగునీరు అందుబాటులో లేదు. ఇక్కడ ముగ్గురికి మాత్రమే ప్లాట్లు ఇచ్చారు. తంగడంచెలో ప్లాట్లు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. కృష్ణాపురం, సుగాలిమెట్ట, యాళ్లూరులో కేవలం పార్కులను గుర్తించి వదిలేశారు. తొమ్మిదేళ్ల కిందట ప్లాట్ల కేటాయింపులు జరిగినా.. ఇప్పటివరకు ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటవలేదు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. లేకుంటే స్థలాలు వెనక్కు తీసుకుంటామన్న వ్యాఖ్యలు పలువురిని కలవరపాటుకు గురిచేస్తోంది. సదుపాయాలు లేకుండా పరిశ్రమల ఏర్పాటు సాధ్యమని ఔత్సాహికులు ప్రశ్నిస్తున్నారు.

అధనం ఇస్తేనే సిలిండర్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : అ'ధనం' ఇస్తేనే సిలిండర్లు ఇస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీపై ఈనెలలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం పరిచారు. సంతృప్త స్థాయిలో ఉమ్మడి కర్నూలు జిల్లాలు 64-68 శాతం, అసంతృప్త స్థాయిల్లో 32 నుంచి 35 శాతాల్లో ఉన్నాయి. ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నట్లు కర్నూలులో 48.3 శాతం, నంద్యాలలో 44.5 శాతం మంది ఫిర్యాదు చేయడం గమనార్హం.

ఒక్కోదానిపై రూ.30 వరకు వసూలు

■ అన్ని రకాల కనెక్షన్లు కలిపి కర్నూలు జిల్లాలో 6,74,385, నంద్యాలలో 5,77,441 వరకు ఉన్నాయి. రెండు జిల్లాల్లో కలిపి నిత్యం సుమారు 30 వేల గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతుంటాయి. నిబంధనల ప్రకారం 15 కిలోమీటర్ల లోపు వరకు వాయుబండలను ఉచితంగా అందించాల్సి ఉంది. అంతకుమించి దూరం ఉంటే.. ఆ భారాన్ని గ్యాస్ ఏజెన్సీలే భరించాల్సి ఉంది.

■ గ్యాస్ డెలివరీ బాయ్స్ ఒక్కోదానిపై సరాసరిన రూ.30 నుంచి రూ.40 వరకు తీసుకొంటున్నారు. ఈ లెక్కన నెలకు రూ.3 కోట్ల నుంచి రూ.3.60 కోట్లకు పైగా అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు.

కొత్తదారిలో గీత దాటొద్దు

▶▶ ప్రారంభంకానున్న శివభక్తుల పాదయాత్ర

▶▶ 340సీ జాతీయ రహదారిపై జాగ్రత్తలు అవసరం

నందికొట్కూరు, న్యూస్‌టుడే : శివరాత్రి సమీపిస్తోంది. వేలాది మంది మాలధారులు కాలినడకన శ్రీశైలానికి చేరుకుంటారు. మల్లన్నను దర్శించుకునేందుకు తాపత్రయపడుతుంటారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి నడక ప్రారంభమవుతుంది. 340సీ జాతీయ రహదారిపై రద్దీ పెరగనుంది. ఈ నేపథ్యంలో తగిన నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగితే స్వామి చెంతకు సులువుగా చేరుకోవచ్చు.

నందికొట్కూరు సమీపాన జాతీయ రహదారిపై వంతెన.. పక్కన సర్వీసు రోడ్డు

66 కి.మీ. మేర

ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్‌ప్లాజా నుంచి ఆత్మకూరు వరకు 66.115 కి.మీ. మేర 340సీ జాతీయ రహదారి ఉంది. గార్గేయపురం వద్ద ఎన్‌హెచ్‌పై భక్తుల నడక ప్రారంభమవుతుంది. ఆత్మకూరు తర్వాత కర్నూలు-గుంటూరు పాత రోడ్డు. . వెంకటాపురం వరకు మరో 20 కి.మీ. నడవాల్సి ఉంటుంది. అక్కడి నుంచి నల్లమలలో ప్రయాణం సాగుతుంది. కేజీ రహదారిపై వాహనాలు మితిమీరిన వేగంతో వెళుతుంటాయి. శివభక్తులు జాగ్రత్తలు తీసుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది.

పైవంతెనలపై వెళ్లొద్దు

340సీ జాతీయ రహదారిలో గార్గేయపురం, నందికొట్కూరు తదితర నాలుగుచోట్ల పైవంతెనలు ఉన్నాయి. వీటిపై వాహనాల రద్దీ ఉంటుంది. ఈ వంతెనలపై భక్తులు వెళితే ప్రమాదాలకు ఆస్కారం ఉంది. సర్వీసు రోడ్డుపై వెళ్లడం శ్రేయస్కరం. రెండు వరుసల రోడ్డుపై కాకుండా పక్కనే ఉన్న తెల్లగీత లోపు వెళ్తే సురక్షితంగా ఉంటుంది.

ఇవి పాటిస్తే మేలు

● మాలధారులు ఉదయం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు నడవాలి.

● రాత్రి వేళలో దుస్తులు, చేతి కర్రలకు రేడియం స్టిక్కర్లు ఉంటే వాహనాల వెలుగులో మెరుస్తాయి. ఫలితంగా ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు.

● రెండు వరుసల మార్గంలో ఇష్టానుసారంగా వెళ్లకుండా ఎడమ వైపు నడవాలి. ● ఒక్కొక్కరుగా కాకుండా గుంపులుగా ప్రయాణం సాగించాలి.

● రహదారి క్రాసింగ్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

సాగుబడిలో నవతరం

☛ రైతులతో కలిసి పరిశోధనలు

మహానంది, న్యూస్‌టుడే: దేశానికి అన్నం పెట్టే రైతన్నల కష్టనష్టాలు చూసి చలించిపోయారు.. వారి కన్నీళ్లు తుడవాలని, వ్యవసాయ రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. వ్యవసాయ విద్యలో చేరారు.. నాలుగేళ్ల తరగతి గదిలో పాఠాలు విన్నారు.. మెలకువలు నేర్చుకున్నారు. 'గ్రామీణ ఉద్యాన పని అనుభవం' కింద మహానంది మండలం గోపవరం, తమడపల్లె, బుక్కాపురం గ్రామాల్లో పొలం బాట పట్టారు. మహానందిఫారంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధనా స్థానంలోని సీనియర్ సైంటిస్టు డాక్టర్ రాగూర్‌నాయక్ పర్యవేక్షణలో పరిశోధనలు చేపట్టారు. తమ అనుభవాలు 'న్యూస్‌టుడే'తో పంచుకొన్నారు.

కొత్త వంగడాలు తీసుకొస్తా

- చైతన్యసాయి

మాది చిత్తూరు జిల్లా. వ్యవసాయం అంటే మక్కువ. తుపాన్లతో పంటలు సరిగా పండకపోవడం.. విపణిలో 'మద్దతు' దక్కకపోవడం వంటి అంశాలు చిన్ననాటి నుంచే బాధించేవి. దీన్ని దృష్టిలో పెట్టుకొని వాతావరణ మార్పులు తట్టుకునే రకాలు కనిపెట్టడానికి ప్రయత్నిస్తున్నా. రమణ అనే రైతుతో కలిసి పరిశోధనలు చేశారు. మునగ, టమాట, అరటి, పసుపు తోటలకు వచ్చే తెగుళ్ల నివారణకు డ్రిప్‌లో మందు కలిపి ప్రతి మొక్కకు అందేలా చూశాం. మంచి ఫలితం వచ్చింది.

అరటి పంటలో అధ్యయనం

- ఉదయహరి

మాది అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నాగసముద్రం. పంటపొలాల్లో తిరగడమంటే ఉత్సాహం. అందుకే వ్యవసాయ విద్య అభ్యసిస్తున్నా. రైతు నాగేష్ 1.75 ఎకరాల్లో అరటి, పసుపు పంటలు సాగు చేస్తున్నారు.. ఆయనతో కలిసి పరిశోధన చేశా. అరటిలో సిగటోక మచ్చ, పనామా, తామర తెగుళ్లు వచ్చాయి.. దీంతో వాటిని తొలగించి కాల్చివేయించా. తీగజాతి పంటలు వేయించా.

కష్టాలు కళ్లారా చూశా

- అశోక్



మాది మార్కాపురం జిల్లా రాయవరం. మాది రైతు కుటుంబం. నా చదువంతా స్వగ్రామంలోనే సాగింది. మా సోదరుడి ప్రోత్సాహంతో వ్యవసాయ విద్య ఎంచుకున్నా. వైవీ సుబ్బయ్య సాగుచేస్తున్న పసుపు, అరటి తోటలో పరిశోధన చేశా. అరటిలో సిగటోక మచ్చ తెగుళ్లు, తామర పురుగులు ఆశించే విధానాలపై రైతులకు అవగాహన పెంచాను. విపణిలో దిగుబడులు ఎలా విక్రయించుకోవాలి.. ముందుగానే ఒప్పందాలు ఎలా చేసుకోవాలో జాగృత పరిచా.

నకిలీ విత్తనాలపై అవగాహన

- శశాంక్

మాది తిరుపతి జిల్లా దొరవారి సత్రం.. వృత్తి విద్యా కోర్సు చేయడంతో సాగుపై మక్కువ కలిగింది.. కె.శివనాగశివారెడ్డి సాగుచేస్తున్న మిరప పంటపై అధ్యయనం చేశా. వారు చేస్తున్న తప్పులు వివరించా. నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారు. వాటిని ఎలా గుర్తించాలి, వాటితో జరిగే అనర్థాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించా.

నేడు ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. పీజీఆర్ఎస్ హాల్‌లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గురువారం వెల్లడించారు. జిల్లాస్థాయిలో పరిష్కరించే సమస్యలకు 15 రోజుల్లో చర్యలు తీసుకుంటామన్నారు. వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, కార్యాలయాల మౌలిక సదుపాయాలు, మహిళా ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలపై వినతులు స్వీకరిస్తామని వివరించారు.

స్లాట్ల మూసివేతపై విచారణ

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ

డోన్, వెల్దుర్తి, న్యూస్‌టుడే: డోన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా రిజిస్ట్రార్ పీవీఎన్‌బాబు పరిశీలించారు. 'స్లాట్లు మూశారు.. వసూళ్ల గేట్లెత్తారు' శీర్షికన 'ఈనాడు'లో బుధవారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ ఘటనపై పోలీసులు రహస్య విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఎవరెవరు స్లాట్ బుక్ చేశారనే విషయాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. దళారులు స్లాట్ బుకింగ్ చేసి రిజిస్ట్రేషన్ శాఖకు నష్టం వాటిల్లేలా చేస్తున్నారని, స్లాట్ బుక్ చేస్తున్నా, అందుకు తగిన రిజిస్ట్రేషన్ కావటంలేదని దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్ట్రార్ డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్‌బాషాకు ఫిర్యాదు చేశారు.

6లో

ఉన్నత లక్ష్యమే వారధి.. ఊహించిన విజయం వారిది

నిప్పులు చెరిగిన బౌలర్లు

జల పద్దు రూ.1,433.47 కోట్లు

☛ ప్రతిపాదనలు పంపిన అధికారులు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను వచ్చేనెలలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.. ఈ నేపథ్యంలో వివిధ శాఖలు తమ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాయి.. కీలకమైన జలవనరుల శాఖ ఉమ్మడి జిల్లాకు రూ.1,433.47 కోట్లు అవసరమని ప్రతిపాదించింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో 'జల'ఆశయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. కనీసం చిన్నపాటి మరమ్మతులకూ నిధులు కేటాయించలేదు. అధికారులు ప్రతిపాదనలు పంపించినా పక్కనపెట్టారు. 'కూటమి' ప్రభుత్వం వచ్చిన తర్వాత జలవనరుల నిర్వహణపై ప్రధాన దృష్టి సారించింది.

1.20 లక్షల ఎకరాలకు ఊపిరి

■ వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులను చేపడితే పశ్చిమ ప్రాంతానికి ఊపిరి పోసినట్లు అవుతుందని గతంలో తెదేపా హయాంలో నిర్ణయించారు. వీటి నిర్మాణం పూర్తయితే 1.20 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. కొంతమేర నిధులు కేటాయించారు. ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని పక్కన పెట్టింది.

■ ఆయా ప్రాజెక్టుల నిర్మాణానికి 11,200 ఎకరాలు సేకరించాలి.. ఇప్పటికే వేదవతికి రూ.102 కోట్లు, ఆర్డీఎస్ పరిధిలో రూ.120 కోట్లు ఖర్చు చేశారు. బిల్లులు అందక పనులు సాగడం లేదు. ప్రస్తుతం ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణకు రూ.154 కోట్లు, ప్రాజెక్టు పనులకు రూ.280 కోట్లు అవసరమని నివేదించారు.

అలగనూరుపై దృష్టి

■ తుంగభద్ర దిగువకాల్వ (ఎల్లెల్సీ) ఆయకట్టు స్థిరీకరణకు తీసుకొచ్చిన గురురాఘవేంద్ర (జీఆర్‌పీ) ప్రాజెక్టుకు రూ.25 కోట్లు, విద్యుత్తు బకాయిలకు మరో రూ.55 కోట్లు అవసరమని పేర్కొన్నారు. దీని పరిధిలో 9 ఎత్తిపోతల పథకాల ద్వారా 48,600 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాల్సి ఉంటుంది.

■ అలగనూరు జలాశయం ప్రధాన కరకట్ట కుంగిపోవడంతో నాలుగేళ్లుగా నీటిని నిల్వ చేయడం లేదు. నీటిపారుదల రంగం నిపుణులు పరిశీలించి సూచనలు చేశారు. సుంకేసుల, అలగనూరు జలాశయాలకు రూ.25 కోట్లతో ప్రతిపాదించారు. సుంకేసులకు సంబంధించి విద్యుత్తు బిల్లులకు రూ.4 కోట్లు అవసరమని పేర్కొన్నారు.

నిర్వహణకు నిధులు

■ ఎస్సార్బీసీ పరిధిలోని అవుకు, గోరుకల్లు జలాశయాల నిర్వహణకు రూ.30 కోట్లు, కాల్వలకు రూ.5 కోట్లు, భూసేకరణకు రూ.5 కోట్ల వరకు అవసరమని ప్రతిపాదించారు.

■ మూడు జిల్లాల పరిధిలో 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే కేసీ కాల్వకు రూ.290 కోట్లతో ప్రతిపాదించారు. కాలువకు మరమ్మతులు, బలోపేతంతోపాటు నిర్వహణకు నిధులు ఖర్చు చేయాల్సి ఉంది.

■ తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలోని వెలుగోడు జలాశయం నిర్వహణకు రూ.19 కోట్లు, సిద్ధాపురం ఎత్తిపోతల పథకం నిర్వహణ, విద్యుత్తు ఛార్జీలకు రూ.70 కోట్లతో ప్రతిపాదించారు. వెలుగోడు నుంచి ప్రవహించే తెలుగుగంగ కాలువ లైనింగ్, ఇతర నిర్వహణకు రూ.300 కోట్లు అవసరమని తేల్చారు.

■ శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించిన విద్యుత్తు బిల్లులకు రూ.6.47 కోట్లు కేటాయించాల్సి ఉంది.

■ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో 68 చెరువుల ప్రాజెక్టు నిర్వహణతోపాటు జిల్లాలో 246 చెరువుల నిర్వహణకు రూ.35 కోట్లు అవసరమని నివేదించారు.



(c) eenadu

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్టు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్స్‌లు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై. సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్

TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు ఉత్సాహం క్లబ్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x తెలంగాణ టైగర్స్

గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో నిర్దేశించిన ఇళ్ల నిర్మాణాల పనులను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో గురువారం మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డీఎల్‌డీవోలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉగాది నాటికి 10,718 ఇళ్లు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వారపు లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేయాలన్నారు. బేస్‌మెంట్, రూఫ్ స్థాయిలో ఉన్న 479 ఇళ్లన్నీ ఉగాది నాటికి పూర్తి చేయాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద మంజూరైన 2,348 ఇళ్లలో 409 ఇళ్లు ప్రారంభమయ్యాయని.. మిగిలిన ఇళ్లను ఫిబ్రవరి 5వ తేదీలోగా ప్రారంభించాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న డేటాను తక్షణమే పూర్తి చేయాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందనే విషయాన్ని ప్రతి అధికారి దృష్టిలో పెట్టుకుని పనిచేయాలన్నారు.

విద్యార్థులు మంచి భవిష్యత్తును ఎంచుకోవాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సరైన కెరీర్‌ను ఎంచుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని డీఈవో జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రథమనంది కల్యాణ మండపంలో జిల్లాస్థాయి కెరీర్ ఎక్స్‌పో, ఎగ్జిబిషన్ వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ కెరీర్ ఎక్స్‌పోలు విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సమగ్ర శిక్షా అదనపు సమన్వయకర్త నిత్యానందరాజు, జీసీడీవో నాగ సువర్చల తదితరులు పాల్గొన్నారు.

వేడుకలు ప్రారంభిస్తున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

విద్యతోపాటు పోటీ పరీక్షలపై అవగాహన తప్పనిసరి

విజేతలతో మండల విద్యాధికారిణి మేరీ మార్గరేట్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు భవిష్యత్తులో ఉపయోగపడే పోటీ పరీక్షలపై అవగాహన కల్పించుకోవాలని మండల విద్యాధికారిణి మేరీ మార్గరేట్ వెల్లడించారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా గురువారం ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రీజియన్ స్థాయి ప్రతిభా పోటీలు నిర్వహించారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నారాయణ విద్యావిహార్, డీపాల్ ఉన్నత పాఠశాల, గౌతమ్ పాఠశాల, నలంద ఉన్నత పాఠశాల, చైతన్య ఉన్నత పాఠశాల, పద్మావతి ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. వ్యాస రచన పోటీల్లో శ్రీహర్షిత(9వ), అదీన((9వ), నిహారిక(8వ) వరుసగా మూడు స్థానాల్లో నిలిచారు. చిత్ర లేఖనంలో లిఖిత(8వ), జీవని(9వ), వపన్(10వ) వరుస స్థానాల్లో నిలిచారు. ఉపన్యాసం పోటీల్లో హర్ష(9వ), హరీఫ(7వ), ఫైజా తబస్సుమ్(9వ) విద్యార్థులు వరుస స్థానాల్లో నిలిచారు. క్విజ్ పోటీల్లో హుసేన్‌బాషా(9వ), తఫ్‌సీర్ హుసేన్(8వ), వంశీధర్‌రెడ్డి(9వ) వరుసగా గెలుపొందారు. పోటీ పరీక్షల న్యాయనిర్ణేతలుగా శివప్రసాదు, నందీశ్వర్‌కుమార్, కిరణ్ బాబు, రంగస్వామి వ్యవహరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు దేవానంద్, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, ఫైజుల్లా, బాలాజీనాయక్, వెంకటరమణ పాల్గొన్నారు.

నృసింహ దర్శనం.. భక్త పారవశ్యం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: అహోబిల నృసింహస్వామి పార్వేట ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా గురువారం స్వామి వార్ల పల్లకి పడకండ్లలో కొలువుదీరింది. పల్లకిలో ఊరేగుతున్న ప్రహ్లాదవరద, జ్వాలా నృసింహ స్వామివార్లను చూసి భక్తులు తన్మయత్వానికి లోనై భక్తితో పల్లకి వెంట స్వామి నామ స్మరణ చేస్తూ ముందుకు సాగారు. ఓ వైపు స్వామి వార్ల దర్శనం, మరోవైపు తిరునాల సందర్భంగా ఏర్పడిన దుకాణాలు కనులవిందు చేస్తున్నాయి. పల్లకిలో కొలువైన ఉత్సవమూర్తులను దర్శించుకునేందుకు తండోపతండాలుగా భక్తులు తరలివస్తున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: దేశాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోదీ పాలన సాగుతోందని భాజపా జోనల్ ఇన్‌ఛార్జి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆంజనేయ స్వామి కల్యాణ మండపంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి నాగమోహన్‌రెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు ఆంజనేయులు, గుండా అశ్వర్థనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ఉపేంద్ర, మోహన్‌రావు, అరుణ్‌కుమార్, అంబటి సుబ్బారెడ్డి తదితరులు భాజపాలో చేరారు. దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాలకు భాజపా అండగా ఉంటుందని, రాబోయే స్థానిక, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసేందుకు అందరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గీతా మాధురి, జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ, రమేష్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, సోమేష్ పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారిని సన్మానిస్తున్న భాజపా నాయకులు

ఉన్నత లక్ష్యమే వారధి...

ఊహించిన విజయం వారిది

◆ గ్రూప్-2లో గెలుపు బావుటా

◆ ఫలించిన యువత శ్రమ

అష్టకష్టాలు ఎదురైనా.. ఆనందంగా భరించింది
ఇష్టమైన వృత్తి చేపట్టాలని.. ఈతరం కదిలింది
ఉన్నతమైన లక్ష్యమే వారధి.. ఊహించిన విజయం వారిది
రుషిలా శ్రమించారు.. రూపురేఖలు మార్చుకుంది
'కన్న'కల నెరవేరింది..కళ్లెదుటే భవిత కదలాడింది యువతరం
గెలుపు చిరునామాగా మారింది.. భావితరాల్లో స్ఫూర్తి నింపింది.
గ్రూప్-2 పరీక్షల్లో ప్రతిభ చాటి.. ఉత్తమ ఫలితాలతో ప్రభుత్వ కొలువులు సాధించిన జిల్లా యువతీయువకుల విజయగాథ ఇది.

దంపతుల విజయ సాధన

బనగానపల్లి మండలం టంగుటూరు గ్రామానికి చెందిన బి.విజయచంద్రారెడ్డి, శరణ్య దంపతులు గ్రూప్-2 కొలువులు సాధించారు. వీరు మాట్లాడుతూ.. మేమిద్దరమూ బీటెక్ పూర్తి చేశాం, 2023లో వివాహం చేసుకున్నాం. ప్రైవేటు ఉద్యోగాలు వచ్చినా ప్రభుత్వ కొలువు సాధించాలని నిర్ణయించుకున్నాం. ఈక్రమంలో శరణ్య గ్రూపు-4 పరీక్ష రాసి అనంతపురం జిల్లా గార్లదిన్నెలోని తహసీల్దారు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంటుగా ఉద్యోగం సాధించారు. 2024 నుంచి ఇద్దరు కలిసికట్టుగా గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమయ్యాం. ఏడాది పాటు రోజుకు 10 గంటలు పాటు చదివి ఇద్దరమూ ఏఎస్‌వో కొలువులు సాధించాం. గ్రూప్-1 సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. – న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

ఆత్మస్థైర్యం కోల్పోకుండా..

నా పేరు పి.వెంకటభరత్.. శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామం. రాంగోపాల్ యాదవ్, ప్రమీలమ్మ మా అమ్మానాన్నలు. నేను 2017లో బీటెక్ పూర్తి చేశా. ఎస్సైగా పనిచేస్తున్న మా అన్నయ్య స్ఫూర్తితో సివిల్స్ లక్ష్యంగా పెట్టుకున్నా. ఇందుకు దిల్లీలో ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నా. రెండు సార్లు సివిల్స్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించి, మెయిన్స్‌లో విఫలయ్యా. ఆత్మస్థైర్యం కోల్పోకుండా గ్రూప్-2 కొలువు సాధించాలనే లక్ష్యంతో సన్నద్ధమయ్యా. ఇందుకు సొంతంగా నోట్స్ తయారు చేసుకున్నా. ఫలితాల్లో 232 మార్కులతో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యా. – న్యూస్‌టుడే, శిరివెళ్ల

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో

నా పేరు ఎల్.నేహాచౌదరి, మాది దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామం. మా తల్లిదండ్రులు రమణయ్య, జయప్రదలు. వ్యవసాయ కుటుంబం. బీడీఎస్(దంతవైద్య) కోర్సు పూర్తి చేశా. గతంలో గ్రామంలో మా సీనియర్లు కొందరు యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ పరీక్షలు రాసి ఉన్నతోద్యోగాలు సాధించారు. వీరిని చూసి ప్రజా సేవ చేయాలని నిర్ణయించుకుని యూపీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నా. ఈ క్రమంలో గ్రూప్-2 పరీక్ష రాసి 212 మార్కులతో ఏఎస్‌వో పోస్టు సాధించా. – న్యూస్‌టుడే, దొర్నిపాడు

లక్ష్యసాధనలోనూ భాగస్వామ్యం

నా పేరు జి.రంగస్వామి, మాది పెద్దకడబూరు మండలం హనుమాపురం స్వగ్రామం. మా అమ్మానాన్న శేషమ్మ, రంగప్ప. మాది వ్యవసాయ కుటుంబం. ప్రస్తుతం మంత్రాలయం మండలం మాధవరం వీఆర్వోగా పనిచేస్తున్నా. గతంలో ఆదోని మండలం మాంత్రికి వీఆర్వోగా పనిచేశా. ఆరు నెలల పాటు సెలవు పెట్టి హైదరాబాద్‌లో చదివా. గ్రూప్-2 కొలువు సాధించా. సాధారణ పరిపాలన విభాగం(జీఏడీ) సచివాలయం, వెలగపూడిలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యా. లక్ష్యసాధనలో నా భార్య లలిత సహకారం, ప్రోత్సాహం మరువలేనిది. భవిష్యత్తులో గ్రూప్-1 సాధించడమే లక్ష్యం. – న్యూస్‌టుడే, ఆదోని గ్రామీణం

అమ్మ కల.. నెరవేరిన వేళ

నేను ప్రభుత్వ శాఖలో ఉద్యోగం చేయాలని మా అమ్మ కలలు కన్నారు. ఆమె కల నెరవేర్చాలని కష్టపడి చదివి గ్రూపు-2లో ఉద్యోగం సాధించా. నాపేరు జి.సురేంద్రబాబు. ఆదోని మండలం సలకలకొండ స్వగ్రామం. నాన్న జి.లక్ష్మన్న నా చిన్న వయసులోనే మృతిచెందారు. అప్పటి నుంచి ఇంటి భారమంతా అమ్మే మోసింది. అమ్మ పడుతున్న కష్టాలు చూస్తూనే పెరిగాను. పెద్దయ్యాక అమ్మను బాగా చూసుకోవాలని, ఆమె కల నెరవేర్చాలని నిత్యం శ్రమించా. ఎల్ఎల్‌బీ పూర్తిచేసి న్యాయవాదిగా స్థిరపడ్డా. ఆ తర్వాత నాలుగేళ్లుగా కర్నూలు నగరంలోని ఓ ప్రైవేటు బ్యాంకులో లీగల్ హెడ్‌గా ఉద్యోగం చేస్తున్నా. రోజూ పది గంటల పాటు చదివి గ్రూపు-2 పరీక్షలకు సిద్ధమయ్యా. రాష్ట్ర న్యాయ శాఖలో ఏఎస్‌వో ఉద్యోగం సాధించటంతో.. అమ్మ కల నెరవేరింది. – న్యూస్‌టుడే, ఆదోని ఎస్కేడీ కాలనీ

సివిల్స్ లక్ష్యం

నా పేరు మనోహర్ మాది మిడుతూరు మండలం జలకనూరు గ్రామం. 2019లో ఇంజినీరింగ్ పూర్తయింది. అప్పటి నుంచి సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్నాను. రెండుసార్లు సివిల్స్ రాయగా.. మెయిన్స్‌లో ఒక్కసారి, ఇంటర్వ్యూలో మరోసారి తప్పింది. సివిల్స్ లక్ష్యంగా రోజూ 12 గంటలు చదుతున్నాను. గ్రూప్-2లో పరీక్షలో ఎంపికయ్యాను. ఎక్సైజ్ శాఖలో ఎస్సై పోస్టింగ్ వచ్చింది. సివిల్స్ సాధించడమే నా లక్ష్యం. – న్యూస్‌టుడే,నందికొట్కూరు, మిడుతూరు

క్రమశిక్షణ, పట్టుదలతోనే విజయం

నాపేరు రాజాచంద్ర. ఆత్మకూరు మండలం వడ్లరామాపురం స్వగ్రామం. కర్నూలులో ఇంజినీరింగ్ పూర్తి చేశాను. మూడు పర్యాయాలు సివిల్స్, రెండు పర్యాయాలు గ్రూప్-1లో విఫలమయ్యాను. ఉద్యోగ సాధనలో విఫలమైనప్పటికీ క్రమశిక్షణ, పట్టు వదలకుండా సాధన చేయడంతో గ్రూపు-2లో విజయం సాధించి డిప్యూటీ తహసీల్దారుగా ఎంపికయ్యాను. – న్యూస్‌టుడే, ఆత్మకూరు, ఆత్మకూరు పట్టణం

పంచాయతీ కార్యదర్శి నుంచి..

నా పేరు చింతగింజల రవికుమార్. పత్తికొండ మండలం పుచ్చకాయలమడ స్వగ్రామం. ప్రస్తుతం ఆస్పరి మండలం నగరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నా. ఎక్సైజు ఎస్సైగా కొలువు సాధించా. అమ్మానాన్న జయమ్మ, పుల్లయ్య వ్యవసాయం చేస్తూ.. మమ్మల్ని చదివించారు. నేను ఐదు ఉద్యోగాలకు ఎంపికయ్యా. ఉన్నత స్థాయి ఉద్యోగం కోసం నిత్యం సాధన చేశా.

బంగారు కమ్మల చోరీ

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలోని అన్సర్ జ్యూవెలర్‌లో కమ్మలు కొనుగోలు చేయడానికి వచ్చి వాటి చోరీకి పాల్పడినట్లు ఒకటో పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక మెయిన్‌బజారులోని అన్సర్ జ్యూవెలర్ దుకాణంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని దంపతులు బంగారు కమ్మలు కొనుగోలు చేయడానికి వచ్చారు. కమ్మలు చూపించాలని యజమానిని కోరగా.. పలు రకాలు చూపించారు. కమ్మలపై చరవాణి పెట్టిన వ్యక్తి వాటిని అపహరించుకెళ్లాడు. కమ్మలు చోరీకి గురైనట్లు తెలుసుకున్న దుకాణం యజమాని సీసీ కెమెరాలు పరిశీలించి ఒకటో పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఉద్యోగ ప్రకటన

H.P.M Aided High School, Ahobilam Road, Padakandla, Allagadda, Nandyal (Dist.)

Rc No. 1268/B2/2018, dt: 27-07-2025 Date: 30-01-2026

కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి వారు మా పాఠశాలకు క్రింద పేర్కొనబడిన ఎయిడెడ్ పోస్టులు భర్తీ చేయుటకు అనుమతి ఇచ్చియున్నారు. కావున GOMS No.1 Education (P.S.2) dt: 01-01-1994 మరియు GOMS No.58 dt: 22-06-2023 ప్రకారం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ విద్యార్హతకు సంబంధించిన పత్రాలను, దరఖాస్తు, నకలుతో పాటు ఉపాధి నమోదు పత్రం జత చేసి తేది: 20-02-2026 లోపు ఆఫీసు కార్యాలయమునకు పోస్టు ద్వారా కానీ లేదా స్వయంగా గానీ అందజేయవలయును.

https://cse.ap.gov.in/aided Recruitment Notification

Note: TET పరీక్ష ఉత్తీర్ణులు అయిన వారు మాత్రమే అర్హులు

పోస్టుల వివరాలు

క్రమ సంఖ్య	పోస్టు వివరాలు	ఖాళీల సంఖ్య	రోస్టర్ పాయింట్
1	School Asst. Social	01	OC General
2	School Asst. Telugu	01	OC General
3	Gr-II Hindi Pandit	01	OC General
4	PET	01	OC General

ఇట్లు: కరస్పాండెంట్

అందుబాటులోకి మొబైల్ టాయిలెట్స్

శ్రీశైలం చేరుకున్న మొబైల్ టాయిలెట్స్

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు ఈ ఏడాది మొబైల్ టాయిలెట్స్‌ను దేవస్థానం ఏర్పాటు చేస్తుంది. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాటు చేసేందుకు వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. దీనిలో భాగంగా గురువారం శ్రీశైలానికి రెండు మొబైల్ టాయిలెట్స్ చేరుకున్నాయి.

NANDYAL MUNICIPALITY

e-procurement Tender Notice No.24/2025 -26/E1, Dt.29.01.2026

15వ ఆర్థిక సంఘం నిధులు మరియు మున్సిపల్ సాధారణ నిధులతో రూ. 72.82 లక్షలతో 10 పనులు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు స్వీకరించబడును. వివరములకు e-procurement.gov.in. నుండి పొందగలరు.

కమిషనరు, నంద్యాల పురపాలక సంఘము.

రైతు సంక్షేమానికి పరిశోధనలు సాగాలి



మాట్లాడుతున్న డాక్టర్ ఆర్‌వీఎస్‌కే రెడ్డి

బుక్కాపురం(మహానంది), న్యూస్‌టుడే: రైతు సంక్షేమానికి పరిశోధనలు సాగాలని మార్కాపురం ఎన్ఎస్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్‌వీఎస్‌కే రెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని శివాలయం ఆవరణలో గురువారం ఎంసీ ఫారం ఉద్యాన పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ కిశోర్, డాక్టర్ రాఘూర్‌నాయక్, డాక్టర్ దీప్తి, డాక్టర్ హేమాద్రి ఆధ్వర్యంలో ఉద్యాన సాగు అనుభవ కార్యక్రమంలో పంటల ప్రదర్శనల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు పయనించాలన్నారు. అధిక ఆదాయపు పంటల సాగుపై దృష్టి పెట్టాలన్నారు. ఎగుమతికి అనువైన ఉద్యాన రకాల పంటలను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల ప్రగతి నివేదికల పత్రాలను ఆవిష్కరించారు. అవినీతి నిరోధక చర్యల వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. గ్రామ సర్పంచి కందుల వరలక్ష్మి, మండల ఉపాధ్యక్షురాలు కుంచెపు లక్ష్మీనరసమ్మ, ఆత్మ రైతు కమిటీ మాజీ ఛైర్మన్ చిన్నమాబుహుస్సేన్, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారంతో ప్రయాణించే వారు అప్రమత్తం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : పసిడి ధర భారీగా పెరిగిన నేపథ్యంలో ఆభరణాలు ధరించిన మహిళలు, బంగారం తీసుకెళ్లే వారు ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఒక ప్రకటనలో సూచించారు. ప్రయాణికులు బస్సులు ఎక్కిదిగే క్రమంలో దుండగులు బ్యాగులు కత్తిరించి సొత్తు అపహరిస్తారన్నారు. దొంగలు ప్రయాణికుల్లా రిజర్వేషన్ చేసుకుని ప్రయాణిస్తారని, అప్రమత్తంగా లేని ప్రయాణికుల లగేజీలను చోరీ చేస్తారని వివరించారు. ప్రయాణాల్లో అపరిచితులు ఇచ్చే తినుబండారాలను స్వీకరించవద్దని సూచించారు. వాటిని తింటే మత్తులోకి వెళ్లే ప్రమాదం ఉంటుందన్నారు. కిటికీల వద్ద కూర్చునే మహిళలు అప్రమత్తంగా ఉండాలని, లేదంటే దొంగలు మెడలోని బంగారు గొలుసులు తెంచుకెళ్లే ప్రమాదం ఉందన్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే డయల్ 100, 112కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణం చేసే మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

కర్నూలులో ప్రముఖ టూ వీలర్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) లేడీ టెలీకాలర్ కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ. సంప్ర: 79953 88805.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

JOBS

Required Civil Site Supervisors/ Engg/ Diploma with or without Experience. Location Karnataka. Contact: 93470 83151.

పారుల్ యూనివర్సిటీ బ్రాండ్ ప్రమోషన్ కొరకు లేడీ టెలికాలర్స్ కావలెను. వయస్సు: 18-28 సం|| బీటెక్, డిగ్రీ గ్రాడ్యుయేట్స్. నవీన్ చంద్, కొత్త అయ్యప్ప స్వామి గుడి, కె.సి. కెనాల్, కర్నూలు. 63000 97961.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

జగన్ పాదయాత్రకు కారణమేంటి?

ఎమ్మెల్యేకు స్వామివార్ల చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఈవో, ధర్మకర్తలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టనున్న పాదయాత్ర ప్రజల కోసమా.. తన పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడం కోసమా చెప్పాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రశ్నించారు. ఆయన గురువారం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను దర్శించుకొని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో టీటీడీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు సిట్, సీబీఐ నిర్ధారణ చేస్తే ఇంకా వైకాపా నేతలు బుకాయిస్తున్నారని మండిపడ్డారు.

వంతెన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎస్ఈ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విశ్వనగర్‌లో చామకాల్వపై నిర్మించనున్న వంతెన నిర్మాణ స్థలాన్ని కేసీ కెనాల్ ఈఈ బాలచంద్రారెడ్డి పరిశీలించారు. రూ.3.25 కోట్లతో నిర్మించనున్న వంతెన పరిసరాలను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. పనుల్లో ప్రాథమికంగా తీసుకోవాల్సిన ఏర్పాట్లను డీఈ రవికుమార్‌తో చర్చించారు. ఏఈ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: బాలాజీ కాంప్లెక్స్, భైరమల్‌వీధి, విశ్వనగర్‌లో వీధికుక్కలతో ఇబ్బందులు పడుతున్నాం. **- రంగస్వామి, మధు, అలీ** ✔: త్వరలోనే కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం. **- లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?:పాణ్యంలో బస్టాండు, పోలీసుస్టేషన్, ఎస్సీకాలనీల్లో దోమలతో అవస్థలు పడుతున్నాం **- రఘు, స్వరాజ్** ✔: దోమల మందు పిచికారీ చేయిస్తాం **- వెంకటేశ్వర్లు, కార్యదర్శి, పాణ్యం**

ఆత్మకూరు పట్టణం: ?: పోస్టాఫీసు నుంచి సంతమార్కెట్‌కు వెళ్లే మార్గంలో ఇళ్ల నుంచి వ్యర్థపు నీళ్లు రహదారిపై వదులుతున్నారు. **- మారూఫ్ సఫీవుల్లా, ఖిల్లా వీధి.** ✔:ఇళ్ల యజమానులకు నోటీసులు జారీ చేస్తాం. **- రమేష్‌బాబు, కమిషనరు.**?: కొత్తపేట నుంచి వడ్లపేటకు వెళ్లే మార్గంలో ఉన్న రెండు వీధి దీపాలు వెలగటం లేదు. **- హుసేన్, స్థానికుడు.** ✔:వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. **- షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.**

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని చౌట్కూరు మజరా గ్రామమైన గుడిపాడులో ఉపరితల నీటి రవాణా ట్యాంకు వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. శుభ్రం చేయాలి. **- రమేశ్, గుడిపాడు**

✔: పరిసరాల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. **- వినయ్, తాత్కాలిక కార్యదర్శి, చౌట్కూరు** ?: మిడుతూరులోని తొగట వీధిలో మురుగు కాల్వలో పూడిక పేరుకుపోయింది. **- సుధాకర్, మిడుతూరు** ✔: పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తొలగిస్తాం. **- కల్యాణ్‌సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు**

జాతీయ సదస్సు ప్రారంభం

జ్యోతి ప్రజ్వలనలో డా.పి.హుసేన్‌బాషా, నరేష్‌రెడ్డి, తాతిరెడ్డి తదితరులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : సున్నిపెంటలోని రెడ్ల కల్యాణ మండపంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సదస్సును గురువారం ప్రారంభించారు. ప్రిన్సిపల్ డా.పి.హుసేన్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేష్‌రెడ్డి, అఖిల భారత రెడ్ల సమాఖ్య అధ్యక్షుడు తాతిరెడ్డి హాజరయ్యారు. జి.నరేష్‌రెడ్డి మాట్లాడుతూ.. డిజిటలైజేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార అవకాశాలు ఎలా పెరుగుతున్నాయో వివరించారు. వివిధ రాష్ట్రాల నుంచి కామర్స్‌లో ప్రతిభావంతులైన ఆచార్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు. వివిధ అంశాలను కన్వీనర్ డా.ఎం.బుచ్చయ్య పేపర్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. డా.ఎం.పద్మ, డా.కె.రాజన్న తదితరులు పాల్గొన్నారు.

బండ్ల గణేశ్‌కు స్వాగతం పలికిన తెదేపా నాయకులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: సినీ నిర్మాత బండ్ల గణేశ్ సంకల్ప యాత్రకు తెదేపా నాయకులు ఎన్ఎండీ ఫిరోజ్ సంఘీభావం ప్రకటించారు. గురువారం పాదయాత్ర నంద్యాలలో అడుగుపెట్టగానే ఆయన సంఘీభావం ప్రకటించి కొంత దూరం నడిచారు. జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి నగర డోన సుధీర్, అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం జిల్లా అధ్యక్షుడు యాదవల్లి శివరామశర్మ వేంకటేశ్వరస్వామి ప్రసాదం తోపాటు శాలువా కప్పి బండ్ల గణేశ్‌కు వేదాశీర్వచనం అందజేశారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సక్రమం.. సద్వినియోగం

★ విద్యుత్తు అదనపు లోడు క్రమబద్ధీకరణతో రూ.34,50,000 ఆదాయం

నంద్యాలలో అవగాహన కల్పిస్తున్న విద్యుత్తు శాఖ అధికారులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: విద్యుత్తు అదనపులోడు క్రమబద్ధీకరించుకోవాలని గతేడాది విద్యుత్తు శాఖ అధికారులు ప్రజలకు అవకాశం కల్పించారు. దీనికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. 50శాతం రాయితీతో క్రమబద్ధీకరణకు ప్రభుత్వం 2025 మార్చిలో శ్రీకారం చుట్టింది. ఇందుకు గతేడాది మార్చి నుంచి డిసెంబరు చివరి వరకు అవకాశం కల్పించారు. నంద్యాల డివిజన్ పరిధిలోని నంద్యాల, ఆత్మకూరు, ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల పరిధిలోని 1,748 మంది వినియోగదారులు సద్వినియోగం చేసుకొని.. 2,875 కిలోవాట్లను సక్రమం చేసుకున్నారు. తద్వారా సంస్థకు రూ.34,50,000 ఆదాయం సమకూరింది.

క్రమబద్ధీకరించుకున్న వివరాలు

డివిజన్	సర్వీసులు	లోడు	ఆదాయం (రూ.లక్షల్లో)
నంద్యాల	360	598	7,17,600
ఆత్మకూరు	684	1,194	14,32,800
ఆళ్లగడ్డ	623	943	11,31,600
కోవెలకుంట్ల	81	140	1,68,000

50శాతం రాయితీ

ఇంటి విద్యుత్తు కనెక్షన్ తీసుకునే సమయంలో వినియోగదారులు వినియోగించే దీపాలు, ఇతర విద్యుత్తు ఉపకరణాలకు ఎంత విద్యుత్తు వినియోగం అవుతుందో అంచనా వేసి కిలోవాట్లలో లెక్కిస్తారు. ఆ మేరకు డెవలప్‌మెంట్ ఛార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ వసూలు చేస్తారు. ఉదాహరణకు ఒక కిలోవాట్ లోడుతో కనెక్షన్ తీసుకుంటే డిపాజిట్ రూ.200, డెవలప్‌మెంట్ ఛార్జీలు రూ.2వేలు, దరఖాస్తుకు రూ.50, ఇతర ఛార్జీలు రూ.250 కలిపి రూ.2,500 చెల్లించాలి. విద్యుత్తు శాఖ లోడు క్రమబద్ధీకరించుకున్న వారికి రాయితీతో రూ.1,250 మాత్రమే చెల్లించే అవకాశం కల్పించింది.

కొత్తలైన్లు, నియంత్రికల ఏర్పాటు

విద్యుత్తు లోడుకు అనుగుణంగా నంద్యాల డివిజన్ పరిధిలో రూ.1.6 కోట్లతో 6 కి.మీ 33 కేవీ లేన్లు, రూ.41 లక్షలతో 11 కేవీ లైన్లు 5 కి.మీ మేర ఏర్పాటు చేశారు. డివిజన్ పరిధిలో ఒక్కో విద్యుత్తు నియంత్రికకు రూ.3 లక్షలతో 1,371 నియంత్రికలు ఏర్పాటు చేశారు. నంద్యాల పట్టణంలో రూ.25 లక్షలతో 6 విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేశారు. విద్యుత్తులోడు క్రమబద్ధీకరణకు ప్రజల నుంచి స్పందన బాగుందని.. పెరిగిన లోడుకు అనుగుణంగా కొత్తలైన్లు, నియంత్రికతోపాటు నంద్యాలలో కొత్తగా రెండు ఉపకేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా విద్యుత్తు శాఖ ఈఈ శ్రీనివాసుల రెడ్డి తెలిపారు.

దోమల మందు పిచికారీ

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో దోమల బెడద తీవ్రంగా ఉండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పారిశుద్ధ్య సమస్యలు ఎక్కువై దోమలు ప్రజలపై దాడి చేస్తున్నాయని, ఈనెల 28వ తేదీన 'ఈనాడు'లో 'అపరిశుభ్రం పెరిగి.. దోమల దాడి'' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన పురపాలక కమిషనర్ బండి శేషన్న సిబ్బందితో దోమల మందు పిచికారీ చేయించారు. పట్టణంలో రోజూ ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయిస్తామన్నారు.

గుంత పూడ్చివేత

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం సరస్వతీనగర్ నుంచి శ్యాంనగర్ వెళ్లే దారిలో రోడ్డు మధ్యలో మార్గబిలం మూత లేకుండా ప్రమాదకరంగా ఉండేది. విద్యార్థులు, ఉద్యోగులు వేలసంఖ్యలో రోజూ దీని పక్కనుంచే రాకపోకలు సాగించేవారు. ఈ సమస్యపై ఈనెల 14వ తేదీన 'ఈనాడు'లో 'చూడకుంటే.. ప్రమాదమే' శీర్షికతో చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ప్రమాదకరంగా ఉన్న మార్గబిలపు గుంతను సిమెంటు వేసి పూడ్చారు.

ఈ ప్రయాణం.. ప్రమాదకరం

వాహనదారులు జాతీయ రహదారిపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. నంద్యాల ఆళ్లగడ్డ జాతీయ రహదారిలో చాబోలి గ్రామం వద్ద వాహనాలు ఎక్కువ వేగంతో వెళ్తుంటాయి. ఇక్కడ పలువురు వాహనదారులు అపసవ్య దిశలో ప్రయాణిస్తున్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలి. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

నీరు నిలిచి.. దోమలు ప్రబలి

నంద్యాల పట్టణం క్రాంతినగర్ శివారులోని పార్థసారథినగర్ ఖాళీ స్థలాల్లో నీరు నిలుస్తోంది. పొలాల్లో నీరు నిండి పక్క పొలాల ద్వారా ఖాళీ స్థలాల్లోకి వచ్చి చేరుతోంది. దీంతో దోమలు ప్రబలి రోగాల బారిన పడుతున్నామని, పాములు అధికంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. పైపులైన్ ద్వారా కాల్వకు అనుసంధానం చేసి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

రక్షణ లేని విద్యుత్తు నియంత్రిక

నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ గేట్ నుంచి ఆర్టీసీ బస్టాండుకు వెళ్లే ప్రధాన రహదారిలో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. ఈ దారి నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఇక్కడి నియంత్రిక తక్కువ ఎత్తులో ఉండడంతోపాటు రక్షణ కంచె లేదు. దిమ్మె పక్కనే రాకపోకలు సాగిస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

మండలంలోని రోళ్లపాడు బరక సంజీవరాయ స్వామి వార్షికోత్సవం, తిరణాల సందర్భంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. గురువారం నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం 29 జతల ఒంగోలు జాతి ఎడ్లు పోటీ పడినట్లు ఆలయ ఛైర్మన్ మురళి మోహన్‌రెడ్డి తెలిపారు. - న్యూస్‌టుడే, మిడుతూరు

సంక్షిప్త సమాచారం

నంద్యాల నేరవిభాగం: రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదంతోనే జరుగుతున్నాయని ట్రాఫిక్ సీఐ చాన్‌బాషా అన్నారు. పట్టణంలోని పలు కూడళ్లలో గురువారం ఆయన రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు.

పాణ్యం గ్రామీణం: రోజూ పాఠశాలకు విద్యార్థులు వచ్చేలా తల్లిదండ్రులతో మాట్లాడాలని ఎంఈవో-2 సుబ్రహ్మణ్యం సూచించారు. మండలంలోని కందికాయపల్లె గ్రామం ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించారు.

నంద్యాల పాతపట్టణం: అబాండం తండాలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కొట్టాలకు చెందిన జీవనజ్యోతి సంస్థ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. గురువారం పాఠశాలలో ట్రస్ట్ అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రెడ్డి, ఫౌండర్ ఫాదర్ మర్రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు హెగ్డే, అనురాధలు విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు భారతీ తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: వైకాపా పాలకులు దేవుడిపై నమ్మకం లేక దోపిడీ చేసేందుకు నిబంధనలు సడలించారని కూటమి నాయకులు విమర్శించారు. శ్రీచౌడేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు. తెదేపా నాయకుడు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, జనసేన నాయకుడు నల్లమల్ల రవికుమార్, భాజపా నాయకుడు దామోదరరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు: లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, రవికుమార్‌లు అన్నారు. ఎల్ఐసీ కార్యాలయం ఎదుట సమ్మె పోస్టర్‌ను విడుదల చేశారు. నాగన్న, శోభారాణి, నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

మిడుతూరు: బాలికలు అభద్రతా భావంతో ఉండకూడదని నందికొట్కూరు గ్రామీణ సీఐ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో గురువారం బాలికల భద్రతపై అవగాహన కల్పించారు. పాఠశాలలో, బడికి వచ్చి పోయే క్రమంలో ఆకతాయిల వేధింపులు, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటి సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

నంద్యాల రైతునగరం: అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ బాషాపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబాఫకృద్దీన్ డిమాండు చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. సీపీఐ డోన్ మండల కార్యదర్శి, ఏపీ వ్య.కా.స. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నారాయణపై సీఐ దాడి చేయడం దుర్మార్గమన్నారు.

నంద్యాల రైతునగరం: లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ గౌస్, వెంకటలింగం అన్నారు. నంద్యాల పురపాలక కమిషనర్ శేషన్న, సివిల్ సప్లై స్టాక్ పాయింట్ ఇన్‌ఛార్జి ప్రసాద్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు.

నంద్యాల రైతునగరం: శివారులోని వైఎస్సార్ నగర్‌లో క్రైస్తవుల శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని సీపీఎం జిల్లా నాయకులు నరసింహులు అన్నారు. నంద్యాల కమిషనర్ శేషన్న, ఛైర్మన్ మాబున్నిసాలను గురువారం ఆ పార్టీ నాయకులు కలిసి వినతిపత్రాలు ఇచ్చారు.

విష్ణు సహస్రనామ పఠనంతో ముక్తి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే : విష్ణు సహస్రనామ పఠనం ముక్తి మార్గమని తితిదే బ్రహ్మోత్సవ వ్యాఖ్యాత ప్రవచనకర్త డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు పేర్కొన్నారు. భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని గురువారం సంజీవనగర్ కోదండ రామాలయ ఆవరణలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం జరిగింది. భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలోని స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు.

మాట్లాడుతున్న ప్రవచనకర్త డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు

'ఎంపీపై ఆరోపణలు తగవు'

గడివేముల, న్యూస్‌టుడే : కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుపై వాల్మీకులు చేస్తున్న ఆరోపణలు తగవని గడివేముల కురువ సంఘం నాయకులు తెలిపారు. బిలకలగూడూరు గ్రామంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గూడూరు మండలం పొన్నకల్‌లో బాలికకు జరిగిన అన్యాయంపై వచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేశారని చెప్పారు. కేసును తప్పుదోవ పట్టించేందుకు ఎంపీపై నిందలు మోపుతున్నారని ఆరోపించారు. ఆ కేసుకు ఎంపీకి సంబంధం లేదని వివరించారు. జిల్లా కురవ సంఘం కార్యవర్గసభ్యుడు పాపారాయుడు, జిల్లా సహాయకార్యదర్శి రామకృష్ణ, గొర్రెల సంఘం డైరెక్టర్ యుగంధర్, ఎంపీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలో చికిత్సతో క్షయ దూరం

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: క్షయను ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే నయం అవుతుందని టీబీ కార్యక్రమం పర్యవేక్షకుడు యాగంటిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పొన్నాపురం గ్రామంలో టీబీ నివారణపై ప్రధాన మంత్రి క్షయ వ్యాధి ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా అవగాహనతోపాటు పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలుంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచించారు. క్షయ పూర్తి నయం అయ్యే వ్యాధి అని, మందులు మధ్యలో ఆపకుండా పూర్తిస్థాయిలో వాడాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి శివకృష్ణ, ఆరోగ్య విజిటర్ ఉమాదేవి, సిబ్బంది స్వర్ణలత, సుహాసిని, నాగమణి, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

వీధికుక్కలకు ఏబీసీ ఆపరేషన్లు

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలో వీధి కుక్కలకు ఏబీసీ ఆపరేషన్లు, రేబిస్ టీకాలు వేస్తున్నట్లు పురపాలక కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. పట్టణంలోని నంది గ్రీన్‌హోమ్స్, క్రాంతినగర్,

టీకా వేస్తున్న కమిషనర్ బండి శేషన్న

బొమ్మలసత్రం ప్రాంతాల్లో గురువారం కమిషనర్ కుక్కలకు టీకాలు వేయించారు. ఆయన మాట్లాడుతూ.. కుక్కలకు రేబిస్ టీకాలు వేయడం ద్వారా పొరపాటున కుక్క కరిచినా ఎటువంటి అపాయం ఉండదన్నారు. పశువైద్యాధికారి సుబ్బారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

భీష్మ ఏకాదశి పూజలు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని చిత్తులూరి వారి వీధిలో ఉన్న శ్రీకృష్ణ భజన మందిరంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేణుగోపాలకృష్ణ స్వామికి తెల్లవారుజామునే పంచామృతాభిషేకాలు, అర్చనలు, విశేషమైన పూజలు చేశారు. భీష్మ ఏకాదశి పరమ పవిత్రమైనదన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో పల్లవి ప్రతిభ

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : నంద్యాలకు చెందిన క్రీడాకారిణి పల్లవి హరియాణాలో జరిగిన 34వ జాతీయ క్లాసిక్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించినట్లు జిల్లా ఒలింపిక్ సంఘం మాజీ ఛైర్మన్ డా.రవికృష్ణ తెలిపారు. స్థానిక క్రీడా సమాఖ్య కార్యాలయంలో గురువారం

క్రీడాకారిణిని సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పల్లవిని సత్కరించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సోమేసుల నాగరాజు, కోశాధికారి జనార్దన్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే : ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు తక్షణమే ఇంటి నిర్మాణం చేసుకునేందుకు పొజిషన్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకుడు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం లబ్ధిదారులతో కలిసి ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ పట్టణంలోని 29 వార్డుల్లోన్ని సుమారు 400 మంది లబ్ధిదారులకు గృహాలు మంజూరు అయ్యాయన్నారు. వీరంతా పొజిషన్ సర్టిఫికెట్ కావాలని తహసీల్దార్ కార్యాలయంలో రెండు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నారన్నారు. నేటికీ ఇవ్వకుండా తహసీల్దార్ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన విక్రయాలు చెల్లవు

★ సున్నిపెంటలో అధికారుల చర్యలు

కోటేశ్వరి, సీడీపీవో

ఆత్మకూరు, సున్నిపెంట, న్యూస్‌టుడే: కంచే చేను మేసినట్లు సున్నిపెంట గ్రామంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకురాలు తాను పనిచేస్తున్న కేంద్రాన్ని 2025 ఫిబ్రవరిలో గుట్టుచప్పుడు కాకుండా విక్రయించింది. సీఅండ్‌బీ(ఇరిగేషన్‌శాఖ) దాదాపు 30 ఏళ్ల క్రితం అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు వీటిని కేటాయించింది. ఈ కేంద్రం తనకు కేటాయించినట్లు చెప్పుకొంటూ ఆమె అమ్మేసింది. మరో ప్రాంతంలో అద్దె భవనంలో కేంద్రాన్ని నిర్వహిస్తోంది.

● గ్రామంలోని బండ్ల బజార్‌లో హోసన్నా మందిరం ఎదురుగా ఉన్న 11వ కేంద్రం విక్రయించిన విషయం గతంలోనే బయటకు వచ్చినా.. అధికారులు పూర్తిస్థాయిలో స్పందించలేదు. ఇతరుల నుంచి ఒత్తిడి పెరగడంతో సీడీపీవో ఫిర్యాదు చేయగా.. మీ శాఖలో జరిగిన విషయంలో ముందుగా మీరు చర్యలు తీసుకొని తమకు ఫిర్యాదు చేయాలని ఇతర శాఖల అధికారులు చెప్పినట్లు సమాచారం. దీంతో ఇతర కేంద్రాల విషయంలో ఈ విధంగా జరగకుండా ఉండేందుకు ఆమె జాగ్రత్తలు చేపట్టారు. సీడీపీఓ కోటేశ్వరి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలు నడుపుతున్న భవనాలు ఎవరూ కొనవద్దని ప్రకటించారు. 30ఏళ్ల క్రితమే ఈ భవనాలను సీఅండ్‌బీ డిపార్ట్‌మెంట్ అంగన్‌వాడీ కేంద్రాలకు కేటాయించిందన్నారు. కొన్ని భవనాలను క్రయవిక్రయాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. చట్టరీత్యా ఇది చెల్లదని తెలిపారు. కేంద్రాల వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

కేంద్రాల వివరాలు

కేంద్రం సంఖ్య	అలాట్ నంబరు	ప్రాంతం
కేంద్రం 2	సీఎల్-13	ఒకటవ వార్డ్ డీలర్‌షాప్ పక్కన
3	బీ1 -99	సత్యనారాయణస్వామి గుడి వెనక
4	జీ-204	తులసీరామ్‌లైన్
5	డీ-565	ఖాదర్‌హోటల్ ఎదురుగా
6	ఎఫ్-11	రెండోవార్డు డీలర్ షాప్ లైన్
7	డీ-540	జాన్సన్ స్టూడియో ఎదరులైన్ పాలిటెక్నిక్ కళాశాల లైన్
11	డీ-166	బండ్ల బజార్ హోసన్నా మందిరం ఎదురుగా
13	సీ-189	మలేమాయన్‌సెంటర్ ఎదురుగా
14	జీ-349	విజ్ఞాన్‌స్కూల్ ఎదురు లైన్
15	డీ-161	ఆర్‌బాషా లైన్
16	డీ-593	3వ సచివాలయం వెనుక లైన్
17	డీ-263	ఆంజనేయస్వామ గుడివెనుక లైన్
18	క్రష్‌సెంటర్	కాకుల సెంటర్ ఏరియా

మల్లికను సన్మానిస్తున్న తహసీల్దారు వెంకటరమణ, సిబ్బంది

ఓటర్ల జాబితాలో తప్పులు ఉండొద్దు

గడివేముల, న్యూస్‌టుడే : ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా సక్రమంగా ఉండాలని తహసీల్దారు వెంకటరమణ తెలిపారు. గడివేములలో గురువారం బీఎల్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా మ్యాపింగ్ చేయాలని సూచించారు. వేర్వేరు వార్డుల్లో ఉన్న ఒకే కుటుంబంలోని ఓటర్లు ఒకే ఇంటిలో ఉండేలా మ్యాపింగ్ చేయాలన్నారు. ఓటర్ల నమోదుకు ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చాలన్నారు. చనిపోయిన వారి ఓట్లు తొలగించాలని తెలిపారు. ఉత్తమ బీఎల్వోగా ఎంపికైన మల్లికను సన్మానించారు.

కరివేన సత్రం గోడ కూల్చివేతపై దుమారం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలోని అఖిల భారత బ్రాహ్మణ కరివేన సత్రం ప్రహరీగోడను గురువారం దేవస్థానం అధికారులు కూల్చివేయడంపై తీవ్ర దుమారం రేగింది. దేవస్థానం రెవెన్యూ విభాగం సహాయ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తూ జేసీబీతో ప్రహరీగోడను కూల్చివేయించారని బ్రాహ్మణ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ వ్యవహారంపై తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెబుతున్నారు.

దేశానికి నావికాదళ సేవలు ఎనలేనివి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే : దేశానికి నావికాదళం ఎనలేని సేవలు అందిస్తోందని మాజీ నావికా దళాధిపతి గౌతమ్‌నేగి అన్నారు. ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థులతో సమావేశమయ్యారు. నావికాదళం దేశానికి చేస్తున్న సేవలను వివరించడానికి భారత దర్శన్ కారు యాత్ర పేరుతో దేశవ్యాప్తంగా పర్యటిస్తూ పాణ్యానికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. నావికాదళంలో విద్యార్థులు చేరి తమ శక్తిమంతమైన సేవలు అందించాలని సూచించారు. ఆయన్ను ప్రిన్సిపల్ జయచంద్రప్రసాద్, డీన్ అశోక్‌కుమార్, సిబ్బంది సత్కరించారు.

మాజీ నావికా దళాధిపతి గౌతమ్ నేగిని సన్మానించిన ఆర్జీఎం సిబ్బంది

ద్విచక్ర వాహనం అపహరణ

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణం వీసీ కాలనీలో బషీర్ అనే వ్యక్తి ఇంటి ఎదుట ఉన్న ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు మూడో పట్టణ సీఐ వేణుగోపాల్ తెలిపారు. ఇంటి ఎదుట ద్విచక్ర వాహనానికి బుధవారం రాత్రి తాళం వేసి ఉంచారు. గురువారం ఉదయం చూసే సరికి కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

భయం గుప్పిట్లో ప్రయాణం

★ రక్షణ గోడలు లేని వంతెనలు

భోజనం గ్రామానికి వెళ్లే మార్గంలో వంతెన ఇలా..

వెలుగోడు, బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: బండిఆత్మకూరు, వెలుగోడు మండలాల్లో వంతెనలపై వెళ్లాలంటే భయంభయంగా మారింది. వీటికి ఇరువైపులా రక్షణ గోడలు లేవు. పాదచారులు, ప్రయాణికులు జాగ్రత్తగా దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదంటూ ఆయా గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాకపోకలకు ఆందోళన

● బండిఆత్మకూరు మండలంలోని కాకనూరు, భోజనం గ్రామాలకు వెళ్లే మార్గంలో కుందూనదిపై వంతెనలు ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో వరద ఉద్ధృతి ఎక్కువగా ఉంటుంది. దీంతో వంతెనపై వెళ్లాలంటే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ● వెలుగోడు మండలంలోని మాధవరం గ్రామానికి వెళ్లే మార్గంలోనూ గాలేరు నదిపై కూడా రక్షణ గోడలు లేవు. రోజూ రాకపోకలు సాగించే విద్యార్థులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ● వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు వంతెనలకు ఓ వైపు వెళ్లాల్సి ఉంది. వీటిపై ఎలాంటి రక్షణ గోడలు లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ● వంతెనలపై విద్యుత్తు దీపాలు కూడా లేవు. రాత్రి సమయంలో ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. ● మండల కేంద్రమైన బండిఆత్మకూరులోనూ వంతెనపై గతంలో రక్షణ గోడలు లేవు. ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టరు స్పందించారు. నిధులు మంజూరు చేయడంతో ఇటీవల బండిఆత్మకూరులోని కుందూనదిపై ఉన్న వంతెనకు రక్షణ గోడలు ఏర్పాటు చేశారు.

● మాధవరం, కాకనూరు, భోజనం గ్రామాల్లో ఉన్న వంతెనలపై కూడా రక్షణ గోడలు ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలి

- నూలు నాగేశ్వరరావు, వెలుగోడు

ఏళ్ల క్రితం నిర్మించిన వంతెనలకు ఇప్పటి వరకు రక్షణ గోడలు నిర్మించలేదు. వెలుగోడు మండలంలోని మాధవరం, బండిఆత్మకూరు మండలంలో భోజనం, పరమటూరు, కాకనూరు గ్రామాలకు ప్రజలు నిత్యం వీటిపై నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ఎదురెదురుగా వాహనాలు వచ్చిన సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. వంతెనలపై విద్యుత్తు దీపాలు కూడా లేకపోవడంతో భయాందోళనకు గురవుతున్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరగక ముందే అధికారులు చర్యలు చేపట్టి వంతెనలకు రక్షణ గోడలు నిర్మించాలి.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

నియోజకవర్గ ప్రగతికి సహకరించండి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ నియోజకవర్గం లోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి కలెక్టర్‌ను కోరారు. గురువారం నంద్యాలలో కలెక్టర్ రాజ

కలెక్టర్‌కు సమస్యను తెలియజేస్తున్న ఎమ్మెల్యే కోట్ల

కుమారిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతులపై చర్చించారు. నియోజకవర్గంలో విద్యుత్తు సరఫరా, ప్రభుత్వ కార్యాలయాల పని తీరు మెరుగుదలతో పాటు ప్రజా అవసరాల సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించే నిధులను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు

డోన్, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలతో ముందుకువెళ్తున్నామని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కోట్లసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం యాపదిన్నె గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలో ప్రజల సమస్యలను ఎమ్మెల్యే అడిగితెలుసుకున్నారు. ప్రతి గ్రామం మౌలిక సదుపాయాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్రకార్యదర్శి వలసల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, లక్కసాగరం లక్ష్మీరెడ్డి, శేషఫణిగౌడ్, వెంకటనారాయణగౌడు, రంగన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పేదల సంక్షేమం, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో 15 మంది లబ్ధిదారులకు రూ.10,14,500 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్‌వోసీ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పేదలకు వరమని, ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు భీమేష్‌రెడ్డి, పోలూరు శ్రీనివాసరెడ్డి, మేకల నాగరాజు, మునీశ్వరరెడ్డి, చల్లా మద్దిలేటిస్వామి, ఫయాజ్, దస్తగిరి, రమణ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన కోట్ల సుజాతమ్మ

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్య సేవలకు ప్రభుత్వం చేయూత నిస్తోందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్ నగర్‌కు చెందిన శివరంగనాథ్, హేమలత దంపతుల కుమారుడికి చికిత్సకు సంబంధించి సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.40వేలు విలువగల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో అలేబాద్ పరమేష్ పాల్గొన్నారు.

ఉరుసు నిర్వహణకు ఏర్పాట్లు

అవుకు, న్యూస్‌టుడే: అవుకు సమీపంలోని టెక్కాస్వామి(అపాంషావలి దర్గా) ఉరుసు ఉత్సవాలు ఫిబ్రవరి 5 నుంచి మూడు రోజులపాటు జరుగనున్నాయి. ఈ మేరకు నిర్వాహకులు ప్రతాప్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు సాగుతున్నాయి. 5న గంధం, 6న ఉరుసు, 7న జియారత్ నిర్వహించనున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదానం ఉంటుందన్నారు.

సర్దుబాటు చేశారు.. వదిలేశారు

◆ సర్కారు బడుల మూతతో విద్యార్థుల అవస్థలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: పది మంది లోపు విద్యార్థులున్న పాఠశాలలను 14 ఏళ్ల క్రితం మూసివేశారు. ఆ విద్యార్థులను సమీప పాఠశాలల్లోకి సర్దుబాటు చేశారు. ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులు నేర్చుకున్న ఈ గ్రామీణ బడులు మూతపడటంతో గత వైభవాన్ని కోల్పోయాయి. ప్రస్తుతం భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. గత వైకాపా ప్రభుత్వంలో అప్‌గ్రేడ్ చేసిన సమయంలో కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు లేక మూతపడ్డాయి. ఆయా గ్రామాల పేద విద్యార్థులు చదువుల కోసం ఐదారు కిలోమీటర్లు వెళ్లాల్సి వచ్చేది. కొంత మంది విద్యార్థులు రూ.వేలల్లో ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్నారు. నియోజవర్గవ్యాప్తంగా 20 పాఠశాలలు వరకు మూతపడ్డాయి. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగింది. పాఠశాలలను పునఃప్రారంభిస్తే ఎంతో సౌకర్యంగా ఉంటుందని కోరుతున్నారు.

కలుగొట్లపల్లెలో మూతపడిన పాఠశాల

శిథిలావస్థకు చేరి..

★ చాగలమర్రి మండలంలోని రాజోలి గ్రామంలో ఎంపీపీ పాఠశాల 13 ఏళ్ల క్రితం మూతపడింది.

★ చాగలమర్రి మండలంలోని కలుగొట్లపల్లె, కొలుములపేట, మూడురాళ్లపల్లె గ్రామాల్లోని ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలు ఎనిమిదేళ్ల క్రితం విద్యార్థులు లేక పాఠశాలలు మూతపడ్డాయి. అక్కడి భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.

★ ఆళ్లగడ్డ మండలంలోని దొరకొట్టాల, పాలసాగరం పాఠశాలలు 14 ఏళ్ల క్రితం మూతపడ్డాయి. అలాగే శాంతినగరంలోని ప్రాథమిక పాఠశాలలో ఒక విద్యార్థికి ఒకే ఉపాధ్యాయుడు విద్యాబోధన చేస్తున్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

★ ఆళ్లగడ్డ మండలంలో బృందావనంలోని ఎంపీపీ పాఠశాల ఏడుగురు విద్యార్థులతో కొనసాగుతోంది.

★ రుద్రవరం మండలంలోని కొత్తూరు, కొత్తవెలగల, పాతవెలగలలోని పాఠశాలలు 13 ఏళ్ల క్రితం మూతపడ్డాయి. ఆయా పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొట్టాల, పందిర్లపల్లె ప్రాథమిక పాఠశాలలు ఇటీవల విద్యార్థులు లేక పాఠశాలలు మూతపడ్డాయి.

★ ఉయ్యాలవాడ మండలం పరిగపాడు గ్రామంలోని ఎంపీపీ పాఠశాల విద్యార్థులు లేక 13 ఏళ్ల క్రితం మూతపడింది. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రవేశాల సంఖ్య పెరిగితే పునఃప్రారంభిస్తాం

– నయామతుల్లా, ఎంఈవో, చాగలమర్రి.

కనీసం 20 మంది విద్యార్థులుంటే తల్లిదండ్రుల విన్నపం మేరకు అలాంటి బడులను పునఃప్రారంభిస్తాం. ఈ విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధతీసుకోవాలి. గ్రామాల్లో పాఠశాలలు పునఃప్రారంభం కావాలంటే ఆయా గ్రామస్థుల చేతుల్లోనే ఉంటుంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: బాచేపల్లె గ్రామంలో జాతర సందడి ముగిసింది. ఊర్లో అపరిశుభ్రత నెలకొంది. - **హుశేని, బాచేపల్లె.** ✔: పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. - **నూర్జహాన్, ఎంపీడీవో.**

సంజామల, న్యూస్‌టుడే: ?: ముదిగేడు గ్రామంలోని ప్రధాన రహదారిలో నిత్యం మురుగు నిల్వ ఉన్న కారణంగా దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నాం. **-వెంకటేశ్వర్లు, ముదిగేడు.** ✔: మురుగు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాం. **-సాల్మన్, ఎంపీడీవో, సంజామల.**

అవుకు, న్యూస్‌టుడే: ?: అవుకులోని రైస్‌మిల్లు వద్ద రహదారిపై మురుగు పేరుకుపోయి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. - **రామకృష్ణ, అవుకు.**
✔: ఆ ప్రాంతంలో మురుగు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాం. - **హరిప్రసాద్, ఈవో, అవుకు.**

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: శ్రీనివాసనగర్‌లో హైవేకు వెళ్లే మార్గంలో ప్రధాన రహదారి పక్కన ముళ్ల కంపలు పెరిగాయి. వీటిని తొలగించాలి. **-సుదర్శన్, శ్రీనివాసనగర్.** ✔: సిబ్బందితో రహదారి పక్కన ఉన్న ముళ్ల కంపలు తొలగిస్తాం. **-రంగన్న, శానిటరీ ఇన్‌ఛార్జి అధికారి.**
?: టీచర్స్ కాలనీలో రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారి వద్ద సీసీ రోడ్డు దెబ్బతింది. మరమ్మతులు చేపట్టాలి. **-నరసింహయ్య, టీచర్స్‌కాలనీ.** ✔: మరమ్మతులు చేయించేందుకు చర్యలు చేపడతాం. - **సురేష్, మున్సిపల్ ఏఈ.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: శిరివెళ్ల నుంచి కోటపాడు వరకు బీటీ రహదారి దెబ్బతినడంతో ప్రయాణం కష్టంగా మారింది. - **ఉదయ్‌రెడ్డి, స్థానికుడు.** ✔: మరమ్మతు పనులకు ప్రతిపాదనలు పంపించాం. - **లక్ష్మీమనోహర్, పంచాయతీ కార్యదర్శి, కోటపాడు.**

రహదారి భద్రత.. జీవితానికి రక్షణ

అవగాహన కల్పిస్తున్న క్రాంతికుమార్

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: రహదారుల భద్రతే.. జీవితాలకు రక్షణగా నిలుస్తుందని మోటారు వాహనాల తనిఖీ అధికారి టి.క్రాంతికుమార్ పేర్కొన్నారు. రవాణాశాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని గురువారం కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు పట్టణ సీఐ ఇంతియాజ్‌బాషా, ఆర్‌అండ్‌బీ డీఈ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని తెలిపారు. వాహనదారులు వేగ పరిమితులు పాటిస్తూ సీట్ బెల్టులను, ద్విచక్రవాహనదారులు హెల్మెట్లను ధరించాల్సిన అవసరం ఉందన్నారు. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఎక్కువ శాతం అధికవేగంతో వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ యోగానందరెడ్డి, డైరెక్టర్ ఈడిగ శ్రీరాములు గౌడ్, ఏఈ మధు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల, చాగలమర్రి, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని పలు మార్గాల్లో సీఐ హనుమంతనాయక్, ఎస్సై మల్లికార్జునరెడ్డిలు సిబ్బందితో కలిసి గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వాహనాల తనిఖీ చేసి శిరస్త్రాణం ధరించాలని, ఆటోల్లో ప్రయాణించే వ్యవసాయ కూలీలకు, డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. చాగలమర్రిలో ఎస్సై రాజారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద గురువారం రహదారి భద్రతపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు.

పాత భవనం.. కూలేందుకు సిద్ధం

సంజామలలోని పాత పోలీస్ స్టేషన్ భవనం ఏళ్ల నాటిది కావటంతో శిథిలావస్థకు చేరుకుంది. దీన్ని పూర్తిస్థాయిలో కూల్చి ప్రమాదాలు నివారించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా ఎవరు పట్టించుకోక పోవటంతో పాటు వరండాలోని దంతెలు, పెంకులు ఉడి కింద పడుతున్నాయి. పక్కనే రహదారి ఉండటంతో ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు వాపోతున్నారు. ప్రతి ఆదివారం వారం సంత ఇక్కడే జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాత పోలీస్ స్టేషన్‌ను కూల్చి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, సంజామల**

దారిపై మురుగు.. నిత్యం పరుగు

దొర్నిపాడు మండలం అర్జునాపురం గ్రామంలోని నందిపల్లె- దొర్నిపాడు ప్రధాన రహదారిపై మురుగు చేరి అధ్వానంగా మారింది. కొన్ని నెలలుగా కాల్వల్లో పూడిక తీయక పోవటంతో మురుగు కాల్వల్లో నీరు నిండి రోడ్డుపై ప్రవహిస్తోంది. సంబంధిత గ్రామ సర్పంచి, పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోలేదని స్థానికులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కారం చూపాలని కోరుతున్నారు.
– **న్యూస్‌టుడే, అర్జునాపురం (దొర్నిపాడు)**

కొత్త స్తంభం వేశారు.. పాతది వదిలేశారు

ఆళ్లగడ్డ మండలంలోని మర్రిపల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాల సమీపంలో విద్యుత్తు స్తంభం వాలి ప్రమాదకరంగా మారడంతో 'ఈనాడు'లో గతేడాది సెప్టెంబరులో చిత్ర కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు కొత్త స్తంభం ఏర్పాటు చేశారు. కాని శిథిల స్తంభం మాత్రం అలాగే వదిలేశారు. గాలులు వీస్తే పాత స్తంభం కింద పడి ప్రమాదం చోటుచేసుకునే వీలుంది. అధికారులు కూలే దశలో ఉన్న స్తంభాన్ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం**

బస్సు ప్రాంగణానికి మరమ్మతులు

బనగానపల్లి ఆర్టీసీ బస్టాండు కొత్త శోభ సంతరించుకోనుంది. ఏళ్ల తరబడి ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. రూ.10లక్షలకు పైగా వెచ్చించి మరమ్మతులు చేపట్టారు. బస్టాండు పెచ్చులూడిన పైకప్పునకు సిమెంటు పూత పూస్తున్నారు. ఆవరణలో ఉన్న చెట్లను తొలగించి మొత్తం సీసీ రోడ్లు వేసేందుకు ప్రణాళిక రూపొందించారు. వర్షం నీరు, మురుగు నిల్వ లేకుండా చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక్కడ నిత్యం 80 సర్వీసులు రాకపోకలు సాగిస్తుంటాయి. – **న్యూస్‌టుడే, బనగానపల్లి**

సంక్షిప్త సమాచారం

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలు శాంతి మార్గంలో జీవనం సాగించాలని మర్రిపల్లె గ్రామానికి చెందిన అబ్దుల్ గఫార్ ఆటో యాత్ర చేశారు. ఓబులంపల్లె, యాదవాడ గ్రామాలతో పాటు పట్టణంలో ఆయన ఆటో యాత్ర చేపట్టారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ తహసీల్దారుగా కలెక్టరు చేతులమీదుగా అవార్డు అందుకున్న తహసీల్దారు విజయ్‌కుమార్‌ను పలువురు గ్రామస్థులు సన్మానించారు.

డోన్, న్యూస్‌టుడే: డోన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది టీఈ వేణుగోపాల్‌గౌడ్ అనారోగ్యంతో మృతిచెందారు. డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్‌నాయుడు, సీనియర్ న్యాయవాది శివరామకృష్ణ తదితరులు నివాళి అర్పించారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: చంద్రపల్లి గ్రామ సర్పంచి జొన్నగిరి సరోజమ్మ భర్త వెంకటనాగిరెడ్డి(78) అనారోగ్యంతో మృతిచెందారు. అతని మృతి పట్ల పలువురు నాయకులు నివాళి అర్పించారు.

డోన్, న్యూస్‌టుడే: సాయిబాబా ఆలయంలో కమలాపురం గ్రామానికి చెందిన సాయిభక్తుడు బొబ్బల శివరామిరెడ్డి రూ.5వేల విలువచేసే రూ.10, 20 నోట్లతో తయారు చేసిన దండను గురువారం అందజేశారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: ఆర్.జమ్ములదిన్నెలో అభయాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహించిన కెరీర్ ఫెస్ట్- ఎక్స్‌పో కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపల్ నాగేశ్వర్‌రావు తెలిపారు.

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పేరాయిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో తపాలాశాఖ ఇన్‌స్పెక్టర్ రామ్‌నాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యులు డా.నందిని తెలియజేశారు. కేపీ.తండా గ్రామంలో గురువారం పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: గంగపుత్రులు అందరూ ఐక్యమత్యంగా ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని గంగపుత్ర సంఘం అధ్యక్ష కార్యదర్శి తెలుగు వెంకటరమణ, టైలర్ ఎల్లయ్య పేర్కొన్నారు. భీష్మ ఏకాదశి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతి మహిళను విద్యావంతురాలిగా మార్చాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ హనుమానాయక్ అన్నారు. వెలుగు కార్యాలయంలో విజన్ బిల్డింగ్ శిక్షణ సమావేశం గురువారం జరిగింది.

ఘనంగా చండీయాగం


చండీయాగంలో పాల్గొన్న భక్తులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహా సుదర్శన శత చండీ యాగం ఘనంగా జరిగింది. గాయత్రీ ఆలయ పరిధిలో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున యాగంలో పాల్గొన్నారు. మహా సుదర్శన సహిత గణపతి, రుద్ర, మేధా, మహా సరస్వతీ హోమాలను నిర్వహించారు. వేదపండితులు దక్షిణామూర్తి మాట్లాడుతూ మానసిక ప్రశాంతత, ఆరోగ్య సిద్ధి, దేశ హితం కోసం యాగాలు నిర్వహిస్తున్నామన్నారు.

లోక కల్యాణార్థం పాదయాత్ర

సంజామల, న్యూస్‌టుడే: లోక కల్యాణార్థం పాదయాత్ర చేపట్టినట్లు విష్ణుకంఠి క్షేత్రం లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్వాహకులు రామ్మోహనస్వామి చెప్పారు. పేరుసోముల విష్ణుకంఠి క్షేత్రం లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్వాహకులు దేవాలయం వద్ద నుంచి రామ్మోహనస్వామి తదితరులు కంబగిరిస్వామి దేవాలయం వరకు పాదయాత్రగా గురువారం వందలాదిగా భక్తులతో కలిసి వెళ్లారు.


పాదయాత్రగా వెళుతున్న రామ్మోహన్‌స్వామి, భక్తులు

ఆలయాభివృద్ధికి విరాళం

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయాభివృద్ధికి నంద్యాలకు చెందిన రితేష్‌రెడ్డి రూ.25 వేల నగదు విరాళాన్ని ఆలయ అర్చకులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలు అమ్మవారి పూజలు చేశారు. అనంతరం అర్చకులు దాతలను సత్కరించి ప్రసాదాలు అందించారు.

కల్తీ చేసినవారికి శిక్ష తప్పదు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: తిరుపతి వేంకటేశ్వరస్వామి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించిన వారికి శిక్ష తప్పదని బనగానపల్లి మార్కెట్ యార్డు ఛైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి అన్నారు. కోవెలకుంట్లలోని పాండురంగ స్వామి ఆలయం దగ్గర కూటమి ఆధ్వర్యంలో కల్తీ నెయ్యి ఘటనపై నిరసనగా గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బనగానపల్లి మార్కెట్ యార్డు ఛైర్మన్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో సిట్ దర్యాప్తు చేయగా తిరుపతి లడ్డూ తయారీ కోసం వాడిన నెయ్యిలో కల్తీ జరిగిందని తేలిందన్నారు. వాస్తవాన్ని పక్కదారి పట్టించేందుకు వైకాపా నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గడ్డం నాగేశ్వరరెడ్డి, గడ్డం అమర్‌నాథరెడ్డి, మురళీ, గుండయ్య, పేరా శ్రీధర్‌రెడ్డి, గుర్రప్ప, కిట్టు, రాజు, కుళాయి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న కూటమి నాయకులు

పడకండ్లలో రక్తదాన శిబిరం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రక్తదాతలు ప్రాణదాతలని పట్టణ సీఐ యుగంధర్ అన్నారు. పడకండ్లలో పార్వేటోత్సవాల సందర్భంగా గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నృసింహస్వామి పార్వేట ఉత్సవాలను పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో యువత ఆదర్శంగా నిలవడం స్వాగతించదగ్గ విషయమన్నారు. 40 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో డా.రాంగోపాల్‌రెడ్డి, నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులు బ్లడ్ అచ్చు, మనోహరాచారి, చంద్రసేన, చిరంజీవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన వారికి ధ్రువపత్రాలు అందజేస్తున్న సీఐ

ప్యానెల్ న్యాయవాదుల నియామకం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ కోర్టు న్యాయ సేవా విభాగం పరిధిలో ప్యానెల్ న్యాయవాదుల నియామకం జరిగింది. జిల్లా కోర్టు ఆదేశాల మేరకు లీగల్ సర్వీస్ అథారిటీ ప్యానెల్ న్యాయవాదులుగా షాహీనా బేగం, షేక్‌బాబాఫక్రుద్దీన్, రమాదేవి, సుదర్శన్, నరేంద్ర నియమితులయ్యారు. వీరికి బార్ అసోసియేషన్ అభినందనలు తెలిపింది.

మతసామరస్య వేదిక సేవలు అభినందనీయం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: భక్తిశ్రద్ధలతో దీక్ష చేపట్టిన శివమాలధారులకు మతసామరస్య వేదిక ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు చేశారు. గురువారం బేతంచెర్ల పట్టణంలో దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో శివమాల ధారణ చేపట్టిన శివ స్వాములకు మతసామరస్య వేదిక అధ్యక్షులు నూర్‌అహ్మద్, గురుస్వామి మాదినేని నారాయణస్వామితో కలిసి భిక్ష ఏర్పాటు చేశారు. మత సామరస్య వేదిక ఆధ్వర్యంలో ఏటా భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ప్రజా సేవ మరింత విస్తృతం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ప్రజలకు సేవలు అందించేందుకు ఆవోపా(ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) సదా సిద్ధంగా ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య అన్నారు. గురువారం ఆవోపా భవన్‌లో పారిశుద్ధ్య కార్మికులకు రూ.30వేలు విలువ చేసే దుస్తులు, దుప్పట్లను అందించారు.

కార్మికులకు దుస్తులను విరాళంగా అందజేసిన ఆవోపా సభ్యులు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ సభ్యుడు సత్యనారాయణ ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమం నిర్వహించారన్నారు. రాబోయే రోజుల్లోనూ తమ సంస్థ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏవీ రామసుబ్రహ్మణ్యం, గోవిందరాజులు, పోలయ్య పాల్గొన్నారు.

ప్రమాదంలో నలుగురికి గాయాలు

చిన్నరాజుపాలెం (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో నలుగురు గాయపడిన సంఘటన మండల పరిధిలోని చిన్నరాజుపాలెం-క్రిష్ణగిరిమెట్ట గ్రామాల మధ్యలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చిన్నరాజుపాలెంతండాకు చెందిన మౌలాలినాయక్, బాలస్వామినాయక్‌లు బనగానపల్లికి ద్విచక్రవాహనంపై కూలీ పనులకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా శివ, మనెమ్మలు ద్విచక్రవాహనంలో వస్తూ పరస్పరం ఢీకొన్నారు. ఘటనలో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను బనగానపల్లి వైద్యశాలకు తరలించారు.

భూసార పరీక్ష ఫలితాలపై అవగాహన

పేరాయిపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వనరుల కేంద్ర డీడీఏ మద్దిలేటి ఆర్‌ఎస్‌కే సిబ్బందికి సూచించారు. ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రైతు సేవా కేంద్రం సిబ్బందికి నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూసార పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు అందజేసి వాటిలో పీహెచ్, కార్బన్, నైట్రోజన్ శాతాలను పూర్తిస్థాయిలో వివరించాలన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటల పరిస్థితి, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఏ విజయ్‌శేఖర్, చెన్నయ్య, ఏవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డీడీఏ మద్దిలేటి

సస్యరక్షణ చర్యలు పాటించాలి

మల్లెవేముల(చాగలమర్రి), న్యూస్‌టుడే: శనగ పంట సాగు చేస్తున్న రైతులు ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు పాటించి మంచి దిగుబడులు సాధించాలని జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా.సతీష్‌కుమార్ తెలియజేశారు. మల్లెవేముల గ్రామంలో గురువారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శనగ పంటలో వచ్చే ఎండు తెగులు, పచ్చపురుగు, రబ్బర్‌పురుగు నివారణ చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏవో రంగనేతాజీ పాల్గొన్నారు.

అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా

డోన్, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పనుల్లో అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య అన్నారు. గురువారం డోన్‌లో సీపీఐ మండల కార్యదర్శి నారాయణ, తిమ్మాపురం గ్రామ సీపీఐ నాయకులు సురేష్‌లపై పట్టణ సీఐ ఇంతియాజ్‌బాషా దాడి చేశారంటూ సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఎస్పీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. తిమ్మాపురంలో ఉపాధిహామీ పనుల్లో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడ్డారని సీపీఐ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై విచారించేందుకు గ్రామానికి అధికారులు రావటంతో సీపీఐ నాయకులు నారాయణతో పాటు స్థానికులు అక్రమాలపై అధికారులకు తెలియజేశారన్నారు. దీంతో అక్కడ జరిగిన ఘర్షణపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన నాయకులను పట్టణ సీఐ స్టేషన్‌కు తీసుకెళ్లి విచక్షణారహితంగా దాడిచేశారని ఆరోపించారు. జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సుంకయ్య, మోటారాముడు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

చట్టాలపై అవగాహన అవసరం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: మహిళా చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని సీఐ హనుమంతనాయక్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మహిళా చట్టాలు, భద్రత, ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాలు, పోక్సో, సైబర్ నేరాలు, శక్తి యాప్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మల్లికార్జునరెడ్డి, ప్రిన్సిపల్ రమాదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతికి అడుగులు

◆ రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో పల్లెల ప్రగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండేది. పంచాయతీలకు రావాల్సిన నిధులను పక్కదారి మళ్లించి, గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసింది. మౌలిక వసతులకు నిధుల్లేక సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అప్పుల పాలు కావాల్సిన పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ సభలను నిర్వహించి గ్రామీణ ప్రాంత అభివృద్ధికి నివేదికలను తయారు చేసింది. పల్లె పండగ రెండో విడత 2.0లో రూ.10 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి మొత్తం 66 పనులను గుర్తించారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

మండలం	పనులు	నిధుల కేటాయింపు (కోట్లలో)
బేతంచెర్ల	20	3
డోన్	20	3
ప్యాపిలి	26	4


ఆర్‌ఎస్ రంగాపురంలో రూ.30 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు

తీరనున్న కష్టాలు

బేతంచెర్ల మండలంలోని కొలుములపల్లె, బలపాలపల్లె, రుద్రవరం, బుక్కాపురం, అంబాపురం, రంగాపురం, కొత్తపల్లె, తవిశికొండ, గూటుపల్లె, పెండేకల్లు, శంకలాపురం తదితర గ్రామాల్లో రహదారులు శిథిలమయ్యాయి. ఐదేళ్లుగా ఈ రోడ్లపై ప్రయాణం చేయలేకపోతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఎక్కడ పడితే అక్కడ గుంతలు పడ్డాయంటున్నారు. రోడ్లకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. అధికారులు స్పందించి సీసీరోడ్లు వేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గతంలో ఇబ్బందులు ఎదుర్కొన్నాం – శ్రీనివాసులు, అంబాపురం సర్పంచి

వైకాపా పాలనలో గ్రామ పంచాయతీలకు నిధులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేశారు. గ్రామాల అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గ్రామ సభలు పెట్టి పనులను గుర్తించి అవసరమైన పనులకు నిధులు మంజూరు చేయడం అభినందనీయం. కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి అడుగులు పడనున్నాయి.

(c) eenadu

సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ప్రత్తిపాటి, చిత్రంలో ఎమ్మెల్యే ప్రవీణ్ తదితరులు

కొలువుదీరిన తెదేపా దళం

వేడుకగా ప్రమాణ స్వీకార కార్యక్రమం

ఈనాడు, నరసరావుపేట: పల్నాడు జిల్లా తెదేపా కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం నరసరావుపేటలో వేడుకగా జరిగింది. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి నేతలు, ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటలకు శ్రేణులు గుంటూరు రోడ్డు నుంచి వేదిక వరకు భారీ బైక్ ర్యాలీగా తరలివచ్చారు. పట్టణ ప్రధాన కూడళ్లు పసుపు జెండాలతో నిండిపోయాయి. మొదట పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా అధ్యక్షుడిగా షేక్ జానీ సైదా, ప్రధాన కార్యదర్శిగా నల్లపాటి రామచంద్రరావు, ఉపాధ్యక్షులుగా మేకల సాంబశివరావు, మెట్టు వెంకటేశ్వరరెడ్డి, షేక్ ముంతాజ్, దరువూరి నాగేశ్వరరావు, పాటిబండ్ల బాలయ్య, మస్తాన్‌వలి, గోరంట్ల హనుమంతరావు, జబ్బర్‌నాయక్, శ్రీనివాసరావుతో పాటు అధికార ప్రతినిధులు, కార్యదర్శులు మొత్తం 40 మంది ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, భాష్యం ప్రవీణ్, జూలకంటి బ్రహ్మారెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, అబ్దుల్ నసీర్, యార్లగడ్డ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీగా వస్తున్న నాయకులు, శ్రేణులు

రాజధాని అమరావతిపై వైకాపా ఓటెటు?

ఈనాడు, నరసరావుపేట: రాబోయే పార్లమెంటు సమావేశాల్లో రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ప్రవేశపెట్టినప్పుడు వైకాపా ఓటు ఎటు వైపు వేస్తుందో అందరూ గమనించాలని, అప్పుడు వారి నిర్ణయం ఏమిటో ప్రపంచానికి తెలుస్తుందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. నరసరావుపేటలో గురువారం నిర్వహించిన తెదేపా జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి అభివృద్ధిని వైకాపా అడ్డుకునే యత్నం చేస్తోందన్నారు. ప్రజలు అయోమయంలో పడేలా కుటిల రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధిని వైకాపా అడ్డుకుంటోందని, దాన్ని తిప్పికొట్టే ప్రయత్నం తెదేపా శ్రేణులు చేయాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

ఈనాడు పల్నాడు

శుక్రవారం జనవరి 30, 2026

ముడుపులిస్తేనే మ్యుటేషన్లు!

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

నిర్దేశిత గడువులోపు పూర్తవని ప్రక్రియ

భూముల క్రయవిక్రయాలు సక్రమంగా జరిగినా.. రికార్డులన్నీ పకడ్బందీగా ఉన్నా వీఆర్వో నుంచి తహసీల్దార్ వరకు.. కొన్నిసార్లు జిల్లాస్థాయి అధికారులకు ముడుపులు ఇస్తేనే మ్యుటేషన్ జరిగే పరిస్థితి ఉంది. దీన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారాన్ని సరళతరం చేసింది. తహసీల్దార్, ఆర్డీవోలకు విశేష అధికారాలు ఇచ్చి మ్యుటేషన్ల ప్రక్రియలో అవినీతికి కళ్లెం వేయాలనే ఆలోచన చేసింది. అయితే ముడుపులు ఇస్తే ముందుకు.. లేదంటే కొర్రీలు చందంగా ప్రస్తుతం ప్రక్రియ సాగుతోంది.

గత సంవత్సరం జూన్ 15 నుంచి ఈ నెల 2వ తేదీ వరకు దాఖలైన	
దరఖాస్తులు	57,750
ఆమోదించినవి	45,672
తిరస్కరించినవి	9,536
పెండింగ్	2,542

సత్తెనపల్లి, నరసరావుపేట, గురజాల రెవెన్యూ డివిజన్ల పరిధిలోని నాలుగు మండలాల అధికారులు మ్యుటేషన్లకు అందే దరఖాస్తుల్లో భూముల (ఎకరానికి) విస్తీర్ణం బట్టి ముడుపులు నిర్దేశించి వసూలు చేస్తున్నారు. సామాన్య రైతుల్ని గ్రామస్థాయి సిబ్బంది మామూళ్లు ఇవ్వాలని పీడిస్తున్నారు. ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.50 వేల వరకు తీసుకుంటున్నారు. సత్తెనపల్లి డివిజన్ పరిధిలోని ఓ వీఆర్వో వద్దకు మ్యుటేషన్ అర్జీ వెళ్తే మండల, డివిజన్ స్థాయి అధికారులకు ఇవ్వాల్సిన లంచం కూడా అతనే నిర్దేశించి ముందుగానే వసూలు చేస్తున్నారు.

☛ రిజిస్ట్రేషన్ కార్యాలయం ద్వారా ఆటో మ్యుటేషన్ జరుగుతుందని చాలా మంది వేచి చూసి ఆ ప్రక్రియ అవ్వక వీఆర్వోల్ని సంప్రదిస్తున్నారు. వారి సూచన మేరకు సచివాలయాల్లో అర్జీలు దాఖలు చేసిన తర్వాత ముడుపులిస్తే ఒకలా.. లేదంటే మరోలా వ్యవహరిస్తున్నారు.

✦ నిర్దేశిత గడువుకు ఒకరోజు ముందు దరఖాస్తుదారుడిని పిలిచి సంతకాలు తీసుకుంటున్నారు. మామూళ్లు ఎందుకు ఇవ్వాలని ఎవరైనా ప్రశ్నిస్తే కొర్రీలు పెట్టి తిరస్కరిస్తున్నారు.

✦ మ్యుటేషన్లలో అవినీతిపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అధిక ఫిర్యాదులు వెళ్లాయి. ఈ క్రమంలో కొందరు వీఆర్వోలు, సర్వేయర్లకు ఉన్నతాధికారులు హెచ్చరికలు చేశారు. మండలస్థాయి అధికారుల్లో కొందరు గడువు లోపు మ్యుటేషన్ దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరిస్తుండగా చాలామంది నిర్లక్ష్యం వహిస్తున్నారు.

డీఆర్వో సస్పెన్షన్

ఈనాడు, నరసరావుపేట: లంచం తీసుకుంటూ ఈ నెల 24న ఏసీబీకి పట్టుపడ్డ డీఆర్వో మురళిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. భోజన బిల్లుల చెక్కు మంజూరుకు రూ.3 లక్షలు తీసుకుంటూ ఆయన అరెస్టు అయ్యారు. విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక కోర్టు ఫిబ్రవరి 6 వరకు 14 రోజుల రిమాండ్ విధించడం, గుంటూరు జైలుకు తరలించడంతో నిబంధనల ప్రకారం ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

పల్నాడుకు వరం..
వరికపూడిశెల పథకం

ఈనాడు, అమరావతి

పర్యావరణ ప్రభావ మదింపునకు అనుమతి

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గానికి సాగునీరు అందించే లక్ష్యంతో ప్రతిపాదించిన వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్(టీవోఆర్) అనుమతి మంజూరుచేసింది. పర్యావరణ ప్రభావ మదింపునకు అనుమతి లభించింది. పథకం పట్టాలెక్కితే నియోజకవర్గంలోని వెల్దుర్తి, కారంపూడి, దుర్గి, మాచర్ల మండలాల పరిధిలో 84,500 ఎకరాలకు సాగునీరు.. 25 గ్రామాల్లో 20 వేల మందికి తాగునీటి అందుతుంది. పథకం ప్రాధాన్యం దృష్ట్యా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి 24,500 ఎకరాల నుంచి 84,500 ఎకరాలకు విస్తరించాలని కోరడంతో ప్రభుత్వం ఆమోదించింది. పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి ప్రాథమికంగా అనుమతి వచ్చినా హైడ్రాలజీ అనుమతులతో పాటు అంతర్రాష్ట్ర ప్రాజెక్టు కావడంతో కేఆర్ఎంబీ నుంచి అనుమతి పొందాల్సి ఉంది. ఆ తర్వాతే పథకం పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్రాజెక్టుకు రూ.3227.15 కోట్లు ఖర్చవుతుందని అంచనా.

ప్రణాళిక రూపొందించాలి.. పథకం నిర్మాణానికి 270.5 హెక్టార్ల భూమి అవసరం. ఇందులో 19.13 హెక్టార్ల అటవీ భూమి సేకరించాల్సి ఉంది. దీనికి సంబంధించి ఇప్పటికే స్టేజ్-1 అటవీ అనుమతులు లభించాయి. ఈ ప్రాంతం వన్యప్రాణి అభయారణ్యం పరిధిలో ఉండటంతో కేంద్ర అధికారుల పరిశీలించాల్సి ఉంటుంది. కేంద్ర పర్యావరణ నిపుణుల అప్రైజల్ కమిటీ (ఈఏసీ) ప్రాజెక్టును పరిశీలించి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీవోఆర్) మంజూరు చేసింది. పర్యావరణ ప్రభావ అంచనా, నిర్వహణ ప్రణాళికను సమగ్రంగా రూపొందించాలని కమిటీ సూచించింది. అన్ని నిబంధనలు పాటించిన అనంతరం తుది అనుమతులపై ఈఏసీ నిర్ణయం తీసుకుంటుంది. దీనిపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక రూపొందించడానికి జలవనరులశాఖ విశాఖపట్నానికి చెందిన ఎన్విఎన్విరో సంస్థకు బాధ్యతలు అప్పగించింది. ఇక్కడి పరిస్థితులపై సమగ్ర నివేదిక తయారుచేసిన తర్వాత కేంద్రానికి పంపనున్నారు. మూడు సీజన్లలో గాలి నాణ్యత, గ్రామ సభలు, సామాజిక ప్రభావం తదితర అంశాలపై 6 నుంచి 9 నెలల్లో నివేదిక అందించనున్నారు. కేంద్రం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించడానికి అవసరమైన కసరత్తు పూర్తిచేస్తున్నామని పర్యవేక్షక ఇంజినీర్ వెంకటరత్నం తెలిపారు.

సాఫ్ట్‌గా సత్తా

సౌత్‌జోన్ పోటీల్లో ఏఎన్‌యూ జట్టుకు ప్రాతినిధ్యం

చిన్నతనం నుంచి తల్లిదండ్రుల కష్టాన్ని చూసిన ఆ యువకుడు చక్కగా చదివి ఉన్నతంగా ఎదగాలని నిర్ణయించుకున్నాడు. క్రీడారంగంలో ఉన్నత స్థానాలకు చేరుకొని పీడీ కావాలని లక్ష్యం ఏర్పరచుకున్నాడు. అందుకు సాఫ్ట్‌బాల్ క్రీడను ఎంచుకున్నాడు. వినుకొండ మండలం ఎ.కొత్తపాలెం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు కోటేశ్వరరావు, రాణి దంపతుల కుమారుడు **మల్లవరపు ఏసుబాబు** నరసరావుపేట వాగ్దేవి డిగ్రీ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్నాడు. సాఫ్ట్‌బాల్‌లో స్కూల్, కాలేజీ స్థాయిల్లో నిర్వహించిన పోటీల్లో సత్తాచాటి అందరి దృష్టిని ఆకట్టుకున్నాడు. క్యాచర్‌గా నైపుణ్యం పెంచుకోవడానికి, జట్టులో స్థానం పదిలం చేసుకోవడానికి శిక్షకుల వద్ద మెలకువలు నేరుకున్నాడు. 2024-25లో నెల్లూరులో జరిగిన ఆలిండియా విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొన్నాడు. ఈ ఏడాది ఏఎన్‌యూ జట్టుకు ఎంపికై నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న శిబిరంలో శిక్షణ పొందుతున్నాడు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మహారాష్ట్రలోని అమరావతి విశ్వవిద్యాలయంలో జరిగే పోటీల్లో ఏఎన్‌యూ జట్టు తరఫున ఆడనున్నాడు.

- న్యూస్‌టుడే, నరసరావుపేట క్రీడలు

అత్యవసర వైద్యం
అందనంత దూరం

రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారికి జీరో అవర్‌లో అందించే వైద్యం చాలా సందర్భాల్లో నిండు ప్రాణాల్ని కాపాడుతుంది. పల్నాడు జిల్లా పరిధిలో ప్రభుత్వపరంగా ట్రామాకేర్ విభాగం ఒక్కటీ లేదు. ఫలితంగా అత్యవసర వైద్యానికి బాధితులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. రహదారి ప్రమాద మరణాలను తగ్గించేందుకు దోహదపడే ట్రామా కేర్ విభాగాల ఏర్పాటు కాగితాలకే పరిమితమైంది.

సత్తెనపల్లి, చిలకలూరిపేట, వినుకొండ, న్యూస్‌టుడే : జిల్లాలో మూడు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలు, ఏడు సామాజిక ఆసుపత్రులు, ఒక జిల్లా ఆసుపత్రి, 39 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 26 పట్టణ ఆరోగ్య కేంద్రాలుండగా.. ఒక్కచోటా ట్రామా కేర్ విభాగం లేదు.

✶ వినుకొండ సామాజిక, చిలకలూరిపేట ప్రాంతీయ ఆసుపత్రుల్లో ట్రామా కేర్ విభాగాల ఏర్పాటుకు ఏపీ ఎంఎస్ఐడీసీ నుంచి ప్రభుత్వం వద్దకు ప్రతిపాదనలు వెళ్లి చాలారోజులైనా కార్యరూపం దాల్చలేదు. వాటితోపాటు మాచర్ల, సత్తెనపల్లిలోనూ ట్రామా కేర్ విభాగాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉంది.

✶ ట్రామా కేర్‌లో ప్రత్యేక ఐసీయూ, క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ ఎక్స్‌రే, స్కానింగ్, ఆపరేషన్ విభాగాలతో పాటు మరిన్ని అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయి.

కలెక్టర్ పర్యవేక్షణతో సీసీబీ పనులు.. నరసరావుపేటకు క్రిటికల్ కేర్ బ్లాక్ (సీసీబీ) మంజూరైంది. రూ.36.35 కోట్లతో చేపట్టే ఇందులో అత్యవసర వైద్య సేవల పరికరాలకు రూ.11.20 కోట్లు వెచ్చించనున్నారు. కలెక్టర్ కృతికా శుక్లా సీసీబీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేలా పర్యవేక్షిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో ఏపీఎంఎస్ఐడీసీ అధికారులు లక్ష్యం మేరకు పనులు చేయిస్తున్నారు. పది నెలల్లోపు బ్లాక్ వాడుకలోకి తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. సీసీబీ సేవలు అందుబాటులోకి వస్తే రహదారి ప్రమాద బాధితులు, గర్భిణులు, అత్యవసర వైద్య సేవలు అవసరమైన ప్రజలకు భరోసా లభించనుంది.

నరసరావుపేటలో క్రిటికల్ కేర్ బ్లాక్ భవన నిర్మాణం

జిల్లాలో రెండుచోట్ల ట్రామా కేర్ విభాగాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, సీసీబీ నిర్మాణాన్ని గడువులోపు పూర్తి చేస్తామని ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ హనుమంతరావు నాయక్ తెలిపారు.

స్పర్శ లేదా జాగ్రత్త!

నేటి నుంచి కుష్ఠుపై ప్రత్యేక కార్యక్రమం

సత్తెనపల్లి, నారాయణపురం, దాచేపల్లి, న్యూస్‌టుడే : వివక్షను అంతం చేద్దాం.. గౌరవాన్ని కాపాడదాం నినాదంతో కుష్ఠుపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ లెప్రసీ విభాగం సిద్ధమైంది. ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు 'స్పర్శ' పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టబోతోంది. వికసిత్ భారత్ అభియాన్ సందర్భంగా రాష్ట్రాన్ని కుష్ఠు రహితంగా మార్చడంలో ప్రజలందరిని భాగస్వాముల్ని చేయనుంది.

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

✦ కుష్ఠు వ్యాధిని సులభంగా గుర్తించవచ్చు. ప్రభుత్వం ఉచితంగా అందించే ఎండీటీ ఔషధాలతో నయం చేయగలిగిన వ్యాధి ఇది. కుష్ఠు బారినపడిన వారి కుటుంబ సభ్యులపై వివక్ష చూపించకుండా ఉండటం, అవగాహనతో వ్యాధి వ్యాప్తికి కళ్లెం వేసే చర్యల్ని స్పర్శతో చేపట్టనున్నారు.

✦ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, చెవులపై, వీపుపై నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూత పడకపోవడం, ముక్కుదిబ్బడ, ముక్కు నుంచి రక్తం కారడం, కాళ్లు, చేతులు తిమ్మిర్లు కలిగి ఉండటం, పాదాల వాపు, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ లేకపోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం, చేతుల నుంచి వస్తువులు జారిపోవడం, కాళ్ల చెప్పులు జారిపోవడం, తెలియకుండానే చేతులు, కాళ్లలో బొబ్బలు రావడం, చేతివేళ్లు, కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలుంటే వివిధ పరీక్షలు చేసేందుకు ఇంటింటికి వచ్చే ఆరోగ్య కార్యకర్తలకు చూపించాలి. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల్లో ఎండీటీ మందులు ఉన్నాయి.

ప్రాథమిక దశలోనే కుష్ఠు లక్షణాలు గుర్తిస్తే వ్యాధిని నయం చేయడం సులభమని డీఎంహెచ్‌వో రవి, లెప్రసీ అధికారిణి మాధవిలత తెలిపారు.

శ్రీవారికి లక్ష తులసి పూజలు

భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం పట్టణంలోని అలివేలుమంగా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష తులసీ దళాలతో పూజలు చేశారు. స్వామి సేవా సమితి సభ్యులు తొలుత తులసీ దళాల బుట్టలను తలపై పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం ప్రధాన అర్చకుడు శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో విష్ణుసహస్ర నామ పారాయణం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రెడ్డి బంగారయ్య, ఆర్థిక కార్యదర్శి కాళ్ల రామకోటేశ్వరరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, వినుకొండ**

పట్టణాల్లో ఎగ్‌మార్ట్‌లు

కోడిగుడ్లతో తయారుచేసే ఉత్పత్తుల విక్రయం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ప్రతిరోజూ గుడ్డు తినండి.. ఆరోగ్యంగా ఉండండి అంటూ నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ(ఎన్ఈసీసీ) విస్తృత ప్రచారం చేస్తోంది. కోడి గుడ్లతో తయారు చేసే ఉత్పత్తుల విక్రయంతో పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక తోడ్పాటు అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ఎగ్‌మార్ట్‌లకు రూపకల్పన చేసింది. వీటి ఏర్పాటులో ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనుంది. జిల్లాలోని అన్ని పట్టణాల్లో ఎగ్‌మార్ట్‌ల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

❖ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు మహిళల ఆర్థిక స్వావలంబనకు వెన్నుదన్నుగా నిలిచేలా ఎగ్‌మార్ట్ కియోస్క్‌లు ఏర్పాటు చేయనున్నారు. కోడిగుడ్లతో వివిధ రకాల ఆహార ఉత్పత్తుల తయారీలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ❖ ఎగ్‌మార్ట్ కియోస్క్ ఏర్పాటుకు ఎంపిక చేసిన మహిళలకు శిక్షణ ఇవ్వనున్నారు. మార్కెటింగ్‌పై కూడా అవగాహన కల్పించనున్నారు. ❖ జిల్లాలోని చిలకలూరిపేట, నరసరావుపేట పట్టణాల్లో ఒక్కోచోట రెండు చొప్పున నాలుగు ఎగ్‌మార్ట్ కియోస్క్‌లు ఏర్పాటు చేయాలనేది లక్ష్యం. సత్తెనపల్లి, వినుకొండ, పిడుగురాళ్ల, మాచర్ల పురపాలికలు, దాచేపల్లి, గురజాల నగర పంచాయతీల్లో ఒకటి చొప్పున ఏర్పాటు చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 10 ఎగ్‌మార్ట్‌ల ఏర్పాటుకు మెప్మా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

గరుడ వాహనంపై.. సింహ రూపుని వైభవం

మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గురువారం భీష్మ ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా బంగారు గరుడ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని పులకించారు. -**న్యూస్‌టుడే, తాడేపల్లి, మంగళగిరి**

బంగారు తల్లి.. అక్కరకు రాదేమి

కార్యాలయాల చుట్టూ తల్లిదండ్రుల ప్రదక్షిణలు

నరసరావుపేట, న్యూస్‌టుడే : ఆడబిడ్డ పుడితే భయపడాల్సిన పని లేదని.. వారి ఉన్నతికి ఆర్థికంగా సహకారం అందిస్తామని గత ప్రభుత్వాలు చెబితే చాలామంది నమ్మారు. అమ్మాయికి 20 ఏళ్లు నిండిన తర్వాత రూ.లక్ష నగదు అందిస్తామని చెబితే నరసరావుపేటకు చెందిన మహిళ తన కుమార్తెను పథకంలో చేర్పించింది. బాండ్‌ను భద్రంగా దాచిపెట్టింది. బాండ్ కాలపరిమితి ముగియడంతో డబ్బులు ఇస్తారని అంగన్‌వాడీ కార్యకర్త, ఐసీడీఎస్ కార్యాలయాన్ని సంప్రదిస్తే బ్యాంకుకు వెళ్లాలని వారు సూచించారు. బ్యాంకుకు వెళ్తే.. నగదు చెల్లింపునకు ప్రభుత్వం నిధులు కేటాయించాల్సి ఉందన్నారు. ఆమె కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉంది.

బాలికల జననాల్ని ప్రోత్సహించి.. వారికి ఆసరాగా నిలవాలనే మంచి ఆలోచనతో 2005లో అప్పటి ప్రభుత్వం బాలికా శిశు సంరక్షణ పథకాన్ని (జీసీపీఎస్) ప్రారంభించింది. ఒకరు, ఇద్దరు పిల్లలు ఉన్నవారి నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులకు బాండ్లు అందజేసింది. 2013లో అప్పటి ప్రభుత్వం పథకం పేరును 'బంగారు తల్లి'గా మార్చి కొనసాగించింది. కాలక్రమంలో ఆ పథకాన్ని ఎత్తివేశారు.

జిల్లాలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు	9
అంగన్‌వాడీ కేంద్రాలు	2,031
జారీ చేసిన జీసీపీఎస్ బాండ్లు	10,981
కాలపరిమితి పూర్తయినవి	2,750

ఏదీ లబ్ధి.. ఒక ఆడపిల్ల ఉంటే 20 ఏళ్లు నిండిన తర్వాత రూ.లక్ష. ఇద్దరు బాలికలైతే ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పున అందజేయాలి. అమ్మాయి తల్లి లేదా తండ్రి సహజ మరణం పొందితే రూ.30 వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.75 వేల బీమా అందించాలి. మొదట్లో కొందరికి లబ్ధి అందించారు. తర్వాత ఏ ఒక్కరికి అందలేదు. కాలపరిమితి పూర్తయిన బాండ్లు పట్టుకుని ఎంతో మంది కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఆన్‌లైన్లో జీసీపీఎస్ బాండ్ల వివరాలు నమోదు చేశామని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన వెంటనే లబ్ధిదారులకు నగదు అందేలా చర్యలు తీసుకుంటామని ఐసీడీఎస్ పర్యవేక్షకులు చెబుతున్నారు.

ఉగాదికి గృహయోగం

సత్తెనపల్లి, కారంపూడి, అడిగొప్పల, న్యూస్‌టుడే : పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. వైకాపా హయాంలో నిర్మాణ వ్యయానికి తగ్గట్లుగా ప్రభుత్వ సాయం లేకపోవడంతో చాలామంది ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వం నిర్మాణ లబ్ధిని పెంచడంతో పాటు సొంత స్థలాలు ఉన్న వారికి సాయం అందజేస్తోంది. దీనికితోడు గతంలో వివిధ దశల్లో ఆగిపోయిన పక్కా-ఇళ్ల పూర్తయ్యేలా చర్యలు తీసుకుంది. ఉగాది పండగకు సామూహిక గృహ ప్రవేశాలకు గృహ నిర్మాణ సంస్థ కసరత్తు చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా 11,388 ఇళ్లు ఒకేసారి ప్రారంభించేలా పనులు వేగవంతం చేశారు. ❖ గతంలో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షల చొప్పున సాయం అందించగా ఇప్పుడు ప్రభుత్వం రూ.2.50 లక్షలు అందించేందుకు చర్యలు తీసుకుంది. ❖ ఉగాదికి ప్రారంభించ తలపెట్టిన 11,388 ఇళ్లలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) 1.0 కింద మంజూరైనవి 10,484, గ్రామీణ కింద చేపట్టినవి 789, జన్‌మన్ కింద మంజూరైనవి 115 ఉన్నాయి. మొత్తం ఇళ్లలో 1,358 స్లాబు దశలో ఉన్నాయి. పునాది దశ దాటినవి 9,706 కాగా గోడలు లేచినవి 324 ఉన్నాయి. ❖ జిల్లాలో అత్యధికంగా మాచర్ల పట్టణంలో 2,024, నరసరావుపేటలో 1,604, వినుకొండలో 1,188, సత్తెనపల్లిలో 1,109, అమరావతి మండలంలో 712, అచ్చంపేటలో 619 పక్కాగృహ నిర్మాణాలు ఉగాది నాటికి పూర్తి చేయడం లక్ష్యంగా పనులు చేపడుతున్నారు.

11,388 ఇళ్లు ప్రారంభించేందుకు చర్యలు

❖ గృహనిర్మాణ సంస్థ అధికారులు, సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పనులు వేగవంతం చేయాలని కోరుతున్నారు. బిల్లులు పెండింగులో ఉంటే వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తున్నారు. ఉగాది పండగకు పేదలకు గృహయోగం కల్పించేందుకు నిర్మాణ పనులు వేగవంతం చేసినట్లు గృహనిర్మాణ సంస్థ జిల్లా ఇన్‌ఛార్జి పీడీ ప్రసాద్ తెలిపారు.

నిలువెత్తున పాచి.. నిర్లక్ష్యానికి సూచి

కారంపూడిలోని తాగునీటి ట్యాంకు పారిశుద్ధ్య లోపానికి నిలువెత్తు నిదర్శనంగా ఉంది. ఏళ్ల తరబడి శుభ్రం చేయకపోవడంతో పాచి పట్టింది. దీనిద్వారా ఆ ప్రాంతంలోని 100 ఇళ్లకుపైగా నీటిని సరఫరా చేస్తున్నారు. కలుషిత నీటితో వ్యాధుల బారిన పడితే తప్ప పంచాయతీ అధికారులు ట్యాంకును శుభ్రం చేసేలా లేరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- **న్యూస్‌టుడే, మాచర్ల (కారంపూడి)**

అమ్మకు అండగా.. బిడ్డకు రక్షగా..

ప్రారంభానికి సిద్ధమైన ఎంసీహెచ్ బ్లాక్

ఈనాడు అమరావతి: అమ్మకు అండగా నిలవాలన్న లక్ష్యం నెరవేరింది.. బిడ్డకు రక్షగా మారాలన్న సంకల్పం సాకారమైంది. దాతల ఆశయం నెరవేరబోతోంది. గుంటూరు జీజీహెచ్‌లో జింకానా ఇచ్చిన రూ.వంద కోట్లు కలిపి మొత్తం రూ.132 కోట్ల వ్యయంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కానూరి-జింకానా మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని (ఎంసీహెచ్) శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలు, ఆధునిక సౌకర్యాలతో ఈ వసతి సమకూరుతుండడం విశేషం.

1,260 పడకల జీజీహెచ్‌లో ప్రసూతి సేవలకు అవసరమైన భవన సదుపాయం సరిగా లేక అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రసవ వేదనకు మించి అసౌకర్యాల నడుమ గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడ్డారు. కాన్పుల అనంతరం ఒకే పడకపై ఇద్దరు మహిళలు సర్దుబాటు చేసుకోవాల్సి వచ్చేది. ఇక్కడి అవస్థలను చూసి.. ఉత్తర అమెరికాలో స్థిరపడ్డ గుంటూరు ప్రభుత్వ వైద్యకళాశాల పూర్వ విద్యార్థుల సంఘం (జింకాన) సభ్యులు చలించిపోయారు. శాశ్వత ప్రాతిపదికన ఎంసీహెచ్ భవనం నిర్మించాలని పుష్కరకాలం క్రితం సంకల్పించారు. అనేక అవరోధాలను అధిగమించి రూ.వంద కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించి... భవనాన్ని నిర్మించారు. డాక్టర్ గవిని ఉమాదేవి తన భర్త కానూరి రామచంద్రరావు జ్ఞాపకార్థం రూ.22 కోట్లు విరాళంగా ఇవ్వగా.. అనేకమంది ఒక్కొక్కరు తమవంతుగా రూ.3 కోట్ల నుంచి రూ.8 కోట్ల వరకు అందించారు.

ఇదీ లెక్క

మొత్తం విస్తీర్ణం: 2,69,245 చదరపు అడుగులు
అంతస్తులు: సెల్లార్ సహా జీ+5
పడకల కేటాయింపు...
ప్రసూతి, స్త్రీ వ్యాధుల చికిత్స: 300
చిన్న పిల్లలు: 200
పీఐసీయూ: 27
ఎన్ఐసీయూ: 30
ఎన్ఐసీయూ: 40
❖ బోధనా నిపుణులకు 30 గదులు కేటాయించారు.
❖ ఒకేసారి 300 మంది వైద్య విద్యార్థులకు తరగతులు నిర్వహించేందుకు వీలుగా సమావేశ మందిరం ఉంది.

జీజీహెచ్‌లో సీఎం పర్యటన సాగేదిలా.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం ఉదయం 11 గంటలకు జీజీహెచ్‌కు వస్తారు. సూపరింటెండెంట్, జింకానా ముఖ్య సభ్యులతో పాటు విభాగాధిపతులు ఘన స్వాగతం పలుకుతారు. భవనాన్ని ప్రారంభించాక వార్డులను పరిశీలిస్తారు. అనంతరం మంత్రులతో సమావేశమవుతారు.

రూ.27 కోట్లు మంజూరు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. అధునాతన శస్త్రచికిత్స పరికరాలు, యంత్రాలు, ఇతర వైద్య సదుపాయాల కోసం రూ.27 కోట్లు మంజూరు చేసింది. మరో రూ.5 కోట్లతో ఇతర పనులు చేశారు.

(c) eenadu

కొండవీడు ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

ప్రచార పత్రాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే పుల్లారావు, పక్కన తెలుగు నాటక పరిషత్తుల సంఘం అధ్యక్షుడు సురేష్‌బాబు తదితరులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: చారిత్రక కొండవీడు కోట సాంస్కృతిక ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే పుల్లారావు బుధవారం రాత్రి కలిశారు. ఫిబ్రవరి 7, 8 తేదీల్లో నిర్వహించే కొండవీడు ఉత్సవాల ఏర్పాట్లను సీఎంకు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఉత్సవాలకు భారీ సంఖ్యలో తరలివచ్చే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని శాఖల సమన్వయంతో నిర్వహణ ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం సూచించారు. అనంతరం తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం - యడ్లపాడు, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా - ఢిల్లీ వారి సంయుక్త సారథ్యంలో ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు గుంటూరులో నిర్వహించే భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం ప్రచార పత్రాలను సీఎం ఆవిష్కరించారు. నాటకోత్సవాలకు సీఎంను ప్రత్యేకంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో తెలుగు నాటక పరిషత్తుల సంఘం అధ్యక్షుడు ముత్తవరపు సురేష్‌బాబు, పద్మారావు, నిర్వాహకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఎడ్ల పందేలు ప్రారంభం

పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

మాచవరం, న్యూస్‌టుడే: శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం సందర్భంగా మోర్జంపాడులో జాతీయ స్థాయి ఎడ్ల పందేలు గురువారం ప్రారంభమయ్యాయి. పోటీలను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. తొలి రోజు పాలపళ్ల విభాగంలో ఎనిమిది జతల ఎడ్లు పాల్గొన్నాయి. అత్తోట శిరీషా, శివకృష్ణ చౌదరి (వేటపాలెం, బాపట్ల) ఎడ్లు 3,800 అడుగుల దూరం బండలాగి మొదటి, గంటా రమ్య నాయుడు (మల్లవోలు, మాచవరం) ఎడ్లు 3,593.16 అడుగుల దూరం లాగి రెండో, మైలా త్రివేణి నాయుడు (కావూరి లింగంగుంట్ల, చిలకలూరిపేట) ఎడ్లు 3,305.11 అడుగుల దూరం లాగి మూడో బహుమతి సాధించాయి. స్థానిక తొగట వీర క్షత్రియ సంఘం ప్రతినిధులు నగదుతో పాటు జ్ఞాపికలు అందజేశారు.

పోలీసు స్టేషన్ ఆవరణలో మహిళ ఆత్మహత్యాయత్నం

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం కలకలం రేపింది. భట్రుపాలెం గ్రామానికి చెందిన షేక్ రిజ్వానా తన కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి వివాదాలు ఉన్నాయని, తన ఫిర్యాదుపై అధికారులు స్పందించాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చింది. సమస్య పరిష్కరించాలంటూ స్టేషన్ ఆవరణలో పురుగు మందు తాగేందుకు యత్నించింది. గమనించిన పోలీసులు వెంటనే ఆమె చేతిలోని పురుగు మందు సీసాను పక్కకు నెట్టేసి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన విచారణ చేపట్టినట్లు ఎస్సై ఖాసింవలి తెలిపారు.

కాలువ తూములో చిక్కుకుని కూలీ మృతి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: కాలువ తూములో అడ్డుపడిన కంపను తొలగిస్తూ..అందులో చిక్కుకుని ఓ కూలీ మృతి చెందిన సంఘటన గురువారం ఆకురాజుపల్లి మేజరులో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మండలంలోని కొత్తగణేశునిపాడు గ్రామానికి చెందిన మల్లెల ధనుంజయరావు(40) మరో ముగ్గురితో కలిసి కూలీ పనులకు వచ్చారు. ఆకురాజుపల్లి మేజరు కాలువ నుంచి పాతగణేశునిపాడు వైపు వెళ్లే కాలువ తూములో కంప అడ్డుపడటంతో వారంతా తొలగిస్తున్నారు. ఈ క్రమంలో ధనుంజయరావు తూములో ఇరుకుని ఊపిరి ఆడక మృతి చెందాడు. మిగిలిన కూలీలు పోలీసులకు సమాచారం అందించడంతో పట్టణ సీఐ వెంకట్రావు, ఎస్సై మోహన్ ఘటనా స్థలానికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయించారు.

LIC LIFE INSURANCE CORPORATION OF INDIA
Divisional Office "Jeevan Prakash" Kennedy Road, Machilipatnam-521001
Ph: 08672-223502, email: os.machilipatnam@licindia.com

Notice of Tender for Supply of Computer Related Consumables

Life Insurance Corporation of India invites tenders from reputed firms / dealers for supply of computer related consumables. Tender forms containing detailed terms and conditions may be downloaded from website www.licindia.in/tenders or may be obtained from our Divisional Office, Machilipatnam by remitting necessary tender fee. Completed tender application forms along with relevant documentary evidences are to be submittied in a sealed envelope addressed to "The Chairman, Stores Committee" at the above address.
Last date for submission: 10.02.2026 before 05.30 PM
Place: Machilipatnam, Date: 30.01.2026 Sr.Divisional Manager

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్టు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్ర ప్రదేశ్
ఈ FM Mee FM
Organised by ఈనాడు ఉత్సాహం క్లబ్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-I (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	**మ్యాచ్-I:** సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	**మ్యాచ్-2:** రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

చుక్క పాలు లేకుండా నెయ్యి ఎలా వచ్చింది?: ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చుక్క పాలు లేకుండా దాదాపు 60లక్షల కిలోల నెయ్యి తయారీ, దానితో 20 కోట్లకు పైగా శ్రీవారి లడ్డూలు తయారు చేసి వైకాపా నాయకులు ఘోరమైన పాపానికి ఒడిగట్టారని, ఇది చాలక ఇంకా నెయ్యి కల్తీ జరగలేదని, జంతువుల కొవ్వు లేదని వాదించడం వారి అజ్ఞానం, దిగజారుడు తనానికి నిదర్శనమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. సుప్రీంకోర్టు నియమించిన సిట్ విచారణలోని అంశాలపై వైకాపా నేతల వక్రభాష్యాలు వారికే చేటు చేస్తాయన్నారు. పవిత్ర తిరుమల క్షేత్రంలో జరిగిన అపవిత్ర కార్యాల్లో జగన్, అప్పటి తితిదే పాలక మండలి పాత్ర సుస్పష్టమన్నారు. వైకాపా నేతల గుడి మెట్ల డ్రామాలు ఆపకుంటే ప్రజలు వారిని శాశ్వతంగా ఆ మెట్లకే పరిమితం చేస్తారన్నారు. అయిదేళ్ల పాటు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామితో ఆటలాడినందుకే 2024 ఎన్నికల్లో వైకాపా భారీ మూల్యం చెల్లించుకుందన్నారు. ఇప్పటికీ తప్పు తెలుసుకోకుండా ప్రవర్తిస్తే వచ్చే ఎన్నికల నాటికి వైకాపా తెరమరుగు కావడం ఖాయమన్నారు.

అనంతవరంలో ఇరువర్గాల ఘర్షణ

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరు మండలం అనంతవరంలో ఇరు కుటుంబాల మధ్య గురువారం జరిగిన ఘర్షణలో ఆరుగురు గాయపడ్డారు. ప్రభాకరరావు, శ్రీనివాసరావు కుటుంబాల మధ్య రెండు నెలలుగా కలహాలు జరుగుతున్నాయి. గురువారం ఇరువురు రాళ్లు, కర్రలతో దాడి చేసుకున్నారు. ప్రభాకరరావు, గోపిరాజు, శ్రీనివాసరావు, నరేంద్ర వంశీకృష్ణతోపాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిని గుంటూరు, సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ప్రేమ వివాహమే ఘర్షణకు కారణమని తెలుస్తోంది. పోలీసులు గ్రామాన్ని సందర్శించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

BUSINESS OFFER

MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంఛైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ ఫుల్‌సపోర్టు. 20yrs, W.W.I- H.Y.D 9908743603.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. గుంటూరు. మాధవి గ్రాండ్ లాడ్జి ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 1,15 తేదీల్లో లాడ్జిలో మందులు

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

మార్కాపురం, కూడిచేడు, వినుకొండ సమీపంలో 100 గజాలు (2 సెంట్లు) ఇంటి స్థలం కేవలం Rs. 99,999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

JOBS

Kesava Techno hub hearing Marketing Executive Qul: Degree, 1 to 2 Years Sales & Marketing Exp, Sal: 13k - 18k, GNT. 8712126699.

Wanted Lady Teachers to Teach English and Telugu for Primary Classes. Interview between 10AM to 2PM. Sri Satya Sai Ideal School, Chowtra, Guntur-3. ✆ 0863-2222114.

ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గుంటూరు నందు పనిచేయుటకు పదవతరగతి విద్యార్హతతో వివాహిత స్త్రీలకి ఆఫీసు అసిస్టెంట్ జాబు చేయుటకు పోస్టులు కలవు. ✆ 90309 93895, 86396 89939.

గుంటూరులో గల కాలేజి నందు పనిచేయుటకు 25 సంవత్సరాల పైబడిన ఇంటర్, డిగ్రీ చదివిన రెసిడెన్షియల్ లేడి వార్డెన్ కావలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 81224 61164.

SVR ఎలక్ట్రికల్స్ ప్రై.లి. గుంటూరు & జడ్చర్ల బ్రాంచిలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజినీర్స్, డిప్లమో ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, ఐటిఐ హెల్పర్స్, వెల్డర్స్, ఫిట్టర్స్ కావలెను. 91333 55781 (10 AM-5 PM) svrelectricalsgnt@gmail.com.

బిజినెస్ మేనేజర్స్ / బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, ఫ్రెషర్స్, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న 30 సం||లలోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గుంటూరులోగల నర్సింగ్ కాలేజి నందు పనిచేయుటకు ఆటో, కారు నడుపుటకు డ్రైవర్ కావలెను. ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును. వివరములకొరకు సంప్రదించగలరు. ఫోన్‌నెంబర్ 8122461164.

పల్నాడుజిల్లా చిలకలూరిపేటమం. యడవల్లి గ్రామంలో చైతన్యసాయి పేపర్‌మిల్‌లో పనిచేయుటకు లోడింగ్ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డులు కావలెను. సిసిటివి పర్యవేక్షకులు కావలెను. ✆ 9010525588.

111గజాలు 1లక్షకే మార్కెటింగ్ లీడర్స్ M/F కావలెను. నెలకు 30-50K సంపాదించుకునే అవకాశం. LIC ఏజెంట్స్ రిటైర్డ్ టీచర్స్, గృహిణులు & ఫ్రెషర్స్. సంప్ర|| ✆ 88868 99212.

గుంటూరు జిల్లా అంతటా పనిచేయుటకు ఫీల్డ్‌ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA/ NON DRA సంప్ర. ✆ 91103 35935, 96408 83999.

ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం నందు ITI, పాలిటెక్నిక్ చదివిన అభ్యర్థులు టెక్నీషియన్సుగా కావలెను. మరియు టెక్నీషియన్ కోర్సు నేర్పబడును. ✆ 82475 65336.

గుంటూరులోని ప్రముఖ లిఫ్ట్ కంపెనీ నందు పనిచేయుటకు M(21); (Sales Executive) ఎంప్లాయిన్స్ కావలెను. 99083 10002.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

తెదేపా హయాంలో అభివృద్ధి.. సంక్షేమం పరుగులు: గొట్టిపాటి

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎంపీ లావు, ఎమ్మెల్యేలు, నేతలు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే

వైకాపా పాలనలో గ్రామాల్లో రక్తం పారిస్తే తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాత నీళ్లు పారించామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గ తెదేపా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల మైదానంలో గురువారం రాత్రి జరిగింది. తొలుత ఎన్టీఆర్, కోడెల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ జిల్లా నూతన కమిటీకి నేతలంతా సహకరిస్తారన్నారు. కొందరి కబంధహస్తాల్లో చిక్కుకున్న ప్రజలను కాపాడిన పార్టీ తెదేపా అన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాత కక్షలకు దూరంగా ఉండి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తుందన్నారు. ప్రతి రెండు నెలకొకసారి జిల్లా పార్టీ సమావేశం నిర్వహించి కార్యకర్తల సమస్యలను చర్చించుకుందామని మంత్రి తెలిపారు.

★ జిల్లా అధ్యక్ష పదవికి ముస్లిం మైనార్టీని నియమించినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నూతన కమిటీ ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. పిన్నెల్లిలో రెండు గ్రూపుల మధ్య జరిగిన వివాదంలో ఒకరు మృతి చెందితే ప్రతిపక్ష పార్టీ కులం, రాజకీయం అంటగట్టి విద్వేషాలను రెచ్చగొట్టాలని చూశారన్నారు. భూముల సర్వేకు కేంద్రం నిధులిస్తే తప్పులు తడకగా పూర్తి చేసి ఆ క్రెడిట్ మాదే అని చెప్పుకోవటం దారుణమన్నారు.

★ వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా దొంగ సంతకాలు చేసి జీతాలు తీసుకుంటున్నారని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఎద్దేవా చేశారు. వారు బూతులు మాట్లాడం మానేసి అసెంబ్లీకి రావాలన్నారు. జిల్లా అధ్యక్ష పదవి కత్తి మీదసాములాంటిది. అందరినీ సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్నారు. ★ వైకాపా పాలనలో వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం కల్తీ చేశారు. చెల్లిని మోసం చేశారు.. బాబాయిని హత్య చేసిన వాళ్లు మళ్లీ అధికారంలోకి వస్తామనే భ్రమలో ఉన్నారు. మూడేళ్లు కాదు .. 30 ఏళ్లు అయినా వైకాపా అధికారంలోకి రాదని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. నూతన కమిటీలో బీసీలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు సమ న్యాయం చేశారన్నారు. జనసేన, భాజపాలతో సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.

★ 2029లో 225 సీట్లకు ఎన్నికలు జరుగుతాయి.. 33 శాతం సీట్లు మహిళలకు ఇవ్వటం ఖాయమని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా నియమించిన జిల్లాల కమిటీల్లో మహిళలకు 27శాతం పదవులు కేటాయించామని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసిన ఘనుడు జగన్ అన్నారు. శ్రీవారి జోలికి వెళ్లిన వారు అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదన్నారు. ★ జిల్లాధ్యక్ష పదవిని మంత్రి లోకేశ్ ఒక సాధారణ కార్యకర్తకు ఇచ్చారని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. కార్యకర్తే అధినేతగా భావించే పార్టీ తెదేపా అన్నారు. సంక్షేమ పథకాల్ని వివరించి మరో మూడు సార్లు తెదేపాను గెలిపించాలన్నారు. ★ సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 2024లో రాక్షస పాలనను తెదేపా అంతమొందించిందన్నారు. ప్రపంచంలో అతి పెద్ద సభ్యత్వం కలిగిన ప్రాంతీయ పార్టీ తెదేపా అన్నారు. ★ బుడేఖాన్, లాల్ జాన్‌బాషాను చట్టసభలకు పంపిన పార్టీ తెదేపా అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. ★ సామాన్యులకు రాజ్యాధికారం కల్పించిన పార్టీ తెదేపా అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. కార్యకర్తకు అరుదైన గౌరవం దక్కిందని పార్టీ కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని నూతన కమిటీకి సూచించారు.

★ జిల్లా తెదేపా కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ చూసి వైకాపా వాళ్లు వణికి పోవాలని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అన్నారు. ఇంకా చీరాల ఎమ్మెల్యే కొండయ్య యాదవ్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, కమ్మ కార్పొరేషన్ అధ్యక్షుడు బ్రహ్మం, గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, తితిదే బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి, జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు. జిల్లా పార్టీ అధ్యక్ష, కార్యదర్శులను అతిథులు ఘనంగా సన్మానించారు.

పిన్నెల్లిలో శాంతి స్థాపనకు కృషి: జానీసైదా

నూతనంగా జిల్లా అధ్యక్ష పదవి చేపట్టిన జానీ సైదా మాట్లాడుతూ పిన్నెల్లిలో శాంతి స్థాపనకు తన వంతు కృషి చేస్తానన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరి సమన్వయంతో కృషి చేస్తానన్నారు.

సృజనను వెలికితీసేందుకు దోహదం

ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభా పాటవ ప్రాంతీయ స్థాయి పోటీలు

విజేత బాలికలతో కమిషనర్ శ్రీహరిబాబు, హెచ్.ఎం. ఉప్పలపాటి తదితరులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : తాము విద్యార్థి దశలో ఉండగా 'ఈనాడు' పత్రిక చదివేందుకు పోటీపడేవాళ్లమని పురపాలక కమిషనర్ పి. శ్రీహరిబాబు అన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని ఆర్‌వీఎస్ సీవీఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'ఈనాడు' ప్రతిభా పాటవ ప్రాంతీయ స్థాయి పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. తొలుత ప్రాంతీయ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పట్టణంలోని పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఇంత పెద్ద ఎత్తున నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు 'ఈనాడు' చేస్తున్న కృషి అనిర్వచనీయమన్నారు. ఈ పత్రిక విద్యార్థులకు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. ప్రతిభ పేజీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఐఏఎస్, గ్రూప్ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఉపయుక్తమన్నారు. గెలుపోటములు సహజమని.. ఓటమిని విజయానికి తొలి మెట్టుగా మలుచుకుని విద్యార్థులు మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆర్‌వీఎస్ హైస్కూలు హెచ్ఎం ఉప్పలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 'ఈనాడు' ఏ కార్యక్రమం చేపట్టినా క్రమశిక్షణ, అంకితభావంతో నిర్వహిస్తారన్నారు. న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ఎం.వాసుదేవరావు (ఉపన్యాసం), పి.సుధాకర్ హరి ప్రసాద్ (క్విజ్) పి.హరినాథ్ (చిత్రలేఖనం), ఎ.శ్రీనివాసరావు (వ్యాసరచన) మాట్లాడుతూ రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు కష్టపడి ఉన్నత స్థానానికి చేరుకున్న వైనాన్ని నేటితరం విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని, మాతృభాషను మరువవద్దని ఆకాంక్షించారు. వ్యాసరచన పోటీలో షేక్ హబీబ్ అఫ్సర్ (ఎస్‌పీటీఆర్‌కేఎం స్కూల్), బి.సృజన (ఏఎంజీ హైస్కూలు), ఎ.చైత్రశ్రీ (చైతన్య లిటిల్స్), చిత్రలేఖనం పోటీలో అగ్నిహోత్రి చైత్రశ్రీ (చైతన్య లిటిల్స్), టి. వెంకటస్వాతి (హీలియోస్ చౌదరయ్య స్కూల్), జె. స్నిగ్ధప్రియ (జి.వి.ఐ.ఐ.టి. స్కూల్), ఉపన్యాసం పోటీలో ఎస్కే సఫియా (ఎస్‌పీటీఆర్‌కేఎం స్కూల్), ఎం.ప్రణవి (జి.వి.ఐ.ఐ.టి.స్కూల్), ఎ.చైత్రశ్రీ (చైతన్య లిటిల్స్) క్విజ్ పోటీలో ఎల్.చరణ్‌రెడ్డి (మోడరన్ స్టెల్లార్), కె.పవన్‌కుమార్‌రెడ్డి (జి.వి.ఐ. ఐ.టి.స్కూల్), జి.భువన (ఏఎంజీ హైస్కూల్) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలవగా వారికి కమిషనర్ శ్రీహరిబాబు, హెచ్.ఎం ఉప్పలపాటి వెంకటేశ్వరరావు బహుమతులు అందించి వెన్నుతట్టారు. ఉపాధ్యాయులు కేసీహెచ్ పద్మజ, వాసవి తదితరులు పాల్గొన్నారు.

హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

నరసరావుపేటలో క్రోసూరు వాసి మృతి

నరసరావుపేట సెంట్రల్: జిల్లా కేంద్రం నరసరావుపేటలోని పల్నాడు రోడ్డులో ఓ ఆసుపత్రి సమీపంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. అతని సహచరులు తెలిపిన మేరకు వివరాలు.. క్రోసూరుకు చెందిన ముక్కరాల కోటేశ్వరరావు (65) నరసరావుపేటలో తెదేపా జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చాడు. తిరిగి ఇంటికి వెళతుండగా గుండెపోటు రావటంతో అతనితో ఉన్న వారు సమీప ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదని వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, రిటైల్ ధర - 170, చికెన్ విత్‌స్కిన్ - 247, చికెన్ స్కిన్‌లెస్ - 281.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 158, 167, 178 చికెన్ విత్ స్కిన్ - 306 చికెన్ స్కిన్‌లెస్ - 316.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

తాగునీటి సరఫరాకు పెద్దపీట

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజల తాగునీటి అవసరాలకు పెద్దపీట వేసి జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.13వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. నాగ మునీంద్ర స్వామి తిరునాళ్లలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి సురక్షిత కుళాయి నీరు ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. ఇదే తరహాలో పురపాలక సంఘాల్లో రూ.11వేల కోట్లతో తాగునీటి పథకాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వినుకొండ పట్టణంలో రూ.210కోట్లతో తాగునీటి పథకం నవీకరణ చేస్తున్నట్లు చెప్పారు. నాగమునీంద్రస్వామి కొండ చుట్టూ ఔషధ గుణాలున్న మొక్కలు వెయ్యి నాటాలని సూచించారు. ఇందుకోసం ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీవీ వెంట తెదేపా నాయకులు నాగేశ్వర రావు, మెసల వెంకటనారాయణ, రమణయ్య ఉన్నారు.

వెంకన్నకు పుష్పయాగం


స్వామికి పుష్పయాగం చేస్తున్న అర్చకులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట ఆర్యవైశ్య కల్యాణ మండప ప్రాంగణంలోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు చివరి రోజు గురువారం స్వామికి వివిధ రకాల పూలతో పుష్పయాగం చేపట్టారు. సాయంత్రం పవళింపుసేవ నిర్వహించారు. వీటిని వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు చేసిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. ఆలయ, కల్యాణ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

ఈవోకు విరాళం అందజేస్తున్న దాతలు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మండలంలో ఇస్సపాలెం గ్రామంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి నరసరావుపేట పట్టణానికి చెందిన శేషా చలపతి, మేనక మీనాక్షి దంపతులు గురువారం రూ.3లక్షల విరాళాన్ని ఈవో మాధవిదేవి అందజేశారు. కార్యక్రమంలో ప్రీతిమానస, భార్గవరామశాస్త్రి, ఆలయ ఛైర్మన్ బండ్లమూరి చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులు ప్రారంభం

ఈనాడు కథనాలకు స్పందన

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : మండలంలో కోమటినేనివారిపాలెం నుంచి కమ్మవారిపాలెం వరకు రోడ్డు మరమ్మతు పనులను గురువారం ప్రారంభించారు. శివరాత్రి సమీపిస్తుండటం, కోటప్పకొండకు ప్రభలు వెళ్లేందుకు రోడ్డు అనుకూలంగా లేని వైనంపై ఈనెల 26న 'ఈనాడు'లో 'దారంతా గుంతలు.. కొండకు చేరేదెలా ప్రభలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. పనులు చేపట్టి చకచకా చేస్తున్నారు.

వృథాకు అడ్డుకట్ట

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: పట్టణంలో రామిరెడ్డిపేట- పాలపాడు రోడ్డులో మంచినీటి పైపులకు లీకులు పడ్డాయి. దీంతో ఉదయం, సాయంత్రం సరఫరా సమయంలో నీరు వృథాగా మురుగు కాలువలోకి చేరుతోంది. శివారు ప్రాంతంలో ప్రజలకు పూర్తి స్థాయిలో నీరందే పరిస్థితి లేదు. లీకుల కారణంగా నీరు కలుషితమై ఆ నీటిని తాగిన ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశముందని ఈ నెల 17న 'ఈనాడు'లో 'మంచినీటి వృథా పట్టదా..?' శీర్షికన ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. లీకులు సరిచేసి మంచినీటి వృథా అరికట్టారు.

ఈపూరు సీహెచ్‌సీలో అందుబాటులోకి శస్త్రచికిత్సలు

ఈపూరు, న్యూస్‌టుడే: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వివిధ శస్త్ర చికిత్సలు అందుబాటులోకి తెచ్చినట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ కె.హేమలత తెలిపారు. ఆసుపత్రికి కొత్తగా వచ్చిన డాక్టర్లు ఎంఎస్ జనరల్ సర్జన్ పి.రేణుకాదేవి, అనస్తీషియా నిపుణుడు అబ్దుల్ రజాక్ బృందం ఆధ్వర్యంలో మొలలు, హెర్నియా, హైడ్రోసిల్, సున్తీ, కొవ్వు గడ్డలు, ట్యూబెక్టమీ (కుటుంబ నియంత్రణ) వంటి శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ వైద్యనిపుణులు అందుబాటులో ఉన్నందున దీర్ఘకాలిక వ్యాధులు, జ్వరాలు, ఇతర ఆరోగ్య సమస్యలకు వైద్యం అందిస్తున్నట్లు హేమలత తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు ఈపూరు సీహెచ్‌సీలో కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా పొందవచ్చని తెలిపారు.

నత్తనడకన క్రమబద్ధీకరణ

క్షేత్రస్థాయిలో స్పందన కరవు

స్తూపం సెంటర్ (వినుకొండ), కళామందిర్ సెంటర్ (చిలకలూరిపేట పట్టణం), అరండల్‌పేట (నరసరావుపేట సెంట్రల్), న్యూస్‌టుడే: పురపాలక సంఘాల్లో భవనాల క్రమబద్ధీకరణ (బీపీఎస్) కార్యక్రమం నత్తనడకన సాగుతోంది. భవన నిర్మాణానికి తీసుకున్న అనుమతులను ఉల్లంఘించి నిర్మించిన కట్టడాలకు ఆమోదముద్ర వేసేందుకు పురపాలకశాఖ అవకాశం కల్పించినప్పటికీ క్షేత్రస్థాయిలో స్పందన నామమాత్రంగానే ఉంది. ప్రభుత్వం జీవో జారీ చేసి 75 రోజులు దాటినా ఫీజుల పెంపు, ప్రచార లోపం కారణంగా లక్ష్యానికి చేరుకునే పరిస్థితి కానరావడం లేదు. దాదాపు 15ఏళ్ల తర్వాత కూటమి ప్రభుత్వం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్) అమలుకు రంగం సిద్ధం చేసినా ఈసారి ఎల్‌ఆర్‌ఎస్ ఛార్జీలు కలపడంతో దానిని భారంగా భావించి భవన యజమానులు దరఖాస్తు చేసుకొనేందుకు ముందుకు రావడం లేదని లైసెన్స్ సర్వేయర్లు పేర్కొంటున్నారు.

పట్టణాల వారీగా..

పురపాలక సంఘం పేరు	అనధికార నిర్మాణాల అంచనా	ఇప్పటి వరకు వచ్చిన అర్జీలు
నరసరావుపేట	1550	420
చిలకలూరిపేట	300	142
వినుకొండ	300	50

ఇవ్వాల్సిన పత్రాలు ఇవే

రిజిస్టర్ దస్తావేజులు, సబ్ రిజిస్ట్రార్ జారీ చేసిన ఎన్‌కంబరెన్స్, మార్కెట్ విలువ పత్రాలు, బిల్డింగ్ ప్లాన్, తాజా ఫొటోలు, అదనపు నిర్మాణాల డ్రాయింగ్‌లు, మొత్తం భవనం ఉండే బిల్టప్ ఏరియా, సైట్ ప్లాన్, ఇండెమ్నిటీ బాండ్, రోడ్డు విస్తరణకు సమ్మతి పత్రం, లైసెన్స్ ఉన్న స్ట్రక్చరల్ ఇంజినీరు ధ్రువీకరణ పత్రం.

వందల సంఖ్యలో ఉన్నా..

ఈ పథకం కింద 1985 నుంచి గత ఏడాది ఆగస్టు 31లోపు నిబంధనలు పాటించని నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం కల్పించారు. ఇందులో అనుమతించిన ప్లాన్‌ను అతిక్రమించిన వాటితో పాటు అనుమతి లేకుండా నిర్మించిన వాటిని క్రమబద్ధీకరించుకునేందుకు అన్ని రకాల పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇటువంటివి పల్నాడు జిల్లాలో వందల సంఖ్యలో ఉన్నట్లు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. వీటి ద్వారా సమకూరే అదనపు ఆదాయం ద్వారా ఆయా పట్టణాల్లో మౌలిక వసతులు మెరుగుపరచనున్నారు. దీనికోసం ఈ ఏడాది మార్చి 11లోపు అర్జీ చేసుకోవాల్సి ఉంటుంది.

కల్యాణ మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రొంపిచర్లలో కొలువైన శ్రీ గోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవ కరపత్రికలను ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఆవిష్కరించారు. 26 ఏళ్లుగా ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా (ఈ ఏడాది ఫిబ్రవరి 1) అమ్మవారి కల్యాణం మహోత్సవం జరుగుతుందన్నారు. కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. కుల, మతాలకతీతంగా ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

మునిస్వామికి పొంగలి నైవేద్యం

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని పేరూరిపాడు గ్రామ సమీపంలోని మునిస్వామి కొండ గురువారం భక్తులతో పులకించింది. సమీప గ్రామాల నుంచి భక్తులు ఉదయమే కొండకు చేరుకుని పొంగలి చేసి స్వామికి నైవేద్యం సమర్పించారు. కొండపై నాగమునేంద్ర స్వామి కాశీవిశ్వేశ్వర స్వామి, నాగమయ్య పుట్ట వద్ద మొక్కులు చెల్లించుకున్నారు కొండ వద్ద అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శిలాఫలకం ఆవిష్కరించారు. రాత్రికి భారీ విద్యుత్తు ప్రభలు నిర్మించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బండ్లమోటు పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రసన్నాంజనేయుడికి పంచామృతాభిషేకం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పంచామృతాలతో స్వామికి గురువారం అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చక బృందం దివి పవనాచార్యులు, చరణ్, చక్రవర్తి, అంజి ఆధ్వర్యంలో విశేష పూజలు జరిపారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

రవ్వారం తిరునాళ్లకు ఏర్పాట్లు

నూజెండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని రవ్వారంలో శ్రీ కొండగుర్నాథస్వామి తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడతామని రూరల్ సీఐ బ్రహ్మయ్య తెలిపారు. తిరునాళ్ల పరిసర ప్రాంతాలు, కొండ ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. మెట్ల వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. కొండపై భాగంలో స్వామి దర్శనానికి క్యూలైన్లు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభల నిర్మాణం, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు నిలిపే స్థలం, ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాల నుంచి వచ్చే వారు వేర్వేరు మార్గాల్లో కొండకు చేరేలా ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి సమస్యలున్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎస్సై కృష్ణారావు, సిబ్బంది ఉన్నారు.

ప్రభల నిర్మాణంలో నిబంధనలు దాటొద్దు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: శివరాత్రికి కోటప్పకొండకు వచ్చే ప్రభల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఆర్డీవో మధులత సూచించారు. నరసరావుపేట, చిలకలూరిపేట, నాదెండ్ల మండలాల ప్రభల నిర్వాహకులతో ఆమె తన కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. తిరునాళ్లకు ఒక రోజు ముందే ప్రభలను కొండకు తరలించాలని, నిబంధనల ప్రకారం ప్రభల నిర్మాణాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యూటీ వద్ద స్థిరాస్తి వ్యాపారులు గోడలు నిర్మించారని, వాటి వల్ల ప్రభలు మలుపులు తిరిగేందుకు ఇబ్బందికరంగా ఉంటుందని ఆర్డీవో దృష్టికి తీసుకొచ్చారు. చిలకలూరిపేట నుంచి కోటప్పకొండ వరకు ఆర్‌అండ్‌బీ రహదారిపై గుంతలు ఉన్నాయని, వాటికి మరమ్మతులు చేయించాలని కోరారు. తిరునాళ్లకు మూడ్రోజుల ముందే క్వారీ నిర్వాహకులు పనులు నిలుపుదల చేసేలా చూడాలన్నారు. సమావేశంలో నరసరావుపేట, చిలకలూరిపేట తహసీల్దార్లు వేణుగోపాలరావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కొండవీడుకు పూర్వ వైభవానికి చర్యలు

శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే పుల్లారావు, తెదేపా నేతలు

యడ్లపాడు, న్యూస్‌టుడే: కొండవీడు కోట పూర్వ వైభవానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పుల్లారావు అన్నారు. మండలంలో సొలస నుంచి చిరుమామిళ్ల వరకు రూ.1.40 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. రూ.15 లక్షలతో నిర్మించే ఎంపీపీ పాఠశాల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. మార్చి లోపు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక నేతలు మద్దూరి వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డిని అభినందించారు.

ప్రజాదర్బారులో వినతులు.. చిలకలూరిపేట పట్టణం: పట్టణంలోని తెదేపా క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు అర్జీలు అందించారు. 167-ఎ జాతీయ రహదారి బైపాస్‌లో పసుమర్రు వద్ద నిర్మించిన బ్రిడ్జి వద్ద నిర్మాణ లోపంతో వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పట్టణ పరిధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

శ్రీవారి ఆలయ శుద్ధి

ఆలయ ప్రాంగణాన్ని శుద్ధి చేస్తున్న తెదేపా నాయకులు

వినుకొండ, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో తిరుమల లడ్డూ కల్తీ కావడంతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని తెదేపా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో తాజాగా లడ్డూలో కల్తీ రుజువు కావడంతో మహా అపచారంగా భావించి గురువారం శ్రీనివాసనగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణాన్ని నీటితో శుద్ధి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డబ్బు కోసం కోట్లాది హిందువుల ఆరాధ్యదైవం వేంకటేశ్వరస్వామి సన్నిధిని అపవిత్రం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు బొంకూరి రోశయ్య, మాజీ అధ్యక్షుడు పత్తి పూర్ణ, రామలింగేశ్వరస్వామి, గుంటి ఆంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

వారబంది తొలగించి సాగు నీరందించాలి

ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న నేతలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో వారబంది విధానం తొలగించి మార్చి ఆఖరు వరకు సాగునీరు అందించాలని ప్రజాసంఘాల నేతలు ఆర్డీవో మధులతను కోరారు. ఈ మేరకు ఆర్డీవో కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. నాగార్జునసాగర్ కుడి కాలువ పరిధిలో ఇప్పటికే రబీలో సాగు చేసిన పంటలకు నీళ్లు అందడం లేదని, వారబంది కారణంగా పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. మార్చి చివరి వరకు నీరివ్వాలన్నారు. వీడీఎం నాయకులు నల్లపాటి రామారావు, వెంకటేశ్వరరావు, బాదుగున్నల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

గ్రామస్థుల ఫిర్యాదుపై విచారణ

నూజెండ్ల, న్యూస్‌టుడే: ములకలూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయినిపై గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో డిప్యూటీ డీఈవో సుభాని గురువారం విచారణ నిర్వహించారు. పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్, ఫిర్యాదుదారుడి అభిప్రాయాలు నమోదు చేసుకున్నారు. ప్రధానోపాధ్యాయిని శ్రీలక్ష్మి, సర్పంచి అభిప్రాయాలు కూడా తీసుకున్నట్లు వివరించారు. విచారణ నివేదికను డీఈవోకు పంపనున్నట్లు పేర్కొన్నారు.

స్తంభం ఇలా.. వెలుగులెలా?

వినుకొండ పట్టణంలో పలు ప్రధాన రహదారుల్లో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఉన్నా రాత్రిళ్లు కొన్ని ప్రాంతాలు అంధకారంలోనే మగ్గుతున్నాయి. ముళ్లమూరు బస్టాండ్‌లో వరుసగా మూడు, కారంపూడి రోడ్డులో రెండు, నరసరావుపేట రోడ్డులో మరికొన్ని స్తంభాలు పడిపోయి చాలా కాలంగా డివైడర్‌పై నిరుపయోగంగా ఉన్నాయి. వాటిని తిరిగి ఏర్పాటు చేయకుండా వదిలేయడంతో ఆయా ప్రాంతాల్లో రాత్రిళ్లు పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ ఏఈఈ పి.ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లగా ఆ స్తంభాలను తిరిగి ఏర్పాటు చేసి వీధిదీపాలు వెలిగేలా చూస్తామని తెలిపారు. - **న్యూస్‌టుడే, వినుకొండ**

క్రీడాకారిణికి ఆర్థిక చేయూత

చెక్కు అందిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు యోగయ్య, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు

కనమర్లపూడి (శావల్యాపురం), న్యూస్‌టుడే : బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారిణి ముక్కపాటి లిఖితకు ప్రవాసాంధ్రుడు నన్నూరి వీరరాఘవ ఆర్థిక చేయూత అందించారు. ఫిబ్రవరి 13 నుంచి ఇండోనేషియాలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఆమె భారత్ తరపున పాల్గొంటుంది. ప్రయాణ ఖర్చులకు ఆమెకు ఆర్థిక స్థోమత లేని వైనంపై శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన 1991-92 పదోతరగతి విద్యార్థులు పూరిమెట్ల అజీమ్, కొర్నెమల్లి సాంబయ్య అమెరికాలోని బోస్టన్‌లో ఉంటున్న పాఠశాల పూర్వ విద్యార్థి పోట్లూరుకు చెందిన ప్రవాసాంధ్రుడు వీరరాఘవ దృష్టికి తెచ్చారు. వెంటనే ఆయన అక్కడ ఉన్న కాకతీయ అసోసియేషన్ ఆఫ్ న్యూ ఇంగ్లండ్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి లిఖిత ప్రయాణ ఖర్చులకు అవసరం అయ్యే రూ.1.75 లక్షలు అందజేస్తామని ప్రకటించారు. ఈ మేరకు కనమర్లపూడిలోని ఆమె ఇంట్లో పూర్వ విద్యార్థుల కమిటీ తరపున చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఆమె తనకు ఆర్థిక సహాయం అందజేసిన రాఘవ, అందుకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు అరిగెల యోగయ్య, పూర్వ విద్యార్థులు మల్నీడి కర్ణుడు, జక్కా నాగ శ్రీనివాసరావు, బండారు వీరరాఘవయ్య, చిలకూరి సుధాకర్, కంచి శ్రీనివాసరావు, దావులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఆమెకు శావల్యాపురం జడ్పీ పాఠశాలలో గురువారం ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు.

ప్రమాదాలకు తలుపులు పడేనా?

జిల్లా కేంద్రం నరసరావుపేటలోని రామిరెడ్డిపేటలో ఓ వీధిలో విద్యుత్తు ఫ్యూజ్ బాక్స్‌కు తలుపు లేక పోవడంతో రక్షణ కరవైంది. దీనికి తోడు విద్యుత్తు నియంత్రిక నుంచి తీగ వేలాడుతోంది ఈ ప్రాంతంలో పశువులు తరచూ సంచరిస్తాయని, పిల్లలు ఆటలాడుతూ ఫ్యూజ్ బాక్సు వైపు వస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై నరసరావుపేట ఏఈ సురేంద్రను వివరణ అడగ్గా వెంటనే ఆ ప్రాంతానికి సిబ్బందిని పంపి మరమ్మతులు చేయిస్తామన్నారు. - **న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్**

రహదారి భద్రత.. ప్రతి పౌరుడి బాధ్యత

శిరస్త్రాణంతో ప్రయోజనాలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట సెంట్రల్, నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం నరసరావుపేటలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం యువకులే ప్రాణాలు కోల్పోతున్నారని, ఇది ఆందోళనకర పరిస్థితి అన్నారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శివనాగేశ్వరరావు మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఆటోమొబైల్ దినోత్సవం సందర్భంగా ట్రాఫిక్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీఐ లోకనాథం విద్యార్థులకు భద్రత నిబంధనలు వివరించారు. ప్రిన్సిపల్ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలి నియామకం

నియామకపత్రం అందిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు శశికుమార్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: భాజపా మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలిగా పూరా లక్ష్మీసుజాతను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏలూరి శశికుమార్ గురువారం పత్రాలు అందజేశారు. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వల్లెపు కృపారావు, గంటా విజయ్‌భాస్కర్‌రెడ్డి, గట్టా హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

పశుపోషకుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

యడ్లపాడు, న్యూస్‌టుడే: పశు ఆరోగ్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో పశువుల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడతాయని పశు సంవర్ధక శాఖ అదనపు సంచాలకురాలు డాక్టర్ రజినీకుమారి అన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాల క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ఆమె గురువారం యడ్లపాడు మండలం వంకాయలపాడు, కారుచోల, గుత్తావారిపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను ప్రోత్సహించే దిశగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, సహాయ సంచాలకుడు డాక్టర్ ఎం.నాగేశ్వరరావు, చిలకలూరిపేట ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ వై.రాధాకృష్ణ, పశువైద్యులు డాక్టర్ కబ్బిరెడ్డి, కలీషాబేగం పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం.. ఆదాయం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు ఆరోగ్యం, ఆనందం, ఆదాయం, ఆహ్లాదం లభిస్తాయని జిల్లా ప్రాజెక్టు మేనేజరు కె.అమలకుమారి అన్నారు. పట్టణంలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో ఇండో- జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలజీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ ఆధ్వర్యంలో పలు జిల్లాల నుంచి వచ్చిన మెంటార్లకు సామర్థ్య వృద్ధిపై గురువారం శిక్షణ ఇచ్చారు.

లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండ్

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన గురువారం మాట్లాడుతూ కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన లేబర్ కోడ్‌ల వల్ల చాలా నష్టాలున్నాయన్నారు. వచ్చే నెల 12న దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అవసరమైతే దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు కార్మికవర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అల్లాభక్షు, సోమశేఖర్, రాజు, కిరణ్‌కుమార్, కోటేశ్వరరావు, శాంతయ్య, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

అవీ ఇవీ

సెపక్‌తక్రాకు కామన్‌వెల్త్ దేశాల్లో ఆదరణ

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: సెపక్‌తక్రా మన సంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖోఖో తరహాలో ఎంతో నైపుణ్యం, వేగవంతమైనదని కామన్‌వెల్త్, అభివృద్ధి చెందిన యూరోపియన్ దేశాల్లో ఈ క్రీడకు విశేష ఆదరణ ఉందని ఆల్ ఇండియా సెపక్‌తక్రా ఫెడరేషన్ అధ్యక్షుడు జి.శ్రీనివాసులు అన్నారు. కేసానుపల్లిలోని ఎంఏఎం గ్రూప్ ఆఫ్ కళాశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అంతర్జాతీయ క్రీడల పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయనను కళాశాలల అధినేత రామశేషగిరిరావు ఘనంగా సన్మానించారు.

బ్రెయిలీ చిరస్మరణీయుడు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ చిరస్మరణీయుడని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. లూథరన్ అంధుల పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతి, అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం గురువారం నిర్వహించారు. బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఛైర్మన్ నారాయణస్వామి, సహాయ సంచాలకుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వరుసగా వాహనాల ఢీ - నలుగురికి గాయాలు

ప్రమాద దృశ్యం

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై చీకటీగల పాలెం అడ్డరోడ్డు సమీపంలో రైల్వే వంతెన వద్ద గురువారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం నూజెండ్ల మండలం ఐనవోలుకు చెందిన టి.ఆంజనేయులు పొలం పనులకు ట్రాక్టర్‌పై బయల్దేరాడు. రోడ్డు నుండి పక్కన పొలంలోకి తిరుగుతున్న ట్రాక్టర్‌ను వెనుక వేగంగా వస్తున్న మినీ లారీ ఢీకొని వేగాన్ని నియంత్రించుకోలేక రోడ్డు దాటి కుడి వైపునకు వెళ్లింది. అదే సమయంలో కర్ణాటక నుండి కూలీలతో వస్తున్న బొలేరో వాహనం లారీని ఢీకొట్టింది. ప్రమాద ధాటికి లారీలోని సామాన్లు ఎగిరి కిందపడ్డాయి. అందులోని కూలీలు అప్రమత్తంగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ట్రాక్టర్‌లో ఉన్న ఆంజనేయులుతో పాటు రమాదేవి, బాలినేని మునెమ్మ, బొలేరో వాహనంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో వినుకొండలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నారు. హైవే సిబ్బంది వచ్చి వాహనాలను పక్కకు తీసి రాకపోకలను పునరుద్ధరించారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

నగదు డిమాండ్‌పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: పల్లెల్లో నిరంతరం విద్యుత్తు సరఫరాకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఆర్డీఎస్ఎస్ కింద రొంపిచర్ల మండలం గోగులపాడులో కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్నిచోట్ల సిబ్బంది నగదు డిమాండ్ చేయడంతో గ్రామస్థులు అవాక్కయ్యారు. ఇదే విషయాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే అరవిందబాబు దృష్టికి తీసుకెళ్లారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త స్తంభాలు వేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయమై పరిశీలన చేయాలని అధికారులను కోరారు.

కొండ పండగకు పేట ముస్తాబు

ప్రభను తరలించేందుకు సిద్ధం చేస్తున్న రథం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినం అనగానే జిల్లా కేంద్రమైన నరసరావుపేట గుర్తొస్తుంది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులు ఇక్కడకు చేరుకొని కోటప్పకొండకు తరలివెళతారు. దీనికి తోడు నరసరావుపేట, చిలకలూరిపేట మండలాల్లోని గ్రామాల నుంచి ప్రజలు ప్రభలు నిర్మించి కోటయ్య స్వామి కొండకు చేరుతారు. నరసరావుపేట పట్టణంలో సుమారు 35 ఏళ్లకు పైగా ప్రభలు నిర్మిస్తున్నారు. శివరాత్రికి సమయం సమీపిస్తుండటంతో తిరునాళ్ల పనులు ఊపందుకున్నాయి. పట్టణంలో డివైడర్లకు రంగులు వేయడం, విద్యుద్దీపాలంకరణకు అడ్డంకులు లేకుండా చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులు ముమ్మరం చేశారు. మరో వైపు పట్టణంలో పాతూరు, బరంపేట, శ్రీరాంపురం, పల్నాడు రోడ్డు ప్రాంతాల్లో భారీ ప్రభల నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రభలు కొండకు తరలించేందుకు రథాలు, శివరాత్రికి ప్రతీకగా నిలిచే శివుడు, నందీశ్వరుడి బొమ్మలు, మందిరాలు తయారు చేసే పనుల్లో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. పాతూరులో 40 అడుగుల ప్రభ నిర్మాణ పనులు వడివడిగా సాగుతున్నాయి. మున్సిపల్ కార్యాలయం నుంచి కొండకు ప్రభ తరలివెళ్లడం ఆనవాయితీ. శివరాత్రికి మూడ్రోజుల ముందు నుంచే పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుంది. అందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లను మున్సిపల్ అధికారులు చేస్తున్నారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

వినుకొండ రూరల్: ద్విచక్ర వాహనం అదుపుతప్పి కాలువలో పడటంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏనుగుపాలెం సమీపంలో గురువారం జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఏనుగుపాలెంకు చెందిన చెన్నుబోయిన గోవిందరాజులు (40) ద్విచక్ర వాహనంపై పొలానికి బయల్దేరారు. గ్రామ సమీపంలో చెక్‌డ్యాం వద్ద కాలువలో పడ్డాడు. వెనుక వెళ్లిన అతని పిన్ని కొడుకు గోగుల సుబ్బారావు చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి తల్లి సుబ్బులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేడు మండల సమావేశం

శావల్యాపురం, న్యూస్‌టుడే : శావల్యాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో వివేకానంద తెలిపారు. ఎంపీపీ సుహాసిని, అనిల్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ రంగ షెడ్యూల్డ్ బ్యాంక్)
లీజు ప్రాతిపదికన ఆవరణ కావలెను
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, చిలకలూరిపేట మండలం, చిలకలూరిపేట పట్టణంలో ప్రస్తుతం ఉన్న చిలకలూరిపేట శాఖకు 2.0 కి.మీ.ల దగ్గరలో 1400 నుండి 2000 చదరపు అడుగుల కార్పెట్ ఏరియా (బ్యాంక్ అవసరాలకు అనుగుణంగా సవరించడానికి సిద్ధంగా గల) విస్తీర్ణంతో (గ్రౌండ్ ఫ్లోర్ లో తగినంత పార్కింగ్ ఏరియా, ATM స్థలం (60 చ।।గు।। నుండి 110 చ।।గు।। వరకు), తూర్పు ముఖంగా గల ఆర్ సి సి భవనము కావలెను. యజమానులు/ఇంటి యజమాని 'స్ట్రాంగ్ రూమ్'ను నిర్మించి ఇవ్వవలెను. ఆవరణ యజమానులు స్పష్టమైన మార్కెట్ టైటిల్ తో పాటు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్, స్థానిక అధికారుల నుండి వాణిజ్య వినియోగమునకు తగిన అనుమతి కలిగి వుండవలెను. యాజమాన్యం లేదా యజమానుల తరపున చర్చలు జరిపే అధికారం కలిగినవారు నరసరావుపేట ప్రాంతీయ కార్యాలయం నుండి టెక్నికల్ బిడ్/ప్రైస్ బిడ్ లను పొందవచ్చును మరియు టెక్నికల్ మరియు ప్రైస్ బిడ్ లను ప్రత్యేక సీల్డ్ కవర్లలో (1) చిలకలూరిపేట శాఖ కోసం 'టెక్నికల్ బిడ్' మరియు (2) చిలకలూరిపేట శాఖ కోసం 'ప్రైస్ బిడ్' అని రాసి దీ.19-02-2026 మ.3.00గం।।లలోపు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం.522-ఎ, కాకుమాను టవర్స్, ఎదురు, రెడ్డినగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఏ.పి.-522601 నందు సమర్పించవలెను. బ్రోకర్లు లేదా మధ్యవర్తులు అనుమతించబడరు. ఎటువంటి కారణములు చూపకుండానే ఏదైనా లేదా అన్ని బిడ్ లను తిరస్కరించే హక్కు బ్యాంకుకు కలదు. టెక్నికల్ బిడ్‌ను బిడ్డర్లు/వారి ప్రతినిధుల సమక్షంలో దీ.19-02-2026 సా. 5.00 గం.లకు తెరువబడును.
రీజనల్ మేనేజర్, రీజనల్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, నరసరావుపేట.

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

ప్రసంగిస్తున్న అనంతశర్మ

తూకాల్లో మోసాలపై ఉద్యమం

అమరావతి: యువత వినియోగదారుల ఉద్యమంలో భాగస్వాములు కావాలని భారతయాత్ర రథసారథి, సీసీఐ ఛైర్మన్ అనంతశర్మ కోరారు. గురువారం ఆయన అమరావతిలో రామకృష్ణ హిందూ ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. గ్రామీణ ప్రాంత వినియోగదారులు తూకాలు, కొలతలు, అధిక ధరలతో మోసపోతున్నారన్నారు. దీనిపై ఉద్యమించాలని, ప్రశ్నిస్తేనే ఉత్పత్తిదారుడు నాణ్యమైన వస్తువును అందిస్తాడన్నారు. హెచ్ఎం శ్రీనివాసరావు, డీటీ ఎం.రాజు తదితరులు మాట్లాడారు.

ప్రథమ స్థానంలో కేశానుపల్లి ఎడ్లు

బండ లాగుతున్న ఎడ్ల జత

రెంటచింతల, న్యూస్‌టుడే: రెంటచింతలలో కోలాహలంగా ఎడ్ల పోటీలు జరుగుతున్నాయి. ఆరు పళ్ల విభాగంలో దాచేపల్లి మండలం కేసానుపల్లికి చెందిన నెల్లూరి రామకోటయ్య జత 4,532.8 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానం, యనమలకుదురుకు చెందిన అనంతనేని శ్రీకావ్య జత 4,519.7 అడుగులతో ద్వితీయ, మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం చెందిన మూర్తిరెడ్డి జత 4,500 అడుగులతో తృతీయ స్థానంలో నిలిచాయి.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? అద్దంకి-నార్కట్‌పల్లి రహదారి నకరికల్లులోని టెలికం కార్యాలయం ఎదుట రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. దోమలు వృద్ధి చెంది వ్యాధులకు నిలయంగా మారింది. **- షేక్ బాజీ, నకరికల్లు**

✔ సిబ్బందిని పంపి, మురుగు నీరు నిల్వ లేకుండా తగు చర్యలు తీసుకుంటాం. **- ఎస్.రామకృష్ణ, నామ్ ఎక్స్‌ప్రెస్ వే అసిస్టెంట్ మేనేజరు - న్యూస్‌టుడే, నకరికల్లు**

ఆర్యవైశ్యులు అధికారం దిశగా పయనించాలి

సత్తెనపల్లి: ఎస్సీ, ఎస్టీ వర్గాలను కలుపుకొని రాజకీయ ప్రయాణం చేస్తూ, అధికారం దిశగా ఆర్యవైశ్యులు పయనించాలని లోక్ జనశక్తి(రామ్ విలాస్) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చందోలు సత్యనారాయణ అన్నారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమల్లోకి తెచ్చేందుకు రామ్‌విలాస్ కీలక భూమిక పోషించారన్నారు.

జడ్పీ భూమిపై కబ్జాదారుల కన్ను

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: ఖాళీ జాగా కనిపిస్తే చాలు పాగా వేసేస్తున్నారు. రూ.కోట్ల విలువైన స్థలాలు ఆక్రమించేసి, రాజకీయ అండతో ఏకంగా నిర్మాణాలు చేపడుతున్నారు. కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో గురజాల రోడ్డు పక్కన సర్వే నంబరు 337-3సీబీలో 16.36 ఎకరాల జడ్పీ భూమి ఉంది. దశాబ్దాలుగా ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా వదిలేయడంతో అక్రమార్కుల కళ్లు పడ్డాయి. ఈ భూమిలో ఇప్పటికే ప్రాథమిక పాఠశాలను నిర్మించారు. కొంతమంది కొంత స్థలం ఆక్రమించుకుని ఇళ్ల నిర్మాణం చేపట్టారు. మిగిలిన పదెకరాలను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కొందరు ఇళ్ల నిర్మాణాలు జరిపేందుకు రాళ్లు, ఇసుక సిద్ధం చేశారు. ఇందుకు రాజకీయ నాయకుల అండ తోడైంది.

ఆక్రమణకు గురైన ఒప్పిచర్లలోని భూమి

కోర్టుకెక్కిన ఆక్రమణదారులు

జిల్లా పరిషత్‌కు చెందిన 10 ఎకరాల భూమిని ఆక్రమించుకునే విషయంలో ఇరువర్గాలు పోటీ పడుతున్నాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు కోర్టుకు వెళ్లారు. జడ్పీకి చెందిన భూమి తమదంటూ వాదనకు దిగుతున్నారు. దీనిపై స్పందించిన మండల పరిషత్ అధికారులు ఆ భూమి జడ్పీకి చెందినదని చెబుతున్నా లెక్కచేయడం లేదు.

కంచె ఏర్పాటుకు ప్రతిపాదనలు

సర్వే నంబరు 337-3సీబీలోని 16.36 ఎకరాల్లో ఇళ్ల నిర్మాణాలకు పోగా మిగిలిన 10 ఎకరాల భూమిని రక్షించుకునేందుకు మండల పరిషత్ అధికారులు సమాయత్తమవుతున్నారు. రూ.12 లక్షల ప్రతిపాదనలతో నివేదికలను తయారు చేసి, కంచె వేసేందుకు అనుమతులు కోరుతూ జిల్లా పరిషత్‌కు పంపించారు. జడ్పీ భూములను కాపాడతామని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు.

పగలు పొలాల్లో పని.. రాత్రిళ్లు పుస్తకాలతో కుస్తీ

గ్రూప్-2లో రైతు బిడ్డ విజయం

హనుమంత్ మణికంఠ ప్రసాదరావు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: పగలు పొలాల్లో పని.. రాత్రిళ్లు పుస్తకాలతో కుస్తీ పట్టిన ఓ యువకుడు గ్రూప్-2లో విజయం సాధించాడు. శ్రమయేవ జయతే అన్న సూక్తిని అనుసరించి చదివాడు.

గతంలో అనుకున్న లక్ష్యాల్ని అందుకోకపోయినా నిరాశ చెందకుండా రైతు బిడ్డ డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడు. ముప్పాళ్ల మండలం ఇరుకుపాలెం గ్రామానికి చెందిన బొప్పూడి శ్రీనివాసరావు, పద్మ దంపతులది సామాన్య రైతు కుటుంబం. కష్టాన్ని నమ్ముకున్న ఆ దంపతులు ఇద్దరు కుమారులకు ఉన్నత చదువులు చెప్పించి ప్రయోజకుల్ని చేశారు. వీరి రెండో కుమారుడైన హనుమంత్ మణికంఠ ప్రసాదరావు బాల్యం నుంచే చదువులో ప్రతిభావంతుడు. పదో తరగతిలో 96 శాతం, ఇంటర్‌లో 95 శాతం మార్కులు సాధించాడు. వైద్యుడు కావాలని కలలు కన్నా.. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా 2017లో బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీని పూర్తి చేశాడు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు..

డిగ్రీ పూర్తయిన వెంటనే పోటీ పరీక్షలపై ప్రసాదరావు దృష్టి సారించాడు. 2019లో గ్రూప్-1 పరీక్ష రాసి మెయిన్స్ వరకు చేరాడు. ఆ తర్వాత సివిల్స్‌లో ప్రయత్నం చేసి, ప్రిలిమ్స్ దశలోనే ఆగిపోయాడు. అయినా ఆత్మవిశ్వాసం చెక్కుచెదరలేదు. తండ్రికి పొలం పనుల్లో సాయం చేస్తూ రాత్రిళ్లు చదువుకునేవాడు. గ్రూపు-2 పరీక్ష రాసి మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాడు. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని, గ్రూప్-1 సాధించాలన్నదే తన ఆశయమని యువకుడు తెలిపాడు.

తెలుగు తమ్ముళ్ల సందడి

తెదేపా కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి తరలిన శ్రేణులు

పెదకూరపాడు నుంచి తరలుతున్న కూటమి నేతలు

అచ్చంపేటలో..

మాచవరం మండలం తురకపాలెంలో

బెల్లంకొండ నుంచి తరలిన నాయకులు

తెదేపా జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం నరసరావుపేటలో జరిగింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జానీసైదా తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి పల్నాడు ప్రాంతం నుంచి పెద్దసంఖ్యలో తెదేపా శ్రేణులు తరలివెళ్లారు. ఆయా ప్రాంతాల్లో తొలుత ప్రదర్శనలు చేపట్టి, ప్రత్యేక వాహనాల్లో పయనమయ్యారు. **- న్యూస్‌టుడే, బృందం**

కల్తీ నెయ్యితో తిరుమల పవిత్రతకు భంగం

మాచవరం: పూజల్లో ఎమ్మెల్యే యరపతినేని

మాచవరం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల ఆలయానికి సరఫరా చేసిన కల్తీ నెయ్యి కారణంగా భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ ఈ విషయాన్ని ధ్రువీకరించిందన్నారు. కల్తీ నెయ్యి సరఫరా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. మోర్జంపాడు తిరునాళ్ల సందర్భంగా గురువారం గ్రామానికి వచ్చిన ఆయన స్థానిక శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. కల్తీ నెయ్యితో సుమారు రూ.234.51 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారన్నారు.

కల్తీల సృష్టిలో జగన్ దిట్ట

కారంపూడి: జగన్‌రెడ్డి హయాంలో సనాతన హైందవ ధర్మానికి తూట్లు పొడిచారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. వెల్దుర్తిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కల్తీ, నకిలీల సృష్టిలో జగన్‌కు ప్రపంచ స్థాయిలో పేటెంట్ హక్కు పొందాడని ఎద్దేవా చేశారు. నకిలీ మద్యంతో ఎందరో ప్రాణాలను బలిగొన్నాడని ఆరోపించారు.

వెల్దుర్తిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

సత్తెనపల్లి: సిట్ దర్యాప్తుతో వైకాపా ప్రభుత్వంలో తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ బట్టబయలైందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలో ఆయన మాట్లాడారు. చుక్క పాలు లేకుండా పూర్తి రసాయనాలతో నెయ్యి తయారు చేయించారన్నారు. స్వామికి ద్రోహం చేయలేదని వైకాపా ముఖ్యులు ప్రమాణం చేయగలరా? అని ఆయన ప్రశ్నించారు.

సత్తెనపల్లి: తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నిజమని సిట్ అధికారులు చెబుతున్నా, జగన్ అండ్ కో అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటని కూటమి పార్టీల మహిళా విభాగం బాధ్యులు విమర్శించారు. వైకాపా తీరును నిరసిస్తూ పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. జగన్ బుద్ధి మార్చాలని కోరుతూ రామాలయంలో పూజలు చేశారు.

మాచర్ల పట్టణం: కల్తీ నెయ్యి బాధ్యులను శిక్షించాలని మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్ డిమాండు చేశారు. పట్టణంలోని వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

మాచర్లలో ఆలయం వద్ద మాట్లాడుతున్న నాయకులు

సత్తెనపల్లిలో మహిళల నిరసన

రాజీ మార్గంలో కేసులకు పరిష్కారం

సమీక్షిస్తున్న జడ్జి ప్రియదర్శిని

గురజాల, న్యూస్‌టుడే: రాజీ మార్గంలో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకారం అందచేయాలని పదో అదనపు జిల్లా కోర్టు జడ్జి జి.ప్రియదర్శిని కోరారు. గురజాల కోర్టు ఆవరణలో మార్చి 14న నిర్వహించబోయే జాతీయ లోక్‌అదాలత్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను పరిష్కరిస్తే కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతుందన్న విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, ఏపీపీలు కందిమళ్ల సూర్యరాజు, షేక్ జానీ బాషా, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, కార్యదర్శి చలమరాజు పాల్గొన్నారు.

వంతెనలకు రక్షణ గోడ ఏర్పాటు

దుర్గి, న్యూస్‌టుడే: మండలంలోని అడిగొప్పల సాగర్ కుడికాలువపై వంతెన, ఎర్రవాగు వంతెనకు రక్షణ గోడలు నిర్మిస్తున్నారు. 'వంతెనలపై రక్షణ ఏది' శీర్షికన 'ఈనాడు' కథనానికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. ఇటుకలతో సిమెంటు గోడ నిర్మాణం చేపట్టారు.

క్రమశిక్షణే ఉజ్వల భవితకు గీటురాయి

సూచనలిస్తున్న డాక్టర్ శ్రీధర్

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో కూడిన జీవనమే ఉజ్వల భవిష్యత్తుకు గీటురాయి అని సంజన స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యుడు జి.శ్రీధర్ అన్నారు. మండలంలోని మాదల పీఎంశ్రీ పాఠశాలలో గురువారం మత్తుపదార్థాలు, ధూమపానం, మద్యపానం అలవాట్లతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు, మంచి అలవాట్లతోనే జీవితంలో ఉన్నతస్థితికి చేరుకోగలరని విద్యార్థులకు సూచించారు. అనంతరం గ్రామంలో చైతన్య ర్యాలీ నిర్వహించారు. వైద్యురాలు ఫణిప్రశాంతి, ప్రధానోపాధ్యాయుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య పెట్టె.. చిన్నారులకు రక్ష

గురజాల గ్రామీణ, జానపాడు రోడ్డు, గాంధీనగర్ (పిడుగురాళ్ల), న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ప్రగతి, చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతోంది. అందులో భాగంగా ఆరోగ్య పెట్టెలు (మెడిసిన్ కిట్లు) ఇచ్చింది. పల్నాడు ప్రాంతంలో ఎక్కువ మంది తల్లిదండ్రులు చిన్నారులను కేంద్రాల్లో వదిలి, కూలీ పనులకు వెళ్తుంటారు. ఇంతలోగా పిల్లలకు జ్వరం, ఏదైనా అనుకోని ఘటనలో గాయాలు వంటివి జరిగితే తల్లిదండ్రులు వచ్చేవరకు చికిత్స ఉండదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రాల్లో ప్రాథమిక వైద్యం అందించడానికి ఉపయోగపడే మందుల కిట్టును ప్రభుత్వం అందజేసింది. అలాగే చిన్నారుల చదువు విషయంలోనూ తగిన చర్యలు తీసుకుంటోంది. ఆటలు, కథలు, మంచి అలవాట్లు, పూర్వ గణితం వంటి అంశాలున్న నవచేతన, ఆధార్ శిల పుస్తకాలను సరఫరా చేసింది.

గురజాల ప్రాజెక్టు పరిధిలోని వివరాలు
అంగన్‌వాడీ కేంద్రాలు: 132
బాలింతలు: 620 గర్భిణులు: 720
6 నెలల నుంచి 3 ఏళ్లలోపు చిన్నారులు: 4,384
3 ఏళ్ల నుంచి 6ఏళ్లలోపు: 4,198

11 రకాల ఔషధాలు: అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందించిన కిట్టులో 11 రకాల ఔషధాలు ఉన్నాయి. చేతుల శుభ్రతకు క్రిమిసంహారక ద్రావణం, కట్టు కట్టేందుకు రోలర్ బ్యాండేజ్, దూది, చుక్కల మందు, పారాసిట్మాల్ టాబ్లెట్, ఆయింట్‌మెంట్, దగ్గు, జలుబు సిరప్‌లు ఉన్నాయి. ఏ ఔషధం ఎలా వాడాలి.. ఎంత మోతాదులో పిల్లలకు ఇవ్వాలో కిట్టులోనే వివరాలు పొందుపరిచారు.

కేంద్రానికి అందజేసిన పెట్టెలో మందులు

అన్ని కేంద్రాలకు చేరవేస్తున్నాం: కూటమి ప్రభుత్వం అందించిన మెడికల్ కిట్లను గురజాల ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు చేరవేస్తున్నాం. ఇవి చిన్నారులకు ఎంతో ఉపయోగపడతాయి. కార్యకర్తలు, ఆయాలకు కిట్లపై అవగాహన కల్పిస్తున్నాం. మందులతో ప్రాథమిక వైద్యం అందిస్తాం. **- అపరంజి, సీడీపీవో, గురజాల**

హైకోర్టు ఆదేశాలతో బిల్లుల చెల్లింపు

రెంటచింతల, న్యూస్‌టుడే: మండలంలో చేపట్టిన వివిధ పనులకు హైకోర్టు ఆదేశాలతో బిల్లులు మంజూరుకు చర్యలు చేపట్టారు. 2016 వరకు పాలువాయి సర్పంచిగా పనిచేసిన మంగ్లానాయక్ సుమారు రూ.8.30 లక్షలతో పాఠశాల ప్రహరీ, కాలనీలో మట్టిరోడ్లు నిర్మించారు. నిబంధనల ప్రకారం రికార్డులు తయారు చేసినా నిధులు డ్రా చేసేందుకు పంచాయతీ కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు అనుమతివ్వలేదు. దీనిపై మంగ్లానాయక్ హైకోర్టును ఆశ్రయించారు. 2023లోనే నిధులు మంజూరు చేయాలని కోర్టు ఆదేశించినా పంచాయతీ అధికారులు చెల్లించలేదు. కోర్టు ధిక్కార వ్యాజ్యం వేయడంతో గత నెల కార్యదర్శిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఫిబ్రవరి 6లోపు బిల్లులు ఇవ్వకపోతే కార్యదర్శిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అలాగే మేజరు పంచాయతీ రెంటచింతలకు విద్యుత్తు సామగ్రి, బ్లీచింగ్ తదితర వస్తువుల సరఫరాకు రూ.13 లక్షల వరకు 2023లో గుత్తేదారుకు బకాయిపడ్డారు. కోర్టు ఆదేశాలతో గుత్తేదారుకు బుధవారం బిల్లులు చెల్లించారు. దీనిపై ఉప ఎంపీడీవో బాబురావు మాట్లాడుతూ రెంటచింతల పరిధిలో జరిగిన పనులకు నిధులు చెల్లించామని, పాలువాయి పంచాయతీకి సంబంధించి నిధులు త్వరలో చెల్లిస్తామన్నారు.

PASS PORT MISSING

I **SHAIK BAJI,** S/o. Shaik John Mahabu, D. No. 5-140, Pakalapadu Village, Sattenapalli Mandal, Palnadu Dist., A.P., I. Lost my **Passport No. S1479788** when Iam Traveling From Pakalapadu to Sattenapalli by Bike on 15-03-2024 Missing. Issued Date: 04-05-2018, If anyone found inform me, Ph: **98484 67466**

డీఎన్ఆర్ బృందం ప్రదర్శన

సత్తెనపల్లిలో ర్యాలీ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా దరువూరి నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా డీఎన్ఆర్ బృందం, పార్టీ శ్రేణులు గురువారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రఘురామనగర్‌లోని పార్టీ కార్యాలయం నుంచి ద్విచక్ర వాహనాలు, కార్లతో ర్యాలీగా నరసరావుపేట తరలివెళ్లారు. బాణసంచా కాల్చి డీజేలతో తెలుగు తమ్ముళ్లు సందడి చేశారు. తొలుత ఆలయంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో కలిసి దరువూరి నాగేశ్వరరావు పూజలు చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: స్థానిక దేశవరపు క్యాంపు తండాలో రూ.34 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం కూటమి నేతలు భూమిపూజ చేశారు. తెదేపా నాయకుడు బొల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కృషితో విజయపురిసౌత్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారుల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయమన్నారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు అప్పలరాజు, జనసేన నాయకుడు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఖోఖో పోటీలకు ఎంపిక

నకరికల్లు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని పఠాన్ షాహీన జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైంది. సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనపరిచి జాతీయ జట్టుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు.

భగవద్గీత పఠించాలి

మాట్లాడుతున్న గురూజీ శ్రీశైలం

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: సర్వజనుల శాంతి కోసం ప్రతిఒక్కరూ భగవద్గీత చదవాలని గీతా గురూజీ శ్రీశైలం అన్నారు. గురువారం బీఎస్సార్ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన అర్ధశతాబ్ది ఉత్సవాల్లో ఆయన మాట్లాడుతూ భగవద్గీత చదవడం వల్ల ప్రేమ, దయ, కరుణ, భక్తి, మనశ్శాంతి, సద్బుద్ధి, సత్ప్రవర్తన, సద్గుణాలు కలుగుతాయన్నారు. ఆధ్యాత్మిక ప్రేరణలో 8 గ్రంథాలు రచించినట్లు పేర్కొన్నారు.

తాపి మేస్త్రీ దుర్మరణం

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: భవన నిర్మాణంలో పనిచేస్తున్న ఓ తాపి మేస్త్రీ ప్రమాదవశాత్తు జారిపడి దుర్మరణం పాలైన ఘటన గురువారం జరిగింది. వెంకటగిరిలోని స్రవంతినగర్‌లో నివసించే భవన నిర్మాణ కార్మికుడు మేకల యోహాను (45) తాపి మేస్త్రీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మాచర్ల నుంచి 20 ఏళ్ల క్రితం కుటుంబంతో వలస వచ్చి ఇక్కడే నివసిస్తున్నాడు. భవన నిర్మాణం పనులు ముగిసిన అనంతరం సాయంత్రం ఇంటికి వెళ్లే క్రమంలో అదుపుతప్పి నాలుగో అంతస్తు నుంచి కింద పడి మృతి చెందాడు.

జూదరుల అరెస్టు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: అంజనీపురం సమీపంలోని ఓ హోటల్ వెనుక ప్రాంతంలో జూదం ఆడుతున్న 16 మందిని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై మోహన్ తెలిపారు. వారి నుంచి రూ.1.38 లక్షలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

నాగిరెడ్డి ఆశయాలు సాధిస్తాం

కారంపూడి, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే జూలకంటి నాగిరెడ్డి ఆశయాల సాధనకు కృషి చేస్తున్నామని, మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అన్నారు. నాగిరెడ్డి వర్ధంతి పురస్కరించుకుని వెల్దుర్తిలోని ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగిరెడ్డి మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణపవరం బ్రాంచి, గణపవరం (గ్రా), రాజుపాలెం (మం), పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522412. ఫోన్: 6304906718

ఇ-వేలం అమ్మకం ప్రకటన అనుబంధం-IV A

[రూల్ 8(6) కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తి అమ్మకమునకు సంబంధించిన అమ్మకపు ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఋణగ్రహీత(లు) చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము వసూలు కొరకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గణపవరం బ్రాంచి (4338) యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మక / భౌతికంగా స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా ఆధీనంలోనున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "ఏది ఎలా ఉంటే అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై 02 మార్చి 2026 తేదీన ఆన్‌లైన్ వెబ్‌పోర్టల్ PSB Alliance Pvt. Ltd. పోర్టల్ https://baanknet.com నందు విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది. రిజర్వుధర, ధరావత్తు మరియు స్థిరాస్తి వివరములు దిగువ తెలుపబడినవి. మిగిలిన వివరముల కొరకు మరియు అమ్మకం నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ https://www.centralbankofindia.bank.in లేదా PSB Alliance Pvt. Ltd. పోర్టల్ https://baanknet.com లోని లింక్ ద్వారా తెలుసుకొనగలరు.

అకౌంట్/ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు యొక్క పేరు మరియు చిరునామా: ఋణగ్రహీత: శ్రీ తొండపి కృష్ణకిరణ్, తండ్రి: తొండపి పిచ్చిరాజు, నెం.5-163/A, కోదండరామాలయం ఎదురు, మాదల పోస్ట్, ముప్పాళ్ళ మండలం, గుంటూరు జిల్లా, ఏపి-522403. **సహ-ఋణగ్రహీత: శ్రీమతి తొండపి సత్యవాణి, భర్త: తొండపి కృష్ణకిరణ్,** నెం. 5-163/A, కోదండరామాలయం ఎదురు, మాదల పోస్ట్, ముప్పాళ్ళ మండలం, గుంటూరు జిల్లా, ఏపి-522403. **హామీదారు: శ్రీ అల్లు శ్రీకాంత్‌రెడ్డి, తండ్రి: అల్లు వెంకట్ రెడ్డి,** 2-133, కొమెరపూడి గ్రామము, సత్తెనపల్లి మండలం, గుంటూరు జిల్లా, ఏపి-522438.

27.01.2020 నాటి డిమాండ్ నోటీసు 13(2) ప్రకారం, లోన్ ఖాతా: 2987869188లకు సంబంధించి చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.19,21,191/- (అక్షరాల పంతొమ్మిది లక్షల ఇరవై ఒక్క వేల నూట తొంభై ఒకటి రూపాయలు మాత్రమే) ప్లస్ వడ్డీ మరియు ఖర్చులు, తదుపరి రికవరీలు ఏవైనా ఉంటే వాటిని తీసివేయబడును.

ఆస్తి యొక్క వివరములు

శ్రీ తొండపి కృష్ణకిరణ్, తండ్రి: తొండపి పిచ్చిరాజు పేరునగల ఆస్తి.

గుంటూరు జిల్లా (ఇప్పుడు పల్నాడు జిల్లా), నరసరావుపేట రిజిష్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా మరియు ముప్పాళ్ళ మండలం, మాదల గ్రామము, 3వ వార్డు, డి.నెం.304 నందు యి॥ 45.96 సెంట్లలో డోర్ నెం.5-179 దక్షిణం వైపు 214.66 చ॥గ॥ లేదా 180.31 చ॥మీ॥ విస్తీర్ణము మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ (గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ భవనము (శ్రీ కృష్ణ సత్య నిలయం)కు సంబంధించిన యావదాస్తి. **(23-12-2013 తేదీగల విక్రయ దస్తావేజు నెం.5688/2013) శ్రీ తొండపి కృష్ణకిరణ్ పేరునగల ఆస్తి. దీనికి హద్దులు: తూర్పు:** బజారు-31 అ॥; **దక్షిణం:** కల్లూరి కోటి వీరయ్య యొక్క స్థలము-58 అ॥; **పడమర:** యస్‌కె.మస్తాన్‌వలి ఆస్తి వైపు ఈ ఆస్తి యొక్క సొంత గోడ-25 అ॥; **ఉత్తరం:** షేక్ జానీ బాషాతో ఆ ఐటమ్ యొక్క ఉమ్మడి గోడ-70 అ॥.

పైన పేర్కొన్న ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన రుణభారం వివరాలు: తెలియదు

రిజర్వుధర: రూ.26,10,000/-	ధరావత్తు: రూ.2,61,000/-	బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం తేది & సమయం: 02.03.2026, ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥లలోపు (5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)

EMDని సమర్పించుటకు ఆఖరు తేది: 02-03-2026 మ॥ గం॥ 03.30 ని॥లలోపు

ఆస్తి తనిఖీ చేసుకొనుట కొరకు తేది & సమయం: 23-02-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల లోపు

1) ఇ-వేలం విక్రయంలో పాల్గొనడానికి ముందుగా, ఉద్దేశించిన బిడ్డర్లు కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ - ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేయాలి మరియు కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ తర్వాత కొనుగోలుదారు బిడ్డర్ నమోదుకు చాలా ముందుగానే డిజి లాకర్ KYC ద్వారా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ PSB Alliance pvt ltd portal: https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా EKYC చేయాలి. బిడ్డర్లు PSB Alliance pvt ltd portal: https://baanknet.com/eauction-psb/bidder-registration నందు వివరములు నమోదు చేసుకోవాలి. తదనంతరం, https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా E-వ్యాలెట్‌లో EMD ని జమచేయాలి. బిడ్డరు విక్రయ సంబంధిత ఎడ్యుకేషనల్ వీడియోలు కొరకు PSB Alliance pvt ltd portal: https://baanknet.com ను సందర్శించండి. విక్రయం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్: https://www.centralbankofindia.bank.in నందు ఇవ్వబడిన లింక్‌ను చూడండి మరియు PSB Alliance Pvt ltd portal: https://baanknet.com ను దర్శించండి.

2) హెచ్1 బిడ్డరు తమ బిడ్ మొత్తము (EMD అమౌంట్‌ను మినహాయించుకొని) RTGS/NEFT/ నగదు బదిలీ పద్ధతుల ద్వారా ఖాతా సంఖ్య: 3434218221, ఖాతా పేరు: "బ్యాంక్ ఆక్షన్ కడప రీజియన్", బెనిఫిషియరీ యొక్క పేరు: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, IFSC Code: CBIN0281220 (IFSC కోడ్ నందలి 5వ అక్షరము "జీరో") నందు జమచేయవలెను.

తదుపరి వివరములకు సంప్రదించండి: శ్రీ హెచ్.మంజునాథ రాణా, బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం.6304906718

SARFAESI చట్టం 2002 యొక్క నిబంధన 8(6) క్రింద జారీచేసిన చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు యొక్క సెక్యూర్డ్ స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్స్ వారి యొక్క బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసికొనుటకు అమ్మకం చేయగలరని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

తేది: 28.01.2026, ప్రదేశము: గణపవరం సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

ఈనాడు పార్వతీపురం మన్యం

శుక్రవారం జనవరి 30, 2026

ప్రతిభతోనే ఉజ్వల భవిత

నాలుగు విభాగాల పోటీల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలతో డీఐఈవో ఎస్.తవిటినాయుడు, 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి, ఏజీఎల్ కళాశాల ప్రధానాచార్యుడు రామచంద్రరావు

విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి(డీఐఈవో) ఎస్.తవిటినాయుడు సూచించారు. ప్రతిభ ఉంటేనే ఉజ్వల భవిత సాధ్యమని పేర్కొన్నారు. సామాజిక, వర్తమాన అంశాలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో విజయనగరంలోని ఏజీఎల్ డిగ్రీ కళాశాలలో ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల విద్యార్థులకు గురువారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. డీఐఈవో ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందించి, బహుమతులు అందించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

-మరింత సమాచారం 6వ పేజీలో..

పెళ్లిళ్లకు తహసీల్దారు అనుమతి తప్పనిసరి

పార్వతీపురం, కలెక్టరేట్ ప్రాంగణం: ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే.. వెంటనే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో బాల్య వివాహాల నియంత్రణపై సమీక్షించారు. ప్రతి వివాహానికీ తహసీల్దారు అనుమతి తప్పనిసరని సూచించారు. ఎస్పీ మాధవరెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

☛ కురుపాం మండలంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నడుస్తున్న ఓ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని(17) గర్భం దాల్చింది. ఎనిమిదో నెల వచ్చేవరకు విద్యాసంస్థలో ఎవరూ గుర్తించలేదు.

☛ ఇదే పాఠశాలలో వసతి గృహ సంరక్షకుడి తీరుపై ఆగ్రహించి విద్యార్థుల కుటుంబీకులు చెయిచేసుకున్న ఘటన కూడా జరిగింది.

☛ కురుపాం మండలంలోని మరో ఆశ్రమ జూనియర్ కళాశాలలో రెండేళ్ల కిందట ఉన్నత పాఠశాల స్థాయి విద్యార్థినితో బోధకుడు ప్రేమాయణం నడిపాడు. దీన్ని నాలుగు గోడల మధ్యే సమాధి చేసేందుకు అధికారులు ప్రయత్నించారు. ఇద్దరినీ బయటకు సాగనంపి, ఏమీ జరగనట్లు ఊరుకున్నారు.

గుర్తించలేనంత గుడ్డితనమా?

గిరిజన విద్యాలయాల్లో అంతులేని నిర్లక్ష్యం

విద్యార్థినులు గర్భం దాల్చుతున్నా పట్టని వైనం

న్యూస్‌టుడే, పార్వతీపురం

గిరిజన బాలికల భవిష్యత్తు విషయంలో అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలకు ఈ ఘటనలు బలం చేకూర్చుతున్నాయి. బాలికల ఉన్నతే ధ్యేయంగా నడుపుతున్న సంక్షేమ విద్యాలయాల్లో పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. అధికారులు చెబుతున్న మాటలకు.. విద్యాలయాల్లో చోటుచేసుకుంటున్న ఘటనలకు మధ్య తేడాను పరిశీలిస్తే పర్యవేక్షణలో డొల్లతనం ప్రస్ఫుటం అవుతోంది. తల్లిదండ్రులకు దూరంగా ఉండటం, ఇక్కడ పట్టించుకునేవారు లేక భవిత నాశనం చేసుకుంటున్నారు.

విస్మయపరిచేలా అధికారుల మాటలు

మొదటి ఏడాది తరగతులు జూన్-జులైలో ప్రారంభమవుతాయి. అంటే ఇప్పటికి ఏడు నెలలవుతోంది. బాలిక ఎనిమిదో నెల గర్భిణి. అందువల్ల ఆమె కళాశాల బయట ఉన్నప్పుడే గర్భం దాల్చి ఉంటుందని, విద్యా సంస్థకు ఎలాంటి సంబంధం లేదనే వాదన వినిపిస్తున్నారు. అయిదు, ఆరో నెల వచ్చేసరికి గర్భిణుల్లో శారీరకంగా మార్పులు వస్తాయి. వీటిని వైద్యులు, సిబ్బంది గమనించే పరిస్థితి లేకపోవడం విడ్డూరం. దీనిపై నిర్లక్ష్యంగా ఉంటున్నారు.

తూతూమంత్రంగా వైద్య పరీక్షలు

◆ సాధారణంగా విద్యా సంవత్సరం ప్రారంభంలో వసతి గృహాల్లో చేరే విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అప్పట్లో ఇవి కచ్చితంగా జరిగినా.. బాలిక గర్భం దాల్చిందనే విషయం తెలుసుకునే వీలుండేది. చేతి నాడీ పట్టి గర్భం దాల్చిన విషయాన్ని వైద్యులు నిర్ధారించే పరిజ్ఞానం ఉంటుంది.

◆ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో ప్రతి గురువారం వైద్య బృందాలు విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించాలనే నిబంధన ఉంది. అది కూడా సక్రమంగా జరగట్లేదని ఈ ఘటనలు నిరూపిస్తున్నాయి.

◆ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు మధ్య సమాచార లోపం కూడా ఉంది. చదువు చెప్పేవారు ఈ ప్రాంతీయులు కాకపోవడం, తెలుగు రాకపోవడంతో విద్యార్థులు తమ పరిస్థితిని స్వేచ్ఛగా చెప్పే వీలు లేకపోతోంది. దీనికితోడు వసతి గృహం వార్డెన్ పోస్టు కూడా ఖాళీగా ఉంది.

ఎత్తిపోతలు.. రైతు ఆశలపై నీళ్లు

పాచిపెంట, భామిని, న్యూస్‌టుడే: జిల్లాలో సుమారు 11 వేల ఎకరాల శివారు ఆయకట్టు భూములకు సాగునీరు అందించేందుకు పాచిపెంట, భామిని ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాలు నిర్మించేందుకు గత తెదేపా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైకాపా హయాంలో బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచాయి. అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది. అయిదేళ్లుగా అన్నదాతలకు ఎదురుచూపులే మిగిలాయి.

నాలుగేళ్లుగా సాగని పనులు

పెద్దగెడ్డ జలాశయంలో నీట మునిగిన ఊట బావి

పాచిపెంట మండలంలోని కేసలి, కొటికిపెంట గ్రామాల రైతుల పంట పొలాలకు పెద్దగెడ్డ జలాశయం ద్వారా సాగునీరు అందించేందుకు కేసలి వద్ద ఎత్తిపోతల పథకం నిర్మాణానికి చర్యలు చేపట్టారు. రూ.1.60 కోట్లు మంజూరవడంతో 2018లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. జలాశయానికి ఆనుకుని ఊటబావి (ఇన్‌టెక్ వెల్), పొలాల్లో భూగర్భ పైపుల అమరిక, విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు తదితర పనులు చేపట్టారు. వైకాపా హయాంలో బిల్లుల విషయంలో ఇబ్బందులు ఏర్పడడంతో సంబంధిత గుత్తేదారు పనులు ఆపేశారు. నాలుగేళ్లుగా ముందుకు సాగక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఈ పథకం పూర్తయితే సుమారు 300 ఎకరాలకు సాగునీరు అందుతుంది. గ్రామాలకు నీటివనరుల లభ్యత తక్కువగా ఉండడంతో వాణిజ్య పంటల దిగుబడి రావడం లేదని, నష్ట పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో ప్రారంభిస్తాం..: పనులు పూర్తి చేసేందుకు కొత్త అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదించాం. టెండర్ ప్రక్రియ పూర్తయింది. త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తాం. రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. **- అనుదీప్, ఐడీసీ జేఈ**

శంకుస్థాపన సరే.. ఎత్తిపోసేదెప్పుడు?

భామిని మండలం కాట్రగడ(బి) వద్ద 2018లో ఎత్తిపోతల పథకం నిర్మాణానికి చర్యలు చేపట్టారు. రూ.33 కోట్ల వ్యయం అవుతుందని అంచనాలు రూపొందించి, ప్రతిపాదనలు చేశారు. ఈ మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో అప్పటి తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు కళా వెంకటరావు శంకుస్థాపన చేశారు. ఇంతలో సార్వత్రిక ఎన్నికలు రావడం, వైకాపా అధికారం చేపట్టడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. ఇక్కడ ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపడితే వంశధార నదిలోని నీటిని సమీపంలోని వడ్డంగి గజపతిసాగరంలోకి మళ్లించి అక్కడి నుంచి బొమ్మిక, పక్కుడిభద్ర, గురండి, నేరడి(బి), కాట్రగడ(బి), మనుమకొండ, నులకజోడు, బిల్లుమడ గ్రామాల్లోని సుమారు 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది.

మాదక ద్రవ్యాల నియంత్రణకు విస్తృత తనిఖీలు

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి, పక్కన ఎస్పీ

పార్వతీపురం, కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల నియంత్రణకు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి సూచించారు. గురువారం తన కార్యాలయంలో ఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మత్తు పదార్థాల రవాణాను అడ్డుకోవడానికి పోలీస్, అటవీ, అబ్కారీ శాఖలు సంయుక్తంగా దాడులు నిర్వహించాలన్నారు. దీనిపై ప్రతి నెలలో 3, 6, 12వ తేదీల్లో ప్రగతి నివేదికను అందించాలని ఆదేశించారు. గంజాయి సాగు చేయకుండా అటవీ శాఖ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఎస్పీ కోరారు. జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి, ఏఎస్పీ మనీషారెడ్డి పాల్గొన్నారు.

బ్లాక్‌స్పాట్ల వద్ద విద్యుత్తు వెలుగులు: రహదారి భద్రతపై జరిగిన సమీక్షలో జిల్లావ్యాప్తంగా గుర్తించిన 17 బ్లాక్‌స్పాట్ల వద్ద విద్యుత్తు దీపాలుఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన 48 గంటల్లో పోలీసులు ఆ వివరాలు ప్రభుత్వానికి సమర్పిస్తే.. రూ.1.50 లక్షల నష్ట పరిహారం అందించేలా చూడాలన్నారు.

పారాది.. జోరందుకుంది వారధి

స్లాబు వేసేందుకు సిద్ధం చేస్తున్నారిలా..

న్యూస్‌టుడే- బొబ్బిలి

వేగావతి నదిపై పారాది వంతెన పనులు చురుగ్గా సాగుతున్నాయి. స్తంభాల నిర్మాణంతో పాటు మూడు స్లాబులు పూర్తయ్యాయి. అయిదు స్లాబులు వేయాల్సి ఉంది. మే నాటికి పూర్తిచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంతవరకు రూ.7 కోట్ల విలువైన పనులు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

70 శాతం పూర్తి..: గతేడాది అక్టోబరులో పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికి 70 శాతం పూర్తయ్యాయన్నారు. కీలకమైన బేస్మెంట్, పిల్లర్ల కాంక్రీటు పనులు పూర్తిచేశారు. వంతెన నిర్మాణానికి రూ.13.40 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. రూ.3 కోట్ల మేర బిల్లులను ప్రభుత్వం చెల్లించింది.

గడువులోగా పూర్తిచేస్తాం..: వంతెన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తాం. స్లాబుల పనులు జరుగుతున్నాయి. అనంతరం అప్రోచ్ రోడ్డు నిర్మిస్తాం. **- అప్పలరాజు, ఏఈ, ర.భ.శాఖ, బొబ్బిలి సెక్షన్**

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉదయ్‌కిరణ్

లక్ష్యంతోనే ఉన్నతి

పార్వతీపురం పట్టణం: ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. గురువారం స్థానిక కళాశాల మైదానంలో సీవ వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఇంటర్ విద్యార్థుల 'స్ఫూర్తి' విజయానికి సోపానం అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థి దశలో ఇంటర్ అత్యంత కీలకమన్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఉదయ్ కిరణ్, చంద్రశేఖర్ పోటీ పరీక్షల సన్నద్ధతపై అవగాహన కల్పించారు. ఏఎస్పీలు వెంకటేశ్వరరావు, మనీషారెడ్డి, డీఐఈవో నాగేశ్వరరావు, ఎస్సైలు పాల్గొన్నారు.

SRI YASHVI E.M. SCHOOL

100 Ft. Ring Road, Near Saibaba Temple, Bhagavan Nagar, VIZIANAGARAM.

Cell: 63027 46455 / 63027 46456

An excellence in academics, we value passionate educators who inspire excellence and shape futures. We invite dedicated Teachers to join our team.

We're Hiring... Walk-in-Interview

JANUARY and FEBRUARY 31st | 1st 9.00 AM -1.00 PM

S.No.	Post	Subjects	Salary in Rs.
1.	Faculty for School IIT (6th to 10th)	Maths, Physics, Chemistry	1,00,000 to 1,50,000
2.	High School Teachers	To Teach all Subjects	35,000 to 75,000
3.	Primary School Teachers	To Teach All Subjects	18,000 to 30,000
4.	P.E.T's	D.P.Ed/ B.P.Ed/ M.P.Ed.,	15000 to 25,000

Note: 01.02.2026 నుంచి 6th Class Foundation Classes ప్రారంభించబడును. రావలసిన వారు Officeలో సంప్రదించగలరు.

VENUGOPALA SUZUKI

✆ 96189 44299

VIZIANAGARAM 81437 03368 | BEST VALUE, VIZIANAGARAM 78937 73367 | PARVATHIPURAM 81433 43367

(c) eenadu

మాట్లాడుతున్న డీఐఈవో తవిటినాయుడు

పోటీలకు హాజరైన విద్యార్థులు

ప్రతిభ పోటీలతో విజ్ఞానం మెరుగు

'ఈనాడు-ఈటీవీ' జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీల్లో వక్తలు

విజయనగరం విద్యావిభాగం, బాబామెట్ట, న్యూస్‌టుడే: ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల విద్యార్థులకు గురువారం నగరంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలకు పార్వతీపురం, సాలూరు, గజపతినగరం, విజయనగరం, రాజాం, పాలకొండ, బొబ్బిలి కేంద్రాల్లోని 16 కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా తలపడ్డారు. ముఖ్యఅతిథి డీఐఈవో తవిటినాయుడు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విజ్ఞానం పెరుగుతుందన్నారు. చాలామంది 'ఈనాడు' దినపత్రికలు చదివి విజేతలయ్యారని చెప్పారు. వసుంధర, యువ తదితర పేజీలు ఎంతో మందిని చైతన్యం చేస్తున్నాయని పేర్కొన్నారు. చిత్రలేఖనంతో సృజనాత్మకత.. ఉపన్యాసాల ద్వారా భయాన్ని పోగొట్టుకోవడం.. క్విజ్‌లో పోటీ పడితే సామాజిక అంశాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు.

ప్రోత్సాహం అవసరం..

తల్లిదండ్రులు పిల్లల ఇష్టాఇష్టాలను తెలుసుకుని, వారికి నచ్చిన రంగంలో రాణించేలా చూడాలని ఏజీఎల్ కళాశాల ప్రధానాచార్యుడు జి.రామచంద్రరావు కోరారు. వారి ఆసక్తికి అనుగుణంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. 'ఈనాడు' పత్రిక ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా వార్తలను అందిస్తోందని చెప్పారు. 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి మాట్లాడుతూ నాలుగు నెలలుగా విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. వారిలో దాగున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. న్యాయనిర్ణేతలుగా సి. హెచ్. చంద్రశేఖర్, ఐ. చినసత్యనారాయణ, కె. కృష్ణకుమారి వ్యవహరించారు.

జిల్లాస్థాయి విజేతలు వీరే..

● వ్యాసరచన: ఎం. జ్యోష్న(ప్రథమ సంవత్సరం- రాజాం ప్రభుత్వ జూనియర్ కళాశాల), ఎ. మధురిమ(ప్రథమ సంవత్సరం- ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజయనగరం), ఎం. అనూరాధ(ఇంటర్ ద్వితీయ- ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాలూరు)

● చిత్రలేఖనం: ఎస్. హాసిని(ఇంటర్ ద్వితీయ- శ్రీసత్యసాయి), జి. వి. వి. వర్మ(ప్రథమ సంవత్సరం- విజయనగరం ప్రభుత్వ), కె. అక్షర లహరి(ద్వితీయ ఇంటర్, సాలూరు ప్రభుత్వ)

● ఉపన్యాసం: ఎం. డిసెంబరి(ద్వితీయ ఇంటర్- సాలూరు ప్రభుత్వ), పి. స్రవంతి(ప్రథమ ఇంటర్- ఆర్. కె. కళాశాల), సి. హెచ్. మోజేష్(ప్రథమ ఇంటర్, విజయనగరం ప్రభుత్వ)

● క్విజ్: ఎం. వైకుంఠరావు(ద్వితీయ ఇంటర్, వేద గాయత్రి జూనియర్ కళాశాల, రాజాం), పి. ప్రవళ్లిక(ఇంటర్ ప్రథమ- సాలూరు ప్రభుత్వ కళాశాల), కె. సురేష్(ప్రథమ ఇంటర్- రాజాం వేద గాయత్రి జూనియర్ కళాశాల).

నైపుణ్యాల పెంపు..

'ఈనాడు' దినపత్రిక విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెడుతోంది. పది, ఇంటర్ వారికి పూర్తిస్థాయిలో సమాచారం ఇచ్చి, నైపుణ్యాలను ఎలా పెంచుకోవాలో తెలియజేస్తోంది. ఈ సదస్సు ద్వారా నైపుణ్యాల ఆవశ్యకత పెంపొందించుకునే విధానంపై అవగాహన వచ్చింది. – ఎం.డిసెంబరి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాలూరు

భవితకు దిశ..

వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలతో మన ప్రతిభ వెలుగులోకి వస్తుంది. భవిష్యత్తుకు అదే దిశను నిర్దేశిస్తుంది. నైపుణ్యాలు పెంచుకుంటూ ముందుకెళ్లాలని వక్తలు సూచించారు. ఇక్కడ వరకు రావడం ఆనందంగా ఉంది. – యోగిత, ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజయనగరం

పోటీతత్వం పెరిగింది..

కళాశాల స్థాయి పోటీల నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి వరకు వచ్చాం. బహుమతి రాకపోయినా పోటీతత్వంతో ఎలా ముందుకెళ్లాలో తెలిసింది. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు 'ఈనాడు'కు ధన్యవాదాలు.
– సాయి కౌశిక్, ఆర్.కె.కళాశాల, విజయనగరం

ఆ భయం పోయింది..

చిన్నప్పటి నుంచి నాకు వేదికపై మాట్లాడాలంటే భయంగా ఉండేది. ఈ పోటీల కారణంగా అది తొలగిపోయింది. తొలిసారిగా వేదికపై మాట్లాడడం ఎంతో ఆనందంగా అనిపిస్తోంది.
– రేష్మ, ప్రతిభా జూనియర్ కళాశాల గజపతినగరం

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్‌ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్టు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై. సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై. వి. ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం. వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC

Hospitality Partner
CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner
ఈనాడు.నెట్

TV Partner
ETV BHARAT
ETV ఆంధ్రప్రదేశ్

Organised by
ఈనాడు ఛాంపియన్ క్లబ్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

వారు అడ్డుకున్నారు.. వీరు ఎదురుతిరిగారు

సిబ్బందితో మాట్లాడుతున్న ఒడిశా సీఆర్‌పీఎఫ్ జవాన్లు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కొఠియా వివాదాస్పద గ్రామాల్లో సర్వేకోసం వెళ్లిన సచివాలయ సిబ్బందిని ఒడిశా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గ్రామస్థులు ఎదురుతిరిగి పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో వారు వెనుదిరిగారు. గంజాయిభద్ర సచివాలయ సంక్షేమ సహాయాధికారి మధుబాల, ఏఎన్ఎం కవిత గురువారం ఉదయం పంచాయతీ పరిధిలోని శిఖరాగ్ర గ్రామమైన ఎగువశెంబికి వెళ్లారు. అక్కడ యూఎస్‌ఎఫ్ సర్వేతో పాటు, ఈకేవైసీ అప్‌డేట్ చేస్తుండగా కొఠియా నుంచి పోలీసులు సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో వచ్చారు. ఇక్కడ సర్వే చేసేందుకు వీళ్లేదని, ఎందుకొచ్చారని ప్రశ్నించారు. స్థానిక గిరిజనం అడ్డుకున్నారు. సర్వే చేయకుండా ఎందుకు ఆపుతున్నారని సచివాలయ సిబ్బందికి మద్దతుగా నిలిచారు. దీంతో చేసేది లేక పోలీసులు వెనుదిరిగారు. అనంతరం సర్వే కొనసాగించారు.

మాట్లాడుతున్న ధనిక్ భారత్ విద్యాసంస్థల డైరెక్టర్ బాలలత

లక్ష్య సాధనకు కృషి, పట్టుదల అవసరం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జీవితంలో ప్రతిఒక్కరూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, కృషి, పట్టుదల ఉంటే వాటిని సులువుగా చేరుకోవచ్చని ధనిక్ భారత్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎం. బాలలత అన్నారు. విజయనగరం కొత్తాగ్రహారంలోని ఇన్‌స్పైరో పాఠశాలలో సివిల్స్, ఐఐటీ-జేఈఈ, నీట్‌పై 9, 10 తరగతి విద్యార్థులకు గురువారం నిర్వహించిన ఉచిత కెరీర్ కౌన్సెలింగ్ సదస్సులో మాట్లాడారు. సమాజంలో గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. భిన్నంగా ఆలోచిస్తే విజయాలు దక్కుతాయని చెప్పారు. విద్యాసంస్థల డైరెక్టర్ విక్రమ్ సురేంద్ర బాబు, విశాఖపట్నం ఇన్‌ఛార్జి పెండేల మస్తాన్‌రావు, పాఠశాల కరస్పాండెంట్ కె.రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు మరియగిరి సహాయమాత మహోత్సవం

వీరఘట్టం, న్యూస్‌టుడే: మండలంలోని మరియగిరి వద్ద సహాయమాత పుణ్యక్షేత్ర మహోత్సవం శుక్రవారం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. శ్రీకాకుళం మేత్రాసన పీఠాధిపతి ఆర్. విజయకుమార్ ఆధ్వర్యంలో ఫాదర్ విజయరెడ్డి పర్యవేక్షణలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా నడుకూరు ఆర్‌సీఎం చర్చి నుంచి మరియగిరి శిఖరం వరకు మేరీమాత ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి దివ్యపూజలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఏటా కార్యక్రమంలో పరిసర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై మాతను దర్శించుకుంటారు. పార్వతీపురం, పాలకొండ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. పాలకొండ డీఎస్పీ రాంబాబు ఆధ్వర్యంలో సీఐ ప్రసాదరావు, ఎస్సై షణ్ముఖరావు, పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	270	280

వెంకన్న వ్రత మహోత్సవం

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గురువారం వెంకటేశ్వర స్వామి వ్రతమహోత్సవం నిర్వహించారు. 108మంది దంపతులతో ఆలయ ప్రధాన అర్చకుడు హేమంత్ శర్మ పూజా కార్యక్రమాలు జరిపించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

120 మందికి కృత్రిమ అవయవాల పంపిణీ

లబ్ధిదారులతో విర్చా సంస్థ సీఎస్‌ఆర్ హెడ్ ప్రవీణ, ట్రస్ట్ ఛైర్మన్ జగదీష్ కుమార్

కొత్తవలస, న్యూస్‌టుడే: మంగళపాలెం శ్రీగురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విర్చా ఫౌండేషన్ ఆర్థిక సహాయం రూ. 12 లక్షలతో 120 మంది దివ్యాంగులకు గురువారం కృత్రిమ అవయవాలు, ఉపకరణాలు పంపిణీ చేశారు. సీఎస్‌ఆర్ హెడ్ టి.ప్రవీణ, వసంత విహార్ గృహ సముదాయాల ఎండీ వల్లూరి జయప్రకాష్‌బాబు లబ్ధిదారులకి వీటిని అందజేశారు. 70 మంది అంధులకు ట్రస్ట్ తరఫున పింఛన్లు, వృద్ధులకి బియ్యం పంపిణీ చేశారు. ట్రస్ట్ ఛైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్
పార్వతీపురం బ్రాంచి, పార్వతీపురం. ఫోన్: 08963-221830

SARFAESI చట్టప్రకారం U/s 13(2) డిమాండు నోటీసు

లోన్ నెం. MORL/986, తేది 24-06-2022, రూ. 6,00,000/- లకు

టు, 1. శ్రీ బోయిన చక్రధర్, S/o. రాజు వేణుగోపాలస్వామి
ఫ్లాట్ నెం. 202, ఐ.జి.ఎన్. టవర్స్, స్టార్ అన్నపూర్ణ హోటల్ దగ్గర
సౌందర్య థియేటర్ రోడ్డు, పార్వతీపురం-535 501
శ్రీ బోయిన చక్రధర్, S/o. రాజు వేణుగోపాలస్వామి
డోర్ నెం. 2-23A, గొల్ల వీధి, అడ్డపూసల గ్రామం, పార్వతీపురం-535502
2. శ్రీమతి బోయిన శ్రవంతి, W/o. బోయిన చక్రధర్
ఫ్లాట్ నెం. 202, ఐ.జి.ఎన్. టవర్స్, స్టార్ అన్నపూర్ణ హోటల్ దగ్గర
సౌందర్య థియేటర్ రోడ్డు, పార్వతీపురం-535 501
శ్రీమతి బోయిన శ్రవంతి, W/o. బోయిన చక్రధర్
డోర్ నెం. 2-23A, గొల్ల వీధి, అడ్డపూసల గ్రామం, పార్వతీపురం-535502
3. శ్రీ బోయిన రాజు వేణు గోపాలస్వామి, S/o. బోయిన సాంబమూర్తి
ఫ్లాట్ నెం. 202, ఐ.జి.ఎన్. టవర్స్, స్టార్ అన్నపూర్ణ హోటల్ దగ్గర
సౌందర్య థియేటర్ రోడ్డు, పార్వతీపురం-535 501
శ్రీ బోయిన రాజు వేణు గోపాలస్వామి, S/o. బోయిన సాంబమూర్తి
డోర్ నెం. 2-23A, గొల్ల వీధి, అడ్డపూసల గ్రామం, పార్వతీపురం-535502
--- ఋణగ్రహీతలు/సహఋణగ్రహీతలు/జామీనుదారులు

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, పార్వతీపురం బ్రాంచి, పార్వతీపురం అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో కలిపి చదువవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీతలు/సహఋణగ్రహీతలు/జామీనుదారులు తీసుకున్న అప్పు మొత్తం రూ. 4,32,353/- (అక్షరములా నాలుగు లక్షల ముప్పయి రెండు వేల మూడు వందల యాభై మూడు రూపాయిలు) తేది 30-11-2025 నాటికి దర్మిలా వడ్డీ మరియు ఖర్చులు మొత్తం చెల్లించవలసినదిగా తేది 17-12-2025 న నోటీసు పంపగా, ఆ నోటీసును పోస్టల్ డిపార్ట్‌మెంట్ వారు చిరునామాదారు "Addressee Left without instructions" అని ఎండార్స్‌మెంట్ వ్రాసి నోటీసు వెనుకకు త్రిప్పి పంపించడం జరిగినది.

కావున ఋణగ్రహీతలు/సహఋణగ్రహీతలు/జామీనుదారులకు ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా ఈ ప్రకటనను డిమాండ్ నోటీసుగా భావించి చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద పరిగణిస్తూ, ఈ పేపరు ప్రకటన తేది నుండి 60 రోజుల లోపున పైన వివరించిన లోన్ మొత్తము మరియు దర్మిలా వడ్డీ, ఖర్చులు చెల్లించాలని, అట్లు చెల్లించని యెడల SARFAESI చట్టప్రకారం ఈ క్రింది తనఖా స్థిరాస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడునని ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

తనఖా స్థిరాస్తి వివరములు: పార్వతీపురం మన్యం జిల్లా, సర్వే నెం. 133 పార్ట్ పలభిలో, అడ్డపూసల గ్రామం & పంచాయితీ, సౌత్ గొల్ల వీధిలోని డోర్ నెం. 2-23A, గాగల గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తుగాగల ఆర్‌సిసి. స్లాబ్ బిల్డింగ్ ఆస్తి.

హద్దులు:	డాక్యుమెంట్ ప్రకారం	ప్రస్తుత పొజిషన్
తూర్పు	కళింగపట్నం లక్ష్మి గారి ఖాళీ స్థలం	సిద్దా శంకరరావు గారి గారి ఖాళీ స్థలం
దక్షిణం	కళింగపట్నం లక్ష్మి గారు మరియు కళింగపట్నం ఆది లక్ష్మి గార్ల ఖాళీ స్థలం,	కళింగపట్నం లక్ష్మి గారి ఖాళీ స్థలం
పడమర	రాచంద్ర తవిటయ్య గారి ఖాళీ స్థలం	విక్రం రాంబాబు గారి ఖాళీ స్థలం
ఉత్తరం	పంచాయితీ సి.సి. రోడ్డు	పంచాయితీ సి.సి. రోడ్డు

మొత్తం విస్తీర్ణం: 40 చ. గజములు.

పార్వతీపురం, తేది: 29-01-2026 అధీకృత అధికారి, పార్వతీపురం బ్రాంచి

సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద భక్తుల రద్దీ

అద్వితీయ ఘట్టం

మహా జాతరలో ప్రధాన ఘట్టమైన సమ్మక్క ఆగమనంతో జనమంతా భక్తిభావంతో పులకించిపోయారు. అమ్మ రాకతో గద్దెలు నిండుగా మారి.. ఆధ్యాత్మిక శోభను సంతరించుకొన్నాయి. భక్తులు ఎత్తు బంగారం మొక్కులను చెల్లించుకున్నారు. సమ్మక్క-సారలమ్మలను దర్శించుకొనేందుకు గురువారం లక్షలాదిగా తరలివచ్చారు. మేడారంలోని వీధులు కనుచూపు మేర జనంతో కిక్కిరిసాయి. ఆర్టీసీ ప్రాంగణం, ప్రైవేటు వాహనాల పార్కింగ్ స్థలాలు నిండుగా కనిపించాయి. జంపన్నవాగు తీరం జనసంద్రంగా మారింది. జల్లు స్నానాలతో వాగు పుష్కరిణిని తలపించింది. రద్దీ నేపథ్యంలో అన్నిశాఖల అధికారులు తగిన విధంగా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేశారు.

–ఈనాడు, మేడారం

చిలకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకొస్తున్న పూజారులు

ఇలవేల్పులతో ఆదివాసీలు

ఒడిబియ్యంతో వస్తున్న మహిళలు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తులాభారం

ఈ- హుండీలో కానుకలు

వనదేవతల సన్నిధిలో..

శివసత్తుల భక్తి పారవశ్యం

క్యూలైన్లలో భక్తులు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంఛైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ పుల్‌సపోర్టు. 20yrs, W.W.I- H.Y.D 9908743603

REAL ESTATE

100 చ.గజాల భూమి – ప్రూట్ ప్రాఫిట్ షేరింగ్‌తో 80 నెలల పాటు ప్రతి నెల ఆదాయం సంపాదించండి. వివరాలకు కాల్ చేయండి: 6304674818

TO LET

COMMERCIAL

VZM అయ్యకోనేరుగట్టు గాయత్రి హాస్పిటల్ ప్రక్కన 30000 Sft హాస్పిటల్, స్కూల్, కాలేజ్, షాపింగ్‌మాల్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 7416816888.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

JOBS

Software Job Training in Vizianagaram Q: any Degree / BE / B.Tech / MCA / MSC / MBA any Year passout Cont: 7075909913.

భోగాపురం Airport దగ్గర ఆనందపురములో VMRDA లేఅవుట్‌లో మార్కెటింగ్ చేయుటకు, మార్కెట్ సిబ్బంది కావలెను. కమీషన్+ఇన్సెంటివ్స్+Foreign Trip కస్టమర్ Visit Car ఫ్రీ Ct:9440123604

ఆల్ఫా కంప్యూటర్ ఎడ్యుకేషన్ విజయనగరం నందు పనిచేయుటకు 1) కంప్యూటర్ ఫ్యాకల్టీ 2) అకౌంటెంట్ 3) టెలికాలర్స్ కావలెను. ✆ 9397031917.

ఫార్మ కంపెనీలో మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ, కాంట్రాక్టర్ల వద్ద ఎనీ క్వాలిఫికేషన్ సూపర్‌వైజర్స్, సిస్టమ్ఆపరేటర్స్, సెక్యూరిటీహెల్పర్స్. 8341177761, 8019647888.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఇలా వదిలేస్తే ఎలా..?

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్టాల్స్ ప్రదర్శన, వివిధ శాఖల ప్రగతి తెలియజేసేందుకు మొక్కలను తెచ్చారు. కార్యక్రమం అయిన తర్వాత వాటిని వదిలేసి వెళ్లిపోయారు. దీంతో అవి ఎండకు ఎండుతూ చనిపోతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి.. సంరక్షించాలని ప్రజలకు చెప్పే అధికారులే ఇలా చేయడం ఏంటని చూసిన వారు విస్తుపోతున్నారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

ప్రారంభానికి ఇంకెన్నాళ్లు?

ఏజెన్సీ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు రావికోన పంచాయతీ బట్టివలస వద్ద రూ.35 లక్షలతో గిరిజన ఆరోగ్య కేంద్రం నిర్మించారు. దీని పరిధిలో ఆరు పంచాయతీలకు చెందిన సుమారు 30 గ్రామాలు ఉన్నాయి. గుత్తేదారు గతేడాది నిర్మాణం పూర్తి చేసినా.. ఇంతవరకు ప్రారంభం కాలేదు. ఐటీడీఏ ఏఈ గౌరునాయుడు వద్ద ఈ విషయాన్ని ప్రస్తావించగా.. త్వరలో ప్రారంభానికి సిద్ధం చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

నడకా.. నరకమే

కురుపాం మండలంలోని వలసబల్లేరు పంచాయతీ బొడ్డగాడిగూడ, చాపరాయిగూడ గిరిజన గ్రామాలకు వెళ్లే రోడ్డు మొత్తం పెద్ద పెద్ద రాళ్లు తేలి దర్శనమిస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో గిరిజనం కాలినడకన రాకపోకలు సాగించాల్సి వస్తోంది. గత వైకాపా హయాంలో అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐటీడీఏ ఇంజినీరింగు అధికారి అప్పారావు వద్ద ప్రస్తావించగా రోడ్డు నిర్మాణానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

తుప్పల్లో ప్రజాధనం!

జియ్యమ్మవలసలోని గ్రామ వీధుల్లో తడి, పొడి చెత్తను వేరుగా తరలించడానికి వాహనాన్ని అందించారు. నిర్వహణ లేకపోవడం, చోదకుడికి వేతనం ఇవ్వకపోవడంతో ఇలా వదిలేయడంతో మూలకు పరిమితమైంది. ప్రజాధనంతో వెచ్చించిన వాహనం తుప్పల్లో చేరి.. పాడైపోతోందని, ఇప్పటికైనా వినియోగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి సురేష్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా.. మరమ్మతులు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

బోద నియంత్రణకు చర్యలు

బలిజిపేట, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 10న వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, ప్రజలతో బోద నివారణ మాత్రలు మింగించాలని మలేరియా, బోద నియంత్రణ రాష్ట్ర డైరెక్టరు రామనాథం తెలిపారు. మండల పరిషత్తు సమావేశ మందిరంలో బలిజిపేట, అరసాడ, గళావల్లి పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందితో మాస్ డ్రగ్ కార్యక్రమంపై మాట్లాడారు. దీర్ఘకాలిక వ్యాధులు, రెండేళ్లలోపు చిన్నారులకు ఈ మాత్రలు వేయొద్దని సూచించారు. మలేరియా, బోద రాష్ట్ర డైరెక్టర్ కన్సల్టెంట్ లక్ష్మణ్, ఉమ్మడి జిల్లాల మలేరియా అధికారులు మణి, సింహాచలం, సబ్ యూనిట్ ఆఫీసరు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామనాథం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	-8008566244
పాలకొండ	-8008574299
సాలూరు	-8008786820
కురుపాం	-9849044696

? తుమరాడ గ్రామంలో సుజలధార పథకం కింద ఏర్పాటు చేసి పైపులైన్లకు కుళాయిలు బిగించలేదు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. - **పి.రామకృష్ణ** ● గుత్తేదారుడితో మాట్లాడి, పనులు పూర్తి చేసేలా చూస్తాం. - **పవన్‌కుమార్, జేఈ**

– న్యూస్‌టుడే, బలిజిపేట

? బాలగుడబ నుంచి అడ్డాపుశీలకు వెళ్లే జంఝావతి పిల్లకాలువ గట్టు పలుచోట్ల బలహీనంగా మారింది. - **లక్ష్మణరావు** ● పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **పవన్, ప్రాజెక్టు ఏఈ** - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? బక్కుపేట ప్రధాన వీధిలోని కాలువలు పూడికతో నిండాయి. - **వెంకటరమణ** ● పూడికతీత పనులు చేపడతాం. - **మంగమ్మ, సర్పంచి** – న్యూస్‌టుడే, సీతానగరం

? మొండెంఖల్లులో దోమల బెడద ఎక్కువగా ఉంది. నివారణ చర్యలు చేపట్టాలి. - **రవికుమార్** ● దోమల మందు పిచికారీ చేయిస్తాం - **గౌరీశంకరరావు, సర్పంచి**

– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

పనులు ప్రారంభం

పాలకొండ: నవగాం-జంపరకోట రహదారి నిర్మాణం ప్రారంభమైంది. పనులు నిలిచిపోవడంపై 'ఈనాడు'లో పలుమార్లు వచ్చిన కథనాలకు ఎంపీటీసీ నిమ్మక దుర్గమ్మ, నాయకులు వేణువు అనిల్‌కుమార్ స్పందించారు.

గోతులు పూడ్చారు

స్పందనకు వందనం

పార్వతీపురం గ్రామీణం: నర్సిపురం పంచాయతీ కారాడవలస పాఠశాల ఆవరణలోని గోతుల్లో మట్టిపోసి చదును చేశారు. వర్షం, వాడుకనీరు పోయేలా కచ్చా కాలువ ఏర్పాటు చేశారు. ఇక్కడ గోతుల్లో నీరు నిల్వతో విద్యార్థుల ఇబ్బందులపై 'ఈనాడు'లో వచ్చిన కథనాలకు పూర్వ విద్యార్థులు సత్యనారాయణ, శ్రీవాణి స్పందించారు. రూ.30 వేలతో పనులు చేయించారు.

వృద్ధుల ఇళ్లకే సరకులు

సీతానగరం: గుచ్చిమిలో వృద్ధుల ఇంటికి రేషన్ సరకులు సరఫరా చేయకపోవడంతో ఇబ్బందులు పడేవారు. దీనిపై ఈనెల 24న 'ఈనాడు' 'మేమున్నాం..'లో వచ్చిన వార్తకు తహసీల్దారు ప్రసన్నకుమార్ స్పందించారు. డీలరు ద్వారా చర్యలు తీసుకున్నారు.

సౌకర్యాల కల్పన

పాలకొండ గ్రామీణం: షిర్డీసాయి, సాయి సంపత్ నగర్‌లో సదుపాయాలు సమకూరుతున్నాయి. ఇక్కడ అసౌకర్యాలపై 'ఈనాడు'లో వచ్చిన కథనాలకు కమిషనర్ రత్నరాజ్ స్పందించారు. కాలువలు, రోడ్లు నిర్మిస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగుల ఇబ్బందులు

వడ్డించిందే మెనూ.. రుచించకపోయినా తిను!

పార్వతీపురంలో 200 మందికి నాలుగు పెరుగు ప్యాకెట్లతో.. ఇలా అరకొర వడ్డన

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్యంతోపాటు పౌష్టికాహారం అందిస్తే త్వరగా కోలుకుంటారని, ఆర్థిక భారం తగ్గించాలని సర్కారు ఉచిత భోజనాన్ని అమలు చేస్తోంది. అయితే అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో గుత్తేదారులు ఇచ్చిందే మెనూ, పెట్టిందే భోజనం అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. రుచి, పరిమాణంలో చాలా తేడా ఉంటోంది. గురువారం జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో 'న్యూస్‌టుడే' పరిశీలించగా పలు అంశాలు వెలుగు చూశాయి. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, పాలకొండ, సీతంపేట, జియ్యమ్మవలస

మన్యంలో జిల్లా ఆసుపత్రి, మూడు ప్రాంతీయ, మూడు సీహెచ్‌సీల్లో చేరి చికిత్స పొందే రోగులు, శస్త్ర చికిత్సలు అయినవారు, ప్రసవం అయ్యేవారికి ఉచితంగా భోజనం అందిస్తున్నారు. మొత్తం ఏడు చోట్ల రోజుకు ఓపీ 2,900 వరకు ఉంటుంది. ఇన్‌పేషెంట్లుగా 510 మంది వరకు ఉంటున్నారు. ఇందులో ఎన్టీఆర్ వైద్య సేవలు పొందేవారు 100 మందికి పైగా ఉంటున్నారు. వీరికి ఆసుపత్రిలో ఉన్నన్ని రోజులు ఉచిత ఆహారం అందించాలి.

ఇలా పెట్టాలి..

● **ఉదయం:** బ్రెడ్/ఇడ్లీతోపాటు పాలు. ● **మధ్యాహ్నం:** ● అన్నం, కూర, సాంబారు, సీజనల్ పండు, గుడ్డు, పెరుగు (సాధారణ రోగులకు) ● అన్నం, కూర(వేపుడు), ఆకుకూరతో పప్పు, గుడ్డు, పండు, పెరుగు (ఎన్టీఆర్ వైద్య సేవలు)

అమలు ఇలా..

ప్రతి రోగికి మధ్యాహ్నం అన్నం, పప్పు 30 గ్రాములు, కూర 150 గ్రాములు, 85 గ్రాముల పెరుగు ఇవ్వాలి. ప్రతి రోజు సీజనల్ పండు ఇవ్వాల్సి ఉన్నా.. ఏడాది పొడవునా అరటి పండు మాత్రమే పెడుతున్నారు. పెరుగుకు బదులు మజ్జిగ కనిపిస్తోంది. కూరలు, పప్పు పరిమాణం తగ్గి ఉంటోంది.

తినలేక.. తీసుకోలేదు

పాలకొండ ప్రాంతీయాసుపత్రిలో అందిస్తున్న ఆహారం రుచిగా లేదంటూ పలువురు రోగులు చెప్పారు. మెనూ ప్రకారం అన్నీ సరఫరా చేస్తున్నా రుచి లేకపోవడంతో పలువురు తినని పరిస్థితి నెలకొంది. 50 మంది రోగులు ఆసుపత్రిలో ఉన్నప్పటికీ కొందరు తీసుకోలేదు. రోగులకు పూర్తిస్థాయిలో సరిపడినంత భోజనం పెట్టడం లేదన్న విమర్శలున్నాయి. గురువారం అన్నం, చారు, చిక్కుడుకాయ కూర, మజ్జిగ అందించారు.

వందల మందికి నాలుగు ప్యాకెట్లా?

జిల్లా ఆసుపత్రిలో 200 మంది రోగులకు నాలుగైదు అరకిలో పెరుగు ప్యాకెట్లు మాత్రమే ఉంచారు. మళ్లీ అడుగుతుంటే దాటవేస్తున్నారు. పప్పు, కూర పరిమాణం తగ్గించేశారు. రుచి ఒక్కోరోజు ఒక్కోలా ఉంటోందని రోగులు చెబుతున్నారు. ఇక్కడ ఏడాది పొడవునా అరటి పండే పెడుతున్నారు.

నీళ్ల మజ్జిగే దిక్కు

సీతంపేట ప్రాంతీయాసుపత్రిలో గురువారం మధ్యాహ్నం 96 మందికి భోజనాలు పెట్టారు. తోటకూర పప్పు తక్కువగా వడ్డించారు. పెరుగుకు బదులు మజ్జిగ అందజేశారు. పండ్ల ఊసే లేదు.

నాణ్యత తగ్గితే బిల్లులో కోత

ప్రభుత్వ నిబంధనల మేరకు రోగులకు మెనూ అమలు చేయాలని చెప్పాం. భోజనం నాణ్యత, పరిమాణం తగ్గితే మాత్రం బిల్లులో కోత తప్పదు. భోజనం వడ్డింపు సమయంలో మరింత పర్యవేక్షణ పెంచుతాం. – **జి.నాగభూషణరావు, డీసీహెచ్ఎస్**

కల్యాణం.. కమనీయం

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: ఏడు కొండలవాడా.. గోవిందా.. గోవిందా.. అంటూ భక్తుల నామస్మరణ మధ్య తోటపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల కల్యాణం గురువారం రాత్రి వైభవంగా జరిగింది. తొలుత స్వామిని గరుడ వాహనంపై ఊరేగించారు. దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ పకీరు నాయుడు, ఈవో శ్రీనివాసరావు, విప్ జగదీశ్వరి దంపతులు పాల్గొన్నారు.

నమో లక్ష్మీనరసింహ

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ నరసింహుని దర్శనానికి గురువారం భక్తులు పోటెత్తారు. భీష్మ ఏకాదశి కావడంతో ముడుపుల పూజలు నిర్వహించేందుకు రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

ప్రకృతి వ్యవసాయంతో అన్నదాతకు మేలు

పార్వతీపురం, కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో ఇటు రైతులు, అటు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏపీ వ్యవసాయ అధికారుల సంఘ డైరీ, పుస్తకాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. రసాయన రహిత పద్ధతుల్లో పంటలను సాగు చేస్తే ఖర్చులు తగ్గుతాయని చెప్పారు. వ్యవసాయం కోసం తొమ్మిది సార్వత్రిక సూత్రాల పుస్తకాన్ని విడుదల చేశారు. ఎస్పీ మాధవరెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిణి ఆర్. అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రతిభ

రాజ్‌కుమార్

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండకు చెందిన కె.రాజ్‌కుమార్ జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తృతీయస్థానం కైవసం చేసుకున్నారు. తమిళనాడులో ఈ నెల 24 నుంచి మూడు రోజుల పాటు జరిగిన పోటీల్లో ప్రతిభ చూపారు. స్థానిక భాష్యం ప్రైవేటు పాఠశాలలో ఆయన వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. హెచ్ఎం రేవతి గురువారం ప్రత్యేకంగా అభినందించారు.

బాధ్యులను శిక్షించాలని డిమాండు

కైలాసనాథ ఆలయాన్ని శుద్ధి చేస్తున్న జగదీశ్వరి, నాయకులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ వ్యవహారాల్లో అవకతవకలు చేయగలిగిన ఘనులు వైకాపా నాయకులని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. తిరుమల దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు తేలిన నేపథ్యంలో గురువారం గుమ్మలక్ష్మీపురంలోని కైలాసనాథ ఆలయాన్ని శుద్ధి చేశారు. ఆర్థిక స్వలాభం కోసం కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడం సరికాదన్నారు. కల్తీనెయ్యి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. గ్రంథాలయ ఛైర్మన్ డొంకాడ రామకృష్ణ, ఏఎంసీ ఛైర్మన్ కళావతి, నరేష్, భూషణరావు, సురేష్ తదితరులు ఉన్నారు. ★ కురుపాం గ్రామీణం: మొండెంఖల్లు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణాన్ని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్‌కుమార్ నీటితో కడిగి శుద్ధి చేశారు. పవిత్రమైన దేవాలయాల ప్రసాదాలను కలుషితం చేసిన వారిని ప్రజలు క్షమించరని హెచ్చరించారు. వెంకటరమణ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

వీరఘట్టం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు వ్యక్తులకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ వీరఘట్టం క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు. తూడి గ్రామానికి చెందిన పొన్నాడ విజయమ్మకు రూ. 4,50,429, చిదిమి గ్రామానికి చెందిన కర్రి దేవీకుమారికి రూ.1,10,945 విలువైన చెక్కులను అందజేశారు. నాయకులు పి.కృష్ణమూర్తినాయుడు, వి.ఉదయభాస్కర్, జామి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. ★ వీరఘట్టం తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలో నాయకులు పి.వెంకట రఘుకుమార్, పి.నగేష్‌నాయుడు తదితరులు రూ.50 వేలతో ఏర్పాటు చేయించిన మహాత్మా గాంధీ, కోడి రామమూర్తినాయుడు విగ్రహాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

ఎంఈవోగా విజయకుమార్

పాచిపెంట, న్యూస్‌టుడే: పాచిపెంట మండల విద్యాశాఖాధికారి-1గా వి.విజయకుమార్ గురువారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మోసూరు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తున్న తనకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆయన్ను కలిసి అభినందించారు.

బకాయిలు తక్షణమే చెల్లించాలి

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయిభద్ర పంచాయతీలో ఉపాధిహామీ పనులు చేసిన వంద మంది కూలీలకు బకాయిపడ్డ మూడు వారాల వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఎంపీడీవో పార్వతికి వినతిని అందించారు. ఎం.శ్రీనివాసరావు, సన్న, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలిక అప్పగింత

పార్వతీపురం పట్టణం, పురపాలక, న్యూస్‌టుడే: తప్పిపోయిన బాలికను గుర్తించి.. కుటుంబీకులకు అప్పగించినట్లు పట్టణ సీఐ వెంకటరావు తెలిపారు. విశాఖపట్టణంలోని పెద గంట్యాడకు చెందిన ఆరో తరగతి బాలిక ఇంట్లో వాళ్లకు చెప్పకుండా ఆధార్ కార్డు పట్టుకుని.. తాతగారి ఊరు జియ్యమ్మవలస మండలం కన్నపుదొరవలసకు బయలు దేరింది. పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్సులో దిగాక ఎటువెళ్లాలో తెలియక ఒంటరిగా తిరుగుతున్న బాలికను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు చేరుకుని వివరాలు సేకరించి, కుటుంబీకులకు అప్పగించారు.

ఆటో చోదకుడికి తీవ్ర గాయాలు

వీరఘట్టం, న్యూస్‌టుడే, న్యూస్‌టుడే: పాలకొండ నుంచి పార్వతీపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు మరమ్మతులకు గురై గురువారం రేగులపాడు కూడలి వద్ద నిలిచిపోయింది. వెనుక నుంచి వచ్చిన ఆటో ప్రమాదవశాత్తు బస్సును ఢీకొంది. ఆటో చోదకుడు పైడిరాజుకు తీవ్ర గాయాలు కావడంతో పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేస్తామని ఎస్సై షణ్ముఖరావు తెలిపారు.

ఆసుపత్రి మరమ్మతులకు రూ.25 లక్షలు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: చినమేరంగి సామాజిక ఆరోగ్య కేంద్రం మరమ్మతులకు రూ.25 లక్షలు మంజూరైనట్లు ఏపీఎంఎస్ఐడీసీ డీఈఈ బి.ప్రసన్న కుమార్ చెప్పారు. గురువారం సీహెచ్‌సీని పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో దుగ్గేరు ఆసుపత్రికి రూ.30 లక్షలు, మక్కువలో ఆయుష్ ఆసుపత్రి భవనానికి రూ.20 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. పార్వతీపురం, కురుపాం ఆసుపత్రి పనులు చురుగ్గా సాగుతున్నాయని, భద్రగిరి ఆసుపత్రి నిర్మాణం పూర్తయినట్లు ఆయన తెలిపారు.

24 గంటల విద్యుత్తు సరఫరా

బలిజిపేట, న్యూస్‌టుడే: చిలకలపల్లి, వంతరాం విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని 36 గ్రామాలకు నిరంతరం విద్యుత్తు సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.2.60 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో విద్యుత్తు శాఖ అధికారులు ఆధునికీకరణ పనులు చేశారు. దీంతో త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాను ప్రారంభించినట్లు ట్రాన్స్‌కో ఏఈ సింహాచలం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. పరిశ్రమలకు ప్రత్యేక లైన్లు వేశామని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు.

జీవనోపాధులు మెరుగుపడాలి

వీరఘట్టం, న్యూస్‌టుడే: పేద కుటుంబాల్లో జీవనోపాధులు మెరుగుపడేలా అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డీఆర్‌డీఏ డీపీఎమ్ రామ్మోహనరావు అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, వీరఘట్టం మండలాలకు చెందిన గ్రామ సంఘాల అధ్యక్షులు, సహాయకులకు విజన్ బిల్డింగ్‌పై గురువారం శిక్షణ ఇచ్చారు. మహిళలకు సేంద్రియ వ్యవసాయం, వ్యాపారం తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.లలితకుమారి, ఏపీఎమ్‌లు రాము, సురేష్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

8న ఎన్జీజీవో సంఘ ఎన్నికలు

ప్రసంగిస్తున్న కిషోర్

పార్వతీపురం, కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఉద్యోగుల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడే వారికి తప్పక మద్దతు ఇస్తామని ఎన్జీజీవో సంఘ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ఎస్ కిషోర్ అన్నారు. గురువారం ఎన్జీజీవో హోంలో ఉద్యోగులతో సమావేశమై, మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పింఛనర్ల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న వారికి, పెండింగ్ బిల్లులు ప్రభుత్వం నుంచి విడుదల చేయడంలో కీలక పాత్ర వహించే నాయకులకు మద్దతు ఇస్తామని వెల్లడించారు. వచ్చే నెల 8న రాష్ట్ర స్థాయి ఎన్నికలు విజయవాడలో జరగనున్నట్లు చెప్పారు. జిల్లా కార్యదర్శి రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా యాత్ర ఏర్పాట్లు

వీరఘట్టం, పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మరియగిరి సహాయ మాత మహోత్సవం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని డీఎస్పీ రాంబాబు చెప్పారు. ఎస్సైలు, పోలీసులతో గురువారం సమావేశమై, మాట్లాడారు. ఉదయం 6 గంటల నుంచి యాత్ర ముగిసే వరకు పరిసరాలను గమనించాలని చెప్పారు. యాత్రికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎస్సై ఎస్.షణ్ముఖరావు పోలీసులకు కేటాయించిన విధులను చార్ట్ ద్వారా వివరించారు. మరియగిరి జాతరకు శుక్రవారం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజరు మూర్తి తెలిపారు.

సూచనలు చేస్తున్న డీఎస్పీ రాంబాబు

శతశాతం ఫలితాల సాధనకు ప్రణాళిక

విద్యార్థితో మాట్లాడుతున్న నారాయుడు, రాములమ్మ

సీతంపేట, న్యూస్‌టుడే: పదో తరగతిలో శతశాతం ఫలితాల సాధనకు ఇప్పటినుంచే తగిన ప్రణాళికలు తయారు చేసుకోవాలని డిప్యూటీ డీఈవో పి.నారాయుడు చెప్పారు. సీతంపేట మండలంలోని బుడగరాయి ఆశ్రమ ఉన్నత పాఠశాల, దిగువ బుడగరాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జీసీడీవో ఎ.రాములమ్మతో కలిసి సందర్శించారు. 6 నుంచి 9వ తరగతి వరకు జీ-ఎఫ్ఎల్ఎన్ అమలు చేయాలని చెప్పారు. విద్యార్థుల విద్యా స్థాయిని పరిశీలించి, బాగా చదవాలని సూచించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

జీవోను పునరుద్ధరించండి

కురుపాం గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగాలు పూర్తిగా గిరిజనులకే కేటాయించాలని, ఈ మేరకు జీవో నం.3ను తక్షణమే పునరుద్ధరించాలని మాజీ ఎమ్మెల్యే, ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకుడు నిమ్మక జయరాజు డిమాండు చేశారు. గురువారం కురుపాం మండలంలోని గుమ్మ, రావాడ కూడళ్ల వద్ద ఆదివాసీ సత్యాగ్రహ యాత్రను నిర్వహించారు. మైనింగ్ ప్రాజెక్టులను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ ఛైర్మన్ రామారావు దొర తదితరులు పాల్గొన్నారు.

యాత్రలో పాల్గొన్న గిరిజనులు

అందుబాటులోకి సేవలు

దూరమైన అవస్థలు

సీతంపేట, న్యూస్‌టుడే

జిల్లాలోని సీతంపేట ప్రాంతీయాసుపత్రి ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇటీవల నూతన భవనాలు ప్రారంభించడంతో మన్యంతోపాటు మైదాన ప్రాంత ప్రజలకు ప్రస్తుతం మెరుగైన సేవలు అందుతున్నాయి.

ఇదీ పరిస్థితి..

రాష్ట్రంలో కొత్తగా రూ.16.25 కోట్లతో 13 ప్రజారోగ్య (ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్) లేబొరేటరీలు ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. పీఎం అభిమ్ కింద ఒక్కో దానికి రూ.1.2 కోట్లు చొప్పున ఖర్చు చేయనున్నట్లు ప్రకటించారు. దీనిలో భాగంగా మన్యం జిల్లా సీతంపేట ప్రాంతీయాసుపత్రికి మంజూరు చేశారు. ప్రస్తుతం ఇక్కడ రక్త, మూత్ర, ఇతర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో ఏప్రిల్ నాటికి లేబొరేటరీలు వినియోగంలోకి వస్తాయని ప్రకటించారు. సుమారు 134 రకాల పరీక్షలు వీటిల్లో జరుగుతాయి. వైద్య ఆరోగ్యశాఖతోపాటు నీటి పారుదల, పర్యావరణ, అటవీ, పశుసంవర్ధక, ఇతర శాఖల సమన్వయానికి సైతం ఇవి ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు.

డయాలసిస్ రోగుల కోసం కొత్తగా ఏర్పాటు చేసే యూనిట్‌లో పడకలు

అటు వెళ్లాల్సిన పనిలేదు

సీతంపేట ప్రాంతీయాసుపత్రికి గతంలో మంజూరైన డయాలసిస్ యూనిట్‌ను ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో దీన్ని నిర్వహించనున్నారు. కిడ్నీ రోగులు ప్రస్తుతం శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి, పాలకొండ ప్రాంతీయాసుపత్రికి డయాలసిస్ చేసుకొనేందుకు వెళ్లాల్సిన పరిస్థితి.

చర్యలు చేపడతాం

సీతంపేట ప్రాంతీయాసుపత్రిలో ప్రజారోగ్య లేబొరేటరీ ఏర్పాటు చేయనున్నారు. విధివిధానాలు రావాల్సి ఉంది. డయాలసిస్ యూనిట్ కోసం అయిదు పడకలు ఏర్పాటు చేశాం. ఫిబ్రవరి 1 నుంచి పూర్తి స్థాయిలో వైద్యం అందించేలా చర్యలు చేపడతాం. – **బి.శ్రీనివాసరావు, పర్యవేక్షకుడు, ప్రాంతీయాసుపత్రి, సీతంపేట**

నగదు వితరణ

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ ఆంజనేయనగర్‌లోని కాశీవిశ్వేశ్వరాలయ అభివృద్ధికి నీలమ్మ కాలనీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వి.గోవిందరావు కుటుంబ సభ్యులు గురువారం రూ.40 వేలు వితరణగా అందజేశారు.

కుష్ఠు వ్యాధిపై అప్రమత్తత అవసరం

పాలకొండ, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని జనచేతన స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి శశిభూషణ చౌదరి పేర్కొన్నారు. ప్రపంచ కుష్ఠువ్యాధి నివారణ దినం సందర్భంగా పాలకొండ పట్టణంలోని వెంకంపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ వాలంటరీ హెల్త్ అసోసియేషన్-గుంటూరు సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం బొత్స వెంకటరమణ, ఉపాధ్యాయులు పరాంకుశంనాయుడు, పుష్పనాథం తదితరులు ఉన్నారు.

అరకు పార్లమెంటు సమన్వయకర్తగా బత్తెన

మోహనరావు

పార్వతీపురం పట్టణం: అరకు పార్లమెంటు సమన్వయకర్త(కో-ఆర్డినేటర్)గా బత్తెన మోహనరావును నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఉత్తర్వులు జారీ చేశారు. అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టి.. పార్లమెంటు పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.

షర్మిలను కలిసిన నాయకులు

పార్వతీపురం పట్టణం: జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను విజయవాడలో గురువారం కలిశారు. జిల్లాలో పార్టీ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారని, బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో చెప్పారని నాయకులు బి.మోహనరావు, సీహెచ్.వెంకటరమణ, పి.రంజిత్ కుమార్, టి.గౌరీశంకరరావు, పి.రవికుమార్ చెప్పారు.

(c) eenadu

ఈనాడు
పోలవరం

అదరహో! అరకు ఉత్సవ్

న్యూస్‌టుడే, అరకులోయ

ఆంధ్రా ఊటీగా పేరుగాంచిన అరకులోయలో గురువారం 'అరకు ఉత్సవ్' ఘనంగా ప్రారంభమైంది. స్థానిక సంప్రదాయాలు, సరికొత్త హంగులు కలగలిసి సందర్శకులను మురిపించాయి. పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తుడుం కొట్టి లాంఛనంగా ఉత్సవాన్ని ప్రారంభించారు. గిరిజన సంప్రదాయాలు, ఆచారాలను బాహ్య ప్రపంచానికి తెలియజేసేలా, జిల్లా పర్యాటకాభివృద్ధికి ఊతమిచ్చేలా నాలుగు రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

■ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 700 మంది కళాకారులు ప్రారంభ వేడుకల్లో ప్రదర్శనలు ఇచ్చారు. కార్నివాల్‌తో ఉత్సవ ప్రాంగణం ఉర్రూతలూగింది. గిరిజన సంప్రదాయ నృత్యం థింసా, తప్పెట గుళ్లు, పులి వేషాలు, వివిధ రూపాల అలంకరణతో ప్రదర్శనలు, భరత నాట్యం, చెక్క భజన, కొమ్ము బూరల నృత్యం, తీన్‌మార్, బిందెల నృత్యంతో ఆహూతులను అలరించారు.

■ ఉత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్కూబా డైవింగ్, జిప్ లైనర్, చిరుధాన్యాలతో ఏర్పాటు చేసిన వంటకాలు, కారవాన్ వాహనాలు, స్టారీ స్కై రూమ్స్ స్టాళ్లని మంత్రులు తిలకించారు. అనంతరం చొంపి గ్రామంలోని హోంస్టేను మంత్రులు సందర్శించారు. అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, పర్యాటకులకు అందుబాటులో ఉన్న వంటకాల వివరాలు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

■ **చిరుధాన్యాలతో అరకు 'కౌనీ':** అరకు ప్రాంతంలో విరివిగా లభించే చిరుధాన్యాలతో 'అరకు కౌనీ' పేరిట వివిధ ఆహార పదార్థాలను సందర్శకులను పరిచయం చేస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ప్రకటించారు. స్థానికంగా లభించే కొర్రలు, సామలు, జొన్నలు, గంట్లు తదితరాలతో తయారు చేసిన వంటకాలను అరకు ప్రాంతంలోని అన్ని హోటళ్లలోనూ పర్యాటకులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. చిరుధాన్యాల ఆహారంతో ఆరోగ్యంతో పాటు గిరిజన వంటలకు డిమాండ్, స్థానిక యువతకి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. చిరుధాన్యాలతో తయారు చేసిన పరమాన్నం, పులిహోరలను మంత్రులు దుర్గేశ్, సంధ్యారాణి రుచి చూశారు.

'అరకు కౌనీ' రుచి చూస్తున్న మంత్రులు

గోదావరి ఘాట్ నుంచి అమ్మవారి ఆలయానికి వేసిన మట్టి రోడ్డు

గండిపోశమ్మ దర్శనానికి ఏర్పాట్లు

దేవీపట్నం, న్యూస్‌టుడే: గోదావరి ఒడ్డున ఉన్న గండిపోశమ్మ వారి దర్శనానికి ఆలయాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతేడాది గోదావరి వరదలు, బ్యాక్‌వాటర్ (వెనుకజలాలు) నేపథ్యంలో ఆరు నెలలకుపైగా అమ్మవారి దర్శనాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం గోదావరిలో నీటి మట్టం తగ్గుముఖం పట్టడంతో మూడు రోజులుగా అమ్మవారి ఆలయ పరిసరాలను సిబ్బంది శుభ్రం చేశారు. భక్తులు స్నానాలు చేసే ఘాట్ నుంచి ఆలయం వరకు రాకపోకలకు వీలుగా మట్టి వేయించారు. బోట్ పాయింట్ నుంచి పర్యాటకులు అమ్మవారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. గోదావరి వరదలకు కొట్టుకువచ్చిన వ్యర్థాలను తొలగించారు. ఆలయానికి వచ్చే భక్తులకు గోదావరి నదీ ప్రాంతంలో ఏవిధమైన ఇబ్బందులు లేకుండా కంచెలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. దండంగి-డి.రావిలంక గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రహదారిపై వరద నీరు తగ్గడంతో మైదాన ప్రాంతాల నుంచి అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు తొలగాయి. త్వరలో అమ్మవారి దర్శనాలను పునఃప్రారంభించనున్నట్లు ఆలయాధికారులు తెలిపారు.

నయనమనోహరం.. నగరోత్సవం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామలో మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి కల్యాణోత్సవంలో రెండో రోజు గురువారం స్వామివార్ల నగరోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం రెండు పల్లకీల్లో మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి, లక్ష్మీసమేత నారాయణస్వామి వార్లను మేళతాళాలతో ఊరేగించారు. సాయంత్రం గరుడ వాహనంపై నగరోత్సవం నయనమనోహరంగా సాగింది. కల్యాణోత్సవాన్ని కనులారా తిలకించిన భక్తులకు రెండో రోజు స్వామివారు ఈ విధంగా ఇళ్ల వద్దనే దర్శనమిస్తారని పండితులు పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో రామచంద్రపురం పట్టణానికి చెందిన రాట్నాల అనూరాధ బృందం చేసిన వీణానాద కచేరీ అలరించింది.

గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

రాని బిల్లులు.. ఇళ్లపై మొక్కలు..

● తొమ్మిదేళ్లుగా నెరవేరని సొంతింటి కల

న్యూస్‌టుడే - మోతుగూడెం

చింతూరు మండలం మోతుగూడెంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో ఇళ్ల నిర్మాణం పూర్తికాక లబ్ధిదారులు సుమారు తొమ్మిదేళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఉన్న ప్రాంతంలో 2016లో అప్పటి తెదేపా ప్రభుత్వం గిరిజన కాలనీలో సుమారు 39 మందికి ఇళ్లు మంజూరు చేసింది. లబ్ధిదారులు సొంతంగా పెట్టుబడి పెట్టుకుని కొంత మేర ఇళ్లు నిర్మించుకున్నారు. అప్పటి వరకు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో నిర్మాణం ముందుకెళ్లలేదు. చాలా ఇళ్లు స్లాబ్ స్థాయికి వచ్చి ఆగిపోయాయి. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వాటిని పట్టించుకోకపోవడంతో సొంత ఇల్లు కల ఇప్పటికీ నేరవేరలేదు. ఎన్టీఆర్ కాలనీలో ఇళ్ల పైన, పునాదుల్లో మొక్కలు మొలిచాయి.

ఐటీడీఏ పీవోకు విన్నవించుకున్నా..

గత ఏడాది మేలో మోతుగూడెం సందర్శనకు వచ్చిన ఐటీడీఏ పీవోను పెసా కమిటీ ఉపాధ్యక్షురాలు మడివి సుశీల, కార్యదర్శి మడివి ఊలయ్య కలిసి గృహ నిర్మాణాలు నిలిచిపోయి లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని విన్నవించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎనిమిది నెలలు గడుస్తున్నా నేటికీ ఎలాంటి పురోగతి లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఐటీడీఏ పీవో స్పందించి ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఎన్టీఆర్ కాలనీలో నిలిచిపోయిన ఇళ్లపై మొక్కలు

ఇంటి నిర్మాణం పూర్తిచేయాలి

తెదేపా ప్రభుత్వం 2016లో ఇల్లు మంజూరు చేసింది. సొంత ఇల్లు సమకూరుతుందని ఎంతో ఆశపడ్డాను. తొమ్మిదేళ్లు గడిచినా నా ఆశ నేరవేరలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చినందున నిధులు మంజూరు చేసి ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేయాలి. **- బంధం బుచ్చమ్మ, గిరిజన కాలనీ, మోతుగూడెం**

నిధులు మంజూరు చేయాలి..

బిల్లులు మంజూరుకాక స్లాబ్ స్థాయిలోనే నిర్మాణం ఆగిపోయింది.. ప్రజాప్రతినిధులు ఎన్టీఆర్ కాలనీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యేలా చూడాలి. **- మడివి చంద్రమ్మ, గిరిజన కాలనీ, మోతుగూడెం**

ఇళ్ల మధ్య మొక్కలు మొలిచాయి..

కాలనీ నిర్మాణ పనులు నిలిచిపోయి తొమ్మిదేళ్లు గడుస్తుండటంతో ఇళ్ల మధ్య మొక్కలు పెరిగిపోతున్నాయి. నిర్మాణాలు శిథిలావస్థకు చేరకముందే ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలి. **- దూబి శేషమ్మ, గిరిజన కాలనీ, మోతుగూడెం**

పర్యాటక అభివృద్ధితో ఆర్థిక ప్రగతి

అరకులోయ పట్టణం: అరకు ఉత్సవం పర్యాటక రంగంలో సరికొత్త శకం. పర్యాటక రంగమే ఈ ప్రాంత ఆర్థిక ప్రగతికి ప్రధాన చోదక శక్తి. ఈ దిశగా ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని **జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్** అన్నారు. పదేళ్ల క్రితం ఈ ప్రాంతంలో 20 నుంచి 25 లక్షల మంది సందర్శకుల సంఖ్య ఉండగా.. ప్రస్తుతం ఈ సంఖ్య 72 లక్షలకు చేరుకుందన్నారు. పర్యాటకుల కోసం 150 హోటళ్లు, రిసార్టుల్లో 3 వేలకు పైగా గదులు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. 680 కుటుంబాలకు శిక్షణ అందించి.. హోంస్టేలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. 17 పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ రూ.100 కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. సందర్శకులకు 'అరకు కౌని' పేరుతో చిరుధాన్యాలతో ఆహార పదార్థాలను అందించే ప్రయత్నం చేయనున్నట్లు చెప్పారు. అరకు పరిసరాల్లో 21 ప్రధాన పర్యాటక ప్రాంతాలున్నాయన్నారు. గత ఏడాది రూ.46 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

బ్రహ్మాండనాయకా.. అభయ ప్రదాయకా..

● కనులపండువగా రథోత్సవం

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీ నృసింహస్వామి రథోత్సవం గురువారం భక్తజన కోలాహలం నడుమ అట్టహాసంగా సాగింది. ఆలయం నుంచి పల్లకిలో తీసుకొచ్చిన స్వామి, అమ్మవార్ల కల్యాణమూర్తులను మధ్యాహ్నం 3.05 గంటలకు రథంపై కొలువుదీర్చి అర్చకులు, వేదపండితులు విశేషార్చనలు చేశారు. స్వర్ణాభరణ అలంకరణలతో శ్రీదేవి, భూదేవిలతో ఆశీనులైన స్వామివారు భక్తులకు అభయ ప్రదానం చేశారు. ఆలయ ఛైర్మన్ కలిదిండి కుమారరామ గోపాలరాజాబహద్దూర్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఆర్డీవో కె.మాధవి, ఎస్పీ రాహుల్‌మీనా, ఉత్సవ సేవా కమిటీ ఛైర్మన్ రమేష్‌రాజు, ఏసీ నాగవరప్రసాద్ కొబ్బరికాయలు కొట్టిన తరువాత భక్తులు ఉత్సాహంతో రథాన్ని లాగుతూ స్వామి దివ్య నామస్మరణలతో పరుగులు తీయించారు.

సాయంత్రం 4.15 గంటలకు స్వామివారి సోదరి అశ్వరూఢాంబిక(గుర్రాలక్కమ్మ) ఆలయం వద్దకు వెళ్లాక అమ్మవారికి సంప్రదాయబద్ధంగా చీర, సారె సమర్పించారు. అక్కడ్నించి తిరిగి బయల్దేరిన రథయాత్ర 5.40 గంటలకు 16 కాళ్ల మండపం వద్దకు చేరుకోవడంతో మనోహర ఘట్టం పరిపూర్ణమైంది. స్థానికంగా ఉన్న సుమారు 65 సత్రాలవారు భక్తులకు భోజన ప్రసాదాలు సమకూర్చారు.

స్వామివారు

రథోత్సవం.. భక్తజన సందోహం

నేటి ఉత్సవాలు

● శుక్రవారం సాయంత్రం 4 గంటలకు గజవాహన సేవ ● 5.30 గంటలకు స్వామివారి ఆలయ శుద్ధి ● రాత్రి 7 గంటలకు అన్నపర్వత మహా నివేదన ● 8 గంటలకు పొన్నవాహన సేవ.

పుష్కరఘాట్‌ల వద్ద పీవో పరిశీలన

ఎటపాక, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు నిర్వహించనున్న నేపథ్యంలో మండలంలోని గుండాల, వెంకటరెడ్డి పేట, నెల్లిపాక పుష్కరఘాట్లను చింతూరు ఐటీడీఏ పీవో శుభంనోక్వాల్ గురువారం పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఘాట్‌లను విస్తరించాలని, సీసీ రోడ్లు నిర్మించాలని స్థానికులు, నాయకులు కోరగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను పీవో ఆదేశించారు. చెన్నంపేట సమీపంలో మోతగడ్డ పుష్కరఘాట్ స్థలాన్ని పరిశీలించారు. త్రిపురపెంటవీడు పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో శివాలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. కాకతీయుల కాలంలో నిర్మించిన ఆలయ విశిష్టతను స్థానికులు, మత్స్యకారులు ఆయనకు వివరించారు. అక్కడ పుష్కరఘాట్ ఏర్పాటు చేయాలని పీవోను కోరగా.. కొత్తగా చెన్నపేట, గొల్లగూడెం పుష్కరఘాట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తొలుత మండల కేంద్రంలోని యువత శిక్షణ కేంద్రం(వైటీసీ)ను సందర్శించి కంప్యూటర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముచ్చటించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి చిన్నారులతో మాట్లాడి, రికార్డులను పరిశీలించారు. మండలంలో ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని కొందరు వైకాపా నాయకులు పీవోకు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో విజయ్‌దత్తు, ఐసీడీఎస్ సీడీపీవో అరుణ, వెలుగు ఏపీఎం భాస్కర్‌రావు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, స్థానిక తెదేపా నాయకులు వల్లభనేని చందు, నలజాల శ్రీకాంత్, మల్లేశ్వరరావు, సతీష్, ఠాగూరు, సునీల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నంపేట వద్ద పుష్కరఘాట్‌ను పరిశీలిస్తున్న పీవో శుభంనోక్వాల్

క్రికెట్ స్టేడియం నిర్మాణంతో అభివృద్ధికి బాటలు

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం సర్పవరం గ్రామంలోని రాజ్యలక్ష్మి సమేత భావనారాయణస్వామి ఆలయం భూములు సుమారు 16.55 ఎకరాలలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం జీవో నెంబర్ 55 విడుదల చేసింది. జిల్లాలో యువతకు క్రీడలతో పాటు సర్పవరం పరిసర ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు తెలిపారు. సర్పవరం గ్రామంలోని భావనారాయణస్వామి ఆలయానికి చెందిన క్రికెట్ స్టేడియానికి కేటాయించిన భూములను గురువారం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు, ఇతర ప్రతినిధుల బృందం పరిశీలించింది. ఆలయ ఈవో రాపాక శ్రీనివాసరావు ఎంపీకి స్వాగతం పలికి భూములను చూపించారు. తలాటం హరీష్, పుల్ల శ్రీరాములు, నిమ్మన సత్యానందం, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

కత్తిపూడి కూడలి.. మృత్యులోగిలి

రెండు హైవేలు కలిసేచోట అధికంగా ప్రమాదాలు

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, శంఖవరం: జిల్లాలో చెన్నై-కోల్‌కతా (ఎన్‌హెచ్-16), కత్తిపూడి-ఒంగోలు (ఎన్‌హెచ్-216) జాతీయ రహదారులు కలిసే కత్తిపూడి కూడలి అంటే అందరికీ హడలే. దాటాలంటే పాదచారులు, వాహనచోదకులకు ఆందోళన తప్పదు. ఎటువైపు నుంచి ఏ వాహనం వచ్చి ఢీ కొడుతుందోనన్న భయం. గత రెండేళ్లలో కత్తిపూడి పరిసరాల్లో 50కు పైగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.

నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి..

విశాఖ, రాజమహేంద్రవరం, కాకినాడ ముఖ్య పట్టణాలకు కత్తిపూడి ప్రధాన కూడలి. ఇక్కడ వాహనాల వేగం 20 కి.మీ మించి ఉండకూడదు. అలాంటి హెచ్చరికలు, సూచికల బోర్డులు కనిపించవు. ఇక్కడ లారీలను నిలిపేందుకు ట్రక్ బే ఉన్నా కూడలికి సమీప వంతెన పక్కన నిలిపేస్తున్నారు. వాటిని ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. గతేడాది జనవరిలో రోడ్డుపై నిలిపిన లారీని కారు ఢీకొని నలుగురు చనిపోయారు. కాకినాడ-అన్నవరం మార్గంలో కత్తిపూడి పైవంతెనలో మలుపు వద్ద ఇసుక పేరుకుని ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు పడిపోతున్నారు. గత రెండేళ్లలో ఈ హైవేపై ప్రమాదాల్లో 15 మంది మృత్యువాత పడగా 40 మందికి పైగా క్షతగాత్రులయ్యారు.

వైద్యానికి దూరాభారం..

కత్తిపూడి వద్ద రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని 15 కి.మీ దూరంలో ఉన్న ప్రత్తిపాడు సీహెచ్‌సీకి తరలించాలి. లేదంటే 35 కి.మీ దాటాక తుని ప్రాంతీయ ఆసుపత్రికి, 37 కి.మీ. లోని కాకినాడ జీజీహెచ్‌కు తీసుకెళ్లాలి. ఈలోగా మార్గం మధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నారు.

ఏం చేయాలంటే..

● కూడలి వద్ద నిత్యం ట్రాఫిక్ పోలీసులు ఉండి వాహనాల రాకపోకలు, వేగ నియంత్రణ చక్కదిద్దాలి.

● ప్రతి పది కి.మీ ఒక వాహనంతో గస్తీ కాయాలి. ఎక్కడైనా హైవేపై వాహనాలు నిలిపితే వెంటనే బయటకు తరలించాలి.

● కూడలి వద్ద, గ్రామాలకు సమీపంలో ఎంత వేగంతో వాహనాలు నడపాలో సైన్ బోర్డులు అవసరం.. రాత్రి వేళల్లో డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు చేయాలి.

● రవాణాశాఖ ఉప కమిషనర్ శ్రీధర్ వద్ద ప్రస్తావించగా హైవేలపై ప్రమాదాల నివారణకు పోలీసు, ఎన్‌హెచ్ అధికారుల సమన్వయంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల ఎంపీ సానా సతీష్‌బాబు తమశాఖకు బ్రీత్ ఎనలైజర్లను అందించారని వాటితో ఇకపై తరచూ పరీక్షలు చేసి మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

జాతీయరహదారిపై కంటైనర్ల బీభత్సం

☛ మలుపు తిరుగుతున్న వాహనాన్ని ఢీకొన్న మరో కంటైనర్
☛ దగ్ధమైన క్యాబిన్లు.. మంటల్లో చోదకుడు సజీవదహనం

శంఖవరం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా కత్తిపూడి జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ప్రమాదంలో ఓ లారీ చోదకుడు సజీవదహనమయ్యాడు. ప్రత్తిపాడు సీఐ సూర్య అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం.. కోల్‌కతా నుంచి చెన్నైలోని తిరువూరుకు కాటన్ వేస్ట్ బండెల్స్ లోడుతో ఓ కంటైనర్ వెళ్తోంది. కత్తిపూడి కూడలి వద్ద భీమవరం నుంచి మూలపేటకు రొయ్యలు తీసుకెళుతున్న మరో కంటైనర్ మలుపు తిరుగుతుండగా ఇది వేగంగా దూసుకువచ్చి డీజిల్ ట్యాంకు వద్ద ఢీకొట్టింది. మంటలు చెలరేగి రెండు క్యాబిన్‌లు పూర్తిగా కాలిపోయాయి. కాటన్ లారీ చోదకుడైన పశ్చిమబెంగాల్ రాష్ట్రం ముషీరాబాద్ జిల్లాలోని పటికాబరి గ్రామానికి చెందిన షేక్ కలాం(43) మంటల్లో కాలిపోయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలు అదుపుచేశారు. ఈ ప్రమాదంలో రహదారి పక్కనే ఉన్న కె.శివాజీకి చెందిన దుకాణం సైతం దగ్ధమైంది. షేక్ కలాంకు భార్య, కుమారుడు ఉన్నారు. మరో కంటైనర్ డ్రైవర్ పరారీలో ఉన్నాడని.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అన్నవరం స్టేషన్ ఎస్సై శ్రీహరిబాబు తెలిపారు.

కూడలిలో మలుపు తిరుగుతున్న లారీ

రెండు లారీలు ఢీకొనడంతో చెలరేగిన మంటలు

శిరస్త్రాణం ధరించిన చోదకులకే ప్రవేశం

● ఆర్ట్స్ కళాశాల పాలకవర్గం నిర్ణయం ● వచ్చేనెల ఒకటి నుంచి అమలు

న్యూస్‌టుడే, దేవీచౌక్ (రాజమహేంద్రవరం)

ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించాలన్న ప్రభుత్వ నిర్ణయం అమలుకు రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పాలకవర్గం సిద్ధమైంది. ఇకపై అధ్యాపకులు, విద్యార్థులు, ఇతరులు ద్విచక్ర వాహనంపై శిరస్త్రాణంతో వస్తేనే లోపలికి అనుమతించనున్నారు. ఈ నిబంధన ఫిబ్రవరి ఒకటి నుంచి అమలు పకడ్బందీగా అమలుచేయాలని నిర్ణయించారు.

పచ్చదనం, పరిశుభ్రతకు..

కళాశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో, పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని పాలకవర్గం తీర్మానించింది. ప్రధాన ద్వారం ద్వారా ప్రవేశించే వాకర్స్, ప్రజలు కాలినడకన లోపలికి రావాల్సి ఉంటుంది. క్యాంటీన్ గేటు ద్వారా ప్రవేశించే వారు వాహనాలను అక్కడి నుంచి సరస్వతి విగ్రహ స్తూపం వరకు నిలిపేందుకు అనుమతి ఉంటుంది. కళాశాల సమయంలో అధ్యాపకులు, విద్యార్థులకు తప్ప ఏ ఇతర వాహనాలకు అనుమతి లేదు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజలు సహకరించి తప్పనిసరిగా పాటించాలని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే కోరారు.

ఆ సమయాల్లోనే అనుమతి..

కళాశాలలోని అథ్లెటిక్ ట్రాక్‌లో క్రీడాకారులకు మాత్రమే అనుమతి ఉంటుంది. వాకర్స్, సాధారణ ప్రజలకు అనుమతి లేదు. ఉదయం 4 నుంచి 8.30 వరకు, సాయంత్రం 5 నుంచి 7.30 వరకు. సెలవు రోజుల్లో ఉదయం ఉదయం 4 నుంచి 11 గంటల వరకు అనుమతి ఉంటుంది.

రెండు, నాలుగు శుక్రవారాలు వెహికల్ ఫ్రీ

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఫిబ్రవరి ఒకటి నుంచి కళాశాలలో వెహికల్ ఫ్రీడేగా నిర్ణయించారు. ప్రతి నెలా రెండు, నాలుగు శుక్రవారాల్లో కళాశాలలోకి సిబ్బందితో సహా ఎటువంటి వాహనాలు అనుమతించరని ప్రిన్సిపల్ రామచంద్ర తెలిపారు. ప్లాస్టిక్ వాడకం, ధూమపానం, మద్యపానం వంటివి కళాశాల ప్రాంగణంలో కఠినంగా నిషేధించామన్నారు. కళాశాలను ప్లాస్టిక్ రహిత గ్రీన్ క్యాంపస్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అభ్యంతరాలు ఉంటే సాయంత్రం 4 నుంచి 6 గంటల లోపు ప్రిన్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

'పది'కి ముందస్తు సన్నద్ధత!

● 9వ తరగతి విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు
● మార్చి 16 నుంచి ప్రారంభం

న్యూస్‌టుడే - రాజవొమ్మంగి

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. వేసవి సెలవులు ముగిసిన తర్వాత పైతరగతి విద్యార్థులకు పాఠాలు బోధించడం ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతోంది. తొమ్మిదో తరగతి విద్యార్థులు చదువులో వెనుకబడుతున్నట్లు గుర్తించిన విద్యాశాఖ ముందుగానే పదో తరగతి పాఠాలు బోధించేలా కొత్త విధానం అమల్లోకి తీసుకురానుంది. ఇకపై 9వ తరగతిలో పదికి సన్నద్ధం చేసేలా ప్రణాళిక రూపొందించారు. పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధనకు ఈ నిర్ణయం దోహదపడనుందని యోచిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో మాదిరిగా ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు అమలుచేసేందుకు చర్యలు చేపడుతున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఉన్నతస్థాయి మార్గదర్శకాలు ఇవ్వనున్నారు.

ఎఫ్ఏ-2 ముగిసిన వెంటనే..

సాధారణంగా సెలవులకు ముందు సమ్మెటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు నిర్వహించి, తర్వాత వేసవి సెలవులు ఇస్తారు. ఈ ఏడాది 9వ తరగతి విద్యార్థులకు మార్చి 2 నుంచి ఎస్ఏ-2 పరీక్షలు ప్రారంభించి 14తో ముగిస్తారు. అనంతరం మార్చి 16 నుంచి వేసవి సెలవుల వరకు బ్రిడ్జి కోర్సు అమలు చేయాలని నిర్ణయించారు. నెలరోజుల పాటు ఈ కోర్సు నిర్వహించనున్నారు. తద్వారా పదో తరగతికి వచ్చేసరికి విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. మిగిలిన తరగతుల వారికి యథాతథంగా ఎస్ఏ-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 17 నుంచి ముందస్తు వార్షిక పరీక్షలు, మార్చి రెండు నుంచి గ్రాండ్ ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు.

ఏం బోధిస్తారంటే..

వేసవి సెలవులు ప్రకటించే రోజు వరకు పదో తరగతి సిలబస్‌లోని ముఖ్యాంశాలు, పరీక్ష విధానం, మాదిరి ప్రశ్నపత్రాలతో అవగాహన కల్పిస్తారు. ముందుగానే పుస్తకాలను అందించడానికి కార్యాచరణ రూపొందిస్తున్నారు. 9వ తరగతి సిలబస్‌ను పూర్తిచేసి బ్రిడ్జి కోర్సుపై దృష్టి సారించనున్నారు.

జిల్లాలో వివరాలు..	
ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు: 115	
తొమ్మిదో తరగతి విద్యార్థులు: 4,896	
బాలురు: 2,309	బాలికలు: 2,587

31న పింఛన్ల పంపిణీ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 31న ఉదయం 7 గంటల నుంచే పింఛన్లు పంపిణీ చేస్తారని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు పేర్కొన్నారు. 6291 మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారులకు రూ 2,58,72,000 ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు.

వై.రామవరం: వై.రామవరం మండలంలోనూ ఈ నెల 31వ తేదీనే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో బాపన్నదొర తెలిపారు. లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని కోరారు.

మీరొస్తారని.. పరిష్కరిస్తారని

నేడు 'హలో లోకేశ్' కార్యక్రమం.. జేఎన్‌టీయూకేలో వసతుల కల్పనపై ఆశలు

ఈనాడు, కాకినాడ

కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ) అంటే ఉన్నత విద్యా సంస్థల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. అదనపు వసతులు, ల్యాబ్‌ల ఏర్పాటులో జాప్యం జరుగుతోంది. 'హలో లోకేశ్' అంటూ జేఎన్‌టీయూకి శుక్రవారం వస్తున్న మంత్రి లోకేశ్ వాటిపై దృష్టి సారించాల్సి ఉంది. వర్సిటీ పూర్వ వైభవానికి సహకారం అందివ్వాలని విద్యార్థులు కోరుతున్నారు.



జేఎన్‌టీయూ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేదిక

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు అవసరం

పది మంది ఆచార్యులు తమతమ కోర్సులకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ల కోసం ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు ప్రతిపాదనలు పంపించారు. రూ.1.5 కోట్ల అంచనాతో 5జీ బియాండ్ 5జీ, రూ.4 కోట్లతో డ్రోన్ టెక్నాలజీ ప్రాజెక్టులున్నాయి. ఆమోదం లభిస్తే చాలు. * జేఎన్‌టీయూలో రూ.కోటితో క్వాంటమ్ కంప్యూటింగ్ ల్యాబ్‌కు ప్రతిపాదించగా ఆమోదం లభించింది. అసంపూర్తిగా ఉన్న వసతి గృహాలు, ఇతర నిర్మాణాలు పూర్తిచేయాల్సి ఉంది.

పర్యటన ఇలా..

మంత్రి లోకేశ్ శుక్రవారం ఉదయం 10.45కు జేఎన్‌టీయూకేకు చేరుకుని హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తారు. విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తారు. 11.30 నుంచి మధ్యాహ్నం 1.15 వరకు 'హలో లోకేశ్' పేరిట మమేకమవుతారు. కోరమాండల్ ఆసుపత్రి ప్రారంభానికి వెళ్తారు. అనంతరం అచ్చంపేట ఏడీబీ రోడ్డులో కాకినాడ గ్రామీణ నియోజకవర్గ తెదేపా శ్రేణులతో సమావేశమవుతారు.

(c) eenadu

కలల కొలువులు వరించిన వేళ

✦ గ్రూప్-2లో విజయం సాధించిన దంపతులు

సాయిప్రశాంత్, సత్యశ్రీహరి

మండపేట, న్యూస్‌టుడే: ఏడడుగులు నడిచి జీవితాన్ని పంచుకోవడమే కాదు ఓ సమున్నత లక్ష్యం పెట్టుకొని తమ కలల కొలువులనూ సాధించారు ఆ దంపతులు. వారే మండపేటకు చెందిన గొడవర్తి సాయిప్రశాంత్, సత్యశ్రీహరిత. తాజా గ్రూప్-2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైలుగా వీరు ఎంపికయ్యారు. ప్రస్తుతం అదే పట్టణంలోని 3, 9 వార్డు సచివాలయాల అడ్మిన్‌లుగా పని చేస్తున్న వీరి గురించి తెలుసుకుంటే..

తల్లిదండ్రుల స్ఫూర్తితో..

సాయిప్రశాంత్ తండ్రి గృహనిర్మాణశాఖలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు. తల్లి శ్రీదేవి తాపేశ్వరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు. సత్యశ్రీహరిత తండ్రి గుణ్ణం సత్యనారాయణ విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాగా తల్లి పద్మనారీమణి ప్రయివేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ప్రశాంత్, హరిత ఇరువురూ బీటెక్ ట్రిపుల్‌ఈ చదివారు. 2019లో వీరిరువురూ పోటీపరీక్షలు రాసి సచివాలయాల అడ్మిన్‌లుగా ఎంపికై విధులు నిర్వర్తిస్తున్నారు. వీరి కుటుంబాలకు ముందునుంచి పరిచయాలు ఉండడంతో 2021లో వివాహం జరిగింది. జీవితంలో మరింత ఉన్నత స్థితికి వెళ్లాలనే లక్ష్యం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 2022లో జిల్లా కోర్టులో ఉద్యోగాలకు పరీక్షలు రాసి ఎంపికయ్యారు. అయితే ఆ ఉద్యోగాల్లో చేరకుండా గ్రూప్-2కు సన్నద్ధమయ్యారు. విధులకు మూడు నెలలు సెలవు పెట్టి అభ్యాసన చేశారు. రోజుకు 15 గంటల పాటు సాధన చేసేవారమన్నారు. సబ్జెక్టుల పరంగా ఒకరికొకరు సూచనలు అందించుకునేవారు. తమ శ్రమకు ఫలితం లభించిందని వారు సంతోషం వ్యక్తంచేశారు.

రంజీ ఆటగాడు.. గ్రూప్స్‌లోనూ మెరిశాడు

శ్రీకాంత్

ఈనాడు, రాజమహేంద్రవరం: కాకినాడకు చెందిన రంజీ క్రికెట్ క్రీడాకారుడు కొరిపల్లి శ్రీకాంత్ గ్రూప్-2లో విజయం సాధించి అబ్కారీ శాఖ ఎస్సైగా కొలువు దక్కించుకున్నాడు. 2013 నుంచి 2018 వరకు రంజీ క్రికెట్ మ్యాచ్‌లలో పాల్గొన్న ఆయన ఓపెనర్ బ్యాట్స్‌మన్‌గా గుర్తింపు పొందాడు. ఆ తరువాత ప్రభుత్వ కొలువు సాధించాలన్న లక్ష్యంతో రెండేళ్ల పాటు దిల్లీ వెళ్లి శిక్షణ తీసుకున్నాడు. పలు దఫాలు విఫలమైనా పట్టుదల వీడలేదు. యూపీఎస్సీ పరీక్షల్లో మెయిన్స్ దాటి ఈనెల 25న మౌఖిక పరీక్షకు హాజరయ్యాడు. ఈ ఫలితాలు ఏప్రిల్‌లో వచ్చే అవకాశం ఉంది. ఇంతలో తాజా గ్రూప్-2 ఫలితాల్లో కొలువూ దక్కింది. తండ్రి రమేష్ కాకినాడ, భీమవరం మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించగా, తల్లి గృహిణి. శ్రీకాంత్ 2013లో బీటెక్, 2016లో ఎంబీఏ పూర్తిచేశారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్స్‌లు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-I (జూనియర్స్)
మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

తితిదే పరిధిలోకి మరో రెండు ఆలయాలు

ఈనాడు, కాకినాడ: తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుని స్వగ్రామం ఏవీ నగరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరాలయాన్ని ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానాల (తితిదే) పరిధిలోకి తీసుకున్నారు. తాజాగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సొంత గ్రామం ఇర్రిపాకలోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి, భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయాలను సైతం తితిదే ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 2014లో ఇర్రిపాకలో ఆలయాలను 4.19 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. వీటికి శాశ్వత సిబ్బంది, నిర్దిష్ట ఆదాయ వనరులు లేకపోవడం, ఏటా ఖర్చులు పెరుగుతుండడంతో నిర్వహణ కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో తితిదే బోర్డు సభ్యుడు, స్థానిక ఎమ్మెల్యే నెహ్రూ ఈ ఆలయాలను తితిదే పరిధిలోకి తీసుకోవాలని కోరగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత అక్టోబర్‌లో బోర్డు సమావేశంలో ఆలయాల విలీన ప్రతిపాదనను ఆమోదించి ప్రభుత్వానికి పంపించగా తాజాగా ఆమోదం లభించింది.

రేపు గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సమావేశం

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సర్వ సభ్య సమావేశాన్ని ఈ నెల 31వ తేదీ ఉదయం 11 గంటలకు కాకినాడలో ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ(సాయిబాబు రాజు) అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి పి.నాగరాజు తెలియజేశారు. సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

వేటూరి పురస్కారం పూర్వజన్మ సుకృతం

శ్యామ్‌ను సన్మానిస్తున్న ప్రముఖులు

తుని: సాహితీపుత్రుడు వేటూరి సుందరరామ్మూర్తి పురస్కారం అందుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని సినీ గేయరచయిత కాసర్ల శ్యామ్ అన్నారు. పట్టణంలోని చిట్టూరీస్ మెట్రో ప్రాంగణంలో సాహితీ పీఠం, శ్రీప్రకాష్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వేటూరి 15వ కవితా పురస్కారం అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. వేటూరి జయంతి రోజున ఆయన పురస్కారం అందుకోవడం, తనకొచ్చిన జాతీయ అవార్డుకన్నా ఎక్కువ అన్నారు. వేటూరిని కలవలేకపోవడం, బాలసుబ్రహ్మణ్యం తాను రాసిన పాటను పాడలేకపోవడం తన జీవితంలో తీరని లోటన్నారు. నేటి తరం పిల్లల్లోను తెలుగు భాష, సాహిత్యంపై ఇష్టం కనిపించడం ఎంతో శుభపరిణామమన్నారు. జన్మనిచ్చిన అమ్మ, పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాల, విద్య నేర్పిన గురువులను మరవకూడదన్నారు. అనంతరం పీఠం అధ్యక్షుడు చక్కా తాతబాబు, కార్యదర్శులు కెఆర్‌జె శర్మ, సీహెచ్ విజయ్‌ప్రకాష్, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఆయనను 150 పుస్తకాలు, జ్ఞాపికలతో సన్మానించారు.

డ్వాక్రా బృందాల పేరిట మోసం : నిందితురాలికి రిమాండ్

టి.నగర్: నకిలీ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి, పిఠాపురం బ్యాంకు ఆఫ్ బరోడా శాఖలో రూ. 9.50 కోట్లు స్వాహా చేసిన ఘటనపై సీబీఐ విచారణ జరిపి నిందితురాలు పెదపాటి చిన్నిని కోర్టులో హాజరుపర్చగా రెండు వారాలు రిమాండ్ విధించారు. రాజమహేంద్రవరం సీఐడీ అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ గురువారం తెలిపిన వివరాలివీ.. పిఠాపురంలో డ్వాక్రా బృందాల పేరిట మోసం చేయగా, డీఆర్‌డీఏ పీడీ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టి నిందితురాలిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

ప్రాణం తీసిన చలిమంట

రాజానగరం: చలిమంట అంటుకుని ఒకరు మృతిచెందిన ఘటన రాజానగరంలో చోటుచేసుకుంది. సీఐ ప్రసన్నవీరయ్య గౌడ్ తెలిపిన వివరాలివీ.. రాజానగరానికి చెందిన సిరిమళ్ల బుల్లి అబ్బాయి(48) బుధవారం ఇంటివద్ద చలిమంట వేసుకున్నారు. దుస్తులకు నిప్పు అంటుకుని శరీరానికి తీవ్రగాయాలయ్యాయి. గురువారం స్థానికులు గుర్తించి 108లో జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందారు. మృతుని సోదరుడు ఏసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతుడు కొన్నేళ్లుగా ఒంటరిగా నివసిస్తున్నారు. ఘటన జరిగినప్పుడు మద్యం తాగినట్లు భావిస్తున్నారు.

కేంద్రకారాగారంలో కొండముచ్చు హల్‌చల్

✦ నలుగురు ఖైదీలపై దాడి ✦ పట్టుకుని అటవీశాఖ అధికారులకు అప్పగింత

రాజానగరం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో గురువారం ఓ కొండముచ్చు హల్‌చల్ చేసింది. వివరాల్లోకి వెళ్తే.. ఓ కొండముచ్చు (లంగూర్).. రాజమహేంద్రవరంలోని పలు ప్రాంతాల్లో పలువురిపై దాడి చేస్తూ.. కేంద్ర కారాగారంలోకి ప్రవేశించింది. అక్కడ ఓ నలుగురు ఖైదీలను గిరి గాయపర్చింది. అక్కడి నుంచి ఓ సెల్‌లోకి ప్రవేశించగా బంధించి, అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎఫ్‌ఆర్వో దావీదురాజు, డీఆర్వో చల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలోని వైల్డ్ లైఫ్ రిస్క్ టీమ్ బోనును తీసుకెళ్లి జైలు సిబ్బంది సహకారంతో బంధించి దివాన్‌చెరువు అటవీ ప్రాంతానికి తీసుకొచ్చి వైల్డ్‌లైఫ్ బయోల్యాబ్‌లో ఉంచారు. దానిని రెండురోజులు పర్యవేక్షించి అనంతరం పాపికొండలు ప్రాంతంలో వదిలేస్తామని అటవీ అధికారులు దావీదురాజు, శ్రీనివాసరావు తెలిపారు. గాయపడిన నలుగురు ఖైదీలకు వెంటనే టీకాలు వేయించామని, ఎలాంటి ప్రమాదం లేదని పోలీసులు తెలిపారు.

జిల్లా ఆర్టీసీకి పురస్కారం

మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డీపీటీవో వై.ఎస్.ఎన్.మూర్తి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: కార్గో పార్శిల్ డోర్‌డెలివరీ మాసోత్సవాల సందర్భంగా అధిక పార్శిళ్లు డోర్ డెలివరీ చేసి రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచినందుకు జిల్లా ఆర్టీసీకి పురస్కారం లభించింది. విజయవాడలోని ఆర్టీసీ హౌస్‌లో బుధవారం రాత్రి ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావు సమక్షంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీవో) వై.ఎస్.ఎన్.మూర్తి ఈ అవార్డును అందుకున్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ గత డిసెంబరు 20 నుంచి ఈ నెల 19 వరకు నెల రోజుల వ్యవధిలో కార్గో పార్శిల్ డోర్‌డెలివరీలు జరగడానికి ముఖ్యకారకులైన ఆర్టీసీ సిబ్బందికి, పార్శిల్ సేవల వినియోగదారులకు ధన్యవాదాలు తెలిపారు.

పూలరైతుల ఆవేదన.. అధికారులు తీర్చేనా..?

డంపింగ్‌యార్డు లేక పేరుకుపోతున్న వ్యర్థాలు

కడియం(మోరంపూడి), న్యూస్‌టుడే: కడియపులంక పూలమార్కెట్‌కు జాతీయస్థాయిలో పేరుగాంచింది. అంతరాష్ట్ర మార్కెట్‌గా అభివృద్ధి చెందింది. పూల ధరలు బాగుంటే రైతులకు చెప్పలేని ఆనందం, లేదంటే వారికి నష్టాలు తప్పవు. స్థానికంగా పూల పంటల సాగు తగ్గితే వేరే జిల్లాలు, రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటారు. రోజూ టన్నుల్లో వివిధ రకాల పూలు వస్తాయి. కొన్ని రకాలు విక్రయాలు జరగ్గా, మరికొన్ని సరిగా జరగవు. దాంతో మిగిలిపోయిన విరుల వ్యర్థాలు పరిసరాలు, గోదావరి కాలువలో పడేస్తున్నారు. గుట్టల కొద్ది పేరుకుపోయి నేడు పెద్ద సమస్యగా మారింది. కొనుగోలుకు రోజూ వేలల్లో వస్తారు. అలాంటి చోట ఆరోగ్యకర వాతావరణం లేకపోవడం గమనార్హం.

కాలువ గట్టుపై ఇటీవల గుట్టలుగా పూలు

రోజూ టన్ను వరకు పూల వ్యర్థాలు..

పండగలు, ముహూర్తాలు ఉన్న సమయాల్లో కొనుగోళ్లు బాగానే ఉంటాయి. లేని సమయంలో రోజూ అర టన్ను నుంచి టన్ను వరకు పూల వ్యర్థాలు పోగవుతాయి. ఆయా వ్యాపారులంతా వాటిని తీసుకొచ్చి అక్కడే పడేస్తారు. నిత్యం పేరుకుపోవడంతో తీవ్ర సమస్యగా మారింది. స్థానికంగా డంపింగ్ యార్డ్ సదుపాయం కల్పించాలని ఎప్పటి నుంచో అడుగుతున్నారు. మార్కెట్ కమిటీ తరపున కలెక్టర్, జిల్లా అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చారు. అయినా ఆశించిన మేర ఫలితాలు రాలేదు.

చూసి వెళ్లారంతే..

కడియపులంక పూలమార్కెట్ వర్తకులు, పూలరైతుల ఆవేదనను పరిగణలోకి తీసుకున్న జిల్లా ఉన్నతాధికారుల రెండు నెలల క్రితం క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను డంపింగ్ యార్డు నిర్మాణం కోసం చూపించాం. స్థానిక రెవెన్యూ అధికారులు సర్వే చేసి నివేదికను అందించాలని కోరారు. నాటి నుంచి నేటి వరకు ఆ సర్వే జరగలేదు. కడియం తహసీల్దారును సైతం పలుమార్లు కలిసేందుకు వెళ్లినా ఆయన అందుబాటులో లేరు. దాంతో సమస్య తీరలేదు.

- నాగులపల్లి వీరబాబు, కడియపులంక పూలమార్కెట్ అధ్యక్షుడు

పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధికి భూసేకరణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) ఏర్పాటు కోసం పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ భూములు అందుబాటులో లేనిచోట ప్రైవేటు భూముల సేకరణకు తగు చర్యలు చేపడుతున్నట్లు ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై.మేఘాస్వరూప్ తెలిపారు. గురువారం సాయంత్రం అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై సమీక్షించగా జిల్లా కలెక్టరేట్ వీసీ మందిరం నుంచి ఇన్‌ఛార్జి కలెక్టర్‌తోపాటు డీఆర్వో సీతారామమూర్తి, సీపీవో అప్పలకొండ, జిల్లా సర్వే అధికారి లక్ష్మీనారాయణ, డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు, ఇతర శాఖల అధికారుల పాల్గొన్నారు. అనంతరం ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఆయా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సిబ్బంది చేపడుతున్న కుటుంబాల సర్వే వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 6,39,919 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 50,593 కుటుంబాల సర్వే పూర్తయిందన్నారు. పీ-4 కార్యక్రమం కింద జిల్లాలో 67,801 బంగారు కుటుంబాలను గుర్తించామని, ఇప్పటి వరకు 27,322 కుటుంబాలకు 2,699 మంది మార్గదర్శులను మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు.

నిధుల దుర్వినియోగంపై కార్యదర్శి సస్పెండ్

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి పంచాయతీ కార్యదర్శి నిట్టా రవి కిషోర్ రికార్డులు సరిగా నమోదు చేయకపోవడంతో విధుల నుంచి తొలగిస్తూ పంచాయతీ రాజ్ కమిషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో సీహెచ్.నాగార్జునరావు తెలిపారు. పంచాయతీ జనరల్ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.68.79 లక్షలకు సంబంధించి ఎటువంటి బిల్లు పుస్తకాలు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

'కల్తీ నెయ్యి భాగస్వాములను శిక్షించాలి'

తెదేపా జిల్లా అధ్యక్షుడు బీవీఆర్ ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ

కోరుకొండ, న్యూస్‌టుడే: తిరుమల వేంకటేశ్వరుని లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఘటనకు పాల్పడిన ప్రతీ ఒక్కరినీ శిక్షించాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు బీవీఆర్ చౌదరి డిమాండ్ చేశారు. కల్తీ నెయ్యి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ స్థానిక లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో శుద్ధీకరణ కార్యక్రమం చేపట్టారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారి చిత్రపటం పట్టుకుని పార్టీ శ్రేణులతో కలిసి గిరిప్రదక్షిణ చేశారు. బీవీఆర్ మాట్లాడుతూ కల్తీ నెయ్యిలో భాగస్వాములు అయిన ప్రతీఒక్కరిపైనా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కంటే కేశవరావు, పుప్పాల వెంకటరత్నం, మార్ని రాము, మార్ని బుజ్జి, కోర్పు బుజ్జి, చిట్టిబాబు, పద్దరాజు, సామ్యూల్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో మీడియాపాత్ర కీలకం

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా నిలిచి సమస్యలు వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై.మేఘాస్వరూప్ అన్నారు. కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన గురువారం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ అజెండా, మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు-2025కు సంబంధించిన ముఖ్యాంశాలను జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి, కమిటీ కన్వీనర్ కె.లక్ష్మీనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో అర్హత కలిగిన పాత్రికేయులు 273 మందికి అక్రిడిటేషన్ల మంజూరుకు కమిటీ తొలి సమావేశంలో ఆమోదం తెలిపారు. మొదటి జాబితాలో లేని జర్నలిస్టుల దరఖాస్తులను కూడా సమగ్రంగా పరిశీలించి అర్హత కలిగిన వారికి తదుపరి కమిటీ సమావేశాల్లో అక్రిడిటేషన్లు మంజూరు చేసే విధంగా అవసరమైన చర్యలు చేపడతామని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎల్.చెంచిరెడ్డి, ఆర్టీసీ డీపీటీవో వై.ఎస్.ఎన్.మూర్తి, సహాయ కార్మిక కమిషనర్ బి.ఎస్.ఎం.వలి, డివిజనల్ పీఆర్వో ఎం.లక్ష్మణాచార్యులు, ఇతర అధికారులు, డీఎంసీ మీడియా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 1049 మంది హాజరు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు గురువారం జిల్లాలోని 9 కేంద్రాల్లో జరిగాయి. మొత్తం 1189 మంది విద్యార్థులకుగాను 1049 హాజరయ్యారు. 140 మంది గైర్హాజరయ్యారని ఆర్ఐఓ ఐ.శారద ఒక ప్రకటనలో తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)	19,000
పాతకాయ: గండేరా	32,500
గటగట	30,000
కొత్తకాయ: గండేరా	30,500
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	143-00
రిటైల్ లైవ్	170-00
డ్రెస్డ్	247-00
స్కిన్‌లెస్	281-00

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
మహీంద్రా బొలెరో అమ్మకం
BS4 పవర్ ప్లస్, 2016-1, 2017-1 మోడల్ జీపులు, ఇన్సూరెన్స్‌తో పాటు మంచి కండీషన్‌లో ఉన్నవి అమ్మకం.
సెల్: 80085 77055

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

REAL ESTATE
FLAT FOR SALE
RAJAMAHENDRAVARAM CITY
రాజమండ్రి, A.V.అప్పారావు రోడ్, హోతా అపార్ట్‌మెంట్ నందు 4th ఫ్లోర్, 1300 sft.తో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Cont: 98851 82137.

EENADU for Advertisement Contact: 8008597607

PLOT FOR SALE
GENERAL
556 Sq.yds plot for sale in Chollangi- 4km from Kakindada. right off KKD-YNM road. Call: 8121027798. No brokers
INDUSTRIAL PLOTS available for sale at APIIC Industrial Estate, Dowlaiswaram, East Godavari District. Contact: 96766 11234.
RJY, గాడాలఎయిర్‌పోర్ట్, మెయిన్ రోడ్ నుండి 3వ స్థలం E/W పేసింగ్‌తో 106గ॥, 210గ॥ DTCP స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. Note: IT returns, శాలరీ స్లిప్స్ అక్కర్లేదు. ✆ 79812 81359, 89190 84655

JOBS
WANTED following Persons for Hospital, Rjy. 1.Gynaecologist MD/ DGO, 2. Nurses: B.Sc Nursing/ GNM/ ANM, 3. Receptionist, 4.Branch incharge MBAor degree having exp in Medical field, 5.PRO, 6.Comp. Operator: having full computer knowledge send resume whatsapp to 7674999906/08
తణుకు- లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూం)లో పని చేయుటకు లేడీ క్యాషియర్, సేల్స్ టెలికాలర్, సర్వీస్ టెలికాలర్ కావలెను. కాంటాక్ట్ సెల్: 96667 14613.
వంటమనుషులు(ఆడ), వాచ్‌మెన్ ఫ్యామిలీ పనిచేయుటకు కావలెను. వసతి కలదు. జయశ్రీ గార్డెన్స్, ఏవీఏ రోడ్, రాజమండ్రి, ✆ 7095223216, 9494158858.
కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రిప్యూటెడ్ మేట్రిమోనియల్ కన్సల్టెన్సీ రాజమండ్రి బ్రాంచి కొరకు. ఫోన్: 9959982229.
RJY, దేవీచౌక్ శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవంగల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 99898 76799

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-15 పై
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న సీఐ సూర్యమోహనరావు

రంపచోడవరం, న్యూస్టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర ఎలైట్ ఏంటీ - నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈఏజీఎల్ఈ - ఈగల్) సీఐలు సూర్యమోహనరావు, వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఈగల్' ఆధ్వర్యంలో 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ గంజాయి తరలింపు, వినియోగానికి యువత దూరంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రిన్సిపల్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ పీవో వెంకటేశ్, ఎస్సై నరేష్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మేసిన పొగమంచు

మారేడుమిల్లి, న్యూస్టుడే: మారేడుమిల్లిలో గురువారం తెల్లవారు జాము నుంచే పొగమంచు దట్టంగా కమ్మేసింది. ఉదయం ఎనిమిది గంటలైనా ఎండ ఛాయలు కనిపించలేదు. ప్రజలు బయటకు వచ్చేందుకు ఇబ్బంది పడ్డారు. మంచు కారణంగా వాహనాల లైట్ల వెలుగుల్లోనే వాహనదారులు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వృద్ధులు, పిల్లల చలికి వణికిపోయారు.

రైతులకు విశిష్ట సంఖ్య

రైతులతో నిర్వహించిన సమావేశంలో ఏడీఏ

చింతూరు, న్యూస్టుడే: ఆధార్ తరహాలో రైతులకు విశిష్ట సంఖ్యను ఇచ్చేందుకు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ ఏడీఏ రామ్మోహనరావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని పేగ గ్రామంలో రైతులకు దీనిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏపీ రైతు రిజిస్ట్రేషన్ నెంబర్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అమలు చేస్తున్న పథకాలను పొందేందుకు ఈ సంఖ్య ఉండాలని సూచించారు. మండలంలో 3063 మంది రైతులుండగా 1859 మంది నమోదు చేసుకుని ఇప్పటికే నెంబరును పొందారని తెలిపారు. మిగిలిన వారు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. రబీ పంట నమోదు ప్రక్రియ చేపట్టామని.. ఈ-పంట కింద నమోదు వివరాలు రైతుల ఫోన్‌లకు ఎస్ఎంఎస్ రూపంలో వస్తాయని.. వివరాలు సరిపోకపోతే రిజక్ట్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యవసాయ అధికారి రత్నప్రభ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045 దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: డొక్కా వీధిలో కరెంటు స్తంభం వేసి.. తీగలు ఏర్పాటు చేయలేదు.
- వెంకటేష్, వై.రామవరం

సమాధానం: విద్యుత్తు సప్లై అందేలా చర్యలు తీసుకుంటాం. - కె.అబ్బాయి దొర, ట్రాన్స్‌కో, ఏఈ
– న్యూస్‌టుడే, వై.రామవరం

సమస్య: మారేడుమిల్లి మండలంలోని సున్నంపాడు వద్ద ఉన్న రామన్నవలస కూడలిలో ప్రమాదాలు జరుగుతున్నాయి.
– పొడియం కన్నపుదొర, సున్నంపాడు

సమాధానం: రక్షణ చర్యలు చేపడతాం.
– ప్రదీప్, ఏఈ, ర.భ.శాఖ, మారేడుమిల్లి
– న్యూస్‌టుడే, మారేడుమిల్లి

సమస్య: కూనవరం, టేకులబోరు ప్రధాన రహదారిపై ఉన్న గుంతలు కారణంగా పలువురు ప్రమాదాలబారిన పడుతున్నారు.
– మారపాక శ్రీనివాసరావు, కూనవరం

సమాధానం: గుంతలను పూడ్చేందుకు చర్యలు చేపడతాం.
- మల్లంపల్లి హేమంత్, సర్పంచి
– న్యూస్‌టుడే, కూనవరం

దస్తూరి.. 'పది'ంతలు ఫలితాలు

న్యూస్‌టుడే, ఎటపాక

పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు చేతిరాత కీలకం. అందమైన అక్షరాలతో జవాబులు రాస్తే మంచి మార్కులు పడతాయి. విద్యార్థులు ఏడాది పొడవునా చదివినా ఫలితం మాత్రం పరీక్ష రాసే ఆ రెండున్నర గంటలపైనే ఆధారపడి ఉంటుంది. మార్చి 16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో ఒత్తిడికి గురికాకుండా చక్కటి దస్తూరితో రాస్తే మంచి మార్కులు సంపాదించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది పోలవరం జిల్లా వ్యాప్తంగా ఉన్న 115 ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు 4,332 మంది పరీక్షలు రాయనున్నారు.

ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు

ఇలా చేయాలి..

✦ జవాబు సూటిగా, అక్షరాలు పొందికగా ఉంటే పత్రాన్ని దిద్దే ఉపాధ్యాయులు అదనపు మార్కులు వేసే అవకాశం ఉంటుంది.

✦ ప్రతిరోజు కొద్దిసేపు రాతపై సాధన చేస్తే పరీక్షల్లో ఆందోళన లేకుండా సాఫీగా రాయవచ్చు.

✦ జవాబులు రాసేటప్పుడు ప్యాడ్‌పై వాలిపోకుండా సాధ్యమైనంత వరకు సక్రమంగా కూర్చుని రాయడం మంచిది.

✦ కొట్టివేతలు లేకుండా అక్షరాలు గుండ్రంగా రాయాలి. కొట్టివేయాల్సి వచ్చినప్పుడు చిన్న గీత పెడితే సరిపోతుంది.

✦ శీర్షికలు, ఉపశీర్షికల ఆవశ్యకతను గుర్తిస్తూ ముఖ్యమైన అంశాల కింద గీతలు ఉపయోగించాలి.

✦ సైన్స్ పరీక్షలకైతే చేతి రాతతోపాటు ఆకట్టుకునేలా చిత్రపటాలు వేయాలి.

✦ ఒక పేజీకి పదహారు నుంచి ఇరవై పంక్తులు మించకూడదు.

✦ సమయపాలన పాటిస్తూ ఒత్తిడికి గురికాకుండా సమాధానాలు రాయాలి.

పట్టు సాధించాలి..

మంచి ఫలితాల సాధనకు పాఠ్యాంశాల పునశ్చరణతోపాటు గుండ్రని చేతి రాతపై పట్టు సాధించాలి. తద్వారా ఎక్కువ మార్కులు సాధించవచ్చు.

- లక్ష్మీనారాయణ, ఎంఈవో, ఎటపాక

అక్షర దోషాలు ఉండకూడదు

పాఠ్యాంశాలు చక్కగా చదివి ప్రశ్నకు తగిన సమాధానం స్పష్టంగా రాయాలి. అక్షర దోషాలు లేకుండా వాక్యాల మధ్య నిడివితో గుండ్రంగా రాసేలా సాధన చేయాలి. చేతి రాత బాగుంటేనే మంచి ఫలితాలు పొందేందుకు అవకాశం ఉంటుంది.

- రాజులు, ఎంఈవో2, ఎటపాక

సిబ్బంది అందుబాటులో ఉండాలి

వై.రామవరం, న్యూస్టుడే: సచివాలయ సిబ్బంది విధులు హాజరు కావడం లేదని ప్రజాప్రతినిధులు, స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో అధికారులు స్పందించారు. వరుసగా సచివాలయాల తనిఖీలు చేపడుతున్నారు. గురువారం పి.ఎర్రగొండ సచివాలయాన్ని ఎంపీడీవో బాపన్నదొర తనిఖీ చేశారు. సిబ్బంది విధులను ఆరా తీశారు. ప్రతి ఒక్క ఉద్యోగి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. యూనిఫైడ్ కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని సూచించారు.

అంబులెన్స్‌లో ప్రసవం

చింతూరు, ఎటపాక, న్యూస్టుడే: నెలలు నిండని గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తుండగా అంబులెన్స్‌లోనే ప్రసవించిన ఘటన గురువారం చోటుచేసుకుంది. అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల మేరకు.. చింతూరు మండలం చౌలూరు గ్రామానికి చెందిన పొడియం అను ఏడు నెలల గర్భిణి. పొత్తికడుపు నొప్పి రావడంతో భర్త కన్నారావు చింతూరు సీహెచ్‌సీకి తీసుకువచ్చారు. డాక్టర్లు పరిశీలించి మెరుగైన వైద్యానికి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లమని రిఫర్ చేయడంతో అంబులెన్స్‌లో తరలిస్తుండగా.. మార్గమధ్య నెల్లిపాక సమీపంలో నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్‌ను పక్కకు ఆపి ఈఎంటీ ప్రతాప్, ఆశా వర్కర్ సుబ్బమ్మ సహాయంతో ప్రసవం చేశారు. ఆడ శిశువుకు జన్మ నిచ్చినట్లు తెలిపారు. శిశువు బరువు తక్కువగా ఉండడంతో ఐసీయూలో ఉంచినట్లు పేర్కొన్నారు.

శుభ్రం చేశారు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి-గుర్తేడు రహదారిలోని ఆకుమామిడికోట సమీపంలో సంగువ వాగు వంతెనపై ప్రమాదకరంగా ఉన్న రాళ్లు, మట్టి కుప్పలను గురువారం తొలగించారు. వంతెనపై మెటల్ వేసి వదిలేయడంతో గుడిస, చావడికోట పర్యాటక ప్రదేశాలకు రాత్రి వేళల్లో వెళ్లే పర్యాటకులు ప్రమాదాలకు గురయ్యేవారు. ఈ నేపథ్యంలో 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి రోడ్లు, భవనాల శాఖ అధికారులు స్పందించారు. వంతెన శుభ్రం చేసే పనులు చేపట్టారు. దీంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

ఈనాడు కథనానికి స్పందన

పాండవుల తీర్థం ప్రారంభం

గోకవరం, న్యూస్టుడే: రంపయర్రంపాలెం గ్రామంలోని పాండవులమెట్ట వద్ద గురువారం పాండవుల తీర్థం ప్రారంభమైంది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కొండపై ఎంతో భక్తి శ్రద్ధలతో పాలను పొంగించి పూజలు నిర్వహించారు. అయిదు రోజులు పాటు జరిగే ఈ తీర్థానికి వచ్చే భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

2న లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల ఏర్పాట్లపై సమావేశం

కోరుకొండ, న్యూస్టుడే: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాల(కోరుకొండ తీర్థం) ఏర్పాట్లపై వచ్చేనెల 2వ తేదీన సమన్వయ కమిటీ సమావేశం జరుగుతుందని అన్నవరం దేవస్థానం ఈవో వి.త్రినాధరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధ్యక్షతన జరిగే సమావేశంలో దేవస్థానం అన్ని విభాగాల అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావలసిందిగా కోరారు.

ఘనంగా భీష్మ ఏకాదశి

● **రాజవొమ్మంగి:** శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు నైవేద్యాలు సమర్పించారు. కమిటీ సభ్యులు ప్రసాద వితరణ చేశారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి

కోలాట బృంద సభ్యులతో గ్రామస్థులు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జడ్డంగి వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. కుప్పిలి లక్ష్మీ ఆధ్వర్యంలో విద్యార్థినిలు కోలాట నృత్య ప్రదర్శన చేశారు. సింగిరెడ్డి మల్లికార్జున రావు, నక్కా గోవిందు ఆధ్వర్యంలో భజనలు జరిగాయి. మాజీ సొసైటీ ఛైర్మన్, తెదేపా నాయకుడు గణజాల తాతారావు కోలాట బృంద సభ్యులకు బహుమతులు అందజేశారు. అన్న సమారాధన జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు తాతారావు, వీరబాబు, మణికంఠ, గంగాధర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరంలోని పారాయణం చేస్తున్న మహిళలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక నారాయణ గిరిపై కొలువైన వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకులు అద్దంకి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాధా గణేష్ సత్సంగ్, ధర్మ ప్రచార భక్త మండలి సభ్యులు విష్ణు సహస్ర, గోవింద, లలితా సహస్ర నామాల పారాయణం చేసినట్లు ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వెంకటరామారెడ్డి తెలిపారు.

విద్యుదాఘాతంతో ముగ్గురికి గాయాలు

మోతుగూడెం, న్యూస్టుడే: లోయరు సీలేరు ప్రాజెక్టు పొల్లూరు జలవిద్యుత్తు కేంద్రం పరిసరాల్లో పెరిగిపోయిన తుప్పలను నిచ్చెన వేసుకొని తొలగిస్తున్న ముగ్గురు గుత్తేదారు కార్మికులు విద్యుత్తు షాక్‌కు గురై స్వల్ప గాయాల పాలయ్యారు. ఈ ఘటన గురువారం సాయంత్రం జరిగింది. ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. తుప్పలను తొలగిస్తున్న క్రమంలో నిచ్చెన జారి 220 కేవీ లైనుకు దగ్గరగా వెళ్లింది. రివర్స్ విద్యుత్తు సరఫరా రావడంతో పొల్లూరు, మోతుగూడెం గ్రామాలకు చెందిన రవి, నానాజీ, లక్ష్మణ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వీరికి మోతుగూడెం ఏపీ జెన్‌కో ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యంనకు జెన్‌కో అంబులెన్స్‌లో భద్రాచలం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

మాట్లాడుతున్న వ్యవసాయశాఖ అధికారులు

దేవీపట్నం, న్యూస్టుడే: మండలంలోని శరభవరంలో గురువారం 'ఆత్మ' సౌజన్యంతో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. పంటల్లో పోషక యాజమాన్య పద్ధతులు, తదితర వాటి గురించి రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేయడంతో నాణ్యమైన ఉత్పత్తులను ప్రజలకు అందించవచ్చని తెలిపారు. అనంతరం వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న పథకాలను రైతులకు వివరించారు.

అద్వితీయ ఘట్టం

సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద భక్తుల రద్దీ

తెలంగాణలోని మేడారం మహా జాతరలో ప్రధాన ఘట్టమైన సమ్మక్క ఆగమనంతో జనమంతా భక్తిభావంతో పులకించిపోయారు. అమ్మ రాకతో గద్దెలు నిండుగా మారి.. ఆధ్యాత్మిక శోభను సంతరించుకొన్నాయి. భక్తులు ఎత్తు బంగారం మొక్కులను చెల్లించుకున్నారు. సమ్మక్క-సారలమ్మలను దర్శించుకొనేందుకు గురువారం లక్షలాదిగా తరలివచ్చారు. మేడారంలోని వీధులు కనుచూపు మేర జనంతో కిక్కిరిసాయి. ఆర్టీసీ ప్రాంగణం, ప్రైవేటు వాహనాల పార్కింగ్ స్థలాలు నిండుగా కనిపించాయి. జంపన్నవాగు తీరం జనసంద్రంగా మారింది. జల్లు స్నానాలతో వాగు పుష్కరిణిని తలపించింది. రద్దీ నేపథ్యంలో అన్నిశాఖల అధికారులు తగిన విధంగా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేశారు.

–ఈనాడు, మేడారం

చిలకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకొస్తున్న పూజారులు

వన దేవతల సన్నిధిలో..

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తులాభారం

ఇలవేల్పులతో ఆదివాసీలు

ఒడిబియ్యంతో వస్తున్న మహిళలు

గుడారాలతో నిండిన మేడారం పరిసరాలు

శివసత్తుల భక్తి పారవశ్యం

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

లక్ష్మీకుమారి దంపతులను సత్కరిస్తున్న సీడీపీవో, సూపర్‌వైజర్లు

వరరామచంద్రాపురం, న్యూస్టుడే: ఉద్యోగులు నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని కూనవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పీవో మల్లిక అన్నారు. గణతంత్ర వేడుకల్లో ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న రేఖపల్లిలోని వడ్డిగూడెం-1 అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తున్న పులి లక్ష్మీకుమారిని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పీవో మాట్లాడారు. అంకితభావంతో పనిచేయడంతోనే గుర్తింపు లభించిందని.. ప్రతి ఒక్కరూ విధుల్లో పోటీపడాలని సూచించారు. అనంతరం లక్ష్మీకుమారి దంపతులకు సీడీపీవో బృందం సన్మానించింది. నూతన వస్త్రాలు, మిఠాయి అందించింది. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నయోమి రాణి, పద్మావతి, వనజాక్షి కూనవరం, వీఆర్‌పురం, సెక్టార్ల కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

అడ్డతీగల, న్యూస్టుడే: కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకురాలు బి.నిర్మల పిలుపునిచ్చారు. స్థానిక తాపీమేస్త్రీ సంఘ ఆధ్వర్యంలో సీఐటీయూ కోకన్వీనర్ సురేష్ అధ్యక్షతన జరిగిన మండల విస్తృత సమావేశానికి జిల్లా సహాయ కార్యదర్శి రామరాజుతో కలసి ఆమె ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కార్మికుల హక్కులకు భంగం కలిగించే లేబరు కోడ్‌లు రద్దు చేయాలని.. రవాణా రంగంలో చలానాలు, టోల్‌గేట్, ఫిట్‌నెస్ ఛార్జీలు తగ్గించాలని.. కనీసం వేతనాలు చెల్లించాలని.. ఇటువంటి పలు ప్రధాన డిమాండ్లతో చేపట్టనున్న సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, మిడ్డే మీల్స్, వీవోఏలు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా నాయకురాలు నిర్మల, తదితరులు

గిరిజన పురోహితునికి నివాళి

నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి

గంగవరం, న్యూస్టుడే: మర్రిపాలెం గ్రామ గిరిజన పురోహితుడు పల్లాల ఈశ్వరరెడ్డి ఇటీవల మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, భాజపా రాష్ట్ర కోశాధికారి కుంజం సత్యనారాయణమ్మ, పలువురు కూటమి నాయకులు గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల తెదేపా అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి సోదరుడైన ఈశ్వరరెడ్డి తిరుపతిలో పౌరోహిత్యం అభ్యసించి ఏజన్సీలోని దేవాలయాల్లో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. గంగవరం మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల, ప్రభ, చక్రవర్తి, కాటమరెడ్డి, అబ్బాయి రెడ్డి, లింగంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

రాజవొమ్మంగి, న్యూస్టుడే: సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జడ్డంగి ఎస్సై చినబాబు సూచించారు. అమీనాబాద్ కాలనీలో గురువారం సైబర్ నేరాల అప్రమత్తతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉచితంగా ల్యాప్‌టాప్‌లు, ఫోన్లు, పారితోషకాలు, ఉపకార వేతనాలు చెల్లిస్తామని ఫోన్లకు వస్తున్న సందేశాలను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఫోన్ కాల్స్, మెస్సేజ్‌లు ద్వారా ఓటీపీ, ఏటీఎం వివరాలు అడగటం, నకిలీ లింకులు పంపి, బ్యాంకు ఖాతాల నుంచి నగదు దోచుకోవడం వంటి కార్యకలాపాలకు సైబర్ మోసగాళ్లు పాల్పడుతున్నారని వివరించారు. బ్యాంక్ నుంచి, పోలీసులమని చెప్పి ఫోన్ చేస్తే నమ్మొద్దన్నారు. సైబర్ నేరం జరిగితే 1930 కాల్ చేయాలన్నారు.

స్థానికులతో ఎస్సై చినబాబు

(c) eenadu

జేజేఎం పనుల్లో వేగం పెంచాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా చేసేందుకు పైపులైన్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం జిల్లా తాగునీరు-పారిశుద్ధ్య మిషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైతే క్షేత్రస్థాయిలో సంయుక్త పరిశీలన చేపట్టాలని సూచించారు. ఈ దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వారం రోజుల్లో పురోగతిని తెలియజేయాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్, జలవనరులు, విద్యుత్తు, రహదారులు, భవనాలశాఖల ఎస్ఈలు అశోక్, వరలక్ష్మి, కట్టా వెంకటేశ్వర్లు, రవినాయక్, జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంజినీరింగ్‌లో అడుగుపెట్టినప్పటి నుంచే కసరత్తు చేస్తేనే గానీ కొలువులు దక్కడంలేదు. నాలుగేళ్లపాటు శ్రమించినవారే ప్రాంగణ ఎంపికల్లో అవకాశాలు దక్కించుకుంటున్నారు. క్రమపద్ధతిలో సన్నద్ధమైతే అది ఏమంత కష్టం కాదని నిపుణులు చెబుతున్నారు. - ఈనాడు, ఒంగోలు

కొలువు అంత సులువు కాదు!

● ఇంజినీరింగ్ తొలి ఏడాది నుంచి కసరత్తు అవసరం ● ఉద్యోగాలు దక్కుతుంది వారికే..

కంప్యూటర్ శిక్షణలో విద్యార్థులు

ప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో ఉద్యోగాల సంఖ్య తగ్గి పోటీ ఎక్కువైంది. కొలువులకు పోటీ తీవ్రంగా ఉండడంతో వడబోత ఎక్కువైంది. ఇటీవల జిల్లాలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో చివరి ఏడాది విద్యార్థులు కొద్ది మందే అవకాశాలు దక్కించుకున్నారు. అన్నింటా నైపుణ్యం ఉన్నవారినే ఉద్యోగాలు వరించాయి. రీజనింగ్, ఆప్టిట్యూడ్, లాజికల్ థింకింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, సీ, జావా, పైథాన్‌తో పాటు ఇతర కోర్సుల్లో పట్టు సాధించినవారే ఇంటర్వ్యూ సులువుగా ఎదుర్కొన్నారు. ఇంజినీరింగ్ తొలి ఏడాది నుంచి ఒక్కొక్కటిగా నేర్చుకుంటూ పట్టు పెంచుకుని చివరి ఏడాది ఇంటర్వ్యూ ఎలా ఎదుర్కోవాలో సన్నద్ధమై అనుకున్న లక్ష్యాన్ని సాధించారు.

అదనపు నైపుణ్యాలుంటేనే: విద్యార్థులకు ఇంజినీరింగ్ సిలబస్‌తో పాటు రోజు రెండు గంటల పాటు నైపుణ్యాలు పెంచుకునేవిధంగా శిక్షణ ఇస్తున్నారు. నిపుణుల ద్వారా ఆన్‌లైన్ శిక్షణ పొందుతున్నారు. కళాశాలల్లో జరిగే సెమినార్‌ల్లో నిపుణుల పాఠాలు వింటున్నారు. ఇంటర్న్‌షిప్‌లు చేయడంతోపాటు వివిధ సంస్థలు అందించే కంప్యూటర్ కోర్సులు అభ్యసిస్తున్నారు. ఉద్యోగ దరఖాస్తులో తమ నైపుణ్యాలు పేర్కొనడంతో పాటు తాము ఎంత వరకు నేర్చుకున్నామన్నది నేర్పుగా వివరిస్తున్నారు. ఉద్యోగాలు సాధించిన పలువురి గురించి విచారిస్తే వారంతా నాలుగేళ్లపాటు నైపుణ్యాలు ఒడిసిపట్టడంతో కాన్ఫిడెంట్‌గా ఇంటర్వ్యూను ఎదుర్కోవడంతో కొలువు సాధన సులువవుతుంది.

రోజుకు నాలుగు గంటలు కష్టపడ్డా

ఇంజినీరింగ్ కోర్సు చదువుతూనే కళాశాలలో అదనపు తరగతులకు హాజరయ్యాను. రోజూ ఇంటికొచ్చిన తరువాత రెండు గంటలపాటు కష్టపడ్డాను. నాలుగేళ్ల కష్టానికి ఫలితంగా ఐటీసీ ఇన్ఫోటెక్‌లో ఉద్యోగం సాధించాను. ఏఐఎంఎల్, జావాలో ఇంటర్న్‌షిప్ చేశాను. చివరి సంవత్సరం ఇంటర్వ్యూకు సన్నద్ధం కావడంతో కొలువు సులువైంది.
- పి.శ్రీనివాస కల్యాణ్, ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం

భావవ్యక్తీకరణతోనే రాణించగలం

ఐటీసీ ఇన్ఫోటెక్‌లో ఉద్యోగం వచ్చింది. మొదటి నుంచి ఉద్యోగ సాధన లక్ష్యంగా సన్నద్ధమవుతూ వచ్చినందుకు పోటీని తట్టుకుని నిలబడ్డాను. భావ వ్యక్తీకరణ నైపుణ్యాల్లో చాలా మంది వెనుకబడుతున్నారు. ముందుగా మనం బాగా నేర్చుకుంటే ధైర్యంగా ఇంటర్వ్యూను ఎదుర్కొనవచ్చు.
- జె.మోదిత మానస, ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం

విద్యార్థుల నైపుణ్యాలకే పెద్దపీట

నైపుణ్యాలున్నవారికే కంపెనీలు పెద్దపీట వేస్తున్నాయి. సమస్యపై స్పందించి తక్కువ సమయంలో పరిష్కారం చూపగలిగేవారిని పలు విధాలుగా పరీక్షిస్తున్నాయి. క్రమ పద్ధతి ప్రకారం మొదటి ఏడాది నుంచి ఇవి నేర్చుకోవడం మొదలుపెడితే చివరి ఏడాదిలో ప్రయత్నిస్తే అలవోకగా ఉద్యోగం సాధించవచ్చు.
- డాక్టరు ఎన్.వి.రఘుబాబు, అధ్యాపకులు, రైజ్ కృష్ణసాయి ఇంజినీరింగ్ కళాశాల

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో రేపు జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు

ఒంగోలు, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు జనవరి 31న (శనివారం) జరగనున్నాయి. ఒంగోలు నగరంలోని పేర్నమిట్ట సమీపంలోని ఈనాడు యూనిట్ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా ఒంగోలు, అద్దంకి, సింగరాయకొండ, కందుకూరు, కనిగిరి, మార్కాపురం, పొదిలి, దర్శి, యర్రగొండపాలెం, గిద్దలూరు పట్టణాల్లోని 27 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు హాజరవుతారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకు ఈనాడు యూనిట్ కార్యాలయానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

స్వచ్ఛ రథం ఆపరేటర్ల ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ

ఒంగోలు గ్రామీణం: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో రెండో విడత ఎంపిక చేసిన మండలాల్లో 'స్వచ్ఛ రథం' ఆపరేటర్ల ఎంపికకు ఫిబ్రవరి 7వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రకాశం జిల్లాలో తొలివిడతగా టంగుటూరు, కొత్తపట్నం, మద్దిపాడు, చీమకుర్తి మండలాల్లో అమలు చేస్తుండగా, మిగిలిన మండలాల్లోనూ ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు.

కన్నతల్లి, మాతృభాష రెండూ ఒక్కటే

బాలల ప్రపంచ తెలుగు మహాసభల లోగో ఆవిష్కరణలో మంత్రి సత్యకుమార్

జ్యోతి వెలిగిస్తున్న మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పక్కన గజల్ శ్రీనివాస్, పట్టాభిరామ్, తదితరులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: కన్నతల్లి, మాతృభాష రెండూ ఒక్కటేనని, మాతృభాషను మరిస్తే కన్నతల్లిని మరిచినట్లేనని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబరు 5, 6వ తేదీల్లో బాలల ప్రపంచ తెలుగు మహాసభలు జరగనున్న నేపథ్యంలో స్థానిక నెక్స్‌జెన్ పాఠశాలలో గురువారం ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతృభాష వారసత్వ సంపదని, సంస్కృతి, సంప్రదాయాలు ముడిపడి ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే మాతృ భాషపై మమకారం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ మాట్లాడుతూ భాషా సంస్కృతిని భవిష్యత్తుతరాలకు చేరవేసే బాధ్యత అందరిపై ఉందన్నారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ 16 ఏళ్ల వయసు లోపు పిల్లలతో మహాసభలు నిర్వహించాలనే ఆలోచన అభినందనీయమని, ఇందుకు ఒంగోలు వేదిక కావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డీఎంహెచ్‌వో డాక్టర్ డి.వెంకటేశ్వర్లు, నెక్స్‌జెన్ స్కూలు డైరెక్టర్లు డాక్టర్ కె.మురళీధర్‌రెడ్డి, శ్రీకాంత్, అరవింద, ప్రిన్సిపల్ రమేష్ పాల్గొన్నారు.

పత్రాలకు పడిగాపులు

● కందుకూరు పట్టణ, మండల ప్రజలకు అందని రెవెన్యూ సేవలు

కందుకూరు తహసీల్దారు కార్యాలయం

● కందుకూరు పట్టణంలోని కేసరగుంట ప్రాంతంలో రెండు నెలల కిందట ఓ వ్యక్తి మృతి చెందగా కుటుంబ సభ్యులు ధ్రువపత్రం కోసం 20 రోజుల కిందట దరఖాస్తు చేసుకున్నారు. కందుకూరు మండలానికి తహసీల్దారు లేక నేటికీ మంజూరు కాలేదు.

● కందుకూరు పట్టణంలోని జనార్దన కాలనీలో నివాసముంటున్న విశ్రాంత ఉద్యోగి అనారోగ్యంతో గతంలో మృతిచెందారు. జీవిత బీమా తదితరాలకు సమర్పించేందుకు మరణ ధ్రువపత్రం కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేద్దామనుకుంటే దాదాపు నెల రోజులుగా కందుకూరు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఉన్నట్లు చూపుతోందని చెబుతున్నారు. దీంతో రోజుల తరబడి ఎదురు చూస్తున్నారు. కందుకూరు పట్టణం, మండలంలో అనేక మంది రెవెన్యూ సేవలందక గత కొన్ని రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
-న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

జిల్లా విభజనతో..

గత వైకాపా ప్రభుత్వం 2022, ఏప్రిల్‌లో కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లా నుంచి తొలగించి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో విలీనం చేసింది. అప్పటి వరకు 24 మండలాలతో ఉన్న కందుకూరు రెవెన్యూ డివిజన్. నెల్లూరు జిల్లాలో కలిశాక 7 మండలాలకే పరిమితమైంది. ప్రజల ఆకాంక్ష మేరకు కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రస్తుతం నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి ప్రకాశం జిల్లా నుంచే పరిపాలన సాగుతోంది. జిల్లా విభజన సమయంలో కందుకూరు తహసీల్దారును రామాయపట్నం ఓడరేవు అనుబంధ పరిశ్రమల కోసం భూసేకరణ అధికారిగా నియమించారు. దీంతో అప్పటి నుంచి కందుకూరు మండలానికి తహసీల్దారు పోస్టు ఖాళీగా ఉంది. పట్టణంలో 32 వార్డులు, మండలంలో 19 పంచాయతీలున్నాయి. దాదాపు లక్షకు పైగా జనాభా ఉంది. తహసీల్దారు లేక కుల, ఆదాయ, కుటుంబ, సాల్వెన్సీ తదితర ధ్రువపత్రాలు మంజూరు కావడం లేదు. లింగసముద్రం మండలంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. తహసీల్దారు లేక రెవెన్యూ సేవలందడం లేదని స్థానికులు వాపోతున్నారు. గుడ్లూరు, ఉలవపాడు, వలేటివారిపాలెం మండలాలకు తహసీల్దార్లు ఉన్నా.. సచివాలయ సేవలన్నీ ఆన్‌లైన్‌లో ఇంకా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోనే ఉన్నట్లు చూపుతుండటంతో ఆయా ప్రాంతాల్లోనూ సేవలు నిలిచిపోయాయి. భూముల మ్యుటేషన్లదీ అదే పరిస్థితి.

నిలిచిన రిజిస్ట్రేషన్లు

జిల్లా విభజన నేపథ్యంలో రెవెన్యూ దస్త్రాలన్నీ తాజాగా అప్‌లోడ్ చేస్తుండటంతో వెబ్‌ల్యాండ్ డేటా లేక గత కొన్ని రోజులుగా భూముల రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి భూముల మార్కెట్ విలువ పెంచబోతున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో భూములు క్రయ, విక్రయాలు చేసుకునే వారు ఈ నెలాఖరులోపు రిజిస్ట్రేషన్లు చేయించుకుందామంటే కుదరడం లేదని వాపోతున్నారు. ఆన్‌లైన్‌లో డేటా అందుబాటులోకి వచ్చాకే భూముల రిజిస్ట్రేషన్లు జరుగుతాయని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు చెబుతున్నారు.

పరిశ్రమలకు రూ.14.34 కోట్ల రాయితీ మంజూరు

ఒంగోలు కలెక్టరేట్: స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం జరిగిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో పరిశ్రమలకు చెందిన పలు రాయితీలకు సంబంధించి 171 క్లెయిమ్‌లకు రూ.14.34 కోట్లు మంజూరు చేశారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ.. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. పీఎంఈజీపీ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు నిమిత్తం చేసిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించాలని ఆదేశించారు. గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్‌లో పనిచేసే కార్మికుల కోసం బస్ షెల్టర్ నిర్మాణంతోపాటు, రోడ్లు, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ నారాయణ, విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఎల్‌డీఎం రమేష్, డీఐసీ జీఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజాబాబు

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన : ఎస్పీ

అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సూచించారు. ఒంగోలు నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఆయన కందుకూరు, మార్కాపురం సబ్ డివిజన్ల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలను ఇబ్బందులు గురి చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అసాంఘిక, చట్టవ్యతిరేక చర్యలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. రాత్రి వేళల్లో గస్తీని పెంచి నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులపై జరుగుతున్న నేరాలపై సత్వరం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఆలయాలు, మసీదులు, చర్చిల వద్ద భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేవిధంగా చూడాలన్నారు. స్కై ఐ(డ్రోన్) ద్వారా శివారు ప్రాంతాలపై నిఘా పెట్టి అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేయాలని ఆదేశించారు. సమావేశంలో మార్కాపురం, కందుకూరు డీఎస్పీలు నాగరాజు, సుబ్రహ్మణ్యం, ఎస్బీ డీఎస్పీ చిరంజీవి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆందోళన

ఒంగోలులోనే ట్రిపుల్ ఐటీని కొనసాగించాలని డిమాండు

కళాశాల గేటు బయట నిరసన తెలుపుతున్న విద్యార్థులు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఫ్లోరైడ్ సమస్య ఉన్న ప్రాంతానికి కళాశాలను మార్చాలని చూస్తున్నారని, అక్కడ మేం చదువుకోవాలా లేక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలా అంటూ ఒంగోలు ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఒంగోలు ట్రిపుల్‌ఐటీ కళాశాలను ఒంగోలులోనే ఉంచాలని, కనిగిరికి మార్చ వద్దంటూ నినాదాలు చేశారు. ఈ మేరకు గురువారం వారంతా తరగతులు బహిష్కరించి కళాశాల గేటు బయట బైఠాయించారు. కనీసం రవాణా సౌకర్యం లేని కనిగిరి నియోజకవర్గంలోని బల్లిపల్లికి ఎలా వెళ్లాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలుకు రవాణా సౌకర్యం ఉంటుందని, విద్యార్థినులు సైతం ధైర్యంగా వచ్చే పరిస్థితి ఉందన్నారు. విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితాలను పణంగా పెడతారా అని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించి ట్రిపుల్‌ఐటీ కళాశాలను ఒంగోలులోనే కొనసాగించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

పట్టుపడితే ఫలితాలు పదిలం

◆ వసతిగృహ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
◆ ఉదయం, రాత్రి స్టడీ అవర్స్ నిర్వహణ

పేద విద్యార్థులు పదోతరగతిలో మంచి మార్కులు సాధించేందుకు అధికార యంత్రాంగం ప్రణాళిక రూపొందించింది. వసతి గృహాల్లో చదివేవారు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు ఎక్కువ మంది మంచి ర్యాంకులు దక్కించుకునేవిధంగా సాన పడుతున్నారు. -ఈనాడు, ఒంగోలు


దొనకొండ బాలుర వసతి గృహంలో స్టడీ అవర్స్‌లో విద్యార్థులు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 55 సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల్లో వేయి మంది వరకు విద్యార్థులు పదో తరగతి పరీక్షకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే వారికి పరీక్షలు నిర్వహించి ఏ,బి,సి,డి గ్రేడ్లుగా విభజించారు. చదువులో బాగా వెనుకబడిన 'డి' గ్రేడ్‌లో ఉన్నవారు బి, సి, గ్రేడ్‌లోకి వచ్చేలా, బి, సి, గ్రేడ్‌లో ఉన్న వారిని 'ఏ' గ్రేడ్‌కు తీసుకొచ్చేలా కసరత్తు చేస్తున్నారు. ప్రతి రోజు సాయంత్రం సబ్జెక్టు నిపుణులతో సందేహాలు నివృత్తి చేస్తున్నారు. రాత్రిపూట 10.30 గంటల వరకు, ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు చదివిస్తున్నారు. ఎంత వరకు చదివారనేది తెలుసుకునేవిధంగా పరీక్షలు నిర్వహించి మార్కులను ఎప్పటికప్పుడు వాళ్లకి తెలియజేసి సూచనలు చేస్తున్నారు. గతేడాది 550కుపైగా మార్కులు సాధించిన విద్యార్థులు 130 మంది వరకు ఉన్నారు. ఈ ఏడాది మంచి ర్యాంకులు సాధించేందుకు వసతి గృహాల వారీగా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.

కలెక్టర్ చొరవతో దత్తత

ఒక్కో వసతి గృహాన్ని ఒక్కో అధికారి దత్తత తీసుకునేవిధంగా కలెక్టర్ రాజాబాబు వాళ్లకి బాధ్యతలు అప్పగించారు. వీరు వసతి గృహంలో కనీస అవసరాలేమిటి, నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించడంతో పాటు విద్యార్థులకు ప్రేరణ కలిగించేందుకు సమావేశమవుతారు. ఏ వసతి గృహంలో విద్యార్థుల సామర్థ్యం ఎలా ఉంది.. అక్కడి పరిస్థితిపై ప్రతి రోజు దత్తత అధికారులతో, వార్డెన్లతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ఏ ఇబ్బంది తలెత్తకుండా వసతి గృహ అధికారులు అక్కడే ఉండి చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు జిల్లా పరిషత్తు అందించిన ఆంగ్లం, తెలుగు భాషల్లోని అన్ని సబ్జెక్టులకు సంబంధించిన విద్యాసామగ్రిని అందజేశారు.

మంచి ఉత్తీర్ణత సాధనే లక్ష్యం

సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల్లో విద్యార్థులకు ఏ ఇబ్బంది తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఏవైనా లోపాలు ఉంటే సరిచేస్తున్నాం. కలెక్టర్ ఆదేశాల మేరకు దత్తత అధికారులు వారంలో ఒక రోజు వసతిగృహానికి వచ్చి విద్యార్థులతో మమేకమవుతున్నారు. మంచి ఫలితాలు సాధిస్తామనే నమ్మకం ఉంది.
- లక్ష్మానాయక్, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి

(c) eenadu

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్‌ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్ TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు ఉత్సాహం క్రీడ

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x తెలంగాణ టైగర్స్

రక్షణ గాలికి.. అదుపు తప్పితే నీటిలోకి..

ఇటీవలి తుపాను ధాటికి దోర్నపు వాగు రక్షణ గోడలు ధ్వంసమయ్యాయి. అక్కడ సిమెంటు దిమ్మెలు దెబ్బతినడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఏమాత్రం అదుపుతప్పినా నీటిలో పడే ప్రమాదముంది. తక్షణం చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ర.భ.శాఖ ఏఈ శివన్నారాయణను సంప్రదించగా, తాత్కాలిక ప్రాతిపదికన మరమ్మతులు జరిపిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, పేరాయపాలెం (అద్దంకి)**

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణాతోపాటు, అనధికార యార్డులపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనధికార యార్డుల్లోని పరిస్థితి, వినియోగదారులకు ఇసుక రవాణా అవుతున్న తీరుపై ఆరా తీశారు. ఐవీఆర్‌ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా ప్రభుత్వం సేకరించిన అభిప్రాయాల్లో అసంతృప్తి వ్యక్తం కావడానికి గల కారణాలపై చర్చించారు. అక్రమ రవాణా, బుకింగ్‌లో అక్రమాలు అరికట్టేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సదరు విషయాలను ట్రాక్ చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాహనదారులపై భారీ జరిమానాలు విధించాలని ఆదేశించారు. అనధికార యార్డులను ధ్వంసం చేయడంతోపాటు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గనులశాఖ అధికారి రాజశేఖర్‌తోపాటు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పల్లెల పరిశుభ్రతే లక్ష్యం

వృథా వస్తువులిచ్చి ఉల్లిపాయలు తీసుకుంటున్న వృద్ధురాలు, పక్కన జడ్పీ సీఈవో చిరంజీవి తదితరులు

మద్దిపాడు: గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు అందుబాటులోకి తెచ్చిన స్వచ్ఛ రథాలను ప్రజలు వినియోగించుకోవాలని జడ్పీ సీఈవో చిరంజీవి కోరారు. మండలంలోని అన్నంగి గ్రామంలో స్వచ్ఛ రథం పనితీరును గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పొడిచెత్త, పనికిరాని వస్తువులు తీసుకొస్తే ఎటువంటి ప్రయోజనాలు కలుగుతున్నాయని గ్రామస్థులను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లోకేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, ఎంపీడీవో జ్యోతి, పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక పీవీఆర్ పాఠశాల మైదానంలో జరుగుతున్న ఎన్టీఆర్ కళాపరిషత్ ఉత్సవాలు గురువారం సందడిగా సాగాయి. బెంగళూరుకు చెందిన భారత కళా గ్రామ నాట్య గురుకులం వారు ప్రదర్శించిన 'హరి లీల కల్పతరు' నృత్యరూపకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. నాట్యాచార్యులు డాక్టర్ వసంత కిరణ్ దీనికి దర్శకత్వం వహించారు. భక్త ప్రహ్లాద ఘట్టంలోని నరసింహస్వామి ఆవిర్భావం కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు ఈదర హరిబాబు వారిని సత్కరించి అభినందించారు. అంతకుముందు ఒంగోలు సాయిబాబా నాదస్వరం, ఉప్పలపాడు నటరాజ కోలాట బృందం ఆకట్టుకున్నాయి. అనంతరం డ్రీమ్ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

జగన్ రాజకీయ సమాధిని తానే కట్టుకుంటున్నారు

❖ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: అసత్య ఆరోపణలతో ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి తన రాజకీయ సమాధిని తానే నిర్మించుకుంటున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. గురువారం ఒంగోలులో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణలను ప్రస్తావించగా.. దానిపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విచారణ కమిటీని నియమించారని, వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత జగన్ ఇద్దరి మధ్య వ్యక్తిగత విషయాన్ని కూటమి ప్రభుత్వానికి రుద్దే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయనకిది మహాపాపంలాగా కనిపిస్తుందన్నారు. నకిలీ మద్యం ఏరులై పారించడం వల్ల లివర్, కిడ్నీలు పాడై వందల మంది చనిపోతే పాపం అనిపించలేదా అని ప్రశ్నించారు. సొంత బాబాయిని గొడ్డలితో నరికించి చంపి, గుండెపోటుగా చిత్రీకరించడం, ఆమె కుమార్తె దోషురాలని చెప్పడం పాపం కాదా అని నిలదీశారు. ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యత విస్మరించి, అసెంబ్లీ ముఖం చూడకుండా అప్పుడప్పుడూ విజిటింగ్ పొలిటీషియన్‌గా మీడియా ముందుకొచ్చి బురదజల్లే పనులు చేస్తున్నారన్నాని ఎద్దేవా చేశారు. కదిరిలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో దురదృష్టవశాత్తూ ప్రసవ సమయంలో మహిళ చనిపోతే, విచారణ జరిపి సదరు ఆసుపత్రిని మూయించామని తెలిపారు. సంఘటన జరిగిన ఒకటిన్నర రోజుల తరువాత జగన్ వచ్చి అది ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగినట్లు ఆరోపణలు చేయడం, ముఖ్యమంత్రిపై బురద చల్లడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వంలో తప్పులుంటే బాధ్యతగల నాయకుడిగా అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు.

ఎస్సై తీరుపై ఎస్పీకి తహసీల్దారు ఫిర్యాదు!

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: పీసీపల్లి ఎస్సై జి.కోటయ్య వ్యవహార శైలిపై తహసీల్దారు సీహెచ్.ఉష జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. బట్టుపల్లి రెవెన్యూ దస్త్రాలు మాయంపై ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదని.. . పలు అంశాల్లో నిందితులకు సంబంధించి సరైన ఆధారాలు సమర్పించకుండా బైండోవర్ చేయాలని కోరుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. తాను విధుల్లో చేరకముందు ఓ వీఆర్వో చేసిన తప్పిదాల్లో తన పేరును ప్రస్తావిస్తున్నారని.. భూవివాదాలు, రెవెన్యూ అంశాల్లో తలదూర్చుతున్నారని వివరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయనను జిల్లా పోలీసు కార్యాలయానికి పిలిచి వివరణ కోరినట్లు తెలిసింది.

ఒప్పంద అధ్యాపకుల క్రమబద్ధీకరణకు వినతి

ఒంగోలు నగరం న్యూస్‌టుడే: ఎన్నికల కోడ్ వల్ల అర్ధాంతరంగా నిలిచిపోయిన కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ ప్రక్రియను పునఃప్రారంభించాలని కోరుతూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మరకుంట సురేష్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. ఈ మేరకు వెలగపూడి సచివాలయంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. 2023లో జీవో 114 విడుదల చేసిన ప్రభుత్వం వివిధ శాఖల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న 10,117 మంది ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించే ప్రక్రియ చేపట్టిందన్నారు. త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంటర్మీడియట్ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు మే నెలకు సంబంధించిన వేతన బకాయిలు విడుదల చేయాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కొండపి బ్రాంచ్, టంగుటూరు రోడ్డు, కొండపి-523270

ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని "యథాతథ స్థితి" లో వాహనము లోన్ తాలూకు అసలు బకాయి సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఆన్‌లైన్ వేలమును ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత పేరు : శ్రీ మారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, చిరునామా: 1-44, గుర్రప్పడియా, మూగచింతల, కొండపి మండలం, ప్రకాశం జిల్లా-523270.

లోన్ నెం : 263816520000009 బకాయి మొత్తం : రూ.9,65,000/-

మోడల్	ఛాసిస్	రిజిస్ట్రేషన్ నెం	ఇంజన్ నెంబర్
TATA ALTROZ XZ + RTQBS6PH2	MAT632201PPD60757	AP40BC6606	1.5CR11DWXW11501

రిజర్వు ధర : రూ.4,50,000/- ధరావత్తు : రూ.45,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 13-02-2026, మ॥ 3.00 గం.ల నుండి
వేలం జరుగు ప్రదేశం : కొండపి బ్రాంచ్, టంగుటూరు రోడ్డు, కొండపి-523270.

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ. 10,000/- లతో గుణింపు హెచ్చించవలెను.

నియమ నిబంధనలు: (1) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర రెండు రోజులలోపు చెల్లించవలెను. చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) తేది 30.01.2026 నుండి 12.02.2026 వరకు ఉ॥ 10 గం.ల నుండి సా॥ 4 గం.ల వరకు వాహనము తనిఖీ చేసుకోగలరు. కారు తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబర్లు, బ్రాంచ్ మేనేజర్ : 96763 01015 (5) ఇతర వివరములకు బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొండపి బ్రాంచ్, టంగుటూరు రోడ్డు, కొండపి-523270 నందు సంప్రదించవచ్చును.

తేది : 29.01.2026 సం/- అధీకృత అధికారి
స్థలం : కొండపి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కాలితే మిగిలేది బుగ్గే

❖ బ్యారన్లకు బీమా ఎంతో అవసరం

కాలుతున్న బ్యారన్‌లో మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

న్యూస్‌టుడే, పొదిలి

పొగాకు రైతులకు మార్కెట్లో ధరలే కాదు పంట చేతికి దక్కడం అగ్ని పరీక్షగా మారింది. ప్రకృతి వైపరీత్యాలను అధిగమించినా ఆకు కాల్చు సమయంలో చిన్నపాటి పొరపాట్లతో భారీగా నష్టపోతున్నారు.

జిల్లాలో 32 వేల మంది పొగాకు రైతులు, సుమారు 25 వేల బ్యారన్లు ఉన్నాయి. ప్రస్తుతం ముమ్మరంగా క్యూరింగ్ జరుగుతోంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా బ్యారన్ కాలిబూడిదవుతుంది. ఏటా సరాసరిన 40 నుంచి 50 బ్యారన్లకు పైగా అగ్నికి ఆహుతవుతుండగా లక్షల రూపాయల విలువ చేసే పంట, సామగ్రి కాలిపోతుంది. దీంతో నష్టంతో పాటు మిగిలిన ఆకు కాల్పునకు ఆటంకం కలుగుతుంది. ఎక్కువ మంది రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటారు. వారు బ్యారన్‌కు బీమా చేయించడం లేదు. అనుకోని సంఘటన జరిగినప్పుడు వారు భారీగా నష్టపోవాల్సి వస్తోంది. పొదిలి వేలం కేంద్రంలో ఐదు వేల మంది రైతులు ఉంటే వారిలో 300 మంది మాత్రమే బ్యారన్లకు బీమా చేయించుకున్నట్లు అధికారులు చెప్పారు. రైతులు చైతన్యవంతులైతే నష్టపోయినప్పుడు పరిహారం పొందడానికి అవకాశం ఉంటుంది.

ఇటీవల సంఘటనలు

పొదిలి మండలం రామాపురంలో ఓ రైతు బ్యారన్ కాలిపోయి రూ.5 లక్షల మేర నష్టపోయాడు. నాగులుప్పలపాడు మండలంలో ఓ మహిళా రైతు బ్యారన్‌లో కర్రలు గొట్టాలపై జారిపడి ఒక్కసారిగా మంటలు చెలరేగి నష్టం జరిగింది.

ప్రతి రైతు ముందుకు రావాలి

పొగాకు బ్యారన్ లైసెన్సు నవీకరణ సమయంలోనే బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు చెబుతున్నాం. పొదిలి, కనిగిరి ప్రాంతంలో ఎక్కువ మంది ఆసక్తి చూపడం లేదు బయట బీమా కంపెనీల దగ్గరైనా చేయించుకోవచ్చు. ప్రీమియం తక్కువే ఉంటుంది. **- గిరిరాజ్‌కుమార్, వేలం కేంద్రం నిర్వహణాధికారి, పొదిలి**

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఆందోళన

నిరసన తెలుపుతున్న ఏపీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాయకులు

ఒంగోలు గ్రామీణం: భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసే లేబర్ కోడ్‌లను రద్దు చేయడంతోపాటు, బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కర్నూలు రోడ్డు పై వంతెన వద్ద గురువారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎం.రమేష్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల హక్కులు, సంక్షేమాన్ని కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం ద్వారా సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. గృహ నిర్మాణదారులకు ఇసుక కొరతతో కార్మికుల ఉపాధికి సమస్య వస్తోందన్నారు. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్డీ హుస్సేన్, పి.సుబ్బారావు, దారా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో / కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 143, రిటైల్ లైవ్ - 170, చికెన్ విత్ స్కిన్ - 247, చికెన్ స్కిన్‌లెస్- 281

గజల్ శ్రీనివాస్‌కు అక్కినేని పురస్కారం

గజల్ శ్రీనివాస్‌కు అవార్డు అందజేస్తున్న మండవ మురళీకృష్ణ, సీతారామయ్య తదితరులు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గజల్ శ్రీనివాస్ గజల్ గానం శ్రోతలను మంత్రముగ్ధులను చేసింది. అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు నగరంలోని సీవీఎన్ రీడింగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సంగీత విభావరిలో ఆలపించిన పలు గేయాలు ఆకట్టుకున్నాయి. భార్యపై పాడిన గజల్ ప్రేమ తత్వాన్ని తెలియజేయగా, మనిషి మరణం మీద పాడిన గజల్ ప్రేక్షకుల్ని కన్నీటి పర్యంతం చేసింది. నాన్నపై పాడిన గజల్ శ్రోతలను ఆలోచింపజేసింది. మానవతా విలువలు, వ్యక్తిత్వ వికాసం, భాషా సౌందర్యం కలగలిపి గజల్స్ వినిపించారు. ఈ సందర్భంగా ఆయనకు అక్కినేని నాగేశ్వరరావు 2026 అవార్డును పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, నెక్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కె. మురళీధర్ రెడ్డి, కాకతీయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ, భద్రీనారాయణ తదితరుల చేతుల మీదుగా ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కళ్లగుంట కృష్ణయ్య, పొన్నూరు వెంకట శ్రీనివాసులు, యత్తపు కొండారెడ్డి, సీహెచ్ లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని దుర్మరణం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చదలవాడ వద్ద గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొరిశపాడు మండలం పమిడిపాడుకు చెందిన సుబ్బారావు(51), చదలవాడ వద్ద ఒంగోలు వెళ్లడానికి ఆర్టీసీ బస్సు ఎక్కేందుకు 216వ జాతీయ రహదారిని దాటుతున్నాడు. ఈ క్రమంలో చీరాల నుంచి ఒంగోలు వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. తలకు తీవ్రగాయమైన సుబ్బారావును 108 వాహనంలో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు కుమారుడు సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రజియా సుల్తానా తెలిపారు.

చెరువులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

కంభం: ఈ నెల 25న కంభం చెరువులో ఈతకు వెళ్లి గల్లంతైన కాటమాల అశోక్‌కుమార్ (39) మృతి చెందారు. పోలీసులు డ్రోన్ సాయంతో గాలింపు చేపట్టి గురువారం ఆయన మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు. మృతుడు బేస్తవారపేట మండలం పందిళ్లపల్లి టోల్ ప్లాజా వద్ద సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య అంకమ్మ, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకృష్ణారెడ్డి తెలిపారు.

స్ట్రెచర్‌పై 2 కిలోమీటర్లు మోసుకొచ్చి..

❖ క్షతగాత్రుడిని కాపాడిన పోలీసులు



క్షతగాత్రుడిని స్ట్రెచర్‌పై మోసుకుంటూ వస్తున్న జీఆర్పీ పోలీసులు, 108 సిబ్బంది

టంగుటూరు: ఓ ప్రయాణికుడు రైల్లో నుంచి జారిపడగా..అతన్ని రెండు కిలోమీటర్ల మేర స్ట్రెచర్‌పై మోసుకొచ్చి పోలీసులు కాపాడారు. ఈ సంఘటన టంగుటూరు రైల్వే అండర్‌పాస్ సమీపంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. 108 పైలెట్ మస్తాన్‌వలీ తెలిపిన వివరాల మేరకు..కోల్‌కతాకు చెందిన రాజా కుటుంబసభ్యులతో కలిసి చెన్నైకి రైలులో బయలుదేరారు. ఆయన బోగీలో తలుపు వద్ద కూర్చొన్నారు. టంగుటూరు సమీపానికి వచ్చేసరికి నిద్రమత్తులో జారుకుని జారిపడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు టంగుటూరు రైల్వేస్టేషన్‌లో ఆర్పీఎఫ్ పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే ఎస్సై రవి కుమార్, ఏఎస్ఐ నాగార్జునరావు, కానిస్టేబుళ్లు అలెగ్జాండర్, జైపాల్‌రెడ్డి వచ్చి 108 సిబ్బందికి సమాచారం అందించారు. రైల్వే పోలీసులు, 108 సిబ్బంది, క్షతగాత్రుడి బంధువు కలిసి జారిపడిన ప్రాంతానికి నడుచుకుంటూ వెళ్లారు. ముళ్ల పొదల్లో తీవ్ర గాయాలతో ఉన్న పడివున్న రాజాకు ఈఎంటీ నాగమణి అక్కడే ప్రథమ చికిత్స అందించారు. అనంతరం స్ట్రెచర్‌పై 2 కి.మీ మోసుకుంటూ రైల్వేఅండర్ పాస్ వరకు తీసుకువచ్చారు. అక్కడి నుంచి 108 ద్వారా ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

పీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ శంకరారెడ్డి మృతి

ఒంగోలు, అద్దంకి, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (పీడీసీసీ) మాజీ ఛైర్మన్ మేదరమెట్ల **శంకరారెడ్డి (82)** గురువారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆయన ఒంగోలు నగరంలోని రమేష్ ఆస్టర్ ఆసుపత్రిలో చేరారు. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందారు. శంకరారెడ్డి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. 2005 నుంచి 2013 వరకు పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్‌గా సేవలందించారు. శింగరకొండ శ్రీప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. శంకరారెడ్డి భౌతికకాయాన్ని ఆయన నివాసమైన భాగ్యనగర్ రెండో లైన్లో ఉంచారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: బాలికపై లైంగికదాడి చేసినట్లు నమోదైన కేసులో నిందితుడు సింగరాయకొండ మండలం మూలగుంటపాడుకు చెందిన కె.హరికి ఒంగోలు పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.శైలజ 20 ఏళ్లు జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం. . నిందితుడు 2019 జనవరి 14న ఇంటి వద్ద ఆడుకుంటున్న బాలికను మిద్దెపైకి తీసుకెళ్లి లైంగిక దాడి చేశాడని బాధితురాలి తల్లిదండ్రులు సింగరాయకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితునిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. విచారించిన జడ్జి నిందితునిపై నేరం రుజువైనందున 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించారు. బాలికకు ప్రభుత్వ పరంగా రూ. 3 లక్షలు అందించే ప్రక్రియ చేపట్టాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థకు సూచించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు. కేసు నమోదు మొదలు విచారణ అనంతరం కోర్టు తీర్పు వెలువడే వరకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

BUSINESS OFFER

MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంఛైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ పుల్‌సపోర్టు. 20yrs, W.W.I- H.Y.D 9908743603

REAL ESTATE

PLOT FOR SALE

మార్కాపురం, కూడిచేడు, వినుకొండ సమీపంలో 100 గజాలు (2 సెంట్లు) ఇంటి స్థలం కేవలం Rs. 99,999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 9398621767.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే

వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

TO LET

WANTED

ఒంగోలు పరిసరప్రాంతాలలో 1000 చ॥అ॥ల విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ షెడ్ కావాలి. 42HP మోటర్ సపోర్ట్ ఉండాలి సంబంధితవారు సంప్ర: 93914 44378, 72077 70372.

JOBS

రాయల్‌మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు నందు పని చేయుటకు అనుభవం కల్గిన Opthalmology Doctors, డ్యూటి డాక్టర్, మేల్/ఫిమేల్ నర్సింగ్ స్టాఫ్, OT అసిస్టెంట్, PRO కావలెను. ✆ 9618800333, 9618460006.

కేర్‌టేకర్ మహిళా కావలెను, కందుకూరు, ఒంగోలు జిల్లా. contact: 9398058081.

111గజాలు 1లక్షకే మార్కెటింగ్ లీడర్స్ M/F కావలెను. నెలకు 30-50K సంపాదించుకునే అవకాశం. LIC ఏజెంట్స్ రిటైర్డ్ టీచర్స్, గృహిణులు & ఫ్రెషర్స్. సంప్ర॥ ✆ 88868 99212.

ఒంగోలులోని స్నేహ కాంప్లెక్స్‌లో/ Old Bypass ప్రముఖ ఆక్వా కంపెనీలో పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్, కార్ డ్రైవర్లు కావలెను. ✆ 97032 27878

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కందుకూరు

•కందుకూరు • కొండపి

పోలేరమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

మంత్రి స్వామికి పుష్ప గుచ్ఛం ఇస్తున్న మురళీబాబు

టంగుటూరు, న్యూస్‌టుడే: జరుగుమల్లి మండలం కామేపల్లి పోలేరమ్మ ఆలయ ఛైర్మన్‌గా నియమితులైన పోటు శ్రీనివాస మురళీబాబు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ పదవులకు వన్నె తేవాలని సూచించారు.

గ్రూప్-2లో గృహిణి విజయం

గుడ్లూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ కొలువు సాధించాలన్న పట్టుదలకు భర్త ప్రోత్సాహం తోడై గ్రూప్-2 కొలువు సాధించారు... గుడ్లూరు కమ్మపాలేనికి చెందిన **జొన్నలగడ్డ భార్గవి.** బీఈడీ చేసిన ఆమె గతంలో డీఎస్సీ, గ్రూపు-2 పరీక్షల్లో విజయం అంచుల వరకు వెళ్లి ఆగిపోయారు. అయినప్పటికీ నిరాశ చెందకుండా పట్టుదలగా ముందుకు సాగారు. నెల్లూరు జిల్లా ఏపీడీఎల్‌ఐలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న భర్త కొండపనాయుడు సైతం ఆమెను ప్రోత్సహించారు. తాజా గ్రూపు-2 ఫలితాల్లో సహాయ కార్మికశాఖ అధికారి (ఏఎల్వో) ఉద్యోగానికి ఎంపికయ్యారు.

మంత్రి చొరవతో రహదారి విస్తరణ

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గత ఏడేళ్లుగా సింగరాయకొండ ప్రధాన రహదారి విస్తరణకు నోచుకోక అడుగుకో గుంత పడింది. వర్షాలకు గుంతల్లో నీరు నిలిచి వాహనదారులు ప్రమాదాలకు గురయ్యేవారు. సమస్య తీవ్రతను గుర్తించిన మంత్రి బాలవీరాంజనేయస్వామి ప్రభుత్వపరంగా రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయించగా, గురువారం పనులకు శ్రీకారం చుట్టారు. ర.భ. శాఖ ఏఈ మాధవరావు ఆధ్వర్యంలో పాకల రోడ్డు వద్ద పనులకు భూమి పూజ నిర్వహించారు. రెండు నెలల్లో పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడేది లేదని గుత్తేదారును హెచ్చరించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు బ్రహ్మయ్య, వేల్పుల సింగయ్య, కూనపరెడ్డి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండలో జరుగుతున్న రహదారి పనులు

రైతులకు అండగా నిలవాలి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు సాగు చేసిన పంటలను వ్యవసాయాధికారులు తరచూ పరిశీలించి నాణ్యమైన దిగుబడి సాధన దిశగా సూచనలు చేయాలని ఏడీఏ కె.వి.శేషారెడ్డి పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం డివిజన్‌లో చేపడుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వాతావరణ మార్పుల కారణంగా పత్తి పైరును దోమ, పేనుబంక, పచ్చపురుగు ఆశిస్తోందని... రైతులు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన సూచనలు చేయాలన్నారు. మండలాల వారీగా అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. డివిజన్‌లోని ఏవోలు, టెక్నికల్ ఏవో, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయాధికారులతో మాట్లాడుతున్న ఏడీఏ శేషారెడ్డి

క్యూరింగ్‌లో అప్రమత్తతే రక్ష

ముఖాముఖి

ఏటా పొగాకు సాగులో రైతులు ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నారు. వాతావరణం అనుకూలించక అదునుదాటి సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో 2025-26 పంట కాలంలో రైతులకు ఎదురవుతున్న సమస్యలు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను టంగుటూరు పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ మేరకు 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో పలు సూచనలు చేశారు.

– న్యూస్‌టుడే, టంగుటూరు

?: **న్యూస్‌టుడే:** పొగాకు రైతులు ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు?

✓: **వేలంకేంద్రం నిర్వహణాధికారి:** మంచు వాతావరణం కారణంగా పొగాకు పంటలో పేనుబంక అధికంగా ఉంది. మల్లె కలుపు విపరీతంగా తోటల్లో కనిపిస్తుంది. పువ్వులో విత్తనం ఏర్పడక ముందే పీకి కాల్చివేయాలి. ఇదంతా సామూహికంగా చేపడితేనే నిర్మూలించగలం. దీనికితోడు ఈ ఏడాది అదునుతప్పి పొగాకు సాగు చేశారు. దీంతో తోటలు పెద్దగా ఎదుగుదల లేవు. అతికష్టం మీద అధిక వ్యయం ఖర్చు చేసి (ఎకరాకు రూ.10 వేలు) నీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం రైతులు ఈ ప్రధాన సమస్యలతో సతమతమవుతున్నారు.

?: అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి?

✓: బ్యారన్‌కు 1000 కర్రలు ఏర్పాటు చేస్తే క్యూరింగ్ బాగా జరుగుతుంది. కొందరు 1,200 నుంచి 1,600 వరకు కర్రలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానంగా మొద్దు గొట్టాలపై తప్పనిసరిగా జల్లెడలు ఏర్పాటు చేసుకోవాలి. అగ్నిప్రమాదం సంభవించడానికి కర్రలు జారిపడటమే ముఖ్య కారణం. బ్యారన్‌లో ఉష్ణోగ్రతలు గమనించేందుకు క్యూరోమీటరు తప్పక ఏర్పాటు చేయాలి. ఉష్ణోగ్రత 165 డిగ్రీలకు మించి నమోదవ్వకూడదు. గత ఏడాది బోర్డు పరిధిలో 3 వరకు అగ్నిప్రమాదాలు సంభవించాయి.

?: పంట దిగుబడులు ఎలా ఉన్నాయి?

✓: సాధారణంగా నల్లరేగడి భూముల్లో ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు దిగుబడి చేయచ్చు. అదునుతప్పి సాగు చేయడం, ఇతర కారణాలతో అంత దిగుబడులు లేవు. ఈ ఏడాది ప్రస్తుతానికి 6-7 క్వింటాళ్ల మధ్య దిగుబడులు వస్తున్నాయి. ఎఫ్-1, ఎఫ్-2 మేలిమి రకాలు దిగుమతి అవుతున్నాయి.

?: ఈ ఏడాది ఎంత మేర పంట ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది?

✓: గత ఏడాది 11.80 మిలియన్ కేజీలకు పంట పరిమాణం అనుమతి ఇస్తే అమ్మకం పరిమాణం 15.80 మిలియన్ కిలోలు జరిగింది. 2025-26 పంటకాలానికి 10 మిలియన్ కిలోల పంటకు అనుమతులు వచ్చాయి. 15 మిలియన్ కేజీల వరకు పొగాకు ఉత్పత్తి కావచ్చని అంచనా వేస్తున్నాం.

?: నాణ్యమైన గ్రేడ్‌లు రావాలంటే ఏం చేయాలి?

✓: ఎరువుల యాజమాన్యం, మొక్కలు నాటే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పొటాషియం వాడిన రైతుల పంటల్లో నాణ్యమైన గ్రేడ్‌లు వచ్చేందుకు ఎక్కువ అవకాశం ఉంది. అల్లిక సమయంలో పచ్చాకు గ్రేడింగ్ చేసుకొని క్యూరింగ్ చేసుకోవాలి. బ్యారన్‌లో కర్రలు ఇరుగ్గా ఉంటే ఆకులన్నీ సరిగ్గా పక్వానికి రావు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624
కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

పొన్నలూరు, న్యూస్‌టుడే:

?: పొన్నలూరు వినాయకనగర్‌లో మంచినీటి పైపులు లీకుల కారణంగా నీరు వృథాగా పోతున్నాయి. – రవి, వినాయకనగర్

✓: రెండు రోజుల్లో మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం.
– నారాయణ, పంచాయతీ కార్యదర్శి

మర్రిపూడి, న్యూస్‌టుడే:

?: రావెళ్లవారిపాలెం ఎస్సీ కాలనీలో వీధిదీపాలు వెలగక పోవటంతో రాత్రి పూట చీకట్లో తిరగాల్సి వస్తోంది. - ఏసు, స్థానికుడు

✓: విద్యుత్తు మెకానిక్‌ను పంపి వెంటనే బాగు చేయిస్తాం. – హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి

గుడ్లూరు, న్యూస్‌టుడే:

?: గుడ్లూరులోని గ్రంథాలయం ఎదుట వీధిలోకి మురుగునీరు వస్తోంది. పాదచారులు ఇబ్బందిపడుతున్నారు. –హరినాథ్, స్థానికుడు

✓: పారిశుద్ధ్య కార్మికులతో కాలువను శుభ్రం చేయించి సమస్య పరిష్కరిస్తాం. –నరేష్, పంచాయతీ కార్యదర్శి

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే:

?:వలేటివారిపాలెం మండలం కలవళ్ల గ్రామంలోని ప్రధాన రహదారిలో విద్యుత్తు పరివర్తకం ఉన్న స్తంభానికి వీధి దీపం వెలగడం లేదు.
– వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓: పరిశీలించి వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. – వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి

లింగసముద్రం, న్యూస్‌టుడే:

?:లింగసముద్రంలో తాగునీటి సరఫరా నిలిచిపోయింది. మంచినీటికి ఇబ్బందులు పడుతున్నాం. –మహేష్, గ్రామస్థుడు.

✓: పరిశీలించి మంచినీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం.
–మాధవరావు, పంచాయతీ కార్యదర్శి

రీసర్వేతో భూసమస్యలకు పరిష్కారం

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం తప్పులతడకగా చేపట్టిన భూముల రీసర్వేతో చిక్కులు తలెత్తాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. ఆ కారణంగా తలెత్తిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ హిమవంశీతో కలిసి పలుకూరులో గురువారం నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. ఏ పల్లెకు వెళ్లినా రీసర్వేపైనే అర్జీలు వస్తున్నాయన్నారు. విస్తీర్ణంలో తేడాలు, ఆన్‌లైన్‌లో తప్పులు, జాయింట్ ఎల్‌పీఎం సమస్యలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఉప కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ... రెవెన్యూ సమస్యల పరిష్కారంపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి త్వరితగతిన అర్జీలు పరిష్కరిస్తామన్నారు. స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో రత్నజ్యోతి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ హిమవంశీ, ఎమ్మెల్యే ఇంటూరి

గంజాయికి బానిసైతే జీవితం నాశనమే

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: గంజాయి బారిన పడి విలువైన జీవితాలు నాశనం చేసుకోవద్దని సీఐ అన్వర్‌బాషా సూచించారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో గురువారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో గంజాయి వద్దు బ్రో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు గంజాయి వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి తాగినా, విక్రయించినా, రవాణా చేసినా చట్టపరంగా శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై శివనాగరాజు, డీఎం శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ అన్వర్‌బాషా

కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు

క్యాలెండర్ ఆవిష్కరణ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కనిగిరి రోడ్డు కార్యాలయంలో ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం 2026 క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఆ సంఘం ఉపాధ్యక్షుడు ఎం.వరప్రసాదరావు, విశ్రాంత ఎంపీడీవో ఎం.వెంకటేశ్వర్లు, విశ్రాంత హెచ్‌ఎం జి.వి.శేష గిరిరావు, న్యాయవాది సుబ్బరామయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. కళాకారులందరూ ఏకతాటిపై నిలిచి తమ డిమాండ్లను సాధించుకోవాలని వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గాంధీ, ప్రభాకర్, భాస్కర్, యానాదినాయుడు, వీరాస్వామి, మాల్యాద్రి, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకు అల్లికలో అప్రమత్తత అవసరం

టంగుటూరు, న్యూస్‌టుడే: పొగాకు అల్లిక వేళ అప్రమత్తంగా ఉండాలని, తద్వారా అన్య పదార్థాలను నివారించవచ్చని టంగుటూరు పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. పొగాకు బోర్డు పరిధిలోని కె.ఉప్పలపాడు, ఎం.నిడమానూరు గ్రామాల్లో రైతులకు ఆకురెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్ పనులపై శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పొగాకు అల్లికను గమనించారు. అలాగే క్యూరింగ్ చేసిన పొగాకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎస్ మాట్లాడుతూ బ్యారన్‌లో క్యూరోమీటరు, ఇనుప తీగ జల్లెడ తప్పక అమర్చుకోవాలని, గ్రేడింగ్ సమయంలో ఎన్‌టీఆర్‌ఎం బుట్టలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఉపేంద్ర, ఐటీసీ మేనేజర్ వెంకటరావు, జీపీఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాస్, బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పొగాకు అల్లికను పరిశీలిస్తున్న వేలం కేంద్రం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు, సిబ్బంది

అవినీతికి పుట్టినిల్లు వైకాపా

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అవినీతిపై తనతో ముఖాముఖి చర్చకు రావాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.. వైకాపా ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్‌కు సవాల్ విసిరారు. అవినీతికి వైకాపా పుట్టినిల్లు అని, బుర్రా నెలకోసారి కందుకూరు వచ్చి ఆధారాల్లేని ఆరోపణలు చేసి వెళ్తుంటే ఎంత మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. పట్టణ తెదేపా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లింగసముద్రం జడ్పీటీసీ సభ్యురాలు పెద్ద భూ కబ్జాదారు అని, అటువంటి వారిని వెనకేసుకుని బుర్రా అవినీతి గురించి మాట్లాడటం దారుణమన్నారు. 2023లో పూజారులకు సంబంధించిన 8 ఎకరాల భూమిని వైకాపా ప్రభుత్వాన్ని అడ్డంపెట్టుకుని ఫ్రీ హోల్డ్ చేయించుకుని కబ్జా చేసేందుకు ప్రయత్నించారని విమర్శించారు. ఈ వ్యవహారంలో పంచాయతీ కార్యదర్శి సస్పెండ్ అయ్యారని గుర్తుచేశారు. పెదపవనిలో పీర్లచావిడితో పాటు ప్రస్తుతం 5.24 ఎకరాలు భూములు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని, వారి భూ దాహాన్ని అడ్డుకుంటున్నట్లు తెలిపారు. బుర్రా కనిగిరి నియోజకవర్గంలో చేసిన అవినీతికి పంచాయతీరాజ్‌శాఖ ఉద్యోగి బలయ్యాడని, కనిగిరిలో కొందరికి డబ్బులు ఇవ్వకపోవడంతో వారంతా మీడియా ముందుకు వచ్చి వాపోయింది నిజం కాదా అని ప్రశ్నించారు. తన ఇళ్లు, కార్యాలయం ముట్టడిస్తానని బుర్రా ప్రగల్భాలు పలుకుతున్నారని, ఒకసారి వస్తే ఏం జరుగుతుందో తెలుస్తుందని హెచ్చరించారు. తెలుగు ప్రజలు అత్యంత పవిత్రంగా భావించే తిరుమలలో నెయ్యి కల్తీకి పాల్పడింది వైకాపానేనని విమర్శించారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసిన కాకాణి రైతులను ఏ మాత్రం పట్టించుకోకుండా.. నేడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గురునాథం, వెంకటేశ్వర్లు, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, రాయపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు, పక్కన నాయకులు

సూచనల మేరకే మందులు వినియోగించాలి

మద్దిపాడు: వైద్యులు సూచించిన మేరకు మాత్రమే మందులను వినియోగించాలని వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ సూచించారు. గురువారం అమరావతి నుంచి ఒంగోలు వెళుతూ మార్గం మధ్యలో మండలంలోని సీతారామపురం కోస్టల్ వద్ద ఓ అతిథి గృహంలో వైద్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారు రూపొందించిన ప్రజారోగ్య హెచ్చరిక గోడప్రతులను ఆవిష్కరించారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

గుడ్లూరు, న్యూస్‌టుడే: గుడ్లూరు ప్రధాన ప్రాథమిక పాఠశాలకు యశ్వంత్ సాయితేజ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయిదు కుర్చీలు సమకూర్చారు. ట్రస్ట్ ప్రతినిధి నాగశ్రీనివాసులు.. గురువారం ఉపాధ్యాయులకు వీటిని అందజేశారు.

వేణుగోపాలుడికి లక్ష తులసి పూజ

ఉలవపాడు, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి సందర్భంగా ఉలపాడులోని వేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం విశేష కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో లక్ష తులసి పూజ వైభవంగా సాగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పరస్పర సహకారంతో రాణింపు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కోటారెడ్డి ఆసుపత్రి సమీపంలో ఏఐటీయూసీకి అనుబంధంగా ఏర్పాటు చేసిన స్కందపురి పెయింట్ వర్కర్స్ సంఘం కార్యాలయాన్ని డాక్టర్ శివకుమార్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. వృత్తిదారుల మధ్య సహకారం, సమన్వయం ఉంటే రాణించగలుగుతారని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు కె.వీరారెడ్డి మాట్లాడుతూ సమష్టిగా సాగి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు బి.సురేష్‌బాబు, ఆనంద్‌మోహన్, కె.రాము, ఉప్పుటూరి మాధవ, జె.రవి, చిన్నబ్రహ్మయ్య, మెండా లెనిన్ పాల్గొన్నారు.

కార్యాలయ ప్రారంభంలో పాల్గొన్న డాక్టర్ శివకుమార్‌రెడ్డి, సంఘం ప్రతినిధులు

కులదూషణ కేసు విచారణ

గుడ్లూరు, న్యూస్‌టుడే: అడవిరాజుపాలెంలో నమోదైన కులదూషణ కేసును కందుకూరు డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గురువారం విచారించారు. చెంచిరెడ్డిపాలేనికి చెందిన అంజిరెడ్డి అనే వ్యక్తి తనను కులం పేరుతో దూషించారని గ్రామానికి చెందిన శ్రీను ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఫిర్యాదుదారు, స్థానికులతో డీఎస్పీ మాట్లాడి వివరాలు సేకరించారు. సీఐ మంగారావు, ఎస్సై వెంకటరావు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. నలుగురికి గాయాలు

కందుకూరు పట్టణం: ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తా పడటంతో అందులో ఉన్న నలుగురికి గాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఒంగోలుకు చెందిన భారతమ్మ, గోపినాథ్‌రెడ్డి, ఇంద్రసేన, అన్నపూర్ణమ్మ నలుగురు ఆటోలో కందుకూరు మండలం మాచవరంలోని బంధువుల పెద్దకర్మకు వచ్చారు. మార్గం మధ్యలో జాతీయ రహదారి 167-బిపై ఆనందాపురం కూడలి సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి ఆటో రోడ్డు పక్కన కాలువలోకి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో అన్నపూర్ణ, భారతమ్మలకు తీవ్ర గాయాలుకాగా, మిగిలిన ఇద్దరికి కొద్దిపాటి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో వారిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం ఒంగోలు రిమ్స్‌కు సిఫార్సు చేశారు.

సత్వరం పనుల పూర్తికి ఆదేశం

పొన్నలూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పలదిన్నె పంచాయతీలో జరుగుతున్న పీఎంజేఏవై పనులను గురువారం ఎంపీడీవో సుజాత సందర్శించారు. ఎస్సీ కాలనీలోని సీసీ కాలువ పనుల ఆలస్యానికి గల కారణాలను తెలుసుకుని, వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్, వీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఏకీకృత కుటుంబ సర్వే, అక్షర ఆంధ్ర రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన సర్వేలను త్వరితంగా చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటరావు, మాల్యాద్రి, అబ్దుల్ బారి, శ్రీకాంత్, హరీష్, మోబీనా పాల్గొన్నారు.

కాలువ పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో సుజాత, సిబ్బంది

మద్యం గొలుసు దుకాణాలపై నిఘా

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ ఆయేషాబేగం హెచ్చరించారు. స్థానిక కార్యాలయాన్ని గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ చేసి పలు దస్త్రాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో గొలుసు దుకాణాలు నిర్వహించే వారిపై సిబ్బంది ప్రత్యేక నిఘా పెట్టి అక్రమ వ్యాపారులపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మద్యం దుకాణాల వద్ద బహిరంగంగా తాగితే అనుమతులు రద్దు చేస్తామన్నారు. ఇటీవల స్వాధీనం చేసుకున్న 47 మద్యం సీసాలను ధ్వంసం చేశారు. కార్యక్రమంలో ఏఈఎస్ వెంకట్, సీఐ శివకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

సీసాలు ధ్వంసం చేస్తున్న ఆయేషాబేగం, సిబ్బంది

బాధిత కుటుంబానికి చేయూత

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఓగూరు పంచాయతీ మాల్యాద్రికాలనీలో నివాసముంటున్న కె.నరసింహాచార్యులు అనారోగ్యానికి గురవ్వడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో బ్రాహ్మణ సేవా సమితి వారు స్పందించి రూ.32,500 ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. సమితి బాధ్యులు ఆర్.వెంకటేశ్వర్లు, విశ్రాంత పీఆర్ డీఈ ఎం.మురళీమోహన్, శ్రీనివాస దీక్షితులు పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో పూడికతీత

ఎడ్లూరపాడు ఎస్సీ కాలనీలోని కాలువల్లో పూడికతీత పనులు

జరుగుమల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఎడ్లూరపాడు ఎస్సీ కాలనీలో ఏళ్ల తరబడి పీడిస్తున్న డ్రైనేజీ సమస్యకు 'మన రైతన్న' ఫౌండేషన్ సహకారంతో పరిష్కారం లభించింది. గతంలో వర్షాలకు కాలువలు నిండి ఇళ్లలోకి నీరు చేరేది. ఈ దుస్థితి గమనించిన ఎన్నారై ఉండవల్లి రాములు తన సొంత ఖర్చుతో డ్రైనేజీ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. పంచాయతీ కార్యదర్శి మాధవి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ అశోక్ పర్యవేక్షణలో జేసీబీ సహాయంతో కాలనీ మొదటి నుంచి చివరి వరకు పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. ఫౌండేషన్ సభ్యులు బాశం కోటేశ్వరరావు, పొన్నగంటి సురేష్, నరేష్, ముండ్లమూరి శ్రీహరి పాల్గొన్నారు.

అసౌకర్యాల నడుమ చదువులు

దెబ్బతిన్న వంటశాల పైకప్పు

న్యూస్‌టుడే, పొన్నలూరు

▸ విద్యార్థుల ఆందోళన

మండలంలోని చెన్నిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న మౌలిక సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదు. నాడు-నేడు పథకం కింద రూ.1.33 కోట్ల నిధులతో పాఠశాల అభివృద్ధి పేరిట చేసిన పనులు నాసిరకంగా జరిగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వంటగది భోజనశాల, తాగునీటి గది, తరగతి గదులు కొద్ది రోజులకే పాడైపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భోజనశాల పైకప్పు దెబ్బతినడంతో ఎండలోనే మధ్యాహ్న భోజనం చేయాల్సి వస్తోంది. ప్రహరీ కూడా అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితులను పలుమార్లు అధికారులకు వివరించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులను చేపట్టాలని, కనీస వసతులు కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా కక్షిదారుడు మేదరమెట్ల బాలకోటయ్య S/o కొండయ్యకు చెందిన షెడ్యూలు దాఖల వ్యవసాయ భూమిని గురించి ప్రతివాదులు అయిన మేదరమెట్ల రవి మరియు మేదరమెట్ల మల్లిక అనువారలపై ప్రకాశం జిల్లా, కందుకూరు జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో **O.S.No:889/2022** నంబరున డిక్లరేషన్ దావాను వేసి ఉన్నారు. సదరు దావా పైన తెలిపిన కోర్టులో నడుస్తున్నది. పై తెలిపిన ప్రతివాదులు క్రింది షెడ్యూలు దాఖల ఆస్తులను పరాధీనము చేయుటకు ప్రయత్నిస్తున్నారు. కానీ వారికి షెడ్యూలు ఆస్తిపై ఎలాంటి హక్కులు లేవు, ప్రతివాదులు మధ్యపెట్టి ఈ దావా షెడ్యూలు ఆస్తులను ఎవరికైననూ అమ్మినచో, సదరు క్రయ విక్రయాలు నా కక్షిదారుని హక్కులను బద్ధపరచజాలవు మరియు చెల్లనేరవు.

షెడ్యూలు ఆస్తి వివరములు

ప్రకాశం జిల్లా, కందుకూరు సబ్‌రిజిస్ట్రారు ఆఫీసు పరిధిలో, కందుకూరు మండలంలోని, కొండె కందుకూరు రెవెన్యూ విలేజి ఆఫ్ నరిశెట్టివారిపాలెం గ్రామములో ఉన్న సర్వే నంబరు. 179/1Aలో **AC.2-21** సెంటుల వ్యవసాయ భూమికి ఈ క్రింద ఉన్న హద్దులు: **తూర్పు:** సోమేపల్లి వెంకటేశ్వర్లు, తిరుమలయ్య వగైరాల భూమి, **దక్షిణం:** కాపు క్రిష్ణయ్య భూమి, **పడమర:** వరవ, **ఉత్తరం:** కుమ్మరి వెంకటేశ్వర్లు భూమి.

పై తెలిపిన షెడ్యూలు ఆస్తికి సంబంధించి నా కక్షిదారుడు ఇచ్చిన సంజాయిషి మేరకు ఈ నోటీసు ఇవ్వడమైనది.

ఇట్లు: బెజవాడ క్రిష్ణయ్యచౌదరి, B.A.B.L.
అడ్వకేటు, కందుకూరు, ప్రకాశంజిల్లా, సెల్: 9866414695

(c) eenadu

'ప్రజలు తిరస్కరించినా మార్పురాదా'

దర్శి: దేవునికి క్షమాపణ చెప్పాల్సిన మాజీ సీఎం జగన్ ప్రజలను రెచ్చగొట్టి అలజడి సృష్టిస్తే చట్టం చూస్తూ ఊరుకోదని తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్ఛార్జి గొట్టిపాటి లక్ష్మి విమర్శించారు. ఆయన రాక్షస పాలన భరించలేక ప్రజలు తిరస్కరించినా మార్పు రాలేదని ఆమె ఆక్షేపించారు. గురువారం దర్శిలో వైకాపా నాయకులు వీరంగం సృష్టించి ఫ్లెక్సీల చించి వేయడంపై ఆమె స్పందించారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయిదేళ్ల ప్రజల ఆస్తులను దోచుకోవటంతో పాటు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి చివరకు వెంకన్న లడ్డూని సైతం కల్తీచేసి అడ్డంగా దొరికిపోయారన్నారు. మాజీ ఎమ్మెల్యే పాపారావు పాల్గొన్నారు.

దర్శిలో మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి

ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా..

దర్శి: దర్శిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతానని తెదేపా నియోజకవర్గ బాధ్యులు గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పట్టణంలో రూ.50.46 లక్షలతో జోము కాలువ, 8వ వార్డులో రూ.42 లక్షలతో సీసీ రోడ్లు, సైడు కాలువలు, రూ.55 లక్షలతో ఎంఈవో కార్యాలయ భవనానికి గురువారం ఆమె శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు, నాయకులు డా.లలిత్‌సాగర్, మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య, కమిషనర్ మహేష్, నాయకులు పాల్గొన్నారు.

అద్దంకి

•అద్దంకి •దర్శి

31న మున్సిపల్ అత్యవసర సమావేశం

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి పురపాలక అత్యవసర సమావేశం ఈ నెల 31న నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు. మొత్తం 49 అంశాలతో కూడిన అజెండా పత్రాలను కౌన్సిలర్లకు, అధికారులకు పంపినట్లు ఆయన వెల్లడించారు. పాలకమండలి ఛైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ అధ్యక్షతన నిర్వహిస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

అద్దంకి మేదరమెట్ల, న్యూస్‌టుడే:

?: మేదరమెట్ల గ్రామంలో సెంటర్ డివైడర్‌పై ఉన్న దీపాలు వెలగడం లేదు. సమస్యను పరిష్కరించగలరు. – స్థానికులు, మేదరమెట్ల

✓: దీపాల మరమ్మతులు చేపట్టే సామగ్రి అందుబాటులో లేదు. త్వరలోనే రప్పించి మరమ్మతులు చేయిస్తాం. – లక్ష్మీకాంత్, పంచాయతీ కార్యదర్శి, మేదరమెట్ల

చివరి ఆయకట్టుకు సాగర్ జలాలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: చివరి ఆయకట్టుకు సాగర్ జలాలు అందిస్తామని ఎన్నెస్పీ ఈఈ విజయలక్ష్మి అన్నారు. రెడ్డినగర్, చంద్రగిరి వద్ద రజానగరం మేజరు కాలువలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఇబ్బంది లేకుండా చివరి వరకూ నీరందేలా చేస్తామన్నారు. రైతులు అవసరమైన మేరకు నీటిని వాడుకోవాలని చెప్పారు. ప్రస్తుతం చంద్రగిరి, తాళ్లూరు మండలం విఠలాపురం వరకు సాగర్ జలాలు వెళుతున్నాయని చెప్పారు. సిబ్బంది నిత్యం కాలువలపై ఉండి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జేఈ విజయరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

రజానగరం మేజరు కాలువలో నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఈఈ విజయలక్ష్మి

ఈ-నారీమణులు వచ్చేశారు!

☛ ఇక మహిళాసంఘాల్లో మరింత చైతన్యం

న్యూస్‌టుడే, తాళ్లూరు, ముండ్లమూరు

స్వయం సహాయక సంఘాల మహిళలను పొదుపుతో పాటు పలు అంశాల్లో చైతన్యం నింపేందుకు ఈ-నారీమణులు రంగంలోకి దిగుతున్నారు. ప్రభుత్వం కొత్తగా ఈ వ్యవస్థను తీసుకురావడంతో నారీ లోకానికి మేలు చేకూరుతుందని భావిస్తున్నారు. వారితోపాటు సీఆర్పీలకు కూడా ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశారు.

ప్రస్తుతం వీవోఏలపై పనిభారం అధికంగా ఉండడంతో మహిళలు పొదుపు, రుణాలు తీసుకునేందుకే పరిమితమయ్యారు. ఇక నుంచి సమాజానికి ఉపయోగపడే అంశాలపై అవగాహన కల్పించడం, జీవనోపాధులను పెంపొందించడం, బ్యాంకులతోపాటు ప్రభుత్వ సంస్థల నుంచి రుణాలు ఇప్పించేందుకు ఈ-నారీమణులు తోడ్పాటు అందించనున్నారు. స్వయం సహాయక సంఘాలలో చురుగ్గా ఉంటూ, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్న మహిళలను గుర్తించి ఎంపిక చేశారు. వీరు ప్రతి నెలలో విధిగా సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు సంఘాల్లోని లావాదేవీల గురించి చర్చించి అక్రమాలకు తావు లేకుండా ఉండేలా కృషి చేస్తారు. దీంతో వీవోఏలపై పని భారం తగ్గనుంది. డీఆర్‌డీఏ ద్వారా అమలయ్యే పథకాల గురించి మహిళలకు వివరించి అవగాహన కల్పిస్తారు.

దర్శి నియోజకవర్గ పరిధిలోని అయిదు మండలాల్లో 5,920 స్వయం సహాయక సంఘాలుండగా 59,163 మంది సభ్యులుగా కొనసాగుతున్నారు. ఇందుకోసం 189 గ్రామైక్య సంఘాలు ఏర్పాటు చేయగా, ప్రస్తుతం 669 మంది ఈ-నారీమణులను నియమించారు. వీరితోపాటు 243 మంది సీఆర్పీలను కూడా నియమించి అన్ని మండలాల్లో శిక్షణలు కూడా పూర్తి చేశారు. ఇక ఉన్నతాధికారుల సూచనలతో వీరితో విధులు నిర్వర్తింపజేయనున్నారు. తాళ్లూరు మండలంలో 117 ఈ-నారీమణులుండగా, 54 మంది సీఆర్పీలను, దర్శిలో 127మంది ఈ-నారీమణులను 42 మంది సీఆర్పీలను ఎంపిక చేశారు. మిగతా మండలాల్లో కూడా ఈ ప్రక్రియ పూర్తయింది. వీరు సంఘాల్లో అర్హులైన మహిళలకు పథకాలపై అవగాహన కల్పించడం, యాప్‌ల గురించి తెలియజేయడం, వైద్యశాఖ సహకారంతో అవసరమైన మహిళలకు వైద్య చికిత్సలు చేయించి ఆరోగ్యవంతులుగా ఉండేలా కృషి చేస్తారు.

తాళ్లూరు మండలంలో ఎంపికైన ఈ-నారీమణులు, సీఆర్పీలు

శేషారావును పరామర్శించిన బలరాం

శేషారావు కుటుంబ సభ్యులతో కరణం బలరాం

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: రావినూతల గ్రామానికి చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ మోపర్తి శేషరావు తల్లి లక్ష్మీకాంతమ్మ కొద్దిరోజుల క్రితం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం గురువారం శేషారావును, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నూరుశాతం పన్ను వసూళ్లే లక్ష్యం

అద్దంకి, న్యూస్‌టుడే : గ్రామ పంచాయతీల్లో ఫిబ్రవరి 14వ తేదీ లోపు నూరుశాతం ఇంటిపన్ను వసూళ్లే లక్ష్యంగా పనిచేయాలని అద్దంకి డీఎల్‌డీవో సీహెచ్.సువార్త అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద అద్దంకి, దర్శి నియోజకవర్గాల పరిధిలోని ఉప ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అద్దంకి ఎంపీడీవో బి.వరూధిని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలకు అనుగుణంగా ఇంటి పన్నుల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది సమర్థంగా పని చేయాలన్నారు. పన్నుల వసూలులో డిజిటల్ చెల్లింపులు జరపాలే తప్ప నేరుగా డబ్బులు తీసుకోరాదన్నారు. అద్దంకి డివిజన్‌లో తాళ్లూరు, బల్లికురవ, ముండ్లమూరు, సంతమాగులూరు, దర్శి, దొనకొండ, కొరిశపాడు మండలాల్లో తక్కువ వసూళ్లు నమోదు అయ్యాయన్నారు. అద్దంకి మండలంలో రూ.1.07 కోట్లు ఇంటి పన్నులు వసూలు చేయాల్సి ఉండగా రూ.25 లక్షలు వసూలు జరిగిందన్నారు. దర్శి నియోజకవర్గంలోని ఉప ఎంపీడీవోలు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తమ మాటను ఖాతరు చేయడం లేదని డీఎల్‌డీవో దృష్టికి తీసుకొచ్చారు. దీనికి ఆమె స్పందిస్తూ అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మాట్లాడుతున్న డీఎల్‌డీవో సువార్త

ఉగాదిలోగా గృహ నిర్మాణాలు పూర్తి

తాళ్లూరు, న్యూస్‌టుడే : వచ్చే ఉగాదిలోగా పక్కా గృహాల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా గృహనిర్మాణశాఖాధికారి పి.శ్రీనివాసప్రసాద్ ఆదేశించారు. నిర్ణయించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. తాళ్లూరులో గురువారం గృహాల నిర్మాణ తీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో మాట్లాడి చైతన్యపర్చారు. బిల్లులు కూడా త్వరితగతిన అందజేస్తామని, ఎలాంటి జాప్యం జరగకుండా చూస్తామని వారికి భరోసా ఇచ్చారు. అవసరాల మేరకు సహాయ, సహకారాలు అందజేస్తామన్నారు. ఏఈ హనుమంతరావు, ఇంజినీరింగు సహాయకులు జె.ప్రశాంతి, ఎస్.లక్ష్మీప్రసన్న, పర్యవేక్షకులు రవికుమార్, సుబ్బారావు పాల్గొన్నారు.

తాళ్లూరులో పక్కా గృహాలు పరిశీలిస్తున్న శ్రీనివాస ప్రసాద్

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: ఒంగోలులో జరుగుతున్న ఎన్టీఆర్ కళాపరిషత్ నాటకోత్సవాల్లో కొరిశపాడు మండలం రావినూతల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'మానవుడే భస్మాసురుడు' నాటికను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన విమర్శకుల ప్రశంసలందుకుంది. ఈ నాటిక ప్రదర్శించిన విద్యార్థులకు గురువారం పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాఘవరెడ్డి మాట్లాడుతూ..ప్రకృతి వనరులను నాశనం చేస్తూ మానవుడు తనకు తానే నష్టం కలగజేసుకుంటున్నాడన్న అంశాన్ని అద్భుతంగా ప్రదర్శించారని తెలిపారు. నాటిక ప్రదర్శించిన విద్యార్థులను, రచయితలు రౌతు వాసుదేవరావు, అట్టాడ అప్పలనాయుడు, దర్శకులు శాంతారాం, దేవి, నిర్వాహకులు దశరథ, రాజా రమేష్, ర్యూన్సీ, ఆంజనేయులును అభినందించారు. కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ బుజ్జి, మోపర్తి లక్ష్మీనారాయణ, సింగయ్య, రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

అభినందన పత్రాలు అందుకున్న విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు

అద్దంకి, న్యూస్‌టుడే : భీష్మ ఏకాదశి వేడుకలు అద్దంకిలోని పలు ఆలయాల్లో జరిగాయి. పట్టణంలోని మాధవస్వామి ఆలయం, ధన్వంతరి దత్తపాదుకాక్షేత్రం తదితర ఆలయాల్లో భక్తులు విశేష పూజలు చేశారు. మాధవస్వామి ఆలయం వద్ద అర్చకులు భాగవతుల శ్రీమంతాచార్యులు, సత్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో లక్ష తులసీదళాలతో అర్చన జరిగింది. అర్చకులు అత్తోట భాస్కర ఫణికుమార్‌శర్మ, నిర్వాహకులు నాగసూరి హనుమత్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి కల్యాణం..

బల్లికురవ, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పురస్కరించుకుని కొణిదెన సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బ్రహ్మగుండం వద్ద గురువారం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి శాంతి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, కలశారాధన, కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

మణికేశ్వరం(అద్దంకి), న్యూస్‌టుడే : అనారోగ్యానికి గురైన మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.18 వేల చెక్కును గురువారం మణికేశ్వరంలో అందించారు. ఐటీడీపీ నాయకులు కరీముల్లా ఆధ్వర్యంలో బాధిత మహిళకు చెక్కు ఇచ్చారు. తెదేపా నాయకులు అశోక్, ఆదినారాయణ, మాథ్యూస్, బలరామిరెడ్డి, అబ్దుల్లా, ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

వాలినా.. కూలినా పట్టదా !

బొమ్మబోలుసు

ధేనువకొండ నుంచి గార్లపాడు వెళ్లే దారిలో విద్యుత్తు స్తంభం రోడ్డుపైకి వాలిపోయి ప్రమాదకరంగా ఉంది. ఆ మార్గంలో పలువురు ప్రయాణిస్తుంటారు. ఆ సమయంలో కూలితే ముప్పు తప్పదు. సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై విద్యుత్తు ఏఈ శివప్రసాదరావును వివరణ కోరగా చర్యలు చేపడతామన్నారు. –న్యూస్‌టుడే, అద్దంకి

మురుగుపోయే మార్గమేదీ..?

కురిచేడు మండలంలోని నమశ్శివాయపుర అగ్రహారంలోని ఆరో వార్డులో పక్కా కాలువలు లేవు. దీంతో నివాసాల నుంచి వచ్చే మురుగు రహదారిపైనే నిల్వ ఉండిపోతోంది. డ్రైనేజీ నిర్మాణం చేపడితే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. దీనిపై 'న్యూస్‌టుడే' స్థానిక సర్పంచి వెంకటరమణ వివరణ కోరగా, ప్రతిపాదనలు పంపామని, నిధులు రాగానే పనులు చేయిస్తామని తెలిపారు. – కురిచేడు, న్యూస్‌టుడే

వసతి గృహం పరిశీలన

అవీ... ఇవీ.. అన్నీ...

దొనకొండ, న్యూస్‌టుడే: రానున్న పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలంటే విద్యార్థులను బాగా చదివించాలని ఎంపీడీవో వసంతరావునాయక్ అన్నారు. దొనకొండలోని ఎస్సీ-2 బాలుర వసతి గృహాన్ని గురువారం పరిశీలించారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ఏ విధంగా నేర్పిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఉదయం, సాయంత్రం ఎక్కువ సమయం చదువుకు కేటాయించాలన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ

తాళ్లూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వం కేటాయిస్తున్న సరకులన్నింటినీ ప్రజలకు సక్రమంగా అందజేయాలని తహసీల్దారు బీవీ.రమణారావు స్పష్టంచేశారు. రజానగరం, మల్కాపురంలోని నిత్యావసర సరకుల దుకాణాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరకుల నిల్వలు, పలు రకాల దస్త్రాలను పరిశీలించారు. వీఆర్వో నాగూర్‌బీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరాలు వినియోగించుకోవాలి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పశు పోషకులు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పంగులూరు పశు వైద్యాధికారి డాక్టర్ మురళీ కృష్ణ అన్నారు. పంగులూరులో గురువారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION):: ADDANKI
S.O.P. No.02/2025

1. Chilukuri Venkata Seshamma
2. Chilukuri Rama rao ... Petitioners

Vs

Palavalli Janardhan ... Respondent

To whomsoever it may concern

Whereas the petitioners filed the petition to grant succession certificate to them in respect of assets/amounts set forth in the petition Schedule hereto attached with power to collect and/or receive and/or realize the same inclusive of all interests accrued thereon and deal with the same without any impediment as prayed for, anyone having interest or right, if any, in the petition schedule and objection for the grant of succession certificate as prayed for shall attend before the Hon'ble Court mentioned above either in person or by pleader on 12-02-2026 at about 10-30 a.m. and file his/their objections therein. Or else take notice that the above petition will be heard and decided ex-parte.

PETITION SCHEDULE

Rs.1,44,052/-(Rupees one lakh forty four thousand and fifty two only) payable to the petitioners in E.P.No.53/2024 as per the decree dated 03-04-2017 passed in O.S. No. 278/2015 on the file of the Hon'ble Prl. Junior Civil Judge's Court, Addanki.

By order of the court,

Vajrala Anji Reddy, B.Sc., B.L.,
Maram Srinivasa Rao, M.B.A.,LLB.,
Tadikonda Prasad Babu, M.Tech.,LLB.
Advocates, Addanki-523 201.

మండప నిర్మాణానికి దాతల విరాళం

దాతకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఛైర్మన్ తదితరులు

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాతిముఖ మండపం, ప్రాకార మండపాల నిర్మాణానికి విజయవాడకు చెందిన దాత చిన్ని కామేశ్వరరావు, పూర్ణావతి దంపతులు, కుటుంబసభ్యులు రూ.1.11,116 విరాళం అందించారు. ఈ మేరకు నగదును పాలకమండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకర్‌కు అందించి రశీదు పొందారు. అనంతరం గర్భాలయంలో దాత కుటుంబసభ్యులకు ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా శేషవస్త్రం, తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని దాతకు బహూకరించారు.

సంపద కేంద్రాలతో ఆదాయం

కొరిశపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: పారదర్శక ఇంటి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని, తద్వారా పంచాయతీకి ఆదాయ వనరులు సమకూరతాయని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. కొరిశపాడు మండలం పి.గుడిపాడులో ఆయన గురువారం పర్యటించారు. అనంతరం కొరిశపాడులోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో స్వామిత్వ, స్వర్ణరథం, ఇంటి పన్ను వసూలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ..ఇంటి పన్నులను ఆన్‌లైన్ ద్వారా చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో చెత్త కుప్పలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. 'వన్ బిన్-వన్ బ్యాగ్' విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. చెత్త సంపద కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని..వాటి ద్వారా వచ్చే ఎరువును విక్రయించి ఆదాయాన్ని పంచాయతీ ఖాతాలో జమచేయాలన్నారు. హరిత రాయబారులకు ఎప్పటికప్పుడు వేతనాలు చెల్లించాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.రాజ్యలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రసేన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పి.గుడిపాడులో అవగాహన కల్పిస్తున్న డీపీవో వెంకటేశ్వరరావు

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

ఏల్చూరు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: స్థానిక ఏల్చూరు రక్షిత పథకం రహదారి అంతా వ్యర్థాలతో నిండిపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. ఈ సమస్యపై 'ఈనాడు'లో ఈ నెల 6న 'దారంతా చెత్తమయం' శీర్షికతో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. రక్షిత పథకం ప్రాంతంలో వ్యర్థాలను తొలగింపజేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

అద్దంకి: అద్దంకి పురపాలికలో పనిచేస్తున్న 120 మంది కార్మికులకు చిన్ని శ్రీహరిరావు గురువారం నూతన దుస్తులు అందించారు. చిన్ని సుధాకరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సంచాలకులు చిన్ని శ్రీనివాసరావు తెలిపారు. పురుషులకు చొక్కా, లుంగీ, మహిళలకు చీర, జాకెట్‌లను అందించారు.

చురుగ్గా పారిశుద్ధ్య పనులు

అద్దంకి : పట్టణంలో రెండు రోజుల నుంచి పారిశుద్ధ్య పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోని నేపథ్యంలో 15 మందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించి వారి ద్వారా కాలువల్లో పేరుకున్న చెత్త తొలగిస్తున్నారు.

కార్మిక చట్టాల రద్దుకు పోరాటం

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి మజుందార్

సుందరయ్యభవన్ (అద్దంకి), న్యూస్‌టుడే : కేంద్రం ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్.మజుందార్ అన్నారు. గురువారం సాయంత్రం సుందరయ్యభవన్ వద్ద సీఐటీయూ, ఏఐటీయూసీ సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. దీనికి పి.తిరుపతిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలు రద్దుచేసే వరకూ పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాదరావు, తంగిరాల వెంకటేశ్వర్లు, పెనుబాక ఆదాం, ఉసురుపాటి శామ్యూల్, కోటేశ్వరమ్మ, హరిబాబు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

◗ దర్శి: కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులకు నష్టంచేసే కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రంగారావు అన్నారు. సమ్మె విజయవంతానికి ఉద్యోగులు, కార్మికులను సమీకరించడంపై గురువారం దర్శి సీపీఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నాయకులు పాల్గొన్నారు.

పరిమళించిన ప్రతిభా సుమాలు

క్రీడావని

అద్దంకి, బల్లికురవ, న్యూస్‌టుడే

గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుల్లో ప్రతిభ చాటుతున్నారు. నిత్యం ప్రణాళికాబద్ధంగా చదవడం..సమకాలీన అంశాల్లో పట్టు సాధించడంతో వారు జిల్లాస్థాయిలో రాణిస్తున్నారు చక్రాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు. ఇటీవల ఎన్నికల సంఘం, రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన పోటీల్లో జిల్లాస్థాయిలో సత్తా చాటి మిగిలిన వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

సమకాలీన అంశాలపై పట్టు..

ఉత్తరఅద్దంకి కాకానిపాలెంలో నివాసముంటున్న మిడిదొడ్డి సుభాష్ చక్రాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి. ఇతను సమకాలీన అంశాలపై పట్టు సాధించాడు. ఆయన తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. సోదరుడు తిమ్మాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివి ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు. ఇటీవల ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల సంఘం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో బాపట్ల జిల్లాస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచాడు. జిల్లా కలెక్టర్ నుంచి బహుమతి అందుకున్నారు. పాఠశాలలో ప్రతిభావంతుడిగా గుర్తింపు పొందారు. ఉన్నతోద్యోగం సాధించడం తన లక్ష్యమని సుభాష్ చెబుతున్నాడు.

కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న సుభాష్

విభిన్న అంశాల్లో లోతైన పరిజ్ఞానం

సింగరకొండ అఖిల్ ప్రస్తుతం చక్రాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. తల్లి శారద ఏఎన్ఎం.గా పని చేస్తున్నారు. తండ్రి సురేష్ కాంపౌండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ విద్యార్థి విభిన్న అంశాల్లో లోతైన పరిజ్ఞానం సాధించారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన స్పెల్‌బీ పోటీల్లో ద్వితీయస్థానంలో నిలిచాడు. మండల స్థాయిలో ఓటరు దినోత్సవ వక్తృత్వ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించాడు.

కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము

శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానము

సింగరకొండ, అద్దంకి మండలం, ప్రకాశం జిల్లా

టెండర్ నోటీసు నెం:06/2026, తేది.29.01.2026.

ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, సింగరకొండలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానములో తేది: 02-03-2026న జరుగు 71వ తిరునాళ్ళ సందర్భంగా కొన్ని అంశములకు సీల్డు టెండర్లు ఆహ్వానించడమైనది. తేది: 11-02-2026 ఉదయం గం.11.00ల నుండి దేవస్థాన కార్యాలయము వద్ద డిపార్టుమెంట్ అధికారుల సమక్షమున ఈ క్రింది పట్టికలో గల అంశములకు సీల్డు టెండర్లు తెరవబడును.

వ.నెం.	అంశము వివరము	ధరావత్తు	నిర్వహించువిధానము
1.	స్వామి వారి తిరునాళ్ళకు ఎలక్ట్రికల్ డెకరేషన్(తిరునాళ్ళకు మాత్రమే)	రూ.10,000/-	సీల్డు టెండరు మాత్రమే
2.	స్వామివారి తిరునాళ్ళకు షామియానాలు వంటపాత్రలు వగైరా సరఫరా చేయుట (తిరునాళ్ళకు మాత్రమే)	రూ.10,000/-	సీల్డు టెండరు మాత్రమే
3.	పూల అలంకరణ (తిరునాళ్ళకు)	రూ.10,000/-	సీల్డు టెండరు మాత్రమే
4.	క్యూలైన్లు ఏర్పాటు చేయుటకు	రూ.10,000/-	సీల్డు టెండరు మాత్రమే
5.	బయోటాయిలెట్స్ ఏర్పాటు చేయుటకు	రూ.10,000/-	సీల్డు టెండరు మాత్రమే
6.	శానిటేషన్ కూలీలను సరఫరా చేయుటకు	రూ.10,000/-	సీల్డు టెండరు మాత్రమే
7.	రంగులు వేయుట	రూ.10,000/-	సీల్డు టెండరు మాత్రమే
8.	ఆహ్వాన పత్రికలు మరియు ఇతర ప్రింటింగ్ మెటీరియల్స్	రూ.10,000/-	సీల్డు టెండరు మాత్రమే
9.	ఫోటో& వీడియోగ్రఫీ& లైవ్ టెలికాస్ట్	రూ.10,000/-	సీల్డు టెండరు మాత్రమే
10.	తాత్కాలిక CC కెమెరాలు ఏర్పాటు చేయుట	రూ.10,000/-	సీల్డు టెండరు మాత్రమే
11.	తాటాకు చలువపందిర్లు ఏర్పాటు చేయుట	రూ.10,000/-	సీల్డు టెండరు మాత్రమే

సీల్డు టెండర్లు

సీల్డు టెండరు షెడ్యూల్ తేది: 30-01-2026 నుండి 10.02.2026 వరకు ఆఫీసు పనివేళలలో షెడ్యూల్ 1కి రూ.500/-లు చెల్లించి పొందగలరు. పూర్తి చేసిన సీల్డు టెండర్లు తేది:10.02.2026 సా॥ 5-00గంటల లోపు దేవస్థాన కార్యాలయము నందు గల టెండర్ బాక్స్ నందు వేయవలెను.

చుండూరి మురళీసుధాకరరావు
ధర్మకర్తల మండలి ఛైర్మన్ మరియు సభ్యులు
సింగరకొండ, తేది: 29-01-2026

మదమంచి తిమ్మానాయుడు
సహాయ కమిషనరు
మరియు కార్యనిర్వహణాధికారి

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

వైద్యశాఖ సిబ్బందికి అభినందన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: గణతంత్ర వేడుకల్లో వైద్యఆరోగ్యశాఖ శకటానికి ద్వితీయ బహుమతి వచ్చిన సందర్భంగా మాస్ మీడియా విభాగం సిబ్బంది, ఆశా కార్యకర్తలను డీఎంహెచ్‌వో డాక్టర్ డి.వెంకటేశ్వర్లు అభినందించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి బి.నరసింహారావు, డిప్యూటీ డెమో సరోజ, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి కేపీ రాజు, పట్టణ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు. ఏకేయూలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ అధికారిగా అవార్డు అందుకున్న హర్షప్రీతమ్ దేవ్‌ను ఉపకులపతి డీవీఆర్ మూర్తి అభినందించారు.

మహాత్మాగాంధీ వర్ధంతి

నేడు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక గాంధీ రోడ్డులోని ఆయన విగ్రహం వద్ద శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని దక్షిణ బైపాస్ రోడ్డు, సుజాతనగర్, సుబ్బయ్య కాలనీ, మంగమూరు రోడ్డు జంక్షన్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయనున్నట్లు డీఈ పాండురంగారావు తెలిపారు.

31, ఫిబ్రవరి 2న పింఛన్ల పంపిణీ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఈ నెల 31, ఫిబ్రవరి రెండో తేదీన ఉదయం 6.30 గంటలకు ఇళ్లవద్దనే పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నగరపాలక, సచివాలయ సిబ్బంది నేరుగా ఇళ్లకు వచ్చి అందజేస్తారని, ఎవరూ కార్యాలయాల వద్దకు రానవసరం లేదని తెలిపారు. ఇతర ప్రదేశాల్లో ఉన్నవారు ఆయా తేదీల్లో ఇళ్లవద్ద అందుబాటులో ఉండాలని కోరారు.

సూపర్‌బజార్ ఆడిట్ అభ్యంతరాలపై విచారణ

ఒంగోలు నగరం న్యూస్‌టుడే: నగరంలోని కోఆపరేటివ్ సూపర్‌బజార్‌లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టారు. ఇటీవల ఆడిట్ సిబ్బంది కొన్ని లోపాలను గుర్తించి నివేదిక ఇచ్చారు. ప్రధానంగా సూపర్‌బజార్ ఆవరణలో గల దుకాణాలను త్రిసభ్య కమిటీ నేరుగా లీజులకు ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. అదే విధంగా ఆర్థిక పరమైన మరికొన్ని అంశాలపై సెక్షన్ 52 కింద విచారణ జరపడానికి ఆడిట్ కార్యాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.శ్రీనివాసరావును నియమించారు.

అతివలకు శిక్షణ.. ఉపాధికి రక్షణ

బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ పొందుతున్న మహిళలు

న్యూస్‌టుడే, సంతనూతలపాడు

గృహిణులు, పది, ఇంటర్, డిగ్రీ చదివిన యువతులు తమ సొంత కాళ్లపై ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. సంతనూతలపాడు మండలం ఎండ్లూరుడొంకలోని మహిళా ప్రాంగణంలో నిరుద్యోగ మహిళలకు కంప్యూటర్, బ్యూటీషియన్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. మూడు నెలల పాటు జరిగే బ్యూటీషియన్ కోర్సుల్లో పలు ప్రాంతాలకు చెందిన మహిళలు హాజరవుతూ చక్కగా తర్ఫీదు పొందుతున్నారు. ఇప్పటి వరకు నాలుగు బ్యాచ్‌లు పూర్తికాగా, ప్రస్తుతం అయిదో బ్యాచ్ కొనసాగుతోంది. ఐబ్రోష్, హెయిర్ కట్స్, ఫేషియల్, హెడ్ మసాజ్, మెడిక్యూర్, పెడిక్యూర్, హెయిర్ స్టైల్స్, హెయిర్ స్పా తదితర అంశాలపై కోర్సులో భాగంగా ఉచితంగా నేర్పిస్తున్నారు. దీనిపై ఆసక్తి ఉన్నవారు రానున్న బ్యాచ్‌ల్లో చేరవచ్చని నిర్వాహకులు సూచించారు.

సామగ్రి అంతా ఉచితంగానే..

ప్రస్తుతం బ్యూటీషియన్, కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణకు స్కిల్ హబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వమే ఉచితంగా అన్ని వసతులు కల్పిస్తుంది. బ్యూటీషియన్లకు అవసరమైన వివిధ రకాల వస్తువులు, పౌడర్, క్రీమ్‌లు అందిస్తుంది. కంప్యూటర్ కోర్సులకు సైతం కంప్యూటర్లు అందజేసి వారికి శిక్షణ ఇస్తుంది. ఇలాంటి శిక్షణలు తాము ఆర్థిక స్వాలంబన సాధించేందుకు ఎంతో దోహదపడతాయని మహిళలు అభిప్రాయపడ్డారు.

మరికొందరికి పని కల్పిస్తా..

నెల రోజులుగా బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ పొందుతున్నా. పదో తరగతి వరకు చదువుకున్నా. నా భర్త డ్రైవర్‌గా పనిచేస్తుంటారు. ఆయనకు చేదోడువాదోడుగా ఉండాలని, కుటుంబ ఆర్థిక స్థితి బాగుండాలనే ఉద్దేశంతో ఇక్కడ శిక్షణలో చేరా. అనంతరం సొంతంగా బ్యూటీపార్లర్ ఏర్పాటు చేసుకుంటా. నాతోపాటు మరికొందరికి ఉపాధి కల్పిస్తాను.

–బి.శ్రీలక్ష్మి, చీమకుర్తి

ఆర్థికంగా నిలదొక్కుకునేలా..

నేను టైలర్‌గా పనిచేస్తున్నాను. దాంతో పాటు బ్యూటీషియన్ కోర్సు నేర్చుకుంటే బాగుంటుందని వస్తున్నా. పదో తరగతి వరకు చదువుకున్నా. నా భర్త బేల్దారు పనులు చేస్తుంటారు. టైలరింగ్‌తో పాటు చుట్టు పక్కల వారికి మేకప్ వేస్తూ కాస్తంత ఆర్థికంగా నిలదొక్కుకుందామనేది ఆలోచన. అందుకు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుంటాను. –కె.రమణ, మైనంపాడు

దయచేసి తెలుగులో బోర్డులు పెట్టండి

దుకాణదారులకు గులాబి పువ్వు ఇచ్చి కోరుతున్న గజల్ శ్రీనివాస్ బృందం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: తెలుగు భాషను మరవొద్దని కోరుతూ సారస్వత పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో గురువారం దుకాణదారులను కలిసి విజ్ఞప్తి చేశారు. దుకాణాలపై ఏర్పాటు చేసే బోర్డులు తెలుగులోనే రాయాలని కోరారు. ఆంగ్లంలో రాసి ఉన్న దుకాణాలకు వెళ్లి గులాబీ పూలు ఇచ్చి విజ్ఞప్తి చేశారు. ట్రంకు రోడ్డులోని పలు దుకాణదారులను కలిశారు. ఈ కార్యక్రమంలో రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరి వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచ్: డి.నెం.9-333, 1వ అంతస్తు, పెంట్యాల ప్లాజా, గీతామందిర్ ఎదురు, గోపాలరావు వీధి, అద్దంకి-523201. (ఏ.పి). వెబ్‌సైట్: www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో **'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్'** గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అద్దంకి నందు బ్రాంచి ఆఫీస్ కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)

ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీత(లు) / హామీదార్లు /దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/ హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3 తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :
1) జిల్లెలమూడి మాధవరావు, తండ్రి : కొండయ్య, డి.నెం.6-68బి, మస్తానంవారిపాలెం గ్రామం, ఎండ్లూరు (పోస్ట్), సంతనూతలపాడు (మండలం), ప్రకాశం జిల్లా, పిన్:523225.
2) జిల్లెలమూడి నాగలక్ష్మి, భర్త : మాధవరావు, డి.నెం.6-68బి, మస్తానంవారిపాలెం గ్రామం, ఎండ్లూరు (పోస్ట్), సంతనూతలపాడు (మండలం), ప్రకాశం జిల్లా, పిన్:523225.
3) బొప్పూడి శ్రీనివాసరావు, తండ్రి : అంజయ్య డి.నెం.7-575, గాంధీనగర్, 4వలైన్, మంగమూరు రోడ్డు, ఒంగోలు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా, పిన్:523201.
లోను అగ్రిమెంట్ నెం. ADDAKTF2409260012

NPA తేది	07-08-2025
డిమాండ్ నోటీసు తేది	14-01-2026
బకాయి మొత్తం	రూ.27,62,253/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల అరవై రెండు వేల రెండు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలతో కలిపి.
లోను ఋణం మొత్తం	రూ.25,00,000/-

ADDAKTF2409260012 - షెడ్యూలు ఆస్తి సంతనూతలపాడు సబ్-రిజిస్ట్రార్‌లోని దస్తావేజు నెం.4440/2024 ప్రకారం జిల్లెలమూడి మాధవరావు, భర్త: కొండయ్య పేరుతో కలదు.
ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, సంతనూతలపాడు సబ్ జిల్లా, సంతనూతలపాడు మండలం, గంగవరం శివారు, సంతనూతలపాడు పంచాయతి మరియు గ్రామ అకౌంట్స్, సర్వే నెం.793/1 నందలి ఎ.10.62 సెంట్లు, ఆర్.ఓ.ఆర్ ప్రకారం సబ్-డివిజన్ సర్వే నెం.793/1ఎ1 నందలి ఎ.2.10 సెంట్లు, అందులోని ఎ.1.20 సెంట్లు మరియు అందులోని ఎ.0.10 సెంట్లు లేదా 4356 చ॥అ॥లు లేదా 484 చ॥గ॥లు లేదా 401.7 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలమునకు సంబంధించిన యాపదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** జె.మాధవరావుకు బహుమతిగా ఇచ్చిన స్థలం, **పడమర:** జిల్లెల్లమూడి తిరుపతయ్య యొక్క స్థలం, **ఉత్తరం:** డొంక, **దక్షిణం:** పిడుగు వెంకటశేషారెడ్డి యొక్క స్థలం.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.
సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం: అద్దంకి సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వైద్యుల సూచనల మేరకే మందులు వినియోగించాలి

ప్రజారోగ్య హెచ్చరిక గోడప్రతులను ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

మద్దిపాడు, న్యూస్‌టుడే: వైద్యులు సూచించిన మేరకు మాత్రమే మందులను వినియోగించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ సూచించారు. గురువారం అమరావతి నుంచి ఒంగోలు వెళుతూ మార్గం మధ్యలో మండలంలోని సీతారామపురం కొష్టాల్ వద్ద ఓ అతిథి గృహంలో వైద్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారు రూపొందించిన ప్రజారోగ్య హెచ్చరిక గోడప్రతులను ఆవిష్కరించారు. పీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒడా ఛైర్మన్ రియాజ్, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, వైద్యుడు సుబ్బనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: రీ సర్వే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తహసీల్దార్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన రెవెన్యూ శాఖ విధానాలపై సిబ్బందితో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే గ్రామాల్లో జాయింట్ ఎల్‌పీఎంలు, ఫొటో మార్పులు, ఇతర సమస్యలను సవరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. డెలిగేషన్ ఆఫ్ పవర్ గతంలో జేసీ పరిధిలో ఉండేదని, ప్రస్తుతం మండల తహసీల్దార్లకు ఇచ్చారని తెలిపారు. రైతుల భూముల హక్కులను గుర్తించి వారికి ఆర్ఓఆర్ చట్టం మేరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ మాబు సుభాని, ఆర్ఐ రామ్‌తేజ్, సర్వేయర్ రాజేష్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్య సాధన అభినందనీయం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: మండలంలోని మద్దిరాలపాడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రవీంద్రబాబు గ్రూప్-2 ఫలితాల్లో మున్సిపల్ కమిషనర్‌గా ఉద్యోగం సాధించారు. గురువారం పాఠశాలలో ఆయనను హెచ్‌ఎం రామారావు అధ్యక్షతన అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రవీంద్రబాబు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి తాను ఎంచుకొన్న లక్ష్య సాధనకు కృషి చేశారన్నారు. తోటి వారికి శిక్షణ ఇస్తూ తాను కూడా పోటీపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అనురాధ, ఉప సర్పంచి సునీల్, వీపీసీ హైస్కూల్ హెచ్‌ఎం కరిముల్లా సాహెబ్, చేకూరపాడు హైస్కూల్ హెచ్‌ఎం అనిత, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రవీంద్రబాబును సత్కరిస్తున్న సర్పంచి అనురాధ, హెచ్‌ఎం రామారావు

సమావేశంలో పాల్గొన్న అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు

ఓటర్ల జాబితాల సవరణకు సహకరించాలి

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాల సవరణకు అందరూ సహకరించాలని సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ సహాయ ఓటరు నమోదు అధికారి ఆర్.బ్రహ్మయ్య కోరారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల తహసీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం చీమకుర్తి తహసీల్దారు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. 2002లోని ఓటర్ల జాబితా, ప్రస్తుత ఓటర్ల జాబితాల మ్యాపింగ్ ప్రక్రియ పోలింగ్ కేంద్రాల వారీగా జరుగుతున్నట్లు చెప్పారు. మొత్తం 37,633 తప్పులు గుర్తించామని, వీటి సవరణ దిశగా చర్యలు చేపట్టామన్నారు. సంతనూతలపాడు తహసీల్దారు ఎస్.ఎల్.నారాయణ రెడ్డి, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు మన్నం ప్రసాదరావు, గొల్లపూడి సుబ్బారావు, పమిడి వెంకటేశ్వర్లు, బొడ్డు శంకర్, యం.సురేష్, తుమ్మల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: కొత్తపట్నంలోని సీఆర్ కాలనీలో ఎంతో కాలం నుంచి వ్యర్థాలు తరలించే వాహనాలు రావడం లేదు. దీంతో ఇళ్ల వద్దే పేరుకుపోతున్నాయి. –పరమేశ్వరరావు, కాలనీవాసి

✓: సమస్యను పరిశీలించి వెంటనే వాహనం వచ్చేలా ఏర్పాట్లు చేస్తాం.

–సంపత్, పంచాయతీ కార్యదర్శి

?: చీమకుర్తి ప్రధాన రహదారి నయాగరా లాడ్జి ఎదుట వీధి దీపం కొద్ది రోజులుగా వెలగడం లేదు. రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. –జి.శ్రీనివాసరావు. చీమకుర్తి

✓: వెంటనే మరమ్మతులు చేయిస్తాం.

–వై.రామకృష్ణయ్య, పురపాలక కమిషనర్

–న్యూస్‌టుడే, కొత్తపట్నం, చీమకుర్తి

దారి పక్కన వ్యర్థం.. చూడకుంటే అనర్థం

చీమకుర్తి బైపాస్ రహదారి అంచులు వ్యర్థాలతో నిండిపోతున్నాయి. ప్రధానంగా ఉత్తరం వైపు రోడ్డు పక్కన గృహాలను తొలగించే సమయంలో పోగయ్యే వ్యర్థాలను కుప్పలుగా తెచ్చి పోస్తుండటంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. తూర్పు వైపు కూడలి నుంచి పడమర వైపు కూడలి వరకు నాలుగు కిలో మీటర్ల పొడవున బైపాస్ రోడ్డు ఉంది. ఈ దారి పొడవునా అనేక ప్రాంతాల్లో వ్యర్థాలను తెచ్చి వేస్తుండటంతో గాలులు వీచే సమయంలో దుమ్ము లేస్తూ కమ్మేస్తుంది. పురపాలక సంఘం వారు తగిన చర్యలు చేపట్టాలని వాహనచోదకులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, చీమకుర్తి

పరికరాలిలా.. ఆడుకునేదెలా?

సాయంత్రం వేళల్లో కాసేపు ఆడుకుందామని పార్కుకు వచ్చే పిల్లలకు నిరాశే ఎదురవుతోంది. ఒంగోలు నెహ్రూ నగర్‌లోని పార్కులో పిల్లలు ఆడుకోవడానికి ఏర్పాటుచేసిన పరికరాలన్నీ విరిగిపోయి కనిపిస్తున్నాయి. జారుడు బల్ల చీలిపోయింది. ఊయలలు గొలుసులు తెగి పడిపోయాయి. అవి కూడా ఆడుకోవడానికి వీల్లేకుండా ఉన్నాయి. వీటిని బాగుచేయించాలని స్థానికులు, చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. –ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

చెత్త నిర్వహణకు ప్రత్యేక ప్లాంటు

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలో రోజువారి ఉత్పత్తయ్యే చెత్తను ప్రాసెసింగ్ చేసి తరలించడానికి త్వరలో ప్లాంటు ఏర్పాటు చేయనున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ తెలిపారు. గురువారం ఒంగోలు వచ్చిన సందర్భంగా ఆయన గుత్తిగొండవారిపాలెం వద్దగల డంపింగ్ యార్డును పరిశీలించారు. పేరుకుపోయిన చెత్త తరలింపునకు జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్పొరేషన్ అధికారులు, గుత్తేదారు నుంచి సమాచారం తీసుకున్నారు. పనులు వేగంగా పూర్తిచేయాలని, ప్రాసెస్ చేశాక వచ్చే నిల్వలను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మనేజ్‌మెంట్ కేంద్రం ఏర్పాటుకు తగిన స్థలాన్ని త్వరగా సేకరించాలన్నారు. ఇక్కడున్న 61,929 టన్నుల చెత్తను ప్రాసెస్ చేయడానికి టెండర్లు పిలవగా, ఇప్పటివరకు 41 శాతం పనులు జరిగాయన్నారు. ఇంకా మిగిలి వున్న 75 వేల టన్నులను ప్రాసెస్ చేసి తరలించడానికి టెండర్ల ప్రక్రియ చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఏఈ చైతన్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వైష్ణవి పాల్గొన్నారు.

నమో సత్యదేవాయ!

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని మల్లవరం వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. భీష్మఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో వాసవీ ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో దివి శేషాచార్యులు 160 మంది దంపతులతో సత్యదేవుని వ్రతాలను చేయించారు. అనంతరం 500 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంను అన్నదాన సత్రం అధ్యక్ష, కార్యదర్శులు మాదాల రామ్మోహనరావు, చక్కా శ్రీమన్నారాయణలతో పాటు నారిపెద్ది వరహాల చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన గోవింద నామస్మరణ

మద్దిపాడు, న్యూస్‌టుడే: మల్లవరం వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం చుట్టూ గిరిప్రదక్షిణను గురువారం గోవింద నామాలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి నెలా శుక్ల ఏకాదశి నాడు శ్రీవారి వనం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో అనేక మంది మహిళా భక్తులు పాల్గొన్నారు. శ్రీవారి వనం అధ్యక్షుడు మార్నేని కృష్ణారావు, మన్నం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

జలజీవన్ మిషన్ పనుల పరిశీలన

సంతనూతలపాడు: మండలంలోని పి.తక్కెళ్లపాడులో జరుగుతున్న జలజీవన్ మిషన్ పనులను ఎంపీడీవో సురేష్‌బాబు పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేసి గ్రామంలో తాగు నీటికి ఇబ్బందులు లేకుండా అందించాలన్నారు. ప్రతి ఇంటా పర్యటించి చెత్తను సేకరించాలన్నారు. దానిని సంపద కేంద్రాల్లో వేసి సేంద్రియ ఎరువులను తయారు చేయాలన్నారు. అక్షరాంధ్ర సర్వేలను పూర్తి చేయాలని ఆదేశించారు.

'వేధింపులతోనే ఆత్మహత్యాయత్నం'

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: చీమకుర్తి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు పి.బ్రహ్మయ్య ఆత్మహత్యాయత్నానికి కారకుడైన ఓ ఫైనాన్స్ సంస్థ ఏజెంట్‌పై కేసు నమోదు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రూ.5 వేలు కిస్తీ చెల్లించనందుకు వేధింపులకు గురిచేయగా కార్మికుడు ఎలుకల మందు తాగి ఆసుపత్రి పాలయ్యాడన్నారు. అతడిని నగరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పగా ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారన్నారు.

ఆటో బోల్తా.. నలుగురికి గాయాలు

కందుకూరు పట్టణం: ఆటో బోల్తా పడి నలుగురికి గాయాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఒంగోలుకు చెందిన భారతమ్మ, గోపినాథ్‌రెడ్డి, ఇంద్రసేన, అన్నపూర్ణమ్మలు ఆటోలో మాచవరంలోని బంధువుల పెద్దకర్మకు వచ్చారు. జాతీయ రహదారి 167-బిపై ఆనందపురం కూడలి సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఆటో రోడ్డు పక్కన కాలువలోకి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో అన్నపూర్ణ, భారతమ్మలకు తీవ్ర గాయాలుకాగా, మిగిలిన ఇద్దరికి కొద్దిపాటి గాయాలయ్యాయి.

చిన్నారులకు ఆరోగ్య భద్రత

సరఫరా చేసిన మందులు

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

● అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్లు

గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అనుకోని ప్రమాదం జరిగితే అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స చేసేందుకు ఎటువంటి మందులు, సామగ్రి ఉండేవి కావు. చిన్న దెబ్బ తగిలినా సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలలకు పరుగులు పెట్టాల్సి ఉండేది. ప్రథమ చికిత్స కిట్ల కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు పడేవారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక వైద్యం అందించడానికి అవసరమైన కిట్లు అందుబాటులోకి తీసుకొచ్చింది. గత పాలకులు నిలిపివేసిన వీటి పంపిణీని పునరుద్ధరించింది. చిన్న పిల్లలు ఆడుకుంటూ ఎటువంటి గాయమైనా తక్షణమే ప్రథమ చికిత్స అందనుంది. ఈ మేరకు ఇటీవల అంగన్‌వాడీ కేంద్రాలకు వైద్య కిట్ల సరఫరా చేపట్టారు.

ఎలా వాడాలో తెలియజేస్తూ..

అంగన్‌వాడీ కేంద్రాలకు కూటమి ప్రభుత్వం అందించిన కిట్‌లో 11 రకాల మందులు ఉన్నాయి. చేతుల శుభ్రతకు క్రిమి సంహారక ద్రావణం, కట్టు కట్టేందుకు రోలర్ బ్యాండేజ్, దూది, చుక్కల మందు, పారాసిటమాల్ టాబ్లెట్లు, ఆయింట్‌మెంట్లు, దగ్గు, జలుబు సిరప్‌లు ఇచ్చారు. ఏ ఔషధం ఏ విధంగా వాడాలి, ఎంత మోతాదులో పిల్లలకు ఇవ్వాలో కిట్ లోనే వివరాలు పొందుపరిచారు.

నియోజకవర్గాల వారీగా అంగన్‌వాడీ కేంద్రాలు, బాలల వివరాలు

నియోజకవర్గం పేరు	అంగన్‌వాడీ కేంద్రాలు	చిన్నారుల సంఖ్య
ఒంగోలు	274	3,872
సంతనూతలపాడు	286	1,832 మంది

అందరికీ ఉపయోగమే..

కూటమి ప్రభుత్వం అందిస్తున్న మెడికల్ కిట్లు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులే కాకుండా గర్భిణులు, బాలింతలకు సైతం ఉపయోగపడతాయి. అన్ని కేంద్రాలకు కిట్లు సరఫరా చేశాం. చిన్నారులకు గాయమైనా, జ్వరం, దురదలు వంటి సమస్యలు వచ్చినప్పుడు ప్రాథమికంగా చికిత్స అందించేందుకు ఈ కిట్లు వినియోగించనున్నాం.

–కల్యాణి వర్మ, సీడీపీవో, ఒంగోలు అర్బన్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కర్నూల్ రోడ్ బ్రాంచి (12919), ఒంగోలు, ప్రకాశం జిల్లా.

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని **"ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే"** వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్ముటకు నిర్ణయించినారు. వాహనముల లోన్ తాలూకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ శ్యామ్ కుమార్, డి.నెం: 8-437(6), సౌత్ బైపాస్ రోడ్, పద్మ టవర్స్ ఎదురు, ఒంగోలు, ప్రకాశం జిల్లా. అకౌంట్ నెం: 37446467513

రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్ / కలర్	రిజర్వు ధర	ధరావత్తు
AP27BS 8338	RENAULT DUSTER RXZ DCI-85 PS, Diesel	2017 / Silver	2,70,000/-	27,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 16-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 16-02-2026 మ॥ 3.00 గం॥లకు
బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.3,000/- లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమనిబంధనలు: 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును మరియు రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 3) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 4) ఆక్షన్‌కి మూడు రోజుల ముందుగా 13-02-2026, 14-02-2026, 15-02-2026 ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు కారు తనిఖీకి అందుబాటులో ఉంటుంది. 5) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్ పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration మరియు టోల్ ఫ్రీ నెం: +91 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com మరియు మిగిలిన వివరముల కొరకు మా యొక్క రికవరీ ఏజెంట్, మొబైల్ నెం: 9398380205 ను సంప్రదించగలరు.

తేది: 29-01-2026, ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, SBI, కర్నూలు రోడ్ బ్రాంచ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పిబిబి ఒంగోలు బ్రాంచి (17157), ఒంగోలు, ప్రకాశం జిల్లా.

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని **"ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే"** వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్ముటకు నిర్ణయించినారు. వాహనముల లోన్ తాలూకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ ఐనాబత్తిన వెంకటేష్, తండ్రి: ఐ. రాఘవ్, డి.నెం: 6-1-87, గొడుగుపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002. అకౌంట్ నెం: 38517728545

రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్ / కలర్	రిజర్వు ధర	ధరావత్తు
AP39BE 6587	FIGO 1.5 DIESEL	2019 / OXFORD WHITE	1,75,000/-	17,500/-

ఇ-వేలం తేది మరియు సమయం: 16-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 16-02-2026 మ॥ 3.00 గం॥లకు
బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.3,000/- లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమనిబంధనలు: 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును మరియు రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 3) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 4) ఆక్షన్‌కి మూడు రోజుల ముందుగా 13-02-2026, 14-02-2026, 15-02-2026 ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు కారు తనిఖీకి అందుబాటులో ఉంటుంది. 5) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్ పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration మరియు టోల్ ఫ్రీ నెం: +91 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com మరియు మిగిలిన వివరముల కొరకు మా యొక్క రికవరీ ఏజెంట్, మొబైల్ నెం: 9398380205 ను సంప్రదించగలరు.

తేది: 29-01-2026, ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, SBI, పిబిబి ఒంగోలు బ్రాంచ్

(c) eenadu

గరుడుడిపై రంగడి అభయం

తల్పగిరి రంగనాథ స్వామివారు బంగారు గరుడ వాహనంపై ఊరేగారు. గురువారం భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. తిరుమంజనం చేపట్టారు. రాత్రికి గరుడ సేవ నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి భక్తులు, ఉభయకర్తలు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు (సాంస్కృతికం),

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో..
జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు నేడు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం జరగనున్నాయి. నెల్లూరు నగరంలోని రావూస్ డిగ్రీ / పి.జి. కళాశాలలో (వీఆర్సీ సెంటర్, లీలామహల్ పక్కన) ఉదయం 9.00 గంటలకు ఇవి ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా నెల్లూరు, కోవూరు, ఆత్మకూరు, కావలి, గూడూరు, సర్వేపల్లి పట్టణాల్లోని 22 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురి చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారు. విద్యార్థులు ఉదయం 8.30 గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

రేషన్ మాఫియాకు ఐరన్ స్పాట్
జిల్లాకు 16 కిట్లు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: చౌక బియ్యం పంపిణీలో అక్రమాల నిరోధానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నా.. క్షేత్రస్థాయిలో మార్పు రావడం లేదు. కొందరు అధికారుల సహకారం.. మరికొందరు డీలర్ల నిర్వాకంతో అవి పక్కదారి పడుతున్నాయి. నల్లబజారుకు తరలిపోతున్నాయి. దీంతో మరింత పకడ్బందీ నిర్వహణకు 16ఎఫ్ఆర్‌కే ఐరన్ స్పాట్ కిట్లను అందించింది.

సులువుగా నిర్ధారణ

జిల్లాకు 16 ఎఫ్ఆర్‌కే ఐరన్ స్పాట్ కిట్లు రాగా.. పౌరసరఫరాలశాఖ అధికారులు వీటిని సీఎస్‌డీటీలకు అందించారు. ఈ కిట్ల ద్వారా పరీక్షించి.. పట్టుబడినవి రేషన్ బియ్యమా? కాదా? అని సులువుగా తెలుసుకోవచ్చని చెబుతున్నారు. రేషన్ బియ్యం అని తేలితే.. సంబంధిత వ్యక్తులపై 6ఏ కేసు నమోదు చేస్తారు.

● ఇన్‌ఛార్జి డీఎస్వో లీలారాణి మాట్లాడుతూ.. రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. జిల్లాకు 16 ఎఫ్ఆర్‌కే ఐరన్ స్పాట్ కిట్లు వచ్చాయి. వీటి ద్వారా నిరంతరం తనిఖీలు చేపడతామని అన్నారు.

ఇదీ సంగతి
- రేషన్ దుకాణాలు: 1513
- కార్డులు: 7,21,524
- లబ్ధిదారులు: 20,04,581
- ప్రతి నెలా బియ్యం సరఫరా: 10,953 మెట్రిక్ టన్నులు

అక్రమాలకు ఫ్రీ పాస్
మైనింగ్ శాఖలో కొందరు అధికారుల ఇష్టారాజ్యం

కావలి మండలం రుద్రకోట సమీపంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు

ఈనాడు, నెల్లూరు: గనులశాఖలో కొందరు అధికారుల తీరు వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయడం.. క్వార్ట్జ్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో ధర లేకపోవడం.. క్వారీల నుంచి వచ్చే సీనరేజీ వసూళ్ల బాధ్యతను ప్రైవేటు సంస్థకు అప్పగించడం కొందరికి ఇబ్బందిగా మారింది. దీంతో వైకాపా ప్రభుత్వ హయాంలో నెలవారీ మామూళ్లతో జేబులు నింపుకొన్నవారు.. కొత్తరకం అక్రమాలకు తెరదీశారు. ప్రభుత్వ పనులు చేసే గుత్తేదారులకు అవసరం లేకపోయినా.. ఎక్కువగా ఫ్రీ పాస్‌లు ఇస్తూ సొంత జేబులు నింపుకొంటున్నారు.

ఇంజినీర్లతో చేతులు కలిపి..

ప్రభుత్వ, ఎన్‌హెచ్, రైల్వే పనులకు అవసరమైన ఖనిజాలను మైనర్ మినరల్స్ ఉచిత డిస్పాచ్ పర్మిట్లతో సరఫరా చేసేందుకు అధికారులకు అవకాశం ఉంది. దీన్నే అవకాశంగా తీసుకున్న కొందరు... వివిధ శాఖల ఇంజినీర్లతో చేతులు కలిపి ఇష్టానుసారం ఉచిత పాసుల అక్రమాలకు తెరలేపారు. జిల్లాలో కంకర, రోడ్డు మెటల్, గ్రావెల్‌కు సంబంధించి 36 క్వారీలకు అనుమతి ఉండగా.. 3.50 లక్షల మెట్రిక్ టన్నులు తవ్వేందుకు అనుమతులు ఇచ్చారు. అదే సమయంలో గత ఏడాది అక్టోబరు నుంచి ఇప్పటి వరకు వివిధ శాఖల్లో జరుగుతున్న పనుల పేరిట 10.70 లక్షల టన్నులు తీసుకువెళ్లేందుకు 238 పర్మిట్లు ఇవ్వడం అధికారుల తీరుకు నిదర్శనంగా మారింది.

గుత్తేదారులకు లాభం ఏమిటనే సందేహం రావచ్చు. ఈ పాస్‌లు ఉన్న వాహనాలను పోలీసు, మైనింగ్ అధికారులతో పాటు సీనరేజీ వసూలు చేసే గుత్తేదారు సంస్థ ఆపదు. పైగా అనుమతి తీసుకున్న ప్రాంతం నుంచి కాకుండా.. ఎక్కడ పడితే అక్కడ తవ్వకాలు చేయడం వల్ల సదరు కాంట్రాక్టర్‌కు పని అంచనా సమయంలో ఇచ్చిన ధర కంటే తక్కువకే సరఫరా అవడం ద్వారా లబ్ధి పొందుతారు.

ఇచ్చారిలా...

ఖనిజం	పర్మిట్లు	మొత్తం పరిమాణం (మెట్రిక్ టన్నుల్లో)
బిల్డింగ్ స్టోన్	4	5,170
గ్రావెల్	34	2,11,582.39
సాధారణ మట్టి	15	2,96,615.80
రోడ్ మెటల్	185	5,57,450.31

రూ. వేలల్లోనే వసూల్

మైనింగ్ శాఖలో సూపరింటెండెంట్ స్థాయిలో పనిచేసే ఒకరు ఈ ఉచిత పాసుల వ్యవహారంలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఒక్కో పర్మిట్‌కు రూ. పది వేల నుంచి రూ. 50వేల వరకు తీసుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది.

● దీనిపై మైనింగ్ శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు వివరణ కోరగా.. ఇంజినీర్లు పెట్టిన ఇండెంట్ ప్రకారమే జారీ చేస్తున్నాం. అనుమతి ఉన్న ప్రాంతాల్లోనే తవ్వకాలు జరగాలి. మొదట్లో అనుమతులు ఇవ్వకపోవడంతో.. ప్రభుత్వ పనులు అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. దాంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు అనుమతులు ఇస్తున్నామని అన్నారు.

బాల బడులకు.. ఆరోగ్యమస్తు

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వైద్య పరీక్షలు

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: బుడిబుడి అడుగుల పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు వారధులుగా అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చొరవ చూపుతోంది. ఆట పాటలతో కూడిన విద్య, పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారుల ఆరోగ్యపైనా దృష్టిసారిస్తోంది. మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే కేంద్రాలకు రంగులు, మరుగుదొడ్లు, ఎల్‌సీడీలు, ఆట వస్తువులను అందిస్తున్నారు. వీటన్నిటితో పాటు తాజాగా ఔషధాలను సైతం అందుబాటులోకి తెచ్చారు.

11 రకాల మందులు .. గాయాలు, చెవిపోటు, జ్వరం, దగ్గు, జలుబు, నీళ్ల విరేచనాలు తదితర సమస్యల నివారణ నిమిత్తం 11 రకాల మందులను కేంద్రాలకు పంపిణీ చేశారు. వాటి ఉపయోగాలు? ఎంత మోతాదులో ఇవ్వాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి చికిత్స చేయాలో సిబ్బందికి తర్ఫీదు ఇచ్చారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు పిల్లలు కేంద్రాల్లోనే ఉంటారు. మూడు నుంచి అయిదేళ్ల చిన్నారులకు వివిధ రుగ్మతలు వస్తుంటాయి. పిల్లలు ఒకే చోట ఉండటంతో అవి ఒకరి నుంచి ఒకరికి వేగంగా సోకుతాయి. దాంతో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఔషధాలు అందిస్తోంది.

ఐసీడీఎస్ ప్రాజెక్టులు: 12 | అంగన్‌వాడీ కేంద్రాలు : 2934 | చిన్నారులు: 1.26 లక్షలు

పంచాయతీల నిధులు.. ఫలహారం!
డేటాఎంట్రీ ఆపరేటర్ ఖాతాలోకి రూ.లక్షల్లో మళ్లింపు

"వెంకటాచలం పంచాయతీలో నిధులు దుర్వినియోగమయ్యాయన్న ఫిర్యాదుపై ఇటీవల కావలి డీఎల్‌పీవో ఆధ్వర్యంలో విచారణ జరిపారు. ఆ క్రమంలో ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఓ డేటా ఎంట్రీ ఆపరేటర్ ఖాతాల్లో పంచాయతీ నిధులు రూ. 1.91 లక్షలు జమ అయినట్లు గుర్తించారు. విషయాన్ని జిల్లా అధికారులతో పాటు కలెక్టర్‌కు ఇచ్చిన నివేదికలో పొందుపరిచారు. నాలుగు నెలలు దాటినా.. నేటికీ చర్యలు లేవు."

వెంకటాచలం, న్యూస్‌టుడే: కంచె చేను మేసిందన్న చందంగా మారింది వెంకటాచలం మండలంలోని కొందరు పంచాయతీ కార్యదర్శుల తీరు. ఎలాంటి పనులు నిర్వహించని ఎంపీడీవో కార్యాలయంలోని ఓ డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను వెండర్(గుత్తేదారు)గా చూపి.. అతడి ఖాతాలోకి ఏకంగా రూ. 40 లక్షలకుపైగా మళ్లించారు. వైకాపా హయాంలో ప్రారంభమైన ఈ తతంగం.. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కొనసాగించడం విశేషం. అతడి ఖాతాలోకి.. భారీ స్థాయిలో నిధులు ఎందుకు మళ్లించారన్న అంశం అంతు పట్టడం లేదు.

25 పంచాయతీలు ఉండగా...

మండలంలో 25 పంచాయతీలు ఉండగా- వెంకటాచలంతో పాటు అనికేపల్లి, ఈదగాలి, గుడ్లూరువారిపాళెం, ఇడిమేపల్లి, కంటేపల్లి, ఇస్కపాళెం, పుంజులూరుపాడు, తిక్కవరప్పాడు, ఎగువమిట్ట, తాటిపర్తిపాళెం, కనుపూరు తదితర పంచాయతీల నుంచి సాధారణ నిధులతో పాటు 15వ ఆర్థిక సంఘం నిధులను ఇతడి ఖాతాలోకి నేరుగా మళ్లించారు.

వాటాలతో పంపకం

2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 15 లక్షలకుపైగా నిధులు సదరు డేటా ఎంట్రీ ఆపరేటర్ ఖాతాలో జమ చేశారు. దీన్ని బట్టి చూస్తే రూ. 40 లక్షల నుంచి రూ. 50 లక్షలకుపైగానే జమ చేసి ఉంటారన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మొదట అతడి ఖాతాకు మళ్లించి.. తర్వాత వాటాలు వేసుకుని ఉంటారన్న ఆరోపణలు ఉన్నాయి. చాలా కాలంగా ఈ తతంగం జరుగుతుండగా.. ఇటీవల విచారణలో వెలుగు చూసిన అనంతరం కూడా గోప్యంగా ఉంచడం విమర్శలకు తావిస్తోంది.

విచారణలపైనా ఆరోపణలు

తరచూ డీఎల్‌పీవోలు, ఏటా ఆడిట్ అధికారులు తనిఖీలు చేస్తుంటారు. మండలంలోని దాదాపు 60 శాతం పంచాయతీల నుంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ ఖాతాలో నిధులు జమైతే.. ఒక్క చోట కూడా గుర్తించలేదు. దీంతో అధికారుల తీరుపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. లోతైన దర్యాప్తుతో వాస్తవాలు వెల్లడయ్యే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు.

● దీనిపై జిల్లా పంచాయతీ అధికారి వసుమతి మాట్లాడుతూ.. డేటా ఎంట్రీ ఆపరేటర్ ఖాతాలోకి పంచాయతీ నిధులు జమచేశారన్న విషయం తన దృష్టికి రాలేదన్నారు. బ్యాంకు ఖాతాలు తెప్పించి.. పరిశీలన అనంతరంచర్యలు తీసుకుంటామన్నారు.

ఆత్మకూరుకు సుజల దీప్తి
అమృత్-2 పథకానికి టెండర్లు పూర్తి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలకం పరిధిలో అమృత్-2 పథకంలో భాగంగా రూ. 14.2 కోట్లతో చేపట్టనున్న పనులకు టెండర్లు పూర్తయ్యాయి. పట్టణంలో ప్రస్తుతం ఉన్న సోమశిల తాగునీటి పథకం ప్రజల అవసరాలకు పూర్తిస్థాయిలో సరిపోవడం లేదు. ఈ సమస్యకు పరిష్కారంగా అమృత్-2 కింద నూతన పథకాన్ని మంజూరు చేశారు. ప్రస్తుతం ఉన్న సోమశిల తాగునీటి శుద్ధి విభాగం ద్వారా రోజు 5 మిలియన్ లీటర్ల తాగునీరు అందుబాటులోకి వస్తుండగా.. కొత్త మరో 2 మిలియన్ లీటర్లు అందుబాటులోకి రానున్నాయి. తద్వారా శివారు కాలనీలకు ఊరట కలగనుంది. కొత్త పథకం కింద రూ. 9.33 కోట్లతో శుద్ధి విభాగం, రూ. 4.69 కోట్లతో కాలనీలకు ప్రత్యేక పైప్‌లైన్లు, ట్యాంకులు అందుబాటులోకి తెస్తారు. దీనిపై ఆత్మకూరు పురపాలక కమిషనర్ గంగాప్రసాద్ మాట్లాడుతూ.. పనులు పూర్తయితే.. పురపాలిక పరిధిలోని ప్రజలకు రోజూ సోమశిల తాగునీటిని సరఫరా చేస్తామన్నారు.

పరిహారం తేలదు.. పనులు పట్టాలెక్కవు!

'నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణానికి 2018లో ఏటూరులో 52 మంది రైతులకు చెందిన 36 ఎకరాలను సేకరించేందుకు రెవెన్యూ అధికారులు సమావేశం నిర్వహించారు. ఎకరాకు రూ.అయిదు లక్షలు పరిహారంగా నిర్ణయించారు. అప్పటికే అక్కడ ఎకరం రూ. పది లక్షల వరకు పలుకుతుండగా.. తిరిగి భూమిని కొనుగోలు చేసుకునేలా ఇవ్వాలని రైతులు కోరారు. మారుమూల ప్రాంతానికి చెందిన పది మంది.. దానికి అంగీకరించి. పరిహారం అందుకున్నారు. భూసేకరణ ప్రక్రియ మందకొడిగా సాగడంతో ఎనిమిదేళ్లుగా సమస్య అలాగే ఉంది.'

నడికుడి- శ్రీకాళహస్తి పనుల తీరిది

వేజర్ల, న్యూస్‌టుడే: జిల్లాలో నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైను నిర్మాణ పరిస్థితి.. అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కు అన్న చందంగా ఉంది. భూసేకరణ ప్రక్రియలో నెలకొన్న సమస్యలు.. రైతులకు చెల్లించాల్సిన పరిహారంపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో పనులు ఓ పట్టాన కొలిక్కి రావడం లేదు.

ఏటూరులో రైల్వే మార్గానికి సేకరించిన భూమి

ఇదీ పరిస్థితి

రైల్వే లైన్ నిర్మాణానికి పాతపాడు, పెరుమాళ్లపాడు, వావిలేరు, ఏటూరు రెవెన్యూ గ్రామాల్లో సుమారు 120 ఎకరాలను.. 135 మంది రైతుల నుంచి సేకరించారు. ఇంత వరకు పరిహారం ఇవ్వలేదు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో సగటున ఎకరం రూ. 15 లక్షల వరకు పలుకుతోంది. దాంతో ప్రస్తు విలువ ప్రకారమో.. భూసేకరణ ప్రక్రియ అవార్డు పూర్తయిన నాటి నుంచి 12 శాతం వడ్డీతోనో పరిహారం చెల్లించాలని కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి గత కలెక్టర్ ఆనంద్ క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. రైతులకు న్యాయ సమ్మతమైన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నేటికీ దాని ఊసే లేదు.

రైతుల్లో ఆందోళన

మండల పరిధిలో 20 కి.మీ. మేర రైలు మార్గం వెళ్లాల్సి ఉండగా.. తాజాగా ప్రభుత్వం రైతుల భూమిని రైల్వేశాఖకు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. లైన్ నిర్మాణానికి వేసిన గుర్తులకు ఇరువైపులా 50 అడుగుల చొప్పున మార్కింగ్ వేస్తున్నట్లు చెబుతున్నారు. విలువైన భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

● దీనిపై తహసీల్దారు మస్తానయ్య మాట్లాడుతూ.. రైల్వే మార్గానికి సేకరించిన భూమికి అదనపు పరిహారం అందించే అంశం ప్రభుత్వ కమిటీ పరిధిలో ఉంది. రైతుల వినతులను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

అనిశా సోదాల కలకలం

సోదాలు చేసి బయటకు వస్తున్న ఏసీబీ అధికారులు

మర్రిపాడు, న్యూస్‌టుడే: జిల్లాలోనూ అవినీతి నిరోధకశాఖ తనిఖీలు కలకలం రేపాయి. మర్రిపాడు మండలం డీసీపల్లి ఎస్సీ కాలనీలో గురువారం రెండు ఇళ్లలో అధికారులు సోదాలు నిర్వహించారు. తిరుపతి జిల్లా రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పని చేస్తున్న తిరుమలేష్‌పై అక్రమ ఆస్తులు కలిగి ఉన్నారని కేసు నమోదైంది. దాంతో కోర్టు ఆదేశాల మేరకు విజయవాడ ఏసీబీ సీఐ ఎం.వి.రమణ, కడప ఏసీబీ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో తిరుమలేష్ బంధువులైన శ్రీనువాసులు, రమణయ్య ఇళ్లలో ఏకకాలంలో సోదాలు చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇవి కొనసాగాయి. అక్కడ లభించిన పత్రాలను ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయుల సమక్షంలో పంచనామా నిర్వహించి.. తీసుకువెళ్లారు. అనిశా అధికారులు రమేష్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బిక్కుబిక్కుమంటూ...

జిల్లాలో అనిశా అధికారుల సోదాలు జరుగుతుండటం.. అందునా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఉద్యోగికి సంబంధించిన వ్యవహారం కావడం.. ఇందుకు సంబంధించి మరికొన్ని వదంతులు వ్యాపించడంతో.. సంబంధిత కార్యాలయాల్లోని ఉద్యోగులు కొంత ఆందోళనకు గురయ్యారు. చివరకు పూర్తి సమాచారం అందుబాటులోకి రావడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ప్చ్.. ఇప్పుడేమిటి చెప్మా!
దోలాయమానంలో సచివాలయ భవన నిర్మాణాలు



విడవలూరు మండలం రామతీర్థంలో అసంపూర్తిగా సచివాలయ భవనం

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ): గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో గ్రామ సచివాలయ భవన నిర్మాణాల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఉమ్మడి జిల్లాలో 659 భవనాలు నిర్మించాలని నిర్ణయించి.. రూ. 250 కోట్లు మంజూరు చేశారు. జిల్లా పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. నాటి పాలకులు బిల్లులు సరిగా ఇవ్వకపోవడంతో.. భవనాలు సకాలంలో పూర్తి కాలేదు. మొదటి, రెండో విడత పేర్లతో పలుమార్లు లక్ష్యాలు మార్చుకుంటూ.. కాలం గడిపారు.

వివిధ దశల్లో 254.. 659 భవనాల్లో.. 342 పూర్తయ్యాయి. 254 వివిధ దశల్లో ఉండగా.. ప్రారంభం కానివి 63 ఉన్నాయి. కొన్ని సచివాలయ భవనాలను ఉపాధి నిధులతో నిర్మించారు. ప్రస్తుతం కేంద్రం ఈ పథకంలో మార్పులు తెచ్చిన నేపథ్యంలో ఈ అసంపూర్తి భవనాల సంగతి సందిగ్ధంలో పడింది. ఇవి రద్దయ్యే అవకాశం ఉందన్న మాట ఎక్కువగా వినిపిస్తోంది.

● దీనిపై జిల్లా పంచాయతీరాజ్‌శాఖ ఎస్ఈ వై.కోటేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాలో భవనాల పరిస్థితిపై ఇటీవల జడ్పీలో చర్చ జరిగింది. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం అన్నారు.

ఉద్యోగుల ఆటా.. పాటా

నెల్లూరు నగరపాలకసంస్థ సచివాలయ ఉద్యోగుల వార్షిక క్రీడోత్సవాలు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో గురువారం రెండో రోజు సందడిగా జరిగాయి. పురుషులు, మహిళా ఉద్యోగులకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, చెస్ పోటీలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులు కబడ్డీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలకు లెమన్ అండ్ స్పూన్స్, మ్యూజికల్ చైర్స్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్యాంప్ ఫైర్‌లో సినీగీతాలకు ఉద్యోగులు డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

రైతన్నకు సహకారం
గోదాములను అందుబాటులోకి తెచ్చే ప్రక్రియ వేగవంతం

ధాన్యం నిల్వకు అగచాట్లు

సంగం, న్యూస్‌టుడే: జిల్లాలో సహకారశాఖ పరిధిలోని 44 గోదాములను అన్నదాతలకు అండగా నిలిపేందుకు అనుగుణంగా అక్రిడేషన్ ప్రక్రియ సాగుతోంది. ఇది పూర్తయితే.. గోదాముల్లో ధాన్యం నిల్వ చేసుకుని.. గిట్టుబాటు ధరకు విక్రయించుకునేందుకు రైతులకు అవకాశం కలుగుతుంది. కేంద్రం నిధులతో 78 ప్రాథమిక సహకార సంఘాల పరిధిలో.. అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ రూ. 19.2 కోట్లతో నిర్మించిన ఈ గోదాముల వినియోగం అంతంతమాత్రంగానే ఉండటంతో... కొన్ని పౌర సరఫరాలు, ప్రాథమిక సహకార సంఘాలు వినియోగించుకుంటున్నాయి.

నిల్వ చేసుకునేందుకు రుణం

ఈ గోదాముల్లో నామమాత్రపు రుసుంతో ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలవుతుంది. పైగా ఆన్‌లైన్ రసీదు విధానం ద్వారా సహకార, వాణిజ్య బ్యాంకులు పంట విలువలో 75 శాతానికి రూ. 7 వడ్డీతో రుణ సౌకర్యం కల్పిస్తారు. బీమా సదుపాయం లభిస్తుంది. గిట్టుబాటు ధర లభించనప్పుడు జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సంఘాల ద్వారా మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. దీనిపై జిల్లా సహకారశాఖ అధికారి గురప్ప మాట్లాడుతూ.. సంబంధిత సంస్థ ప్రతినిధులు జిల్లాకు వచ్చి అధ్యయనం చేశారు. వచ్చే నెలాఖరుకు అక్రిడేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. నాటి నుంచి రైతులకు తమ శాఖ గోదాముల ద్వారా మేలు జరుగుతుంది' అని వివరించారు.

సహకారశాఖ ఆధ్వర్యంలో గోదాములు: 44 | 500 టన్నుల సామర్థ్యం కలిగినవి: 40 | 1000 టన్నులవి: 4 | నిల్వకు అవకాశం: 24 వేల టన్నులు

2,3 తేదీల్లో అంచనాల కమిటీ పర్యటన

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మన్ వి.జోగేశ్వరరావు అధ్యక్షతన కమిటీ ఫిబ్రవరి 2, 3 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండో తేదీ సాయంత్రం 6.04 గంటలకు నెల్లూరుకు చేరుకుని ప్రభుత్వ అతిథి గృహంలో బస చేస్తారన్నారు. మూడో తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అంచనాలపై కమిటీ సమీక్షా సమావేశం నిర్వహిస్తుందని వెల్లడించారు.

మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాల స్వీకరణ

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నుడా మాస్టర్ ప్లాన్(బృహత్ ప్రణాళిక)పై ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించాలని సంస్థ ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సూచించారు. ప్లాన్ రూపొందిస్తున్న ఆర్వీ అసోసియేట్ ప్రతినిధులతో గురువారం ఆయన కార్యాలయంలో సమావేశమయ్యారు. అల్లూరు మండల పరిధిలో 22.92, బోగోలులో 74.87, జలదంకిలో 11.83, దగదర్తి 56.18 చదరపు కిలోమీటర్ల మేర చేరనుందన్నారు. దీనిపై అభ్యంతరాలను నమోదు చేసే స్కానర్, బ్రోచర్లను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయాల్లో అంటించి.. ఫిర్యాదులు, అభ్యంతరాలను తీసుకోవాలన్నారు.

గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: గంజాయి అక్రమ రవాణా కేసులో నేరం రుజువు కావడంతో తమిళనాడుకు చెందిన ఇద్దరికి పది సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధిస్తూ నెల్లూరు మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి.గీత గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ వివరాలు మేరకు.. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మన్నారుపోలూరు జాతీయ రహదారి క్రాస్ రోడ్డు వద్ద 2018 సెప్టెంబర్ 10న ముందుగా వచ్చిన సమాచారం మేరకు పోలీసులు లారీని ఆపి తనిఖీ చేయగా అందులో ఎనిమిది గోతాము సంచుల్లో వంద ప్యాకెట్ల రూపంలో ఉన్న 200 కేజీల గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. అక్రమ రవాణాకు బాధ్యులుగా తమిళనాడు రాష్ట్రంలోని సేలం జిల్లా పూడూరు గ్రామానికి చెందిన మహదేవన్, వెంకటేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువైంది. ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పీపీ షేక్ రఫీమాలిక్ కేసు వాదించారు.

ప్రాక్టికల్స్‌కు 46 మంది గైర్హాజరు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : ఇంటర్ వృత్తివిద్యా కోర్సుల విద్యార్థులకు గురువారం జరిగిన ప్రయోగ పరీక్షల ప్రశాంతంగా సాగాయి. ఉదయం జరిగిన పరీక్షకు 193 మందికి 156 మంది, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 164 మందికి 155 మంది హాజరయ్యారని జిల్లా ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు టి.వరప్రసాదరావు తెలిపారు. అనంతరం డీకే ప్రభుత్వ మహిళా కళాశాలలో ల్యాంగ్వేజ్ లెక్చరర్లకు ప్రాక్టికల్స్ మీద సమావేశం నిర్వహించారు.

ఔషధం.. ఆత్మీయ స్పర్శ

న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

చాపకింద నీరులా కుష్ఠు విస్తరిస్తోంది. ఏటా కొత్త కేసులు వెలుగుచూస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. సకాలంలో గుర్తించకుంటే వైకల్యానికి దారి తీసే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో నేటి నుంచి స్పర్శ లెప్రసి అవగాహన కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి.

కొత్తగా 55 కేసులు..

జిల్లా వ్యాప్తంగా గతేడాది చివరిలో జరిగిన సర్వేలో కొత్తగా 55 కేసులు వెలుగుచూశాయి. అప్పటికే 107 కేసులకు కుష్ఠు నివారణ విభాగం ఆధ్వర్యంలో చికిత్స అందించారు. వెలుగులోకి రానివి.. నమోదు కానివి వందల్లోనే ఉంటాయని సమాచారం.

అవగాహన కార్యక్రమాలు

కుష్ఠు నివారించడం, ప్రజలను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ- కుష్ఠు నిర్మూలన విభాగం ఆధ్వర్యంలో ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు అవగాహన కార్యక్రమం జరగనుంది. గ్రామ స్థాయిలో వైద్యాధికారి పర్యవేక్షణలో ఏఎన్ఎం, ఆశాలతో పాటు సర్పంచి, గ్రామ కార్యదర్శులు కార్యక్రమంలో పాల్గొనాలి. వివక్షను అంతం చేయడం.. గౌరవాన్ని కాపాడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం

విస్తృతం చేస్తాం

- వి.సుజాత, డీఎంహెచ్‌వో

స్పర్శ లెప్రసి అవగాహన కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. రెండు వారాల పాటు కార్యక్రమం జరగనుంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

(c) eenadu

ప్రకృతి సేద్యం.. ఆరోగ్యం, ఆదాయం

ముదివర్తిలో కూరగాయల పంటను పరిశీలిస్తున్న సీఈఈడబ్ల్యూ ప్రతినిధులు

కోవూరు, విడవలూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఆరోగ్యంతోపాటు ఆదాయం పెంచుకోవచ్చని నిరూపిస్తున్నారు. . రైతులు. కూరగాయలు, ఆకుకూరలు పండిస్తూ లాభాలు గడిస్తున్నారు. ఇటీవల దిల్లీ నుంచి వచ్చిన కౌన్సిల్ ఆఫ్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్(సీఈఈడబ్ల్యూ) ప్రతినిధులు విడవలూరు మండలంలో పర్యటించారు. ప్రకృతి సాగులో పండించిన ఉత్పత్తులు బాగున్నాయంటూ మెచ్చుకున్నారు.

శ్రమే పెట్టుబడి : వెంకటరమణమ్మ

ముదివర్తికి చెందిన వెంకటరమణమ్మ 30 సెంట్ల భూమిలో 14 రకాల కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. వంగ, బెండ, గోరు చిక్కుళ్లు, కాకర, బీర, క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి, సొరకాయ, గుమ్మడితోపాటు, గోంగూర, పాలకూర, చుక్కాకు, మెంతికూర సాగుచేస్తున్నారు. తోట వద్దే అమ్మకాలు చేస్తున్నారు. నెలకు రూ.10 వేల నుంచి 15 వేలు ఆదాయం పొందుతున్నారు. ఎకరా పొలంలో లిల్లీ పూలసాగు చేపట్టారు. మన శ్రమే పెట్టుబడని, ఒక్క ఆవుతో ప్రకృతివ్యవసాయం చేపట్టవచ్చని రైతు వెంకటరమణ చెబుతున్నారు.

ఏటీఎం విధానంలో సాగు : నాగలత

ఎనీటైమ్‌మనీ(ఏటీఎం) మోడల్ విధానంలో 365 రోజులపాటు ఆదాయం వచ్చేలా ప్రకృతి సాగులో చేపడుతున్నారు ముదివర్తికి చెందిన నాగలత. జీవామృతం, ఆవుపేడ ఎరువులతో నేలను సారవంతం చేస్తున్నారు. ఎకరా పొలంలో 15 రకాల కూరగాయలు, ఆకు కూరలు పండిస్తున్నారు. నెలకు రూ.15 వేలు నుంచి 20 వేలు ఆదాయం వస్తోందని కుటుంబానికి తనవంతుగా ఆసరగా ఉంటున్నానని చెబుతున్నారీమె.

తోట వద్దే విక్రయాలు

కోవూరు మండలంలోని ఇనముడుగుకు చెందిన కామాక్షమ్మ ఎకరా భూమిని కౌలుకు తీసుకుని వంగ,బీర, బెండ, కాకర, చిక్కుడు, సొర తదితర కాయగూరలు సాగుచేస్తున్నారు. మంచి నాణ్యతతో ఉండడం, మార్కెట్లో పోలిస్తే తక్కువ ధరలు ఉండటంతో సాగుచేస్తున్న సమీపంలోనే చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు నేరుగా విక్రయిస్తున్నారు. మధ్యవర్తుల అవసరం లేకుండా లాభాలను పొందుతున్నానని చెబుతున్నారు కామాక్షమ్మ.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాస్త్రి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ఎస్ఎన్‌పి శాస్త్రి తెలిపారు. గూడూరులోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో గూడూరు యూనిట్ సర్వసభ్య సమావేశాన్ని గూడూరు డివిజన్ అధ్యక్షుడు మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. విశ్రాంత ఉద్యోగులందరూ ఐక్యంగా పని చేసి సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. నాయకులు లోవకుమార్, నాగరాజు, జయరామనాయుడు, కృపావరమ్మ, శంకర్, కుమార్‌స్వామి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో పొగలు

కోట, న్యూస్‌టుడే: కోట మండలం కర్లపూడి మార్గంలో గురువారం సాయంత్రం తిరుపతి జిల్లా వాకాడు ఆర్టీసీ డిపోకు చెందిన కోట - ముత్తుకూరుకు వెళ్లే బస్సులో ఒక్కసారిగా పొగలు రావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ అప్రమత్తమై వారిని కిందకు దించేశారు. బస్సులోని తీగల్లో లోపంతో ప్రమాదం చోటు చేసుకుంది. వేరే బస్సులో గమ్యస్థానాలకు చేర్చారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై. సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్ TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు ఛాంపియన్ క్లబ్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్

ఆదిత్య

వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

జిల్లాస్థాయి కుస్తీ పోటీల ఎంపికలు

ఎంపికైన క్రీడాకారులతో అసోసియేషన్ ప్రతినిధులు

చిల్లకూరు, న్యూస్‌టుడే: స్థానిక డా.బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో జిల్లా స్థాయి కుస్తీ పోటీల ఎంపికలను అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అండర్-15, 17, 20 ఏళ్ల బాల బాలికల విభాగంలో ఎంపికలు జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు చిత్తూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని అసోసియేషన్ ప్రతినిధులు రాజ్‌కుమార్, శ్రీరేష్, శివయ్య తెలిపారు. ప్రిన్సిపల్ అనిల్ కుమార్, పీఈటీ ఆర్వీ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
మాగుంట లేఅవుట్ బ్రాంచ్, నెల్లూరు
సెంట్రల్ ఎవెన్యూ, మాగుంట లేఅవుట్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు-524003

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఋణగ్రహీత/తనఖాదారు : శ్రీ తుమ్మల కిరణ్ బాబు, తండ్రి : తుమ్మల రమణయ్య, ఫ్లాటు నెం.103, భవానీ రెసిడెన్సీ, చిల్డ్రన్స్ పార్క్ దగ్గర, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు (జిల్లా)-524002
హామీదారు : శ్రీ గడ్డం ప్రసాద్, తండ్రి : గడ్డం పేరయ్య, డి.నెం.1-54, గడ్డంవారిపల్లి పోస్ట్, గన్నేపల్లి, ఉదయగిరి మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు (జిల్లా)-524226

విషయం : సర్ఫేసి చట్టం, 2002లో 54 యాక్ట్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి గల బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు మీకు చెందిన ఆస్తిని విక్రయించేందుకు నిర్ణయం గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాగుంట లేఅవుట్ బ్రాంచ్, యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **తేది.28-10-2025** తేది గల డిమాండ్ నోటీసులో అందు లోని నిర్ణీత గడువులోగా బకాయిలను చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరారు. నిర్దేశిత కాల వ్యవధిలోగా సదరు నోటీసు ను పాటించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **తేది.13-01-2026** న అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా బ్యాంకునకు బకాయి ఉన్న మొత్తం మీరు చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ విధానం ద్వారా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పని సరి అయినది. ఈ వేలం నిర్వహించబడుతున్న ఆస్తి రిజర్వు ధర మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరాలతోపాటు ఇ-వేలం తేది మరియు సమయం మీకు విడిగా తెలియచేయబడును.

అందు వలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేదికి ముందుగా బ్యాంకునకు అయిన వ్యయాలు మరియు ఛార్జీలు, ఖర్చులు తదుపరి వడ్డీతో పాటు బ్యాంకునకు ఉన్న బకాయి మొత్తం మీరు చెల్లిస్తే ఆస్తి అమ్మకం కోసం తదుపరి చర్య చేపట్టడం జరుగదు. మరియు చట్టంలోని సెక్షన్ 13(8)లో నిర్దేశించిన విధంగా మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

షెడ్యూలు ఆస్తులు
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో , నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, వేదాయపాలెం రైల్వే స్టేషన్ రోడ్డు, వేదాయపాలెం ఏరియా, భూమి సర్వే నెం.50/2, పట్టా నెం.131, డి.నెం.26-3-331 వద్ద 8595 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో 42 అంకణములు లేదా 336 చ.గ.ల విస్తీర్ణం గల భూమి సందలి క్రింద అంతస్తు +3 అంతస్థులు కలిగిన భవనము తుమ్మల కిరణ్ బాబు, తండ్రి : టి.రమణయ్య గారి పేరున గల యావదాస్తి
హద్దులు: తూర్పు : ఈ ఇంటి ప్రహరీగోడకు ఆనుకొని ఉన్న దూదల సంజీవయ్య గారి స్థలం, **దక్షిణం** : ఈ ఇంటి ప్రహరీగోడకు ఆనుకొని ఉన్న సర్వేపల్లి సుబ్బరామయ్య గారి స్థలం, **పడమర** : ఈ ఇంటి ప్రహరీగోడకు ఆనుకొని ఉన్న పాపని భారతమ్మ గారి స్థలం, **ఉత్తరం** : రోడ్డు.

తేది : 21-01-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : నెల్లూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ✆ 7901626759

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 20.02.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 20.02.2026, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 19.02.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీతలు/పార్టనర్లు/హామీదారులు: 1. M/s వర్షిణియా యాంటీ కోరోసివ్ పెయింట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు పార్టనర్స్ : శ్రీ సేతుదీప్ చంద్రమౌళి, తండ్రి : డి. సుమిత్రప్ప, 2. శ్రీ బెనుదీప్ చంద్రమౌళి, తండ్రి : డి. సుమిత్రప్ప.
బకాయి మొత్తం: తేది. 31.12.2025 నాటికి రూ.85,25,330.60 + తేది. 01.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధి, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, గుడిపల్లిపాడు ఏరియా, పట్టానెం. 56, సర్వే నెం. 70 లో విస్తీర్ణం ఎ. 0.60 సెంట్లులో దక్షిణం వైపున ఎ. 62.5 అంకణములు లేదా 418.06 చ॥మీ॥ లేదా 500 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: స్వర్ణ సుప్రవీణ యొక్క స్థలం, దక్షిణం: రోడ్డు, పడమర: నేతాజీనగర్ కాలనీ వైపు రోడ్డు, ఉత్తరం: స్వర్ణ సుప్రవీణ యొక్క స్థలం.

రిజర్వు ధర: రూ. 73,44,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 7,34,400/-

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9901574353.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 29.01.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

దెబ్బతిన్న షట్టర్లు.. పదిహేనేళ్లుగా ఎదురుచూపులు

చల్లకాలువ ఆనకట్ట మరమ్మతులు ప్రతిపాదనలకే పరిమితం

న్యూస్‌టుడే, కోట

వేల ఎకరాలకు సాగునీరందించే చల్లకాలువ షట్టర్లు దెబ్బతిన్నాయి.. సంబంధిత అధికారులు మరమ్మతులు చేయించాలి.. వారు పట్టించుకోకపోవడంతో రైతులకు సాగునీరందడం లేదు.. నిల్వ చేసుకునే వీలు లేక వృథాగా సముద్రానికి చేరుతోంది.. సాగుదారులు ఆందోళన చెందుతున్నారు.

● బ్రిటీషు కాలంలో 1918లో కోట చల్ల కాలువపై ఆనకట్ట నిర్మించారు. గూడలి నుంచి కోట, తిన్నెలపూడి, చెందోడు, కొత్తపాళెం, జరుగుమల్లి, కర్లపూడి, సిద్ధవరం, గోవిందపల్లిపాళెం వరకు 32 కిలో మీటర్లు వరకు విస్తరించింది. ఈ క్రమంలోనే చెరువులకు, కాలువలకు సాగునీరందుతోంది. వ్యవసాయ మోటార్లు, తాగునీటి పథకాలు బోర్లకు భూగర్భ జలాలు అందుబాటులో ఉంటాయి. పదిహేనేళ్లుగా ఆనకట్టకు ఉన్న షట్టర్లు తుప్పు పట్టి బాగా దెబ్బతిన్నాయి. కాలువల ద్వారా చెరువులకు నీటి పారుదల సక్రమంగా లేక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. పదేళ్ల క్రితం తాత్కాలికంగా మరమ్మతులు చేసినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు.

ఆనకట్ట నుంచి వృథాగా పోతున్న నీరు

● గత వైకాపా పాలనలో 2020లో అప్పటి జలవనరులశాఖ మంత్రి అనిల్‌కుమార్ ఆనకట్టను పరిశీలించి మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామని చేస్తామని హామీ ఇచ్చారు. తరువాత ఎమ్మెల్యేలు, జిల్లా పాలనాధికారులు పరిశీలించి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపారు. నిధులు మంజూరు కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత శాసనసభ్యులు పాశం సునీల్‌కుమార్ పరిశీలించి మరమ్మతులకు అధికారులతో ప్రతిపాదనలు పంపుతామని ఆయకట్టు రైతులకు హామీ ఇచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

● నీటిపారుదల శాఖ ఏఈ మునిరత్నం మాట్లాడుతూ ప్రతిపాదనలు మళ్లీ పంపామన్నారు. నిధులు మంజూరైన వెంటనే సిబ్బందితో పనులు చేపడతామని పేర్కొన్నారు.

విజయ డెయిరీ టర్నోవర్ పెంచేందుకు కృషి

ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర ప్రసాద్ చౌదరిని అభినందిస్తున్న పాలకవర్గ సభ్యులు, అధికారులు

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: విజయ డెయిరీ ఛైర్మన్‌గా రావిళ్ల వెంకటేశ్వర ప్రసాద్ చౌదరి గురువారం బాధ్యతలు స్వీకరించారు. డెయిరీ పాలక వర్గ సమావేశం నగరంలోని వెంకటేశ్వరపురం డెయిరీ ఆవరణంలో జరిగింది. సభ్యులంతా ఛైర్మన్‌గా ఆయన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ.. . నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ.. డెయిరీ టర్నోవర్‌ను రూ.50కోట్ల నుంచి రూ.100 కోట్లకు పెంచేందుకు కృషిచేస్తానన్నారు. పాలకవర్గ సభ్యులందరినీ కలుపుకొని డెయిరీ అభివృద్ధికి పనిచేస్తానన్నారు. పాడిరైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సహకార డెయిరీ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదని తెలిపారు. కార్యక్రమంలో ఎండీ కృష్ణమోహన్, సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు అవసరమైన యూరియా అందిస్తాం

కేంద్రంలో పరిశీలిస్తున్న జేడీఏ సత్యవాణి

సైదాపురం, న్యూస్‌టుడే: రైతులకు సరిపడ యూరియా అందిస్తున్నామని వ్యవసాయశాఖ జేడీ సత్యవాణి అన్నారు. సైదాపురం సహకార సంఘం ద్వారా జరుగుతున్న యూరియా పంపిణీని ఆమె గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటికే రెండువిడతలుగా రైతులకు అవసరమైన యూరియా పంపిణీ చేసినట్లు తెలిపారు. మూడో విడతగా అవసరమైన మేరకు అందిస్తున్నామన్నారు. పరిశీలనలో ఆమెతోపాటు ఆశాఖ ఏడీఏ శ్రీదేవి, ఏవో హైమావతి ఉన్నారు.

గ్యాస్ అక్రమ రీఫిల్లింగ్‌పై దాడులు

పట్టుబడిన గ్యాస్ సిలిండర్లతో అధికారులు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఏపీ జెన్‌కో సమీపంలో నిర్వహిస్తున్న గ్యాస్ అక్రమ రీఫిల్లింగ్ కేంద్రంపై పౌరసరఫరాలు, విజిలెన్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. బయట ప్రాంతాల నుంచి సిలిండర్లు ఇక్కడికి తీసుకొచ్చి.. వాటిని అక్రమంగా చిన్న సిలిండర్ల(5 కిలోలు)లో నింపి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీనిపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. సీఎస్ డీటీ సాల్మాన్‌బాబుతో పాటు, పలువురు అధికారులు దాడులు చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన రూ.1.34 లక్షల విలువజేసే మొత్తం 59 సిలిండర్లు, రీ ఫిల్లింగ్ మిషన్‌ను స్వాధీనం చేసుకుని, సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు సీఎస్ డీటీ పేర్కొన్నారు.

శిక్షణ కళాశాల ఆధునికీకరణకు చర్యలు

మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: ఆర్టీసీలో నెలకొన్న సమస్యలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందని నెల్లూరు జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి తెలిపారు. శిథిలావస్థకు చేరిన గూడూరు బస్టాండ్, వెంకటాచలం దగ్గరున్న శిక్షణ కళాశాల ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గురువారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బోర్డు సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నిలిపేసిన కార్మికులకు నైట్ అలవెన్స్ పాత మార్గదర్శకాల ప్రకారం ఉద్యోగోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కారుణ్య నియామకాల్లో 16మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కల్పించేలా ఈహెచ్ఎస్ వైద్య సేవలు అందనున్నట్లు తెలిపారు. కొత్త బస్సులు అవసరమన్న విషయాన్ని ప్రభుత్వానికి తెలిపినట్లు వివరించారు.

పిల్లలతో భిక్షాటన చేయిస్తే చర్యలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్) : పిల్లలతో భిక్షాటన చేయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు హెచ్చరించారు. పిల్లల భిక్షాటనపై గురువారం నగరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్, వీఆర్సీ సెంటర్, కూరగాయలమార్కెట్, రైల్వేస్టేషన్, గాంధీబొమ్మ ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి వారికి, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 16,982
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,35,856
వెండి గ్రాము :	రూ. 404.00

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	146
లేయర్	90
బ్రాయిలర్స్	256
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	286
లేయర్ మాంసం	153

ఆరేళ్ల కుమార్తెపై లైంగిక దాడి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: సొంత బిడ్డను కనురెప్పలా కాపాడుకోవాల్సిన తండ్రే కామంతో కళ్లు మూసుకుని లైంగిక దాడికి యత్నిస్తున్నాడు. ఈ ఘటన నెల్లూరు నగరంలోని సంతపేట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నగరంలోని ఓ ప్రాంతానికి చెందిన దంపతులకు ఆరేళ్ల కుమార్తె ఉంది. అల్లారు ముద్దుగా పెంచుకోవాల్సిన కుమార్తెపై తండ్రి కన్నుపడింది. కొంతకాలంగా లైంగిక దాడికి యత్నిస్తుండడాన్ని తల్లి గుర్తించింది. భర్తపై గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోక్సో కేసులో నిందితుడి అరెస్టు

కోట, న్యూస్‌టుడే: చిట్టమూరు మండలానికి చెందిన బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన కోట మండలం తిన్నెలపూడికి చెందిన నిందితుడు ఆటో డ్రైవర్ వెంకటయ్యను పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీఐ కిశోర్‌బాబు తెలిపారు. గురువారం నిందితుడిని అరెస్టు చేసి ఆటోను సీజ్ చేశామని పేర్కొన్నారు. ఎస్సై పవన్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై నిరంతర నిఘా

ప్రజావేదికలో పాల్గొన్న డ్వామా పీడీ గంగాభవాని

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: ఉపాధి పనుల నిర్వహణలో నిరంతర నిఘా ఉంటుందని డ్వామా పీడీ గంగాభవాని పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండలం పరిషత్తు కార్యాలయంలో బుధవారం గతేడాది నవంబరు నుంచి జనవరి 6 వరకు మండలంలో గ్రామీణ ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులపై ప్రజా వేదిక నిర్వహించారు. డ్వామీ పీడీ పాల్గొని గ్రామాల వారీగా పనుల వివరాలు, తనిఖీలో వెల్లడైన అంశాలపై సమీక్ష చేశారు. ఆమె మాట్లాడుతూ ఉపాధిహామీ, పంచాయతీరాజ్, ఎస్ఎస్ఏల పరిధిలో 1431 పనులకు రూ.5.89 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. 16 పంచాయతీల్లో పలు తప్పిదాలు జరిగినట్లు గుర్తించామన్నారు. ఆయా గ్రామాల సిబ్బంది నుంచి రూ.86,496 రికవరీ చేయాలని ఆదేశించామన్నారు. కార్యక్రమంలో డీవీవో విజయలక్ష్మి, ఏపీడీ గాయత్రిదేవి, ఏపీవో జ్యోతి, ఎస్ఆర్పీ సుబ్బారావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సుస్థిర అభివృద్ధి సాధ్యం

ఆచార్యులను సన్మానిస్తున్న వీసీ

వెంకటాచలం : బహుళ శాఖల సమన్వయంతోనే ఐరాస నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి సాధ్యమని వీఎస్‌యూ వీసీ శ్రీనివాసరావుతెలిపారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో పరిశోధనలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఆచరణాత్మక దృక్పథంతో ఉండాలని సూచించారు. వీఎస్‌యూలో 'బహుళ శాఖల సహకారంతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పురోగతి - సామాజిక అభివృద్ధికి మార్గాలు' అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న సదస్సును గురువారం వీసీ ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సామాజిక సవాళ్లకు పరిష్కారాలు చూపడంలో విద్యాసంస్థలదే కీలక పాత్ర అని, బహుళ శాఖల పరిశోధనలతోనే ఇది సాధ్యమన్నారు. రిజిస్ట్రార్ సునీత, పలు విశ్వవిద్యాలయాల ఆచార్యులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

REAL ESTATE
PLOT FOR SALE
ఆత్మకూరు బస్టాండ్ Opp: కొత్తకాలువ సెంటర్, గూడూరు, చెన్నూరు, మనుబోలు హైవేకి తక్కువ ధరకే, స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్. ✆ 9121459131, 7661963007

JOBS
Wanted MBA, B.Com, B.Sc. Graduates for Marketing and Office work. Contact: 95027 38983
కేర్‌టేకర్ మహిళా కావలెను. కందుకూరు, ఒంగోలు జిల్లా. Contact: 9398058081.
ప్రముఖ వెజిటేరియన్ హోటల్‌లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన సూపర్‌వైజర్స్-4 No. (అనుభవం / ఫ్రెషర్స్) మరియు సప్లయర్స్, హెల్పర్స్-5 no's కావలెను. (M/F). ✆ 8885423099

Spices Company నందు పని చేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అయ్యప్పగుడి సెంటర్, నెల్లూరు. Ph: 94903 28809
ప్రముఖ విద్యా సంస్థకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్, టెలీకాలర్స్, కౌన్సిలర్స్ & ఫీల్డ్ అనుభవం కల్గిన PROలు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 7382744791

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు.. నెల్లూరు 80080 01790
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

MARKETING/ SALES
ఆటో మొబైల్ స్పేర్స్ సేల్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్ సెంటివ్స్. నెల్లూరు. ✆ 9849048384

SECURITY GUARDS
సెక్యూరిటీ గార్డ్స్/ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. నెల్లూరు, వెంకటాచలంలో పనిచేయుటకు 12Hr డ్యూటీ, జీతం: 13,000-20,000. ✆ 7288004477, 7288004466

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌ లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కావలి

• కావలి • ఉదయగిరి • ఆత్మకూరు

జలాశయానికి 3,179 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో గురువారానికి ఎగువ ప్రాంతాల నుంచి 3,179 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 70.883 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 326.795 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, క్రస్ట్‌గేట్ల లీకేజీల ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 2,250 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 600, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

ప్లాస్టిక్‌తో అనర్థాలు

కావలి: ప్లాస్టిక్ కవర్ల వినియోగంతో పర్యావరణానికి తీరని ముప్పు వాటిల్లుతుందని జనవిజ్ఞానవేదిక కావలి పట్టణ కమిటీ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కావలి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పెద్ద గుడ్డ సంచుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. లోక్‌అదాలత్ కమిటీ సభ్యులు మాలకొండారెడ్డి, జమీర్, అమిరిశెట్టి హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసులు పునరుద్ధరించాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి రద్దు చేసిన బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డిని ఉదయగిరి మండల భాజపా అధ్యక్షురాలు పి.విజయలక్ష్మి గురువారం నెల్లూరులో కలిసి వినతిపత్రం అందజేశారు. డిపో నుంచి కర్నూలుకు సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును గతంలో నడిచేదని ఆ తర్వాత రద్దు చేశారన్నారు. దాని స్థానంలో ఎక్స్‌ప్రెస్ సర్వీసును ఏర్పాటు చేయాలన్నారు. అలాగే బ్రహ్మంగారి మఠం, కొమరోలు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: జలదంకి మండలం చినక్రాక గ్రామంలోని బీసీ కాలనీలో రోడ్లపై మురుగునీరు చేరడంతో పాదచారులు నడవాలంటే ఇబ్బందిగా ఉంది. **– కొండలరావు, గ్రామస్థుడు**

సమాధానం: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **– బ్రహ్మయ్య, ఎంపీడీవో, జలదంకి**

? అల్లూరు-గోగులపల్లి రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారులు రాకపోకలు చేయాలంటే భారంగా మారింది. **– అంకయ్య**

✓ పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం **– భరత్‌కుమార్‌రెడ్డి, ఏఈ, ర.భ**

? మర్రిపాడు మండలంలోని నందవరంలో బొగ్గేరుకు వెళ్లే మార్గంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. రాకపోకల సమయంలో దుర్వాసన వస్తోంది. **– రమణయ్య, స్థానికుడు**

✓ సిబ్బందికి తెలిపి పారిశుద్ధ్య పనులు చేపడతాం. **– రమేష్, పంచాయతీ కార్యదర్శి**

? సంగం- కలిగిరి రహదారి పక్కనే వ్యర్థాలు ఎక్కువగా వేస్తున్నందున ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. **– మునికుమార్, సంగం**

✓ పారిశుద్ధ్యసిబ్బందితో వ్యర్థాలు తొలగించేలా చూస్తాం. **–నరసయ్య, పంచాయతీ కార్యదర్శి**

? ఏఎస్‌పేట మండలం గుడిపాడు యానాది పాళెం కాలనీలో వీధి లైట్లు వెలగడం లేదు. రాత్రిళ్లు ఇబ్బందిగా ఉంటోంది. **– నాగయ్య**

✓ కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. **– కె. హరనాథ్, పంచాయతీ కార్యదర్శి**

పోటీల్లో రాణించారు.. బహుమతులు గెలిచారు

కావలి పట్టణంలోని గీతాంజలి జూనియర్ కళాశాల, ఆత్మకూరులోని బీఎస్ఆర్ జూనియర్ కళాశాలలో గురువారం ఈనాడు ఆధ్వర్యంలో రీజినల్ స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ చూపి విజేతలుగా నిలిచారు. **– ఆత్మకూరు, కావలి**

విజేతలతో ఎంఈవో వెంకటసుబ్బయ్య, న్యాయనిర్ణేతలు

కావలి పట్టణంలో జరిగిన **వ్యాసరచన పోటీల్లో..** సీహెచ్ అమృత(వీఏఎస్ పాఠశాల), జె.హర్షిణి(ఐఏఎస్ పాఠశాల), జీ ప్రహర్షిణి(మినర్వ పాఠశాల) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. **చిత్రలేఖనంలో..** సీఎం నిత్యశ్రీ(జయఉష పాఠశాల) టి.వర్షిత(మినర్వ పాఠశాల) ఏ.లక్ష్మి(ముసునూరు జడ్పీహైస్కూల్)మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. **ఉపన్యాసంలో..** టి.అమృతవర్షిణి(కళుగోళమ్మపేట మున్సిపల్‌హైస్కూల్) ప్రహర్షిణి(మినర్వ పాఠశాల) శివమనస్విణి(రత్నంపాఠశాల) విజేతలుగా నిలిచారు. **క్విజ్‌పోటీల్లో..** కే హారిక(ఐఏఎస్ పాఠశాల) ఏ శ్రావ్య(శ్రీసాయి విద్యానికేతన్) ప్రేమ్ మహేశ్(భాష్యం పాఠశాల) విజేతలుగా నిలిచారు. వీరికి కావలి ఎంఈవో-2 చల్లపల్లి వెంకటసుబ్బయ్య విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా చలపతిరావు, శ్రీకాంత్, రాజేంద్ర తదితరులు వ్యవహరించారు.

విజేతలతో ఆర్డీవో, కరస్పాండెంట్‌లు, జడ్జిలు

● ఆత్మకూరులో జరిగిన పోటీల్లో జరగగా.. వ్యాసరచనలో.. యు.సాయిమహిత్(ప్రథమ), బి.వెన్నెల(ద్వితీయ), షేక్ సుహానా(తృతీయ) విజేతలుగా నిలిచారు. ఉపన్యాసం పోటీల్లో బి.వంశిక(ప్రథమ), షేక్. సమ్రీన్(ద్వితీయ), ఎ.ప్రణతీ సాయి(తృతీయ) విజేతలుగా నిలిచారు. చిత్రలేఖనంలో ఐ. సంజన(ప్రథమ), ఎస్. విజయ్(ద్వితీయ), కె.మణిచందన(తృతీయ) విజయం సాధించారు. క్విజ్ పోటీల్లో.. ఎన్ నిషిత(ప్రథమ), ఎస్ వెంకటేశ్వర్లురెడ్డి(ద్వితీయ), పి.ఆసీఫ్(తృతీయ) విజేతలుగా నిలిచారు. ఆత్మకూరు ఆర్డీవో పావని ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఆర్ కళాశాల కరస్పాండెంట్‌లు శ్రీనివాసులునాయుడు, నరసింహనాయుడు, న్యాయనిర్ణేతలు తదితరులు పాల్గొన్నారు.

శ్రమించి.. విజయతీరాలకు చేరి

పేద, మధ్య తరగతులకు చెందిన వారంతా.. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ప్రభుత్వ కొలువుల్లో చేరి ప్రజలకు సేవ చేయాలనే కృతనిశ్చయంతో ముందుకుసాగారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ విజయ శిఖరాలను అధిరోహిస్తున్నారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన.. గ్రూపు-2 విజేతలపై ప్రత్యేక కథనం. **– బిట్రగుంట, ఆత్మకూరు, అనంతసాగరం**

సాఫ్ట్‌వేర్ కొలువు వద్దనుకొని

బోగోలు మండలం పాతబిట్రగుంటకు చెందిన **కుట్టుబోయిన శేషసాయికృష్ణ..** తండ్రి లక్ష్మీనారాయణ, తల్లి వెంకట రమణమ్మ వ్యవసాయం చేస్తూ చదివించారు. చినాన్న బ్రహ్మానందం ఇచ్చిన ప్రోత్సాహంతో ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో(ఈసీఈ) ఇంజినీరింగ్ పూర్తి చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చినా వద్దనుకున్నారు. 2019లో పంచాయతీ కార్యదర్శిగా, 2020లో గ్రూప్-3 కార్యదర్శిగా ఎంపికయ్యారు. ప్రస్తుతం కావలి గ్రామీణ మండలం ఆముదాలదిన్నెలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్(జీ.ఏ.డీ)గా ఉద్యోగం సాధించారు. భవిష్యత్తులో గ్రూప్-1 సాధించడమే లక్ష్యమని చెబుతున్నారు.

భర్త ప్రోత్సాహంతో

ఆత్మకూరు పట్టణానికి చెందిన నందవరం నవీనవిజయ్.. తండ్రి విజయ్‌బాబు ఎక్సైజ్ శాఖలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. తల్లి మిరియమ్మ. నవీన ఎంఎస్సీ బయోటెక్నాలజీ చేశారు. 2018లో సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. భర్త వినోద్‌కుమార్ ప్రోత్సాహంతో రాణించారు. ఇద్దరు పిల్లలున్నారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే.. గ్రూప్2కు సన్నద్ధమయ్యారు. ఆమె కృషి ఫలించి ఏపీపీఎస్సీలో జూనియర్ అసిస్టెంట్‌గా కొలువు సాధించారు.

తండ్రి స్ఫూర్తితో..

బోగోలు మండలం తాళ్లూరుకు చెందిన **పందిళ్ల వెంకట సాయిరామ్..** తండ్రి శ్రీనివాసులు కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ గణాంకశాఖాధికారిగా పనిచేస్తున్నారు. ఆయన స్ఫూర్తి, తల్లి పద్మావతి ప్రోత్సాహంతో 2023లో దంత వైద్యుడిగా(బీడీఎస్) పట్టభద్రుడయ్యారు. ఎమ్‌డీఎస్‌లో సీటు వచ్చినా చేరలేదు. గ్రూప్-2 పరీక్షలు రాశారు. రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా(జీ.ఏ.డీ) ఉద్యోగం పొందారు.

వ్యవసాయ కుటుంబం నుంచి..

వింజమూరు మండలం గుండెమడకలకు చెందిన **మామిడి శ్రీనివాసులు** తండ్రి వెంకటయ్య, తల్లి చెన్నమ్మ. వీరిది వ్యవసాయం కుటుంబం. శ్రీనివాసులు బీటెక్ చదివారు. 2019లో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా ఆత్మకూరు మండలం ఎన్నవాడలో ఉద్యోగ ప్రస్థానం మొదలు పెట్టారు. స్వయంగా గ్రూప్2కు సన్నద్ధమయ్యారు. సీసీఎల్ఎలో జూనియర్ అసిస్టెంట్‌గా కొలువు సాధించారు.

విక్రమ సింహపురి నిలుపుదలకు వినతి

బిట్రగుంట, న్యూస్‌టుడే: గూడూరు నుంచి విజయవాడకు వెళ్లే విక్రమ సింహపురి 12743, 12744 ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్‌కు బిట్రగుంట రైల్వేస్టేషన్‌లో నిలుపుదల చేయాలని గురువారం విజయవాడలో.. డివిజనల్ సీనియర్ డీఓఎం(జనరల్)కు దినేష్‌కుమార్ స్థానిక మజ్దూర్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందించారు. బిట్రగుంట పరిసరాల్లో రైల్వే కార్మికులు, విశ్రాంత కార్మికులు మండల సమీపంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాసం ఉండే ప్రాంతాలు ఉన్నాయని ప్రాధాన్యతను గుర్తించి రైళ్లను నిలుపుదల చేయాలని కోరారు. నాయకులు ఎం.వీ.శేఖర్, సిహెచ్.వెంకటేశ్వర్లు, రాజేష్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న బిట్రగుంట రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు విక్రమ సింహపురి నిలుపుదలకు వినతి

పన్నులు వసూళ్లు చేయాలి

సీతారామపురం, ఉదయగిరి, న్యూస్‌టుడే : అన్నిగ్రామపంచాయతీల్లో నూరుశాతం ఇంటి పన్నులను పంచాయతీ కార్యదర్శులు తప్పక వసూలు చేయాలని జిల్లాపంచాయతీ అధికారిణి వసుమతి సూచించారు. సీతారామపురం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయతీ అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 10వ తేదీలోపు నూరుశాతం వసూలుచేయని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆత్మకూరు డీఎల్‌పీవో రమణయ్య, డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు. ఉదయగిరిలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం అయ్యారు. పలు సూచనలు చేశారు.

శోభాయమార్గం

కావలి ఎంపీ ట్రంకురోడ్డులో లారీ ఓనర్ల అసోసియేషన్ కార్యాలయం నుంచి మద్దూరుపాడు వైపునకు వెళ్లే మార్గంలో సెంట్రల్‌లైటింగ్ మిరిమిట్లు గొలుపుతోంది. నాలుగు రోజుల క్రితం జాతీయ రహదారి అభివృద్ధి విభాగం అధికారులు వీటిని ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన కావలి- సీతారామపురం జాతీయ రహదారిని 16వ నంబర్ హైవేకి అనుసంధానం చేస్తూ ఈ రోడ్డు అభివృద్ధి చేశారు. **– న్యూస్‌టుడేకావలి**

ఆఖరి మజిలీకి అవస్థలు

మంచాలపల్లిలో జంగాల కాలనీ, ఎస్సీ కాలనీల్లో సుమారు 520 కుటుంబాల వారికి జంగాల కాలనీ సుమారు 60 సెంట్లలో శ్మశాన వాటిక ఉంది. పెద్ద ఎత్తున కంప చెట్లు పెరిగి పోవడం, పెద్ద బావి ఉండటంతో మృతదేహాలను ఖననం చేయడానికి ఆటంకటంగా మారింది. 40 ఏళ్లుగా అవస్థలు పడుతున్నామని పాలకులు, అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, అనంతసాగరం**

మందుబాబులకు అడ్డాగా భవనం

తూర్పురొంపిదొడ్ల సచివాలయం పక్కనే ఉన్న రైతు సేవా కేంద్రం భవన నిర్మాణం పూర్తి కాలేదు. దీంతో మందుబాబులు అడ్డాగా మార్చుకున్నారు. చీకటి పడితే అక్కడ వాలిపోతారు. కూటమి ప్రభుత్వం స్పందించి భవనాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని పులువురు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, వరికుంటపాడు**

శుద్ధ జలం అందేదెన్నడో

అనుమసముద్రం ఎస్సీ కాలనీలో ప్రజలకు ఎన్టీఆర్ శుద్ధ జలం అందని ద్రాక్షలా మారింది. రోజూ ప్రైవేటు ట్యాంకర్ల నుంచి 20 లీటర్లు నీటిని రూ.20 రూపాయలకు కొని తాగాల్సి వస్తోందని, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో మునిరత్నంను సంప్రదించగా పథకాన్ని పరిశీలించి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. **–న్యూస్‌టుడే, అనుమసముద్రంపేట**

మురుగు కదలదు.. దోమలు వదలవు

దగదర్తిలోని మిక్స్‌డ్ కాలనీలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. నీరు ఎక్కడికక్కడే నిలిచి పోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో ముక్కులు మూసుకుని కాలం గడుపుతున్నారు. కాలువల మరమ్మతులను అధికారులు పట్టించుకోకపోవడంతో దోమల బెడద అధికంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వెంకటేశ్వర్లును వివరణ కోరగా సిబ్బందితో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. **–న్యూస్‌టుడే, దగదర్తి**

మెలకువలతో అధిక దిగుబడి

ఉదయగిరి, న్యూస్‌టుడే: పంటల సాగులో రైతులు మెలకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ మారుతీదేవి సూచించారు. మండలంలోని గుడినరవ ఎస్సీ కాలనీలో ఉదయగిరి ఏడీఏ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు గురువారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక మోతాదులో యూరియా వాడి నష్టపోవద్దన్నారు. ఘన, ద్రవ జీవామృతం తయారీ, కషాయాల వాడకం, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు విజయకుమార్‌నాయుడు, కల్యాణ్, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

సమస్యలు పరిష్కరించాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జి.నాగేశ్వరరావు గురువారం జిల్లా పంచాయతీ అధికారిణి వసుమతికి వినతిపత్రం అందజేశారు. గ్రీన్ అంబాసిడర్లు, ఎన్ఎంఆర్‌లకు జీతాల బకాయిలను చెల్లించాలన్నారు. పంచాయతీ కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించాలని కోరారు.

పగటి వెలుగులు.. పంచాయతీలకు చిక్కులు

న్యూస్‌టుడే, దుత్తలూరు

గ్రామాల్లో నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కొన్నేళ్లుగా వందలాది దీపాలు పగటిపూట వెలుగుతూనే ఉన్నాయి. పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యుత్తు వృథా అవుతోంది. వెరసి బిల్లుల మోత అధికమవుతోంది. ఉదయగిరి నియోజకవర్గంలో మొత్తం ఎనిమిది మండలాలుండగా 143 పంచాయతీలున్నాయి. వీటి పరిధిలో 327 మజరా గ్రామాలున్నాయి. గతంలో తెదేపా ప్రభుత్వం ఒక సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని అన్నీ గ్రామాల్లో 18,153 వీధి దీపాలను ఏర్పాటు చేసింది. అలాగే వాటి నిర్వహణను సైతం ఆ సంస్థకే అప్పగించింది. దీంతో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీధి దీపాల నిర్వహణ సాగింది. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం నిర్వహణకు నిధులు విడుదల చేయకపోవడంతో సంస్థ తప్పుకొంది. అనంతరం వాటి బాధ్యత పంచాయతీ సిబ్బందిపై పడింది.

నందిపాడులో పట్టపగలే వెలుగుతున్న వీధిదీపాలు

పంచాయతీలకు వచ్చిన నిధులు పక్కదారి పట్టడంతో దీపాల నిర్వహణను గాలికొదిలేశారు. కొన్ని చోట్ల మరమ్మతులకు గురికాగా మరికొన్ని చోట్ల నిత్యం వెలుగుతూనే ఉన్నాయి.

● గృహ, వాణిజ్య అవసరాలతో పాటు వీధి దీపాలకు ఒకే లైను ద్వారా విద్యుత్తు సరఫరా అవుతుండటంతో దీపాలు నిత్యం వెలుగుతున్నాయని విద్యుత్తుశాఖ అధికారులు పేర్కొంటున్నారు. అన్నీ పంచాయతీలకు గతంలో మూడో లైను ఏర్పాటు చేసుకోవాలని సూచించినా పంచాయతీ సిబ్బంది పట్టించుకోలేదని తెలిపారు. వాస్తవంగా వీధిదీపాలకు మూడో లైను తప్పనిసరిగా ఉండాలని, లేకపోతే నిత్యం వీధి దీపాలు వెలుగుతూనే ఉంటాయని వారు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

దుప్పట్ల పంపిణీ

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు తిరునాళ్లతిప్ప వెంకయ్యస్వామి ఆలయం ఆవరణలో కరవళ్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, పింఛన్లు, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కరవళ్ల రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 120మంది వృద్ధులకు దుప్పట్లు, 48మందికి ఒక్కొక్కరికి 1200వంతున పింఛన్లు అందజేశారు. 20మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో ప్రజల అవసరాలకోసం 15సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భార్గవి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల: గ్రీన్‌కో ఎనర్జీ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో చేజర్ల, చీర్లవారికండ్రిక ప్రాథమిక పాఠశాలల్లోని పిల్లలకు గురువారం విద్యా కానుకలు అందజేశారు. సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలలకు అసరమైన సౌకర్యాలు కల్పిస్తామని చేజర్ల యూనిట్ మేనేజరు సుబ్రహ్మణ్యం వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో ఇందిర ఉపాధ్యాయులు, గ్రీన్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

కావలి, న్యూస్‌టుడే: ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం పట్టణంలోని పాతూరు రంగయ్యగారిపాలెంలో జరిగింది. పోలీసులు, బంధువుల వివరాల మేరకు.. రాజవరపు చంద్రహాసన్ (19) తల్లి పదేళ్ల క్రితం మరణించారు. దీంతో వైద్యారోగ్యశాఖలో ఉద్యోగిగా పనిచేసే తండ్రి శశిరబాబు మూడేళ్ల క్రితం మరో పెళ్లి చేసుకున్నారు. ఈ క్రమంలో ఆయన సైతం ఏడాది క్రితం క్యాన్సర్‌తో మరణించారు. ఈ సందర్భంలో తండ్రి ఉద్యోగం కారుణ్య నియామకం కింద కోరుతూ చంద్రహాసన్ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు అతని పినతల్లి అడ్డుకుంటూ రావడంతో పెద్ద మనుషులతో మాట్లాడించే ప్రయత్నం చేశారు. పరిస్థితులు అనుకూలించకపోవడంతో విసిగి బలవన్మరణానికి పాల్పడినట్లుగా బంధువులు ఆరోపిస్తున్నారు. ఆ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాహనాలు ఢీకొనడంతో ఒకరి మృతి

కలిగిరి, న్యూస్‌టుడే: ఎదురెదురుగా వచ్చిన వాహనాలు ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన గురువారం మండల పరిధిలోని 14వ మైలు వద్ద చోటుచేసుకుంది. ఎస్సై ఉమాశంకర్ తెలిపిన వివరాలు మేరకు.. వింజమూరుకు చెందిన మద్దూరు శ్రీనివాసులు(46) ద్విచక్రవాహనంపై జలదంకి నుంచి స్వగ్రామానికి వెళుతున్నారు. అదే క్రమంలో ద్విచక్రవాహనంపై కావలికి వెళుతున్న ఉప్పాళ సీనయ్యను ఢీకొన్నారు. ఈ ఘనటలో శ్రీనివాసులు మృతి చెందగా... సీనయ్య కాళ్లు విరిగిపోయాయి. క్షతగాత్రుడిని వింజమూరు వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

అనంతసాగరం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఓ వ్యక్తి గాయాల పాలైన ఘటన మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామ శివారులో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు పాతదేవరాయపల్లికి చెందిన షేక్ మహబూబ్ బాషా.. ఆత్మకూరుకు వెళుతుండగా గుంతల రోడ్డు కారణంగా అదుపు తప్పి పడిపోయారు. ముఖంపై బలమైన గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని 108 ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

కలిగిరి: విద్యుత్తు పనులు చేస్తున్న ఝార్ఖండ్‌కు చెందిన డోలు నారాయణ బోగే అనే యువకుడు విద్యుదాఘాతానికి గురయ్యాడు. స్థానికులు 108 వాహనంలో కావలి ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

సీతారామపురం: సీతారామపురం- ఉదయగిరి మార్గంలో 167బీజీ జాతీయ రహదారిపై గురువారం రాత్రి రంగనాయుడుపల్లికి చెందిన వల్లెపు వెంకటేశ్వర్లు సీతారామపురం నుంచి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళుతుండగా. . సంగసానిపల్లికి సమీపంలో ఆవును ఢీకొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. 108 వాహనంలో ఉదయగిరికి తరలించారు.

మర్రిపాడు: డీసీపల్లి టోల్ ప్లాజా సమీపంలో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై ద్విచక్రవాహనంపై వెళుతున్న కరంటపాడుకు చెందిన యువకుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయాలయ్యాయి. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

క్రైమ్ కార్నర్

చోరీకి గురైన నగదు స్వాధీనం

కావలి, న్యూస్‌టుడే: స్థానిక రైల్వేరోడ్డులో ఓ బిరియానీ హోటల్‌లో నాలుగు రోజుల క్రితం జరిగిన చోరీ సొమ్ము రూ.70వేలను కావలి ఒకటో పట్టణ ఎస్సై ఖాసీం గురువారం రికవరీ చేశారు. సదరు బిరియానీ హోటల్ యజమాని మామిడి ఉమామహేశ్వరరావు ఫిర్యాదుతో కేసు నమోదు సహా దర్యాప్తు ప్రారంభించారు. హోటల్‌లో పనిచేసే వైకుంఠం వంశీనే చోరీ చేసినట్లుగా గుర్తించారు. అతని నుంచి సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి

మర్రిపాడు, న్యూస్‌టుడే : ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పారదర్శకం, నిష్పాక్షికంగా నిర్వహించాలని ఇంటర్ బోర్డు రాష్ట్ర పరిశీలకులు రమేష్ తెలిపారు. గురువారం కస్తూర్బా విద్యాలయంలో జరుగుతున్న ఇంటర్ ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలను ఆయన డీఈసీ ఆదినారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అవసరమైన పరికరాలు, తాగునీరు వంటి కనీస వసతులు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఆయన వెంట ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న ఇంటర్ బోర్డు రాష్ట్ర పరిశీలకులు రమేష్

నిజాయతీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

ఉదయగిరి, న్యూస్‌టుడే: బస్సులో నగదుతో ఉన్న బ్యాగును పోగొట్టుకున్న ప్రయాణికుడికి తిరిగి అందజేసి ఉదయగిరి ఆర్టీసీ డిపో కండక్టర్ నాగరాజు నిజాయతీ చాటుకున్నారు. వివరాల మేరకు... వరికుంటపాడు మండలం ఇస్కుపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ నెల్లూరుకు వెళ్లేందుకు గురువారం ఉదయగిరిలో ఆర్టీసీ బస్సు ఎక్కారు. బస్సు నెల్లూరుకు వెళ్లగా పులే బొమ్మ సెంటర్‌లో బ్యాగును మరిచిపోయి దిగిపోయారు. బస్సు ఆత్మకూరు బస్టాండ్‌కు చేరుకొని ప్రయాణికులంతా దిగిపోయిన తరువాత సీటులో ప్రయాణికుడు వదిలేసిన బ్యాగును నాగరాజు గుర్తించి పరిశీలించారు. అందులో రూ. 10 వేలు నగదు, వైద్యశాల పత్రాలు ఉన్నాయి. కొంత సమయం తరువాత ప్రసాద్ బస్టాండ్‌కు చేరుకుని కండక్టర్ కలిశారు. డిపో అధికారుల సమక్షంలో బ్యాగును అందజేశారు.

గ్రావెల్ దందా.. ఆపేదుందా..?

న్యూస్‌టుడే, అనంతసాగరం

మండలంలోని పలు గ్రామాల్లో గ్రావెల్ మాఫియా రెచ్చిపోతోంది. ముఖ్యంగా అనంతసాగరం శివారు ప్రాంతంతోపాటు మంచాలపల్లిలో వెంకటేశ్వర్ల స్వామి ఆలయ ప్రాంతంలోని కొండ గుట్టలను తవ్వి ప్రకృతి వనరులను దోచుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన తగ్గేదేలేదంటూ అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారు. రాత్రి 10 గంటల నుంచి మొదలుకొని తెల్లవారు జాము వరకు జేసీబీ సాయంతో ట్రాక్టర్లల్లో నింపి పక్క గ్రామాలకు తరలిస్తున్నారు. బుధవారం రాత్రి మంచాలపల్లి గ్రామ శివారుల్లో 150 ట్రిపులు తరలించినట్లు స్థానికులు చెబుతున్నారు.

మంచాలపల్లి శివారులో గ్రావెల్ తవ్విన ప్రదేశం

అడిగే వారే లేకపోవడంతో గ్రామంలో నడిరోడ్డుపైనే మట్టిని అన్‌లోడ్ చేస్తున్నారు. ట్రక్కు ధర రూ.800 నుంచి 900 వరకు విక్రయిస్తున్నారని దూరాభారమైతే దానికి రెట్టింపు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. అధికారులకు తెలిపినా ఎవరు అటువైపు కన్నెత్తి అయినా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులైనా స్పందించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.



ఘనంగా భీష్మ ఏకాదశి

సంగం: ప్రత్యేక అలంకారంలో స్వామి

కావలి, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు గురువారం కావలిలో ఘనంగా జరిగాయి. రైల్వేరోడ్డులోని గీతామందిరంలో దంపతులతో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

సంగం: సంగంలోని కృష్ణమందిరంలో భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం లక్ష తులసి పత్రాలతో మూరళీకృష్ణుడికి అర్చన చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కావలి గీతామందిరంలో సామూహిక వ్రతంలో భక్తులు

(c) eenadu

గూడూరు

•గూడూరు •కోవూరు •సర్వేపల్లి

ప్రతి రైతుకు యూరియా అందిస్తాం

విడవలూరు, పొదలకూరు, న్యూస్‌టుడే: అవసరమైన వరకు యూరియా అందుబాటులో ఉందని విడవలూరు ఏవో సీహెచ్‌ఎస్ లక్ష్మీ పేర్కొన్నారు. ముదివర్తి, విడవలూరు, పార్లపల్లి సొసైటీల్లో యూరియా నిల్వలు ఆమె గురువారం తనిఖీ చేశారు. మూడు సొసైటీల్లో 60 టన్నులు, ప్రైవేట్ దుకాణాల్లో 100 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. గతేడాది అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు ఆర్ఎస్కేల ద్వారా 2383 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామన్నారు.

● యూరియా కొరతను నివారించేందుకు పొదలకూరు మండలానికి గురువారం 5584.2 టన్నుల యూరియా దిగుమతి చేసుకొన్నట్లు పొదలకూరు ఏవో ప్రతాప్ తెలిపారు. 21 రైతు సేవాల కేంద్రాల పరిధిలో 18000 ఎకరాల్లో వరి సాగు చేశారని, హోల్‌సేల్, రిటైల్ దుకాణాల్లో 3348.2 టన్నులు, సొసైటీల్లో 328 టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 1908 టన్నులు అందుబాటులో ఉందన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం కేబీసీ-2025 కార్యక్రమాన్ని డిప్యూటీ డీఈవో సనత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో సనత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకు ఇలాంటి కార్యక్రమం ఎంతో ప్రయోజనమని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు భారతి, కుమార్, బాలనాగమ్మ, కోటేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య : పొదలకూరు మండలం సూరాయపాళెంలో ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రాన్ని కూడా కొందరు ఆక్రమించి కలిపేసుకున్నారు. గ్రామంలో సేకరించిన చెత్తను రోడ్డు అంచుల్లో వేస్తున్నారు. **– పెంచలయ్య, స్థానికుడు**

సమాధానం : రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **–నరసింహారావు, ఎంపీడీవో**

? రాపూరు నుంచి కోటూరుపాడుకు వెళ్లే ప్రధాన మార్గంలో బురద నీరు ప్రవహిస్తోంది. రాకపోకలు సాగించలేక విద్యార్థులు, వ్యవసాయ పనులకెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. **– గ్రామస్థులు**

✓ బురద నీరు రాకుండా చర్యలు తీసుకుంటాం. **– భవాని, ఎంపీడీవో**

? పొదలకూరు రాంనగర్ గేటు సెంటరులోని నాలుగు రోడ్ల కూడలిలో పంచాయతీ సైడు కాలువలపై ఆక్రమించి కట్టడాలు నిర్మించారు. దీంతో మురుగునీరు, వర్షపునీరు పోయే మార్గంలేక రహదారులపై చేరి దుర్గంధం వెదజల్లుతోంది. **– రత్నయ్య, స్థానికుడు**

✓ సమస్య పరిశీలించి ఆక్రమణలు తొలగిస్తాం. **– యశ్వంత్‌సింగ్, కార్యదర్శి**

? తోటపల్లిగూడూరు నుంచి సాలిపేటకు వెళ్లే రోడ్డు మార్గంలో కొత్తనక్కావారిపాళెం వద్ద రోడ్డు మలుపు ప్రమాదకరంగా మారింది. ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేని పరిస్థితి నెలకొంది. మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. **– సుధాకర్**

✓ పరిశీలించి సిబ్బందితో రోడ్డు మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. **– నరేశ్‌కుమార్, ఏఈ, ఆర్‌అండ్‌బీ**

? తోటపల్లిగూడూరు మండలం సౌత్‌ఆములూరు ప్రధాన రోడ్డులో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్‌షెల్టరు నిరుపయోగంగా ఉంది. వినియోగంలోకి తేవాలి. **– వెంకటేశ్వర్లు**

✓ పరిశీలించి ప్రయాణికులకు ఉపయోపడేలా చర్యలు తీసుకుంటాం. **– లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో**

కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

కోవూరులో శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతానని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పునరుద్ఘాటించారు. కోవూరు పట్టణంలోని 13, 14 వార్డుల్లో రూ.33 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను గురువారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గత వైకాపా పాలనలో ఆర్థిక సంఘం నిధులు పక్కదారి పట్టించి దుర్వినియోగం చేస్తే సీఎం చంద్రబాబు ప్రతి రూపాయి అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత 20 నెలల్లో కోవూరులో మౌలిక వసతులు కల్పనకు రూ.6.50 కోట్లు వెచ్చించారని తెలిపారు. అనంతరం తెదేపా కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సర్పంచి విజయమ్మ, ఎంపీపీ పార్వతి, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి అధికారులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు. ● కోవూరు తహసీల్దారు సీహెచ్ సుబ్బయ్య సతీమణి స్వాతి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. నెల్లూరు ధనలక్ష్మీపురంలో నివాసం ఉంటున్న తహసీల్దారు కుటుంబసభ్యులను ప్రశాంతి రెడ్డి పరామర్శించి, నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ● బుచ్చిలో తెదేపా కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని సూచించారు. శివరామకృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివారు రోడ్లు.. మృత్యు లోగిళ్లు

వెంకటాచలం, గూడూరు మండలాల పరిధిలో కూడళ్ల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మనుబోలు మండలం కొండూరుసత్రం సమీపంలో గురువారం నిండా ఏరియేటర్లతో ట్రాక్టర్ వెళుతోంది. వాటిపై ఒక వ్యక్తి ప్రమాదకరంగా కూర్చొని ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేకులు వేస్తే జారిపడి ప్రమాదం తప్పదు. నిర్లక్ష్యంగా రాకపోకలు సాగిస్తున్న రవాణాశాఖ అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదు.

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, మనుబోలు

శివారు ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉండడం.. పరిమితికి మించి ప్రయాణించడం. . రవాణాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.. ఆ మార్గాల్లో రాకపోకలు సాగించాలంటే వాహన చోదకులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.. ఇటీవల సంభవించిన రోడ్డు ప్రమాదాలతో బెంబేలెత్తిపోతున్నారు. దీనికి తోడు పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించే దిశగా చర్యలు చేపట్టకపోవడంతో రహదారులు రక్తమోడుతున్నాయి.

● గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల్లోని పలు స్టేషన్ల పరిధిలో 2025 ఏడాదిలో జరిగిన ప్రమాదాలను పరిశీలిస్తే మానవ తప్పిదాలతో పాటు పోలీసులు, రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం కూడా ఉందని పలువురు చెబుతున్నారు. దీంతో ఎక్కువ మంది మృత్యు ఒడిలోకి చేరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది. కోవూరు, నార్త్‌రాజుపాళెం, రామన్నపాళెం, కొడవలూరు, అల్లూరు రోడ్డు, మనుబోలు అడ్డరోడ్డు కూడలి.. వెంకటాచలం, గూడూరు, మనుబోలు అడ్డరోడ్డు కూడలి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిలో అతివేగం ఓ కారణమైతే కూడళ్ల వద్ద ప్రమాద హెచ్చరికలు లేకపోడం మరో కారణం. ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాల్సిన పోలీసులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. దీంతో ప్రాణాలు ఇట్టే గాల్లో కలిసిపోతున్నాయి.

పొదలకూరు సర్కిల్ పరిధిలో మూడేళ్లలో జరిగిన ప్రమాదాలు

ఏడాది	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2023	61	23	25
2024	52	13	12
2025	52	17	23

● సంబంధిత అధికారులు ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులను నియమించి ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాల్లో వేగ నియంత్రికలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు విన్నవిస్తున్నారు.

ప్రతిభ చాటి.. విజేతలుగా నిలిచి

బహుమతులు అందుకున్న విద్యార్థులతో డిప్యూటీ డీఈవో సనత్‌కుమార్

మనుబోలు: బహుమతులు సాధించిన విద్యార్థులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వం అలవరచుకోవాలని, గెలుపోటములతో పనిలేకుండా ఏ రంగంలోనైనా పాల్గొని విజేతలుగా నిలవాలని డిప్యూటీ డీఈవో సనత్‌కుమార్ తెలిపారు. గూడూరులోని డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో రీజనల్ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ● వ్యాసరచన పోటీల్లో యశస్విని(సాయి విద్యానికేతన్ పాఠశాల), కె.శరత్ (సాయి విద్యానికేతన్), రిషిత(ఆదిశంకర) వరుస స్థానాల్లో నిలిచారు. ● చిత్రలేఖనం పోటీల్లో సుహతస్వి(శ్రీ చైతన్య), యం.అక్షర(శ్రీ చైతన్య), కె.హేమలత(విఎస్‌ఆర్) ప్రతిభ చూపారు. ● ఉపన్యాసంలో పి.తన్విత (జివిఎస్), మౌనితేజ(విఎస్‌ఆర్), అద్రిజరావు(సీఎస్‌ఎం), క్విజ్ పోటీల్లో టీవీఎన్ఎస్ పవన్‌కుమార్(జీవీఎస్), బి.హర్ష (జీవీఎస్), ఎ.మన్విత(నారాయణ పాఠశాల)ల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. అనంతరం విజేతలకు డిప్యూటీ డీఈవో బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హనుమంతురావు,వైస్ ప్రిన్సిపల్ గాయత్రి, అధ్యాపకులు మైథిలి, ప్రశాంతి, పెంచలమ్మ, సుజన, నాగలక్ష్మీ పాల్గొన్నారు.

మనుబోలు,న్యూస్‌టుడే: : మనుబోలు శశ్రుత ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో రీజనల్ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ● వ్యాసరచన పోటీల్లో ఎ.శ్రీలత(ప్రథమ), బి.నవ్య(ద్వితీయ), కె.ప్రవీణ(తృతీయ) ప్రతిభ చూపారు. ● చిత్రలేఖనంలో వి.పృధ్వీత(ప్రథమ), పి.రిషిత(ద్వితీయ), డి.పావని(తృతీయ) అబ్బురపరిచారు. ● ఉపన్యాసంలో కె.శ్రీనిధి(ప్రథమ), జి.రిషిత(ద్వితీయ), పి.మహి(తృతీయ) సత్తాచాటారు. ● క్విజ్ పోటీల్లో పి.కీర్తి(ప్రథమ), టి.కార్తికేయ(ద్వితీయ), ఎం.సంతోష్(తృతీయ) స్థానాల్లో నిలిచారు. వివిధ విభాగాల్లో జరిగిన పోటీలకు న్యాయనిర్ణేతలుగా విశ్రాంత ఉపాధ్యాయులు వెంకట్రాది, ఉమామహేశ్, ఉపాధ్యాయుడు ఫరీద్ వ్యవహరించారు.

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

వెంకటాచలం, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని జిల్లా సహకార అధికారి గుర్రప్ప తెలిపారు. వీఎస్‌యూలో మేరా యువభారత్ ఆధ్వర్యంలో గురువారం అంతర జిల్లాల యువజన సమ్మేళనం నిర్వహించగా... శ్రీకాకుళం జిల్లా నుంచి యువత పాల్గొన్నారు. గుర్రప్ప మాట్లాడుతూ...

యువతికి బ్యాగ్ అందజేస్తున్న అధికారులు

యువత విద్యతో పాటు సేవా భావాన్ని కూడా అలవరచుకోవాలన్నారు. ఇలాంటి యువజన సమ్మేళనాలు యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంచడంతో పాటు సరస్పర అవగాహన, సాంస్కృతిక మార్పిడికి ఉపయోగపడతాయన్నారు. యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారిణి వెంకటలక్ష్మీ, సెట్నల్ సీఈవో నాగేశ్వరరావు, జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్లుగా అచేతనం.. పింఛను అందక దయనీయం

న్యూస్‌టుడే, వెంకటాచలం

'వారిద్దరు... వారికిద్దరు' అన్నట్లు అనోన్యంగా సాగిపోతున్న జీవితంతో విధి చిన్న చూపు చూసింది. రోడ్డు ప్రమాద రూపంలో వారి కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. ఇంటి పెద్ద మంచానికే పరిమితం కాగా వైద్యం కోసం రూ.లక్షలు వెచ్చించినా అచేతనా అవస్థల్లో జీవనం దయనీయంగా మారింది.

వెంకటాచలం పంచాయతీ పరిధిలోని దొడ్డరాజుపాళెం గ్రామానికి చెందిన **గంటా జగదీశ్ ప్రసాద్**కు వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. సర్వేపల్లి సమీపంలోని ఒక పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. 2022 మార్చి 3న విధులకు వెళుతూ సర్వేపల్లి సమీపంలో ద్విచక్రవాహనాన్ని ఆయిల్ ట్యాంకర్ ఢీకొని తీవ్రగాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం చెన్నైకు తరలించి రూ.60 లక్షల వరకు వెచ్చించారు. ప్రాణాలతో బయటపడినా వెన్నెముక, నరాలు బాగా దెబ్బతినడంతో మంచానికే పరిమితమయ్యారు. తల్లిదండ్రులు చిన్న దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ప్రస్తుతం ఫిజియోథెరపీతో పాటు, వైద్య చికిత్సలకు నెలకు రూ.30 వేలకుపైగా వెచ్చించాల్సి వస్తోంది. మూడున్నరేళ్లుగా కదల్లేని స్థితిలో ఉన్నా పింఛన్ మంజూరు కాలేదు. అధికారులు స్పందించి దివ్యాంగుల పింఛన్ మంజూరు చేస్తే కొంత వరకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుందని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

మహాత్ముడికి నివాళి..

మనుబోలు, న్యూస్‌టుడే: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండలంలోని వీరంపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు పండిట్, సూక్ష్మ చిత్రకళాకారుడు సోమ పద్మరత్నం గురువారం రావి ఆకుపై కార్వింగ్‌తో గాంధీజీ చిత్రం వేసి అబ్బురపరిచారు. జాతీయ జెండా చేతపట్టిన మహాత్ముడి చిత్రం తీర్చిదిద్ది నివాళులర్పించారు.

సాగునీరు పారేదెలా..!

కోట పరిధిలోని ఎన్‌సీఆర్‌నగర్ మీదుగా వెళుతున్న జరుగుమల్లి పంట కాలువకు చిన్న తూము ఏర్పాటు చేయడంతో సాగునీరు సక్రమంగా పారడం లేదు. కొన్నేళ్లుగా సమస్య అలాగే ఉందని సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. నీటిపారుదల శాఖ ఏఈ మునిరత్నం మాట్లాడుతూ.. పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. **– న్యూస్‌టుడే, కోట**

విష పురుగులతో భయాందోళన

వెంకటాచలం మండలం నిడిగుంటపాళెం పంచాయతీ దర్బలమిట్టలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు ఒకే చోట నిర్వహిస్తున్నారు. పాఠశాల చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లు పెరిగి ఉండడంతో పాటు సమీపంలో పంట కాలువ ఉంది. పాఠశాలకు ప్రహరీ లేక తరచూ విషపురుగులు ప్రాంగణంలోకి వస్తున్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ప్రహరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, వెంకటాచలం**

రోడ్డు వేస్తామన్నారు.. సగంలో వదిలేశారు..

బుచ్చి మండలంలోని దామరమడుగు సబ్‌స్టేషన్ నుంచి పాటూరుకు వెళ్లేందుకు తారురోడ్డు వేసేందుకు సగం పనులు చేసి వదిలేశారు. ఈ మార్గంలో వెళ్లాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, బుచ్చి**

మొబైల్ వేగ నియంత్రికలు

పొదలకూరు-నెల్లూరు ప్రధాన రహదారిపై ఆవులు, గేదెలు గుంపులుగా చేరి వేగ నియంత్రికల్లా వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మరుపూరు, చాటగొట్ల, చిట్టేపల్లి, తదితర ప్రాంతాల్లో రోడ్లపై ఉంటున్నాయి. రాత్రివేళల్లో గేదెలు తారురోడ్డుపై కనిపించక చాలా మంది ప్రమాదాలకు గురై పలువురు ప్రాణాలు కోల్పోయారు. అధికారులు స్పందించి వీటి యజమానులతో మాట్లాడి రోడ్లపై రాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, పొదలకూరు**

మీరు తొలగించినా.. మళ్లీ ఆక్రమిస్తాం

బుచ్చి పురపాలక పరిధిలోని ముంబయి రోడ్డులో పలు చోట్ల ముందుకొచ్చిన దుకాణాలను తొలగించారు. రెండు నెలలకే మళ్లీ అక్కడే ఆక్రమించి ఒక్కొక్కరిగా ఏర్పాటు చేస్తున్నారు. సర్వీసు రోడ్డు లేక పురప్రజలు నరకయాతన పడుతున్నారు. అధికారులు స్పందించి సర్వీసు రోడ్డు వేయిస్తే పాదచారులకు ఉపయోగకరంగా ఉంటుందని, ఆక్రమణలు అడ్డుకోవచ్చని పుర ప్రజలు అధికారులకు విన్నవిస్తున్నారు. **– న్యూస్‌టుడే, బుచ్చి**

వరిగొండ ఉపాధ్యాయుడికి ప్రత్యేక గుర్తింపు

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో నిర్వహిస్తున్న 'ఐ గాట్ కర్మయోగి ఆన్‌లైన్ యాప్'లో 2002 కోర్సులు పూర్తి చేసి తోటపల్లిగూడూరు మండలం వరిగొండ ఉన్నత పాఠశాల సంస్కృత ఉపాధ్యాయులు **డాక్టర్ సానా వెంకటేశ్వరరెడ్డి** జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. గతేడాది నుంచి కేంద్ర ప్రభుత్వం ఐ గాట్ కర్మయోగి యాప్ ద్వారా వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు ఆన్‌లైన్ కోర్సులు అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించాయి. సదరు ఉపాధ్యాయుడు రెండు విడతల్లో 2002 కోర్సులు పూర్తి చేశారు. జిల్లాలో ఎక్కువ కోర్సులు చేసిన ఉద్యోగిగా ఏపీఎస్డీపీఎస్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ వీఆర్ అలపర్తి నుంచి బుధవారం ప్రశంసాపత్రం పొందారు. సదరు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ కోర్సులు పూర్తి చేయడం ద్వారా వృత్తి పరమైన నైపుణ్యాలు పెంచుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచడంతో పాటు కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. ఆయన్ను ప్రధానోపాధ్యాయులు సురేంద్రబాబు, సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

టిప్పర్ బోల్తా.. తప్పిన ప్రమాదం

చిల్లకూరు, న్యూస్‌టుడే : మండలంలోని పాలిచర్లవారిపాలెం సమీపాన బూడిద లోడుతో వెళుతున్న టిప్పర్ గురువారం అదుపుతప్పి బోల్తా పడింది. ఇక్కడ జరుగుతున్న రహదారి నిర్మాణ పనుల నిమిత్తం బూడిదను తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు మండలం విరువూరు జొన్నమిట్ట కాలనీకి చెందిన వాసిలి సుదర్శనమ్మ గురువారం సాయంత్రం తన కుమారైను చూసేందుకు విరువూరు గ్రామానికి పొలాల్లో నుంచి నడుచుకుంటూ వస్తోంది. గుర్తు తెలియని నిందితులు సుదర్శనమ్మ మెడలో ఉన్న నాలుగు సవర్ల బంగారు గొలుసును లాక్కెళ్లినట్లు ఎస్సై హనీఫ్ తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా భీష్మ ఏకాదశి పూజలు

గూడూరు పట్టణం, విడవలూరు : గూడూరు పట్టణంలోని అలఘునాథస్వామి దేవస్థానం, చెన్నకేశవ స్వామి, ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం భీష్మ ఏకాదశి పూజలను గురువారం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ● విడవలూరు మండలం పార్లపల్లిలోని అనంత పద్మనాభస్వామి ఆలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కృష్ణచైతన్య ఆచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు, సామూహిక లక్ష తులసీ పూజ జరిగింది. ఆలయ ఈవో మోహన్‌కుమార్ భక్తులు పాల్గొన్నారు.

గూడూరు : తులసీ పూజ చేస్తున్న మహిళా భక్తులు

భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వైకాపా

గూడూరు పట్టణం, సైదాపురం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం దేవాలయాల ప్రతిష్ఠను దెబ్బ తీసి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని, ప్రముఖ పుణక్షేత్రం తిరుమల లడ్డు కల్తీ చేసి తీవ్ర అపచారం చేశారని తెదేపా నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సూచనల మేరకు గూడూరులోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద గురువారం ఆలయాన్ని శుద్ధి చేసి, ప్రత్యేక పూజలు చేశారు. కిరణ్‌కుమార్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, తదితరులు పాల్గొన్నారు. ● వైకాపా పాలనలో జరిగిన అవినీతిలో భక్తులకు తప్పలేదని తెదేపా మండలాధ్యక్షులు సుబ్రహ్మణ్యంరాజు అన్నారు. సైదాపురంలో మహాపాపం నిజం అంటూ గోడప్రతులను విడుదల చేశారు. సుబ్రహ్మణ్యంనాయుడు, సురేంద్ర పాల్గొన్నారు.

14 కిలోల గంజాయి పట్టివేత

కశింకోట, న్యూస్‌టుడే: గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను కశింకోట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సీఐ స్వామినాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ముందస్తు సమాచారంతో ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్‌కుమార్ సిబ్బందితో స్థానిక బస్టాండు వద్ద తనిఖీలు చేపట్టారు. పోలీసులను చూసిన నిందితులు పారిపోయేందుకు యత్నించగా అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు శ్రీకాకుళం జిల్లాకు చెందిన గంటాల యశ్వంత్, గూడూరు మండలానికి చెందిన చిలకచర్ల నవీన్‌గా గుర్తించారు. వారి నుంచి 14 కేజీల బరువున్న 7 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో కొనుగోలు చేసి శ్రీకాకుళం తరలించి అక్కడి నుంచి నెల్లూరు తీసుకెళ్తూ పట్టుబడ్డారని సీఐ చెప్పారు.

నియోజకవర్గం	వెంకటగిరి	ప్రాజెక్టు	రాపూరు	మండలాలు	సైదాపురం, రాపూరు, కలువాయి	అంగన్‌వాడీ కేంద్రాలు	238

పర్యవేక్షణ లోపం.. నెరవేరని లక్ష్యం

మారుమూల మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇష్టారాజ్యం

న్యూస్‌టుడే, సైదాపురం

అధికారుల నిర్లక్ష్యం.. గిరిజన చిన్నారులకు శాపంగా మారుతోంది. ఒకటి కాదు.. రెండు కాదు. ఏకంగా ఏడాది కాలంగా చిన్నారులు పోషకాహారంతో పాటు ఆటపాటలకు దూరమవుతున్నారు. నిత్యం ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణ లేక స్థానిక సిబ్బంది పట్టించుకోకపోవడంతో లక్ష్యం నెరవేరడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆరేళ్లలోపు చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు అవసరమైన పోషకాహారం అందించేందుకు ఐసీడీఎస్ ద్వారా వివిధ పథకాలు అమలు చేస్తోంది. పిల్లల ఆరోగ్యంతోపాటు వారిని బడికి సన్నద్ధత చేసేందుకు గాను పూర్వప్రాథమిక విద్యనందించాలన్నది లక్ష్యం. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వారికి అందించాలి.

ఏడాదిగా ఆటపాటలకు దూరం

రాపూరు ప్రాజెక్టు పరిధిలోని చాగణం రాజుపాళెం గిరిజనవాడ కేంద్రంలో చిన్నారులకు ఏడాది కాలంగా తగిన పోషకాహారం అందకపోవడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యకు దూరమయ్యారు. పనిచేసే కార్యకర్త ఏడాది క్రితం వ్యక్తిగత కారణాలతో వెళ్లిపోయారు. ప్రస్తుతం మరో కార్యకర్తను ఇన్‌ఛార్జిగా ఏర్పాటు చేసినా అప్పుడప్పుడు వచ్చి పోషకాహారాన్ని అందించి వెళ్లిపోతున్నారు. కాలనీ వాసులు పలుమార్లు గ్రీవెన్స్‌లో అధికారులకు విన్నవించినా, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

చాగణంరాజుపాళెం గిరిజన కాలనీ కేంద్రంలో చిన్నారులు లేక ఇలా

కాగితాల్లోనే పర్యవేక్షణ..

రాపూరు ప్రాజెక్టు పరిధిలో నలుగు పర్యవేక్షకులతో పాటు ప్రాజెక్టు అధికారిణి నిత్యం కేంద్రాలను పర్యవేక్షించాలి. ఏడాదిగా పటించుకునేవారు లేరంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉంతో తెలుస్తోంది. పర్యవేక్షకులు తమకు కేటాయించిన సెక్టారు పరిధిలో నెలలో కనీసం 20 కేంద్రాలను సందర్శించాలి. ప్రత్యక్షంగా పరిశీలించి గర్భిణులు, చిన్నారులకు నిత్యం పోషకాహారం అందేలా చూడాలి. చాలా మంది కార్యాలయం దాటి వెళ్లడం లేదు. ఇప్పటికైనా ఐసీడీఎస్ ఉన్నతాధికారులు స్పందించి పాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులను భర్తీ చేసి పథకం పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

● రాపూరు సీడీపీవో సునంద మాట్లాడుతూ... రాపూరు ప్రాజెక్టు పరిధిలోని తెగచెర్ల, చాగణం రాజుపాళెం కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు భర్తీకాలేదన్నారు. సమీప కేంద్రాల వారికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించామన్నారు.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

ఘన వ్యర్థాల నిర్వహణ ఎంతో కీలకం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఘన వ్యర్థాల నిర్వహణ ఎంతో కీలకమైందని సచివాలయాల అదనపు కమిషనర్ హిమబిందు తెలిపారు. గురువారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో మెప్మా ఆర్పీలకు ఘన వ్యర్థాల నిర్వహణ, సామర్థ్యాల పెంపుపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిన వారు తమ పరిధిలోని మహిళా సంఘ సభ్యులకు తడి, పొడి, హానికర చెత్తను విభజించడం, ఇంటిలో ఉత్పత్తి అయ్యే తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేసే పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. మెప్మా ఐబీ వి.అంకయ్య, ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్ నుంచి రిసోర్స్ పర్సన్లు హరీష్‌రావు, జయమాధురిమ తదితరులు పాల్గొన్నారు.

నక్ష శిక్షణకు కమిషనర్ నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: భారత ప్రభుత్వం డిపార్టుమెంట్ ఆఫ్ ల్యాండ్ రిసోర్సెస్ ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న నక్ష శిక్షణకు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ గురువారం హాజరయ్యారు. శిక్షణలో రాష్ట్రం నుంచి అనంతపురం, కుప్పం, ఏలూరు, గుంటూరు, మంగళగిరి, కాకినాడ, కర్నూలు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి

నెల్లూరు(నగరపాలకసంస్థ): నగరంలో దోమల నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ కోరారు. గురువారం నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందించారు.

లక్ష్యంపై గురి.. కొలువుల సిరి

గ్రూప్-2లో విజయం సాధించిన టీచర్ యస్దాని బాషా

న్యూస్‌టుడే, నెల్లూరుగ్రామీణం

ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ.. గ్రూప్-2 సాధనే లక్ష్యంగా పెట్టుకున్నారు. కోరుకున్న పోస్టు రాకపోవడంతో పట్టువీడని విక్రమార్కుడిలా రెండో ప్రయత్నంలో విజయం సాధించి డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. జిల్లాలోని ఏఎస్‌పేటకు చెందిన షేక్ యస్దాని బాషా... నెల్లూరు రూరల్ మండలం మాదరాజుగూడూరులోని ఉర్దూ ఎంపీపీ స్కూల్‌లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్నారు. సతీమణి షేక్ కౌసార్. కుమార్తె తస్మీయ బీటెక్ మొదటి సంవత్సరం, కుమారుడు సుహెల్ అహ్మద్ పదో తరగతి చదువుతున్నారు. ఆయన మొదటి నుంచి చదువులో ముందుండేవారు. పదో తరగతిలో స్కూల్ ప్రథమ స్థానం, ఇంటర్మీడియట్‌లో కళాశాల మొదటి స్థానం, డైట్‌సెట్‌లో రాష్ట్రంలో 74వ స్థానం సాధించారు. ప్రభుత్వం రూ.20 వేలు ప్రోత్సాహకంగా ఇస్తూ ప్రతిభ అవార్డు అందజేసింది. టీటీసీ చదివిన తరువాత 2002 జనవరిలో టీచర్‌గా ఉద్యోగంలో చేరారు. విధులు నిర్వహిస్తూనే ఓపెన్ యూనివర్సిటీ ద్వారా బీఎస్సీ, బీఈడీ, ఎంఎస్సీ చదివారు.

రెండో ప్రయత్నంలో..

ఉపాధ్యాయుడిగా 24 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. ఉన్నతంగా ఎదగాలనే లక్ష్యం ఉండేది. ఆ మేరకు 2017లో మొదటి ప్రయత్నంగా గ్రూప్-2 పరీక్ష రాసి విజయసాధించారు. సీనియర్ ఆడిటర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. కోరుకున్న పోస్టు రాకపోవడంతో మళ్లీ 2023 నోటిఫికేషన్‌లో గ్రూప్-2 పరీక్ష సన్నద్ధం అయ్యారు. బుధవారం నాటి ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్ పోస్టుకు ఎంపికయ్యారు.

అడగరని.. నగరంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా

అక్రమానికి ఎదురేలేదు!

నగరంలో బ్యానర్ లేకుండా ఉచిత ఇసుకతో వెళుతున్న ట్రాక్టరు

న్యూస్‌టుడే , నెల్లూరు (పద్మావతిసెంటర్)

జిల్లాలో ఉచిత ఇసుక మాటున అక్రమ రవాణా జరుగుతోంది. వాస్తవంగా ఇంటి నిర్మాణానికి అవసరమైన వారే తీసుకెళ్లాలి. అందుకు భిన్నంగా వ్యాపారంగా మార్చుకున్నారు. నెల్లూరు రూరల్ పొట్టేపాలెం పెన్నానది నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలుతోంది. ఇక్కడి నుంచి నెల్లూరు నగరం, రూరల్, సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రాంతాలకు రాత్రి పగలు తేడా లేకుండా రవాణా చేస్తున్నారు. పగలు 150, రాత్రి వేళ 50 ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ఎక్కడా వాహనాలకు బ్యానర్లు కనబడటం లేదు. రవాణా, కూలీ ఖర్చుల వరకు ప్రభుత్వానికి చెల్లించి రసీదు తీసుకోవాలి. ఇది కూడా పాటించకుండా రాజకీయ నాయకుల అండదండలతో ఇసుకను తోడి అమ్ముకుంటున్నారు.

● ఉచిత ఇసుక రవాణాలో ఏ అధికారి తనిఖీ చేసినా రసీదు చూపించాలి. రవాణా వాహనాలకు బ్యానర్ ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి వాహనానికి జీపీఎస్ పరికరం తప్పనిసరి. గనులు భూగర్భ వనరుల శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇసుక పోర్టల్‌ను రిజిస్ట్రేషన్ చేసుకుని భవన నిర్మాణాలు పొందుపరిచి, అవసరమైన ఇసుకను ఉచితంగా పొందొచ్చు.

● ఉచిత ఇసుక రవాణాలో ఇవీ నిబంధనలు. అయితే జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదు.

పంచాయతీల పరిధిలోనూ అదే పరిస్థితి

వాగులు, వంకలు కాలువల్లో ఉన్న ఇసుకను తీసుకెళ్లాలంటే తొలుత గ్రామ వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. కూపన్లు తీసుకుని యంత్రాలు ఉపయోగించకుండా మనుషుల ద్వారా టైరుబండి, టాక్టర్లతో తీసుకెళ్లాలి. పంచాయతీల్లో ఈ నిబంధనలు సక్రమంగా పాటించడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

24 గంటలూ..

ట్రాఫిక్ నిబంధనల ప్రకారం నగరంలో ఉదయం ఆరు నుంచి తొమ్మిది గంటల వరకు.. రాత్రి ఎనిమిది గంటల నుంచి ట్రాక్టర్లు నగరం నుంచి వెళ్లొచ్చు. అలా కాకుండా 24 గంటలూ అతి వేగంతో ఇసుక లోడుతో వెళుతున్నాయి. ఇంత జరుగుతున్నా.. మైనింగ్, రవాణా, పోలీసు శాఖల అధికారులు చూచీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం

మైనింగ్ శాఖ విధించిన ఏ ఒక్క నిబంధన పాటించకుండా ఇసుకను తరలిస్తే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. తనిఖీలు చేసి ప్రభుత్వ సూచనలు పాటించేలా చేస్తాం.

– శ్రీనివాసరావు, గనులు భూగర్భ వనరుల శాఖ అధికారి

వరద ముప్పు నుంచి శాశ్వత విముక్తి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరాన్ని వరద ముప్పు నుంచి శాశ్వతంగా విముక్తి చేసేందుకు మంత్రి నారాయణ అడుగులు వేస్తున్నారని నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. గురువారం 42వ డివిజన్ మన్సూర్ నగర్ పరిధిలోని మల్లప్ప కాలువ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సుమారు రూ.50కోట్ల భారీ బడ్జెట్‌తో నగరంలోని ప్రధాన కాలువలను ఆధునికీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం మాని, నగరాభివృద్ధికి ఉపయోగపడే సలహాలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు. కార్పొరేటర్ కరిముల్లా, నాయకులు ఖలీల్‌అహ్మద్, మైనుద్దీన్, రఫిఅహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కాలువ పనులు పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్

22న చేనేత గర్జన

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 22వ తేదీన మంగళగిరిలో చేనేత గర్జన సభ నిర్వహిస్తున్నట్లు చేనేత సంఘాల రాష్ట్ర కో కన్వీనర్ బాలాజీ తెలిపారు. నెల్లూరులో గురువారం చేనేత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చేనేత గర్జన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నేతన్నలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంతో చర్చించి నేత వస్త్రాలపై విధించిన జీఎస్టీ రద్దు చేయించాలని కోరారు. కార్యక్రమంలో చేనేత సంఘాల నాయకులు నాగేశ్వరరావు, ఆనందప్రసాద్, వెంకటేశ్వర్లు, శంకరయ్య, హరి, గోపాల్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టుతో కష్టాలు

మినీబైపాస్ రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులు ఇటీవల జరిగాయి. శ్రీహరినగర్ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా కాలువకు కల్వర్టు నిర్మాణం చేశారు. విస్తరణకు అనుగుణంగా నిర్మాణం జరగలేదు. రోడ్డు మధ్యలోకి అన్నట్లుగా కల్వర్టు ఉంది. రాత్రివేళ వాహనదారులు ఆదమరిస్తే ప్రమాదం జరిగే అవకాశముంది.

–న్యూస్‌టుడే, నెల్లూరు (నవాబుపేట)

రోడ్డుపైనే పూడిక వ్యర్థాలు

నగరంలోని వనంతోపు సెంటర్ నుంచి కొండాయపాలెంనకు వెళ్లే రహదారిలో కాలువ పూడిక తీసి వ్యర్థాలు రోడ్లపైనే వదిలేశారు. రహదారి పక్కనే గుట్టలుగా పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. వారం రోజులుగా తొలగించకపోవడంతో ఆ మట్టి మళ్లీ కాలువల్లోకి చేరుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

తాగునీటి లీకేజి.. వెళ్లే దారేది?

నగరంలోని మూలాపేట అలంకార్ సెంటర్ సమీపంలో ప్రధాన రోడ్డు మీద నీరు భారీగా పారుతూ వాహనదారులు, పాదచారులకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది. కార్పొరేషన్ ఆధ్వర్యంలో గతంలో ఇంటింటికీ సురక్షిత తాగునీటి పథకంలో భాగంగా వేసిన పైపుల నుంచి నీరు లీకై రోడ్డుమీదకు చేరుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

ఇటుకలే ఆధారం.. జరిగితే ప్రమాదం

నగరంలోని పెన్నా నది తీరం జాకీర్ హుస్సేన్ నగర్ రోడ్డు సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. పేర్చిన సిమెంట్ ఇటుకలపై నియంత్రికను ఏర్పాటు చేశారు. ఇటుకలు కదిలితే పడిపోయే ప్రమాదం ఉంది. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె ఎత్తును పెంచాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. – ఈనాడు, నెల్లూరు

అమ్మపేరిట మొక్కలు నాటుదాం

విద్యార్థులు ప్రతి ఒక్కరూ అమ్మపేరుతో ఒక మొక్క నాటి సంరక్షించాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యునికేషన్ ప్రతినిధి హరికృష్ణ పేర్కొన్నారు. గురువారం కొత్తూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యునికేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటించారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నగరంలోని జడ్పీకాలనీ మొదటి వీధిలో జడ్‌పీ1/బీ1-3 స్తంభానికి విద్యుద్దీపం వెలగడం లేదు. రాత్రయితే చీకటిగా ఉంటోంది. –రమణారావు, స్థానికుడు

? నగరంలోని 30వ డివిజన్ కొత్తూరు పోస్టాఫీసు ఎదురు రోడ్డులో ఏ8/1 స్తంభం వీధిదీపం వెలగడం లేదు. – మహబూబ్‌బాషా

? నగరంలోని ప్రకాష్‌నగర్- ఉడ్‌హౌస్ సంఘం మధ్య శెట్టిగుంట రోడ్డు చేపల మార్కెట్ ఆనుకుని రోడ్డులో పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు.– పద్మ, స్థానికురాలు

సమాధానం: పరిశీలించి విద్యుద్దీపాల్ని ఏర్పాటు చేస్తాం. **- ముజాహిద్దీన్, డీఈ**

? సంతపేట మెయిన్ రోడ్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రోడ్డుపై వెళ్లే వాహనదారుల వెంట పడుతున్నాయి. – శ్రీనివాసులు

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. **- డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి**

– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, స్టోన్‌హౌస్ పేట)

నరసింహ నమోస్తుతే

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం, లక్ష తులసి పూజలు జరిగాయి. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు కల్యాణం, రాత్రికి గిరి ప్రదక్షిణ నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ అచ్యుత్ శంకర్‌రెడ్డి, ఈవో గోపి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాములు, ఉభయకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

స్వామి అమ్మవార్లకు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వేడుకగా సత్యనారాయణస్వామి వ్రతం

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరంలోని ఆలయాల్లో భీష్మ ఏకాదశిని గురువారం వేడుకగా నిర్వహించారు. విష్ణుమూర్తికి విశేష పూజలు చేపట్టారు. విష్ణు సహస్రనామ పఠనం చేశారు. బాలాజీ నగర్‌లోని శ్రీ సీతారామ స్వామి మందిరంలో సత్యనారాయణ స్వామి వ్రతం సామూహికంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాస దీక్షితులు భక్తులకు స్వామివారి మహిమలను, వ్రత కథలను వివరిస్తూ పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు తన్నీరు మస్తాన్ రావుతో పాటు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతం చేస్తున్న పండితులు

నగరపాలక సంస్థ ఆదాయం పెంచాలి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: బీపీఎస్, ఎల్ఆర్ఎస్ ద్వారా నగరపాలకసంస్థకు ఆదాయం పెంచాలని ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. గురువారం కార్యాలయంలోని ఛాంబరులో పట్టణ ప్రణాళిక విభాగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నగరంలో బీపీఎస్‌కు వర్తించే భవనాలు, కమర్షియల్ భవనాలను గుర్తించి సంబంధిత యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో సిటీప్లానర్ రఘునాథరావు, అసిస్టెంట్ సిటీప్లానర్ సతీష్, సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

నెల్లూరు(దర్గామిట్ట), న్యూస్‌టుడే: విద్యార్థులు బాలల, మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని స్త్రీశిశు సంక్షేమ శాఖ సిబ్బంది పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని కర్ణాలమిట్ట కార్పొరేషన్ స్కూలులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో సఖీ వన్‌స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సిలర్ ప్రశాంతితో పాటు శారద, లీలావతి, స్కూలు హెచ్.ఎం. శివరాం ప్రసాద్, ఉపాధ్యాయులు రామ్మోహన్‌రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగులతో పనులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: స్టాఫ్‌నర్సులు చేయాల్సిన పనులను నిబంధనలకు విరుద్ధంగా ఎంఎన్‌వో, ఎఫ్ఎన్‌వోల చేత చేయిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆప్కాస్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆరోపించారు. నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో వి.సుజాతను కలిసి ఆ కమిటీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు వెంకటేశ్వర్లురెడ్డి, నాగరాజు, విగ్నేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నెల్లూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.A.No. 86 / 2024
E.P. No. 92 / 2020
O.S.No. 458/ 2017

వంగపాటి పద్మజమ్మ - పిటీషనర్/ డి.హెచ్.ఆర్.

Vs

1. పానకా వెంకట శేషారెడ్డి (Died)
2. పానకా పుష్పవేణి, W/o. లేట్ వెంకటశేషారెడ్డి
3. పానకా త్రినాథ్‌రెడ్డి, S/o. లేట్ వెంకటశేషారెడ్డి,
4. పానకా సుచిత్‌రెడ్డి, D/o. లేట్ వెంకటశేషారెడ్డి

2 to 4 వారల నివాసం H.No. 26-16-328, ప్లాటినమ్‌హైట్స్ అపార్ట్‌మెంట్, దండ్లో పర్నిచర్ షాపు దగ్గర, గూడూరు బాస్కర రామిరెడ్డి లేఅవుట్, నెల్లూరు సిటీ - రెస్పాండెంట్స్/ ప్రాపోజ్ పార్టీస్

ఇ.పి. నోటీసు

పై నెంబరున పిటిషనర్/ డి.హెచ్.ఆర్. పై కోర్టులో మీపై పై ఇ.ఏ. నెం. 86/2024 దాఖలుచేసి 2 to 4 రెస్పాండెంట్స్ ప్రపోజ్ పార్టీలని పై నెంబరు ఇ.పి. నెం. 92/2020 నందు 2 to 4 రెస్పాండెంట్స్‌గా చేర్చమని పై నెంబరు ఇ.ఏ.ను దాఖలు చేసి ఉన్నందున పై కోర్టువారు పై ఇ.ఏ. నందు మీకు నోటీసు నిమిత్తము తేది 11-2-2026కి వాయిదా చేసి ఉన్నారు. ఆరోజు పగలు ఉ. 10.30 ని॥ పై కోర్టువారి ముందు మీరు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనియెడల పై కోర్టువారు పై ఇ.ఏ.ను మీకు పరోక్షముగా తీర్మానించెదరు.

కొండూరు శేషారెడ్డి, బి.కాం., బి.ఎల్., పిటిషనర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

త్వరలో కొత్త కమిటీల ఏర్పాటు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కిరణ్ కుమార్ రెడ్డి గురువారం ఆ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీకి సంబంధించిన పలు అంశాలు చర్చించారు. మీ సహకారంతో త్వరలో పార్టీ జిల్లా, నగర కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయనకు తెలిపారు. జిల్లా కమిటీ సభ్యుడు సంజయ్ తదితరులు ఉన్నారు.

కంటైనర్ టెర్మినల్ తరలించడం తగదు

నెల్లూరు (ఏసీ నగర్), న్యూస్‌టుడే: అదాని యాజమాన్యం కృష్ణపట్నం పోర్టు స్వాధీనం చేసుకున్న తరువాత కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ మూసివేసి తన వ్యాపారాల కోసం సొంత పోర్టులకు టెర్మినల్‌ను తరలించుకుపోవడం దారుణమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీవీవీ ప్రసాద్ పేర్కొన్నారు. అందుకు నిరసనగా గురువారం నగరంలోని ముత్తుకూరు గేట్ సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

పార్వీ సినిమాస్ (ఎం.I) షెడ్యూల్ స్క్రీన్ 1.. ఓం శాంతి శాంతి శాంతి (తెలుగు), స్క్రీన్ 2.. మన శంకర వరప్రసాద్ (తెలుగు), స్క్రీన్ 3.నారి నారి నడుమ మురారి, అనగనగా ఒక రాజు (తెలుగు)

పార్వీ సినిమాస్ (స్పైస్) స్క్రీన్..1. నారి నారి నడుమ మురారి, అనగనగా ఒక రాజు (తెలుగు) స్క్రీన్ 2. నారి నారి నడుమ మురారి, అనగనగా ఒక రాజు (తెలుగు), బార్డర్ (హిందీ) స్క్రీన్ 3. మర్దానీ (హిందీ), చత పచ్చ (తెలుగు) స్క్రీన్.4.. ఓం శాంతి శాంతి శాంతి (తెలుగు) స్క్రీన్.5.. మన శంకర వరప్రసాద్ (తెలుగు)

రైన్ సినిమా షెడ్యూల్ స్క్రీన్..1. నారి నారి నడుమ మురారి (తెలుగు), బార్డర్ (హిందీ) స్క్రీన్ 2. అనగనగా ఒక రాజు (తెలుగు), చత పచ్చ (తెలుగు), సెండ్ హెల్ప్ (ఇంగ్లిష్) స్క్రీన్ 3. మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్. 4..రాజాసాబ్, (తెలుగు) దేవగుడి (తెలుగు), ఓం శాంతి శాంతి శాంతి (తెలుగు)

నూతన పాలకమండలి సభ్యుల పూజలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు మూలస్థానేశ్వర స్వామి ఆలయ నూతన పాలక మండలి పరిచయ కార్యక్రమం ఆలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ పుట్టా అజయ్ కుమార్, ధర్మకర్తల సభ్యులు, ఈవో వెంకట శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతి నేత్రదానం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలోని సంతపేట కందురువారి వీధికి చెందిన బి. రాగవర్షిణి(19) చికిత్స పొందుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చనిపోయింది. ఆమె నేత్రాలను వాసవి వనిత లెజెండ్ జోనల్ ఛైర్మన్ హేమలత సహకారంతో తండ్రి రామ్‌గోపాల్, సోదరుల అంగీకారంతో కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించారు. నేత్రాలను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేశారు.

కంప్యూటర్ అందజేస్తున్న జనసేన నేత సుజయ్‌బాబు

పేద విద్యార్థులకు కంప్యూటర్ల పంపిణీ

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే : పేదలకు జనసేన అండగా ఉంటుందని ఆ పార్టీ నగర అధ్యక్షుడు సుజయ్‌బాబు అన్నారు. పవన్‌కల్యాణ్ మాతృమూర్తి అంజనీదేవి జన్మదినం సందర్భంగా నెల్లూరు నగర జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం విద్యార్థులకు మూడు కంప్యూటర్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ విద్యార్థి చదువులో వెనుకపడకూడదనే ఉద్దేశంతో కంప్యూటర్లు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చంద్ర, సురేష్‌నాయుడు, విజయలక్ష్మి, షేక్ ఆలియా, అజయ్‌బాబు పాల్గొన్నారు.

రూ.కోట్లు వెచ్చించినా.. అరకొర పనులే

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

నెల్లూరు నగరంలో అభివృద్ధి పనుల పేరుతో రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారు. పనులను ప్రజా ప్రతినిధులు దక్కించుకుని బినామీల చేత చేయిస్తున్నారు. ముందస్తు ప్రణాళికలు లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ప్రజలకు ఉపయోగపడటం లేదు. పనుల సమయంలో నెలల తరబడి ఆయా ప్రాంతాల్లో రాకపోకలు నిలిపివేయడంతో అవస్థలు తప్ప లేదు.

రామలింగాపురం అండర్ బ్రిడ్జిలో లీకవుతున్న నీరు

లీకవుతున్న డ్రైనేజీ నీరు

నెల్లూరులో భారీ వర్షం కురిస్తే రైల్వే ట్రాక్‌కు తూర్పు, పడమర ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోతాయి. ఆత్మకూరు బస్టాండు, రామలింగాపురం, మాగుంట లేఅవుట్ అండర్ బ్రిడ్జిల్లో భారీగా నీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో దాదాపు రూ.1.17 కోట్లు ఖర్చు చేసి రామలింగాపురం అండర్ బ్రిడ్జిని ఆధునికీకరించారు. కానీ అండర్ బ్రిడ్జికి ఇరువైపులా సిమెంటు రోడ్డు వేయడంతో పాటు గోడలకు రంగులు పూసి చేతులు దులుపుకొన్నారు. బ్రిడ్జిలో కాలువలను మాత్రం ఆధునికీకరించకుండా వదిలేశారు. ఆర్భాటంగా ప్రారంభించినా.. మురుగునీరు యథాప్రకారం వంతెన కింద చేరుతోంది. నిత్యం డ్రైనేజీ నీరు లీకవుతుండటంతో రాకపోకలు సాగించే వాహనచోదకులు, పాదచారులు దుర్వాసన భరించలేక ఇబ్బందులు పడుతున్నారు.

రూ. 40 లక్షలు ఖర్చుచేసినా..

ఆత్మకూరు అండర్ బ్రిడ్జి అభివృద్ధి పనులను రూ. 40 లక్షలతో ప్రారంభించారు. ఆ ప్రాంతం మీదుగా 20 రోజుల పాటు రాకపోకలను నిలిపేశారు. పనులు మాత్రం పూర్తి చేయలేదు. కొన్ని అసంపూర్తిగా ఉన్నాయి. ఎక్కడపడితే అక్కడ కంకర, మట్టి వేసి వదిలేశారు. కనీసం గోడలకు రంగులు కూడా వేయలేదు. తాగునీటి పైపులైనుకు ఉన్న దిమ్మెలను పగలుగొట్టారు. మళ్లీ కట్టకుండా వదిలేయడంతో ఇనుప కమ్ములకు చొచ్చుకొచ్చి ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులను పర్యవేక్షించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

కుదువ పెట్టిన కారు మాయం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: బీవీ నగర్ ఎన్జీవో కాలనీకి చెందిన దువ్వూరు మంజులకు నగదు అవసరమై తన కుమార్తె శిరీషా పేరుతో ఉన్న కారును పడారుపల్లికి చెందిన ఆకేష్, భానులకు గత ఏడాది కుదువ పెట్టి రూ.1.80లక్షలు అప్పుగా తీసుకున్నారు. సెప్టెంబరులో రూ.60వేలు వారికి చెల్లించారు. ఇటీవల మిగిలిన రూ.60వేలు నగదు, వడ్డీ చెల్లిస్తానని, కారు ఇవ్వాలని మంజుల అడగ్గా.. అందుకు వారు కారు కనిపించడం లేదని, చోరీకి గురైందని చెప్పడంతో.. బాధితురాలు వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శివశక్తి టీవీఎస్ షోరూం ప్రారంభం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరు మినీబైపాస్‌రోడ్డులోని అన్నమయ్య సర్కిల్‌లో గురువారం నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి టీవీఎస్ టూ వీలర్ షోరూం శివశక్తి టీవీఎస్‌ను ప్రారంభించారు. టీవీఎస్ మోటార్స్ జనరల్ మేనేజర్ కెంద్రాజ్ జోషి మాట్లాడుతూ అన్ని రకాల టీవీఎస్ వాహనాలు సరమైన ధరలకు ఇస్తామని, వాహనాలకు ఉత్తమ సర్వీసును అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి శివశక్తి గ్రూప్ డైరెక్టర్లు సాయిమోహన్‌రెడ్డి, నిఖిత్‌రెడ్డి జ్యోతి వెలిగించగా.. ఏరియా సేల్స్ మేనేజర్ వంశీకృష్ణ, సర్వీస్ మేనేజర్ రోనాల్డ్ రాబర్ట్ వివిధ మోడళ్ల ద్విచక్రవాహనాలను ఆవిష్కరించారు. ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, అనూరాధ, భానుశ్రీ, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షోరూంను ప్రారంభిస్తున్న రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

సుజుకి ఎలక్ట్రిక్ ఈ-యాక్సిస్ స్కూటర్ ఆవిష్కరణ

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: సుజుకి ఎలక్ట్రిక్ ఈ-యాక్సిస్ స్కూటర్ ఎంతో ఆకర్షణీయంగా ఉందని జిల్లా ఉప రవాణా అధికారి మొహమ్మద్ మదని తెలిపారు. గురువారం నెల్లూరులోని అభి సుజుకి షోరూంలో స్కూటర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ ఎంతో ఆకర్షణీయంగా ఉండటమే కాదు.. టెక్నాలజీ పరంగా ఉన్నతంగా తయారు చేయబడిందని తెలిపారు. పూర్తి ఛార్జింగ్‌తో 95 కిలోమీటర్లు వస్తుందన్నారు. కార్యక్రమంలో షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

స్కూటర్‌ను ఆవిష్కరిస్తున్న మదని

(c) eenadu

వీనులవిందుగా సంగీతగాన కచేరి

భక్తిగీతాలు ఆలపిస్తున్న విద్యార్థినులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సాయి విలువల విద్య, ఉన్నతికి బాటలు వేశాయి.. సాయి సర్వం నీకు మేము అంకితం అవుతామనే సందేశాన్ని సంగీత రూపంలో విద్యార్థులు ఆలపించారు. గురువారం పుట్టపర్తిలోని సాయికుల్వంత్ మందిరంలో హయ్యర్ సెకండరీ విద్యార్థులు పది, ఇంటర్ విద్యాభ్యాసం ముగింపును పురస్కరించుకుని కృతజ్ఞత కార్యక్రమం పేరుతో "సర్వస్వ సమర్పణ్" సంగీతగాన కచేరి నిర్వహించారు. సత్యసాయికి ప్రేమతో పుష్పగుచ్ఛాలు, ప్రతీకాత్మకతతో రంగులు, అల్లికలు, డ్రాయింగ్‌లు, హృదయపూర్వక గ్రీటింగ్ కార్డులు ఉంచి కృతజ్ఞతలు తెలిపారు. సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

రేపు జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహణ

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల ప్రతిభా పాటవ పోటీలు ఈనెల 31న జరగనున్నాయి. అనంత నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పీవీకేకే డిగ్రీ, పీజీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభం కానున్నాయి. గత నాలుగు నెలలుగా అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, హిందూపురం, ధర్మవరం, కదిరి, మడకశిర కేంద్రాల్లోని వివిధ జూనియర్ కళాశాలల్లో వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం, క్విజ్ విభాగాల్లో పోటీలు జరిగాయి. ఒక్కో విభాగం నుంచి ముగ్గురు చొప్పున ఒక్కో కళాశాల నుంచి 12 మంది విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వారికి జిల్లాస్థాయి పోటీలు శనివారం నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు అనంతపురంలోని పీవీకేకే కళాశాల వద్దకు విద్యార్థులు చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

భారీ స్తంభం.. ఆముద దీపం

విజయనగర రాజుల రెండో రాజధాని, వేసవి విడిదిగా పేరొందిన పెనుకొండలో పొడవాటి రాతి దీపస్తంభం రాజసం ఉట్టిపడుతూ ఆకట్టుకుంటోంది. ఒకటో దేవరాయల కాలంలో క్రీ.శ.1417 సంవత్సరంలో మహామండలేశ్వరుడు స్థాపించినట్లు దీనిపై కన్నడ లిపిలో ఉన్న శాసనం చెబుతోంది. ఆరు బల్లపరుపు తలాలతో పోతపోసి చతురస్రాకారంలో అచ్చం హైమాస్ట్ స్తంభాన్ని తలపించేలా నిర్మించారు. పైన ఇనుప దీపం ఏర్పాటు చేశారు. ఇక్కడో రాజప్రసాదం ఉండేదని, వారి అవసరాల కోసం రాత్రివేళల్లో ఆముదం వేసి వెలిగించేవారని చరిత్రకారులు చెబుతున్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈ రాతి దీపస్తంభం అక్కడికి వచ్చే ప్రజలను ఆకట్టుకుంటోంది. - ఈనాడు, పుట్టపర్తి

డీప్‌ఫేక్.. జాగ్రత్తలతో చెక్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో డీప్‌ఫేక్‌లు సామాజిక మాధ్యమ వినియోగదారులకు సవాల్‌గా మారాయి. డీప్‌ఫేక్ అంటే కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సాఫ్ట్‌వేర్‌ల ద్వారా సృష్టించిన వీడియోలు, ఆడియోలు. ఒక వ్యక్తి మాట్లాడినట్లు లేదా చేసినట్లు కనిపించేలా ఈ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. డీప్‌ఫేక్ వీడియోలు, ఆడియోలు, చిత్రాలు నిజమైనవిగా నమ్మించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడానికి, వ్యక్తుల పరువు తీయడానికి, బ్లాక్‌మెయిల్ చేయడానికి ఉపయోగిస్తున్నారు.

మాయమాటలతో నమ్మించి..

సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉన్న అనంతపురం నగరానికి చెందిన ఓ బాలిక డీపీని (డిస్‌ప్లే పిక్చర్‌ను) ఒక రోజు బెంగళూరుకు చెందిన ఓ యువకుడు అందంగా మార్చి ఆమెకే పోస్ట్ చేసి ఆమెను మాటల్లో దింపాడు. ఆపై ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. మాయమాటలతో బాలికను నమ్మించాడు. అతడు చెప్పిన మాటలు నమ్మిన ఆమె.. ఇంటిని వదిలి వెళ్లిపోయింది. మార్గమధ్యంలో హిందూపురంలో యలహంక రైల్వే పోలీసుల కంటపడింది.

గుర్తించడం ఎలా?

★ వీడియోలో అసహజ ముఖకదలికలు, లిప్‌సింక్ సమస్యలు లేదా విచిత్రమైన లైటింగ్ ఉండవచ్చు.

★ ఆడియోలో అసాధారణ స్వరం లేదా శబ్దం ఉండవచ్చు. కంటెంట్‌లోని వివరాలు అసంబద్ధంగా ఉంటే అది డీప్‌ఫేక్ కావొచ్చు.

దీన్ని గుర్తించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సోషల్ మీడియా సంస్థలు కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాలను అభివృద్ధి చేస్తున్నాయి.

ఇవీ కీలకం...

లాక్ : ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సప్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత చిత్రాలు

గోప్యం: పేరు, చిరునామా, ఫోన్ నంబరు, చేసే పని, ఇతర వ్యక్తిగత సమాచారం.

నో రెస్పాండ్: యువతులు, బాలికలు, అపరిచితులతో పరిచయం పెంచుకోకపోవడం ఉత్తమం.

డిసేబుల్ : ఫొటోలు, పోస్టుల్లో లొకేషన్ తెలియకుండా ఫోన్‌లో జియో ట్యాగింగ్ ఆప్షన్

6,827 రెండేళ్లలో జిల్లాలో జరిగిన సైబర్ నేరాల సంఖ్య

రూ.86.48 లక్షలు : బాధితులు పోగొట్టుకున్న మొత్తం సొమ్ము

మోసాల తీరు: ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, లోన్‌యాప్‌ల వంచనలు ఎక్కువ.

ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తాం..

- పి.జగదీశ్, ఎస్పీ అనంతపురం

సోషల్ మీడియాలో చురుగ్గా ఉండేవాళ్లనే నేరగాళ్లు లక్ష్యంగా చేసుకుంటారు. సైబర్ వేధింపులు, మోసాలపై 1930 టోల్‌ఫ్రీ, లేదా ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో కానీ, డయల్-100, 112 నంబర్లకు సత్వరం సమాచారమివ్వాలి. కుంగిపోయి స్వీయ హాని చేసుకోవద్దు. ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కరిస్తాం.

జకినీ మాత ఉత్సవం ప్రారంభం

కలశాలతో భక్తుల ఊరేగింపు

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలో అరెకటికల ఆరాధ్యదైవం సునామ జకినీమాత ఉత్సవం గురువారం ప్రారంభం అయింది. ఉత్సవాన్ని పురస్కరించుకుని గుత్తిలోని సాయి బాబా ఆలయం నుంచి అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉంచి ఊరేగించారు. గాంధీచౌక్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్, పత్తికొండరోడ్డు గుండా మహిళలు కలశాలలను తలపై ఉంచుకుని ఊరేగించారు. ఆంధ్రా, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి కటికలు తరలివచ్చారు. అమ్మవారికి అభిషేకం, హోమం, పూర్ణాహుతి, సామూహిక కుంకుమార్చన చేశారు. చిన్నారులు నృత్య ప్రదర్శలు చేశారు. శుక్రవారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

సమస్య ఏదైనా.. ఫోన్ చేస్తే పరిష్కారం!

■ మున్సిపల్ సేవల్లో నాణ్యత, పారదర్శకతకు కాల్‌సెంటర్లు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణాల్లో మనిషి జననం నుంచి మరణం దాక ప్రతిదీ మున్సిపాలిటీతో ముడిపడి ఉంటుంది. ప్రజలకు సేవలు అందించే బాధ్యత పురపాలికదే. సేవలు అందించాల్సిన అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా సక్రమంగా అందడం లేదు. మున్సిపల్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన లేకపోవడంతో, దానిని అడ్డు పెట్టుకొని అనుమతులు మంజూరులో అవినీతికి పాల్పడుతున్నారు. వీటన్నింటికీ అడ్డుకట్ట వేయడంతో పాటు మున్సిపల్ సేవల్లో నాణ్యత పెంచడం, అనుమతుల మంజూరులో పారదర్శకత ఉండేలా చూడటం కోసం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పాలనలో పలు సంస్కరణలు చేస్తున్నారు.

అందుబాటులో మున్సిపల్ టోల్‌ఫ్రీ నంబరు..

హిందూపురం పట్టణంలో నీటి సరఫరా సరిగా లేకపోయినా, వీధి దీపాలు వెలగకపోయినా, చెత్త సేకరణకు సిబ్బంది ఇంటి వద్దకు రాకపోయినా, మురుగు కాలువలు శుభ్రం చేయకపోయినా, సమస్య ఏదైనా టోల్ ఫ్రీ నంబరు 1800 425 2633కు పని దినాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం 5 గంటల లోపు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వాటిని నమోదు చేసుకొని, సంబంధిత విభాగాలకు పంపి పరిష్కారం అయ్యేలా చూసేందుకు సిబ్బందిని నియమించారు.

నిర్మాణ అనుమతులు, క్రమబద్ధీకరణకు ప్రత్యేక సెల్..

భవన నిర్మాణాలకు అనుమతులు తీసుకోవడం పెద్ద ప్రహసనం. అనేక రకాల నిబంధనలు చెప్పి, ఈ విభాగ అధికారులు సిబ్బంది భారీగా దండుకోవడం అనాదిగా వస్తోంది. వీటికి అడ్డు కట్ట వేసేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసి, టౌన్ ప్లానింగ్ అంశాలపైనా, సాంకేతిక అంశాల పైనా పట్టు ఉన్న వారిని నియమించారు. ఎవరైనా సరే తమ భవనాన్ని లేదా లేఅవుట్ క్రమబద్ధీకరించుకోవాలన్నా, నిర్మాణాలకు అనుమతులు తీసుకోవాలన్నా వీరిని సంప్రదిస్తే, ఎంత రుసుము చెల్లించాలి, ఎలా దరఖాస్తు చేసుకోవాలో వివరాలు చెబుతారు.

ఇక వాట్సప్‌లో ఫిర్యాదులు

హిందూపురం పట్టణంలో ఇప్పటికే ప్రజలు ఫిర్యాదులు చేయడానికి మున్సిపల్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇదే విభాగంలో వాట్సప్ ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. వాట్సప్ నంబరు 99590 62121కు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదులు పంపవచ్చు.

మహా మాయగాళ్లు..

ప్రజాప్రతినిధులు, పోలీసులనే బురిడీ కొట్టించారు

అందరికీ మోసగాళ్లు పంపిన ఫొటో ఇదే..

ఈనాడు, పుట్టపర్తి: మోసగాళ్లు ప్రజలను దోపిడీ చేయడానికి ఎంచుకునే ఎత్తుగడలు ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. అమాయకులనే కాదు.. ప్రజాప్రతినిధులు, పోలీసులను సైతం బురిడీ కొట్టిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటుచేసుకున్న పలు ఘటనలే ఇందుకు నిదర్శనం. మీ జిల్లాకు చెందిన ఓ కుటుంబం భువనేశ్వర్‌లోని పూరి క్షేత్రంలో చిక్కుకుని తీవ్ర ఇబ్బంది పడుతోందని.. స్పందించి ఆదుకుంటే క్షేమంగా వారి ప్రాంతాలకు పంపుతానంటూ విలేకరి పేరుతో ఫోన్లు చేసి నమ్మించారు. శింగనమల నియోజకవర్గం సోదనపల్లికి చెందిన ఓ కుటుంబం పూరిలో చిక్కుకుపోయిందని.. ఆదుకోవాలంటూ నాలుగు రోజుల కిందట శింగనమల ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కార్యాలయానికి ఫోన్ చేశారు. ఆమె నమ్మి వారికి సాయం చేయాలని స్థానిక సీఐ కౌలుట్లయ్యకు సూచించారు. ఆయన తన ఫోన్‌పే నుంచి రూ.10 వేలు పంపించారు. బుధవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కార్యాలయానికి ఫోన్ చేసి అనంతపురంలోని ఆదర్శకాలనీకి చెందినవారు పూరిలో ఇబ్బందులు పడుతున్నారంటూ ఫోన్ చేశారు. వారు ఆరా తీయగా అవాస్తవమని తేలింది. అదే ఫొటోను ధర్మవరం పట్టణంలోని శారదానగర్‌కు చెందిన ఓ కుటుంబం పూరి క్షేత్రంలో చిక్కుకుందంటూ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయానికి ఫోన్ చేశారు. ఆయన తన అనుచరుడు హరీశ్‌కు చెప్పడంతో వారు నమ్మి నగదు పంపించారు. తమ ప్రాంత ప్రజలు ఇబ్బందులో ఉన్నారని తెలిస్తే ప్రజాప్రతినిధులు తక్షణం స్పందించి ఆదుకుంటారన్న ఉద్దేశంతో మోసగాళ్లు ఈ ఎత్తుగడను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ మహామాయగాళ్ల మాటలను నమ్మి మోసపోకుండా.. అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

నేతన్నకు తీపికబురు

ఏప్రిల్ 1 నుంచి ఉచిత విద్యుత్తు అమలు

ధర్మవరం న్యూస్‌టుడే: చేనేతలకు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. మగ్గం నిర్వహణ గృహానికి నెలకు 200 యూనిట్లు, మరమగ్గానికి నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు అందించనుంది. ఏప్రిల్ 1 నుంచి ఈ పథకం అమలు కానుంది. రాష్ట్ర మంత్రి వర్గం అందుకు సంబంధించి జీవో విడుదల చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో శ్రీసత్యసాయి జిల్లాలో 1,400 చేనేత కార్మికుల గృహాలకు లబ్ధి చేకూరనుంది. ధర్మవరంతోపాటు సోమందేపల్లి, ముదిరెడ్డిపల్లి, గోరంట్ల ప్రాంతాల్లో చేనేతలు అధిక సంఖ్యలో ఉన్నారు. జిల్లాలో మరమగ్గాల యూనిట్లు 23 వేలు ఉన్నాయి. వీరందరికీ విద్యుత్తు బిల్లు భారం తప్పనుంది. ఎన్నికల ముందు చేనేతలకు ఇచ్చిన హామీ నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో నేతన్నల్లో హర్షం వ్యక్తమవుతుంది.

ధర్మవరం సీడీపీవోపై కలెక్టర్ చర్యలు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ధర్మవరం ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మికి డిమోషన్ ఇచ్చి సోమందేపల్లి మండలానికి ఏసీడీపీఓగా బదిలీ చేస్తూ గురువారం కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో ఆమె అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. 'ఈనాడు'లో వరుస కథనాలు వెలువడ్డాయి. కొందరు ఐసీడీఎస్ సిబ్బంది సీడీపీఓ అక్రమాలను ఆధారాలతో సహా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ శాఖ ఆర్‌జేడీ విచారణ చేపట్టారు. ఈ నివేదిక ఆధారంగా కలెక్టర్ చర్యలు చేపట్టారు.

కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్న నరేందర్‌రెడ్డిని కూడా నల్లచెరువు మండలానికి బదిలీ చేశారు. ఓ అధికారికి డిమోషన్ ఆదేశాలు జారీ కావడంతో అధికార వర్గాల్లో కలకలం రేపింది.

ఇన్‌ఛార్జి సీడీపీవోగా జయంతి

ధర్మవరం ప్రాజెక్టు ఇన్‌ఛార్జి సీడీపీవోగా జయంతి నియమితులయ్యారు. గురువారం పీడీ ప్రమీల ఆదేశాల మేరకు ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈమె పుట్టపర్తి సీడీపీవోగా విధులు నిర్వర్తిస్తున్నారు. పలువురు సిబ్బంది ఆమెను కలిసి అభినందనలు తెలిపారు.

మద్దతు ధరతో కందుల కొనుగోలు

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ధర్మవరం, ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో, గొట్లూరులోని కందుల కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తనిఖీ చేశారు. కందుల నాణ్యతను పరిశీలించి రైతులతో మాట్లాడారు. క్వింటా రూ.8 వేల మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో 19 కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1,270 మంది రైతులకు సంబంధించి 2,080 క్వింటాళ్ల కందులు కొనుగోలు చేశామన్నారు. ఆ తర్వాత మార్కెట యార్డు ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును తనిఖీ చేసి, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు. పోతులనాగేపల్లి కాలనీలో గృహనిర్మాణాలను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ధర్మవరం ఆర్డీవో మహేశ్, తహసీల్దారు సురేశ్‌బాబు, జిల్లా ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారి క్రిష్టయ్య, మార్క్‌ఫెడ్ జిల్లా అధికారి గీతమ్మ, గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ పొలాల్లో దొంగల బీభత్సం

■ ఒకేరోజు 30 మంది రైతుల తోటల్లో పరికరాల చోరీ

పోలీసులను ఆశ్రయించిన మరువపల్లికి చెందిన బాధిత రైతులు

తాడిమర్రి, ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: తాడిమర్రి మండలంలోని వ్యవసాయ పొలాల్లో దొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు. బుధవారం రాత్రి ఒక్కరోజే మరువపల్లి గ్రామంలో 30 మంది రైతులకు చెందిన తోటల్లో పరికరాలను ఎత్తుకెళ్లారు. దీనిపై బాధిత రైతులు గురువారం పోలీసు స్టేషన్‌లో రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దొంగలు వ్యవసాయ మోటార్ల తీగలు, బిందు సేద్యం పరికరాలు, స్టార్టర్ పెట్టెలు, నియంత్రికలను చోరీ చేస్తుండటంతో రైతులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. గత మూడు, నాలుగేళ్లుగా పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టాలు చవిచూస్తున్నారు. ఇలాంటి సమయంలో దొంగలు వారంలో రెండుసార్లు పరికరాలు దోచుకెళ్తుండటంతో రైతుల కుటుంబాలు కన్నీటి పర్యంతమవుతున్నాయి. విద్యుత్తు నియంత్రిక, మోటారు వద్ద ఉన్న తీగల్లోని రాగి చాలా విలువైందని, వాటినే దొంగలు ఎత్తుకెళ్తున్నారని తాడిమర్రికి చెందిన రైతు రామాంజనేయులు వాపోయారు. రాత్రి పొలంలో పంటకు నీరు పెట్టానని, ఉదయం వెళ్లి చూసేసరికి పైపులు, స్టార్టర్ పెట్టె, వందల మీటర్ల తీగలు చోరీకి గురయ్యాయని మరువపల్లికి చెందిన రైతు వెంకటరమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వాటి విలువ రూ.45 వేలు ఉంటుందన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- సునీతా, ముదిగుబ్బ గ్రామీణ సీఐ

తోటల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. దొంగతనాలు జరిగినప్పుడు బాధితులు ఫిర్యాదు చేయాలి. నిందితులను పట్టుకుని కేసులు నమోదు చేస్తాం.

పెంపు స్వల్పం.. పెరిగేనా ఆదాయం!

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: భూముల విలువలు ఈసారి స్వల్పంగా పెరిగాయి. భూముల కొనుగోళ్లు, అమ్మకాలు తగ్గిపోవడంతో ప్రభుత్వం కూడా తక్కువ శాతమే పెంపుదలకు అంగీకరించింది.

● వైకాపా ప్రభుత్వ హయాంలో 2023లో అనేకచోట్ల భూముల విలువలు 100 నుంచి 150 శాతం వరకు భారీగా పెంచడంతో ఆదాయం తగ్గిపోయింది. భూముల రిజిస్ట్రేషన్ ఖర్చులు భరించలేక చాలామంది కేవలం ఒప్పంద పత్రాలతోనే సరిపెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి ఏడాది భూముల విలువల జోలికి వెళ్లలేదు.

● తాజాగా భూముల విలువలు 10 నుంచి 15 శాతం వరకే సవరించారు. ఇప్పటివరకు మూడు అభ్యంతరాలే వచ్చాయి. వాటిని ఈనెల 31న పరిష్కరించి కొత్త విలువలు ఫిబ్రవరి 1 నుంచి అమలుకు రంగం సిద్ధం చేశారు. అనంతపురం నగరంలోని ఎక్కువ ప్రాంతాల్లో 5శాతం మాత్రమే పెంచారు. వాణిజ్య ప్రాంతాల్లో కొన్నిచోట్ల 10 నుంచి 15 శాతానికి సవరించారు.

అభ్యంతరాలుంటే..

వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు తగ్గడంతో భూముల విలువలు 5శాతానికి మాత్రమే పెంచారు. జాతీయ రహదారులు, కూడళ్లకు దగ్గరలో ఉన్న భూములకు మాత్రం 10 శాతానికి పెంచారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని రకాల భూముల సర్వే నంబర్లను సమీక్షించి తుది నిర్ణయం తీసుకున్నారు. సంయుక్త కలెక్టర్ల అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో పెంపు నిర్ణయాన్ని ఆమోదించారు. అభ్యంతరాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే వెసులుబాటు కల్పించారు. ఫిబ్రవరి ఒకటి నుంచి కొత్త విలువలు అమల్లోకి వస్తాయని జిల్లా రిజిస్ట్రార్ జి.భార్గవ్ వివరించారు.

స్లాట్ బుకింగ్‌లు 108

కొత్త విలువలు అమలు నేపథ్యంలో శుక్ర, శనివారాల్లో ఆస్తుల రిజిస్ట్రేషన్ల స్లాట్ బుకింగ్‌ల సంఖ్య పెంచినట్లు అధికారులు వెల్లడించారు. ఈ రెండు రోజులు 108 స్లాట్లు బుకింగ్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.

భా..రీ బాయిలర్లు!

తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి సమీపాన కూడంకుళం అణు విద్యుత్ కేంద్రంలో ఐదు, ఆరో యూనిట్ల నిర్మాణం నేపథ్యంలో అతి పెద్ద బాయిలర్లను హైదరాబాద్‌లో వోల్టా గ్రీన్ స్ట్రక్చర్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు తయారు చేశారు. వీటిని నాలుగు భారీ ట్రైలర్లపై అత్యంత జాగ్రత్తలతో తరలిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై మరూరు టోల్‌ప్లాజా వద్ద ఒక ప్రత్యేక దారిలో తరలిస్తుండగా తీసిన చిత్రం.

- ఈనాడు అనంతపురం



బడ్జెట్‌పై సమీక్షిస్తున్న ఛైర్మన్ వెంకట్, కార్యదర్శి రమ

రూ.33.18 కోట్లతో గ్రంథాలయ పద్దు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని గ్రంథాలయాలకు వార్షిక బడ్జెట్ రూ.33.18 కోట్లుగా అంచనాలు సిద్ధం చేశారు. గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉమ్మడి జిల్లాల ఛైర్మన్ వెంకట్, కార్యదర్శి రమ ఆధ్వర్యంలో 2026-2027 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్ రూపకల్పన చేశారు. రాజా రామ్‌మోహన్‌రాయ్ పేరుతో నిర్వహించే సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే వాటికి రూ.25.50 లక్షలు, గ్రంథాలయాలకు, అభివృద్ధికి రూ.14.72 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఉద్యోగులకు సంబంధించి వేతనాలు, పింఛన్లు రూ.18.21 కోట్లుగా నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు పాఠకుల సంఖ్య పెరిగే విధంగా పలు రకాల చర్యలు చేపట్టనున్నామని ఛైర్మన్ పేర్కొన్నారు.

చిరు వ్యాపారులకు క్రెడిట్ కార్డులు

● ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలోని మున్సిపాలిటీల్లో రహదారుల వెంట వ్యాపారులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి ఆర్థిక చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పీఎం స్వానిధి 2.0 కింద బ్యాంకుల నుంచి విరివిగా రుణాలు ఇవ్వడమే కాకుండా అత్యవసర సమయంలో వారికి ఆర్థిక అండగా నిలిచేలా క్రెడిట్ కార్డులు అందజేస్తోంది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడమే కాకుండా బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తున్నారు. క్రెడిట్ కార్డు ద్వారా రూ.10వేలు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. రూ.30 వేలు వరకు పరిమితి పెంచుతున్నారు.

ఆర్థిక స్వావలంబనకు కృషి

- విశ్వజ్యోతి, మెప్మా పీడీ

వ్యాపారుల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తోంది. విరివిగా రుణాలు అందించి, ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. 43 మందికి రూ.15.25 లక్షలు రుణాలు అందించాం.

మున్సిపాలిటీ	కార్డులు లక్ష్యం	పంపిణీ
ధర్మవరం	281	04
హిందూపురం	480	22
కదిరి	353	08
మడకశిర	122	05
పెనుకొండ	01	00
పుట్టపర్తి	179	04

మొత్తం ఇవ్వాల్సిన క్రెడిట్ కార్డులు : 1,416 | ఇప్పటివరకు పంపిణీ చేసింది: 43 | అందించిన రుణాలు : రూ.15.25 లక్షలు



(c) eenadu

బీపీఎస్ ప్రక్రియలో జాప్యం వద్దు

అధికారులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణు చరణ్

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్) ప్రక్రియ ఇక జాప్యం చేయకూడదని వెంటనే ప్రారంభించాలని ఇన్‌ఛార్జి కలెక్టరు విష్ణుచరణ్ ఆదేశించారు. గురువారం అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అహుడా) కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనధికారిక లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ప్రజలు ఉపయోగించుకొనే విధంగా చైతన్యం కల్పించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. అనంతపురం అర్బన్‌లో ఏర్పాటు చేస్తున్న పింక్ టాయిలెట్స్‌ను, స్విమ్మింగ్ పూల్‌ను త్వరలో ప్రారంభించాలన్నారు. ఎంఐజీ లేఅవుట్లలో సొమ్ము వసూలుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

చింత తీరేలా గిట్టుబాటు ధర

చింతపండు కొనుగోళ్లు ప్రారంభిస్తున్న వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్, తదితరులు

హిందూపురం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌కు చింతపండు తీసుకొచ్చే రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకొంటాం అని వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ అశ్వర్థ నారాయణరెడ్డి అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో చింతపండు కొనుగోళ్లు ఛైర్మన్, మండి మర్చెంట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శ్యామ్‌బాబు, దీపు, ఆదిశేషు, యార్డు కార్యదర్శి నరసింహ మూర్తితో కలిసి ప్రారంభించారు.

● మార్కెట్ యార్డుకు చింతపండు తరలించుకొని వచ్చిన రైతులకు మండీ మార్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి ప్రారంభించారు.

తొలిరోజే రికార్డు స్థాయిలో..

మార్కెట్‌లో కొనుగోళ్లు గురువారం ప్రారంభం కాగా తొలిరోజునే రైతులు పెద్దఎత్తున చింతపండు మార్కెట్‌కు తీసుకురావటంతో మార్కెట్ కొనుగోళ్లు, అమ్మకాలతో కిటకిటలాడింది.

900	మార్కెట్‌కు వచ్చిన చింతపండు (క్వింటాళ్లు)
26	కరిపులి రకం పలికిన ధర (రూ. వేలల్లో)
18	సాధారణ రకం..
10	చివరి రకం..
16	ఫ్లవర్ మేలు రకం..

(మధ్య రకం రూ.9 వేలు చివరిది రూ.6 వేలు)

జాతిపిత ఔన్నత్యాన్ని భావితరాలకు వివరించాలి

రెండోరోజు ఉత్సాహంగా సాగిన రఘువీరారెడ్డి యాత్ర

సందేశ యాత్రలో రఘువీరారెడ్డితో కలిసి నడుస్తున్న తులసిరెడ్డి, కేటీ శ్రీధర్ తదితరులు

మడకశిర గ్రామీణం, పరిగి, న్యూస్‌టుడే: శాంతి, సహనం, అహింసతో భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టిన మహనీయుడు, జాతిపిత మహాత్మాగాంధీ ఔన్నత్యాన్ని భావితరాలకు వివరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సీడబ్ల్యూసీ సభ్యుడు, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలను, గ్రామ స్వరాజ్య కాంక్షను ఇంటింటికీ చేరవేయడమే లక్ష్యంగా ఆయన చేపట్టిన గాంధీజీ సందేశ యాత్ర రెండో రోజు గురువారం ఉత్సాహంగా సాగింది. తొలుత బుళ్లసముద్రం గ్రామంలోని ఎస్సీకాలనీలో సామాజిక ఐక్యతను చాటుతూ సహపంక్తి భోజనం చేశారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. బుళ్లసముద్రం నుంచి పరిగి మండలం సేవామందిర్ వరకు 23 కిలోమీటర్ల పాదయాత్ర సాగింది. సందేశయాత్రలో మాజీ ఎంపీ తలారి రంగయ్య, ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసిరెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. నేటి సమాజానికి గాంధీజీ సిద్ధాంతాలు ఎంతో అవసరమని గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రఘువీరారెడ్డి చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. యాత్ర సాయంత్రానికి పరిగి మండలంలోని జంగాలపల్లి నుంచి హొన్నంపల్లి, ధనాపురం, పరిగి, కాలువపల్లి, కొడిగెనహళ్లి మీదుగా సేవామందిర్ చేరుకుంది. ధనాపురం, పరిగి గ్రామాల్లో మహాత్మాగాంధీ ఆశయాల గురించి విద్యార్థులకు వివరించారు. పాదయాత్రలో మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, ఏఐసీసీ మెంబర్ కేటీ శ్రీధర్, ఏఐసీసీ సభ్యుడు మురళీమోహన్, పార్టీ మండల కన్వీనర్ ఈశ్వరప్ప, మాజీ ఎంపీపీ టి.గోవిందప్ప, ఎస్సీ, ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు రామాంజినేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్స్‌లు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series
Hero
Digital Partner
ఈనాడు.నెట్
TV Partner
ETV BHARAT
ETV ఆంధ్రప్రదేశ్
Organised by
ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపిక య్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x తెలంగాణ టైగర్స్

శ్రీవారికి హనుమద్వాహన సేవ



బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : కొండమీదరాయుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారు గురువారం బుక్కరాయసముద్రం పుర వీధుల్లో హనుమద్వాహనంపై విహరించి భక్తులను కనువిందు చేశారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు సాయంత్రం లక్ష్మీ నారాయణస్వామిని ఆలయ ప్రాంగణంలో హనుమద్వాహనంపై సుందరంగా అలంకరణ చేసి కొలువుదీర్చారు. రాత్రంతా గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. దేవదేవుడు ఇళ్లముందుకే రావడంతో భక్తులు కొండమీదరాయుడు గోవిందనామ స్మరణ చేస్తూ కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి గరుడవాహనంపై భక్తులకు దర్శనమిస్తారని అర్చకులు శ్రీనాథ్‌స్వామి తెలిపారు.

వెండి ఆభరణాల వితరణ

కొండమీద వేంకటరమణస్వామికి బెంగళూరుకు చెందిన దాత బీఎన్.రవి రూ.4 లక్షలు విలువైన వెండి ఆభరణాలను విరాళంగా అందజేశారు. కందుకూరు బియ్యం స్టాక్ పాయింట్‌లో ఆయన జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. గురువారం కుటుంబసభ్యులతో కలిసి ఆలయానికి వచ్చి వెండితో తయారు చేయించిన కిరీటం, హస్తాలు, పాదాలు, శంకుచక్రాలు అర్చకులకు అందించారు.

తొండపాడులో రంగనాథుడు..

పూజలందుకున్న రంగనాథుడు

గుత్తి గ్రామీణం: గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4వ రోజు రంగనాథ స్వామి హనుమద్ వాహనంపై విహరించారు. గురువారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రవికుమార్, లిఖిల్‌వర్మ, ఉదయ కుమార్, చేతన్ వర్మ శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామికి ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, అర్చనలు, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం రంగనాథ స్వామి ఉత్సవ విగ్రహాలను చిన్న రథంపై ప్రతిష్ఠించి ఆలయం నుంచి గ్రామ సమీపంలోని జమ్మి చెట్టు వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శోభ, రంగస్వామిరెడ్డి యాదవ్, చిన్నరెడ్డి యాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఐకాస అమరావతి జిల్లా కార్యవర్గం ఎన్నిక

ఐక్యతను చాటుతున్న నూతన కార్యవర్గం ప్రతినిధులు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఏపీ ఐకాస అమరావతి జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు సంఘం నాయకులు తెలిపారు. విశ్రాంత తహసీల్దార్ మహబూబ్‌పీరా ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా ఎస్‌హెచ్ఎం మైనుద్దీన్, అసోసియేట్ ఛైర్మన్‌గా రమణారెడ్డి, వైస్ ఛైర్మన్లుగా పి.బార్గవ్‌చౌదరి, సి.షరీఫ్, టి.మల్లికార్జున, సి.రవీంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జీవై పద్మనాభరావు, కోశాధికారిగా బి.లోకేశ్ ఎంపికైనట్లు వివరించారు. జిల్లా ఛైర్మన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామన్నారు.

మైనింగ్ యంత్రాల తుక్కు దొంగల అరెస్టు

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: ఓఎంసీ ప్రాంతంలోని మైనింగ్ యంత్రాలను తుక్కుగా చేసి దొంగిలించిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. గత సంవత్సరం జులైలో చోరీ జరగగా పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా గురువారం కర్ణాటక రాష్ట్రం తోర్నగల్ గ్రామ పరిధికి చెందిన ఎన్.వీరేశ్, డి.శివకుమార్, హెచ్.ప్రకాశ్‌లను డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురం చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. కళ్యాణదుర్గం కోర్టులో ముగ్గురిని హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

ప్రయోగ పరీక్షలకు 965 మంది హాజరు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలోని ఇంటర్మీడియట్ ఒకేషనల్ ప్రయోగ పరీక్షలకు గురువారం తొమ్మిది పరీక్షా కేంద్రాల్లో 965 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో చెన్నకేశవప్రసాద్ తెలిపారు. ఉదయం జరిగిన ప్రథమ ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 554 మందికిగాను 489 మంది, మధ్యాహ్నం జరిగిన ద్వితీయ ఇంటర్ పరీక్షలకు 500 మందికి 476 మంది హాజరయ్యారు. రాష్ట్ర పరిశీలకులు గోపాల్‌తోపాటు డీఈసీ సభ్యులు ప్రశాంత్, జయచంద్ర కొత్తచెరువు, కదిరి, బుక్కపట్నం, పుట్టపర్తిలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు రామరాజు, ప్రశాంతి మడకశిర, అగళిలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారని డీఐఈవో తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

PLOT FOR SALE
Anantapur to Bangalore హైవేకి, రాప్తాడుకు అతి దగ్గరలో AHUDA Approval Open Plots కలవు. సెల్: 63015 32895.

JOBS
అనంతపురం, ధర్మవరం టౌన్‌లో ఎడ్యుకేషన్ ఆఫీసులో జాబ్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Q: Any డిగ్రీ, జీతం: 10K-15K + ఇన్సెంటివ్స్ ✆ 7416471633

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

సబ్‌రిజిస్ట్రార్‌గా ఉద్యోగం సాధించిన సోనిబాయి

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ డిప్యూటీ ఎంపీడీఓ నాగరాజునాయక్, లక్ష్మీబాయి దంపతుల కుమార్తె సోనిబాయి సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం సాధించారు. ఈమె గ్రూప్-2 పరీక్షలు రాయగా విడుదలైన ఫలితాల్లో ఎస్టీ విభాగంలో మొదటి ర్యాంకు సాధించి సబ్‌రిజిస్ట్రార్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈమె బీటెక్, ఎల్ఎల్‌బీ, ఎంఏ సోషియాలజీ చదివారు. గతంలో సచివాలయాల ఉద్యోగాలకు పరీక్షలు రాయగా 7 ఉద్యోగాలకు ఎంపికైనా ఆమె వెళ్లక గ్రూప్-1, 2 పరీక్షలకు సిద్ధమయ్యారు. గ్రూప్-1లో ఇంటర్వ్యూ వరకు వెళ్లింది.

వృథాగా కృష్ణాజలాలు.. కోతకు గురైన రహదారి

నీరు పారుతుండడంతో దెబ్బతిన్న గొందిపల్లి మట్టి రోడ్డు

పెనుకొండ, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల కారణంగా పంప్‌హౌస్ నిలిచిపోవడంతో విలువైన కృష్ణాజలాలు వృథాగా వంకలపాలయ్యాయి. గురువారం మండలంలోని హరిపురం శివారులో హంద్రీనీవా కాలువపై ఎల్4 పంప్‌హౌస్‌లో విద్యుత్తు నిర్వహణ కోసం నిలిపివేయడంతో కాలువలో వస్తున్న నీరు పొంగిపొర్లి వంకలో నుంచి దిగువనున్న చెరువుకు వెళ్లాయి. ఈక్రమంలో గొందిపల్లి నుంచి పెనుకొండకు వెళ్లే మార్గంలోని మట్టిరోడ్డు కోతకుగురైంది. దిగువనున్న రైల్వే భూగర్భ వంతెన కింద నీళ్లు చేరడంతో ద్విచక్రవాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న గొల్లపల్లి జలాశయం ఏఈఈ శివశంకర్ మడకశిర బ్రాంచ్ కెనాల్‌కు వెళ్లే నీటిని నిలిపివేశారు. శుక్రవారం ఉదయం నుంచి పంప్‌హౌస్ నిర్వహణ పనులు పూర్తి చేసిన తరువాత కాలువకు నీటిని విడుదల చేస్తామన్నారు.

గిరిజన గురుకుల పాఠశాలలో ప్రవేశానికి అవకాశం

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: గుత్తి మండలం గొల్లలదొడ్డి వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో 2026-2027 విద్యాసంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం 80 సీట్లు ఉంటాయి. ఎస్టీలకు 78 శాతం, ఎస్సీలకు 12, బీసీలకు 5, ఓసీలకు 2, ఉద్యోగుల పిల్లలకు (ఏఈక్యూలు) 3 శాతం చొప్పున సీట్లు కేటాయిస్తారు. ఫిబ్రవరి 5 నుంచి 28లోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఏప్రిల్ 4న గొల్లలదొడ్డి పాఠశాలలో రాత పరీక్ష ఉంటుంది. పూర్తి వివరాలకు 90004 81733 నంబరును సంప్రదించాలని సూచించారు.

31 మంది జూదరుల అరెస్టు

రూ.2.84 లక్షల స్వాధీనం

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో బుధవారం రాత్రి వివాహానికి హాజరైన 25 మంది జూదం ఆడుతుండగా వారిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2.84లక్షల నగదు స్వాధీనం చేసుకొన్నట్లు గురువారం వివరించారు.

అమరాపురం: మండలంలోని వి.అగ్రహారం గ్రామ శివారులో గురువారం జూదం ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1,01,820 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వలీబాషా తెలిపారు. జూదం ఆడుతున్నారనే పక్కా సమాచారం రావడంతో ఏఎస్సై రామాంజినేయులు, సిబ్బంది శ్రీనాథ్, శ్రీరంగప్ప, గంగాధర్‌లతో వెళ్లి దాడి చేశారు. వారిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

పొట్టకూటికి వెళ్లి తిరిగిరాని లోకాలకు..

రోడ్డు ప్రమాదంలో వీడియోగ్రాఫర్ మృతి

షమీవుల్లా

లేపాక్షి, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం వెళ్లి పని ముగించుకుని తిరిగొస్తున్న సమయంలో విధి అతడిపై కన్నెర్ర జేసింది. రోడ్డు ప్రమాదం రూపంలో వచ్చి అనంత లోకాలకు తీసుకెళ్లి కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచేసిన ఘటన లేపాక్షి మండలం చోళసముద్రం వద్ద గురువారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా.. హిందూపురం గ్రామీణ మండలం కిరికెర బసవనపల్లికి చెందిన షమీవుల్లా(38), గోరంట్లకు చెందిన గిరి ఇద్దరూ వృత్తిరీత్యా ఫొటోగ్రాఫర్లు. వీరిద్దరూ కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి తాలూకా గడిదంలో జరిగిన వివాహ కార్యక్రమానికి వెళ్లి ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా చోళసముద్రం వద్ద రహదారి పక్కన నిలబడి ఉన్న ట్యాంకరును తప్పించే క్రమంలో వాహనం అదుపుతప్పి కిందపడ్డారు. ప్రమాదంలో షమీవుల్లా తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా, గిరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గిరిని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకు అనంతపురం తీసుకెళ్లారు. ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు. సంఘటనతో మృతుడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. వారిని ఓదార్చడం ఎవరితరం కాలేదు.

ANDHRA PRADESH SOLAR POWER CORPORATION PVT LTD
(A Joint venture company of Government of A.P and Government of India)
e - Procurement Tender Notice
APSPCL invites tender for the work "AUMSP - Construction of 2 Nos Open sheds with MS structural steel and GI sheet roofing including construction of closed Room with RCC slab over existing outdoor storage platforms at Pooling Sub Station 02 & 03 at N.P.Kunta Solar Park." Approximate Value of Work Rs. 24.00 Lakh. Schedule Available Date & Time: 29.01.2026 from 05.00 P.M. For details visit: www.apspcl.ap.gov.in (or) www.apeprocurement.gov.in

అమృతమూర్తులకు స్మృత్యంజలి

మీ రూపం, మీ బింబం మా మదిలో పదిలం. ఏడాదులు ఎన్ని దొర్లినా ఎలా మరువగలం మరువలేము... మరువలేము. మా మనుగడంతా మీ స్మరణే. స్మృత్యాంజలి ఘటిస్తూ...
కీ॥శే॥ శ్రీ అల్లు ఈశ్వరయ్య గారు Asst. Labour Officer మరణం: 30-01-84
కీ॥శే॥ శ్రీమతి అల్లు సైలోచనమ్మ గారు మరణం: 17-02-2024
కుమారులు: ఎ.వి.శివప్రసాద్ ఎ.శశిభూషణ్
కుమార్తె: సుమిత్ర, మనుమరాలు: రాధిక
అనంతపురం. సెల్: 7799499069

బోరులో భాగం కోసమే హత్య

పెదనాన్న కుమారుడిని చంపిన కేసులో నిందితుడి అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

మడకశిర, న్యూస్‌టుడే : బోరులో వాటా కోసమే పెదనాన్న కొడుకును హత్య చేశానని పోలీసులతో నిందితుడు చెప్పిన ఘటన మడకశిర మండలంలో చోటు చేసుకుంది. ఈ నెల 25న మడకశిర మండలంలోని బి.రాయాపురం గ్రామంలో పట్టపగలే పొలంలో రాధాకృష్ణ(40)ను ఆయన చిన్నాన కొడుకు ఈరేగౌడ్ కొడవలితో అతి దారుణంగా హత్య చేసి పరారయ్యాడు. ఎస్సై లావణ్య, సీఐ సుబ్రహ్మణ్యం మృతుడి భార్య భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. గురువారం గొల్లపల్లి క్రాస్ వద్ద నిందితుడుని అరెస్టు చేసి విచారణ అనంతరం డీఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో విలేకరులతో వివరాలు వెల్లడించారు. బి.రాయాపురం గ్రామంలో అన్నదమ్ములైన రాధాకృష్ణ, ఈరేగౌడ్‌లు చెరో రూ.50వేలు వేసి బోరు తవ్వించుకున్నారు. ఈరేగౌడ్ జల్సాలు, జూదానికి అలవాటు పడి రోజూ గొడవ పడుతుండగా గ్రామస్థులు పంచాయితీ చేసి రాధాకృష్ణతో ఈరేగౌడ్‌కు రూ.50వేలు ఇప్పించారు. వాటిని వాడుకుని బోరులో తిరిగి భాగం కావాలని, కుమారుడు ఎంబీబీఎస్ చదువుతున్నాడని డబ్బులు ఇవ్వాలని మృతుడిని వేధించాడు. ఎలాగైనా చంపి బోరును ఒక్కడే వాడుకోవచ్చని పథకం ప్రకారం పొలం వద్దకు వెళ్లి వేటకొడవలితో నరికి చంపేశాడు. నిందితుడిని అరెస్టు చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

వారపు సంతలో చరవాణి దొంగల హల్‌చల్

పట్టుబడిన యువకుడికి దేహశుద్ధి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: సోమందేపల్లి వారపు సంతలో చరవాణి దొంగలు గురువారం సాయంత్రం హల్‌చల్ చేశారు. ఇరువురు యువకులు సంతలో చక్కర్లు కొడుతూ ప్రజలు, వ్యాపారుల నుంచి చరవాణి, నగదు చోరీలకు ప్రయత్నించడంతో పలువురు భయాందోళన వ్యక్తం చేశారు. మావటూరుకు చెందిన చేనేత కార్మికుడు సంతలో కూరగాయలు కొనుగోలు చేయడానికి జేబులో రూ.3 వేలు తీసుకొని రాగా..క్షణాల్లో కాజేయడంతో లబోదిబో మంటూ వెనుదిరిగాడు. అనంతరం మాగేచెరువుకు చెందిన మరోవ్యక్తి జేబులోని చరవాణిని కొట్టేశారు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న ఒక మహిళ వెంటనే గుర్తించి బాధితుడిని అప్రమత్తం చేయడంతో దొంగను పట్టుకొన్నారు. అక్కడే ఒక కర్రకు కట్టేసి కొందరు అతడికి దేహశుద్ధి చేశారు. ఈవిషయాన్ని గమనించిన మరో దొంగ అక్కడి నుంచి జారుకొన్నట్లు స్థానికులు చెప్పారు. వారిది కళ్యాణదుర్గం అని తెలిసింది. ఎస్సై రమేశ్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు సంత వద్దకు వచ్చి కర్రకు కట్టి ఉంచిన యువకుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.

(c) eenadu

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

మట్టి తరలింపుపై కలెక్టర్, ఎస్పీ ఆరా

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల పెద్దచెరువులో కొనసాగిన మట్టిదందాపై జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఆరా తీసినట్లు తహసీల్దార్ మారుతిప్రసాద్ తెలిపారు. 'గోరంట్ల చెరువు గోతులమయం' శీర్షికన 'ఈనాడు'లో ఈనెల 25న వచ్చిన కథనం అందరినీ కదిలించింది. చాలా రోజులుగా మట్టి బకాసురులు ఇష్టా రాజ్యంగా తరలించి చెరువును చెరబట్టారు. ఈ క్రమంలో వైకాపా జిల్లా అధ్యక్షురాలు బుధవారం ఆందోళన చేయడం, అనంతరం అధికార, ప్రత్యర్థి పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు కొనసాగాయి. ఈనేపథ్యంలో వాస్తవ విషయాలపై కలెక్టర్ విచారించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. మట్టి తరలింపును సీరియస్‌గా పరిగణించి, కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు.

విధిరాతను ఎదురించిన విజేత

గ్రూప్-2లో ఉప తహసీల్దార్‌గా కొలువు

లేపాక్షి, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రానికి చెందిన వై.సురేష్ 2007లో లేపాక్షి గురుకుల పాఠశాలలో పదోతరగతిలో 570 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. తర్వాత కెమికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి మల్లాది డ్రగ్స్ కంపెనీలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో అనుకోని ప్రమాదానికి గురై చెన్నైలో పలు ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకున్నారు. తీవ్ర అనారోగ్యం పాలైనా నిరుత్సాహపడకుండా పట్టువదలని విక్రమార్కుడిగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం కొక్కంటి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూనే, కసితో చదివి గ్రూప్-2లో ఉప తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. అంతటితో ఆగక గ్రూప్-1 ఇంటర్వ్యూకి హాజరై ఆ ఫలితం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. విధిరాతను ఎదురించి విజేతగా నిలిచిన సురేష్‌ను గురుకుల పాఠశాల విశ్రాంత ప్రిన్సిపాళ్లు నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు అభినందించారు.

వై.సురేష్

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: కేకేపాళ్యం బీసీ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. **- భీమన్న**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **- అమరీశ్, కార్యదర్శి, ముతుకూరు**

సమస్య: హిరేతుర్పి బీసీ కాలనీలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. **- కరియన్న**
సమాధానం: సత్వరమే పరిష్కరిస్తాం. **-కేశవరెడ్డి, ఎంపీడీఓ, గుడిబండ**

సమస్య: ఫళారం నుంచి కొంకల్లు వరకు మట్టి రోడ్డును బీటీగా మార్చండి. **-నరసయ్య**
సమాధానం: ప్రతిపాదనలు పంపుతాం. **-సాయికుమార్, మండల ఇంజినీరు**

సమస్య: బాలేపల్లి ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. **- ఓబన్న**
సమాధానం: వెంటనే ఏర్పాటు చేస్తాం. **- నారాయణప్ప, సర్పంచి, గుణేమోరుబాగల్**

–న్యూస్‌టుడే, గుడిబండ

సమస్య: బూచెర్లలో బోరుబావికి సంబంధించిన స్టార్టర్ పెట్టె పనిచేయండ లేదు. **-వెంకటేశులు**
సమస్య: బూచెర్ల పాఠశాల భవనం ఎదుట మురుగు తొలగించాలి. **- రమణ**
సమాధానం: రెండు సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-కృష్ణమూర్తి, కార్యదర్శి, ఆర్.లోచెర్ల.**

– న్యూస్‌టుడే, రొద్దం

ఆరుబయట వంట.. నిర్వాహకుల తంట

అసౌకర్యాల నడుమ మధ్యాహ్న భోజనం తయారీ

న్యూస్‌టుడే: హిందూపురం అర్బన్, మడకశిర గ్రామీణం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోంది. అందుకు తగ్గట్టుగా వంటగదుల నిర్మాణంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా తీరడం లేదు. హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లో 873 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 114 పాఠశాలల్లో వంటగదులు ఉన్నప్పటికీ సరైన సదుపాయాలు లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. గత వైకాపా పాలనలో కనీస మరమ్మతులకు నోచుకోలేదనే విమర్శలున్నాయి. ఆరుబయట వంట చేస్తూ ఏజెన్సీ నిర్వాహకులు ఇబ్బందులకు గురవుతున్నారు.

మడకశిర మండలం పాపసానిపల్లిలో అసౌకర్యాల నడుమ ఆరుబయట వంట చేస్తున్న నిర్వాహకురాలు

ఎక్కడెక్కడంటే...

● హిందూపురం నియోజకవర్గంలోని కె.బసవనపల్లి, కిరికెర, సంతేబిదనూరు, గొల్లాపురం, బేవనహళ్లి, కొడికొండ, చాగలేరు, కోడూరు, లేపాక్షి ఓరియంటల్, శిరివరం, పులమతి, చోళసముద్రం, కొండూరు తదితర గ్రామాలతో పాటు 29 వంట గదులు అసౌకర్యంగా ఉన్నాయి.

● పెనుకొండ ప్రాంతంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూలుకుంట, చాకర్లపల్లి, చాలకూరు, గోరంట్ల, లోచర్ల, నారనాగేపల్లి, రొద్దం, వానవోలు, పాలసముద్రం, తుంగోడు, పాఠశాలలతో పాటు 41 పాఠశాలల్లో వంట గదులు చిన్నవిగా ఉండి వండేందుకు ఇబ్బందులు పడాల్సి ఉంది.

● మడకశిర ప్రాంతంలో కేఎన్ పల్లి, టీడీ పల్లి, హేమావతి, గౌడనకుంట, రామనహళ్లి, ఎస్.రాయాపురం, ఆముదాలగొంది, కల్లుమర్రి, పాపసానిపల్లి, బుళ్లసముద్రం తదితర గ్రామాలతో పాటు 44 పాఠశాలల్లో వంట గదులు అసౌకర్యంగా ఉన్నాయి.

● పాఠశాలల్లో వంట గదులను పరిశీలించి సమస్యగా ఉన్న వాటిని గుర్తించి ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని ఆయా మండలాల ఎంఈవోలు తెలిపారు.

నియోజకవర్గం	పాఠశాలలు	వంట గదులు	సమస్యగా ఉన్నవి
హిందూపురం	248	248	29
పెనుకొండ	330	330	41
మడకశిర	295	295	44

సహస్ర దీపాలంకరణలో కలియుగ వైకుంఠుడు

హిందూపురం సాంస్కృతికం: పట్టణంలోని మెయిన్ బజార్‌లో ఉన్న పేట వెంకటరమణస్వామి గురువారం రాత్రి హంసవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఆవరణలో శ్రీదేవి, భూదేవి సమేతుడైన వెంకటరమణుడి ఉత్సవమూర్తుల వేదిక వద్ద మహిళలు దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా క్లైంటుదారుడైన **Shaik Azmathulla,** S/o Shaik Nazeerulla, # 3-3-26, Mukkadipet, Hindupur, Sri Sathyasai Dist. A.P అనువారు క్రింద కనపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనదలచి, సదరు ఆస్తిపై హక్కు, అనుభవము కలిగిన 1. **M.Prameela,** W/o M.Shivalingappa, R/o Door No. 1-203, Shasanakota Village, Parigi Mandal, Sri Sathyasai Dist. A.P., 2. **Gopal Reddy,** S/o Rami Reddy, R/o Door No. 2-1, Kookatimanipalli Village, Somandepalli Mandal, Sri Sathyasai Dist. A.P., 3. **Giddi Hanumanthappa Gari Lakshmamma,** W/o Late Giddi Hanumanthappa Gari Anjinappa, # 2-56, 2nd Ward, Moda, Parigi Mandal, Sri Sathyasai Dist. A.P., అనువారు నుండి ఈ క్రింద కనపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తి పైకి Item No's. 1, 2, 4, 5 & 6 (1) M.Prameela, (2) Gopal Reddy వీరకు జాయింటుగా చెందినది మరియు Item No. 3 Gopal Reddy కు చెందినది మరియు Item No. 7 Giddi Hanumanthappa Gari Lakshmamma కు చెందినది. వీర్ల నుండి Shiak Azmathulla కొనుగోలు చేయదలచినారు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏలాంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నయెడల ఈ ప్రచురణ తారీఖు నుండి 15 (పదహైదు) రోజులలోపుగా క్రింది కనపరిచిన అడ్వకేట్ గారికి తగిన ఆధారాలతో తెలియజేయవలసినదిగా కోరడమైనది. పై కనపరచిన గడువులోపుగా ఎవరి నుండి గాని ఏలాంటి అభ్యంతరములు రాని యెడల షెడ్యూలు ఆస్తి వివాదరహితమని భావించి విక్రయ దస్తావేజును మా క్లైంటుదారు పేరున రిజిస్టరు చేయబడును.

షెడ్యూలు

శ్రీ సత్యసాయి (పూర్వపు అనంతపురము) జిల్లా, శ్రీ సత్యసాయి (పూర్వపు హిందూపురము) రి.డి., హిందూపురం సబ్.డి.కి చేరిన పరిగి మండలం, మోదా గ్రామ పొలం, సదరి గ్రామ పంచాయితీ ఏరియాలో గల ఆస్తి వివరం.

Item No. 1 (Belongs to Smt. M.Prameela & Gopal Reddy Covered under Doct. No. 7996/2021)

బాబు	స.నెం.లె	య.శెం	య.శెం
స.తరి	115-3E	0-50	
స.తరి	115-3E	0-99	1-99
స.తరి	115-3E	0-50	

యీ విస్తీర్ణం గల జమీనుకు చెక్కుబంది.
తూర్పు : సర్వే నెంబరు 114 గల జమీను,
పడమర : పెద్ద చెరువు కాలువ,
ఉత్తరం : సర్వే నెంబరు 115-4 & 115-3D గల జమీను,
దక్షిణం : సర్వే నెంబరు 115-5 గల జమీను మరియు రోడ్డు.

Item No. 2 (Belongs to Smt. M.Prameela & Gopal Reddy Covered under Doct. No. 7996/2021)

బాబు	స.నెం.లె	య.శెం	య.శెం
స.తరి	115-3C	0-05	
స.తరి	115-3C	0-06	
స.తరి	115-3C	0-06	0-44
స.తరి	115-3C	0-11	
స.తరి	115-3C	0-05	
స.తరి	115-3C	0-11	

యీ విస్తీర్ణం గల జమీనుకు చెక్కుబంది.
తూర్పు : సర్వే నెంబరు 115-3A & 3D గల జమీను,
పడమర : పెద్ద చెరువు కాలువ,
ఉత్తరం : సర్వే నెంబరు 115-3B గల జమీను,
దక్షిణం : సర్వే నెంబరు 115-4 గల జమీను.

Item No. 3 (Belongs to Gopal Reddy Covered under Doct. No. 7346/2021)

బాబు	స.నెం.లె	య.శెం	య.శెం
స.తరి	115-3B	0-13	
స.తరి	115-3D	0-29	0-42

యీ విస్తీర్ణం గల జమీనుకు చెక్కుబంది.
తూర్పు : మార్కండేయకు చెందిన జమీను,
పడమర : పెద్ద చెరువు కాలువ,
ఉత్తరం : బాబా ఫక్రుద్దీన్ మరియు వెంకట సుబ్బారెడ్డి వీర్లకు చెందిన జమీను,
దక్షిణం : బాబా ఫక్రుద్దీన్ మరియు వెంకట సుబ్బారెడ్డి వీర్లకు చెందిన జమీను,

Item No. 4 (Belongs to Smt. M.Prameela & Gopal Reddy Covered under Doct. No. 7996/2021)

బాబు	స.నెం.లె	య.శెం	య.శెం
స.తరి	115-2	0-31	
స.తరి	115-2	0-42	1-23
స.తరి	115-2	0-50	

యీ విస్తీర్ణం గల జమీనుకు చెక్కుబంది.
తూర్పు : సర్వే నెంబరు 114 గల జమీను
పడమర : పెద్ద చెరువు కాలువ,
ఉత్తరం : సర్వే నెంబరు 115-1 గల జమీను,
దక్షిణం : సర్వే నెంబరు 115-3A గల జమీను.

Item No. 5 (Belongs to Smt. M.Prameela & Gopal Reddy Covered under Doct. No. 7996/2021)

బాబు	స.నెం.లె	య.శెం	
స.తరి	115-4	0-36	పూరా.

Item No. 6 (Belongs to Smt. M.Prameela & Gopal Reddy Covered under Doct. No. 7996/2021)

బాబు	స.నెం.లె	య.శెం	
స.తరి	115-5	0-33	పూరా.

Item No. 7 (Belongs to Smt. Giddi Hanumanthappa Gari Lakshmamma of Ancestral Property.)

బాబు	స.నెం.లె	య.శెం
స.తరి	115-3A	0-39

యీ విస్తీర్ణం గల జమీనుకు చెక్కుబంది.
తూర్పు : సర్వే నెంబరు 114 గల జమీను,
పడమర : పెద్ద చెరువు కాలువ మరియు సర్వే నెంబర్లు 115-3B,115-3C లో గల జమీను.
ఉత్తరం : సర్వే నెంబరు 115-2 గల జమీను,
దక్షిణం : సర్వే నెంబరు 115-3B & 115-3D లో గల జమీను.

ఇట్లు: **T.సంపత్ కుమార్,** అడ్వకేట్, # 24-3-33/9, Road No.2, పద్మావతి నగర్, మోతుకపల్లి, హిందూపురం, మొబైల్ నెంబరు. 94947 05050, 91820 32622.

ట్యాంకు శుభ్రం

స్పందనకు వందనం

రొళ్ల, న్యూస్‌టుడే: ఆర్.వడ్రహట్టి ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న తాగునీటి ట్యాంకు వద్ద 'ఈనాడు'లో వచ్చిన చిత్ర వార్తకు పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్ స్పందించి గ్రీన్ అంబాసిడర్లతో శుభ్రం చేయించి బ్లీచింగ్ వేయించారు.

సోమందేపల్లి: స్థానిక మారుతీనగర్‌లో మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని ఉప ఎంపీడీవో, ఇన్‌ఛార్జి కార్యదర్శి ప్రేమ్ కుమార్ పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సర్వేను అడ్డుకున్న రైతులు

రైతులు, భూములు కొనుగోలుదారులతో మాట్లాడుతున్న ఎస్సై రంగడుయాదవ్

పరిగి, న్యూస్‌టుడే: తమ ఆధీనంలో ఉన్న భూముల్లో గురువారం కొందరు స్థిరాస్తి వ్యాపారులు రెవెన్యూ, పోలీసు సిబ్బంది పర్యవేక్షణలో సర్వే చేసేందుకు రాగా బాధిత రైతులు అడ్డుకున్నారు. బీచిగానపల్లి పంచాయతీ పరిధిలోని సర్వేనంబరు 171-2, 172లకు సంబంధించి 38.10 ఎకరాల భూమిపై వివాదం నడుస్తోంది. తమ ఆధీనంలో ఉండి సాగు చేస్తున్న భూమిని గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేశారని శీగుపల్లి గ్రామానికి చెందిన బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. గతంలోనూ ఓసారి ఆక్రమించేందుకు స్థిరాస్తి వ్యాపారులు అనుచరులతోరాగా రైతులు ఘర్షణ పడ్డారు. గురువారం మరోసారి సర్వ హక్కులు, వన్‌బీలు ఉన్నాయంటూ పోలీసు బందోబస్తు నడుమ సర్వే చేయించేందుకు రాగా రైతులు అడ్డుకున్నారు. తమ భూములకు సంబంధిత డాక్యుమెంట్లను 30 రోజుల్లోపు రెవెన్యూ అధికారులకు అందిస్తామని, మాకు తెలియకుండా మొదటి భాగస్వామి ఆయన భూమితోపాటు, వీటినీ స్థిరాస్తి వ్యాపారులకు విక్రయించారని రైతులు ఆరోపిస్తున్నారు. గొడవలు జరగకుండా ఎస్సై రంగడుయాదవ్ రైతులు, స్థిరాస్తి వ్యారులతో చర్చించారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఇరువర్గాలకు సూచించారు.

కొత్తలైన్‌తో మెరుగైన విద్యుత్తు సరఫరా

హిందూపురం,న్యూస్‌టుడే: ఎమ్మెల్యే బాలకృష్ణ తన కోటా కింద రూ.5కోట్ల నిధులు మంజూరు చేయడంతో కొత్త విద్యుత్తు స్తంభాలు, తీగలు ఏర్పాటు చేస్తున్నామని, ఇక మెరుగైన విద్యుత్తు సరఫరా జరగనుందని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి, సింగిరెడ్డిపల్లి, మేళాపురం, కొట్నూరు, కొల్లకుంట ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుద్దీకరణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. త్వరితగతిన పూర్తి చేయాలని ఏఈలకు సూచించారు. తెదేపా నాయకులు బండారుబాలాజీ, హరీశ్‌కుమార్, నాగేంద్ర, మారుతి, నారాయణరెడ్డి, బాబు, విద్యుత్తు ఏఈలు మహేశ్‌కుమార్, లక్ష్మీకాంతరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

భూమిపూజలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ రమేశ్, హిందూ సంఘం నాయకులు

శివాజీ విగ్రహావిష్కరణకు భూమి పూజ

హిందూపురం పట్టణంలోని పెనుకొండ రోడ్ టీవీఎస్ షోరూం వద్ద నూతనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు గురువారం మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో హిందూ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు వెంకటేశ్, రమేశ్‌రెడ్డి, పార్థసారథి, బాచి, చలపతి, రాము, నట్టప్ప, రవితేజారెడ్డి, వెంకటేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇలా ఉంటే ప్రయాణం ఎలా?

కేపీ తండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల రోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభం ప్రయాణానికి ఇబ్బందిగా మారింది. సీసీరోడ్డు వేయడానికి ముందే అది అక్కడ ఉంది. గుత్తేదారు దాన్ని పక్కకు మార్పించకుండానే రోడ్డు వేయడంతో ప్రజలు ఎలా ప్రయాణించాలని వాపోతున్నారు. ఏఈ నిజాముద్దీన్‌ను వివరణ కోరగా పరిశీలించి స్తంభాన్ని వేరే చోటకు మార్చి సమస్యను పరిష్కరిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, అమరాపురం**

నీరు లేని తొట్టె నిరుపయోగం

అగళిలోని పీహెచ్‌సీ సమీపంలో పశువుల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెను నిర్మించారు. చాలా రోజుల నుంచి నీరు నింపకపోవడంతో వృథాగా మారింది. వేసవి సమీపిస్తున్న వేళ పైపులైన్ ఏర్పాటు చేసి నీరు నింపేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఎంపీడీవో గంగాధర్‌ను వివరణ కోరగా పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, అగళి**

ఒరిగిన స్తంభం.. వేలాడుతున్న తీగలు

మండలంలోని గౌరాజుపల్లి వద్ద ప్రధాన రహదారి పక్కనే 11 కేవీ విద్యుత్తు తీగల స్తంభం వాలిపోయి ప్రమాదకరంగా మారింది. అసలే పంట పొలాల మధ్య ఏర్పాటు చేసిన తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి.. ఈ విషయంపై ఏఈ శ్రీనివాసమూర్తిని వివరణ కోరగా సిబ్బంది ద్వారా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, రొద్దం**

'ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు తగదు'

మడకశిర, న్యూస్‌టుడే : ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుపై వైకాపా నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని నోరు అదుపులో పెట్టుకుని అభివృద్ధిని చూసి మాట్లాడాలని రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ నాగరాజు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప తన పదవి దగ్గర్లో ఊడిపోతుందని స్థానిక ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రజలు దీన్ని గమనిస్తున్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో అన్నింటిలో అవినీతి చేశారని ఇందుకు ఉదాహరణ నాడు నేడు పనుల్లో 80 వేల సిమెంటు బస్తాలు మాయమే నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రైతులకు ఎలాంటి అవినీతి లేకుండా విద్యుత్తు నియంత్రికలు, ముఖ్యమంత్రి సహాయనిధి, అంగన్‌వాడీ పోస్టులు, అనేక పెద్ద పెద్ద పరిశ్రమలు మంజూరు అయితే ఇది మీకు కనిపించదా అన్నారు. సమావేశంలో పీఏసీఎస్ ఛైర్మన్ నరేష్‌కన్నా తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతం.. శ్రీవారి కల్యాణోత్సవం

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పురస్కరించుకొని గురువారం ముద్దిరెడ్డిపల్లి పాతూరులో వెలసిన శ్రీరుక్మిణీపాండురంగస్వామి ఆలయంలో శ్రీవారి కల్యాణోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. చౌడేశ్వరీ కాలనీకి చెందిన మల్లికార్జున, అనూరాధ కుటుంబీకుల చేత వేదపండితుడు విజయకుమార్‌శర్మ కల్యాణోత్సవాన్ని జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై దృష్టి సారించండి : ఎస్పీ

హిందూపురం, న్యూస్‌టుడే: పట్టణంలో రాత్రిపూట గస్తీ పెంచి చోరీలకు అడ్డుకట్ట వేస్తూ, డ్రోన్ వినియోగించి అసాంఘిక శక్తుల కదలికలపై దృష్టి సారించాలని ఎస్పీ సతీశ్‌కుమార్ సూచించారు. గురువారం జిల్లా ఎస్పీ స్థానిక డీఎస్పీ మహేశ్‌తో కలిసి పట్టణ రెండో పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్‌లోని దస్త్రాలు, నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఆరా తీసి పోలీసులకు పలు సూచనలు చేశారు. ప్రధాన కూడళ్లు, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలన్నారు. గంజాయి, జూదం పై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ అబ్దుల్‌కరీం, సీసీ చిరంజీవి, ఎస్సైలు లింగన్న, నాగప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు. విధినిర్వహణలో ఆదర్శంగా నిలిచిన సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు.

పోలీసులకు సూచనలు చేస్తున్న ఎస్పీ సతీశ్‌కుమార్

చిరుత సంచారం

అగళి: మండలంలోని నరసంబూది గ్రామ శివారులో చిరుత సంచరిస్తున్నట్లు గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం ఓ రైతు పొలం వద్ద పెంపుడు కుక్కపై దాడి చేసి చంపిందని, గురువారం సాయంత్ర సమయంలో చిరుత మరోసారి కనిపించినట్లు తెలిపారు. భయంతో వ్యవసాయ పొలాలకు వెళ్లలేకపోతున్నామని, అటవీశాఖ అధికారులు స్పందించి చిరుత జాడను గుర్తించి ఇతర ప్రాంతాలకు తరలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గిరిప్రదక్షిణలో మార్పు

హిందూపురం సాంస్కృతికం : ప్రతి నెలా మూడో ఆదివారం పట్టణంలోని గుడ్డం రంగనాథస్వామి ఆలయంలో గిరిప్రదక్షిణ నిర్వహించేవారు. కొన్ని కారణాల వల్ల ఫిబ్రవరి 1న గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేంద్రుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులందరూ పాల్గొని రంగనాథుడి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

రొద్దం: చోళేమర్రి గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావులతో పాటు తెదేపా సీనియర్ నాయకులు మాధవనాయుడు, చంద్రమౌళి, రొద్దం, సింగిల్ విండో అధ్యక్షుడు వీరాంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

నారసింహ స్మరణతో ముందుకెళ్లండి

పాదయాత్రగా వెళుతున్న భక్తులు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తి నారసింహ స్మరణతో ముందుకెళితే చేరుకోవాల్సిన గమ్యాన్ని సునాయాసంగా చేరుకుంటారని పాదయాత్ర నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని నింకంపల్లికి చెందిన జయన్న ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 150 మంది భక్తులు పూజలు చేసి పాదయాత్రగా కదిరి లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి బయలుదేరి వెళ్లారు. ఈ యాత్ర రెండు రోజులు కొనసాగుతుందన్నారు.

ఖాళీ సమయం.. ఉపాధికి ఊతం

కేకుల తయారీతో నిజం చేసిన శిల్ప

హిందూపురం గ్రామీణం, సాంస్కృతికం: సమాజంలో ఎలా ఉండాలనే జ్ఞానం కోసం చదివితే చాలు.. ఇష్టమైతే ఉద్యోగం చేయడం.. లేదంటే వివాహం చేసుకొని గృహిణిగా ఉండటానికే మహిళలు ఆలోచించడం సర్వసాధారణం. ఇందుకు భిన్నంగా హిందూపురం పట్టణంలోని కె.శిల్ప ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి మార్గం ఎంచుకొని తోటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తోంది.

ఓవెన్ సాయంతో చేస్తున్న శిల్ప

అదెలాగో ఆమె మాటల్లోనే..

కర్ణాటకలోని పావగడ తాలూకా వైఎన్ హొసకోట నా స్వగ్రామం. 2006లో హిందూపురానికి చెందిన వ్యాపారి బాలాజీతో వివాహం కావడంతో ఇక్కడే స్థిరపడ్డాను. ఇంటిలో ఖాళీ సమయం వృథా అవుతుందన్న ఆలోచనతో ఏదైనా పనిచేయాలని నిర్ణయించుకున్నాను. బెంగళూరులో ఉన్న బేకింగ్ సెంటర్‌లో ఆరు నెలలు శిక్షణ తీసుకొని కేకులు తయారు చేయడం ప్రారంభించాను. మొదట్లో కొద్దిగా ఇబ్బంది ఉన్నందున ఫోన్‌లో మాట్లాడి సందేహాలను నివృత్తి చేసుకొని ఇప్పుడు అన్ని రకాల కేకులను సునాయసంగా చేయగలుగుతున్నాను. శుభకార్యాలు, జన్మదినాలు, షష్టిపూర్తి, వార్షికోత్సవాలకు ఎన్నో రకాల కేకులను వారికి నచ్చినరీతిలో తయారు చేస్తున్నాను.

ఆదాయం ఎలా ఉందంటే..

కిలో కేకు రూ.550. కావాల్సిన ముడిసరకు, ఖర్చులు పోను రూ.150 ఆదాయం వస్తోంది. ఇలా ప్రతి రోజు 20నుంచి 30 కేకులు తయారు చేస్తున్నాను. నెలకు రూ.40వేలు సంపాదిస్తున్నా. పైనాపిల్, రసమలై, కూల్, చాక్లెట్, డ్రైఫ్రూట్, కాజూ, ఘీ, పాస్టీ ఇలా వంద రకాల వరకు తయారు చేస్తున్నాను.

సందేశం: మనం ఉన్న ఇంటివద్దనే చిన్న కుటీరపరిశ్రమ ఏర్పాటుచేసుకొని జీవించగలమనే ధీమా నాలో కలిగింది. వచ్చిన అవకాశాన్ని మహిళలు వినియోగించుకొని అన్ని రంగాల్లో రాణించాలన్నదే నా ఆకాంక్ష.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

పెనుకొండ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఓటు విలువను తెలుసుకుని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వక్తలు పేర్కొన్నారు. గురువారం భాజపా శ్రేణులు పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు మైభారత్ మైఓట్ పాదయాత్ర నిర్వహించారు. భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన ఓటు అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించి మంచి పాలకులను ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐక్య రాజ్య సమితి యూత్ సమన్వయకర్త బిసాతిభరత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కుళ్లాయప్ప, నాయకులు రామకృష్ణ, మమత, బాలాజీ, అమరదేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండలో నినాదాలు చేస్తున్న భాజపా శ్రేణులు

పంచమ వర్ధంతి

కీ॥శే॥ G.N.వెంకటరాములు యాదవ్ గారు
అఖిల భారత యాదవసంఘం రాష్ట్ర కార్యదర్శి, వీవర్స్ కాలనీ, హిందూపురం.
జననం: 08-12-1967 మరణం: 30-01-2021

అంతులేని ప్రేమలను మాకు పంచి, మా ఉన్నతికై నిరంతరం శ్రమించి, మమ్ములను ఉన్నత మార్గంలో నడిపించిన మీరు మమ్ము వీడి దైవసన్నిధికి చేరి ఐదు సంవత్సరాలు గడిచినా మీ మధుర స్మృతులను మరువలేకున్నాము. సదా మీ స్మృతులతో..

భార్య: శ్రీమతి శారదమ్మ తల్లి: శ్రీమతి క్రిష్ణమ్మ
కుమారుడు: G.గణేష్‌యాదవ్ - కోడలు: వీణ
కుమార్తెలు: వరలక్ష్మి - అల్లుడు: శివకుమార్
అన్నపూర్ణ - -
మనుమరాళ్లు: దేవాన్షిక యాదవ్, అభిజ్ఞఆరాధ్య యాదవ్, జి.రుషిక యాదవ్
మరియు నారాయణప్ప కుటుంబ సభ్యులు, వీవర్స్‌కాలనీ, హిందూపురం.

G.Ganesh Yadav, Proprietor
Maruthi Layout & Developers @ Hindupur
V.V. Layout & Developers @ Gowribidanuru
Mobile: 85004 56688, 8143847899

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

విజయచౌడేశ్వరిదేవికి పుష్కర కుంభాభిషేకం

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని శివానగర్‌లో వెలసిన విజయచౌడేశ్వరిదేవికి గురువారం పుష్కర కుంభాభిషేకం నిర్వహించారు. తొగటవీర క్షత్రియుల కుల గురువు శ్రీదివ్యానందగిరి స్వామి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, తొగటవీర క్షత్రియ సంఘం నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నందవరం చౌడేశ్వరి ఆలయ కమిటీ డైరెక్టర్ యర్రజోడు లోకేష్, పట్టణాధ్యక్షుడు రాము, జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీరాములు పాల్గొన్నారు.

చిరుత సంచారంతో భయాందోళన

కదిరి గ్రామీణం: కుమ్మరవాండ్లపల్లి గ్రామ పరిధిలోని లఘువమ్మ కొండ, మిద్దివారిపల్లి అటవీ ప్రాంతాల నడుమ గురువారం స్థానికులు చిరుత పులి పాదముద్రలు గుర్తించి, అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. పాదముద్రలు పరిశీలించిన అధికారులు చిరుత పులి పిల్లలతో కలిసి సంచరిస్తున్నట్లు తెలుస్తుందన్నారు. అడవి సమీపంలోని పొలాల్లో పనులకు, పశువుల మేత కోసం గుంపులుగా, శబ్దాలు చేసుకుంటూ వెళ్లాలని సూచించారు.

సిట్ నివేదికపై వైకాపా బుకాయింపు: శ్రీరామ్

సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం, న్యూస్‌టుడే: నెయ్యి కల్తీపై సిట్ స్పష్టమైన నివేదిక ఇచ్చినా వైకాపా నాయకులు ఇంకా బుకాయిస్తున్నారని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి సరఫరా చేసిన వారిపైన, ప్రమేయం ఉన్న వారిపైనా చర్యలు తప్పవన్నారు. ధర్మవరం పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం వద్ద ఉన్న తెదేపా కార్యాలయంలో గురువారం 34 మంది లబ్ధిదారులకు రూ. 17.10 లక్షల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. వైద్య పరంగా ఎవరికీ కష్టం వచ్చినా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కాటమయ్య, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి మహేష్ చౌదరి, తెదేపా పట్టణాధ్యక్షుడు సుధాకర్, నాయకులు ఫణికుమార్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవల్లో వేగం పెంచాలి: కలెక్టర్

వేరుసెనగ పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

బత్తలపల్లి, న్యూస్‌టుడే: రెవెన్యూ సేవల్లో వేగం పెంచాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం బత్తలపల్లిలోని రెవెన్యూ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. రెవెన్యూ సేవల్లో జాప్యం జరగకుండా ప్రభుత్వం నిర్దేశించిన గడువుల్లోపు పూర్తి చేయాలని సూచించారు. తహసీల్దార్ స్వర్ణలత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆతర్వాత అప్పారాచెరువులో రైతులు వీరనారప్ప, రామకృష్ణ, నారాయణ సాగు చేసిన వేరుసెనగ పంటలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా ఇన్‌ఛార్జి వ్యవసాయ అధికారి కృష్ణయ్య, ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, ఏపీసీడ్స్ జిల్లా మేనేజర్ సుబ్బయ్య, ప్రకృతి వ్యవసాయ జిల్లా మేనేజర్ లక్ష్మానాయక్, ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్, ఏఓ ఓబిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సమన్వయ లోపం.. పాలన అస్తవ్యస్తం

మున్సిపాలిటీలో అధికారుల ఇష్టారాజ్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి మున్సిపాలిటీలో పాలన గాడి తప్పింది. అధికారుల మధ్య సమన్వయం లోపించి ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారింది. కమిషనర్ సెలవుపై వెళ్లడంతో పాలన విభాగం స్తంభించిపోయింది. కార్యాలయానికి ఎవరు, ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఖాళీ కుర్చీలను చూసి వెనక్కి వెళ్లిపోతున్నారు. ప్రధానంగా పట్టణంలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ఠ వేశాయి. ఉన్నతాధికారులు దృష్టి సారించి పాలనను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉంది.

సెలవులో కమిషనరు

మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ అందర్ని సమన్వయం చేసుకుంటూ సత్యసాయిబాబా శత జయంతి వేడుకల సమయంలో అవసరమైన ఏర్పాట్లు చేశారు. అందుకు సంబంధించి బిల్లుల మంజూరు విషయంలో అచితూచి అడుగులు వేస్తున్నారు. అయితే కమిషనర్‌కు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన డీఈ మధ్య విభేదాలు తలెత్తాయి. బిల్లుల మంజూరులో కమిషనర్ జాప్యం చేస్తున్నారని సదరు డీఈ ప్రజాప్రతినిధుల దృష్టికి పదేపదే తీసుకెళ్లారని సమాచారం. ఒత్తిళ్లు తాళలేక అనారోగ్య సమస్యలతో కమిషనర్ ఈనెల 22వ తేదీన సెలవుపై వెళ్లారు. డీఈ అన్ని తానై వ్యవహరిస్తుండటంతో ఇంజినీరింగ్, వివిధ విభాగాల అధికారులు సెలవుపై వెళ్లడానికి సిద్ధం అవుతున్నారు. ఏఈ బదిలీపై వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

మున్సిపల్ కార్యాలయంలో మధ్యాహ్నం 3.45 గంటలకు ఖాళీ కుర్చీలు

ఎక్కడి పనులు అక్కడే..

- కమిషనర్ సెలవుపై వెళ్లడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. 2011లో నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి రూ.50 లక్షలు వచ్చాయి. స్థల సేకరణ జాప్యంతో నేటికీ నిర్మాణానికి నోచుకోలేదు.
- చిత్రావతినది వద్ద భూగర్భమురుగునీటి పైపు లైన్ దెబ్బతినడంతో మురుగు నదిలో కలుస్తున్నాయి. దాన్ని పరిష్కరించే నాథుడే లేడు.
- చిత్రావతినది రహదారి పనులను గుత్తేదారులు అర్ధాంతరంగా నిలిపివేశారు.
- చాలా చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు.
- జనన, మరణ ధ్రువపత్రాలతో పాటు పలు ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు.

పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

ఆరోగ్య సమస్యలతో కమిషనరు సెలవుపై వెళ్లారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటాం. **- నాగరాజు, రీజనల్ డైరెక్టర్**

కరవు నేలపై కృష్ణమ్మ పరుగులు

తలుపుల మండలంలో గత రెండు రోజులుగా హంద్రీనీవా కాలువకు కృష్ణాజలాలు రెట్టింపుగా ప్రవహిస్తున్నాయి. దీంతో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాలువ వైపు వెళ్లే పశువుల కాపర్లు, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు. హంద్రీనీవా కాలువ నుంచి మాడికవాండ్లపల్లి, బీసీకాలనీ, కోట గ్రామాలకు ఉన్న వాగులకు చిన్నపాటి పైపును అమర్చి నీటిని వదిలారు. ఆ నీరంతా పెద్దన్నవారిపల్లి పంచాయతీలోని కొత్తచెరువుకు చేరనుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, తలుపుల**

'లడ్డూలో కల్తీనెయ్యి కలిపి కోట్లు గడించారు'

రామగిరి, న్యూస్‌టుడే: వైకాపా ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి, ఆయన గ్యాంగ్ తిరుమల లడ్డులో కల్తీనెయ్యి కలిపి రూ.కోట్లు గడించారని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మండలంలోని తిరుమల దేవర ఆలయంలో గురువారం ఆమె శుద్ధి చేసి అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆవులు లేకుండా 60 లక్షల లీటర్ల నెయ్యి ఎలా సరఫరా చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వామి వారికి ద్రోహం చేయలేదని ప్రమాణం చేయగలరా అని ఎమ్మెల్యే సవాల్ విసిరారు.

రామగిరి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

వైకాపా తీరుపై కూటమి నాయకుల నిరసన

ధర్మవరం: లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం వద్ద ఫ్లకార్డులు ప్రదర్శిస్తున్న తెదేపా శ్రేణులు

ధర్మవరం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించి మహా పాపం చేశారని తెదేపా పట్టణాధ్యక్షుడు సుధాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో నాయకులు, కార్యకర్తలు ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ వైకాపా పాలనలో కల్తీనెయ్యి జరగడం నిజమని నినాదాలు చేశారు. నాయకులు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, బీబీ, రాయపాటి శివ పాల్గొన్నారు. **ముదిగుబ్బలో** తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి మనోహర్ ఆధ్వర్యంలో శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలను పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. **కదిరిలోని** మదనపల్లి రోడ్డులో ఉన్న రామాలయాన్ని శుద్ధి చేసి, ప్రత్యేక పూజలు జరిపారు. **తలుపులలో** తెదేపా మండల కన్వీనర్ శంకర్ ఆధ్వర్యంలో, **గాండ్లపెంటలో** తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. **నంబులపూలకుంటలో** తెదేపా మండల కన్వీనర్ శ్రీరాములునాయుడు ఆధ్వర్యంలో శివాలయాన్ని శుద్ధి చేశారు.

తనకల్లు: కొక్కంటిక్రాస్‌లో శివాలయాన్ని శుద్ధి చేస్తున్న కూటమి నాయకులు

కూలేదాకా పట్టించుకోరా?

నంబులపూలకుంట మండలం మర్రికొమ్మదిన్నె-యర్రవంకలవారిపల్లి గ్రామాల మధ్య వడ్డిపల్లి నారవ సమీపంలో విద్యుత్తు స్తంభం శిథిలావస్థకు చేరింది. బలమైన గాలులు వీస్తే స్తంభం కూలిపడి ప్రమాదం జరిగే అవకాశం ఉందని మర్రికొమ్మదిన్నె గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే స్తంభాన్ని మార్చాలని కోరుతున్నారు. సమస్యను విద్యుత్తుశాఖ ఏఈ సాలెహుబాషా దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పాత స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేస్తామని చెప్పారు.

- న్యూస్‌టుడే, నంబులపూలకుంట

పైపు లీకేజీ.. నీరు వృథా

చిత్రావతి నది ఒడ్డున చిల్డ్రన్ పార్కు వద్ద తాగునీటి పైపు పగిలి నీరంతా రోడ్డుపై వృథాగా పోతోంది. గత నాలుగురోజులుగా సమస్య ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. నీరు నిల్వ చేరి చిత్రావతి కూడలి బురదగా మారి కదిరి, కొత్తచెరువు, బుక్కపట్నం వెళ్లే బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా మారింది. సమస్యను మున్సిపల్ ఏఈ స్వాతి దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులు చేయించి, నీటి వృథాను అరికడతామని చెప్పారు. **- న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం**

హోంగార్డు సస్పెన్షన్

గాండ్లపెంట, న్యూస్‌టుడే: గాండ్లపెంట మండలం కటారుపల్లిలో ఇటీవల మహిళా కూలీతో హోంగార్డు రాజు అసభ్యకరంగా ప్రవర్తించాడు. అతణ్ని పోలీసు అధికారులు హెడ్ క్వాటర్‌కు పంపారు. తాజాగా రాజును ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు ఎస్సై సుమతి తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని ఒడ్డు కిందతండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురుకులాల్లో ప్రవేశం పొందేందుకు అవసరమైన పుస్తకాలను గురువారం చాయిస్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు గంగాధర్ అందించారు. ఉపాధ్యాయులు విశ్వనాథ్, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనరుకు సమ్మె నోటీసు

కదిరి, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12 నుంచి చేపట్టే సార్వత్రిక సమ్మె కోసం మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజనేయులు మాట్లాడారు. కేంద్రం అవలంబిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా సమ్మె తలపెట్టినట్లు పేర్కొన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మధునాయక్, కార్మిక యూనియన్ నాయకులు నాగరాజు, సూరి తదితరులు పాల్గొన్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

చోదకులు జాగ్రత్తలు పాటించాలి

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా నంబులపూలకుంటలో విద్యార్థులతో కలిసి మోటారువెహికల్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో విద్యార్థులు, ఆటోరిక్షా యజమానులు, డ్రైవర్లు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలు తీసుకోకుండా వాహనాలు నడపాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. కార్యక్రమంలో నాగార్జున స్కూల్ హెచ్ఎం వెంకటరమణ పాల్గొన్నారు.

పాదయాత్రకు సంఘీభావం

నల్లమాడ, న్యూస్‌టుడే: మడకశిర మండలంలోని నీలకంఠపురం నుంచి హిందూపురం గాంధీ చౌక్ వరకు మహాత్మాగాంధీ సందేశ్ పాదయాత్రను మాజీమంత్రి రఘువీరారెడ్డి చేపట్టారు. పుట్టపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మధుసూదన్‌రెడ్డి, నల్లమాడ మండల కన్వీనర్ పఠాన్ గౌస్‌బాషా, సురేష్‌కుమార్, చంద్రకాంత్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొని సంఘాభావం తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని తంగేడుకుంట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఎస్సై మల్లికార్జున రెడ్డి చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తి యాప్ ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రతి విద్యార్థిని మొబైల్‌లో భద్రత కోసం ఈ యాప్‌ను కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం కార్పెంటర్ లక్ష్మీనారాయణ ఎస్సై చేతుల మీదుగా పదోతరగతి విద్యార్థులకు అట్టలు, పెన్నులు అందజేశారు.

డ్రోన్‌తో నిఘా

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నల్లమాడ సర్కిల్ పరిధిలోని మండలాల్లో పగలు, రాత్రి డ్రోన్ కెమెరాతో నిఘా ఉంచుతున్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం రాత్రి ఓడీసీలో డ్రోన్‌తో చుట్టుపక్కల పరిసరాలు తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: మండలంలోని మామిళ్లపల్లి బీసీ కాలనీలో తాగు నీటి పైపులైను దెబ్బతినడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. - నిరంజన్

సమాధానం: పైపులైనుకు మరమ్మతులు చేయిస్తాం. **- అరుణ్, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: పర్వతదేవరపల్లి నుంచి మామిళ్లపల్లి వరకు వ్యాపించి ఉన్న పీపీబీఆర్ కుడి కాల్వలో ముళ్లకంపలు పెరిగిపోయి కళావిహీనంగా మారింది. **- నారాయణస్వామి, ముక్తాపురం**

సమాధానం: వీబీ జీ రామ్‌జీ పథకం ద్వారా తొలగిస్తాం. **- వెంకటేష్ నాయక్, ఏపీఓ**

– న్యూస్‌టుడే, కనగానపల్లి

సమస్య: కదిరప్పపల్లి, బండమీదపల్లి గ్రామాలకు వెళ్లేందుకు మట్టి రోడ్డు కావడంతో గుంతలుపడి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- రామచంద్ర, గంగాద్రి, ఆదినారాయణ,**

సమాధానం: తారురోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. **- పీఆర్ ఏఈ నాగరాజు**

– న్యూస్‌టుడే, కొత్తచెరువు

గోతుల దారికి మరమ్మతులు చేయరా?

సర్వసభ్య సమావేశంలో సభ్యుల ధ్వజం

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: అడుగుకో గుంత పడిన మండల కేంద్రంలోని కదిరి-హిందూపురం ప్రధాన రహదారికి మరమ్మతులు ఎప్పుడు చేస్తారంటూ వెంకటాపురం ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులు ధ్వజమెత్తారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పర్వీన్‌భాను అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పురోభివృద్ధి గురించి వివరిస్తుండగా ఎంపీటీసీ శ్రీనివాసులు కల్పించుకొని మాట్లాడారు. మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై అధిక సంఖ్యలో సిమెంట్ లారీలు, బెంగళూరుకు బస్సులు వెళుతున్నాయి. రోడ్డంతా గోతులతో నిండిపోయింది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ ఆయన నిస్సహాయత వ్యక్తం చేశారు. రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులను కోరారు. ఉపాధిహామీ పథకం పేరు మార్చడం పట్ల చింతమానుపల్లి సర్పంచి జగన్‌మోహన్‌చౌదరి ఖండించారు. దీనిపై జోక్యం చేసుకుని వెంకటాపురం సర్పంచి శంకర్‌రెడ్డి పేరును మారిస్తే ఏముందంటూ పేర్కొనడంతో ఒకరినొకరు వాగ్వాదం చేసుకున్నారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఎంపీడీఓ శివరామప్రసాద్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ అంజినప్ప, వైస్ ఎంపీపీ లక్ష్మిదేవి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

కష్టపడ్డారు.. గ్రూప్-2లో మెరిశారు

వారంతా ప్రభుత్వ కొలువే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎన్ని కష్టాలు ఎదురైన బాగా చదివారు. గ్రూప్-2 ఫలితాల్లో ఉద్యోగాలు సాధించి కన్నోళ్ల కలలను సాకారం చేసిన యువత గురించి కథనం.

అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా..

శ్రీనివాస్‌రెడ్డి

నంబులపూలకుంట మండలం రెడ్డివారిపల్లికి చెందిన రుతుపూర్ణారెడ్డి, లావణ్య దంపతుల కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి గ్రూప్-2 ఫలితాల్లో అమరావతిలోని సెక్రటేరియట్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఇంజినీరింగ్ చదివిన శ్రీనివాస్‌రెడ్డి 2019లో పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం యూపీఎస్సీ సివిల్స్‌కు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. **- న్యూస్‌టుడే, నంబులపూలకుంట**

ఎక్సైజ్ ఎస్సైగా రైతు కూలీ బిడ్డ



ఆంజనేయులు

గాండ్లపెంట మండల పరిధిలోని కురమామిడికి చెందిన రైతు కూలీ యల్లటూరి నరసమ్మ, శంకర్‌ల కుమారుడు ఆంజనేయులు ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యారు. డిగ్రీ పూర్తి చేసిన ఈ యువకుడు మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాడు. తల్లిదండ్రులు కూలీ పనులు చేస్తూ చదివించారని, వారి కష్టాన్ని గుర్తించి కష్టపడి చదివి ఉద్యోగం పొందినట్లు తెలిపారు. **- న్యూస్‌టుడే, గాండ్లపెంట**

కానిస్టేబుల్ శిక్షణలో ఉండగానే..

శ్రీనాథ్

తనకల్లు మండలం మించలవారికోట గ్రామానికి చెందిన ఎస్. రమణ, రామాంజులమ్మ దంపతుల కుమారుడు శ్రీనాథ్ ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఆ దంపతులు నాలుగెకరాల్లో వ్యవసాయం చేస్తూ ఇద్దరు పిల్లలను చదివించారు. కుమార్తెకు పెళ్లి చేసి, ఆర్థిక సమస్యలతో బెంగళూరుకు వలసవెళ్లారు. తల్లిదండ్రుల కష్టాన్ని చూసి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని నిర్ణయించుకున్నట్లు శ్రీనాథ్ చెప్పారు. రెండు సార్లు గ్రూప్-1 ప్రిలిమ్స్, సచివాలయ ఉద్యోగం చేజారినా నిరాశ పడలేదు. గతేడాది కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో శిక్షణలో ఉండగానే ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికకావడం విశేషం.

జిమ్ నిర్వాహకుడిపై కేసు నమోదు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరికి చెందిన వివాహితకు సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర మెసేజ్‌లు పంపిన జిమ్ నిర్వాహకుడు రమేశ్‌నాయక్‌పై కదిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం జిమ్‌లో ఉన్న రమేశ్‌నాయక్‌ను సదరు వివాహిత భర్తతోపాటు కుటుంబసభ్యులు చితకబాది పోలీసులకు అప్పగించారు. పోలీసుల వివరాల మేరకు.. కదిరిలో నివాసం ఉంటున్న ఏపీఎస్పీ కానిస్టేబుల్ భార్య ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలకు రమేశ్‌నాయక్ అశ్లీల ఫొటోలు, అసభ్యకర మెసేజ్‌లు పంపాడు. ఇలాంటి పంపవద్దని ఆమె హెచ్చరించినా అతనిలో మార్పు రాలేదు. విషయాన్ని భర్త దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై జిమ్ నిర్వాహకుడిని నిలదీయగా. . తాను ఇలాగే చేస్తానని, చేతనైనది చేసుకోవాలని చెప్పడంతో చితకబాది పోలీసులకు అప్పగించారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై బాబ్జాన్ తెలిపారు.

బంగారు గొలుసుతో ఉడాయిస్తుండగా అదుపులోకి..

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బకి చెందిన తాయారమ్మ అనే వృద్ధురాలు గురువారం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన అరుణ అనే మహిళ బంగారు గొలుసు లాక్కెళ్లింది. ఇది వరకు అరుణ వృద్ధురాలి ఇంట్లో పని చేసేది. గొలుసు లాక్కెళ్లడంతో స్థానికులు గమనించి అదుపులోకి తీసుకున్నారు. బంగారు గొలుసును తాయారమ్మకు అప్పగించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివరాముడు తెలిపారు.

ఘనంగా వాసవీమాత విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవం

అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తున్న ఆర్యవైశ్యులు

తాడిమర్రి, న్యూస్‌టుడే: తాడిమర్రిలో కన్యకాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ దినోత్సవం ఘనంగా జరిగింది. గురువారం వాసవీ సత్రంలోని అమ్మవారి మూలవిరాట్టును పురోహితులు ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. మహా కుంభాభిషేకం, మహా రుద్రయాగం చేసి పవిత్ర గంగాజలంతో అభిషేకించారు. అంతకు ముందు అమ్మవారిని ప్రత్యేక పల్లకీలో ఊరేగించారు.

శివారు.. సమస్యలతో బేజారు

కాలనీల్లో చెత్త సేకరణ, మురుగు తొలగింపుపై నిర్లక్ష్యం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేగంగా విస్తరిస్తున్న పట్టణాల్లో ధర్మవరం ఒకటి. పట్టణంలో రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో చాలామంది శివారు ప్రాంతాల్లో మంచి వాతావరణం ఉంటుందని నివాసం ఉండటానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలోనే ఇళ్లు నిర్మించుకొని ఉంటున్నారు. కాని మౌలిక వసతులు కల్పించడంలో మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పన్నులు వసూలు చేస్తున్నా.. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని శివారు కాలనీల ప్రజలు వాపోతున్నారు.

- ప్రతిరోజూ చెత్త సేకరణ జరగడం లేదు. అధికారులకు ఫిర్యాదు చేస్తే అప్పుడు వచ్చి చెత్తను డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారు. కాలువలు నిండి మురుగు రోడ్డుపైకొస్తుంది. దీంతో భరించలేని దుర్వాసన వస్తుంది.

రేగాటిపల్లి రోడ్డులో పేరుకున్న చెత్తచెదారం

- కొన్ని కాలనీల్లో పగలు దీపాలు వెలుగుతుంటే.. మరికొన్నిచోట్ల రాత్రిపూట వెలగడం లేదు. ప్రజలు చీకట్లోనే రాకపోకలు సాగిస్తున్నారు.
- తాగునీటి సమస్య వేధిస్తోంది. వారానికి మూడుసార్లు నీరు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. శుద్ధజలాన్ని కొనుగోలు చేస్తున్నామని వారు చెబుతున్నారు.
- శివారు ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారిస్తామని, ప్రజలకు వసతులు కల్పిస్తామని మున్సిపల్ కమిషనరు వెంకటరమణయ్య తెలిపారు.

పీఆర్సీ, ఆర్థిక డిమాండ్లు పరిష్కరించాలి

నిరసన తెలుపుతున్న యూటీఎఫ్ నాయకులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగుల పీఆర్సీ, ఇతర ఆర్థిక డిమాండ్ల పరిష్కారానికే ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణనాయక్ తెలిపారు. పీఆర్సీ కమిటీని వెంటనే నియమించి, ఇతర ఆర్థిక డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం యూటీఎఫ్ నాయకులు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఫిబ్రవరి 17న చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని తెలిపారు.

పురస్కార గ్రహీతలకు సన్మానం

నల్లచెరువు, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎంఈవో తిరుపాల్ నాయక్, ఎంఐఎస్ ఖాదర్‌వలిని ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవం రోజు కలెక్టర్ చేతుల మీదుగా వీరు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో-2 చెన్నకేశవకుమార్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలను ఉపాధ్యాయులు సన్మానించారు. ఉబిచెర్ల ఉన్నత పాఠశాల హెచ్ఎం శోభారాణి, కేజీబీవీ ఎస్‌వో శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రూప్-2 విజేతకు..

నల్లమాడ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వేళ్లమద్ది పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న నారాయణనాయక్ గ్రూప్-2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగం సాధించారు. ఆయన్ను గురువారం ఎంపీడీఓ జి. శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది, తెదేపా నాయకులు శాలువా, పూలమాలతో సన్మానించారు.

ఏడీసీలకు పదోన్నతులు హర్షణీయం

పదోన్నతి ఉద్యోగులను సన్మానిస్తున్న నాయకులు

కదిరి, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఇద్దరు ఏడీసీలకు పదోన్నతులు లభించటంపై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సహాయ డిపో క్లర్క్‌లుగా పని చేసిన శ్రీనివాసులుకు, గోపాల్ నాయక్‌కు ట్రాఫిక్ సూపర్‌వైజర్ గ్రేడ్-3లుగా పదోన్నతులు కల్పించినట్లు పేర్కొన్నారు. వారికి డిపో ఆవరణలో గురువారం ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిపారు. గోపాల్‌నాయక్‌కు కదిరి, శ్రీనివాసులుకు పుట్టపర్తికి పదోన్నతి ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎన్వీరమణ, రామకృష్ణ, భైరిశెట్టి, రహిమాన్, నాగప్ప, రహంతుల్లా, గంగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవీంద్ర, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు శ్రీకాకుళం

శుక్రవారం జనవరి 30, 2026

బృందావనమాలికి నీరాజనం

శాలిహుండంలో వైభవంగా చక్రతీర్థ స్నానఘట్టం

శ్వేతగిరిపై జనసందోహం

కిటకిటలాడుతున్న నదీ తీరం

ఉత్సవమూర్తులకు చక్రస్నానానికి తీసుకొస్తున్న అర్చకులు



ప్రత్యేక అలంకరణలో వేణుగోపాలస్వామి

శాలిహుండం పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. వంశధార నదీ తీరం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది. గార మండలంలోని శ్వేతగిరిపై వెలసిన కాళీయమర్దన వేణుగోపాలస్వామి తిరుకల్యాణ మహోత్సవంలో భాగంగా గురువారం జరిగిన చక్రతీర్థ స్నాన ఘట్టాన్ని చూసి తరించేందుకు భక్తజనం పోటెత్తారు. ఉదయం రుక్మిణీసత్యభామ సమేత వేణుగోపాలస్వామి, లక్ష్మీనృసింహస్వామి ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగింపుగా తీసుకొచ్చి నదిలో చక్రతీర్థస్నానం నిర్వహించారు. కొండపైకి వెళ్లే మెట్ల మార్గం, వీరవసంతేశ్వర స్వామి ఆలయానికి వెళ్లేదారి, ఘాట్ రోడ్డు కిటకిటలాడాయి. ఆలయ ధర్మకర్త సుగ్గు మధురెడ్డి ఆధ్వర్యంలో అర్చకుడు మహేంద్రాడ వేణుగోపాలాచార్యులు నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేశారు. వాహనాల రాకపోకలకు స్వల్ప అంతరాయం కలిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టారు. - న్యూస్‌టుడే, గార

వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పిస్తున్నాం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వ సేవల్ని మరింత పారదర్శకంగా ప్రజలకు అందించడమే లక్ష్యంగా జిల్లాలో వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. అమరావతి నుంచి గురువారం కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ దూరదృశ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రాధాన్యాంశాలు వివరించారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేస్తున్నామని తెలిపారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్వో లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో... నేడు జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం జూనియర్ కళాశాలల విద్యార్థులకు జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలు జరగనున్నాయి. శ్రీకాకుళం నగరంలోని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. శ్రీకాకుళం, ఆమదాలవలస, పలాస, టెక్కలి, పాతపట్నం పట్టణాల్లోని 14 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో నాలుగు నెలల పాటు కళాశాల స్థాయిలో పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది బహుమతులు అందుకుని.. జిల్లా స్థాయికి 168 మంది ఎంపికయ్యారు. వారంతా ఉదయం 9 గంటలకు కేంద్రానికి చేరుకోవాలి. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: డా. బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల పరిధిలోని దుప్పలవలస(బాలురు), ఎచ్చెర్ల(బాలికలు), కొల్లివలస గురుకుల పాఠశాల/కళాశాలల్లో ఐదు, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రధానాచార్యులు బి.చిట్టిరాజు, పద్మజలు గురువారం ప్రకటనలో తెలిపారు. ఆరు నుంచి పదో తరగతి వరకు ఉన్న ఖాళీలకు సైతం దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 19వ తేదీ లోగా http//apbragcet.apcfss.in వెబ్‌సైట్‌లో సమర్పించాలన్నారు. అదనపు వివరాలకు 70139 51516, 89772 92521 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

కరుణించారు.. నిధులు కురిపించారు..!

– ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం, న్యూస్‌టుడే, హిరమండలం

ఎట్టకేలకు గొట్టా బ్యారేజీ పనులకు మోక్షం లభించింది. యాప్రాన్ దెబ్బతిని.. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని బ్యారేజీ పరిస్థితిపై 'ఈనాడు'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. వాటిపై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించారు. అత్యవసర పనుల నిమిత్తం రూ.16.49 కోట్లు మంజూరు చేయించారు. దీంతో వంశధార కుడి, ఎడమ ప్రధాన కాలువల ద్వారా 2.11 లక్షల ఎకరాల ఆయకట్టుకు మేలు జరగనుంది.

దెబ్బతిన్న యాప్రాన్

గొట్టా బ్యారేజీ పనులకు రూ.16 కోట్లు మంజూరు

బ్యారేజీ నిర్మించి 49 ఏళ్లు పూర్తయినా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో మరమ్మతులకు నోచుకోలేదు. ఫలితంగా ఎడమ ప్రధాన కాలువ ద్వారా 398 గ్రామాల్లోని 1.48 లక్షల ఎకరాల ఆయకట్టు, కుడి ప్రధాన కాలువ ద్వారా 165 గ్రామాల్లోని 63,276 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి కష్టాలు తప్పట్లేదు. వైకాపా హయాంలో కనీసం తట్టెడు మట్టి కూడా తీయకపోవడంతో రైతులతో పాటు వరదల సమయంలో తీర ప్రాంత వాసుల్లో ఆందోళన నెలకొంది.

చేయాల్సిన పనులివే..

- దెబ్బతిన్న యాప్రాన్ రాళ్ల తొలగింపు.
- బలంగా ఉండేలా కాంక్రీటు యాప్రాన్ నిర్మాణం.
- కోతకు గురైన కుడి ప్రధాన కాలువ గట్టు వద్ద సీసీ లైనింగ్ పనులు.
- బ్యారేజీ గేట్ల వద్ద పూడిక తీత, పెయింటింగ్స్, ఇతర మరమ్మతులు.

త్వరలోనే ప్రారంభిస్తాం..

గొట్టా బ్యారేజీ పనుల విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. నిధులు మంజూరు కావడంతో త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. త్వరితగతిన పూర్తి చేసి నిర్వీర్యమైన సాగునీటి వ్యవస్థకు ఊపిరి పోస్తాం. రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటాం.

– కె.అచ్చెన్నాయుడు, రాష్ట్ర మంత్రి

నరకం చూపింది నకిలీ పాసులే..!

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే నేరవార్తావిభాగం

ఇసుకేస్తే రాలనంత జనం.. క్యూలైన్లన్నీ కిటకిటలాడుతున్నాయి.. వీవీఐపీ, దాతల క్యూలైన్లలోనూ విపరీతమైన రద్దీ నెలకొంది. రథసప్తమి రోజున అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయం వద్ద పరిస్థితి ఇది. పోలీసులు అడ్డుకుంటే ఎవరికివారు పాసులు చూపిస్తున్నారు. సమయం గడిచే కొద్దీ జనాల తాకిడి పెరిగిపోవడంతో జిల్లా ఉన్నతాధికారులకు ఏం చేయాలో తోచలేదు. ఒకానొక దశలో తొక్కిసలాటకు దారితీస్తుందేమోనని పాసుల్ని రద్దు చేస్తూ.. దర్శనాలకు రావొద్దని ప్రకటనలు జారీ చేశారు. ఇలాంటి పరిస్థితి రావడానికి కారణం నకిలీ పాసులేనని పోలీసు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ముద్రించిన నకిలీ వీవీఐపీ పాసు

★ కేటుగాళ్లు వీవీఐపీ, దాతలు, వీఐపీ ఇలా అన్ని రకాల పాసులను 25 వేల వరకు ముద్రించారని సమాచారం.

★ అసలు పాసులను విజయవాడలో ముద్రిస్తే.. నకిలీవి శ్రీకాకుళం నగరంలోని ప్రింటింగ్ ప్రెస్‌ల్లోనే ముద్రించినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.

★ రథసప్తమి వేడుకలకు అధికారికంగా వీవీఐపీ 2,600, దాతలు 4,100. అరసవల్లి స్థానికులకు ఉచితంగా 4 వేలు, రూ.300(వీఐపీ) 13 వేల పాసులు ముద్రించారు. వీఐపీ పాసుల్లో 6,600 అమ్ముడుపోయాయి. ఈ లెక్కన 17,300 పాసులు బయటకు వెళ్లాయి.

బాధ్యుల వివరాల సేకరణ..

దొడ్డిదారిన వేల సంఖ్యలో ముద్రణ

పోలీసుల అదుపులో అనుమానితులు

నకిలీ పాసుల వ్యవహారంలో మూడు జిరాక్స్ దుకాణాల యాజమానులు, కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు తదితరులు మొత్తం 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అనుమానితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. ముద్రణ నుంచి పంపిణీ వరకు బాధ్యులైన వారందరి వివరాలు సేకరిస్తున్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

అంచనాకు మించి రాక..

గతేడాది కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది మృత్యువాత పడ్డారు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకొని రథసప్తమి వేడుకలకు 6 క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. ఊహించినట్లుగానే 2.20 లక్షల మందికిపైగా భక్తులు వచ్చారు. ఉచిత దర్శనం క్యూలైన్ సాఫీగానే సాగింది. దాతలు, వీవీఐపీ, వీఐపీ పాసులతో అంచనా కంటే ఎక్కువ మంది క్యూ లైన్లలో తరలి వచ్చారు. ఒకానొక దశలో కొన్ని క్యూలైన్లలో తోపులాటలు, స్వల్ప తొక్కిసలాటలు జరిగాయి. అవాంఛనీయ ఘటనలు ఏమైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

వెలుగులోకి లొసుగు..

శ్రీకాకుళం నగరంలోని కోడిరామ్మూర్తి మైదానంలో ఈ నెల 24న సాయంత్రం ఏర్పాటు చేసిన తమన్ సంగీత విభావరి కార్యక్రమానికి 450 వీవీఐపీ పాసులు ముద్రించి 500 కుర్చీలు వేశారు. 1,000 మందికిపైగా వీవీఐపీ పాసులతో వచ్చారు. చేసేదేమీ లేక వీవీఐపీ పాసులున్నవారిని వీఐపీ క్యూలైన్లలోకి పంపించారు. ఇన్ని పాసులు ఇవ్వకుండా ఎలా వచ్చారని అధికారులు తనిఖీ చేస్తే నకిలీ పాసుల లొసుగు వెలుగు చూసింది. దీనిపైనా పోలీసులు దృష్టి సారించారు.

ఆరగించవయ్యా..

సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్ర గ్రామంలో భీష్మఏకాదశి వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పరవస్తు అయ్యవారి సన్నిధిలో వెలిసిన లక్ష్మీనృసింహస్వామిని దర్శనానికి ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల పరిధిలోని భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈసందర్భంగా స్వామికి ప్రీతిపాత్రమైన అరటిగెలలను నైవేద్యంగా చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. దాదాపు 8 వేల అరటిగెలలు పచ్చనిపందిరిలా ఉండటంతో ఆకర్షణగా నిలిచింది. టెక్కలి గ్రామీణ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, నౌపడా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. – న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

మార్కెట్ విలువ మారనుంది..!

– న్యూస్‌టుడే, పాత బస్టాండ్

కూటమి ప్రభుత్వం భూముల మార్కెట్ విలువల పెంపునకు సంబంధించి కసరత్తు పూర్తి చేసింది. జిల్లావ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. గత ప్రభుత్వం మార్కెట్ విలువల సవరణ ఇష్టారాజ్యంగా చేపట్టడంతో క్రయవిక్రయాలు మందగించాయి. దీంతో గతేడాది అస్తవ్యస్తంగా ఉన్న ధరలను స్వల్పంగా సవరించారు. ఈ ఏడాది అధికారులు నిశితంగా పరిశీలించి ప్రాంతాలవారీగా ప్రతిపాదనలు రూపొందించారు. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని భూములకు విలువ కాస్త పెరిగింది.

★ ఆమదాలవలస పట్టణంలోని పలు ప్రాంతాల్లో చదరపు గజం విలువ రూ.500 పెరిగింది. వాణిజ్య ప్రాంతాల్లో రూ.100 నుంచి రూ.1,000 వరకు, వ్యవసాయ, సర్వే నంబరు భూముల విలువ గరిష్ఠంగా రూ.5 లక్షల వరకు పెరగనుంది.

1 నుంచి అమల్లోకి భూముల కొత్త ధరలు

★ శ్రీకాకుళం నగరంలోని కొత్తపేట, కలెక్టరేట్ రోడ్డు, మిల్లు కూడలి నుంచి వాంబేకాలనీకి వెళ్లే దారిలో మాత్రం ఎలాంటి మార్పులు జరగలేదు. కాకివీధి పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం మార్కెట్ విలువపై 25 శాతం పెరిగింది. ఆమదాలవలస, గార, సుడా పరిధిలో కొన్ని చోట్ల 4 నుంచి 13 శాతం పెంచారు. నగరంలోని వాణిజ్య ప్రాంతాల్లో 6 నుంచి 13 శాతం మేర ధరలు పెరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో పెరుగుదల లేదు. సర్వే నంబర్ల వారీగా రహదారులు, లేఅవుట్లకు అనుకూలంగా డిమాండ్ ఉండే వాటి విలువలో రూ.2 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు పెంచారు.

★ పలాస-కాశీబుగ్గ పట్టణ పరిధిలో మార్కెట్ విలువ 25 శాతం పెంచారు. ఇక్కడ చదరపు అడుగు గతంలో రూ.1,560 ఉంటే.. ప్రస్తుత రేటు రూ.2,500గా నిర్ణయించారు.

★ కోటబొమ్మాళిలోని సర్వే నంబరు భూముల విలువల్లో 33 శాతం, మందస, నరసన్నపేట, పాతపట్నం, రణస్థలం పరిధిలో సరాసరి 10 శాతం, హిరమండలం, ఇచ్ఛాపురంతో పాటు వివిధ ప్రాంతాల్లో సర్వే నంబర్లవారీగా విలువల్లో రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు పెంచారు.

అభ్యంతరాల స్వీకరణకు సమయమేది?

ఈ నెల 23 నాటికి విలువల సవరణల పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. అనంతరం జిల్లా కమిటీ అనుమతులతో 25 నుంచి అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించాల్సి ఉన్నా జరగలేదు. 28 వరకు మారిన ధరల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచకపోవడంతో రెండు రోజులు మాత్రమే అందుబాటులో ఉంచినట్లయింది. ప్రస్తుతానికి ఆమదాలవలస, టెక్కలి, శ్రీకాకుళం నుంచి 6 అభ్యంతరాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అభ్యంతరాల్లో అవకాశమున్న వాటిని 30న మళ్లీ సవరించి.. ఈ నెల 31న జేసీ ఆధ్వర్యంలో కమిటీ ద్వారా తుది ఆమోదానికి ప్రభుత్వానికి పంపిస్తారు.

ఇదేం చౌర్యం..!

వంశధార ఆయకట్టు పరిధిలో బీడుగా మారిన భూములకు ప్రత్యామ్నాయ మార్గంగా ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరందిస్తున్నారు. కొంతమంది రైతుల అనాలోచిత నిర్ణయాలతో పూర్తిస్థాయిలో నీరెళ్లని పరిస్థితి. ఇందుకు ఉదాహరణ టెక్కలి మండలం పోలవరం ఎత్తిపోతల పథకం వద్ద పైపులైన్లకు లీకులే.. ఇలా వదిలేసి పక్కనే పొలాలకు కొందరు నీరు మళ్లిస్తున్నారు. ఫలితంగా దాదాపు 300 ఎకరాలకు నీరు వెళ్లడం లేదు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిత్యం ఇలానే జరుగుతోందని బాధిత రైతులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, టెక్కలి

పాఠాలు వినాలంటే.. పాట్లు పడాల్సిందే..!

ఆర్టీసీ అధికారులు మాటలకే పరిమితం అవుతున్నారు తప్ప విద్యార్థుల అవస్థలు మాత్రం తీర్చలేకపోతున్నారు. పొందూరు నుంచి రాజాం వెళ్లే దారిలో విద్యార్థులకు ప్రమాదకర ప్రయాణం నిత్య కృత్యమైపోయింది.. కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే వారు ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నారు. రద్దీకి అనుగుణంగా ఆ సమయంలో బస్సులు లేకపోవడమే ఇందుకు కారణం.. గత నెలలో ఓ వ్యక్తి ఫుట్‌పాత్‌పై కాలుజారి ఓ విద్యార్థి గాయపడ్డాడు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

నిలువెత్తు దోపిడీ..

అక్రమార్కులు బరితెగింపునకు నిదర్శనం ఈ చిత్రం.. సారవకోట మండలం బైదలాపురం వద్ద వంశధార కాలువ గట్టు ఆనుకుని మట్టిని యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. చివరికి విద్యుత్తు స్తంభాలు, చెట్లున్నా వదల్లేదు.. వందలకొద్దీ ట్రాక్టర్లలో తరలించుకుపోతున్నారు. సారవకోట, జలుమూరు మండలాల పరిధిలో ఈ దందా కొనసాగుతోంది. దీంతో కాలువ గట్లు బలహీనమై ఆందోళనకరంగా మారాయి. విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. అధికార యంత్రాంగం పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొంది.

– న్యూస్‌టుడే, సారవకోట

మాట్లాడుతున్న ఎంఎస్ఎంఈ పీడీ సన్యాసిరావు

పరిశ్రమల అభివృద్ధే లక్ష్యం

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి అందిస్తున్న తోడ్పాటును అందిపుచ్చుకోవాలని ఎంఎస్ఎంఈ ప్రాజెక్టు డైరెక్టర్ సన్యాసిరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా మహిళా సమాఖ్య భవనంలో గురువారం జాతీయ పరిశోధన, అభివృద్ధి కార్పొరేషన్ (ఎన్ఆర్‌డీసీ), ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ అభివృద్ధి కార్పొరేషన్ సంయుక్తంగా కార్యశాల నిర్వహించారు. ఎంఎస్ఎంఈ స్టార్టప్, బిడ్డింగ్, ఎంటర్‌ప్రెన్యూర్, ప్రమోటింగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై ఔత్సాహికులకు అవగాహన కల్పించారు. ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్‌పై ఇన్నోవేషన్ ప్రోగ్రాం ద్వారా వివరించారు. డీఎం అండ్ హెడ్ డా.భవ్య ముఖర్జీ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను పారిశ్రామికవేత్తలు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఎన్ఆర్‌డీసీ డిప్యూటీ మేనేజరు ప్రీతినిహారిక ప్రారంభోపన్యాసం చేశారు. ఏడీ పీవీ రఘునాథ్, రవికుమార్ (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్), మత్స్య శాఖ ఏడీ సత్యనారాయణ, సెంట్రల్ బ్యాంకు మేనేజర్ బిశ్వాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి ఎన్.మోహన్ తదితరులు పాల్గొన్నారు. 175 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు.

ఆక్రమణల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

వజ్రపుకొత్తూరు మండలం తోటపల్లి సమీపంలో బెండి కొండను ఆనుకుని సర్వే నం. 241, 242లో ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయి. కొంతమంది సుమారు 100 ఎకరాలు ఆక్రమించుకొని జీడి తోటలు సాగుచేసుకుంటున్నారు. దీనిపై ఈనెల 21న 'కప్పేస్తున్నారంటే.. కొప్పిపుచ్చుతారేం..!' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి రెవెన్యూ యంత్రాంగం స్పందించింది. ఈ మేరకు తహసీల్దార్ సీతారామయ్యతో కలిసి పలాస ఆర్డీవో వెంకటేశ్ గురువారం ఆక్రమించిన భూములు పరిశీలించారు. దస్త్రాలు తనిఖీ చేసి ఆక్రమిత భూములను గుర్తించి వాటిని తొలగించారు. ఇక్కడ ఎలాంటి భూ పట్టాలు మంజూరు చేయలేదన్నారు. ఆయా భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక నిఘా పెడతామని, ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఆర్డీవో హెచ్చరించారు. ఇన్‌ఛార్జి ఉప తహసీల్దార్ శ్రావణ్, ఆర్ఐ మనోహర్, వీఆర్వోలు, సర్వేయర్ బృందం పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

పెద్దబొడ్డపాడు పంచాయతీ పరిధిలో ఆక్రమణ భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో వెంకటేశ్, తహసీల్దారు సీతారామయ్య

ప్రగతి బాటలో పారిశ్రామిక వాడలు..!

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

జిల్లాలో పారిశ్రామిక ప్రగతి సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామికవాడ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా జిల్లాలో ప్రస్తుతం మూడు చోట్ల పనులు చురుగ్గా జరుగుతున్నాయి. వైకాపా హయాంలో పారిశ్రామికవాడలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించినా ముందుకు సాగలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రత్యేక దృష్టి సారించడంతో ప్రస్తుతం భూ సేకరణ, రహదారుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన తదితర పనులు మొదలయ్యాయి.



పలాస మండలం రామకృష్ణాపురం సమీపంలో రహదారి నిర్మాణం

మూడు చోట్ల చురుగ్గా నిర్మాణాలు

★ పలాస నియోజకవర్గం పరిధి రామకృష్ణాపురం సమీపంలో 60 ఎకరాలు భూసేకరణ చేయగా, మొదటి విడతలో 20 ఎకరాల్లో రహదారుల పనులు జరుగుతున్నాయి.

★ శ్రీకాకుళం నగర సమీపంలోని పాత్రునివలసలో 60 సెంట్లలో భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆ భవనంలో ఒక్కొక్కరికి 1000 చదరపు గజాలు కేటాయించనున్నారు.

★ జిల్లాలో పారిశ్రామికవాడలు ఏర్పాటుకు సంబంధించి 6 నెలల కిందట పలు చోట్ల పనులు ప్రారంభించారు.

★ పాతపట్నం నియోజకవర్గ పరిధి మెళియాపుట్టిలో 15 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామికవాడకు సంబంధించి స్థలాల మంజూరు ప్రక్రియ నడుస్తోంది.

★ పలాస ప్రాంతంలో ఇప్పటికే ఉన్న పారిశ్రామికవాడలో ఎక్కువ శాతం జీడి పప్పు కర్మాగారాలే ఉన్నాయి. నూతన పారిశ్రామికవాడలు ఏర్పాటైతే మరింత మంది వ్యాపారపరంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని ఏపీఐఐసీ, ఐలా(ఇండస్ట్రియల్ లోకల్ ఏరియా అథారిటీ) కమిషనర్ జయచంద్ర తెలిపారు.

(c) eenadu

భక్తుల మనోభావాలు దెబ్బతీశారు

కరపత్రాన్ని చూపుతున్న ఎమ్మెల్యే శంకర్, మొదలవలస రమేష్, నాయకులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదాల్లో కల్తీ నెయ్యి కలపడం వాస్తవమని సిట్ తుది ఛార్జిషీట్‌లో పేర్కొనడంతో వారు చేసిన ఘోర తప్పిదాలు వెలుగులోకి వచ్చాయని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు మొదలవలస రమేష్ తెలిపారు. శ్రీకాకుళం నగర పరిధి విశాఖ ఏ కాలనీలోని నియోజకవర్గ కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. 'తితిదే మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఆయన పీఏ అవినీతికి పాల్పడి రూ.వందల కోట్లు కాజేశారు. కల్తీ నెయ్యి సరఫరా చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీసి వారు అనారోగ్యానికి గురయ్యేలా వ్యవహరించారు. ఇప్పటికైనా వారందరూ చేసిన తప్పు అంగీకరించి మన్నించాలని దేవుణ్ని వేడుకోవాలి. అస్తవ్యస్త నిర్ణయాలతో దేవాలయాల ప్రతిష్ఠను మంటగలిపారు' అని వ్యాఖ్యానించారు. అనంతరం 'మహా పాపం నిజం' పేరిట రూపొందించిన కరపత్రాలను పలువురు నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

తాకిడి పెరగడంతో పాసులు రద్దు చేశాం..

రథసప్తమి నాడు ఆదిత్యాలయానికి భక్తుల తాకిడి పెరగడంతో చివరి నిమిషంలో అన్ని రకాల పాసులు రద్దు చేశామని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. టికెట్లు తీసుకున్న వారిని ఆయా క్యూలైన్లలో పంపలేకపోయినందుకు క్షమించాలని కోరారు. తొక్కిసలాట జరగకుండా చూసే క్రమంలో అత్యవసరంగా నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ఎక్కువ మంది రాకను జీర్ణించుకోలేక కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని.. ప్రజలకు వాస్తవాలు తెలుసన్నారు. తెదేపా నగర అధ్యక్షుడు పాండ్రంకి శంకర్, ఏపీ విద్య, సంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పీఎం జె బాబు, ఆ పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు మాధవి, నాయకులు టి.వెంకన్నయాదవ్, అంధవరపు ప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

WANTED
1) PRO & Warden- 2
2) BDM- 02
Exp- 1 Year, Qul: Degree
3) Security Guards -60
Age: 18-35, Qul: 10th
Free Training - 3 Months
Contact: 7013166119
Location: SISPL Skill Development Centre, Kotabommali.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతి కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

డిమాండ్ నోటీసు
ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పిలువబడేది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ కలిసింది మరియు ఎన్.సి.ఎల్.టి. బెంచ్-2 చెన్నై తేది: 09-11-2022 ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మారింది). ఆ తరువాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పుకు అనుమతిని పొందింది. (కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30-11-2022) కంపెనీల చట్టం 2013 క్రింద నమోదు అయిన కంపెనీ మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేసేందుకు ఆర్.బి.ఐ. వద్ద కూడా నమోదు అయిఉండి, శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు శ్రీకాకుళం-II నమోదిత కార్యాలయాన్ని కలిగి ఉంది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/ గ్యారంటార్లు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి రుణ సహాయాన్ని వినియోగించుకున్నారు. రుణసహాయాన్ని వినియోగించుకోవడమే కాక, రుణగ్రహీతలు/గ్యారంటార్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలు తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. సదరు ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినందున, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తంపై అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీ మరియు చెల్లింపు తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయం, చార్జీలు మొదలగు వాటితో పాటు నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు / గ్యారంటార్లు / తనఖా పెట్టిన వ్యక్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత తేదీలనాడు డిమాండ్ నోటీసులు జారీచేసారు. చివరగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసులు జారీ చేయగా అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన దాని గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

వ.నెం.	ఋణగ్రహీతలు/ సహ ఋణగ్రహీతలు	NPA తేది : 07-10-2024 లోను మొత్తం
1.	లోన్ అకౌంట్ నెం.: SRKLMTF2308270001 బ్రాంచ్ : శ్రీకాకుళం-II	రూ.35,00,000/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) తిరిగి చెల్లించవలసిన మొత్తం రూ.65,86,201/- 60 నెలవారీ వాయిదాలలో రూ.1,09,770/- రుణ ఒప్పందం షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా మొదటి విడత 10/10/2023న చెల్లించాలి, చివరి విడత 10/09/2028న చెల్లించాలి. డిమాండ్ నోటీసు బకాయి మొత్తం తేది : 22.10.2025 రూ.35,38,638/- (అక్షరాలలో ముప్పై ఐదు లక్షల ముప్పై ఎనిమిది వేల ఆరువందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే)

1. నంబళ్ల ముఖేష్ S/O శ్రీ రామ చంద్ర మూర్తి, ప్లాట్ నెం: 15, DNO: 1-496, వెనుక వైపు హారిక కళ్యాణ మండపం, పెద్ద పాడు రోడ్, శ్రీకాకుళం, పిన్: 532001, సెల్ : 7780161190
2. నంబళ్ల కల్పన D/O శ్రీ రామచంద్ర మూర్తి, ప్లాట్ నెం: 1, ప్రధాన్ గార్డెన్స్, పూజ మార్బుల్స్ వన్ వే ట్రాఫిక్ రోడ్డు పక్కన, శ్రీకాకుళం, 532001, ఫోన్ : 9491922347.
3. లకినాన రవి ప్రకాష్ S/O భీష్మాచలం, ప్లాట్ నెం: 21, SBI స్టాఫ్ కాలనీ, శ్రీకాకుళం, పిన్: 532001,ఫోన్ : 9010781313.
4. నంబళ్ల శ్రీ రామచంద్ర మూర్తి, S/O సింహాచలం, ప్లాట్ నెం: 15, ప్రధాన్ గార్డెన్స్, పూజ మార్బుల్స్ వన్ వే ట్రాఫిక్ రోడ్డు పక్కన, శ్రీకాకుళం, 532001, ఫోన్ : 9553577388

అనుబంధం-II
షెడ్యూల్ ఆస్తులు : డాక్యుమెంట్ నెంబర్3109/2021 ప్రకారము గల స్థిర ఆస్తుల వివరాలు
శ్రీకాకుళం జిల్లా రణస్థలం ఉప జిల్లా రణస్థలం మండలం దేరసాం గ్రామపంచాయతీ మరియు రెవెన్యూ గ్రామ లెక్కలలో ఉన్న పంచాయితీ లే-అవుట్ అనుమతుల నెంబర్ :360/2017 పాత సర్వేనెంబర్ 167/1 నుండి 4 రణస్థలం తహసీల్దారు గారు తేదీ.11.04.2017 న విడుదల చేసిన సహ సంబంధ సర్టిఫికెట్లలో ఉన్న సర్వే నెంబర్లు 167/1 నుండి 16 వరకు గల ప్లాట్లు ప్రకారము 1 నుండి 9 మరియు 13 నుండి 19 వరకు గల మొత్తం విస్తీర్ణం 1718.04 చదరపు గజాలు లేదా 1436.499 చ. మీటర్లు గల ప్లాట్లకు కొలతలు మరియు సరిహద్దులు:

ఐటమ్ నెంబర్-1: సర్వే నెంబరు 167/ 16 లో గల ప్లాట్ నెంబర్ 1కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** నీరు పారేబట్టి, **దక్షిణం:** దాతకు చెందిన మిగులు భూమి. **పడమర:** ప్లాట్ నెంబర్ 12 గల ఖాళీ స్థలము. **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు.
ఐటమ్ నెంబర్-2: సర్వే నెంబరు 167/16 లో గల ప్లాట్ నెంబర్ 2కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.1 గల ఖాళీస్థలం, **దక్షిణం:** దాతకు చెందిన మిగులు భూమి. **పడమర:** ప్లాట్ నెంబర్ 3 గల ఖాళీ స్థలము. **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు.
ఐటమ్ నెంబర్-3: సర్వే నెంబరు 167/16 లో గల ప్లాట్ నెంబర్ 3కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా 5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.2 గల ఖాళీస్థలం, **దక్షిణం:** దాతకు చెందిన మిగులు భూమి. **పడమర:** ప్లాట్ నెంబర్ 4 గల ఖాళీ స్థలము. **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు.
ఐటమ్ నెంబర్-4: సర్వే నెంబరు 167/16 లో గల ప్లాట్ నెంబర్ 4కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.3 గల ఖాళీస్థలం, **దక్షిణం:** దాతకు చెందిన మిగులు భూమి. **పడమర:** ప్లాట్ నెం. 5 గల ఖాళీ స్థలము. **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు.
ఐటమ్ నెంబర్-5: సర్వే నెంబరు 167/15 లో గల ప్లాట్ నెంబర్ 5కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.4 గల ఖాళీస్థలం, **దక్షిణం:** దాతకు చెందిన మిగులు భూమి. **పడమర:** ప్లాట్ నెం. 3 గల ఖాళీ స్థలము. **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు.
ఐటమ్ నెంబర్-6: సర్వే నెంబరు 167/15 లో గల ప్లాట్ నెంబర్ 6కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.5 గల ఖాళీస్థలం, **దక్షిణం:** దాతలకు చెందిన మిగులు భూమి. **పడమర:** ప్లాట్ నెం.7 గల ఖాళీ స్థలము. **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు.
ఐటమ్ నెంబర్-7: సర్వే నెంబరు 167/15 లో గల ప్లాట్ నెంబర్ 7కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.6 గల ఖాళీస్థలం, **దక్షిణం:** దాతకు చెందిన మిగులు భూమి. **పడమర:** ప్లాట్ నెంబర్ 8 గల ఖాళీ స్థలము. **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు.
ఐటమ్ నెంబర్-8: సర్వే నెంబరు 167/15 లో గల ప్లాట్ నెంబర్ 8కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.7 గల ఖాళీస్థలం, **దక్షిణం:** దాతకు చెందిన మిగులు భూమి. **పడమర:** ప్లాట్ నెం.9 గల ఖాళీ స్థలము. **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు.
ఐటమ్ నెంబర్-9: సర్వే నెంబరు 167/15 లో గల ప్లాట్ నెంబర్ 9కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 30 అడుగులు లేదా 9-38 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 166.66 చదరపు గజాలు లేదా 139.354 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.8 గల ఖాళీస్థలం, **దక్షిణం:** దాతకు చెందిన మిగులు భూమి. **పడమర:** 40 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు. **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు.
ఐటమ్ నెంబర్-10: సర్వే నెంబరు 167/15 లో గల ప్లాట్ నెంబర్ 13కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.14 గల ఖాళీస్థలం, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు. **పడమర:** ప్లాట్ నెం.12 గల ఖాళీస్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం.24 గల ఖాళీస్థలం.
ఐటమ్ నెంబర్-11: సర్వే నెంబరు 167/16 లో గల ప్లాట్ నెంబర్ 14కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.15 గల ఖాళీస్థలం, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు. **పడమర:** ప్లాట్ నెం.13 గల ఖాళీస్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం.23 గల ఖాళీస్థలం.
ఐటమ్ నెంబర్-12: సర్వే నెంబరు 167/16 లో గల ప్లాట్ నెంబర్ 15కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.16 గల ఖాళీస్థలం, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు. **పడమర:** ప్లాట్ నెం.14 గల ఖాళీస్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం.22 గల ఖాళీస్థలం.
ఐటమ్ నెంబర్-13: సర్వే నెంబరు 167/16 లో గల ప్లాట్ నెంబర్ 16కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.17 గల ఖాళీస్థలం, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు. **పడమర:** ప్లాట్ నెం.15 గల ఖాళీస్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం.21 గల ఖాళీస్థలం.
ఐటమ్ నెంబర్-14: సర్వే నెంబరు 167/16 లో గల ప్లాట్ నెంబర్ 17కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం.18 గల ఖాళీస్థలం, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు. **పడమర:** ప్లాట్ నెం.16 గల ఖాళీస్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం.20 గల ఖాళీస్థలం.
ఐటమ్ నెంబర్-15: సర్వే నెంబరు 167/16 లో గల ప్లాట్ నెంబర్ 18కు కొలతలు : తూర్పు నుండి పడమరకు 18 అడుగులు లేదా5-482 మీటర్లు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 100 చదరపు గజాలు లేదా 83.613 చ. మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** నీరు పారే బట్టి, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు. **పడమర:** ప్లాట్ నెం.17 గల ఖాళీస్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం.19 గల ఖాళీస్థలం.
ఐటమ్ నెంబర్-16: సర్వే నెంబరు 167/16 లో గల ప్లాట్ నెంబర్ 19కు గల కొలతలు : తూర్పు నుండి పడమరకు దక్షిణం వైపు 18 అడుగులు లేదా 5.482 మీటర్లు, ఉత్తర శ్రేణి వైపు 36.5 అడుగులు మరియు ఉత్తర నుండి దక్షిణముకు 50 అడుగులు లేదా 15-23 మీటర్లు వెరసి మొత్తము 151.38 చదరపు గజాలు లేదా 126.580 చ॥ మీటర్లు గల ఖాళీ స్థలముకు సరిహద్దులు : **తూర్పు:** నీరు పారే బట్టి, **దక్షిణం:** ప్లాట్ నెం.18 గల ఖాళీస్థలం **పడమర:** ప్లాట్ నెం.20 గల ఖాళీస్థలం, **ఉత్తరం:** 24 అడుగుల వెడల్పు గల రోడ్

స్థలం : శ్రీకాకుళం — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్టు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్స్‌లు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్ర ప్రదేశ్
Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-I (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

నైపుణ్యాలతో చక్కని భవిత

పోటీలకు హాజరైన విద్యార్థులు

విజేతలతో ఎంఈవో కేప రాములు, ఎంపీడీవో సీపాన రామ్మోహన్, న్యాయనిర్ణేతలు కర్నేని జనార్దనరావు, డా.అన్నెపు విష్ణుమూర్తి తదితరులు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు ఇతర నైపుణ్యాలు నేర్చుకుంటే భవిష్యత్తు ఉంటుందని ఎంఈవో కేప రాములు, ఎంపీడీవో సీపాన రామ్మోహన్ అన్నారు. ఆమదాలవలస మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేప రాములు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని ఆ దిశగా శ్రమించాలన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలు వెలికి తీసేందుకు 'ఈనాడు' చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. న్యాయనిర్ణేతలుగా కర్నేని జనార్దనరావు, డా.అన్నెపు విష్ణుమూర్తి వ్యవహరించారు.

తొలి మూడు స్థానాల్లో విజేతలు

వ్యాసరచన: కె.కార్తీక్ (9) (శ్రీ వాణి విద్యానికేతన్), పి.శ్రీకృష్ణ శృతి(9) (శ్రీ వాణి విద్యానికేతన్), పి.తరుణ్(10)(ఎంహెచ్ఎస్, లక్ష్మీనగర్)
చిత్రలేఖనం: జి.పవిత్ర(10)(ఏపీ మహాత్మా జ్యోతిబాపులే), జె.నేతాజీ(9)(అశోక స్కూల్), బి.హరనాథ్(10) (ఎంహెచ్ఎస్, గేటు)
ఉపన్యాసం: డి.యశస్వి(10) (ఎంహెచ్ఎస్, లక్ష్మీనగర్), సీహెచ్.అభిరామ్(9) (శ్రీ వాణి విద్యానికేతన్), బి.దర్శిని(9) (ఎంహెచ్ఎస్, గేదెలవానిపేట)
క్విజ్: బి.దర్శిని(9) (ఎంహెచ్ఎస్, గేదెలవానిపేట), బి.భవ్యశ్రీ(8)(ఎంహెచ్ఎస్, గేదెలవానిపేట), పి.దినేష్ వర్ధన్ (9) (శ్రీ వాణి విద్యానికేతన్)

ఒత్తిడి లేని బోధనే లక్ష్యం

మాట్లాడుతున్న ధనిక్ భారత్ విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ మల్లవరపు బాలలత

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యార్థుల సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ ఒత్తిడి లేకుండా బోధించడమే 'ధనిక్ భారత్' విద్యాసంస్థల లక్ష్యమని అకడమిక్ డైరెక్టర్ మల్లవరపు బాలలత అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం 9, 10 తరగతుల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు మార్కులకే పరిమితం కాకుండా నైపుణ్యాలు పెంపొందించుకునేలా మార్గనిర్దేశం చేస్తున్నామని తెలిపారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విక్రమ్ అజయ్ మాట్లాడుతూ యువత ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి తీసుకువచ్చేలా వారిని తీర్చిదిద్దడమే తమ ఆశయమన్నారు. ధనిక్ భారత్ అధికార ప్రతినిధి రావుల రవీంద్ర, విశాఖపట్నం శాఖ బాధ్యుడు పెండేల మస్తాన్‌రావు, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల సంఘ జిల్లా అధ్యక్షుడు డి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

3, 4 తేదీల్లో ఆదిత్యుని హుండీల ఆదాయం లెక్కింపు..

శ్రీకాకుళంనగరం, న్యూస్‌టుడే: అరసవల్లిలోని సూర్యనారాయణస్వామి ఆలయంలో వచ్చే నెల 3, 4 తేదీల్లో హుండీలు తెరిచి ఆదాయం లెక్కించనున్నట్లు ఈవో కేఎన్‌వీడీవీ ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ అనువంశిక ధర్మకర్త, దేవాదాయ శాఖ అధికారులు, భక్తులు, అర్చకులు, పెద్దల సమక్షంలో హుండీలు తెరుస్తామని పేర్కొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

మహిళను కాపాడిన పోలీసులు

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	165	285	305

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడాలని భావించిన ఓ మహిళను పోలీసులు సకాలంలో గుర్తించి ప్రాణాలు కాపాడారు. పోలాకికి చెందిన ఓ మహిళ గురువారం ఇంట్లో గొడవ పడి బయటకొచ్చారు. 'రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంటున్నాను. నా కోసం వెతకొద్దు' అంటూ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి సమాచారమిచ్చారు. వారు 112కు ఫోన్ చేసి విషయం చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూం సిబ్బంది పోలాకి ఎస్సై రంజిత్‌ను అప్రమత్తం చేశారు. ఆయన ఫోన్లో మాట్లాడుతూ సిగ్నల్ ఆధారంగా ఆమె ఆమదాలవలస సమీపంలో ఉన్నట్లు గుర్తించి అక్కడి పోలీసులకు, జీఆర్పీ సిబ్బందికి విషయం చేరవేశారు. పోలీసులు సురక్షితంగా ఆమెను ఇంటికి తీసుకెళ్లారు. మానసిక సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబ సభ్యులు వివరించారు. సకాలంలో మహిళను గుర్తించి రక్షించిన ఎస్సై రంజిత్, 112, ఆమదాలవలస, జీఆర్పీ సిబ్బందిని ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి అభినందించారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతి కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

డిమాండ్ నోటీసు
ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పిలువబడేది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ కలిసింది మరియు ఎన్.సి.ఎల్.టి. బెంచ్-2 చెన్నై తేది: 09-11-2022 ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మారింది). ఆ తరువాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పుకు అనుమతిని పొందింది. (కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30-11-2022) కంపెనీల చట్టం 2013 క్రింద నమోదు అయిన కంపెనీ మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేసేందుకు ఆర్.బి.ఐ. వద్ద కూడా నమోదు అయిఉండి, శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు శ్రీకాకుళం-II నమోదిత కార్యాలయాన్ని కలిగి ఉంది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/ గ్యారంటార్లు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి రుణ సహాయాన్ని వినియోగించుకున్నారు. రుణసహాయాన్ని వినియోగించు కోవడమే కాక, రుణగ్రహీతలు/గ్యారంటార్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలు తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. సదరు ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినందున, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తంపై అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీ మరియు చెల్లింపు తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయం, చార్జీలు మొదలగు వాటితో పాటు నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు / గ్యారంటార్లు / తనఖా పెట్టిన వ్యక్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత తేదీలనాడు డిమాండ్ నోటీసులు జారీచేసారు. చివరగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసులు జారీ చేయగా అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన దాని గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

వ.నెం.	ఋణగ్రహీతలు/ సహ ఋణగ్రహీతలు	NPA తేది : 07-11-2023 లోను మొత్తం
1.	లోన్ అకౌంట్ నెం.: SRKLMTF2212310003 బ్రాంచ్ : శ్రీకాకుళం-II	రూ.35,00,000/- (ముప్పై ఐదు లక్షలు రూపాయలు మాత్రమే) తిరిగి చెల్లించవలసిన మొత్తం రూ.65,24,220/- 60 నెలవారీ వాయిదాలలో రూ.1,08,737/- – రుణ ఒప్పందం షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా మొదటి విడత 10/02/2023న చెల్లించాలి, చివరి విడత 10/01/2028న చెల్లించాలి. డిమాండ్ నోటీసు బకాయి మొత్తం తేది : 21.10.2025 రూ.31,33,657/- (అక్షరాలలో ముప్పై ఒక లక్షల ముప్పై మూడువేల ఆరువందల యాభై ఏడు రూపాయలు మాత్రమే)

1. నాగేశ్వరరావు బండి S/O అన్నవరం బండి, 10-10-6, పాత మార్కెట్, శ్రీకాకుళం, బేకర్‌నపేట, శ్రీకాకుళం, పిన్ : 532001, ఆంధ్ర ప్రదేశ్,
2. బండి వెంకట లక్ష్మి W/O అన్నవరం బండి, డో.నెం.12-37/1, బజార్ వీధి, రాజా అపార్ట్‌మెంట్ దగ్గర, అత్తిలి, పశ్చిమ గోదావరి, 534134.
3. ఉదయ భాస్కరరావు బండి S/O అన్నవరం బండి, MIG 1-28, సాయి బాబా గుడి దగ్గర, APHB కాలనీ, శ్రీకాకుళం జిల్లా పరిషత్, పిన్ 532001.
4. విశ్వేశ్వరరావు బండి, S/O అన్నవరం బండి, డో.నెం.12-37/1, బజార్ వీధి, రాజా అపార్ట్‌మెంట్ దగ్గర, అత్తిలి, పశ్చిమ గోదావరి, 534134.
5. యుగంధర్ దొరబాబు నల్లాకుల S/O వెంకటేశ్వరరావు నల్లకుల, ప్లాట్ నెం 233, 5వ లైన్, PN కాలనీ, గుజరాతీపేట, శ్రీకాకుళం, పిన్ : 532005.
6. కృష్ణశ్రీ నాగ ప్రపల్లిక బండి C/O నాగేశ్వర రావు బండి, డో.నెం. 12-37/1, బజార్ వీధి, రాజా అపార్ట్‌మెంట్ దగ్గర, అత్తిలి, పశ్చిమ గోదావరి, 534134.

అనుబంధం-II
తనఖా ఉంచిన ఆస్తి వివరాలు
షెడ్యూల్ 01 : (డాక్యుమెంట్ నెం.838/1978 ప్రకారం గల స్థిరాస్తుల వివరణ)
ఐటమ్ నెం.01 : పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి ఉప జిల్లా, అత్తిలి మండలం. అత్తిలి గ్రామ పంచాయతీ మరియు గ్రామ లెక్కదాఖలాలో గల విస్తీర్ణం 171 చదరపు గజాలలో సగభాగం విస్తీర్ణం 85 1/2 చదరపు గజాలు లేదా 71 1/2 చదరపు మీటర్ల గల స్థలం రెవెన్యూ సర్వే నెం.789 ప్రకారం గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** 9 1/2 గజాల వీధి, **దక్షిణం:** అను స్వామి గారికి చెందిన 18 గజాల ఇల్లు, **పడమర:** 9 1/2 గజాల వీధి, **ఉత్తరం:** బండి వెంకట రామయ్య ఇల్లు 18 గజాలు.
ఐటమ్ నెం.02 : దాని ప్రక్కనే 50 చదరపు గజాలు, దీనిలో సగభాగం విస్తీర్ణం 25 చదరపు గజాలు ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** బోగల మోహన్ రావు ఇల్లు, **దక్షిణం:** అచ్యుత వెంకటరావు గారికి చెందిన ఇల్లు, **పడమర:** రాజా వీధి, **ఉత్తరం:** బండి వెంకట రామయ్య గారికి చెందిన స్థలం.
షెడ్యూల్ 02 : (డాక్యుమెంట్ నెం. 1824/1992 ప్రకారం గల స్థిరాస్తుల వివరణ)
పశ్చిమగోదావరి జిల్లా, అత్తిలి ఉపజిల్లా, అత్తిలి మండలం, అత్తిలి మండలం, అత్తిలి గ్రామ పంచాయతీ మరియు గ్రామ లెక్కదాఖలాలో గల 12వ బ్లాక్, 100 చదరపు గజాల స్థలం కు గల సరిహద్దులు : **తూర్పు** : బండి సత్యనారాయణ అలియాస్ అన్నవరం స్థలం, **దక్షిణం :** ఆసు ఆదిలక్ష్మి ఇతరులకు చెందిన స్థలం మొదలైనవి, **పడమర :** పంచాయతీ లేన్, **ఉత్తరం:** బండి భాస్కరరావు గారికి చెందిన స్థలం.

స్థలం : శ్రీకాకుళం — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతి కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

డిమాండ్ నోటీసు
ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పిలువబడేది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ కలిసింది మరియు ఎన్.సి.ఎల్.టి. బెంచ్-2 చెన్నై తేది: 09-11-2022 ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మారింది). ఆ తరువాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పుకు అనుమతిని పొందింది. (కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30-11-2022) కంపెనీల చట్టం 2013 క్రింద నమోదు అయిన కంపెనీ మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేసేందుకు ఆర్.బి.ఐ. వద్ద కూడా నమోదు అయిఉండి, శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు శ్రీకాకుళం-I నమోదిత కార్యాలయాన్ని కలిగి ఉంది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/ గ్యారంటార్లు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి రుణ సహాయాన్ని వినియోగించుకున్నారు. రుణసహాయాన్ని వినియోగించుకోవడమే కాక, రుణగ్రహీతలు/గ్యారంటార్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలు తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. సదరు ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినందున, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తంపై అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీ మరియు చెల్లింపు తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయం, చార్జీలు మొదలగు వాటితో పాటు నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు / గ్యారంటార్లు / తనఖా పెట్టిన వ్యక్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత తేదీలనాడు డిమాండ్ నోటీసులు జారీచేసారు. చివరగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసులు జారీ చేయగా అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన దాని గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

వ.నెం.	ఋణగ్రహీతలు/ సహ ఋణగ్రహీతలు	NPA తేది : 04-09-2025 లోను మొత్తం
1.	లోన్ అకౌంట్ నెం.: SRKL2TF2303290008 బ్రాంచ్ : శ్రీకాకుళం-I	రూ.35,00,000/- (ముప్పై ఐదు లక్షలు రూపాయలు మాత్రమే) తిరిగి చెల్లించవలసిన మొత్తం రూ.65,30,940/- 60 నెలవారీ వాయిదాలలో రూ.1,08,849/- - రుణ ఒప్పందం షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా మొదటి విడత 10/05/2023న చెల్లించాలి, చివరి విడత 10/04/2028న చెల్లించాలి. డిమాండ్ నోటీసు బకాయి మొత్తం తేది : 12.09.2025 రూ.31,13,964/- (అక్షరాలలో ముప్పై ఒక లక్షల పదమూడు వేల తొమ్మిది వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే)

1. పేర్ల తేజేశ్వరరావు, S/O ఆదినారాయణ, పెయ్యలవాని పేట, తోటపాలెం, శ్రీకాకుళం, 532005, సెల్ నెం: 8341653416
2. పేర్ల రాజ్యలక్ష్మి, W/O పేర్ల తేజేశ్వరరావు, పెయ్యలవాని పేట, తోటపాలెం, శ్రీకాకుళం, 532005, సెల్ నెం: 9490063189
3. దుంగ సుదర్శనరావు, S/O దుంగ కృష్ణమూర్తి, పెయ్యలవాని పేట, తోటపాలెం, శ్రీకాకుళం, 532005, సెల్ నెం: 9848023738.
4. దుంగ భాస్కర రావు, S/O దుంగ కృష్ణమూర్తి, 4000/238, నాగావళి క్వార్టర్స్, శాంతమ్మ కాలనీ, శ్రీకాకుళం, 532001, సెల్ నెం: 9313339999

అనుబంధం-II
తనఖా ఉంచిన ఆస్తి వివరాలు
డాక్యుమెంట్ నెం.5380/2022 ప్రకారం గల స్థిరాస్తుల వివరణ
శ్రీకాకుళం జిల్లా, పొందూరు ఉప జిల్లా, ఎచ్చెర్ల మండలం, తోటపాలెం గ్రామ పంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల ఖాతా నెంబర్ :559, సర్వే సర్వే నెం.107/2011లోగల విస్తీర్ణం య 0.16 సెంట్లు లేదా 774.4 చ.గ. లేదా 647.496.చ. మీ. గల ఖాళీ స్థలం కు సరిహద్దులు: **తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** పెయ్యల రాజు మణి గారికి చెందిన మెట్టుభూమి, **పడమర:** పెయ్యల దాసు బాబు గారికి చెందిన మెట్టు భూమి. **ఉత్తరం:** దాత కు చెందిన మిగులు ఆస్తి.

స్థలం : శ్రీకాకుళం — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంచైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ ఫుల్‌సపోర్టు. 20yrs, W.W.I- H.Y.D 9908743603

REAL ESTATE
100 చ.గజాల భూమి – ఫ్రూట్ ప్రాఫిట్ షేరింగ్‌తో 80 నెలల పాటు ప్రతి నెల ఆదాయం సంపాదించండి. వివరాలకు కాల్ చేయండి: 6304674818

HOUSE FOR SALE
Independent House for Sale in 4 Cents Visakha B Colony Srikakulam Contact : 9849673855.

JOBS
ఆఫీస్ అసిస్టెంట్స్ 10 పాస్ అయిన మహిళలు శ్రీకాకుళం సిటీలిమిట్స్‌లో మాత్రమే ఉ॥ 9-6:30, జీ॥ 10K . వ॥ 30 సం॥లు దాటిన వారు. 8885555513.

శ్రీరామ్ లైఫ్ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్స్‌గా టెక్కలి పలాస పాలకొండ రణస్థలం మండలాల్లో పనిచేయుటకు Q:డిగ్రీ 2yr Exp 25-35 ఏజ్ గలవారు కావలెను జీతం 25000/-+TA, DA ఇన్సెంటివ్ కలదు ఇంటర్వ్యూ 2-2-26 ✆9441622775

భోగాపురం Airport దగ్గర ఆనందపురములో VMRDA లేఅవుట్‌లో మార్కెటింగ్ చేయుటకు, మార్కెట్ సిబ్బంది కావలెను. కమీషన్ + ఇన్సెంటివ్స్ + Foreign Trip కస్టమర్ Visit Car ఫ్రీ Ct:9440123604

ఫార్మ కంపెనీలో మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ, కాంట్రాక్టర్ల వద్ద ఎనీ క్వాలిఫికేషన్ సూపర్‌వైజర్స్, సిస్టమ్ఆపరేటర్స్, సెక్యూరిటీహెల్పర్స్. 8341177761, 8019647888.

MEDICAL
మెడికల్ రిప్రజెంటేటివ్స్‌గా శ్రీకాకుళం జిల్లాలో పనిచేయుటకు డిగ్రీ, బైక్ కలిగి 30 సం॥లు లోపువారు కావలెను. శిక్షణ ఇచ్చి జాబ్ ఇవ్వబడును. ✆ 9392394603

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

మురుగు ఇలా.. నడవడం ఎలా..

కొళిగాంలో మండపం వీధి నుంచి బ్రాహ్మణవీధికి వెళ్లే రహదారిలో దారిపొడవునా మురుగు తాండవిస్తోంది. ఆ వీధుల్లోకి వెళ్లాలంటే నానాపాట్లు పడాల్సి వస్తోంది. ఇరుకు మార్గం కావడం.. ఎక్కడికక్కడ పొడవునా మురుగు ఉండటంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంపీడీవో వై.ప్రభాకరరావును వివరణ కోరగా పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

మాదకద్రవ్యాలతో జీవితాలు చిత్తు...

మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు నాశనమవుతాయని విద్యార్థులు నినదించారు. ఎంఎస్‌పల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు గురువారం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టారు. పాఠశాల వద్ద ప్రారంభించి ఎంఎస్‌పల్లి ప్రధాన వీధి వరకు నినాదాలు చేశారు. డ్రగ్స్ వినియోగంతో కలిగే దుష్ఫలితాలను వివరిస్తూ ప్రదర్శించిన నాటిక ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ శివప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది, మహిళ పోలీసు లలిత పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

తెరపై ఈనాడు

పలాసలో.. ఎస్వీ మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు హరిశంకర్: అనగనగా ఒక రాజు (మార్నింగ్, ఫస్ట్ షో), భర్తమహాశయులకు విజ్ఞప్తి (మ్యాట్నీ, సెకండ్ షో) **ఇచ్ఛాపురంలో..** పూర్ణ: మన శంకర వరప్రసాద్‌గారు, మణికంఠ ఎల్‌మ్యాక్స్: నారీ నారీ నడుమ మురారి, **సోంపేటలో..** ఎస్‌ఎస్‌మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు, శివ: నారీ నారీ నడుమ మురారి

– న్యూస్‌టుడే పలాస, ఇచ్ఛాపురం, సోంపేట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 8008574279 9063144707

? ఇచ్ఛాపురం పుర పరిధి కొళిగాంరోడ్డులో రత్తకన్న కూడలి వద్ద రహదారి ఇబ్బందికరంగా మారింది. **- వి.వెంకటేశ్, ఇచ్ఛాపురం** ● గతంలో పూర్తిగా రోడ్డు వేశాం. పాడైన ప్రాంతాన్ని పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు చేస్తాం.

- డి.విక్రమ్, ఏఈ, ర.భ.శాఖ, ఇచ్ఛాపురం

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? వజ్రపుకొత్తూరు మండలం రెయ్యిపాడు పంచాయతీలోని బత్సువాలవానిపేట ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో చిన్నారులు రోడ్డుపైకి తరచూ వెళ్తున్నారు.

- బచ్చల వైకుంఠరావు, బచ్చలవానిపేట

● ప్రహరీ సౌకర్యం లేని పాఠశాలలను గుర్తించాం. ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రహరీ నిర్మాణాలకు కృషి చేస్తాం.

- వెంకటరమణ, ఎంఈవో2, వజ్రపుకొత్తూరు

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి పూజలు

ఇచ్ఛాపురం: పూజలందుకుంటున్న జగన్నాథస్వామి

భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని అన్ని వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు, అలంకరణలు, అభిషేకాలు, శాంతి హోమాలు నిర్వహించారు. పలాసలో నెమలికొండ ఆధ్యాత్మికతతో పులకరించింది.

– న్యూస్‌టుడే, బృందం

పలాసలో నెమలికొండపై బారులు తీరిన భక్తులు

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కంచిలి, న్యూస్‌టుడే: కంచిలి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు, 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎన్‌వీ రమణయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో సంబంధిత వెబ్‌సైట్‌లో ఫిబ్రవరి 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఐదో తరగతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ విభాగాలకు సంబంధించి 80, ఇంటర్మీడియట్ ఎంపీసీలో 40, బైపీసీలో 40, 6వ తరగతిలో 47, 7వ తరగతి 29, 8వ తరగతి 26, 9వ తరగతిలో 6 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తామని, ఐదో తరగతి విద్యార్థులకు మార్చి 1వ తేదీన ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు అదే రోజు మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. మరిన్ని వివరాల కోసం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఇద్దివానిపాలెంలో యువకుల శ్రమదానం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇద్దివానిపాలెం బ్రిడ్జిపైన పైపులైన్ లీకవ్వడంతో అక్కడ నీరు నిల్వ ఉంటోంది. దీంతో వాహనదారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం గమనించిన స్థానిక యువకులు బుధ, గురువారాల్లో శ్రమదానం చేసి నీటిని బయటకు పంపించి, బ్లీచింగ్ వేశారు. దామోదర్, నాగరాజు, పురుషోత్తం, నేతాజీ, ఆనంద్ పాపయ్య, జితేందర్, మణి, శేఖర్ పాల్గొన్నారు. ఈ మేరకు యువకులను గ్రామస్థులు అభినందించారు.

సిబ్బంది లేక... సేవలందక

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పశు వైద్యశాలల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. కొన్ని ఆసుపత్రుల్లో ఒక్కరు కూడా లేని దుస్థితి నెలకొంది. మరికొన్ని వైద్యశాలల్లో ఒక్కరే ఉంటున్నారు. వారూ సెలవు పెడితే పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. ఇంకొన్ని ఆసుపత్రుల్లో వైద్యులు కూడా లేరంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పాడి రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం పశు వైద్యశాలల్లో సిబ్బందిని కూడా నియమించాలని రైతులు కోరుతున్నారు.

● నియోజకవర్గాల్లో ప్రభుత్వ పశు వైద్యశాలలు 19, ప్రభుత్వ ప్రాంతీయ పశువైద్యశాలలు 3 ఉన్నాయి. ప్రభుత్వ పశు వైద్యశాలల్లో వైద్యుడితోపాటు పారా వెటర్నరీ సిబ్బంది ఒకరు, ఆఫీస్ సబార్డినేట్(అటెండరు) ఒకరు లెక్కన ముగ్గురు సిబ్బంది ఉండాలి. ప్రభుత్వ ప్రాంతీయ పశు వైద్యశాలల్లో సహాయ సంచాలకులు(ఏడీ)తోపాటు పారా వెటర్నరీ సిబ్బంది ఒకరు, ఆఫీస్ సబార్డినేట్(అటెండరు) ఒకరు లెక్కన ముగ్గురు ఉండాలి.



పలాసలో సిబ్బంది లేక వెలవెలబోతున్న పశువైద్యశాల

త్వరలోనే నియామకాలు : పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో పశు వైద్యశాలల్లో సిబ్బంది కొరత ఉందనే అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నెల రోజుల్లో కొత్తగా నియామకాలు జరగొచ్చని సమాచారం. కొత్తగా నియామకాలు చేపడితే ఆ రెండు నియోజకవర్గాల్లోనే తొలి ప్రాధాన్యం కింద భర్తీ చేస్తాం. – కె.రాజగోపాలరావు, జేడీ, పశుసంవర్ధక శాఖ, శ్రీకాకుళం

● ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని కొలిగాం, ఈదుపురం, కవిటి, బొరివంక, మామిడిపల్లి, బారువలోని ప్రభుత్వ పశు వైద్యశాలల్లో రెగ్యులర్ సిబ్బంది ఒక్కరూ లేరు. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని మొత్తం పశు వైద్యశాలల్లో 19 మంది వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, ముగ్గురు సహాయ సంచాలకులు ఉండాలి. ప్రస్తుతం ఏడుగురు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, సహాయ సంచాలకులు ఒక్కరే ఉన్నారు. సిబ్బంది కొరత కారణంగా పశువులకు వైద్యం సరిగా అందడం లేదని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గాల వివరాలు..

మండలం	పశు వైద్యశాలలు	ఉండాల్సిన సిబ్బంది	ఉన్నవారు
పలాస	3	9	4
వజ్రపుకొత్తూరు	3	9	5
మందస	4	12	6
సోంపేట	4	12	4
కవిటి	2	6	0
కంచిలి	3	9	2
ఇచ్ఛాపురం	3	9	2

మరుగుదొడ్లు మంజూరు

మందసలోని పోస్టుమెట్రిక్ వసతి గృహానికి సంబంధించిన మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరాయి. దీంతో విద్యార్థులు కొద్ది దూరంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లకు వెళ్లేవారు. ఈ పరిస్థితిపై ఈ నెల 19న 'మరమ్మతులు చేపట్టరూ' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్రకథనానికి ఐటీడీఏ ఉన్నతాధికారులు స్పందించారు. రూ.20 లక్షలతో నూతన మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్టారు.

– న్యూస్‌టుడే, మందస

ఏడు నెలలుగా ఇక్కడే..

బి.గొనపపుట్టుగ, లోళ్లపుట్టుగ, దూగానపుట్టుగ తదితర గ్రామాల్లో పాత విద్యుత్తు స్తంభాల స్థానంలో కొత్తవి వేసేందుకు ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. అందుకోసం ఏడు నెలలు కిందట స్తంభాలను తెచ్చి దూగానపుట్టుగ వద్ద ఉంచారు. ఇప్పటి వరకు అలానే వదిలేశారు. దీనిపై విద్యుత్తుశాఖ ఏఈ శ్రీనివాసరావును వివరణ కోరగా త్వరలోనే విద్యుత్తు స్తంభాలు మార్చుతామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఉగాది నాటికి పూర్తి చేయాలి

గృహ నిర్మాణాలపై సమీక్ష నిర్వహిస్తున్న కమిషనర్ ఇ.శ్రీనివాసులు, గృహనిర్మాణ సంస్థ పీడీ రమాకాంతారావు

పలాస/గ్రామీణం: పురపాలక సంఘాలు, గ్రామాల్లో గత, ప్రస్తుత ప్రభుత్వాలు మంజూరు చేసిన గృహ నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తిచేయాలని గృహనిర్మాణ సంస్థ పీడీ రమాకాంతారావు కోరారు. పలాస-కాశీబుగ్గ పురపాలక , పలాస మండల పరిషత్తు కార్యాలయాల్లో గృహనిర్మాణాల ప్రగతిపై గురువారం సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి శతశాతం పూర్తిచేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జగనన్నకాలనీలో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. కమిషనర్ ఇ.శ్రీనివాసులు, ఎంపీడీవో వసంతకుమార్, ఈఈ నర్సింగరావు, డీఈఈ సత్యజీ, ఏఈ మణికంఠ, దాసు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర సందర్శన

రామకృష్ణాపురం సత్య సాయి విద్యావిహార్ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం కాశీబుగ్గ పారిశ్రామికవాడలోని జీడి కర్మాగారాన్ని సందర్శించారు. ఎస్ఎస్ఎస్ ఇంటర్నేషనల్ జీడి పరిశ్రమను సందర్శించి అత్యాధునిక పద్ధతుల ద్వారా చేపడుతున్న పప్పు తయారీ విధానాన్ని పరిశీలించారు. ట్రస్ట్ ఛైర్మన్ రామేశ్వరరావు, ప్రిన్సిపల్ ప్రీతీ చౌదరి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కాశీబుగ్గ

ఘనంగా సౌరయాగం ప్రారంభం

విశ్వశాంతి కోసం పలాస రైల్వేకాలనీ సీతారామాలయ ప్రాంగణంలో సౌరయాగం ప్రారంభించారు. గురువారం 12 మంది దంపతులతో మండపారాధన, ఆవాహం, పూజలు నిర్వహించారు. ● ఇచ్ఛాపురం శ్రీమారుతి జ్యోతిర్విద్య గ్రంథాలయం, గోశాల నిర్వాహకులు తెన్నేటి తేజేశ్వర శర్మ ఆధ్వర్యంలో పవిత్ర మాఘమాసం సందర్భంగా వారం రోజులుగా నిర్వహించిన గోదాన క్రతువు గురువారం ముగిసింది. ● కవిటి మండలం లోళ్లపుట్టుగలో కల్యాణ వేంకటేశ్వరస్వామి 45వ తిరు కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. – న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం, కవిటి గ్రామీణం

పరీక్ష తప్పినా తప్పటడుగు వేయకూడదు

కవిటి గ్రామీణం: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించొచ్చని, పొరపాటున పరీక్షలో తప్పినా తప్పటడుగు వేయకూడదని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన సర్టిఫికెట్ శిక్షణ నిపుణులు బి.గోవిందరావు హితవు పలికారు. గురువారం కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు దగ్గర పడే కొద్ది అదే పనిగా చదవరాదని, మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకున్నప్పుడే చదివింది గుర్తుంటుందన్నారు. పరీక్షలు కంటే జీవితం ముఖ్యమన్నారు. ప్రిన్సిపల్ కె.సింహాచలం నాయుడు, అధ్యాపకులు విష్ణుమూర్తి, పి.హరి, కె.ఉగాదినాయుడు, అనసూయ, శ్రీనుబాబు, పాపారావు, కరుణశ్రీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే ప్రగతి

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని తెదేపా కంచిలి మండలాధ్యక్షుడు మాదిన రామారావు అన్నారు. చిన్నశ్రీరాంపురం నుంచి కత్తివరం, ఆర్.బెలగాం అనుసంధాన రోడ్డు వరకు రూ.1.50 కోట్లతో తారు రోడ్డు నిర్మాణ పనులు గురువారం ప్రారంభించారు. కురయ్య, రమణ, చిన్నబాబు, జ్ఞానారావు, అశోక్, మన్మథరావు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

నీరు వృథా.. ప్రయాణానికి వ్యథ

బలరాంపురం కూడలి వద్ద పైపులైన్లు లీకవ్వడంతో నీరు వృథాగా పోతోంది. వారాలు కావస్తున్నా కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆ ప్రాంతంలో రాకపోకలకు ఇబ్బంది తప్పడంలేదు. కూడలి కావడంతోపాటు కమలాయిపుట్టుగ, ఆవిటి బలరాంపురం తదితర గ్రామాలకు వెళ్లేందుకు రాకపోకలకు ఇబ్బందులు తప్పడంలేదు. గ్రామీణ నీటి పారుదలశాఖ ఏఈఈ విష్ణుమూర్తిని వివరణ కోరగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

రాకపోకలకు నరకయాతన

బెండికొండ వద్ద మండలానికి చెందిన సుమారు 10 పంచాయతీలకు జగనన్న కాలనీ స్థలాలు 300లకు పైగా కేటాయించారు. ప్రస్తుతం 30 వరకు ఇంటి నిర్మాణాలు పూర్తయి గృహప్రవేశాలు జరిగాయి. మరో 50 వరకు నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇక్కడ ఒక్క వీధికి కూడా రహదారి నిర్మాణం చేపట్టలేదు. దీంతో నివాసితులు ముళ్లు, పెద్ద పెద్ద రాళ్లు, గుంతల మధ్య నరకయాతన పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ జేఈ నాగభూషణ్‌ను వివరణ కోరగా పరిశీలించి కాలనీకి రహదారి సౌకర్యానికి కృషిచేస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

తొలి యత్నంలోనే జాతీయ స్థాయి పోటీలకు..

– న్యూస్‌టుడే, పలాస క్రీడలు

ఖో అంటూ.. తన తొలియత్నంలోనే రాష్ట్ర సరిహద్దులు దాటుతున్నాడు ఆ చిన్నారి. ఉన్నత పాఠశాలలో చేరిన నుంచి తనలోని క్రీడాపటిమకు శిక్షకుడు బి.తిరుమల మెలకువలు తోడవ్వడంతో ఈ ప్రతిభ సాధించాడు పలాసకు చెందిన **జోగ సిద్ధు.** ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 4 వరకు హరియాణాలోని కురుక్షేత్రలో జరగనున్న జాతీయపోటీల్లో పాల్గొననున్నాడు. ఇందుకోసం గురువారం పయనమయ్యాడు.

నేపథ్యం.. పలాసకు చెందిన శ్రీనివాస్, చామంతి దంపతుల కుమారుడు సిద్ధు పలాస సాయికాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. తండ్రి తాపీ మేస్త్రి కాగా, తల్లి జీడి పరిశ్రమలో కార్మికురాలు.

బాలుడు ఈ నెల 22న ఏలూరు జిల్లా ముందూరులో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో ఎంపికల్లో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు అర్హతను సాధించాడు. 'తొలి ప్రయత్నంలోనే జాతీయ స్థాయికి ఎంపిక వ్వడం ఆనందంగా ఉంది. ఇందులో పతకం సాధించే దిశగా సాధన చేశానని, ఉత్తమ ప్రతిభ చూపుతాన'ని సిద్ధు 'న్యూస్‌టుడే'కు తెలిపాడు.

చీరల వితరణ

మందస: సేవా కార్యక్రమాలతో జీవితం ఆనందంగా ముగుస్తుందని నవజ్యోతి సేవా సమితి అధ్యక్షుడు కుమార్‌నాయక్ అన్నారు. బొగాబందలో పేదలు, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు చీరలు, చలి దుప్పట్లు గురువారం అందజేశారు. ● మెంటూరుకు చెందిన చిన్నారి జె.ప్రజ్ఞ పుట్టినరోజు సందర్భంగా మందస కేజీబీవీ బాలికలకు హాకీ కిట్లు సమకూర్చారు. నేత్ర వైద్యాధికారి వెంకటరమణ, చిన్నారి తల్లిదండ్రులు వాసుదేవరావు, పుష్పలత పాల్గొన్నారు.

ఉత్తమ సేవకులకు రోటరీ సత్కారం

ఇచ్ఛాపురంలో రోటరీ క్లబ్ ఆవిర్భావ దినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. రోటరీ సామాజిక మందిరంలో జరిగిన ఈ వేడుకలకు క్లబ్ అధ్యక్షుడు టీఎం వెంకటేశ్ అధ్యక్షత వహించారు. భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. తొలి అధ్యక్షుడు డా. దక్కత త్రినాథరెడ్డిని ప్రత్యేకంగా గౌరవించారు. శిల్పి కాళ్ల ధనుంజయరావు, 108 వాహన చోదకుడు గోవిందరాజులును సత్కరించారు. రోటరీ కొత్త ఏడాదికి అధ్యక్షుడిగా డా.వేదవ్యాస్‌ను ఎన్నుకోగా సభ్యులు ఆయనను సత్కరించారు. రోటరీ కార్యదర్శి కాదా రామకోటి, జైదేవ్, ఎంజీరామన్, గోపాలరావు, అమీర్ అలీ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అభివృద్ధి చేస్తుంటే నిందలా?

కాశీబుగ్గలో మాట్లాడుతున్న తెదేపా బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు

పలాస, న్యూస్‌టుడే: నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్నచౌదరిపై నిందలు వేయడం ఆపాలని ఆ పార్టీ బీసీ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు పేర్కొన్నారు. కాశీబుగ్గలో గురువారం తెదేపా నాయకులు మాట్లాడారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారంతా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కౌన్సిలర్ జి.సూర్యనారాయణ, మాజీ కౌన్సిలర్ ఎస్.రాంబాబు, నాయకులు చంద్రశేఖర్, కృష్ణమూర్తి, కె.సత్యం, నాగయ్య, కె.నర్సింహ, బి.గోపాలరావు, భరత్ పాల్గొన్నారు.

12న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటాం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో తాము పాల్గొంటున్నామని ఇచ్ఛాపురం పురపాలక సంఘ పొరుగుసేవల కార్మికులు పేర్కొన్నారు. ఈ మేరకు పుర కమిషనర్ నల్లి రమేష్‌కు గురువారం సమ్మె పత్రాన్ని సంఘ ప్రతినిధి ఎ.రమేష్ పట్నాయక్ అందించారు. సంజీవ్, ఢిల్లీ, హరికృష్ణ పాల్గొన్నారు.

చెత్త తొలగించరూ..

ఇన్నేసుపేట సమీప ప్రధాన రహదారి పక్కనే చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. దీంతో కంపు భరించలేకపోతున్నామని వాహనదారులు, పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు దృష్టిసారించి చెత్తను తొలగించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వై.ప్రభాకరరావును వివరణ కోరగా పారిశుద్ధ్య పనులు చేపట్టి చెత్తను తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్యాయత్నం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గ సమీప చిన్నబాడానికి చెందిన ఎం.దమయంతి అనే వృద్ధురాలు గురువారం ఆత్మహత్య చేసుకునేందుకు ఇంట్లోని బావిలో దూకింది. దమయంతి భర్త కృష్ణమ్మ రైల్వేలో పనిచేసి మృతిచెందారు. పింఛను రావడం లేదు. పిల్లలు పట్టించుకోవడం లేదు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లోని బావిలో దూకేసింది. కొద్దిసేపటికి తర్వాత కేకలు వేయడంతో సమీప నివాసితులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. సిబ్బంది సహాయంతో ఆమెను బావి నుంచి బయటకు తీశారు.

రైతులకు న్యాయం చేస్తాం

రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: ఆఫ్‌షోర్ ఎడమ ప్రధాన కాలువ కారణంగా భూమి కోల్పోతున్న కమలాపురం, గోపీవల్లభాపురం రైతుల సమస్యను కలెక్టర్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకెళ్లి అన్నదాతలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి తెలిపారు. గోపీవల్లభాపురం, కమలాపురం సమీపంలో ఆఫ్‌షోర్ కాలువ తవ్వకాన్ని రైతులు ఇటీవల అడ్డుకున్నారు. తమ భూమికి పరిహారం ఇచ్చాకే తవ్వాలని డిమాండ్ చేశారు. వంశధార ఏఈఈ రాజశేఖర్‌తో కలిసి తహసీల్దార్ గురువారం రైతుల భూమి వద్దకు వెళ్లి వాళ్లతో చర్చించారు.

నూనె గింజల సాగుతో అధిక ఆదాయం

కంచిలి, న్యూస్‌టుడే: రబీలో రైతులు నువ్వులు, వేరుశనగ తదితర నూనెగింజలతోపాటు అపరాలు సాగుచేయడం వల్ల అధిక ఆదాయం పొందొచ్చని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ సీహెచ్.వెంకటరావు, రాగోలు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త పి.ఉదయ్‌బాబు సూచించారు. జాతీయ నూనె గింజల సాగు మిషన్‌లో భాగంగా జిల్లా వనరుల కేంద్రం అధికారులు జలంత్రకోటలో నూనె గింజల సాగుపై అవగాహన కల్పించారు.

మహిళకు గాయాలు.. కాశీబుగ్గ: గరుడఖండి-బెండిగేటు మధ్య గురువారం ద్విచక్రవాహనం ఢీకొని ఓ మహిళ గాయాలపాలైంది. లావేరు మండలం బుడతవలసకు చెందిన గున్నమ్మ కేదారిపురంలోని బంధువుల ఇంటికి వెళ్లేందుకు బస్సులో వచ్చింది. బస్సు దిగి రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగింది. కేసు నమోదు చేశామని ఎస్సై నరసింహమూర్తి పేర్కొన్నారు.

ఇంటి పన్ను వసూలు చేయండి

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి పంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని పలాస డీడీవో శైలజ ఆదేశించారు. పలాస మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో వసంతకుమార్, డిప్యూటీ ఎంపీడీవోలు వైకుంఠరావు, ఉమాపతిలతో గురువారం సమావేశం నిర్వహించారు.

సేవలతో గుర్తింపు

ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుందని ఎంఈవోలు కె.అప్పారావు, ఎన్.విశ్వనాథం అన్నారు. సీహెచ్.మోహనరావు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సీఆర్ఎంటీగా పురస్కారాన్ని అందుకున్న నేపథ్యంలో ఆయనను గురువారం కార్యాలయంలో సత్కరించారు. ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.సూర్యారావు, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రేషన్ కార్డు ఉంటే చాలు గ్యాస్ కనెక్షన్

– న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం, కాశీబుగ్గ

బీపీఎల్ కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్ ఉచితంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన (పీఎంయూవై) ద్వారా అవకాశం కల్పించింది. ఇప్పటివరకు ఎలాంటి కనెక్షన్ లేని వారు రేషన్‌కార్డు ఉండి.. గ్యాస్ ఏజెన్సీలకు దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల్లోనే ఎల్‌పీజీ రీఫిల్, స్టవ్ ఎలాంటి రుసుం లేకుండానే అందించే వెసులుబాటు కల్పిస్తోంది.

అర్హతలు.. దరఖాస్తు చేసే విధానం..

● లబ్ధిదారులు 18 ఏళ్లు నిండి రేషన్‌కార్డు కలిగి ఉండాలి. బ్యాంకు ఖాతా, ఒక ఫొటోతోపాటు ఆ కుటుంబంలో ఉన్న సభ్యులందరి ఆధార్ కార్డులతో గ్యాస్ ఏజెన్సీలను సంప్రదిస్తే కనెక్షన్ వారం రోజుల్లో అందిస్తారు. ● ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారు కుల ధ్రువపత్రం, బీసీ కులాలు వారు ఆదాయ ధ్రువపత్రం అందజేయాల్సి ఉంటుంది. కనెక్షన్ పొంది గ్యాస్ వినియోగించిన తర్వాత గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్న వారికి రూ.311 సంబంధిత లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తారు.

ఉజ్వల్‌తో మహిళలకు సాంత్వన

వంట కోసం ఇబ్బంది పడే మహిళలకు సాంత్వన కలిగించేలా కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల్ పథకాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ అధ్యక్షుడు కొండ శంకరరెడ్డి అన్నారు. ఇచ్ఛాపురంలోని శ్రీవెంకట సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో గురువారం పలువురు లబ్ధిదారులకు ఉజ్వల్ గ్యాసు కనెక్షన్లు అందించారు. ప్రభుత్వ విప్ డా.బెందాళం అశోక్ నిర్దేశం మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన 127 మందికి కనెక్షన్లు మంజూరు కాగా, వాటిలో 42 గురువారం ఆయా లబ్ధిదారులకు అందించారు. ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుల్లట రాజు, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి వజ్రపు వెంకటేశ్, శంకరనారాయణ, ఉదయకుమారి, సుజాత, స్వాతి పాల్గొన్నారు.

ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్న కొండ శంకరరెడ్డి

శ్మశాన వాటికలో పనులు

వజ్రపుకొత్తూరు గ్రామీణం: పూండి శ్మశానవాటికను అభివృద్ధి చేసేందుకు మదర్‌థెరెస్సా సేవాసంస్థ సభ్యులు ముందుకొచ్చారు. సంఘ అధ్యక్షుడు ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు రమణ నేతృత్వంలో గురువారం పరిసరాలను శుభ్రం చేశారు.

చిరకాల సమస్యకు పరిష్కారం

ఇచ్ఛాపురం: కోటేరుబంద రోడ్డు నుంచి దానంపేటను కలిపే మార్గాన్ని అభివృద్ధి చేసేందుకు పనులు ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.10 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఏఈ కిశోర్, ఎన్.కోటి పాల్గొన్నారు.

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

జగన్మాత సన్నిధిలో మంత్రి అచ్చెన్న

ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను మంత్రి కె.అచ్చెన్నాయుడు గురువారం దర్శించుకున్నారు. దేవస్థాన అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సహాయ కమిషనర్ రంగారావు, స్థానాచార్య శివప్రసాద శర్మ ఆయనకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. - న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి

శ్రీవారికి 13 కిలోల వెండి మకరతోరణం బహూకరణ

కొత్తూరులో కొలువైన వేంకటేశ్వర స్వామికి 13 కిలోల వెండి మకరతోరణాన్ని దాతలు బహూకరించారు. గత కొద్ది రోజులుగా పాలకొండ రహదారిలో చింద్రాడ వరప్రసాద్ ఆచారి శ్రమించి దీనిని తయారు చేశారు. ఈ మకరతోరణాన్ని కొత్తూరు పురవీధుల్లో గురువారం తిరువీధి నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, స్వామి వారికి అలంకరించారు.

- న్యూస్‌టుడే, కొత్తూరు

రహదారి పనులకు శంకుస్థాపన

కిల్లాంలో భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

నరసన్నపేట, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని శిథిలమైన రహదారులను అద్దంలా తీర్చుదిద్దుతున్నామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. పల్లె పండగలో భాగంగా కిల్లాంలో రూ.2 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. రహదారులు నిర్మించి ప్రజల అవస్థలు తొలగించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నీటి సంఘం అధ్యక్షుడు శిమ్మ చంద్రశేఖర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

'వైకాపా పాలనలో లడ్డూ కల్తీ'

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ కల్తీ జరిగిందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆరోపించారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా నాటి ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడటం బాధాకరమన్నారు. ఇందుకు నిరసనగా నీలమణిదుర్గమ్మ, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలను శుద్ధి చేసి పూజలు నిర్వహించారు. ★ రాయితీతో అందిస్తున్న దాణా, పశుగ్రాస విత్తనాలతో పాడి రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే గోవిందరావు అన్నారు. కొరసవాడ పశువైద్యాధికారి అనీల్ ఆధ్వర్యంలో పాడి రైతులకు 50 శాతం రాయితీతో దాణా ప్యాకెట్లు పంపిణీ చేశారు.

అన్ని ఆసుపత్రుల్లోనూ ఎన్టీఆర్ వైద్యసేవలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ వైద్యసేవలు మరింత విస్తృతం చేస్తున్నట్లు జిల్లా సమన్వయకర్త ఎస్.అవని అన్నారు. స్థానిక సామాజికా సుపత్రిలో గురువారం వైద్యం అందుతున్న రోగులను పరామర్శించారు.

పాగా వేసేయ్.. అడిగితే చూద్దాం

- న్యూస్‌టుడే, హిరమండలం, పాతపట్నం

పాతపట్నం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఖాళీ స్థలం కనబడితే చాలు అక్రమార్కులు బరితెగిస్తున్నారు. కొందరి అండ చూసుకొని పాగా వేస్తున్నారు. అన్నీ తెలిసినా ప్రభుత్వాధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఆక్రమణలు తొలగించాలని తూతూమంత్రంగా చర్యలు తీసుకుని చేతులు దులిపేసుకుంటున్నారు. విచారణల పేరుతో కాలం వెళ్లదీస్తున్నారు.

★ కొత్తూరు మండలం కర్లెమ్మ గ్రామ సమీపంలో దేవాదాయశాఖ పరిధిలో 50 సెంట్ల భూమి ఆక్రమణలకు గురైంది. ఈ వ్యవహారం ఆర్డీవో దృష్టికి వెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. వసప గ్రామం సమీపంలోని హిరమండలం వ్యవసాయ మార్కెట్ కార్యాలయానికి చెందిన తొమ్మిది ఎకరాల విలువైన భూమి ఆక్రమణలకు గురైంది. చర్యలు తీసుకోవాలని ఏఎంసీ కార్యాలయం నుంచి రెవెన్యూ అధికారులకు లేఖలు వెళ్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. హిరమండలం పీహెచ్‌సీకి సమీపంలో గొట్టాబ్యారేజీ సెంటరు ఏబీ రహదారికి పక్కనున్న స్థలంలో కొంతమంది నిర్మాణాలకు మట్టి రాళ్లు వేశారు. రెవెన్యూ అధికారులు వాటిని తొలగించాలని ఆదేశించినా ఆ పనులు పూర్తి కాలేదు.

గొట్టాబ్యారేజీ సెంటర్ సమీపంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న వీఆర్వోలు

అధికారుల దృష్టికి వెళ్లినా ఆక్రమణలపై పరిష్కార చర్యలు శూన్యం

★ పాతపట్నం మండల కేంద్రంలో ఎర్ర చెరువు ఆక్రమణలకు గురైంది. దీనిపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు కరవయ్యారు. మెళియాపుట్టి మండలం చాపర సమీపంలో పర్లాఖిముండి-పూండి రహదారి పక్కన ఇళ్ల స్థలాలు, మెళియాపుట్టిలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ప్రభుత్వం గుర్తించిన స్థలాల పక్కన ఉన్న లేఅవుట్లలో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. ఎల్‌ఎన్‌పేట మండల కేంద్రంలో డోల చెరువుగట్టు, బారికవాని చెరువు, హిరమండలం మండలంలో పోలినాయుడు చెరువు ఆక్రమణల చెరలోకి వెళ్లిపోయాయి.

చర్యలు తీసుకుంటాం..

ప్రభుత్వ స్థలాల ఆక్రమణల సమస్య మా దృష్టికి వచ్చింది. కొన్నింటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాం. విచారించి చర్యలు తీసుకుంటాం.

- కృష్ణమూర్తి, ఆర్డీవో టెక్కలి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

సమస్య: నందిగాం మండలం పెద్దతామరాపల్లి బీసీ కాలనీలో 12 వీధి దీపాలకు 5 వెలగడం లేదు. అన్నీ వెలిగేలా చర్యలు తీసుకోవాలి. **- వాకాడ లక్ష్మణరావు, స్థానికుడు**

సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతాం. **- లక్ష్మణరేఖ, పంచాయతీ కార్యదర్శి, పెద్దతామరాపల్లి.** - న్యూస్‌టుడే, నందిగాం

? శ్రీముఖలింగంలో దోమల బెడద ఎక్కువగా ఉంది. మురుగు కాలువలను శుభ్రం చేయాలి. ఫాగింగ్ చేపట్టాలి. **- నాయుడు గారి రాజశేఖర్, శ్రీముఖలింగం** ★ ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నాం. దోమల నివారణకు ఫాగింగ్ చేయించేలా చర్యలు చేపడతాం. **- పి.ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో జలుమూరు.** - న్యూస్‌టుడే, జలుమూరు

? కోటబొమ్మాళి స్టేట్‌బ్యాంక్, విద్యుత్తు నగర్ కాలనీ వెనక రెండోవీధికి సరైన రహదారి లేక ఇబ్బంది పడుతున్నాం. **- కాలనీ వాసులు, కోటబొమ్మాళి** ★ సందర్శించి చర్యలు తీసుకుంటాం. **- అంజిత్‌కుమార్, ఏఈఈ, పీఆర్, కోటబొమ్మాళి** - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

ఇంకెన్నాళ్లీ ఖాళీ పైపులు..

వెలుసోదలో మూడేళ్ల కిందట జల్‌జీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి ఏళ్లు గడుస్తున్నా చుక్క నీరు అందడం లేదని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల ముందు ఖాళీ పైపులు దర్శనమిస్తున్నాయని, అధికారులు స్పందించి తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై గ్రామీణ తాగునీటి విభాగం జేఈ మధుసూదనరావు వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, జలుమూరు

ప్రమాదం వాలి చూస్తోంది..

గొట్టా బ్యారేజీ వద్ద కుడి వైపున విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా పక్కకు వంగి ఉంది. బ్యారేజీ వద్ద విద్యుత్తు సరఫరాకు అప్పట్లో ఇనుప స్తంభాలు ఏర్పాటు చేశారు. వాటి స్థానంలో సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని, ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గొట్టా బ్యారేజీ కార్యాలయం డీఈఈ బోయన సరస్వతి మాట్లాడుతూ ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, హిరమండలం

ఏళ్లయినా... పేర్లు మారవా?

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి సచివాలయం 1 ఉద్యోగుల పట్టిక అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. పంచాయతీ గ్రేడ్ 2 కార్యదర్శి (డీడీవో) విశ్వనాథానికి బదిలీ అయ్యి ఏళ్లు గడుస్తున్నాయి. ఆయన స్థానంలో ముగ్గురు అధికారులు మారినా పేరు బోర్డుపై పాత పేరే దర్శనమిస్తోంది. మరికొందరి పేర్లు ఇలానే ఉన్నాయి. ఇప్పటికైనా పేర్లు, చరవాణి నంబర్లు మార్చాలని స్థానికులు కోరుతున్నారు. చర్యలకు ఆదేశిస్తామని డీడీవో అలివేలు మంగమ్మ స్పష్టం చేశారు. - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

శునకాలున్నాయ్.. చూసుకొని వెళ్లండి

నరసన్నపేట మండలం ఉర్లాంలోని వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ అలజడి సృష్టిస్తున్నాయి. ప్రధానవీధిలో తిరుగుతూ పాదచారులతోపాటు వాహనదారులను వెంబడిస్తూ పలువురిని గాయపరుస్తున్నాయి. బయటకు రావాలంటే భయపడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటి నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్ వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

అసంపూర్తి భవనం..

కొత్తూరు మండలం మాతల గ్రామ సచివాలయ భవనాన్ని వీరనారాయణపురం వద్ద గత ప్రభుత్వ హయాంలో నిర్మించి, మధ్యలోనే వదిలేశారు. ఈ భవనంలోనే మాతల, కుద్దిగాం పంచాయతీ ప్రజలకు సేవలందించనున్నారు. భవన నిర్మాణం పూర్తి చేసి, తమ ఇబ్బందులు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై పీఆర్ ఏఈ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ భవనాన్ని పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, కొత్తూరు

కొత్తమ్మతల్లి సేవలో జడ్జి

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కొత్తమ్మతల్లి అమ్మవారిని నరసన్నపేట, కోటబొమ్మాళి (ఇన్‌ఛార్జి) జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి గురువారం దర్శించుకున్నారు. ఈవో వాకచర్ల రాధాకృష్ణ పలువురు జడ్జికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మకర్తలిమండలి సభ్యుడు మంచాల వెంకటరావు పాల్గొన్నారు.

హరితవనంలా తీర్చిదిద్దుతాం

నరసన్నపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణను హరితవనంలా తీర్చిదిద్దుతామని ప్రిన్సిపల్ పి.లత తెలిపారు. వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మొక్కలను కళాశాల ప్రాంగణంలో నాటారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివ్వాలకు అభినందన

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: శ్రీకాకుళం రెండో అదనపు న్యాయస్థానం ఏపీపీగా నియమితులైన శివ్వాల తేజేశ్వరరావును పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, నియోజకవర్గం, మండల తెదేపా నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఎల్ఎన్‌పేట మండలం రావిచెంద్రిలో అభిమానులు సంబరాలు నిర్వహించారు.

పరిశుభ్రతలో ఆదర్శంగా నిలవాలి

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: పరిశుభ్రతలో కొత్తపేట గ్రామపంచాయతీ ఆదర్శంగా నిలవాలని ఎంపీటీసీ మాజీ సభ్యుడు మక్క లక్ష్మణరావు, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి బాబూరావు అన్నారు. పంచాయతీలో చెత్త సేకరణ కోసం మంజూరు చేసిన ట్రాక్టరును ప్రారంభించారు.

ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలం ఎస్సైగా **వి.హేమంత్ కల్యాణ్** బాధ్యతలు స్వీకరించారు. నరసన్నపేటలో శిక్షణ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఈయనను తొలిసారి హిరమండలం ఎస్సైగా నియమిస్తూ ఎస్పీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మండల కేంద్రం మెళియాపుట్టిలో 43 మంది పదో తరగతి విద్యార్థులకు తెదేపా నాయకులు యేరుసు శ్రీనివాస్ రెడ్డి, పూర్ణిమ దంపతులు నమూనా పత్రాలు, అట్టలు, పెన్నులు తదితరాలను అందజేశారు.

బాధితుడికి ఆర్థిక సాయం

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: పరుశురాంపురం పంచాయతీ హీరాపురం గ్రామానికి చెందిన జన సైనికుడు ఎం.జానకిరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. పాతపట్నం జనసేన నాయకురాలు భవానీ రూ.20 వేలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఇందులో భాగంగా జనసేన మండల నాయకులు దుక్క బాలరాజు, సవర రామ్మూర్తి, కిరణ్ నగదు అందజేశారు.

గేటు వితరణ

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట ఉన్నత పాఠశాలలో 1993-94 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు రూ.40 వేలు ఖర్చుతో ఇనుప గేట్ తయారుచేసి అందించారు. ఈ గేటును హెచ్ఎం ఆర్.రామకృష్ణారావు ప్రారంభించారు. పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

వేడుకగా భీష్మ ఏకాదశి

సారవకోట: పుష్పాలంకరణలో కల్యాణ వేంకటేశ్వరుడు

కోటబొమ్మాళి: తిలారులో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం భీష్మ ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. తెల్లవారు జామున నుంచే భక్తులు వైష్ణవాలయాల వద్ద బారులు తీరారు. కల్యాణాలు, వ్రతాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు.

-న్యూస్‌టుడే, బృందం

నరసన్నపేటలో..

ఉప్పొంగిన భక్తిభావం...

వనితమండలం నుంచి శాలిహుండం యాత్రకు వెళ్తున్న ప్రజలు

పోలాకి, న్యూస్‌టుడే: వనితమండలం గ్రామం పక్కన ఉన్న వంశధార నదిలో నడుచుకుంటూ పది వేల మంది భక్తులు గురువారం శాలిహుండం వేణుగోపాలస్వామి యాత్రకు తరలివెళ్లారు. పోలాకి, నరసన్నపేట, జలుమూరు, సంతబొమ్మాళి మండలాల వారు ఏటా ఇక్కడ నుంచి యాత్రకు వెళ్తుంటారు. పంచాయతీ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు కమిటీగా ఏర్పడి యాత్రకు వెళ్లే ప్రజలకు సహకారం అందించారు. ఎస్సై రంజిత్ బందోబస్తు నిర్వహించారు. ✦ వనితమండల గ్రామ సమీపంలో ఉన్న వంశధార నది మీదుగా శాలిహుండం యాత్రకు వెళ్లి తిరిగి వచ్చే భక్తులకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నదానం చేశారు. బాటసారులకు ఆయనే స్వయంగా వడ్డించారు.

సకాలంలో సరకులు చేరవేయండి

గోదాంలో దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎస్‌వో సూర్యప్రకాశరావు

జలుమూరు, న్యూస్‌టుడే: పౌరసరఫరాల గిడ్డంగి నుంచి సకాలంలో చౌకధరల దుకాణాలకు సరకులు చేరవేయాలని డీఎస్‌వో జి.సూర్యప్రకాశరావు అన్నారు. జలుమూరు పౌరసరఫరాల గోదాంలో గురువారం తనిఖీలు నిర్వహించారు. సరకు నిల్వలు, దస్త్రాలను పరిశీలించి సరిచూశారు. సీఎస్ డీటీ జాఫర్ షరీఫ్, గోదాం ఇన్‌ఛార్జి కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ మండల శాఖ ఎన్నిక

కొత్తూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని ఏపీటీఎఫ్ సంఘ రాష్ట్ర కౌన్సెలర్ శాంతారాం అన్నారు. మండలంలోని నివగాం గ్రామంలో గురువారం ఏపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం మండల శాఖ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడిగా వి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా యూ.బాలకృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా సోమేశ్వరరావు, ఉపాధ్యక్షులు శంకరరావు, ఎల్.సింహాద్రినాయుడు, ఎమ్.మురళీకృష్ణ, లావణ్య, సహాయ కార్యదర్శులు, మహిళా కన్వీనర్లు తదితరులు ఎన్నికయ్యారు.

నివగాంలో నూతనంగా ఎన్నికైన ఏపీటీఎఫ్ నాయకులు, ప్రతినిధులు, ఉపాధ్యాయులు

పశువైద్య శిబిరాలు పాడిరైతులు వినియోగించుకోవాలి

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), నందిగాం, పోలాకి, న్యూస్‌టుడే: ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా జిల్లా ప్రతినిధి నాళ్ల చిన్ని ఆదినారాయణ సూచించారు. కోటబొమ్మాళి మండలం కురుడు పశువైద్య కేంద్రం పరిధిలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ✦ నందిగాం సుభద్రాపురం, పోలాకి మండలం కోడూరు గ్రామంలో పశువైద్య శిబిరాలు నిర్వహించారు.

స్పందనకు వందనం

రెక్కల కష్టానికి ఉపశమనం... బడ్డవానిపేటలో ధాన్యం విక్రయానికి అన్నదాతలు పడుతున్న కష్టాలపై ఈ నెల 25న 'రెక్కల కష్టం అమ్మకానికి అష్టకష్టాలు' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన కథనంపై అధికారులు స్పందించారు. ధాన్యం కొనుగోలు చేసి గంటలోనే రైతు ఖాతాల్లో పైకం జమ చేశారు.

- న్యూస్‌టుడే,నరసన్నపేట గ్రామీణం

బోరు బాగు.. వెలుసోద ఎస్సీ కాలనీలో బోరు మరమ్మతులకు గురికావడంతో కాలనీవాసుల ఇబ్బందులపై ఈనెల 25న ఈనాడులో 'బోరు బాగుచేయండి సారూ..' శీర్షికతో వచ్చిన కథనానికి డిప్యూటీ ఎంపీడీవో పి.ఉమామహేశ్వరరావు స్పందించారు. సిబ్బందిని పంపించి బోరు బాగు చేయించారు. - న్యూస్‌టుడే, జలుమూరు

శ్రీముఖలింగేశ్వరస్వామి గ్రామోత్సవం

జలుమూరు, న్యూస్‌టుడే: శైవ క్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వరస్వామి గ్రామోత్సవం గురువారం రాత్రి నిర్వహించారు. మాఘమాసం భీష్మ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని పూజలు చేశారు. సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను అలంకరించి పల్లకిలో ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు.

రాములమ్మ పేరంటాలకు ప్రత్యేక పూజలు

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేట మండలం గోపాలపెంటలో యాళ్ల రాములమ్మ బాల పేరంటాల ఆలయ వార్షికోత్సవ జాతర గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు పేరంటాలకు పసుపు, కుంకుమలతో పూజించి చీరలు, అరటి గెలలతో మొక్కులు చెల్లించారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నీటి సంఘం అధ్యక్షుడు శిమ్మ చంద్రశేఖరరావు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

వైభవంగా వార్షికోత్సవం

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోటలో కొలువైన వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త తులగాపు సింహాచలం, దాక్షాయని దంపతులు, ఆలయ అర్చకుడు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనకదుర్గమ్మ జాతర

పోలాకి, న్యూస్‌టుడే: మండల కేంద్రం పోలాకిలో కనకదుర్గా భవానీ జాతర గురువారం ఘనంగా ప్రారంభమైంది. తెల్లవారు జామునుంచే భక్తులు అమ్మవారి ఆలయానికి పోటెత్తారు. ధర్మకర్త టంకాల శ్రీరాములు మాట్లాడుతూ గత 23 ఏళ్లుగా భక్తులు, ప్రజల సహకారంతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: అడవుల సంరక్షణ అందరి బాధ్యతని దీనికి అందరూ సహకరించాలని అటవీ శాఖ సెక్షన్ అధికారి ఈశ్వరరావు అన్నారు. గురువారం జాడుపల్లిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అడవికి నిప్పులు పెట్టడంతో పర్యావరణానికి నష్టం కలుగుతుందని ప్రజలకు వివరించారు.

మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే చర్యలు

కొత్తూరు, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలు రవాణా చేస్తే చట్టపరమైన చర్యలుంటాయని ఎస్సై కె.వెంకటేశ్ హెచ్చరించారు. మండలంలోని కలిగాంలో సంకల్పం కార్యక్రమంలో భాగంగా గురువారం సమావేశం నిర్వహించారు. ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళల రక్షణ చట్టాలను వివరించారు. గ్రామస్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆధ్వర్యంలో పాల డెయిరీ ప్రారంభం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: జిల్లాలో 8వ, కోటబొమ్మాళి మండలంలో మహిళల ఆధ్వర్యంలో డెయిరీ సహకార సంఘం పాలసేకరణను పశుసంవర్ధకశాఖ జిల్లా నోడల్ అధికారి జి.నారాయణరావు గురువారం చౌదరికొత్తూరులో ప్రారంభించారు. సంఘం ద్వారా మూడు నెలలు నిరాటంకంగా పాల సేకరణ నిర్వహించిన తదుపరి శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని నోడల్ అధికారి పేర్కొన్నారు. నోడల్ పశువైద్యాధికారి డా.ఓంకార్, మండల పశువైద్యాధికారి కిరణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

చౌదరికొత్తూరులో పాల సేకరణను ప్రారంభిస్తున్న జిల్లా నోడల్ అధికారి నారాయణరావు

శుద్ధ జలం ఉత్తిమాటే

- న్యూస్‌టుడే, జలుమూరు, సారవకోట, నరసన్నపేట, నరసన్నపేట గ్రామీణం, పోలాకి

అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివే ప్రీస్కూలు పిల్లలకు, ఇక్కడ జరిగే సమావేశాలకు హాజరయ్యే గర్భిణులు, బాలింతలకు శుద్ధజలం అందించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వం 2022లో సొంత భవనాలు ఉన్న కేంద్రాలకు యంత్రాలు పంపిణీ చేశారు. అప్పట్లో గుత్తేదారు హడావుడిగా అమర్చి వాటి నిర్వహణ గాలికొదిలేశారు. ఏళ్లుగా అధికారుల పర్యవేక్షణ లేక చాలా చోట్ల ప్లాంట్లు మూలకు చేరాయి. అధికారులు స్పందించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని చిన్నారుల తల్లిదండ్రులు, సిబ్బంది కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి...

★ జలుమూరు మండలం శ్రీముఖలింగం, దరివాడ, టెక్కలిపాడు తదితర కేంద్రాల్లో శుద్ధ జల యంత్రాలు మరమ్మతులకు గురయ్యాయి. లింగాలవలస, చల్లవానిపేట కేంద్రాల్లో ఈ యంత్రాలు ఉన్నా వినియోగానికి దూరంగా ఉన్నాయి.

★ సారవకోట మండలంలో అలుదు, కుమ్మరిగుంట, జమచక్రం, వెంకటాపురం కేంద్రాల్లో యంత్రాలు మరమ్మతులకు గురయ్యాయి.

★ నరసన్నపేట మండలంలో ఉర్లాం, బొడ్డవానిపేట తదితర కేంద్రాల్లో వినియోగానికి నోచుకోక మూలన పడి ఉన్నాయి. పోలాకి మండలంలో పోలాకి, పల్లిపేట, ఎస్.ఎల్.పురం, జొన్నాంలోనూ ఇదే పరిస్థితి.

లింగాలవలస అంగన్‌వాడీ కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న శుద్ధ జల యంత్రం

వినియోగంలోకి తీసుకొస్తాం..

అంగన్‌వాడీ కేంద్రాల్లో శుద్ధ జల యంత్రాలు వినియోగంలోకి తీసుకు వచ్చేలా చర్యలు చేపడుతున్నాం. యంత్రాలు పనిచేసిన చోట్ల వినియోగించాలని కార్యకర్తలకు ఆదేశించాం. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులకు గురైన వాటిని సరిచేసేందుకు కృషిచేస్తాం.

- సీహెచ్.వంశీప్రియ, సీడీపీవో సారవకోట, అనురాధ, అసిస్టెంటు సీడీపీవో, నరసన్నపేట

నరసన్నపేట నియోజకవర్గ వివరాలు

మండలం	మొత్తం కేంద్రాలు	సొంత భవనాలు	ప్లాంటు ఇచ్చినవి
జలుమూరు	98	69	15
సారవకోట	95	70	20
నరసన్నపేట	115	98	22
పోలాకి	122	79	23

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె



సారవకోట మండలం అలుదు గ్రామానికి చెందిన సతివాడ నారాయణరావు (60) గుండె పోటుతో మరణించారు. నారాయణరావు, లక్ష్మీకాంతం దంపతులకు ఇద్దరు కుమార్తెలు సంతానం కాగా చిన్నకుమార్తె నీరజాక్షి తండ్రికి గురువారం తలకొరివి పెట్టారు. - న్యూస్‌టుడే, సారవకోట

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

శ్వేతగిరిపైకి వెళ్తున్న భక్తులు

ఉత్సవ మూర్తుల ఊరేగింపు

శ్వేతగిరి.. భక్తజన సిరి

క్యూలైన్లలో రద్దీ

గార మండలం శాలిహుండంలో శ్వేతగిరిపై వేణుగోపాల స్వామి నామస్మరణ మార్మోగింది. కాళీయ మర్దన వేణుగోపాలస్వామి తిరుకల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభంగా జరిగాయి. గురువారం చక్ర తీర్థ స్నానానికి భక్తజనం పోటెత్తారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. -న్యూస్‌టుడే, గార

వేణుగోపాలస్వామిని దర్శించుకుంటున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

వ్యర్థాలు తొలగించారు

స్పందనకు వందనం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: అరసవల్లి ఆదిత్యనగర్ కాలనీలో ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా చేపట్టకపోవడంతో ఎక్కడికక్కడ వ్యర్థాలు పేరుకుపోయాయి. పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని 'ఈనాడు'లో ఈ నెల 29న 'కంపు..కంపు' శీర్షికతో ప్రచురితమైన వార్తపై నగరపాలక సంస్థ కమిషనర్ కమలాకర్ స్పందించారు. తొలగింపునకు చర్యలు తీసుకున్నారు.

వరం కాలనీలో.. జీవనం శాపం..!

ఎచ్చెర్ల(కొయిరాళ్లు), న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం ఫరీదుపేట పంచాయతీలోని వరం కాలనీలో మౌలిక వసతుల లేమితో ప్రజలు నరకం చూస్తున్నారు. రెండు వందలకుపైగా ఇళ్లు ఉన్నాయి. కాలనీ ఏర్పడి దశాబ్దాలు గడస్తున్నా.. వీధి దీపాలు, తాగునీరు, కాలువలు, సీసీ రోడ్డు వంటి కనీస సౌకర్యాలు లేవు.

★ కాలువలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపై నిలిచిపోతోంది. దోమలు ఎక్కువయ్యాయి. వర్షాకాలంలో సమస్య రెండింతలవుతోంది.

★ ప్రధాన రహదారికి మాత్రమే సీసీ రోడ్డు నిర్మించారు. వీధి దీపాలు లేకపోవడంతో అంధకారం అలుముకుంటోంది.

కాలువ లేకపోవడంతో నిలిచిపోయిన మురుగు, పెరిగిన మొక్కలు

★ కాలనీలో 2016 సమగ్రరక్షితమంచి నీటి పథకం నుంచి తాగునీటి సరఫరా చేసేందుకు వీధులకు కుళాయిలు ఏర్పాటు చేశారు. అయినా ఒక్క కుళాయి కూడా పని చేయడం లేదు.

★ శ్మశానం లేకపోవడంతో సొంత గ్రామాలకు మృతదేహాలను తీసుకెళ్లి దహన సంస్కారాలు చేస్తున్నారు.

'వరం కాలనీలో సమస్యలపై పంచాయతీ పాలక వర్గం సమావేశం దృష్టికి తీసుకెళ్లి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం.' అని పంచాయతీ కేశవరావు తెలిపారు.

తెరపై ఈనాడు

★ ఎస్‌వీసీ (రామలక్ష్మణ): **మన శంకరవరప్రసాద్ గారు** ★ మారుతి : **త్రిముఖ, జగన్నాథ్, దేవగుడి** ★ కిన్నెర : **భర్త మహాశయులకు విజ్ఞప్తి** ★ సూర్య : **అనగనగా ఒక రాజు** ★ కీర్తన : **నారీ నారీ నడుమ మురారీ** ★ సరస్వతి : **రాజాసాబ్** ★ కీర్తిక : **ఓం శాంతి శాంతి: శాంతిః** – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

వైభవంగా అనఘా వ్రతాలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగర పరిధి ఫాజుల్‌బేగ్‌పేట వద్ద కొత్త వంతెన సమీపంలో చిందత్త నాథ క్షేత్రం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. దత్త హోమం, సామూహిక అనఘా వ్రతాలు, గురు పాదుకా పూజలు నిర్వహించారు. అన్నదానం చేశారు. ఆలయ ట్రస్టీ, సభ్యులు, మాతృశ్రీ మండలి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

?: పంతులుపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. కృష్ణ, ఆమదాలవలస ❖ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

?: ఇందిరాగాంధీ కూడలి మలుపు వద్ద కొందరు సాయంత్రం కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. - శ్రీను, స్థానికుడు ❖ పరిశీలించి.. సమస్య లేకుండా చూస్తాం. - బాలరాజు, ఎస్సై, ఆమదాలవలస

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఆదిత్యుని సేవలో విశ్రాంత ఐఏఎస్ అధికారి

అరసవల్లిలో కొలువైన సూర్యనారాయణస్వామిని గురువారం విశ్రాంత ఐఏఎస్ అధికారి గిరిజా శంకర్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం అనివెట్టి మండపంలో అర్చకులు వేదాశీర్వచనం పలికి ప్రసాదాలు అందజేశారు. ఈవో కేఎన్‌వీడీవీ ప్రసాద్ చిత్రపటాన్ని బహూకరించారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

తరలింపు.. మరిచారా?

ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస ఆర్‌ఆర్ కాలనీ సమీపంలో ఇళ్ల ముందున్న రోడ్డుపై చెత్త నిల్వ చేస్తుండటంతో గ్రామస్థులకు అవస్థలు తప్పడం లేదు. చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరుతున్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఈవోపీఆర్డీ గోపాలరావు తెలిపారు.

–న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

సుందరంగా కార్గిల్ పార్కు

వ్యాయామ పరికరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా హౌసింగ్ బోర్డు కాలనీలో కార్గిల్ పార్కును అన్ని వసతులతో సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. కార్గిల్ పార్కును గురువారం ఆయన సందర్శించి పనులు పరిశీలించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక చొరవతో పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆయన వెంట సుడా ఎస్ఈ పి.సుగుణాకరరావు, తెదేపా నాయకులు ఉన్నారు.

ఉన్నా..ఉపయోగం సున్నా!

రథసప్తమి సందర్భంగా శ్రీకాకుళం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన రహదారులపై విద్యుత్తు స్తంభాలకు రంగుల విద్యుద్దీపాలతో కూడిన రోప్ లైట్లు అమర్చారు. కొత్తవంతెన, పలు ప్రాంతాల్లో వెలగడం లేదు. గతంలో రూ.లక్షలు వ్యయం చేసి ఏర్పాటు చేసినవి నిరుపయోగంగా మారాయి. ఈ విషయమై నగర పాలక సంస్థ కమిషనర్ కమలాకర్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

వెంటపడి.. భయపెడుతున్నాయి

రణస్థలం మండల కేంద్రం జేఆర్‌పురంలో శునకాలు హల్‌చల్ చేస్తున్నాయి. నడిచి, వాహనాలపై వెళ్తున్నవారి వెంట పరుగెత్తడంతో భయాందోళన చెందుతున్నారు. వెంకటేశ్వరకాలనీ ఇటీవల కుక్కలు 13 మందిని కరిచాయి. పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ వద్ద ప్రస్తావించగా గ్రామ సింహాల నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు.

–న్యూస్‌టుడే, రణస్థలం

కేవీకే సేవలకు పురస్కారం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 2024-2025 సంవత్సరానికి ఆమదాలవలస కృషివిజ్ఞాన కేంద్రం అందించిన సేవలకు రాష్ట్ర స్థాయి ఉత్తమ కృషివిజ్ఞాన కేంద్రం అవార్డుకు ఎంపికైంది. గుంటూరు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.ఆర్.శారదాజయలక్ష్మీదేవి చేతుల మీదుగా ఆమదాలవలస కృషివిజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డా. కె.భాగ్యలక్ష్మీ పురస్కారం అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న కృషివిజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త భాగ్యలక్ష్మి

ముందే చూడొచ్చు.. నచ్చితే చదవొచ్చు..!

ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జేకేసీ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం జూనియర్, డిగ్రీ కళాశాల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు సమీప డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు పొందేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. 'ఓపెన్ డే' పేరుతో కళాశాల సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు వసతులు, అధ్యాపకులను పరిచయం చేస్తున్నారు.

❖ అన్ని జూనియర్ కళాశాలల్లో అనుకూలంగా ఉండే రోజును కేటాయించి డిగ్రీ కళాశాలల సందర్శన చేయిస్తున్నారు. ఇటీవల శ్రీకాకుళంలోని పురుషుల డిగ్రీ కళాశాలను బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు సందర్శించారు. గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్, జేకేసీ ల్యాబ్, బోటనీ గార్డెన్, జువాలజీ ల్యాబ్, కామర్స్, ఆర్ట్స్ విభాగాలు, తరగతి గదులను విద్యార్థులు తిలకించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వసతులు చూసిన విద్యార్థులు అక్కడ చదవాలా వద్దా నిర్ణయించుకుంటారు. దీన్నే ఓపెన్ డే కార్యక్రమంగా పిలుస్తున్నారు.

❖ 'పురుషుల డిగ్రీ కళాశాలలోని భౌతిక, రసాయన శాస్త్ర ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్, జేకేసీ ఇతర ల్యాబ్‌ల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఉన్నాయి. ఇంటర్ పూర్తి చేసి ఇక్కడే డిగ్రీ చేరుతాను' అని విద్యార్థి ఇటీవల డిగ్రీ కళాలను సందర్శించిన హరీశ్ తెలిపాడు.

'ప్రైవేటు కళాశాలకు దీటుగా మా కళాశాలలో నైపుణ్యంతో కూడిన బోధన ఉంటుంది. క్లాస్‌వర్క్‌తో పాటు నైపుణ్యాన్ని పెంచే విధంగా సర్టిఫికెట్ కోర్సులు నిర్వహిస్తున్నాం అని పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై.పోలినాయుడు తెలిపారు.'

భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి పూజలు

కలెక్టర్ బంగ్లా వద్ద కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణం చేస్తున్న భక్తులు

పీఎన్ కాలనీ నారాయణ తిరుమలలో పూజలందుకున్న ఉత్సవ మూర్తులు

శ్రీకాకుళం సాంస్కృతికం, శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని పలు దేవాలయాలకు గురువారం భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం, సత్యనారాయణస్వామి వ్రతాలు చేశారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం పొన్నాం పంచాయతీ పరిధి నవనంబాడులోని కోదండరామస్వామి మందిరంలో సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. భక్తులు భారీగా పాల్గొన్నారు.

ఘనంగా ఆదిత్యుని కల్యాణం

మాఘ శుద్ధ ఏకాదశి సందర్భంగా ఆదిత్యాలయంలో గురువారం సూర్యనారాయణస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనివెట్టి మండపంలో ప్రధానార్చకుడు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో క్రతువు చేపట్టారు. భక్తులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

ఆర్థిక సంఘ నిధులతో అభివృద్ధి పనులు

ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులతో నిధులతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సర్పంచి కొత్తకోట పూర్ణచంద్రరావు అన్నారు. ఫరీదుపేట గ్రామంలో ఆర్థిక సంఘం నిధులు రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం శంకు స్థాపన చేశారు.

–న్యూస్‌టుడే, ఎచ్చెర్ల(కొయిరాళ్లు)

విద్యార్థుల లఘుచిత్రానికి బహుమతి

పొందూరు గ్రామీణం, జి.సిగడాం, న్యూస్‌టుడే: ఎనర్జీ కన్జర్వేషన్ లఘుచిత్ర పోటీల్లో జి.సిగడాం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. విద్యార్థులు ఎస్.జ్యోతి, ఎల్.ఝాన్సీ, సందీప్, దిల్లేశ్వరరావు నటించిన ఈ చిత్రానికి కోట తిరుపతిరావు దర్శకత్వం వహించారు. ప్రతిభను మెచ్చిన రాష్ట్రం ఉత్తమ ప్రోత్సాహక లఘు చిత్రంగా ఎంపిక చేసింది. సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు విద్యార్థులు బహుమతి అందుకున్నారు.

మత్తుతో జీవితం చిత్తు..!

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డా. బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం జాతీయసేవాపథకం సమన్వయకర్త డా. డి. వనజ అన్నారు. పొన్నాడ గ్రామంలో శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న జాతీయసేవా పథకం శిబిరంలో గురువారం ఆమె పాల్గొని అవగాహన మత్తుతో జీవితాలు నాశనమవుతాయన్నారు.

విజ్ఞానంతోనే సామాజిక అభ్యున్నతి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: వెన్నెలవలస జవహార్ నవోదయ విద్యాలయంలో గురువారం జిల్లా స్థాయిలో సైన్సు ఎగ్జిబిషన్ నిర్వహించింది. 30 పాఠశాలల నుంచి 81 ప్రాజెక్టులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యాలయం ప్రిన్సిపల్ బి.బేతనస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీకాకుళం ఆర్జీయూకేటీ డైరెక్టర్ కె.వి.జి.డి.బాలాజీ పాల్గొని ప్రదర్శన ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రవిబాబు హాజరయ్యారు. విజ్ఞానంతోనే సామాజిక అభ్యున్నతి కలుగుతుందన్నారు. ప్రాజెక్టులను పరిశీలించి, విద్యార్థులను

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డైరెక్టర్ కేవీజీడీ బాలాజీ

గోదాం ఇన్‌ఛార్జిపై ఆగ్రహం

దస్త్రాలను పరిశీలిస్తున్న డీఎస్వో సూర్యప్రకాష్

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జి.సూర్యప్రకాష్ ఆమదాలవలస ఎంఎల్ఎస్ పాయింట్(కేంద్రం) గోదాం ఇన్‌ఛార్జి శారదాదేవిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆమదాలవలస మండలం నిత్యావసర వస్తువులు నిల్వ చేసే గోదాం పరిశీలనకు సూర్య ప్రకాష్ వెళ్లారు. గోదాం ఇన్‌ఛార్జి శారదాదేవికి ముందస్తుగా సమాచారం అందించారు. అయినప్పటికీ ఆమె లేకపోవడంతో మండిపడ్డారు. పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. శ్రీకాకుళం కార్యాలయానికి వచ్చి కలవాలని ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ డీటీ వైకుంఠరావు గోదాం దస్త్రాలు, సరకులు చూపించడంతో పరిశీలించి వెళ్లిపోయారు.

కేసు కొట్టివేతపై హర్షం

వామపక్షాల నేతలు, న్యాయవాదులతో పరిశ్రమ ఉద్యోగులు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లా కోర్టులో గురువారం పైడిభీమవరంలోని ఓ పార్మా పరిశ్రమ ఉద్యోగులకు సంబంధించిన కేసు కొట్టివేయడంతో వామపక్షాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. 2014 డిసెంబరులో 1,500 మంది ఉద్యోగుల పోరాటాలపై యాజమాన్యం ఫిర్యాదుతో కేసులు నమోదయ్యాయి. పది మందికి చెందిన ఓ కేసులో ఉద్యోగులకు వామపక్షాల నాయకులు మద్దతుగా ఉన్నారు. సరైన ఆధారాలు లేకపోవడంతో నిర్దోషులుగా గుర్తించి కొట్టేశారు. జేఆర్‌పురం పోలీసు స్టేషన్‌లో నమోదైన ఈ కేసుకు సంబంధించిన తీర్పును జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కేఎం జమ్రత్ బేగం వెల్లడించారు. అనంతరం ఉద్యోగులను కలసిన వారిలో సీపీఐ కేంద్ర కమిటీ నేత కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, సీపీఐ ఎంఎల్ రాష్ట్ర నాయకుడు గుర్రం విజయకుమార్, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీ సుందరరామరాజు, పలువురు సీపీఐ నాయకులు ఉన్నారు.

PUBLIC NOTICE

Public are hereby informed that my client Aadhar Housing Finance Limited presenting by its Manager, Srikakulam states that Tamminaina Pattabhi, S/o Varahalu approached to my client company for HL Loan, he got the Schedule property through Registered Settlement Deed No. 326/2025, the one of the link document for the schedule property is Registered General Power of Attorney Deed No. 2245/2014, in the travelling unfortunately he lost the link document Original Registered General Power of Attorney Deed No. 2245/2014 and the same is not deposited elsewhere. Hence if anybody has found the document shall come forward within 7 days from this date.

SCHEDULE

The Vacant Site is covered in Sy. No. 82-12 Part, is situated at Srikakulam District, Amadalavalasa Sub-Division, Amadalavalasa Revenue Village, Amadalavalasa Municipality area, Western side of road leads to Pujaripeta to I.J.Naidupeta Colony, Northern side of Sri Venkateswara Kalyana Mandapam, Nearest Door No. 4-3-147/A, Vacant Site measuring, East-West 27 feet or 8.229 Mtrs, North-South 50 feet or 15.24 mtrs, To an extent of 150 Sq.yards or 125.55 Sq.mtrs, is having the following Boundaries

East : Slabbed House of Vyavaharapu Ramaswamy
South : Vacant Site of Ampolu Dharmarao
West : Vacant Site of Dondapati Krishnarao
North : 12 feet width Road

GORLE SOWJANYA LAXMI
Advocate, Srikakulam
Dt. 30-01-2026 Cell: 9160764533

డిమాండ్లు నెరవేర్చడంలో కూటమి విఫలం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్లు పరిష్కరించడంతో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎస్టీయూ నాయకులు అన్నారు. రొట్టవలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో త్వరలో చేపట్టనున్న ఆందోళనకు సంబంధించి కరపత్రాన్ని గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.రామకృష్ణారావు ఆవిష్కరించారు. పీఆర్సీ గడువు, బకాయిలపై మాట్లాడారు. శుక్రవారం తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేయడంతోపాటు ఫిబ్రవరి 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, 25న చలో విజయవాడ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా ఆర్మ్‌డ్ ఫోర్సెస్ వెటరన్స్ డే

ఫీల్డ్ మార్షల్ కరియప్ప సేవలను గుర్తు చేసుకుని ఏటా జనవరి 14న నిర్వహించే ఆర్మ్‌డ్ ఫోర్సెస్ వెటరన్స్ డే కార్యక్రమాన్ని గురువారం శ్రీకాకుళం సంక్షేమ సంఘ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 70 ఏళ్లు దాటిన 35 మంది మాజీ సైనికులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి శైలజ, గ్రూప్ కెప్టెన్ ఈశ్వరరావు, కల్నల్ రాజు, కల్నల్ చంద్రశేఖర్, సీనియర్ వెటరన్ సార్జంట్ ఎస్ఎస్ఎల్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మృతదేహం లభ్యం

కొల్ల సింహాచలం (పాతచిత్రం)

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళంరోడ్డు రైల్వేస్టేషన్ పరిసరాల్లోని ఆర్పీఎఫ్ బ్యారెక్ సమీపంలోని పొదల్లో గురువారం అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. మృతుడు సరుబుజ్జిలి మండలం, సవలాపురం కూడలి బురిడివలసకాలనీకి చెందిన కొల్ల సింహాచలం(58)గా గుర్తించారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉందని ఎస్సై బాలరాజు తెలిపారు. మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేశామన్నారు.

రేపు ఉద్యోగ మేళా

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: నెహ్రూ యువ కేంద్రంలో ఈ నెల 31న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సుధ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రిటైలర్ బ్యాంకు మిత్ర-ప్రమోటర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ సర్వీస్ అడ్వయిజర్, సర్వీస్ అడ్వయిజర్, టెలీకాలింగ్ విభాగాల్లో 65 ఖాళీలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు **www.ncs.gov.in** లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఎన్‌వైకే కార్యాలయానికి ఆ రోజు ఉదయం 10 గంటలకు ఆధార్ కార్డు, ధ్రువ పత్రాలతో హాజరు కావాలని స్పష్టం చేశారు.

సంక్షోభాల నివారణలో విఫలం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: విమానయాన రంగంలో సంక్షోభాలను నివారించడంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సనపల అన్నాజీరావు ఓ ప్రకటనలో విమర్శించారు. ఆయన అనుభవ రాహిత్యంతో ఆ రంగంలో దేశ ప్రతిష్ఠ దిగజారుతోందని ఆక్షేపించారు. విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున సంతాపం తెలిపారు.

అపార్‌తో బోలెడు ప్రయోజనాలు


మాట్లాడుతున్న డిజిటల్ ఇండియా కార్పొరేషన్ ప్రాంతీయ సమన్వయకర్త రవిపాండే

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: అపార్‌తో విద్యార్థులకు, విద్యా సంస్థలకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖకు చెందిన డిజిటల్ ఇండియా కార్పొరేషన్ ప్రాంతీయ సమన్వయకర్త రవిపాండే అన్నారు. యూజీసీ, నేషనల్ అకడమిక్ డిపాజటరీ, రాష్ట్ర ఉన్నత విద్యామండలి కలిసి స్థానిక అంబేడ్కర్‌విశ్వవిద్యాలయంలో గురువారం రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహించారు. అపార్ కోసం నమోదు చేసుకోవాలని కేంద్రం ఇప్పటికే మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. అకడమిక్ అకడమిక్ వివరాలు, ధ్రువపత్రాలు, సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు డిజి లాకర్‌లో భద్ర పరుస్తారన్నారు. వర్సిటీలో ఇప్పటి వరకు సుమారు 32,451 మంది విద్యార్థులు వివరాలు అపార్‌లో నమోదు చేసినట్లు రిజిస్ట్రార్ బిడ్డిక అడ్డయ్య తెలిపారు.

ఎన్నో అడ్డంకులు.. ఎన్నాళ్లీ కష్టాలు

సగంలో నిలిచిన తుంగపేట అంగన్‌వాడీ కేంద్ర భవనం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో (ఆమదాలవలస, పొందూరు, సరుబుజ్జిలి, బూర్జ) అంగన్‌వాడీ కేంద్రాల సొంత భవనాల నిర్మాణాలు నాలుగేళ్ల నుంచి నిలిచిపోయాయి. దీంతో చిన్నారులు అద్దె భవనాల్లో ఇరుకైన, గాలి, వెలుతురు లేని గదుల్లో ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ ఉపాధి గ్రామీణ పథకం నిధులతో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు వీటి నిర్మాణం ప్రారంభించారు.

▶ ఒక్కో కేంద్రానికి రూ.7 నుంచి 12 లక్షలు నాలుగేళ్ల కిందట మంజూరు చేశారు. కేటాయించిన నిధుల మేరకు కట్టి అనంతరం గుత్తేదారు చేతులెత్తేశారు.

▶ కూటమి ప్రభుత్వం చొరవ చూపి నిధులు విడుదల చేస్తే ఆయా కేంద్రాల నిర్మాణాలు పూర్తవుతాయని చిన్నారులు తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు. నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించామని, అందితే భవనాలు పూర్తి చేస్తామని సీడీపీవో సత్యశ్రీ తెలిపారు.

▶ పొందూరు మండలంలో 83 కేంద్రాలు ఉండగా 16 సొంతవి మినహా, 44 చోట్ల అద్దె భవనాల్లో ఉన్నారు. ప్రస్తుతం 7 నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 23 కేంద్రాలు పని చేస్తున్నాయి. తుంగపేటలోని కేంద్రంలో ఇరుకైన గదిలో కూర్చోబెట్టడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. పోషకాహారం, ఇతర సామగ్రి పెట్టుకునేందుకు స్థలం లేదని బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని అంగన్‌వాడీ కార్యకర్త ఆవేదన వ్యక్తం చేశారు.

● ఆమదాలవలసలో 201, సరుబుజ్జిలిలో 87, బూర్జలో 80 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి.

ఈనాడు తిరుపతి

శుక్రవారం జనవరి 30, 2026

తెప్పపై విహరించి.. భక్తులను అనుగ్రహించి

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం ఆండాళ్ సమేత శ్రీకృష్ణుడు తెప్పపై విహరించి భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఆండాళ్ సమేత శ్రీకృష్ణుడు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు స్వామి వారు తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు.

ప్రతిభాపాటవ పోటీలు నేడు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాస్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు శుక్రవారం జరగనున్నాయి. నాలుగు నెలలుగా తిరుపతి, శ్రీకాళహస్తి, పుత్తూరు, చిత్తూరు, పలమనేరు, మదనపల్లి కేంద్రాల్లోని 24 జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో పోటీలు జరిగాయి. ప్రతినెలా జరిగిన ఈ పోటీల్లో ఒక్కో కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు బహుమతులు అందుకుని జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. పోటీల అనంతరం వెనువెంటనే జిల్లాస్థాయి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేయనున్నారు.

వేదిక: తిరుపతిలోని ఓరియంటల్ కళాశాల

సమయం: ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు

నేటి నుంచి చంద్రబాబు కుప్పం పర్యటన



కుప్పం పట్టణం, శాంతిపురం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆదివారం సాయంత్రం వరకు కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించనున్నారు. సుమారు రూ.690 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ఆదివారం సాయంత్రం 3.00 గంటలకు ముఖ్యమంత్రి కుప్పం నుంచి అమరావతికి తిరుగు పయనం కానున్నారు.

వంటింట్లో ఆరోగ్యం

- తృణధాన్యాలు, పండ్లతో ఆహార పదార్థాలు
- మహిళా వర్సిటీ గృహ విజ్ఞానశాస్త్ర విద్యార్థినుల తయారీ

మహిళా వర్సిటీ(తిరుపతి), న్యూస్‌టుడే: పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు, విటమిన్లు ప్రతి ఒక్కరికీ అవసరం. పనిభారం, సమయాభావంతో చాలామంది పోష్టికాహారంపై శ్రద్ధ చూపడం లేదు. త్వరగా తయారు చేయగలిగే అల్పాహారం, ఇతర ఆహార పదార్థాలనే తింటున్నారు. అందుకే మానవ శరీరానికి అన్ని రకాల పోషకాలను వంటింట్లో దొరికే వస్తువులతోనే తయారు చేస్తున్నారు శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ గృహ విజ్ఞానశాస్త్ర విభాగంలోని ఇంటిగ్రేటెడ్ ఫుడ్ టెక్నాలజీ విద్యార్థినులు. వారు తయారు చేసిన ఆహార పదార్థాలపై పేటెంటుకు దరఖాస్తు చేయనున్నారు. తయారీ విధానం, ఉపయోగాలను 'న్యూస్‌టుడే'కు వివరించారు.

ఎముకల గట్టిదనానికి మిల్లెట్ క్రాకర్లు

రాగిపిండి, సజ్జపిండి, అరటి గుజ్జుతో న్యూట్రీ మిల్లెట్ క్రాకర్లు తయారు చేశా. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్, సోడియం, కాల్షియం, ఇనుము వంటివి లభిస్తాయి. రాగిలో కాల్షియం అధికంగా ఉండటంతో ఎముకల ఆరోగ్యానికి సహాయపడుతుంది. సజ్జలు జీర్ణక్రియకు మంచివి. దీర్ఘకాలం శక్తిని ఇస్తాయి. అరటి గుజ్జులో సహజ తీపి, ఫైబర్ ఉంటుంది.

– ఇంద్రాణి

జీర్ణం.. జీర్ణం.. గుమ్మడి గుజ్జు జీర్ణం

నీరు, గుమ్మడి కాయ గుజ్జు, బ్రౌన్ షుగర్, వాటర్ కెఫిర్ గింజలను ఉపయోగించి ఫర్మెంటెడ్ ప్రో బయోటిక్ పానీయాన్ని తయారు చేశా. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి (గట్‌హెల్త్) ఇది బాగా ఉపయోగపడుతుంది. ఇందులో ఎనర్జీ, కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్, విటమిన్ ఏ, కాల్షియం, ఫాస్పరస్ లభిస్తుంది. ఈ పానీయాన్ని రోజూ తాగితే మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది.

– గుణశ్రీ

కూరగాయల తొక్కలతో సూప్

కూరగాయలు కోసేటప్పుడు కాయలపై ఉన్న పొట్టు పడేస్తాం. ఇందులో మన శరీరానికి కావాల్సిన ఎన్నో విటమిన్లు ఉంటాయి. బీట్‌రూట్, క్యారెట్, ముల్లంగి, ఆలుగడ్డపై తోలు, క్యాబేజీ ఆకులు, కొత్తిమీర, పచ్చి బటానీ, కార్న్‌ఫ్లోర్, సాల్ట్‌తో వెజిటేబుల్ పీల్స్ సూప్ క్యూబ్స్ తయారు చేశా. వీటిని వేడి నీటిలో కావాల్సినంత వేసుకుంటే కరిగిపోతుంది. తర్వాత సూప్‌లాగా తాగేయచ్చు. విటమిన్ ఏ, సి, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్ వంటివి శరీరానికి సరిపడా సమకూరతాయి.

– చందనసాయి

మూలికా పానీయం.. ఉపశమనం

మాచా గ్రీన్‌టీ, జామ ఆకు పౌడర్, వాము ఆకుతో హెర్బల్ టీ బాల్స్ తయారు చేశా. ఈ బాల్స్‌ను ఒక గ్లాసు వేడి నీటిలో వేసుకుంటే వెంటనే కరిగిపోతాయి. మనకు కావాలంటే అదనంగా కొంచెం తేనె, నిమ్మరసం కలుపుకొని వేడిగా తాగొచ్చు. దీంతో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. మెటబాలిజం సమస్యకు పరిష్కారం లభిస్తుంది. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. మధుమేహ బాధితులకు బాగా ఉపయోగకరంగా ఉంటుంది. దగ్గు, జలుబుకు ఉపశమనం.

– యాసిన్

అడిగేదెవరు.. అమ్మేద్దాం

జగనన్న కాలనీల్లో స్థలాల విక్రయాలు

ఈనాడు– తిరుపతి: వైకాపా అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీ నాయకులు జగనన్న కాలనీలను ధనార్జన క్షేత్రాలుగా మార్చుకున్నారు. పేదలకు చెందాల్సిన స్థలాలను హస్తగతం చేసుకుని అమ్మేసుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇలా ఫ్యాను పార్టీ చోటామోటా నేతలు కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. ఎన్నికల తర్వాత కూటమి అధికారంలోకి రావడంతో వారి స్పీడ్‌కు బ్రేక్‌లు పడ్డాయి. ఇప్పుడు కొన్నిచోట్ల కూటమి నాయకులతో కలిసి పట్టాలను విక్రయించే పనిలో పడ్డారు. మరికొన్ని చోట్ల అధికార పార్టీ నేతలే దందాలో ముందుంటున్నారు.

ఎవరిని కలవాలో చెబుతూ..

ప్రస్తుతం చిత్తూరు, తిరుపతి జిల్లాలో అడపాదడపా తప్పా పెద్దగా ఇంటి స్థలాలు కేటాయించడంలేదు. కొందరికి మాత్రం ఖాళీగా ఉన్న జగనన్న కాలనీల్లో స్థలాలు చూపిస్తున్నారు. దాంతో ఇళ్లు కట్టుకోవాలని అనుకుంటోన్న మిగతావారు ప్రైవేటు స్థలాలు కొనేందుకు వెళ్తున్నారు. రియల్ వ్యాపారులు చెప్పే ధరను చూసి భయపడుతోన్న సామాన్యులు తిరిగి రెవెన్యూ యంత్రాంగాన్ని, దళారులను ఆశ్రయిస్తున్నారు. కొందరు వీఆర్వోలు గతంలో పట్టాలు పొందిన వైకాపా నేతల పేర్లను సూచిస్తున్నారు. అధికారం మారిన నేపథ్యంలో కూటమి నాయకులు కొందరు వారికి జత కలుస్తున్నారు.

ఇది చంద్రగిరి మండలం తొండవాడలోని జగనన్న కాలనీ. ఇక్కడ గతంలో కేటాయించిన స్థలాలను ఇప్పుడు అమ్మకానికి పెడుతున్నారు. ఇక్కడ రూ.5 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి, రేణిగుంట మండలాల్లో పలువురు వైకాపా చోటా నేతలు జగనన్న కాలనీలను ఆదాయ వనరుగా మార్చుకున్నారు. రేణిగుంట మండలం కొత్తపాలెంలో సుమారు 60 స్థలాలను అమ్ముకున్నారు. ఒక్కో పట్టాకు రూ.6 లక్షలు- రూ.7 లక్షలకు విక్రయించారు.

శ్రీకాళహస్తి, చంద్రగిరి వంటి నియోజకవర్గాల్లో రూ.5 లక్షలు- రూ.10 లక్షల వరకు పట్టాలను విక్రయిస్తున్నారు. చిత్తూరు, కుప్పం, వెంకటగిరి, సత్యవేడులో రూ.2 లక్షలు- రూ.5 లక్షలకు అమ్మేస్తున్నారు. అనధికారికంగా ఒప్పందాలు కూడా చేసుకుంటున్నారు.

ఇప్పటికీ వారిదే హవా

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఊరందూరు, రాజీవ్‌నగర్‌పై వైకాపా నేతలు గద్దల్లా వాలారు. ఇప్పటికీ అక్కడ వారే హవా చూపిస్తున్నారు. భూసేకరణలో డబ్బులు నొక్కేసిన నాయకులు, చివరకు పట్టాలను పప్పుబెల్లాల్లా అమ్మేశారు. ఊరందూరు లేఅవుట్‌కు 175 ఎకరాలు సేకరించి 4,650 గృహ నిర్మాణాలకు ఆమోదం తెలిపారు. ఈ కాలనీ కేంద్రంగానే ఫ్యాను పార్టీ శ్రేణులు కోట్ల రూపాయలు సంపాదించారనే ఆరోపణలున్నాయి.

వట్టివేరు.. ఆ లాభాలే వేరు

వట్టివేర్ల సాగు దిశగా రైతులు మక్కువ చూపుతున్నారు. గాజుల మండ్యం వద్ద జాతీయ రహదారి పక్కన రైతు టి.వెంకటేశ్ తనకున్న ఒకటిన్నర ఎకరాల్లో 15 వేల సంచుల్లో నెల కిందట వీటిని నాటారు. 13 నెలల వరకు మొక్కలు పెంచాల్సి ఉంటుందని, బాగా పెరిగిన మొక్కకు మూడు కిలోల వరకు వట్టివేర్లు వస్తాయని, పంట చేతికి వచ్చే సమయానికి మొక్కకు సుమారు రూ.250 ఖర్చు అవుతుందని రైతు తెలిపారు. సుగంధ తైలాలు, ఔషధాలు, పానీయాల తయారీలో వీటిని ఎక్కువగా ఉపయోగిస్తుండగా.. వీటి నుంచి తీసే నూనె లీటరు ధర రూ.వేలల్లో పలుకుతుందని నిపుణులు చెబుతున్నారు.

– ఈనాడు, తిరుపతి

నేతన్నలకు విద్యుత్తు రాయితీ

ఈనాడు– చిత్తూరు: జిల్లాలోని చేనేత, మరమగ్గ కార్మికులకు విద్యుత్తు భారం తగ్గనుంది. గత ఎన్నికల్లో మరమగ్గాలకు 500 యూనిట్లు, చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో ఏప్రిల్ 1 నుంచి ఈ హామీని నెరవేరుస్తున్నట్టు పేర్కొన్నారు. గతేడాది ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినా క్షేత్రస్థాయిలో అమలు కాలేదు. ఇటీవల ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నగరికి వచ్చినప్పుడు సైతం స్థానిక కార్మికులు ఆయనకు ఈవిషయాన్ని గుర్తు చేశారు.

క్షేత్రస్థాయిలో సర్వే: చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో పెనుమూరు, నారాయణవనం, వెంకటగిరి, బీఎన్‌కండ్రిగ, వరదయ్యపాళెం, పుత్తూరు, నగరి, మదనపల్లె, తదితర ప్రాంతాల్లో నేత కార్మికులు ఉన్నారు. ఎవరెవరికి ప్రభుత్వం అందించే సాయం అందుతుందో ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లావ్యాప్తంగా 1,663 మంది చేనేత, 1,832 మంది మరమగ్గ కార్మికులకు లబ్ధి చేకూరుతుందని అంచనా వేస్తున్నారు.

ఎక్కువమందికి వర్తించేలా చేస్తేనే

నగరిలో దాదాపు 9వేల మరమగ్గాలున్నాయి. 16వేల కుటుంబాలకు చెందిన 40 వేల మంది ఈ వృత్తిపై ఆధారపడ్డారు. మగ్గం ఆడితేనే వీరికి జీవనోపాధి లభిస్తుంది. ఈ నేపథ్యంలో ఎక్కువ మందికి విద్యుత్తు రాయితీ వర్తించేలా మార్గదర్శకాలు రూపొందించాలి. మదనపల్లె పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో చేనేత కార్మికులు అధికంగా ఉన్నారు. అధికారులు చేసిన సర్వే ప్రకారం వీరిలోనూ దాదాపు 10- 15 శాతానికే ఉచిత విద్యుత్తు రాయితీకి అర్హులవుతారు. మిగతా వారికి సాయం అందని పరిస్థితి నెలకొంది.

బొప్పాయి పాలు.. ధరలేక గగ్గోలు

- అమెరికా సుంకాల ప్రభావం
- కిలో రూ.180 నుంచి 100కు చేరిన ధర

బొప్పాయి పాలు సేకరిస్తున్న కూలీ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: అమెరికా భారతదేశ ఉత్పత్తుల ఎగుమతులపై విధించిన సుంకాల భారం చివరకు బొప్పాయి పాలపైనా ప్రభావం చూపుతోందని వ్యాపారులు, రైతులు వాపోతున్నారు. బొప్పాయిలో మొదటి, రెండో కాపు కాయలను అమ్మిన తర్వాత చివరగా మిగిలే కాయల నుంచి పాలు సేకరిస్తారు. మంచి కాపు ఉంటే ఎకరానికి 200 కిలోల పాలు తీసుకోవచ్చు. రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని కోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట, పెనగలూరు, చిట్వేలి మండలాల్లో ఏటా సుమారు రెండు వేల ఎకరాల్లో బొప్పాయి సాగవుతోంది. ఇదివరకు వీటి ధర కిలో రూ.180 ఉండేది. అమెరికా సుంకాలు విధించిన తర్వాత ధరలు తగ్గి ప్రస్తుతం కిలో రూ.100కు పడిపోయిందని వ్యాపారులు చెబుతున్నారు.

పొడి, లిక్విడ్‌గా మార్చి..

ఇక్కడ సేకరించిన బొప్పాయి పాలను తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్‌కు ఎగుమతి చేస్తారు. అక్కడ కొన్ని రసాయన ప్రక్రియల అనంతరం పొడి, లిక్విడ్‌గా మార్చి.. అమెరికా, జర్మనీకి ఎగుమతి చేస్తారు. సౌందర్య వస్తువులు, ఔషధాల తయారీ, సబ్బులు, వైన్, జిగురు పరిశ్రమల్లో వీటిని వినియోగిస్తారు.

మెనూ మారిందా.. శుభ్రత లోపించిందా..

హాస్టళ్లలో 'హైటెక్' పర్యవేక్షణ • హెచ్‌పీటీఎస్ యాప్‌తో నిరంతర నిఘా

ఈనాడు డిజిటల్, తిరుపతి: ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంది. గతంలో హాస్టళ్లలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలంటే తనిఖీలే శరణ్యం. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. 'హాస్టల్ పెర్ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టం' (హెచ్‌పీటీఎస్) పేరుతో ప్రవేశపెట్టిన నూతన యాప్ ద్వారా జిల్లా స్థాయి నుంచే కాకుండా రాష్ట్ర స్థాయి నుంచీ నిరంతర పర్యవేక్షణ సాగుతోంది.

ఒకవేళ మెనూలో మార్పులు ఉన్నా, ఫొటోలు అప్‌లోడ్ చేయడంలో జాప్యం జరిగినా వెంటనే స్టేట్ లెవల్ ఆర్టీజీఎస్ విభాగం నుంచి సంబంధిత వార్డెన్లకు ఫోన్లు వస్తాయి. ఎందుకు నిబంధనలు పాటించడం లేదో సంజాయిషీ ఇచ్చుకోవాల్సి ఉంటుంది.

రియల్ టైమ్ మానిటరింగ్..

రెండు నెలల కిందట అమలులోకి వచ్చిన ఈ హెచ్‌పీటీఎస్ యాప్ ద్వారా రోజూ హాస్టళ్లలో జరిగే కార్యకలాపాలను క్షేత్రస్థాయి సిబ్బంది అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ప్రధానంగా మూడు అంశాలపై ఈ యాప్ పనిచేస్తుంది.

- **మెనూ అమలు:** ఆ రోజు నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం వండారా.. లేదా? కూరగాయలు, నాణ్యత ఎలా ఉంది? అనే అంశాలను ఫొటోల రూపంలో పెట్టాలి.
- **వంటశాల శుభ్రత:** కిచెన్ పరిసరాలు, వంటపాత్రల శుభ్రత ఎలా ఉందనేది అప్‌లోడ్ చేయాలి.
- **భోజనం:** విద్యార్థులు భోజనం చేస్తున్న సమయానికి సంబంధించిన ఫొటోలను రియల్ టైమ్‌లో యాప్‌లో పొందుపరచాలి.

ముఖ హాజరుతో పక్కాగా..

గతంలో విద్యార్థుల హాజరు విషయంలో జరుగుతున్న అవకతవకలకు చెక్ పెట్టేందుకు 'ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్' విధానాన్ని వంద శాతం అమలు చేస్తున్నారు. విద్యార్థి ఉదయం, సాయంత్రం హాజరు వేస్తేనే ఆ రోజు మెస్ ఛార్జీలు క్లెయిమ్ అవుతాయి. తిరుపతి జిల్లాలోని 59 బీసీ హాస్టళ్లలో సుమారు 4,187 మంది విద్యార్థులు ఉండగా, అందరికీ ఈ విధానం వర్తింపజేస్తున్నామని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ తెలిపారు.

థెరపిస్టు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రీయ సేవాసమితి (రాస్), కేంద్రప్రభుత్వ ఆర్థిక సహకారంతో తిరుపతి, చిత్తూరు, కడప, అనంతపురం, తిరుత్తణి(తమిళనాడు) ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రతిభావంతుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్రత్యేక ఉపాధ్యాయులు, థెరపిస్టు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వివరాలకు: 85003 82542 నంబరులో సంప్రదించాలని సూచించారు.

గోగర్భం డ్యామ్‌లో బాతిమెట్రిక్ సర్వే

గోగర్భం డ్యామ్‌లో పరిశీలిస్తున్న తితిదే జలవనరుల శాఖ ఈఈలు పి.సుధాకర్, రవిశంకర్‌రెడ్డి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని గోగర్భం డ్యామ్‌లో పూడిక పరిమాణాన్ని అధ్యయనం చేయడానికి బాతిమెట్రిక్ సర్వేను తితిదే ఇంజినీరింగ్ అధికారులు, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు గురువారం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తితిదే ఈఈ పి.సుధాకర్, జలవనరులశాఖ ఈఈ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుమలలోని ఆనకట్టలు, పునరావాస పనులు, ఆనకట్టల నిర్వహణ కోసం జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ చట్టం 2021 నిబంధనల ప్రకారం జలవనరుల శాఖకు అప్పగించారు. తిరుమలలోని ఆనకట్టలను చాలా కాలం క్రితం నిర్మించడంతో జలాశయాల్లో పూడిక పెరిగి సామర్థ్యం తగ్గుతోంది. ఈ నేపథ్యంలో పూడిక పరిమాణాన్ని అధ్యయనం చేయడానికి బాతిమెట్రిక్ సర్వే నిర్వహించాలని నిర్ణయించాం. 'ఇందులో భాగంగా మొదట గోగర్భం ఆనకట్టలో సర్వే నిర్వహిస్తున్నాం. ఈ అధ్యయనం అనంతరం రిజర్వాయర్ పూర్తిసామర్థ్యాన్ని పునరుద్ధరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం.. ఈ బాతిమెట్రిక్ సర్వేతోపాటు డ్రోన్, డీజీపీఎస్ సర్వే కూడా తిరుమలలోని అన్ని జలాశయాల్లో నిర్వహిస్తాం' అని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తితిదే ఏఈ టి.మునిరత్నం, జలవనరుల శాఖ డీఈఈ రాజశేఖర్‌రెడ్డి, ఏఈఈలు మునిశంకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్పీడీసీఎల్ ఉద్యోగుల హాజరుకు యాప్

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: ఏపీఎస్పీడీసీఎల్ ఉద్యోగుల కోసం ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్(ఎఫ్ఆర్ఎస్) అటెండెన్స్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆ సంస్థ సీఎండీ శివశంకర్ తెలిపారు. విద్యుత్తు వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించడంతో పాటు ఉద్యోగుల్లో జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు ఈ యాప్‌ను రూపొందించామన్నారు. తిరుపతిలోని డిస్కం కార్యాలయంలో 229 మంది ఉద్యోగులతో పాటు పొరుగు సేవల సిబ్బందికి వచ్చే నెల 1 నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుందన్నారు.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో డిసెంబరులో నిర్వహించిన బీఎస్సీ ఫుడ్ టెక్నాలజీ 3వ సెమిస్టర్ ఫలితాలను గురువారం విడుదల చేశారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో చూడవచ్చని పరీక్షల కార్యాలయం అధికారులు తెలిపారు.

మహిళా ర్యాపిడో రైడర్లు ఎక్కడ..?

ఏడాది దాటినా రోడ్డెక్కని వాహనాలు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరునగరిలో మహిళా ర్యాపిడో రైడర్లు కనిపించడం లేదు. ఏడాది కిందట ఈ-బైక్‌లు తీసుకున్న వారిలో నలుగు రైదుగురు మాత్రమే వాటి ద్వారా ఆదాయం పొందుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. కొందరు వాహనాలను ఇళ్లకు పరిమితం చేయగా.. మరికొందరు వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారు.

500 మందిని ఎంపిక చేసి..

బైక్‌లతో మహిళా ర్యాపిడో రైడర్లు

తిరుపతిలో మహిళా రైడర్ల కోసం 500 మందిని ఎంపిక చేయగా చివరకు డ్రైవింగ్ లైసెన్సు, ఆసక్తి మేరకు 25 మందిని గుర్తించి బ్యాంకుల నుంచి రుణసదుపాయం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యిమందికి ఈ-బైకులు అందించాలన్న లక్ష్యంలో భాగంగా ఒక్కోటి రూ.1.20 లక్షలకు కొనుగోలు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గతేడాది మార్చి 8న కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, నగరపాలిక కమిషనర్ ఎన్.మౌర్య వాటిని అందజేశారు. ర్యాపిడో సంస్థ నుంచి పదినెలలపాటు నెలకు రూ.500 చొప్పున ప్రోత్సాహకాన్ని కూడా ప్రకటించారు. ర్యాపిడో యాప్‌లో వివరాలు నమోదు చేయించి అందుబాటులోకి తెచ్చారు.

ఆవశ్యకత ఎక్కువే

తిరుపతిని వేధిస్తున్న ట్రాఫిక్ సమస్యతో సొంత కార్లు, వాహనాలు ఉన్నవారు సైతం ద్విచక్ర వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడి రహదారులకు బైకులపై ప్రయాణమే సులభం అనే భావన అన్నివర్గాల్లో ఉంది. ఆటోల అధిక ధరలు, రవాణా ఇబ్బందుల కారణంగా ర్యాపిడో వైపు ఆసక్తి కనబరుస్తున్నారు. నిత్యం 50 వేలకు పైగా విద్యార్థినులు రాకపోకలు సాగిస్తుండటంతో పాటు ఉద్యోగినులు పురుష రైడర్లతో ప్రయాణానికి ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల మహిళల పట్ల కొందరి వ్యవహారశైలిపైనా ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మహిళా ర్యాపిడో రైడర్ల సేవలు సద్వినియోగం చేసుకునేలా అధికారులే వారిని ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉంది.

'లడ్డూ ప్రసాదంలో వినియోగించింది కల్తీ నెయ్యే'

ర్యాలీలో నేతలు సుగుణమ్మ, దివాకర్‌రెడ్డి, శ్రీధర్‌వర్మ తదితరులు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి వినియోగించింది కల్తీ నెయ్యేనన్న విషయాన్ని సిట్ నిర్ధారించిందని తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. గురువారం తిరుపతిలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద తెదేపా నాయకులు పూజలు నిర్వహించారు. అనంతరం 'మహాపాపం నిజం.. అది నెయ్యే కాదు... పామాయిల్ కెమికల్ కలిపిన ద్రవం' అంటూ భారీ ఫ్లెక్సీతో నాలుగుకాళ్ల మండపం వరకు ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించారు. నాయకులు పనబాక కృష్ణయ్య, శ్రీధర్‌వర్మ, దంపూరి భాస్కర్‌యాదవ్, రుద్రకోటి సదాశివం, మహేష్‌యాదవ్, సూరా సుధాకర్‌రెడ్డి, యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499



(c) eenadu

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్‌ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series
Hero
Digital Partner
ఈనాడు.నెట్
TV Partner
ETV BHARAT
ETV ఆంధ్రప్రదేశ్
ఈ FM Mee FM
Organised by
ఈనాడు ఉత్తరాంధ్ర క్రికెట్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

కర్ణాభరణాలు ✦ సూపరింటెండెంట్ సురేష్‌బాబుకు కర్ణాభరణాలు అందజేస్తున్న దాత కుటుంబ సభ్యులు

అమ్మవారికి బంగారు కర్ణాభరణాల కానుక

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారికి గురువారం హైదరాబాదుకు చెందిన భక్తుడు కె.దీపక్ రూ.23 లక్షల విలువైన బంగారు కర్ణాభరణాలను కానుకగా అందజేశారు. అమ్మవారి ఉత్సవమూర్తికి అలంకరించేందుకు 178 గ్రాముల రాళ్లు పొదిగిన బంగారు కర్ణాభరణాలను దాత ప్రత్యేకంగా తయారు చేయించారు. ఆలయంలో దీన్ని సూపరింటెండెంట్ సురేష్‌బాబు, అర్చకులు బాబుస్వామికి దాత కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు.

శ్రీవారి సేవలో ఇండోనేసియా మాజీ అధ్యక్షుడు

ఆలయం ఎదుట ఇండోనేషియా మాజీ అధ్యక్షుడు జోకో విడోడో

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని ఇండోనేషియా మాజీ అధ్యక్షుడు జోకో విడోడో గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. వీరితోపాటు శ్రీవారిని గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట, ప్రభుత్వ విప్ గణబాబు, అదనపు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ బి.నవీన్‌కుమార్, నటుడు క్రాంతి, బిగ్‌బాస్ కంటెస్టెంట్లు అమర్‌దీప్, టేస్టీ తేజ, మహేష్ విట్ట, అంబర్‌పేట శంకర్ దర్శించుకున్నారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటల్లో, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 72,637 మంది దర్శించుకున్నారు. రూ.4.51 కోట్లు హుండీ కానుకలు లభించాయి.

10 వేల టోకెన్ల జారీ..: శ్రీవారి దర్శనానికి సంబంధించి తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద గురువారం భక్తులకు 10 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు రెండు వేల టోకెన్లు జారీ చేశారు.

తితిదే వైద్యశాలల్లో పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదేలో వైద్య విభాగంలోని సీనియర్ టెక్నీషియన్, చీఫ్ రేడియో గ్రాఫర్ తదితర మూడు ఉద్యోగాలకు సంబంధించి ఉద్యోగోన్నతులు కల్పించాలని గురువారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. తితిదే పాలక మండలి సమావేశం నిర్ణయం మేరకు ఆ మూడు పోస్టుల్లోని ఉద్యోగులను అప్‌గ్రేడ్ చేస్తూ.. నూతనంగా తిరుమల, తిరుపతిలోని తితిదే వైద్యశాలల్లో అర్హులైన ల్యాబ్ టెక్నీషియన్లు, రేడియోగ్రాఫర్, ఫిజియో థెరపిస్ట్ పోస్టులను భర్తీ చేయాలని అందులో పేర్కొన్నారు.

ఉపాధ్యాయుడిపై సంఘాల ఫిర్యాదు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మరో వివాదంపై ఉపాధ్యాయ సంఘాల నేతలు రాష్ట్రస్థాయిలో ఫిర్యాదు చేశారు. నగరంలోని ఓ పాఠశాలలో సాంఘిక శాస్త్రానికి స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ ఉపాధ్యాయుడు పాఠశాలకు గైర్హాజరవుతున్నారు. డీఈవో కార్యాలయంలో రాష్ట్రంలోనే ఎక్కడా లేని డిస్ట్రిక్ట్ ఐటీ సెల్ మానిటరింగ్ ఆఫీసర్ అనే పోస్టును సృష్టించుకున్నారు. పైరవీలు చేస్తూ అందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారంటూ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు.

రేపటి నుంచి పుస్తక ప్రదర్శన

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: భారతీయ విద్యాభవన్ ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో ఈనెల 31వ తేదీ నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు 18వ పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు భారతీయ విద్యాభవన్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణరాజు తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. పుస్తక ప్రదర్శనలో 90 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రోజూ సంగీత, సాహిత్య, సైన్స్ విజ్ఞానం, పర్యావరణ వంటి వాటిపై ప్రత్యేక కార్యక్రమాలు, రచయితలు, సాహితీవేత్తలు రచించిన పుస్తకాల ఆవిష్కరణలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

కుష్ఠు నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు

తిరుపతి(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలనలో భాగంగా శుక్రవారం నుంచి వచ్చే నెల 13వ తేదీ వరకు ప్రజల్లో స్పర్శ పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవగాహన కార్యక్రమం ప్రచార ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించారు.

✶ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద జిల్లా పరిధిలో 1608 గృహాలు మంజూరైనట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్‌లో గృహనిర్మాణ శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు.

గ్రీన్ స్కూల్ అవార్డుకు పాఠశాలల ఎంపిక

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో ఏపీ నేషనల్ గ్రీన్ కార్ప్స్(ఏపీ ఎన్జీసీ), సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్, సీఎస్ఈ న్యూదిల్లీ వారి ఆధ్వర్యంలో జరిగిన గ్రీన్ స్కూల్ ప్రోగ్రామ్‌లో ఉత్తమ హరిత పాఠశాలల అవార్డుకు తిరుపతి జిల్లా నుంచి కరకంబాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుత్తూరు బాలికల ఉన్నత పాఠశాలలు ఎంపికయ్యాయి. వీరికి ఇండియన్ హాబిటేట్ సెంటర్ న్యూదిల్లీలో శుక్రవారం జరగనున్న జాతీయ కార్యక్రమంలో గ్రీన్ స్కూల్ అవార్డును అందించనున్నారు.

వేదనారాయణుడి మహాకుంభాభిషేకానికి ముహూర్తం ఖరారు

17న అంకురార్పణ.. 22న మహాసంప్రోక్షణ

బంగారు వర్ణంతో సిద్ధమవుతున్న రాములవారి మండప గోపురం

నాగలాపురం, న్యూస్‌టుడే: స్థానిక వేదనారాయణస్వామి ఆలయ మహాకుంభాభిషేకానికి తితిదే ముహూర్తం ఖరారు చేసింది. రెండేళ్ల పాటు బాలాలయానికే పరిమితమైన ప్రయోగ చక్రధారి దర్శనాన్ని పునరుద్ధరించడానికి తితిదే చర్యలు చేపట్టింది. ఫిబ్రవరి 1 నుంచి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయాధికారి చెంగల్రాయులు గురువారం పేర్కొన్నారు. ఉత్సవంలో భాగంగా 17న అంకురార్పణ, 18 నుంచి యాగశాల వైదిక కార్యక్రమాలు, హోమాలు నిర్వహించి 22న ఉదయం 11 గంటలకు విమాన రాజగోపుర సంప్రోక్షణ, 11.30 గంటలకు గర్భాలయ మూలవర్లకు మహాసంప్రోక్షణ, నివేదనలు సమర్పించి భక్తులకు స్వామి దర్శనాన్ని పునరుద్ధరించనున్నారు.

కలశాలకు పసిడి తాపడాలు : ఆలయ గోపురాలపై ఉన్న రాగి కలశాలను తితిదే తిరుపతికి తరలించి బంగారు తాపడం పనులు చేయిస్తోంది. తొలిసారిగా విమానగోపురం, రాములవారి గోపురం, వేదవల్లీ తాయార్ల మండపాలకు బంగారు వర్ణంతో రంగులు వేస్తున్నారు.

పోటీతత్వంతో రాణించాలి

విజేతలతో ఎస్వీయూ వీసీ నరసింగరావు, ఉపాధ్యాయులు

తిరుపతి(విద్య) న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి అన్ని అంశాల్లో పోటీతత్వంతో రాణించాలని ఎస్వీ యూనివర్సిటీ వీసీ నరసింగరావు పేర్కొన్నారు. స్థానిక నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో రీజినల్ ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. వ్యాసరచనలో ఆర్.శ్రీవర్షిణి(ప్రథమ), వి.పద్మాకర్(ద్వితీయ), ఎం.లిపిక(తృతీయ), చిత్రలేఖనంలో ఎం.ఎస్.మోహిత్ సాయి(ప్రథమ), జి.మధుశాలిని(ద్వితీయ), డి.గంగోత్రి(తృతీయ), ఉపన్యాసంలో వై.ప్రీతం రెడ్డి(ప్రథమ), పి.పూజిత(ద్వితీయ), ఎస్.వన్షిక(తృతీయ), క్విజ్‌లో టి.హెచ్.రాజగోపాల్(ప్రథమ),ఎ.దీపిక (ద్వితీయ), ఐ.హేమంత్(తృతీయ) విజేతలుగా నిలిచారు. వీరికి అతిథులు బహుమతులు అందజేశారు. తిరుపతి అర్బన్ మండలం విద్యాశాఖ అధికారి బాలాజీ, హెచ్ఎం డి.జ్యోతి, ఉపాధ్యాయులు కె.చంద్రకళ, పి.శారద, ఆర్.చంద్రకళ, బి.సరిత పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాలపై డ్రైవర్లకు శిక్షణ

అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ శ్రీనివాసరావు, సీఎంఈ బాలాజీ

తిరుపతి(ఆర్టీసీ), న్యూటుడే: రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో రహదారి భద్రతా ప్రమాణాలపై ఆర్టీసీ డ్రైవర్లకు తిరుపతి మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ) శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. గురువారం స్థానిక డీపీటీవో కార్యాలయంలో జిల్లా డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీరు(సీఎంఈ) బాలాజీ ఆధ్వర్యంలో జిల్లాలోని డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంవీఐ శ్రీనివాసరావు డ్రైవింగ్ చేస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జాతీయ రహదారిపై బస్సులు నడిపే విధానం, ఘాట్ రోడ్డులో పాటించాల్సిన నియమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రీజినల్ సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ సీవీగోపాల్, అన్ని డిపోల సేఫ్టీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

45 మందికి జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 17 మంది వాహన చోదకులు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తిరుపతి ప్రత్యేక కోర్టు రెండో తరగతి న్యాయమూర్తి వి.ధనలక్ష్మీ గురువారం తీర్పు వెలువరించారు. ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో పట్టుబడిన 28 మందికి ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించారు.

వసతిగృహం మార్పుపై విద్యార్థుల ధర్నా

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద గురువారం ఆ వర్సిటీలోని బీఈడీ విద్యార్థులు ధర్నా నిర్వహించారు. తాము ప్రస్తుతముంటున్న వసతి గృహంలోనే తమకు గదులు కేటాయించాలని భీష్మించారు. ఈ అంశంపై వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ విద్యార్థులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు. శుక్రవారం విద్యార్థులతో చర్చించనున్నారు.

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న ద్విచక్ర వాహనం.. ఒకరి మృతి

పెనుమూరు, న్యూస్‌టుడే : పెనుమూరు-నేంద్రగుంట మార్గంలో గోపాలపురం వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడని ఎస్సై వెంకట నరసింహ తెలిపారు. ఆయన కథనం మేరకు.. చిత్తూరు సంతపేటకు చెందిన సంతోష్(24) ప్రచారాలకు సంబంధించిన డిజిటల్ బ్యానర్లు తయారుచేస్తుంటాడు. పెనుమూరులో నగదు రావాల్సి ఉండటంతో తన స్నేహితులు ఈశ్వర్, భరత్‌తో కలిసి ద్విచక్ర వాహనంలో పెనుమూరుకు వచ్చాడు. ఇక్కడి నుంచి నేంద్రగుంటకు వెళ్తుండగా గోపాలపురం వద్ద వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని సంతోష్ అక్కడికక్కడే మృతి చెందగా ఈశ్వర్, భరత్ గాయపడ్డారు. కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

ఆయువు తీసిన విద్యుత్తు తీగ


వెంకటరమణ

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఉద్యోగంలో స్థిరపడాల్సిన కుమారుడు విద్యుదాఘాతంతో మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటిన ఘటన ఏర్పేడు మండలం కుప్పయ్యకండ్రిగలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన కేశవులు, మస్తానమ్మ కుమారుడు వెంకటరమణ(22) డిగ్రీ పూర్తిచేసి ఉన్నత విద్య చదువుతూ ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. గురువారం పశువులకు గడ్డితెచ్చేందుకు పొలానికి వెళ్లాడు. గడ్డిమోపు తెస్తున్న క్రమంలో విద్యుత్తు తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. అల్లారుముద్దుగా పెంచిన కుమారుడు మృతిచెందడంతో తల్లిదండ్రులతో పాటు బంధువులు కన్నీటి సంద్రంలో మునిగారు.

రుణం ఇప్పిస్తానని మోసగించిన నిందితుడి అరెస్టు

నిందితుడు రాజేష్‌ను అరెస్టు చూపుతున్న సీఐ శ్రీనివాసులు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: వ్యాపారం చేసుకోవడానికి రూ.లక్ష రుణం ఇప్పిస్తామని మోసగించిన కేసులో నిందితుడిని అరెస్టు చేశామని సీఐ శ్రీనివాసులు గురువారం తెలిపారు. బంగారుపాళ్యం గంగమ్మ ఆలయం వద్ద కూరగాయల వ్యాపారం చేసుకుని జీవిస్తున్న శారదమ్మకు రూ.లక్ష రుణం ఇప్పిస్తామని మోసగించి.. ఆమె సెల్‌ఫోన్ నుంచి స్కానర్ ద్వారా రూ.16 వేలు కాజేసిన ఘటనపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసులో రామచంద్రాపురం మండలం నూతిగుంటపల్లెకు చెందిన రాజేష్‌ను బంగారుపాళ్యం-అరగొండ రహదారిలోని మారెమ్మ ఆలయం వద్ద అరెస్టు చేశామని తెలిపారు.

జల్‌జీవన్ పనులకు త్వరలో మోక్షం

ప్రతి ఇంటికీ రక్షిత నీటి సరఫరా

విన్నమాలలో జల్‌జీవన్ నిధులతో నిర్మించిన ట్యాంకు

సూళ్లూరుపేట, నాయుడుపేట, న్యూస్‌టుడే: నిధుల కొరత కారణంగా నిలిచిపోయిన జల్‌జీవన్ మిషన్ పనులకు మళ్లీ మోక్షం కలగనుంది. ఈ పథకం ద్వారా జిల్లాలో 3.64 లక్షల కుటుంబాలకు రక్షిత నీరు సరఫరా చేయాలన్న సంకల్పంతో 2019 ముందు తెదేపా కార్యాచరణ రూపకల్పన చేసింది. కండలేరు జలాశయం నుంచి తిరుపతి జిల్లా పరిధిలో 30 మండలాల్లో 1.91 టీఎంసీల నీటిని సరఫరా చేసే విధంగా రూ.రెండు వేల కోట్ల అంచనాలు సిద్ధం చేసింది. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పైపులైన్లు, ఓహెచ్ఆర్‌లు, కండలేరు జలాశయం నుంచి ప్రధాన రహదారుల వెంబడి పైపులైన్లు, వాటర్ గ్రిడ్‌లు వంటి తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వాటా నిధుల కేటాయింపు జాప్యంతో పనులు నిలిచిపోయాయి. ఈ మేరకు గ్రామాల్లో పైపులైను, ట్యాంకుల నిర్మాణ పనులు పునఃప్రారంభించారు.

> పథకం: జల్‌జీవన్
> మొత్తం పనులు: 2138
> పూర్తి చేసినవి: 1366
> అంచనా విలువ: రూ.1,067.21 కోట్లు

నూతన కార్యాచరణ

జిల్లా వ్యాప్తంగా జల్‌జీవన్ మిషన్ ద్వారా 3,64,501 గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 3,48,576 మాత్రమే పూర్తయ్యాయి. పలుచోట్ల పైపులైన్ల పనులు ముగిసినప్పటికీ, ఓహెచ్ఆర్ నిర్మాణం అసంపూర్తిగా ఉంది. పనులు చేసిన గుత్తేదారులకు ఇంకా బిల్లులు చెల్లించాలి. మిగిలిన పనులు పూర్తి చేసి గ్రామాల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగా నివారించేందుకు ఇటీవల కూటమి ప్రభుత్వం జల్‌జీవన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి జాతీయ ఆర్థిక మౌలిక సదుపాయాల బ్యాంకు ద్వారా 40 శాతం నిధులు రుణంగా తీసుకుంది. కేంద్రం ఇచ్చే 60 శాతం నిధులతో పనులు పూర్తి చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. త్వరలో పనులు పూర్తి చేయనున్నట్లు సూళ్లూరుపేట డీఈ చంద్రశేఖర్ తెలిపారు.

ఉచిత శస్త్రచికిత్సలకు 387 మంది ఎంపిక

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో తితిదే ప్రాణదాన ట్రస్టు సహకారంతో 387 మంది పేద రోగులకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు సంచాలకుడు ఆర్వీ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం స్విమ్స్‌లో జరిగిన ప్రాణదాన కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కార్డియాలజీ 6, కార్డియో థొరాసిక్ 29, జనరల్ సర్జరీ 10, మెడిసిన్ 42, నెఫ్రాలజీ 134, న్యూరాలజీ 21, న్యూరో సర్జరీ 69, గైనకాలజీ 8, సైకియార్టీ 1, రేడియేషన్ ఆంకాలజీ 4, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ 60, సర్జికల్ ఆంకాలజీ 1, యూరాలజీ 2 చొప్పున రోగులను ఎంపిక చేశారు. సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ వెంకారెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కుసుమకుమారి, డాక్టర్ రామ్, డాక్టర్ కోటిరెడ్డి, డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

రోగులను ఎంపిక చేస్తున్న ప్రాణదాన ట్రస్టు కమిటీ

'తితిదేను ఆదాయ వనరుగా మార్చుకున్న వైకాపా'


మాట్లాడుతున్న ఎంఎస్ రాజు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో తితిదేను తమకు ఆదాయ వనరుగా మార్చుకుని.. భక్తుల సొమ్మును దోచుకుందని తితిదే పాలకమండలి సభ్యులు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు విమర్శించారు. గురువారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీవారిపై భక్తి లేని వ్యక్తులను తితిదే ఛైర్మన్లుగా నియమించారని మండిపడ్డారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి వినియోగించింది కల్తీ నెయ్యేనని సిట్ నిర్ధారించిందన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో నాటి ఛైర్మన్లు అడ్డంగా దొరికిపోయారని.. జరిగిన తప్పుపై ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ నాయకులు చినబాబు, కొట్టే హేమంత్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

AP-40-CJ-6833 Make: TAFE MF244 Model-2024 vehicle for Sale. Sundaram Finance LTD, Tirupati. Cont: 83329 95400, 83329 59017.

AP-40-AX-9485 MAKE:1TL Sonalika SoliSyan DI740, Model-2023 Vehicle for Sale, Sundaram Finance LTD, TPT ✆ 83329 95400, 83329 59017

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

34x70 East Facing Plot for Sale at 3rd Right, Narayanapuram, Tiruchanoor Road, Tirupati. Ph No: 99490 93939.

JOBS

ADMISSION Pro for Om Narayana EM High School Q: any Degree. S: 15 to 30K +Incentives. TPT, Anmh, NLR Dt. ✆ 8106891985.

ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థ నందు Job చేయుటకు Male/ Female (House Wifes) & లైసెన్స్ కలిగిన LIC & Bank ఏజెంట్స్ కావలెను. Q: 10th & Above, తిరుపతి. ✆ 9505850438.

లాజిస్టిక్స్ కంపెనీలో పని చేయుటకు కంప్యూటర్ సైన్స్‌నందు డిగ్రీ లేదా ఇంజినీరింగ్ నందు కంప్యూటర్ సైన్స్ చదివినవారికి ప్రాధాన్యత. లొకేషన్: తడ, జీతం: 3,60,000 నుండి 7,20,000 సంవత్సరానికి. సంప్ర॥ ✆ 94409 81322, 93907 62498

MG బ్రదర్స్ నాయుడుపేట ట్రాక్టర్ షోరూంలో స్పేర్ అసిస్టెంట్ & సూళ్లూరుపేట, వెంకటగిరి బజాజ్‌లో మెకానిక్ & సర్వీస్ అడ్వైజర్ కావలెను. Exp: 2Y, సం: 9154993869, 9246777877.

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ఖోఖో సెమీఫైనల్ ఆడుతున్న చిత్తూరు, కర్నూలు జట్లు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న ఇంటర్ పాలిటెక్నిక్ రాష్ట్రస్థాయి 28వ క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. ఈ పోటీలు శుక్రవారం ముగియనున్నాయి. వివిధ పోటీల్లో రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నారు. రెండో రోజు జరిగిన పోటీలకు ముఖ్యఅతిథిగా ఆర్జేడీ నిర్మల్ కుమార్ ప్రియ, ప్రిన్సిపల్ ద్వారకనాథ్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాజీవ్, పరిపాలన అధికారి గౌరీశంకర్ పాల్గొన్నారు.

బలిజ భవన నిర్మాణానికి నిధులివ్వండి

తిరుపతి(నగరం): తిరుపతిలోని బలిజ భవన నిర్మాణానికి రూ.3.40 కోట్లు మంజూరు చేయాలని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి డా.కోడూరు బాలసుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు. గురువారం అమరావతిలో ప్రభుత్వ ఎక్స్ అఫిషియో కార్యదర్శి సత్యనారాయణను కలిసి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బలిజ భవన నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయన్నారు. ప్రభుత్వం కొత్తగా నిధులు మంజూరు చేసి పనులను పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకుని రావాలని కోరారు. నాయకులు బుల్లెట్ రమణ, ప్రమోద్‌కుమార్, చిన్నా రాయల్ తదితరులు ఉన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు

నగరంలో ఛాయ్‌రస్తా ప్రారంభం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరపాలిక పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో శ్రీనివాసం యాత్రికుల సముదాయం వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా ఛాయ్‌రస్తా ప్రారంభించారు. తిరుపతిలో మెప్మా, ఐఐఎం గ్రాడ్యుయేట్స్ భాగస్వామ్యంతో రూపొందించిన ఛాయ్‌రస్తాతో రుచి, శుచి, నాణ్యతతో కూడిన కార్పొరేట్ స్థాయి సేవలు అందుతాయని ఎమ్మెల్యే అన్నారు. నగరంలో తొలి ఛాయ్‌రస్తా అవుట్‌లెట్‌ను శ్రీనివాసం సమీపంలోని కొర్లగుంట మెయిన్ రోడ్‌లో ఏర్పాటు చేశామని, నగరవ్యాప్తంగా త్వరలో అందుబాటులోకి తెస్తామని మెప్మా పీడీ జె.ఎఫ్రాయిమ్ తెలిపారు. ఛాయ్ రస్తా డైరెక్టర్లు కిరణ్, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: నగరంలోని మూడు, ఐదు, ఏడు డివిజన్ల పరిధిలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, కల్వర్టుల నిర్మాణాలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం భూమిపూజ నిర్వహించారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ ఎస్‌కే బాబు, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి కృష్ణయాదవ్, మాజీ కౌన్సిలర్ నాగభూషణం, రామయాదవ్, ఆనంద్, చలపతి, జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి పాల్గొన్నారు.

నగర శుభ్రతలో యాంత్రీకరణ

17 స్వీపింగ్ యంత్రాల కొనుగోలుకు సన్నాహాలు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరం 30 చ.కి.మీ విస్తరించి నిత్యం 280 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి చేస్తోంది. వ్యర్థాల సేకరణ, తరలింపు, నిర్వహణ తలకుమించిన భారంగా మారింది. ఈ పనుల కోసం నగరపాలక సంస్థ పరిధిలో సుమారు 900 మంది పనిచేస్తున్నారు. ప్రతినెలా రూ.4 కోట్ల నిధుల వినియోగం తప్పడం లేదు. అయినా నగరంలో అపరిశుభ్రత ఆనవాళ్లు కనిపిస్తూనే ఉంటాయి. ఈ క్రమంలో తిరుపతిలో వీధులు, కాలువల శుభ్రం, రహదారులను శుభ్రం చేసేందుకు యంత్రాలను వినియోగించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. తద్వారా సమయం ఆదా, పారిశుద్ధ్య కార్మికులు ఆదా అవుతారని అంచనా. అందుకు అనుగుణంగా నగరపాలక సంస్థ ఇప్పుడున్న 4 యంత్రాలకు అదనంగా మరో 17 స్వీపింగ్ యంత్రాలను కొనుగోలు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.

వంద అడుగుల రోడ్ల వరకు

నగరంలో నిత్యం తితిదే నిర్వహణలోని 9 రోడ్లతో పాటు గరుడవారధి, నగరంలోని ప్రధాన రహదారులను శుభ్రం చేసేందుకు వంద మందికి పైగా కార్మికులు శ్రమించాల్సి వస్తోంది. ప్రధాన రహదారులపై ఉత్పత్తి అయ్యే వ్యర్థాల తరలింపు కూడా కష్టంగా ఉంటోంది. నగరపాలికలో యాంత్రీకరణ ద్వారా పారిశుద్ధ్య సమస్యకు పరిష్కారం లభిస్తోందని ఇటీవల తిరుపతి పర్యటనకు వచ్చిన రాష్ట్ర పురపాలిక శాఖ మంత్రి నారాయణ అధికారులకు సూచించారు. ఆయన సూచనల మేరకు తక్కువ ఇంధన సామర్థ్యంతో పనిచేసే యంత్రాలు సమకూర్చుకోవాల్సి అవసరం ఉందని అధికారులు ప్రతిపాదించారు. నగరంలో నిత్యం 8 గంటల పాటు ఈ యంత్రాలు పనిచేస్తే 30, 40, 50, 60, 80, వంద అడుగుల వెడల్పు కలిగిన అన్ని రోడ్లు సులభంగా శుభ్రం చేయవచ్చని అధికారులు అంటున్నారు.

వీధి శుభ్రం చేస్తున్న స్వీపింగ్ యంత్రం

రాష్ట్రస్థాయిలో టెండర్లు ఆహ్వానించి

నగరంలో చెత్త నిర్వహణ, శుభ్రత పెంపొందించేందుకు 17 యంత్రాలు కావాలని ఇంజినీరింగ్ అధికారుల ద్వారా పురపాలికశాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. 1, 2, 3, 6 క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో వాహనాల అవసరం ఉందని అధికారులు ప్రతిపాదించగా.. వాటిని సమకూర్చేందుకు రాష్ట్రస్థాయిలో టెండర్లు ఆహ్వానించినట్లు అధికారులు చెబుతున్నారు. యంత్రాలను సరఫరా చేసిన గుత్తేదారే నిర్వహణ బాధ్యతల్ని అప్పగించేలా ఒప్పందం కుదుర్చుకునేలా అధికారులు చర్యలు చేపట్టారు. వాహనాలను కొనుగోలు, నిర్వహణ కోసం అవసరమైన నిధుల్ని నగరపాలక సంస్థ సమకూర్చుతోంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** తిరుపతి చిన్న బజారు వీధి నుంచి చింతకాయల వీధికి వెళ్లే మార్గంలో రోడ్డుపైన పెద్ద గుంత ఏర్పడింది. వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది. – సతీష్, బజారు వీధి

సమాధానం: గుంతను వెంటనే పూడ్చేందుకు చర్యలు చేపడతాం. – శ్యాంసుందర్, ఎస్ఈ, నగరపాలిక

సమస్య: సీతమ్మ మార్గంలో చిరు వ్యాపారుల దుకాణాలతో ట్రాఫిక్ సమస్య ఉంది. దుకాణాలతో పాటు వాహనాలను పార్కింగ్ చేయడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉంది. – ధనశేఖర్, శ్రీకృష్ణ నగర్

సమాధానం: దుకాణాల వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా తగు చర్యలు చేపడతాం. – ఖాన్, ప్రణాళికాధికారి, నగరపాలిక

చంద్రగిరి, న్యూస్‌టుడే: **సమస్య:** కొత్తపేట ద్వారకానగర్‌లో పలుచోట్ల రోడ్డుపక్కనే చెత్తాచెదారం పడేసి ఉన్నారు. ఇదే వీధిలోని ర.భ కార్యాలయం పక్కన, శ్రీకృష్ణమందిరం ఎదురుగా, మిట్టగంగమ్మదేవాలయం సమీపంలో, బాలికల సమీకృత వసతిగృహం గేటు పక్కన వ్యర్థాలను కుప్పలుగా పడేశారు. – మోహన్‌కుమార్, స్థానికుడు

సమాధానం: చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయిస్తాం. –చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయతీ ఈవో

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: **సమస్య:** సూరావారిపల్లి, గొల్లపల్లి ప్రధాన రహదారిలో రోడ్డు కోతకు గురై గుంతలు ఏర్పడడంతో కంకర వేశారు. తారు వేయడం మరిచారు. వాహన చోదకులు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులను ఎదుర్కొనక తప్పడం లేదు.

–సుబ్బయ్య, ద్విచక్ర వాహన చోదకుడు

సమాధానం: సమస్యను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తాం.

– శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ

మహిళా వర్సిటీలో ఎండోమెంట్ లెక్చర్

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో గురువారం 'గొట్టిపాటి సింధు, విమల, సుబ్బారావు ఎండోమెంట్ లెక్చర్‌ను నిర్వహించారు. స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య వాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బెంగళూరుకు చెందిన అజీమ్ ప్రేమ్‌జీ వర్సిటీ మాజీ ఆచార్యులు ఉషా రాజారామ్ పాల్గొని 'భారతీయ సినిమాలో మహిళల ప్రతిబింబాల మార్పు: ఐటం సాంగ్ నుంచి రియల్ వాయిస్ వరకు' అంశంపై ప్రసంగించారు. ఆంగ్ల విభాగం ఆచార్యులు శారద, భారతి, హరిపద్మరాణి, నీరజ, నిర్మల, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యాసంస్థల్లో ఆవిష్కరణలు పెరగాలి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఉన్నత విద్యాసంస్థల్లో పరిశోధన, ఆవిష్కరణల సంఖ్య పెరగాలని ఐఐటీ ఆచార్యులు ఏకాంబరం బలరామన్ పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ పీఎం-ఉష ఇంటర్నేషనల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 'విద్యాసంస్థల్లో ఆవిష్కరణల వాణిజ్యీకరణ' అంశంపై రెండు రోజులపాటు నిర్వహిస్తున్న కార్యశాల గురువారం ప్రారంభమైంది. ఆచార్య అనురాధ, ఆచార్య విద్యావతి, ఐఐటీ ఆచార్యులు ఈశ్వరయ్యరామిరెడ్డి, అంబ్రిష్ సక్సేనా, షిహాబుద్దీన్, తదితరులు పేటెంట్ల దరఖాస్తు, నూతన ఆవిష్కరణల సాధనపై ప్రసంగించారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు.. రేణిగుంట: ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో ఉండే 132 కేవీ లైన్ మార్పులు పనులు జరుగుతున్న కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీబీఐడీ కాలనీ, జ్యోతినగర్, ఎల్లమ్మ కాలనీ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మీడియా సమావేశంలో చిత్ర బృందం

సుమతీ శతకం అంత తీయగా ఉంటుంది

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: సుమతీ శతకం ఎంత తీయగా ఉంటుందో.. తమ సినిమా కూడా అంతే తీయగా ఉంటుందని చిత్రం బృందం పేర్కొన్నారు. తిరుపతిలో ఆ చిత్రం ట్రైలర్ విడుదల సందర్భంగా గురువారం ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో కథానాయకుడు అమర్‌దీప్, కథానాయిక సైలీ చౌదరి, దర్శకుడు ఎం.ఎం.నాయుడు, నిర్మాత సాయి సుధాకర్ మాట్లాడారు. కామెడీ, యాక్షన్, త్రిల్లర్ చిత్రం సుమతీ శతకమని, సంక్రాంతికి విడుదలైన మన శంకర్‌వరప్రసాద్ తరహాలో ప్రేక్షకులను అలరించనున్నామని తెలిపారు. ఫిబ్రవరి 6న ఈ చిత్రం విడుదల కానుందని, ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. హాస్యనటులు మహేష్ విట్టా, తేజ పాల్గొన్నారు.

రుయాలో సిబ్బంది కొరత తీర్చాలని వినతి

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: తిరుపతిలోని ప్రభుత్వ రుయా ఆసుపత్రిలో సిబ్బంది కొరత, ఇతర మౌలిక సమస్యలను పరిష్కరించాలని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

విద్యార్థులకు పూర్తి మెస్ బిల్లులు ఇవ్వాలి

నిరసనలో కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్, కాంగ్రెస్ నాయకులు

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు ఫుల్‌మెస్ ఛార్జీలు అరుంధతి నక్షత్రంలా తయారైందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ చింతామోహన్ అన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ఫుల్‌మెస్ ఛార్జీలు ఇవ్వాలంటూ తిరుపతిలోని ఎస్వీయూ ప్రధాన ముఖద్వారం వద్ద గురువారం విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. వైకాపా నాయకులు ప్రజా సమస్యలను పక్కన పెట్టి, ఓ ఎమ్మెల్యే చేసిన స్వల్ప విషయంపై పెద్ద పోరాటం చేస్తున్నారని విమర్శించారు. నేతలు రవి, తేజోవతి, శోభా, శాంతి యాదవ్, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో అన్నదానం

సిపాయి సుబ్రహ్మణ్యంకు పుష్పగుచ్ఛం అందిస్తున్న దామోదర్‌నాయుడు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రష్ ఆసుపత్రి అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. నగరానికి చెందిన పలువురు వైద్యులు, ప్రముఖులు డాక్టర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆస్పత్రి ఆవరణలో సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సిపాయి మౌనరెడ్డి, డాక్టర్ సిపాయి లక్ష్మీకాంత్, చిట్టిబాబు, రాయలసీమ డ్రగ్ హౌస్ అధినేత దామోదర్ నాయుడు, వెంకట్రమణ ఆసుపత్రి అధినేతలు వెంకటరమణ, నిరుపమ, మహేష్, రోజ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: నగర ఉప మేయర్ ఆర్సీ మునికృష్ణ జన్మదిన వేడుకలను గురువారం తెదేపా శ్రేణులు, ఆయన సన్నిహితులు ఘనంగా జరుపుకొన్నారు. స్థానిక 35వ డివిజన్‌లో ఆ పార్టీ నాయకులు నగరపాలక పారిశుద్ధ్య సిబ్బందిని సత్కరించి దుస్తులు పంపిణీ చేశారు. డివిజన్‌లో అనాథ ఆశ్రమంలో వృద్ధులకు పంచెలు, చీరలు అందజేశారు. నేతలు లక్ష్మీ, శ్రీధర్, సుబ్బుయాదవ్, జగన్నాథం, ఆర్సీ కుమార్, సుజాతమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంనాయుడు, సురేష్, పెంచులయ్య, రవిశేఖర్‌రెడ్డి, గంగాధర్‌యాదవ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులతో తెదేపా నాయకులు

ప్రమాదపుటంచున ప్రయాణం

కృష్ణాపురం క్రాస్ వద్ద కోతకు గురైన దామలచెరువు-మొగరాల రహదారి ఇది. దామలచెరువు-కొమ్మిరెడ్డిగారిపల్లి మధ్య సుమారు 9 కిలోమీటర్ల రహదారి మరమ్మతులు లేక ప్రమాదభరితంగా మారింది. దామలచెరువు రైల్వే వంతెన వద్ద బురద మట్టితో జారిపడుతున్నారు. ఇందిరానగర్, కొండేపల్లి, కృష్ణాపురం క్రాస్ రోడ్డు పరిసరాల్లో గుంతలు వెక్కిరిస్తున్నాయి. రోడ్డుకిరువైపులా మట్టి కోసుకుపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకోవడానికి ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరౌతున్నారు. గెనుముగట్టుపల్లి, రవణయ్యగారిపల్లి పరిసరాల్లోనూ పరిస్థితి ఇలాగే ఉంది.

-న్యూస్‌టుడే, పాకాల

గుంతలతో తప్పని తిప్పలు

తిరుపతి-చంద్రగిరి బైపాస్‌రోడ్డు నుంచి మల్లవరం గ్రామానికి వెళ్లే ప్రధాన దారిలోని గుంతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మదనపల్లి, పీలేరు, చిత్తూరు, వేలూరు, బెంగళూరు నుంచి తిరుపతికి వెళ్లే వాహనాలు మల్లవరం గ్రామంలో నుంచి జాతీయ రహదారిలోకి ప్రవేశిస్తున్నాయి. ఫలితంగా రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ రోడ్డు ర.భ.శాఖ పరిధిలో ఉంది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డులోని గుంతలకు మరమ్మతు చేసి వాహనచోదకులకు ఇబ్బంది లేడకుండా చూడాల్సి ఉంది.

-న్యూస్‌టుడే, తిరుపతి(గ్రామీణం)

ఎంపీ కేశినేని చిన్నికి స్వాగతం

కేశినేని చిన్నికి జ్ఞాపిక అందిస్తున్న నాయకులు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: నగరంలో క్రీడా మైదానంతో పాటు, క్రీడాకారులను ప్రోత్సహించే రీతిలో శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర క్రికెట్ సంఘం అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని పలువురు నేతలు గురువారం కలిసి విన్నవించారు. కేశినేని చిన్ని తిరుపతి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా సాదరంగా స్వాగతం పలికి సన్మానించారు. కార్పొరేటర్లు నరసింహ, పి.నరేంద్రనాథ్, దూది శివకుమార్ రాయల్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఆముదాల తులసీరామ్, జనసేన నేతలు వేణుగోపాల్, తెదేపా నేత వెంకటేష్, రాష్ట్ర క్రికెట్ సంఘం సహాయ కార్యదర్శి విజయకుమార్ ఉన్నారు.

శ్రీదేవిరెడ్డికి ప్రముఖుల నివాళి

శ్రీదేవి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యేలు

చంద్రగిరి, న్యూస్‌టుడే: పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమరనాథరెడ్డి వియ్యంకురాలు శ్రీదేవిరెడ్డికి గురువారం దశదిన కర్మక్రియలు గురువారం మండలంలోని మామండూరు వద్ద ఎం.వెంకటరెడ్డి ఫామ్ హౌస్‌లో నిర్వహించారు. ఆమె సమాధివద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన ఎమ్మెల్యేలు అమరనాథరెడ్డి, పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, నల్లారి కిషోర్‌రెడ్డి, నాయకులు రెడ్డివారి ప్రియతమ్‌రెడ్డి, శ్రీధరవర్మలు శ్రీదేవిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. వెంకటరెడ్డి, కుటుంబసభ్యులను పరామర్శించారు.

శ్రీ కందాల గోవిందాచార్యుల ట్రస్టు, తిరుపతి.
దేవాదాయ, ధర్మాదాయ శాఖ, తిరుపతి జిల్లా.

బహిరంగ వేలం ప్రకటన

తిరుపతి జిల్లా, తిరుపతి, శ్రీకట్ట వీధిలో యుండు డోర్ నెం.10-2-156, శ్రీ కందాల గోవిందాచార్యుల ట్రస్టుకు చెందిన 1 రేకుల ఇల్లు అద్దెకు లీజు ప్రాతిపదికపైన తేది 04-02-2026 బుధవారము ఉదయం 10 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షములో శ్రీకట్ట వీధి, తిరుపతి కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

షెడ్యూలు దాఖలా

డోర్.నెం.	వివరములు	లీజు కాలము
1. ఇల్లు 10-2-156/ఏ రేకుల ఇల్లు	14X37= 518 sqt	04-02-2026 నుండి 03-02-2027 (1 సంవత్సరకాలపరిమితి మాత్రమే)

ముఖ్య షరతులు:
1. 10-2-156/ఏ ఇల్లు డిపాజిట్ రూ.50,000/-లు పాటలో పాల్గొనుటకు అర్హులు మరియు ధరావత్తు చెల్లించినవారు పాటలో పాల్గొనుటకు అనర్హులు.
2. హెచ్చుపాటదారుడు పాట ముగిసిన వెంటనే 6 నెలల బాడుగ అడ్వాన్సుగా చెల్లించి రశీదు పొందవలెను.
3. హెచ్చుపాటదారుడు పాట ముగిసిన వెంటనే ప్రతి నెలా చెల్లించు బాడుగ ప్రతి నెలా 5వ తేదీలోపల చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల మీపై వెంటనే చర్యతీసుకొనుటకు అధికారము కలదు.
4. ఇల్లు నందు మైనరు రిపేర్లు చేయుటకు (ట్రస్టు) యొక్క కార్యనిర్వహణాధికారి నుండి తప్పక అనుమతి పొందవలెను.
5. బహిరంగ వేలమునందు సరైన పాట రానియెడల పాట నిలుపుదల చేయుటకు కార్యనిర్వహణాధికారికి పూర్తి అధికారము కలదు.
6. మిగతా వివరములకు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకోవచ్చును.

తిరుపతి
తేది : 24-01-2026

ఇట్లు పి.రామకృష్ణారెడ్డి,
కార్యనిర్వహణాధికారి, సెల్:9393608447,
శ్రీ కందాల గోవిందాచార్యుల ట్రస్టు, తిరుపతి.

పోలీసులతో వైకాపా నాయకుల వాగ్వాదం

వైకాపా నిరసన.. భక్తులకు ఇబ్బంది

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: స్థానిక అలిపిరి శ్రీవారి పాదాల మండపం, గరుడ సర్కిల్ వద్ద వరుసగా రెండో రోజు వైకాపా శ్రేణులు భక్తులు ఇబ్బంది పడే రీతిలో రాద్ధాంతం చేశాయి. శ్రీవారి లడ్డూ ప్రసాదం, కల్తీ నెయ్యి అంశంలో వైకాపా పెద్దలను కావాలని రోడ్డుకు ఈడ్చారంటూ అలిపిరి వద్ద కొబ్బరికాయలు కొట్టి, రాజకీయ ప్రసంగాలు చేసేందుకు సిద్ధం అయ్యారు. ఇదే సమయంలో విజిలెన్స్, పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇది భక్తులు తిరుమలకు వెళ్లే మార్గమని, ఇక్కడ ఎటువంటి రాజకీయ కార్యకలాపాలు చేపట్టరాదంటూ అడ్డగించారు. తర్వాత గరుడ కూడలి వద్ద వైకాపా నాయకులు రోడ్డుపై అడ్డంగా కూర్చుని నిరసనకు దిగారు. పోలీసులు జోక్యం చేసుకొని వారిని అక్కడి నుంచి పంపించేశారు. వైకాపా శ్రేణులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. తిరుమలకు వెళ్లే వాహనాలకు కూడా తీవ్ర అంతరాయం కలిగింది. దీనిపై భక్తులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

వైద్య వృత్తి సేవాభావంతో నిర్వర్తించాలి

తిరుపతి(ఆటోనగర్), న్యూస్‌టుడే: వైద్య వృత్తి దైవంతో సమానమని, సేవాభావంతో నిర్వర్తించి రోగులకు సేవ చేయాలని చదలవాడ విద్యాసంస్థల ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి సూచించారు. నగర సమీపంలోని కృష్ణతేజ ఫార్మసీ కళాశాలలో గురువారం నిర్వహించిన ఫార్మాథెరా-2026 పేరుతో ఫార్మా అండ్ క్లినికల్ ఇన్నోవేషన్ అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఫార్మా, క్లినికల్ రంగాల్లో పరిశోధనలు, నూతన సాంకేతిక అంశాలు, వినూత్న ఆవిష్కరణలపై విద్యార్థులకు నిపుణులు సూచనలు చేశారు. మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని కళాశాల యాజమాన్యం తెలిపింది. కృష్ణతేజ ఛారిటీ ట్రస్టీలు కవిత, సాహితి, రంగనాథం, ప్రిన్సిపల్ జయశంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి, డైరెక్టర్ భాస్కర్‌పటేల్ పాల్గొన్నారు.

'వైకాపా పాలనలో మహాపచారం చేశారు'

తిరుచానూరు, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో శ్రీవారి లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వినియోగించి మహాపచారం చేశారని ఎమ్మెల్యే పులివర్తి నాని మండిపడ్డారు. గురువారం తిరుచానూరులో శ్రీపరాశరేశ్వరస్వామి ఆలయాన్ని ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన శుభ్రం చేశారు. కల్తీ నెయ్యితో ప్రసాదాలు చేశారంటూ నిరసన వ్యక్తం చేశారు. ఆలయ ఛైర్మన్ నీలకంఠం, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపరాశరేశ్వరస్వామి ఆలయాన్ని శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే నాని

కేశవులునాయుడు సేవలు ప్రశంసనీయం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: కేశవులునాయుడు ఉపాధ్యాయ వృత్తిలో 37 సంవత్సరాలు విద్యాలోకానికి చేసిన సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే నాని అన్నారు. మంగళంలోని పీఎంశ్రీ ప్లస్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కేశవులునాయుడు ఉద్యోగ విరమణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు.

పరామర్శ: పాకాల, న్యూస్‌టుడే: దనూజవారిపల్లిలో ఇటీవల మృతి చెందిన తెదేపా నేత జయరామిరెడ్డి కుటుంబ సభ్యులను, పాకాల పంచాయతీ శ్రీనివాసపురంలో మృతి చెందిన నటరాజన్ చిత్రపటాలకు ఎమ్మెల్యే పులివర్తినాని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. గానుగపెంట పంచాయతీ కూనపల్లిలో అనారోగ్యం బారిన పడిన పార్టీ నేత కృష్ణమూర్తిని పరామర్శించారు.

క్షమాపణ కోరిన ఫొటోషూట్ దంపతులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయ ప్రాంగణంలో నిబంధనలకు విరుద్ధంగా ఫొటోషూట్ చేసిన తమిళనాడు తిరువణ్ణామలైకి చెందిన తిరుమాల్, గాయత్రి దంపతులు భక్తులు, తితిదే అధికారులను క్షమాపణ కోరారు. బుధవారం తిరుమలలోని కల్యాణవేదికలో వివాహం చేసుకున్న దంపతులు ఆలయం ఎదుట ఫొటోషూట్ తీసుకున్నారు. ఇది వివాదంగా మారడంతో దంపతులు ఫొటోలను తొలగించడంతోపాటు తాము చేసిన తప్పునకు ప్రాయశ్చిత్తంగా శ్రీవారి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

రేణిగుంట: పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కుక్కలదొడ్డి గ్రామం సమీపంలో తిరుపతి గాంధీపురం కాలనీకి చెందిన మీర్ హుస్సేన్(36) ఒక ప్రైవేట్ చిట్‌ఫండ్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఆర్థిక సమస్యల కారణంగా ఇక్కడకు వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం మృతదేహన్ని రుయా ఆస్పత్రికి తరలించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

చాండీచౌక్ వద్ద వ్యక్తి మృతదేహం

పాకాల, న్యూస్‌టుడే: మండల కేంద్రం పాకాలలోని చాండీచౌక్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి(40) మృతదేహాన్ని స్థానికులు గురువారం సాయంత్రం గుర్తించారు. మాసిన గడ్డంతో ఉన్న అతని వద్ద చిరునామాకు సంబంధించి ఇతర ఆధారాలు లభించలేదని, దీనిపై స్థానిక పోలీసులు, పంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చామని వారు తెలిపారు.

ద్వితీయ వర్ధంతి

జననం 09-01-1951
మరణం 30-01-2024

కీ॥శే॥ శ్రీ కె. క్రిష్ణభట్ గారు
వ్యవస్థాపకులు - వుడ్‌సైడ్ హోటల్స్, తిరుపతి
కె.టి.రోడ్, నంది సర్కిల్ దగ్గర, తిరుపతి

మంచికి, సేవకి, దాతృత్వానికి మారుపేరు, ప్రతి ఒక్కరిని గౌరవించే వ్యక్తిత్వం, పెద్దరికం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయాలలో సుస్థిరస్థానం పొంది, మాకు ఆదర్శంగా నిలిచిన మీరు, మా నుండి దూరమై నేటికి రెండు సంవత్సరములు గడిచిననూ మీరు మాతో గడిపిన మధురస్మృతులు ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనే ఉన్నాయి. మీ దివ్య ఆశీస్సులతో మరియు మీ తీపి జ్ఞాపకాలతో ....

WIFE
K. Usha Bhat

DAUGHTER - SON IN LAW
Dr. K. Archana Bhat - Dr. M. Rajesh
SRI CHAKRA HOSPITAL
Reddy & Reddy Colony, Tirupati

Family & Friends

WOODSIDE GROUP OF HOTELS, TIRUPATI

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

విజ్ఞానగిరి వద్ద కొలువుదీరిన ఉత్సవర్లు

ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయంలో విశేష వేడుకలు నిర్వహించారు. గురువారం శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, సోమస్కంద మూర్తి, జ్ఞానాంబిక ఉత్సవమూర్తులను అలంకార మండపం నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఉత్సవర్లను విజ్ఞానగిరి వద్ద ఉన్న వినాయక మండపంలో ఉంచి ధూప, దీప, నివేదనలు సమర్పించారు. అక్కడ నుంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

తాత్కాలికంగా తొలగింపు.. శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక దర్శన స్కానర్ వద్ద పనిచేస్తున్న ఉద్యోగి భక్తులను దర్శనాలకు పంపుతామని డబ్బు తీసుకోవడంపై ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఉన్నతాధికారుల సూచనలతో అతణ్ని విధుల నుంచి తాత్కాలికంగా తప్పించారు. ఇలాంటివి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

మల్లేశ్వరా.. మరో దారి లేదే..?

పెనగలూరు మండలం పాత సింగనమల బొండు మల్లేశ్వరస్వామి గుడి ముందు నీరు చేరి కుంటగా మారింది. వీధి పైపులు పగిలి నీరు చేరడంతో గుడిలోకి వెళ్లేందుకు కష్టంగా ఉంది. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి మహేష్‌బాబును వివరణ కోరగా పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, పెగనలూరు(పుల్లంపేట)**

ఉపరితల ట్యాంకు.. శుభ్రం చేస్తే బాగు

పట్టణంలోని అంబేడ్కర్‌నగర్ వద్ద ఉపరితల నీటి ట్యాంకు నుంచి నీరు లీకవుతోంది. దీనివల్ల ట్యాంకు చుట్టూ అస్తవ్యస్థంగా మారింది. గ్రామానికి డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీరు అందుతున్నా అప్పుడప్పుడు ఈ ట్యాంకు ద్వారానూ నీటిని సరఫరా చేస్తున్నారు. లీకవుతున్న నీరు మళ్లీ పైపుల్లోకి చేరితే ప్రమాదకరంగా మారుతుంది. సర్పంచి బుడిగి శివయ్య మాట్లాడుతూ వెంటనే ట్యాంకును పరిశీలించి బాగు చేయిస్తామన్నారు.



- న్యూస్‌టుడే, రైల్వేకోడూరు

వేసవికైనా పూర్తయ్యేనా..!

రాజీవ్‌నగర్ ప్రాంత వాసులకు తాగునీటిని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు శాశ్వత పనులను పురపాలక సంఘ అధికారులు ప్రారంభించారు. పైప్‌లైన్ల మార్పుతో పాటు విస్తరణ పనులు సాగుతున్నాయి. కనీసం రానున్న వేసవిలోపైనా వీటిని పూర్తిచేసి అన్ని ప్రాంతాలకు తాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

కట్టలు తెంచుకున్న ఆవేదన

కాళంగి జలాశయం కట్ట దుస్థితికి చేరుకుంది. జలాశయం 1950లో నిర్మించిన కట్టకు ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టలేదు. నేడు బలహీన పడటంతో బాధిత రైతుల్లో ఆందోళన నెలకొంది. వర్షా కాలంతో ఈకట్ట భద్రతపై స్థానికులు అనునిత్యం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పశువులు ఈ కట్టపైనే మేతకు అడవికి వెళ్లి రావాల్సి ఉంటుంది. దీంతో ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం వేసవి కాలంలోనైనా కట్టను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, కేవీబీపురం**



చేయి తగిలితే షాకే!

రేణిగుంట పంచాయతీలో పలు ప్రాంతాల్లో ఫ్యూజ్ బాక్సులు ప్రమాదంగా ఉన్నాయి. ఒకప్పుడు పిల్లలకు అందని ఎత్తులో ఉన్న బాక్సులు ఇప్పుడు కిందకు వచ్చాయి. పంచాయతీలోని గౌరీనగర్ ప్రధాన వీధిలో ఇవి ఎక్కువగా ఉన్నాయి. కనీసం మూతలు కూడా లేకుండా ప్రమాదంగా ఉండటంతో పలుమార్లు ఫిర్యాదు చేసినా పంచాయతీ వారు స్పందించలేదని స్థానికులు తెలిపారు. **- న్యూస్‌టుడే, రేణిగుంట**

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిమూలం

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

బీఎన్‌కండ్రిగ : అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుబ్బలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శ్రీకాళహస్తి-తడ రహదారి గుంతలు పూడ్చాలని, తాగునీటి సమస్యలు పరిష్కరించాలని పలువురు సభ్యులు అధికారుల దృష్టికి తెచ్చారు. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీడీవో వెంకటరత్నమ్మ, తహసీల్దారు లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో జనార్దన్, ఎంఈవోలు రవీంద్రనాథ్, మునిబ్రహ్మణ్యం, ఎస్సై హరిప్రసాద్ ఉన్నారు.
✦ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు. గురువారం ఆయన ఏకలవ్య గరుకుల పాఠశాలను ఎస్టీ సంక్షేమ శాఖ కార్యదర్శులు రఘునాథరావు, రాఘవాచార్యులు తనిఖీ చేశారు.
✦ పుత్తేరి, కారణిమిట్ట పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న నాగార్జున్, శివకుమార్‌లు గ్రూప్-2లో సత్తాచాటారు. నాగార్జున్ జూనియర్ అసిస్టెంట్‌గా, శివకుమార్ డీటీగా ఉద్యోగాలు సాధించారు. వీరిని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిమూలం, ఎంపీడీవో వెంకటరత్నమ్మ సన్మానించారు.

'తిరుమల పవిత్రతకు విఘాతం'

కరపత్రాలు చూపుతున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ఇతర నేతలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తిరుమల పవిత్రతకు వైకాపా ప్రభుత్వం విఘాతం కలిగించిందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మండిపడ్డారు. పట్టణంలోని జడ్పీ అతిథి గృహంలో కల్తీ నెయ్యి అంశానికి సంబంధించి గురువారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఎంతో పవిత్రమైన లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారన్నారు. సమావేశంలో నేతలు విజయకుమార్, కృష్ణయాదవ్, మునిరాజానాయుడు, నాగరాజునాయుడు పాల్గొన్నారు.
✦ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. జడ్పీ అతిథి గృహంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యలను తక్షణం పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి ఉత్సవాలు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని హిందూ ధార్మిక మండలి సమన్వయకర్త రమేష్‌బాబు ఎమ్మెల్యేను కోరారు.

ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో గుమికూడిన ప్రజలు

క్షణక్షణం.. భయం

వేగనియంత్రికలు కరవు
సర్వీసు రోడ్లలో బిక్కుబిక్కుమంటూ ప్రయాణం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జాతీయ రహదారి పనులు పూర్తయితే ఇబ్బందులు తప్పుతాయని ఆశించిన గ్రామీణ ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. సర్వీసు రోడ్లు, అండర్ బైపాస్‌లు కలిసే ప్రాంతంలో వేగనియంత్రికలు లేకపోవడంతో ప్రమాదాలు నిత్య కృత్యం అవుతున్నాయి. దీంతో సర్వీసు రోడ్లపై ప్రయాణం క్షణక్షణం భయంగా మారుతోంది.

రోజూ ప్రమాదాలే

జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 71)కి అనుబంధంగా పలు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లో అండర్ బైపాస్‌లు ఏర్పాటు చేశారు. అయితే చాలా ప్రాంతాల్లో వేగనియంత్రికలు ఏర్పాటు చేయలేదు. దీంతో మలుపులు, అండర్ బైపాస్‌ల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిల్లో ఎక్కువ మంది ద్విచక్ర వాహన చోదకులు ఉంటున్నారు. తాజాగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ముగ్గురు వ్యక్తులు గాయాలకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు రోజూ జరుగుతుండటంతో అక్కడి ప్రజలు రోడ్లపైకి రావాలంటే భయాందోళనలకు గురవుతున్నారు. ఊరందూరు అండర్ బైపాస్ వద్ద వేగనియంత్రికలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

దీపాలు లేక అవస్థలు

సాధారణంగా అండర్ బైపాస్‌లు ఉన్నచోట విధిగా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలి. అయితే జాతీయ రహదారికి అనుబంధంగా వేసిన సర్వీసు రోడ్లలో చాలా వరకు దీపాలు అందుబాటులో లేవు. దీంతో ఆ ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారుతున్నాయి. ప్రధానంగా ఎ.ఎం.పుత్తూరు వద్ద మందుబాబుల ఆగడాలు ఎక్కువయ్యాయి. చీకట్లో మద్యం సేవించడం, రోడ్డుపై కూర్చోవడంతో అటుగా వచ్చే వాహన చోదకులకు వారు కనిపించడంలేదు. ఎవరైనా వారిని అడిగితే గొడవ పడుతున్నారు. దీంతో స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారు. సర్వీసు రోడ్లపై వేగనియంత్రికలు ఏర్పాటు చేయడం, అవసరమైన ప్రాంతాల్లో సోలార్ దీపాలు అందుబాటులోకి తీసుకొచ్చేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఎక్కడెక్కడంటే

● శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని ఎ.ఎం.పుత్తూరు వద్ద సర్వీసు రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. ఊరందూరు, తొండమనాడు, చెర్లోపల్లి వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

● రేణిగుంట మండలం గుత్తివారిపల్లె, మల్లవరం, కేవీఎం ఆస్పత్రి కూడలి వద్ద ఉన్న సర్వీసు రోడ్డు దుస్థితికి చేరింది. ఈ ప్రదేశాల్లో వేగనియంత్రికలు, రోడ్లకు మరమ్మతులు చేయాల్సి ఉంది.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఈవో రామచంద్రారెడ్డి

కలెక్టర్‌కు కృతజ్ఞతలు

ఏర్పేడు, న్యూస్‌టుడే: గుడిమల్లం ఆలయాభివృద్ధికి నిధులు కేటాయించడంతో ఈవో రామచంద్రారెడ్డి, ఛైర్మన్ గిరినాయుడు గురువారం కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సమీపిస్తుండటంతో సీసీరోడ్లు, వీధిలైట్లు, పాపానాయుడుపేట- గుడిమల్లం బైపాస్ రహదారి పనులు వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాల పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి : 80085 74555
నాగలాపురం : 98854 43308
ఓబులవారిపల్లె : 99664 67525
రైల్వేకోడూరు : 97035 72572

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ? రాజీవ్‌నగర్‌లోని హరహరతీర్థానికి సమీపంలో వీధి దీపాలు వెలగడం లేదు. ద్విచక్ర వాహనచోదకులపై కుక్కల దాడులు ఎక్కువయ్యాయి. **- రాజన్న, స్థానికుడు**
సమాధానం: కొత్త దీపాలు ఏర్పాటు చేస్తాం. త్వరలో సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.
- రవి, ఎలక్ట్రీషియన్, పురపాలక సంఘం

చెరువు కట్ట ఏర్పాటు

స్పందనకు వందనం

ఏర్పేడు: వికృతమాల చెరువుకట్ట ఏర్పాటు చేసేందు అధికారులు శ్రీకారం చుట్టారు. కొందరు చెరువుకట్ట తవ్వి రోడ్డు ఏర్పాటు చేయడంపై 'ఈనాడు'లో ఇటీవల కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు కట్టను ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు. వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. దీంతో చెరువు కట్ట పనులు చేస్తున్నారు.

చేనేతలను ఆదుకోండి.. వరదయ్యపాళెం: చేనేతలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఏపీ దేవాంగ అభ్యుదయ సేవాసంఘం రాష్ట్ర కన్వీనర్ గుత్తిత్యాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గురువారం అన్నారు.

గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైకాపా నాయకులు

'ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి'

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం ఆయన వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలసి స్థానిక గాంధీ విగ్రహంవద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. బాధితురాలు తన పరిస్థితిని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయికిషోర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నారాయణమ్మ, సీహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పూజ చేస్తున్న కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి

అభివృద్ధి పనులకు భూమిపూజ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి రైల్వేకోడూరు మండలంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలను భూమి పూజ చేసి ప్రారంభించారు. పట్టణంలోని తపాలా కార్యాలయం పక్క వీధిలో రూ.50 లక్షలతో మంజూరైన భూగర్భ డ్రైనేజీ, సిమెంటు రోడ్డు పనులను ప్రారంభించారు. ప్రధాన రహదారి నుంచి లక్ష్మీనగర్ వరకు రూ.1.30 కోట్లతో భూగర్భ డ్రైనేజీ, రోడ్డు నిర్మిస్తున్నట్లు చెప్పారు. వెంకటరెడ్డిపల్లెలో రూ.10 లక్షలతో సిమెంటు రోడ్డు పనులను ప్రారంభించారు. జిల్లా మినరల్ ఫండ్స్, ఎన్ఆర్ఈజీఎస్ పథకాల నుంచి నిధులు మంజూరు చేస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ డీఈఈ బాలనరసింహులు పేర్కొన్నారు.

ఎస్టీయూ దశల వారీ ఉద్యమం

వరదయ్యపాళెం: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసి డిమాండ్లు పరిష్కరించాలని ఎస్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూడి శ్రీనివాస్, పామంజి సూరిబాబు కోరారు. స్థానిక కారిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్టీయూ దశల వారీ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవీంద్రరెడ్డి, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

ఉచిత వైద్యశిబిరానికి స్పందన.. ఏర్పేడు: అమరా ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని ముసలిపేడు పంచాయతీలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యనిపుణులు వివిధ రోగాలకు చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేశారు. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వారు వైద్యసేవలు వినియోగించుకున్నారు.

మా భూములు మాకే కావాలి.. శ్రీకాళహస్తి గ్రామీణం(ఏర్పేడు): తాము 30ఏళ్లుగా సాగుచేసుకుంటున్న భూములను సోలార్ సంస్థకు అప్పగించొద్దని శ్రీకాళహస్తి మండలంలోని పోలి ప్రజలు రెవెన్యూ అధికారులను కోరారు. రెవెన్యూ అధికారులు బుధవారం భూమిని సర్వే చేసేందుకు వెళ్లారు. స్థానికులు పెద్దఎత్తున భూముల్లోకి చేరుకుని సర్వేను అడ్డుకున్నారు. ఏళ్లతరబడి సాగుచేసుకుంటున్న 92 ఎకరాల భూములకు పట్టాలు ఇవ్వాలని పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులను, న్యాయస్థానాలను ఆశ్రయించామని వారు తెలిపారు. న్యాయం చేయాలని గురువారం ఉన్నతాధికారులకు విన్నవించుకున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య.. పుల్లంపేట: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు కొత్తపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలీ అక్బర్ అన్నారు. గురువారం టి.కమ్మపల్లె, కొత్తపేట ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు బడిమానేసిన పిల్లలను గుర్తించి బడిబాట పట్టే కార్యక్రమం చేపట్టారు.

టికెట్‌లేని ప్రయాణికులకు జరిమానా.. తిరుపతి (లీగల్): రైలులో టికెట్ లేకుండా ప్రయాణం చేసిన పలువురికి జరిమానా విధిస్తూ రేణిగుంట రైల్వే కోర్టు ప్రత్యేక రెండో తరగతి న్యాయమూర్తి మజ్జిగ చంద్రశేఖర్ గురువారం తీర్పు ఇచ్చారు. టికెట్ లేకుండా ప్రయాణించిన 11మందిపై కేసులు నమోదుచేసిన టీసీలు వారిని రైల్వే కోర్టు లైజన్ అధికారికి అప్పగించారు. వారిని కోర్టులో హాజరుపరచగా నేరం అంగీకరించారు.

వెంకన్న ఆలయంలో ఏకాదశి ఉత్సవం.. నారాయణవనం: శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి ఉత్సవం నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేకాలు చేసి నిత్య కైంకర్య పూజలు చేపట్టారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత స్వామివారిని విశేషంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయాధికారి నాగరాజు, ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు.. రేణిగుంట: ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో ఉండే 132 కేవీ లైన్ మార్పులు పనులు జరుగుతున్న కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీబీఐడీ కాలనీ, జ్యోతినగర్, ఎల్లమ్మ కాలనీ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అగడ్త భూముల విచారణ ప్రారంభం.. నాగలాపురం: స్థానికంగా అగడ్తగా వాడుకలో ఉన్న భూముల వివాదాలను గురువారం రెవెన్యూ అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ భూములు తమకు ఆనువంశికంగా, కొనుగోలుతో సంక్రమించినవిగా కొందరు వ్యక్తులు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. మరికొందరు వేదనారాయణుడి ఆలయానికి సంబంధించినవిగా ఫిర్యాదు చేశారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు హనుమాన్‌నాయక్ పేర్కొన్నారు.

పాపం చేసి మాయమాటలు.. శ్రీకాళహస్తి: కల్తీ నెయ్యి విషయంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మహాపాపానికి ఒడిగట్టిందని ఉమ్మడి జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ ఆర్.గురవారెడ్డి అన్నారు.

ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంకి కేకు తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఎమ్మెల్సీ పుట్టినరోజు వేడుకలు

శ్రీకాళహస్తి: ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం పుట్టినరోజు వేడుకలను స్థానిక వైకాపా కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. గురువారం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కేకు కోసి సంబరాలు జరిపారు. వన్నెకుల క్షత్రియ సంఘం నేతృత్వంలో పేదలకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, రత్నంరెడ్డి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు. రేణిగుంట: గురువారం రేణిగుంట బస్టాండ్‌లో పేదలకు అన్నదానం చేశారు. ఆయన అభిమానులు, వైకాపా నేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్‌ను కోశారు.

తహసీల్దారు కార్యాలయం తనిఖీ

భూములను పరిశీలిస్తున్న జేసీ గోవిందరావు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని గురువారం జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు తనిఖీ చేశారు. భూరికార్డులు పరిశీలించారు. కుల్రదువీకరణ పత్రాల మంజూరులో జాప్యం, రీసర్వే జరుగుతున్న తీరు వంటి విషయాలపై ఆరా తీశారు. వ్యవసాయేతరభూమి మార్పు కోసం, లేఅవుట్లకు తుడాకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల భూములను పరిశీలించారు. రీసర్వేను పారదర్శకంగా చేయాలని అధికారులను ఆదేశించారు. సీనియర్ సహాయాధికారి నల్లయ్య, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం.. ఎదుగుదలకు సోపానం

నారాయణవనం, న్యూస్‌టుడే: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటే ఎదగడానికి ఉపయోగపడుతుందని అనంతరపురం జేఎన్‌టీయూ అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వ్యర్థాలతో సృజనాత్మకతను ప్రతిబింబించేలా తయారు చేసిన నమూనాల ప్రదర్శనను ప్రారంభించారు. కళాశాలల ఛైర్మన్ అశోక్‌రాజు మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలు సద్వినియోగం చేసుకుంటూ కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలన్నారు. చెన్నై నెల్ కాస్ట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.సుదర్శన్‌రెడ్డి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆలోచించే నైపుణ్యాలు విద్యార్థుల్లో పెరగాలన్నారు.

ద్విచక్ర వాహనం దగ్ధం.. పుల్లంపేట: మండలంలోని నాగలపురిగట్టుకు చెందిన మారె రవికుమార్‌కు చెందిన ద్విచక్రవాహనాన్ని బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కాల్చివేశారని కాల్చివేశారు. గురువారం పుల్లంపేట పోలీసులు విచారిస్తున్నట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య.. రేణిగుంట: పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కుక్కలదొడ్డి గ్రామం సమీపంలో తిరుపతి గాంధీపురం కాలనీకి చెందిన మీర్ హుస్సేన్(36) ఒక ప్రైవేట్ చిట్‌ఫండ్స్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఆర్థిక సమస్యల కారణంగా ఇక్కడకు వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం మృతదేహన్ని రుయా ఆస్పత్రికి తరలించి కుటుంబసభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ సర్పంచి నుంచి నగదు అపహరణ

సత్యవేడు: బ్యాంకు నుంచి వస్తున్న వ్యక్తి నుంచి నగదు అపహరించిన ఘటన గురువారం జరిగింది. ఎస్సై సాయినాథ్ చౌదరి కథనం మేరకు.. మండలంలోని కాదిరివేడు మాజీ సర్పంచి దశరథన్ రూ.4.60 లక్షల నగదును బ్యాంకు నుంచి డ్రా చేసుకున్నారు. స్థానిక క్లాక్ టవర్ వద్ద ద్విచక్రవాహనం పార్కింగ్ చేసే సమయంలో గుర్తుతెలియని దుండగులు నగదును లాక్కుని పారిపోయారు. దీంతో బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దొంగను పట్టుకొని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించామని ఎస్సై తెలిపారు.

గ్రామీణ విద్యార్థులు.. క్రీడల్లో పిడుగులు

సత్యవేడు, న్యూస్‌టుడే: వారంతా గ్రామీణ ప్రాంత విద్యార్థులు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. గెలవాలనే తపన, ఆసక్తితో క్రీడల్లో రాణిస్తూ జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. తమ భవితకు బంగారు బాట వేసుకుంటున్నారు. తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. మండలంలోని మాదనపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు.

ఇండియన్ టీమ్‌కి ఎంపికవడమే లక్ష్యం

మా తల్లిదండ్రులు ఆరుముగం, శిరీష. నేను స్థానిక హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాను. వ్యాయామ ఉపాధ్యాయుడి నేతృత్వంలో క్రీడల్లో మెలకువలు నేర్చుకున్నాను. పలు పోటీల్లో విజయం సాధించాను. జాతీయ స్థాయిలో పాల్గొని సత్తా చాటేందుకు కృషి చేస్తున్నాను. ఇండియన్ టీమ్‌కి సెలెక్ట్ కావడమే నా ధ్యేయం. **- నరేంద్ర**

స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధిస్తా

చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం. మా అమ్మానాన్నలు గోమతి, ఉమామహేశ్వరయ్య శ్రీసిటీలో దినసరి కూలీలు. నాన్న ప్రోత్సహంతో క్రీడల్లో విజయం సాధించేందుకు కబడ్డీ, వాలీబాల్ ఆటలపై దృష్టి పెట్టాను. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించడం నా ఆశయం. **- భార్గవ్**

జాతీయ స్థాయికి

నాన్న లోకేశ్ శ్రీసిటీలో సెక్యూరిటీ జాబ్ చేస్తారు. అమ్మ మమత కూలీ పనులకు వెళ్తారు. రోజూ గంట పాటు క్రీడల్లో శిక్షణ తీసుకుంటున్నాను. జాతీయ స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొనాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. **-దేవిశ్రీ**

రాష్ట్రపతి అవార్డు తీసుకుంటా

తల్లిదండ్రులు నీలావతి, జగదీశ్వరయ్య సమీప గ్రామాల్లో కూలిపనులకు వెళ్తారు. వ్యాయామ ఉపాధ్యాయుడు బోజరాజు ప్రోత్సాహంతో క్రీడలపై దృష్టి పెట్టాను. పాఠశాలలో జరిగిన కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. త్వరలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో సత్తాచాటి గ్రామానికి పేరు తీసుకొస్తాను. రాష్ట్రపతి చేత అవార్డు తీసుకోవడం నా ఆశయం. **-తేజశ్విని**



15వ వర్ధంతి

మంచికి మారుపేరుగా, మా ఇంటి దైవంగా,
మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మా శ్రేయస్సు కోసం
నిరంతరం పాటుపడి, మా భవిష్యత్తుని తీర్చిదిద్ది దైవసన్నిధి
కేగినా వారి జ్ఞాపకాలు మా మదిలో చిరస్మరణీయం. మీ
పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ సింగమాల చిన్నసుబ్బారెడ్డి (రమణారెడ్డి) గారు
దాదివాండ్లపల్లె గ్రా॥, రైల్వేకోడూరు మం॥
మరణం : 30.01.2011

భార్య : రుక్మిణమ్మ

కుమారులు: వెంకట్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి
కోడళ్లు: చెంగమ్మ, రజిత, లిఖిత
మనుమలు : వెంకట హేమంత్‌కుమార్‌రెడ్డి, వెంకట యశ్వంత్‌రెడ్డి, వెంకట వినీత్‌రెడ్డి, మహంత్‌రెడ్డి
మనుమరాండ్రు : చైత్రారెడ్డి, ప్రీతిరెడ్డి, యశ్విత్‌రెడ్డి

(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

'వర్క్ టు రూల్' పాటిస్తాం

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: వివిధ రకాల సర్వేలతో పాటు సచివాలయ పనులు, రెవెన్యూ శాఖ పనులు చేయలేక తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నామని గురువారం తహసీల్దార్ గోపినాథ్ రెడ్డికి వీఆర్వోలు వినతిపత్రం అందించారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు వినతిపత్రం అందించే కార్యక్రమం నిర్వహించామన్నారు.

చేనేతల ఇంట సంబరాలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: భావనారుషి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని చేనేతల ఇంట సంబరాలు జరిగాయి. గురువారం భద్రావతి సమేత భావనారుషి ఉత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాల్లో కలశాలను ఊరేగించారు. ఇంటింటా హారతులు పట్టి మొక్కులు చెల్లించారు.

స్వచ్ఛరథంలో నాణ్యమైన సరకులు అందజేయాలి

చిట్టమూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛరథంలో వ్యర్థాలను ఇచ్చే ప్రజలకు నాణ్యమైన సరకులను ఇవ్వాలని నెల్లూరు జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో కాశీనాయక్, ఏవో విజయలక్ష్మీ, సీనియర్ సహాయకులు జనార్దన్, సిబ్బంది పాల్గొన్నారు.

చిట్టమూరులో స్వచ్ఛ రథాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి

సరసమ్మ కట్ట వద్ద కాలువలో వ్యర్థాలు తొలిగించే కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సమస్యలపై ఎమ్మెల్యే తక్షణ స్పందన

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయినగర్, సరసమ్మ కట్ట పలు ప్రాంతాల్లో నిర్వహించిన మార్నింగ్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంతో గురువారం హిటాచీ మిషన్‌తో కాలువలోని వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం సరసమ్మ కట్ట వద్ద ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పర్యటించారు. ఇళ్ల పట్టాల విషయంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య, ఏఎంసీ ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

మామూళ్ల మత్తు.. అనిశా దించింది

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మద్యం దుకాణాల నుంచి వచ్చే మామూళ్లే అవినీతికి పాల్పడేలా చేశాయి. నెలనెలా మద్యం దుకాణాల నుంచి కొందరి రాజకీయ నాయకులకు, ప్రభుత్వ అధికారులకు మామూళ్లు ముట్టజెపుతుండటంతో అది కాస్తా డిమాండు చేసే వరకూ చేరింది. నాయకులే తీసుకోగా మనం తీసుకుంటే తప్పేంటి అనే పరిస్థితి ఏర్పడింది. చివరికి మితిమీరిన మామూళ్ల పర్వమే సీఐ, హెడ్‌కానిస్టేబుల్‌ను రిమాండ్ వెళ్లేలా చేసింది.

నాయుడుపేట పోలీసుస్టేషన్‌లో ఏసీబీ అధికారుల తనిఖీ

కన్ను పడింది..

నాయుడుపేట అర్బన్ సీఐ బాబీ, హెడ్‌కానిస్టేబుల్ రామ్మోహన్‌రాజులు స్థానిక శ్రీకాళహస్తి రోడ్డులోని శ్రీనివాస మద్యం దుకాణం సిబ్బంది నుంచి రూ. 30 వేలు లంచం తీసుకుంటూ ఆదివారం సాయంత్రం తిరుపతి అనిశా(అవినీతి నిరోధక శాఖ) అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే. నాయకులు, వ్యాపారులు ఇక్కడి 14 మద్యం దుకాణాలను టెండర్ల ద్వారా దక్కించుకున్నారు. మొదట్లో సిండికేట్‌గా మారి గ్రామీణ ప్రాంతాల్లో గొలుసు దుకాణాలు అమ్మకాలు పెంచారు. కాలనీలకు సైతం మద్యం చేరేలా చేశారు. మద్యం దుకాణాల యజమానులు సిండికేట్‌గా మారి ఒక్కో దుకాణం నుంచి కొన్ని వేల చొప్పున వసూలు చేసి కొందరి రాజకీయ నాయకులు, ప్రభుత్వ శాఖల అధికారులకు నెల మామూళ్లు ఇస్తూ వచ్చారు. దీంతో పగలూ రాత్రి అమ్మకాలు జరిపినా అధికారులు పట్టించుకోలేదు. పారిశ్రామికవాడ మేనకూరులో ప్రతి అంగడిలో గొలుసు దుకాణాలు అమర్చి పోటాపోటీగా అమ్మారు. ఈ క్రమంలోనే మద్యం అమ్మకాలపై పోలీసుల కన్ను పడింది.

నగదు డిమాండు

మద్యం దుకాణాల నుంచి నెల మామూళ్ల వసూలు చేయడంపై కొందరు పోలీసులు దృష్టి సారించారు. దుకాణాల నుంచి ఏపీ గ్రామాలకు మద్యం సరఫరా చేస్తున్నారనే విషయాలను తెలుసుకున్నారు. రాజకీయ నాయకులు చెప్పినట్లుగా చేయడం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే మద్యం దుకాణం సిబ్బంది నుంచి సీఐ, హెడ్‌కానిస్టేబుల్‌లు నగదు తీసుకుంటూ వచ్చారు. ప్రతి పనికి మామూళ్లు వసూలు అలవాటుగా మారింది. కొంతమంది సిబ్బంది అదే పనిగా వసూళ్ల పర్వంలోనే మునిగిపోయారు. వైకాపా నాటి పద్ధతిని కొనసాగించారు. ఇకనైనా పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు కొందరి రాజకీయ నాయకులు చెప్పినట్లుగా కాకుండా నిక్కచ్చిగా విధులు చేపడితే ఖాకీ దుస్తులకు ప్రతి ఒక్కరూ సెల్యూట్ చేస్తారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

సూళ్లూరుపేట: 88979 08890
నాయుడుపేట: 80085 73970
వెంకటగిరి: 80085 73966

వెంకటగిరి, న్యూస్‌టుడే: ? గ్రామశక్తి పోలేరమ్మ ఆలయం ముందు భాగం, ముఖద్వారం వద్ద ఉన్న అమ్మవారి ప్రతిమలు వద్ద దీపాలు వెలగడం లేదు. అధికారులు స్పందించి ఏర్పాటు చేయాలి. – ప్రియా, వెంకటగిరి
✓ దీపాలు ఏర్పాటు చేస్తాం.
– శ్రీనివాసులు రెడ్డి, దేవస్థానం ఈవో

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: ? షార్‌కు నుంచి స్వతంత్రపురానికి వెళ్లే రహదారి పక్కన, మురుగు ముందుకు కదలకపోవడంతో దుర్వాసన వస్తుంది. దోమల బెడద ఎక్కువగా ఉంది. – రామిరెడ్డి, స్థానికుడు.
✓ సిబ్బందితో వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – చిన్నయ్య, కమిషనర్

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో కిరణ్మయి

పరిశ్రమ కార్మికులకు వైద్య పరీక్షలు

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలోని మేనకూరు పారిశ్రామికవాడలో ఇండస్ కాఫీ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు గురువారం సూళ్లూరుపేట ఈఎస్ఐ ఆసుపత్రికి చెందిన వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పరిశ్రమలో పనిచేస్తున్న 150 మంది కార్మికులకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ పద్మజ, ప్రత్యేక వైద్య నిపుణులు రామకృష్ణ, జి. ప్రేమ్‌చంద్, కిషోర్, సిహెచ్ శిరీష, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు

నాయుడుపేట, న్యూస్‌టుడే: ఏపీ సాంఘిక సంక్షేమ, గురుకుల విద్యాలయాల్లో 2026-2027లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని పుదూరు బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం చదవడానికి, ఆరు నుంచి పదో తరగతి వరకు ఉన్న బ్యాక్‌లాగ్ సీట్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఫిబ్రవరి 19 వరకు ఈ అవకాశం ఉన్నట్లు చెప్పారు.

సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ ద్వారా సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. వ్యవసాయాధికారిణి దీప ఎలుకల నివారణకు 482 గ్రాముల నూకలకు 8 గ్రాముల బ్రోమోడయోలిన్ మందు దాంతో పాటు 10 గ్రాముల నూనె కలిపి వాటిని చిన్న పొట్లాల రూపంలో పొలంలోని కలుగుల్లో పెట్టాలని రైతులకు సూచించారు. **పెళ్లకూరు:** వరి పంటలో ఎలుకలు నివారించడానికి వ్యవసాయశాఖ ద్వారా వందశాతం రాయితీపై మందులు సరఫరా చేస్తున్నామని వ్యవసాయ సహాయ సంచాలకు ఎం. నాగార్జునసాగర్ తెలిపారు. **వెంకటగిరి:** మండలంలోని యాతలూరు గ్రామంలో గురువారం రసాయన, జీవ నియంత్రణ పద్ధతులు గురించి రైతులకు అవగాహన కల్పించారు.

పట్టాదారు పాసుపుస్తకాల్లో సవరణలు

చిట్టమూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతులకు రాజముద్రతో అందించిన పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులు ఉన్న వాటిని మరలా సవరణలు చేస్తున్నామని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి తెలిపారు. గురువారం మండలంలోని కోగిలిలో జరుగుతున్న పాసుపుస్తకాల సవరణలను పరిశీలించారు. అనంతరం ముద్రించి రైతులకు తిరిగి అందిస్తామన్నారు. కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. తహసీల్దార్ రామయ్య, ఉప తహసీల్దార్ నిరంజన్‌కుమార్, ఆర్ఐ సుధ వీఆర్వోలు పాల్గొన్నారు.

నిల్వ చేయలేక.. వృథాగా



వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీకి ఎగువ నుంచి రోజుకు 200 క్యూసెక్కులు తెలుగు గంగజలాలు వస్తూ ఉండడం.. మరోవైపు గేట్లు ఎత్తు మెపు కాకపోవడంతో నీరు గేట్లు పొంగి పొర్లుతూ నీరు వృథాగా దిగువకు వెళ్తున్నాయి. అధికారులు పట్టించుకొని వృథాగా పోతున్న నీటిని అరికట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. రానున్నది వేసవి కాలం కావడంతో నీరు బ్యారేజీలో నిల్వ ఉంటే భూగర్భజలాలు పెరిగి తాగునీటి సమస్యలు తీరుతాయని ప్రజలు కోరుతున్నారు - **న్యూస్‌టుడే, వాకాడు**

పడతాం.. పట్టించుకోండి సారూ..!

అగ్రహారపేట ప్రధాన వీధి నుంచి పిచ్చిరెడ్డితోపు రెండో వీధి మలుపులో డ్రైనేజీ కాల్వ రోడ్డు దాటే చోట ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. నెల రోజులుగా ఇలానే దర్శనమిస్తుంది. రాత్రివేళల్లో రాకపోకలు సాగించే వారు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు కర్రపుల్లల్ని సూచికగా పెట్టారు. వేగంగా వచ్చి మలుపులో ముందుకు సాగితే గుంతలో పడాల్సిందే అన్నట్లుగా పరిస్థితి ఉంది. అధికారులు త్వరగా మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.- **న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

అధ్వానంగా బాల విహార్ కేంద్రం

నాయుడుపేట, న్యూస్‌టుడే: జాతీయ ఉత్తమ పంచాయతీగా ఖ్యాతి పొందిన తిమ్మాజీ కండ్రిగలో బాలవిహార్ కేంద్రం నేటి పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగా అధ్వానంగా ఉంది. గతంలో ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన సర్పంచులు మౌలిక వసతులు కల్పనలో ఆదర్శంగా అభివృద్ధి చేశారు. అనేక దఫాలుగా రాష్ట్ర, జిల్లా ఉత్తమ అవార్డులు అందుకొని నేడు మందుబాబులకు అడ్డాగా మారింది. ఆట పరికరాలు దెబ్బతిని అపరిశుభ్రతగా ఉంది. అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

నిర్లక్ష్యం.. నిరుపయోగం

జక్కలవానిపల్లిలో 2016లో రూ. 13 లక్షలు వెచ్చించి పంచాయతీ భవనం నిర్మించారు. రెండేళ్ల పాటు సజావుగానే సాగింది. వైకాపా పాలనలో ఈ పంచాయతీని మల్లాం-2 గ్రామ సచివాలయం పరిధిలోకి తీసుకొచ్చారు. దీంతో రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంది. **-న్యూస్‌టుడే, చిట్టమూరు**

గుర్తింపు కార్డులు ధరించిన విద్యార్థులతో ఎంఈవోలు

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులు

తడ, న్యూస్‌టుడే: మండలంలోని అక్కంపేట ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పీఎంశ్రీ జాబితాలో ఎంపికైన ప్రభుత్వం గుర్తింపు కార్డులను జారీ చేసింది. మండల విద్యాశాఖ అధికారులు వేములు, మల్లికార్జున్‌రావు, ప్రిన్సిపల్ మోహన్‌రెడ్డి తదితరులు విద్యార్థులకు గుర్తింపు కార్డులను అందజేశారు.

రెవెన్యూ క్లినిక్‌ను వినియోగించుకోండి

డక్కిలి- బాలాయపల్లి, న్యూస్‌టుడే: వెంకటగిరిలో శుక్రవారం జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్, శ్రీకాళహస్తి ఆర్డీవో కలిసి నిర్వహించే రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని డక్కిలి, బాలాయపల్లి తహసీల్దార్లు శ్రీనివాసులు, విజయలక్ష్మి సూచించారు. **వెంకటగిరిలో నేడు..:** పింజల వీరయ్య కల్యాణ మండపంలో శుక్రవారం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు నరసింహారావు అన్నారు. రెవెన్యూ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు విన్నవించుకోవచ్చన్నారు.

క్లూస్ టీం పరిశీలన

దొరవారిసత్రం: మండలంలోని అయ్యాపాలెంలో చోరీ జరిగిన ఇళ్లల్లో గురువారం క్లూస్ టీం తనిఖీ చేసి వేలిముద్రలు సేకరించారు. రూ. 2.4లక్షల నగదు, 5 సవర్ల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు.

అతివేగం, నిర్లక్ష్యం వద్దు..

తడ, న్యూస్‌టుడే: వాహనాలు నడపడంలో అతివేగం, నిర్లక్ష్యం వద్దని సీఐ మురళీకృష్ణ సూచించారు. మాంబట్టు సెజ్ పరిధిలోని అపాచీ పరిశ్రమలో గురువారం ఆయన బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఆర్టీసీ డిపో మేనేజరు ఎమ్‌వీఐ అనీల్‌కుమార్, ఎస్సై కొండపనాయుడు, అపాచీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత వారోత్సవాలు

రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ చెంచుబాబు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని గోకులకృష్ణ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రోడ్డు భద్రతపై డీఎస్పీ చెంచుబాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు, చిట్టమూరు మండలాల్లోని స్కూలు బస్సు డ్రైవర్లు, ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, సీఐ మురళికృష్ణ, ఆర్డీవో అనిల్‌కుమార్, ఆర్టీసీ డీఎం కళ, ఎస్సై బ్రహ్మనాయుడు, ప్రిన్సిపల్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా.. సరికొత్తగా

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: చదువు, వసతి గృహం, ఉచిత భోజనం, విశాలమైన ప్రాంగణం, బాలికల సంరక్షణకు నమ్మకం, క్రమశిక్షణకు మారుపేరు, ఐఐటీ, నీట్ పరీక్షలకు శిక్షణ, నాణ్యమైన బోధన సొంతం అంటూ కరపత్రాలు ప్రచురించి వినూత్న రీతిలో విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకర్శిస్తున్నారు. పుదూరు బాలికల గురుకులం బాలికల చిత్రాలను ముద్రించి అడ్మిషన్లు జరుగుతున్నవి దరఖాస్తు చేసుకోవాలని వివరాలతో గురువారం విడుదల చేశారు. సీట్ల వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయుడుపేట ప్రిన్సిపల్ సుబ్బారావు వెల్లడించారు.

నాయుడుపేట పుదూరు బాలికల గురుకులం పేరుతో వేసిన కరపత్రం

గ్రావెల్ వేటలో.. బాంబుల మోత

బిక్కుబిక్కుమంటున్న గ్రామస్థులు

చిట్టమూరు, న్యూస్‌టుడే: గూడూరు నియోజకవర్గంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు నిత్యం పేట్రేగిపోతున్నాయి. అధికారుల అండదండలతో అడ్డూఅదుపు లేకుండా పోతోందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇందులో భాగంగా గత ఏడాది కాలంగా మండలంలోని మెట్టు గ్రామంలో గ్రావెల్ తవ్వకాలు ఇష్టారాజ్యంగా సాగుతోంది. ఓ రైతుకు 7.31 ఎకరాల భూమిలో గ్రావెల్ తవ్వకాలను గనులశాఖ అనుమతులు ఇస్తే ఆయన మరో 40 ఎకరాల్లో అక్రమంగా తవ్వకాలు చేపట్టారు. లోతు 2- 13 మీటర్ల వరకు తవ్వేందుకు అనుమతి ఇస్తే 50 అడుగుల వరకు అక్రమ తవ్వకాలు జరుపుతున్నారు. ఇదంతా ఒకటైతే గత రెండు రోజులుగా కొండలుగా ఉన్న గ్రావెల్ కొండలను బాంబులతో పేల్చుతున్నారు. బాంబుల శబ్దాలకు గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రావెల్ క్వారీలు గ్రామానికి సమీపంలో ఉండడంతో బాంబుల మోతకి ఇంట్లోని సామగ్రి సహా కదిలిపోతుండటంతో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. చిన్నారులు, వృద్ధులు అనారోగ్యంతో బాధపడేవారు, చివరకు మూగజీవాలు సైతం బెదిరిపోతున్నామని అంటున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా గ్రావెల్ తరలిపోతోందన్నారు. ఏడాదికి 30,075 టన్నులు మాత్రమే తవ్వకాలు జరగాల్సి ఉండగా ఇప్పటికి లక్షల టన్నుల్లోనే గ్రావెల్ తరలిపోయినట్లు అనధికారిక లెక్కలు చెబుతున్నాయి. క్వారీకి సమీపంలో ఉన్న ఎస్సీ కాలనీ, అరుంధతీయ కాలనీల్లో ఏడాది కాలంగా నిద్రలేని రాత్రుళ్లు గడుపుతున్నామని కాలనీల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మెట్టులో బాంబులతో పేల్చడంతో వచ్చిన మట్టి దిబ్బలు

గుట్టలు.. పొలాలుగా మార్పు

సదరు రైతు అనుమతులు లేని చోట గ్రావెల్ కొండలను బాంబులతో పేల్చి అందులో నుంచి వచ్చిన గ్రావెల్‌ను అక్రమంగా తరలించి తర్వాత గుంతలను యంత్రాలతో చదును చేసి పంట పొలాలుగా మారుస్తున్నారు. ఇందుకు కొందరు గనులశాఖలో అధికారుల సలహాలతో చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై శాఖ ఏడీ శ్రీనివాసరావును వివరణ కోరగా.. మెట్టు ప్రాంతాల్లో తమ సిబ్బంది ద్వారా సర్వే చేయిస్తున్నామన్నారు. బాంబులతో పేల్చడాన్ని సత్వరం పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

చావలిలో ఘటనా స్థలిలో నిస్తేజంగా హైవే మొబైల్ సిబ్బంది

ఆపదలో అందని హైవే సేవలు

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే: రేణిగుంట-నాయుడుపేట మార్గంలో 71వ నంబరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హైవే సేవలు నామమాత్రంగా ఉంటున్నాయి. ఆరు వరుసల రహదారి విస్తరించిన తరువాత ఈ మార్గంలో వాహనాలు అతివేగంగా వెళ్లడం, అవగాహన లోపంతో నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయి. అనేక మంది దుర్మరణం చెందుతున్నారు. మరికొందరు గాయపడుతున్నారు. రహదారిపై ప్రమాదం జరిగిన సమయంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం, ట్రాఫిక్ నియంత్రించడం, ఇతర వాహనాలు సాఫీగా వెళ్లే ఏర్పాటు చేయడం కోసం ఎన్‌హెచ్ఏ సిబ్బంది, స్థానిక పోలీసులకు సహాయంగా వ్యవహరించే విధంగా ప్రత్యేక సిబ్బందిని హైవే మీద ఏర్పాటు చేయాలి. ఘటనా స్థలంలో అత్యవసర వైద్య సేవలు అందించడానికి, ప్రాణాపాయంలో ఉన్న క్షతగాత్రులను తక్షణమే ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ ఏర్పాటు చేయాలి. నిరంతరం వీరు హైవేపై తిరుగుతూ.. రహదారిని పర్యవేక్షిస్తూ ప్రమాద ఘటనలు జరిగినప్పుడు తక్షణమే స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

ఎన్‌హెచ్ఏ సిబ్బంది వైఖరి భిన్నంగా

ఎన్‌హెచ్ఏ పరిధిలో హైవే సిబ్బంది ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రమాదం జరిగినా, క్షతగాత్రులు రహదారికి అడ్డంగా పడి ఉన్నా పోలీసులు వచ్చే దాకా సహాయక చర్యలు చేపట్టడంలో జాప్యం జరుగుతోంది. ఘటనా స్థలానికి పోలీసులు వచ్చే సరికి అనేక మంది ప్రాణాలు హరించిపోతున్నాయి. ఇటీవల పెళ్లకూరు మండలం దిగువ చావలి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పోలీసులు ఘటనా స్థలానికి వచ్చే వరకు మృతదేహం రహదారిపై అర్ధగంట వరకు ఉంది. హైవే పెట్రోలింగ్ సిబ్బంది సహాయ చర్యలకు దూరంగా ఉన్నారు. గతంలో తాళ్వాయిపాడు వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనలో కూడా ఇలాగే వ్యవహరించారు. హైవే అధికారులు దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

తెదేపా సీనియర్ నేతకు నివాళి

నాయుడుపేట, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నేత కామిరెడ్డి జానకిరామిరెడ్డికి తెదేపా నాయకులు పాల్గొని నివాళ్లులర్పించారు. ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ మంత్రి పరసావెంకటరత్నం, ఐఆర్ఎస్ అధికారి, తెదేపా నాయకులు పనబాక కృష్ణయ్య, తెదేపా మాజీ అధ్యక్షుడు పల్లమాల రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పి. శ్రీరామ్ ప్రసాద్ పోలేరమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ ఎన్. సుబ్బారావు పలువురు నాయకులు తెదేపా మండలాధ్యక్షుడు ఆశోక్‌కుమార్‌రెడ్డిని పరామర్శించారు.

విద్యార్థులకు పుస్తకాలు, వస్త్రాల పంపిణీ

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని మంగళంపాడు గ్రామంలో గురువారం తెదేపా నేత ఇల్లి ధనపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు మునుస్వామి, శైలజ, సునీత, పంచాయితీ కార్యదర్శి శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

సంతాన సాఫల్యంపై వైద్య శిబిరం

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని వైద్యులు గోపాల్ ఆసుపత్రిలో ఉచిత సంతాన సాఫల్యం శిబిరం నిర్వహించారు. తిరుపతికి చెందిన ఓయాసిస్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ పల్లవి పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించారు. 35 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు రామాంజనేయులు, సాయి, సీఐ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో ర్యాలీ చేస్తున్న కూటమి నేతలు

'హిందువుల మనోభావాలు దెబ్బతీశారు'

వెంకటగిరి, న్యూస్‌టుడే: వైకాపా పాలకులు హిందువుల మనోభావాలను దెబ్బతీశారని భాజపా నియోజకవర్గం కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు మండిపడ్డారు. గురువారం తిరుమల లడ్డూ కల్తీపై తూర్పువీధిలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శుద్ధి చేసి స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టణ వీధుల్లో నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో నేతలు రాజేశ్వరరావు, గంగాధర్, ఆనంద్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. **బాలాయపల్లి:** శ్రీకోదండరామ ఆలయంలో తెదేపా మండలాధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు మస్తానయ్య నాయుడు నాయకులు కలిసి సంప్రోక్షణ సేవలు నిర్వహించారు. **డక్కిలి:** శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం 'మహాపాపం నిజం.. అది నెయ్యి కాదు' అని ముద్రించిన కరపత్రాలను ప్రదర్శించి కొద్దిసేపు మౌనం పాటించి నిరసన తెలిపారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు పోలంరెడ్డి కోటిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, మోపూరు సొసైటీ అధ్యక్షుడు పులి జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

డక్కిలి, న్యూస్‌టుడే: మండలంలోని చెన్నసముద్రానికి చెందిన కె. కోటేశ్వరరావు (39) తిరుపతి రుయాలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై శివశంకరరావు తెలిపారు. మద్యానికి బానిసై ఈ నెల 27 పురుగుల మందు తాగాడు. ఆసుపత్రిలో బుధవారం రాత్రి మరణించినట్లు మృతునిభార్య సరోజ ఫిర్యాదుతో గురువారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఉరేసుకొని గుర్తు తెలియని.. **తడ, న్యూస్‌టుడే:** కారూరుమిట్ట గ్రామానికి సమీపంలో ఏపీఐఐసీ ఖాళీ స్థలంలో గుర్తు తెలియని వ్యక్తి గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యుత్తు స్తంభానికి తాడుతో ఉరేసుకుని మృతి చెందాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు.. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. వయస్సు దాదాపు 50-55 ఏళ్లు ఉంటుందని అంచనా వేశారు. చెన్నై వాసిగా అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి అక్రమ రవాణా కేసులో నేరం రుజువు కావడంతో తమిళనాడుకు చెందిన ఇద్దరికి పది సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ. లక్ష జరిమానా విధిస్తూ నెల్లూరు మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి. గీత గురువారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ వివరాలు మేరకు.. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మన్నారుపోలూరు జాతీయ రహదారి క్రాస్ రోడ్డు వద్ద 2018 సెప్టెంబర్ 10న పోలీసులు తనిఖీ 200 కేజీల గంజాయిని పట్టుకున్నారు. తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లా పూదూరు గ్రామానికి చెందిన మహదేవన్, వెంకటేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. విచారణలో దోషులుగా తేలడంతో న్యాయమూర్తి శిక్ష విధించారు.

పాముకాటు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం జీలపాటూరు గ్రామంలో వ్యవసాయ పొలాల్లో గురువారం పనులు చేస్తున్న గోవర్దన్ అనే వ్యక్తిని పాము కాటు వేసింది మెరుగైన వైద్యం కోసం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ద్విచక్ర వాహనం బోల్తా .. ఇద్దరికి గాయాలు

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని కారూరు సమీపంలో ర.భ రోడ్డుపై ద్విచక్ర వాహనం బోల్తా పడి గురువారం ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలిలా.. కుందాం గ్రామానికి చెందిన రవి, సుబ్రహ్మణ్యం ద్విచక్ర వాహనంపై అతివేగం వస్తుండగా మార్గమధ్యలో కారూరు సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం బోల్తా పడింది. దీంతో ఇద్దరికీ తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం అత్తివరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

(c) eenadu

'మా కాంతులు'.. మెరిసే!

కొన్నేళ్ల క్రితం తుపాను గాలుల తీవ్రతకు విశాఖ తీరానికి కొట్టుకొచ్చిన నౌక 'ఎంవీ మా'... అప్పటి నుంచి తెన్నేటి పార్కు తీరంలోనే ఉంది. విశాఖ ఉత్సవ్ నేపథ్యంలో నౌకకు విద్యుద్దీపాలంకరణ చేయడంతో పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తున్నారు. రాత్రి వేళ నౌక సమీపంలో ఇసుక తిన్నెల్లో ఫొటోలు దిగుతూ సందడి చేస్తున్నారు. – ఈనాడు, విశాఖపట్నం

వైభవంగా శ్రీనివాస కల్యాణం

భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని సింహాచలం దేవస్థాన ఉప దేవాలయం శ్రీవేంకటేశ్వర స్వామి కోవెలలో గురువారం రాత్రి శ్రీనివాస కల్యాణం వైభవంగా సాగింది. అడివివరం ప్రధాన వీధుల్లో దేవతామూర్తుల గ్రామ తిరువీధి నిర్వహించారు.

–న్యూస్‌టుడే, అడివివరం (సింహాచలం)

నేడు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 15 అంశాలతో కూడిన అజెండా కాపీలను ఇప్పటికే కార్పొరేటర్లకు అందజేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం ప్రారంభం కానుంది. ★ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి సుమారు 54 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైకాపా ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టనున్నారు. ముందుగా ఆ పార్టీ నాయకులంతా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని, అక్కడ నిరసన కార్యక్రమం పూర్తి చేసి, ఆ తర్వాత ర్యాలీగా బయలుదేరి జీవీఎంసీ కార్యాలయానికి చేరుకునేలా ప్రణాళిక రూపొందించారు.

అందాల నగరానికి.. పూల హారం





విశాఖ ఉత్సవ్‌లో భాగంగా వీఎంఆర్‌డీఏ.. సిటీ సెంట్రల్‌పార్కులో ఏర్పాటు చేసిన పుష్ప ప్రదర్శన గురువారం ప్రారంభమైంది. బెంగళూరు, కడియం, విదేశాల నుంచి తీసుకొచ్చిన పుష్పాలు, వివిధ పండ్లు, కూరగాయలతో సిద్ధం చేసిన పలు ఆకృతులు ఆకట్టుకుంటున్నాయి. స్వాగత తోరణంతో పాటు, సెల్ఫీ జోన్లు, ఇతర ఆకృతుల వద్ద సందర్శకుల తాకిడి ఎక్కువగా కనిపించింది.

–న్యూస్‌టుడే, కార్పొరేషన్

ఏనుగుల వద్ద ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, అధికారులు

ఏ ఆహారం ఇస్తారు.. సంరక్షణ ఎలా?!

జూలో జంతువులకు సౌకర్యాలపై ఉప ముఖ్యమంత్రి ఆరా

ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, ఎండాడ: విశాఖలో గురువారం ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణశాఖ మంత్రి పవన్ కల్యాణ్ విస్తృత పర్యటన కొనసాగించారు. ఇందిరాగాంధీ జంతుప్రదర్శనశాలతో పాటు కంబాలకొండ ఎకో పార్కును సందర్శించి అధికారులతో సమీక్షలు నిర్వహించారు. తొలుత జూకు వెళ్లిన ఆయన సీతాకోకచిలుకల పార్కు నుంచి జిరాఫీల ఎన్‌క్లోజర్ వరకు అన్నింటినీ పరిశీలించారు. సుమారు అయిదు కిలోమీటర్లు నడిచి రెండున్నర గంటల పాటు అక్కడే ఉన్నారు. ప్రతి ఎన్‌క్లోజర్ వద్దకు వెళ్లి జంతువులకు ఏ రకమైన ఆహారం అందిస్తున్నారు, వాటిని ఎక్కడి నుంచి తెప్పించారు, ఎలా సంరక్షిస్తున్నారో తెలుసుకున్నారు. అలాగే వాటికి కల్పిస్తున్న సౌకర్యాలనూ ఆరాతీశారు. జూలో జంతుసంపద, వెటర్నరీ సేవలనూ అడిగి తెలుసుకున్నారు. విద్యా చైతన్య కార్యక్రమాల తీరు, రాబోయే ప్రాజెక్టుల గురించి అధికారులు వివరించారు.

★ కంబాలకొండలో అటవీశాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన నగరవనాన్ని ప్రారంభించి అక్కడ నాటిన మొక్కలు, వాటి శాస్త్రీయనామాల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఎకోపార్కులోని శాంతివనంలో మొక్క నాటారు. అంతకుముందు అందులోని చెక్క వంతెనపై తిరిగి ప్రకృతి అందాలను తిలకించారు. ★ ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన అటవీ రేంజ్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పాఠశాలల్లో నర్సరీలు అభివృద్ధి చేయడం, ఇతర ప్రాజెక్టుల అభివృద్ధి గురించి తెలియజేశారు.

★ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సతీష్, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు సందీప్, పీసీసీఎఫ్ పీవీ చలపతిరావు, ఏపీ సీసీఎఫ్ శాంతిప్రియా పాండే, అటవీ అభివృద్ధి సంస్థ ప్రాంతీయ మేనేజర్ జ్యోతి, జిల్లా అటవీశాఖాధికారి రవీంద్ర, క్యూరేటర్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నగరవనాన్ని తిలకిస్తున్న పవన్ కల్యాణ్

సాగర తీరాన సరిగమల సందడి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: 'విశాఖ ఉత్సవ్'లో భాగంగా గురువారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పడవల పోటీలు నగర వాసులను అలరించాయి. వయోలిన్ విద్వాంసుడు అభిజిత్ నాయర్ ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. అగ్ర హీరోలు నటించిన హిందీ, తెలుగు, తమిళం, కన్నడ భాషల చిత్రాల్లోని గీతాలను వయోలిన్ ద్వారా పలికించిన తీరు ఉర్రూతలూగించింది. స్థానిక కళాకారులు నిర్వహించిన ఇంద్రజాలం, భరతనాట్యం, సినీగీతాలాపన అలరించాయి. బీచ్‌లో నిర్వహించిన కబడ్డీ, ఫుట్‌బాల్, వాలీబాల్ పోటీలు ఆకట్టుకున్నాయి. ఫుడ్ స్టాళ్లు కిటకిటలాడాయి.

గాయని సబీహా

వయోలిన్ విద్వాంసుడు అభిజిత్ నాయర్

భీమిలి వద్ద సముద్రంలో పోటీపడుతున్న మోటారు తెప్పలు

జనం మధ్య జగడాలు.. రౌడీషీటర్ల ఆగడాలు..!!

కమిషనరేట్ పరిధిలో స్టేషన్లు:	22
రౌడీషీటర్లు:	380 మందికి పైగా
ఇంకా కార్యకలాపాల్లో ఉన్నది :	180 మందికి పైగా

ఇటీవలి ఘటనలు ఇలా..

1. ★ గతేడాది డిసెంబరులో మధురవాడ వాంబేకాలనీకి చెందిన యువకుడిని రౌడీషీటరు అటవీ ప్రదేశంలోకి తీసుకెళ్లి దాడి చేసి బెదిరించాడు.
2. ★ గతేడాది అక్టోబర్‌లో వాంబేకాలనీకి చెందిన ఓ యువకుడిపై రౌడీషీటరు మరికొందరితో కలిసి దాడి చేయబోగా తప్పించుకున్నాడు. రౌడీషీటర్ తోపాటు ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.
3. ★ ఇటీవల బీచ్ రోడ్డులో మద్యం దుకాణం వద్ద రౌడీషీటర్ల ఘర్షణ కలకలం రేపింది.
4. ★ తగరపువలస ప్రాంతంలో ఓ రౌడీషీటరు దారికాచి ఓ ప్రైవేటు కంపెనీ ఉద్యోగిని బెదిరించి సెల్‌ఫోన్, నగదు లాక్కొన్నాడు.

ఈనాడు–విశాఖపట్నం: విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు రౌడీషీటర్లు రెచ్చిపోతున్నారు. పాతకక్షలు, మద్యం, గంజాయి మత్తులో ఘర్షణలకు దిగుతున్నారు. అందరి ముందు దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఓ వైపు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ రౌడీలపై నిఘా పెట్టి కట్టడి చేయాలని హెచ్చరిస్తున్నా, పలు స్టేషన్ల పరిధిలో కింది స్థాయి అధికారులు మాత్రం సరిగా దృష్టి పెట్టడం లేదన్న విమర్శలున్నాయి.

కట్టడి చేసేలా కౌన్సెలింగ్ ఏదీ!?

నగర వాసుల్లో ఆందోళన

అలా చెలామణి: రౌడీషీట్‌ను కొందరు 'బ్రాండ్'గా భావిస్తున్నారు. రౌడీషీటర్‌గా చెలామణి అవుతూ, జనాన్ని భయపెట్టి సెటిల్మెంట్లు చేస్తున్నారు. కళాశాలల్లో విద్యార్థుల గ్రూపుల మధ్య జరిగే చిన్నచిన్న గొడవల్లోనూ జోక్యం చేసుకుంటున్నారు. వివాదాస్పద భూములు, రెండు వర్గాల మధ్య పంచాయితీల్లోనూ జోక్యం చేసుకుంటున్నారు.

2025లో హత్యలు	
డబ్బుకు ఆశపడి	3
క్షణికావేశంలో	6
మద్యం మత్తులో	4
పాత కక్షలతో	2
వాగ్వివాదంతో	3
వివాహేతర సంబంధాలతో	9

కౌన్సెలింగ్‌కు దుమ్మా కొడుతూ: రౌడీషీటర్లకు ప్రతి ఆదివారం ఆయా స్టేషన్ల పరిధిలో కౌన్సెలింగ్ ఇవ్వాలి. భూకబ్జాలకు పాల్పడ్డప్పుడు రౌడీషీట్ తెరిస్తే... రాజకీయ నాయకులతో సిఫార్సులు చేయించుకుంటూ కౌన్సెలింగ్‌కు దుమ్మా కొడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రతి రౌడీషీటర్ కదలికలపై నిఘా పెట్టడం, నైట్ బీట్ రౌండ్స్‌లో సంతకాలు తీసుకోవడం వంటివి కంటితుడుపుగా జరుగుతున్నాయి. కొందరు రౌడీషీట్ ఉన్న స్టేషన్ వదిలి.. సమీప స్టేషన్ పరిధిలో సెటిల్‌మెంట్లు, దందాలు చేస్తున్నారు. మరికొందరు రాజకీయ నాయకులకు బౌన్సర్లుగా పనిచేస్తున్నారు. లేఅవుట్‌లలోని ఖాళీ పార్కు స్థలాలు, నిర్మానుష్య ప్రదేశాలను అడ్డాగా చేసుకొని సెటిల్‌మెంట్లు చేస్తున్నారు.

నేతల జేబుల్లోకి కాసులు! కోళ్ల వ్యర్థాలకు కాళ్లు!

జీవీఎంసీ పరిధిలో.. కోళ్ల మాంసం దుకాణాలు: రెండు వేలకు పైగా › నిత్యం వ్యర్థాల ఉత్పత్తి : 40 టన్నులకుపైగా › ఆదివారం, ఇతర పండుగ రోజుల్లో: 80 టన్నులు › చేపల చెరువులకు తరలించేది: టన్ను రూ.8వేలు చొప్పున

★ చేపల చెరువులకు తరలిస్తున్న కోళ్ల వ్యర్థాలు, వాటి వల్ల కలిగే నష్టంపై 'జల్ బిరదరి' జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణకు ఇటీవల ఫిర్యాదులు కూడా అందాయి.

ఈనాడు–విశాఖపట్నం: కోళ్ల మాంస వ్యర్థాల తరలింపులో అక్రమాలకు పాల్పడుతూ కొందరు కాసుల వేట సాగిస్తున్నారు. మాంసం దుకాణాల నుంచి కోళ్ల వ్యర్థాలను సేకరించి నిబంధనల ప్రకారం డంపింగ్ యార్డులకు తరలించకుండా, అడ్డదారిలో చేపల చెరువులకు రవాణా చేసి ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఈ అక్రమ తంతుకు కొందరు నాయకులు దన్నుగా ఉండి కథ నడిపిస్తూ మామూళ్లు వసూలు చేసి జేబులు నింపేసుకుంటున్నారు.

నాయకులే అండగా: కొందరు వైకాపా నాయకులు గత ప్రభుత్వంలో చేసినట్లుగానే ఇప్పటికీ కోళ్ల వ్యర్థాల తరలింపు దందా ఇంకా కొనసాగిస్తున్నారు. గుత్తేదారులను ముందుంచి వీరు కథనడిపిస్తున్నారు. పలువురు కూటమి నేతలు సైతం వీరిచ్చే సొమ్ములకు ఆశపడి అండగా ఉంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. నగరం నుంచి సేకరించే కోళ్ల వ్యర్థాల్లో 10 టన్నులు కూడా డంపింగ్ యార్డుకు వెళ్లడం లేదు. అక్రమంగా తరలించే క్రమంలో వాహనాలు పట్టుబడుతున్నా కేసులు, చర్యలు లేకుండా వదిలేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.

ఆ అధికారి మూడుజోన్ల పరిధిలో: నాయకులు జేబులు నింపేసుకుంటున్న తీరు చూసి... జీవీఎంసీలో ఓ అధికారి కోళ్ల వ్యర్థాల తరలింపుపై దృష్టిపెట్టారు. తాను ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న జోన్‌తో కలిపి మొత్తం మూడు జోన్ల పరిధిలో అక్కడి గుత్తేదారులతో కలిసి తరలింపు బాగోతం సాగిస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి ఈ గుత్తేదారుల టెండర్లు రద్దు చేస్తూ గతంలోనే కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై కొందరు కోర్టును ఆశ్రయించారు. అయితే ఏడాదిగా జీవీఎంసీ తరఫున కౌంటర్ దాఖలు చేయలేదని తెలుస్తోంది. కోర్టు అప్పట్లో గుత్తేదారులకు ఇచ్చిన మూడు వారాల గడువును ముందు పెట్టి ఏడాదిగా వ్యర్థాల తరలింపు చేస్తూనే ఉండటం గమనార్హం.

ఐదు కళాశాలల్లో పరీక్ష కేంద్రాలు రద్దు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఆధారంగా ఐదు కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను రద్దు చేస్తున్నట్లు ఏయూ రిజిస్ట్రార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు విజయనగరం జిల్లాలోని ప్రగతి డిగ్రీ కళాశాల (కొత్తవలస), ఉదయ్ డిగ్రీ కళాశాల (జామి), వాగ్దేవి డిగ్రీ కళాశాల (కొత్తవలస), శ్రీవివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల (ఎస్.కోట), శ్రీ చైతన్య పీజీ కళాశాల (విజయనగరం)లో రెగ్యులర్, దూర విద్య పరీక్షలను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా కళాశాలల్లో థియరీ, ప్రాక్టికల్ నిర్వహించకూడదని ఉత్తర్వుల్లో వెల్లడించారు.

సివిల్స్ లక్ష్యం.. 'గ్రూప్'లో విజయం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : తండ్రి కొడుకును ఉన్నత ఉద్యోగంలో చూడాలనుకున్నారు. సివిల్స్ వైపు ప్రోత్సహించారు. అనుకున్నట్లే కొడుకు సివిల్స్‌కు ప్రయత్నించారు. అయితే మెయిన్స్‌లో ఉత్తీర్ణత కాలేకపోయారు. ఈలోపు గ్రూప్-2కు ప్రయత్నించారు. అందులో విజేతగా నిలిచారు. తన ప్రయాణం సివిల్స్‌వైపేనని.. ఈ ఉద్యోగం చేస్తూనే మళ్లీ ప్రయత్నిస్తానని చెప్తున్నారు.. కట్టా బాలవికాస్. తాజాగా విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో ఆయన విజేతగా నిలిచి ఎక్సైజ్ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యారు. జీవీఎంసీ 87వ వార్డు పరిధి, దుగ్గపువానిపాలెం సమీప రాజ్యలక్ష్మి అపార్టుమెంటులో నివాసముంటున్న కట్టా బాలవికాస్ దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ చదివారు. ఉన్నత చదువుల కోసం యూకే వెళ్లి 2020-22లో ఎం.ఎస్. పూర్తిచేసి ఇండియా తిరిగి వచ్చారు. తర్వాత వివాహమైంది. తిరిగి విదేశాలకువెళ్లవద్దని ఇక్కడే ఉండి సివిల్స్‌కు ప్రయత్నించమని ఉక్కు విశ్రాంత ఉద్యోగి అయిన తండ్రి పేరయ్య కోరగా.. సివిల్స్‌కు ప్రయత్నించి ప్రిలిమినరీలో ఉత్తీర్ణులై మెయిన్స్‌కు వెళ్లారు. అక్కడ నిరాశ ఎదురైంది. ఈలోపు గ్రూప్-2కు ప్రయత్నించారు. హైదరాబాద్ వెళ్లి ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. ఆయన శ్రమ వృథా పోలేదు. విడుదలైన ఫలితాల్లో ఎక్సైజ్ విభాగంలో ఉద్యోగం సాధించారు. గ్రూప్-2 రావడం ఆనందంగా ఉందన్నారు. అయితే తన లక్ష్యం సివిల్స్ సాధనే అని.. ఈ ఉద్యోగం చేస్తూనే దానికోసం ప్రయత్నిస్తానని తెలిపారు. బాలవికాస్ సోదరుడు ఎంటెక్ ప్లానింగ్ చేసి ఆర్కిటెక్చర్‌గా పనిచేస్తున్నారు.

ఏఐజీ ఆసుపత్రికి భూమి కేటాయింపు

మధురవాడ, న్యూస్‌టుడే: నగరంలో ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ 'ఏసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఏఐజీ) ఆసుపత్రి నిర్మాణానికి ఎండాడ వద్ద 9.04 ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 9.04 ఎకరాలను రూ.45.20 కోట్లకు ఇవ్వనున్నారు. ఆసుపత్రి ఏర్పాటు ద్వారా సుమారు 800 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా.

గురువుల్లేక.. గురి కుదరక!!

విద్యార్థుల్లో నిరుత్సాహం..

ఈనాడు, విశాఖపట్నం: జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతాయి. ఒలింపిక్స్‌లో ఒక్క పతకం సాధించినా.. ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు ప్రకటిస్తాయి. కానీ క్రీడా సాధనకు సరైన వసతులు సమకూర్చడం, ప్రోత్సాహం అందించేందుకు మాత్రం చొరవ చూపడం లేదు. దీంతో పాఠశాల స్థాయిలో క్రీడల్లో రాణించిన విద్యార్థులు కళాశాలలకు వచ్చేసరికి సాధన లేక నైపుణ్యం కోల్పోతున్నారు. కొన్నిచోట్ల విద్యార్థుల ఆసక్తిని గమనించి ఇతర సబ్జెక్టుల అధ్యాపకులు కొంత వరకు మెలకువలు నేర్పిస్తున్నారు.

★ జిల్లాలో 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలుండగా.. ఒక్క మహిళా కళాశాలలోనే వ్యాయామ ఉపాధ్యాయురాలు ఉన్నారు. ఫలితంగా చాలా మంది కళాశాలస్థాయి పోటీల్లో పాల్గొనలేకపోతున్నారు.

ఆరిలోవకు చెందిన రమేష్ నగరంలోని ఓ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. పాఠశాలలో చదువుకునే సమయంలో వాలీబాల్ పోటీల్లో అనేక బహుమతులు సాధించాడు. కళాశాలలో సాధన కొనసాగించాలని ఆశపడితే.. అక్కడ వ్యాయామ ఉపాధ్యాయులే లేరు. దీంతో ఆటకు దూరమయ్యాడు.

విద్యార్థులకు చదువుతోపాటు వ్యాయామ విద్య కూడా కీలకం. వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయి. కానీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దీర్ఘకాలంగా వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కళాశాలలో సాధనకు వనరులు, ప్రోత్సాహం లేక నిరుత్సాహపడుతున్నారు. క్రీడల్లో ఆసక్తి ఉన్నా.. బయట శిక్షణ పొందేందుకు స్థోమత లేక ఇబ్బంది పడుతున్నారు. వారి పరిస్థితిని అర్థం చేసుకుని, పీడీలను నియమిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తారు.

మంజూరే లేదు: మద్దిలపాలెంలోని డా. వీఎస్ కృష్ణా జూనియర్ కళాశాలలో 2023 వరకు మహిళా కళాశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు బోధించేవారు. ప్రస్తుతం ఆ పోస్టు ఖాళీగా ఉంది. భీమిలిలో పీడీ పదేళ్ల క్రితం బదిలీపై వెళ్లిపోయారు. మల్కాపురం, ఆనందపురం, మధురవాడ, అగనంపూడి కళాశాలలకు అసలు పోస్టులే మంజూరు చేయలేదు. వృత్తి విద్య కళాశాలలో పదేళ్లుగా భర్తీ చేయలేదు. ఇస్లాంపేట కళాశాల 2008లో ప్రారంభమైంది. ప్రస్తుతం అక్కడ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 86 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇప్పటికీ అక్కడ పీడీ పోస్టు మంజూరు చేయలేదు.

★ ఆటకు ఆమడ దూరంలో క్రీడాకారులు

★ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా పీడీ పోస్టులు

"★ 'పీడీ పోస్టులు భర్తీ కావాలంటే... నోటిఫికేషన్ జారీ కావాలి. అది ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుంది. త్వరలో పోస్టులు భర్తీ చేస్తారని భావిస్తున్నాం' అని డీఐఈవో ఉమా రాణి ఆశాభావం వ్యక్తం చేశారు.

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు:	విద్యార్థులు:
10	దాదాపు 6,000

తిరుగు పయనమైన క్రికెటర్లు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన టీ-20 మ్యాచ్‌లో తలపడిన భారత్, న్యూజిలాండ్ క్రికెటర్లు గురువారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో తిరుగు పయనమయ్యారు. ఇరుజట్ల మధ్య ఆఖరి టీ-20 మ్యాచ్ శనివారం తిరువనంతపురంలో జరగనుంది. క్రికెటర్లు బయలుదేరిన సమయంలో అటు హోటల్, ఇటు విమానాశ్రయం వద్ద పలువురు అభిమానులు ఫొటోలు దిగేందుకు ఉత్సాహం చూపారు.

WALK-IN-INTERVIEW

❖BUSINESS MANAGER
❖MARKETING EXECUTIVES
❖AGENTS / DEVELOPMENT OFFICERS
❖COLLECTION ASSISTANTS

Any Relevant Exp. in Chit Funds or Insurance Companies or any Financial Organizations having own Two Wheeler and a valid Driving licence will be an added advantage, for the position of Collection Assistants. Fresher's may walk in between 10.00 AM to 1.00 PM on 31-01-2026

MANICHANDHANA CHIT FUNDS PVT LTD
D.NO. 49-20-8, F.NO. G-2, RAJYA LAXMI RESIDENCY, LALITHANAGAR MAIN ROAD, VISAKHAPATNAM-16
✆0891-2741804, 9246645562

ఈ విధంగా.. ముందుకు!!

మాధవధార, న్యూస్‌టుడే: కాలుష్య నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రికల్ వాహనాల(ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. మరో వైపు రాయితీల నేపథ్యంలో చాలా మంది విద్యుత్తు వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విద్యుత్తు వాహనాల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది.

ఎక్కువమంది ఆసక్తి కనబరుస్తున్నా..

జిల్లాలో గత మూడేళ్లుగా ఈవీల వినియోగం విపరీతంగా పెరిగింది. మూడేళ్ల క్రితం కేవలం 50 నుంచి 60 వేల వాహనాలుంటే ప్రస్తుతం 2 లక్షల వరకు ఉన్నాయని అంచనా. ఈవీల కొనుగోలుకు ఎక్కువ మంది ఆసక్తి కనబరుస్తున్నా ఛార్జింగ్ పరమైన సమస్యలున్నాయి. ఇంటి దగ్గర ఛార్జింగ్ పెట్టుకుంటే అధిక విద్యుత్తు బిల్లుతో సంక్షేమ పథకాలు ఆగిపోతాయని కూడా కొందరు భయపడుతున్నారు. ఛార్జింగ్ స్టేషన్లు ఎక్కడికక్కడ అందుబాటులోకి వస్తే ఈవీ వాహనాలు మరింతగా పెరిగే అవకాశం ఉంది.

★ ఇప్పటికే ద్విచక్ర వాహనాల వినియోగం భారీగా పెరగ్గా, కార్లు, వాణిజ్య ఇతర వాహనాల కొనుగోళ్లు పెరుగుతున్నాయి. అయితే వాటికి అనుగుణంగా ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పీఎం ఈ-డ్రైవ్ పథకంలో భాగంగా కొత్తగా ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఈపీడీసీఎల్ కసరత్తు చేస్తోంది.

జిల్లా నలుమూలలా ఛార్జింగ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రణాళిక

ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ఓ షోరూం వద్ద ఏర్పాటు చేసిన ఈవీ ఛార్జింగ్ స్టేషన్

84 చోట్ల ఏర్పాటుకు ప్రణాళికలు: జిల్లాలోని జాతీయ రహదారుల సమీపంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుత్తు ఉప కేంద్రాలు, పలు పెట్రోల్ బంకుల్లో ఈవీ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వీటికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించనుంది. ముందుగా 84 చోట్ల ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.

★ జాతీయ రహదారికి సమీపంలో అగనంపూడి, గాజువాక, ఆటోనగర్, ఎన్ఏడీ, ఆర్అండ్‌బీ, మురళీనగర్, కంచరపాలెం, తాటిచెట్లపాలెం, మద్దిలపాలెం, ఎంవీపీకాలనీ, విశాలాక్షినగర్, జూపార్కు, ఎండాడ, మధురవాడ, ఆనందపురం, తగరపువలస పరిసర ప్రాంతాలతో పాటు మరికొన్ని చోట్ల ఉప విద్యుత్తు కేంద్రాల వద్ద వీటిని నెలకొల్పనున్నారు.

కల్తీ నెయ్యి దోషులను శిక్షించాలి: పల్లా

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: హిందువుల మనోభావాలను దెబ్బతీసిన గత వైకాపా పాలకులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం వుడాకాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద.. తిరుమల కల్తీ నెయ్యి కారకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెదేపా ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆలయ సంప్రోక్షణ, ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ.. లక్షల కిలోల కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని దుయ్యబట్టారు. సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, గాజువాక తెలుగు మహిళ అధ్యక్షురాలు జి.కనకభవానీ, కార్పొరేటర్లు శ్రీనివాస్, జగన్, డైరెక్టర్ రాంబాయి, నాయకులు రఫీ, ఉమా, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తెదేపా నాయకులు

(c) eenadu

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో
ప్రతిభా పాటవ పోటీలు రేపు

ఈనాడు, విశాఖపట్నం: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఈ నెల 31న (శనివారం) ప్రతిభా పాటవ పోటీలు జరగనున్నాయి. గోపాలపట్నంలో పోలీసుస్టేషన్ ఎదురుగా ఉన్న మురళీకృష్ణ డిగ్రీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా విశాఖపట్నం నగరంతో పాటు అనకాపల్లి, పాయకరావుపేట, నర్సీపట్నం, చోడవరం పరిధిలోని 20 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

నేడు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ రాక

వన్‌టౌన్,సాగర్‌నగర్ న్యూస్‌టుడే : కేంద్ర శాస్త్ర, సాంకేతిక, అణుఇంధన, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి జితేంద్రసింగ్ శుక్రవారం విశాఖ రానున్నారు. దిల్లీ నుంచి మధ్యాహ్నం 2 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో ఎండాడకు బయలుదేరి, అక్కడ నిర్మించిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీకి చెందిన సీఎస్ఐఆర్ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం 4.40 గంటలకు విమానంలో దిల్లీకి బయలుదేరి వెళ్తారు.

పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం

పుష్ప ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, తదితరులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : పుష్ప ప్రదర్శన నయనానందకరంగా ఉందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సెంట్రల్‌పార్కులో ఏర్పాటు చేసిన పుష్ప ప్రదర్శనను గురువారం వారు ప్రారంభించి మాట్లాడారు. విశాఖ, అనకాపల్లి, అరకు ప్రాంత ప్రజలు ఉత్సవాలను ఆస్వాదిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్ మాట్లాడుతూ... మూడు రోజుల పాటు నిర్వహించే పుష్ప ప్రదర్శనకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. వీఎంఆర్‌డీఏ కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజినీర్ వినయ్‌కుమార్, ఇతర అధికారులు హరిప్రసాద్, శిల్ప, వరుణ్‌కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

లోకాయుక్త శిబిరంలో ఫిర్యాదుల స్వీకరణ

హాజరైన ఉప లోకాయుక్త రజని

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కలెక్టరేట్ సమీప జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉపలోకాయుక్త పి.రజని ఆధ్వర్యంలో లోకాయుక్త శిబిరం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు కొనసాగే శిబిరానికి తొలిరోజు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన ఫిర్యాదుదారులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వ్యక్తులు హాజరయ్యారు. కొత్తగా 45 మంది ఫిర్యాదులు చేశారని ఉపలోకాయుక్త రజని తెలిపారు. ప్రభుత్వ సేవకుల అధికార దుర్వినియోగం, ఇతర పరిపాలన అంశాలపై ఫిర్యాదులు అందాయన్నారు. తొలిరోజు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. లోకాయుక్త చట్టం నిబంధనలకు అనుగుణంగానే ఫిర్యాదులు అందించి, విచారణకు పూర్తి సహకారం అందించాలని ఆమె సూచించారు.

ఘనంగా పాసింగ్ పరేడ్

పాసింగ్ అవుట్ పరేడ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న కోస్టుగార్డు ఐజీ టి.శశికుమార్

సింధియా, న్యూస్‌టుడే : భారతీయ తీరగస్తీ దళం డీహెచ్‌క్యూ-4లో అసిస్టెంట్ కమాండెంట్ కోర్సు పూర్తయిన సందర్భంగా పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించినట్టు గురువారం ఐసీజీ వర్గాలు తెలిపాయి. కొచ్చిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇన్‌స్పెక్టర్ జనరల్ టి.శశికుమార్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కోర్సులో ప్రతిభ చూపిన బీజీవీఎస్ జగన్‌కు డీజీ స్వార్డ్ ఆఫ్ హానర్ పురస్కారాన్ని అందజేశారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ

వెంగళరావును అభినందిస్తున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఫెడరేషన్ కప్ జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో తూర్పు కోస్తా రైల్వే ఉద్యోగి సీహెచ్.వెంగళరావు స్వర్ణ పతకం గెలుపొందారు. పోటీలు ఈనెల 26న తమిళనాడులో ముగిశాయి. గురువారం జరిగిన కార్యక్రమంలో వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా పాల్గొని వెంగళరావును అభినందించారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా టెన్నిస్ పోటీలు

75 ప్లస్ విభాగంలో విజయం సాధించిన అశోక్‌రెడ్డి

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : 'సీఎంఆర్- అయిస్టా' టెన్నిస్ పోటీలు గురువారం నగరంలోని ఆఫీసర్స్ క్లబ్ టెన్నిస్ కోర్టుల వద్ద ఉత్సాహంగా సాగాయి. 75 ప్లస్ విభాగంలో జరిగిన ఫైనల్స్‌లో ఎన్.సి.అశోక్‌రెడ్డి 6-1, 6-3 పాయింట్లతో విజయ్‌కృష్ణపై విజయం సాధించారు. శుక్రవారం అండర్-12, -14 విభాగాల్లో బాల, బాలికలకు, సీనియర్స్ విభాగంలో ఫైనల్స్ జరుగుతాయని టోర్నీ నిర్వాహక ప్రతినిధి డి.ఎస్.ఎన్.రాజు తెలిపారు. టోర్నీ నిర్వాహకులు కె.సతీష్, కె.ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

అనధికార గ్యాస్ విక్రేతలపై దాడులు

అధికారులు స్వాధీనం చేసుకున్న సిలిండర్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నగరంలో అనధికారికంగా వంట గ్యాస్ విక్రయిస్తున్న వ్యాపారులపై పౌరసరఫరాల శాఖ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. జేసీ విద్యాధరి ఆదేశాలతో సర్కిల్-1 సహాయ సరఫరా అధికారి ఆధ్వర్యంలో పలువురు చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు పూర్ణమార్కెట్ పరిసరాల్లో తనిఖీలు నిర్వహించారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ నుంచి సిలిండర్లు సేకరించి, వాటిల్లో ఉండే గ్యాస్‌ను నాణ్యత లేని ఇతర సిలిండర్లలో నింపి విక్రయిస్తున్నట్టు గుర్తించారు. మొత్తం మూడు దుకాణాల నిర్వాహకులపై కేసులు నమోదు కేసి, 17 గృహ, వాణిజ్య సిలిండర్లు, 98 నాణ్యత లేని లోకల్ గ్యాస్ సిలిండర్లు, ఇతర సామగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు
సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు ఉత్సాహంగా

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

కల్యాణి (పాతచిత్రం)

పెందుర్తి, న్యూస్‌టుడే: భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై పుట్టింటికి వెళ్తున్న ఓ గృహిణి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం పెందుర్తిలో జరిగింది. ఇందుకు సంబంధించి పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ నరసింహమూర్తి తెలిపిన వివరాలిలా.. అనకాపల్లి పట్టణం కొత్తూరు కూడలి సమీప టీచర్స్ కాలనీకి చెందిన పిలకా లక్ష్మీ నరసింహమూర్తి పౌరోహిత్యం చేస్తుంటారు. ఈయన భార్య కల్యాణి (43)తో కలిసి గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై అనంతగిరి మండలంలోని అత్తారింటికి బయలుదేరారు. సబ్బవరం, పినగాడి మీదుగా పెందుర్తి కూడలికి వస్తుండగా రాంపురం సమీపంలో ఎన్‌హెచ్-16 సేవా రహదారిపై వేగనియంత్రిక దాటుతుండగా వెనుక కూర్చున్న కల్యాణి అదుపుతప్పి ద్విచక్ర వాహనంపై నుంచి పడిపోయారు. ఆమె తలకు తీవ్రగాయాలు కావడంతో రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందారు. పెందుర్తి హెచ్‌సీ స్వామి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డీఎస్ఎన్ఎల్‌యూ సేవలకు గుర్తింపు

హెచ్‌వైఎం సంస్థ ఎండీ శివయ్య నుంచి ధ్రువపత్రం అందుకుంటున్న డీఎస్ఎన్ఎల్‌యూ వీసీ సూర్యప్రకాశరావు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం(డీఎస్ఎన్ఎల్‌యూ)నకు హైదరాబాద్‌కు చెందిన హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మూడు విభాగాల్లో ఐఎస్‌వో (ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ధ్రువపత్రాలు ప్రదానం చేసినట్లు వర్సిటీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ మేరకు వర్సిటీలోని వివిధ విభాగాల్లో ప్రమాణాలను సంబంధిత సంస్థ ప్రతినిధులు పరిశీలించి.. సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ లీగల్ ఎడ్యుకేషన్ ఐఎస్‌వో సర్టిఫికెట్ 9001:2015, గ్రీన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రమోషన్ సర్టిఫికేషన్ ఐఎస్‌వో 14001:2015, గ్రీన్ ఎనర్జీ ప్రాక్టీసెస్ ఐఎస్‌వో 50001:2018 సర్టిఫికెట్లను ప్రదానం చేసినట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య గురువారం వర్సిటీలో ఉపకులపతి ప్రొఫెసర్ సూర్యప్రకాశరావుకు సంబంధిత ధ్రువపత్రాలను అందించారు. వర్సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తున్నందుకు విశ్వవిద్యాలయ అధికారులను ఆయన అభినందించారు.

అక్రెడిటేషన్ల జారీకి ఆమోదం

కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు, చిత్రంలో డీఆర్వో సత్తిబాబు, పౌరసంబంధాల శాఖ డీడీ సదారావు తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాలో అర్హులైన 481 మంది పాత్రికేయులకు అక్రెడిటేషన్ కార్డుల్ని మంజూరు చేస్తూ జిల్లా స్థాయి కమిటీ ఆమోదం తెలిపింది. కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అధ్యక్షతన గురువారం ఉదయం కలెక్టరేట్‌లో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అర్హులైన జర్నలిస్టులందరికీ నిబంధనల ప్రకారం అక్రెడిటేషన్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో తీసుకోవాల్సిన కొన్ని నిర్ణయాలపై సమాచార శాఖ డైరెక్టర్, రాష్ట్ర స్థాయి అక్రెడిటేషన్ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా కమిటీ కన్వీనర్, సమాచారశాఖ డీడీ కె.సదారావును ఆదేశించారు. కమిటీలో సభ్యులైన డీఆర్వో సత్తిబాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు, కార్మికశాఖ సహాయ కమిషనర్ మోహన్‌లక్ష్మి, రైల్వే పీఆర్వో జయరామ్, ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు, మీడియా ప్రతినిధులు కూర్మరాజు, శ్రీనుబాబు, రాంబాబు, రామచంద్రరావు, రాణి, నాయుడు, ఏపీ ఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కలెక్టర్‌ను సత్కరించారు.

ఉత్సాహంగా పడవల పోటీలు

జెండా ఊపి మోటార్ తెప్పల పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టరు హరేంధిరప్రసాద్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

గ్రామీణభీమిలి, భీమునిపట్నం, న్యూస్‌టుడే: 'విశాఖ ఉత్సవ్'లో భాగంగా భీమిలి తీరంలో గురువారం మధ్యాహ్నం పడవల పోటీలు నిర్వహించారు. కలెక్టర్ హరేంధిరప్రసాద్, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు బీచ్‌రోడ్డు పరిధి చేపలుప్పాడ గంభీరం గెడ్డ సంగమం వద్ద జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ విశాఖ ఉత్సవ్‌లో భాగంగా భీమిలిలో మూడ్రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చారిత్రకంగా, పర్యాటకంగా ఎంతో ఖ్యాతి గాంచిన భీమిలి ప్రాంతాన్ని మరింతగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ పి.లక్ష్మణరావు, ఆర్డీవో సంగీత్‌మాథుర్, తహసీల్దారు పి.రామారావు, డీడీవో నిర్మలాదేవి, జిల్లా పర్యటకాధికారి మాధవి, జిల్లా క్రీడాధికారి జూన్ గాల్లోయెట్, జోనల్ కమిషనర్ నాగేంద్రకుమార్, మత్స్యకార నాయకులు కారి అప్పారావు, గంటా నూకరాజు, వాసుపల్లి నూకరాజు, ఎగువపేట, బోయివీధి మత్స్యకార సొసైటీ అధ్యక్షులు కారి చిన్నారావు, వాడమొదులు సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

31న ఉద్యోగ మేళా

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 31న కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 9 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి చాముండేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 16 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, సుమారు 1000 ఖాళీలు భర్తీ చేస్తారన్నారు. 10 తరగతి నుంచి పీజీ వరకు చదివిన నిరుద్యోగులు హాజరుకావచ్చునన్నారు. ఏడాదికి రూ.1.80 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ప్యాకేజీ ఉంటుందన్నారు. ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అడ్మిట్ కార్డు, ధ్రువపత్రాలు తీసుకురావాలని సూచించారు. విశాఖ, దువ్వాడ, హైదరాబాద్, శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల్లో ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9948768778, 8555866881 సంప్రదించాలని కోరారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	135	130
లైవ్	162	150
డ్రెస్డ్	235	270
స్కిన్‌లెస్	267	280

EENADU eClassifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

PEOPLE CARE

OLD AGE HOME

గోల్డేజ్ ఆశ్రమం EX.ఆర్మీ డాక్టర్లచే 1979నుండి 100 Luxury Rooms Sea, Hill & Forest View Ozone valley & RUSHIKONDA 9248445591/2

REAL ESTATE

FLAT FOR SALE

TAGARAPUVALASA

2 BHK & 3 BHK Flats for Sale, Beside ANITS College, Tagarapuvalasa. ✆: 96429 78696, 94406 75916.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

ATCHYUTAPURAM

DTCP Approved Plot (1120 Sq.Yds) Cheemalapalli, Atchutapuram, Vizag. Contact: 9923879631

BHOGAPURAM

గజం ధర రూ॥ 16,000/- మాత్రమే భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర హైవే నుండి 3.5 KM, ముక్కాం బీచ్‌రోడ్‌కి ప్రక్కన వెస్ట్ ఫేసింగ్ ప్లాటు ఫర్ సేల్. ✆ 9492342274

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ & NH16కి అతి చేరువలో క్లబ్ హౌస్, స్విమ్మింగ్‌పూల్ సదుపాయాలతో VMRDA ఇళ్ళ స్థలాలు తక్కువ ధరలో 9949135149.

JOBS

Wanted (1) Accounts Manager - (M) having knowledge in Tally (2) Executive Manager - (M/F) having fluency in English. Email Resume to: info@premcoals.in

Wanted Maths Teacher for VIII to X (EM) Part time or Full Sal. Rs. 18,000/- Mother Public School, Sabbavaram, Near Penduthi, VSP. Ph: 7659903395.

Urgently Wanted ITI, Fitter, Autocad Engineers any Degree, Diploma, B.Tech (Mech, Elec) Freshers/ Exp & H.R. Executives Freshers (or) Exp. & Q.A- Q.C Experienced. ✆ 9885986085.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు స్త్రీ/పురు॥ కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు / హౌస్‌వైఫ్స్‌కి ప్రాధాన్యత. ఫిక్సిడ్ శాలరీ + కమీషన్. Ct: 8885866999.

ఇంటర్ Age 18-40 మా NGO ద్వారా నిరుద్యోగులు వైజాగ్‌లో ఫ్రీగా ప్రభుత్వ సర్టిఫికేట్ & స్టైఫండ్‌తో &15k-18k జీతంతో మెడికల్ జాబ్స్ ✆7036571263.

హౌస్‌కీపింగ్ మహిళ ఇంటిపని చేయుటకు MVP కి దగ్గరగా వున్నవారు కావలెను. ఉదయం 9 to 6:30, జీతం 10 వేలు. ఫోన్. 8885555513.

వైజాగ్,ద్వారకనగర్, డైమండ్‌పార్క్, మా ఎలక్ట్రానిక్స్‌స్టోర్స్‌లో చేయుటకు 10th చదివిన బాయ్స్ కావలెను. జీతం:11,000/-+ESI+PF 9542736369, 6309782672

భోగాపురం Airport దగ్గర ఆనందపురములో VMRDA లేఅవుట్‌లో మార్కెటింగ్ చేయుటకు, మార్కెట్ సిబ్బంది కావలెను. కమీషన్+ఇన్సెంటివ్స్+Foreign Trip కస్టమర్ Visit Car ఫ్రీ Ct:9440123604

VJA రియల్‌ఎస్టేట్ కంపెనీలో టెలికాలింగ్ & మార్కెటింగ్‌కి ఉత్సాహవంతులైన యువతీ/ యువకులు కావలెను శాలరీ+ ఇన్సెంటివ్స్ దూరప్రాంతాల వారికి వసతి ✆9959543339,9133728999

MARKETING/ SALES

Experienced sales executives required for Sleepzing manufacturing company, Autonagar, Vizag. Ph: 6303817808

ACCOUNTING

Wanted Accountant Near Pendurthi. Contact Mobile: 6281367446.

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్స్ పెందుర్తి, శొంఠ్యాంలో చేయుటకు కావలెను. 8 గం॥ డ్యూటీ, మంచి జీతం, PF, ESI. Age 25-45. 9573387247, 0891-2721672

సెక్యూరిటీగార్డులు, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు కావలెను. జీ॥ 15-20K 12 గం॥ ఫొటో, బయోడేటా వాట్సప్ చేయండి. కోస్టల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ, వైజాగ్. ct:7306582829

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (ARMB),కటక్ ప్లాట్ నెం.766, 1వ అంతస్తు, కోనార్క్ సెంటర్, ఎన్‌హెచ్-16, తెలెంగపెంత, కటక్ - 754001. email id: cs8216@pnb.bank.in. ఫోన్: 9685699346/ 7752029885/ 9437575839

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, కటక్, నయాసరక్ (SOL ID:024420): ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: 1. మెస్సర్స్ ఎపారి'స్ జ్యూయలర్స్, నించౌరి, నయాసరక్, కటక్, ఒడిశా - 753002. 2. శ్రీ ఎపారి మాధవరావు (పార్ట్‌నర్), తండ్రి : లేటు ఎపారి లక్ష్మీ నారాయణ, 3. శ్రీమతి ఎపారి భానుమతి (పార్ట్‌నర్), భర్త : శ్రీ ఎపారి మాధవరావు, 4. శ్రీ ఎపారి అరవింద్ కుమార్ (పార్ట్‌నర్), తండ్రి: శ్రీ ఎపారి మాధవరావు, (2, 3 & 4) చిరునామా: ఎపారి హౌస్, ప్లాట్ నెం.2065, పాత కాలేజ్ లేన్, లాల్‌బాగ్ పిఎస్, చాందిని చౌక్ పోస్ట్, ఒడిశా - 753002. 5. మెస్సర్స్ ఇఎంఆర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ (హామీదారు) (ప్రాతినిధ్యం వహిస్తున్న ఎండి ఎపారి మాధవరావు), 13/డి, పాలిత్ ఎస్‌టిపి, బల్లిగుంగే పోస్ట్, కోల్‌కత్తా, పశ్చిమ బెంగాల్ - 700019. 6. శ్రీ ఎపారి మాధవరావు (మెస్సర్స్ ఇఎంఆర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఎండి), ఎపారి హౌస్, ప్లాట్ నెం.2065, పాత కాలేజ్ లేన్, లాల్‌బాగ్ పిఎస్, చాందిని చౌక్ పోస్ట్, ఒడిశా - 753002. డిమాండ్ నోటీసు తేది.30-08-2022, బకాయి మొత్తం: తేది. 31-12-2025 నాటికి రూ.12,76,07,785.27 పై మరియు తేది.01.01.2026 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనత తేది : 13-07-2023

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 18-02-2026, సాయంత్రం 4 గం॥ల వరకు		బిడ్ పెంపుదల మొత్తం :
ఇ-వేలం తేది మరియు సమయం : 18-02-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు		
సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎండి)
విశాఖపట్నం - 530016, సీతమ్మధార మండలం, జోన్-3, జివిఎంసి పరిధిలో, సత్యం హోటల్ ఎదురుగా, 1వ లైన్, ద్వారకా నగర్, అల్లిపురం వార్డు, వార్డు నెం.15, అసెస్మెంట్ నెం.1086121787, టి.ఎస్.నెం.653 నుండి 660, 683, ప్లాట్ నెం.203-బి లోని మొత్తం 754.29 చ॥మీ॥ల ఏరియాలో 58.520 చ॥మీ॥ల అవిభాజ్యపు వాటా భూమి విస్తీర్ణంతో "ఈశ్వర్ ప్యాలెస్" మొదటి అంతస్తు నందు 2000 చ॥అ॥ల ఫ్లాట్ ఏరియా (కార్పెట్ ఏరియా 1600 చ॥అ॥లు) విస్తీర్ణంతో, డోర్ నెం.47-11-6/11తో గల నివాస ఫ్లాట్ నెం.101 స్థిరాస్తి మెస్సర్స్ ఇఎంఆర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ శ్రీ ఎపారి మాధవరావు వారి పేరున కలదు.	రూ. 1,00,35,000/-	రూ. 10,03,500/-
సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు		

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.18.02.2026న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 17-01-2026
ప్రదేశం : కటక్

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1: ఓం శాంతి శాంతి శాంతిః
స్క్రీన్-2: మన శంకర వరప్రసాద్ గారు

'జాబ్ రొటేషన్ విధానం అనుసరణీయం కాదు'

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన జాబ్ రొటేషన్ విధానం విశాఖ ఉక్కులో ఎంత మాత్రం అనుసరణీయం కాదని ఇంటక్ నాయకులు తెలిపారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఉక్కు జీఎం(హెచ్ఆర్)కు గురువారం లేఖ అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పి.వి.రమణమూర్తి, మద్ది అప్పలరాజు, మధు, సింహాచలం, సుబ్బారావు, సంజీవ్ పాల్గొన్నారు.

అరకు వరకే కిరండూల్ రైలు

రైల్వేస్టేషన్, జ్ఞానాపురం, న్యూస్‌టుడే : కేకే. లైన్‌లోని జరాతి- మన్‌బార్ స్టేషన్‌ల మధ్య చేపట్టే ఆధునికీకరణ పనుల నేపథ్యంలో ఫిబ్రవరి 4 నుంచి 9 వరకు విశాఖ- కిరండూల్ (58501/02) రైళ్లు అరకు వరకే రాకపోకలు సాగిస్తాయని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

పలు రైళ్ల రీ షెడ్యూల్: రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఈనెల 30న ఉదయం 10.15 గంటలకు విజయవాడలో బయలుదేరాల్సిన ఎస్ఎంవీ బెంగళూర్- అగర్తలా (12503)ఎక్స్‌ప్రెస్ రైలు మధ్యాహ్నం 1.35 గంటలకు బయలు దేరుతుందని రైల్వే అధికారులు తెలిపారు. 31న ఉదయం 5.30 గంటలకు బయలుదేరాల్సిన అగర్తలా- ఎస్ఎంవీ బెంగళూర్ 12405) రైలు ఉదయం 7.30 గంటలకు బయలుదేరుతుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: వేపగుంట జడ్పీ పాఠశాల వెనుక ఎస్సీబీసీకాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. -శ్రీనివాసరావు ✓: వెలగని వీధిదీపాలకు వెంటనే మరమ్మతులు చేపడతాం. -పి.శ్రావణ్‌కుమార్, ఏఈ

?: సబ్బవరం మండలం బల్లిపాలెం గ్రామ రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. -జి.శ్రీను, బల్లిపాలెం. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -చైతన్య, మండల వార్డు సచివాలయ అధికారి, సబ్బవరం

?: సబ్బవరం జోడుగుళ్ల సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. -ఎస్.నాగుమనాయుడు, పెదనాయుడుపాలెం. ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషి: జెడ్సీ

ఈనాడు మీతోడు

'ఈనాడు- ఫోన్‌ఇన్'కు విశేష స్పందన

వేపగుంట, న్యూస్‌టుడే: పెందుర్తి జోన్ పరిధిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జెడ్సీ శంకరరావు తెలిపారు. వేపగుంటలోని జోనల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 'ఈనాడు- ఫోన్‌ఇన్' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజలు జెడ్సీకి ఫోనులో వేర్వేరు సమస్యలు తెలియజేయగా.. జెడ్సీ పరిష్కార మార్గాలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో నాయుడు, ఏసీపీ రామలింగారెడ్డి, ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు, ఏపీడీ గంగాధర్, ఏఈలు, డీఈలు పాల్గొన్నారు. సంబంధిత ప్రశ్నలకు జెడ్సీ ఇచ్చిన సమాధానాలు ఇలా..

చరవాణిలో సమస్య వింటున్న జెడ్సీ శంకరరావు, కంప్యూటర్‌లో వివరాలు నమోదు చేస్తున్న ఆపరేటర్

ప్రశ్న: చినముషిడివాడలోని కాలువల్లో, అశోక్‌నగర్‌లో శుభ్రత చర్యలు చేపట్టడం లేదు. -శ్రీరామచంద్రమూర్తి, కృష్ణారావు **సమాధానం:** వెంటనే సిబ్బందిని పంపించి శుభ్రత చర్యలు చేపడతాం.

?: 96వవార్డు రాతి చెరువు కాలనీ సమీపంలో సుమారు 2వేల గజాల ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతోంది. -సత్యనారాయణ. ✓: వెంటనే సర్వే చేయించి తగు చర్యలు తీసుకుంటాం.

?: నా ఆస్తి పన్ను వేరొకరి ఆధార్ కార్డుతో లింక్ అయినందున ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నా. -గొలగాని శ్రీను. ✓: మీ పత్రాలు తీసుకువస్తే పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.

?: పురుషోత్తపురం ఎన్ఏడీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి. -అనంత లక్ష్మి ✓: వారం రోజుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి తగు చర్యలు తీసుకుంటాం.

?: సుజాతనగర్ సమీప వెంకటాద్రినగర్ రెండవ మార్గంలో రోడ్లు దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -రామరాజు, మహాలక్ష్మీ, కె.నాగమణి, చిట్టమ్మ ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

?: ప్రయివేటు, ప్రభుత్వ భవనాలపై సెప్టిక్ క్లీనర్ స్టికర్లు అంటించడంతో భవనాలు పాడవుతున్నాయి. -శివకుమార్ ✓: సెప్టిక్ క్లీనర్ వాహనదారులను పిలిపించి హెచ్చరిస్తాం.

?: పెందుర్తి పోలీసుస్టేషన్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో స్పీడుబ్రేకర్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. -ప్రభాకర శర్మ ✓: పోలీసులతో చర్చించి సమస్య పరిష్కరిస్తాం.

?: 97వవార్డు చినముషిడివాడ మసీదు సమీప పార్కును అభివృద్ధి చేయాలి. -డి.ఎస్.లక్ష్మి ✓: పార్కును పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం.

?: పెందుర్తి సమీప సింహగిరినగర్‌లో కాల్వల కోసం రెండు నెలలుగా గోతులు తవ్వి వదిలేశారు. -సుబ్బారావు ✓: వెంటనే విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకుంటాం.

?: 88వవార్డు కోటనరవ బాలాజీనగర్ లేఅవుట్-1లో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. -రామ్మోహనరావు ✓: లేఅవుట్‌ను పరిశీలించి వీధిదీపాలు, మంచినీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం.

?: 96వవార్డు ప్రశాంతినగర్ దుర్గాదేవి ఆలయ సమీప కాల్వలలో, పాతపెందుర్తి గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -వెంకటరమణ, కోదండరామయ్య ✓: వెంటనే సిబ్బందిని పంపించి శుభ్రత చర్యలు చేపడతాం.

?: కృష్ణానగర్ ప్రధాన మార్గంలో నిబంధనలకు విరుద్ధంగా ఓ వస్త్ర వ్యాపారి దుకాణం పెట్టడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -గోవిందపాత్రుడు ?: 97వ వార్డు చినముషిడివాడ జోగులమ్మ బస్‌స్టాప్ సమీపంలో వీఎంఆర్డీయే ఈతకొలను నిర్మించి నిర్లక్ష్యంగా వదిలేసింది. -ఎస్.రవికుమార్ ✓: వెంటనే పరిశీలించి చర్యలు చేపడతాం.

?: పెందుర్తి జాతీయ రహదారి అండర్ పాత్‌వే సమీపంలో తాటిపూడి పైపులైన్‌కు లీకులు ఏర్పడి మంచినీరు వృథాగా పోతోంది. -అప్పారావు ✓: వెంటనే లీకులకు మరమ్మతులు చేయిస్తాం.

?: సుజాతనగర్ రెండో నంబరు మార్గంలో రహదారి నిర్మించకముందే యూజీడీ కనెక్షన్లు ఇవ్వాలి. -రమేశ్ కుమార్ ✓: యూజీడీ విభాగంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.

?: చినముషిడివాడ చాణక్యనగర్‌లో యూజీడీ గోతుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. -బి.రత్నకుమారి ✓: సంబంధిత విభాగాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.

బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి: హోంమంత్రి

ముత్యాలమ్మపాలెం తీరంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి అనిత, ఎమ్మెల్యే రమేశ్‌బాబు, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా

పరవాడ, న్యూస్‌టుడే: అనకాపల్లి ఉత్సవ్‌ను ప్రజలు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈనెల 30, 31 తేదీల్లో ముత్యాలమ్మపాలెం తీరం వద్ద జరగనున్న బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను గురువారం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హాతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గీతామాధురి, జబర్దస్త్ బృందం ప్రజలను అలరిస్తారన్నారు. సాంస్కృతిక, జానపద సంప్రదాయ ప్రదర్శనలతో పాటు ఫుడ్ స్టాల్స్, కబడ్డీ, వాలీబాల్ తదితర పోటీలు, వివిధ ప్రదర్శనలు ఉంటాయన్నారు. రాష్ట్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఈ వేడుకలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, సర్పంచి చింతకాయల సుజాత, కూటమి నాయకులు మాసవరపు అప్పలనాయుడు, పైలా జగన్నాథరావు, చింతకాయల ముత్యాలు, కన్నూరు వెంకటరమణ, బొద్దపు శ్రీనివాసరావు, నగిరెడ్డి చిన్నారావు, బుగిడి గోవింద, వర్రి పరదేశినాయుడు, వెన్నెల నరసింహారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హైమాస్ట్ దీపాలు ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు, కాలనీవాసులు

చీమలాపల్లి(వేపగుంట), న్యూస్‌టుడే: చీమలాపల్లి సమీప శేషాద్రినగర్‌లో జీవీఎంసీ ఏర్పాటు చేసిన హైమాస్ట్ దీపాలను 95వవార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు గురువారం ప్రారంభించారు. వార్డు అభివృద్ధి నిధులు రూ.10.37 లక్షలతో శేషాద్రి నగర్‌తోపాటు పురుషోత్తపురం, కృష్ణరాయపురం, చీమలాపల్లి, ఉగాది లక్ష్మీనగర్, లక్ష్మీపురం పోర్టుకాలనీ, ఎంఈఎస్ లేఅవుట్, పోర్టుపాలెం, వరలక్ష్మీనగర్ ప్రాంతాల్లో ఈ దీపాలు వేయించినట్లు కార్పొరేటర్ తెలిపారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

రేషన్ సరకుల నాణ్యతపై ఆరా

గోదాములో ప్యాకెట్లను పరిశీలిస్తున్న డీసీఎస్ఓ భాస్కర్‌రావు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రేషన్ డిపోలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే సరకుల నాణ్యతను విశాఖ జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్ఓ) వి.భాస్కర్‌రావు పరిశీలించారు. గురువారం ఆయన మర్రిపాలెంలోని పౌర సరఫరాల సంస్థ గోదామును సందర్శించి... ఫిబ్రవరి నెలలో పంపిణీ చేసే రాగులు, గోధుమపిండి, బియ్యం, పంచదార నాణ్యతపై ఆరా తీశారు. రాగులకు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో, మార్చి నెల కోటా పెంపునకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. రేషన్ డిపో డీలర్లు కచ్చితంగా సమయపాలన పాటించాలన్నారు.

'భీమ్ సేనా వార్' క్యాలెండర్ విడుదల

ఉక్కునగరం, న్యూస్‌టుడే: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ముఖచిత్రంతో భీమ్ సేనా వార్ తయారు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్టీల్ క్లబ్ ఆవరణలో గురువారం ఉక్కు ఎస్సీ, ఎస్టీ సంఘ మాజీ అధ్యక్షులు బూల జగ్జీవన్‌రామ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అప్పలరాజు, రవికుమార్, రాజీవ్, సోమునాయుడు, కోటి, లక్ష్మి, ప్రసాద్, సత్యారావు, సాల్మన్‌రాజు, వీరయ్య పాల్గొన్నారు.

ద్వాక్రా సంఘాల సభ్యులకు శిక్షణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సుస్థిర ప్రణాళికతో ద్వాక్రా సంఘాల అభివృద్ధికి కృషి జరగాలని జిల్లా వెలుగు ప్రాజెక్టు మేనేజర్ పి.వెంకటరమణ అన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో పనిచేసినపుడే సంఘాలు బలోపేతమై సంఘ సభ్యులు స్వావలంబన సాధించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం వివిధ అంశాలపై ద్వాక్రా సభ్యులకు, వెలుగు సిబ్బందికి ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల ఏపీఎంలు, చీకటి శ్రీనివాసరావు, తలిక్, సబ్బవరం కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ, తదితరులు

డీపీఆర్‌సీ భవనం ప్రారంభానికి సన్నాహాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండల కేంద్రంలో జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం(డీపీఆర్‌సీ) భవన ప్రారంభోత్సవానికి అధికారులు చురుగ్గా సన్నాహాలు చేస్తున్నారు. దశాబ్దం క్రితం చేపట్టిన ఈ భవన నిర్మాణం కొన్నాళ్లు అసంపూర్తిగా నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1.80 కోట్లు మంజూరు చేసింది. ఆ మేరకు చేపట్టిన పనులు చివరి దశకు చేరుకున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ భవనాన్ని ప్రారంభిస్తారని గత కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో గురువారం డిప్యూటీ సీఎం ఓఎస్డీ కె.వెంకటకృష్ణ.. జెడ్పీ సీఈవో నారాయణమూర్తి తదితర అధికారులతో కలిసి డీపీఆర్‌సీ భవన నిర్మాణ పనులను పరిశీలించడం ప్రాధాన్యం సంతరించుకుంది. నాణ్యతలో రాజీ పడకుండా అన్ని వసతులు కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు, పంచాయతీరాజ్ డీఈఈ రమణమూర్తి, ఏఈ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో కలిసి డీపీఆర్‌సీ భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం ఓఎస్డీ వెంకటకృష్ణ

విద్యా సదస్సుకు విద్యార్థుల తరలింపు

చాగంటి విద్యా సదస్సుకు బస్సులో వెళ్తున్న పెందుర్తి మండలానికి చెందిన విద్యార్థులు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని ఏయూ కన్వెన్షన్ కేంద్రంలో చేపట్టిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు విద్యా సదస్సుకు పెందుర్తి మండల విద్యార్థులు తరలివెళ్లారు. మండలంలోని పన్నెండు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 150మందిని ఎంఈవో-1, 2 సువర్ణ, టి.మధుమూర్తి ఆధ్వర్యంలో బస్సుల్లో తరలించారు. ఆయా పాఠశాలల పీడీలు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు విద్యార్థులను పర్యవేక్షించారు.

'దేశ ప్రయోజనాలకు తీవ్ర నష్టం'

మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

అల్లిపురం, న్యూస్‌టుడే : యూరోపియన్ యూనియన్‌తో భారత్ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంతో దేశ ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు. అల్లిపురం సమీప సీపీఐ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలతో దేశంలోని పలు సంస్థలు, ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్స్‌కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెకు సీపీఐ మద్దతు ఇస్తుందన్నారు. గీతం విశ్వవిద్యాలయం ఆక్రమించిన 54.79 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించడం అన్యాయమన్నారు. తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడిన కేసులో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జె.వి.సత్యనారాయణమూర్తి, ఎం.పైడిరాజు, ఎస్.కె.రెహమాన్, ఎన్.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

థాయిలాండ్ తీరానికి చేరుకున్న శిక్షణ బృందం

సింధియా, న్యూస్‌టుడే : ద్వైపాక్షిక సముద్ర విన్యాసాల కార్యక్రమాల్లో పాల్గొనేందుకు భారత తొలి శిక్షణ స్క్వాడ్రన్ (1టీఎస్) బృందం థాయిలాండ్‌లోని ఫుకెట్ తీరానికి చేరుకుందని గురువారం నేవీ వర్గాలు తెలిపాయి. ఐఎన్ఎస్ టిర్, ఐఎన్ఎస్ సుజాత, ఐఎన్ఎస్ శార్దూల్ నౌకలతోపాటు భారతీయ తీరగస్తీ దళానికి చెందిన ఐసీజీ వెసెల్ సారథులు, థాయిలాండ్‌లో నౌకా సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారన్నారు.

సంప్రదాయబద్ధంగా చుక్క అక్కులు తీర్థం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సీతారామ కల్యాణ మండపం వద్ద గురువారం శ్రీచుక్క అక్కులు తీర్థం ఘనంగా జరిగింది. నిర్వాహకుడు గండి నమోబాబు ఆధ్వర్యంలో సాయంత్రం 7గంటల నుంచి అన్నసమారాధన నిర్వహించారు. వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ★ దేశపాత్రునిపాలెంలో శ్రీదుర్గమాంబ అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాసకాలనీలో ముత్యాలమ్మ తల్లి పండగ వైభవంగా జరిగింది.

ఉత్సవ్‌కు భారీ ఏర్పాట్లు..

పారాచూట్‌లో కలెక్టర్ విజయకృష్ణన్

పరవాడ, న్యూస్‌టుడే: ముత్యాలమ్మపాలెం తీరంవద్ద బీచ్‌ఫెస్టివల్‌కు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన కలెక్టర్ విజయకృష్ణన్ గురువారం సాయంత్రం పారాచూట్ ఎక్కి కాసేపు గాల్లో సందడి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల చేతులమీదుగా ఫెస్టివల్ ప్రారంభం అవుతుందని అధికారులు తెలిపారు.

గంజాయి సరఫరా చేస్తున్న మహిళ అరెస్టు

పరవాడ, న్యూస్‌టుడే: గంజాయి సరఫరా చేస్తున్న మహిళను అరెస్టు చేసినట్లు సీ.ఐ మల్లికార్జునరావు తెలిపారు. ఆ వివరాలు ఇలా ఈ.మర్రిపాలెం శివారు కొండప్రాంతంలో ఇటీవల గంజాయి విక్రయిస్తూ నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. దానిపై ఆరా తీయగా..అనకాపల్లి ప్రాంతానికి చెందిన బండి శాంతి(37)నుంచి గంజాయి సరఫరా అవుతున్నట్లు గుర్తించారు. ఈమేరకు ఆమెను అనకాపల్లి టౌన్‌లో ఆమె నివాసం వద్ద గురువారం అరెస్టుచేసి 50గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

అప్పన్న సన్నిధిలో ఐఏఎస్ అధికారులు

ఆలయ ప్రాంగణంలో ఐఏఎస్ అధికారులు యువరాజ్, కార్తికేయ మిశ్రా, అభిషిక్త్ కిశోర్

తేజ్‌భరత్‌కు చిత్రపటం అందిస్తున్న పర్యవేక్షకుడు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిని గురువారం పలువురు ఐఏఎస్ అధికారులు దర్శించుకున్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, సీఎం కార్యాలయం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త్ కిశోర్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్ ఆలయానికి విచ్చేశారు. వీరికి ఏఈవో తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు సత్య శ్రీనివాస్ సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాలు అందజేశారు.

సైబర్ నేరాన్ని ఛేదించిన పోలీసులు

రూ.60.99 లక్షల నగదు రికవరీ

ఎండాడ, న్యూస్‌టుడే: సైబర్ నేరాన్ని ఛేదించి నగదు తిరిగి బాధితులకు ఇప్పించినట్లు గురువారం విశాఖ సైబర్ క్రైం పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. నగరానికి చెందిన ఓ కంపెనీలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న మహిళకు తన ఎండీ పేరుతో వాట్సాప్ ద్వారా రూ.80 లక్షలు అత్యవసరంగా పంపించాలని సందేశం వచ్చింది. దీంతో వారు సూచించిన ఐసీఐసీఐ బ్యాంకు ఖాతాకు ఆర్‌టీజీఎస్ ద్వారా ఆ మొత్తాన్ని బదిలీ చేసింది. అనంతరం ఆమె.. ఎండీని సంప్రదించగా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించారు. వెంటనే సైబర్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టి సంబంధిత ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాను ఫ్రీజ్ చేయించారు. విచారణలో భాగంగా వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ.72 లక్షలను ఫ్రీజ్ చేయించారు. ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాలోని రూ.60.99 లక్షలను కోర్టు ఆదేశం తీసుకుని బాధితుని ఖాతాలో జమ చేయించారు.

వ్యర్థాలు తరలించరూ.. ఫోకస్

వేపగుంట, న్యూస్‌టుడే: లక్ష్మీపురం ప్రధాన రహదారిలో దుర్గమాంబ, బంగారమ్మ అమ్మవార్ల ఆలయ సమీప ప్రధాన కాలువలో వ్యర్థాలు ఎక్కడికక్కడ పేరుకుపోయాయి. దీనివల్ల మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి దుర్గంధం, దోమల బెడదతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

పురుషోత్తపురం(వేపగుంట), న్యూస్‌టుడే: పురుషోత్తపురం ప్రధాన రహదారిలో భూగర్భ డ్రైనేజీ పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో గతంలో మరమ్మతులు చేపట్టిన చోట పెద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా మారింది. అక్కడ ఎవరూ ప్రమాదాలకు గురి కాకుండా ఉండేందుకు స్థానికులు ఇలా ఏర్పాటు చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

దర్పణం

పశు వైద్య శిబిరాలకు స్పందన

తానాంలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం తానాం గ్రామంలో గురువారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరాన్ని పరవాడ పశుసంవర్ధకశాఖ ఏడీ కీర్తి రామకృష్ణ, అనకాపల్లి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కన్నూరు వెంకటరమణతో కలిసి ప్రారంభించారు. పాడిరైతులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పశువైద్య సిబ్బంది 168మంది పశువులకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లంకెలపాలెం పశువైద్యాధికారి అనూష తదితరులు పాల్గొన్నారు.

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: రాంపురం గ్రామంలో పశువైద్యాధికారి కాళ్ల గోపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రచార గోడపత్రికలు ఆవిష్కరించారు. పశువులకు అందించే వైద్య సేవల గురించి రైతులకు తెలియజేశారు. జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, సాగునీటి సంఘం అధ్యక్షుడు వెన్నెల రమణ, రైతులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం బోదువలసలోనూ ఈ శిబిరం నిర్వహించి 42 పశువులకు చికిత్సలు చేశారు. గుల్లేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ సంధ్య, అంతకాపల్లి పశువైద్యాధికారి డాక్టర్ జి.అరుణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, సర్పంచి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

దిల్లీ ఇస్కాన్ ఉపాధ్యక్షుడి రాక

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఇస్కాన్(సాగర్‌నగర్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2, 3 తేదీల్లో జరగనున్న కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఇస్కాన్ (దిల్లీ) ఉపాధ్యక్షుడు అమోఘ్‌లీలా ప్రభూజీ విచ్చేయనున్నారు. వివరాలను ఇస్కాన్ (విశాఖ) అధ్యక్షుడు సాంబాదాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 2వ తేదీన ఇస్కాన్‌లో ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారన్నారు. సిరిపురం వీఎంఆర్డీఏ బాలల థియేటర్‌లో 3వ తేదీన జరగనున్న డివైన్‌టచ్ స్కూల్ వార్షికోత్సవానికి హాజరవుతారన్నారు.

గీతంలో కేంద్ర బడ్జెట్‌పై ముందస్తు చర్చ

సమావేశంలో పాల్గొన్న వివిధ సంస్థల ప్రతినిధులు ఎస్‌కే ఆర్య, బి.వినయ్‌గాంధీ, ఎన్.శ్రీనివాస్, రవిశంకర్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌పై గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో 'షేపింగ్ ది ఫ్యూచర్ ప్రీ బడ్జెట్ ఫోరమ్ - పాలసీ ఫైనాన్స్ అండ్ గ్రోత్' అనే అంశంపై ముందస్తు చర్చా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అధ్యక్షత వహించిన గీతం డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు మాట్లాడుతూ వేగంగా మారుతున్న దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో వృద్ధి లక్ష్యాలు, ఆర్థిక క్రమశిక్షణ మధ్య సమతుల్యత సాధించడం విధాన నిర్ణయాలకు సవాలుగా మారిందన్నారు. స్టీల్ సిటీ సెక్యూరిటీ సీఈవో ఎస్.కె.ఆర్య మాట్లాడుతూ రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక వృద్ధి, స్థిరత్వం, సామాజిక సంక్షేమం, ఉపాధి కల్పన, ఆర్థిక క్రమశిక్షణ ప్రధాన అంశాలుగా ఉండాలన్నారు. దేశ ఆర్థిక వృద్ధి కీలకమైన లాజిస్టిక్స్, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతంలో కేంద్ర బడ్జెట్ కీలకపాత్ర పోషిస్తుందని ఎలైట్ లాజిక్స్ సీఈవో ఎ.రవిశంకర్ పేర్కొన్నారు. గీతం అంతర్జాతీయ వాణిజ్య విద్యా నిపుణురాలు డాక్టర్ రాధారమురామ పాత్రుని, ఆర్థికశాస్త్ర నిపుణుడు డాక్టర్ సిద్ధార్థ రాజేంద్రన్, ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ బి.వినయ్‌గాంధీ, అసుర్జన్ ఫార్మా ఆర్థిక నిపుణుడు ఎన్.శ్రీనివాస్ మాట్లాడారు.

భీష్మ ఏకాదశి పూజలు


రమా సత్యనారాయణ స్వామి

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పెందుర్తి మండలం రాంపురం గ్రామం సాధూమఠం దరి రమా సత్యనారాయణ స్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు మురళీ శర్మ నేతృత్వంలో అర్చకులు దేవతామూర్తులకు తులసీదళాలతో అష్టోత్తర శతనామార్చన చేపట్టారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా అన్న సమారాధన

భక్తులకు ఆహార పదార్థాలు వడ్డిస్తున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు, తదితరులు

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురంలో కొలువైన గౌరీ విశ్వేశ్వర ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం అన్న సమారాధన జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా స్వర్ణ పుష్పార్చన

కల్యాణ వేంకటేశ్వరస్వామి

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం 108 బంగారు పుష్పాలతో స్వర్ణపుష్పార్చన చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సవమూర్తులను దర్శించుకుంటున్న గండి బాబ్జీ తదితరులు

పూజలందుకున్న సీతారాముల విగ్రహాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం మొగలిపురంలో భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చింతా చిన్నారావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వాడపల్లి సుబ్బారావుశర్మ సీతారాముల కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ తదితర నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం అన్నమయ్య సంకీర్తనలతో సీతారాముల విగ్రహాలను గ్రామస్థులు ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ★ పవిత్ర భీష్మఏకాదశి సందర్భంగా పెదగంట్యాడ వుడాకాలనీ, హౌసింగ్‌బోర్డుకాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక ఆరాధన, సామూహిక అర్చనలు జరిగాయి. శ్రీవారికి పురోహితులు వెంకటరమణాచార్యులు, రామకృష్ణాచార్యులు, రంగనాథాచార్యులు ఆధ్వర్యంలో సహస్రనామ పారాయణం నిర్వహించారు.

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్ - మన శంకర వరప్రసాద్ గారు
రాములమ్మ - భర్త మహాశయులకు విజ్ఞప్తి
తాతా - అనగనగా ఒకరాజు
సప్తగిరి - నారీ నారీ నడుమ మురారీ

సమ్మెను విజయవంతం చేయండి

కొమ్మాది, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను కార్మికులంతా విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పేడాడ రాజశేఖర్ పిలుపునిచ్చారు. కొమ్మాది కూడలిలో గురువారం లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గోడపత్రికను సీఐటీయూ నాయకులు ఆవిష్కరించారు. జోన్ అధ్యక్షులు డి. అప్పలరాజు, నాయకులు పి. రాజ్‌కుమార్, ఎం. నాగేశ్వరరావు, ఎం. బాలకృష్ణ, బి. మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: రామానాయుడు స్టూడియో (తిమ్మాపురం) ఎదురుగా బీచ్‌లో ఆకతాయిల బెడద తీవ్రంగా ఉంది. – ఎస్. హరిబాబు ✓: సంబంధిత ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేస్తాం. –పీఎంపాలెం గస్తీ పోలీసులు

?: అయోధ్యనగర్ (మధురవాడ)లో కాలువల్లో పూడిక తొలగించక ఇబ్బంది పడుతున్నాం. – స్థానికులు ✓: కాలువల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. – శ్రీను, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: కొత్తరోడ్డు నుంచి గొల్లల ఎండాడకు వచ్చే బస్సులు సమయపాలన లేక ఇబ్బంది పడుతున్నాం. – స్థానికులు ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతాం. – మహేశ్వరరెడ్డి, డిపో మేనేజర్

?: మిథిలాపురి వుడా కాలనీ (మధురవాడ)లో వాసల్య ఆసుపత్రికి వెళ్లే మార్గంలో గుంతలతో ప్రమాదకరంగా మారింది. – కాలనీవాసులు ✓: త్వరలో రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – అయ్యప్పనాయుడు, జెడీ

?: వివేకానంద్‌నగర్ నుంచి సాగర్‌నగర్‌కు వెళ్లే దారిలో పలుచోట్ల విద్యుత్ దీపాలు వెలగడం లేదు. – సుభాష్, దనపల్లాలేఅవుట్. ✓: దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – సాయిరాం, విద్యుత్ అధికారి

?: బోయపాలెం కూడలిలో ఆటోలు అడ్డదిడ్డంగా పెట్టేస్తున్నారు. – వి.వర్మ ✓: ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తాం. – ఆనందపురం, ట్రాఫిక్ పోలీసులు

రద్దీ తీవ్రం.. ట్రాఫిక్ నరకం

పీఎంపాలెం, న్యూస్‌టుడే

మధురవాడ పరిసర ప్రాంతాల్లో ఏటా వాహనాల సంఖ్య పెరుగుతున్న క్రమంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకీ జటిలమవుతోంది. దశాబ్దాల క్రితం విస్తరించిన జాతీయరహదారి ప్రస్తుతం పెరిగిన వాహనాల రద్దీకి అనుకూలంగా లేదు. దీనికి తోడు వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించడం లేదు. ఎండాడ నుంచి బోయపాలెం మధ్య అయిదు ట్రాఫిక్ కూడళ్లు ఉన్నాయి. వీటిలో అన్ని చోట్ల ఉదయం నుంచి రాత్రి వరకు విపరీతమైన రద్దీ ఉంటోంది. పోలీసులు విధుల్లో ఉన్నా తీవ్ర రద్దీ కారణంగా ట్రాఫిక్ నియంత్రణలోకి రావడం లేదు.

■ *సమయానికి చేరలేక..:* జాతీయరహదారిపై ఎండాడ, క్రికెట్ స్టేడియం, కారు షెడ్డు, కొమ్మాది, మారికవలస కూడళ్లలో వాహనాల రద్దీతో ఎప్పటికప్పుడు ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. వాహనదారులు ఇష్టారాజ్యంగా ప్రయాణిస్తున్నారు. ఆయా కూడళ్ల వద్ద టైమర్స్ ప్రకారం సిగ్నల్స్ పని చేస్తున్నా వాహన చోదకులు క్రాసింగ్ చేసి దూసుకెళ్తున్నారు. నాలుగు వైపుల నుంచి ఒకేసారి వాహనాలు ముందుకు రావడంతో ఒక్కోసారి ట్రాఫిక్‌లో చిక్కుకుని ఎటు వెళ్లాలో తెలియక పలువురు ఇబ్బంది పడుతున్నారు. ఆ సమయంలో ప్రమాదాలు సైతం చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క సాఫీగా సాగాల్సిన ప్రయాణం ఆలస్యం కావడంతో ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు సమయానికి గమ్యస్థానాలు చేరలేకపోతున్నారు. కూడళ్లలో సిగ్నల్స్ వద్ద పోలీసులు నిల్చుని చేతులతో సైగలు చేస్తున్నా పట్టించుకోకుండా అడ్డదిడ్డంగా వాహనాలను పోనిస్తున్నారు.

కారుషెడ్డు కూడలిలో అడ్డదిడ్డంగా వాహనశ్రేణి

ఇలా చేస్తే మేలు..

● ఎండాడ నుంచి మారికవలస వరకు జాతీయరహదారిని నాలుగు వరుసలుగా తీర్చిదిద్దాలి. ● అన్ని కూడళ్ల వద్ద ఫ్రీలెఫ్ట్‌లో వాహనాలు వెళ్లేలా చర్యలు చేపట్టాలి. ● కూడళ్లకు చేరువగా ఆటోలు నిలపకుండా నివారించాలి. ● రద్దీ వేళ సిగ్నల్స్ ద్వారా కాకుండా పోలీసులు చేతులతో సూచిస్తూ వాహనాల రాకపోకలు సాగేలా చూడాలి. ● జీబ్రా క్రాసింగ్, సిగ్నల్స్ జంప్ అయిన వాహనాలకు జరిమానా విధించాలి.

■ *జరిమానాలు విధించాలి :* కొందరు వాహనదారులు కూడళ్లలో జీబ్రా క్రాసింగ్ పట్టించుకోకుండా ముందుకు వెళ్లి వాహనాలను నిలుపుతున్నారు. సిగ్నళ్లను పట్టించుకోవడం లేదు. అలా జంపింగ్ చేసిన వాహనదారులకు జరిమానాలు విధిస్తే క్రమశిక్షణ అలవడుతుంది. కొందరు చరవాణుల్లో మాట్లాడుతూ కూడళ్లు దాటుతున్నారు. జరిమానా ఆన్‌లైన్ ప్రక్రియ కావడంతో చాలా మంది నిబంధనలు లెక్కచేయకుండా దూసుకుపోతున్నారు. అలాంటి వారికి నేరుగా జరిమానా విధిస్తే ఫలితం ఉంటుందని పలువురు సూచిస్తున్నారు.

గీతంలో కేంద్ర బడ్జెట్‌పై ముందస్తు చర్చ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌పై గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో 'షేపింగ్ ది ఫ్యూచర్ ప్రీ బడ్జెట్ ఫోరమ్ - పాలసీ ఫైనాన్స్ అండ్ గ్రోత్' అనే అంశంపై ముందస్తు చర్చా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అధ్యక్షత వహించిన గీతం డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు మాట్లాడుతూ వేగంగా మారుతున్న దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో వృద్ధి లక్ష్యాలు, ఆర్థిక క్రమశిక్షణ మధ్య సమతుల్యత సాధించడం విధాన నిర్ణయాలకు సవాలుగా మారిందన్నారు. స్టీల్ సిటీ సెక్యూరిటీ సీఈవో ఎస్.కె. ఆర్య మాట్లాడుతూ రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక వృద్ధి, స్థిరత్వం, సామాజిక సంక్షేమం, ఉపాధి కల్పన, ఆర్థిక క్రమశిక్షణ ప్రధాన అంశాలుగా ఉండాలన్నారు. దేశ ఆర్థిక వృద్ధి కీలకమైన లాజిస్టిక్స్, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతంలో కేంద్ర బడ్జెట్ కీలకపాత్ర పోషిస్తుందని ఎలైట్ లాజిక్స్ సీఈవో ఎ. రవిశంకర్ పేర్కొన్నారు. గీతం అంతర్జాతీయ వాణిజ్య విద్యా నిపుణురాలు డాక్టర్ రాధారఘురామ పాత్రుని, ఆర్థికశాస్త్ర నిపుణుడు డాక్టర్ సిద్ధార్థ రాజేంద్రన్, ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ బి. వినయ్‌గాంధీ, అసుర్జన్ పార్మా ఆర్థిక నిపుణుడు ఎన్. శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.

సమావేశంలో పాల్గొన్న వివిధ సంస్థల ప్రతినిధులు ఎస్‌కే ఆర్య, బి.వినయ్‌గాంధీ, ఎన్.శ్రీనివాస్, రవిశంకర్

బంగారు స్వామికి వైభవంగా స్వర్ణ తులసీదళార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: భక్తుల కొంగు బంగారమై సింహగిరిపై కొలువైన అప్పన్న స్వామికి గురువారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వర్ణ తులసీదళార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. గోవిందరాజ స్వామిని దేవేరుల సమేతంగా అలంకరించి ఉత్సవ వేదికపై ఆసీనులను చేశారు. బంగారు తులసీదళాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు. అర్చకులు భక్తులను వేద మంత్రాలతో ఆశీర్వదించి కల్యాణ తలంబ్రాలు, శేషవస్త్రాలు అందజేశారు.

నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తజనం

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ఆనందపురం, న్యూస్‌టుడే: మండలంలోని లొడగలవానిపాలెం గ్రామంలో కొలువుదీరిన అభయాంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాలు చేపట్టారు. అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు బమ్మిడి ఉమ, సూర్యనారాయణ దంపతులు, తెదేపా యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్, బమ్మిడి తారక్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దేశం గర్వించే స్థాయిలో పరిశోధనలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ శాస్త్ర పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న దృష్ట్యా దేశం గర్వించే స్థాయిలో పరిశోధనలు నిర్వహించనున్నామని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంత రామకృష్ణ పేర్కొన్నారు. గీతం రూ. 100 కోట్ల వ్యయంతో మూర్తి ప్రయోగశాలల్ని నెలకొల్పిందన్నారు. రసాయన శాస్త్ర విభాగం గురువారం నుంచి నిర్వహిస్తున్న 'ప్రయాస్ -2026' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎన్ఎంఆర్ స్పెక్ట్రోస్కోప్ ద్వారా పలు పరిశోధనలు చేపట్టనున్నట్లు వివరించారు. విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్‌వీఎస్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రముఖ ఔషధ పరిశ్రమలు తమ విభాగంతో సంయుక్తంగా శిక్షణా, పరిశోధన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయన్నారు. ఐఐటీ (హైదరాబాద్) ప్రొఫెసర్ జి. సత్యనారాయణ మాట్లాడారు. విద్యార్థులు, పరిశోధకులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కె. బాలకృష్ణ తదితర అధ్యాపకులు, అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీన్ ప్రొఫెసర్ అనంత రామకృష్ణ

కయాకింగ్ పోటీల విజేతలు వీరే..

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: విశాఖ ఉత్సవ్‌లో భాగంగా రుషికొండ బీచ్‌లో బుధవారం నిర్వహించిన కయాకింగ్ పోటీల్లో రుషికొండ ప్రాంతానికి చెందిన గజ ఈతగాళ్లైన యువకులు విజేతలుగా నిలిచారు. సింగిల్ కయాకింగ్, డబుల్ కయాకింగ్లో రాజు, సతీష్, చిన్నా, ధనరాజులు విన్నర్స్, రన్నర్స్‌గా సత్తాచాటారు. డీటీవో మాధవి, డీఎస్‌డీవో జూన్ గాలియట్, వాటర్ స్పోర్ట్స్ సీకేఏపీ అధ్యక్షుడు బి. బలరామ్‌నాయుడు పర్యవేక్షణలో పోటీలు జరిగాయి. తీరంలో 12 పడవలు ద్వారా జరిగిన ఈ పోటీల్లో జిల్లా పరిధి పలు ప్రాంతాలకు చెందిన సుమారు 50 మంది తలపడ్డారు.

ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆనందపురం, న్యూస్‌టుడే: వీతం ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ముచ్చర్ల గ్రామంలో వారం రోజుల పాటు జరిగే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానాచార్యులు పి. ఉమాదేవి సూచించారు. గురువారం ముచ్చర్లలో వీతం ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్(జాతీయ సేవా పథకం) శిబిరానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్ని మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ పీవో ఎ. సౌధామని, సర్పంచి షిణగం ఎర్రయ్య, ఎంపీటీసీ సభ్యుడు గుషిడి ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

దిల్లీ ఇస్కాన్ ఉపాధ్యక్షుడి రాక

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఇస్కాన్ (సాగర్‌నగర్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2, 3 తేదీల్లో జరగనున్న కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఇస్కాన్ (దిల్లీ) ఉపాధ్యక్షుడు **అమోగ్‌లీలా ప్రభూజీ** విచ్చేయనున్నారు. వివరాలను ఇస్కాన్ (విశాఖ) అధ్యక్షుడు సాంబదాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 2వ తేదీన ఇస్కాన్‌లో ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారన్నారు. సిరిపురం వీఎంఆర్డీఏ బాలల థియేటర్‌లో 3వ తేదీన జరగనున్న డివైన్‌టచ్ స్కూల్ వార్షికోత్సవానికి హాజరవుతారన్నారు.



మెట్లు శిథిలం.. శుభ్రత కష్టం

ఎండాడ, న్యూస్‌టుడే: 8వ వార్డు పరిధిలో గొల్లల ఎండాడ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలోని జీవీఎంసీ నీటి ట్యాంక్‌కు సంబంధించిన మెట్లు శిథిలావస్థకు చేరాయి. దీంతో ట్యాంకు శుభ్రం చేయడం కష్టంగా మారింది. ట్యాంకును సకాలంలో శుభ్రం చేయలేకపోవడంతో నీటిలో అప్పుడప్పుడు పురుగులు వస్తున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై మంచినీటి విభాగం ఏఈ సురేష్‌ను వివరణ కోరగా ఎండాడతో పాటు రుషికొండలో ఉన్న వాటర్ ట్యాంక్ మరమ్మతుల కోసం రూ. 11 లక్షలు నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. త్వరలో సంబంధిత పనులు ప్రారంభమవుతాయని, ఎప్పటికప్పుడు ట్యాంక్‌ను శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ట్యాంకు మెట్లు ఇలా..

భీమిలి ఉత్సవ్ ఏర్పాట్లపై ఎమ్మెల్యే గంటా అసహనం

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలిలో ఉత్సవ్ ఏర్పాట్ల వైఫల్యంపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం అసహనం వ్యక్తం చేశారు. చేపలుప్పాడ-మంగమారిపేట మధ్య నున్న గంభీరం గెడ్డ వద్ద మోటార్ ఇంజిన్ తెప్పల పోటీలను ప్రారంభించేందుకు కలెక్టరు హరేంధిరప్రసాద్‌తో కలిసి హాజరైన ఆయన భీమిలి ప్రాంతంలో ఉత్సవ్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావును నిలదీశారు. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా విశాఖ, భీమిలి ప్రాంతాలకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా కాకుండా మమ అనిపిస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. ఎలాంటి ప్రచారం, జనం లేకుండా ఎవరి కోసం ఈ కార్యక్రమాలు చేస్తున్నారని నిలదీశారు. పడవలను మాత్రమే ఏర్పాటు చేయాలని తనకు చెప్పారని, జనసమీకరణ, ప్రచారం జిల్లా పర్యాటక, క్రీడా అధికారులు మాధవి, గాల్లోయట్ చేయాల్సి ఉందన్నట్లుగా జేడీ ఇచ్చిన వివరణపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ దశలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జోక్యం చేసుకుని నోడల్ అధికారిగా నియమించినందున మొత్తం బాధ్యత మీదేనని జేడీకి స్పష్టం చేశారు. ఉత్సవ్ నిర్వహణ ఓ ప్రైవేటు ఈవెంట్ నిర్వాహకులకు ఇవ్వడంతో వారికి అధికారులకు మధ్య సమన్వయం లేకపోవడం ఉత్సవ్ కార్యక్రమాల వైఫల్యానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

సైబర్ నేరాన్ని ఛేదించిన పోలీసులు

రూ.60.99 లక్షల నగదు రికవరీ

ఎండాడ, న్యూస్‌టుడే: సైబర్ నేరాన్ని ఛేదించి నగదు తిరిగి బాధితులకు ఇప్పించినట్లు గురువారం విశాఖ సైబర్ క్రైం పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. నగరానికి చెందిన ఓ కంపెనీలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న మహిళకు తన ఎండీ పేరుతో వాట్సాప్ ద్వారా రూ. 80 లక్షలు అత్యవసరంగా పంపించాలని సందేశం వచ్చింది. దీంతో వారు సూచించిన ఐసీఐసీఐ బ్యాంకు ఖాతాకు ఆర్‌టీజీఎస్ ద్వారా ఆ మొత్తాన్ని బదిలీ చేసింది. అనంతరం ఆమె.. ఎండీని సంప్రదించగా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించారు. వెంటనే సైబర్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టి సంబంధిత ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాను ఫ్రీజ్ చేయించారు. విచారణలో భాగంగా వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ. 72 లక్షలను ఫ్రీజ్ చేయించారు. ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాలోని రూ. 60.99 లక్షలను కోర్టు ఆదేశం తీసుకుని బాధితుని ఖాతాలో జమ చేయించారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో బిల్లల మెట్ట కాలనీలో నిర్వహిస్తున్న సేవా శిబిరంలో భాగంగా గురువారం నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నియో విజన్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణుడు డా. బాలకృష్ణ ఆధ్వర్యంలో కాలనీవాసులకు కంటి పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు డా. పి. సురేఖ, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి డా. డి. ప్రవీణ పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో ఐఏఎస్ అధికారులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిని గురువారం పలువురు ఐఏఎస్ అధికారులు దర్శించుకున్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, సీఎం కార్యాలయం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త్ కిశోర్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్ ఆలయానికి విచ్చేశారు. వీరికి ఏఈవో తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు సత్య శ్రీనివాస్ సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాలు అందజేశారు.

ఆలయ ప్రాంగణంలో ఐఏఎస్ అధికారులు యువరాజ్, కార్తికేయ మిశ్రా, అభిషిక్త్ కిశోర్

వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్‌కు స్వామివారి చిత్రపటం అందిస్తున్న పర్యవేక్షకుడు సత్య శ్రీనివాస్

కొండపైకి రోడ్డు నిర్మాణం

కొండపైకి నిర్మించనున్న రహదారి నిమిత్తం చదును పనులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సుభాష్‌నగర్ సమీప ఏపీ టూరిజం బస్సుల గ్యారేజీ పరిసర ప్రధాన మార్గం నుంచి ఎగువ కొండ ప్రాంతానికి రహదారి నిర్మించనున్నారు. ఇందులో భాగంగా చదును పనులు చేపడుతున్నారు. దిగువ నుంచి కొండపైకి చేరుకునేలా జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగాధికారుల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. స్థానిక కొండ ప్రాంత ఎగువ భాగంలోని స్థలాన్ని న్యాయశాఖకు కేటాయించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్ ఆదేశాల మేరకు రహదారి నిర్మించనున్నామని అధికారులు పేర్కొన్నారు.

మధ్యాహ్నం 2 తర్వాత 'జూ'లోకి అనుమతి

ఇబ్బందిపడ్డ సందర్శకులు

ఎండాడ, న్యూస్‌టుడే: విశాఖ జూ పార్కును గురువారం డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సందర్శించడంతో అధికారులు పర్యాటకులను లోపలికి అనుమతించలేదు. దీంతో ఇతర జిల్లాలతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన పర్యాటకులు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం వరకు అక్కడే నిరీక్షించారు. ఓ దశలో భద్రతా సిబ్బందితో సందర్శకులు వాదనకు దిగారు. దీనిపై ముందస్తు సమాచారం కూడా ఇవ్వలేదని ఆందోళన చేశారు. పవన్ కల్యాణ్ పర్యటన అనంతరం రెండు గంటలకు సందర్శకులను జూలోకి అనుమతించారు.

జూ బయట నిరీక్షిస్తున్న పర్యాటకులు

కల్తీ నెయ్యి లడ్డూ తయారీపై తెదేపా నిరసన

భీమిలి నూకాలమ్మ దేవాలయం వద్ద శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ జరిగినట్లు తేలడంతో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో గురువారం భీమిలి గ్రామదేవత నూకాలమ్మ దేవాలయం వద్ద శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే గంటా ఆదేశాలతో తెదేపా నాయకులు చిక్కాల విజయబాబు ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు మహిళలతో కలిసి గంటస్తంభం నుంచి దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్పొరేటర్ గంటా అప్పలకొండ, నాయకులు గొలగాని నరేంద్రకుమార్, కనకల అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మీ ఆలయంలో హోంమంత్రి పూజలు

కొమ్మాది, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పర్వదినోత్సవం పురస్కరించుకుని కొమ్మాది అష్టలక్ష్మీ దేవాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం సాయంత్రం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్‌స్వామి మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. భీష్మ ఏకాదశి రోజున శివకేశవులను దర్శించుకోవడం ఎంతో భాగ్యమని, ఈ ఆలయంలో స్వామిని రెండోసారి దర్శించుకోవడం పట్ల మంత్రి ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆలయ ధర్మకర్తలు సత్యనారాయణమూర్తి, రమాదేవి దంపతులు శేష వస్త్రాలను మంత్రికి అందించారు. ప్రసన్నస్వామి, చక్రధరస్వామి, మధుస్వామి పాల్గొన్నారు.

అష్టలక్ష్మీ దేవాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత

పవన్‌కల్యాణ్‌కు జూ సిబ్బంది వినతి

డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న జూ సిబ్బంది

ఎండాడ, న్యూస్‌టుడే: విశాఖ జంతుప్రదర్శన శాలకు విచ్చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణకు జూ సిబ్బంది గురువారం వినతిపత్రం అందజేశారు. భీమిలి జనసేన ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్, 8వ వార్డు అధ్యక్షుడు శాఖరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జూ సిబ్బంది పడుతున్న సమస్యలను పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. జంతు సంరక్షకులకు రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా జీతాలు చెల్లిస్తున్నారని, అందరికీ సమాన వేతనాలు చెల్లించి, నైపుణ్య కార్మికులుగా పరిగణించాలని విన్నవించారు.

కొమ్మలు తొలగించి శుభ్రత చర్యలు

కొమ్మాది, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు చెట్లకొమ్మలను తొలగించి అక్కడి నుంచి తరలించకుండా రోజుల తరబడి వదిలేస్తున్నారని 'ఈనాడు'లో 'కొమ్మలు తొలగించి.. తరలించకుండా వదిలేసి..' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన ఏఈ శైలజ గుత్తేదారుడికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో రెండు రోజుల పాటు శివశక్తినగర్, సద్గురుసాయినాథ్‌కాలనీ, వికలాంగులకాలనీ, అయ్యప్పనగర్, ముత్యాలమ్మకాలనీ తదితర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెట్లకొమ్మలను తొలగించి శుభ్రం చేశారు.

దేశవ్యాప్త సమ్మెకు సహకరించండి

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: దేశవ్యాప్త సమ్మెకు సహకరించాలని సీఐటీయూ జోన్ కార్యదర్శి ఎస్. అప్పలనాయుడు కోరారు. తగరపువలస వర్తక సంఘం అధ్యక్షుడు దుర్గా మురళిని తగరపువలసలో గురువారం కలిసి సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై వచ్చేనెల 12న సమ్మె చేస్తున్నామన్నారు. దేశంలోని సీఐటీయూ, అఖిల పక్ష కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయన్నారు. నాయకులు రవ్వ నర్సింగరావు, పంపాన సూర్యనారాయణ, నాగరాజు, ఆదిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పడవల పోటీల విజేతలు వీరే

గ్రామీణభీమిలి, భీమునిపట్నం, న్యూస్‌టుడే: 'విశాఖ ఉత్సవ్'లో భాగంగా భీమిలి తీరంలో గురువారం మోటరైజ్డ్, నాన్‌మోటరైజ్డ్ రెండు విభాగాల్లో పడవలు పోటీలు నిర్వహించారు. ఇంజిన్ తెప్పల పోటీలు చేపలుప్పాడ నుంచి భీమిలి వరకూ ఆరు కిలోమీటర్ల మేర సాగాయి. ఎగువపేట, బోయివీధి ప్రాంతాలకు చెందిన 15 తెప్పలు పోటీ పడ్డాయి. శీరం లక్ష్మణరావు, శీరం గణేశ్, గరికిన రాజేశ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

★ సంప్రదాయ కర తెప్పలు (పడవలు) పోటీలు భీమిలి గోస్తనీ నది సంగమ ఉప్పుటేరులో పెద నాగమయ్యపాలెం నుంచి ప్రారంభమై రెండు కిలోమీటర్ల మేర సాగి జోనల్ కార్యాలయం వద్ద ముగిశాయి. భీమిలి తోటవీధి, బోయివీధికి చెందిన కాసారపు చిన ఫైడిరాజ్ తెప్ప విజయాన్ని అందుకోగా, కాసారపు ధనరాజు, కాసారపు పేర్రాజుల తెప్పలు రెండు, మూడు స్థానాల్లో నిలిచినట్లు నిర్వాహకులు చెప్పారు. విజేతలకు రూ. 25 వేలు, రూ. 15 వేలు, రూ. 10 వేలు చొప్పున నగదు బహుమతులు, షీల్డ్‌లు, ప్రశంసాపత్రాలను ఈనెల 31వ తేదీన నగరంలోని ఆర్కే బీచ్‌లోని ఉత్సవ్ వేదికపై అందించనున్నట్లు అధికారులు చెప్పారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు అర్హత

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఫిబ్రవరి ఒకటి నుంచి 10 వరకు మహారాష్ట్రలోని సంత్ గాడ్గే బాబా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగే జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. విశాఖ అగనంపూడి వద్ద ఉన్న గున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఈనెల 25న ఆంధ్రాయూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు జరిగాయి. ఇందులో భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి బీఎస్సీ ప్రథమ సంవత్సరం విద్యార్థి డి. డేవిడ్‌రాజు, బీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థి సి. హెచ్. హరికుమార్, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి వి. శిరీష ప్రతిభ చూపి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. వీరిని కళాశాల ప్రధానాచార్యులు డా. పి. సురేఖ, ఫిజికల్ డైరెక్టర్ డా. పి. గౌరీశంకర్, అధ్యాపకులు సి. హెచ్. విష్ణుమూర్తి, బి. ప్రసాదరావు అభినందించారు.

ఉపాధ్యాయులతో ఎంపికైన విద్యార్థులు

గీతం వర్సిటీకి ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణపై ధర్నా

మధురవాడ, సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం వర్సిటీకి సర్కారు భూములను క్రమబద్ధీకరించే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని వైకాపా మాజీమంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం బీచ్‌రోడ్డులో గీతం వర్సిటీ ప్రధాన గేటు ముందు బొత్సతో పాటు మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్, కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీలు వి. కల్యాణి, కుంభ రవిబాబు, నగర పార్టీ అధ్యక్షుడు కె. కె. రాజు, భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు తదితరులు నిరసన తెలిపారు. తితిదే రోడ్డు మార్గం ప్రారంభం నుంచి బీచ్‌రోడ్డులో గీతం గేటు వరకు ర్యాలీగా నడుస్తూ నినాదాలు చేశారు. అనంతరం లోపలికి వెళ్లే ప్రయత్నం చేయగా ఆరిలోవ, పీఎంపాలెం పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడే రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్సీ పండుల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

గీతం వర్సిటీ వద్ద నిరసన తెలుపుతున్న ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, వైకాపా నాయకులు

(c) eenadu

విశాఖ తూర్పు

మర్యాదపూర్వక కలయిక

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: నగరానికి విచ్చేసిన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును మంత్రి వంగలపూడి అనిత గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సమాజాన్ని మేల్కొలిపేందుకు చాగంటి చేస్తున్న కృషిని కొనియాడారు. ఆధ్యాత్మిక ప్రవచనాల ద్వారా ప్రజల్లో నైతిక విలువలు మరింత బలపడాలని ఆమె ఆకాంక్షించారు.

చాగంటి కోటేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి అనిత

సైబర్ నేరాన్ని ఛేదించిన పోలీసులు

రూ.60.99 లక్షల నగదు రికవరీ

ఎండాడ, న్యూస్‌టుడే: సైబర్ నేరాన్ని ఛేదించి నగదు తిరిగి బాధితులకు ఇప్పించినట్లు గురువారం విశాఖ సైబర్ క్రైం పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. నగరానికి చెందిన ఓ కంపెనీలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న మహిళకు తన ఎండీ పేరుతో వాట్సాప్ ద్వారా రూ.80 లక్షలు అత్యవసరంగా పంపించాలని సందేశం వచ్చింది. దీంతో వారు సూచించిన ఐసీఐసీఐ బ్యాంకు ఖాతాకు ఆర్‌టీజీఎస్ ద్వారా ఆ మొత్తాన్ని బదిలీ చేసింది. అనంతరం ఆమె.. ఎండీని సంప్రదించగా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించారు. వెంటనే సైబర్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టి సంబంధిత ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాను ఫ్రీజ్ చేయించారు. విచారణలో భాగంగా వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ.72 లక్షలను ఫ్రీజ్ చేయించారు. ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాలోని రూ.60.99 లక్షలను కోర్టు ఆదేశం తీసుకుని బాధితుని ఖాతాలో జమ చేయించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: విశాలాక్షి నగర్ పరిధి రెవెన్యూ కాలనీలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంటోంది. – వి.సత్యనారాయణ, స్థానిక సంఘం ప్రతినిధి ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. – డాక్టర్ రాజారవికుమార్, జీవీఎంసీ అధికారి.

?: జీవీఎంసీ పదో వార్డు సుందర్‌నగర్, ఆదర్శనగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. స్థానిక సచివాలయాల్లో, జీవీఎంసీ కార్యాలయాల్లో ఫిర్యాదులు చేస్తున్నా.. పట్టించుకోవడం లేదు. – బి.కుసుమ, గృహిణి ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. – రామ్‌శంకర్, వీధి దీపాల పర్యవేక్షకుడు.

ఆహ్లాదం.. ఆనందం..!

తెన్నేటిపార్కులో సౌకర్యాలు మెరుగు

వ్యూపాయింట్ వద్ద సందర్శకులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

విశాఖ నగరం పర్యాటక రాజధానిగా అభివృద్ధి చెందుతోంది. ఇటీవల రాష్ట్రంతో పాటు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు కైలాసగిరి, ఋషికొండ, భీమిలి తీరాలను సందర్శిస్తున్నారు.

■ ప్రస్తుతం జరుగుతున్న విశాఖ ఉత్సవ్‌ను పురస్కరించుకుని కైలాసగిరి సమీపంలో సాగరతీరంలో ఉన్న తెన్నేటి పార్కును వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో అందంగా తీర్చిదిద్దారు.

■ పార్కులో ప్రధాన సమస్యగా ఉన్న మరుగుదొడ్లను ఇటీవలే ఏర్పాటు చేశారు. పర్యాటకుల తాగు నీటి కొరత తీర్చేలా దివీస్ సంస్థ సహకారంతో నీటిశుద్ధి ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.

■ పార్కు ప్రధాన గేటుకు ఎదురుగా కొండకు ఆనుకుని ఉన్న స్థలంలో పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేశారు.

■ విద్యుత్తు దీపాలు, తినుబండారాల దుకాణాలు, ఇతర సౌకర్యాలు ఉండడంతో రోజురోజుకు సందర్శకుల తాకిడి పెరుగుతుంది

■ పార్కు ప్రాంగణంలో మూడు చోట్ల వ్యూపాయింట్లను ఏర్పాటు చేశారు. దీంతో పర్యాటకులు నిత్యం సాగరతీరంతో పాటు, పరిసర ప్రాంతాలను తిలకిస్తూ.. ఆహ్లాదం పొందుతున్నారు.

అందుబాటులోకి వచ్చిన నీటిశుద్ధి ప్లాంట్

రూ.32 లక్షలతో పార్కు అభివృద్ధి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పార్కులు సామాజిక సంపద అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు. లాసన్స్‌బే కాలనీలోని పార్కును జీవీఎంసీ నిధులు రూ.32 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గురువారం భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్కు చుట్టూ రక్షణ గోడ, యోగా షెడ్డు, నడక దారి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. పార్కు అధ్యక్షుడు దశరథ రామయ్య, తెదేపా నాయకులు పోతన్నరెడ్డి, బాపిరాజు, పార్కు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, తదితరులు

■ 'దేశ ప్రయోజనాలకు తీవ్ర నష్టం'

అల్లిపురం, న్యూస్‌టుడే : యూరోపియన్ యూనియన్‌తో భారత్ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంతో దేశ ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు. అల్లిపురం సమీప సీపీఐ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలతో దేశంలోని పలు సంస్థలు, ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్స్ వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెకు సీపీఐ మద్దతు ఇస్తుందన్నారు. గీతం విశ్వవిద్యాలయం ఆక్రమించిన 54.79 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించడం అన్యాయమన్నారు. తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడిన కేసులో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జె.వి.సత్యనారాయణ మూర్తి, ఎం.పైడిరాజు, ఎస్.కె.రెహమాన్, ఎన్.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

■ పశువుల సంరక్షణపై అవగాహన

ఆరిలోవ, న్యూస్‌టుడే : జీవీఎంసీ 13వ వార్డు రామకృష్ణాపురంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది వి.గోపిచంద్, శంకరరావు, ఎస్.శ్రీనివాసరావు, అప్పారావు తదితరులు పాల్గొని వైద్యసేవలు అందించారు. పశువుల సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు.

■ వేధింపులపై కేసు నమోదు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఓ మహిళ తన భర్త వేధింపులకు గురి చేస్తున్నాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మూడో పట్టణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి సీఐ పైడయ్య అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం పోలమాంబ ఆలయం ట్రస్ట్ బోర్డు నియామకం చేపట్టిన సమయంలో తన భర్త శ్రీనివాసరెడ్డి ఛైర్మన్‌గా ఎంపికయ్యారని తెలుసుకొని తగరపువలస ప్రాంతానికి చెందిన హేమవసుంధర ఆలయం వద్దకు కుటుంబ సభ్యులతో చేరుకున్నారు. తన భర్త తనను పట్టించుకోవడం లేదని అందరి మధ్యలో నిలదీశారు. తనకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ పైడయ్య గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

■ పంటలకు ఉపయోగపడే జీవులను కాపాడాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పంటలకు ఉపయోగపడే జీవులను కాపాడాలని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్.జి.ఒ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం అన్నారు. ఈ మేరకు గురువారం ఎంవీపీకాలనీలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పిచ్చి మొక్కలతో ఉన్న కొండలపై, తీరంలో మొక్కలు పెంచాలన్నారు. డ్రోన్‌ల సాయంతో విత్తనాలు చల్లి అడవులను పెంపొందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రీన్ వాలంటీర్లు జె.రాజేశ్వరి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

దర్పణం: వాహనాలు తరలించరు.. అవస్థలు తీరవు..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే

నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో పట్టుబడ్డ వాహనాలను పెదవాల్తేరు రైతుబజారు వెనుక ప్రాంతంలో ఉంచుతున్నారు. ప్రధానంగా కార్లు, ఇతర భారీ వాహనాలను ఏళ్ల తరబడి ఉంచడంతో పిచ్చిమొక్కలు పెరిగి పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. విషసర్పాలకు ఆవాసంగా మారుతున్నాయని జనం ఆందోళన చెందుతున్నారు. దీంతో రైతుబజారుకు వచ్చేవారు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాహనాలు తరలించాలని రైతుబజారుకు వచ్చే వినియోగదారుల వాహనాలకు పార్కింగ్‌కు వినియోగించాలని కోరుతున్నారు.

నిత్యం.. ట్రాఫిక్ ఇక్కట్లే..!

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

ఆరిలోవ సమీప అంబేడ్కర్‌నగర్ నుంచి టీబీసీపాయింట్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో రోజూ ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ స్తంభించడంతో వాహనచోదకులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇరుకైన దారిలో అనధికార పార్కింగ్, ఆక్రమణలు, పాఠశాలల నిర్వహణ తదితరాలతో ట్రాఫిక్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ప్రత్యామ్నాయ చర్యలపై పలుమార్లు ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించినా... పూర్తిస్థాయిలో ఫలితం దక్కడం లేదు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి. సమస్యను పరిష్కరించాలని నివాసితులు కోరుతున్నారు.

నేత్ర గాయాల చికిత్సలపై కార్యశాల

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : హనుమంతువాక ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలో 'నేత్ర గాయాలు- ఆధునిక చికిత్సలు' అనే అంశంపై గురువారం కార్యశాల ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహించే కార్యశాలలో నిపుణులు పాల్గొని... వివిధ అంశాలపై యువ వైద్యులు, సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నారు. ఆధునిక వైద్య పరికరాల వినియోగంపై శిక్షణ ఇస్తున్నారు. కంటి చూపు ప్రాధాన్యం, నేత్రాల పరిరక్షణ అంశాలపై డాక్టర్ జషన్‌దీప్‌సింగ్ వివరించారు.

సిబ్బందికి శిక్షణ ఇస్తున్న నిపుణుడు

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తీసుకురావడాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా జరగనున్న సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీకుమార్ కోరారు. ఈ మేరకు గురువారం పిఠాపురం కాలనీలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సమ్మెకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. సిటూ జిల్లా కార్యదర్శి వెంకట్రావు, నాయకులు డి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సిటూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ తదితరులు

థాయిలాండ్ తీరానికి చేరుకున్న శిక్షణ బృందం

నౌకపై ఇరుదేశాల సిబ్బంది

సింధియా, న్యూస్‌టుడే : ద్వైపాక్షిక సముద్ర విన్యాసాల కార్యక్రమాల్లో పాల్గొనేందుకు భారత తొలి శిక్షణ స్క్వాడ్రన్ (1టీఎస్) బృందం థాయిలాండ్‌లోని పుకెట్ తీరానికి చేరుకుందని గురువారం నేవీ వర్గాలు తెలిపాయి. ఐఎన్‌ఎస్ టిర్, ఐఎన్‌ఎస్ సుజాత, ఐఎన్‌ఎస్ శార్దుల్ నౌకలతోపాటు భారతీయ తీరగస్తీ దళానికి చెందిన ఐసీజీ వెసల్ సారథులు, థాయిలాండ్‌లో నౌకా సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారన్నారు.

పరీక్ష కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరుగుతున్న పీజీ సెమిస్టర్ పరీక్షా కేంద్రాలను గురువారం రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జాలాది రవి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆర్ట్స్ కళాశాల పరిధిలో సోషల్ సైన్సెస్ బిల్డింగ్, ఆర్ట్స్ కళాశాల భవనంలో వివిధ విభాగాలలో జరుగుతున్న పరీక్షలను పరిశీలించారు. అలాగే పరీక్షల విభాగం డీన్ ఆచార్య బి.మునిస్వామి, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.చిట్టిబాబు సైతం పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

తనిఖీ చేస్తున్న రెక్టార్ ఆచార్య పి.కింగ్

వైభవం.. లీలామాధవుడి కల్యాణం..

మాధవధార, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సింహాచలం దేవస్థానం ఉప ఆలయాలు మాధవధారలోని శ్రీలీలా మాధవ స్వామి, వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవాలను గురువారం వైభవంగా జరిపారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలతో కల్యాణ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలువురు దాతలు అమ్మవార్ల మంగళసూత్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్ని కల్యాణాన్ని తిలకించారు. ప్రసాద వితరణ చేశారు. అనంతరం మాధవస్వామి ఉత్సవ విగ్రహాన్ని గరుడ వాహనంపై, వేణుగోపాల స్వామిని విగ్రహాన్ని పల్లకిలో ఉంచి ఊరేగించారు. ఆలయ అర్చకులు సనపల శ్రీనివాసం, వరాహనరసింహం, రవీంద్ర, గోవింద, అధికారులు, సిబ్బంది పర్యవేక్షించారు.

మంగళసూత్రాలను చూపుతున్న అర్చకులు

ఆచార్య చందు సుబ్బారావు మృతికి వీసీ సంతాపం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు, గీత రచయిత ఆచార్య చందు సుబ్బారావు(80) మృతికి ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు విశ్వవిద్యాలయం తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏయూ జియో ఫిజిక్స్ విభాగంలో ఆచార్యునిగా చందు సుబ్బారావు పని చేశారు. ఆయన మృతి పట్ల విశ్వవిద్యాలయం అధికారులు, ఆచార్యులు సంతాపం తెలిపారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆచార్య చందు సుబ్బారావు తాను కలసి ఐదు దశాబ్దాలుగా సాహితీ కార్యక్రమాలు, రచనలు చేశామని యూపీఎస్సీ పూర్వ సభ్యులు ఆచార్య కె.ఎస్.చలం అన్నారు. ఆచార్య చందు సుబ్బారావు మృతి తెలుగు సాహితీ ప్రపంచానికి తీరని లోటు అని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అన్నారు.

విద్యా సామగ్రి అందజేత

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు గురువారం డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ రవీంద్రనాథ్ విద్యార్థులకు ఉచితంగా ఆంగ్లం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. పోటీ ప్రపంచంలో ముందుండాలంటే ఆంగ్ల భాషలో రాణించాలన్నారు. ప్రిన్సిపల్ బి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న అధ్యాపకుడు రవీంద్రనాథ్

● అరకు వరకే కిరండూల్ రైలు

రైల్వేస్టేషన్, జ్ఞానాపురం, న్యూస్‌టుడే : కేకే.లైన్‌లోని జరాతి- మన్‌బార్ స్టేషన్ల మధ్య చేపట్టే ఆధునికీకరణ పనుల నేపథ్యంలో ఫిబ్రవరి 4 నుంచి 9 వరకు విశాఖ- కిరండూల్ (58501/02) రైళ్లు అరకు వరకే రాకపోకలు సాగిస్తాయని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

● పలు రైళ్ల రీ షెడ్యూల్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఈనెల 30న ఉదయం 10.15 గంటలకు విజయవాడలో బయలుదేరాల్సిన ఎస్ఎంవీ బెంగళూర్- అగర్తలా (12503)ఎక్స్‌ప్రెస్ రైలు మధ్యాహ్నం 1.35 గంటలకు బయలు దేరుతుందని రైల్వే అధికారులు తెలిపారు. 31న ఉదయం 5.30 గంటలకు బయలుదేరాల్సిన అగర్తలా- ఎస్ఎంవీ బెంగళూర్ 12405) రైలు ఉదయం 7.30 గంటలకు బయలుదేరుతుందన్నారు.

అప్పన్న సన్నిధిలో ఐఏఎస్ అధికారులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామిని గురువారం పలువురు ఐఏఎస్ అధికారులు దర్శించుకున్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, సీఎం కార్యాలయం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త్ కిశోర్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్ ఆలయానికి విచ్చేశారు. వీరికి ఏఈవో తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు సత్య శ్రీనివాస్ సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాలు అందజేశారు.

అధికారులు యువరాజ్, కార్తికేయ మిశ్రా, అభిషిక్త్ కిశోర్

భక్తిశ్రద్ధలతో భీష్మఏకాదశి పూజలు

ఇందిరానగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : భీష్మఏకాదశి సందర్భంగా గురువారం 9, 10 వార్డుల పరిధిలోని పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఇందిరానగర్ వెటర్నరీకాలనీలో లక్ష్మీనారాయణులను ప్రత్యేకంగా అలంకరించారు. హనుమంతువాక, విశాలాక్షినగర్ సంజీవ్‌నగర్ కాలనీ, దయాల్‌నగర్, ఎస్ఐజీనగర్ ఆలయాల్లో పూజలు జరిగాయి. మధ్యాహ్నం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు డి.శ్రీనివాసరావు, గణపతి స్వామి, వి.వెంకట్రావు, బి.పైడిరాజు పాల్గొన్నారు.

వెటర్నరీకాలనీలో...

ఆరిలోవ, న్యూస్‌టుడే : చినగదిలిలోని నార్త్ శిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు నగేష్ శర్మ ఆధ్వర్యంలో బాబాకు అలంకరణ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ అధ్యక్షులు వి.అప్పారావు పర్యవేక్షించారు.

చినగదిలి ఆలయంలో...

రాధా కృష్ణనగర్‌లో..

ఆరిలోవ, న్యూస్‌టుడే : చినగదిలి రాధాకృష్ణనగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా పూజలు చేశారు. ఆలయ అర్చకులు పీవీ.నరసింహాచార్యులు పర్యవేక్షించారు.

పితానిదిబ్బలో కోలాటం ఆడుతున్న మహిళలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: రామ్‌నగర్ పితానిదిబ్బలో వెలసిన బంగారమ్మ తల్లి ఆలయంలో కుంకుమ పూజలు, అభిషేకాలు, భజనలు, కోలాటం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఈగల త్రినాథరావు, గౌరవ అధ్యక్షుడు ఇల్లిపిల్లి నరసింగరావు, కమిటీ సభ్యులు బొట్టా గోవింద్, పప్పల కనరాజు, సారిపల్లి మహేశ్ పాల్గొన్నారు.

హెచ్‌బీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: కొత్తవెంకోజీపాలెం కోదండరామాలయంలో వెలసిన ముడుపుల వేంకన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ★ ఎంవీపీ కాలనీ సెక్టార్-6లో కొలువైన శ్రీవేంకటేశ్వర స్వామి, ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు.

కార్మిక హక్కులు కల్పించరూ..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏసీ యంత్రాల సాంకేతిక నిపుణులకు కార్మిక హక్కులు కల్పించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని విశాఖ రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.ప్రసాద్ కోరారు. ఈ మేరకు గురువారం ఎంవీపీ కాలనీలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఏసీ పనులు చేస్తున్న కార్మికులకు భద్రత కల్పించాలని కోరారు. ఫిబ్రవరి 1న విజయవాడలో ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సంబంధిత గోడపత్రికను ఎమ్మెల్యే వెలగపూడి ఆవిష్కరించారు. ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. సంఘం నాయకులు నాగేశ్వరరావు, వినయ్‌బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

దారి మూసివేత.. రైతుబజారు వెలవెల..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే

వేల మంది వినియోగదారులకు, వందల మంది రైతులకు బాసటగా నిలిచిన పెదవాల్తేరు రైతుబజారు నేడు వెలవెలబోతోంది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రజలు కూరగాయలు కొనుగోలు చేయడానికి వస్తుంటారు. రైతు బజారుకు వచ్చే కొన్ని రహదారులు మూసేయడంతో వారంతా ఇబ్బంది పడుతున్నారు. రైతుబజారుకు రావడానికి ప్రధానంగా మంగాపురం కాలనీ నుంచి ఏయూ మహిళా వసతి గృహం గేటు నుంచి మార్గం ఉండేది. అయితే ఆకతాయిల బెడద అధికంగా ఉందని ఏయూ వైపు గేటును మూసేశారు. దీంతో శివాజీపాలెం, మంగాపురం కాలనీ, పిఠాపురం కాలనీ, మద్దిలపాలెం, పీతలవీధి ప్రాంతాల నుంచి రావాల్సిన వినియోగదారులు చుట్టూ రెండు కిలోమీటర్ల దూరం తిరిగి రావాల్సి వస్తోంది. వీరంతా రైతుబజారుకు వచ్చేందుకు విముఖత చూపుతున్నారు. బయట మార్కెట్లో అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో వినియోగదారులు లేక రైతుబజారు వెలవెలబోతోంది.



రైతుబజారులో అరకొరగా కొనుగోలుదారులు

★ **దుకాణాలు సైతం పెంచాల్సి ఉంది:** రైతుబజారులో దుకాణాలు సైతం పెంచాల్సి ఉంది. రైతులకు సరిపడినన్ని లేకపోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు. నేలమీద కూర్చొని వ్యాపారాలు చేస్తున్నారు. రైతుబజారులో ఖాళీ స్థలం ఉండటంతో దుకాణాల నిర్మాణానికి గతంలో ప్రతిపాదనలు రూపొందించారు. అయినా కార్యరూపం దాల్చలేదు.

ప్రస్తుతం రైతుబజారులో..

★ మొత్తం దుకాణాలు: 70 ★ విక్రయదారులు: 112 మంది
★ డ్వాక్రా సభ్యులకు కేటాయించినవి: 8 ★ కిరాణా: 3
★ జీసీసీకి: 1 ★ వినియోగదారులు: ప్రతిరోజు సుమారు 2 వేలకు పైగా వినియోగదారులు వస్తుంటారు.
★ కూరగాయల విక్రయం: 1800 కేజీలకు పైగా

నియోజకవర్గం అభివృద్ధికి కృషి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 22వ వార్డు పరిధి మంగాపురం కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాన్ని, వార్డు సచివాలయ భవనాన్ని గురువారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్, కూటమి నాయకులు బొట్టా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామకృష్ణబాబు, తదితరులు

రేషన్ సరకుల నాణ్యతపై ఆరా

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రేషన్ డిపోలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే సరకుల నాణ్యతను విశాఖ జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్‌ఓ) వి.భాస్కర్‌రావు పరిశీలించారు. గురువారం ఆయన మర్రిపాలెం పౌర సరఫరాల సంస్థ గోదామును సందర్శించి... ఫిబ్రవరి నెలలో పంపిణీ చేసే రాగులు, గోధుమ పిండి, బియ్యం, పంచదార నాణ్యతపై ఆరా తీశారు. రాగులకు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో, మార్చి నెల కోటా పెంపునకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ ఆళ్వార్‌దాస్ మైదానం సమీపంలో గురువారం విశాఖ శాటిలైట్ సిటీవాకర్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 60మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్ తెలిపారు.

శిబిరంలో పాల్గొన్న సిబ్బంది, నిర్వాహకులు

REPLY NOTICE

Under instructions of my clients, **1. Smt. Bhagavatula Venkata Lakshmi**, W/o. Late Venkata Suryanarayana, and **2. Sri Chenna Das**, S/o. Achanna, Visakhapatnam. I, issue the following reply notice to the " PUBLIC NOTICE "issued by M/s Shriram Finance Limited, MVP Colony Branch, Visakhapatnam through their counsels Sri Koduri Sreenivasa Rao & Smt. Siva Kumari Jaladi, Advocates, S-2, Bharat Apartments, Seethammadhara, Visakahaptnam-13, on 26-1-2026 published on 27-1-2026 in EENADU, Daily Newspaper page no.7(Right bottom corner) that their client intends to grant a loan to Mr. Garikina Narasinga Rao, S/o. Late G. Narasamma in respect of scheduled immovable property mentioned in the said Public Notice dt 26-1-2026, giving opportunity to public for objections, claims charges, mortgages, sale agreements, court attachments, court disputes etc, not to grant loan to the said Mr. Garikina Narasinga Rao, by M/s. Shriram Finance Limited, MVP Colony Branch, Visakhapatnam.

It is not out of place to mention that Mr. Garikina Narasinga Rao has no right or title in respect of the alleged scheduled property mentioned in your notice in any manner whatsoever, in fact my client No 1. is the lawful owner since1970 and my client No .2 is the lawful owner since 2016 and they are also having uninterrupted possession and enjoyment of the said property till date.

In spite of this public notice if your client M/s. Shriram Finance Limited, MVP Colony Branch, Visakhapatnam, grants any loan to the said Mr. Garikina Narasinga Rao, your client has to face legal action both in civil and criminal and your client will be held responsible for costs including the charges of this Reply notice.

J. PRITHVI RAJU, Advocate
#43-9-16/8,1st floor, Narayana Towers, Main Road Railway New Colony, VSP. **Cell: 98481 86150**
29-01-2026 Visakhapatnam

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

మర్రిపాలెం గోదాములో ప్యాకెట్లను పరిశీలిస్తున్న డీసీఎస్ఓ భాస్కర్‌రావు

రేషన్ సరకుల నాణ్యతపై ఆరా

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రేషన్ డిపోలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే సరకుల నాణ్యతను విశాఖ జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్‌ఓ) వి.భాస్కర్‌రావు పరిశీలించారు. గురువారం ఆయన మర్రిపాలెం పౌర సరఫరాల సంస్థ గోదామును సందర్శించి... ఫిబ్రవరి నెలలో పంపిణీ చేసే రాగులు, గోధుమపిండి, బియ్యం, పంచదార నాణ్యతపై ఆరా తీశారు. రాగులకు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో, మార్చి నెల కోటా పెంపునకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. రేషన్ డిపో డీలర్లు కచ్చితంగా సమయపాలన పాటించాలన్నారు.

ఉత్తరం నియోజకవర్గంలో సమస్యలా..?

నేడు 'ఈనాడు' డయల్ యువర్ జెడ్సీ

ఈనాడు తోడు

మాధవధార, న్యూస్‌టుడే: విశాఖ ఉత్తరం నియోజకవర్గం జీవీఎంసీ పరిధిలోని 17 వార్డుల్లో రోడ్లు, కాలువలు అధ్వానంగా ఉన్నాయా? వీధుల్లో అంధకారమా? భూగర్భ డ్రైనేజీలు లీకు అవుతున్నాయా? శునకాలు స్వైర విహారం చేస్తున్నాయా? పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక ఇబ్బంది పడుతున్నారా? ఆయా సమస్యలను నేరుగా జెడ్సీ బి.రాము దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. అవసరమైన వారు ఫోన్ చేసి ఆయా సమస్యలకు పరిష్కారం పొందవచ్చు.

తేదీ: 30.01.2026 (శుక్రవారం), సమయం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు
ఫోన్ నెంబరు: 9705086888

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 36వ వార్డు జామియా మసీదు వద్ద వారం రోజుల నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంటోంది. –రెహమన్, స్థానికుడు ✓: సిబ్బందితో దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – అన్నంనాయుడు, వీధి దీపాల నిర్వహణ అధికారి.

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: సత్యంకూడలి ఎడమ చేతివైపు కాలువపై గట్లు లేక ప్రమాదకరంగా మారాయి. వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. – రమేశ్ ✓: కాలువపై సిమెంట్ పలకలు అమర్చుతాం. – శ్రీనివాసరావు, జీవీఎంసీ ఏఈ

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: సెక్టార్-9 తెన్నేటినగర్‌లో 24ఏ/3 స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగక అవస్థలు పడుతున్నాం. – అరుణ ✓: మీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం. – అర్చన, వీధి దీపాల ఏఈ

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు సెక్టార్-12లో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదు. – కె.సతీష్ ✓: సిబ్బందిని పంపించి కాలువలను శుభ్రం చేయిస్తాం. – బి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

భక్తులు అధికం.. సౌకర్యాలు అరకొర..

జలధార వద్ద భక్తులకు తప్పని ఇక్కట్లు

మాధవధార, న్యూస్‌టుడే

మాఘ మాసం ప్రారంభం కావడంతో మాధవధారలో వెలసిన సింహాచలం దేవస్థానం ఉప ఆలయాలైన మాధవస్వామి, వేణుగోపాల స్వామి ఆలయాల్లో నెల రోజుల పాటు నిర్వహించనున్న ప్రత్యేక పూజలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుంది. ఆలయాలతో పాటు ఇక్కడ నిరంతరం ప్రవహించే జలధారకు ఎంతో ప్రత్యేకత ఉంది. తోటల్లో ఉన్న పలు ఆయుర్వేద వృక్షాల వేళ్లను తాకుతూ నిరంతరం జలధార ప్రవహిస్తుంటుంది.

మరమ్మతులకు గురైన పైపులైన్లు

ఇక్కడ స్నానమాచరిస్తే పలు రకాల రుగ్మతల నుంచి ఉపశమనం పొందుతారనేది భక్తుల విశ్వాసం. మాఘ మాసంలో ఒక్కసారైనా జలధారలో స్నానమాచరించాలని భావిస్తూ నగరంలోని పలు ప్రాంతాల నుంచి నిత్యం అధికసంఖ్యలో భక్తులు వస్తుంటారు. అయితే జలధార వద్ద నిర్వహణ ఏర్పాట్లు సక్రమంగా లేకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొండల నుంచే వచ్చే గోధార, గంగధార నుంచి జాలువారి నీరు కిందకు వస్తుంది. కొండపైన రెండు ధారలను బాగు చేయకుండా వదిలేయడంతో పాటుగా పైపులైన్లను వేయడంతో జలధార ప్రవాహం తగ్గిపోయింది. దీంతో భక్తులు స్నానం చేసేందుకు చాలా సమయం వేచి ఉండాల్సి వస్తోంది.

అదనంగా ట్యాంకులు ఏర్పాటు చేయాలి

ఫిబ్రవరి నెలలో వచ్చే నాలుగు శని, ఆదివారాలతో పాటుగా మాఘ పౌర్ణమి, తీర్థం, శివరాత్రికి భక్తుల తాకిడి విపరీతంగా ఉంటుంది. భక్తుల రద్దీ దృష్ట్యా జలధార వద్ద ట్యాంకులను పెట్టి వాటిలో నీటిని నింపి పైపులైన్ల ద్వారా భక్తులు స్నానం చేసేందుకు ఏర్పాటు చేశారు. అయితే మూడు, నాలుగు ట్యాంకులు మాత్రమే పెట్టడంతో సరిపోవడం లేదు. ఇక్కడ ఏర్పాటు చేసిన పైపులు చాలా వరకు మరమ్మతులకు గురయ్యాయి. స్నానం, చేసేందుకు వచ్చే మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో వారంతా నానా అవస్థలు పడుతున్నారు. జలధార చుట్టూ నాచు పేరుకుపోవడంతో స్నానం చేసేందుకు వచ్చే వారు జారి కింద పడిపోతున్నారు. దేవస్థానం అధికారులు తక్షణమే స్పందించి జలధార వద్ద తగు ఏర్పాట్లు చేయాలని పలువురు భక్తులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సామాజిక సేవలు అభినందనీయం

బాధితురాలికి పండ్లు అందిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సామాజిక బాధ్యతగా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కేజీహెచ్ సమీప శ్రీ శివానీ ప్రైవేటు ఆసుపత్రిలో ఇటీవల పది మంది పేద రోగులకు ఉచితంగా మోకాళ్ల మార్పిడి చికిత్సలు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ దుప్పల మనోజ్‌కుమార్, డాక్టర్ ఆర్.కిరణ్‌కుమార్, డాక్టర్ ఎం.వెంకటభాస్కర్‌ను అభినందించారు. అనంతరం బాధితుల్ని పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. 'ఎన్టీఆర్ వైద్య సేవ' పరిధిలోకి రాని ఇలాంటి శస్త్రచికిత్సలను పేదలకు ఉచితంగా అందించేందుకు మిగిలిన ప్రైవేటు ఆసుపత్రులు ముందుకు రావాలన్నారు. ఆసుపత్రి జీఎం బి.భానుమూర్తి, ఏఈఓ భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమయపాలన పాటించాలి

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ

కంచరపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కృషి చేయాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ తెలిపారు. డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ బ్రాంచ్ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాలలో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులంతా సమయపాలన పాటించాలన్నారు. నిర్ణీత సమయానికి వచ్చేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. తొందరపాటుతో ఎలాంటి ప్రమాదాలు తెచ్చుకోవద్దన్నారు. అనంతరం విద్యాప్రగతి, హాజరు, క్రమశిక్షణ, అంతర్గత పరీక్షల ఫలితాలు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో బ్రాంచ్ విభాగాధిపతులు ఎం.నారాయణ, పి.ఎం.బాషా, అధ్యాపకులు పాల్గొన్నారు.

'భక్తుల మనోభావాలను దెబ్బతీశారు'

అల్లిపురం, న్యూస్‌టుడే : గత వైకాపా పాలకులు తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించి, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు విమర్శించారు. గురువారం వేంకటేశ్వరమెట్టలోని ఆలయం వద్ద 33వ వార్డు తెదేపా అధ్యక్షుడు కర్రి నీలకంఠం ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ భాస్కరరావు మాట్లాడుతూ... పాల నుంచి తీసిన నెయ్యి కాకుండా, రసాయనాలతో తయారు చేసిన కల్తీ నెయ్యి వినియోగించి, భక్తుల ఆరోగ్యంతో చెలగాటం ఆడారని విమర్శించారు. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, విల్లూరి చక్రవర్తి, పోలారావు, సత్యనారాయణ, రాము, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంకటేశ్వరమెట్ట ఆలయం వద్ద నినాదాలు చేస్తున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు

'పేరు మార్చడం తగదు'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఉపాధి హామీ పథకానికి సంబంధించి మహాత్మాగాంధీజీ పేరును మార్పు చేయడం సరైంది కాదని సీపీఎం జగదాంబ జోన్ నాయకుడు వై.రాజు అన్నారు. గురువారం జగదాంబకూడలిలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. కేంద్రం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు ఎం.సుబ్బారావు, గణేష్, నర్సింగ్‌రావు, ఎర్రిబాబు తదితరులు పాల్గొన్నారు.

● బాధితులకు పరిహారం అందజేత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం ద్వారా ఇద్దరికి పరిహారం అందజేశామని సీపీ శంఖబ్రతబాగ్చీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పరదేశిపాలేనికి చెందిన బి.అప్పలరెడ్డి, ఆదర్శనగర్‌కు చెందిన వెంకట సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వారి కుటుంబాలకు రూ.50 వేలు చొప్పున సాయం అందించామన్నారు.

● ఆచార్య చందు సుబ్బారావు మృతికి పలువురి సంతాపం

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రఖ్యాత కవి, విమర్శకులు, ప్రసంగకర్త, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం విశాఖ శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య చందు సుబ్బారావు ఆకస్మిక మరణంపై 'అరసం' తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆచార్య చందు సుబ్బారావు రచించిన 'చందన చర్చిత, కవికి విమర్శకుడు శత్రువు కాడు, అరసంతో అర్ధ శతాబ్ది' వంటి గొప్ప రచనలు చేసిన వ్యక్తి అని ఆయన సేవలను విశాఖ అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు తెలిపారు. ఆచార్య చందు సుబ్బారావు హేతుబద్ధమైన విమర్శకులు, అభ్యుదయ మానవతా వాది, వారి మృతి తెలుగు సాహితీ లోకానికి తీరని లోటు అని డాక్టర్ డీవీ సూర్యారావు పేర్కొన్నారు. అరసం విశాఖ ఉపాధ్యక్షుడు ఎస్.హనుమంతరావు, ప్రతినిధులు పి.శ్యామ్ సుందర్, బసుపోతన విచారం వ్యక్తం చేస్తూ గొప్ప కథలు, నవలలు రాసిన రచయితను, వేలకొద్ది ప్రసంగాలు చేసిన గొప్ప అభ్యుదయ వాదిని కోల్పోవడం సాహితీ రంగానికి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు.

ఆత్మరక్షణపై బాలికలకు శిక్షణ

కరాటే సాధనలో బాలికలు

గురుద్వారా, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు ద్వారకా పోలీస్‌స్టేషన్ శక్తి బృందం ఆధ్వర్యంలో టీపీటీకాలనీ ఎన్‌ఎంసీహెచ్ ప్రభుత్వ పాఠశాల బాలికలకు ఆత్మరక్షణపై శిక్షణ తరగతులు గురువారం నిర్వహించారు. కరాటే శిక్షకుడితో బాలికలకు తర్ఫీదు ఇచ్చారు. లైంగికదాడులు జరిగినప్పుడు ఎలా రక్షించుకోవాలో తెలియజేశారు. ఈ సందర్భంగా హెడ్‌కానిస్టేబుల్ మహేశ్, మహిళా సిబ్బంది సత్యవతి మాట్లాడుతూ ఎవరైనా అమర్యాదగా ప్రవర్తిస్తే కుంగిపోకుండా ఎదురుతిరగాలన్నారు. మహిళల భద్రతకు పోలీస్ వ్యవస్థ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేశారు. పాఠశాల పీఈటీ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

ఆలయాల ఛైర్మన్ వెంకట రమణమూర్తిని అభినందిస్తున్న ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 53వ వార్డు పంజాబుహోటల్ వద్దనున్న కాశీవిశ్వేశ్వర స్వామి, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాల నూతన పాలకవర్గం సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయాల ఛైర్మన్ సురభి వెంకట రమణమూర్తితో సహా మరో 9 మంది పాలక మండలి సభ్యులతో ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయాల అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటామని నూతన సభ్యులు తెలియజేశారు. కార్యక్రమంలో ఉత్తరం జనసేన ఇన్‌ఛార్జి పసుపులేటి ఉషాకిరణ్, భాజపా నాయకులు శ్యామల దీపిక, సునీల్ అగర్వాల్, జనసేన నాయకులు నీరుకొండ దివాకర్, విజయమూరి భాస్కరరావు పలువురు కమిటీ సభ్యులు, పాల్గొన్నారు. వార్డు తెదేపా నాయకులకు ఈవో ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో కమిటీలో ఉన్న తెదేపా సభ్యులు ప్రమాణ స్వీకరణకు హాజరుకాలేదు. దీనిపై తెదేపా నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

రైల్వేస్టేషన్‌లో గంజాయి స్వాధీనం

పోలీసుల అదుపులో నిందితులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ మీదుగా వేర్వేరు ప్రాంతాలకు గంజాయిని అక్రమంగా రవాణా చేసేందుకు యత్నించిన నలుగురిని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ వివరాలు.. తమిళనాడుకు చెందిన అజిత్‌కుమార్, జాయ్‌సన్ 21 కిలోల గంజాయి మూటలతో రైల్వేస్టేషన్ పరిసరాల్లో సంచరిస్తుండగా పోలీసులు గుర్తించారు. సరకు స్వాధీనం చేసుకుని, నిందితుల్ని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

★ ఒడిశాకు చెందిన మరో ఇద్దరు నిందితులు 10 కిలోల గంజాయిని కేరళలో కొల్లాంకు తీసుకెళ్తూ, విశాఖలో రైల్వే పోలీసులకు చిక్కారు. వారినీ రిమాండ్‌కు తరలించారు.

ఆస్తి పన్ను వసూళ్లపై దృష్టి

ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొన్న జీవీఎంసీ సిబ్బంది

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ దక్షిణం పరిధిలో పెండింగ్‌లో ఆస్తి పన్ను బకాయిల వసూళ్లపై అధికారులు దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో రెవెన్యూ అధికారి టీఎన్‌ఎన్.రాజు పాల్గొని, 38వ వార్డు మట్ట వెంకటప్పయ్య వారి వీధిలో పర్యటించారు. ఇంటి పన్ను చెల్లించని వారికి నీటి కుళాయి కనెక్షన్లు తొలగించారు. చెల్లింపుల్లో నిర్లక్ష్యం వహిస్తే, చర్యలు తప్పవని పలువురిని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పద్మావతి, వార్డు అడ్మిన్ కార్యదర్శులు గణేష్‌కుమార్, బంగార్రాజు, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కతాకు చేరుకున్న మత్స్యకారులు

భారత్ కోస్టుగార్డు అధికారులతో మత్స్యకారులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : బంగ్లాదేశ్ జైలు నుంచి విడుదలై, స్వదేశానికి పయనమైన మత్స్యకారులు గురువారం నాటికి పశ్చిమబెంగాల్‌లో డైమండ్ తీరానికి చేరుకున్నారు. బంగ్లాదేశ్ కోస్టుగార్డు అధికారులు మొత్తం 23 మంది మత్స్యకారులను సరిహద్దు ప్రాంతంలోకి తీసుకొచ్చి భారత్ కోస్టుగార్డు అధికారు కు అప్పగించారు. 23 మందిలో 9 మంది విశాఖ నుంచి వెళ్లిన వారే. వారంతా శుక్రవారం అర్ధరాత్రికి గాని, శనివారం ఉదయానికి గాని విశాఖ చేపలరేవుకు చేరుకుంటారని మత్స్యకార సంఘాల నాయకులు పేర్కొన్నారు.

● తీరంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ చేపలరేవు సమీప సాగరతీరానికి గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకొచ్చిందని సీఐ వరప్రసాద్ తెలిపారు. ఆ వివరాలు.. గురువారం ఉదయం తీరంలో మృతదేహాన్ని గుర్తించిన జాలర్లు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో, మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. బంధువులు ఎవరైనా ఉంటే స్టేషన్‌లో సంప్రదించాలని సీఐ సూచించారు.

● అరకు వరకే కిరండూల్ రైలు

రైల్వేస్టేషన్, జ్ఞానాపురం: కేకే.లైన్‌లోని జరాతి- మన్‌బార్ స్టేషన్‌ల మధ్య చేపట్టే ఆధునికీకరణ పనుల నేపథ్యంలో ఫిబ్రవరి 4 నుంచి 9 వరకు విశాఖ- కిరండూల్ (58501/02) రైళ్లు అరకు వరకే రాకపోకలు సాగిస్తాయని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

● పలు రైళ్ల రీ షెడ్యూల్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఈనెల 30న ఉదయం 10.15 గంటలకు విజయవాడలో బయలుదేరాల్సిన ఎస్‌ఎంవీ బెంగళూర్- అగర్తలా (12503)ఎక్స్‌ప్రెస్ రైలు మధ్యాహ్నం 1.35 గంటలకు బయలు దేరుతుందని రైల్వే అధికారులు తెలిపారు. 31న ఉదయం 5.30 గంటలకు బయలుదేరాల్సిన అగర్తలా- ఎస్‌ఎంవీ బెంగళూర్ 12405) రైలు ఉదయం 7.30 గంటలకు బయలుదేరుతుందన్నారు.

స్పందించి.. రహదారి నిర్మించి..!

ఈనాడు కథనానికి స్పందన

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ చేపల రేవు సమీప ప్రధాన రహదారి గోతులమయంగా మారడంతో నిత్యం రాకపోకలు సాగించే వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యపై పలుమార్లు 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తలకు అధికారులు స్పందించారు. ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి, రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వారంతా రోజుల నుంచి చేపడుతున్న పనులు గురువారంతో పూర్తయ్యాయి. నూతన రహదారి అందుబాటులోకి రావడంతో వాహనచోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

గౌరీ సేవా సంఘం మహిళా కార్యవర్గం ఎన్నిక

ప్రతిజ్ఞ చేస్తున్న మహిళా కార్యవర్గ సభ్యులు

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 శ్రీ గౌరీ సంక్షేమ సేవాసంఘం మహిళా విభాగం నూతన కార్యవర్గసభ్యులను గురువారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పి.రూన్సీరాణి, అధ్యక్షులుగా వై.రమాదేవి, ఉపాధ్యక్షులుగా పి.నళిని, పి.సుభాషిణి, కార్యదర్శిగా పి.హైమావతి, సహాయ కార్యదర్శులుగా పిల్లా పద్మావతి, పిల్లా లలితమహాలక్ష్మి, కోశాధికారిగా పీలా నిర్మల, తనిఖీదారుగా తనకాల ఉమాదేవి, ఆర్గనైజింగ్ సలహాదారుగా పి.యశోద సుధ, ముఖ్య సలహాదారులుగా పి.రమణమ్మ, పి.వెంకటరత్నం, ఎస్.లక్ష్మి, పి.అచ్చియమ్మ, లక్ష్మీకుమారి, బి.పద్మావతి, కమిటీ సభ్యులుగా పి.పద్మావతి, పి.నాగమణి, భీశెట్టి వెంకటలక్ష్మి, పి.కమల, సూరిశెట్టి ఉష ఎంపికయ్యారు. అనంతరం వీరంతా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు సేవలు అందించనుంది.

నేటి నుంచి కుష్ఠు వ్యాధిపై అవగాహన

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు స్పర్శ, కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఏఎన్‌ఎం, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొని కుష్ఠు వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తారు. కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్‌ను డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'దేశ ప్రయోజనాలకు తీవ్ర నష్టం'

అల్లిపురం, న్యూస్‌టుడే : యూరోపియన్ యూనియన్‌తో భారత్ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంతో దేశ ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు. అల్లిపురం సమీప సీపీఐ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలతో దేశంలోని పలు సంస్థలు, ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్స్ వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న చేపట్టే దేశ వ్యాప్త సమ్మెకు సీపీఐ మద్దతు ఇస్తుందన్నారు. గీతం విశ్వవిద్యాలయం ఆక్రమించిన 54.79 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించడం అన్యాయమన్నారు. తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడిన కేసులో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జె.వి.సత్యనారాయణమూర్తి, ఎం.పైడిరాజు, ఎస్.కె.రెహమాన్, ఎన్.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, తదితరులు

ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు తదితరులు

సీతంపేట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్-2026 డైరీ, క్యాలెండర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు, డాక్టర్ రమేశ్, డాక్టర్ బి.సుజాత తదితరులు డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా భీష్మ ఏకాదశి పూజలు

సీతారామాలయంలో ఉత్సవమూర్తులతో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి సందర్భంగా దొండపర్తి ఎరుకుమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. గురువారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు శుక్రవారం ఉదయం 6 గంటల వరకు హరిహరనామ సంకీర్తన చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ, ఈవో సురేష్‌బాబా దగ్గరుండి పర్యవేక్షించారు. లలితానగర్‌లోని లలితాపీఠంలో సిద్ధేశ్వరానంద భారతి స్వామి ఆధ్వర్యంలో లలితాకామేశ్వరుల కల్యాణానికి అంకురార్పణ చేశారు. ఉత్తరాధికారి దత్తేశ్వరానంద భారతి, పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ దగ్గరుండి పర్యవేక్షించారు. అక్కయ్యపాలెం జగన్నాథపురంలో వేంచేసిన వరాహలక్ష్మి గణపతి ఆలయం వద్ద వీరిబాబు తులసికోట పరసను బొడ్డేటి అప్పారావు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న సమారాధన చేశారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఎరుకుమాంబ ఆలయంలో భజనలు చేస్తున్న భక్తులు

రైల్వేన్యూకాలనీలో జరిపిన పూజల్లో పాల్గొన్న నిర్వాహకులు

గురుద్వారా, న్యూస్‌టుడే: ఆరుద్ర నక్షత్రం సందర్భంగా నక్కవానిపాలెం ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శివుడికి ఏకవార రుద్రాభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి బండారు ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం పంచామృతాలు, సుగంధద్రవ్యాలు, నవధాన్యాలతో అభిషేకాలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

మురళీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌జీజీఓస్ కాలనీ కప్పరాడ వైభవుడి దివ్యక్షేత్రంలో వైభవుడికి తులసి దళాలతో ప్రత్యేక అర్చన నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సామూహిక విష్ణుసహస్రనామ పారాయణంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బండారు ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. మురళీనగర్ సీతారామాలయంలోని ఉత్సవమూర్తులతో అర్చకులు మంచిలి భానుమూర్తి, గొడవర్తి రఘురామాచార్యులు, అయిలూరి రామశాస్త్రి, ప్రసాద్‌శర్మ శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో ఆలయ ప్రాంగణంలో ప్రదక్షిణ చేశారు. విగ్రహాలకు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి దర్శనం భక్తులకు దర్శనం కల్పించారు.

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: రైల్వేన్యూకాలనీలోని శ్రీలక్ష్మీ గణేష్ ఆలయంలో స్వామివారికి వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భజనలు చేశారు.

వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపు

కమనీయం.. లీలామాధవుడి కల్యాణం.. : మాధవధార, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం ఉప ఆలయాలు మాధవధారలోని శ్రీలీలా మాధవస్వామి, వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవాలను గురువారం వైభవంగా జరిపారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో మంత్రోచ్ఛారణలతో కల్యాణ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. దాతలు అమ్మవార్ల మంగళసూత్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అనంతరం మాధవస్వామి ఉత్సవ విగ్రహాన్ని గరుడ వాహనంపై, వేణుగోపాల స్వామిని విగ్రహాన్ని పల్లకిలో ఉంచి ఊరేగించారు. అర్చకులు సనపల శ్రీనివాసం, వరాహనరసింహం, రవీంద్ర, గోవింద, అధికారులు పర్యవేక్షించారు.

వనితా వాకర్స్ క్లబ్ సేవలు మరువలేనివి

మురళీనగర్, న్యూస్‌టుడే: వనితా వాకర్స్ క్లబ్ సేవలు మరువలేనివని మేయర్ పీలా శ్రీనివాసరావు కొనియాడారు. సమాజ హిత సేవల్లో భాగంగా క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పాత పెందుర్తి రామాలయం ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరంలో 175 మంది స్థానికులు హాజరై వైద్యసేవలు అందుకున్నారు. క్లోవ్ డెంటల్ క్లినిక్ వైద్యుడు డాక్టర్ శ్రీకాంత్, సెవెన్‌హిల్స్ ఆసుపత్రి వైద్యుడు పి.త్రినాథరెడ్డి, వాసన్ ఐకేర్ ఆసుపత్రి వైద్యులు ఉదయకృష్ణ, గోవింద్ హాజరై వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మేయర్ పీలా శ్రీనివాసరావు హాజరై క్లబ్ సేవలను కొనియాడారు. జిల్లా 101 గవర్నర్ ఆర్.ఆర్.ఎస్.మహేశ్, బి.సత్యనారాయణ, వి.వి.తిరుపతి, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.సుదిత, శిరీషలత, కోశాధికారి భానుమతి, ప్రమీలారావు, బేబి తదితరులు పాల్గొన్నారు.

మేయర్ పీలా శ్రీనివాసరావుతో వైద్యులు, నిర్వాహకులు

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

కమనీయం.. శ్రీమాత కల్యాణం

శ్రామికనగర్(గాజువాక), న్యూస్‌టుడే : గాజువాక లంకా మైదానంలో శ్రీరాజ మాతంగీశ్వరిదేవి సప్తాదశ నవ రాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీరాజశ్యామల దశ మహా విద్య సహిత చండీయాగం, కల్యాణోత్సవం గురువారం కనులపండువగా సాగింది. శ్యామలానందనాథ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పీఠంపై ఉత్సవ మూర్తులను ప్రతిష్ఠించి పూజలు జరిపారు. శ్యామలానందనాథ స్వామీజీ పర్యవేక్షణలో వేడుకలో భక్తులు తరించారు.

కల్యాణ వేడుకలో పాల్గొన్న శ్యామలానందనాథ స్వామీజీ, తదితరులు

'జాబ్ రొటేషన్ విధానం అనుసరణీయం కాదు'

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన జాబ్ రొటేషన్ విధానం విశాఖ ఉక్కులో ఎంతమాత్రం అనుసరణీయం కాదని ఇంటక్ నాయకులు తెలిపారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఉక్కు జీఎం(హెచ్ఆర్)కు గురువారం లేఖ అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పి.వి.రమణమూర్తి, మద్ది అప్పలరాజు, మధు, సింహాచలం, సుబ్బారావు, సంజీవ్ పాల్గొన్నారు.



జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఇంటక్ నాయకులు

శెభాష్ పవన్..

బాడీబిల్డింగ్‌లో రాణిస్తున్న యువకుడు

న్యూస్‌టుడే, సింధియా

పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ధర్మాల పవన్‌కుమార్‌రెడ్డి శరీర సౌష్ఠవ పోటీల్లో రాణిస్తున్నాడు. పాల్గొనే ప్రతి పోటీలను పతకాలు సాధిస్తున్నాడు. ప్రభుత్వ కొలువు సాధించడమే తన లక్ష్యమని చెప్తున్న అతని గురించి తెలుసుకుందాం.

ట్రోఫీలతో పవన్‌కుమార్‌రెడ్డి

★ శ్రీహరిపురానికి చెందిన పవన్ నగరంలోని బుల్లయ్య కాలేజీలో బీకాం చదివాడు. బాడీ బిల్డింగ్‌పై ఆసక్తి ఉండటంతో చదువుతూనే ఉదయం ఒక గంట, సాయంత్రం కాలేజీ నుంచి తిరిగొచ్చాక మరో గంటసేపు శరీర సౌష్ఠవంపై దృష్టిపెట్టాడు. స్థానిక జిమ్‌లో శిక్షణ పొందుతూనే బాడీబిల్డింగ్ పోటీల్లో సైతం పాల్గొనేవాడు.

సాధించిన ట్రోఫీలు: ★ ఆంధ్రా యూనివర్సిటీ 2024, నవంబరులో నిర్వహించిన శరీర సౌష్ఠవ పోటీల్లో ఏయూ రీజనల్‌లో బెస్ట్ ఫిజిక్ (75 కేజీల) అవార్డుని దక్కించుకున్నాడు. ★ మహారాష్ట్రలో 2025 మార్చిలో జరిగిన ఇండియన్ బాడీబిల్డింగ్ ఫెడరేషన్ పోటీల్లో 55 కేజీల విభాగంలో నాలుగో స్థానంలో నిలిచాడు.

★ విశాఖలో 2025లో జరిగిన బుల్‌రాక్స్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బెంచ్‌ప్రెస్ విభాగంలో బంగారు పతకం సాధించాడు.

★ ఉమ్మడి విశాఖ జిల్లాలో 2025 మేలో జరిగిన 81వ మిస్టర్ విశాఖ పోటీల్లో ఆరో స్థానంలో నిలబడ్డాడు.

★ ఈ ఏడాది ఆఖరు వారంలో దుర్గా జిమ్‌లో ఆల్‌రౌండర్ ట్రోఫీలను దక్కించుకున్నాడు.

ప్రభుత్వ కొలువు కొట్టాలని..: ఇదే జిమ్‌లో గతంలో శిక్షణ పొందిన వారిలో చాలా మంది రైల్వే, నేవీ, ఆర్మీ రంగాల్లో కొలువులు సాధించారు. వారి మాదిరిగానే ఎప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని సాధన చేస్తున్నా. బాడీ బిల్డింగ్ దీనికి దోహదం చేస్తుందని భావిస్తున్నా. అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటా. - డి.పవన్‌కుమార్‌రెడ్డి

మాచేతికి ఎప్పుడిస్తారు తాళాలు?

టిడ్కో లబ్ధిదారుల ఎదురుచూపులు

మల్కాపురం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గం 58వ వార్డు ములగాడలో పుష్కరకాలంగా టిడ్కో ఇళ్ల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తుండగా.. పనులు పూర్తికావడంతో సోమవారం ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా వారికి ఇంటితాళాలు అందించారు.

...అయితే మా ఇళ్ల పనులు ఎప్పుడు పూర్తవుతాయి? మా చేతికి తాళాలు ఎప్పుడిస్తారని 62వ వార్డు అచ్చెంనాయుడులోవలోని టిడ్కో లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గత తెదేపా హయాంలో 2017లో అచ్చెంనాయుడులోవలో 3984, ములగాడలో 336 టిడ్కో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించి చాలావరకు పనులను పూర్తిచేశారు. 2019లో అధికారం చేపట్టిన వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటంతో మిగతా పనులు పూర్తికాలేదు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగిన పనులను తిరిగి మొదలుపెట్టింది. సోమవారం ములగాడలో 144 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే గణబాబు తాళాలు అందించారు. మా ఇళ్లు కూడా త్వరితగతిన పూర్తిచేసి ఇవ్వాలని అచ్చెంనాయుడులోవ టిడ్కో లబ్ధిదారులు కోరుతున్నారు.

అచ్చెంనాయుడులోవలో నిర్మించిన ఇళ్లు:	3984
మొత్తం బ్లాకులు :	90
ములగాడలో నిర్మించినవి:	336
ఇటీవల ఇచ్చినవి:	144

ఇక్కడ జరగాల్సిన పనులు: ■ అచ్చెంనాయుడులోవపై టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించి నేటికి ఎనిమిదేళ్లు కావడంతో కట్టిన ఇళ్లు కూడా దెబ్బతిన్నాయి. ఇంటి తలుపులు, కిటికీలు స్విచ్‌బోర్డులు ధ్వంసమయ్యాయి. కొన్ని చోట్ల ఇళ్లు పగుళ్లిచ్చాయి. ■ ఇళ్ల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగాయి. ■ టిడ్కో ఇళ్లు నిర్మించిన ప్రాంతానికి మల్కాపురం వైపుగా రాకపోకలు సాగించేందుకు రోడ్డు విస్తరణ పనులు జరగాల్సి ఉంది. అయితే రోడ్డు విస్తరణను అడ్డుకుంటామని కొందరు పేర్కొంటుండటంతో పనులు ఆగిపోయాయి. ■ గాజువాక పంప్ హౌస్ నుంచి టిడ్కో ఇళ్లకు తాగునీటి పైపులైన్లను రోడ్డు తవ్వి జనతాకాలనీ వరకు వేశారు. అక్కడ నుంచి మూడు కిలోమీటర్ల మేర వేయాల్సి ఉంది. ఆ పనులు ఇంకా పూర్తికాలేదు.

ధ్వంసమైన టిడ్కో ఇళ్ల తలుపులు



పనులు పూర్తి చేస్తాం: గత తెదేపా ప్రభుత్వ హయాంలో పనులు వేగంగా జరుగుతున్న సమయంలో ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి. మళ్లీ కూటమి ప్రభుత్వంలో వేగంగా పనులు జరుగుతున్నాయి. అచ్చెంనాయుడులోవలో కూడా మౌలిక సదుపాయాల కల్పనకు మరో ఆరు నెలలు పడుతుందని అధికారుల అంచనా. మొదట ఐదు బ్లాకులు పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలు ఇస్తాం.

- పి.గణబాబు, పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్

బహిరంగ ప్రకటన

నాక్లయింటైన చింతగుంటి శ్రీనివాసరావు ఇచ్చిన భోగట్టా మీద ఈ బహిరంగ ప్రకటన, నాక్లయింటు తాతగారైన చింతగుంటి పైడితల్లి తేది. 21-09-1980లో కోశెట్టి వెంకన్న, కోశెట్టి అప్పారావుల దగ్గర 200చ॥గ॥లు, కరాస, మర్రిపాలెంలో రూ. 15,000/-లకు కొనుటకు ఒప్పందం చేసుకొని రూ. 2,000/- అడ్వాన్స్ ఇచ్చి క్రయపురోణి వ్రాయించడం జరిగినది. తదుపరి సదరు వ్యక్తులు రిజిస్ట్రేషన్‌కు రానందున నాక్లయింటు తాతగారు 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విశాఖ పట్నం నందు దావా O.S.40/83 అను కేసువేసి, తేది. 30-03-1991లో డిక్రీ పొందియున్నారు. తదుపరి వారు మరణించగా సదరు నాక్లయింటు నాన్నగారు చింతగుంటి రామలింగం గారిని లీగల్‌హెయిర్ గా చేర్చి E.P.540/2000 వేయడం జరిగినది. కోర్టువారి ఆదేశాలమేరకు మిగిలిన మొత్తం రూ. 13,000/-లు కూడా కోర్టులో డిపాజిట్ చేయడం జరిగినది. సదరు వ్యక్తులురానందున ప్రజాశక్తి పేపర్‌లో పబ్లికేషన్ వేయడం జరిగినది. తదుపరి నాక్లయింటు తండ్రిగారైన చింతగుంటి రామలింగం వారు కూడా మరణించారు. తదుపరి నాక్లయింటైన చింతగుంటి శ్రీనివాసరావును లీగల్ హెయిర్‌గా యాడ్‌చేయమని పిటీషన్ వేసితిమి. ఈ స్థలమును ఆక్రమించుటకు గంగిరెడ్డి అనే వ్యక్తి ప్రయత్నం చేయుగా 2020 వ సం॥లో ఎయిర్‌పోర్టు స్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చితిమి. ఈమధ్య ఎవరో కొందరు వ్యక్తులు స్థలం అమ్ముటకు ప్రయత్నిస్తూ ఒక బోర్డు ను ఏర్పాటుచేసి వారి ఫోన్‌నెంబరు పెట్టడం జరిగినది. వారి ఫోన్ నెం. 98855 02778, 90008 91001. ఈప్రకటన స్థలం కోర్టులో ఉన్నందున ఎవరైనా కొన్నచో ఇబ్బందులు పడగలరు. దానికి మేము బాధ్యులుకాము. కావున ఈవిషయం పత్రికా ప్రకటన ద్వారా నాక్లయింటు ఇచ్చిన భోగట్టా మేరకు ఈబహిరంగ ప్రకటన ఇవ్వడమైనది.

Ch. VENKATESH, Advocate
Visakhapatnam. Cell: 93915 12494

గ్యారేజీ సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : ఆర్టీసీ విశాఖ స్టీల్ సిటీ డిపో గ్యారేజీతో పాటు పలు సమస్యలు పరిష్కరించాలని డిపో ఎన్ఎంయూ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి జి.సాయిరామ్ మాట్లాడుతూ.. ఉద్యోగులు చేపట్టే నిరసన కార్యక్రమానికి యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఎం.సూర్యం, జీఎల్‌పీ రాజు, ఎస్వీ రమణ, ఎంఏ నాయుడు, జీఎస్ రావు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఎన్ఎంయూ నాయకులు, ఉద్యోగులు

'భీమ్ సేనా వార్' క్యాలెండర్ విడుదల

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ముఖచిత్రంతో భీమ్ సేనా వార్ తయారు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్టీల్ క్లబ్ ఆవరణలో గురువారం ఉక్కు ఎస్సీ, ఎస్టీ సంఘ మాజీ అధ్యక్షులు బూల జగ్జీవన్‌రామ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అప్పలరాజు, రవికుమార్, రాజీవ్, సోమునాయుడు, కోటి, లక్ష్మి, ప్రసాద్, సత్యారావు, సాల్మన్ రాజు, వీరయ్య పాల్గొన్నారు.

VACANCY-VICE PRINCIPAL
Applications are invited for the post of
Vice-Principal, Primary Social and Primary Science
in a well-established School in Sriharipuram.
Qualification: UG/PG with B.Ed., Experience: Minimum 5 years in a Senior Academic/ Administrative role.
Apply with detailed resume to vacancy.gwk@gmail.com (or)
Call +91 9848319746, 9985512626
Contact: Mr. Ch. SIVAN NAIDU, Gajuwaka.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: వడ్లపూడి నిర్మలా కాన్వెంటు రోడ్డులో పైపులైను కోసం తవ్వేసి రోజుల తరబడి పూడ్చకుండా వదిలేశారు. -ఫణికుమార్, వడ్లపూడి, **సమాధానం:** సిబ్బందికి తగిన ఆదేశాలిచ్చాం. - శేషాద్రి, జెడ్సీ, **?:** పాతగాజువాక కణితిరోడ్డు, మెహర్‌నగర్‌లో కాలువలు శుభ్రం చేయాలి. -సుజాత, గాజువాక, **✓:** ప్రత్యేక శుభ్రతా పనులు చేపడతాం. -కిరణ్ కుమార్, ఏఎంఓహెచ్

మట్టి గుట్టలు తీశారు..

స్పందనకు వందనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : నడుపూరు దారిలో పేరుకుపోయిన డెబ్రీస్, ఇతర మట్టి గుట్టలను జీవీఎంసీ సిబ్బంది గురువారం తొలగించారు. 'ఈనాడు'లో మేమున్నాం మీకు తోడుగా..'లో వచ్చిన సమస్య వార్తకు పబ్లిక్‌హెల్త్ సిబ్బంది స్పెషల్‌డ్రైవ్ చేపట్టి వ్యర్థాల గుట్టలను తొలగించారు.

'కల్తీ నెయ్యి పాపం వైకాపాదే'

గోపాలపట్నం, న్యూస్‌టుడే : తిరుమల కల్తీ నెయ్యి పాపం వైకాపాదేనని పశ్చిమ తెదేపా యువ నాయకులు పి.మౌర్యసింహ ఆరోపించారు. లడ్డూ తయారీలో కల్తీ జరిగినట్లు సిట్ నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గోపాలపట్నంలోని తెదేపా ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. వైకాపాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గోడపత్రికలు, ప్లకార్డులు ప్రదర్శించారు. ముందుగా స్థానిక సీతారామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గోపాలపట్నంలో ర్యాలీకి ముందు మాట్లాడుతున్న పి.మౌర్యసింహ

విద్యుత్తు విధానాలపై అభినందన

పాతకర్ణవానిపాలెం (గాజువాక), న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రంలో సౌర విద్యుత్తు వినియోగం, ఈవీ వాహనాలకు తగిన ప్రాధాన్యం కల్పించడంలో గవర్నర్ హరిబాబు చేస్తున్న కృషిపట్ల గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఒడిశాలోని భువనేశ్వర్ రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు.

పశు వ్యాధులపై అవగాహన

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పశు వైద్యకేంద్రం ఆధ్వర్యంలో గురువారం పశు వ్యాధులపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. యాదవజగ్గరాజుపేటలో ఏర్పాటు చేసిన శిబిరంలో పశువైద్యాధికారిణి పి.లావణ్య పాల్గొని పశువులకు చికిత్స అందించారు.

ఇంటి వద్దకే కూరగాయలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే : గోపాలపట్నం రైతుబజార్ నుంచి వినియోగదారుల ఇంటి వద్దకే ఆన్‌లైన్ ద్వారా కూరగాయల పంపిణీ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. స్థానిక రైతుబజార్‌లోని బోర్డు ధరకే పంపించే ఏర్పాట్లు చేశారు. ఇందుకు రైతులు, వినియోగదారులు సహకరించాలని స్థానిక రైతుబజార్ ఎస్టేట్ అధికారి జి.ప్రసాద్ కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక రైతులకు డీజీ రైతుబజార్‌పై అవగాహన కల్పించారు. ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న యాప్‌లో ఎంపిక చేసిన కూరగాయలను స్వల్ప ఛార్జీలు వసూలు చేసి ఇంటికే పంపిణీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో సహాయకుడు శ్రీనాథ్, నిర్వాహకులు కల్యాణ్, రామ్ పాల్గొన్నారు.

వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

ఘనంగా భీష్మ ఏకాదశి

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పవిత్ర భీష్మఏకాదశి సందర్భంగా వుడా కాలనీ, హౌసింగ్‌బోర్డుకాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక ఆరాధన, సామూహిక అర్చనలు జరిగాయి. శ్రీవారికి పురోహితులు వెంకటరమణాచార్యులు, రామకృష్ణాచార్యులు, రంగనాథాచార్యుల ఆధ్వర్యంలో సహస్ర నామ పారాయణం నిర్వహించారు.

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి పరిధి కొండయ్యవలస కాలనీలోని శ్రీభక్తాంజనేయ స్వామివారి ఆలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ బొర్రమాంబ పారాయణ సేవాసమితి ఆధ్వర్యంలో పారాయణం చదివి వినిపించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తిరు కల్యాణ వేడుక జరిపిస్తూ..

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : దయాల్‌నగర్ కొండపై వెలసిన కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త తిప్పల అన్నపూర్ణ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారిని ప్రత్యేక పీఠంపై ప్రతిష్ఠించి పురోహితులు పూజలు, తిరుకల్యాణం జరిపారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, పలువురు కూటమి నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

అలంకరణలో ప్రసన్న వేంకటేశ్వరుడు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: శీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీవారిని సుందరంగా అలంకరించి విశిష్ట పూజలు నిర్వహించారు. ప్రాంగణంలో సుమారు 25 కిలోల పులిహోరను రాశిగా పోసి పండ్లు, పూలతో అలంకరించారు. గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో..

నేడు గణపతి ఆలయ వార్షికోత్సవం

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం 59వ వార్డు ములగాడ కాలనీలో ఉన్న గణపతి ఆలయం 26వ వార్షికోత్సవం ఈనెల 30న జరగనుంది. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కలశ పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. సాయంత్రం నుంచి కాలనీ వీధుల్లో పరస తీర్థ మహోత్సవం కొనసాగనుంది.

ఘనంగా ప్రసన్నగిరి..

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : బీహెచ్‌పీవీ కూడలిలోని ప్రసన్నగిరి వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. గిరిపై ఉన్న ప్రసన్న వేంకటేశ్వరునికి పంచామృతాభిషేకం చేపట్టి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక సింధూర పూజ నిర్వహించారు. బాల వినాయకస్వామి ఆలయంలో లక్ష గరిక పూజ చేశారు. అర్చకులు ప్రసన్నగిరి విశిష్టతను భక్తులకు తెలియజేశారు. ఆలయ ఈవో కె.పద్మావతి, అర్చకులు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

నాగుపాము కలకలం..

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 40వ వార్డు షిప్‌యార్డుకాలనీలో మూతబడిన ఎయిడెడ్ పాఠశాల ప్రాంగణంలో నాగుపామును గుర్తించిన స్థానికులు పాము లుపట్టే నేర్పరి నాగరాజుకు సమాచారం ఇచ్చారు. అతను వచ్చి చాకచక్యంగా దాన్ని బంధించాడు. స్నేక్ క్యాచర్ నాగరాజు మాట్లాడుతూ.. జనసంచారం లేని కొండ ప్రదేశాలకు తీసుకెళ్లి విడిచిపెడతానన్నాడు.

రూ.1.57 కోట్ల పనులకు శంకుస్థాపన

శ్రీనగర్(గాజువాక), న్యూస్‌టుడే : నియోజకవర్గంలో పెండింగ్ పనులను సత్వరం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం 71వ వార్డులో రూ.1.57 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, కూటమి నాయకులు పప్పు రాజారావు, కరణం కనకారావు, పప్పుశం కరరావు, లక్ష్మీనాయుడు, ఎన్.రాజారావు, పి.శ్రీనివాసరావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

నీటి శుద్ధి ప్లాంటు మరమ్మతులకు శ్రీకారం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: సిద్ధార్థనగర్ వద్దనున్న నీటి శుద్ధి ప్లాంటు మరమ్మతుకు జీవీఎంసీ ముందుకు వచ్చిందని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. గురువారం ప్లాంటు ఆవరణలో శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కనకరాజు, ప్రకాష్, రాజన్‌రాజు, ఆనందకుమార్, సన్యాసి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

థాయిలాండ్ తీరానికి చేరుకున్న శిక్షణ బృందం

సింధియా, న్యూస్‌టుడే : ద్వైపాక్షిక సముద్ర విన్యాసాల కార్యక్రమాల్లో పాల్గొనేందుకు భారత తొలి శిక్షణ స్క్వాడ్రన్ (1టీఎస్) బృందం థాయిలాండ్‌లోని పుకెట్ తీరానికి చేరుకుందని గురువారం నేవీ వర్గాలు తెలిపాయి. ఐఎన్ఎస్ టిర్, ఐఎన్ఎస్ సుజాత, ఐఎన్ఎస్ శార్దుల్ నౌకలతోపాటు భారతీయ తీరగస్తీ దళానికి చెందిన ఐసీజీ వెసల్ సారథులు, థాయిలాండ్‌లో నౌకా సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారన్నారు.

నౌకపై ఇరుదేశాల సిబ్బంది

ప్రమాదం అని తెలిసినా..

దర్పణం

కరాస, న్యూస్‌టుడే : జీవీఎంసీ 56వ వార్డు దయానందనగర్ నుంచి రామ్మూర్తిపంతులపేటకు వెళ్లేందుకు స్థానికులు రైలుపట్టాలను దాటి వెళ్తున్నారు. తరచూ రైళ్లు తిరిగే మార్గంలో ఏ మాత్రం అప్రమత్తత లేకున్నా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ ప్రాంతంలో అండర్‌పాత్‌వేను నిర్మించాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు.

భౌ..భౌ..లతో బెంబేలు



ఫోకస్

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: అక్కిరెడ్డిపాలెంలో కుక్కల బెడద అధికంగా ఉంది. గుంపులుగా సంచరిస్తూ పాదచారులు, వాహనదారులు వెంటపడి దాడిచేస్తున్నాయి. రాత్రుళ్లు బయటకు వెళ్లలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. వీటిని తరలించాలని కోరుతున్నారు.

ప్రతిజ్ఞ చేద్దాం.. ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం

ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్టీఓ జయప్రకాశ్, ఎమ్మెల్యే పల్లా, ట్రాఫిక్ సీఐ హుస్సేన్ తదితరులు

గాజువాక, న్యూస్‌టుడే : రవాణాశాఖ ఆధ్వర్యంలో పాత గాజువాకలో గురువారం రహదారి భద్రత కోరుతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాంతీయ రవాణా అధికారి జయప్రకాశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎంవీ ఇన్‌స్పెక్టర్ సత్యంనాయుడు, గాజువాక ట్రాఫిక్ సీఐ షేక్ హుస్సేన్ రహదారి భద్రతపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సాంబశివరావు పాల్గొన్నారు.

2న గాజువాక ఉత్సవ్

బీసీరోడ్డు (గాజువాక), న్యూస్‌టుడే : గాజువాక బీసీ రోడ్డు సీతారామ ఉమా రామ లింగేశ్వరస్వామి పరస (గాజువాక ఉత్సవ్) ఫిబ్రవరి 2న నిర్వహించడానికి ఉత్సవ్ నిర్వాహకులు నిర్ణయించారు. ఈ మేరకు గురువారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఛైర్మన్ మద్ది శంకరరెడ్డి, పలువురు కార్పొరేటర్లు గోడపత్రికను ఆవిష్కరించారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న అఖిలపక్ష, ఉత్సవ కమిటీ ప్రతినిధులు

అధిక నిధులు కేటాయించాలి

జోనల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

అగనంపూడి, న్యూస్‌టుడే : వచ్చే జీవీఎంసీ బడ్జెట్లో అగనంపూడి జోన్‌కు అధిక నిధులు కేటాయించేలా ప్రతిపాదనలు పంపించాలని 85వ వార్డు అఖిలపక్ష నాయకులు జోనల్ కమిషనర్ మనీషా త్రిపాఠిని కోరారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆమెను కలిసి సమస్యలు వివరించారు. సెమీ అర్బన్‌గా అధిక విస్తీర్ణం కలిగిన వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చొరవ తీసుకోవాలని కోరారు. అఖిలపక్ష నాయకులు కర్రి దశేంద్ర, బి.సత్యనారాయణ, బుదిరెడ్డి అప్పారావు, ఎం.రామచంద్రరావు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు
BJP యువనాయకురాలు, మా సొసైటీ అడ్మిన్
శ్రీమతి నాదెళ్ళ జ్యోతి గార్కి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
వనమాలి గార్డెనింగ్ సొసైటీ సభ్యులు, విశాఖపట్నం
జ్యోతి ఎంటర్ ప్రైజెస్ గోపాలపట్నం
శ్రీమతి నాదెళ్ళ జ్యోతి గారు M.Sc
విశాఖ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు
అడ్మిన్: వనమాలి గార్డెనింగ్ సొసైటీ

జన్మదిన శుభాకాంక్షలు
యువ నాయకురాలు
శ్రీమతి నాదెళ్ళ జ్యోతి గారు
భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మరెన్నో ఉన్నత శిఖరాలు రాజకీయంగా అధిరోహించాలని మనసారా కోరుకుంటూ..
శ్రీమతి నాదెళ్ళ జ్యోతి గారు M.Sc.
విశాఖ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు
జ్యోతి ఎంటర్‌ప్రైజెస్, గోపాలపట్నం

గొట్టిపాటి వెంకట సురేష్‌కుమార్
TDP విశాఖ జిల్లా కార్యదర్శి

జన్మదిన శుభాకాంక్షలు
నిస్వార్థ సేవాపరురాలు, ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న పెందుర్తి లయన్స్ క్లబ్ మెంబర్
శ్రీమతి నాదెళ్ళ జ్యోతి గార్కి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీమతి నాదెళ్ళ జ్యోతి M.Sc
విశాఖ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు
జ్యోతి ఎంటర్‌ప్రైజెస్, గోపాలపట్నం
లయన్స్ క్లబ్
Dist: 316A, పెందుర్తి

జన్మదిన శుభాకాంక్షలు
నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మా కైట్స్ స్కిల్స్ ప్రై॥ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీమతి నాదెళ్ళ జ్యోతి గార్కి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని మనసారా కోరుకుంటూ..
శ్రీమతి నాదెళ్ళ జ్యోతి గారు M.Sc
B.J.P. విశాఖ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు
జ్యోతి ఎంటర్‌ప్రైజెస్, గోపాలపట్నం
అడ్మిన్: వనమాలి గార్డెనింగ్ సొసైటీ
కైట్స్ స్కిల్స్ ప్రై॥ లిమిటెడ్
టీచింగ్, నాన్‌టీచింగ్ మరియు ఆఫీస్ సిబ్బంది, పెందుర్తి

శ్రీ గొర్లె రాముసాయుడు గారు
M.Sc., M.Tech. & MBA
KITES Skills Pvt. Ltd. Founder MD & CEO
BJP పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్
ప్రధాన కార్యదర్శి, అనకాపల్లి జిల్లా

జన్మదిన శుభాకాంక్షలు
నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న విశాఖ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు
శ్రీమతి నాదెళ్ళ జ్యోతి గార్కి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని మనసారా కోరుకుంటూ...
శ్రీమతి నాదెళ్ళ జ్యోతి గారు M.Sc
విశాఖ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు
జ్యోతి ఎంటర్‌ప్రైజెస్, గోపాలపట్నం
అడ్మిన్: వనమాలి గార్డెనింగ్ సొసైటీ
S. నాగరత్నం మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ విశాఖపట్నం
V. స్పందన మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ

పూడి గణేష్ NAD మండల BJP అధ్యక్షులు
గొట్టివాడ వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు: బీజేపీ విశాఖ జిల్లా SC మోర్చా
లక్కరాజు రామకృష్ణ ములగాడ మండల BJP అధ్యక్షులు
గొర్లె అప్పలరాజు గోపాలపట్నం మండల BJP అధ్యక్షులు
సతీష్ శ్రీహరిపురం మండల అధ్యక్షులు

(c) eenadu

ఈనాడు విజయనగరం

శుక్రవారం జనవరి 30, 2026

ప్రతిభతోనే ఉజ్వల భవిత

నాలుగు విభాగాల పోటీల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలతో డీఐఈవో ఎస్.తవిటినాయుడు, 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి, ఏజీఎల్ కళాశాల ప్రధానాచార్యుడు రామచంద్రరావు

విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి(డీఐఈవో) ఎస్.తవిటినాయుడు సూచించారు. ప్రతిభ ఉంటేనే ఉజ్వల భవిత సాధ్యమని పేర్కొన్నారు. సామాజిక, వర్తమాన అంశాలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో విజయనగరంలోని ఏజీఎల్ డిగ్రీ కళాశాలలో ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల విద్యార్థులకు గురువారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. డీఐఈవో ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందించి, బహుమతులు అందించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

-మరింత సమాచారం 6వ పేజీలో..

బాల్యవివాహాలు వద్దు

విజయనగరం అర్బన్: బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి అన్నారు. జిల్లాకు మంజూరైన ప్రచార రథాన్ని గురువారం కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. ఐసీడీఎస్ పీడీ విమలారాణి, సీడబ్ల్యూసీ ఛైర్‌పర్సన్ హిమబిందు పాల్గొన్నారు.

అవినీతికి హోంగార్డు

శ్రీనివాసరావు

ఈనాడు, విజయనగరం

అనిశాకు చిక్కిన పోలీసు

పోలీసు శాఖలో హోంగార్డు.. చేసింది చిరుద్యోగం.. అయినా రూ.కోట్లలో సంపాదన. అనిశా అధికారుల అనుమానం, ఆపై అందిన సమాచారంతో లోతుగా ఆరా తీశారు. గురువారం సోదాల్లో రూ.కోట్ల విలువైన అక్రమ ఆస్తులను చూసి విస్తుపోయారు.

గుర్ల మండలంలోని నడుపూరులో పేద కుటుంబానికి చెందిన నెట్టి శ్రీనివాసరావు తొలుత అటవీ శాఖలో ఒప్పంద ఉద్యోగిగా కొంత కాలం పనిచేశారు. 2010లో హోంగార్డుగా ఎంపికయ్యారు. బాగా పనిచేస్తాడని ఏసీబీలో నియమించారు. టైప్ వర్క్‌లో బాగా అనుభవం ఉండడంతో కొనసాగించారు. తెరవెనుక అవినీతికి పాల్పడుతున్న ఇంటిదొంగను మాత్రం గుర్తించలేకపోయారు. ఎక్కడ దాడులు జరిగినా అధికారులు తమ వెంట తీసుకెళ్లేవారు. ఏసీబీ డీఎస్పీగా రమ్య బాధ్యతలు స్వీకరించిన తర్వాత దాడుల ముందస్తు సమాచారం లీక్ చేస్తున్నాడన్న అనుమానంతో అతన్ని జిల్లా పోలీసు కార్యాలయానికి ఆరు నెలల కిందట బదిలీ చేశారు. అయినా అక్కడే పని చేస్తున్నట్లు అధికారులను నమ్మించి, వసూలు చేసేవాడు.

స్థలాలు.. ఇళ్లు.. రాసిచ్చిన తహసీల్దార్లు

ఏసీబీ అంటే అన్ని శాఖల అధికారులకూ వణుకే. దీన్ని ఆసరాగా విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లోని పలు మండలాల తహసీల్దార్లతో ఏసీబీ ఉద్యోగిగా పరిచయాలు పెంచుకున్నాడు. మీపై ఫిర్యాదులు వచ్చాయని, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా చేశానని చెప్పేవాడు. ఆ భయంతో కొత్తవలస, విజయనగరం, పెందుర్తి, పరవాడ సహా పలు మండలాల్లో గతంలో పనిచేసిన తహసీల్దార్లు హోంగార్డు సూచించిన వారి పేరిట ఇళ్ల స్థలాలు రాసిచ్చేశారు. మరికొందరు పేదలకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న పక్కా ఇళ్లు ఇచ్చేశారు. ఇలా 13 చోట్ల స్థలాలు రాయించినట్లు తెలిసింది. గుంకలాం లేఅవుట్‌లోనూ హోంగార్డు సంబంధీకుల పేరిట పక్కా ఇళ్లు తీసుకున్నట్లు తెలిసింది. విజయనగరం, విశాఖల్లో ఏకకాలంలో ఏసీబీ అధికారులు శుక్రవారం దాడులు చేసి, సోదాల్లో అక్రమాస్తులు గుర్తించారు.

'మహారాజా'.. మీ సేవలు బాగు

ఐవీఆర్ఎస్ సర్వేలో రోగుల వెల్లడి

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

సర్వేలో 2,882 మంది..

వివిధ విభాగాల్లో సేవల గురించి తెలుసుకునేందుకు ప్రభుత్వం ఐవీఆర్ఎస్‌ను ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా డిసెంబరు నెలకు సంబంధించి విజయనగరంలోని మహారాజా ఆసుపత్రి విషయంలో 73 శాతం మంది సంతృప్తి చెందారని సంబంధిత అధికారులు తెలిపారు. ఈమేరకు రాష్ట్రస్థాయిలో ఇది రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. మందుల సరఫరా, అందుబాటులో వైద్యులు, పరిసరాల శుభ్రత, ఇతరత్రా అంశాలను పరిగణనలోకి తీసుకుని ర్యాంకులను కేటాయించారు.

గత నెలలో నిర్వహించిన సర్వేలో 2,882 మంది రోగులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇందులో 27 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన వారంతా టాప్ పెర్ఫార్మింగ్ రేటింగ్స్ ఇచ్చారు. అత్యధికంగా రోగుల రద్దీ, సవాళ్లు, పడకల కొరత ఉన్నా మెరుగైన సేవలు అందిస్తున్నట్లు సూపరింటెండెంట్ పద్మజ పేర్కొన్నారు. పారిశుద్ధ్యం విషయంలో 37.05 శాతం మంది నుంచి ప్రతికూల స్పందన రావడంపై ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

విశ్లేషణ ఇలా..

ప్రశ్నలు	అవును	కాదు
వైద్యులు ఉంటున్నారా	77.17	22.83
మందులు ఉచితంగా ఇచ్చారా	75.38	24.68
ఎవరైనా డబ్బులు అడిగారా..	23.54	76.46
పరిశుభ్రత బాగుందా	62.95	37.05

ఆధారాల సేకరణకు క్రైమ్ స్పాట్స్ వాహనాలు

పరికరాలను పరిశీలిస్తున్న ఎస్పీ దామోదర్ తదితరులు

అయ్యన్నపేట: ఘటనా స్థలాల్లో ఆధారాల సేకరణకు మూడు ప్రత్యేక క్రైమ్ స్పాట్స్ వాహనాలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎస్పీ దామోదర్ తెలిపారు. గురువారం నగరంలోని పోలీసు కార్యాలయం వద్ద వాటిని ప్రారంభించారు. నేర స్థలంలో సాంకేతిక పద్ధతిలో పూర్తిస్థాయిలో వివరాలను తెలుసుకునేందుకు క్లూస్ బృందానికి ఇవి ఉపయోగపడతాయని చెప్పారు. విజయనగరం, బొబ్బిలి, చీపురుపల్లి డివిజన్లకు కేటాయిస్తామన్నారు. ఇప్పటికే శిక్షణ పొందిన వారిని వీటికి అనుసంధానంగా నియమించామని వెల్లడించారు. ఏఆర్ డీఎస్పీ కోటిరెడ్డి, ఎస్బీ సీఐ లీలారావు, సీఐ మురళీమోహన్, ఎస్సై శారద పాల్గొన్నారు.

పారాది.. జోరందుకుంది వారధి

స్లాబు వేసేందుకు సిద్ధం చేస్తున్నారిలా..

న్యూస్‌టుడే– బొబ్బిలి

వేగావతి నదిపై పారాది వంతెన పనులు చురుగ్గా సాగుతున్నాయి. స్తంభాల నిర్మాణంతో పాటు మూడు స్లాబులు పూర్తయ్యాయి. అయిదు స్లాబులు వేయాల్సి ఉంది. మే నాటికి పూర్తిచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంతవరకు రూ.7 కోట్ల విలువైన పనులు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

70 శాతం పూర్తి..: గతేడాది అక్టోబరులో పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికి 70 శాతం పూర్తయ్యాయన్నారు. కీలకమైన బేస్మెంట్, పిల్లర్ల కాంక్రీటు పనులు పూర్తిచేశారు. వంతెన నిర్మాణానికి రూ.13.40 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. రూ.3 కోట్ల మేర బిల్లులను ప్రభుత్వం చెల్లించింది.

గడువులోగా పూర్తిచేస్తాం..: వంతెన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేస్తాం. స్లాబుల పనులు జరుగుతున్నాయి. అనంతరం అప్రోచ్ రోడ్డు నిర్మిస్తాం.
- అప్పలరాజు, ఏఈ, ర.భ.శాఖ, బొబ్బిలి సెక్షన్

SRI YASHVI E.M. SCHOOL

100 Ft. Ring Road, Near Saibaba Temple, Bhagavan Nagar, VIZIANAGARAM.
Cell: 63027 46455 / 63027 46456

An excellence in academics, we value passionate educators who inspire excellence and shape futures. We invite dedicated Teachers to join our team.

We're Hiring... Walk-in-Interview

JANUARY and FEBRUARY 31st | 1st
9.00 AM -1.00 PM

S.No.	Post	Subjects	Salary in Rs.
1.	Faculty for School IIT (6th to 10th)	Maths, Physics, Chemistry	1,00,000 to 1,50,000
2.	High School Teachers	To Teach all Subjects	35,000 to 75,000
3.	Primary School Teachers	To Teach All Subjects	18,000 to 30,000
4.	P.E.T's	D.P.Ed/ B.P.Ed/ M.P.Ed.,	15000 to 25,000

Note: 01.02.2026 నుంచి 6th Class Foundation Classes ప్రారంభించబడును. రావలసిన వారు Officeలో సంప్రదించగలరు.

ఇది రియల్ దందా..!

న్యూస్‌టుడే– గుర్ల, గరివిడి

సాగునీటి కాలువపై నిర్మాణం

భూముల ధరలకు రెక్కలు రావడంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. ప్రధానంగా స్థిరాస్తి వ్యాపారులు మరింత దారుణాలకు దిగుతున్నారు. పొలాలకు నీరందించే పంట కాలువలను కూడా వదలడం లేదు. గుర్ల మండలం గరిడ, గుజ్జింగవలస గ్రామాల మధ్య కొత్తగా ఓ రియల్ ఎస్టేట్ లేఅవుట్ వేస్తున్నారు. నీటి పారుదల శాఖ అధికారుల నుంచి అనుమతుల్లేకుండా రహదారి కోసం సాగునీటి కాలువపై వంతెన నిర్మించారు.

గరిడ గ్రామానికి వెళ్లే రహదారి పక్క నుంచి సాగునీటి కాలువ ఉంటుంది. వర్షాల సమయంలో పైనుంచి వచ్చే వరద నీరంతా ఈ కాలువ గుండా ప్రవహించి గుజ్జింగవలస చవక చెరువులోకి చేరుతుంది. అది నిండాక పరగడ చెరువులోకి వెళ్తుంది. ఈ రెండింటికీ ఈ నీరే ఆధారం. వీటి కింద సుమారు 240 ఎకరాల ఆయకట్టు సాగవుతోంది.

రియల్‌ఎస్టేట్ వెంచర్‌కు రోడ్డు కోసం కాలువపై అనధికారికంగా నిర్మించిన వంతెన

నీటి ప్రవాహానికి అడ్డంకి..: ప్రస్తుతం గరిడకు వెళ్లే రహదారి పక్కన కాలువను ఆనుకుని ఉన్న వ్యవసాయ భూములను కొనుగోలు చేసి రియల్‌ఎస్టేట్ వెంచర్ ఏర్పాటుకు పనులు చేస్తున్నారు. ప్రధాన రహదారి నుంచి లేఅవుట్‌లోకి వెళ్లేందుకు అనుబంధ రహదారి నిర్మాణం కోసం మధ్యలో కాలువ ఉండడంతో దానిపై వంతెన నిర్మించారు. కాలువను కుదించి నిర్మాణం చేపట్టడంతో వరద నీరు పారని పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు. విషయాన్ని నీటిపారుదల శాఖ ఏఈ సంతోష్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా.. వంతెన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిర్మాణాన్ని తొలగిస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉరుసు ఉత్సవం

ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న దర్బార్ ప్రతినిధులు

మయూరి కూడలి, న్యూస్‌టుడే: విజయనగరం బాబామెట్టలోని హజరత్ ఖాదర్ బాబా దర్గా 67వ ఉరుసు ఉత్సవాలు గురువారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. చీమలపాడు సూఫీ పీఠాధిపతి మహమ్మద్ ఖ్వాజా మొహియుద్దీన్, విజయనగరం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ డా.మహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ తదితరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హజరత్ దర్బార్ నుంచి దర్గా వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

మాట్లాడుతున్న డీఐఈవో తవిటినాయుడు

పోటీలకు హాజరైన విద్యార్థులు

ప్రతిభ పోటీలతో విజ్ఞానం మెరుగు

'ఈనాడు-ఈటీవీ' జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీల్లో వక్తలు

విజయనగరం విద్యావిభాగం, బాబామెట్ట, న్యూస్‌టుడే: ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల విద్యార్థులకు గురువారం నగరంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలకు పార్వతీపురం, సాలూరు, గజపతినగరం, విజయనగరం, రాజాం, పాలకొండ, బొబ్బిలి కేంద్రాల్లోని 16 కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా తలపడ్డారు. ముఖ్యఅతిథి డీఐఈవో తవిటినాయుడు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విజ్ఞానం పెరుగుతుందన్నారు. చాలామంది 'ఈనాడు' దినపత్రికలు చదివి విజేతలయ్యారని చెప్పారు. వసుంధర, యువ తదితర పేజీలు ఎంతో మందిని చైతన్యం చేస్తున్నాయని పేర్కొన్నారు. చిత్రలేఖనంతో సృజనాత్మకత.. ఉపన్యాసాల ద్వారా భయాన్ని పోగొట్టుకోవడం.. క్విజ్‌లో పోటీ పడితే సామాజిక అంశాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు.

ప్రోత్సాహం అవసరం..

తల్లిదండ్రులు పిల్లల ఇష్టాఇష్టాలను తెలుసుకుని, వారికి నచ్చిన రంగంలో రాణించేలా చూడాలని ఏజీఎల్ కళాశాల ప్రధానాచార్యుడు జి.రామచంద్రరావు కోరారు. వారి ఆసక్తికి అనుగుణంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. 'ఈనాడు' పత్రిక ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా వార్తలను అందిస్తోందని చెప్పారు. 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి మాట్లాడుతూ నాలుగు నెలలుగా విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. వారిలో దాగున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. న్యాయనిర్ణేతలుగా సి. హెచ్. చంద్రశేఖర్, ఐ. చినసత్యనారాయణ, కె. కృష్ణకుమారి వ్యవహరించారు.

జిల్లాస్థాయి విజేతలు వీరే..

- **వ్యాసరచన:** ఎం. జ్యోష్న(ప్రథమ సంవత్సరం- రాజాం ప్రభుత్వ జూనియర్ కళాశాల), ఎ. మధురిమ(ప్రథమ సంవత్సరం- ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజయనగరం), ఎం. అనూరాధ(ఇంటర్ ద్వితీయ- ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాలూరు)
- **చిత్రలేఖనం:** ఎస్. హాసిని(ఇంటర్ ద్వితీయ- శ్రీసత్యసాయి), జి. వి. వి. వర్మ(ప్రథమ సంవత్సరం- విజయనగరం ప్రభుత్వ), కె. అక్షర లహరి(ద్వితీయ ఇంటర్, సాలూరు ప్రభుత్వ)
- **ఉపన్యాసం:** ఎం. డిసెంబరి(ద్వితీయ ఇంటర్- సాలూరు ప్రభుత్వ), పి. స్రవంతి(ప్రథమ ఇంటర్- ఆర్. కె. కళాశాల), సి. హెచ్. మోజేష్(ప్రథమ ఇంటర్, విజయనగరం ప్రభుత్వ)
- **క్విజ్:** ఎం. వైకుంఠరావు(ద్వితీయ ఇంటర్, వేద గాయత్రి జూనియర్ కళాశాల, రాజాం), పి. ప్రవళ్లిక(ఇంటర్ ప్రథమ- సాలూరు ప్రభుత్వ కళాశాల), కె. సురేష్(ప్రథమ ఇంటర్- రాజాం వేద గాయత్రి జూనియర్ కళాశాల).

నైపుణ్యాల పెంపు..

'ఈనాడు' దినపత్రిక విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెడుతోంది. పది, ఇంటర్ వారికి పూర్తిస్థాయిలో సమాచారం ఇచ్చి, నైపుణ్యాలను ఎలా పెంచుకోవాలో తెలియజేస్తోంది. ఈ సదస్సు ద్వారా నైపుణ్యాల ఆవశ్యకత పెంపొందించుకునే విధానంపై అవగాహన వచ్చింది. – ఎం.డిసెంబరి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాలూరు

భవితకు దిశ..

వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలతో మన ప్రతిభ వెలుగులోకి వస్తుంది. భవిష్యత్తుకు అదే దిశను నిర్దేశిస్తుంది. నైపుణ్యాలు పెంచుకుంటూ ముందుకెళ్లాలని వక్తలు సూచించారు. ఇక్కడ వరకు రావడం ఆనందంగా ఉంది. – యోగిత, ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజయనగరం

పోటీతత్వం పెరిగింది..

కళాశాల స్థాయి పోటీల నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి వరకు వచ్చాం. బహుమతి రాకపోయినా పోటీతత్వంతో ఎలా ముందుకెళ్లాలో తెలిసింది. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు 'ఈనాడు'కు ధన్యవాదాలు.

– సాయి కౌశిక్, ఆర్.కె.కళాశాల, విజయనగరం

ఆ భయం పోయింది..

చిన్నప్పటి నుంచి నాకు వేదికపై మాట్లాడాలంటే భయంగా ఉండేది. ఈ పోటీల కారణంగా అది తొలగిపోయింది. తొలిసారిగా వేదికపై మాట్లాడడం ఎంతో ఆనందంగా అనిపిస్తోంది.

– రేష్మ, ప్రతిభా జూనియర్ కళాశాల గజపతినగరం

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్స్‌లు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై. సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై. వి. ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం. వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

నేటి నుంచి అవగాహన సదస్సులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లాలో శుక్రవారం నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఇ.మురళీ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. 'వివక్షతను అంతం చేయడం- గౌరవాన్ని కాపాడడం' అనే నినాదంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. గ్రామాలు, పట్టణాల్లో తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. డీఎంహెచ్‌వో జీవనరాణి పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	270	280

మాట్లాడుతున్న ధనిక్ భారత్ విద్యాసంస్థల డైరెక్టర్ బాలలత

లక్ష్య సాధనకు కృషి, పట్టుదల అవసరం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జీవితంలో ప్రతిఒక్కరూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, కృషి, పట్టుదల ఉంటే వాటిని సులువుగా చేరుకోవచ్చని ధనిక్ భారత్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎం.బాలలత అన్నారు. విజయనగరం కొత్తాగ్రహారంలోని ఇన్‌స్పైరో పాఠశాలలో సివిల్స్, ఐఐటీ-జేఈఈ, నీట్‌పై 9, 10 తరగతి విద్యార్థులకు గురువారం నిర్వహించిన ఉచిత కెరీర్ కౌన్సెలింగ్ సదస్సులో మాట్లాడారు. సమాజంలో గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. భిన్నంగా ఆలోచిస్తే విజయాలు దక్కుతాయని చెప్పారు. విద్యాసంస్థల డైరెక్టర్ విక్రమ్ సురేంద్రబాబు, విశాఖపట్నం ఇన్‌ఛార్జి పెండేల మస్తాన్‌రావు, పాఠశాల కరస్పాండెంట్ కె.రవి తదితరులు పాల్గొన్నారు.

120 మందికి కృత్రిమ అవయవాల పంపిణీ

కొత్తవలస, న్యూస్‌టుడే: మంగళపాలెం శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విర్చో ఫౌండేషన్ ఆర్థిక సహాయం రూ.12 లక్షలతో 120 మంది దివ్యాంగులకు గురువారం కృత్రిమ అవయవాలు, ఉపకరణాలు పంపిణీ చేశారు. సీఎస్ఆర్ హెడ్ టి.ప్రవీణ, వసంత విహార్ గృహ సముదాయాల ఎండీ వల్లూరి జయప్రకాష్‌బాబు లబ్ధిదారులకు వీటిని అందజేశారు. 70 మంది అంధులకు ట్రస్ట్ తరపున పింఛన్లు, వృద్ధులకు బియ్యం పంపిణీ చేశారు. ట్రస్ట్ ఛైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో విర్చో సీఎస్ఆర్ హెడ్ ప్రవీణ, ట్రస్ట్ ఛైర్మన్ జగదీష్ కుమార్

రూ.1.85 కోట్లతో జిల్లాలోని 12 ఆలయాల పునర్నిర్మాణం

కొత్తవలస, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ నిధులు రూ.1.85 కోట్లతో జిల్లాలోని 12 ఆలయాల పునర్నిర్మాణానికి పరిపాలన ఆమోదం తెలుపుతూ దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి గురువారం వెల్లడించారు. వీటితోపాటు భజన మందిరాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. టైప్-ఏ కింద రూ.10 లక్షలు మంజూరయ్యాయని దీనికోసం అయిదు సెంట్లు భూమి చూపించాలని, టైప్-బీ కింద రూ.15 లక్షలకు 8 సెంట్లు భూమి కావాలని, టైప్-సీ కింద రూ.20 లక్షల చొప్పున కేటాయించారని, దీనికి పది సెంట్లు స్థలం అవసరమని చెప్పారు. ఈ మేరకు టీటీడీ పాలకమండలికి, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

MSME సబ్సిడీలో ఎలాంటి రిస్కులేని పర్మినెంట్ ఫ్రాంఛైజీ బిజినెస్ మీసొంతం. ఈరోజే ప్రారంభం డైలీ ఫుల్‌సపోర్టు. 20yrs, W.W.I- H.Y.D 9908743603

REAL ESTATE

100 చ.గజాల భూమి – ఫ్రూట్ ప్రాఫిట్ షేరింగ్‌తో 80 నెలల పాటు ప్రతి నెల ఆదాయం సంపాదించండి. వివరాలకు కాల్ చేయండి: 6304674818

TO LET

COMMERCIAL

VZM అయ్యకోనేరుగట్టు గాయత్రి హాస్పిటల్ ప్రక్కన 30000 Sft హాస్పిటల్, స్కూల్, కాలేజ్, షాపింగ్‌మాల్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 7416816888.

JOBS

Software Job Training in Vizianagaram Q: any Degree / BE / B.Tech / MCA / MSC / MBA any Year passout Cont: 7075909913.

భోగాపురం Airport దగ్గర ఆనందపురములో VMRDA లేఅవుట్‌లో మార్కెటింగ్ చేయుటకు, మార్కెట్ సిబ్బంది కావలెను. కమీషన్+ఇన్సెంటివ్స్+Foreign Trip కస్టమర్ Visit Car ఫ్రీ Ct:9440123604

అల్ఫా కంప్యూటర్ ఎడ్యుకేషన్ విజయనగరం నందు పనిచేయుటకు 1) కంప్యూటర్ ఫ్యాకల్టీ 2) అకౌంటెంట్ 3) టెలికాలర్స్ కావలెను. ✆ 9397031917.

ఫార్మ కంపెనీలో మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ, కాంట్రాక్టర్ల వద్ద ఎనీ క్వాలిఫికేషన్ సూపర్‌వైజర్స్, సిస్టమ్‌ఆపరేటర్స్, సెక్యూరిటీహెల్పర్స్. 8341177761, 8019647888.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రీసర్వేలో తప్పులు సరిచేయండి: కలెక్టర్

బొబ్బిలి, న్యూస్‌టుడే: రీసర్వేలో తప్పులు సరిచేసి, రైతులకు భరోసా కల్పించాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి అన్నారు. గురువారం బొబ్బిలిలో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివరాలు శతశాతం సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకున్నాక పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రణకు పంపాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా తొలి, మలివిడతల్లో 499 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, 423 గ్రామాల్లో 2.03 లక్షల ఎకరాలకు పాసు పుస్తకాల పంపిణీ చేసిన క్రమంలో పెద్ద ఎత్తున తప్పులు దొర్లాయన్నారు. అనంతరం జరిగిన రీసర్వేలో కూడా తప్పులు రావడం ఆశ్చర్యంగా ఉందని వాపోయారు. 8,105 పాసు పుస్తకాలకు గాను 3,896 పుస్తకాలు సరిదిద్దాల్సి ఉందన్నారు. వచ్చేనెల 10 లోగా సరిదిద్ది పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతినెలా 2 నుంచి 9వ తేదీ వరకు విడతలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని పాసుపుస్తకాల పంపిణీ పూర్తిచేయాలన్నారు. జాయింట్ ఎల్‌పీఎంలను సరిదిద్దాలన్నారు. తొలుత డ్రాఫ్ట్ ప్రకటన ఇచ్చాక అభిప్రాయాలను తీసుకుని, తుది రికార్డులు రూపొందించాలని జేసీ సేదుమాధవన్ అన్నారు. తప్పులు సరిదిద్దే అవకాశాన్ని ప్రభుత్వం తహసీల్దార్లు, ఆర్డీవోలకు అప్పగించిందని చెప్పారు. ఆర్డీవో రామ్మోహనరావు, సర్వే శాఖ ఏడీ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

వైభవం.. రాములోరి కల్యాణం

ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రామతీర్థం దేవస్థానంలో సీతారాముల తిరుకల్యాణోత్సవం గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులంతా తిలకించి పులకించిపోయారు. రామనామస్మరణ, వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య నిర్వహించారు. ఉదయం 8 గంటలకు పారాయణ, వేదపఠనం, సాయంత్రం విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం నిర్వహించారు. సాయంత్రం సీతారామ లక్ష్మణుల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. గరుడ వాహనంపై శ్రీరాముడు, హంసపై సీతమ్మ, అశ్వంపై లక్ష్మణుడిని ఊరేగించారు. వీటిని రామతీర్థం, జగ్గరాజుపేట, గొర్లిపేట గ్రామస్థులు మోయడం ఆనవాయితీ. అనంతరం ఉత్సవమూర్తులను బంగారు ఆభరణాలు, పట్టు వస్త్రాలు, పూలమాలలతో అలంకరించారు. కల్యాణానికి ఆడపెళ్లి వారిగా పూసపాటిరేగకు చెందిన ఏకుల కుటుంబీకులు, మగపెళ్లి వారిగా పూసపాటి వంశీయులు హాజరయ్యారు. ముత్యాల తలంబ్రాలు, తాళి కట్టే క్రతువు సందడిగా సాగింది. ఈవో వై. శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

స్వామివారి కల్యాణానికి సీతమ్మవారి తాళిబొట్టును చూపిస్తున్న అర్చకులు

ఎనిమిదేళ్ల క్రితం అదృశ్యమైన యువకుడి గుర్తింపు

తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

తల్లిదండ్రులతో పైడిరాజు, వివరాలు వెల్లడిస్తున్న సీఐ శంకరరావు

గుర్ల, న్యూస్‌టుడే: పెళ్లి ఇష్టం లేక ఇంటి నుంచి వెళ్లిపోయిన యువకుడు 8 ఏళ్ల తర్వాత తల్లిదండ్రుల చెంతకు చేరాడు. పోలీసులు సాంకేతిక సాయంతో గుర్తించి, తల్లిదండ్రులకు అప్పగించారు. దీనికి సంబంధించిన వివరాలను చీపురుపల్లి సీఐ శంకరరావు గురువారం గుర్ల పోలీస్‌స్టేషన్‌లో వెల్లడించారు. గుర్ల మండలం చింతలపేట గ్రామానికి చెందిన పి.రమణ కుమారుడు పైడిరాజుకు 2018లో వివాహం నిశ్చయించారు. పెళ్లి ఇష్టం లేని యువకుడు విశాఖలో ఉన్న బంధువులకు పెళ్లికి పిలుస్తానని చెప్పి అక్కడ నుంచి హైదరాబాద్ వెళ్లిపోయాడు. తల్లిదండ్రులు అప్పట్లోనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొద్ది రోజులు వెతికినా ఫలితం లేకపోయింది. ఇటీవల ఎస్పీ దామోదర్ సమీక్షలో ఈ కేసును గుర్తించారు. ఆయన ఆదేశాలతో సిబ్బంది దర్యాప్తు ముమ్మరం చేశారు. యువకుడి పాత చిత్రాలతో సాంకేతికత వినియోగించి పైడిరాజు జోగులాంబ గద్వాల్ జిల్లా దగ్గర హైజాలో టీస్టాల్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నట్లు గుర్తించారు. కొత్త చిత్రాలు తల్లిదండ్రులకు చూపించగా.. వారు నిర్ధారించారు. ఈ కేసులో ఐటీ అనుభవం ఉన్న కానిస్టేబుళ్లు మురళీ, సురేష్ సంయుక్తంగా కష్టపడి పైడిరాజును తీసుకొచ్చారని, తల్లిదండ్రులకు అప్పగించామని సీఐ తెలిపారు.

'మహమ్మారి' ముంచేస్తోంది

కలకలం రేపుతున్న కుష్ఠు నేటి నుంచి అవగాహన కార్యక్రమాలు

న్యూస్‌టుడే- రాజాం

కుష్ఠు వ్యాధి కలకలం రేపుతోంది. దేశంలో అత్యధిక కేసులు ఉన్న జాబితాలో విజయనగరం జిల్లా ఉండడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజల్లో అవగాహన, చైతన్యం లేకపోవడం ప్రధాన కారణంగా భావించి 'వివక్షతను అంతం చేయడం- గౌరవాన్ని కాపాడడం' అనే నినాదంతో ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు 15 రోజుల పాటు జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అపోహలు, భయాలు, సామాజిక ఇబ్బందులతో చాలామంది లక్షణాలున్నా.. బయటకు పొక్కనీయక పోవడం వ్యాప్తికి మరో కారణం. వ్యాధిని ముందుగా గుర్తిస్తే అంగవైకల్యం బారిన పడకుండా చూడవచ్చు. గోడపత్రికలు, కరపత్రాల ద్వారా వైద్య సిబ్బంది ప్రచారం చేపడతారు. సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పిస్తారు.

నాలుగేళ్ల వివరాలు	
సంవత్సరం	కేసులు
2021-22	235
2022-23	317
2023-24	372
2025-26	248

అనుమానిత లక్షణాల్లో కొన్ని

● మందమైన మెరిసే జిడ్డుగల చర్మం ● చెవులు, వీపు, మెడపై నొప్పిలేని బొడిపెలు ● చేతి, కాలి వేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం ● తెలియకుండానే చేతులు, కాళ్లలో బొబ్బలు రావడం ● కాళ్లకు చెప్పులు జారిపోతుండడం ● కనురెప్పలు మూతపడకపోవడం ● చర్మంపై స్పర్శలేని మచ్చలు ● చేతుల నుంచి వస్తువులు జారిపోవడం ● చల్లని, వేడి వస్తువులను గుర్తించకపోవడం ● అరచేతులు, అరి కాళ్లలో స్పర్శ కోల్పోవడం ● కనురెప్పలు, కనుబొమ్మలు వెంట్రుకలు రాలిపోవడం ● కాళ్లు, చేతుల తిమ్మిర్లు ● ముక్కుదిబ్బడ, ముక్కులోనుంచి రక్తం కారడం

ఈ పీహెచ్‌సీల్లో కొత్త కేసులు

గడిచిన మూడేళ్లలో ఎక్కువ కేసులు నమోదవుతున్న పీహెచ్‌సీలను వైద్యారోగ్య శాఖ గుర్తించింది. రాకోడు (విజయనగరం), వంగర, బొండపల్లి.జి (గరివిడి), మరుపల్లి (గజపతినగరం), బూరాడ (రేగిడి), చల్లపేట (మెంటాడ), పక్కి (బొబ్బిలి), గుర్ల, వాడాడ (బాడంగి) జాబితాలో ఉన్నాయి. అవగాహనా రాహిత్యం కుష్ఠు విస్తరణకు కారణమవుతోందని కుష్ఠు వ్యాధి నియంత్రణ అధికారిణి డా.రాణి తెలిపారు. 6- 12 నెలలు చికిత్స తీసుకుని మందులు వాడితే నయమవుతుంది. అవగాహన చేపడతాం.

– డా.రాణి, కుష్ఠువ్యాధి నియంత్రణ విభాగం పర్యవేక్షణ అధికారిణి

అభా యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర అదనపు డీఎంఈ వెంకటేశ్వరరావుతో సూపరింటెండెంట్ పద్మజ తదితరులు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభా యాప్ ద్వారా రోగులకు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని వైద్యారోగ్యశాఖ రాష్ట్ర అదనపు డీఎంఈ(అకడమిక్) వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన కార్యశాలలో మాట్లాడారు. రోగ నిర్ధారణ, ప్రయోగ శాల పరీక్షలు, డిశ్చార్జి తదితర అంశాలను పొందుపర్చాలని సూచించారు. యాప్ వినియోగం, లాగిన్, నివేదికలు, డ్యాష్‌బోర్డులు, ఓపీ, ఐపీ, ఐసీయూ, విభాగాల నమోదు గురించి చెప్పారు. ఎన్ఐసీ డైరెక్టర్(ఐటీ) కె.శ్యామలరావు, నోడల్ అధికారిణి అనురాధ, ఆసుపత్రి సూపరింటెండెంట్ అల్లు పద్మజ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సరోజినీ దేవి తదితరులు పాల్గొన్నారు.

జోడెడ్ల జోరు

వేపాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో పరదేశమ్మ, ముత్యాలమ్మ జాతర సందర్భంగా గురువారం ఎడ్ల పరుగు పోటీలను నిర్వహించారు. విజయనగరం, అనకాపల్లి జిల్లాల నుంచి 14 జతల ఎడ్లు పాల్గొన్నాయి. వల్లంపూడి సిద్ధివినాయక ప్రథమ స్థానంలో నిలిచి రూ. 20 వేలు సొంతం చేసుకున్నారు. కేఎల్‌పీ పట్నంకు చెందిన బండారు చరణ్ హర్ష ద్వితీయ (రూ. 15 వేలు), దేవరాపల్లి నివాసి జై వీరాంజనేయ తృతీయ (రూ. 10 వేలు) స్థానంలో నిలిచారు.

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

కూరగాయుల ధరలు

రాజాం రైతుబజారులో గురువారం కూరగాయల ధరలు (కి.లో రూ.లలో) ★ టమాటా: 20 ★ వంకాయలు: 30 ★ దొండ: 40 ★ బీర: 50 ★ బెండ: 50 ★ కాకర: 50 ★ చిక్కుడు: 30 ★ ఆనపకాయ (ఒకటి): 26 ★ అరటి (జత): 20 ★ మునగ: 80 ★ ఉల్లి: 30 ★ బంగాళదుంపలు: 25 ★ అల్లం: 80 ★ వెల్లుల్లి: 120 ★ పచ్చిమిర్చి: 60 ★ క్యాబేజీ: 15/25 ★ క్యారెట్: 40 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

రాజాంలో.. ★ ఎస్వీసీ సీతారామా: **అనగనగా ఒక రాజు** ★ ఎస్వీసీ సీతారామా మినీ: **నారీ నారీ నడుమ మురారి** ★ ఎస్వీసీ అప్సర: **మన శంకరవరప్రసాద్‌గారు**

బొబ్బిలిలో.. ★ లక్ష్మీ: **అనగనగా ఒక రాజు** ★ వాసవి: **భర్త మహాశయులకు విజ్ఞప్తి** ★ టీబీఆర్ స్క్రీన్-1: **మన శంకరవరప్రసాద్ గారు** ★ టీబీఆర్ స్క్రీన్-2: **నారీ నారీ నడుమ మురారి**

లోడు దించాలంటే.. మూడు రోజులా?

బొబ్బిలి మండలం అలజంగి చెరకు తూనిక కేంద్రం వద్ద లోడులతో వాహనాలు బారులుదీరుతున్నాయి. రేగిడి మండలం సంకిలి చక్కెర కర్మాగారానికి ఇక్కడి నుంచి చెరకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి రోజుకు ఒక లారీ మాత్రమే వస్తుండడంతో రైతులకు నిరీక్షణ తప్పడంలేదు. మూడు రోజులుగా ఎదురుచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్మాగారంలో పనులు ఆగడం వల్ల జాప్యం జరిగిందని, సమస్య పునరావృతం కాకుండా చూస్తామని ఫీల్డ్ సహాయకుడు గోవిందరావు అన్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

రైతుల ఈ-కేవైసీ పూర్తిచేయాలి

బొబ్బిలి, న్యూస్‌టుడే: రైతుల ఈ-కేవైసీ త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి సచివాలయాల సిబ్బందికి ఆదేశించారు. గురువారం బొబ్బిలి మండలం మెట్టవలస సచివాలయం, రైతు సేవా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్‌లను ఆకస్మికంగా సందర్శించారు. తొలుత సచివాలయ సిబ్బంది హాజరును పరిశీలించారు. సిబ్బంది ఏ విధుల్లో నిమగ్నమై ఉన్నారో తెలుసుకున్నారు. రీసర్వే, ఈ- కేవైసీ ప్రక్రియల గురించి అడిగారు. ఈ- కేవైసీ సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణపై ఆర్ఎస్‌కే సిబ్బందిని ప్రశ్నించారు. రోగులకు అందించే వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్‌నెస్ కేంద్రంలో మందులు పరిశీలిస్తున్న కలెక్టర్

పనులు జాప్యం చేస్తున్నారని ఆందోళన

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలో ఆర్వోబీ వద్ద జి.అగ్రహారానికి వెళ్లేందుకు నిర్మించనున్న సర్వీసు రోడ్డుకు ఆనుకుని విద్యుత్తు స్తంభాన్ని తొలగించే పనులు జాప్యం చేయడంతో స్థానికులు ఆందోళన చేశారు. గురువారం మధ్యాహ్నం విజయనగరం- పాలకొండ ప్రధాన మార్గంలో ఆర్వోబీ వద్ద వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. అధికారులు స్పందించి ఆ పనులు వెంటనే పూర్తి చేయించాలని డిమాండు చేశారు. ఎస్సై దామోదరరావు చేరుకుని స్థానికులతో మాట్లాడి, రాకపోకలు పునరుద్ధరించారు. సాయంత్రానికి స్తంభం తొలగింపజేశారు.

పల్లె వైద్యానికి తాళం

సర్వేల సాకుతో విధులకు డుమ్మా

సేవలకు ఇబ్బంది

న్యూస్‌టుడే– రాజాం గ్రామీణం, సంతకవిటి, గుర్ల, వంగర, రేగిడి

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు చేరువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా విలేజ్ హెల్త్ క్లినిక్‌లను మంజూరు చేసింది. పీహెచ్‌సీల పర్యవేక్షణలో ఉండేలా సిద్ధం చేశారు. సక్రమంగా సేవలు అందజేయడంలో మాత్రం విఫలమయ్యారు. పర్యవేక్షణ లేక సిబ్బంది కేంద్రాల్లో ఉండడంలేదు. నచ్చినప్పుడు తాళాలు తీస్తున్నారు. సర్వేల పేరు చెప్పి వెళ్లిపోతున్నారు.

ఇవీ పాటించాల్సినవి..

❖ **కేంద్రాల పనివేళలు :** ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు

❖ **ఉండాల్సిన సిబ్బంది:** ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు

❖ **అందిచాల్సిన సేవలు:** హెచ్‌బీ, సుగర్, జ్వరాలకు సంబంధించి రక్తపూతల సేకరణ, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం, గర్భిణులు, బాలింతలు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దీర్ఘకాలిక రోగులకు ఇళ్ల వద్ద వైద్యం చేయడం

▶ సంతకవిటి మండలం తాలాడ హెల్త్ క్లినిక్‌లో ఈనెల 28న ఉదయం 11.20 గంటలకు తాళాలు వేసి ఉంది. రోగులు ఎదురు చూసి వెనుదిరిగారు. గుళ్లసీతారాంపురంలో 10.45 గంటలకు ఏఎన్ఎం, ఆశా కార్యకర్త మాత్రమే ఉన్నారు.

▶ రాజాం మండలం గార్రాజుచీపురుపల్లి, బొద్దాం కేంద్రాలు 28న పూర్తిగా తెరుచుకోలేదు. రోగులు ఇబ్బందులు పడ్డారు.

▶ రేగిడి మండలం సోమరాజుపేట వెల్‌నెస్ కేంద్రం గురువారం పూర్తిగా తాళం వేసి ఉంది. లక్ష్మీపురం ఎంఎల్‌హెచ్‌పీ సుమారు రెండు నెలలుగా విధులకు రావడం లేదు. చాటాయవలస, ఉంగరాడ, దేవుదళ కేంద్రాల్లో పనిచేస్తున్న ముగ్గురు ప్రసూతి సెలవుపై ఉన్నారు. పక్క కేంద్రాల సిబ్బందికి అదనపు బాధ్యతలు అప్పగించినా వారు వచ్చిన దాఖలాలు లేవు.

▶ వంగర మండలం ఎం.సీతారాంపురంలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీ ప్రసూతి సెలవులో ఉన్నారు. మగ్గూరు కేంద్రానికి చెందిన ఎంఎల్‌హెచ్‌పీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. రోజు తప్పించి రోజు వస్తున్నారు. శివ్వాంలో 28న మధ్యాహ్నం 3 గంటల సమయానికి తాళం వేసి వెళ్లిపోయారు. గుర్ల మండలం తాటిపూడి కేంద్రం ఎంఎల్‌హెచ్‌పీ సక్రమంగా విధులకు రావడం లేదు.

రేగిడి: సోమరాజుపేటలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు తాళాలు వేసిన విలేజ్ హెల్త్ క్లినిక్

మండలం	కేంద్రాలు
రాజాం	16
గుర్ల	21
సంతకవిటి	22
వంగర	18
రేగిడి	23

వైద్యం తర్వాతే సర్వేలు..

సిబ్బంది గ్రామాల్లో సర్వేకు వెళ్తున్నారని, అయినప్పటికీ ప్రతి రోజూ తప్పనిసరిగా కేంద్రాలకు వెళ్లాలని బొద్దాం, సంతకవిటి, మండవకురిటి, కోనూరు, బూరాడ, వంగర పీహెచ్‌సీల వైద్యులు సిద్దేశ్వరి, నాగేంద్ర ప్రసాద్, ప్రశాంత్, విష్ణుబాలాజీ, రీనా చౌదరి, సుస్మితా డయానా చెప్పారు. గ్రామాల్లో వైద్య సేవలు అందించిన తర్వాతే సర్వేలకు, సమావేశాలకు హాజరుకావాల్సి ఉందన్నారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, విధులకు సక్రమంగా వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

?: అమరాం వద్ద రహదారిలో చెత్త పేరుకుపోయి, దుర్వాసన వస్తోంది. **- స్థానికులు** ❖ చర్యలు చేపడతాం. **- ఆనందరావు, ఎంపీడీవో** - న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

?: రామభద్రపురం ఎస్సీ కాలనీలో చెత్త పేరుకుపోయింది. **- స్థానికులు** ❖ తొలగింపజేస్తాం. **- సూరిబాబు, ఈవో - రామభద్రపురం**

?: సత్యనారాయణపురం వార్డు పరిధిలోని శ్మశానవాటికకు వెళ్లే రహదారిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. **- స్థానికులు** ❖ తొలగింపజేస్తాం. **- ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

?: నీలావతి న్యూకాలనీకి రోడ్డు లేదు. **- స్థానికులు** ❖ ప్రతిపాదనలు పంపించాం. **- కృష్ణమూర్తి, పీఆర్ ఏఈ** – గంట్యాడ గ్రామీణం

సమస్యలు తీరాయ్..

సంతకవిటి, న్యూస్‌టుడే: గుళ్లసీతారాంపురంలో తాగునీటికి కొత్తగా పైపులైను వేస్తామని ఏఈ సంతోష్‌కుమార్ చెప్పారు. అక్కడి ఇబ్బందిపై వార్త ప్రచురితమవడంతో స్పందించారు. ❖ **రేగిడి:** రేగిడి కూడలి వద్ద స్తంభంపై మొక్కలు అల్లుకున్నాయని వార్త ప్రచురించడంతో తొలగింపజేశారు.

ఉగాది నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం మంజూరు చేసిన గృహ నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయించాలని చీపురుపల్లి డివిజనల్ అభివృద్ధి అధికారి కె.హేమసుందరరావు అధికారులకు సూచించారు. చీపురుపల్లి మండల పరిషత్తు కార్యాలయంలో గృహ నిర్మాణశాఖ అధికారులు, ఇంజినీరింగ్ సహాయకులతో గురువారం సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి, సకాలంలో పూర్తి చేయించాలన్నారు. ❖ **రామభద్రపురం:** ప్రత్యేకాధికారి ప్రశాంత్‌కుమార్ మండల పరిషత్తు కార్యాలయంలో ఇంజినీరింగ్, గృహనిర్మాణ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉగాది సమయానికి పూర్తిచేయాలని కోరారు. ❖ **వంగర:** మండలంలో 89 ఇళ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా.. 19 మాత్రమే పూర్తయ్యాయని మండల ప్రత్యేకాధికారిణి చంద్రకుమారి అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో సమావేశంలో మాట్లాడారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

గరివిడి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు మండల ప్రత్యేకాధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ కె.మురళీకృష్ణ సూచించారు. గరివిడి జడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. వంద రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. ప్రతిభ ఆధారంగా షైనింగ్, రైజింగ్ స్టార్స్‌గా గుర్తించిన విద్యార్థుల వివరాలను తెలుసుకున్నారు. హెచ్ఎం ఎం.నిర్మల ఉన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ మురళీకృష్ణ

కూలకముందే సరిచేయండి

చీపురుపల్లి మండలం పెదనడిపల్లి- గచ్చలవలస రహదారిలో ఓ విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా వాలి ఉంది. ఇక్కడ వ్యవసాయ కనెక్షన్లు ఎక్కువగా ఉన్నాయి. స్తంభం కూలకముందే సరిచేయాలని రైతులు కోరుతున్నారు. సమస్యను ట్రాన్స్‌కో ఏఈ విశ్వేశ్వరరావు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి సరిచేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

తుప్పలు తొలగవు.. ప్రమాదాలు ఆగవు

తెర్లాం అడ్డురోడ్డు నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి వద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది. గతంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి కూనాయవలసకు చెందిన భార్యాభర్తలు మృతి చెందారు. నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం వల్లనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుప్పలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్అండ్‌బీ ఏఈ రాజు తెలిపారు. – న్యూస్‌టుడే, తెర్లాం

వంతెన వణికిస్తోంది..!

గంట్యాడ మండలంలోని గింజేరు మీదుగా పెదమజ్జిపాలెం వెళ్లే రహదారి వంతెన ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. గోడలు శిథిలావస్థలో ఉన్నాయి. మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశముందని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని గంట్యాడ పీఆర్ ఏఈ కృష్ణమూర్తి తెలిపారు. – న్యూస్‌టుడే, పెదమజ్జిపాలెం (గంట్యాడ గ్రామీణం)

గొర్రెలకు మశూచి నివారణ టీకాలు

గుర్ల, న్యూస్‌టుడే: పశుగ్రాస పెంపకంతో అధిక పాల దిగుబడి పొందొచ్చని పశుసంవర్ధక శాఖ జేడీ కె.మురళీకృష్ణ అన్నారు. ఆనందపురంలో గురువారం నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని సందర్శించారు. గొర్రెలకు మశూచి రాకుండా టీకాలు వేస్తున్నామని, పాడిరైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టీకాలను వినియోగించుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ ఏడీ రమణాచలం, పశువైద్యాధికారి శ్రీలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పర్వదినం.. పరవశించిన భక్తజనం

సంతకవిటి: వేంకటేశ్వరస్వామి కల్యాణంలో భక్తులు

భీష్మఏకాదశి సందర్భంగా గురువారం ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. బొబ్బిలిలో రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని శేష వాహనంపై ఊరేగించారు. ❖ సంతకవిటి మండలం సిరిపురంలో సిరికల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అలివేలు మంగమ్మ, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ❖ రేగిడి మండలం తాటిపాడులో బాల అన్నమ్మకు భీష్మఏకాదశి సందర్భంగా బోనాలు సమర్పించారు. ❖ రామభద్రపురం మండలం కొండకెంగువలో దేవునిబాబు యాత్ర ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బేబినాయన దర్శించుకున్నారు. – న్యూస్‌టుడే బృందం

బొబ్బిలి: శేషవాహనంపై వేణుగోపాలుడు

తాగునీటి సరఫరాకు అంతరాయం నేడు

రాజాం: పట్టణంలో శుక్రవారం తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనుందని పురపాలిక కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు గురువారం తెలిపారు. రేగిడి విద్యుత్తు ఉపకేంద్రంలో నిర్వహణ పనుల కారణంగా విద్యుత్తు సరఫరా ఉండదని, దీంతో నాగావళి నది నుంచి పంపింగ్ నిలిచిపోతుందన్నారు. బొబ్బిలి రోడ్డు, సారథి ట్యాంకుల పరిధిలోని ప్రాంతాలకు తాగునీటి సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

అత్యవసరమా.. ఆందోళన వద్దు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి పరిసర మండలాల ప్రజలూ.. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నారా.. రక్తం అత్యవసరమా.. అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చీపురుపల్లి కేంద్రంగా పనిచేస్తున్న పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఉచితంగా సేవలు అందిస్తున్నారు. ఫోన్ చేస్తే చాలు మీకు కావాల్సిన గ్రూపు రక్తం, కావాల్సిన ప్రాంతంలో ఉచితంగా అందజేస్తారు.

ప్రసవాలు, పలురకాల శస్త్రచికిత్సలు, ప్రమాదాల్లో గాయపడిన వారికి, రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు.. ఎవరికైనా అందిస్తారు. యువత ముందుకొచ్చి, లైవ్ రక్తం కావాల్సినవారి వద్దకు వెళ్లి ఇస్తారు. ఇప్పటివరకు మొత్తంగా సుమారు 10 వేల యూనిట్ల వరకు అందజేశారు.

ఇలా సంప్రదించండి..

కావాల్సినవారు షేర్ అండ్ సేవ్ సంస్థ ప్రతినిధులు కోరాడ వేణు (98669 33193), సురేష్ (72879 59597) ❖ మానవీయత సంస్థ వ్యవస్థాపకుడు బీవీ గోవిందరాజులు (89192 64993) నంబర్లలో సంప్రదించాలి. అవకాశముంటే మీరుండే ఆసుపత్రికే వస్తారు. లేకుంటే సమీపంలో ఉండే వారితో మాట్లాడి రక్తం యూనిట్లు ఇప్పించేలా సహకారం అందిస్తారు.

ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు

రేగిడి: కౌమార దశలో ఆరోగ్యంపై విద్యార్థులు అశ్రద్ధ చూపొద్దని మంగళగిరి ఎయిమ్స్ వైద్యుడు సాహిద్ అన్నారు. ఉంగరాడ మెట్ట గురుకులంలో భీమ్ ప్రాజెక్టులో భాగంగా గురువారం అవగాహన కల్పించారు. పౌష్టికాహారం ప్రాధాన్యత, కౌమారదశలో వచ్చే వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. జిల్లా సాంఘిక సంక్షేమ వైద్యాధికారి రాంప్రసాద్ సాహు, ప్రిన్సిపల్ రఘురాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా రీసర్వే చేయాలి

సంతకవిటి: భూముల రీసర్వే తప్పులు లేకుండా చేయాలని తహసీల్దారు బి.సుదర్శనరావు అన్నారు. కొండగూడేం సచివాలయాన్ని గురువారం సందర్శించారు. సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయసహాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్మిక చట్టాలపై అవగాహన

దత్తిరాజేరు: కోమటిపల్లి రైల్వేస్టేషన్ సమీపంలోని గూడ్స్ షెడ్‌లో పనిచేస్తున్న కార్మికులకు పెదమానాపురం ఎస్సై జయంతి గురువారం అవగాహన కల్పించారు. కార్మికుల సంక్షేమానికి ఉన్న చట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గుర్తింపు పొందిన సంఘాల్లోనే చేరాలన్నారు.

2న ఎల్లమ్మ పండగ

గంట్యాడ గ్రామీణం: బుడతనాపల్లి గ్రామంలో సోమవారం జరగనున్న ఎల్లమ్మతల్లి వార్షిక పండగకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. భీష్మఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

వంగర: మండల ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నికను గురువారం అరసాడలో నిర్వహించారు. అధ్యక్షుడిగా లావేటి గోవిందరావు, ప్రధాన కార్యదర్శిగా బి.అచ్యుతరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీకాకుళం జిల్లా ఏపీటీఎఫ్ మాజీ అధ్యక్షుడు మజ్జి మదన్‌మోహన్ పాల్గొన్నారు.

కూలి పెంచాలని నిరసన

రాజాం: రవాణా కళాసీలకు ఇచ్చే కూలిని పెంచాలని కార్మిక నాయకుడు రామ్మూర్తినాయుడు డిమాండు చేశారు. గురువారం రాజాంలో కళాసీల సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ప్రతి రెండేళ్లకోసారి రేట్లు పెంపుదల అమలు చేయాల్సి ఉండగా, పెంచకుండా యాజమాన్యాలు కాలయాపన చేస్తున్నాయన్నారు.

అప్రమత్తతతో తెగుళ్ల నివారణ

తెర్లాం: మంచు అధికంగా కురుస్తుండటం వల్ల మామిడి పూత, పిందెలపై ప్రభావం పడుతుందని, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని రామభద్రపురం ఉద్యానశాఖాధికారి మోహన్‌కృష్ణ అన్నారు. గురువారం సింగిరెడ్డివలస, సీతారాంపురం గ్రామాల్లోని తోటలను పరిశీలించారు.

రాయితీలను వినియోగించుకోవాలి

వంగర, న్యూస్‌టుడే: వాయిదా మీరిన రుణాలు వెంటనే నవీకరించుకుని, ప్రభుత్వం అందించే రాయితీలను పొందాలని శ్రీకాకుళం డీసీసీబీ ఛైర్మన్ శివ్వాల సూర్యనారాయణ అన్నారు. గురువారం వంగరం మండలం శివ్వాం పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో రైతులతో సమావేశం నిర్వహించారు. శివ్వాం పీఏసీఎస్‌లో రూ.9.60 కోట్లు రుణాలను రైతులు పొందారని, రూ.2 కోట్లు మాత్రమే నవీకరించారన్నారు. రూ.7 కోట్లు పైగా ఇంకా రెన్యువల్ చేసుకోవాల్సి ఉందన్నారు. విజయనగరం తెదేపా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బొత్స వాసుదేవరావునాయుడు, శ్రీకాకుళం డీసీసీబీ డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్, రాజాం డీసీసీబీ బ్యాంకు మేనేజర్ మాధవీలత, పీఏసీఎస్ అధ్యక్షుడు బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీకాకుళం డీసీసీబీ ఛైర్మన్ సూర్యనారాయణ

శుద్ధజల యంత్రం.. దిష్టిబొమ్మ చందం

తీవ్ర అవస్థలు పడుతున్న చిన్నారులు

న్యూస్‌టుడే– గజపతినగరం

అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు శుద్ధ జలం అందించేందుకు ప్రభుత్వం గతంలో శుద్ధజల యూనిట్లు అందజేసింది. కొన్ని కేంద్రాల్లో వాటిని వినియోగించకుండా మూలన పడేశారు. కొన్నిచోట్ల చిన్నారులకు అందనంత ఎత్తులో అమర్చారు. మరికొన్ని చోట్ల మరమ్మతులకు గురయ్యాయి. దీంతో ఎప్పటిలాగే బోరుబావి, కుళాయి నీటినే చిన్నారులు, బాలింతలు తాగేందుకు అందుబాటులో ఉంచుతున్నారు.

మూలకు చేరిన పరికరాలు..

గజపతినగరం ప్రాజెక్టు పరిధిలోని గజపతినగరం, దత్తిరాజేరు, మెంటాడ మండలాల్లో 213 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. 66 కేంద్రాలకు సొంత భవనాలు ఉండగా.. మిగతావి ఇతర ప్రభుత్వ భవనాలు, అద్దె గదుల్లో నిర్వహిస్తున్నారు. రూ.10 వేలు విలువైన యంత్రాలను ఒక్కో కేంద్రానికి అందించారు. చాలాచోట్ల శుద్ధజల పరికరాలు వాడకపోగా.. మరికొన్ని కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యంతో మూలకు చేరాయి. దీని కారణంగా సుమారు రూ.20 లక్షలు వృథాగా మారాయి. ప్రాజెక్టు పరిధిలో 1,650 మంది చిన్నారులు ఉన్నారు. గర్భిణులు, బాలింతలు మరో 3,500 మంది ఉన్నారు. వీరికి శుద్ధ జలం అందడంలేదు.

కాలంరాజుపేట అంగన్‌వాడీలో గోడకు అమర్చి వదిలేసిన యంత్రం

చర్యలు తీసుకుంటాం.

ప్రాజెక్టు పరిధిలో ఏఏ మండలాల్లోని కేంద్రాల్లో పరికరాలు పనిచేయడంలేదో పరిశీలిస్తాం. బాగు చేయించి, వినియోగంలోకి తీసుకొస్తాం. పరికరాలు ఉపయోగించని కేంద్రాల్లో సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం. చిన్నారులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూస్తాం. – రాజేశ్వరి, సీడీపీవో, గజపతినగరం

తెదేపా ఆధ్వర్యంలో ధర్మరక్షణ యాత్ర

గుర్ల, న్యూస్‌టుడే: గుర్లలో తెదేపా ఆధ్వర్యంలో గురువారం ధర్మరక్షణ యాత్ర చేపట్టారు. అనంతరం వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శుద్ధి చేశారు. గత ప్రభుత్వ హయాంలో హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ.. తిరుమల లడ్డూను అపవిత్రం చేశారని, వారి పాపాలు కడిగేందుకు నేడు శుద్ధి కార్యక్రమం చేపట్టామని, తెదేపా రాష్ట్ర కార్యదర్శి రామ్‌మల్లిక్‌నాయుడు అన్నారు. తెదేపా నేతలు టి.కిరణ్‌కుమార్, వి.సన్యాసినాయుడు, మహేశ్వరరావు, పి.అప్పలనాయుడు, శివప్రసాద్, సూర్యనారాయణ పాల్గొన్నారు. కరపత్రాలు ఆవిష్కరించారు.

కరపత్రులు ఆవిష్కరిస్తున్న రామ్‌మల్లిక్‌నాయుడు, తదితరులు

ఆరోగ్యవంతమైన కుటుంబాలే లక్ష్యం

గజపతినగరం, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన కుటుంబాలే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలు పనిచేయాలని డీఆర్‌డీఏ ఏపీడీలు సావిత్రి, రత్నాకర్ అన్నారు. గజపతినగరం మండల సమాఖ్యలో గురువారం విజన్ బిల్డింగ్‌పై శిక్షణ నిర్వహించారు. ప్రసవాలు, రక్తహీనత, మరుగుదొడ్ల వంటి వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటా కిచెన్ గార్డెన్‌లు ఉండేలా చూడాలన్నారు. డీపీఎంలు చిరంజీవి, లక్ష్మీనాయుడు, రవికుమార్, రాజ్‌కుమార్, సీతారామయ్య, ఏపీఎంలు హేమలత, అరుణ పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన మహిళలు

'ఆధిపత్యం కోసమే దాడులు'

బొబ్బిలి, న్యూస్‌టుడే: ప్రపంచ ఆర్థిక ఆధిపత్యం కోసమే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ లాటిన్ అమెరికా దేశాలపై దాడులు చేస్తున్నారని యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు విజయగౌరి అన్నారు. గురువారం బొబ్బిలిలోని పింఛనర్ల కార్యాలయంలో గురజాడ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో 'వెనుజువెలా దేశ పరిణామాలు- ట్రంప్ సామ్రాజ్యవాదం'పై సదస్సు నిర్వహించారు. నాయకులు పువ్వల ధనుంజయ్, ఎ.శ్రీనివాసరావు, పి.సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సీఐగా నారాయణరావు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణ సీఐగా నారాయణరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు గ్రామీణ సీఐగా బాధ్యతలు నిర్వర్తించగా, పట్టణానికి బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు వచ్చాయి.

ద్వితీయ వర్ధంతి

నిరంతరం మా శ్రేయస్సుకై కృషిచేసి మా ఉన్నతికి కారకులైన మీరు మా నుండి వీడి దైవసన్నిధికి చేరినందులకు చింతిస్తూ... అమ్మా మీ పవిత్ర ఆత్మకు శాంతికలగాలని సదా ఆ భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ శ్రీమతి అల్లు సింహాచలం గారు
సాయినగర్, బొబ్బిలి
మరణం: 30-01-2024

కుమారులు - కోడళ్లు - మనుమలు/మనుమరాండ్రు
అల్లు నాగప్రసాద్ - ప్రసూన్న - హిమనీష్
అల్లు మురళీకృష్ణ - కవిత - పూర్వి, మోక్ష
అల్లు వేణుగోపాలరావు - ఉమ - ఉజ్వల్‌నాయుడు, లిఖిత్‌సాయి
మరియు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు

8వ వర్ధంతి

జననం 16.05.1976
మరణం 30.01.2018

ప్రజాసేవే పరమావధిగా, ప్రజలే దేవుళ్లుగా సత్యసాయి సేవకు, కుటుంబానికి అనునిత్యం సేవలు చేస్తూ... తెంటు వారి ఆణిముత్యంగా వెలుగొంది అందరి హృదయాలలో సుస్థిరమైన స్థానం సంపాదించిన మీరు మా నుండి దూరమై నేటికి 8 సంవత్సరాలు గడిచినను మీతో గడిచిన మధుర క్షణాలు ఎప్పటికీ మరువలేము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీమతి తెంటు భారతి గారు
ఎమ్.పి.టి.సి., కోడూరు - 1, బాడంగి మండలం

భర్త: తెంటు సత్యంనాయుడు M.Sc, B.Ed., H.M, MPUP School, ఇట్లామామిడిపల్లి
శ్రీమతి హైమవతి M.Sc, (Horti)

బావ గారు
తెంటు నారాయణరావు, మాజీ సర్పంచ్
తెంటు విజయభాస్కరరావు, టీచర్

కుమారులు:
Dr. తెంటు సాయిదత్, M.S. (Ortho)
Dr. తెంటు సాయిరోహిత్, MBBS

తెంటు మధుసూదనరావు MPP, ప్రతినిధి బాడంగి మండలం
తెంటు సింహాచలం నాయుడు కోడూరు
మరిపి సునీతాశ్రీనివాసరావు Ex. సర్పంచ్, కోడూరు
మరిపి శంకరరావు మండల YSRCP నాయకులు, బాడంగి

అక్క - బావ
గుల్ల సునీత - జగన్మోహనరావు, టీచర్
గంజి వెంకటేష్, గంజి సతీష్, Rtd. Army
మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

విజయనగరం

● విజయనగరం ● నెల్లిమర్ల ● ఎస్.కోట

భీష్మ ఏకాదశి పూజలు

అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

జామి, న్యూస్‌టుడే: జామి మండలంలోని పలు దేవాలయాల్లో భీష్మ ఏకాదశి పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. కుమరాం లక్ష్మీనరసింహ ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. శివాలయం, పుష్పగిరి వేణుగోపాలస్వామి, భీమసింగి కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లోనూ పూజలు జరిగాయి. భక్తులు తరలివచ్చారు.

వైభవంగా తీర్థ మహోత్సవం


రాములోరికి పూజలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: లక్కవరపుకోట మండలంలోని గంగుబూడి నందికొండపై అభయ సీతారామాంజనేయ తీర్థ మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. వేదపండితుడు సతీష్‌శర్మ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు, సామూహిక అభిషేకాలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

తెరపై ఈనాడు

★ ఎన్సీఎస్: భర్త మహాశయులకు విజ్ఞప్తి ★ శ్రీకృష్ణ: అనగనగా ఒక రాజు ★ ఆదిత్య: నారీ నారీ నడుమ మురారి ★ లీలామహల్: మన శంకరవరప్రసాద్‌గారు ★ రంజనీ స్క్రీన్- 1: మన శంకరవరప్రసాద్‌గారు ★ శివరంజనీ స్క్రీన్-2: నారీ నారీ నడుమ మురారీ, ఓం శాంతి శాంతి శాంతిహీ ★ హిమగిరి: మన శంకరవరప్రసాద్‌గారు ★ సప్తగిరి: ఓం శాంతి శాంతి శాంతిహీ – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

ఈ రోజు లేదు.. రేపొస్తే ఇస్తాం

యూరియా కోసం రైతన్నల పాట్లు

– న్యూస్‌టుడే, శృంగవరపుకోట

ఎస్.కోటలోని ఓ ఎరువుల దుకాణం వద్ద గుమిగూడిన రైతులు

శృంగవరపుకోట నియోజకవర్గంలో రబీ సీజన్ ప్రారంభంలోనే యూరియా కొరత రైతులను వేధిస్తోంది. ముఖ్యంగా జామి, ఎస్.కోట మండలాల్లో అత్యధికంగా కూరగాయలు, అరటి, ఆయిల్‌పామ్, పశుగ్రాసం సాగవుతున్నాయి. సాగుకు సరిపడా ఎరువు దొరక్కపోవడంతో దిగుబడిపై ప్రభావం చూపుతోందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో ఉన్న వ్యవసాయ సహాయకులు చీటీ రాసి ఇస్తేనే డీలర్లు బస్తా ఇస్తున్నారని, ఒకరికి ఒకటి మాత్రమే అందుతోందని చెబుతున్నారు. ఈక్రమంలో ఎక్కువ ఎకరాలున్న వారికి సరిపోవడం లేదని వాపోతున్నారు.

నిల్వలు నిల్..

చేసేది లేక మండల కేంద్రంలోని ప్రైవేటు ఎరువుల దుకాణాలు ఆశ్రయిస్తున్నారు. అక్కడా పడిగాపులు తప్పడం లేదు. స్టాకు లేదని, ఒక్కోసారి సర్వర్ పని చేయడం లేదని, ఈరోజు పేర్లు రాసుకున్నాం రేపు వస్తే ఇస్తామని పంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా ఎప్పుడొస్తుందోనని రోజూ దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. జామిలో గత మంగళవారం సరఫరా చేసినా డిమాండుకు సరిపడా లేదని పలువురు తెలిపారు. కొత్తవలస సబ్ డివిజన్ పరిధిలోని ఎస్.కోట, కొత్తవలస, వేపాడ మండలాల్లో నిల్వలు నిండుకొన్నాయి. ఇప్పటివరకు జామిలో 243.385 టన్నులు, కొత్తవలసలో- 81.077, ఎల్.కోట- 73.08, ఎస్.కోటలో 140.072 టన్నులు సరఫరా చేశామని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

537 టన్నుల సరఫరా..

ఇప్పటి వరకు అయిదు మండలాల్లో 537 టన్నుల యూరియాను సరఫరా చేశాం. అవసరం మేరకు తెప్పిస్తున్నాం. ఉద్యాన అధికారులు ఇచ్చిన డిమాండు మేరకు ఇండెంటు పెడుతున్నాం. వ్యవసాయ సహాయకులు సాగు పరిశీలించి అవసరం మేరకు బస్తాలు సిఫార్సు చేయాలి.
– భానులత, ఏడీఏ, కొత్తవలస సబ్ డివిజన్

మాకు ఆరెకరాల పొలం ఉంది. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నాం. వ్యవసాయ సహాయకులు రెండు బస్తాలకు మాత్రమే చీటీ రాసిచ్చారు. అవి సరిపోవడం లేదు. డీలర్ల వద్దకు వెళితే లేదని చెబుతున్నారు. – శ్రీనివాస రాజు, రైతు, గౌరీపురం, ఎస్.కోట మండలం

అయిదు మండలాల్లో సాగు ఇలా..(హెక్టార్లలో)

వరి	మొక్కజొన్న	రాగి	కంది	పెసలు	మినుములు	చెరకు	వేరుశనగ	నువ్వులు
49	298	17	14	1911	4308	5	126	2

సమస్యలు విన్నాం.. పరిష్కరిస్తాం

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

డెంకాడ, న్యూస్‌టుడే

చరవాణిలో మండల వాసులతో మాట్లాడుతున్న ఎంపీడీవో వై.భవానీ

డెంకాడ మండలంలోని అన్ని పంచాయతీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎంపీడీవో వై.భవానీ తెలిపారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్‌ఇన్' కార్యక్రమంలో పాల్గొని మండల వాసుల సమస్యలను విన్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

? సమస్య: గునుపూరు రాజవీధి, రామకోవెల వద్ద కుళాయి ట్యాపులు లీకవుతున్నాయి. తాగునీటి పైపులైన్లు మురుగు కాలువల్లో ఉన్నాయి. - రమేష్, స్థానికుడు
★ఎంపీడీవో: పంచాయతీ కార్యదర్శి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈతో మాట్లాడి కుళాయిలు లీకులు లేకుండా సరిచేస్తాం. కాలువల్లో ఉన్న పైపులైన్లు మార్చడానికి చర్యలు తీసుకుంటాం.

? ఆకులపేట ఎస్సీకాలనీలో డ్రైన్లు సక్రమంగా లేకపోవడంతో మురుగు పేరుకుపోతోంది. - అప్పారావు, స్థానికుడు
★ పరిశీలించి, కాలువల్లో వ్యర్థాలను తొలగిస్తాం. ఆ పరిస్థితి లేకుండా చూస్తాం.

? గునుపూరుపేట ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఉన్న లేఅవుట్‌లో వీధి దీపాలు లేవు. - ఎం.మహేశ్, స్థానికుడు
★ వెంటనే దీపాలు వేస్తాం.

? గునుపూరుపేట సత్యనగర్ లేఅవుట్‌లో వీధి దీపాలు లేవు. - సూర్యనారాయణరాజు, స్థానికుడు
★ సిబ్బందితో మాట్లాడి, వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం.

? కృష్ణాపురం సమీపంలో ఉన్న జగనన్న లేఅవుట్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి - బి.దుర్గాప్రసాద్, కృష్ణాపురం
★ నిధుల లభ్యత మేరకు రోడ్లు, కాలువలు నిర్మిస్తాం. అక్కడి కార్యదర్శితో మాట్లాడి వీధిదీపాలు బిగిస్తాం.

? బొడ్డవలసలోని అయినాడ కూడలి వద్ద ఆర్అండ్‌బీ రహదారి పక్కన కల్వర్టుపై పలకలు లేకపోవడంతో మురుగు నిల్వ ఉంటోంది. - సత్యనారాయణ, బొడ్డవలస ★ కార్యదర్శి, ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి కల్వర్టుపై పలకలు వేయించి సమస్యను పరిష్కరిస్తాం.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విజయనగరం పట్టణం, డెంకాడ: నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రదీప్‌నగర్, వి.టి.అగ్రహారం, బీసీ కాలనీ, మహిళా ప్రాంగణం ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ త్రినాథరావు తెలిపారు. ★ ఉదయం 7 నుంచి సాయంత్రం 4 వరకు డెంకాడ మండలం జొన్నాడ, గెద్దవానిగుడ్డి, దువ్వుపేట, మన్యాలపేట, ఆకులపేట, డి.తాళ్లవలస గ్రామాలకు సరఫరా ఉండదని ఏఈ అప్పలస్వామి తెలిపారు.

వ్యర్థాలన్నీ రోడ్డు పక్కనే

గొలగాం నుంచి మోపాడ వైపు వెళ్లే రహదారి పక్కన చెత్త పేరుకుపోయి అధ్వానంగా తయారైంది. గ్రామంలో సేకరించిన వ్యర్థాలను ఇక్కడ పడేస్తుండటంతో డంపింగ్‌యార్డును తలపిస్తోంది. దీంతో ఇటువైపు నుంచి రాకపోకలు సాగించే వారు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. కార్మికులు ఎప్పటికప్పుడు తొలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఉప ఎంపీడీవో శ్రీనివాసరావును వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి చెత్త నిల్వలు తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, డెంకాడ

మౌలిక సదుపాయాలు కరవు

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని శివారు కాలనీల్లో సమస్యలు వేధిస్తున్నాయి. పక్కా రోడ్లు, కాలువలు లేకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. తోటపాలెం వైఎస్సార్ కాలనీ ఏర్పడి సుమారు 18 ఏళ్లు గడుస్తున్నప్పటికీ అక్కడ రహదారి సదుపాయం లేదు. దీంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదని వాపోతున్నారు. నిధుల లభ్యత మేరకు ప్రాధాన్యతాక్రమంలో పనులు చేస్తామని నగర పాలక సంస్థ కమిషనరు కె.అప్పలరాజు తెలిపారు.
– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ఇష్టారాజ్యంగా తవ్వకాలు

వేపాడ మండలంలోని కొండగంగుబూడి పంచాయతీలో స్థిరాస్తి వ్యాపారులు ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ, డి.పట్టా భూముల్లో జేసీబీలతో అక్రమ తవ్వకాలు జరిపి ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. విజయరామసాగర్‌ను ఆనుకొని ఉన్న అక్రమ లేఅవుట్లలో రోడ్లు వేసేందుకు ఈ మట్టిని వినియోగిస్తున్నారు. ఈ విషయంపై గ్రామ రెవెన్యూ అధికారి అప్పారావు వద్ద ప్రస్తావించగా మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. పరిశీలించి తహసీల్దారు రాములమ్మకు నివేదిక అందజేస్తామన్నారు. – న్యూస్‌టుడే, వేపాడ

అమ్మో ఈఎస్‌ఐ ఆసుపత్రి

కార్మికులకు సేవలందిస్తున్న జిల్లా కేంద్రంలోని ఈఎస్‌ఐ ఆసుపత్రి శిథిలావస్థకు చేరింది. గదులు, ల్యాబ్ బీటలు వారాయి. పైకప్పు పెచ్చులూడడంతో ఊచలు కనిపిస్తున్నాయి. ఇక్కడ రోజుకు 70 వరకు ఓపీ నమోదవుతోంది. వర్షాల సమయంలో నీరు లీకై.. గదుల్లో చేరుతోంది. రోగులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

ఇంకా మట్టిదారులే దిక్కు

జామి మండలం లక్ష్మీపురం నుంచి వీరభద్రపేట వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. ఎల్.కోటకు, రైతులు పొలాలకు, కల్లాలకు ఇదే మార్గం. మట్టి దారి కావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పండించిన పంట తీసుకొచ్చేందుకు అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. దీనిపై పీఆర్ డీఈ స్వామినాయుడు వద్ద ప్రస్తావించగా రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని, నిధులొస్తే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, జామి

ట్రాక్టరు తొట్టెల దొంగ అరెస్టు

ఎస్.కోట, న్యూస్‌టుడే: ట్రాక్టరు తొట్టెలు, నీళ్ల ట్యాంకర్లను ఎత్తుకెళుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ నారాయణమూర్తి తెలిపారు. ఈనెల 23న రేవళ్లపాలెం కూడలిలో ట్రాక్టరు తొట్టె, ఓ ట్యాంకరు చోరీకి గురైనట్లు సీతారాంపురం గ్రామానికి చెందిన ఎస్.కన్నారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గింజేరు గ్రామానికి చెందిన ఎర్రినాయుడు దొంగతనం చేసినట్లు గుర్తించి ఎస్సై చంద్రశేఖర్ అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై గతంలో 7 కేసులున్నాయి. తొట్టెలు, ట్యాంకరు స్వాధీనం చేసుకుని, రిమాండుకు తరలించామని సీఐ తెలిపారు.

2 నుంచి ఆధార్ శిబిరం

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలసలో తపాలా శాఖ ఉప కార్యాలయంలో ఫిబ్రవరి 2 నుంచి 11వ తేదీ వరకు ఆధార్ క్యాంపు నిర్వహించనున్నట్లు సబ్ పోస్టుమాస్టర్ కె.వి.ఆచారి గురువారం తెలిపారు. రోజూ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, సద్వినియోగం చేసుకోవాలన్నారు.

న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి కృష్ణప్రసాద్

మయూరి కూడలి, న్యూస్‌టుడే: దేశ భద్రత కోసం కృషి చేస్తున్న సైనికుల సేవలు వెలకట్టలేమని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, న్యాయమూర్తి ఎ.కృష్ణప్రసాద్ అన్నారు. విజయనగరంలోని సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులకు గురువారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రత్యేకంగా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక ప్యానల్ న్యాయవాది, పారా లీగల్ వాలంటీర్లు అందుబాటులో ఉంటారని చెప్పారు. సంక్షేమాధికారి కేవీఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విజయనగరం పట్టణం: విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో రోజూ తప్పనిసరిగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కమిషనర్ కె.అప్పలరాజు అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. ★ 2002 నాటి ఓటర్ల జాబితాను గతేడాది వివరాలతో సరిపోల్చే ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు. తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు.

ప్రాధాన్యతాంశంగా సమగ్ర కుటుంబ సర్వే

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

నగరంలో సర్వే చేస్తున్న కార్యదర్శులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా సమగ్ర కుటుంబ సర్వే చేపడుతోంది. నగర పాలక సంస్థ పరిధిలో 31.20 శాతం ప్రక్రియ పూర్తయింది. గతనెల 23న ప్రారంభం కాగా.. వచ్చేనెల 10 వరకు గడువుంది. నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యదర్శులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. దీని వల్ల ఆయా కుటుంబ వివరాలు, స్థితిగతులు, విద్య, ఉపాధి, జీవన ప్రమాణాలు తెలుస్తాయి. వాటి ఆధారంగా లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతాయి.

తప్పుల సవరణ..

అయిదేళ్ల క్రితం వాలంటీర్ల ద్వారా సచివాలయాల వారీగా హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ జరిగింది. ఈ తర్వాత సవరణ ఆప్షన్ ఇవ్వలేదు. దీంతో వలస వెళ్లిన వారి వివరాలు పాత సచివాలయాల పరిధిలోనే ఉండిపోయాయి. ఈక్రమంలో ఇబ్బందులు ఏర్పడేవి. కొత్త సర్వే ప్రకారం.. కుటుంబంలో నలుగురు ఉంటే ఒక్కొక్కరి నుంచి 24 రకాల వివరాలు అంటే 96 ప్రశ్నలు అడుగుతారు. తర్వాత ఉమ్మడిగా 20 ప్రశ్నలు వేస్తారు. రోజూ ఉదయం 6 నుంచి 10 గంటల వరకు, పని వేళలు ముగిసిన తర్వాత ఈ ప్రక్రియ సాగుతోందని కమిషనర్ అప్పలరాజు తెలిపారు. పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు.

నగరపాలికలో పరిస్థితి ఇదీ..

జనాభా	: 3.04 లక్షలు
మొత్తం కుటుంబాలు	: 80,565
సర్వే పూర్తి	: 25,266
క్లస్టర్లు	: 1247
సచివాలయాలు	: 61
పాల్గొంటున్న కార్యదర్శులు	: 428

వ్యాకులమాత యాత్రకు ఏర్పాట్లు

కొత్తవలస: కొండడాబాలు వ్యాకులమాత పుణ్యక్షేత్రంలో ఫిబ్రవరి 1న జరగనున్న యాత్రకు సంబంధించి ఏర్పాట్లపై గురువారం సమావేశం నిర్వహించారు. విచారణకర్త గురుశ్రీ గొంగాడ రాజు, కమిటీ సభ్యులు, ఆర్టీసీ ప్రతినిధులతో సీఐ సీహెచ్.షణ్ముఖరావు చర్చించారు. వాహనదారులు తుమ్మికాపల్లి ఆర్వోబీ మీదుగా వచ్చి జాతీయ రహదారిలో పార్కింగ్ చేసుకోవాలని,, తిరుగు ప్రయాణంలో వీరభద్రపురం వంతెన పక్కనుంచి వెళ్లాలన్నారు.

రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

గోకులాల బకాయిల చెల్లింపు

ఎల్.కోట, న్యూస్‌టుడే: పశువుల రక్షణకు ప్రభుత్వం గోకులాల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. 2018-19లో నియోజకవర్గంలో గోకులాలు నిర్మించిన 61 మంది రైతులకు రూ.11,29,064 విలువైన చెక్కులను గురువారం ఎల్.కోటలో పంపిణీ చేశారు. ఎంపీడీవో ఎస్.అప్పారావు, ఏఎంసీ ఛైర్మన్ మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, ఏపీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న భీశెట్టి బాబ్జీ తదితరులు

క్యాన్సర్ ఆసుపత్రిని మంజూరు చేయాలి

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రలో రోజురోజుకూ క్యాన్సర్ రోగులు పెరుగుతున్నారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నగరంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. శ్రీకాకుళం, పార్వతీపురం, విజయనగరం జిల్లాల వ్యాధిగ్రస్తులు విశాఖ వెళ్తున్నారని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నగరంలో ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే కష్టాలు తీరుతాయన్నారు. వచ్చేనెల 4న నిరసన దీక్ష చేపడతామని చెప్పారు.

పీఏసీఎస్ ఛైర్మన్, డైరెక్టర్లను అభినందిస్తున్న బంగార్రాజు, రవిశేఖర్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నెల్లిమర్ల: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, మాజీ ఎమ్మెల్సీ రఘువర్మ అన్నారు. గురువారం కొండవెలగాడలో తుమ్మలపేట పీఏసీఎస్ ఛైర్మన్‌గా దంతులూరి అజయ్‌బాబు, డైరెక్టర్లుగా పి.గోవిందరావు, ఎల్.శ్రీను ప్రమాణ స్వీకారం చేశారు. నారాయణస్వామి నాయుడు, సువ్వాడ రవిశేఖర్, ఐవీపీ.రాజు తదితరులు పాల్గొన్నారు. ★ పీఏసీఎస్ డైరెక్టర్ గోవిందరావును జనసేన నాయకులు కొండగుంపాంలో సత్కరించారు.

30 మందికి ఉపకార వేతనాలు

విద్యావిభాగం: సీతం ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం బొత్స గురునాయుడు, మజ్జి రామారావు మెమోరియల్ సంస్థ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు అందించారు. చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 30 మంది విద్యార్థులకు రూ.5 లక్షలు ఇచ్చినట్లు మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి

నెల్లిమర్ల: వైకాపా బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ పెనుమత్స, మాజీ ఎమ్మెల్యే అప్పలనాయుడు అన్నారు. పలు గ్రామాల కమిటీలను ఏర్పాటు చేశారు.

పసుపు కొమ్ముల సమర్పణ

కొత్తవలస: దేవాడ-ముసిరాం సమీపంలోని కనక దుర్గమ్మ దేవాలయంలో కోటి పసుపుకొమ్ముల నోము జరగనుంది. ఇందులో భాగంగా పలువురు భక్తులు గురువారం పెద్దఎత్తున అందజేసినట్లు ఆలయ ధర్మకర్త, దుర్గాదేవి ఉపాసకులు వెంకటరమణ చెప్పారు.

సంక్షిప్త సమాచారం

సంయుక్త కలెక్టర్‌కు వినతి

విజయనగరం అర్బన్: చాలా వరకు భూములను కోల్పోయామని, ప్రాజెక్టుల కోసం మళ్లీ ఇచ్చే పరిస్థితి లేదని భోగాపురం, నందిగాం, ముంజేరుకు చెందిన రైతులు తెల్పి చెప్పారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని జేసీ సేదుమాధవన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

సభ్యత్వ పత్రాల అందజేత

బాబామెట్ట: సోషలిస్టు పార్టీలో ఎక్కువ మందిని చేర్పించి బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.లావణ్యకుమార్ పేర్కొన్నారు. జడ్పీ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. పలువురికి పార్టీ సభ్యత్వ పత్రాలను అందించారు.

సమస్యలు పరిష్కరించాలి

కొత్తవలస, న్యూస్‌టుడే: హరిత రాయబారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిటూ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో బి.నాగేంద్రప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. సకాలంలో వేతనాలు చెల్లించక ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు.

హామీల అమలుకు డిమాండు

అయ్యన్నపేట: గతంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.పైడిరాజు డిమాండు చేశారు. వచ్చేనెల 12న నిర్వహించబోయే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నట్లు ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి, ఏసీడీపీవో సత్యవతికి గురువారం నోటీసులు అందించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కొత్తవలస: నోబుల్ టీచర్స్ అసోసియేషన్ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద నాయుడు తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా అప్పారావు, అధ్యక్షుడిగా నాయుడుబాబు, ప్రధాన కార్యదర్శిగా సత్యప్రసాదు తదితరులు ఎన్నికయ్యారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

శృంగవరపుకోట: పట్టణంలోని మండల ప్రాథమిక పాఠశాల- 2లో మధ్యాహ్న భోజనం కార్మికుల నియామకానికి సంబంధించి వివాదం జరిగింది. ఇరు వర్గాల వారు దూషించుకోగా.. న్యూసెన్సు కేసు నమోదు చేశామని సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు.

విద్యార్థులను పనికి పంపొద్దు

లక్కవరపుకోట: విద్యార్థులను పనికి పంపవద్దని కొట్యాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడు అన్నారు. గురువారం అవగాహన కల్పించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నెల్లిమర్ల: కొండగుంపాంలో జిల్లాస్థాయి కుస్తీ పోటీలు జరిగాయి. 150 మంది పాల్గొనగా, ప్రతిభ చూపిన 48 మందిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. వచ్చే నెల 5 నుంచి చిత్తూరు జిల్లాలో జరగనున్న పోటీల్లో పాల్గొంటారని జిల్లా కుస్తీ అసోసియేషన్ కార్యదర్శి పతివాడ లక్ష్మణరావు తెలిపారు.

వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి

విజయనగరంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న రవాణాశాఖ ఉప కమిషనర్ మణికుమార్, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు దుర్గాప్రసాద్, మురళీకృష్ణ తదితరులు

విజయనగరం మయూరి కూడలి, అయ్యన్నపేట, అర్బన్, న్యూస్‌టుడే: వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రవాణాశాఖ ఉప కమిషనర్ డి.మణికుమార్ హెచ్చరించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం విజయనగరం ఆర్టీవో కార్యాలయం ఆవరణలో చోదకులకు వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రతి ఆరు నెలలకోసారి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు దుర్గాప్రసాద్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ★ ఆర్టీసీ ఉద్యోగులు నగరంలో ర్యాలీ చేపట్టారు. డీపీటీవో వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ★ జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయంలో జరిగిన సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవిశంకర ప్రసాద్, సహాయ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్ విద్యార్థులకు సూచనలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ-ధర్మదాయ శాఖ

టెండర్ - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం. 1/2025

విజయనగరం జిల్లా, జామి మండలం, జామి గ్రామంలో గల శ్రీ యల్లారమ్మ అమ్మవారి దేవస్థానమునకు భక్తులచే సమర్పింపబడు కొబ్బరికాయలలో సగభాగం తీసుకొనెడి హక్కు(లైసెన్స్)కు గాను టెండర్-కమ్-బహిరంగ వేలం పాటను తేది. 11-02-2026 మధ్యాహ్నం 03:00 గంటల నుండి సదరు ఆలయ ప్రాంగణంలో టెండర్-కమ్-బహిరంగ వేలం పాటను నిర్ణయించడమైనది. కావున ఆసక్తి గల వ్యక్తులు టెండర్-కమ్-బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చును.

వ.నెం.	పాట వివరం	ప్రథమ ధరావత్తు రూ॥	పాట కాలం
1.	శ్రీ అమ్మవారికి భక్తులచే సమర్పింపబడు కొబ్బరికాయలలో సగభాగం తీసుకొనెడి హక్కు (లైసెన్స్)	రూ. 50,000/-లు	పండుగ మూడు రోజులు మరియు మరుసటి వారం 3 రోజులు మాత్రమే

** షరతులు వర్తిస్తాయి
సం/- కార్యనిర్వాహణాధికారి, శ్రీ యల్లారమ్మ అమ్మవారి దేవస్థానం, జామి గ్రామం, సెల్: 7729046978

(c) eenadu

ముంచుతున్న మంచు!

రబీ వరిలో పెరుగుదల లోపం


వాసవీ పెనుగొండ ప్రాంతంలో చేలను కమ్మేసిన పొగమంచు

వాసవీ పెనుగొండ, నరసాపురం గ్రామీణ, మార్టేరు, న్యూస్‌టుడే: కాలువల ద్వారా సకాలంలో నీరు విడుదల చేసినా.. ఎరువులు సమృద్ధిగా ఉన్నా.. ప్రతికూల వాతావరణం రబీ వరి చేలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దాదాపు అన్ని ప్రాంతాల్లో నాట్లు పూర్తికాగా చలి, పొగ మంచు తీవ్రతతో పైరు పెరుగుదల ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందున్నారు. సాధారణంగా రబీ సీజన్లో సూర్యరశ్మి, సమాన ఉష్ణోగ్రతలు ఉండటంతో వరి దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయి. ఈ ఏడాది మాత్రం ఎరువులు వేసినా పైరు ఏపుగా పెరగకుండా గిడసమారడంతో దిగుబడులపై ప్రభావం ఉంటుందని రైతులు చెబుతున్నారు.

జింకు లోపంతో.. చలి తీవ్రత, ఖరీఫ్ పంటకు సంబంధించిన దుబ్బుల మోళ్లు భూమిలో కలవక పోవడంతో జింకు ధాతువు సమస్య ఉత్పన్నమైంది. దీంతో ఎరువులు వేసినా మొక్కలు ఎదగకుండా ఆకులపై తుప్పుమచ్చలు వస్తున్నాయి. దీనిని నిర్లక్ష్యం చేస్తే దిగుబడి తగ్గిపోతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తగిన సస్యరక్షణ చర్యలతో ఈ సమస్యను అధిగమించవచ్చని పేర్కొంటున్నారు.

ఎరువుల యాజమాన్యంలో మార్పులు

చలి, పొగ మంచు ప్రభావంతో మొక్కలు భూమిలో పోషకాలను పూర్తిస్థాయిలో గ్రహించలేవు. ఈ నేపథ్యంలో ఎరువుల యాజమాన్యంలో మార్పులు చేయాలి. మూడు విడతల్లో వేసే ఎరువులను నాలుగు విడతల్లో వేయాలి. సల్ఫర్ ఎరువులు వాడకూడదు. ప్రత్యామ్నాయంగా 16:16:16, 10.26.26, 14.35.14 ఎరువులు వేయాలి. **- జడ్ వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయాధికారి**

- **జిల్లాలో వరి సాగు విస్తీర్ణం: 89 వేల హెక్టార్లు**
- **ఇప్పటి వరకు నాట్లు పడిన విస్తీర్ణం: 82,600 హెక్టార్లు**

మావుళ్లమ్మ హుండీ ఆదాయం రూ.59 లక్షలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయంలో హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 26 రోజులకుగాను నగదు రూ. 59,25,412, బంగారం 45 గ్రాములు, వెండి 210 గ్రాములు, విదేశీ నోట్లు వచ్చినట్లు దేవస్థానం సహాయ కమిషనర్ బి.ఎం.నగేష్ తెలిపారు. సింగరాయపాలెం వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ సహాయ కమిషనర్ ఆర్.గంగాశ్రీదేవి పర్యవేక్షణలో వివిధ ఆలయాల ఈవోలు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మాండ నాయకా.. అభయ ప్రదాయకా

రథంలో ఉత్సవ మూర్తులు

జనసందోహం నడుమ సాగుతున్న రథోత్సవం

న్యూస్‌టుడే, అంతర్వేది, మామిడికుదురు

అంతర్వేది లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం గురువారం భక్తజన కోలాహలం నడుమ అట్టహాసంగా సాగింది. ఆలయం నుంచి పల్లకిలో తీసుకొచ్చిన స్వామి, అమ్మవార్ల కల్యాణమూర్తులను మధ్యాహ్నం 3.05 గంటలకు రథంపై కొలువుదీర్చి అర్చకులు, వేదపండితులు విశేషార్చనలు చేశారు. స్వర్ణాభరణ అలంకరణలతో శ్రీదేవి, భూదేవిలతో ఆశీనులైన స్వామి వారు భక్తులకు అభయ ప్రదానం చేశారు. భక్తులు రెట్టించిన ఉత్సాహంతో రథాన్ని లాగుతూ స్వామి దివ్య నామస్మరణలతో పరుగులు తీయించారు. 4.15 గంటలకు స్వామివారి సోదరి అశ్వరూఢాంబిక(గుర్రాలక్కమ్మ) ఆలయం వద్దకు వెళ్లాక అమ్మవారికి సంప్రదాయబద్ధంగా చీర, సారె సమర్పించారు. అక్కడ్నించి తిరిగి బయల్దేరిన రథయాత్ర సాయంత్రం 5.40 గంటలకు 16 కాళ్ల మండపం వద్దకు చేరుకోవడంతో మనోహర ఘట్టం పరిపూర్ణమైంది. పొడవునా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటైంది. వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు వేకువజాము నుంచి సముద్ర స్నానాలు చేసి గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.

సముద్ర స్నానాలు చేస్తున్న భక్తజనం

స్వామి సన్నిధిలో ఉప సభాపతి: లక్ష్మీనృసింహస్వామిని రాష్ట్ర శాసన సభ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదాశీర్వచనం చేశారు.

నేటి ఉత్సవాలు ● సాయంత్రం 4 గంటలకు గజవాహన సేవ ● 5.30 గంటలకు స్వామివారి ఆలయ శుద్ధి ● రాత్రి 7 గంటలకు అన్నపర్వత మహా నివేదన ● 8 గంటలకు పొన్నవాహన సేవ

పెండ్లి కుమారుడిగా లక్ష్మీనరసింహుడు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: లక్ష్మీదేవి, కనకవల్లీదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు నేత్రపర్వంగా ప్రారంభమయ్యాయి. ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురం సుందరగిరిపై ఆలయ అర్చకులు గురువారం శాస్త్రోక్తంగా వేడుకలు ప్రారంభించారు.

మళ్లీ కొబ్బరి ధరహాసం!

వెయ్యి కాయలు రూ. 20 వేలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: రెండు నెలల తర్వాత మళ్లీ కొబ్బరికి గిరాకీ పెరిగింది. గతేడాది నవంబరులో వెయ్యి కాయల ధర రూ. 23 వేలు పలుకగా డిసెంబరు నాటికి ఒక్కసారిగా రూ. 12 వేలకు పడిపోయింది. మాఘమాసం ఆరంభం కావడంతో మళ్లీ నెమ్మదిగా ధర పెరుగుతూ వస్తూ ప్రస్తుతం రూ. 20 వేలకు చేరింది. చిన్న సైజు కాయలను కూడా కొన్ని ప్రాంతాల్లో వ్యాపారులు రూ.19 వేలకు కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా దిగుబడులు తగ్గగా వచ్చే మే నెల నాటికి ఊపందుకుంటాయని రైతులు చెబుతున్నారు. ప్రస్తుత ధర శివరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు నికరంగా కొనసాగే అవకాశం ఉందని యలమంచిలికి చెందిన వ్యాపారి కాసా సత్య తెలిపారు. ఈ నేపథ్యంలో ధర మరింత పెరుగుతుందనే ఆశాభావంతో కొందరు రైతులు కాయలను రాశుల్లో నిల్వ చేస్తున్నారు. పాలకొల్లు కేంద్రంగా మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, పంజాబ్ తదితర రాష్ట్రాలకు నిత్యం 50 లారీల సరకు ఎగుమతి అవుతోంది.

మహాపాపం..నిజం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూ కల్తీ నెయ్యి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ తెదేపా శ్రేణులు గురువారం భీమవరంలో భారీ ప్రదర్శన నిర్వహించాయి. వైకాపా పాలనతో హిందువుల మనోభావాలతో ఆడుకున్న దోషులకు వ్యతిరేకంగా నాయకులు నినాదాలిచ్చారు. పట్టణంలోని వివిధ దేవాలయాలను వారు శుద్ధి చేశారు.

12 కిలోమీటర్లు... ఆరు తప్పిదాలు

పరిశీలన

- అపసవ్య ప్రయాణాలు.. అడ్డదిడ్డంగా రాకపోకలు
- రహదారిపై ఎక్కడపడితే అక్కడ వాహనాల నిలిపివేత

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, న్యూస్‌టుడే: అతివేగం, చోదకుల నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీన వైఖరితో రహదారులు రుధిర దారులుగా మారుతున్నాయి. అపసవ్య దిశలో రావడం, రహదారి పక్కనే వాహనాలు నిలపడం, చరవాణిలో మాట్లాడుతూ నడపడం... ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కారణాలు మృత్యు ఘంటికలు మోగిస్తున్నాయి. జిల్లాలో బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన పైడిపర్రు కూడలి నుంచి అలంపురం వరకు 12 కి.మీ. మేర పరిశీలించగా...

దువ్వ కూడలి వద్ద అపసవ్య దిశలో వెళ్తూ..

శర్మిష్ఠ కూడలి జాతీయ రహదారిని దాటేందుకు చోదకులు భయపడుతున్నారు. అనుసంధాన రహదారుల నుంచి జాతీయ రహదారిపై వచ్చే వాహనాలు కనిపించడం లేదు. కూడలి నుంచి సర్వీసు రోడ్డులోకి రావాలంటే అర కిలోమీటరు ప్రయాణం చేయాల్సి వస్తోంది. దాంతో అపసవ్య దిశలో ప్రయాణం చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసు స్టాండ్లు ఉన్నా నిరుపయోగంగా ఉన్నాయి.

తేతలి గ్రామ కూడలి జాతీయ రహదారిలో పైవంతెన దిగువన తేతలి, వడ్లూరు గ్రామాల అనుసంధాన రహదారులు కలుస్తున్నాయి. ఎన్‌హెచ్‌పై వేగంగా వచ్చే వాహనాలు కనిపించక చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.

● పైడిపర్రు నుంచి అలంపురం వరకు ఉన్న డివైడర్ ముఖ్య కూడళ్ల వద్ద అటుఇటు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో దువ్వ, వెంకయ్యకాలువ, కొండయ్యపాలెం, గౌతమీ శాల్వెంట్ ఆయిల్స్ కూడలి, ఇతర ప్రాంతాల్లో చుట్టూ తిరిగి రావాలనే కారణంతో అపసవ్య దిశలో ప్రయాణం చేయాల్సి వస్తోంది.

తేతలి వై.జంక్షన్ సమీపంలో రహదారిపై నిలిపిన లారీ, పక్కనే అపసవ్య దిశలో వెళుతున్న చోదకుడు

● రహదారి పొడవునా ఎక్కడపడితే అక్కడే వాహనాలను నిలుపుతున్నారు. ● కిలోమీటరు పరిధిలో సుమారు 250 వాహనాలు రాకపోకలు సాగించగా పది మందిలో ఒక్కరిద్దరే శిరస్త్రాణం ధరించగా, కనీసం ముగ్గురు చరవాణిలో మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నారు.

● శర్మిష్ఠ, తేతలి, దువ్వ గ్రామ కూడళ్ల వద్ద పైవంతెన్ల నిర్మాణాలు చేపట్టాలనే అభిప్రాయాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

పైడిపర్రు కూడలి తణుకు పట్టణంలోకి రాకపోకలకు ఇదే ప్రధాన మార్గం. పైవంతెన నుంచి వచ్చే వాహనాలు ఒకపక్క, బస్టాండ్‌లోకి వెళ్లొచ్చే వాహనాలు మరోపక్క, పైడిపర్రు, మండపాక, తదితర గ్రామాలకు వెళ్లేందుకు వాహనాలు ఇంకోవైపు, విజయవాడ వైపు వెళ్లే వాహనాలు మరోవైపు... మొత్తంగా అయిదు దిశల నుంచి వచ్చే వాహనదారులకు ఎటునుంచి ఏ వాహనం వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. కనీసం సిగ్నల్ లైట్లు గాని, ట్రాఫిక్ పోలీసుల వ్యవస్థ లేవు.

తేతలి వైజంక్షన్ ఒకపక్క 216ఏ జాతీయ రహదారిపై, మరోవైపు తణుకు, ఇతర గ్రామాల్లోకి రాకపోకలు సాగించే వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఇరుకుగా ఉండటం, పైవంతెన నిర్మాణం స్తంభాల(పిల్లర్ల) దశలో నిలిచిపోవడం, రహదారిపై దుకాణాలు ఏర్పాటుచేయడం, వాహనాలు నిలపడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కిటకిట

అదనపు భారం పడకుండా అప్రమత్తం

ఈనాడు డిజిటల్, భీమవరం, పెంటపాడు, న్యూస్‌టుడే బృందం: భూములు, స్థలాల మార్కెట్ విలువలు పెంచి ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో గత రెండు రోజుల నుంచి రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. రాత్రి 8 గంటల తర్వాత కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద సందడి నెలకొంది. వైకాపా మాదిరిగా ఎడాపెడా పెంచకుండా ప్రజల నుంచి పెంపుదలపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించి అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం విలువలు పెంచింది. పెంచిన విలువల ప్రకారం ఒకటో తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు జరగనుండటంతో ఆ ధరల భారం పడకుండా చాలా మంది అప్రమత్తమయ్యారు. గురువారం భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, సజ్జాపురం, పెనుగొండ, నరసాపురం, ఇతర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడాయి. సగటున ప్రతి కార్యాలయ పరిధిలో సాధారణ రోజుల కన్నా 6 నుంచి 25 డాక్యుమెంట్లు అదనంగా రిజిస్ట్రేషన్లు సాగాయి. తాడేపల్లిగూడెంలో సరాసరిన 70 రిజిస్ట్రేషన్లు జరిగితే బుధ, గురువారాల్లో 100కి పైగా, తణుకులో 20 నుంచి 35కి, పెనుగొండలో అయిదులోపు ఉంటే 25కిపైగా పెరిగాయి. మరో రెండు రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని, కక్షిదారులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు.

గతేడాది ఏప్రిల్ నుంచి ఈనెల 24 వరకు
మొత్తం రిజిస్ట్రేషన్లు 78,273
వచ్చిన ఆదాయం రూ.345 కోట్లు

బాల్య వివాహాల నిరోధానికి ప్రత్యేక రథం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిరోధానికి మహిళాభివృద్ధి- స్త్రీశిశు సంక్షేమం, జిల్లా బాలల సంరక్షణ విభాగం, ఛైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఒక రథాన్ని రూపొందించాయి. దాన్ని కలెక్టర్ నాగరాణి ఆమె క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రారంభించి మాట్లాడారు. బాల్య వివాహాలు నిర్వహించని జిల్లాగా తయారు చేసేందుకు కృషి చేస్తున్నామని, దానికి అందరూ సహకరించాలని కోరారు. బాల్యవివాహాలను అరికడదాం...ఆడపిల్లలను చదివిద్దాం అనే నినాదంతో ముందుకు సాగనున్న ఈ రథం ద్వారా జనవరి 29 నుంచి ఫిబ్రవరి 11 వరకు జిల్లా అంతటా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారని తెలిపారు. బాల్య వివాహాలు నిర్వహించేవారికి, దానిలో పాలు పంచుకున్న వారికి ఎలాంటి శిక్షలు పడతాయో కలెక్టర్ వివరించారు.

సూచనలిస్తున్న కలెక్టర్ నాగరాణి

ఆసుపత్రులకు వెళ్లడమే.. అసలు పరీక్ష!

గర్భిణులు, బాలింతలకు ప్రయాణ కష్టాలు

నరసాపురం, గ్రామీణ, వీరవాసరం, భీమవరం గ్రామీణ, పాలకొల్లు గ్రామీణ, యలమంచిలి, మొగల్తూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ శాఖల్లో సేవలను వేగంగా.. సులభంగా పొందేలా నూతన సాంకేతికత, డిజిటల్ విధానాలు అమలు చేస్తున్నారు. కానీ వైద్య ఆరోగ్యశాఖలో ప్రాథమిక స్థాయిలో పదేళ్ల నాటి క్లస్టర్ విధానాన్ని నేటికీ కొనసాగిస్తున్నారు. దీంతో గర్భిణులు, బాలింతలు, రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గర్భిణులకు 'ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్'లో ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయిస్తున్నారు. దీని కోసం మాతా, శిశు ఆరోగ్య (ఎంసీహెచ్) కార్డులను ప్రభుత్వం జారీ చేస్తోంది. ఈ కార్డులతో గర్భిణులు, బాలింతలకు దేశంలో ఎక్కడైనా ప్రతి నెలా 9న వైద్య పరీక్షలు నిర్వహించి తగు ఔషధాలు అందించాల్సి ఉంది. కానీ ఆ శాఖ ఉన్నతాధికారులు ఏఎన్ఎంలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు లక్ష్యాలను నిర్దేశించడంతో సిబ్బంది గర్భిణులు, బాలింతలను తమకు కేటాయించిన కేంద్రాలకు తీసుకువెళ్లి పరీక్షలు, చికిత్సలు చేయిస్తున్నారు.

మొగల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేచిచూస్తూ ఇలా..

ఇదీ పరిస్థితి..

● **మొగల్తూరు** మండలం కాళీపట్నంపడమర గ్రామానికి గతంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మంజూరైంది. కానీ భవన నిర్మాణం జరగలేదు. దీంతో సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాతపాడు, కాళీపట్నం, జగన్నాథపురం, కోమటితిప్ప గ్రామాలకు చెందిన వారు మొగల్తూరు పీహెచ్‌సీకి రావాల్సి వస్తోంది.

● **భీమవరం** మండలం తుందుర్రు పీహెచ్‌సీకి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న యనమదుర్రు, దిరుసుమర్రు, నాగిడిపాలెం గ్రామాలను అనుసంధానించారు. ఈ గ్రామాల ప్రజలు, గర్భిణులు భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిని దాటుకుని తుందుర్రు పీహెచ్‌సీకి వెళ్లాల్సి వస్తోంది.

● **పాలకొల్లు** మండలం దిగమర్రు, నరసాపురం మండలంలో చిట్టవరం, గొంది గ్రామాలను సుదూరంలో ఉన్న యలమంచిలి పీహెచ్‌సీ, పాలకొల్లు మండలం ఉల్లంపర్రు, సగంచెరువు, గోరింటాడ గ్రామాలను మేడపాడు పీహెచ్‌సీకి అనుసంధానం చేశారు.

● **నరసాపురం** మండలంలో ఎల్‌బీచర్ల, తూర్పుతాళ్లు గ్రామాల్లో పీహెచ్‌సీలు ఉన్నాయి. తుందుర్రు పీహెచ్‌సీకి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కె బేతపూడిని ఎల్‌బీచర్ల పీహెచ్‌సీ పరిధిలో చేర్చారు. మార్గంలో ఉన్న కొప్పర్రు, మల్లవరం, లిఖితపూడి తదితర గ్రామాలను, మొగల్తూరు పీహెచ్‌సీకి కిలోమీటరు దూరంలో ఉన్న రాజుగారితోట గ్రామాన్ని ఎల్‌బీచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో చేర్చారు.
● వీరవాసరం పీహెచ్‌సీలో ఇన్‌ఛార్జి వైద్యుడు సేవలు అందిస్తున్నారు. ఈ కేంద్రానికి పాలకోడేరు మండల పరిధిలో శృంగవృక్షం, విస్సాకోడేరు తదితర గ్రామాలను అనుసంధానం చేశారు.

ఎక్కడైనా సేవలు పొందొచ్చు:

'ప్రజలు ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నా.. వారికి అందుబాటులో ఉన్న ఆసుపత్రిలో సేవలు పొందొచ్చు. ఎవరైనా దీనికి అభ్యంతరం తెలిపితే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం' అని డీఎంహెచ్‌వో గీతాబాయి తెలిపారు.

విమానాశ్రయ ఏర్పాటుపై అధ్యయనం

ఈనాడు, దిల్లీ: తాడేపల్లిగూడెంలో విమానాశ్రయం నిర్మాణానికి ఉన్న అవకాశాలపై అధ్యయనం(ప్రీ ఫీజిబులిటీ స్టడీ) చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెలలో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ)ను కోరినట్లు కేంద్ర పౌర విమానయానశాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ తెలిపారు. ఇందుకోసం రాష్ట్రప్రభుత్వం నుంచి స్థల వివరాలు కోరినట్లు చెప్పారు. ఆయన లోక్‌సభలో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు ఈ మేరకు సమాధానం ఇచ్చారు. ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తిమేరకు ఏఏఐ ఇప్పటికే కుప్పం, శ్రీకాకుళం, ఒంగోలులో ప్రీ ఫీజిబులిటీ స్టడీ పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ మూడుచోట్ల విమానాశ్రయాల నిర్మాణానికి అవసరమైన స్థల అనుమతుల కోసం పౌరవిమానయాన శాఖకు ప్రతిపాదనలు సమర్పించిందని చెప్పారు.

WANTED

మా సంస్థ యందు పని చేయుటకు అనుభవం మరియు అర్హత కలిగినవారు సంప్రదించగలరు. అనుభవాన్ని బట్టి తగిన జీతం ఇవ్వబడును.
1. రిఫైనరీ ఆపరేటర్లు - 5 (ITI or Diploma)
2. ఇండస్ట్రియల్ వెల్ఫేర్ ఆఫీసరు - 1

నవభారత్ లిమిటెడ్, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, సెల్: 83329 95715

సమస్య మీది.. పరిష్కారం మాది

విద్యుత్తు శాఖ జనబాట

చింతలపూడి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్(పీపీపీ) కార్యక్రమం ఏర్పాటు చేసింది. విద్యుత్తు సంస్థల పనితీరుపై ప్రతి నెలా నివేదిక తెప్పించుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా.. లేదా అని తెలుసుకొని అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటోంది. డిస్కం పరిధిలోని అన్ని జిల్లాల్లో పనితీరును మెరుగుపరిచేందుకు.. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేలా ఏపీఎస్పీడీసీఎల్ అడుగులు వేస్తోంది. ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్నారు.

☆ ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ల పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లో 'కరెంటోళ్ల జనబాట' పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది పర్యటించి వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని అక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. డిసెంబరు 23న ఈ కార్యక్రమం ప్రారంభం కాగా ప్రజల నుంచి స్పందన బాగానే లభిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా ? నాణ్యమైన విద్యుత్తు అందుతుందా? తదితర విషయాలను ప్రజల నుంచి ఆరా తీస్తున్నారు.

కార్యక్రమం పేరు: కరెంటోళ్ల జనబాట
ప్రారంభం: డిసెంబరు 22 నుంచి
సమయం: మూడు నెలల పాటు

ఉమ్మడి జిల్లాలో..	
మొత్తం గృహ కనెక్షన్లు	12.54లక్షలు
వాణిజ్య కనెక్షన్లు	1.53లక్షలు
వ్యవసాయ	1.04లక్షలు
ఆక్వా రంగంలో	22,150
పరిశ్రమలకు సంబంధించి	1.64 లక్షలు

సమస్యల పరిష్కారం.. క్షేత్రస్థాయిలో వచ్చిన ఫిర్యాదుల్లో ఎక్కువగా 11 కేవీ, 33 కేవీ లైన్లు కిందకు ఉన్నాయని.. ప్రమాదకరంగా నియంత్రికలు, ఒరిగిన స్తంభాలు వంటి సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి. స్తంభాలు సరిచేయడం, విరిగిన వాటిని మార్చటం, వేలాడుతున్న తీగలను సరిచేయటం, తక్కువ ఎత్తులో ఉన్న నియంత్రికలను ఎత్తులోకి ఏర్పాటు చేయటం వంటి పనులు చేయాలని కొందరు వినియోగదారులు అడుగుతున్నారు. అయితే కొన్ని చోట్ల తూతూమంత్రంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. 'విద్యుత్తు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో సమస్యలను అధికారులు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు' అని ఏలూరు ఎస్ఈ సాల్మన్‌రాజ్ తెలిపారు.

8 ఇసుక రేవులకు అనుమతులు

కుక్కునూరు మండలం దాచారంలో ఇసుకరీచ్ పనులు

జంగారెడ్డిగూడెం, కుక్కునూరు, పోలవరం, న్యూస్‌టుడే: జిల్లాలో 8 ఇసుక రీచ్‌లకు డీఎల్ఎస్సీ(జిల్లా స్థాయి ఇసుక కమిటీ) అనుమతులు మంజూరు చేసింది. ఈ రీచ్‌లలో తవ్వకాలన్నీ గిరిజన, బోట్స్‌మెన్, శాండ్ వర్కర్స్ సొసైటీలకు అప్పగించారు. వారి పర్యవేక్షణలో తరలించేందుకు కొత్త ఇసుక విధానం - 2024 ద్వారా అనుమతులు మంజూరు చేశారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 5 రీచ్‌లు గిరిజన సొసైటీలకు కేటాయించగా, పోలవరం మండలంలోని మూడు రీచ్‌లను బోట్స్‌మెన్, శాండ్ వర్కర్స్ సొసైటీలకు కేటాయించారు.

ప్రారంభానికి సన్నాహాలు.. అనుమతుల జారీతో రేవుల నుంచి ఇసుక తవ్వకాలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకూ దాచారం రేవు నుంచి తవ్వకాలకు ఏర్పాట్లు చేశారు. వింజరం, ఇబ్రహీంపేట, రుద్రంకోట వద్ద పనులు ప్రారంభం కావాల్సి ఉంది. పోలవరం మండలంలోని మూడు రీచ్‌లు రీషిప్లేషన్ పాయింట్లు కాగా, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 5 రీచ్‌లు ఓపెన్ పాయింట్లు.

మండలాల వారీగా రీచ్‌ల్లో తవ్వకం (క్యూబిక్ మీటర్లలో)	
దాచారం	41,685
వింజరం	49,100
ఇబ్రహీంపేట	49,389
రుద్రంకోట 1	49,600
రుద్రంకోట2	49,000
గుటాల	10,000
గూటాల 1	10,000
పట్టిసీమ	20,000
మొత్తం	2,78,774

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీస్‌లో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి... వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు... తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు.

80080 12494

(c) eenadu

ప్రతిభ విరిసి.. పోటీల్లో మెరిసి

ప్రాంతీయ స్థాయి విజేతలు

తణుకు, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో గత నాలుగు నెలలుగా వివిధ పాఠశాలల్లో ఆయా విభాగాల్లో నిర్వహించిన ప్రతిభ పాటవ పోటీల్లో విజేతలకు గురువారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాంతీయ స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన తణుకు ఎంఈవో బండి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిన ఉన్న ప్రతిభ వెలికితీసేందుకు 'ఈనాడు' నిర్వహిస్తున్న పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని కొనియాడారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా టి.రామకృష్ణ, డా వెంపటాపు, పి.జయరాజు వ్యవహరించారు. ఈ సందర్భంగా విజేతలకు ఆంజనేయులు, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్.పద్మావతి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, బి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలు...

పోటీ	ప్రథమ	ద్వితీయ	తృతీయ
వ్యాసరచన	యు.ఎన్.ఎస్. భార్గవ్	పి.పవిత్ర	ఎ.రజని
చిత్రలేఖనం	ఏ.మంగశ్రీ దుర్గా	పి.శృతి	కె.నవ్యశ్రీ
ఉపన్యాసం	బి.సాత్త్విక	ఎన్.సత్యశ్రీ	సీహెచ్.సుమలత
క్విజ్	ఆదర్శ్	పి.దేవిశ్రీ ప్రసాద్	ఐ.సంజీవ్ వర్మ

18 మంది గైర్హాజరు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలో గురువారం జరిగిన జేఈఈ మెయిన్స్-2026 మొదటి విడత పరీక్షలకు 18 మంది గైర్హాజరయ్యారు. డీఎన్నార్ కళాశాల పరీక్షా కేంద్రంలో ఉదయం జరిగిన పరీక్షకు 100కు 88, విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 50కు 44 మంది హాజరయ్యారని పరీక్ష పర్యవేక్షకులు తెలిపారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

జోనల్ కార్యాలయం: సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పిలువబడేది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ కలిసింది మరియు ఎన్.సి.ఎల్.టి. బెంచ్-2 చెన్నై తేది: 09-11-2022 ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మారింది). ఆ తరువాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పుకు అనుమతిని పొందింది. (కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30-11-2022) కంపెనీల చట్టం 2013 క్రింద నమోదు అయిన కంపెనీ మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేసేందుకు ఆర్.బి.ఐ. వద్ద కూడా నమోదు అయిఉండి, శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు శ్రీకాకుళం-II నమోదిత కార్యాలయాన్ని కలిగి ఉంది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/ గ్యారంటార్లు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి రుణ సహాయాన్ని వినియోగించుకున్నారు. రుణసహాయాన్ని వినియోగించుకోవడమే కాక, రుణగ్రహీతలు/గ్యారంటార్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలు తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. సదరు ఖాతా నిరర్థక ఆస్తిగా పరిగణించబడినందున, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తంపై అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీ మరియు చెల్లింపు తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయం, చార్జీలు మొదలగు వాటితో పాటు నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు / గ్యారంటర్లు / తనఖా పెట్టిన వ్యక్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత తేదీలనాడు డిమాండ్ నోటీసులు జారీచేసారు. చివరగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసులు జారీ చేయగా అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన దాని గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

క్ర.సం.	ఋణగ్రహీతలు/ సహ ఋణగ్రహీతలు	NPA తేది : 07-11-2023 లోను మొత్తం
1.	లోన్ అకౌంట్ నెం.: SRKLMTF2212310003 బ్రాంచ్ : శ్రీకాకుళం-II	రూ.35,00,000/- (ముప్పై ఐదు లక్షలు రూపాయలు మాత్రమే) తిరిగి చెల్లించవలసిన మొత్తం రూ.65,24,220/- 60 నెలవారీ వాయిదాలలో రూ.1,08,737/- - రుణ ఒప్పందం షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా మొదటి విడత 10/02/2023న చెల్లించాలి, చివరి విడత 10/01/2028న చెల్లించాలి.
		డిమాండ్ నోటీసు బకాయి మొత్తం తేది : 21.10.2025
		రూ.31,33,657/- (అక్షరాలలో ముప్పై ఒక లక్షల ముప్పై మూడువేల ఆరువందల యాభై ఏడు రూపాయలు మాత్రమే)

1. నాగేశ్వరరావు బండి S/O అన్నవరం బండి, 10-10-6, పాత మార్కెట్, శ్రీకాకుళం, బేకర్‌నపేట, శ్రీకాకుళం, పిన్ : 532001, ఆంధ్ర ప్రదేశ్,
2. బండి వెంకట లక్ష్మి W/O అన్నవరం బండి, డో.నెం.12-37/1, బజార్ వీధి, రాజా అపార్ట్‌మెంట్ దగ్గర, అత్తిలి, పశ్చిమ గోదావరి, 534134.
3. ఉదయ భాస్కరరావు బండి S/O అన్నవరం బండి, MIG 1-28, సాయి బాబా గుడి దగ్గర, APHB కాలనీ, శ్రీకాకుళం జిల్లా పరిషత్, పిన్ 532001.
4. విశ్వేశ్వరరావు బండి, S/O అన్నవరం బండి, డో.నెం.12-37/1, బజార్ వీధి, రాజా అపార్ట్‌మెంట్ దగ్గర, అత్తిలి, పశ్చిమ గోదావరి, 534134.
5. యుగంధర్ దొరబాబు నల్లకుల S/O వెంకటేశ్వరరావు నల్లకుల, ఫ్లాట్ నెం 233, 5వ లైన్, PN కాలనీ, గుజరాతిపేట, శ్రీకాకుళం, పిన్ : 532005.
6. కృష్ణశ్రీ నాగ ప్రవల్లిక బండి C/O నాగేశ్వర రావు బండి, డో.నెం. 12-37/1, బజార్ వీధి, రాజా అపార్ట్‌మెంట్ దగ్గర, అత్తిలి, పశ్చిమ గోదావరి, 534134.

అనుబంధం-II
తనఖా ఉంచిన ఆస్తి వివరాలు

షెడ్యూల్ 01 : (డాక్యుమెంట్ నెం.838/1978 ప్రకారం గల స్థిరాస్తుల వివరణ)

ఐటమ్ నెం.01 : పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి ఉప జిల్లా, అత్తిలి మండలం. అత్తిలి గ్రామ పంచాయతీ మరియు గ్రామ లెక్కదాఖలాలో గల విస్తీర్ణం 171 చదరపు గజాలలో సగభాగం విస్తీర్ణం 85 1/2 చదరపు గజాలు లేదా 71 1/2 చదరపు మీటర్ల గల స్థలం రెవెన్యూ సర్వే నెం.789 ప్రకారం గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** 9 1/2 గజాల వీధి, **దక్షిణం:** అను స్వామి గారికి చెందిన 18 గజాల ఇల్లు, **పడమర:** 9 1/2 గజాల వీధి, **ఉత్తరం:** బండి వెంకట రామయ్య ఇల్లు 18 గజాలు.

ఐటమ్ నెం.02 : దాని ప్రక్కనే 50 చదరపు గజాలు, దీనిలో సగభాగం విస్తీర్ణం 25 చదరపు గజాలు ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** బోగల మోహన్ రావు ఇల్లు, **దక్షిణం:** అచ్యుత వెంకటరావు గారికి చెందిన ఇల్లు, **పడమర:** రాజా వీధి, **ఉత్తరం:** బండి వెంకట రామయ్య గారికి చెందిన స్థలం.

షెడ్యూల్ 02 : (డాక్యుమెంట్ నెం. 1824/1992 ప్రకారం గల స్థిరాస్తుల వివరణ)

పశ్చిమగోదావరి జిల్లా, అత్తిలి ఉపజిల్లా, అత్తిలి మండలం, అత్తిలి మండలం, అత్తిలి గ్రామ పంచాయతీ మరియు గ్రామ లెక్కదాఖలాలో గల 12వ బ్లాక్, 100 చదరపు గజాల స్థలం కు గల సరిహద్దులు : **తూర్పు** : బండి సత్యనారాయణ అలియాస్ అన్నవరం స్థలం, **దక్షిణం :** అను ఆదిలక్ష్మి ఇతరులకు చెందిన స్థలం మొదలైనవి, **పడమర :** పంచాయతీ లేన్, **ఉత్తరం :** బండి భాస్కరరావు గారికి చెందిన స్థలం.

స్థలం : శ్రీకాకుళం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నేడు శాంతి ప్రదర్శనలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 30న ఉమ్మడి జిల్లాలోని గాంధీ మండపాలు, విగ్రహాల వద్ద శాంతి ప్రదర్శనలు, సర్వమత ప్రార్థనలు నిర్వహించనున్నట్లు ఏపీ గాంధీ స్మారక నిధి ప్రతినిధి ఇందుకూరి ప్రసాదరాజు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విద్యా సంస్థల్లో సత్యం, అహింసా మార్గాలను అనుసరించాలని, మద్యపానం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలని కోరారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై.సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్ర ప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

తపాలా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: తపాలా శాఖ పొదుపు, జీవిత బీమా పథకాలను ఉద్యోగులంతా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తపాలా సేవల ఆంధ్రప్రదేశ్ సర్కిల్ డైరెక్టర్ కె.సంతోష్ నేత సూచించారు. తపాలా పొదుపు, జీవిత బీమా పథకాలపై గురువారం ఏలూరు జిల్లా పరిషత్తు కార్యాలయంలోని సమావేశ ప్రాంగణంలో ఏలూరు తపాలా సూపరింటెండెంట్ ఎస్.విజయ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం డివిజన్ల తపాలా సిబ్బందికి పలు పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్యాలు సాధించిన ఉద్యోగులను సత్కరించారు. వచ్చే నెల 18, 19, 20 తేదీల్లో జరిగే మెగా తపాలా జీవిత బీమా ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. భీమవరం డివిజన్ సీనియర్ తపాలా సూపరింటెండెంట్ కె.హరికృష్ణ ప్రసాద్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఏవీ సురేశ్ కుమార్, తాడేపల్లిగూడెం సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాసు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఉద్యాన వర్సిటీ కాలమానిని ఆవిష్కరణ

క్యాలెండర్‌తో మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం కాలమానినిని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అమరావతిలోని తన కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఉద్యాన వర్సిటీ ప్రణాళికలను ఇన్‌ఛార్జి వీసీ ధనంజయరావు మంత్రికి అందజేశారు. వర్సిటీని సందర్శించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాలని మంత్రిని ఆహ్వానించారు. రిజిస్ట్రార్ మాధవి, విస్తరణ సంచాలకుడు బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంతో అదనపు ఆదాయం

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: తేనెటీగల పెంపకంతో స్వయం ఉపాధి పొందొచ్చని, తేనెతో తయారు చేసే విలువ ఆధారిత, ఉప ఉత్పత్తులు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందొచ్చని వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకుడు బి.శ్రీనివాసులు తెలిపారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో తేనెటీగల పెంపకంపై రెండో బ్యాచ్‌కి శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బృందాలుగా పని చేస్తే పెట్టుబడులు తగ్గి లాభాలు పెరుగుతాయన్నారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త పి.విజయలక్ష్మి, స్థానిక ఉద్యాన పరిశోధన స్థానం కీటక శాస్త్రవేత్త ఆదర్శ పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. కేవీకే శాస్త్రవేత్తలు దేవి వర ప్రసాద్ రెడ్డి, రేఖ, అర్చన పాల్గొన్నారు.

ఏసు జీవితం మానవాళికి ఆదర్శం

వేదికపై ప్రార్థనలు చేస్తున్న సజీవరావు తదితరులు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు జీవితంలోని నిస్వార్థ ప్రేమ, త్యాగం, క్షమాగుణం సర్వమానవాళికి ఆదర్శమని బైబిల్ మిషన్ అధ్యక్షుడు రెవరెండ్ పి.సజీవరావు అన్నారు. నాచుగుంటలో జరుగుతున్న బైబిల్ మిషన్ మహా సభలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా సజీవరావు మాట్లాడుతూ దయ, ప్రేమ, సత్యం ఆచరిస్తూ క్రైస్తవులు ఆదర్శంగా ఎదగాలన్నారు. ఏ మనిషినీ, ఏ మతాన్నీ ద్వేషించడం బైబిల్ మిషన్ సిద్ధాంతం కాదన్నారు. ఉపాధ్యక్షుడు ఏ.దైవరావు, కార్యదర్శి వైజెడీ ఇమ్మానుయేలు, సంయుక్త కార్యదర్శి జీఆర్ ఇమ్మానుయేలు రాజు పాల్గొన్నారు. చివరి రోజు అధిక సంఖ్యలో విశ్వాసులు హాజరయ్యారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,గిండి,చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్ , కాకినాడ - 533 001

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022న సి.పి నెం.69-76 ఆఫ్ 2022 లో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది .తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది) కంపెనీల చట్టం, క్రింద నమోదు చేయాబడిన కంపెనీ మరియు బ్యాకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్‌బిఐ లో కూడా నమోదు చేయాబడిన కంపెనీ **రిజిష్టర్డు ఆఫీసు:** శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు బ్రాంచ్ ఆఫీస్ **రాజోలు** చిరునామా డి.నెం.2-51, 1వ అంతస్తు,కొత్త ఎల్‌ఐసి బిల్డింగ్,మెయిన్ రోడ్, రాజోలు : 533 252. డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రదేశ్ (ఇకపై సంస్థ/లెండర్‌గా సూచిస్తారు)

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్)యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనరు, కావున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని 24 జనవరి 2026 వ తేదీన స్వాధీనపర్చుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా

1) **పటబళ్ళ లక్ష్మి నరసింహా రావు,** తండ్రి: సత్యనారాయణ, కొబ్బరి వ్యాపారం, డి.నెం.3-64, రామేశ్వరం మెట్ట, కొడప, సఖినేటిపల్లి -533 251, తూర్పు గోదావరి జిల్లా.
2) **పటబళ్ళ లక్ష్మి దీపిక,** భర్త: లక్ష్మి నరసింహ రావు, గృహిణి, డి.నెం.3-64, రామేశ్వరం మెట్ట, కొడప, సఖినేటిపల్లి -533 251, తూర్పు గోదావరి జిల్లా.
3) **ఉద్దరాజు రామకృష్ణ రాజు,** తండ్రి: కొండరాజు, కొబ్బరి మరియు ఆక్వా వ్యాపారం, డి.నెం.3-158/2, కాకుల కొల్లం, కనకదుర్గమ్మ గుడి దగ్గర, గుడిమూల, ఖండ్రిక, సఖినేటిపల్లి -533 251, తూర్పు గోదావరి జిల్లా.

లోన్ అకౌంట్ నెంబరు: RAZOLTF1906180001 కు డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి రూ. 34,14,071/-(అక్షరాల ముప్పై నాలుగు లక్షల పద్నాలుగు వేల డబ్బై ఒక్క రూపాయలు మాత్రమే)

డిమాండ్ నోటీసు తేది.28.10.2025 ఆస్తి స్వాధీనపర్చుకోబడిన తేది.24.01.2026

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల ఆస్తుల వివరములు
దస్తావేజు నెం.3454/2019 (ఎంటిడి) పాలకొల్లు ఎస్.ఆర్.ఓ వారి ప్రకారం
పటబళ్ళ లక్ష్మి దీపిక గారు తనఖా ఉంచిన ఆస్తి:
ఆస్తి యొక్క షెడ్యులు

దస్తావేజు నెం.2949/2019 ప్రకారం పటబళ్ళ లక్ష్మి దీపిక గారికి చెందిన ఆస్తి: పశ్చిమ గోదావరి జిల్లా, యలమంచిలి మండలం, పాలకొల్లు సబ్ జిల్లా, యలమంచిలి కస్పా గ్రామ పంచాయితీ ఏరియా, యలమంచిలి గ్రామ ఖాతాలు, జిరాయితీ పోడి భూమి ఆర్.యస్ నెం. 242/13 లోని మొత్తం ఎ॥ 0.49 సెంట్లు లలో ఎ॥ 0.05 1/4 సెంట్లు లేదా 254.1 చ॥గ॥లు లేదా 212.46 చ॥మీ॥ లలో నిర్మితమైన ఆర్.సిసి భవనము డి.నెం10-240 నకు హద్దులు: **తూర్పు:** పంచాయితీ సిమెంటు రోడ్డు, **దక్షిణం:** చిగటపు రామాంజనేయులు గారికి చెందిన స్థలము. **పడమర:** కసా ఆదినారాయణ గారికి చెందిన స్థలము. **ఉత్తరం:** కొరత విఘ్నేశ్వరుడు గారికి చెందిన స్థలము.

సాధారణ ప్రజా,నికమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవి జరుపరాదు/అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి,
తేది: 24.01.2026 శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్

మున్సిపల్ ఆఫీసు, పాలకొల్లు,

ఆర్.ఒ.సి.నెం.512/2020/G1 తేది: 29-01-2026.

ప్రకటన

పాలకొల్లు పురపాలక సంఘమును మొదటి శ్రేణి పురపాలక సంఘము నుండి G.O.Ms.No. 271, తేది. 2025-12-16, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ప్రత్యేక శ్రేణి (Special Grade) పురపాలక సంఘముగా మార్పుచేయుచూ ఉత్తర్వులు జారీచేసియున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి మొదటి శ్రేణి (First Grade) పురపాలక సంఘ భవన నిర్మాణ రేట్ల మరియు ఆక్రమణ పన్నుల స్థానే ప్రత్యేక శ్రేణి (Special Grade) పురపాలక సంఘ రేట్లు వసూలు చేయుటకుగాను కౌన్సిల్ వారి నిర్ణయము కోరగా, తీర్మానం నెం. 348, తేది. 29-12-2025 నందు కౌన్సిల్ వారు ఆమోదించియున్నారు. సదరు ఆమోదించబడిన భవన నిర్మాణ రేట్లు మరియు ఆక్రమణ పన్నుల పై అభ్యంతరములు కోరుటకుగాను సవరించిన భవన నిర్మాణ రేట్లు మరియు ఆక్రమణ పన్నుల షెడ్యూలును మున్సిపల్ కార్యాలయము, పాలకొల్లునందు పరిశీలనార్థము ఉంచడమైనది. సవరించిన భవన నిర్మాణ రేట్లు మరియు ఆక్రమణ పన్నులు వసూలు చేయుటకు సంబంధించి రేట్లు వివరములు పురపాలక సంఘ కార్యాలయ నోటీసు బోర్డు నందు ఉంచడమైనది. ఏమైన అభ్యంతరములు వున్నయెడల 7 దినములలోగా మున్సిపల్ కమిషనరు, పాలకొల్లు వారికి లిఖితపూర్వకముగా తెలియచేయవలసినదిగా కోరడమైనది.

సం/- కమిషనర్, పాలకొల్లు పురపాలక సంఘం

బస్ షెల్టర్ వద్ద నాగరాణి, రాహుల్‌కుమార్‌రెడ్డి, అధికారులు, బీవీరాజు విద్యాసంస్థల ప్రతినిధులు

రోజుల వ్యవధిలో బస్ షెల్టర్ నిర్మాణం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: డాక్టర్ బీవీరాజు ఫౌండేషన్ పట్టణంలో పలు మౌలిక సదుపాయాలు కల్పించిందని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. భీమవరం బైపాస్ రోడ్డులోని డాక్టర్ బీవీరాజు కూడలిలో రూ.8 లక్షల వ్యయంతో నిర్మించిన బస్ షెల్టర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రధాన కేంద్రాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దడంలో బీవీరాజు ఫౌండేషన్ కృషిని వివరించారు. బస్ షెల్టర్‌ను రోజుల వ్యవధిలో నిర్మించడం అభినందనీయమన్నారు. దాతల సహకారంతో పట్టణంలో జరిగిన అభివృద్ధితో పాటు నిర్మాణ దశలో ఉన్నవాటిని వివరించారు. జేసీ టి.రాహుల్‌కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, బీవీరాజు కళాశాల విద్యార్థి విభాగ డైరెక్టర్ పి.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివార్ల కల్యాణం

కొనసాగిన గోస్తనీ నది తీర్థోత్సవాలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు శివారు మోగల్లులో గోస్తనీ నది తీర్థోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. రెండోరోజు గురువారం వేంకటేశ్వరస్వామి, శ్రీరామచంద్రమూర్తి వార్ల కల్యాణ మహోత్సవాన్ని వేద్వేరుగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణం అనంతరం మేళతాళాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్నసమారాధన జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

డీఆర్‌సీ సమావేశానికి సిద్ధం కావాలి: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జనవరి 31న జరిగే జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశానికి అంతా సిద్ధం కావాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులతో ఆమె గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. దానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అక్కడ చర్చించే అంశాలపై సన్నద్ధతతో ఉండాలన్నారు. సమావేశానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు హాజరవుతారని తెలిపారు. ప్రొటోకాల్ కచ్చితంగా పాటించేలా చూసుకోవాలన్నారు.

★ ప్రతి అంశంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని కలెక్టర్ నాగరాణి అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వివిధ అంశాలపై రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం నిర్వహించిన దూరదృశ్య సమావేశాన్ని ఆమె కలెక్టరేట్ నుంచి వీక్షించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో పట్టణ, గ్రామీణ వైద్యసేవలు చాలా బాగున్నాయని, ఆ విషయంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. యూరియా అందుబాటులో ఉంచడం, రవాణాశాఖ పన్ను వసూళ్లు, రెవెన్యూ సేవల్లో వరుసగా మూడు స్థానాల్లో నిలిచామని వెల్లడించారు. ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో డీఆర్వో శివన్నారాయణరెడ్డి, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.ల్లో)

వెంకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 182 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

చూసొద్దామా.. ప్రథమ పౌరుని నివాసం!

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: దేశ ప్రథమ పౌరుని నివాసం రారమ్మంటూ ఆహ్వానిస్తోంది. 15 ఎకరాల్లో విస్తరించిన ఈ అంతఃపురానికి ఫిబ్రవరి 3వ తేదీ నుంచి మార్చి 31 వరకు ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నది భారత ప్రభుత్వం. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉద్యానాన్ని సందర్శించొచ్చని రాష్ట్రపతి భవన్ సచివాలయం తెలిపింది. ఇక్కడ ఎన్నో అరుదైన మొక్కలున్నాయి. వాటి వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఆ వివరాలన్నీ పూర్తిగా తెలుస్తాయి.

నమోదు సందర్శన ఇలా..

★ ప్రవేశం కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.విజిట్.రాష్ట్రపతిభవన్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి టికెట్ బుక్ చేసుకోవాలి. లేదా అక్కడ ఏర్పాటు చేసిన కియోస్కుల ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. ★ ఒక మొబైల్ నంబరు ద్వారా ఒకరికి మాత్రమే ప్రవేశం ఉంటుంది. ★ బృందాలుగా వెళ్లే వారు 30 మంది వరకు ఒకేసారి నమోదు చేసుకోవచ్చు. అదే పాఠశాల విద్యార్థులైతే వంద మంది వరకూ అవకాశం ఉంది. ★ ఉద్యానంలోకి చరవాణులు, పర్సులు, చేతి సంచులు, నీళ్ల సీసాలు, పాల సీసాలు, గొడుగులు తీసుకెళ్లొచ్చు. ★ తోట నిర్వహణ నిమిత్తం ప్రతి సోమవారం, సెలవు దినాల్లో సందర్శకులకు అనుమతి ఉండదు. ★ సందర్శకుల సౌకర్యార్థం సమీప మెట్రో స్టేషన్ నుంచి బస్సు సౌకర్యం అందుబాటులో ఉంటుంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph: 81422 92071.

REAL ESTATE

LAND FOR SALE

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

PLOT FOR SALE

ద్వారకా తిరుమల VS దర్బార్ రెస్టారెంట్ వెనుక 326 గజాల తూర్పు ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. సంప్రదించండి. PH No: 83745 58369.

Capital City, అమరావతినందు Plots కొనండి, కోటీశ్వరులుకండి. CRDA, RERA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ 70% బ్యాంక్ లోన్‌తో 9248322545.

RJY,గాడాలఎయిర్‌పోర్ట్,మెయిన్‌రోడ్ 3వ స్థలం E/W ఫేసింగ్‌తో 106గ॥, 210గ॥ DTCP స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. Note: IT returns, శాలరీ స్లిప్స్ అక్కర్లేదు. 7981281359, 8919084655

JOBS

WANTED following Persons Hospital, Rjy. 1.Gynaecologist MD/DGO, 2.Nurses:B.Sc nursing/GNM/ANM, 3.Receptionist, 4.Branch incharge MBA or degree having exp in Medical field, 5.PRO, 6.Comp. operator: computer knowledge send resume whatsapp to 7674999906/08

తణుకు- లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూం)లో పనిచేయుటకు లేడీ క్యాషియర్, సేల్స్ టెలికాలర్, సర్వీస్ టెలికాలర్ కావలెను. కాంటాక్ట్ సెల్: 96667 14613.

ప్రముఖ SML మహేంద్ర జయలక్ష్మి మోటార్స్ ఏలూరునందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సర్వీస్ అడ్వైజర్, సిస్టమ్ ఆపరేటర్స్, ఎలక్ట్రీషియన్స్ కావలెను. ✆ 99895 35241.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.15 పైౖ
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

భీమవరం

●భీమవరం ●ఉండి

ఉండికి తొలి వంతు.. వెంకయ్యకు మలి వంతు..!

ఒకటి నుంచి సాగునీటి విడుదలకు ప్రణాళిక

యండగండి లాకులు నుంచి ఉండి పంటకాలువకు అందిస్తున్న సాగునీరు

ఉండి, భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రబీ సాగులో తక్కువ నీటితో అధికోత్పత్తి సాధించవచ్చనే గత అనుభవాల ఆధారంగా క్షేత్రస్థాయిలో అన్నదాతలకు అవగాహన కల్పించే ప్రక్రియ ప్రారంభమైంది. జలవనరుల శాఖ ఉండి సబ్ డివిజన్ లోని ఉండి, చిలకంపాడు, యండగండి, గణపవరం, ఆకివీడు సెక్షన్ల పరిధిలో 75,113 ఎకరాల విస్తీర్ణానికి నీరందిస్తారు. తొలి వంతులో ఉండి పంటకాలువపై 41,151 ఎకరాలకు, మలివంతులో వెంకయ్య వయ్యేరు, పాత వయ్యేరు కాలువలకు ఆనుకొని 33,962 ఎకరాలకు ఒక్కొక్క వంతులో ఆరేసి రోజుల చొప్పున నీరందిస్తారు.

రెండు నెలల ప్రత్యేక కార్యాచరణ

ఫిబ్రవరి ఒకటి నుంచి మార్చి 31వ తేదీ వరకూ సాగునీరందించేందుకు రెండు నెలల పాటు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఉండి పంట కాలువపై గణపవరం మండలంలో 18, ఉండిలో 19, పాలకోడేరులో రెండు, కాళ్లలో 10, భీమవరం మండలంలో 10 గ్రామాల్లోని 41,151 ఎకరాలకు నీటిని సరఫరా చేస్తారు. ప్రధాన కాలువలో నీటిమట్టాన్ని స్థిరీకరించిన తరువాతే ఉపకాలువలకు విడుదల చేయనున్నారు. శివారు, మెరక భూములు తడిచే విధంగా ఎక్కడికక్కడ చర్యలు తీసుకుంటున్నారు. వెంకయ్య వయ్యేరు, పాతవయ్యేరు పరిధిలోని పెంటపాడులో ఏడు, గణపవరంలో ఒకటి, నిడమర్రులో 8, ఆకివీడులో 16, కాళ్ల మండలంలో నాలుగు గ్రామాలకు నీరందిస్తారు.

ఉపకాలువల వారీగా నీటిసరఫరా

ఉప కాలువల వారీగా ఆఖరి ఎకరం వరకు వరి పొలాలు తడిచే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. శివారు ప్రాంతాల్లో అవసరమైన చోట్ల ఆయిల్ ఇంజిన్ల ఏర్పాటుకు ప్రతిపాదించాం. నీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులతో కలిసి క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తాం.

- సత్యనారాయణమూర్తి, డీఈఈ, జలవనరులశాఖ, సబ్ డివిజన్, ఉండి.

1న కుట్టు మిషన్లు, రిక్షాల పంపిణీ

పాల్గొన్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఆకివీడు, న్యూస్‌టుడే: లయన్స్ రీజినల్ సమావేశాన్ని వచ్చే నెల 1న ఆకివీడు అయిభీమవరం రోడ్డులోని వీ-కన్వెన్షన్ భవనంలో నిర్వహించనున్నట్లు రీజినల్ ఛైర్మన్ వీవీ కృష్ణరాజు తెలిపారు. గురువారం స్థానిక లయన్స్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు, మహిళలకు రూ.10 లక్షలు విలువ చేసే మూడు చక్రాల రిక్షాలు, కుట్టుమిషన్లు, గ్రైండర్లు తదితర వస్తువులను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. సమావేశంలో ఎంవీఎస్ రాజు, ఆర్వీ సూర్యనారాయణరాజు, గుర్రం శ్రీనివాసు పాల్గొన్నారు.

ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త

ఆర్థికాభివృద్ధికి మహిళలకు చేయూత

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్తగా మెప్మా సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించారు. గత రెండేళ్ల కిందట ప్రారంభించిన వ్యాపారాలను విస్తరించారు. బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుంటూ వారి కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటుతో పాటు మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నారు. మహిళలు స్వశక్తితో ఎదగాలని ఆలోచన చేసిన సీఎం చంద్రబాబునాయుడు మెప్మా సంఘాల ఏర్పాటుకు కొన్నేళ్ల కిందటే శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగారు.

మొత్తం ఎస్ఎల్ఎఫ్‌లు	76
మెప్మా స్వయం సహాయక సంఘాలు	9,500
సభ్యులు-	95 వేలు

ఇంటి దగ్గరే ఉంటూ..

మెప్మా నుంచి బ్యాంకు లింకేజీ రుణం తీసుకున్నాం. యంత్ర సామగ్రి సమకూర్చుకున్నాం. ఇప్పుడు మరింత విస్తరించాలను కున్నాం. అందుకు మళ్లీ రుణ సదుపాయం కల్పించారు. ఇంటి దగ్గరే ఉంటూ ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాం. **- రేవతి**

కేంద్ర, రాష్ట్ర పథకాలతో.. పట్టణ ప్రగతి యూనిట్లను భీమవరంలో రెండేళ్ల కిందట ప్రారంభించారు. ఒక్కో యూనిట్‌కు రూ.2.70 లక్షలు చొప్పున ఎంపిక చేసిన సంఘాలకు రుణమందించారు. పట్టణ సమృద్ధిలో భాగంగా 55 యూనిట్లకు రూ.50 వేల చొప్పున అందజేశారు. అప్పట్లో తీసుకున్న రుణంతో వ్యాపార విస్తరణ దిశగా వెళ్తున్న యూనిట్లకు అదనపు రుణాన్ని బ్యాంకుల నుంచి మళ్లీ అందిస్తున్నారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సభ్యులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మెప్మా జీవనోపాధుల విభాగాధికారి సీహెచ్ నానిబాబు తెలిపారు.

గతంలో తీసుకున్న రుణంతో..

పట్టణ ప్రగతి యూనిట్ నుంచి తీసుకున్న రుణంతో పేపర్ల తయారీ యూనిట్ ప్రారంభించాం. ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చి తీసుకెళ్తారు. స్వయం ఉపాధితో కుటుంబానికి ఆసరాగా ఉంటూ ఇంకొందరికి ఉపాధి కల్పిస్తున్నా. **- సీహెచ్ సుధారాణి**

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	భీమవరం గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే:
? టౌన్ రైల్వేస్టేషన్ రోడ్డులో ఆసుపత్రులు, వివిధ దుకాణాల ఎదుట ఉన్న డ్రెయినేజీలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు కదలక దుర్వాసనవెదజల్లుతోంది. **- కె.సత్యనారాయణ, స్థానికుడు**
✔ మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- పెన్మెత్స శ్రీనివాసరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పశుపోషకులకు అండగా బీమా పథకం

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

గుమ్ములూరు (ఆకివీడు), న్యూస్‌టుడే: ప్రభుత్వం పశు సంపదను, పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేదిశగా అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి కోటలింగరాజు తెలిపారు. గురువారం ఆయన గుమ్ములూరు గ్రామంలో నిర్వహించిన ఉచిత పశుఆరోగ్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఏదైనా పశువు ప్రమాదవశాత్తు మరణిస్తే పోషకులు ఆర్థికంగా నష్టపోకుండా ఆదుకునేందుకు పశు బీమా పథకాన్ని 85 శాతం రాయితీతో అమలు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం పశువులకు పరీక్షలు చేసి రైతులకు మినరల్ మిక్చర్, మందులు అందజేశారు. ఈ మేరకు పథకాలతో కూడిన గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కఠారి జయలక్ష్మి, తెదేపా మండల అధ్యక్షుడు కోపల్లి సాయిబాబు, మండల పశువైద్యాధికారి కె.భార్గవిసత్య పాల్గొన్నారు.

రహదారి ఆక్రమణలే ప్రమాదాలకు కారణం: కనుమూరు

కోపల్లె వంతెన మ్యాప్‌ను పరిశీలిస్తున్న రఘురామకృష్ణరాజు

కాళ్ల, న్యూస్‌టుడే: రహదారి ఆక్రమణలే ప్రమాదాలకు కారణమని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. నియోజకవర్గంలో రూ.3.40 కోట్లతో 5 కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బీ రహదారి నిర్మాణానికి గురువారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళ్ల మండలంలో పూర్తిగా పాడైన ప్రాంతాల్లో కాంక్రీటు రహదారితో పాటు మిగిలిన చోట్ల రోడ్లు నిర్మిస్తామన్నారు. ఉండి-గణపవరం -తాడేపల్లిగూడెం రోడ్డు పాడైన చోట్ల మరమ్మతులు చేస్తారని తెలిపారు. భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఉద్దేశంతో ఆక్రమణలు తొలగిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఏఈ శ్రీహరిరాజు, నాయకులు వీరవల్లి శ్రీనివాసరావు, జీవీ నాగేశ్వరరావు, ఉప సర్పంచి పి.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో స్వాతి ఉన్నారు. * రూ.12 కోట్ల వ్యయంతో ఇటీవల శంకుస్థాపన జరిగిన కోపల్లె వంతెనను ఆరు నెలల్లో పూర్తి చేస్తామని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. గురువారం కాళ్ల మండలం కోపల్లె వంతెన మ్యాప్‌ను ఆయన స్వయంగా పరిశీలించి పనుల ప్రారంభానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోపల్లెలో 4 లైన్ల వంతెన కోసం పాతది తొలగించి తాత్కాలికంగా డైవర్షన్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఇది పూర్తయిన తరువాత రోడ్డులో చిన్న వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని, పెద్ద వాహనాలు ఎన్‌హెచ్ మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈ ప్రసాద్, ఏఈ కనుమూరు శ్రీహరిరాజు, ఎంపీపీ శిరీషవిశ్వనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి గృహాలు అప్పగించేలా చర్యలు: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో 9,135 గృహనిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చూడాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. సంబంధిత అధికారులతో ఆమె గురువారం గూగుల్‌మీట్ నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఇళ్ల నిర్మాణాల్లో మన జిల్లా రాష్ట్రంలో అయిదో స్థానంలో ఉందని, త్వరగా మొదటి స్థానానికి చేరేలా కృషి చేయాలన్నారు. ఈ విషయంలో క్షేత్రస్థాయిలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని సూచించారు. సమావేశంలో గృహనిర్మాణ సంస్థ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

● జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్ఠు వ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా స్పర్శ, లెప్రసీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతిజ్ఞ నిర్వహించాలని ఆదేశించారు.

సత్తెమ్మకు ప్రత్యేక పూజలు

పెదపుల్లేరు (ఉండి), న్యూస్‌టుడే: పెదపుల్లేరులో సత్తెమ్మ జాతరలో భాగంగా గురువారం ఆలయ ప్రాంగణంలో కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వెండి, బంగారు ఆభరణాలు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు, సభ్యులు ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. దాత కలిదిండి రఘు సహకారంతో భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.


చెక్కును అడిషనల్ ఈవోకు అందజేస్తున్న లీలాశ్రీధర్ దంపతులు

టీటీడీ అన్నప్రసాదానికి రూ.10 లక్షల విరాళం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు జడ్డు లీలా శ్రీధర్, జ్ఞానదీపిక దంపతులు తిరుమల తిరుపతి దేవస్థానం అన్నప్రసాదం కార్యక్రమానికి రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. గురువారం తిరుమలలో స్వామివారి దర్శనం అనంతరం అడిషనల్ ఈవోకు విరాళం చెక్కును అందజేశారు.

కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వైకాపా

మాట్లాడుతున్న సంతోష్, బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: కోట్ల మంది శ్రీవారి భక్తుల మనోభావాలను గత వైకాపా ప్రభుత్వం దెబ్బతీసిందని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ సభ్యుడు చెరుకుపల్లి సంతోష్ విమర్శించారు. గునుపూడి విద్యాగణపతి ఆలయం ఎదుట గురువారం బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు లడ్డూ కల్తీపై నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు. తితిదే లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి సరఫరా విషయమై సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ నిగ్గు తేల్చిందన్నారు. నిరసన కార్యక్రమంలో సోమేశ్వరాలయ ధర్మకర్త బ్రహ్మజ్యోసుల ప్రసాద్, బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు బి.సుబ్రహ్మణ్యం, ఏపీ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య గౌరవాధ్యక్షుడు ఎం.లక్ష్మీనర్సింహమూర్తి పాల్గొన్నారు.

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూ కల్తీ నెయ్యి దోషులను కఠినంగా శిక్షించాలని తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి డిమాండ్ చేశారు. ఆ పార్టీ శ్రేణులు గురువారం భీమవరంలో భారీ ప్రదర్శన నిర్వహించాయి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం విచారణ చేసిన సీబీఐ సిట్ సైతం లడ్డూలో కల్తీ జరిగిందని నివేదిక ఇచ్చిందని నాయకులు పేర్కొన్నారు. అయినా వైకాపా నాయకులు అవాస్తవాలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. పట్టణంలోని వివిధ దేవాలయాలను వాటి ఛైర్మన్ల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, పూజారులు శుద్ధి చేశారు. కార్యక్రమంలో కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, ఏఎంసీ ఛైర్మన్ కలిదిండి సుజాత, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ, మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, కోళ్ల నాగబాబు, మెరగాని నారాయణమ్మ పాల్గొన్నారు.

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఉండి, న్యూస్‌టుడే: అన్ని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ఐక్య కార్యాచరణ అమలుచేయాలని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయంలో అన్ని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులతో గురువారం సాయంత్రం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీవో ఎంవీఎస్ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ 8 ఉన్నత పాఠశాలల్లో అత్యవసర సమావేశాలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లారు.

ఆక్వా చెరువులు తొలగించండి

పాలకోడేరు, న్యూస్‌టుడే: వరి పంట పొలాలను కలుషితం చేస్తున్న ఆక్వా చెరువులను తొలగించాలని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు ఆదేశించడం పట్ల విస్సాకోడేరు రైతులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక లంకదొడ్డి ప్రాంతంలో ఆక్వా చెరువులతో సుమారు 130 ఎకరాల్లో వరి పొలాలు సాగుకు పనికిరాకుండా పోయాయి. దీనిపై ఈ నెల 20న 'ఈనాడు'లో 'ఆక్వా వ్యర్థాలతో పొలాలు కలుషితం' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్థానిక రైతులు, ఉపసభాపతి స్పందించారు. బాధిత రైతులు కూడా ఉపసభాపతిని కలిసి తమ గోడు వెల్లడించారు. దీంతో ఆయన చెరువు యజమానులను సమావేశపరచి రైతులతో సమస్యపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పంట పొలాల కలుషితానికి కారణమవుతున్న చెరువులను రెండు నెలల్లోపు తొలగించాలని ఉపసభాపతి చెరువు యజమానులను ఆదేశించారు.

అమ్మో! ఆ రోడ్లపై ప్రయాణమా?

చినఅమిరం(భీమవరం (గ్రామీణ), ఉండి, న్యూస్‌టుడే: అధ్వానంగా మారిన రహదారులపై ప్రయాణమంటేనే పల్లె ప్రజలు హడలిపోతున్నారు. ఎక్కడ చూసినా గుంతలే దర్శనమిస్తున్నాయి. రాత్రయితే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని ఆవేదన చెందుతున్నారు. ఎక్కడ గుంత ఉందో తెలియడం లేదని ఆందోళన చెందుతున్నారు. అయిదేళ్ల పాటు నిత్యం నరకం చవిచూశామని.. కూటమి ప్రభుత్వంలో అయినా శాశ్వత పరిష్కారం చూపుతారని ఆశగా ఎదురు చూస్తున్నామని ప్రజలు చెబుతున్నారు. భీమవరం నుంచి గొర్ల మూడి, కొమరాడ, తుమ్మగొప్ప, ఈలంపూడి, అనాకోడేరు, పల్లిపాలెం, ఎల్‌వీఎన్ పురం గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే కీలక రహదారి ఇది. 15.5 కి.మీ. మేర ఉన్న ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇటుగా నిత్యం వేల మంది రాకపోకలు సాగిస్తారు. రూ.కోట్ల విలువైన ఆక్వా, వ్యవసాయ ఉత్పత్తులతో కూడిన భారీ వాహనాలు, బస్సులు ఈ మార్గంలో తిరుగుతుంటాయి. దీని అభివృద్ధికి రూ.7 కోట్లు మంజూరైనా పనులెప్పుడు ప్రారంభిస్తారో ఎవరికీ అర్థం కావడం లేదు.

కొమరాడలో గుంతలమయమైన రోడ్డు

ప్రస్తుతం ఇలా.. భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో పట్టణం, పల్లె అనే తేడా లేకుండా కీలక రహదారులన్నీ దారుణంగా మారాయి. ఆ మార్గాల్లో ఒక్కసారి ప్రయాణం చేస్తే ఒళ్లంతా హూనమై రెండు రోజులైనా నొప్పులు తగ్గడం లేదని ప్రజలు వాపోతున్నారు. వాహనాలైతే తరచూ మరమ్మతులకు గురై చేతిచమురు వదిలిపోతోందని గగ్గోలు పెడుతున్నారు. భీమవరం మండలంలో వెంప, కాళీపట్నం, అనాకోడేరు, నాగిడిపాలెం దారులు దారుణంగా తయారయ్యాయి. ఆకివీడు- కాళ్ల రహదారి, భీమవరం- ఏలూరుపాడు, పాలకోడేరు మండలంలో గొల్లలకోడేరు నుంచి వేంద్ర తదితర రోడ్లు ఛిద్రమయ్యాయి. ఉండిలో పాములపర్రు, చిలుకూరు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రధాన రహదారులన్నిటికీ నిధులు వచ్చాయి. ప్రస్తుతం టెండర్లు పిలుస్తున్నాం. ఆ ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని ర.భ.శాఖ ఏఈ రాజశేఖర్ తెలిపారు.

ఉణుదుర్రు వెళ్లే మార్గానికి సమీపంలో ఇలా..

క్రీడాకారులకు అభినందన

క్రీడాకారులతో కళాశాల యాజమాన్యం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి, సౌత్‌జోన్ పోటీలకు ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడాకారులు ఎంపికయ్యారని సహాయ వ్యాయామ అధ్యాపకుడు సీహెచ్ హరిమోహన్ తెలిపారు. విజయవాడ పి.బి.సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 27, 28 తేదీల్లో జరిగిన వివిధ క్రీడాంశాల్లో విజేతలు జాతీయ స్థాయి, సౌత్‌జోన్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. వారిని కళాశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ ఎం.జగపతిరాజు, తాత్కాలిక ప్రిన్సిపల్ బీహెచ్ రామకృష్ణంరాజు, సహాయ పీడీలు జి.సారిక, వి.అవినాశ్ అభినందించారని ప్రకటనలో తెలిపారు.

దాతల సహకారంతో కొనసాగిస్తాం

అన్న క్యాంటీన్ ప్రాంగణంలో అన్నదానం చేస్తున్న తెదేపా నాయకులు

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో త్వరలో ప్రారంభించనున్న అన్నక్యాంటీన్ ప్రాంగణంలో ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సూచనలతో గురువారం భీష్మ ఏకాదశి రోజున డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు అన్నదానం చేశారు. తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు కరిమెరక నాగరాజు, కళ్లేపల్లి సతీష్‌రాజు, డీసీ వైస్ ఛైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కరిమెరక శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చేంతవరకూ దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

కోడిపందేల శిబిరంపై దాడి

ఆకివీడు, న్యూస్‌టుడే: మండలంలోని గుమ్ములూరు గ్రామ శివారున నిర్వహిస్తున్న కోడిపందేల శిబిరంపై గురువారం పోలీసులు దాడిచేశారు. ఇద్దర్ని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.3,050 నగదు, ఒక కోడిపుంజు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

ఇంటింటికీ పైపు కనెక్షన్లు ఇవ్వాలి

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భీమవరం 29వ వార్డు ప్రకాశ్ నగర్ యానాది కాలనీలో ఇంటింటికీ పైపు కనెక్షన్లు ఇవ్వాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పురపాలక కార్యాలయం వద్ద స్థానికులతో కలిసి ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రకాశ్ నగర్ వాసులకు పైపు కనెక్షన్లు ఇవ్వాలంటూ పలుమార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసినా స్పందించకపోవడాన్ని తప్పుబట్టారు. కార్యక్రమంలో నాయకులు చల్లబోయిన వెంకటేశ్వరరావు, దుర్గారావు, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

గాంధేయ విధానాలు భావితరాలకు స్ఫూర్తికావాలి

పెదఅమిరం: పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాయిబాబా, పాల్గొన్న రచయితలు, విద్యార్థినులు

పెదఅమిరం(కాళ్ల) న్యూస్‌టుడే: గాంధేయ విధానాలు భావితరాలకు స్ఫూర్తికావాలని సర్వోదయ మండలి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాళ్ల మండలం పెద అమిరంలోని మహాత్మాగాంధీ మెమోరియల్ ట్రస్టులో సర్వోదయ మండలి ఆధ్వర్యంలో గాంధేయంపై గురువారం కవితాగోష్ఠి నిర్వహించారు. సత్యం, అహింస, శాంతి విధానాలను అనుసరించాలని, మద్యపానం, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ట్రస్టులో ఫ్రీడమ్ పార్కు, సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేసి స్వాతంత్ర్య సమరయోధులు సుభద్రాదేవి, శాస్త్రవేత్త ఎంఆర్ రాజు స్మృతి వనంగా మార్చి సందర్శన ప్రదేశంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ అంశంపై కవితా రచనలు వినిపించిన జిల్లాకు చెందిన 12 మంది సీనియర్ రచయితలను సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా ట్రస్టు అధినేత సాయిబాబా 'గాంధేయం' పుస్తకావిష్కరణ చేశారు.

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: గాంధీజీ చూపిన శాంతి మార్గంలో ఆయన ఆశయాలు కొనసాగించాలని జిల్లా సర్వోదయ మండలి కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం గాంధీకస్తూరిబా భవనంలో సర్వోదయ మండలి, మానవత సంస్థ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బొండా వెంకట సుబ్బారావు, చేకూరి ఝాన్సీలక్ష్మిలకు గాంధీ, కస్తూరిబా పేరిట అభినందన సత్కారం నిర్వహించారు. మానవత సంస్థ ఛైర్మన్ బుద్ధరాజు వెంకటపతిరాజు, అధ్యక్షుడు చింతలపాటి రామకృష్ణంరాజు, సభ్యులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాన్ని వినియోగించండి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం టౌన్‌హాల్ నుంచి ప్రాంతీయ ఆసుపత్రికి వెళ్లే రహదారిని రూ.97 లక్షలతో సీసీ రోడ్డుగా అభివృద్ధి చేశారు. రహదారి పక్కన ప్రాంతీయ ఆసుపత్రి దగ్గర ఆక్రమణలో ఉన్న ఇళ్లను తొలగించడంతో ఖాళీ ఏర్పడింది. ఆ ప్రాంతాన్ని పురపాలక అధికారులు స్వాధీనం చేసుకుని కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. మావుళ్లమ్మ ఉత్సవాలకు వచ్చే వాహనాలను పార్కింగ్ చేసేందుకు ఇలాంటి ఖాళీ స్థలాలను ఉపయోగించాలంటున్నారు. ప్రస్తుతం వాహనాలను ఉంచేందుకు కేటాయిస్తామని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో ఇక్కడ మొక్కలతో పార్కు నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు.

ఆకట్టుకున్న 'అల్లూరి సీతారామరాజు' నాటకం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ మహోత్సవాల్లో భాగంగా ఆలయ కళా వేదికపై ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గురువారం సాయంత్రం మావుళ్లమ్మ, సర్వోదయ ఆర్ట్స్ (భీమవరం) వారిచే విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు నాటక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. రాత్రి మావుళ్లమ్మ నాట్యమండలి సమర్పించిన 'శ్రీకృష్ణ తులాభారం' నాటకం ప్రదర్శించారు.

ఏం చేస్తాం.. ఇక్కడే వేచి ఉంటాం..


పాస్‌పోర్టు కార్యాలయం వెలుపల రహదారిపై వేచి ఉన్న దరఖాస్తుదారులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భీమవరం పాతబస్టాండ్ సమీపంలోని పాస్‌పోర్టు కార్యాలయానికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా పక్క జిల్లాల నుంచి సైతం దరఖాస్తుదారులు వస్తుంటారు. కార్యాలయంలో సౌకర్యాలు లేక వీరంతా వెలుపల రహదారి మార్జిన్లలో గంటల సమయం వేచి ఉండాల్సి వస్తుంది. దరఖాస్తుదారులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జక్కంశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న నాయకులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చే అధికారం మోదీ ప్రభుత్వానికి ఎవరిచ్చారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు ప్రశ్నించారు. లేబర్ కోడ్ల రద్దు, కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలంటూ నాయకులు గురువారం భీమవరం సీఐటీయూ కార్యాలయంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు, కె.రాజా రామ్మోహన్‌రాయ్, పీవీ.ప్రతాప్ పాల్గొన్నారు.

తోకతిప్ప(భీమవరం (గ్రామీణ), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఆంజనేయులు కోరారు. భీమవరం మండలం తోకతిప్పలో గురువారం సమ్మె గోడపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.

అవి ఇవి అన్నీ

వేమన పద్యాలపై అవగాహన.. మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: వేమన పద్యాలపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక భీమవరం కమిటీ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ తెలిపారు. మహదేవపట్నంలోని ఉప్పరగూడెంలో నిగూఢ తత్వార్థ బోధిని గ్రంథం, త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ గ్రంథాలపై గురువారం ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష.. వీరవాసరం, న్యూస్‌టుడే: 2025-26 సంవత్సరంలో ఉపాధి పని దినాలు పూర్తి చేసేలా క్షేత్రస్థాయి పరిశీలకులు చర్యలు తీసుకోవాలని ఏపీడీ పి.సుజాత ఆదేశించారు. వీరవాసరం మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అక్షరాంధ్ర రిజిస్ట్రేషన్లు పూర్తి చేయించాలని సూచించారు. కార్యక్రమంలో టీపీ వర్మ పాల్గొన్నారు.

ఆధునిక సాగు పద్ధతులు అవలంబించండి .. భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: అధునాతన సాగు పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకుని వరి సాగు చేయాలని మండల వ్యవసాయాధికారి ప్రసాద్ సూచించారు. భీమవరం మండలంలో కొమరాడ, అనాకోడేరు, రాయలం తదితర ప్రాంతాల్లో పొలాలను ఆయన గురువారం సందర్శించారు. ప్రస్తుతం పొలాల్లో సల్ఫైడ్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందన్నారు. నివారణకు తగు సూచనలు ఇచ్చారు.

శుభ్రతతో పదార్థాలు తయారు చేయండి.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆహార పదార్థాలు తయారు చేసేచోట శుభ్రత పాటించాలని ఆహార భద్రత ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చాగంటి ఆంజనేయులు అన్నారు. భారత ప్రభుత్వం- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ సహకారంతో భీమవరం పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. నరసాపురం పార్లమెంటు పరిధిలోని వీధి ఆహార విక్రేతలు హాజరయ్యారు. పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అధికారులు ఇచ్చిన సూచనలు పాటించాలన్నారు.


హాజరైన అధికారులు, ఆహార పదార్థాల విక్రేతలు

SBI భారతీయ స్టేట్ బ్యాంక్ గొల్లలకోడేరు బ్రాంచ్ ఫోన్:7702477311

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది బంగారు ఆభరణములపై ఋణములు పొంది తిరిగి సకాలములో చెల్లించనందున ఈ క్రింద తెలియపరచిన బంగారు ఆభరణములను భారతీయ స్టేట్ బ్యాంక్, గొల్లలకోడేరు బ్రాంచ్ నందు ది.07-02-2026, శనివారం మధ్యాహ్నం 03.00 గం.లకు వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

క్ర.సం.	ఖాతా నెంబర్	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారం గ్రా.లలో	బకాయి రూ.లలో
1	43514254432	శ్రీమతి మునగాల లావణ్య, బిసి కాలనీ, వాటర్ ట్యాంక్, బలుసుమూడి, భీమవరం, ప.గో.జిల్లా, 534202, ఆం.ప్ర.	30.00 గ్రా	రూ. 1,61,660/-

షరతులు-నిబంధనలు : 1) వేలం నందు పాల్గొనదలచినవారు రూ.5,000/- ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. 3) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకువారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ, బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 5) ఈ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 6) అప్పు పనులు నోటీసులు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి వేలము తేదీలోగా సొమ్ము చెల్లించవచ్చును.

తేది : 29.01.2026 సం/- బ్రాంచ్ మేనేజర్, గొల్లలకోడేరు బ్రాంచ్

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

నేత్రపర్వం.. వేంకన్న రథోత్సవం

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి రథోత్సవం గురువారం నేత్రపర్వంగా జరిగింది. వార్షిక కల్యాణోత్సవం అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు రథోత్సవం నిర్వహించడం ఆచంటలో సంప్రదాయంగా వస్తోంది. పుష్పమాలలు, అరటిగెలలతో అలంకరించి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పట్టారు.

చెరుకువాడలో.. వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: చెరుకువాడలో కొలువైన చెన్నకేశవస్వామి సప్తాహ్నిక కల్యాణ మహోత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

యలమంచిలి, న్యూస్‌టుడే: కాజ పడమర ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ చండీకిరణ్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చించినాడ, కాజ, అడవిపాలెం, కొంతేరు, కలగంపూడి, వైవీలంక, బాడవ గ్రామాల పరిధిలో విద్యుత్తు సరఫరా ఉండదని చెప్పారు.

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపాన ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.మధుకుమార్ తెలిపారు. పట్టణ పరిధిలో బస్టాండ్, కెనాల్ రోడ్డు, మావుళ్లమ్మ పేట, శ్రీరామ్ పేట, వడలివానిపేట, శాంతి నగర్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని చెప్పారు.

వైభవంగా సీతారాముల గ్రామోత్సవం

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం పెనుమంచిలిలో సీతారాములు, వినాయక, సత్యనారాయణ మూర్తి ఆలయ వార్షికోత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. సీతారాముల కల్యాణం అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి కల్యాణరాముడ్ని దర్శించుకున్నారు. ఇదే గ్రామ పరిధి వర్ధనపుగరువులోని లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో కల్యాణోత్సవం గురువారం వైభవంగా జరిగింది.

భీష్మ ఏకాదశి పూజలు

యలమంచిలి, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి సందర్భంగా యలమంచిలిలోని కేశవస్వామి, ఆంజనేయ స్వామి ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానార్చకుడు వాడపల్లి గోపీ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

శిర్డీ సాయిబాబాకు వెండి పాదాల సమర్పణ

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు అచ్చుగట్లపాలెంలో మారుతీ థియేటర్ సమీపాన ఉన్న శిర్డీ సాయిబాబా ఆలయానికి కోణాల శ్రీను దంపతులు గురువారం వెండి పాదాలు సమర్పించారు. వీటిని దాతలు స్వయంగా బాబావారికి అలంకరించి పూజలు చేశారు.

అమ్మవారికి బంగారు సూత్రాలు..

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం కరుగోరుమిల్లిలో ఉన్న కొమరలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి గ్రామానికి చెందిన ముత్యాల బలరామకృష్ణ ప్రసాద్, లక్ష్మీనరసమ్మ దంపతులు గురువారం రెండు కాసుల బంగారు సూత్రాలు సమర్పించారు.

గోడలు కూలి.. అంచులు జారి!

ప్రమాదకరంగా చిన్న వంతెనలు, కల్వర్టులు

మచ్చుకు కొన్ని..

పరిశీలన

నరసాపురం- మత్స్యపురి- భీమవరం ప్రధాన రహదారిలో కె.బేతపూడి వద్ద తొక్కోడు మురుగు కాలువపై ఉన్న కల్వర్టు దుస్థితిది. గతంలోనే ఇది శిథిలం కాగా రక్షణ గోడల జాడే లేదు. ఇక్కడ రోడ్డు కూడా ఇరుగ్గా ఉండగా అంచులు కాలువలోకి జారిపోవడంతో బస్సులు, భారీ వాహనాలు ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు సాగిస్తున్నాయి.

నరసాపురం గ్రామీణ, పెనుగొండ గ్రామీణ, పోడూరు న్యూస్‌టుడే: గ్రామీణ రహదారుల్లో పంట, మురుగు కాలువలపై ఉన్న చిన్న వంతెనలు, కల్వర్టులు శిథిలావస్థకు చేరి, రోడ్డు అంచులు జారి ప్రమాదకరంగా మారాయి. వాహనదారులు ఏ మాత్రం ఆదమరిచినా ముప్పు తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి ప్రాంతాల్లో వీధిదీపాలు కూడా లేకపోవడంతో రాత్రి వేళ ద్విచక్ర వాహనదారులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగించాల్సి వస్తోంది.

నరసాపురం మండలం లిఖితపూడిలో సుబ్బారాయుడు పేట పంట కాలువపై కల్వర్టు వెంబడి రోడ్డు అంచులు సక్రమంగా లేకపోవడంతో బస్సులు, ఆటోలు, లారీలు ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ మార్గంలో నరసాపురం, భీమవరం నియోజకవర్గాల పరిధిలో 20 గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారు.

పోడూరు: జగన్నాథపురంలో పంట కాలువపై కల్వర్టు ఇలా..

పోడూరు మండలం జగన్నాథపురంలో పంట కాలువపై కల్వర్టు శిథిల స్థితికి చేరింది. రక్షణ గోడలు పంట కాలువ వైపు పడిపోయాయి. ఈ కల్వర్టు మీదుగానే రైతులు పంట ఉత్పత్తులను రవాణా చేస్తున్నారు. ఈ కల్వర్టు వల్ల ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వాసవీ పెనుగొండ- దేవ ప్రధాన రహదారిని ఇటీవల విస్తరించారు. ఈ మార్గంలో ఉన్న వంతెనను మాత్రం అభివృద్ధి చేయకుండా వదిలేశారు. దేవ సమీపాన వంతెన ఇరుగ్గా మారడంతో పాటు శిథిలస్థితికి చేరింది.

అభివృద్ధికి చర్యలు: ప్రధాన రహదారుల్లో శిథిలస్థితికి చేరిన కల్వర్టులను పునర్నిం చేందుకు, వంతెనల అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామని ఆర్‌అండ్‌బీ నరసాపురం డీఈ జీవీఎస్ కిరణ్‌కుమార్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	: 80085 74504	ఆచంట:	90631 44737
పాలకొల్లు	: 80085 74510	వాసవీ పెనుగొండ:	80085 74469
పోడూరు	: 90631 44741	పెనుమంట్ర:	91212 29087

ఆచంట, న్యూస్‌టుడే: ? ఆచంట పంచాయతీ పరిధిలో శివారు ప్రాంతాల్లో దోమల బెడద తీవ్రంగా ఉంది. శివార్లలో ఫాగింగ్ చేయడం లేదు. **- మట్టా చంటి, స్థానికుడు**

✔ శివారు ప్రాంతాల్లో కూడా దోమల నివారణ చర్యలు చేపడతాం. **- జి.నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? శనివారపు పేటలో డ్రెయిను పూడిపోయి మురుగు నిలిచిపోతోంది. **-ఆదినారాయణ**

✔ పూడిక పనులు చేయిస్తాం. **- పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? విద్యుత్తు ఉపకేంద్రం సమీపాన ఓహెచ్‌ఆర్ వద్ద పైపులైను లీకేజీతో శుద్ధి జలాలు వృథాగా పోతున్నాయి. **- చెన్న కేశవ, పేరుపాలెం**

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి పైపులైనుకు మరమ్మతులు చేయిస్తాం. **- టి.లోకేశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ**

నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారణ

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలకు తావుండదని పాలకొల్లు రవాణాశాఖాధికారి అజ్మీర బద్దు అన్నారు. సీతారాంపురం సౌత్‌లోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం విద్యాసంస్థల బస్సు చోదకులు, విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రహదారి ప్రమాదాల్లో ఎక్కువగా యువత మృత్యువాత పడుతున్నారన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతి వేగమే దీనికి కారణమన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు చరవాణిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించకూడదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కళాశాల ట్రాన్స్‌పోర్టు ఇన్‌ఛార్జి రఘు, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అజ్మీర బద్దు

గ్రూప్-2 విజేతను అభినందిస్తున్న సంఘం ప్రతినిధులు, నాయకులు

సమష్టి కృషితోనే అభివృద్ధి

యలమంచిలి, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులంతా సమష్టిగా కృషి చేయాలని పాలకొల్లు ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్ అన్నారు. యలమంచిలి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ వినుకొండ ధనలక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయభాస్కర్ మాట్లాడుతూ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో రూ.వందల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.. పార్టీలకు అతీతంగా ఆయనకు అంతా మద్దతు ఇవ్వాలని కోరారు. వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కనకాయలంక నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైపునకు వెళ్లేందుకు అనువుగా వంతెన మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిషత్తు నిధులతో చేపట్టనున్న పనులను త్వరగా పూర్తిచేయాలని కోరారు.

★ చించినాడ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ గ్రూప్- 2 సాధించిన గెద్దాడ చంద్రకళను ఇన్‌ఛార్జి ఎంపీడీవో జేడీవీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు, నాయకులు ఘనంగా సత్కరించారు.

పంటు రేవు కిటకిట

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలకు వెళ్లే భక్తులతో నరసాపురంలో పంటు రేవు గురువారం కిటకిటలాడింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వందలాది మంది భక్తులు పంటులో రేవు దాటేందుకు బారులు తీరారు.

వాహనాలతో బారులు తీరిన భక్తులు

అంతర్వేది యాత్రికులకు ప్రసాద వితరణ

నరసాపురం, న్యూస్‌టుడే: అంతర్వేది యాత్రికులకు పట్టణంలో కూటమి నాయకులు, ఆధ్యాత్మిక సంస్థల సభ్యులు ఆహారం అందించారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ముస్లిం మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు ఎంఏ షరీఫ్ తదితరులు భక్తులకు పులిహోర, తాగునీరు, మజ్జిగ అందించారు.

పులిహోర వడ్డిస్తున్న ఎమ్మెల్యే నాయకర్, రామరాజు తదితరులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: యాత్రికులకు 216వ నంబరు జాతీయ రహదారి పక్కన గొంది-కాజ గ్రామ కూడలిలో గురువారం అన్న ప్రసాద వితరణ చేశారు. కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ప్రసాదం పంపిణీని ప్రారంభించారు. గొంది గ్రామ సర్పంచి మద్దాల అంజిబాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: అంతర్వేదిలో లక్ష్మీనరసింహ స్వామిని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు గురువారం దర్శించుకున్నారు. అనంతరం బండారు యూత్, సీతారాంపురం గ్రామస్థులు ఏర్పాటు చేసిన అన్న సమారాధనను ప్రారంభించారు.

31న చిత్రకళా ప్రదర్శన

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లులో వాపా బాపు ఆర్ట్స్ అకాడమీ 10వ వార్షికోత్సవాలను ఈ నెల 31, ఫిబ్రవరి 1వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అకాడమీ అధ్యక్షుడు కడలి శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 31న దక్షిణ భారత కళాకారులు గీసిన చిత్రాల ప్రదర్శన, 3 నుంచి 10వ తరగతి విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 1న 'అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్' అంశంపై దక్షిణ భారత కళాకారులతో ప్రత్యక్ష పెయింటింగ్‌ల ప్రదర్శన, బహుమతి ప్రదానోత్సవం జరుగుతాయని తెలిపారు.

1 నుంచి రహదారి మూసివేత

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పొలమూరు శివారు నౌడూరు సమీపాన సీసీ రోడ్డు నిర్మాణం దృష్ట్యా ఫిబ్రవరి 1 నుంచి నౌడూరు- బ్రాహ్మణచెరువు మార్గంలో రాకపోకలను నిలుపుదల చేస్తున్నట్లు ఆర్‌అండ్‌బీ ఏఈ యశ్వంత్ తెలిపారు. వీరవాసరం, వేండ్ర వైపు నుంచి వచ్చే వాహనాలను కొణితివాడ, కొమ్ముచిక్కాల మీదుగా, మార్టేరు వైపు నుంచి వచ్చే వాహనాలను ఆలమూరు, నెలమూరు మీదుగా మళ్లిస్తున్నట్లు చెప్పారు.

ఆలయాభివృద్ధికి విరాళం

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: వడలిలో మందాలమ్మ ఆలయ అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన అయినపర్తి జగన్, లక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.25 వేల విరాళం సమర్పించినట్లు ఆలయ కమిటీ సభ్యుడు చంటి తెలిపారు.

నిధుల్లేక.. పనులు కదలక!

గత వైకాపా ప్రభుత్వ హయాంలో సచివాలయ వ్యవస్థ పేరిట ప్రతి గ్రామంలో స్థల సేకరణ చేసి భవన నిర్మాణాలు చేపట్టింది. వాసవీ పెనుగొండ మండలంలో 18 సచివాలయ భవన నిర్మాణాలు చేపట్టగా 12 పూర్తయ్యాయి. మిగిలిన భవనాలు వివిధ దశల్లో నిలిచిపోయాయి. అప్పట్లో ఒక్కో భవనానికి రూ.45 లక్షలు కేటాయించగా కొన్ని చోట్ల నిధులు మంజూరు కాకపోవడంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. నడిపూడి, ఇలపర్రు, దేవ, తామరాడ తదితర గ్రామాల్లో భవనాలు పూర్తికాకపోవడంతో ఇరుకు గదుల్లో ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ అంశంపై పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఏఈ సామ్యూల్ స్పందిస్తూ ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే పనులు చేపడతామని చెప్పారు. **- న్యూస్‌టుడే, వాసవీ పెనుగొండ గ్రామీణ**

నిర్వహణకు నీళ్లొదిలేశారు!

ప్రజారోగ్యంపై ప్రభావం చూపే తాగునీటి విషయంలో యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. మండల కేంద్రమైన పెనుమంట్రలో కలుషితమైన చెరువు నీటినే కుళాయిల సరఫరా చేస్తున్నారు. ఇక్కడి చెరువుతో పాటు గట్టుపైనే పొదులు, పిచ్చిమొక్కలు పెరిగాయి. కొన్ని చోట్ల చెత్త, ఖాళీ మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. తాగునీటి ట్యాంకును ప్రతి 15 రోజులకోసారి శుభ్రం చేయాల్సి ఉండగా.. ఈ నిబంధనను పాటించడం లేదు. ఇక్కడి సూచిక బోర్డుపై పాత తేదీలు ఉన్నాయి. **- న్యూస్‌టుడే, పెనుమంట్ర**

ప్రయాణం.. ప్రహసనమే!

చినమల్లం - చిములపర్రు రహదారి దిగబడి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో నిత్యం రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకలు సాగిస్తారు. ఒక కిలోమీటరు పరిధిలో రోడ్డు అంచులు ఓ వైపు కుంగిపోవడంతో వాహనచోదకులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ అంశంపై ఇన్‌ఛార్జి కార్యదర్శి శివరాం స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. **- న్యూస్‌టుడే, వాసవీ పెనుగొండ గ్రామీణ**

గట్టు.. స్వచ్ఛత తీసికట్టు!

మండల కేంద్రమైన పెనుమంట్రలో సేకరించిన చెత్తను పంచాయతీ కార్యాలయానికి సమీపాన ఉన్న పశువుల చెరువు గట్టున వేస్తున్నారు. ఈ వ్యర్థాలను క్రమంగా చెరువులోకి నెట్టివేస్తుండటంతో పూడిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ తరచూ చెత్తను తగులబెడుతుండటంతో సమీపాన ఉన్న తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులతో పాటు అక్కడి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. స్థానికంగా సంపద కేంద్రం ఉన్నప్పటికీ దానిని వినియోగంలోకి తేకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, పెనుమంట్ర**

ఆన్‌లైన్ సేవలపై శిక్షణ

ఆచంట, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యాదర్శులు ఆన్‌లైన్ సేవల (ఈ- గవర్నెన్స్)పై పట్టు సాధించాలని ఎంపీడీవో బి.కృష్ణమోహన్ సూచించారు. ఆచంట, పోడూరు, వాసవీ పెనుగొండ మండలాల పరిధిలో పంచాయతీ కార్యదర్శులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక సాంకేతికత వినియోగం, డిజిటల్ పంచాయతీ, మనమిత్ర యాప్ ద్వారా సేవలు అందించే విధానాలను వివరించారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 12న చేపట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ పిలుపునిచ్చారు. మార్టేరులో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 12 కేంద్ర కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు కలిసి ఈ సమ్మెను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం గోడ పత్రాలు ఆవిష్కరించారు.

సేవల్లో వాసవీ క్లబ్ ముందంజ

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: సమాజ సేవల్లో వాసవీ క్లబ్ ముందంజలో ఉందని ఆ క్లబ్ జిల్లా గవర్నర్ కేదారిశెట్టి రవికుమార్ తెలిపారు. గురువారం రాత్రి స్థానిక నిత్యాన్నదాన సమాజ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని క్లబ్ కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా నూలి త్రినాథ్, కార్యదర్శిగా కె.మారుతీకుమార్, కోశాధికారిగా నూలి ఫణీనీలేశ్, 22 మంది సభ్యులు ప్రమాణం చేశారు.

ఉగాది నాటికి గృహాలు అప్పగించేలా చర్యలు: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో 9,135 గృహనిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చూడాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. సంబంధిత అధికారులతో ఆమె గురువారం గూగుల్‌మీట్ నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఇళ్ల నిర్మాణాల్లో మన జిల్లా రాష్ట్రంలో అయిదో స్థానంలో ఉందని, త్వరగా మొదటి స్థానానికి చేరేలా కృషి చేయాలన్నారు. ఈ విషయంలో క్షేత్రస్థాయిలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని సూచించారు.

● జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్ఠు వ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా స్పర్శ, లెప్రసీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతిజ్ఞ నిర్వహించాలని ఆదేశించారు.

మలుపులో పొంచిన ముప్పు



నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: లిఖితపూడి పరిధి సుబ్బారాయుడుపేట వద్ద మలుపు ప్రమాదకరంగా మారింది. ఇక్కడ కల్వర్టు రక్షణ గోడ ఎత్తు తక్కువగా ఉండటంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహన చోదకులు వాపోతున్నారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయిస్తామని ఆర్‌అండ్‌బీ డీఈ జీవీఎస్ కిరణ్‌కుమార్ తెలిపారు.

శివారు ప్రాంతాలకూ పూర్తిస్థాయిలో సాగునీరు

పాలకొల్లు, న్యూస్‌టుడే: నరసాపురం ప్రధాన కాలువ పరిధిలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి వంతుల వారీ విధానం అమలు చేస్తున్నట్లు పాలకొల్లు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు పెన్మత్స రామభద్రరాజు తెలిపారు. జలవనరుల శాఖ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శివారు ప్రాంతాల్లోనూ ప్రతి ఎకరాకు సాగునీరందేలా నీటి సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. అధికారులు సాగు నీటి సంఘాల కమిటీలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని డీఈ వెంకట నారాయణ సూచించారు. ఏఈ శ్రీనివాస్, నీటిసంఘాల ప్రతినిధులు దేవరపు దొరబాబు, తానంకి కృష్ణారావు, కొండేటి రామకృష్ణ, మాతా రత్నంరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామభద్రరాజు, పాల్గొన్న నాయకులు

అంధకారంలో జాతీయ రహదారి

రుస్తుంబాద (నరసాపురం), న్యూస్‌టుడే: జాతీయ రహదారి వెంబడి పలు చోట్ల వీధిదీపాలు మరమ్మతులకు గురికావడంతో రాత్రి వేళ అంధకారం నెలకొంటుంది. జిల్లాలో చించినాడ నుంచి లోసరి వరకు సుమారు 42 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి విస్తరించి ఉంది. ఈ మార్గంలో నరసాపురం పట్టణం, గ్రామాల పరిధిలో గతంలో వీధిదీపాలు ఏర్పాటు చేశారు. పట్టణంలో రుస్తుంబాద, సీతారామపురం, మొగల్తూరు, ముత్యాలపల్లి తదితర గ్రామాల్లో పలు వీధిదీపాలు మరమ్మతులకు గురై వెలగడంలేదు. దీంతో రాత్రి వేళ రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. చీకటి కారణంగా తరచూ వాహన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్యను 'న్యూస్‌టుడే' జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ మచిలీపట్నం ప్రాజెక్టు ఏఈ వెంకటరమణ దృష్టికి తీసుకువెళ్లగా వీధిదీపాలకు మరమ్మతులు చేయిస్తామన్నారు.

పురుగు మందుల అతి వినియోగంతో అనర్థాలు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: వరి చేలలో పురుగు మందులను అవసరం మేరకే పిచికారీ చేయాలని.. అతిగా వినియోగిస్తే అనర్థాలు తప్పవని ఏడీఏ మురళీకృష్ణ పేర్కొన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరులో రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వరిలో కాండం తొలుచు పురుగు ఎక్కువగా కనిపిస్తోందన్నారు. దీని నివారణకు ఐసోసైక్లోసరాం ఒక మిల్లీ లీటరు మందును లీటరు నీరు కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ- పంట నమోదు ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించారు.

రాజకీయ మనుగడ కోసమే ఆరోపణలు: తెదేపా

పెనుమంట్ర, న్యూస్‌టుడే: అన్ని వర్గాల వారిని ఆదరించే నాయకుడు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అని.. రాజకీయ మనుగడ కోసం కొందరు వైకాపా నాయకులు ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెదేపా నాయకులు పేర్కొన్నారు. పొలమూరు గ్రామంలో తెదేపా గ్రామ అధ్యక్షుడు పెన్మెత్స వివేక రాఘవేంద్ర రాజు, పార్టీ శ్రేణులతో కలిసి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జి చింతపల్లి రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే పితానిని విమర్శించే స్థాయి వైకాపా నాయకుడు చింతపల్లి గురుప్రసాద్‌కు లేదన్నారు.

మరమ్మతుల పేరిట.. మాయాజాలం!

అడ్డగోలుగా తవ్వకాలు, మట్టి రవాణా

మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని పలు గ్రామాల్లో అనుమతుల్లేకుండా వ్యవసాయ భూములను ఆక్వా చెరువులుగా మార్చేస్తున్నారు. ఆక్వాసాగు చెరువులకు అనుమతి తప్పనిసరని ప్రభుత్వం స్పష్టం చేసినా కొందరు నిబంధనలు పాటించడం లేదు. రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

నరసాపురం నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాలకు సాగునీరు సక్రమంగా అందదు. చుట్టూ ఉప్పుటేరు కాలువలు ఉండటంతో వరి పంట దిగుబడులు తగ్గి రైతులు, కౌలుదారులు ఆర్థికంగా నష్టపోతున్నారు. దీంతో అనుమతులు ఉన్నా.. లేకున్నా చేలను చెరువులుగా మార్చేస్తున్నారు. మండలంలోని కాళీపట్నం తూర్పు, నవుడూరివాని గురువు, కేపీపాలెంసౌత్ తదితర గ్రామాల్లో ప్రస్తుతం ఆక్వా చెరువుల తవ్వకం జోరుగా సాగుతోంది. వీటి నుంచి వచ్చే మట్టిని దళారులు, వ్యాపారులు అధికారులు, సిబ్బందికి ముడుపులు ఇచ్చి అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే చెరువులు మరమ్మతులు చేసినట్లు చెప్పి తప్పించుకొంటున్నారు. ఈ అంశాన్ని 'న్యూస్‌టుడే' తహసీల్దారు కె.రాజకిశోర్ దృష్టికి తీసుకెళ్లగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి అనుమతి లేకుండా చెరువులు తవ్వుతున్న, మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



చెరువు తవ్వుతున్న ప్రాంతం

పంటబోదెలో వృద్ధుడి మృతదేహం

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట వేమవరం పరిధి నెహ్రూనగర్ వద్ద పంట బోదెలో వృద్ధుడి మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడిని అత్తిలికి చెందిన తలారి నటరాజు(60)గా గుర్తించినట్లు ఆచంట ఎస్సై కె.వెంకటరమణ తెలిపారు. కొద్దికాలం నుంచి అతడి మానసిక పరిస్థితి బాగోలేదని.. బంధువులు ఆచంటలో ఉండటంతో ఆయన ఇక్కడకు వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్సై వివరించారు. దీనిపై అతడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేశామన్నారు.

యువకుడి మృతిపై విచారణకు డిమాండ్

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ఇటీవల వెంకటాపురం పరిధి రాపాక పంట కాలువ వద్ద వర్ధనపు కిరణ్ కుమార్ మృతి చెందిన ఘటనపై పలు అనుమానాలు ఉన్నాయని.. దీనిపై విచారణ జరిపించాలని మాల మహానాడు అధ్యక్షుడు నల్లి రాజేశ్ డిమాండ్ చేశారు. గురువారం పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు.

బంగారు ఆభరణాల చోరీ

మొగల్తూరు, న్యూస్‌టుడే: వెంప గ్రామంలోని ఓ ఇంట్లో నాలుగు కాసుల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వృద్ధురాలు ఆభరణాలను ఇంట్లో భద్రపరచగా గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. దీనిపై తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

రహదారి ప్రమాదంలో గాయాలు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: రుస్తుంబాదకు చెందిన వృద్ధుడు దువ్వాడ సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి వెండి ఆభరణాలు తయారు చేసి విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. ఆయన ఈ నెల 27న సాయంత్రం సైకిల్‌పై కొనుగోలు దారుడి ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా వెనుక నుంచి ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను ఆయన కుటుంబ సభ్యులు భీమవరంలోని ప్రయివేటు ఆసుపత్రిలో చేర్చారు. దీనిపై బాధితుడి కుమారుడు నాగబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేశామని ఎస్సై పట్టణ ఎస్‌ఐ ఎస్ఎన్ ముత్యాలరావు తెలిపారు.

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

స్థానికుల ఫిర్యాదు మేరకు భూముల పరిశీలన

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని కడకట్ల, యాగర్లపల్లి, సత్యవతి ప్రాంతాల్లోని భూములను సబ్‌రిజిస్ట్రార్ పీతల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పురపాలక కమిషనర్ ఎం.ఏసుబాబు, మండల రెవిన్యూ అధికారి సునీల్ కుమార్, తెదేపా నాయకుడు గొర్రెల శ్రీధర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆయా ప్రాంతాల స్థానికుల నుంచి పీజీఆర్ఎస్ ద్వారా మార్కెట్ రేటు అధికంగా ఉందని ఫిర్యాదులు వచ్చాయన్నారు. వచ్చే ఫిబ్రవరి నుంచి పురపాలక సంఘంలో ప్రభుత్వం భూముల ధర పెంచనుంది. ఉన్నతాధికారులకు తెలియజేసి పెరిగే ధరను ఆయా ప్రాంతాలకు పెంచకుండా చూడటం లేదా ప్రస్తుతం అక్కడ ఉన్న ధర చదరపు గజం రూ.11 వేలను తగ్గించే విధంగా ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నామని తెలిపారు.

అవస్థలు తొలిగాయి

తణుకు గ్రామీణం న్యూస్‌టుడే: పురపాలక సంఘ పరిధిలోని 23 వార్డు బొమ్మల వీధిలో రూ.8 లక్షలతో కల్వర్టు నిర్మాణం చేపట్టారు. గతంలో కల్వర్టు శిథిలావస్థకు చేరి ఇనుప చువ్వలు బయటకు రావడంతో అటుగా ప్రయాణించే స్థానికులు పలు ఇబ్బందులకు గురయ్యారు. దీనికితోడు మురుగు నీటి పారుదల సక్రమంగా లేక దుర్వాసన వెదజల్లి, దోమల విజృంభించడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. కల్వర్టు నిర్మాణం చేపట్టడంతో స్థానికుల అవస్థలు తొలిగాయి.

శ్రీవారికి ఏకాదశి పూజలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలోని శ్రీభూ సమేత వేంకటేశ్వరుడికి గురువారం ఏకాదశి సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని విశేషంగా చందనం, వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. స్వామివారిని గజమాలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందించారు.

వైభవంగా తులసీ దళార్చన

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక రామచంద్రరావుపేటలో ఉన్న శ్రీకృష్ణ ధ్యానయోగ మందిరంలో భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం స్వామికి తులసీ దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇవటూరి శశికాంత్ శర్మ ఈ కార్యక్రమం నిర్వహించారు. సుమారు నాలుగు బస్తాల తులసీ దళాలు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి సేకరించి స్వామికి అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి ఇందుకూరి మోహనరాజు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడికి.. అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అంతర్వేది ఏకాదశిని పురస్కరించుకొని గురువారం అత్తిలిలోని శ్రీ భూ సమేత వేంకటేశ్వరుడి ఆలయ ప్రాంగణంలో వెలసిన లక్ష్మీనరసింహుడికి ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని రకరకాల పుష్పాలతో, పండ్లతో స్వామివారిని విశేషంగా అలంకరణ చేశారు. తెల్లవారు జాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వామికి పంచామృతాభిషేకాలు.. భాగ్యలక్ష్మిపేట(తాడేపల్లిగూడెం వన్ టౌన్), న్యూస్‌టుడే: పట్టణంలోని భాగ్యలక్ష్మీపేట మారుతీ ఆలయంలోని లక్ష్మీనరసింహ స్వామికి భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని గురువారం పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరించారు. ఈ క్రతువులో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

కనుల పండువగా కల్యాణం

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగి లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ ఉత్సవం గురువారం రాత్రి కన్నుల పండువగా నిర్వహించారు. కల్యాణ మండపాన్ని పూలతో శోభాయమానంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణమంతా విద్యుద్దీపాలంకరణ చేశారు. రాత్రి కల్యాణ తంతును పెన్మత్స శిరీష, మురళీకృష్ణ దంపతులుచే పండితులు రొంపిచర్ల వేణు గోపాలాచార్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాల సందర్భంగా గురువారం ఉదయం స్వామివారికి ఏకాదశి తీర్థం అందించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణ ఉత్సవాన్ని తిలకించారు. దేవాదాయశాఖ అధికారి కొమ్మిరెడ్డి సూర్యనారాయణ, అర్చకులు వెంకట సాయి శ్రీనివాసులు, గ్రామ పెద్దలు, భక్తులు హాజరయ్యారు.

నేత్రపర్వంగా వార్షికోత్సవం

బంగారుగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మండలంలోని బంగారుగూడెంలో లక్ష్మీనరసింహస్వామి వార్షిక కల్యాణాన్ని భాజపా మండలాధ్యక్షుడు సమయమంతుల కాశీ విశ్వనాథం చేతుల మీదుగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని భాజపా నాయకురాలు గట్టిం సింధు, జిల్లా మీడియా కన్వీనర్ నరిశే సోమేశ్వరరావు, నియోజకవర్గ కో కన్వీనర్ రామగాని సత్యనారాయణలు దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సమస్యలు విన్నారు.. పరిష్కరిస్తామన్నారు

ఈనాడు ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని సుబ్బారావుపేట, 5వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'వాక్ విత్ కమిషనర్' కార్యక్రమంలో ఆయన 5వ వార్డులో ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించేందుకు పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ సిబ్బందికి అక్కడికక్కడే ఆదేశాలు జారీచేశారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఏసుబాబు

❓ మురుగు నీరు పారడం లేదు. మంచి నీరు సరిగా రావడం లేదు. దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. - అలిగి ధనలక్ష్మి

❓ రోజు విడిచి రోజు చెత్తను తీసుకెళ్తున్నారు. దీంతో ఇబ్బంది పడుతున్నాం - ఎం. సత్యనారాయణ

❓ ఇంట్లోకి నీరు నీళ్లు రావడం లేదు. బయట కుళాయిలో నీరు పట్టుకోవాల్సి వస్తోంది. బయట కుళాయిలో నీరు మురికిగా వస్తున్నాయి - ఎన్నవపు వెంకాయమ్మ, పి.వి.శిరీష

❓ వీధి చివరలో ఉన్న కోడిమాంసం దుకాణం నుంచి వచ్చే నీరు చాలా దుర్వాసనతో ఉంటోంది. మురుగు నీరు వేగంగా వెళ్లకపోవడంతో వీధిలో దుర్వాసన వెదజల్లుతోంది. - దంగేటి శ్రీనివాసరావు

❓ మా ఇంటి పక్కన ఉన్న అపార్టుమెంటు వారు మురుగు కాలువను మూసివేశారు. మా మురుగు వెళ్లడానికి దారి లేదు. అధికారులు డ్రెయిన్‌ను ఓపెన్ చేయించాలి - సంకు కేశవస్వామి

❓ ఖాళీ స్థలాల్లో కొంతమంది చెత్తను వేసి వెళ్లిపోతున్నారు. దుర్గంధం వ్యాపించి ఇళ్లలో ఉండలేకపోతున్నాం. - పంజా సతీష్

చర్యలు చేపడతాం డ్రెయిన్లలో, రోడ్డు పక్కన నిర్లక్ష్యంగా చెత్త వేసేవారికి అవగాహన కల్పిస్తాం. అతిక్రమించిన వారికి జరిమానా విధిస్తాం. మురుగు కాలువల్లో పూడిక తీయిస్తాం. మంచినీరు సక్రమంగా వచ్చేలా చేస్తాను. మంచినీటి కుళాయిల్లో మురుగునీరు కలవకుండా చర్యలు తీసుకుంటాం. నీటిలో క్లోరినేషన్ శాతం కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకుంటాం.. రోజూ చెత్తను పట్టుకెళ్లేలా సిబ్బందికి ఆదేశాలు ఇస్తాం. డ్రెయిన్లు పూడ్చి నిర్మాణాలు చేసేవారిపై చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
అత్తిలి	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిచెరువు నుంచి కుంచనపల్లికి వెళ్లే రహదారిలో పురపాలక కుళాయి నీరు సరిగా రాక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు - **రఘు, స్థానికుడు**

✔ పురపాలక కుళాయి నీరు సమృద్ధిగా వచ్చేలా చర్యలు చేపడతాం - **ఎం.ఏసుబాబు,పురపాలక కమిషనర్.**

? బ్రహ్మానందరెడ్డి మార్కెట్ నుంచి సవిత్రుపేటకు వెళ్లే రహదారిలో చెత్త పేరుకుని రహదారిలోకి వస్తోంది- **అంజి, స్థానికుడు**

✔ రహదారిలో చెత్తను తొలగించేలా చర్యలు చేపడతాం - **సోమేశ్వరరావు, శానిటరి ఇన్‌స్పెక్టర్**

ఎలక్ట్రీషియన్ల సంఘానికి కార్యాలయం

మాట్లాడుతున్న భీమారావు

తణుకు, న్యూస్‌టుడే: ఎలక్ట్రీషియన్లకు యూనియన్ కార్యాలయం కేటాయించడం అభినందనీయమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక రాజీవ్ గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యూనియన్ సమావేశాలు, కార్యకలపాల నిర్వహణ, అందరికీ అందుబాటులో ఉండే విధంగా కార్యాలయం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. దీనికి కృషిచేసిన ఆరిమిల్లి రాధాకృష్ణ చేసిన మేలు కార్మికులు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు. కార్యాలయం కేటాయించడంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్, మాజీ కౌన్సిలర్ గమ్మళ్ల హనుమంతురావు ఎంతగానో సహకరించారన్నారు. కార్యక్రమంలో నాయకులు గండి రామకృష్ణ, సత్తిబాబు, యూనియన్ ఉపాధ్యక్షులు జాన్, పోతురాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వైద్యానికి కూటమి పెద్ద పీట:ఆరిమిల్లి

తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా వైద్యానికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు జిల్లా ఆసుపత్రిలో గురువారం రక్తనిధితో పాటు ఫిజియోథెరపీ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.

రక్తనిధిని కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాధాకృష్ణ, రాహుల్‌కుమార్

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి నాణ్యమైన వైద్యాన్ని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీర్ఘకాలికంగా ఎంతో మందికి అవసరమైన రక్తనిధి, ఫిజియోథెరపీ సెంటర్ అవసరాలను గుర్తించి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, సంయుక్త కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి చొరవతో వీటిని ప్రారంభించామన్నారు. జన్యులోపంతో బాధపడే వారికి, ముక్కు, నోరు, చెవుల నుంచి రక్తం వచ్చే రోగులకు ఇంజెక్షన్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. తణుకులోని పలు ప్రైవేటు ఆసుపత్రులను అనుసంధానం చేసి అన్ని విభాగాలను పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్యులు పాల్గొన్నారు.

కొలువుల కల్పవల్లి

వేదకుమారి

కడకట్ల(తాడేపల్లిగూడెం వన్ టౌన్), న్యూస్‌టుడే: ప్రభుత్వం కొలువులో ఉంటూనే ఏపీపీఎస్సీ గ్రూపు-2 ద్వారా విజేతగా తాడేపల్లిగూడెం కడకట్లకు చెందిన నలబాయి వేదకుమారి విజయం సాధించారు. ఆమె 2019లో పెంటపాడు మండలం పంచాయితీ కార్యదర్శిగా ప్రభుత్వ కొలువు పొందారు. అనంతరం 2023 తణుకు జ్యుడిషియల్(కోర్టు) జూనియర్ అసిస్టెంట్‌గా, ఫీల్డ్ అసిస్టెంట్ కొలువులకు ఎంపికయ్యారు. ఉండ్రాజవరం మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా, అనంతరం తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ గ్రూప్-2కు ప్రయత్నించారు. దీంతో 2026 ఫలితాల్లో రాష్ట్ర పంచాయితీ రాజ్ అండ్ ఇంజినీరింగ్ హెచ్‌ఓడీ విభాగంలో సెక్షన్ అధికారిగా కొలువు పొందారు. ఈ సందర్భంగా వేదకుమారి మాట్లాడుతూ తన భర్త, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఇంది సాధ్యమైందని వివరించారు. ఆమెను పలువురు అధికారులు, స్నేహితులు అభినందించారని వివరించారు.

ముగిసిన జేఈఈ మెయిన్స్

కడకట్ల,పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పట్టణంలోని శశి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ విద్యా సంస్థల్లో ప్రవేశాలకు గాను నిర్వహిస్తున్న జేఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిశాయని ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. దీనిలో భాగంగా ఉదయం నిర్వహించిన పరీక్షకు 120 మందికి గాను ఐదుగురు గైర్హాజరయ్యారని వివరించారు.

✦ తాడేపల్లిగూడెం మండలంలోని శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ విద్యా సంస్థల్లో ప్రవేశాలకు గాను నిర్వహిస్తున్న జేఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిశాయని ప్రధానోపాధ్యాయుడు రత్నాకర్‌రావు తెలిపారు. దీనిలో భాగంగా ఉదయం నిర్వహించిన పరీక్షలో 150 మందికి గాను 8 మంది గైర్హాజరయ్యారని వివరించారు.

గాంధీ భవనంలో కవితా సమ్మేళనం

నిడమర్రు, న్యూస్‌టుడే: గాంధీ వర్ధంతి సందర్భంగా పెదనిండ్రకొలను గాంధీ భవనంలో ఈనెల 30న కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సర్వోదయ మండలి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. గాంధీ స్మృతి కార్యక్రమం, శాంతిసేన ప్రదర్శన, సర్వమత ప్రార్థనలు, గాంధేయం పుస్తకావిష్కరణ, గాంధేయ కవితా రచయితలకు సన్మాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పాల్గొంటారన్నారు.

ఉల్లిపాయల మార్కెట్ జట్టు యూనియన్ వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ఉల్లిపాయల మార్కెట్‌జట్టు యూనియన్ (సీఐటీయూ అనుబంధం) వార్షికోత్సవం గురువారం స్థానిక బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో ఉల్లిపాయల జట్టు వర్కర్స్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి చల్లా చంద్రరావు అధ్యక్షత వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

యూనియన్ సీనియర్ సభ్యులు గంటా త్రిమూర్తులు జెండాను ఆవిష్కరించారు. 2025 సంవత్సరం కార్యకలాపాల రిపోర్టును బంకురు నాగేశ్వరరావు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు సిరపురపు రంగారావు, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు చిర్ల పుల్లారెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, పట్టణ కన్వీనర్ జవ్వాది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు దారేశారు

పెంటపాడు (తాడేపల్లిగూడెం టూటౌన్), న్యూస్‌టుడే : పెంటపాడు చెక్‌పోస్ట్ నుంచి అల్లంపురం వెళ్లే ప్రధాన రహదారిలో గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఈ దారిలో నిత్యం వందల మంది ప్రయాణం సాగిస్తున్నారు. రాత్రుళ్లు ఈ మార్గంలో గుంతలు కనపడక వాహనాలు అదుపు తప్పి చోదకులు గాయాల పాలవుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా... కనీసం గుంత పూడ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టలేదని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిర్లక్ష్యంగా వదిలేశారు

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : పట్టణంలోని కొత్త వంతెన నడకదారి ప్రమాదకరంగా మారింది. ఇక్కడి సిమెంట్ బల్లలు విరిగిపోయాయి వాటి మరమ్మతుల కోసం కొత్త ఫలకాలు తీసుకొచ్చి నిరుపయోగంగా వదిలేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో నడక మార్గాల్లో వెళ్లే పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి కోరుతున్నారు.

దిమ్మెలు మరిచారు

తణుకు గ్రామీణం న్యూస్‌టుడే: సజ్జాపురం తల్లిపిల్ల ఆసుపత్రి రోడ్డు శివారులో డ్రెయినేజీ పూడిక తీసే నిమిత్తం వాటిపై ఉన్న పలకలు తొలగించి తిరిగి వాటిని ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు నెల రోజులు కావస్తున్నా డ్రెయినేజీపై పలకలు ఏర్పాటు చేయకపోవడంతో అటుగా రాకపోకలు సాగించేందుకు పలు అవస్థలు పడుతున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ స్పందిస్తూ దిమ్మెలు వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

తప్పులు లేని పాస్ పుస్తకాలు అందించడమే లక్ష్యం : జేసీ

ఇరగవరం, న్యూస్‌టుడే: పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సంయుక్త కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. ఇరగవరం మండలం కంతేరులో రెవెన్యూ సభలో ఆయన మాట్లాడారు. రీసర్వే పూర్తయిన కంతేరులో ముసాయిదా పాసు పుస్తకాలు పంపిణీని గురువారం ఆయన పరిశీలించారు. ఈకేవైసీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాల్లో పొరపాటుగా ముద్రించినవి ఉంటే పరిశీలించుకుని అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సవరించిన పాసుపుస్తకాలను కాలయాపన చేయకుండా వెంటనే రైతులకు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇరగవరం తహసీల్దారు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీవో కౌసర్ బానో, తహసీల్దారు ఎం.సుందరరాజు, కంతేరు సర్పంచి గుడిమెట్ల ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు దుర్గ, గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మహిళకు పరామర్శ.. కంతేరులో గత రెండేళ్లగా తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన కొవ్వూరి లక్ష్మిని ఆమె ఇంటికి వెళ్లి జేసీ పరామర్శించారు. వెంటనే వైద్యసహాయం అందించాలని, ప్రభుత్వ పథకాలు, పింఛను అందేలా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సొంత ఆదాయ వనరులు సమకూర్చుకోవాలి

మాట్లాడుతున్న అధికారులు

ఇరగవరం, న్యూస్‌టుడే: పంచాయతీలు సొంత ఆదాయ వనరులు సమకూర్చుకోవడం ద్వారా గ్రామాల్లో ఎక్కువ మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవకాశం కలుగుతుందని ఎంపీడీవో ఎ.శ్రీనివాసు అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఆర్‌జీఎస్ఏ, ఈ-గవర్నెన్స్ పై గురువారం అత్తిలి, ఇరగవరం, పెనుమంట్ర మండలాలకు సంబంధించిన కార్యదర్శుల శిక్షణ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఇంటి పన్ను, చేపల చెరువులు, కొబ్బరి చెట్ల లీజులు సక్రమంగా వసూలు చేయాలని ఉప ఎంపీడీవో(పంచాయతీ రాజ్) పీవీ నరసింహమూర్తి అన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకొని ఈ-గవర్నెన్స్ అమలు చేయడం ద్వారా ప్రజలకు సత్వర సేవలందించడానికి అవకాశం కలుగుతుందన్నారు. సమావేశంలో ఉప ఎంపీడీవో(జీఎస్‌డబ్ల్యూఎస్) వీవీ నారాయణ, ఎవో రంగమ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని శుభ్రం చేశారు

పెంటపాడు (తాడేపల్లిగూడెం టూటౌన్), న్యూస్‌టుడే : పెంటపాడు భవిత కేంద్ర వద్ద ముళ్ల పొదల మధ్య ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని అధికారులు శుభ్రం చేయించారు. ఈ నెల 27న ఈనాడులో అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఎమ్మెల్యే శ్రీనివాస్ చొరవతో సీడీపీవో సరస్వతి ఆదేశాలతో మిగిలిన పనులను పూర్తి చేసి అంగన్‌వాడీ కేంద్రాన్ని వినియోగించాలని ఆదేశించారు.

తారలుగా తీర్చిదిద్దుతున్న వేళ !

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక

అభ్యసనలో విద్యార్థులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణతకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చర్యలు తీసుకుంటోంది. ఉన్నత చదువులతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు తొలిమెట్టుగా ఉండే పది పరీక్షల్లో ఉత్తీర్ణతతో కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంపొందించి వారు మంచి మార్కులతో ఉత్తీర్ణత అయ్యేలా చూస్తోంది. మొన్నటి వరకు విద్యార్థులకు మార్కులకు అనుగుణంగా ఏ,బీ,సీ,డీ గ్రేడ్లు ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ విధానంలో మార్పు చేసి వాటికి బదులు స్టార్లుగా విద్యార్థుల్ని విభజించారు. ప్రత్యేక తరగతులతో రైజింగ్ స్టార్లను షైనింగ్ స్టార్లుగా తీర్చిదిద్దుతున్నారు.

మంచి ఫలితాలనిస్తోంది : ✪ వంద రోజుల ప్రణాళికలో భాగంగా రోజూ సాయంత్రం వేళ ఒక పాఠ్యాంశంలో 20 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. అన్ని పాఠ్యాంశాల్లో వచ్చిన మార్కులతో పాటు ఇప్పటివరకు జరిగిన పరీక్షల్లో వచ్చిన మార్కులకు అనుగుణంగా విద్యార్థులను షైనింగ్, రైజింగ్ స్టార్లుగా విభజించారు. ✪ ఏ,బీ గ్రేడ్ విద్యార్థులను షైనింగ్ స్టార్స్‌గా, సీ,డీ గ్రేడ్‌లలో ఉన్నవారిని రైజింగ్ స్టార్స్‌గా మార్పుచేశారు. రైజింగ్ స్టార్స్‌ను షైనింగ్ స్టార్స్‌గా తీర్చిదిద్దేలా ప్రణాళికాయుత బోధన చేస్తున్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తిస్తూ సులువుగా అర్థమయ్యేలా బోధన చేస్తున్నారు. పదిలో నూరు శాతం ఉత్తీర్ణతకు చేస్తున్న కృషి మంచి ఫలితాలు ఇస్తున్నట్లు డీఈవో నారాయణరావు చెప్పారు.

బాల్య వివాహాల నిరోధంపై అవగాహన

మారంపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు బాల్య వివాహాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జి.మోజెస్ సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహాల నిరోధంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి.అన్నపూర్ణ, కె.బాగారం, చర్చి సంఘస్థులు, స్థానికులు పాల్గొన్నారు.

జాతీయ సమ్మెలో పాల్గొనాలి

రామ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రతాప్, తదితరులు

తణుకు, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 12న జరిగే జాతీయ సమ్మెలో ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులు పాల్గొనాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం సమ్మె నోటీసును పురపాలక కమిషనర్ టి.రామ్‌కుమార్‌కు అందజేసి మాట్లాడారు. ప్రతాప్, మండల కో-కన్వీనర్ ఆదినారాయణ బాబు మాట్లాడుతూ 4 కార్మిక కోడ్ల అమలుతో కార్మికులు బానిసలుగా మారిపోతారన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 29 చట్టాలు కార్పొరేట్ల కాళ్ల కింద మోదీ ప్రభుత్వ పెట్టడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో సుధాకర్, అయ్యప్ప, సత్యనారాయణ, మణి, నాగేంద్ర కుమార్, జ్యోతిబాబు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు మామిడి దాన వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురువారం వీటికి సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్ బాషా, ఎస్.కె.బాషా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'అది కల్తీ నెయ్యే'

భాగ్యలక్ష్మిపేట(తాడేపల్లిగూడెం వన్ టౌన్), న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో తిరుమల లడ్డూ తయారీ నెయ్యిలో కల్తీ జరిగిందని తాడేపల్లిగూడెం తెదేపా నాయకులు అన్నారు. గురువారం పార్టీ విడిది కార్యాలయంలో రాష్ట్ర భవన, ఇతర నిర్మాణాల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సిట్ ఇచ్చిన నివేదికలో కల్తీ నెయ్యి విక్రయించారని నిర్ధారించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్నివీసు కృష్ణమోహన్, ఏపీ వైశ్యకార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళి, ఏపీ మైనార్టీ సెల్ నాయకుడు షేక్ బాజీ, జిల్లా తెలుగు రైతు సంఘ అధ్యక్షుడు పాతూరి రాంప్రసాద్ చౌదరి, జిల్లా మీడియా ప్రతినిధి శ్రీరాముల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా స్వాగత సభ

కడకట్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పట్టణంలోని ఆదికవి నన్నయ వర్సిటీ ఫార్మసీ 2025 విద్యార్థులు నూతన విద్యార్థులకు గురువారం స్వాగత సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు టి.అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్నేహపూర్వకంగా విద్యను అభ్యసించాలన్నారు. ఇవే భవిష్యత్‌లో మధుర జ్ఞాపకాలుగా మిగులుతాయని వివరించారు. ప్రతి విద్యార్థి ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ముందుగా క్యాంపస్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల కోర్స్ సమన్వయ కర్తలు, ఆచార్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాల్గొన్న ఆచార్యులు, విద్యార్థులు

జింకు లోపంతో అప్రమత్తంగా ఉండాలి

ఇరగవరం, న్యూస్‌టుడే: రబీలో వరి చేలలో జింకు ధాతు లోపం ఎక్కువగా ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండి నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి రాఘవేంద్రరావు అన్నారు. గోటేరు, అయినపర్రు గ్రామాల్లో గురువారం వరి చేలను పరిశీలించారు. ముందుగా నాట్లు వేసిన చేలలో ఈ సమస్య ఉందన్నారు. చేలలో అధికంగా ఉన్న నీరు తీసివేసి ఆరగట్టాలన్నారు. సల్ఫైడ్ ఇంజూరీ సమస్య కూడా కొన్ని చేలల్లో ఉందన్నారు. దీని నివారణకు సల్ఫైడ్ ఉన్న ఎరువులు వాడకాన్ని నిలిపివేయాలన్నారు. జింకు లోపానికి ఒక లీటర్ల నీటికి 2గ్రాముల జింకు ద్రావణం పిచికారీ చేయాలన్నారు.

దివ్యాంగ పిల్లలకు శిక్షణ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: సుబ్బారావుపేటలో ఉన్న భవిత దివ్యాంగుల శిక్షణా కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్సలో శిక్షణ ఇవ్వనున్నట్లు మండల విద్యాధికారి వి.హనుమ తెలిపారు. వివిధ పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ పిల్లలకు శిక్షణ ఇచ్చి ఈనెల జిల్లా స్థాయిలో సమగ్ర శిక్షణ వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే పోటీలో పాల్గొనేలా చేస్తామన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పతకాలు, ప్రశంసా పత్రాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్ర ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్.కె.బాల ఈశ్వరయ్య, ఎం.చంద్రకుమారి ఉష, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొట్లాట ఘటనలో 13 మందిపై కేసులు

అత్తిలి (గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎర్రనీలిగుంట గ్రామంలో పాతకక్షల నేపథ్యంలో జరిగిన కొట్లాటకు సంబంధించి ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు 13 మందిపై కేసులు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు ఎర్రనీలిగుంట గ్రామానికి చెందిన పెచ్చెట్టి శ్రీనివాసరావు (తండ్రి జగన్నాథరావు), పెచ్చెట్టి శ్రీనివాసరావు (తండ్రి నరసింహమూర్తి) కుటుంబాలకు పాతకక్షలున్నాయి. ఈ నెల 28న పెచ్చెట్టి శ్రీనివాసరావు (తండ్రి జగన్నాథరావు), అతని కుటుంబ సభ్యులు తనను, తన కుటుంబ సభ్యులను ఇనుప పైపులతో కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని పెచ్చెట్టి శ్రీనివాసరావు (తండ్రి నరసింహమూర్తి) ఫిర్యాదు చేశారు. తన ఇంటి మీదకు వచ్చి తీవ్ర అసభ్య పదజాలంతో బూతులు తిట్టి, కర్రలు, ఇనుప రాడ్లతో పెచ్చెట్టి శ్రీనివాసరావు (తండ్రి నరసింహమూర్తి) అతని కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపర్చారని పెచ్చెట్టి శ్రీనివాసరావు (తండ్రి జగన్నాథరావు) పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్షతగాత్రులు తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అక్కడి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఇరువురి కుటుంబ సభ్యులు 13 మందిపై కేసులు నమోదు చేసినట్లు హెచ్‌సీ బీ.శ్రీనివాస్ తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తాడేపల్లిగూడెం కోర్టులో

O.S.No. 430 of 2025

Between: తోట తులసీ లక్ష్మి ... వాది

And

1. తోట సంపత్‌కుమార్ వగైరా ... ప్రతివాదులు

To

1వ ప్రతివాది: తోట సంపత్ కుమార్ S/o వెంకటేశ్వరరావు, హిందువు, పురుషుడు, వయస్సు 65 సం॥రం॥లు, అడ్వకేటు, డోరు నెం. 7-24-16, పాతూరు, తాడేపల్లిగూడెం-1, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో O.S.No. 430 of 2025 నందు 1వ ప్రతివాది అయిన మీకు దావా సమన్లు, కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను పంపిననూ సదరు అడ్రసులో మీరు లేరని మరియు మీరు ఏ విధమైన సమాచారము లేకుండా యిల్లు విడిచి వెళ్లిన సమాచారముతో దావా సమన్లు నోటీసులు తిరిగి వచ్చినందున శ్రీ కోర్టు వారు మీకు యీ పేపరు ప్రకటన ద్వారా దావా సమను అమలు చేయవలసినదిగా ఆర్డరు వేస్తూ దావాను ది. 05-02-2026 సం॥రం॥ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ది. 05-02-2026 తేదీ ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా గాని లేక మీ న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల సదరు దావాలోని అంశములు మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

తాడేపల్లిగూడెం 27-01-2026

Sd/- K.V.V.Satyanarayana
వాది తరపు న్యాయవాది, తాడేపల్లిగూడెం
సెల్: 94401 43195

(c) eenadu

అతని సంకల్పం వైకల్యాన్ని ఓడించింది

పోటీలో విజేతగా నిలిచి ఆదర్శం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: సర్కారు కొలువు సాధన ఎందరికో కల. అందులోనూ గ్రూప్స్‌కు పోటీ మరింత ఎక్కువ. ప్రకటన వెలువడితే లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేస్తుంటారు. కొలువుదీరడమే ధ్యేయంగా రేయింబవళ్లు శ్రమిస్తారు. అందులో కొందరే సంకల్పంతో సాగి విజేతలుగా నిలిచి కలను సాకారం చేసుకుంటారు. అటువంటి వారిలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన మోతుకూరు సురేష్ బాబు ఒకరు. ఏడేళ్లుగా మంచానికే పరిమితమైన ఆ యువకుడు తన సంకల్ప సిద్ధితో వైకల్యాన్ని వెక్కిరించి గ్రూప్- 2 ఫలితాల్లో విజేతగా నిలిచారు. తల్లిదండ్రులకు తాను భారం కాకూడదని సురేష్ బాబు నిర్ణయించుకున్నారు. సర్కారు కొలువుపై గురి పెట్టారు. చక్రాల కుర్చీలో ఉండే చదువు సాగించారు. ఈ నేపథ్యంలో గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడడంతో అందుకు అవసరమైన పుస్తకాలు తెప్పించుకున్నారు. సామాజిక మాధ్యమాల్లోని ఉచిత తరగతుల సహకారంతో పరీక్షకు సన్నద్ధమయ్యారు. తాజాగా వెలువడిన ఫలితాల్లో రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా విభాగంలో సహాయ సెక్షన్ ఆఫీసర్(ఏఎస్‌వో) ఉద్యోగానికి ఎంపికయ్యారు.

మంచం పైనుంచే పరీక్షకు సన్నద్ధం

ప్రొద్దుటూరు పట్టణం వసంతపేటకు చెందిన సుబ్రహ్మణ్యం, అంజనమ్మలకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు సురేష్‌బాబు. ఎంబీఏ పూర్తి చేసిన తర్వాత తిరుపతిలోని ఓ ప్రైవేట్ సంస్థలో అకౌంటెంట్‌గా మూడేళ్లపాటు పని చేశారు. జీవితం సాఫీగా సాగుతోందనుకుంటున్న సమయంలో విధి అతనిపై కక్ష గట్టింది. పది లక్షల మందిలో ఒకరికి వచ్చే వెన్నెముక వ్యాధి రూపంలో అతన్ని మంచాన పడేలా చేసింది. ఏడేళ్లపాటు ఇంటి నుంచి బయటికి అడుగు పెట్టలేదు. తండ్రి సుబ్రహ్మణ్యం చెన్నకేశవ స్వామి దేవాలయంలో రాత్రి కాపలాదారుడిగా విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. అతనికి సురేష్‌బాబు వైద్యఖర్చులు భారంగా మారాయి.

‘ఈనాడు - ఈటీవీ’ ఆధ్వర్యంలో..
జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు నేడు

కడప విద్య, న్యూస్‌టుడే: ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లాస్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం జరగనున్నాయి. కడప నగరం కొత్త బస్టాండ్ సమీపంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా కడప నగరం, ప్రొద్దుటూరు, ఖాజీపేట, మైదుకూరు, రైల్వేకోడూరు, రాయచోటి పట్టణాల్లోని 16 ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు హాజరవుతారు. మొత్తంగా 192 మంది ‘ఈనాడు’ ప్రతిభా పాటవ పోటీలకు హాజరు కావాల్సి ఉంది. విద్యార్థులు ఉదయం తొమ్మిది గంటలకల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుందని నిర్వాహకులు సూచించారు.

చూస్తూ ఉంటాం.. మేస్తూ పోండి

- ప్రభుత్వ భూముల్లో అక్రమార్కులు
- సహకరిస్తున్న కొందరు అధికారులు!

పత్రపల్లి శివారులో ఆక్రమిత భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ దామోదర్‌రెడ్డి, వీఆర్వో వెంకట సుబ్బారెడ్డి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లె రెవెన్యూ గ్రామం పత్రపల్లి శివారులో చెరువు ఉంది. ఈ తటాకానికి ఎగువన ఆర్ఎస్ఆర్ ప్రకారం సర్వే సంఖ్య 334/2లో 379.80 ఎకరాల ప్రభుత్వ భూమి కొండగా నమోదైంది. ఈ భూమిని దక్కించుకోవాలని కొందరు నాయకులు, వారి అనుచరులు రెండేళ్ల కిందట సబ్ డివిజన్ చేయించారు. కొత్త నంబరు 473లో 17.67 ఎకరాలుగా నమోదు చేశారు. గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని అనుమతుల్లేకుండానే గొట్టపు బావులు తవ్వించారు. భూమికి సొంత ఆస్తిలా కంచె ఏర్పాటు చేయడానికి సిద్ధమయ్యారు. ఆలస్యంగా మేల్కొన్న అధికారులు కదలడంతో భూబకాసురులు వెనక్కి తగ్గారు. మళ్లీ గత కొన్నిరోజులుగా రెచ్చిపోతున్నారు. యంత్రాలతో ప్రభుత్వ భూమిలో ఉన్న ముళ్లపొదలు, కంపచెట్లను తొలగిస్తున్నారు. స్థానికులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ డి.దామోదర్ రెడ్డి, వీఆర్వో వెంకటసుబ్బారెడ్డి, గ్రామ సర్వేయర్ కౌసల్యా, వీఆర్ఏలు ఆక్రమిత ప్రభుత్వ భూమిని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.

- **ఉపేక్షిస్తున్న ఇంటి దొంగలు:** పత్రపల్లి శివారులో 15 ఎకరాలకు పైగా ఆక్రమించి కంపచెట్లు, ముళ్లపొదలు తొలగించినట్లు అధికారులు గుర్తించారు. చెరువుకు అతి సమీపంలోనే ఖాళీగా ఉన్న భూమిలో పాగా వేయాలని యత్నిస్తున్నారు. అందుకు కొందరు అధికారులు కూడా లోపాయికారీగా సహకారం అందిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో ఏకంగా వ్యవసాయ విద్యుత్తు సరఫరా కోసం కొత్తగా కరెంటు లైన్లు, నియంత్రికల ఏర్పాటుకు ఊతమందించారు.
- **భూ కబ్జాలను అడ్డుకుంటాం:** ఒంటిమిట్ట మండలంలోని భూ కబ్జాలపై దృష్టి సారిస్తాం. గ్రామాల వారీగా సమాచారాన్ని సేకరిస్తాం. ప్రభుత్వ భూములు పరాధీనం కాకుండా కాపాడతాం. నిర్లక్ష్యం చేసిన వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.
  - జాన్ ఇర్విన్, ఆర్డీవో, కడప

పెన్నపేరూరు రైతు సేవా కేంద్రం వద్ద నిల్చునే ఓపిక లేక వరుసగా కూర్చున్న రైతులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: బస్తా యూరియా దొరికినా చాలని పలువురు రైతులు ఆశిస్తున్నారు. వ్యవసాయ సిబ్బంది పంపిణీలో ఇష్టారీతిన వ్యవహరిస్తుండడమే ఇందుకు కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. గురువారం నాటి పెన్నపేరూరు ఉదంతమే ఇందుకు నిదర్శనం. ఇక్కడి రైతు సేవా కేంద్రానికి ఈ నెల 27న 11.970 మెట్రిక్ టన్నులు(266 బస్తాలు) యూరియా వచ్చింది. పెన్నపేరూరు, గంగపేరూరు, గొల్లపల్లి పంచాయతీల రైతులకు ఇస్తామని వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది ప్రకటించడంతో ఉదయం 8.30 గంటలకే అన్నదాతలు అధిక సంఖ్యలో వచ్చారు. దీంతో ఎలా పంపిణీ చేయాలనే విషయమై తర్జనభర్జన పడ్డారు. చివరికి ఒక పుస్తకం/రైతుకు ప్రస్తుతం ఒక బస్తా ఇచ్చేందుకు నిర్ణయించారు. ఈ సమయంలో ఒంటిమిట్ట నుంచి మండల వ్యవసాయాధికారిణి మంజులరాణి వచ్చారు. ఈ-పంట నమోదు ప్రకారం యూరియా ఇవ్వాలని, సోమశిల వెనుక జలాల్లో ముంపు కింద పరిహారం పొందిన రైతులకు ఎలా ఇస్తారంటూ పలువురు ఆమెపై మండిపడ్డారు. దీంతో చేసేదేమీలేక పంపిణీని తాత్కాలికంగా నిలిపివేశారు. ఆర్ఎస్‌కే వద్ద గంటలకొద్దీ పడిగాపులు కాచినా బస్తా కూడా దొరకలేదంటూ పలువురు దీనంగా ఇంటి ముఖం పట్టారు.

దాశరథి దర్శనం.. భక్త జన పారవశ్యం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని ఒంటిమిట్ట కోదండ రామాలయంలో సీతారామలక్ష్మణ మూర్తులకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించారు. అనంతరం మాడ వీధులు, గ్రామంలో పురుషోత్తముడి గ్రామోత్సవం వేడుకగా సాగింది. దాశరథి దర్శనంతో భక్తులు పారవశ్యం పొందారు.

ఆ ఇద్దరు.. హాకీ వీరులు

పులివెందుల : జాతీయ క్రీడ హాకీలో ఇద్దరు విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. తమ నైపుణ్యంతో ప్రాతినిధ్యం వహించే జట్లకు విజయాలు చేకూరుస్తూ ఔరా అనిపిస్తున్నారు. పేదరికం వెక్కిరిస్తున్నా వెనకడుగు వేయకుండా పట్టుదలతో జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపుతున్నారు. మంచి ఫలితాలతో ప్రశంసలు అందుకుంటున్నారు. ఆ ఇద్దరే పులివెందులకు చెందిన సంజయ్, గంగా చైతన్య.

అలా పడిన అడుగులు

సంజయ్ తండ్రి దినసరి కూలీ, తల్లి గృహిణి. గంగాచైతన్య తండ్రి లారీ డ్రైవర్, తల్లి గృహిణి. కుటుంబాల ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం. అయినా తల్లిదండ్రులు ఏ లోటూ లేకుండా చూసుకుంటున్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్న లక్ష్యంతో వడివడిగా అడుగులేస్తున్నారు. గత డిసెంబరులో 7వ తేదీ నుంచి 9 వరకు పులివెందులలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలుర రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొన్నారు. తమ ప్రతిభతో కడప జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలిపారు. ప్రతిఫలంగా సంజయ్‌ను జాతీయ స్థాయి పోటీలకు నిర్వేతలు ఎంపిక చేశారు.

ప్రతిభకు దక్కిన ప్రశంసలు

- గంగా చైతన్య సబ్ జూనియర్స్ విభాగంలో హాకీ ఇండియా మెన్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపాడు. అందుకుగాను ఉత్తమ క్రీడాకారుడి అవార్డు అందుకున్నాడు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు బెంగళూరు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంస్థలో ప్రవేశం పొందాడు. అంతర్జాతీయస్థాయిలో ప్రతిభ చూపి క్రీడా కోటాలో కొలువు సాధిస్తానని సంజయ్ చెబుతుండగా.. అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే ధ్యేయంగా నిరంతర సాధన చేస్తున్నట్లు గంగా చైతన్య తెలిపారు.

ఫ్చ్.. సూదిమందుకు చిల్లరడుగుతున్నారు!

వైద్యసేవలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు

కడప వైద్యం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యశాలల్లో సేవలపై కూటమి ప్రభుత్వం ఆరా తీస్తోంది. ప్రతి నెలా ‘పాజిటివ్ పబ్లిక్ పర్‌సెప్షన్’ పేరుతో ఆర్టీజీఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తోంది. ఇందుకుగాను కీలకమైన నాలుగు అంశాలపై ప్రశ్నలు సంధిస్తోంది. వీటికి దాదాపు అన్ని స్థాయిల వైద్యశాలలకు 30 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం.

- రాజంపేట పరిధిలోని మన్నూరు పీహెచ్‌సీలో వైద్యులు అందుబాటులో లేరని, మందులు బయట కొనమంటున్నారని 66.67 శాతం మంది చెప్పారు. పారిశుద్ధ్యంపై 60 శాతం మంది బాగోలేదన్నారు. ● తొండూరు పీహెచ్‌సీలో వైద్యులు లేరని 50 శాతం, మందులు లేవని 50 శాతం, పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంటోందని 70 శాతం మంతి తెలిపారు. పాయసంపల్లి పీహెచ్‌సీలో వైద్యులు ఉండరని 30 శాతం, మందులు ఇవ్వరని 50 శాతం, పారిశుద్ధ్య బాగాలేదని 80 శాతం మంది చెప్పారు. ● తొండూరు(44.44 శాతం), పాయసంపల్లి(53.85 శాతం) వైద్యశాలల్లో డబ్బులడుగుతున్నారని చెప్పడం గమనార్హం.● వైద్యులు అందుబాటులో ఉండరని కడప ప్రభుత్వ సర్వజన వైద్యశాల(29.04 శాతం), మానసిక వైద్యశాల(28.89), పులివెందుల జీజీహెచ్‌పై(24.36 శాతం) అభిప్రాయపడ్డారు. ● మందులు బయట కొనమంటున్నారని కడప జీజీహెచ్(23.51 శాతం), మానసిక వైద్యశాల(28.89), జీజీహెచ్ పులివెందుల(22.55 శాతం)లపై చెప్పారు. ● సేవలకు డబ్బులు అడుగుతున్నారని కడప జీజీహెచ్(21.49), మానసిక వైద్యశాల(18.92), పులివెందుల జీజీహెచ్(21.74 శాతం)లపై తెలిపారు. ● పారిశుద్ధ్యం విషయమై కడప జీజీహెచ్(40.25), మానసిక వైద్యశాల(41.69), పులివెందుల జీజీహెచ్‌లపై(40.24 శాతం) మంది అసంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రశ్న ● ఆసుపత్రి స్థాయి :
◆ పీహెచ్‌సీ-యూపీహెచ్‌సీలు
▼ ప్రభుత్వ వైద్య సేవల ఆధీనంలోని వైద్యశాలలు
❖ ఉన్నత వైద్యశాలలు
సంతృప్తి అసంతృప్తి (శాతాల్లో)

	వైద్యులు అందుబాటులో ఉంటున్నారా?			మందులు ఉచితంగా ఇస్తున్నారా?			వైద్యసేవలకు డబ్బులడుగుతున్నారా?			పారిశుద్ధ్యం ఎలా ఉంటోంది?		
	◆	▼	❖	◆	▼	❖	◆	▼	❖	◆	▼	❖
సంతృప్తి	77.19	70.4	70.96	72.5	76.5	71.11	27.7	21.2	22.9	58.6	59.4	64.1
అసంతృప్తి	22.9	29.6	29.04	27.5	23.5	28.89	72.3	78.8	77.19	41.4	40.6	35.9

ఈ- పంట.. తప్పులు సరిదిద్దుకోవచ్చిలా

ముకోసం

గోపవరం న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాలతో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలు నష్టపోతే పరిహారం పొందేందుకు ఈ-పంట నమోదు తప్పనిసరి. నమోదులో కొన్ని తప్పులు దొర్లితే పరిహారం బాధిత రైతుకు అందదు. ఈ నేపథ్యంలో రబీ సీజన్‌కుగాను ఈ-పంట నమోదులో తప్పులు సరిదిద్దుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. అందుకుగాను www.karshak.ap.gov.in, www.agriculture.ap.gov.in వెబ్‌సైట్‌లో ఆధార్ సంఖ్యతో లాగిన్ కావాల్సి ఉంటుంది. నమోదు సమయంలో ఇచ్చిన వివరాలు సరిగా ఉన్నాయో లేవో సరిచూసుకోవచ్చు. తప్పులుంటే సరిదిద్దుకుని తిరిగి సమర్పించవచ్చు. ఫిబ్రవరి 20 వరకు ఈ పంట నమోదు ఉంటుంది.

చదువుకో.. ఆపై హాయిగా నిద్రపో!

- ఆరోగ్యానికి వద్దు ‘పరీక్ష’
- ఓడిపోవద్దు విశ్రాంతి లేక

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: ఆడుతూ పాడుతూ సాగాల్సిన చదువులు మార్కుల ఒత్తిడితో కఠినంగా మారాయి. ఉదయం నిద్ర లేచింది మొదలు పొద్దు పోయే వరకు పుస్తకాలతోనే కుస్తీ పడుతున్నారు. పరీక్షలు సమీపిస్తుండటంతో మరింత ఒత్తిడికి గురవుతున్నారు. కొందరు రాత్రి 12 గంటల వరకూ విశ్రాంతి లేకుండా చదువుతున్నారు. తగినంత నిద్ర, సరైన ఆహారం తీసుకోవడంలో అశ్రద్ధ వహిస్తున్నారు. ఈ ధోరణితో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల వివరాలు
పదోతరగతి విద్యార్థులు 14,986
బాలురు 6,740
బాలికలు 8,246
జూనియర్ కళాశాలల్లో 5,529
బాలురు : 2,134
బాలికలు: 3,395

తరగతి గదిలో పదో తరగతి విద్యార్థులు

- **6-8 గంటలు అవసరం:** పరీక్షల నేపథ్యంతో విద్యార్థుల దృష్టి అంతా చదువుపైనే ఉంది. ఈ క్రమంలో కొందరు నిద్రకు కేవలం 4-5 గంటలు మాత్రమే కేటాయిస్తున్నారు. ప్రతి ఒక్కరూ 6-8 గంటలు నిద్రకు కేటాయించాలని, లేదంటే అనారోగ్య సమస్యలు తెచ్చుకున్నట్లేనని వైద్యులు చెబుతున్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని, తెల్లవారుజామునే నిద్రలేవటం అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. చాలా మంది విద్యార్థులు రాత్రి సమయంలో గంటల తరబడి సెల్‌ఫోన్ చూస్తూ గడపటం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు.

ఇవీ తలెత్తే సమస్యలు

- మెదడు చురుగ్గా పనిచేయదు. ఆకలి మందగిస్తుంది. ● శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని కలిగించే వ్యవస్థ దెబ్బతింటుంది. ● చిన్న చిన్న విషయాలకే కోపం, చిరాకు, అసహనం పెరుగుతాయి. ● నాడీ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ● రాత్రి సమయంలో సెల్‌ఫోన్ చూస్తూ నిద్రను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో కంటి సమస్యలతో పాటు అనేక అనారోగ్యాలు వెంటాడే ప్రమాదం ఉంది.

ప్రమాదాన్ని మోసుకెళ్తున్నారు

రహదారుల ప్రమాదాలకు అధికారులు చర్యలు చేపడుతున్నా.. వారోత్సవాల పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. కొందరి తీరులో ఎలాంటి మార్పు ఉండటం లేదు. ఇందుకు కడప నగరంలో కనిపించిన ఈ దృశ్యమే నిదర్శనం. ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసే వారు ఆటోలకు ప్రమాదకరంగా ఫ్రేమ్‌లతో ట్రాఫిక్‌లో ఇలా తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఇతర వాహన చోదకులు ఇబ్బందులకు గురయ్యారు. **- ఈనాడు, కడప**

స్మార్ట్ కిచెన్‌ను పరిశీలిస్తున్న బాపట్ల, కృష్ణా జిల్లాల కలెక్టర్లు వినోద్ కుమార్, బాలాజీ

ఇస్మార్ట్ కిచెన్ అదుర్స్

జిల్లా సచివాలయం, సీకేదిన్నె, చెన్నూరు, న్యూస్‌టుడే: కడపలో అమలవుతున్న స్మార్ట్ కిచెన్ల విధానం భేషని కృష్ణా, బాపట్ల జిల్లాల కలెక్టర్లు డీకే. బాలాజీ, వి.వినోద్ కుమార్ కితాబిచ్చారు. ఆదర్శవంతంగా అమలు చేస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ల నిర్వహణను తెలుసుకునేందుకు వారిద్దరూ గురువారం జిల్లాకు వచ్చారు. చెన్నూరు మండలం కొండపేట, సీకేదిన్నెలోని జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించారు. వంట గదులు, నీటి వసతి, సరకుల రవాణా, బయోగ్యాస్, ర్యాంప్, గదుల విస్తీర్ణం, వంట సామగ్రి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కడప కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. నిర్వహణపై కలెక్టర్ శ్రీధర్‌ను ప్రశంసించారు. నోడల్ అధికారి విజయ్ కుమార్ స్మార్ట్ కిచెన్ల నిర్వహణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరించారు.

మన ఊరి విశేషాలు చాటి చెబుదాం

కమలాపురం, న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలో చారిత్రాత్మక అంశాలు, విశేషాలుంటాయి. వాటిని గర్వకారణంగా భావిస్తుంటారు. అటువంటి వాటిని చాటి చెప్పేందుకు, సాంస్కృతిక వారసత్వ వెలుగుల్ని నలుదిశలా విస్తరింపజేసేందుకు కేంద్రం ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వివరాల నమోదుకు ‘నా గ్రామం.. నా వారసత్వం’ పేరుతో ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ఇందుకుగాను సిబ్బందికి అధికారులు శిక్షణ ఇస్తున్నారు. అనంతరం ఈ నెల 27 నుంచి నమోదుకు శ్రీకారం చుట్టనున్నారు.

- **ఏమేం నమోదు చేస్తారంటే!:** గ్రామాల వారసత్వ విశేషాలు, చారిత్రక అంశాలు. ఆచారాలు, ఉత్సవాలు, మేళాలు, కళాకారుల వివరాలు. సాంస్కృతిక వారసత్వ స్థలం, వస్తువులు, కళాఖండాల వివరాలు, భౌగోళిక ఆకర్షణలు.



ప్రయోజనమేమంటే!

గ్రామీణ ప్రాంతాల విశిష్టత ఇతరులకు తెలుస్తుంది. పర్యాటక ప్రాంతాలను ఇతరులకు మరింత చేరువ చేసేందుకు దోహదమవుతుంది. క్షేత్రస్థాయిలో సందర్శనీయ ప్రాంతాల నమోదు, విశేషాలతో కూడిన యాప్ వినియోగంలోకి వస్తే, పర్యాటక రంగానికి పరిపూర్ణ రూపు వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని విశేషాలు, విశిష్టత నమోదుతో భవిష్యత్ తరాలు తమ సంస్కృతి విశేషాలను తెలుసుకునేందుకు ఉపకరిస్తుంది.

మండలాలు: 40
రెవెన్యూ డివిజన్లు: 05 (కడప, జమ్మలమడుగు, పులివెందుల, రాజంపేట, బద్వేలు)
గ్రామ పంచాయతీలు: 619
మొత్తం గ్రామాలు: 793

గ్రంథాలయాలతోనే పిల్లల భవిష్యత్తు

వేంపల్లె, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి సీఎస్ఆర్ కింద రూ.45.30 లక్షల నిధులు మంజూరయ్యాయని, త్వరలో ‘మన గ్రంథాలయం.. మన పిల్లల భవిష్యత్తు’ నినాదంతో అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దాసరి భానుప్రకాష్ తెలిపారు. వేంపల్లె శాఖా గ్రంథాలయాన్ని ఆయన గురువారం తనిఖీ చేశారు. అనంతరం గ్రంథాలయాధికారిణి వనజ కుమారితో కలిసి విలేకర్లతో మాట్లాడారు. ఇవీ ఆ వివరాలు...

గ్రంథాలయాధికారిణితో మాట్లాడుతున్న సంస్థ ఛైర్మన్ భానుప్రకాష్

- ఉమ్మడి కడపలోని ప్రొద్దుటూరు, రాజంపేట, రైల్వేకోడూరు, పోరుమామిళ్ల, కమలాపురం, చాపాడు, జమ్మలమడుగు గ్రంథాలయాల్లో సీఎస్ఆర్ నిధులతో సౌకర్యాలు కల్పిస్తాం. ● గ్రంథాలయాల్లో 51,988 మంది సభ్యులున్నారు. ● 5.74 లక్షల పుస్తకాలున్నాయి. ● కడపలోని కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణం పనులు పూర్తికి రూ. 3.50 కోట్లు అవసరమని మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లాం. ● గడిచిన నాలుగేళ్లలో రూ. తొమ్మిది కోట్ల వరకు సెస్ బకాయిలున్నాయి. ● విదేశాల్లో స్థిరపడిన వారు, గ్రామాల్లోని దాతలతో నిధులు సమీకరించి గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తాం.

వచ్చే నెలలో ఇంటింటికీ తాగునీరు

పూర్తయిన క్లారిఫ్లాక్‌లైట్ పనులు

లింగాల, న్యూస్‌టుడే: పులివెందుల నియోజకవర్గంలోని 299 పంచాయతీల పరిధిలోని 3.85 లక్షల జనాభాకు 2024 మే నాటికి శుద్ధినీరు ఇవ్వాలనే లక్ష్యంతో నాలుగేళ్ల కిందట రూ. 480 కోట్లతో ప్రారంభమైన వాటర్‌గ్రిడ్ పనులు సాగుతూనే ఉన్నాయి. పనుల ఆలస్యంతో గడువును 2026 మే నాటికి పెంచారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వచ్చే నెలలో పులివెందుల పురపాలిక, లింగాల సింహాద్రిపురం మండలాలకు సరఫరా చేయాలనే లక్ష్యంతో పనులు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా పెంచికల బసిరెడ్డి జలాశయం(పీబీఆర్) నుంచి ఏడాదికి 0.837 టీఎంసీల తరలింపునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పీబీఆర్ నుంచి తరలించిన నీటిని కోనమల్లేశ్వర ఆలయం వద్ద శుద్ధి చేసి డీఐ పైపుల ద్వారా కొండ పైకి తరలిస్తారు. అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా ఇంటింటికీ సరఫరా చేస్తారు.

ఇప్పటికే 90 శాతం పూర్తి

- కోనమల్లేశ్వర ఆలయం వద్ద ఏరియేటర్, 65 లక్షల లీటర్ల సంపు, ఫిల్టర్ హౌస్, క్లియర్ వాటర్ పంప్‌హౌస్, క్లారిఫ్లాక్‌లైట్ పనులు, కొండపై జీఎల్‌బీఆర్, నీటిని శుద్ధి చేసే యంత్రాలు అమర్చే ప్రక్రియ పనులు పూర్తయ్యాయి. ● నిరంతర విద్యుత్తు సరఫరాకు 33 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం ఏర్పాటు చేశారు. ● ప్రస్తుతం పైప్‌లైన్ల ద్వారా మూడు మండలాలకు శుద్ధి జలాలు తరలిస్తున్నారు. ● మొత్తం 1,010 కి.మీ పైపు లైన్ ఏర్పాటు చేయాల్సి ఉండగా 77 కి.మీ పెండింగ్‌లో ఉంది. ● 14 సంపులకు 6 పూర్తయ్యాయి. మరో 8 నిర్మాణంలో ఉన్నాయి. ● 188 ఓహెచ్ఎస్ఆర్‌లకు గాను 183 పూర్తవగా మరో 5 నిర్మాణంలో ఉన్నాయి.
- తొంభై శాతం పనులు పూర్తయ్యాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిబ్రవరిలో మూడు మండలాలకు శుద్ధి జలాలు అందిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులు తెలిపారు.

బాధ్యత తలకెత్తుకోరేం!

- శిరస్త్రాణం ధరించడంపై నిర్లక్ష్యం
- అవగాహన కల్పిస్తున్నా మారని వైనం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రమాదాలు రెప్పపాటులో చోటుచేసుకుంటుంటాయి. ఇలాంటి వేళల్లో ప్రాణరక్షణగా నిలిచే శిరస్త్రాణంపై చాలా మంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారులు అవగాహన కల్పిస్తున్నా.. బాధ్యతను ‘తల’కెత్తుకోవడం లేదు. ఫలితంగా ప్రాణాలు కోల్పోతున్నారు. కుటుంబాలకు తీరని శోకాన్ని మిగిలిస్తున్నారు.

- **అవి కూడా కాపాడలేవు:** కొందరు హాఫ్ హెల్మెట్(తల పైభాగం మాత్రమే కవర్ చేస్తుంది) ధరిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు వీటిని ఉపయోగిస్తున్నారు. అవి తల సగ భాగానికి మాత్రమే రక్షణగా ఉంటాయని ప్రమాదాల్లో దవడ, మెడ భాగాలకు ఎలాంటి రక్షణ ఉండదని అధికారులు చెబుతున్నారు. పూర్తిగా రక్షణనిచ్చే శిరస్త్రాణాలనే వినియోగించాలని సూచిస్తున్నారు. పలువురు తక్కువ ధరకు లభిస్తున్నందున నాసిరకం వాటిని వినియోగిస్తున్నారు. వీటితోనూ ఎలాంటి రక్షణ ఉండటం లేదు. ఐఎస్ఐ ముద్ర ఉన్న నాణ్యమైన వాటినే ధరించాలని అధికారులు చెబుతున్నారు. హెల్మెట్ ధరించే పద్ధతి కూడా కీలకమని, పలువురు తలపై పెట్టుకున్నా కింది భాగంలోని బెల్ట్‌ను బిగించడం లేదని.. ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు అది ఎగిరిపోతుందని సూచిస్తున్నారు.

నాణ్యమైనవి ఇలా గుర్తించు

ఐఎస్ఐ మార్కు కలిగిన వాటిని మాత్రమే కొనుగోలు చేయాలి. నాసిరకం శిరస్త్రాణాలపై సిక్కర్లు అంటించి విక్రయిస్తుంటారు. వెనుకవైపు బీఎస్ఐ ధ్రువీకరించిన ఐఎస్ఐ ముద్ర కింద లైసెన్స్ నంబరు ఉంటుంది. బీఐఎస్(బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) వెబ్‌సైట్‌లో ఆ లైసెన్స్ నంబరు నమోదు చేస్తే కంపెనీ, లైసెన్స్ వివరాలు చూపుతుంది. నాసిరకం వాటిపై ఉన్న నంబరును నమోదు చేస్తే ఆ వివరాలు ఏవీ రావు. ‘నో రికార్డ్స్ ఫౌండ్’, ‘ఇన్‌వ్యాలీడ్ లైసెన్స్ నంబర్’ అని వస్తుంది. హెల్మెట్ ధరించడంపై ప్రొద్దుటూరు ఆర్టీవో మనీష మాట్లాడుతూ.. అన్ని కళాశాలల్లో విద్యార్థులకు సదస్సులు నిర్వహిస్తున్నారు. ద్విచక్ర వాహనం కొనుగోలు చేసేటప్పుడే శిరస్త్రాణం తప్పక తీసుకోవాలనే నిబంధన అమలు చేస్తున్నట్లు చెప్పారు.

సంవత్సరం	2024		2025	
ప్రమాదాలు మరణాలు	664	322	696	351
హెల్మెట్ ధరించక		169		174



(c) eenadu

ప్రజల సంతృప్త స్థాయి పెంపొందించాలి

దృశ్యమాధ్యమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ నిధి మీనా

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : ప్రభుత్వ సేవలు ప్రజలకు సంతృప్తికరంగా లభించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా స్పష్టం చేశారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర ముఖ్య ప్రభుత్వ కార్యదర్శి విజయానంద్ జిల్లా అధికారులతో దృశ్యమాధ్యమంలో సమీక్ష చేపట్టారు. సానుకూల ప్రజా దృక్పథం, పీఆర్ ఆర్‌డీ, పంచాయతీ సేవలు, సివిల్ సప్లైస్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. కడప కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం క్షేత్రస్థాయి అధికారులతో జేసీ మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రత్యేక అమలు కార్యక్రమాలతో పాటు పారదర్శకంగా పీజీఆర్ఎస్‌ను అమలు చేయాలని సూచించారు. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీపీవో హజరత్తయ్య, డీఎంహెచ్‌వో నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మోతాదుకు మించి యూరియా వాడొద్దు : జేడీ

కలసపాడు, న్యూస్‌టుడే: రైతులు మోతాదుకు మించి ఎరువులు వాడవద్దని జిల్లా జేడీ చంద్రానాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఎరువులు అమ్మాలన్నారు. ఎవరైనా అధిక ధరతో ఎరువులు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. యూరియా మోతాదుకు మించి వాడితే భూసారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ మురళీధర్‌రెడ్డి, ఏవో విజయకుమార్ పాల్గొన్నారు.

ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలోని ఎరువులను పరిశీలిస్తున్న జేడీ చంద్రనాయక్

శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ విచారణకు హాజరు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం కమిషనర్ రవిచంద్రారెడ్డి గురువారం అమరావతిలోని శాసనమండలి ప్రివిలేజ్‌కమిటీ ఎదుట హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో కౌన్సిల్ సమావేశాలు, అభివృద్ధి పనులు తదితర కార్యక్రమాలకు అధికారులు తనకు సమాచారం ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని అప్పట్లో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేశారు. ఇందులో భాగంగా ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ తిరుమలనాయుడు ఎదుట ప్రస్తుత కమిషనర్ రవిచంద్రారెడ్డి హాజరయ్యారు. ఇప్పటి నుంచి సమాచారంతో పాటు ప్రోటోకాల్ అమలు చేస్తామని కమిషనర్ తెలియజేశారు. మరోసారి కమిటీ ముందు హాజరుకావాలని కమిషనర్‌ను ఛైర్మన్ ఆదేశించారు.

గ్రూప్-2 విజేతగా రైతుబిడ్డ

వెంకటరమణారెడ్డి

చాపాడు, న్యూస్‌టుడే: చాపాడు మండలం గుంతచీపాడుకు చెందిన ధనిరెడ్డి వెంకటరమణారెడ్డి గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటి నాలుగోసారి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికయ్యారు. సరస్వతమ్మ, వెంకటరామిరెడ్డి దంపతుల రెండో కుమారుడు వెంకటరమణారెడ్డి 2018లో కడప స్పెషల్ పార్టీలో కానిస్టేబుల్‌గా రెండేళ్లు పనిచేశారు. 2022లో ఆర్ఆర్‌బీ సీనియర్ కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్‌గా ఎంపికయ్యారు. 2023లో తెలంగాణ గ్రూప్-4లో నాన్‌లోకల్ కింద ఎంపికై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జూనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్నారు. తాజాగా గ్రూప్-2 ఫలితాల్లో ఏఎస్‌వో (జీఏడీ)గా ఎంపికయ్యారు. ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా సన్నద్ధమయ్యాయని భవిష్యత్తులో గ్రూప్-1లో సత్తాచాటి డిప్యూటీ కలెక్టరు కావాలన్నదే తన లక్ష్యమన్నారు.

నిప్పులు చెరిగిన బౌలర్లు

సందడిగా ఈఎస్ఎల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణిస్తే.. విజయం ఎలా కైవసం చేసుకోవచ్చో హైదరాబాద్ హీరోస్ జట్లు నిరూపించాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజయాలు నమోదు చేసుకుని ముందుకు దూసుకెళ్లాయి. గుంటూరుకు సమీపంలోని మోతడకలో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానాల్లో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు మూడో రోజైన గురువారం ఉత్సాహంగా సాగాయి. బౌలర్లు వికెట్లు తీసినా.. బ్యాటర్లు బౌండరీలు, సిక్సులు కొట్టినా.. విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. ● జూనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్, హైదరాబాద్ హీరోస్ మ్యాచ్‌కు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి వై. సుజిత్ టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మ్యాచ్‌ను వీక్షించారు. 'ఈనాడు' గుంటూరు యూనిట్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT

TV Partner: ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

వరుణ్ ఆదిత్య వైభవ్

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరుతో..

● సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ మధ్య జరగాల్సి ఉండగా నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు హాజరుకాలేదు. దీంతో అంపైర్లు సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టును విజేతగా ప్రకటించారు.

5.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

సీనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

సీనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ), రాయలసీమ రాకర్స్ (సికామ్ కాలేజీ) జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బౌలింగ్ ఎంచుకుంది. రాయలసీమ రాకర్స్ ఆటగాళ్లు నలుగురు అందుబాటులో లేకపోవడంతో ఏడుగురితోనే బరిలోకి దిగారు. 13.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 69 పరుగులు మాత్రమే చేయగలిగారు. హైదరాబాద్ హీరోస్ బౌలర్లు వరుణ్, మధువీర్‌ల ధాటికి రాయలసీమ రాకర్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. అనంతరం హైదరాబాద్ హీరోస్ 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యం చేరుకుంది. కెప్టెన్ గౌరవ్ రెడ్డి 18 బంతుల్లో ఎనిమిది బౌండరీలు, ఒక సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 11 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్న వరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జూనియర్స్: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు గెలుపు సంతోషం

బెంబేలెత్తించిన సెంట్రల్ ఆంధ్రా బౌలర్లు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్- నార్త్ ఆంధ్రా నింజాస్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 16 ఓవర్లకు 108 పరుగులకే ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు.. సెంట్రల్ ఆంధ్రా బౌలర్ల ధాటికి 57 పరుగులకే ఆలౌటైంది. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ బౌలర్ వైభవ్ 3 ప్రధాన వికెట్లు తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అదే టీం బ్యాటర్ రామ్‌చరణ్ 24 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులు చేశాడు. నార్త్ ఆంధ్రా నింజాస్ బౌలర్ సాయి గణేష్ 4 వికెట్లు తీశాడు.

జూనియర్స్: విజయానందంలో హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ ఘన విజయం

జూనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్, రాయలసీమ రాకర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ హీరోస్ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు.. . హైదరాబాద్ హీరోస్ బౌలర్ల దెబ్బకు 110 పరుగులకే ఆలౌటైంది. దీంతో హైదరాబాద్ హీరోస్ జట్టు ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్ ఆదిత్య 30 బంతుల్లో 6 ఫోర్లు కొట్టి 39 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

30న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X హైదరాబాద్ హీరోస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X తెలంగాణ టైగర్స్

12న ఎల్ఐసీ ఉద్యోగుల సమ్మె

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : వచ్చే నెల 12వ తేదీన అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం చేపట్టిన సమ్మె విజయవంతం చేయాలని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కడపలోని ఆ యూనియన్ కార్యాలయంలో సమ్మెకు సంబంధించిన గోడపత్రాలను పలువురు ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశంలో విదేశీ బీమా కంపెనీల ప్రవేశానికి వ్యతిరేకంగా, మరోసారి ఎల్ఐసీ షేర్ల అమ్మకానికి ఉద్దేశించిన ఎఫ్‌పీవోకు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నామన్నారు. వీటితో పాటు అందరికీ పింఛను సౌకర్యం కల్పించాలని, నూతన రిక్రూట్‌మెంట్ చేపట్టాలని, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంతో సమ్మెలోనికి వెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రతినిధులు శ్రీకృష్ణ, శ్రీవాణి, పారిజాతమ్మ, రత్నకిశోర్, రాజు, కుమార్, సాధిక్‌వలీ, షఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.me.
బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.4/620, 1వ అంతస్తు, గాంధీరోడ్డు, ప్రొద్దుటూరు- 516360, కడప జిల్లా

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిస్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: **ప్రొద్దుటూరు (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడతారు)**

ఈక్రింద పేర్కొన్న ఋణగ్రహీత /సహఋణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) వారి వద్ద ఋణ సౌకర్యము పొంది ఉన్నారు. ఋణ సౌకర్యము పొందిన తర్వాత సదరు ఋణగ్రహీతలు/ గ్యారంటీదారులు ఋణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా ఋణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా
1) **బోపతి సంజీవరెడ్డి**,తండ్రి బోపతి లక్ష్మిరెడ్డి, టీచర్స్ కాలనీ, 2వ లైన్, పెద్దపసుపుల, జమ్మలమడుగు,కడప జిల్లా
2) **బి.శ్రీనివాసరెడ్డి**, తండ్రి బి.లక్ష్మిరెడ్డి, డి.నెం.26/1-657, కన్నెలూరు, సొసైటీ కాలనీ, జమ్మలమడుగు,కడప జిల్లా
3) **బోపతి వెంకటేశ్వరరెడ్డి**, తండ్రి బోపతి లక్ష్మిరెడ్డి, డి.నెం.21/1121-1, టీచర్స్ కాలనీ, జమ్మలమడుగు ఈస్ట్, కడప - 516434
4) **తల్లపురెడ్డి సంజీవరెడ్డి**, తండ్రి పెద్దకొండారెడ్డి, డి.నెం.4/72/ఎ, పెద్దపసుపుల, కడప - 516411

ఎన్‌పిఏ తేది: 07.09.2025 డిమాండ్ నోటీసు తేది: 17.01.2026
ఋణ మొత్తం రూ.1,00,00,000 (ఒక కోటి రూపాయలు మాత్రమే)
ఋణఅగ్రిమెంట్ నెం. PRDTRTF2405250007;
బకాయి అమౌంట్: రూ.1,14,89,756/- (ఒక కోటి పద్నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల ఏడు వందల యాభైఆరు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు
వైయస్.ఆర్. కడపజిల్లా, జమ్మలమడుగు సబ్ జిల్లా, జమ్మలమడుగు నగర పంచాయతీ, జమ్మల మడుగు గ్రామలెక్కదాఖలా బ్లాక్ నెం.21, పెద్దపసుపుల రోడ్డు, సర్కారు మెట్ట సర్వేనెం.350/బి2ఎ లో ఎ.0.22 సెంట్లు లేదా 0.088 హెక్టార్లు లేదా 1064.08 చ.గ. స్థలం హద్దులు: తూర్పు: బాపతి సంజీవరెడ్డి స్థలం, పడమర: 30 లింకుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: వెంకటేశ్వర్‌రెడ్డి ఆస్తి, దక్షిణం: ప్రభుత్వ భూమి. ఈ హద్దుల మధ్య స్థలం విస్తీర్ణం 1064.08 చ.గ. లేదా ఎ.0.22 సెంట్ల స్థలం.

ఈ పరిస్థితులలో ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి ఋణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీన పరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13)ను అనుసరించి ఋణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

ప్రదేశం: కడప
తేది: 28.01.2026

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రోడ్డు భద్రతపై అవగాహన

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే అన్నారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో గురువారం 37వ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రత, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదన్నారు. తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు భద్రత పరిరక్షణలో ముందుండాలని, క్రమశిక్షణతో కూడిన ప్రవర్తనే సురక్షిత సమాజానికి పునాదిగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో రాజంపేట ఎంవీఐ వినోద్‌కుమార్, మన్నూరు సీఐ ప్రసాద్‌బాబు, కళాశాల ప్రిన్సిపల్ నారాయణ, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే

జనసేన నాయకునికి నివాళి

సిద్దవటం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అతికారి వెంకటయ్య శ్రద్ధాంజలి కార్యక్రమానికి గురువారం పలువురు ప్రముఖులు హాజరయ్యారు. సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాల్ గౌడ, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, తెదేపా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు, దూదేకుల వెల్ఫేర్, ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు వీరభద్రుడు, తెదేపా సీనియర్ నాయకులు హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, కొమర వెంకటనరసయ్య, తెదేపా, జనసేన పార్టీ నాయకులు వెంకయ్య చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



హాజరైన సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాల్ గౌడ

బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య

విమల్‌రాజ్ (దాచిన చిత్రం)

కడప నేరవార్తలు, చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : నగర శివారున.. సీకే దిన్నె మండల పరిధి విశ్వనాథపురం సమీపాన జేవీ నగర్‌లో నివాసం ఉంటున్న బ్యాంకు అసిస్టెంట్ మేనేజరు ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. జేవీ నగర్‌కు చెందిన విమల్‌రాజ్ (37) కడప యూనియన్ బ్యాంకులో అసిస్టెంటు మేనేజరుగా పని చేస్తున్నాడు. అతనికి, అతని భార్య మధ్య వివాదం కోర్టులో కేసు నడుస్తుండటంతో ఆమె విడిగా అనంతపురంలో ఉంటోంది. వీరికి మూడేళ్ల కుమారుడున్నాడు. ఈ నేపథ్యంలో విమల్‌రాజ్ గురువారం విధులకు వెళ్లలేదు. మధ్యాహ్నం తన గదిలోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. సాయంత్రం అయినప్పటికీ బయటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపును బలవంతంగా తీయగా అప్పటికే ఫ్యాన్‌కు వేలాడుతున్నాడు. కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఫిబ్రవరి 2న గౌతమ్ అదానీ రాక

లింగాల, న్యూస్‌టుడే: అదానీ గ్రూపు సంస్థల ఛైర్మన్ గౌతమ్ అదానీ ఫిబ్రవరి 2న, మండలంలోని పెంచికల బసిరెడ్డి జలాశయం(పీబీఆర్) సమీపంలో హైడ్రో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు పనుల పరిశీలనకు రానున్నారు. ఈ మేరకు ఆర్డీవో చిన్నయ్య, పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్, గ్రామీణ సీఐ ఎస్వీ రమణ గురువారం హెలిప్యాడ్‌ను పరిశీలించారు. అనంతరం భద్రతా ఏర్పాట్లపై పోలీసులు, రెవెన్యూ అధికారులు సమీక్షించారు. ఎస్సై జగదీశ్వరరెడ్డి, తహసీల్దార్ నరేంద్ర పాల్గొన్నారు.

రైలులో ప్రయాణికుడి మృతి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : రైల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు కడప రైల్వే పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. గుంతకల్లు నుంచి కడపకు వస్తున్న తిరుమల ఎక్స్‌ప్రెస్ రైల్లో గురువారం గుర్తు తెలియని వ్యక్తి జనరల్ బోగిలో మృతి చెందాడు. మృతుడి వయసు 55 ఏళ్లు ఉంటాయి. అతని వద్ద ఎలాంటి ఆధారాల్లేవు. అతని ఒంటిపై గళ్ల లుంగీ, సిమెంటు, తెలుపు, నలుపు రంగులతో గళ్లు ఉన్న చొక్కా ఉంది. అతని పొట్టపై ఆపరేషన్ చేసిన పాత గాయముంది. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అతను గుంతకల్లులో రైలు ఎక్కినట్లు సమాచారం ఉందన్నారు.

ఆరు తులాల బంగారు ఆభరణాల అపహరణ

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మత్తు మందు చల్లి వృద్ధురాలి నుంచి బంగారు వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన ఘటన ప్రొద్దుటూరు మండల పరిధిలోని చౌటపల్లిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు చౌటపల్లికి చెందిన వృద్ధురాలు సుభద్రమ్మ మధ్యాహ్నం సమయంలో ఇంటి వద్ద మంచంపై నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు మత్తు మందు చల్లారు. అనంతరం ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లాక మెడలో ఉన్న బంగారం గొలుసు, చేతులుకున్న గాజులు మొత్తం కలిపి ఆరు తులాల బంగారం ఆభరణాలను ఎత్తుకెళ్లారు. స్థానికులు వృద్ధురాలిని ప్రొద్దుటూరులోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఎస్.ఐ శ్రీకాంత్ ఘటన పై ఆరా తీశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

60 కిలోల రాగి తీగ చోరీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప రిమ్స్ ఠాణా పరిధిలోని పరిశ్రమలవాడలో ఉన్న కర్మాగారంలో నిల్వ ఉన్న 60 కిలోల రాగి తీగ చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు. పరిశ్రమలవాడలో సురేంద్ర కర్మాగారం నిర్వహిస్తున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రూ.50 వేలు విలువచేసే 60 రాగి తీగను దొంగలించారు. బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

స్థిరాస్తుల కొనుగోలుదారులకు రెరా రక్షణ

కడప నగరపాలక, న్యూస్‌టుడే : నివాస, నివాసేతర భవనాలు కొనుగోలు చేసే వారు ఆ నిర్మాణాలకు రెరా అనుమతి ఉందా..? లేదా..? అన్న అంశాన్ని నిర్ధారించుకోవాలని ఏపీ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ ఛైర్మన్ ఆరె శివారెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో జరిగిన రెరా అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. స్థిరాస్తి వ్యాపారులు చేసే మోసాల నుంచి ఇతర వివాదాల నుంచి రెరా ద్వారా తగిన రక్షణ పొందొచ్చని చెప్పారు. స్థిరాస్తి వ్యాపారులు రెరా అనుమతి తీసుకుని చేపట్టిన ప్రాజెక్టులకు బ్యాంకులు ఇతర ఆర్థిక సంస్థలు సులువుగా రుణాలు ఇస్తాయన్నారు. కొనుగోలుదారుల నుంచి సైతం డిమాండ్ ఉంటుందని చెప్పారు. రెరా అనుమతి కోసం జిల్లా నుంచి దరఖాస్తులు రాలేదన్నారు. ఈ నేపథ్యంలో బిల్డర్లు, ప్రమోటర్లకు ఈ అంశంపై పూర్తి అవగాహన కల్పించాల్సి ఉందని చెప్పారు. రెరా సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, కమలేశ్వరరావు, వెంకటరత్నం, వెంకటేశ్వర్లు, కుల్దీప్, డిప్యూటీ డైరెక్టర్ కోటయ్య, కడప సిటీ ప్లానర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రెరా ఛైర్మన్ ఆరె శివారెడ్డి

జడ్పీటీసీ సభ్యులకు 6 వారాల్లో వేతన బకాయిలు చెల్లించండి

• కడప జడ్పీ సీఈవోకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: వైఎస్సార్ కడప జిల్లాలోని జడ్పీటీసీ సభ్యులకు గౌరవ వేతన బకాయిలను ఆరు వారాల్లో చెల్లించాలని జడ్పీ సీఈవోను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డి గురువారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. వేతన బకాయిలు చెల్లించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ.. జిల్లాకు చెందిన జడ్పీటీసీ సభ్యుడు చెన్నయ్యతో పాటు మరో 26 మంది హైకోర్టును ఆశ్రయించారు. గత 35 నెలలుగా తమకు వేతనం చెల్లించడం లేదని, ఒక్కొక్కరికి రూ. 2.10 లక్షల చొప్పున రావాల్సి ఉందని పేర్కొన్నారు. గురువారం ఈ వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపి, ఆదేశాలు ఇచ్చింది.

ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తాం : ఎన్ఎంయూ

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే : జిల్లాలో నెలకొన్న ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ఆర్టీసీ ఆర్ఎం వ్యవహరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ ఫిబ్రవరి 14 తరువాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని జిల్లా ఆర్టీసీ ఎన్ఎంయూ అధ్యక్ష, కార్యదర్శులు నాగముని, సుధాకర్ ప్రకటించారు. గురువారం ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డికి యూనియన్ నాయకులు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్ఎం కార్యాలయం ఎదుట గత 72 రోజుల నుంచి రిలే దీక్షలు చేస్తున్నా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారన్నారన్నారు. తప్పని పరిస్థితుల్లో సమ్మె నోటీసు ఇచ్చామని, సమ్మెతో పాటు ఆమరణ దీక్షలు కొనసాగిస్తామన్నారు.

ప్రీ క్వార్టర్స్‌కు చేరిన ఏపీ హాకీ జట్టు

● సత్తా చాటుతున్న ఉమ్మడి కడప జిల్లా క్రీడాకారులు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : స్కూల్ గేమ్స్‌లో భాగంగా ఝార్ఖండ్‌లో జరుగుతున్న జాతీయస్థాయి అండర్-17 బాలుర హాకీ ఛాంపియన్‌షిప్‌లో ఏపీ జట్టు సత్తాచాటి ప్రీ క్వార్టర్స్‌కు చేరినట్లు ఏపీ హాకీ జట్టు కోచ్, మేనేజరులు జి.ఎల్.అనిల్‌కుమార్, మిద్దె ప్రవీణ్‌కిరణ్ తెలిపారు. మొదటి మ్యాచ్‌లో ఏపీ జట్టు మణిపూర్‌తో 1-3 తేడాతో ఓడిపోయినప్పటికీ.. రెండో మ్యాచ్‌లో త్రిపురతో 2-2తో మ్యాచ్‌ను డ్రాగా చేసుకుంది. ఈనెల 29న బీహార్‌తో జరిగిన మ్యాచ్‌లో 1-0 తేడాతో ఏపీ జట్టు గెలుపొందడంతో ప్రీక్వార్టర్స్‌కు చేరింది. ఈ నెల 30న ఝార్ఖండ్ జట్టుతో ఏపీ జట్టు తలపడనుంది. ఏపీ అండర్-17 బాలుర హాకీ జట్టులో కడప వైఎస్సార్ క్రీడాపాఠశాలకు చెందిన సంతోష్‌కుమార్ కెప్టెన్‌గా తన ముద్ర వేశారు. అలాగే మరో ఆటగాడు రాజేష్ కూడా వైఎస్సార్ క్రీడాపాఠశాలలో చదువుతున్నాడు. వీరితో పాటు పులివెందులకు చెందిన సంజయ్‌కుమార్, రాయచోటికి చెందిన జశ్వంత్, కడపకు చెందిన తమన్‌లు ఆంధ్ర హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నెల 30న ఝార్ఖండ్‌తో గెలుపొందితే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుతామని కోచ్, మేనేజరులు తెలిపారు.

ప్రీ క్వార్టర్స్‌కు చేరిన ఆనందంలో ఏపీ హాకీ జట్టు

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

EDUCATION
అర్జున అకాడమి కడప DSC వ్యాయామ అభ్యర్థులకు మోగా గ్రాంట్ టెస్ట్ 01-02-2026, PET & SA [P.E] / PD. Cont: 6302642219.

HEALTH & CARE

AYURVEDIC
ఎటువంటి సైడ్ ఎఫెక్ట్సు లేకుండా 3నెలల్లో (40రోజులు) షుగర్ తగ్గించే ఆయుర్వేద మందు కలదు. పోస్ట్/కొరియర్ సౌకర్యం కలదు. ✆ 8688008873.

CARDIOLOGY
డా॥సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజీ) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి.2D & కలర్ డాప్లర్, పీడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, 24 గం.లు ఇంటెన్సివ్‌కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డా॥ఆర్. నిరుపమ MBBS, D.G.O. (24 గం.లు ఎమర్జెన్సీ, ICU, Cathalab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr.ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Types of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 0877-2258183, 94901 09100.

JOBS
10th, ఇంటర్, ITI, డిగ్రీ, పీజీ, డిప్లొమా, కంప్యూటర్, నర్సులు మొ॥ కోర్సులు చేసిన వారికి ప్రతి సంస్థల నందు (స్త్రీ/పు.లకు) జాబ్స్ చూపించబడును. జీ॥10-25వేలు. సం॥ప్ర॥ CVR జాబ్స్, కడప. ✆ 8688008873.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 330/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

స్పందించారు.. పరిష్కరించారు

బి.కోడూరు, న్యూస్‌టుడే: మండలంలోని మేక వారిపల్లె వెళ్లే మార్గంలో విద్యుత్తు నియంత్రికకు కంపచెట్లు, తీగలు అల్లుకుని ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ విషయమై 'ఈనాడు'లో నియంత్రిక ప్రమాదం పట్టదా' అనే శీర్షిక కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన విద్యుత్తుశాఖ ఏఈ చిన్నయ్య సిబ్బంది ద్వారా నియంత్రిక వద్ద తీగలు, కంపచెట్లను తొలగించారు.

సుండుపల్లి, న్యూస్‌టుడే: సుండుపల్లి బాలాజీనగర్ మలుపులో రహదారి పక్కన ఉన్న చెత్తకుప్పను పంచాయతీ సిబ్బంది గురువారం తొలగించారు. మేమున్నాం మీకు తోడుగా శీర్షికన ఈ నెల 21 న 'ఈనాడు'లో ప్రచురితమైంది.

● చిన్నపరెడ్డి వీధిలోని వీధి దీపాన్ని పంచాయతీ సిబ్బంది మరమ్మతు చేశారు. మేమున్నాం మీకు తోడుగా శీర్షికన ఈ నెల 21 న వెలగని వీధి దీపం విషయం ప్రచురితం కావడంతో మరమ్మతులు చేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

రక్తదాతలు.. స్ఫూర్తి ప్రదాతలు

– న్యూస్‌టుడే, బద్వేలు

ఓ మనిషి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు ప్రాణాలు నిలబెట్టే శక్తి మరో మనిషికే ఉంటుందని శ్రీరాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు అంటున్నారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరం అయిన వారికి రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరంతా అటు చదువుకుంటూనే పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మొక్కలు నాటడమే గాక పరిసరాలను శుభ్రం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న విద్యార్థుల మనోగతం వారి మాటల్లోనే.

● **ఎన్‌సీసీలో చేరడంతోనే.. :** రక్తహీనతతో ఎందరో ప్రాణాలను కోల్పోవడం పత్రికల్లో, సామాజిక మాధ్యమంలో నిత్యం చూస్తున్నాం. ఈ సంఘటనలు నన్ను కలిచివేశాయి. అందుకే ఏటా మా కళాశాలలో జరిగే రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేస్తున్నాను. రక్తహీనతతో బాధపడే వారికి నావంతుగా ఈ సహాయం చేస్తున్నాను. ఎన్‌సీసీలో చేరడంతో సమాజం పట్ల మరింత బాధ్యత పెరిగింది. **- గురుప్రసాద్, బీకాం, ఫైనల్ ఇయర్**

● **సమాజసేవలో ఆత్మసంతృప్తి :** సమాజసేవలో పాల్గొనడం నాకు ఆత్మసంతృప్తి కల్గిస్తుంది. రక్తహీనత ఉన్న వారికి రక్తం కావాలని గ్రూప్‌లో పోస్టులు వస్తున్నాయి. అందుకే వారి కోసం మా కళాశాలలో జరిగే రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్నాను.

- ఎం.పావని, బీసీఏ, ఫైనల్ ఇయర్

● **స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొనడం ఇష్టం :** శరీరంలో అవసరమైనంత రక్తం లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. చాల మంది ఈ సమస్యలతో బాధపడుతున్నారు. ఇలాంటి వారికోసం నేను ఏటా రక్తదానం చేస్తున్నాను. అంతే కాకుండా స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొంటున్నాను.

- విజయకుమారి, బీకాం, ఫైనల్ ఇయర్

● **సంతోషంగా ఉంది :** రక్తదానం చేయడం నేను అదృష్టంగా భావించాను. ఏటా రక్తందానం చేస్తున్నాను. దీని వల్ల ఒక ప్రాణం కాపాడగలిగామనే సంతోషం కలుగుతుంది. సమాజసేవపట్ల అంకిత భావంతో పనిచేస్తున్నాను. ప్రాణవాయువును పెంచే మొక్కలు నాటే కార్యక్రమంలో నేనెప్పుడూ ముందుంటాను.

-వి.చరణ్, బీకాం, ఫైనల్ ఇయర్

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
రాజంపేట : 9441872651
బద్వేలు గ్రామీణ : 8008573493

?: నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ ఆర్ఎస్ రోడ్డులోని కయ్యుం కాలువలో చెత్త వేయడంతో దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. **- ఎస్.వాజిత్, ఆర్ఎస్ రోడ్డు, నందలూరు**

✓: వెంటనే పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం. **- మాల్యాద్రి, నాగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ, నందలూరు**

?: మండల కేంద్రంలోని విహార యాత్ర అతిథి భవనంలో చెత్తను వేస్తున్నారు. దీంతో దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. **- రవి కుమార్, జంగంశెట్టి వీధి**

✓: పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయిస్తాం. **- శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి, నందలూరు**

- న్యూస్‌టుడే, నందలూరు

పురపాలికా.. వీధుల్లో దీపాలు వెలగవా!

బద్వేలు: విద్యానగర్ కాలనీలో స్తంభానికి ఏర్పాటు చేయని వీధి దీపం

– న్యూస్‌టుడే, రాజంపేట, బద్వేలు

రాజంపేట, బద్వేలు పురపాలికలోని పలు ప్రాంతాల్లో కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. వీధి దీపాల నిర్వహణకు ఏటా రూ. లక్షలకు పైగా ఖర్చు చేస్తున్నారు. అయినా ప్రధాన రహదారి, పలు వీధుల్లో చీకట్లు కనిపిస్తుండటంతో రాత్రి వేళ ప్రజలు రాకపోకలు సాగించేందుకు భయాందోళన చెందుతున్నారు. మరికొన్ని చోట్ల వీధిదీపాలను ఏర్పాటు చేయలేదు. దీంతో ఆ ప్రాంతాల్లో చీకట్లు కమ్ముకున్నాయి. వీధి దీపాలు వెలగడం లేదని ప్రజలు సంబంధిత అధికారులకు చెబుతున్నా స్పందించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నానాటికి పెరుగుతున్న పురపాలకల విస్తీర్ణం, పెరుగుతున్న జనాభా దృష్ట్యా వెలగని వీధి దీపాలకు ఏటా విద్యుత్తు ఛార్జీల కోసం సుమారు రూ.5 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. బద్వేలు విద్యానగర్, శివారు వార్డులైన భావనారాయణ నగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. రాజంపేటలోని కడప మార్గంలో పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయా పురపాలకలోని ప్రజలు కోరుతున్నారు.

పురపాలక పేరు	ఉన్న వీధి దీపాలు	వెలగని వీధి దీపాలు
రాజంపేట	2,800	50
బద్వేలు	6,300	300

కడప మార్గంలో వెలగని వీధి దీపం

కల్వర్టు లేక రైతుల ఇక్కట్లు

బద్వేలు మండలంలోని పెద్దచెరువు ఆయకట్టు పరిధిలో పంట కాలువలపై కల్వర్టులు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తాత్కాలికంగా నల్లబండలు వేసుకుని వినియోగిస్తున్నారు. కొన్నిచోట్ల బండలు కూడా లేవని కాలువలో దిగి వెళ్లాల్సి వస్తోందని వాపోయారు. పంటలకు ఎరువులు తరలింపులో చాలా ఇబ్బంది పడుతున్నామన్నారు. ఈ విషయాలపై జలవనరుల శాఖ ఈఈ చెంగల్రాయుడుతో 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.

- న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ

ఆదమరిస్తే అంతే సంగతులు

కలసపాడులోని శివాలయం వీధిలో రహదారిని ఆనుకొని ఉన్న కుళాయి గేట్‌వాల్వ్ గుంతకు మూత లేకపోవడంతో ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ చిన్నపిల్లలు, ద్విచక్ర వాహన చోదకులు పొరపాటున గుంతలో పడితే తీవ్రంగా గాయపడే పరిస్థితులు ఉన్నాయి. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి లక్ష్మీసృజనను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా త్వరలో మూత వేయిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, కలసపాడు

మురుగు పారక.. దుర్వాసన భరించలేక

బద్వేలు పట్టణం కోటవీధిలో ప్రధాన రహదారి పక్కన ఉండే మురికి కాలువ బురద, ప్లాస్టిక్ కవర్లతో నిండింది. మురుగు పారేందుకు అవకాశం లేక దుర్వాసన వస్తోందని ప్రజలు వాపోతున్నారు. తాము అధికారులకు తెలియపరిచినా వారు పట్టించుకోవడంలేదని అంటున్నారు. ఆ దారిన వెళ్లాలంటే దుర్వాసన భరించలేక అల్లాడుతున్నామని అన్నారు. ఈ విషయంపై స్థానిక వార్డు శానిటేషన్ అధికారి ప్రసన్న మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులతో పరిశుభ్రం చేయిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, గోపవరం**

చోదకా..జర భద్రం

మండలంలోని జంగాలపల్లె సమీపంలో పెద్దవంకపై ఉన్న కల్వర్టు రహదారి ప్రమాదకరంగా మారింది. ఇప్పటికే ఇక్కడ పలు ప్రమాదాలు జరగడంతో ప్రయాణికులు బెంబేలెత్తుతున్నారు. కొండప్రాంతాల్లో కురిసిన వర్షపు నీరు ఇక్కడి నుంచి పెన్నానదిలో కలుస్తాయి. రహదారి భారీ మలుపు, ఇరువైపులా ఎలాంటి రక్షణగోడ లేకపోవడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు, చోదకులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, సిద్దవటం

రహదారి పనులకు టెంకాయ కొట్టేదెప్పుడు?

సుండుపల్లి-రాయవరం ప్రధాన రహదారి కెనరాబ్యాంకు సమీపంలో కొన్నేళ్లుగా కొద్దిపాటి వర్షానికే రహదారిపై నీళ్లు నిలవడంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యేవారు. స్థానికుల అభ్యర్థనల మేరకు ఇకపై నీరు నిలవని విధంగా పైపులు ఏర్పాటుచేసి రహదారి ఎత్తు పెంచేందుకు ఆర్‌అండ్‌బీ శాఖ రూ.19 లక్షలు మంజూరు చేసింది. ఇది జరిగి నెల రోజులకుపైగా గడుస్తున్నా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. ఈ సమస్యపై ఆర్‌అండ్‌బీ ఏఈఈ కుమార్‌బాబుతో 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. **- న్యూస్‌టుడే, సుండుపల్లి**

ఇక గుంతల రహదారికి మోక్షం

సుండుపల్లి, న్యూస్‌టుడే: సుండుపల్లి-రాయచోటి మార్గంలో ఇప్పటి వరకు పనులు జరగని ప్రాంతాల్లో సింగిల్ రోడ్డు నిర్మాణానికి రూ.2.30 కోట్లతో పనులు ప్రారంభం కానున్నాయని ఆర్‌అండ్‌బీ ఈఈ వై.సహదేవరెడ్డి తెలిపారు. గురువారం శిబ్యాల పెద్దచెరువు వంకపై ఉన్న పురాతన వంతెన, సుండుపల్లి-అనుంపల్లి, అనుంపల్లి-శిబ్యాల మధ్య అటవీ ప్రాంతంలో వంకపై దెబ్బతిన్న రహదారి, సుండుపల్లి విద్యుత్తు ఉప కేంద్ర సమీపంలో దెబ్బతిన్న రహదారిని పరిశీలించారు. వంతెన పైభాగంలో గుంతల్లేకుండా మరమ్మతులు చేపడతామని, సుండుపల్లి దిగువగుల్లావాండ్లపల్లి నుంచి విద్యుత్తు ఉపకేంద్రం వరకు సిమెంటు రహదారి నిర్మిస్తామని వెల్లడించారు. శిబ్యాల వంతెనకు రెండు వైపుల రహదారి మరమ్మతులు చేపడతామన్నారు. ఏఈఈ కుమార్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

రాములోరి సేవలో రెరా అధ్యక్షుడు శివారెడ్డి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని ఆంధ్రప్రదేశ్ స్థిరాస్తి వ్యాపార ప్రాధికార సంస్థ (రెరా) అధ్యక్షుడు ఎ.శివారెడ్డి, సభ్యులు గురువారం సందర్శించారు. రామయ్య క్షేత్రానికి వచ్చిన వారికి తితిదే అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భాలయంలో సీతారామలక్ష్మణమూర్తులను దర్శించారు. దాశరథి కోవెల చారిత్రక వైభవం, ప్రాశస్త్యాన్ని అర్చకులు వివరించారు. అనంతరం శాలువా కప్పి సత్కరించి వేదాశీర్వాదం చేశారు. ముఖ, రంగ మండపం, తూర్పు గోపురంలో శిల్పసంపదలో రమణీయత ఉట్టిపడుతోందని వారు తెలిపారు. రెరా సభ్యులు ఎం.వెంకటరత్నం, ఇ.రాజశేఖర్‌రెడ్డి, మేరువ వెంకటేశ్వర్లు, జె.కులదీప్, టౌన్ ప్లానింగ్ విభాగం అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, ఏసీసీ మునిరత్నం, ఆర్.ఐ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామాలయంలో ప్రదక్షిణ చేస్తున్న రెరా అధ్యక్షుడు శివారెడ్డి, సభ్యులు

ఆరాధన ఉత్సవాలు ప్రారంభం

సిద్దవటం: భాకరాపేట శివారులోని శివునిపల్లె గ్రామంలో ఉన్న అవధూత కాశిరెడ్డి నాయనస్వామి ఆరాధన మహోత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

కలసపాడు: పాతరామాపురంలోని సగిలేరు ప్రధాన కాలువ ఒడ్డున ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి కుమారుడు పోతూలూరయ్య స్వామి ప్రియశిష్యుడు యేరువపెద్దయ్యస్వామి ఆలయంలో ఆరాధనోత్సవాలు శుక్రవారం నుంచి వైభవంగా జరగనున్నాయి. గణపతి పూజ, అర్చనలు వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

వీరబల్లి, న్యూస్‌టుడే: జడ్పీ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవోకు ఎస్ఎస్ఏ ఏపీసీ ప్రేమ్‌కుమార్ సూచించారు. వీరబల్లి జడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ పాటిస్తున్నారా లేదా, రుచికరంగా వండుతున్నారా లేదా అని ఆయన ఆరా తీశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులు ఎలా చదువుతున్నారని ఉపాధ్యాయులను అడిగారు. పరీక్షలు సమీపిస్తున్నందువల్ల పిల్లలను చక్కగా చదివించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. అనంతరం ఎంఈవో కార్యాలయానికి వెళ్లి పదో తరగతిలో విద్యార్థులు ఎంత మంది ఉన్నారని, ఈ ఏడాది అందరు ఉత్తీర్ణులు కావాలని ఎంఈవోలు వీరనాగయ్య, కృష్ణయ్యలకు సూచించారు. హెచ్.ఎం రెడ్డెయ్యలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవోలను ఆరా తీస్తున్న ఎస్ఎస్ఏ ఏపీసీ ప్రేమ్‌కుమార్

వైఎస్ షర్మిల దృష్టికి స్థానిక సమస్యలు

రాజంపేట, న్యూస్‌టుడే: ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను గురువారం విజయవాడలో రాజంపేట ఏపీసీసీ కార్యవర్గ సభ్యుడు అత్తెంజరి శ్రీనాథ్ మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక సమస్యలపై అధ్యక్షురాలితో చర్చించినట్లు ఆయన తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

సిద్దవటం, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. సిద్దవటం, నేకనాపురం గ్రామాలకు చెందిన వారు ఎటువంటి అనుమతులు లేకుండా పెన్నానది నుంచి ఇసుక తరలించి విక్రయించేందుకు వెళ్తుండగా గుర్తించి పట్టుకున్నట్లు చెప్పారు. ట్రాక్టర్ చోదకులను తహసీల్దారు వద్ద హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

గ్రామ కమిటీల నియామకం

వీరబల్లి, న్యూస్‌టుడే: మండలంలో వైకాపా ఓదివీడు గ్రామ కమిటీలను గురువారం ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో నియమించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ పరిశీలకులు వీరనాగిరెడ్డి, పెద్దివీడు సర్పంచి నాగిరెడ్డి, ఓదివీడు పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కళాకారిణి కుటుంబానికి ఆర్థిక చేయూత

రాజంపేట: ఇటీవల మృతి చెందిన హరికథ కళాకారిణి హరిప్రియ కుటుంబానికి డీజే సౌండ్స్ అసోసియేషన్ నాయకులు గురువారం రూ.36 వేల ఆర్థిక సాయాన్ని ఆమె భర్త గిరికి అందజేశారు.

LOST OF MARKS LIST

H.YOGESHWAR RAJU, S/o H.BALARAMA RAJU, HASTHIVARIPALLI (VI), KARAMPALLI (P), LINGARAJUPALLI (Po), RAJAMPET (MI), KUKKALADODDI, BHUVANAGIRI PUBLIC SCHOOL, KADAPA DIST. I AM LOST MY 10th CLASS MARKS LIST (U.I. No: 7245363 & INDEX No: 1206164/026) YEAR 2020 BATCH, WHILE I AM TRAVELLING FROM BOYANAPALLI TO HASTHIVARIPALLI BY AUTO. IF ANY ONE FOUND PLEASE INFORM ABOVE ADDRESS.

సహకార సంఘాలతో రైతులకు మెరుగైన సేవలు

వీరబల్లి, న్యూస్‌టుడే: సహకార సంఘాల ద్వారా రైతులకు ప్రభుత్వం మెరుగైన సేవలందిస్తున్నట్లు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. మట్లి సహకార సంఘ నూతన భవనాన్ని గురువారం ఆయన డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం నూతన భవనాలను ప్రారంభిస్తుందన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు సొసైటీ ద్వారా రుణాలు అందజేయాలని ఆయన ఛైర్మన్ రాజానాయుడు, సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు ఎం.భానుగోపాల్‌రాజు, సర్పంచి నాగార్జునాచారి, డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ రాజానాయుడు, డైరెక్టర్లు దుర్గం ఆంజనేయులు, రమణ, మాజీ డైరెక్టర్ సురేంద్రారెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మట్లి సహకార సంఘ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు, నాయకులు

సమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దాం

పోరుమామిళ్ల, సుండుపల్లి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దశలవారీగా తలపెట్టిన నిరసన కార్యక్రమాల విజయవంతానికి ఉద్యమిద్దామని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ పుల్లయ్య పిలుపునిచ్చారు. ఆ సంఘం కార్యాలయంలో దశలవారీ ఉద్యమ కార్యాచరణపై గురువారం కరపత్రం విడుదల చేశారు. సుండుపల్లిలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.రవీంద్రనాథరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అరీఫుల్లా ఉద్యమ కార్యాచరణ కరపత్రాలను విడుదల చేశారు. నాయకులు బి.భీమ్లానాయక్, పి.ఆంజనేయులు, ఎస్.అంజాద్‌బాషా పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ పుల్లయ్య

అధిక ధరలకు విక్రయిస్తే సహించం

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ అన్నారు. పోరుమామిళ్లలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో యూరియా పంపిణీని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ పంపిణీ చేపట్టామన్నారు. రైతులకు అవసరం మేర యూరియా అందిస్తామని తెలిపారు. పోరుమామిళ్లలో 40 టన్నుల యూరియాను పంపిణీ చేశామని ఏడీఏ మురళీధర్ రెడ్డి, ఏవో చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు.

భూ కబ్జాలపై చర్యలకు డిమాండ్

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: నియోజక వర్గంలో భూ కబ్జాలు ఎక్కువయ్యాయని వీటిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం బద్వేలులోని తమ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పశువైద్య శిబిరాల నిర్వహణపై జేడీ ఆరా

వీరబల్లి, న్యూస్‌టుడే: మండలంలోని గడికోట గ్రామం యడబల్లిలో గురువారం జరిగిన పశువైద్య శిబిరాన్ని జిల్లా ప్రత్యేకాధికారి, జేడీ సుధాకర్ తనిఖీ చేశారు. పశువులకు ఎలాంటి వ్యాధులు సంభవిస్తున్నాయని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శిబిరాలను పశువులున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువుల పెంపకంతోనే రైతులు ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. పశువు ఉన్న ప్రతి రైతు బీమా తప్పనిసరిగా చేయించాలన్నారు. డీడీ మాలకొండయ్య, మండల పశువైద్యులు గణేష్, సిబ్బంది బాలకల్యాణ్, గోపాలమిత్ర రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా పరిశుభ్రతా చర్యలు

వీరబల్లి, న్యూస్‌టుడే: వీరబల్లిలోని పోలీస్‌స్టేషన్ వీధిలో అధికారులు మురుగు కాలువ పూడిక తీయించారు. కాలువ అసంపూర్తిగా ఉండి మురుగు రోడ్డుపై ప్రవహిస్తుండగా స్థానికులు కలెక్టర్‌కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో డిప్యూటీ ఎంపీడీవో జ్యోతీశ్వర్‌రాజు, గ్రామ కార్యదర్శి పవన్ స్పందించారు. పంచాయతీ సిబ్బంది, క్లాప్‌మిత్రలు పరిశుభ్రత చర్యలు చేపట్టారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న అధికారులు

20 వేల యూరియా బస్తాలు అవసరం

బి.కోడూరు, న్యూస్‌టుడే: మండలంలోని చెరువుల్లో నీరు పుష్కలంగా ఉన్నందున రైతులకు యూరియా అవసరం ఎక్కువైందని ఎంపీపీ కోడూరు చెన్నమ్మ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో విస్తారంగా వరి, మొక్కజొన్న, సజ్జ, పత్తి తదితర పంటలను సాగవుతున్నాయని తమ మండలానికి 20 వేల యూరియా బస్తాలను అందించాలని కోరారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాబోయే ఎండా కాలంలో గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఏఈవో గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు సాగుచేసిన, సాగుచేయని పంటలను ఈ-క్రాప్ ద్వారా తప్పకుండా నమోదు చేయించుకోవాలన్నారు. ఎంపీపీ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, ఎంపీడీవో భాస్కరరావు, మండల ప్రత్యేకాధికారి భక్తవత్సలరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ కోడూరు చెన్నమ్మ, పక్కన ప్రజాప్రతినిధులు, అధికారులు

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్): రాజంపేట, ఫాస్ట్ ట్రాక్ కోర్టు: బద్వేల్

E.P. No.31/2024 in O.S. No.149/2017

శింగల్‌రెడ్డిగారి మల్లెం కొండారెడ్డి, తండ్రి లేట్ కొండారెడ్డి, తెలుగు గంగ రోడ్డు, బద్వేల్ టౌను మరియు పోస్టు, గోపవరం మండలం, కడప జిల్లా. ...D.Hr

Vs

తొగరగుంట @ తొగరకుంట జైనాబీ, భర్త ఖాదర్ వలి, డి.నెం.6-2-648, వాలినగర్, బద్వేల్ టౌన్ మరియు పోస్టు, గోపవరం మండలం, కడప జిల్లా. ...J.Dr

పై కోర్టు నందు D.Hr, J.Dr తాలూకా షెడ్యూల్ దాఖలా ఆస్తిని వేలం కోరుతూ E.P. దాఖలు చేసియున్నారు. క్రింద తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిని 13.02.2026వ తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో బహిరంగముగా వేలం వేయబడును. కావున వేలంలో పాల్గొనదలచినవారు పాల్గొనవచ్చును. ఎక్కువ మొత్తమునకు వేలం పాడుకున్న సవాలుదారు వేలం మొత్తంలో 1/4వ వంతు మొత్తమును అదే రోజున కోర్టులో జమ చేయవలెను. మిగిలిన పైకమును వేలం రోజు నుండి 14 రోజుల లోపు కోర్టులో జమ చేయవలెను.

SCHEDULE

R.C.C. building bearing House No: 6-2-648 situated in Sy.No:928/2 of Madakalavaripalle Village, Gopavaram Mandal, Kadapa District, A.P.

BOUNDARIES

EAST: House of Thogarakunta Nabi Rasool, WEST: House of Sirigiri Narayana, SOUTH: Road, NORTH: Fire Office.
D.Hr Value Rs. 8,00,000/-
FIELD ASSISTANT VALUE: Rs.10,00,000/-
(By Order of the Court)

P. ఆనందకుమార్, D.Hr పరం అడ్వకేట్, రాజంపేట.

ఎన్నాళ్లీ.. కన్నీళ్ల జీవనం

–న్యూస్‌టుడే, అట్లూరు

జిల్లాకు ఆవల ఉంది అట్లూరు మండలం. ఈ ప్రాంతానికి సిద్దవటం మండలం దాటాక దాదాపు 12 కిలోమీటర్ల మేర అటవీ మార్గం మీదుగా వెళ్లాల్సిందే. రెండు ఎస్సీ, ఒక బీసీ కాలనీవాసుల బాగోగులు ఏళ్లుగా పట్టించుకునేవారే కరవయ్యారు. ప్రధానంగా కుంభగిరి ప్రాంతం గత వైకాపా ప్రభుత్వ కాలంలో ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యానికి గురైంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అయినా అభివృద్ధి జరుగుతుందని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. బీసీ కాలనీలో 15 ఏళ్ల కిందట తక్కువ ఎత్తులో రహదారులు నిర్మించడంతో వర్షపు నీరు నిలిచి.. పాచిపట్టి.. దోమలు తాండవం చేస్తున్నాయి. నెలల పొడవునా నీరు నిలవడంతో ఈ దారిన ద్విచక్ర వాహనాలు పాదచారులు వెళ్లాలన్నా ఇబ్బందిపడుతున్నారు. వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాకాలం రాకపోకలు స్తంభిస్తున్నాయి. వీధి దీపాల మరమ్మతులు లేక స్థానికులు అంధకారంలో మగ్గుతున్నారు. అధికారులకు పలుమార్లు తెలిపినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

కుంభగిరి బీసీ కాలనీలో వీధుల్లో పాచిపట్టిన నీరు

ఫిర్యాదిస్తే వెనక్కు తీసుకోవాల్సిందే

వసతులపై ఎవరైనా గ్రీవెన్స్‌లో ఫిర్యాదిస్తే వాటిని వాపసు తీసుకునే వరకు అధికారులు ఒత్తిడి చేస్తుంటారు తప్ప పరిష్కారానికి చొరవ చూపరు. **-ముని, స్థానికుడు**

కాలనీ వీధులు అంధకారం

బీసీ కాలనీల్లో తక్కువ సామర్థ్యంతో నియంత్రిక వల్ల విద్యుత్తు సరఫరాకు నిత్యం అంతరాయం కలుగుతోంది. మరో నియంత్రిక ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. వీధి దీపాలు బాగు చేయాలి. అధికారులకు చెబుతున్నా పట్టించుకోవడం లేదు. **-నాగరాజు, బీసీ కాలనీ, కుంభగిరి**

ప్రజల చందాలతోనే విద్యుత్తు మరమ్మతులు

మూడు మంచినీటి పథకాల మోటార్లు ఒకే విద్యుత్తు నియంత్రికపై 16 హెచ్‌పీతో నడుస్తున్నాయి. దీని సామర్థ్యం ఏమాత్రం సరిపోక మొరాయించడంతో స్థానికులు సతమతమయ్యారు. దీంతో ప్రజలు చందాలు వేసుకుని దీనిని 24 హెచ్‌పీకి పెంచుకోవడం గమనార్హం.

దాహం తీర్చేవారేరి

గతేడాది మే నెలలో ప్రారంభించిన శుద్ధి జల కేంద్రం విద్యుత్తు బిల్లులు చెల్లించక మూతపడింది. దీంతో ప్రజలు దాహార్తి తీరక అల్లాడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవాలని కోరారు. ఈ సమస్యలపై ఎంపీడీవో వెంగమునిరెడ్డితో 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తానన్నారు.

డీలర్లపై చర్యలు తీసుకోవాలి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్న ఎరువులు, పురుగుల మందుల డీలర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యం వలన ఈ పరిస్థితి ఎదురైందన్నారు. వ్యవసాయ అధికారులు చెప్పినా డీలర్లు వారి ఇష్టాను సారం ధరలకు విక్రయాలు చేస్తున్నారని తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

ప్రొద్దుటూరులోని సాగునీటి కాలువలో వ్యర్థాలు

కబ్జా కోరల్లో సాగునీటి కాలువలు

పట్టణంలో ఆగని ఆక్రమణలు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో మైలవరం జలాశయం సాగునీటి కాలువ కబ్జా కోరల్లో చిక్కుకొని రూపురేఖలే మారిపోయాయి. ప్రస్తుతం మురుగు కాలువగా మారింది. హౌసింగ్‌బోర్డు కాలనీలో మైలవరం జలాశయం ఉత్తర కాలువ సబ్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కార్యాలయం ఉంది. దీని పరిధిలో 34 కి.మీ దూరం వ్యవసాయ సాగునీటి కాలువ, 786 హెక్టార్ల ఆయకట్టు ఉంది. కాలువకు అనుసంధానంగా 2.50 కి.మీ దూరం కల్లూరు ఉప కాలువ నిర్మించారు. రైతుల ప్రయోజనార్థం రూ.కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాలువ కబ్జా కోరల్లో చిక్కుకుంది. రాజకీయ నాయకుల అండదండలతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.

● ఇటీవల గ్రామీణ పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న కాలువ సమీపంలో భవనం నిర్మాణం సాగుతోంది. కొన్నిచోట్ల ఇళ్లు, అపార్టుమెంట్లు, రేకుల షెడ్లు నిర్మిస్తున్నారు. మరికొన్ని చోట్ల కాలువ రూపురేఖలే కనిపించకుండా పూడ్చేసి లేఅవుట్లలోకి కలిపేశారు. వీటిని క్రయ, విక్రయాలు చేస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. కాలువకు ఒక్క వైపు తనిఖీదారిని ఆక్రమించి సుమారు 300 ఇళ్లు అక్రమంగా నిర్మించారు. సాగునీటి కాలువలోకి వ్యర్థాలు పడేయడంతో మురుగు కాలువగా మారింది. విష పురుగులు, దోమల బెడద, దుర్వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.

● మైలవరం జలాశయం ఉత్తర కాలువ, కల్లూరు ఉప కాలువ పరిధిలోని బొల్లవరం, ప్రొద్దుటూరు, మోడంమీదపల్లె, కొత్తపల్లె రెవెన్యూ గ్రామాల్లో మొత్తం 8 ఎకరాలకు పైగా కాలువ స్థలాన్ని కబ్జా చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం

కాలువలో పూడిక తొలగించేలా చూస్తాం. కాలువ స్థలం కబ్జా విషయాన్ని కలెక్టరు దృష్టికి తీసుకెళ్లాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. - శ్రావణి, ఏఈ, మైలవరం జలాశయం ఉత్తర కాలువ

కాలువ స్థలంలో నిర్మాణాలు

అంగన్‌వాడీ భవనం.. నిరుపయోగం

జమ్మలమడుగు మేదరవీధిలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం నిరుపయోగంగా మారింది. రెండేళ్ల కిందట పూర్తయినా వివిధ కారణాలతో ఐసీడీఎస్ అధికారులకు అప్పగించలేదు. భవనం వినియోగించకపోవడంతో గోడలు నెర్రెలు చీలాయి, భవనం చుట్టూ కంప చెట్లు పెరిగాయి. భవనాన్ని వినియోగంలోకి తేవాల్సి ఉంది. - న్యూస్‌టుడే, జమ్మలమడుగు

జమ్మలమడుగులోని బురుజు వద్ద ఇదీ పరిస్థితి

మురుగు పారనంటోంది.. దోమ చావనంటోంది

పురపాలక సంఘంలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు పురపాలక సంఘం విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లు మౌలిక సదుపాయాలు లేవు. ప్రధానంగా కాలువల నిర్మాణం అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగు వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. పట్టణంలోని కొన్ని వీధుల్లో పాత కాలం నాటి ఇరుకైన డ్రైనేజీతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

● జమ్మలమడుగు నగర పంచాయతీగా 2005 జనవరి 17 అవతరించగా, గ్రేడ్-3 మున్సిపాలిటీగా 2025 మే 14న రూపాంతరం చెందింది. పురపాలక విస్తీర్ణం 4.64 చదరపు కిలోమీటర్లు కాగా డ్రైనేజీ విస్తీర్ణం 110 కి.మీ విస్తరించి ఉంది. 12,516 ఇళ్లు, 20 వార్డుల్లో 55,743 జనాభా ఉంది. కూరగాయల మార్కెట్, మెయిన్ బజారు, ఈడిగపేట తదితర ప్రాంతాల్లో కాలువలను విస్తరించాల్సి ఉంది. టీచర్స్ కాలనీ, బీఎస్ఎన్ఎల్ రోడ్డు వంటి ప్రాంతాల్లో కాలువలున్నా పూడికతో నిండాయి. కన్నెలూరులో డ్రైనేజీ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఈ నెల 7న కౌన్సిల్ సమావేశంలో ఇక్కడి సమస్యపై ప్రస్తావించారు. ఈడిగపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బురుజు వద్ద కాలువలు అస్తవ్యస్తంగా మారాయి.

బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో..

చర్యలు తీసుకుంటాం

జమ్మలమడుగు పట్టణంలోని ప్రతి సచివాలయానికి రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించాం. ప్రాధాన్యతా క్రమంలో పనులు గుర్తించి మరమ్మతులు చేయిస్తాం. పారిశుద్ధ్యానికి చర్యలు తీసుకుంటాం. - సురేంద్రబాబు, డీఈ, పురపాలకసంఘం

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447

స్పందించారు.. పరిష్కరించారు

☛ స్థానిక గోపవరం కోనేరు మార్గం పక్కన కాలువలో పూడికతీత పనులు చేశారు. ఇక్కడి సమస్యపై ఈ నెల 21న 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి సునీల్‌కుమార్‌రెడ్డి సిబ్బందితో పూడికతీత పనులు చేయించారు.

☛ చెన్నమరాజుపల్లె సమీపంలోని కుందూ నదిపై ఉన్న వంతెనకు రక్షణ గోడ ఏర్పాటు చేశారు. సమస్యపై ఈ నెల 22న చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆర్‌అండ్‌బీ డీఈ లక్ష్మీనరసింహులు స్పందించి రక్షణ దిమ్మె ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

☛ ప్రొద్దుటూరు రాజీవ్ కూడలి రహదారి పక్కన నీటి గొట్టానికి లీకేజీ ఏర్పడటంతో తాగునీరు వృథా అవుతోందని ఈ నెల 12న ఈనాడుతో చిత్రకథనం ప్రచురితమైంది. స్పందించిన పుర సహాయ ఇంజినీరు సురేంద్ర సిబ్బందితో తాగునీటి గొట్టానికి మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు

తాగునీటి వృథా అరికట్టరూ?

ప్రొద్దుటూరు మండలంలోని మైదుకూరు రోడ్డు టీచర్స్ కాలనీ వద్ద కొత్తపల్లె పంచాయతీకి చెందిన తాగునీటి వాల్వు గొట్టానికి లీకేజీ ఏర్పడింది. దీంతో తాగునీరంతా వృథాగా పోతోంది. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు

వాగు.. పిచ్చిమొక్కలతో కనుమరుగు

రాజుపాళెం మండలం వాసుదేవపురం గ్రామం సమీపంలో ఉండే వాగు పిచ్చిమొక్కలతో నిండిపోయింది. వర్షా కాలంలో వాగు ఉద్ధృతిగా ప్రవహిస్తుంది. ప్రస్తుతం పిచ్చిమొక్కలు, పూడిక ఉండటంతో వరదనీరు వస్తే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉంది. - న్యూస్‌టుడే, రాజుపాళెం

వంతెనపై ప్రయాణం ప్రమాదమే

ప్రొద్దుటూరు- దువ్వూరు మార్గంలోని కుందూ నదిపై నిర్మించిన పాత వంతెనపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వంతెన ఇరువైపులా రక్షణ దిమ్మెలు దెబ్బతిన్నాయి. ఏ మాత్రం అప్రమత్తత లేకపోతే నదిలోకి పడిపోయే ప్రమాదం ఉంది. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ డీఈ లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ దిమ్మెల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

మేమింతే.. నిబంధనలు పాటించమంతే

ప్రొద్దుటూరు ఆర్టీసీ బస్టాండ్ బయట వాహనాలు నిలపరాదని పెద్ద బోర్డులు పెట్టారు. కానీ ఆ ప్రాంతమంతా వాహనాలతో నిండిపోయింది. బస్టాండ్ కొత్త భవనం నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం డిపోలోకి రాకపోకలు సాగించేందుకు ఒకే దారిని వినియోగిస్తున్నారు. ఇరుకు దారిలో వాహనాలు నిలపడంతో ఇబ్బందిగా మారింది. అక్కడ నుంచి వాహనాలు తీసే క్రమంలో బస్సులు ఢీకొనే ప్రమాదం ఉంది. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు వైద్యం

రాజోలి ఆనకట్ట గేట్ల పరిశీలన

దువ్వూరు: రాజోలి ఆనకట్ట వద్ద ఉన్న కేసీ కెనాల్ ప్రధాన కాలువ గేట్లను గురువారం డీఈ పుల్లయ్య పరిశీలించారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి దెబ్బతిన్న వాటి స్థానంలో కొత్త గేట్లు అమర్చేలా ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ కోనేటి హరినాథ్ ఏఈ జమాల్ వల్లి, ఇడమడక నీటి సంఘం అధ్యక్షుడు నరసింహయ్య పాల్గొన్నారు.

సమస్యలపై కౌన్సిల్ సభ్యుల నిలదీత

ఎమ్మెల్యే వరదరాజులురెడ్డితో వాగ్వాదానికి దిగిన పుర ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం సమావేశంలో సమస్యల పరిష్కారం కోసం అధికారులను కౌన్సిల్ సభ్యులు నిలదీశారు. స్థానిక పుర కార్యాలయంలో గురువారం ఛైర్‌పర్సన్ బి.లక్ష్మీదేవి అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి హాజరయ్యారు. పట్టణంలో కలుషిత నీరు పంపిణీ అవుతోందని, పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని కౌన్సిల్ సభ్యులు అధికారులను ప్రశ్నించారు. ఛైర్‌పర్సన్ బి.లక్ష్మీదేవి వార్డులోని రెండు పనులను వ్యతిరేకించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీంతో ఆమె ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. పై అంశాలపైనే గంటన్నరకుపైగా చర్చ జరిగింది. వైస్ ఛైర్మన్ ఖాజా, కౌన్సిలర్లు ఇర్ఫాన్‌బాషా, వంశీధర్‌రెడ్డి, లక్ష్మీదేవిలు మాట్లాడుతూ పట్టణంలో తాగునీటితో ముఖం కడగలేని దుస్థితి ఉందన్నారు. దీనిపై కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. బాలాజీనగర్‌లో పారిశుద్ధ్యంపై కౌన్సిలర్ సుబ్బారెడ్డి మాట్లాడారు. ఉప కమిషనర్ మంజునాథగౌడ్, వైస్ ఛైర్మన్ బంగారురెడ్డి, కౌన్సిలర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం 1న

మైదుకూరు, న్యూస్‌టుడే : మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఫిబ్రవరి 1న మైదుకూరు పురపాలక ఎల్లంపల్లె సమీపంలోని తిరులమనాథస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త మూలె హజరత్‌రెడ్డి తెలిపారు. అదే రోజు సాయంత్రం భూదేవి, శ్రీదేవి సమేత తిరుమలనాథస్వామితో గిరి ప్రదక్షిణ చేయనున్నట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి గోవిందస్వామి తిరునాల

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పలు గురాళ్ళపల్లె గ్రామంలోని గోవింద స్వామి తిరునాల శుక్రవారం నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు మఠాధిపతి యాదాటి సురేష్ శర్మ తెలిపారు.

జాతర ఏర్పాట్లపై పోలీసుల ఆరా

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: సుమారు 17 ఏళ్ల తర్వాత జమ్మలమడుగులో జరగనున్న పెద్దమ్మ దేవర ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో చర్చించినట్లు పట్టణ సీఐ నరేష్ బాబు తెలిపారు. గురువారం సభ్యులతో సమావేశం అనంతరం పెద్దమ్మ దేవర ప్రాంగణాన్ని పరిశీలించారు. దేవర ఫిబ్రవరి 22వ తేదీ నుంచి మార్చి ఒకటో తేదీ వరకు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు రామకృష్ణ, హైమావతి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి

భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులోని ఆలయాల్లో గురువారం భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి నిర్వహించారు. చెన్నకేశవస్వామి ఆలయంలో మహిళలు ప్రత్యేకంగా పూజలు చేశారు.

పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు

మైదుకూరు: స్థానిక పాతూరులోని పెద్దమ్మతల్లి వార్షికోత్సవ వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. అమ్మవారు బ్రహ్మిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. మహిళలు పూజలు చేశారు.

పెద్దమ్మతల్లి

సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి

మైదుకూరు: బంగారు, వెండి దుకాణదారులు విధిగా నిఘా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ కె.రమణారెడ్డి సూచించారు. గురువారం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో జ్యువెలర్స్ దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. బంగారు, వెండి నగల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎస్సై కత్తి వెంకటరమణ పాల్గొన్నారు.

'కల్తీ నెయ్యి పాపం వైకాపాదే'

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి చిత్రంలో నాయకులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: వైకాపా అధికారంలో ఉన్న సమయంలో చేయని అరాచకం లేదని, దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు సేవ చేసింది లేదని తెదేపా రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, జమ్మలమడుగు మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి మండిపడ్డారు. స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తుంటే వైకాపా నాయకులు చూసి ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. గత వైకాపా హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు సిట్ నిగ్గు తేల్చిందన్నారు. ఆ తప్పిదంతో వైకాపా గత ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయి 11 సీట్లకే పరిమితమైందన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీ ఉన్న రామసుబ్బారెడ్డి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. జగన్ మోకాళ్ల యాత్ర చేసినా ఇక అధికారంలోకి రాలేరని జోస్యం చెప్పారు.

తిరుమల లడ్డూపై విషప్రచారం తగదు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాజకీయ లబ్ధి కోసమే పవిత్రమైన తిరుమల లడ్డూపై విష ప్రచారం చేస్తున్నారని వైకాపా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక వైకాపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు భక్తుల మనోభావాలు దెబ్బతినేలా లడ్డూలో జంతువుల కొవ్వు కల్తీ చేశారంటూ ప్రకటన చేయడం సరికాదన్నారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మహిళను లైంగికంగా వేధిస్తే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించలేదని మండిపడ్డారు. సమావేశంలో వైకాపా నాయకులు గిరిధర్ రెడ్డి, మోహన్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు చేస్తున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

అమ్మో గుంత

చాపాడు వద్ద కుందూనది సమీపంలో హుబ్లీ-కృష్ణపట్నం జాతీయ రహదారిపై ఉన్న గోడేరు వంక వంతెనపై రెండుచోట్ల గోతులు పడ్డాయి. దగ్గరకు వచ్చేదాకా కనిపించని గుంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గోతులను తప్పించే ప్రయత్నంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. - న్యూస్‌టుడే, మైదుకూరు

అన్న క్యాంటీన్ తనిఖీ

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను గురువారం ఎర్రగుంట్ల పురపాలక సంఘం కమిషనర్ శేషఫణి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ భోజనం తిన్నారు.

రహదారి నిబంధనలు పాటించాలి

ఎర్రగుంట్ల: మండల పరిధిలోని చిలమకూరులో గురువారం ఐసీఎల్ పరిశ్రమ సిబ్బంది, ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ర్యాలీ నిర్వహించారు. రహదారి భద్రతా నియమాలు పాటించకపోవడంతో జరిగే నష్టాలు, ప్రమాదాలపై పరిశ్రమ సిబ్బంది కళాజాత ద్వార అవగాహన కల్పించారు.

మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం

ప్రొద్దుటూరు గ్రామీణ: చిరు వ్యాపారాలు చేస్తున్న పొదుపు సంఘాల్లోని మహిళలు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ముందుకొస్తే రాయితీతో రుణ సౌకర్యం కల్పిస్తామని ఎల్‌హెచ్ నాన్‌ఫార్మ్ ఏపీఎం శైలజ తెలిపారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల పరిధిలోని సీడ్ క్యాపిటల్ చేస్తున్న డ్వాక్రా సంఘాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెలుగు ఏపీఎం వెంకటరమణ, డీఆర్పీ మధుసూదన్, ఆర్పీ శివగంగిరెడ్డి, పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న టిప్పర్

కొండాపురం: కొండాపురం మండలం చౌటిపల్లె గ్రామ సమీపంలోని కడప-తాడిపత్రి జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుకవైపు టిప్పర్ ఢీకొన్న ఘటన బుధవారం అర్ధరాత్రి జరిగింది. ప్రమాదంలో వాహన చోదకుడు ఓబులనాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. సీఐ రాజా క్యాబిన్‌లో ఇరుక్కున్న క్షతగాత్రున్ని జేసీబీ సాయంతో రక్షించి 108 వాహనంలో తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. గాయపడిన అతడి స్వగ్రామం అనంతపురం శింగనమల మండలం నాయునిపల్లెగా గుర్తించారు.

బ్యాంకు సేవలపై అవగాహన

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా గురువారం బ్యాంక్ ఆఫ్ ఇండియాను సందర్శించారు. ఈ సందర్భంగా మేనేజర్ అబ్బయ్య బ్యాంకుల పనితీరును విద్యార్థులకు వివరించారు.

విద్యార్థులతో బ్యాంకు మేనేజర్ అబ్బయ్య

అందని పరిహారం.. ఉల్లి రైతుల అయోమయం

దువ్వూరు, న్యూస్‌టుడే : ఆరుకాలం శ్రమించి సాగు చేస్తున్న రైతన్నలు పరిహారం కోసం ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. మైదుకూరు నియోజకవర్గంలోని దువ్వూరు, మైదుకూరు, ఖాజీపేట, చాపాడు మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో 5 వేల ఎకరాలకు పైగా పెద్ద బళ్లారి రకం ఉల్లి పంటను సాగు చేశారు. తుపాన్లు, విపత్తులతో పంట దెబ్బతింది. ధరలు కూడా లేకపోవడంతో దిగుబడులను వ్యాపారులు విక్రయించకపోవడంతో పొలాల్లో కుళ్లిపోయాయి.

● ఈ పరిస్థితుల్లో ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50 వేల ఆర్థిక సాయాన్ని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 3వ తేదీ కొంత మంది రైతుల ఖాతాల్లో జమయింది. నియోజకవర్గంలో దాదాపు 30 శాతం మంది రైతులకు ఇప్పటికీ జమ కాలేదు. ఇందుకు గల కారణాలను అధికారులు చెప్పలేకపోతున్నారు. ● ఈ విషయమై మైదుకూరు ఉద్యానవన శాఖాధికారి రామకృష్ణ మాట్లాడుతూ పెద్ద బళ్లారి రకం ఉల్లి పంట సాగు చేసిన సుమారు 25-30 శాతం మంది రైతులకు పరిహారం అందలేదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని స్పష్టం చేశారు.

రూ.2 లక్షలు నష్టపోయాను

ఖరీఫ్ సీజన్‌లో నాలుగు ఎకరాల్లో పెద్ద బళ్లారి రకం ఉల్లి పంట సాగు చేశాను. పంట నమోదు చేయించాను. ఉల్లి పంటకు రూ.2 లక్షలకుపైగా పెట్టుబడి పెట్టాను. ధరలు లేక పంటను పొలంలోనే వదిలేయడంతో తీవ్రంగా నష్టపోయాను. ప్రభుత్వం ప్రకటించిన ఆర్థికసాయం జమ కాలేదు. - కె.నాగరాజు, రామాపురం

కొందరికే జమ చేశారు

పెద్ద బళ్లారి రకం ఉల్లి పంటను 2 ఎకరాల్లో సాగు చేసి పంట నమోదు చేయించాను. గ్రామంలో ఉల్లి సాగు చేసిన కొంత మంది రైతులకు మాత్రమే ఆర్థిక సాయం జమ చేశారు. నాకు ఇప్పటి వరకు అందలేదు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. - ఎన్.సుభాన్‌బీ, యల్లాలకొట్టాల

అభినందనలు

గ్రూప్-II ఫలితాలల్లో ప్రతిభ కనబరిచి అమరావతి సచివాలయంలో కొలువు సాధించిన మా అల్లుడు ధనిరెడ్డి వెంకటరమణారెడ్డి గారిని అభినందిస్తూ... భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ...
మీ మామ
ధనిరెడ్డి వెంకటరమణారెడ్డి
GAD, ASO
S/o వెంకటరామిరెడ్డి,
గుంత చీపాడు, చాపాడు (మం).

లింగాల నాగరాజా రెడ్డి
రియల్ ఎస్టేట్, శివ సాయి కాలనీ, ప్రొద్దుటూరు.
Cell : 8919202250

బిందుసేద్యంతో నీటి పొదుపు

ఖాజీపేట, న్యూస్‌టుడే: డ్రిప్ విధానం ద్వారా సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర మైక్రో ఇరిగేషన్ ఓఎస్డీ రమేష్ తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని దుంపలగట్టులో గురువారం రైతులకు డ్రిప్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ వర్గాల రైతులకు 100 శాతం రాయితీ, ఇతర వర్గాల రైతులకు 90 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉప సంచాలకులు మురళి మోహన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తాం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు ఫిబ్రవరి 1న దేశ వ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు ప్రొద్దుటూరు బ్రాంచి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సి.ఓబులేసు తెలిపారు. గురువారం స్థానిక ఎల్ఐసీ కార్యాలయంలో సమ్మెకు సంబంధించిన గోడ పత్రాలను ఆవిష్కరించారు. సాధారణ బీమా కంపెనీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నామని స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు లీలావతిదేవి, సుబ్బరాయుడు, రాఘవేంద్ర, జమీల్‌బాషా, ఎస్‌బీ రాయుడు, రమేష్, నరసింహులు, నిహారిక, సౌజన్య, సరళకుమారి పాల్గొన్నారు.

నువ్వుల వంగడాల పంపిణీ

మైదుకూరు, న్యూస్‌టుడే : సామూహిక ప్రథమశ్రేణి నూనె గింజల పథకంలో భాగంగా గురువారం వనిపెంట కేవీకే ద్వారా 35 మంది రైతులకు సీనియర్ శాస్త్రవేత్త ఎం.బాలకృష్ణ నువ్వుల వంగడాలను పంపిణీ చేశారు. ఆదిరెడ్డిపల్లె, కామనూరు, ఓబులాపురం, దాసరపల్లె, మిట్టమానుపల్లె, పోరుమామిళ్లకు చెందిన రైతులకు వైఎల్ఎం-66, వైఎల్ఎం-146 రకాలను అందజేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు టి.విజయనిర్మల, బి.ఎస్.కాంతిశ్రీ పాల్గొన్నారు.

విత్తనాలు అందుకున్న రైతులతో కేవీకే శాస్త్రవేత్తలు బాలకృష్ణ, విజయనిర్మల, కాంతిశ్రీ

ప్రథమ వర్ధంతి

భౌతికంగా మీరు దూరమైనా చెదరని జ్ఞాపకాల రూపంలో.. మా హృదయాలలో నిత్యం సజీవుడవై ఉన్నావు. సదా నీ స్మృతిలో..
కీ॥శే॥ శ్రీ హనుమంతుల నరసింహులు
తాళ్ళమాపురం గ్రామం, ప్రొద్దుటూరు (మం).
జననం : 01.01.1968 మరణం : 30.01.2025
భార్య : H.అంజనాదేవి
కుమారుడు : H.రవీంద్ర
కుమార్తెలు : H.శ్రీవాణి, H.శ్రీలక్ష్మి
మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

చెక్కు అందజేస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, చిత్రంలో ఏఎస్పీ ప్రకాశ్‌బాబు తదితరులు

ఆర్థిక సహాయం అందజేత

కడప నేరవార్తలు : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఆర్ ఎస్ఐ రఘుకుమార్ కుటుంబానికి గురువారం ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తన ఛాంబర్‌లో రూ.2.5 లక్షలు పోలీసు వితరణ నిధి నుంచి అందజేశారు. బాధిత కుటుంబం యోగక్షేమాలు ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఏఆర్ ఎస్ఐ సతీమణి మంజులకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రకాశ్ రావు, డీపీవో పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్‌నాయక్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సురేశ్ పాల్గొన్నారు.

మత్తు జోలికెళ్తే భవిష్యత్తు అంధకారం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : యువత మత్తు, డ్రగ్స్, గంజాయి, మద్యం జోలికెళ్తే జీవితం అంధకారమవుతుందని ఎక్సైజ్ అదనపు పర్యవేక్షణాధికారి వినోద్‌కుమార్ అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం కడప ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులతో కలిసి సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఎవరూ మత్తు జోలికి వెళ్లవద్దని సూచించారు. మత్తు జోలికి వెళ్తే నేరాలకు పాల్పడతారని, హత్యలు చేస్తారని, తల్లిదండ్రులపై దాడులు చేస్తారని పేర్కొన్నారు. చదువుకున్న యువత జైలుకు వెళ్తే జీవితం పాడవుతుందన్నారు. తల్లిదండ్రులకు దూరమవుతాయని చెప్పారు. మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అమ్మకాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ విశ్వనాథ్‌రెడ్డి, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి, కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్‌రెడ్డి, జేవీవీ జిల్లా కార్యదర్శి శివరామ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్న, శివకుమార్, ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎక్సైజ్ అదనపు పర్యవేక్షణాధికారి వినోద్‌కుమార్, చిత్రంలో డీవైఎఫ్ఐ నాయకులు

పొలతలలో శివరాత్రికి ఏర్పాట్లు

పెండ్లిమర్రి: పొలతల శైవ క్షేత్రంలో ఫిబ్రవరి 14 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈవో కృష్ణానాయక్ తెలిపారు. లక్షల మంది భక్తులు తరలి రానుండటంతో అందుకు తగ్గట్లు వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. ఛైర్మన్ రాజారెడ్డి పర్యవేక్షణలో గురువారం పనులు ప్రారంభించినట్లు తెలిపారు.

1న గో కండూయన స్తంభం ప్రతిష్ఠ

వీరపునాయునిపల్లె : మండలంలోని సంగాలపల్లె శివకృష్ణ గోసంరక్షణశాలలో ఆదివారం గో కండుయాన స్తంభం ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు.

నేటి నుంచి కాశినాయన ఉత్సవాలు

పెండ్లిమర్రి : వెల్లటూరు సమీపాన అవధూత కాశిరెడ్డినాయన, లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు శుక్ర, శనివారాల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం స్వామికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు.. శనివారం లక్ష్మీనరసింహస్వామి కల్యాణం, ఎండ్ల బండలాగుడు పోటీలు, రాత్రి గ్రామోత్సవం ఉంటుందన్నారు.

సూచనలు పాటించి.. దిగుబడి సాధించి

ఆదర్శంగా నిలిచిన కర్షకులు

నూతన పద్ధతులు అవలంబిస్తూ సాగులో ముందుకెళ్తున్నారు జిల్లాకు చెందిన పలువురు రైతులు. శాస్త్రవేత్తల సలహాలతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. ఇతరులకు సూచనలు ఇస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చెరాకూరి శ్రీధర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఆ ఆదర్శ రైతులపై స్ఫూర్తి కథనం. **- న్యూస్‌టుడే వేంపల్లె, లింగాల, పెండ్లిమర్రి**

సేంద్రియ ఎరువులతో లాభం

- వి.వెంకటసుబ్బారెడ్డి, లింగాల మండలం, బోనాల

నాలుగేళ్ల క్రితం అయిదు ఎకరాల్లో చీనీ మొక్కలు నాటాను. ఉద్యాన అధికారుల సూచనలతో బిందు సేద్యం ఏర్పాటు చేసి.. సేంద్రియ ఎరువులను వేశాను. తెగుళ్ల సమస్యలు తగ్గాయి. ఇటీవల 42 టన్నులు దిగుబడి వచ్చింది. రూ.9 లక్షల మేర ఆదాయం వచ్చింది. మరో నాలుగు ఎకరాల్లో అరటి, మూడు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాను. 90 టన్నుల వరకు దిగుబడులు వచ్చాయి. రైతులు వివిధ పంటలు సాగు చేస్తే లాభాలు అర్జించవచ్చు.

వ్యవసాయ అధికారుల సలహాలు పాటించా..

- టి. గంగిరెడ్డి, వేంపల్లె మండలం, ముతుకూరు

నాకు అయిదు ఎకరాల పొలం ఉంది. ఏ పంట వేస్తే ప్రయోజనం ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలను సంప్రదించాను. వారి సూచనలతో పీఏఆర్-1096, 1216 రకాల రాగి సాగు చేశా. ఎకరాకు రూ.12 వేల నుంచి రూ.18 వేల వరకు పెట్టుబడి వచ్చింది. 16 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశముంది. ఖర్చులు పోనూ రూ.2 లక్షలు ఆదాయం వచ్చే అవకాశముంది.

తోటి రైతులకు సలహాలు..

- సుధాకర్‌రెడ్డి, పెండ్లిమర్రి మండలం మమ్ముసిద్ధుపల్లె

30 ఎకరాల మెట్ట పొలంలో వర్షాధారం కింద వేరుసెనగ, మినుము, నువ్వుల పంట సాగు చేశాను. ఆధునిక పద్ధతులు పాటించి దిగుబడులు సాధించాను. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందుతున్నా. పలువురికి సలహాలు ఇస్తుంటా. సాగులో రైతులు నూతన పద్ధతులు అవలంబించి మంచి దిగుబడులు పొందాలి.

పేదలకు ఆపన్న హస్త సీఎం సహాయనిధి

పులివెందుల, న్యూస్‌టుడే: పేదలకు సీఎం సహాయ నిధి ఆపన్న హస్తంగా నిలుస్తోందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. వేంపల్లెకు చెందిన శ్రీనివాసులు క్యాన్సర్‌తో బాధపడుతుండటంతో ఈ విషయాన్ని ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సీఎం సహాయ నిధి కింద రూ.4లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. గురువారం సంబంధించిన చెక్కును ఆయన అందజేశారు.

బాధితునికి సీఎంఆర్ఎఫ్ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

విద్యార్థుల సృజనాత్మకతకు టెక్‌ఫెస్ట్

వేంపల్లె, న్యూస్‌టుడే: ట్రిపుల్‌ఐటీ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు మార్చి5న అభియంత్ 2కే26 టెక్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ కుమారస్వామిగుప్త తెలిపారు. కళాశాలలో గురువారం అధ్యాపకులు, అధికారులతో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్స్‌ను ఆవిష్కరించారు. విద్యార్థుల్లో ఒత్తిడిని దూరం చేయడానికి కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. మూడురోజుల పాటు నిర్వహిస్తామని వివరించారు. ఏవో రవికుమార్, అకడమిక్ డీన్ రమేష్, సీవైఈ అరుణ్‌కుమార్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సమన్వయకర్త పవన్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ ఫలాలు యువతకు చేరాలి

వైవీయూ, న్యూస్‌టుడే : శిక్షణలో పొందిన జ్ఞానం విద్యార్థుల చెంతకు చేరి వారికి ఉపయోగపడినప్పుడే శిక్షణలు సార్థకత అవుతాయని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. జాతీయ సేవా పథకం యువతలో ఆరోగ్యకర జీవన శైలి ప్రోత్సాహం అనే అంశంపై నిర్వహించిన ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ .. ఆరోగ్యంపై అవగాహనతో సమాజ, దేశ సేవలో యువతను భాగస్వాములను చేయాలని పీవోలకు సూచించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యకర జీవన శైలిలో సీపీఆర్ ప్రథమ చికిత్స ప్రత్యక్ష ప్రదర్శనలు చేసి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం 40 మంది శిక్షకులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అశోక్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ అధ్యాపకులకు ధ్రువపత్రాలు ప్రదానం చేసిన ఉపకులపతి బెల్లంకొండ రాజశేఖర్

గ్రంథాలయాల్లో వసతుల కల్పనకు వినతి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన భాను ప్రకాశ్ కడప ఎమ్మెల్యే మాధవి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డిని సత్కరించారు. గురువారం కడపలోని ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులను సత్కరించిన ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ ఛైర్మన్‌గా జిల్లాలో గ్రంథాలయాలకు మౌలిక వసతులు కల్పించి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠకుల ఆదరణ పెరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అమీర్, రామకృష్ణ, యాకిలప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాధవి దంపతులను సత్కరిస్తున్న గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్

నీటి వసతి ఉన్న రైతుకు బిందు, తుంపర సేద్యం పరికరాలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : నీటి వసతి ఉన్న రైతులందరికీ బిందు, తుంపర సేద్య పరికరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ సూక్ష్మనీటి సాగు పథకం ఓఎస్డీ రమేశ్ అన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన పర్యటించారు. అనంతరం పీడీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. రైతులకు అవగాహన కల్పించి పరికరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. జిల్లా పీడీ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగిసే సరికి లక్ష్యం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో ఓఎస్డీ రమేశ్, పీడీ వెంకటేశ్వరరెడ్డి, ఏపీడీ మురళీమోహన్‌రెడ్డి

ప్రభుత్వ కార్యాలయం.. పిచ్చిమొక్కలమయం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కడప ఖజానా కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. దాంతో అక్కడికి వచ్చే వారు ఇబ్బందులకు గురవుతున్నారు. విషసర్పాలు సంచరించే అవకాశం ఉందని ఉద్యోగులు భయాందోళన చెందుతున్నారు. ప్రభుత్వ కార్యాలయం ఈ విధంగా దర్శనమిస్తుండటంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, తదితరులు అధిక సంఖ్యలో కార్యాలయానికి వస్తుంటారు. అధికారులు స్పందించి శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

డిమాండ్ల సాధనకు రిలే దీక్షలు

కడప నగరపాలక : టోకెన్ సమ్మె చేస్తున్న కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కార్మిక సంఘాల నాయకులు తిరుపాల్, చంద్రారెడ్డి, రవి, శ్రీరాములు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు నమోదు చేయాలి

కమలాపురం, న్యూస్‌టుడే : ఉపాధి హామీ మెటీరియల్ బిల్లులతో పాటు అన్ని రకాల పెండింగ్ బిల్లులను నమోదు చేయాలని డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని గోప్లాపురంలో ఉపాధి హామీ కింద నిర్మిస్తున్న పంచాయతీ భవనాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నూతన గోకులం షెడ్డును పరిశీలించారు. రైతులకు చెల్లించాల్సిన బిల్లులను వారం లోపే అప్‌లోడ్ చేయాలని సూచించారు. కడప డివిజన్ ఏపీడీ అజాద్, పీఆర్ ఏఈ రవీంద్రరెడ్డి, ఏపీవో పార్థసారథి, టీఏ ఆదినారాయణ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉత్తర ద్వార దర్శనం

కమలాపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని రామాపురం ఆలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా భక్తులకు గురువారం ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఉదయం సత్యనారాయణ వ్రతం, స్వామి, అమ్మవారి కల్యాణోత్సవం జరిగింది. మధ్యాహ్నం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వేంపల్లెకు చెందిన ఆర్యవైశ్య మహిళలు విష్ణుపారాయణం నిర్వహించారు. ఆలయ ప్రధాన సేవకులు భీష్మ ఏకాదశి విశిష్టతను వివరించారు.

అలంకరణలో మోక్షనారాయణ స్వామి

కమనీయం.. రాములోరి కల్యాణం

వల్లూరు: బాలుగారిపల్లెలోని రామాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. అర్చకులు సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి విగ్రహాలకు పంచామృతాభిషేకాలు చేశారు. ఉత్సవ మూర్తులను అలంకరించి కల్యాణ క్రతువును జరిపారు. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పూజల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు.

విష్ణుపారాయణం నిర్వహిస్తున్న మహిళలు

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆందోళన

మారుతీనగర్, న్యూస్‌టుడే : దళిత మాజీ సైనికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు చంద్రశేఖర్, గాలిచంద్ర డిమాండు చేశారు. ఇళ్లు కూల్చిన ప్రాంతం నుంచి గురువారం రాజీవ్ పార్క్ మీదుగా ఆర్టీసీ బస్టాండు వద్దనున్న అంబేడ్కర్ కూడలికి వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు, అరాచకాలు, దౌర్జన్యాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్ బంగళాకు కూతవేటు దూరంలో ప్రధాన రోడ్డుపైన నివాసం ఉంటున్న దళిత కుటుంబాన్ని బలవంతంగా ఈడ్చి ఇంటిని కూల్చి వేయడం బాధాకరమన్నారు. తక్షణం బాధిత కుటుంబానికి న్యాయం చేసి, ఇంటిని కూల్చేసిన వారిని అరెస్ట్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహాజన రాజ్యం పార్టీ, ఎస్సీఎస్టీ మానవ హక్కుల సంక్షేమ వేదిక, కేవీపీఎస్, సీఐటీయూ, తెదేపా, దళితహక్కుల పోరాట సమితి, వైకాపా, సీపీఎం, సీపీఐ, ఎంఆర్‌పీఎస్, ఆమ్‌ఆద్మీ, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ కూడలివద్ద ఆందోళన చేస్తున్న అఖిలపక్షం నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా..

కడప: 8008573428, 8074174832 పులివెందుల : 8008573466 కమలాపురం : 8008573475

?: పులివెందులలోని లక్ష్మి థియేటర్ ఎదురుగా ఉన్న మాధురి ఐస్ ఫ్యాక్టరీ వీధిలో కాలువలో మురుగు నిలిచి దుర్వాసన వస్తోందని స్థానికులు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

✓: ఈ సమస్యను పులివెందుల పురపాలక ఛైర్మన్ వరప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపి కాలువలో చెత్తాచెదారం తొలగింపజేశారు.

- న్యూస్‌టుడే, పులివెందుల

ఇంటి కూల్చివేతపై ఆరా

కడప నేరవార్తలు : ఈ నెల 26న కడప ఎర్రముక్కపల్లెలో భాస్కర్‌కు చెందిన నివాసాన్ని కూల్చిన ఘటనపై కడప నగరంలోని వామపక్షాలు, దళిత సంఘాలు, పలు పార్టీల నాయకులు ఆందోళనలు చేస్తున్నారు. కూల్చిన వారిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండు చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఒకటో పట్టణ సీఐ చిన్నపెద్దయ్యలు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఆ రోజు రాత్రి ఏమి జరిగిందంటూ బాధితులను అడిగి తెలుసుకున్నారు.

చిరుత సంచారంపై పరిశీలన

వేంపల్లె, న్యూస్‌టుడే: ఇడుపులపాయ అటవీ ప్రాంతంలో గురువారం అటవీ అధికారులు పరిశీలించారు. ఈ ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తున్నట్లు ట్రిపుల్‌ఐటీ సిబ్బంది సమాచారం ఇవ్వడం, ఈ విషయమై 'ఈనాడు'లో వార్త ప్రచురితం కావడంతో స్పందించిన ఆ శాఖాధికారులు ఇడుపులపాయ, ట్రిపుల్‌ఐటీ పరిసరాల్లో చిరుత కాలిగుర్తుల కోసం పరిశీలించారు.

బోర్ల వద్ద తీగల చోరీ

తొండూరు : భద్రంపల్లె, లోమడ గ్రామాల్లో పది మంది రైతుల పొలాల్లోని బోర్ల వద్ద తీగలు గుర్తు తెలియని గురువారం తెల్లవారుజామున దొంగిలించారు. రైతు రమణారెడ్డి ఉదయాన్నే పంటకు నీరు పెట్టేందుకు వెళ్లగా.. బోర్ల వద్ద తీగలు కనిపించలేదు. పక్కపొలాల్లోనూ రైతులు తీగలు ఎత్తికెళ్లినట్లు గుర్తించారు. తొండూరు ఎస్ఐ మద్దిలేటి మాట్లాడుతూ దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పీఎం ఉష విజయవంతం చేయాలి

మారుతీనగర్ : ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి అధ్యాపకుడు క్రియాశీలకంగా వ్యవహరించాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ (పీఎం ఉష) కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి పీఎం ఉష కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రారెడ్డి, ఐక్యూఏసీ సంచాలకులు డాక్టర్ సుబ్రహ్మణ్యంశర్మ, పీఎం ఉష సభ్యులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

పులివెందుల, న్యూస్‌టుడే: కార్యకర్తలు ఓపిక పట్టాలని, అండగా ఉంటామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వైకాపా శ్రేణులకు చెప్పారు. పులివెందులలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. సత్వరం పరిష్కారం చూపుతామని అన్నారు. నాయకులు పాల్గొన్నారు.

రామాలయ గోపుర నిర్మాణానికి వితరణ

వేంపల్లె, న్యూస్‌టుడే: వేంపల్లె రాజీవ్ నగర్‌లోని రామాలయ గోపుర నిర్మాణానికి ముసలిరెడ్డిగారిపల్లెకు చెందిన తిరుపతిరెడ్డి రూ.2.80 లక్షలు వితరణగా అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం మానవతా సేవాసంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, గ్రామపంచాయతీ ఈవో నాగభూషణ్‌రెడ్డిలతో కలిసి దాత పనులను పూజలు చేసి ప్రారంభించారు. సేవాసంస్థ అధ్యక్షుడు యోగీశ్వరబాబు, తెదేపా నేత శింగారెడ్డి రజనీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో నిర్వాహకులతో దాత, సేవాసంస్థ ప్రతినిధులు

కేజీ సెట్ గోడపత్రాల ఆవిష్కరణ

వైవీయూ, న్యూస్‌టుడే : ఇంటర్ విద్యార్థులకు ఈఏపీసెట్ పై అవగాహన, సాధన కల్పించడంతో పాటు పేద విద్యార్థులకు ఫ్రీషిప్‌లు, స్కాలర్‌షిప్‌ల రూపంలో విద్యావకాశాలు అందించాలనే లక్ష్యంతో కందుల గ్రూప్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (కేజీ సెట్) నిర్వహిస్తున్నట్లు కందుల గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వైస్ ఛైర్మన్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆ కళాశాలలో ఎంఈఐఎల్ సంస్థ అధికార ప్రతినిధి, హెచ్ఆర్ మేనేజరు సుధాకర్‌రెడ్డితో కలిసి కేజీ సెట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గడిచిన ఐదేళ్లుగా ఈ పరీక్ష నిర్వహించి గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన పేద విద్యార్థులు ఆర్థిక కారణాలతో విద్యకు దూరం కాకూడదని, ఈ పరీక్షల ద్వారా ఫ్రీషిప్‌లు, స్కాలర్‌షిప్‌లు, ఆర్థికసాయం చేసి విద్యార్థులను ఆదుకుంటున్నట్లు తెలిపారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : రైతు బజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా.. బంగాళదుంప-32, క్యాబేజీ-30, క్యారెట్-ఊటి రకం-60, సాధారణం-50, బీన్స్-40, బీట్‌రూట్-35, కీర-30, దోస-40, దొండకాయలు-50, ముల్లంగి-30, అల్లం-80, కాలీఫ్లవర్-25, క్యాప్సికం-60, టమాట-15, మిరపకాయలు 37, వంకాయలు-20, బెండకాయలు-35, బీర-40, కాకర-40, మటిక్కాయ-40, చిక్కుడు-30, అలసందకాయలు-40, అనపకాయలు-35, ఉల్లిపాయలు-25.

ఎమ్మెల్యే పుత్తాపై మాట్లాడే అర్హత లేదు

కమలాపురం, న్యూస్‌టుడే: తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డిల గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డికి లేదని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు మెరిన్‌ప్రసాద్ అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శివారెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. గ్రామంలోని ఆలయ భూములను ఆక్రమించుకుని, అనుభవిస్తున్నారని ఆరోపించారు. గెలిచిన అతి తక్కువ కాలంలోనే ఎమ్మెల్యే చైతన్యరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టించారని అన్నారు. నాయకులు ఎల్లారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక

కడప విద్య, న్యూస్‌టుడే : కడపలోని శ్రీవివేకానంద మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఆవరణలో గురువారం ప్రాంగణ ఉద్యోగ ఎంపికలు నిర్వహించారు. లోకేశ్ ఇన్ఫోటెక్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో బెంగళూరుకు చెందిన 24/7 ఏఐ అనే బహుళజాతి సంస్థ ప్రతినిధులు ప్రాంగణ ఎంపికలు జరిపారు. 32 మంది అభ్యర్థులు అర్హత సాధించి ఉద్యోగాలు పొందారు. ఈ సందర్భంగా ఆ కళాశాల కరస్పాండెంట్ డీఎస్ఆర్ మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎన్.పి.మధుసూదనరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉద్యోగ అవకాశం రావడంతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో కళాశాల ప్రతినిధులు

రీ సర్వే అవకతవకలపై ఆందోళన

చెన్నూరు, న్యూస్‌టుడే: గ్రామంలో చేపట్టిన రీసర్వేను మొక్కుబడిగా చేస్తున్నారంటూ అధికారుల తీరుపై రైతులు మండిపడ్డారు. మండల పరిధిలోని కొండపేటలో రీసర్వే పూర్తవడంతో తహసీల్దారు సరస్వతి అధ్యక్షతన రెవెన్యూ, రీసర్వే అధికారులు, రైతులతో గురువారం ప్రత్యేక సమావేశం జరిగింది. అనుభవంలో ఉన్న వారందరిని హక్కుదారులుగా మార్చేందుకే రీ సర్వే కార్యక్రమం చేపడుతున్నారంటూ పలువురు రైతులు అధికారుల తీరుపై మండిపడ్డారు. కార్యక్రమంలో ఖాజా ఉస్సేన్, రీ సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి సాగు చేయించాలని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా అధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఓ ప్రైవేటు సమావేశ మందిరంలో కొత్తగా రీసోర్స్ పర్సన్లుగా నియమితులైన సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పర్సన్లకు సొంత భూమి ఉండి ప్రకృతి వ్యవసాయం చేస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తూ అందరితో ప్రకృతి వ్యవసాయం చేయించాలన్నారు. సేంద్రియ వ్యవసాయంతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై శ్రీవారు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని పద్మావతి సమేత కల్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం ఉదయం స్వామివారు మోహిని అలంకారంలో దర్శనమిచ్చారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ అనంతరం శ్రీవారిని అలంకరించి, గరుడవాహనంపై కొలువుదీర్చారు. రాత్రికి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

మోహిని అలంకారంలో స్వామివారు

ఎస్పీ చొరవతో కేసుల పూర్తి

పులివెందుల, న్యూస్‌టుడే: సబ్ డివిజన్ పరిధిలో ఇటీవల 13 కేసుల్లో 22 మంది నిందితులకు శిక్ష పడడం జరిగిందని డీఎస్పీ మురళీనాయక్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ చొరవతో కేసులు త్వరితగతిన పూర్తి చేశామన్నారు. వేంపల్లె, చక్రాయపేట, వేముల, సింహాద్రిపురం తదితర మండలాల్లో పలు కేసులు పరిష్కరించి బాధితులకు న్యాయం చేశామని తెలిపారు. క్షణికావేశంలో ప్రజలు జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామీణ సీఐ ఎస్వీ రమణ పాల్గొన్నారు.

ప్రకటన తేదీ : 29-01-2026

వై.యస్.ఆర్. కడప జిల్లా, సిద్ధవటం మండలం, వంతాటిపల్లె గ్రామం శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానము యందు మహా శివరాత్రి పండుగ సందర్భముగా భక్తుల సౌకర్యార్థము ఈ క్రింద కనపరచిన ఏర్పాట్లు చేయుటకు ఆసక్తి గల వారి నుండి కొటేషన్స్ కోరడమైనది.

సౌకర్యాల వివరములు : 1. దేవస్థానమునకు జనరేటర్లు, లైటింగ్ సప్లై చేయుట. 2. షామియానాలు, మైక్ సెట్స్ మరియు ఆర్చిలకు సీరియల్ సెట్స్ మొదలగు ఏర్పాటు చేయుట. 3. కొయ్యలతో బారికేటింగ్ ఏర్పాటు చేయుట. 4. ఆలయములో పూల అలంకరణ చేయుట.

పైన కనపరచిన వాటికి ఆసక్తి గల వారు తమ యొక్క కొటేషన్లను పేపర్ ప్రకటన వచ్చిన 7 రోజుల లోపల అందజేయగలరు. ఇట్లు :

జంగిటి రాజేంద్ర ప్రసాద్, ఛైర్మన్ & పాలక మండలి సభ్యులు — శ్రీ స్వామి వారి సేవలో, కార్యనిర్వహణాధికారి

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

హార్దిక శుభాకాంక్షలు



గ్రంధి శివదీప్ గారు APPSC గ్రూప్-IIలో ఎంపిక కావడం అలాంటి ఒక గర్వకారణమైన విజయం. కలల్ని నమ్మి, కష్టాలను ఓర్పుతో ఎదుర్కొని, నిశ్శబ్దంగా కృషిచేస్తే విజయం తప్పకుండా పలకరిస్తుందనడానికి మీ ప్రయాణమే నిదర్శనం. దేవుడు ఎల్లప్పుడూ మీ అడుగులను దీవిస్తూ ఇంకా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. హృదయపూర్వక శుభాకాంక్షలతో...

Grandhi Sivadeep గారు

APPSC గ్రూప్ - II విజేత

నాన్న: Grandhi Siva Prasad (Late)

అమ్మ: Grandhi Vijaya Lakshmi

చెల్లెలు : Grandhi Vaishnavi

(c) eenadu